ఈనాడు
అల్లూరి సీతారామరాజు
మంగళవారం 18 నవంబరు 2025 · 5

మూడు దాటితే ఎండలోకే!

అరకులోయ మండలం రణజిల్లెడ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో అసౌకర్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఈ పాఠశాలలో అయిదు తరగతులను నిర్వహిస్తున్నారు. విద్యార్థులను బోధించేందుకు భాషా వాలంటీర్‌తో కలిపి ఆరుగురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. తరగతి గదులు మాత్రం రెండే ఉన్నాయి. ఐదు తరగతులను రెండు గదుల్లో నిర్వహించే పరిస్థితి లేదు. దీంతో 4, 5 తరగతులు ఆరుబయట నిర్వహిస్తున్నారు. వంటగదిలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో శిథిలావస్థకు చేరిన భవనంలో మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు వంట చేస్తున్నారు. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు, బల్లలు, ఇతర సామగ్రి ఉన్నప్పటికీ తరగతుల నిర్వహణకు గదులు లేకపోవడంతో విద్యార్థులకు పాట్లు తప్పడం లేదు. ఈ పాఠశాలలో సుమారు 60 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మోడల్ పాఠశాలగా గుర్తించిన ఈ పాఠశాలలో తరగతి గదులు ఏర్పాటుకు అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. - అరకులోయ, న్యూస్‌టుడే

కళ్లకు కట్టేలా.. కలకాలం గుర్తుండేలా!

రంపచోడవరం, న్యూస్‌టుడే

తరగతి గదిలో పాఠ్యాంశాల బోధన ఒక్కొక్కరిదీ ఒక్కో తీరుగా ఉంటుంది. కొందరు పుస్తకంలో ఉన్నది చెప్పుకొంటూ పోతే.. మరికొందరు పాఠ్యాంశాన్ని సామాజిక అంశాలకు ముడిపెడుతూ సోదాహరణంగా చెబుతారు. సైన్సు సంబంధ ప్రయోగాలు చేసే సమయంలోనూ విద్యార్థుల కళ్లకు కట్టేలా.. మదిలో గుర్తుండిపోయేలా ప్రయోగాత్మకంగా వివరించే గురువులు కొద్దిమందే ఉంటారు.

★ దేవీపట్నం మండలం దామనపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ (హైస్కూల్ ప్లస్) జూనియర్ కళాశాలలో అధ్యాపకుడు వజ్రం వెంకటేశ్వరరావు జీవశాస్త్రం బోధిస్తున్నారు. విద్యార్థులను ఆకట్టుకునేలా బోధన చేసేందుకు వినూత్న పద్ధతులను అవలంబిస్తున్నారు. సైన్సు ల్యాబ్‌లో ఉన్న పరికరాలతోపాటు మెదడు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, గుండె తదితర అవయవాల పనితీరును కళ్లకు కట్టినట్లు చూపుతున్నారు. ఇందుకోసం ఆయన మాంసం దుకాణం నుంచి మేక, కోడి అవయవాలను ల్యాబ్‌కు తీసుకువచ్చి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రయోగాత్మకంగా బోధిస్తున్న ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు

★ అధ్యాపకుడు వెంకటేశ్వరరావు చొరవను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్‌రాజ్, ఉప సంచాలకులు రుక్మాంగదయ్య, సహాయ గిరిజన సంక్షేమాధికారి తులసీదాసు అభినందిస్తూ ఆయన్ను ప్రోత్సహిస్తున్నారు.

గుండె కొట్టుకోవడం చూశా

కృత్రిమ అవయవాలతో కాకుండా మేక గుండెను చూపుతూ దాని పనితీరును వివరించడం బాగుంది. కలకాలం గుర్తుండిపోయేలా వివరించడంతో ప్రయోగాలు సులువుగా చేయగలుగుతున్నాం.

– అనితారెడ్డి, బైపీసీ విద్యార్థిని

వణికిస్తోంది.. ఊపిరితీస్తోంది

న్యూమోనియాతో పసికందుల వరస మరణాలు

ఈనాడు డిజిటల్, పాడేరు

ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీలో వారం వ్యవధిలో ఐదుగురు చిన్నారులు మృతి చెందారు. వీరంతా కొద్ది రోజులపాటు జలుబు, జ్వరంతో ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందిపడ్డారు. సమీప ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో చేర్చి చికిత్స అందిస్తుండగా మృతి చెందారు. వీరిలో ఇద్దరు చిన్నారులు న్యుమోనియాతో మృతిచెందినట్లు వైద్య అధికారులు చెప్పారు.

అరకులోయ మండలం ఒరగాయి పంచాయతీ టిడిగుడ చెందిన 3 మాసాల చిన్నారి అనారోగ్యానికి గురవడంతో స్థానిక వైద్యకేంద్రానికి తల్లిదండ్రులు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ.. చిన్నారి మృతి చెందింది. న్యుమోనియా కారణంగానే బిడ్డ మృతి చెందిందని వైద్యులు తెలిపారు.

జిల్లాను చలి గజగజ వణికిస్తోంది. ఈ సమయంలో శీతల గాలులు, మంచు కారణంగా చిన్నారులు న్యుమోనియా బారిన పడుతున్నారు. పుట్టిన కొన్ని రోజుల్లోనే చిన్నారులు.. జలుబుతోపాటు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లలపై ఇది మరింత ప్రభావం చూపిస్తోంది. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లోనూ కొన్ని రోజులుగా న్యుమోనియా కేసులు పెరుగుతున్నాయి. ఇటీవల దీని ప్రభావంతో మరణాలు కూడా సంభవించాయి. అప్రమత్తంగా ఉంటే వ్యాధి బారినుంచి బయట పడొచ్చని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

వాతావరణం మార్పుతోనే..

ప్రస్తుతం మన్యంవ్యాప్తంగా 6 నుంచి 9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాతావరణం మారినప్పుడు సహజంగా పిల్లల శరీరం ఓ రకమైన ఒత్తిడిని ఎదుర్కొంటుంది. చలి ద్వారా చాలా మంది జలుబు, దగ్గు, ఫ్లూ, న్యుమోనియా బారిన పడుతుంటారు. ఐదేళ్లలోపు చిన్నారులు త్వరగా అస్వస్థత గురవుతారు. న్యుమోనియా సాధారణంగా బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌ల ద్వారా వస్తుంది. ఇది ఊపిరితిత్తుల పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పిల్లలకు ఈ వ్యాధి సోకినప్పుడు వారి ఊపిరితిత్తులు ఇబ్బందులతో శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. గొంతు వాపి దగ్గు తీవ్రంగా వస్తుంది. తగిన చికిత్స అందకపోతే పరిస్థితి విషమిస్తుంది.

పరిశుభ్రత పాటించాలి

న్యుమోనియా అంటువ్యాధి కాదని, శరీరంలో ఉండే బ్యాక్టీరియా, వైరస్‌లు వేగంగా అభివృద్ధి చెందితే దీని తీవ్రత అధికంగా ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. వాతావరణ మార్పులను గమనించి వైద్యుల సూచనల ప్రకారం బయటకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించాలి. తరచూ చేతులు శుభ్రం చేసుకుంటూ ఉండాలి. వేడిగా ఉండే ఆహారం తినాలి. వ్యాధి తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడి చిన్నారులను తాకకపోవడం మంచిది.

టీకాతో ప్రయోజనం..

జిల్లాలో చలి తీవ్రత అధికంగా ఉండటంతో.. న్యుమోనియా కేసులు అధికమవుతున్నాయి. ఇటీవల దారెలలో ఇద్దరు చిన్నారులు ఆ వ్యాధి లక్షణాలతోనే మృతి చెందారు. దీని బారినపడకుండా పిల్లలకు టీకాలు ఇప్పించడం ఉత్తమం. ఈ టీకాలు అందుబాటులో ఉన్నాయి. చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా.. సమీప ఆసుపత్రులను వెంటనే ఆశ్రయించాలి. పిల్లల శుభ్రతపై తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. శీతాకాలం మరింత అప్రమత్తంగా ఉండాలి.

– కృష్ణమూర్తి, డీఎంహెచ్ఓ, అల్లూరి

రణజిల్లెడ మార్గంలో రక్షణేది?



అరకులోయ మండలంలోని పద్మాపురం పంచాయతీ రణజిల్లెడ జలపాతానికి వెళ్లే మార్గంలో రక్షణగోడ కూలిపోవడంతో పర్యాటకులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ జలపాతం సమీపంలో గతంలో రూ అర్బన్ పథకంలో భాగంగా సీసీ రహదారిని నిర్మించారు. దీని పక్కనే ఉన్న రక్షణగోడలు ఇటీవల వర్షాలకు కూలిపోయాయి. సీసీ రహదారికి సైతం ప్రమాదం పొంచి ఉంది. జలపాతానికి నిత్యం పర్యాటకుల తాకిడి ఉంటుంది. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా లోయలోకి జారిపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.– అరకులోయ, న్యూస్‌టుడే

కొలువుదీరిన గురువులు

జిల్లాలో 280 మంది నియామకం

పెదబయలు, న్యూస్‌టుడే

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గురుకులాల్లో సీటు దొరకడం గగనంగా ఉండేది. పూర్తిస్థాయి ఉపాధ్యాయులు, మంచి వసతి ఉండడం, ఒక సెక్షన్‌లో కేవలం 45 మంది విద్యార్థులుండేలా నిబంధనలు పెట్టడంతో గురుకులాల్లో పిల్లలను చేర్చేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపేవారు. తరువాత గురుకుల జనరల్ సొసైటీని సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమంగా విభజించడంతో గురుకులాలు కాస్త వెనకబాటుకు గురయ్యాయి. క్రమేపీ తాత్కాలిక ఉద్యోగులతోనే నెట్టుకొచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో కళాశాలలు ప్రారంభించారు. కనీసం ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో ఇవి గాడితప్పిన విద్యావ్యవస్థలుగా మారిపోయాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గురుకులాల్లో పూర్వవైభవానికి అడుగులు పడ్డాయి. మెగా డీఎస్సీ ద్వారా శాశ్వత ఉపాధ్యాయులను నియమించారు.

పెదబయలు గురుకుల పాఠశాలలో బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు

జిల్లాలో సుమారు 20 గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు, 16 కళాశాలలున్నాయి. వీటిలో గతంలో శాశ్వత ఉద్యోగులు కేవలం 50 నుంచి 70 మంది వరకే ఉండగా, పొరుగుసేవల ఉద్యోగులు 300 నుంచి 400 మంది ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీలో రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో ఖాళీగా ఉన్న సుమారు 1100 టీజీటీ, పీజీటీ, వ్యాయామ ఉపాధ్యాయ నియామకాలను చేపట్టింది. అల్లూరి జిల్లాలోని పాఠశాలల్లో సుమారు 280 మంది శాశ్వత ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. ఇటీవల కళాశాలల్లోనూ సుమారు 30 మందికిపైగా పదోన్నతులు కల్పించారు.

ఉద్యోగ భద్రత కల్పించరూ..

గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో సుమారు ఇరవై ఏళ్లకుపైగా పనిచేస్తున్న అతిథి, పొరుగుసేవల ఉపాధ్యాయులు, అధ్యాపకులు తమకు కూటమి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. శాశ్వత ఉద్యోగులు రావడంతో అనేకమంది పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని, సర్దుబాటు చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా నమ్మకం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర ఉద్యోగాలకు వెళ్లాలన్నా వయసు మించిపోయిందని, కూటమి ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని విన్నవిస్తున్నారు.

భూముల తనిఖీలు వేగవంతం

పాడేరు, న్యూస్‌టుడే: డి.గొందూరు- కొంతిలి, పాడేరు బైపాస్ జాతీయ రహదారికి కేటాయించిన భూములను అటవీ, ఉద్యాన, రెవెన్యూశాఖల అధికారులు సమన్వయంతో వేగవంతంగా తనిఖీ చేసి ధర నిర్ణయించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి రెవెన్యూ, జాతీయ రహదారి అథారిటీ అధికారులతో జాతీయ రహదారి నిర్మాణం, పరిహారం చెల్లింపులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారి నిర్మాణం, పరిహారం చెల్లింపుల్లో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని పేర్కొన్నారు. రెవెన్యూ భూములు, అటవీ పట్టాలు ఇచ్చిన భూములను త్వరితగతిన గుర్తించాలని అధికారులను ఆదేశించారు. పనులు వేగవంతం చేయకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, ఇన్‌ఛార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు, జాతీయ రహదారి అధికారులు గుల్షన్‌కుమార్, రవిశేఖర్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

మరింతమందికి అస్వస్థత

- రాజేంద్రపాలెంలో 41కి చేరిన బాధిత విద్యార్థినుల సంఖ్య
- నీటి కలుషితమే కారణమని అనుమానాలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థినుల సంఖ్య 22 నుంచి 41కి పెరిగింది. జ్వరాలు, విరేచనాలతో బాధపడుతూ రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వీరంతా చికిత్స పొందుతున్నారు. వీరిలో ఆరుగురిని ఆదివారం రాత్రి, ఎనిమిది మందిని సోమవారం 12 మందిని డిశ్చార్జి చేశారు. విద్యార్థిని టి.మరియను మెరుగైన వైద్య సేవల నిమిత్తం సోమవారం నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మిగిలినవారికి వైద్యాధికారులు స్నేహలత, జగదీష్‌నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది స్థానికంగానే వైద్యసేవలు అందిస్తున్నారు. పాడేరు నుంచి వచ్చిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గ్రీష్మశ్రీ ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. తాగునీరు కలుషితమైందా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సహాయ గిరిజన సంక్షేమాధికారి క్రాంతికుమార్ నీటి నమూనాలను చింతపల్లి పంపించారు. నీరు, మలం నమూనాలను పరీక్షల నిమిత్తం విశాఖకు పంపుతున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

విద్యార్థినులకు పరామర్శల వెల్లువ

కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న హాసిని, కీర్తి ప్రసన్నలను జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ సుభద్ర, మాజీ ఎంపీ మాధవి, జీసీసీ మాజీ ఛైర్మన్, తెదేపా నేత ఎంవీవీ ప్రసాద్ వేర్వేరుగా సోమవారం పరామర్శించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేజీహెచ్‌లో ట్రైబల్ సెల్ తీరు బాగోలేదని మాజీ ఎంపీ మాధవి ఆరోపించారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, ఎవరూ భయపడొద్దని ఎంవీవీ ప్రసాద్ విద్యార్థినులు, తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.

విశాఖ కేజీహెచ్‌లో విద్యార్థినితో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, మాజీ ఎంపీ మాధవి

★ రాజేంద్రపాలెంలో చికిత్స పొందుతున్న బాలికలను తెదేపా మండల అధ్యక్షుడు చంద్రరావు, మాజీ అధ్యక్షుడు జి.సత్యనారాయణ, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి తదితరులతో కలిసి ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ కె.వి.రమేష్‌నాయుడు పరామర్శించారు. వసతిగృహాన్ని తనిఖీ చేశారు. ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, ఎంపీపీ రమేష్‌బాబు, వైకాపా మండల అధ్యక్షుడు బి.అప్పారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ, మండల కార్యదర్శి సూరిబాబు విద్యార్థినులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వసతిగృహాలపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు.

ఆరంభంలోనే అదిరే ధర

కిలో పార్చిమెంట్ రూ.545

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: నాణ్యత, రుచిలో అంతర్జాతీయంగా ఖ్యాతిగాంచిన మన్యం కాఫీ ధరలు సీజన్ ఆరంభంలోనే అదిరాయి. రైతుల్లో ఆనందం నెలకొంది. దేశీయ మార్కెట్‌కు కేంద్ర బిందువైన బెంగళూరులో సోమవారం కిలో పార్చిమెంట్ కాఫీ ధర రూ. 545, చెర్రీ రూ. 310 వరకూ ఉందని కేంద్ర కాఫీబోర్డు అధికారి రమేష్ పేర్కొన్నారు. అల్లూరి జిల్లా ఏజెన్సీ పదకొండు మండలాల్లో 2.5 లక్షల మంది రైతులు దీనిని పండిస్తున్నారు. ఈఏడాది 18 వేల టన్నుల వరకూ దిగుబడి రావొచ్చని కాఫీ విభాగం అధికారులు, మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే మన్యంవ్యాప్తంగా కాఫీ పండ్ల సేకరణ ప్రారంభమైంది. పండ్లను కొంతమంది రైతులు కిలో రూ. 70 నుంచి రూ. 80 మధ్యలో విక్రయిస్తున్నారు. భవిష్యత్తులో ధరలు పెరిగే అవకాశం ఉండటంతో కొంతమంది కాఫీని శుద్ధి చేసి నిల్వ ఉంచుతున్నారు. ఏటా జీసీసీ కాఫీ సేకరణ ఇప్పటికే ప్రారంభమయ్యేది. ఈఏడాది సీజన్ సమీపించినా రైతుల వద్ద కొనుగోలు చేసే ధర నిర్ణయించే అపెక్స్ కమిటీ ఇప్పటికీ సమావేశం కాకపోవడం గమనార్హం.

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఐటీడీఏ కాఫీ కొనుగోలు చేసే ధరలను పాడేరు ప్రాజెక్ట్ అధికారి తిరుమణి పూజ, సహాయ ప్రాజెక్ట్ అధికారి వెంకటేశ్వర్లు, కాఫీ ఏడీ బొంజుబాబు, మ్యాక్స్ అధ్యక్షుడు జనకాని సింహాచలం ప్రకటించారు. సోమవారం చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్ వద్ద సోమవారం వారు మాట్లాడారు. 'ఎ' గ్రేడ్ పండ్ల ధర కేజీ రూ. 60, 'బి' గ్రేడ్ రూ. 55గా నిర్ణయించారు. మార్కెటింగ్ తర్వాత బోనస్ రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. గతంలో కేజీ ధర రూ. 44 ఉండేదని, మొదటి బోనస్ రూ. 8 , రెండో బోనస్ మరో రూ. 8 కలిపి.. మొత్తం రూ. 60 రైతుల ఖాతాలో జమచేసినట్లు పేర్కొన్నారు. మ్యాక్స్ ఉపాధ్యక్షుడు మర్రి వెంకటరావు, కోశాధికారి మామిడి గోవిందరావు, సభ్యులు పాల్గొన్నారు.

కార్తికం.. శివోహం!

కాశీపట్నం ఆలయం ఎదుట దర్శనం కోసం బారులుదీరిన భక్తులు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తికమాసం ఆఖరి సోమవారం సందర్భంగా జిల్లాలోని శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. అనంతగిరి మండలంలోని కాశీపట్నం గ్రామంలో కొలువుదీరిన ఉమా రామలింగేశ్వర దేవాలయానికి తెల్లవారుజామున 3 గంటల నుంచి భక్తులు క్యూకట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 3 వేల మంది వరకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అలయ ప్రాంగణంలోని నందీశ్వరుడికి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. సమీప గోస్తనీ నదిలో స్నానాలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అనంతగిరి ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంత వేంకటేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లే మార్గంలో భారీ వాహనాలను పోలీసులు అనుమతించలేదు.

చింతపాక రేషన్‌డిపోలో అక్రమాలు

చింతపాక డిపో డీలర్‌పై కేసు నమోదు చేస్తున్న అధికారులు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మండలంలోని చింతపాక రేషన్ డిపో డీలర్ నాగమణిపై అధికారులు 6ఏ కేసు నమోదు చేశారు. డిపోలో అక్రమాలు జరుగుతున్నాయని, కార్డుదారులకు సరకులు సరిగా ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనిపై సివిల్ సప్లై డీటీ భాస్కరరావు, సిబ్బంది కలిసి సోమవారం డిపోను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. 110కేజీల బియ్యం అదనంగా నిల్వ ఉన్నట్లు గుర్తించారు. కార్డుదారులతో వేలిముద్రలు వేయించుకుని వారికి సరకులు ఇవ్వకుండా డిపోలో ఉంచుకున్నట్లు నిర్ధారించారు. రేషన్ బియ్యంతో వ్యాపారం చేస్తూ అక్రమంగా సంపాదిస్తున్నట్లు స్థానికులు ఆరోపించారు. అక్రమాలకు పాల్పడుతున్న డిపో డీలర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డిపో డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. సీతయ్యపేట డీలర్‌కి చింతపాక డిపో నిర్వహణ బాధ్యతలు అప్పగించారు.

21న విశాఖలో ఉద్యోగ మేళా

విశాఖపట్నం: జాతీయ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 21న ఉదయం ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ప్రాంతీయ ఉపాధి కల్పన ఉప అధికారి ఎన్.శ్యామ్‌సుందర్ తెలిపారు. మేళాలో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్, మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ సంస్థలో 200 ఖాళీలకు ఇంటర్వ్యూలు జరుపుతారన్నారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమో, డిగ్రీ బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. విశాఖ, విజయవాడ, హైదరాబాద్, చెన్నైలో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.

త్వరితగతిన వినతుల పరిష్కారం

సమస్యలు వింటున్న ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్

రంపచోడవరం, న్యూస్‌టుడే: గిరిజనుల సమస్యలపై అందజేసిన వినతులను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్‌రాజ్ ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ సమావేశమందిరంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమాన్ని సహాయ ప్రాజెక్ట్ అధికారి డి.ఎన్.వి.రమణతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జీదారులు 90 వినతులు అందజేశారు. మారేడుమిల్లి మండలంలో కుండాడ నుంచి జీఎంవలస గ్రామం వరకు బీటీ రోడ్డు పనులు నాణ్యత లేకుండా చేపట్టారని గిరిజనులు ఫిర్యాదు చేశారు. రంపచోడవరం మండలం రాకోట గ్రామంలో 110 మంది గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేయాలని గిరిజనులు చిన్నారావు, శ్రీనివాసరెడ్డి, కామేశ్వరరావురెడ్డి విన్నవించారు. అడ్డతీగల మండలం మల్లవరం మామిళ్ల గ్రామంలోని పాఠశాలలో 30 మంది విద్యార్థులకు ఒక్కరే టీచరు ఉన్నారని సత్యవేణి, సోమరాజు, విశ్వనాథ్ తెలిపారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠ్యాంశాలు బోధించాలని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్‌జేడీ) పి.విజయభాస్కర్ అన్నారు. కొత్తూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం ఉదయం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి అల్పాహారం వడ్డించారు. అక్కడి నుంచి శివలింగపురం బాలుర పాఠశాలకు వెళ్లి వంటశాలను పరిశీలించారు. బొర్రా బాలుర, ములియగుడ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. అనంతగిరి బాలికల పాఠశాల-1ను సందర్శించి.. విద్యార్థినులకు జరుగుతున్న పరీక్షలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఇటీవల 335 మంది నూతన ఉపాధ్యాయులను నియమించామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మరో ఐదు సంవత్సరాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ సంస్థలకు దీటుగా తయారవుతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తూరులో చిన్నారులకు అల్పాహారం వడ్డిస్తున్న ఆర్‌జేడీ విజయ భాస్కర్

క్రీడా పోటీల్లో ఏకలవ్య విద్యార్థుల ప్రతిభ

క్రీడాకారులకు స్వాగతం పలుకుతున్న ఏకలవ్య పాఠశాల సిబ్బంది

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: 'ఏకలవ్య' పాఠశాలల నాలుగో జాతీయ క్రీడా పోటీల్లో మారేడుమిల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. నలుగురు స్వర్ణం, ముగ్గురు రజతం, ముగ్గురు కాంస్య పతకాలతో సోమవారం పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ప్రిన్సిపల్ శంకర ప్రసాద్, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఒడిశాలో ఐదు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో మారేడుమిల్లి నుంచి 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెజ్లింగ్‌లో ఎం.శ్వేత, జూడోలో ఎ.ఆదికేశవరెడ్డి, 800 మీటర్ల పరుగులో వి.మౌనిక, ఖోఖోలో కె.స్వప్నిక, పి.భానుశ్రీ స్వర్ణ పతకాలను సాధించారు. బ్యాడ్మింటన్ డబుల్స్‌లో కె.అఖిల్, పి.కృపాకర్, వాలీబాల్‌లో పి.సిద్ధార్థరెడ్డి, చదరంగంలో సీహెచ్ రంజిత రజత పతకాలు, బ్యాడ్మింటన్ డబుల్స్‌లో టి.చరణ్‌శ్రీహర్ష, సీహెచ్.అజయ్‌రాజు, ఖోఖోలో ఎం.సునీల్‌డోరా, షూటింగులో వి.చాందిని కాంస్య పతకాలు అందుకున్నారని ప్రిన్సిపల్ చెప్పారు. విజేతలతోపాటు పీఈటీలు విపిన్ సోలంకి, దీపికను సత్కరించారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

EENADU THE CLASSIFIEDS

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

లీగల్ ప్రకటనలు · జయంతి, వర్ధంతి · అంత్యక్రియలు

జి.ఎస్.టి. 5% అదనం

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

(c) eenadu

కుష్ఠు వ్యాధి నిర్మూలనే లక్ష్యం

30 వరకు ఇంటింటి సర్వే

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బాధితులను గుర్తించేందుకు ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు ఇంటింటి సర్వే చేపడుతున్నారు. వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. వీరంతా సోమవారం నుంచి ప్రతి ఇంటినీ సర్వే చేస్తున్నారు. వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదించనున్నారు.

సర్వేలో వైద్య సిబ్బంది

గుర్తింపు.. ఆపై చికిత్స

జిల్లాలో 65 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, 352 ఆరోగ్య ఉప కేంద్రాలు, 5 సీహెచ్‌సీలు, 3 ప్రాంతీయ ఆసుపత్రులు, పాడేరులో జిల్లా ఆసుపత్రి ఉంది. వైద్యసిబ్బందితో పాటు సచివాలయ ఉద్యోగులు సర్వేలో పాల్గొంటున్నారు. లక్షణాలు గుర్తించడంతో పాటు వారిలో ఉన్న భయాన్ని పోగొట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. గుర్తించిన బాధితులకు క్రమం తప్పకుండా చికిత్స అందిస్తారు. ★ ఇంటింటి సర్వేకు వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించాలని జిల్లా ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ అధికారి, జిల్లా కుష్ఠు వ్యాధి, ఎయిడ్స్, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ కోరారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోండి

చింతపల్లి, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాయాపూర్‌లోని ఇస్కాన్ ట్రైబల్‌కేర్ ట్రస్టు ఛైర్మన్ త్రిదండి భక్తి పురుషోత్తమ స్వామి అన్నారు. తాజంగి దొంతులమ్మ కొండపై సోమవారం ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఇస్కాన్ నుంచి హాజరైన స్వామీజీలకు గిరిజనులు సంప్రదాయ థింసా నృత్యాలతో స్వాగతం పలికారు. దొంతులమ్మ ఆలయంలో ముందుగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామీజీలు భక్తి ప్రవచనాలను వినిపించారు. ఇస్కాన్ రాజమహేంద్రవరం ఛైర్మన్ సత్యగోపీనాథ్ ప్రభు, ట్రైబల్ కేర్ ట్రస్టు డైరెక్టర్ శ్రీధామ్ గోవింద్ ప్రభు, ఇస్కాన్ ప్రతినిధులు అమల నిమాయ్, రాధాకన్నయ్య, కృష్ణప్రేమ్‌దాస్, కృష్ణాపురం ఆశ్రమ నిర్వాహకులు రామానంద స్వామి, దొంతులమ్మ ఆలయపూజారి గణపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రవచనాలు వినిపిస్తున్న భక్తి పురుషోత్తమ స్వామి, సత్యగోపీనాథ్ ప్రభు తదితరులు

నాణ్యతగా నిర్మాణ పనులు

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను బాగు చేయాలన్నారు. నూతనంగా నిర్మించే రహదారులకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. సకాలంలో పూర్తయిన పనులకు నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు. భవనాలు, రహదారుల నిర్మాణం నాణ్యతగా చేపట్టాలని పేర్కొన్నారు. పాత పనులను పూర్తి చేసిన గుత్తేదారులకు మాత్రమే నూతన పనులు ఇవ్వాలని చెప్పారు. ఇన్‌ఛార్జి జేసీ, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ, రంపచోడవరం పీఓ స్మరణ్‌రాజ్, చింతూరు ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీఓ శుభం నొఖ్వాల్, రహదారుల భవనాలశాఖ ఈఈ బాలసుందరబాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి.ప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్.. చిత్రంలో జిల్లాస్థాయి అధికారులు

తుప్పల తొలగింపుతో ఉపశమనం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి - చింతూరు ఘాట్ రోడ్డులో తుప్పలు తొలగింపు పనులతో వాహనచోదకులకు ఉపశమనం లభించింది. మలుపుల్లో ప్రమాదాలు చోటు చేసుకోకుండా, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించేలా చేయడంతో వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వెడల్పుగా కనిపిస్తున్న రహదారి

విద్యాభివృద్ధికి ప్రాధాన్యం

కొయ్యూరు, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని పీఏసీఎస్ ఛైర్మన్ ఎస్.సాంబశివరావు అన్నారు. డౌనూరు పంచాయతీలోని రెల్లిగెడ్డ, రేళ్ల పాలెంలలో అదనపు భవన నిర్మాణ పనులకు సర్పంచి జానకీతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి దొరబాబు మాట్లాడుతూ.. మంత్రి లోకేశ్ విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. తెదేపా మండల మహిళా అధ్యక్షురాలు బి.సత్యవతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజేశ్వరి, దేవి, ఉప సర్పంచి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పీఏసీఎస్ ఛైర్మన్ సాంబశివరావు తదితరులు

రాష్ట్రానికి పరిశ్రమల క్యూ

పాడేరు, అరకులోయ, న్యూస్‌టుడే: విశాఖలో జరిగిన సీఐఐ సదస్సు రాష్ట్రాభివృద్ధిలో ఓ మైలు రాయిగా నిలిచిందని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. పాడేరులోని మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి నివాసగృహంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ ఎంతో శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు.

మాట్లాడుతున్న జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణకుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తదితరులు

ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బొర్రా విజయరాణి, సహకార సంఘం ఛైర్మన్ వెంకటరమణ, సర్పంచులు బాకూరు వెంకటరమణ, పాండురంగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

★ అరకులోయలో ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ.. ఈ సదస్సులో 613 ఒప్పందాలు జరిగాయన్నారు. తద్వారా సుమారు రూ. 13 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ కారణంగానే పెట్టుబడిదారులు రాష్ట్రానికి తరలివస్తున్నారన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు, సహకార సంఘం ఛైర్మన్ రాము, సుబ్బారావు, ఒనాది, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులతో అవస్థలు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: గెమ్మెలి పంచాయతీ గొడుగురాయి గ్రామానికి రహదారి సదుపాయం కల్పించాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం సచివాలయంలో ధర్నా చేపట్టారు. ఈ రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వంలో రూ.49 లక్షలు మంజూరైనా గుత్తేదారు అసంపూర్తిగా పనులు వదిలేశారని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.ధర్మన్నపడాల్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో బీటీ రహదారి మంజూరైనా పనులు చేయడం లేదన్నారు. రహదారి సదుపాయం కల్పించి.. రెవెన్యూ గ్రామంగా మార్పు చేయాలని కోరారు. సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. గిరిజన సంఘం నాయకుడు పిన్నంనాయుడు, వార్డు సభ్యురాలు నారాయణమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

గెమ్మెలి సచివాలయ ఉద్యోగికి వినతిపత్రం అందజేస్తున్న గిరిజన సంఘం నాయకులు

రేషన్ బియ్యం పట్టివేత

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: దూసరపాములో ఒకరి ఇంటి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సోమవారం పట్టుకున్నట్లు తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. రెవెన్యూ అధికారులకు అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా 270 కిలోల బియ్యం పట్టుబడిందన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న బియ్యంతో రెవెన్యూ అధికారులు

శిశు మరణాల నియంత్రణకు చర్యలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: దారెల పంచాయతీ తలింబా, కుమ్మరిపుట్టు, చివుకుచింత గ్రామాల్లో వివిధ సమస్యలతో ఐదు శిశు మరణాలు చోటుచేసుకున్నాయని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కృష్ణమూర్తి నాయక్ తెలిపారు. న్యుమోనియాతో ఇద్దరు, గొంతులో పుండ్లు ఏర్పడి శ్వాస అందక మరో ఇద్దరు, ఊపిరితిత్తుల శస్త్రచికిత్స జరిగి మరొకరు మృతిచెందారని పేర్కొన్నారు. గ్రామాల్లో మరణాలు సంభవించకుండా చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

★ శిశుమరణాలపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి కమలకుమారి అన్నారు. పిల్లల వైద్యనిపుణుల బృందంతో కలిసి గ్రామాల్లో పర్యటించి మరణాలపై ఆరా తీశారు. గ్రామాల్లో పిల్లలు, బాలింతలతో మాట్లాడి ఆరోగ్య సంరక్షణపై సూచనలు చేశారు. దగ్గు, జ్వరం వంటి వాటితో బాధపడుతున్న వారికి వైద్యం అందించారు.

కుమ్మరిపుట్టులో మరణాలపై ఆరా తీస్తున్న జిల్లా టీకాల అధికారిణి కమలకుమారి

తరిగిపోతోంది.. తరలిపోతోంది!

కె.కోటపాడు మండలంలో కంకర అక్రమరవాణా యథేచ్ఛగా సాగుతోంది. అధికారులు దృష్టి సారించక పోవడంతో రెవెన్యూ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ల పక్క నుంచే దర్జాగా తరలించుకుపోతున్నారు. మండలంలోని కింతాడ, గుల్లిపల్లి, ఆర్లి, దాలివలస తదితర గ్రామాల్లోని కొండవాలు ప్రాంతాల్లో ఈ కార్యకలాపాలు సాగిపోతున్నాయి. దీనికి తోడు మట్టి లోడ్ చేసుకొని వెనక తొట్టి సరిగా మూయకపోవడంతో రోడ్డుపై పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై స్థానికులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని తహసీల్దారు భుజంగరావు వద్ద ప్రస్తావించగా ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఏదైనా ఫిర్యాదు అందగానే సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, కె.కోటపాడు

కె.కోటపాడులో కొండల ప్రాంతాల్లో ఏర్పడిన గోతులు

JOBS

పవర్‌ప్లాంటు నందు B.Tech, డిప్లొమా, డిగ్రీ (All) స్త్రీ/పు కావలెను. జీ: 18-35 వేలు. రూమ్ + మీల్స్ ఫ్రీ. సంప్ర: 9441912690.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

సీపీఎం పోరాటాలతోనే రోడ్లు

ఎటపాక, న్యూస్‌టుడే: గుండాల గ్రామ పంచాయతీలో రోడ్ల నిర్మాణం సీపీఎం పోరాట ఫలితమేనని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఇసంపల్లి వెంకటేశ్వర్లు(ఐవి) అన్నారు. గుండాలలో రోడ్ల నిర్మాణానికి అధికారులు సోమవారం శంకుస్థాపన చేశారు. రోడ్ల నిర్మాణం కోసం సీపీఎం అహర్నిశలు పోరాటం చేసిందని గుర్తుచేశారు. నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

జి.మాడుగుల మాజీ ఎంపీపీ మృతి

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల మాజీ ఎంపీపీ, ప్రస్తుత గడుతూరు ఎంపీటీసీ సభ్యురాలు పద్మ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. గడుతూరు సెగ్మెంట్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అనూహ్యంగా ఎంపీపీ పదవి ఈమెను వరించింది. అప్పట్లో చేసుకున్న ఒప్పందం ప్రకారం రెండున్నర సంవత్సరాల తరువాత ఆమె ఎంపీపీ పదవికి రాజీనామా చేశారు. మండలాభివృద్ధికి ఈమె కృషి చేశారు. ఇటీవల అధిక రక్తపోటుకు గురై విశాఖపట్నం కేజీహెచ్‌లో చేరారు. పరిస్థితి విషమించి ఆమె మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరితోపాటు ప్రస్తుత ఎంపీపీ ఎల్.అప్పలరాజు, ఎంపీడీవో డేవిడ్ రాజు, తహసీల్దారు రాజ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కూటమి నాయకులు, మండల ప్రజలు సంతాపం తెలిపారు.

పద్మ (పాత చిత్రం)

ఐదేళ్లు సంరక్షణ.. నిరంతర ఆదాయం

అన్నదాతకు సిరులు కురిపించే వక్క సాగు

మడకశిర, న్యూస్‌టుడే: వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. ఐదేళ్ల పాటు సంరక్షణ చేపడితే అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతోపాటు ఆదాయం రెట్టింపవుతుంది. చెట్లకు అవసరమైన మేరకు నీరు, పేడ, మట్టిని అందిస్తే చాలు. ఈ పంట సాగులో పెద్దగా ఖర్చు చేయాల్సింది లేదు. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం లభిస్తుంది.

నేల ఎంపిక... 25 నుంచి 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం సాగుకు అనుకూలం. సాళ్ల మధ్య 9 అడుగులు, మొక్కల మధ్య 7 అడుగుల దూరం పాటించాలి. ఎకరాకు 450 నుంచి 500 మొక్కలు నాటుతారు. ఎండ నుంచి రక్షణగా నీడనిచ్చే అవిస మొక్కలు నాటుకోవాలి. ఏడాదికోసారి సేంద్రియ ఎరువులు వేస్తారు. డ్రిప్‌తో నీరందిస్తారు. ఐదేళ్లకు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

నారు పోసేదిలా.. : 40 ఏళ్ల వయసున్న మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. గోనెసంచుల్లో రెండు నెలలపాటు నీడలో ఉంచి నీరు పోస్తే మొలక వస్తుంది. వీటిని మట్టితో నింపిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటాలి. ఐదేళ్లలో ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. ఆ తర్వాత ఒక చెట్టు నుంచి 30 కేజీల వరకు కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, ఐదు రోజులు ఎండబెడితే 3 కేజీల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోనూ రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది. అంతర పంటలుగా తమలపాకు, మిరియాలు, పూలచెట్లు, చెక్క సాగు చేయవచ్చు.

శాస్త్రీయ విధానాలతో మేలైన దిగుబడులు

ఉద్యాన పరిశోధనా స్థానం అధిపతి బిందు

చింతపల్లి, న్యూస్‌టుడే

అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో ఉద్యాన, సుగంధ ద్రవ్య పంటల సాగుకు వనరులు పుష్కలంగా ఉన్నాయి. శాస్త్రీయ విధానాలను ఆచరించడం ద్వారా మేలైన దిగుబడులు సాధించవచ్చని చింతపల్లి ఉద్యాన పరిశోధనా స్థానం అధిపతి, ఉద్యాన శాస్త్రవేత్త బిందు చెప్పారు. పసుపు, అల్లం, కాఫీ, మిరియాలు, డ్రాగన్, లిచీ పంటల్లో చీడపీడలు, నివారణ, సస్యరక్షణ చర్యలపై 'ఈనాడు మీతోడు' ఫోన్ ఇన్ నిర్వహించింది. రెండు జిల్లాలకు చెందిన పలువురు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

? రెండెకరాల్లో కాఫీ తోట ఉంది. అంతర పంటగా మిరియాలు సాగు చేస్తున్నా. ఆశించిన దిగుబడులు రావడం లేదు. ఏం చేయాలి. – **రామారావు, గొందిపాకలు.**

✦ శిలీంద్రాలు, నులిపురుగుల వల్ల మిరియాల పాదులకు తెగుళ్లు సోకే ఆస్కారం ఉంది. తెగులు సోకితే ఆకులు పసుపు రంగులోకి మారిపోతాయి. నివారణకు పాదుల్లో కేజీ చొప్పున వేపపిండి, 50 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలు వేయాలి.

? డ్రాగన్ ఫ్రూట్స్ సాగుకు మన్యం వాతావరణం ఒక్కటే అనుకూలమా. మైదాన ప్రాంతాల్లోనూ సాగు చేయవచ్చా. దిగుబడి ఎలా ఉంటుంది. – **గోవిందు, ఏటిగైరంపేట గొలుగొండ మండలం.**

✦ శీతల వాతావరణం కంటే మైదాన ప్రాంతాల్లోని వాతావరణమే బాగుంటుంది. మన్యంలో కన్నా అక్కడే ఎక్కువ దిగుబడులు సాధించవచ్చు.

? నాలుగేళ్లుగా పసుపు సాగు చేస్తున్నా. ఆకులు ఎండిపోయినట్లు కనిపిస్తున్నాయి. రంగు మారడం వల్ల దిగుబడులపై ప్రభావం పడుతుందా. – **గోవర్ధన్, తాజంగి**

✦ అధిక వర్షాల వల్ల పసుపు తోటలకు మొదలు కుళ్లు తెగులు ఆశించి ఉండొచ్చు. తెగులు సోకితే ఆకులు పసుపు రంగులోకి మారతాయి. నివారణకు లీటరు నీటిలో 5 మి.లీ. వేప నూనె కలిపి పిచికారీ చేయాలి.

? మన్యంలో ఎగుమతులకు వీలుగా లిచీ పండ్ల సాగు చేపట్టవచ్చా. – **ప్రసాద్ దిగువపాకలు**

✦ లిచీ సాగుకు మన్యం వాతావరణం అనుకూలంగా ఉన్నట్లు గుర్తించాం. ఇప్పటికే కొన్ని రకాలపై పరిశోధనలు నిర్వహించగా సత్ఫలితాలొచ్చాయి. కొత్త రకాలపై పరిశోధనలు చేస్తున్నాం. వాణిజ్యపరంగా లిచీ సాగు చేయవచ్చు.

? కాఫీ తోటల్లో అంతర పంటగా సాగు చేస్తున్న మిరియాల పాదులు ఎండిపోతున్నాయి. నివారణకు ఏం చేయాలి. – **అప్పారావు జి.మాడుగుల**

✦ మిరియాలకు ఫైటోప్తారా అనే మొదలు కుళ్లు తెగులు ఆశించి ఉండవచ్చు. నివారణకు ముందుగా తెగుళ్లు ఆశించిన పాదులను పూర్తిగా తొలగించి నాశనం చేయాలి. బోర్డో మిశ్రమాన్ని పాదులపై పిచికారీ చేయాలి.

? పెరటి తోటలో అల్లం సాగు చేస్తున్నా. దుంపలు మెత్తగా అయి పైతొక్కు ఊడుతోంది. నిల్వ ఉండటం లేదు. – **ప్రకాష్ చౌడుపల్లి**

✦ అల్లం పంటకు దుంపకుళ్లు తెగులు ఆశించి ఉండొచ్చు. తెగులు ఉద్ధృతి అధికంగా ఉంటే మొక్కలు ఎండిపోతాయి. నివారణకు ట్రైకోడెర్మావిరిడి 5 గ్రాములతో విత్తన శుద్ధి చేయాలి. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎకరాకు 200 కేజీల చొప్పున వేపపిండి వేయాలి. ఒక శాతం బోర్డో మిశ్రమం/ లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపి తెగులు సోకిన మొక్కల చుట్టూ తడపడం వల్ల దుంప కుళ్లును నివారించవచ్చు.

విత్తేందుకు ఓ యంత్రం

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో రైతులు ఇప్పటికీ సాగు పనుల్లో అధిక శాతం ఆధారపడటం వల్ల సాయం చేస్తున్నారు. ముఖ్యంగా, వేరుసెనగ తదితర పంటల సాగులో విత్తనం వేసేందుకు ఎకరాకు రెండు జతల ఎద్దులు, ఆరుగురు కార్మికుల అవసరం ఉంటుంది. ఇందుకు రెండు రోజుల సమయం పట్టేది. ఇది పూర్తిగా ఖర్చుతో కూడుకున్నది కావడంతో ప్రత్యామ్నాయంగా అనకాపల్లి జిల్లా హరిపురంలోని బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు విత్తేందుకు హ్యాండ్ పుష్ సీడ్ డ్రిల్ పరికరాన్ని రూపొందించారు. దీని ధర రూ. 7,500. రెండు, మూడు గంటల్లోనే ఎకరా విస్తీర్ణంలో విత్తనాలు వేయవచ్చు. ఎకరాకు రూ.4,500 నుంచి రూ.500కు ఖర్చు తగ్గుతుందని బీసీటీ కేవీకే యాంత్రికరణ విభాగ శాస్త్రవేత్త శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. రైతులకు శ్రమ, పెట్టుబడి, ఖర్చులు ఆదా అవుతాయన్నారు. వివరాలకు కేవీకే శాస్త్రవేత్తలను సంప్రదించవచ్చన్నారు.

యంత్రంతో విత్తనాలు వేస్తున్న గిరిజన రైతులు

సాగులో సందేహాలా.. ఫోన్ చేయండి

రైతుల ప్రశ్నలు, సందేహాలకు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ విభాగం శాస్త్రవేత్త సందీప్ నాయక్ సమాధానాలు ఇస్తారు. మంగళవారం ఉ. 10 - సా. 4 గంటల వరకు 86884 45135 నంబరుకు ఫోన్‌చేయవచ్చు.

తగ్గిన రంగు, నాసి రకం బెల్లం ధరలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో గత వారం రోజులుగా అన్ని రకాల బెల్లం ధరలు తగ్గాయి. రంగులు వంద కేజీలకు రూ. 675, మధ్య రకాలు రూ. 235, నాసి రకాలు రూ. 70 ధరలు తగ్గాయి.

రకం	రంగులు	మధ్య	నాసి
గత వారం (రూ.)	5,320	4,485	4,200
ఈ వారం (రూ.)	4,645	4,250	4,130

సమస్యల పరిష్కారానికి కృషి

గూడెంకొత్తవీధి, సీలేరు, న్యూస్‌టుడే: జీకేవీధి మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ ఛైర్మన్ డా.వంపూరు గంగులయ్య అన్నారు. రింతాడ, దుచ్చరిపాలెం, జీకేవీధిలో సోమవారం స్థానిక గిరిజనులతో మాట్లాడారు. మహిళలు సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆర్వీనగర్- పాలగెడ్డ రహదారి బాగు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం చొరవతో త్వరలోనే ఈ రోడ్డు పనులు ప్రారంభమవుతాయన్నారు. జనసేన మండల అధ్యక్షులు బాలరాజు, పెదవలస సర్పంచి కృష్ణవంశీ, నేతలు వీరవెంకట్, పుష్పకుమారి, సిద్ధు, ప్రసాద్ పాల్గొన్నారు. ★ అనంతరం ధారకొండలో ఏర్పాటుచేసిన సభకు గంగులయ్య హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల పక్షపాతి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు జనసేనలో చేరారు. ధారకొండ మండల కేంద్రం ఏర్పాటుకు సహకరించాలని మండల సాధన కమిటీ సభ్యులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. జనసేన జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, బాలు, రాము, అజయ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులతో మాట్లాడుతున్న గంగులయ్య

హైవేపై వాహనాలు నిలిపితే చర్యలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 516-ఈపై రాత్రివేళల్లో వాహనాలు నిలిపితే చర్యలు తీసుకుంటామని రాజవొమ్మంగి ఎస్సై శివకుమార్ సోమవారం హెచ్చరించారు. అపరాధ రుసుం విధిస్తామని పేర్కొన్నారు. ఇక్కడ వాహనాలు నిలిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.

బాలుడి అప్పగింత

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో అదృశ్యమైన ఆరో తరగతి విద్యార్థి సురక్షితంగా ఉన్నాడని ఎస్సై శివకుమార్ సోమవారం తెలిపారు. రాజమహేంద్రవరంలో బాలుడిని గుర్తించి సిబ్బంది తీసుకువచ్చారన్నారు. తహసీల్దార్ సత్యనారాయణ సమక్షంలో తండ్రికి అప్పగించామన్నారు.

పోషకాహారంతో ఎంతో మేలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు క్రమం తప్పకుండా పోషకాహారం అందివ్వాలని సీడీపీవో శ్రీదేవి అన్నారు. లోతుగెడ్డ పంచాయతీ పిసిరిమామిడి అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలు సమతుల ఆహారం తీసుకుంటే మానసిక, శారీరక పెరుగుదల ఉంటుందని చెప్పారు. అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సీడీపీవో శ్రీదేవి

హైస్కూల్ లేక ఇక్కట్లు

ఎటపాక, న్యూస్‌టుడే: ఎటపాక విద్యార్థులు హైస్కూల్ విద్యను అభ్యసించాలంటే తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంపై ఆధారపడాల్సి వస్తోందని, మండల కేంద్రంలో హైస్కూల్ ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు కోరారు. ఎంఈవోలు లక్ష్మీనారాయణ, రాజులుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో విలీనమైన ఎటపాకలో ఉన్నత పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పాటి చలపతిరావు, డేగల మాధవరావు, గజ్జల శ్రీను, మోత్కూరి రాంప్రసాద్, గుమ్మడి నర్సింహరావు, బత్తులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓలకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, ప్రజలు

ఉపాధ్యాయుల గైర్హాజరుతో చదువుకు దూరం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: లక్ష్మీపురం పంచాయతీలోని లక్ష్మీపురం, అర్లోయిపుట్టు, దాబుగుడ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు ఎంటీఎస్ ఉపాధ్యాయులు హాజరుకాక గిరిజన విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని సర్పంచి త్రినాథ్, ఉప సర్పంచి సత్యం అన్నారు. సోమవారం ఆ గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించి అక్కడి విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలన్నారు. దీనిపై ఎంఈఓ కృష్ణమూర్తిని వివరణ కోరగా. లక్ష్మీపురం, అర్లోయిపుట్టు పాఠశాలల ఎంటీఎస్ ఉపాధ్యాయుల జీతాలు నిలిపివేశామని చెప్పారు. దాబుగుడ పాఠశాలను తనిఖీ చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

అర్లోయిపుట్టులో విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న సర్పంచి త్రినాథ్

జాతీయస్థాయి క్రీడాపోటీల్లో సత్తా

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటారని ప్రిన్సిపల్ కృష్ణారావు సోమవారం తెలిపారు. ఒడిశా రాష్ట్రం రవుర్కెలా ఇటీవల జరిగిన పలు క్రీడా పోటీల్లో 49 మంది విద్యార్థులు పాల్గొనగా.. 22 పతకాలు సాధించారన్నారు. రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, జూడో, తైక్వాండో పోటీల్లో మూడు బంగారు, 12 వెండి, ఏడు కాంస్య పతకాలు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులు, తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.

విజేతలతో ఉపాధ్యాయులు

నేడు పారిశుద్ధ్యంపై శిక్షణ

రాజవొమ్మంగి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పారిశుద్ధ్యంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యాదగిరీశ్వరరావు సోమవారం తెలిపారు. సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	110	107
లైవ్	137	127
డ్రెస్డ్	199	224
స్కిన్‌లెస్	226	234

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: కూడూరు నుంచి పందిరిమామిడికోట వెళ్లే కూడలిలో వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. - రమణారెడ్డి, కూడూరు,

✓: కూడలిని పరిశీలించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం. - ప్రదీప్, ఏఈ, ర.భ.శా.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కరిముఖిపుట్టు పంచాయతీ జర్రిపడ గ్రామానికి వెళ్లే మార్గంలో కల్వర్టు మధ్యలో పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. ద్విచక్రవాహనాలు మినహా ఇతర వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. కల్వర్టుకు మరమ్మతులు చేయించాలి. - రాజారావు, స్థానికుడు, ✓: జర్రిపడ సమీపంలో కుంగిన కల్వర్టును పరిశీలిస్తాం. పంచాయతీ నిధులు వినియోగించి పాక్షికంగా మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు చేపడతాం. - మురళీకృష్ణ, మండల ఇంజినీరు, ముంచంగిపుట్టు

మన్యంలో గజగజ

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మన్యంలో నాలుగు రోజులుగా చలి తీవ్రతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పది గంటల వరకు మంచు కురుస్తోంది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు చలిలో ఇబ్బందులు పడుతున్నారు.

లైట్లు వేసుకుని వస్తున్న వాహనాలు

వనం నీడన భోజనం

పర్యాటక ప్రదేశాల్లో సందడి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

వనం నీడలో జనం మమతలు విరబూస్తాయి. ఆరోగ్యం, చైతన్యం, ఉత్సాహం, ఆత్మీయతలు, స్నేహాలు.. వెరసి అందరూ కలిసేదే వనసమారాధన (పిక్నిక్). కార్తిక మాసంలో వన భోజనాలతో మన్యంలోని పర్యాటక ప్రాంతాలు, వనాల్లో సందడి నెలకొంటోంది.

పది మంది కలిసి ఆహ్లాదంగా ప్రకృతి వేడుకలు జరుపుకొనేందుకు లంబసింగి నుంచి అరకు వరకు ఎన్నో ప్రదేశాలున్నాయి. మన్యంలో భౌగోళిక అందాలు విహారయాత్రగా పట్టణవాసులను ఇక్కడకు తీసుకొస్తున్నాయి. అడవులు, ప్రకృతి అందాలు, జలపాతాలు, మంచు సోయగాలు కలబోసుకుని వన 'భోజనాలకు పీట' వేస్తున్నాయి. మన్యంలోని లంబసింగి అందాలు, చెరువులవెనం వ్యూపాయింట్, తాజంగి జలాశయం, బోటుషికారు,

వనసమారాధనలో మహిళల థింసా నృత్యం

కొత్తపల్లి జలపాతాలు, మత్స్యగుండం, చాపరాయి జలవిహారి, అరకు మ్యూజియం, బొర్రాగుహలు విహారానికి వేదికలవుతున్నాయి.

బంధాలు బలోపేతం

సామాజికవర్గాల కార్తిక సమారాధనలతో బంధాలు బలోపేతమవుతున్నాయి. పెళ్లిళ్లను ఖాయపరచుకునే వేదికలూ అవుతున్నాయి. కుటుంబ స్థితిగతులు తెలుసుకుంటున్నారు.

తోటల్లో ఆటపాటలు, సందడితో సమయం ఆదా చేయడానికి వంటావార్పు చేయకుండా కేటరింగ్‌ను ఆశ్రయిస్తున్నారు. చింతపల్లి, నర్సీపట్నం, తుని తదితర పట్టణాల నుంచి భోజనాలు తీసుకొస్తున్నారు. పిక్నిక్ పేరున ఖర్చు.. ఎందరికో ఉపాధి అవుతుంది. వేడుక చేసుకున్న చోటును ప్లాస్టిక్ వ్యర్థాలతో నింపకూడదనే కఠిన నియమమూ అమల్లో ఉండాలి.

సంతోషంగా రావాలి

కార్తిక మాసంలో విహారయాత్రలు విషాదం అవుతున్న ఘటనలు జరుగుతున్నాయి. జోరుగా ప్రయాణాలు, యువత అత్యుత్సాహం ప్రమాదాలకు తావివ్వకుండా చూసుకోవాలి. ఇందుకు యంత్రాంగం ఆయా పర్యాటక ప్రాంతాల్లో పటిష్ఠ నిఘా, పర్యవేక్షణ పెట్టాలి.

త్వరలో ధాన్యం కొనుగోళ్లు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: త్వరలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తామని మండల వ్యవసాయ అధికారి వర్మ తెలిపారు. రేఖపల్లి వ్యవసాయశాఖ కార్యాలయంలో సోమవారం రైతులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అన్నదాతల ఈ-క్రాప్ నమోదు పూర్తయిందని పేర్కొన్నారు. సర్పంచి సరోజిని, ఎంపీపీ కారం లక్ష్మి, తెదేపా మండల అధ్యక్షులు నరేష్, కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు గొంది చంద్రయ్య, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరెడ్డి, రాజు, ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు ప్రభుత్వం ఈనెల 20 వరకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపల్ వసుధ ఒక ప్రకటనలో తెలిపారు. వృక్షశాస్త్రం-4, జంతుశాస్త్రం-17, రసాయనశాస్త్రం- 19, బీకాం కంప్యూటర్ అప్లికేషన్- 29, ఫిజిక్స్-25, ఎకనామిక్స్- 2 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

నిర్లక్ష్యం.. నిరుపయోగం!

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అధికారుల నిర్లక్ష్యంతో ఇవి నిరుపయోగంగా మారుతున్నాయి. అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలో ఘన, ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాన్ని పద్మాపురం ఉద్యానానికి వెళ్లే మార్గంలో నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. పనులు పిల్లర్ల దశకు వచ్చిన తర్వాత నిర్మాణాన్ని వదిలేశారు. రూ.లక్షలాది నిధులను దుర్వినియోగం చేసి.. పనులు ఆపేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజాధనం నీళ్లలా ఖర్చు చేసిన అధికారులు.. దీన్ని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు మాత్రం చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఈ పనులు అసంపూర్తిగా వెక్కిరిస్తున్నాయి. అధికారులు స్పందించి నిర్మాణం పూర్తి చేయాలని, గుత్తేదారుపై విచారణ చేయాలని పలువురు కోరుతున్నారు. - అరకులోయ, న్యూస్‌టుడే

పద్మాపురం గ్రామ సమీపంలో పొదల మధ్య అసంపూర్తిగా సంపద కేంద్రం

పైపులైను పగిలి తాగునీరు వృథా

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చే సత్యసాయి రక్షిత తాగునీటి సరఫరా పథకానికి చెందిన పైపులైను పగిలిపోవడంతో నీరంతా వృథాగా పోతోంది. స్థానిక శివాలయం వద్ద వంతెన సమీపంలో ఆదివారం రాత్రి పైపులైను పగిలింది. సోమవారం మధ్యాహ్నం వరకు నీరు పోతూనే ఉంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఎగజిమ్ముతున్న నీరు

ఘాట్ రోడ్డులో రాకపోకలకు అంతరాయం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి - చింతూరు ఘాట్ రోడ్డులో వాహనాల రాకపోకలకు తరచూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రమాదకర, ఇరుకు మలుపుల్లో భారీ వాహనాలు సాంకేతిక సమస్యలు తలెత్తి నిలిచిపోతుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. సోమవారం తెల్లవారుజామున ఓ లారీ నిలిచిపోయింది. ఇరువైపులా వాహనాలు బారులుదీరాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి రాజమహేంద్రవరం వస్తున్న లారీ వాలమూరు సమీపంలోని ఘాట్‌రోడ్డు మలుపులో ఆగిపోయింది. స్థానికులు పొక్లెయిన్ తీసుకువచ్చి లారీ పక్కగా ఖాళీ ప్రదేశాన్ని చదును చేసి చిన్న వాహనాలు వెళ్లడానికి మార్గం సుగమం చేశారు.

అడ్డుగా నిలిచిన లారీ

చెత్తతో చింత

పద్మాపురం పంచాయతీ ఎండపల్లివలస సచివాలయం వద్ద మురుగు పేరుకుపోయింది. సచివాలయానికి వెళ్లాలంటే మురుగునీటి ప్రాంతాన్ని దాటాలి. వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చే ప్రజలు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి. ఇక్కడ మురుగునీరు పారేందుకు కాలువ సైతం నిర్మించకపోవడంపై పంచాయతీవాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు. - అరకులోయ, న్యూస్‌టుడే

కూనవరం సర్పంచి, ఈవోలపై ఫిర్యాదు

పాడేరు, న్యూస్‌టుడే: కూనవరం మేజర్ పంచాయతీలో రూ.కోట్ల నిధులు అవినీతి చేశారని, తక్షణమే ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పంచాయతీకి చెందిన అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు కె.రవీంద్ర కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. సర్పంచి హేమంత్, మాజీ ఈవో సురేష్ అక్రమాలకు పాల్పడ్డారన్నారు. చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత రేపు

రంపచోడవరం, వై.రామవరం: రంపచోడవరం, మారేడుమిల్లి, గంగవరం, వై.రామవరం మండలాల్లో ఈనెల 19న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తు సంస్థ ఈఈ బి.వి రమణ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, ఆధునికీకరణ పనుల దృష్ట్యా సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉచితంగా మార్షల్ ఆర్ట్స్ శిక్షణ

చింతపల్లి, న్యూస్‌టుడే: అల్లూరి జిల్లాలోని గిరిజన సంక్షేమ ఆశ్రమాల్లో చదువుకుంటున్న విద్యార్థినులకు ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టూడెంట్ కొఫోకాన్ కరాటే ముఖ్య శిక్షకుడు బాకూరు పాండురాజు తెలిపారు. సోమవారం ఆయన చింతపల్లి ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రాను మర్యాద పూర్వకంగా కలిశారు. శిక్షణ కోసం అధికారులను అనుమతులు కోరుతున్నట్లు తెలిపారు.

వృథా ఖర్చులు వద్దు

కూనవరం, న్యూస్‌టుడే: పోలవరం పరిహారంగా వచ్చిన సొమ్ములను వృథాగా ఖర్చు చేయవద్దని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్(సేల్స్) ఫకృద్దీన్ పేర్కొన్నారు. టేకులబోరులో ఖాతాదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖాతాల ద్వారా పొదుపు, బీమా రెండూ కలిసి వచ్చేలా భద్రపరుచుకోవాలన్నారు. ఎస్‌బీఐలో ఉన్న పలు రకాల డిపాజిట్లు, ఆరోగ్య బీమా పథకాలను వివరించారు. మేనేజర్(హెచ్ ఆర్) చంద్రశేఖర్, బ్రాంచి మేనేజర్ సురేశ్‌బాబు, రామకోటి, సంతోశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చీఫ్ మేనేజర్ ఫకృద్దీన్

పంచాయతీలకు నిధులు కేటాయించాలి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలకు జమ చేయాలని గసభ పంచాయతీ సర్పంచి సునీత డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. నిధులు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోందని పేర్కొన్నారు.

పనులు పూర్తిచేయాలని వినతి

పెదబయలు, న్యూస్‌టుడే: కుంతుర్ల పంచాయతీలోని పలు గ్రామాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన తాగునీటి పథకాల పనులని పూర్తిచేయాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు కోరారు. జేఈ మత్స్యలింగంకు సోమవారం వినతిపత్రం అందించారు. జీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బూడిద మాధవరావు, చంటి, నాగు తదితరులు తెలిపారు.

మెగా క్రిస్మస్ వేడుకలు 13న

పాడేరు,న్యూస్‌టుడే: డిసెంబర్ 13వ తేదీన పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో యునైటెడ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం చీఫ్ ఆర్ జాన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం గోడపత్రికలు ఆవిష్కరించారు. పాస్టర్స్ ఎం.బాబూరావు, టి.లక్ష్మణరావు, ఎస్.సాల్మన్, ఎం.డానియల్, సీహెచ్ జీవన్, యోబు, తిమోతి, సుధాకర్, యూసీవైఏ ప్రతినిధులు సుజిత్ మత్స్యలింగం, రవికుమార్ పాల్గొన్నారు.

వెల్లివిరిసిన కార్తిక శోభ

పాడేరు ఉమానీలకంఠేశ్వర స్వామి సన్నిధిలో అన్నసమారాధన

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: కార్తిక మాస చివరి సోమవారం సందర్భంగా శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. పాడేరులోని ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. పాత పాడేరు శివాలయంలో భక్తులు బారులుతీరారు.

బౌడ శివాలయంలో భక్తుల పూజలు

పొల్లూరులో..

మోతుగూడెం, రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: మోతుగూడెం, పొల్లూరు, పోర్‌బే, డొంకరాయి శివాలయాలు భక్తులతో కళకళలాడాయి. కార్తిక దీపాలు వెలిగించారు. రాజవొమ్మంగి రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి, జడ్డంగి స్వయంభూ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి, అమ్మిరేఖల మల్లేశ్వర సమేత దార రామలింగేశ్వర స్వామి, లబ్బర్తి, వాతంగి శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

అంతర్ల సోమలింగేశ్వర ఆలయంలో..

చింతపల్లి గ్రామీణం, సీలేరు, న్యూస్‌టుడే: కిటుముల పంచాయతీ బౌడపాటు పెద్దగెడ్డ వంగసారలోని కాశీవిశ్వనాథ క్షేత్రం, అంతర్ల శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు జరిగాయి. అర్చకులు నాగేష్ శర్మ, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అంతర్ల సోమలింగేశ్వర ఆలయం వద్ద భక్తులు పూజలు చేశారు. సీలేరు, ధారకొండ శివాలయాలకు భక్తులు పోటెత్తారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

చింతపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు గంజాయి వంటి మత్తుపదార్థాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ బానిస కావొద్దని ఈగల్ విభాగం ఆర్ ఎస్‌ఐ శ్రీరామ్మూర్తి అన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంలో భాగంగా సోమవారం ఈగల్ విభాగం సిబ్బంది జాజులపాలెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గంజాయి వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పోస్టర్లను ఆవిష్కరించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానోపాధ్యాయుడు రాజుబాబు, హెచ్‌సీ ఎల్‌వీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాజులపాలెం పాఠశాలలో గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఈగల్ విభాగం సిబ్బంది

పాడేరు, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలతో బంగారు జీవితాలు నాశనమవుతాయని ఈగల్ టీం సీఐ రమేష్ రుద్ర అన్నారు. స్థానిక మదర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పాడేరు సీఐ దీనబంధు, ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

పాడేరులో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ రమేష్ రుద్ర

కూటమి ప్రభుత్వంతోనే పేదల అభ్యున్నతి

అరకులోయ, న్యూస్‌టుడే: పేద ప్రజల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ దొన్నుదొర అన్నారు. సిరగాం పంచాయతీ వర్రా గ్రామంలో పలువురు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో గిరిజన ప్రాంతం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తెదేపాలో గిరిజనులు చేరుతున్నారన్నారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది గిరిజనులు తెదేపాలో చేరారు. వీరందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెదేపా నాయకులు మహదేవ్, కొర్రా పోలన్న, కిల్లో ఆనందరావు, రాము, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

తెదేపాలోకి ఆహ్వానిస్తున్న ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ దొన్నుదొర

పిల్లల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ

కూనవరం, న్యూస్‌టుడే: నెలలు నిండకుండా జన్మించిన శిశువుల పెంపకంలో తల్లులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కూనవరం పీహెచ్‌సీ వైద్యుడు రాజీవ్ సూచించారు. చూచిరేవులగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తరచూ వైద్యులను సంప్రదించడంతో పిల్లల ఆరోగ్య సమస్యలను తొలి దశలోనే గుర్తించవచ్చని పేర్కొన్నారు. వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పోషకాహారంతో ముందస్తుగా శిశు జననాలను నివారించగలమని జీడిగుప్ప పీహెచ్‌సీ వైద్యులు నిరంజన్ కుమార్ వివరించారు. వైద్యశాలలో సోమవారం అవగాహన కల్పించారు. ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

చూచిరేవులగూడెంలో మాట్లాడుతున్న వైద్యులు, సిబ్బంది

బొజ్జిరెడ్డి, సునీత నియామకంపై హర్షం

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరానికి చెందిన సోళ్ల బొజ్జిరెడ్డి ఎస్టీ కమిషన్ ఛైర్మన్, గొర్లె సునీత డైరెక్టర్‌గా నియమితులు కావడం అభినందనీయమని గురుకుల విద్యాలయాల నాన్‌టీచింగ్ సంఘ రాష్ట్ర కార్యదర్శి మాదే రామచంద్రరావు పేర్కొన్నారు. రంపచోడవరంలో సోమవారం సంఘ సమావేశం నిర్వహించారు. వీరి నియామకంతో రంపచోడవరం గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

★ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ గొర్లె సునీతను జిల్లా ఆధార్ కోఆర్డినేటర్ డేవిడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలో సోమవారం ఆమె ప్రమాణస్వీకారం చేశారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగిలోని షిర్డీసాయి ఆలయం 24వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. బాబావారికి ఉదయం పంచామృతాలు, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పుష్పాలంకరణలో బాబా భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరిగింది.

రాజవొమ్మంగిలో అలంకరణలో బాబా

అయ్యప్పలకు ఇరుముడి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మండల దీక్షలు పూర్తిచేసిన అయ్యప్పస్వాములు సోమవారం ఇరుముడులతో శబరిమల పయనమయ్యారు. మారేడుమిల్లికి చెందిన సుమారు 50 మంది దీక్ష స్వీకరించి 41 రోజులు పూర్తవడంతో వారికి గురుస్వాములు వీరన్న, యలమంద ఇరుముడి కట్టారు.

మారేడుమిల్లిలో ఇరుముడి కడుతున్న గురుస్వామి

వై.రామవరం, న్యూస్‌టుడే: వేటమామిడి గ్రామంలోని ఎల్లమ్మ ఆలయానికి వై.రామవరం నుంచి భవానీమాలధారులు బోనాలతో సోమవారం సాయంత్రం పయనమయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

నేషనల్ పార్క్‌తో తీవ్ర నష్టం

రంపచోడవరం, న్యూస్‌టుడే: పాపికొండల నేషనల్ పార్క్ జీవోకు అనుసంధానంగా ప్రభుత్వం తీసుకొచ్చిన ఎకో సెన్సిటివ్ జోన్‌ను తక్షణమే రద్దు చేసి.. ఆదివాసీల మనుగడ కాపాడాలని అఖిలభారత రైతుకూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివాసీలు ఐటీడీఏ ఎదుట ఆందోళన చేశారు. ముందుగా ర్యాలీ చేపట్టారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. రంపచోడవరం, దేవీపట్నం, మారేడుమిల్లి, చింతూరు మండలాల్లోని 70 గ్రామాల పరిధిలో నేషనల్ పార్క్ ఏర్పాటుతో ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంకల మాధవరావు, నాయకులు బొజ్జిరెడ్డి, సత్తిబాబు, రమణ, శ్రీదేవి, మాధవరెడ్డి, సర్పంచులు సాధల విజయభాస్కరరెడ్డి, ఓసిరెడ్డి పాపన్న, భాస్కర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, పండుదొర, గిరిజన సంఘ నాయకులు సిరిమల్లిరెడ్డి పాల్గొన్నారు.

ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆదివాసీల ఆందోళన

గోమంగిలో కలపొద్దు

పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలు మండలంలోని వనభంగి పంచాయతీని గోమంగిలో విలీనం చేయవద్దని అక్కడి ప్రజలు కోరారు. ఈమేరకు వనభంగి, ఉక్కుర్బ, గడ్డివలస, జడిగుడ, ఎగువపెడాపల్లి, దిగువపెడాపల్లి, దుమ్మాగుడ, తోటలగొంది గ్రామాల్లోని పెసా కమిటీ సభ్యులు తీర్మానం చేసి ఈ ప్రతిని సోమవారం ఎంపీడీవో శ్యాంసుందర్, డిప్యూటీ తహసీల్దార్ రంగారావుకు అందజేశారు. పెదబయలు మండలంలోనే కొనసాగించాలని కోరారు.

ఎంపీడీవో శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందిస్తున్న వనభంగి పంచాయతీ ప్రజలు

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

గూడెంకొత్తవీధి, సీలేరు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని తెదేపా మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు అన్నారు. రింతాడలో సోమవారం పార్టీ మండల సమావేశం నిర్వహించారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. గ్రామాల్లో పార్టీకి ఆదరణ పెరుగుతోందన్నారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ నూకరాజు, ప్రసాద్, గంగాధర్, శ్రీనివాసరావు, నాగేంద్ర, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రింతాడలో సమావేశమైన తెదేపా నాయకులు

బాలింతల ఆరోగ్యంపై పర్యవేక్షణ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మన్యంలో మాతాశిశు మరణాలు జరగకుండా.. పసిబిడ్డలు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపడుతున్నామని ఐసీడీఎస్ పీడీ ఝాన్సీరామ్‌పడాల్ అన్నారు. దారెల పంచాయతీలోని కుమ్మరిపుట్టు, తలింబా గ్రామాల్లో పర్యటించి శిశుమరణాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. దగ్గు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని చెప్పారు. కుమ్మరిపుట్టులో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణకు భవనం నిర్మించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. సూపర్‌వైజర్ వరహాలమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ తులసి తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరిపుట్టులో బాధితులతో మాట్లాడుతున్న పీడీ ఝాన్సీరామ్‌పడాల్

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: దారెల పంచాయతీలోని కుమ్మరిపుట్టు, చివుకుచింత, తలింభ గ్రామాల్లో శిశుమరణాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వైకాపా మండల అధ్యక్షులు పద్మారావు డిమాండు చేశారు. సోమవారం ఆ గ్రామాలను సందర్శించి బాధితులతో మాట్లాడారు. గ్రామాల్లో అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు.

ప్రసంగిస్తున్న స్వామీజీ నిర్మలానంద

ధ్యానంతో ప్రశాంతత

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ధ్యానంతో ప్రశాంతత చేకూరుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ స్వామీజీ నిర్మలానంద అన్నారు. కిటుముల పంచాయతీ బౌడ శివాలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. శివాలయంలో భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. మన సంప్రదాయాలు మరిచి విదేశీ మోజుతో పుట్టినరోజున దీపాలు ఆర్పడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఉపాధ్యాయుడు వెంకటగిరిబాబు, గ్రామస్థులు దొర, దేముడు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

రంపచోడవరం, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని రంపచోడవరం మండల తెదేపా అధ్యక్షుడు పెంటపాటి అనంతమోహన్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రంథాలయ అధికారిణి లక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయురాలు భవాని, ఉపాధ్యాయులు కమల, సత్యవతి, న్యాయవాది స్రవంతి పాల్గొన్నారు.

రంపచోడవరం గ్రంథాలయంలో మాట్లాడుతున్న తెదేపా మండలాధ్యక్షుడు అనంతమోహన్

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. పుస్తక పఠనం ఆవశ్యకతను ప్రిన్సిపల్ భరత్ కుమార్ నాయక్ వివరించారు. అంతకు ముందు కళాశాల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. లైబ్రరీ ఇన్‌ఛార్జి కొండబాబు, ఎన్‌ఎస్‌ఎస్ పీఓలు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: డుంబ్రిగుడలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు కమల్‌నాథ్, దివాకర్, గ్రంథాలయ అధికారిణి సునీత, ఓఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం, న్యూస్‌టుడే: వై.రామవరంలో గ్రంథాలయ అధికారిణి జె. సత్యవతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనాలు, పుస్తకాల ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు.

వై.రామవరంలో అవగాహన కల్పిస్తున్న గ్రంథాలయ అధికారిణి సత్యవతి

(c) eenadu

కార్తికం.. దేదీప్యమానం

పేరేచర్ల: దీపోత్సవంలో భక్తులు

ప్రత్యేక మండలంపై ఏర్పాటు చేసిన గణపతి, సాంబశివుడు, కనకదుర్గాదేవి విగ్రహాలు

తెనాలి: విరాట్ విశ్వకర్మ ఆలయంలో శివలింగాకృతిలో దీపాలు వెలిగించి..

కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. మహిళలు భక్తిశ్రద్ధలతో దీపారాధన చేశారు. అన్నసమారాధనలు జరిగాయి. - **మేడికొండూరు, తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే**

చేద్దామా సైకిల్ సవారీ..!

ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకొస్తున్న నగరవాసులు

ఎస్వీఎన్‌కాలనీ(గుంటూరు), న్యూస్‌టుడే

ఈ రోజుల్లో కార్లు, మోటారు సైకిళ్లు ప్రజల రవాణా సౌకర్యాలు. ఒకప్పుడు సైకిలే అందరి వాహనం. కాలక్రమంలో సైకిల్ తొక్కేవారు తగ్గిపోతున్నా, కొందరు మాత్రం ఆరోగ్యం, ఆహ్లాదం కోసం దినచర్యలో భాగంగా చేసుకుంటున్నారు. అలా గుంటూరు నగరంలో కొందరు రోజూ, మరికొందరు సెలవు రోజులు, ఆదివారాలు సైక్లింగ్ చేసుకుంటూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మనమూ ముందడుగు వేద్దామా!

సుబ్బయ్యే స్ఫూర్తి

సైక్లింగ్ బృందం

గుంటూరులో ఐదేళ్ల నుంచి రోజూ సైకిల్ తొక్కే వారిలో మొదటి వ్యక్తి బండ్లమూడి సుబ్బయ్య. ఉదయం మూడు గంటలకే చేతిలో సైకిల్, తలకు శిరస్త్రాణంతో రింగ్‌రోడ్డుపై కనిపిస్తారు. రియల్ ఎస్టేట్ వ్యాపారైన ఆయన కొవిడ్ కాలం నుంచి నిత్యం వంద కిలోమీటర్లు సైకిల్ తొక్కడం దినచర్యలో భాగం. ఇప్పటి వరకు 1,350 రోజుల్లో సుమారు 1.70 లక్షల కిలోమీటర్లు సైక్లింగ్ చేయడం స్ఫూర్తిదాయకమే. ఈ ఘనత సాధించిన వ్యక్తి తెలుగు రాష్ట్రాల్లో ఆయనొక్కడే. అలా సైకిల్ సవారీ చేస్తున్న సుబ్బయ్య మరికొందరిని ప్రోత్సహిస్తున్నారు. ఆదివారం, సెలవు దినాల్లో ఆయనతో మరికొందరు కలిసి రోజుకు కనీసం 40 నుంచి 50 కిలోమీటర్లు సైక్లింగ్ చేస్తున్నారు. వారిలో వైద్యులు, వ్యాపారులు, ఉద్యోగులు ఉన్నారు. వీరు గుంటూరు నుంచి విజయవాడ, కాటూరి వైద్య కళాశాల వరకు వెళ్లొస్తూ.. మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతున్నారు. వీరు ఏటా డిసెంబరులో తిరుమలకు సైకిల్‌పై వెళ్లి దైవదర్శనం చేసుకొంటుంటారు.

సెలవు రోజుల్లో.. ప్రకృతితో మమేకం

అనిల్‌కుమార్‌తో గుంటూరు వాసులు

గుంటూరు జేకేసీ కళాశాల వ్యాయామ శిక్షకుడు మేదరమెట్ల అనిల్‌కుమార్ రోజూ పలువురికి శిక్షణ ఇస్తుంటారు. ఆదివారం వ్యాయామశాలకు సెలవు కావడంతో 2010 నుంచి ఆ సమయాన్ని సైక్లింగ్‌కి కేటాయిస్తున్నారు. ప్రధాని మోదీ 2023 నుంచి సండే ఆన్ సైక్లింగ్ పేరుతో సైక్లింగ్‌ను ప్రోత్సహించడంతో నగరవాసులు ఎక్కువ మంది సండే సైక్లింగ్ చేయడం మొదలుపెట్టారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని నగరవాసులు అనిల్‌కుమార్ నేతృత్వంలో ఆదివారం ఉదయం 5.30 మొదలుపెట్టి కొండవీడు, కొండపల్లి, అమరావతి, తెనాలి, కోటప్పకొండ, సత్తెనపల్లి ప్రాంతాలకు 30 నుంచి 40 కిలోమీటర్ల పరిధిలో పచ్చని పల్లెల మీదుగా వెళ్తూ, అక్కడి చెరువులు, చెట్ల దగ్గర సూర్యనమస్కారాలు, ప్రాణాయామాలు చేసుకుంటున్నారు. పల్లెల్లోని చిన్నచిన్న బడ్డీకొట్ల వద్ద అల్పాహారాలు తీసుకుంటూ గుంటూరుకు చేరుకుంటారు. వివిధ వృత్తుల్లో తీరిక లేనివారు సైతం అనిల్‌కుమార్‌ను అనుసరిస్తూ ఆరోగ్యంతో పాటు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని పొందుతున్నారు.

ముఖం చాటేస్తున్న అద్విక ఏజెంట్లు

లబ్ధి పొందిన మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు అయిష్టత

ఈనాడు, అమరావతి

అద్విక ట్రేడింగ్ కేసులో మింగిన సొమ్మును తిరిగి రాబట్టేందుకు పోలీసులు ఇస్తున్న నోటీసులకు ఏజెంట్లు ముఖం చాటేస్తున్నారు. అయాచితంగా లబ్ధి పొందిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపించడం లేదు. తమ ముందు హాజరై వివరణ ఇవ్వాలన్న పోలీసుల తాఖీదులను పట్టించుకోవడం లేదు. తమకు కొంత సమయం కావాలని కొందరు కోరుతున్నారు. తాజాగా సోమవారం పోలీసుల ఎదుట హాజరుకావాల్సిన ఏజెంట్లు సుధాకర్, కల్యాణ్‌చక్రవర్తి, రాజేంద్రప్రసాద్‌లు డుమ్మా కొట్టారు. అదనంగా పొందిన రూ.3కోట్ల సొమ్మును తిరిగి చెల్లించేందుకు అంగీకరించని ఒంగోలుకు చెందిన ఏజెంట్ సురేష్‌ను పోలీసులు గత వారం అరెస్టు చేశారు. మొత్తం 62 మంది ఏజెంట్లలో 32 మంది ఎక్కువ ప్రయోజనం పొందారు. రూ.54 కోట్లు పెట్టుబడికి రూ. 105 కోట్లు మేర ప్రయోజనం పొందారు. రూ.49కోట్లు ఎక్కువగా దక్కించుకున్నారు. వీరందరికీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. గడువు దాటిన తర్వాత కూడా స్పందించకపోతే అరెస్టు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

రోగమా.. రాత్రిపూట రాకుమా..!

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో పరిస్థితి దయనీయం

ఈనాడు, అమరావతి

లాం గ్రామానికి చెందిన ఓ రైతు ఆదివారం సాయంత్రం పాముకాటుకు గురయ్యారు. చికిత్స కోసం ఆఘమేఘాలపై గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. పరీక్షించిన సిబ్బంది ఇక్కడికెందుకొచ్చారు..ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాల్సింది కదా.. అంటూ ఉచిత సలహా ఇచ్చారు. తమకు ఆర్థిక స్తోమత లేదని రైతు కుటుంబం చెప్పడంతో అత్యవసర వార్డులో పడక కేటాయించి చికిత్స ప్రారంభించారు. అయితే, అర్ధరాత్రి వరకు పట్టించుకున్న నాథుడే లేకపోవడంతో బోరుమనడం బాధితుల వంతైంది.

పదిరోజుల క్రితం..పల్నాడు జిల్లాకు చెందిన ఓ మహిళ రాత్రి వేళ పాయిజన్ తీసుకోవడంతో గుంటూరు జీజీహెచ్‌కే తీసుకొచ్చారు. అత్యవసర విభాగంలో చికిత్స కోసం నిరీక్షించగా, వైద్యులు పట్టించుకున్న దాఖలా లేదు. సిబ్బందిని అభ్యర్థించగా, వారు వైద్యులను తీసుకొస్తామంటూ వెళ్లి ఎంతకూ తిరిగి రాలేదు. గోడలపై ఉన్న అధికారుల నంబర్లకు ఫోన్ చేసినా స్పందన శూన్యం. మరోదారి లేక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లిపోయారు. ఇవి మచ్చుకు మాత్రమే.. ఇలా చెప్పుకుంటూపోతే అనే ఘటనలు ఉన్నాయి.

జీజీహెచ్‌లో రాత్రివేళ ఇలా వైద్యం కోసం రోగులు నిరీక్షించడం పరిపాటే..!

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల..ఆరు జిల్లాలకు వైద్య ప్రదాయిని. నిత్యం 5 వేల మంది రోగులు చికిత్స పొందే ఇక్కడ, 1,500 మందికి పైగా ఇన్‌పేషంట్లే ఉంటారంటే అతిశయోక్తి కాదు. అలాంటి జీజీహెచ్‌లో కొందరు వైద్యులు, కిందిస్థాయి సిబ్బంది నిర్వాకంతో బాధితులు అవస్థ పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రధానంగా రాత్రి 7 గంటల తర్వాత నుంచీ ఇక్కడ వైద్యసేవలు సన్నగిల్లుతుండడం గమనార్హం. వారాంతాల్లో మరింత దయనీయమవుతోంది. ప్రమాద కేసుల్లో వచ్చే రోగుల పరంగా కొంతమేర చొరవ చూపుతున్న యంత్రాంగం..పాయిజన్, పాముకాటు వంటి అత్యవసర కేసుల్లో మాత్రం పూర్తిస్థాయి నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండడం గమనార్హం.

పర్యవేక్షణ కరవు

ఐదుగురు ఆర్‌ఎంఓలు ఉన్న ఈ వైద్యాలయంలో రాత్రిపూట పర్యవేక్షణ నిత్యం గగనమవుతోంది. రోగులు ఏదైనా ఇబ్బంది చెప్పుకోవాలన్నా వీలుకావడం లేదు. రోజూ మూడు షిఫ్టుల్లో ఐదుగురు ఆర్‌ఎంఓలను వినియోగిస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు యోచన చేసినా..కార్యరూపం దాల్చలేదు. మరుసటి రోజు పొద్దున వరకు జీజీహెచ్‌లో ఏం జరుగుతోందో అర్థం కాని పరిస్థితి. పీజీల మీదే బాధ్యతలు వదిలి అనేక మంది వైద్యులు రాత్రి విధులకు డుమ్మా కొడుతున్న ఉదంతాలు కోకొల్లలు. ఈ విషయమై జీజీహెచ్ సూపరింటెండెంట్ యశస్వి రమణతో 'ఈనాడు' మాట్లాడగా.. రోగులకు ఇబ్బంది తలెత్తితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. రాత్రిపూట వైద్య సేవలు మరింత పక్కాగా అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

తెనాలి జిలేబి.. ఆ రుచే వేరోయి..!

కాకినాడ 'కాజా', ఆత్రేయపురం 'పూత రేకులు' మాడుగుల 'హల్వా', నెల్లూరు 'మలై కాజా' మాదిరిగా తెనాలి 'జిలేబి' ప్రసిద్ధి కెక్కింది. 1960లో తెనాలిలో బెల్లం జిలేబి తయారీ మొదలుకాగా దాని రుచి క్రమంగా విశ్వవ్యాప్తమైంది. తొలి రోజుల్లో నల్ల బెల్లంతో తయారు కాగా అటుపై రంగు బెల్లం కూడా రంగంలోకి దిగింది. ఇక్కడి నుంచి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలు, విదేశాలకు సైతం వెళ్తుంది. నూనె బదులు నెయ్యితో చేసిన జిలేబి, బెల్లం పాకం బదులు తేనెలో ముంచే జిలేబి, పన్నీరు, కాజు జిలేబీలు ఇలా పలు రుచులు తయారవుతున్నాయి. అయితే వీటిని ప్రత్యేకంగా ఆర్డర్ ఇస్తేనే సిద్ధం చేస్తారు. సాధారణంగా అందరూ ఇష్టపడే బెల్లం జిలేబి మాత్రం నిత్యం అందుబాటులో ఉంటుంది. మొత్తం మీద ఆంధ్రా ప్యారిస్, కళల కాణాచిగా ప్రత్యేక గుర్తింపు ఉన్న తెనాలికి జిలేబి విషయంలోనూ అదే తీరు కొనసాగుతోంది. సామాజిక మాధ్యమాల ప్రచారంతో తెనాలి జిలేబి అందరికీ చేరువవుతోంది. డిమాండ్ పెరిగిన నేపథ్యంలో తెనాలిలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థాన పక్క రోడ్డులో వరుసగా దుకాణాలు వెలిశాయి. దీంతో ఆ మార్గాన్ని 'జిలేబి కొట్ల బజారు'గా పిలవడం ప్రారంభించారు. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

22న జిల్లా యువజనోత్సవాలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు గుంటూరు బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 22న ఉదయం 9 గంటలకు జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు సెట్ప్ సీఈవో టి.వి.విజయలక్ష్మి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2025, అక్టోబరు ఒకటో తేదీ నాటికి వయసు 15 నుంచి 29 సంవత్సరాల మధ్య యువతీ, యువకులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. జానపద నృత్యం, జానపద గీతాలు, కథా రచన, కవిత్వం, చిత్రలేఖనం, ప్రసంగం, విజ్ఞానం- సాంకేతికత ప్రాజెక్టుల విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఆయా పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన కళాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామన్నారు. ఆసక్తి గల యువత ఈనెల 21వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు https:tinyyurl.com/dyfguntur2025 ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 0863-2234176, 9177808355 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఉచిత శిక్షణ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యే జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా బీసీ స్టడీ సర్కిల్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ కె.మయూరి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను గుంటూరు రాజాగారితోటలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఈనెల 25 లోపు అందజేయాలన్నారు. డిసెంబరు 5న రాష్ట్ర వ్యాప్తంగా ఆయా కేంద్రాల్లో సివిల్ సర్వీసెస్ సిలబస్ ఆధారంగా ఆబ్జెక్టివ్ ప్రశ్నల విధానంలో ప్రాథమిక పరీక్ష జరగనుందన్నారు. ఈ పరీక్షలో మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికపై అభ్యర్థులను ఎంపిక చేసి.. వారికి విజయవాడ శివారు గొల్లపూడిలోని బీసీ భవన్‌లో ఉచిత శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్, భోజన వసతి సౌకర్యాలు అందజేస్తారని వివరించారు. పూర్తి వివరాలకు 0863-2358071 నంబరులో సంప్రదించాలని సూచించారు.

చెత్తకుండీల్లో వేయొద్దు.. ఊయలలో వదిలిపెట్టండి..

నగరపాలకసంస్థ(గుంటూరు), జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: అనివార్య కారణాలతో పుట్టిన శిశువులను ఎవరైనా వద్దు అనుకున్నప్పుడు చెత్తకుండీలు, వీధుల్లో వదలకుండా మహిళా, శిశుసంక్షేమ శాఖ రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఊయలలో వదిలిపెట్టవచ్చని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారిణి టి.దుర్గాభవాని తెలిపారు. సోమవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్‌హెల్ప్‌లైన్(1098), ఆర్పీఎఫ్, జీఆర్పీ విభాగాల ఆధ్వర్యంలో 'బాలల వారోత్సవాలు, దత్తతపై అవగాహన మాసోత్సవం' సందర్భంగా రైల్వేస్టేషన్‌లో వినూత్న కార్యక్రమం ప్రారంభించారు. ఊయలను ఏర్పాటు చేశారు. ఊయలలో వదిలి వెళ్లిన చిన్నారులను ప్రభుత్వ పద్ధతిలో కావాలనుకునే కుటుంబాలకు దత్తత ఇచ్చి వారికి ఉజ్వల భవిష్యత్తు అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ రైల్వే పోలీస్(జీఆర్పీ) ఎస్ఐ జ్యోతి, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్పీఎఫ్) ఏఎస్ఐ వై.నాగేశ్వరరావు, టికెట్ కలెక్టర్లు, చైల్డ్ హెల్ప్ లైన్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఊయల వద్ద చైల్డ్ హెల్ప్‌లైన్, బాలల పరిరక్షణ విభాగం సభ్యులు, జీఆర్పీ సిబ్బంది

కుళ్లిన మొక్కలు.. కలలు ముక్కలు

ఆరుగాలం శ్రమించి.. కోటి కలలతో సాగు చేసిన పంటను కూలీలను పెట్టిమరీ తొలగించాల్సిన దుస్థితి ఎదురైతే ఆ రైతు మనసు పడే వేదనకు అంతుండదు. మొంథా తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు పెదనందిపాడు పరిధిలోని నాగులపాడులో పత్తి పైరు తీవ్రంగా దెబ్బతింది. నీరు నిలిచి పంట కుళ్లి కళావిహీనంగా తయారు కావడం, దట్టంగా కలుపు పెరగడంతో రైతులు ఆశలు వదులుకుని పైరును పీకేస్తున్నారు. నాగులపాడులో ఈ తరహాలో సుమారు 50 ఎకరాల పంటను తొలగించారు. రూ.వేలల్లో పెట్టుబడి పెట్టి సాగు చేసిన పత్తి పైరు మధ్యలోనే పీకి వేయాల్సి వచ్చిందని, సాగు కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం కనపడడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకుని తగిన నష్టపరిహారం ఇవ్వాలని వారు కోరుతున్నారు. 'ఎకరాకు రూ. 45 వేలు పెట్టుబడి పెట్టి ఏడెకరాల్లో సాగు చేసిన పత్తి పైరు దెబ్బ తినడంతో ఆశలు వదులుకుని పీకి వేయించాను. అపార నష్టం కలిగింది. శనగ పైరు వేసేందుకు రాయితీపై విత్తనాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి.' అని నాగులపాడుకు చెందిన రైతు కమ్మ సురేష్ వాపోయారు. **-న్యూస్‌టుడే, పెదనందిపాడు**

మత్తు వ్యతిరేక పోరాటానికి సంకల్పం

వివరాలు తెలుపుతున్న ఎస్పీ వకుల్‌జిందాల్

గుంటూరు నేరవార్తలు: గంజాయి, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లాలో 'సంకల్పం' అనే కార్యక్రమాన్ని ఈనెల 18న ప్రారంభించనున్నట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో యువత, విద్యార్థులు అధికంగా వీటి ప్రభావానికి గురవుతున్నారన్నారు. వారిని మత్తుపదార్థాల బారిన పడకుండా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విద్యాసంస్థల్లో ఈగల్ కమిటీలు నియమించనున్నట్లు చెప్పారు. యువత, విద్యార్థులపై ఆ కమిటీ సభ్యులు నిఘా పెడతారని తెలిపారు. మత్తుకు అలవాటు పడుతున్నట్లు గుర్తిస్తే..వారిని డీఎడిక్షన్ కేంద్రాలకు పంపిస్తామన్నారు. డీఎస్పీ అజీజ్, సీఐ వెంకటప్రసాద్ ఉన్నారు.

విశాఖపట్నం-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు

విజయవాడ, న్యూస్‌టుడే: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విశాఖపట్నం-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు నంబరు 08539/08540 ప్రత్యేక రైలు ఈ నెల 18వ తేదీ నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం, తిరుగు ప్రయాణంలో ఈ నెల 19వ తేదీ నుంచి జనవరి 21 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని పేర్కొన్నారు. దువ్వాడ, సామర్లకోట, రాజమహేంద్రవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, త్రిప్పూర్, త్రిసూర్, ఎర్నాకుళం, కొట్టాయం స్టేషన్లలో ఆగుతుంది.

నిధులిస్తేనే జలసిరులు

ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్రతిపాదనలు

ఈనాడు–అమరావతి

సాగుభూములను సస్యశామలం చేసే ఎత్తిపోతల పథకాలు నిర్వహణ లేక పడకేశాయి. వైకాపా ఐదేళ్ల పాలనలో కనీస నిర్వహణకు నిధులు విడుదల చేయకపోవడంతో సింహభాగం పథకాలు మూలనపడ్డాయి. లక్షల ఎకరాలకు సాగునీటి ఇబ్బందులు తలెత్తాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఐడీసీ)ఆయకట్టుదారులు పథకాలు బాగుచేయాలని పలుమార్లు విన్నవించినా వైకాపా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. చిన్న మరమ్మతు కూడా చేయకపోవడంతో ఎక్కడికక్కడ పథకాలు ఆగిపోయాయి. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసిన అధికారులు మరమ్మతులకు ప్రతిపాదనలు తయారుచేశారు.

చింతలపూడి ఎత్తిపోతల పథకం

ఎత్తిపోతల పథకాలు రైతు కమిటీల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. చిన్న చిన్న మరమ్మతులు కమిటీలు చేసుకుంటుండగా పెద్ద ఖర్చుతో కూడుకున్న పనులు అవసరమైనప్పుడు ప్రభుత్వం వైపు చూస్తున్నారు.

అంచనాలు సిద్ధం..

దీనిని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం మరమ్మతు చేసి వదిలేయకుండా ఐదేళ్లపాటు నిర్వహణ కూడా ఏజెన్సీలు చేపట్టేలా చూడాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలకు ప్రత్యేకంగా త్రీఫేజ్ లైన్లు వేసి విద్యుత్తు సరఫరా చేయడంతోపాటు బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తోంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో సాగర్, డెల్టా కాలువలు ప్రవహించని ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు అందిస్తున్నారు. ఈభూముల్లో రైతులు రూ.వందల కోట్ల విలువైన వాణిజ్య, ఉద్యాన పంటలు పండిస్తున్నారు. ఎంతో కీలకమైన పథకాల మరమ్మతులకు అధికారులు అంచనాలు సిద్ధం చేశారు. రబీ సీజన్‌లో నీటి అవసరాల దృష్ట్యా మూడు జిల్లాల పరిధిలో ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే నిధులు విడుదలయ్యే అవకాశం ఉందని ఏపీఎస్ఐడీసీ కార్యనిర్వాహక ఇంజినీరు భాగ్యలక్ష్మి తెలిపారు. నిధులు విడుదలైన వెంటనే యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మూడు జిల్లాల పరిధిలో ఎత్తిపోతల పథకాల వివరాలు ఇలా....

జిల్లా	మొత్తం పథకాలు	ఆయకట్టు (ఎకరాల్లో)	మరమ్మతుకు గురైనవి	నీరందని విస్తీర్ణం	అంచనా వ్యయం (రూ.కోట్లలో)
గుంటూరు	47	59,336	26	37,963	20.43
పల్నాడు	155	1,50,067	129	1,44,201	122.38
బాపట్ల	94	1,07,636	65	82,841	106.58

ఈ మట్టి దోపిడీకి అంతేది..!

లచ్చన్నగుడిపూడిలో అక్రమ తవ్వకాలు

వైకాపా సానుభూతిపరుడి నిర్వాకం

తాడికొండ, న్యూస్‌టుడే

టిప్పర్లు బయటకు వెళ్లకుండా కారు అడ్డుపెట్టిన స్థానికులు

వైకాపా హయాంలో ఆ పార్టీ నాయకులు తాడికొండ మండలంలో విచ్చలవిడిగా మట్టి అమ్ముకుని జేబులు నింపుకొన్నారు. ప్రభుత్వం మారినా వారి దాహం తీరడం లేదు. వైకాపా నాయకులకు సన్నిహితుడైన గుంటూరుకు చెందిన ఓ వ్యక్తి తాడికొండ మండలం లచ్చన్నగుడిపూడిలో 5.49 సెంట్ల భూమిలో మైనింగ్ చేసేందుకు 2019లో అనుమతులు తీసుకున్నాడు. అప్పట్లో పరిమితికి మించి 50 అడుగులకు పైగా మట్టిని తవ్వి తరలించి.. ప్రభుత్వానికి సీనరేజ్ ఎగ్గొట్టి రూ.కోట్లలో భూగర్భ గనులశాఖ ఆదాయానికి గండి కొట్టాడు. ఇప్పుడు మళ్లీ అదే రీతిన మట్టి తవ్వకాలు చేపట్టి లారీలతో తరలిస్తుండగా గమనించిన గ్రామస్థులు అడ్డుకున్నారు. మట్టి లోడుతో ఉన్న టిప్పర్లు బయటకు వెళ్లకుండా ఓ కారును అడ్డుపెట్టారు. అనంతరం రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హనుమంతరావు సిబ్బందితో మైనింగ్ జరుపుతున్న ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కాగా, తవ్వకాలు చేసిన ప్రాంతం చుట్టూ పంట పొలాలు ఉన్నాయి. క్వారీ లోయను తలపిస్తుండటంతో పక్కన పొలాల్లో పని చేసేందుకు వ్యవసాయ కూలీలు భయభ్రాంతులకు గురవుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉండగా పలుమార్లు గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఇప్పుడు అదే వ్యక్తి మళ్లీ అక్రమాలకు తెరలేపారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై తహసీల్దార్ మెహర్‌కుమార్ మాట్లాడుతూ.. లచ్చన్నగుడిపూడిలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని వచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి అడ్డుకుని ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు. క్వారీ నిర్వాహకులు అనుమతులు ఉన్నాయని చెబుతున్నారని, విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

భారీ యంత్రాలతో తవ్వకాలు

K. C. REDDY INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Jangamguntlapalem Village, Medikonduru Mandal, Guntur District - 522 438.
(APPROVED BY PCI - NEW DELHI, AFFILIATED TO ACHARYA NAGARJUNA UNIVERSITY - GUNTUR)
INVITE APPLICATIONS FOR THE FOLLOWING POSITIONS
Teaching: Professors, Associate Professors and Assistant Professors Department (Pharmaceutical Quality Assurance, Pharmaceutics, Pharmacology, Pharm - D and Pharmacy Practices)
Non Teaching: Admin Officers, Librarian, Accountant, Computer Operator, PD, Lab Technicians, Lady Wardens
Interested candidates are requested to send their resume along with copies of Certificates and a passport size photo, Aadhar, PAN card to following mail id on or before 22-11-2025.
Email ID:kcrp.principal2007@gmail.com
Secretary and Correspondent
Selected Candidates will be informed

రహదారుల పనులు రయ్.. రయ్..

నెక్కల్లు వద్ద జోన్-5లో రోడ్డు నిర్మాణం

లారీల్లో చేరుకున్న భారీ పైపులు

అమరావతిలో ఎల్అండ్‌టీ లేఔట్‌లో గుత్తేదారు సంస్థలు రహదారుల నిర్మాణ పనులు చేపట్టారు. రాజధానిలో ప్రస్తుతం జోన్ 1, జోన్ 4, 5లో భూగర్భ డ్రైనేజ్, తాగునీరు, విద్యుత్తు, టెలిఫోన్ లైన్ల ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్నాయి. మరో వైపు ట్రంక్ రోడ్ల నిర్మాణానికి భారీగా గ్రావెల్ తరలిస్తున్నారు. ఎన్-16 రోడ్డు నిర్మాణ పనుల కోసం భారీగా పైపులు చేరుతున్నాయి. -న్యూస్‌టుడే, తుళ్లూరు

చెవిరెడ్డి, వెంకటేష్‌నాయుడు బెయిల్ పిటిషన్ల విచారణ వాయిదా

ఈనాడు, అమరావతి: మద్యం కుంభకోణం కేసులో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ నాయుడు బెయిల్ పిటిషన్లపై విచారణ ఏసీబీ కోర్టులో వాయిదా పడింది. ఈ పిటిషన్లు సోమవారం విచారణకు వచ్చాయి. తదుపరి వాదనల నిమిత్తం మంగళవారానికి వాయిదా వేశారు. ఈ కేసులో బాలాజీకుమార్ యాదవ్, నవీన్ కృష్ణలు సోమవారం బెయిల్ పిటిషన్లు వేశారు. సాంకేతిక కారణాలతో వీటిని కోర్టు తిరస్కరించింది.

APSRTC
SHORT TENDER NOTICE

Tenders are invited through ON-LINE "www.tender.apeprocurement.gov.in" for 1. Renovation of Inspection pit at Bus Depot Nidadavolu, in East Godavari District. 2. Renovation of Inspection pit at Bus Depot Ramachandrapuram, in Dr. BRA Konaseema District. 3. Retrofitting of the Toilets in Bus Station at Tanuku, West Godavari District. [illegible]

NIT No. 20/CE/APSRTC/2025-26, Dt. 17.11.2025 — Chief Civil Engineer, APSRTC, Vijayawada

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024, E-Mail : iob1178@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

[illegible]

NPA తేది: 31.03.2025	డిమాండ్ నోటీసు తేది : 22.05.2025
డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : రూ.1,54,81,467.67/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఖర్చులు	
స్వాధీన నోటీసు తేది: 26.08.2025	స్వాధీన నోటీసు పేపరు ప్రచురణ తేది: 27.08.2025
స్వాధీన నోటీసు నందు పేర్కొన్న బకాయి : రూ.1,54,81,467.67/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఖర్చులు	
స్థిరాస్తి వివరములు: [illegible]	
రిజర్వుడు ధర: రూ.2,10,48,000/-	ధరావత్తు ధర: రూ.21,04,800/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-
* రూ.50.00 లక్షలు మరియు అంతకంటే ఎక్కువ విలువైతే విజయవంతమైన బిడ్డర్ @ 1% టీడీఎస్ [illegible]	
వేలం తేది మరియు సమయము: తేది.19-12-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https://baanknet.com [illegible]	
[illegible]	
బ్యాంకుకు తెలిసినటువంటి ఇతర ఏవైనా భారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు	
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయము : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది: 18-11-2025 నుండి	
ఆన్‌లైన్ ద్వారా ధరావత్తు జమచేయుటకు [illegible]	
ఆన్‌లైన్ ద్వారా ధరావత్తు కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది: 19-12-2025, ఉ॥ 01.00 గం॥ల వరకు	

[illegible]

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : https://baanknet.com/eauction-psb/bidder-registration లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in/e-Auctions.aspx మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024, మొబైల్ నెం.: 8925951178 & E-Mail : iob1178@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్: M/s. Bank Asset Auction Network (BAANKNET), రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.baanknet @psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 17-11-2025, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

అత్యాశ కొంపముంచింది

- సోదరుడితో కలిసి ఉద్యోగం చేసే సంస్థకే రూ.87 లక్షలకు టోకరా
- చివరకు పట్టుబడిన నిందితులు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే

స్వాధీనం చేసుకున్న నగదుతో రైల్వే డీఎస్పీ రత్నరాజు, జీఆర్పీ సీఐ రమణ, ఆర్పీఎఫ్ సీఐ అలీ తదితరులు

పెద్ద మొత్తంలో సొమ్ము చోరీచేసి అప్పులు తీర్చేసి త్వరగా సెటిలై పోదామని భావించిన ఓ వ్యక్తి.. సోదరుడితో కలిసి పనిచేస్తున్న సొంత సంస్థ సొమ్మునే చోరీ చేశాడు. చివరకు అన్నదమ్ములిద్దరూ అడ్డంగా దొరికిపోయి కటకటాల పాలయ్యారు. ఈ కేసు వివరాలను సోమవారం విజయవాడలో రైల్వే డీఎస్పీ రత్నరాజు, జీఆర్పీ సీఐ జేవీ రమణ వెల్లడించారు. ప్రకాశం జిల్లా మద్దిపూడి మండలం దుగ్గిరెడ్డిపాలెంకు చెందిన బూదల లలిత్‌బాబు (ఏ2).. విజయనగరం జిల్లా కర్లాంలోని ఓ పౌల్ట్రీఫామ్స్‌లో హెచ్ఆర్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ కంపెనీ కేంద్ర కార్యాలయం గుంటూరులో ఉంది. అతని సోదరుడు బూదల అశోక్‌కుమార్ (ఏ1) హైదరాబాద్‌లో ఉంటూ.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. తరచూ వ్యాపారం నిమిత్తం ఉత్తరాది రాష్ట్రాలకు వెళుతుంటాడు. కర్లాం బ్రాంచి నుంచి గుంటూరులోని కేంద్ర కార్యాలయానికి నగదు తెచ్చేందుకు గత నెల 30న.. గుంటూరు నుంచి బెజవాడ నాగరాజు అనే ఉద్యోగి బయలుదేరారు. పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లే విషయాన్ని లలిత్‌బాబు.. తన సోదరుడు అశోక్‌కుమార్‌కు చెప్పాడు. ఇద్దరూ కలిసి ఆ డబ్బును ఉద్యోగి నుంచి కొట్టేసేందుకు ప్రణాళిక వేశారు. గుంటూరు నుంచి కర్లాం వెళ్లిన నాగరాజు.. అక్కడ బ్రాంచి కార్యాలయంలో రూ.87 లక్షలు తీసుకుని బ్యాగులో పెట్టుకుని అక్టోబరు 31న విశాఖపట్నం చేరుకున్నాడు. అక్కడ రాయగడ ఎక్స్‌ప్రెస్‌లో నాగరాజు బి1 బోగీ ఎక్కాడు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం నాగరాజుతో కలిసి రైల్లో వెళ్లేలా సోదరులు పథకాన్ని రూపొందించారు. అతనితో పాటు అశోక్‌కుమార్ ఆ బోగీ ఎక్కాడు. డబ్బు బ్యాగును నాగరాజు తన బెర్తు కింద పెట్టుకుని నిద్రపోయాడు. తెల్లవారుజామున 3.10 గంటలకు మెలకువ వచ్చి చూసేసరికి బ్యాగు కనిపించలేదు. రైలు విజయవాడ స్టేషన్ దాటిపోయింది. గుంటూరులో దిగిన తర్వాత విజయవాడ రైల్వేస్టేషన్‌కు వచ్చి జీఆర్పీ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సీసీ కెమెరాల పరిశీలన

రంగంలోకి దిగిన జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు.. ఆర్పీఎఫ్ కమాండ్ కంట్రోల్‌లోని సీసీ టీవీ కెమెరాల్లోని దృశ్యాలను పరిశీలించారు. ఆ సమయంలో ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపై నుంచి టోపీ, మాస్క్ ధరించి, సిమెంటు రంగు బ్యాగు ఉన్న ఒక వ్యక్తి వెళ్తున్నట్లు గుర్తించారు. ఫిర్యాది ఇచ్చిన సమాచారం ప్రకారం దొంగిలించిన బ్యాగు, అనుమానిత వ్యక్తి తీసుకున్న బ్యాగు ఒకటేనని నిర్ధారించుకున్నారు. స్టేషన్ నుంచి బయటకు వస్తున్న అతని కదలికలను ట్రాక్ చేశారు. విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి వారధికి, అక్కడి నుంచి బస్సులో వెళ్లినట్లు గుర్తించారు. అంతకు మించి ఆధారాలు దొరకలేదు.

కాల్ డేటా విశ్లేషణతో వీడిన చిక్కుముడి

పౌల్ట్రీ సంస్థలో పనిచేసే మొత్తం 400 మంది ఫోన్ నంబర్లను పోలీసులు తీసుకుని వాటి కాల్ డేటా రికార్డులను తెప్పించి విశ్లేషించారు. పది రోజులు దాటినా ఒక్క ఆధారమూ దొరకలేదు. చివరకు లలిత్‌బాబుపై దృష్టి సారించారు. గత ఆరు నెలల కాలంలో అతను ఉపయోగించే మూడు సిమ్‌ల తాలూకూ కాల్ డేటాను తీసుకుని విశ్లేషించగా.. ఓ నంబరుకు ఆగస్టు 19, అక్టోబరు 4న మాట్లాడినట్లు గుర్తించారు. దీనిపై ఆరా తీయగా అది అతని సోదరుడు అశోక్‌కుమార్‌కు చెందిన నంబరుగా గుర్తించారు. అతను మొత్తం రెండు నంబర్లు వాడుతున్నట్లు తేలింది. టెలికామ్ సంస్థ సర్వర్‌లో పరిశీలించగా అతని పేరున మరో మూడు సిమ్‌లు ఉన్నట్లు గుర్తించారు. మధ్యప్రదేశ్‌లో తీసుకున్న సిమ్‌తో డేటా రీఛార్జి చేసుకుని ఉపయోగిస్తున్నాడు. సాధారణ కాల్స్ కాకుండా పూర్తిగా సిగ్నల్ యాప్ ద్వారా సోదరులు ఇద్దరూ మాట్లాడుకున్నట్లు గుర్తించారు.

అప్పులు తీర్చేసి.. ఈఎంఐలు కట్టేసి..

ఆధారాలు దొరకడంతో లలిత్‌బాబు, అశోక్‌కుమార్‌లను పోలీసులు ఈ నెల 15న అరెస్టు చేశారు. రైలులో నాగరాజు నుంచి దొంగిలించిన రూ.87 లక్షల్లో.. రూ.2.50 లక్షలు ఇద్దరూ ఖర్చు చేశారు. బాకీలు తీర్చి, ఈఎంఐలు కట్టారు. మిగిలిన రూ.84.50 లక్షల సొమ్మును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

జీతాల చెల్లింపుల్లో మాజీ వీసీ అనుచరులకే అగ్రతాంబూలం..?

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కొందరు అధికారులు, అతిథి అధ్యాపకులు మాజీ వీసీకి వంతపాడుతున్నారు. ఆయనకు మద్దతు పలికిన వారికే ముందుగా జీతాలు చెల్లిస్తున్నట్లు తెలిసింది. గత కొన్నేళ్లుగా వర్సిటీలో బోధన, బోధనేతర సిబ్బందికి, అతిథి అధ్యాపకులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదు. ఒకవేళ చెల్లించినా.. 90 శాతం మాత్రమే ఇస్తున్నారు. అతిథి అధ్యాపకులకైతే నెల మధ్యలో చెల్లిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇందులోనూ మాజీ వీసీకి అనుకూలంగా వ్యవహరించిన వారికే ముందుగా జీతాలు ఇస్తున్నట్లు సమాచారం. ఫైనాన్స్ విభాగం నుంచి నెల నెలా క్లర్క్ జీతాల చెక్‌ను బ్యాంకులో జమచేస్తారు. ఈ నెల 8న క్లర్క్ నుంచి ఓ అతిథి అధ్యాపకుడు చెక్ తీసుకెళ్లి ఆయనకు కావాల్సిన 30 మందికి ఈ నెల 13న జీతాలు వచ్చేలా వ్యవహరించినట్లు తెలిసింది. దీంతో మిగిలిన అతిథి అధ్యాపకులు మాకు ఎందుకు జీతాలు పడలేదని ఆరా తీశారు. బ్యాంకుకు వెళ్లి జాబితా పరిశీలించగా.. ఆయన టిక్ గుర్తు పెట్టిన వాళ్లకే జీతాలు వేసినట్లు గుర్తించారు. దీనిపై భగ్గుమన్న ఇతర అతిథి అధ్యాపకులు బ్యాంకు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ అతిథి అధ్యాపకుడు వచ్చి నేను నాయకుడిని.. నేను చెప్పిన వాళ్లకు జీతాలు వేయాలని కోరడంతో అలా చేశామని బ్యాంకు సిబ్బంది జీతాలు పడని అధ్యాపకులకు చెప్పారు. దీంతో అతిథి అధ్యాపకులు రిజిస్ట్రార్ సింహాచలాన్ని కలిసి అభ్యంతరం తెలిపారు. దీనిపై రిజిస్ట్రార్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. బ్యాంకులో డబ్బులు తక్కువగా ఉండడంతో కొంత మందికే జీతాలు జమయ్యాయని తెలిసిందన్నారు. ఈ రోజు అందరికీ జీతాలు ఇప్పించామని పేర్కొన్నారు. తొలుత కొంత మందికే ఎందుకు పడ్డాయి అనే విషయంపై విచారణ చేస్తామని తెలిపారు.

టిడ్కో ఇళ్లు వెంటనే పేదలకు అప్పగించండి

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, వేదికపై ముప్పాళ్ల నాగేశ్వరరావు, అజయ్‌కుమార్, మాల్యాద్రి, అరుణ్‌కుమార్ తదితరులు

నెహ్రూనగర్(గుంటూరు), న్యూస్‌టుడే: పేదలకు 2014లో చంద్రబాబునాయుడు కట్టించిన టిడ్కో ఇళ్లను సంవత్సరాలుగా లబ్ధిదారులకు అందని పరిస్థితి ఏర్పడిందని..ఇప్పటికైనా కట్టిన ఇళ్లను వెంటనే పేదలకు అందివ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. సోమవారం గుంటూరులోని సీపీఐ కార్యాలయంలో జిల్లా నాయకుల విస్తృత సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఈశ్వరయ్య మాట్లాడుతూ కార్మిక చట్టాల ఉల్లంఘనకు, కార్మికులను ఎక్కువ గంటలు పనిచేయించే వ్యవస్థకు సీపీఐ ఎల్లప్పుడూ వ్యతిరేకమని పేర్కొన్నారు. సీపీఐ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిసెంబరు 26న ఖమ్మంలో జరిగే శతాబ్ది మహాసభకు పార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలు శాస్త్రీయం కాదు.. ఈశ్వరయ్య మీడియాతో మాట్లాడుతూ తిరుపతిలో వెంకటేశ్వర స్వామివారికి గర్భాలయంలో దెబ్బతగిలి రక్తం కారింది, ఆ రక్తం శేషాచలంపై పడటంతో ఎర్రచందనం మొలిచిందన్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలపై శాస్త్రీయ ఆధారాలు లేవన్నారు. ప్రభుత్వాధినేత స్థాయిలో మాట్లాడే వారికి మరింత బాధ్యత అవసరమన్నారు. సమావేశంలో నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, అజయ్‌కుమార్, మాల్యాద్రి, అరుణ్‌కుమార్, చిన్న తిరుపతయ్య, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

తొందరపాటు.. మృత్యుకాటు

లారీని దాటించే క్రమంలో ద్విచక్ర వాహనచోదకుడు మృతి

లారీని దాటేందుకు ప్రయత్నిస్తున్న యాండ్రూస్

లారీ చక్రాల కింద పడిపోయి..

యాండ్రూస్ (పాత చిత్రం)

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని దాటి వేయాలన్న తొందరపాటు ఓ వ్యక్తి నిండు ప్రాణం తీసింది. ఓ కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయేలా చేసింది. లారీ కింద పడి ఓ ద్విచక్రవాహన చోదకుడు మృతి చెందిన హృదయవిదారక సంఘటన ఇది. గుంటూరు జిల్లా మంగళగిరి గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం సోమరాజు ఇల్లింద్రపర్రు గ్రామానికి చెందిన మురాల సుందర యాండ్రూస్ (35) జీవనం కోసం కొంతకాలం క్రితం మంగళగిరిలోని కుప్పురావుకాలనీకి వలస వచ్చారు. ఇద్దరు పిల్లలు, భార్యను పోషించుకునేందుకు 'ర్యాపిడో' బైక్ నడుపుతున్నారు. ప్రతి రోజు దినచర్యలో భాగంగా తన వాహనంపై ఓ వ్యక్తిని మంగళగిరి మండలం నీరుకొండలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వద్ద వదలి తిరిగి మంగళగిరి బయలుదేరారు. ఈ క్రమంలో కురగల్లు వద్ద ముందు వెళ్తున్న ఓ లారీని తప్పించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రోడ్డు అంచున ఉన్న మట్టిలో టైర్ జారి కింద పడిపోయారు. ఆయనపై నుంచి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రెప్పపాటులో జరిగిన ఈ సంఘటన అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. భార్య బిందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని ఎయిమ్స్ వైద్యశాల శవాగారానికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై వెంకట్ తెలిపారు. ❖ ప్రమాద ఘటనకు సంబంధించిన సీసీ పుటేజీ సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేశాయి. తమ కళ్లెదుటే ఓ వ్యక్తి దుర్మరణం చెందితే తమకేమీ పట్టనట్లు కొంత మంది అటుగా వాహనాలపై వెళ్లిపోవడం అందులో రికార్డు అయ్యింది.

బంగారం, నగదు తీసుకుని.. చంపేస్తామని బెదిరిస్తున్నారు..!

కార్యాలయానికి వచ్చిన షేక్ మౌలాబీ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : ప్రేమగా పలకరిస్తూ. .ఇంటికి తీసుకెళ్లి తన వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, నగదు తీసుకొని ఆస్తికూడా రాయాలని లేకపోతే చంపేస్తామని బెదిరించారని శ్రీనివాసరావుపేటకు చెందిన షేక్ మౌలాబీ ఆరోపించారు. నడవలేనిస్థితిలో వృద్ధురాలు స్టాండ్ సహాయంతో సోమవారం పోలీసు కార్యాలయానికి వచ్చిన తీరు అక్కడివారిని కలచివేసింది. డీఎస్పీ అరవింద్ కార్యాలయం నుంచి బయటకు వచ్చి ఫిర్యాదు స్వీకరించారు. తన వద్ద తీసుకున్న బంగారం, నగదు ఇప్పించి వారి బారి నుంచి రక్షణ కల్పించాలంటూ ఆమె వేడుకుంది. విచారించి బాధితురాలికి న్యాయం చేయాలని డీఎస్పీ ఆదేశించారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ మౌలాబీకి ఐదేళ్ల ప్రాయంలో తండ్రి అబ్దుల్లా మరణించారు. తల్లి గాలీబీతో కలిసి జీవిస్తోంది. వివాహం చేసుకోలేదు. చిల్లరకొట్టు పెట్టుకొని తల్లి, కుమార్తె జీవిస్తున్నారు. 2022లో తల్లి గాలీబీ మృతి చెందారు. ఈక్రమంలో తల్లిదండ్రుల ద్వారా మౌలాబీకి 48 గజాల స్థలం వచ్చింది. దీంతోపాటు ఆమె కష్టపడి 14 సవర్ల బంగారు ఆభరణాలు, రూ.13 లక్షల నగదు దాచుకుంది. విషయం తెలుసుకున్న బంధువులు ఒంటరిగా జీవిస్తున్న ఆమెతో ప్రేమగా మాట్లాడుతూ తమ ఇంటికొస్తే బాగా చూసుకుంటామని నమ్మించి తీసుకెళ్లారు. ఆమె వద్ద ఉన్న బంగారం, నగదు భద్రపరుస్తామని తీసుకున్నారు. తర్వాత 48 గజాల స్థలం వారి పేరుతో రాయాలని ఒత్తిడి చేశారు. అందుకు ఆమె ఒప్పుకోకపోవడంతో దౌర్జన్యం చేశారు. దీంతో ఆమె ఆభరణాలు, నగదు తిరిగి ఇవ్వమని అడిగితే రోకలిబండతో కొట్టి చంపేస్తామని బెదిరించారని వాపోయింది. వారికి భయపడి కొద్ది నెలలుగా తెలిసిన వారి ఇళ్లల్లో తలదాచుకుంటున్నానని కన్నీటిపర్యంతమైంది.

సాగర్ జలాశయంలో 300 టీఎంసీల నీరు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జున సాగర్ జలాశయంలో సోమవారం రాత్రి 8 గంటలకు 300.8385 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇది 586.10 అడుగులకు సమానం. శ్రీశైలం నుంచి 14,697 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రధాన జల విద్యుత్తు కేంద్రానికి నీటిని పూర్తిగా నిలిపివేశారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

యస్‌యంఇ లబ్బీపేట బ్రాంచి-63642, మొదటి అంతస్థు, కుశలవ బిల్డింగ్, యంజి రోడ్, లబ్బీపేట, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, యస్‌యంఇ లబ్బీపేట బ్రాంచి-63642, మొదటి అంతస్థు, కుశలవ బిల్డింగ్, యంజి రోడ్, లబ్బీపేట, విజయవాడ-520 008, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన మొత్తము బకాయి **ది.28-08-2025** నాటికి **రూ.7,23,23,447.00 (అక్షరాల ఏడుకోట్ల ఇరవైమూడులక్షల ఇరవైమూడువేల నాలుగువందల నలభైఏడు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ ఋణగ్రహీతలు: **మెస్సర్స్ కిషోర్ కుమార్ ఫైబర్ & జనరల్స్, మేనేజింగ్ పార్టనర్ శ్రీ బోయపాటి** రఘుబాబు, పార్టనర్ శ్రీ యేరువ రమణారెడ్డి, డోర్ నెం: 40-9-87/2, 2వ లైను, సాయి నగర్, బెంజి సర్కిల్, విజయవాడ-520 008, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీ బోయపాటి రఘుబాబు,** తండ్రి: సీతారామయ్య, డోర్ నెం: 60-16/12, యఫ్ నెం: 302, లక్ష్మీనరసింహ ప్రైడ్, యస్‌బిఐ కాలని, సిద్ధార్థ నగర్, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీ యేరువ రమణా రెడ్డి,** తండ్రి: లక్ష్మయ్య, డోర్ నెం: 13-8-18, 7వ లైను, గుంటూరువారితోట, కొత్తపేట, గుంటూరు-522 001, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీ యేరువ రమణా రెడ్డి,** తండ్రి: లక్ష్మయ్య, డోర్ నెం: 17-7-485, అశోక్ నిలయం, 4/4 విద్యానగర్, గుంటూరు-522 002, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. అకౌంట్ నెం: **43016169507-ఐవి-యంయస్‌యంఇ-సిసి-యుయస్‌యుఎయల్** వీరిని కోరుతూ **ది:29-08-2025** వ డిమాండ్ నోటీసు పంపగా మీరు స్వీకరించనందున రెండు దినపత్రికలో అనగా ఈనాడు అమరావతి గుంటూరు జిల్లా, ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ ఎడిషన్ నందు ది:7-9-2025న ప్రచురించడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు/హామీదారులు విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **ది:12-11-2025** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి **భారతీయ స్టేట్ బ్యాంక్, యస్‌యంఇ లబ్బీపేట బ్రాంచి-63642, మొదటి అంతస్థు, కుశలవ బిల్డింగ్, యంజి రోడ్, లబ్బీపేట, విజయవాడ-520 008, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్** యొక్క ఛార్జీకి మొత్తం బకాయి **ది.28-08-2025** నాటికి మొత్తము బకాయి **రూ.7,23,23,447.00 (అక్షరాల ఏడుకోట్ల ఇరవైమూడులక్షల ఇరవైమూడువేల నాలుగువందల నలభైఏడు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతలకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీత/హామీదారులు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్థిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

చరాస్థి వివరములు: స్టాక్స్ మరియు రిసీవ్‌బుల్స్ తనఖా చేయబడినవి

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, గుంటూరు సిటీ, శ్యామలదాసు అగ్రహారం ఏరియా, మునిసిపల్ పాత వార్డు నెం.5, కొత్త వార్డు నెం.8, బ్లాక్ నెం.9, టియస్ నెం.707, మునిసిపల్ అసెస్‌మెంట్ నెం.18667, మునిసిపల్ డోర్ నెం.12-28-30, 30/ఏ లోని 3494 చ॥అ॥ల ఆస్తికి **హద్దులు: తూర్పు:** టియస్ నెం.674/1 రోడ్డు మరియు ప్రహరీ గోడ-9.0 చ॥అ॥లు, **దక్షిణం:** కె వెంకటస్వామి యొక్క ప్రహరీ గోడ-5.0 చ॥అ॥లు, **తిరిగి తూర్పు:** కె వెంకటస్వామి యొక్క ప్రహరీ గోడ-56.9 చ॥అ॥లు, **తిరిగి దక్షిణం:** శ్రీ కె కొండయ్య ప్రహరీ గోడ అక్కడి నుండి 8.0 అ॥ల వరకు శ్రీ బి శ్రీరాములు ఇంటి ప్రహరీ గోడ 22.0 చ॥అ॥లు మరియు 12.0 చ॥అ॥ల వరకు గోడ అక్కడి నుండి 14.0 చ॥అ॥ల వరకు శ్రీ బి శ్రీరాములు గారి ఐటమ్ నెం.2-24.0 చ॥అ॥లు, **పడమర:** ఐటమ్ నెం.2 లోని స్థలం-20 చ॥అ॥లు, **ఉత్తరం:** టియస్ నెం.674/1 మునిసిపల్ గల్లీ మరియు ఈ ఇంటి యొక్క ప్రహరీగోడ-66.0 చ॥అ॥లు. ఈ హద్దుల మధ్యగల విస్తీర్ణం 388.7/9 చ॥గ॥ల స్థలంతోపాటు ఆర్‌సిసి దాబా.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, గుంటూరు సిటీ, శ్యామలదాసు అగ్రహారం ఏరియా, మునిసిపల్ పాత వార్డు నెం.5, కొత్త వార్డు నెం.8, బ్లాక్ నెం.9, టియస్ నెం.674/2, మునిసిపల్ అసెస్‌మెంట్ నెం.18667, మునిసిపల్ డోర్ నెం.12-28-30, 30/ఏ లోని ఐటమ్ నెం.1 యొక్క పడమర వైపుగల విస్తీర్ణం 115 చ॥అ॥లు. **తూర్పు:** టియస్ నెం.707 ఐటమ్ నెం.1-20.0 చ॥అ॥లు, **దక్షిణం:** టియస్ నెం.674/3 లోని శ్రీ బి శ్రీరాములు యొక్క ఇంటి ప్రహరీగోడ-6.0 చ॥అ॥లు, **పడమర:** టియస్ నెం.674/1 లోని మునిసిపల్ కాలువ-20.0 చ॥అ॥లు, **ఉత్తరం:** టియస్ నెం.674/1 మునిసిపల్ గల్లీ గోడ-5.6 చ॥అ॥లు. ఈ హద్దుల మధ్యగల విస్తీర్ణం 12.7/9 చ॥గ॥ల స్థలంతోపాటు స్ట్రక్చర్స్. మొత్తం విస్తీర్ణం 405.5 చ॥గ॥ల స్థలముతోపాటు స్ట్రక్చర్స్ **శ్రీ యేరువ రమణారెడ్డి, తండ్రి: లక్ష్మయ్య** గారికి చెందిన రిజిష్టర్డ్ దాక్యుమెంట్ నెం.7411/2005, తేది:21-05-2005.

తేది : 12-11-2025 **అధీకృత అధికారి**
ప్రదేశం: విజయవాడ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి / వంట బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశంఅంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233

REAL ESTATE

GENERAL

గుంటూరు-సత్తెనపల్లి హైవే, కొత్త 4 లైన్ల ORR ఆనుకొని, నలంద కాలేజి ఎదురు, గేటెడ్ కమ్యూనిటీలో ఇళ్ళ ప్లాట్లు కలవు. 96447 77888, 7036722521.

PLOT FOR SALE

GENERAL

కొలనుకొండ, జయభేరి క్యాపిటల్ సమీపంలో 400 గజాలలో గల 10000+ S.ft. విల్లా అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. Ph: 99662 28370.

PROPERTY FOR SALE

GENERAL

CRDA approved East gated plot sale Vertex Capital namburu, Amaravati 29000/- yard 8978282072 Watsup owner.

JOBS

Wanted Export Company Staff 1. Accountant, 2. Supervisor (10th Pass), 3. Security Guard. Contact: 73864 82800, 99082 14472.

గుంటూరు, నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు Sanskrit (PGT/TGT) టీచర్స్ కావలెను. అనుభవమునుబట్టి మంచి జీతం ఇవ్వబడును. 99085 20110.

మహానాడు మీడియా, గుంటూరు నందు పనిచేయుటకు 'వీడియో ఎడిటింగ్' లో అనుభవం ఉన్నవారు కావలెను. సంప్రదించండి. Ph: 73372 22004.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో మార్కెటింగ్ ఎంప్లాయీస్ కావలెను. జీతం: 10,000 నుండి 15000 + ఇన్‌సెంటివ్స్. ✆: 83282 68208, 70138 73164.

గుంటూరు నారాకోడూరు ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స్ 8 గ. పది వేలు సె. సూపర్‌వైజర్స్ 8 గ. 13 వేలు, ప్రముఖ బట్టలషాపులో సెక్యూరిటీగా 12 గ. 12 వేలు వయస్సు 50 Y. లోపు, 10th. ✆: 8520977729, 8520977759.

గుంటూరులోని ప్రముఖ లిఫ్ట్ కంపెనీ నందు పనిచేయుటకు M(21) ఎంప్లాయిస్ కావలెను. ✆: 99083 10004.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

గుంటూరు జిల్లాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. వయసు 50 సం॥లోపు. ఆకర్షణీయమైన జీతము. 90100 42973, 82478 14976.

FACULTY/ TEACHERS

అనంతపురం టౌన్ రఘుసైనిక్ స్కూల్ నందు High School English & Spoken English అనుభవం కల్గిన టీచర్స్ కావలెను. ✆7981045257

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

ఒకరికి తీవ్ర, ఇద్దరికి స్వల్ప గాయాలు

ఘటనా స్థలం

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అతివేగంగా, అజాగ్రత్తగా వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టింది. పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. ప్రాణ నష్టం లేక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలో సోమవారం సాయంత్రం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు పల్నాడు జిల్లా వినుకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శ్రీశైలం నుంచి గుంటూరు వెళ్తుంది. ఫిరంగిపురం శివారు వద్దకు వచ్చింది. అదే సమయంలో నరసరావుపేటకు చెందిన ఆటో పేరేచర్ల వైపు నుంచి నరసరావుపేట వెళ్తుంది. అతివేగంగా, అజాగ్రత్తగా వెళ్తున్న బస్సు ఒక్కసారిగా ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటో ముందు భాగం బాగా దెబ్బతింది. దాంట్లో మొత్తం అయిదుగురు ప్రయాణికులు ఉన్నారు. ఆటో చోదకుడు ఉయ్యాల వెంకటగోపికి తీవ్ర గాయాలు కాగా.. మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడు వెంకటగోపిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో నరసరావుపేట ప్రాంతీయ ఆసుపత్రి తరలించారు. కాసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్ఐ నవీన్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి వాహనాలను క్రమబద్ధీకరించారు. అనంతరం పోలీసులు వివరాలు సేకరించారు.

అదనపు జిల్లా జడ్జి సత్యశ్రీ ఆకస్మిక బదిలీ

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: నరసరావుపేటలో అదనపు జిల్లా జడ్జిగా విధులు నిర్వహిస్తున్న నేతి సత్యశ్రీని ఆకస్మికంగా బదిలీ చేస్తూ రాష్ట్ర హైకోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమెను అనంతపురం జిల్లా మూడో అదనపు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు జడ్జిగా నియమించారు. ఈనెల 24 లోపు ఆమె అక్కడ విధుల్లో చేరాలని సూచించారు. సత్యశ్రీ గతంలో గుంటూరు, గురజాలలో అదనపు జిల్లా జడ్జిగా పనిచేశారు. ఇటీవల ఆమెను నరసరావుపేటలో అదనపు జిల్లా జడ్జిగా నియమించగా.. అక్కడ ఏర్పడిన పరిస్థితుల మేరకు హైకోర్టు ఈ బదిలీ ఉత్తర్వులు వెలువరించింది. బాపట్లలో పనిచేస్తున్న ఆరో అదనపు జిల్లా కోర్టు జడ్జిని అక్కడ ఇన్‌ఛార్జిగా నియమించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో / కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 113, రిటైల్ ధర - 140, చికెన్ విత్‌స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228. **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 640 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

తెనాలి

• తెనాలి • పొన్నూరు

సహకార సంఘాల బలోపేతమే లక్ష్యం

జెండా ఆవిష్కరించిన ఛైర్‌పర్సన్ బ్రహ్మయ్య తదితరులు

తక్కెళ్లపాడు(పెదకాకాని), న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల బలోపేతంతో పాటు అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు త్రిసభ్య కమిటీ ఛైర్‌పర్సన్ జాలాది బ్రహ్మయ్య తెలిపారు. సోమవారం తక్కెళ్లపాడులో నిర్వహించిన అఖిల భారత సహకార వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార పరపతి సంఘం జెండాను ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు సదాశివరావు, ఏడుకొండలు, ఏవో రమణకుమార్, ఉప సర్పంచి వేణు, గ్రామస్థులు పాల్గొన్నారు.

యోగా పరీక్షల ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించిన ఎమ్మెస్సీ యోగా, డిప్లొమా యోగా రెగ్యులర్ పరీక్షల ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ సోమవారం విడుదల చేశారు. పీజీ డిప్లొమా రెండో సెమిస్టర్‌లో 81 మంది పరీక్ష రాయగా 75 మంది, ఎమ్మెస్సీ యోగా నాలుగో సెమిస్టర్‌లో పరీక్ష రాసిన 24 మంది ఉత్తీర్ణులయ్యారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 900
అత్యల్పం: 600
సగటు: 700

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

'గత పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారు'

శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో అభివృద్ధి పేరుతో గత వైకాపా పాలకులు అడ్డగోలుగా దోచుకున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మండిపడ్డారు. సోమవారం పట్టణ పరిధి జీబీసీ రహదారిలో సీఆర్‌డీఏ మంజూరు చేసిన రూ.5 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ పరిధిలోని వివిధ వార్డుల్లో సిమెంటు రహదారి నిర్మాణ పనులకు రూ.2 కోట్లు, సిమెంటు మురుగు నీటి కాలువల పనులకు రూ.2.10 కోట్లు, పార్కుల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.90 లక్షల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. గత వైకాపా పాలనలో టిడ్కో గృహాలు లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, వాటిపై విచారణ చేస్తామని తెలిపారు. కమిషనర్ ఎం.రమేష్‌బాబు, డీఈ వెంకయ్య, ఏఈ హసీనా పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు

తెనాలిటౌన్: ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు విజయనగరంలో నిర్వహించిన రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో తెనాలి ఇండోర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్న సాయికిరణ్, నూరుద్దీన్ వెండి పతకాలు)సాధించారని గురువు గోపినాథ్ తెలిపారు. ఇండోర్ స్టేడియంలో సోమవారం విజేతలను అభినందించారు.

రోడ్డు ప్రమాదాలు నివారించేలా..!

- 'బ్లాక్ స్పాట్స్' గుర్తింపునకు అధికారుల క్షేత్ర పర్యటన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వ పరంగా చేయాల్సిన పనులను గుర్తించి ప్రణాళిక రూపొందించడానికి కసరత్తు మొదలైంది. తెనాలి పరిధిలో ఈ మేరకు సోమవారం డీఎస్పీ జనార్ధనరావు, త్రీ టౌన్ సీఐ సాంబశివరావు, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాఘవరావు, రోడ్లు భవనాల శాఖ ఏఈ శివనరసింహారావు, ఎస్సైలు, ఇతర అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించారు. తమకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం గత కొంతకాలంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. కారణాలు విశ్లేషించారు.

తొలి దశలో మూడు చోట్ల

తొలి దశలో మూడు చోట్ల బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించారు. తెనాలి-గుంటూరు ప్రధాన వంతెన ఎక్కే ప్రాంతం, దిగే ప్రాంతాలతో పాటు నాలుగు వరుసల రోడ్డులోని బస్టాండ్ సమీపంలోని కేంద్రాలను నమోదు చేశారు. గుర్తించిన ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్ (తక్కువ ఎత్తులో ఉన్న వేగనిరోధకాలు), బ్లింకర్స్, రోడ్డుకు ఇరువైపులా ఉన్న చివరి ప్రాంతాలను కచ్చితంగా గుర్తించేలా మార్కింగ్స్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తారు. అధికారుల బృందం రూపొందించిన నివేదిక ఉన్నతాధికారులకు, కమిటీ ప్రతినిధులకు చేరిన అనంతరం తదుపరి ఆదేశాలు అనుసరించి సమగ్ర పనులు చేపట్టనున్నారు.

వివరాలు తెలుసుకుంటున్న డీఎస్పీ, ఇతర అధికారులు

వెంటనే ఆక్రమణల తొలగింపు..

బ్లాక్ స్పాట్ ప్రాంతాలతో పాటు రద్దీగా ఉండే రోడ్ల వెంబడి ఆక్రమణల తొలగింపును పురపాలక సంఘ సమన్వయంతో సత్వరం చేపడతామని అధికారులు వివరించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రమే ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేస్తున్న వారిని వెంటనే తొలగించాలని పోలీసులు స్పష్టం చేశారు. అదే విధంగా మద్యం తాగి, పరిమితికి మించి, మైనర్లు వాహనాలు నడపడం, నిబంధనలు పాటించని వారిని క్షేత్ర స్థాయిలో గుర్తించి కేసులు నమోదు చేయడం వంటి పనుల ద్వారా ప్రమాదాలను తగ్గించాలన్నది ప్రణాళిక అని అధికారుల బృందం తెలిపింది.

ఎస్టీయూ నూతన కార్యవర్గం

ప్రమాణ స్వీకారం చేస్తూ...

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మండల ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, పి.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించినట్లు చెప్పారు. అధ్యక్షుడిగా సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శిగా ఆర్‌వీ లక్ష్మయ్య, గౌరవ అధ్యక్షుడిగా నరసింహారావు, ఉపాధ్యక్షుడిగా సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, పలువురు సభ్యులుగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి పట్టణ యడ్లలింగయ్య కాలనీలో నివాస గృహాల సర్వీస్ తీగలు బాగా కిందుగా వేలాడుతున్నాయి. గాలి వస్తే విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. - స్థానికులు, యడ్లలింగయ్య కాలనీ. ✔ సత్వరం సరిచేయిస్తాం. - బి.అశోక్‌కుమార్, విద్యుత్తు విభాగ డీఈ

✤ తెనాలి-విజయవాడ, గుంటూరు మార్గాల్లో రోడ్లపై గుంతలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అందిన ఫిర్యాదు మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించారు. ఆయా మార్గాల్లో మరమ్మతులు చేయించారు. ✤ తెనాలి గంగానమ్మపేట పాత శివాలయం ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ రద్దీ నెలకొంటుందని అందిన ఫిర్యాదు మేరకు పోలీసు ఉన్నతాధికారులు స్పందించారు. పద్ధతిగా సిబ్బందిని ఏర్పాటు చేశారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

? పొన్నూరు పరిధిలోని 29వ వార్డులో కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో రాకపోకలు సాగించడం ఇబ్బందికరంగా ఉంది. - పఠాన్ అఫ్సర్‌ఖాన్, 29వ వార్డు. ✔ కల్వర్టు నిర్మాణ పనులు చేయించే విధంగా చర్యలు తీసుకుంటాం. - షేక్ హసీనా, సహాయ ఇంజినీరు. ? పొన్నూరు పట్టణ పరిధిలోని డీసీసీ కాలనీలో మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకున్నాయి. - పి.నాగలక్ష్మి, డీసీసీ కాలనీ, కె.ఏడుకొండలు, 7వ వార్డు ✔ వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. - పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి

✤ పట్టణ పరిధిలోని 7వ వార్డులో చెత్త పేరుకుందని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికులతో చెత్త తొలగింపజేశారు. ✤ ఇస్లాంపేటలో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

స్పందనకు వందనం

ఎనిమిది కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు

రికార్డు పరిశీలిస్తున్న ఏవో శ్రీనివాసరెడ్డి

కొల్లిపర, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎనిమిది రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విత్తన దుకాణాలు తనిఖీ చేసి మాట్లాడారు. కొల్లిపర, దావులూరు, వల్లభాపురం, పురం, చివలూరు, అత్తోట, పిడపర్రు, మున్నంగి గ్రామాల్లో ధాన్యం కొనుగోలుకు సిబ్బంది సిద్ధంగా ఉంటారని తెలిపారు. రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. జొన్న, మొక్కజొన్న విత్తన కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలని.. బిల్లులు తీసుకోవాలని పేర్కొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ

ప్రాజెక్టుతో విద్యార్థులు

పెదకాకాని, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 7న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రీజనల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో వివా విద్యార్థులు బండి మిత్రశ్రీ, అక్షిత రూపొందించిన ప్రతిభ చూపినట్లు స్కూల్ వైస్ ఛైర్మన్ వాసిరెడ్డి మహదేవ్ పేర్కొన్నారు. విద్యార్థులు తయారు చేసిన 'స్మార్ట్ సెల్ఫ్ క్లీనింగ్ యూరినల్ సిస్టమ్ యూజింగ్ ఫొటో కెటాలసిస్ ఫర్ సస్టైనబుల్ శానిటేషన్' ప్రాజెక్టు ప్రథమస్థానంలో నిలిచి జాతీయస్థాయికి అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, డైరెక్టర్ ఎల్టీ కమాండర్ కేఎస్ రావు, ప్రిన్సిపల్ సరళ విద్యార్థులను అభినందించారు.

సందడిగా కవి సమ్మేళనం

సత్కారం అందుకున్న కవులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: శాఖ గ్రంథాలయంలో సోమవారం విద్యాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర అనే అంశంపై నిర్వహించిన కవి సమ్మేళనం సందడిగా సాగింది. కొప్పరాజు విజయసారథి, మల్లేశ్వరరావు, అప్పారావు, చింతయ్య, సుబ్బారావు తదితరులు కవితలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లక్ష్మణరావు, గ్రంథాలయ అధికారి కె.పూర్ణచంద్రరావు, ఎస్.లావణ్య సుధ, కె.పద్మావతి పాల్గొన్నారు.

ఈఎస్ఐతో కార్మిక కుటుంబాలకు భరోసా

మాట్లాడుతున్న డాక్టర్ అఖిలదాస్

నంబూరు(పెదకాకాని), న్యూస్‌టుడే: కార్మిక కుటుంబాలకు ఈఎస్ఐ అనేక ప్రయోజనాలు, భరోసా అందిస్తుందని పెదకాకాని ఈఎస్ఐ డిస్పెన్సరీ వైద్యురాలు సవలం అఖిలదాస్ తెలిపారు. నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ(వీవీఐటీయూ)లో సోమవారం ఈఎస్ఐపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈఎస్ఐ పథకం కేవలం వైద్య సదుపాయాలు మాత్రమే కాదని.. అంతకుమించి ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. నెలకు రూ.21 వేల లోపు వేతనం పొందే వారందరూ ఈ పథకానికి అర్హులని తెలిపారు. కార్మికులకు ఆరోగ్యం, ప్రమాద సమయంలో ఈఎస్ఐ తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. వీవీఐటీయూ డీన్(ఫైనాన్స్) డాక్టర్ కె.సత్యనారాయణ, పాల్గొన్నారు.

క్రీడాకారులకు బూట్ల పంపిణీ

తెనాలిటౌన్: అంగలకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫెస్ట్‌లో విదేశాల్లో నివసిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయిని సత్యకళ 25 మంది క్రీడాకారులకు రూ.15 వేలు విలువ చేసే బూట్లను బహుమతిగా అందించారు. పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొన్నూరు: ప్రత్యేక అలంకరణలో సహస్రలింగేశ్వరస్వామి

చేబ్రోలు: బాలకోటేశ్వర స్వామి

తెనాలిటౌన్: శ్రీసంగమేశ్వర స్వామి వారు

కొత్తపేట: పూజలు అందుకున్న అమ్మవారు

నేత్రపర్వంగా కార్తిక దీపోత్సవం

పెదకాకాని: దీపాలు వెలిగిస్తున్న భక్తులు

న్యూస్‌టుడే బృందం: కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే దేవస్థానాల్లో కార్తిక దీపోత్సవం కార్యక్రమాలు నేత్రపర్వంగా కొనసాగాయి. పలు ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు.

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మల్లేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాసం చివరి సోమవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది. ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను ఈవో గోగినేని లీలాకుమార్ పర్యవేక్షించారు. వేల సంఖ్యలో వచ్చిన భక్తులకు ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఒక్కరోజు ఆదాయం రూ.9.1 లక్షలు వచ్చినట్లు ఈవో చెప్పారు.

మారీసుపేటలో..

తెనాలి పోలీసులపై చర్యలకు ఆదేశించిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ

చుట్టుగుంట, న్యూస్‌టుడే: మానవ హక్కుల ఉల్లంఘన చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన తెనాలి పోలీసులపై చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) గుంటూరు ఎస్పీని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సమాఖ్య ఛైర్మన్ తమ్మిశెట్టి చక్రవర్తి తెలిపారు. విజయవాడ చుట్టుగుంటలోని రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని.. ఏం చేసినా చెల్లుతుందని, ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తూ బహిరంగంగా నిందితులను కాళ్లతో తొక్కుతూ, అరికాళ్లపై పాశవికంగా లాఠీలతో కొట్టిన తెనాలి పోలీసులపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ మేరకు విచారణ చేసిన జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించి నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోవాలని గుంటూరు ఎస్పీని ఆదేశిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశాల మేరకు ఎస్పీ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

డాక్యుమెంట్లు పోయినవి

(లేటు) షేక్ ఆదం సాహెబ్ గారి భార్య షేక్ ఫాతిమాబి D.No:12-10-11 రజకపేట, నిడుబ్రోలు, పొన్నూరు మండలం వీరికి నిడుబ్రోలు సర్వేనెం: 168/11 సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు నెం.1209/2004 ది:10.11.2025న జిరాక్స్ నిమిత్తం ఆటోలో పొన్నూరు ఐలాండ్ సెంటరుకు వెళ్తుండగా మార్గమధ్యలో పోయినది. దొరికినచో తెలుపగలరు.

సెల్: 96529 27638

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: లైన్ల నిర్వహణ పనుల నిమిత్తం మంగళవారం తెనాలి పట్టణ సుల్తానాబాద్, ఆలపాటి నగర్, సరళానగర్ పరిసరాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ అశోక్‌కుమార్ సోమవారం తెలిపారు.

చెత్త తరలింపునకు ప్రత్యేక వాహనం

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలో గృహాల్లో సేకరించిన చెత్తను తరలించేందుకు ప్రభుత్వం నూతన కంపాక్టర్‌ను పురపాలికకు కేటాయించింది. ఈ వాహనం ద్వారా ఒకేసారి సుమారు 30 మెట్రిక్ టన్నుల చెత్తను తరలించవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ వాహనాన్ని రెండు రోజులు కిందట ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ప్రారంభించినట్లు అధికారులు చెప్పారు. త్వరలోనే వాహనాన్ని అందుబాటులోకి తెచ్చి చెత్తను సేకరిస్తామని కమిషనర్ ఎం.రమేష్‌బాబు తెలిపారు.

ఏఎన్‌యూలో ఫార్మసీ వారోత్సవాలు ప్రారంభం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఏఎన్‌యూలో సోమవారం ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది 'ఫార్మసిస్ట్ యాజ్ ఎడ్యుకేట్స్ ఆఫ్ వ్యాక్సినేషన్' అనే థీమ్‌తో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆచార్య దివ్యతేజోమూర్తి చెప్పారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించామన్నారు. డాక్టర్ మస్తానమ్మ, డాక్టర్ విజయ్‌కిశోర్, డాక్టర్ దివ్య భార్గవి, డాక్టర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ జిల్లా జట్టుకు ఎంపిక

వేజండ్ల(చేబ్రోలు), న్యూస్‌టుడే: వేజండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జిల్లా వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు గౌరేశ్వరీదేవి సోమవారం తెలిపారు. అండర్ 14 బాలికల విభాగంలో నందిని, నాగూర్‌బీ, అన్నం చందన బాలురు విభాగంలో షేక్ రిజ్వాన్ ఎంపికయ్యారని చెప్పారు. ఈ నెల 22 నుంచి 24 వరకు నెల్లూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. వారికి శిక్షణనిస్తున్న పీఈటీలు వెంకటేశ్వరరావు, విజయదుర్గ, రాజ్యలక్ష్మిలను ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

JMJ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)

తెనాలి, ✆:98497 41929

స్థానిక జె.యం.జె. మహిళా కళాశాలలో 2025-2026 సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరం మేనేజ్‌మెంట్ మరియు స్పాట్ అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఆసక్తిగల విద్యార్థినులు ది. 20/11/2025 లోగా సంప్రదించగలరు.

- Secretary & Correspondent

మల్లన్న సేవలో ఎంపీ శివనాథ్

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మల్లేశ్వరస్వామిని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ఆలయ ఈవో గోగినేని లీలాకుమార్ వారికి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఎంపీ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వారిని ఆశీర్వదించారు. ఈవో శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటం అందజేశారు.

ఎంపీ చిన్ని దంపతులకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఈవో గోగినేని లీలాకుమార్

అర్జీల స్వీకరణ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మురుగు కాలువలు, తాగునీటి పైపులైన్లు, ఆటస్థలం నిర్మించాలని, గుంతలకు మరమ్మతులు, స్థలం సర్వే చేయాలని అర్జీదారులు మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడును కోరారు. ఆయన సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని అర్జీలు స్వీకరించారు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో 12 మంది అర్జీలు అందించారు. వారితో ఏవో శ్రీధర్‌బాబు మాట్లాడి సమస్యల పరిష్కారానికి హామీనిచ్చారు. ఐదు అర్జీలను తహసీల్దార్ గోపాలకృష్ణ తన కార్యాలయంలో స్వీకరించారు.

బకాయిలు చెల్లించాలని ధర్నా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: కొలకలూరు పంచాయతీలో అవకతవకలపై అధికారులు వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. గ్రామంలో గతంలో డయేరియా వ్యాప్తి చెందిన సమయంలో భోజనాలు, నీరు సరఫరా చేసినందుకు తమకు రావాల్సిన బిల్లులను పంచాయతీ సిబ్బందే తీసుకుని కొంతే చెల్లించారని, బకాయి అడుగుతుంటే సమాధానం లేదన్నారు. ముందుగానే ఓచర్లపై సంతకాలు చేయించుకుని డబ్బు ఇచ్చేసినట్లు చెబుతున్నారన్నారు. అధికారులు విచారించి బిల్లులు ఇప్పించాలని బాధితులు సుద్దపల్లి నళిని, వెంకట సత్యనారాయణ, పిచ్చయ్య, రమేష్‌బాబు తదితరులు కోరుతున్నారు.

రెండు కిలోల గంజాయి పట్టివేత

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని శివారులోని భ్రమరాంబపురం కాలనీలో ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అక్కడికి చేరుకుని సునీల్ బాషా, కిరణ్‌ను అదుపులోకి తీసుకుని.. 2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చెప్పారు.



(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపండి

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఉండవల్లి కూడలి సమీపంలోని కృష్ణాజిల్లా కాల్వపై స్టీల్ వంతెన నిర్మాణం ఫలితంగా నిర్వాసితులు అవుతున్న కేవలరావు కాలనీలోని కుటుంబాలకు ప్రత్యామ్నాయం చూపాలని సీపీఎం, సీపీఐ, వైకాపా నాయకులు సోమవారం మంగళగిరి-తాడేపల్లి నగరపాలక కమిషనర్ అలీంబాషాను కలిసి విజ్ఞప్తి చేశారు. నాలుగు దశాబ్దాలుగా ఇక్కడ నిర్మించుకుని నివాసం ఉంటున్న కుటుంబాలను వంతెన నిర్మాణం కోసం ఖాళీ చేయించడం అన్యాయమన్నారు. సీపీఎం నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాసకుమారి, సీపీఐ నాయకులు కంచర్ల కాశయ్య, వైకాపా నాయకులు బుర్ర ముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి తదితరులు కమిషనర్‌ను కలిసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: కార్తీక మాసం నాలుగో సోమవారం సందర్భంగా రాజధాని అమరావతిలోని వెంకపాలెం వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి (12వ కోర్టు) జస్టిస్ సుజాత సందర్శించారు. మంగళగిరి జడ్జి సురేష్ కూడా ఆలయానికి వచ్చారు. ఆలయ అధికారులు న్యాయమూర్తులకు ఘన స్వాగతం పలికారు. వేదపండితులు స్వామి వారి ఆశీర్వచనం అందించారు. అనంతరం తాళ్లాయపాలెం శైవక్షేత్రాన్ని సందర్శించి రాజరాజేశ్వరి సమేత కోటిలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

తాళ్లాయపాలెం శైవక్షేత్రంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజాత

తడిసిన పత్తిని కొనుగోలు చేయండి

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: కర్లపాడు పరిధిలోని ఐదో మైలులో ఉన్న శ్రీనివాస కాటన్ జిన్నింగ్ మిల్లులో పత్తి పంటను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, రాష్ట్ర మార్కెటింగ్ కమిషనర్ విజయ సునీత సోమవారం పరిశీలించారు. జిన్నింగ్ సమయంలో ఎదురవుతున్న సమస్యలను వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. రైతులతో సమస్యలపై ఆరా తీశారు. పత్తి పంటలో తేమ శాతం పరిగణనలోకి తీసుకోకుండా కొనుగోలు చేసేందుకు సహకరించాలని యజమానులకు సూచించారు.

విద్యార్థికి డీఈవో అభినందన

గుంటూరు విద్య: టీసీఎస్ నిర్వహించిన ఐటీ క్విజ్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైన తాడికొండ గురుకుల పాఠశాల విద్యార్థి జయరాముడేవ ద్రను సోమవారం డీఈవో రేణుక అభినందించారు. టీసీఎస్ సంస్థ గ్రామీణ విద్యార్థులను ఐటీ రంగంలో ప్రోత్సహించే ఉద్దేశంతో ఐక్విజ్ పోటీలు నిర్వహిస్తుంది. ఈనెల 20న బెంగళూరులో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఈ విద్యార్థి పాల్గొననున్నారు. విద్యార్థిని తీర్చిదిద్దిన వృత్తి విద్య శిక్షకులు బి.రమేష్, జీసీడీవో సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ దామచర్ల మధుసూదనరావును డీఈవో అభినందించారు.

వైద్య ఖర్చులకు సాయం

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామానికి చెందిన కూరపాటి ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో ఆయనకు తాడేపల్లి మండల తెదేపా మాజీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి కిరణ్ ఆర్థిక భరోసా కల్పించారు. ఈ మేరకు సోమవారం బాధిత కుటుంబానికి రూ.25 వేలు తన సొంత నగదును అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో పాటు అదే గ్రామానికి చెందిన తెదేపా నాయకులు మక్కపాటి ఏసు ప్రసాద్‌కు రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు కాసరగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు నగదు అందజేస్తున్న కిరణ్, తదితరులు

సీహెచ్‌సీలో వైద్యసేవలపై ఆరా

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: ప్రత్తిపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న సదరన్ క్యాంపును ఆంధ్రప్రదేశ్ సెకండరీ హెల్త్ డైరెక్టర్ కమిషనర్ డీవీఎన్ చక్రధరబాబు సోమవారం పరిశీలించారు. శిబిరాన్ని ఏ విధంగా జరుపుతారు, ఎలా వివరాలు నమోదు చేస్తున్నారో విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యసేవల్లో లోటుపాట్లపై రోగులతో మాట్లాడారు. బాగానే చూస్తున్నారని రోగులు సమాధానం ఇచ్చారు. నూతన భవనం నిర్మించారని అయితే ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటంతో అసౌకర్యంగా ఉందని సిబ్బంది తెలిపారు. అనంతరం ప్రసవ వార్డు, ల్యాబ్, ఓపీ నమోదు తీరు, రికార్డులు డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. వృద్ధులకు గృహాల వెంబడి వేస్తున్నారని పలువురు స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా.. సమస్యను పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. జిల్లాలో జరుగుతున్న సదరన్ శిబిరాలను పరిశీలించనున్నట్లు చెప్పారు. ఆయన వెంట వైద్యాధికారి ప్రవీణ్, డీసీహెచ్ఎస్ రంగారావు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యులతో మాట్లాడుతున్న చక్రధరబాబు

దాతకు సత్కారం

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: చిలువూరులోని శివాలయానికి రూ. 20 లక్షలు కేటాయించి ఆ మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన దాత గద్దె సాంబయ్యను సోమవారం రాత్రి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రామస్థులు సత్కరించారు. ప్రతి మహాశివరాత్రి నాడు ఆలయంలో జరిగే ఉత్సవాలు, అన్న సంతర్పణ కోసం రూ.20 లక్షలపై వచ్చే వడ్డీని వినియోగించనున్నారు. యడ్ల రామచంద్రరావు, యేళ్ల జయలక్ష్మి, సర్పంచి చిలువూరు మాణిక్యం, గద్దె శ్రీనివాస్, యడ్ల బాలకృష్ణ, మండవ మౌళయ్యా, మహమ్మద్ నిజాముద్దీన్, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

దాత గద్దె సాంబయ్యను సత్కరిస్తున్న గ్రామస్థులు

బాలల హక్కుల్ని కాపాడాలి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: బాలల హక్కుల్ని కాపాడాల్సిన అవసరత ఎంతైనా ఉందని మంగళగిరి సీడీపీవో సరిత అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో జవహర్‌లాల్‌నెహ్రూ, డీసీపీవో విజయ్‌కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్‌వైజర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మంగళగిరి, న్యూస్‌టుడే: బాలల హక్కులపై అవగాహన కల్పిస్తూ మంగళగిరి రత్నాల చెరువు ప్రాంతంలో మున్సిపల్ పాఠశాల విద్యార్థులతో కలసి గుడ్‌షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ, ఛైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులతో ర్యాలీలో పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు మంజులాదేవి, అనిల్‌కుమార్, అత్తోట పోతురాజు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీడీపీవో సరిత, వేదికపై అధికారులు

పాఠశాల అభివృద్ధే ధ్యేయం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పాఠశాల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని దాత చెన్నుపాటి శివనాగేశ్వరరావు అన్నారు. పెదనందిపాడు మండలం వరగాని ఎస్‌డబ్ల్యూయూ మాదిరి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం తన సొంత నిధులు రూ.లక్షతో వంట గది నిర్మాణానికి సోమవారం ఆయన భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఎంఈవో -1 రమేష్ బాబు, ఎంఈవో-2 జాకబ్, క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు అజరయ్యా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ సంతోషం, తెదేపా మండల ఉపాధ్యక్షుడు బి. రాంబాబు, వ్యాపారవేత్త ఎన్. పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓగేరు వాగులో మట్టి తవ్వకాలపై ఆరా

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు మండలం ఓగేరు వాగులో అక్రమంగా మట్టి తవ్వకాలపై పెదనందిపాడు గ్రామస్థులు 2020-21 లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీజీ, రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఉప్పలపాడు, అన్నవరం, రాజుపాలెం, పాలపర్రు గ్రామాల సమీపంలో ఓగేరు పరివాహక ప్రాంతాలను విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్, భూ విజ్ఞాన విభాగ సహాయ అధికారి ఆంజనేయులు, ఏవో ఆదినారాయణలు పరిశీలించినట్లు పేర్కొన్నారు. దీనిపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందించనున్నట్లు వారు వెల్లడించారు. అధికారుల వెంట ఎంఆర్ఐ అబీద్‌ఆలీ, వీఆర్వోలున్నారు.

ప్రకటన

నా క్లయింట్. వై.యస్.ఆర్. కడప జిల్లా, కడప పట్టణం, ప్రకాశనగర్ నివాసులు, సిరిగిరి RAMALINGAIAH గారి కుమారుడు సిరిగిరి వీరవసంతరావు గారి సంజాయిషీ సంగతులననుసరించి తెలియజేయునది.

క్రింది పేర్కొన్న షెడ్యూలు దాఖలా స్థిరాస్తి, హైదరాబాద్ టౌన్ కూకట్‌పల్లి, వివేకానందనగర్ నివాసులు కొల్లి వెంకటరెడ్డి గారి కుమారుడు, కొల్లి మాధవరెడ్డి గారు, కృష్ణా జిల్లా, విజయవాడ, మారుతినగర్ కాపురస్థుడు దనపాల్ చెట్టియార్ గారి కుమారుడు దనపాల్ రామలింగం గారి నుండి ది. 04-04-2003వ తేదీన క్రయము పొంది డ. నెం. 1859/2003రుగా విక్రయ దస్తావేజు రీత్యా మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్టరు కాబడి, కొల్లి మాధవరెడ్డి గారికి సంక్రమించబడి, సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో వుండి వున్నది. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని, నా క్లయింట్ క్రయమును పొందుటకు నిశ్చయించుకుని కొంత సొమ్ము బయానాగా చెల్లించియున్నారు. మిగిలిన సొమ్ము చెల్లించి క్రమమైన దస్తావేజు రిజిస్టరు చేయించుకొనుటకు వుద్యుక్తులగుచున్నారు. సదరు స్థిరాస్తి కొనుగోలు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు, హక్కులు, క్లయిములు, చెల్లదగు లావాదేవీలు, కోర్టు ఎటాచ్‌మెంట్‌లు వుండే యెడల తగు ఆధారములతో రిజిస్టరుపోస్టు తిరుగు రశీదుతో ఈ తేదీ లగాయతు (10) పది దినముల లోపల క్రింది చిరునామాకు తెలియపరచవలసినది. తదుపరి వచ్చు అభ్యంతరములు నా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్‌రిజిస్ట్రారు వారి యిలాకా, చినకాకాని గ్రామ పంచాయతీ. డి.నెం.32/G1, సమీప ఇంటి నెం.5-129రు దాఖలా, ప్లాట్ నెం.18రు దాఖలా ఖాళీ నివేసిన స్థలము చ.గ. 200.రు ఆస్తికి హద్దులు: **తూర్పు:** 33 అడుగులు వెడల్పు గల జాయింట్ రోడ్, **దక్షిణం:** ప్లాట్ నెం. 19 తాలూకు స్థలము, **పడమర:** ప్లాట్ నెం.51 తాలూకు స్థలము, **ఉత్తరం:** గుమ్మా వలిరాజు వగైరాలు ఇతరులకు విక్రయించిన ఆస్తి.

వెరశి మొత్తము చ.గ.200లు, ఖాళీ నివేశన స్థలము అందునున్న యావత్తు వసరులు ఈజ్‌మెంట్ హక్కులతో.

వేముల రవీంద్రనాథ్ M.Sc., B.L., న్యాయవాది
ఇంటి నెం. 59-11-9, గాయత్రినగర్, పటమట, విజయవాడ - 520 008
Cell. No. 94922 74299
Vijayawada, Date: 16-11-2025

అధికార దుర్వినియోగం చేశారని ఫిర్యాదు

తాడికొండ, న్యూస్‌టుడే: మండలంలోని గరికపాడుకు చెందిన బ్రహ్మేశ్వరరావు సోమవారం తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఓ ఎంపీడీవోపై ఫిర్యాదు ఇచ్చారు. గత ప్రభుత్వంలో ఎంపీడీవోగా పనిచేసిన పొన్నరుసు శ్రీనివాస పద్మాకర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, లాం పంచాయతీ పరిధిలోని అమరావతి రోడ్డులో తన బావ పి.వెంకటకృష్ణకు చెందిన 314 గజాల స్థలంలో.. 132 గజాల స్థలాన్ని ఎంపీడీవో శ్రీనివాస పద్మాకర్ ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం చేసి సదరు స్థలానికి విద్యుత్తు కనెక్షన్, ఇంటి నంబరు తీసుకున్నాడని ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు.

వీరు పట్టు పడితే పతకమే..!

❖ 'కూరోష్' యుద్ధ విద్యలో రాణిస్తున్న విద్యార్థులు

మేడికొండూరు, న్యూస్‌టుడే

పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు. మేడికొండూరు మండలం పేరేచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ప్లస్‌టూ)లో చదువుతున్నారు. వీరంతా ఫిజికల్ డైరెక్టర్ల(పీడీ) సాయంతో అరుదైన 'కూరోష్ యుద్ధ విద్య'లో అండర్ -14, 17 విభాగాల్లో జిల్లా, రాష్ట్రస్థాయి స్థాయి పోటీల్లో పతకాలతో మెరిశారు. కుస్తీ తరహాలో ఉండే ఈ క్రీడలో రాణించి మంచి పేరు తెచ్చుకుంటామని వారు చెబుతున్నారు.

సాధన చేస్తున్న విద్యార్థినులు

నిత్య సాధన..

మాది చిన్నపలకలూరు. 8వ తరగతి చదువుతున్నా. అమ్మ, నాన్న నాగమణి, వెంకటేశ్వరావు వ్యవసాయ పనులు చేస్తుంటారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ఒక్కోసారి ఆడాను. నిత్యం సుమారు గంట పాటు సాధన చేస్తా. రాష్ట్రస్థాయిలో వెండి పతకం దక్కించుకున్నాను. **- విజయ్ సంజయ్‌కుమార్**

జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటా..

మాది గుంటూరు రూరల్ దోసపాలెం గ్రామం. పదో తరగతి చదువుతున్నాను. అమ్మానాన్నలు రాజు, అరుణ. నాన్న వడ్రంగి పని చేస్తుంటారు. జిల్లా స్థాయి పోటీల్లో రెండు సార్లు, రాష్ట్రస్థాయి పోటీల్లో ఒక్కసారి పాల్గొన్నా. రాష్ట్రస్థాయిలో వెండి పతకం దక్కించుకున్నా. ఈ ఆటలో జాతీయస్థాయి గుర్తింపు తెచ్చుకుంటా. **- ఇప్పర్ల హర్ష**

ప్రభుత్వ కొలువులు సాధిస్తాం..

మాది పేరేచర్ల. తల్లిదండ్రులు చిరు ఉద్యోగులు. రాష్ట్రస్థాయిలో పోటీల్లో వెండి పతకాలు సాధించాం. జిల్లాస్థాయి పోటీల్లో పలుమార్లు పాల్గొని సత్తా చాటాం. పీడీలో ప్రోత్సాహంతో జాతీయస్థాయిలో రాణించి ప్రభుత్వ కొలువులు సాధిస్తాం. **- తిరుపతి అనూష, ఉయ్యాల వైష్ణవి.**

11 మంది పతకాలు సాధించారు..

నాతోపాటు ఆనంద్, విజయలక్ష్మి ఫిజికల్ డైరెక్టర్లుగా పని చేస్తున్నారు. ప్రతి రోజూ పాఠశాల సమయం అనంతరం పిల్లలకు గంట పాటు ఆట సాధన చేయిస్తున్నాం. ఇటీవల అనంతపురంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అయిదుగురు వెండి, మరో 8 మంది కాంస్య పతకాలు దక్కించుకున్నారు. పోటీలకు అవసరమైన దుస్తులు సొంత ఖర్చులు రూ.4 వేలతో కొనుగోలు చేశాను. **- సుజాత, పీడీ**

చిలువూరు శివాలయంలో దీపాలంకరణ

మంగళగిరి శివాలయంలో

మంగళగిరి: శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

వైభవం.. కోటి దీపార్చన

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: చిలువూరు శివాలయంలో సోమవారం రాత్రి కోటి దీపార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. పలువురు భక్తులు కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు. శివలింగం, శంఖు చక్రాలు, పద్మం ఇలా వివిధ రూపాల్లో దీపాలను అలంకరించారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తాడేపల్లి, మంగళగిరి: కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మంగళగిరి, తాడేపల్లి నగర పరిధిలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం, సాయంత్రం సమయాల్లో భక్తులు ఆలయాల్లో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళగిరి శివాలయంలో మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మన్ మన్నెం రమేష్‌బాబు దంపతులు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

పెదనంది పాడు: పెదనంది పాడు వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సోమవారం రాత్రి కోటి దీపోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం కూడా భక్తులతో కిటకిటలాడింది.

దుగ్గిరాల శివాలయంలో ప్రత్యేక అలంకరణ

అగస్త్యేశ్వరస్వామి ఆలయం

కొమ్మూరులో నేడు

కొమ్మూరు(కాకమాను), న్యూస్‌టుడే: కొమ్మూరులో అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం కార్తిక కోటి దీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ పావులూరి సాంబయ్య, నిర్వాహకుడు శ్రీనివాసరావు తెలిపారు. ఉదయాన్నే 5 గంటలకు అభిషేకాలు చేస్తారన్నారు. రాత్రికి అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు.

సీఎం సహాయ నిధితో భరోసా

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కాజ గ్రామ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను తెదేపా నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సోమవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన సువర్ణగంటి నాగేశ్వరరావుకు రూ. 54,955 విలువైన చెక్కును ఆ పార్టీ మండల అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, పీఎసీఎస్ ఛైర్మన్ గాదె పిచ్చిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కమళ్ల విక్రమ్‌బాబు తదితరులు అందజేశారు. నూతక్కి గ్రామానికి చెందిన వల్లూరి లీలావతికి రూ. 1,21,226 లను, షేక్ కరీముల్లాకు రూ. 90,188 లను, మోదుగుల ధనలక్ష్మి రూ. 35,569, అన్నపురెడ్డి శివారెడ్డికి రూ. 35,541 చొప్పున చెక్కులను తెదేపా నాయకులు అందజేశారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు వీఎస్ఎల్ఎన్ ప్రసాద్, వల్లూరు వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి రవీంద్రారెడ్డి, గుర్రపుశాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాజ గ్రామంలో చెక్కును అందజేస్తున్న తెదేపా నాయకులు

పేరకలపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: పేరకలపూడికి చెందిన ముగ్గురికి సోమవారం సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. కాజ కోటేశ్వరరావుకు రూ. 64928, అంగిరేకుల సౌజన్యకు రూ. 58018, తాడిబోయిన సాంబశివరావుకు రూ. 35541 విలువైన చెక్కులను తెదేపా నాయకులు గోగం నాగేశ్వరరావు, తాడిబోయిన ఫణిశంకర్, మైల చిన్న, దేశబోయిన ఏడుకొండలు అందజేశారు.

క్రైం కార్నర్

చికిత్స పొందుతూ మహిళ మృతి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మోరంపూడి వద్ద ఈనెల 10న కారు టైరు పేలి రెండు ద్విచక్రవాహనాలను ఢీకొన్న సంఘటనలో బధిరురాలు అమృతలూరుకు చెందిన జాలాంతకి శిరీష(21) సోమవారం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో మృతి చెందారు. ప్రమాదం జరిగినప్పుడు ఆమె కుడికాలికి తీవ్ర గాయమైంది. అప్పటి నుంచి ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ఫిరంగిపురం గ్రామీణం: రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలైన సంఘటన ఫిరంగిపురంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు స్థానిక క్రీస్తు నగర్‌కు చెందిన ప్రభుదాసు రోడ్డు పక్కన సైకిల్‌పై వెళ్తున్నాడు. అదే సమయంలో నరసరావుపేట మండలం జొన్నలగడ్డ నుంచి గుంటూరు వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం అతడిని ఢీకొట్టింది. కింద పడటంతో ప్రభుదాసు కాలుకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రుడ్ని ఆటోలో నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ జాన్‌ఖాన్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

ఆటో, ద్విచక్రవాహనాలకు నిప్పు

గ్రామీణ గుంటూరు, న్యూస్‌టుడే: అడవి తక్కెళ్లపాడు గ్రామం పరిధిలోని టిడ్కో నివాస సముదాయంలో పార్కింగ్ చేసిన వాహనాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. ఈ ఘటనలో ఒక ఆటో, మూడు ద్విచక్రవాహనాలు పూర్తిగా దహనమయ్యాయి. సోమవారం వేకువజామున జరిగిన ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నల్లపాడు పోలీసులు తెలిపారు.

బావపై బావమరిది దాడి

తాడేపల్లి: తాడేపల్లి అమరారెడ్డినగర్‌లో మూడు రోజుల క్రితం నిద్రపోతున్న బావ రవిపై బావమరిది వాసు చెక్కతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. ఈ ఘటనపై క్షతగాత్రుడి సోదరుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. సోమవారం నిందితుని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ప్రతాప్‌కుమార్ తెలిపారు. మంగళగిరికి చెందిన వాసు తన సోదరి ఇంటికి వచ్చి కొద్ది రోజులుగా ఉంటున్నాడు. తరచూ మద్యం తాగి వస్తుండటంతో రవి మందలించాడు. దీంతో అతడిపై ద్వేషం పెంచుకుని నిద్రపోతున్న సమయంలో చెక్కతో దాడి చేసి గాయపర్చాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

తాడికొండ, న్యూస్‌టుడే: పంట కాలువలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైన ఘటన తాడికొండ మండలం బండారుపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బండారుపల్లి మేజర్ కాలువలో సోమవారం నీటిపై తేలియాడుతూ ఓ మహిళ మృతదేహం కనిపించింది. మృతురాలికి 30 నుంచి 40 ఏళ్లు ఉంటాయని, నైటీతో ధరించి ఉందని పోలీసులు తెలిపారు. వీఆర్వో మధుసూదనరావు సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జోజి తెలిపారు.

జాతీయ స్థాయి చదరంగం పోటీలకు ఎంపిక

తాడేపల్లి: పెనుమాక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి దొండపాటి ధ్రువేష్ జాతీయ స్థాయి చదరంగం పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మన్యం జిల్లా పార్వతీపురంలో అండర్-19 రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలిచి.. వచ్చే నెల ఐదో తేదీ నుంచి ఏడు వరకు బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి పోటీకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు.


ధ్రువేష్‌ను అభినందిస్తున్న అధ్యాపకులు

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

తాడికొండ: విద్యార్థులు సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణతో అన్ని రంగాల్లో రాణించవచ్చని జీజీహెచ్ అసిస్టెంట్ సైక్రియాట్రీ ప్రొఫెసర్ నిమీష నెక్కంటి తెలిపారు. మోతడక చలపతి ఫార్మసీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు సోమవారం నిర్వహించిన 'దిశా నిర్దేశ' కార్యక్రమంలో ఆమెతోపాటు కళాశాల ఛైర్మన్ వై.వీ ఆంజనేయులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. భావవ్యక్తీకరణ నైపుణ్యాలను వివరించారు.

పానకాలస్వామి ఘాట్ రోడ్డుకు రివిట్‌మెంట్

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి కొండపై శ్రీపానకాలస్వామి ఆలయానికి వెళ్లే ఘాట్ రోడ్డు రివిట్‌మెంట్ పనులకు ఆలయ అధికారులు శ్రీకారం చుట్టారు. వర్షాకాలంలో రోడ్డు వెంబడి కొండమట్టి జారిపడుతుండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఏర్పడుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో ఘాట్‌రోడ్డు రివిట్‌మెంట్ నిర్మాణ పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు సోమవారం చేపట్టారు. ఈమేరకు దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులు ఘాట్‌రోడ్‌ను పరిశీలించి నిర్మాణానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రస్తుతం నిర్మాణానికి అడ్డుగా ఉన్న చెట్లు, ముళ్ల కంపల తొలగింపు పనులు చేపట్టారు.

సామూహిక సత్య వ్రతాలు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీ నారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం సామూహిక సత్య వ్రతాలు ఆచరించారు. పూజాద్రవ్యాలను ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఏపీ అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ ఉచితంగా అందజేశారు. శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం సహాయ కమిషనర్ కోగంటి సునీల్‌కుమార్ పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. ఆర్యవైశ్య సంఘం నాయకులు మాజేటి సూర్యవేణుగోపాలకృష్ణ శ్రేష్ఠి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

మంగళగిరి గ్రామీణం: పెదవడ్లపూడి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన కోకాకోలా కంపెనీ సెక్యూరిటీ సిబ్బందికి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించినట్లు సీఐ బ్రహ్మం తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భారీ వాహనాలు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేయకుండా చూడాలని సూచించారు. నిబంధనలు పాటించకుంటే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సీఐ బ్రహ్మంతోపాటు ఎస్.ఐ వీరనారాయణ, మేనేజర్ వెంకట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

విద్యార్థులకు చేయూత

లేమల్లెపాడు(వట్టిచెరుకూరు): లేమల్లెపాడు గ్రామంలోని యూపీ స్కూల్‌లో విద్యార్థులకు ఎన్‌ఆర్ఐ చుండూరు వెంకటలక్ష్మి, సత్యనారాయణ ఆర్థిక సహకారంతో సమకూర్చిన బ్యాగులు, జామెట్రీపరికరాలు ఎంఈవో సత్యనారాయణమూర్తి సోమవారం పంపిణీ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి తాళ్లూరి శివరామ్‌కు రూ.10 వేలు ఉపకార వేతనంగా అందించారు. ప్రధానోపాధ్యాయుడు ఎ.కె.శ్రీనివాసరావు, సర్పంచి పాతూరి శివపార్వతి, ఉపాధ్యాయులు మసుపలేటి శ్రీధర్, గద్దం జోసఫ్ కుమార్, వినోద్‌బాబు, సొసైటీ చైర్మన్ కృష్ణారావు, బుల్లిబాబులు పాల్గొన్నారు.

ఇంటిని ఆక్రమించుకున్నారని ఫిర్యాదు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఉపాధి కోసమని కువైట్‌కు వెళ్లి తిరిగొచ్చేసరికి తన ఇంటిని ఆక్రమించుకున్నారని ఫిరంగిపురం మండలం 113 తాళ్లూరుకు చెందిన డి.లలితకుమారి సోమవారం గుంటూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు. తన కున్న మూడు సెంట్ల స్థలంలో ఇంటిని నిర్మించుకుని మీటరు ఏర్పాటు చేసుకున్నారన్నారు. విచారించి న్యాయం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

ప్రత్తిపాడు(కాకుమాను), గ్రామీణ గుంటూరు, న్యూస్‌టుడే: మండలంలోని జాతీయ రహదారిపై ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుంటూరు దక్షిణ డీఎస్పీ భానోదయ సోమవారం పరిశీలించారు. ఆయా ప్రాంతాలలోనే ఎందుకు ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయనే విషయంపై ఆరా తీశారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు, ఇతర , ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు పై చర్చించారు. ఆమె వెంట ప్రత్తిపాడు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై నరహరి, సిబ్బంది ఉన్నారు.

బ్లాక్ స్పాట్‌లను పరిశీలిస్తున్న డీఎస్పీ భానోదయ, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై నరహరి

సహకార బ్యాంకుల పనితీరుపై అవగాహన

పుల్లడిగుంట(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ సహకారంత ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థినులకు 'కోఆపరేటివ్ బిల్డ్ ప్రాస్పరిటీ ఫర్ ఆల్' అనే అంశంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకు డైరెక్టర్‌లు, మేనేజర్‌లు, మాజీ ఛైర్మన్ మానం ఆంజనేయులు పాల్గొని సమాజం అభివృద్ధిలో సహకార బ్యాంకుల పాత్రపై ప్రసంగించారు. కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్లు, విద్యార్థినులు సహకార వారోత్సవాల లోగోను ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ జెట్టి అప్పారావు, సంచాలకులు కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాలయ అభివృద్ధికి విరాళం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు శిర్డీ సాయి మందిర్‌కు చెందిన అన్నపూర్ణాలయ అభివృద్ధి నిమిత్తం చీమకుర్తి నాగేశ్వరరావు పేరిట ఆయన ధర్మపత్ని పోలేరు లక్ష్మీకళావతి కుమారులు వెంకట సురేష్‌బాబు, ప్రసాద్‌బాబు (పెదనందిపాడు) సోమవారం మందిర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో రూ. 2,01,116 నగదు విరాళాన్ని మందిర్ కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ కోశాధికారి సురేష్, సభ్యులు శేషగిరిరావు, వీరేంద్రగుప్తా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నిర్వాహకులకు నగదు అందజేస్తున్న దాతలు

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి మునిసిపల్, 7వవార్డు, టిప్పర్ల బజారు, వెంకటేశ్వర నిలయం, డోర్. నెం. 7-563బి రు కాపురస్థులు గోలి వెంకట కృష్ణ బాలాజీ గారి కుమారుడు 1) గోలి సీతారామస్వామి, ఈ గోలి సీతారామస్వామి గారి భార్య 2) జొన్నాదుల శ్రీ అలేఖ్య గార్ల సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్లు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని గుంటూరు జిల్లా, మంగళగిరి మునిసిపల్, 8వవార్డు, మార్కండేయ పేట, వెజిటేబుల్ మార్కెట్ వెనుక, నీలి బద్రయ్య గారి వీధి, డోర్.నెం.5-519/ఇ -1రు కాపురస్థుడు అవ్వారు వెంకటేశ్వర్లు గారి కుమారుడు అవ్వారు శ్రీనివాసరావు గారి నుండి కొనుగోలు చేసి వారి వలన నా క్లయింట్లు విక్రయ అగ్రిమెంటు పొందియున్నారు, షెడ్యూలు ఆస్తి అవ్వారు శ్రీనివాసరావు గారు ది. 20.06.1998వ తేదీన లేటు. దామర్ల వీరాంజనేయులు గారి కుమారుడు సాంబశివరావు వగైరాల వలన క్రయంపొంది శ్రీ మంగళగిరి సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం,1245వవాల్యూం, 493 ల 496 పుటలలో ద. నెం. 2481/1998రుగా రిజిస్ట్రేషన్ కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా సదరు ఆస్తి అవ్వారు శ్రీనివాసరావు గారి సంపూర్ణ, స్వాధీన హక్కుభుక్తములలో ఉన్నదని సదరు ఆస్తి నిర్వివాద ఆస్థి అనియు నా క్లయింట్లను నమ్మించియున్నారు. నా క్లయింట్లు విక్రయ దస్తావేజు పొందబోవుచున్నారు మరియు సదరు విక్రయ దస్తావేజు ద్వారా ఏదైన నేషనలైజ్డ్ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణ సంస్థల నుండి గానీ, వ్యక్తుల నుండి గానీ ఋణమును పొందగోరుచున్నారు. సదరు ఆస్తి యొక్క విక్రయం పైన ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈ బహిరంగ ప్రకటన తేదీ నుండి పదిహేను రోజులలోగా నాకు గాని లేక నా క్లయింట్లకు గాని లిఖితపూర్వకముగా తెలియజేయవలెను. 15 రోజుల తదుపరి చేయు క్లయిములు నా క్లయింట్లను గాని సదరు ఋణదాతలైన నేషనలైజ్డ్ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణ సంస్థలను గానీ, వ్యక్తులను గాని బైండ చేయజాలవు అని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

షెడ్యూలు : గుంటూరు డి, మంగళగిరి సబ్ డి. యిలాకా, మంగళగిరి మునిసిపల్ ఏరియాలో చేరిన, మంగళగిరి గ్రామం తాలూకు సర్వే ఎండార్స్‌మెంట్ దాఖలా సర్వే. నెం. 234,235,236 - 1 ర్లు దాఖలా మంగళగిరి మునిసిపల్, 8వవార్డు, డోర్. నెం. 8-171ఏ రు గల చ.గ. 178లు స్థలమున్నూ సదరు స్థలములో నిర్మించియున్న గ్రౌండ్, ఫస్ట్, సెకండ్, థర్డ్ ఫ్లోర్లు గల బిల్డింగ్ నఖ్య హద్దులు:- తూర్పు: - మునిసిపల్ బజారు హద్దు అ. 22.9లు, దక్షిణం:-బూదాటి బాలాజీ ఈశ్వర్ గారి స్థలం హద్దు అ. 68. 0లు, పడమర:- పొట్టి గురవయ్య గారి ఆస్థి హద్దు అ. 24.7లు, ఉత్తరం:-వెనిగళ్ళ కోమలేశ్వరరావు గారి ఆస్తి కొంత, వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంత హద్దు అ.67. 8లు.

ఇట్లు : V. N. D. V. గంగాధర బాబు, M. C. A, LLB, అడ్వకేట్, షాప్.నెం.3, M.M.R కాంప్లెక్స్, Opp: RTC బస్టాండ్, మంగళగిరి, గుంటూరు జిల్లా.

(c) eenadu

గుంటూరు తూర్పు

సహాచార్యులుగా రామకృష్ణ

సుందరాచారిని కలిసిన రామకృష్ణ

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: సర్వజనాసుపత్రి న్యూరాలజీ విభాగంలో సహాచార్యులుగా గాజుల రామకృష్ణ సోమవారం ప్రిన్సిపల్ సుందరాచారిని కలిసి విధుల్లో చేరారు. డీఎం కార్డియాలజీ పూర్తి చేసుకున్న అనంతరం తిరిగి ఆయనను గుంటూరు వైద్య కళాశాలకు కేటాయించారు. 2011- 14లో సూపర్ స్పెషాలిటీ కోర్సు డీఎం న్యూరాలజీ పూర్తి చేశారు. ఒకే వైద్యుడు రెండు సూపర్ స్పెషాలిటీ కోర్సులు చేయడం విశేషం. ఈమేరకు రోగులకు మేలు జరగనుంది.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి..(కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 41, వంగ 38, బెండ 39, పచ్చిమిర్చి 49, కాకర 30, క్యారెట్ 62, క్యాబేజీ 29, బీర 40, దొండ 64, బంగాళాదుంప 29, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుళ్లు 63, దోస 30, పొట్ల 44, చామదుంప 22, మునగ 8, గోంగూర 12, తోటకూర 20, చుక్కకూర 20, కొత్తిమీర 30, బీట్‌రూట్ 41, కీర 29, క్యాప్సికం 79, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 49, సొర 28, అరటి 7 **-న్యూస్‌టుడే, పట్నంబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

స్పందనకు వందనం

☛ తారకరామనగర్ 3 లైన్లలో సైడుకాల్వలు పూడికలు తీయకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి దోమల వ్యాప్తి అధికంగా ఉందని స్థానికులు మీరావలి 'మేమున్నాం..మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో కాల్వల్లో పూడికలు తొలగించారు.

☛ పట్నంబజారు చేపలమార్కెట్ ప్రాంతంలో చెత్త తీయకపోవడంతో వీధులు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానిక దుకాణదారు నవీన్ 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో చెత్త తొలగించి తరలించారు. **- నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే**

రిజర్వాయర్ల చెంత వారిదే హవా..!

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే

గుంటూరు నగరపాలక సంస్థ (జీఎంసీ) ఇంజినీరింగ్ విభాగంలో క్షేత్రస్థాయిలో అవినీతి యథేచ్ఛగా సాగుతున్నా..పట్టించుకునే వారు లేరు. ఆయా వ్యవహారాల్లో అధికారులకు కూడా పాత్ర ఉండడంతోనే చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జీఎంసీ పరిధిలో మొత్తం 40 ప్రాంతాల్లో తాగునీటి రిజర్వాయర్లు ఉండగా..వీటిలో పాత వాటి వద్ద కొందరు లీకేజీ వర్కర్లు(ఆప్కాస్ ఒప్పంద కార్మికులు) ఏళ్ల తరబడి పనిచేస్తున్నారు. వీరు లీకేజీలు పడినప్పుడు మరమ్మతు పనులు చేయడంతోపాటు కొత్త కుళాయి కనెక్షన్లు ఇచ్చే పనులు చేస్తుంటారు. ఈక్రమంలోనే కొందరు సిబ్బంది ఏళ్లుగా ఒకే రిజర్వాయర్ వద్ద పాతుకుపోవడంపాటు స్థానికంగా వచ్చే ఏఈ, డీఈఈ స్థాయి అధికారులకు దగ్గరగా ఉంటూ అనధికార, అక్రమ కుళాయి కనెక్షన్లు ఇస్తూ ఆయా యజమానుల నుంచి అందిన కాడికి దండుకుంటున్నారు. ఆయాప్రాంతాలను బట్టి వ్యక్తిగత నివాసాలకు రూ.6 వేల నుంచి రూ.10వేలు, అపార్టుమెంట్లు, విలాస సముదాయాల వద్ద రూ.20 వేల నుంచి రూ.లక్ష వరకు కూడా వసూళ్ల పర్వం జరుగున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

అక్రమాలు ఇలా..

✤ స్థానిక స్తంభాలగరవు, గుజ్జనగుండ్ల రిజర్వాయర్ పరిధిలో ఓ ఒప్పంద ఉద్యోగి దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నారు. ఇటీవలే ఉద్యోగ విరమణ చేసినా కూడా అధికారుల అండతో తిరిగి లీకేజీ పనులు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడు. అధికారులకు వాటాలు ఇవ్వడం వలనే సదరు ఉద్యోగిని తొలగించకుండా కొనసాగిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

✤ ఏటీ అగ్రహారం, హెచ్ఎల్ఆర్ ప్రాంతంలో దశాబ్దాలుగా కార్మికులు పనిచేస్తున్నారు. వీరు మరమ్మతుల కోసం గుంతలు తవ్వి తాగునీరు సక్రమంగా వచ్చేలా చేస్తామని డబ్బు గుంజుతున్నట్లు తెలుస్తోంది.

✤ నల్లచెరువు, నెహ్రూనగర్ రిజర్వాయర్లలోనూ ఇదే పరిస్థితి. ఓవర్సీ ఇన్‌స్పెక్టర్ అటు డ్రెయిన్లు, రోడ్లు వంటి సివిల్ వర్కులతోపాటు లీకేజీల వర్కర్లపై కూడా అజమాయిషీ చేస్తూ ప్రతి నెలా లక్ష్యాలు నిర్దేశించి మరీ తాగునీటి కుళాయి కనెక్షన్లు, మరమ్మతులు చేసే క్రమంలో దందాలు చేస్తున్నారు. ఇవన్నీ అధికారుల దృష్టిలో ఉన్నా కిమ్మనడం లేదు.

ప్రక్షాళన ఎప్పుడో.. తాగునీటి వ్యవస్థలో క్షేత్రస్థాయిలో విధుల్లో ఉండే లీకేజీ వర్కర్లు, ఫిట్టర్లు, వాల్ ఆపరేటర్ల వ్యవస్థను ప్రక్షాళన చేయాలని కౌన్సిల్ సమావేశాల్లో పలుమార్లు ప్రజాప్రతినిధులు అధికారులకు సూచించారు. రిజర్వాయర్లు మార్చడంపై అధికారులు మిన్నకుండిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తాగునీటి సరఫరా వ్యవస్థలో ఉన్న అవినీతి సిబ్బందిని కట్టడి చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

బెదిరింపులు.. దౌర్జన్యాలు

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్

దివ్యాంగుడి వద్దకు వచ్చి వినతి స్వీకరిస్తున్న డీఎస్పీ అరవింద్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి బాధితులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీ రమణమూర్తి, డీఎస్పీలు భానోదయ, అరవింద్, శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి ఆదేశించారు.

ఎస్సై దురుసుగా ప్రవర్తిస్తున్నారు

అక్టోబర్ 30న ఓ వేడుకకు వెళ్లి వచ్చేటప్పటికి ఇంట్లోని 25 గ్రాముల బంగారపు వస్తువులు, రూ.30 వేల నగదు చోరీకి గురయ్యాయి. అనుమానంతో ఇరువురిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. మీకంటే ముందు ఇచ్చిన ఫిర్యాదులు ఎన్నో పెండింగ్ ఉన్నాయంటూ ఎస్సై మాపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. న్యాయం చేయాలని కోరాం.
- మరియమ్మ, రవికుమార్

ఉద్యోగం పేరుతో టోకరా

నాకు ఓ బ్యాంకులో ఉద్యోగం ఇప్పిస్తానని బంధువు రూ.2 లక్షలు తీసుకున్నాడు. ఆరు నెలలైనా ఉద్యోగం రాకపోవడంతో మా డబ్బులు తిరిగి ఇవ్వమంటే రూ.40 వేలు ఇచ్చాడు. రూ.1.60 లక్షలు అడిగితే మీకు చేతనైంది చేసుకోమంటున్నాడు. **- ప్రశాంత్**

నడక దారి ఆక్రమించారు

చిన్నతనం నుంచి నేను పోలియోతో నడవలేను. మాకు రామనామక్షేత్రంలో 60 గజాల్లో ఇల్లు ఉంది. అక్కడివాళ్లు ఆ ఇంటికి నడకదారిని ఆక్రమించి ఇబ్బంది పెడుతున్నారు. **- సుబ్బమ్మ**

తీసుకున్న డబ్బులు ఇవ్వమంటే బెదిరిస్తున్నాడు

స్నేహితుడు బ్యాంక్ రుణాలు, జాబ్ కన్సల్టెన్సీ పెడదామని నా భాగస్వామ్యంగా రూ.2.27 లక్షలు తీసుకొని ప్రారంభించాడు. 6 నెలలు ఒక్క రూపాయి ఇవ్వలేదు. తీసుకున్న నా డబ్బులు మొత్తం ఇవ్వమంటే చేతనైంది చేసుకోమని బెదిరిస్తున్నాడు. **- హరీష్‌కుమార్**

నిబంధనలు పాటించని వాహనాలపై చర్యలేవీ..?

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అఖిలభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం గుంటూరులోని కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రాజేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నా రవాణాశాఖ అధికారులు పర్యవేక్షణ కొరవడిందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఒకటి, రెండు రోజులు మొక్కుబడిగా తనిఖీలు చేస్తూ ప్రైవేట్ ట్రావెల్స్ ఇచ్చే మామూళ్ల మత్తులో జోగుతున్నారని ఆరోపించారు. పలు ప్రైవేట్ విద్యాసంస్థలు, కళాశాలల బస్సులు నిబంధనలు పాటించకుండా కాలం చెల్లిన బస్సులను, అధిక సంఖ్యలో పిల్లలను తరలిస్తున్నాయని చెప్పారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలి, నాయకులు మరియదాసు, శశి పాల్గొన్నారు.

అయిదుగురు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

384 గ్రాముల బంగారం స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజా, పక్కన సీఐ అబ్బుల్‌నబీ, ఎస్సై నాగరాజు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని విజయవాడ పోలీస్ స్టేషన్‌లో నమోదైన చోరీ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఆధారాలు లేకుండా చేయడంతో కేసును చేధించడం వారికి సవాల్‌గా మారింది. ఈ మేరకు డీఎస్పీ సీహెచ్. రాజా స్టేషన్‌లో సోమవారం ఆయా వివరాలను విలేకరులకు వెల్లడించారు. మచిలీపట్నం పరాసుపేట ప్రాంతంలోని ఓ ఇంట్లో 220 గ్రాముల బంగారం చోరీకి గురయ్యింది. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. అక్కడ ఎలాంటి ఆధారాలు దొరక్క పోవడంతో కేసు చేధించేందుకు ప్రత్యేక దర్యాప్తు నిర్వహించారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి బాలాజీ అనే రమేష్ అలియాస్ విక్రమ్ ఒంగోలుకు చెందినట్లు తెలుసుకుని అతనితో పాటు కె.రమునాథ్, షేక్ అమతుల్ ఖాదరి అలియాస్ బబ్బు, ఆర్. అయ్యప్ప, ఏ.ఉదయ్ కిరణ్‌లను అరెస్టు చేశారు. విచారణలో వారు అంతర్రాష్ట్ర దొంగలు అని, మచిలీపట్నం, పెనమలూరు పరిధిలోని పోరంకి, నెల్లూరు జిల్లాలోని వేదాయపాలెం, గుంటూరు జిల్లాలోని నగరంపాలెం, పట్టాభిపురం ప్రాంతాల్లోనూ చోరీలకు పాల్పడినట్లు తేలింది. దీంతో వారి వద్ద నుంచి 384.9 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రమేష్ ఉదయం పూట రెక్కీ నిర్వహించి తెల్లవారుజామున గోడ దూకి ఇంట్లోకి వెళ్లేవాడు. వచ్చే ముందే సీసీ కెమెరాలను పగలగొట్టడం లేదా తొలగించేవాడు. దొంగిలించిన బంగారాన్ని రమునాథ్ ద్వారా విక్రయిస్తుంటాడని డీఎస్పీ తెలిపారు. సీఐ అబ్బుల్‌నబీ, తాలూకా ఎస్సై నాగరాజు, బంటుమిల్లి ఎస్సై గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

19, 20 తేదీల్లో స్పోర్ట్స్ ఫెస్ట్

స్పోర్ట్స్ ఫెస్ట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణ తదితరులు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: అమరావతిరోడ్డులోని హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ద్వితీయ రాష్ట్ర స్పోర్ట్స్ ఫెస్ట్(ఆదర్శ్- 2025) 19, 20 తేదీల్లో నిర్వహించనున్నట్లు కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణ తెలిపారు. సోమవారం స్పోర్ట్స్ ఫెస్ట్-2025 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డైరెక్టర్ డాక్టర్ పీవీఎం ప్రసాద్, కార్యక్రమ సమన్వయకర్త సుష్మ మాట్లాడుతూ ఈస్పోర్ట్స్ ఫెస్ట్‌లో అన్ని ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఐద్వా నగర కమిటీ ఎన్నిక

కార్యవర్గ సభ్యులు వీరే..

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఐద్వా నగర నూతన అధ్యక్ష కార్యదర్శులుగా టి.రాధ, ఎ. కల్యాణి ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి ఎల్. అరుణ తెలిపారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో పలకలూరు రోడ్డులో సోమవారం వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 15 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రమణ, అక్బర్, సుధాకర్, పద్మ, అనురాధ, స్వాతి, షకీలా, దేవి, ఫాతిమా, నూర్జహాన్, రోజమ్మ పాల్గొన్నారు.

ప్రజాఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి పెట్టండి

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు, పక్కన మేయర్ కోవెలమూడి రవీంద్ర

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: వివిధ మార్గాల ద్వారా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, స్థానిక సమస్యలపై అర్జీలను విభాగాధిపతులు పరిష్కరించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం ముందుగా కమిషనర్ ఛాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో మొత్తం 20 ఫిర్యాదులు అందగా, వాటిని వెంటనే ఆయా విభాగాల అధికారులకు పంపి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ హాల్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా మేయర్ కోవెలమూడి రవీంద్రతో కలిసి ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక 7, ఇంజినీరింగ్ 7, రెవెన్యూ 4, ప్రజారోగ్య విభాగం 3, ఉపాసెల్ 3, అకౌంట్స్ విభాగం 2 చొప్పున ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు కూడా హాజరైతే సమస్యల పరిష్కారానికి వీలుంటుందన్నారు. పరిష్కారం అందించిన ఫిర్యాదులకు సమాధానం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సీహెచ్.శ్రీనివాస్, టి.శ్రీనివాసరావు, సిటీప్లానర్ రాంబాబు, ఇన్‌ఛార్జి ఎస్ఈ సుందరరామిరెడ్డి, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతిశ్రీ, మేనేజర్ బాలాజీ బాషా తదితరులు పాల్గొన్నారు.

20, 21, 22 తేదీల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: తక్కెళ్లపాడు హెడ్‌వాటర్ వర్క్స్ పంపింగ్ రిజర్వాయర్‌కు వెళ్లే ప్రధాన పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీ మరమ్మతు నిమిత్తం ఈనెల 20, 21, 22 తేదీల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని కమిషనర్ పులి శ్రీనినివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పైపులైను లీకుతో తాగునీరు పెద్ద ఎత్తున వృథా జరుగుతుందన్నారు. లీకేజీ మరమ్మతు పనులు వెంటనే చేపట్టాల్సి ఉందన్నారు. దీంతో నగరంలోని..నెహ్రూనగర్, శారదాకాలనీ, వసంతరాయపురం, హెచ్ఎల్ఆర్, హనుమయ్యనగర్, స్తంభాలగరువు, శ్యామలానగర్, గుజ్జనగుండ్ల, కోర్టు కాంపౌండ్, ఏటీ అగ్రహారం, మార్కెట్ యార్డ్, హౌసింగ్ బోర్డు కాలనీ, బీఆర్.స్టేడియం, నల్లచెరువు, శ్రీనివాసరావుతోట, కేవీపీ కాలనీ, రాజీవ్‌గాంధీనగర్, తారకరామనగర్ రిజర్వాయర్ల పరిధిలో 20, 21, 22 తేదీల్లో ఉదయం వరకు తాగునీటి సరఫరా జరగదని వెల్లడించారు. 22వ తేదీ సాయంత్రం పాక్షికంగా, ఆదివారం ఉదయం నుంచి యథావిధిగా సరఫరా జరుగుతుందని తెలిపారు.

ఆలయాలకు కార్తిక శోభ

కొత్తపేట శివాలయంలో...

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

దీపారాధన చేస్తున్న భక్తులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా నగరంలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయాలకు వేకువజాము నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. పిల్లలు, పెద్దలు కుటుంబ సమేతంగా విచ్చేసి ఆలయ ప్రాంగణంలో కార్తికదీపారాధనలు చేశారు. శివయ్యను దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఉత్తమ ఏర్పాట్లు పర్యవేక్షించారు. భక్తులకు ...

సందడిగా సమారాధన

నృత్యాలు చేస్తున్న యువతులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఇందిరాప్రియదర్శినికాలనీలోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో సోమవారం అవోపా ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన జరిగింది. కార్యక్రమంలో వెయ్యి కుటుంబాల వారు పాల్గొన్నారు. వేదపండితులు తాతాచార్యులుచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అనంతరం పూజల్లో పాల్గొన్న దంపతులకు పట్టువస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు, మహిళలకు పలురకాల ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. చిన్నారులు సంప్రదాయ వస్త్రాలు ధరించి నృత్యాలు చేశారు. అవోపా అధ్యక్షుడు కె.వి.బ్రహ్మం, రాధాకృష్ణయ్య, మహంకాళి శ్రీనివాసరావు, మద్దిసాయి రమేష్, కోటిరత్నం, కల్పన, కృష్ణకుమారి, రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి డీఈవో అభినందన

గుంటూరు విద్య: టీసీఎస్ నిర్వహించిన ఐటీ క్విజ్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైన తాడికొండ గురుకుల పాఠశాల విద్యార్థి జయరాఘవేంద్రను సోమవారం డీఈవో రేణుక అభినందించారు. టీసీఎస్ సంస్థ గ్రామీణ విద్యార్థులను ఐటీ రంగంలో ప్రోత్సహించే ఉద్దేశంతో ఈక్విజ్ పోటీలు నిర్వహిస్తుంది. ఈనెల 20న బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఈ విద్యార్థి పాల్గొననున్నారు. విద్యార్థిని తీర్చిదిద్దిన శిక్షకులు బి.రమేష్, జీసీడీవో సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మధుసూదనరావును డీఈవో అభినందించారు.

పురస్కారగ్రహీతలకు ప్రశంస

గుంటూరు విద్య: జాతీయ విద్యాదినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన నలుగురు ఉర్దూ ఉపాధ్యాయులు పురస్కారాలు తీసుకోవడం అభినందనీయమని డీఈవో రేణుక అన్నారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు ఎం.బురాన్, సిరాజ్ బేగం, షేక్ అర్షతుల్లా, లాలీమూన్‌లను డీఈవో సోమవారం ప్రత్యేకంగా అభినందించారు.

సౌదీలో రోడ్డు ప్రమాదం కలచివేసింది: ఎమ్మెల్యే

నగరపాలకసంస్థ: సౌదీలో రోడ్డు ప్రమాదం ఘటనపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. పవిత్ర హజ్ యాత్రకు కుటుంబాలతో సంతోషంగా బయలుదేరిన వారు మధ్యలోనే విగతజీవులుగా మారడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన వారిలో పలువురు హైదరాబాదు వారు కావడంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలను విషాదంలో ముంచెత్తిందన్నారు. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వంతోపాటు సౌదీ కుటుంబం కూడా అండగా నిలిచేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.

మత్తుపదార్థాలతో జీవితాలు పాడుచేసుకోవద్దు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : గంజాయి, మత్తుపదార్థాలకు అలవాటు పడి జీవితాలు పాడుచేసుకోవద్దని పశ్చిమ డీఎస్పీ అరవింద్ అన్నారు. సోమవారం రాత్రి శ్రీనివాసరావుతోటలో ప్రజలతో సమావేశం నిర్వహించారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహిళలకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే సమీప పోలీసుస్టేషన్, డయల్ 112కు తెలియజేయాలన్నారు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకొని వారి సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. గంజాయి, మత్తుపదార్థాలు తీసుకుంటున్నా, విక్రయించినా, రవాణా చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రసన్నకుమార్, జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మహిళా పీఎస్ సీఐ రమేష్‌బాబు బాధ్యతల స్వీకరణ

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : మహిళా పోలీసుస్టేషన్ సీఐగా ఎస్.రమేష్‌బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 1998 ఏఆర్ బ్యాచ్‌కు చెందిన ఆయన ఎస్సైగా మాచర్ల, దాచేపల్లి, కారంపూడి, యడ్లపాడులో పనిచేశారు. 2017లో సీఐగా ఉద్యోగోన్నతి పొంది సీఐడీలో పనిచేశారు. అక్కడ నుంచి వినుకొండ సీఐగా, తెనాలి 3వ పట్టణ సీఐగా విధులు నిర్వహించారు. అక్కడ నుంచి మహిళా పీఎస్‌కు నియమితులయ్యారు. మహిళల రక్షణ, వారి భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని సీఐ తెలిపారు.

ఏపీటీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న కమిటీ సభ్యులు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నికలు రెవెన్యూ భవన్‌లో నిర్వహించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తిరిగి కె.బసవలింగారావు, మహమ్మద్ ఖాలీద్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2025- 27 కాలానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా పి.నాగశివన్నారాయణ, పుట్టా జనార్దనరావు, పూడుమల్లి పార్వతి, గుడిపాటి దాస్, కార్యదర్శులుగా పి.లక్ష్మీనారాయణ, గడ్డిపాటి శివరామకృష్ణయ్య, చక్కా వెంకటేశ్వరరావు, పచ్చల శివరామకృష్ణ, కుంభా శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్లుగా మునగా వెంకటేశ్వరరావు, బి.సాయిలక్ష్మి, కేసన రమేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా యు.వందనం, సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈవీ రామారావు, పరిశీలకులుగా మక్కెన శ్రీనివాసరావు వ్యవహరించారని తెలిపారు.

విద్యుత్తు చౌర్యంపై కేసులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ విజిలెన్స్ విభాగం పర్యవేక్షక ఇంజినీరు రమేష్ ఆధ్వర్యంలో డీ-6 గుంటూరు సెక్షన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించి అక్రమంగా కరెంటు వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. సోమవారం విద్యుత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేసుల వివరాలు వెల్లడించారు. 49 మంది అధికారులు, 147 మంది సిబ్బందితో 49 బృందాలుగా ఏర్పడి 4,599 సర్వీసులు తనిఖీ చేశామన్నారు. అనుమతించిన కేటగిరి కాకుండా ఇతర కేటగిరీలో విద్యుత్తు వాడుకుంటున్న, అనుమతించిన లోడు కంటే ఎక్కువ లోడు వాడుతున్న 271 మందిపై కేసులు నమోదు చేశారు. వీరికి రూ.6.69 లక్షల అపరాధ రుసుం విధించారు. తనిఖీల్లో ఆపరేషన్ విభాగం డీఈఈ రాజమోహనరావు, అధికారులు రవికుమార్, మల్లికార్జున ప్రసాదు, శ్రీనివాసరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రమాద ప్రాంతాలు గుర్తిస్తున్న డీఎస్పీ భానోదయ, ఎంవీఐ మల్లేశ్వరి, దత్తాత్రేయ, సీఐలు వంశీధర్, శ్రీనివాసరావు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని దక్షిణ డివిజన్ డీఎస్పీ భానోదయ తెలిపారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో సోమవారం డివిజన్ పరిధిలో ఎక్కువగా రోడ్డుప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించే ప్రక్రియ చేపట్టారు. డీఎస్పీ భానోదయ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరి, ఎన్‌హెచ్ఏ ఇంజినీర్ దత్తాత్రేయ, సీఐలు వంశీధర్, శ్రీనివాసరావుల బృందం పర్యటించింది. డివిజన్ పరిధిలో 28 కిలోమీటర్ల జాతీయ రహదారిపై 12 బ్లాక్ స్పాట్‌లు గుర్తించి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఆ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ప్రజలకు స్వచ్ఛమైన నీరు సరఫరా చేయండి

నగరపాలకసంస్థ(గుంటూరు), గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని దిగుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జనచైతన్య వేదిక హాల్‌లో నారాయణరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కృష్ణానది నుంచి ముడినీటిని పైపులైన్ల ద్వారా తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ..మంగళగిరి ఓపెన్ ఛానల్ నుంచి కలుషిత నీటిని అధికారులు తీసుకుంటున్నారని తెలిపారు. తాగునీటి సరఫరా వ్యవస్థలో లోపాలతో కుళాయిలకు కలుషిత నీరు సరఫరా అవుతుందన్నారు. కలుషితనీటితో అతిసారం, కలరా వంటి ఉదరకోశ వ్యాధులతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. యుద్ధప్రాతిపదికన పైకప్పులు ఊడిపోయిన 8 ట్యాంకులకు ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయాలని డిమాండ్‌చేశారు. ఏళ్ల తరబడి ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రపరుస్తున్న మున్సిపల్ సిబ్బంది సేవలను వినియోగించుకోకుండా..ప్రత్యేక ఏజెన్సీని నియమించి ఒక్కొక్క ట్యాంక్ క్లీనింగ్‌కు సుమారు రూ.1.5 లక్షలు ఖర్చు చేయడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమేనన్నారు. ఈచర్యను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రేట్ పేయర్స్ అసోసియేషన్ సభ్యులు కనపర్తి రాఘవరావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో రేట్ పేయర్స్ అసోసియేషన్ సభ్యులు వల్లూరి సదాశివరావు, చావా శివాజీ, అందుగుల గోపి, వి.మోహనమురహరిరావు, ఆర్.రామ్‌కుమార్ పాల్గొన్నారు.

రౌడీషీట్ తెరుస్తామని బెదిరిస్తున్నారు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : పోలీసులు తనపై రౌడీషీట్ తెరుస్తామని బెదిరిస్తున్నారని పెదకాకానికి చెందిన శ్రీనివాసరావు సోమవారం పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తాను, తన తండ్రి స్థలం ఆక్రమించామంటూ ఆరోపిస్తూ పోలీసులు తమపై తప్పుడు కేసు నమోదు చేసి ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. ఆ స్థలం తమ పూర్వీకుల నుంచి సంక్రమించిందంటూ..తాము న్యాయస్థానంలో అపీల్ దాఖలు చేశామన్నారు. అయినా పోలీసులు తాము చెప్పినట్లు నడుచుకోవాలని, లేకపోతే రౌడీషీట్ తెరుస్తామని బెదిరిస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. ఈమేరకు అధికారులు విచారణకు ఆదేశించారు.

సతీష్‌కుమార్ హత్య కేసును సీఐడీకి అప్పగించాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: పరకామణి అవినీతి కేసులో ఫిర్యాదు చేసిన జీఆర్‌పిఎఫ్ సీఐ సతీష్‌కుమార్ హత్య కేసులో నిందితులు ఎంతటి వారైన ప్రభుత్వం తక్షణం అరెస్టు చేయాలని జాతీయ బీసీ బహుజనఫ్రంట్ అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ కేసును సీబీసీఐడీకి అప్పగించాలన్నారు. సమావేశంలో జూపూడి శ్రీనివాసరావు, వి.సాంబయ్య పాల్గొన్నారు.

చిరు వ్యాపారులపై ప్రతాపం

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో ప్రధాన రహదార్లలో ఆక్రమణలు తొలగింపు పేరుతో జీఎంసీ సిబ్బంది చిరువ్యాపారులపై ప్రతాపం చూపారు. కార్తిక సోమవారం కావడంతో జీఎంసీ ఎదుట పలువురు పూలు, కొబ్బరికాయలు తోపుడుబండ్లపై పెట్టుకుని విక్రయిన్నారు. వీరి పక్కన ఇంకా అనేకమంది వ్యాపారాలు చేసుకుంటున్నారు. వారందరినీ వదిలేసి ఈరెండు బండ్లను మాత్రమే జీఎంసీ ప్రణాళిక విభాగం సిబ్బంది పట్టుకుని కార్యాలయంలోకి తీసుకొచ్చారు. చేసేది లేక వ్యాపారులు బయటే ఉండిపోయారు. కౌన్సిల్ సమావేశాల్లో పలుమార్లు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి చిరువ్యాపారులను ఇబ్బంది పెట్టవద్దని, ఆక్రమణలుగా గుర్తిస్తే వారి జీవనోపాధికి ఆటంకం కలగకుండా ఇబ్బంది లేని ప్రాంతానికి వారిని తరలించేలా చూడాలని సూచించారు. కానీ కొందరు జీఎంసీ సిబ్బంది మాత్రం అతిగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.



గుంటూరు పశ్చిమ

పాల ప్యాకెట్లు పక్కదారి.. సరకులు ఇంటిదారి

★ క్లస్టర్లు మార్చినా ఆగని సూపర్‌వైజర్ చేతివాటం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: మొన్న పాలు.. నేడు కిరాణా సరకులు.. కాదేదీ దోపిడీకి అనర్హం అన్నట్లుగా ఉంది నగరానికి చెందిన ఓ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వ్యవహార శైలి. గతంలో అంగన్‌వాడీ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకున్న లబ్ధిదారులైన బాలింతలు, గర్భిణులు, బాలలకు ప్రభుత్వం సరఫరా చేసిన పాల ప్యాకెట్లను ఓ నెలకు సంబంధించి నల్లబ జారుకు తరలించి సొమ్ము చేసుకున్న విషయం వెలుగులోకి రావడంతో జిల్లా అధికారి విచార ణకు ఆదేశించారు. లబ్ధిదారులను నయానో.. భయానో ఒప్పించి తమకు పాల ప్యాకెట్లు ఇచ్చారని చెప్పించడంతో దాని నుంచి బయట పడ్డారు. సూపర్‌వైజర్లపై ఆరోపణలు రావ డంతో నాటి కలెక్టర్ ఆదేశంతో క్లస్టర్లను మార్చ డంతో వేరేచోటకు బదిలీ అయ్యారు. ఈసారి తన పరి ధిలోని అంగన్‌వాడీ సిబ్బందిని తనిఖీల పేరుతో బెదరగొట్టి.. దారికి తెచ్చుకుంటున్నారనే ఆరోప ణలున్నాయి. తాను సూచించిన ఓ ప్రముఖ మాల్‌లో ఇంట్లోకి అవసరమైన కిరాణా సర కులు తీసుకొచ్చి ఇవ్వాలని అంగన్‌వాడీ సిబ్బంది కుటుంబ సభ్యుల ఫోన్లకు సందేశాలు పంప డంతో.. వారు కొనుగోలు చేసి ఇచ్చి వెళ్తున్న విషయం చర్చనీయాంశంగా మారింది. కొందరు సిబ్బంది మాత్రం సరకులు కొనుగోలు చేసేం దుకు వెనుకాడడంతో తనిఖీలకు వచ్చిన సమ యంలో పరుషంగా మాట్లాడుతూ ఇబ్బంది పెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సూపర్‌వైజర్ మామూళ్ల పర్వాన్ని అధికారులు అడ్డుకట్ట వేయకుండా ఉదాసీన వైఖరి అవలంబి స్తుండడం గమనార్హం.

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 41, వంగ (సన్నాలు) 54, బెండ 39, పచ్చిమిర్చి 49, కాకర 55, బీర 45, క్యాలిఫ్లవర్ 25, క్యాబేజి 29, క్యారెట్ 62, దొండ 64, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుళ్లు 63, దోస 30, సొర 38, పొట్ల 44, అరటికాయ 7, పెద్దచిక్కుళ్లు 86, చామదుంప 22, మునగ 10, బీట్‌రూట్ 41, కీరదోసకాయ 29, బీన్స్ 49, క్యాప్సికమ్ 79, కొత్తిమీర 30, ఆకుకూరలు 20, నిమ్మకాయలు 28, అల్లం 80, వెల్లుల్లి 110. **- న్యూస్‌టుడే, పట్టాభిపురం**

రిజర్వాయర్ల చెంత వారిదే హవా..!

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే

గుంటూరు నగరపాలక సంస్థ (జీఎంసీ) ఇంజినీరింగ్ విభాగంలో క్షేత్రస్థాయిలో అవినీతి యథేచ్ఛగా సాగుతున్నా.. పట్టించుకునే వారు లేరు. ఆయా వ్యవహారాల్లో అధికారులకు కూడా పాత్ర ఉండడంతోనే చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జీఎంసీ పరిధిలో మొత్తం 40 ప్రాంతాల్లో తాగునీటి రిజర్వాయర్లు ఉండగా.. వీటిలో పాత వాటి వద్ద కొందరు లీకేజీ వర్కర్లు(ఔట్‌సోర్సింగ్ ఒప్పంద కార్మికులు) ఏళ్ల తరబడి పనిచేస్తున్నారు. వీరు లీకేజీలు పడినప్పుడు మరమ్మతు పనులు చేయడంతోపాటు కొత్త కుళాయి కనెక్షన్లు ఇచ్చే పనులు చేస్తుంటారు. ఈక్రమంలోనే కొందరు సిబ్బంది ఏళ్లుగా ఒకే రిజర్వాయర్ వద్ద పాతుకుపోవడంతోపాటు స్థానికంగా వచ్చే ఏఈ, డీఈఈ స్థాయి అధికారులకు దగ్గరగా ఉంటూ అనధికార, అక్రమ కుళాయి కనెక్షన్లు ఇస్తూ ఆయా యజమానుల నుంచి అందిన కాడికి దండుకుంటున్నారు. ఆయా ప్రాంతాలను బట్టి వ్యక్తిగత నివాసాలకు రూ.6 వేల నుంచి రూ.10వేలు, అపార్టుమెంట్లు, విలాస్ సముదాయాల వద్ద రూ.20 వేల నుంచి రూ.లక్ష వరకు కూడా వసూళ్ల పర్వం జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

అక్రమాలు ఇలా..

✤ స్థానిక స్తంభాలగరువు, గుజ్జనగుండ్ల రిజర్వాయర్ పరిధిలో ఓ ఒప్పంద ఉద్యోగి దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నారు. ఇటీవలే ఉద్యోగ విరమణ చేసినా కూడా అధికారుల అండతో తిరిగి లీకేజీ పనులు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడు. అధికారులకు వాటాలు ఇవ్వడం వలనే సదరు ఉద్యోగిని తొలగించకుండా కొనసాగిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ✤ ఏటీ అగ్రహారం, హెచ్‌ఎల్‌ఆర్ ప్రాంతంలో దశాబ్దాలుగా కార్మికులు పనిచేస్తున్నారు. వీరు మరమ్మతుల కోసం గుంతలు తవ్వి తాగునీరు సక్రమంగా వచ్చేలా చేస్తామని డబ్బు గుంజుతున్నట్లు తెలుస్తోంది. ✤ నల్లచెరువు, నెహ్రూనగర్ రిజర్వాయర్లలోనూ ఇదే పరిస్థితి. ఓవర్సీర్, ఇన్‌స్పెక్టర్ అటు డ్రెయిన్లు, రోడ్లు వంటి సివిల్ వర్కులతోపాటు లీకేజీల వర్కర్లపై కూడా అజమాయిషీ చేస్తూ ప్రతి నెలా లక్ష్యాలు నిర్దేశించి మరీ తాగునీటి కుళాయి కనెక్షన్లు, మరమ్మతులు చేసే క్రమంలో దందాలు చేస్తున్నారు. ఇవన్నీ అధికారుల దృష్టిలో ఉన్నా కిమ్మనడం లేదు.

ప్రక్షాళన ఎప్పుడో.. ?

తాగునీటి వ్యవస్థలో క్షేత్రస్థాయిలో విధుల్లో ఉండే లీకేజీ వర్కర్లు, ఫిట్టర్లు, వాల్ ఆపరేటర్ల వ్యవస్థను ప్రక్షాళన చేయాలని కౌన్సిల్ సమావేశాల్లో పలుమార్లు ప్రజాప్రతినిధులు అధికారులకు సూచించారు. రిజర్వాయర్ల మార్పు దంపై అధికారులు మిన్నకుండిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తాగునీటి సరఫరా వ్యవస్థలో ఉన్న అవినీతి సిబ్బందిని కట్టడి చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

స్పందనకు వందనం

చెత్త సమస్యకు పరిష్కారం: ఎస్వీ బంగ్లా రహదారిలో ఆకులవారితోట మలుపు వద్ద చెత్త నిల్వలు పేరుకున్నాయి. దుర్వాసన, దోమల బెడద అధికంగా ఉంది. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి పారిశుధ్య సిబ్బందితో చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

కాలువల్లో పూడికతీత: కోదండరామయ్యనగర్ 1వలైన్ బోరింగ్ పంపు వద్దనున్న సైడ్ డ్రెయిన్‌లో మురుగు ముందుకు కదలక దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు బెడద ఎక్కువైంది. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుల్లయ్య దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందితో కాలువల్లోని పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

సహకార సొసైటీ సందర్శన

నగరంపాలెం, న్యూస్‌టుడే: కొత్తపేటలోని యడవల్లి సత్రం ప్రాంగణంలోని బ్రాహ్మణ సహకార క్రెడిట్ సొసైటీ బ్రాంచిని బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ సోమవారం సందర్శించారు. ముందుగా దేవదాయ శాఖ సహాయ కమిషనర్ సుభద్రను కలిశారు. ఈ సందర్భంగా క్రెడిట్ సొసైటీలో బ్రాహ్మణులకు, మహిళలకు, యువతకు రుణాలు, అర్చకులకు పథకాలు, సొసైటీ సభ్యత్వాలకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం గంగాధర్‌ను బ్రాంచి మేనేజర్ సత్కరించారు. కార్యక్రమంలో బ్యాంచి సభ్యుడు చలపతి, నాయకులు పాలపాటి రవికుమార్, ఈమని మాధవరెడ్డి, జితేంద్రగుప్తా, ప్రతాప ప్రసాద్, జంధ్యాల సాయిరాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాక్షస పాలన అంతంతో రాష్ట్రానికి పెట్టుబడులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రాక్షస పాలన అంతం కావడంతో ప్రభుత్వంపై నమ్మకం పెరిగి రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. గుంటూరులోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. 'విశాఖలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి విజయవంతం కావడం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషి కారణం. పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు పెద్దఎత్తున వరుస కట్టారు. రూ.13 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాగా.. 16 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభ్యమవుతాయి. అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రతిష్ఠాత్మకమైన క్వాంటం వ్యాలీని రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయడాన్ని ప్రజలందరూ హర్షిస్తున్నారు. ప్రభుత్వం పెట్టుబడులపై ప్రాంతాల వారీగా విభజించి వికేంద్రీకరణ చేస్తుంది. వైకాపా ఐదేళ్ల పాలనలో జగన్ ఉత్తుత్తి సీఐఐ సదస్సు నిర్వహించి దేశ ప్రజలందరి ముందు రాష్ట్ర ప్రతిష్ఠను కోల్పోయేలా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి రప్పించి పరువు నిలబెడుతున్నారు.' అని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

బకాయిలు చెల్లించాలని ధర్నా

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కొలకలూరు పంచాయతీలో అవకతవకలపై అధికారులు వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. గ్రామంలో గతంలో డయేరియా వ్యాప్తి చెందిన సమయంలో భోజనాలు, నీరు సరఫరా చేసినందుకు తమకు రావాల్సిన బిల్లులను పంచాయతీ సిబ్బంది తీసుకుని కొంతే చెల్లించారన్నారు. ముందుగానే ఒచ్చిన్న సంతకాలు చేయించుకుని డబ్బు ఇవ్వకుండా చెబుతున్నారన్నారు. అధికారులు విచారించి బిల్లులు ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు.

కలెక్టరేట్ ఎదుట పంచాయతీ సిబ్బంది నిరసన

దారంతా గుట్టలు.. రాకపోకలకు తిప్పలు..

నగరంలోని అమరావతి రోడ్డు నుంచి వేంగళరావు నగర్‌కు వెళ్లే రహదారి పక్కన కంకర గుట్టలు పేరుకుపోయాయి. రోడ్డుకు సగానికి పైగా కంకర ఉండడంతో రాకపోకలకు వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు, ఇతర వాహనాలు ఎదురెదురుగా వచ్చినపుడు పక్కకు తప్పుకోవడానికి దారి ఉండడంలేదు. అంతేకాకుండా ద్విచక్ర వాహనాల టైర్లు జారి పట్టు తప్పి కింద పడుతున్నారు. భవనాల నిర్మాణం కోసం కొనుగోలు చేసిన కంకరను గుంటూరు వైద్య కళాశాల వసతి గృహం (మెన్స్) ప్రహరీకి ఆనుకుని నిల్వ చేయడంతో స్థానికులు, వాహనదారులు నెలలుగా సమస్యలు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి కంకరను అక్కడి నుంచి తొలగించేలా చూడాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు(గుంటూరు)**

స్వాములకు సద్ది వితరణ ప్రారంభం

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: మల్లారెడ్డినగర్‌లోని శ్రీధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో ఛైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు, మాల ధరించినవారికి సద్ది కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. తొలుత కృష్ణారెడ్డి దంపతులు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పలు, ఇతర స్వాములకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగింది. ప్రాంగణంలోని శ్రీరామలింగేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, అమ్మవారికి విశేష అలంకరణ, అర్చనలు చేశారు. ఈనెల 27వ తేదీ వరకు స్వాములకు సద్ది కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

20, 21, 22 తేదీల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: తక్కెళ్లపాడు హెడ్‌వాటర్ వర్క్స్ పంపింగ్ రిజర్వాయర్‌కు వెళ్లే ప్రధాన పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీకి మరమ్మతు నిమిత్తం ఈనెల 20, 21, 22 తేదీల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పైపులైను లీకుతో తాగునీరు పెద్ద ఎత్తున వృథా జరుగుతుందన్నారు. లీకేజీ మరమ్మతు పనులు వెంటనే చేపట్టాల్సి ఉందన్నారు. దీంతో నగరంలోని.. నెహ్రూనగర్, శారదాకాలనీ, వసంతరాయపురం, హెచ్‌ఎల్‌ఆర్, హనుమయ్యనగర్, స్తంభాలగరువు, శ్యామలానగర్, గుజ్జనగుండ్ల, కోర్టు కాంపౌండ్, ఏటీ అగ్రహారం, మార్కెట్ యార్డ్, హౌసింగ్ బోర్డు కాలనీ, బీఆర్ స్టేడియం, నల్లచెరువు, శ్రీనివాసరావుతోట, కేవీపీ కాలనీ, రాజీవ్‌గాంధీనగర్, తారకరామనగర్ రిజర్వాయర్ల పరిధిలో 20, 21, 22 తేదీల్లో ఉదయం వరకు తాగునీటి సరఫరా జరగదని వెల్లడించారు. 22వ తేదీ సాయంత్రం పాక్షికంగా, ఆదివారం ఉదయం నుంచి యథావిధిగా సరఫరా జరుగుతుందని తెలిపారు.

మహారుద్రాభిషేకం 19న

మారుతీనగర్, న్యూస్‌టుడే: ఈనెల 19న గుజ్జనగుండ్లలోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయం వద్ద మట్టి శివలింగానికి మహారుద్రాభిషేకం చేయనున్నట్లు నిర్వాహకుడు గుర్రాల రంగారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శివుడికి ప్రీతిపాత్రమైన విశేష ద్రవ్యాలతో బుధవారం రాత్రి రుద్రాభిషేకం చేస్తారని, అనంతరం భక్తులకు రుద్రాక్ష ఇస్తామని చెప్పారు.

సమాజానికి వరం ఆయుర్వేదం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: సమాజానికి వరం ఆయుర్వేదం అని, అనేక రుగ్మతలకు ఈ వైద్యం ద్వారా పరిష్కారం లభిస్తుందని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ పి. హిమసాగర చంద్రమూర్తి అన్నారు. ధన్వంతరి జయంతి సందర్భంగా శ్రీరంగాచార్య స్మారక ప్రాచ్యోన్నత పాఠశాలలో సోమవారం జరిగిన డాక్టర్ దీవి హరిప్రసాద్ స్మారక పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. డాక్టర్ హిమసాగర చంద్రమూర్తి ఆయుర్వేద విద్య విశేషాలు, మానవాళికి దీనివల్ల కలిగే మేలును వివరించారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ దీవి సాయికుమార్ మాట్లాడుతూ దీవి హరిప్రసాద్ వైద్యులుగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దీవి హరిప్రసాద్ స్మారక పురస్కారాన్ని డాక్టర్ హిమసాగర చంద్రమూర్తికి నిర్వాహకులు ప్రదానం చేసి సత్కరించారు. నగరంలో ఆయుర్వేద వైద్యులు కేవీఎస్ఆర్ గోపాలన్, కొండా వెంకటేశ్వర్లు, ఎ.ఆనందవర్ధన్, బీవీ సీతారాం కిశోర్, డీవీహెచ్ ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమం వైఖానస మహా మండలి గుంటూరు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా.. దీవి కృష్ణప్రసాద్, దీవి శ్రీనివాసప్రసాద్, పోలి జయరామ్, బీవీ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

హిమసాగర చంద్రమూర్తి దంపతులను సత్కరిస్తున్న నిర్వాహకులు

అర్జీలపై శ్రద్ధ చూపకపోతే చర్యలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వస్తున్న అర్జీలపై అధికారులు పూర్తి శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 247 అర్జీలు నమోదయ్యాయి. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులతో మాట్లాడుతూ ప్రజలు అందించిన అర్జీలపై శ్రద్ధ చూపని అధికారులు.. తీరు మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

రైతులను ఆదుకోవాలి: మొంథా తుపానుతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘ నాయకులు కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. కౌలు రైతులను గుర్తించి వారికి కూడా పరిహారం అందించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘ రాష్ట్ర కార్యదర్శి గని రాజు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ భవన్ పనులు ప్రారంభించాలి: ఏసీ కళాశాల ఎదురుగా ఉన్న అంబేడ్కర్ భవన్ పనులను త్వరితగతిన ప్రారంభించాలని భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు కోరారు. ఈ మేరకు ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. భవన నిర్మాణాన్ని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

కువైట్ వెళ్లొచ్చేసరికి ఇంటిని ఆక్రమించుకున్నారు

ఉపాధి కోసమని కువైట్‌కు వెళ్లి తిరిగొచ్చేసరికి తన ఇంటిని ఆక్రమించుకున్నారని ఫిరంగిపురం మండలం 113 తాళ్లూరుకు చెందిన డి.లలితకుమారి పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. తనకున్న మూడు సెంట్ల స్థలంలో ఇంటిని నిర్మించుకుని మీటరు ఏర్పాటు చేసుకున్నానన్నారు. ఇంటి పన్నుకు దరఖాస్తు చేసుకునే సమయంలో కువైట్ వెళ్లి వచ్చేసరికి ఇంటి పన్ను వారి పేరుతో మార్చుకున్నారని, అధికారులు విచారించి తన ఇంటిని ఇప్పించాలని కోరుతున్నారు.

అదనపు పింఛను ఇప్పించాలి..: పి.రాజ

తన సోదరుడు ప్రభుకుమార్ పుట్టుకతోనే దివ్యాంగుడు. అప్పట్లో వికలాంగ పింఛను మంజూరు చేశారు. వైకల్యం నూరు శాతం ఉందని సదరం పత్రంలో ఇచ్చినా పింఛను పెంచి ఇవ్వడం లేదు. ప్రభుకుమార్ మంచానికే పరిమితమవ్వడంతో ఒకరు కనిపెట్టుకుని ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుకుమార్‌కు అదనంగా పింఛను అందించాలి.

కుటుంబ సభ్యుల సాయంతో పీజీఆర్ఎస్‌కు వచ్చిన ప్రభుకుమార్

గ్రంథాలయాలు జాతి వికాసానికి సోపానాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు జాతి వికాసానికి సోపానాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు దేశం పాపిరెడ్డి అన్నారు. మార్కెట్ కూడలిలోని హిందూ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. పుస్తకపఠనం విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. కళాశాల పాలకమండలి అధ్యక్షుడు ఎస్వీఎస్ సోమయాజి మాట్లాడుతూ జీవితంలో పైకెదిగిన ప్రముఖులంతా ఒకప్పుడు గ్రంథాలయాలను వినియోగించుకున్న వారేనన్నారు. కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి మాట్లాడుతూ కళాశాల గ్రంథాలయాన్ని ఎప్పటికప్పుడు ఆధునికీకరిస్తూ అంతర్జాల సౌకర్యాన్ని అందుబాటులో ఉంచుతున్నామన్నారు. సభకు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.విశ్వం అధ్యక్షత వహించగా.. ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ పొత్తూరి వేణుగోపాల్, సమన్వయకర్త సీహెచ్.అరుణ, అధ్యాపక సంఘ కార్యదర్శి పోలం రాజు వెంకటరాము, గ్రంథపాలకుడు డీవీ సుబ్బారావు, శ్రీజ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.



పాపిరెడ్డిని సత్కరిస్తున్న సోమయాజి, రామకృష్ణమూర్తి తదితరులు

వారోత్సవాలు.. ఉత్సాహంగా పోటీలు..

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: ఎన్జీవో కాలనీలోని పట్టాపురం శాఖ గ్రంథాలయంలో సోమవారం పాటల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ మాజీ అధికారి పి.ఇమ్మన్ ఖాన్ మాట్లాడుతూ పట్టాభిపురం శాఖ గ్రంథాలయంలో పది వేల పుస్తకాలున్నాయని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. గ్రంథాలయ అధికారి పి.సత్యశిరీష మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు.

పాటల పోటీల్లో పాల్గొన్న బాలలతో ఇమ్మన్ ఖాన్

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని ఎస్వీఎన్ కాలనీలోని గ్రంథాలయంలో విద్యార్థులకు 'పర్యావరణ పరిరక్షణ' అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు సోమవారం నిర్వహించారు. మహాకవి సమ్మేళనంలో భాగంగా తెలుగు కవులను స్మరించుకొని అనంతరం వారి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయాధికారి పి.సుభాషిణి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

గోరంట్ల: అరండల్‌పేట గ్రంథాలయంలో విద్యార్థులకు సోమవారం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. జూనియర్స్ విభాగం వారికి 'భారత రాజ్యాంగ దినోత్సవం' అంశంపై, సీనియర్స్ విభాగం వారికి ఏఐ అంశంపై, కళాశాల యువతకు సైబర్ సెక్యూరిటీ అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. జూనియర్ అధ్యాపకులు ఎన్.మాధవీలత, కె.భూలక్ష్మి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు 20న బహుమతులు అందజేయనున్నట్లు సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ తెలిపారు. కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు ఝాన్సీలక్ష్మి, యు.శ్రీనివాసప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తీర్చిదిద్దిన చిత్రాలు చూపుతున్న చిన్నారులు

వక్తృత్వ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో అతిథులు

విజ్ఞానంతో సేద్యం లాభదాయకం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: భూవిజ్ఞానంతో పాటు సూక్ష్మ పోషకాలు, జీవన ఎరువుల ప్రాధాన్యం గురించి అవగాహన పెంపొందించుకుని సేద్యం చేస్తే లాభదాయకంగా ఉంటుందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాం ఏడీఆర్ దుర్గాప్రసాద్ తెలిపారు. లాంఫాంలో గుంటూరు ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో 15 రోజుల సర్టిఫికెట్ కోర్సును సోమవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన దుర్గాప్రసాద్ మాట్లాడుతూ భూసార పరీక్షల ప్రాముఖ్యత, భూసార ఆధారిత వ్యవసాయ యాజమాన్యం వంటి అంశాలపై కోర్సులో చెప్పే అంశాలతో విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. రాష్ట్ర సమేటి సహాయ సంచాలకులు పుణ్యవతి మాట్లాడుతూ కోర్సులో చెప్పిన అంశాలను గ్రహించి సేద్యంలో అనుసరించి లబ్ధి పొందాలన్నారు. కార్యక్రమంలో వెస్టీజ్ మార్కెటింగ్ కంపెనీ లిమిటెడ్ నిపుణుడు మానస్, గుంటూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త ఎ.మనోజ్, రైతులు, వెస్టీజ్ స్టోర్ ఇన్‌ఛార్జులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్పులపాలై వాచ్‌మెన్ బలవన్మరణం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అప్పులపాలై ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన ఓ వాచ్‌మెన్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. పండరీపురంలోని ఓ అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌గా ఉంటున్న శ్యామ్‌సన్ (46) అప్పులపాలై మద్యానికి బానిసయ్యాడు. అప్పు ఇచ్చినవారి నుంచి ఒత్తిడి అధికమైంది. దీంతో ఈనెల 14న ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అరండల్‌పేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆస్తి వివాదం.. ఘర్షణ: ఆస్తి వివాదం నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణకు సంబంధించి అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్టీఆర్ కాలనీకి చెందిన సాంబశివరావు కారు డ్రైవర్. పూర్వీకుల ఆస్తి విషయమై ఆయనకు, మేనత్త బుజ్జిబాయి కుటుంబానికి మధ్య వివాదాలు ఉన్నాయి. ఆమెతో పాటు కొందరు సాంబశివరావు తండ్రి గాంధీనాయక్‌పై రాళ్లతో దాడి చేశారు. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే విధంగా బుజ్జిబాయి సాంబశివరావుతో పాటు కొందరు తమపై దాడి చేశారని ఫిర్యాదు చేశారు.

ఆకట్టుకున్న కుమార సంభవం

గుంటూరు సాంస్కృతికం: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై కార్తికమాసం సందర్భంగా గుళ్లపల్లి సుబ్బారావు సేవాసంస్థ ఆధ్వర్యంలో కుమార సంభవం కూచిపూడి నృత్యరూపకం ప్రదర్శితమైంది. తొలుత ఆలయ పాలక మండలి అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, గుళ్లపల్లి సుబ్బారావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజయవాడ శ్రీనృత్య ఆర్ట్ అకాడమీ నాట్యాచార్యులు భాగవతుల వెంకటరామశర్మ శిష్య బృందం కుమార సంభవం నృత్య రూపకాన్ని అభినయించారు. అనంతరం నిర్వాహకులు భాగవతుల వెంకటరామశర్మ దంపతులను, శిష్య బృందాన్ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమాలను గుళ్లపల్లి సుబ్బారావు సేవాసంస్థ సమన్వయకర్త రాఘవరావు పర్యవేక్షించారు.

ప్రజలకు స్వచ్ఛమైన నీరందించండి

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని దిగుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జనచైతన్య వేదిక హాల్‌లో నారాయణరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కృష్ణానది నుంచి మంచినీటిని పైపులైన్ల ద్వారా తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ..మంగళగిరి ఓపెన్ ఛానల్ నుంచి కలుషిత నీటిని అధికారులు తీసుకుంటున్నారని తెలిపారు. తాగునీటి సరఫరా వ్యవస్థలో లోపాలతో కుళాయిలకు కలుషిత నీరు సరఫరా అవుతుందన్నారు. కీలకమైన ఓవర్ హెడ్ ట్యాంకుల పైకప్పులు కూలిపోయి పక్షులు, కోతులు కళేబరాలతో నీరు కలుషితమౌతుందని..అవే నీటిని ప్రజలకు సరఫరా చేయడం బాధాకరమన్నారు. కలుషితనీటితో వ్యాధులతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. యుద్ధప్రాతిపదికన పైకప్పులు ఊడిపోయిన 8 ట్యాంకులకు ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రపరుస్తున్న మున్సిపల్ సిబ్బంది సేవలను వినియోగించుకోకుండా..ప్రత్యేక ఏజెన్సీని నియమించి ఒక్కొక్క ట్యాంక్ క్లీనింగ్‌కు సుమారు రూ.1.5 లక్షలు ఖర్చు చేయడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమేనన్నారు. ఈచర్యను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రేట్ పేయర్స్ అసోసియేషన్ సభ్యులు కనపర్తి రాఘవరావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో రేట్ పేయర్స్ అసోసియేషన్ సభ్యులు వల్లూరి సదాశివరావు, చావా శివాజీ, అందుగుల గోపి, వి.మోహనమురహరిరావు, ఆర్.రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుపాను బాధితులకు చేయూత

ఏటీ అగ్రహారం: మొంథా తుపానుతో నిరాశ్రయులైన మిర్చియార్డు పరిసర ప్రాంతాల్లోని ఇతర రాష్ట్రాలకు చెందిన పేదలకు భారత్ అభ్యుదయ సేవా సమితి(బాస్) ఆధ్వర్యంలో అమెజాన్ డొనేట్ కార్ట్ సహకారంతో నిత్యావసర వస్తువులు అందజేశారు. బాస్ సంస్థ అధ్యక్షురాలు గర్నెపూడి ప్రశాంతి మాట్లాడుతూ తమ మామ చుక్కా పీటర్‌పాల్ బాస్ సంస్థ స్థాపించారన్నారు.

సతీష్‌కుమార్ కేసు సీబీఐకి అప్పగించాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: హత్యకు గురైన సీఐ సతీష్‌కుమార్ కేసును సీబీఐకి అప్పగించాలని ఏపీ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. సంఘ కార్యనిర్వాహక అధ్యక్షుడు పారెళ్ల బసవేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు ఇందుర్తి శివన్నారాయణ మాట్లాడుతూ సతీష్‌కుమార్‌ను హత్య చేసిన నిందితులను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేయాలన్నారు.

సెస్సు చెల్లించడం లేదు

గోరంట్ల: ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో పనిచేసే కార్మికులకు నియామక పత్రాలు ఇవ్వడంలేదని, కనీస వేతనాలు అమలు చేయడం లేదని, కార్మిక సెస్సును ఐదేళ్లుగా చెల్లించడం లేదని తక్కెళ్లపాడుకు చెందిన అప్పసాని చంద్రశేఖర్, కిలారి రాజారమేష్ కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందించారు. దీనిపై కలెక్టర్.. కార్మిక శాఖ అధికారులకు సూచనలు చేసినట్లు, సెస్సు చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం.

ఏపీటీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నికలు రెవెన్యూ భవన్‌లో నిర్వహించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తిరిగి కె.బసవలింగారావు, మహమ్మద్ ఖాలీద్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2025- 27 కాలానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా పి.నాగశివన్నారాయణ, పుట్టా జనార్దనరావు, పూడుమల్లి పార్వతి, గుడిపాటి దాస్, కార్యదర్శులుగా పి.లక్ష్మీనారాయణ, గడ్డిపాటి శివరామకృష్ణయ్య, చక్కా వెంకటేశ్వరరావు, పచ్చల శివరామకృష్ణ, కుంబా శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్లుగా మునగా వెంకటేశ్వరరావు, బి.సాయిలక్ష్మి, కేసన రమేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా యు.వందనం, సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈవీ రామారావు, పరిశీలకులుగా మక్కెన శ్రీనివాసరావు వ్యవహరించారని తెలిపారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న కమిటీ సభ్యులు

అంత్యక్రియలు

కీ॥శే॥ దండా సాంబశివరావు గారు
ధర్మకర్త: విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానము
సెక్రటరీ: R.V.V.N కళాశాల, ధరణికోట, అమరావతి
మా కుటుంబ రథసారథి సేవాగుణం గల దండా సాంబశివరావు గారు ది: 17-11-2025 సోమవారం మ॥ 3 గం॥లకు స్వర్గస్తులైనారు వారి అంతిమయాత్ర ది: 18-11-2025 ఉ॥ 10గం॥ తర్వాత లెక్చరర్స్ కాలనీలోని మా స్వగృహము నుండి బయలుదేరును. కావున తెలియపరచటమైనది...
ఇట్లు: కుటుంబసభ్యులు
Ph: 94402 01129

(c) eenadu

ఈనాడు అమరావతి
కృష్ణా
మంగళవారం నవంబరు 18, 2025

నాటి జమానా.. జల రవాణా..

పడవలు వెళ్లడానికి కేఈబీ కెనాల్లో లాకుల వద్ద ఏర్పాటు చేసిన దారి

బ్రిటీషు కాలంలో కాలువల ద్వారానే సరకుల రవాణా జరిగేది. కాలానుగుణంగా జల రవాణాకు అంతరాయం ఏర్పడి ఆగిపోయింది. తోట్లవల్లూరు గ్రామ పరిధిలో విజయవాడ నుంచి అవనిగడ్డ వరకు కేఈబీ కెనాల్ ప్రవహిస్తోంది. ఈ కెనాల్ 1935లో నిర్మాణం జరిగింది. దీనికి తోట్లవల్లూరు మండలంలోని వల్లూరుపాలెం, గుర్విందపల్లి గ్రామాల వద్ద, చల్లపల్లి మండలం నిమ్మగడ్డ వద్ద లాకులు ఏర్పాటు చేశారు. ఈ లాకుల వద్ద పడవలు వెళ్లడానికి ఒక గేటు ఏర్పాటు చేశారు. సుమారు 1939 నుంచి ఈ కేఈబీ కెనాల్లో పడవలు, లాంచీల ద్వారా సరకులు, వరి ధాన్యం రవాణా చేసేవారని అప్పట్లో పనిచేసిన లస్కర్లు చెబుతున్నారు. నాడు రోడ్డు రవాణా విస్తరించకపోవడంతో జల రవాణానే ఎక్కువగా జరిగిందని చెబుతున్నారు. అందుకే కేఈబీ కెనాల్ ఒడ్డునే రైస్‌మిల్లులు ఏర్పాటు చేశారట. పడవలు ప్రయాణానికి అనుగుణంగానే లాకుల వద్ద గేట్లు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ రవాణా సుమారు 1972 వరకు జరిగిందని పెద్దలు చెబుతున్నారు.

- న్యూస్‌టుడే, తోట్లవల్లూరు

కృత్రిమ అవయవం.. దివ్యాంగులకు వరం

పంపిణీకి సిద్ధంగా కృత్రిమ అవయవాలు

రూప్‌చంద్ జైన్

భారత్ వికాస్ పరిషత్ ఉమ్మడి రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. వాటిలో అత్యున్నత కార్యక్రమం వికలాంగ్ పునరావాస్ యోజన. దీని ద్వారా దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా వారికి కృత్రిమ అవయవాలు అందజేస్తారు. 1993 నుంచి సుమారు 50 వేల కృత్రిమ అవయవాలను దివ్యాంగులకు అందజేశారు.

365 రోజులూ సంప్రదించండి.. దివ్యాంగులు ఎవరైనా 365 రోజులూ కృత్రిమ అవయవాల కోసం భారత్ వికాస్ పరిషత్‌ను సంప్రదించవచ్చని సేవా విభాగం దక్షిణ భారత ప్రాంతీయ కార్యదర్శి రూప్‌చంద్ జైన్ పేర్కొన్నారు. 'గుడివాడలో 1994 నుంచి నేటి వరకూ 2500 మందికి కృత్రిమ అవయవాలు అందించాం. ఏటా వికలాంగ్ పునరావాస్ యోజన శిబిరం నిర్వహించి దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను పంపిణీ చేస్తాం. వాటిని హైదరాబాద్‌లో తయారు చేయిస్తాం. కృత్రిమ అవయవాలు కావాల్సిన వారు 9848984899 నంబరులో సంప్రదించి పొందవచ్చని' జైన్ పేర్కొన్నారు. అవయవాల కొలతలు తీసుకున్న నెల రోజుల్లోగా ఉచితంగా అందిస్తామని, అత్యవసరం అయితే హైదరాబాద్ పంపి వెంటనే అందిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, గుడివాడ

సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

భాస్కరపురం : సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణకు అర్హత కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఈ నెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, సాధికారత అధికారి జి.రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు డిసెంబర్ 5న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని చెప్పారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ఆధారంగా విజయవాడ గొల్లపూడిలోని స్టడీ సర్కిల్‌లో శిక్షణ ఇస్తారన్నారు. పూర్తి వివరాలకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి కార్యాలయంలో, వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమాధికారి కార్యాలయాలు మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడల్లో సంప్రదించాలని సూచించారు.

ఉత్తరం రాయండి.. బహుమానం పొందండి

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న క్రమంలో నేటి తరం ఉత్తరాలు రాయడమే మానేసింది. యువత, విద్యార్థులు, పౌరుల్లో రచనా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు తపాలాశాఖ 'ఢాయి అఖర్' పేరుతో పోటీలు నిర్వహిస్తోంది. ఇందులో 18 ఏళ్లలోపు, 18 ఏళ్లు పైబడిన విభాగాల్లో లేఖ రచన పోటీలు నిర్వహించి ఉత్తమ రచనలకు రాష్ట్ర స్థాయి పోటీలో మొదటి మూడు స్థానాలు.. జాతీయ స్థాయిలో అయితే మొదటి మూడు విభాగాల్లో ఒక్కో విభాగంలో నలుగురు చొప్పున 12 మందికి బహుమతులు అందిస్తారు.

పోటీ ఇలా..
రెండు కేటగిరీలు ఉంటాయి. ఇన్‌ల్యాండ్ లెటర్, కార్డు కేటగిరీలో 500 పదాలు. . ఎన్వలప్ కేటగిరీలో ఏ4 పేపర్‌పై వెయ్యి పదాలు మించకుండా 'నీ రోల్ మోడల్'కు తెలుగు, హిందీ, ఆంగ్లం వచ్చిన భాషలో లేఖ రాయాలి. సొంతంగా రాయాలి. వయసు, విద్యార్హత పరిమితి లేదు.

★ ఉత్తరంతో పాటు 2025 జనవరి నాటికి ఎంత వయసు అన్న డిక్లరేషన్ జత చేయాలి.

ఆఖరు తేదీ డిసెంబరు 8..రాసిన లేఖను ఐఎల్‌సీ/ఎన్వలప్ కవర్‌లో పెట్టి 'ఎంట్రీ ఫర్ ఢాయి అఖర్ 2025-26' అని రాసి స్పీడ్ పోస్ట్‌లో డిసెంబరు ఎనిమిదిలోగా మీకు దగ్గరలోని మచిలీపట్నం, గుడివాడ డివిజన్ తపాలా కార్యాలయాలకు పంపాలి.

బహుమతి	రాష్ట్ర	జాతీయ
ప్రథమ	రూ.25వేలు	రూ.50వేలు
ద్వితీయ	రూ.10వేలు	రూ.25వేలు
తృతీయ	రూ.5వేలు	రూ.10వేలు

జోగి చుట్టూ.. మరో ఉచ్చు?

- ఏకంగా మడ, పంచాయతీ భూమి బేరం
- కృత్తివెన్ను ఠాణాలో ఐదుగురు అనుచరులపై కేసు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, న్యూస్‌టుడే, పెడన

12 మంది నుంచి రూ.90 లక్షలు లాగేశారు

మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేష్ గత ప్రభుత్వంలో అధికారం అండతో అడ్డగోలుగా చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. జోగి మంత్రిగా ఉన్నప్పుడు కృత్తివెన్ను మండలం ఇంతేరులోని మడ, పంచాయతీ భూములను ప్రైవేటు భూములని చెప్పి పలువురు నుంచి రూ.90లక్షలు వసూలు చేసిన వైనంపై ఆయన అనుచరులు ఐదుగురిపై కృత్తివెన్ను ఠాణాలో కేసు నమోదైంది. నరసాపురానికి చెందిన తమ్ము కల్యాణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కృత్తివెన్ను జడ్పీటీసీ మైలా రత్నకుమారి, జోగి ప్రధాన అనుచరుడు శ్రీనివాసరెడ్డి, మైలా రమేశ్, మైలా మహేశ్‌రాజు, వై.వెంకటరాజుపై ఐపీసీ సెక్షన్లు 420, 386, 506 రెడ్ విత్ 34 కింద కేసు కట్టారు.

ఇంతేరులో సర్వే నం.94లోని 30 ఎకరాల మడ, పంచాయతీ భూమిని ప్రైవేటు భూమి అని చెప్పి ఎకరం రూ.3లక్షలకే ఇస్తున్నామంటూ బేరం పెట్టారు. ఒక్కొక్కరికి 2.5 ఎకరాలు అగ్రిమెంట్ చేస్తామని 12 మంది నుంచి రూ.7.50లక్షలు చొప్పున వసూలు చేశారు. భూమి తమదేనని నమ్మించేందుకు అగ్రిమెంట్లు చేసుకొని తొలుత అడ్వాన్స్ తీసుకుని జోగి వద్దకు వెళ్లి మాట్లాడాక మిగిలిన డబ్బులు తీసుకున్నారని బాధితులు వాపోతున్నారు. నెలలు గడుస్తున్నా రిజిస్ట్రేషన్ చేయట్లేదని కృత్తివెన్ను తహసీల్దార్ కార్యాలయంలో భూముల గురించి విచారించారు. అవి మడ భూములని తేలడంతో తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని జోగి, ఆయన అనుచరులను అడితే ప్రభుత్వం తమదేనని, ఏదో విధంగా రిజిస్ట్రేషన్ చేయించి ఇబ్బంది లేకుండా చూస్తామని నమ్మించారు.

అప్పటి ఆగడాలపై వివరాల సేకరణ? మరోవైపు జోగి హయాంలో సాగిన జూదాలు, మట్టి మాఫియా, అక్రమ విద్యుత్తు కనెక్షన్లు, చెరువుల తవ్వకాలు తదితర వాటిపై పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నట్లు సమాచారం. త్వరలో ఈ అక్రమాలపై డీఎస్పీ స్థాయి అధికారితో సిట్ ఏర్పాటు చేస్తున్నారని పోలీసు వర్గాల్లో చర్చలు వినిపిస్తున్నాయి.

చంపుతామంటూ బెదిరింపులు..
2021లో ఘటన జరిగినా అప్పుడు జోగి మంత్రిగా ఉండడం, డబ్బులు అడిగితే చంపుతామంటూ అనుచరులు బెదిరింపులకు దిగడంతో ఎక్కడా ఫిర్యాదు చేయలేదు. ప్రభుత్వం మారాక తమ డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయించారు. దీంతో జోగి రమేష్, ఆయన అనుచరుల అరాచకాలు వెలుగులోకి వచ్చాయి. ఆధారాలను బాధితుడు పోలీసులకు అందించారు. త్వరలో జోగిపైనా కేసు నమోదు కానుందని సమాచారం.

చక్కని రూపు.. తిప్పుకోలేరు చూపు!

మేరీమాత ఆలయ థీమ్‌తో నిర్మించిన గుణదల రైల్వేస్టేషన్ ముందు భాగం

విశాలమైన ప్లాట్‌ఫాం

విజయవాడ రైల్వేస్టేషన్‌లో ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా ప్లాట్‌ఫారాలు లేకపోవడంతో రైళ్లను నగర శివారులో ఎక్కువ సేపు నిలుపుతున్నారు. ప్రయాణికుల ఇబ్బందులు తొలగించేందుకు గుణదల రైల్వేస్టేషన్‌ను అమృత్ భారత్ పథకం కింద రూ.60 కోట్లతో మేరీమాత ఆలయ థీమ్‌తో శాటిలైట్ స్టేషన్‌గా తీరిదిద్దారు. విశాలమైన ప్లాట్‌ఫాంను అందుబాటులోకి తీసుకొచ్చారు. విశ్రాంతి మందిరాలను మార్బుల్స్, టైల్స్‌తో అందంగా తీర్చిదిద్దారు.

- ఈనాడు, అమరావతి

ఐఎస్‌ఏ ఫలితాల్లో తెలుగమ్మాయిదే తొలి స్థానం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్(ఐఎస్ఏ) అసెస్‌మెంట్ పరీక్ష ఫలితాల్లో విజయనగరానికి చెందిన చార్టెడ్ అకౌంటెంట్ **అన్నె వెంకట రమ్య** అఖిలభారత స్థాయిలో టాపర్‌గా నిలిచారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) దేశవ్యాప్తంగా ఈ నెల 8న ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించింది. జాతీయ స్థాయిలో మొదటి ముగ్గురిని ఎంపిక చేస్తారు. సీఏ తర్వాత పోస్ట్ క్వాలిఫికేషన్ కోర్సుల్లో భాగంగా చార్టెడ్ అకౌంటెంట్లు పోటీపడతారు. సీఏలకు అప్‌గ్రెడేషన్, స్పెషలైజేషన్ లాంటింది. వేల మంది అభ్యర్థులు రాయగా.. 155(200) మార్కులతో రమ్య మొదటి ర్యాంకు సాధించారు.

డిప్లొమా నుంచి.. రమ్య స్వగ్రామం కృష్ణా జిల్లా బిల్లనపల్లి. తల్లిదండ్రులు సాయిరాణి, నాగేశ్వర రావు. వ్యవసాయ కుటుంబం. వివాహం అనంతరం విజయనగరం జిల్లా కేంద్రంలోని ప్రదీప్‌నగర్‌లో ఉంటున్నారు. భర్త వల్లభనేని సాయిరాం కుమార్ చౌదరి. ఇద్దరూ సీఏ వృత్తిలోనే ఉన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. సొంత జిల్లాలోనే ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె పదో తరగతి తర్వాత నందిగామలో పాలిటెక్నికల్ చదివారు. ఈక్రమంలో సీఏ వైపు మళ్లారు. 2012 నుంచి కొనసాగుతున్నారు.

సవాలుగా తీసుకున్నా.. 'నేను తెలుగు మాధ్యమం నుంచి వచ్చాను. సీఏ చేస్తానని చెప్పగానే కొందరు వద్దన్నారు. చాలా కష్టమని, ఉత్తీర్ణత అవ్వదన్నారు. దీంతో సవాలుగా తీసుకుని ప్రతి పరీక్షలో మంచి మార్కులు సాధించా. అయిదేళ్లలోనే పూర్తి చేశా. కష్టమనేది మన భ్రమ మాత్రమే. ఆసక్తి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు. ఏఐ కోర్సులు చేయాలన్నదే నా లక్ష్యం' అని రమ్య 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

విశాఖపట్నం-కొల్లాం ప్రత్యేక రైలు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విశాఖపట్నం-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు నంబరు 08539/08540 ప్రత్యేక రైలు ఈ నెల 18వ తేదీ నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం, తిరుగు ప్రయాణంలో ఈ నెల 19 నుంచి జనవరి 21 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని పేర్కొన్నారు. దువ్వాడ, సామర్లకోట, రాజమహేంద్రవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, త్రిప్పూర్, త్రిసూర్, ఎర్నాకుళం, కొట్టాయం స్టేషన్లలో ఆగుతుంది.

నచ్చినట్టు తూచెయ్.. అడగకుంటే దోచెయ్

- ఎంఎల్ఎస్ పాయింట్ల కేంద్రంగా తరుగు
- దుకాణానికి 3 క్వింటాళ్ల బియ్యం మాయం

ఈనాడు, అమరావతి

ఇదీ ఉయ్యూరులో ఓ రేషన్ దుకాణానికి సరఫరా అయిన ఓ బస్తా తూకం. సంచితో కలిపి బస్తా 50.6 కేజీల బరువుండాలి. ఇక్కడ మాత్రం 37.42 కేజీలే ఉంది. 13.18 కేజీలు మాయమయ్యాయి.

ఎంఎల్ఎస్ పాయింట్ల కేంద్రంగా రేషన్ సరఫరాలో మాయాజాలం చేస్తున్నారు. అక్కడి నుంచి రేషన్ షాపులకు వెళ్లే బియ్యం తూకాల్లో భారీగా వ్యత్యాసాలుంటున్నాయి. బస్తాకు రెండు నుంచి 5 కేజీల వ్యత్యాసం ఉండడంతో కార్డుదారులకు సరఫరా చేయడం డీలర్లకు కత్తిమీద సాములా మారింది. ప్రభుత్వం సవ్యంగా సరఫరా చేస్తున్నా ఎంఎల్ఎస్ పాయింట్ల కేంద్రంగానే దందా జరుగుతోందని డీలర్లు చెబుతున్నారు.

★ గొల్లపూడి ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి సరఫరా అవుతున్న బియ్యం బరువులో భారీగా వ్యత్యాసం ఉంటోందని డీలర్లు గగ్గోలు పెడుతున్నారు. బస్తాకు 2-5 కేజీల వరకు వ్యత్యాసం వస్తోందని అక్కడి నిర్వాహకులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. చాలా దుకాణాలకు డీలర్లు బరువు చూసుకోకుండానే బియ్యం పంపేస్తున్నారు.

- ఉమ్మడి జిల్లాలో రేషన్ కార్డులు : 11,07,933
- మొత్తం దుకాణాలు : 2,016
- నెలకు పంపిణీ చేసే బియ్యం (మె.ట) : దాదాపు 17,000
- ఎంఎల్ఎస్ పాయింట్ల సంఖ్య : 14

ఒక్కో దుకాణానికి 100 నుంచి 150 క్వింటాళ్లు సరఫరా అవుతాయి. దాదాపు 90శాతం డీలర్లకు పూర్తి స్థాయిలో రేషన్ సరఫరా కావడం లేదు. డీలర్లకు ముందే సమాచారం ఇచ్చి వారి ముందే తూకం వేసి సంతకం తీసుకోవాలి. డీలర్లు రావడానికి ముందే తూకం వేసి లోడ్ సిద్ధం చేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారికి అర్ధరాత్రి, తెల్లవారు జామున, తూకం వేసే 15 నిమిషాల ముందు సమాచారం ఇచ్చి తిప్పలు పెడుతున్నారు. నెలకు ఒక్కో డీలర్ 3-5 క్వింటాళ్ల బియ్యం నష్టపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో నెలకు 8వేల కింటాళ్లకు పైగా బియ్యం బొక్కేస్తున్నారు.

8వేల క్వింటాళ్లు స్వాహా

'బియ్యం సరఫరాలో ఎంఎల్ఎస్ పాయింట్ల నిర్వాహకులే దందా చేస్తున్నారు. మిగుల్చుకున్న బియ్యాన్ని నల్లబజార్లో అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి' అని రాష్ట్ర ఈపాస్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు కాగిత కొండ(జేమ్స్) ఆరోపించారు. దీనిపై కృష్ణా జేసీ నవీన్, ఎన్టీఆర్ డీఎం సతీశ్ వివరణ కోరగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కొలిక్కిరాని నున్న విద్యుత్తు టవర్ల వివాదం

వచ్చే సోమవారానికి వాయిదా వేసిన న్యాయస్థానం

ఈనాడు, అమరావతి: పశ్చిమ బైపాస్ విద్యుత్తు టవర్ల వివాదం ఇంకా కొలిక్కి రాలేదు. సోమవారం న్యాయస్థానంలో తీర్పు వస్తుందనుకున్న నేపథ్యంలో ఎన్‌హెచ్ అధికారుల అభ్యర్థన మేరకు వచ్చే సోమవారానికి విచారణ వాయిదా పడింది. ఇప్పటికే జక్కంపూడి టవర్ల విషయంలో పాత ఎలైన్‌మెంట్‌లోనే టవర్ల ఎత్తు పెంచాలని న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ఇదే పరిస్థితులున్న నున్న వివాదంలోనూ తీర్పు లాంఛనమే అని అందరూ భావించినా గత రెండు వారాల నుంచి వాయిదా పడుతూ వస్తోంది. టవర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు రాలేదని, మరో వారం వ్యవధి కావాలని ఎన్‌హెచ్ అధికారులు కోరడంతో న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వేర్వేరు ప్రాంతాల్లో టవర్లు ఉన్నా వివాదం ఒకటే అయినప్పుడు వేరువేరుగా ఎన్‌హెచ్ అధికారులు కేంద్రానికి అనుమతులు కోరుతూ ప్రతిపాదనలు పంపడం వల్లే జాప్యం అవుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

తమలపాకుతూ..



సాధారణంగా తీగ జాతి మొక్కలకు ఏదైనా ఊతం ఏర్పాటు చేస్తే పైకి పెరుగుతూ ఉంటాయి. సొర, బీర, పొట్ల తదితర కూరగాయ రకాలు, తమలపాకు, మిరియాల మొక్కలు అలా పెరగడం మనం చూస్తుంటాం. ఇదే రీతిలో బాపులపాడులో గూడవల్లి రామతులశమ్మకు చెందిన ఇంట్లో ఓ తమలపాకు మొక్కను.. కొబ్బరి చెట్టు మొదట్లో నాటగా, అది పైకంటూ గుబురుగా అల్లుకుంటూ పెరిగి.. చూపరులకు ఆసక్తి కలిగిస్తోంది.

- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

బండిస్తే దండిస్తారు..!

తల్లిదండ్రులూ.. అడిగారని పిల్లలకు వాహనాలివ్వొద్దు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

తల్లిదండ్రులు, మైనర్లకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పిల్లలు సరదా పడుతున్నారని వయసుతో సంబంధం లేకుండా తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చేస్తున్నారు. రోడ్డు మీదకు వస్తే రయ్యిమని చిత్రవిచిత్ర శబ్దాలన్నీ వినిపిస్తాయి. బడిఈడు పిల్లలు, కళాశాల యువకులు.. ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు, నలుగురు అతివేగంగా దూసుకుపోతూ కనిపిస్తున్నారు. కాస్త ఖాళీగా రోడ్డు కనిస్తే అక్కడే ఓ ఎనిమిదంకె వేస్తారు. అదీ చాలకపోతే ముందు టైరు పైకెత్తి వెనక్కివాలి విన్యాసాలు చేస్తారు. పిల్లలు అడగ్గానే వాహనం ఇచ్చేసి అనుకోని ప్రమాదం జరిగాక తప్పు చేశామని కుమిలిపోతున్న కన్నవారెందరో.

జరిమానాలు ఇలా..

అంశం	చలానా (రూ.వేలు)
మద్యం తాగి నడిపితే	10
లైసెన్స్ లేకుంటే	5-10
అతివేగం	1-2
ప్రమాదకర డ్రైవింగ్ (లైసెన్స్ రద్దు.. జైలు)	10
రేసింగ్	5-10
పరిమితి మించితే	20
శిరస్త్రాణం లేకుంట	1

రెండేళ్లలో కేసులు ఇలా

ఏడాది	మైనర్ల డ్రైవింగ్	జరిమానా (రూ.లక్షల్లో)	శబ్ద కాలుష్యానికి కారణంపై	జరిమానా (రూ.లక్షల్లో)
2024	463	2.54	256	2.56
2025	463	6.41	142	1.66

(ఇప్పటి వరకు)

ఇవీ ఉదంతాలు..

☛ **ఉయ్యూరుకు చెందిన** 17 ఏళ్ల యువకుడు ద్విచక్ర వాహనంపై అతివేగంగా వెళ్తూ రోడ్డు దాటుతున్న పాదచారుడిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ☛ **కోడూరుకు చెందిన** 16 ఏళ్ల బాలుడు స్నేహితులు రెచ్చగొట్టారని మితిమీరిన వేగంతో బైక్‌పై దూసుకుపోయి వాహనం అదుపుతప్పి పడిపోవడంతో దుర్మరణం పాలయ్యాడు. ☛ **చల్లపల్లి ఠాణా పరిధిలో** రెండు ద్విచక్ర వాహనాలపై పక్కపక్కన మాట్లాడుకుంటూ వస్తున్న ఇద్దరు మైనర్లను వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టడంతో మృత్యువాతపడ్డారు. ★ ఇలా ఒకటి రెండు కాదు జిల్లాలో ఏడాదిలోనే పదుల సంఖ్యలో మైనర్ల డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరిగాయి. అందులో కొందరు మృత్యువాత పడ్డారు.

తల్లిదండ్రులదే తప్పు – ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

చాలా మంది తల్లిదండ్రులకు అవగాహన కల్పించాం. మైనర్లకు వాహనాలు ఇస్తే కన్నవారిదే తప్పుగా భావించి పిల్లలతో పాటు వారిపైనా కేసులు నమోదు చేస్తాం. వాహన యజమాని లైసెన్స్ రద్దు చేసి జైలు, జరిమానాలు విధిస్తాం.

ముఖం చాటేస్తున్న అద్విక ఏజెంట్లు

ఈనాడు, అమరావతి: అద్విక ట్రేడింగ్ కేసులో మింగిన సొమ్మును తిరిగి రాబట్టేందుకు పోలీసులు ఇస్తున్న నోటీసులకు ఏజెంట్లు ముఖం చాటేస్తున్నారు. అయాచితంగా లబ్ధి పొందిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపించడం లేదు. తమ ముందు హాజరై వివరణ ఇవ్వాలన్న పోలీసుల తాఖీదులను పట్టించుకోవడం లేదు. తమకు కొంత సమయం కావాలని కొందరు కోరుతున్నారు. తాజాగా సోమవారం పోలీసుల ఎదుట హాజరుకావాల్సిన ఏజెంట్లు సుధాకర్, కల్యాణ్‌చక్రవర్తి, రాజేంద్రప్రసాద్‌లు డుమ్మా కొట్టారు. అదనంగా పొందిన రూ.3కోట్ల సొమ్మును తిరిగి చెల్లించేందుకు అంగీకరించని ఒంగోలుకు చెందిన ఏజెంట్ సురేష్‌ను పోలీసులు గత వారం అరెస్టు చేశారు. మొత్తం 62 మంది ఏజెంట్లలో 32 మంది ఎక్కువ ప్రయోజనం పొందారు. రూ.54 కోట్లు పెట్టుబడికి రూ. 105 కోట్లు మేర ప్రయోజనం పొందారు. రూ.49 కోట్లు ఎక్కువగా దక్కించుకున్నారు. వీరందరికీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. గడువు దాటిన తర్వాత కూడా స్పందించకపోతే అరెస్టు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

భార్య పుట్టిన రోజు నాడే.. భర్త ఆత్మహత్య!

మనస్పర్థలే కారణం

గుడివాడ, న్యూస్‌టుడే: భార్యతో జరిగిన స్వల్ప వివాదానికి తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆమె పుట్టిన రోజునే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై గుడివాడ రూరల్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం గుడివాడ మండలం మల్లాయపాలెం గ్రామ పరిధిలోని టిడ్కో కాలనీలో జాలాది నాగరాజు (35), ప్రవల్లిక దంపతులు వారి ఇద్దరు ఆడపిల్లలతో జీవనం సాగిస్తున్నారు. నాగరాజు గత కొంతకాలంగా కుటుంబ పోషణ నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్నాడు. గత కొద్ది రోజులుగా నాగరాజు, ప్రవల్లికల మధ్య వివాదం సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈనెల 16వ తేదీ సాయంత్రం ఇద్దరి మధ్య ఫోన్‌లో వాగ్వాదం జరిగింది. ఆ తరువాత ఏమి జరిగిందో ఏమో.. భార్య పుట్టిన రోజైన సోమవారం ఉదయం నాగరాజు హైదరాబాద్ నుంచి గుడివాడ చేరుకుని నేరుగా పడక గదికి వెళ్లి తలుపులు మూసి, సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంత సేపటికీ తలుపులు తీయక పోవడంతో ప్రవల్లిక చుట్టుపక్కల వారితో తలుపులు పగుల కొట్టి చూడగా నాగరాజు ఉరికి వేలాడుతూ కనిపించాడు. వెంటనే 108కి ఫోన్ చేయగా వారు వచ్చి అప్పటికే మృతి చెందాడని తెలిపారు. ప్రవల్లిక ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్.ఐ ఎన్.చంటి బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

అత్యాశ కొంపముంచింది

● సోదరుడితో కలిసి ఉద్యోగం చేసే సంస్థకే రూ.87 లక్షలకు టోకరా
● చివరకు పట్టుబడిన నిందితులు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే

స్వాధీనం చేసుకున్న నగదుతో రైల్వే డీఎస్పీ రత్నరాజు, జీఆర్పీ సీఐ రమణ, ఆర్పీఎఫ్ సీఐ అలీ తదితరులు

పెద్ద మొత్తంలో సొమ్ము చోరీచేసే అవకాశం తీరేసరికి తుర్రుగా సెటిలై పోదామని భావించిన ఓ వ్యక్తి.. సోదరుడితో కలిసి పనిచేస్తున్న సొంత సంస్థ సొమ్మునే చోరీ చేశాడు. చివరకు అడ్డంగా దొరికిపోయి కటకటాల పాలయ్యారు. ఈ కేసు వివరాలను సోమవారం విజయవాడలో రైల్వే డీఎస్పీ రత్నరాజు, జీఆర్పీ సీఐ జేవీ రమణ వెల్లడించారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం దుగ్గిరెడ్డిపాలెంకు చెందిన బూదల లలిత్‌బాబు (32).. విజయనగరం జిల్లా కర్లాంలోని ఓ పౌల్ట్రీఫామ్‌లో హెచ్‌ఆర్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ కంపెనీ కేంద్ర కార్యాలయం గుంటూరులో ఉంది. అతని సోదరుడు బూదల అశోక్‌కుమార్ (31) హైదరాబాద్‌లో ఉంటూ.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. తరచూ వ్యాపారం నిమిత్తం ఉత్తరాది ప్రాంతాలకు వెళుతుంటాడు. కర్లాం బ్రాంచి నుంచి గుంటూరులోని కేంద్ర కార్యాలయానికి నగదు తెచ్చేందుకు గత నెల 30న.. గుంటూరు నుంచి బెజవాడ నాగరాజు అనే ఉద్యోగి బయలుదేరాడు. పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లే విషయాన్ని లలిత్‌బాబు.. తన సోదరుడు అశోక్‌కుమార్‌కు చెప్పాడు. ఇద్దరూ కలిసి ఆ డబ్బును ఉద్యోగి నుంచి కొట్టేసేందుకు ప్రణాళిక వేశారు. గుంటూరు నుంచి కర్లాం వెళ్లిన నాగరాజు.. అక్కడ బ్రాంచి కార్యాలయంలోని రూ.87లక్షలు తీసుకుని బ్యాగులో పెట్టుకుని అక్టోబరు 31న విశాఖపట్నం చేరుకున్నాడు. అక్కడ రాయగడ ఎక్స్‌ప్రెస్‌లో నాగరాజు బీ1 బోగీ ఎక్కాడు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం నాగరాజుతో కలిసి రైల్లో వెళ్లేలా సోదరులు పథకాన్ని రూపొందించారు. అతనితో పాటు అశోక్‌కుమార్ ఆ బోగీ ఎక్కాడు. డబ్బు బ్యాగును నాగరాజు తన బెర్త్ కింద పెట్టుకుని నిద్రపోయాడు. తెల్లవారుజామున 3.10 గంటలకు మెలకువ వచ్చి చూసేసరికి బ్యాగు కనిపించలేదు. రైలు విజయవాడ స్టేషన్ దాటిపోయింది. గుంటూరులో దిగిన తర్వాత విజయవాడ రైల్వేస్టేషన్ వచ్చి జీఆర్పీ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సీసీ కెమెరాల పరిశీలన

రంగంలోకి దిగిన జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు.. ఆర్పీఎఫ్ కమాండ్ కంట్రోల్‌లోని సీసీ టీవీ కెమెరాల్లోని దృశ్యాలను పరిశీలించారు. ఆ సమయంలో ఒకటో నంబరు ప్లాట్‌ఫామ్ నుంచి టోపీ, మాస్క్ ధరించి, సిమెంటు రంగు బ్యాగు ఉన్న ఒక వ్యక్తి వెళ్తున్నట్లు గుర్తించారు. ఫిర్యాది ఇచ్చిన సమాచారం ప్రకారం దొంగిలించిన బ్యాగు, అనుమానిత వ్యక్తి తీసుకున్న బ్యాగు ఒకటేనని నిర్ధారించుకున్నారు. స్టేషన్ నుంచి బయటకు వస్తున్న అతని కదలికలను ట్రాక్ చేశారు. విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి వారధికి, అక్కడి నుంచి బస్సులో వెళ్లినట్లు గుర్తించారు. అంతకు మించి ఆధారాలు దొరకలేదు.

కాల్ డేటా విశ్లేషణతో వీడిన చిక్కుముడి

పౌల్ట్రీ సంస్థలో పనిచేసే మొత్తం 400 మంది ఫోన్ నంబర్లను పోలీసులు తీసుకుని వాటి కాల్ డేటా రికార్డులను తెప్పించి విశ్లేషించారు. పది రోజులు దాటినా ఒక్క ఆధారమూ దొరకలేదు. చివరకు లలిత్‌బాబుపై దృష్టి సారించారు. గత ఆరు నెలల కాలంలో అతను ఉపయోగించే మూడు సిమ్‌ల తాలూకు కాల్ డేటాను తీసుకుని విశ్లేషించారు.. ఓ నంబరు నుంచి ఆగస్టు 19, అక్టోబరు 4న మాట్లాడినట్లు గుర్తించారు. దీనిపై ఆరా తీయగా అది అతని సోదరుడు అశోక్‌కుమార్‌కు చెందిన నంబరుగా గుర్తించారు. అతను మొత్తం రెండు నంబర్లు వాడుతున్నట్లు తేలింది. టెలికామ్ సంస్థ సర్వర్‌లో పరిశీలించగా అతని పేరున మరో మూడు సిమ్‌లు ఉన్నట్లు గుర్తించారు. మధ్యప్రదేశ్‌లో తీసుకున్న సిమ్‌తో డేటా రీఛార్జి చేసుకుని ఉపయోగిస్తున్నాడు. సాధారణ కాల్స్ కాకుండా పూర్తిగా సిగ్నల్ యాప్ ద్వారా సోదరులు ఇద్దరూ మాట్లాడుకున్నట్లు గుర్తించారు.

అప్పులు తీర్చేసి.. ఈఎంఐలు కట్టేసి..

ఆధారాలు దొరకడంతో లలిత్‌బాబు, అశోక్ కుమార్‌లను పోలీసులు ఈ నెల 15న అరెస్టు చేశారు. రైలులో నాగరాజు నుంచి దొంగిలించిన రూ.87 లక్షల్లో.. రూ.2.50 లక్షలు ఇద్దరూ ఖర్చు చేశారు. బాకీలు తీర్చి, ఈఎంఐలు కట్టారు. మిగిలిన రూ.84.50 లక్షల సొమ్మును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కొండారెడ్డితో కలిసి ఎండీఎంఏ తీసుకునే వాళ్లం

● ఇంటరాగేషన్‌లో వెల్లడించిన లోహిత్ యాదవ్
● నెల్లూరు కారాగారంలో ప్రశ్నించిన పోలీసులు

ఈనాడు, అమరావతి

'వైకాపా నేత కొండారెడ్డి, నేను, మరికొంత మంది కలిసి తరచూ డ్రగ్స్ మత్తు పదార్థాలను తీసుకునేవాళ్లం. దాదాపు 20 మంది వరకు విశాఖలో తరచూ కలుస్తుంటాం. దొరికిన ఎండీఎంఏతో పార్టీ చేసుకుంటాం. లేని పక్షంలో గంజాయి, మద్యం తీసుకుంటాం.' అని ఎండీఎంఏ కేసులో అరెస్టు అయి నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న లోహిత్ యాదవ్‌ను మాచవరం పోలీసులు సోమవారం ప్రశ్నించినప్పుడు వెల్లడించాడు. బెంగళూరు నుంచి మధుసూదన్ అలియాస్ మ్యాడీ ద్వారా డ్రగ్స్ తెప్పించుకునే వారమని చెప్పాడు. తన పుట్టిన రోజు వేడుకలో డ్రగ్స్‌ను వినియోగించేందుకే బెంగళూరు నుంచి శ్రీవాత్సవ్, హవీలా ద్వారా తెప్పించుకుంటుండగా వారు విజయవాడలో పోలీసులకు పట్టుబడ్డారని వివరించినట్లు తెలిసింది.

సన్నీ, హారిష్ ద్వారా మ్యాడీ పరిచయం..

బెంగళూరులో ఉంటున్న మ్యాడీ ఎలా పరిచయం అయ్యాడని పోలీసులు లోహిత్ యాదవ్‌ను ప్రశ్నించారు. తనకు సన్నీ, హారిష్ ద్వారా పరిచయం అయ్యాడని చెప్పాడు. నెల్లూరుకు చెందిన హారిష్.. విశాఖపట్నంలో చదువుతున్నాడు. శ్రీవాత్సవ్‌కు విశాఖలో పరిచయమై స్నేహితుడిగా మారాడు. నెల్లూరుకు చెందిన సన్నీకి హారిష్‌తో గతంలో పరిచయం ఉందని విచారణలో చెప్పాడు. ఎండీఎంఏను మ్యాడీ సరఫరా చేస్తుంటాడని.. సన్నీ ద్వారా హారిష్ తెలుసుకున్నాడు. ఇలా పలుసార్లు శ్రీవాత్సవ్ బెంగళూరు వెళ్లి ఎండీఎంఏ తీసుకొచ్చేవాడని సమాధానమిచ్చాడు. తాను విశాఖ నుంచే యూపీఐ ద్వారా మ్యాడీకి డబ్బులు బదిలీ చేసేవాడినని.. తర్వాత బెంగళూరు నుంచి తెప్పించేవారమన్నాడు. గతంలో చాలాసార్లు తెప్పించామని, ఇటీవల బెంగళూరులో పోలీసులకు దొరికిపోయిన ఇద్దరి గురించి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు. ఇటీవల బెంగళూరులో మ్యాడీ అరెస్టు తర్వాత పలు కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో మరింత లోతుగా విచారించేందుకు కోర్టు అనుమతితో లోహిత్ యాదవ్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు నెల్లూరు జైలులో పోలీసులు ప్రశ్నించారు. ఈ విచారణలో మరికొన్ని కీలకమైన అంశాలను కూడా వెల్లడించినట్లు సమాచారం. మరికొందరి పాత్ర గురించి బయటకు వచ్చినట్లు తెలిసింది.

మధ్యాహ్న భోజన పథకం నాణ్యతలో రాజీపడొద్దు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నాణ్యతలో రాజీపడకుండా సక్రమంగా అమలు చేయాలని కలెక్టర్ డీకే.బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి స్టీరింగ్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మధ్యాహ్న భోజన పథకం అమల్లో లోటుపాట్లపై ఆరా తీశారు. మెనూలో ఏమైనా మార్పులు అవసరం ఉందా, చిక్కీ, బియ్యం నాణ్యత, గుడ్లు సరఫరా తదితర అంశాలపై అధికారులను ప్రశ్నించారు. బియ్యం నాణ్యత బాగుందని, సమయానికి లోడు రాకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయని వారు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యలపై లేఖ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని అధికారులకు సూచించారు.

● అకాల శిశువుల జీవన శాతం పెంచడానికి పలు వైద్య సేవలను బలోపేతం చేయాలని కలెక్టర్ బాలాజీ అధికారులకు సూచించారు. వరల్డ్ ప్రిమెచ్యూరిటీ డేను పురస్కరించుకొని కలెక్టరేట్‌లో సోమవారం సంబంధిత గోడపత్రులను, బ్యానర్‌ను ఆయన ఆవిష్కరించారు. ప్రిమెచ్యూర్ శిశువుల ఆరోగ్య సమస్యలు, సమయానికి తగిన చికిత్స ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంచడం అత్యవసరమన్నారు. జేసీ నవీన్, డీఎంహెచ్‌వో యుగంధర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు పమిడిముక్కల విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పమిడిముక్కల, న్యూస్‌టుడే : వోల్గా ఆర్చరీ అకాడమీ ఇటీవల విజయవాడలో రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక నిర్వహించింది. పమిడిముక్కల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికల్లో ప్రతిభ చూపి జట్టులో స్థానం సాధించినట్లు ఉపాధ్యాయుడు ఎం.శ్రీకుమార్ తెలిపారు. ఇండియన్ రౌండ్ విభాగంలో ఎంపికైన రఘునాథ్, సుశాంత్, కౌశిక్, హర్షవర్ధన్, సాయిశ్రీ, శ్రీవల్లి, శ్రీలక్ష్మీప్రియ 18, 19, 20 తేదీల్లో నూజివీడులో జరిగే రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు ఇ.వి.నారాయణ తెలిపారు.

గుడివాడలో బీసీలు అధికారంలోకి రావాలి

మాట్లాడుతున్న బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ నియోజకవర్గంలో బీసీలు అధికారంలోకి వచ్చేలా భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) రానున్న కాలంలో పనిచేయనుందని పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలో ఆయన భారీ కార్ల ర్యాలీతో సోమవారం పర్యటించారు. స్థానిక యాదవ సంఘ పెద్దలు ఆయనను సాదరంగా ఆహ్వానించారు. ఆయన ఏలూరు రోడ్డులోని శ్రీ కృష్ణ మందిరంలో స్వామివారికి ప్రత్యేక పూజలను చేశారు. ఈసందర్భంగా గుడివాడ నియోజకవర్గ యాదవ సంఘ పెద్దలతో చర్చించారు. ఈక్రమంలో ఆయన మాట్లాడుతూ గుడివాడలో బలమైన బీసీ నేతలను బీసీవై పార్టీ రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకుంటామన్నారు. గుడివాడ నియోజకవర్గాన్ని బలమైన నాయకత్వంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. తొలుత యాదవ సంఘ నియోజకవర్గం నాయకుడు డొక్కు రాంబాబు రామచంద్ర యాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో లోయ రాజేష్, నేతలు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

చెరకు రైతు సమస్యలపై శాసనసభలో వివరిస్తా..

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : చెరకు రైతు సమస్యలపై శాసనసభలో వివరిస్తానని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చాగంటిపాడు శివారు పిల్లివానిలంకలో చెరకు సాగు చేసిన రైతుల వద్దకు ఎమ్మెల్యే వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. చెరకు పంటకు గిట్టుబాటు ధర లేదని, చెరకు నరికి పరిశ్రమకు తరలించేందుకు కూలీల సమస్య అధికంగా ఉందని తెలిపారు. వీటిపై కుమార్ రాజా మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. తెదేపా నాయకుడు కళ్లం వంశీకృష్ణరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఫిర్యాదిదారుల సమస్య వింటున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

జనం పక్షాన ఉండి సమస్యలను పరిష్కరించాలి

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : ప్రజలు ఫిర్యాదు చేసిన సమస్యలను పోలీసులు పరిష్కరిస్తారనే నమ్మకాన్ని వారిలో కలిగించాలని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనాలు వారి జీవితంలో ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖను ఆశ్రయిస్తారని, వారి పక్షాన నిలబడి, చట్టపరిధిలో విచారణ పూర్తి చేసి పరిష్కరించాలన్నారు. కోడూరుకు చెందిన రమణమ్మ అనే వృద్ధురాలు కడుపున పుట్టిన వారే తిండి పెట్టకుండా కష్టాల పాలు చేస్తున్నారని, న్యాయం చేయాలని వేడుకున్నారు. పెనమలూరుకు చెందిన వంశీ స్నేహితుడిని నమ్మి అప్పు ఇచ్చానని, తిరిగి చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని వాపోయాడు. కుటుంబ కలహాలు, ఆస్తి, అన్నదమ్ముల గొడవలు, ఉద్యోగ మోసాలు, సరిహద్దు వివాదాలు తదితర అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి.

ఉదయం రెక్కీ.. తెల్లవారుజామున చోరీ

అయిదుగురు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు ● 384 గ్రాముల బంగారం స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజా, పక్కన సీఐ అబ్దుల్‌నబీ, ఎస్సై నాగరాజు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో నమోదైన చోరీ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఆధారాలు లేకుండా చేయడంతో కేసును ఛేదించడం వారికి సవాల్‌గా మారింది. ఈ మేరకు డీఎస్పీ సీహెచ్. రాజా స్టేషన్‌లో సోమవారం ఆయా వివరాలను విలేకరులకు వెల్లడించారు. మచిలీపట్నం పరాసుపేట ప్రాంతంలోని ఓ ఇంట్లో 220 గ్రాముల బంగారం చోరీకి గురయ్యింది. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. అక్కడ ఎలాంటి ఆధారాలు దొరక్కపోవడంతో కేసు ఛేదించేందుకు ప్రత్యేక దర్యాప్తు నిర్వహించారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి బాలబోయిన రమేష్ అలియాస్ విక్రమ్ ఒంగోలులో ఉన్నట్లు తెలుసుకుని అతనితో పాటు కె.రఘునాథ్, షేక్ ఆమతుల్ ఖాదరి అలియాస్ బబ్లు, ఆర్.అయ్యప్ప, ఏ.ఉదయ్ కిరణ్‌లను అరెస్టు చేశారు. విచారణలో వారు అంతర్రాష్ట్ర దొంగలు అని, మచిలీపట్నం, పెనమలూరు పరిధిలోని పోరంకి, నెల్లూరు జిల్లాలోని వేదాయపాలెం, గుంటూరు జిల్లాలోని నగరంపాలెం, పట్టాభిపురం ప్రాంతాల్లోనూ చోరీలను పాల్పడినట్లు తేలింది. దీంతో వారి వద్ద నుంచి 384.9 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రమేష్ ఉదయం పూట రెక్కీ నిర్వహించి తెల్లవారుజామున గోడ దూకి ఇంట్లోకి వస్తాడు. వచ్చే ముందే సీసీ కెమెరాలను పగలగొట్టడం లేదా తొలగిస్తాడు. దొంగిలించిన బంగారాన్ని రఘునాథ్ ద్వారా విక్రయిస్తుంటాడని డీఎస్పీ తెలిపారు. సీఐ అబ్దుల్‌నబీ, తాలూకా ఎస్సై నాగరాజు, బంటుమిల్లి ఎస్సై గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించండి

మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలపై దృష్టి సారించి, సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జేసీ ఎం.నవీన్, డీఆర్వో కె.చంద్రశేఖరరావు తదితరులతో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి మాట్లాడారు. అవగాహన లేక చేసే తప్పుల వల్ల దరఖాస్తులు రీ ఓపెన్ అవుతున్నాయన్నారు. అర్జీలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియపై ఎన్నిసార్లు అవగాహన కల్పించినప్పటికీ అవే తప్పులు పునరావృతం అవుతున్నాయని, ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్జీదారు సంతృప్తికరమైన పరిష్కారం పొందకుండా సిటిజన్ బెనిఫిటెడ్ ఆప్షన్ ఎంచుకోవద్దన్నారు. పిల్లల చదువులకు బ్యాంకులో దాచుకున్న నగదును సైబర్ నేరగాళ్లు దోచేశారని, తమను ఆదుకోవాలని పామర్రుకు చెందిన అనిత విజ్ఞప్తి చేశారు. నాగాయలంక మండలం పెదపాలెంలో 2006లో అప్పటి ప్రభుత్వం రెండు సెంట్లు చొప్పున పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసిందని, స్థలం చూపిస్తే గృహాలు నిర్మించుకుంటామని కొందరు కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. ఇలా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలపై దరఖాస్తులు అందజేశారు. కేఆర్‌సీసీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

హెచ్‌ఆర్‌పీసీఐ కృష్ణాజిల్లా ఛైర్మన్‌గా నియామకం

వెంకటేశ్వరరావు

కానూరు, న్యూస్‌టుడే : కానూరుకు చెందిన నంగెడ్డ వెంకటేశ్వరరావు హ్యూమన్ రైట్స్‌కు చెందిన డ్రగ్స్ అండ్ క్రైమ్ ప్రివెన్షన్ సెల్ విభాగానికి కృష్ణాజిల్లాకు ఛైర్మన్‌గా నియమితులయ్యారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను హెచ్‌ఆర్‌పీసీ ఆఫ్ ఇండియా నేషనల్ ఛైర్మన్ టి.ప్రసన్నకుమార్ ఆయనకు అందించారు. ఆయన స్వగ్రామం కృష్ణా జిల్లాలోని బంటుమిల్లి. వెంకటేశ్వరరావు నగరంలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 640 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

రూ.80 లక్షల విలువైన భూమి రామాలయానికి వితరణ


దాత వెంకట్రాయుడు దంపతుల నుంచి పత్రాలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, ఆలయ కమిటీ ప్రతినిధులు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: దేవుడిపై నమ్మకంతో సేవ చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. సోమవారం కృష్ణాజిల్లా కంకిపాడు మండలంలోని తెన్నేరు గ్రామంలోని కోదండ రామాలయానికి అదే గ్రామానికి చెందిన యార్లగడ్డ రామారావు, సరస్వతి దంపతుల చిన్న కుమారుడు దాత వెంకటరాయుడు దంపతులు తమ పూర్వీకులు కోటేశ్వరరావు, సీతారావమ్మల జ్ఞాపకార్థం సుమారు రూ.80 లక్షల విలువైన ఎకరం భూమిని వితరణగావించారు. దీనిపై వచ్చే ఆదాయాన్ని ఆలయ నిర్వహణ, ధూప, దీప నైవేద్యాలకు వినియోగించునేందుకు వాడాలని విజ్ఞప్తి చేశారు. పొలం దస్తావేజులను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ చేతుల మీదుగా ఆలయ కమిటీ ప్రతినిధులు నాదెళ్ల పట్టాభిరామారావు, పద్మావతి, మిక్కిలినేని సాయి సత్యనారాయణ, కళావతి, యార్లగడ్డ రాజారావు, అరుణ కుమారి, నిమ్మగడ్డ నాగేశ్వరరావు అరుణకుమారి, అడుసుమిల్లి లక్ష్మణరావు, శ్రీవల్లి దంపతులకు అందజేశారు. అనంతరం దాతలను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిలుపు మేరకు పీ-4లో భాగంగా దాతలు ముందుకు వచ్చి పేదలను ఆదుకోవాలని కోరారు.

అనారోగ్యంతో నగరాల కార్పొరేషన్ ఛైర్మన్ మృతి

విజయవాడ వన్‌టౌన్: తెదేపా నేత, ఏపీ నగరాల అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మరుపిళ్ల తిరుమలేశ్వరరావు(59) మృతి చెందారు. కొద్ది రోజులుగా విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటూ ఇంటి వద్దనే ఉంటున్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచారు.

విజయ్‌భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్ వాయిదా

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: సామాజిక మాధ్యమాల్లో కూటమి నేతలు.. మహిళలు, న్యాయమూర్తులపై అనుచిత పోస్టులతో రెచ్చిపోయి అరెస్టు అయ్యి రిమాండ్‌లో ఉన్న వైకాపా సోషల్ మీడియా కార్యకర్త మాలపాటి విజయ్‌భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్ మంగళవారానికి వాయిదా పడింది. భాస్కర్‌రెడ్డి సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యవహారంలో మరింత లోతైన విచారణ చేసేందుకు వారం రోజులు పోలీసు కస్టడీకి ఇవ్వాలని దాఖలైన పిటిషన్ సైతం వాయిదా వేశారు. మరోవైపు పోలీసులు అరెస్టు చేసేందుకు వెళ్లిన క్రమంలో వారిపై దాడి చేసిన కేసులోనూ భాస్కర్‌రెడ్డికి రిమాండ్ విధించేందుకు పీటీ వారెంట్ ఇవ్వాలని కోర్టును కోరారు. దీనిపై తదుపరి విచారణలో స్పష్టత రానుంది.

కీలక వివరాలు వెల్లడించని సతీష్

☛ తనకేమీ తెలియదని.. రంగయ్యకే తెలుసని బుకాయింపు
☛ ముగిసిన కస్టడీ, కోర్టులో హాజరు.. ఈనెల 25 వరకు రిమాండ్

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో వివిధ బ్రాండ్ల లేబుళ్ల డిజైన్, ప్రింటింగ్‌కు సంబంధించి కీలక వివరాలేవీ నిందితుడు సతీష్ (ఏ17) వెల్లడించలేదు. ఐదు రోజుల కస్టడీ సోమవారంతో ముగిసింది. నిందితుడికి వైద్య పరీక్షలు చేయించి సోమవారం సాయంత్రం విజయవాడలోని ఎక్సైజ్ కోర్టులో సిట్ అధికారులు హాజరుపర్చారు. నిందితుడికి న్యాయాధికారి.. ఈనెల 25వ తేదీ వరకు రిమాండ్ విధించడంతో విజయవాడలోని జిల్లా కారాగారానికి తరలించారు. హైదరాబాద్ దిల్‌సుక్‌నగర్‌లోని ఆర్‌జే డిజైన్స్‌లో జనార్దనరావు ఆదేశం మేరకు నిందితుడు తిరుమలశెట్టి శ్రీనివాసరావు తమను సంప్రదించాడని చెప్పాడు. ఆయన వాట్సాప్‌లో మద్యం కంపెనీ లేబుళ్ల డిజైన్లను పంపించాడని, వాటిని యథాతథంగా హైదరాబాద్‌లో డిజైన్ చేసి.. తిరిగి ఆయన ఆమోదం కోసం వాట్సాప్‌లో పంపించామన్నాడు. ఆయన నుంచి వచ్చిన ఆర్డర్ మేరకు లేబుళ్లను ముద్రించి ఇచ్చామన్నాడు.

★ సాధారణంగా ఇచ్చే ధర కంటే ఒక్కో దానికి రూ. 15 అధికంగా ఇచ్చారని, దీంతో డిజైన్, ముద్రణకు అంగీకరించామని విచారణలో వెల్లడించాడు. దీనికిగాను తిరుమలశెట్టి శ్రీనివాసరావు.. యూపీఐ ద్వారా డబ్బులు బదిలీ చేశారని చెప్పాడు. ఇంతకుమించి తనకు ఏమీ తెలియదని, మిగిలిన వ్యవహారాలను తలారి రంగయ్య చూసుకునేవారని ఇంటరాగేషన్‌లో చెప్పాడు. గత ఏడాది నవంబరు వరకు నకిలీ లేబుళ్లను సరఫరా చేశామని, ఆ తర్వాత మరోచోట ముద్రణకు ఆర్డర్ ఇచ్చారన్నాడు.

ప్రకటన

నా క్లయింటు, మెస్సర్స్ చార్వి కన్‌స్ట్రక్షన్స్, ప్రసాదంపాడు తరపున ప్రొప్రయిటర్ శ్రీ పోతన నరేష్‌కుమార్, తండ్రి సూర్యచంద్రరావు విజయవాడ వాస్తవ్యుల నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియచేయునది ఏమనగా,

నా క్లయింటు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్తినందు కమిషనర్ ఎపిసిఆర్‌డిఎ, విజయవాడ వారిచే జారీచేయబడిన బిల్డింగ్ పర్మిట్ ఆర్డరు నెం. 1168/0878/బి/పిఎమ్ఎల్ఆర్/పిఎమ్ఎల్ఆర్విఎల్‌జీ/2025, తేది. 30-10-2025గా అందలి స్పెసిఫికేషన్ ప్రకారం ఆర్.సి.సి. రూఫ్‌డ్ స్టిల్ట్ ఫర్ పార్కింగ్, నేల మరియు నాలుగు అంతస్తులుగా గల హర్షిత గ్రాండ్యుర్ అను పేరిట అపార్టుమెంట్ నిర్మాణము చేయుటకు సదరు స్థల యజమానులైన శ్రీమతి వీరమాచనేని రమణకుమారి, భర్త రాజారావు మరియు వారి కుమార్తెలు అయిన శ్రీమతి వీరమాచనేని ఝాన్సీ, శ్రీమతి వీరమాచనేని రూప గార్లతో ది.13-10-2025న నెం. 10704/2025, సబ్ రిజిస్ట్రీ, గన్నవరంగా రిజిస్టర్డ్ డెవలప్మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజుగా ఒప్పందమును చేసికొనియున్నారు. సదరు కాలమునకు పూర్వము శ్రీమతి వీరమాచనేని రమణకుమారి, శ్రీమతి వీరమాచనేని ఝాన్సీ, శ్రీమతి వీరమాచనేని రూప గార్లు మెస్సర్స్ డాల్ఫిన్ షెల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారితో ది. 24-08-2017న నెం. 3790/2017, సబ్ రిజిస్ట్రీ, కంకిపాడుగా రిజిస్టర్డ్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్ని దస్తావేజుగా ఒప్పందము చేసికొనియున్న దరిమిలా పరస్పర అంగీకారంతో ది. 03-01-2025న రిజిస్ట్రీ రద్దు దస్తావేజు నెం. 335/2025, సబ్ రిజిస్ట్రీ కంకిపాడుగా సదరు ఒప్పందమును రద్దుచేసికొనియున్న దరిమిలా సదరు స్థల యజమానులు నా క్లయింటుతో ఒప్పందమును చేసికొని, షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటుకు భవన నిర్మాణము కొరకు స్వాధీనపరిచియున్నారు. సదరు రిజిస్టర్డ్ ఒప్పందము దాఖలా నా క్లయింటు వాటాకు సంక్రమించబడిన ప్లాట్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గాని లేదా మరి యేయితర నేషనలైజ్‌డ్ బ్యాంకు వార్లకు తనఖా చేసి ప్రాజెక్టు నిర్మాణ ఋణమును పొందుటకు సంసిద్ధులైయున్నారు. సదరు విషయమై ఎవరికైననూ, ఏవిధమైన అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లెయిమ్లు గానీ, మరి యే యితర మనోవర్తి దావాలు, హక్కులు గానీ ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి ఏడు రోజులలో లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో ఈ దిగువ చిరునామాకు రిజిస్టర్ పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలియచేయవలసినదిగా కోరడమైనది. సదరు గడువు తేదీ లోగా చట్టప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లెయిమ్లు గానీ రానియెడల నా క్లయింటు షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి సదరు బ్యాంకు వారి నుండి తనఖా ఋణమును పొందగలరు. తదుపరి వచ్చు క్లెయిమ్‌లు నా క్లయింటును గానీ సదరు ఆస్తిని గానీ ఏ విధంగాను బైండు చేయజాలవు.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, మచిలీపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా (లోగడ విజయవాడ తూర్పు రిజిస్ట్రేషన్ జిల్లా), కంకిపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, పెనమలూరు మండలం, పెనమలూరు గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన పెనమలూరు గ్రామ ఆర్.ఎస్.నెం. 246/7రు దాఖలా చ.గ. 2407.81లు లేక చ.మీ. 2013.42ర్లు నివేశన స్థలమునకు హద్దులు: **తూర్పు:** ముప్పాళ్ల వెంకట సత్య వరప్రసాదరావు గారి ఆస్తి, **దక్షిణం:** డొంకరోడ్డు, **పడమర:** గూడపల్లి సూర్యారావు గారి ఆస్తి, **ఉత్తరం:** కిలారు వెంకట సుబ్బారావు గారి ఆస్తి. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 2407.81లు లేక చ.మీ. 2013.42ర్లు నివేశన స్థలము మరియు అందలి రివాజుగా గల హక్కులతో సహాయున్నా.

Dr. ధారా సత్యనారాయణ, Advocate
డోరు నెం: 36-12-13/3, డా॥ కిలారు బుచ్చిబాబు వీధి, మొఘల్‌రాజపురం, విజయవాడ- 520 010.
విజయవాడ, తేది: 17-11-2025
సెల్ నెం: 94403 20435. ఫోన్ నెం: 0866-2573736

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

BUILDING CONSTRUCTION

ARCHITECT & ENGINEERS

Contact For Building Plan Approvals & BPS, LRS Plans of AP CRDA Vijayawada Municipal Corporation. ✆ 83747 33456

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233

REAL ESTATE

PLOT FOR SALE

కొలనుకొండ, జయభేరి క్యాపిటల్ సమీపంలో 400 గజాలలో గల 10000+ S.ft. విల్లా అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. Ph: 99662 28370.

కేసరపల్లి - మేధా IT పార్క్ సమీపంలో 2100 చ॥గ॥ లేఅవుట్ స్థలం అమ్మకం. 60 అ॥ రోడ్, IT కంపెనీలు, కమర్షియల్‌కు, ఆఫీస్‌లకు అనుకూలమైనది. ✆ 70366 62888 ✆ 89780 66103

LEASE/ RENT

మచిలీపట్నం ముస్తాఖాన్‌పేటలో న్యూ ఇండిపెండెంట్ బిల్డింగ్ G/F 2BHK CCTV, Wifiతో అద్దె: 9000. ✆ 94412 50042, 98491 67170.

JOBS

VJAలో డాక్యుమెంట్ రైటర్ దగ్గర పనిచేయుటకు తెలుగు/ ఇంగ్లీష్ అను కీబోర్డు (పేజ్‌మేకర్) వచ్చిన టైపిస్ట్ (M) 10th/ ఇంటర్ ఆఫీస్‌బాయ్ కావలెను ✆70320 60786

KOTAK నూతన బ్యాంక్ నందు పనిచేయుటకు Rtd,VRS,టీచర్స్ మరియు గృహిణులు కావలెను Q: SSC To P.G Age: 35& Above. ✆ 94935 75370

విజయవాడ, కానూరు నందు ప్రముఖ సివిల్స్ అకాడమీ & ఇంటర్, డిగ్రీ కాలేజిలో పనిచేయుటకు అనుభవం గల వైస్ ప్రిన్సిపాల్స్, PROs, టెలీకాలర్స్ కావలెను. ✆ 99123 39788.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 74186 99978 (AP), 74184 77742 (TG)

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 - 29000. వ: 18-35. ✆: 77309 58410.

FACULTY/ TEACHERS

మచిలీపట్నంలోని ప్రముఖ ప్లే స్కూల్ నందు Female Teachers (Min Degree) కావలెను. Contact: 72079 13971

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

మచిలీపట్నంలో జాబ్‌మేళా రేపు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : మచిలీపట్నం ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఈ నెల 19న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బాలాజీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మచిలీపట్నం నోబుల్ కళాశాల ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో జాబ్‌మేళా జరుగుతుందని చెప్పారు. ఇందులో ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని ఎంప్లాయిమెంట్ అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ వెల్లడించారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీఫార్మసీ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏళ్ల లోపు యువత అర్హులన్నారు. ఇతర వివరాలకు 77995 51228, 81424 16211 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

★ నగరంలోని మార్కెట్ కమిటీకి వెళ్లే రోడ్డు పక్కన చెత్తను గుట్టగా వేసి వదిలేశారని స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వారు స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పంపించి చెత్త తొలగింపజేసి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. ★ నగరంలోని వలందపాలెం కల్వర్టుల కింద దట్టంగా వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారిందని ఆ ప్రాంతవాసులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా కమిషనర్ బాపిరాజుకు తెలిపారు. ఆయన స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పంపించి పూడిక తీయించారు. ★ చిలకలపూడి పాండురంగ స్కూల్ పక్కనున్న డ్రెయిన్‌లో గుర్రపు డెక్క మేటవేసుకుపోవడంతో మురుగు పారడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా అధికారులకు వివరించారు. దీనిపై వారు స్పందించి డ్రెయిన్‌లో పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

ఉచిత వైద్య పరీక్షలు

భాస్కరపురం(మచిలీపట్నం): కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మచిలీపట్నం సర్వజనాసుపత్రిలోని డైక్ సెంటర్‌లో ఈ నెల 20న ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వారి సహకారంతో ఉచిత గుండె పరీక్ష(2డి ఎకో), పిల్లల కార్డియాలజిస్ట్ ఓపీ సేవలు అందిస్తామని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ యుగంధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో నవజాత శిశువుల నుంచి 18 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు పుట్టుకతో వచ్చే కంజెనిటల్ హార్ట్ డిసీజ్ నిర్ధారణకు 2డి ఎకో పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు.

ధర వరలు

టమాట 41, వంగ 54, బెండ 40, పచ్చిమిర్చి 48, కాకర 46, క్యాబేజీ 28, క్యారెట్ 68, దొండ 60, బంగాళదుంప 31, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 58, దోస 30, సొర 25, అరటికాయ 7/6, చిక్కుళ్లు 90, బీర 35, చామదుంప 28, మునగ 10/08, కంద 44, బీట్‌రూట్ 44, కీరదోస 36, బీన్స్ 68, క్యాప్సికం 68, అలసందలు 60, చిలకడదుంప 44, కొత్తిమీర 28/14, పుదీనా 20/5 మంగళవారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలే వర్తిస్తాయి. ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఎస్టేట్ అధికారి బలి చక్రవర్తిని ఫోన్ నంబరు : 91823 61295లో సంప్రదించవచ్చు. **- న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)**

సినిమాలు

రేవతీ : కాంత
మినీ రేవతీ : సంతాన ప్రాప్తిరస్తు
సిరికృష్ణ : సిమంతం
సిరివెంకట్ : దిగర్ల్ ఫ్రెండ్ **- న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)**

తగ్గిన దిగుబడి.. రైతుల్లో అలజడి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

ఇటీవల వరకు తుపాను కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మళ్లీ అల్పపీడన ప్రభావంతో వర్షాలు పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కోతలు, పంట నూర్పిళ్లు తదితర పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వాతావరణ పరిస్థితులు, కూలీలతో కోతలు కోయడానికి పెట్టుబడి ఎక్కువ కావడంతో అన్నదాతలు అత్యధికంగా యంత్రాలతో వరిని కోయిస్తున్నారు. దీంతో మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లో యంత్రాలే కనిపిస్తున్నాయి. అయితే పొలాలు పైకి బాగానే ఉన్నా దిగుబడులు తగ్గాయి అని వాపోతున్నారు.

ఎక్కువ శాతం..: రెండు నియోజకవర్గాల్లో సుమారు 80 వేల ఎకరాల వరి సాగు చేశారు. ఇప్పటికే ముందస్తుగా నాట్లు వేసిన రైతులు యంత్రాలతో కోసి ధాన్యం విక్రయించారు. పశుగ్రాసానికి కొందరు మనుషులతో కోతలు కోయడానికి చూస్తున్నా వాతావరణ పరిస్థితుల మేరకు వారు యంత్రాలనే ఆశ్రయిస్తున్నారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ పంట కోతకొచ్చింది. బందరు, పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో ఎక్కువగా యంత్రాలను ఆశ్రయించడంతో వాటికి డిమాండ్ పెరిగింది. ఇటీవల వరకు యంత్రంతో వరి కోయడానికి గంటకు రూ.3 వేలు తీసుకుంటే ప్రస్తుతం రూ.3,500 వసూలు చేస్తున్నారు. అత్యవసరమని గుర్తిస్తే రూ.4 వేలు కూడా అడుగుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బందరు మండలం సుల్తానగరంలో కోసిన ధాన్యాన్ని రాసిగా పోస్తున్న యంత్రం

తాలుగా మారిపోయాయని..

తుపాను సమయంలో వీచిన గాలులకు రెండు నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలు నేలవాలాయి. ఆ పంటను అధికారులు గుర్తించి పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదించారు. అయితే నిల్చొని ఉన్న పొలాలు దెబ్బతిన్నాయి. గాలులకు వరి కంకుల తమ్మిలు పగిలిపోయి తాలుగా మారిపోయాయని అన్నదాతలు చెబుతున్నారు. గూడూరు మండలంలోని మల్లవోలు, గూడూరు, రామరాజుపాలెం, బందరు మండలం అరిశేపల్లి, హుస్సేన్‌పాలెం, పెడన మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు యంత్రాలతో కోసిన దిగుబడులు చూసి ఆవేదన చెందుతున్నారు. ఎకరాకు 35 బస్తాలకు పైగా దిగుబడి వస్తుందని ఆశిస్తే 25 నుంచి 28 మాత్రమే వస్తున్నాయని వాపోతున్నారు. ఆ ధాన్యం ఆరబెట్టేందుకు అవకాశం లేనివారందరూ అయిన కాడికి వ్యాపారులకు విక్రయిస్తుంటే కొంతమంది మాత్రం ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో ఆందోళన చెందుతూ కోతలు పూర్తయ్యే వరకు వర్షాలు పడకుండా చూడాలని దేవుడిని వేడుకుంటున్నారు. దిగుబడులు తగ్గినందున ప్రభుత్వం మిగిలిన రైతులను ఆదుకునేలా చూడాలని కోరుతున్నారు.

ఆర్టీసీ కార్గో సేవలు సులభతరం

పెడన, న్యూస్‌టుడే : పెడనలో ఆర్టీసీ కార్గో సేవల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై గత నెలలో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజు స్పందించారు. ఇంటి నుంచి ఆర్టీసీ బస్టేషన్‌లోకి కార్గో కార్యాలయాన్ని మార్చాలని ఏజెంట్‌ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కార్గో సేవలు బస్టేషన్‌లో అందుబాటులోకి వచ్చాయి. జిల్లాలో కలంకారీ, చేనేత వర్తక కేంద్రంగా ప్రసిద్ధి చెందిన పెడన నుంచి హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పార్శిళ్లు వెళ్తుంటాయి. అయితే కార్గో పూర్తి స్థాయిలో అందుబాటులో లేక వ్యాపారులు అవస్థలు పడుతున్నారు. 'ఈనాడు' కథనంతో ఈ సమస్య పరిష్కారమైంది.

బస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కార్గో ఏజెంట్

ఈనాడు కథనానికి స్పందన

సంఘాల్లో నగదు కాజేశారు.. పట్టించుకోండి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : స్వయం సహాయక సంఘాల్లో నగదు కాజేశారని, పట్టించుకుని న్యాయం చేయాలని కోరుతూ వివిధ ప్రాంతాలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు సోమవారం కలెక్టరేట్‌కు వచ్చారు. అవనిగడ్డకు చెందిన యాసిన్ సంఘం నుంచి రూ.4.15 లక్షలు, భాగ్యశ్రీ సంఘం రూ.12.16 లక్షలు, మరియమ్మ సంఘం రూ.8.75 లక్షలు మాయం అయ్యాయని సభ్యులు వాపోయారు. ఈ మూడు సంఘాలకు చెందిన బుక్‌కీపర్ తమను మోసం చేసి డబ్బులను మాయం చేశారని ఆరోపించారు. కోడూరు మండలం జయపురంపాలెంకు చెందిన పార్వతీ స్వయం సహాయక సంఘానికి చెందిన నాయకురాలు. ఆమె సంఘానికి చెందిన నగదు రూ.3 లక్షలు పక్కదోవ పట్టించిందని, తమకు న్యాయం చేయాలని పలువురు మహిళలు కోరారు.

అర్జీలు ప్రదర్శించి ఆవేదన చెందుతున్న మహిళలు

మచిలీపట్నం కార్పొరేషన్: పంట భూములు పాడైపోతున్నాయని, పట్టించుకోవాలని పలువురు రైతులు అధికారులకు మొరపెట్టుకున్నారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ చింతలమడ సమీపంలో కొందరు మురుగు కాల్వ భూములను ఆక్రమించి చెరువులను అక్రమంగా తవ్వడమే కాకుండా బోర్లు వేసి ఆక్వా సాగు చేస్తున్నారన్నారు. వాటిని తొలగించి పొలాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

పెడన : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పలువురు అధికారులు హాజరు కాలేదు. ఫలితంగా ప్రజలు తమ సమస్యలపై పెడనకు బదులు మచిలీపట్నం కలెక్టరేట్‌కు వెళ్లాల్సి వస్తోంది. ఇరిగేషన్, డ్రెయినేజీ, ఆర్‌అండ్‌బీ తదితర ప్రధాన శాఖలకు చెందిన అధికారులు హాజరుకానప్పటికీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశమైంది.

ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే : వరకట్నం, గృహ హింస, వేధింపుల కారణంగా జరిగే మరణాలను నివారించాలని కలెక్టర్ బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం వరకట్న నిషేధ చట్టం-1961 జిల్లా సలహా మండలి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖ, న్యాయ సేవల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసే విధంగా కృషి చేయాలన్నారు. జేసీ ఎం.నవీన్, డీఆర్వో కె.చంద్రశేఖరరావు, ఐసీడీఎస్ పీడీ ఎం.ఎన్.రాణి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ బాలాజీ, పక్కన జేసీ

భాస్కరపురం(మచిలీపట్నం): జిల్లాలో ఎన్ఎల్‌ఈపీ కార్యక్రమంలో భాగంగా ఎల్‌సీడీసీ సర్వేను కలెక్టర్ బాలాజీ, జేసీ నవీన్, డీఎంహెచ్‌వో యుగంధర్, డీఎల్‌ఏటీవోతో కలసి సోమవారం ప్రారంభించారు. ఈ నెల 17 నుంచి 30 వరకు జరిగే సర్వేలో 1430 బృందాలు జిల్లాలోని ఇంటింటా సర్వే చేస్తాయి. ప్రతి బృందంలో ఆశా కార్యకర్త, పురుష వాలంటీర్ ప్రతి రోజు ఉదయం పూట సర్వే నిర్వహిస్తారు.

కృష్ణా జిల్లాకు రంగా పేరు పెట్టాలని వినతి

మచిలీపట్నం (గొడుగుపేట): కృష్ణా జిల్లాకు వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని రాధారంగా మిత్ర మండలి తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు బుల్లెట్ ధర్మారావు కోరారు. సోమవారం పలువురు ప్రతినిధులతో కలిసి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ బాలాజీకి వినతిపత్రం అందించారు. మిత్ర మండలి ప్రతినిధులు రాయగిరి శ్రీరామ్ మోహనరావు, బడుగు ఉమాదేవి, విన్నకోట సంధ్య, లంకె శాంతిరాజ్, వన్నెంరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'పట్టణాభివృద్ధిని అడ్డుకున్న పేర్ని కుటుంబం'

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే : పేర్ని నాని పంచిన దొంగ పట్టాల కారణంగానే కొల్లు రవీంద్ర 50 వేల మెజార్టీతో గెలుపొందారని తెదేపా నాయకులు అన్నారు. సోమవారం మచిలీపట్నం నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ.ఫణి కుమార్, తెదేపా పట్టణ అధ్యక్షుడు లోగిశెట్టి వెంకట స్వామి, ప్రధాన కార్యదర్శి బత్తిన అనిల్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. సెంటు స్థలాల పేరుతో వర్షం వస్తే మునిగిపోయే చోట పట్టాలిచ్చి విద్యుత్తు లేకుండా, మెరక చేయించకుండా, ఇల్లు కట్టించి ఇవ్వకుండా ప్రజలను మోసం చేసింది పేర్ని నాని కాదా? అని ప్రశ్నించారు. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునేందుకు ప్రయత్నిస్తే వైకాపా ప్రభుత్వం ద్వారా నగదు రాకుండా చేశారని ఆరోపించారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక మంత్రి రవీంద్ర వారికి ప్రభుత్వం ద్వారా బకాయిలను ఇప్పించారన్నారు. పేర్ని కిట్టు అభ్యర్థి తన రుణ గృహాలను వారిని మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. కిట్టుకు మంత్రి రవీంద్రను విమర్శించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. బందరు కార్పొరేషన్‌లో బడ్జెట్ సమావేశాలు పెట్టనీయకుండా పట్టణ అభివృద్ధిని అడ్డుకుంది పేర్ని కుటుంబం కాదా అని నిలదీశారు. నాయకులు పిన్నింటి అయ్యప్ప, వేమూరి పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

ఎట్టకేలకు విద్యుత్తు స్తంభాల ఏర్పాటు

స్పందనకు వందనం

మచిలీపట్నం మండలం తపసిపుడిలో నేలవాలిన విద్యుత్తు స్తంభాల స్థానంలో అధికారులు కొత్తవి ఏర్పాటు చేశారు. మొంథా తుపాను కారణంగా చెట్లు కూలడంతో గ్రామంలోని విద్యుత్తు తీగలపై పడి స్తంభాలు నేలవాలి వీధి దీపాలు వెలగని విషయమై 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, మచిలీపట్నం రూరల్**

ఉపాధి కల్పనకు కార్యాచరణ

పెడన, న్యూస్‌టుడే : గ్రామీణులకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద ఉపాధిని కల్పిస్తామని ఆ పథకం ఇన్‌ఛార్జి ఏపీవో వజీర్ అన్నారు. 2026-27 ఆర్థిక ఏడాదికి సంబంధించి మండలంలోని 24 పంచాయతీల్లో రూ.6 కోట్ల అంచనాలతో 1500 పనులు చేపట్టాలని అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. ఇందులో భాగంగా సోమవారం మడకలో గ్రామసభ నిర్వహించారు. సర్పంచి జోగి వెంకటలక్ష్మి, కార్యదర్శి అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

మినుము విత్తనాలు అందజేస్తాం

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని రైతులకు రెండు రకాల మినుము విత్తనాలు అందజేస్తామని ఏవో సజ్జా జెన్నీ తెలిపారు. ఎల్‌బీజీ 752, వీఎన్‌బీ 8 రకాల విత్తనాలు అందజేస్తామని చెప్పారు. రాయితీ పోను కిలో రూ.98లకు అందజేస్తామని పేర్కొన్నారు.

బందరులో నాగేశ్వర స్వామికి రుద్రాక్ష పూజలు

పెదతుమ్మిడిలో..

పాశ్చాపురంలో..

బంటుమిల్లిలో..

శైవక్షేత్రాల్లో కార్తిక శోభ

పెడన: అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో..

కార్తిక మాస ఆఖరి సోమవారం సందర్భంగా మచిలీపట్నం, పెడనలోని శైవక్షేత్రాలు భక్తులతో నిండిపోయాయి. వేకువజాము నుంచి ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. **- న్యూస్‌టుడే, బృందం**

ఎస్.ఎన్.గొల్లపాలెంలో స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

చెమ్మనగిరిపేటలో అయ్యప్ప స్వామి

బంటుమిల్లి : విద్యుత్తు అలంకరణలో మండపం

వైభవంగా మండల పూజా మహోత్సవాలు

మచిలీపట్నం(గొడుగుపేట), గూడూరు: నగరంలోని చెమ్మనగిరిపేట అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజా మహోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఇంగ్లీషుపాలెం ముత్యాలమ్మ ఆలయంలో మహిళలు పూజలు, దీపారాధన చేశారు. వివిధ ఆలయాల్లో పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు చేపట్టారు.

ఐదుగుళ్లపల్లిలో సోమేశ్వర స్వామి

పూజల్లో అయ్యప్ప దీక్షాపరులు

బంటుమిల్లి : స్థానిక బస్టాండ్ సమీపంలో పులి కిరణ్, సుదివ్య దంపతుల చేతుల మీదుగా అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. పాశ్చాపురంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలగించారు.

ఉమ్మడి కుటుంబ వ్యవస్థ వల్ల సమాజంలో శాంతి

పుస్తకాలు ప్రదర్శిస్తున్న డిపో మేనేజర్, విశ్రాంత ఏఎస్పీ తదితరులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : జిల్లా గ్రంథాలయంలో సోమవారం సాహితీ మిత్రులు సంస్థ ఆధ్వర్యంలో 'నేటి కుటుంబ వ్యవస్థపై యువత బాధ్యత' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టి.పెద్దిరాజు మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ వల్ల సమాజంలో శాంతి పరిఢవిల్లుతుందన్నారు. మంచి, చెడు చెప్పే పెద్దలు ఇంటిలో ఉంటే యువత బాధ్యతగా వ్యవహరిస్తారన్నారు. సంస్థ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ, విశ్రాంత ఏఎస్పీ శాయన సుశీలరావు, న్యాయవాది అజ్మతున్నీసా తదితరులు ప్రసంగించారు. జిల్లా గ్రంథాలయం ఆధ్వర్యంలో అతిథులకు పుస్తకాలు బహూకరించగా వాటిని ప్రదర్శించారు.

మచిలీపట్నం(గొడుగుపేట): మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన బీరం ప్రశాంత్‌ను భాజపా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు నాగలింగం అయోధ్య రామయ్య ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. నాయకులు పంతం గజేంద్రరావు, పుప్పాల రామాంజనేయులు, మాదిరెడ్డి సతీష్, పెదశింగ్ శ్రీనివాస్, బోనాల ఈశ్వర్, బొమ్మిడి నారాయణ స్వామి, సూరిశెట్టి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని విజయాలు సాధించి మచిలీపట్నం కీర్తిని ఇనుమడింప చేయాలని కోరారు.

వృత్తి విద్య శిక్షణతో ఉపాధి అవకాశాలు

మచిలీపట్నం(గొడుగుపేట): వృత్తి విద్య శిక్షణ పొందడం ద్వారా ఉపాధి అవకాశాలు సులభతరంగా పొందవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఎస్.సరళ కుమారి అన్నారు. నగరంలోని లేడీయాంప్తిల్ కళాశాల ఒకేషనల్ కోర్సు విద్యార్థినులు కేడీసీసీ బ్యాంకుతో పాటు ఆసుపత్రులు ఇలా వివిధ కోర్సులను బట్టి పలు కార్యాలయాల్లో శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం శిక్షణ తీరును పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ పి.లక్ష్మి, అధ్యాపకులు లంకిశెట్టి హరనాథ్ బాబు, మున్వర్, సాజిదా సుల్తానా, జ్యోతి, హిరణ్మయి పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పుస్తక పఠనం అలవరచుకోవాలి

మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే : విద్యార్థులు పుస్తక పఠనం అలవరచుకోవాలని వాఙ్మయి అంతర్జాతీయ తెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపకుడు, కవి చింతలపాటి మురళీకృష్ణ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నగరంలోని జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులను వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. వీటికి ఆయనతో పాటు మేడిశెట్టి యోగేశ్వరరావు, వి.సత్యనారాయణ మూర్తి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఉపగ్రంథాలయాధికారి బీరం వెంకటరమణ తదితరులు పర్యవేక్షించారు. గూడూరు, మల్లవోలు గ్రంథాలయాల్లో విద్యార్థులకు వివిధ పోటీలతో పాటు పలు అంశాలపై సదస్సులు నిర్వహించారు.

మచిలీపట్నం : పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు

గూడూరు : మాట్లాడుతున్న వెంకటరమణ

పెడనలో చిత్రలేఖన పోటీలు

పెడన: స్థానిక 16వ వార్డులోని శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈ నెల 20న బహుమతులు అందజేస్తామని లైబ్రేరియన్ ఎస్‌కే.కాలేషా తెలిపారు. విశ్రాంత అధికారి కొనసం లోకనాథం పాల్గొన్నారు.

న్యూమోనియాపై అప్రమత్తత అవసరం

పెన్నమ్మదిబ్బ (కృత్తివెన్ను), న్యూస్‌టుడే : న్యూమోనియా వ్యాధి పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వైద్యుడు సాయి సందీప్ అన్నారు. సోమవారం లక్ష్మీపురం పల్లెపాలెం పంచాయతీ చినఆముదాలపల్లి(పెన్నమ్మదిబ్బ) గ్రామంలో న్యూమోనియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. 104 సంచార చికిత్స కార్యక్రమంలో భాగంగా అందరికీ మందులు పంపిణీ చేశారు.

దాళ్వాకు అనుమతులు ఇవ్వాలని నిరసన

బంటుమిల్లి: దాళ్వాకు అనుమతులు ఇవ్వడంతో పాటు వరి సాగుకు నీరు అందించాలని బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతులు పెందుర్రు నుంచి బంటుమిల్లి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేసి ఇన్‌ఛార్జి తహసీల్దార్ కాగిత పూర్ణచంద్రరావుకు వినతిపత్రం ఇచ్చారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. పెడన రూరల్ సీఐ నాగేంద్ర ప్రసాద్, ఎస్సై గణేష్ కుమార్, వారి సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. వైకాపా పెడన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉప్పాల రాము, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కార్యదర్శి శివ శ్రీనివాసరావు తదితరులు మద్దతుగా నిలిచారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు, రైతు సంఘం నాయకులు

అప్పుల బాధతో వ్యాపారి పరారీ

పెడన : పెడనలో ఒక వ్యాపారి భారీ స్థాయిలో అప్పులతో పరారైన సంఘటన వెలుగు చూసింది. రాజస్థాన్‌కు చెందిన విష్ణురాం దేవాసీ గుడివాడ రోడ్డులోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎదురుగా 2019 నుంచి కృష్ణా గ్లాస్ అండ్ ప్లైఉడ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆయన అప్పుల బారిన పడటంతో కొద్దిరోజుల కిందట దుకాణం ఖాళీ చేసి పరారయ్యారు. విజయవాడలోని హోల్‌సెల్, ఇతర రాష్ట్రాల డీలర్లకు దాదాపు రూ.కోటి వరకు అప్పులు పడినట్లు స్థానిక వర్తకులు చెబుతున్నారు. దీనిపై స్థానిక గృహ నిర్మాణ వర్తక సంఘం స్పందించింది. తమ సంఘ సభ్యుడిగా ఉన్న విష్ణురాం భారీ స్థాయిలో వ్యాపారులను మోసగించడాన్ని నిరసించింది. సోమవారం స్థానిక తహసీల్దార్ అనిల్ కుమార్‌కు ఆ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కటకం ప్రసాద్, వీణం శ్రీనివాస్ తదితరులు వినతిపత్రం అందజేశారు. పరారైన వ్యాపారిని తిరిగి పెడనకు రప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వర్తకులు

గ్రామీణుల ఆస్తులకు సంపూర్ణ హక్కులు

పెడన, పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ శాఖ ప్రవేశపెట్టిన స్వామిత్వ ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆస్తులపై సంపూర్ణ హక్కులు లభిస్తాయని డిప్యూటీ ఎంపీడీవో నాగిరెడ్డి అన్నారు. మండల పరిధి కవిపురంలో ఈ సర్వే పూర్తయిన సందర్భంగా ఆ గ్రామంలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. సర్పంచి పుప్పాల స్వరూపరాణి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో నాగిరెడ్డి

కళాకారుల పాత్ర కీలకం

మచిలీపట్నం(గొడుగుపేట): సమాజాన్ని చైతన్య పరచడంలో, సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడంలో కళాకారుల పాత్ర కీలకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మహతీ కళావేదికలో విజయవాడకు చెందిన శ్రీశారదా కళానికేతన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్య నాటకోత్సవ సంరంభం సోమవారం ప్రారంభమైంది. బుల్లితెర దర్శకుడు రాజాబాబు, ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజు, న్యాయవాది బాలాజీ, ప్రముఖులు పాల్గొన్నారు.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
చినపాండ్రక బ్రాంచి, సెల్: 83746 06070

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా బ్రాంచి నందు బంగారు నగలు తాకట్టుపెట్టి అప్పు తీసుకున్న ఈ క్రింది ఋణగ్రహీతలు **ది.26-11-2025, బుధవారం సాయంత్రం 4.00 గం॥లోపు** అసలు, వడ్డీ మరియు బ్యాంక్ ఖర్చులు మొత్తం చెల్లించి విడిపించుకొనవలెను. లేనియెడల అదేరోజు సాయంత్రం గం॥ 4.30 ని॥లకు బ్యాంకు ఆవరణలో బహిరంగ వేలము వేయబడును. ఈ క్రింది ఋణగ్రహీతలకు నోటీసులు పంపటం జరిగినది. ఏ కారణము చేతనైనా నోటీసులు అందనివారు ఇదే ఆఖరు నోటీసుగా భావించి తమ నగలు విడిపించుకొనవలెను. వేలం వేయుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. ఈ వేలములో పాల్గొనదలచినవారు రూ.10,000/- ధరావత్తు చెల్లించి బ్యాంక్ నియమ నిబంధనలకు కట్టుబడి వేలములో పాల్గొనవలెను.

క్ర. సం.	ఖాతాదారుని పేరు	అకౌంట్ నెం.	స్థూల బరువు గ్రాములలో	నికర బరువు గ్రాములలో
1	శ్రీమతి తోట గిరీష, భర్త: టి.వెంకట నాగ వీర ఆంజనేయులు	42552559183	14.80	13.20
2		44158433641	56.40	51.00

సం/- బ్రాంచి మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చినపాండ్రక బ్రాంచి

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

జాతీయ రహదారిపై వెలుగులు

స్పందనకు వందనం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై రాత్రి వేళ నెలకొన్న అంధకారం తొలగింది. సకాలంలో విద్యుత్తు బిల్లులు చెల్లించకపోవడాన్ని గుత్తేదారు ఆనవాయితీగా మార్చుకోవడంతో ఇది పెను సమస్యగా తయారైన సంగతి తెలిసిందే. చిమ్మ చీకట్లు అలుముకోవడం, ఎదురుగా వచ్చే వాహనాల కాంతికి మార్గం సరిగా కనిపించక వాహనదారులు నానా అవస్థలు పడటం పరిపాటిగా మారింది. దీంతో బొమ్ములూరు టోల్ ప్లాజా మొదలుకుని చిన్న అవుటపల్లి శివారు వరకు గత మూడు వారాలుగా ఎక్కడా దీపాలు వెలగని దుస్థితి నెలకొంది. దీనిపై 'ఈనాడు' పలుమార్లు కథనాలు ప్రచురించింది. దీంతో స్పందించిన ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నారు. ఇకపై సమస్య పునరావృతం కాకుండా చూడాలని, తమ నుంచి టోల్ రుసుం వసూలు చేస్తున్న అధికారులు, రాత్రి సమయంలో సురక్షితంగా రాకపోకలు సాగించేలా పక్కాగా చర్యలు చేపట్టాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

యనమలకుదురు లాకుల సెంటర్లో కొన్ని రోజులుగా వీధిదీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన ఈఈ భూషణం సిబ్బందిని పంపి వాటికి మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించారు.

- న్యూస్‌టుడే, యనమలకుదురు

అఖండ అన్నసమారాధన నేడు

తాడిగడప, న్యూస్‌టుడే : తాడిగడపలోని జ్ఞానప్రసూనాంబ సమేత కాళహస్తీశ్వరస్వామి వార్ల దేవస్థానంలో ఆలయ కమిటీ నేతృత్వంలో మంగళవారం సాయంత్రం అన్నసమారాధన చేస్తున్నట్లు కమిటీ సభ్యులు ప్రకటనలో తెలిపారు. భక్తులు హాజరు కావాలని కోరారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : వైద్య విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దని డా.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా.వి.రాధికారెడ్డి సూచించారు. గన్నవరం మండలం చిన్న అవుటపల్లిలోని డా.పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన 'ఛాయా-మానసిక ఆరోగ్య అవగాహన' క్లబ్‌ను ఆమె సోమవారం ప్రారంభించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, ఆందోళన, భావోద్వేగం సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఇటువంటి క్లబ్‌ల ఏర్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.సీవీ రావు, ప్రిన్సిపల్ డా.మేజర్ ఎమ్వీ భీమేశ్వర్, వైస్‌ప్రిన్సిపల్ డా.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల్లో సంతృప్త శాతం పెరగాలి

సూచనలు చేస్తున్న ఈఈ శ్రీనివాసరావు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: విద్యుత్తు సేవల్లో వేగం, నాణ్యత మరింత పెరగాలని, వినియోగదారుల్లో సంతృప్త శాతం ఎప్పటికప్పుడు మెరుగయ్యేలా సిబ్బంది పనిచేయాలని సీపీడీసీఎల్ గుడివాడ ఈఈ జి.బి.శ్రీనివాసరావు సూచించారు. సోమవారం హనుమాన్‌జంక్షన్ సబ్ డివిజన్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే షిఫ్ట్ ఆపరేటర్లు, లైన్‌మెన్లు విద్యుత్తు సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిర్వహణ, మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేయాల్సి వస్తే. . ఆ సమాచారాన్ని ముందుగానే వినియోగదారులకు తెలియజేయాలన్నారు. సౌర విద్యుత్తు కనెక్షన్లు, వ్యవసాయ విద్యుత్తు సర్వీసుల మంజూరులో వేగం పెంచాలన్నారు. డీఈఈ బి.శ్రీనివాసరావు, ఏఈఈలు మురళీకృష్ణ, రుక్మిణి కల్యాణి పాల్గొన్నారు.

29 నుంచి అధ్యాపకుల బ్యాడ్మింటన్ టోర్నీ

విజయవాడ క్రీడలు: సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో భాగంగా స్థానిక పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ (పీబీఎస్) ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 29, 30 తేదీల్లో 50వ ఏపీ కాలేజ్ టీచర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వ విద్యాలయాలకు అనుబంధంగా ఉన్న కళాశాలల్లో పని చేస్తున్న బోధనా సిబ్బంది పాల్గొనాలని సూచించారు. ఆసక్తి గల అధ్యాపకులు 20లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 99896 16969 నంబరులో సంప్రదించాలని కోరారు.

దారులే బార్లు.. మందుబాబుల ఆగడాలు

కంకిపాడు, న్యూస్‌టుడే

మందుబాబులు చేస్తున్న ఆకతాయి చేష్టలతో ప్రజలతోపాటు పాడి పశువులకు కష్టాలు తప్పడం లేదు. కోలవెన్ను పశువైద్యశాల ఎదుట పదుల సంఖ్యలో పగిలిన మద్యం సీసాలు నిత్యం దర్శనమిస్తున్నాయని ఉద్యోగులు, రైతులు వాపోతున్నారు. చికిత్స నిమిత్తం తోలుకు వచ్చే పశువుల కాళ్లకు పెంకులు గుచ్చుకోవడంతో శస్త్ర చికిత్సలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయాన్నే తొలగించడం, మరుసటి రోజున ప్రత్యక్షమవ్వడం మామూలైందని గ్రామస్థులు చెబుతున్నారు.

○ విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై ఈడుపుగల్లు కూడలిలోని కాలిబాట పైవంతెనపై మద్యం సీసాల గాజు పెంకులున్నాయి. మరోవైపు సమీప జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన దాదాపు 700 మంది విద్యార్థులు వంతెనపై రాకపోకలు మానేసి ప్రమాదకరంగా రహదారిని దాటుతున్నారు.

కోలవెన్ను పశువైద్యశాల ఎదుట మద్యం సీసాలు

○ డొంకలు, వెంచర్లలో ఖాళీగా ఉన్న స్థలాలు, అంతర్గత రహదారులపై, చెట్ల కింద సీసా పెంకులు గుచ్చుకుని రైతులు, వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని రైతులు వాపోతున్నారు.

○ పునాదిపాడు, తెన్నేరు, మంతెన, ప్రొద్దుటూరు, కోలవెన్ను, ఈడుపుగల్లులోని ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాలు చీకటిపడితే మందుబాబులకు నిలయంగా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. నిత్యం విద్యార్థులు, ఉపాధ్యాయులు అరగంట పాటు వీటిని ఏరి పారేయడానికి సమయాన్ని వెచ్చించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

○ సంపద కేంద్రాలు, నివాస గృహాల మధ్యన ఉన్న సామాజిక భవనాల్లోనూ ఇదే దుస్థితి కనిపిస్తుందని గ్రామస్థులు చెబుతున్నారు.

ఈడుపుగల్లు కాలిబాట పైవంతెన ఇలా..

చర్యలు శూన్యం

80 శాతం మద్యం గాజు సీసాల్లోనే సరఫరా అవుతోంది. ప్రధానంగా బీరు సీసాల బెడద అధికంగా ఉంది. కుందేరు-కందలంపాడు, మానికొండ రహదారులపై ఇటీవల కొందరు మద్యం సీసాలను విసరడంతో వాహనదారులు ప్రశ్నించారు. దీంతో వారిపై మందుబాబులు దాడి చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని బాధితులు కోరుతున్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండలం రేమల్లె, అంపాపురం గ్రామాల్లో ఆదివారం రాత్రి అయ్యప్ప పడిపూజలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో అయ్యప్ప దీక్షాధారులు పాల్గొన్నారు. స్వామి మండపాలను ప్రత్యేకంగా అలంకరించారు. ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

పూజలో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు

లయన్స్ క్లబ్ సేవా యజ్ఞం

ప్రభుత్వాసుపత్రిలో మొక్క నాటుతున్న ప్రతినిధులు

కంకిపాడు, న్యూస్‌టుడే : సేవాయజ్ఞం పేరుతో కంకిపాడు లయన్స్ క్లబ్ సహకారంతో సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. 250 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లు అందజేశారు. 150 మంది పేదలకు అన్నదానం చేశారు. ముగ్గురు వృద్ధులకు వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 25 పండ్ల మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో సంఘ జిల్లా ప్రతినిధులు, వి.వి.పి.ఎస్.ఆంజనేయులు, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, స్థానిక కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు పెంచుకోండి

మాట్లాడుతున్న రమేష్ చంద్ర

రామవరప్పాడు, న్యూస్‌టుడే: దేశంలో ఫార్మసీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆ విద్యతో పాటు సాఫ్ట్ స్కిల్స్, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంచుకోవాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.రమేష్ చంద్ర అన్నారు. సోమవారం ఎనికేపాడులోని విజయ ఫార్మసీ కళాశాలలో ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్, ఐపీఎస్ఏఫ్ సంయుక్తంగా నిర్వహించిన నేషనల్ ఫార్మసీ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 'వ్యాక్సిన్‌లకు మద్దతుదారులుగా ఫార్మసిస్టులు' అనే అంశంపై ప్రసంగించారు. క్వాలిటీ కంట్రోల్, నాణ్యత ప్రమాణాలు వంటి అంశాలపై పట్టు సాధించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫార్మసీ విద్యార్థులకు అందిస్తున్న మద్దతు గురించి వివరించారు. డాక్టర్ స్నేహ, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాష్ట్ర తైక్వాండో పోటీల్లో పతకాలు

విజయవాడ క్రీడలు : కాకినాడలో 14 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సబ్ జూనియర్, కేడెట్, సీనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు సత్తా చాటి ఏడు పసిడి, నాలుగు రజత, తొమ్మిది కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారని జిల్లా తైక్వాండో సంఘ కార్యదర్శి ఎల్.శివ భాస్కర్ తెలిపారు. సబ్ జూనియర్ (అండర్-12) బాలుర కిరోగిలో సిద్ధార్థరెడ్డి, ఎం.యతిన్ కాంస్య పతకాలు, బాలికల విభాగంలో గగన, విస్మయ, జె.రజిత, జి.తన్మయి, వై.చాతుర్య, ఎం.శ్రీశ్రీ, ఎన్.చేతన కాంస్య పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. కేడెట్ (అండర్-14) బాలిక కిరోగిలో యు.శ్యామ్, బి.ఆరుష్య రఘు, సి.నేహాశ్రీ కాంస్య పతకాలు గెలుపొందారు. బాలుర కిరోగిలో జె.సుధీర్‌రెడ్డి, డి.శ్రీకాంత్ పసిడి, షేక్ జబీర్, సంజయ్‌కుమార్ కాంస్య పతకాలు సొంతం చేసుకున్నట్లు చెప్పారు. సీనియర్ పురుషుల పూంసే టీమ్ విభాగంలో వి.దుర్గాప్రసద్ ఎస్.రంజిత్, ఎల్.శివ భాస్కర్ పసిడి పతకాలు, మహిళల పూంసే టీమ్ విభాగంలో బి.వల్లిక, ఎస్.గాయత్రి, సి.గీతిక పసిడి పతకాలు సొంతం చేసుకున్నట్లు తెలిపారు.

రైతులకు చెక్కుల అందజేత

రైతులకు చెక్కు ఇస్తున్న ప్రభాకరరావు, పరమేష్, పద్మజ తదితరులు

పోరంకి, న్యూస్‌టుడే : సకాలంలో పోరంకి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రుణాలు చెల్లించిన రైతులకు 3 శాతం వడ్డీ వెనక్కి వచ్చే కార్యక్రమంలో భాగంగా 50 మంది రైతులకు రూ.4,77,400 విలువైన చెక్కులు అందజేశామని ఛైర్మన్ మండవ పరమేష్ తెలిపారు. సోమవారం పోరంకిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు 7 శాతం వడ్డీతో రుణాలు ఇస్తున్నామన్నారు. తెదేపా నాయకుడు అనుమోలు ప్రభాకరరావు పాల్గొని రైతులకు చెక్కులు అందించారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సీఈవో పద్మజ, మేనేజర్ టి.కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

రేకుల షెడ్డు తొలగించాలని నోటీసులు

ఉయ్యూరు, న్యూస్‌టుడే : ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలోని అప్పర్ పుల్లేరు కాలువ కట్టపై రేకుల షెడ్డు నిర్మాణ పనులు నిలిపి వేయాలని జలవనరుల శాఖ అప్పర్ గుడివాడ సెక్షన్ అసిస్టెంట్ ఇంజినీర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు నిర్మాణ పనులు చేపడుతున్న గోపరాజు వినయ్‌కుమార్‌కు నోటీసులు జారీ చేశారు. దీనిపై మూడో వార్డు కౌన్సిలర్ తెనాలి పద్మావతి ఫోన్ ద్వారా తమకు ఫిర్యాదు చేశారని.. ఆ మేరకు పరిశీలించగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రెండ్రోజుల్లో నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు తొలగించాలని, లేకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మచిలీపట్నంలో జాబ్‌మేళా రేపు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : మచిలీపట్నం ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఈ నెల 19న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బాలాజీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మచిలీపట్నం నోబుల్ కళాశాల ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో జాబ్‌మేళా జరుగుతుందని చెప్పారు. ఇందులో ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని ఎంప్లాయిమెంట్ అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ వెల్లడించారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీఫార్మసీ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏళ్ల లోపు యువత అర్హులన్నారు. ఇతర వివరాలకు 77995 51228, 81424 16211 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మచిలీపట్నం సర్వజనాసుపత్రిలోని డైక్ సెంటర్‌లో ఈ నెల 20న ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వారి సహకారంతో ఉచిత గుండె పరీక్ష(2డి ఎకో), పిల్లల కార్డియాలజిస్ట్ ఓపీ సేవలు అందిస్తామని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ యుగంధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో నవజాత శిశువుల నుంచి 18 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు పుట్టుకతో వచ్చే కంజెనిటల్ హార్ట్ డిసీజ్ నిర్ధారణకు 2డి ఎకో పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు.

నయనానందకరం.. దీపోత్సవం

వేల్పూరులో..

పెనమలూరు భీమేశ్వరాలయంలో..

ప్రత్యేక అలంకారంలో పెరికీడు ముక్తేశ్వరస్వామి

యనమలకుదురులో..

యనమలకుదురు, న్యూస్‌టుడే : కార్తికమాసం చివరి సోమవారం సందర్భంగా యనమలకుదురు శ్రీరామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో భక్తులు కార్తిక దీపాలు వెలగించారు. స్వామివారికి ఏకాదశరుద్రాభిషేకం, మహనందీశ్వరుడికి అభిషేకం, పల్లకి సేవ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి దాత సంగానరసింహారావు, ఈవో భవానీ తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు, పెనమలూరు, న్యూస్‌టుడే : కార్తిక సోమవారం పురస్కరించుకుని కంకిపాడు, పెనమలూరు పలు ఆలయాల్లో కార్తిక దీపాలు వెలిగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: పెరికీడులో ముక్తేశ్వరస్వామిని పూలతో విశేషంగా అలంకరించారు. బాపులపాడులో నందీశ్వరుడికి అభిషేకం చేశారు. కొత్తపల్లిలో దుర్గాసాయి రామ ధ్యాన మందిరంలో సకుటుంబ సమేతంగా గౌరీ శంకరులకు పుష్పార్చన, పుట్ట మట్టితో చేసిన 1,100 శివలింగాలకు రుద్రాభిషేకం, భస్మాభిషేకం, బిల్వార్చన నిర్వహించారు.

కొత్తపల్లిలో పార్వతీ పరమేశ్వరులు

ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రంథాలయంలో..

తెన్నేరు : కుర్చీలాటలో బాలికలు

ఉయ్యూరులో గీతాలు పాడుతున్న బాలుడు

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ముదునూరులో చిత్రాలు చూపిస్తూ..

వీరవల్లిలో వివిధ వేషధారణల్లో చిన్నారులు

గన్నవరం గ్రామీణం, తెన్నేరు/కంకిపాడు, హనుమాన్‌జంక్షన్, ఉయ్యూరు, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని.. వాటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల్లోని పలు గ్రంథాలయాల్లో విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఉంగుటూరు మండలం ఆత్కూరులో డిబెట్, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ✤ తెన్నేరు, కంకిపాడు శాఖ గ్రంథాలయాల్లో సోమవారం క్రీడలు, చిత్రలేఖనం తదితర అంశాల్లో నిర్వహించిన పోటీల్లో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ✤ ఉయ్యూరు శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన దేశభక్తి గీతాలు, వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ✤ బాపులపాడు, కానుమోలు, వీరవల్లి గ్రంథాలయాల్లో సోమవారం విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించారు. పుస్తక పఠనం ఆవశ్యకతను గ్రంథాలయాధికారులు స్వర్ణలత, రహీమ్, సుబ్రమణ్యం వివరించారు. ✤ ముదునూరు శాఖ గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా హాజరై చిత్రాలు వేసి తమలోని సృజనను చాటుకున్నారు. గ్రంథాలయాధికారి కె.నాగరాజు పర్యవేక్షించారు.

గుత్తేదారుకు పట్టదు.. అధికారులు పట్టించుకోరు

ధ్వంసమైన రహదారి

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: రంగయ్యప్పారావుపేట-రామన్నగూడెం రహదారి తీరు అత్యంత దారుణంగా తయారైంది. ఆరు నెలల కిందట రూ.5.50 కోట్లతో ఈ మార్గాన్ని పునర్నిర్మించారు. 4.6 కి.మీ మేర తారు(బీటీ)తో అభివృద్ధి చేయగా, నిర్మించిన నెల రోజుల్లోనే పలుచోట్ల ధ్వంసమైంది. రామన్నగూడెం పరిధిలో 300 మీటర్ల మేర సిమెంట్ రోడ్డు నిర్మించాల్సి ఉండగా నేటికీ పనులు చేపట్టలేదు. మరోవైపు రంగయ్యప్పారావుపేట పరిధిలో 600 మీటర్ల మేర నిర్మించి.. సిమెంట్ రోడ్డుతో పాటు ఇరువైపులా బరం కూడా పూర్తి స్థాయిలో పోయలేదు. నాసిరకం పనులతో దెబ్బతిన్న చోట్ల మరమ్మతులు సైతం నిర్వహించలేదు. దాదాపు దశాబ్దం తర్వాత నిర్మించిన రోడ్డు నెలల వ్యవధిలోనే ఇలా తయారవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెనమలూరు, న్యూస్‌టుడే: గంగూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జువ్వా ఎల్లయ్య చౌదరి(45) పెనమలూరు నివాసి. ఈయన ఆదివారం రాత్రి 11 గంటలకు వ్యక్తిగత పని నిమిత్తం ద్విచక్రవాహనంపై గంగూరు వెళ్లి తిరిగి ఇంటికి బయలుదేరారు. కొద్దిదూరం వెళ్లేసరికి ఎదురుగా వస్తున్న తోపుడు బండిని ఢీ కొట్టడంతో కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు 108 వాహనంలో నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య స్వాతి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని బాలుడికి గాయాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం ఢీ కొట్టిన ఘటనలో కాపరపు వేదాంక్షిత్‌సాయి అనే మూడేళ్ల బాలుడు తీవ్రగాయాలపాలయ్యాడు. పెనమలూరులో సోమవారం ఉదయం ఈ ఘటన జరగ్గా బాలుడు పోరంకిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాలుడు ఉదయం చిన్నగుడి వద్ద ఉన్న ఓ దుకాణం నుంచి బయటకు వచ్చి రోడ్డు దాటుతుండగా చోడవరం వైపు నుంచి వేగంగా వస్తున్న వాహనం అదుపు తప్పి బాలుడిని ఢీకొట్టింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వాహనం నడిపింది పెనమలూరుకు చెందిన మనోహర్‌గా గుర్తించారు.

మద్యం తాగి ఆటో నడిపిన వ్యక్తికి జైలు

భవానీపురం, న్యూస్‌టుడే: మద్యం తాగి ఆటో నడిపిన డ్రైవర్‌కు న్యాయమూర్తి వారం రోజుల జైలు, పది వేల జరిమానా విధించినట్లు భవానీపురం సీఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. పెనమలూరు మండలం యనమలకుదురుకు చెందిన గరిక శ్రీకాంత్ మద్యం తాగి ఆటో నడుపుతుండగా ఆదివారం పట్టుకున్నట్లు తెలిపారు. అతడికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష చేసి కోర్టులో సోమవారం హాజరు పరచగా న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు వెల్లడించారని తెలిపారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

రాష్ట్ర స్థాయిలో విద్యార్థినుల ప్రతిభ

అక్షయ, కంకిపాడు

మీనాక్షి, పామర్రు

కంకిపాడు, న్యూస్‌టుడే : సత్యసాయి శతవర్ష జన్మదిన వేడుకలను పురస్కరించుకుని 'ప్రపంచంలో పరివర్తనకు నీలో మార్పు' (ట్రాన్స్‌ఫాం యువర్‌సెల్ఫ్ టు ట్రాన్స్‌ఫాం ది వరల్డ్) అనే అంశంతో తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో కంకిపాడులోని శరత్‌చంద్ర అకాడమీకి చెందిన విద్యార్థిని డి.అక్షయ, పామర్రులోని ప్రగతి మహిళా అకాడమీలో చదువుతున్న కె.మీనాక్షి.. ఇద్దరూ ద్వితీయ స్థానాలు సాధించినట్లు శ్రీసత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు కొమరగిరి చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి సంస్థ రజత పతకాలను బహూకరించినట్లు పేర్కొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా

విజేతలను అభినందిస్తున్న రవి తదితరులు

పోరంకి, న్యూస్‌టుడే : రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని పతకాలు సాధించారని కృష్ణా జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుర్రాల రవి తెలిపారు. సోమవారం పోరంకిలో ఆయన మాట్లాడుతూ.. విజయనగరంలో ఈ నెల 14 నుంచి 16 వరకు నిర్వహించిన పోటీలలో 48 కేజీల విభాగంలో ఎన్.వి.నాగ కాంస్యం, 63 కేజీల విభాగంలో గాయత్రి వెండి, 77 కేజీల విభాగంలో బి.జాన్సీ బంగారు పతకం సాధించారన్నారు. ఈ సందర్భంగా విజేతలను అధ్యక్షుడు అవినాస్ గుప్తా, వినోద్, త్రినాథ్, అశోక్ తదితరులు అభినందించారు.

మినుము విత్తనాలు అందజేస్తాం

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని రైతులకు రెండు రకాల మినుము విత్తనాలు అందజేస్తామని ఏవో సజ్జా జెన్నీ తెలిపారు. ఎల్‌బీజీ 752, వీఎన్‌బీ 8 రకాల విత్తనాలు అందజేస్తామని చెప్పారు. రాయితీ పోను కిలో రూ.98లకు అందజేస్తామని పేర్కొన్నారు.

కృష్ణా జిల్లాకు రంగా పేరు పెట్టాలని వినతి

మచిలీపట్నం (గొడుగుపేట): కృష్ణా జిల్లాకు వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని రాధారంగా మిత్ర మండలి తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు బుల్లెట్ ధర్మారావు కోరారు. సోమవారం పలువురు ప్రతినిధులతో కలిపి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ బాలాజీకి వినతిపత్రం అందించారు. మిత్ర మండలి ప్రతినిధులు గిరి శ్రీరామ్ మోహనరావు, బడుగు ఉమాదేవి, చిన్నకోట సంధ్య, లంకె శాంతిరాజ్, వన్నెంరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీసు, విజయవాడ.

పోరంకిలో నూతన శాఖను ప్రారంభించుటకు అవసరం కావలెను

www.centralbankofindia.co.in

ది రీజనల్ హెడ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, విజయవాడ

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీసు, విజయవాడ.

హనుమాన్ జంక్షన్‌లో నూతన శాఖను ప్రారంభించుటకు అవసరం కావలెను

www.centralbankofindia.co.in

ది రీజనల్ హెడ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, విజయవాడ

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

ఓటర్ల నమోదుపై బీఎల్వోలకు శిక్షణ

పెదపారుపూడి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న బీఎల్వోలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై తహసీల్దారు కార్యాలయంలో సోమవారం శిక్షణ నిర్వహించారు. తహసీల్దారు శ్రీను నాయక్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఉన్న ఓటర్ల పేర్లను 2002 ఓటర్ల జాబితాలో ఉన్న పేర్లతో మ్యాప్ చేసేందుకు, వారి కుటుంబ సభ్యులను నమోదు చేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చిందని చెప్పారు. కొత్త ఓటర్లను నమోదు చేయాలని సూచించారు. ఆర్.ఐ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాల్ని సద్వినియోగం చేసుకోండి

కూచిపూడి: మొవ్వ మండలంలో 17 నుంచి 26 వరకు ఎంపిక చేసిన పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలను విద్యార్థులు, గ్రామస్థులు ఉపయోగించుకోవాలని ఎంపీడీవో డి.సుహాసిని కోరారు. ఆమె సోమవారం మొవ్వ మండలంలోని భట్లపెనుమర్రు జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

గుడివాడ, న్యూస్‌టుడే: గుడ్లవల్లేరుకు చెందిన మాదాసు చినసుబ్బారావు, వీరయ్యలు అనుమతులు లేకుండా హనుమాన్ జంక్షన్ నుంచి గుడ్లవల్లేరుకు అక్రమంగా 5 పశువులను తరలిస్తుండగా నాగవరప్పాడు వద్ద వన్‌టౌన్ పోలీసులు గుర్తించారు. దీంతో పశువులను పశు సంరక్షణ శాలకు తరలించి వ్యాన్ సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భాజపా నేతల సమాచారం మేరకు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది.

జనతా బీమా చెక్ పంపిణీ

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: ఇటీవల మరణించిన బత్తుల నాగరాజు భార్య సుభద్రకు జనతా బీమా చెక్ రూ.2 లక్షల్ని విశ్వనాథపల్లి పీఏసీఎస్ వద్ద సోమవారం ఛైర్‌పర్సన్ తోట సాంబశివరావు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు పంపిణీ చేశారు. అనంతరం సహకార పతాకాన్ని ఎగురవేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

❖ ఘంటసాలలో కొన్నిచోట్ల వీధిలైట్లు వెలగడం లేదని 'మేమున్నాం..మీకు తోడుగా..' ద్వారా గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శి టి.జయలక్ష్మి దృష్టికి తేవడంతో ఆమె స్పందించి వీధిలైట్లు పునరుద్ధరించారు.

❖ చిట్టూర్పు ప్రధాన రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి ఉండడంతో గ్రామస్థులు 'మేమున్నాం..మీకు తోడుగా..' ద్వారా పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ నయామ్ దృష్టికి తేవడంతో స్పందించి రోడ్డు పక్కన ఉన్న చెత్తను డంపింగ్ యార్డుకు తరలించారు. - ఘంటసాల, న్యూస్‌టుడే

స్పందనకు వందనం

? చల్లపల్లిలో ఆదివారం రహదారుల పక్కన చేపల విక్రయాలను నిషేధించాలి. - పి.కిషోర్, చల్లపల్లి

✔ సంతమార్కెట్‌లోనే చేపల విక్రయకేంద్రాన్ని ఏర్పాటు చేశాం. అక్కడే విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటాం. - పి.వి.మాధవేంద్రరావు, పంచాయతీ కార్యదర్శి, చల్లపల్లి.

– చల్లపల్లి, న్యూస్‌టుడే

ఆక్రమణల చెరలో స్మారక స్తూపం

దివిసీమలో 1977 నవంబరు 19న సంభవించిన పెను ఉప్పెనలో అశువులు బాసిన వారిని స్మరించుకునేందుకు పులిగడ్డలోని కృష్ణా నది పాత ప్రాంతంలో నాడు నిర్మించిన స్మారక స్తూపం నేడు ముళ్ల పొదల మధ్య వెలవెలబోతోంది. నాడు 10 వేల మందికి పైగా సాగరుడి రాకాసి అలలకి బలయ్యారు. వేలాదిగా పశువులు మృతి చెందాయి. ఉప్పెన మృతులకు చిహ్నంగా రాష్ట్ర ప్రభుత్వం 1978లో స్మారక స్తూపం నిర్మించింది. ఆ ప్రాంతంలో ఉద్యానవనం ఏర్పాటుకు, మృతులకు ప్రతిఏటా నివాళులు అర్పించడానికి స్థలాన్ని కూడా కేటాయించింది. కేటాయించిన స్థలాన్ని ఆక్రమించి పక్కా గృహాలు నిర్మించుకున్నారు. నేడు స్తూపం వద్దకు వెళ్లడానికి కూడా ఆస్కారం లేదు. కనీసం రంగులు కూడా దిద్దిన దాఖలాలు లేవు. - పులిగడ్డ(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే

ప్రమాదం సుమా!

స్థానిక సీతాయిలంక ప్రధాన పంట కాలువపై నిర్మించిన కాలిబాట వంతెన కింద ఉన్న రిటైనింగ్ వాల్ వంతెనకు కలపక పోవడంతో మధ్యలో ఉన్న ఖాళీలో ఎవరైనా పడితే తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంతెన పైకి వెళ్లే సమయంలో పొరపాటున కాలుజారి ఆ ఖాళీలో పడితే పంటకాలువలోకి జారిపోవడమేనని భయపడుతున్నారు. అలా వంతెనకు కలపడం వలన వంతెన కింద ప్రవాహ వేగానికి గుంటపడకుండా ఉంటుందని, అది వంతెనకు రక్షణగా ఉంటుందని చెబుతున్నారు. ఇరిగేషన్ అధికారులు వెంటనే వంతెనకు, రిటైనింగ్ వాల్‌కు మధ్య ఉన్న ఖాళీని పూర్తిగా గోడ నిర్మించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అవనిగడ్డ

వంతెనకు కలపకుండా నిర్మించిన రిటైనింగ్ వాల్

వృద్ధుల యోగక్షేమాల ఆరా

వృద్ధులతో మాట్లాడుతున్న సివిల్ సబ్ జడ్జి కె.అరుణ

నాగాయలంక, న్యూస్‌టుడే: అవనిగడ్డ కోర్టు సివిల్ సబ్ జడ్జి కె.అరుణ సోమవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నాగాయలంకలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు పండ్లు అందజేశారు. న్యాయవాది సనకా రఘురామ ప్రసాద్, ఎస్సై కె.రాజేష్, నిర్వాహకులు తలశిల లీలా మనోహర్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.3.31 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ప్రజా వేదికలో 21 మంది బాధితులకు రూ.11 లక్షల విలువైన చెక్కులను సోమవారం అందించారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, జనసేన బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డు ఛైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, ముళ్లపూడి నాగరాజు, పంతులు సాంబయ్య, యార్లగడ్డ సుదాంతి, పోలని ఉమ తదితరులు పాల్గొన్నారు.

శివరామకృష్ణ క్షేత్రం నిర్మాణానికి రూ.లక్ష విరాళం

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: కోడూరులో శివరామకృష్ణ క్షేత్రం నిర్మాణానికి ఆరజా రామానాథ్య జ్ఞానేశ్వర భార్య శివలీల, కుటుంబ సభ్యులు రూ.1,01,116 విరాళాన్ని ఆలయ కమిటీకి సోమవారం అందించారు. సభ్యులు అన్నం వెంకట సుబ్బారావు, రామమోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్ దృష్టికి గుడివాడ సమస్యలు

ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, కమిషనర్ మనోహర్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే రాము

గుడివాడ: గుడివాడలో డివిజనులో జరిగే అభివృద్ధి నాగేశ్వరరావు కళాశాల వద్ద ఉన్న వేదిక ల ముఖ్య అతిథి హాజరు కాస్సు మంత్రి నారా లోకేశ్ దృష్టికి ఇక్కడి సమస్యల్ని తీసుకువెళ్లినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ప్రజా వేదికలో గుడివాడ అభివృద్ధి, ఐ లవ్ గుడివాడలు గూర్చి ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, కమిషనర్ సింహాద్రి మనోహర్‌లతో సోమవారం ఆయన చర్చించారు. సీఆర్డీఏ నిధులు రూ.8 కోట్లు విడుదల కాగా రూ.3 కోట్ల పనులు ప్రారంభమయ్యాయన్నారు. మరో రూ.5 కోట్లతో అత్యవసరమైన డ్రెయిన్లు, సీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. ఇంజినీరు ఏఎస్ఎన్.ప్రసాద్, ఏఈలు పాల్గొన్నారు.

చరవాణి అధిక వినియోగం.. నష్టదాయకం

శ్రీసాయి షైనింగ్ స్టార్ పాఠశాలలో..

గుడివాడ, న్యూస్‌టుడే: చరవాణి అత్యధిక వినియోగం వలన విద్యార్థి జీవిత ప్రశ్నార్థకంగా మారుతుందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను చరవాణికి దూరంగా ఉంచాలని శ్రీ సాయి షైనింగ్ స్టార్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రిన్సిపల్ లింగమనేని ప్రసంతి పేర్కొన్నారు. స్థానిక రామచంద్రనగర్‌లోని పాఠశాలలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీలో భాగంగా 'విద్యార్థుల జీవితంపై చరవాణి ప్రభావం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు సోమవారం నిర్వహించారు. విద్యార్థులు ఎండి.ఇస్మతుల్లయాన్ ప్రథమ, అబ్దుల్ రెహమాన్ ద్వితీయ, అబ్దుల్ అజీజ్ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ ప్రసంతి, పాఠశాల నిర్వాహకుడు లింగమనేని జగదీష్ బహుమతులు అందజేశారు.

ప్రతిభా పాటవ పోటీకి విశేష స్పందన

బహుమతులు పొందిన వారితో ప్రిన్సిపల్ గంగాధరరావు, అధ్యాపకులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రతిభా పోటీకి విశేష స్పందన వచ్చింది. కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు అనే అంశంపై స్థానిక ఏవీఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వక్తృత్వ పోటీలో విద్యార్థులు ప్రసంగించారు. ఈ పోటీలో ఆలూరి పుష్ప ప్రథమ, తుంగల తేజశ్రీ ద్వితీయ, కందుల గ్లోరి తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ ఎం.గంగాధరరావు బహుమతులు ప్రదానం చేశారు.

క్రమబద్ధ అధ్యయనంతో నైపుణ్యాల మెరుగు

విద్యార్థులతో డాక్టర్ సుజాత, ప్రిన్సిపల్ లక్ష్మణరావు తదితరులు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక వీవీ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ వారోత్సవాలను కృష్ణా విశ్వవిద్యాలయ ఫార్మసీ విభాగం ఛైర్‌పర్సన్ డాక్టర్ పి.సుజాత సోమవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఏ విషయాన్నైనా క్షుణ్ణంగా, క్రమపద్ధతిలో అధ్యయనం చేయడం, పరిశీలించడం ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చునన్నారు. ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్(ఐపీఏ) ప్రత్యేక అవార్డు తమ కళాశాలకు వచ్చిందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు వెల్లడించారు. ఐపీఏ బ్యాడ్జిలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఏ గుడ్లవల్లేరు శాఖ అధ్యక్షులు డాక్టర్ పి.రవీష, అధ్యాపకులు అమీనాబి, సత్యశ్రీ, ప్రశాంతి, కుందన, సత్యనారాయణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతు రామచంద్రం రచనలు స్ఫూర్తిదాయకం

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కొల్లి శ్రీనివాసరావు తదితరులు

గుడివాడ (సత్యనారాయణపురం): గుడివాడ పట్టణంలోని షా గులాబ్ చంద్ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా త్రిభాషా కవి హనుమంతు రామచంద్రం రచించిన 'కుసుమ ధర్మన్న' శతకాన్ని స్థానిక ప్రముఖుడు కొల్లి శ్రీనివాసరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమానతలకు వ్యతిరేకంగా సమాజంలోని అనేక లోపాలను ప్రశ్నించిన హనుమంతు రామచంద్రం రచనలు స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం కవి చంద్రాన్ని సత్కరించారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు టి.రామ లక్ష్మాచార్యులు, విశ్రాంత ప్రిన్సిపల్ ఎంవీజీ అంజనేయులు, ఏఎన్నాఆర్ కళాశాల విశ్రాంత తెలుగు అధ్యాపకులు కొడాలి శ్యాంసుందరరావు, పట్టపు వెంకట సత్యనారాయణ, తెలుగు భాష వికాసం సమన్వయ కర్త డీఆర్‌బీ ప్రసాద్, గ్రంథాలయ అధికారి నగేష్, సాహితీవేత్తలు వంగ శ్రీనివాస్, ఎంఎస్‌వీ సత్యనారాయణ, తిరుపాల్ గుప్తా, రాఘవాచార్యులు, వసుధ బసవేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

యాంత్రీకరణకు ప్రభుత్వ ప్రోత్సాహం

చల్లపల్లి, న్యూస్‌టుడే: యాంత్రీకరణను వ్యవసాయంలో ఉపయోగించటం వలన రైతులకు ప్రయోజనాలు ఉన్నాయని, దీనికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. చల్లపల్లి మండలం మేకావారిపాలెం పీఏసీఎస్ వద్ద వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కిసాన్ డ్రోన్ల పంపిణీ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 80శాతం రాయితీపై రైతుల గ్రూపులకు డ్రోన్‌లను అందచేస్తున్నట్లు తెలిపారు. మేకావారిపాలెం సొసైటీ పరిధిలో గోపాలమిత్ర ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, సుబ్రహ్మణ్యేశ్వర గ్రూప్, విహాన్ గ్రూపుల రైతులకు డ్రోన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. సొసైటీ ఛైర్మన్ గుత్తికొండ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయరాధిక, మాలెంపాటి శ్రీనివాసరావు, తెదేపా నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, మేకా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మేకావారిపాలెంలో డ్రోన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

యోగాసనాల విశిష్టతపై వివరణ

ఘంటసాల: యోగా, ధ్యానంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఎన్నీ ఎన్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. సోమవారం పాప వినాశనంలో శివసిద్ధి కుండలినీ యోగ ఆశ్రమంలో సమావేశం నిర్వహించారు. ఆశ్రమ గురువు డాక్టర్ సుధామయి మాట్లాడుతూ యోగాసనాల విశిష్టతను వివరించారు. సిద్ధయోగి నాగేశ్వర మహర్షి రచించిన వేదాద్రివాణి పుస్తకం పంపిణీ చేశారు.

దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం

నాగాయలంక: దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న పలు ముఖ్య సమస్యలపై పాలక వర్గం, అధికారుల మధ్య విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. రైతుబంధు పథక ప్రయోజనాలను గురించి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రాజునాల వీరబాబు, పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పెదకళ్లేపల్లి శ్రీదుర్గా నాగేశ్వరస్వామి దేవాలయంలో కోటి దీపోత్సవం

నాగాయలంక రామలింగేశ్వరస్వామి ఆలయంలో నందీశ్వరుడికి అభిషేకం

చల్లపల్లి : పాగోలులో శివలింగార్చన చేస్తున్న ట్రస్టీ మేకా బంగారుబాబు దంపతులు

గుడివాడ శివాలయంలో కార్తిక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

కార్తిక దీపోత్సవం.. నయనానందకరం

న్యూస్‌టుడే, బృందం : చివరి కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో కార్తిక దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగాకారంలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: మందపాకల శివారు పాదాలవారిపాలెం గ్రామంలో అభయ వీరాంజనేయ స్వామి వారి ఆలయ 4వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, విజయలక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దోకిపర్రు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: దోకిపర్రు శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనివాస కళ్యాణం వైభవంగా నిర్వహించారు. నిర్వాహకులు బాపిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి దంపతులు పాల్గొన్నారు.

❖ స్థానిక శ్రీనగరేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రాత్రి నందికి పెద్ద ఎత్తున అభిషేకాలు నిర్వహించారు.

కోటిదీపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దంపతులు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పులిగడ్డలో కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కోటి దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దంపతులు పూజలు చేశారు. ఈవో వాసుదేవరావు, ఉత్సవ కమిటీ సభ్యులు మండలి భవన్నారాయణ, వెంకటేశ్వరరావు, రామకోటి, తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు సిద్ధేశ్వరాలయంలో 1.21 లక్షల రుద్రాక్షల శివలింగానికి భక్తుల అభిషేకాలు

అవనిగడ్డ గీతామందిరంలో సిందూర కుంకుమార్చనలో భక్తులు

తోట్లవల్లూరులో..

పమిడిముక్కల శివాలయంలో..

పామర్రు : దీపోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అవనిగడ్డ
IP No. 13/2025

బిట్వీన్:
పద్యాల వెంకట చలపతిరావు S/o వెంకటేశ్వర్లు, వేకనూరు, అవనిగడ్డ మండలం - పిటిషనర్

మరియు

1. బండ్రెడ్డి రామాంజనేయులు S/o నారాయణ, వేకనూరు, అవనిగడ్డ మండలం
2. సనకా సుబ్బారావు S/o లక్ష్మయ్య, వేకనూరు, అవనిగడ్డ మండలం
3. బండ్రెడ్డి సామ్రాజ్యం W/o నారాయణరావు, వేకనూరు, అవనిగడ్డ మండలం
4. బండ్రెడ్డి జనార్ధనరావు S/o నారాయణరావు, వేకనూరు, అవనిగడ్డ మండలం
5. భోగాది సీతారామయ్య S/o రాఘవయ్య, వేకనూరు, అవనిగడ్డ మండలం
6. తోట సీతామహలక్ష్మి W/o నాగేశ్వరరావు, వేకనూరు, అవనిగడ్డ మండలం
7. కందుల సోవమ్మ W/o యానాది, వేకనూరు, అవనిగడ్డ మండలం
8. భోగాది ప్రసాదరావు S/o వెంకటేశ్వర్లు, వేకనూరు, అవనిగడ్డ మండలం
9. తాడేపల్లి కనకదుర్గాభవాని W/o వెంకటేశ్వరరావు, వేకనూరు, అవనిగడ్డ మండలం
10. మాదివాడ కాశీ అన్నపూర్ణమ్మ W/o రాఘవయ్య, వేకనూరు, అవనిగడ్డ మండలం
11. గాజుల నరశింహారావు S/o రాఘవయ్య, వేకనూరు, అవనిగడ్డ మండలం
12. భోగాది వెంకటలక్ష్మి W/o వెంకటకృష్ణ, వేకనూరు, అవనిగడ్డ మండలం
13. జరుగు రామమోహనరావు S/o అమ్మన్న, వేకనూరు, అవనిగడ్డ మండలం
14. పద్యాల లక్ష్మీకాంతారావు S/o సుబ్బారావు, వేకనూరు, అవనిగడ్డ మండలం
15. అందే పుల్లయ్య S/o నవాబు, వేకనూరు, అవనిగడ్డ మండలం
16. మాదివాడ లిఖిత D/o అందే పుల్లయ్య, వేకనూరు, అవనిగడ్డ మండలం
17. తుంగల అంకారావు S/o పోతరాజు, వేకనూరు, అవనిగడ్డ మండలం
18. తుంగల శ్రీనివాసరావు S/o పిచ్చియ్య, వేకనూరు, అవనిగడ్డ మండలం
19. బండ్రెడ్డి శివబాలకృష్ణ S/o జనార్ధనరావు, వేకనూరు, అవనిగడ్డ మండలం
20. బండ్రెడ్డి నాగమల్లేశ్వరమ్మ W/o జనార్ధనరావు, వేకనూరు, అవనిగడ్డ మండలం
21. నంబూరి శివ W/o పోతురాజు, వేకనూరు, అవనిగడ్డ మండలం
22. గాజుల పద్మ W/o సుబ్రహ్మణ్యం, వేకనూరు, అవనిగడ్డ మండలం
23. అత్తాటి స్వర్ణకుమారి W/o సోమశంకరరావు, వేకనూరు, అవనిగడ్డ మండలం
24. వక్కపట్ల మోహనరావు S/o బసవయ్య, వక్కపట్లవారిపాలెం, నాగాయలంక మండలం
25. బండ్రెడ్డి రామాంజనేయులు S/o వెంకటేశ్వరరావు, మర్రిపాలెం, నాగాయలంక మండలం
26. బండ్రెడ్డి వెంకటేశ్వరరావు S/o నాగేంద్రం, మర్రిపాలెం, నాగాయలంక మండలం
27. బండ్రెడ్డి హైమావతి W/o రమేష్, నాగాయలంక, నాగాయలంక మండలం
28. సింహాద్రి రోజా D/o శ్రీనివాసరావు, నాగాయలంక, నాగాయలంక మండలం
29. ముప్పరాజు బాబూజి S/o వెంకన్న, నాగాయలంక, నాగాయలంక మండలం
30. చేబ్రోలు శంకరరావు S/o వెంకటేశ్వర్లు, నాగాయలంక, నాగాయలంక మండలం
31. చిట్టా పూర్ణచంద్రరావు S/o నాగేశ్వరరావు, నాగాయలంక, నాగాయలంక మండలం
32. తోటకూర పావని W/o వీరాంజనేయులు, చావలి గ్రామం, వేమూరు మండలం, గుంటూరు జిల్లా
33. బండ్రెడ్డి శ్రీనివాసులు S/o నాగేశ్వరరావు, నాగాయలంక, నాగాయలంక మండలం
34. కంచనపల్లి శ్రీనివాసరావు S/o కృష్ణమూర్తి, నాగాయలంక, నాగాయలంక మండలం
35. బండ్రెడ్డి రోహిణిదేవి W/o వెంకటేశ్వరరావు, నాగాయలంక, నాగాయలంక మండలం - రెస్పాండెంట్లు

సాధారణ బహిరంగ ప్రకటన

పైన తెల్పిన పిటిషనర్ పై కోర్టునందు తన ఋణదాతలైన పైన పేర్కొన్న రెస్పాండెంట్లపై పైన తెల్పిన నెంబరులో IP దాఖలుచేయగా శ్రీ కోర్టువారు ది. 21-11-2025 నాటికి వాయిదా దయచేసినారు. కావున ఎవరికైనా ఆక్షేపణలున్న ది. 21-11-2025 నాడు ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టుకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి ఆక్షేపణలు తెలియపరచగలరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులననుసరించి)
ఇట్లు, పిటీషనర్ తరపు న్యాయవాది
పేర్ల రామచంద్రరావు, అవనిగడ్డ

అవనిగడ్డ, ది. 17-11-2025

రిమ్మనపూడిలో వన సమారాధన

పామర్రు గ్రామీణం: బల్లిపర్రులో వేణుగోపాలస్వామి ఆలయంలో కార్తిక వన సమారాధన నిర్వహించగా కార్యక్రమాలను సర్పంచి నిమ్మగడ్డ సుధాకర్, తమ్మారెడ్డి సంజీవరావు, గ్రామపెద్దలు పర్యవేక్షించారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా దీపోత్సవంలో పాల్గొన్నారు. జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ వల్లూరుపల్లి గణేష్, తెదేపా మండల అధ్యక్షుడు కుదురవల్లి ప్రవీణ్‌చంద్ర, పామర్రు డీసీ ఛైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మండలంలోని రిమ్మనపూడిలో స్థానిక ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులు దీపోత్సవం నిర్వహించారు. తెదేపా నేతలు ఉప్పలపాటి చిన రాజా, మరీదు దుర్గ, గాజుల శ్రీను, బొర్రా దానయ్య, పెద్దుబోయిన సుబ్బారావు, వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

చెకుముకి సైన్స్ సంబరాల్లో ప్రతిభ

పామర్రు, న్యూస్‌టుడే : పామర్రు మండల స్థాయిలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన చెకుముఖి సైన్స్ సంబరాల్లో భాగంగా ప్రతిభా పరీక్షల్లో స్థానిక ఏఎన్ఎం ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ ఎ.పూర్ణ చంద్రారెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహ్మద్ ఆలీఖాన్ 10వ తరగతి, అబ్దుల్ అహ్మద్ 9వ తరగతి, సీహెచ్ దివ్య ముగ్గురితో కలిసిన బృందం మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు చెప్పారు. సోమవారం వారిని ప్రధానోపాధ్యాయుడు డి.శ్యామ్యూల్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ పూర్ణచంద్రారెడ్డి

ఎన్‌జీవో నూతన కార్యవర్గం ఎంపిక

పామర్రు, న్యూస్‌టుడే : ఏపీ ఎన్‌జీవోల పామర్రు తాలూకా యూనిట్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎంపిక చేశామని డివిజన్ కార్యదర్శి సునీల్, గుడివాడ అధ్యక్షుడు పీవీ రావ్ అన్నారు. సోమవారం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎ.నగేష్‌బాబు, గౌరవాధ్యక్షుడిగా అధ్యక్షుడిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా పీడీవీ కుమార్, వీవీఎస్‌ఎం శ్యామ్‌బాబు, కె.ఆదినారాయణ, కార్యదర్శిగా అల్లు రాము, సంయుక్త కార్యదర్శులుగా ఎం.సాయి కల్యాణ్, బీవీ రమణ, రామకృష్ణ, రాజరాజేశ్వరి, కోశాధికారిగా ఎం.కిరణ్‌కుమార్, ఈసీ సభ్యుడిగా సీతారామయ్యను ఎంపిక చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉల్లి కృష్ణ, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

కమిటీతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న జిల్లా నాయకులు

ఆకట్టుకున్న ఆటల పోటీలు

ఘంటసాల, న్యూస్‌టుడే: కొడాలి గ్రంథాలయం వద్ద గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులు పరుగుపందెంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు వరదల వలన కలిగే నష్టాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఘంటసాల గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు జరిపారు. గ్రంథాలయ అధికారులు ఎం.సుబ్బారావు, ఎం.శరత్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు జి.లక్ష్మీప్రసాద్, లక్ష్మీప్రసాద్, పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్, పామర్రు బ్రాంచి, 31-14, గఫూర్ సెంటర్, పద్మారెడ్డి కాంప్లెక్స్, పామర్రు, కృష్ణా జిల్లా, పిన్-521157. ఫోన్: 08674-253382

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ దిగువ పార్టీలు జ్యువెల్ / గోల్డ్ లోన్‌ను పొంది మరియు ఎన్ని నోటీసులు ఇచ్చినప్పటికీ నిర్దిష్ట సమయంలోగా విడిపించుకోవడంలో విఫలమయ్యారు. ఒకవేళ వీరు తాకట్టుపెట్టిన ఆభరణములు ది.25.11.2025 లోగా విడిపించుకోవడంలో విఫలమైతే, వారి యొక్క ఆభరణములను ది.26.11.2025, సాయంత్రం 4-00 గంటలకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొనువారు ధరావత్తు రూ.10,000/- ది.26.11.2025, మ॥ 2-00 గంటలలోపు చెల్లించవలెను.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	లోన్ యొక్క తేది	లోన్ అకౌంట్ నెంబరు	గరిష్ట బరువు	నికర బరువు
శ్రీ వెన్న నాగేశ్వరరావు, తండ్రి: నారాయణస్వామి, హెచ్.నెం.18-23, స్టేట్ బ్యాంక్ స్ట్రీట్, పామర్రు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521157	13-03-2023	7452257917	131.00 గ్రా॥	115.00 గ్రా॥
	13-03-2023	7452267426	115.00 గ్రా॥	92.00 గ్రా॥
	04-04-2023	7474080099	238.00 గ్రా॥	191.00 గ్రా॥
	04-04-2023	7474082064	35.50 గ్రా॥	30.00 గ్రా॥

ముఖ్య నియమ నిబంధనలు : 1) రిజిస్టర్ నోటీసులకు పార్టీలు స్పందించలేదు లేదా బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి. 2) ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3) ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు మాత్రమే స్వీకరించబడును. 4) విజయవంతమైన పాటదారుడు వేలం ముగిసిన వెంటనే ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. 5) వేలం సమయంలో మాత్రమే ఆభరణాలు తనిఖీ కోసం అందుబాటులో ఉంటాయి. 6) ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండగనే వేలంను పాక్షికముగా గానీ పూర్తిగా గాని రద్దు చేయు లేదా వాయిదావేయు అధికారము బ్యాంక్‌కు కలదు. 7) వేలములో పాల్గొనేయుందు బిడ్డర్లు ఋజువులను సమర్పించవలసి ఉంటుంది. 8) ఆభరణాలు "ఎక్కడ ఎలా ఉంటే అలాగే" షరతుల ప్రకారం మరియు బిడ్డర్ యొక్క రిస్క్ మరియు బాధ్యతతోనే వేలంలో విక్రయించబడును. మరిన్ని వివరాల కోసం పై చిరునామాలో బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించగలరు.

తేది: 17-11-2025, ప్రదేశం: పామర్రు సం/- శాఖాధికారి, ఇండియన్ బ్యాంక్

(c) eenadu

నాటి జమానా.. జల రవాణా..

పడవలు వెళ్లడానికి కేఈబీ కెనాల్లో లాకుల వద్ద ఏర్పాటు చేసిన దారి

బ్రిటీషు కాలంలో కాలువల ద్వారానే సరకుల రవాణా జరిగేది. కాలానుగుణంగా జల రవాణాకు అంతరాయం ఏర్పడి ఆగిపోయింది. తోట్లవల్లూరు గ్రామ పరిధిలో విజయవాడ నుంచి అవనిగడ్డ వరకు కేఈబీ కెనాల్ ప్రవహిస్తోంది. ఈ కెనాల్ 1935లో నిర్మాణం జరిగింది. దీనికి తోట్లవల్లూరు మండలంలోని వల్లూరుపాలెం, గుర్విందపల్లి గ్రామాల వద్ద, చల్లపల్లి మండలం నిమ్మగడ్డ వద్ద లాకులు ఏర్పాటు చేశారు. ఈ లాకుల వద్ద పడవలు వెళ్లడానికి ఒక గేటు ఏర్పాటు చేశారు. సుమారు 1939 నుంచి ఈ కేఈబీ కెనాల్లో పడవలు, లాంచీల ద్వారా సరకులు, వరి ధాన్యం రవాణా చేసేవారని అప్పట్లో పనిచేసిన లస్కర్లు చెబుతున్నారు. నాడు రోడ్డు రవాణా విస్తరించకపోవడంతో జల రవాణానే ఎక్కువగా జరిగిందని చెబుతున్నారు. అందుకే కేఈబీ కెనాల్ ఒడ్డునే రైస్‌మిల్లులు ఏర్పాటు చేశారట. పడవలు ప్రయాణానికి అనుగుణంగానే లాకుల వద్ద గేట్లు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ రవాణా సుమారు 1972 వరకు జరిగిందని పెద్దలు చెబుతున్నారు.

- న్యూస్‌టుడే, తోట్లవల్లూరు

కృత్రిమ అవయవం.. దివ్యాంగులకు వరం

పంపిణీకి సిద్ధంగా కృత్రిమ అవయవాలు

భారత్ వికాస్ పరిషత్ ఉమ్మడి రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. వాటిలో అత్యున్నత కార్యక్రమం వికలాంగ్ పునరావాస్ యోజన. దీని ద్వారా దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా వారికి కృత్రిమ అవయవాలు అందజేస్తారు.



రూప్‌చంద్ జైన్

1993 నుంచి సుమారు 50 వేల కృత్రిమ అవయవాలను దివ్యాంగులకు అందజేశారు.

కృత్రిమ అవయవాల కోసం 365 రోజులు సంప్రదించండి.. దివ్యాంగులు ఎవరైనా 365 రోజులూ కృత్రిమ అవయవాల కోసం భారత్ వికాస్ పరిషత్‌ను సంప్రదించవచ్చని సేవా విభాగం దక్షిణ భారత ప్రాంతీయ కార్యదర్శి రూప్‌చంద్ జైన్ పేర్కొన్నారు. 'గుడివాడలో 1994 నుంచి నేటి వరకూ 2500 మందికి కృత్రిమ అవయవాలు అందించాం. ఏటా వికలాంగ్ పునరావాస్ యోజన శిబిరం నిర్వహించి దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను పంపిణీ చేస్తాం. వాటిని హైదరాబాద్‌లో తయారు చేయిస్తాం. కృత్రిమ అవయవాలు కావాల్సిన వారు 9848984899 నంబరులో సంప్రదించి పొందవచ్చని' జైన్ పేర్కొన్నారు. అవయవాల కొలతలు తీసుకున్న నెల రోజుల్లోగా ఉచితంగా అందిస్తామని, అత్యవసరం అయితే హైదరాబాద్ పంపి వెంటనే అందిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, గుడివాడ

విశాఖపట్నం-కొల్లాం ప్రత్యేక రైలు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విశాఖపట్నం-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు నంబరు 08539/08540 ప్రత్యేక రైలు ఈ నెల 18వ తేదీ నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం, తిరుగు ప్రయాణంలో ఈ నెల 19 నుంచి జనవరి 21 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని పేర్కొన్నారు.

కొలిక్కిరాని నున్న విద్యుత్తు టవర్ల వివాదం

వచ్చే సోమవారానికి వాయిదా వేసిన న్యాయస్థానం

ఈనాడు, అమరావతి: పశ్చిమ బైపాస్ విద్యుత్తు టవర్ల వివాదం ఇంకా కొలిక్కి రాలేదు. సోమవారం న్యాయస్థానంలో తీర్పు వస్తుందనుకున్న నేపథ్యంలో ఎన్‌హెచ్ అధికారుల అభ్యర్థన మేరకు వచ్చే సోమవారానికి విచారణ వాయిదా పడింది. ఇప్పటికే జక్కంపూడి టవర్ల విషయంలో పాత ఎలైన్‌మెంట్‌లోనే టవర్ల ఎత్తు పెంచాలని న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ఇదే పరిస్థితులున్న నున్న వివాదంలోనూ తీర్పు లాంఛనమే అని అందరూ భావించినా గత రెండు వారాల నుంచి వాయిదా పడుతూ వస్తోంది. టవర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు రాలేదని, మరో వారం వ్యవధి కావాలని ఎన్‌హెచ్ అధికారులు కోరడంతో న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వేర్వేరు ప్రాంతాల్లో టవర్లు ఉన్నా వివాదం ఒకటే అయినప్పుడు వేరువేరుగా ఎన్‌హెచ్ అధికారులు కేంద్రానికి అనుమతులు కోరుతూ ప్రతిపాదనలు పంపడం వల్లే జాప్యం అవుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఉత్తరం రాయండి.. బహుమానం పొందండి

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న క్రమంలో నేటి తరం ఉత్తరాలు రాయడమే మానేసింది. యువత, విద్యార్థులు, పౌరుల్లో రచనా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు తపాలా శాఖ 'ఢాయి ఆఖర్' పేరుతో పోటీలు నిర్వహిస్తోంది. ఇందులో 18 ఏళ్లలోపు, 18 ఏళ్లు పైబడిన విభాగాల్లో లేఖ రచన పోటీలు నిర్వహించి ఉత్తమ రచనలకు రాష్ట్ర స్థాయి పోటీలో మొదటి మూడు స్థానాలు. . జాతీయ స్థాయిలో అయితే మొదటి మూడు విభాగాల్లో ఒక్కో విభాగంలో నలుగురు చొప్పున 12 మందికి బహుమతులు అందిస్తారు.

పోటీ ఇలా..

రెండు కేటగిరీలు ఉంటాయి. ఇన్‌ల్యాండ్ లెటర్, కార్డు కేటగిరీలో 500 పదాలు.. ఎన్వలప్ కేటగిరీలో ఏ4 పేపర్‌పై వెయ్యి పదాలు మించకుండా 'నీ రోల్ మోడల్'కు తెలుగు, హిందీ, ఆంగ్లం వచ్చిన భాషలో లేఖ రాయాలి. సొంతంగా రాయాలి. వయసు, విద్యార్హత పరిమితి లేదు.

★ ఉత్తరంతో పాటు 2025 జనవరి నాటికి ఎంత వయసు అన్న డిక్లరేషన్ జత చేయాలి.

ఆఖరు తేదీ డిసెంబరు 8.. రాసిన లేఖను ఐఎల్‌సీ/ఎన్వలప్ కవర్‌లో పెట్టి 'ఎంట్రీ ఫర్ ఢాయి ఆఖర్ 2025-26' అని రాసి స్పీడ్ పోస్ట్‌లో డిసెంబరు ఎనిమిదిలోగా మీకు దగ్గరలోని మచిలీపట్నం, గుడివాడ డివిజన్ తపాలా కార్యాలయాలకు పంపాలి.

బహుమతి	రాష్ట్ర	జాతీయ
ప్రథమ	రూ.25వేలు	రూ.50వేలు
ద్వితీయ	రూ.10వేలు	రూ.25వేలు
తృతీయ	రూ.5వేలు	రూ.10వేలు

నచ్చినట్టు తూచెయ్.. అడగకుంటే దోచెయ్

- ఎంఎల్‌ఎస్ పాయింట్ల కేంద్రంగా తరుగు
- దుకాణానికి 3 క్వింటాళ్ల బియ్యం మాయం

ఈనాడు, అమరావతి

ఇదీ ఉయ్యూరులో ఓ రేషన్ దుకాణానికి సరఫరా అయిన ఓ బస్తా తూకం. సంచితో కలిపి బస్తా 50.6 కేజీల బరువుండాలి. ఇక్కడ మాత్రం 37.42 కేజీలే ఉంది. 13.18 కేజీలు మాయమయ్యాయి.

ఎంఎల్‌ఎస్ పాయింట్ల కేంద్రంగా రేషన్ సరఫరాలో మాయాజాలం చేస్తున్నారు. అక్కడి నుంచి రేషన్ షాపులకు వెళ్లే బియ్యం తూకాల్లో భారీగా వ్యత్యాసాలుంటున్నాయి. బస్తాకు రెండు నుంచి 5 కేజీల వ్యత్యాసం ఉండడంతో కార్డుదారులకు సరఫరా చేయడం డీలర్లకు కత్తిమీద సాములా మారింది. ప్రభుత్వం సవ్యంగా సరఫరా చేస్తున్నా ఎంఎల్‌ఎస్ పాయింట్ల కేంద్రంగానే దందా జరుగుతోందని డీలర్లు చెబుతున్నారు.

★ గొల్లపూడి ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి సరఫరా అవుతున్న బియ్యం బరువులో భారీగా వ్యత్యాసం ఉంటోందని డీలర్లు గగ్గోలు పెడుతున్నారు. బస్తాకు 2-5 కేజీల వరకు వ్యత్యాసం వస్తోందని అక్కడి నిర్వాహకులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. చాలా దుకాణాలకు డీలర్లు బరువు చూసుకోకుండానే బియ్యం పంపేస్తున్నారు.

- ఉమ్మడి జిల్లాలో రేషన్ కార్డులు : 11,07,933
- మొత్తం దుకాణాలు : 2,016
- నెలకు పంపిణీ చేసే బియ్యం (మె.ట) : దాదాపు 17,000
- ఎంఎల్‌ఎస్ పాయింట్ల సంఖ్య : 14

ఒక్కో దుకాణానికి 100 నుంచి 150 క్వింటాళ్లు సరఫరా అవుతాయి. దాదాపు 90శాతం డీలర్లకు పూర్తి స్థాయిలో రేషన్ సరఫరా కావడం లేదు. డీలర్లకు ముందే సమాచారం ఇచ్చి వారి ముందే తూకం వేసి సంతకం తీసుకోవాలి. డీలర్లు రావడానికి ముందే తూకం వేసి లోడ్ సిద్ధం చేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారికి అర్ధ రాత్రి, తెల్లవారు జామున, తూకం వేసే 15 నిమిషాల ముందు సమాచారం ఇచ్చి తిప్పలు పెడుతున్నారు. నెలకు ఒక్కో డీలర్ 3-5 క్వింటాళ్ల బియ్యం నష్టపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో నెలకు 8వేల కింటాళ్లకు పైగా బియ్యం బొక్కేస్తున్నారు.

8వేల క్వింటాళ్లు స్వాహా

'బియ్యం సరఫరాలో ఎంఎల్‌ఎస్ పాయింట్ల నిర్వాహకులే దందా చేస్తున్నారు. మిగుల్చుకున్న బియ్యాన్ని నల్లబజార్లో అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి' అని రాష్ట్ర ఈపాస్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు కాగిత కొండ(జేమ్స్) ఆరోపించారు. దీనిపై కృష్ణా జేసీ నవీన్, ఎన్టీఆర్ డీఎం సతీశ్ వివరణ కోరగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చక్కని రూపు.. తిప్పుకోలేరు చూపు!

మేరీమాత ఆలయ థీమ్‌తో నిర్మించిన గుణదల రైల్వేస్టేషన్ ముందు భాగం

విశాలమైన ప్లాట్‌ఫాం

విజయవాడ రైల్వేస్టేషన్‌లో ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా ప్లాట్‌ఫారాలు లేకపోవడంతో రైళ్లను నగర శివారులో ఎక్కువ సేపు నిలుపుతున్నారు. ప్రయాణికుల ఇబ్బందులు తొలగించేందుకు గుణదల రైల్వేస్టేషన్‌ను అమృత్ భారత్ పథకం కింద రూ.60 కోట్లతో మేరీమాత ఆలయ థీమ్‌తో శాటిలైట్ స్టేషన్‌గా తీర్చిదిద్దారు. విశాలమైన ప్లాట్‌ఫాంను అందుబాటులోకి తీసుకొచ్చారు. విశ్రాంతి మందిరాలను మార్బుల్స్, టైల్స్‌తో అందంగా తీర్చిదిద్దారు.

- ఈనాడు, అమరావతి

ఆగలేరా నిమిషం.. తిరిగిరాదు ప్రాణం

ఒక్క నిమిషం ఆగితే ఏమైంది.. ప్రాణాలంటే లెక్క లేదా.. గమ్యం చేరాలనే తొందరలో అడ్డ దిడ్డంగా వెళుతున్నారు. ఇందుకు ఈ చిత్రాలే తార్కాణం. దూసుకొచ్చే వాహనాలకు ఎదురెళ్లి చోదకులు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిలో ఇలాంటి విన్యాసాలు నిత్యకృత్యంగా మారాయి. గొల్లపూడి, గుంటుపల్లి, రాయనపాడు, తుమ్మలపాలెం, దాములూరు, దొనబండ వరకు కూడళ్లలో అస్తవ్యస్తంగా రాకపోకలు సాగిస్తున్నారు. నిత్యం కళ్లెదుటే ప్రమాదాలు జరుగుతున్నా, ట్రాఫిక్ పోలీసులు అవగాహనలు కల్పించినా చోదకుల్లో మార్పు రావడం లేదు.

- ఈనాడు, అమరావతి

జూపూడి సమీపంలో జాతీయ రహదారిపై ప్రమాదానికి ఎదురెళ్తూ..

గుంటుపల్లి వద్ద అడ్డదిడ్డంగా ఇలా..

జోగి చుట్టూ.. మరో ఉచ్చు?

- ఏకంగా మడ, పంచాయతీ భూమి బేరం
- కృత్తివెన్ను ఠాణాలో ఐదుగురు అనుచరులపై కేసు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, న్యూస్‌టుడే, పెడన

మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేష్ గత ప్రభుత్వంలో అధికారం అండతో అడ్డగోలుగా చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. జోగి మంత్రిగా ఉన్నప్పుడు కృత్తివెన్ను మండలం ఇంతేరులోని మడ, పంచాయతీ భూములను ప్రైవేటు భూములని చెప్పి పలువురు నుంచి రూ.90లక్షలు వసూలు చేసిన వైనంపై ఆయన అనుచరులు ఐదుగురిపై కృత్తివెన్ను ఠాణాలో కేసు నమోదైంది. నరసాపురానికి చెందిన తమ్ము కల్యాణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కృత్తివెన్ను జడ్పీటీసీ మైలా రత్నకుమారి, జోగి ప్రధాన అనుచరుడు శ్రీనివాసరెడ్డి, మైలా రమేశ్, మైలా మహేశ్‌రాజు, వై.వెంకటరాజుపై ఐపీసీ సెక్షన్లు 420, 386, 506 రెడ్ విత్ 34 కింద కేసు కట్టారు.



12 మంది నుంచి రూ.90 లక్షలు లాగేశారు

ఇంతేరులో సర్వే నం.94లోని 30 ఎకరాల మడ, పంచాయతీ భూమిని ప్రైవేటు భూమి అని చెప్పి ఎకరం రూ.3లక్షలకే ఇస్తున్నామంటూ బేరం పెట్టారు. ఒక్కొక్కరికి 2.5 ఎకరాలు అగ్రిమెంట్ చేస్తామని 12 మంది నుంచి రూ.7.50లక్షలు చొప్పున వసూలు చేశారు. భూమి తమదేనని నమ్మించేందుకు అగ్రిమెంట్లు చేసుకొని తొలుత అడ్వాన్స్ తీసుకుని జోగి వద్దకు వెళ్లి మాట్లాడాక మిగిలిన డబ్బులు తీసుకున్నారని బాధితులు వాపోతున్నారు. నెలలు గడుస్తున్నా రిజిస్ట్రేషన్ చేయట్లేదని కృత్తివెన్ను తహసీల్దార్ కార్యాలయంలో భూముల గురించి విచారించారు. అవి మడ భూములని తేలడంతో తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని జోగి, ఆయన అనుచరులను అడితే ప్రభుత్వం తమదేనని, ఏదో విధంగా రిజిస్ట్రేషన్ చేయించి ఇబ్బంది లేకుండా చూస్తామని నమ్మించారు.

అప్పటి ఆగడాలపై వివరాల సేకరణ? మరోవైపు జోగి హయాంలో సాగిన జూదాలు, మట్టి మాఫియా, అక్రమ విద్యుత్తు కనెక్షన్లు, చెరువుల తవ్వకాలు తదితర వాటిపై పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నట్లు సమాచారం. త్వరలో ఈ అక్రమాలపై డీఎస్పీ స్థాయి అధికారితో సిట్ ఏర్పాటు చేస్తున్నారని పోలీసు వర్గాల్లో చర్చలు వినిపిస్తున్నాయి.

చంపుతామంటూ బెదిరింపులు..

2021లో ఘటన జరిగినా అప్పుడు జోగి మంత్రిగా ఉండడం, డబ్బులు అడిగితే చంపుతామంటూ అనుచరులు బెదిరింపులకు దిగడంతో ఎక్కడా ఫిర్యాదు చేయలేదు. ప్రభుత్వం మారాక తమ డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయించారు. దీంతో జోగి రమేష్, ఆయన అనుచరుల అరాచకాలు వెలుగులోకి వచ్చాయి. ఆధారాలను బాధితుడు పోలీసులకు అందించారు. త్వరలో జోగిపైనా కేసు నమోదు కానుందని సమాచారం.

ముఖం చాటేస్తున్న అద్విక ఏజెంట్లు

ఈనాడు, అమరావతి: అద్విక ట్రేడింగ్ కేసులో మింగిన సొమ్మును తిరిగి రాబట్టేందుకు పోలీసులు ఇస్తున్న నోటీసులకు ఏజెంట్లు ముఖం చాటేస్తున్నారు. అయాచితంగా లబ్ధి పొందిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపించడం లేదు. తమ ముందు హాజరై వివరణ ఇవ్వాలన్న పోలీసుల తాఖీదులను పట్టించుకోవడం లేదు. తమకు కొంత సమయం కావాలని కొందరు కోరుతున్నారు. తాజాగా సోమవారం పోలీసుల ఎదుట హాజరుకావాల్సిన ఏజెంట్లు సుధాకర్, కల్యాణ్‌చక్రవర్తి, రాజేంద్రప్రసాద్‌లు డుమ్మా కొట్టారు. అదనంగా పొందిన రూ.3కోట్ల సొమ్మును తిరిగి చెల్లించేందుకు అంగీకరించని ఒంగోలుకు చెందిన ఏజెంట్ సురేష్‌ను పోలీసులు గత వారం అరెస్టు చేశారు. మొత్తం 62 మంది ఏజెంట్లలో 32 మంది ఎక్కువ ప్రయోజనం పొందారు. రూ.54 కోట్లు పెట్టుబడికి రూ. 105 కోట్లు మేర ప్రయోజనం పొందారు. రూ.49కోట్లు ఎక్కువగా దక్కించుకున్నారు. వీరందరికీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. గడువు దాటిన తర్వాత కూడా స్పందించకపోతే అరెస్టు చేసేందుకు సిద్ధమవుతున్నారు.



కొండారెడ్డితో కలిసి ఎండీఎంఏ తీసుకునే వాళ్లం

- ఇంటరాగేషన్‌లో వెల్లడించిన లోహిత్ యాదవ్
- నెల్లూరు కారాగారంలో ప్రశ్నించిన పోలీసులు

ఈనాడు, అమరావతి

'వైకాపా నేత కొండారెడ్డి, నేను, మరికొంత మంది కలిసి తరచూ డ్రగ్స్, మత్తు పదార్థాలను తీసుకునే వాళ్లం. దాదాపు 20 మంది వరకు విశాఖలో తరచూ కలుస్తుంటాం. దొరికితే ఎండీఎంఏతో పార్టీ చేసుకుంటాం. లేని పక్షంలో గంజాయి, మద్యం తీసుకుంటాం.' అని ఎండీఎంఏ కేసులో అరెస్టు అయి నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న లోహిత్ యాదవ్‌ను మాచవరం పోలీసులు సోమవారం ప్రశ్నించినప్పుడు వెల్లడించాడు. బెంగళూరు నుంచి మధుసూదన్ అలియాస్ మ్యాడీ నుంచి డ్రగ్స్‌ను తెప్పించుకునే వారమని చెప్పాడు. తన పుట్టిన రోజు వేడుకలో డ్రగ్స్‌ను వినియోగించేందుకే బెంగళూరు నుంచి శ్రీవాత్సవ్, హవీలా ద్వారా తెప్పించుకుంటుండగా వారు విజయవాడలో పోలీసులకు పట్టుబడ్డారని వివరించినట్లు తెలిసింది.

సన్నీ, హరీష్ ద్వారా మ్యాడీ పరిచయం.. బెంగళూరులో ఉంటున్న మ్యాడీ ఎలా పరిచయం అయ్యాడని పోలీసులు లోహిత్ యాదవ్‌ను ప్రశ్నించారు. తనకు సన్నీ, హరీష్ ద్వారా పరిచయం అయ్యాడని చెప్పాడు. నెల్లూరుకు చెందిన హరీష్.. విశాఖపట్నంలో చదువుతున్నాడు. శ్రీవాత్సవ్‌కు విశాఖలో పరిచయమై స్నేహితుడిగా మారాడు. నెల్లూరుకు చెందిన సన్నీకి హరీష్‌తో గతంలో పరిచయం ఉందని విచారణలో చెప్పాడు. ఎండీఎంఏను మ్యాడీ సరఫరా చేస్తుంటాడని.. సన్నీ ద్వారా హరీష్ తెలుసుకున్నాడు. ఇలా పలుసార్లు శ్రీవాత్సవ్ బెంగళూరు వెళ్లి ఎండీఎంఏ తీసుకొచ్చేవాడని సమాధానమిచ్చాడు. తాను విశాఖ నుంచే యూపీఐ ద్వారా మ్యాడీకి డబ్బులు బదిలీ చేసేవాడినని.. తర్వాత బెంగళూరు నుంచి తెప్పించేవారమన్నాడు. గతంలో చాలాసార్లు తెప్పించామని, తొలిసారిగా దొరికిపోయింది ఇప్పుడే అని విచారణలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు. ఇటీవల బెంగళూరులో పోలీసులు వీరికి డ్రగ్స్ సరఫరా చేసిన మ్యాడీని అరెస్టు చేయడంతో పలు కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో మరింత లోతుగా విచారించేందుకు కోర్టు అనుమతితో లోహిత్ యాదవ్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు నెల్లూరు జైలులో పోలీసులు ప్రశ్నించారు. ఈ విచారణలో మరికొన్ని కీలకమైన అంశాలను కూడా వెల్లడించినట్లు సమాచారం. మరికొందరి పాత్ర గురించి బయటకు వచ్చినట్లు తెలిసింది.

కీలక వివరాలు వెల్లడించని సతీష్

- తనకేమీ తెలియదని.. రంగయ్యకే తెలుసని బుకాయింపు
- ముగిసిన కస్టడీ, కోర్టులో హాజరు.. ఈనెల 25 వరకు రిమాండ్

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో వివిధ బ్రాండ్ల లేబుళ్ల డిజైన్, ప్రింటింగ్‌కు సంబంధించి కీలక వివరాలేవీ నిందితుడు సతీష్ (ఏ17) వెల్లడించలేదు. ఐదు రోజుల కస్టడీ సోమవారంతో ముగిసింది. నిందితుడికి వైద్య పరీక్షలు చేయించి సోమవారం సాయంత్రం విజయవాడలోని ఎక్సైజ్ కోర్టులో సిట్ అధికారులు హాజరుపర్చారు. నిందితుడికి న్యాయాధికారి.. ఈనెల 25వ తేదీ వరకు రిమాండ్ విధించడంతో విజయవాడలోని జిల్లా కారాగారానికి తరలించారు. హైదరాబాద్ దిల్‌సుక్‌నగర్‌లోని ఆర్‌జే డిజైన్స్‌లో జనార్దన రావు ఆదేశం మేరకు నిందితుడు తిరుమలశెట్టి శ్రీనివాసరావు తమను సంప్రదించాడని చెప్పాడు. ఆయన వాట్సాప్‌లో మద్యం కంపెనీ లేబుళ్ల డిజైన్లను పంపించాడని, వాటిని యథాతథంగా హైదరాబాద్‌లో డిజైన్ చేసి.. తిరిగి ఆయన ఆమోదం కోసం వాట్సాప్‌లో పంపించామన్నాడు. ఆయన నుంచి వచ్చిన ఆర్డర్ మేరకు లేబుళ్లను ముద్రించి ఇచ్చామన్నాడు.

★ సాధారణంగా ఇచ్చే ధర కంటే ఒక్కో దానికి రూ.15 అధికంగా ఇచ్చారని, దీంతో డిజైన్, ముద్రణకు అంగీకరించామని విచారణలో వెల్లడించాడు. దీనికిగాను తిరుమలశెట్టి శ్రీనివాసరావు.. యూపీఐ ద్వారా డబ్బులు బదిలీ చేశారని చెప్పాడు. ఇంతకుమించి తనకు ఏమీ తెలియదని, మిగిలిన వ్యవహారాలను తలారి రంగయ్యా చూసుకునేవారని ఇంటరాగేషన్‌లో చెప్పాడు. గత ఏడాది నవంబరు వరకు నకిలీ లేబుళ్లను సరఫరా చేశామని, ఆ తర్వాత మరోచోట ముద్రణకు ఆర్డర్ ఇచ్చారన్నాడు.

KBN COLLEGE (AUTONOMOUS)
(Sponsored by : S.K.P.V.V. Hindu High Schools Commitee)
A COLLEGE WITH POTENTIAL FOR EXCELLENCE (CPE) UGC
Kothapeta, VIJAYAWADA - 520001. Ph: 91829 07747
NAAC 'A++' Grade ISO 9001-2015
E-mail : info@kbncollege.ac.in Website: www.kbncollege.ac.in

SPOT & MANAGEMENT QUOTA {CATEGORY – B} ADMISSIONS FOR DEGREE / PG COURSES

The vacant seats in DEGREE / PG Courses will be filled by the college from 18.11.2025 under "Spot & Management Quota {CATEGORY – B} Admissions" as per the guidelines issued by APSCHE. Candidates have to be present with all the Original Certificates.

Please contact for further details :
9985019882, 9985103102 (PG) | 9182907747(Degree)

VIJAYAWADA
Date : 17-11-2025
SECRETARY & CORRESPONDENT

(c) eenadu

అత్యాశ కొంపముంచింది

- సోదరుడితో కలిసి ఉద్యోగం చేసే సంస్థకే రూ.87 లక్షలకు టోకరా
- చివరకు పట్టుబడిన నిందితులు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే

స్వాధీనం చేసుకున్న నగదుతో రైల్వే డీఎస్పీ రత్నరాజు, జీఆర్పీ సీఐ రమణ, ఆర్పీఎఫ్ సీఐ అలీ తదితరులు

పెద్ద మొత్తంలో సొమ్ము చోరీచేసి అప్పులు తీర్చేసి త్వరగా సెటిలై పోదామని భావించిన ఓ వ్యక్తి.. సోదరుడితో కలిసి పనిచేస్తున్న సొంత సంస్థ సొమ్మునే చోరీ చేశాడు. చివరకు అన్నదమ్ములిద్దరూ అడ్డంగా దొరికిపోయి కటకటాల పాలయ్యారు. ఈ కేసు వివరాలను సోమవారం విజయవాడలో రైల్వే డీఎస్పీ రత్నరాజు, జీఆర్పీ సీఐ జేవీ రమణ వెల్లడించారు. ప్రకాశం జిల్లా మద్దిపూడి మండలం దుగ్గిరెడ్డిపాలెంకు చెందిన బూదల లలిత్‌బాబు (ఏ2).. విజయనగరం జిల్లా కర్లాంలోని ఓ పౌల్ట్రీఫామ్స్‌లో హెచ్‌ఆర్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ కంపెనీ కేంద్ర కార్యాలయం గుంటూరులో ఉంది. అతని సోదరుడు బూదల అశోక్‌కుమార్ (ఏ1) హైదరాబాద్‌లో ఉంటూ.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. తరచూ వ్యాపారం నిమిత్తం ఉత్తరాది రాష్ట్రాలకు వెళుతుంటాడు. కర్లాం బ్రాంచి నుంచి గుంటూరులోని కేంద్ర కార్యాలయానికి నగదు తెచ్చేందుకు గత నెల 30న.. గుంటూరు నుంచి బెజవాడ నాగరాజు అనే ఉద్యోగి బయలుదేరారు. పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లే విషయాన్ని లలిత్‌బాబు.. తన సోదరుడు అశోక్‌కుమార్‌కు చెప్పాడు. ఇద్దరూ కలిసి ఆ డబ్బును ఉద్యోగి నుంచి కొట్టేసేందుకు ప్రణాళిక వేశారు. గుంటూరు నుంచి కర్లాం వెళ్లిన నాగరాజు.. అక్కడ బ్రాంచి కార్యాలయంలో రూ.87లక్షలు తీసుకుని బ్యాగులో పెట్టుకుని అక్టోబరు 31న విశాఖపట్నం చేరుకున్నాడు. అక్కడ రాయగడ ఎక్స్‌ప్రెస్‌లో నాగరాజు బీ1 బోగీ ఎక్కాడు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం నాగరాజుతో కలిసి రైల్లో వెళ్లేలా సోదరులు పథకాన్ని రూపొందించారు. అతనితో పాటు అశోక్‌కుమార్ ఆ బోగీ ఎక్కాడు. డబ్బు బ్యాగును నాగరాజు తన బెర్తు కింద పెట్టుకుని నిద్రపోయాడు. తెల్లవారుజామున 3.10 గంటలకు మెలకువ వచ్చి చూసేసరికి బ్యాగు కనిపించలేదు. రైలు విజయవాడ స్టేషన్ దాటిపోయింది. గుంటూరులో దిగిన తర్వాత విజయవాడ రైల్వేస్టేషన్‌కు వచ్చి జీఆర్పీ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సీసీ కెమెరాల పరిశీలన

రంగంలోకి దిగిన జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు.. ఆర్పీఎఫ్ కమాండ్ కంట్రోల్‌లోని సీసీ టీవీ కెమెరాల్లోని దృశ్యాలను పరిశీలించారు. ఆ సమయంలో ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపై నుంచి టోపీ, మాస్క్ ధరించి, సిమెంటు రంగు బ్యాగు ఉన్న ఒక వ్యక్తి వెళ్తున్నట్లు గుర్తించారు. ఫిర్యాది ఇచ్చిన సమాచారం ప్రకారం దొంగిలించిన బ్యాగు, అనుమానిత వ్యక్తి తీసుకున్న బ్యాగు ఒకటేనని నిర్ధారించుకున్నారు. స్టేషన్ నుంచి బయటకు వస్తున్న అతని కదలికలను ట్రాక్ చేశారు. విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి వారధికి, అక్కడి నుంచి బస్సులో వెళ్లినట్లు గుర్తించారు. అంతకు మించి ఆధారాలు దొరకలేదు.

కాల్ డేటా విశ్లేషణతో వీడిన చిక్కుముడి

పౌల్ట్రీ సంస్థలో పనిచేసే మొత్తం 400 మంది ఫోన్ నంబర్లను పోలీసులు తీసుకుని వాటి కాల్ డేటా రికార్డులను తెప్పించి విశ్లేషించారు. పది రోజులు దాటినా ఒక్క ఆధారమూ దొరకలేదు. చివరకు లలిత్‌బాబుపై దృష్టి సారించారు. గత ఆరు నెలల కాలంలో అతను ఉపయోగించే మూడు సిమ్‌ల తాలూకూ కాల్ డేటాను తీసుకుని విశ్లేషించగా.. ఓ నంబరుకు ఆగస్టు 19, అక్టోబరు 4న మాట్లాడినట్లు గుర్తించారు. దీనిపై ఆరా తీయగా అది అతని సోదరుడు అశోక్‌కుమార్‌కు చెందిన నంబరుగా గుర్తించారు. అతను మొత్తం రెండు నంబర్లు వాడుతున్నట్లు తేలింది. టెలికామ్ సంస్థ సర్వర్‌లో పరిశీలించగా అతని పేరున మరో మూడు సిమ్‌లు ఉన్నట్లు గుర్తించారు. మధ్యప్రదేశ్‌లో తీసుకున్న సిమ్‌తో డేటా రీఛార్జి చేసుకుని ఉపయోగిస్తున్నాడు. సాధారణ కాల్స్ కాకుండా పూర్తిగా సిగ్నల్ యాప్ ద్వారా సోదరులు ఇద్దరూ మాట్లాడుకున్నట్లు గుర్తించారు.

అప్పులు తీర్చేసి.. ఈఎంఐలు కట్టేసి..

ఆధారాలు దొరకడంతో లలిత్‌బాబు, అశోక్‌కుమార్‌లను పోలీసులు ఈ నెల 15న అరెస్టు చేశారు. రైలులో నాగరాజు నుంచి దొంగిలించిన రూ.87 లక్షల్లో.. రూ.2.50 లక్షలు ఇద్దరూ ఖర్చు చేశారు. బాకీలు తీర్చి, ఈఎంఐలు కట్టారు. మిగిలిన రూ.84.50 లక్షల సొమ్మును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

దుర్గాఘాట్‌లో జల్లు స్నానాలు.. దీపాలు వెలిగిస్తున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో కార్తిక పూజలు

కార్తిక మాసం చివరి సోమవారం కావడంతో నగరంలో పలు ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పెద్ద సంఖ్యలో మహిళలు దుర్గాఘాట్‌లో పుణ్యస్నానాలు చేసి దీపాలు వెలిగించి పూజలు చేశారు. - ఈనాడు, అమరావతి

పాతశివాలయంలో శివలింగానికి అభిషేకం

సైబర్ మోసాలపై 'యుద్ధం' చేద్దాం

విజయవాడలో సైబర్ సురక్ష'కు శ్రీకారం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : సైబర్ మోసాలపై యుద్ధం చేసేందుకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్‌శాఖ వినూత్నంగా 'సైబర్ సురక్ష' పేరుతో ఓ వినూత్న కార్యక్రమం చేపట్టింది. బ్యాంకుల్లో అవగాహనా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు పేర్కొన్నారు. దీనిపై సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని పోలీసు సిబ్బందికి, అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. సీపీ మాట్లాడుతూ.. సైబర్ మోసాలపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందన్నారు. పొదుపు ఖాతాల నుంచి కరెంటు ఖాతాలకు సైబర్ నేరగాళ్లు డబ్బులు పంపమంటున్నారని, అందుకే బ్యాంకు సిబ్బంది సాయంతో ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. మంగళవారం (నేడు) విజయవాడ నగరంలోని 227 బ్యాంకు శాఖల్లో ఈ కార్యక్రమం చేపడతామన్నారు. పెద్ద మొత్తంలో డబ్బులు బదిలీ చేయమని ఎవరైనా వస్తే.. వారికి చదివి వినిపించాల్సిన ప్రశ్నావళిని విడుదల చేశారు. ఈ కరపత్రాలను సదరు ఖాతాదారులకు అందిస్తామని తెలిపారు. అలాగే మొబైల్ అప్లికేషన్ తయారు చేస్తున్నామని.. వీటిలోని ఎరుపు రంగులో ఉన్న ప్రశ్నావళికి సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని, అన్నీ ఆకుపచ్చగా మారిన తర్వాత ఒక స్లిప్ వస్తుందని.. అది ఇస్తేనే బ్యాంకు సిబ్బంది నగదు బదిలీ చేస్తారని తెలిపారు. ఇది ప్రయోగాత్మక దశలో ఉందని.. త్వరలో తుది రూపు ఇస్తామని వివరించారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీ రాజశేఖరబాబు, డీసీపీలు సరిత, కృష్ణప్రసన్న, లక్ష్మీనారాయణ

పెట్టుబడుల మోసాలపై ప్రత్యేక దృష్టి: ఫేస్‌బుక్, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి వాటిలో ప్రకటనలు గుప్పించి పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి మోసాలకు పాల్పడుతున్నారని సీపీ పేర్కొన్నారు. ఈ తరహా నేరాలను కట్టడి చేస్తామని, తర్వాత మ్యూల్ ఎకౌంట్స్, కాల్ సెంటర్ల పేరులో మోసాలపై దృష్టిపెడతామని ఆయన చెప్పారు. సైబర్ క్రైం డీసీపీ కృష్ణప్రసన్న మాట్లాడుతూ.. ఆన్‌లైన్‌లో ప్రకటన చూసి పెట్టుబడులు పెట్టవద్దని సూచించారు. పెట్టుబడులకు ప్రత్యేకంగా డి మాట్ ఖాతా ఉంటుందని, దీని ద్వారా పెట్టాలని చెప్పారు. దేనిలో పెట్టుబడులు పెట్టాలో 'సెబి'లో జాబితా ఉంటుందని.. దాన్ని పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. చిన్న మొత్తాలకు పెద్ద లాభాలు వస్తున్నాయని ఆశ పడితే.. మీరు కూడా నిందితులు అవుతారని ఆమె హెచ్చరించారు. డీసీపీ కె.జి.వి.సరిత సైబర్ నేరాల కట్టడికి రూపొందించిన ప్రశ్నావళిని చదివి వినిపించారు. రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో చైతన్యకు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఏల సంఘ ప్రతినిధులు

వీఆర్ఏల డిమాండ్లు తీర్చాలని వినతి

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘ జిల్లా నాయకులు విజయవాడలో ఆర్డీవో కె.చైతన్యకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ సీనియారిటీ జాబితా ప్రకటించి, అర్హులైన వీఆర్ఏలకు ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు. ఏళ్ల తరబడి రూ.10500 వేతనంతో పనిచేస్తున్న తమకు.. కుటుంబ పోషణ భారమైందన్నారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన వీఆర్ఏలు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి అవసరం

పాయకాపురం, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జేసీ ఇలక్కియా సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఆమె వినతులు స్వీకరించారు. అనంతరం అధికారులతో మాట్లాడారు. పట్టాదారు పాసుపుస్తకాలు, మ్యూటేషన్ సేవలు పారదర్శకంగా అందించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అవినీతికి ఆస్కారం లేకుండా సేవలు అందించాలని పేర్కొన్నారు. వినతుల రూపంలో వచ్చిన సమస్యలను అర్జీదారులు సంతృప్తిచెందేలా.. సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మొత్తం 160 వినతులు అందాయి. రెవెన్యూ శాఖకు 50, పోలీస్ 23, విభిన్న ప్రతిభావంతులు 13, పంచాయతీరాజ్ 12, పురపాలక 11, విద్య 9, డీఆర్‌డీఏ 9, ఆరోగ్య శాఖ 6, సర్వే, విద్యుత్తు శాఖలకు నాలుగేసి, కళాశాల విద్య 3, గృహ నిర్మాణం, ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ఐఈఎస్‌కు రెండేసి చొప్పున వినతులు వచ్చాయి. మిగిలినవి వివిధ శాఖలవి ఉన్నాయి. డీఆర్వో లక్ష్మీనరసింహం, జడ్పీసీఈవో కె.కన్నమనాయుడు, గ్రామ వార్డు సచివాలయాల సమన్వయ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జేసీ ఇలక్కియాకు వివరిస్తున్న ఇఫ్టూ నాయకులు

- రాష్ట్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడి పని గంటల పెంపు జీవోను రద్దు చేయాలని ఇఫ్టూ నాయకులు కోరారు. ఈ మేరకు వారు జేసీకి వినతిపత్రం అందజేశారు.
- రవాణా శాఖ నిబంధనలు పాటించని ప్రైవేటు ట్రావెల్స్, విద్యాసంస్థల బస్సులు.. వాటి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంకా గోవిందరాజులు కోరారు. నగర కమిటీ సభ్యులతో కలిసి డీఆర్వోకు వినతిపత్రం అందించారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్ పేరుతో నకిలీ తితిదే లేఖలు

విజయవాడ సైబర్ క్రైమ్ స్టేషన్‌లో కేసు నమోదు

ఈనాడు, అమరావతి: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేరుతో నకిలీ తితిదే సిఫార్సు లేఖలు జారీ అవుతున్నాయి. మంత్రి అధికారిక లెటర్ హెడ్‌లు, సంతకం ఫోర్జరీ చేసి కొందరు సిఫార్సు లేఖలు జారీ చేస్తున్నారు. అందుకు ప్రతిఫలంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇటీవల తిరుమలలోని ఆయన పీఏకు.. సుధీర్‌కుమార్ అనే వ్యక్తికి రెండు రోజుల వసతితో పాటు 17న వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించాలని సత్యకుమార్ సంతకంతో కూడిన లేఖ అందింది. అదే రోజుకు మరికొన్ని వీఐపీ బ్రేక్ దర్శనం లేఖలు కూడా రావడంతో అక్కడి పీఏ.. అమరావతిలోని మంత్రి పేషీని సంప్రదించడంతో నకిలీ సిఫార్సు లేఖ బాగోతం బయట పడింది. దీనిపై మంత్రి సత్యకుమార్ ఆదేశం మేరకు.. ఆయన పీఏ సృజనేష్.. సోమవారం విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖరబాబును కలిసి ఫిర్యాదు చేశారు. కమిషనర్ ఆ ఫిర్యాదును విజయవాడ సైబర్‌క్రైమ్ స్టేషన్‌కు పంపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ఆ మేరకు కేసు నమోదైంది.

మాజీ ఉద్యోగి నిర్వాకమేనా.. గతంలో మంత్రి సత్యకుమార్ వద్ద పనిచేస్తున్న ఓ ఉద్యోగిని పలు ఆరోపణలపై తొలిగించారు. ఈ నకిలీ లేఖల వ్యవహారం వెనుక అతనే ఉండి ఉంటాడని అనుమానిస్తున్నారు. ఈ మేరకు అతడికి నోటీసు ఇచ్చి విచారణకు పిలిపించే యోచనలో సైబర్ పోలీసులు ఉన్నారు. ఇప్పటి వరకు దాదాపు 15 నకిలీ సిఫార్సు లేఖలు జారీ అయినట్లు భావిస్తున్నారు.

సమగ్ర కులగణన చేపట్టాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నికి వినతిపత్రం అందిస్తున్న శంకరరావు, నాయకులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసేందుకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి సమగ్ర కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బీసీలకు చట్టసభల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. వీటిని చట్టబద్ధంగా అమలు చేయాలంటే ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపిరికల్ డేటా సేకరించాలని, తర్వాత సమగ్రంగా బీసీ కులాల జనగణన చేయాలని సూచించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు కుమ్మరి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి వెల్లువలా పెట్టుబడులు

పటమట, న్యూస్‌టుడే : రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే లక్ష్యంగా వైజాగ్‌లో నిర్వహించిన సీఐఐ సమ్మిట్- 2025 విజయవంతమైందని.. సీఎం చంద్రబాబు అంటే ఒక అభివృద్ధి మంత్రమని, ఆయన మీద నమ్మకంతో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వచ్చాయని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శ్రీరాంతాతయ్య అన్నారు. సీఐఐ సమ్మిట్ విజయవంతంపై గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారితో పాటు, మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న, దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్ మీరా మాట్లాడారు. సమ్మిట్ విజయవంతం చేయడంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి ఎనలేదన్నారు. సమ్మిట్‌లో రాష్ట్రానికి 613 ఒప్పందాల ద్వారా సుమారు రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాబోతున్నాయని, తద్వారా ఏర్పాటు చేసే పరిశ్రమల ద్వారా సుమారు 16 లక్షల మందికి ఉద్యోగావకాశాలు వస్తాయని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ పాలనలో ఆ పార్టీ నేతల వేధింపులు తట్టుకోలేక, ముడుపులు చెల్లించలేక అనేక కంపెనీలు రాష్ట్రం వదిలి వెళ్లాయని విమర్శించారు. నాయకులు కొట్టేటి హనుమంతరావు, మాదిగాని గురునాథం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ శివనాథ్, చిత్రంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న

అందరికీ హయ్యర్ పింఛను ఇవ్వాల్సిందే

పీఎఫ్ కార్యాలయం వద్ద శాస్త్రి, సత్తిరాజు తదితరుల నిరసన

దుర్గాఅగ్రహారం (సీతారాంపురం), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం కనీస పింఛను రూ.9వేలు, అందరికీ హయ్యర్ పింఛను ఇవ్వాల్సిందేనని ఏపీఆర్‌పీఏ (ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) కృష్ణా జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. దుర్గా అగ్రహారంలోని జిల్లా పీఎఫ్ కార్యాలయం వద్ద సోమవారం పింఛనుదారుల విద్రోహదినం పాటించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ వంటి కేంద్ర ప్రభుత్వ రంగాలకు సంబంధించిన ఫోరమ్ ఫర్ సివిల్ పెన్షనర్ల సంఘం నాయకులు, ఈపీఎఫ్ పింఛనర్లకు సంబంధించిన ఆర్టీసీ, డెయిరీ, పత్రికా, గిరిజన కో-ఆపరేటివ్, ఏపీసీవో, వీటీపీఎస్, ఇతర ప్రైవేటు రంగాలకు సంబంధించిన పింఛనర్లు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినదించారు. ఏపీఆర్‌పీఏ రాష్ట్ర కార్యదర్శి కె.సత్తిరాజు, అధ్యక్షుడు ఎన్.ఎ.శాస్త్రి మాట్లాడారు. కేంద్రం మోసపూరిత పద్ధతులు అనుసరించి పింఛను వ్యవస్థను నాశనం చేసిందని, రాజ్యాంగ విరుద్ధంగా పింఛనర్లకు అన్యాయం చేస్తోందన్నారు. పార్లమెంటును పక్కదారి పట్టించి పెన్షన్ వాలిడేషన్ చట్టం-2025ని తీసుకువచ్చిందన్నారు. ఈపీఎఫ్ పింఛనర్లకు హయ్యర్ పెన్షన్ అమలులో దామాషా పద్ధతిలో లెక్కించి.. పెన్షన్ 30 నుంచి 35 శాతం తగ్గించి మోసాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ అక్రమ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే నెల 9, 10వ తేదీల్లో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు ఎం.ఎన్.పాత్రుడు, సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అవనిగడ్డ పున్నారావు, పి.శ్రీనివాసరావు, బీడీఆర్ రెడ్డి పాల్గొన్నారు.

పింఛను ధ్రువపత్రాల అందజేత నేడు

విజయవాడ వైద్యం: జిల్లాలో రూ.15 వేల పింఛనుకు అర్హులైన దరఖాస్తుదారులకు నేడు (మంగళవారం) విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక కౌంటర్‌లో ధ్రువపత్రాలు అందజేస్తున్నట్లు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా.ఏవీ రావు సోమవారం తెలిపారు. గతంలో జారీ చేసిన సదరన్ ధ్రువపత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన కోరారు.

చెవిరెడ్డి, వెంకటేష్‌నాయుడు బెయిల్ పిటిషన్ల విచారణ వాయిదా

ఈనాడు, అమరావతి: మద్యం కుంభకోణం కేసులో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ నాయుడుల బెయిల్ పిటిషన్లపై విచారణ ఏసీబీ కోర్టులో వాయిదా పడింది. ఈ పిటిషన్లు సోమవారం విచారణకు వచ్చాయి. తదుపరి వాదనల నిమిత్తం మంగళవారానికి వాయిదా వేశారు. ఈ కేసులో బాలాజీకుమార్ యాదవ్, నవీన్ కృష్ణలు సోమవారం బెయిల్ పిటిషన్లు వేశారు. సాంకేతిక కారణాలతో వీటిని కోర్టు తిరస్కరించింది.

అనుచిత పోస్టుల కేసులో విజయ్‌భాస్కర్‌రెడ్డి..

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: సామాజిక మాధ్యమాల్లో కూటమి నేతలు.. మహిళలు, న్యాయమూర్తులపై అనుచిత పోస్టులతో రెచ్చిపోయి అరెస్టు అయ్యి రిమాండ్‌లో ఉన్న వైకాపా సోషల్ మీడియా కార్యకర్త మాలపాటి విజయ్‌భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్ మంగళవారానికి వాయిదా పడింది. భాస్కర్‌రెడ్డి సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యవహారంలో మరింత లోతైన విచారణ చేసేందుకు వారం రోజులు పోలీసు కస్టడీకి ఇవ్వాలని దాఖలైన పిటిషన్ సైతం వాయిదా వేశారు. మరోవైపు పోలీసులు అరెస్టు చేసేందుకు వెళ్లిన క్రమంలో వారిపై దాడి చేసిన కేసులోనూ భాస్కర్‌రెడ్డికి రిమాండ్ విధించేందుకు పీటీ వారెంట్ ఇవ్వాలని కోర్టును కోరారు. దీనిపై తదుపరి విచారణలో స్పష్టత రానుంది.

నిడిగుంట అరుణ: విజయవాడ (సూర్యారావుపేట), న్యూస్‌టుడే : ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఓ వృద్ధుడి నుంచి రూ.24.5 లక్షలు తీసుకుని మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ బెయిల్ పిటిషన్ విచారణను ఈ నెల 19కి వాయిదా వేశారు. విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు గత నెల 13న ఆమెపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. మరిన్ని వివరాలు రాబట్టేందుకు అరుణను సూర్యారావుపేట పోలీసులు రెండు రోజులు తమ కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఈ కేసులో అరెస్టైన అరుణకు బెయిల్ ఇవ్వాలంటూ ఆమె తరపు న్యాయవాది.. విజయవాడలోని ఒకటో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సోమవారం విచారణకు వచ్చింది. తదుపరి విచారణ నిమిత్తం ఈ నెల 19వ తేదీకి వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. నిందితురాలు ప్రస్తుతం నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 640 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

19న ఎన్టీఆర్ వర్సిటీ మహిళా వాలీబాల్ జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం మహిళా వాలీబాల్ జట్టు ఎంపిక పోటీలు 19న ఏలూరులోని ఆశ్రం వైద్య కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తామని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. వర్సిటీకి అనుబంధంగా ఉన్న వైద్య, దంత, ఆయుర్వేద, హోమియోపతి, యునానీ, బీఎన్‌వైఎస్, ఫిజియోథెరఫీ, బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ ఎంఎల్‌టీ కళాశాలల విద్యార్థులు పాల్గొనేందుకు అర్హులన్నారు. ఎంపికైన క్రీడాకారిణులు వచ్చే నెల 15 నుంచి 19 వరకు చెన్నైలోని ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో జరిగే దక్షిణ భారత అంతర్ విశ్వ విద్యాలయాల మహిళా వాలీబాల్ పోటీల్లో డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీకి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారిణులు అర్హత పత్రాలతో అదే రోజు ఉదయం 10 గంటలకు ఆశ్రం వైద్య కళాశాల వ్యాయామ సంచాలకుని వద్ద రిపోర్టు చేయాలని సూచించారు.

ఆస్తి వివాదాల ఫిర్యాదులే అధికం

మహిళ సమస్య తెలుసుకుంటున్న డీసీపీ ఉదయరాణి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 85 ఫిర్యాదులు వచ్చాయి. డీసీపీ ఉదయరాణి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగుల వద్దకే వెళ్లి.. ఫిర్యాదులు స్వీకరించారు. భూ, ఆస్తి, నగదు లావాదేవీలపై 32, వివిధ మోసాలు 15, మహిళా సంబంధ నేరాలు 10, కుటుంబ కలహాలు 5, కొట్లాటలు 4, దొంగతనం 1, చిన్న చిన్న వివాదాలపై 18 చొప్పున అర్జీలు వచ్చాయి. వీటిని సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి.. సత్వరమే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు.

అనారోగ్యంతో నగరాల కార్పొరేషన్ ఛైర్మన్ మృతి


తిరుమలేశ్వరరావు (పాత చిత్రం)

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: తెదేపా నేత, ఏపీ నగరాల అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మరుపిళ్ల తిరుమలేశ్వరరావు(59) మృతి చెందారు. కొద్ది రోజులుగా విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటూ ఇంటి వద్దనే ఉంటున్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతికకాయానికి మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు నివాళులర్పించారు. నాలుగు నెలల కిందటే ప్రభుత్వం ఆయన్ను నగరాల అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించింది.

అద్దేపల్లి సోదరులకు రెండో విడత కస్టడీ

ఈనాడు, అమరావతి: నకిలీ మద్యం కేసులో కీలక నిందితులైన అద్దేపల్లి జనార్దనరావు, జగన్మోహనరావులకు రెండో విడత పోలీసు కస్టడీకి అనుమతించింది. ఈ మేరకు ఈనెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు కస్టడీకి ఇస్తూ ఎక్సైజ్ కోర్టు సోమవారం ఉత్తర్వులిచ్చింది. నిందితులను మరింత లోతుగా విచారించాల్సి ఉందని, కస్టడీకి ఇవ్వాలని ఇటీవల సిట్, ఎక్సైజ్ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేష్, అతని సోదరుడు రాములు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లు సోమవారం విచారణకు వచ్చాయి. తదుపరి వాదనల నిమిత్తం 20వ తేదీకి వాయిదా వేశారు. ఈ కేసులో అరెస్టు కాకుండా అజ్ఞాతంలో ఉన్న నిందితుడు తలారి రంగయ్య వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సిట్ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. నిందితుడికి ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని, నకిలీ లేబుళ్ల తయారీ, ప్రింటింగ్‌కు సంబంధించి మరింత విచారణ చేపట్టాల్సి ఉందని అందులో పేర్కొన్నారు. దీనిపై వాదనల నిమిత్తం న్యాయాధికారి 19వ తేదీకి వాయిదా వేశారు.

91.9 FM Vijayawada Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

BUILDING CONSTRUCTION

ARCHITECT & ENGINEERS

Contact For Building Plan Approvals & BPS, LRS Plans of AP CRDA Vijayawada Municipal Corporation. ✆ 83747 33456

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233

REAL ESTATE

PLOT FOR SALE

కొలనుకొండ, జయభేరి క్యాపిటల్ సమీపంలో 400 గజాలలో గల 10000+ S.ft. విల్లా అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. Ph: 99662 28370.

కేసరపల్లి - మేధా IT పార్క్ సమీపంలో 2100 చ॥గ॥ లేఅవుట్ స్థలం అమ్మకం. 60 అ॥ రోడ్, IT కంపెనీలు, కమర్షియల్‌కు, ఆఫీస్‌లకు అనుకూలమైనది. ✆ 70366 62888 ✆ 89780 66103

LEASE/ RENT

మచిలీపట్నం ముస్తాఖాన్‌పేటలో న్యూ ఇండిపెండెంట్ బిల్డింగ్ G/F 2BHK CCTV, Wifiతో అద్దె: 9000. ✆ 94412 50042, 98491 67170.

JOBS

VJAలో డాక్యుమెంట్ రైటర్ దగ్గర పనిచేయుటకు తెలుగు/ ఇంగ్లీష్ అను కీబోర్డు (పేజ్‌మేకర్) వచ్చిన టైపిస్ట్ (M) 10th/ ఇంటర్ ఆఫీస్‌బాయ్ కావలెను ✆70320 60786

KOTAK నూతన బ్యాంక్ నందు పనిచేయుటకు Rtd,VRS,టీచర్స్ మరియు గృహిణులు కావలెను Q: SSC To P.G Age: 35& Above. ✆ 94935 75370

విజయవాడ, కానూరు నందు ప్రముఖ సివిల్స్ అకాడమీ & ఇంటర్, డిగ్రీ కాలేజిలో పనిచేయుటకు అనుభవం గల వైస్ ప్రిన్సిపాల్స్, PROs, టెలీకాలర్స్ కావలెను. ✆ 99123 39788.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 74186 99978 (AP), 74184 77742 (TG)

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 - 29000. వ: 18-35. ✆: 77309 58410.

FACULTY/ TEACHERS

మచిలీపట్నంలోని ప్రముఖ ప్లే స్కూల్ నందు Female Teachers (Min Degree) కావలెను. Contact: 72079 13971

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

ఆశాజనకంగా పన్నుల చెల్లింపు

కొండపల్లి, న్యూస్‌టుడే: ఇంటి, ఆస్తి పన్నుల చెల్లింపులకు సంబంధించి కొండపల్లి పురపాలికలోని రెండు ప్రాంతాల్లో మొత్తం 15175 అసెస్‌మెంట్లు ఉన్నాయి. ... కొండపల్లి పురపాలికలో ఇప్పటికే రూ.4.75 కోట్లు చెల్లించారు. మిగిలిన మొత్తాలు మార్చి-26లోగా వసూలు చేస్తామని అధికారులు చెబుతున్నారు. ... అసెస్‌మెంట్ నంబర్ చెప్పి మరీ పన్నులు చెల్లిస్తున్నారని కమిషనర్ రమ్యకీర్తన తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందనకు వందనం

❖ పట్టణంలోని రెండో వార్డులో డ్రైనేజీలో మురుగు నిలిచి దోమల సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికుడు రమణమూర్తి 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. శానిటరీ అధికారి సంతోష్ స్పందించి.. సిబ్బందితో దోమల మందు చల్లించారు.

❖ పట్టణంలోని తొమ్మిదో వార్డులో డ్రైనేజీలో పూడిక పేరుకుపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారిందని స్థానికుడు ఇస్మాయిల్ 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. శానిటరీ అధికారి సంతోష్ స్పందించి.. శుభ్రం చేయించారు. -తిరువూరు టౌన్, న్యూస్‌టుడే

❖ గడ్డమణుగు ఎస్సీ కాలనీలో పంచాయతీ బోరు మరమ్మతులకు గురవడంతో నీటి సరఫరా నిలిచిపోయిందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. ఎంపీడీవో రామకృష్ణనాయక్ స్పందించారు. బోరుకు మరమ్మతులు చేయించి నీటి సరఫరా పునరుద్ధరించారు. -జి.కొండూరు, న్యూస్‌టుడే

❖ కొండపల్లి విద్యుత్తు వినియోగదారుల కేంద్రం బజార్‌లో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికుడు రాములు 'మేమున్నాం.. మీకు తోడుగా'దృష్టికి తేగా.. కౌన్సిలర్ వాసు స్పందించారు. కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు. -కొండపల్లి, న్యూస్‌టుడే.

స్తంభాలు వాడితే.. పన్ను కట్టాల్సిందే..!

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇప్పటి వరకు పట్టణాలు, గ్రామాల్లో విద్యుత్తు స్తంభాలకు ప్రైవేటు వ్యక్తులు ఏవైనా తీగలు కడితే ఎవరూ పట్టించుకోవడం లేదు. కానీ.. ఇకపై కుదరదు. ... అంతర్జాల ప్రొవైడర్లు కలిసి 848 స్తంభాలను వినియోగించుకున్నందుకు ఆ శాఖకు నెలకు దాదాపు రూ.57 వేల వరకు పన్ను చెల్లిస్తున్నట్లు విద్యుత్తు రెవెన్యూ విభాగం గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

సర్వేకు ప్రణాళిక

ప్రైవేటు వ్యక్తులు గ్రామాల్లో విద్యుత్తు స్తంభాన్ని వాడితే నెలకు రూ.50, పట్టణంలో రూ.75, పురపాలక, జిల్లా కేంద్రాల్లో రూ.100 చెల్లించాల్సి ఉంది. ... అయితే ఆపరేటర్లు నామమాత్రంగా పన్ను చెల్లిస్తున్నారని తెలిసింది. దీంతో మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో టీవీ ఆపరేటర్లు, అంతర్జాల ప్రొవైడర్లు ఎన్ని స్తంభాలను వాడుతున్నారో సర్వే చేయాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

గుట్టలుగా..: ... వాటితో పాటు కేబుల్ టీవీ, అంతర్జాల తీగలు ఒకదానికొకటి కలిసిపోయి గుట్టలుగా కనిపిస్తాయి. ఈ నేపథ్యంలో కేబుల్, అంతర్జాల ఆపరేటర్లు నెల రోజుల లోపు వారి కేబుళ్లను సక్రమంగా ఉంచుకోవాలని ఆదేశించారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

కొండపల్లి మెయిన్‌బజారులో స్తంభానికి అమర్చిన తీగలు

చాలా మంది కేబుల్ ఆపరేటర్లు తమ కనెక్షన్లను ఇతరులకు విక్ర...

మరమ్మతులకు ఇబ్బంది

విద్యుత్తు స్తంభాలను ప్రైవేటు ఆపరేటర్లు వాడితే తప్పకుండా పన్ను చెల్లించాలి. లేకుంటే తీగలను తొలగిస్తాం. స్తంభం చుట్టూ చిక్కుముళ్లతో తీగలు ఉండటంతో అత్యవసర పరిస్థితుల్లో మరమ్మతులకు ఇబ్బందులు కలుగుతున్నాయి.

-వెంకన్న, ఏఈ, ఇబ్రహీంపట్నం

ఆధార్ శిబిరాలు ప్రారంభం

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేట, నరసాపురం, వేమిరెడ్డి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం సోమవారం నుంచి ఆధార్ శిబిరాలు ప్రారంభమయ్యాయి. అవి ఈ నెల 26 వరకు కొనసాగుతాయని ఎంఈవో-1 విస్సన్నపేట శంకరరావు తెలిపారు. ఆధార్‌లో సవరణ లుంటే చేసుకోవాలని సూచించారు.

ఉచిత వైద్య సేవలు

తిరువూరు టౌన్ న్యూస్‌టుడే: తిరువూరు పట్టణంలో సోమవారం మాదాల హరిచరణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడకు చెందిన రెండు ప్రైవేటు వైద్యశాలలకు చెందిన వైద్యులు హాజరై.. కంటి, దంత, ఎముకలు, గుండె సంబంధిత రోగులు 500 మందికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు అందజేశారు.

విజేతలతో ప్రిన్సిపల్ రమణకుమార్, ఉపాధ్యాయులు నాగరాజు, షాలిని, సంధ్య తదితరులు

ప్రతిభా పాటవ పోటీలతో సృజన వెలికితీత

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనను వెలికితీయడానికి 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలు తోడ్పడతాయని శ్రీసిద్ధార్థ విద్యా సంస్థల ఛైర్మన్ మేడా మోహన్‌రావు అన్నారు. స్థానిక శ్రీసిద్ధార్థ హైస్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై సోమవారం నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాధాగుప్తా(తొమ్మిదో తరగతి), పి.జస్వంత్‌రెడ్డి(తొమ్మిదో తరగతి), మిద్దె కార్తిక(పదో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు విద్యా సంస్థల ఛైర్మన్ మేడా మోహన్‌రావు, ప్రిన్సిపల్ వి.రమణకుమార్ బహుమతులు అందజేసి, అభినందించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్లు మేడా శ్రీహర్ష, దీప్తి, ఉపాధ్యాయులు పి.నాగరాజు, షాలిని, జె.సంధ్య పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

విస్సన్నపేట, న్యూస్‌టుడే: చనిపోయిన స్నేహితుడు మునుకుళ్లకు చెందిన అబ్రహం కుటుంబానికి విస్సన్నపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1996-97లో చదివిన పూర్వ విద్యార్థులు.. రూ.25000, దుస్తులు, బియ్యం వితరణగా అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లలితా రామకృష్ణ, డాక్టర్ వీర్లకిరణ్, ముత్తంశెట్టి వంశీ, మురుగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వితరణ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు

మధిర కాలువకు 294 క్యూసెక్కుల సాగర్ జలాలు

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని మధిర బ్రాంచి కెనాల్‌కు సోమవారం ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబంధం వద్ద 22వ కి.మీ నియంత్రిక నుంచి 294 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదలైనట్లు ఏఈ మహేష్‌బాబు తెలిపారు. గంపలగూడెం మండల సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు 294 క్యూసెక్కులు చేరగా.. దిగువన మేజర్ల వారీగా గంపలగూడెం 20, ఊటుకూరు-1కి 40, పెదకొమర 20, మధిర 25, నిదానపురం 30 క్యూసెక్కులు సరఫరా చేసినట్లు ఏఈ వెల్లడించారు.

గోనె సంచుల్లో తెండి.. మద్దతు ధర పొందండి

మైలవరం యార్డులో పత్తి కొనుగోలు కాటాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ తదితరులు

మైలవరం, రైతులు పండించిన పత్తిని ప్లాస్టిక్ సంచుల్లో కాకుండా గోనె సంచుల్లో లేదా లూజుగా తెస్తేనే నాణ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ ఛైర్మన్ పి.నవ్యశ్రీతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది అధిక వర్షాలతో పత్తి దెబ్బతిందని, నాణ్యత విషయంలో సీసీఐ సడలింపులు ఇవ్వాలన్నారు. రైతులు కూడా పూర్తిగా ఎండబెట్టుకొని నిబంధనల మేరకు తేమశాతం ఉండేలా చూసుకోవాలన్నారు. తేమ 12 శాతం లోపు ఉంటే క్వింటాకు రూ.8110 లభిస్తుందన్నారు.

బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం

గతంలో ప్రమాణ స్వీకారం చేసిన ఏఎంసీ పాలక వర్గం.. సోమవారం అధికారికంగా ఎమ్మెల్యే సమక్షంలో బాధ్యతలు స్వీకరించింది. ఛైర్‌పర్సన్ నవ్యశ్రీ, వైస్‌ఛైర్మన్ సీహెచ్ రాజు, ఇతర సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.

ప్రజా దర్బారుతో సమస్యలకు పరిష్కారం

రెడ్డిగూడెం: ప్రజాదర్బారు కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతున్నట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. రెడ్డిగూడెం మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బారు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటిని ఆన్‌లైన్ చేస్తామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, సమస్యలు పరిష్కరిస్తారన్నారు. జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అక్కల రామ్మోహనరావు(గాంధీ), ఎంపీపీ రామినేని దేవీప్రవణ్య, తహసీల్దార్ జె.సుశీలాదేవి, ఎంపీడీవో టి.కె.వి.రమణ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి తెదేపా కృషి

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల అభ్యున్నతికి పాటుపడిన పార్టీ తెదేపా అని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. సోమవారం రాత్రి కొత్తరెడ్డిగూడెంలో తెదేపా మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలంతా పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయడంతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చేలా కృషిచేయాలన్నారు. అనంతరం తెదేపా మండల అధ్యక్షుడిగా నియమితుడైన జె.వేణుగోపాలరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరెడ్డిని ఘనంగా సత్కరించారు. సమావేశంలో మైలవరం ఏఎంసీ ఉపాధ్యక్షుడు చేబ్రోలు రాజు, నాయకులు కె.విజయబాబు, కోటగిరి శ్రీనివాసరావు, ఆర్.వెంకటేశ్వరరావు, బి.కోటేశ్వరరావు, సీహెచ్ చందా తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కోర్సుల్లో తక్షణ ప్రవేశాలు

మైలవరం: స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పలు డిగ్రీ కోర్సుల్లో తక్షణ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఇళ్లా రవి తెలిపారు. బీఏ (పొలిటికల్ సైన్స్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీబీఏ (లాజిస్టిక్స్), బీఎస్సీలో బోటనీ, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, డాటా సైన్స్, ఏఐలలో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు నేరుగా కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు పోటీలు

గంపలగూడెం, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గంపలగూడెం, పెనుగొలను గ్రంథాలయాల్లో సోమవారం గ్రంథాలయాల ప్రాధాన్యంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పెనుగొలనులో కవుల చిత్రపటాలను ప్రదర్శించి, వారు దేశానికి చేసిన సేవలను వివరించారు. గ్రంథాలయ నిర్వాహకులు వి.జ్యోతిర్మయి, టి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గంపలగూడెం: వ్యాస రచన పోటీలో పాల్గొన్న చిన్నారులు

జి.కొండూరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయాధికారిణి విజయకృష్ణ తెలిపారు. తొలుత కవి సమ్మేళనం నిర్వహించారు.

కొండపల్లి: కొండపల్లి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

పెనుగొలనులో కవుల చిత్రాలతో ప్రదర్శన

జి.కొండూరులో..

ఘనంగా ఆలయ వార్షికోత్సవాలు

కొండపల్లి, ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపల్లి పురపాలక ఎన్టీటీపీఎస్ ఏ.కాలనీ సాయిబాబా మందిరం, పారిశ్రామివాడ గణనాథుడి ఆలయ వార్షికోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఛైర్మన్ చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ శ్రీను, నాయకులు అక్కల రామ్మోహనరావు, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సాయినాథుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, పురపాలక ఛైర్మన్ చిట్టిబాబు తదితరులు

విద్యార్థుల భోజనంలో నాణ్యత లేకుంటే కఠిన చర్యలు

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ఉండే పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తే వారంతా ఉత్సాహంగా ఉండి చదువుల్లో రాణిస్తారని రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. అలా కాకుండా వారి నోర్లు కొట్టి సంపాదించాలనుకోవడం మంచిది కాదని హితవు పలికారు. సోమవారం తిరువూరు బాలికోన్నత పాఠశాల, బీసీ బాలుర వసతి గృహం, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ... అనంతరం విజయప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిస్థితులు గతం కంటే మెరుగయ్యాయని చెప్పారు.

వెలగలేరు ఉన్నత పాఠశాలలో భోజన నాణ్యత పరిశీలిస్తున్న విజయ ప్రతాప్‌రెడ్డి

జి.కొండూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు అందించే భోజనం నాణ్యంగా ఉండాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి హెచ్చరించారు. జి.కొండూరు మండలం వెలగలేరు ఉన్నత పాఠశాల, కుంటముక్కల గురుకులంను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ...

కనులపండువగా దీపోత్సవాలు

తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, న్యూస్‌టుడే: కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు మండలాల్లోని శివాలయాల్లో మహిళలు దీపోత్సవాలు నిర్వహించారు. అర్చకులు శివలింగాలకు అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు చేయగా భక్తులు దర్శించుకున్నారు.

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక భ్రమరాంబిక సమేత మల్లేశ్వరస్వామి ఆలయం(శివాలయం), వెల్వడం, పుల్లూరు, చంద్రగూడెం, అనంతవరం శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దీపాలు వెలగించారు. మైలవరంలో నందీశ్వర అభిషేకం నిర్వహించారు.

మైలవరంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

కొత్తపల్లిలో ప్రత్యేక అలంకరణలో స్వామివారు

గంపలగూడెం శివాలయంలో క్షీరాభిషేకం

జి.కొండూరులో అన్నదానం

జి.కొండూరు, న్యూస్‌టుడే: స్థానిక చెన్నకేశవస్వామి ఆలయంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ, తిరుపతిరావు దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచి మండల అరుణ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో బోధనా సామర్థ్యాల మెరుగు

మైలవరం, న్యూస్‌టుడే: శిక్షణ ద్వారా అధ్యాపకుల బోధనా సామర్థ్యాలు మరింత మెరుగవుతాయని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు తెలిపారు. కళాశాలలో ఈఈఈ అధ్యాపకులకు 'ఏఐ, ఐవోటీ-ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో అనువర్తనలు' అనే అంశంపై అయిదు రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా అంశాల ప్రాధాన్యాన్ని ఎన్ఐటీ ఏపీ అధ్యాపకుడు ఎ.శ్రీకాంత్ వివరించారు. కార్యక్రమంలో ఉప ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి, విభాగాధిపతి నాగేశ్వరరావు, కోఆర్డినేటర్లు గిరిధర్, పంగిడయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అప్పారావు

వ్యవసాయం, లాజిస్టిక్స్ రంగాల్లో డ్రోన్లది కీలకపాత్ర

ధ్రువపత్రాలతో విద్యార్థులు

మైలవరం, న్యూస్‌టుడే: సాంకేతిక రంగాల్లో నైపుణ్యాల పెంపునకు శిక్షణలు దోహదపడతాయని స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ కళాశాల నిర్మాణ దాత హనిమిరెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో పీఎం ఉషా పథకం కింద ఐక్వాక్ ఆధ్వర్యంలో, ఏరిస్ ఆగ్రోస్ సంస్థ సహకారంతో నిర్వహించిన శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది విద్యార్థులకు సోమవారం ... ధ్రువపత్రాలు అందజేశారు. ...

వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం

రిషితకు నగదు అందజేస్తున్న సుబ్బారావు తదితరులు

గొల్లపూడి, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలో ప్రవేశం పొందిన పేద విద్యార్థినికి విజయవాడ క్లబ్ సభ్యులు బాసటగా నిలిచారు. వివరాలిలా ఉన్నాయి.. విజయవాడ గ్రామీణ మండలం గొల్లపూడికి చెందిన కొడవల్లి రిషితకు విశాఖపట్నం ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు వచ్చింది. ఆమె తల్లి సునీత అంగన్‌వాడీలో ఆయాగా పనిచేస్తున్నారు. తండ్రి రమేష్ ఏడేళ్ల కిందట చనిపోయారు. ఈ నేపథ్యంలో రిషిత కుటుంబానికి కళాశాల రుసుం రూ.2.07 లక్షలు చెల్లించడం భారంగా మారింది. ఈ విషయమై గొల్లపూడి మాజీ సర్పంచి బొమ్మసాని సుబ్బారావును సంప్రదించగా.. ఆయన విజయవాడ క్లబ్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. వారు స్పందించి మొదటి దఫా చెల్లించాల్సిన రుసుం రూ.లక్ష అందించగా.. సోమవారం ఆ మొత్తాన్ని గొల్లపూడి పంచాయతీ కార్యాలయంలో బొమ్మసాని సుబ్బారావు, తెదేపా నాయకులు రిషితకు అందజేశారు.

కబడ్డీ క్రీడాకారులకు..

మైలవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి అండర్-17 కబడ్డీ పోటీలకు ఎంపికైన మండలంలోని చిలుకూరివారిగూడెం జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు సగ్గురి సాక్షిథాంసన్, చల్లా స్వాతిలకు.. దాసుళ్లపాలేనికి చెందిన అప్పిడి రామిరెడ్డి రూ.2500ల చొప్పున సోమవారం అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు అన్నే కుసుకుమారి, ఎస్ఎంసీ ఛైర్మన్ నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

29 నుంచి అధ్యాపకుల బ్యాడ్మింటన్ టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో భాగంగా స్థానిక పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ (పీబీఎస్) ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 29, 30 తేదీల్లో 50వ ఏపీ కాలేజ్ టీచర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వ విద్యాలయాలకు అనుబంధంగా ఉన్న కళాశాలల్లో పని చేస్తున్న బోధనా సిబ్బంది పాల్గొనాలని సూచించారు. ఆసక్తి గల అధ్యాపకులు 20లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ 99896 16969 నంబరులో సంప్రదించాలని కోరారు.

జాతీయ రహదారిపై తప్పిన ప్రమాదం

గొల్లపూడి, న్యూస్‌టుడే: ఎన్‌హెచ్-65పై గొల్లపూడి సూరాయపాలెం వద్ద సోమవారం రాత్రి పెద్ద ప్రమాదం తప్పింది. ... గుంటుపల్లి వైపు తరలిస్తుండగా.. ... జాతీయ రహదారిపై పడిపోయాయి. దీంతో ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు, స్థానికులు, కార్మికులు వాటిని పక్కకు తొలగించారు. ... పెద్ద ప్రమాదం తప్పింది.

21 నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభం

గంపలగూడెం, న్యూస్‌టుడే: గంపలగూడెం మార్కెట్ యార్డులో శుక్రవారం నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభమవుతాయని మార్కెట్ కమిటీ కార్యదర్శి బి.రాజాబాబు తెలిపారు. రైతులు ముందుగా సీఎం యాప్‌లో స్లాట్ బుకింగ్ చేసుకుని గోనె సంచుల్లో లేదా లూజుగా మార్కెట్‌కు పత్తి తీసుకురావాలని సూచించారు. స్లాట్ బుకింగ్ రైతులు తమ చరవాణిలో చేసుకోవచ్చన్నారు. రైతు సేవా కేంద్రాలు, మార్కెట్ కమిటీ కార్యాలయంలో కూడా నమోదు చేస్తారని చెప్పారు.

పారదర్శక సేవలందించండి

విస్సన్నపేట, న్యూస్‌టుడే: ప్రజలకు పారదర్శక సేవలందించాలని విస్సన్నపేట తహసీల్దార్ కె.లక్ష్మీకళ్యాణి సూచించారు. పుట్రేల సచివాలయాన్ని, కొండపర్వలోని శ్రీరాజరాజేశ్వరి ఫిల్లింగ్ స్టేషన్‌ని రెవెన్యూ సిబ్బందితో కలిసి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పుట్రేల సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను గురించి ఆరా తీశారు. దస్త్రాలను పరిశీలించారు. పెట్రోల్ బంక్‌లో ఆయిల్ నిల్వలు, కొలతలు, నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ సుజాత, రెవెన్యూ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

రహదారులపై ఆక్రమణలు.. ట్రాఫిక్ సమస్యలు!

తిరువూరు టౌన్ న్యూస్‌టుడే: తిరువూరు పట్టణంలో రోడ్లపై ఆక్రమణలు పెరిగిపోతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రధాన రహదారిలో బోసు బొమ్మ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు ఇరువైపులా కొందరు వ్యాపారులు ఇష్టారాజ్యంగా రోడ్డుపైనే శాశ్వత షెడ్లు, దుకాణాలు ఏర్పాటు చేశారు. దీంతో వినియోగదారులు వారి వాహనాలను రహదారిపైనే నిలుపుతున్నారు. ఈ కారణంగా తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యార్థులు పాఠశాలలకు, ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లి రావడానికి ఎక్కువ సమయం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పురపాలక అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా స్పందించి ఆక్రమణలు తొలగించి రాకపోకలు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కారు ఢీకొని రైల్వే విశ్రాంత ఉద్యోగి దుర్మరణం

చిట్టినగర్, న్యూస్‌టుడే: కారు ఢీకొని రైల్వే విశ్రాంత ఉద్యోగి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెలగలేరుకు చెందిన పోలదాసు బాలయ్య(76)... రైల్వే వ్యాగన్ వర్క్‌షాపులో పని చేసి ఉద్యోగ విరమణ చేశారు. సోమవారం పని మీద ద్విచక్ర వాహనంపై కొత్తూరు తాడేపల్లి గ్రామం వెళ్లి తిరిగి వస్తుండగా కొత్తూరు చెరువు సమీపంలోని మరిసెట్టి ప్రాంతం వద్ద ఎదురుగా మైలవరం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు బాలయ్య వాహనాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు మృతుడి కుమారుడు హనుమాన్‌ప్రసాద్ కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

విజయవాడ తూర్పు

విజేతలతో డీన్ రామకృష్ణ, మాధవి

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రతిభ చూపారు.. బహుమతులు సాధించారు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : గాయత్రీనగర్‌లోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ పాఠశాలలో విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 'విద్యార్థుల జీవితంలో సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో సిహెచ్ శ్రీహర్ష (8వ తరగతి), బి.జి.ఎస్.హారిణి (8వ తరగతి), కె. చరణ్ తేజ (9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ యు.రజిత, డీన్ ఎ.రామకృష్ణ, ఎస్. ఇన్‌ఛార్జి వై.మాధవి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

సిమెంటు చప్టాలు తొలగింపు

స్పందనకు వందనం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : మూడో డివిజన్ కరెన్సీనగర్ ప్రధాన రహదారి ఆక్రమణ జరుగుతుందని 'ఆక్రమిస్తుంటే చోద్యం చూస్తారా' శీర్షికన 'ఈనాడు'లో సోమవారం కథనం ప్రచురితమైంది. దీనికి కార్పొరేషన్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు స్పందించారు. రోడ్డును ఆక్రమించి వేసిన సిమెంటు చప్టాలు పొక్లెయిన్ సాయంతో తొలగించారు. ప్రైవేటు వ్యక్తుల హద్దుల వరకు పూర్తిగా తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

యంత్రంతో నిర్మాణం తొలగిస్తున్న సిబ్బంది

సమస్యలు వెంటనే పరిష్కరించండి

వినతి పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్ చంద్రశేఖర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు తిరిగి ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి కమిషనర్ డి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి, పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలపై ప్రజల నుంచి అందే వినతులను బాధ్యతగా ప్రతి అధికారి నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం, నిర్లక్ష్యం చూపొద్దని అన్నారు. నిర్లక్ష్యం వ్యవహరించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా సమస్యల పరిష్కార స్థితిని ప్రతి వారం తనకు సమర్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 14 వినతులు స్వీకరించారు. వాటిని సకాలంలో పరిష్కరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ.రవీంద్రరావు, కె.ఆర్చన్న, పి. సత్యకుమారి, జి.సృజన, శ్రీనివాసరెడ్డి, లత, ఎ. శ్రీధర్, మాల్యాద్రి, బి.సోమశేఖరరెడ్డి పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై నివేదిక పంపండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తూ పలు అక్రమాలకు పాల్పడి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపడం, నిధుల దుర్వినియోగం కారణంగా పలువురు ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు, ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటూ కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) కార్పొరేషన్ కమిషనర్ పేరిట ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధానంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి. శ్రీకృష్ణదేవరాయలు, సూపర్‌వైజర్ సోమశేఖర్, జూనియర్ అసిస్టెంట్ ఎం.శ్యామ్ సురేంద్ర బాబు తదితరులపై అధికారులు ఇప్పటికే తీసుకున్న చర్యల నివేదికను తమకు పంపాలని సీడీఎంఏ కోరింది. వారిపై శాఖాపరమైన చర్యలతో పాటు, దుర్వినియోగం చేసిన సొమ్మును వసూలు చేయాలని కార్పొరేషన్ అధికారులను పలుమార్లు కోరినా, ప్రభుత్వ సూచనలను వారు పాటించడం లేదని పేర్కొంది. బాధ్యతల నిర్వహణలో వారు వైఫల్యం చెందారని తెలిపింది. ఇప్పటికైనా వారిపై తీసుకున్న చర్యల నివేదిక పంపాలని వెల్లడించింది.

పొంగిన మురుగు.. రోడ్లపై మడుగు

తీవ్ర అవస్థలు పడుతున్న ప్రజలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

నగరవాసులను మురుగు సమస్య ఎక్కడా వదలడం లేదు. అన్ని కాలాల్లో ఇక్కడ మురుగు పొంగుతోంది. చిన్నపాటి వర్షం కురిస్తే... రోజుల తరబడి సమస్య ఉంటుంది. మురుగు, ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాకపోకలకు అంతరాయం

కోనేరు లక్ష్మయ్య వీధిలో మ్యాన్‌హోల్ నుంచి మురుగు రహదారి పైకి ప్రవహిస్తోంది. రాకపోకలు కొనసాగించే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మరోవైపు ఎంజీరోడ్డులోని పార్చ్యూన్ మురళీపార్క్ హోటల్ బస్టాప్ వద్ద బస్సు దిగి విద్యార్థులు ఈ రహదారి మీదుగా పీబీ సిద్ధార్థ కళాశాలకు వెళతారు. రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉందని విద్యార్థులు చెబుతున్నారు. మ్యాన్‌హోల్ పొంగడం వల్ల దుర్వాసన వస్తోంది. దీంతో పక్కనే ఉన్న హోటల్ సిబ్బంది వచ్చి పనులు చేసి నీటిని తొలగిస్తున్నారు.

★ రెవెన్యూ కాలనీ నుంచి టిక్కిల్ రోడ్డులోకి వెళ్లే అంతర్గత రహదారిని మురుగు ముంచెత్తుతోంది. డ్రెయిన్ నుంచి రహదారిపై మురుగు ప్రవహిస్తోంది. ఎంజీరోడ్డుకు సమీపంలో ఉండటం వల్ల ఈ ప్రాంతంలో హోటళ్లు, వ్యాపార సంస్థలు, అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. వీటికి వచ్చే వారంతా మురుగులో నడవలేక ఇబ్బంది పడుతున్నారు. నగర పాలక సంస్థ అధికారులు స్పందించి... మురుగు పారకంకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కోనేరు లక్ష్మయ్య వీధిలో మ్యాన్‌హోల్ నుంచి బయటకు వచ్చిన మురుగు పోయేలా చేస్తున్న హోటల్ సిబ్బంది

★ ఎనిమిదో డివిజన్‌లో రెవెన్యూ కాలనీ, రమురావు వీధి, టిక్కిల్ రోడ్డు, కోనేరు లక్ష్మయ్య వీధి ప్రాంతాల్లో వర్తక, వ్యాపార, వాణిజ్య విద్యాసంస్థలు ఉన్నాయి. మరో వైపు కాలనీలు, అపార్ట్‌మెంట్లు, గృహాలు ఉన్నాయి. ఇక్కడ సుమారు పదివేల మందికి పైగా నివసిస్తున్నారు. వ్యాపార సంస్థలకు ఇది కూడలి. నిత్యం ఈ ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి అవసరాల నిమిత్తం ప్రజలు ఇక్కడకు వస్తుంటారు. అలాంటి ప్రాంతాల్లో నెలల తరబడి మురుగు తిష్ట వేసి ప్రజలు ఇబ్బంది పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేత

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని పలు ప్రాంతాల్లో అనుమతి లేని భవనాలు, ఇతర నిర్మాణాలను నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికాధికారులు సోమవారం కూల్చివేశారు. కృష్ణలంక, నాయుడుపేట, భవానీపురం ప్రాంతాల్లో కొందరు భవన యజమానులు ప్లానుకు విరుద్ధంగా సెల్లార్ పార్కింగ్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. వీటిని గుర్తించి ప్రణాళికాధికారులు, సిబ్బంది సాయంతో తొలగించారు. నగరంలో ఇకపై ఎవరూ అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని కట్టడాలు చేపట్టవద్దని పట్టణ ప్రణాళికా ముఖ్య అధికారి సంజయ్ రత్నకుమార్ తెలిపారు.

చీకటి పడిందా.. దోమల బాధ

మూడో డివిజన్ రామవరప్పాడు రింగు నుంచి కరెన్సీనగర్ వెళ్లే మార్గంలో కాలువ వ్యర్థాలతో నిండాయి. దుర్వాసన... దుర్గంధం వస్తున్నా సిబ్బంది పూడిక తీయడం లేదు. దీంతో పాటుగా దోమల ఉద్ధృతి ఎక్కువగా ఉంటోంది. దీంతో రాత్రిళ్లు కంటి మీద కునుకు ఉండటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

పై వంతెన గోడపై మొక్కలు

నిర్లక్ష్యం చూపితే అనర్థమే

నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి బెంజి సర్కిల్‌పై వంతెన నిర్మించారు. దీనిపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఫలితంగా పై వంతెన రక్షణ గోడలపై మొక్కలు, పొదలు పెరుగుతున్నాయి. గోడ లోపలికి వేర్లు వెళ్లడం వల్ల వాటి మధ్య ఖాళీ ఏర్పడుతోంది. దీని వల్ల వంతెన త్వరగా శిథిలావస్థకు చేరుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ)

నగర క్రీడాకారులకు పతకాల వెల్లువ

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే : హైదరాబాద్ ఎల్బీ ఇండోర్ స్టేడియంలో 16న జరిగిన 20వ జాతీయ ఓపెన్ కరాటే పోటీల్లో నగరంలోని అంతర్జాతీయ వాడొకాయ్ కరాటే-డో సమాఖ్య క్రీడాకారులు పలు పతకాలు సాధించారని సమాఖ్య రాష్ట్ర చీఫ్ ఎస్.దుర్గారావు తెలిపారు. పోటీల్లో పలు రాష్ట్రాలకు చెందిన సుమారు వెయ్యిమంది పాల్గొన్నారని పేర్కొన్నారు. నగరానికి చెందిన ఆర్.ప్రజ్ఞ (39) బ్లాక్ బెల్ట్ మహిళల కమిటీలో పసిడి, కటాలో రజతం, పి.భానుప్రకాష్ (39) బ్లాక్ బెల్ట్ పురుషుల కమిటీలో పసిడి, కటాలో రజతం, ఎస్.దుర్గారావు జోసఫ్ (64) సీనియర్ సిటిజన్ బ్లాక్ బెల్ట్ పురుషుల కమిటీ, కటాలో పసిడి, జి.వైనా (8) గ్రీన్ బెల్ట్ కటాలో పసిడి పతకాలు సొంతం చేసుకున్నారని చెప్పారు. సోమవారం వారిని అభినందించినట్లు పేర్కొన్నారు.

కరాటే పోటీల విజేతలు

ఆర్చరీలో విద్యార్థినికి.. విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే : స్థానిక శ్రీదుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న బి.వైష్ణవి ఆర్చరీ పోటీల్లో పలు పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్.పద్మజ తెలిపారు. నగరంలోని ఐజీఎంసీ స్టేడియంలో 1 నుంచి 3 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సబ్ జూనియర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం, పాడేరులో 7 నుంచి 9 వరకు జరిగిన 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ అండర్- 19 ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో పసిడి, నూజివీడులో 16 నుంచి 18 వరకు జరుగుతున్న 45వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల జూనియర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో రజతం, కాంస్య పతకాలు సాధించినట్లు ఆమె పేర్కొన్నారు. రాంచీలో ఈ నెల 6 నుంచి 10 వరకు నిర్వహించే జాతీయ స్కూల్ గేమ్స్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో తలపడే రాష్ట్ర జట్టులో స్థానం సాధించినట్లు చెప్పారు. సోమవారం కళాశాలలో వైష్ణవిని పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్.. విజయవాడ క్రీడలు: విజయనగరం జిల్లాలో 14 నుంచి మూడు రోజులు నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో కృష్ణా జిల్లాకు చెందిన పలువురు లిఫ్టర్లు పతకాలు సాధించారని జిల్లా వెయిట్ లిఫ్టింగ్ సంఘ కార్యదర్శి గుర్రాల రవి తెలిపారు. జూనియర్ బాలికల 48 కిలోల కేటగిరీలో ఎన్.నాగ అను కాంస్య పతకం గెలుపొందారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో ఒడ్డపల్లి గాయత్రి 63 కిలోల కేటగిరీలో రజత పతకం, బి. ఝాన్సీ 77 కిలోల కేటగిరీలో పసిడి పతకాలు సాధించినట్లు చెప్పారు. క్రీడాకారులను రాష్ట్ర సంఘ కార్యదర్శి టి.దీన్బాబు, జిల్లా సంఘ అధ్యక్షుడు గొడవర్తి అవినాష్ గుప్తా, సభ్యులు త్రినాథ్, వినోద్, ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్ సంఘ కార్యదర్శి తాళ్లూరి అశోక్ తదితరులు అభినందించారు.

రాష్ట్ర త్రైక్వాండో పోటీల్లో..

విజయవాడ (క్రీడలు): కాకినాడలో 14 నుంచి మూడు రోజులు నిర్వహించిన రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సబ్ జూనియర్, క్యాడెట్, సీనియర్ త్రైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు పది పసిడి, నాలుగు రజత, తొమ్మిది కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారని జిల్లా త్రైక్వాండో సంఘ కార్యదర్శి ఎల్.శివభాస్కర్ తెలిపారు. సబ్ జూనియర్ (అండర్- 12) బాలుర కేటగిరీలో సిద్ధార్థరెడ్డి, ఎం.యతిన్ కాంస్య పతకాలు, బాలికల విభాగంలో గగన, విష్ణుప్రియ, జె.రజత, జి.తన్మయి, జై. చారిత్ర, ఎం.శ్రీకృతి, ఎస్.చేతన కాంస్య పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. క్యాడెట్ (అండర్- 14) బాలికల కేటగిరీలో యు.హ్యారి, బి.అరుష్య రజత, సి.నేహశ్రీ కాంస్య పతకాలు గెలుపొందారు. బాలుర కేటగిరీలో జె.సుదీప్‌రెడ్డి, డి.శ్రీకాంత్ పసిడి, షేక్ జహీర్, సంజయ్‌కుమార్ కాంస్య పతకాలు సొంతం చేసుకున్నట్లు చెప్పారు. సీనియర్ పురుషుల పూంసే టీమ్ విభాగంలో వి.దుర్గాప్రసాద్ ఎస్.రంజిత్, ఎల్.శివ భాస్కర్ పసిడి పతకాలు, మహిళల పూంసే టీమ్ విభాగంలో బి.వల్లిక, ఎస్. గాయత్రి, సి.గీతిక పసిడి పతకాలు సొంతం చేసుకున్నట్లు తెలిపారు.

మాచవరంలో గంజాయి బ్యాచ్ హల్‌చల్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : మాచవరంలో గంజాయి బ్యాచ్ ఆగడాలు మితి మీరుతున్నాయి. పోలీసులకు సమాచారమిస్తే ఇళ్లకొచ్చి దాడి చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. వీరి దాటికి స్థానిక ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. రెండో డివిజన్ మాచవరం కార్పొరేటర్ గణేష్ ఆలయ సమీపంలో కొంత మంది ఆకతాయిలు చేరి గంజాయి పీలుస్తూ.. మద్యం తాగుతున్నారు. దీన్ని నిలదీసి, పోలీసులకు కొంతమంది యువకులు ఫిర్యాదు చేస్తే వారి ఇళ్లకు వెళ్లి వారిని చితకబాదారు. దీంతో ఈ ప్రాంతంలో చాలామంది ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారు. అలా ఖాళీగా ఉన్న ఇళ్ల తాళాలు పగులగొట్టి చొరబడి ఇష్టానురీతిలో ఆగడాలు చేస్తున్నారు. దీంతో పాటుగా అర్ధరాత్రిళ్లు జూదం ఆడుతున్నారు. వీరి ఆగడాలు అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

'తెనాలి పోలీసులపై చర్యలకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశాలు'

చుట్టుగుంట, న్యూస్‌టుడే : మానవ హక్కుల ఉల్లంఘన చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన తెనాలి పోలీసులపై చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) గుంటూరు ఎస్పీని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సమాఖ్య ఛైర్మన్ తమ్మిశెట్టి చక్రవర్తి తెలిపారు. విజయవాడ చుట్టుగుంటలోని రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని.. ఏం చేసినా చెల్లుతుందని, ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తూ బహిరంగంగా నిందితులను కాళ్లతో తొక్కుతూ, అరికాళ్లపై పాశవికంగా లాఠీలతో కొట్టిన తెనాలి పోలీసులపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ మేరకు విచారణ చేసిన జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించి నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోవాలని గుంటూరు ఎస్పీని ఆదేశిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశాల మేరకు ఎస్పీ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

వ్యర్థాల నిర్వహణలో సాంకేతిక పద్ధతుల వినియోగం

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : వ్యర్థాల నిర్వహణలో అనేక సాంకేతిక పద్ధతులను వినియోగిస్తున్నారని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ బయోలాజికల్ సైన్సెస్ రీసెర్చ్ డీన్ మాజేటి నరసింహ వరప్రసాద్ అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల జీవశాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో బయో రెమిడియేషన్ అంశంపై సదస్సు సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వరప్రసాద్ మాట్లాడుతూ కాలుష్య నివారణలో ప్రాచుర్యంలోకి వచ్చిన బయో రెమిడియేషన్ ప్రక్రియలో బ్యాక్టీరియా, శిలీంద్రాలు వంటి సూక్ష్మజీవులు వాడతారని, ఇవి వ్యర్థాలను పోషకాలుగా, సేంద్రియ పదార్థంగా విచ్ఛిన్నం చేస్తాయని వివరించారు. ఇది వ్యర్థాల నిర్వహణలో హాని లేని ప్రక్రియ అయినా బయో రెమెడియేషన్ నూరు శాతం కలుషితాలను నాశనం చేయలేదని, సీసం, కాడ్మియం తదితర భారీ లోహాలను నాశనం చేయడంలో సూక్ష్మజీవులు విఫలమవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వృక్ష, జంతు, జీవ సాంకేతిక శాస్త్రాల విభాగాధిపతి, డైరెక్టర్ వేమూరి బాబురావు, అధ్యాపకుడు పువ్వాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేదే లక్ష్యం

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పేద, మధ్య తరగతి కుటుంబాల వారు చిరు వ్యాపారం చేసుకుంటూ ఆర్థిక ఎదగాలనే లక్ష్యంతో తనవంతుగా ఆర్థిక సాయాన్ని అందిస్తున్నానని తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతికుమార్ అన్నారు. ఆయన దాతృత్వంతో 19వ డివిజన్‌కు చెందిన ఓ మహిళకు రూ.20 వేలతో కొబ్బరికాయల తోపుడు బండిని సోమవారం అందజేశారు. కార్యక్రమంలో తెదేపా డివిజన్ అధ్యక్షుడు భాగం సాయిప్రసాద్, షేక్ కలాం, జహీర్, పుల్లారావు, నాగమణి, నాగిని, విజయ్ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : మొగల్రాజపురం సెక్షన్, జూబ్లీ ఇండోర్ విద్యుత్తు ఉప కేంద్రం, 11 కేవీ గిరిపురం ఫీడర్ పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో మంగళవారం ఉదయం 8 నుంచి 11 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు. గోపాల్‌రెడ్డి రోడ్డు, రెడ్ సర్కిల్, గిరిపురం, గాస్పెల్ హాల్, శిఖామణి సెంటర్, డ్రెనేజీ పంపు హౌస్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని వెల్లడించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

యస్‌యంఇ లబ్బీపేట బ్రాంచి-63642, మొదటి అంతస్థు, కుశలవ బిల్డింగ్, యంజి రోడ్, లబ్బీపేట, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, యస్‌యంఇ లబ్బీపేట బ్రాంచి-63642, మొదటి అంతస్థు, కుశలవ బిల్డింగ్, యంజి రోడ్, లబ్బీపేట, విజయవాడ-520 008, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన మొత్తము బకాయి **ది.28-08-2025** నాటికి **రూ.7,23,23,447.00 (అక్షరాల ఏడుకోట్ల ఇరవైమూడులక్షల ఇరవైమూడువేల నాలుగువందల నలభైఏడు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ ఋణగ్రహీతలు: **మెస్సర్స్ కిషోర్ కుమార్ ఫైబర్ & జనరల్స్, మేనేజింగ్** పార్ట్నర్ శ్రీ బోయపాటి రఘుబాబు, పార్ట్నర్ శ్రీ యేరువ రమణారెడ్డి, డోర్ నెం: 40-9-87/2, 2వ లైను, సాయి నగర్, బెంజి సర్కిల్, విజయవాడ-520 008, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీ బోయపాటి రఘుబాబు,** తండ్రి: సీతారామయ్య, డోర్ నెం: 60-16/12, యఫ్ నెం: 302, లక్ష్మీనరసింహ ప్రైడ్, యస్‌బిఐ కాలనీ, సిద్ధార్థ నగర్, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీ యేరువ రమణా రెడ్డి,** తండ్రి: లక్ష్మయ్య, డోర్ నెం: 13-8-18, 7వ లైను, గుంటూరువారితోట, కొత్తపేట, గుంటూరు-522 001, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీ యేరువ రమణా రెడ్డి,** తండ్రి: లక్ష్మయ్య, డోర్ నెం: 17-7-485, అశోక్ నిలయం, 4/4 విద్యానగర్, గుంటూరు-522 002, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **అకౌంట్ నెం: 43016169507-ఐబి-యంయస్‌యంఇ-సిసి-యుయస్‌యుఎయల్** వీరిని కోరుతూ **ది:29-08-2025** వ డిమాండ్ నోటీసు పంపగా మీరు స్వీకరించనందున రెండు దినపత్రికలో అనగా ఈనాడు అమరావతి గుంటూరు జిల్లా, ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ ఎడిషన్ నందు ది:7-9-2025న ప్రచురించడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు/హామీదారులు విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **ది:12-11-2025** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి **భారతీయ స్టేట్ బ్యాంక్, యస్‌యంఇ లబ్బీపేట బ్రాంచి-63642, మొదటి అంతస్థు, కుశలవ బిల్డింగ్, యంజి రోడ్, లబ్బీపేట, విజయవాడ-520 008, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్** యొక్క ఛార్జీకి మొత్తం బకాయి **ది.28-08-2025** నాటికి మొత్తము బకాయి **రూ.7,23,23,447.00 (అక్షరాల ఏడుకోట్ల ఇరవైమూడులక్షల ఇరవైమూడువేల నాలుగువందల నలభైఏడు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతలకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీత/హామీదారులు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

<u>చరాస్తి వివరములు: స్టాక్స్ మరియు రిసీవ్‌బుల్స్ తనఖా చేయబడినవి</u>

<u>తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు</u>

<u>ఐటమ్ నెం.1:</u> గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, గుంటూరు సిటీ, శ్యామలదాసు అగ్రహారం ఏరియా, మునిసిపల్ పాత వార్డు నెం.5, కొత్త వార్డు నెం.8, బ్లాక్ నెం.9, టియస్ నెం.707, మునిసిపల్ అసెస్‌మెంట్ నెం.18667, మునిసిపల్ డోర్ నెం.12-28-30, 30/ఎ లోని 3494 చ॥అ॥ల ఆస్తికి **హద్దులు: తూర్పు:** టియస్ నెం.674/1 రోడ్డు మరియు ప్రహరీ గోడ-9.0 చ॥అ॥లు, **దక్షిణం:** కె వెంకటస్వామి యొక్క ప్రహరీ గోడ-5.0 చ॥అ॥లు, **తిరిగి తూర్పు:** కె వెంకటస్వామి యొక్క ప్రహరీ గోడ-56.9 చ॥అ॥లు, **తిరిగి దక్షిణం:** శ్రీ కె కొండయ్య ప్రహరీ గోడ అక్కడి నుండి 8.0 అ॥ల వరకు శ్రీ బి శ్రీరాములు ఇంటి ప్రహరీ గోడ 22.0 చ॥అ॥లు మరియు 12.0 చ॥అ॥ల వరకు గోడ అక్కడి నుండి 14.0 చ॥అ॥ల వరకు శ్రీ బి శ్రీరాములు గారి ఐటమ్ నెం.2-24.0 చ॥అ॥లు, **పడమర:** ఐటమ్ నెం.2 లోని స్థలం-20 చ॥అ॥లు, **ఉత్తరం:** టియస్ నెం.674/1 మునిసిపల్ గల్లీ మరియు ఈ ఇంటి యొక్క ప్రహరీగోడ-66.0 చ॥అ॥లు. ఈ హద్దుల మధ్యగల విస్తీర్ణం 388.7/9 చ॥గ॥ల స్థలంతోపాటు ఆర్‌సిసి దాబా.

<u>ఐటమ్ నెం.2:</u> గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, గుంటూరు సిటీ, శ్యామలదాసు అగ్రహారం ఏరియా, మునిసిపల్ పాత వార్డు నెం.5, కొత్త వార్డు నెం.8, బ్లాక్ నెం.9, టియస్ నెం.674/2, మునిసిపల్ అసెస్‌మెంట్ నెం.18667, మునిసిపల్ డోర్ నెం.12-28-30, 30/ఎ లోని ఐటమ్ నెం.1 యొక్క పడమర వైపుగల విస్తీర్ణం 115 చ॥అ॥లు. **తూర్పు:** టియస్ నెం.707 ఐటమ్ నెం.1-20.0 చ॥అ॥లు, **దక్షిణం:** టియస్ నెం.674/3 లోని శ్రీ బి శ్రీరాములు యొక్క ఇంటి ప్రహరీగోడ-6.0 చ॥అ॥లు, **పడమర:** టియస్ నెం.674/1 లోని మునిసిపల్ కాలువ-20.0 చ॥అ॥లు, **ఉత్తరం:** టియస్ నెం.674/1 మునిసిపల్ గల్లీ గోడ-5.6 చ॥అ॥లు. ఈ హద్దుల మధ్యగల విస్తీర్ణం 12.7/9 చ॥గ॥ల స్థలంతోపాటు స్ట్రక్చర్స్. మొత్తం విస్తీర్ణం 405.5 చ॥గ॥ల స్థలముతోపాటు స్ట్రక్చర్స్ **శ్రీ యేరువ రమణారెడ్డి, తండ్రి: లక్ష్మయ్య** గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.7411/2005, తేది:21-05-2005.

తేది : 12-11-2025
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

29 నుంచి అధ్యాపకుల బ్యాడ్మింటన్ టోర్నీ

విజయవాడ క్రీడలు: సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో భాగంగా స్థానిక పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ (పీబీఎస్) ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 29, 30 తేదీల్లో 50వ ఏపీ కాలేజ్ టీచర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వ విద్యాలయాలకు అనుబంధంగా ఉన్న కళాశాలల్లో పని చేస్తున్న బోధనా సిబ్బంది పాల్గొనాలని సూచించారు. ఆసక్తి గల అధ్యాపకులు 20లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ 99896 16969 నంబరులో సంప్రదించాలని కోరారు.

మెకానిక్‌కు కొట్టు వితరణ

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): వైఎస్‌ఆర్ ఛారిటీస్ ఛైర్మన్ యలమంచిలి జయప్రకాశ్ గుణదలకు చెందిన ఓ మెకానిక్‌కు బడ్డీకొట్టును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాధి చేసుకునే వారికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

రాష్ట్ర పారా స్విమ్మర్లకు పతకాలు

విజయవాడ క్రీడలు: హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఆక్వాటిక్ స్టేడియంలో 16 నుంచి నిర్వహిస్తున్న 25వ జాతీయ పారా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర స్విమ్మర్లు పతకాలు సాధిస్తున్నట్లు రాష్ట్ర పారా స్పోర్ట్స్ సంఘ కార్యదర్శి వి.రామస్వామి తెలిపారు. సోమవారం ఎనిమిది పసిడి, నాలుగు రజత, రెండు కాంస్య పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. వి.దేవశ్రీ చంద్రేష్, షేక్ కౌసర్ సాహిల్, వి.రవికుమార్,

ఏపీ ఇవీ

బీఆర్‌వీవీ భవానీ కార్తీక్, బి.కావ్యశ్రీ, ఎ.ప్రణీత్, బి. నిధి పసిడి పతకాలు కైవసం చేసుకోగా.. దేవశ్రీ చంద్రేష్, బి.నిధి, పి.చైతన్యరెడ్డి, మన్విత్ చౌదరి రజత పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. సాయి నిఖిల్ గౌతమ్, ఎస్.పూర్ణచంద్రరావు కాంస్య పతకాలు గెలుపొందారని చెప్పారు.

సిద్ధార్థ వైద్య విద్యార్థుల ప్రతిభ

విజయవాడ వైద్యం : ఇటీవల వైద్య విద్యార్థులకు నిర్వహించిన సీఎంఈ కాన్ఫరెన్స్‌లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.ఏడుకొండలరావు తెలిపారు. రాష్ట్ర స్థాయి పెడికాన్, సీఎంఈ కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన వారిని సోమవారం తన ఛాంబర్‌లో ఆయన అభినందించారు. గుంటూరులో జరిగిన ఏపీ పెడికాన్- 2025 కాన్ఫరెన్స్‌లో డా.హరి ప్రథమ, డా. పూజ ద్వితీయ బహుమతులు సాధించారని, యూజీ విద్యార్థులు భవ్యదీపిక మొదటి, సాయి సరోజ రెండో బహుమతి సాధించారని తెలిపారు.

భగవద్గీత పఠన పోటీల్లో..

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): మొగల్రాజపురంలోని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో సోమవారం చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత పఠనం పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : సమాజ ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమని లైలా గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండీ గోకరాజు రామరాజు అన్నారు. సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో 22 వరకు నిర్వహించే ఫార్మసీ వారోత్సవాలను సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ ఫార్మసిస్టులు మందులను పంపిణీ చేయడంతో పాటు టీకాలు ఎప్పుడు ఎలా తీసుకోవాలో, వాటి భద్రతా అంశాల గురించి తెలియజేయాలని కోరారు.

జ్యోతి వెలిగిస్తున్న రామరాజు, పక్కన సునీత, కృష్ణ

మరో అతిథిగా హాజరైన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎ.కృష్ణ మాట్లాడుతూ ఫార్మసిస్టులు ప్రజలకు అత్యంత చేరువలో ఉన్న ఆరోగ్య సేవా వారధులు అని, ప్రతి ఒక్కరూ టీకా ప్రచారకుడిగా పనిచేస్తే ఆరోగ్యవంతమైన సమాజం రూపుదాల్చుతుందని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచంటి సునీత, కార్యక్రమం కార్య నిర్వహణాధికారి ఎన్.కనక దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ మందుల తయారీపై రూపొందించిన పోస్టర్ ప్రదర్శనను అతిథులు తిలకించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన దొన్నేపూడి నాగేంద్రబాబు దంపతులు విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు 1,01,116 రూపాయల చెక్కును సోమవారం ఆలయ ఈవో బాపిరెడ్డికి అందజేశారు. వీరికి ఆలయం తరఫున స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో మోహన్ పాల్గొన్నారు.

చెక్కును ఆలయ ఈవో బాపిరెడ్డికి అందజేస్తున్న భక్తులు

శివలింగానికి అభిషేకాలు చేస్తూ..

శివనామ స్మరణతో హోరెత్తిన ఆలయాలు

కృష్ణలంక, మొగల్రాజపురం (విజయవాడ సిటీ): కార్తిక మాసం చివరి సోమవారం పురస్కరించుకుని కృష్ణలంక పరిధిలోని శివాలయాలు శివనామస్మరణతో హోరెత్తాయి. ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయాలకు వచ్చి దీపాలు వెలిగించి పూజలు చేశారు. మొగల్రాజపురంలోని శివగిరి క్షేత్రంలో వైభవంగా పూజలు నిర్వహించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

ఆర్థిక అవసరాలు అధిగమించాలి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : చదువు కొనసాగిస్తూ.. ఆర్థిక అవసరాలను అధిగమించడానికి 'ఎర్న్ వైల్.. ఉయ్ లెర్న్' పథకం దోహద పడుతుందని ఆంధ్రా లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకులు టి.శ్రీకుమార్, ఎంసీ రావు, జి. సహాయ భాస్కరన్ సహకారంతో ఆర్థికంగా వెనుకబడిన 80 మంది విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం కళాశాలలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన మిల్కీయోర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో సంపాదన సాధించడానికి మార్గాలను అన్వేషించాలన్నారు. భౌతిక శాస్త్ర పాఠ్యాంశాల్లో విలీనం చేసిన ఏఐ కోర్సు రాబోయే దశాబ్దంలో గణనీయమైన ఉద్యోగ అవకాశాలను అందిస్తుందని శ్రీకుమార్ తెలిపారు. చివరిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.శివకుమారి రాత పుస్తకాలను అందించారు.

విద్యార్థినికి పుస్తకాలు అందిస్తున్న వైస్ ప్రిన్సిపల్ శివకుమారి, పక్కన ఫాదర్ మిల్కీయోర్, శ్రీకుమార్

(c) eenadu

నందిగామ

●నందిగామ ●జగ్గయ్యపేట

పేదల సొంతింటి కల సాకారం

లబ్ధిదారులతో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదల సొంతింటి కల నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. స్థానిక ఆర్.కె. ఫంక్షన్ హాలులో సోమవారం పెనుగంచిప్రోలులో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(2.0)లో 59 గృహాలు మంజూరు కాగా.. లబ్ధిదారులకు ఎమ్మెల్యే పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సొంత స్థలం ఉన్న వారికి గృహం మంజూరైనట్లు తెలిపారు. అర్హులుంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మాజీ ఎంపీపీ గోపాలకృష్ణమూర్తి, తెదేపా మండల అధ్యక్షుడు వెంకటసీతారామయ్య, సొసైటీ అధ్యక్షుడు కర్ల వెంకటనారాయణ, మాజీ సర్పంచి సుధీర్‌బాబు, మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, భాజపా జిల్లా నాయకురాలు కల్లూరి శ్రీవాణి, జనసేన నాయకుడు తునికిపాటి శివ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లలో సమస్యలు పరిష్కరిస్తాం

కలెక్టర్ లక్ష్మీశతో మాట్లాడుతున్న మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు

నందిగామ, న్యూస్‌టుడే: సీసీఐ నిబంధనల వల్ల పత్తి కొనుగోళ్లలో ఎదురవుతున్న సమస్యలను సీఎంవో దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. స్థానిక మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లను సోమవారం ఆయన పరిశీలించారు. మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు కలెక్టర్‌ను కలిసి అధిక వర్షాల వల్ల పత్తి నాణ్యత లేదని కొనుగోలు చేయట్లేదని తెలిపారు. పూర్తి స్థాయిలో కొనుగోళ్లు చేయించి రైతులను ఆదుకోవాలని కోరారు. సీసీఐ బయ్యర్ సక్రమంగా కొనుగోలు చేయకపోవడం వల్ల నష్టపోతున్నామని పలువురు రైతులు వాపోయారు. స్పందించిన కలెక్టర్ సీసీఐ బయ్యర్‌తో మాట్లాడారు. సీసీఐ నిబంధనల మేరకు కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. సీసీఐ జనరల్ మేనేజర్‌కు కలెక్టర్ ఫోన్ చేసి మాట్లాడారు. జీఎం చెప్పిన వివరాల మేరకు సీఎంవోతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ కనీస మద్దతు ధర క్వింటాకు రూ. 8110 ఉందన్నారు. తేమ శాతం ఎనిమిది, అంతకంటే తక్కువగా ఉంటేనే మద్దతు ధర వస్తుందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 400 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేశామన్నారు. ఆర్డీవో కె.బాలకృష్ణ, ఏడీ డి.రాజాబాబు, యార్డు వైస్ ఛైర్మన్ అమ్మినేని జ్వాలాప్రసాదు, బయ్యర్ ఎం.వెంకటేశ్వరనాయక్, యార్డు కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక 11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతులు చేసేందుకు మంగళవారం నందిగామలోని కొన్ని ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ స్టాలిన్‌బాబు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చందర్లపాడు రోడ్డు, బీఎస్‌ఎన్‌ఎల్, గాంధీ సెంటర్, ప్రధాన రోడ్డు, వాసవీ మార్కెట్, ప్రభుత్వ వైద్యశాల, కొత్త బస్టాండ్, పాత ఎస్సీ కాలనీ, కమ్మరి బజార్, పాత బస్టాండ్, మధిర రోడ్డు, ఎల్‌వీ సెంటర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని చెప్పారు.

ఆలయ అభివృద్ధికి రూ.5.25 లక్షల విరాళం

దాత దంపతులను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: స్థానిక వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐలు పొళ్ల కల్యాణ శ్రీనివాసరావు, సుధా దంపతులు.. గ్రామానికి చెందిన మల్లెబోయిన గురునాథం, నాగపద్మావతి దంపతుల ద్వారా సోమవారం రూ.5.25 లక్షలు విరాళం అందజేశారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కొమరగిరి రఘురామారావు, కమిటీ సభ్యులు కాకాని శ్రీనివాసరావు, గజ్జి కృష్ణమూర్తి, కర్ల వెంకటనారాయణ, రేగండ్ల రవికుమార్, నలమోలు శివరామప్రసాద్, కొల్లా రఘురామయ్య, కట్టా సత్యం తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందేలా.. ప్రగతి పల్లెవించేలా..

క్లస్టర్ విధానం రద్దుతో అన్ని పంచాయతీలకు కార్యదర్శులు

నందిగామ గ్రామీణం, జగ్గయ్యపేట, న్యూస్‌టుడే

గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ విధానాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేయడంతో పల్లెలకు మంచి రోజులు రానున్నాయి. ఇప్పటి వరకు ఈ విధానంలో నాలుగైన పంచాయతీలకు ఒక్క కార్యదర్శే విధులు నిర్వహించడంవల్ల పరిపాలన కష్టతరంగా మారింది. జనాభా, ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకుని పంచాయతీలను గ్రేడ్లుగా విభజిస్తోంది. దీనివల్ల ప్రజలకు ప్రభుత్వ పరిపాలన మరింతగా చేరువ అవుతుంది. ప్రజలకు గ్రామ స్థాయిలో ప్రభుత్వ సేవలు మెరుగుపడతాయి.

నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో 138 పంచాయతీలు ఉండగా ఇకపై మూడు గ్రేడ్లుగా మారనున్నాయి. ప్రతి పంచాయతీకి విధిగా కార్యదర్శి ఉండేలా మార్పులు చేస్తున్నారు. పది వేలకు పైగా జనాభా, ఏడాదికి రూ. కోటి ఉన్న పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ పంచాయతీలుగా మారుస్తారు. 4-10 వేలు లోపు జనాభా ఉన్న పంచాయతీలను గ్రేడ్-1గా, వెయ్యికిపైగా జనాభా ఉన్న పంచాయతీలను గ్రేడ్-2గా, వెయ్యిలోపు జనాభా, రూ.5 లక్షల లోపు ఆదాయం ఉన్న పంచాయతీలను గ్రేడ్-3గా మార్పు చేస్తారు. చందర్లపాడు, కంచికచర్ల, వీరులపాడు మేజరు పంచాయతీలు స్పెషల్ గ్రేడ్‌గా మారతాయి. నందిగామ మండలం పెద్దవరం గ్రేడ్-1 కేటగిరీగా మారుతుంది. ప్రస్తుతం పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-3, గ్రేడ్-4గా ఉద్యోగోన్నతులు కల్పిస్తారు.

మండలం	పంచాయతీలు
నందిగామ	22
చందర్లపాడు	18
కంచికచర్ల	16
వీరులపాడు	22
జగ్గయ్యపేట	19
పెనుగంచిప్రోలు	16
వత్సవాయి	25

ఇవీ ప్రయోజనాలు: క్లస్టర్ విధానం రద్దుతో ఉద్యోగులపై భారం తగ్గుతుంది. ప్రభుత్వపరంగా సేవలు మెరుగవుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. గతం కంటే పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులను నేరుగా విడుదల చేయడంవల్ల గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడింది. పంచాయతీల గ్రేడ్ల ఆధారంగా ప్రత్యేకించి గ్రాంట్లు విడుదల చేస్తే అభివృద్ధి ఊపందుకుంటుంది. పంచాయతీల్లో జనాభా ప్రకారం పారిశుద్ధ్య కార్మికులను పెంచాల్సి ఉంది. దీనివల్ల స్వచ్ఛ గ్రామాలుగా మారతాయి.

★ దీనిపై డిప్యూటీ ఎంపీడీవో నామేశ్వరరావు మాట్లాడుతూ క్లస్టర్ విధానం రద్దుపై ఇంకా ఉత్తర్వులు రావాల్సి ఉందన్నారు. గ్రేడ్ల వారీగా పంచాయతీలను మార్పుచేసి ప్రతి పంచాయతీకి కార్యదర్శిని నియామకం చేయడంవల్ల పరిపాలన మెరుగుపడుతుందని అన్నారు.

నిత్యాన్నదానానికి వితరణ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: మండలంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగే నిత్యాన్నదానానికి సోమవారం రూ.1.12 లక్షల విరాళాలు వచ్చినట్లు ఛైర్మన్ కొమరగిరి భరద్వాజ తెలిపారు. పెనుగంచిప్రోలుకు చెందిన నామేపల్లి వెంకటేశ్వరరావు, రూ.53 వేలు, ఇస్కాల వెంకటేశ్వర్లు, వసంతలక్ష్మి దంపతులు రూ.10 వేలు, అలాగే మరికొంతమంది భక్తుల నుంచి విరాళాలు వచ్చాయని పేర్కొన్నారు.

తిరుపతమ్మ ఆలయంలో..

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: స్థానిక తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో నిత్యాన్నదానానికి కొండపల్లికి చెందిన కందుల ముఖేష్ రూ. 50,116 విరాళంగా ఇచ్చారు. ఈ మొత్తాన్ని ఆలయ ఇన్‌స్పెక్టర్లు కృష్ణమోహన్, శశికపూర్‌లకు అందజేశారు. అలాగే ఖమ్మం జిల్లా కొణిజర్లకు చెందిన ధనేకుల అన్వేష్ కుటుంబ సభ్యులు రూ. 10,116, ఖమ్మంకు చెందిన చల్లగాని వెంకటేశ్వర్లు, పద్మావతి దంపతులు రూ.10 వేలు అందజేశారు.

బాలలకు అల్పాహారం పంపిణీ

జగ్గయ్యపేట: పట్టణంలోని భవిత కేంద్రంలో సోమవారం ఆర్ఎంకే ఫౌండేషన్ ప్రతినిధులు కో-ఆర్డినేటర్ పోలంపల్లి రాధ ఆధ్వర్యంలో బాలలకు అల్పాహారం వితరణ చేయగా న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఆర్ఎంకే ప్రతినిధులు చారుగుండ్ల కొండ, ఎం. సీతాదేవి, కొంకిమళ్ల నాగరాజు కుమార్, భవిత కేంద్రం ప్రతినిధి ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఆర్ఎంకే వ్యవస్థాపకుడు మురళీకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

21న మెగా ఉద్యోగ మేళా

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, కేశినేని ఫౌండేషన్‌లు సంయుక్తంగా జగ్గయ్యపేట జేఆర్‌సీ కళాశాలలో ఈ నెల 21న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రతినిధులు వి.రామతులసి, వి.సాయి చరణ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు, ఐటీఐ, సాంకేతిక పట్టభద్రులు ఇందుకు అర్హులని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య పర్యవేక్షిస్తారని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిర్దేశిత వెబ్‌సైట్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. శుక్రవారం ఉదయం జేఆర్‌సీ కళాశాలలోనూ స్పాట్ ఎన్‌రోల్‌మెంట్ ఉంటుందని ప్రతినిధులు తెలిపారు.

ఆధార్ శిబిరాలు ప్రారంభం

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేట, నరసాపురం, వేమిరెడ్డి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం సోమవారం నుంచి ఆధార్ శిబిరాలు ప్రారంభమయ్యాయి. అవి ఈ నెల 26 వరకు కొనసాగుతాయని ఎంఈవో-1 విస్సన్నపేట శంకరరావు తెలిపారు.

ఆ కూడలంటే హడల్!

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట నుంచి ముక్త్యాలకు వెళ్లే రోడ్డులో బైపాస్ కూడలి ప్రమాదకరంగా మారింది. అంతర్రాష్ట్ర రహదారిగా ఉన్న ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. కూడలి వద్ద కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. ఈ కూడలి సమీపంలో రైల్వే అండర్‌పాసింగ్ వంతెన కూడా ఉండడంతో వేగంగా వచ్చే వాహనాలు అదుపులో ప్రమాదాల బారినపడుతున్నాయి. తెలంగాణ ప్రాంతంలో ఉన్న పలు కర్మాగారాలకు వెళ్లే భారీ వాహనాలతో పాటు పులిచింతల నిర్మాణం అనంతరం పల్నాడు జిల్లాకు వెళ్లే వాహనాలు కూడా ఇదే మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. వేదాద్రి, ముక్త్యాల, కోటిలింగాల క్షేత్రాలకు వెళ్లే భక్తులకు ఇదే ప్రధాన రహదారి కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. నిర్మాణం జరిగి 30 ఏళ్లు కావస్తున్నా, రెండుసార్లు కృష్ణా పుష్కరాలు జరిగినా బైపాస్ కూడలిలో ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా దృష్టి సారించాలని అధికారులను కోరుతున్నారు.

నడవడానికీ కష్టమే..

మండలంలోని మాగల్లు- అనాసాగరం డొంకరోడ్డుకు మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు. గత ఏడాది వరదకు ఈ రోడ్డు కోతకు గురికాగా గ్రావెల్‌తో సరి చేశారు. వర్షాలు మళ్లీ బురదగా మారి రాకపోకలకు ఆటంకంగా ఉంది. కంచివాగు వంతెన నుంచి తువ్వ కాలువ రోడ్డును గ్రావెల్‌తో అభివృద్ధి చేయించాలని రైతులు కోరుతున్నారు. పిల్ల కాలువ రహదారి, మాగల్లు- రుద్రవరం డొంకరోడ్డుపై రాకపోకలకు వీలుపడక కర్షకులు ఇబ్బందులు పడుతున్నారు. కొద్ది రోజుల్లో వరి నూర్పిడులు ప్రారంభిస్తారు. ట్రాక్టర్లతో ధాన్యాన్ని తరలించడానికి వీలులేని పరిస్థితి. ఈలోగా రహదారులకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

రహదారికి బీటలు

మండలంలోని పాతకంచల వద్ద పెద్దాపురం డొంక సిమెంటు రహదారి బీటలు వారింది. ట్రాక్టర్లతో ఇసుక రవాణాతో సిమెంటు రహదారి అంచు పగిలింది. రైతులు ఈ రహదారి మీదుగా పంట పొలాలకు, మునేటికి రాకపోకలు సాగిస్తుంటారు. రహదారికి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. -నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

చప్టా నిర్మించరూ..

చందర్లపాడు, న్యూస్‌టుడే: గుడిమెట్ల పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో మురుగు నీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. అంతర్గత, ఆర్‌అండ్‌బీ రోడ్ల వెంట కాలువలు నిర్మించకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిసిన సమయంలో నీరు నిలిచి దుర్గంధం వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిమెంటు రోడ్లు ఏర్పాటు చేసి కాలువలు నిర్మించకుండా వదిలేశారు. పెద్ద వాగు వద్ద పెద్దవరం రోడ్డు నుంచి అంతర్గత రహదారికి మధ్య చప్టా ఏర్పాటు చేయకపోవడంతో మురుగులోనే రాకపోకలు సాగిస్తున్నారు. నందిగామ వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారికి ఇరువైపులా కాలువల నిర్మాణం చేపట్టలేదు. జగన్నపు కాలనీలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. అధికారులు స్పందించి కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు

మిర్చి పైరు పరిశీలిస్తున్న శాస్త్రవేత్త లక్ష్మీశ, ఉద్యాన అధికారిణి నీలిమ

పెనుగంచిప్రోలు, వత్సవాయి(న్యూస్‌టుడే): మిర్చి పైరులో తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని డా. కె.ఎల్. రావు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె.లక్ష్మీశ, ఉద్యాన శాఖ అధికారిణి నీలిమ తెలిపారు. సోమవారం వత్సవాయి మండలం భీమవరం, మక్కపేట గ్రామాల పరిధిలో మిర్చి పైర్లను రైతులతో కలిసి పరిశీలించారు. వారు మాట్లాడుతూ మిర్చిలో కొంగోపోరా కుళ్లు తెగులు ఎక్కువగా ఉందని, దీని నివారణకు పది లీటర్ల నీటిలో కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు, స్ట్రెప్టోసైక్లిన్ ఒక గ్రాము చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండడం వల్ల నల్లతామర పురుగుల ఉద్ధృతి పెరిగే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు లీటరు నీటిలో పది ఎంఎల్ వేప నూనె కలిపి పిచికారీ చేయాలని కోరారు.

ఉత్సాహంగా గ్రంథాలయ వారోత్సవాలు

బాలికల కుర్చీలాట

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జగ్గయ్యపేట గ్రేడ్-1 గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించారు. ఉగాది పురస్కార గ్రహీత సరికొండ నరసింహరాజు ఆధునిక వచనా కవిత్వంపై ఉపన్యసించారు. ఉపాధ్యాయులు పుల్లారావు, షేక్ షబీనాల ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి.

విజేతలతో రామచంద్రుడు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ గ్రంథాలయంలో సోమవారం జూనియర్ విభాగంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో శ్రీవిద్య, కాకతీయ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కోట సుజాత, వెంకటేశ్వరీలు క్విజ్ మాస్టర్లుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల, న్యూస్‌టుడే: కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో వి.అమరేశ్వరి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం, రచయితల సందేశం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జొన్నలగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాలకు విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయ పాలకవర్గ సభ్యురాలు మన్నె కళావతి సోమవారం రూ.10 వేలు విలువైన ఇనుప బీరువాను బహూకరించారు. దాత కళావతి, సర్పంచి లగడపాటి పుష్పరేణిని ప్రధానోపాధ్యాయిని షేక్ ఖాజాబీ, ఉపాధ్యాయులు బండారు శ్రీనివాసరావు, పద్మలత, మహాలక్ష్మి, పద్మావతి, కృష్ణప్రియ, శేషగిరి, పీఈటీ వేల్పుల భూషణం సన్మానించారు.

మార్మోగిన శివనామస్మరణ

నందిగామ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో..

గొల్లమూడిలో శంభులింగేశ్వరస్వామి

పల్లగిరిపై వాయులింగం

అడవిరావులపాడులో లక్ష బిల్వార్చన

జగ్గయ్యపేట: వెండి నాగాభరణం బహూకరిస్తున్న రాజా దంపతులు

జగ్గయ్యపేట: నాగలక్ష్మీ అమ్మవారి ఆలయంలో చండీహోమం

నందిగామ: పుష్పాలంకరణలో రామలింగేశ్వరస్వామి

కార్తిక మాసం చివరి సోమవారం కావడంతో నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోని శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు శివాలయాల వద్ద బారులు తీరారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం పలుచోట్ల మహిళలు దీపాలు వెలిగించారు. నందిగామ పంచలింగక్షేత్రం శివాలయంలో రామలింగేశ్వరస్వామికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. రైతుపేటడౌన్ శివాలయంలో విజ్ఞాన నందీశ్వరస్వామి, పల్లగిరిపై భవానీశంకరుని వాయులింగానికి భక్తులు రుద్రాభిషేకం చేశారు. - న్యూస్‌టుడే బృందం

గొట్టుముక్కలలో..

జగ్గయ్యపేటలో ఆరట్టు ఉత్సవం

జుజ్జూరు సోమేశ్వరాలయంలో..

అంబారుపేటలో..

కమనీయం.. సీతారాముల కల్యాణం

అలంకరణలో ఉత్సవ మూర్తులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా సోమవారం సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు దీవి వెంకట రత్నమాచార్యులు, ధన్వంతరి బృంద సభ్యులు స్వామివారి ఉత్సవమూర్తులకు దంపతులతో కల్యాణం చేయించారు. దేవాలయ కమిటీ ఛైర్మన్ మహంకాళి వెంకన్న గురుస్వామి, ఈవో ఎన్.నరసింహమూర్తి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ★ రైతుపేట గీతామందిరంలో గోపు శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళలు భగవద్గీత పారాయణం చేశారు.

24 గంటల్లో చోరీ కేసు ఛేదించిన పోలీసులు

కొణతాలపల్లి(వీరులపాడు), న్యూస్‌టుడే: ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి దూరి బీరువా లాకరు పగలగొట్టి బంగారం చోరీ చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని సోమవారం కోర్టులో హాజరు పర్చారు. ఎస్సై బి.అభిమన్యు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధి కొణతాలపల్లికి చెందిన మందా గాబ్రియేల్ తన భార్య, పిల్లలతో కలిసి ఆదివారం ఉదయం 8 గంటలకు పొలం పనులకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చారు. ఇంటికి వేసిన తాళం పగలగొట్టి ఉండడంతో లోపలకు వెళ్లి చూడగా బీరువా లాకరు తెరచి ఉండడాన్ని వారు గమనించారు. అందులో 11 గ్రాముల బంగారం లేకపోవడంతో గాబ్రియేల్ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. చోరీ జరిగినప్పటి నుంచి ఆ ఇంటి సమీపంలో ఉండే నంద్రు రవి కనిపించకపోవడంతో అతడిపై అనుమానంతో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం మండల పరిధి పొన్నవరం క్రాస్‌రోడ్డు వద్ద రవిని అదుపులోకి తీసుకున్నారు. విచారించి అతడి వద్ద నుంచి బంగారాన్ని రికవరీ చేసినట్లు ఎస్సై తెలిపారు. నిందితుని అదేరోజు కోర్టులో హాజరుపర్చగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై అభిమన్యు తెలిపారు. పోలీసులు 24 గంటల్లో ఈ కేసును ఛేదించి ప్రజల నుంచి మన్ననలు పొందారు.

బస్సు దిగుతూ ప్రయాణికుడి మృతి

నందిగామ, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో నుంచి దిగుతూ కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని సీఐ వైవీవీఎల్ నాయుడు తెలిపారు. పెనుగంచిప్రోలు నుంచి నందిగామకు సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో 55 నుంచి 60 ఏళ్లు ఉండే వ్యక్తి ఆర్టీసీ బస్సులో వచ్చాడు. నందిగామ బస్టాండ్‌లో దిగుతూ కింద పడడంతో తలకు గాయమైంది. స్థానికుల సమాచారం మేరకు వచ్చిన 108లో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే అతడు మృతి చెందాడని వైద్యుడు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని నందిగామ మార్చురీకి తరలించారు. వివరాలు తెలిసినవారు 08678275233, 83329 83808, 94407 96456 నంబర్లను సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

అర్జీదారుతో మాట్లాడుతున్న ఆర్డీవో బాలకృష్ణ

నందిగామ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తోందని ఆర్డీవో కె.బాలకృష్ణ తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలి ఆదేశించారు. 24 ఫిర్యాదులు రాగా వీటిలో రెవెన్యూ పది, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలకు మూడు చొప్పున, సర్వే, పౌరసరఫరాల, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ, గనుల శాఖ, పశుసంవర్ధక, వైద్యశాఖలకు ఒక్కొక్కటి, పోలీస్ శాఖకు రెండు అర్జీలు వచ్చాయి.

ఎంఈవోల బాధ్యతల స్వీకరణ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండల విద్యాధికారి-1గా కె.వెంకయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్టీయూ నాయకులు ఆయనకు సత్కరించారు. సంఘ మండల అధ్యక్షుడు రాతికింద కనకరావు, కార్యదర్శి పి.రాంబాబు, జిల్లా సహాధ్యక్షుడు కోఠారు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు అంగజాల కాళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చందర్లపాడు: చందర్లపాడు ఎంఈవో-1గా యు.గురునాథం బాధ్యతలు స్వీకరించారు. మైలవరం బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవికుమార్, మెగిలేశ్వరరావు, ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పీఎంఏవై గ్రామీణ్ సర్వే వేగవంతం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్-2.0 సర్వే వేగవంతంగా సాగుతోందని గృహ నిర్మాణ శాఖ ఇన్‌ఛార్జి ఏఈ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం మండలంలోని గోళ్లమూడి, రుద్రవరం, సోమవరం గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. ఇప్పటి వరకు నందిగామ మండలంలో 120 మంది, కంచికచర్ల మండలంలో 94 మంది ఇళ్లులేని పేదలను గుర్తించామన్నారు. గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులకు సర్వేలో సేకరించాల్సిన సమాచారంపై సూచనలు చేశారు. ఈనెలాఖరుకల్లా సర్వే పూర్తి చేయాలని చెప్పారు.

మెప్మా కార్యక్రమాలతో మహిళలకు స్వయం ఉపాధి

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విప్ సౌమ్య

నందిగామ, న్యూస్‌టుడే: మహిళల స్వయం ఉపాధికి, నైపుణ్యాభివృద్ధికి డీజీ లక్ష్మీ ఆన్‌లైన్ సేవల సెంటర్లు దోహదపడతాయని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక గాంధీ సెంటర్‌లో సోమవారం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీజీ లక్ష్మీ సెంటర్‌ను మెప్మా రాష్ట్ర ఇండస్ట్రియల్ బిల్డింగ్(ఐబీ) ఆదినారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ మురళీకృష్ణప్రసాద్‌లతో కలిసి ఆమె ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మెప్మా కార్యక్రమాలు మహిళల ఆర్థికాభివృద్ధికి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ సెంటర్ ద్వారా అన్నిరకాల ఆన్‌లైన్ సేవలను ఒకేచోట పొందవచ్చన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ధర్నా విజయవంతానికి పిలుపు

కరపత్రాలతో సీఐటీయూ నాయకులు, కార్మికులు

నందిగామ, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20న విజయవాడలో తలపెట్టిన ధర్నా విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ కోరారు. నందిగామలో సోమవారం నియోజకవర్గ భవన నిర్మాణ, పెయింటింగ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ మేరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర లేబర్ కమిషనర్ గత నెల 15న ఇచ్చిన హామీలు అమలు చేయలేదని తెలిపారు. పెయింటింగ్ వర్కర్స్ సంఘం జిల్లా నాయకుడు శ్రీపతి హరిబాబు, సంఘ నాయకులు దస్తగిరిబాజీ, ఆనందరావు, స్వామి, నాగరాజు, రాము, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

విజయవాడ పశ్చిమ

ఉపన్యసించారు.. బహుమతులు సాధించారు

మాట్లాడుతున్న విద్యార్థిని

విజేతలతో ప్రిన్సిపల్ విజయబాబు, వైస్ ప్రిన్సిపల్ రవీంద్రనాథ్

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొత్తపేట కేబీఎన్ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు సోమవారం నిర్వహించారు. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఏఐ విశిష్టత గురించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పోటీల్లో జె.వాత్సల్య (ఇంటర్మీడియేట్ మొదటి ఏడాది) ప్రథమ, ఎ.జ్ఞానసాయిలిఖిత్ (ఇంటర్మీడియేట్ మొదటి ఏడాది) ద్వితీయ, సీహెచ్.భానుశ్రీవల్లి (ఇంటర్ ద్వితీయ ఏడాది) తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టెక్కెం విజయబాబు, వైస్ ప్రిన్సిపల్ చేపూరి రవీంద్రనాథ్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

● భవానీపురం శివాలయం వీధి సమీపంలో మురుగు కాలువలో పూడిక తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. ● భవానీపురం రైతుబజార్ ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు సిబ్బందితో వాటిని పట్టారు. ● పూర్ణానందంపేట ఆర్‌సీఎం చర్చి వద్ద మురుగు కాలువలో పూడిక తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? చిట్టినగర్ రైల్వేయార్డు రోడ్డుకు వెళ్లే మార్గంలో రైల్వే క్వార్టర్స్ వద్ద చెత్త తరలించడం లేదు. - పద్మావతి, స్థానికురాలు ✓ కార్మికులతో చెత్త తరలిస్తాం. - రంగారావు, శానిటరీ అధికారి ? పాతరాజరాజేశ్వరీపేట పూర్ణానందంపేట ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉంది. - రమీతేశ్వరం, స్థానికురాలు ✓ సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటాం. - సోమశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ? కబేళా కాలనీ నుంచి సీవీఆర్ ఫ్లైఓవరుకు వెళ్లే మార్గం గుంతలమయంగా మారింది. - సాయికుమార్, స్థానికుడు ✓ గుంతలు పూడ్చి వేయిస్తాం - శ్రీనివాస్, సర్కిల్-1, ఈఈ - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

అధికారులపై చర్యలకు సీడీఎంఏ ఆదేశం

విజయవాడ నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ పరిధిలో విధుల నిర్వహణలో పలు అక్రమాలకు పాల్పడడం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపడం, నిధుల దుర్వినియోగం కారణాలతో పలువురు ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు, ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటూ కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) కార్పొరేషన్ కమిషనర్ పేరిట ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధానంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ జె.శ్రీకృష్ణదేవరాయలు, సూపర్‌వైజర్ సోమశేఖర్, జూనియర్ అసిస్టెంట్ ఎం.శ్యామ్ సురేంద్ర బాబు తదితరులపై అధికారులు విచారణ చేపట్టి తీసుకున్న చర్యల నివేదిక తమకు పంపాలని సీడీఎంఏ కోరింది. వారిపై శాఖాపరమైన చర్యలతో పాటు, దుర్వినియోగం చేసిన సొమ్మును వసూలు చేయాలని కార్పొరేషన్ అధికారులను పలుమార్లు కోరినా, ప్రభుత్వ సూచనలను వారు పాటించడం లేదని పేర్కొంది. బాధ్యతల నిర్వహణలో వారు వైఫల్యం చెందారని పేర్కొంది. ఇప్పటికైనా వారిపై తీసుకున్న చర్యల నివేదిక పంపాలని పేర్కొంది.

మల్లేశ్వరాలయంలో ప్రత్యేక బిల్వార్చన

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై శ్రీమల్లేశ్వరాలయం ఉపాలయంలో కార్తిక సోమవారం పురస్కరించుకుని ప్రత్యేక బిల్వార్చన నిర్వహించారు. ఈవో వీకే శీనానాయక్ దంపతులు, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ దంపతులు అర్చిత సేవలో పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

తిరుమలేశ్వరరావు మృతికి సంతాపం

చిట్టినగర్, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకుడు, రాష్ట్ర నగరాల సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మరుపిళ్ల తిరుమలేశ్వరరావు మృతి తీరని లోటని చిట్టినగర్ నగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కమిటీ కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మృతదేహానికి ఆలయ కమిటీ కార్యదర్శి హనుమంతరావు, పలువురు సభ్యులు, నగరాల నాయకులు రాంపిళ్ల శ్రీనివాసరావు, లింగిపిల్లి రామకృష్ణ, కనిశెట్టి లక్ష్మణరావు, పిళ్లామాకిన సత్యనారాయణ, తాతారావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రయాణం గండం.. గుండెల్లో భయం

నగర ప్రయాణికులకు అవస్థలు

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే

నగరంలో ఆర్టీసీ సిటీ బస్సుల్లో ప్రయాణించాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలం చెల్లిన బస్సులు నగరంలో రయ్ రయ్ తిరుగుతుంటే ఏ చక్రం ఎక్కడ ఊడి పడుతుందో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. నగరంలో తిరిగే సిటీ బస్సు సర్వీసులు దాదాపు అన్ని కాలం చెల్లిన బస్సులనే ఆర్టీసీ యాజమాన్యం రహదారులపై పరుగులు తీయిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డిపోల వారీగా నగరంలో రాకపోకలు సాగించే బస్సుల వివరాలు

డిపో	సిటీ ఆర్డినరీ	మెట్రో ఎక్స్‌ప్రెస్
గవర్నర్‌పేట-1	48	19
ఇబ్రహీంపట్నం	33	22
గవర్నర్‌పేట-2	31	54
విద్యాధరపురం	73	14
గన్నవరం	37	8
ఉయ్యూరు	38	3
మొత్తం	260	120

● గతంలో బందరు రోడ్డులో రహదారిపై సిటీ బస్సు వెనుక చక్రాలు ఊడిపడి పోయాయి. గవర్నమెంట్ ఆసుపత్రి సమీపంలో నిలిపి ఉంచిన బస్సు దగ్ధమైంది. గవర్నర్‌పేట డిపో గ్యారేజీలో నిలిపి ఉంచిన బస్సుల్లో నుంచి మంటలు వచ్చాయి. ● నగరంలో రాకపోకలు సాగించే సిటీ బస్సుల్లో కనీసం కూర్చునేందుకు సీట్లు సక్రమంగా ఉండడం లేదని, ఎక్కడికక్కడ సీట్లు చిరిగిపోయి సీట్లలో దుమ్ము ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ● నగరంలో మొత్తం 6 బస్సు డిపోలు ఉన్నాయి. వీటిలో ఆర్టీసీ బస్సులు 380, అద్దె బస్సులు 9 వీటిలో ఎక్కువగా విద్యాధరపురం డిపోలోనే ఉన్నాయి. ● ఆర్టీసీ బస్సులు దాదాపు అన్ని కాలం చెల్లిన బస్సులనే నడుపుతున్నారని కొందరు ఆర్టీసీ వాహన చోదకులే చెబుతున్నారు. ● ప్రస్తుతం 9 సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ అద్దె బస్సులు నడుపుతున్నారు. ● మహిళలు అధిక సంఖ్యలో ఎక్కుతున్నారని దీంతో బ్రేకులు సక్రమంగా ఆగడం లేదని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి ప్రయాణికులు కోరుతున్నారు.

సిటీ బస్సులో చిరిగిన సీట్లు

ఊడిపోయిన సీటు

అక్రమ కట్టడాల కూల్చివేత

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలోని పలు ప్రాంతాల్లో అనుమతి లేని భవనాలు, ఇతర నిర్మాణాలను నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది సోమవారం కూల్చివేశారు. కృష్ణలంక, నాయుడుపేట, భవానీపురం ప్రాంతాల్లో కొందరు భవన యజమానులు ప్లానుకు భిన్నంగా సెల్లార్ పార్కింగ్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. వీటిని గుర్తించి పట్టణ ప్రణాళికాధికారులు, సిబ్బంది సాయంతో తొలగించారు. నగరంలో ఇకపై ఎవరూ అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని కట్టడాలు చేపట్టవద్దని పట్టణ ప్రణాళిక ముఖ్య అధికారి సంజయ్ రత్నకుమార్ తెలిపారు.

మరుపిళ్ల మృతిపై ఎమ్మెల్యే సుజనాచౌదరి దిగ్భ్రాంతి

భవానీపురం, న్యూస్‌టుడే: ఏపీ నగరాల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మరుపిళ్ల తిరుమలేశ్వరరావు మృతి పట్ల ఎమ్మెల్యే సుజనాచౌదరి ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిబద్ధత, నిజాయతీతో కష్టపడి పని చేసి నగరాల కార్పొరేషన్ ఛైర్మన్ పదవి పొందారని పేర్కొన్నారు. ఆయన మరణం నగరాల సామాజిక వర్గానికి తీరని లోటని, కుటుంబ సభ్యులకు నిత్య ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

మద్యం తాగి ఆటో నడిపిన వ్యక్తికి జైలు

భవానీపురం: మద్యం తాగి ఆటో నడిపిన డ్రైవర్‌కు న్యాయమూర్తి వారం రోజుల జైలు, పది వేల జరిమానా విధించినట్లు భవానీపురం సీఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. పెనమలూరు మండలం యనమలకుదురుకు చెందిన గరిక శ్రీకాంత్ మద్యం తాగి ఆటో నడుపుతుండగా ఆదివారం పట్టుకున్నట్లు తెలిపారు. అతడికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష చేసి కోర్టులో సోమవారం హాజరు పరచగా న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు వెల్లడించారని తెలిపారు.

పాలఫ్యాక్టరీ వద్ద రామలింగేశ్వరస్వామి

ఆంజనేయవాగు ఆలయంలో..

వీఎంసీ కాలనీలో..

కనులపండువగా కార్తిక దీపోత్సవం

చిట్టినగర్, న్యూస్‌టుడే: కార్తిక మాసం చివరి సోమవారం ఆలయాల్లో దీపోత్సవం కనుల పండువగా సాగింది. పాల ఫ్యాక్టరీ వద్ద రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేసినట్లు అర్చకుడు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి తెలిపారు. ● ఆంజనేయవాగు సెంటర్‌లోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో అరుణాచలం శివుడి ఆకారంలో రంగులతో తీర్చిదిద్దారు. అనంతరం దీపాలు వెలిగించారు. చిట్టినగర్ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో, వీఎంసీ కాలనీలోని కనకదుర్గ ఆలయంలో దీపోత్సవం వైభవంగా నిర్వహించారు.

కామేశ్వరీదేవిగా భ్రమరాంబ

భక్తులకు దర్శనమిస్తున్న మల్లేశ్వరస్వామి

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతబస్తీ పాతశివాలయంలోని ఉపాలయంలో భ్రమరాంబ అమ్మవారు కామేశ్వరిదేవిగా దర్శనమిచ్చారు. కార్తికమాసం చివరి సోమవారం కావడంతో ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున దేవతామూర్తులను దర్శించుకున్నారు. అనంతరం దీపాలు వెలిగించారు.

వైభవంగా రుద్రాభిషేకం

భవానీపురం: భవానీపురం శివాలయం సెంటర్ వద్ద శివమాల ధరించిన భక్తులు రుద్రాభిషేకాన్ని సోమవారం నిర్వహించారు. చెరుకుపల్లి సుబ్బారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

భవానీపురం: కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా భవానీపురంలోని శివాలయం భక్తులతో కిటకిటలాడింది. కృష్ణానదిలో స్నానాలు చేసి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయం కోలాహలంగా మారింది.

భవానీ దీక్షా విరమణలకు పటిష్ఠ ఏర్పాట్లు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: డిసెంబరులో భవానీ దీక్షా విరమణల కార్యక్రమానికి పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో వీకే శీనానాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ తెలిపారు. సోమవారం మల్లికార్జున మహా మండపంలోని ఈవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. డిసెంబరు 4న కలశజ్యోతి ఊరేగింపు కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదేశించారు. దీక్షా విరమణ సందర్భంగా ఆలయానికి వచ్చే భవానీ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇరుముడి పాయింట్‌లు, హోమగుండాలు ఏర్పాటు, అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదం అంశాలపై చర్చించారు. మల్లికార్జున మహా మండపం, అర్జున వీధి ప్రాంతాలను ఈవో, ఛైర్మన్‌లు పరిశీలించారు.

కొరవడిన సౌకర్యాలు.. భక్తులకు ఇబ్బందులు

భవానీపురం, న్యూస్‌టుడే

భవానీఘాట్ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక మరుగుదొడ్లు

కృష్ణానది ఒడ్డున పున్నమి, భవానీస్నానఘాట్‌ల వద్ద కనీస సౌకర్యాలు కొరవడుతున్నాయి. నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోకపోవడంతో ఘాట్‌ల వద్దకు వచ్చే భక్తులు, సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా కార్యక్రమాలు జరిగినప్పుడు తాత్కాలికంగా ఏర్పాట్లు చేసి చేతులు దులిపేసుకుంటున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు.

శాశ్వత ప్రాతిపదికన లేక..

శాశ్వత ప్రాతిపదికన స్నానఘాట్‌ల వద్ద సౌకర్యాలను కల్పించని దుస్థితి ఉందని భక్తులు వాపోతున్నారు. ముఖ్యంగా మహిళ భక్తులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దసరా, భవానీ దీక్షల విరమణ, కార్తికమాసం సమయంలో మాత్రమే తాత్కాలికంగా మరుగుదొడ్లను గుత్తేదారులతో ఏర్పాటు చేయిస్తున్నారు. శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్ల నిర్మాణం చేపడితే సౌకర్యంగా ఉంటుందని పలువురు మహిళ భక్తులు పేర్కొంటున్నారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు కూడా ఎలాంటి ఏర్పాట్లు లేవు.

● ప్రధానంగా పిండాల ఘాట్ వద్దకు నిత్యం ఎంతో మంది నగర వాసులతో పాటు దూర ప్రాంతాల నుంచి కూడా అనేక మంది వస్తారు. సౌకర్యాలు లేకపోవడంతో అసంతృప్తికి గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి శాశ్వత మరుగుదొడ్లు, మహిళలు దుస్తులు మార్చుకునేలా గదులు తదితర సౌకర్యాలను కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యలు వెంటనే పరిష్కరించండి

వినతులు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్ చంద్రశేఖర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు తిరిగి ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి కమిషనర్ డి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి, పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలపై ప్రజల నుంచి అందే వినతులను బాధ్యులైన ప్రతి అధికారి నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం, నిర్లక్ష్యం చూపొద్దని అన్నారు. భిన్నంగా వ్యవహరించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా సమస్యల పరిష్కార నివేదికను ప్రతి వారం తమకు సమర్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 14 వినతులు స్వీకరించారు. వాటిని సకాలంలో పరిష్కరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అధికారులు ఎ.రవీంద్రరావు, కె.అర్జునరావు, పి.సత్యకుమారి, జి.సృజన, శ్రీనివాసరెడ్డి, లత, ఎ.శ్రీధర్, మాల్యాద్రి, బి.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పుస్తకాలు.. సమాజ చైతన్య దీపికలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పుస్తకాలు వ్యక్తిత్వాలను ప్రభావితం చేస్తూ సమాజ చైతన్యానికి దీపికలుగా నిలుస్తాయని కల్చరల్ కమిషన్ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని తెలిపారు. సోమవారం కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పుస్తకాన్ని మించిన గొప్ప నేస్తం మరొకటి లేదన్నారు. ఎలాన్ మాస్క్, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ పుస్తకాలు చదువుతారని, డిజిటల్ తరాన్ని తయారు చేసిన వ్యక్తులు పుస్తక ప్రేమికులని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుస్తకాన్ని తన గురువుగా భావిస్తారని పేర్కొన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం బయోగ్రఫీ చదివితే వాళ్లతో మనం నేరుగా మాట్లాడినట్లు అనుభూతి కలుగుతుందన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలనా అధికారి వి.నారాయణరావు మాట్లాడుతూ.. సామాజిక సేవలో భాగంగా తమ కళాశాలలో కుట్టు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఫెడరల్ బ్యాంకు సౌజన్యంతో శిక్షణ పొందుతున్న 30 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపల్ కె.రామకృష్ణ, కళాశాల గ్రంథాలయ అధికారి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కల్చరల్ కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్విని, వేదికపై ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఏవో నారాయణరావు తదితరులు

కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు

సమస్యలపై వినతిపత్రం అందిస్తున్న సత్యబాబు

అవుట్ ఫాల్ డ్రెయిన్ విస్తరించండి

చిట్టినగర్, న్యూస్‌టుడే: చిట్టినగర్ నుంచి కొత్తపేట శ్రీనివాస మహల్ జంక్షన్ వరకు కేటీరోడ్డులో తూర్పు భాగంలో ఉన్న అవుట్ ఫాల్ డ్రెయిన్ విస్తరించాలని సీపీఎం ఫ్లోర్ లీడర్ బి.సత్యబాబు అధికారులను కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నగరపాలక సంస్థ ఇంఛార్జి కమిషనర్ చంద్రశేఖర్‌కు సోమవారం వినతిపత్రం అందించినట్లు తెలిపారు. వర్షాలు పడినప్పుడు ఆంజనేయవాగు కొండ ప్రాంతం నుంచి వర్షం నీరు, మురుగునీరు ప్రవహించేందుకు డ్రెయిన్ చిన్నదిగా ఉందని వివరించారు. ముంపు నీరంతా గున్నా బత్తుల అచ్చయ్యవీధి, బంక కారాజువీధి, నన్నేసాహెబ్‌వీధి, పరశురామయ్యవీధి, గొల్లపాలెంగట్టు ప్రధాన రహదారి, మహంతిపురంలోని రాఘవరెడ్డి రోడ్డు ప్రాంతాలకు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జూలైలో కౌన్సిల్‌లో ఆమోదం పొందిన ఇప్పటి వరకు పట్టించుకోలేదని ఇన్‌ఛార్జి కమిషనర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు వివరించారు. గొల్లపాలెంగట్టు కొండ ప్రాంతంలో కాలువలు కూడా మరమ్మతులు చేయాలని కోరినట్లు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఈత పోటీల్లో సత్తా

చిట్టినగర్, న్యూస్‌టుడే: కేఎల్‌రావ్‌నగర్ స్విమ్మింగ్‌పూల్‌లో శిక్షణ పొందుతున్న చిన్నారి హిమశ్రీ బాలికల విభాగంలో రజిత పతకం సాధించినట్లు శిక్షకులు రఫీ తెలిపారు. ఈనెల 16న విజయవాడ గాంధీనగర్‌లోని సర్ విజ్జి స్విమ్మింగ్‌పూల్‌లో ఫస్టు ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్స్ ఛాంపియన్‌షిప్ నిర్వహించినట్లు వివరించారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈత పోటీల్లో 5 ఏళ్ల నుంచి 8 ఏళ్ల లోపు కేటగిరిలో హిమశ్రీ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో సత్తా చాటి పతకం సాధించడంతో స్విమ్మింగ్ పూల్ సంఘం సభ్యులు, నగరపాలక సంస్థ క్రీడా విభాగం సభ్యులు తదితరులు అభినందించారు.

సాధించిన పతకంతో హేమశ్రీ

చిత్ర సహితంగా వందేమాతరం

పాయకాపురం, న్యూస్‌టుడే : వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన అద్భుతంగా ఉందని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వందేమాతర గేయాన్ని చిత్ర రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. భారతజాతి స్వాతంత్ర్య నినాదమైన వందేమాతరం సారాంశాన్ని.. యువతకు సులభంగా అర్థమయ్యేలా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. పాటలోని భావం.. మన సంస్కృతిని ప్రతిబింబిస్తుందని, నిత్యస్ఫూర్తిగా నిలుస్తుందని వివరించారు. సృజనాత్మకతో చిత్రాలను రూపొందించిన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి యు.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చిత్రాలు పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

మహిళ మెడలో గొలుసు చోరీ

భవానీపురం, న్యూస్‌టుడే: మహిళ మెడలోని బంగారపు గొలుసును లాక్కొని వెళ్లిన ఘటన భవానీపురంలో జరిగింది. స్థానిక శివాలయం సెంటర్ వద్ద సూరె అంకరత్నం.. భర్త, కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటూ 16 ఏళ్లుగా చిల్లరకొట్టు పెట్టుకుని ఉంటున్నారు. రోజు ఉదయం భర్త మల్లికార్జునరావు దుకాణాన్ని తెరుస్తారు. సోమవారం తెల్లవారుజామున 4:15 గంటల సమయంలో దుకాణం తెరిచారు. భర్తకు ఒంట్లో బాగోకపోవడంతో అంకరత్నం దుకాణాన్ని తెరిచారు. సామాన్లు సర్దుతుండగా.. ఒక యువకుడు ద్విచక్ర వాహానాన్ని ఆపి ఉండగా.. మరో యువకుడు దుకాణం వద్దకు వచ్చి 40 గ్రాముల బంగారం గొలుసు లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. ఈ మేరకు బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

శిశు సంరక్షణలపై జాగ్రత్తలు అవసరం

అవగాహన ప్రదర్శనలో డా.సుహాసిని, సిబ్బంది తదితరులు

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: నెలల నిండకుండా పుట్టిన శిశువులకు ఆశాజనకమైన భవిష్యత్తు కోసం బలమైన ఆరంభాన్ని ఇవ్వాలనే నినాదంతో ప్రపంచ ప్రిమెట్యూరిటీ దినోత్సవం నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.ఎం.సుహాసిని అన్నారు. సోమవారం నగరంలోని పాతాసుపత్రి ఆవరణలో మాట్లాడుతూ.. ప్రతి పది మంది శిశువుల్లో ఒకరు ముందుగానే జన్మిస్తారని చెప్పారు. అలాంటి ఘటనలను ముందుగా గుర్తిస్తే శిశుమరణాలు తగ్గించవచ్చని తెలిపారు. దీని వల్ల జరిగే సమస్యలను సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.ఇందుమతి, డీపీఎంవో డా.నవీన్, సిబ్బంది బాలాజీ నాయక్, సునీల్, లక్ష్మోజీ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పకు అభిషేక మహోత్సవం

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: శ్రీధర్మశాస్త్ర సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం విద్యాధరపురం సితార సెంటర్ సమీపంలోని మిథిలానగర్ రాజుగారి ప్లాట్స్‌లో అయ్యప్ప స్వామి అభిషేక మహోత్సవం కనులవిందుగా సాగింది. జాగు మల్లేశ్వరరావు దుర్గాభవానీ దంపతులు స్వామివార్ల పూజా మహోత్సవం, అభిషేక మహోత్సవం నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమంలో అయ్యప్ప, శివ, భవానీ మాలధారులు పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రతి రోజు స్వాములకు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

29 నుంచి అధ్యాపకుల బ్యాడ్మింటన్ టోర్నీ

విజయవాడ క్రీడలు : సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో భాగంగా స్థానిక పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ (పీబీఎస్) ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 29, 30 తేదీల్లో 50వ ఏపీ కాలేజ్ టీచర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వ విద్యాలయాలకు అనుబంధంగా ఉన్న కళాశాలల్లో పని చేస్తున్న బోధనా సిబ్బంది పాల్గొనాలని సూచించారు. ఆసక్తి గల అధ్యాపకులు 20లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ 99896 16969 నంబరులో సంప్రదించాలని కోరారు.

కారు ఢీకొని రైల్వే విశ్రాంత ఉద్యోగి దుర్మరణం

చిట్టినగర్, న్యూస్‌టుడే: కారు ఢీకొని రైల్వే విశ్రాంత ఉద్యోగి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెలగలేరుకు చెందిన పోలుదాసు బాలయ్య(76).. రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్‌లో పని చేసి ఉద్యోగ విరమణ చేశారు. సోమవారం పని మీద ద్విచక్ర వాహనంపై కొత్తూరు తాడేపల్లి గ్రామం వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా కొత్తూరు చెరువు సమీపంలోని మర్రిచెట్టు ప్రాంతం వద్ద ఎదురుగా మైలవరం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు బాలయ్య వాహనాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి కుమారుడు హరినాగప్రసాద్ కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

మూడు ద్విచక్ర వాహనాలు దగ్ధం



చిట్టినగర్, న్యూస్‌టుడే: ఇంటి ముందు నిలిచి ఉంచిన మూడు ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. విజయవాడ గ్రామీణ ప్రాంతం అంబాపురం గ్రామంలో సుంకర అప్పలరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఈనెల 16న తమ ద్విచక్ర వాహనాలను ఇంటి ముందు పార్కింగ్ చేశారు. అర్ధరాత్రి దాటిన అనంతరం ఇంట్లో వెలుతురు రావడంతో అప్పలరాజు, ఆయన కుమారుడు బయటకు వచ్చి చూస్తే వాహనాలు మంటల్లో కాలిపోతున్నాయి. తేరుకొని మంటలు ఆర్పారు. ఈ మేరకు కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

(c) eenadu

విజయవాడ మధ్య

హాజరైన విద్యార్థులు

విజేతలతో ప్రసన్న, సోమలత

ఉపన్యాస పోటీల్లో ప్రతిభ

సీతారాంపురం, న్యూస్‌టుడే : స్థానిక క్యూరియాస్‌పేటలోని మదర్ థెరిసా ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో సోమవారం నిర్వహించిన 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీ నిర్వహించారు. విద్యార్థుల ఉపన్యాసం ఆధారంగా.. వారు సాధించిన మార్కుల ప్రాతిపదికన విజేతలను ప్రకటించారు. కె.యశస్విని ప్రథమ, టి.రాహుల్ పీటర్ ద్వితీయ, ఎం.సారిక తృతీయ స్థానాల్లో గెలుపొందారు. విజేతలకు స్కూల్ ఇన్‌ఛార్జి డి.ప్రసన్న, అడ్మిన్ ఇన్‌ఛార్జి ఎం.సోమలత బహుమతులు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం-63036 11232, పాయకాపురం- 90631 44761

? 23వ డివిజన్ సూర్యారావుపేట, సూర్యనారాయణ వీధిలో ఇంటి నం: 29-27-54 వద్ద నుంచి మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. - బి.ఆర్.సి. మూర్తి, స్థానికుడు ✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - కె.నరసింహారావు, పారిశుద్ధ్య తనిఖీ అధికారి, వీఎంసీ

? సూర్యారావుపేట జదరం వారి వీధిలో విద్యుత్తు పోల్ (నం:23/93/1264)కు ఉన్న దీపం గత నెల రోజులుగా వెలగడం లేదు. దీపం వెలిగేలా చూడగలరు. - ఎం.రామమోహనరావు, స్థానికుడు ✔ కొత్త దీపం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - ఎం.బాలసుబ్రహ్మణ్యం, ఏఈ, వీఎంసీ

– న్యూస్‌టుడే, సీతారాంపురం

మల్లన్న సేవలో ఎంపీ

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మల్లేశ్వరస్వామిని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ఆలయ ఈవో గోగినేని లీలాకుమార్ వారికి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఎంపీ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వారిని ఆశీర్వదించారు. ఈవో శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటం అందజేశారు.

ఎంపీ చిన్ని దంపతులకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఈవో లీలాకుమార్

అక్రమ కట్టడాల కూల్చివేత

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని పలు ప్రాంతాల్లో అనుమతి లేని భవనాలు, ఇతర నిర్మాణాలను నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికాధికారులు సోమవారం కూల్చివేశారు. కృష్ణలంక, నాయుడుపేట, భవానీపురం ప్రాంతాల్లో కొందరు భవన యజమానులు ప్లానుకు భిన్నంగా సెల్లార్ పార్కింగ్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. వీటిని గుర్తించి ప్రణాళికాధికారులు, సిబ్బంది సాయంతో తొలగించారు. నగరంలో ఇకపై ఎవరైనా అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని కట్టడాలు చేపట్టవద్దని పట్టణ ప్రణాళిక ముఖ్య అధికారి సంజయ్ రత్నకుమార్ తెలిపారు.

భవనం శిథిలం.. ప్రమాదభరితం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే

ప్రజలు, విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండే ప్రభుత్వ భవనాలు శిథిలావస్థకు చేరాయి. గోడలు బీటలు వారాయి. శ్లాబ్ పైపెచ్చులు ఊడుతున్నాయి. వర్షం వస్తే ఉరుస్తున్నాయి. సచివాలయ సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం వాటిల్లుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి వాటిపై కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించి, పునర్నిర్మాణానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తులు చేస్తున్నారు.

కార్యాలయంలోకి వాన నీరు..

ఎక్స్ఎల్ ప్లాంట్ సమీపం.. వాంబేకాలనీలోని 'జీ' బ్లాక్‌లో 267వ సచివాలయం ఉంది. ఈ భవనం నిర్మించి ఏళ్లు గడిచాయి. ఇప్పుడది శిథిలమైంది. చిన్నపాటి వర్షం కురిసినా.. శ్లాబ్ నుంచి నీళ్లు కారి గదుల్లో పడుతున్నాయి. పైపెచ్చులు ఊడి సిబ్బందిపై పడే అవకాశం ఉంది. ఓ మోస్తరు వాన పడినా.. గదిలో అడుగులోతు నీరు నిలుస్తోంది. సచివాలయ అధికారులు, సిబ్బంది... ఆ నీటిని మోటారు సాయంతో తోడుకోవాల్సిన పరిస్థితి. భవనం గోడలు, శ్లాబ్, కిటికీలు, తలుపులు ఎప్పుడు పడిపోతాయేనని భయభ్రాంతులకు గురవుతున్నారు. సచివాలయం శిథిలావస్థలో ఉండడంతో వినియోగదారులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వాంబేకాలనీలోని 267వ సచివాలయం

ఎప్పుడు కూలుతుందో..?

అజిత్‌సింగ్‌నగర్ డాబా కొట్లు సెంటర్‌లోని నవ జీవన బాల భవనం (అంగన్‌వాడీ ప్రీ స్కూల్) శిథిలావస్థకు చేరింది. గతంలో ఇందులో 502, 506, 513 అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహించేవారు. భవనం మరమ్మతులకు గురికావడంతో కేంద్రాలను ఖాళీ చేసి.. వివిధ ప్రాంతాల్లోని అద్దె భవనాల్లోకి తరలించారు. కానీ పాడైపోయిన భవనాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. కూటమి ప్రభుత్వం చొరవ చూపి గత నెలలో నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదనలు పెట్టారు. కానీ కార్పొరేషన్ పాలకవర్గం ఆ ప్రతిపాదనలను తిరస్కరించింది. భవన నిర్మాణ పనులు ముందుకు సాగకపోవడంతో స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు ఇబ్బంది పడుతున్నారు. పిల్లలు అద్దె భవనాల్లో.. ఇరుకు గదుల్లో చదువుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు స్పందించి.. భవనం పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పూర్తిగా పాడైపోయిన అంగన్‌వాడీ కేంద్రం

అధికారులపై చర్యలకు సీడీఎంఏ ఆదేశం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ పరిధిలో విధుల నిర్వహణలో పలు అక్రమాలకు పాల్పడటం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపడం, నిధుల దుర్వినియోగం కారణాలతో పలువురు ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు, ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటూ కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) కార్పొరేషన్ కమిషనర్‌ను ఎవరెవరిపై చర్యలు తీసుకోవాలో పేర్కొంది. ప్రధానంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీకృష్ణదేవరాయలు, సూపరింటెండెంట్ జనర్ సోమశేఖర్, జూనియర్ అసిస్టెంట్ ఎం.శ్యామ్ సుందర్ బాబు తదితరులపై అధికారులు ఇప్పటికే తీసుకున్న చర్యల నివేదికను తమకు పంపాలని సీడీఎంఏ కోరింది. వారిపై శాఖాపరమైన చర్యలతో పాటు, దుర్వినియోగం చేసిన సొమ్మును వసూలు చేయాలని కార్పొరేషన్ అధికారులను పలుమార్లు కోరినా, ప్రభుత్వ సూచనలను వారు పాటించడం లేదని పేర్కొంది. బాధ్యతల నిర్వహణలో వారు వైఫల్యం చెందారని తెలిపింది. ఇప్పటికైనా వారిపై తీసుకున్న చర్యల నివేదిక పంపాలని వెల్లడించింది.

భవానీ దీక్షా విరమణలకు పటిష్ఠ ఏర్పాట్లు

విజయవాడ వన్ టౌన్, న్యూస్‌టుడే: డిసెంబరులో భవానీ దీక్షా విరమణల కార్యక్రమానికి పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో వీకే శీనానాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ తెలిపారు. సోమవారం మల్లికార్జున మహా మండపంలోని ఈవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. డిసెంబరు 4న కలశజ్యోతి ఊరేగింపు కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదేశించారు. దీక్షా విరమణ సందర్భంగా ఆలయానికి వచ్చే భవానీ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇరుముడి పాయింట్‌లు, హోమగుండాలు ఏర్పాటు, అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదం అంశాలపై చర్చించారు. మల్లికార్జున మహా మండపం, అర్జున వీధి ప్రాంతాలను ఈవో, ఛైర్మన్‌లు పరిశీలించారు.

చర్చిస్తున్న ఆలయ ఈవో శీనానాయక్, ఛైర్మన్ రాధాకృష్ణ

ఘనంగా వన సమారాధన

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఎలాంటి అరమరికలు, తారతమ్యాలు, పేద.. ధనిక.. తేడాలు లేకుండా వన సమారాధనలు సమైక్యతకు చిహ్నాలుగా జరుగుతున్నాయని మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు అన్నారు. సోమవారం సూరంపల్లి అడ్డ రోడ్డులోని మామిడి తోటలో లబ్బీపేటకు చెందిన మాదిగదాసు సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సంఘీయుల కులదైవం ఆలయ నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. హరిదాసుల ప్రదర్శనలు తిలకించారు. సంక్రాంతి సమయంలో హరిదాసుల వాగ్దాటితో కూడిన ఈ కళ.. తెలుగు వారి సంస్కృతిని తెలియజేస్తుందన్నారు. సమారాధనలు బంధుత్వాన్ని కలుపుకొనేందుకు దోహదపడతాయన్నారు. కూచిపూడి, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, పాటలు, ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న సంఘీయులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సందడిగా మహిళల ఆటల పోటీలు

గంగరాజును సత్కరిస్తున్న విష్ణు తదితరులు

సమస్యలు వెంటనే పరిష్కరించండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు తిరిగి ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి కమిషనర్ డి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి, పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలపై ప్రజల నుంచి అందే వినతులను బాధ్యులైన ప్రతి అధికారి నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం, నిర్లక్ష్యం చూపొద్దని అన్నారు. భిన్నంగా వ్యవహరించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా సమస్యల పరిష్కార నివేదికను ప్రతి వారం తమకు సమర్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 14 వినతులు స్వీకరించారు. వాటిని సకాలంలో పరిష్కరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అధికారులు ఎ.రవీంద్రరావు, కె.అర్జునరావు, పి.సత్యకుమారి, జి.సృజన, శ్రీనివాసరెడ్డి, లత, ఎ.శ్రీధర్, మాల్యాద్రి, బి.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


వినతులు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్ చంద్రశేఖర్

29 నుంచి అధ్యాపకుల బ్యాడ్మింటన్ టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో భాగంగా స్థానిక పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ (పీబీఎస్) ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 29, 30 తేదీల్లో 50వ ఏపీ కాలేజ్ టీచర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వ విద్యాలయాలకు అనుబంధంగా ఉన్న కళాశాలల్లో పని చేస్తున్న బోధనా సిబ్బంది పాల్గొనాలని సూచించారు. ఆసక్తి గల అధ్యాపకులు 20లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ 99896 16969 నంబరులో సంప్రదించాలని కోరారు.

ఇక్కడ చదివితే కొలువు కొట్టేస్తారు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

నగరంలోని మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయం... పోటీ పరీక్షల నిరుపేద అభ్యర్థులకు ఒక దేవాలయం లాంటిది. ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి ఒక దిక్సూచిలా పని చేస్తోంది. వేలాది పుస్తకాలు అందుబాటులో ఉండడంతో చక్కగా సద్వినియోగం చేసుకుంటున్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల నేపథ్యంలో ఠాగూర్ గ్రంథాలయం ప్రత్యేకతలపై కథనం.

❖ 1955లో ప్రారంభించి..

ఈ గ్రంథాలయం.. 1955లో గాంధీనగర్‌లో ద్వితీయశ్రేణి గ్రంథాలయంగా ఉండేది. తర్వాత అప్‌గ్రేడ్ చేశారు. నగర ప్రముఖులు అనేక మంది దీని అభివృద్ధికి కృషి చేశారు. 1977లో బందరు రోడ్డులోని ప్రస్తుతం ఉన్న భవనాన్ని నిర్మించారు. 1980లో మొదటి అంతస్తు వేశారు. తొలుత ఠాగూర్ పరిశోధనా కేంద్రం, కాకాని పౌర గ్రంథాలయం అని పిలిచారు. కాలక్రమంలో పరిపాలనా సౌలభ్యం కోసం.. ఠాగూర్ స్మారక గ్రంథాలయంగా మార్పు చేశారు. ప్రస్తుతం పోటీ పరీక్షలకు సంబంధించి దాదాపు 60వేల పుస్తకాలు ఇక్కడ ఉన్నాయి.

❖ రెండేళ్లలో పురోగతి

గత రెండు సంవత్సరాలుగా ఇక్కడ చదువుకున్న అభ్యర్థులు దాదాపు 70 మంది వరకు ఉద్యోగాలు సాధించారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో 24 మంది, కానిస్టేబుళ్ల పరీక్షల్లో 25 మంది ఉద్యోగాలు పొందారు. ఎస్సైలు 2, రైల్వేలో అయిదుగురు, బ్యాంకుల్లో 2. ఇలా ప్రతి ప్రభుత్వ విభాగంలో ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారు. అంతర్జాల సౌకర్యం కల్పించడంతో అభ్యర్థులు సద్వినియోగించుకుని.. అన్ని విషయాల్లోనూ పట్టు సాధిస్తున్నారు.

ఠాగూర్ గ్రంథాలయం

❖ వినూత్న కార్యక్రమాల నిర్వహణ

గ్రంథాలయాలకు పిల్లలను, యువతను ఆకర్షించేందుకు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ప్రతి ఆదివారం 'చదవడం మాకిష్టం' నిర్వహిస్తున్నారు. వేసవిలో విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పఠనాసక్తిని పెంచేందుకు సభ్యత్వంపై దృష్టి పెట్టడంతో.. ఇప్పటి వరకు 9,200 మంది సభ్యులుగా చేరారు. పాఠకులతో పాఠకుల సంఘం ఏర్పాటు చేశారు. దాతల నుంచి వచ్చే విరాళాలతో గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయడంతోపాటు పుస్తకాలను కొనుగోలు చేసి అభ్యర్థులకు అందిస్తున్నారు. పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లడం వల్లే కొలువుల కార్ఖానాగా పేరు ప్రఖ్యాతులు సాధించింది.

అలంకరణలో నందీశ్వరుడు

గవర్నర్‌పేట కాశీవిశ్వేశ్వరుడు

కార్మికపురంలో అభిషేకం..

మల్లేశ్వరస్వామి

ముత్యాలంపాడులో..

శివోహం.. భజేహం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : కార్తిక మాసం సోమవారం త్రయోదశి సందర్భంగా గవర్నర్‌పేటలోని కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానం భక్తులతో కిటకిటలాడిపోయింది. ప్రదోషకాలంలో నందీశ్వరునికి అభిషేకం చేశారు. కాశీ విశ్వేశ్వరునికి సర్వాంగ సుందరంగా రంగు రంగుల పూలతో అలంకరించారు. చివరి సోమవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు.

కార్మికపురం (సీతారాంపురం) : స్థానిక 25వ డివిజన్ కార్మికపురంలోని దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వార్లను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. స్వామికి ఎంతో ప్రీతిపాత్రమైన ఏకాదశి రుద్రాభిషేకం, అన్నాభిషేకం చేశారు. అనంతరం విశేషాలంకరణ చేశారు.

సత్యనారాయణపురం(గాంధీనగర్): కార్తిక మాసం సోమవారం నేపథ్యంలో సత్యనారాయణపురం, ముత్యాలంపాడులోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం వరకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

రైల్వే సీఐ హత్యపై దర్యాప్తు చేయాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే : ఇటీవల తిరుపతిలో మృతి చెందిన బీసీ వర్గానికి చెందిన రైల్వే సీఐ కె.సతీష్‌కుమార్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మర (శాలివాహన) సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య ప్రభుతానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మృతిపై ఎన్నో అనుమానాలు ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని కోరారు. తితిదే పరకామణి విషయంలో నిజాయతీ గల అధికారిగా సతీష్‌కుమార్ పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. ఆయన మృతి బాధాకరమని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ప్రభుత్వ పరంగానూ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా ముత్యాలంపాడు సెక్షన్ పరిధిలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 10 వరకు పలు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు ఓ ప్రకటనలో తెలిపారు. జీఎస్ రాజు రోడ్డు, ఓరుగువారి వీధి, దాట్ల బ్రహ్మరాజు వీధి, దేవాలయం, సుబ్బరాజు వీధి, బెజ్జం వారి వీధి, శివాలయం వీధి, గొట్టుముక్కల పాఠశాల, పశుసంవర్ధక శాఖ కార్యాలయం ప్రాంతాల్లో సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

జీఎస్టీపై వ్యాస రచన పోటీలు

సత్యనారాయణపురం(గాంధీనగర్): గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక చిత్తరంజన్ గ్రంథాలయంలో విద్యార్థులకు జీఎస్టీపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ.. జీఎస్టీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రణీత, మానస, ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

గొలుసు చోరీపై ఫిర్యాదు

మధురానగర్, న్యూస్‌టుడే : కార్తిక సోమవారం నేపథ్యంలో గుడికి బయలుదేరిన ఓ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును ఇద్దరు యువకులు లాక్కుని పరారైన ఘటన మధురానగర్‌లో సోమవారం చోటుచేసుకుంది. మధురానగర్‌కు చెందిన సి.హెచ్.లక్ష్మి (40) సోమవారం ఉదయం 4 గంటలకు పప్పులమిల్లు సమీపంలోని శివాలయానికి పూజకు బయలుదేరారు. ఆ సమయంలో ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు.. ఆమె మెడలోని గొలుసుకుని లాక్కుని పరారయ్యారు. 60 గ్రాముల గల బంగారు గొలుసు చోరీకి గురైనట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. గుణదల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెనాలి పోలీసులపై చర్యలకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశం

చుట్టుగుంట, న్యూస్‌టుడే : మానవ హక్కులు ఉల్లంఘన చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన తెనాలి పోలీసులపై చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) గుంటూరు ఎస్పీని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సమాఖ్య ఛైర్మన్ తమ్మిశెట్టి చక్రవర్తి తెలిపారు. విజయవాడ చుట్టుగుంటలోని రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని.. ఏం చేసినా చెల్లుతుందని, ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తూ బహిరంగంగా నిందితులను కాళ్లతో తొక్కుతూ, అరికాళ్లపై పాశవికంగా లాఠీలతో కొట్టిన తెనాలి పోలీసులపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ మేరకు విచారణ చేసిన జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించి నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోవాలని గుంటూరు ఎస్పీని ఆదేశిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశాల మేరకు ఎస్పీ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థులతో విజయ ప్రతాప్‌రెడ్డి

మధ్యాహ్న భోజనంపై ఆరా

అజిత్‌సింగ్‌నగర్: స్థానిక ఎం.కె.బేగ్ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలను సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ చిట్టా విజయ ప్రతాప్‌రెడ్డి సందర్శించారు. వంట సరకుల నిల్వలు పరిశీలించారు. బియ్యం, గుడ్లు, రాగిపిండి, బెల్లం తదితరాల నాణ్యత పరిశీలించారు. విద్యార్థులతో మమేకమయ్యారు. సమయానికి భోజనం అందుతుందా? నాణ్యత ఎలా ఉంది? రుచిగా ఉంటోందా? అని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఇతర సదుపాయాల గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నగరంలో విద్యార్థులతో కలిసి భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు, మండల విద్యాశాఖాధికారి బాణావత్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు మైనం హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన దొన్నేపూడి నాగేంద్రబాబు దంపతులు విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు 1,01,116 రూపాయల చెక్కును సోమవారం ఆలయ ఈవో బాపిరెడ్డికి అందజేశారు. వీరికి ఆలయం తరఫున స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో మోహన్ పాల్గొన్నారు.

ఈవో బాపిరెడ్డికి చెక్కు అందజేస్తున్న భక్తులు

గ్రంథాలయ అభివృద్ధికి కృషి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతో మంది మహానుభావులు కృషి చేశారని తరుణ్ కాకాని పేర్కొన్నారు. తమ తాత.. కాకాని వెంకటరత్నం ప్రస్తుతం ఠాగూర్ గ్రంథాలయం ఉన్న స్థలం కోసం విశేష కృషి చేశారని గుర్తు చేశారు. వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఠాగూర్ గ్రంథాలయంలో 'గ్రంథాలయ ఉద్యమకారులు' అంశంపై ప్రసంగించారు. వెంకటరత్నం మనవడిగా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధ్యాపకులు ఆర్.శివరామకృష్ణ.. అయ్యంకి వెంకటరమణయ్య గురించి మాట్లాడారు. చంద్రపాల వ్యాసాలకు ఆకర్షితులై ప్రజారంగంలోకి వచ్చిన వెంకట రమణయ్య.. 1922లో విజయవాడలో రామ్మోహన గ్రంథాలయం ప్రారంభించారని తెలిపారు. భారత పౌర గ్రంథాలయ సంఘం ఏర్పాటు చేశారని, ఆయన సేవలకు గుర్తుకు ఆ రోజును నేషనల్ లైబ్రరీ డేగా గుర్తించినట్లు వివరించారు. 1968 నుంచి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుమ్మా సాంబశివరావు అధ్యక్షత వహించారు. గ్రంథాలయ ఉద్యమ సారథులు ఎస్.ఆర్.రంగనాథన్, వావిలాల గోపాలకృష్ణయ్య తదితరుల గురించి వక్తలు ప్రసంగించారు. కె.రమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.

ప్రసంగిస్తున్న తరుణ్. వేదికపై మల్లిక, కేశవరావు తదితరులు

చిత్ర సహితంగా వందేమాతరం

పాయకాపురం, న్యూస్‌టుడే : వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన అద్భుతంగా ఉందని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వందేమాతర గేయాన్ని చిత్ర రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. భారతజాతి స్వాతంత్ర్య నినాదమైన వందేమాతరం సారాంశాన్ని.. యువతకు సులభంగా అర్థమయ్యేలా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. పాటలోని భావం.. మన సంస్కృతిని ప్రతిబింబిస్తుందని, నిత్యస్ఫూర్తిగా నిలుస్తుందని వివరించారు. సృజనాత్మకతతో చిత్రాలను రూపొందించిన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి యు.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బొమ్మలు పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

(c) eenadu

తరిగిపోతోంది.. తరలిపోతోంది!

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడు మండలంలో కంకర అక్రమరవాణా యథేచ్ఛగా సాగుతోంది. అధికారులు దృష్టి సారించక పోవడంతో రెవెన్యూ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ల పక్కనుంచే దర్జాగా తరలించుకుపోతున్నారు. కింతాడ, గుల్లిపల్లి, ఆర్లి, దాలివలస తదితర గ్రామాల్లోని కొండవాలు ప్రాంతాల్లో ఈ కార్యకలాపాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి. దీనికి తోడు మట్టి లోడ్ చేసుకొని వెనక తొట్టి సరిగా మూయకపోవడంతో రోడ్డుపై పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని తహసీల్దారు భుజంగరావు వద్ద ప్రస్తావించగా ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఏదైనా ఫిర్యాదు అందగానే సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటామన్నారు.

కె.కోటపాడు సమీపంలో కొండపై తవ్విన ప్రాంతం

తైక్వాండోలో పతకాల పంట

చోడవరం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో చోడవరానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలను కొల్లగొట్టారు. ఈ నెల 15, 16 తేదీల్లో కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, క్యాడెట్, సీనియర్ క్యొరుగి, ప్యూమ్‌సే తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో విశేషంగా రాణించారు. ఇందులో ఆర్. రిషితాంజలి రెండు స్వర్ణాలు, రజతం, కొనా మేఘన స్వర్ణం, కాంస్యం, సీహెచ్. చరణ్‌తేజ, మైత్రి సుదిప్యపాల్ కాంస్య పతకం సాధించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో 25 మంది విద్యార్థులు పతకాలు పొందారు. పతకాలు సాధించిన కోచ్‌లు భగత్, కొల్లిపర ప్రదీప్‌కుమార్, గండి శేఖర్, ప్రసన్న మణికుమారి, చంద్రశేఖర్, పల్లం మురళీకృష్ణ అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

ఆశలు పెంచిన ఆయిల్‌పామ్

రోలుగుంట, న్యూస్‌టుడే

ఆయిల్‌పామ్ రైతులు ఇప్పుడిప్పుడే ఆర్థికంగా గాడిన పడుతున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆర్థికంగా చితికిపోయిన కర్షకులు నెమ్మదిగా కోలుకుంటున్నారు. సాగుదారులకు చెల్లించాల్సిన బకాయిలను కూటమి సర్కారు దశలవారీగా చెల్లింపులు చేస్తుండటంతో గాడిన పడుతున్నారు. దీనికి తోడు ధర కూడా ఆశాజనకంగా పెరుగుతుండటంతో సాగుపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఉమ్మడి జిల్లాకు సంబంధించి సుమారు 2 వేల హెక్టార్ల వరకు ఆయిల్‌పామ్ సాగవుతోంది. దీనిని మరింత పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 2026 మార్చి ఆఖరులోగా ఒక్క అనకాపల్లి జిల్లాలోనే విస్తీర్ణం సుమారు 1900 హెక్టార్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నీటి సదుపాయం లేకపోవడంతో ఈ లక్ష్య సాధన అవరోధాలు ఎదురవుతున్నాయి.

✦ జిల్లాలోని అనకాపల్లి, ఎలమంచిలి, దేవరాపల్లి, కోటవురట్ల, నర్సీపట్నం, రావికమతం, రోలుగుంట, గొలుగొండ తదితర మండలాల్లో ఆయిల్‌పామ్ సాగు 40 శాతం పెరిగింది. గత వైకాపా పాలకులు రైతులకు బకాయిలు చెల్లించలేదు. కేంద్రంలోని ఎన్డీఏ సర్కారు విదేశాల నుంచి నూనె దిగుమతులను తగ్గించాలనే ఉద్దేశంతో దేశీయంగా సాగు పెంచాలని నిర్ణయించింది.. ఈ దిశగా ఆయిల్‌పామ్ రైతులను ప్రోత్సహించాలని దశలవారీగా బకాయిలు చెల్లిస్తోంది. ఇప్పటివరకు సుమారు రూ. 4 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేసింది. మిగతా బకాయిలను ఈ నెలాఖరులోగా చెల్లించేందుకు సన్నాహాలు చేస్తోంది. ధర కూడా గతంకంటే రూ. 300 పెరిగింది. ప్రస్తుతం టన్ను రూ. 19,665 వరకూ పలుకుతోంది. భవిష్యత్తులో ధర మరింత పెరిగే అవకాశాలున్నాయని వ్యాపారులు, రైతులు అంచనా వేస్తున్నారు.

అడ్డగోలు నిర్వహణ.. అంతా తానాతందాన!

ఈనాడు డిజిటల్, అనకాపల్లి – న్యూస్‌టుడే, దేవరాపల్లి

జిల్లాలోని అనధికారిక చేపల చెరువుల నిర్వాహకులపై అధికారులు కొరడా ఝుళిపించడం లేదు. చెరువుల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలన్నింటినీ గంగలో కలిపేశారు. ఎలాంటి అనుమతుల్లేకుండానే వ్యవసాయ భూములను చదును చేసి, సాగునీటి కాలువలు, చెరువుల నుంచి గుట్టుగా నీటిని తరలిస్తున్నారు. కుళ్లిన మాంసం, కోళ్ల వ్యర్థాలను చేపలకు ఆహారంగా వేస్తూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. దీనిపై జిల్లా అధికారులతో పాటు ఎమ్మెల్యే ఆదేశించినా ఎలాంటి మార్పు లేదు.

మాడుగుల నియోజకవర్గంలోని దేవరాపల్లి, చీడికాడ మండలాల్లో అక్రమ చెరువుల దందా యథేచ్ఛగా సాగుతోంది. ఒక్క దేవరాపల్లి మండలంలోనే 180 వరకు ఉన్నాయి. ఉభయ గోదావరి జిల్లాల నుంచి వచ్చిన వ్యాపారులు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. భూములు లీజుకు ఇవ్వడానికి రైతులు ఒప్పుకోకుంటే స్థానిక నేతలతో కలిసి బెదిరించి మరీ బలవంతంగా లీజుకు తీసుకుంటున్నారు.

దేవరాపల్లిలో కొన్నాళ్ల క్రితం మత్స్యశాఖ ఏడీ చెరువులను పరిశీలించారు. అధికారులతో కలిసి రొయ్యల చెరువులను తనిఖీ చేసి దగ్గరుండి నోటీసులు ఇప్పించారు. కానీ.. ఇప్పటివరకు ఎలాంటి స్పందనా రాలేదు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కూడా అనధికార రొయ్యలు, కోళ్ల వ్యర్థాలతో చేపలు పెంచుతున్న చెరువులను సీజ్ చేయాలంటూ స్థానిక అధికారులను ఆదేశించారు. వాటి విద్యుత్తు కనెక్షన్లను రద్దు చేయాలని స్పష్టం చేశారు. కానీ అధికారులు ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క చెరువుపైనా చర్యలు తీసుకోలేదు.

అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన చేపల చెరువు

అనుమతులు తప్పనిసరి.. జిల్లాలో చేపల చెరువులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నాం. సాధారణ రకం చేపలే పెంచుతున్నారు. కోళ్ల వ్యర్థాలు వినియోగిస్తున్నట్లు మా దృష్టికి రాలేదు. చేపల చెరువులు అనుమతులు తప్పనిసరి. దేవరాపల్లిలో అనధికారిక చెరువులను గుర్తించి నోటీసులు ఇచ్చాం. గడువులోగా స్పందించకుంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. – విజయ, ఏడీ, మత్స్యశాఖ, అనకాపల్లి

జిల్లాలో మొత్తం చేపల చెరువులు 231

అనుమతులున్న చెరువులు 76

అక్రమంగా నిర్వహిస్తున్నవి 155

● చేపల చెరువులకు విద్యుత్తు టారిఫ్ ప్రత్యేకంగా ఉంటుంది. ఆ కనెక్షన్ తీసుకోకుండా వ్యవసాయ విద్యుత్తు వ్యాపార అవసరాల కోసం ఉపయోగిస్తూ మోసం చేస్తున్నారు.

■ ముకిడిపల్లిలోని చెరువులో చేపలు పెంచడం నిషేధం. స్థానిక నేతల అండదండలతో వేలం వేసి మరీ పెంచుతున్నారు. ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో ఆ చెరువు పూర్తిగా నిండిపోయింది. కానీ అందులో చేపలు కొట్టుకుపోతాయని మదుము తీయలేదు. గట్టుకు గండిపడితే వందల ఎకరాల పంట నాశనమవుతుందని జలవనరుల శాఖ అధికారులు చెప్పినా వినలేదు. దీంతో రైతులు ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ గడిపారు.

■ దేవరాపల్లిలోని పలు చెరువుల్లో పంకజం రకానికి చెందిన చేపలు పెంచుతున్నారు. ఇవి కళేబరాలు, కోళ్ల వ్యర్థాలను తింటాయి. దీంతో విశాఖ, అనకాపల్లి జిల్లా కేంద్రాల నుంచి కోళ్ల వ్యర్థాలను వారాంతాల్లో భారీగా సేకరించి చేపలకు ఆహారంగా వినియోగిస్తున్నారు. ఈ వ్యర్థాల సేకరణకు రెండు జిల్లాల్లో పెద్ద సిండికేటే ఉంది.

● పెదనందిపల్లి చెరువు నిర్వహణపై గతంలో ఓ నేత ఫిర్యాదు చేసినా.. అధికారులు కనీసం పట్టించుకోలేదు.

బురదమాంబ జాతరకు వెళ్లొద్దామా..

రాంబిల్లి, న్యూస్‌టుడే

దిమిలిలో పండగ నేడు

గ్రామ దేవతల ఉత్సవాలంటే ఊరంతా పండగ వాతావరణం నెలకొంటుంది. ఇంటిల్లిపాదీ అందరూ కొత్త దుస్తులు వేసుకుంటారు. రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో బురదమాంబ అమ్మవారి జాతర ఇందుకు భిన్నంగా జరుగుతుంది. చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా అందరిపై బురద చల్లడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది.

★ జాతరలో భాగంగా మంగళవారం వేకువజామున 4 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. పిల్లలు, యువకులు, పెద్దలు వేప కొమ్మలను బురదలో ముంచి నృత్యాలు చేసుకుంటూ ఎదురుపడిన వారిపై చల్లుకుంటూ వెళ్తారు. ఇందుకోసం పది డ్రమ్ముల్లో బురద సిద్ధం చేశారు. అయ్యప్ప, భవాని స్వాములు, మహిళలకు మినహాయింపు ఇస్తారు. వీధుల్లో తిరుగుతూ కనిపించిన వారందరిపై బురద చల్లుతూ ఆలయానికి వెళ్లి పూజలు చేయడంతో జాతర ముగుస్తుంది.

కేజీబీవీల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: దూర ప్రాంతాల నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు వసతి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే జడ్పీ ఉన్నత పాఠశాలల్లో నిర్మించి నిరుపయోగంగా ఉన్న వసతి గృహాలను టైప్-4 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలుగా మార్చింది. జిల్లా వ్యాప్తంగా ఆరు ఉన్నత పాఠశాలల్లో టైప్-4 కేజీబీవీల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు అర్హులు. ఒక్కో కేజీబీవీలో వంద సీట్లున్నాయని సమగ్ర శిక్షా ఏపీడీ జయప్రకాష్ చెప్పారు.

● భక్తవ'శంకరం'

అనకాపల్లి చినరాజుపేటలోని శ్రీ చౌడేశ్వరి సాంబశివ ఆలయం వద్ద కార్తిక మాసం నాలుగో సోమవారం సందర్భంగా నిర్వహించిన జాతరలో భాగంగా శూలాలు ధరించిన భక్తుడు

● అయ్యప్పా శరణం

అచ్యుతాపురం మండలం రామన్నపాలెంలో అయ్యప్ప అంబలం పూజకు స్వామి విగ్రహాన్ని తీసుకొస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

ఆరు వరసల రహదారి విస్తరణకు సర్వే

ఎలమంచిలి, న్యూస్‌టుడే: అనకాపల్లి రాజమహేంద్రవరం మధ్య ఆరు వరసల జాతీయ రహదారి విస్తరణ పనులకు అధికారులు సర్వే ప్రారంభించారు. ఎలమంచిలి నక్కపల్లి మధ్య పలుప్రాంతాల్లో సోమవారం ఈ సర్వే చేపట్టారు. రోజుకి ఎన్ని వాహనాలు వెళ్తున్నాయి, ఎంత బరువున్న వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి అన్న వివరాలు సేకరిస్తున్నారు. ఈ నివేదిక ఆధారంగా నిర్మాణం పనులు చేపడతారని సమాచారం. ప్రత్యేక పరికరాలతో ఈ సర్వే చేస్తున్నారు. సుమారు 90 కిలోమీటర్లకు పైబడి రోడ్డు నిర్మాణానికి రూ. 3800 కోట్లు మంజూరయ్యాయి. గ్రామాలు ఉన్న చోట పైవంతెనలు నిర్మించడానికి సర్వే చేస్తున్నారు.

దారిలోనే సంత... జరపండయ్యా కొంత!

దేవరాపల్లి మేజర్ పంచాయతీ రూ. లక్షల్లో ఆదాయం తెచ్చే హోల్‌సేల్ కూరగాయల సంత జనంతో కిటకిటలాడుతూ ఉంటుంది. దేవరాపల్లి, వేపాడ, అనంతగిరి తదితర మండలాల్లో పండిన కూరగాయలను రైతులు తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. వారంలో సోమవారం మినహా మిగతా ఆరురోజులు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల రూ. లక్షల్లో వ్యాపారం జరుగుతుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆనుకుని ప్రధాన రహదారి మీదే ఈ సంత జరుగుతుండటంతో రద్దీగా ఉంటుంది. దీంతో ఆనందపురం మీదుగా వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సమయానికి విద్యార్థులు, ఉద్యోగులు గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నారు. రోడ్డు మీద జరిగే సంతను శివాలయం పక్కన ఖాళీగా ఉన్న సిమెంటురోడ్డు పక్కకు కాస్త వెనక్కి జరిపితే ఇబ్బందులు తప్పే అవకాశముందని స్థానికులు చెబుతున్నారు.
– దేవరాపల్లి, న్యూస్‌టుడే

ప్రధాన రహదారిపై సంత కారణంగా వెళ్లే మార్గం లేక నిలిచిన వాహనాలు

సివిల్స్‌లో ఉచిత శిక్షణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్‌కు సంబంధించి బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ సంక్షేమ సాధికారికత జిల్లా అధికారిణి శ్రీదేవి సోమవారం తెలిపారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రెండు ఫొటోలు, విద్య, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, పాన్ కార్డు నకళ్లతో ఈ నెల 25 లోగా అనకాపల్లి బీసీ సంక్షేమ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. వివరాలకు 98858 45743, 94949 78777 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. డిసెంబరు 5న అభ్యర్థులకు ఎంపిక పరీక్ష ఉంటుందన్నారు. ఎంపికైన వారికి విజయవాడలోని ఏపీ స్టడీ సర్కిల్, బీసీ భవన్‌లో శిక్షణ కొనసాగుతుందన్నారు.

ఎలమంచిలిలో జాబ్ మేళా 19న

ఎలమంచిలి, న్యూస్‌టుడే: జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈ నెల 19న ఎలమంచిలిలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి గోవిందరావు తెలిపారు. స్థానిక సూర్య ఐటీఐలో ఏర్పాటయ్యే ఈ మేళాకు ఎలక్ట్రీషియన్ ట్రేడ్ పూర్తి చేసి రెండేళ్ల అనుభవం ఉన్నవారు హాజరుకావచ్చన్నారు.

మత్స్యకారులు ఎందరు?

గ్రామాల్లో చురుగ్గా సర్వే

పాయకరావుపేట, న్యూస్‌టుడే

ఉమ్మడి విశాఖ జిల్లాలో 132 కి.మీ. తీరప్రాంతం ఉంది. 70కి పైగా మత్స్యకార గ్రామాలున్నాయి. చేపల వేటే జీవనాధారం. మత్స్యకారుల స్థితిగతులను తెలుసుకునేందుకు కేంద్రప్రభుత్వం జనగణనకు శ్రీకారం చుట్టింది. మత్స్యకారుల సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేసేలా సర్వే జరుగుతోంది. మెరైన్ ఫిషరీస్ సెన్సెస్-2025 పేరుతో చేపట్టిన ఈ సర్వేలో పాయకరావుపేట మండలం పాల్మన్‌పేట నుంచి భీమునిపట్నం వరకు ఉన్న గ్రామాల్లో వివరాల సేకరణ కొనసాగుతోంది.

పడవను ఒడ్డుకు తెస్తూ

ఐదేళ్లకోసారి..

కేంద్ర మత్స్యశాఖ ఐదేళ్లకోసారి మత్స్యకారుల వివరాలు సేకరిస్తోంది. సర్వే ఆధారంగా వారి జీవన స్థితిగతులను తెలుసుకుంటోంది. ఎంతమంది వేట కొనసాగిస్తున్నారు. ఇతర వృత్తుల్లో ఎందరున్నారనే వివరాలను నమోదు చేస్తున్నారు. ఎంతమందికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి, చదువుకున్న వారెందరు, నిరక్షరాస్యులు ఎందరున్నారనే వివరాలు తీసుకుంటున్నారు. రోజుకు ఎంత ఆదాయం వస్తుంది, ఖర్చు, బోట్ల వివరాలు నమోదు చేస్తున్నారు. డిసెంబరు 30తో ఈ సర్వే ముగియనుంది.

సర్వే.. ఈ నెల 3న ప్రారంభమైంది. సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ), ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు. సర్వే పక్కాగా, పారదర్శకంగా సాగుతోంది. మత్స్యకార గ్రామాలపై అవగాహన ఉన్న స్థానిక యువతనే సర్వేకు వినియోగిస్తున్నారు. ఇంటరు ఉత్తీర్ణులైన యువతీ, యువకులకు బాధ్యతలు అప్పగించారు. ఒక్కొక్కరు 500 ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించాలి. ఒక్కో కుటుంబం వివరాలు సేకరించినందుకు రూ. 50 చొప్పున చెల్లిస్తారు.

ఆ శ్రద్ధ ఇక్కడేదీ?

ఆస్తుల సంరక్షణపై దృష్టిపెట్టని జీవీఎంసీ

అనకాపల్లి, న్యూస్‌టుడే

జిల్లా కేంద్రం అనకాపల్లిలో జీవీఎంసీకి చెందిన పలు విలువైన స్థలాలు, దుకాణాలు చాలాకాలంగా ఖాళీగా ఉన్నాయి. వీటిలో కొన్ని ఆక్రమణలకు గురికాగా మరికొన్ని శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. పొరుగున ఉన్న కాకినాడ జిల్లా కేంద్రంలో అక్కడి నగరపాలక సంస్థ ఆస్తులను రక్షించడంతో పాటు ఆదాయం పొందడానికి ఉన్న అవకాశాలపై దృష్టిపెట్టింది. నిరుపయోగంగా ఉన్న స్థలాలు, భవనాలు, దుకాణాలను నిర్మించు, నిర్వహించు, బదలాయించు (బీఓటీ) పద్ధతిలో ఆసక్తి ఉన్న కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలకు అప్పగిస్తున్నారు. దీని వల్ల వనరులు కాపాడుకోగలగడంతోపాటు వాటిద్వారా ఆదాయమూ వస్తోంది.

నిరుపయోగంగా వేల్పుల వీధిలోని వాణిజ్య సముదాయం

అనకాపల్లి ప్రముఖ వాణిజ్య కేంద్రం. ఇక్కడ అన్ని రకాల వ్యాపారులు జోరుగా సాగుతున్నాయి. అనేక మంది కన్వెన్షన్ హాళ్లు, హోటళ్లు, రిక్రియేషన్ కేంద్రాలు, నెట్ క్రికెట్ వంటివి ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా బాగానే ఆదాయం పొందుతున్నారు. జీవీఎంసీ అనకాపల్లి జోన్ అధికారులు మాత్రం పట్టణంలో కొత్తగా ఆదాయ మార్గాల పెంపుపై దృష్టి పెట్టలేదు.

ఉడ్‌పేటలో శిథిలమవుతున్న దుకాణాలు

జీవీఎంసీ వాణిజ్య సముదాయాలు 14

మొత్తం దుకాణాలు 159

అద్దెకు ఇచ్చినవి 90

ఖాళీగా ఉన్నవి: 59

శిథిలమైనవి 10

వస్తున్న ఆదాయం రూ. 1.3 కోట్లు

✦ చిననాలుగురోడ్ల కూడలి, ప్రధాన రహదారిలో మూడు వాణిజ్య సముదాయాలు, గవరపాలెం ఉన్నత పాఠశాల, రాజీవ్‌గాంధీ స్టేడియం, సతకంపట్టు, వేల్పులవీధి మహిళా ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న సముదాయాల్లో చాలా దుకాణాలు ఖాళీగా ఉన్నాయి.

ఖాళీ స్థలాల ఆచూకీ ఎక్కడ? ... జీవీఎంసీకి ఎక్కడ ఖాళీ స్థలాలు ఉన్నాయో కూడా తెలియని పరిస్థితి. గుండాల కూడలి, నిదానందొడ్డి, గవరపాలెం ప్రాంతాలలో ఇప్పటికే కొన్ని స్థలాలను ఆక్రమించుకున్నారు. గవరపాలెంలో ఎకరా విస్తీర్ణంలో చెరువు ఉండేది. దీన్ని పూర్తిగా కప్పేశారు. గవరపాలెం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో 20 సెంట్ల స్థలం ఉంది. ఇక్కడ కొందరు షెడ్లు వేశారు. ప్రధాన కార్యాలయాన్ని ఆనుకొని దాదాపు ఎకరా భూమి ఉంది. ప్రస్తుతం ఉన్న కార్యాలయం ఆవరణలో బీఓటీ విధానంలో భారీ వాణిజ్య సముదాయం నిర్మించడానికి గతంలోనే నిర్ణయించారు. వివిధ కారణాల వల్ల ఈ నిర్ణయం అమలు కాలేదు.

★ అనకాపల్లిలో జీవీఎంసీకి చెందిన ఖాళీ స్థలాల పరిరక్షణకు, దుకాణాలను పూర్తిస్థాయిలో అద్దెలకు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ చక్రవర్తి చెప్పారు.

ఖాళీ, శిథిల దుకాణాలను పూర్తిగా వినియోగంలో తెస్తే వచ్చే ఆదాయం : సుమారు రూ. 80 లక్షలు

హాయ్.. మన ధాన్యం అమ్మేద్దాం!

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకునేలా కూటమి సర్కార్ రైతన్నలకు అండగా నిలిచింది. జిల్లావ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో సమయానికి వర్షాలు కురవడంతో పంట చేతికందే వచ్చే దశలో ఉంది. రైతులు కోతలకు సిద్ధమవుతున్నారు. గతంలో రైతులు పండించిన పంటలను ఎక్కడ అమ్ముకోవాలో, ఎక్కడికి తీసుకువెళ్లాలో అర్థంకాని పరిస్థితి నెలకొనేది. ఈ ఇబ్బందుల నుంచి రైతులను గట్టెక్కించేలా రైతులు సాంకేతికతను అందిపుచ్చుకునేలా వాట్సాప్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

పొలాల వద్ద రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

జిల్లాలో వరి సాగు : 3.5 లక్షల ఎకరాలు

దిగుబడి అంచనా : 3.41 టన్నులు

గతేడాది కొన్నది : 27 వేల మెట్రిక్ టన్నులు

ఈ ఏడాది లక్ష్యం : 35 వేల మెట్రిక్ టన్నులు

ధాన్యం సేకరణ కేంద్రాలు : 65

వాట్సాప్ ద్వారా కొనుగోళ్లకు ఏర్పాట్లు

ప్రభుత్వం ఏర్పాటు చేసే కేంద్రాల్లో ధాన్యం విక్రయించదలచిన రైతుల కోసం ఇటీవల వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. హాయ్ అని పెట్టగానే పౌరసరఫరాల అధికారులు స్పందిస్తారు. రైతు వద్ద ఎన్ని బస్తాలు ఉన్నాయి, పంట రకం, ఎప్పటికి సిద్ధం అవుతాయి మొదలైన సమాచారాన్ని చరవాణిలో వాట్సాప్ నంబరుకు పంపిస్తే.. ఏ కేంద్రంలో ఏరోజు ఏ సమయానికి ఏ రకం ధాన్యం, ఎన్ని బస్తాలు అమ్ముతారో తదితర వివరాలతో స్లాట్ బుక్ అవుతుంది. ఈ విధానం వల్ల రైతులు పంట ఎక్కడ అమ్ముకోవాలి, ఏ మిల్లుకు తరలించాలి అన్న ఆందోళన తొలగిపోతుంది. సమయం ఆదా అవడంతోపాటు రైతులు ఇబ్బందులు తీరుతాయి.

✦ డిసెంబరు మొదటి వారం నుంచి రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు చేపడతామని జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ జయంతి పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లపై ఇప్పటి నుంచే రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

73373 59375: రైతులు వాట్సాప్‌లో సంప్రదించాల్సిన నంబరు

కారు రూపంలో కబళించిన మృత్యువు

స్కూటీ, నడిచివెళ్తున్న మహిళపైకి దూసుకెళ్లిన వాహనం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై సోమవారం రాత్రి ఓ కారు బీభత్సం సృష్టించింది. ఓ స్కూటీతోపాటు, నడిచివెళ్తున్న మహిళపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మునగపాక మండల వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేస్తున్న ఎం.ఎల్.వి.లక్ష్మి జాతీయరహదారి కర్రివారి కూడలి వద్ద రహదారి పక్కగా స్కూటీపై వెళ్తున్నారు. ఈమెకు ముందు మునగపాక మండలం నారాయుడుపేటకు చెందిన కైతా పైడమ్మ (42) నడిచి వెళ్తున్నారు. ఇదే సమయంలో జాతీయ రహదారిపై తుని నుంచి కాకినాడ వెళ్తున్న కారు అదుపు తప్పి స్కూటీపై వెళ్తున్న లక్ష్మిని ఢీకొట్టింది. అక్కడితో ఆగకుండా నడిచివెళ్తున్న కైతా పైడమ్మను ఢీకొట్టింది. దీంతో ఈమె తుళ్లి ఎదురుగా ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొనడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతిచెందింది. స్కూటీపై వెళ్తున్న లక్ష్మి తలకు శిరస్త్రాణం ఉండడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. కాలు విరగడంతో అనకాపల్లిలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. డ్రైవర్‌ను ట్రాఫిక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ తెలిపారు.

ప్రమాదానికి కారణమైన కారు

కుట్టిందంతా బంగారమే!

'దయాల్బాగ్'లో మహిళలకు ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: కాలం మారుతోంది.. వృత్తి, ఉద్యోగాల తీరుతెన్నులు మారుతున్నాయి.. అన్నింట్లోనూ సాంకేతికత వినియోగం పెరిగింది. మహిళలకు ఇచ్చే కుట్టు శిక్షణలోనూ ఇది కనిపిస్తోంది. విశాలాక్షినగర్ దయాల్బాగ్ విద్యాకేంద్రంలో కంప్యూటర్ ద్వారా మహిళలకు ఫ్యాషన్ డిజైన్‌లో తర్ఫీదు ఇస్తున్నారు. అంతేకాదు సొంతంగా యూనిట్లు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందేలా తోడ్పాటు ఇస్తున్నారు. వివిధ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని ఉద్యోగాలు ఇప్పిస్తున్నారు. వారు తయారు చేసిన వస్త్రాలతో ప్రదర్శనలు ఏర్పాటు చేసి ఆర్థికంగా దన్నుగా నిలుస్తున్నామని కోర్సుల సమన్వయకర్త దక్షిణామూర్తి చెప్పారు.

కోర్సులు ఇలా: **టెక్స్‌టైల్ డిజైనింగ్ అండ్ ప్రింటింగ్:** ప్రస్తుత ఫ్యాషన్ ఆధారితంగా తయారు చేయడం నేర్పిస్తారు. వస్త్రాలపై ఆకృతులు, బొమ్మలు ముద్రించడంలో మెలకువలు మొదలగునవి నేర్పిస్తారు.

టై అండ్ డై ఎంచుకున్న వస్త్రాలకు రంగులు అద్దడంలో నైపుణ్యాలు పెంపొందిస్తారు. రంగులు తయారు చేయడం, వాటిని వస్త్రానికి పట్టించడం, ఆరబెట్టడం ప్రయోగాత్మకంగా నేర్పిస్తారు.



డ్రెస్ డిజైనింగ్ టైలరింగ్ పిల్లల దుస్తులు, కుర్తీలు, పైజమాలు, బ్లౌజులు కుట్టడం నేర్పిస్తారు. మిషన్ కుట్టు, చేతికుట్టు, అలంకరణ కుట్టులో మెలకువలు అందిస్తారు. ఎంబ్రాయిడరీ, గుండీల ఎంపిక, కుట్టు అమరికపై అవగాహన కల్పిస్తారు.

డ్రెస్ డిజైనింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలు

★ కోర్సుల కాల వ్యవధి: ఏడాది ★ ఉపాధి పొందుతున్న వారు : 75 శాతం

అవినీతి చేయని నాయకులు చాలా తక్కువ: సభాపతి

పెందుర్తి, న్యూస్‌టుడే: నేటి రాజకీయాల్లో అవినీతి చేయని వారు చాలా తక్కువ మంది ఉన్నారని.. మేయర్‌కు ఆ మరక అంటలేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. సోమవారం మహా విశాఖ నగరపాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పూర్వం రాజకీయ నాయకులు నిబద్ధతతో ఉండేవారన్నారు. కొందరు నాయకులు పగలు మాతో ఉంటూ రాత్రి మరో పార్టీలో ఉంటున్నారని వ్యాఖ్యానించారు. ఎవరిని నమ్మాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలు నోటుకు ఓటు వేయడమే రాజకీయ నాయకుల అవినీతికి కారణమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నుంచి పింఛన్లు తీసుకుంటున్న వారు సైతం డబ్బులిస్తేగానీ ఓట్లు వేయడం లేదని పేర్కొన్నారు. సభాపతిని చేసి తన నోటికి ప్లాస్టర్ వేశారన్నారు. రాబోయే తరం యువత రాజకీయాల్లో ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఎన్టీఆర్ కాలం నాటి రాజకీయాలు మళ్లీ చూడాలని ఉందని అభిప్రాయపడ్డారు.

ఘనంగా శూలాల మహోత్సవం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: చినరాజుపేటలో చౌడేశ్వరి సాంబశివ శూలాల మహోత్సవం ఘనంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. శూలాలు ధరించి మొక్కులు చెల్లించుకున్నారు. సినీ దర్శకుడు నక్కిన త్రినాథరావు తదితరులు స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. తెదేపా నాయకులు దాడి రత్నాకర్, మళ్ల సురేంద్ర, భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అన్నసమారాధనను ప్రారంభించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ వరప్రసాద్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ప్రత్యేక అలంకరణలో సాంబమూర్తి దేవుడు, వేదికపై మాట్లాడుతున్న సినీ దర్శకుడు త్రినాథరావు

సమానంగా మూడు ప్రాంతాల అభివృద్ధి

అనకాపల్లి, న్యూస్‌టుడే: పెట్టుబడుల హబ్‌గా ఏపీని తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని తెదేపా జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు తెలిపారు. తెదేపా జిల్లా కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీతో కలిసి మాట్లాడారు. విశాఖ వేదికగా నిర్వహించిన సీఐఐ సదస్సు విజయవంతం కావడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఉత్తరాంధ్రతోపాటు రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. నియోజకవర్గానికో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేసి ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న తాతయ్యబాబు

గంజాయి స్మగ్లర్లపై ఎన్‌డీపీఎస్ చట్టం

ఈనాడు డిజిటల్, అనకాపల్లి: జిల్లాలోని పలువురు గంజాయి స్మగ్లర్లు, రవాణాదారులపై రాష్ట్ర ప్రభుత్వం పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం ప్రయోగించింది. చీడికాడ మండలం బైలపూడి గ్రామానికి చెందిన గాడి అప్పారావు, మాడుగుల మండలం జంపెన గ్రామానికి చెందిన పచ్చేటి రాజు, నర్సీపట్నంలోని గబ్బాడ గ్రామానికి చెందిన మాకిరెడ్డి రాజశేఖర్ పదే పదే గంజాయి స్మగ్లింగ్, రవాణా వంటి నేరాలకు పాల్పడుతున్నారు. వీరిని ఈ చట్టంకింద ఏడాది పాటు నిర్బంధించనుంది. ఈ మేరకు ఎక్సైజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా సోమవారం వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు.

స్మృతు ప్రాజెక్టుకు తృతీయ బహుమతి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: రుతుక్రమ సమస్యలను అధిగమించడంపై ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల చెందిన విద్యార్థులు, అధ్యాపకుల ఆధ్వర్యంలో రూపొందించిన స్మృతు ప్రాజెక్టు తృతీయ బహుమతికి ఎంపికైంది. ఐఐటీ భువనేశ్వర్‌లో ఈ నెల 15న రిస్లో-2025 మినిస్ట్రీరియల్ హెల్త్ ఇన్నోవేషన్ హ్యాకథాన్‌లో విద్యార్థులు ఈ ప్రాజెక్టును ప్రదర్శించారు. తృతీయ స్థానంలో నిలవడంపై విద్యాసంస్థల ఛైర్మన్ ప్రసాద్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.

బహుమతి అందుకుంటున్న పవన్‌కుమార్

రిప్లై నోటీసు

తేది 7-11-2025న శ్రీ మజ్జి శ్రీనివాసరావు అడ్వకేట్ అనకాపల్లి వారు ఈనాడు పేపరులో ఇచ్చిన ప్రకటనకు సమాధానముగా మా క్లయింటు అయిన పొట్నూరి రామ్మోహనరావు S/o లేటు సూర్యారావు గారు ఇచ్చిన సమాచారము మేరకు ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు ప్రకటనలో తెలియజేసిన అంశములన్నియూ సత్యదూరమైనవి, నిరాధారమైనవని తెలియజేయుచూ శ్రీ కంఠమనేని రామచంద్రరావు S/o పిచ్చయ్య గారికి సదరాస్థిపై ఏ విధమైన హక్కులు లేవని, రామచంద్రయ్య గారికి ఆ ఆస్తి వారసత్వపు హక్కు కాదని, రామచంద్రరావు గారికి 22 మంది G.P.A ద్వారా దఖలుపర్చగా, ఆ G.P.A వ్రాసిన వ్యక్తులలో చాలామంది మరణించినందున కంఠమనేని రామచంద్రరావు గారికి వ్రాయబడిన G.P.A రద్దుకాబడినది. కావున సదరు భూమికి హక్కుదారులైన శ్రీమతి శేఖరమంత్రి రమాదేవి గారికి దఖలుపడగా వారసత్వరీత్యా రమాదేవి గారి భర్త వెంకటరావు గారు మరియు పీలా వెంకట జగ్గారావు గారి కుమారుడు పీలా శ్యామ్‌గణేష్ గార్లు రాజుపాలెం సర్వే నెం. 94 పట్టా నెం. 509లో లేఅవుట్ వేయబడి ఆ లేఅవుట్‌నందు ప్లాట్ నెం. 4 మరియు 8 నెంబర్లు గల ప్లాట్లను మా క్లయింటుకు విక్రయించగా మా క్లయింటు సదరాస్థికి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకొని స్వాధీన హక్కు అనుభవములోయున్నారు.

కావున ప్రకటన యొక్క షెడ్యూలు ఆస్తిపై రామచంద్రరావు గారికి ఏవిధమైన హక్కు లేదని ఇందుమూలంగా తెలియజేయడమైనది. అతిక్రమించి క్రయమునకు వెళ్ళిన యెడల మా క్లయింటు తీసుకొనబోవు చర్యలకు బాధ్యులగుటయేకాక నష్టపోవుదురని హెచ్చరించడమైనది.

ఆస్తి వివరం: అనకాపల్లి జిల్లా, అనకాపల్లి సబురి॥ అనకాపల్లి మండలం రాజుపాలెం రెవెన్యూ గ్రామం జిరాయితీ పట్టా మెట్టు సర్వే నెం.94లో భాగం. పంచాయితీ లేఅవుట్ కాబడిన ప్లాను ప్రకారం ప్లాట్‌నెం. 4, గిలుగా గల ఖాళీ స్థలం హద్దులు: తూర్పు: S.No. 95, ఆశ్రమం గోడ, పడమర: రోడ్డు, ఉత్తరం: S.No. 41, దక్షిణం: ప్లాట్ నెం.13, 14 హద్దుల మధ్యస్థమైన 726 చ॥గ॥ ఖాళీస్థలం.

B.PRABHAKARA RAO,
P.VANI ESWARI, Advocates
D.No.13-9-2, Near: Reliance Smart, B.C. Road, Gajuwaka, Visakhapatnam-530026
Cell: 9848096161. E-mail: bpr6161@gmail.com

నేత్రదానంతో మరొకరికి పునర్జన్మ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: నేత్రదానం చేయడం ద్వారా మరొకరికి పునర్జన్మ ఇచ్చిన వారమవుతామని కలెక్టర్ విజయకృష్ణన్ చెప్పారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నేత్రదానంపై సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. నేత్రదానానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. సంయుక్త కలెక్టర్ జాహ్నవితో కలిసి అధికారులకు నేత్రదాన ధ్రువపత్రాలు అందజేశారు. ఆసక్తి ఉన్నవారు విశాఖపట్నంలోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిలో సంప్రదించవచ్చని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డేవిడ్ సూచించారు.

★ మీ డబ్బు.. మీ హక్కుతో ఆస్తులను తిరిగి పొందవచ్చని కలెక్టర్ విజయకృష్ణన్ సూచించారు. కలెక్టరేట్‌లో 'మీ డబ్బు.. మీ హక్కు' గోడప్రతులను జేసీ జాహ్నవి, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. లీడ్ బ్యాంకు మేనేజరు సత్యనారాయణ, జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచీదేవి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి మంజులవాణి పాల్గొన్నారు. ★ అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం పీజీఆర్ఎస్ వచ్చే ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులు పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వివిధ సమస్యలపై 268 వినతులు వచ్చాయి. వీటిలో రెవెన్యూ 133, పంచాయతీరాజ్ 33, పోలీసు 16, సర్వేకు సంబంధించి 18 ఉన్నాయని సూపరింటెండెంట్ సురేష్‌నాయుడు చెప్పారు. కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ జాహ్నవి, డీఆర్వో సత్యనారాయణ వినతులు స్వీకరించి అర్జీదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ జాహ్నవి

ఐదేళ్లు సంరక్షణ.. నిరంతర ఆదాయం

అన్నదాతకు సిరులు కురిపించే వక్క సాగు

మడకశిర, న్యూస్‌టుడే: వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. ఐదేళ్లపాటు సంరక్షణ చేపడితే అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతోపాటు ఆదాయం రెట్టింపవుతుంది. చెట్లకు అవసరమైన మేరకు నీరు, పేడ, మట్టిని అందిస్తే చాలు. ఈ పంట సాగులో పెద్దగా ఖర్చు చేయాల్సింది లేదు. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం లభిస్తుంది.



నేల ఎంపిక... 25 నుంచి 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం సాగుకు అనుకూలం. సాళ్ల మధ్య 9 అడుగులు, మొక్కల మధ్య 7 అడుగుల దూరం పాటించాలి. ఎకరాకు 450 నుంచి 500 మొక్కలు నాటుతారు. ఎండ నుంచి రక్షణగా నీడనిచ్చే అవిస మొక్కలు నాటుకోవాలి. ఏడాదికోసారి సేంద్రియ ఎరువులు వేస్తారు. డ్రిప్‌తో నీరందిస్తారు. ఐదేళ్లకు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

నారు పోసేదిలా.. : 40 ఏళ్ల వయసున్న మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. గోనెసంచుల్లో రెండు నెలలపాటు నీడలో ఉంచి నీరు పోస్తే మొలక వస్తుంది. వీటిని మట్టితో నింపిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటాలి. ఐదేళ్లలో ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. ఆ తర్వాత ఒక చెట్టు నుంచి 30 కేజీల వరకు కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, ఐదు రోజులు ఎండబెడితే 3 కేజీల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోనూ రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది. అంతర పంటలుగా తమలపాకు, మిరియాలు, పూలచెట్లు, చెక్క సాగు చేయవచ్చు.

రైతేరాజు

శాస్త్రీయ విధానాలతో మేలైన దిగుబడులు

ఉద్యాన పరిశోధనా స్థానం అధిపతి బిందు

ఈనాడు మీతోడు

చింతపల్లి, న్యూస్‌టుడే

అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో ఉద్యాన, సుగంధ ద్రవ్య పంటల సాగుకు వనరులు పుష్కలంగా ఉన్నాయి. శాస్త్రీయ విధానాలను ఆచరించడం ద్వారా మేలైన దిగుబడులు సాధించవచ్చని చింతపల్లి ఉద్యాన పరిశోధనా స్థానం అధిపతి, ఉద్యాన శాస్త్రవేత్త బిందు చెప్పారు. పసుపు, అల్లం, కాఫీ, మిరియాలు, డ్రాగన్, లిచీ పంటల్లో చీడపీడలు, నివారణ, సస్యరక్షణ చర్యలపై 'ఈనాడు మీతోడు' ఫోన్ ఇన్ నిర్వహించింది. రెండు జిల్లాలకు చెందిన పలువురు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

? డ్రాగన్ ఫ్రూట్స్ సాగుకు మన్యం వాతావరణం ఒక్కటే అనుకూలమా. మైదాన ప్రాంతాల్లోనూ సాగు చేయవచ్చా. దిగుబడి ఎలా ఉంటుంది. – **గోవిందు, ఏటిగైరంపేట గొలుగొండ మండలం.**

✦ శీతల వాతావరణం కంటే మైదాన ప్రాంతాల్లోని వాతావరణమే బాగుంటుంది. మన్యంలో కన్నా అక్కడే ఎక్కువ దిగుబడులు సాధించవచ్చు.

? మన్యంలో ఎగుమతులకు వీలుగా లిచీ పండ్ల సాగు చేపట్టవచ్చా. – **ప్రసాద్ దిగువపాకలు**

✦ లిచీ సాగుకు మన్యం వాతావరణం అనుకూలంగా ఉన్నట్లు గుర్తించాం. ఇప్పటికే కొన్ని రకాలపై పరిశోధనలు నిర్వహించగా సత్ఫలితాలొచ్చాయి. కొత్త రకాలపై పరిశోధనలు చేస్తున్నాం. వాణిజ్యపరంగా లిచీ సాగు చేయవచ్చు.

? కాఫీ తోటల్లో అంతర పంటగా సాగు చేస్తున్న మిరియాల పాదులు ఎండిపోతున్నాయి. నివారణకు ఏం చేయాలి. – **అప్పారావు జి.మాడుగుల**

✦ మిరియాలకు ఫైటోప్తొరా అనే మొదలు కుళ్లు తెగులు ఆశించి ఉండవచ్చు. నివారణకు ముందుగా తెగుళ్ల ఆశించిన పాదులను పూర్తిగా తొలగించి నాశనం చేయాలి. బోర్డో మిశ్రమాన్ని పాదులపై పిచికారీ చేయాలి.

? రెండెకరాల్లో కాఫీ తోట ఉంది. అంతర పంటగా మిరియాలు సాగు చేస్తున్నా. ఆశించిన దిగుబడులు రావడం లేదు. ఏం చేయాలి. – **రామారావు, గొందిపాకలు.**

✦ శిలీంద్రాలు, నులిపురుగుల వల్ల మిరియాల పాదులకు తెగుళ్ల సోకే ఆస్కారం ఉంది. తెగులు సోకితే ఆకులు పసుపు రంగులోకి మారిపోతాయి. నివారణకు పాదుల్లో కేజీ చొప్పున వేప పిండి, 50 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలు వేయాలి.

? నాలుగేళ్లుగా పసుపు సాగు చేస్తున్నా. ఆకులు ఎండిపోయినట్లు కనిపిస్తున్నాయి. రంగు మారడం వల్ల దిగుబడులపై ప్రభావం పడుతుందా. – **గోవర్ధన్, తాజంగి**

✦ అధిక వర్షాల వల్ల పసుపు తోటలకు మొదలు కుళ్లు తెగులు ఆశించి ఉండొచ్చు. తెగులు సోకితే ఆకులు పసుపు రంగులోకి మారతాయి. నివారణకు లీటరు నీటిలో 5 మి.లీ. వేప నూనె కలిపి పిచికారీ చేయాలి.

? పెరటి తోటలో అల్లం సాగు చేస్తున్నా. దుంపలు మెత్తగా అయి పైతొక్కు ఊడుతోంది. నిల్వ ఉండటం లేదు. – **ప్రకాష్ చౌడుపల్లి**

✦ అల్లం పంటకు దుంపకుళ్లు తెగులు ఆశించి ఉండొచ్చు. తెగులు ఉధృతి అధికంగా ఉంటే మొక్కలు ఎండిపోతాయి. నివారణకు ట్రైకోడెర్మా విరిడి 5 గ్రాములతో విత్తన శుద్ధి చేయాలి. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎకరాకు 200 కేజీల చొప్పున వేపపిండి వేయాలి. ఒక శాతం బోర్డో మిశ్రమం/ లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపి తెగులు సోకిన మొక్కల చుట్టూ తడపడం వల్ల దుంప కుళ్లును నివారించవచ్చు.

విత్తేందుకు ఓ యంత్రం

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో రైతులు ఇప్పటికే పలు పంటల్లో అధిక శాతం ఆధారపడుతూ వ్యవసాయం చేస్తున్నారు. మొక్కజొన్న, వేరుశనగ తదితర పంటల సాగులో విత్తనం వేసేందుకు ఎకరాకు రెండు జతల ఎద్దులు, ఆరుగురు కార్మికుల అవసరం ఉంటుంది. ఇందుకు రెండు రోజుల సమయం పట్టేది. ఇది పూర్తిగా ఖర్చుతో కూడుకున్నది కావడంతో ప్రత్యామ్నాయంగా అనకాపల్లి జిల్లా హరిపురంలోని బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు విత్తేందుకు హ్యాండ్ పుష్ సీడ్ డ్రిల్ పరికరాన్ని రూపొందించారు. దీని ధర రూ.7,500. రెండు, మూడు గంటల్లో ఎకరా విస్తీర్ణంలో విత్తనాలను వేయవచ్చు. ఎకరాకు రూ.4,500 నుంచి రూ.500కు ఖర్చు తగ్గుతుందని బీసీటీ కేవీకే యాంత్రీకరణ విభాగం శాస్త్రవేత్త శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. రైతులకు శ్రమ, పెట్టుబడి, ఖర్చులు ఆదా అవుతాయన్నారు. వివరాలకు కేవీకే శాస్త్రవేత్తలను సంప్రదించవచ్చన్నారు.

యంత్రంతో విత్తనాలు వేస్తున్న గిరిజన రైతులు

సాగులో సందేహాలా.. ఫోన్ చేయండి

రైతుల ప్రశ్నలు, సందేహాలకు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం కీటక విభాగం శాస్త్రవేత్త సందీప్ నాయక్ సమాధానాలు ఇస్తారు. మంగళవారం ఉ. 10 - సా. 4 గంటల వరకు 86884 45135 నంబరుకు ఫోన్‌చేయవచ్చు.

తగ్గిన రంగు, నాసి రకం బెల్లం ధరలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో గత వారం రోజులుగా అన్ని రకాల బెల్లం ధరలు తగ్గాయి. రంగులు వంద కేజీలకు రూ.675, మధ్య రకాలు రూ.235, నాసి రకాలు రూ.70 ధరలు తగ్గాయి.

రకం	రంగులు	మధ్య	నాసి
గత వారం (రూ.)	5,320	4,485	4,200
ఈ వారం (రూ.)	4,645	4,250	4,130

విద్యా ప్రగతికి సమగ్ర శిక్షణ దోహదం

కశింకోట, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షణ విద్యా ప్రగతికి దోహదం చేస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడు సూచించారు. స్థానిక డీపీఎన్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జిల్లా అకడమిక్ ఫోరం సమావేశం సోమవారం జరిగింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలను పర్యవేక్షిస్తూ విద్యా ప్రమాణాలు ఎలా ఉన్నాయో పరిశీలించాలని సూచించారు. ఉపాధ్యాయుల పనితీరు, కరదీపికల వినియోగంపై దృష్టిసారించాలన్నారు. సమగ్ర ప్రగతి పత్రం సక్రమంగా నింపుతున్నారా? బోధనలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎలా అధిగమించాలో సూచనలు చేయాలన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన అభ్యసన సామగ్రిని ఆవిష్కరించారు. సమగ్ర శిక్షా ఏపీసీ జయప్రకాష్, ఉపవిద్యాశాఖాధికారి అప్పారావు, ప్రభుత్వ పరీక్షల సహాయకులు శ్రీధర్‌రెడ్డి, డీసీఈబీ కార్యదర్శి సత్యనారాయణ, ఏపీట వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ శిక్షణ సంస్థ అధ్యాపకులు సునీత, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, అకడమిక్ ఫోరమ్ సభ్యులు పాల్గొన్నారు.

అభ్యసన సామగ్రిని ఆవిష్కరిస్తున్న డీఈవో అప్పారావునాయుడు తదితరులు

విశాఖ-కొల్లాం మధ్య ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: అయ్యప్పస్వాముల సౌకర్యార్థం విశాఖ-కొల్లాం మధ్య ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు వాల్తేరు సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ★ విశాఖ-కొల్లాం (08539) ప్రత్యేక రైలు ఈనెల 18 నుంచి వచ్చే ఏడాది జనవరి 20వ తేదీ వరకు ప్రతి మంగళవారం ఉదయం 8.20 గంటలకు విశాఖలో బయలుదేరి తర్వాత రోజు మధ్యాహ్నం 1.45 గంటలకు కొల్లాం చేరుకుంటుందన్నారు. ★ కొల్లాం-విశాఖ (08540) ప్రత్యేక రైలు ఈనెల 19 నుంచి వచ్చే ఏడాది జనవరి 21 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 5 గంటలకు కొల్లాంలో బయలుదేరి తర్వాత రోజు రాత్రి 11 గంటలకు విశాఖ వస్తుందన్నారు. ఈ రైళ్లు 2 సెకండ్ ఏసీ, 3 థర్డ్ ఏసీ, 3 థర్డ్ ఏసీ ఎకానమీ, 8 స్లీపర్, 4 జనరల్, ఒక సెకండ్ క్లాస్ కమ్ లగేజీ, ఒక మోటార్ జనరేటర్ బోగీలతో నడుస్తాయని పేర్కొన్నారు.

19న డీ-ఫార్మసీ కోర్సులో స్పాట్ అడ్మిషన్లు

విశాఖపట్నం: డీ-ఫార్మసీ కోర్సులో చేరే అభ్యర్థులకు స్పాట్ అడ్మిషన్లు ఈనెల 19న ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేపట్టనున్నట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రత్నకుమార్ తెలిపారు. 2025-26 ఏడాదిలో ప్రవేశాల్లో మిగిలిన సీట్లు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్ బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులన్నారు. ఒరిజినల్ ధ్రువపత్రాలతోపాటు మూడు జిరాక్స్ సెట్లతో హాజరుకావాలన్నారు. ఓసీ, బీసీ అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్ ఫీజుతోపాటు ట్యూషన్ ఫీజు రూ.6,300, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5,700 చెల్లించాల్సి ఉంటుందన్నారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS
BUY & SELL
LAXMAN
9989908899
9030178636

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్. ✆ 9396 999 669.

REAL ESTATE

FLAT FOR SALE

KOMMADI

FLAT FOR SALE
2 BHK, 1200 SFT
East Facing, Car Parking with all Amenities. Spot Registration. in Prime Location at KOMMADI.
✆8121100599

PLOT FOR SALE

BHOGAPURAM

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకం. ✆ 8686997700.

GENERAL

VMRDA ప్లాట్లు. తగరపువలస, డాకమర్రి, అచ్యుతాపురం. Google డేటా సెంటర్ చేరువలో. 9246657272.

వైజాగ్ గూగుల్‌డేటా సెంటర్‌కి అతిదగ్గరగా అచ్యుతాపురం వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ డూప్లెక్స్ హౌసెస్ అపార్ట్‌మెంట్స్ కొరకు ఓపెన్ ప్లాట్స్ కలవు (ల్యాండ్ బ్యాంక్) బ్యాంక్‌లోన్‌తో. ✆ 93924 64555.

INDUSTRIAL SHED

GENERAL

7000 sft Ind sheds- 2 nos, 100 HP power at IDA Nellimarla VZM for long lease. ✆9866265950/8500266772

TO LET

COMMERCIAL

MVP COLONY

Commercial Space for Rent 4800Sft 3 Floors Building with Central Lift for Show Rooms, Shops near Vijaya Hospital, MVP Main Road. ✆ 9908507169

JOBS

Wanted *Project Manager *Accountant (F) *Logistics Faculty *IT Faculty *English & Soft Skills Faculty @ Srikalash Rushikonda. ✆ 8464848488.

REQUIRED
SIP (P) LTD. Required Staff immediately in our New Projects.
❖WELL EXPERIENCED DIGITAL MARKETERS (F)
❖EXPERIENCED FRONT OFFICE MANAGERS (F)
QUALIFICATIONS: (i) Minimum Age: 30 years & Any Degree (ii) Fluence in English, Hindi & Telugu Languages
Interviews on 18th Nov. to 22nd Nov. 2025 between 10 AM to 6 PM
Cont: MADHU BABU, Dy. GM
B.S.LAYOUT, VISAKHAPATNAM
Cell: 7277275678

ప్రైవేటు బ్యాంకులోకి 10th, ఇంటర్ all (డిగ్రీ, B.Tech., Dip. & ITI) కావలెను. Sal:18-25k, Age 35లోపు, స్పాట్ జాయిన్. ✆ 7995439539.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 - 29000. వ: 18-35. ✆: 7730958410.

జనరేషన్‌యువ పిల్లల ఆశ్రమంలో ఉండి పనిచేయుటకు స్టాఫ్ కావలెను ఫుల్ Exp. వార్డెన్ ఫీమేల్/మేల్-4 అకౌంటెంట్-1 ఆఫీస్ అసిస్టెంట్-1, సేల్స్‌గర్ల్స్-1 ఫీల్డ్‌కోఆర్డినేటర్ -2 Age:25- 45 సం॥లోపు ఆటోడ్రైవర్స్, గార్డెనర్ కావలెను. 7286846624.

TVS మోటార్స్ ఆటో AP & TG వాకిన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాకిన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

DRIVERS

Wanted car Driver to work in Seetamadhara. Contact Number: 7207168521

ACCOUNTING

Wanted Accountant Experience in Tally Prime, Excel & Typing Skills & Female Office Staff with Good English, Aaron Tech VSKP. ✆ 8886655592/ 38.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మాదక ద్రవ్యరహిత సమాజానికి కృషి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మాదకద్రవ్య రహిత సమాజ కోసం కృషిచేయాలని అనకాపల్లి గ్రామీణ సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలను వివరిస్తూ పోలీస్ సిబ్బంది పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు నిర్వహిస్తున్న సైకిల్‌యాత్ర సోమవారం అనకాపల్లి మండలం మామిడిపాలెం, ఆర్‌వీఎస్‌నగర్, దర్జీనగర్ చేరుకుంది. జిల్లా పరిషత్ పాఠశాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో గ్రామీణ సీఐ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడకుండా ప్రజలు, యువతలో చైతన్యం తీసుకొచ్చేలా పోలీస్ సిబ్బందితో సైకిల్‌యాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు తెలుసుకుని దీనిపై విద్యార్థులు ప్రచారం చేయాలన్నారు. సమీప ప్రాంతాల్లో అమ్మకాలు చేస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గ్రామీణ ఎస్సైలు రవికుమార్. నాగేశ్వరరావు, మామిడిపాలెం వాసులు పరదేశినాయుడు, చెక్కల శ్రీనివాసరావు, పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు బాబు పాల్గొన్నారు.

సైకిల్ ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న గ్రామీణ సీఐ అశోక్‌కుమార్

బంగ్లాదేశ్ బాలికను బంధించిన వ్యక్తిపై కేసు

నిందితుడు విక్రమ్ అలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌కు చెందిన బాలికను రెండు నెలలపాటు బంధించిన నేరంపై అనకాపల్లి పట్టణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. విక్రమ్ అలీ బంగ్లాదేశ్‌కి చెందిన వ్యక్తి. 2012లో అక్రమంగా ఇండియా వచ్చాడు. ఉత్తరప్రదేశ్‌లోని అలీఘడ్ చేరుకుని అక్కడే నివాసం ఉంటున్నాడు. ఇతనికి వివాహమైంది. స్థానికంగా ఆధార్ కార్డు పొందాడు. రెండు నెలల కిందట పరిచయమైన బంగ్లాదేశ్‌కు చెందిన బాలికను పెళ్లి చేస్తానని నమ్మించి కాకినాడ జిల్లా దుమ్మలపేటకు తీసుకొచ్చాడు. అప్పట్నుంచి ఇంట్లో బందీగా ఉంచాడు. బాలికను తిరిగి రైలులో తీసుకువస్తుండగా ముందస్తు సమాచారంతో అతడితోపాటు బాలికను అనకాపల్లి రైల్వేస్టేషన్ వద్ద పోలీసులు శనివారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం బంగ్లాదేశ్ నుంచి అనుమతులు లేకుండా ఇండియాకు వచ్చినందుకు ఇద్దరిపై కేసు నమోదుచేశారు. విక్రమ్ అలీపై పోక్సో కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారని సీఐ ప్రేమ్‌కుమార్ చెప్పారు. బాలికను సంరక్షణ కేంద్రానికి తరలించామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని కొండల అగ్రహారం సమీపంలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. నర్సీపట్నం నుంచి మాకవరపాలెం వైపు ప్రయాణికులతో వస్తున్న ఆటోను విశాఖపట్నం నుంచి వస్తున్న కారు బలంగా ఢీకొనడంతో ఆటో రహదారి పక్కన బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మాకవరపాలెం జిల్లా పరిషత్తు పాఠశాలలో ఎస్‌జీటీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు తలకు తీవ్రంగా గాయమవడంతోపాటు రెండు కాళ్లు విరిగిపోయాయి. దీంతో వైద్యం నిమిత్తం విశాఖపట్నం తరలించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న లగుడు సత్యవతికి కుడిచేయి విరిగిపోయింది. గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కాగిత నాగేశ్వరరావుకు స్వల్ప గాయాలు కాగా, ఏరియా ఆసుపత్రిలో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన శ్రీనివాసరావు, బోల్తాపడిన ఆటో

పోలీసు గ్రీవెన్స్‌కు 55 వినతులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో పీజీఆర్ఎస్‌కు 55 ఫిర్యాదులు వచ్చాయని ఎస్పీ తుహిన్‌సిన్హా చెప్పారు. ప్రతి వినతిని నిశితంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	110	107
లైవ్	137	127
డ్రెస్డ్	199	224
స్కిన్‌లెస్	226	234

(c) eenadu

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **మాస్ జాతర,** సత్యనారాయణ స్ర్కీన్2: **ఆటగదరా శివ,** పర్తిసాయి: **కాంత,** షిర్డిసాయి: **గర్ల్‌ఫ్రెండ్,** రామచంద్ర: **జిగ్రిస్,** సత్య నారాయణ స్ర్కీన్1: **శివ,** వెంకటేశ్వర: **లవ్ ఓటీపీ,** **అచ్యుతాపురం:** ఎస్‌టీబీఎల్ సినీవరల్డ్ స్ర్కీన్-1 **కాంత,** స్ర్కీన్-2: **గర్ల్‌ఫ్రెండ్**

ఆరోగ్య కేంద్రం తనిఖీ

కోటవురట్ల, న్యూస్‌టుడే: కైలాసపట్నం ఆరోగ్య కేంద్రాన్ని టాస్క్‌ఫోర్స్ టీం సోమవారం సందర్శించింది. సిబ్బంది పనితీరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సంబంధిత రికార్డులను డీపీఎంవో ప్రశాంతి తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు. రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యాధికారులు రామచంద్ర, జనార్దన్, సంతోష్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

భక్తిశ్రద్ధలతో అంబలం పూజ

కశింకోట, న్యూస్‌టుడే: అగ్రహారం వీధిలోని అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం రాత్రి అంబలం పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు గోపాలకృష్ణమాచార్యులు పంచామృతాభిషేకాలు, అర్చన, అభిషేకాలు చేశారు. ఆలయ వ్యవస్థాపకుడు శ్రీనురెడ్డి, కార్యదర్శి రాజారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆలయ వ్యవస్థాపకుడు శ్రీనురెడ్డి దంపతులకు జ్ఞాపిక బహూకరిస్తున్న కమిటీ ప్రతినిధులు

సమయం ఆదా.. సులువుగా బోధన

ఉపాధ్యాయులకు కరదీపిక

పాయకరావుపేట, న్యూస్‌టుడే

ఉపాధ్యాయుల్లో కొందరు గతంలో పాఠ్యప్రణాళికలు రాసేవారు. కొంతమంది పెద్దగా పట్టించుకునే వారు కాదు. ప్రస్తుతం కరదీపిక రావడంతో వీటిని తప్పనిసరిగా తరగతి గదిలోకి తీసుకువెళ్లాలి. కరదీపికలో అవసరమైతే అదనపు సమాచారం జత చేయవచ్చు. అకడమిక్ క్యాలెండరు ఆధారంగా బోధన, బోధనేతర పీరియడ్లు, నో బ్యాగ్ డే పీరియడ్లలో చెప్పాల్సిన అంశాలను ఇందులో పొందుపరిచారు. ఉపాధ్యాయులకు తరగతుల వారీగా, సబ్జెక్టుల వారీగా వీటిని అందజేశారు. ఏ రోజు ఏ పాఠం చెప్పాలో ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకునే వారు. ఇందుకనుగుణంగా పాఠ్యాంశాల బోధన ఉండేది. సమయం కలిసొచ్చేలా బోధన తేలిగ్గా సాగేలా ప్రభుత్వ, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం తొలిసారిగా కరదీపికను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఎస్‌ఈఆర్‌టీ, సమగ్రశిక్షా సంయుక్తంగా కరదీపిక (టీచర్ హ్యాండ్ బుక్)ను తయారు చేశాయి.

కరదీపిక చూపుతున్న ఉపాధ్యాయులు

అన్ని పాఠశాలల్లోనూ ఒకే రోజు.. ఒకే పాఠం బోధన జరిగేలా ప్రణాళిక రూపొందించారు. బోధన సమయం, ఉపయోగించాల్సిన టీఎల్ఎంలు, అభ్యసన విధానం, ఉపాధ్యాయుల ప్రతిస్పందనలు నమోదు చేస్తున్నారు. అకడమిక్ క్యాలెండర్‌లోని పనిదినాలతో పాఠ్యాంశాల బోధనను అనుసంధానం చేశారు. ఏ పాఠం ఏ తేదీన చెప్పాలో పొందుపరిచారు. ప్రస్తుతం కరదీపిక ద్వారానే జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో తరగతులు జరుగుతున్నాయి.

సకాలంలో సిలబస్ పూర్తి

ఉపాధ్యాయులకు లెసెన్ ప్లాన్స్ రాసే పని తగ్గింది. సమయం ఆదా అవుతోంది. బోధన సమయంలో అనుసరించాల్సిన వ్యూహాలు ఇవ్వడంతో మరింత తేలిగ్గా పాఠాలు బోధించవచ్చు. సకాలంలో సిలబస్ పూర్తి చేయవచ్చు. – కోడి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు, ఉన్నత పాఠశాల, పెదరామభద్రపురం

అనకాపల్లిలో ధ్వజ స్తంభం వద్ద దీపాలు

కుంకుమ పూజల్లో మహిళలు

కోటవురట్ల శివాలయంలో..

కశింకోటలో రుద్రాభిషేకం

కాశీ విశ్వేశ్వరాలయంలో కుమార్తెతో మంత్రి అనిత

మహాదేవునికి మహాభిషేకాలు

కార్తిక మాసం చివరి సోమవారం పురస్కరించుకుని మహాదేవునికి విశేషపూజలు నిర్వహించారు. శైవ క్షేత్రాలన్నీ భక్తజన సందోహంగా మారాయి. శివనామస్మరణతో పరిసరాలు మార్మోగాయి. కశింకోటలో సర్వమంగళాంబ సమేత త్రిపురాంతకస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి రుద్రాభిషేకాలు, విశేష అభిషేకాలు, పూజలు కొనసాగాయి. నర్సింగబిల్లి కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలోనూ రుద్రాభిషేకం, ఎస్.రాయవరం మండలం గెడ్డపాలెం చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన, సామూహిక కుంకుమ పూజలు చేశారు. మంత్రి వంగలపూడి అనిత కాశీ విశ్వేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనకాపల్లి పట్టణంలోని సిద్ధిలింగేశ్వరాలయంలో రుద్రాభిషేకం నిర్వహించారు. ధ్వజస్తంభం, జమ్మిచెట్టు వద్ద మహిళలు దీపాలు వెలిగించారు. ఎలమంచిలి పట్టణంలోని సోమప్పస్వామి ఆలయంలో అన్నాభిషేకం చేశారు. పంచదార క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. రాధామాధవస్వామి ఆలయ ప్రాంగణంలో పుణ్యస్నానాలు ఆచరించారు. లలితలింగేశ్వరస్వామికి ఎమ్మెల్యే విజయకుమార్ పూజలు చేసి ఉమామహేశ్వర లింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కార్తిక మాసం ఈ నెల 19వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఆలయాల వద్ద అన్నసమారాధనలు కొనసాగాయి. – న్యూస్‌టుడే, అనకాపల్లి, ఎలమంచిలి, పాయకరావుపేట

ఎలమంచిలిలో అన్నాభిషేకం

సామూహిక పూజలు, వ్రతాలు

అనకాపల్లి, నక్కపల్లి, న్యూస్‌టుడే: సుంకరమెట్ట సత్యనారాయణ దేవస్థానంలో సోమవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు జరిగాయి. దేవస్థానం ఛైర్మన్ మురళి ఏర్పాట్లను పర్యవేక్షించారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, భాజపా జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు, నూకాలమ్మ దేవస్థానం పూర్వ అధ్యక్షుడు వెంకటరావు స్వామి వారిని దర్శించుకున్నారు. నక్కపల్లి మండలం రేబాకలో గూడుపమ్మ ఆలయం వద్ద సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. ఆలయ ధర్మకర్త శ్రీహరిరాజు, ఆర్‌ఎస్‌ఎస్ ఉత్తరాంధ్ర అర్చక పురోహిత విభాగ్ సత్యనారాయణ మహిళలతో పూజలు చేయించారు. ఏలూరుకు చెందిన శ్రీకృష్ణ చరణానంద భారతీస్వామి అనుగ్రహభాషణం చేశారు.

గూడుపమ్మ ఆలయం వద్ద కుంకుమ పూజల్లో మహిళలు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: చోడపల్లి, యర్రవరం గ్రామాలకు మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈపీడీసీఎల్ ఈఈ రాజశేఖర్, ఏఈ శ్రీనివాసరావు సోమవారం చెప్పారు. హెచ్‌టీ లైన్ల మార్పు నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

29న రాజయ్యపేట సందర్శన

పాయకరావుపేట, న్యూస్‌టుడే: జాతీయ మత్స్యకార సంఘం జాతీయ ప్రతినిధులు ఈనెల 29న రాజయ్యపేట సందర్శనకు రానున్నారని రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు చెప్పారు. ఈ నేపథ్యంలో 21న జరగాల్సిన కార్యక్రమాన్ని వాయిదా వేశామన్నారు. బల్క్‌డ్రగ్ పరిశ్రమ ఏర్పాటు, మత్స్యకారుల సమస్యలపై చర్చ జరుగుతుందన్నారు. మత్స్యకార సంఘం న్యాయ సలహాదారుగా కల్యాణ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా వెంకటేష్ నియమితులయ్యారని పేర్కొన్నారు.

65వ రోజుకు చేరిన ఆందోళన

నక్కపల్లి, న్యూస్‌టుడే: రాజయ్యపేటలో మత్స్యకారుల ఆందోళన సోమవారం 65వ రోజుకు చేరింది. బల్క్‌డ్రగ్ పార్కు అనుమతులు రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. అనంతరం వంటావార్పు నిర్వహించారు. పైడతల్లి, మహేశ్‌బాబు, చిట్టమ్మ, అప్పలరాజు, సోమేశ్, నాగేశ్, కాశీ, వెంకటేష్ పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షా కేంద్రాల పరిశీలన

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ శ్రీధర్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, ఎస్.నర్సాపురం ఉన్నత పాఠశాల, ప్రైవేటు పాఠశాలల్లో సౌకర్యాలపై ఆరా తీశారు. ఎంఈఓలు గాంధీ, రమేష్ బాబు, ప్రధానోపాధ్యాయులు వెంట ఉన్నారు.

వేడుకలో మళ్ల సురేంద్ర తదితరులు

పేదలకు దుస్తుల పంపిణీ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు జన్మదిన వేడుక సోమవారం అనకాపల్లిలో ఘనంగా జరిగింది. ఆసుపత్రుల్లో రోగులకు, కూడళ్ల్లో పేదలకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఏపీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ కార్యాలయంలో పేదలకు దుస్తులు, బియ్యం పంపిణీ చేశారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, ఏఎంసీ ఛైర్మన్ రాము, నాయకులు బాబీ, శ్రీనివాసరావు, జోగినాయుడు, త్రినాథ్, ప్రసాద్ పాల్గొన్నారు.

దొప్పెర్లలో ప్రజాదర్బార్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మండలంలోని దొప్పెర్ల గ్రామంలో ఎంపీటీసీ సభ్యుడు పల్లి వెంకటరావు సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. నాయకులు గంగరాజు, వెంకటలక్ష్మి, చిట్టిబాబు, ప్రసాదరావు పాల్గొన్నారు.

'స్థానికం'లో విజయమే లక్ష్యం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని రహదారుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు సూచించారు. అచ్యుతాపురంలో సోమవారం తెదేపా వనసమారాధన, పార్టీ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమాలు జరిగాయి. మండల కమిటీ ప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలతో ప్రమాణం చేయించారు. త్వరలో నామినేటెడ్ పదవులు భర్తీ అవుతాయని చెప్పారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, నాయకులు రాజాన రమేష్‌కుమార్, లాలం భవాని తదితరులు మాట్లాడారు. తులసీరామ్, శ్రీభరత్, రంగనాయకులు, మంజు, ఆదిబాబు, అప్పారావు, శ్రీను, విజయ్, కొండబాబు, బాపునాయుడు, చిన్నయ్యనాయుడు పాల్గొన్నారు.

క్లస్టర్ ఇన్‌ఛార్జులను అభినందిస్తున్న ప్రగడ నాగేశ్వరరావు

దారంతా గోతులు.. రాకపోకలకు ఇబ్బందులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని సోమలింగపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డంతా గోతులు పడి అధ్వానంగా ఉంది. ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నారాయణపురం వద్ద మైనర్ శారదా నది వంతెన మీదుగా ప్రవహించడంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిపివేశారు. అచ్యుతాపురం వైపు వెళ్లే వాహనాలన్నీ సోమలింగపాలెం మీదుగా రాకపోకలు సాగించాయి. అధిక లోడుతో భారీ వాహనాలు ఇటుగా రావడంతో రోడ్డు దెబ్బతిందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సోమలింగపాలెం రోడ్డులో గోతులు

ప్రమాదకరంగా కొక్కిరాపల్లి కూడలి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: మున్సిపాలిటీ పరిధిలోని కొక్కిరాపల్లి కూడలి ప్రమాదాలకు నిలయంగా మారింది. జాతీయ రహదారిపైకి వెళ్లడానికి ఇక్కడ రెండు రోడ్లు ఉన్నాయి. వీటి వద్ద వాహన చోదకులు ఎటు వెళ్లాలో అర్థంకాక అయోమయానికి గురవుతున్నారు. ఈ క్రమంలో కొందరు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎలమంచిలి పట్టణం నుంచి జాతీయ రహదారిపైకి వెళ్లాల్సిన వాహనాలు ఈ కూడలి నుంచే వెళ్లాలి. ఎదురుగా వక్ర మార్గంలో వస్తున్న వాహనాలు జాతీయ రహదారిపై రెండువైపులా రాకపోకలు సాగిస్తున్న వాహనాలను చూసుకుని కూడలి దాటాలి. ఈ క్రమంలో పక్క మార్గంలో వస్తున్న వాహనాలు ఢీకొని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో బైక్‌పై వస్తున్న వారిని లారీ ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. ఇటీవల ఓ లారీ డివైడర్‌పైకి ఎక్కింది. బైక్‌పై వెళుతున్న వ్యక్తిని లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కూడలిలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు.

జాతీయ రహదారిపై కొక్కిరాపల్లి కూడలి

వినూత్నంగా ఆలోచించండి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: భవిష్యత్తు బాగుండాలంటే నైపుణ్యాల పెంపుతోపాటు వినూత్నంగా ఆలోచించాలని ఏఎంఏఎల్ కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ వివేక్ రాజశేఖర్ సూచించారు. కళాశాలలో సోమవారం ఏర్పాటైన సదస్సులో మాట్లాడారు. ప్రతిభ ఉంటే అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయన్నారు. జీవితంలో వృద్ధిలోకి రావాలంటే మూస ధోరణులను వీడాలన్నారు. కళాశాల జీవితాన్ని ఆనందిస్తూనే లక్ష్యం దిశగా ముందుకుసాగాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు, కరస్పాండెంట్ పీవీ రామారావు, పర్యవేక్షకురాలు అనూరాధ పాల్గొన్నారు.

సృజనాత్మకతతో విజేతలుగా రాణింపు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి ప్రోత్సహిస్తూ వారంతా విజేతలుగా రాణిస్తారని ఎంఈవో కె.ఎస్.గాంధీ చెప్పారు. పట్టణంలోని శ్రీచైతన్య స్కూలులో విద్యార్థులకు సోమవారం నాసా ప్రాజెక్టు కిట్లు పంపిణీ చేశారు. రీజనల్ ఇన్‌ఛార్జి గోపీనాథ్, ప్రిన్సిపల్ మాణిక్యాలరావు, ఏజీఎం సురేష్, పట్నాయక్ లక్ష్మీకాంతం, రమణ, మనీష్ పాల్గొన్నారు.

నాసా ప్రాజెక్టు కిట్లతో విద్యార్థులు

ఎన్జీవో సంఘ సమస్యల పరిష్కారానికి చొరవ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఎన్జీవో సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ చెప్పారు. అనకాపల్లిలోని శంకరన్ హాలులో సోమవారం సంఘ సభ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. అంతకు ముందు నెహ్రూ చౌక్ కూడలి నుంచి సభా ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యాసాగర్ మాట్లాడుతూ.. నాన్‌గెజిటెడ్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చొరవ చూపుతామన్నారు. హెల్త్ కార్డుల విషయంలో వైద్యం కోసం ఎదురుచూడాల్సి వస్తోందన్నారు. రీఎంబర్స్‌మెంట్ బిల్లుల మంజూరులో జాప్యం జరుగుతోందని చెప్పారు. పీఆర్‌సీ, పాత పింఛన్ విధానాన్ని అమలుచేయాలని కోరారు. ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని పేర్కొన్నారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ, ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈశ్వరరావు, పీలా సూర్యనారాయణ (రవికుమార్), రవిశంకర్, జగదీష్, రాంప్రసాద్ పాల్గొన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సంఘ సభ్యులు యూనియన్ నాయకులకు వినతిపత్రం అందజేశారు.

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కరించడానికి కృషి చేయాలని పలు సంఘాల ప్రతినిధులు కోరారు. ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ సోమవారం అనకాపల్లి వచ్చారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టీవీ రమణ, ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సతీష్, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, నూకరాజు తదితరులు ఆయన్ను కలిసి సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్

విద్యార్థులకు కంటి పరీక్షలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: గొడిచెర్ల ఉన్నత పాఠశాలలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటైంది. ప్రధానోపాధ్యాయుడు సత్యకుమార్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ వైద్య సహాయకురాలు కె.పావని 400 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 13 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. మరో ముగ్గురిని విశాఖలో పరీక్ష చేసేందుకు రావాలని సూచించారు. కంటి చూపు మెరుగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రత్యేక ఉపాధ్యాయిని యాస్మిన్ పాల్గొన్నారు.

పరీక్ష చేస్తున్న సహాయకురాలు పావని

చెకుముకి పోటీల విజేతలకు బహుమతులు

కశింకోట, న్యూస్‌టుడే: మండల స్థాయి చెకుముకి పోటీల్లో డీపీఎన్ జడ్పీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ నెల 4న జరిగిన ఈ పోటీల్లో సీహెచ్ శ్యాంవిజయ్, ఎస్.ప్రవీణ్, వి.సూర్యప్రకాష్ ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం ప్రసాదరావు

రుచికర భోజనం అందించాలి

విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశీలిస్తున్న జయప్రకాష్

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: విజయరామరాజుపేటలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆసియా విద్యాలయం (యు.ఆర్.హెచ్.) వసతి గృహాన్ని సమగ్ర శిక్షా ఏపీడీ జయప్రకాష్ సోమవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అమలు చేస్తున్న మెనూ పరిశీలించారు. రుచికరంగా వేడిగా ఉండేలా ఆహారం అందించాలని వార్డెన్ రాజబాబును ఆదేశించారు. సీఆర్‌పీ శంకరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్నినాయుడి మృతికి సంతాపం

కశింకోట, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకుడు కన్నూరు ఎర్రినాయుడు మరణం పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. కన్నూరుపాలెంకు చెందిన ఎర్నినాయుడు అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన భౌతికకాయంపై తెదేపా జెండా కప్పి సోమవారం నివాళులర్పించారు. తెదేపా మండల అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ రామానాయుడు తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాగజగదీశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు

భూములు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని రెవెన్యూ కేసులు నమోదు చేస్తామని ఆర్ఐ శివకుమార్ స్పష్టం చేశారు. గోపాలపురం పంచాయతీ శివారు వెంకటరమణపేటలో సర్వే నంబరు 111లో ఐదు సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణం చేపట్టడంపై తహసీల్దారు ఆనందరావుకు ఫిర్యాదు అందింది. ఆయన ఆదేశాలతో సోమవారం ఆ స్థలాన్ని, నిర్మాణాన్ని పరిశీలించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

కోటవురట్ల: సుంకపూరు ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కనున్న 88 సెంట్లలో అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్న లేవుట్‌పై చర్యలు తీసుకోవాలని జనసేన మండల అధ్యక్షుడు సింగంపల్లి శ్రీనివాస్ సోమవారం కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. జనావాసాలకు సమీపంలోని పొలాల్లో నిబంధనలకు విరుద్ధంగా చేపల చెరువు ఏర్పాటు చేశారని మరో ఫిర్యాదు ఇచ్చారు.

ఆక్రమిత స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

అనకాపల్లి పట్టణం, శారదా కాలనీలో కల్వర్టు మరమ్మతులకు గురైంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – **సురేంద్ర,** ✓: పరిశీలించి మరమ్మతు చేయిస్తాం. – **శేఖర్, ఈఈ, జీవీఎంసీ**

ఎలమంచిలి, పట్టణంలోని పెంజెరువు వద్ద చెత్త డంపిగ్ చేస్తున్నారు. చెరువులో నీరు కలుషితమవుతోంది. – **ఎం.సోమేష్,** ✓: చెరువు పరిసరాల్లో చెత్త వేయకుండా చర్యలు చేపడతాం. – **ప్రసాదరాజు, పురపాలక కమిషనర్**

పాయకరావుపేట, లింగాలతోట కాలనీ వద్ద భూమి కాలువ పిచ్చిమొక్కలతో చిట్టిడివిని తలపిస్తోంది. పక్కనే ఉన్న ఇళ్లలోకి విష సర్పాలు వస్తున్నాయి. – **నాగేశ్వరరావు, స్థానికుడు,** ✓: పిచ్చిమొక్కలు తొలగించి సమస్యను పరిష్కరిస్తాం. – **వినయ్, ఏఈ, జలవనరుల శాఖ**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: దుర్గా కాలనీకి వెళ్లే సీసీ రోడ్డు శిథిలమైంది. బీటలు వచ్చి గోతులు పడటంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. – **సుబ్రహ్మణ్యం, స్థానికుడు,** ✓: పరిశీలించి మరమ్మతు చేయిస్తాం. – **డేవిడ్, ఈవో**

అనకాపల్లి, గవరపాలెం పెదరామస్వామి కోవెల ప్రాంతంలో మురుగు కాలువలను శుభ్రం చేయడం లేదు. – **మళ్ల రామకృష్ణ,** ✓: మీ ప్రాంతాన్ని పరిశీలించి కాలువలను శుభ్రం చేయిస్తాం. – **రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్**

అచ్యుతాపురం, స్థానిక రజక కాలనీలో కుళాయిలకు హెడ్‌లు లేకపోవడంతో నీరంతా వృథాగా పోతోంది. దిగువ ప్రాంతాలకు నీరందడం లేదు. – **గోవిందమ్మ,** ✓: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – **శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి**

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కొత్తూరు పంచాయతీ శారదానగర్ ఆరో వీధిలో రోడ్డంత వెడల్పు ఉన్న కాలువ నిర్మాణంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదాలు చోటుచేసుకోకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయాలి. – **సుబ్బారావు, శారదానగర్,** ✓: ఈ సమస్య పీజీఆర్‌ఎస్‌లో కలెక్టర్ దృష్టికి వచ్చింది. కాలువను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీచేశారు. – **కలెక్టరేట్ అధికారులు**

19న అనంతుని దీపోత్సవం

పద్మనాభం, న్యూస్‌టుడే: శ్రీ అనంత పద్మనాభ స్వామివారి కొండ మెట్ల దీపోత్సవానికి పద్మనాభం క్షేత్రం ముస్తాబవుతోంది. ఈ నెల 19న అశేష భక్తజన సందోహం నడుమ దీపోత్సవం జరగనుంది. గతంలో లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు భక్తులు వచ్చే వారు. ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం ఉంది. కొండపైన అనంతుని ఆలయ పునర్నిర్మాణం పూర్తి కావడం, గిరిపైకి ఘాట్ రోడ్డు అందుబాటులోకి రావడంతో ఇటీవల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చే వారి సంఖ్య పెరిగింది. ఉత్సవానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పఠన సంస్కృతి పెరిగితే విద్యాస్థాయి మెరుగు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో విద్యా స్థాయి మెరుగుపడాలంటే పఠన సంస్కృతి పెరగాల్సిన అవసరముందని జనసాహితి ప్రతినిధి రామకృష్ణ అభిప్రాయపడ్డారు. తుమ్మపాల శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి పద్మావతి అధ్యక్షతన సోమవారం వారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'మరోసారి గ్రంథాలయ ఉద్యమం' అంశంపై ఆవిష్కరణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. రావిశాస్త్రి సాహిత్య సమాలోచన కన్వీనర్ ఆళ్ల గోవిందరావు, కోకన్వీనర్ పెతకంశెట్టి బలరామ్, విశ్రాంత తహసీల్దార్ సూర్యప్రకాశ్, సింహాచలం, సూర్యనారాయణ, మధు పాల్గొన్నారు.

పేటలో బొమ్మలు గీస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పాయకరావుపేట, కోటవురట్ల: విద్యార్థులకు చిత్రలేఖనం, యోగా పోటీలు జరిగాయి. కనోస్సా ఆంగ్ల మాధ్యమ పాఠశాల, గౌతమ్ మోడల్ స్కూలు విద్యార్థులు ఉత్సాహంగా ఆసనాలు వేశారు. బొమ్మలు గీశారు. ఇన్‌ఛార్జి గ్రంథాలయాధికారి లక్ష్మణరావు పాల్గొన్నారు. కోటవురట్లలో గ్రంథాలయాధికారి అప్పలనాయుడు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నక్కపల్లి, చినదొడ్డిగల్లు గ్రంథాలయాల్లో విద్యార్థులకు సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాల విశిష్టత, సెల్‌ఫోన్లతో లాభనష్టాలు అంశాలపై పోటీలు నిర్వహించినట్లు అధికారులు ఈశ్వరరావు, జనార్దన్ చెప్పారు. విజేతలకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. హెచ్‌ఎం బాలాజీ, నానాజీ పాల్గొన్నారు.

కశింకోట, న్యూస్‌టుడే: సమకాలీన అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సైన్సు ఉపాధ్యాయుడు తేజ విద్యార్థులకు సూచించారు. తాళ్లపాలెం శాఖా గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయాధికారి జగన్నాథరావు ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు జరిగాయి. ఉపాధ్యాయులు హరినాథ్, హరిచందన పాల్గొన్నారు.

రాంబిల్లి, న్యూస్‌టుడే: దిమిలిలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, పాటల పోటీలు జరిగాయి. ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రంథాలయ నిర్వాహకురాలు శకుంతల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాసరచనలను చూపుతున్న విద్యార్థులు

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

సొంతింటి కల... నెరవేరిన వేళ

లబ్ధిదారురాలికి తాళం అందిస్తున్న ఎమ్మెల్యే బండారు

మాడుగుల గ్రామీణం: ఇళ్లు కాదు ఊళ్లు నిర్మిస్తామంటూ వైకాపా ప్రభుత్వం జగనన్న కాలనీ పేరుతో పేదలకు పక్కా గృహాలు మంజూరు చేసింది. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో ఈ నిర్మాణాలు పూర్తి కాలేదు. దీంతో పేదలకు సొంతింటి నిర్మాణం కలగానే మిగిలిపోయింది.

▼ 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అసంపూర్తిగా మిగిలిపోయిన గృహాలను పూర్తి చేసేందుకు నిర్ణయం తీసుకుంది. లబ్ధిదారులకు అదనపు సాయం అందించింది. ఈ కార్యక్రమంలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాడుగుల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

అదనపు సాయం అందజేత

గత ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 1.8 లక్షల ఆర్థికసాయం అందించింది. ఆ మొత్తం సరిపోకపోవడంతో చాలా మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను మధ్యలోనే వదిలేశారు. కూటమి ప్రభుతం అలాంటి వాటిని గుర్తించి అదనపు సాయం అందించింది. మండలంలోని సుమారుగా 160మందిలో ఎస్సీ, బీసీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ.70 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

ఎన్నో ఏళ్ల ఎదురుచూపు

మేం ఎన్నో ఏళ్లుగా సొంతిల్లు నిర్మించుకోవాలని కలలు కన్నాం. మా శక్తి సరిపోలేదు. ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో ఇల్లు నిర్మించుకున్నాం. ఇటీవల గృహప్రవేశం చేశాం. ఇన్నేళ్లకు మా కల నెరవేరింది. సీఎం చంద్రబాబునాయుడుకి, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి కృతజ్ఞతలు. – కోరుకొండ ధనలక్ష్మి, పోతనపూడి అగ్రహారం పంచాయతీ

పారిశుద్ధ్యం అధ్వానం

మాకవరపాలెం, న్యూస్‌టుడే : మండలంలోని జి.కోడూరు గ్రామంలో పారిశుద్ధ్యం విలయ తాండవం చేస్తుంది. ఏ వీధిలో చూసిన చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. గ్రామంలో ఊడ్చిన చెత్తా చెదారాలను రహదారులకు ఇరువైపులా, జిల్లా పరిషత్తు పరిషత్ ఉన్నత పాఠశాల గేటు వద్ద వేస్తున్నారు. కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో కాలువల్లో మురుగు నీరు రోడ్డెక్కుతోంది. అధికారులు స్పందించి పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి.

చిత్తశుద్ధితో కొత్తరూపు..!

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే

నాలుగున్నర నెలల క్రితం బాధ్యతలు చేపట్టిన మార్కెట్‌కమిటీ ఛైర్మన్, పాలకవర్గ సభ్యుల కృషి ఫలితంగా పెదబొడ్డేపల్లిలోని మార్కెట్ యార్డు రూపురేఖలు మారాయి. కమిటీ నిధుల తోపాటు దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టారు. దాదాపు 12 ఎకరాల విస్తీర్ణం ఉన్న మార్కెట్‌యార్డులో పెరిగిపోయిన తుప్పలను తొలగించారు. వయసుమీరిన చెట్లను నరికించి వేలంలో విక్రయించారు. తద్వారా రూ.1.5 లక్షల ఆదాయం సమకూరింది. ఇప్పుడు ఆవరణ అంతా పరిశుభ్రంగా కనిపిస్తోంది. పాలకవర్గం అధికారంలోకి రాగానే శాసనసభాపతి అయ్యన్న సూచనతో ఆధునిక వ్యవసాయ పరికరాల మేళా నిర్వహించారు. ఇందులో అనేకమంది రైతులు పరికరాలు తీసుకోవడానికి ముందుకొచ్చారు.

రైతులకు మేలు జరిగేలా..

▼ కొన్నేళ్లుగా యార్డులోని శుద్ధజల కేంద్రం (మినరల్ వాటర్ యూనిట్) మరమ్మతుకు గురై నిరుపయోగంగా మారింది. గత పాలకవర్గం దీన్ని పూర్తిగా విస్మరించింది. కమిటీ సభ్యుడు వెలగా కృష్ణారావు రూ.27వేలు వెచ్చించి మరమ్మతులు చేయించి వినియోగానికి సిద్ధం చేయించారు. యార్డుకు వచ్చే రైతులకు, గోదాముల్లో పనిచేసే కళాసీలు, పసుపు గ్రేడింగ్ పనులకు వచ్చే మహిళలకు ఇకపై శుద్ధమైన తాగునీరు అందనుంది.

▼ ఆవరణలో నీడనిచ్చే భారీ వృక్షాలు ఉన్నాయి. రైతులు కూర్చోవడానికి వీలుగా వీటి చుట్టూ చప్టాలు నిర్మించాలని కమిటీ ఛైర్మన్ నిర్ణయించారు. ఇందుకోసం పైల నాగ వెంకటరమణ అనే ఒకరు దాదాపు రూ.60వేలు విరాళం ఇవ్వడంతో రెండు చప్టాలు నిర్మించేందుకు సన్నద్ధమవుతున్నారు.

▼ కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ఇథనాల్‌తో పండ్లు మగ్గించే రిఫైనింగ్ ఛాంబర్ వినియోగంలోకి తీసుకువచ్చే పనులు జరుగుతున్నాయి. విద్యుత్తు సరఫరా పనులు పూర్తి చేశారు. జనరేటర్ మరమ్మతు పూర్తికాగానే వినియోగంలోకి తీసుకొస్తారు.

బాగుచేసిన శుద్ధజలం యూనిట్

▼ రైతుబజార్, మార్కెట్ ఆవరణలో విద్యుత్తు దీపాలను అమర్చారు. పన్నెండు దుకాణాల సముదాయం ముందు వివిధరంగుల పూల మొక్కలు పెంచేందుకు ఏర్పాట్లు చేశారు. శిథిలమైన నీళ్ల కుండీని తొలగించారు.

మరిన్ని పనులు చేపడతాం..

రైతుల విశ్రాంతి భవనం ఆధునికీకరించి పడకలు ఏర్పాటు చేస్తాం. యార్డు ఆవరణలో మరుగుదొడ్లు నిర్మిస్తాం. వేబిడ్జి, శీతల గిడ్డంగులు నిర్మించే యోచనలో ఉన్నాం. సెస్సు ఎగవేతను అరికట్టేందుకు చెక్‌పోస్టులు పటిష్ఠం చేస్తున్నాం. వ్యవసాయోత్పత్తులు తరలించే వాహనాలన్నీ తనిఖీ నిమిత్తం చెక్‌పోస్టు వద్ద ఆపాలని బోర్డులు తయారు ఏర్పాటు చేస్తున్నాం. సిబ్బందికి సిగ్నల్ లైట్లు అందించాం. కృష్ణదేవిపేట చెక్‌పోస్టును పునరుద్ధరిస్తున్నాం. ఆవరణలో ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయలు పండించేందుకు కొంతభూమిని కేటాయించాలని నిర్ణయించాం. వ్యాపారులంతా ట్రేడ్ లైసెన్సులు తీసుకునేలా అవగాహన కల్పిస్తున్నాం. – గవిరెడ్డి వెంకటరమణ, మార్కెట్‌కమిటీ ఛైర్మన్

వయో వృద్ధులకు చట్టం అండ

నర్సీపట్నం, న్యూస్‌టుడే: సమాజంలోని వయో వృద్ధులకు చట్టం అండగా నిలుస్తుందని ఏ సమస్యనా ఎదురైై కలెక్టర్, న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని స్థానిక సీనియర్ జడ్జి(సబ్‌డివిజన్) పి.షియాజ్ ఖాన్ సూచించారు. స్థానిక కోర్టుల సముదాయంలో ఈ ప్రాంతంలోని సీనియర్ సిటిజన్స్‌తో సోమవారం నిర్వహించన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడారు. కన్నబిడ్డలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినా, ఆస్తుల కోసం వేధిస్తున్నా తమను సంప్రదించి ఉపశమనం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రోహిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి షియాజ్‌ఖాన్ పక్కన మరో న్యాయమూర్తి రోహిత్

నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభం

నాతవరం, న్యూస్‌టుడే: పోలీసులు ప్రజలతో మమేకం కావడం వారిని చైతన్య పర్చడం శుభ పరిణామమని నర్సీపట్నం పుర కౌన్సిలర్ రాజేష్ పేర్కొన్నారు. ఎస్సై తారకేశ్వరావు చొరవతో గొలుగొండపేటలో ఏర్పాటు చేసిన మైత్రి గ్రంథాలయం, నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఆయన జనసేన నాయకులు సూర్యచంద్రతో కలిసి ప్రారంభించారు. గ్రంథాలయానికి కంప్యూటర్ అందజేశారు. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచి అవసరమైన వారికి కంప్యూటర్ కోర్సు నేర్పించాలని సూచించారు. మూసి వేసిన పాఠశాల భవనాన్ని వినియోగించుకోవడంపై యువతను అభినందించారు. గ్రామీణ ప్రాంత యువతను క్రీడల్లో తీర్చిదిద్దేందుకు పలు క్రీడా కిట్లను అందించారు. నాతవరానికి చెందిన హాకీ క్రీడాకారుడు భరత్‌కు రూ.5వేలు నగదు సాయం చేశారు. ఉపాధ్యాయులు శర్మపోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందించారు. తెదేపా నాయకులు కె.సత్యనారాయణ, ఎన్.వి.రమణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు అందిస్తున్న రాజేష్

తీసుకోని రుణాన్ని చెల్లించాలంటూ నోటీసులు

వెలుగు కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న మహిళలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని డ్వాక్రా నిధులను విస్తృతంగా దుర్వినియోగం చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. మండలంలోని అవురువాడ పంచాయతీ పరిధిలో సీతంపేట, పెదకొండ, కొండవీడి, పెద్ద గొర్లెడ్డ పలు గిరిజన గ్రామాలకు బాధ్యులుగా రావాడ కొండబాబు, రావాడ చేమకుమ వెలుగు వీవోఏలుగా వ్యవహరిస్తున్నారు. వీరు సుమారుగా 14 గ్రూపుల పేర్లను ఉపయోగించి సుమారు రూ.32 లక్షల వరకు డ్వాక్రా నిధులను కాజేశారు. ఈ నిధులు శ్రీనిధి, ఉన్నతి, బ్యాంక్ లింక్ సీఎఫ్ వంటి పథకాల పేరుతో గ్రూప్ సభ్యుల పేర్లను వాడుతూ రుణాలు తీసుకున్నారు. ఇటీవల ఏపీఎం అధికారుల నుంచి గిరిజనులకు సమాచారం, బ్యాంక్ నుంచి నోటీసులు ఇవ్వడంతో అసలు కుంభకోణం బయటపడింది. దీంతో గిరిజనులు మేము ఎప్పుడు రుణం తీసుకోలేదు అంటూ వాపోతున్నారు. వెలుగు కార్యాలయం ఎదుట సోమవారం నిరసన చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు.

వడ్డీలేని రుణాలతో ఆర్థిక ఉన్నతి

రావికమతం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ, ఎస్టీ మహిళా సభ్యులకు ఉన్నతి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నట్లు వెలుగు **ఏపీఎం ఈశ్వర రావు** చెప్పారు. ఎస్సీ, ఎస్టీ డ్వాక్రా మహిళా సభ్యులకు రూ.1.62 కోట్లు మేర వడ్డీలేని రుణాలుగా అందజేసేందుకు ప్రతిపాదనలు పంపామని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయని చెప్పారు. ఇప్పటి వరకు 80 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి రూ.42 లక్షల రుణాలు మంజూరు చేశామన్నారు. ఉన్నతి పథకంలో మహిళలకు రుణాలు అందించి లక్ష్యాలు చేరుకునే విషయంలో గ్రామాల్లో ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ మహిళా సభ్యులు కూడా తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఉన్నతి పథకంలో ఎస్సీ, ఎస్టీ డ్వాక్రా మహిళా సభ్యులకు వడ్డీలేని రుణాలు 25.93 శాతం ఇవ్వడం ద్వారా రావికమతం 22వ స్థానంలో ఉందని ఏపీఎం ఈశ్వరరావు తెలిపారు.

అఖండ జ్యోతిని వెలిగిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

పార్థసారథి ఆలయంలో అఖండ దీపోత్సవం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తికమాసం నాల్గవ సోమవారం సందర్భంగా స్థానిక పార్థసారథి ఆలయంలో అఖండ దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరయ్యారు. ముందుగా స్వామి వారికి, గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ చేతుల మీదుగా అఖండ దీపం వెలిగించిన తరువాత దీపోత్సవం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆనంద వనం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దేవరాపల్లి కూరగాయల వ్యాపారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం భారీ అన్నసమారాధన జరిగింది. రాయపురెడ్డి వారి మామిడితోటలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా భోజనాలు చేశారు. ★ తిమిరాం ఉమా మహేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో మంగళవారం అన్న సమారాధన జరుగుతుందని అర్చకులు పాకల కామేశ్వరరావు శర్మ తెలిపారు. రావికమతం, న్యూస్‌టుడే: నందీశ్వర ఆలయం వద్ద అన్న సమారాధన ఏర్పాటు చేశారు. కొత్తకోట, మర్రివలస, కన్నంపేట, దొండపూడి, మత్స్యవానిపాలెం, గంపవానిపాలెం, జెడ్.కొత్తపట్నం, వమ్మవరం తదితర గ్రామాల నుంచి 3వేల మంది వరకు తరలివచ్చి స్వామి వారి తీర్థ ప్రసాదం స్వీకరించారు. సర్పంచి కేన లోవరాజు, ఎంపీటీసీ సభ్యుడు కుంచా లక్ష్మీశంకరరావు, శీలం శంకరరావు, గుమ్మడి దొరబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చెట్ల కింద కింద భోజనం చేస్తున్న ప్రజలు

భూముల పరిరక్షణకు ఆదివాసీల ఆందోళన

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఆదివాసీ భూముల పరిరక్షణలో ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని సోమవారం పట్టణంలో ఆందోళన చేపట్టారు. సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆదివాసీల హక్కులను కాపాడాలని, రెవెన్యూ రికార్డుల్లో సాగుదారులుగా తమను చేర్చాలని నినాదాలు చేశారు. లిబరేషన్ రాష్ట్ర నాయకుడు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టరేట్ వద్ద నినాదాలు చేస్తున్న ఆదివాసీలు

డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా మారుద్దాం..!

సైకిల్ తొక్కుతున్న ఎమ్మెల్యే రాజు తదితరులు

చోడవరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహితంగా మార్చడానికి అంతా ఏకమవ్వాలని చోడవరం పట్టణంలో భారీగా ర్యాలీ జరిగింది. పోలీసుశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీలో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు, ప్రజలు, పోలీసులు పాల్గొన్నారు. పోలీసులతో కలిసి ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు సైకిల్ తొక్కి ఉత్సాహం నింపారు. ర్యాలీ అగ్రభాగాన ఎమ్మెల్యే రాజు, అనకాపల్లి డీఎస్పీ శ్రావణి, ఇన్‌స్పెక్టర్ అప్పలరాజులు నడవగా అందరూ పాల్గొన్నారు. కొత్తూరు కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. డీఎస్పీ శ్రావణి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను నిత్యం గమనించాలన్నారు. సబ్‌ఇన్‌స్పెక్టర్లు నాగ కార్తిక్, జోగారావు, రొంగలి రమణ, కనిశెట్టి మత్స్యరాజు, సకురు కోటేశ్వరరావు, భాస్కర్‌దాస్, దొడ్డి కిషోర్, లైన్స్ క్లబ్ ప్రతినిధులు గనిరెడ్డి, నాగబాబు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రోలుగుంట: సీఎం సహాయనిధి నుంచి మండలానికి చెందిన 8 మందికి నిధులు విడుదల కాగా వాటిని ఎమ్మెల్యే రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ మేరకు మండలంలోని రత్నంపేట, శరభవరం, కె.నాయుడుపాలెం, నిండుగొండ, రోలుగుంట, అడ్డసరం ఇద్దరికి జగ్గంపేట గ్రామాలకు చెందిన వారికి వీటిని ఎమ్మెల్యే రాజు అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు పంచాడ చంద్రరావు, గొల్లు రమణ, రోలుగుంట ఎంపీటీసీ సభ్యులు సుర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

చింతపాక రేషన్‌డిపోలో అక్రమాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మండలంలోని చింతపాక రేషన్ డిపో డీలర్ నాగమణిపై అధికారులు 6ఏ కేసు నమోదు చేశారు. డిపోలో అక్రమాలు జరుగుతున్నాయని, కార్డుదారులకు సరుకులు సరిగా ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనిపై సివిల్ సప్లై డీటీ భాస్కరరావు, సిబ్బంది కలిసి సోమవారం డిపోను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. 110కేజీల బియ్యం అదనంగా నిల్వ ఉన్నట్లు గుర్తించారు. కార్డుదారులకు వేలిముద్రలు వేయించుకుని వారికి సరుకులు ఇవ్వకుండా డబ్బులు ఇస్తున్నట్లు నిర్ధారించారు. రేషన్ బియ్యంతో వ్యాపారం చేస్తూ అక్రమంగా సంపాదిస్తున్నట్లు స్థానికులు ఆరోపించారు. అక్రమాలకు పాల్పడుతున్న డీలర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డిపో డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. సీతయ్యపేట డీలర్‌కి చింతపాక డిపో బాధ్యతలు అప్పగించారు.

డిగ్రీలో తక్షణ ప్రవేశాలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిగులు సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదలైందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజు తెలిపారు. బీఏ చరిత్రలో మూడు సీట్లు, రాజనీతిశాస్త్రంలో 25, బీఎస్సీ భౌతిక శాస్త్రంలో 27, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్‌లో ఒకటి ఖాళీలు ఉన్నాయి. ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో బీఎస్సీ రసాయనశాస్త్రం, బీఎస్సీ వృక్షశాస్త్రంలో నాలుగేసి సీట్లు చొప్పున, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్‌లో ఆరుసీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 20 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. 21న మెరిట్ జాబితా విడుదల చేస్తామని, 22 నుంచి 24 వరకు అడ్మిషన్ పోర్టల్‌లో అప్‌లోడ్ జరుగుతుందని వివరించారు.

కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఎనిమిది గంటల పని విధానాన్ని పది గంటలకు పెంచడం శ్రమ దోచుకోవడమేనని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అడిగర్ల రాజు అన్నారు. రాష్ట్రంలో అనేక పరిశ్రమల్లో నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదని, కార్మికశాఖను నిర్వీర్యం చేశారని విమర్శించారు. విశాఖపట్నంలో డిసెంబరు 31 నుంచి జనవరి నాలుగు వరకు ఈ సభలు జరుగుతాయని తెలిపారు. ముఠాకార్మిక సంఘం జిల్లా నాయకులు కె.నానాజీ, జి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

చోడవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని యడ్లవీధి అన్ని నివాసిత ప్రాంతాల్లో నీటి ఎద్దడి లేకుండా చేయాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే రాజు ప్రత్యేక చర్యలు చేపట్టారని తెదేపా నాయకులు పేర్కొన్నారు. ఆంజనేయ స్వామి విగ్రహం సమీపంలో సోమవారం కొత్తగా బోరును తవ్వే పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. తెదేపా పట్టణ శాఖ అధ్యక్షుడు ఎర్రంశెట్టి ఆధ్వర్యంలో జరిగిన బోరు తవ్వేపనుల కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు బొంతు దేముడు, పాల సంఘాధ్యక్షుడు ఈర్లె శ్రీనివాస్, తెదేపా పట్టణశాఖ మాజీ అధ్యక్షుడు గోర్లె సుధాకర్, కొట్టాన సత్తిబాబు, గండి నాయుడు, మాదిరెడ్డి జోగినాయుడు, కొనేం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

త్రికాగ్ని కాలాయ

కల్యాణపులోవ పోతురాజుబాబు ఆలయంలో శివ లింగానికి పూజలు

సంగమేశ్వర ఆలయం వద్ద శారదానదిలో స్నానాలు

తిమిరాం శివాలయంలో....

మాకవరపాలెం.. నందీశ్వరునికి అభిషేకం చేస్తున్న అర్చకులు

మాడుగులలో..

కార్తిక మాసం ఆఖరి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారు జాము నుంచి భక్తులు బారులుతీరారు. ప్రదక్షిణలు, అభిషేకాలతో శివాలయాల్లో ఆధ్యాత్మికత సంతరించుకుంది. భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశారు. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని ఆలయాల్లో విశేషపూజలు జరిగాయి. - న్యూస్‌టుడే, బృందం

కొండపై దీపారాధన

శివపురంలో అయ్యప్ప భక్తులతో పద్మావతి

బంగారుమెట్టలో అన్నప్రసాదాలను వడ్డిస్తున్న తాతయ్యబాబు

కె.కోటపాడు ఆలయంలో సామూహిక పూజలు

కుష్ఠు సర్వేపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారిణి సురేఖ

రావికమతం, న్యూస్‌టుడే: కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కుష్ఠు బాధితుల గుర్తింపు కోసం నిర్వహిస్తున్న సర్వేపై ఆరోగ్య సిబ్బందికి సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీహెచ్‌సీలో వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ ఎల్సీడీసీ సర్వే బ్యానర్‌ను ఆవిష్కరించి సచివాలయం ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది సర్వేను ఎలా చేయాలో అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ పరిధిలో కుష్ఠు నిర్ధారణ కోసం 48 బృందాలు ఏర్పాటు చేశామని, ప్రతి ఇంటికీ వెళ్లి మచ్చలు ఎవరికైనా ఉంటే సస్పెక్టెడ్ కేసులుగా గుర్తించి పీహెచ్‌సీకి సమాచారం అందించాలని చెప్పారు. ముందుగా గుర్తించడంతో చేతులు, కాళ్లు వంకరగా ఉండకుండా ముందుగా మందులు తీసుకుంటే ఏ అవయవాలు లోపాలు ఉండకుండా ఉంటాయని చెప్పారు. మచ్చలు రాగి రంగులో ఉంటాయని వ్యాధిని గుర్తించే విధానంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కుష్ఠు రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటే అంగవైకల్యం రాకుండా ఉంటాయని చెప్పారు. ఆరోగ్య విస్తరణాధికారి పాతాళ రామారావు, ఏఎన్ఎం రమణమ్మ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

చీడికాడ, న్యూస్‌టుడే: సమస్య: చీడికాడ మండలం తురువోలు అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల సమీపంలో రోజూ వ్యర్థాలను తగలబెడుతున్నారు. ఈ పొగతో చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **– నాయుడు, తురువోలు**

✓: ఆ ప్రాంతంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం.**– గోపి, ఇన్‌ఛార్జి పంచాయతీ విస్తరణాధికారి**

చోడవరం న్యూస్‌టుడే:పట్టణంలోని కోఆపరేటివ్ కాలనీ(లిటిల్ ఏంజల్ స్కూల్ సమీపంలో) నివాసిత గృహాల సముదాయం వద్ద చెత్త పేరుకుపోయింది. పారిశుద్ధ్య సిబ్బంది రావడం లేదు..**– కార్తిక్, చోడవరం.** ✓: సిబ్బందిని పంపించి చెత్తను తొలగించే చర్యలు చేపడతాను– కె.శ్రీనివాసరావు, కార్యదర్శి, చోడవరం.

క్విజ్‌పోటీలతో విజ్ఞానం మెరుగు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన జరిగిన కవి సమ్మేళనం అలరించింది. వెలిచేటి అనంత ఉమాశంకర్ మహేశ శతకంలోని పద్యాలు వినిపించారు. ఉపాధ్యాయిని నాగవల్లి తదితరులు పుస్తకాల విశిష్టతపై కవితలు వినిపించారు. వీరందరినీ గ్రంథాలయ అధికారిణి దమయంతి సత్కరించారు. అనంతరం చిత్రలేఖన పోటీ నిర్వహించారు. యాభైమంది పిల్లలు ఈ పోటీలో పాల్గొన్నారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే : క్విజ్‌పోటీలతో విద్యార్థులకు విజ్ఞానం మెరుగుపడుతుందని స్థానిక ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజు పేర్కొన్నారు. గ్రంథ పాలకురాలు పద్మావతి ఆధ్వర్యంలో సోమవారం చౌడువాడ గ్రంథాలయం వద్ద ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.

సత్కారం పొందిన కవులు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గ్రంథాలయవారోత్సవాల్లో నాల్గవ రోజు సందర్భంగా విద్యార్థులకు డిబేట్, సాయంత్రం 5, 6 తరగతుల వారికి పఠన పోటీలు జరిగినట్లు నిర్వాహకులు వెంకటేశ్వర్లు తెలిపారు.

రోలుగుంట, న్యూస్‌టుడే: 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రోలుగుంట గ్రంథాలయం ఆవరణలో బాలబాలికలకు చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనానికి సంబంధించి పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై పోటీలను జరిగాయి. బాలికలు సందేశాత్మక ముగ్గులు వేశారు. గ్రంథాలయాధికారి రాజబాబు ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి

వేసిన ముగ్గులను చూపుతున్న విద్యార్థినులు

వేలం ప్రకటన

మహారాజశ్రీ చోడవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 50/2014 - EP 54/2022

డిక్రీహోల్డర్: **ఉడావెంకట బెన్నేశ్వరరావు** ...DHr

అండ్: **పడాల లక్ష్మి** ...JDr

పై నెంబరు DHrకు JDrవల్ల రావలసిన పై నెంబరు డిక్రీ అమలు పైకంనకు JDr తాలూకా యిందలి అమలు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి వలన తే:10-12-2025దీన ఉదయం గం॥ 10.30లకు లగాయితు సాయంకాలం గం॥ 5.00ల లోగా బహిరంగ వేలం వేయబడును. సదరు వేలం పాడదలచినవారు వేలం తేదీన పైకోర్టుకు హాజరుఅయి వేలం పొందుకోవలెనని యిందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

Item No.1: Now Anakapalli District (Erstwhile Visakhapatnam Dt.) Chidikada Mandalam, Vintipalem Village, S.No. 42-12 an Extent of Ac. 0-16 Cents Zeroyathi Wet Land bounded by: **East:** Wet Land of Kakara Kandamma etc., **South:** Wet Land of Padala Satyanarayana etc., **West:** Wet Land of Padala Yerukanna Dora, **North:** Gorja.

Item No.2: Survey No.42-1B an extent of Ac. 0-08 Cents Zeroyathi Wet Land Bounded by: **East :** Wet Land of Padala Varahalu, **South:** Wet Land of Padala Suribabu etc., **West:** Wet Land of Padala Satyanarayana, **North:** Gorja.

Item No.3: Survey No.42-1D an extent of Ac. 0-03 1/2 Cents Zeroyathi Wet Land Bounded by: **East:** Wet Land of Padala Suribabu etc., **South:** Channel, **West:** Wet land of Padala Simhachalam **North:** Wet Land of Padala Satyanarayana.

DHR Value of Rs. 2,20,000-00
Ameen Value Rs. 11,00,000-00

Chodavaram
Dt. 17-11-2025

V. PALAVELLI
Advocate

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1
కాంత

స్క్రీన్-2
ది గర్ల్‌ఫ్రెండ్

నేడు ఎమ్మెల్యే పర్యటన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం, నాయుడుపాలెం, తిక్కవానిపాలెం, వాడచీపురుపల్లి గ్రామాల్లో మంగళవారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పర్యటించనున్నారని ఈవోపీఆర్డీ మురళీధర్ పట్నాయక్ తెలిపారు. పర్యటనలో భాగంగా ప్రజల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని తెలిపారు. అధికారులంతా పాల్గొనాలని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే : ?: పాతగోశాల దరి షిప్‌యార్డ్ లేఅవుట్ పార్కు సమీపంలో వీధి దీపం వెలగడం లేదు. – శ్రీనివాసరావు ✓: మరమ్మతులు చేపడతాం. – హరి బహదూర్, ఏఈ, జోన్–8

?: 95వ వార్డు శ్మశాన వాటికకు వేళ్లే మార్గంలో తుప్పలు పెరిగి అసౌకర్యంగా ఉంది. – రామారావు ✓: తుప్పలను తొలగించే ఏర్పాటు చేస్తాం. – రమణమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం గోపాల్‌నగర్‌లో వ్యర్థాలు పేరుకుపోయాయి. – పి.తాతారావు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి

?: సబ్బవరం సాయినగర్ కాలనీ నుంచి వచ్చే వాడుక నీరు వ్యాపార దుకాణాల ముందు నిలిచిపోతుంది. – జి.వెంకునాయుడు ✓: కాలువ తవ్వించే ఏర్పాటు చేస్తాం. –డి.ప్రసాదరావు, సర్పంచి

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడలో శునకాల బెడద ఎక్కువగా ఉంది. పాదచారులు, వాహనదారులపై దాడి చేస్తున్నాయి. – నాగేశ్వరరావు ✓: శునకాల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. –మురళీధర్ పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి, పరవాడ

అస్తవ్యస్తంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ

సెప్టిక్ ట్యాంక్‌ల నుంచి బయటకు వచ్చేస్తున్న మురుగు

వేపగుంట, న్యూస్‌టుడే : అప్పన్నపాలెం జెఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. మురుగు పారే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఇళ్లల్లోని సెప్టిక్ ట్యాంక్‌ల నుంచి వచ్చే మురుగు బయటకు పొంగి పొర్లుతోంది. దీంతో కాలనీ వాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ సమస్యపై జోనల్ కార్యాలయంలో, స్థానిక సచివాలయంలో ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇళ్ల మధ్య మురుగు నిలిచిపోయి దోమలకు ఆవాసంగా మారుతుందని వాపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రెండు వందలకు పైగా ఇళ్లు: జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో సుమారు రెండు వందలకు పైగా ఇళ్లు ఉన్నాయి. వీరి ఇళ్లలోని మురుగు బయటకు వెళ్లేందుకు ఒకే

జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో..

ఒక్క లైను భూగర్భ డ్రైనేజీని నిర్మించారు. అది ఎప్పటికప్పుడు పూడుకుపోతుంది. దీంతో మురుగు బయటకు పొంగి పొర్లుతుంది. ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా కలపకపోవడంతోనే ఇలా జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. చాలాసార్లు ఇదే పరిస్థితి నెలకొంటుందని.. మురుగు పేరుకుపోతుండడంతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు పేర్కొన్నారు.

చర్యలు తీసుకుంటాం : భూగర్భ డ్రైనేజీ సమస్యపై సంబంధిత విభాగం సిబ్బందితో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటాం. పూర్తి స్థాయిలో పనులు చేయిస్తాం. భవిష్యత్తులో సమస్య పునరావృతం కాకుండా మరమ్మతులు చేపడతాం. – శంకర్రావు, ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్, జోన్–8

విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

పినగాడి (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం పినగాడి కూడలి నుంచి జీవీఎంసీ 95వ వార్డు లక్ష్మీపురం వరకు రూ.14.50కోట్లతో చేపట్టిన 60 అడుగుల రహదారి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఆదేశించారు. కూటమి నాయకులతో కలిసి పినగాడి వద్ద రహదారి నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. పనుల్లో జాప్యం లేకుండా వేగంగా చేపట్టాలని గుత్తేదారును, సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై ఆరా తీశారు. కార్యక్రమంలో పెందుర్తి పీఏసీఎస్ అధ్యక్షుడు అయితి సింహాచలంనాయుడు, నాయకులు బైలపూడి హరగోపాల్, గొర్లె అప్పారావు, తనకాల శ్రీనివాసరావు, కర్రి శివ, తదితరులు పాల్గొన్నారు.

పినగాడి వద్ద నాయకులతో కలిసి రహదారి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

భక్తులకు అసౌకర్యం లేకుండా చూడండి

కనకమహాలక్ష్మి ఆలయ అధికారులకు కలెక్టర్ ఆదేశం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరంలోని బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆలయ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అమ్మవారి ఆలయానికి వెళ్లిన ఆయన క్యూలైన్లు, దర్శనాలు, ప్రసాదాల వితరణ, విక్రయ కేంద్రాల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనాలు కల్పించాలని, నాణ్యమైన అన్నప్రసాదాలను అందించాలన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలన్నారు. సమావేశంలో ఈవో కె.శోభారాణి, ఈఈ సీహెచ్.వి.రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆలయంలో ఏర్పాట్లపై సమీక్షిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఈఓ శోభారాణి, ఈఈ రమణ తదితరులు

బాలలకు చిత్రలేఖనం పోటీలు

పెందుర్తి, పరవాడ, సబ్బవరం, న్యూస్‌టుడే: పెందుర్తి శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బాలలకు చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అందమైన చిత్రాలు గీశారు. కార్యక్రమంలో యూనిక్, లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.ఆదినారాయణ, కేఎస్ఎన్ రాజు, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పతకంశెట్టి భూలోకరావు, ఆడారి రామకృష్ణ, పెంటకోట గణేశ్, తదితరులు పాల్గొన్నారు. ★ పరవాడ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు 'స్వర్ణాంధ్ర' అంశంపై చిత్ర లేఖనం పోటీ నిర్వహించారు. విద్యార్థులు పోటీలో పాల్గొని అందమైన చిత్రాలు గీశారు. విజేతలకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందిస్తామని గ్రంథాలయ అధికారి లక్ష్మణరావు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు ★ సబ్బవరం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు కుర్చీ ఆటను గ్రంథాలయ అధికారిణి వి.శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు.

పెందుర్తి గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న బాలబాలికలు

ప్రజాసమస్యల పరిష్కారంపై శ్రద్ధ వహించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న గండి బాబ్జీ, నాయకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్‌లో భాగంగా ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై అధికార యంత్రాంగం శ్రద్ధ వహించాలని పెందుర్తి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. సోమవారం ఆయన పెందుర్తి మండల తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వినతుల స్వీకరణ తీరు, పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. మండలంలోని పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలపై కూటమిలోని అన్ని పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో గుండు అప్పలరాజు, పరిపాలనాధికారి కొల్లి వెంకటరావుకు సూచించారు. ఇప్పటికే ఈ విషయంపై కలెక్టర్ నుంచి ఆదేశాలొచ్చాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా బాబ్జీ వెంట పాల్గొన్న నాయకులు ఎంపీడీవోకు, తహసీల్దార్ ఐ.వెంకట అప్పారావుకు, సీఐ కేవీ సతీశ్‌కుమార్‌కు పలు సమస్యలపై వినతులు సమర్పించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు కునిగంటి కనకరాజు, ఉపాధ్యక్షుడు గొలగాని సత్యనారాయణ, జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, నాయకులు వంశీదీప్, సరిపల్లి, జంగాలపాలెం సర్పంచిలు గొర్లె రామకృష్ణ, గొరపల్లి నరసింగరావు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌కు తొమ్మిది అర్జీలు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జోనల్ కార్యాలయంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కారవేదికకు (పీజీఆర్ఎస్) తొమ్మిది అర్జీలు వచ్చాయి. కృష్ణానగర్‌లో కాలువ నిర్మాణం పూర్తిచేయాలని, పాపయ్యరాజుపాలెంలో పశువుల పెంపకంతో కలుగుతున్న అసౌకర్యాన్ని తొలగించాలని, సుజాతనగర్ టీచర్స్‌లేఅవుట్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, పార్కు క్లీనింగ్ చేయించాలంటూ వచ్చిన పలు అర్జీలను ఇన్‌ఛార్జి జడ్సీ శంకర్రావు ప్రజల నుంచి స్వీకరించి ఆయా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఇన్‌ఛార్జి జడ్సీ శంకర్రావు

సబ్బవరం డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిగిలి ఉన్న సీట్లకు ఈ నెల 17 నుంచి 20 వరకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని ప్రిన్సిపల్ బి.శంకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్‌లో 01, బోటనీలో 31, బీకాం కంప్యూటర్స్‌లో 7, బీఏ చరిత్రలో 4 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. అర్హత కలిగి ఆసక్తి ఉన్నవారు కళాశాలకు వచ్చి ప్రవేశం పొందవచ్చని పేర్కొన్నారు.

ఘనంగా పడిపూజ

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట రామాలయంలో అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా జరిగింది. గురుస్వామి రమణ, తనకాల శ్రీనివాసరావు, మదక పైడిరాజు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో హాజరై పూజ జరిపించారు. అరటి దవ్వలతో ఏర్పాటు చేసిన మందిరం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

పూజలందుకున్న అయ్యప్పస్వామి

నిర్వాసిత రైతులకు 5సెంట్ల చొప్పున భూమి

ఆరిలోవ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణాపురంలోని నిర్వాసిత రైతులకు 5 సెంట్ల చొప్పున ప్రభుత్వ స్థలం అందజేస్తామని విశాఖ రూరల్ తహసీల్దార్ పాల్‌కిరణ్ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం శ్రీకృష్ణాపురం సామాజిక భవనంలో బాధిత రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ముడసర్లోవలో రైల్వే జోన్ కార్యాలయానికి 51 మంది రైతులకు చెందిన 54 ఎకరాలను కేటాయించారన్నారు. ఆయా రైతులకు నష్టపరిహారంగా 5 సెంట్ల చొప్పున ప్రభుత్వ స్థలం ఇచ్చేందుకు నివేదిక పంపుతున్నామని పాల్‌కిరణ్ తెలిపారు. పరిహారం ప్రకటించకుండా నిర్మిస్తున్న రైల్వేజోన్ నిర్మాణ పనులను శ్రీకృష్ణాపురం రైతులు ఈ ఏడాది మార్చిలో 20 రోజులపాటు అడ్డుకున్నారు. దీంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. అధికారులు స్పందించకపోవడంతో ఏప్రిల్ 12న 'మట్టి పరీక్షలతో సరి' శీర్షికతో 'ఈనాడు' పత్రికలో కథనం ప్రచురితమైంది. దీనికి తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు స్పందించారు. రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కలెక్టరును కలిసి రైతుల సమస్యలను వివరించారు. న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని నాడు కలెక్టర్ హరేంధిరప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం గ్రామసభలో పరిహారం ప్రకటించారు.

గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దారు పాల్ కిరణ్

పినగాడిలో చోడేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, నాయకులు

టి.జంగాలపాలెంలో...

పెదయాతపాలెంలో..

దక్షవాటిలో పూజలు చేస్తున్న విదేశీ మహిళలు

హరహర మహాదేవ శంభో శంకర

శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: కార్తిక మాసం చివరి వారాన్ని పురస్కరించుకొని సోమవారం పెందుర్తి నియోజకవర్గంలోని శివాలయాలు హర నామస్మరణతో మార్మోగాయి. వేకువజాము నుంచే పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు తరలివచ్చారు. అర్చకులు పరమేశ్వరుడికి అభిషేకాలు, అర్చనలు చేశారు. మహిళలు ధ్వజస్తంభాలు, రావి చెట్ల వద్ద దీపారాధనలు చేశారు. పూజారులకు దీపదానాలు చేసి కార్తిక దామోదరుడిని సేవించారు. ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ, సదుపాయాలు కల్పించారు.

★ పెందుర్తి మండలం పినగాడి గ్రామంలో కొలువైన చోడేశ్వర స్వామిని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు దర్శించుకున్నారు. అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనాలు చేశారు, అర్చనలు చేశారు. ★ జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్ పోర్టుకాలనీలో కొలువైన పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిగాయి. ★ 97వ వార్డు సుజాతనగర్ హరిహర క్షేత్రంలోని కేదారేశ్వర స్వామికి అర్చకులు విశేష అభిషేకాలు చేశారు. ★ 96వ వార్డు పెందుర్తి ప్రశాంతినగర్‌లో వెలసిన స్వయంభూలింగం మల్లికార్జున స్వామి ఆలయంలో సాయంత్రం నందీశ్వరుడికి అభిషేకం నిర్వహించారు. ★ పెందుర్తి మండలం సరిపల్లిలోని స్వయంభూ మల్లీశ్వరస్వామి, పాత పెందుర్తి శివాలయం, దువ్వపాలెం భీమేశ్వరస్వామి ఆలయాల్లో అర్చనలు, అన్నదానాలు జరిగాయి.

కృష్ణానగర్ ఆలయంలో..

సింహపురికాలనీ శివాలయంలో రుద్రాభిషేకం చేస్తున్న భక్తులు

వేపగుంట, న్యూస్‌టుడే : వేపగుంట శివాలయం మెట్టపై ఉమా నాగలింగేశ్వరస్వామి ఆలయంలో, ముత్యమాంబ అమ్మవారి ఆలయంలో, శానాతివానిపాలెం ఉమా మహేశ్వరస్వామి ఆలయంలో, సింహపురికాలనీ శివాలయంలో, ప్రహ్లాదపురం, కృష్ణానగర్, పల్లినారాయణపురం, నాయుడుతోట సమీప వెంకటసాయినగర్ శివాలయంలో, నరవ స్వయంభూలింగ ఉమానాగలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు ఘనంగా జరిగాయి. ప్రతీ ఆలయం వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఇరువాడ భీమలింగేశ్వరుడిని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, లింగాలతిరుగుడు సోమలింగేశ్వరుడిని పెందుర్తి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి గండిబాబ్జీ దర్శించుకున్నారు. జంగాలపాలెంలో జ్ఞానలింగేశ్వరునికి భక్తులు స్వహస్తాలతో పూజలు, అభిషేకాలు చేసుకున్నారు.

★ పెదయాతపాలెం ద్వాదశ జ్యోతిర్లింగాలయంలో, వంగలి సోమలింగేశ్వరాలయంలో, మొగలిపురం ఈశ్వర్ ఘాట్ వద్ద, పెదనాయుడుపాలెం మల్లికార్జునస్వామి ఆలయంలో, దేవీపురంలోని దక్షవాటిలో పూజలు, అభిషేకాలు జరిగాయి. సబ్బవరం ఉమారామంలింగేశ్వస్వామి ఆలయంలో అన్న సంతర్పణ జరిగింది.

శ్రమశక్తినగర్‌లోని పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి

సబ్బవరం ఉమారామలింగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న పురోహితులు

స్వయంభూవరంలోని స్వయంభూలింగేశ్వరస్వామి

తాడి గ్రామంలో..

పరవాడలోని మల్లికార్జునస్వామి

దేశపాత్రునిపాలెంలోని ఉమారామలింగేశ్వరస్వామి

అప్పికొండ సోమేశ్వరాలయంలో జరిగిన అన్నసమారాధన

పరవాడ, న్యూస్‌టుడే: పెదగంట్యాడ మండలం అప్పికొండ సోమేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. స్వయంభూవరంలోని స్వయంభూలింగేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పరవాడ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు నాగరాజశర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం జరిగింది. దేశపాత్రునిపాలెం ఉమారామలింగేశ్వర స్వామి, ఫార్మాసిటీ శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

సుజాతనగర్ హరిహర క్షేత్రంలో..

పెందుర్తి ప్రశాంతినగర్‌లో..

అడుగడుగునా గుంతలు.. తప్పని అవస్థలు



సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం నుంచి పెట్రో యూనివర్సిటీకి వెళ్లే రహదారికి అడుగడుగునా గుంతలు పడ్డాయి. అంతకాపల్లి, నాయనమ్మపాలెం, రావులమ్మపాలెం వంగలి, తెలికలిపాలెం తదితర గ్రామాల ప్రజలు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. సుమారు 6 కిలో మీటర్ల పొడవున అడుగుకో గుంత ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. గత రెండేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నా అధికారులు ఎటువంటి మరమ్మతు పనులు చేపట్టలేదు. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీరు నిలిచిపోయి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో సమస్య మరింత తీవ్రంగా ఉంటుందని ఆవేదన చెందుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొల్లలపాలెంలో ప్రభుత్వ స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించి ప్రహరీ నిర్మించారు. విషయం తెలుసుకున్న తహసీల్దారు బి.చిన్నికృష్ణ సంబంధిత స్థలాన్ని పరిశీలించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయమని ఆర్ఐ వీరయ్యను ఆదేశించారు. ఈ మేరకు వీరయ్య సోమవారం ఆ ప్రదేశాన్ని సందర్శించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

గొల్లలపాలెంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

పెందుర్తి సీహెచ్‌సీలో సదరం పరీక్షలు

పెందుర్తి, న్యూస్‌టుడే: వివిధ వైకల్యాలతో బాధపడుతున్న వారి ధ్రువీకరణ కోసం పెందుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సదరం శిబిరం నిర్వహించారు. ఆ మేరకు ఎముకల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు జరిగాయి. కేజీహెచ్‌కు చెందిన ఆర్థోపెడిక్ వైద్య నిపుణుడు డాక్టర్ కె.చక్రవర్తి పాల్గొని ధ్రువీకరణ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ హెచ్ఆర్‌కే దొర, దంత వైద్యాధికారి డాక్టర్ అవంతి, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న డాక్టర్ చక్రవర్తి

పొంచి ఉన్న ప్రమాదం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అమృతపురం నరవ రహదారిలో బంగారమ్మ ఆలయం వద్ద ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. చుట్టూ తుప్పలు పెరిగిపోవడంతో ప్రయాణికులకు కనిపించడం లేదు. ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించే క్రమంలో వాహనచోదకులు రోడ్డు అంచుల వరకు వెళ్తున్నారు. కల్వర్టుకు ఎటువంటి రక్షణ గోడ లేకపోవడంతో గుంతలో పడిపోయే ప్రమాదం ఉంది. నిత్యం ఈ మార్గం వాహన చోదకులతో రద్దీగా ఉంటుంది. రాత్రి వేళల్లో సమస్య ఇంకా తీవ్రంగా ఉంటుందని వాపోతున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

విద్యార్థుల్లో సేవా దృక్పథం పెరగాలి

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఎన్ఎస్ఎస్ శిబిరాలు దోహదపడతాయని పెందుర్తి ఆదర్శ కళాశాల కార్యదర్శి టి.థియోఫిలస్ అన్నారు. కళాశాల ఆధ్వర్యంలో సోమవారం నుంచి సుజాతనగర్‌లో ఎన్ఎస్ఎస్ శిబిరం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తొలిరోజు స్వచ్ఛతా ర్యాలీ, పరిసరాల పరిశుభ్రత చర్యలు చేపట్టారు. 23వ తేదీ వరకు శిబిరం కొనసాగుతుందని థియోఫిలస్ తెలిపారు. మంగళవారం కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ అధికారులు

గోడపత్రిక ఆవిష్కరణ

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: భారత విప్లవోద్యమ నిర్మాత చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా ఈ నెల 19న హైదరాబాద్‌లో జరగనున్న పుస్తకావిష్కరణ సభను విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ విశాఖ, విజయనగరం జిల్లాల ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆ మేరకు సోమవారం చినముషిడివాడ అంబేడ్కర్ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో సభకు సంబంధించిన ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.లక్ష్మీ, జిల్లా కార్యదర్శి యు.ఇందిర, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె.నిర్మల, జిల్లా కార్యదర్శి బి.రామకృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థి కూండ్రపు నాగేశ్వరరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ మేరకు అదే బ్యాచ్‌కు చెందిన తోటి పూర్వ విద్యార్థులంతా కలిసి తలోకొంత సొమ్ము వేసుకొని రూ.58వేలు సమకూర్చి నాయుడుపాలెం పంచాయతీ పరిధి కొండవానిపాలెం గ్రామంలోని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు సోమవారం రాత్రి అందజేశారు.

నాగేశ్వరరావు కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందిస్తున్న పూర్వవిద్యార్థులు

క్రమశిక్షణతో ఆదర్శవంత జీవితం

సూచనలిస్తున్న పెందుర్తి సీఐ సతీశ్‌కుమార్

పెందుర్తి, న్యూస్‌టుడే: చిన్న వయసు నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవడంతో ఆదర్శవంత జీవితం జీవించవచ్చని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. పెందుర్తిలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం సీఐ ఆధ్వర్యంలో బాల బాలికలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మహిళా రక్షణ, వ్యక్తిగత భద్రత, మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని సీహెచ్.చిన్నమ్మాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

(c) eenadu



మహా దీపం.. పరమేశ్వరుడి రూపం

తాడిపత్రి, న్యూస్‌టుడే: కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా జిల్లాలోని శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తాడిపత్రిలోని పెన్నా నది ఒడ్డున వెలసిన బుగ్గరామలింగేశ్వరుని ఆలయంలో పూజలు వైభవంగా జరిగాయి. ఉదయం లింగానికి అర్చనలు, వివిధరకాల అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి దర్శించుకున్నారు. రాత్రి మహిళా భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు. వాటితో మహాశివుడి రూపాన్ని తీర్చిదిద్దారు.

అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు విడుదల

ఉమ్మడి అనంత జిల్లాకు రూ.367.68 కోట్లు మంజూరు

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులు మంజూరు చేశాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 5,40,682 మంది రైతులకు రూ.367.68 కోట్లు విడుదల చేస్తూ సోమవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 19న రైతుల ఖాతాలకు నేరుగా నగదు జమ చేయనున్నట్లు అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల జేడీఏలు ఉమామహేశ్వరమ్మ, రామనాయక్ తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రూ.5 వేలు, పీఎం-కిసాన్ పథకం కింద రూ.2 వేల ప్రకారం ఒక్కో రైతుకు రూ.7 వేల చొప్పున జమ చేయనున్నట్లు వారు తెలిపారు.

● అనంతపురం జిల్లాలో మొత్తం 2,75,642 మంది రైతులకు రూ.188.92 కోట్లు మంజూరు చేశారు. అందులో అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.137.82 కోట్లు, పీఎం-కిసాన్ పథకం కింద రూ.51.10 కోట్లు చొప్పున మంజూరైంది.

● శ్రీసత్యసాయి జిల్లాలో 2,65,040 మంది రైతులకు రూ.178.76 కోట్లు మంజూరు కాగా, అందులో అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.132.52 కోట్లు, పీఎం కిసాన్ పథకం కింద రూ.46.24 కోట్లు మంజూరైంది.

పెన్నోబిలేశుడికి రథప్రాప్తి ఎన్నడో?

● రూ.కోట్లలో విరాళాలు సేకరణ
● మూడేళ్లయినా కొలిక్కిరాని పనులు
● కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న అధికారుల వైఫల్యం

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, ఉరవకొండ: దేవాదాయశాఖ అధికారుల వైఫల్యం, గుత్తేదారు ఇష్టారాజ్యం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి భక్తుల పట్ల శాపంగా మారింది. వందేళ్ల నాటి రథం శిథిలమై నాలుగేళ్లు, కొత్త రథం తయారీ పనులు మొదలై మూడేళ్లు కావొస్తోంది. అయినా కొత్త రథం తయారీ ఇప్పటికీ కొలిక్కి రాకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. నిధులు పుష్కలంగా ఉన్నా నాలుగేళ్లుగా శిథిల రథానికే మరమ్మతులు చేసి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. దీంతో స్వామివారి నూతన రథం కోసం విరాళాలు ఇచ్చిన వేలాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. అధికారులు స్పందించి వచ్చే ఏడాదైనా నూతన రథాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆదాయం ఉన్నా..

పెన్నహోబిలం ఆలయానికి వేల ఎకరాల భూమితో పాటు ఏటా హుండీల ద్వారా రూ.కోటికి పైగా ఆదాయం వస్తోంది. కొత్త రథం తయారీ కోసం భక్తులు మూడేళ్ల కిందటే రూ.కోటి వరకు విరాళాలు ఇచ్చారు. 2024 ఫిబ్రవరిలో రథం తయారీకి రూ.1.78 కోట్లకు టెండర్లు పిలిచి పనులను గుత్తేదారుకు కట్టబెట్టారు. మిగిలిన నిధుల్ని ఆలయ ఖాతా నుంచి వినియోగించేందుకు నిర్ణయించారు. అదే ఏడాది మార్చిలో రథం తయారీ పనులు మొదలుపెట్టగా అవి ముందుకు సాగలేదు. అప్పటి వైకాపా పాలకులకు గుత్తేదారు అనుకూలంగా ఉండటంతో పనులు చేపట్టకపోయినా పట్టించుకోలేదు. ఇదే క్రమంలో టెండరు పూర్తయ్యాక కూడా మరోసారి భక్తుల నుంచి విరాళాల సేకరణకు కరపత్రాలు ముద్రించారంటే అధికారుల నిర్లక్ష్యం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయం

అంతా ఆయన కనుసన్నల్లోనే..

గత వైకాపా ప్రభుత్వంలో రథం తయారీ పనుల్ని వైకాపాకు వీరవిధేయుడైన ఓ వ్యక్తికి అప్పగించారు. గత ఎన్నికలకు ముందు కొందరు తయారీదారులతో ఒప్పందం కుదుర్చుకుని హడావుడి చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత బదిలీల్లో అక్కడి అధికారులను మార్చారు. ఆ తరువాత వచ్చిన అధికారులు రథం తయారీపై రాజకీయాన్ని ప్రారంభించారన్న ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారు మీద ఒత్తిడి తెచ్చి, రథం తయారీని వేగవంతం చేయకుండా ఈ ప్రభుత్వంలో కూడా ఆయనకే వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓ అధికారితో పాటు మరో కీలక వ్యక్తి డబ్బును డిమాండు చేయడంతోనే రథం తయారీదారులు పనులు వదిలేసినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో అధికారులకు, తయారీదారులకు మధ్య పెద్దఎత్తున వాదనలు జరిగి పంచాయితీలు కూడా చేసినట్లు ప్రచారం జరుగుతోంది. రథం నిర్మాణంపై పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఇన్‌ఛార్జి ఈవో తిరుమల రెడ్డి వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదని.. తాను బాధ్యతలు తీసుకుని కొన్ని రోజులే అయ్యిందన్నారు.

వేదికపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రి సవిత, ఎమ్మెల్యే సింధూర, రాష్ట్ర నోడల్ అధికారులు కృష్ణబాబు, వీరపాండియన్, జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్

ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి ఈనెల 19న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర ప్రముఖులు రానున్న నేపథ్యంలో సోమవారం పుట్టపర్తిలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్‌లోని పీజీ ఆర్ఎస్ హాల్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత, రాష్ట్ర నోడల్ అధికారులు కృష్ణబాబు, వీరపాండియన్, జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోలీసు, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో ప్రధాని, సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ బందోబస్తు, ట్రాఫిక్, వసతులు, ఇతర ప్రధాన అంశాలపై చర్చించారు. సమావేశంలో జేసీ మౌర్య భరద్వాజ్, సత్యసాయి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

మ్యాప్ ద్వారా వివరిస్తున్న డీఐజీ షిమోషి, ఎస్పీ సతీష్‌కుమార్

ప్రముఖుల పర్యటనకు భద్రత కట్టుదిట్టం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంత్యుత్సవాలకు పుట్టపర్తిలో ప్రముఖులు పర్యటించనున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని డీజీ మధుసూదనరెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డీజీ మధుసూదన్‌రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు షిమోషి, పక్కీరప్ప కాగినెల్లి, అన్బురాజన్, సత్య యేసుబాబు, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌లు పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ, ఎస్పీలు ప్రధాని పర్యటనకు సంబంధించి రూట్‌మ్యాప్‌ను, సందర్శించే ప్రదేశాల వివరాలను గూగుల్ జియో మ్యాప్ ద్వారా డీజీ, ఐజీలకు వివరించారు. అనంతరం డీజీ, ఐజీలు మాట్లాడుతూ ప్రముఖుల పర్యటన ఎలాంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా జరగాలన్నారు, కేటాయించిన బాధ్యతల్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే కంట్రోల్‌రూంకి తెలపాలని సూచించారు. రోడ్డుమార్గాలు, ట్రాఫిక్ మళ్లింపు, కాన్వాయ్, విమానాశ్రయం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, బహిరంగ ప్రదేశాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా బందోబస్తు నిర్వహించాలన్నారు. సమీక్షా సమావేశంలో ఎస్పీలు జగదీష్, పరమేశ్వరరెడ్డి, రాధిక, దీపికాపాటిల్, కృష్ణకాంత్‌పటేల్, రాణా, సుమిత్‌సునీల్, ట్రైనీ ఐపీఎస్‌లు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అర్జీని పరిశీలిస్తున్న కలెక్టర్ ఆనంద్

అర్జీలపై సొంత తెలివి ఉపయోగించొద్దు

అధికారులతో కలెక్టర్ ఆనంద్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'ప్రతి అర్జీ నాణ్యత, మెరుగ్గా పరిష్కరించాలి. కొందరు క్షేత్రస్థాయిలో సొంత తెలివి ఉపయోగించి.. పరిష్కరించకుండానే పరిష్కరించినట్లు దస్త్రాన్ని మూసేస్తున్నారు. ఈ తరహా వాటిని అసలు ఉపేక్షించేది లేదని కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం రెవెన్యూ భవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా బాధితుల నుంచి అర్జీలను స్వీకరించారు. కలెక్టర్‌తోపాటు డీఆర్ఓ మాలోల, ఉప కలెక్టర్లు ఆనంద్, మల్లికార్జునరెడ్డి, రమేశ్‌రెడ్డి, జేడీఏ ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొని వినతులను స్వీకరించారు. మొత్తం 395 మంది బాధితులు అర్జీలు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపొద్దన్నారు. జిల్లా అధికారులే కాదు.. మండల, గ్రామ స్థాయి అధికారులు సైతం అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీపై ఆడిట్ తప్పనిసరిగా జరగాలన్నారు. నిర్లిప్తత ప్రదర్శిస్తే మాత్రం శాఖపరంగా కఠిన చర్య ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు. తర్వాత దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేశారు.

రహదారులు.. పైపూతలకు దిక్కులేదు!

● ఏళ్లుగా మరమ్మతులు కరవు
● నిర్లక్ష్యంగా అధికారగణం

తాడిపత్రి నుంచి సజ్జలదిన్నె మీదుగా ఆలూరుకు వెళ్లే ఆర్అండ్‌బీ రహదారిలో గుంతలు పడిన చిత్రమిది. సుమారు 9 కి.మీ ఈ రహదారి ఉంది. రహదారి పొడవునా గుంతలున్నాయి. తారురోడ్డు నెర్రెలు చీలి అధ్వానంగా ఉంది. రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అనంతపురం (జేఎన్‌టీయూ), తాడిపత్రి, న్యూస్‌టుడే : రహదారులు, భవనాలశాఖ పరిధిలోని పలుచోట్ల రహదారులు అధ్వానంగా మారాయి. అనంతపురం జిల్లాలో 1,840 కి.మీ, శ్రీసత్యసాయి జిల్లాలో 2,400 కి.మీ మేరకు ర.భ.శాఖ పరిధిలో రహదారులున్నాయి. అందులో సుమారు 30 శాతం మేరకు రోడ్లు దారుణంగా ఉన్నాయని అధికారులు గుర్తించారు. కొన్ని చోట్ల ప్యాచ్‌వర్కులు, మరికొన్ని చోట్ల కొత్తగా రోడ్లు వేయాల్సి ఉంది. ఆర్అండ్‌బీ రహదారి అంటేనే ఎంతోమన్నికగా, గుంతలు లేకుండా ఉంటాయి. క్షేత్రస్థాయిలో నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో రోడ్డు నిర్మించిన కొంత కాలానికే గుంతలు ఏర్పడుతున్నాయి. పంచాయతీ, జడ్పీ రోడ్లకంటే దారుణంగా ఆర్అండ్‌బీ రోడ్లు తయారవుతున్నాయి. రోడ్లు నిర్మించిన తరువాత టెండరు ఒప్పందం ప్రకారం నిర్వహణ బాధ్యతలు కూడా గుత్తేదారుడిపై ఉంటుంది. ఇవేవీ అమలు కావడం లేదు. టెండర్లు నిర్వహిస్తే కమీషన్లు వస్తాయనే ఉద్దేశంతో కొందరు అధికారులు రోడ్డు మొత్తం పాడయ్యే వరకూ పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి.

● అనంత జిల్లాలో పెద్దపప్పూరు, కుందుర్పి, శింగనమల, గుంతకల్లు, గుత్తి, బొమ్మనహాళ్, శ్రీసత్యసాయి జిల్లాలో కదిరి, బుక్కపట్నం, హిందూపురం తదితర మండలాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయి.

వరద సాయం లేనట్లేనా?

భారీ వర్షాలు, తుపానులతో ఉమ్మడి జిల్లాలో కొంతవరకు రహదారులు దెబ్బతిన్నాయి. అయితే తుపాను తీవ్రత జిల్లాలో తక్కువగా ఉన్నందున ప్రత్యేక నిధులు కేటాయించలేదని సమాచారం. ఉన్న నిధులతోనే రోడ్లకు మరమ్మతు చేయించాలి. లేకపోతే ఇప్పటికే దెబ్బతిన్నవి మరింత అధ్వానంగా మారే అవకాశముంది. ఉమ్మడి జిల్లాలో సుమారు 500 కి.మీ. మేరకు మరమ్మతు చేయాల్సి ఉంది.

మరమ్మతులు చేయిస్తాం

- మురళీకృష్ణ, పర్యవేక్షక ఇంజినీరు, ర.భ.శాఖ

కొంతమేరకు రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వీటి వివరాలతో నివేదికను ప్రభుత్వానికి పంపించాం. మెయింటెనెన్స్ కింద గుంతలు పడిన రోడ్లు బాగు చేయిస్తాం.

నేడు పుట్టపర్తికి సీఎం, డిప్యూటీ సీఎం, గవర్నర్ రాక

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, గవర్నర్ అబ్దుల్‌నజీర్, మంత్రి లోకేశ్ మంగళవారం పుట్టపర్తికి రానున్నారు. వారు ప్రత్యేక విమానాల్లో వేర్వేరుగా సాయంత్రం 5 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి కాన్వాయ్‌లలో ప్రశాంతినిలయానికి చేరుకుంటారు. రాత్రికి ఇక్కడే బస చేస్తారు. బుధవారం ఉదయం హిల్‌వ్యూ స్టేడియంలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో కలిసి పాల్గొననున్నారు.

బీఫార్మసీ ఫలితాల విడుదల

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ పరిధిలో నిర్వహించిన బీఫార్మసీ పరీక్ష ఫలితాలు సోమవారం విడుదల చేశారు. బీఫార్మసీ ఒకటో సెమిస్టర్, రెండోసెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు వచ్చాయి. పరీక్షల విభాగం అధికారులు నాగప్రసాద్‌నాయుడు, శివకుమార్, శంకర్‌శేఖర్‌రాజు, శ్రీధర్ పాల్గొన్నారు.

నేటినుంచి సత్యసాయి జయంత్యుత్సవాలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రేమమూర్తి సత్యసాయి శత జయంతి వేడుకలు మంగళవారం శ్రీసత్యసాయి రథోత్సవంతో ఘనంగా ప్రారంభం కానున్నాయి. సాయికుల్వంత్ మందిరంలో బాబా మహాసమాధి చెంత ఉదయం 7 గంటలకు గురువందనం, 8 గంటలకు వేదం, సాయి భక్తిగీతాలతో వేడుకలు ప్రారంభమవుతాయి. 8 గంటలకు సాయి సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తారు. గోపురం ద్వారం నుంచి పెద్ద వెంకమరాజు కల్యాణ మండపం వరకు ఉదయం 9.20 గంటలకు సత్యసాయి రథోత్సవం పురవీధుల్లో తీసుకువచ్చి, బాబా కాంస్య ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఘనంగా ఊరేగింపు నిర్వహిస్తారు. సాయి విద్యార్థుల వేదమంత్రోచ్చారణల నడుమ వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, సాయి భక్తుల నామస్మరణతో పురవీధుల్లో రథోత్సవం ఊరేగింపు జరుగనుంది. బాబా మహాసమాధి చెంత సురాంజలి పేరుతో అంత్రానంది, అభి వాయిద్య కచేరి నిర్వహించనున్నారు. దేశ, విదేశీ భక్తులు వేలాది మంది తరలివస్తుండటంతో ప్రశాంతి నిలయంలో సందడి వాతావరణం నెలకొంది.

రాముడు కౌసల్య గర్భంలో
అవతారంగా జన్మించలేదా?
సీతకు జన్మించినందువల్లే
లవ, కుశ గొప్పవాళ్లు కాలేదా?
జిజియాబాయి ప్రేమపూర్వక శ్రద్ధ
శివాజీని గొప్పవాడిని చేయలేదా?
పుత్లీబాయి భక్తి వల్లే
గాంధీ మహాత్మ కాలేదా?
స్త్రీ జననం గౌరవమైనది,
పూజ్యనీయమైనది, ఉత్కృష్టమైనది.'

- సత్యసాయి

ఏడు శక్తుల ప్రతిరూపం ఆమె

● ఏటా నవంబరు 19న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఈనాడు, పుట్టపర్తి: 'గృహంలో ఎన్ని కష్టాలు, బాధలు ఉన్నప్పటికినీ నవ్వుకుంటూ.. ఆనందంగా ఇంటి కీర్తిని నిలబెట్టేందుకు త్యాగం చేసేదే మహిళ. వారిలో ఏడువిధాలైన శక్తులుంటాయి. సత్యం, ప్రేమ, ధర్మం, త్యాగం, సహనం, సానుభూతి, ఆనందం. గృహం, వ్యక్తులు, సంతానం ప్రసిద్ధి కావడానికి, సత్‌కీర్తి తేవడానికి, ఆనందం అందించడానికి, శాంతిభద్రత చేకూర్చడానికి స్త్రీలే మూల కారణం' ఇదీ.. మహిళలంటే సత్యసాయికి ఉన్న బలమైన అభిప్రాయం.. ప్రత్యేక గౌరవం.

మహిళలతో సత్యసాయి

విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో ఎన్నో అద్భుత పథకాలు అమలు చేసి పేదలకు అండగా నిలిచిన సత్యసాయిబాబా మహిళలకూ ఒక ప్రత్యేక స్థానం ఇవ్వాలని నిర్ణయించారు. ఇంటిని తీర్చిదిద్దే ఇల్లాలిగా.. జన్మనిచ్చే మాతృమూర్తిగా.. జగతినేలే జగన్మాతగా మహిళల ఔన్నత్యాన్ని చాటుతూ సత్యసాయి తన 70వ జన్మదినం సందర్భంగా 1996లో నవంబరు 19న అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఏటా వైభవంగా నిర్వహించారు. ఆయన మరణాంతరం సైతం ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోంది.

అన్నింటా అతివలకు ప్రత్యేకం..

ప్రశాంతి నిలయంలో ఏ కార్యక్రమం జరిగినా.. ఉత్సవం నిర్వహించినా మహిళలకు వేరుగా ఏర్పాట్లు ఉంటాయి. ఎక్కడా పురుషులతో కలిసి పాల్గొనరు. భోజన, వసతి సదుపాయాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. మహిళలు విద్యావంతులైతే సమాజాన్ని తీర్చిదిద్దుతారన్న నమ్మకంతో బాలికా విద్యను బాబా ప్రోత్సహించారు. ప్రత్యేక కళాశాలలు స్థాపించారు. లక్షల మందికి ఉన్నత చదువు చెప్పించారు.

స్వచ్ఛందంగా సేవలు

బాబా అంటే మహిళలకూ అమితమైన భక్తి. సత్యసాయి సేవాదళ్, ఇతర సంస్థల్లోనూ దాదాపు సగం మంది మహిళలు స్వచ్ఛందంగా సేవలందిస్తుండటం గమనార్హం. ప్రస్తుతం జరుగుతున్న శతజయంతి వేడుకల్లో సేవలందించేందుకు 4,376 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. నిర్వహణ కమిటీల్లోనూ 14 విభాగాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ముఖ్యంగా వంట చేయడం, పాత్రలు తోమడం, చెత్తాచెదారం తొలగించడం వంటి పనులను కూడా తమ హోదా, అధికారంతో పనిలేకుండా ఎంతో ప్రేమతో చేయడం ప్రశాంతినిలయం విశేషం. అంతేకాదు.. దేశ, విదేశాల్లో ప్రత్యేక మహిళా సేవా మండళ్లు ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నాయి.

19న ప్రధాని ముఖ్య అతిథిగా..

ఈసారి సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 19న నిర్వహించే 29వ మహిళా దినోత్సవానికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతుండటం విశేషం. బాబా సంకల్పాన్ని నెరవేర్చడంలో భాగంగా మహిళలకు కొన్ని బృహత్తర పథకాలు ప్రకటించే అవకాశం ఉంది.

రూ.870 కోట్లతో కొత్త తాగునీటి పథకాలు

● ఉరవకొండ, రాయదుర్గంలలో ఇంటింటికీ తాగునీరే లక్ష్యం ● ఈ నెలాఖరులోగా మంజూరయ్యే అవకాశం

పీఏబీఆర్ ప్రాజెక్టు

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాలకు మరో 33 ఏళ్ల దాకా ఇంటింటికీ తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం రెండు బృహత్తర తాగునీటి పథకాలను రూపొందించింది. జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఈ పథకాలను చేపట్టనున్నారు. వీటిని త్వరలోనే మంజూరు చేసే అవకాశం ఉందని గ్రామీణ నీటి సరఫరా విభాగం డీఈ డి.రామారావు తెలిపారు. ఇప్పటికే ఈరెండు పథకాలకు సంబంధించిన సర్వే, డీపీఆర్‌లు పూర్తయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50శాతం నిధులు భరించనున్నాయి.

● ఉరవకొండ నియోజకవర్గానికి రూ.480 కోట్లు, రాయదుర్గానికి రూ.390 కోట్ల ప్రతిపాదనలు తయారు చేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఈ పథకాల మంజూరుకు కృషి చేశారు. ప్రస్తుతం ఉన్న శ్రీరామిరెడ్డి పథకానికి సమాంతరంగా పీఏబీఆర్ నుంచి ఆయా నియోజకవర్గాలకు నేరుగా కొత్త పైపులు వేయనున్నారు. నీటిని తోడే ఇంటిక్వెల్, జలశుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. రాయదుర్గం నియోజకవర్గానికి 210 కిలోమీటర్ల మేర పైపులైన్ వేయనున్నారు.

ముగియనున్న శ్రీరామిరెడ్డి పథకం గడువు

రాయదుర్గం నియోజకవర్గానికి 20 ఏళ్లదాకా పీఏబీఆర్ నీటిని సరఫరా చేసేందుకు 2008లో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాన్ని ప్రారంభించారు. మరో మూడేళ్లలో ఈ పథకం కాల పరిమితి పూర్తి కానుంది. మరో 30 ఏళ్ల దాకా అప్పటి జనాభాను దామాషా పద్ధతిలో అంచనా వేసి ఈ రెండు పథకాలను డిజైన్ చేశారు. ప్రస్తుతం శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా 153 గ్రామాల్లో ఒక వ్యక్తికి రోజుకు 40 లీటర్ల నీటిని సరఫరా చేస్తుండగా కొత్త పథకాల ద్వారా ప్రతి వ్యక్తికి 55 లీటర్లు ఇవ్వనున్నారు.

భవిష్యత్తు అవసరాలకే..

- డి.రామారావు, డీఈ, ఆర్‌డబ్ల్యూఎస్, రాయదుర్గం

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాల గడువు పూర్తికావస్తుంది. రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల ప్రజల దాహార్తిని మరో 30 ఏళ్ల దాకా తీర్చేందుకు రూ.870 కోట్లతో రెండు పథకాలను రూపొందించాం. వీటికి ప్రభుత్వ అనుమతి రాగానే టెండర్లు పిలిచి పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

కార్యక్రమంలో పాల్గొన్న జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తదితరులు

జేఎన్‌టీయూలో కార్తిక వనసమర్ధన

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వ పర్యావరణ, అడవులు, శాస్త్రసాంకేతికశాఖ ఆదేశాల మేరకు జేఎన్‌టీయూలో వివిధ రకాల మొక్కలు నాటుతున్నామని ఉపకులపతి సుదర్శనరావు పేర్కొన్నారు. జేఎన్‌టీయూలో సోమవారం 'కార్తిక వనసమర్ధన' కార్యక్రమం నిర్వహించారు. వీసీ, రిజిస్ట్రార్ కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సుమారు 100 మొక్కలు నాటారు. కరవుప్రాంతమైన అనంత జిల్లాలో విరివిగా మొక్కలు నాటాలన్నారు. డైరెక్టర్లు, ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపల్, విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

రాయితీపై ఇచ్చే బుట్టలు ఇవే

మామిడి, టమాటా రైతులకు తీపికబురు

50 శాతం రాయితీతో బుట్టలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లాలో ఉద్యానశాఖ ద్వారా మామిడి, టమాటా రైతులకు బుట్టలను రాయితీపై అందించనున్నారు. వీటిని 50 శాతం రాయితీతో అందిస్తారు. జిల్లాకు 52,500 బుట్టలు పంపిణీ చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. మామిడి రైతులకు 24 కిలోల బుట్టలు, టమాటా రైతులకు 15 కిలోలవి రాయితీతో అందించనున్నారు. 24 కిలోలు పట్టేవి ఒక్కో రైతుకు హెక్టారుకు 250, 15 కిలోలవి ఒక్కో రైతుకు 100 చొప్పున పంపిణీ చేయనున్నారు. పెద్ద బుట్ట పూర్తి ధర రూ.240 కాగా అందులో రూ.120 రాయితీ పోను, మిగిలిన రూ.120 రైతువాటా కింద చెల్లించాల్సి ఉంటుంది. చిన్న బుట్ట పూర్తి ధర రూ.120 కాగా అందులో సగం రైతు వాటా కింద చెల్లించాల్సి ఉంటుంది. కావాల్సిన వారు రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మరింత సమాచారానికి డివిజన్‌స్థాయిలో ఉద్యానాధికారులను(హెచ్‌వో) రైతులు సంప్రదించాలని ఉద్యానశాఖ ఉప సంచాలకురాలు ఉమాదేవి తెలిపారు.

విద్యార్థుల రెన్యూవల్, రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి

అనంత సంక్షేమం : విద్యార్థుల రెన్యూవల్, ఫ్రెష్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సంబంధిత కళాశాల యాజమాన్యాలు తక్షణమే పూర్తి చేయాలని సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి ఖుష్బు కొఠారి తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం కింద అర్హులైన విద్యార్థుల దరఖాస్తులను ఫ్రెష్ రిజిస్ట్రేషన్ కింద నమోదు చేయడానికి జ్ఞానభూమి వి2 వెబ్ పోర్టల్ కళాశాల ప్రధానాచార్యుల లాగిన్‌లో పొందుపరిచారన్నారు. కళాశాల విద్యా క్యాలెండరు నమోదు చేసిన తేదీ నుంచి మూడు నెలలు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. నిర్ణీత గడువులోగా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అర్హులైన ఏ ఒక్క విద్యార్థి కూడా నష్టపోకూడదని సూచించారు.

‘జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో రూ.200 కోట్లు దోచేశారు’

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే : ఐదేళ్ల కాలంలో రాప్తాడు నియోజకవర్గంలో జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో రూ.200 కోట్లు దోచుకున్నారు. చివరికి వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలోనూ ఇళ్ల కోసం పేదలతో అక్రమంగా డబ్బు వసూలు చేసిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి అని ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆరోపించారు. విశాఖ వేదికగా జరిగిన సమ్మిట్‌లో రాప్తాడు సమీపంలో రేమాండ్స్ పరిశ్రమకు ఏర్పాటుకు ఒప్పందం జరిగిన నేపథ్యంలో సోమవారం పాత జాకీ పరిశ్రమ స్థలంలో తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ముందుగా నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిత్ర పటాలకు క్షీరాభిషేకరం చేశారు. అనంతరం సునీత, శ్రీరామ్‌ను శ్రేణులు గజమాలలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2017లో జాకీ పరిశ్రమకు శంకుస్థాపన చేశామని, అంతలోనే ప్రభుత్వం మారిపోయిందన్నారు. అప్పట్లో ప్రకాశ్‌రెడ్డి, అతని సోదరులు జాకీ పరిశ్రమ యజమానులను ఇంటికి పిలిపించి రూ.15 కోట్లు డిమాండు చేశారన్నారు. ఇవ్వకపోవడంతో బెదిరించి వెళ్లగొట్టారన్నారు. అదే స్థలంలోనే రూ.479 కోట్లతో రేమాండ్స్ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 4 వేల మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. పాపంపేటలో ప్రకాశ్‌రెడ్డి పదివేల ఇళ్ల కబ్జా చేసి, రూ.10 వేల కోట్లు స్కాం చేయాలనే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్

లోకో పైలెట్ల సమస్యలు తీర్చండి

క్రూ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఆందోళనకారులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని లోకో పైలెట్లు (డ్రైవర్లు), సహాయ పైలెట్ల సమస్యలు తీర్చడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని రైల్వే మజ్దూర్ సంఘం లోకో రన్నింగ్ విభాగం కార్యదర్శి ఎస్.ఎం.బాషా డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం రైల్వే జంక్షన్‌లోని క్రూ నియంత్రణ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అందరి మాదిరే తమకు అలవెన్సులు ఇవ్వాలని, టీఏకు ఇస్తున్న అలవెన్సును ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని కోరారు. ప్రతి పదోన్నతికి గ్రేడ్ పే పెంచాలని, మానసిక స్థితిపై నిర్వహించే పరీక్షల్లో అనుత్తీర్ణులకు పే ఎలిమెంట్ ఇవ్వకూడదన్న నిర్ణయాన్ని, 72 పనిగంటల విధానాన్ని రద్దు చేయాలన్నారు. షంటింగ్ డ్యూటీ అలవెన్సు ఇవ్వాలని కోరారు.

సైక్లింగ్ జిల్లా క్రీడాకారుల ఎంపిక నేడు

గుంతకల్లు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే సైక్లింగ్ క్రీడాకారులను మంగళవారం ఎంపిక చేయనున్నట్లు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ గుంతకల్లు మండల సమన్వయకర్త సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు ఉదయం తిమ్మాపురం-దోనిముక్కల జాతీయ రహదారిపై మొదలవుతాయని, అండర్-14, అండర్-17 బాలబాలికలు పాల్గొనడానికి అర్హులన్నారు.

ఎన్‌సీసీ శిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

మాట్లాడుతున్న లెఫ్టినెంట్ కల్నల్ మణీష్ శుభన్

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఎన్‌సీసీ శిక్షణ పొందే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఎన్‌సీసీ-6 ఆంధ్ర బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ మణీష్ శుభన్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ శిక్షణకు కొత్త అభ్యాసకుల ఎంపిక ప్రక్రియ ప్రిన్సిపల్ ఆదినారాయణ ఆధ్వర్యంలో కొనసాగగా.. ఆయన పర్యవేక్షించారు. విద్యార్థులను ముఖాముఖి ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రిన్సిపల్ మస్తానప్ప, ఎన్‌సీసీ అధికారి ప్రశాంత్, అధ్యాపకులు వెంకటరాముడు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల సంరక్షణ.. నిరంతర ఆదాయం

అన్నదాతకు సిరులు కురిపించే వక్క సాగు

మడకశిర, న్యూస్‌టుడే: వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. ఐదేళ్ల పాటు సంరక్షణ చేపడితే అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. చెట్లకు అవసరమైన మేరకు నీరు, పేడ, మట్టిని అందిస్తే చాలు. ఈ పంట సాగులో పెద్దగా ఖర్చు చేయాల్సింది లేదు. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం లభిస్తుంది.

నారు పోసే విధానం

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి ఇచ్చే చెట్టు నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరు పోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందు పద్ధతి ద్వారా నీరందించాలి. ఇలా అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. నాటిన అయిదేళ్ల అనంతరం ఒక చెట్టు నుంచి గరిష్ఠంగా 30 కిలోల వరకు పచ్చి కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, అయిదు రోజుల పాటు ఎండబెడితే 3 కిలోల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఇలా ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వక్క దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోనూ రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది. అదనపు ఆదాయం కోసం అంతర పంటలుగా తమలపాకు, మిరియాలు, పూలమొక్కలు, చెక్క ఇతర సుగంధ ద్రవ్యాలను సాగు చేసుకోవచ్చు.

నేల ఎంపిక

సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 25-35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం సాగుకు అనుకూలంగా ఉంటుంది. నీరు నిలవకుండా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు మంచి అవకాశం. ప్రతి సాలుకు మధ్య 9 అడుగులు, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగులు దూరం పాటించాలి. ఇలా ఒక ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటుతారు. కొత్తగా నాటిన మొక్కలకు ఎండ నుంచి రక్షణ కోసం నీడ ఇచ్చే అవిస మొక్కలను నాటుకోవాలి. రెండేళ్ల వరకు నీడలోనే మొక్క పెరుగుతుంది. వక్క మొక్కలకు రసాయన ఎరువులు, పురుగుల మందుల అవసరం ఉండదు. సేంద్రియ ఎరువులు ఏడాదికి ఒకసారి మాత్రమే వేస్తారు. డ్రిప్ ద్వారా సరిపడా నీరు వదులుతారు. అనంతరం అయిదేళ్లకు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలో 6 వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా, ఒక్క అమరాపురం మండలంలోనే 3,100 ఎకరాల్లో సాగులో ఉంది. అలాగే అగళి, రొళ్ల, గుడిబండ మండలాల్లోనూ ఈ పంట అత్యధికంగా సాగు చేస్తున్నారు. అమరాపురం మండలంలో వక్క సాగు ద్వారా రైతులు ఏటా దాదాపు రూ.వంద కోట్ల వరకు ఆదాయం పొందుతుండడం గమనార్హం.

రైతేరాజు

చిట్కా: పురుగు మందు పిచికారీ చేస్తున్నారా?

నార్పల: వివిధ రకాల పంటలు సాగు చేసే రైతులు పంటలకు చీడపీడల తెగుళ్ల నివారణకు పురుగు మందుల పిచికారీ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మందుల ప్రభావంతో తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందన్నారు. పురుగుల మందుల డబ్బాలను నోటితో తీయకూడదన్నారు. స్క్రూడ్రైవర్ సాయంతో తీయాలన్నారు. ద్రావణం పిచికారీ చేసే సమయంలో కాళ్లకు రబ్బరు బూట్లు, చేతులకు తొడుగులు ధరించాలన్నారు. మందు ద్రావణం శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మందుల ప్రభావం ముఖానికి తగలకుండా మాస్కులు ధరించడం ద్వారా ప్రమాదం నుంచి బయటపడవచ్చని శాస్త్రవేత్త తెలిపారు.

సమస్య సమాధానం

నారాయణస్వామి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకులకుంట వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త నారాయణస్వామి నంబరు: 6281284235 ఫోన్‌చేసి తగిన సలహాలు, సూచనలు పొందవచ్చు.

సమస్య : జామ తోటలో పండ్లకు పిండి నల్లి తెగులు వ్యాపించింది. కాయల నాణ్యత దెబ్బతింటోంది. ఈ పురుగులను ఎలా నివారించాలి.

-బయపురెడ్డి, పసలూరు

సమాధానం: జామ తోటల్లో పిండినల్లి తెగులు నివారణకు రైతులు నోవాల్యూరాన్ 1.2 మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే తెగులు ఉద్ధృతి తగ్గుతుంది.

సమస్య : రబీలో బోరు కింద వేరుసెనగ పంట సాగు చేయాలనుకుంటున్నాం. ఎప్పటి వరకు పంట విత్తుకోవచ్చు. ఎకరాకు ఎంత విత్తనం అవసరం అవుతుంది.

-వెంకటేష్, బుక్కరాయసముద్రం

సమాధానం: నవంబరు ఆఖరు వరకు వేరుసెనగ విత్తుకోవచ్చు. ఎకరాకు కనీసం 85 కిలోల విత్తనం అవసరం ఉంటుంది. పంట దిగుబడి 120 రోజుల్లో వస్తుంది.

కందిలో యాజమాన్య పద్ధతులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కంది పంట ప్రస్తుతం పూత దశలో ఉందని, యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయశాఖ ఏడీఏ యల్లప్ప పేర్కొన్నారు. ఈ సమయంలో జింకు లోపం నివారణ తప్పని సరిగా పాటించాలన్నారు. వర్షాధార కంది పంటలో జింకు లోపంతో దిగుబడులు తగ్గుతాయి.

కంది పంట

- పంట మొదటి దశలో ఎకరానికి 10 కిలోల జింక్ సల్ఫేట్ 21 శాతం వేయాలి. పంట పెరిగినప్పుడు జింకు లోప నివారణకు 0.5 శాతం చిలేటెడ్ జింక్ సల్ఫేట్ (ఎకరానికి 250 గ్రాముల చిలేటెడ్ జింక్ సల్ఫేట్) పిచికారీ చేయాలి. పంట సున్నిత దశలు మొగ్గ, పూత, కాయ దశలు కాగా అధిక దిగుబడులు రావాలంటే ఆయా దశల్లో కనీసం ఒక తడి (10ఎంఎం) వర్షం ద్వారా లేక ఇతర పద్ధతిలో నీటి తడులు ఇవ్వడంతో 20 శాతం పైరు పెరిగే అవకాశం ఉంటుంది.

పురుగు నిర్మూలనకు..

- మారుక పురుగు నివారణకు ఎకరాకు ఇమామెక్టిన్ జెంజోఫ్ 5 శాతం (90 గ్రాములు) లేక క్వినోల్ ఫోస్ 25 ఈసీ(400 ఎంఎల్), లేక ఇండాక్సికార్బ్ 15.8 ఎస్‌సీ (135 ఎంఎల్) లేక స్పైనో సాడ్ 45 శాతం (50 ఎంఎల్ వంతున పిచికారీ చేయాలి. ఈ పద్ధతులు అనుసరిస్తే కందిలో అధిక దిగుబడులు వచ్చే అవకాశాలు ఉంటాయి.

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా గర్భాలయంలోని మూలవిరాట్టుకు అభిషేక పూజలు ఉంటాయి. భక్తులు స్తోత్రాద్రి గిరి ప్రదక్షిణ చేస్తారు. రాత్రి 7.30 గంటలకు ఆలయంలో స్వామి వారికి వెండిరథ ప్రాకారోత్సవం ఉంటుంది. ఉదయం 6 గంటలకు యథావిధిగా స్వామివారి సాధారణ దర్శనం ఉంటుంది. ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల నడుమ అభిషేక, స్వర్ణకవచ సేవలు. తొమ్మిది నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది.

EENADU eClassifieds

JOBS

Mypatta కంపెనీలో నైట్ షిఫ్ట్ (4.00 PM to 12.00 AM) కోసం అబ్బాయిలు కావాలి. అర్హత ఏదైనా డిగ్రీ చదువుతున్నవారు/ డిగ్రీ పూర్తిచేసినవారు బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ ఉంటే చాలు, ఆకర్షణీయమైన శాలరీ. Cell: 9000088636.

విజయవాడ, కానూరు సందు ప్రముఖ సివిల్స్ అకాడమీ & ఇంటర్, డిగ్రీ కాలేజిలో పనిచేయుటకు అనుభవం గల వైస్ ప్రిన్సిపాల్స్, PROs, టెలీకాలర్స్ కావలెను. ✆ 99123 39788.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

అరటి రైతులను ఆదుకోండయ్యా!

అరటి గెలలతో కలెక్టరేట్ వద్ద రైతుల నిరసన

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 వేల మంది అరటి రైతులను ఆదుకోవాలని పండ్లతోటల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఆ సంఘం నాయకుల అరటి గెలలతో నిరసన చేపట్టారు. ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, శివారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 40 వేల ఎకరాల్లో అరటి పంట సాగు చేశామన్నారు. రెండు వారాల క్రితం టన్ను ధర రూ.15వేలు పలికింది. ఉన్నఫలంగా రూ.3వేలకు పడిపోయిందన్నారు. అమ్ముకోలేక అరటికాయలన్నీ పొలాల్లోనే మాగిపోతున్నాయి. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. రైతు సంఘం నాయకులు జయచంద్ర, సంజీవరెడ్డి, ఆంజినేయులు, శ్రీనివాసులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు శరవణ్‌కుమార్

కూడేరు (ఉరవకొండ): మరుట్ల-2 జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న శరవణ్‌కుమార్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ధనుంజయ, పీఈటీ ప్రభాకర్ సోమవారం పేర్కొన్నారు. ఈనెల 24 నుంచి తూర్పు గోదావరి జిల్లాలో జరిగే పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు.

వంటగ్యాస్ లీకేజీ: పలువురికి గాయాలు

చికిత్స పొందుతున్న చాముండేశ్వరి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులోని ఓ పెళ్లి ఇంట్లో వంట సిలిండర్ నుంచి గ్యాస్ లీకేజీకి గురై మంటల వ్యాపించడంతో పలువురు గాయాలపాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. క్షతగాత్రులు చాముండేశ్వరి, ఉమా, రాజీ, సురేఖ, రాధ, ఇద్దరు చిన్న పిల్లలను చికిత్స నిమిత్తం గుంతకల్లు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. బంధువులు తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని రాయల్ కూడలి వద్దనున్న రామాంజనేయులు అనే వ్యక్తి ఇంట్లో ఆదివారం పెళ్లి వేడుక జరిగింది. సోమవారం ఉదయం టిఫిన్ చేసిన తర్వాత కుటుంబ సభ్యుడు గంగాధర్ ఖాళీ వంటబండను తొలగించి నిండు సిలిండర్‌కు రెగ్యులేటర్ పెడుతుండగా గ్యాస్ లీకేజీకి గురైంది. పక్కనున్న పూజ గదిలో దీపాలకు గ్యాస్ తాకడంతో మంటల వ్యాపించాయి. వెంటనే లైట్లు బంద్ చేసి, మంటలను ఆర్పుతుండగా అక్కడున్న వారికి కాలిన గాయాలయ్యాయి. పూర్తిగా మంటలను నియంత్రించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రెండో పట్టణ పోలీసులు ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు.

మత్తు పదార్థాల పట్టివేత

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: విజిలెన్స్, జీఎస్టీ అధికారులు సోమవారం నగరంలోని డీమార్ట్ సమీపంలో మత్తు పదార్థల ఉత్పత్తులు ఉన్న సంచులను పట్టుకున్నారు. అధికారులు నగరంలోని డీమార్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ ఐచర్ వాహనంలో అనుమానాస్పదంగా ఉన్న సంచులను గుర్తించారు. వాహనాన్ని ఆపి పరిశీలించగా అవి మత్తు పదార్థాల ఉత్పత్తులని నిర్ధారించుకున్నారు. వాహన చోదకుడిని అదుపులోకి తీసుకుని విచారించగా..పాక్షిక బిల్లులతో కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణాకు 120 గన్నీ సంచుల్లో తరలిస్తున్నారని, వాటి విలువ రూ.31.20 లక్షలు ఉంటుందని ధ్రువీకరించారు. సరకును జప్తు చేసి కమర్షియల్ ట్యాక్స్ అధికారులకు అప్పగించారు. తనిఖీల్లో జమాల్‌బాషా, ఐవోపీ రాకేశ్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కిష్కింద విశ్వవిద్యాలయ

KISHKINDA UNIVERSITY

Advancing Knowledge, Transforming Lives

Established under the Act No 20 of 2023 | Recognised by Govt. of Karnataka & UGC New Delhi

Main Campus : Mount View Campus, GP No. 735,H. Hosalli Gram Panchayath, Near Sindhigeri, Off. 28 KM, Ballari – Siruguppa Road, Siruguppa Taluk – 583120, Ballari District, Karnataka, India.

City Campus : Ballari Business College Annex, Opp. KSRTC Bus Depot, Siruguppa Road, Ballari- 583103, Karnataka.

Ref:KU/Reg.Off./Advt/2025-26/592 17.11.2025

Advertisement No.2025-26/03

FACULTY RECRUITMENT

Applications are invited from the eligible candidates for the post of **Assistant Professor, Associate Professor** and **Professor** in the following departments:

- Pharmacy (D Pharm, B Pharm & M Pharm)
- Chemical Engineering
- Computer Science and Engineering.
- Artificial Intelligence and Machine Learning.
- Electronics and Communication Engineering.
- Electrical & Electronics Engineering.
- Pharmaceutical Engineering.
- Master of Computer Applications (MCA)
- Commerce & Management
- Physics, Chemistry, Mathematics & English.

The qualifications and experience shall be as per UGC/AICTE /PCI norms.

Submit hard copy of the application with updated CV, photograph and all testimonials to the above mentioned main campus address.

Also send soft copy of the application with testimonials to career@kishkindauniversity.edu.in & hr@kishkindauniversity.edu.in on or before 10.12.2025

Sd /- Registrar

Kishkinda University, Ballari

ఆప్తులను కోల్పోయి.. కన్నీటి సంద్రంలో మునిగి!

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. ఒకరు రోడ్డు దాటుతుండగా కారు ఢీకొనడంతో మృతిచెందారు.. మరొకరు బంధువు అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళ్తూ ఆటో బోల్తా పడి ప్రాణాలు వదిలాడు. ఇంకొకరు ద్విచక్రవాహనాన్ని ఐచర్ వాహన ఢీకొనడంతో దుర్మరణం చెందారు.

గోరంట్ల: బూదిలి-పాపిరెడ్డిపల్లి మధ్య జాతీయ రహదారి 342పై రోడ్డుదాటుతున్న శంకర్‌నాయక్ (74)ను బెంగళూరు వైపు నుంచి వస్తున్న కారు సోమవారం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. బూదిలితండాకు చెందిన శంకరనాయక్ రోడ్డుపైన ధాన్యం ఆరబోశాడు. జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతుండడంతో ఒకవైపు దారిమాత్రం రాకపోకలకు వదిలారు. ఈక్రమంలో రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టింది. కారు ఇదే మండలం పెరుమాళ్లపల్లికి చెందినదిగా గుర్తించామని పోలీసులు వివరించారు.

తిరుపతయ్య

వజ్రకరూరు, ఉరవకొండ : బంధువు అంత్యక్రియలకు హాజరయ్యే నిమిత్తం ఆటోలో వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. పలువురు గాయపడిన ఘటన వజ్రకరూరులో జరిగింది. గడేహోతూరులో కురుబ వన్నప్ప అనారోగ్యంతో మృతిచెందగా.. బంధువులు సుమారు 15 మంది కడచూపునకు ఉరవకొండ నుంచి గడేహోతూరుకు ఆటోలో బయలుదేరారు. చిన్నహోతూరు హంద్రీనీవా ఉప కాలువ వద్ద ప్రమాదవశాత్తు ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. పామిడి మండలం రామగిరికి చెందిన తిరుపతయ్య(52) తీవ్రంగా గాయపడి గుంతకల్లులో చికిత్స పొందుతూ మృతిచెందాడు. హోతూరుకు చెందిన మారుతి, రామకృష్ణ, సావిత్రమ్మ, బళ్లారికి చెందిన వసుంధర, మాలింగమ్మ, వన్నమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని గుంతకల్లు, ఉరవకొండలోని ఆసుపత్రులకు తరలించారు.

రమాదేవి

గార్లదిన్నె : మండలంలోని తిమ్మంపేట గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రమాదేవి(35)మృతి చెందగా, చిన్నపోతన్న, శేఖర్‌లతోపాటు నాలుగేళ్ల బాలుడు శివ తీవ్రంగా గాయపడ్డారు. శింగనమలకు చెందిన వీరు ద్విచక్ర వాహనంపై పామిడికి వెళుతూ, తిమ్మంపేట గ్రామ సమీపంలోకి చేరుకున్నారు. వెనుక నుంచి ఐచర్ వాహనం ఢీకొనడంతో రమాదేవి అక్కడికక్కడే చనిపోయింది. క్షతగాత్రులను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని ఎస్సై గౌస్ బాషా, శిక్షణ ఎస్సై సురేంద్రబాబు, పోలీసు సిబ్బంది పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు.

ప్రేమ విఫలం.. యువతి బలవన్మరణం

గుత్తి, న్యూస్‌టుడే: ప్రేమ విఫలమైందన్న బాధతో గుత్తికి చెందిన యువతి(22) ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. సేకరించిన వివరాలు.. తల్లి ఆకుకూరల వ్యాపారం చేస్తుండగా, యువతి ఓ వేరుసెనగ కర్మాగారంలో పనిచేస్తూ జీవనం సాగించేది. యాడికి మండలానికి చెందిన ఓ యువకుడిని ప్రేమించింది. అతడు నిరాకరించడంతో మనస్తాపంతో సోమవారం ఉదయం ఇంట్లో దూలానికి చీరతో ఉరేసుకుంది. తల్లి వ్యాపారం ముగించుకొని ఇంటికి వచ్చి చూడగా, కుమార్తె వేలాడుతూ కనిపించడంతో కేకలు వేసింది. స్థానికులు వచ్చి యువతిని కిందికి దించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకొని యువకుడు..

శెట్టూరు: కొన్నాళ్లుగా వివాహ సంబంధాలు చూసినా.. కుదరకపోవడంతో ఇక పెళ్లి కాదని జీవితంపై విరక్తిచెందిన ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన శెట్టూరు మండలం ఐదుకల్లులో సోమవారం చోటుచేసుకుంది. నిత్యం కూలి పనులు చేసుకునే యువకుడు కమ్మర హనుమంతరాయుడు(23) గ్రామం సమీపంలోని చింత చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్థులు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు పీఎస్సై సుమన్ తెలిపారు.

ఐదో అంతస్తుపై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..చల్లా లక్ష్మీనరసింహులు డీమార్టుకు ఎదురుగా రాంనగర్‌లో ఎస్ఎల్ఎన్ఎస్ అపార్టుమెంట్‌లోని నాలుగో అంతస్తులో నివాసం ఉంటున్నాడు. కుమారుడు చల్లా శ్రవణ్‌కృష్ణ (18) బళ్లారిలో బీటెక్ చదువుతున్నాడు. ఇతడు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తల్లిదండ్రులు పలుచోట్ల చికిత్స చేయించినా నయం కాలేదు. మనస్తాపానికి గురయ్యాడు. ఆదివారం ఐదో అంతస్తు నుంచి కిందికి దూకేశాడు. అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

జనరేటర్‌లోకి దూరి.. శవంగా మారి!

జనరేటర్‌లోకి చొరబడుతున్న గుర్తు తెలియని వ్యక్తి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి వద్ద ఉన్న జనరేటర్‌లోకి గుర్తు తెలియని వ్యక్తి దూరి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు. . అనంతపురం నగరంలోని సాయినగర్ మొదటి క్రాస్‌లో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి ఏర్పాటు చేసిన జనరేటర్ నుంచి దుర్వాసన వస్తుండటంతో యాజమాన్యం రెండో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని జనరేటర్ తలుపును తెరవగా, ఇంజిన్ వద్ద ఉన్న గుర్తు తెలియని పురుషుని శవం కుళ్లిపోయిన స్థితిలో ఉండటాన్ని గుర్తించారు. మృతి చెందిన వ్యక్తి వయసు 55 నుంచి 60ఏళ్ల లోపు ఉండవచ్చని పోలీసులు తెలిపారు. మృతుడు పూల డిజైన్‌తో కూడిన నలుపు రంగు హాఫ్ చొక్కా, నలుపు రంగు షార్ట్, బట్టతలతో ఉన్నాడు. పోలీసులు సమీపంలోని సీసీ ఫుటేజీలను పరిశీలించగా, ఆ వ్యక్తి ఈ నెల 8వ తేదీన రాత్రి సుమారు ఎనిమిది గంటల సమయంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తూ, ఉన్నపళంగా జనరేటర్ వద్దకు వెళ్లాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు కనుగొనడానికి జిల్లాలోని ఆయా స్టేషన్లకు సమాచారం చేరవేశారు.

వైద్యుడి మృతదేహం లభ్యం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: బెలుగుప్పలో విధులు నిర్వహిస్తున్న వైద్యుడు కార్తిక్ కుమార్ రెడ్డి(39) రెండు రోజుల క్రితం పంపనూరుకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి హంద్రీనీవా కాలువలో దిగి గల్లంతయ్యాడు. అగ్నిమాపక, పోలీసు సిబ్బంది రెండు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం పంపనూరు తండా సమీపంలో ఆయన మృతదేహం లభ్యం అయింది. భార్య శ్రావణి, మృతుడి తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. కార్తిక్ కుమార్ రెడ్డి, శ్రావణి 5సంవత్సరాల క్రితం ప్రేమవివాహం చేసుకున్నారు. శ్రావణి అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో అనస్తీషియ వైద్యురాలిగా విధులు నిర్వహిస్తూ గత కొద్ది రోజుల క్రితం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి బదిలీపై వెళ్లారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

తెదేపా కన్వీనర్‌ను సన్మానిస్తున్న అధికారులు

ఆలయ నిర్మాణానికి విరాళం

డి.హీరేహాళ్: డి.హీరేహాళ్ తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి నాగలాపురంలోని శ్రీమద్దమ్మ దేవాలయ నిర్మాణం కొరకు రూ.40 వేల విరాళం దేవాలయ కమిటీ సభ్యులు దురగప్ప, ఉలిగప్ప, జంబన్న, నాగార్జునలకు అందించారు. పాటిల్ మోహన్‌రెడ్డిని ఎంపీడీవో దాసనాయక్, ఏపీవో సంజీవ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో బలరాం, ఏఈ సురేష్, కార్యదర్శులు సన్మానించారు. గోవిందు, మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్, కె.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సమస్యలు పరిష్కరించండి

కళ్యాణదుర్గం (గ్రామీణం), న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహసీల్దారు భాస్కర్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. పీడీ, పీఈటీలు లేకపోవడంతో విద్యార్థులు క్రీడల్లో వెనుకబడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ధనుష్, వరుణ్, సతీష్, అరుణ్‌కుమార్, జస్వంత్, చందు, సుమంత్, రోహిత్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం (గ్రామీణం): 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: విడపనకల్లు మండలం పాల్తూరు ఉండబండ ఆలయం వెనుక భాగంలో చెత్తాచెదారం పేరుకుపోయింది. దీనిని వెంటనే తొలగించాలి. **-వన్నూరుస్వామి, భక్తుడు**

సమాధానం: ఉండబండ ఆలయం వెనుక చెత్తను పరిశీలించి తొలగిస్తాం. **-విజయ్‌కుమార్, ఆలయ ఈవో**

– న్యూస్‌టుడే, ఉరవకొండ

సమస్య: కళ్యాణదుర్గం మంగళకుంట బీసీ కాలనీలో శ్రీరామిరెడ్డి నీటి పథకం కుళాయిలకు బిరడాలు లేకపోవడంతో నీళ్లు వృథాగా పోతున్నాయి. **- రాజు, మంగళకుంట**

సమాధానం: బిసమస్యను పరిష్కరించేలా చూస్తాం. **- నాగార్జున, కార్యదర్శి**

– న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

తీగల చోరీ.. ఆందోళనలో అన్నదాతలు

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం (గ్రామీణం): వ్యవసాయాన్నే నమ్ముకొని పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్న రైతులకు కేబుల్ తీగల చోరీలు ఆందోళన కలిగిస్తున్నాయి. వ్యవసాయ తోటల్లోని బావులు, బోర్ల కేబుల్, స్టార్టర్ పెట్టెల తీగలను తరచూ దొంగలు కత్తిరించుకెళ్తున్నారు. సాగుకు అన్ని సిద్ధం చేసుకున్న సమయంలో ఇలా జరుగుతుండటంతో అన్నదాతలు దిగులు చెందుతున్నారు. మండలంలోని గూబనపల్లి, బోయలపల్లి, కామక్కపల్లి, కుర్లపల్లితోపాటు ఇతర ప్రాంతాల్లో ఎక్కడో ఒకచోట ఇలాంటి చోరీలు జరుగుతూనే ఉన్నాయి. దీనివల్ల అదనపు భారం కావడంతోపాటు పంటలకు నీరు పారించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిల్లర దొంగలు, వ్యసనపరులు ఇలాంటి చోరీలకు పాల్పడుతుంటారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి చోరీల నుంచి విముక్తి కలిగించేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

స్టార్టర్ పెట్టెకు అమర్చిన తీగను కత్తిరించారిలా..

తీవ్రంగా నష్టపోతున్నా: శ్రీనివాసులు, రైతు, గూబనపల్లి

నాలుగుసార్లు బోరుబావి మోటారు నుంచి స్టార్టర్‌కు ఇచ్చిన తీగ చోరీకి గురైంది. సుమారు 15 మీటర్ల తీగ ఎత్తుకెళ్లడంతో ప్రతిసారి రూ.2 వేల వరకు నష్టం జరుగుతోంది. పంట సాగు సమయంలో ఇలా అవుతుండటంతో ఏం చేయాలో దిక్కుతోచడం లేదు.

ఘటనల్లో మచ్చుకు కొన్ని..

- గూబనపల్లిలోని శ్రీనివాసులు అనే రైతు వ్యవసాయ బోరుబావి అమర్చిన తీగ నాలుగుసార్లు చోరీకి గురైంది.
- గూబనపల్లి మల్లేష్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో సుమారు 20 మీటర్ల తీగను రెండుసార్లు గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు.
- గూబనపల్లి గంగప్ప తోటలోని 15 మీటర్ల తీగను రెండుసార్లు దొంగలు ఎత్తుకెళ్లారు.
- కామక్కపల్లి వెంకటేశులు తోటలోని మూడు బోరు బావుల తీగలు చోరీ గురయ్యాయి.
- బోయలపల్లి కరెణ్ణకు 25 మీటర్ల మోటారు తీగను ఎవరో ఎత్తుకెళ్లారు.
- కామక్కపల్లి పాతన్నకు సంబంధించి 15 మీటర్ల తీగ, కుర్లపల్లి కి చెందిన నగేష్ వ్యవసాయ పొలంలో 10 మీటర్ల తీగలు చోరీ గురయ్యాయి.

నిఘా పెడుతున్నాం

వ్యవసాయ పరికరాల దొంగతనాల విషయం దృష్టికి వచ్చింది. ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. కట్టడి చేసేలా తగు చర్యలు తీసుకుంటాం. **- హరినాథ్, సీఐ**

రైతు మహాసభలు విజయవంతం చేయండి

గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నాయకులు

కళ్యాణదుర్గం (గ్రామీణం), వజ్రకరూరు, న్యూస్‌టుడే: రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27, 28న గార్లదిన్నె మండలం కల్లూరులో నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతరాయుడు స్థానికంగా గోడ పత్రాలను విడుదల చేసిన సందర్భంగా మాట్లాడారు. ● వజ్రకరూరు మండలంలోనూ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విరుపాక్షి సోమవారం గోడ పత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్, అధ్యక్షులు ఓబులపతి, సభ్యులు పెద్దన్న, గౌరయ్య, ప్రకాష్, బాషా, నరసింహులు, శివ పాల్గొన్నారు.

బీపీఎస్ సద్వినియోగం చేసుకోండి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ క్రమబద్ధీకరణ పథకం(బీపీఎస్)కు సంబంధించి జీవో విడుదల చేసింది. భవన యజమానులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వంశీకృష్ణభార్గవ ప్రకటనలో తెలిపారు. అనుమతులు తీసుకోకుండా కట్టిన అనధికారిక నిర్మాణాలు, అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలు క్రమబద్ధీకరణ చేసుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఇతర వివరాల కోసం మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి

ఉపన్యాస పోటీల్లో విజేతలతో ప్రిన్సిపల్ మల్లికార్జున, అధ్యాపకులు తదితరులు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుని ముందుకు వెళ్లాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా 'కృత్రిమ మేధ' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. కళాశాల విద్యార్థులు ఎంతో ఆసక్తితో పాల్గొని ఉపన్యసించారు. పోటీల్లో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న సతీష్ ప్రథమ, రెండో సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూ చదువుతున్న హాసిని ద్వితీయ, ఎంపీహెచ్‌డబ్ల్యూ తొలి సంవత్సరం చదువుతున్న ఉన్నిసల్మ తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ మల్లికార్జున బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జగన్నాథ్, మహేశ్వరి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన సదరం శిబిరం

ఉరవకొండ, న్యూస్‌టుడే: చాలా రోజుల తరువాత ప్రభుత్వం సదరం బుకింగ్‌కు అవకాశం కల్పించడంతో ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రి సోమవారం దరఖాస్తుదారులతో కిక్కిరిసింది. ఇంతకు ముందే దరఖాస్తు చేసుకున్న వారికి మొదటి ప్రాధాన్యం ఇచ్చారు. వివిధ ప్రాంతాలకు చెందిన దరఖాస్తుదారులు వైకల్య నిర్ధారణకు ప్రత్యేక వైద్యుడి ఎదుట హాజరయ్యారు.

దీక్షలో పాల్గొన్న శ్రీరామిరెడ్డి నీటి పథకం కార్మికులు

సమస్యలు పరిష్కరించాలని రిలే దీక్ష

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్నో ఏళ్లుగా శ్రీరామిరెడ్డి నీటి పథకంలో కార్మికులు పని చేస్తున్నా సమస్యలు పరిష్కారం కాక, బెదిరింపులు అధికమవుతున్నాయని వీటి నుంచి విముక్తి కలిగించాలని కోరుతూ శ్రీరామిరెడ్డి నీటి పథకం కార్మికులు సోమవారం తహసీల్దారు కార్యాలయ సమీపంలో రిలే దీక్ష ప్రారంభించారు. ఇస్తున్న జీతాల్లో రూ.6 వేలు గుత్తేదారు కోత విధిస్తున్నారన్నారు. ఖాళీ బాండ్లపై కార్మికులచే సంతకాలు చేయించారని వాపోయారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇటీవల 32 మంది కార్మికులను విధుల నుంచి తొలగించడం తగదన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు దీక్షలు కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, రైతు సంఘం తాలూకా అధ్యక్షులు హనుమంతరాయుడు, నీటి పథకం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాము, కోశాధికారి వన్నూరస్వామి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ పేర్కొన్నారు.

ప్రతి కుటుంబం నుంచి ముందుకు రావాలి: కాలవ

ఎమ్మెల్యే కాలవతో వేద పండితులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: వైకాపా నాయకుల విష ప్రచారాన్ని తిప్పికొట్టి తెదేపా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రచారానికి ప్రతి కుటుంబం నుంచి ఒకరు ముందుకు రావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం ఆయన మాట్లాడారు. వైకాపా అయిదేళ్ల పాలనలో నాయకులు అడ్డగోలుగా దోచుకున్నారన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో 38508 మంది రైతుల ఖాతాల్లో రూ. 26.95 కోట్లు జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 19న కణేకల్లులో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ● హిందూపురంలో వైకాపా నాయకులు పనిగట్టుకుని విమర్శలు చేయటాన్ని పార్టీ నాయకులు, బాలకృష్ణ అభిమానులు సహించరని కాలవ హెచ్చరిక చేశారు. ● చదం గ్రామంలోని ప్రసిద్ధి గాంచిన పశుపతి నాథ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కాలవ తెలిపారు.

కూలుతున్న కల్వర్టు... రాకపోకలకు ఇక్కట్లు

ఉరవకొండ- కనేకల్ ప్రధాన దారిలో నింబగల్లు వద్ద హెచ్చెల్సీ సమీపంలోని వంకపై ఉన్న కల్వర్టు శిథిలం అవుతోంది. కొంతభాగం కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. వేగంగా వెళ్లే వాహనాలు అక్కడ అదుపు తప్పుతున్నాయి. వర్షాలు కురిసినప్పుడు వంక అధికంగా ప్రవహిస్తుండటంతో కల్వర్టు మరింత ధ్వంసం అవుతోంది. రాత్రిపూట వచ్చే వారికి కష్టంగా మారింది. దీనిని ఆర్‌అండ్‌బీ అధికారులు గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

ఎండిన చెట్లు.. పొంచి ఉన్న ప్రమాదం

విడపనకల్లు మండల కేంద్రం నుంచి ఆర్.కొట్టాల గ్రామానికి వెళ్లే దారిలో వరుసగా ఎండిపోయిన చెట్లు దర్శనమిస్తున్నాయి. ఇవి ఎప్పుడు కూలిపోయి ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈదురుగాలుల సమయంలో చెట్లపై నుంచి కొమ్మలు విరిగి తరచుగా రోడ్డుపై పడుతున్నాయి. అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ఎండిన చెట్లను తొలగించి ముందస్తు చర్యలు తీసుకోవాలని వాహనదారులతోపాటు ఆర్.కొట్టాలకు చెందిన ప్రజల కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, విడపనకల్లు**

బీటీపీ నీటితో చెరువులకు జలకళ

గుమ్మఘట్ట, బ్రహ్మసముద్రం మండలాల్లోని చెరువులకు సమాంతర కాలువల ద్వారా పదిహేను రోజులుగా బీటీ ప్రాజెక్టు నీటిని వదులుతున్నారు. గుమ్మఘట్ట, కలుగోడు, భూపసముద్రం చెరువులు నిండు కుండలను తలపిస్తున్నాయి. 15 ఏళ్లుగా ఈ చెరువులు నిండలేదు. ఇప్పుడు నిండే అవకాశం ఉండటంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం, గుమ్మఘట్ట**

బోరింగ్ పనిచేయదు.. దాహం తీరదు

డి.హీరేహాళ్ మండలంలోని కల్యం ప్రభుత్వ జడ్పీ పాఠశాల ఆవరణలోని బోరింగు(చేతి పంపు) పనిచేయడం లేదు. దీంతో విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో దాహం తీరక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు స్పందించి బోరింగుకు మరమ్మతులు చేయించి తాగునీటి సౌకర్యం కల్పించాలని ఉపాధ్యాయులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, డి.హీరేహాళ్**

ఘనంగా వాల్మీకి జయంతి

కుందుర్పి, కళ్యాణదుర్గం: వడ్డేపాళ్యంలో మహర్షి వాల్మీకి జయంతిని గ్రామస్థులు సోమవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించారు. మహిళలు కలశాలతో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప మాల ధరించిన భక్తులకు ప్రతిరోజూ మధ్యాహ్నం అన్నదానం ఉంటుందని గురుస్వామి వెంకటేశులు, కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. పట్టణంలోని ప్రజావేదికలో అయ్యప్ప స్వామి పడిపూజ వైభవంగా నిర్వహించారు.

వేడుకలో పాల్గొన్న నాయకులు

లబ్ధిదారులకు నిధులు ఇవ్వండి

ఉరవకొండ: పండ్లతోటల పునరుద్ధరణ, విస్తరణ, మరుగుదొడ్లు, గోకులం షెడ్ల నిర్మాణాలు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం ఉరవకొండ మండలానికి రూ. 3.39 కోట్లు మంజూరు చేసింది. వీటిని క్షేత్రస్థాయిలోని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని సోమవారం ఎంపీడీవో రవిప్రసాద్‌కు సీపీఎం మండల కార్యదర్శి మధుసూదన్, రైతు సంఘం నాయకుడు సిద్ధప్ప ఫిర్యాదు చేశారు.

అధికారులు, సర్పంచులకు శిక్షణ

డి.హీరేహాళ్: ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నుంచి జరిగే శిక్షణకు ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పంచాయతీరాజ్ అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తప్పకుండా హాజరుకావాలని ఎంపీడీవో దాసనాయక్ సోమవారం పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాలు స్థానికంగా ఉండేలా వినతి

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండలంలోని 182, 183 పోలింగ్ కేంద్రాలు ఎన్నికలు జరిగే సమయంలో మండల కేంద్రంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిలపక్షం నాయకులు అధ్వర్యంలో సోమవారం మండల తహసీల్దార్ ఓబిలేషుకు సోమవారం వినతిపత్రం అందజేశారు.

జూ.కళాశాలను ఏర్పాటు చేయండి

ఉరవకొండ: కూడేరులో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని సోమవారం కలెక్టరేటులో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు, ప్రతినిధి సాయి వినతిపత్రం అందించారు. జడ్పీ, ప్రైవేట్ పాఠశాలల్లో పది పూర్తిచేసిన విద్యార్థులు ఇంటర్ కోసం అనంతపురం, ఉరవకొండకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దీనిని గుర్తించి కూడేరులో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు.

నగరేశ్వర దేవాలయంలో..

వీరభద్రస్వామి మూలవిరాట్టు

కుబేర కుంకుమతో..

గుహ రామలింగేశ్వరస్వామి, నీలకంఠేశ్వరస్వామి

దుర్గంలో చౌడేశ్వరి దేవి..

శివలింగం..

చిక్కణ్ణేశ్వరుడు..

వైభవంగా కార్తిక పూజలు

కార్తిక చివరి సోమవారం పురస్కరించుకుని రాయదుర్గం శివాలయాల్లో ప్రత్యేక పూజలు కొనసాగాయి. కుబేర కుంకుమతో శివలింగానికి అలంకరణ చేశారు. కోటలోని స్వయంభూ జంబుకేశ్వర స్వామి ఆలయంలో దీపార్చనలు కొనసాగాయి.● వజ్రకరూరులోని నగరశ్వర ఆలయంలో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ● మల్లేశ్వర స్వామి ఆలయంలోని శివలింగానికి పూజలు నిర్వహించారు. ● గూడులో చౌడేశ్వరి దేవి విగ్రహానికి అభిషేకాలు చేశారు. ● అక్కమ్మ దేవాలయం, నీలకంఠేశ్వరస్వామి, కోట భవాని శంకర దేవాలయం, ముదిగల్లు రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో పూజలు చేశారు. ● చిక్కణ్ణేశ్వర స్వామి వారికి పూజలు చేశారు. ● విడపనకల్లు మండలం ఉండబండ శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. **- న్యూస్‌టుడే బృందం**

రాయదుర్గంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

కాలనీల్లో తాగునీటి కష్టాలు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం నీళ్లు నిలిచిపోవడంతో పట్టణంలోని పలు కాలనీలో నీటి ఇక్కట్లు తారాస్థాయికి చేరాయి. భైరవానితిప్ప కాలువ ప్రాజెక్టు పనులు జరుగుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని పార్వతీనగర్, వన్నూరస్వామి కొండ, మారెంపల్లి కాలనీలకు పది రోజులుగా నీళ్లు రావడంలేదు. ట్యాంకర్ల ద్వారా అరకొరగా నీటిని సరఫరా చేస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. మరోవైపు జండు తోట సమీపంలో మోటార్ కాలిపోయి రెండు వారాలైనా మరమ్మతులు చేయకపోవడంతో పార్వతీనగర్‌కు నీళ్లు సరఫరా కావడం లేదు. దీనిపై కమిషనర్ వంశీకృష్ణభార్గవ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ప్రస్తుతం ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని, జండుతోటలో కొత్త మోటార్ ఏర్పాటు చేసే పనులు రెండు రోజుల్లో పూర్తవుతాయన్నారు.

ట్యాంకర్ నీళ్లు పట్టుకుంటున్న కాలనీవాసులు

ఆగిన వంతెనలు.. అవస్థల్లో ప్రజలు

న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం: రాయదుర్గం మీదుగా నిత్యం 24కుపైగా రైళ్లు, గూడ్సు రైళ్లు నడుస్తుండటంతో రైల్వే గేటు పడితే సుమారు పది నిమిషాలు పడుతోంది. ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో ఏడేళ్ల కిందట తెదేపా హయాంలో కణేకల్లు, అనంతపురం ప్రధాన రహదారిపై రైల్వే వంతెనల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ఈ పనులు పట్టించుకోకపోవడంతో నేటికీ కణేకల్లు రోడ్డు, అనంతపురం దార్లల్లో పిల్లర్లు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. రైల్వేశాఖ పిల్లర్లు నిర్మించి పైవంతెన, సర్వీస్ రోడ్ల నిర్మాణ పనులు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించింది. నిధులు తక్కువ ఉన్నాయని వైకాపా హయాంలో వ్యయాన్ని రూ.80 కోట్లకు పెంచి ప్రతిపాదనలు పంపినా కార్యరూపం దాల్చలేదు. వంతెనలు, సర్వీసు దారిని కేంద్ర ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఇటీవల కేంద్ర రైల్వే శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతపురం నుంచి కర్ణాటకలోని హానగల్ వరకు 544 డీడీ జాతీయ రహదారి నిర్మాణ పనులు రైల్వే పట్టాలపై ఇనుప వంతెన ఏర్పాటు మినహా ఇతర పనులన్నీ పూర్తయ్యాయి. అయితే నేటికీ ఫ్లైఓవర్ పూర్తి కాకపోవడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు కూడా పెరుగుతున్నాయి. ఈ విషయమై రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ అజిత్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ వంతెనల నిర్మాణ పనులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం చేయిస్తుందా? రాష్ట్ర ప్రభుత్వమే చేయాలా? అనే దానిపై త్వరలో స్పష్టత రానుందని, తదుపరి చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.



దుర్గం- అనంతపురం దారిలో ఇలా..

జాతీయ రహదారిపై ఏర్పాటుకు సిద్ధం చేసిన ఇనుప వంతెన

అవీ.. ఇవీ.. అన్నీ..

మట్టి తరలించిన వారిపై చర్యలకు డిమాండ్

రాయదుర్గం పట్టణం, కణేకల్లు: బొమ్మనహాళ్ సమీపంలో తుంగభద్ర ఎగువ కాలువ ప్రధాన గట్టుకు ఉన్న మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తాలూకా బాధ్యులు గౌని ప్రతాప్‌రెడ్డి సోమవారం డిమాండ్ చేశారు. నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి నాగరాజు, సభ్యులు మల్లయ్య, లింగన్న, ఐఎఫ్‌టీయూ చిక్కన్న, పీడీఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ శిబిరాలతో మేలు

కుందుర్పి, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆధార్ కార్డుల్లో తప్పుఒప్పుల సవరణకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించడం హర్షణీయమని ఏపీ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపల్లి విజయభాస్కర్ సోమవారం పేర్కొన్నారు.

తెదేపా నాయకుడి మృతికి సంతాపం

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: సూగేపల్లికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు మఠం నాగరాజు(60) అనారోగ్య సమస్యతో సోమవారం మృతిచెందగా.. తెదేపా మండల పార్టీ కన్వీనర్ శ్రీరాములు, జడ్పీటీసీ సభ్యురాలు ప్రభావతి, సింగిల్ విండో అధ్యక్షుడు ఓబులేసు, సర్పంచి వనితమల్లికార్జున నివాళి అర్పించారు.

ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

కణేకల్లు: పేదలకు ఇళ్ల స్థలాలు చూపి, పట్టాలు పంపిణీ చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం

హత్య కేసులో ఇద్దరి అరెస్టు

బెళుగుప్ప, న్యూస్‌టుడే: వారం కిందట ఆంజినేయులు అనే వ్యక్తి తన భార్య శాంతిని కొడవలితో నరికి చంపిన కేసులో నిందితులైన తండ్రీ కొడుకులు జయసింహ, తిప్పేస్వామి(అలియాస్ పాల తిప్పేస్వామి)లను సోమవారం గుండ్లపల్లి వద్ద అదుపులోకి తీసుకున్నట్లు సీఐ మహానంది పేర్కొన్నారు. వీరిని కోర్టులో హాజరుపరుస్తున్నట్లు వివరించారు. శిక్షణ ఎస్సై మహేష్, కానిస్టేబుల్ నాగరాజు, భాషా తదితరులు పాల్గొన్నారు.

తెలుగు, సాహిత్యానికి ప్రాధాన్యం

కళ్యాణదుర్గం గ్రామీణం: తెలుగు, సాహిత్యానికి ఎంతో ప్రాధాన్యం ఉందని వక్తలు పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం శాఖా గ్రంథాలయ సహాయకురాలు ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that my clients **K.R.Eswari, K.R.Sasikala, K.R.Radha** and **K.R.Latha** daughters of **Kurra Venkatalaxmi** W/o Late K.Ranganna states that their mother Venkatalaxmi is having 1/3rd share in the land admeasuring Ac. 22.70 Cents in Survey No. 422-2, situated at Kambadur Road, Near RTC Bus stand, Kalyanadurgam Revenue Village & Mandal, Anantapuramu District, and the same is confirmed by the Hon'ble District Court, Anantapuramu, vide Judgment and Decree dated 14-06-1999 passed in O.S. No. 28 of 1997. Aggrieved with the said Judgment, the defendants filed an appeal in A.S. No. 2101 of 2002 on the file of the Hon'ble High Court and the same is pending. My clients also filed a petition before the Hon'ble Trial Court to pass Final Decree and the same is also pending. My clients came to know that the legal heirs of defendants in the suit and some of the 3rd parties trying to propose to create sale transactions in respect to the subject land. Therefore I hereby cautioned the General Public not to entertain any transactions in respect to the subject land as the subject matter is pending adjudication before the competent courts and any one create such transactions, my clients will not bind on the said transactions.

GOALLA SESHADRI, CH.SUKHAPALA, P. SREE LAKSHMI, ADVOCATES
GF-1, Malathi Nivas, Undavalli, AMARAVATI
Ph: 9440049986 / 7989318906

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

ఘనంగా అఖిలభారత సహకార వారోత్సవాలు

శింగనమలలోని సహకార సంఘం కార్యాలయంలో సోమవారం 72వ అఖిలభారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. సంఘంలోని రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందేలా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. శింగనమల, శోదనపల్లి, తరిమెల గ్రామాల్లో కొత్తగా నిర్మించిన వ్యవసాయ గోదాములను కర్షకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సహకార సంఘం అధికారులు మురళీమోహన్, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, శింగనమల (బుక్కరాయసముద్రం)

తాడిపత్రి: బుగ్గరామలింగేశ్వరుడికి క్షీరాభిషేకం

బుక్కరాయసముద్రం: అఘోర రూపంలో కాశీవిశ్వేశ్వరుడు

పామిడి: ప్రత్యేకాలంకారంలో భోగేశ్వరుడు

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: స్థానిక మార్కెట్ యార్డులో పశువైద్యశాల భవనం చుట్టూ మురుగునీరు చేరింది. - ఆసుపత్రి సిబ్బంది

సమాధానం: శుభ్రం చేయడానికి చర్యలు తీసుకుంటాం. - వేణుగోపాల్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ -న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమస్య: నార్పలలోని దూలిపేట కాలనీలో వారం రోజులుగా పంచాయతీ మోటారు పనిచేయకపోవడంతో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. -నరేష్, స్థానికుడు

సమాధానం: వెంటనే మోటారుకు మరమ్మతులు చేయిస్తాం. - శ్యామల, పంచాయతీ కార్యదర్శి, - న్యూస్‌టుడే, నార్పల

సమస్య: పట్టణంలోని నందలపాడులో ఆదర్శ పాఠశాల వెళ్లే దారిలో తాగునీటి పైపులైను ఏర్పాటుకు ప్రధాన రహదారి తవ్వారు. వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. - మహేష్, వాహనచోదకుడు

సమాధానం: రహదారిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. - తేజ, మున్సిపల్ ఏఈ

సమస్య: మండలంలోని తాతాగారిపల్లిలో రోడ్డు పక్కనున్న తాగునీటి ట్యాంకు చుట్టూ మురుగునీరు చేరింది. నీరు పట్టుకోవాలంటే మురుగు తొక్కాల్సి వస్తోంది. - రాజశేఖర్, స్థానికుడు

సమాధానం: ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. - రాజారవిశేఖర్, ఈఓఆర్డీ - న్యూస్‌టుడే, తాడిపత్రి

అమృత్ అందదాయే..!

గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, న్యూస్‌టుడే: ప్రభుత్వం పురపాలికల పరిధిలోని పలు కాలనీల్లో పెద్దలకు ఆహ్లాదాన్ని పంచేందుకు, పిల్లలు ఆడుకునేందుకు 'అమృత్' పథకం కింద చేపట్టిన పార్కుల పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. అమృత్ కింద మొదటి విడతలోనే వాటిని పూర్తి చేయాల్సి ఉన్నా పట్టించుకోని అధికారులు, ఇప్పుడు రెండో విడత పనులు చేపట్టడం

✦ అర్ధాంతరంగా ఆగిన ఉద్యానాలు

విచిత్రం. దీనివల్ల గతంలో కేటాయించిన నిధులు మురిగిపోయే పరిస్థితి ఏర్పడింది. గుంతకల్లు, తాడిపత్రి పురపాలికల్లో పనులు నిలిపివేయగా, గుత్తిలో స్థలాల సేకరణకే పరిమితమయ్యాయి. ఉద్యానాల నిర్మాణ పనులు 2017లో మొదలైనా నేటికీ ఒకరూపు దాల్చకపోవడం శోచనీయం.

ముళ్లచెట్ల మధ్య పాడవుతున్న జిమ్ పరికరాలు

నిరుపయోగం.. విషపురుగులకు నిలయం

✦ గుంతకల్లు పట్టణంలో మొదినాబాదు, హంపయ్య కాలనీల్లో చేపట్టిన పార్కులు ప్రస్తుతం విష పురుగులకు ఆవాసంగా మారాయి. మొదినాబాదులో రూ.54 లక్షలతో చేపట్టిన పనులు ఐదేళ్ల క్రితం ఆగిపోయాయి. ఇక్కడ నీటి పథకం పూర్తికాలేదు. ట్యాంకుతో పాటు జిమ్ పరికరాలు ముళ్లపొదల్లో పాడవుతున్నాయి. కాలిబాట, కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయలేదు. మొక్కలు నాటలేదు. హంపయ్య కాలనీలోని పార్కు సుందరీకరణ, మొక్కలు నాటేందుకు కేటాయించిన రూ.8లక్షలు మురిగిపోతున్నాయి.

✦ తాడిపత్రిలో ఐదేళ్ల క్రితం నాలుగు ఉద్యానాల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.2.50 కోట్లు కేటాయించింది. పార్కుల స్థలాలపై వివాదాలు నెలకొనగా, పరిష్కరించాల్సిన అధికారులు విఫలమవగా, నిధులు వెనక్కు వెళ్లే పరిస్థితి నెలకొంది.

✦ గుత్తి పురపాలికలో సెంట్రల్ పార్కు ఏర్పాటుకు పదెకరాల స్థలాన్ని సేకరించారు. పనుల ప్రారంభంలో జాప్యం జరుగుతోంది. చిన్నారుల పార్కు నిర్వహణ లేమితో నిరుపయోగంగా మారింది.

త్వరలో పనులు పూర్తిచేస్తాం

గుంతకల్లులో అమృత్ పథకం కింద చేపట్టిన పార్కుల పనులు ఆగిన విషయం నిజమే. సంబంధిత రికార్డులు పరిశీలించి కారణాలు తెలుసుకొని పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. కేటాయించిన నిధులు మురిగిపోకుండా సద్వినియోగం చేసుకోవడానికి కృషి చేస్తాం. **-ఇంతియాజ్, మున్సిపల్ ఈఈ, గుంతకల్లు**

వాడవాడలా కార్తిక శోభ

గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని శివాలయాల్లో కార్తిక మాస చివరి సోమవారం పూజలు వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు లింగాలకు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. పలు ఆలయాల్లో స్వామిని ఆభరణాలతో అలంకరించి పూజలు చేశారు. రాత్రి అధిక సంఖ్యలో మహిళా భక్తులు ఆలయాల్లో దీపాలు వెలిగించి స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. -న్యూస్‌టుడే బృందం

పెద్దవడుగూరు: దీపాలు వెలిగిస్తున్న మహిళా భక్తులు

నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: బహుళ జాతి సంస్థల్లో ఉద్యోగాలు సాధించాలంటే ప్రతిభతో పాటు నైపుణ్యాలు తప్పనిసరని ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంలోని శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో సోమవారం ఐసీటీ అకాడమీ, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యత కింద డిగ్రీ చివరి ఏడాది విద్యార్థులకు చేపట్టిన 15 రోజుల నైపుణ్య శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, అందుకు శిక్షణ అవసరమన్నారు. కంపెనీ ప్రతినిధులు ప్రదీప్ కుమార్, కుందూ మాట్లాడుతూ బ్యాంకింగ్, ఫైనాన్స్ సెక్టార్, బీమా అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమాన్ని అధ్యాపకులు పర్యవేక్షించారు.

రహదారికి మరమ్మతులు చేయరా?

గుంతకల్లు, న్యూస్‌టుడే: ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారికి మరమ్మతులు చేపట్టాలని భాజపా స్థానిక నాయకులు డిమాండు చేశారు. వారు సోమవారం ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఈమేరకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నెల్లూరు-అంకోలా జాతీయ మార్గంలో మండలంలోని తిమ్మాపురం-గుంతకల్లు వరకు రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారిందన్నారు. వాహన చోదకులు అవస్థలు పడుతున్నారని, పలుమార్లు ప్రమాదాలకు గురైగాయాలపాలైన సంఘటను ఎన్నో ఉన్నాయన్నారు. మరోవైపు ఇటువైపుగా నిర్మిస్తున్న కాంక్రీటు రోడ్డు పనులు సగంలో ఆగిపోయాయని, ప్రభుత్వం తిరిగి చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షుడు రమేశ్, నాయకులు శివశంకర్, నారాయణరెడ్డి, విజయలక్ష్మి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న భాజపా నాయకులు

పంటలకు మద్దతు ధర పెంచాలి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని రైతులకు జీవనాధారమైన పత్తి పంటకు ప్రభుత్వం మద్దతు ధర పెంచి ఆదుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నాయకులు తహసీల్దారు కార్యాలయం వద్దకు చేరుకొని ఆందోళనకు దిగి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, క్వింటా రూ.12వేలతో కొనుగోలు చేయాలని కోరారు. ఖరీఫ్ పంటలు ఎండిపోయాయని, కరవు మండలంగా ప్రకటించాలన్నారు. మొక్కజొన్నకూ గిట్టుబాటు ధరలు కల్పించాలంటూ వినతి పత్రాన్ని తహసీల్దారు ఉషారాణికి అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు సూర్యనారాయణరెడ్డి, నారాయణ, రంగస్వామి, ఓబిరెడ్డి, ఆదినారాయణ, హుసేన్‌పీరా, రంగనాయకులు, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

శింగనమల (బుక్కరాయసముద్రం): జిల్లాలో అరటి సాగు చేసిన రైతులకు కూటమి ప్రభుత్వం మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, అధ్యక్షుడు చిన్నప్పయాదవ్ డిమాండు చేశారు. వారు ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. శింగనమల నియోజకవర్గంలో కర్షకులు వేలాది ఎకరాల్లో అరటి సాగు చేశారని, దళారులు టన్ను రూ.2వేలకు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారులు అరటికాయలు కొనడానికి రాకపోవడంతో తోటలోనే పండిపోతున్నాయని వాపోయారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి టన్ను అరటిని రూ.22 వేలకు కొనుగోలు చేసి ఆదుకోవాలని విన్నవించారు.

పెద్దవడుగూరు: మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు వెంకటరాముడు

వృద్ధులకు నేత్ర వైద్య పరీక్షలు

యాడికి, న్యూస్‌టుడే: యాడికిలోని అగాపే వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సోమవారం విశ్రాంత జీపీఎంవో మధుసూదన రాజు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 50మందికి కంటిచూపు పరీక్షలు చేసి ఉచితంగా మందులు, అద్దాలు పంచారు. ముసలితనంలో కంటిచూపు చాలా అవసరమని, తాము చెప్పిన సూచనలు, సలహాలు జాగ్రత్తగా పాటించాలని కోరారు. ఉద్యోగ విరమణ పొందినా సేవా దృక్పథంతో నేత్ర పరీక్షలు చేయడానికి ముందుకొచ్చిన ఆయనకు వృద్ధాశ్రమ నిర్వాహకులు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా సన్మానించారు.

నేటినుంచి పంచాయతీ సిబ్బందికి శిక్షణ

పుట్లూరు, యల్లనూరు, న్యూస్‌టుడే: పుట్లూరు, యల్లనూరు మండలాల్లో నేటినుంచి శిక్షణా సమావేశాలు ఉంటాయని ఎంపీడీఓలు అలివేలమ్మ, కరుణాసాగర్ తెలిపారు. దీనికి గ్రామ పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రీన్ అంబాసిడర్లు, సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ శిక్షణ సమావేశం ఉంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. 18 నుంచి 21 వరకు శిక్షణ ఉంటుందన్నారు.

పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశం నేడు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని భాగ్యనగర్‌లో 1944లో స్థాపించిన ఎస్‌జేపీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్మించిన సమావేశపు హాలును ఆధునికీకరించనున్నారు. ఈ నేపథ్యంలో 18న మధ్యాహ్నం 3గంటలకు జరిగే అభివృద్ధి కమిటీ సమావేశానికి పూర్వ విద్యార్థులు హాజరుకావాలని ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ కోరారు. మీటింగ్ హాల్‌ను ఆడిటోరియంగా మార్చడానికి కొందరు ప్రముఖ విరాళాలు ఇచ్చారని, పూర్వ విద్యార్థులూ చేయూత అందించాలని కోరారు.

పుస్తకాల పఠనంతో విజ్ఞానం

గార్లదిన్నె గ్రామీణం: విద్యార్థులు జ్ఞాన సముపార్జనకు పుస్తకాలు చదవాలని గ్రంథాలయాధికారి శిరీషా సూచించారు. గార్లదిన్నెలోని గ్రంథాలయంలో సోమవారం వారోత్సవాల సందర్భంగా ఉద్యమకారులు అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్, హరిసర్వోత్తమరావు చిత్రపటాలకు ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పిల్లలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.

లైంగిక దాడులపై అవగాహన ర్యాలీ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శస్త్ర ప్రైవేటు కళాశాలలో సోమవారం కరస్పాండెంట్ శేఖర్ ఆధ్వర్యంలో హ్యాండ్స్ సంస్థ సిబ్బంది లైంగిక దాడులు, వేధింపులు అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఏఎస్సై నారాయణ ఆన్‌లైన్ వేధింపులు, మోసాలు, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

20న భవన నిర్మాణ కార్మికుల ధర్నా

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలంటూ 20న అనంతపురంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా చేయనున్నట్లు సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఆయన సోమవారం ధర్నాకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఆరోజు ధర్నాకు కార్మికులందరూ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆసుపత్రిలో అన్నిరకాల వసతులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో రోగులకు అన్నిరకాల వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం ఆసుపత్రిలో డిజిటల్ ఎక్స్‌రే, క్యాజువాలిటీ గదులను ప్రారంభించి మాట్లాడారు. స్థానికంగా ఉన్న అర్జాస్, అల్ట్రాటెక్ ఉక్కు పరిశ్రమల సహకారంతో వీటిని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆసుపత్రికి రోగులతో పాటు వచ్చిన సహాయకులకు సౌకర్యంగా మూత్రశాలలు నిర్మిస్తామన్నారు. వైద్యులు రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందజేయాలన్నారు. సమయపాలన పాటించి నిత్యం రోగులకు అందుబాటులో ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డీసీహెచ్ డేవిడ్, ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ఉషా పరిమళ, మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, ఏపీఎంఎండీసీ నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

రిబ్బన్ కత్తిరిస్తున్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి తదితరులు

27 నుంచి రైతు జిల్లా మహాసభలు

పామిడి, న్యూస్‌టుడే: ఈ నెల 27, 28వ తేదీల్లో ఏపీ రైతు సంఘ ఆధ్వర్యంలో గార్లదిన్నె మండలం కల్లూరులో నిర్వహించనున్న 13వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి మల్లేశ్ కోరారు. ఆయన సోమవారం పార్టీ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన గోడపత్రికలు విడుదల చేసి మాట్లాడారు. కర్షకుల సంక్షేమమే లక్ష్యంగా నిర్వహిస్తున్న జిల్లా మహాసభల్లో రైతు సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ముత్యాలు, శివకుమార్, షాషావలి, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణను అడ్డుకోండి

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు-గుత్తి మార్గం సమీపంలో రైతులు పొలాలకు వెళ్లడానికి ఏళ్లుగా ఉన్న రోడ్డును కొందరు ఆక్రమించి, ప్లాట్లుగా వేసి అమ్మేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని తెదేపా నాయకురాలు కోడెల అపర్ణ, నాయకుడు చంద్రశేఖర్, పలువురు రైతులు సోమవారం కలెక్టరుకు పంపిన వినతిపత్రంలో కోరారు. ఆక్రమణదారులు రోడ్డును ఆక్రమించి బండలు పాతారన్నారు. కర్షకులకు పొలాలకు దారి కోసం సొంతంగా రూ.20లక్షలు ఖర్చు పెట్టి మట్టిరోడ్డు నిర్మించుకున్నారన్నారు. సర్వే నంబర్లు 667, 663కు సంబంధించిన రోడ్డు ఆక్రమణకు గురికాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

వైకాపా కార్యాలయంపై దాడి తగదు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: హిందూపురంలోని వైకాపా కార్యాలయంపై దాడిని ఖండిస్తూ ఆ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు. వైకాపా మండల కన్వీనర్ గువ్వల శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందన్నారు. వైకాపా కార్యాలయంపై దాడి చేసి తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను భయపెట్టాలని చూడటం తగదన్నారు.

చీటీ బాధితుల ధర్నా

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: చీటీలు వేసి రెండేళ్లు గడిచినా డబ్బులు ఇవ్వలేదంటూ బాధితులు పట్టణంలోని ఇలాహి ఫొటో స్టూడియో వద్ద సోమవారం సాయంత్రం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. టీబీ రోడ్డులోని షికారీ కాలనీ దగ్గర నివాసం ఉంటున్న ఇలాహి ఫొటో స్టూడియో నిర్వాహకురాలు, ఏజెంటు దిల్షాద్‌బేగం వద్ద పలువురు మహిళలు రూ.లక్షల్లో చీటీలు వేశారు. ఏళ్లు గడిచినా డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితులు పర్వీన్, కౌసర్, షకీరా, అరుణ తదితరులు దిల్షాద్‌బేగం ఇంటి దగ్గరకు వెళ్లి డబ్బులు అడగ్గా, ఐపీ పెట్టామని తెలిపింది. ఈ నేపథ్యంలో బాధితులు, ఏజెంట్ మధ్య తోపులాట జరిగింది. అనంతరం వారు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. కొద్దిసేపటికి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఏజెంట్లుపై ఫిర్యాదు చేశారు.

రోడ్డుపై బైఠాయించిన బాధితులు

నిత్యావసర సరకుల అందజేత

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని పెన్నర్ల సంఘం భవనంలో దివ్యాంగులకు సోమవారం నిత్యావసర సరకులు అందజేశారు. సంఘం అధ్యక్షుడు సత్యప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ చల్లవారిపల్లికి చెందిన విశ్రాంత డీఈ నారాయణరావు రూ.18వేలు ఆర్థిక సాయం చేశారన్నారు. ఆ మొత్తంతో నిత్యావసర సరకులు కొని పట్టణంలోని 30మంది పేద దివ్యాంగులకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు సత్యనారాయణ, ఆదినారాయణస్వామి, వీరారెడ్డి, హనుమంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలబాలికలకు ఫుట్‌బాల్ శిక్షణ

● రాష్ట్ర పర్యాటక శాఖ నిర్ణయం

పోటీలకు హాజరైన బాలబాలికలతో వీల్ ప్రతినిధులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: ఫుట్‌బాల్‌పై ఆసక్తి ఉన్న బాలబాలికలను చక్కటి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అధికారులు నిర్ణయించారు. పిల్లలకు పోటీలు జరిపి, సత్తాచాటిన వారిని ఎంపికచేసి బెంగుళూరులో శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకు 'ఇండియా ఖేల్ ఫుట్‌బాల్' పేరుతో స్కాట్ ఆన్ వీల్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రత్యేక వాహనంలో ఫుట్‌బాల్‌లో పేరొందిన క్రీడాకారులు, పర్యాటక శాఖ అధికారులు సోమవారం గుంతకల్లు వచ్చారు. ఇక్కడి రైల్వే క్రీడా మైదానంలో గుంతకల్లు, గుత్తి, గుత్తి ఆర్ఎస్, ఉరవకొండకు చెందిన దాదాపు వందమంది బాలబాలికలకు ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటీలు నిర్వహించారు. అనంతరం స్కాట్ ఆన్ వీల్ ప్రతినిధులు మాట్లాడుతూ మెరికల్లాంటి ఫుట్‌బాల్ క్రీడాకారులను తయారు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పిల్లలకు జోనల్, రాష్ట్ర, జాతీయ స్థాయిలో శిక్షణ ఇస్తామన్నారు. రాష్ట్రంలోని 45 కేంద్రాల్లో తాము పోటీలు నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి ఆర్.ఎన్.శ్రీనివాసులు, స్కాట్ ఆన్ వీల్ ప్రతినిధులు రవితేజ, సుజిత్, సూర్యకుమార్ నాయుడు, ఆర్డీటీ ప్రతినిధి విజయభాస్కర్ పాల్గొన్నారు.

ఉరేసుకొని గృహిణి ఆత్మహత్య

నార్పల, న్యూస్‌టుడే: మండలంలోని బి.పప్పూరు గ్రామంలో మదమంచి చెన్నమ్మ(55) అనే గృహిణి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఆదినారాయణ, చెన్నమ్మ దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామ శివారులోని తమ వ్యవసాయ పొలంలో పంటలు సాగు చేసుకుని జీవనం సాగించేవారు. సోమవారం మధ్యాహ్నం పొలానికి వెళ్లిన చెన్నమ్మ అక్కడే ఉరేసుకొని మృతి చెందింది. సాయంత్రం పొలం వద్దకు వెళ్లిన కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

ఇనుపరాడ్‌తో యువకుడిపై దాడి

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి కోటలో నివాసం ఉంటున్న గోవిందు కుమారుడు శివపై శనివారం రాత్రి కొందరు యువకులు ఇనుపరాడ్‌తో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. మద్యం గ్లాసుల కొనుగోలు విషయంగా నలుగురు యువకులు గొడవపడ్డారు. ఈక్రమంలో రాడ్‌తో శివ కడుపులో పొడిచారు. బాధితుడిని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధ్యులైన ఇద్దరు యువకులను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

క్రైమ్.. కార్నర్

రేషన్ బియ్యం స్వాధీనం

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి మండలం సజ్జలదిన్నె వద్దనున్న మూతపడిన నాపరాళ్ల పరిశ్రమలో నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రహస్యంగా అందిన సమాచారంతో విజిలెన్స్ ఎస్సైలు గోపాలుడు, భూపతి ఆధ్వర్యంలో దాడులు జరిగాయి. వంద క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించి జప్తు చేశారు. పురపాలికలోని ప్రజల వద్ద నుంచి రేషన్ బియ్యాన్ని సేకరించి నాపరాళ్ల పరిశ్రమలో నిల్వ ఉంచి, రాత్రి వేళల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే సమాచారంతో దాడులు చేసినట్లు ఎస్సైలు వెల్లడించారు. బియ్యాన్ని లారీలో ఎక్కించి గ్రామీణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

గంగావతిలో గంజాయి పట్టివేత

గంగావతి, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం కొప్పళ జిల్లా గంగావతి తాలూకా చిక్కజంతకల్‌లో 5.777 కిలోల గంజాయిని పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంతకల్లుకు చెందిన నిందితులు గోపాల్ వాల్మీకి, మస్తాన్, షేక్ మహబూబ్, శేఖర్ మల్లప్పశెట్టిని అదుపులోకి తీసుకున్నారు. వీరు ఆంధ్రప్రదేశ్ నుంచి గంజాయి తెచ్చి గంగావతి పరసరాల్లో అమ్మేవారని పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ గంజాయి విలువ రూ.2.80లక్షలు ఉంటుందన్నారు. గంగావతి గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.

జగనన్న కాలనీలో అక్రమాలపై చర్యలేవీ?

నార్పలలోని జగనన్న కాలనీ

నార్పల, న్యూస్‌టుడే: శింగనమల నియోజకవర్గంలోని మేజర్ పంచాయతీ నార్పలలోని జగనన్న కాలనీలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన అక్రమార్కులపై రెండేళ్లు గడుస్తున్నా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోలేదు. నార్పల శివారు బొమ్మలాటపల్లి వైపు వెళ్లే మార్గంలో సర్వే నంబరు 11లో 300 మందికిపైగా లబ్ధిదారులకు గత వైకాపా ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ప్రజా అవసరాలకు రెవెన్యూ అధికారులు 72 సెంట్లు కేటాయించారు. ఈ స్థలం పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, దేవాలయాల నిర్మాణాలకు వినియోగించాల్సి ఉంది. 2024లో సాధారణ ఎన్నికలకు ముందు కాలనీకి కేటాయించిన ఈ స్థలంలో వైకాపా కార్యకర్తలు పాగా వేశారు. పునాదులు నిర్మించారు. దీనిపై పలు పత్రికల్లో కథనాలు రావడంతో, ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన తర్వాత జగనన్న కాలనీల అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని కూటమి ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చింది.

ఆదేశాలు జారీ చేసినా..

నాలుగు నెలల క్రితం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ అక్రమాలపై వెంటనే విచారణ జరిపి ప్రభుత్వ స్థలాలు స్వాధీనం చేసుకోవాలని తహసీల్దారు అరుణకుమారికి ఆదేశాలు జారీచేశారు. వాటిని రెవెన్యూ అధికారులు పాటించలేదు. దీనిపై తహసీల్దారు అరుణకుమారిని వివరణ కోరగా, త్వరలోనే జగనన్న కాలనీలో పర్యటించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంతో పాటు స్థలాలు స్వాధీనం చేసుకుంటామని చెప్పారు.

రూ.10లక్షలు ఇస్తే పంచాయితీ చేస్తారంట!

కుల బహిష్కరణ చేశారంటూ కలెక్టరేట్‌కు వచ్చిన గుంతకల్లు బాధితులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: దంపతుల మధ్య తలెత్తిన మనస్పర్థలపై కుల పెద్దలు పంచాయితీ చేసేందుకు రూ.10లక్షలు, పది తులాల బంగారు ఇవ్వాలంటూ వేధిస్తున్నారని గుంతకల్లు పట్టణం కథలవీధికి చెందిన బాధితురాలు కుళ్లాయమ్మ వాపోయారు. భర్త రమేశ్ మూలంగా పుట్టింటి కుటుంబ మొత్తాన్ని కుల బహిష్కరణ చేశారని కంటతడి పెట్టారు. ఇదే విషయాన్ని కలెక్టర్ ఆనంద్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి బీకే సముద్రం పూజారి కుళ్లాయప్ప మూలకారణమని బాధితురాలు ఆరోపించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లోనూ కేసు నమోదైందన్నారు. అయినా న్యాయం జరగలేదన్నారు.

చరవాణి మరమ్మతులపై శిక్షణ

గార్లదిన్నె గ్రామీణం: రూడ్‌సెట్ సంస్థ ఆధ్వర్యంలో గార్లదిన్నెలోని కెనరా బ్యాంకు ఆవరణలో సోమవారం చరవాణి మరమ్మతులపై శిక్షణ తరగతులను సీనియర్ మేనేజర్ వెంకటశివారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత దుకాణాల ఏర్పాటుకు తమ బ్యాంకు రుణాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ విజయలక్ష్మి, శిక్షకులు నాగేంద్ర, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

CHANGE OF NAME

SYED VALI (Old) S/o **BAYANNA** (Old), Door No. 19/405-C, Hanumesh Nagar, Guntakal, Anantapur (Dist), Andhra Pradesh 515801. Have changed my Name & Father Name to **SYED VALI** (New) S/o **ABDUL RAHIMAN** (New) Father Name DOB: **18-02-1954** for all future purposes.

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

నేత్రపర్వం.. కోటి దీపోత్సవం

దీపోత్సవంలో పాల్గొన్న భక్తజనం

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే : నగరంలోని అశోక్‌నగర్ హరిహర దేవాలయంలో సోమవారం రాత్రి కోటి దీపోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆలయ మహిళామండలి అధ్యక్ష, కార్యదర్శులు శ్రీదేవి, ప్రవంతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కమిటీ వారు ఒక్కొక్కరికి లక్ష ఒత్తులతో చేసిన పెద్ద దీపాన్ని భక్తులకు అందించారు. ఆలయ ప్రధాన సంఘం, మహిళా సంఘం పాలకవర్గ సభ్యులు చేయూతనందించారు.

బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు

బసవేశ్వరుడి కథాంశం వివరిస్తున్న ప్రధాన అర్చకుడు కిశోర్ శర్మ

అనంత సాంస్కృతికం : నగరంలోని మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలోని నందీశ్వరుడికి సోమవారం రాత్రి ప్రత్యేక పూజోత్సవం ఘనంగా జరిగింది. కార్తిక త్రయోదశి సోమవారం ప్రీతికరమైన రోజు కావడంతో ప్రధాన అర్చకుడు కిశోర్ శర్మ ప్రత్యేక అభిషేకం చేశారు.. అనంతరం ముందు స్వామి కథాంశాన్ని వివరించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ నరేంద్ర చౌదరి, ఈవో నాగేంద్రుడు, ధర్మకర్తలు, దేవాదాయ శాఖ పరమేశ్వర, నవీన్ చేయూతనందించారు.

మాట్లాడుతున్న కమిషనరు బాలస్వామి, లీడ్‌బ్యాంకు మేనేజరు నరేష్‌రెడ్డి

రుణాల చెల్లింపులు నెలాఖరుకు పూర్తి చేయాలి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : పెండింగ్‌లో ఉన్న పీఎం స్వనిధి రుణాలను నెలాఖరులోగా అందివ్వాలని నగర కమిషనరు బాలస్వామి, లీడ్ బ్యాంకు మేనేజరు శ్రీనాథ్‌రెడ్డి సూచించారు. అనంతపురం నగరంలోని పలు బ్యాంకుల పరిధిలో ఈనెల 4న 'కొత్త రుణాల మంజూరుకు కొర్రీలు' అనే శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే. దీనికి స్పందించిన కలెక్టరు ఆనంద్ నగరంలోని అన్ని శాఖల బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి రుణాలు మంజూరుకు దారిచూపాలని కమిషనరుకు ఆదేశించడంతో సోమవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి-పీఎం స్వనిధి 2.0 కింద రుణాలు వేగంగా అందివ్వాలన్నారు. బ్యాంకుల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్ష చేసి ఏవైనా సమస్య ఉంటే రీజనల్ కార్యాలయాలతో మాట్లాడి పురోగతి పెంచాలన్నారు. కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంకు, స్టేట్‌బ్యాంకు, ఏపీజీవీ, ఆంధ్రప్రగతి తదితర బ్యాంకుల మేనేజర్లు, డిప్యూటీ కమిషనరు పావని, మెప్మా అధికారులు భవాని, వెంకటేశ్, కాటమయ్య పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ పుస్తకాల పంపిణీ

పుస్తకాలు అందజేస్తున్న జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది

చెన్నేకొత్తపల్లి : జాతీయ స్థాయి ఉపకార వేతనాల(ఎన్ఎంఎంఎస్) సన్నద్ధ పుస్తకాలను చెన్నేకొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందజేశారు. పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు ఎనిమిదో తరగతి విద్యార్థులకు అందజేశారు. జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ జాతీయ స్థాయి ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులు ఇంటర్ వరకు ఉపకార వేతనాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు పరీక్షకు సన్నద్ధమయ్యేందుకు వీలుగా జనవిజ్ఞాన వేదిక, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు సహకారంతో పుస్తకాలు అందిస్తున్నామన్నారు. మండల విద్యాధికారి-2 ప్రసన్నకుమార్‌నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఓబుళమ్మ పాల్గొన్నారు.

కలుషిత నీరు.. ఎవరూ పట్టించుకోరు

• మురుగుకాలువల్లో పైపులు
• క్షేత్రస్థాయిలో పరిస్థితి అధ్వానం

న్యూస్‌టుడే, అనంతపురం (అశోక్‌నగర్), రాప్తాడు, ఆత్మకూరు

నగరంలో నీటి శుద్ధి కోసం కోట్లు ఖర్చు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో నిర్వహణ దారుణంగా ఉంది. షెడ్యూల్ ప్రకారం తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడం లేదు. పైపులైన్లు లీకేజీతో తాగునీరు కలుషితమయ్యే పరిస్థితి ఉన్నా ఎవరికీ పట్టడం లేదన్న విమర్శలున్నాయి. ● కొన్ని ప్రాంతాల్లో మురుగు కాలువల్లోనే తాగునీటి పైపులు ఇళ్లకు వెళుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆ నీరు కలుషితమవుతోంది. అనంతపురం నగరంతో పాటు రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లో తాగునీటి సరఫరా తీరు దారుణంగా ఉంది. ఆయా ప్రాంతాల్లోని పరిస్థితిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేకంగా పరిశీలించింది.

క్షేత్రస్థాయిలో ఇదీ పరిస్థితి..

నగరంలోని పాతూరులో తాగునీటి పైపులు, బోర్ల నుంచి సరఫరా చేసే పైపులు మురుగు కాలువల్లో దర్శనమిస్తున్నాయి. నగరంలోని పాతూరులోని ముస్లింవారి వీధి, బోయవీధి, ఉమానగర్‌లో మురుగు కాలువల్లోనే పైపులున్నాయి. ఒక్కోసారి ఇవి పగిలి మురుగు చేరుతోంది. ● సంగమేష్‌నగర్, ఆదర్శనగర్, అరవిందనగర్, వేణుగోపాల్‌నగర్, రాంనగర్‌లోని ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేయడం లేదు. ప్రధానంగా సంగమేష్‌నగర్‌లో ఉన్న ట్యాంకును ఎప్పుడు శుభ్రం చేశారు.. మళ్లీ ఎప్పుడు చేయాలో తది తర వివరాలేవీ ఎక్కడా నమోదు చేయలేదు. ● అరవింద్‌నగర్‌లో గత నెల 31న శుభ్రం చేయగా మళ్లీ ఈనెల 7వతేదీ శుభ్రం చేయాల్సి ఉండగా బోర్డు మీద రాసినా శుభ్రం చేయలేదు. ఆదర్శనగర్ ట్యాంకు 8న శుభ్రం చేయాలని ఉన్నా.. పట్టించుకోలేదు. ● పలు ట్యాంకు ఉన్న పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా ఉన్నాయి. నీటిలోకి కలిపేందుకు తీసుకొచ్చిన క్లోరిన్ డబ్బాలు ఎక్కడ పడితే అక్కడే పడేశారు.

పాతూరులో మురుగు కాలువలో పైపులు

● రాప్తాడు మండలం హంపాపురం గ్రామంలో తాగునీటి ట్యాంకు పాచి పట్టడంతో పాటు ట్యాంకు కింది భాగం పెచ్చులూడి కడ్డీలు కనిపిస్తున్నాయి. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. రామినేపల్లిలో పైపులైను మురుగు కాలువలో ఉంది. ● ఆత్మకూరులో భగత్‌సింగ్, ఇందిరమ్మ కాలనీలో తరచూ తాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయి. పలు చోట్ల పైపులైన్లు పగిలిపోయాయి. ఎస్సీ కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంకు కూలేందుకు సిద్ధంగా ఉంది. బీకే తాండాలో మోటారు తరచూ మరమ్మతులకు గురవుతుండటంతో సమస్య ఏర్పడింది.

హంపాపురంలో కడ్డీలు కన్పిస్తున్న ట్యాంకు

అనంత నగర జనాభా	3,46,262	రోజువారి తాగు నీరు అవసరం	46.80 ఎంఎల్‌డీ	నగరంలో ఓవర్‌హెడ్ ట్యాంకులు	29	తాగునీటి సరఫరా పైపులైన్ల విస్తరణ	20,900 కి.మీ.లు	కుళాయి కనెక్షన్లు 45 వేలు

మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్ : 8008573011
రాంనగర్: 8008573001
కమలానగర్: 7032975446

సమస్య : సాయినగర్ 4వ క్రాసులో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.
- రవిబాబు, సాయినగర్

సమాధానం: స్పీడు బ్రేకర్లు ఎక్కడ పడితే అక్కడ వేయకూడదు. పాఠశాలలుంటే స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేస్తాం. పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం. - నగరపాలక ఈఈ షాకీర్ సమాధానం ఇచ్చారు.
–న్యూస్‌టుడే, అనంతపురం (జేఎన్‌టీయూ)

తెదేపా నాయకురాలి కారు అద్దాలు ధ్వంసం

అనంత నేరవార్తలు: తెదేపా అనుబంధం తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్వినికి చెందిన కారు అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఆజాద్‌నగర్‌లో నివాసముంటున్న తేజస్విని ఇంటి ముందు నిలిపి ఉంచిన కారు అద్దాలపై పెద్ద బండరాళ్లతో దాడి చేసి పగులగొట్టారు. ఇలా కారును ధ్వంసం చేయడం ఇది రెండో సారి. ఈ నేపథ్యంలో ఆమె సోమవారం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. . తనకు ప్రాణాపాయం ఉందని, రక్షణ కల్పించాలని కోరారు.

'ఎస్టీలకు అండగా నిలవండి'

ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్, వెంకటప్పను సన్మానిస్తున్న నాయకులు

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : రాష్ట్రంలో ఎస్టీ కులాల హక్కులు, వారి అభ్యున్నతికి ఎస్టీ కమిషన్ సభ్యులంతా అండగా నిలవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ అన్నారు. సోమవారం విజయవాడలోని తుమ్మల కళాక్షేత్రంలో ఎస్టీ కమిషన్ ఛైర్మన్, ఇతర సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అందులో భాగంగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చందంబ్రాబు ఎస్టీలకు అత్యధికంగా ప్రాధాన్యం ఇస్తున్నారని, జిల్లాకు చెందిన సభ్యుడు వెంకటప్పకు ఎస్టీ కమిషన్‌లో సభ్యుడిగా నియమించడంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎస్టీలకు తన వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు వెంకటప్పను జిల్లా తెదేపా నాయకులు శాలువా కప్పి సన్మానించారు. నాయకులు లక్ష్మీనరసింహ, రాయల్‌మురళి, కృష్ణకుమార్, మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి

అనంత నగరపాలక: నగరంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇచ్చే అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని కమిషనరు బాలస్వామి సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతులు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగంలో సమస్యలు పరిష్కరించకుండానే క్లోజ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. రాణినగర్‌లో బోరు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలని కోరారు. జీసస్‌నగర్, మూడో రోడ్డులో రోడ్డు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

తెరపై ఈనాడు

కమలానగర్: గంగ : **సంతాన ప్రాప్తిరస్తు**, గౌరి : **కాంత**, గాయత్రి : **మాస్ జాతర**, గౌతమి : **కె ర్యాంప్**, త్రివేణి : **శివ**, తరంగిణి : **లవ్ ఓటీపీ**, తేజస్విని : **గోపి గాళ్ల గోవా ట్రిప్, జిగ్రిస్**, ఎస్వీ సినిమా : **గతవైభవ**, నీలిమ : **మిరాయ్**, శాంతి : **ది గర్ల్‌ఫ్రెండ్**, సుధా : **సీమంతం**

నగరంలో ఈనాడు

కమలానగర్ : ఎంవైఆర్ కన్వెన్షన్ హాలులో అనంతపురం జిల్లా నియోజకవర్గ పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొననున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

ట్యాంకులు సరే నీళ్లేవీ?

అనంతపురం గ్రామీణం (మండలం) పరిధి ఆలమూరు లేఅవుట్‌లో ఎర్రకొండ చుట్టూ గత వైకాపా ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపట్టింది. నిర్మాణాలు పూర్తి చేయకున్నా నీటి ట్యాంకులు మాత్రం పూర్తిగా నిర్మించారు. చుక్క నీరు ట్యాంకుల్లోకి సరఫరా చేయకుండా రూ.లక్షలు కాజేశారన్న వాదనలు ప్రజల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. అధికారులు స్పందించి ట్యాంకులకు నీటిని సరఫరా చేయాల్సిన అవసరం ఉంది. -న్యూస్‌టుడే, రుద్రంపేట

ప్రమాదకర మలుపు

అనంతపురం గ్రామీణం (మండలం) పరిధి ఆలమూరు వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న రహదారి మలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. ర.భ శాఖ ఇంజినీర్లు స్పందించి రహదారి మలుపు వద్ద ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని చోదకులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, రుద్రంపేట

శాసనసభ స్పీకర్ వ్యాఖ్యలపై ఐద్వా మండిపాటు

ఆజాద్‌నగర్ (అనంతపురం): 'బీచ్‌లో భార్యాభర్తలు రెండు పెగ్గులు వేసుకునే కల్చర్ రావాలి' అని శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడి వ్యాఖ్యలపై ఐద్వా జిల్లా కమిటీ మండిపడింది. ఈ మేరకు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల, చంద్రిక ఓ ప్రకటన విడుదల చేశారు. అయ్యన్నపాత్రుడు ఇటీవల వైజాగ్ ప్రాపర్టీ ఫెస్ట్-2025లో మాట్లాడుతూ జూదాన్ని ప్రోత్సహించకుండా పర్యాటక ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించడం సరికాదన్నారు. టీ తాగడానికి పర్యాటకులు ఎవరైనా విశాఖ బీచ్‌కు వస్తారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారన్నారు. మహిళా లోకానికి స్పీకర్ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

నగర సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

ఎన్నికైన వీరనారప్ప, వినయ్‌కుమార్, ముత్యాలప్ప, లక్ష్మీకాంత్

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : అనంతపురం నగర సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఉత్కంఠగా సాగాయి. సోమవారం నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఎన్నికలు జరిగాయి. మొత్తం 626 మంది నగరంలో ఉండగా ఇందులో 565 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. నగర సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఎమ్.వీర నారప్ప, ప్రధాన కార్యదర్శిగా వినయ్‌కుమార్, కోశాధికారిగా ముత్యాలప్ప, అసోసియేట్ అధ్యక్షురాలిగా జ్యోతి, ఉపాధ్యక్షుడిగా లక్ష్మీకాంత్ గెలుపొందారు.

ఉప్పరపల్లిలో స్థలం కబ్జాపై ఫిర్యాదు

జిల్లా సచివాలయం: అనంత గ్రామీణ మండలం ఉప్పరపల్లి పొలంలో తనకు ఉన్న పది సెంట్ల స్థలంలో ఐదు సెంట్లను ఓ వ్యక్తి కబ్జా చేసి విక్రయించారని ప్రభుత్వ సర్వజన వైద్యశాల మత్తుమందు వైద్యుడు వైవీరావు ఫిర్యాదు చేశారు. 1971లో స్థలాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఓ వ్యక్తి నకిలీ పత్రాలను సృష్టించి మరొక వ్యక్తికి అమ్మేశాడని వాపోయారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈమేరకు కలెక్టర్ ఆనంద్‌కు ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు.

అక్రమ నియామకాలపై...

సమగ్ర శిక్షా అభియాన్‌లో అక్రమ పద్ధతిలో భర్తీ చేసిన సెక్టోరియల్ పోస్టుల వ్యవహారంపై విచారించిన త్రిసభ్య కమిటీ నివేదికను బయట పెట్టాలని ఎస్సీఎస్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు నెరిమెట్ల ఎల్లన్న, ఎంఎస్ఎఫ్ నగేశ్, ఓబుళపతి, రామాంజినేయులు, తదితరులు కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. ప్రభుత్వ జీవో 2, 10 ప్రకారం విరుద్ధంగా ఈ పోస్టుల భర్తీ జరిగింది. ప్రతిభావంతులను పూర్తిగా తొక్కేశారని ఆరోపించారు.

కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో తక్షణ ప్రవేశాలు

ఎస్కేయూ, న్యూస్‌టుడే : కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు తక్షణ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ మహమ్మద్ షఫీ తెలిపారు. వివరాలకు ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపల్‌ను సంప్రదించవచ్చని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనశక్తినగర్‌లో బంగారు గొలుసు చోరీ చేశారు. కాలనీకి చెందిన ఎనభై ఏళ్ల మల్లమ్మ ఇంట్లో కూర్చుని ఉండగా, గుర్తు తెలియని వ్యక్తి చొరబడి వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసును చోరీ చేసి ఉడాయించాడు. స్థానికులు డయల్-100కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా, నాలుగో పట్టణ పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి బాధితురాలిని విచారించారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో పేదలకు అన్యాయం

అనంత నగరపాలక : వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో పేదలకు అన్యాయం జరుగుతోందని వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి ఆరోపించారు. సోమవారం ఆపార్టీ ఆధ్వర్యంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాసంతకాల సేకరణ నిర్వహించారు. ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజా ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

బహుజనులపై దాడులు అరికట్టాలి

కమలానగర్, న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా బహుజనుల జాతులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని విశ్రాంత న్యాయమూర్తి కిష్టప్ప, ప్రజా సంఘాలు, బహుజన రాజకీయ పార్టీల నాయకులు నరేష్, ఆనంద్, శ్రీరాములు, రామాంజనేయులు, పేర్కొన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ప్రజా సంఘాలు, బహుజన రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో బహుజన జాతులపై జరుగుతున్న దాడులు, భూకబ్జాలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. త్వరలో బహుజనుల సమస్యలపై ఉద్యమాలు చేపడతామన్నారు.

అవినీతి అధికారులపై చర్యలు తీసుకోండి

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : అనంతపురం జిల్లా చేనేతజౌళిశాఖలో అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి పామిశెట్టి గోవిందు పేర్కొన్నారు. సోమవారం మంగళగిరిలోని చేనేతజౌళిశాఖ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ రేఖారాణికి వినతిపత్రమిచ్చి మాట్లాడారు. జిల్లా చేనేతజౌళిశాఖలో పనిచేస్తున్న ఏడీఓ శ్రీనివాసులు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

30న ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్ష

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు స్కూల్‌అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మాదిరి పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30న ఉదయం 9.30 గంటలకు అన్ని రెవెన్యూ డివిజన్లలో నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.

శివయ్యా.. కరుణ చూపవయ్యా!

హౌసింగ్‌బోర్డు శివాలయంలో అన్నాభిషేకం

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే : నగరంలో సోమవారం కార్తిక నోములు, వ్రతాలతో శివాలయాలు కిటకిటలాడాయి. తెల్లవారుజాము అయిదు గంటలకే ప్రతి శివాలయంలో మూలవిరాట్‌లకు రుద్రాభిషేకం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, కార్తిక నోములు, భస్మాసుర అభిషేకాలు, అన్నాభిషేకం తదితర పూజాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. దీంతో శివాలయాలు వేలాదిమంది భక్తులతో కిటకిటలాడాయి. కార్తిక మాసం ఆఖరి సోమవారం కావడంతో స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు.

ఆనంద పారవశ్యం.. నవ ధాన్యాభిషేకం

నగరంలోని పాతూరు కన్యకాపరమేశ్వరీ ఆలయంలో సోమవారం నవగ్రహ సహిత నవధాన్యాల లింగార్చన కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. వాసవి మహిళామండలి అధ్యక్షురాలు చల్లా స్వర్ణలత, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కృష్ణ రంగయ్య ఆధ్వర్యంలో ఆలయంలో ప్రథమంగా ప్రారంభమైన ఈకార్యక్రమంలో 108 మంది పాల్గొన్నారు. ఆర్యవైశ్య ప్రధాన సంఘం, దాని అనుబంధ సంఘాలు యువజన సంఘం, మహిళామండలి కార్యవర్గ సభ్యులు చేయూతనందించారు.

వ్రతంలో పాల్గొన్న మహిళలు

వైభవంగా శివకోటి సహస్ర శంఖాభిషేకం

మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేస్తున్న సద్గురు అప్పాస్వామి

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే : శివకోటి శ్రీపీఠంలో సోమవారం జరిగిన శత రుద్ర యాగం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయంలో మూడు రోజులుగా మహారుద్ర- సహస్ర శంఖాభిషేకం ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం జరిగిన పలు ధార్మిక కార్యక్రమాలతో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఆలయ వ్యవస్థాపకులు, సద్గురు అప్పాస్వామి ఆధ్వర్యంలో ప్రతి రోజూ పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మూడు రోజులపాటు మూడు దశల్లో 208 మంది సువాసినులతో దశ లక్ష లలితా సహస్ర నామ పారాయణం జరిగింది. సోమవారం సాయంత్రం కలశారాధనలు, మహాగౌరీ పూజలు, లలితా సహస్ర నామం, రుద్రక్రమార్చనలు, వేద స్వస్తి మంగళ నీరాజనాలు నిర్వహించారు. రుగ్వేద సలక్షణ ఘణాపాఠి ఇంద్రగంటి సత్యకిషోర్ శాస్త్రి శివతత్వ ప్రవచనం ఆకట్టుకుంది. ఆలయ ట్రస్టు కార్యదర్శి అమరనాథ్ శర్మ, ప్రధాన అర్చకుడు హరికృష్ణ శర్మ, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

సందడిగా గ్రంథాలయ వారోత్సవాలు

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే : గ్రంథాలయ వారోత్సవాలు సందడిగా సాగాయి. జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పాటు మహిళా గ్రంథాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన కవి సమ్మేళనం ఆకట్టుకుంది. మహిళా గ్రంథాలయంలో సెమినార్లు, రచయితల సందేశాలు వల్ల విజ్ఞానం మార్పిడి జరుగుతుందని విశ్రాంత ప్రధానాచార్యులు రమేష్ నారాయణ వెల్లడించారు. ఈకార్యక్రమంలో డీఆర్ఓ మాలోల, గ్రంథాలయ కార్యదర్శి రమ, పలువురు కవులు, రచయితలు పాల్గొన్నారు.

ఉమ్రా యాత్రికుల మృతి బాధాకరం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : హైదరాబాద్‌కు చెందిన వారు ఉమ్రా యాత్రకు వెళ్లి సౌదీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని నగర మేయర్ వసీం ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందివ్వాలని కోరారు. ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలను వెంటనే రప్పించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కళాత్మక టాటూ.. అందమైన జ్ఞాపకం!

కవరప్ టాటూ

సాయిబాబా

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే: ఒకప్పుడు పచ్చబొట్లు మహిళలకు మాత్రమే ప్రత్యేకంగా ఉండేవి. రానురాను మగవారూ టాటూల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ ధోరణిని అందిపుచ్చుకున్న కొందరు కళాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉపాధి పొందుతున్నారు.
● యువత ఆసక్తి చూపే అంశాలు, బొమ్మలు టాటూల రూపకల్పనలో ప్రాధాన్యం ఇస్తున్నారు. దేవతల చిత్రాలు, నచ్చిన పేర్లు, ఇష్టపడే వారి చిత్రాలు, ఆకట్టుకునే కవరప్ బొమ్మలు.. చేతి వేళ్ల నుంచి తల భుజం వరకు రకరకాల టాటూలతో యువత అందరినీ ఆకర్షించేలా కనిపిస్తుంటారు. ● అనంతపురం నగరంలో 12 టాటూ దుకాణాలు వివిధ ప్రాంతాల్లో ఉన్నాయి. కమలానగర్-5, సాయినగర్ -3, తపోవనం-2, ఉమానగర్-1, రుద్రంపేట బైపాస్-1 ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో దుకాణంలో ఇద్దరి నుంచి 3 వరకు ఉపాధి పొందుతున్నారు. రూ.500 ధర నుంచి రూ. 5000 వరకు రకరకాల టాటూలతో ఆకట్టుకుంటున్నారు.

ఉపాధికి మార్గం: మోహన్‌నాయక్, డిజైనర్

నేను చదివింది పదో తరగతి. టాటూలు వేయడం ఒక కళ. మిత్రుడి సహాయంతో నేర్చుకున్నా. యువతి, యువకులు టాటూపై బాగా ఆసక్తి చూపుతున్నారు. రోజుకు 9 వేల నుంచి 12 వేల వరకు ఉపాధి పొందుతున్నా.. ముగ్గురం కలిసి చేస్తున్నాం. వచ్చిన దాంట్లో సమానంగా తీసుకుంటాం.

ఆసక్తి పెరుగుతోంది : విజయ్‌కుమార్, మేనేజర్

కమలానగర్‌లో మా దుకాణం ఉంది. జిల్లావ్యాప్తంగా విద్యార్థుల నుంచి ఉద్యోగాలు చేసే యువతి, యువకులు వస్తుంటారు. శుభకార్యాలకు ప్రత్యేకమైన డిజైన్లు ఉన్నాయి. ఇందులోనూ పలు రకాలు ఉన్నాయి. కొన్ని రోజుల్లో పోయేవి. శాశ్వతంగా ఉండేవి ఉన్నాయి. వివాహాల ముహూర్తాలు బాగున్నపుడు ఎక్కువగా గిరాకీ ఉంటుంది.

వృద్ధుల రక్షణకు సంక్షేమ చట్టం

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : వృద్ధ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల కోసం సంక్షేమ చట్టం 2007 ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సీనియర్ న్యాయవాదులు నల్లప్ప, పెన్నర్ల సంఘం అధ్యక్షుడు హరికృష్ణ, లోక్ అదాలత్ సభ్యుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పెన్షనర్ల భవనంలో సంక్షేమ చట్టం 2007, న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేసి వారు మాట్లాడారు..

ముగిసిన అండర్-19 కబడ్డీ పోటీలు

• గుంటూరు బాలుర, అనంతపురం బాలికల జట్ల సత్తా

అనంతపురం బాలికల జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న జీవీ ఆంజనేయులు

వినుకొండ, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ 69వ అండర్-19 బాల, బాలికల కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. బాలుర విభాగంలో ఉమ్మడి గుంటూరు, కడప, నెల్లూరు.. బాలికల్లో అనంతపురం, నెల్లూరు, విశాఖపట్నం జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. జీడీసీబాలుర విభాగంలో గుంటూరుకు చెందిన గద్దె హరీష్, అనంతపురానికి చెందిన జి.భవ్య బాలికల విభాగంలో బెస్ట్‌ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా అవార్డులు అందుకున్నారు. అండర్-19 రాష్ట్ర బాలబాలికల కబడ్డీ జట్లకు ఎంపికైన క్రీడాకారుల వివరాలు ఇలా.. ● **బాలికల జట్టు:** డి.హిమజ, బి.నవ్య(అనంతపురం),ఎస్.గ్రీష్మ, కె. నవ్య(నెల్లూరు),కె.త్రిగుణ(ప్రకాశం), జి.కావ్య(విశాఖపట్నం),పి.యమున(శ్రీకాకుళం),ఎన్.స్వప్న(విజయనగరం), జి.ప్రశాంతి(కర్నూలు), ఎస్‌కే.అప్సరాబేగం, డి.శ్రావణి(గుంటూరు), జి.శ్రావణలక్ష్మి(కృష్ణా). ● **బాలుర జట్టు:** జి.హరీష్, జి.జి.కుమార్, ఎం.అశోక్ (గుంటూరు), బి.బ్రహ్మయ్య, ఎ.అభిలాష్‌రెడ్డి (వైఎస్ఆర్ కడప), బి.ఇలీషా(పశ్చిమగోదావరి), వి.పవన్ (అనంతపురం), యు.దినేష్(విశాఖ), వి.ఆనందకుమార్, టి.గిరీష్(నెల్లూరు), ఆర్.శివనాయక్ (ప్రకాశం), పి. స్పన్ధన్(కృష్ణా).

S.V.Degree & P.G College
Recognized by UGC under section 2(F) & 12(B),
Permanently Affiliated to S.K. University, Aanthapuramu.
12-3-415, Jesus Nagar, Ananthapuramu-515 001. (A.P.), Tel : 08554-234477, 9618469729
Website : www.svdegreecollege.ac.in, Email : info@svdegreecollege.ac.in
Notification for Spot & Category - B Seats
Applications are invited from Eligible candidates for the following **Spot & Category - B** (Management) Seats for four years Degree Programs for the academic year 2025-26. **Eligibility:** Intermediate (10+2) or equivalent exam and above, and admissions will be opened from **17-11-2025** to **20-11-2025. Registration Fee Rs 500/-**
Contact: Principal: 9618469729; 08554-234477
E-Mail id: principalsvdcatp@gmail.com

(c) eenadu

బి.కొత్తకోట: సామూహికంగా దీపాలు వెలిగిస్తున్న భక్తులు

రాయచోటి: భస్మాలంకారం

రాజంపేట: పూలతో తీర్చిదిద్దిన శివలింగాకారం వద్ద పూజలు

కైలాస వాసికి కార్తిక దీప్తి

కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా జిల్లావ్యాప్తంగా శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునే శివాలయాలకు చేరుకుని ఇష్ట దైవాన్ని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించారు. కాయ, కర్పూరం, ఫలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల వద్ద నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. - న్యూస్‌టుడే యంత్రాంగం

ఈనాడు అన్నమయ్య

మంగళవారం నవంబరు 18, 2025

వెదురు సాగుతో.. ఎదురే ఉండదు

పోరుమామిళ్లలో వెదురు మొక్కలను పరిశీలిస్తున్న శాఖాధికారి శ్రీనివాసులరెడ్డి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: వెదురు సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులు అధికంగా లబ్ధి పొందొచ్చని మండల ఉద్యాన శాఖాధికారి శ్రీనివాసులరెడ్డి అన్నారు. పోరుమామిళ్లలో ఆయన సోమవారం పర్యటించారు. మొక్కలు నాటినప్పటి నుంచి నాలుగు సంవత్సరాల్లో కోతకు వస్తుందని చెప్పారు. ఎకరాకు రూ. రెండు లక్షల నుంచి 3 లక్షల వరకు ఆదాయం పొందవచ్చన్నారు. బంజరుతో పాటు అన్ని రకాల భూములు అనుకూలంగా ఉంటాయని, తక్కువ నీటి లభ్యతతోనే పండించొచ్చని వివరించారు. హెక్టారుకు రెండు దఫాలుగా కేంద్రం రూ. 60,000 వరకు రాయితీ అందిస్తుందని, ఒకరు పది హెక్టార్ల వరకు పొందొచ్చని తెలిపారు. ఆసక్తిగల రైతులు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

గలీజు దందాకు ఏదీ దండన!

మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా సాగిన కిడ్నీ రాకెట్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఓ వైద్యాధికారి ఇందులో కీలకంగా వ్యవహరించారు. కేసు నమోదు చేసిన పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే అతనిపై ఎలాంటి శాఖాపరమైన చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. - న్యూస్‌టుడే, మదనపల్లె నేరవార్తలు

గ్లోబల్ ఆసుపత్రికి సీలు వేయకుండా కేవలం తాళం మాత్రమే వేసి వదిలేశారు..

గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా కిడ్నీ రాకెట్

అధికారిపై కానరాని శాఖాపరమైన చర్యలు

సీజ్ చేస్తే తాళం మరిచారా!

గ్లోబల్ ఆసుపత్రిలో అనధికారికంగా కిడ్నీ ఆపరేషన్లు చేస్తున్న విషయం.. విశాఖపట్నం జిల్లా బొడ్డవలస గ్రామానికి చెందిన యమున అనే యువతి మృతితో వెలుగుచూసింది. ఈ కేసులో ఇప్పటి వరకు డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఆంజనేయులుతో పాటు మరో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. అరెస్టై రెండు రోజులవుతున్నా వైద్యాధికారిపై ఏపీ వైద్య విధాన పరిషత్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. కిడ్నీ రాకెట్ వ్యవహారం బయట పడిన మరుసటి రోజే డీఎంఅండ్‌హెచ్‌వో ఆదేశానుసారం గ్లోబల్ ఆసుపత్రిని తాత్కాలికంగా సీజ్ చేశారు. పూర్తిస్థాయిలో సీజ్ చేసినట్లు విలేకర్ల సమావేశంలోనూ వైద్యాధికారులు, పోలీసులు వెల్లడించారు. మరుసటి రోజే కొందరు ఆ సీజ్‌ను తొలగించారు. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఎన్నెన్నో సందేహాలు

- కిడ్నీ రాకెట్ వ్యవహారంలో బెంగళూరుకు చెందిన ఓ వైద్యుడు కీలకంగా భావిస్తున్నారు. అతని కోసం గాలిస్తున్నట్లు పోలీసు వర్గాలు కూడా తెలిపాయి. సదరు వైద్యుడి ఆచూకీ ఇంకా లభించలేదు.
- గ్లోబల్ ఆసుపత్రిలో వివిధ విభాగాల నిర్వహించే డాక్టర్ ఆంజనేయులు కుమారుడు అవినాష్, కోడలు డాక్టర్ శశ్వతితో పాటు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ అయిన సరళమ్మపైనా పోలీసులు ఉదాసీనంగానే వ్యవహరిస్తున్నారు.
- శస్త్రచికిత్స చేసిన సమయంలో రెండు థియేటర్లలో పనిచేసి వైద్యులకు సహకారం సిబ్బంది పైనా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఉత్తర్వులు రాలేదట: చర్యలపై డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ లక్ష్మీనరసయ్యను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. కేసులో అరెస్టు అయిన డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఆంజనేయులుపై చర్యలకు ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదన్నారు. ఆసుపత్రి సీజ్ వ్యవహారంపై గ్లోబల్ ఆసుపత్రి నిర్వాహకులు సరళమ్మకు షోకాజ్ నోటీసు ఇచ్చామని చెప్పారు. సమాధానం రాకుంటే మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో సీజ్ చేస్తామన్నారు. ఆసుపత్రి గేటుకు అతికించిన తాత్కాలిక సీజ్ పేపర్ తొలగింపుపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

ఆ ఊరు మద్యం ముట్టదు

మద్యం ఏరులై పారుతున్న ఈ రోజుల్లో.. ఓ ఊరు ఆ వ్యసనానికి దూరంగా ఉండటం విశేషమే మరి. ఆ ఊరు రామసముద్రం మండలం ఊలపాడు గ్రామ పంచాయతీలోని నరసాపురం. ఇక్కడ 450 కుటుంబాలున్నాయి. రెండు వేలకు పైగా జనాభా నివసిస్తోంది. గ్రామంలోని ఓ సామాజిక వర్గానికి చెందినవారే ఎక్కువ. ఊళ్లో వ్యవసాయం చేస్తూ.. బెంగళూరు వెళ్లి కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. అంతా కట్టుబాటుతో ఉంటారు. దురలవాట్లను దరి చేరనీయరు. మద్యం తాగకూడదనే నియమాన్ని ఎవరైనా అతిక్రమిస్తే గ్రామంలోని ముక్కంటేశ్వరస్వామి ఆలయం వద్దకు చేరి శిక్షగా నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఈ కట్టుబాటుతో గ్రామస్థులు మద్యానికి పూర్తిగా దూరంగా ఉండి ఆదర్శంగా నిలుస్తున్నారు. - న్యూస్‌టుడే రామసముద్రం

అంకెలే మిత్రులు.. ఆపద రక్షలు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: అనుకోకుండా ఏదైనా ప్రమాదం చోటుచేసుకుంటే ఏం చేయాలో చాలా మందికి తెలియదు. సైబర్ నేరగాళ్లు డబ్బులు కొట్టేస్తే ముందుగా ఎలాంటి చర్యలు చేపట్టాలో కూడా బోధ పడదు. అత్యవసర వైద్య సదుపాయం కావాలన్నా.. ఆపద తలెత్తినప్పుడు వెంటనే ఎవరిని సంప్రదించాలో అర్థమవదు. అలాంటి వేళలో ఈ నంబర్లు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయి. ఆ వివరాలు తెలుసుకుందాం...

1077 వరదలు, విపత్తులు ఎదురైనప్పుడు 1077 నంబరును సంప్రదిస్తే ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు వచ్చి కాపాడుతాయి. 24 గంటలూ ఈ సేవలు అందుబాటులో ఉంటాయి.

1930 సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకున్న వారు 1930 నంబరును సంప్రదించాలి. వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బు జమైన ఖాతాలను ఫ్రీజ్ చేస్తారు. ఫోన్‌లో డేటా దుర్వినియోగం కాకుండా చూస్తారు.

101 ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే 101 నంబరుకు కాల్ చేయవచ్చు. సంబంధిత అగ్నిమాపక కేంద్రం నంబరు కలవకపోతే జిల్లా కేంద్రానికి ఫోన్ కలుపుతారు. వారి సమాచారంతో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేస్తారు.

102 బాలింతలు, పిల్లల వైద్య సహాయానికి 102 నంబరును వినియోగించుకోవచ్చు. ఆసుపత్రికి వెళ్లేందుకు అంబులెన్స్ సహాయం కోరినా స్పందిస్తారు. నిత్యం అందుబాటులో ఉంటారు.

రైతేరాజు 6లో

సేవలు నచ్చకుంటే మార్చుకోవచ్చు

మీ గ్యాస్ కనెక్షన్ ఏజెన్సీ మీ ఇష్టం

జిల్లాలో గ్యాస్ ఏజెన్సీలు	35
సాధారణ కనెక్షన్లు	3,02,925
దీపం పథకానివి	2,03,085
మొత్తం	5,16,989

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రస్తుతం మీకు వంట గ్యాస్ సరఫరా చేస్తున్న ఏజెన్సీ సేవలపై అసంతృప్తిగా ఉన్నారా! మెరుగైన మరో సంస్థకు మారాలని భావిస్తున్నారా? ఆ వెసులుబాటుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఏ కంపెనీ గ్యాస్ సిలిండర్ అయినా ధర ఒక్కటే కావడంతో పోర్టబులిటీ విధానానికి ఇంధన నియంత్రణ సంస్థ సంకల్పించింది. దీపం పథకం, ఇతర వినియోగదారులకు ఈ విధానం ఉపయుక్తం కానుంది. ఒకే సంస్థ పరిధిలో డీలరును మార్చుకునే వెసులుబాటును 2013లోనే కేంద్రం అమలులోకి తెచ్చింది. ప్రస్తుతం గ్యాస్ సంస్థను కూడా మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. త్వరలో ఈ విధానం అందుబాటులోకి రానుందని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

ఎవరికీ పట్టని అరణ్య రోదన

వ్యూపాయింట్

రామాపురం, న్యూస్‌టుడే: రామాపురం మండలం గువ్వలచెరువు సమీపంలోని అటవీ ప్రాంతాన్ని ఆనుకుని కర్నూలు- చిత్తూరు జాతీయ రహదారి వెళ్తుంటుంది. ఇటుగా నిత్యం వేల మంది ప్రయాణిస్తుంటారు. ఇక్కడ అటవీ శాఖ ఆధ్వర్యంలో అరణ్య పేరుతో ఉద్యాన వనాన్ని సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో అందంగా తీర్చిదిద్దారు. చుట్టూ ఉండే ఎర్రచందనం చెట్లు, ఎత్తైన కొండలను చూసేందుకు వ్యూపాయింట్ నిర్మించారు. పిల్లలు సరదాగా ఆడుకునేందుకు జారుడు బల్లలు వంటివి అమర్చారు. చిన్నపాటి సాహస కృత్యాలకు అవసరమైన పరికరాలు బిగించారు. ప్రయాణికులతో పాటు, పరిసర ప్రాంతవాసులు పెద్ద సంఖ్యలో వచ్చి సేదతీరుతుంటారు. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఉద్యాన వనంలోని ఆట పరికరాలు పనికి రాకుండా పోయాయి. ఈ పనులు చేసిన గుత్తేదారుడికి ఇంకా బిల్లులు చెల్లించకపోవడంతో పాడైన వస్తువులకు మరమ్మతులు చేయించడం లేదు. దీంతో పర్యాటకులు ఆహ్లాదం కరవై ఈసురోమంటున్నారు.

దెబ్బతిన్న తాడు మంచం

విరిగిపోయిన టైర్ల మంచం

రామా.. పోటీ పడితేనే ప్రసాదమా!

పవిత్ర కార్తిక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని ఒంటిమిట్ట కోదండ రామాలయం భక్తులతో రద్దీతో కిటకిటలాడింది. రాములోరి దర్శన భాగ్యం అనంతరం ప్రసాదం, చక్కెర పొంగలి కోసం సందర్శకులు ఒక్కసారిగా ఎగబడ్డారు. తమకు దక్కుతుందో లేదో అని తోపులాడుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు గందరగోళం నెలకొంది. అయినా పరిపాలన, భద్రతా సిబ్బంది పట్టించుకోలేదు. భక్తజనం ఎక్కువ సంఖ్యలో ఉన్నప్పుడు ప్రసాద పంపిణీ కేంద్రం వద్ద రద్దీ నియంత్రణకు క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలనే విషయాన్ని విస్మరించారు. పంపిణీకి కూడా ఒక ఉద్యోగి మాత్రమే ఉన్నారు. అతను సెలవైతే ప్రైవేట్ వ్యక్తులతో పంపిణీ చేయించాల్సి వస్తోంది. ఆలయ అధికారులు స్పందించి ప్రసాదం కోసం పోటీ పడాల్సిన దుస్థితి భక్తులకు తలెత్తకుండా చర్యలు చేపట్టాల్సి ఉంది. - న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

కుక్క ఉందా.. జాగ్రత్త

సంరక్షణ.. కట్టడిపై మున్సిపాలిటీ దృష్టి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: కుక్కల సంచారంతో భయాందోళన చెందుతున్న పట్టణవాసులకు పురపాలక సంఘం కాస్త ఊరట కలిగించనుంది. కుక్కల నియంత్రణతో పాటు వాటి సంరక్షణ బాధ్యతలపై త్వరలోనే కార్యాచరణకు దిగనుంది. ఆ దిశగా అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు.

ఎన్టీఆర్ లేవుట్‌లో సంచరిస్తున్న కుక్కల గుంపు(పాత చిత్రం)

- **మొత్తం 5 వేల పైచిలుకు:** మదనపల్లె పురపాలికలో అయిదు వేల పైచిలుకు కుక్కలున్నట్లు అధికారుల అంచనా.
- సంతాన నిరోధక శస్త్రచికిత్సలతో పాటు ఆ తర్వాత నాలుగు రోజుల పాటు వాటిని సంరక్షించేలా పురపాలక సంఘం సాధారణ నిధుల నుంచి ఒక్కో కుక్కకు రూ. 1,650 ఖర్చు చేయనున్నారు.
- వీధి కుక్కలను ఏ ప్రాంతం నుంచి తెస్తారో., తిరిగి అక్కడే వదిలి జియో ట్యాగింగ్ చేస్తారు.
- పెంపుడు కుక్కల విషయంలోనూ అప్రమత్తం చేస్తున్నారు. ఇందుకుగాను పెంపుడు కుక్కలు బయటికి రాకుండా తగు చర్యలు తీసుకోవాలంటూ పట్టణంలోని విద్యాసంస్థలు, ఆసుపత్రులు, వాణిజ్య వ్యాపారసంస్థలకు 132 నోటీసులు జారీ చేశారు. ఈ ప్రక్రియనంతటినీ పర్యవేక్షించడానికి ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయనున్నారు. ఈ అధికారి ప్రతి వారం ఆయా ప్రాంతాలకు వెళ్లి పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది.
- కుక్కల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరుగురు సభ్యులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఇందులో పశుసంవర్ధక, వైద్యఆరోగ్య శాఖ, స్వచ్ఛంద సేవా సంస్థ, కుక్కల ప్రేమికుల్లో ఒక్కొక్కరు సభ్యులుగా ఉంటారు. పురపాలక సంఘం కమిషనర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

ఇదిగో జాబితా.. అభ్యంతరాలు తెలుపుతారా?

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే: సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిన జరిగే నియామకాలకు సంబంధించిన ప్రొవిజినల్ మెరిట్ లిస్టును జిల్లా ప్రభుత్వ వెబ్‌సైట్ https://kadapa.ap.gov.in లో సోమవారం ఉంచామని ప్రభుత్వ వైద్య కళాశాల సిబ్బంది తెలిపారు. అభ్యర్థులు లిస్టును పరిశీలించి అభ్యంతరాలుంటే ఈ నెల 18వ తేదీ నుంచి 20 లోపు కార్యాలయ పని వేళల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 లోపల ఏడీఎంఈ, ప్రిన్సిపల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో సమర్పించాలన్నారు. గడువు తరువాత వచ్చే అభ్యంతరాలు, గ్రీవెన్స్‌లను స్వీకరించరని వారు స్పష్టం చేశారు.

ప్రమాదపుటంచున ఉత్సాహం

పర్యాటక ప్రాంతమైన జమ్మలమడుగు మండలంలోని గండికోట లోయ అంటే ప్రకృతి ప్రేమికులకు ఎంతో ఇష్టం. ఇక్కడ రెండు కొండల మధ్య నీరు ప్రవహిస్తుంటుంది. ఎత్తైన కొండలు, ఆహ్లాదకర వాతావరణం పర్యాటకులను మైమరిపిస్తుంటాయి. ఇలాంటి చోట కొందరు ప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నారు. కొండ పైకి వెళ్లి పెన్నాలోయ అంచుల చివర ప్రమాదకరంగా ఫొటోలు దిగుతున్నారు. ఈ ప్రాంతంలో రక్షణగా ఎలాంటి ఏర్పాట్లు లేవు. అందాలను తిలకించే సమయంలో ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాపాయం తప్పదు. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ కంచె ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. - న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ

మోండెలెజ్ ఇండియా ఫుడ్స్ ప్రై.లి.
ఫార్మర్లీ క్యాడ్‌బరీ ఇండియా లిమిటెడ్
Job Location: తడ, శ్రీసిటీ, తిరుపతి జిల్లా
Mondelēz International | Skill AP APSSDC | TVS Training & Services
APSSDC వారి ఆధ్వర్యంలో
WALK - IN INTERVIEW Date: 20-11-2025 RAYACHOTY
అర్హత: ✔ టీమ్ మెంబర్ ట్రైనీ ✔ ఇంటర్, ITI, డిప్లమో, మొదటి ప్రయత్నంలో 50% కనీస మార్కులు
✔ కంపార్ట్‌మెంటల్, బి.టెక్, యం.బి.ఎ, పి.జి, డిగ్రీ చేసిన వారు అర్హులు కారు
✔ Manufacturing work నందు 1-2 సం॥ అనుభవం గల వారు అర్హులు
వయస్సు: 18-21 సం॥లు, ✔ స్త్రీలకు మాత్రమే
✔ సంవత్సరానికి రూ॥ 2,34,000/- CTC మరియు All Statutory benifits
✔ నెలకు 15,300/- జీతం (అన్ని కటింగ్స్ మినహాయించి)
✔ ఇంటర్వ్యూకు ఉ॥ 9.00 గం॥లకు అన్ని సర్టిఫికేట్స్‌తో రావలెను.
ఇంటర్వ్యూ జరుగు స్థలము: GOVT. POLYTECHNIC, Beside Collectorate, Rayachoty, ANNAMAYYA DISTRICT
ఆపరేషన్ నైట్ షిఫ్ట్‌తో సహా 3 షిఫ్ట్‌లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివశించే వారికే అర్హత, గత 3 నెలల్లో ఇప్పటికే హాజరైన అభ్యర్థులు నియామక ప్రక్రియకు అర్హులు కాదు.
Required Documents: SSC, INTER, Aadhar Card, Pancard
సంప్రదించవలసినవారు: శ్రీకాంత్: 93848 43268

వెల్లటూరులో స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, అధికారులు, తెదేపా నేతలు

సీఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 19న జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఈ సందర్భంగా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి మొత్తాన్ని రైతులకు పంపిణీ చేస్తారు. అనంతరం ముఖాముఖిలో ముచ్చటిస్తారు. రైతులు సాగు చేసిన పంట పొలాలు పరిశీలిస్తారు. ఇందుకు సంబంధించి పెండ్లిమర్రి మండల పరిధిలోని పలు ప్రాంతాలను కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ విశ్వనాథ్, ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి సోమవారం పరిశీలించారు. రైతులతో ముఖాముఖికి చిన్నదాసరపల్లెలోని పంట పొలాలను పరిశీలించారు. వెల్లటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో హెలిప్యాడ్, రచ్చబండ కార్యక్రమం ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై సీఎంవో భద్రతా అధికారితో జిల్లా అధికారులు చర్చించారు. పరిశీలనలో జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్, జిల్లా ఉద్యాన అధికారి సతీష్, డీఆర్డీఏ, డ్వామా, మెప్మా పీడీలు రాజ్యలక్ష్మి, ఆదిశేషారెడ్డి, కిరణ్‌కుమార్, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తదితరులున్నారు.

స్త్రీ శక్తి.. రూ.12.45 కోట్ల లబ్ధి

చిన్నమండెం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకంతో మహిళలకు ఆర్థిక ఉపశమనం లభిస్తోంది. ఈ పథకం కింద అక్టోబరులో మహిళలు 32.87 లక్షల మంది ప్రయాణించారు. రూ. 12.45 కోట్ల మేర లబ్ధిని పొందారు. పథకం ప్రారంభమైన ఆగస్టు 15 నుంచి సెప్టెంబరు 14 వరకు జిల్లాలోని ఐదు డిపోల పరిధిలో 28.23 లక్షల మంది మహిళలు ప్రయాణించి రూ. 11.68 కోట్ల మేర లబ్ధి పొందారు. సెప్టెంబరు 15 నుంచి ఈ నెల 14 వరకు ఆ సంఖ్య 63.35 లక్షలుగా ఉంది. రెండో నెలలో దసరా సెలవులు రావడంతో ఎక్కువగా ప్రయాణించారు. అక్టోబరు 15 నుంచి నవంబరు 14 వరకు మొత్తంగా 32,871,47 మంది మహిళలు బస్సుల్లో ప్రయాణించారు.

డిపో	మొత్తం ప్రయాణికులు	మహిళలు	మొత్తం ఆదాయం (రూలలో)	మహిళలకు చేకూరిన లబ్ధి (రూలలో)
రాయచోటి	12,05,157	7,12,859	4,75,49,402	2,69,34,975
మదనపల్లె-1	13,88,715	7,54,353	5,86,05,800	2,83,73,124
మదనపల్లె-2	8,54,158	5,23,565	3,56,72,339	2,06,42,185
రాజంపేట	8,72,852	5,31,841	3,51,59,621	2,09,18,790
పీలేరు	13,21,776	7,64,529	5,17,17,281	2,77,25,420
మొత్తం	56,42,658	32,87,147	22,87,04,443	12,45,94,494

కొరత రానీయకుండా సాగుదాం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: వర్షాలు సమృద్ధిగా కురిశాయి. వాగులు, నదులు పొంగి ప్రవహించాయి. చెరువులు పూర్తిస్థాయిలో నిండాయి. ఈ నేపథ్యంలో రబీ సాగు డిసెంబరు రెండో వారంలో రైతులు ప్రారంభించనున్నారు. దీంతో జిల్లా వ్యవసాయ అధికారులు కార్యాచరణ ప్రణాళిక రచించారు. ఎరువులు, విత్తనాల కొరత తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు.

- **ప్రభుత్వానికి ప్రతిపాదనలు:** ఖరీఫ్‌లో యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో రబీలో ఆ సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అన్ని రకాలు ఎరువులు ఇప్పటి వరకు 13,662 టన్నులు అందుబాటులో ఉండగా.. ముందస్తు చర్యల్లో భాగంగా మరో 42,554 టన్నులు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఆధార్, ఈ- క్రాప్ నమోదు ఆధారంగా రైతులకు అందజేయనున్నారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ మాట్లాడుతూ.. రబీ సాగుకు ప్రణాళికతో రైతులను సమాయత్తం చేయడం, విత్తనాలు, నూతన వంగడాలు, ఎరువులు కొరత రాకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. సాగు విస్తీర్ణం ఆధారంగా ఎరువులు సరఫరా చేస్తామని తెలిపారు.

నారుమడిలో పనిచేస్తున్న రైతులు, మహిళా కూలీలు(పాత చిత్రం)

జిల్లాలో సాగు లక్ష్యం	27,679 ఎకరాలు
యూరియా	18,072 టన్నులు
ఎన్‌పీకేఎస్	14,673 టన్నులు
డీఏపీ	4,290 టన్నులు
ఎంవోపీ	2,738 టన్నులు
ఎస్ఎస్‌పీ	3,957 టన్నులు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు కడప: 99899 97626
సంప్రదించండి : మదనపల్లి: 80080 01768

(c) eenadu

రైతు ప్రశ్న శాస్త్రవేత్త సమాధానం

ప్రశ్న: సజ్జ పంటను కాండం తొలుచు పురుగు ఆశించింది. వేర్లపై బుడిపెలు ఏర్పడ్డాయి. నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలపగలరు?

- రవిశంకర్ రాజు, బాలరాజుపల్లి

సమాధానం: నులి పురుగులు, కాండం తొలుచు పురుగు నివారణకు టెట్రనిలిప్రోల్ 0.5 మి.లీ లేదా ఫ్లూబెండమైడ్ 0.2 మి.లీ చొప్పున లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. తద్వారా సజ్జ పంటలో కాండం తొలుచు పురుగును నివారించవచ్చు.

- సుబ్రహ్మణ్యం, ఏవో పెనగలూరు
- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

సంపంగిలో చీడల నివారణ ఇలా!

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: వాతావరణంలో వచ్చిన మార్పులతో నేల సంపంగి (లిల్లీ) పూల తోటలను చీడలు ఆశించి నష్టాన్ని కలిగిస్తున్నాయని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎస్.మానస తెలిపారు. నేలలో ఉన్న నులి పురుగులు మొక్కల మొదళ్లు, వేర్ల నుంచి రసం పీల్చడంతో పైరు ఎదుగుదల నిలిచిపోతుంది. దిగుబడి బాగా తగ్గిపోతుంది. పూల కాడలు సరిగ్గా రావు. వీటి నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 8-10 కిలోలు వేయాలన్నారు. పూవు మొగ్గలను తామర పురుగులు ఆశించి రసాన్ని పీలుస్తాయి. కాడలు గోధుమ రంగులోకి మారతాయి. పూల నాణ్యత తగ్గుతుంది. విపణిలో మంచి ధర లభించదు. గిరాకీ ఉండదు. అదుపు చేయడానికి ఫిప్రోనిల్ 1.5 మి.లీ లేదా డైమిథోయేట్ 2 మి.లీ లేదా సైనోశాడ్ 0.3 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. శనగ పచ్చ, పొగాకు పచ్చ పురుగులు ఆశించి మొగ్గలను తినేస్తాయి. పువ్వులు విచ్చుకున్న తర్వాత పూలపై రంధ్రాలు కనిపిస్తాయి. వీటి నివారణకు ప్రొఫెనోఫాస్/క్వినాల్‌ఫాస్/క్లోరిపైరిఫాస్-2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే అదుపు చేయవచ్చు. పూల నాణ్యత పెరగాలంటే సూక్ష్మధాతు మిశ్రమాన్ని 3-5 గ్రాముల లీటరు నీటికి కలిపి పైపాటుగా పిచికారీ చేసుకుంటే మంచిదని ఆమె వివరించారు.

చిట్కా

సంరక్షణ వక్కటే కీలకం నిరంతర ఆదాయం

మడకశిర, న్యూస్‌టుడే: వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. ఐదేళ్ల పాటు సంరక్షణ చేపడితే అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. చెట్లకు అవసరమైన మేరకు నీరు, పేడ, మట్టిని అందిస్తే చాలు. ఈ పంట సాగులో పెద్దగా ఖర్చు చేయాల్సింది లేదు. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం లభిస్తుంది.

నేల ఎంపిక : సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం సాగుకు అనుకూలంగా ఉంటుంది. నీరు నిలవకుండా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు మంచి అవకాశం. సాలుకు సాలుకు మధ్య 9 అడుగులు, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగుల దూరం పాటించాలి. ఇలా ఒక ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటుతారు. కొత్తగా నాటిన మొక్కలకు ఎండ నుంచి రక్షణ కోసం నీడ ఇచ్చే అవిస మొక్కలను నాటుకోవాలి. రెండేళ్ల వరకు నీడలోనే మొక్క పెరుగుతుంది. వక్క మొక్కలకు రసాయన ఎరువులు, పురుగుల మందుల అవసరం ఉండదు. సేంద్రియ ఎరువులు ఏడాదికి ఒకసారి మాత్రమే వేస్తారు. డ్రిప్ ద్వారా సరిపడా నీరు వదులుతారు. అనంతరం అయిదేళ్లకు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

నారు పోసే విధానం

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి ఇచ్చే మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనె సంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరు పోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందు సేద్యం ద్వారా నీరందించాలి. ఇలా అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. నాటిన అయిదేళ్ల అనంతరం ఒక చెట్టు నుంచి గరిష్ఠంగా 30 కేజీల వరకు పచ్చి కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, అయిదు రోజుల పాటు ఎండబెడితే 3 కిలోల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఇలా ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వక్క దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోనూ రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలో 6 వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా, ఒక్క అమరాపురం మండలంలోనే 3,100 ఎకరాల్లో సాగులో ఉంది. అలాగే అగళి, రొళ్ల, గుడిబండ మండలాల్లోనూ ఈ పంట అత్యధికంగా సాగు చేస్తున్నారు. అమరాపురం మండలంలో వక్క సాగు ద్వారా రైతులు ఏటా దాదాపు రూ.వంద కోట్ల వరకు ఆదాయం పొందుతుండడం గమనార్హం.

చామంతి.. లాభాల కాంతి

రైతేరాజు

రామసముద్రం, న్యూస్‌టుడే: మండలానికి చెందిన మహిళా రైతు మౌనిక చామంతి సాగు చేస్తూ లాభాల పంట పండిస్తున్నారు. రామసముద్రం సమీపంలోని అరికెలవారిపల్లె వద్ద ఎకరం పొలాన్ని కౌలుకు తీసుకున్నారు. బాగా దుక్కి చేసి అందులో 10 ట్రాక్టర్ లోడ్ల పశువుల, కోడి ఎరువును దుక్కిలో కలిపారు. దుక్కి 20 రోజుల పాటు మగ్గిన తరువాత 5x5 వెడల్పుతో బెడ్లు ఏర్పాటు చేశారు. బెడ్లకు మల్చింగ్ పేపర్ ఏర్పాటు చేశారు. సాగు నీటిని అందించడానికి బిందు సేద్యం పైపులు అమర్చారు. ఎకరం విస్తీర్ణంలో 14 వేల చొప్పున హైబ్రిడ్ పింక్ రకం చామంతి మొక్కలు నాటారు. వాటి ఎదుగుదలకు బిందు సేద్యం ద్వారా పోషక ఎరువులు అందించారు. మూడు నెలలకు మొక్కలు బాగా ఎదిగి దిగుబడి ప్రారంభమైంది. ఎకరంలో సాగుకు రూ.2 లక్షలు వ్యయం కాగా మూడు నెలల పాటు దిగుబడులు వచ్చాయి. కోతకు 500 కిలోల చొప్పున దిగుబడి తీస్తున్నారు. పంట కాలానికి 10 టన్నుల దిగుబడి వచ్చింది. పూలను బెంగళూరు, రాజంపేట, మదనపల్లె, విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాలలోని మార్కెట్లకు ఎగుమతి చేస్తున్నారు. సరాసరిగా చామంతిపూలకు కిలో రూ.75 నుంచి రూ.100 పలికింది. ఎకరానికి రూ.10 లక్షల వరకు రాబడి వచ్చింది. సాగు వ్యయం పోనూ రైతుకు రూ.8 లక్షల వరకు ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

సాగులో చామంతి తోట

మౌనిక, మహిళా రైతు

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

జిల్లా సదస్సులు జయప్రదం చేయండి

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాయలసీమ, నెల్లూరు జిల్లాలో జరిగే సదస్సులను విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు గాలి చంద్రయ్య పేర్కొన్నారు. రాజంపేట పట్టణం ఆర్‌అండ్‌బీ శాఖ కార్యాలయం వద్ద ఈ సంఘం సమావేశం నిర్వహించారు. సదస్సులకు సంబంధించిన గోడపత్రాలు ఆవిష్కరించారు.

APSRTC SHORT TENDER NOTICE

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Renovation of Inspection pit at Bus Depot Vadadavadu in East Godavari District. 2. Renovation of Inspection pit at Bus Depot Ramachandrapuram, Dr. BRA Konaseema District. 3. Retrofitting of the Toilets in Bus Station at Tanaku, West Godavari District. 4. Raising of Damaged C.C Pavement in forming near alighting point, in gate approach and at platforms in NBSC Eluru, Eluru District. 5. Construction of toilets with septic tank in Bus Station at Buchireddypalem, SPSR Nellore District. 6. Providing Cement Concrete Pavement in front of platforms 16 to 19 and in gate at old bus station at Tenali, Guntur District. 7. Providing Cement Concrete Pavement at North side of Bus Depot at Ponnuru, Guntur District. 8. Providing CC Pavement on west side of Bus station at Markapuram, Prakasam District. 9. Providing CC Pavement to the yard of Bus Station at Buchireddypalem, SPSR Nellore District. 10. Providing Cement Concrete Pavement to the Yard of Bus station at Podalakuru, SPSR Nellore District. 11. Re-Construction of Collapsible stage compound wall on west side near main Garage of Bus Depot-II at Chittoor, Chittoor District. 12. Construction of new Toilet Block and 100 users Septic Tank in Bus Depot-I at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 02.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 08.12.2025, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 20/CCE/APSRTC/2025-26, Dt. 17.11.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

రెండవ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మా పేషంట్లకు. సహ డాక్టర్లకు మరియు శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు..

BHAVANA HOSPITAL

GYNAEC AND MATERNTY CARE

- ADVANCED OPERATION THEATER
- 24/7 EMERGENCY SERVICES AVAILABLE

- గర్భిణులకు చెకప్స్
- హైరిస్క్‌ప్రెగ్నెన్సీ
- రక్తహీనత
- నెలసరి సమస్యలు
- తెల్లబట్ట, లైంగిక వ్యాధులు
- గర్భసంచి పూత
- గర్భాశయ మరియు అండాశయ కేన్సర్ స్క్రీనింగ్
- మెనోపాజ్ సంబంధిత సమస్యలు
- ఎక్కువసార్లు గర్భస్రావం
- సంతానలేమి సమస్యలు
- ఫెర్టిలిటీ సేవలు
- సాధారణ కాన్పులు, సిజేరియన్లు
- ట్యూబెక్టమీ, హిస్ట్రక్టమీ, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ

ఇచ్చట అన్నిరకముల ఓపెన్ మరియు లాపరోస్కోపి సర్జరీలు చేయబడును

Dr. BHAVANA TC

స్త్రీ వైద్య నిపుణులు

MS (OBGY), F.MAS, F.ART
Consultant Obstetrics and Gynaecology
Infertility specialist and laparoscopic surgeon
Ex Registrar - Fernandez Hospital, Hyderabad

#10-13-494, Reddy and Reddy Colony, RUSSH Hospital Line
Opp. Clarity Scans, Tirupati - A.P.
Cell: 7032214108, Email: drtcbhavana@gmail.com

న్యాయవాదుల హక్కుల సాధనకు పోరాటం

రాయచోటి: న్యాయవాదుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చలసాని అజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం లక్ష్మీపురంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత న్యాయవాదుల సంఘం న్యాయవాదుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తోందన్నారు. అంకితభావంతో పని చేస్తూ రాజ్యాంగ పరిరక్షణకు న్యాయవాదులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బార్ కౌన్సిల్ సభ్యుడిగా తనకు మరోసారి అవకాశం కల్పించాలని న్యాయవాదులను కోరారు. ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్, ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆనంద్‌కుమార్, రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డిబాషా, న్యాయవాదులు పాల్గొన్నారు.

న్యాయవాదులతో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చలసాని అజయ్‌కుమార్

వృద్ధ తల్లిదండ్రులపై నిర్లక్ష్యం వహిస్తే కేసులు

మాట్లాడుతున్న న్యాయమూర్తి మహేశ్

పీలేరు, న్యూస్‌టుడే : వృద్ధులను నిర్లక్ష్యం చేయరాదని వారిని గౌరవించాలని పీలేరు 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.మహేశ్ అన్నారు. సోమవారం పీలేరు పెన్షనర్ల సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ కన్న తల్లిదండ్రులు తమ బిడ్డల ఎదుగుదలకు ఎంతో శ్రమిస్తారని, వారికి మంచి చదువుతో పాటు జీవితంలో స్థిరపడేందుకు తమవంతు బాధ్యతగా కృషి చేస్తారన్నారు. అయితే బిడ్డలు ఎదిగిన తర్వాత జన్మనిచ్చిన తల్లిదండ్రులను బాధ్యతగా చూసుకోవాలని వారికి వృద్ధాప్యంలో చేయూతనందించాలని చెప్పారు. వృద్ధులను పోషించలేని పరిస్థితుల్లో వారు న్యాయస్థానంలో కేసులు వేస్తే బిడ్డలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి జియావుద్దీన్ మాట్లాడుతూ వృద్ధులను మానసికంగా ఆర్థికంగా బాధపెట్టకూడదని, వారికి న్యాయస్థానం, రాజ్యాంగం కొన్ని చట్టాలు చేసిందని, వారికి ఎప్పటికీ గౌరవించాలని, తల్లిదండ్రుల సంరక్షణ కూడా వారి సంతానం చూడాలని వివరించారు. సీనియర్ సిటిజన్ల హక్కుల గురించి వివరించారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘ అధ్యక్షులు చంద్రారెడ్డి పెన్షనర్లు పాల్గొన్నారు.

చట్ట పరిధిలో బాధితులకు న్యాయం

రాయచోటి, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోలీసుస్టేషన్లకు వచ్చే బాధితులకు చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. మండల పోలీసుస్టేషన్లు, సర్కిల్, డివిజన్ పరిధిలో పరిష్కారం కాని సమస్యలను మాత్రమే జిల్లా పోలీసు కార్యాలయానికి తీసుకురావాలన్నారు. అర్జీదారులను విచారించి సంబంధిత పోలీసు అధికారులతో సమస్య పరిష్కారం కాకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులు, వృద్ధులు కార్యాలయంలోకి రాలేకపోవడంతో వారి వద్దకే వెళ్లి ఎస్పీ అర్జీలు స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు.

బాధితులను విచారిస్తున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

ఎరువుల విక్రయం నిలిపేస్తూ నోటీసులు

కలికిరి, న్యూస్‌టుడే : మండలంలోని ఎరువుల దుకాణాలను అన్నమయ్య జిల్లా ఏడీఏ శ్రీలత ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సోమవారం దుకాణాల్లోని ఎరువులు నిల్వ ఉంచిన రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు, గౌదాములో నిల్వ ఉంచిన ఎరువులను పరిశీలించారు. రికార్డులు సరిగ్గాలేని స్టాకుల, '0' ఫారం లేని రూ.58,780 విలువైన ఎరువుల అమ్మకాలను నిలిపివేస్తూ నోటీసులు ఇచ్చారు. రెండు రోజుల్లో '0' ఫారములన్నీ చేర్చి తీసుకురాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ హెచ్చరికలు చేశారు. కార్యక్రమంలో ఏవో హేమలత, ఏఈవో ఇంద్ర పాల్గొన్నారు.

కలికిరిలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న జిల్లా ఏడీఏ శ్రీలత

ఇస్కాన్‌కు పాపేపల్లె ఆలయం అప్పగింత

పెద్దమండ్యం, న్యూస్‌టుడే : మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాపేపల్లెలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని బెంగళూరులోని ఇస్కాన్‌కు అప్పజెప్పనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇస్కాన్ ఆలయ ట్రస్టుకు చెందిన సభ్యులు ఇటీవల ఇక్కడికి చేరుకుని ఆలయ పరిస్థితిని పరిశీలించారు. ఇందులో భాగంగా ఆలయాన్ని తమకు అప్పగిస్తే అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని ఆలయ కమిటీ వారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలపగా, అందుకు తగిన నివేదిక వెంటనే తనకు అందజేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ విశ్వనాథ్ సోమవారం ఇక్కడికి చేరుకుని, ఆలయ వ్యవహారంపై సీఎం ఆదేశాన్ని కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అనుమతి వస్తే, ఆలయాన్ని ఇస్కాన్ కమిటీకి అప్పజెప్పుతామన్నారు. ఆలయ సమస్యపై స్పందించిన సీఎంకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగభూషణ్‌స్వామి, గల్లా నారాయణ, శ్రీనివాసులు, నాగేశ్వర్, నరసింహులు తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

రామసముద్రం, న్యూస్‌టుడే : ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిత్తూరులోని పీవీకేఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా సాఫ్ట్‌బాల్ పోటీల్లో అరికెల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా జట్లకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయిలో ఈ నెల 20వ తేదీ నుంచి 22 వరకు తూర్పు గోదావరిలో జరిగే అండర్-17 బాలుర విభాగంలో జిల్లా జట్టుకు విద్యార్థి యల్లారెడ్డి, అలాగే రాష్ట్ర స్థాయిలో వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులలో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు జరగనున్న అండర్-14 బాలికల విభాగంలో జిల్లా జట్టు నుంచి విద్యార్థిని దీపక ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి నాగరాజు తెలిపారు. అరికెల ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయుడు వెంకటాచలపతి, పీడీ ఉదయ్‌కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులను సత్కరించి అభినందించారు.

ప్రధానోపాధ్యాయుడు, పీడీతో విద్యార్థులు యల్లారెడ్డి, దీపిక

ముగిసిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్-19 బేస్‌బాల్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రమోహన్ రాజు మాట్లాడుతూ.. ఉమ్మడి 13 జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారని వివరించారు. బాలుర విభాగంలో శ్రీకాకుళం జట్టు విజేతగా నిలవగా కర్నూలు జట్టు రెండో స్థానం దక్కించింది. బాలికల విభాగంలో వైఎస్సార్ కడప జిల్లా జట్టు విజేతగా నిలిచింది. గుంటూరు జట్టు రెండోస్థానం దక్కించింది. బాలుర విభాగం నుంచి 16 మంది, బాలికల విభాగం నుంచి 16 మందిని రాష్ట్ర జట్లకు ఎంపిక చేశారు. వీరు వచ్చే ఏడాది జనవరి 2 నుంచి 7వ తేదీ వరకు దిల్లీలో జరిగే జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని వివరించారు. విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యశోదర, బేస్‌బాల్ ఏపీ టోర్నమెంట్ పరిశీలకుడు దాదాపీర్, విశ్రాంత వ్యాయామ సంచాలకులు సుబ్బరాజు, శారద, విజయప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఎస్‌జీఎఫ్ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు

విద్యార్థినికి అభినందనలు

పుల్లంపేట : జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు పుల్లంపేట ఆదర్శపాఠశాల విద్యార్థిని హర్షిత ఎంపికైనట్లు ప్రిన్సిపల్ లీలాశ్రీహరి తెలిపారు. రైల్వేకోడూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బాలికల విభాగంలో ఉమ్మడి కడప జిల్లా విజేతగా నిలిచింది. జట్టులో ప్రతిభ చాటిన హర్షితను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. విద్యార్థినిని, శిక్షణ ఇచ్చిన పీడీ నీల కంఠేశ్వరరావులను అధ్యాపకులు అభినందించారు.

హర్షిత

మహిళ దారుణ హత్య

సావిత్రమ్మ (పాత చిత్రం)

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మహిళ దారుణ హత్యకు గురైన ఘటన మదనపల్లె మండలంలో సోమవారం ఉదయం వెలుగుచూసింది. మండలంలోని సీటీఎం క్రాస్‌రోడ్డు సమీపంలో ఉండే పాకాల మంద వీధికి చెందిన అర్జున్‌రావు భార్య సావిత్రమ్మ అలియాస్ బుజ్జమ్మ (48)కు కుమారుడు ఆదిత్య, కుమార్తె కవిత ఉన్నారు. ఐదేళ్ల కిందట ఆమె భర్త మృతి చెందాడు. కుమార్తె కవితకు వివాహమైంది. కుమారుడు ఆదిత్య వివాహం చేసుకుని తల్లితోపాటు ఉంటున్నాడు. వారం రోజుల కిందట కుమారుడు తల్లితో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయి మదనపల్లె మండలం వలసపల్లె సమీపాన నవోదయ కాలనీలో భార్య, పిల్లలతో కలసి అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ప్రస్తుతం సావిత్రమ్మ ఒక్కతే ఇంట్లో ఉంటోంది. సోమవారం ఉదయం సీటీఎం క్రాస్‌రోడ్డు సమీపాన సచివాలయం వెనుక కొంత దూరంలో ఆమె మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి రూరల్ పోలీసులకు తెలిపారు. మదనపల్లె డీఎస్పీ మహేంద్ర, రూరల్ సీఐ కళా వెంకటరమణ, ఎస్ఐ గాయత్రి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆమె గొంతుపై టవల్ బిగించిన గుర్తులు ఉండటంతో హత్య చేసినట్లు గుర్తించారు.

కుమారుడిపై అనుమానాలు

నెల రోజుల క్రితం ఆదిత్య తన పాత ద్విచక్ర వాహనాన్ని అమ్మేసి షోరూంలో కొత్త వాహనం కొనుగోలు చేశాడు. డబ్బు లేని సమయంలో ద్విచక్ర వాహనం ఎందుకు కొనుగోలు చేశావని సావిత్రమ్మ, ఆమె చిన్నసోదరుడు సుదర్శన్ మందలించారు. కొత్త వాహనాన్ని తిరిగి షోరూంలో అప్పగించారు. దీంతో తల్లితో గొడవపడిన ఆదిత్య తన భార్య పిల్లలను పిలుచుకుని వారం రోజుల క్రితం నవోదయ కాలనీకి వచ్చేసినట్లు బంధువులు తెలిపారు. అప్పటి నుంచి అతను తల్లి వద్దకు వెళ్లడం గొడవపడటం చేస్తున్నాడు. సోమవారం ఉదయం నుంచి అతని చరవాణి స్విచ్ఛాఫ్ అయి ఉండటం, అతని అద్దె ఇంటికి తాళం వేసి ఉండటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

డాగ్ స్క్వాడ్‌తో పరిశీలన

రాయచోటి నుంచి వచ్చిన డాగ్ స్క్వాడ్, మదనపల్లె నుంచి వచ్చిన క్లూస్ బృందం వివరాలు సేకరించారు. పోలీసు జాగిలం హత్యా స్థలం నుంచి మృతురాలి ఇంటి వరకు, అటు నుంచి సీటీఎం క్రాస్ రోడ్డు వరకు వెళ్లి ఆగిపోయింది. మృత దేహాన్ని శవపరీక్షల నిమిత్తం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సావిత్రమ్మ కుమార్తె కవిత ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ కళా వెంకటరమణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో రైతు దుర్మరణం

రామాపురం, న్యూస్‌టుడే: ఆటోను వెనుక నుంచి కారును వేగంగా ఢీకొట్టడంతో ఒకరు మృతిచెందిన ఘటన బండపల్లె సమీపంలో కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి వద్ద సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు. రామాపురం మండలం పాలన్నగారిపల్లెకు చెందిన పెద్దరెడ్డయ్య (57) తాను పండించిన కూరగాయలను రాయచోటికి ఆటోలో తరలిస్తున్నారు. ఈ క్రమంలో వెనుక నుంచి కారు ఆటోను వేగంగా వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో రైతు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మక్కా మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : సౌదీ అరేబియా దేశంలోని మక్కా మదీనా మార్గ మధ్యంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మక్కా యాత్రికుల ఆత్మ శాంతి చేకూరాలని కోరుతూ సోమవారం స్థానిక జామియా, షమా మసీదులలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హైదరాబాద్‌కు చెందిన మక్కా యాత్రికులు మక్కా నగరం నుంచి మదీనాకు వెళ్తున్న సమయంలో యాత్రికుల బస్సు మార్గ మధ్యంలోని ముఫరహత్ ప్రాంతంలో ఎదురుగా వస్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న ఘటనలో బస్సు దగ్ధమై 42 మంది మృతి చెందడం బాధాకరమని ఉమ్మడి రాష్ట్ర సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ ఇంతియాజ్ అహమ్మద్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీంలు అన్నారు. అనంతరం మృతుల ఆత్మ శాంతి కోసం వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు ముతవల్లి మున్నా, నాయకులు సయ్యద్ బాషా, బాషా, షాహిద్, హుస్సేన్, ఉమర్‌సాహెబ్, షమీ, సయ్యద్ బాషా, షబ్బీర్, పీర్‌బాషా, ఇర్ఫాన్, కలీమా, మస్తాన్ పాల్గొన్నారు.

జామియా మసీదు వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిలను కోరారు. పుణ్యకార్యానికి వెళ్లిన వారు అనుకోని ప్రమాద ఘటనలో ప్రాణాలు కోల్పోవడం తీరని ఆవేదన కలిగిస్తోందన్నారు. ఈ సందర్భంగా మృతులకు నివాళులర్పించారు.

రాయచోటి : సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంలో హైదరాబాద్ వాసులు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు శాసన మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ ఎం.జకియాఖానం సంతాపం ప్రకటించారు.

నీటి సమస్య తీర్చాలని ఖాళీ బిందెలతో ధర్నా

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కత్తివాండ్లపల్లె గ్రామస్థులు డిమాండు చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరేట్ ఎదుట మండలంలోని మాలేపాడు పంచాయతీకి చెందిన ఆ గ్రామస్థులు ఖాళీ బిందెలతో ధర్నా చేశారు. గత ఆరు నెలల కిందట పంచాయతీ బోరులో నీరు ఎండిపోయి తాగునీటి సమస్య తలెత్తిందన్నారు. దీంతో గ్రామ సమీపంలోని వ్యవసాయబోర్ల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామని, చాలీచాలని నీళ్లతో కనీస అవసరాలు తీరడం లేదన్నారు. దీనిపై పలుమార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తమ సమస్యను పరిష్కరించే వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదని బైఠాయించారు. సమాచారం తెలుసుకున్న డీఎల్‌డీవో అమర్‌నాథ్, డీఎల్‌పీవో నాగరాజు, ఎంపీడీవో తాజ్‌మస్రూర్‌లు ఘటనా స్థలానికి చేరుకుని నూతనంగా బోరు వేసి తాగునీటి సమస్య పరిష్కరిస్తామని, అప్పటి వరకు ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టరేట్ ఎదుట బిందెలతో నినాదాలు చేస్తున్న కత్తివాండ్లపల్లె గ్రామస్థులు

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Sundaram Finance Ltd. KUBOTA MU 5501 4WD Model 2020, AP-39-FA-7523 అక్కడ అలా ఉన్నా కండీషన్లో ట్రాక్టర్ అమ్మకం కలదు. Cell : 8500667209, 8500667216.

TO LET

COMMERCIAL

కడప మారుతీనగర్ (నాగార్జున స్కూల్ ప్రక్కన) విద్యాసాగర్ హాస్పిటల్ దగ్గర 4000 Sft బిల్డింగ్‌ను బాడుగకు గాని లేక అమ్మబడును. Cell :7702936190.

JOBS

K K Enterprises Kadapa. Telecaller (Male & Female) Salary: 10000 + Incentives. Contact : 8639923418.

APSRTC బస్టాండ్ కడప CCTVలో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్ & టెక్నీషియన్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. సం|| 7569245777, 6300831277.

విజయవాడ, కానూరు నందు ప్రముఖ సివిల్స్ అకాడమీ & ఇంటర్, డిగ్రీ కాలేజిలో పనిచేయుటకు అనుభవం గల వైస్ ప్రిన్సిపాల్స్, PROs, టెలీకాలర్స్ కావలెను. ✆ 99123 39788.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626, 8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

మదనపల్లె
• మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

కలెక్టరు ఆగ్రహంగా ఉన్నారు.. జాగ్రత్త

పీలేరు: కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆగ్రహంగా ఉన్నారు.. పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో అవసరమైన అన్ని సమాచారం సిద్ధం చేసుకోవాలని పీలేరు ఎంపీడీవో శివశంకరయ్య పేర్కొన్నారు. సోమవారం పీలేరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ ఏ క్షణం ఏ వివరాలు అడుగుతారన్న ఆలోచనతో ప్రతి విషయాన్ని ప్రత్యేక పుస్తకంలో రాసుకుని అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ప్రధానంగా చెరువులకు సంబంధించి ఎన్ని ఉన్నాయి అందులో ఎన్ని వర్షాలకు నిండాయి. అనుసంధానం కాలువలు ఎక్కడెక్కడ అవసరం అన్న విషయాలను రాసుకోవాలని సూచించారు. ప్రతి ఉద్యోగి తమకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు రాసుకుంటే విధుల్లో ఇబ్బందిగా ఉండదన్నారు. కార్యక్రమంలో ఏపీ డీవో అధికారి గిరిప్రసాద్, ఏతులు రామకృష్ణ నాయక్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న రచయితలు, సాహితీ ప్రియులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని రెడ్డెప్పనాయుడు కాలనీలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన కవి సమ్మేళనం ఆకట్టుకుంది. విద్యార్థులు, రచయితలు పాల్గొని కవితలు వినిపించి తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి లింగాల యుగంధరాచారి, సాయిచైతన్య కళాశాల ప్రిన్సిపల్ నిర్మల్ కుమార్‌రెడ్డి, డాక్టర్ అప్సర్, శరత్‌బాబు, రామ్మోహన్‌నాయుడు, నాగభూషణరావు, హేమలత, లక్ష్మీప్రసన్న, కుమారస్వామి, రామచంద్రబాబు, గ్రంథాలయాధికారిణి వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా.. కుంభాభిషేకం

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: నిమ్మనపల్లె మండలం తవళం పంచాయతీ సుందర అడవి ప్రాంతంలో వెలిసిన స్వయంభు శ్రీయోగా నేల మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద కుంభాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం ఆలయం సమీపంలో ప్రవహిస్తున్న బాహుదా ఉపనది అయిన కుమార నది నుంచి వేద పండితుల మంత్రాలతో పవిత్ర జలాన్ని తీసుకొచ్చి స్వామి వారికి అభిషేకం చేశారు. చెక్క భజనలు కోలాటాలు దేవరెద్దు నాట్యాలతో ఆలయం కిటకిటలాడింది. శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. నిమ్మనపల్లె, మదనపల్లె, వాల్మీకిపురం, కలికిరి, సోమల, చౌడేపల్లె, పుంగనూరు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

కుమారనది నుంచి పవిత్ర జలాలను తీసుకొస్తున్న వేద పండితులు

మదనపల్లె బస్టాండ్‌లో సమస్యల హోరు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మదనపల్లె ఆర్టీసీ బస్టాండ్‌లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఫలితంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్స్‌ప్రెస్, నాన్‌స్టాప్ బస్సుల్లో సైతం చరవాణి ఛార్జింగ్ పెట్టడానికి ప్లగ్గులు ఏర్పాటు చేయలేదు. నాన్‌స్టాప్ బస్సుల్లో అయితే టీవీ సౌకర్యం కల్పించడం లేదు. కొన్ని బస్సుల్లో టీవీ స్టాండ్ అలంకార ప్రాయంగా ఉంది. నాన్‌స్టాప్ బస్సుల్లోనైనా ఛార్జింగ్, టీవీ సౌకర్యాన్ని కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కరువైన మరుగుదొడ్లు

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తుంటే ఆర్టీసీ డిపో అధికారులు మాత్రం వసతులు కల్పించడం లేదు. బస్టాండుకు నిత్యం సుమారు పదివేల మందికి పైగా మహిళలు రాకపోకలు చేస్తున్నారు. వారికి కేవలం మూడు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. 30 ఏళ్ల క్రితం వాటితోనే నెట్టుకొస్తున్నారు. స్త్రీ శక్తి నేపథ్యంలో పెరిగిన రద్దీ దృష్ట్యా వాటి పెంపు గురించి యాజమాన్యం పట్టించుకోవడం లేదు. బస్టాండు ఆవరణలో వెనుక వైపున ఏర్పాటు చేసిన మూత్రశాలలో మరుగుదొడ్లను వినియోగిస్తున్నారు. మూత్రశాలలో కుళాయి సౌకర్యం లేదు. బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను రెండో డిపో మేనేజరు అమరనాథ్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

కెమెరాలు లేని బస్టాండు ఆవరణం

కనిపించని కెమెరాలు

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో బస్టాండులో ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. ఈ నేపథ్యంలో బస్టాండ్‌లో భద్రతా చర్యలపై ఆర్టీసీ అధికారులు దృష్టి సారించలేదు. ఫలితంగా బస్టాండ్‌లో చోరీలు అధికమయ్యాయి. మహిళల వస్తువులు అధికంగా అపహరణకు గురవుతున్నాయి. మహిళలు బస్సెక్కే సీటు పట్టుకునే క్రమంలో ఎక్కువగా తోపులాట పోటీ చేసుకుంటారు. ఆ క్రమంలో చోరులు వస్తువులను అపహరించుకుపోతున్నారు. బస్టాండులో అన్ని చోట్ల కెమెరాలు ఏర్పాటు చేయలేదు. సరిహద్దు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల రాకపోకలు సరిహద్దు కూడలిగా మదనపల్లె బస్టాండ్ ఉంది. ఈ క్రమంలో రద్దీ పెరిగి చోరులకు ఆస్కారం నెలకొంది.

హవ్వ.. నడిరోడ్డే బస్టాప్!

పీలేరు ఆర్టీసీ బస్టాండులోని బస్సులు లోపలికి వెళ్లే మార్గంలో ఆర్టీసీ బస్సులు రోజూ ఇలా బారులు తీరుతున్నాయి. ముందుగా లోపలికి వచ్చిన బస్సు డ్రైవర్ రోడ్డుపై ఆపి తన పనులకు వెళుతున్నారు. ఇదే సమయంలో రోడ్డుకు ఇరువైపులా వ్యాపార సముదాయం ఎదురుగా వాహనాల పార్కింగ్ చేస్తున్నారు. ఇదే సమయంలో ఇక్కడ నిలిపిన బస్సు ముందుకు పోనిస్తేనే వెనుక వచ్చిన బస్సు ముందుకు వెళ్లే అవకాశముంది. ఈ అవకాశం లేకపోవడంతో పీలేరు - మదనపల్లె మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి వాహనదారులు, పాదచారులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. - న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

భక్తి శ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

గుర్రంకొండ, న్యూస్‌టుడే: తరిగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం ఉదయం స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణ, భక్తుల గోవింద నామస్మరణ నడుమ నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. ఆలయ అధికారులు, పూజారులు స్వామికి పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. తెదేపా నాయకుడు చంద్రబాబు అన్నదాన ప్రసాదం పంపిణీ చేశారు.

తరిగొండలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో భక్తులు

కార్తిక సోమవారం.. భక్తి పారవశ్యం

కార్తిక మాసం చివరి సోమవారం పురస్కరించుకుని మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామునే ఆలయాల్లో శివునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. సూర్యోదయం కాకముందే భక్తులు ఆలయాలకు చేరుకుని కార్తిక దీపాలు వెలిగించి స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. భక్తుల శివ నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. -న్యూస్‌టుడే, బృందం

బి.కొత్తకోట : శివ,పార్వతుల కల్యాణం

మదనపల్లె అర్బన్ : నోము వ్రతం కోసం వచ్చిన మహిళలు

పీలేరు : కాశీవిశ్వేశ్వరస్వామి

రామసముద్రం : దీపకాంతులతో చంద్రశేఖరస్వామి

ములకలచెరువు : మల్లయ్యకొండ మల్లికార్జునస్వామి

30న కార్మికుల సంక్షేమ ప్రాంతీయ సదస్సు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం బాషా, కార్యనిర్వాహక అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నిమ్మనపల్లెలో కార్మికులతో కలసి గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో కార్మికులు చాంద్‌బాషా, రామచంద్ర, రాజన్న, నరసింహులు, చిన్నరెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు మాజీ సీఎం రాక

కలికిరి: ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం కలికిరికి రానున్నారని మండల భాజపా అధ్యక్షుడు బాబు రెడ్డి, వ్యక్తిగత కార్యదర్శి కృష్ణప్ప తెలిపారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి బయలుదేరి మధ్యాహ్నం 2:35 గంటలకు ఆయన కలికిరికి చేరుకుంటారని చెప్పారు.

IN THE COURT OF THE 1st ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS :: MADANAPALLE.

DVC No. 67 of 2022

Between :
S.Ayesha ...Petitioner
V/s
S.Khadeer Valli @ Khader Ahemmad and 09 Others ...Respondents

NOTICE TO THE RESPONDENTS NO.9 AND 10

R-9: S.Masthan S/o Mohammad Ali, aged about 35 years,
R-10: Apsana Bhanu W/o S.Masthan, aged about 35 years,
Both are Hindus Muslim, Residents at Flat No.25, Indiramma Colony, Madanapalle Mandal, Annamayya District, Andhra Pradesh.

In D.V.C. No. 67/2022, you are hereby directed to appear before the Court of the 1st Additional Judicial Magistrate of First Class, Madanapalle, on Dated: **26-12-2025 at 10:30 A.M.** On the said date, you must be present either in person or through your duly engaged advocate.

If you fail to appear, the Hon'ble Court may proceed to pass orders in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sri M.H.Dadapeer, M.B.A., L.L.B., Advocate, Madanapalle. Cell:9100511244

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION), MADANAPALLE

S.O.P. No. 4 of 2025

Petitioners :- A.Khasim Bee and others
// Vs //
Respondents :-The Branch Manager, Indian Bank, Kurabalakota.

బహిరంగ ప్రకటన

పై దావాలో వాదులు అయిన ఎ.కాశింబీ మరియు ఇతరులు, ఎ.పకీర్‌సాబ్, తండ్రి ఎ.కాశింసాబ్ అనువారు ప్రతివాది యొక్క బ్యాంకులో తనఖా పెట్టిన 99.7 గ్రాముల బంగారు ఆభరణములు (Loan A/c No. 6332160419) వాపసు తీసుకోవడానికి సదరు నగలు వాదులకు మాత్రమే చెందుతుందని Succession Certificate కోరుతూ పై తెల్పిన మహారాజశ్రీ కోర్టు వారి ముందు కేసు దాఖలు చేసియున్నారు. కావున సదరు ఆభరణములు ఎ.పకీర్‌సాబ్ గారి వారసులైన వాదులు: 1) ఎ.కాశింబీ, 2) ఎ.రసూల్‌సాబ్, 3) ఎ.కాశింసాబ్, 4) ఎ.షాహీనా, 5) ఎ.అరాఫత్ మరియు 6) ఎ.రసనా అను వార్లకు తప్ప మిగతా ఎవ్వరికీ హక్కు లేదు. ఈ విషయంగా ఎవ్వరికైననూ ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి సమక్షంలో తేదీ **03.12.2025**న నేరుగా గానీ, మీ వకీలు ద్వారా గానీ తెలియపరచుకొనవచ్చును. అట్లు లేనంతట ఎవ్వరికీ ఎటువంటి అభ్యంతరములు లేవని మహారాజశ్రీ కోర్టు వారు వాది ప్రతివాదులను విచారించి Succession Certificate మంజూరు చేయగలరని, కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

SCHEDULE

The Gold Jewellery weighing 99.7 gms, Net weight 85.0 gms, lying in the Respondent bank and availed loan for Rs. 1,40,000/- by deceased A.Pakeer Sab under Loan A/c No. 6332160419.

// By Order of Court //
D.Murali Krishna, B.A., LL.B., Advocate, Madanapalle.

బాలికను అపహరించి అత్యాచారం

✦ పాక్సో కేసులో ముగ్గురి అరెస్ట్

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: బాలికను అపహరించి అత్యాచారం చేసిన కేసులో ఇద్దరు యువకులు, వారికి సహకరించిన యువతిని అరెస్టు చేసినట్లు తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఆయన వివరాల మేరకు.. చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురం సమీపంలోని గాంధీపురానికి చెందిన రోహిణి.. తిరుపతి తూర్పు పీఎస్ పరిధిలోని బాలికకు ఈనెల 9న రాత్రి ఫోన్ చేసింది. పీలేరు దగ్గర జలపాతాలకు తీసుకెళ్తా.. రెండుజతల దుస్తులు తీసుకుని తిరుపతిలోని మున్సిపల్ పార్కు వద్దకు రమ్మని పిలిచింది. నమ్మివచ్చిన బాలికను చంద్రగిరిలోని తన ఇంటికి తీసుకెళ్లి.. మరుసటి రోజు ఉదయం పీలేరులోని ఇందిరమ్మ ఇళ్ల వద్దకు తీసుకెళ్లింది. అదే సమయంలో ఆమె తమ్ముడు మల్లికార్జున, అతని స్నేహితుడు గుణశేఖర్ అక్కడికి వచ్చారు. బాలికను ఇంట్లో వదిలి ముగ్గురూ బయటకు వెళ్లి తర్వాత యువకులు మాత్రమే తిరిగివచ్చారు. మల్లికార్జున బాలికపై అత్యాచారానికి పాల్పడగా గుణశేఖర్ అత్యాచారానికి యత్నించగా ప్రతిఘటించింది. నిందితులు రెండోరోజు బాలికను వదిలిపెట్టగా ఆమె ఇంటికి చేరుకుని విషయం తల్లిదండ్రులకు చెప్పింది. అప్పటికే తిరుపతి తూర్పు పీఎస్‌లో అదృశ్యం కేసు నమోదుకాగా పోలీసులు అత్యాచారం, పోక్సో కేసుగా మార్చారు. బాలికను ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. నిందితులను సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నం

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో భర్త ఆత్మహత్యకు యత్నించిన ఘటన నిమ్మనపల్లెలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. నిమ్మనపల్లె మండలం పిట్టావాండ్లపల్లెకు చెందిన మల్లికార్జున, భార్య మంజుల నిత్యం గొడవ పడుతున్నారు. ఈ నేపథ్యంలో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీన్ని జీర్ణించుకోలేని మల్లికార్జున ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా కుటుంబ సభ్యులు మదనపల్లె ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.

ఆస్తి గొడవలో రైతుపై దాడి

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: ఆస్తి గొడవలో రైతుపై దాడి జరిగిన ఘటన మండలంలోని పులికల్లులో చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం మేరకు.. పులికల్లుకు చెందిన వెంకటాద్రి, శ్రీనివాసులుకు భూతగాదాలు నడుస్తున్నాయన్నారు. శ్రీనివాసులు వెంకటాద్రిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలవడంతో కుటుంబీకులు మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నట్లు తెలిపారు.

ఇల్లు నిర్మించరాదంటూ మహిళలపై...

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని పులికల్లు పంచాయతీ, చిన్నవెంకట్రాయన్నగారిపల్లిలో ఇల్లు నిర్మించరాదంటూ ఇద్దరు మహిళలపై వ్యక్తి దాడి చేసిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. తన పేరిట ప్రభుత్వం పక్కా గృహం మంజూరు చేసిందని రామప్ప కుమార్తె సులోచన తెలిపారు. ఇంటి నిర్మాణం గోడల వరకు పూర్తయిందన్నారు. పైకప్పు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రయత్నిస్తుండగా ఇంటి నిర్మాణం చేపట్టరాదంటూ తిరుమల శివ విచక్షణ రహితంగా తనతో పాటు తన కోడలుపై దాడి చేశాడని పేర్కొన్నారు.

ముస్లిం సోదరుల సంక్షేమానికి సహకారం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ముస్లిం సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. సోమవారం బెంగళూరు బస్టాండులోని పార్టీ కార్యాలయంలో మసీదుల్లో పనిచేసే ఇమామ్, మౌజాన్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇమామ్, మౌజాన్లకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం రూ.90 కోట్లు నిధులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంజూరు చేశారన్నారు. ఒక్కో మసీదుకు రూ.2 లక్షల వరకు ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. పలమనేరులో చదువులో రాణిస్తున్న మిస్బ అనే విద్యార్థిని స్థానిక వైకాపా నాయకుడు తీరుతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా విద్యార్థిని తల్లిదండ్రులకు రూ.5 లక్షలు ఆర్థికసాయంతో పాటు రూ.10లక్షలు విలువ చేసే ఇంటి స్థలాన్ని పుంగనూరులో ఇవ్వనున్నట్లు తెలిపారు. ముస్లింల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న చంద్రబాబుకు ముస్లిం మైనార్టీలు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా మైనార్టీ నాయకులు ఎస్.ఎం.రఫి, ఎస్.ఎ.మస్తాన్, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ గౌస్ మొహిద్దీన్, ఖాజీ జలాలుద్దీన్, ఇమ్‌దాజ్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

పోలీసులను ఆశ్రయించిన చింతపర్తి మహిళలు

చింతపర్తి (వాల్మీకిపురం), న్యూస్‌టుడే: మండలంలోని చింతపర్తి బీసీ కాలనీ ప్రాంతంలో గత వారం రోజుల నుంచి అర్ధరాత్రి సమయాల్లో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్ల తలుపులను తట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని సోమవారం రాత్రి స్థానిక ఎస్ఐ చంద్రశేఖర్‌కు చింతపర్తి బీసీ కాలనీ మహిళలు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్ఐ చింతపర్తి బీసీ కాలనీలో నిత్యం రాత్రిపూట ప్రత్యేక పోలీసు బృందం ఏర్పాటు చేసి పోలీసు గస్తీని ముమ్మరం చేస్తామని తెలపడంతో మహిళలు వెనుదిరిగారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కేసులు

మదనపల్లె గ్రామీణ: ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రామ రెవెన్యూ అధికారులను తహసీల్దారు కిశోర్‌కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ వారికి స్థలం కేటాయించేందుకు ప్రభుత్వ, డీకేటీ స్థలాలు గుర్తించి నివేదిక ఇవ్వాలని గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

రామసముద్రం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎస్ఐ రమేశ్‌బాబు సూచించారు. సోమవారం రామసముద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'బేటీ బచావో.. బేటీ పడావో' కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాలను రూపుమాపాలని కోరారు. ప్రతి ఆడపిల్ల తప్పక చదవాలని మదనపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు మేనేజరు నాగవేణి కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, ఎంఈవో ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయుడు చిట్టిబాబు, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించరూ..

మదనపల్లె పట్టణం: కురబలకోట మండలం దాదంవారిపల్లె పంచాయతీ భద్రయ్యగారిపల్లె హరిజనవాడలో తాగునీటి సమస్య పరిష్కరించాలని మాలమహానాడు నాయకుడు మహేశ్, గ్రామస్థులు కోరుతున్నారు. తాగునీటి సరఫరా చేయడానికి వేసిన బోరుబావి మరమ్మతుకు గురైందని, పలుమార్లు సమస్య పరిష్కరించాలని అధికారులకు విన్నవించామని, అయితే పరిష్కారం చూపలేదన్నారు. అధికారులు చర్యలు తీసుకుని భద్రయ్యగారిపల్లెలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు.

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)కు వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని పురపాలక సంఘం కమిషనర్ ప్రమీల విభాగాధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు 6 సమస్యలను కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఇందులో ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 5 ఫిర్యాదులు, పింఛను మంజూరు చేయాలని ఒక ఫిర్యాదు అందింది. పట్టణానికి చెందిన ఇద్దరు వికలాంగులు కమిషనర్ వద్దకు వచ్చి తాము పేపర్ ప్లేట్స్ తయారీ పరిశ్రమను పెట్టుకోవడానికి రుణం మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఈ శ్రావణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, పట్టణ ప్రణాళికా విభాగం పర్యవేక్షకురాలు రెడ్డెమ్మ పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు వింటున్న కమిషనర్ ప్రమీల

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం.. భూ సమస్యలు అపరిష్కృతం

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతుల వెల్లువ

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ఏళ్లు గడిచినా భూ సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. కార్యాలయాలు, అధికారులు చుట్టూ తిరుగుతున్నా పరిష్కారం చూపడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డీఏవో నిర్మలాదేవికి డివిజన్‌లోని వివిధ మండలాలకు చెందిన 110 మంది అర్జీలు సమర్పించారు. మండలంలోని కొత్తపల్లె పంచాయతీ దండువారిపల్లెలో శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ డీఏవోకు గ్రామస్థులు గంగరాజు, రామచంద్ర, సత్యన్న, రెడ్డెప్ప వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం చెరువుల్లో అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని, వర్షాల కారణంగా నీరు చేరడంతో ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. ✤ కొనుగోలు చేసిన భూమిని రెవెన్యూ దస్త్రాల్లో నిషేధిత జాబితాలో చూపారని మదనపల్లెకు చెందిన సిరాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. తాము 2018లో నిమ్మనపల్లె రెవెన్యూ పరిధిలో 3.32 ఎకరాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని, దీన్ని నిషేధిత జాబితాలో చూపిస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని అతను కోరారు. ✤ కిడ్నీ రాకెట్ ఉదంతంపై సీబీసీఐడీ సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేయాలని కోరుతూ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మురళీ డీఏవోకు అర్జీ సమర్పించారు.

అర్జీదారులను విచారిస్తున్న డీఏవో నిర్మలాదేవి

రీసర్వేలో తప్పుల నమోదు



జుంజురుపెంట గ్రామం దిగువపల్లెలో 99 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రీ సర్వేచేశారు. పాసుపుస్తకం ప్రకారం కొలతలు వేసి దస్త్రాల్లో నమోదు చేయాల్సి ఉండగా తక్కువ విస్తీర్ణం నమోదు చేశారు. దీనిపై పలుమార్లు రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు.
- రమణయ్య, జంజురుపెంట, తంబళ్లపల్లె

కొన్నేళ్లుగా తిరుగుతున్నా

నాకు 1.90 ఎకరాలు వ్యవసాయ భూమి ఉంది. కేవలం 90 సెంట్లు మాత్రమే 1బీలో నా పేరు మీద నమోదు చేశారు. పాసుపుస్తకం, పట్టాలో 1.90 సెంట్ల భూమి ఉండగా ఎకరా భూమిని 1బీలో నమోదు చేయకపోవడంతో సంబంధిత స్థలంలోనికి ఆక్రమణదారులు ప్రవేశిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా మార్పు చేయడం లేదు. గత కొన్నేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.
-కొండప్ప, చింపరపల్లె, రామసముద్రం

పేర్లు మార్పు చేయడం లేదు

నిమ్మనపల్లె మండలంలో ప్రైవేటు భూమి 1.02 ఎకరాలను 1997లో కొనుగోలు చేశాను. రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నా. ఇంత వరకు రెవెన్యూ దస్త్రాల్లో పేరు మార్చాలని పలుమార్లు అధికారులకు అర్జీలు ఇచ్చాను. స్పందించడం లేదు. ప్రజా సమస్యల పరిష్కార వేదికల్లో అర్జీలు ఇస్తున్నాం.
- శ్రీరాములు, వెంగలాపల్లె, నిమ్మనపల్లె

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

WANTED
Recruitment of Business Leaders for ANNAMAIAH
150 Years old Indian Conglomerate is looking for **Business Leaders** for its Expansion for Financial Distribution Across Annamaiah District
BUSINESS MANAGERS
Experience : 2 years Experience in Sales Age : 30 to 50 Years
Interview Date & Time : 19/11/2025, Wednesday 10:30am
Venue: Dehlivery Office, Near Anand Skin Care Hospital, Near Ratakonda Reddappa Naidu Colony, Madanapalle. Cell: 6303933168, 8121830699

మొదటి వార్షికోత్సవ శుభాకాంక్షలు
1st YEARS ANNIVERSARY తేదీ: 18-11-2025
SVR FRIENDS SHOE MART
నెహ్రూబజార్, చిత్తూరు బస్టాండ్ దగ్గర, మదనపల్లి.
Cell : 9502016667, 9849741858.

SVR ఫ్రెండ్స్ షూమార్ట్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ప్రతి కొనుగోలుపై 10% అన్ని రకాల బ్రాండ్స్‌పై డిస్కౌంట్.
ఫ్రెండ్స్ షూమార్ట్‌ని సంవత్సర కాలంగా ఆదరిస్తున్న కస్టమర్లకు, మదనపల్లి ప్రాంత ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

చింతల వెంకటరమణారెడ్డి గుత్తా వెంకటయ్య

ఎంపికైన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సుండుపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కడప జిల్లా జట్లకు సుండుపల్లి విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం షకీరాబేగం, పీడీ రాధారాణిలు తెలిపారు. హ్యాండ్‌బాల్ అండర్-14 జట్టుకు అసిఫా, చందుప్రియ, దీపిక, జైబా, అండర్-17 జట్టుకు అహనా ఎంపికయ్యారు. అండర్-14 సాఫ్ట్‌బాల్ జట్టుకు నాగచైతన్య, షర్మిల, పుష్పాంజలి, వర్షితలు ఎంపికయ్యారు.

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు

మాట్లాడుతున్న నరసింహప్రసాద్

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: వ్యవసాయానికి పేరొందిన రైల్వేకోడూరులో పారిశ్రామికాభివృద్ధి జరిగితే రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెదేపా రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక తన కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ విధానాలతో విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అనేక కంపెనీలు ముందుకు వస్తున్నాయని వివరించారు. రైల్వేకోడూరులో వ్యవసాయాధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయించాలని కోరారు.

దత్తత మాసోత్సవాలపై అవగాహన

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మాతృత్వం అనేది ఒక వరమైతే, దత్తత అందుకు మరో మార్గమని జిల్లా బాలల సంరక్షణ అధికారిణి రామలక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలోని గౌరీశంకర్ ఉన్నత పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ దత్తత మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలను దత్తత తీసుకోవాలంటే తల్లిదండ్రులకు అవసరమైన పత్రాలు, ఇతర ప్రక్రియను వివరించారు. విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ఎంఈవో-2 సుందర్‌బాబు, పాఠశాల కరస్పాండెంట్ గోపీనాథ్, హెచ్ఎం మాధవి, డైరెక్టర్ పుష్పలత, సిబ్బంది పాల్గొన్నారు.

పుల్లంపేట : పుల్లంపేట కేజీబీవీలో డీసీపీవో రామలక్ష్మి ఆధ్వర్యంలో దత్తతపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎంఈవోలు చక్రధర్‌రాజు, నాగతిరుమలరావు, ప్రిన్సిపల్ రూత్‌మేరి, ఐసీడీఎస్ పర్యవేక్షకులు పార్వతీదేవి, జయలక్ష్మి పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో ర్యాలీ చేస్తున్న బాలల సంరక్షణ అధికారిణి రామలక్ష్మి, విద్యార్థులు

బాలికలను రక్షిద్దాం.. చదివిద్దాం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: బాలికలను రక్షించడమే కాకుండా వారిని చదివించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తహసీల్దారు యామిని అన్నారు. సోమవారం ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. బాలికల విద్య, బాల్యవివాహాలు, చట్టాలు, బాలికల కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవోలు శివరామిరెడ్డి, ఈశ్వరయ్యలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గుణవతి, వెంకటరత్న, ప్రధానోపాధ్యాయురాలు బుజ్జమ్మ, ఎంపీఎస్ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంకలు ప్రవహిస్తే.. రాకపోకలకు అవస్థలే

● గ్రామీణ రహదారుల్లో చోదకులకు తప్పని ఇబ్బందులు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: వర్షాలు కురిసి వంకలు, వాగులు ప్రవహిస్తే ప్రజల రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. వంక దాటి వెళ్లే గ్రామానికి కిలోమీటర్లు చుట్టుకుని చేరుకోవాల్సిన దుస్థితి నెలకొంది. రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా కొన్ని గ్రామాల సమీపంలో వంకలు ప్రవహిస్తాయి. ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో రాకపోకలు సాగించే వారు చుట్టూ తిరిగి గమ్యస్థానం చేరాల్సి ఉంటుంది. వర్షాకాలంలో వంకల ప్రవాహంతో వేల మందికి అవస్థలు తప్పడం లేదు. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు వరదల సమయంలో కొట్టుకుపోయిన వంతెనల వద్ద మట్టితో తాత్కాలికంగా పనులు చేశారు. భారీ వర్షాలు కురిస్తే మళ్లీ కొట్టుకుపోయే పరిస్థితి ఎక్కువగా ఉంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని శాశ్వత పరిష్కారం చూపేలా వంకల వద్ద వంతెనలు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

లక్కిరెడ్డిపల్లె మండలంలోని ఈడిగపల్లె వంక

కొన్ని ప్రాంతాల్లో దుస్థితి

★ లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల ఈడిగపల్లె నుంచి పై గ్రామాలకు వెళ్లే సమయంలో వంతెన మూసుకుపోతే ప్రజల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. గ్రామం పక్కనున్న వంక దారిలో రాకపోకలు సాగించాలి. రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు వారం రోజులు వంక ప్రవహించింది.

★ మార్లవాండ్లపల్లె, గురవయ్యగారి పల్లె మధ్య పెద్ద వంక ఉంది. గురవయ్యగారిపల్లె ప్రజలు వర్షాకాలంలో లక్కిరెడ్డిపల్లె చేరుకోవాలంటే బత్తినవాండ్లపల్లె, వాయిల్‌రాజుగారి పల్లె, అగ్రహారం మీదుగా సుమారు 10 కిలోమీటర్లు చుట్టుకుని వెళ్లాల్సి ఉంటుంది.

★ దిన్నెపాడు పంచాయతీ నరసింహరాజుగారిపల్లె గ్రామ సమీపంలో ఉన్న రామరాజు వంక ప్రవహిస్తే 10 రోజుల పాటు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిందే. గ్రామం నుంచి వడ్డెపల్లె, కొండావాండ్లపల్లె గ్రామ ప్రజలు లక్కిరెడ్డిపల్లెకు వెళ్లాలంటే బి.యర్రగుడి, కోనంపేట మీదుగా వెళ్లాలి. సుమారు 14 కిలోమీటర్లు చుట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. గతంలో వంక ప్రవహించే సమయంలో అనేక మూగజీవాలు వంకలో కొట్టుకుపోయి మృత్యువాత పడిన పరిస్థితులున్నాయి.

ప్రతిపాదనలు పంపాం

ప్రత్యామ్నాయ మార్గం లేక పోవడంతో వాగులు ప్రవహించే సమయంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వంకలపై వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు విడుదలైన వెంటనే పనులు చేసేలా చర్యలు తీసుకుంటాం. - **ధర్మారెడ్డి, ఆర్అండ్‌బీ జేఈ, లక్కిరెడ్డిపల్లె**

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM to 1 PM)
రాజంపేట : 9441872651
రాయచోటి : 9703622242
రైల్వేకోడూరు : 9703572572

స్పందనకు వందనం

విద్యుత్తు స్తంభం ఇక భద్రం

రైల్వేకోడూరు పట్టణంలోని లక్ష్మీనగర్‌కు వెళ్లే దారిలో ఇటీవల పడిన వర్షాలకు సిమెంటు రోడ్డు కోసుకుపోయింది. దీంతో పక్కనే ఉన్న విద్యుత్తు స్తంభం దెబ్బతింది. సమస్యపై ఈ నెల 17న 'స్తంభం.. కూలితే ప్రమాదం' శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ సర్పంచి బుడిగి శివయ్య విద్యుత్తు శాఖ సిబ్బందితో స్తంభం చుట్టూ సిమెంటు, కంకర కలిపిన మిశ్రమంతో మరమ్మతులు చేయించారు. **- న్యూస్‌టుడే, రైల్వేకోడూరు**

పారిశుద్ధ్య పనులు

రాయచోటిలోని మదనపల్లె రోడ్డు మార్గంలో కాలువల నుంచి మురుగు రహదారిపై ప్రవహిస్తుండటంతో దుర్వాసన వస్తోంది. సమస్యపై ఈ నెల 17న 'మురుగు ఇలా.. అడుగు పడేదెలా' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు పారిశుద్ధ్య పనులు చేయించారు.

పైపులైన్‌కు మరమ్మతులు

రాయచోటి పట్టణంలోని డీఈవో కార్యాలయ సమీపంలో వెలిగల్లు ప్రధాన పైపులైను వాల్వు దెబ్బతినడంతో ఏడాదిగా నీటి వృథా అవుతోంది. సమస్యపై ఈ నెల 4న 'ఏడాదిగా నీటి వృథా.. ఎవరికీ పట్టదా' అన్న శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు పైపులైన్‌కు మరమ్మతులు చేయించారు.

?: రాయచోటిలోని జగదాంబ సెంటర్‌లో చెత్త కుండీల్లోని వ్యర్థాలను సమయానికి తరలించడం లేదు. దీంతో ఆ ప్రాంతంలో చెత్త తొలగించాలి. నిల్వలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. **- రాము, స్థానికుడు**

✓: వెంటనే సిబ్బందిని పంపి చెత్త నిల్వలను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- రవి, పురపాలక కమిషనర్, రాయచోటి**

- న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

పుస్తక పఠనంతో మనో వికాసం

రాయచోటి: విద్యార్థులతో పుస్తకాలు చదివిస్తున్న గ్రంథాలయ అధికారి సూర్యనారాయణరెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు మానసిక వికాసానికి కేంద్రాలని రాయచోటి లైబ్రరీ అధికారి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఎస్ఎన్‌కాలనీలోని కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు గ్రంథాలయాలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులతో పాఠ్య పుస్తకాలు చదివించారు. కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీరబల్లి : గ్రంథాలయాల ద్వారా విద్యార్థులకు విజ్ఞానం పెరుగుతుందని అధికారిణి ఎన్.విజయలక్ష్మి అన్నారు. వీరబల్లి గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

కార్తిక శోభితం.. భక్తజన పరవశం

రైల్వేకోడూరు: భుజంగేశ్వరస్వామి

వెంకట రాజంపేటలో మహేశ్వరస్వామి

కార్తిక సోమవారం సందర్భంగా రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల వ్యాప్తంగా ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. సాయంత్రం కార్తిక దీపాలు వెలిగించారు. శివపార్వతులకు కల్యాణ క్రతువును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాయచోటిలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో భక్తులు అభిషేక పూజలు చేపట్టారు. వీరభద్రస్వామి ఆలయం ప్రాంగణానికి భద్రాద్రి రాముని రథం చేరుకొంది. లక్కిరెడ్డిపల్లె మండలం దేవరచెరువు వద్ద వెలసిన శ్రీమాతాంగ మహాపీఠాన్ని తిరుపతి వశిష్ఠ ఆశ్రమం, లలితా పీఠం వ్యవస్థాపకులు రూపానందగిరిస్వామి సందర్శించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. **- న్యూస్‌టుడే, రాయచోటి క్లస్టర్ బృందం**

లక్కిరెడ్డిపల్లె: అన్నదానం ప్రారంభిస్తున్న రూపానందస్వామి

రాయచోటి: వీరభద్రాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

చిట్వేలిలో శ్యామలాంబదేవి

చిన్నమండెం: ముక్తి రామలింగేశ్వరుడు

శిక్షణ తరగతులు ప్రారంభం

పుల్లంపేటలో మాట్లాడుతున్న ఎంఈవో చక్రధర్‌రాజు

పుల్లంపేట, చిట్వేలి, న్యూస్‌టుడే: చిట్వేలి పుల్లంపేట మండలాల్లో రెండు రోజుల శిక్షణ తరగతులను ఎంఈవోలు చక్రధర్‌రాజు, నాగతిరుమలరావు, ఖాజామొహిద్దీన్, సుబ్బరాయుడు సోమవారం ప్రారంభించారు. చిట్వేలి శిక్షణ తరగతులను రాష్ట్ర పరిశీలకుడు చిన్న బ్రహ్మయ్య ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల బోధన పద్ధతులను క్షుణ్ణంగా పరిశీలించి అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. ఉపాధ్యాయుల సమయపాలన, పిల్లలతో పలకరింపు, వెనుకబడిన విద్యార్థుల గుర్తింపు తదితర విషయాలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఆర్పీలుగా సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, శివ, హరినాథ్, బాలసుబ్రహ్మణ్యం, పురుషోత్తమ చంద్ర, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సమాజ సేవలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవ చేసేందుకు సిద్ధంగా ఉండాలని అనంతరాజుపేట ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పీటీ శ్రీనివాస్ అన్నారు. ముక్కావారిపల్లె గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహించిన శిబిరం ముగింపు సందర్భంగా సోమవారం డీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా మామిడి, అరటి, బొప్పాయి, సాగులో తీసుకోవాల్సిన పద్ధతుల్లో తెగుళ్ల నివారణ చర్యలు వివరించారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సయ్యద్ సదరున్నీషా, ప్రోగ్రామ్ అధికారి నిశ్చల హరి, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముక్కావారిపల్లెలో ర్యాలీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

వ్యాధులపై అప్రమత్తత అవసరం

రామాపురం, న్యూస్‌టుడే: కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా మండలంలో చేపడుతున్న సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ రాధిక, మెడికల్ అధికారి రవికుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ నెల 30 తేదీలోపు సర్వేకు సంబంధించిన పూర్తి నివేదికను సిద్ధం చేయాలన్నారు. అనంతరం అంబేడ్కర్ గురుకుల పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్యంపై సూచనలిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ దివ్యశ్రీ, లక్కిరెడ్డిపల్లె సబ్ యూనిట్‌అధికారి జయరామయ్య, సీహెచ్‌వో రేఖా నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ పాల్గొన్నారు

సుండుపల్లి : కుష్టు నిర్ధారణ సర్వే సోమవారం మండలంలోని జి.కె.రాచపల్లిలో నిర్వహించారు. ఆశా, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వివరాలు నమోదు చేశారు.

రామాపురం పీహెచ్‌సీలో సిబ్బందికి సూచనలిస్తున్న డీడీఎంహెచ్‌వో రాధిక

రైల్వేకోడూరు అర్బన్ సీఐ బాధ్యతల స్వీకరణ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రైల్వేకోడూరు అర్బన్ సీఐగా సి.చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు డీసీఆర్బీ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన హేమసుందర్‌రావును పోరుమామిళ్లకు బదిలీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని సీఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ చంద్రశేఖర్ →

రహదారులు బాగు చేయాలని వినతి

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి-పింఛ మార్గం అధ్వానంగా ఉండటంతో చోదకులు ఇబ్బందిపడటంతో పాటు ప్రమాదాలకు గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం జేసీ ఆదర్శ్ రాజేంద్రన్‌కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో నాయకులు అల్లాబకాష్, మన్సూర్ అలీఖాన్, దర్బార్ బాషా, అమీర్, దుగ్గనపల్లి సురేంద్రారెడ్డి, బాబా సర్దార్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లి : అధ్వానంగా ఉన్న రహదారులకు మరమ్మతులు చేయించాలని జనసేన నాయకుడు రామాశ్రీనివాసులు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో విన్నవించారు. రాయచోటి-రాజంపేట, రాయచోటి-సుండుపల్లి, ఇతర రహదారులకు నిధులు మంజూరైనట్లు జిల్లా అధికారులు తెలిపినట్లు ఆయన వివరించారు.

మహాసభలు విజయవంతం చేయండి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ డిసెంబరు 6, 7 తేదీల్లో కడపలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శేఖర్, రెడ్డి ప్రసాద్, శెట్టిపల్లి సాయి కుమార్, దర్బార్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

కాలనీల్లో వసతులు కల్పించాలని డిమాండ్

గాలివీడు, న్యూస్‌టుడే: అరవీడు పంచాయతీ జగనన్న కాలనీలో కనీస సదుపాయాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, స్థానికులు డిమాండ్ చేశారు. గాలివీడు ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం వారు నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021లో వంద మందికి ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేశారన్నారు. తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయలేదని వాపోయారు. రెండు నెలలుగా నీటి పథకం పనిచేయకపోవడంతో రూ.1000 ఖర్చుపెట్టి ట్యాంకరు నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. మిగిలిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, కాలనీవాసులు

దెబ్బతిన్న చెరువుల పరిశీలన

సిద్దకవాండ్లపల్లె చెరువును పరిశీలిస్తున్న ఎంపీడీవో రెడ్డెయ్య, అధికారులు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువలు, కల్వర్టులు గుర్తించి నివేదికను కలెక్టర్‌కు పంపిస్తున్నట్లు ఎంపీడీవో రెడ్డెయ్య తెలిపారు. లక్కిరెడ్డిపల్లె మండల పరిధిలోని అనంతపురం, చౌటపల్లె, కస్తూరిరాజుగారిపల్లె, కుర్నూతల గ్రామాల్లోని చెరువులను సోమవారం అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ మహబూబ్‌బాషా, జేఈ హారూన్ బాషా, అధికారులు పాల్గొన్నారు.

సంబేపల్లె : మండల వ్యాప్తంగా చెరువులు, కుంటల ప్రస్తుత పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వర్షాలకు నిండిన చెరువులను పరిశీలించాలని సూచించారు. సమావేశంలో ఈవోపీఆర్డీ సురేష్, ఏపీవో రెడ్డి జవహర్, ఏఈ శివ నాయక్, శెట్టిపల్లె పెద్దచెరువు నీటి సంఘం అధ్యక్షుడు రవీంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రామాపురం, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనదారులు తప్పకుండా శిరస్త్రాణం ధరించి నడపాలని ఎస్సై వెంకట సుధాకర్‌రెడ్డి తెలిపారు. గువ్వలచెరువులో సోమవారం ఎస్సై వాహనదారులకు అవగాహన కల్పించారు.

ప్రహరీ కావాలి.. ముళ్ల పొదలు తొలగాలి

గాలివీడు మండలం గండ్లపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రహరీ సమస్య పట్టిపీడిస్తోంది. విద్యార్థులకు తరగతి గదులు నిర్మించినా వెనక చెరువు వంక ఉండటంతో ముళ్ల పొదలు పెరిగాయి. దీంతో తరగతి గదులు కిటికీలు తెరవడం లేదు. విష పురుగుల బెడద అధికంగా ఉంది. ప్రహరీ నిర్మాణ పనులు మధ్యలోనే నిలిపేశారు. ప్రహరీ పూర్తయితే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ఈ విషయమై హెచ్ఎం భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. **- న్యూస్‌టుడే, గాలివీడు**

వెలిగల్లుకు జలకళ

గాలివీడు: వెలిగల్లు ప్రాజెక్టు గరిష్ఠ నీటి సామర్థ్యం 4.64 టీఎంసీలు కాగా సోమవారం 4.14 టీఎంసీల నిల్వ ఉంది. 130 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి చేరుతోంది. కుడి కాలువ హెడ్ రెగ్యులేటర్ ద్వారా 110 క్యూసెక్కులు, రాయచోటి, గాలివీడుకు మంచినీటి కోసం ఆరు క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

CHANGE OF NAME

I, **SHAIK SHAMEER** (OLD NAME), R/o D.No. 5/341, KOLIMI STREET, RAJAMPET, ANNAMAYYA DISTRICT, A.P., HAVE CHANGED MY NAME AS **SHAIK SHAMEER BASHA** (NEW NAME), S/o SHAIK IBRAHIM BASHA.

CHANGE OF NAME

I, **SHAIK ALATAF** (OLD NAME), R/o D.No. 4/268-B, BANLAW STREET, RAJAMPET, ANNAMAYYA DISTRICT, A.P., HAVE CHANGED MY NAME AS **SHAIK ALTAF** (NEW NAME), S/o SHAIK ABDUL JABBAR.

సమస్యలివి.. పరిష్కరించండి

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే అర్జీలకు అధికారులు వెంటనే స్పందించాలని జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఆయన వినతులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జేసీ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, జీఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి లక్ష్మీపతి, డీపీవో రాధమ్మ, హౌసింగ్ జిల్లా అధికారి రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ వీరబల్లి మండలం పుత్తవాండ్లపల్లెలో నిర్వహించిన రీసర్వేలో తన పట్టాదారు పాసు పుస్తకంలోని రెండు సర్వే నంబర్లలో ఉన్న భూమి ఇతరుల పేరిట మ్యుటేషన్ చేశారని, తప్పును గుర్తించి అధికారులకు విన్నవించినా ఇప్పటికీ పరిష్కారం కాలేదని రైతు చెన్నకృష్ణారెడ్డి అర్జీ సమర్పించారు.

■ జీవనోపాధికి కువైట్‌కు వెళ్లి వచ్చి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, మ్యాపింగ్ సమయంలో తాము ఇతర ప్రాంతాల్లో ఉన్నట్లు చూపడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని పెనగలూరుకు చెందిన స్వప్న, ఆమె భర్త వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని తమ కుటుంబానికి న్యాయం చేయాలని అర్జీ ఇచ్చారు.

■ నందలూరు మండలం పొత్తపికి చెందిన కొండేటి సాంబశివనాయుడు పెనగలూరులో ఉన్నట్లు హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో చూపిస్తోంది. దీంతో తనకు వస్తున్న వృద్ధాప్య పింఛను ఆగిపోయిందని, అధికారులకు తెలిపినా పింఛను పునరుద్ధరించలేదని తనకు న్యాయం చేయాలని కోరారు.

■ రాయచోటిలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ముఖ్య అర్చకులుగా పని చేస్తున్న తన భర్త మఠం చంద్రశేఖరయ్యకు అక్కడి అధికారులు వేధింపులకు గురి చేస్తూ గత అయిదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని గౌరమ్మ అనే మహిళ జేసీకి విన్నవించారు. వేతనం రాకపోవడంతో కుటుంబం గడవడం కష్టంగా మారిందని తన భర్తకు వేతనం ఇప్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని అర్జీ సమర్పించారు.

■ ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ పాఠశాలల్లో పని చేస్తున్న బోధనేతర సిబ్బందికి యాప్ ద్వారా రెండు పర్యాయాలు హాజరు నమోదు చేయాల్సి వస్తోందని, ఒక సారి మాత్రమే నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ సభ్యులు జేసీకి విన్నవించారు.

❖ జేసీ ఆదర్శ్ రాజేంద్రన్‌కు వినతుల వెల్లువ

అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

టింబర్ డిపోలో అగ్నిప్రమాదం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం పోలి గ్రామం వద్ద ఉన్న టింబర్ డిపోలో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అందుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చామని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. విలువైన చెక్క, సామగ్రి కాలిపోయినట్లు వివరించారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

సంబేపల్లె: సంబేపల్లెలో మంగళవారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. అనివార్య కారణాలతో వాయిదా వేశామని సమావేశం ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

సోమేశ్వరాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కొత్తబజారులో కార్తిక దీపోత్సవం

ఈపూరులంకలో..

కార్తికం.. దేదీప్యం

బాపట్లలోని భావనారాయణ, సోమేశ్వర, రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో కార్తిక మాస చివరి సోమవారం దీపోత్సవం శోభాయమానంగా జరిగింది. సూర్యలంక బీచ్‌లో భక్తులు సముద్ర స్నానాలు చేసి సైకత శివలింగాలకు పూజలు చేశారు. ❖ కొల్లూరు మండలం ఈపూరులంక అభయాంజనేయ స్వామి గుడి వద్ద శివలింగాకారంలో దీపాలను వెలిగించారు. – న్యూస్‌టుడే, బాపట్ల, గ్రామీణ, కొల్లూరు

నిధులిస్తేనే జలసిరులు

ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్రతిపాదనలు

ఈనాడు – బాపట్ల

సాగు భూములను సస్యశ్యామలం చేసే ఎత్తిపోతల పథకాలు నిర్వహణ లేక పడకేశాయి. వైకాపా ఐదేళ్ల పాలనలో కనీస నిర్వహణకు నిధులు విడుదల చేయకపోవడంతో సింహభాగం పథకాలు మూలనపడ్డాయి. లక్షల ఎకరాలకు సాగునీటి ఇబ్బందులు తలెత్తాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఐడీసీ)ఆయకట్టుదారులు పథకాలు బాగుచేయాలని పలుమార్లు విన్నవించినా వైకాపా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. చిన్న మరమ్మతులు కూడా చేయకపోవడంతో ఎక్కడికక్కడ పథకాలు ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసిన అధికారులు మరమ్మతులకు ప్రతిపాదనలు తయారుచేశారు.

ఎత్తిపోతల పథకాలు రైతు కమిటీల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. చిన్న చిన్న మరమ్మతులు కమిటీలు చేసుకుంటుండగా పెద్ద ఖర్చుతో కూడుకున్న పనులు అవసరమైనప్పుడు ప్రభుత్వం వైపు చూస్తున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం మరమ్మతులు చేసి వదిలేయకుండా ఐదేళ్లపాటు నిర్వహణ కూడా ఏజెన్సీలు చేపట్టేలా చూడాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలకు ప్రత్యేకంగా త్రీఫేజ్ లైన్లు వేసి విద్యుత్తు సరఫరా చేయడంతోపాటు బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తోంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో సాగర్, డెల్టా కాలువలు ప్రవహించని ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు అందిస్తున్నారు. ఈ భూముల్లో రైతులు రూ.వందల కోట్ల విలువైన వాణిజ్య, ఉద్యాన పంటలు పండిస్తున్నారు. ఎంతో కీలకమైన పథకాల మరమ్మతులకు అధికారులు అంచనాలు సిద్ధం చేశారు. రబీ సీజన్‌లో నీటి అవసరాల దృష్ట్యా మూడు జిల్లాల పరిధిలో ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే నిధులు విడుదలయ్యే అవకాశం ఉందని ఏపీఎస్ఐడీసీ కార్యనిర్వాహక ఇంజినీరు భాగ్యలక్ష్మి తెలిపారు. నిధులు విడుదలైన వెంటనే యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

చింతలపూడి ఎత్తిపోతల పథకం

జిల్లా	మొత్తం పథకాలు	ఆయకట్టు (ఎకరాల్లో)	మరమ్మతుకు గురైనవి	నీరందని విస్తీర్ణం	అంచనా వ్యయం (రూ.కోట్లలో)
గుంటూరు	47	59,336	26	37,963	20.43
పల్నాడు	155	1,50,067	129	1,44,201	122.38
బాపట్ల	94	1,07,636	65	82,841	106.58

దాళ్వా వరి సాగుకే సై

స్వల్పకాలిక రకాలపై రైతుల ఆసక్తి

న్యూస్‌టుడే, బాపట్ల

రబీలో పంటలకు సాగు నీరివ్వలేమని జలవనరుల శాఖ అధికారులు ప్రకటించినా దాళ్వా వరి సాగుకే అన్నదాతలు మొగ్గు చూపుతున్నారు. మొంథా తుపానుకు పంట నష్టపోయిన డెల్టా చివరి ఆయకట్టు ప్రాంతంలోని కారంచేడు, పర్చూరు, చినగంజాం మండలాల రైతులు 120 రోజుల్లో అధిక దిగుబడులనిచ్చే కేఎన్ఎం-1638 రకం సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఈ కారణంగా ఆ రకం విత్తనాలకు డిమాండ్ ఏర్పడింది. తెలంగాణ నుంచి తెప్పించుకుంటున్నారు.

30 వేల ఎకరాల్లో నష్టం.. మొంథా తుపానుకు 38 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో 30 వేల ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. రైతులు ఎకరాకు రూ.20 వేలకు పైగా పెట్టుబడి పెట్టి నష్టపోయారు. ఇటీవల కేంద్ర బృందం పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించి వెళ్లింది.

❖ రబీలో మొక్కజొన్న, శనగ, మినుము, పెసర సాగు చేసినా గిట్టుబాటు ధర లభించదన్న ఆందోళన రైతుల్లో ఉంది. మార్కెట్లో కనీస మద్దతు ధర అమలు కావడం లేదు. తుపానుకు పంట నష్టపోయిన రైతులు ప్రత్యామ్నాయంగా వరి సాగు చేయాలని ఆసక్తి చూపుతున్నారు. మొక్కజొన్నకు మార్చి ఆఖరు వరకు సాగునీరు విడుదల చేయాల్సి ఉందని, దాళ్వా వరికి అప్పటి వరకు నీరందితే సరిపోతుందన్న ఆలోచనలో అన్నదాతలు ఉన్నారు. స్వల్పకాలిక వరి విత్తనాలు కొనుగోలు చేసి నారుమడులు పోయడానికి సిద్ధమయ్యారు. పలువురు వెద పద్ధతిలో సాగుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. నారుమడులు పోస్తే జాప్యం అవుతుందని సాగుదారులు సెంటు నారుకు రూ.1600 నుంచి రూ.1800 చెల్లించి కొనుగోలు చేసి నాట్లు వేస్తున్నారు.

సాగర్ జలాశయంలో 300 టీఎంసీల నీరు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జున సాగర్ జలాశయంలో సోమవారం రాత్రి 8 గంటలకు 300.8385 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇది 586.10 అడుగులకు సమానం. శ్రీశైలం నుంచి 14,697 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రధాన జల విద్యుత్తు కేంద్రానికి నీటిని పూర్తిగా నిలిపివేశారు. కుడి కాలువకు 10,000, ఎడమ కాలువకు 4097, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 600 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని జలవనరుల శాఖ అధికారులు సూచిస్తున్నారు.

వ్యర్థాల గుట్టలు.. తరగక తిప్పలు

శివారు గ్రామాలు బాపట్ల పురపాలికలో విలీనంపై హైకోర్టు స్టే విధించడంతో కొండుభొట్లపాలెం గ్రామ పంచాయతీకి 2021 ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించలేదు. ప్రత్యేకాధికారి పాలన కారణంగా కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయి పంచాయతీ ఆర్థిక పరిస్థితి దిగజారింది. కేవలం ఆస్తి పన్ను ద్వారా అరకొరగా వస్తున్న ఆదాయంతోనే పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సరఫరా చేపడుతున్నారు. నిధుల కొరతతో చెత్త నుంచి సంపద సృష్టి జరగడం లేదు. వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించి గుట్టలుగా పోశారు. జిల్లా అధికారులు దృష్టి సారించి మండల పరిషత్తు నుంచి ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి, వ్యర్థాల నిర్వహణ సమర్థంగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కేబీపాలెం (బాపట్ల)

కేబీపాలెం డంపింగ్ యార్డు వద్ద ఇలా..

రైలు ప్రయాణంలో వైద్యం

139 టోల్‌ఫ్రీ నంబరును సంప్రదిస్తే చాలు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: రైలు ప్రయాణం చేస్తున్నప్పుడు ఉన్నట్లుండి అస్వస్థతకు గురైతే వైద్య సేవలు పొందొచ్చు. దీనిపై అవగాహన లేక చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణంలో ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తితే కుటుంబ సభ్యులు, తోటిప్రయాణికుల సహకారంతో ఆ బోగీ నుంచే ప్రాథమిక వైద్యం పొందడానికి అవకాశం ఉంది. ఇందుకు మీరు చేయాల్సిందల్లా ఒక్కటే. చేతిలో ఉన్న ఫోన్ నుంచి 139 టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారమిస్తే తక్షణమే వైద్య సేవలు పొందడానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ సమయానికి మీ వద్ద ఫోన్ లేకపోయినా బోగీలో ఉన్న టికెట్ కలెక్టర్, ఆర్పీఎఫ్, రైల్వే సిబ్బందికి తెలియజేసినా వెంటనే వారు రైల్వే ఆసుపత్రి సిబ్బందికి సమాచారం ఇవ్వడం ద్వారా వారు వచ్చి ముందుగా ప్రాథమిక వైద్య సేవలందిస్తారు. పరిస్థితి మరీ ఇబ్బందికరంగా ఉంటే అంబులెన్సులో పెద్ద ఆసుపత్రికి తరలిస్తారు.



జూన్ నెలాఖరుకు టిడ్కో ఇళ్లు అందిస్తాం : నారాయణ

అద్దంకి, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా గత తెదేపా ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను రానున్న జూన్ నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందించనున్నట్లు పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. అద్దంకిలో సోమవారం సాయంత్రం ఆయన పర్యటించారు. విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో పురపాలక కార్యాలయం వద్ద జరిగిన సభలో మాట్లాడారు. 2014-19 కాలంలో ఏడు లక్షల టిడ్కో ఇళ్లు నిర్మించగా, అనంతరం వచ్చిన పాలకులు ఒక్కటీ లబ్ధిదారులకు అందజేయలేదన్నారు. అద్దంకి పురపాలక సంఘానికి అమృత్ పథకం కింద రూ.110 కోట్లు రానున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్‌నగర్ వద్ద ఊరచెరువు అభివృద్ధికి రూ.6.23 కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అద్దంకి ప్రజల చిరకాల కోరికగా ఉన్న మినీ బైపాస్ నిర్మాణాన్ని రెండు విభాగాలుగా చేపడతామన్నారు. అనంతరం మినీ బైపాస్ నిర్మాణంలో భాగంగా 55 మంది నిర్వాసితులకు శింగరకొండ సమీపంలో రెండు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. పురపాలక కమిషనర్ డి.రవీంద్ర, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సంచాలకుడు చిన్ని శ్రీనివాసరావు, పురపాలక, విద్యుత్తు అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు అందిస్తున్న మంత్రులు గొట్టిపాటి, పొంగూరు

తప్పులు సరిచేసి సదరం పత్రం అందజేత

వేటపాలెం, న్యూస్‌టుడే: దివ్యాంగుడైన ఇరపని వెంకటేశ్వర్లుకు సచివాలయంలో ఇచ్చిన సదరం ధ్రువపత్రంలో సంతకం వద్ద రైట్ మార్కు బదులు క్వశ్చన్ మార్కు ఉండగా దాన్ని సరిచేశారు. ఎంపీడీవో రాజేష్‌బాబు సోమవారం బాధితుడికి కొత్త పత్రం అందజేశారు. 'సదరం పత్రాల్లో తప్పులు' శీర్షికన సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో స్పందించారు. సచివాలయ సిబ్బందిని పిలిపించి సరిచేయించారు. ఇటువంటి తప్పులు ఇంకా ఉంటే వెంటనే మార్పు చేసి అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు.

ఈనాడు కథనానికి స్పందన

లేఖ రాయండి.. బహుమతి గెలవండి

తపాలా శాఖ పోటీ

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: గతంలో ఒక ప్రాంతంలో నివసించేవారు మరో ప్రదేశంలోని వారికి ఏదైనా సమాచారం అందించాలంటే ఉత్తరాలే మార్గం. అప్పట్లో ఉత్తరాలతో కుటుంబ సంబంధాలు బాగుండేవి. నేడు సాంకేతికత, డిజిటలైజేషన్ కారణంగా లేఖలు రాయడమే మరిచిపోతున్నారు. గత సంస్కృతిని కొత్త తరాలకు తెలిసేలా, దస్తూరీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో నాలుగేళ్లుగా ఢాయి ఆఖర్ పేరిట లేఖల పోటీలు నిర్వహిస్తోంది. విజేతలకు నగదు బహుమతులు అందజేస్తోంది. ఈ ఏడాది లెటర్ టు మై రోల్ మోడల్ అనే థీమ్‌ను ప్రకటించింది.

నగదు బహుమతులు.. జాతీయ స్థాయిలో పోటీల్లో ఉత్తమ లేఖలకు ప్రథమ బహుమతి కింద రూ.50 వేలు, ద్వితీయ రూ.25 వేలు, తృతీయ రూ.10 వేలు ప్రకటించింది. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానానికి రూ.25 వేలు, ద్వితీయ రూ.10 వేలు, తృతీయ స్థానానికి రూ.5 వేలు నగదు అందించనున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి.. 'ఉత్తరం బాగా రాస్తే నగదు బహుమతి సొంతం చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని పాఠశాల, కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. ఉత్తరాలు రాసే అలవాటును ముందుకు తీసుకెళ్లడం అందరి బాధ్యత' అని రేపల్లె పోస్ట్‌మాస్టర్ సత్యనారాయణ అన్నారు.

నిబంధనలు ఇలా.. తెలుగు, ఆంగ్లం, హిందీలో ఉత్తరం రాయవచ్చు. ఎన్వలప్ విభాగంలో ఏ4 పేపరుపై 1000 పదాలు, ఇన్‌ల్యాండ్ లెటర్ విభాగంలో 500 పదాలు మించకుండా రాయాలి. ఏ వయసు వారైనా ఈ పోటీలో పాల్గొనవచ్చు. స్వదస్తూరితో రాయాలి. ఉత్తరంతో పాటు 2025 జనవరి నాటికి వయసు ఎంత అనే డిక్లరేషన్ జత చేయాలి. చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల వారు ఒంగోలు, రేపల్లె, బాపట్ల, వేమూరు ప్రాంతాల వారు సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు తెనాలి చిరునామాకు ఉత్తరాలు పంపాలి. ఆఖరు తేదీ డిసెంబరు 8.

నిల్వల భారం.. రాయల్టీ అదనం

గ్రానైట్ పరిశ్రమకు గడ్డుకాలం

మార్టూరు, న్యూస్‌టుడే

ఉపాధి అవకాశాలు కల్పిస్తూ.. ప్రభుత్వానికి విదేశీ మారక ద్రవ్యాన్ని అందిస్తున్న గ్రానైట్ పరిశ్రమ సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. నాణ్యమైన ముడిరాయి కొరత ఒకవైపు వేధిస్తుండగా రాయల్టీ వసూలు పెనుభారంగా మారిందని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు గ్రానైట్ పలకలు ఎగుమతులు తగ్గడంతో పరిశ్రమల్లో రూ.లక్షలు విలువ చేసే నిల్వలు పేరుకుపోయాయి. గతంలో పరిశ్రమల్లో లభించే డస్ట్‌ను వాహనాల్లో ఎవరికి వారు తరలించుకెళ్లేవారు. ప్రస్తుతం ఒక ట్రాక్టర్ డస్ట్ బయటకు రావాలన్నా ప్రభుత్వం నుంచి రాయల్టీ వసూలు హక్కు దక్కించుకున్న ఓ ప్రైవేటు సంస్థ నిర్ణయించిన ధర చెల్లించనిదే ముందుకు కదలని దుస్థితి నెలకొంది. గ్రావెల్, ఆలయాల నిర్మాణానికి తీసుకెళ్లే రాళ్లు, పలకలు, మెటల్, ఫెన్సింగ్ రాళ్లు, సైజు రాళ్లకు రాయల్టీ కట్టాల్సి రావడం భారంగా మారిందని పరిశ్రమల నిర్వాహకులు అంటున్నారు.

క్వారీలను వదిలేసి..

పలకలు ఉత్పత్తి చేసే తమ నుంచి రాయల్టీ ఎలా వసూలు చేస్తారని గ్రానైట్ పరిశ్రమల యజమానులు ప్రశ్నిస్తున్నారు. ముడిరాయిని తవ్వి తీసే క్వారీల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసుకుని రాయల్టీ వసూలు చేసుకోవాలని, తాము జీఎస్టీ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నారు. ఇటీవల మైనింగ్, విద్యుత్తు, సాంఘిక సంక్షేమ శాఖల మంత్రులు రవీంద్ర, రవికుమార్, శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, విజయ్‌కుమార్ భూగర్భ గనుల శాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు, చీమకుర్తి, యద్దనపూడి ప్రాంతాలకు చెందిన గ్రానైట్ పరిశ్రమల యజమానుల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు. ప్రైవేటు సంస్థ ద్వారా తమపై పడుతున్న భారాన్ని ఏకరవు పెట్టారు. స్పందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక కమిటీ ఏర్పాటుచేసి చర్యలు చేపడతామని తెలిపినా సమస్య కొనసాగుతూనే ఉంది.

రైతేరాజు

ఐదేళ్లు సంరక్షణ.. నిరంతర ఆదాయం
వరి కోతల్లో జాగ్రత్తలు అవసరం

6లో

స్మార్ట్ కార్డు తీసుకున్నారా?

30 వరకే అవకాశం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా స్మార్ట్ బియ్యం కార్డులను రెండు నెలల కిందట అందుబాటులోకి తెచ్చింది. పంపిణీ బాధ్యతను వార్డు, గ్రామ సచివాలయ సిబ్బందికి, చౌకధరల దుకాణాల డీలర్లకు అప్పగించారు. ఇప్పటికీ వేల కార్డులను లబ్ధిదారులు తీసుకోలేదు. జిల్లాలోనే చీరాలలో అత్యధికంగా 3685 కార్డులను లబ్ధిదారులు తీసుకోవాల్సి ఉంది. కార్డులు తీసుకోవాలంటే కుటుంబంలోని లబ్ధిదారుల్లో ఎవరో ఒకరు వచ్చి బయోమెట్రిక్ వేసి ఓటీపీ చెప్పాలి. దీనిపై బాపట్ల డీఎస్‌వో జమీర్‌బాషా మాట్లాడుతూ స్మార్ట్ బియ్యం కార్డు తీసుకోని వారి వివరాలు సేకరిస్తున్నామన్నారు. ఇప్పటికీ కార్డు తీసుకోనివారు ఈ నెల 30లోగా తీసుకెళ్లాలి. గడువులోగా తీసుకోని వారి కార్డులను తహసీల్దారు కార్యాలయాల్లో అందజేయాల్సి ఉంటుందన్నారు.

జిల్లాలో ఇలా..
మండలాలు: 25
స్మార్ట్ బియ్యం కార్డులు: 4,71,387
పంపిణీ చేసింది : 4,44.490
మిగిలినవి: 26,897

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న జీవీ ఆంజనేయులు తదితరులు

గుంటూరు జట్టు జయకేతనం

ముగిసిన అండర్-19 కబడ్డీ పోటీలు

వినుకొండ, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ 69వ అండర్-19 బాల, బాలికల కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన పోటీల్లో రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 36 జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో ఉమ్మడి గుంటూరు, కడప, నెల్లూరు.. బాలికల్లో అనంతపురం, నెల్లూరు, విశాఖపట్నం జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. వారికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ట్రోఫీలు అందజేశారు. జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, పోటీల రాష్ట్ర పరిశీలకురాలు అజీరాబేగం, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శులు సురేష్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం- కొల్లాం మధ్య ప్రత్యేక రైలు

విజయవాడ: అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విశాఖపట్నం-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు తెలిపారు. నంబరు 08539/08540 ప్రత్యేక రైలు ఈ నెల 18నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం, తిరుగు ప్రయాణంలో 19వ తేదీ నుంచి జనవరి 21 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందన్నారు. రాజమహేంద్రవరం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు తదితర స్టేషన్లలో ఆగుతుందన్నారు.

పారిశ్రామిక ప్రగతికి బ్రేకులు!

ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేసి ఆరు నెలలు

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో కనీసం ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. జిల్లాలో తొలి పారిశ్రామిక పార్కు బాపట్ల మండలం కొండుభొట్లపాలెంలో నిర్మించడానికి కలెక్టర్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి ఆరు నెలలు దాటుతున్నా ఇంత వరకు పనులు ప్రారంభం కాలేదు.

కేబీపాలెం (బాపట్ల), న్యూస్‌టుడే

జిల్లా పూర్తిగా వ్యవసాయాధారితం. చీరాలలో ఐటీసీ మినహా ఉపాధినిచ్చే పెద్ద పరిశ్రమ ఒక్కటీ లేదు. చందోలు సమీపంలోని ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్ చెప్పుకోదగ్గ పరిశ్రమ. తీర మండలాల్లోని ఎనిమిది రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లు స్థానికులకు కొంత మేర ఉపాధి కల్పిస్తున్నాయి. ఈ క్రమంలో జిల్లా యువత ఉపాధి అవకాశాల కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలన్న సీఎం చంద్రబాబు నిర్దేశిత లక్ష్యం మేరకు ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేస్తున్నారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆరు పారిశ్రామికపార్కుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో మొదటి పార్కు కొండుభొట్లపాలెంలో నెలకొల్పడానికి నాలుగున్నర ఎకరాలు కేటాయించారు. అందులో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.12 కోట్లు మంజూరు చేశారు. సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మూడంతస్తుల భవనంలో 80 గదులు, మరో 30 గోదాములు నిర్మించాలనుకున్నారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి గదులు, గోదాములు కేటాయించాలని ప్రణాళిక రూపొందించారు. పార్కు నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదు.

పార్కు నిర్మాణానికి గత మేలో వేసిన శిలాఫలకం

ఈ విషయమై కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ పరిశీలించి సత్వరమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానన్నారు.

K. C. REDDY INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Jangamguntlapalem Village, Medikonduru Mandal, Guntur District - 522 438.
(APPROVED BY PCI - NEW DELHI, AFFILIATED TO ACHARYA NAGARJUNA UNIVERISTY - GUNTUR)

INVITE APPLICATIONS FOR THE FOLLOWING POSITIONS

Teaching: Professors, Associate Professors and Assistant Professors Department (Pharmaceutical Quality Assurance, Pharmaceutics, Pharmacology, Pharm - D and Pharmacy Practices)

Non Teaching: Admin Officers, Librarian, Accountant, Computer Operator, PD, Lab Technicians, Lady Wardens

Interested candidates are requested to send their resume along with copies of Certificates and a passport size photo, Aadhar, PAN card to following mail id on or before 22-11-2025.

Email ID:kcrp.principal2007@gmail.com

Secretary and Correspondent

Selected Candidates will be informed

(c) eenadu

ఉపకేంద్రాలతో లో-వోల్టేజీ సమస్య దూరం

ఉపకేంద్రం శిలాఫలకం వద్ద మంత్రులు, అధికారులు

అద్దంకి, న్యూస్‌టుడే: విద్యుత్తు లో-వోల్టేజీ సమస్య లేకుండా చేయడమే ఉపకేంద్రాల లక్ష్యమని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని ద్వారకానగర్ వద్ద రూ.4.60 కోట్లతో నిర్మించిన 33/11 విద్యుత్తు ఉపకేంద్రాన్ని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానిక మహిళలతో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ అంతరాయం లేని నిరంతర, నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ట్రూడౌన్ ఛార్జీల పేరుతో బిల్లులు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్‌నగర్ వాసులు తమ గోడును మంత్రులకు వివరించారు. 50 ఏళ్ల నుంచి ఊరచెరువులో నివసిస్తున్నామని, ఇటీవల కాలంలో వైకాపా నేతలు తమను ఖాళీ చేయించాలని న్యాయస్థానాలను ఆశ్రయించి ఇబ్బంది కలిగిస్తున్నారని మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని తక్షణం పరిశీలనలోకి తీసుకోవాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ద్వారా చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడికి పురమాయించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీ పరిష్కారానికి కృషి: కలెక్టర్

అర్జీదారుల సమస్య వింటున్న కలెక్టర్ వినోద్‌కుమార్, జేసీ భావన

బాపట్ల: జిల్లాస్థాయి అధికారుల నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు అందరూ ఐడీ కార్డులు ధరించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. పీజీఆర్‌ఎస్‌లో సమస్యలపై ప్రజలు 180 అర్జీలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనిరోజుల్లో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు విజిటింగ్ అవర్ ఉంటుందన్నారు. ప్రజలు, అధికారులు వచ్చి తనను కలవచ్చన్నారు. ప్రతి కార్యాలయంలో ఇదే సమయంలో విజిటింగ్ అవర్ నిర్వహించి ప్రజల నుంచి అధికారులు అర్జీలు స్వీకరించాలన్నారు. జేసీ భావన, డీఆర్వో గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, పీడీలు వెంకటేశ్వరావు, విజయలక్ష్మి, రాధామాధవి, ఆర్డీవో గ్లోరియా, డీఎంహెచ్‌వో విజయమ్మ, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, బీసీ సంక్షేమ శాఖాధికారి శివలీల, పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

చట్టబద్ధంగా పిల్లల దత్తత ప్రక్రియ

బాపట్ల, న్యూస్‌టుడే: పిల్లల దత్తత ప్రక్రియ చట్టబద్ధంగా నిర్వహించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ వాత్సల్య పథకం కింద పిల్లల దత్తత ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. గతంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా జరిగేదని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడిచే కారా ఈ ప్రక్రియ నిర్వహిస్తోందన్నారు. చెత్త కుప్పల్లో, కుండీల్లో పడేసిన శిశువులకు శిశు గృహంలో ఆశ్రయం కల్పిస్తున్నట్లు తెలిపారు. వారిని దత్తత ఇవ్వటానికి కారా ద్వారా ప్రక్రియ చేపడతామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జేసీ భావన, డీఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, ఐసీడీఎస్ పీడీ రాధా మాధవి పాల్గొన్నారు.

ఆకలి తీరేలా భోజనం పెడుతున్నారా..

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరయ్యే ప్రజలకు రెడ్‌క్రాస్, కలెక్టరేట్ ద్వారా అందించే నిధులతో ఉచితంగా భోజనం అందిస్తూ ఆకలి తీరుస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా చేస్తున్న ఆహార పంపిణీని సోమవారం ఆయన పరిశీలించారు. భోజనం చేస్తున్న అర్జీదారులు ఏసుకుమారి, సంసోను, గంగాధర్‌లతో కలెక్టర్ మాట్లాడి కడుపు నిండా భోజనం పెడుతున్నారా.. అన్నం, కూరలు రుచిగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ నారాయణ భట్టు మాట్లాడుతూ ప్రతి సోమవారం 300 నుంచి 400 మందికి ఉచితంగా ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. అర్జీదారులకు కలెక్టర్ భోజనం వడ్డించారు.

భూసేకరణ వేగవంతానికి ఆదేశం

బాపట్ల: జాతీయ రహదారుల ప్రాజెక్టు పనులకు జిల్లాలో భూసేకరణ వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. జాతీయ రహదారుల పురోగతిపై కలెక్టరేట్లో సోమవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 544 జి, 167ఎ, 544 డి ప్రాజెక్టు పనులు పూర్తి చేయటానికి కావాల్సిన భూసేకరణలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి వారం ఎన్‌హెచ్‌ల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. బాపట్లలో రైల్వేట్రాక్ విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ విషయమై రెవెన్యూ, రైల్వే అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలన్నారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, తహసీల్దార్లు, ఎన్‌హెచ్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేస్తాం

అర్జీదారుల సమస్య తెలుసుకుంటున్న ఎస్పీ

బాపట్ల, న్యూస్‌టుడే: పీజీఆర్‌ఎస్‌కు వచ్చే బాధితులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తామని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో 63 అర్జీలు వచ్చాయి. అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని సంబంధిత పీఎస్‌ల సీఐలు, ఎస్సైలకు ఫోన్ చేసి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ అర్జీలు పునరావృతం కారాదన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థికపరమైన అంశాలపై ఎక్కువ అర్జీలు వచ్చాయి. డీఎస్పీ రామాంజనేయులు, ఎస్బీ-2 సీఐ రాంబాబు, మహిళా సెల్ ఎస్సై లక్ష్మీరాజ్యం పాల్గొన్నారు.

జనవరి 3న టైప్ రైటింగ్ పరీక్షలు

రేపల్లె అర్బన్: స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో జనవరి 31న టైప్ రైటింగ్ ఆంగ్లం, హిందీ, తెలుగు భాషల్లో లోయర్, హయ్యర్ గ్రేడ్ ఇంగ్లిష్ జూనియర్ గ్రేడ్ పరీక్షలు జరుగుతాయని ఏపీ టైప్ రైటింగ్, షార్ట్‌హ్యాండ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సీవీ మోహనరావు తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో రేపల్లె, తెనాలి, గుంటూరు, నరసరావుపేటలో పరీక్షలు నిర్వహిస్తారు. విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించి పరీక్షకు హాజరు కావాలని కోరారు.

వందేళ్ల నుంచి ఉంటున్నాం ఎక్కడికీ వెళ్లలేం

కలెక్టర్ కార్యాలయం వద్ద నోటీసులు చూపిస్తున్న ఎస్టీ వర్గీయులు

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: సూర్యలంక బీచ్ సమీపంలో వందేళ్ల నుంచి 20 కుటుంబాలు వారి పాకలు వేసుకొని జీవనం సాగించే వాళ్లను వెళ్లిపొమ్మంటే ఎక్కడికి వెళ్తామని ఎస్టీలు అన్నారు. సూర్యలంక అభివృద్ధి పనుల్లో భాగంగా తమ పాకలు తొలగించమని అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈనేపథ్యంలో సోమవారం కలెక్టర్ వినోద్‌కుమార్‌కు పీజీఆర్‌ఎస్‌లో వారు వినతి పత్రం అందించారు. ఎప్పటి నుంచో తమకు పక్కా గృహాలు నిర్మిస్తామని ప్రభుత్వాలు మోసం చేస్తూ వచ్చాయని అన్నారు. పాకలు నిర్మించుకున్న ప్రాంతంలో ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్ కార్యాలయం ముందు నినాదాలు చేశారు.

బ్యాంకు రుణాలు ఇప్పించండి

నినాదాలు చేస్తున్న జీవాల పెంపకందారులు

బాపట్లటౌన్: జిల్లా ఏర్పడినప్పటి నుంచి గొర్రెలు, మేకల పెంపకందారులకు బ్యాంకు రుణాలు ఇవ్వలేదని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. సోమవారం ఆయా మండలాల నుంచి వచ్చిన సంఘ నాయకులు కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఆంజనేయులు మాట్లాడుతూ రుణాలకు అన్ని బ్యాంకుల్లో అర్జీలు పెట్టుకుంటున్నా ఇవ్వడం లేదని తెలిపారు. తుపానుకు చాలా మూగజీవాలు చనిపోయినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. తమకు రుణాలు అందజేయాలని కలెక్టరేట్ వద్ద నినాదాలు చేశారు.

APSRTC SHORT TENDER NOTICE

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Renovation of Inspection pit at Bus Depot Nidadavolu, in East Godavari District. 2. Renovation of Inspection pit at Bus Depot Ramachandrapuram, in Dr. BRA Konaseema District. 3. Retrofitting of the Toilets in Bus Station at Tanuku, West Godavari District. 4. Raising of Damaged CC Pavement in turning near alighting point, in gate approach and at platforms in NBSC Bus Station, Guntur. 5. Construction of toilets ... 6. Providing Cement Concrete Pavement in front of platforms 16 to 19 and In gate at old bus station at Tenali Guntur District. 7. Providing Cement Concrete Pavement at North side of Bus Depot at Ponnuru, Guntur District. 8. Providing CC Pavement on west side of Bus station at Markapuram, Prakasam District. 9. Providing CC Pavement to the yard of Bus Station at Buchireddypalem, SPSR Nellore District. 10. Providing Cement Concrete Pavement to the Yard of Bus station at Podalakuru, SPSR Nellore District. 11. Re-Construction of Collapsible stage compound wall on west side near main Garage of Bus Depot-II at Chittoor, Chittoor District. 12. Construction of new Toilet Block and 100 users Septic Tank in Bus Depot-I at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For On line participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 02.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time: 08.12.2025, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM) APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 20/CCE/APSRTC/2025-26, Dt. 17.11.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

ఐదేళ్లు సంరక్షణ.. నిరంతర ఆదాయం

అన్నదాతకు సిరులు కురిపించే వక్క సాగు

మడకశిర, న్యూస్‌టుడే: వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. ఐదేళ్ల పాటు సంరక్షణ చేపడితే అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. చెట్లకు అవసరమైన మేరకు నీరు, పేడ, మట్టిని అందిస్తే చాలు. ఈ పంట సాగులో పెద్దగా ఖర్చు చేయాల్సిన పని లేదు. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం లభిస్తుంది.

నేల ఎంపిక.. సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 25 నుంచి 35 డిగ్రీల మధ్య వాతావరణం అనుకూలంగా ఉంటుంది. నీరు నిలవకుండా ఉండే భూములను ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు మంచి అవకాశం. సాలుకు సాలుకు మధ్య 9 అడుగులు, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగులు దూరం పాటించాలి. ఇలా ఒక ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటుకోవచ్చు. కొత్తగా నాటిన మొక్కలకు ఎండ నుంచి రక్షణ కోసం నీడ వచ్చే అరటి మొక్కలను నాటుకోవాలి. రెండేళ్ల వరకు నీడలోనే మొక్క పెరుగుతుంది. వక్క మొక్కలకు రసాయన ఎరువులు, పురుగుల మందుల అవసరం ఉండదు. సేంద్రియ ఎరువులు ఏడాదికి ఒకసారి మాత్రమే వేస్తారు. డ్రిప్ ద్వారా సరిపడా నీరు వదులుతారు. అనంతరం అయిదేళ్లకు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలో 6 వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా, ఒక్క అమరాపురం మండలంలోనే 3,100 ఎకరాల్లో సాగులో ఉంది. అలాగే అగళి, రొళ్ల, గుడిబండ మండలాల్లోనూ ఈ పంట అత్యధికంగా సాగు చేస్తున్నారు. అమరాపురం మండలంలో వక్క సాగు ద్వారా రైతులు ఏటా దాదాపు రూ.వంద కోట్ల వరకు ఆదాయం పొందుతుండడం గమనార్హం.

నారు పోసే విధానం

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి ఇచ్చే మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరు పోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి నింపిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందు సేద్యం ద్వారా నీరందించాలి. ఇలా అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. నాటిన అయిదేళ్ల అనంతరం ఒక చెట్టు నుంచి గరిష్ఠంగా 30 కేజీల వరకు పచ్చి కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, అయిదు రోజుల పాటు ఎండబెడితే 3 కిలోల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఇలా ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వక్క దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోను రూ.4 లక్షల నికర లాభం వస్తుంది. అదనపు ఆదాయం కోసం అంతర పంటలుగా తమలపాకు, మిరియాలు, పూలచెట్లు, చెక్క ఇతర సుగంధ ద్రవ్యాలను సాగు చేసుకోవచ్చు.

రైతేరాజు

మల్లెలో సస్య రక్షణ చర్యలు

అద్దంకి, న్యూస్‌టుడే: పూల రైతులు వర్షాకాలంలో మరిన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. పక్షం రోజుల క్రితం మొంథా తుపాను, ప్రస్తుతం మంచు కారణంగా పూలతోటలకు తెగుళ్లు సోకే అవకాశం ఉంటుంది. ప్రధానంగా మల్లెతోటల్లో పూత ఆగిపోతున్నందున ముదురు తోటలు(3 సంవత్సరాలు పైబడిన) మల్లె చెట్ల ఆకులు తుంచి వేయాలి. తిరిగి కొత్త కొమ్మలు, ఆకులు వచ్చే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో గొర్రెలు, మేకలు ఈ ఆకులు తినేవిధంగా చేస్తున్నారు. తిరిగి జనవరి నెలాఖరు నాటికి పూత వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలి. చలిని తట్టుకోవాలంటే బ్లైటాక్స్, కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును ఎకరానికి 500 గ్రాములు చల్లాలి. దీనివల్ల మొక్కల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఫంగస్ సోకకుండా ఉండేందుకు ఇలాంటి మందులు పిచికారీ చేసుకోవాలి.– **ఎస్.దీప్తి, ఉద్యాన శాఖాధికారిణి, అద్దంకి**

వరి కోతల్లో జాగ్రత్తలు అవసరం

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: గురజాల డివిజన్ ప్రాంతంలోని సాగర్ జలాల కింద రైతులు ఖరీఫ్ వరి సాగుచేశారు. పలు ప్రాంతాల్లో ముమ్మరంగా వరి కోతలు సాగుతున్నాయి. కోతలు, నూర్పిడి, నిల్వలో జాగ్రత్తలు పాటిస్తే మద్దతు ధర పొందొచ్చని పిడుగురాళ్ల ఏడీఏ బత్తుల శ్రీకృష్ణ దేవరాయలు సూచించారు. వరి గడ్డి రంగులోకి మారినప్పుడు కోత కోయాలి. కూలీలతో పంట మొదళ్ల వరకు తీయించడంతో పురుగులు, తెగుళ్ల ఉద్ధృతిని తగ్గించుకోవచ్చు. మరీ పచ్చి గింజ కోస్తే నూక ఎక్కువవుతుంది. నాణ్యత తగ్గుతుంది. ఆ తరువాత ధాన్యం నూర్పిడి జాగ్రత్తగా చేయాలి. కోసిన నాలుగు రోజులు తరువాత నూర్పిడి చేస్తే మంచిది. నూర్పిడికి ముందు యంత్రాలను బ్లోవర్, ఇతర పరికరాలతో శుభ్రం చేసుకుంటే మంచిది. నూర్పిడి వద్ద దుమ్ము, దూళి పోయేలా ఫ్యాన్లు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం. గోదాముల్లో ధాన్యం నిల్వ చేసేందుకు తెచ్చే పాత గోనె సంచులకు చిరుగులు లేకుండా చూడాలి. మలాథియాన్ 50 ఇ.సి.ని 2.0మి.లీ లీటరు నీటికి కలిపిన ద్రావణంలో 10 నిమిషాలు ముంచి ఆరబెట్టిన తరువాత మాత్రమే వాటిని ఉపయోగించాలి.

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

ప్రశ్న: పత్తిలో గులాబీ రంగు కాయతొలుచు పురుగు ఆశించి నష్ట పరుస్తోంది. నివారణ మార్గాలు ఏమిటి?: – **ప్రకాశరావు, బడేపురం గ్రామం, తాడికొండ మండలం.**

సమాధానం: పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు సమగ్ర సస్య రక్షణ పద్ధతులను పాటించాలి. పొలాలు, జిన్నింగ్ మిల్లుల దగ్గరలో ఉన్న గుడ్డి పత్తిని నాశనం చేయాలి. పత్తి కట్టెను ఇంటి దగ్గర కాని లేదా పొలంలో కాని ఉంచకూడదు. ముక్కలుగా కోసి ఎరువుగా మార్చాలి. ఎకరానికి 20 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకుని పొలంలోని మగ రెక్కల పురుగులన్నింటినీ నాశనం చేయాలి. వారానికొకసారి 10 శాతం గుడ్డిపాలు శాతం లేదా 10 శాతం గుడ్డి కాయ శాతం మించితే పురుగు మందులు పిచికారీ చేసుకోవాలి. వారానికొకసారి అక్కడక్కడ 10 కాయల్లో గుడ్డి కాయ శాతాన్ని గమనించిన వెంటనే (పంట 120 రోజుల వయసు లోపల) కోరాబాన్ 500 మి.లీ. లేదా క్యూరాక్రాన్ 400 మి.లీ. ఎకరానికి పిచికారీ చేసుకోవాలి. అదే పంట వయసు 120 రోజులు దాటితే సైపర్‌మెత్రిన్ 10 ఇ.సి 400 మి.లీ. లేదా 25 ఇ.సి 200 మి.లీ. లేదా కరాటే 200 మి.లీ. లేదా డెసిస్ 200 మి.లీ. ఎకరానికి పిచికారీ చేసుకోవాలి.

తొలి దశలో వాడొద్దు.. సింథటిక్ పైరిత్రాయిడ్స్ అనగా 10 ఇ.సి/ 25 ఇ.సి.లను పంట తొలిదశలో వాడితే తెల్లదోమ ఉద్ధృతి పెరుగుతుంది. అందువలన 120 రోజులు వయసు దాటిన తరువాతే వినియోగిచాలి. – **గుంటూరు, న్యూస్‌టుడే**

ప్రసన్నాంజనేయుడికి వెండి కిరీటం బహూకరణ

కిరీటం అందిస్తున్న మోహన్‌రావు దంపతులు

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామికి ఒంగోలు నివాసి మేడికొండ మోహన్‌రావు-రమాదేవి దంపతులు వెండి కిరీటం అందజేశారు. కిరీటం విలువ రూ.1.52 లక్షల వరకు ఉంటుందని దాత వెల్లడించారు. ఆ మేరకు కిరీటం కొనుగోలు రసీదుతో సహా పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకరరావుకు అందించారు. అనంతరం దాత దంపతులు, కుటుంబ సభ్యులకు ఆలయంలో ప్రత్యేక దర్శనం, వేదాశీర్వచనం అందించారు. స్వామి వారి శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. పాలక మండలి సభ్యులు బత్తుల చంద్రశేఖర్, అర్చకులు సుదర్శనం సీతా రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న హరిబాబు

పొన్నపల్లి (చెరుకుపల్లి (గ్రామీణ)): ధాన్యం కొనుగోలు సమయంలో నిబంధనలు పాటించాలని జీడీఏఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అన్నారు. సోమవారం మండలంలోని పొన్నపల్లి మార్కెట్ యార్డు వద్ద ఖరీఫ్ సీజన్ 2025-26కి ధాన్యం కొనుగోలుకు సంబంధించి రేపల్లె, వేమవరం యార్డుల సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. తీరంలో వరి కోతలు మొదలయ్యాయన్నారు. ధాన్యంలో తేమశాతం పరిశీలించాలని, కొనుగోలు సమయంలో రైతుల పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ హరిగోపాల్, నేతలు మత్తి భాస్కరరావు, ఉషారాజేష్, శ్రీమన్నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

అపజయాలు ఎదురైతే కుంగిపోరాదు

మాట్లాడుతున్న ఐఎఫ్ఎస్ అధికారి రాజశేఖర్

బాపట్ల: జీవితంలో అపజయాలు ఎదురైనా విద్యార్థులు కుంగిపోకుండా ఆత్మవిశ్వాసంతో ఉండి పట్టుదలతో కృషి చేస్తే విజేతలుగా నిలుస్తారని ఐఎఫ్ఎస్ అధికారి రాజశేఖర్ అన్నారు. ఏజీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ నిర్వహిస్తున్న దీక్షారంభ్ కార్యక్రమంలో ఆయన సోమవారం మాట్లాడారు. పుస్తక పఠనం ధ్యానశక్తిని పెంచి ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. మొబైల్‌ఫోన్లు అతిగా వినియోగిస్తూ సమయాన్ని దుర్వినియోగం చేయరాదన్నారు. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధనకు కష్టపడి ప్రణాళికాబద్ధంగా శ్రమించాలన్నారు. క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని చెప్పారు. ఏడీ ప్రసూనరాణి, ఆచార్యులు మధుమతి, లాల్ అహమ్మద్, శ్రీరేఖ, సంధ్య, చంద్రశేఖర్, సీతా రాంబాబు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి / వంట బేబికేర్‌కు పర్కర్లను భారతదేశంఅంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233

REAL ESTATE

GENERAL

గుంటూరు-సత్తెనపల్లి హైవే, కొత్త 4 లైన్ల ORR ఆనుకొని, నలంద కాలేజి ఎదురు, గేటెడ్ కమ్యూనిటీలో ఇళ్ళ ప్లాట్లు కలవు. 96447 77888, 7036722521.

PLOT FOR SALE

GENERAL

కొలనుకొండ, జయభేరి క్యాపిటల్ సమీపంలో 400 గజాలలో గల 10000+ S.ft. విల్లా అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. Ph: 99662 28370.

PROPERTY FOR SALE

GENERAL

CRDA approved East gated plot sale Vertex Capital namburu, Amaravati 29000/- yard 8978282072 Watsup owner.

JOBS

Wanted Export Company Staff 1. Accountant, 2. Supervisor (10th Pass), 3. Security Guard. Contact: 73864 82800, 99082 14472.

గుంటూరు, నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు Sanskrit (PGT/TGT) టీచర్స్ కావలెను. అనుభవమునుబట్టి మంచి జీతం ఇవ్వబడును. 99085 20110.

మహానాడు మీడియా, గుంటూరు నందు పనిచేయుటకు 'వీడియో ఎడిటింగ్' లో అనుభవం ఉన్నవారు కావలెను. సంప్రదించండి. Ph: 73372 22004.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో మార్కెటింగ్ ఎంప్లాయీస్ కావలెను. జీతం: 10,000 నుండి 15000 + ఇన్‌సెంటివ్స్. ✆: 83282 68208, 70138 73164.

గుంటూరు నారాకోడూరు ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స 8 గ. పది వేలు సె. సూపర్‌వైజర్స్ 8 గ. 13 వేలు, ప్రముఖ బట్టలషాపులో సెక్యూరిటీగా 12 గ. 12 వేలు వయస్సు 50 Y. లోపు, 10th. ✆: 8520977729, 8520977759.

గుంటూరులోని ప్రముఖ లిఫ్ట్ కంపెనీ నందు పనిచేయుటకు M(21) ఎంప్లాయిస్ కావలెను. ✆: 99083 10004.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

గుంటూరు జిల్లాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. వయసు 50 సం॥లోపు. ఆకర్షణీయమైన జీతము. 90100 42973, 82478 14976.

FACULTY/ TEACHERS

అనంతపురం టౌన్ రఘుసైనిక్ స్కూల్ నందు High School English & Spoken English అనుభవం కల్గిన టీచర్స్ కావలెను. ✆7981045257

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

రాష్ట్రగతిని మార్చిన విశాఖ సదస్సు

బాపట్ల, న్యూస్‌టుడే: విశాఖలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా ఏపీకి రూ.13.25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించి సీఎం చంద్రబాబు రాష్ట్రగతిని మార్చారని తెదేపా జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖరబాబు అన్నారు. బాపట్లలోని తన కార్యాలయంలో ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు దార్శనికత, మంత్రి లోకేష్ కృషితో దేశ, విదేశాల నుంచి పెద్దసంఖ్యలో కంపెనీలు వచ్చాయన్నారు. రానున్న రెండేళ్లలో పరిశ్రమల స్థాపన ద్వారా 16.13 లక్షల ఉద్యోగాలు సాధించనున్నట్లు తెలిపారు. ఏపీ పారిశ్రామిక ప్రగతికి గొప్ప ముందడుగు పడిందన్నారు.

బ్యాంకు అలారం మోగడంతో అప్రమత్తం

అద్దంకి, న్యూస్‌టుడే : వాణిజ్య బ్యాంకు అలారం అర్ధరాత్రి మోగడంతో సిబ్బంది, పోలీసులు అప్రమత్తమయ్యారు. మేనేజరుకు సమాచారం ఇచ్చారు. అనంతరం లోపలకు వెళ్లి పరిశీలించగా ఎలాంటి సమస్య లేదని తెలడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన సోమవారం వేకువజామున అద్దంకిలో చోటు చేసుకుంది. పోలీసులు మాత్రం ఎవరైనా దొంగతనానికి ప్రయత్నించి ఉంటారా అనే కోణంలో పరిశీలించారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

ముఖమండపానికి రూ.3 లక్షల విరాళం

అనమనమూరు (మేదరమెట్ల): కొరిశపాడు మండలం అనమనమూరులో అంకమ్మతల్లి దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న ముఖమండపానికి మేదరమెట్ల గ్రామానికి చెందిన తిరుమలశెట్టి హరిబాబు దంపతులు రూ.3 లక్షలను సోమవారం అందించారు. ఈ విరాళాన్ని ఆలయ పరిరక్షణ కమిటీ ఛైర్మన్ జంపు హరిబాబుకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దాడులకు చోటు లేదు

బాపట్ల ప్రజాస్వామ్యంలో దాడులకు చోటు లేదని వైకాపా జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున అన్నారు. హిందూపురంలో వైకాపా కార్యాలయంపై దాడి చేయటాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. వైకాపా కార్యాలయం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయాల్లో దాడుల సంస్కృతి మంచిది కాదన్నారు.

పురుగుమందు తాగిన విద్యార్థి మృతి

అద్దంకి, న్యూస్‌టుడే: శీతల పానీయంలో పురుగు మందు కలుపుకొని తాగిన విద్యార్థి శేషాద్రి(21) చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఏఎస్సై డి.సైదయ్య అందించిన సమాచారం మేరకు.. పట్టణంలోని గాజులపాలేనికి చెందిన శేషాద్రి పల్నాడు జిల్లా నరసరావుపేటలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఇతడి తల్లిదండ్రులు కొంతకాలంగా వేరుగా ఉంటున్నారు. అమ్మమ్మ వద్ద పెరుగుతున్న శేషాద్రి ఈనెల 11న దీనికి ఒడిగట్టాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించాడు. ఆ మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై వెల్లడించారు.

నల్లబర్లీ అదనపు నిల్వలు కొనుగోలు చేయాలి

రాజశేఖర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు సాంబశివరావు, నరసింహారెడ్డి

మార్టూరు: నల్లబర్లీ సాగు చేసిన రైతుల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టేలా చొరవ చూపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు. ఇటీవల కొనుగోలు కేంద్రాల ద్వారా నియోజకవర్గంలో సేకరించిన బర్లీ పొగాకు బకాయిలు, గోదాం అద్దెలు, ఉద్యోగుల జీతాలు చెల్లించేలా చొరవ చూపాలన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయ కార్యాలయంలో వ్యవసాయ ప్రధాన కార్యదర్శిని ఏలూరి కలిసి వివిధ సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి చేసినట్లు ఏలూరి క్యాంపు కార్యాలయ వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఏలూరి వెంట కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఉన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 113, రిటైల్ ధర - 140, చికెన్ విత్‌స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 640 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

ఆధార్ శిబిరాలు ప్రారంభం

ఆధార్ నవీకరించుకుంటున్న విద్యార్థి

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరు మండలంలో ఆధార్ క్యాంపులను సోమవారం ప్రారంభించారు. విద్యార్థులు తమ ప్రదేశాలలోనే హాజరై ఆధార్ కార్డులను నవీకరించుకున్నారు. అమృతలూరు, కూచిపూడి, మోపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఈనెల 26 వరకు ఆధార్ శిబిరాలు అందుబాటులో ఉంటాయని ఎంఈవో శేషుబాబు తెలిపారు.

తల్లిదండ్రుల యోగక్షేమాల బాధ్యత బిడ్డలదే


మాట్లాడుతున్న లీలాకృష్ణ

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: వృద్ధులైన తల్లిదండ్రుల యోగక్షేమాల బాధ్యత బిడ్డలదేనని న్యాయవాది బి.లీలాకృష్ణ అన్నారు. ఈస్ట్ బాపట్ల పంచాయతీలోని హైదరపేటలో సోమవారం న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే వారిని చట్టం శిక్షిస్తుందన్నారు. న్యాయవాది రవిబాబు, కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ వాణి సమన్విత, శామ్యూల్ జాన్సన్ తదితరులున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు : 91107 83738

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ? రేపల్లె మండలం పెనుమూడి వంతెన వద్ద మూడు చేతిపంపులు పనిచేయడం లేదు. తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం. -కృష్ణమూర్తి, స్థానికుడు ✔ చేతిపంపులను బాగు చేయించేందుకు కృషి చేస్తాం. -అధికారి, పంచాయతీ కార్యదర్శి, పెనుమూడి

బాపట్ల, న్యూస్‌టుడే: ? శృంగారపురం నగరానికి వీధిలో ట్రాన్స్‌ఫార్మర్ ఎదురు వీధి దీపం వెలగడం లేదు. -వెంకటేశ్వరరావు, కాలనీవాసి ✔ వెలగని దీపం స్థానంలో కొత్త దాన్ని అమర్చి సమస్య పరిష్కరిస్తాం. -కృష్ణారెడ్డి, పురపాలక డీఈ

40 వీధి దీపాలు ఏర్పాటు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె అంకమ్మచెట్టు నుంచి రైలుపేట వరకు ప్రధాన రహదారి మధ్య ఏర్పాటు చేసిన ఎల్ఈడీ, ఐమాక్స్ దీపాలు పలుచోట్ల వెలగడం లేదు. సమస్యను మేమున్నాం..మీకుతోడుగా శీర్షికన ఈనెల 15న ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన మున్సిపల్ ఏఈ శామ్యూల్ సోమవారం కార్మికులను పంపి 40 చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయించారు.

నీరు వీడదు.. సమస్య తొలగదు

న్యూస్‌టుడే, భట్టిప్రోలు, కొల్లూరు

కృష్ణానదికి వరదలు వచ్చినప్పుడల్లా లంక గ్రామాల్లోని పల్లపు ప్రాంత వాసులకు కష్టాలు తప్పడం లేదు. వరదనీరు తగ్గుముఖం పట్టినా నెలల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. దీంతో నీరు నిలిచిపోయి మురుగుగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. దోమల సమస్యతో స్థానికులు అల్లాడుతున్నారు. ముఖ్యంగా భట్టిప్రోలు మండలంలో వెల్లటూరు, చింతమోటు, కొల్లూరు మండల పరిధిలో తురకపాలెం, కిష్కిందపాలెం, తిప్పలకట్ట, మరికొన్ని గ్రామాల్లోని పల్లపు ప్రాంతాల్లో నేటికీ నీరు నిలిచిపోయి ఉంది. వరదలు వచ్చినప్పుడు ఉన్నతాధికారులు పర్యటించి నీరు నిల్వ ఉండకుండా చూసి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. అయితే కిందిస్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ ప్రాంతవాసులు అనారోగ్యం బారిన పడుతున్నామని వాపోతున్నారు. లంక గ్రామాలకు కనీస మురుగు కాలువల సౌకర్యం లేకపోవడంతో సమస్య ఉంటోంది.

చింతమోటు గొడపాలెం వద్ద ఇళ్ల మధ్య నీరు ఇలా..

నీరు బయటకు పోయేలా చేయండి

వరదలు, అధిక వర్షాలు కురిసినప్పుడల్లా లంక గ్రామాల్లోని పల్లపు ప్రాంతాలు నీటిలో నిండుతున్నాయి. అధికారులు వాటిని పరిశీలించి వెళ్లడమే తప్ప శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోలేదు. దోమల ప్రభావంతో సమీప గృహాల్లో కొంతమంది జ్వరాలతో బాధపడుతున్న పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం నీరు బయటకు పంపాలంటే అధికారులు ఆయిల్ ఇంజిన్లను ఏర్పాటు చేసి పంపించాలి. ఉన్నతాధికారులు స్పందించి నిల్వ నీటిని బయటకు పంపేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఈవోపీఆర్డీ విజయకుమార్ మాట్లాడుతూ పంచాయతీ అధికారులతో మాట్లాడి నీటిని బయటకు పంపేలా మోటార్లను వినియోగిస్తున్నామన్నారు. నీరు నిలిచిన ప్రాంతంలో బ్లీచింగ్ చల్లించి పారిశుద్ధ్యం మెరుగుపరుస్తామని వివరించారు.

అందని శుద్ధజలం

మరమ్మతులు కొరవడిన ప్లాంటు

న్యూస్‌టుడే, చావలి (వేమూరు)

పోయేది ప్రజల సొమ్మేగా అనుకున్నారో ఏమో రూ.లక్షలు ఖర్చుచేసి నిర్మించిన శుద్ధజలం ప్లాంటును పాడుబెట్టారు. చావలి పెద్ద పంచాయతీ పరిధిలో 8వేల జనాభా ఉంది. ప్రజలకు శుద్ధి చేసిన నీరు అందడం లేదు. గతంలో దాతలు రూ.లక్షలు విలువ చేసే స్థలాన్ని పంచాయతీకి ఇచ్చారు. దీంతో అక్కడ రూ.2.70 లక్షలతో 2011లో ప్రజాప్రతినిధులు నాందీ ఫౌండేషన్ సహకారంతో శుద్ధజల ప్లాంటు ప్రారంభించారు. ఇంతవరకు బాగానే ఉంది. ప్లాంటు ప్రారంభించిన నాలుగు ఏళ్లకే మరమ్మతులకు గురైంది. దాన్ని బాగు చేయించాల్సిన పంచాయతీ అధికారులు గాలికి వదిలేశారు. దీంతో ప్లాంటు మూతపడింది. ప్రస్తుతం భవనంపైకి పిచ్చిమొక్కలు ఎగబాకాయి. కుళాయిలు సైతం విరిగిపోయాయి.

శుద్ధ జలం ప్లాంటు ఇలా..

విరిగిపోయిన కుళాయి

పట్టించుకోని అధికారులు

స్థానికంగా ఉన్న శుద్ధజలం ప్లాంటు దెబ్బతిని దశాబ్దం దాటింది. ఇటు పంచాయతీ అధికారులు గాని, అటు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గాని పట్టించుకోలేదు. దీంతో గ్రామస్థులు తాగునీటి కోసం ఊరు చివర్లో ఉన్న చేతిపంపులు లేదా ప్రైవేటు శుద్ధ జలం ప్లాంట్లపై ఆధారపడాల్సి వస్తోంది. ప్లాంటుకు మరమ్మతులు చేస్తే ప్రజలకు తాగునీటి వెతలు తీరుతాయి. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నిర్మలను వివరణ కోరగా పంచాయతీ అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయిస్తామని సమాధానం ఇచ్చారు.

రేపల్లె వాసికి సేవా రత్న పురస్కారం

పురస్కారం అందుకుంటున్న జగన్‌మోహన్‌రావు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లెకు చెందిన కొక్కిలిగడ్డ జగన్‌మోహన్‌రావు సేవా రత్న పురస్కారం అందుకుకోవడంతోపాటు ఆస్పా జాతీయ ఉపాధ్యక్షులుగా ఎంపికయ్యారు. ఆస్పా భారత్ ఆక్యుపంచర్ దినోత్సవం పురస్కరించుకుని దేశవ్యాప్తంగా విశిష్ట సేవలందించిన 42 మందికి ఈనెల 16న విజయవాడలో సేవా రత్న, వైద్య రత్న అవార్డులు అందించారు. 30 ఏళ్లుగా తైక్వాండో, యోగా సేవలు అందించినందుకు ఆస్పా వ్యవస్థాపక జాతీయ ప్రధాన కార్యదర్శి మాకాల సత్యనారాయణ, అధ్యక్షులు ఎన్ రవి చేతుల మీదుగా పురస్కారం పొందారు.

చెరుకుపల్లిలో విద్యుత్తు అదాలత్ రేపు

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19న మండల కేంద్రం చెరుకుపల్లి శివాలయం వద్ద శాస్త్రి కల్యాణ మండపంలో అదాలత్, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ డీఈ సురేష్‌బాబు తెలిపారు. కార్యక్రమానికి సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ ఎన్.విక్టర్ ఇమ్మానియేల్, ఎస్ఈ ఆంజనేయులు, ఈఈ భాస్కర్‌రావు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందన్నారు.

కార్తికం.. భక్తజన కోలాహలం

అమృతలూరులో రామలింగేశ్వరస్వామి

నడింపల్లిలో శిఖరేశ్వరస్వామి

గుళ్లపల్లి ఆనందీశ్వరస్వామి

నగరం: డాలర్లతో అలంకరణలో ..

అమృతలూరు, నడింపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), నగరం, న్యూస్‌టుడే: కార్తికమాసం చివరి సోమవారం పురస్కరించుకుని అమృతలూరు మండలంలోని గోవాడ, అమృతలూరు, మూల్పూరు తదితర శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచి ఆలయంలో దీపాలు వెలిగించి స్వామిని, అమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. చెరుకుపల్లి మండల వ్యాప్తంగా శివాలయల్లో భక్తులు పూజలు చేశారు. నగరం, ఉల్లిపాలెం, ధూళిపూడి, ఈదుపల్లి, పూడివాడ శివాలయాలు మహిళా భక్తులతో కిక్కిరిసాయి. మహిళలు వేకువ నుంచే కార్తిక దీపాలు వెలిగించారు. ఉల్లిపాలెంలోని శ్రీ భ్రమరాంబ చెన్నమల్లేశ్వరులను డాలర్లతో అలంకరించారు.

సామూహిక వ్రత పూజలు

వెల్లటూరు(భట్టిప్రోలు), న్యూస్‌టుడే: కార్తిక మాసం పురస్కరించుకొని మండలంలోని వెల్లటూరు శ్రీకట్లమ్మతల్లి దేవస్థానంలో సోమవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రత పూజలు జరిగాయి. తొలుత కట్లమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. అనంతరం 500 మంది భక్తులకు సమారాధన నిర్వహించారు.

వెల్లటూరులో పూజలో పాల్గొన్న భక్తులు

దత్తత తీసుకున్న గిరిజన కుటుంబాలను ఆదుకోండి

ఆరుంబాక (చెరుకుపల్లి గ్రామీణ): పీ-4 కార్యక్రమంలో భాగంగా పూర్వ కలెక్టర్ వెంకటమురళి దత్తత తీసుకున్న గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని గిరిజన యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చౌటూరి రమేష్ కలెక్టర్‌ను కోరారు. సోమవారం బాపట్లలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఆయన అర్జీని అందించారు. చెరుకుపల్లి మండలంలోని పది గిరిజన కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు గత కలెక్టర్ ఒక్కో కుటుంబానికి రూ.65 వేలు అందిస్తామని, బ్యాంకు రుణాల ద్వారా ఆటోలను అందిస్తామని భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. సమస్యపై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపినట్లు రమేష్ వివరించారు.

కలెక్టర్ వినోద్‌కుమార్‌కు అర్జీ అందిస్తున్న రమేష్

ధాన్యం కొనుగోలుపై అవగాహన

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : మండల పరిషత్తు కార్యాలయంలో వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దారు శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. వ్యవసాయశాఖ అధికారి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పంటకోతకు వచ్చిన రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి తేమశాతం ఆధారంగా కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చేలా చూడాలని వివరించారు. మండలంలో అయిదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆయా గ్రామాల్లో రైతులు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చేలా చూడాలన్నారు. రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మురుగు తిష్ఠ

జంపనిలో రోడ్డుపై నిలిచిన మురుగు

జంపని(వేమూరు), న్యూస్‌టుడే: జంపని కొత్తకాలనీలోని మురుగు కాల్వల్లో పూడిక సరిగా తీయకపోవడంతో రోడ్లపై మురుగు తిష్ఠ వేస్తోంది. నిలిచిన నీరు పచ్చగా మారి దోమలు పెరుగుతున్నాయి. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో రవికుమార్‌ను వివరణ కోరగా సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.

సైకిల్‌పై వెళ్లి చదువుతా.. సర్కారు కొలువు సాధిస్తా

కర్లపాలెం మండలం పేరలి పంచాయతీకి చెందిన కాగిత లాస్య రెండో తరగతి చదువుతోంది. తన ఊరు మేకలవారిపాలెం నుంచి ఇస్లాంపేటలోని ప్రాథమిక పాఠశాలకు సైకిల్‌పై రోజూ కిలోమీటరున్నర దూరం తొక్కుకుంటూ వెళ్లి వస్తోంది. తన తండ్రి చంటి సైకిల్ కొనివ్వడంతో నేర్చుకుని రోజూ పాఠశాలకు వెళుతున్నట్లు చిన్నారి చెప్పింది. **-న్యూస్‌టుడే, బాపట్ల టౌన్**

సైకిల్‌పై బడికి వెళ్తున్న చిన్నారి

ప్రైవేటు వాహనాల అడ్డాగా ఆర్టీసీ బస్టాండ్

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం ప్రైవేటు వాహనాలకు అడ్డాగా మారింది. ఓవైపు ఇతర వాహనాలను బస్టాండ్ ఆవరణ లోపలకు తీసుకురావద్దంటూ ప్రచారం చేస్తున్నా నియంత్రించే వారు లేకుండా పోయారు. ఫలితంగా ద్విచక్ర వాహనాలు, కార్లు, ట్రాక్టర్లకు ఇది చిరునామాగా మారింది. రెండు నెలల క్రితం ఆర్టీసీ ఎం.డి. పర్యటనను పురస్కరించుకొని ప్రైవేటు వాహనాలు బస్టాండ్ ఆవరణలో ఉంచకుండా చేశారు. ఆ కార్యక్రమం పూర్తయిన తరువాత వీటిని పట్టించుకునే వారు లేకుండా పోయారు.

బస్టాండ్ లోపల నిలిపిన ట్రాక్టర్ తదితరాలు

సైబర్ నేరాలపై కళాజాతా

మక్కెనవారిపాలెం (సంతమాగులూరు), న్యూస్‌టుడే: మక్కెనవారిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం సైబర్ నేరాలపై కళాజాతా బృందం ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. బ్యాంకు ఖాతాలు, డిపాజిట్లు, యాప్స్ ద్వారా జరుగుతున్న సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. వీడీసీసీ బ్యాంకు సంతమాగులూరు శాఖ, కొమ్మాలపాడు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఇది ఏర్పాటు చేశారు. బ్రాంచి మేనేజర్ ఉమా, సూపర్‌వైజర్ ఏడుకొండలు నాయక్, పీఏసీఎస్ అధ్యక్షుడు నరసింహారావు, సీఈవో సునీల్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు కె.ఖాశీంసైదులు,ఓ.శివకోటి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలందిస్తాం

సహకార జెండా ఆవిష్కరిస్తున్న తూర్పు బాపట్ల పీఏసీఎస్ ఛైర్మన్ హరిశ్చంద్రప్రసాద్

బాపట్ల: రైతులకు మెరుగైన సేవలందించటమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తూర్పు బాపట్ల పీఏసీఎస్ ఛైర్మన్ తాతా హరిశ్చంద్రప్రసాద్ అన్నారు. సహకార వారోత్సవాల సందర్భంగా తూర్పు బాపట్ల పీఏసీఎస్ వద్ద ఆయన సోమవారం జెండా ఆవిష్కరించారు. ఛైర్మన్ మాట్లాడుతూ రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు అందజేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా చేపడతామని పేర్కొన్నారు. సీఈవో కరి చంద్రమౌళి, సభ్యులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని నక్కబొక్కలపాడులో శిర్డీ సాయినాథుని ఆలయ 19వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అన్నసంతర్పణకు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ మండల అధ్యక్షుడు ధూళిపాళ్ల హనుమంతరావు, నీటి సంఘం అధ్యక్షుడు దరిశి రామస్వామి ఉన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

వేమూరు, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వేమూరు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలోని బాలబాలికలకు పరుగు పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా నైపుణ్యం ప్రదర్శించిన వారికి బహుమతులు అందజేస్తామని గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

కూచిపూడి, ఇంటూరు, (అమృతలూరు), న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కూచిపూడి, ఇంటూరు జిల్లా శాఖా గ్రంథాలయాల్లో విద్యార్థులకు సోమవారం పోటీలు నిర్వహించారు. ఇంటూరులో ‘వాతావరణ కాలుష్యం-నివారణ చర్యలు’, కూచిపూడిలో ‘సమాజంలో డిజిటల్ గ్రంథాలయాల పాత్ర’ అంశాలపై పోటీలు జరిపారు. గ్రంథాలయాధికారులు రాఘవేంద్రరావు, సుధీర్ పర్యవేక్షించారు. విజేతలకు ఈనెల 20న బహుమతులు అందిస్తామని తెలిపారు.

తెలుగు పద్యాలపై ..

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మాటూరు రామారావు గ్రంథాలయ శాఖలో సోమవారం తెలుగు పద్యాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు భాష గొప్పదనం విద్యార్థులకు తెలియచేసేందుకు పోటీలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారి కలపాల సుభాష్‌చంద్రబోస్, పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు.

అమృతలూరు: వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పరుగు పోటీలో వేమూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు

తుపాను సాయం అందించలేదని ధర్నా

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని డీఎంపల్లికి చెందిన ఎలీషా అనే వ్యక్తి తనకు తుపాను ఆర్థిక సాయం అందలేదని సోమవారం బాపట్ల-చీరాల రహదారిపై ఆందోళన చేశాడు. రోడ్డుపై రాళ్లు, కర్రలు ఉంచి వాహనాలు వెళ్లకుండ ఆపడంతోపాటు అప్పుడే షోరూం నుంచి కొనుగోలు చేసి తీసుకొస్తున్న కారు అద్దం పగలగొట్టాడు. ఆఖరకు ట్రాఫిక్ సిబ్బంది వచ్చి ఎలీషాను స్టేషన్‌కు తరలించటంతో వాహనాలు కదిలాయి.

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: మండలంలోని వెదుళ్లపల్లి పంచాయతీలో కొల్లా వెంకయ్య కాలనీలో తుపాను బాధితులకు సాయం అందించలేదని కాలనీ వాసులు కలెక్టర్ వినోద్‌కుమార్‌కు పీజీఆర్ఎస్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. బదిరుల పాఠశాలలో వంద మందికి పైగా ఉంటే 90 మందికి ఆర్థిక సాయం అందించలేదని తెలిపారు. అందులో 40 మందికి బియ్యం, నూనె, పప్పు వంటి సరకులు ఇవ్వలేదన్నారు.

రహదారిపై కూర్చున్న ఎలీషా

బాపట్ల-చీరాల రహదారిలో నిలిచిన వాహనాలు

వెల్లటూరులో గీతా జయంతి

వెల్లటూరు(భట్టిప్రోలు), న్యూస్‌టుడే: మండలంలోని వెల్లటూరు గీతా మందిరంలో కార్తికమాసం పురస్కరించుకొని సోమవారం గీతాజయంతి నిర్వహించారు. శ్రీకృష్ణుని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అష్టోత్తర నామ పూజలను గురూజీ పండిత్ పందిరం శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో కర్పూర యజ్ఞం చేయించారు. మహిళల భజన, కోలాటం, చిన్నారుల నృత్యప్రదర్శన జరిగింది.

మలుపులో లారీ బోల్తా

గూడవల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: గూడవల్లి వద్ద జాతీయ రహదారి బైపాస్ మలుపులో రొయ్యల లారీ బోల్తాపడింది. స్థానికుల కథనం ప్రకారం.. సోమవారం ఉదయం భీమవరం నుంచి చీరాల వైపు రొయ్యల లోడుతో వెళుతున్న లారీ కనగాల బైపాస్‌లో వచ్చి గూడవల్లి వద్ద మలుపు తిరగాల్సి ఉంది. చోదకుడు మలుపును గుర్తించలేక దగ్గరకు వచ్చాక బ్రేక్ వేయడంతో లారీ ఎదురుగా ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టి బోల్తాపడింది. సమీపంలోని భవనంలో ఉన్న వారికి ప్రాణహాని తప్పింది. ఘటనలో చోదకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అధికారులు, పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని బోల్తాపడిన లారీని అక్కడి నుంచి తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. వివరాలను నమోదు చేసుకున్నారు.

బాలిక బలవన్మరణం

బాపట్ల, న్యూస్‌టుడే: తల్లి మందలించిందని పట్టణంలోని అరవ కాలనీకి చెందిన బాలిక(15) సోమవారం ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణం చెందింది. ఎనిమిదో తరగతి వరకు చదివిన బాలిక విద్య అర్ధంతరంగా ఆపేసి ఇంట్లో ఉంటోంది. అల్లరి చేస్తూ బాధ్యత లేకుండా వ్యవహరించటం తగదని తల్లి సుద్దులు చెప్పింది. మనస్తాపానికి గురైన బాలిక అఘాయిత్యానికి పాల్పడింది. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రాంబాబు తెలిపారు.

సమస్యల వలయంలో నేతాజీనగర్

నేతాజీనగర్ (రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే

రేపల్లె పట్టణం నేతాజీనగర్‌లో నెలకొన్న సమస్యలతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. రెండు వేలకుపైగా జనాభా, ఎన్టీఆర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, వార్డు సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రం ఉంది. మురుగు కాలువలు శుభ్రం చేయక దోమలు వృద్ధి చెంది జనం ఇబ్బంది పడుతున్నారు. కాలువల్లోనే తాగునీటి పైపులు ఉండటంతో వాటికి లీకులతో కలుషిత జలాలు సరఫరా అయి అనారోగ్యం బారిన పడుతున్నారు. ఖాళీస్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి విష పురుగులకు నిలయంగా మారింది. దీనికితోడు అక్కడే వ్యర్థాలు పేరుకుని పారిశుద్ధ సమస్య జటిలంగా మారుతోందని వాపోతున్నారు. నాయకులు, అధికారులు పర్యటిస్తున్నప్పుడు మాత్రమే వీధుల్లో బ్లీచింగ్ కలిపిన సున్నం చల్లిస్తారు. తరువాత కనీసం తొంగిచూడటం లేదు. భారీ వర్షం కురిస్తే లోతట్టు రోడ్లపై నీరు నిలిచి రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. పాత పాఠశాల భవనాన్ని తొలగించి ప్రాంగణంలో రాళ్లు వేశారు. వాటిని పూర్తిగా చదును చేయకపోవడంతో ఆటలాడుకునే అవకాశం లేక విద్యార్థులు మానసిక ఉల్లాసానికి దూరమవుతున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నేతాజీనగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ నేతాజీనగర్‌లో పారిశుద్ధ్య సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ఎప్పటికప్పుడు కాలువలు శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మురుగుకాలువ దుస్థితి

ఎన్టీఆర్ పాఠశాల ప్రాంగణంలో చదును చేయని నేల

ఆర్డీవోకి వినతి పత్రం అందజేత

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లెలో కేంద్రీయ విద్యాలయం, ట్రిపుల్ ఐటీ, ఇంజినీరింగ్ కళాశాలలు అందుబాటులోకి తీసుకురావాలని సోమవారం పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో ఆర్డీవో రామలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. వేదిక కన్వీనరు యడ్లపల్లి కిశోర్, కృష్ణమాచార్యులు, ఆనంద్, సాంబశివరావు, నటరాజు ఉన్నారు.

రేపల్లెలో రెండు అర్జీలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెండు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో రామలక్ష్మి తెలిపారు. 20 సెంట్ల భూమిని ఆన్‌లైన్లో నమోదు చేయాలి, 55 సెంట్ల తమ పొలానికి సర్వే చేసి హద్దులు చూపాలని అర్జీలు అందజేశారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి..

వేమూరు, న్యూస్‌టుడే: మండలంలోని పలువురు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకున్నారు. వారంతా వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా సాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన ధ్రువపత్రాలను ఎమ్మెల్యే ఆనందబాబు బాధిత కుటుంబాలకు అందజేశారు.

(c) eenadu

చీరాల

•చీరాల • అద్దంకి • పర్చూరు

ఆకాశమనే కాన్వాసుపై ఆదిత్యుడి చిత్తరువు

ఆకాశమనే కాన్వాసుపై ఆదిత్యుడు కుంచెతో వేసిన అరుణ చిత్రంలా భాసిల్లోన్న ఈ దృశ్యం చూపరులను ఆకట్టుకుంటోంది. చీరాల పట్టణం దర్గా రోడ్డులో సోమవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో ఇది సాక్షాత్కరించింది. ఉరుకుల పరుగుల దైనందిన జీవితంలో ప్రకృతి ప్రేమికులు ఒక్క క్షణం ఆగి ఆస్వాదించారు. - న్యూస్‌టుడే, చీరాల గ్రామీణం

స్తంభం నిలబెట్టారు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: అలవలపాడులో 'వాలిన స్తంభం- నిలిచిన విద్యుత్తు' అనే శీర్షికన సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆ శాఖ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, ఏఈ అంజనేయులు స్పందించారు. స్తంభాన్ని సిబ్బందితో నిలబెట్టించి, విద్యుత్తు పునరుద్ధరించారు. సమస్య పరిష్కారం కావడంతో 30 వ్యవసాయ సర్వీసులకు చెందిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు కథనానికి స్పందన

గండ్లు.. రాకపోకలకు ఇబ్బందులు

మోటుపల్లి పంచాయతీ పరిధిలోని జీవీపాలెం నుంచి కుంకుడుచెట్లపాలెం మీదుగా పల్లెపాలెం వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల పరిధిలో అటవీ శాఖ భూముల మధ్య రెండు దశాబ్దాల క్రితం వేసిన మట్టిరోడ్డు ఉంది. ఈ రహదారికి ఇటీవల వచ్చిన మొంథా తుపాను వర్షాలతో పలుచోట్ల భారీ గండ్లు పడ్డాయి. మూడు గ్రామాలకు చెందిన ప్రజలు, ద్విచక్ర వాహన చోదకులు ఈ రహదారిపై అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు గండ్లను పూడ్చి రాకపోకలు సజావుగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మండల పంచాయతీరాజ్ ఏఈ దండమూరి దాస్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా గండ్ల వివరాలను, వాటిని పూడ్చడానికి అవసరమైన రూ.1.50 లక్షలకు సంబంధించిన నివేదికను కలెక్టరుకు పంపినట్లు తెలిపారు. ఆ నిధులు రాగానే గండ్లను పూడ్చి రాకపోకలు జరిగేలా చూస్తామని ఏఈ వివరించారు. - న్యూస్‌టుడే, మోటుపల్లి, పల్లెపాలెం (చినగంజాం)

కుంకుడుచెట్లపాలెం-పల్లెపాలెం మధ్య మట్టి రోడ్డుపై గండి

రూ.కోట్లు వెచ్చించారు.. చిల్లచెట్లు పెంచుతున్నారు!

మేదరమెట్ల, న్యూస్‌టుడే: ఆ ఎత్తిపోతల పథకాల్లో ఒకటి మూడు మండలాల్లోని 20 వేల ఎకరాలకు, మరొకటి ఏడాది పొడవునా ఐదు వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు రూపొందించారు. వాటి నిర్మాణం కోసం రూ.కోట్లు వెచ్చించారు. ప్రస్తుతం చిల్లచెట్లను పెంచుతున్నారు. అందులో మొదటిది యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం. దీని పంపుహౌస్‌ను తమ్మవరంలో గుండ్లకమ్మ జలాశయం సమీపంలో నిర్మించారు. ట్రయల్‌రన్ విజయవంతంగా పూర్తి చేశారు. కానీ ముంపు గ్రామానికి అందించాల్సిన పరిహారం పూర్తిగా అందించకపోవడంతో రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్ట్ నిర్వీర్యమైంది. పంపుహౌస్‌లో విలువైన వస్తువులు ఇప్పటికే అపహరించారు. ప్రభుత్వాలు మారినా పథకం పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. రైతులు ఆందోళనలు చేపట్టినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. ప్రస్తుతం రైతులందరూ కూటమి సర్కారుపైనే ఆశలు పెట్టుకున్నారు.

◆ రెండోది తమ్మవరం ఎత్తిపోతల పథకం. దీని పరిధిలోని పంపుహౌస్‌లో మోటార్లు మరమ్మతులకు గురయ్యాయి. కాలువ పనులు సగంలో నిలిచిపోయాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వీటిని వాడుకలోకి తీసుకొస్తే రైతులకు ఎంతో ప్రయోజనం ఉంటుంది.

యర్రం చినపోలిరెడ్డి పథకం పంపుహౌస్ వద్ద పరిస్థితి..

పగుళ్లిచ్చిన సిమెంటు రహదారి

మండలంలోని దేను వకొండ మువ్వా గ్రామం కొంగపాడు పునరావాస కాలనీలో నిర్మించిన రహదారులు నిలువునా పగుళ్లు వచ్చాయి. సుమారు దశాబ్దాల క్రితం వీటిని నిర్మించారు. ఎలాంటి వాహనాల తాకిడి లేనప్పటికి నిలువుగా చీలిపోవడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, అద్దంకి

అద్దంకి అభివృద్ధికి సహకారం అందిస్తా: మంత్రి నారాయణ

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి సర్వతోముఖాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని రాష్ట్ర పురపాలక మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 238 మందికి సోమవారం సాయంత్రం సైకిళ్లను పంపిణీ చేశారు. సీఎస్ఆర్ నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన భోజనశాలను ప్రారంభించారు. బోడెంపూడి డివాపోలెం ఆరంభంలో రూ.7.25 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనుల పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోకుండా ఉండేందుకు విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేయడం ముదావహం అన్నారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ రోజున జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తమ పిల్లలకు అందించాలని అడగడంతో వీరికి అందిస్తున్నామన్నారు. మంత్రి నారాయణ కుమార్తె.. పలు ప్రభుత్వ విద్యాలయాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించారు. చీరాల ఉపవిద్యాధికారి డి.గంగాధర్, ఎంఈవో-2 కేవీ.శ్రీనివాసరావు, ప్రధానాచార్యురాలు యు.కోటేశ్వరమ్మ, అధ్యాపకులు పద్మావతి, రాజేశ్వరమ్మ, ఆనంద్, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

సైకిళ్ల వద్ద నిలబడి ఉన్న విద్యార్థినులు

నాకంటే ఐదు రెట్లు అనుభవం 'మీమంత్రిది'

నేను తొలిసారిగా గెలిచా. మీ మంత్రి(గొట్టిపాటి రవికుమార్) ఐదు సార్లు శాసనసభ్యుడిగా గెలిచారు. ప్రస్తుతం మంత్రిగా పని చేస్తున్నారు. నాకంటే మీ మంత్రికి ఐదు రెట్ల అనుభవం ఉంది. అందుకే ప్రజల నాడిని సులభంగా పట్టేయగల సమర్థులు గొట్టిపాటి రవికుమార్.. అంటూ పురపాలక మంత్రి నారాయణ అన్నారు.

బస్టాండ్ లోపల నిలిపిన ట్రాక్టర్, సైకిళ్లు

ప్రైవేటు వాహనాల అడ్డాగా ఆర్టీసీ బస్టాండ్

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం ప్రైవేటు వాహనాలకు అడ్డాగా మారింది. ఓవైపు ఇతర వాహనాలను బస్టాండ్ ఆవరణ లోపలకు తీసుకురావద్దంటూ ప్రచారం చేస్తున్నా నియంత్రించే వారు లేకుండా పోయారు. ఫలితంగా ద్విచక్ర వాహనాలు, కార్లు, ట్రాక్టర్లకు ఇది చిరునామాగా మారింది. రెండు నెలల క్రితం ఆర్టీసీ ఎం.డి. పర్యటనను పురస్కరించుకొని ప్రైవేటు వాహనాలు బస్టాండ్ ఆవరణలో ఉంచకుండా చేశారు. ఆ కార్యక్రమం పూర్తయిన తరువాత వీటిని పట్టించుకునే వారు లేకుండా పోయారు.

గంగవరం రోడ్డులో ఆక్రమణలు తొలగించరూ

ఇంకొల్లు పరిధిలోని గంగవరం రోడ్డులో ఆక్రమణల కారణంగా రాకపోకలు సవ్యంగా జరగడంలేదు. నాలుగు అంతస్తుల భవనాలు సెల్లార్లు లేనందున రహదారిపైనే వాహనాలు నిలుపుతున్నారు. గృహాల ముందు రోడ్డును ఆక్రమించి నిర్మించుకున్న మెట్లు, నూతనంగా గృహాలు నిర్మించుకునే వారు రహదారిపై పోసిన కంకర గుట్టలు రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం 50 పాఠశాలల బస్సులు ఈ దారిలోనే ప్రయాణిస్తాయి. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో రద్దీ అధికం. పంచాయతీ ఆక్రమణల జోలికి వెళ్లనందున రోజురోజుకూ రహదారి ఇరుకుగా మారుతోంది. జెండా చెట్ల కూడలి నుంచి శివాలయం వీధి మలుపు వరకు ఆక్రమణలు తొలగించి, ఉదయం సాయంత్రం వేళ సినిమాహాళ్ల కూడలి వైపు వన్‌వే ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారమవుతుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. - న్యూస్‌టుడే, ఇంకొల్లు

గంగవరం రోడ్డులో ఇరుక్కున్న బస్సు లారీ

తనిఖీలతో ట్రాఫిక్‌కు అంతరాయం

ముడిరాళ్ల సీనరేజి వసూళ్లను దక్కించుకున్న ఓ సంస్థ మండలంలోని రహదారి అంచుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులతో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదు. ముడిరాళ్లను తరలించే లారీలను చెక్‌పోస్టుల వద్ద తనిఖీ చేయటానికి రహదారిపై నిలిపి వేస్తున్నారు. దీనివల్ల వెనుక వచ్చే వాహనాలు అక్కడికక్కడే ఆగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసిన ప్రదేశంలో కనీసం వాహనాలు పక్కన నిలిపే సదుపాయం లేకపోవడం గమనార్హం. - న్యూస్‌టుడే, బల్లికురవ

బల్లికురవ కూడలిలో నిలిపిన వాహనాలు

పొదుపు మహిళల ఆర్థిక వృద్ధికి చేయూత

అద్దంకి, న్యూస్‌టుడే: పొదుపు మహిళల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం చేయూతనిస్తోందని పురపాలక మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. అద్దంకి పురపాలక కార్యాలయం వద్ద పది మంది పొదుపు మహిళలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున రూ.50 లక్షల బ్యాంక్ చెక్కును లబ్ధిదారులకు అందించారు. సిటీ మిషన్ మేనేజరు సత్యవతి, జీఈవో శ్రీలత, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

మహిళలకు అందజేస్తున్న చెక్కు

ఘనంగా మహారుద్రాభిషేక పూజలు

సోపిరాల (చినగంజాం), న్యూస్‌టుడే: సోపిరాల శివాలయంలో సోమవారం మహారుద్రాభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ టీఎస్ఆర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో కాశీ నుంచి తెచ్చిన 108 శివలింగాలను ఒక్కొక్క కుటుంబానికి చెందిన దంపతులు, కుటుంబ సభ్యుల ఎదురుగా ప్రత్యేక పాత్రలో ఏర్పాటుచేసి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దాతలు సమకూర్చిన పొంగలి, కేసరి, పులిహోర ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? చీరాల మండలం తోటవారిపాలెం పరిధిలోని భావనారుషిపేట, చంద్రమౌళినగర్, దండెకాలనీవాసులకు పాత మాలపల్లె రహదారిలో శ్మశానం ఉంది. అక్కడ కొంత కాలం క్రితం చేతిపంపును ఆగంతుకులు తీసుకెళ్లారు. బోరు వేసి నీటి సౌకర్యం కల్పిస్తే మూడు కాలనీల వాసులకు ఉపయోగంగా ఉంటుంది. - **నరసింహారావు** ✔ బోరు పంపు అక్కడ ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీసుకుంటాను. - **ప్రసూన, ఎంపీడీవో, చీరాల** – న్యూస్‌టుడే, చీరాల గ్రామీణం

? మేదరమెట్ల రాజీవ్‌నగర్ సమీపంలో రోడ్డు పక్కన కుళాయి పైపు పగిలి నీరు వృథాగా పోతుంది. సమస్యను పరిష్కరించగలరు. - **స్థానికులు** ✔ పగిలిన నీటి పైపునకు వెంటనే మరమ్మతులు చేయిస్తాం. - **లక్ష్మీకాంత్, పంచాయతీ కార్యదర్శి, మేదరమెట్ల** – న్యూస్‌టుడే, మేదరమెట్ల

కొత్తపేట ఓంకారక్షేత్రంలో..

పర్చూరులో గంగాపార్వతీ సమేత కాశీవిశ్వేశ్వరుడికి చందనాభిషేకం

మార్టూరులోని శ్యామలాంబదేవి

విశేష అలంకరణలో మార్టూరు ఘట్టేశ్వరస్వామి

వెల్లలచెరువు మల్లికార్జున స్వామి ఆలయంలో..

కారంచేడు వైష్ణవీ దుర్గాలయం పూజల్లో మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు

ఇంకొల్లు శివాలయంలో..

కైలాసవాసా.. నమోనమః

చీరాల అర్బన్, వేటపాలెం, మార్టూరు, కారంచేడు, పర్చూరు, యద్దనపూడి, ఇంకొల్లు, సంతమాగులూరు, జె.పంగులూరు, బల్లికురవ, న్యూస్‌టుడే: చివరి కార్తిక సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారు జాము నుంచే శివాలయాలు, అమ్మవారి ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. మహిళలు ఆలయాల్లో కార్తిక దీపారాధనలు చేశారు. కారంచేడు శ్రీ వైష్ణవీ దుర్గాలయంలో మహన్యాస పూర్వక ఏకాదశిని పురస్కరించుకుని పార్వతీ పరమేశ్వర్లకు రుద్రాభిషేకం నిర్వహించారు. మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బల్లికురవలో..

అలరించిన కవి సమ్మేళనం

చీరాల, అద్దంకి, చినగంజాం, మార్టూరు, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం గ్రంథాలయాల్లో కవి సమ్మేళనాలు నిర్వహించగా ఆకట్టుకున్నాయి. చీరాలలో బత్తుల బ్రహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కవులు వివిధ అంశాలపై తమ కవితలు వినిపించారు. అనంతరం వడలి రాధాకృష్ణ, వై. హేమసుందరరావు, ఎల్.వెంకటరావు, ఖాసీం, రూపాదేవి, ద్రాక్షాయని, కృష్ణచైతన్య, కర్ణ సుబ్బారావు, షరీఫ్‌లను సన్మానించారు. గ్రంథపాలకుడు ఎ.ప్రసాద్, చీరాల కళాంజలి అధ్యక్షుడు ఏకాంబరేశ్వరబాబు, బీరం సుందరరావు, సుబ్బరామయ్య, మునీరుల్లాఖాన్ పాల్గొన్నారు.

✦ మానవాళికి వివేకాన్ని అందించేది గ్రంథాలయాలని శతావధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యం అన్నారు. అద్దంకి శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమానికి గ్రంథపాలకురాలు సీహెచ్ఎల్‌వీ.వసుంధరాదేవి నేతృత్వంలో సృజన అధ్యక్షుడు గాడేపల్లి దివాకర్ దత్తు అధ్యక్షత వహించారు. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, పాలపర్తి జ్యోతిష్మతి, మన్నం త్రిమూర్తులు, అన్నమనేని వెంకట్రావు, డాక్టర్ యు.దేవపాలన పాల్గొన్నారు.

✦ చినగంజాంలో రాజుబంగారుపాలెం, అడవీధిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులైన కవులు విశ్వేశ్వర శాస్త్రి, చుండూరి వెంకట్, ఎంఈవో అజయ్‌బాబులను గ్రంథపాలకుడు మోహనలక్ష్మీ నరసింహాచార్యులు, పర్వతరెడ్డి కాంతారావు, కుర్రా రామారావు సత్కరించారు. ✦ మార్టూరు గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథపాలకురాలు ఎ.శకుంతల, కళాకారుడు రామిశెట్టి వెంకట సుబ్బారావు, ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు ఉన్నారు.

చీరాల: సత్కారం పొందిన కవులతో ప్రతినిధులు

అద్దంకి: మాట్లాడుతున్న శతావధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యం

పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదుల స్వీకరణ

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. బాధితులు అయిదు అర్జీలు అందజేశారు. వీటిలో ఇళ్ల కోసం మూడు, సర్వే, అంత్యోదయ రేషన్ కార్డు కోసం ఒక్కోటి చొప్పున ఉన్నాయి. తహసీల్దార్ గోపీకృష్ణ, వ్యవసాయ, ఉద్యాన, పంచాయతీరాజ్, విద్యుత్తు, గ్రామీణ నీటిసరఫరా, గృహ నిర్మాణ తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను ప్రాధాన్యక్రమంలో త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తహసీల్దారు పోపూరి శింగారావు అన్నారు. తన కార్యాలయంలో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో ఐదు అర్జీలు వచ్చినట్లు తహసీల్దారు తెలిపారు.

ముప్పవరం శివాలయంలో వనభోజనాలు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని ముప్పవరం శివాలయంలో కార్తిక మాసం సందర్భంగా గ్రామస్థుల సహకారంతో సోమవారం రాత్రి వనభోజనాలు నిర్వహించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

చీరాల అర్బన్: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... కారంచేడు గ్రామానికి చెందిన కుంభా ఆంజనేయులు (54) ఈనెల 7వ తేదీ రాత్రి తన ద్విచక్రవాహనంపై చీరాల వస్తున్నాడు. ఈ సమయంలో మున్సిపల్ తాగునీటి పథకం పంపుహౌస్ సమీపంలో చీకట్లో రోడ్డుపై వెళుతున్న గేదెలను ఢీకొట్టడంతో తలకు బలమైన గాయమైంది. వెంటనే బాధితుడ్ని గుంటూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ మేరకు ఒకటో పట్టణ హెడ్ కానిస్టేబుల్ పాలపర్తి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

కారంచేడు (మార్టూరు), న్యూస్‌టుడే: మండలంలోని కుంకలమర్రు సమీపంలో ఉన్న కొమ్మమూరు కాల్వలో సుమారు 50 ఏళ్ల మహిళ మృతదేహం వచ్చినట్లు ఎస్సై తెలిపారు. సోమవారం సాయంత్రం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెలికితీశారు. నరసాయపాలెం లాకుల వైపు నుంచి మృతదేహం కొట్టుకొచ్చినట్లు భావిస్తున్నారు. సుమారు నాలుగున్నర అడుగుల ఎత్తు, ఛామన ఛాయ, ఎర్రగాజులు, ఎరుపు రంగు జాకెట్టు ధరించి ఉన్నట్లు కారంచేడు ఎస్సై ఖాదర్‌బాషా తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు కారంచేడు పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

బస్సుల్లో పోటెత్తిన ప్రయాణికులు

అద్దంకి, న్యూస్‌టుడే: కార్తికమాసం.. చివరి సోమవారం సందర్భంగా అద్దంకి ఆర్టీసీ బస్సుల్లో మహిళా భక్తులు పోటెత్తారు. ఉదయం మంచు కారణంగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అద్దంకిలోని శివాలయాలకు ఆర్టీసీ బస్సుల్లోనే వచ్చారు. తిరుగు ప్రయాణంలో బస్టాండ్‌లో అయితే సీట్లు దొరుకుతాయనే ఉద్దేశంతో భారీ సంఖ్యలో బస్టాండ్‌కు చేరుకున్నారు. ప్రయాణికుల్లో 90 శాతం మంది మహిళలే ఉండటం విశేషం. ఉదయం అద్దంకి వచ్చిన మహిళా భక్తులు ఇంటికి చేరుకునేందుకు సాయంత్రం వరకు పట్టడం విశేషం.

వినుకొండ పాయింట్ వద్ద ఇలా..

మెరుగైన ఆరోగ్యానికి చేయూత

మార్టూరు, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని వలపర్లకు చెందిన ఎలగా అంజమ్మకు మెరుగైన వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం మంజూరుచేసిన రూ.1.40 లక్షల నగదు పత్రాలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సోమవారం బాధిత కుటుంబానికి అందజేసినట్లు క్యాంపు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. నాయుడు హనుమంతరావు పాల్గొన్నారు.



ఎల్వోసీ పత్రాన్ని ప్రతినిధికి అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

పేదలకు దుప్పట్ల పంపిణీ

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో సోమవారం 20 సంచార కుటుంబాలకు దుప్పట్లు పంచి, అన్నదానం చేశారు. ప్రధాన అర్చకుడు మచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అవీ ఇవీ

సజ్జాపురంలో మంత్రి పర్యటన

సజ్జాపురం (సంతమాగులూరు), న్యూస్‌టుడే: సజ్జాపురంలో విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం పర్యటించారు. స్థానిక సమస్యలపై నాయకులతో చర్చించారు. అనంతరం పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పాఠశాలల్లో సామాజిక తనిఖీలు

మేదరమెట్ల: మండలంలోని మేదరమెట్ల, కొరిశపాడు గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం సామాజిక తనిఖీలు నిర్వహించినట్లు ఎంఈవో లాలం పున్నయ్య తెలిపారు. జిల్లా నుంచి వచ్చిన ముగ్గురు సభ్యులతో కూడిన బృందం దస్త్రాలు పరిశీలించిందన్నారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని బృంద సభ్యులు తెలిపారు.

సైబర్ నేరాలపై కళాజాతా

మక్కెనవారిపాలెం (సంతమాగులూరు): మక్కెనవారిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం సైబర్ నేరాలపై కళాజాతా బృందం ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. బ్యాంకు ఖాతాలు, డిపాజిట్లు, యాప్స్ ద్వారా జరుగుతున్న సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. పీడీసీసీ బ్యాంకు సంతమాగులూరు శాఖ, కొమ్మాలపాడు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఇది ఏర్పాటు చేశారు. బ్రాంచి మేనేజర్ ఉమా, సూపర్‌వైజర్ ఏడుకొండలునాయక్, పీఏసీఎస్ అధ్యక్షుడు నరసింహారావు, సీఈవో సునీల్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు కె.ఖాశీంసైదులు కె.శివకోటి పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలపై..

కొణికి (ఇంకొల్లు) న్యూస్‌టుడే: బ్యాంకుల్లో రుణాలు పొందడం వాటిని సకాలంలో తీర్చడం వంటి అంశాలపై ఇంకొల్లు పీడీసీసీ బ్యాంకు సోమవారం కళాజాతా నిర్వహించింది. కొణికి సహకార సంఘం ఆధ్వర్యంలో కొణికి, గంగవరం గ్రామాల్లో ఎడవల్లి చిరంజీవి ఆధ్వర్యంలో ధనవృద్ధి డిపాజిట్, బంగారం, వ్యవసాయ రుణాలపై అవగాహన కల్పించారు. బ్రాంచి మేనేజర్ విజయకుమారి వెంకటేశ్వర్లు, సీఈవో మస్తాన్‌వలి, సుభాని పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని నక్కబొక్కలపాడులో శిర్డీ సాయినాథుని ఆలయ 19వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అన్నసంతర్పణకు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ మండల అధ్యక్షుడు ధూళిపాళ్ల హనుమంతరావు, నీటి సంఘం అధ్యక్షుడు దరిశి రామస్వామి ఉన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పలువురు నూతన వధూవరులను మంత్రి గొట్టిపాటి ఆశీర్వదించారు.

నాగులపాలెంలో ప్రత్యేక ఆధార్ శిబిరం

నాగులపాలెం(పర్చూరు): మండలంలోని నాగులపాలెం ఎస్ఎఫ్ఎస్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ శిబిరం నిర్వహించారు. సచివాలయ డీఏ ప్రియాంక పర్యవేక్షించారు.

శిశువుల జననంపై ఆందోళన

ఉప్పుటూరు(పర్చూరు): నెలలు నిండని పిల్లల జననం ఆందోళన రేకెత్తిస్తోందని డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పుటూరులో ప్రపంచ ప్రీమెచ్యూరిటీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఏఎన్ఎంలు, ఆశాలు, స్థానికులు పాల్గొన్నారు.

వయో వృద్ధులకు చట్టంతో ఉచిత న్యాయం

పర్చూరు: వయో వృద్ధులు చట్టం ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందొచ్చని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జాన్‌బాబు తెలిపారు. పర్చూరులోని వివిధ వృద్ధాశ్రమాల్లో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. వయో వృద్ధుల చట్టం-2007 ప్రకారం అందజేసే ఉచిత న్యాయం, న్యాయ సలహాలను వివరించారు. ప్రతినిధులు అశోక్ కుమార్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Ltd., Chirala branch issued the following notice to the general public.

My client intends to grant the loan to the applicant **Nune Salomi W/o Ananda Rao, R/o Road No. 5, Flat No.3, Sivasai Nagar, Yayupuri Colony, Sainikpuri, Tirumalagiri, Hyderabad, Telangana State.** offered the following notice schedule property as a security of the Business Loan granted to the above said person and after scrutinasation of the documents pertaining to the notice schedule property by the way of registered mortgage as such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, disputes etc., shall be informed to my client or to me within 7 days from the date of notice otherwise later objections will not bind my client in this regards.

SCHEDULE

ITEM.No: Old Prakasam District - Present Bapatla District - Chirala Sub District - China ganjam Mandal- Santharavuri Grama Panchayat - Santharavuru Village Sy. No. 308-4A - Panchayat Block No. 6 - Nearest Door No. 6-19/1 an extent of Ac. 0-03 Cents = 146 Sq.Yards Vacant house site bounded by:- **East :** Property of Marpu Deva sahayam **South:** Property of Konidela Subba ramaiah **West :** Krishna Canal **North :** Road

Place: Chirala
Dt: 14-11-2025

Sd/- G. SRINIVASULU
Advocate Chirala

ఈనాడు చిత్తూరు

మంగళవారం నవంబరు 18, 2025 5

అరక పట్టి.. అక్షరం నేర్చి

పెరుమాళ్లపల్లె వ్యవసాయ పరిశోధన స్థానంలో రాగి నారు నాటుతున్న విద్యార్థులు

నూతన విద్యార్థులకు వరంగా దీక్షారంభ్

తిరుపతి(వ్యవసాయం), న్యూస్‌టుడే: సాధారణంగా ఏ కోర్సు చేసినా.. ముందుగా పుస్తకాలు చదివిన తరువాత ప్రాక్టికల్స్ చేస్తుంటారు. తరగతిలో అన్నీ నేర్చుకున్నాకే క్షేత్రస్థాయిలో అడుగుపెడతారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దీక్షారంభ్ కార్యక్రమం ఇందుకు భిన్నంగా, విద్యార్థుల్లో ఆసక్తిని పెంచుతోంది. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో ఇటీవల బీఎస్సీ(వ్యవసాయం) నాలుగేళ్ల కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులకు తరగతి గదిని పరిచయం చేయడానికి ముందే క్షేత్రస్థాయికి పంపిస్తున్నారు.

క్షేత్రస్థాయి పర్యటనలు..

వ్యవసాయ పనులతోపాటు తిరుపతి పరిసరాల్లోని ప్రముఖ విద్యాసంస్థలు, జంతు ప్రదర్శనశాల, సైన్స్ సెంటర్ సందర్శనకు వెళ్తున్నారు. వ్యక్తిత్వ వికాస నిపుణుల సూచనలు, విద్యార్థుల్లో దాగిన క్రీడా, సాంస్కృతిక, వ్యాసరచన పోటీలలో ప్రతిభను గుర్తించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నీట్, ఏపీఈఏపీ సెట్ లాంటి కఠినమైన ప్రవేశపరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వీరంతా తిరుపతి సమీపంలోని పెరుమాళ్లపల్లె వ్యవసాయ పరిశోధన స్థానంలో వ్యవసాయ విద్యతో పాటు సమాజం, సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ విద్యా విధానం- 2020 అమలులో భాగంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో చేరే విద్యార్థులకు విభిన్నంగా స్వాగతం పలికేందుకు కేంద్ర ప్రభుత్వం పరిచయం చేసిందే 'దీక్షారంభ్'. కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు రాగానే పాఠ్యాంశాలు బోధించకుండా 10 రోజుల పాటు కళాశాల వాతావరణం, సంప్రదాయాలు, సంస్కృతి పరిచయం చేస్తున్నారు. వారు చేరిన కోర్సు స్వభావం, అది విజయవంతంగా పూర్తి చేసేందుకు కార్యాచరణ తదితర అంశాలను ముందస్తుగా పరిచయం చేయడమే దీక్షారంభ్ ముఖ్య లక్ష్యం.

గతేడాది ఫలితాలే స్ఫూర్తి

2024 నుంచి కళాశాలలో దీక్షారంభ్ ప్రారంభించారు. గతేడాది మంచి ఫలితాలు వచ్చాయి. అదే స్ఫూర్తితో ఈ ఏడాది మరిన్ని ప్రయోజనకర సందర్శనలు, కార్యక్రమాలు రూపొందించి విజయవంతంగా కొనసాగిస్తున్నాం. విద్యార్థులు సైతం ఉత్సాహంగా పాల్గొంటున్నారు– డా. ఎం.శేఖర్ రెడ్డి, అసోసియేట్ డీన్, వ్యవసాయ కళాశాల

చిన్నశేష వాహనంపై సిరులతల్లి

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం ధ్వజారోహణంతో వేడుకగా ప్రారంభమయ్యాయి. ఉదయం హోమాలు, మధ్యాహ్నం స్నపన తిరుమంజనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రికి చిన్నశేష వాహనసేవ తిరుమాడ వీధుల్లో నయనానందకరంగా సాగింది. అమ్మవారు 'పరమ వాసుదేవుడు' రూపంలో దర్శనమిచ్చారు. భక్తులు భారీగా తరలిరావడంతో మాడవీధులు సందడిగా మారాయి.



ఉత్సవాల్లో నేడు..

మంగళవారం ఉదయం 8 గంటలకు పెద్దశేష వాహనం, సాయంత్రం 5.30 గంటల నుంచి 6 గంటల వరకు ఊంజల్ సేవ, రాత్రి ఏడు గంటలకు హంస వాహనసేవ జరగనుంది.

శుక్రవారపు తోటలో ఫలపుష్ప ప్రదర్శన

వైభవ వేడుక.. వెలుగుల వీచిక

ముక్కంటి ఆలయాన్ని ఆనుకుని ప్రవహిస్తున్న సువర్ణముఖి నది హారతుల నేపథ్యంలో తీర ప్రాంతం విద్యుత్తు వెలుగులతో శోభాయమానంగా దర్శనమిస్తోంది. కార్తిక అమావాస్యను పురస్కరించుకుని బుధవారం రాత్రి సువర్ణముఖి నదీ హారతులను నిర్వహించనున్నారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాట్లు సిద్ధమవుతున్నాయి. విద్యుద్దీపాలతో నది చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు తోరణాలతో మరింత అందం సంతరించుకుంది.

– న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ఊపిరి అందక ఉక్కిరిబిక్కిరి

బీఎల్‌వీ, ఆర్ఎస్‌వీల బారిన చిన్నారులు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: చలి తీవ్రతతో శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. బ్రాంకియో లైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్ (బీఎల్‌వీ), రెస్పిరేటరీ సెన్సిటియల్ వైరస్ (ఆర్ఎస్‌వీ)ల వంటి వైరస్‌లు విస్తరిస్తున్నాయి. వీటి వల్ల చిన్నారులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ చిన్న పిల్లల ఆస్పత్రుల్లో ఆక్సిజన్, వెంటిలేటర్లపై చికిత్స పొందుతున్నారు.

ఆక్సిజన్ తప్పనిసరి

బీఎల్‌వీ, ఆర్ఎస్‌వీ వైరస్‌ల బారిన పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు పడుతున్నారు. కొందరిలో బ్యాక్టీరియాతో న్యుమోనియా వ్యాపిస్తోంది. వైరల్ న్యుమోనియా ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుంది. పిల్లల్లో ఏ తరహా న్యుమోనియా ఉందో తెలుసుకునేందుకు పరీక్షలు చేయాల్సి వస్తోంది. రుయాలో పరీక్షా ఫలితాలు వచ్చాక వ్యాధి తీవ్రత పెరుగుతుంది. స్విమ్స్‌లో చిన్నపిల్లల విభాగం సేవలు పెద్దగా లేకపోవడంతో ఆ భారం రుయాపై పడుతోంది. శ్వాసకోశ సమస్యలకు గురైన చిన్నారులకు కేసులు ఐదు రోజులు ఆక్సిజన్ అందిస్తే కోలుకుంటారని రుయా చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్ తెలిపారు.

లక్షణాలు ఇలా
- తీవ్రమైన దగ్గు, కఫం ఉంటుంది.
- చల్లటి వాతావరణం ఉన్నా 102 డిగ్రీలపైన జ్వరం కాస్తుంది.
- ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడం కష్టమవుతోంది.
- ఆయాసం, తీవ్రమైన నీరసం ఉంటుంది.
- పిల్లలు పాలు తాగకపోవడం, వాంతులు చేసుకుంటారు.

జాగ్రత్తలు తీసుకోవాలి
- పిల్లల్లో మూడు రోజులు దాటి జ్వరం, దగ్గు, శ్వాస తీసుకునేప్పుడు పక్కలు ఎగరేయడం, ఆయాస పడుతుంటే వైద్యులను సంప్రదించాలి.
- కొన్నిసార్లు పిల్లల్లో పెదవులు, చేతులు నీలం రంగులోకి మారిపోతాయి. వారికి వెంటనే చికిత్స అందించాలి.
- చిన్నారులకు టీకాలు సకాలంలో వేయించాలి. డీపీటీ, హిబ్‌తోపాటు న్యుమోకోకల్ వ్యాక్సిన్ 6, 10 వారాల్లో రెండు డోసులు, తర్వాత 9 నెలలకు మరో డోసు ఇప్పించాలి. ఈ టీకా ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తోంది.
- 60 ఏళ్లు దాటిన వారు ఫ్లూ, ఇన్‌ఫ్లూయింజా వ్యాక్సిన్లు ఏటా తీసుకోవడం వల్ల న్యుమోనియా బారిన పడకుండా ఉంటారు.

రుయా చిన్న పిల్లల వార్డులో 60 మంది చిన్నారులకు చికిత్స అందిస్తున్నారు. అందులో 29 మంది ఆక్సిజన్.. ఏడుగురు వెంటిలేటర్లపై ఉన్నారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గత వారం రోజుల్లో ఐదుగురు చనిపోయారు.

చివరికి రుయాకు..

వైరల్ కారణంగా శ్వాస తీసుకోలేక ఇబ్బందిపడుతున్న పిల్లలను మొదట ప్రైవేట్ ఆస్పత్రులకు తీసుకెళ్తున్నారు. వారు వ్యాధి తీవ్రతను సరిగా గుర్తించక రెండు మూడు రోజులు తిప్పుకొంటున్నారు. చివరికి రుయా చిన్నపిల్లల విభాగానికి పంపిస్తున్నారు. అప్పటికే వ్యాధి తీవ్రత పెరగడంతో వెంటిలేటర్ ద్వారా శ్వాస అందించాల్సి వస్తోంది. అక్కడి వరకు వెళ్లిన చిన్నారుల పరిస్థితి విషమంగా ఉంటోంది. కొందరు పిల్లలు గమనించకుండా చివరి సమయంలో ఆసుపత్రులకు వస్తున్నారు.

ఆధార్ రాలేదు.. బడిలో అన్నం పెట్టలేదు

'మామిడి తోటల్లో కాపలాకు వెళ్తుంటాం. కుటుంబం మొత్తానికి ఆధార్ లేదు. ఇప్పుడు సొంతూరుకు వచ్చాను. నాకు నలుగురు పిల్లలు. వారిని బడిలో చేర్పించా. ఆధార్ లేదని పాఠశాలలో మధ్యాహ్న భోజనం పెట్టడం లేదు. ఆధార్ కార్డు కావాలని సచివాలయానికి వెళ్తే తహసీల్దారు కార్యాలయానికి వెళ్లమన్నారు. ఎమ్మార్వో ఆఫీసులో వీఆర్వో లేరు. చేతిలో చిల్లిగవ్వ లేదు. ఎన్నిసార్లు తిరగగలను. ఆధార్ ఉంటే మాకు ఈ తిప్పలు తప్పుతాయి' అని అక్కంపేట పంచాయతీ కాసింఖాన్‌కండ్రిగ ఎస్టీ కాలనీకి చెందిన మల్లిక వాపోయింది. సోమవారం ఆమె ఆధార్‌కార్డుల కోసం తడ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి న్యూస్‌టుడే ఎదుట ఇలా వాపోయారు. – న్యూస్‌టుడే, తడ

నెయ్యి ప్లాంటుకు గ్రహణం

పూర్తయి మూడేళ్లవుతున్నా పట్టించుకోని వైనం

ఎస్వీ గోశాలలో పూర్తయిన ప్లాంట్

ఎస్వీ గోశాలలోని నెయ్యి ప్లాంటు నిర్మాణం పూర్తయ్యి మూడేళ్లు గడుస్తున్నా అందుబాటులోకి తీసుకురావడం లేదు. గత ప్రభుత్వ హయాంలో దాత సహకారంతో పనులు ప్రారంభించారు. భవనం నిర్మించి తలుపులకు తాళాలు వేసి వదిలేశారు.

ఎల్ఎస్‌నగర్ వద్ద ఉన్న తితిదే ఎస్వీ గోసంరక్షణ శాలలో 2300 వరకు గోవులున్నాయి. నిత్యం ఇక్కడి నుంచి తిరుమలకు సుమారు 700 లీటర్ల పాలు సరఫరా చేస్తున్నారు. ప్రతి శుక్రవారం స్వామివారి అభిషేకానికి ఇక్కడి పాలనే వినియోగిస్తారు. అన్న ప్రసాదాలతోపాటు క్యూలైన్లు, కంపార్ట్‌మెంట్లలోనూ భక్తులకు టీ, కాఫీ, పెరుగన్నానికి ఈ పాలనే వాడతారు.

విరాళాలతో గోవుల సేకరణ

దేశవాళీ గోవు పాలను వినియోగించాలని కాంక్రేజ్, గిర్ జాతికి చెందిన సుమారు 500 ఆవులను దాతల సాయంతో కొనుగోలు చేశారు. వీటితో పాల ఉత్పత్తి పెరిగింది. ఎస్వీ వెటర్నరీ వర్సిటీ సహకారంతో దేశవాళీ గోజాతుల పునరుత్పత్తి చేపట్టి, వీటి సంఖ్యను పెంచడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. మొదటి దశలో 6 పెయ్య దూడలను ఉత్పత్తి చేశారు. వీటి సంఖ్య పెరిగే అవకాశం ఉండటంతో నెయ్యి ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

దాత సహకారంతో..

తితిదే ఎస్వీ గోసంరక్షణశాలలో నెయ్యి ప్లాంట్ నిర్మాణానికి మూడేళ్ల ముందు ఆఫ్కాన్స్ సంస్థ ముందుకొచ్చింది. భవన నిర్మాణం ఆ సంస్థ విరాళ రూపంలో పూర్తి చేసి ఇచ్చింది. అప్పటి ప్రభుత్వం ప్లాంటుకు సంబంధించిన యంత్రాలను కొనుగోలు చేసింది. భవన నిర్మాణానికి, యంత్రాల కొనుగోలుకు సుమారు రూ.10 కోట్లు ఖర్చయ్యింది. నిర్వహణకు ఐదుసార్లు టెండర్లు పిలిచినా ఒక్కరూ ముందుకు రాకపోవడం గమనార్హం. అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడానికి హైదరాబాద్‌కు చెందిన దాత ముందుకొచ్చినట్టు సమాచారం. తితిదే అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్లాంటును వినియోగంలోకి తెస్తే రూ.కోట్ల విలువ చేసే పరికరాలు పాడవ్వకుండా ఉంటాయి.

- ఒక రోజుకు 15వేల లీటర్ల పాలు ఉంటే 650 కిలోల నెయ్యి ఉత్పత్తి అయ్యే సామర్థ్యంతో దీన్ని ఏర్పాటు చేశారు.
- ప్లాంటును వినియోగంలోకి తేవాలంటే రోజుకు కనీసం 2 వేల లీటర్ల పాలు ఉంటే 80 కిలోల నెయ్యి తయారు చేయవచ్చు.
- గోశాలలో ఉత్పత్తయ్యే పాలతో ఈ ప్లాంట్ నడపడం సాధ్యంకాదని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్లాంట్‌కు సరిపడా పాలు ఉత్పత్తి కావాలంటే కనీసం ఇప్పుడున్న ఆవులకు అదనంగా మరో 500 దేశవాళీ ఆవులు అవసరం.

– న్యూస్‌టుడే, తిరుపతి (గ్రామీణం)

జోలాలి.. బొజ్జ నింపాలి

తిరుపతి కలెక్టరేట్‌కు సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తమ సమస్యలు జిల్లా అధికారులకు విన్నవించడానికి వివిధ ప్రాంతాల నుంచి చంటిబిడ్డలతో ఎంతో మంది తల్లులు వస్తుంటారు. పాప ఏడుస్తుంటే ఒక్కోసారి పాలు ఇవ్వడానికి కూడా ఇబ్బంది పడేవారు. ఇలాంటి వారి కోసమే అధికారులు అర్జీలు రాసే విభాగం పక్కనే బేబి ఫీడింగ్ గదిని ఏర్పాటు చేశారు. ఓ ఊయల సైతం ఉంచారు. మాతాశిశు ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ఓ ఏఎన్ఎంను సైతం నియమించారు. – ఈనాడు, తిరుపతి

చిక్కులు తీర్చుతూ.. ఉపాధికి బాటవేస్తూ..



శ్రీసిటీకి మరో 2,500 ఎకరాలు

ఈనాడు– తిరుపతి: రాష్ట్రానికే తలమానికంగా నిలిచిన శ్రీసిటీని మరింత విస్తరించి లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 8 వేల ఎకరాల్లో సెజ్ ఉండగా.. తాజాగా మరో 2,500 ఎకరాలు సేకరించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.

ప్రస్తుతం 65 వేల మందికి..: శ్రీసిటీలో 65 వేల మంది ఉద్యోగాలు చేస్తున్నారు. జపాన్‌కు చెందిన పరిశ్రమలు మన దేశంలో పెట్టుబడులు పెట్టాలని భావిస్తే తొలుత శ్రీసిటీకే ప్రాధాన్యం ఇస్తున్నాయి. దాదాపు 35 కంపెనీలు ఇక్కడ ఉత్పత్తి చేస్తున్నాయి. కొత్తగా సేకరించే 2,500 ఎకరాల్లోనూ జపనీస్ పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కును అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే సీఎం చంద్రబాబు శ్రీసిటీని సందర్శించి 15 పరిశ్రమలను ప్రారంభించారు. అప్పట్లోనే విస్తరణకు భూమి సేకరించాలని ఆదేశించారు.

అంగీకరిస్తే తమిళనాడులోనూ..: అదనంగా మరో 3,500 ఎకరాలు సేకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్ష. శ్రీసిటీ పొరుగునే ఉన్న తమిళనాడు ప్రభుత్వం అంగీకరించి, ప్రజలను ఒప్పిస్తే ఈ మేరకు లక్ష్యం సాకారం కానుంది.

ఆరు- ఎనిమిది నెలల్లో

వచ్చే ఏడాది జులై నాటికి భూములు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 50 దేశాలకు చెందిన 500 కంపెనీలను ఆకర్షించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. దాదాపు 1.50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా కృషి చేస్తున్నారు.

వీలైనంత త్వరగా..

శ్రీసిటీకి మరింత స్థలం కావాలని అడగడంతో 2,500 ఎకరాలు సేకరిస్తున్నాం. వీలైనంత త్వరగా సేకరించి అప్పగిస్తాం. రైతుల అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకొని, ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం.

– వెంకటేశ్వర్, కలెక్టరు

జమీందార్ల.. రాజసం

జమీందార్ల రాజభోగాలు నేటి తరం చూసి ఉండకపోవచ్చు. కానీ వారు నివసించిన గృహాలు మాత్రం ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. వారు అనుభవించిన హోదాకు సంబంధించిన చిహ్నాలు నేటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. పులిచెర్ల మండలం కేకేపేటలో జమీందారు చంద్రప్పనాయుడు ఉండేవారు. ఆయన ఆధ్వర్యంలో చంద్రగిరి నుంచి పులిచెర్ల వరకు పరిపాలన సాగేది. బ్రిటీషు వారు రావాలన్నా ఆయన అనుమతి తీసుకొనే వచ్చేవారు. ప్రస్తుతం ఆయన కుటుంబ సభ్యులు కేకేపేటలో నివాసముంటున్నారు. వారి బంగ్లాలో నాటి వస్తువులు ఇప్పటికీ జాగ్రత్తగా భద్రపరిచారు. ఫిరంగి గుండు, కత్తులు, ఇంట్లో అలంకరించిన దుప్పి కొమ్ములు, నాటి గోడ గడియారం, పంటలు దాచుకునే గోదాము ఇప్పటికీ చూడవచ్చు. వీటితో పాటు ఇంటి లోపల అందమైన ఫర్నిచర్ కూడా ఉంది. జమీందారు వేటకు వెళ్లి చిరుతను చంపి దానితో ఫొటో తీసుకున్న చిత్రపటం ఇప్పటికీ బంగ్లాలో ఉంది. – న్యూస్‌టుడే, కల్లూరు

నాటి కాలం నాటి కత్తులు

27 మంది సచివాలయ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు

అనధికార సెలవులే కారణం

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అనధికార సెలవులో ఉన్న 27 మంది సచివాలయ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపీడీవోలు/పురపాలక కమిషనర్లకు ఆదేశాలు జారీచేశారు. సిబ్బంది సచివాలయాల్లో విధులు నిర్వహించాల్సిన పరిస్థితిలో అనధికార సెలవు తీసుకోవడం సరికాదని, వీరిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 612 సచివాలయాల్లో 4,477 మంది పనిచేయాల్సి ఉండగా ప్రస్తుతం 4,040 మంది మాత్రమే నిర్వహిస్తున్నారు. 437 మంది విధులకు హాజరు కావడం లేదని ఎంపీడీవోలు, కమిషనర్లు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా తెలియజేశారు. ఈ 437 మందిలో 152 మంది మెడికల్ లీవులో ఉండగా, 251 మంది వివిధ శాఖల్లో డిప్యూటేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. మెడికల్ లీవులో ఉన్న 152 మందిని మెడికల్ బోర్డుకు పంపి పరీక్షలు నిర్వహించి నిర్ణయం తీసుకోవాలన్నారు. సెలవులో ఉన్నవారు వెంటనే విధుల్లో చేరేలా ఆదేశించాలని, ఇందులో ఏ విధమైన ఆలస్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

104FM Tirupati ఈ FM 104 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

సాగుకు ఇబ్బందులు రానివ్వం

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలో ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా కురిశాయి.. రబీ సీజన్‌కు రైతులు సన్నద్ధమవుతున్నారు.. అన్నదాతలకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాం.. లాభాల సాగు దిశగా ప్రణాళికలు రూపొందించామని వ్యవసాయశాఖ జిల్లా అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు.. నవ ధాన్యాల సాగు ప్రోత్సహించనున్నామని, రబీ సీజన్‌లో సాగు విస్తరణ లక్ష్యాలు అధిగమించేందుకు చర్యలు చేపట్టామన్నారు.. రబీ ప్రణాళిక 'న్యూస్‌టుడే'కు వివరించారు.

జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ

ముఖాముఖి

కొత్త వరి వంగడాలు.. నకిలీలకు చెక్

జిల్లా పరిస్థితులను తట్టుకునే కొత్త వరి వంగడాల సాగుపై దృష్టి సారించాం. తెగుళ్లు తట్టుకునే, అధిక దిగుబడులనిచ్చే సన్నరకాలను వెదజల్లడం, డ్రమ్ సీడర్ విధానంలో సాగుకు రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. నకిలీ ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల అడ్డుకట్టకు చర్యలు చేపట్టాం. దుకాణాల్లో తనిఖీలు చేపట్టి నాసిరకం ఉంటే కేసులు నమోదు చేస్తాం.

- రైతుల సంఖ్య: 3.45 లక్షల మంది
- రసాయనిక ఎరువుల వినియోగం అంచనా: 29,700 (టన్నుల్లో)
- రబీ సాధారణ సాగు విస్తర్ణం: 28,586 హెక్టార్లు
- యూరియా: 20 వేలు
- కాంప్లెక్స్ ఎరువులు: 7వేలు
- డీఏపీ: 1,750
- ఎంవోపీ: 300
- సూపర్ పాస్పేట్: 450
- ప్రస్తుతం యూరియా నిల్వ: 2,950

నవధాన్యాల సాగు విస్తరిస్తాం..

ప్రకృతి వ్యవసాయం పథకం ద్వారా నవధాన్యాల కిట్లు తక్కువ ధర అంటే రూ.600కే అందజేస్తున్నాం. ఈ కిట్లలో 60 శాతం పప్పుదినుసులు, 40 శాతం తృణ ధాన్యాలు ఉంటాయి. నవధాన్యాల సాగుతో అధిక ఆదాయాన్ని పొందవచ్చు. అధిక పాల దిగుబడులు, మంచి ధర లభిస్తుంది.

త్వరలో రాయితీ వేరుసెనగ విత్తు పంపిణీ..

రబీ సాగు రైతులకు నగరి, నింద్ర, విజయపురం మండలాల్లో రాయితీపై వేరుసెనగ విత్తన కాయలు త్వరలో అందజేయనున్నాం. 20 మండలాల్లో 80 శాతం రాయితీతో ఉలవ విత్తు అందజేస్తున్నాం. సుమారు నాలుగు వేల క్వింటాళ్ల ఉలవ విత్తు సరఫరా చేశాం.

అవసరానికి మించి యూరియా..

ఖరీఫ్‌లో తలెత్తిన యూరియా కొరత అధిగమించేందుకు రబీలో ముందస్తు ప్రణాళిక రూపొందించాం. రైతు సేవా కేంద్రాల్లో నిల్వ చేస్తున్నాం. ప్రస్తుతం 1,750 టన్నులు అందుబాటులో ఉంది. అధిక యూరియా వినియోగం నష్టదాయకం.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

జి.ఎస్.టి. 5% అదనం

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

ఐదేళ్లు సంరక్షణ.. నిరంతర ఆదాయం

అన్నదాతకు సిరులు కురిపించే వక్క సాగు

మడకశిర, న్యూస్‌టుడే: వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. ఐదేళ్ల పాటు సంరక్షణ చేపడితే అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. చెట్లకు అవసరమైన మేరకు నీరు, పేడ, మట్టిని అందిస్తే చాలు. ఈ పంట సాగులో పెద్దగా ఖర్చు చేయాల్సింది లేదు. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం లభిస్తుంది.

నేల ఎంపిక.. సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 25 నుంచి 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం సాగుకు అనుకూలంగా ఉంటుంది. నీరు నిలవకుండా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు మంచి అవకాశం. సాలుకు సాలుకు మధ్య 9 అడుగులు, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగులు దూరం పాటించాలి. ఇలా ఒక ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటుతారు. కొత్తగా నాటిన మొక్కలకు ఎండ నుంచి రక్షణ కోసం నీడ ఇచ్చే అవిస మొక్కలు నాటుకోవాలి. రెండేళ్ల వరకు నీడలోనే మొక్క పెరుగుతుంది. వక్క మొక్కలకు రసాయన ఎరువులు, పురుగుల మందుల అవసరం ఉండదు. సేంద్రియ ఎరువులు ఏడాదికి ఒకసారి మాత్రమే వేస్తారు. డ్రిప్ ద్వారా సరిపడా నీరు వదులుతారు. అనంతరం అయిదేళ్లకు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

నారు పోసే విధానం..

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి ఇచ్చే మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరు పోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందు సేద్యం ద్వారా నీరందించాలి. ఇలా అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. నాటిన అయిదేళ్ల అనంతరం ఒక చెట్టు నుంచి గరిష్ఠంగా 30 కిలోల వరకు పచ్చి కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, అయిదు రోజుల పాటు ఎండబెడితే 3 కిలోల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఇలా ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వక్క దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోనూ రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది. అదనపు ఆదాయం కోసం అంతర పంటలుగా తమలపాకు, మిరియాలు, పూలచెట్లు, చెక్క ఇతర సుగంధ ద్రవ్యాలు సాగు చేసుకోవచ్చు.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం..

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలో 6 వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా, ఒక్క అమరాపురం మండలంలోనే 3,100 ఎకరాల్లో సాగులో ఉంది. అలాగే అగళి, రొళ్ల, గుడిబండ మండలాల్లోనూ ఈ పంట అత్యధికంగా సాగు చేస్తున్నారు. అమరాపురం మండలంలో వక్క సాగు ద్వారా రైతులు ఏటా దాదాపు రూ.వంద కోట్ల వరకు ఆదాయం పొందుతుండడం గమనార్హం.

పాడి ఆవుల ఎంపికలో మెలకువలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పాడి ఆవులను కొనుగోలు చేయాల్సిన పశుపోషకులు కాస్తంత జాగ్రత్తలు తీసుకుంటే పాడినిచ్చే మంచి గోవులు పొందే అవకాశం ఉంటుంది.
- ప్రధానంగా పాల ఉత్పత్తి ఉన్న వాటిని ఎంపిక చేసుకోవాలి.
- ఈత సామర్థ్యంతో పాటు ఆరోగ్యంగా, చురుగ్గా, ఆకర్షణీయంగా, నిండు ఆడలక్షణాలు కల్గిన ఆవులను కొనుగోలు చేయాలి.
- శరీరం త్రికోణాకారంగా, కాంతి వంతమైన కనులు కలిగి, సన్నని మెడ ఉండేవాటిని ఎంపిక చేసుకోవాలి.
- పశువుల నాణ్యత, చరిత్రను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు చేయాలి.
- పాల దిగుబడిని మూడు వేళల్లో లెక్కించి సగటున ఎన్ని పాలిస్తున్నాయన్నది అవగాహనకు రావాలి.
- పాలు పితకడానికి ఎవరైనా దగ్గరకు రానిచ్చే ఆవులనే ఎంచుకోవాలి.
- అక్టోబరు-నవంబరు నెలల్లో మాత్రమే కొనుగోలు చేయాలి. **- డాక్టర్ భాస్కర్, సహాయ సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, శ్రీకాళహస్తి**

ధాన్యం నాణ్యత పెంచాలంటే..

పుత్తూరు, న్యూస్‌టుడే: ధాన్యం నాణ్యత లేక రైతులు పండించిన పంటకు మద్దతు ధర దక్కడంలేదు. తగు యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి నాణ్యమైన ఉత్పత్తులు సాధించి గిట్టుబాటు ధర పొందే అవకాశం ఉంటుందని నగరి వ్యవసాయ సహాయ సంచాలకులు కవిత పేర్కొన్నారు. ఏం చేయాలంటే..
- ■ వెన్నులో 85-90 శాతం గింజలు.. పసుపు రంగులోకి మారినప్పుడే పంట కోయాలి. దీనికి ముందుగా కోస్తే పక్వానికిరాని గింజలు అదను దాటిన తర్వాత పైరు కోస్తే ధాన్యంలో నూక శాతం పెరిగి సరైన ధర లభించదు.
- ■ ధాన్యంలో తేమ 14శాతం వరకు తగ్గేదాకా ఓదెలు ఆరబెట్టాలి. అవసరమైతే పనలు ఒకటికి రెండు సార్లు తిరగతిప్పి బాగా ఆరిన తరువాతనే కుప్ప చేయాలి.
- ■ పనల మీద వాన పడితే 5శాతం ఉప్పు ద్రావణాన్ని పనలపై చల్లితే ధాన్యం రంగుమారే అవకాశం తక్కువగా ఉంటుంది. పంట సకాలంలో కోయక పోతే ధాన్యం రాలిపోవడమే కాక ధాన్యం బరువు తగ్గటం, ఎక్కువ నూక రావటం జరిగి ధర కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయి.
- ■ ఒక వేళ రైతులు ధాన్యాన్ని నిల్వ చేయాలనుకొంటే గాలి, వెలుతురు వచ్చే గోదాములో నిల్వ చేయాలి. ఇలా నాణ్యత ప్రమాణాలు పాటిస్తే మంచి ధర వచ్చే అవకాశం ఉంటుంది.

ప్రశ్న జవాబు

ప్రశ్న: వరి నాట్లు వేసిన వెంటనే ఆకు ముడత, మోగి పురుగు ఎక్కువగా ఆశిస్తోంది. వీటి నివారణకు చర్యలు తెలపండి? **- మునిరాజా, రైతు, కరకంబాడి**

జవాబు: నారు పెరగడానికి వారం ముందు కిలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేసి పలచగా నీరు పెట్టాలి. దీని వల్ల పంట నాటిన తరువాత 15 రోజుల వరకు పురుగు నుంచి రక్షించుకుంటుంది. గుళికలను యూరియాతో కలిపి వాడరాదు. ఇసుకతో కలిపి వాడుకోవచ్చు. **- సునీల్‌కుమార్, వ్యవసాయ అధికారి, రేణిగుంట**

స్వచ్ఛమేవ జయతే..!

పదేళ్లుగా మహిళా వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ సెల్ చొరవ

'స్వచ్ఛభారతాన్ని సాధిద్దాం. ప్రతి మనిషి ఏడాదికి వంద గంటలు పరిశుభ్రతకు కేటాయించాలి. గాంధీ కలలు కన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేద్దాం.' **- 2014 అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలకు ఇచ్చిన సందేశమిది.**

ప్రధాని మోదీ పిలుపు మేరకు శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ బ్యూరో అప్పటి నుంచి ప్రతి శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తోంది.

చెత్త తొలగిస్తున్న వాలంటీర్లు

మహిళా వర్సిటీ (తిరుపతి), న్యూస్‌టుడే: వర్సిటీలోని ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు గ్రామీణ ప్రాంతాలు, మురికివాడల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రత్యేక శిబిరాల ద్వారా పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఇప్పటివరకు వెయ్యికిపైగా కార్యక్రమాలతో ఆయా ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములయ్యారు. తడి, పొడి చెత్తను వేరు చేయడంపై అవగాహన కల్పిస్తున్నారు.

వర్సిటీలోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు 22

వాలంటీర్లు 2,200 మంది

స్ఫూర్తిదాయకంగా నిలవాలి

దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపును అందుకుని స్వచ్ఛత ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ప్రజ తృప్తిగా ఆదర్శవంతంగా ఉండాలని స్వచ్ఛందంగా పనులు చేపట్టాం. ప్రతి శనివారం కొన్ని యూనిట్లు, ప్రతి మూడో శనివారం కొన్ని యూనిట్లు వర్సిటీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగా మా భవనాల ముందున్న పిచ్చిమొక్కలు తొలగించి, చెత్తను దూరంగా వేయడం, మొక్కలు నాటి సంరక్షిస్తున్నాం. **- మంజీరసుధ, వాలంటీర్**

రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.

ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

రోడ్లపై చెత్త ఊడ్చడం, భవనాల ముందు పిచ్చిమొక్కలు తొలగించడం, పూలు, పండ్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు.

సమాజంపై బాధ్యతగా మెలిగేలా

ఎన్‌ఎస్‌ఎస్ సెల్ ద్వారా వారానికి ఒకరోజు కేటాయించి ప్రాంతాలను ఎంపిక చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నాం. పిచ్చిమొక్కలు, చెత్తను తొలగిస్తారు. పాదులు తీసి నీరు పోస్తారు. చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యతగా మెలిగేలా విద్యార్థినులను తీర్చిదిద్దుతున్నాం. **- ఐ.వి.లలితకుమారి, ఎన్‌ఎస్‌ఎస్ సెల్ సమన్వయకర్త**

రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేయండి

గుజ్జు పరిశ్రమల యజమానులకు ఇన్‌ఛార్జి మంత్రి ఆదేశం

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: తోతాపురి మామిడి సరఫరా చేసిన రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశించారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో కలిసి సోమవారం కలెక్టరేట్‌లో గుజ్జు పరిశ్రమల యజమానులతో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరపై మంత్రి సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ కిలోకి మద్దతు ధరగా ప్రభుత్వం రూ.8 నిర్ణయించిందన్నారు. రైతుల ఖాతాల్లోకి ఎప్పటిలోగా నగదు జమ చేస్తారని గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలను ప్రశ్నించారు. అనంతరం రైతులతో విడిగా సమావేశం నిర్వహించారు. ముందుగా నిర్ణయించిన ధర తమకు యాజమాన్యాలు చెల్లించాల్సిందేనని రైతులు మంత్రికి విన్నవించారు. జిల్లాలోని 31,929 మంది రైతులకు కిలోకి రాయితీగా రూ.4 చొప్పున ప్రభుత్వం రూ.146.84 కోట్లు చెల్లించిందని చెప్పారు. రైతులకు గుజ్జు పరిశ్రమలు త్వరలో చెల్లింపులు జరిపేలా చర్యలు చేపట్టామని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వివరించారు.

ఆపదమిత్ర వాలంటీర్లుగా అవకాశం

చిత్తూరు (క్రీడలు): కేంద్ర యువజన వ్యవహారాలు- క్రీడామంత్రిత్వ శాఖ, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలోఆపదమిత్ర వాలంటీర్లుగా పనిచేసేందుకు ఆసక్తిగల యువతకు అవకాశం కల్పిస్తున్నట్లు మైభారత్ జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్ తెలిపారు. వివరాలకు చిత్తూరు గిరింపేటలోని తమ కార్యాలయంలో, 99081 27829లో సంప్రదించాలన్నారు.

రేపు పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ నగదు జమ

చిత్తూరు (వ్యవసాయం): రబీ సాగు రైతులకు పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి రాయితీ నగదు బుధవారం జమ కానుంది. జిల్లాలో పీఎం కిసాన్ కింద 21వ విడతగా 1,67,900 మంది రైతులకు రూ.2 వేలు చొప్పున రూ.33.58 కోట్లు.. అన్నదాత సుఖీభవ కింద 3,73,653 మంది లబ్ధిదారులకు రూ.5 వేలు చొప్పున రూ.136.46 కోట్లు నగదు జమ కానున్నట్లు జేడీఏ మురళీకృష్ణ తెలిపారు.

నడుమూరులో కుంకీ ఏనుగుతో పలమనేరు సబ్ డీఎఫ్‌వో వేణుగోపాల్, కుప్పం అటవీ క్షేత్రాధికారి జయశంకర్

కుంకీలకు మరికొంతకాలం శిక్షణ అవసరం

పలమనేరు, కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ముసలిమడుగు ఏనుగుల శిబిరంలోని కుంకీలకు మరికొంత కాలం శిక్షణ అవసరమని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం శిబిరంలో ఉన్న ఆరు ఏనుగుల్లో నాలుగు కర్ణాటక నుంచి.. మిగతా రెండింటిని ననియాల నుంచి జయంత్, వినాయక్ అనే రెండు పూర్తి శిక్షణ పొందిన ఏనుగులు వచ్చిన విషయం విదితమే. కర్ణాటక నుంచి వచ్చిన రంజన్, అభిమన్యు, కృష్ణ, దేవా అనే కుంకీల్లో దేవాకు కన్ను వద్ద గాయం ఇంకా నయం కాలేదు. ఇక రంజన్ మొండితనం వీడలేదు. ఈ నేపథ్యంలో ఈ నాలుగు ఏనుగులకు మరికొంతకాలం శిక్షణ ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. సోమవారం జయంత్, వినాయక్‌లను కుప్పం మండలం నడుమూరుకు తీసుకెళ్లారు. ఈ విషయమై డీఎఫ్‌వో శ్రీనివాసులు మాట్లాడుతూ.. కర్ణాటక నుంచి వచ్చిన నాలుగు ఏనుగులకు మరికొంత కాలం శిక్షణ అవసరమని.. అది ఎంత కాలమనే విషయం చెప్పలేమన్నారు. తిరుపతి జూ నుంచి మరో రెండు ఏనుగులను తెప్పించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.

సమాజంలో చైతన్యం తీసుకురావాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సాహితీవేత్తలు సమాజంలో చైతన్యం తేవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఉప గ్రంథాలయాధికారి గజేంద్రబాబు పిలుపునిచ్చారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం సీఆర్‌రెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కవి సమ్మేళనం నిర్వహించారు. పలు అంశాలపై కవితల్ని ఆలపించి ఆకట్టుకున్న కవుల్ని ఘనంగా సత్కరించారు. రచయితలు సహదేవనాయుడు, గిరిధరన్, అరుణకుమారి, శ్రీరంజని, లత, పురుషోత్తం పాల్గొన్నారు.

సత్కారం అందుకున్న కవులు

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Renovation of Inspection pit at Bus Depot Nidadavolu, in East Godavari District. 2. Renovation of Inspection pit at Bus Depot Ramachandrapuram, in Dr. BRA Konaseema District. 3. Retrofitting of the Toilets in Bus Station at Tanuku, West Godavari District. 4. Raising of Damaged C.C Pavement in turning near alighting point, in gate approach and at platforms in NBSC Eluru, Eluru District. 5. Construction of toilets with septic tank in Bus Station at Gurajala in Palnadu District 6. Providing Cement Concrete Pavement in front of platforms 16 to 19 and In gate at old bus station at Tenali, Guntur District. 7. Providing Cement Concrete Pavement at North side of Bus Depot at Ponnuru, Guntur District, 8. Providing CC Pavement on west side of Bus station at Markapuram, Prakasam District, 9. Providing CC Pavement to the yard of Bus Station at Buchireddypalem, SPSR Nellore District. 10. Providing Cement Concrete Pavement to the Yard of Bus station at Pocalakuru, SPSR Nellore District. 11. Re-Construction of Collapsible stage compound wall on west side near main Garage of Bus Depot-II at Chittoor, Chittoor District. 12. Construction of new Toilet Block and 100 users Septic Tank in Bus Depot-I at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 02.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time 08.12.2025, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 20/CCE/APSRTC/2025-26, Dt. 17.11.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

రెండవ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మా పేషంట్లకు. సహ డాక్టర్లకు మరియు శ్రేయోభిలాషులకు
మా హృదయపూర్వక కృతజ్ఞతలు..
BHAVANA HOSPITAL
GYNAEC AND MATERNTY CARE
★ ADVANCED OPERATION THEATER
★ 24/7 EMERGENCY SERVICES AVAILABLE
- గర్భిణులకు చెకప్స్
- హైరిస్క్ ప్రెగ్నెన్సీ
- రక్తహీనత
- నెలసరి సమస్యలు
- తెల్లబట్ట, లైంగిక వ్యాధులు
- గర్భసంచి పూత
- గర్భాశయ మరియు అండాశయ కేన్సర్ స్క్రీనింగ్
- మెనోపాజ్ సంబంధిత సమస్యలు
- ఎక్కువసార్లు గర్భస్రావం
- సంతానలేమి సమస్యలు
- ఫెర్టిలిటీ సేవలు
- సాధారణ కాన్పులు, సిజేరియన్లు
- ట్యూబెక్టమీ, హిస్టెక్టమీ, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ

ఇచ్చట అన్నిరకముల ఓపెన్ మరియు లాపరోస్కోపి సర్జరీలు చేయబడును
Dr. BHAVANA TC
స్త్రీ వైద్య నిపుణులు
MS (OBGY), F.MAS, F.ART
Consultant Obstetrics and Gynaecology
Infertility specialist and laparoscopic surgeon
Ex Registrar - Fernandez Hospital, Hyderabad
#10-13-494, Reddy and Reddy Colony, RUSSH Hospital Line
Opp. Clarity Scans, Tirupati - A.P.
Cell: 7032214108, Email: drtcbhavana@gmail.com

వయోవృద్ధులను ఆదరించకపోవడం చట్టరీత్యా నేరం

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి పద్మజ

చిత్తూరు (న్యాయవిభాగం), న్యూస్‌టుడే: వయోవృద్ధులను నిరాదరణకు గురిచేయడం చట్టరీత్యా నేరమని జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి ఎం.వి.ఎన్.పద్మజ పేర్కొన్నారు. స్థానిక తపోవనం, అంబేడ్కర్ నగర్‌లో వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. న్యాయపరమైన సమస్యలు ఎదుర్కొంటున్న వయోవృద్ధులు కలెక్టర్, ఆర్డీవో కార్యాలయాలు, జిల్లా న్యాయసేవా సదన్‌ను సంప్రదిస్తే న్యాయం పొందవచ్చన్నారు.

రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్‌లో రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఆర్వో మోహన్‌కుమార్ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో సోమవారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

వన్‌స్టాప్‌లో తాత్కాలిక ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: స్థానిక వన్‌స్టాప్ కేంద్రంలో సహాయకురాలు పోస్టుకు అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐసీడీఎస్ పీడీ వెంకటేశ్వరి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 25-42 ఏళ్ల వయసు, సంబంధిత రంగంలో అనుభవం ఉన్నవారు అర్హులని స్పష్టం చేశారు. వివరాలకు చిత్తూరు ఐసీడీఎస్ పీడీ కార్యాలయాన్ని సంప్రదించాలని, దరఖాస్తులను ఈ నెల 25లోగా కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

బాలాజీ రైల్వే డివిజన్‌కు వినతి

చిత్తూరు(కొంగారెడ్డిపల్లి), న్యూస్‌టుడే: బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని సాధన సమితి నాయకులు సోమవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీ స్పందిస్తూ బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు అంశం సీఎం చంద్రబాబు సహా కేంద్రం దృష్టికి తీసుకెళ్తానన్నారు. సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్, తిరుపతి ఫిలిం సొసైటీ ఛైర్మన్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూత

రేపటి నుంచి గుర్తింపు శిబిరాలు

చిత్తూరు (జిల్లా పంచాయతీ): దివ్యాంగులు, వయోవృద్ధులకు చేయూతగా సహాయ పరికరాలు ఇవ్వనున్నారు. అలింకో సంస్థ ద్వారా విభిన్న ప్రతిభావంతులను పరీక్షించి అవసరమైన పరికరాలు తీసుకునేందుకు వారిని గుర్తించేందుకు రేపటి నుంచి శిబిరాలు నిర్వహించనున్నామని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ విక్రమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

అందజేసే పరికరాలు: చేతికర్రలు, వాకర్లు, వాకర్స్, వీల్‌ఛైర్లు, వినికిడి యంత్రాలు, బ్యాటరీ సైకిళ్లు, రోలోటేర్స్, ఎం.ఎస్.కిట్స్, అంధుల చేతి వాచీలు, చేతికర్రలు, టచ్‌ఫోన్, వాయిస్ ఫోన్‌తో పాటు వివిధ పరికరాలు.

తేదీల వారీగా.. 19న చిత్తూరు పీవీకేఎన్ డిగ్రీ కళాశాల, 20న కార్వేటినగరం జడ్పీ ఉన్నత పాఠశాల, 21న ఐరాల జడ్పీ ఉన్నత పాఠశాల, 22న నగరి పీసీఎన్ బాలుర ఉన్నత పాఠశాల, 23న సదుం జడ్పీ ఉన్నత పాఠశాల, 24న వి.కోట జడ్పీ ఉన్నత పాఠశాల, 25న గుడుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల, 26న శాంతిపురం జడ్పీ ఉన్నత పాఠశాల.

■ జిల్లాలోని వారువారి సౌలభ్యాన్ని బట్టి ఏ శిబిరంలోనైనా హాజరై వివరాలు తెలియజేయవచ్చని ఏడీ స్పష్టం చేశారు. **తేవాల్సినవి:** దివ్యాంగులు యూడీఐడీ కార్డు, ఆధార్, రేషన్ కార్డు, సదరం ధ్రువపత్రం, 4 ఫొటోలు, రెండు మొబైల్ నంబర్లు, అన్నింటివీ రెండు సెట్ల జిరాక్స్‌లు. ■ వయోవృద్ధులు పై ధ్రువపత్రాలతో పాటు 60 ఏళ్లలోపు ఉన్నవారు సదరం ధ్రువపత్రంతో రావాలి. 60 ఏళ్ల పైబడిన వారికి సదరం పత్రం అవసరం లేదు.

'డయల్ యువర్ సీఎండీ'కి 67 వినతులు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో సోమవారం జరిగిన డయల్ యువర్ సీఎండీ కార్యక్రమానికి 67 సమస్యలు వచ్చాయి. సీఎండీ శివశంకర్ లోతేటి అధికారులతో కలిసి ఫోన్ ద్వారా వినియోగదారుల సమస్యలు తెలుసుకున్నారు. లోఓల్టేజీ, నియంత్రికలు, సరఫరాలో అంతరాయం వంటి సమస్యలను ఎక్కువగా నివేదించారు.

ప్రజా సమస్యల్ని సత్వరమే పరిష్కరించాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల్ని సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారుల్ని ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో సమస్యలపై 274 వినతులు అందాయి. శిక్షణ కలెక్టర్ నరేంద్రపాడల్, డీఆర్వో మోహన్‌కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు ఇతర అధికారులు ఉన్నారు.

పురుగు మందు తాగిన నందినిని ఆసుపత్రికి తీసుకెళ్తున్న పోలీసులు

మహిళ ఆత్మహత్యాయత్నం.. వ్యవసాయ భూమి దారి సమస్యను అధికారులు పరిష్కరించడం లేదని ఆరోపిస్తూ వి.కోట మండలం మిట్టూరుకు చెందిన నందిని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. పోలీసులు ఆమెను కారులో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గ్రామంలోఉన్న ఎకరా భూమికి దారి లేకపోవడంతో అవస్థలు పడుతున్నట్లు వీఆర్వో, తహసీల్దార్‌కు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని నందిని వాపోయారు. తమ వేదన తీర్చేవారు లేకపోవడంతో ఆత్మహత్యకు యత్నించినట్లు చెప్పారు.

పొలానికి దారి ఏర్పాటు చేయాలి.. పొలానికి దారి ఏర్పాటుచేయాలని బైరెడ్డిపల్లి మండలం గౌనితిమ్మేపల్లికి చెందిన ఎస్సీ, ఎస్టీలు విన్నవించారు. 60 మంది రైతులకు చెందిన భూములకు వెళ్లేందుకు గతంలో బండి దారి వినియోగించేవారమని.. కొందరు కంచె వేసి దారి లేకుండా చేశారని ఆరోపించారు. అధికారులు విచారించి న్యాయం చేయాలని కోరారు. * తమకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సదుం మండలం బూరగమంద యానాది కాలనీ వాసులు విన్నవించారు.

ప్రజల్లో నమ్మకం పొందేలా.. **చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే:** జిల్లా పోలీసు ఏఆర్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 38 ఫిర్యాదులు వచ్చాయి. ఎస్పీ తుషార్‌డూడి వాటిని స్వీకరించి కష్టాలు తెలుసుకున్నారు. అనంతరం సబ్ డివిజన్ అధికారులతో సమీక్షించారు. ఒత్తిడి, రాజకీయ సిఫార్సులకు లొంగకుండా బాధితుల పక్షాన నిలబడాలన్నారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతికి 12km దూరం నార్త్, ఈస్ట్ కార్నర్ TUDA ఫైనల్ అప్రూవల్ ప్లాట్స్ అం|| తక్కువ ధరకే అమ్మబడును. ✆ 77991 81448, 94943 92069.

JOBS

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిటైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860.

గాయత్రి హాస్పిటల్‌లోని ఇంట్లో పనిచేయుటకు పనిమనిషి కావలెను. D.No.484&485, వి.వి.మహల్ రోడ్డు, లలిత జ్యువెలరీ ప్రక్కన, తిరుపతి. 0877-2253714, 2228082,78422 89558.

శ్రీచరిత్ హాస్పిటల్స్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్ (Male) కావలెను. రెడ్డి&రెడ్డి కాలనీ, ఆశాలత హాస్పిటల్ ఎదురుస్ట్రీట్, ICICI బ్యాంక్‌లైన్, తిరుపతి. ✆0877-2222177, 80083 75568.

విజయవాడ, కానూరు నందు ప్రముఖ సివిల్స్ అకాడమీ & ఇంటర్, డిగ్రీ కాలేజిలో పని చేయుటకు అనుభవం గల వైస్ ప్రిన్సిపాల్స్, PROs, టెలీకాలర్స్ కావలెను. ✆ 99123 39788.

SLN మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నందు సూళ్లూరుపేట, నాయుడుపేట బ్రాంచీలలో పని చేయుటకు మేనేజర్లు, అకౌంటెంట్లు, సిస్టం ఆపరేటర్లు, సైట్ ఇన్‌ఛార్జ్‌లు, డ్రైవర్లు కావలెను. ఆసక్తిగల వారు సంప్రదించండి. Contact: ✆ 70975 25709.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG).

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గ్రామకంఠం.. ఆక్రమణల గ్రహణం

కబ్జాకు గురైన భూమి

కార్వేటినగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు కబ్జారాయుళ్లు వాలిపోతున్నారు. కార్వేటినగరం మండలం సుద్దగుంట గ్రామానికి గతంలో ఇక్కడి సంస్థానాధీశులు 2.64 ఎకరాల స్థలాన్ని ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చారు. సర్వే నంబరు 178-5ఎలోని ఈ భూమి గ్రామ కంఠం పరిధిలోకి వస్తుంది. ఇళ్ల నిర్మాణానికిపోను మిగిలిన స్థలంలో కమ్యూనిటీ భవన నిర్మాణం, కర్మక్రియల నిర్వహణ కోసం ఉపయోగించాలని నిర్ణయించారు. ఇటీవల కొందరు కబ్జాదారులు ఈ స్థలాన్ని చదునుచేసి ఆక్రమించుకుంటున్నారు. 'రెవెన్యూ అధికారులు సర్వేచేసి సరిహద్దులు ఏర్పాటు చేయాలి. భూమిని అభివృద్ధి పనులకు, నిరుపేదలైన వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయడానికి ఉపయోగించాలి' అని గ్రామస్థుడు ఉసురుపాటి పద్మనాభం విన్నవించారు.

కఠిన చర్యలు: సుద్దగుంటలో గ్రామకంఠం భూమి ఆక్రమించుకున్న విషయం నా దృష్టికి రాలేదు. వెంటనే వెళ్లి సర్వే చేపడతాం. విచారణలో గ్రామకంఠం భూమి ఆక్రమణకు గురైనట్లు వెల్లడైతే చర్యలు తీసుకుంటాం. **- నాగరాజు, తహసీల్దారు**

(c) eenadu

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

నిత్యాన్నదాన పథకానికి విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: వరసిద్ధి వినాయక స్వామి నిత్యాన్నదాన పథకానికి కాణిపాకానికి చెందిన లంకిపల్లి పద్మావతమ్మ, శివ సుబ్రహ్మణ్యం నాయుడు రూ.లక్ష, కడప జిల్లా పులివెందుల వాస్తవ్యులు తిరుమలరెడ్డి రూ.లక్ష వేర్వేరుగా ఏఈవో రవీంద్రబాబు, ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబుకు సోమవారం అందజేశారు. దాతలు, కుటుంబ సభ్యులకు స్వామి వారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు.

విరాళం అందజేస్తున్న శివ సుబ్రహ్మణ్యంనాయుడు

నాలుగు వినతుల స్వీకరణ

చిత్తూరు గ్రామీణ: స్పందనలో ప్రజలు, రైతుల నుంచి నాలుగు వినతులు అందాయని అర్బన్ తహసీల్దారు కులశేఖర్ తెలిపారు. గ్రామీణ మండల కార్యాలయంలో జరిగిన స్పందనలో ఆరు వినతులు అందాయని గ్రామీణ తహసీల్దారు విజయకుమార్ పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, పాలసముద్రం: సమస్య: బాలకృష్ణాపురం పంచాయతీ చిత్తూరు ప్రధాన రహదారి నుంచి ఆముదాల పుత్తూరు గ్రామానికి వెళ్లే మార్గం ముళ్లకంపలతో కమ్మేసింది. - **మహిదాస్, గ్రామస్థుడు**

సమాధానం: గ్రామస్థులకు అసౌకర్యం కలగకుండా రహదారి నిర్మింపజేస్తాం. ముళ్లకంపలు తొలగింపజేస్తాం.
- **సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో**

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై అందే ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ ప్రసాద్ ఆదేశించారు. నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రెవెన్యూ విభాగానికి 5, ఇంజినీరింగ్ 4, టిడ్కో 3, పింఛను ఒకటి చొప్పున మొత్తం 12 వినతులు అందాయి. ఎంఈ వెంకట్రామిరెడ్డి, సహాయ సిటీ ప్లానర్ నాగేంద్ర, ఎంహెచ్‌వో లోకేష్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు వేగవంతం.. చిత్తూరు నగరం: నగరంలో పారిశుద్ధ్య పనుల్ని వేగవంతం చేయాలని మేయర్ అముద సూచించారు. 19వ డివిజన్ పరిధిలోని భజనవీధి, మరాఠవీధి, చిత్తూరమ్మగుడివీధుల్లో పారిశుద్ధ్య పనుల్ని సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.

సత్యసాయి వ్రతకల్ప పూజలు.. చిత్తూరు(సంతపేట): సత్యసాయి శత జయంతి ఉత్సవాలు గిరింపేటలోని సత్యసాయి మందిరంలో సోమవారం ప్రారంభమయ్యాయి. పతాకావిష్కరణ, గణపతి పూజ, భజన, సత్యసాయి వ్రతకల్ప పూజలు నిర్వహించారు. మహామంగళ హారతి. ప్రసాద వితరణ చేశారు.

శాస్త్రోక్తంగా ప్రదోష కాలాభిషేకం.. కాణిపాకం, న్యూస్‌టుడే: ప్రదోష కాల సమయంలో మరగదాంబికా సమేత శ్రీ మణికంఠేశ్వరస్వామి వారి మూలవిగ్రహానికి, ప్రాంగణంలో కొలువుదీరిన మహానందికి ఏకకాలంలో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహించారు. ఏఈవో రవీంద్రబాబు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

ధనపాల్‌కు సత్కారం.. పుత్తూరు: పట్టణ తెదేపా ప్రధాన కార్యదర్శి, మొదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.ఎన్.ధనపాల్‌ను సోమవారం తెదేపా కార్యాలయంలో ముస్లిం మైనార్టీ నాయకులు సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే భానుప్రకాష్ ఆశీర్వాదంతో తనకు ఈ పదవి వచ్చిందన్నారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు జీవరత్నం, నాయకులు మహమ్మద్ నబి, మహమ్మద్ రఫీ, పటేల్, హామీద్‌బాషా, హైదర్, ఈశ్వర్‌యాదవ్, రజని, మోహన పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రథమ అజెండా

న్యూస్‌టుడే, పుత్తూరు

అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పట్టణవాసుల సంపూర్ణ సహకారంతో పుత్తూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నామని, అదే తన ప్రథమ అజెండా అని నూతన కమిషనర్ డి.వి.నాగేశ్వరరావు పేర్కొన్నారు.. తాగునీటి ఎద్దడి రానీయకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతామని, స్వచ్ఛ పుత్తూరు సాధనకు కంకణం కట్టుకుంటామని స్పష్టం చేశారు.. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సహకారంతో నిధులు తెప్పించుకుని పట్టణాన్ని తీర్చిదిద్దుతామన్నారు.. తాజాగా బాధ్యతలు చేపట్టిన ఆయన పట్టణాభివృద్ధి, పలు అంశాలపై 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

ముఖాముఖి

● తాగునీటి ఎద్దడి రానీయం
● స్వచ్ఛ పుత్తూరుకు ప్రత్యేక ప్రణాళిక
● 'న్యూస్‌టుడే'తో మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు

పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యం..

పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇస్తా. ప్రస్తుతం ఏడుగురు రెగ్యులర్, 64 మంది కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్నారు. వీరితో సమావేశం నిర్వహించి నిత్యం ప్రాధాన్యతా క్రమంలో చెత్త తరలించేలా చూస్తా. వారం రోజుల్లో పారిశుద్ధ్య పరిస్థితిలో మార్పు తెస్తాం. కాలువలు, వాటి పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తాం. ప్రజలు చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తబండి వచ్చినపుడు ఇవ్వాలి. తద్వారానే స్వచ్ఛ పుత్తూరు లక్ష్యం సాధించగలం.

తాగునీటి సమస్య లేకుండా..

రానున్న వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ఇప్పటినుంచే చర్యలు తీసుకుంటాం. 27 వార్డుల్లో 15చోట్ల నిత్యం తాగునీరు అందిస్తున్నాం. మిగిలిన 12చోట్ల రోజు మార్చి రోజు ఇస్తున్నాం. త్వరలో 24 గంటలు విద్యుత్తు సరఫరా ఇవ్వనుండటంతో నిత్యం పట్టణ ప్రజలకు తాగునీరు అందిస్తాం. ఇళ్ల కొళాయిలు 6,600 ఉన్నాయి. ఏటా నీటి పన్ను డిమాండ్ రూ.75.69 లక్షలు ఉంటే ఈ ఏడాది ఇప్పటికి రూ.23.35 లక్షలు వసూలైంది. బకాయిలు, పన్ను డిమాండ్ కలిపి రూ.2.32 కోట్లు వసూలు కావాల్సి ఉంది. మొత్తం పన్ను వసూలైతే మౌలిక వసతుల కల్పనకు ఇబ్బంది ఉండదు. ప్రజలు నీటిపన్ను బకాయిలు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలి.

తుడా నిధులతో ..

తుడా నిధులతో అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సంకల్పించారు. ఇప్పటికే రూ.16 కోట్లతో ప్రతిపాదనలు పంపగా రూ.4 కోట్లు మొదటి విడతగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ నిధులతో పట్టణంలోని సీసీ రోడ్లు, డ్రెయిన్లు, మౌలిక వసతులు కల్పిస్తాం. రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.2 కోట్ల పనులకు సంబంధించి త్వరలోనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తిచేయిస్తాం. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2 కోట్లు వచ్చాయి.

కంపోస్టు తయారీకి చర్యలు..

ప్రస్తుతం కంపోస్టు యార్డులో సెగ్రిగేషన్ సాగుతోంది. అదంతా పూర్తిచేశాక మున్సిపాలిటీ తరపున తడిచెత్తను ప్రత్యేక పద్ధతుల్లో మగ్గబెట్టి ఎరువు తయారు చేసి రైతులకు విక్రయిస్తాం. తద్వారా మున్సిపాలిటీకి ఆదాయం పెరుగుతుంది. పొడిచెత్తను ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల్లూరు సమీప ఐటీసీ కంపెనీకి తరలిస్తాం. కంపోస్టు తయారీకి అవసరమైన యంత్రాలు కొనుగోలు చేసి ఆ ప్రక్రియ త్వరలో ప్రారంభిస్తాం.

అభివృద్ధిలో మిన్న..

పురపాలికలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తా. ఉదయమే వార్డుల్లో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు, ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటా.

రాష్ట్ర స్థాయికి కల్యాణపురం విద్యార్థులు

పుత్తూరు, న్యూస్‌టుడే: చిత్తూరు పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో కల్యాణపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం ఆనందబాబు పేర్కొన్నారు. అండర్-14 విభాగంలో ఉదయ్‌కిరణ్ రెడ్డి, సంజనశ్రీ, అండర్-17లో నవ్యశ్రీ, మౌనిక, చైతన్యకుమార్, 19 బేస్‌బాల్ పోటీల్లో వైష్ణవి, కామాక్షి, చరణ్‌సాయి ఎంపికయ్యారన్నారు. అండర్-17కి ఎంపికైనవారు ఈ నెల 20న పశ్చిమగోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో, అండర్-14కి ఎంపికైనవారు 22న కడప జిల్లా పులివెందులలో జరిగే పోటీల్లో పాల్గొంటారని పీఈటీ జయప్రకాష్ తెలిపారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు సోనియా

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: ఎగువ రాగిమానుపెంట జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని సోనియా 69వ స్కూల్ గేమ్స్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైందని హెచ్‌ఎం నాగమణి సోమవారం తెలిపారు. ఈ విద్యార్థిని ఈ నెల 20 నుంచి 22 వరకు పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరంలో నిర్వహించనున్న అండర్-17 రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని చెప్పారు. సోనియాను ఉపాధ్యాయులు అభినందించారు.

సత్వరమే వ్యవసాయ సర్వీసుల జారీ

చిత్తూరు(మిట్టూరు) : చిత్తూరు అర్బన్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న 335 వ్యవసాయ విద్యుత్తు సర్వీసుల జారీకి సత్వర చర్యలు చేపట్టామని ఈఈ మునిచంద్ర సోమవారం తెలిపారు. త్వరగా వంద శాతం సర్వీసుల జారీ పూర్తిచేస్తామన్నారు. విద్యుత్తు సమస్యలపై అందిన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించామని, క్షేత్రస్థాయికెళ్లి పరిశీలిస్తున్నామన్నారు.

అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రదానం

సావిత్రి

పుత్తూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ సావిత్రి పీహెచ్‌డీ పట్టా పొందారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి చెందిన డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి పర్యవేక్షణలో 'రోల్ ఆఫ్ ద పొలిటికల్ స్కూల్స్ ఇన్ ద ప్రావిన్షియల్ కమ్యూనిస్టు ఐడియాలజీ ఇన్ ఆంధ్ర 1934-56' అంశంపైన సావిత్రి పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించడంతో డాక్టరేట్ ప్రదానం చేశామని వర్సిటీ పరిశోధన, అభివృద్ధి మండలి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. సుధాకర్ తెలిపారు. ఆమెను కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి, అధ్యాపకులు నరసింహులు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, వరలక్ష్మి, బాబురావు, వాసవి, పద్మావతి అభినందించారు.

చెరువును పరిరక్షించాలని వినతి .. పుత్తూరు, న్యూస్‌టుడే: వడమాలపేట మండలం ఎస్‌బీఆర్‌పురం పరిధిలో 500 ఏళ్ల క్రితం కార్వేటినగరం సంస్థానాధీశులు నిర్మించిన గూళూరు చెరువును పరిరక్షించాలని ఆయకట్టు సంఘం అధ్యక్షుడు వెంకట్రాయులు కోరారు. రైతులతో కలిసి తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వారు వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.. బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో స్థానిక విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి శ్రీకాంత్‌రెడ్డి పర్యవేక్షించారు

విజేతలతో విజయం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జీవరత్నంనాయుడు, అధ్యాపకులు

ఆర్‌కే జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌బాబు, అధ్యాపకులతో విజేతలు

విద్యార్థులు పోటీతత్వం అలవరచుకోవాలి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వం అలవరచుకుంటే అన్ని రంగాల్లో రాణిస్తారని విజయం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జీవరత్నం నాయుడు తెలిపారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా స్థానిక విజయం జూనియర్ కళాశాలలో సోమవారం.. 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై వక్తృత్వ పోటీ నిర్వహించారు. ఎల్. అభినయ, ఎ. భృతి, సి. జ్యోతిష్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ● ఆర్‌కే జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపన్యాసం పోటీలో ఇంటర్ విద్యార్థులు డి.పూజ, పీఎస్. జాహ్నవి, హెచ్. లిఖిత్‌కుమార్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరికి ప్రిన్సిపల్ రమేష్‌బాబు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపన్యసించి.. బహుమతులు సాధించి

పుత్తూరు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా.. పట్టణంలోని హిమజ జూనియర్ కళాశాలలో సోమవారం 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై ఉపన్యాస పోటీ నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో అఫ్రోజ్, సుజాత, సంజన విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ శ్రీధర్ బహుమతులు అందజేశారు. అధ్యాపకులు ప్రభు, సుబ్రమణి, అశోక్, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

హిమజ జూనియర్ కళాశాలలో ఉపన్యసిస్తున్న విద్యార్థిని

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ శ్రీధర్

నగరంలోని పలు ప్రాంతాల్లో భవన నిర్మాణ వ్యర్థాలను ట్రాక్టర్లలో తెచ్చి శివారు ప్రాంత రోడ్లకు ఇరువైపులా వేస్తుండటంతో రాకపోకలకు సమస్య ఏర్పడింది. రాత్రివేళ వీటిని గుర్తించలేక చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నగరపాలక సంస్థ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా పట్టించుకోకుండా వ్యర్థాలను ఇష్టారాజ్యంగా వేస్తుండటం గమనార్హం. గంగినేని చెరువు వెనక నుంచి గొడుగుమూరుకు వెళ్లే మార్గంలోనూ వ్యర్థాలు ఇలానే వేస్తున్నారు.

- **న్యూస్‌టుడే, చిత్తూరు నగరం**

తెదేపాను మరింత బలోపేతం చేయాలి .. పాలసముద్రం: రానున్న ఎన్నికల్లోనూ విజయభేరి మోగించేందుకు తెదేపాను మరింత బలోపేతం చేయాలని కార్వేటినగరం ఏఎంసీ ఛైర్మన్ జనార్దన్‌రాజు పేర్కొన్నారు. నూతన తెదేపా అధ్యక్షులు తాళ్లూరి శివయ్యను.. సోమవారం ఆముదాల గ్రామంలో ఘనంగా సత్కరించారు. ఆపై అనంతరం వ్యవసాయ కార్యాలయంలో రైతులకు యూరియాను పార్టీ అధ్యక్షుడు శివయ్య పంపిణీ చేపట్టారు. పలు గ్రామాల్లో సీసీరోడ్ల పనులు పరిశీలించారు. పెనుమూరు ఏఎంసీ వైస్ ఛైర్మన్ అరుళ్‌నాథన్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కఠారి మోహన్ దంపతులకు నివాళి

చిత్తూరు(జిల్లా పంచాయతీ): దివంగత మాజీ మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతుల పదో వర్ధంతి పురస్కరించుకుని సోమవారం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు నివాళులర్పించారు. గంగనపల్లిలోని వారి సమాధుల వద్ద కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేసి, వారి సేవలు గుర్తుచేసుకున్నారు. ఎం.ఎస్.ఆర్.కూడలిలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు అన్నదానం చేశారు.

అన్నదానం చేస్తున్న ఎంపీ దగ్గుమళ్ల, ఎమ్మెల్యే మురళీమోహన్

జాతీయ పోటీల్లో పతకాలు

పతకాలు సాధించిన విద్యార్థులు

చిత్తూరు(క్రీడలు), యాదమరి, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి అబాకస్ గణిత మేధ పోటీల్లో గురునగర్ కాలనీలోని సిప్ అబాకస్ సంస్థ విద్యార్థులు పతకాలు సాధించారని నిర్వాహకులు లత, మురళి తెలిపారు. చెన్నైలో ఆదివారం జరిగిన పోటీల్లో యుక్తశ్రీ, భార్గవ్(పీఈఎస్ విద్యార్థి), సాయిముకుళిత రజత పతకాలు గెల్చుకున్నారు. వినయ్, దియాష్, మోహిత్, రిషినందన్, గోకుల్, మోక్షిత, మోహిత్, అభినవ్.. కాంస్య పతకాలు సాధించారని పేర్కొన్నారు. యాదమరి పీఈఎస్ పాఠశాల విద్యార్థులు రన్నర్‌గా కె.కార్తీక్‌సాయి, పి.వి.కార్తీక్, జె.కిశోర్, ఎస్.దీక్షిత, ఎన్.వి.విన్నేశ్‌చౌదరి, ఎస్.మోహిత నిలిచారని ప్రిన్సిపల్ వై.వి.కృష్ణబాబు తెలిపారు.

గణనాథుడి సేవలో తెలంగాణ సమాచారశాఖ కమిషనర్.. కాణిపాకం: వరసిద్ధి వినాయకస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర సమాచారశాఖ కమిషనర్ బి.అయోధ్యరెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఆయనకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదా అందజేశారు.

వీధి వ్యాపారులు ఆర్థికంగా ఎదగాలి.. పుత్తూరు, న్యూస్‌టుడే: వీధి వ్యాపారులు ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత ఇస్తున్నాయని కమిషనర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కార్యాలయంలో వీధి వ్యాపారులకు సోమవారం గుర్తింపు కార్డులు అందజేశారు. కమిషనర్‌ను ఏఐటీయూసీ నాయకులు సత్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, గౌరవాధ్యక్షుడు మహేష్, సీఎంఎం సునీత, సీవోలు పాల్గొన్నారు.

కార్తికం.. శివోహం

పెనుమూరు, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం నేపథ్యంలో కలవకుంట శివాలయంలో అర్చకులు నీలకంఠ గురుకుల్, కార్తీక్ గురుకుల్ ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. మహిళలు ఆలయంలో దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. **బంగారుపాళ్యం:** మొగిలీశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తమిళనాడు, కర్ణాటక, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి కామాక్షీ సమేత మొగిలీశ్వరస్వామి దర్శనానికి భక్తులు తరలి వచ్చారు. అన్నదానం చేశారు. **పుత్తూరు:** శ్రీకామాక్షీ సమేత శ్రీసదాశివేశ్వరాలయంలో భక్తులు భారీగా తరలివచ్చి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో శివపార్వతుల కల్యాణం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ మహిళలు పాల్గొన్నారు.

పుత్తూరు: అలంకరణలో శివపార్వతులు

బంగారుపాళ్యం: మొగిలీశ్వరస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

IN THE COURT OF THE HON'BLE IV ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION), CHITTOOR.
I.A.NO.60 of 2025
O.S.NO. 23 of 2025
Between:-
M.Visalakshi ...Petitioner/Plaintiff
And:-
T.Ramamurthy..Respondent/Defendant
To **NOTICE TO RESPONDENT**
(Respondent)
T.Ramamurthy, S/o late T.Chenga Reddy, D.No.4-464, Bodapuru village, Varathuru post, G.D.Nellore Mandal, Chittoor District.
Sir,Please take notice that the Plaintiff filed the above suit for recovery of money and the plaintiff also filed IA.No.60 of 2025 for attachment of the petition schedule property belongs to you before judgment. The above IA stands posted to 05-12-2025 for your appearance. Therefore, you please be appear before the above court on 05-12-2025 at 10-30 A.M. either by you personally or through your Advocate and file your objections if any, otherwise, the matter will be decided ex-parte according to law.
Sd/- U.SESHADRI NAIDU
Advocate for Petitioner/Plaintiff
Place:Chittoor, Date: 16.11.2025

భారమైనా.. దూరమొచ్చాం

వినతిని చూపుతున్న జానకారపల్లె, శంకరయ్యకుంట, అంబేడ్కర్‌నగర్ వాసులు

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు), కలెక్టరేట్

తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఇంకెంత కాలం తిరగాలి.. ఇప్పటికే ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నాం.. మండలాల్లో తమ గోడు ఆలకించే నాథుడే లేడని కన్నీటిపర్యంతమయ్యారు పలువురు అర్జీదారులు.. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది తమ వినతులు అసలు పట్టించుకోవడం లేదని.. దీంతో చేసేదేమీలేక విసిగివేసారి భారమైనా ఇంత దూరం(చిత్తూరు కలెక్టరేట్‌కు) వచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు.

● ఆలకించి పరిష్కరించండి
● బాధితుల వేడుకోలు

శ్మశానానికి రోడ్డు వసతి కల్పించండి..

శ్మశానానికి రోడ్డు, ప్రహరీ నిర్మించాలని చిత్తూరు నగరం 23వ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మణస్వామి, ఆ ప్రాంత వాసులు అధికారులకు విన్నవించారు. జానకారపల్లె, అంబేద్కర్ నగర్, శంకరాయకుంట, ఎంజీఆర్ వీధి, లెనిన్ నగర్ ప్రాంతాల వాసులకు 26వ వార్డు బాలాజీనగర్‌లో శ్మశానం ఉందని, ఎవరు మృతి చెందినా అక్కడే అంత్యక్రియలు నిర్వహిస్తారన్నారు. ఈ శ్మశానానికి పక్కనే మురుగు కాలువ ఉందని, అది దెబ్బతినడంతో మురుగునీరంతా శ్మశానంలో పూర్తిగా నిండిపోతోందన్నారు. ఈ కాలువకు అడ్డుగా ఉన్న రాతి బండ తొలగించాలని, శ్మశానానికి రోడ్డు తదితర సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు.

220 కేవీ విద్యుత్తు లైన్లు వద్దు..

తమ పొలాల మీదుగా 220 కేవీ విద్యుత్తు లైన్లు, స్తంభాలు ఏర్పాటు చేయరాదంటూ వెదురు కుప్పం మండలం యూకేమర్రిపల్లి రైతులు కలెక్టరేట్‌లో అధికారులకు వినతి అందజేసి వేడుకున్నారు. తమ గ్రామంలో 220 కేవీ విద్యుత్తు ఉప-కేంద్రం నిర్మాణానికి భూములు ఇచ్చామని చెప్పారు. ఈ ఉప-కేంద్రానికి సంబంధించి పెద్ద లైన్లు తమ పొలాల్లోనే వస్తున్నాయన్నారు. పొలాల్లో పెద్ద లైన్ల ఏర్పాటుతో పలు ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్తు లైన్ల అలైన్‌మెంట్‌ను మార్పు చేయాలని అధికారులకు వినతి అందజేశారు.

కలెక్టరేట్ వెలుపల యూకేమర్రిపల్లి గ్రామస్థులు

రూ.15 వేలు దివ్యాంగ పింఛనుకు వినతి

అనారోగ్యం కారణంగా పూర్తిగా నడవలేను. ప్రస్తుతం తనకు దివ్యాంగ పింఛను రూ.6వేలు అందజేస్తున్నారు. రూ.15 వేలు పింఛను మంజూరు చేయాలని పెనుమూరు వాసి మహాధీర్ అధికారులను వేడుకున్నాడు. తన వైద్యానికి ఎక్కువగా ఖర్చవుతోందని వాపోయాడు. తన పనులు తాను చేసుకోలేకున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు.

బాలిక అదృశ్యం

బంగారుపాళ్యం: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(17) ఈ నెల 12 నుంచి కనిపించడం లేదని, ఆ బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు సోమవారం తెలిపారు.

పంచాయతీ కార్యదర్శి హఠాన్మరణం

మాధవ (పాత చిత్రం)

గుడిపాల: ఏఎల్‌పురం గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ(61) గుండెపోటుతో సోమవారం హఠాన్మరణం చెందారు. ఆయన తన ఇంటి వద్ద కూర్చొని ఉండగా అకస్మాత్తుగా ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబీకులు చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మరణించాడని వైద్యులు ధ్రువీకరించారు.

వాహనాల సీజ్

పూతలపట్టు: పి.కొత్తకోట రెవెన్యూ పరిధిలోని తిరుమలకొండయ్యగారిపల్లె సమీప అడ్డగుట్ట పక్కనున్న ప్రభుత్వ గుట్టలో మట్టిని జేసీబీలతో ట్రాక్టర్లలో తరలిస్తుండగా గ్రామస్థులు సోమవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ రమేష్‌బాబు ఆదేశాల మేరకు జేసీబీ, రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు. అక్కడ ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేశారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

బంగారుపాళ్యం: మహాసముద్రం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం రెడ్డి(48) చిత్తూరు-పలమనేరు హైవేలో తంబుగానిపల్లె వద్ద సోమవారం రాత్రి రోడ్డు దాటుతుండగా కర్ణాటక రాష్ట్రం మంగళూరు నుంచి తిరుపతికి వెళ్తున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు తెలిపారు.



(c) eenadu

కుర్చీల వితరణ.. పలమనేరు: పట్టణంలోని బార్ అసోసియేషన్‌కు పెద్దపంజాణి మండలం శివాడి గ్రామ సేవా సమితి సభ్యులు కుర్చీలను వితరణగా అందించారు. సోమవారం కుర్చీలు ఇచ్చిన దాత రామమూర్తికి బార్ సభ్యులు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

పొరపాట్లు సరి చేయండి.. పలమనేరు: మండలంలోని కరిడిమడుగులో రీసర్వే సమయంలో పొరపాట్లు జరిగాయని జిల్లా సర్వే విభాగం డిప్యూటీ డైరెక్టర్ జయరాజు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: మహమ్మద్ పురానికి చెందిన రాజా నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. తెదేపా తరఫున బీమా చేసుకోవడంతో రూ.5 లక్షలు మంజూరు చేశారు. చెక్కును రాజా భార్య మహేశ్వరికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, తెదేపా మండలాధ్యక్షుడు రాజగోపాల్, పంచాయతీ అధ్యక్షుడు కుమార్ తదితరులు సోమవారం అందజేశారు.

నియామకం

పుంగనూరు, న్యూస్‌టుడే: మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ఎన్ఆర్ అశోక్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు యమలా సుదర్శనం సోమవారం ప్రకటన జారీ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు న్యూస్‌టుడే: సమస్య: పలమనేరులోని షికారి కాలనీలో కాలువలు పూడుకుపోయాయి. దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. **- సురేష్**

సమాధానం: సమస్య పరిశీలించి పరిష్కరిస్తాం.

- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: నాయకురాళ్లపల్లెలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. **- హుస్సేన్ సాబ్**

సమాధానం: గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపడతాం.

- పీసీ.సుబ్రహ్మణ్యం, కార్యదర్శి

పుంగనూరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణ పరిధిలోని నక్కబండలోని ఇస్లాంనగర్, గాంధీనగర్ ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగడం లేదు. **- రహంతుల్లా, నక్కబండ**

సమాధానం: వీధిదీపాలకు మరమ్మతులు చేయిస్తాం.

- మహేష్, డీఈఈ

అవగాహన కల్పిస్తున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వరుణ్‌తేజ్

తల్లిదండ్రులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పుంగనూరు, కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పోషణలో నిర్లక్ష్యంగా ఉండే పిల్లలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జూనియర్ సివిల్ జడ్జి కృష్ణవంశీ పేర్కొన్నారు. సోమవారం పుంగనూరులోని ఎంసీవీ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పిల్లల కోసం ఎన్నో త్యాగాలు చేసే తల్లిదండ్రులను మలివయసులో అనాథలుగా వదిలేయడం తగదన్నారు. ❖ తల్లిదండ్రులు, వృద్ధుల రక్షణకు ప్రత్యేక చట్టాలు అందుబాటులో ఉన్నాయని అదనపు జూనియర్ సివిల్ జడ్జి వరుణ్‌తేజ్ పేర్కొన్నారు. కుప్పంలో సదస్సు నిర్వహించి అవగాహన కల్పించారు. ఆర్పీఎఫ్ ఏఎస్సై అమరేష్, రైల్వే పోలీసులు, విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకుడు సెల్వం తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణకు మరో అవకాశం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు అదనపు లోడు క్రమబద్ధీకరణ కొనుగోలుపై రాయితీని కూటమి ప్రభుత్వం వినియోగదారులకు మరో అవకాశాన్ని కల్పించింది. 'సర్వీసుకు అధిక లోడ్ ఉంటే.. ఈ ఆఫర్ అందుకోండని' అధికారులు ప్రచారం చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి నుంచి జూన్ 30 వరకు 50 శాతం రాయితీతో అదనపు లోడ్ కొనుగోలు చేసుకునే అవకాశం ఇచ్చింది. మళ్లీ మరో అవకాశంగా డిసెంబరు నెలాఖరు వరకు ఇచ్చింది. మీసేవా కేంద్రాల్లో, విద్యుత్తు సరఫరా సంస్థ(ఏపీఎస్పీడీసీఎల్) వెబ్‌సైట్‌లో కావాల్సిన కిలో వాట్‌కు తగిన సొమ్ము చెల్లించి అదనపు లోడ్‌ను క్రబద్ధీకరించుకోవచ్చు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ అధికారులు ప్రచారం ముమ్మరం చేస్తున్నారు.

చెల్లింపులు (రూ.లలో) ఇలా..

సబ్ డివిజన్	సర్వీసులు	చెల్లింపు
పలమనేరు	89	1,44,000
పుంగనూరు	174	3,09,600
సదుం	111	2,28,000

(కి.వా)	పాత ధర(రూ.)	తగ్గించిన ధర
1	2,250	1,250
2	4,450	2,450
3	6,650	3,650
4	8,850	4,850
5	11,050	6,050

సద్వినియోగం చేసుకోండి..

గృహ వినియోగదారులు తమ విద్యుత్తు సర్వీసులకు అధిక లోడును రాయితీపై కొనుగోలు చేసుకోవడానికి ఈ ఏడాది డిసెంబరు 31 తుది గడువు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక లోడు వాడకంపై జరిమానాల బారిన పడకుండా చూసుకోండి.

- జయచంద్ర, ఏఏవో, ఈఆర్వో, విద్యుత్తు శాఖ, పుంగనూరు డివిజన్

పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని చెర్లోపల్లెలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఈ నెల 13న మేమున్నాం. . మీకు తోడుగాలో వచ్చిన వార్తకు కార్యదర్శి దొరబాబు స్పందించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. **పలమనేరు:** పట్టణంలోని సారాయి అంగడి వీధిలో పురపాలక సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేశారు.

సామాన్యుడి నోట మధుర గీతాలు..!

నూర్‌బాషాను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు (పాతచిత్రం)

పుంగనూరు, న్యూస్‌టుడే: ఆకాశ వీధిలో.. అందాల జాబిలి.. నమో వెంకటేశా.. తిరుమల మందిర సుందర.. నడిరేయి ఈ జాములో వంటి సినీ పాటలు పాడటంలో నవతరం గాయకుడు పుంగనూరు ఘంటసాల నూర్ బాషా. 65ఏళ్ల వయసు.. పొడవాటి గడ్డంతో కన్పిస్తుంటాడు. ఆయన నోట ఏ పాట పాడినా అలనాటి మధురగాయకుడు ఘంటసాల గుర్తుకు వస్తారు. పలమనేరుకు చెందిన ఈయన కొన్నేళ్ల కిందట పుంగనూరుకు వచ్చి స్థిరపడ్డారు. వయసు మీద పడటంతో ఎలాంటి పనులకు వెళ్లకపోయినా ఎక్కడ శుభకార్యం, సమావేశాలు, సభలు జరిగినా వెళ్లి పాటలు పాడటం మానలేదు. ఘంటసాల పాటలంటే మక్కువ గల ఆయన తో పాటలు పాడించు కోవడానికి పలువురు ఆసక్తి చూపుతారు.

పలువురి ప్రశంసలు

1983లో పలమనేరులో నాటి కాంగ్రెస్ అధినాయకురాలు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల ప్రచార సభలో ఎమ్మెల్యే ఏఎం రత్నం, మాజీ ఎమ్మెల్యే నల్లారి అమరనాథరెడ్డి సహకారంతో ఆ వేదికపై పాటలు పాడారు. ముస్లిం అయినా భాషలో ఎలాంటి పొల్లుపోకుండా అనర్గళంగా పాడుతుండటంతో దారిన పోయేవారు సైతం కొంత సమయం వేచి పాట విని వెళ్తుంటారు. దీంతో ఆయనను పుంగనూరు ఘంటసాలగా పిలవడంతో పాటు పలువురి నుంచి సత్కారాలు పొందుతున్నారు.

కథలు చెప్పారు బహుమతులు పొందారు

విజేతలతో ఉపాధ్యాయులు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయిమేథ పాఠశాలలో విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం 'ప్రతిభా పాటవ పోటీలు' నిర్వహించారు. వక్తృత్వ పోటీల్లో చిన్నారులు చురుకుగా పాల్గొన్నారు. వివిధ రకాల కథలు చెప్పి బహుమతులు అందుకున్నారు. 7వ తరగతి చదువుతున్న షేక్ సాదియా కౌసర్, రిషిత, ఈశ్వర్‌ప్రసాద్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ కల్యాణి బహుమతులు అందించారు.

రోడ్డు విస్తరణ పనులకు అంగీకారం

గ్రామస్థులతో మాట్లాడుతున్న అమరనాథరెడ్డి

పలమనేరు, పెద్దపంజాణి, న్యూస్‌టుడే: రాయలపేటలో ఎవరికీ ఇబ్బందులు లేకుండా రోడ్డు విస్తరణ పనులు చేపడతామని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో గ్రామస్థులతో సమీక్ష నిర్వహించారు. రోడ్డు పని కోసం పలువురి నుంచి అభ్యంతరాలు వచ్చాయని, ప్రస్తుతం వారంతా అంగీకారం తెలిపారని ఎమ్మెల్యే చెప్పారు. బుధవారం నుంచి విస్తరణ పనులు ప్రారంభిస్తామన్నారు. పెద్దపంజాణి తహసీల్దారు హెచ్.నాయక్, ఆర్అండ్‌బీ అధికారిణి ధనలక్ష్మి ఉన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం సొంతం

పుంగనూరు, న్యూస్‌టుడే: గ్రంథాలయాలతో విజ్ఞానం సొంతం అవుతుందని, పోటీ పరీక్షలకు వినియోగించే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని విశ్రాంత హెచ్ఎం వెంకటపతి అన్నారు. పుంగనూరు గ్రంథాలయంలో సోమవారం వారోత్సవాలు, కవి సమ్మేళనం నిర్వహించారు. హెచ్ఎంను గ్రంథాలయాధికారి తులసీనాయక్, సాహితీ ప్రియులు, విశ్రాంత ఉద్యోగులు సత్కరించారు.

అత్యవసర సమయాల్లో అప్రమత్తత అవసరం

పుంగనూరు, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాలు, వరదలు, అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలు కాపాడేందుకు పరికరాలు ఎలా వినియోగించాలో అగ్నిమాపక అధికారి సుబ్బరాజు తెలియజేశారు. పుంగనూరులో సిబ్బందికి అవగాహన కల్పించారు. జిల్లాకు ప్రత్యేక వాహనం కేటాయించారని, దాని ద్వారా అత్యవసర సేవలు సులభంగా అందించే వీలుందన్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రమాదాల నివారణకు చొరవ

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని లద్దిగానికి చెందిన అంబేడ్కర్ సేవా సంఘం సభ్యులు రోడ్డు ప్రమాదాల నివారణకు చొరవ చూపారు. తిరుపతి-పుంగనూరు ప్రధాన మార్గం మధ్యలో వేగ నిరోధకాలు, రోడ్డు ఒకే విధంగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించారు. ప్రమాదాలు నివారించేందుకు వేగ నిరోధకాలకు సొంత నిధులతో రంగులు వేశారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు

మాట్లాడుతున్న శాప్ అధ్యక్షుడు రవినాయుడు, చిత్రంలో రామచంద్రారెడ్డి, అమర్నాథ్ రెడ్డి

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: క్రమశిక్షణ కలిగిన తెదేపాలో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, అలాంటి వారికి గుర్తింపు లభిస్తుందని శాప్ అధ్యక్షుడు, నియోజకవర్గ పరిశీలకుడు రవినాయుడు పేర్కొన్నారు. రొంపిచర్లలో జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. రెండు రోజుల్లో మండలాల వారీగా కమిటీలను నియమిస్తామన్నారు. మండలాల పరిశీలకులు రమేష్, సత్తెప్ప, నాగేశ్వరనాయుడు, ప్రభాకర్, శ్రీనివాస్, ప్రతాప్‌రాజు, నాయకులు పాల్గొన్నారు.

మొరవెత్తిన డీకేపల్లె చెరువు

మొరవను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా దళవాయికొత్తపల్లె చెరువులో కృష్ణమ్మ జలాలకు జలహారతి ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా మొరవ ఎత్తిన చెరువును ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సోమవారం పరిశీలించారు. జలహారతికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టేలా అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్, కమిషనర్ శ్రీనివాసరావు, నాయకులు రాజ్‌కుమార్, సత్యేంద్రశేఖర్, అప్పు పాల్గొన్నారు.

భువనేశ్వరి పర్యటనకు ఏర్పాట్లు

శాంతిపురం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి మండల పర్యటనను విజయవంతం చేయాలని పీఏంకే ఉడా ఛైర్మన్ డాక్టర్ బి.ఆర్.సురేష్‌బాబు పిలుపునిచ్చారు. ఈ నెల 21న శుక్రవారం శాంతిపురం మండల కేంద్రంతో పాటు నడింపల్లె, తుమ్మిశి పంచాయతీల్లో భువనేశ్వరి పర్యటిస్తారని తెలిపారు.

నాడు విద్యార్థులు.. నేడు ఉపాధ్యాయులు

చదువుకున్న పాఠశాలలోనే.. తిరిగి బోధించే అవకాశం రావడంతో ఎంతో సంబరపడుతున్నారు ఆ ఉపాధ్యాయులు. పుంగనూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో రెండు, మూడు దశాబ్దాల కిందట ఇక్కడ చదువుకున్న విద్యార్థులే. నేడు ఉపాధ్యాయులుగా పిల్లలకు పాఠాలు బోధిస్తున్నారు. నాడు పాఠశాలలో చదువుకున్న రుద్రాణి (1988-89) పదో తరగతి బ్యాచ్ నేడు ప్రధానోపాధ్యాయిని. అలాగే ఉపాధ్యాయినులు గాయత్రి, రెడ్డి ఆర్యాంబ, సుగుణ, పద్మావతి, సుల్తానా షబానా, వనజకుమారి, ఎ.గాయత్రి కూడా ఇక్కడి పూర్వ విద్యార్థులే. ఇక్కడే చదువుకుని తిరిగి ఇక్కడే పిల్లలకు పాఠాలు చెప్పడం ఎంతో ఆనందంగా ఉందని ఉపాధ్యాయినులు పేర్కొంటున్నారు. గతేడాది పదో తరగతిలో అధిక మార్కులు సాధించి పట్టణంలో పాఠశాల ప్రథమ స్థానంలో నిలవడం విశేషం.

- న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

కర్ర.. ప్రమాదాన్ని ఆపుతుందా?

కుప్పం పురపాలిక పరిధిలోని ఆదర్శ కాలనీలో విద్యుత్తు తీగలు ఇళ్లకు దగ్గరగా వెళ్తున్నాయి. దీంతో ప్రమాదాలను తప్పించుకునేందుకు స్థానికులు కర్రలను అడ్డంగా పెట్టారు. కర్ర విరిగినా, గాలి వీచినా విద్యుత్తు షాక్‌కు గురయ్యే అవకాశం ఉందని, అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. సమస్య పరిష్కారంపై దృష్టి పెడతామని రెస్కో ఎండీ సోమశేఖర్ తెలియజేశారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

వంట గదిలో పెచ్చులూడిన పైకప్పు

మండలంలోని మర్రిమాకులపల్లె ప్రాథమిక పాఠశాల వంట గది పైకప్పు సోమవారం కూలింది. వంట నిర్వాహకులు మధ్యాహ్న భోజనం చేయడానికి సామగ్రి సిద్ధం చేసుకునే క్రమంలో ఆకస్మికంగా ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. మిగతా సీలింగ్ ఏ సమయంలోనైనా కూలే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.- **న్యూస్‌టుడే, చౌడేపల్లె**

మహారాజశ్రీ పుంగనూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

I.A.No.166/2024
O.S.432/2019

వాది : నడింపల్లి వెంకటప్ప
ప్రతివాది : గుమ్మి వెంకటరెడ్డి

ప్రతివాదికి దావా సమన్లు

గుమ్మి వెంకటరెడ్డి S/o గుమ్మి రెడెప్ప రెడ్డి, పోలేపల్లి గ్రామం, ముత్తుకూరు పోస్టు, పెద్ద పంజాణి మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై దావాలో మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపినను తీసుకోనందున కోర్టువారు మీకు ఈనాడు పేపరు ద్వారా సమన్లు ఉత్తర్వులు ఇచ్చినారు. దావా 19-11-2025న వాయిదా వున్నది. మీరు 10.30 లోగా మీరు గాని, మీ న్యాయవాది ద్వారా గాని హాజరుకావలెను. సదరు వాయిదాకు మీరు హాజరు కానంతట దావా పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

"కోర్టు వుత్తర్వు మేరకు"

ఎస్.ఎమ్.సమీవుల్లా, B.A., LL.B., న్యాయవాది, పుంగనూరు

వైభవంగా దీపోత్సవం

పుంగనూరు, సదుం, బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పుంగనూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని పలు శివాలయాల్లో సోమవారం కార్తికపూజలు చేశారు. పుంగనూరులోని కాశీవిశ్వేశ్వర ఆలయం పక్కనున్న శ్రీవారి పుష్కరిణి దీపకాంతులతో మెరిసింది. ● సదుం మండలం యర్రాతివారిపల్లి నాగమల్లేశ్వర, నడిగడ్డ మల్లేశ్వర, సదుం వీరభద్ర, మరకతేశ్వర, అరుణాచలేశ్వర ఆలయాల్లో పూజలు చేశారు.

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

కోనేరులో వెలుగుతున్న దీపాలు

మద్యం అక్రమ అమ్మకాలు అరికట్టండి

గుడుపల్లె, న్యూస్‌టుడే: గ్రామాల్లో మద్యం అక్రమ అమ్మకాలు అరికట్టాలని పలువురు డిమాండ్ చేశారు. సోమవారం ఎంపీపీ వరలక్ష్మి అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో విచ్చలవిడిగా గంజాయి, మద్యం అమ్మకాలు సాగిస్తున్నట్లు ఆరోపించారు. వేలాడుతున్న విద్యుత్తు తీగలు సరిచేయాలని, నియంత్రికలు మార్చి తాగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గుడుపల్లెలో రైతు బజారు ఏర్పాటు చేస్తామని ఏఎంసీ అధ్యక్షుడు రాజు హామీ ఇచ్చారు. రైతు సంఘాలకు సాగు పెట్టుబడి కోసం రూ. 3 లక్షల నుంచి రూ.5 లక్షలు వరకు ప్రభుత్వం మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. జడ్పీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, ఎంపీడీవో రాధాకృష్ణ, తహసీల్దారు సీతారాం, ఎంఈవో శ్రీదేవి, రెస్కో అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ పదవీ కాలం పొడిగింపు

శాంతిపురం: బోయనపల్లె మత్స్యకారుల సహకార సంఘం పదవీ కాలం ఆరు నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈనెల 17 నుంచి 2026 మే 16 వరకు సొసైటీ కార్యవర్గం కొనసాగనుంది.

పొలాలపై ఏనుగుల దాడులు

రామకుప్పం, కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని నారాయణపురం తండా, ననియాల అటవీ సరిహద్దు గ్రామాల్లోని పొలాలపై ఆదివారం రాత్రి జంట ఏనుగులు దాడి చేశాయి. వరి, రాగి, పశుగ్రాస పంటలను నాశనం చేశాయి. తమిళనాడు రాష్ట్రం నుంచి వచ్చిన ఏనుగులు పది రోజులుగా పంటలు పాడు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ❖ కల్లూరు మండలంలోని పాతపేటకు చెందిన శ్రీరాములు, వెంకటాచలం, నందగోపాల్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, కల్లూరు గ్రామస్థుడు అబ్బుబకర్‌కు చెందిన మామిడి, కొబ్బరి, అరటి, పశుగ్రాసం, పనస చెట్లను ఒంటరి ఏనుగు నాశనం చేసింది.

రాష్ట్రస్థాయికి సూరయ్యగారిపల్లె విద్యార్థులు

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయిని శిరీష

సోమల, న్యూస్‌టుడే: మండలంలోని సూరయ్యగారిపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని శిరీష, పీడీ శివకుమార్ తెలిపారు. చిత్తూరులో జరిగిన అండర్-17 జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో విద్యార్థిని మధుప్రియ, అండర్-14లో మహమ్మద్‌తౌఫిక్, మహమ్మద్ అఫ్సాన్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

గోకుల్ కుమార్ (పాతచిత్రం)

ఓఎన్ కొత్తూరు(గుడుపల్లె), న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఒ.ఎన్.కొత్తూరు పంచాయతీ పరిధి కొత్తచెరువులో అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు శవమై పడి ఉండటాన్ని స్థానికులు సోమవారం గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. వివరాల మేరకు.. తమిళనాడులోని హొసూరుకు చెందిన గోకుల్‌కుమార్(25)గా గుర్తించారు. చెరువులో మృతదేహం పడి తీరు, ఒంటిపై గాయాలు ఉండటంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి. శ్రీనివాసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

యువతి అదృశ్యం

గుడుపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి(20) ఆదివారం నుంచి కనిపించకపోవడంతో కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

మంటలు అంటుకొని మహిళకు గాయాలు

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వంట చేస్తున్న మహిళ ప్రమాదవశాత్తు మంటల్లో పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. చౌడేపల్లె మండలం చారాల కురప్పల్లెకు చెందిన లలితమ్మ సోమవారం ఇంట్లో వంట చేస్తుండగా మూర్ఛ రావడంతో అదుపుతప్పి పొయ్యిపై పడిపోయారు. మంటలు అంటుకొని గాయాలవగా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

సమస్యలు చూడండి.. పరిష్కారం చూపండి

అర్జీ స్వీకరిస్తున్న కడా పీడీ వికాస్‌మర్మత్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు కడా పీడీ వికాస్ మర్మత్‌కు అర్జీలు సమర్పించారు. మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి పలు గ్రామాల ప్రజలు తరలివచ్చారు. వినతులకు పరిష్కారాలు చూపాలని అధికారులను పీడీ ఆదేశించారు.

ప్రత్యామ్నాయం చూపించాలి..

కుప్పం పట్టణం జమిందారు పార్కు ఆవరణలోని సముదాయంలో దుకాణాలు నిర్వహిస్తున్నామని, పార్కు, ప్రధాన రహదారి అభివృద్ధిలో భాగంగా వాటిని అధికారులు తొలగిస్తున్నట్లు పలువురు దుకాణదారులు వాపోయారు. దీంతో ఉపాధి, జీవనాధారం కోల్పోతామని, ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాలని వారు కోరారు.

రెండేళ్లుగా తిరుగుతున్నా..

ఆధార్‌లో తన కుమారుడి పేరు తప్పుగా నమోదు చేశారని గుడుపల్లె మండలం యామగానిపల్లెకు చెందిన వెంకటేష్ తెలిపారు. 2010లో కుమారుడు పుట్టగా అనిల్‌కుమార్ అని పేరు పెట్టామని, జనన ధ్రువీకరణ పత్రంలోనూ అలానే ఉందన్నారు. కానీ ఆధార్‌లో అనిత, బాలిక అని నమోదు చేయడంతో రెండేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నానని, ఎవరూ పరిష్కారం చూపడం లేదని వాపోయారు.

పట్టపగలే చోరీ..

గుడుపల్లె: గుర్తుతెలియని దుండగులు పట్టపగలే ఇంట్లో చోరీ చేసిన ఘటన మండలంలోని కమ్మగుట్టపల్లె పరిధి సరిగప్పకొటాలులో సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు శివలింగప్ప వివరాల మేరకు.. ఇంటికి తాళాలు వేసి పొలం పనులకు వెళ్లగా.. గుర్తించిన దుండగులు తాళాలు పగలగొట్టి బీరువాలోని సుమారు 60 గ్రాముల బంగారు నగలు, నగదు తీసుకెళ్లినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి. శ్రీనివాసులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(భారత ప్రభుత్వరంగ సంస్థ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో)
పుంగనూరు శాఖ (6516),

Lr.No.58/SARFAESI/PN/HL/2025 Dated: 13-11-2025

అనుబంధం-జి

స్వాధీన ప్రకటన

(2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8(1) ప్రకారం) (స్థిరాస్థి కొరకు)

సూచిక ఖాతా సం: గృహరుణం–50058169333, (కొత్త ఖాతా: 651630000126790)

దిగువ సంతకందారుడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, పుంగనూరు శాఖకు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (2002 నాటి చట్టం సం.54) మరియు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన-3తో చదువుకొనేలా సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ వివరించిన రుణగ్రస్తుడు/లు, సహా-హామీదారుడు/హామీదారుడు మరియు తనఖాదారుడు దిగువ నోటీసులో వివరించిన **బకాయి మొత్తం రూ.9,26,424/–లు (రూపాయలు తొమ్మిది లక్షల ఇరవై ఆరు వేల నాలుగు వందల ఇరవై నాలుగు మాత్రమే)**లను సదరు నోటీసు చేరిన తేదీ నుంచి 60 రోజులలోగా చెల్లించమంటూ తేది. 09-09-2025న డిమాండ్ నోటీసు ఇవ్వబడింది.

రుణగ్రస్తులు మరియు తనఖాదారులు: శ్రీమతి షేక్ జబ్రూన్నిసా, భర్త షేక్ అహమ్మద్ అలీ, డో.నెం.28-102-17-19-1, 28వ బ్లాకు, శాంతినగర్, 3వ క్రాస్, కొత్తపేట, మార్కెట్ యార్డు వెనుక, పుంగనూరు- 517247, చిత్తూరు జిల్లా.

సహా–హామీదారుడు/గ్యారంటీదారుడు: శ్రీ షేక్ అహమ్మద్ అలీ, తండ్రి షేక్ అన్వర్ బాషా, డో.నెం: 28-102-17-19-1, 28వ బ్లాకు, శాంతినగర్, 3వ క్రాస్, కొత్తపేట, మార్కెట్ యార్డు వెనుక, పుంగనూరు- 517247, చిత్తూరు జిల్లా.

రుణగ్రస్తుడు సదరు బకాయి మొత్తం చెల్లించనందున క్రింది సంతకందారుడు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8తో చదువుకొనేలా సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని 13 నవంబరు 2025న స్వాధీనపర్చుకొన్నట్లుగా తెలుపుతూ రుణగ్రస్తుడు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. సదరు ఆస్తితో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని, ఒకవేళ ఎవ్వరైనా వ్యవహారం చేసినచో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకువారు పుంగనూరు శాఖకు బకాయి మొత్తం రూ.9,26,424/- (రూపాయలు తొమ్మిది లక్షల ఇరవై ఆరువేల నాలుగు వందల ఇరవై నాలుగు మాత్రమే)లతో పాటు ఇటీవల వడ్డీ మరియు 09-09-2025 నుంచి దానిపై అయిన ఇతర ఖర్చుల మొత్తంపై తీసుకోనున్న చర్యలకు బాధ్యులగుదురని ముఖ్యంగా రుణగ్రస్తుడు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా హెచ్చరించడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుటకు రుణగ్రస్తునికి లభించే సమయంపై చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షను (8)లో గల అంశాలపై రుణగ్రస్తులు శ్రద్ధ వహించాలని కోరడమైనది.

షెడ్యూల్ ఆస్తి

ఆస్తి వివరాలు: నివాస గృహస్థలం మరియు భవనం, గ్రౌండు మరియు మొదటి అంతస్తుతో ఉన్న చోటు: సర్వే నెం:120/2, డో.నెం.28-102-17-19-1తో.

ఉన్న చోటు: 28వ బ్లాకు, 3వ క్రాస్, శాంతినగర్, కొత్తపేట, మార్కెట్ యార్డు వెనుక, పుంగనూరు మున్సిపాలిటీ, చిత్తూరు జిల్లా.

సర్వేనెం: 120/2

విస్తీర్ణం: గృహస్థలం: 121.25 చ.గ.లు లేదా 1091.25 చ.అ.లు, తూర్పు-పడమర: 24.25 అ.లు, ఉత్తర-దక్షిణం: 45.00 అ.లు, గ్రౌండ్ ఫ్లోరు ప్లింత్ ఏరియా.

ఐటం-1: పైకప్పు రాతి ప్లేట్లతో ఇటుక గోడలపై విస్తీర్ణం 172 చ.అ.లు, తూర్పు-పడమర: 16.75 అ.లు, ఉత్తర-దక్షిణం: 10.25 అ.లు.

ఐటం-2: పైకప్పు రాతి ప్లేట్లతో ఇటుక గోడలపై విస్తీర్ణం 57 చ.అ.లు, తూర్పు-పడమర: 4.75 అ.లు, ఉత్తర-దక్షిణం: 12 అ.లు.

ఐటం-3: ఆర్‌సిసి భవనం, విస్తీర్ణం 509.25 చ.అ.లు, తూర్పు-పడమర: 24.25 అ.లు, ఉత్తర-దక్షిణం: 21 అ.లు.

మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా.

ఐటం-1: పైకప్పు రాతి ప్లేట్లతో ఇటుక గోడలపై విస్తీర్ణం 57 చ.అ.లు, తూర్పు-పడమర: 4.75 అ.లు, ఉత్తర-దక్షిణం: 12 అ.లు.

ఐటం-2: ఆర్‌సిసి భవనం, విస్తీర్ణం 279 చ.అ.లు, తూర్పు-పడమర: 24.25 అ.లు, ఉత్తర-దక్షిణం: 11.50 అ.లు.

యజమాని పేరు: షేక్ జబ్రూన్నిసా.

హద్దులు: తూర్పు: జె.లక్ష్మీకాంతమ్మ మరియు ఇతరుల ఖాళీ స్థలం, దక్షిణం: సావిత్రమ్మ గృహం, పడమర: జి.గౌసియా గృహం, ఉత్తరం: రోడ్.

తేది: 13.11.2025
స్థలం: పుంగనూరు

సం/– చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు తరఫున

యూటీఎస్‌తో రైలు టికెట్ సులభం

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

రైలులో ప్రయాణించేందుకు టికెట్ కోసం కౌంటర్ వద్ద నిరీక్షించే అవసరం లేకుండా సులభంగా పొందవచ్చు. యూటీఎస్ యాప్స్ డౌన్‌లోడ్ చేసుకుని వివిధ రకాల సేవలు పొందవచ్చు. యాప్‌లో టికెట్ ప్రింట్, ప్రింట్‌లెస్ అనే రెండు ఎంపికలు ఉంటాయి.

ఇలా చేయాలి..

ప్లే స్టోర్‌లోకి వెళ్లి యూటీఎస్ యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. తర్వాత ఆధార్, చరవాణి సంఖ్యల వివరాలను నమోదు చేయాలి. రైలులో ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలో ఎంటర్ చేస్తే దాని సూచిస్తుంది. యాప్‌లో టికెట్ బుక్ చేసుకోవాలంటే రైల్వేస్టేషన్ లేదా రైలు పట్టాలకు కనీసం 20 మీటర్ల దూరం ఉండాలి. రిజర్వేషన్, ప్లాట్‌ఫాం టికెట్, సీజన్ టికెట్ బుక్ చేసుకోవచ్చు. సాధారణం, రిజర్వేషన్, సాధారణ ధరలు, సీట్ల వివరాలను సైతం యాప్‌లో పరిశీలించుకోవచ్చు.

ఆధ్యాత్మిక వెలుగులు

కార్తిక సోమవారం సందర్భంగా అమలాపురం దుడ్డువారి అగ్రహారంలోని గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాత్రికి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దీపారాధన ఆకట్టుకుంది. –న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

చౌక బియ్యం.. దళారులకు వరం

◆ ఇటీవల మొంథా తుపాను సమయంలో అందజేసిన 2 టన్నుల చౌక ధరల బియ్యం అక్రమంగా తరలిపోతుండటంతో రాజోలు మండలం తాటిపాకలో పౌరసరఫరాల శాఖ, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి ములికిపల్లికి చెందిన వ్యాపారి ఒకరు, వాహన యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

◆ మామిడికుదురుకు చెందిన వ్యాపారి ఒకరు అక్రమంగా బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో బి.సావరంలో పట్టుకుని 500కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదైంది.

న్యూస్‌టుడే, మామిడికుదురు, రాజోలు

పౌర సరఫరాల దుకాణాల ద్వారా సరఫరా అవుతున్న రేషన్ బియ్యాన్ని రాజోలు ప్రాంతంలోని పలు గ్రామాల్లో దళారులు సేకరించి అక్కడక్కడా కొద్ది పాటి మొత్తంలో నిల్వలు చేస్తున్నారు. వీటిని స్థానికంగా ఉండే పెద్ద వ్యాపారులకు కొంత లాభానికి అమ్మడం ద్వారా చాప కింద నీరులా ఎవరి కంటా పడకుండా దందాను కానిచ్చేస్తున్నారు. వీటికి సంబంధించి స్థానికంగా రెండు కేసులు నమోదు కావడం మినహా తరలింపులు ఎక్కడా ఆగలేదు.

ములికిపల్లి నుంచి అక్రమంగా వెళ్తూ ఇటీవల పట్టుబడిన చౌక బియ్యం

దళారులకు కిలోకి రూ.15 నుంచి 18 ఇచ్చి..

ప్రభుత్వం కిలో రూ.48 విలువైన రేషన్ బియ్యాన్ని కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తోంది. దళారులు రూ.15-18 ముట్టచెప్పి కార్డుదారుల నుంచి బియ్యాన్ని సేకరించి ద్విచక్ర వాహనాలపై తరలిస్తున్నారు. వీటిని పెద్ద వ్యాపారులకు రూ.20-22 చొప్పున విక్రయిస్తున్నారు. ◗ ములికిపల్లి సహా మామిడికుదురు, పాశర్లపూడి, తాటిపాక తదితర గ్రామాల్లో ఈ దందా నిత్యం యథేచ్ఛగా సాగుతోంది.

అక్రమ రవాణాపై చర్యలు

చౌక బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం. ఎప్పటికప్పుడు దీనిపై నిఘా వేసి పూర్తి స్థాయిలో తనిఖీలు చేస్తున్నాం. ఎవరైనా అక్రమంగా బియ్యాన్ని సేకరిస్తే తమకు సమాచారం అందివ్వాలని అందరికీ తెలియజేస్తున్నాం. చౌక బియ్యాన్ని కొనుగోలు చేసినా, అక్రమంగా రవాణా చేసినా 6ఏ కేసులు పెడతాం.

-పూర్ణిమ, ఇస్మాయిల్, రాజోలు, అంబాజీపేట ఎంఎస్‌వోలు

జి.పెదపూడిలో ప్రైవేటు స్థలంలో ధాన్యం ఆరబెడుతున్న రైతులు

అన్నదాతకు మాసూళ్ల బెంగ

ఖరీఫ్ సీజన్‌లో వరిపంట మాసూళ్లకు అన్నదాతలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ప్రభుత్వ స్థలాలు కాలక్రమేణా ఆక్రమణలకు గురికావడంతో గత్యంతరం లేక రహదారులు, ప్రైవేటు స్థలాల్లో ఆరబెట్టుకోవాల్సి వస్తోంది. గతంలో కూలీలతో పంటను కోసి వరి మోపులను అందుబాటులో ఉన్న కల్లాల్లో మాసూళ్లు చేసుకునేవారు. ప్రస్తుతం యంత్రంతో కోయించి ట్రాక్టర్‌పై ధాన్యాన్ని గట్టుకు చేర్చి ఆరబెట్టి విక్రయిస్తున్నారు. ఆరబెట్టేందుకు అనువైన జాగాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పంటవిరామ ఉద్యమ సమయంలో రైతుసంఘ నాయకులు ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఖరీఫ్, రబీల్లో మాసూళ్లు చేసుకునేవిధంగా అభివృద్ధి చేయాలని మోహనకందా కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని మొరపెట్టుకుంటున్నారు. - న్యూస్‌టుడే, పి.గన్నవరం

ఇంటి నుంచే.. ఆస్తి పన్ను కట్టేయొచ్చు

పంచాయతీల్లో ఆస్తిపన్ను వసూళ్లలో పారదర్శకతకు ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ పోర్టల్, యాప్‌ను ప్రారంభించింది. నగదు రహిత చెల్లింపుల కోసం దీన్ని అమల్లో తీసుకొచ్చింది. ఈ ఏడాది పన్ను చెల్లించాల్సిన యజమానులకు స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఎస్‌ఎంఎస్, వాట్సప్ ద్వారా సమాచారం పంపుతున్నారు. ఇకపై పోర్టల్ నుంచి ఇంటి వద్దే ఉండి పన్ను చెల్లించవచ్చు. పంచాయతీ కార్యాలయం, సిబ్బంది చుట్టూ తిరగాల్సిన పనిలేదు. పంచాయతీ సిబ్బంది వద్ద ఉండే యాప్‌లో వివరాలు చూసి వారి క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా డిజిటల్ చెల్లింపు చేయవచ్చు. ఇంటి నీటి పన్ను, ట్రేడ్ లైసెన్సు ఫీజు, సెల్ టవర్, వేలం వంటివి ఇక ఆన్‌లైన్ విధానంలో ఇంటి నుంచే జమచేయవచ్చు.

స్వర్ణ పంచాయతీ యాప్

ఇలా చేయాలి..: ఆన్‌లైన్‌లో https://swar-napanchayat.apcfss.in వెబ్‌సైట్‌లో వెళ్లి ఆన్‌లైన్ పేమెంట్ అనే ఆప్షన్ క్లిక్ చేస్తే ఏడు రకాల పన్నులకు సంబంధించిన వివరాలు వస్తాయి. వాటిలో ఇంటి పన్ను వద్ద క్లిక్ చేసి సంవత్సరం, జిల్లా, మండలం, గ్రామం వివరాలు నమోదు చేస్తే అసెస్‌మెంట్ నంబరు, యజమాని పేరు, డోర్ నంబరు, పాత అసెస్‌మెంట్ నంబరు చూపిస్తుంది. వీటిలో ఒక దానిపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే మన ఇంటి పన్ను వివరాల పేమెంట్ వద్ద క్లిక్ చేసి నగదు చెల్లించవచ్చు.

- న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

స్వగ్రామానికి గల్ఫ్ బాధితురాలు

అమలాపురం కలెక్టరేట్: ముమ్మిడివరం మండలం చెయ్యేరుకు చెందిన ఆర్.సత్యవతి ఈ ఏడాది ప్రారంభంలో ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లారు. అక్కడి వాతావరణం పడక, పని ప్రదేశంలో మానసిక ఒత్తిడి కారణంగా తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. స్వదేశానికి వచ్చేందుకు తీవ్ర ఇక్కట్లు పడుతున్న నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్(కేసీఎం) కేంద్రాన్ని సంప్రదించారు. కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశాలతో స్పందించిన అధికారులు బాధిత మహిళను సోమవారం సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చారు.

ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం

అమలాపురం కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చే అర్జీలకు సకాలంలో శాశ్వత పరిష్కార మార్గాలు చూపాలని జేసీ నిశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో 223 వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆధార్ నవీకరించుకున్నారా..?

ముమ్మిడివరంలో ఆధార్ నవీకరణ చేస్తున్న సచివాలయ సిబ్బంది

213 పాఠశాలలో ప్రత్యేక శిబిరాలు

విద్యార్థులకు ఆధార్ నవీకరణ, కొత్తగా నమోదుకు జిల్లాలో ప్రత్యేక కేంద్రాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 213 పాఠశాలల్లో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారు. వీటిలో సచివాలయ సిబ్బందిని నియమించారు. ఈ నెల 26వ తేదీ వరకు నిర్వహించే ఈ కేంద్రాల్లో 15 ఏళ్ల లోపు వారికి ఆధార్ నమోదు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అపార్ ఐడీ పొందాలంటే ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాల్లోని వివరాలు ఒకేలా ఉండాలి. ఈ కేంద్రాల్లో సవరణలూ చేసుకోవచ్చు. జిల్లా వ్యాప్తంగా సుమారు 55వేల మంది విద్యార్థులు ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాల్సి ఉంది.

-న్యూస్‌టుడే, ముమ్మిడివరం

శస్త్రచికిత్సలకు మార్గం సుగమం

ఆపరేషన్ థియేటర్లు: ■ జనరల్ ■ ఆర్థోపెడిక్ ■ గైనకాలజీ

న్యూస్‌టుడే, యానాం

ప్రతిష్ఠాత్మక జవహర్‌లాల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(జిప్‌మెర్-పుదుచ్చేరి) యానాం శాఖలో శస్త్రచికిత్స సేవలు అందుబాటులోకి రానున్నాయి. డిసెంబరులో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గత ఏడాది డిసెంబరు 18న ఔట్ పేషెంట్ వైద్యసేవలు ఇక్కడ ప్రారంభమయ్యాయి. ఈ సంవత్సరం సెప్టెంబరులో 10 పడకలతో డయాలసిస్ యూనిట్ వినియోగంలోకి వచ్చింది. ఆపరేషన్ థియేటర్(ఓటీ) సేవలు మొదలైతే ఈ ఆసుపత్రి పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చినట్లే. సోమవారం ఇద్దరు అనస్తీషియా నిపుణులు పుదుచ్చేరి నుంచి వచ్చి విధుల్లో చేరారు.

జిప్‌మెర్ యానాంలో ఏర్పాట్లు

శస్త్రచికిత్స విభాగంలో పరికరం

150 మంది ఉద్యోగులు

జులైలో నిర్వహించిన స్పెషలిస్ట్ వైద్యుల నియామకం ద్వారా ఇద్దరు చొప్పున ఆర్థోపెడిక్, సర్జరీ, గైనకాలజీ ప్రత్యేక వైద్యులు, రెగ్యులర్, ఒప్పంద విధానంలో చెరో 25 మంది చొప్పున నర్సింగ్ ఆఫీసర్ల నియామకం పూర్తయింది. అన్ని విభాగాల్లో 150 మంది విధులు నిర్వహిస్తున్నారు.

రైతేరాజు
అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

మొక్క.. వైవిధ్యం లెక్క

న్యూస్‌టుడే, తాళ్లరేవు

కోరింగ అభయారణ్యంలోని చొల్లంగి పర్యాటక కేంద్రం సమీపంలో మాంగ్రో జెర్మ్ ప్లాస్మ్ పరిరక్షణ కేంద్రంలో అరుదైన మొక్కలు అలరిస్తున్నాయి. అటవీ శాఖ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుంచి 33 రకాల మడ జాతుల మొక్కలను ఇక్కడికి తెచ్చారు.

హెరిటిరా ఫోమ్స్ సుందరి: సుందరబన్ అడవుల నుంచి తీసుకొచ్చారు.

మరికొన్ని రకాలు: వీటితోపాటు ఆగ్లాయ్ కుకుల్లేటా, సెనోమెట్రారామిఫ్లోరా మొక్కలను ఒడిశా నుంచి, అగియాలిటిస్ రోటుండిఫోలియా, క్లైలోకార్పస్ మెకాన్జెన్సిస్ సుందరబన్ అడవులను నుంచి సేకరించినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ చెప్పారు. 33 రకాల జాతుల మొక్కలు మడ అడవుల్లో విస్తరించేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సెర్బెరా ఒడొల్లం: ఒడిశా నుంచి సేకరించారు. కొబ్బరి మొక్క మాదిరిగా ఉంటుంది. ఆకులు బలంగా ఉంటాయి. గెలలు కాస్తుంది.

నైపా ఫ్రూటికన్స్: సుందరబన్ ప్రాంతం నుంచి తెచ్చారు. మామిడి లాంటి కాయలు గుత్తులుగా కాస్తాయి. వీటిని వన్యప్రాణులు తింటాయి.

ఆటోపై ఆంబోతు దాడి.. వాహనం అదుపుతప్పి ఒకరి మృతి

అల్లవరం: ఆటోలో వస్తుండగా ఆంబోతు రూపంలో మృత్యువు కబళించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ప్రాంతానికి చెందిన దంగేటి శ్రీనివాసరావు(51).. భార్య, కుమార్తె, మరో ఇద్దరితో కలిసి ఆదివారం ఓడలరేవు బీచ్‌కు వెళ్లారు. అక్కడి నుంచి స్వగ్రామానికి తిరిగి వెళ్లే క్రమంలో అల్లవరం మసీదు సమీపంలో ఆంబోతు వీరు ప్రయాణించే ఆటోపై దాడికి యత్నించింది. వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. గాయపడిన శ్రీనివాసరావును అల్లవరం సీహెచ్‌సీకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. పోలీసులు కేసునమోదు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

అక్రమాలకు అభయం

☛ పురపాలక సంఘాల్లో యంత్రాంగం తీరిది
☛ విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

పురపాలక సంఘాల పరిధిలో అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం ఆరా తీస్తుండటంతో అధికారుల్లో అలజడి రేగుతోంది. ఇలాంటి అక్రమాల్లో చాలా వాటికి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అండదండలు ఉంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. నిర్మాణం ప్రారంభంలో వదిలేసి ఇప్పుడు హడావుడి చేస్తుండటం గమనార్హం.

తాఖీదులు ఇచ్చినా..

జిల్లాలో అమలాపురం, రామచంద్రపురం, మండపేట పురపాలక సంఘాలు, ముమ్మిడివరం నగర పంచాయతీ ఉన్నాయి. వీటి పరిధిలో 54,888 అసెస్‌మెంట్లు ఉన్నాయి. మరో 5వేల వరకు అనధికారికంగా ఉంటాయని అంచనా. అక్రమ నిర్మాణదారులకు తాఖీదులు ఇచ్చినా కనీస స్పందన లేదు. అలాంటి వారిపై కేసులు నమోదు చేశారు. అవి కోర్టు పరిధిలో ఉన్నాయి. సకాలంలో విచారణ పూర్తి చేసి జరిమానా విధిస్తే పురపాలికలకు రూ.కోట్లలో ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది.

అమలాపురం పట్టణం పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతను అడ్డుకుంటున్న యజమానులు

పురపాలిక	అమలాపురం	మండపేట	రామచంద్రపురం	ముమ్మిడివరం
అసెస్‌మెంట్లు	17,465	15,463	13,682	8,278 13
అక్రమ నిర్మాణాలు	117	119	220	(నగర పంచాయతీ)

కూల్చేందుకు వెళ్తే ఎదురుతిరిగి..

అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు వెళ్లిన అధికారులపై కొంత మంది సంబంధిత ఆస్తి యజమానులు తిరగబడిన ఘటనలు ఉన్నాయి. ఇళ్లు, భవనాలను నిర్మించే సమయంలో తమ నుంచి మామూళ్లు తీసుకుని, ఇప్పుడు కూల్చేందుకు ఎలా వస్తారని ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణదారుల్లో పలువురు రాజకీయ నేతలు, ఇతర పెద్దలు ఈ జాబితాలో ఉండటంతో అధికారులు సైతం వెనుకడుగు వేస్తున్నారు.

గుర్తింపు జరుగుతోంది

పురపాలక సంఘాల పరిధిలోని అక్రమ నిర్మాణాల గుర్తింపు ప్రక్రియ జరుగుతోంది. అక్రమ నిర్మాణదారులకు నోటీసులు ఇస్తున్నాం. అర్హులు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్)ను వినియోగించుకోవాలి.

-నరసింహారావు, పురపాలిక ఆర్డీ

సివిల్స్ స్వప్నం సాధనకు మార్గం

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

ఐఏఎస్.. ఐపీఎస్.. ఎంతో మంది యువత కల ఇది. ఏటా లక్షల మంది సివిల్స్‌కు సిద్ధమవుతుంటారు. కృషి, పట్టుదలతో సరైన శిక్షణ, మార్గదర్శనం ఉంటేనే సాధ్యమవుతుంది.

ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, ఇతర పేద వర్గాల యువతకు యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది.

శిక్షణకు ఎంపిక ఇలా.

రాష్ట్రంలో విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలోని బీఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిళ్లలో ఉచిత శిక్షణ ఇస్తారు. 2025-26 ఏడాదికి రాష్ట్ర వ్యాప్తంగా 340 మందికి అవకాశం కల్పించనున్నారు. ఈ నెల 30న జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న ఓఎంఆర్ బేస్డ్ స్క్రీనింగ్ టెస్ట్‌ల ద్వారా వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

అర్హులు ఎవరంటే..

పదో తరగతితో పాటు డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులు. కుల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. పాత ధ్రువీకరణలు సైతం అంగీకరిస్తారు. apstudycircle.apcfss.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఏపీ స్టడీ సర్కిల్ సంచాలకుల కార్యాలయాన్ని 94933 43866 నంబరులో లేదా జిల్లాల్లోని సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయాలను సంప్రదించవచ్చు.

వైద్యం పొందాలంటే గుండె దడే..

కాకినాడ ప్రభుత్వ వైద్యశాల(జీజీహెచ్)లో గుండె వైద్యచికిత్సకు కష్టాలు తప్పడంలేదు. కార్డియాలజీ విభాగంలో రెగ్యులర్ వైద్యులు లేక తాత్కాలికంగా ప్రైవేటు ఆసుపత్రుల నుంచి తీసుకొస్తున్నారు. సోమ, బుధ, శుక్రవారాల్లో ప్రత్యేక ఓపీ చూస్తారు. ఈ సోమవారం రోగులు పోటెత్తడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. – ఈనాడు, కాకినాడ

కార్తికం.. నేర్పిన పాఠం

అన్నవరంలో మెరుగుపడాల్సిన సౌకర్యాలెన్నో

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో రద్దీ రోజుల్లో భక్తులకు ఇబ్బందులు తప్పడంలేదు. కార్తికమాసంలో ఎన్ని ఏర్పాట్లుచేసినా సమస్యలు పునరావృతమయ్యాయి. పరిశీలిస్తే..

గదులు: ఉన్న 450 గదులు ఎటూ చాలవు. మరిన్ని గదుల నిర్మాణానికి ప్రణాళిక చేయాలి. డార్మెటరీల నిర్మాణం జరగాలి. లాకర్లు, మరుగుదొడ్లు పెంచాలి.

వ్రత మండపాలు: వీటి సంఖ్య పెరగాలి. ఆదివారం 10,523 వ్రతాలు జరిగితే ఇందులో 7072 వరకు (67 శాతం) రూ.300 వ్రతాలే. రూ.1,500 వ్రతాలకు కూడా అదనపు మండపాలు అవసరం.

క్యూలైన్లు: క్యూలైన్ల వ్యవస్థ బాగా లేదు. ఆలయం నుంచి బయటకు వచ్చే మార్గం ఇరుకుగా ఉండటంతో తోపులాట జరుగుతోంది. పశ్చిమరాజగోపురం నుంచి పెద్దసంఖ్యలో వస్తున్నారు. ఈ ప్రాంతంలో సమాచార కేంద్రం ఏర్పాటుచేయాలి. రథపాత్‌లో (రూ.300 వ్రత మండపాల వద్ద) భక్తులు కిక్కిరిసి ఉండాల్సి వస్తుంది. ప్రధానాలయంలోనూ క్యూలైన్లు పకడ్బందీగా లేవు. దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్లు అవసరం.

పార్కింగ్: రత్న, సత్యగిరులపై స్థలం సరిపడక వాహనాలను కొండ దిగువన నిలిపివేశారు. సత్యగిరిపై పార్కింగ్ స్థలాన్ని విస్తరించాలి.

ఆలయం నుంచి బయటకు వచ్చే మార్గంలో రద్దీ

సమీక్ష నిర్వహిస్తున్న జేసీ నిశాంతి

గర్భస్థ శిశు లింగనిర్ధారణ చేస్తే చర్యలు

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలోని సరోగసీ, స్కానింగ్ కేంద్రాల్లో నియమ నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని జేసీ నిశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నియంత్రణ చట్టం అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని సంతానోత్పత్తి కేంద్రాలు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమన్వయంతో పనిచేస్తూ చట్టాలను అమలు చేయాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి దుర్గారావు దొర, శిశుసంక్షేమ శాఖ అధికారి కనకదుర్గ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చదువుల సంకల్ప్

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన కొంతమంది విద్యార్థులు ఇంటర్మీడియట్‌కు వచ్చే సరికి వెనుకబడి పోతున్నారు. విద్యార్థి జీవితంలో స్థిరపడడానికి, లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి ఇంటర్ ఓ మలుపుగా చెబుతారు. ఈ నేపథ్యంలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి గత ఏడాది నుంచి ప్రభుత్వం సంకల్ప్ కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. దీనిని పక్కాగా అమలు చేయడం ద్వారా ఉత్తీర్ణత శాతం పెంపునకు అవకాశం కలుగుతోంది.

65 శాతానికి మించని వైనం

ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం 65 శాతానికి మించడం లేదు. బాలికలు ముందంజలో ఉంటుండగా.. బాలురు వెనుకబడిపోతున్నారు. ఈ నేపథ్యంలో రోజూ సబ్జెక్టుల వారీగా పాఠ్యాంశాల బోధన, పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ బోర్డు చార్టును తయారు చేసింది. దానిని పక్కాగా అమలు చేయాలని కళాశాలలకు ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులను గ్రేడ్లుగా విభజించి అధ్యాపకులు ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 23 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న తరుణంలో వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేసి ఉత్తీర్ణత శాతం పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు.

ఉత్తీర్ణత శాతం ఇలా..

ఏడాది	ప్రభుత్వ	ప్రైవేటు
2023–24	55	68
2024–25	58	71
2025–26	61	74

డా.ఎంజీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు

● ప్రభుత్వ జూనియర్ కళాశాలలు: 13 ● ప్రైవేటు కళాశాలలు: 144 ● విద్యార్థులు: 38వేల మంది

(c) eenadu

దీపోత్సవం.. నయనానందకరం

పలివెలలో శివలింగం ఆకృతిలో..

కొత్తపేట, న్యూస్‌టుడే: పలివెల ఉమాకొప్పులింగేశ్వరస్వామి ఆలయంలో కార్తిక సోమవారం పురస్కరించుకుని జరిగిన దీపోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని శివలింగం, సర్పం, ఆదిశేషునిపై శయనిస్తున్న విష్ణుమూర్తి వంటి వివిధ ఆకృతులలో వెలిగించిన దీపాలతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది.

దుర్గాడ శివాలయంలో..

లాహిరి.. లాహిరి.. ఇంతేనా మరి?

– న్యూస్‌టుడే, మలికిపురం

దిండి రిసార్ట్స్‌కు వివిధ జిల్లాల నుంచి నిత్యం పెద్దఎత్తున పర్యాటకులు వస్తుంటారు. ఇక్కడ ప్రధాన ఆకర్షణగా నిలిచిన బోటింగ్ నిర్లక్ష్యానికి గురవుతోంది. ప్రస్తుతం ఉన్న బోట్లు శిథిలమై ఒక్కొక్కటిగా మూలకు చేరుతున్నాయి. గత ఇరవై ఏళ్లుగా సేవలందిస్తుండటంతో తుప్పుపట్టి ఇంజిన్ల సామర్థ్యం సన్నగిల్లుతోంది. ఎప్పుడు ఆగిపోతాయో తెలియని పరిస్థితిలో వాటితోనే నెట్టుకొస్తున్నారు.

దిండి రిసార్ట్స్‌లో మూలకు చేరిన గృహపడవ, స్పీడ్‌బోటు

రెండు దశాబ్దాల నుంచి..

ఏపీటీడీసీ(ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దిండి రిసార్ట్స్‌లో 2004లో అప్పటి పర్యాటక శాఖ మంత్రి గీతారెడ్డి ఆధ్వర్యంలో రెండు గృహ పడవలతో బోటింగ్ ప్రారంభమైంది. ఆ తర్వాత మరో రెండు ఫంటూన్ బోట్లు, ఒక స్పీడ్ బోటు, ఆధునిక సౌకర్యాలతో ఆత్రేయ బోటు, జెట్‌స్కీ(స్కూటీ మాదిరిగా), కానో బోట్లతో నదీ విహారం హాయిగా సాగేది. రెండు గృహపడవలు పదేళ్ల తర్వాత శిథిలమయ్యాయి. వీటి స్థానంలో 2014, 2015 సంవత్సరాల్లో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో గౌతమి, వైనతేయ గృహపడవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం గౌతమి గృహపడవ పాడై ఒడ్డుకే పరిమితమైంది. సుమారు రూ.10 లక్షలతో ఆధునికీకరిస్తే అందుబాటులోకి వస్తుంది. వైనతేయ గృహపడవను సైతం ఆధునికీకరించాల్సి ఉంది.

ఇంజిన్లు దెబ్బతిని..

ఇంజిన్ల సామర్థ్యం సన్నగిల్లి అంతంత మాత్రంగా నడుస్తున్న రెండు ఫంటూన్ బోట్లను మెరుగుపర్చాలి. జెట్‌స్కీ, కానో, స్పీడ్‌బోట్లు కూడా మూలకు చేరాయి. నది ఒడ్డు నుంచి గృహ పడవలపైకి వెళ్లడానికి ఉన్న రెండు ఫైబర్ జెట్టీలు పూర్తిగా పాడై పనికిరాకుండా ఉన్నాయి. వీటి మరమ్మతులకు సుమారు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు వ్యయమవుతుందని అంచనా. ఒక హౌస్ బోటు, జెట్‌స్కీ, స్పీడ్‌బోటు అందుబాటులో లేకపోవడంతో ఆదాయం సన్నగిల్లింది. పాడైన బోట్ల విషయంపై మరమ్మతులు చేయడానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు రిసార్ట్స్ మేనేజర్ కె.మురళీధర్ తెలిపారు.

వివరాలు ఇలా..
- నెలకు వస్తున్న ఆదాయం: రూ.3-6 లక్షలు
- సీజన్‌లో: రూ.8-10 లక్షలు
- పర్యాటకులు: 3-4 వేలు

ప్రస్తుతం నడుస్తున్నవి
- రెండు గదులు ఉండే హౌస్ బోట్ (8 మందికి అనుకూలం)
- రెండు ఫంటూన్ బోట్లు (20 మంది ప్రయాణానికి అవకాశం)
- ఒక ఆత్రేయ బోట్ (పది మంది ప్రయాణించొచ్చు)

ఛార్జీల వివరాలు
- హౌస్ బోట్(24 గంటలకు): రూ.15 వేలు (8 మందికి)
- ఫంటూన్ బోట్ (20 నిమిషాలు): రూ.80 (ఒకరికి)
- ఆత్రేయ బోట్ (20 నిమిషాలు): రూ.150 (ఒకరికి)

19 నుంచి ఏటీఎల్ ఇన్‌ఛార్జుల సదస్సు

పామర్రు, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని పలు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ (ఏటీఎల్) బాధ్యతలు నిర్వహిస్తున్న ఇన్‌ఛార్జులు, ఉపాధ్యాయులకు ఈ నెల 19, 20, 21 తేదీల్లో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి డా. షేక్ సలీంబాషా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సైన్సు అధికారి గిడితల వెంకటసుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో పేరూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ సదస్సు జరుగుతుందన్నారు. తొలి రోజు ఏటీఎల్ నిర్వహించే పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విధిగా హాజరవ్వాలని డీఈవో సూచించారు. జిల్లా సైన్సు అధికారి మాట్లాడుతూ ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణల నైపుణ్యాలు పెంచడం, ప్రయోగ అభ్యాసం, సమస్య పరిష్కార శక్తి, భవిష్యత్తు టెక్నాలజీపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

శోభాయమానం.. ద్రాక్షారామ క్షేత్రం

నేడు ప్రసన్నాంజనేయస్వామి సన్నిధిలో దీపారాధన

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ భీమేశ్వరాలయ ప్రాంగణంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో కార్తిక దీపారాధన మహోత్సవం సందర్భంగా పరిసరాలను విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. దీపారాధన మహోత్సవాన్ని మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. మంగళవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమై బుధవారం ఉదయం వరకు పలు భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయి. సినీ నేపథ్యగాయకుల సంగీత విభావరి, పౌరాణిక నాటకాలు, భారీగా కాల్చే బాణసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ సందర్భంగా ద్రాక్షారామ సప్తగోదావరి నది, ఆలయ ప్రాంగణాల్లో విద్యుద్దీపాలంకరణ, సెట్టింగ్‌లు ఆకట్టుకుంటున్నాయి. ప్రసన్నాంజనేయ బాలభక్త సమాజం అధ్యక్షుడు బొజ్జం శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

సప్తగోదావరి నది చుట్టూ ఏర్పాటు చేసిన అలంకరణలు, (అంతర చిత్రం) ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద సెట్టింగ్

ఐదేళ్లు సంరక్షణ.. నిరంతర ఆదాయం

స్ఫూర్తి

అన్నదాతకు సిరులు కురిపించే వక్కసాగు

మడకశిర, న్యూస్‌టుడే: వక్క సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తోంది. ఐదేళ్ల సంరక్షణ అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం వస్తుంది.

నేల ఎంపిక

సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 25 నుంచి 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం అనుకూలం. నీరు నిల్వ ఉండకుండా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు అవకాశం ఉంటుంది. సాలుకు సాలుకు మధ్య 9, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగులు దూరం పాటించాలి. ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటాలి. వీటికి ఎండ నుంచి రక్షణ కోసం నీడనిచ్చే అవిసె మొక్కలు నాటుకోవాలి.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. 3,100 ఎకరాల్లో సాగు ఉంది. ఈ మండలంలో రైతులు ఏటా దాదాపు రూ.వంద కోట్ల మేర ఆదాయం పొందుతుండటం గమనార్హం.

నారు పోసే విధానం

అయిదేళ్లకు దిగుబడి ప్రారంభమవుతుంది.

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడినిచ్చే మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరుపోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరుపోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందు సేద్యం ద్వారా నీరందించాలి. అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. అనంతరం ఒకచెట్టు నుంచి గరిష్ఠంగా 30 కేజీల వరకు పచ్చికాయలు వస్తాయి. ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోను రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది.

రైతేరాజు

తమలపాకులో ఎండుతెగులు నివారిద్దాం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: శీతాకాలంలో తమలపాకు తోటలకు భారీ నష్టం కలిగించే ఎండు తెగులు సోకుతుందని కొత్తపేట డివిజన్ ఉద్యానాధికారి కోటేశ్వరరావు తెలిపారు. తోటల్లోని ఆకులపై రెండు రకాలుగా వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. వీటివల్ల ఆకులు కుళ్లి నాణ్యత తగ్గుతుంది. తెగులు వేర్లకు ఆశించినప్పుడు నల్లగా మారతాయి. ఈ కారణంగా ఆకులు వంగిపోయి క్రమేపీ పచ్చరంగులోకి మారతాయి. తీగలు కూడా పసుపు రంగులోకి మారి వేర్లు కుళ్లడం వల్ల నీరు, పోషకాలు అందక చనిపోతాయి. నివారణకు తెగులు లక్షణాలు కనిపించిన ఆకులు, తీగలను తీసివేసి నిప్పు పెట్టాలి. తోటల చుట్టూ చలి సోకకుండా తడికలు కట్టుకోవాలి. 15 రోజులకొకసారి 0.5 శాతం బోర్డో మిశ్రమాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఫిబ్రవరి నెలలో చలితగ్గే వరకు ఇదేవిధంగా చేస్తుండాలి.

మీ కోసం

చలికాలంలో జీవాల సంరక్షణ తప్పనిసరి

ప్రశ్న సమాధానం

పెదపూడి, న్యూస్‌టుడే: జీవాలకు చలికాలంలో సరైన సంరక్షణ చేపట్టాలని పెదపూడి మండల పశువైద్యాధికారి వరుణ్‌దత్ సూచించారు. పాడి రైతుల ప్రశ్నలకు ఇలా సమాధానమిచ్చారు.

? చలికాలంలో లేగదూడల రక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. - కె.వీర్రాఘవులు, పెదపూడి

● దూడలను చల్లటి గాలులు లేని షెడ్డులో ఉంచాలి. షెడ్ పొడిగా ఉండేలా చూసుకోవాలి. నేలపై గోనెసంచులు, రబ్బరు మ్యాట్స్ వేడిగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. రాత్రి సమయంలో గాలి తగిలేలా చూడాలి.

? దూడ పుట్టినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. - ఎ.రమణ, కుమారప్రియం

● దూడ పుట్టిన వెంటనే ముక్కు రంధ్రాలు, నోటి నుంచి వచ్చే జిగురు తుడిచి శుభ్రం చేయాలి. బొడ్డు కత్తిరించిన తర్వాత అయోడిన్ ద్రావణాన్ని పూయాలి. అర్ధగంట లోపు జున్నుపాలు తాగించడంతో రోగనిరోధక శక్తి పెరిగి మలబద్ధక సమస్యను నివారించవచ్చు.

ఉష్ణోగ్రతే రొయ్యకు ప్రతిబంధకం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: శీతాకాలం రొయ్యల సాగులో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే నష్టాల బారినుంచి తప్పించుకోవచ్చని ఉప్పలగుప్తం మత్స్యశాఖాధికారి బి.హేమానంద్ తెలిపారు. శీతల రక్తకణ జీవులైన రొయ్యల పెరుగుదలపై చలి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. చెరువు నీటిలో ఉష్ణోగ్రత 18 డిగ్రీల కంటే తక్కువైతే మేత తినడం తగ్గిస్తాయి. ఫలితంగా పెరుగుదల క్షీణించి నష్టాలు వచ్చే అవకాశం ఉంది.

ఉప్పలగుప్తం చెరువులో తిరుగుతున్న ఏరియేటర్లు

కొన్ని జాగ్రత్తలు ఇలా..

☛ చెరువులో కనీసం 5 అడుగుల మేర నీరు ఉండేలా చూసుకోవాలి. ☛ తక్కువ సాంద్రతతో సాగుకు ఉపక్రమించాలి. ☛ పక్క చెరువుల నుంచి వైరస్ వ్యాధులు సోకకుండా బయోసెక్యూరిటీ విధానాలు పాటించాలి. ☛ రోజులో

తెలుసుకుందాం..

అధిక ఉష్ణోగ్రతలు ఉన్న సమయంలో మేత అధికంగా చల్లాలి. ☛ వ్యాధినిరోధక శక్తిని పెంచే సి విటమిన్, బీటాగ్లూకాన్ వంటివి మేతలో కలిపి అందించాలి. ☛ పొటాషియం, మెగ్నీషియం ఖనిజాలు తగిన మోతాదులో అందిస్తుండాలి. ☛ చెరువులో నీరు, అడుగు భాగం నాణ్యతను పెంచేందుకు ప్రొబయోటిక్స్ వాడటం మంచిది. తగినన్ని ఏరియేటర్లు అమర్చుకుని, ప్రాణవాయువును పెంచే హైడ్రోజన్ పెరాక్సైడ్, కాల్షియం పెరాక్సైడ్ వంటి ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలి.

రామోజీ ఎక్స్‌లెన్స్ పురస్కారం అందుకోవడం.. గిరిజనులకు దక్కిన మహోన్నత గౌరవం

-నన్నయ విశ్వవిద్యాలయం వీసీ సాతుపాటి ప్రసన్నశ్రీ

రాజానగరం, న్యూస్‌టుడే: "నాకు దక్కిన ప్రతీ గౌరవం గిరిజనులకే చెందుతుంది.. నేను స్వీకరించిన ప్రతిష్ఠాత్మకమైన 'రామోజీ ఎక్స్‌లెన్స్' పురస్కారాన్ని గిరిజనులకు అంకితం చేస్తున్నా" అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ సాతుపాటి ప్రసన్నశ్రీ అన్నారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు పేరిట ఏర్పాటుచేసిన రామోజీ ఎక్స్‌లెన్స్ పురస్కారాన్ని 'కళ-సంస్కృతి' విభాగంలో ఆదివారం స్వీకరించిన వీసీ సోమవారం రాజమహేంద్రవరం చేరుకున్నారు. వీసీకి విమానాశ్రయంలోనే అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది ఘనస్వాగతం పలికి సత్కరించారు. వర్సిటీలోని ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రసన్నశ్రీ మాట్లాడుతూ రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డును భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, రామోజీ గ్రూపు సంస్థల సీఎండీ కిరణ్, కేంద్రమంత్రుల సమక్షంలో అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. గిరిజనుల అక్షరాస్యత కోసం చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేశారని.. విశ్వవిద్యాలయానికీ చక్కని గుర్తింపు వచ్చిందన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని విశ్వవిద్యాలయ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె.వి. స్వామి, విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ప్రసన్నశ్రీని సత్కరిస్తున్న అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది

సిద్ధివినాయకా.. వెతలు కనవయ్యా!

అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయం కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా కిటకిటలాడింది. గతంలో ఎన్నడూ లేనంతగా తరలిరావడంతో క్యూలైన్లు, ఆవరణ కిక్కిరిసిపోయాయి. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం వరకు ఇదే పరిస్థితి నెలకొంది. రద్దీ సమయాల్లో లోడు, భారీ వాహనాలను బైపాస్ మీదుగా మళ్లించాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోలేదు. అసిస్టెంట్ కమిషనర్ ఉన్నప్పటికీ పర్యవేక్షణ కొరవడింది. నియంత్రణకు అనుభవం లేని సిబ్బందిని నియమించి మమ అనిపించారు. క్యూలైన్లలో ఉన్నవారు వాగ్వాదానికి దిగిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రత్యేక రోజుల్లో పటిష్ఠ చర్యలు చేపట్టాలని అంతా కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, అయినవిల్లి

తండ్రి, ఇద్దరు పిల్లలు అదృశ్యం!

● చించినాడ వంతెనపై వాహనం, చెప్పులు, చరవాణి నంబర్లు లభ్యం

మలికిపురం, న్యూస్‌టుడే: మలికిపురం మండలం లక్కవరం గ్రామంలోని ఓ తండ్రి తన ఇద్దరు పిల్లలతో అదృశ్యమైన ఘటన ఆందోళన కలిగిస్తోంది. లక్కవరం గ్రామానికి చెందిన శిరిగినీడి దుర్గాప్రసాద్ తన ద్విచక్రవాహనాన్ని దిండి-చించినాడ వశిష్ఠ వారధిపై నిలిపి తన చరవాణి, చెప్పులు, కొన్ని చరవాణి నంబర్లతో రాసి ఉన్న కాగితాన్ని అక్కడే వదిలి ఉంచడాన్ని స్థానికులు గుర్తించారు. దుర్గాప్రసాద్ చెప్పులతో పాటు తన కుమారుడు మోహిత్(14), కుమార్తె జాహ్నవి(9)లకు చెందిన చెప్పులు కూడా అక్కడే ఉండడంతో ఆ ఇద్దరు పిల్లలతో కలిసి నదిలో దూకి ఉండొచ్చని భావించి కాగితంలో ఉన్న చరవాణి నంబర్లకు ఫోను చేసి చెప్పడంతో కుటుంబ సభ్యులు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. అయితే వారు వారధిపై నుంచి నదిలోకి దూకినట్లు ఎవరూ చూడకపోవడంతో ఏం జరిగిందో తెలియని పరిస్థితుల్లో దుర్గాప్రసాద్ బంధువు రేకపల్లి రమేశ్‌బాబు పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి పోలీసు స్టేషన్లో తన బావ, వారి పిల్లలు కనిపించడం లేదని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఆధార్ అప్‌డేట్ చేయించాలని..

దుర్గాప్రసాద్ తన భార్య నాగవేణి, పిల్లలతో కలిసి వారం రోజులుగా విశ్వేశ్వరాయపురంలోని మామ పెద్దకాపు ఇంట్లో ఉంటున్నట్లు చెబుతున్నారు. సోమవారం సాయంత్రం పాఠశాల నుంచి వచ్చిన పిల్లల ఆధార్ కార్డులు అప్‌డేట్ చేయించాలని చెప్పి ఇంట్లోంచి వారిని తీసుకుని బయటికి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై పి.సురేశ్ దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లు చెప్పారు. ద్విచక్రవాహనం ఉన్న వశిష్ఠ వారధిపై గాలించామన్నారు.

బాలికపై బాలుడి లైంగిక వేధింపులు

అంగర: కపిలేశ్వరపురం మండలంలోని ఓ గ్రామానికి చెందిన 11 ఏళ్ల బాలుడు అదే గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాధితురాలి అమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై అంగర ఎస్సై హరీష్‌కుమార్ పోక్సో కేసు నమోదుచేశారు. ఈ ఘటన ఆదివారం చోటు చేసుకోగా సోమవారం బాలుడిపై కేసు నమోదైంది.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	111-00
రిటైల్ లైవ్	138-00
డ్రెస్డ్	200-00
స్కిన్‌లెస్	228-00

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

APSRTC SHORT TENDER NOTICE

పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Renovation of Inspection pit at Bus Depot Nidadavolu, in East Godavari District. 2. Renovation of Inspection pit at Bus Depot Ramachandrapuram, in Dr. BRA Konaseema District. 3. Retrofitting of the Toilets in Bus Station at Tanuku, West Godavari District. 4. Raising of Damaged C.C Pavement in turning near alighting point, in gate approach and at platforms in NBSC Eluru, Eluru District. 5. Construction of toilets with septic tank in Bus Station at Gurajala in Palnadu District 6. Providing Cement Concrete Pavement in front of platforms 16 to 19 and In gate at old bus station at Tenali, Guntur District. 7. Providing Cement Concrete Pavement at North side of Bus Depot at Ponnuru, Guntur District, 8.Providing CC Pavement on west side of Bus station at Markapuram, Prakasam District, 9. Providing CC Pavement to the yard of Bus Station at Buchireddypalem, SPSR Nellore District. 10. Providing Cement Concrete Pavement to the Yard of Bus station at Podalakuru, SPSR Nellore District. 11. Re-Construction of Collapsible stage compound wall on west side near main Garage of Bus Depot-II at Chittoor, Chittoor District. 12. Construction of new Toilet Block and 100 users Septic Tank in Bus Depot-I at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 02.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 08.12.2025, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 20/CCE/APSRTC/2025-26, Dt. 17.11.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది.11.12.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 11.12.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఋణగ్రహీత(లు): (1) M/s. రాజ్ ఎగ్జిమ్స్, డి నెం. 51-10-2, పురంవారి వీధి, జగన్నాయకపూర్, కాకినాడ-533002. (2) శ్రీ. బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. (3) శ్రీమతి. బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003.

హామీదారు(లు): (1) శ్రీ. బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. (2) శ్రీమతి. బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. (3) శ్రీమతి. వంకాయల సులోచన, భర్త: వెంకట సూర్యనారాయణ మూర్తి, డి.నెం.3-2-108/A, వార్డు నెం.5, స్టేట్ బ్యాంక్ వీధి, కుచిమంచివారి అగ్రహారం, అమలాపురం-533201. (4) శ్రీ. దాగంటి సుందర పర్వతీశ్వరరావు, తండ్రి: వీరేశ్వరరావు, డి.నెం.53-4-3, అత్తోటవారి వీధి, శివాలయం దగ్గర, జగన్నాయకపూర్, కాకినాడ-533002. (5) శ్రీ. అరిగెల నూకరాజు, తండ్రి: లచ్చన్న దొర, డి.నెం. 18-16-16, మంత్రిప్రగడవారివీధి, సూర్యనారాయణపురం, కాకినాడ-533001. (6) శ్రీ. కోట జగదీశ్ నాగ ప్రకాశ్, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 16-33-27, సాంబమూర్తినగర్, 1వ వీధి, కాకినాడ-533001. (7) శ్రీ. కోట సురేష్ మురళీ కృష్ణ, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 17-11-4/6A, రెవెన్యూ కాలనీ, 4వ వీధి, కాకినాడ-533001. (8) శ్రీ. గొల్లపల్లి సుబ్బారావు (అలియాస్ జి శ్రీకాంత్), తండ్రి: అప్పారావు, డి.నెం. 69-7-20/A, 1వ అంతస్తు, అమ్మకుటీర్, ఆశ్రమం స్కూల్ నార్త్ గేటు ఎదురుగా, కాకినాడ-533005. (9) మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణ గారుకు ప్రాతినిధ్యం వహిస్తున్న [illegible]

[illegible]

రిజర్వు ధర: రూ. 38,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,80,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 38,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 39,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 39,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 25,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,50,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 25,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 99,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 99,000/-

[illegible] https://baanknet.com [illegible] www.unionbankofindia.co.in [illegible]

తేది: 13.11.2025, ప్రదేశం: విశాఖపట్నం. సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

శ్రీసాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయిన విడిపించి ఆ రోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 94933 38823.

REAL ESTATE

FLAT FOR SALE

RAJAMAHENDRAVARAM CITY

3 BHK Flat అమ్మకం. రాజమండ్రి, మోరంపూడి జంక్షన్ వద్ద, హైవే ప్రక్కన 3 BHK Flat అమ్మకమునకు కలదు. Contact Cell: 98480 56558.

PLOT FOR SALE

GENERAL

తాళ్లపూడి, ఆంధ్రాబ్యాంక్ రోడ్ సూర్య ఇ.మీ. స్కూల్ ఎదురుగా 139/ 125.66/ 173.94/ 122.44/ 143.11 గ॥ స్థలం అమ్మకం. ✆ 83090 25067.

JOBS

WANTED STAFF: Ravindra High School, Exp. High School Teachers for English, Social, Science & Telugu, B.Tech. Graduates eligible. Sal: 20K to 22K, Location: Madiki, Vemagiri. ✆ 95334 31103, 91105 67164.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పని చేయుటకు రిటైర్డ్ ఉద్యోగులకు, సీనియర్ సిటిజనులకు, గృహిణీలకు ఉద్యోగ అవకాశం. Cont: మోహనరావు, రిటైర్డ్ ఎంప్లాయ్ ✆ 96035 93843

EENADU Classifieds

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు కోఆపరేటివ్ అకౌంట్స్‌లో అనుభవం, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన అకౌంటెంట్ కావలెను. ✆ 99898 76799.

రాజమండ్రిలో BEPL సోలార్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & లైసోనింగ్ కొరకు 2 వీలర్ ఉన్నవారు కావలెను. ✆ 79935 94455, 76809 99871.

రాజమండ్రి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పనిచేయుటకు 10th చదివిన బోయ్స్ కావలెను. ESI + PF కూడా ఇవ్వబడును. Cont Cell: 94947 11544, 97017 30347.

కాకినాడ మరియు రాజమండ్రి ఏథర్ ఎలక్ట్రిక్ టూ వీలర్ షోరూం నందు సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. మెకానిక్స్ కూడా కావలెను. Contact Cell: 800 888 4256.

లక్ష్మీ మోటార్స్ (YAMAHA షోరూమ్) తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 96667 14613.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి. సంప్రదించండి: 74186 99978 (AP), 74184 77742 (TG).

కర్ణాటక కొప్పళ జిల్లాలో ఉన్న కోళ్ళ ఫారంలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ మరియు డిగ్రీ చదివిన ఆఫీస్ స్టాఫ్ కావలెను. ఫోన్: 78299 28044.

FACULTY/ TEACHERS

Wanted 6th, 7th Maths/ English Teacher, Attractive Salary. Cont: Prakasham E.M. High School, Madhuranagar, Kkd. ✆63023 05325, 99488 81449.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-25 పైII అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

పలివెలలో అన్నసమారాధన

స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట: సమాజంలో ఐక్యత, ధార్మిక విలువలకు ప్రతీకగా అన్నసమారాధన నిలుస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. పలివెల ఉమా కొప్పులింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం భారీ సంఖ్యలో భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆలయ ప్రాంగణంలోని దీపోత్సవాన్ని ప్రారంభించి, స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచి నాదే లక్ష్మీ శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ ఎం.సుబ్బారావు, చావల జగన్నాథం, కృష్ణ, ఆలయ ఈవో కామేశ్వరరావు పాల్గొన్నారు.

లాభసాటి సాగుపై అవగాహన కల్పించండి

పి.గన్నవరం: లాభసాటి సాగుపై సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీవీ రాజశేఖర్ ఆదేశించారు. పి.గన్నవరం రైతుసేవా కేంద్రంలో సోమవారం పి.గన్నవరం, అంబాజీపేట, మామిడికుదురు మండలాలకు చెందిన గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు ఏర్పాటు చేసిన శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎకరా వరి పొలంలో 150 కిలోల యూరియా సరిపోతుందని, రైతులు మాత్రం 300 కిలోలు వాడుతున్నారన్నారు. దీనివల్ల పెట్టుబడులు పెరిగిపోవడంతో పాటు దిగుబడులు పడిపోతాయన్నారు. భూసారం సైతం క్షీణించిపోతుందని వివరించారు. జిల్లా డాట్ కేంద్రం కోఆర్డినేటర్ ఎం.నందకిషోర్, ఏడీఏ సీహెచ్ విజయకుమార్, ఏవోలు ఎన్‌వీవీ సత్యనారాయణ, మనోహర్ పాల్గొన్నారు.

శివోహం.. భజేహం

రావులపాలెం పార్వతీరామలింగేశ్వరస్వామి

నర్సిపూడిలో సోమేశ్వరుడు

కపోతేశ్వరస్వామికి క్షీరాభిషేకం

ఆత్రేయపురం: అలంకరణలో అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరుడు

ఈదరాడ శివాలయంలో లక్ష బిల్వార్చనలో భక్తులు

మామిడికుదురు, ఆత్రేయపురం, మలికిపురం, రావులపాలెం పట్టణం, రాజోలు, అంబాజీపేట, పి.గన్నవరం, అలమూరు, న్యూస్‌టుడే: కార్తికమాసం ఆఖరి సోమవారం కావడంతో శైవక్షేత్రాలన్నీ భక్తులతో అలరారాయి. వేకువజామునుంచే పుణ్యస్నానాలు ఆచరించి దామోదరునికి పూజలు చేశారు. కార్తిక దీపాలను వెలిగించి గోదావరిలో వదిలారు. కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి, అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి, ర్యాలి ఉమాకమండలేశ్వరస్వామి, జగన్మోహినీ కేశవస్వామి ఆలయాలు కిటకిటలాడాయి. ● ఈదరాడలోని ఉమా సమేత సోమేశ్వరస్వామి వారి ఆలయంలో లక్ష బిల్వార్చన జరిగింది. ● పళ్లంకుర్రులో కొలువైన విశ్వేశ్వరస్వామిని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్పర్సన్ రెడ్డి అనంతకుమారి దర్శించుకున్నారు.

మాచవరంలోని కందుల మల్లేశ్వరస్వామి

భక్తిశ్రద్ధలతో ధన్వంతరీ వ్రతం

అలమూరు: కార్తిక బహుళ త్రయోదశి సందర్భంగా చింతలూరు శ్రీధన్వంతరి స్వామి ఆలయంలో అంగరంగవైభవంగా ధన్వంతరీ వ్రతాన్ని నిర్వహించారు. ద్విజాప్తు వెంకట సూర్యసుజన్ దంపతుల చేతుల మీదుగా శాస్త్రోక్తంగా వ్రతాన్ని నిర్వహించారు.

అయినవిల్లి మండలం నేదునూరు ఏకాదశరుద్రుల ఆలయంలో హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ సీహెచ్ సోమయాజులు

వనసమారాధనతో ఏకం..

వనసమారాధనలో పాల్గొన్న నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య తదితరులు

రాజోలు మండలం, శివకోటిలో షెడ్యూల్డ్ కులాల సమైఖ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం కార్తిక వనసమారాధన నిర్వహించారు. సంఘీయులంతా అధిక సంఖ్యలో పాల్గొని ఆహ్లాదకర వాతావరణంలో సహపంక్తి భోజనాలు చేశారు.

19న వాడపల్లి హుండీల లెక్కింపు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఈనెల 19న బుధవారం హుండీల ఆదాయం లెక్కింపు కార్యక్రమం నిర్వహించేందుకు దేవస్థానం తగు ఏర్పాట్లు చేసింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ అధికారుల సమక్షంలో గత 28 రోజుల ఆదాయం స్వామి వారి సంబంధించి లెక్కించనున్నట్లు ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

టెంపుల్ టూరిజంగా అంతర్వేది

అంతర్వేది, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న అంతర్వేదిని టెంపుల్ టూరిజంగా తయారు చేస్తామని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. వచ్చే జనవరి-ఫిబ్రవరిలో శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలు జరగనున్న నేపథ్యంలో రూ.87 లక్షల ఆర్‌అండ్‌బి నిధులతో రహదారి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడి నరసింహ స్వామి దర్శనానికి ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు తరలి వస్తున్నారన్నారు. వారికి ఇబ్బందులు కలగకుండా ముందుగా రోడ్లు అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే సంక్రాంతి నుంచి కల్యాణోత్సవాలు పూర్తి అయ్యేంతవరకు ఆధ్యాత్మిక, బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

కాలువల సుందరీకరణ

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: రాజోలు నియోజకవర్గంలో కాలువలు, ఏటిగట్లు సుందరీకరణే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. అందులో భాగంగా సఖినేటిపల్లి మండలం టేకిశెట్టిపాలెం నుంచి అంతర్వేది వరకు ఉన్న కాలువలు, ఏటిగట్టు పనులను ప్రారంభించారు. ప్రతి పంచాయతీ అధికారులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ధర్మకర్తగా నియామకంపై అభినందన

మామిడికుదురు, న్యూస్‌టుడే: అప్పనపల్లి బాలబాలాజీస్వామివారి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తగా బాధ్యతలు స్వీకరించిన మొల్లేటి లక్ష్మీనారాయణను శెట్టిబలిజ సంఘం రాజోలు తాలూకా నాయకులు పలువురు సోమవారం కలిసి అభినందించారు. గుబ్బల బాబ్జీ, బీవీ వెంకటేశ్వరరావు, కాండ్రేగుల శ్రీనివాస్, కలికి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: పుస్తక పఠనంపై బాలలు ఆసక్తి పెంచుకోవాలని పలువురు వక్తలు తెలిపారు. పేరవరం, ఆత్రేయపురంలో గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు.

అగ్నిప్రమాద బాధితులకు అండ

అంబాజీపేట, న్యూస్‌టుడే: కె.పెదపూడిలోని తిరుమనాథంవారి గరువులో అగ్నిప్రమాద బాధితులకు అంబాజీపేట మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూ.12 వేల నగదును సోమవారం అందించారు. అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సూర్యనారాయణ, పి.విశ్వప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జీవీ రమణ పాల్గొన్నారు. తొండవరం మాజీ ఎంపీటీసీ సభ్యుడు చిట్టూరి కృష్ణమూర్తి మనుమడు విజయ్‌కుమార్, దుర్గ దంపతులు రూ.16 వేలు విలువ చేసే దుప్పట్లు, రగ్గులు, దుస్తులు, వంట సామగ్రి అందజేశారు.

ఆత్రేయపురం: మెర్లపాలెం నరసింహనగర్‌లో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో.. బాధితులకు సోమవారం ర్యాలి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు గూడపాటి మాణిక్యాలరావు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సాయం

మలికిపురం: అనారోగ్యంతో బాధ పడుతున్న పితాని ఏసుకుమార్(మాచవరం), ఉల్లంపర్తి రవి(మెరకపాలెం), తాడిచర్ల రాజేశ్వరి(ఇరుసుమండ), కందికట్ల రత్నబాబు(మలికిపురం), చక్కా అప్పారావు, జిల్లెళ్ల ఆరోన్‌రాజు(విశ్వేశ్వరాయపురం)లకు వసుధ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ (హైదరాబాద్) ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.60 వేల ఆర్థిక సాయాన్ని సమకూర్చింది. మలికిపురంలోని బుజ్జిరాజు నివాసంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో బాధితులకు సంస్థ ప్రతినిధులు జంపన రామకృష్ణంరాజు(బుజ్జిరాజు) చేతుల మీదుగా అందజేశారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన అవసరం

అంబాజీపేట, ఆత్రేయపురం: కుష్ఠువ్యాధిపై ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలని అంబాజీపేట పీహెచ్‌సీ వైద్యులు కె.ఎన్.శ్రీనివాస్, వి.గౌతమి అన్నారు. జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం అంబాజీపేటలో ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌వో బి.అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ● గ్రామాల్లో కుష్ఠు వ్యాధి అరికట్టే దిశగా సోమవారం ఎల్‌సీడీసీ బృందం సర్వే చేపట్టింది. ఇందులో భాగంగా ఈనెల 30వ తేదీ వరకు ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఇంటింటికి తిరుగుతారని వైద్యాధికారులు సౌమ్య, హైమశ్రీ తెలిపారు.

డ్రగ్స్‌పై పోరాటం చేద్దాం

సఖినేటిపల్లి: రామేశ్వరం జడ్పీ పాఠశాలలో 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు సఖినేటిపల్లి ఎస్సై దుర్గాశ్రీనివాస్ నిర్వహించారు. డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు, సమాజంలో ఏర్పడే దుష్ప్రభావాలను వివరించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు మూర్తి పాల్గొన్నారు.

భాగస్వామ్య సదస్సుతో యువతకు ఉద్యోగాలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి నేతృత్వంలో విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు విరివిగా లభిస్తాయని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి, పి.గన్నవరం నియోజకవర్గ తెదేపా కోకన్వీనర్ మోకా ఆనందసాగర్, మరో కోకన్వీనర్ దాసరి వీరవెంకటసత్యనారాయణ అన్నారు. పి.గన్నవరం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. అంబాజీపేట ఎ.ఎం.సి. ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, అంబటి భూలక్ష్మి పాల్గొన్నారు.

విశాఖ సీఐఐ సదస్సు ఏపీ దిశను మార్చుతుంది

సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి అనంతకుమారి

కొత్తపేట, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సదస్సు ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను పూర్తిగా మార్చిన చారిత్రాత్మక వేదికగా నిలిచిందని రాష్ట్ర బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి అన్నారు. సోమవారం కొత్తపేటలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషిచేస్తున్నారన్నారు. సదస్సు ప్రారంభానికి ముందే ప్రభుత్వం 35 కంపెనీలతో పెట్టుబడులు, 1,26,471 ఉద్యోగాలకై ఒప్పందాలు కుదుర్చుకోవడం ఏపీపై పెట్టుబడిదారుల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.

వృద్ధాశ్రమంలో న్యాయ అవగాహన సదస్సు

మలికిపురం, న్యూస్‌టుడే: విశ్వేశ్వరాయపురంలోని మేరీమాత వృద్ధాశ్రమంలో రాజోలు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రాజోలు కోర్టు ప్యానెల్ న్యాయవాది దివ్వి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు వృద్ధాశ్రమాల్లో సేవలు ఎలా పొందొచ్చన్నా అంశాలతో పాటు సీనియర్ సిటిజన్‌షిప్ పత్రాలు పొందడం, వాటి వల్ల ప్రయోజనాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అనిత్‌మరియా, మర్లిన్, ప్రశాంతి, ఫవియోల, కె.సురేంద్రకుమార్ పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం

పిప్పళ్లవారి మెరకలో రహదారి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

రాజోలు, న్యూస్‌టుడే: గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. మండలంలోని పోతుమట్ల పిప్పళ్లవారిమెరక నుంచి కూనవరం వరకు రూ.68 లక్షలతో 2.8 కిలోమీటర్ల మేర నిర్మించనున్న రహదారికి సోమవారం ఆయన భూమిపూజ చేశారు. కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, ఎంపీపీ శ్రీదుర్గ, సర్పంచి మట్టా ప్రసన్నకుమారి, ఉప ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు, నాయకులు దంతులూరి చంటిబాబు, సూరిశెట్టి శ్రీనివాస్, విప్పర్తి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

స్థల సమస్యతో నిలిచిన నిర్మాణం

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ఆత్రేయపురం మండల విద్యాశాఖ భవన నిర్మాణానికి అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. నిధులు ఉన్నా నిర్మాణానికి నోచుకోవడం లేదు. మండల కేంద్రంలో అన్ని కార్యాలయాలు ఉన్న చోట భవనం నిర్మించాలని ఉపాధ్యాయులు కోరుతుండగా కిలోమీటరు దూరంలో ఉన్న జగనన్న కాలనీలో నిర్మించుకోండి అని నాయకులు, అధికారులు చెబుతున్నారు. నిర్మాణానికి అధికారులు కూడా మోకాలడ్డుతున్నారన్న విమర్శ కూడా ఉంది. దీంతో ఉపాధ్యాయులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బస్టాండు సమీపంలో ఉన్న స్థలంలో అన్ని కార్యాలయాలకు భవనాలు సమకూరాయి. వాటి చెంతనే తగిన జాగా కూడా ఉంది. మిగులు స్థలం భవన నిర్మాణానికి కేటాయించమంటే అధికారులు ముందుకు రాని పరిస్థితి. భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.55 లక్షల నిధులు కూడా మంజూరు చేసింది. టెండర్లు పూర్తయ్యాయి. మంజూరు అయిన నిధులు మురిగిపోకుండా ప్రస్తుతం ఉన్న కార్యాలయాల చెంతన భవనం నిర్మించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఎంఈవో పివి ప్రసాదరావు మాట్లాడుతూ స్థల సమస్య పరిష్కారం కాగానే భవన నిర్మాణం పనులు ప్రారంభిస్తామన్నారు.

ఎంపీడీవో కార్యాలయం వద్ద గతంలో వేసిన శిలాఫలకం

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఈవో రమణమూర్తి

ర్యాలి(ఆత్రేయపురం): ర్యాలి జగన్మోహినీ కేశవస్వామివారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు విశాఖపట్టణం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ ఎన్ తేజ్‌భరత్ (ఐఏఎస్) రూ.1,00,001లు విరాళాన్ని సోమవారం సమర్పించారు. తొలుతగా ఈయన స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేషవస్త్రాలు కప్పి ఆశీర్వచనం గావించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈవో బివి రమణమూర్తి స్వామివారి జ్ఞాపిక బహుకరించారు.

అంచుదిగితే కాలువలోకే..

రావులపాడు నుంచి రావులపాలెం వెళ్లే కాలువగట్టు రోడ్డు స్థానిక పశువుల రేవు వద్దకు వచ్చేసరికి కుంగడంతో ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ఏమాత్రం రహదారి పక్కకు వస్తే అదుపుతప్పి కాలువలోకి పడిపోయేలా మారింది. వీధి దీపాలు కూడా లేకపోవడంతో సైకిళ్లపై వెళ్లేవారు, ద్విచక్ర వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. వీధి దీపాలు ఏర్పాటుచేసి రహదారిని తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని రావులపాలెం కార్యదర్శి దుర్గాప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం

పట్టు తప్పితే ప్రమాదమే..

బొబ్బర్లంక రూటులో ఆర్టీసీ బస్సుల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు నానాయాతన పడుతున్నారు. రాజవరం, పేరవరం, వద్దిపర్రు, పులిదిండి విద్యార్థులు బస్సులు రద్దీగా ఉండటంతో వేలాడుతూ పాఠశాలకు వెళ్లిరావాల్సి వస్తోంది. ఇటీవల పులిదిండి వద్ద ఒక విద్యార్థి బస్సు నుంచి జారిపడి గాయాలపాలయ్యాడు. రావులపాలెం ఆర్టీసీ అధికారులు తగు చర్యలు తీసుకోని తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

కాలువ నిండి.. రోడ్డుపైకి చేరి

పుల్లేటికుర్రు-ఇరుసుమండ పంచాయతీల పరిధిలోని మురుగు కాలువలో చెత్త, వ్యర్థాలు పెద్దఎత్తున పేరుకుపోయాయి. నీరంతా పొంగిపొర్లి సమీప ప్రాంతాల్లోకి చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు పంచాయతీల అధికారులు సమన్వయంతో సమస్యను పరిష్కరించాల్సి ఉంది. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాస్‌ను వివరణ కోరగా నివారణ చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

దుస్థితిలో సినిమా హాలు రోడ్డు

మలికిపురంలో కనకదుర్గమ్మ ఆలయం మలుపు నుంచి సత్య జ్యోతి సినిమాహాలు కూడలి మీదుగా వేపచెట్టు మీడియం డ్రెయినుపై వంతెన వరకు సుమారు 300 మీటర్ల రహదారి అధ్వానంగా ఉంది. గుంతలు, పెద్ద పెద్ద రాళ్లతో ఇది అస్తవ్యస్తంగా తయారైంది. మలికిపురం నుంచి గుడిమెళ్లంక పెదతిప్ప వెళ్లే ప్రయాణికులు ఈ రహదారిపై ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక సర్పంచి గెడ్డం రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి తాడి ఏసుబాబును వివరణ కోరగా ఈ రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

వెండి కిరీటం సమర్పణ

అంబాజీపేట, న్యూస్‌టుడే: మాచవరంలోని కందుల మల్లేశ్వరస్వామి ఆలయంలో ఉన్న గణపతికి పి.గన్నవరం మండలం ముంజవరానికి చెందిన మట్టపర్తి కాశీవిశ్వనాథం కుటుంబ సభ్యులు రూ.75 వేలు విలువ చేసే వెండి కిరీటం సమర్పించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, గున్నయ్య సిద్ధాంతి పాల్గొన్నారు.

అలంకరణలో మాచవరం గణపతిస్వామి

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

స్పందనకు వందనం

పంట కాలువలో వ్యర్థాల తొలగింపు

మామిడికుదురు: స్థానిక నూకాలమ్మ ఆలయం సమీపంలోని పంట కాలువలో విపరీతంగా చెత్తాచెదారం, వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తుండడంతో పాటు పారుదల నెమ్మదించిందని స్థానికులు చెప్పిన సమస్యను సర్పంచి గోస్ మొహిద్దీన్, కార్యదర్శి డి.కృష్ణాజీ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. పొక్లెయిన్‌తో అందులోని వ్యర్థాలను తొలగించి వాటిని దూరంగా తరలించడంతో సమస్య పరిష్కారమైంది.

శబరిమల యాత్రకు ఆర్టీసీ బస్సులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం ఆర్టీసీ డిపో నుంచి శబరిమల యాత్రకు నాలుగు ఆర్టీసీ బస్సులు బయలుదేరి వెళ్లినట్లు డిపో మేనేజరు కుమార్ అన్నారు. చొప్పెల్ల నుంచి రెండు, బుర్రిలంక నుంచి బస్సులు మొత్తం 144 మంది స్వాములు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకూ 8 బస్సుల్లో వెళ్లారని మరో నాలుగు బస్సులు వెళ్లనున్నాయని కుమార్ అన్నారు.

జూదమాడుతున్న నలుగురు అరెస్టు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం మండలం వసంతవాడలో జూదం ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాము అన్నారు. వారి వద్ద నుంచి రూ.2200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

కరాటే పోటీల్లో విజేతలకు అభినందన

అలమూరు, న్యూస్‌టుడే: ఆదివారం కాకినాడ ద్రోణ బ్యాట్మింటన్ ఇండోర్ స్టేడియంలో గోల్డెన్ షోటోకన్ కరాటే అకాడమీ నిర్వహించిన జాతీయస్థాయి కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో జొన్నాడకు చెందిన వారియార్ మాంక్స్ కుంగ్‌ఫూ అకాడమీ విద్యార్థులు విజయం సాధించి పలు బహుమతులు గెల్చుకున్నారు. బాలికల జూనియర్ వైట్‌బెల్ట్ విభాగంలో మారిశెట్టి స్నేహ ఉషశ్రీ మొదటిస్థానం, బాలుర ఎల్లోబెల్ట్ విభాగంలో చిరంజీవిరాజు రెండో స్థానం, బాలుర ఆరెంజ్ బెల్ట్ విభాగంలో కర్రి జైదుర్గ సాయిచరణ్, తాతపూడి జీవన్‌కుమార్, పాలిపి రాజేష్, కర్రి నాగసంతోష్ మొదటి స్థానాలు సాధించగా కోరుకొండ రితీష్‌కుమార్ గ్రాండ్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నట్లు మాస్టర్ సత్తిబాబు తెలిపారు. విజేతలను సోమవారం ఎంపీడీవో రాజు, కూటమి నాయకులు అభినందించారు.

విజేతలను అభినందిస్తున్న ఎంపీడీవో రాజు

ధాన్యం ట్రాక్టర్ బోల్తా

ఆత్రేయపురం: కట్టుంగ వరిచేలో నూర్పిడి చేసి ధాన్యాన్ని ట్రాక్టర్‌పై బయటకు తీసుకొస్తుండగా పంట కాలువలోకి తిరగబడింది. డ్రైవర్‌తో సహా ట్రాక్టర్‌పై ఉన్న రైతులు రామ సుబ్బారావు తదితరులు త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. సుమారు 15 బస్తాల ధాన్యం వరకు నీటిలో పడి తడిచిపోయింది. వాటిని రైతులు నీటిలో నుంచి తీసి ఆరబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాలువ గట్టు బాట సక్రమంగా లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు రైతులు పేర్కొంటున్నారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం కాలేదన్నారు.

వీఆర్‌ఏల సంఘ రాష్ట్ర జేఏసీ కార్యదర్శిగా వీరభద్రం

రాజోలు, న్యూస్‌టుడే: వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర జేఏసీ కార్యదర్శిగా రాజోలుకు చెందిన దారపురెడ్డి వీరభద్రం నియమితులయ్యారు. ఇటీవల అమరావతిలో ఈ ఎన్నిక జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ఆయనకు ఈ పదవి లభించడం పట్ల స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానిక రమాసత్యనారాయణ స్వామి ఆలయం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో మండల వీఆర్‌ఏలు ఆయనను శాలువాతో సత్కరించారు. చాగంటి రాజ్‌కుమార్, సోడదాసు సునీల్‌రాజా, వుల్లూరి రమణ, కలిగితి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రాన్ని సత్కరిస్తున్న సంఘ సభ్యులు

విచ్చలవిడిగా గంజాయి రవాణా

● యువకులపై తీవ్ర ప్రభావం ● కేసుల నమోదు

రాజోలు, అంబాజీపేట, న్యూస్‌టుడే: గంజాయి గుబాళింపుతో యువకులు చెడుమార్గంలో పయనిస్తున్నారు. రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లో పలు ప్రాంతాల్లో గంజాయి కేసులు నమోదు అవుతున్నాయి. యువకులు విచ్చలవిడిగా దీనికి బానిసలు అవుతున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో పోలీసులు దీనిపై దృష్టి సారిస్తున్నారు.

ఇవిగో సాక్ష్యాలు

రాజోలులో గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు యువకులను ఇటీవల రాజోలు సీఐ టి.వి.నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. ఇందులో రాజోలులోని సత్తిరాజు స్వామి వీధిలోని ఓ ఇంటిలో నిల్వ ఉంచిన రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాజోలు, చింతలపల్లి, పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం దొడ్డనపూడి, గూడపల్లి, పల్లిపాలెంలకు చెందిన యువకులు ఇందులో ఉన్నారు. ● రాజోలు నియోజకవర్గంలోని పలు కళాశాలల ప్రాంగణాలు గంజాయికి అడ్డాగా మారాయి. ఈ ప్రాంతంలోని మేకలపాలెం, నున్నవారిబాడవ ప్రాంతాలు గంజాయి విక్రయాలను జరుపుతున్నట్లు సమాచారం. ● సోషల్‌మీడియాలో నకిలీ ఖాతాలను తెరిచి కళాశాలల్లో చదువుతున్న యువకులను మిత్రులుగా చేర్చుకుని వారికి గంజాయి విక్రయిస్తున్నట్లు ఇటీవల రాజోలు పోలీసులు గుర్తించారు. ● పి.గన్నవరం నియోజకవర్గం పరిధిలోని అయినవిల్లి, నగరం పోలీసు స్టేషన్ల పరిధిలో గంజాయి కేసులు నమోదయ్యాయి. అయినవిల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 2024 మార్చిలో 12 కిలోల గంజాయిని విక్రయిస్తున్న నలుగురు యువకులను పోలీసులు పట్టుకున్నారు. అయినవిల్లికి చెందిన యువకుడు కాకినాడకు చెందిన ఇద్దరితో మరొకరు కలిపి గంజాయి వ్యాపారం చేస్తున్నారు. నగరం పోలీస్‌స్టేషన్ పరిధి 2025లో నలుగురు యువకులు ఒడిశా నుంచి కిలో గంజాయి తీసుకొచ్చారు. నగరానికి చెందిన ఒకరు, యానం నుంచి ఇద్దరు, పి.గన్నవరంలకు చెందిన యువకులపై దీనిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసు రికార్డుల్లో పొందుపరిచారు.

మలికిపురంలో గంజాయితో పట్టుబడిన యువకులు (పాతచిత్రం)

అడ్డుకట్ట వేస్తాం..

గంజాయి అక్రమ రవాణా జరుగుతుందని ఎవరైనా సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. గంజాయి కేసుల్లో ఉన్న వారిని ప్రతీవారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అవగాహన కల్పిస్తున్నాం. విద్యాసంస్థల సమీపంలో ఉన్న వివిధ దుకాణాలను తనిఖీ చేస్తున్నాం. గంజాయి నిరోధానికి గట్టి చర్యలు తీసుకుంటున్నాం.

– టి.వి.నరేష్‌కుమార్, రుద్రరాజు భీమరాజు, సీఐలు రాజోలు, పి.గన్నవరం

(c) eenadu

ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న వెంకటపతిరాజు

ఎమ్మెల్యేను కలిసిన వెంకటపతిరాజు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాడు సాగిరాజు వెంకటపతిరాజు ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబును సోమవారం మురమళ్లలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఇటీవల మొంథా తుపాను నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయడంలో బుచ్చిబాబు అందించిన సేవలను ఆయన అభినందించారు.

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం: టమాట- 35, వంకాయలు నలుపు - 70, తెలుపు - 50, బెండకాయలు - 56, పచ్చిమిర్చి - 54, కాకరకాయ - 42, బీరకాయలు - 58, కాలీఫ్లవర్ -28, క్యాబేజీ - 38, క్యారెట్ - 60, దొండకాయలు - 58, బంగాళాదుంపలు - 25, ఉల్లిపాయలు - 24, గోరుచిక్కుళ్లు - 45, దోసకాయలు - 35, చిక్కుడు కాయలు -95, చేమదుంపలు - 43, కంద - 55, బీట్‌రూట్- 54, కీరదోస- 39, అల్లం - 82, క్యాప్సికం -90, చిలకడ దుంపలు - 50, గుమ్మడి -30, ముల్లంగి -45, ఉసిరి -80, నిమ్మకాయలు -30. ★ ఒక్కొక్కటి చొప్పున అనబకాయ -30, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -12, ఆకుకూరలు కట్ట -10, కొత్తిమీర కట్ట -30, కొబ్బరికాయ - 25.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948

అల్లవరం: 91548 46718 , ముమ్మిడివరం: 80085 74166

కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

సమస్య: అమలాపురం ఏవీఆర్ నగర్‌లో రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. కీటకాలు వస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నాం. - అనిల్, స్థానికుడు

సమస్య: కుంకాలకొట్టు వీధి మురుగుకాలువలో పూడిక పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. దీనిని తొలగించేలా చర్యలు తీసుకోవాలి. -హుస్సేన్, స్థానికుడు

సమస్య: హైస్కూల్‌సెంటర్ వద్ద చెత్త, వ్యర్థాలు తొలగించడం లేదు. -దుర్గాప్రసాద్, వ్యాపారి

సమస్య: ఎత్తురోడ్డు శ్మశాన వాటికకు వెళ్లే మార్గంలో చెట్లకొమ్మలు అడ్డుగా ఉన్నాయి. -జోసెఫ్, స్థానికుడు

సమస్య: చంద్రబాబు ఉద్యానవనంలో పిచ్చిమొక్కలు పెరగడంతో పాముల బెడద అధికంగా ఉంది. నడకకు వెళ్లేందుకు భయంగా ఉంది. -వాసు, ఉద్యోగి

పరిష్కారం: ఏవీఆర్ నగర్, చంద్రబాబు ఉద్యానవనం, హైస్కూల్‌సెంటర్, కుంకాల కొట్టు వీధి, శ్మశాన వాటికకు వెళ్లేరోడ్డు వద్ద సమస్యలను సచివాలయ కార్యదర్శుల దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగింపజేశారు. -న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

ఆవేదన.. అధికారులకు నివేదన

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతులు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి స్థానిక అధికారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.. పరిష్కారం కావడం లేదని పలువురు అర్జీదారులు వాపోతున్నారు. కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేస్తే ఉన్నతాధికారులు దృష్టికి వెళ్లి పరిష్కారానికి నోచుకుంటాయనే ఆశాభావంతోనే ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఇంత దూరం వస్తున్నట్లు వారు తెలిపారు. తమ వినతులపై ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరించాలని కోరుతున్నారు.

తుపాను పరిహారం ఇవ్వలేదు

మేమంతా రావిగుంట చెరువు ప్రాంతానికి చెందిన వాళ్లం. ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో 60 మందికి స్థానిక సామాజిక భవనంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. మేమంతా రెండు రోజుల పాటు అక్కడే ఆశ్రయం పొందాం. మాలో కేవలం 15 మందికి మాత్రమే పరిహారం అందించారు. మిగిలిన నిత్యావసరాలు మాత్రమే ఇచ్చి సరిపెట్టేశారు. -రావిగుంటచెరువు మహిళలు

ఆధార్‌లో తప్పుతో కష్టాలు

మాది అల్లవరం మండలం గుండెపూడి గ్రామం. ఆధార్‌లో నా పేరుకు బదులు నా భర్త పేరు నమోదు చేశారు. ఆయన పేరుతో ఇప్పటికే ఆధార్ కార్డు ఉంది. రెండు చోట్ల ఒకే పేరు ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందడం లేదు. మార్పు చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. -అంకాని వాసవీప్రియ

గొలుసు దుకాణాలతో ఇబ్బందులు

మాది అల్లవరం మండలం కొమరగిపట్నం. మా గ్రామంలో విచ్చలవిడిగా మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తున్నారు. కొందరు మద్యం తాగి రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా వారిపై తూతూమంత్రంగా చర్యలు తీసుకుంటున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశా. -రామారావు

మురుగు వస్తోంది

మాది అమలాపురం పట్టణం పరిధిలో 29వ వార్డు. ఇటీవల ఈదరపల్లి వంతెన ఆధునికీకరణలో భాగంగా మా వార్డులోని రహదారి మీదుగా ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించారు. ఈనేపథ్యంలో మంచి నీటి పైపులైన్లు ధ్వంసం కావడంతో కొళాయి నుంచి మురుగు వస్తోంది. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు దృష్టి సారించి మా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం. -ప్రియ

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రహంతుల్లా

తల్లిదండ్రుల హక్కులను గుర్తించాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లకు రాజ్యాంగ పలు హక్కులను కల్పించిందని ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహంతుల్లా అన్నారు. అన్యాయం జరిగితే ట్రైబ్యునల్ ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు రహంతుల్లా అధ్యక్షత వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, న్యాయవాదులు ఎంటీ ప్రసాదరావు, ఎస్సై డి.జ్వాలాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో అధికారులు, ఉపాధ్యాయుల బృందం

కళాఉత్సవ్ పోటీలకు పయనం

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి విద్యాశాఖ సమగ్ర శిక్ష విభాగం సహకారంతో బుధవారం నుంచి మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కళాఉత్సవ్ పోటీలకు యానాం నుంచి 21 మంది విద్యార్థులు సోమవారం బయలుదేరి వెళ్లారు. ఉపాధ్యాయులు సుధారాణి, లక్ష్మీకాంత్, హరిబాబు ఆధ్వర్యంలో వెళ్లిన విద్యార్థులకు విద్యాశాఖాధికారి పీవీఎల్ ప్రదీప్, ఎస్ఎస్ఏ ఏడీపీసీ కుమిడి ప్రభాకరరావు బృందం వీడ్కోలు పలికింది. ● శ్రీహరికోట అంతరిక్షకేంద్రంను సందర్శించేందుకు పీఎంశ్రీ రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు 47 మంది సోమవారం ప్రత్యేక బస్సులో బయల్దేరి వెళ్లారు. మంగళవారం అంతరిక్ష కేంద్రం సందర్శను అనుమతిస్తారని సర్వశిక్షాభియాన్ ఏడీపీసీ కుమిడి ప్రభాకరరావు తెలిపారు.

ఉద్యోగ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

యానాం: పుదుచ్చేరి పరీక్షల విభాగం ఆధ్వర్యంలో ఎనిమిది రకాల పోస్టుల భర్తీకి డిసెంబరు 14లోగా దరఖాస్తు చేసుకోవాలని పరీక్షల నిర్వహణాధికారి ప్రకటన జారీచేశారు. 327 పోస్టులకు పరీక్ష జరుగుతుందని, వివరాలకు https:recruitment.py.gov.in వెబ్‌సైట్ సందర్శించాలని సూచించారు. ఏ విభాగం ఉద్యోగం కోసం దరఖాస్తు చేస్తున్నారో స్పష్టంగా తెలియజేయాలన్నారు.

శివాలయాల్లో పూజలు

అమలాపురం గ్రామీణం: కార్తిక మాసం చివరి సోమవారం కావడంతో శివాలయాలు కిక్కిరిశాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ● సమనసలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచి అభిషేకాలు, పూజలు జరిగాయి. సమనసలో సర్వమంగళ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. బండారులంకలోని భువనేశ్వరి సమేత త్రయంబకేశ్వరస్వామి ఆలయంలో అన్నసమారాధన చేశారు. ● నడిపూడిలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో అధికారి వెంకటేశ్వరరావు, భవాని దంపతుల ఆధ్వర్యంలో లక్ష రుద్రాక్ష, లక్ష బిల్వార్చన పూజలు చేశారు. అధికారి సత్యనారాయణ, శ్రీరామ్మోహన్‌రావు, అధికారి బాబ్జీ, జయవెంకటలక్ష్మి, కడియం సత్యనారాయణ పాల్గొన్నారు.

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు 108 ప్రదక్షిణలు, అభిషేకాలు చేయించుకున్నారు. నవంబరు 20న కార్తిక దీపోత్సవం నిర్వహిస్తామని ఆలయ కమిటీ ఛైర్మన్ రామకృష్ణంరాజు, ఈవో వి.సత్యనారాయణ తెలిపారు.

కాట్రేనికోన: కుండలేశ్వరాలయంలో సోమవారం తెల్లవారుజాము నుంచే రద్దీ నెలకొంది. భక్తుల కోసం పీసీసీసీ రాజు కాట్రేనికోన నుంచి ఆలయానికి 10 ఉచిత ఆటోలను ఏర్పాటు చేశారు.

యానాం: రాజీవ్‌బీచ్‌లో పుష్కర స్నానఘట్టం వద్ద దీపాలు వదిలిపెట్టారు. శివాలయం, లలితాదేవి ఆలయం, మీసాల వెంకన్న బాలాలయాల్ని భక్తులు సందర్శించారు.

ఉప్పలగుప్తం: గోపవరంలోని రాజలింగేశ్వరస్వామి ఆలయంలో లక్ష పత్రిపూజ ఘనంగా నిర్వహించారు.

మురమళ్లలో వీరేశ్వరస్వామికి అభిషేకం

అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి అలంకరణ

కుండలేశ్వరాలయంలో భక్తులు

రుద్రాక్ష పూజలో భక్తులు

సీఐఐ సదస్సుతో అభివృద్ధి పరుగులు

మాట్లాడుతున్న ఎంపీ హరీష్ మాధుర్

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: విశాఖపట్టణంలో ఏర్పాటు చేసిన సీఐఐ సదస్సు మంచి ఫలితాలు ఇవ్వడంతో పాటు ఆయా సంస్థల పెట్టుబడులతో ఆంధ్ర అభివృద్ధి పరుగులు పెట్టనుందని ఎంపీ హరీష్ మాధుర్ తెలిపారు. అమలాపురం కార్యాలయంలో సోమవారం తెదేపా నాయకులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్ చేస్తున్న కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు పెరిగాయన్నారు. 613 ఒప్పందాల ద్వారా రూ.13.25 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. వీటి ద్వారా 16,13,188 ఉద్యోగాలు రానున్నాయన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్లలోని క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయా లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలోని 47 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 36 లక్షల చెక్కులను ఎమ్మెల్యే వారికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరరావు, గుత్తుల సాయి, ఓగూరి భాగ్యశ్రీ, చెల్లి అశోక్, విత్తనాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుతో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్‌మీనా

ఎస్పీ కార్యాలయంలో వినతుల స్వీకరణ

అమలాపురం పట్టణం: అర్జీల పరిష్కారానికి సకాలంలో చర్యలు తీసుకోవాలని ఎస్పీ రాహుల్‌మీనా అధికారులను ఆదేశించారు. ఎస్పీ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ 30 మంది అర్జీదారుల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు.

విద్యార్థులకు రగ్గుల అందజేత

అమలాపురం పట్టణం: అమలాపురం కొంకాపల్లి ఏఈఆర్ నగర్ లూయి అంధుల పాఠశాల విద్యార్థులకు కోనసీమ ఆహారనిధి సభ్యులు సోమవారం రగ్గులు అందజేశారు. కోనసీమ ఆహారనిధి అధ్యక్షుడు సతీష్ పాల్గొన్నారు.

పశువుల సంచారంతో ఇక్కట్లు

కాట్రేనికోన గేటుసెంటర్ పరిసరాల్లో పశువుల సంచారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు, వ్యాపారులు వాపోతున్నారు. సుమారు 20కు పైగా ఆవులు, ఆబోతులు రాకపోకలకు అడ్డుగా ఉండటంతో ఇబ్బంది పడుతున్నారు. ఒక్కోసారి వాహన చోదకులపై దాడి చేస్తున్నాయి. అధికారులు స్పందించి అవి రహదారులపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కాట్రేనికోన

మోడు తొలగించరూ..!

అమలాపురం పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో ఎండిన చెట్టు ఆందోళన కలిగిస్తోంది. కొన్ని రోజులుగా దీనిని ఇలాగే వదిలేశారు. నిత్యం వందల మంది రోగులు వచ్చే ఆసుపత్రి ఆవరణ కావడంతో ప్రమాదం పొంచి ఉంది. దీనిని తొలగించాలని పలువురు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

తాగునీటికి వెతలు

చల్లపల్లి పంచాయతీ పరిధి కుసుమేవారిపేట వాసులు తాగునీటి ఇబ్బందులు పడుతున్నారు. కుళాయిలు ఉన్నా నీరు రావడం లేదని వాపోతున్నారు. సోమవారం కిలోమీటరు దూరంలోని పంటకాలువ నుంచి మహిళలు బిందెలతో నీటిని మోసుకెళ్తూ కనిపించారు. నెలల క్రితం రోడ్డు పనుల్లో భాగంగా పైపులైన్ దెబ్బతిని నీటి సరఫరా నిలిచిపోయిందని చెప్పారు. ఈ సమస్యను ఆ ఆ శాఖ ఏఈ సురేష్ దృష్టికి తీసుకువెళ్లగా పంచాయతీ సిబ్బందికి తెలియజేసి సమస్య పరిష్కరిస్తానన్నారు. -న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

చెత్త తరలించేదెన్నడు..?

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పల్లిపాలెంలో జాతీయ రహదారి చెంతన చెత్త వేసేందుకు ఏర్పాటు చేసిన డబ్బా తిరగబడింది. దీంతో ప్రజలు దాని పక్కనే చెత్త వేస్తున్నారు. పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ లేక పోవడంతో సిబ్బంది ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. -న్యూస్‌టుడే, ముమ్మిడివరం

రేషన్ బియ్యం తనిఖీపై వాగ్వాదం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం మెయిన్‌రోడ్డులో సోమవారం సాయంత్రం పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ కడలి ఈశ్వరి ఓ బియ్యం దుకాణంలో తనిఖీలు చేశారు. ఆ క్రమంలో దుకాణదారుడు స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకుని అధికారులు లేకుండా తనిఖీలు చేయడమేంటని ప్రశ్నించారు. పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్‌కు, వారికి మధ్య కొంత సేపు వాగ్వాదం చోటు చేసుకుంది. జనం గుమిగూడటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పౌరసరఫరాల శాఖ డీటీ భారతి వచ్చి తనిఖీలు చేశారు.

ఈఈ బాధ్యతల స్వీకరణ

యానాం, న్యూస్‌టుడే: యానాం ప్రజాపనులశాఖ కార్యనిర్వాహక ఇంజినీర్‌గా నియమితులైన ఎన్.సుందరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్, పరిపాలనాధికారి అంకిత్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

'వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయడం తగదు'

మాట్లాడున్న మాజీ మంత్రి విశ్వరూప్

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరికాదని వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కామనగరువులో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ పినిపే శ్రీకాంత్ అధ్యక్షత వహించారు.

సామాజిక అంశాలపై కవిత్వం రాయాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: సమాజాన్ని నిశితంగా పరిశీలించి, సామాజిక అంశాలపై కవిత్వం రాయాలని కోకోఫెడ్ ఛైర్మన్ అరిగెల బలరామమూర్తి కోరారు. అమలాపురం ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయంలో అధికారి జీవీఆర్ఎస్ వర్మ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నాలుగో రోజు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులను సత్కరించారు. కార్యక్రమంలో నల్లా నరసింహమూర్తి, సత్యనారాయణ, పోలిశెట్టి అనంతలక్ష్మి, వీరశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరుబాట

నిరసన ప్రదర్శన చేస్తున్న పింఛనుదారులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పింఛనర్ల సమస్యలను పట్టించుకోవడం లేదని సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అమలాపురం గడియార స్తంభం కూడలిలో సోమవారం పింఛనర్ల విద్రోహ దినం పేరుతో నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో కడలి సత్యనారాయణ, గుబ్బల గోపాలకృష్ణ, శ్రీరామ్మూర్తి, బాలాజీరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీల్లో బాస్కెట్‌బాల్‌లో ఎ.శిరీష, ఫుట్‌బాల్‌లో వినయ్‌కృష్ణ సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ తెలిపారు. విద్యార్థులను అమలాపురం జడ్పీ బాలుర పాఠశాలలో హెచ్ఎం రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు తోట రవి మాట్లాడుతూ కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్‌లో విద్యార్థులు జిల్లా తరపున ఆడుతున్నారని అన్నారు.

నదీకోత నివారణకు చర్యలు చేపట్టాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లో కోతకు గురవుతున్న ప్రాంతాల రక్షణ చర్యలు చేపట్టాలని భాజపా జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు కలెక్టర్ మహేష్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. నదీ కోత వల్ల పంట భూములు, వ్యవసాయ పొలాలు, నివాసాలు గోదావరి గర్భంలో కలిసిపోతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో నదీకోత నివారణకు అప్పటి ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చినా నెరవేరలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ, భాస్కర్, వెంకట్, సాయిరామ్, తదితరులు పాల్గొన్నారు.

సరిపల్లిలో ఉచిత నేత్రపరీక్షలు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: సరిపల్లి పంచాయతీలో సర్పంచి గెద్దం స్వరూపరాణి, సురేష్‌బాబు ఆధ్వర్యంలో నాగసాయి ఐ కేర్, అనాతవరం వైద్యురాలు చరిష్మా సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. 132 మందికి వైద్య పరీక్షలు చేసి, 8 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. కార్యదర్శి ఎం.కుమారి, పి.వెంకటేష్, చవటపల్లి చిట్టిబాబు, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం, న్యూస్‌టుడే: బోడసకుర్రు పంచాయతీ పరిధిలో కిమ్స్ ఆసుపత్రి వైద్యులతో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచి రొక్కాల విజయలక్ష్మి, ముత్యాల బాబి, తదితరులు పాల్గొన్నారు

బాల్య వివాహాలను నియంత్రించాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: బాల్యవివాహాల నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని జేసీ నిశాంతి కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో బాల్య వివాహాల నియంత్రణపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల మాతా శిశు మరణాలు, అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అనంతరం అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. డీఆర్వో కె.మాధవి, ఐసీడీఎస్ పీడీ కనకదుర్గ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జేసీ నిశాంతి

సమస్యలు పరిష్కారమయ్యేనా..?

నేడు మండల సర్వసభ్య సమావేశం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: మండల పరిషత్తు సమావేశాల్లో చర్చించిన పలు సమస్యలకు పరిష్కారం లభించడం లేదు. సోమవారం మరోసారి సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో మండలంలోని దీర్ఘకాలిక సమస్యలపై సభ్యులు ప్రశ్నించి పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

ఇవీ సమస్యలు.. కాట్రేనికోనలో మూసివేసిన ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తిరిగి తెరవాలని పలువురు కోరుతున్నారు. మూడేళ్లుగా సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్నా ఫలితం లేదు. ● కాట్రేనికోన, వేట్లపాలెం, సత్తెమ్మ చెట్టు, గెద్దనపల్లి తదితరచోట్ల ఉప్పునీరు, ముంపు చేలల్లోకి చేరుతోంది. ఈ సమస్య పరిష్కారానికి చొరవచూపడం లేదు. ● సమావేశం రోజున చాలా మంది ప్రజాప్రతినిధులు సకాలంలో రాకపోవడంతో కోరం చాలక సమావేశం గంట నుంచి గంటన్నరపాటు ఆలస్యమవుతోంది. దీంతో ప్రధాన సమస్యలపై చర్చ సజావుగా సాగడం లేదు. ● కొందరు మండలస్థాయి అధికారులు సమావేశానికి హాజరుకావడం లేదు.

తక్షణ ప్రవేశాలకు అవకాశం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల ద్వారా సీట్లు భర్తీకి ఈ నెల 20 వరకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ బోటనీ, కంప్యూటర్స్, కెమిస్ట్రీ, బీఏ హిస్టరీ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సులకు ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు 9908738840 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చన్నారు.

నేడు ఉద్యోగ మేళా

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించే ఉద్యోగ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని జేసీ నిశాంతి తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు, ఆపై విద్యార్హత ఉన్న వారు అర్హులని తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రికను సోమవారం కలెక్టరేట్‌లో ఆమె ఆవిష్కరించారు.

పంటకాలువ పనుల పరిశీలన

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: అమలాపురం- చల్లపల్లి ప్రధాన పంటకాలువ పూడికతీత పనులను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సోమవారం పరిశీలించారు. ఆయన వెంట నీటిసంఘం సభ్యులు, ఇరిగేషన్ ఈఈ కె.వెంకటేశ్వరరావు, డీఈ శ్రీరామజనార్ధన్ తదితరులు ఉన్నారు.

(c) eenadu

మండపేట
•మండపేట •రామచంద్రపురం

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాతకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఈవో రమణమూర్తి

ర్యాలి (ఆత్రేయపురం): ర్యాలి జగన్మోహినీ కేశవస్వామివారి నిత్యాన్నదాన ట్రస్టుకు విశాఖపట్టణం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ ఎన్ తేజ్‌భరత్ (ఐఏఎస్) రూ.1,00,001లు విరాళాన్ని సోమవారం సమర్పించారు. తొలుతగా ఈయన స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేషవస్త్రాలు కప్పి ఆశీర్వచనం గావించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈవో బివి రమణమూర్తి స్వామివారి జ్ఞాపిక బహూకరించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో తక్షణ ప్రవేశాలు

రామచంద్రపురం, ముమ్మిడివరం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు సోమవారం నుంచి ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ డా.సీహెచ్.రామకృష్ణ తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులైన, సత్ప్రమానమైన విద్యార్హతలు కలిగిన వారు, ఇంజినీరింగ్, నీట్ అర్హత సాధించలేని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగలవారు కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ● ముమ్మిడివరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల ద్వారా సీట్లు భర్తీకి ఈ నెల 20 వరకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ బోటనీ, కంప్యూటర్స్, కెమిస్ట్రీ, బీఏ హిస్టరీ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

☎ ఉ.10 - మ.1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183	రామచంద్రపురం: 80085 74191
కపిలేశ్వరపురం: 97044 16418	పామర్రు: 80085 74228
ద్రాక్షారామ: 80085 74192	ద్వారపూడి: 91543 96553

వ్యర్థాలు తొలగించారు..

మండపేట మండలం మారేడుబాక గ్రామం మహిళానగర్ రెండోవీధిలో రహదారి పక్కన వ్యర్థాలు వేస్తున్నారు. దీంతో దుర్వాసనతో పాటు దోమల బెడద తీవ్రంగా ఉంది.
- సూర్యవంశి, మారేడుబాక

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి వీవీ రామ కృష్ణంరాజుకు తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగించే పనులు చేయించారు.
- న్యూస్‌టుడే, ద్వారపూడి

ధరాఘాతం..
బడిపిల్లల భోజనంపై తీవ్ర ప్రభావం

పామర్రు, న్యూస్‌టుడే: కార్తికమాసం నేపథ్యంలో కూరగాయల ధరలు పెరిగాయి. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గ్యాస్‌బండను ప్రభుత్వమే సరఫరా చేస్తామని ప్రకటించినా అమలు కాలేదు. ఇవన్నీ బడిపిల్లల మధ్యాహ్న భోజనంపై తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. తమపై ధరల భారం పడుతోందని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణ భారంగా మారిందని నిర్వాహకులు వాపోతున్నారు.

మెనూ మార్చారు..

కూటమి అధికారం చేపట్టాక మధ్యాహ్న భోజన పథకాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంగా మార్చారు. నాణ్యమైన సరకులతో భోజనం వేడిగా వండిపెట్టాలని, బడికొచ్చే పిల్లలంతా భోజనం చేసేలా రుచికరంగా పదార్థాలు పెడతామన్నారు. మెనూ కూడా మార్చారు. సన్నబియ్యం సరఫరా చేస్తున్నారు. రోజూ ఉపాధ్యాయుల పర్యవేక్షణతో వండి వడ్డిస్తున్న పదార్థాల రుచి ఎలా ఉన్నాయో సంబంధిత యాప్‌లో ఏరోజుకారోజు నమోదు చేయాలని సూచించారు. ప్రస్తుతం వంట సామగ్రి ధరలు విపరీతంగా పెరిగాయి. నూనెలు కాగుతున్నాయి. గ్యాస్‌బండ ధర బరువెక్కింది. ఉప్పు, పప్పుల ధరలు భారంగా మారాయి. దీంతో నిర్వాహకులు భోజన నాణ్యతలో కోతపెట్టక తప్పడం లేదంటున్నారు. ఏజెన్సీ నిర్వాహకులకు బిల్లులు సరిగా చెల్లిస్తున్నారా.. అంటే అదీ లేదు. నెలల తరబడి బకాయిలు పేరుకుపోతున్నాయి. ఇప్పటికే రెండు నెలలుగా తమకు వంట ఖర్చులు, వేతనాలు రావాల్సి ఉందని అంటున్నారు.

ఇవీ వివరాలు..

రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల పరిధిలో 273 పాఠశాలల్లో 30,624 మంది విద్యార్థులు 1 నుంచి 10 వరకు చదువుతున్నారు. వీరిలో గతంలో 80 శాతం మంది భోజనం తినేవారు. ఇపుడు వారి సంఖ్య పలుచోట్ల 65 శాతానికి పడిపోయింది. 2019లో మెనూలో మార్పులు చేసిన ప్రభుత్వం ధరల పెంపు ప్రభావంపై దృష్టిపెట్టలేదు. ఈ భారాన్ని వంట ఏజెన్సీ నిర్వాహకులు తాజాగా భరించాల్సి వస్తోంది.

★ వంటనూనె ధర ఏడాది, రెండేళ్ల కిందట లీటరు రూ.90 ఉంటే ఇపుడు రూ.190కి చేరింది. గ్యాస్‌బండ అప్పట్లో రూ.650 ఉండేది ఇపుడు రూ.1050కి చేరింది. కిలో వంకాయలు రూ.120, చిక్కుడుకాయలు రూ.140 మరికొన్ని కూరగాయల ధరలు కిలో రూ.100 దాటేశాయి. ఈ నేపథ్యంలో నాణ్యతతో కూడిన భోజనం ఎలా వండి పెట్టగలమని, వేతనాలు కూడా సరిగా రావడంలేదని, ఇద్దరికిచ్చే వేతనాన్ని ముగ్గురం పంచుకోవాల్సి వస్తోందని మహిళలు చెబుతున్నారు.

సత్యవాడ ప్రాథమిక పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థులు

అప్పులు చేసి భోజనం పెడుతున్నాం..

పామర్రు ఉన్నత పాఠశాలలో సగటున రోజుకు 250 మందికి పైగా భోజనం చేస్తారు. నెలకు గతంలో రూ.20 వేల నుంచి 30 వేల వరకు ఖర్చయ్యేది. ఇపుడు రూ.40 వేలకు చేరింది. ధరలు పెరగడంతో వంట వండి.. భోజనం వడ్డించడం భారంగా మారుతోంది. సరకులు తగ్గించి వంటచేస్తే రుచిగా లేదని పిల్లలు సరిగా తినడంలేదు. కొందరు ఇళ్లకు వెళ్లిపోతున్నారు. అప్పు చేసి నిత్యావసరాలు కొనుగోలు చేస్తున్నాం. మాకు రెండు నెలల బకాయిలు రావాల్సి ఉంది. వేతనాలు కూడా తీసుకోకుండా వచ్చిన డబ్బులు వచ్చినట్లే ఖర్చు చేస్తున్నాం.
– పిల్లి రామలక్ష్మి, ఉన్నత పాఠశాల వంట నిర్వాహకురాలు

సౌరశక్తి యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం

సోలార్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సుభాష్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన గోదావరి సోలార్ యూనిట్‌ను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తంతా సౌరశక్తి వినియోగంపై ఆధారపడి ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయని చెప్పారు. ఒక కేజీకి 120 యూనిట్లు ఉత్పత్తవుతాయని, ఏటా రూ.8 వేల వరకు ఆదా అవుతుందని, దీనికి ప్రభుత్వం రూ.35 వేల సబ్సిడీ ఇస్తుందన్నారు. ఎస్సీలకు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో గోదావరి సోలార్ యూనిట్ అధినేతలు వెంకటసురేష్, వాసంశెట్టి వెంకటరమణ, దంగేటి గోరీశంకర్, కొల్లు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

28, 29 తేదీల్లో పీడీఎస్‌యూ మహాసభలు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో ఈనెల 28, 29 తేదీల్లో జరగనున్న పీడీఎస్‌యూ రాష్ట్ర 24వ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు కోరారు. స్థానిక వికాస్ విద్యా సంస్థల ఆవరణలో సోమవారం మహాసభ గోడపత్రికలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు, నాయకులు వస్తారని వివరించారు. కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక శాఖ రాష్ట్ర కార్యదర్శి వి.భీమశంకరం, ఐఎఫ్‌టీయూ నాయకులు చింతా రాజారెడ్డి, పీవైఎల్ నాయకులు వి.నాగరాజు, పీడీఎస్‌యూ నాయకులు ఆర్.మురళీకృష్ణ ఆర్.చైతన్య పి.గణేష్, ఎం.మణికంఠ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్రాక్షారామ ఆలయంలో శివలింగం వద్ద దీపాలు వెలిగిస్తున్న భక్తులు

సప్తకోటి రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద జ్యోతిర్లింగార్చన

సోమేశ్వరస్వామి సన్నిధిలో సినీనటుడు గౌతంరాజు దంపతులు

శివతత్వం.. భక్తిమయం

న్యూస్‌టుడే, మండపేట, రామచంద్రపురం బృందం: కార్తికమాసం నాలుగో సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో సందడిగా మారాయి. మండపేట, రామచంద్రపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో భక్తులు వేకువజామునే ఆలయాలకు చేరుకుని సమీపంలోని గోదావరి కాలువల్లో పుణ్యస్నానాలు చేశారు. అనంతరం అరటి డొప్పల్లో కార్తికదీపాలు వెలిగించి నీటిలో వదిలారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత ఉపవాస దీక్షలు విరమించారు. ద్రాక్షారామ భీమేశ్వరుని సన్నిధిలో భక్తుల రద్దీ నెలకొంది. రాత్రి కార్తిక దీపారాధన, వన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జ్యోతిర్లింగార్చనలో భాగంగా శివ లింగాకృతిలో అలంకరించారు. పూలతో ఏర్పాటుచేసిన శివలింగాకృతి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

ఏడిదలో పుష్పాలంకరణ

కోటిపల్లిలో క్షీరాభిషేకం

కోటిపల్లిలో భక్తుల తాకిడి

పామర్రు: గౌతమీ గోదావరి నదీతీరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, తీర్థం కోటిపల్లిలో పలువురు మహిళలు గోదావరి నదిలో స్నానాలు చేసి దీపాలు వదిలారు. అనంతరం స్వామివారి దర్శనానికి క్యూకట్టారు. వేకువజాము నుంచి పది గంటల వరకూ బారులుదీరారు. అనంతరం గోశాలలో పూజలు, ప్రదక్షిణలు చేశారు. స్థానిక నాయకులు పప్పుల మసేను వెంకన్న, కర్రి చిట్టిబాబు, పెమ్మాడి సత్తిబాబు తదితరులు పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు.

సోమేశ్వరస్వామి

జడ్.మేడపాడులో లక్ష బిల్వార్చనలో భక్తులు

సీఐఐ సమ్మేళనం విజయవంతం: ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట, న్యూస్‌టుడే: విశాఖలో రెండు రోజుల పాటు నిర్వహించిన సీఐఐ సమ్మేళనం కూటమి ప్రభుత్వంపై స్థిరమైన నమ్మకంతోనే విజయవంతమైందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 613 ఒప్పందాల ద్వారా రికార్డు స్థాయిలో రూ.13,25,716 కోట్ల పెట్టుబడులను తీసుకురావడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. వీటి ద్వారా రాష్ట్రంలో 16,13,188 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ నాయకత్వంపై భరోసాతోనే జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుచేసి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.

దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం చేయూత

మండపేట: దివ్యాంగులకు ఉచితంగా మూడుచక్రాల బ్యాటరీ వాహనాలివ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ 70 శాతానికి మించిన వైకల్యం ఉన్న దివ్యాంగులకు వంద శాతం రాయితీతో ఈ వాహనాలను అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. అర్హులు ఈనెల 25వ తేదీలోగా సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

సందడిగా వన సమారాధన

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం పడమర ఖండ్రికలోని పోచమ్మ అమ్మవారి ఆలయ పరిసరాల్లో కాపు అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం వన సమారాధన సందడిగా సాగింది. కాపు సామాజిక వర్గ నాయకులు ఉసిరి, తులసిచెట్ల వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగర, పడమర ఖండ్రిక, కపిలేశ్వరపురం, టేకి గ్రామాల నుంచి అధిక సంఖ్యలో సంఘీయులు పాల్గొన్నారు.

వ్యర్థాలకు నిప్పు.. తొలగని ముప్పు

రాయవరం మండలం సోమేశ్వరం శివారు సీతంపేట-సోమేశ్వరం ఎస్‌ఆర్ రహదారిలో చెత్త వేయడం, కుప్పలుగా పేరుకుపోయిన తర్వాత నిప్పు పెట్టడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించేవారు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. శివారు ప్రాంతం కావడంతో ఉదయం, రాత్రి వేళల్లో మంచు కురుస్తోంది. దీనికి పొగ తోడై తెల్లని తెరలా వాహనదారులకు కనిపిస్తోంది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ద్విచక్ర, త్రిచక్రవాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ కార్యదర్శి దాసరి సత్యనారాయణను వివరణ కోరగా చెత్తకుప్పలను వెంటనే తరలిస్తామని, ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, రాయవరం

పూడికే పచ్చనికొండయింది..

వెలంపాలెం నుంచి నెలపర్తిపాడు వెళ్లే మార్గంలోని సిమెంట్‌రోడ్డుకు ఇరువైపులా పచ్చని మొక్కలు పెరిగి అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఆయా గ్రామస్థుల రాకపోకలకు వీలుగా నిర్మించిన సిమెంట్‌రోడ్డును ఈ మొక్కలు సగానికి పైగా ఆక్రమించేశాయి. కంబాలచెరువు వద్ద దాదాపు అయిదు నెలల క్రితం కాలువలోని పూడికను తొలగించి రోడ్డుకిరువైపులా వేశారు. అప్పటి నుంచి ఆ వ్యర్థాలను తొలగించకుండా వదిలేయడంతో వాటి నుంచి మొక్కలు పెరిగి రోడ్డును సగానికి పైగా ఆక్రమించేశాయి. సమస్యను డ్రైనేజీ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా కాలువగట్టును వదలకుండా రోడ్డు నిర్మించారని, ఈ కారణంగా పూడికమట్టిని వేరేచోట వేసేందుకు అవకాశం లేకపోవడంతో ఇలా జరిగిందన్నారు. పంచాయతీ అధికారులే తొలగించాలని సూచించారు.
- న్యూస్‌టుడే, ద్రాక్షారామ

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని చిత్రపటాలు

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం మండలం సోమేశ్వరంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసుకునేందుకు ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటాలను భాజపా నాయకులు సోమవారం అందించారు. మండల పార్టీ అధ్యక్షుడు శాకా దుర్గాశ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాలు, పంచాయతీ, సహకార సంఘాల కార్యాలయాలకు వీటిని బహూకరించారు. కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు వైఆర్కే పరమహంస, సోమేశ్వరం సహకార సంఘం అధ్యక్షుడు శాఖ కోటేశ్వరరావు, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు చాట్రాతి జానకీ రాంబాబు, కూటమి నాయకులు కోన సత్యనారాయణ, వల్లభనేని రవీంద్రబాబు, చిరట్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటాన్ని అందిస్తున్న భాజపా నాయకులు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

రామచంద్రపురం: పట్టణంలోని త్యాగరాజనగర్, శివాలయంవీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్తు మరమ్మతులు, తీగలు సరిచేసే నిమిత్తం ఈనెల 18వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ రత్నాలరావు తెలిపారు.

ప్రకటన

కాకినాడ జిల్లా, పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి గారైన **(లేట్) మొహిద్దీన్ బాషా గారి కుమారుడు ఉమర్ అలీషా గారు** ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి తూర్పుగోదావరి జిల్లా, లేటు ముంజులూరి సుబ్బారావు గారి కుమార్తెలు (1)ముంజులూరి భానుమతి, 2)ముంజులూరి వెంకటలక్ష్మీ నరస రత్నమాల వారి సోదరులు ముంజులూరి పట్టాభిరామయ్య మరియు ముంజులూరి బంగారు రాజుగార్ల ఇతర ఆస్తులతో పాటు కుటుంబ ఆస్తులు అయివుండి షెడ్యూలు దాఖలా 1వ ఐటం ఆస్తి ముంజులూరి పట్టాభిరామయ్య మరియు ముంజులూరి బంగారు రాజు గార్లు ది.23-06-2017 సం॥తేదీన Document No. 2951/2017 జాయింటుగా రిజిష్ట్రీ చేయించి ఇచ్చిన రిజిష్టర్డ్ దాన సెటిలిమెంట్ దస్తావేజు రీత్యా సదరు ముంజులూరి భానుమతి మరియు ముంజులూరి వెంకటలక్ష్మీ నరసరత్న మాల గార్లకు దాఖలు పడి మరియు మిగిలిన పూర్వార్జితపు ఆస్తులు సదరు ముంజులూరి భానుమతి వగైరాలు 1986 కు పూర్వమే మూజువాణీగా పంచుకోగా దిగువ ఐటం నెం.2 షెడ్యూలు ఆస్తి అయిన ఇల్లు మరియు స్థలం సదరు ముంజులూరి భానుమతి మరియు ముంజులూరి వెంకటలక్ష్మీ నరసరత్నమాల గార్లకు జాయింటుగా పూర్తి హక్కులతో దఖలుపడిన ఆస్తులు అయి ఉండి ఉన్నవి.

సదరు ముంజులూరి భానుమతి మరియు ముంజులూరి నరసరత్నమాల గార్ల వివాహము చేసుకొనక మా క్లయింటు పీఠమునకు భక్తులు మరియు శిష్యులు అయి ఉండి వారి జీవితకాలములో అనగ ది.11-10-2018 సం॥తేదీన Document No. 50/Bk3/2018 సదరు ముంజులూరి భానుమతి గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులకు వీరికి ఉండుకున్న అనిర్దిష్టం సగం వంతు వాటాను మరియు అదే రోజునా అనగా ది.11-10-2018 సం॥తేదీన Document No. 49/Bk3/2018 ద్వారా ముంజులూరి వెంకటలక్ష్మీ నరస రత్నమాల గారు వారికి ఉండుకున్న అనిర్దిష్టం సగం వంతు వాటాకు వారి పూర్తి ఆస్తులకు వ్యక్తతనను నిశ్చలమైన మనసుతోని మా క్లయింటు పీఠము వారిచే నడపబడుచున్న సద్గురు అన్న వితరణ ట్రస్ట్ వారికి పూర్తి హక్కులతో దాఖలు చేయుచు రెండు వేర్వేరు వీలునామాలు వ్రాయించి ఉండగా సదరు ముంజులూరి వెంకటలక్ష్మీ నరస రత్నమాల గారు ఆమె జీవిత కాలములో ఆమె ది.11-10-2018 తేదీన వ్రాసిన రిజిష్టర్డ్ వీలునామాలో డోర్.నెంబరు మరియు ASSESSMENT నెంబరు తప్పుగ DTP అయినందున ది.20-10-2018న కొడిసిల్ వ్రాసి ఉండగా సదరు ముంజులూరి భానుమతి గారు ది.16-11-2018 సం॥తేదీన మరణించగ ఆమె ది.11-10-2018 సం॥తేదీన Document No. 50/Bk3/2018 వ్రాసిన రిజిష్టర్డ్ వీలునామ ప్రకారము మా క్లయింటుకు ఆమె దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో ఆమెకు ఉంచుకున్న అనిర్దిష్టం సగం వంతు వాటా పూర్తి హక్కులతో దఖలుపడి మరియు ది.16-05-2025 సం॥తేదీన ముంజులూరి వెంకటలక్ష్మీ నరసరత్న మాల గారు మరణించగా ఆమె ది.11-10-2018 సం॥తేదీన Document No. 49/Bk3/2018 రిజిష్టర్డ్ వీలు మరియు ది.20-10-2018, కొడిసిల్ ప్రకారం ఆమెకు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలా ఉన్న దిగువ అనిర్దిష్టం వాటా మా క్లయింటుకు పూర్తి హక్కులు దఖలు పడి మా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా యావత్తు ఆస్తి పూర్త హక్కు భుక్తములలో దఖలుపడి అనుభవించుచున్న ఆస్తి అయి ఉన్నది.

దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై మా క్లయింటుకు తప్ప వేరివరికిని ఏవిధమైన హక్కులు గాని క్లయములు గాని లేవని మరియు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఏవరైనను ఏవిధమైన అక్రమ లావాదేవీలు హామీలు వగైర చర్యలు జరిపిన యెడల అది ఏమియు మా క్లయింటును బైండు చేయవని మరియు సదరు అందరు వ్యక్తులపై మా క్లయింటు సివిల్ మరియు క్రిమినల్ చట్టముల ప్రకారం తీసుకొనబోవు యావత్తు చర్యలకు భాద్యులు అగుదరని ఇందుమూలముగా హెచ్చరించుచూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

షెడ్యూలు: ఐటం నెం.1: డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, సోమేశ్వరం గ్రామ పంచాయితీ ఏరియాలోని సోమేశ్వరం గ్రామం తాలుకు జిరాయితీ పల్లం పాత రివిజిన సర్వే.నెం.64/2రుకు సరియైన కొత్త రివిజన్ సర్వేనెం. 130-1 పూరా య.0.53ట్లులో పడమరం వైపు య.0.34 2/3ట్లు హె.0.140ర్లు భూమికి హద్దులు: **తూర్పు:** ద్వారంపూడి పార్వతి దేవి గారి భూమి. **పడమర:** రి.సర్వే.నెం.139-3రు భూమి. **ఉత్తరం:** పంటకాలువ. **దక్షిణం:** రి.సర్వే నెం..129-5రు భూమి.

ఐటం నెం.2: తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, మహెంద్ర వాడ గ్రామం తాలుకు జిరాయితీ పల్లం పాత సర్వే.నెం.7/3 రి.సర్వే.నెం. 7/3E య.0.25 1/3 సెంట్ల భూమికి హద్దులు: **తూర్పు:** పడాల సత్యనారాయణరెడ్డి మరియు పడాల సుస్మిత గారి భూమి. **ఉత్తరం:** మల్లిడి గీతయ్యమ్మ మరయు మల్లిడి సూర్యనారాయణరెడ్డి గారి భూమి. **పడమర:** కొప్పవరం రోడ్డు. **దక్షిణం:** పంటకాల్వ.

ఐటం నెం.3 (i): తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, మహెంద్ర వాడ గ్రామం, బ్లాక్ నెం.2, Assessment no.203, డోర్.నెం.2-54, సుమారు 593 చదరపు గజముల స్థలం, యిల్లు, గాదెలు వగైరాలకు హద్దులు: **తూర్పు:** సి.సి.రోడ్డు. **పడమర:** బద్దిరాజు ఉమామహేశ్వరరావు గారి యిల్లు. **ఉత్తరం:** సి.సి.రోడ్డు. **దక్షిణం:** ముంజులూరి బంగారురాజు గారి యిల్లు.

ఐటం నెం.(ii): తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామం పాపిరెడ్డి గారి యింటికి తూర్పువైపున వున్న సర్వేనెం.235/34లోని 92 చదరపు గజముల స్థలంకు హద్దులు: **తూర్పు:** సత్తి వెంకటలక్ష్మి గారి యిల్లు. **పడమర:** కర్రిచిన సత్తి రెడ్డి గారి యిల్లు. **ఉత్తరం:** కొవ్వూరి సూర్యనారాయణరెడ్డి గారి యిల్లు. **దక్షిణం:** సి.సి.రోడ్డు.

ఐటం నెం.(iii): తూర్పుగోదావరి జిల్లా, మహేంద్రవాడ గ్రామం పాడి రెడ్డిగారి యింటికి పడమరవైపు సర్వే నెం.235/34లోని 132 చదరపు గజములు స్థలంకు హద్దులు. **తూర్పు:** కర్రి చినసత్తిరెడ్డి గారి యిల్లు. **పడమర:** సి.సి.రోడ్డు. **ఉత్తరం:** దారిమార్గం. **దక్షిణం:** సి.సి.రోడ్డు.

G.V. కృష్ణ ప్రకాష్, అడ్వకేట్
డో.నెం. 1-22-14, ప్రకాష్ నిలయం, ప్రకాష్ వీధి
శ్రీరామ్ నగర్, కాకినాడ-3. సెల్: 98481 62554
కాకినాడ.
ది.17-11-25

టెంపుల్ టూరిజంగా అంతర్వేది అభివృద్ధి

అంతర్వేది, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న అంతర్వేదిని టెంపుల్ టూరిజంగా తయారు చేస్తామని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. వచ్చే జనవరి-ఫిబ్రవరిలో లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలు జరగనున్న నేపథ్యంలో రూ.87 లక్షల ర.భ.శాఖ నిధులతో రథం రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడి నరసింహ స్వామి దర్శనానికి ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు తరలి వస్తున్నారన్నారు. వారికి ఇబ్బందులు కలగకుండా ముందుగా రోడ్లు ఆధునికీకరణ చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే సంక్రాంతి నుంచి కల్యాణోత్సవాలు పూర్తి అయ్యేంతవరకు ఏకధాటిగా ఆధ్యాత్మిక, బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

19న వాడపల్లి హుండీ ఆదాయం లెక్కింపు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఈనెల 19న బుధవారం హుండీల ఆదాయం లెక్కింపు కార్యక్రమం నిర్వహించేందుకు దేవస్థానం ఏర్పాట్లు చేసింది.

తడి, పొడిచెత్తపై అవగాహన

చెత్త వేరుచేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మండపేట, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పలు వార్డుల్లో తడి, పొడిచెత్తను వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించే విధానంపై సోమవారం అవగాహన కల్పించారు. మెప్మా రిసోర్స్‌పర్సన్ల ద్వారా ఇంటింటా చెత్త వేర్వేరుగా అందించే ప్రక్రియను స్థానికులకు వివరించారు. ఖాళీ స్థలం ఉన్నవారు, పెరటిలో, డాబాలపై సేంద్రియ కూరగాయలు పండించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు మాట్లాడుతూ స్వచ్ఛ మండపేట కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలన్నారు. మార్కెట్ నుంచి సరకులు తెచ్చుకునే సమయంలో వస్త్ర సంచులు వాడాలని, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిషేధానికి మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు.

కరాటే పోటీల్లో విజేతలకు అభినందన

ఆలమూరు, న్యూస్‌టుడే: ఆదివారం కాకినాడ ద్రోణ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో గోల్డెన్ షోటోకన్ కరాటే అకాడమీ నిర్వహించిన జాతీయస్థాయి కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో జొన్నాడకు చెందిన వారియార్ మాంక్స్ కుంగ్‌ఫూ అకాడమీ విద్యార్థులు విజయం సాధించి పలు బహుమతులు గెల్చుకున్నారు. బాలికల జూనియర్ వైట్‌బెల్ట్ విభాగంలో మారిశెట్టి స్నేహ ఉష్మశ్రీ మొదటి స్థానం, బాలుర ఎల్లోబెల్ట్ విభాగంలో చిరంజీవిరాజు రెండో స్థానం, బాలుర ఆరెంజ్ బెల్ట్ విభాగంలో కర్రి జైదుర్గ సాయిచరణ్, తాతపూడి జీవన్‌కుమార్, పాలిపి రాజేష్, కర్రి నాగసంతోష్ మొదటి స్థానాలు సాధించగా కోరుకొండ రితీష్‌కుమార్ గ్రాండ్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నట్లు మాస్టర్ సత్తిబాబు తెలిపారు. విజేతలను సోమవారం ఎంపీడీవో రాజు, కూటమి నాయకులు అభినందించారు.

విజేతలను అభినందిస్తున్న ఎంపీడీవో రాజు

వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర జేఏసీ కార్యదర్శిగా వీరభద్రం

రాజోలు: వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర జేఏసీ కార్యదర్శిగా రాజోలుకు చెందిన దారపురెడ్డి వీరభద్రం నియమితులయ్యారు. ఇటీవల అమరావతిలో ఈ ఎన్నిక జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ఆయనకు ఈ పదవి లభించడం పట్ల స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానిక రమాసత్యనారాయణ స్వామి ఆలయం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో మండల వీఆర్‌ఏలు ఆయనను శాలువాతో సత్కరించారు. చాగంటి రాజ్‌కుమార్, సోడదాసు సునీల్‌రాజా, వుల్లూరి రమణ, కలిగితి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

బహుమతులతో విద్యార్థులు, శిక్షకుడు రాజబాబు

మండపేట, న్యూస్‌టుడే: కాకినాడలో జరిగిన కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో మండపేట విద్యార్థులు ప్రతిభతో బహుమతులు కైవసం చేసుకున్నారు. సోమవారం న్యూడ్రాగన్ చైనీస్ కుంగ్‌ఫూ గ్రాండ్ మాస్టర్ పిట్టా రాజబాబు మాట్లాడుతూ ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో పట్టణానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వివిధ విభాగాల్లో బహుమతులు అందుకున్నారని వివరించారు. తెలుపు నుంచి నీలం బెల్ట్ వరకు శిక్షణ తీసుకున్న క్రీడాకారుల్లో 30 మంది విజేతలుగా పతకాలు సాధించారని చెప్పారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం శాఖా గ్రంథాలయంలో జాతీయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పాఠశాల స్థాయి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. సీనియర్ల విభాగంలో ప్లాస్టిక్ నిషేధం, జూనియర్ల విభాగంలో అమ్మ ప్రేమ అంశాలపై ఏర్పాటుచేసిన పోటీల్లో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారని గ్రంథాలయాధికారి డి.శివకుమారి చెప్పారు. విజేతలకు ఈనెల 20న వారోత్సవాల ముగింపు వేడుకల్లో బహుమతులు, ప్రశంసాపత్రాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచి సాకా శ్రీనివాస్, చిత్రలేఖన ఉపాధ్యాయులు అబ్బులు, విశ్రాంత ఉపాధ్యాయుడు చిట్టూరి సత్యనారాయణ, పాఠకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై వేసిన చిత్రాలు చూపుతున్న విద్యార్థులు

కళాఉత్సవ్‌కు పయనం

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి విద్యాశాఖ సమగ్ర శిక్ష విభాగం సహకారంతో బుధవారం నుంచి మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కళాఉత్సవ్ పోటీలకు యానాం నుంచి 21 మంది విద్యార్థులు సోమవారం బయలుదేరి వెళ్లారు. ఉపాధ్యాయులు సుధారాణి, లక్ష్మీక్రాంతి, హరిబాబు ఆధ్వర్యంలో వెళ్లిన విద్యార్థులకు విద్యాశాఖాధికారి పీఎల్ ప్రవీణ్, ఎస్ఎస్ఏ ఏడీపీసీ కమిడి ప్రభాకరరావు బృందం వీడ్కోలు పలికింది. ● శ్రీహరికోట అంతరిక్షకేంద్రంను సందర్శించేందుకు పీఎంశ్రీ రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు 47 మంది సోమవారం ప్రత్యేక బస్సులో బయల్దేరి వెళ్లారు. మంగళవారం అంతరిక్ష కేంద్రం సందర్శనకు అనుమతి స్తారని సర్వశిక్షాభియాన్ ఏడీపీసీ కమిడి ప్రభాకరరావు తెలిపారు.

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారి 62వ కార్తీక దీపారాధన మహోత్సవం
ద్రాక్షారామ - సప్తగోదావరి నది ప్రక్కన
శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి
62వ కార్తీక దీపారాధన మహోత్సవం జరుగుచున్న శుభసందర్భంగా భక్తులందరూ స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కండి.
శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారు
అంజనీ A/C ఫ్యామిలీ రెస్టారెంట్
సూర్య సినీమాక్స్ థియేటర్ క్రింద, పాతబస్టాండ్ సెంటర్, రామచంద్రపురం
కంచర్ల సర్వేసు ఆంజనేయులు, సెల్: 84659 44199
కేటరింగ్ చేయబడును

(c) eenadu

గోరుమ్మా.. సారె అరగించమ్మా: కీర్తంభాడి మండలం జగదీశనగరంలో గౌరీదేవి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారికి సారెను ఘనంగా సమర్పించారు. - న్యూస్‌టుడే, కీర్తంభాడి

నేటి నుంచి శబరిమలకు ప్రత్యేక రైళ్లు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: శబరిమల యాత్రకు వెళ్లే భక్తుల అదనపు రద్దీ దృష్ట్యా విశాఖపట్నం-కొల్లం మధ్య నుంచి శబరిమల ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు సోమవారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మీదుగా నడిచే ఈ ప్రత్యేక రైళ్లు ఈ నెల 18 నుంచి జనవరి 21 వరకు మొత్తం 20 సర్వీసులుగా నడుస్తాయి. విశాఖపట్నం-కొల్లం(08539) ప్రత్యేక రైలు మంగళవారం నుంచి జనవరి 20 వరకు పది సర్వీసులుగా, కొల్లం-విశాఖపట్నం(08540) ప్రత్యేక రైలు బుధవారం నుంచి జనవరి 21 వరకు పది సర్వీసులుగా నడుస్తాయని, ఈ రైళ్లు ఉమ్మడి జిల్లా పరిధిలోని సామర్లకోట, రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లలో ఏసీ, స్లీపర్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని రైల్వే అధికారులు తెలిపారు.

ఖాకీ వనంలో.. స్నేహగీతం

'తూర్పు'లో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు

ఈనాడు, రాజమహేంద్రవరం: ఏదైనా సమస్య వస్తే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడానికి ఇప్పటికీ అనేక మంది ఇబ్బంది పడుతుంటారు. స్టేషన్ మెట్లెక్కాలంటే కొంత రిస్క్ భయం.. మరికొందరికి పరువు పోతుందనే ఆందోళన. ఈ పరిస్థితుల్లో పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఎస్పీ నరసింహకిశోర్ ప్రజలకు చేరువలో.. ప్రజా సేవలో పేరిట వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఇటీవల ఎస్పీ నరసింహకిశోర్ రాజమహేంద్రవరంలోని రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఇక్కడ నేరాల్కు, రౌడీ షీటర్ల నుమారు 140 మంది ఉండగా, 30 వరకు బ్యాంకులు, 60 లాడ్జిలున్నాయి. అన్ని ప్రాంతాల్లో దాదాపు 1500 వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

గ్రామాలను దత్తత తీసుకుని..

● ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎస్సై నుంచి కానిస్టేబుల్ స్థాయి వరకు ఆ పరిధిలో గ్రామం, నగరాలు, పట్టణాల్లోని వార్డులను దత్తత ఇస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి పోలీసు శాఖ ద్వారా అందిస్తున్న సేవలు, ఇప్పటి వరకు ఛేదించిన కేసులు, అవగాహన సదస్సులు, పోలీసుల విధులపై అవగాహన కల్పిస్తున్నారు.

శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

● పోలీసు శాఖతో సంబంధంలేని సమస్యలున్నా ప్రత్యేకంగా సిద్ధం చేసుకున్న పుస్తకంలో నమోదు చేస్తారు.

● సమస్య తీవ్రంగా ఉంటే ఎస్పీ లేదా స్టేషన్ హౌస్ ఆఫీసర్‌తో వీడియోకాల్‌లో మాట్లాడించేలా ఏర్పాట్లు చేశారు. ● సమస్యల పరిష్కారంపై పురోగతిని ప్రతి నెలా గ్రామాన్ని దత్తత తీసుకున్న అధికారి/సిబ్బంది సమీక్షించి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తారు.

● పాఠశాలలు, వసతి గృహాలకు వెళ్లి విద్యార్థులతో మమేకమవుతారు.

● ఎన్‌హెచ్ఎస్, మైనర్ డ్రైవింగ్, ఈవ్‌టీజింగ్, బాల్యవివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు.

'ప్రజలు, పోలీసుల సహకారంతో శాంతిభద్రతలు అదుపులో ఉంటాయనే ఉద్దేశంతో 'ప్రజలకు చేరువలో.. ప్రజాసేవలో' కార్యక్రమాన్ని ప్రారంభించాం. నేర నియంత్రణలో ప్రజాభాగస్వామ్యం పెంచుతాం'. అని ఎస్పీ నరసింహకిశోర్ అన్నారు.

నాణ్యత.. గుత్తేదారుల గుప్పెట

ఏళ్లుగా ఒకటే ఏజెన్సీకి బాధ్యతలు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల పరిశీలన బాధ్యతను ప్రభుత్వం ఇవ్వడానికి నగరపాలక సంస్థ టెండర్ల ద్వారా ఏజెన్సీకి బాధ్యతలు అప్పగిస్తారు. నిబంధనల మేర అప్పటికే పనిచేస్తున్న ఏజెన్సీని ఎంపిక చేయాల్సి ఉంటుంది. కానీ ఒకటే ఏజెన్సీకి నాలుగేళ్లుగా బాధ్యత నిర్వహిస్తోంది. వాస్తవానికి ఈ బృందంలో ఇంజినీర్లు ఉంటారు. వారంతా రోడ్లు, కాలువలు, ఇతర నిర్మాణాలు పూర్తయిన తర్వాత పరిశీలించి నివేదికను నగరపాలక సంస్థకు అందిస్తారు. ఆ తర్వాతనే సంబంధిత గుత్తేదారుకు బిల్లులు మంజూరు చేస్తారు. ఇక్కడ మాత్రం క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీని గుత్తేదారులు గుప్పెట్లో పెట్టుకున్నారు. నాణ్యత లేని పనులు చేసినా బిల్లులు మంజూరయ్యేలా చూసుకుంటున్నారు. కొన్నేళ్లుగా ఈ అక్రమాలు గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతున్నాయి.

నగరంలో గ్రాండ్ ట్రంక్ (జీటీ) రోడ్డు పేరుతో వై-జంక్షన్ నుంచి లాలాచెరువు వరకు నిర్మించిన స్మార్ట్ రోడ్డు దుస్థితి ఇది. దీనికి ఇరువైపులా గ్రీనరీ, టైల్స్ నిర్మాణం చేయాలి. రెండు వైపులా రోడ్డు ఆనుకుని భూమికి మూడు అడుగుల దిగువన బెర్మ్‌లు ఏర్పాటు చేసి ఆ పైన టైల్స్ వేయాలి. కానీ మట్టితో కప్పి పైన టైల్స్ వేయడం వల్ల ఉపయోగం లేకుండా పోయింది. ఇక గ్రీనరీ ఊసే లేదు. దీనికి నాణ్యత తనిఖీ బృందం ఆమోద పత్రం ఇవ్వడంతో బిల్లులు చకచకా అయిపోయాయి. దాదాపు రూ.6 కోట్ల నిధులు దీనికి వెచ్చించడం గమనార్హం.

కళ్లముందు కనిపిస్తున్నా..

● రూ. 3 కోట్లతో సుందరీకరణ పేరుతో దేవీచౌక్, పుష్కరఘాట్, ఏపీపీ రోడ్డు, కంబాలచెరువు వద్ద వేసిన రోడ్లు దెబ్బతిన్నాయి.

● వైకాపా హయాంలో నిర్మించిన వాటర్ ఫౌంటెన్‌లు మూలకు చేరాయి. అప్పుడు కూడా ఇదే ఏజెన్సీ పనులు తనిఖీ చేసింది.

● నగరంలో పలు చోట్ల గతంలో రూ. 9కోట్లతో రోడ్లు నిర్మించారు. ప్రస్తుతం వాటి పరిస్థితి అధ్వానంగా ఉంది.

● ఏజెన్సీలో ఇంజినీర్ల నియామకం, సిబ్బంది నిర్వహణ, సర్వేకు ఏటా నగర పాలక సంస్థ రూ 30 లక్షల వరకూ చెల్లిస్తుంది.

ఏడాది కాకముందే గుంతలు

గత ప్రభుత్వంలో ఎన్నికల సమయంలో హడావిడిగా పనులు చేసి, నాణ్యతకు తిలోదకాలిచ్చారు. జాంపేట, ఆజాద్‌చౌక్‌లో చేపట్టిన కాలువల నిర్మాణాల్లో నాణ్యత తేలిపోయింది. నగరంలో సుమారు రూ. 9 కోట్లతో నిర్మించిన రహదారులు ఏడాది కాకముందే గుంతలు పడ్డాయి.

మొక్క.. వైవిధ్యం లెక్క

న్యూస్‌టుడే, తాళ్లరేవు

కోరింగ అభయారణ్యంలోని బొల్లంగి పర్యాటక కేంద్రం సమీపంలో మాంగ్రోవ్ జెర్మ్‌ప్లాస్మ్ పరిరక్షణ కేంద్రంలో అరుదైన మొక్కలు అలరిస్తున్నాయి. అటవీ శాఖ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుంచి 33 రకాల మడ జాతుల మొక్కలను ఇక్కడికి తెచ్చారు. హెరిటెరా ఫోమ్స్ సుందరి: సుందర్‌బన్ అడవుల నుంచి తీసుకొచ్చారు.

మరికొన్ని రకాలు: వీటితోపాటు ఆగ్జియల్ కులెట్టా, సెనోమెట్రా మిప్పోరా మొక్కలను ఒడిశా నుంచి, అగియాలిటిస్ రోటుండిఫోలియా, క్లైలోకార్పస్ మెకాన్గెన్సిస్ సుందర్‌బన్ అడవుల నుంచి సేకరించినట్లు పారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ చెప్పారు. 33 రకాల జాతుల మొక్కలు మడ అడవుల్లో విస్తరించేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సెర్బెరా ఓడొల్లం: ఒడిశా నుంచి సేకరించారు. కొబ్బరి మొక్క మాదిరిగా ఉంటుంది. ఆకులు బలంగా ఉంటాయి. గెలలు కాస్తుంది.

నైపా ఫ్రుటికన్స్: సుందర్‌బన్ ప్రాంతం నుంచి తెచ్చారు. మామిడి లాంటి కాయలు గుత్తులుగా కాస్తాయి. వీటిని వన్యప్రాణులు తింటాయి.

అప్పుడే కాదంట..!

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

స్వయం సహాయక మహిళా సంఘాల తరహాలోనే పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో ఏర్పాటైన పురుషుల పొదుపు సంఘాలకు బ్యాంకు రుణాలు మంజూరు కావడం లేదు. ప్రతి నెలా సమావేశాలు నిర్వహించడంతోపాటు పొదుపు చేస్తున్నా.. రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు రాకపోవడంతో పురుషుల పొదుపు సంఘాల్లోని సభ్యులు నిరుత్సాహానికి గురవుతున్నారు.

పొదుపు ప్రోత్సహించి.. రుణాలు విస్మరించి..

అసంఘటిత రంగ కార్మికుల్లో పొదుపు ప్రోత్సహించి జీవనోపాధి మెరుగుపరుచుకోవడానికి మహిళా ఎస్‌హెచ్‌జీల మాదిరిగానే పురుషులకూ ఏర్పాటు చేసేందుకు గతేడాదే ప్రభుత్వం నిర్ణయించింది. రాజమహేంద్రవరం నగరం, కొవ్వూరు, నిడదవోలు పట్టణాల్లో కలిపి మొత్తం 137 సంఘాలు ఏర్పాటు చేశారు.

ప్రతి గ్రూపులో ఐయిదుగురు సభ్యులు

ప్రతి సంఘంలోనూ ఐయిదుగురు సభ్యులు ఉండగా సమావేశమై ఒక్కొక్క సభ్యుడు కనిష్ఠంగా రూ.100 నుంచి రూ. 200 వరకు బ్యాంకు ఖాతాలో పొదుపు చేస్తున్నారు. ఎలాంటి పూచీకత్తు లేకుండానే బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయని మెప్మా అధికారులు చెప్పడంతో చాలామంది ఈ సంఘాల్లో సభ్యులుగా చేరారు.

ఇదీ పరిస్థితి

పురుష ఎస్‌హెచ్‌జీలు ఏర్పడి 11 నెలలు దాటినా రుణాలు మాత్రం మంజూరు కావడంలేదు. రాజమహేంద్రవరం నగరంలో మాత్రం రెండు సంఘాలకు రూ.లక్ష చొప్పున రుణాలు మంజూరైనట్లు చెబుతున్నా మిగిలిన వారికి రుణాలు ఇవ్వకపోవడంతో కొంత మంది సభ్యులు పొదుపు కట్టడం మానేశారు. దీనిపై మెప్మా పీడీ కలకాజు స్పందిస్తూ.. పురుషుల పొదుపు సంఘాలకు జనవరి నుంచి రుణాలు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు.

పొదుపు కార్యకలాపాలపై సీఆర్‌పీతో చర్చిస్తున్న సభ్యులు

పురుషుల ఎస్‌హెచ్‌జీల వివరాలిలా..

పట్టణం	సంఘాలు	సభ్యులు
రాజమహేంద్రవరం	96	480
కొవ్వూరు	28	140
నిడదవోలు	13	65

1.14 లక్షల రైతులు.. రూ.77 కోట్ల లబ్ధి

పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ జమ రేపే

ఈనాడు, రాజమహేంద్రవరం: రైతులకు రెండో విడతగా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులను ఈనెల 19న వారి ఖాతాల్లో వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా జిల్లాలో 1,14,991 మంది రైతులకు రూ. 2 వేల చొప్పున రూ. 19.50 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 5 వేల చొప్పున రూ. 57.50 కోట్ల మేర అందించనున్నాయి. మొత్తంగా రూ. 77 కోట్ల లబ్ధి చేకూరనుందని జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు తెలిపారు.

నియోజకవర్గం	రైతులు	అన్నదాత సుఖీభవ	రూ. కోట్లలో
అనపర్తి	17,595	8.80	3.04
రాజమహేంద్రవరం గ్రామీణం	5,730	2.87	1.06
రాజమహేంద్రవరం నగరం	0	0	001.48
రాజానగరం	26227	13.11	4.47
జగ్గంపేట (గోకవరం)	7705	3.85	1.10
గోపాలపురం	23,482	11.74	4.17
కొవ్వూరు	14,884	7.44	2.54
నిడదవోలు	19,368	9.68	3.23

రైతేరాజు: అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

కార్తికం.. నేర్పిన పాఠం

అన్నవరంలో మెరుగుపడాల్సిన సౌకర్యాలు

ఆలయం నుంచి బయటకు వచ్చే మార్గంలో భక్తుల రద్దీ

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో రద్దీ రోజుల్లో భక్తులకు ఇబ్బందులు షరామామూలే. కార్తికమాసంలోనూ దేవాదాయ శాఖ కమిషనర్ ప్రత్యేక దృష్టిసారించడం, ప్రత్యేక అధికారులను నియమించడంతో అంతా సాఫీగా జరిగినా భక్తుల పలు ఇబ్బందులు ఎదుర్కోక తప్పలేదు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సౌకర్యాలు మెరుగుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పార్కింగ్ : దేవస్థానంలో సరిపడా పార్కింగ్ లేదు. కొండపైకి వచ్చే వాహనాల సంఖ్య పెరుగుతుంది. ఈ కార్తికంలో పలు సందర్భాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యాయి. రత్న, సత్యగిరులపై ఎక్కడా స్థలం సరిపడక వాహనాలను కొండ దిగువన నిలిపివేశారు. సత్యగిరిపై పార్కింగ్ స్థలాన్ని విస్తరించాలి. అక్కడ నుంచి ఆలయానికి భక్తులు చేరుకునేందుకు ఏర్పాట్లు చేయాలి.

వ్రతమండపాలు : వ్రత మండపాల సంఖ్య పెరగాలి. ఆదివారం 10,523 వ్రతాలు జరిగితే ఇందులో 7072 వ్రతాలు (67 శాతం) రూ. 300 వ్రతాలే జరిగాయి. రూ. 1,500 వ్రతాలకు కూడా అదనపు మండపాలు అవసరం.

గదులు : ప్రస్తుతం 450 గదులు ఉన్నాయి. ఇవి ఎటూ చాలని పరిస్థితి. మరిన్ని గదుల నిర్మాణానికి ప్రణాళిక చేయాలి. డార్మిటరీల నిర్మాణం జరగాలి. లాకర్లు, మరుగుదొడ్లు పెంచాలి.

క్యూలైన్లు : క్యూలైన్ల వ్యవస్థ బాగా లేదు. ఆలయం నుంచి బయటకు వచ్చే మార్గం ఇరుకుగా ఉండటంతో తోపులాట జరుగుతుంది. పశ్చిమరాజగోపురం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నారు. ఈ మార్గంలో సమాచార కేంద్రం ఏర్పాటు చేయాలి. రధపాత్ లో (రూ. 300 వ్రతమండపాల వద్ద) భక్తులు కిక్కిరిసి ఉండాల్సి వస్తుంది. ప్రధానాలయంలోనూ క్యూలైన్లు పకడ్బందీగా ఉండాలి. భక్తులు సేదతీరేందుకు ప్రాంగణం సరిపోవడం లేదు. దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్లు అవసరం.

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

దారి మళ్లిద్దాం.. గుట్టుగా లాగేద్దాం..

పెట్రోల్, డీజిల్ స్వాహా చేస్తున్న ఘనులు

తుని నుంచి రాజమహేంద్రవరం వరకు జాతీయ రహదారికి ఇరువైపులా అక్కడక్కడ పచ్చని పరదాలు కనిపిస్తుంటాయి. ఖాళీ నీటి క్యాన్లు వేలాడదీసి ఉంచడంతో ఏదో నీళ్ల వ్యాపారం అనుకుంటాం. తీరా అక్కడంతా అక్రమం. పెట్రోల్ బంకులకు వెళ్లే ట్యాంకర్ల నుంచి ఆయిల్ పక్కదారి పట్టిస్తుంటారు. పరిశ్రమల్లో వినియోగించే సాల్వెంట్లనూ చోరీ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. - ఈనాడు, కాకినాడ

గొల్లప్రోలు సమీపంలో ఓ ట్యాంకర్ నుంచి ఆయిల్ పక్కదారి పట్టిస్తున్నారిలా

కల్తీ ఆయిల్‌తో కనికట్టు..

దారి మళ్లించిన ఆయిల్‌ను.. పరిశ్రమల్లో వినియోగించే సాల్వెంట్లు కలిపి కల్తీ చేస్తున్నారు. మత్స్యకారులు, ఆక్వా రైతులు, ఇటుక బట్టీలకు రూ. 10 వరకు తగ్గించి సరఫరా చేస్తున్నారు. వాటితో బోటు ఇంజిన్లు, జనరేటర్లు దెబ్బతింటున్నాయి.

ఈనాడు పరిశీలన

జిల్లాలో అక్రమ ఆయిల్ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఒడిశా యానాం నుంచి అడ్డదారుల్లో తరలిస్తూ.. మరోవైపు పెట్రోలియం కంపెనీల నుంచి వచ్చే లారీలను దారి మళ్లించి దోచుకుంటున్నారు. సముద్ర మార్గంలో ఆయిల్ రవాణా చేసే బార్జీల నుంచి డీజిల్ పక్కదారి పట్టిస్తున్నారు. తాళ్లరేవు, గొల్లప్రోలు, కత్తిపూడి, అన్నవరం, తుని, జగ్గంపేట, పెద్దాపురం మండలాల పరిధిలోని జాతీయ రహదారులపై ఈ దందా దర్జాగా సాగుతోంది. స్థానిక నేతల అండదండలు భాగస్వాములుగా ఉండడం, అధికారులకూ చేతులు తడుపుతుండడంతో నియంత్రణ ఉండటంలేదు.

సాల్వెంట్లు పక్కదారి..

● కొన్ని కంపెనీలలో వినియోగించిన రసాయనాలను ఈటీపీ ప్లాంట్ ద్వారా శుద్ధి చేసి బయటకు వదలాల్సి ఉండగా ఇతర అవసరాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ వ్యాపారానికి కొందరు ట్యాంకర్లు నిర్వహిస్తున్నారు. ● పెద్దాపురం, సామర్లకోట, కాకినాడ గ్రామీణంలో ఈ వ్యాపారం జోరుగా ఉంది.

దర్జాగా.. దందా..

● విశాఖలోని ఆయిల్ రిఫైనరీల నుంచి వెళ్లే పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లు కొన్ని మధ్యలోనే దారి మళ్లుతున్నాయి.

● హైవే పక్కన నిలిపి ఒక్కో ట్యాంకర్ నుంచి 100-200 లీటర్ల వరకు అందినకాడికి డ్రమ్ముల్లో నింపి ముఠాకు ఇస్తున్నారు. వారు లీటరుకు రూ. 70-80 చొప్పున డ్రైవర్లకు ఇచ్చి బయట రూ. 90-100కు అమ్ముతున్నారు.

● ట్యాంకర్లలో తరిగిపోయిన ఆయిల్ బరువు పూర్తి రసాయనాలు నింపేస్తున్నారు.

కేసులు పెడుతున్నాం..

ఆయిల్ అక్రమ వ్యాపారం చేస్తున్న వారిపై ఇప్పటికే కేసులు పెడుతున్నాం. పన్ను రహిత వ్యాపారం ఏదైనా అక్రమమే. ఆయిల్ చోరీలు గురించి సమాచారం వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటున్నాం.

-శ్రీహరిరాజు, డీఎస్పీ, పెద్దాపురం

యువ మేధ సాంకేతిక యోధ

ఏఐ యూత్ గ్లోబల్ ఛాలెంజ్‌కు ఆహ్వానం

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ప్రస్తుతం ప్రతి రంగంలో ఎక్కడ చూసినా కృత్రిమ మేధ (ఏఐ) కీలకపాత్ర పోషిస్తోంది. దీనిలో వస్తున్న మార్పులను నేటి యువత అందిపుచ్చుకోవాలన్న ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం దృష్టిసారించింది. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్ అండ్ ఐటీ మై భారత్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో యువ ఏఐ ఫర్ ఆల్ గ్లోబల్ ఛాలెంజ్ పేరుతో పోటీలు నిర్వహిస్తోంది.



పోటీల్లో ఉండే అంశాలు..

● జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఏఐ ఆధారంగా ఏ విధంగా పరిష్కరించవచ్చో ఆలోచనాత్మకంగా వివరించాలి. ● కృత్రిమ మేధ, పరిజ్ఞానం, సృజనాత్మక ఆలోచనలు, బాధ్యతాయుత వినియోగ పద్ధతులకు ప్రాధాన్యం ఇస్తారు. ● సామాజిక, సాధికారత, వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా, రంగాలు, స్మార్ట్ ఎకోసిస్టమ్, గ్రీన్ ఎనర్జీ, సుస్థిర నగరాలు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాల్లో విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించి సమర్పించాల్సి ఉంటుంది.

అర్హులు ఎవరంటే

13 నుంచి 21 సంవత్సరాలలోపు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చు. 8వ తరగతి నుంచి పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థులు బృందాలుగా ఏర్పడి దరఖాస్తు చేసుకోవచ్చు. జాతీయ స్థాయిలో ప్రాజెక్టులు ఎంపికైన వారు వచ్చే ఏడాది ఫిబ్రవరి 19, 20 తేదీల్లో దిల్లీ వేదికగా నిర్వహించే గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రదర్శిస్తారు.

బహుమతులు ఇలా..

మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ప్రాజెక్టులకు రూ. 15 లక్షలు, రూ. 10 లక్షలు, రూ. 5 లక్షలు బహుమతులు అందిస్తారు. దిల్లీలో నిర్వహించే కార్యక్రమానికి విద్యార్థులకు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది.

దరఖాస్తులు ఇలా..

ఈ నెల 30లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ ఉచితం. దరఖాస్తు పత్రంలో ప్రాజెక్టు వివరాలు పొందుపరచాలి. అర్హతలకు సంబంధించిన సమాచారం కచ్చితంగా ఉంటేనే స్వీకరిస్తారు.

VEERAVALLI COLLEGE OF LAW
Prakash Nagar, Rajahmundry
ADMISSION NOTICE
Candidates interested to join
LLB 5 years | LLB 3 years | LLM 2 years
Course in our law college for 2025-2026 are advised to contact college office.
5 years LLB Candidates who wish to change their options to our college from other law colleges may also contact.
Principal: 8332041479, 9491606933

పట్టు వదలని అక్రమార్కులు

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు తహసీల్దార్ల కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు వీఆర్వోలు నిబంధనలకు విరుద్ధంగా ఏళ్ల తరబడి ఒకేచోట పాతుకుపోయారు. దీర్ఘకాలంగా అక్కడే విధులు నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. అయిదేళ్లకు పైగా ఒకేచోట పనిచేస్తున్న ఉద్యోగులను సాధారణ బదిలీలలో భాగంగా స్థానచలనం చేయాలని మార్గదర్శకాలు ఉన్నా బేఖాతరు చేస్తున్నారు. కొంత మంది వీఆర్వోలు ఏడేళ్ల నుంచి గరిష్ఠంగా 13 ఏళ్లుగా ఒకే విధులు నిర్వహిస్తుండటం గమనార్హం.

పదేళ్లకు పైగా ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న వీఆర్వోలు

మండలం	సంఖ్య
రాజమహేంద్రవరం గ్రామీణం	09
రాజానగరం	09
నల్లజర్ల	04
బిక్కవోలు	06
గోకవరం	04
కోరుకొండ	05
రాజమహేంద్రవరం అర్బన్	03

డిప్యుటేషన్‌పై కొనసాగుతూ..

తప్పనిసరి పరిస్థితుల్లో బదిలీ అయినా అదే మండలంలోని పక్క గ్రామాలకు వెళ్తున్నారే తప్ప పరిధి మాత్రం దాటకపోవడం గమనార్హం. ఉన్నతస్థాయి అధికారులతో ఉన్న పరిచయాలు, ప్రస్తుతం చేసుకొని బదిలీ అయినా తిరిగి పాతస్థానంలోనే డిప్యుటేషన్‌పై కొనసాగుతున్నారు. కొంతమంది ఏకంగా కలెక్టరేట్‌లోనే చక్రం తిప్పుతున్నారు. ఇది వీఆర్వో సంఘ నాయకులకు విసిపిస్తున్నాయి. సుదీర్ఘకాలం పాటు తమ తమ ప్రాంతాల్లోనే పనిచేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. స్థానికంగా పట్టు సాధిస్తున్నారు. అక్కడ వనరులపై కన్నేస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా సొమ్ము చేసుకుంటున్నారని ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉద్యోగ వర్గాల సమాచారం మేరకు రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం, బిక్కవోలు, నల్లజర్ల, తదితర తహసీల్దారు కార్యాలయాల్లో కొందరు 20 మండలాల్లో పైగా ఏళ్లుగా అదే మండలాల్లో పనిచేస్తున్నట్లు సమాచారం.

చెరువుపై కన్ను..

రాజానగరం మండలంలోని ఓ గ్రామంలో చెరువును ఆన్‌లైన్‌లో జిరాయితీ భూమిగా మార్చేందుకు విధులు నిర్వహిస్తున్న ఓ వీఆర్వో తీవ్రంగా ప్రయత్నించారు. దీనిపై సామాజిక కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఆయా అధికారులతో ఆమోదముద్ర వేయించి ఆర్డీవో కార్యాలయానికి పంపారు. విషయం బయటకు పొక్కడంతో ప్రస్తుతం నిలిపివేశారు. ఈ దస్త్రం పక్కకు పెట్టినట్లు సమాచారం.

రూ. కోట్లు చేతులు మారి..

రాజమహేంద్రవరం గ్రామీణం పరిధిలో 20 ఎకరాలకు పైగా భూదాన్ భూమిని ఓ వీఆర్వో రికార్డు తిప్పి ఓ వ్యక్తి పేరున అన్యాక్రాంతంగా అప్పగించారు. ఈ వ్యవహారంలో రూ. కోట్లు చేతులు మారాయన్నది బహిరంగ రహస్యం.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our RAJAHMUNDRY BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000

Please Contact Branch Manager Mr. D.PRASAD, for further details. Mobile No. 90006-99583, Land Line: 72076-99583.

(c) eenadu

క్రికెట్‌లో యువరాణులు

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్: వారంతా పేదింటి అమ్మాయిలు. అయితేనేం క్రికెట్‌లో వారికి వారే సాటి. స్కూల్ గేమ్స్ అండర్-19 రాష్ట్రస్థాయి మహిళల క్రికెట్ పోటీల్లో రాజమహేంద్రవరం నగరానికి చెందిన క్రీడాకారిణులు ప్రతిభ చాటారు. ఇటీవల విశాఖ వేదికగా జరిగిన ఈ పోటీల్లో బౌలింగ్, బ్యాటింగ్‌లో రాణించి జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు మొత్తం ఏడుగురు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తమ భావాలు పంచుకున్నారిలా..

నాన్న స్ఫూర్తితో..

నేను 9వ తరగతి చదువుతున్నా. తండ్రి ఎస్‌కే వల్లి ఆటోడ్రైవర్. ఆయనకు క్రికెట్ అంటే ఇష్టం. ఆ స్ఫూర్తితోనే క్రికెట్‌పై మమకారం పెంచుకున్నా. ఆరేళ్లుగా సాధన చేస్తున్నా. స్మృతిమంధాన ఇష్టమైన క్రీడాకారిణి. ఆమె బ్యాటింగ్ శైలి స్ఫూర్తితో నా ఆటతీరును మెరుగుపరుచుకున్నా. జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికవడం ఆనందంగా ఉంది. - షేక్ సలేహా

కల నెరవేర్చాలని..

నేను 10వ తరగతి చదువుతున్నా. నాన్న ఎస్.కిరణ్‌కుమార్ మెకానిక్. నన్ను ఓ మంచి క్రీడాకారిణిగా చూడాలనేది ఆయన కల. తొలుత నాన్నపై ఇష్టంతోనే ఆట నేర్చుకున్నా, త్వరలోనే పట్టు సాధించా. ప్రస్తుతం అండర్-17, 19లో బాగా రాణిస్తున్నా. స్కూల్ గేమ్స్‌లో నేషనల్స్‌కు వెళ్తుండటం సంతోషంగా ఉంది. - సంపర్తి పూజిత

జట్టులో స్థానం సాధిస్తా..

నేను కేంద్రీయ విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్నా. నాన్న రమేష్‌కుమార్ మెకానిక్. తండ్రి ఒకప్పుడు క్రికెట్ బాగా ఆడేవారు. ఇంట్లో ఎప్పుడూ ఆ వాతావరణమే ఉండేది. అలా ఆటపై మక్కువ పెరిగింది. బౌలింగ్ చేయడమంటే నాకిష్టం. అయిదేళ్లుగా హకీంపాషా వద్ద క్రికెట్ నేర్చుకుంటున్నా. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటడంతో జాతీయస్థాయికి ఎంపికయ్యాను. ఎప్పటికైనా దేశ జట్టులో స్థానం సాధించాలనేది నా కోరిక. - రాండిసాయి వర్షిణి

దేశం కోసం ఆడాలని..

నేను 9వ తరగతి చదువుతున్నా. నాన్న రాజేంద్ర వ్యవసాయం చేస్తున్నారు. క్రికెట్ ఆటలో నా ఆసక్తి, నైపుణ్యం అర్థం చేసుకుని ప్రత్యేకంగా శిక్షణ ఇప్పిస్తున్నారు. మహిళా క్రికెట్లో నాకు శ్రీచరణి అంటే చాలా ఇష్టం. ఆమెనే ఆదర్శంగా తీసుకుని బౌలింగ్, బ్యాటింగ్‌లో రాణిస్తున్నా. దేశం కోసం ఆడాలనేది నా లక్ష్యం. త్వరలో ఆ దిశగా వెళతాను. - గంగిశెట్టి వర్షిణి

ఐదేళ్లు సంరక్షణ.. నిరంతర ఆదాయం

స్ఫూర్తి

అన్నదాతకు సిరులు కురిపించే వక్కసాగు

మడకశిర, న్యూస్‌టుడే: వక్క సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తోంది. ఐదేళ్ల సంరక్షణ అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం వస్తుంది.

నేల ఎంపిక

సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 25 నుంచి 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం అనుకూలం. నీరు నిల్వ ఉండకుండా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు అవకాశం ఉంటుంది. సాలుకు సాలుకు మధ్య 9, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగులు దూరం పాటించాలి. ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటాలి. వీటికి ఎండ నుంచి రక్షణ కోసం నీడనిచ్చే అవిసె మొక్కలు నాటుకోవాలి.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. 3,100 ఎకరాల్లో సాగు ఉంది. ఈ మండలంలో రైతులు ఏటా దాదాపు రూ.వంద కోట్ల మేర ఆదాయం పొందుతుండటం గమనార్హం.

నారు పోసే విధానం

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి నిచ్చే మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరుపోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరుపోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందుసేద్యం ద్వారా నీరందించాలి. అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. అనంతరం ఒకచెట్టు నుంచి గరిష్ఠంగా 30 కేజీల వరకు పచ్చికాయలు వస్తాయి. ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోను రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది. అయిదేళ్లకు దిగుబడి ప్రారంభమవుతుంది.

రైతేరాజు

తమలపాకులో ఎండుతెగులు నివారిద్దాం

మీ కోసం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: శీతాకాలంలో తమలపాకు తోటలకు భారీ నష్టం కలిగించే ఎండు తెగులు సోకుతుందని కొత్తపేట డివిజన్ ఉద్యానాధికారి కోటేశ్వరరావు తెలిపారు. తోటల్లోని ఆకులపై రెండు రకాలుగా వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. వీటివల్ల ఆకులు కుళ్లి నాణ్యత తగ్గుతుంది. తెగులు వేర్లకు ఆశించినప్పుడు నల్లగా మారతాయి. ఈ కారణంగా ఆకులు వంగిపోయి క్రమేపీ పచ్చరంగులోకి మారతాయి. తీగలు కూడా పసుపు రంగులోకి మారి వేర్లు కుళ్లడం వల్ల నీరు, పోషకాలు అందక చనిపోతాయి. నివారణకు తెగులు లక్షణాలు కనిపించిన ఆకులు, తీగలను తీసివేసి నిప్పు పెట్టాలి. తోటల చుట్టూ చలి సోకకుండా తడికలు కట్టుకోవాలి. 15 రోజులకొకసారి 0.5 శాతం బోర్డో మిశ్రమాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఫిబ్రవరి నెలలో చలితగ్గే వరకు ఇదేవిధంగా చేస్తుండాలి.

చలికాలంలో జీవాల సంరక్షణ తప్పనిసరి

ప్రశ్న సమాధానం

పెదపూడి, న్యూస్‌టుడే: జీవాలకు చలికాలంలో సరైన సంరక్షణ చేపట్టాలని పెదపూడి మండల పశువైద్యాధికారి వరుణ్‌దత్ సూచించారు. పాడి రైతుల ప్రశ్నలకు ఇలా సమాధానమిచ్చారు.

? చలికాలంలో రోగాలబారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. - కె.వీరాఘవులు, పెదపూడి

● దూడలను చల్లని గాలులు లేని షెడ్లలో ఉంచాలి. షెడ్ పొడిగా ఉండేలా చూసుకోవాలి. నేలపై గోనెసంచులు, రబ్బరు మ్యాట్స్, వేడిగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. రాత్రి సమయంలో గాలి తగలకుండా చూడాలి.

? దూడ పుట్టినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. - ఎ.రమణ, కుమారప్రియం

● దూడ పుట్టిన వెంటనే ముక్కు, రంధ్రాలు, నోటి నుంచి వచ్చే జిగురు తుడిచి శుభ్రం చేయాలి. బొడ్డు కత్తిరించిన తర్వాత అయోడిన్ ద్రావణాన్ని పూయాలి. అర్ధగంట లోపు జున్నుపాలు తాగించడంతో రోగనిరోధక శక్తి పెరిగి మలబద్ధక సమస్యను నివారించవచ్చు.

ఉష్ణోగ్రతే రొయ్యకు ప్రతిబంధకం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: శీతాకాలం రొయ్యల సాగులో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే నష్టాల బారినుంచి తప్పించుకోవచ్చని ఉప్పలగుప్తం మత్స్యశాఖాధికారి బి.హేమానంద్ తెలిపారు. శీతల రక్షణ జిల్లాలో రొయ్యల పెరుగుదలపై చలి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. చెరువు నీటిలో ఉష్ణోగ్రత 18 డిగ్రీల కంటే తక్కువైతే మేత తినడం తగ్గిపోతుంది. ఫలితంగా పెరుగుదల క్షీణించి నష్టాలు వచ్చే అవకాశం ఉంది.

ఉప్పలగుప్తం చెరువులో తిరుగుతున్న ఏరియేటర్లు

తెలుసుకుందాం..

కొన్ని జాగ్రత్తలు ఇలా..

● చెరువులో కనీసం 5 అడుగుల మేర నీరు ఉండేలా చూసుకోవాలి. ● తక్కువ సాంద్రతతో సాగుకు ఉపక్రమించాలి. ● పక్క చెరువుల నుంచి వైరస్ వ్యాధులు సోకకుండా బయోసెక్యూరిటీ విధానాలు పాటించాలి. ● రోజులో అధిక ఉష్ణోగ్రతలు ఉన్న సమయంలో మేత అధికంగా చల్లాలి. ● వ్యాధినిరోధక శక్తిని పెంచే విటమిన్, ఖనిజ లవణాలు మేతతో కలిపి అందించాలి. ● పొటాషియం, మెగ్నీషియం ఖనిజాలు తగిన మోతాదులో అందించాలి. ● చెరువులో నీరు, అడుగు భాగం నాణ్యతను పెంచేందుకు ప్రోబయోటిక్స్ వాడటం మంచిది. తగినన్ని ఏరియేటర్లు అమర్చుకుని, ప్రాణవాయువును పెంచే హైడ్రోజన్ పెరాక్సైడ్, కాల్షియం పెరాక్సైడ్ వంటి లవణాలు అందుబాటులో ఉంచుకోవాలి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది.11.12.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 11.12.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఋణగ్రహీత(లు): (1) M/s. రాజ్ ఎగ్జిమ్స్, డి నెం. 51-10-2, పురంవారి వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. (2) శ్రీ. బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. (3) శ్రీమతి. బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003.

హామీదారు(లు): (1) శ్రీ. బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. (2) శ్రీమతి. బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. (3) శ్రీమతి. వంకాయల సులోచన, భర్త: వెంకట సూర్యనారాయణ మూర్తి, డి.నెం.3-2-108/A, వార్డు నెం.5, స్టేట్ బ్యాంక్ వీధి, కుచిమంచివారి అగ్రహారం, అమలాపురం-533201. (4) శ్రీ. చాగంటి సుందర పర్వతీశ్వరరావు, తండ్రి: వీరేశ్వరరావు, డి.నెం.53-4-3, అత్తోటవారి వీధి, శివాలయం దగ్గర, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. (5) శ్రీ. అరిగెల సూకరాజు, తండ్రి: లచ్చన్న దొర, డి.నెం. 18-16-16, మంత్రిప్రగడవారివీధి, సూర్యనారాయణపురం, కాకినాడ-533001. (6) శ్రీ. కోట జగదీశ్ నాగ ప్రకాశ్, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 16-33-27, సాంబమూర్తినగర్, 1వ వీధి, కాకినాడ-533001. (7) శ్రీ. కోట సురేష్ మురళీ కృష్ణ, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 17-11-4/6A, రెవెన్యూ కాలనీ, 4వ వీధి, కాకినాడ-533001. (8) శ్రీ. గొల్లపల్లి సుబ్బారావు (అలియాస్ జి శ్రీకాంత్), తండ్రి: అప్పారావు, డి.నెం. 69-7-20/A, 1వ అంతస్తు, అమ్మకుటీర్, ఆశ్రమం స్కూల్ నార్త్ గేటు ఎదురుగా, కాకినాడ-533005. (9) మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణ గారుకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆయన యొక్క చట్టపరమైన వారసులు శ్రీ బాదంపూడి తరుణ్, తండ్రి: లేటు శ్రీ బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/బి, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001. (10) మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణ గారుకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆయన యొక్క చట్టపరమైన వారసులు శ్రీ బాదంపూడి గణేష్ కుమార్, తండ్రి: లేటు శ్రీ బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/బి, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001.

బకాయి మొత్తం: తేది. 31.10.2025 నాటికి బకాయి రూ. 6,30,14,444.58 (అక్షరాల ఆరు కోట్ల ముప్పై లక్షలు పద్నాలుగు వేల నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ఆస్తి-1: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), తాళ్లరేవు సబ్ రిజిస్ట్రీ, కరప మండలం, వేములవాడ గ్రామం, సర్వే నెం.లు. 256/3, 258/11 & 258/13 లోని శ్రీ చాగంటి సుందర పర్వతీశ్వరరావు పేరున గల 4985.20 చ॥గ॥ (ఎ. 1.03 సెంట్లు (0.44+0.51+0.08)) రెసిడెన్షియల్ ఖాళీ రూరల్ భూమి. హద్దులు: ఐటెం నెం. 1: ఎస్.నెం.256/3 లోని ఎ. 0.44 సెంట్లు. తూర్పు: బండారు పద్మావతి యొక్క ఆస్తి, పడమర: నక్కా వెంకట రావు యొక్క ఆస్తి, ఉత్తరం: బండారు పద్మావతి యొక్క ఆస్తి, దక్షిణం: బండారు పట్టాభిరామయ్య యొక్క ఆస్తి. ఐటెం నెం. 2: ఎస్.నెం. 258/11 లోని ఎ. 0.51 సెంట్లు మరియు సర్వే నెం. 258/13 లోని ఎ. 0.08 సెంట్లు కలిపి మొత్తం ఎ. 0.59 సెంట్లు: తూర్పు: తూల అమృతరామయ్య మరియు ఇతరుల యొక్క ఆస్తి, పడమర: బండి పట్టాభిరామయ్య, శ్రీలక్ష్మి యొక్క ఆస్తి, ఉత్తరం: బండారు పద్మావతి యొక్క ఆస్తి, దక్షిణం: గనిసెట్టి వీరభద్రరావు యొక్క ఆస్తి.

రిజర్వు ధర: రూ. 38,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,80,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 38,000/-

ఆస్తి-2: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఐ. పోలవరం సబ్-రిజిస్ట్రీ, ఐ. పోలవరం మండలం, పశువులలంక గ్రామపంచాయతీ మరియు గ్రామం, సర్వే నెం. 120/6 లోని శ్రీ బచ్చు సత్యనారాయణ పేరున గల ఎ. 1.45 సెంట్లు వ్యవసాయేతర ఖాళీ భూమి. హద్దులు: తూర్పు: గంగుల పుల్లయ్య యొక్క ఆస్తి, పడమర: నీలిపూడి రాధాకృష్ణ యొక్క ఆస్తి, ఉత్తరం: 100 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: దాసంశెట్టి దొరయ్య యొక్క ఆస్తి.

రిజర్వు ధర: రూ. 39,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 39,000/-

ఆస్తి-3: తూర్పు గోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ, శ్రీ నగర్, బృందావన్ వీధి, పాత వార్డు నెం. 14, వార్డు నెం. 5, బ్లాక్ నెం.2, టి.ఎస్. నెం. 2092/2, డి.నెం. 2-31-7, మొత్తం 406.94 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 20.76 చ॥గ॥ వాటాతో "శ్రీరామ్ టవర్స్", 4వ అంతస్తులో నిర్మాణపు 850 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా కలిపి) ఏరియాతో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. TF-5 శ్రీ బాదంపూడి సత్యనారాయణ పేరునగలదు. స్థలానికి హద్దులు: తూర్పు: ఇతరుల స్థలం మరియు ఇల్లు, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: ఇతరుల స్థలం మరియు ఇల్లు. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్ టెర్రాస్, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: మెట్లు మరియు కొంతమేర ఓపెన్ బహిరంగ ప్రదేశం, దక్షిణం: శూన్యాకాశం.

రిజర్వు ధర: రూ. 25,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,50,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 25,000/-

ఆస్తి-4: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, మున్సిపల్ కార్యాలయం వెనుక, మసీదు వీధి, సమీప డి నెం. 6-2-28, ఆర్ఎస్ నెం. 169/ఎ లో 415.00 చ॥గ॥ల విస్తీర్ణంలో అర్బన్ కమర్షియల్ ఖాళీ భూమి శ్రీ బచ్చు సత్యనారాయణ. హద్దులు: తూర్పు: ఆలం భార్గవ్ యొక్క స్థలం, పడమర: 100 అ॥ల రోడ్డు, ఉత్తరం: డి.నెం. 6-2-24/1 కలిగిన బచ్చు సుబ్రమణ్యం స్థలంతో బిల్డింగ్, దక్షిణం: డి.నెం. 6-2-27/1 కలిగిన షేక్ మెహబూబ్ యొక్క స్థలం.

రిజర్వు ధర: రూ. 99,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 99,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింకును దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 13.11.2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.
ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.
LiFE Lifestyle for Environment

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించుసది ఏమనగా తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం, ములకల్లంక గ్రామము సర్వే నెం.157-1, 157-2, 157-3, 157-5, 157-6, 157-4ఎ, 157-4బి-1, 157-4బి-2, 156-1, 155, 154, 157-9, 157-13, 157-14, 152, 153, 157-7, 157-10, 157-11, 132-3, 157-15 లోని 14.20 హెక్టర్ల ప్రాంతంలోని సాధారణ ఇసుక మైనింగ్ కొరకు ములకల్లంక బ్లాక్-10 పట్టాభూముల నుండి ఇసుక డీ-కాస్టింగ్ ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. ప్రాజెక్టు ఆఫీస్ పేరు మరియు చిరునామా: 14.20 హెక్టార్లు, ములకల్లంక బ్లాక్-10 సర్వే నెం.157-1, 157-2, 157-3, 157-5, 157-6, 157-4ఎ, 157-4బి-1, 157-4బి-2, 156-1, 155, 154, 157-9, 157-13, 157-14, 152, 153, 157-7, 157-10, 157-11, 132-3, 157-15, ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533292.
2. ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం: సర్వే నెం.157-1, 157-2, 157-3, 157-5, 157-6, 157-4ఎ, 157-4బి-1, 157-4బి-2, 156-1, 155, 154, 157-9, 157-13, 157-14, 152, 153, 157-7, 157-10, 157-11, 132-3, 157-15, ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా.
విస్తీర్ణం : 14.20 హెక్టర్లు
3. సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.: శ్రీ డి.ఫణిభూషణ్ రెడ్డి, మొబైల్ నెం.: 9100688824
చిరునామా : జిల్లా మైన్స్ & జియాలజి అధికారి, జిల్లా మైన్స్ & జియాలజి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
4. ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.58.0 లక్షలు (అక్షరాల యాభై ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)
5. ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం : సాధారణ ఇసుక మైనింగ్: సంవత్సరానికి 4,26,000 క్యూబిక్ మీటర్లు.
6. ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం :
తేది : 18.12.2025
సమయం : మధ్యాహ్నం 12:00 గం॥లకు
ప్రదేశం : ములకల్లంక పంచాయితి ఆఫీస్, ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
7. ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము(లు):
a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ.
c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
d) ది డిప్యూటీ డైరెక్టర్ వారి కార్యాలయం, యంఒఇఎఫ్&సిసి,జిఒఐ, ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయ్య కార్యాలయం, గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ.
e) ది జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, మాధవధార, ఉడా కాలని, మాధవధార మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-18.
f) జిల్లా మైన్స్ & జియాలజి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
g) తహసీల్దార్ వారి కార్యాలయం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
h) మండల పరిషత్ డెవలప్‌మెంట్ వారి కార్యాలయం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
i) పంచాయితి సెక్రటరి వారి కార్యాలయం, ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
j) ఎన్విరాన్‌మెంటల్ జాయింట్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్య పేట, కాకినాడ.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కాకినాడ సం/- పర్యావరణ ఇంజనీర్,
తేది : 17-11-2025 ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.

పీజీఆర్‌ఎస్‌కు 156 అర్జీలు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: వివిధ సమస్యలపై ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్‌ఎస్)కు 156 అర్జీలు వచ్చాయి. అత్యధికంగా రెవెన్యూశాఖ పరిష్కరించాల్సిన 66 వినతులు అందాయి. అర్జీల పెండింగ్ వల్ల ప్రజా సంతృప్తి స్థాయిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

గృహ నిర్మాణాలకు 6,429 దరఖాస్తులు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-2.0(గ్రామీణ్)లో భాగంగా గృహనిర్మాణాలకు జిల్లాలో ఇప్పటి వరకు 6,429 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో హౌసింగ్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సొంత స్థలం ఉన్న అర్హులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న ఈ సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ ఏఈలు దరఖాస్తుదారుల వద్దకు వెళ్లి వివరాలను ఆవాస్ యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

బంధువుల ఇంటికెళ్లి తిరిగొస్తూ..

● గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం



ఇరగవరపు అంజనేయులు (పాత చిత్రం)

చాగల్లు, న్యూస్‌టుడే: బంధువుల ఇంటికెళ్లి తిరిగొస్తున్న యువకుడు గుర్తుతెలియని వాహనం ఢీకొని దుర్మరణం చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం చాగల్లు మండలం కలవలపల్లికి చెందిన ఇరగవరపు నాగేశ్వరరావుకు భార్య, వివాహమైన కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిలో చిన్న కుమారుడు అంజనేయులు(22) కొబ్బరి కాయల దింపు కార్మికుడు. ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై విజ్జేశ్వరంలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. తిరిగి వస్తుండగా బ్రాహ్మణగూడెం శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాత్రయినా కుమారుడు ఇంటికి చేరకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. గ్రామ శివారులో ద్విచక్ర వాహనంతోపాటు యువకుడు పడి ఉండటాన్ని గుర్తించిన అటుగా వెళ్తున్న కొంతమంది అర్ధరాత్రి దాటిన తర్వాత పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.నరేంద్ర తెలిపారు. ఆసరాగా ఉన్న కుమారుడు ఇకలేడని తెలియడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరయింది. [illegible] అంజనేయులు స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రేమ వ్యవహారంలో వ్యక్తిపై దాడి

బిక్కవోలు: రంగాపురం గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించిందనకు ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు దాడిలో యువకుడు గాయపడ్డాడు. బాధితుడి ఫిర్యాదుమేరకు సోమవారం బిక్కవోలు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రాము అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. ఇరువర్గాల పెద్దలు వివాహానికి అంగీకరించలేదు. ఇటీవల ఆ యువతి అతని వద్దకు వచ్చి ఎట్టైనా వెళ్లిపోదామని కోరడంతో జగ్గంపేట మండలంలోని బంధువుల ఇంటికి తీసుకెళ్లాడు. అనంతరం అతని తల్లిదండ్రులు, బంధువులు కలిసి పోలీసుస్టేషన్‌కు వెళ్లగా కౌన్సెలింగ్ చేశారు. ఈనెల 15వ తేదీన రాత్రి రాము మోటారుసైకిల్‌పై వెళ్తుండగా ఆ యువతి కుటుంబ సభ్యులు వద్ద గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు అతనిపై దాడికి పాల్పడి పరారయ్యారు. స్థానికులు, కుటుంబ సభ్యులు బాధితుడిని అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవిచంద్రకుమార్ తెలిపారు.

APSRTC SHORT TENDER NOTICE

Tenders are invited through ONLINE (www.tender.apeprocurement.gov.in) for 1. Renovation of Inspection pit at Bus Depot Nidadavolu in East Godavari District. 2. Renovation of inspection pit at Bus Depot Ramachandrapuram, in Dr BR Ambedkar Konaseema District. 3. Retrofitting of the Toilets in Bus Station at Tanuku, West Godavari District. 4. Raising of Damaged C.C Pavement in turning near alighting point, in gate approach and at platforms in NBSC Eluru, Eluru District. 5. [illegible] 6. Providing Cement Concrete Pavement in front of platforms 16 to 19 and In gate at old bus station at Tenali, Guntur District. 7. Providing Cement Concrete Pavement at North side of Bus Depot at Ponnuru, Guntur District, 8. Providing CC Pavement on west side of Bus station at Markapuram, Prakasam District, 9. Providing CC Pavement to the yard of Bus Station at Buchireddypalem, SPSR Nellore District. 10. Providing Cement Concrete Pavement to the Yard of Bus station at Podalakuru, SPSR Nellore District. 11. Re-Construction of Collapsible stage compound wall on west side near main Garage of Bus Depot-II at Chittoor, Chittoor District. 12. Construction of new Toilet Block and 100 users Septic Tank in Bus Depot-I at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 02.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 08.12.2025, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 20/CCE/APSRTC/2025-26, Dt. 17.11.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	111-00
రిటైల్ లైవ్	138-00
డ్రెస్డ్	200-00
స్కిన్‌లెస్	228-00

దుళ్లలో రూ.5 లక్షల సొత్తు చోరీ

కడియం, న్యూస్‌టుడే: కడియం మండలం దుళ్ల గ్రామంలో తాళంవేసిన ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదును దోచుకున్నారు. కడియం సీఐ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని చెరువుగట్టు ప్రధానవీధిలో ఉంటున్న ముసునూరి సూరిబాబు పంతులు గత నెల అక్టోబరులో అనారోగ్య కారణాలతో మృతిచెందారు. అతని భార్య వెంకటరత్నం ఈనెల 9న ఇంటికి తాళం వేసి అమలాపురంలో ఉంటున్న కుమార్తె వద్దకు వెళ్లారు. ఈలోగా గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. సోమవారం ఉదయం ఇంటి ఆవరణను శుభ్రం చేయాలని వచ్చిన పనిమనిషికి తాళాలు పగలగొట్టినట్లు కనిపించడంతో వెంకటరత్నానికి సమాచారం అందించారు. దీంతో ఆమె ఇంటికి వచ్చి చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఇంటిలోని బీరువాలో భద్రపరిచిన 20 గ్రాముల బంగారు, 5.5 కేజీల వెండి ఆభరణాలతో పాటు రూ.1.75 లక్షల నగదు చోరీకి గురైందని గుర్తించారు. వాటి విలువ రూ.5 లక్షలుగా అంచనా వేశారు. క్లూస్ బృందం సభ్యులు ఆధారాలు సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు సీఐ తెలిపారు.

రబీ సాగుకు సూచనలు ఇవ్వండి

పిఠాపురం: రబీకి సంబంధించి ఈ నెల 21న కాకినాడ కలెక్టరేట్‌లో సాగునీటి సలహా మండలి సమావేశం జరగనుందని తూర్పుడెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నీటిసంఘాల వారీగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా సంఘాల అధ్యక్షులు చెప్పాలన్నారు. సలహాలు, సూచనలపై చర్చిస్తామన్నారు. పంటకు అవసరమైన నీరు, లభ్యత, విడుదల ప్రణాళిక వంటి అంశాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడతామన్నారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

శ్రీసాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయిన విడిపించి ఆ రోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 94933 38823.

REAL ESTATE

FLAT FOR SALE

RAJAMAHENDRAVARAM CITY

3 BHK Flat అమ్మకం. రాజమండ్రి, మోరంపూడి జంక్షన్ వద్ద, హైవే ప్రక్కన 3 BHK Flat అమ్మకమునకు కలదు. Contact Cell: 98480 56558.

PLOT FOR SALE

GENERAL

తాళ్లపూడి, ఆంధ్రాబ్యాంక్ రోడ్ సూర్య ఇ.మీ. స్కూల్ ఎదురుగా 139/ 125.66/ 173.94/ 122.44/ 143.11 గ॥ స్థలం అమ్మకం. ✆ 83090 25067.

JOBS

WANTED STAFF: Ravindra High School, Exp. High School Teachers for English, Social, Science & Telugu, B.Tech. Graduates eligible. Sal: 20K to 22K, Location: Madiki, Vemagiri. ✆ 95334 31103, 91105 67164.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పని చేయుటకు రిటైర్డ్ ఉద్యోగులకు, సీనియర్ సిటిజనులకు, గృహిణీలకు ఉద్యోగ అవకాశం. Cont: మోహనరావు, రిటైర్డ్ ఎంప్లాయ్ ✆ 96035 93843

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు కోఆపరేటివ్ అకౌంట్స్‌లో అనుభవం, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన అకౌంటెంట్ కావలెను. ✆ 99898 76799.

రాజమండ్రిలో BEPL సోలార్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & లైసోనింగ్ కొరకు 2 వీలర్ ఉన్నవారు కావలెను. ✆ 79935 94455, 76809 99871.

రాజమండ్రి, ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పనిచేయుటకు 10th చదివిన బోయ్స్ కావలెను. ESI + PF కూడా ఇవ్వబడును. Cont Cell: 94947 11544, 97017 30347.

కాకినాడ మరియు రాజమండ్రి ఏథర్ ఎలక్ట్రిక్ టూ వీలర్ షోరూం నందు సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. మెకానిక్స్ కూడా కావలెను. Contact Cell: 800 888 4256.

లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూమ్) తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 96667 14613.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి. సంప్రదించండి: 74186 99978 (AP), 74184 77742 (TG).

కర్ణాటక కొప్పళ జిల్లాలో ఉన్న కోళ్ళ ఫారంలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ మరియు డిగ్రీ చదివిన ఆఫీస్ స్టాఫ్ కావలెను. ఫోన్: 78299 28044.

FACULTY/ TEACHERS

Wanted 6th, 7th Maths/ English Teacher, Attractive Salary. Cont: Prakasham E.M. High School, Madhuranagar, Kkd. ✆63023 05325, 99488 81449.

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-25 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పదహారు కొమ్మల బొప్పాయి

సాధారణంగా బొప్పాయి చెట్టుకు కొమ్మలు ఉండవు. పొడవుగా పెరిగి కాయలు కాస్తుంది. ఉండ్రాజవరం మండలం తాడిపర్రు పరిధిలో కోమలి సత్యనారాయణ పొలంలో బొప్పాయి చెట్టు 16 కొమ్మలు వేసింది. ప్రతి కొమ్మకు నిండుగా కాయలున్నాయి. అంతేకాదు బొప్పాయి చెట్టు 8 అడుగుల వరకు మాత్రమే పెరుగుతుంది. ఇది సుమారు 26 అడుగుల ఎత్తుకు పెరిగింది. భూసారం సమృద్ధిగా ఉండడంతోపాటు చెట్టు మొదట్లో పశువుల ఎరువు వేయటం వల్ల ఇలా ఏపుగా పెరగటంతోపాటు విరివిగా కాయలు కాసే అవకాశం ఉందని ఉద్యాన అధికారి కాలహస్తి గంగాధర్ తెలిపారు.

– న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

పిఠాపురం పోలీసులకు బొలెరో వాహనం వితరణ

మసీదు సెంటర్ (కాకినాడ): పిఠాపురం ప్రాంతంలో శాంతిభద్రత వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి నియో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ షీ ఫౌండేషన్ డైరెక్టర్, ఎన్ఆర్ఐ డా.దివ్య సునీతరాజ్ మహీంద్రా బొలెరో వాహనాన్ని పోలీసులకు విరాళంగా అందించారు. సోమవారం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్ ఈ వాహనాన్ని ప్రారంభించారు. డాక్టర్ దివ్య సునీతరాజ్ మాట్లాడుతూ వారాహి యాత్ర సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇచ్చిన 'సమాజ శాంతిభద్రతలను పటిష్ఠం చేయాలి' అనే పిలుపు తనను ప్రేరేపించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన పీ4 కార్యక్రమం కింద మల్లం గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ శ్రీహరిరావు, సీఐ పెద్దిరెడ్డి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రామోజీ ఎక్సలెన్స్ పురస్కారం అందుకోవడం.. గిరిజనులకు దక్కిన మహోన్నత గౌరవం

-నన్నయ విశ్వవిద్యాలయం వీసీ సోతుపాటి ప్రసన్నశ్రీ



వీసీ ప్రసన్నశ్రీని సత్కరిస్తున్న అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది

రాజానగరం, న్యూస్‌టుడే: "నాకు దక్కే ప్రతి గౌరవం గిరిజనులకే చెందుతుంది. నేను స్వీకరించిన ప్రతిష్ఠాత్మకమైన 'రామోజీ ఎక్సలెన్స్' పురస్కారాన్ని గిరిజనులకు అంకితం చేస్తున్నా" అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ సోతుపాటి ప్రసన్నశ్రీ అన్నారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు పేరిట ఏర్పాటుచేసిన రామోజీ ఎక్సలెన్స్ పురస్కారాన్ని 'కళలు-సంస్కృతి' విభాగంలో ఆదివారం స్వీకరించిన వీసీ సోమవారం రాజమహేంద్రవరం చేరుకున్నారు. వీసీకి విమానాశ్రయంలోను, వర్సిటీ వాకిళ్ల ద్వారం వద్ద అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది మనస్ఫూర్తిగా పలికి సత్కరించారు. వర్సిటీలోని ఎన్‌టీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రసన్నశ్రీ మాట్లాడుతూ రామోజీ ఎక్సలెన్స్ అవార్డును భారత ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, రామోజీ గ్రూపు సంస్థల సీఎండీ కిరణ్, కేంద్రమంత్రుల సమక్షంలో అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. గిరిజనుల అక్షరాస్యత కోసం చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేశారని.. విశ్వవిద్యాలయానికి వచ్చిన గుర్తింపు వచ్చిందన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని విశ్వవిద్యాలయ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె.వి.స్వామి, విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జేసీ, ఇతర అధికారులు

దాచుకున్న సొమ్ము తీసుకోండి : కలెక్టర్

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఆయా బ్యాంకు ఖాతాల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల(క్లెయిమ్ చేయని సొమ్ము) వివరాలు తెలుసుకునేందుకు, ఖాతాల్లో పేరుకుపోయిన డిపాజిట్లు ఖాతాదారులు తీసుకునేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) కేంద్రీకృత వెబ్ పోర్టల్ 'ఉద్గమ్'ను ప్రారంభించిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. దీనిపై అవగాహన కల్పించేందుకు మీ డబ్బు.. మీ హక్కు పేరిట ప్రచార గోడపత్రాలను సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. పదేళ్లుగా లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాలు, క్లెయిమ్ చేయని సొమ్ము వివరాలు ప్రజలు, ఆయా సంస్థలు చేరవేయడమే లక్ష్యంగా ఆర్బీఐ వెబ్‌పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చిందని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 5.10 లక్షల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు సంబంధించి రూ.75 కోట్లు, సుమారు 20 వేల సంస్థాగత ఖాతాలకు చెందిన రూ.18 కోట్లు, 5 వేల ప్రభుత్వ ఖాతాలకు సంబంధించి రూ.4 కోట్ల సొమ్ము అన్‌క్లెయిమ్‌గా ఉన్నాయని చెప్పారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ ఖాతాదారుల మృతి, నామినీ వివరాలు నమోదు చేయకపోవడం, చిరునామా మార్పులు, కేవైసీ లోపాలు వంటి కారణాలతో వేలాది ఖాతాలు ఎటువంటి లావాదేవీలు లేకుండా నిలిచిపోయాయన్నారు. ఖాతాదారులు, నామినీలు, వారి కుటుంబసభ్యులు సరైన ధ్రువపత్రాలు సమర్పిస్తే ఆ మొత్తాన్ని తిరిగి అందిస్తామన్నారు. జేసీ మేఘస్వరూప్, డీఆర్వో సీతారామమూర్తి, సీపీవో అప్పలకొండ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ప్రేమ్‌కుమార్, భాగ్యలక్ష్మి, డీఎస్పీ భవ్యకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సప్తగోదావరి నది చుట్టూ ఏర్పాటు చేసిన అలంకరణలు

శోభాయమానం.. ద్రాక్షారామ క్షేత్రం

నేడు ప్రసన్నాంజనేయస్వామి సన్నిధిలో దీపారాధన

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ భీమేశ్వరాలయ ప్రాంగణంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో కార్తిక దీపారాధన మహోత్సవం సందర్భంగా పరిసరాలను విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. దీపారాధన మహోత్సవాన్ని మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. మంగళవారం ఉదయం 6 గంటల ప్రారంభమై బుధవారం ఉదయం వరకు పలు భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయి. సినీ నేపథ్యగాయకుల సంగీత విభావరి, పౌరాణిక నాటకాలు, భారీగా కాల్చే బాణసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ సందర్భంగా ద్రాక్షారామ సప్తగోదావరి నది, ఆలయ ప్రాంగణంలో విద్యుద్దీపాలంకరణ, సెట్టింగ్‌లు ఆకట్టుకుంటున్నాయి. ప్రసన్నాంజనేయ బాలభక్త సమాజం ఆధ్వర్యంలో భోజనం శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

సిద్ధివినాయకా.. వెతలు కనవయ్యా!

అయినవిల్లి సిద్ధివినాయక స్వామి ఆలయం కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా కిటకిటలాడింది. గతంలో ఎన్నడూ లేనంతగా తరలిరావడంతో క్యూలైన్లు, ఆవరణ కిక్కిరిసిపోయింది. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం వరకు ఇదే పరిస్థితి నెలకొంది. రద్దీ సమయాల్లో లోను, భారీ వాహనాలను బైపాస్ మీదుగా మళ్లించాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోలేదు. అసిస్టెంట్ కమిషనర్ ఉన్నప్పటికీ పర్యవేక్షణ కొరవడింది. నియంత్రణ అనుభవం లేని సిబ్బందిని నియమించి మమ అనిపించారు. క్యూలైన్లలో ఉన్నవారి వాగ్వాదానికి దిగిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రత్యేక రోజుల్లో పటిష్ఠ చర్యలు చేపట్టాలని అంతా కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

తండ్రి, ఇద్దరు పిల్లలు అదృశ్యం!

● చించినాడ వంతెనపై వాహనం, చెప్పులు, చరవాణి నంబర్లు లభ్యం

మలికిపురం, న్యూస్‌టుడే: మలికిపురం మండలం లక్కవరం గ్రామంలో ఓ తండ్రి తన ఇద్దరు పిల్లలతో అదృశ్యమైన ఘటన ఆందోళన కలిగిస్తోంది. లక్కవరం గ్రామానికి చెందిన కొరిగిపల్లి దుర్గాప్రసాద్ తన ద్విచక్ర వాహనాన్ని దిండి-చించినాడ వంతెన వద్ద నిలిపి ఉంచి తన చరవాణి, చెప్పులు, కొన్ని చరవాణి నంబర్లను రాసి ఉన్న కాగితాన్ని అక్కడే వదిలి అదృశ్యమైనట్లు స్థానికులు గుర్తించారు. దుర్గాప్రసాద్ చెప్పులతో పాటు తన కుమారుడు మోహిత్(14), కుమార్తె జాహ్నవి(9)లకు చెందిన చెప్పులు కూడా అక్కడ ఉండడంతో ఆ ఇద్దరు పిల్లలతో కలిసి నదిలో దూకి ఉండొచ్చని భావించి కాగితంలో ఉన్న చరవాణి నంబర్లకు ఫోను చేసి దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. అయితే వారు వారధిపై నుంచి నదిలోకి దూకినట్లు ఎవరూ చూడకపోవడంతో ఏం జరిగిందో తెలియని పరిస్థితుల్లో దుర్గాప్రసాద్ బంధువు రేపుల్లి దేవేశ్‌కుమార్ పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి పోలీసుస్టేషన్‌లో తన బావ, వారి పిల్లలు కనిపించడం లేదని ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

ఆధార్ అప్‌డేట్ చేయించాలని..

దుర్గాప్రసాద్ తన భార్య నాగదేవి, పిల్లలతో కలిసి వారం రోజులుగా విశ్వేశ్వరాయపురంలోని మామ పెద్దకాపు ఇంట్లో ఉంటున్నట్లు చెబుతున్నారు. సోమవారం సాయంత్రం పాఠశాల నుంచి వచ్చిన పిల్లలను ఆధార్ కార్డు అప్‌డేట్ చేయించాలని చెప్పి ఇంట్లోంచి వారిని తీసుకుని బయటికి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటన సంబంధించి ఎస్సై పి.సురేశ్ దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లు చెప్పారు. ద్విచక్రవాహనం ఉన్న వద్ద వారధిపై గాలించామన్నారు.

బాలికపై బాలుడి లైంగిక వేధింపులు

అంగర: కపిలేశ్వరపురం మండలంలోని ఓ గ్రామానికి చెందిన 11 ఏళ్ల బాలుడు అదే గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాధితురాలి అమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై అంగర ఎస్సై హరీష్‌కుమార్ పోక్సో కేసు నమోదుచేశారు. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకోగా సోమవారం బాలుడిపై కేసు నమోదైంది.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి ఇ-వేలం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" మరియు "ఏది ఉంటే అక్కడ అది" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, డి.నెం.14-193/1, శ్రీకృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా – 533101. 1. మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు, డి.నెం.14-193/1, శ్రీకృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా – 533101. 2. మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, పార్ట్‌నర్ : కుమారి పోతురాజు రాధిక, తండ్రి : శ్రీ పి. శ్రీనివాసరావు, డి.నెం.14-193/1, శ్రీకృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా – 533101. హామీదారులు: 1. శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు, డి.నెం. 17-2-4/1, జమీందారమెట్ట, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా. 2. పోతురాజు రాధిక, తండ్రి : పోతురాజు శ్రీనివాసరావు, ఇ.నెం. 17-15-1, లక్ష్మీవరపు పేట, శ్రీ గోకుల్ టివిఎస్ షోరూమ్, 2వ డివిజన్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా – 534005. 3. శ్రీమతి పోతురాజు శ్రీలక్ష్మి, భర్త : పోతురాజు శ్రీనివాసరావు, ఇ.నెం. 17-15-1, లక్ష్మీవరపు పేట, శ్రీ గోకుల్ టివిఎస్ షోరూమ్, 2వ డివిజన్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా – 534005. 4. శ్రీ నారా విశ్వనాథ్, తండ్రి : ఎన్.వి. సత్యనారాయణ, డి.నెం.10-1-8/43, 7వ అంతస్తు, ఫ్లాట్ నెం.802, కైలాస మెట్ట వాల్తేరు అప్ ల్యాండ్స్, ఎమ్.వి.వి. రాయల్ ప్యాలెస్, విశాఖపట్నం, ఆంధ్రా యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్ – 530003.

మొత్తం చెల్లించాల్సిన బకాయి : తేది.30.06.2024 నాటికి EB-MSME-Drop Line OD ABL అకౌంట్ నెం. 35772074611నకు రూ.41,96,044/- (అక్షరాల నలభై ఒక్క లక్షల తొంభై ఆరు వేల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు GECL అకౌంట్ నెం.39522056768నకు రూ.18,94,905/- (అక్షరాల పద్దెనిమిది లక్షల తొంభై నాలుగు వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మాత్రమే) మరియు GECL Extent అకౌంట్ నెం.40609950341నకు రూ.50,03,858/- (అక్షరాల యాభై లక్షల మూడు వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) సరాసరి మొత్తం బకాయి రూ.1,10,94,807/- (అక్షరాల ఒక కోటి పది లక్షల తొంభై నాలుగు వేల ఎనిమిది వందల ఏడు రూపాయలు మాత్రమే) + తేది.01.07.2024 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత చెల్లింపులు ఏవైనా ఉంటే తగ్గించబడును).

బ్యాంకు వారికి తనఖా పెట్టిన స్థిరాస్తుల వివరములు

ఆస్తి-1: రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.3329/2000, తేది.19.07.2000 ప్రకారం శ్రీ నారా ఉమా కాశీ విశ్వనాథ్, తండ్రి : శ్రీ నారా వెంకట సత్యనారాయణ వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం మండలం, రాజమహేంద్రవరం రూరల్, రాజమహేంద్రవరం ఎస్ఆర్ఓ, కొలమూరు గ్రామ పంచాయితీ, కొలమూరు గ్రామం, ఆర్.ఎస్.నెం.564/3బి, ఫ్లాట్ నెం.4 లోని 230 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు, మొ॥ వాటితో కలదు. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.5 – 70.00, దక్షిణం : ఉమా నగర్ కాలనీ – 29.06, పడమర : ప్లాట్ నెం.3 – 70.00, ఉత్తరం : 20 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు – 29.06.

రిజర్వు ధర : రూ.25,20,000/- ధరావత్తు : రూ.2,52,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-2: రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.3330/2000, తేది.19.07.2000 ప్రకారం శ్రీ నారా ఉమా కాశీ విశ్వనాథ్, తండ్రి : శ్రీ నారా వెంకట సత్యనారాయణ వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం మండలం, రాజమహేంద్రవరం రూరల్, రాజమహేంద్రవరం ఎస్ఆర్ఓ, కొలమూరు గ్రామ పంచాయితీ, కొలమూరు గ్రామం, ఆర్.ఎస్.నెం.564/3బి, ఫ్లాట్ నెం.5 లోని 229 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు, మొ॥ వాటితో కలదు. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.6 – 70.00, దక్షిణం : ఉమా నగర్ కాలనీ – 29.05, పడమర : ప్లాట్ నెం.4 – 70.00, ఉత్తరం : 20 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు – 29.05.

రిజర్వు ధర : రూ.25,20,000/- ధరావత్తు : రూ.2,52,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-3: రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.2157/2008, తేది.25.07.2008 ప్రకారం శ్రీమతి నారా కనక మహాలక్ష్మి, భర్త : శ్రీ నారా వెంకట సత్యనారాయణ వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, పొందూరు ఎస్ఆర్ఓ, తోటపాలెం గ్రామ పంచాయితీ, తోటపాలెం గ్రామం, పి.ఆర్. నెం.32/2006, ఆర్.ఎస్.నెం.62-9, 10, 12 లోని ప్లాట్ నెం.120,121,122, 204, 205, 206, 214, 218, 219, 220, 222, 223లోని "నవయుగ టౌన్ షిప్" "ఫేజ్-4" తో 2419.99 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. ప్లాట్ నెం.లు – 120, 121, 122 : 605 చ॥గ॥లు లేదా 508.2 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.119 ఖాళీ స్థలం – 99 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.97, 98, 99ల ఖాళీ స్థలం – 55 అ॥లు, పడమర : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు – 99 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.181, 182ల ఖాళీ స్థలం – 55 అ॥లు., ప్లాట్ నెం.లు – 204, 205, 206 : 605 చ॥గ॥లకు హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.203 ఖాళీ స్థలం – 99 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.181,182 ల ఖాళీ స్థలం – 55 అ॥లు, పడమర : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు – 99 అ॥లు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు – 55 అ॥లు., ప్లాట్ నెం.లు – 214 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.213 ఖాళీ స్థలం – 33 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.173 ఖాళీ స్థలం – 55 అ॥లు, పడమర : ఇతరుల లే అవుట్ – 33 అ॥లు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు – 55 అ॥లు., ప్లాట్ నెం.లు – 218, 219, 220 : 605 చ॥గ॥లకు హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.221 ఖాళీ స్థలం – 99 అ॥లు, దక్షిణం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు – 55 అ॥లు, పడమర : ప్లాట్ నెం.217 – 99 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.249, 250, 251ల ఖాళీ స్థలం – 55 అ॥లు., ప్లాట్ నెం.లు – 222, 223 : 403.33 చ॥గ॥లకు హద్దులు: తూర్పు : ఎల్. అనిత కుమారి గారికి చెందిన ప్లాట్ నెం.224 – 66 అ॥లు, దక్షిణం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు – 55 అ॥లు, పడమర : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు – 66 అ॥లు, ఉత్తరం : ఎల్. అనిత కుమారి గారికి చెందిన ప్లాట్ నెం.246 & 247 – 55 అ॥లు, మొత్తం 5 ఐటమ్‌లుగా గల 12 ప్లాట్లు మొత్తం విస్తీర్ణం 2419.99 చ॥గ॥లు.,

రిజర్వు ధర : రూ.1,08,90,000/- ధరావత్తు : రూ.10,89,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-4: రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.588/2012, తేది.02.02.2012 ప్రకారం శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ & మండలం, పిడింగొయ్యి గ్రామ పంచాయితీ, పిడింగొయ్యి గ్రామం, ఆర్.ఎస్.నెం.330/4 లోని ఎ.2.76 సెంట్లులోని నైరుతి భాగంలో 3388 చ॥గ॥లు లేదా ఎ.0.70 సెంట్లులోని దక్షిణ భాగంలోని పడమర వైపు 645 చ॥గ॥లు లేదా 539.28 చ॥మీ॥లు లేదా ఎ.0.13.32 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : సిద్ధం విద్యా సాగర్ గారికి చెందిన భూమి, దక్షిణం : పుంత (రోడ్డు), పడమర: ఆర్.ఎస్.నెం.330/3 లో గల ఇతరుల భూమి, ఉత్తరం : మోరం సత్యనారాయణ గారికి చెందిన భూమి.

రిజర్వు ధర : రూ.1,82,70,000/- ధరావత్తు : రూ.18,27,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-5: రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.801/2010, తేది.27.03.2010 ప్రకారం శ్రీమతి నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, పొందూరు ఎస్ఆర్ఓ, తోటపాలెం గ్రామ పంచాయితీ, తోటపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం.ఆర్.ఎస్.నెం.63/8, 63/9 లోని 1411.62 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం 7 ప్లాట్లుగా విభజించబడినది అనగా ప్లాట్ నెం.187, 188, 189, 190, 191,197, 198లతో గల యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు మొ॥ వాటితో కలదు. ప్లాట్ నెం. – 187 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.188 – 33 అ॥లు, దక్షిణం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు – 55 అ॥లు, పడమర : ప్లాట్ నెం.186 – 33 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.182 – 55 అ॥లు., ప్లాట్ నెం. – 188 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : 20 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు – 33 అ॥లు, దక్షిణం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు – 55 అ॥లు, పడమర : ప్లాట్ నెం.187 – 33 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.183 – 55 అ॥లు., ప్లాట్ నెం. – 189 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.191 – 33 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.190 – 55 అ॥లు, పడమర : 20 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు – 33 అ॥లు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు – 55 అ॥లు., ప్లాట్ నెం. – 190 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.211 – 33 అ॥లు, దక్షిణం : ఇతరులకు చెందిన ఖాళీ భూమి – 55 అ॥లు, పడమర : 20 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు – 33 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.189 – 55 అ॥లు., ప్లాట్ నెం. – 191 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు – 33 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.211 – 55 అ॥లు, పడమర : ప్లాట్ నెం.189 – 33 అ॥లు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు – 55 అ॥లు. ప్లాట్ నెం. – 197 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.198 – 33 అ॥లు, దక్షిణం : ఇతరుల ఖాళీ భూమి – 55 అ॥లు, పడమర : ప్లాట్ నెం.196 – 33 అ॥లు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు – 55 అ॥లు., ప్లాట్ నెం. – 198 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.199, 207 – 33 అ॥లు, దక్షిణం : ఇతరుల ఖాళీ భూమి – 55 అ॥లు, పడమర : ప్లాట్ నెం.197 – 33 అ॥లు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు – 55 అ॥లు., మొత్తం 7 ప్లాట్లు విస్తీర్ణం 1411.62 చ॥గ॥లు.,

రిజర్వు ధర : రూ.63,00,000/- ధరావత్తు : రూ.6,30,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-6: రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.3936/2010, తేది.01.12.2010 ప్రకారం మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : విజయనగరం జిల్లా, భోగాపురం సబ్ రిజిస్ట్రీ, భోగాపురం మండలం, సవరవల్లి గ్రామ పంచాయితీ, సవరవల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం.130/1,130/2,130/3,130/5,130/8P,130/13P,130/16,130/19P లోని ఎ.2.93 సెంట్లు విస్తీర్ణం గల జిరాయితీ మెట్ట భూమి యావత్తు ఆస్తి. ఎస్.నెం. 130-1 లోని ఎ.0.25 సెంట్లు లేదా 0.100 హెక్టార్లు (పాత ఎస్.నెం.130-1), ఎస్.నెం.130-2 లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, ఎస్.నెం.130-3 లోని ఎ.0.90 సెంట్లు లేదా 0.360 హెక్టార్లు, ఎస్.నెం.130-5 లోని ఎ.0.29 సెంట్లు లేదా 0.116 హెక్టర్లు, ఎస్.నెం.130-8పి లోని ఎ.0.60 సెంట్లు లేదా 0.240 హెక్టార్లు (పాత ఎస్.నెం.130-9పి), ఎస్.నెం.130-13పి లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, ఎస్.నెం.130-16 లోని ఎ.0.22 సెంట్లు లేదా 0.088 హెక్టార్లు, ఎస్.నెం.130-19పి లోని ఎ.0.47 సెంట్లు లేదా 0.188 హెక్టార్లు. మొత్తం : ఎ.2.93 సెంట్లు లేదా 1.72 హెక్టార్లు లేదా 14181.20 చ॥గ॥లు., హద్దులు : తూర్పు : దారి, దక్షిణం : లంకపల్లి శ్రీనివాసరావు గారి స్టెయిర్ (మెట్టు), పడమర: పొట్నూ నారాయణ మరియు ఇతరుల స్టెయిర్ (మెట్టు) మరియు దారి, ఉత్తరం : దారి.

రిజర్వు ధర : రూ.4,12,20,000/- ధరావత్తు : రూ.41,22,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-7: డాక్యుమెంట్ నెం.1321/2012, తేది.15.03.2012 ప్రకారం శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : విజయనగరం జిల్లా,భోగాపురం ఎస్ఆర్ఓ, డెంకాడ మండలం, బంటుపల్లి గ్రామ పంచాయితీ, బంటుపల్లి గ్రామంలో ఎ.2.49½ సెంట్లు లేదా 0.998 హెక్టార్లు ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం 3 ఐటమ్స్ (ఆర్.ఎస్.నెం.201/1 లోని ఎ.1.44 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.201/2 లోని ఎ.0.45½ సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.201/3 లోని ఎ.0.60 సెంట్లు) గా విభజించబడిన యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు మొ॥ వాటితో కలదు. హద్దులు : తూర్పు : లంకలపల్లి శ్రీనివాసరావు గారు కొనుగోలు చేసిన భూమి, దక్షిణం : బోండా పాపారావు మరియు ఇతరుల భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం : బోండా హంసమ్మ మరియు ఇతరుల భూమి.

రిజర్వు ధర : రూ.4,11,30,000/- ధరావత్తు : రూ.41,13,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 03-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥)
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది. 02-12-2025 ఉదయం గం.11.00 నుండి సాయంత్రం గం.04.00 వరకు ఏదైనా బ్యాంక్ పనిదినములలో, కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన తేదీలలో.
ఇ.ఎమ్.డి.తో ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు తేది :18-11-2025 ఉదయం గం॥11.00ల నుండి తేది :03-12-2025 సాయంత్రం గం॥4.00ల లోపు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి 2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
3) ఆసక్తి గల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, భారతీయ స్టేట్ బ్యాంక్, SME బ్రాంచ్, 79-7-18, ఎస్ఆర్ఆర్ హైట్స్, పాత సోమలమ్మ పుంత రోడ్డు, రాజమండ్రి – 533103, ఇ-మెయిల్ ఐడి : sbi.16314@sbi.co.in మరియు బ్యాంకు వారి అప్రూవ్డ్ రీసొల్యూషన్ ఏజెంట్స్ మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, శ్రీ వెంకటపతిరాజు, సెల్ 9393944595, వారిని కార్యాలయ పని వేళలలో సంప్రదించవచ్చును.
4) ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDSను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు: ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది:17-11-2025, ప్రదేశం: రాజమహేంద్రవరం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME బ్రాంచి, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ప్రకారం బ్యాంక్ బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి ఇ-వేలం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" మరియు "ఏది ఉంటే అక్కడ అది" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందు మూలంగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: కాశీవిశ్వేశ్వరరావు, డో.నెం.14-193/1, శ్రీకృష్ణ నిలయం, శ్రీ గోకుల్ టీవీస్, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్, రాజమహేంద్రవరం, తూ॥గో॥ జిల్లా.
హామీదారులు: 1) మెసర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, మేనేజింగ్ పార్ట్నర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: కాశీవిశ్వేశ్వరరావు, డో.నెం.17-2-4/1, జమిందారమెట్ట, రాజమహేంద్రవరం, తూ॥గో॥ జిల్లా.
2) శ్రీ పోతురాజు శ్రీనివాసరావు, తండ్రి: రామారావు, డో.నెం.17-15-1, లక్ష్మీవారపుపేట, శ్రీ గోకుల్ TVS షోరూం, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా.

అకౌంట్ నెంబర్: EB-MSME-DROPLINE OD ABL ఖాతా నెం.35317676719 & GECL ఖాతా నెం.39433831593 & GECL ఖాతా నెం. 40679222300

చెల్లించవలసిన బకాయి మొత్తం: తేదీ: 30-06-2024 నాటికి EB-MSME-DROPLINE OD ABL ఖాతా నం.35317676719 బకాయి రూ.12,66,067-00 (రూపాయలు పన్నెండు లక్షల అరవై ఆరువేల అరవై ఏడు మాత్రమే) మరియు GECL ఖాతా నెం. 394338315593కి రూ.3,72,843-00 (రూపాయిలు మూడు లక్షల డబ్బై రెండు వేల ఎనిమిది వందల నలభై మూడు మాత్రమే) మరియు GECL ఖాతా నం. 40679222300కి రూ.16,81,592-00 (రూపాయిలు పదహారు లక్షల ఎనభై ఒక్క వేల ఐదువందల తొంభై రెండు మాత్రమే) వెరశి మొత్తం రూ.33,20,502-00 (రూపాయిలు ముప్పై మూడు లక్షల ఇరవై వేల ఐదు వందల రెండు మాత్రమే) + తేది 01-07-2024 నుంచి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్‌లు, ఛార్జీలు మొదలైనవి. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఋణగ్రహీత ఏమైనా మొత్తం చెల్లించినచో తగ్గించబడును.

బ్యాంక్ వారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

1) రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.2964/2008 తేదీ.13-11-2008, మెసర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్ పేరిట దాని మేనేజింగ్ పార్టనర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: స్వర్గీయ కాశీ విశ్వేశ్వరరావు గారికి చెందిన ఆస్తి వివరములు:

ఆస్తి మొత్తం ఖాళీ స్థలంలో విస్తీర్ణం: 3024.9 చ॥గ॥లు, 15 ప్లాట్లుగా విభజించడమైనది. ఆర్.ఎస్.నెం.62-12, 1-12 ఐటంలకు మరియు ఆర్.ఎస్.నెం.64-12, 13-15 ఐటంలకు, ప్లాట్ నెం.102, 103, 104, 105, 106, 107, 144, 145, 146, 147, 148, 149, 186, 187, 188 (మొత్తం 15 ప్లాట్లు)లలో ఉన్నచోటు: తోటపాలెం గ్రామం, తోటపాలెం, శ్రీకాకుళం, అన్ని ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయం మొ॥వాటితో, దుప్పలపలస మున్సిపల్ హైస్కూల్ దగ్గర, తోటపాలెం గ్రామం, తోటపాలెం గ్రామ పంచాయతీ, ఎచ్చెర్ల మండలం, పొందూరు సబ్-రిజిస్ట్రార్, శ్రీకాకుళం జిల్లా.
ప్లాట్ నెం.102, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.103 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.101 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.117 55.00 అ.లు
ప్లాట్ నెం.103, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.104 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.102 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.116 55.00 అ.లు
ప్లాట్ నెం.104, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.105 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.103 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.115 55.00 అ.లు
ప్లాట్ నెం.105, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.106 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.104 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.114 55.00 అ.లు
ప్లాట్ నెం.106, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.107 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.105 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.113 55.00 అ.లు
ప్లాట్ నెం.107, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.108 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.106 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.112 55.00 అ.లు
ప్లాట్ నెం.144, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.145 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.143 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.159 55.00 అ.లు
ప్లాట్ నెం.145, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.146 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.144 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.158 55.00 అ.లు
ప్లాట్ నెం.146, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.147 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.145 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.157 55.00 అ.లు
ప్లాట్ నెం.147, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.148 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.146 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.156 55.00 అ.లు
ప్లాట్ నెం.148, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.149 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.147 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.155 55.00 అ.లు
ప్లాట్ నెం.149, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.150 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.148 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.154 55.00 అ.లు
ప్లాట్ నెం.186, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.64-12లో తూర్పు: ప్లాటు నెం.187 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.185 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.201 55.00 అ.లు
ప్లాట్ నెం.187, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.64-12లో తూర్పు: ప్లాటు నెం.188 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.186 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.200 55.00 అ.లు
ప్లాట్ నెం.188, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.64-12లో తూర్పు: ప్లాటు నెం.189 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.187 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.129 55.00 అ.లు
అందువల్ల 15 ప్లాట్లు మొత్తం విస్తీర్ణం 3024.9 చ॥గ॥లు, ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయం మొ॥ సౌకర్యాలతో...

(A) రిజర్వు ధర: రూ.1,36,80,000/- (B) ధరావతు రూ.13,68,000/-
(C) బిడ్ పెంపుదల రూ.25,000/-

2) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.6612/2007 తేదీ 18-06-2007 ప్రకారం శ్రీ పోతరాజు శ్రీనివాసరావు, తండ్రి శ్రీ రామారావు పేరిట గల ఆస్తి వివరములు
ఆస్తి మొత్తం భూమితో విస్తీర్ణం ఎ.0.68 సెంట్లు, ఆర్ఎస్ నెం.82/3లో విస్తీర్ణం ఎ.1.38 సెంట్లు, ఆర్.ఎస్.నెం.91/1లో ఎ.2.06 సెంట్లు భూమిలో లే-అవుట్‌లుగా మార్చబడి, ఎల్.పి.నెం.460/2000 గృహప్లాట్లుగా, ఇందులో ప్లాట్ నెం.50 విస్తీర్ణం 365 చ॥గ॥లు లేదా 305.187 చ॥మీ॥లు, అన్ని ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు మొ. వాటిలో శనివరపుపేట గ్రామం, శనివరపుపేట గ్రామ పంచాయతీ, ఏలూరు మండలం, ఏలూరు సబ్ రిజిస్ట్రీ, పశ్చిమ గోదావరి జిల్లా హద్దులు
తూర్పు: ప్లాట్ నెం.57లో స్థలం 40.00 అ.లు; దక్షిణం: ప్లాట్ నెం.49లో స్థలం, గుడివాడ పూర్ణారావుకు చెందింది 84.04 అ.లు; పడమర: 30 అ.ల వెడల్పు లే-అవుట్ రోడ్ 40.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.51లోని స్థలం 80.00 అ.లు

(A) రిజర్వు ధర: రూ.59,40,000/- (B) ధరావతు రూ.5,94,000/-
(C) బిడ్ పెంపుదల రూ.10,000/-

ఇ-వేలం తేది: ది. 03-12-2025
సమయం: ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥)
ఆస్తి తనిఖీ తేదీ: ది.02-12-2025 లోపు ఏదైనా బ్యాంకు పనిదినములలో కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీలలో
★ ఇ.ఎమ్.డి. ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు తేదీ: 18-11-2025 ఉ॥ 10 గం॥ల నుండి
★ ఇఎమ్‌డి ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు ఆఖరు తేదీ: ది. 03-12-2025 సా॥ 4 గంటలలోపు.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/ Web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎం.డి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s PSB Alliance & M/s Baanknet ఇ-వేలం పోర్టర్: https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91- 8291220220, Mail ID: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేట్యటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
3) ఆసక్తి గల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు అధీకృత అధికారి, భారతీయ స్టేట్‌బ్యాంక్, SME బ్రాంచ్, రాజమహేంద్రవరం తూర్పు గోదావరి జిల్లా, ఛీఫ్ మేనేజర్: 93782 87965, ఇ-మెయిల్ ఐడి: sbi.16314@sbi.co.in మరియు బ్యాంక్ వారి అప్రూవ్డ్ రీసొల్యూషన్ ఏజెంట్స్ మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, శ్రీ వెంకటపతిరాజు, సెల్: 9393944595 వారిని కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.
4) ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1ఎ ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/ కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDSను తగ్గించుకొని సదరు మొత్తములను అమ్మకందారైన బ్యాంకు పేరు మరియు పాన్ నెంబరు విధిగా నమోదుచేసి ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను. మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

సెక్యూరిటీ ఇంటరెస్ట్: (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు: ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది: 17-11-2025
ప్రదేశం: రాజమహేంద్రవరం.
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అన్నవరంలో వసతిగదుల అద్దె పెంపు

● డిసెంబరు 1 నుంచి అమల్లోకి..

అన్నవరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లాలోని అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో పలు వసతి సముదాయాల్లో గదుల అద్దెను పెంచనున్నారు. రత్నగిరిపై ఉన్న ప్రకాష్ సదన్‌లో గది రూ.999 నుంచి రూ.1,200 (5 శాతం జీఎస్టీ అదనం) పెరగనుంది. పాత, కొత్త సెంటనరీ కాటేజీల్లో గది రూ.500 నుంచి 700 పెంచుతారు. సత్యగిరిపై హరిహరసదన్ వసతి సముదాయంలో ప్రస్తుతం గది అద్దె రూ.950 కాగా దీన్ని రూ.1,500 (జీఎస్టీతో కలిపి) పెంచాలని నిర్ణయించారు. ఇందులో నాన్ ఏసీ రూ.600 నుంచి రూ.700 కు పెంచుతారు. అద్దె పెంపుపై ఇటీవల దేవస్థానం అధికారులు కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపించారు. ఇటీవల వసతి సముదాయాల్లో సౌకర్యాలు మెరుగుపర్చారు. కమిషనర్ ఆదేశాలతో అద్దె పెంపును డిసెంబరు 1 నుంచి అమలు చేయడానికి ప్రణాళిక చేస్తున్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం

ఓ మహిళా దినసరి కూలి దాతృత్వం

ఆలయ కమిటీకి అందించేందుకు స్థానిక మహిళలతో కలిసి నగదు తీసుకెళుతున్న అచ్యుతం

నిడదవోలు, న్యూస్‌టుడే: కూలికి వెళితే తప్ప పూట గడవని ఓ వృద్ధురాలు భవిష్యత్తు అవసరాల కోసం దాచుకున్న రూ. 5 లక్షలు గ్రామంలోని ఉమాకేదారేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి విరాళంగా అందించారు. వివరాల్లోకి వెళితే.. నిడదవోలు మండలం కోరుమామిడికి చెందిన 54 ఏళ్ల గోగినేని అచ్యుతం దినసరి కూలి. కుమారుడు సుధీర్ 15 ఏళ్ల కిందట ట్రాక్టర్ బోల్తాపడి, భర్త కృష్ణ పదేళ్ల కిందట అనారోగ్యంతో మృతి చెందారు. గుండె నిబ్బరం చేసుకుని కూలి పనులు చేసుకుంటూ ఒంటరిగా జీవనం సాగిస్తోంది. పైసాపైసా కూడబెట్టి భవిష్యత్తు అవసరాల కోసం సుమారు రూ.5 లక్షలు గ్రామీణ బ్యాంకులో డిపాజిట్ చేసుకున్నారు. ఆమెకు ఆధ్యాత్మిక భావన ఎక్కువ. వయస్సు పైబడడం, ఆరోగ్యం అంతగా సహకరించకపోవడంతో బ్యాంకులో దాచుకున్న మొత్తాన్ని విత్‌డ్రా చేసి ఉమాకేదారేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి వెచ్చించాలని కమిటీకి అందించారు. ఆమెను స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.

మండపంలో వ్రతమాచరిస్తున్న భక్తులు

సత్యదేవుని సన్నిధి.. భక్తజన సందడి

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని సన్నిధి భక్తులతో కిక్కిరిసింది. కార్తిక సోమవారం పర్వదినం కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి దర్శనానికి వచ్చారు. 9,167 వ్రతాలు జరిగాయి. రద్దీ నేపథ్యంలో వ్రతాలు, సర్వదర్శనాలు తెల్లవారుజామున 1 గంట నుంచే ప్రారంభించారు. సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు. భద్రతా ఏర్పాట్లు చేశారు. గదులు లేక భక్తులు ఇబ్బందులు పడ్డారు. ఛైర్మన్ రోహిత్ ఏర్పాట్లును పర్యవేక్షించారు. క్యూలైన్లలో ఇబ్బందులు లేకుండా అధికారులు, సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు ఇచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పల్లాం గ్రామం నుంచి పాదయాత్ర చేసుకుంటూ అన్నవరం వచ్చిన భక్తులకు ఈవో సుబ్బారావు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్తికంలో ఇప్పటి వరకు సుమారు 1,26,500 వ్రతాలు జరిగాయి. గత ఏడాది 1,47,412 వ్రతాలు జరిగాయి. గత ఏడాది కన్నా ఈ ఏడాది సుమారు 10-15 వేల వ్రతాలు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు.

19, 20 తేదీల్లో సైక్లింగ్ క్రీడాకారుల ఎంపిక

మసీదు సెంటర్ (కాకినాడ): రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ పర్యవేక్షణలో ఈ నెల 19, 20 తేదీల్లో తుళ్లూరులో సైక్లింగ్ పోటీలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో సతీష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 19న ఉదయం 8 గంటలకు హాజరుకావాలన్నారు. ఎంపికైనవారు వచ్చే నెల 2 నుంచి 6 వరకు ఒడిశా, సంబల్‌పూర్‌లో జరిగే జాతీయ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని చెప్పారు.

హోటల్ గదులు బుక్ చేస్తే బోనస్ ఇస్తామని రూ.18 లక్షల టోకరా

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఆన్‌లైన్‌లో హోటల్ గదులు బుక్ చేస్తే బోనస్ ఇస్తామని చెప్పి ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు రూ.18 లక్షలు టోకరా వేసిన ఘటన రాజమహేంద్రవరంలో జరిగింది. నగరంలోని దానవాయిపేటకు చెందిన వెంకటఫణి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో అతని ఇన్‌స్టాగ్రామ్‌కు ఓ ఆన్‌లైన్ లింకు సందేశం వచ్చింది. అతను దానిని క్లిక్ చేయగా హోటల్ గదులు బుక్ చేస్తే బోనస్‌గా డబ్బులు వస్తాయని ఓ వ్యక్తి ఛాటింగ్ ద్వారా వివరించాడు. అతడు చెప్పినట్లు ముందుగా రూ.10 వేలు పెట్టి హోటల్ గదులు బుక్ చేయగా వెంకటఫణి ఖాతాకు రూ.17 వేలు జమ అయ్యాయి. రెండోసారి మళ్లీ మరో రూ.10 వేలు పెట్టి బుక్ చేయగా ఈ సారి రూ.46 వేలు ఖాతాకు వచ్చింది. మూడోసారి రూ.లక్ష పెట్టి బుక్ చేయగా డబ్బు తిరిగి రాలేదు. డబ్బు అంతా ఒకేసారి వస్తుందని.. పలుసార్లు ప్రయత్నించామని ఛాటింగ్‌లో వ్యక్తి చెబుతూ రూ.18 లక్షల వరకు బుక్ చేయించాడు. తరువాత అవతలి వ్యక్తి నుంచి సమాధానం లేకపోవడంతో మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. దీనిపై ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

అటవీ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: అటవీశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తాంటూ అభ్యర్థులను మోసం చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. కోటికేశవరానికి చెందిన రాజ్‌కుమార్, ధవళేశ్వరానికి చెందిన ప్రసాద్ అటవీశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని, డబ్బు వసూలు చేసి కొందరిని మోసగించినట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. దీనిపై విచారణ చేసి చర్యలు చేపట్టాలని అటవీశాఖ రేంజ్ అధికారి ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చోరీలకు పాల్పడిన వ్యక్తి అరెస్టు

కొవ్వూరు పట్టణం: ఇంట్లో ఎవరూ లేని సమయంలో చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు కొవ్వూరు పట్టణ సీఐ పి.విశ్వం సోమవారం తెలిపారు. వివరాల ప్రకారం కొవ్వూరు క్రిస్టియన్‌పేట లూథరన్ చర్చి సమీపంలో నివాసం ఉంటున్న తుంపిరి రామారావు గత నెల 16వ తేదీ మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో బయటకు వెళ్లారు. సాయంత్రం తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులకొట్టి తలుపులు తెరిచి ఉన్నాయి. బీరువాలో ఉన్న సుమారు రూ.3 లక్షలు విలువైన బంగారం, వెండి ఆభరణాలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. డీఎస్పీ పర్యవేక్షణలో దర్యాప్తు చేసి చోరీకి పాల్పడిన కుందుర్తి శ్రీకాంత్‌ను సోమవారం ఉదయం 11 గంటలకు కొవ్వూరు గోష్పద క్షేత్రం వద్ద అరెస్టు చేశారు. నిందితుడు రాజమహేంద్రవరంలోని రాజేంద్రనగర్‌కు చెందిన వాడు కాగా కొంత కాలంగా కోరుకొండ మండలం బుచ్చంపేటలో ఉంటున్నాడు. అతని నుంచి రూ.2.50 లక్షలు విలువైన బంగారు నల్లపూసల తాడు, మూడు బంగారు ఉంగరాలు, నాలుగు జతల వెండి పట్టీలు, నాలుగు వెండి ఉంగరాలు, రెండు వెండి బ్రాస్‌లెట్లను స్వాధీనం చేసుకున్నారు. రాజమహేంద్రవరం త్రీటౌన్, కడియం స్టేషన్లలో ఉన్న కేసుల్లో అతని నుంచి రూ. 5,340 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన సీఐ, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

లాహిరి.. లాహిరి.. ఇంతేనా మరి?

– న్యూస్‌టుడే, మలికిపురం

దిండి రిసార్ట్స్‌కు వివిధ జిల్లాల నుంచి నిత్యం పెద్దఎత్తున పర్యాటకులు వస్తుంటారు. ఇక్కడ ప్రధాన ఆకర్షణగా నిలిచిన బోటింగ్ నిర్లక్ష్యానికి గురవుతోంది. ప్రస్తుతం ఉన్న బోట్లు శిథిలమై ఒక్కొక్కటిగా మూలకు చేరుతున్నాయి. గత ఇరవై ఏళ్లుగా సేవలందిస్తుండటంతో తుప్పుపట్టి ఇంజిన్ల సామర్థ్యం సన్నగిల్లుతోంది. ఎప్పుడు ఆగిపోతాయో తెలియని పరిస్థితిలో వాటితోనే నెట్టుకొస్తున్నారు.

రెండు దశాబ్దాల నుంచి.. ఏపీటీడీసీ(ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దిండి రిసార్ట్స్‌లో 2004లో అప్పటి పర్యాటక శాఖ మంత్రి గీతారెడ్డి ఆధ్వర్యంలో రెండు గృహ పడవలతో బోటింగ్ ప్రారంభమైంది. ఆ తర్వాత మరో రెండు ఫంటూన్ బోట్లు, ఒక స్పీడ్ బోటు, ఆధునిక సౌకర్యాలతో ఆత్రేయ బోటు, జెట్‌స్కీ(స్కూటీ మాదిరిగా), కానో బోట్లతో నదీ విహారం హాయిగా సాగేది. రెండు గృహపడవలు పదేళ్ల తర్వాత శిథిలమయ్యాయి. వీటి స్థానంలో 2014, 2015 సంవత్సరాల్లో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో గౌతమి, వైనతేయ గృహపడవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం గౌతమి గృహపడవ పాడై ఒడ్డుకే పరిమితమైంది. సుమారు రూ.10 లక్షలతో ఆధునికీకరిస్తే అందుబాటులోకి వస్తుంది. వైనతేయ గృహపడవను సైతం ఆధునికీకరించాల్సి ఉంది.

ఇంజిన్లు దెబ్బతిని.. ఇంజిన్ల సామర్థ్యం సన్నగిల్లి అంతంత మాత్రంగా నడుస్తున్న రెండు ఫంటూన్ బోట్లను మెరుగుపర్చాలి. జెట్‌స్కీ, కానో, స్పీడ్‌బోట్లు కూడా మూలకు చేరాయి. నది ఒడ్డు నుంచి గృహ పడవలపైకి వెళ్లడానికి ఉన్న రెండు ఫైబర్ జెట్టీలు పూర్తిగా పాడై పనికిరాకుండా ఉన్నాయి. వీటి మరమ్మతులకు సుమారు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు వ్యయమవుతుందని అంచనా. ఒక హౌస్ బోటు, జెట్‌స్కీ, స్పీడ్‌బోటు అందుబాటులో లేకపోవడంతో ఆదాయం సన్నగిల్లింది. పాడైన బోట్ల విషయంపై మరమ్మతులు చేయడానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు రిసార్ట్స్ మేనేజర్ కె.మురళీధర్ తెలిపారు.

దిండి రిసార్ట్స్‌లో మూలకు చేరిన గృహపడవ, స్పీడ్‌బోటు

వివరాలు ఇలా..

- నెలకు వస్తున్న ఆదాయం: రూ.3-6 లక్షలు
- సీజన్‌లో: రూ.8-10 లక్షలు
- పర్యాటకులు: 3-4 వేలు

ప్రస్తుతం నడుస్తున్నవి

- రెండు గదులు ఉండే హౌస్ బోట్ (8 మందికి అనుకూలం)
- రెండు ఫంటూన్ బోట్లు (20 మంది ప్రయాణానికి అవకాశం)
- ఒక ఆత్రేయ బోట్ (పది మంది ప్రయాణించొచ్చు)

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ప్రకారం బ్యాంక్ బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి ఇ-వేలం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే' మరియు "ఏది ఉంటే అక్కడ అది" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది మరియు వేలం నియమ నిబంధనలు దిగువన తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ శ్రీ గోకుల్ ఫైనాన్స్, డి.నెం.14-193/1, 1వ అంతస్తు, శ్రీ కృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533103. మెస్సర్స్ శ్రీ గోకుల్ ఫైనాన్స్, మేనేజింగ్ పార్ట్నర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: శ్రీ కాశీ విశ్వేశ్వరరావు, డి.నెం.14-193/1, 1వ అంతస్తు, శ్రీ కృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533103, మెస్సర్స్ శ్రీ గోకుల్ ఫైనాన్స్, పార్ట్నర్: కుమారి పోతురాజు రాధిక, తండ్రి: శ్రీ పోతురాజు శ్రీనివాసరావు, డి.నెం.14-193/1, 1వ అంతస్తు, శ్రీకృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా - 533101.

హామీదారులు: 1) శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: శ్రీ కాశీవిశ్వేశ్వరరావు, డి.నెం.17-2-4/1, జమీందారుమెట్ట, రాజమహేంద్రవరం, తూగో జిల్లా.
2) పోతురాజు రాధిక, తండ్రి: పోతురాజు శ్రీనివాసరావు, ఇంటి నెం.17-15-1, లక్ష్మీవారపుపేట, శ్రీ గోకుల్ టీవీఎస్ షోరూమ్, 2వ డివిజన్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా-534005.
3) మెస్సర్స్ శ్రీ గోకుల్ ఫైనాన్స్ మేనేజింగ్ పార్ట్నర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: కాశీవిశ్వేశ్వరరావు, డి.నెం.14-193/1, 1వ అంతస్తు, శ్రీ కృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533103. మొబైల్: 96528 69999.

అకౌంట్ నెంబర్: EB-MSME-DROPLINE OD ABL A/c.No.36272231011

చెల్లించవలసిన బకాయి మొత్తం: తేది. 30-06-2024 నాటికి EB-MSME-DROPLINE OD ABL A/c.No.36272231011 కు రూ. 66,04,666/- (అక్షరాలా అరవై ఆరు లక్షల నాలుగు వేల ఆరువందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) మరియు + తేది: 01-07-2024 నుండి ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలైనవి డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీత ఏమైనా మొత్తం చెల్లించినచో తగ్గించబడును.

బ్యాంక్ వారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

ప్రాపర్టీ-1: రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.6528/2014, తేది.06-08-2014 ప్రకారం మెస్సర్స్ గోకుల్ ఫైనాన్స్, మేనేజింగ్ పార్ట్నర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి, కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూలు: ఎ-షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్, తాడేపల్లిగూడెం సబ్-రిజిస్ట్రార్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ ఎలక్షన్ వార్డు నెం.7, డి.నెం.4-32-6, తాడేపల్లిగూడెం ఆర్.ఎస్. నెం.378/8, 9, ప్రస్తుత ఆర్.ఎస్. నెం.379/2, 3, 4 లోని భూమిని లే-అవుట్‌గా మార్పుచేసిన మరియు అమోదిత టౌన్ ప్లానింగ్ నెం.706/78, అమోదిత లే-అవుట్ ప్లాట్ నెం.30 మరియు 33 లోని విస్తీర్ణం 1020-83 చ॥గజాలు లేదా 853-51 చ॥మీటర్లులోని ఇందులో హద్దుల మధ్య ప్రస్తుతం కొత్తగా నిర్మించబడిన అపార్ట్‌మెంట్ వైగల టవర్స్ అను పేరుతో ఉన్న అమోదిత తాడేపల్లిగూడెం. మున్సిపాలిటీ నెం.206/2007/జి1, బి.ఏ.నెం.180/2007 R తో సెల్లర్ స్టిల్ట్ + గ్రౌండ్ ఫ్లోర్ + 4 అంతస్తుల అపార్ట్‌మెంట్, మొత్తం విస్తీర్ణం 1020-83 చ॥గజాలు
హద్దులు: తూర్పు: 80 అడుగుల మున్సిపల్ రోడ్డు (టి.టి.డి. కళ్యాణ మండపం రోడ్డు), 70'-0", దక్షిణం: 40 అడుగుల మున్సిపల్ రోడ్డు, 131'-0", పడమర: 40 అడుగుల మున్సిపల్ రోడ్డు, 70'-0", ఉత్తరం: కైగల నాగమణి, ఎ.శేషమోహన్ గార్లకు చెందిన స్థలం, 131'-0". పై హద్దుల యందు విస్తీర్ణం 1020-83 చ॥గజాలు లేదా 853-51 చ॥మీటర్లులోని అవిభాజ్యమైన, నిర్దిష్టపరచని 1/47వ వంతు ఉమ్మడి వాటా 25 చ॥గజాలు అనగా 20-9 చ॥మీటర్లు ఉమ్మడి వాటా మరియు పై హద్దుల యందు ఈజిమెంటరీ హక్కులు మొదలైనవి తో కలదు.

(A) రిజర్వు ధర: రూ.14,40,000/- (B) ధరావతు రూ.1,44,000/- (C) బిడ్ పెంపుదల రూ.10,000/-

ప్రాపర్టీ-2: రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.800/2010, తేది.27-03-2010 ప్రకారం శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి, కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూలు: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చర్ల మండలం, పొందూరు ఎస్.ఆర్.ఓ., తోటపాలెం గ్రామ పంచాయతీ, తోటపాలెం గ్రామం, ఆర్.ఎస్. నెం.66, 67 మొత్తం 68 లోని విస్తీర్ణం 1613.28 చ॥గజాలులోని ఖాళీ స్థలము 8 ప్లాట్లుగా విభజించబడి అనగా 234, 235, 236, 237, 238, 239, 240, 241 అన్ని ఈజిమెంటరీ హక్కులు, నీటి వనరులు మొదలైనవి.
ప్లాట్ నెం.234: 201.66 చ॥గజాలు లేదా 169.394 చ॥మీ॥లు, తూర్పు: ప్లాట్ నెం.233, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.235, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.225, 55 అ॥లు.
ప్లాట్ నెం.235 : 201.66 చ॥గజాలు లేదా 169.394 చ॥మీ॥లు, తూర్పు: ప్లాట్ నెం.234, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.236, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.224, 55 అ॥లు.
ప్లాట్ నెం.236 : 201.66 చ॥గజాలు లేదా 169.39 చ॥మీ॥లు, తూర్పు: ప్లాట్ నెం.235, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.237, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.223, 55 అ॥లు.
ప్లాట్ నెం.237 : 201.66 చ॥గజాలు లేదా 169.39 చ॥మీ॥లు, తూర్పు: ప్లాట్ నెం.236, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.238, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.222, 55 అ॥లు.
ప్లాట్ నెం.238 : 201.66 చ॥గజాలు లేదా 169.39 చ॥మీ॥లు, తూర్పు: ప్లాట్ నెం.237, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.239, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.221, 55 అ॥లు.
ప్లాట్ నెం.239 : 201.66 చ॥గజాలు లేదా 169.39 చ॥మీ॥లు, తూర్పు: ప్లాట్ నెం.238, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.240, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.220, 55 అ॥లు.
ప్లాట్ నెం.240 : 201.66 చ॥గజాలు లేదా 169.39 చ॥మీ॥లు, తూర్పు: ప్లాట్ నెం.239, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.241, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.219, 55 అ॥లు.
ప్లాట్ నెం.241 : 201.66 చ॥గజాలు లేదా 169.39 చ॥మీ॥లు, తూర్పు: ప్లాట్ నెం.240, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: 33 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.218, 55 అ॥లు.
మొత్తం 8 ప్లాట్లు యొక్క విస్తీర్ణం 1613.28 చ॥గజాలు.

(A) రిజర్వు ధర: రూ.72,00,000/- (B) ధరావతు రూ.7,20,000/- (C) బిడ్ పెంపుదల రూ.10,000/-

ప్రాపర్టీ-3: రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.3218/2015, తేది:16-05-2015 ప్రకారం శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రీ, రంగంపేట మండలం, రాజపూడి గ్రామ పంచాయతీ, దక్షిణ తిరుపతి, రాజపూడి గ్రామములోని ఆర్.ఎస్.నెం.155/1 లోని మొత్తం విస్తీర్ణం ఎ.4.89 సెంట్లు లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.93 సెంట్లులోని ఆర్.ఎస్.నెం.155/1 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.60 సెంట్లు, ఆర్.ఎస్.నెం.155/2లోని మొత్తం విస్తీర్ణం ఎ.1.34 సెంట్లు, ఆర్.ఎస్.నెం.155/3 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.57 సెంట్లు, ఆర్.ఎస్.నెం.155/4లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.79 సెంట్లు, ఆర్.ఎస్.నెం.155/6లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.86 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.155/7 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.73 సెంట్లు భూమిని ఎల్.పి.నెం.122/2014/ ఆర్, రాజమండ్రి సి.నెం.1496/2014/ R1 ద్వారా రీజనల్ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ద్వారా ఆమోదించిన గ్రాన్ట్-4 లే-అవుట్‌గా చేయబడిన స్థలములను హద్దులు.
ఐటమ్ నెం.1: ప్లాట్ నెం.9 నందు మొత్తం విస్తీర్ణం 277.77 చ॥గజాలు లేదా 232.24 చ॥మీటర్లలోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: లేఅవుట్ ప్లాట్ నెం.20 లోని స్థలం, 50'-0", ఉత్తరం: 33 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0", పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-6", దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.10 లోని స్థలం 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 277.77 చ॥గజాలులోని స్థలం.
ఐటమ్ నెం.2: ప్లాట్ నెం.10 నందు పూర్తి విస్తీర్ణం 222.22 చ॥గజాలు లేదా 185.79 చ॥మీ॥ ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: లేఅవుట్ ప్లాట్ నందు ప్లాట్ నెం.19 లోని స్థలం, 40'-0", ఉత్తరం: లే-అవుట్ నందు ప్లాట్ నెం.9లోని స్థలం 50'-0", పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-6", దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.11లోని స్థలం 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 222.22 చ॥గజాలులోని స్థలం.
ఐటమ్ నెం.3: ప్లాట్ నెం.11 నందు మొత్తం విస్తీర్ణం 216.66 చ॥గజాలు లేదా 181.14 చ॥మీటర్లలోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: లేఅవుట్ ప్లాట్ నెం.18 లోని స్థలం, 39'-0", ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.10 లోని స్థలం 50'-0", పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-6", దక్షిణం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 216.66 చ॥గజాలులోని స్థలం.
ఐటమ్ నెం.4: ప్లాట్ నెం.12 నందు మొత్తం విస్తీర్ణం 190 చ॥గజాలు లేదా 158.85 చ॥మీటర్లలోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 47'-0", ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 39'-0", పడమర: ఇతరుల యొక్క లే-అవుట్ స్థలం 43'-0", దక్షిణం: ఇతరుల యొక్క లే-అవుట్ స్థలం, 37'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 190 చ॥గజాలులోని స్థలం.
ఐటమ్ నెం.5: ప్లాట్ నెం.13 నందు మొత్తం విస్తీర్ణం 385 చ॥గజాలు లేదా 321.89 చ॥మీటర్లలోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.14 లోని స్థలం, 59'-6", ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 61'-6", పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 50'-0", దక్షిణం: ఇతరుల యొక్క లే-అవుట్ స్థలం, 64'-6". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 385 చ॥గజాలులోని స్థలం.
ఐటమ్ నెం.6: ప్లాట్ నెం.14 నందు మొత్తం విస్తీర్ణం 234.5 చ॥గజాలు లేదా 196.06 చ॥మీటర్లలోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.15 లోని స్థలం, 66'-6", ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 33'-6", పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.13లోని స్థలం 59'-0", దక్షిణం: ఇతరుల యొక్క లే-అవుట్ స్థలం 34'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 234.5 చ॥గజాలులోని స్థలం.
ఐటమ్ నెం.7: ప్లాట్ నెం.15 నందు మొత్తం విస్తీర్ణం 256.66 చ॥గజాలు లేదా 214.59 చ॥మీటర్లలోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.16, 17లోని స్థలం, 73'-6", ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 33'-6", పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.14 లోని స్థలం 66'-6", దక్షిణం: ఇతరుల యొక్క లే-అవుట్ స్థలం 33'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 256.66 చ॥గజాలులోని స్థలం.
ఐటమ్ నెం.8: ప్లాట్ నెం.16 నందు మొత్తం విస్తీర్ణం 207.6 చ॥గజాలు లేదా 173.57 చ॥మీటర్లలోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: 33'వెడల్పు లే-అవుట్ రోడ్డు 42'-0", ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 47'-6", పడమర: లే-అవుట్ ప్లాట్ నెం. 15 లోని స్థలం 42'-0", దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.17 లోని స్థలం 42'-0", ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 207.6 చ॥గజాలులోని స్థలం.
ఐటమ్ నెం.9: ప్లాట్ నెం.17 నందు మొత్తం విస్తీర్ణం 156.66 చ॥గజాలు లేదా 130.98 చ॥మీటర్లలోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: 33'వెడల్పు లే-అవుట్ రోడ్డు 39'-0", ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.16 లోని స్థలం 42'-0", పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.15 లోని స్థలం 31'-6", దక్షిణం: ఇతరులు యొక్క కొంతవరకు మరియు లే-అవుట్ లోని చెప్పబడిన ఖాళీ స్థలం కొంతవరకు 42'-0", ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 156.66 చ॥గజాలులోని స్థలం.
ఐటమ్ నెం.10: ప్లాట్ నెం.18 నందు మొత్తం విస్తీర్ణం 216.66 చ॥గజాలు లేదా 181.14 చ॥మీటర్లలోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 39'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.19 లోని స్థలం 50'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.11 లోని స్థలం 39'-6"; దక్షిణం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 216.6 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.11: ప్లాట్ నెం.19 నందు మొత్తం విస్తీర్ణం 222.22 చ॥గ॥లు లేదా 185.79 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.20 లోని స్థలం 50'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.10 లోని స్థలం 40'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.18 లోని స్థలం 50'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 222.22 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.12: ప్లాట్ నెం.20 నందు మొత్తం విస్తీర్ణం 277.77 చ॥గ॥లు లేదా 234.24 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.9 లోని స్థలం 50'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.19 లోని స్థలం 50'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 277.77 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.13: ప్లాట్ నెం.39 నందు మొత్తం విస్తీర్ణం 222.22 చ॥గ॥లు లేదా 185.79 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.44 లోని స్థలం 50'-0"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.40 లోని స్థలం 40'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 222.22 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.14: ప్లాట్ నెం.40 నందు మొత్తం విస్తీర్ణం 177.77 చ॥గ॥లు లేదా 148.63 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.43 లోని స్థలం 40'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.43 లోని స్థలం 40'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.41 లోని స్థలం 40'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 177.77 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.15: ప్లాట్ నెం.41 నందు మొత్తం విస్తీర్ణం 177.77 చ॥గ॥లు లేదా 148.63 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.42 లోని స్థలం 40'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.40 లోని స్థలం 40'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; దక్షిణం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 177.77 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.16: ప్లాట్ నెం.42 నందు మొత్తం విస్తీర్ణం 206.66 చ॥గ॥లు లేదా 172.78 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.56 లోని స్థలం 49'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.41 లోని స్థలం 40'-0"; దక్షిణం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 44'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 206.66 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.17: ప్లాట్ నెం.54 నందు పడమర వైపున మొత్తం విస్తీర్ణం 286.11 చ॥గ॥లు లేదా 239.21 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.55 లోని స్థలం 55'-0"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 48'-0", దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.56 లోని స్థలం 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 286.11 చ॥గ॥లలోని స్థలం.
ఐటమ్ నెం.18: ప్లాట్ నెం.56 నందు పడమర వైపున మొత్తం విస్తీర్ణం 183.33 చ॥గ॥లు లేదా 153.26 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: ఇతరులకు ఇంతకుముందు అమ్మిన ప్లాట్‌లోని స్థలం 33'-0", ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.54 లోని స్థలం 50'-0", పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 33'-0", దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.57 లోని స్థలం 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 183.33 చ॥గ॥లలోని స్థలం.
ఐటమ్ నెం.19: ప్లాట్ నెం.57 నందు పడమర వైపున మొత్తం విస్తీర్ణం 183.33 చ॥గ॥లు లేదా 153.26 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ఇతరులకు ఇంతకుముందు అమ్మిన ప్లాట్‌లోని స్థలం 33'-0", ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.54 లోని స్థలం 50'-0", పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 33'-0", దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.57 లోని స్థలం 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 183.33 చ॥గ॥లలోని స్థలం.
ఐటమ్ నెం.20: ప్లాట్ నెం.58 నందు మొత్తం విస్తీర్ణం 627.77 చ॥గ॥లు లేదా 524.87 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: లే-అవుట్ రోడ్డు 54'-0", ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.57 లోని స్థలం 100'-0", పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 59'-0", దక్షిణం: ఇతరుల యొక్క భూమి 100'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 627.77 చ॥గ॥లలోని స్థలం. పై 20 ఐటమ్‌ల నందు మొత్తం విస్తీర్ణం 4928.68 చ॥గ॥లు అన్ని ఈజిమెంటరీ హక్కులతో కలదు.

(A) రిజర్వు ధర: రూ.1,20,60,000/- (B) ధరావతు రూ.12,06,000/- (C) బిడ్ పెంపుదల రూ.25,000/-

ప్రాపర్టీ-4: రిజిస్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.1174/2010 తేదీ.21-04-2010 శ్రీ నారా వెంకట సత్యనారాయణ తండ్రి: కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూల్: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చర్ల మండలం, పొందూరు యస్ఆర్ఓ, తోటపాలెం గ్రామ పంచాయతీ, తోటపాలెం గ్రామం, లోని ఆర్.యస్.నెం.67-4లోని 2419-92 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము 12 ప్లాట్లుగా విభజింపబడి అనగా 282, 283, 284, 285, 286, 287, 293, 294, 295, 296, 337, 338లుగా గల యావదాస్తి అన్ని యీజిమెంటరీ హక్కులు, నీటి వనరులు మొదలగు వాటితో సహా గల ఆస్తినకు హద్దులు:
ప్లాట్ నెం-282: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.283, 33 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.296, 55 అడుగులు, పడమర: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 33 అడుగులు, ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-283: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.284, 33 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.295, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.282, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-284: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.285, 33 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.294, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.283, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-285: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.286, 33 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.293, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.284, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-286: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.287, 33 అడుగులు, దక్షిణం: వెండర్‌కు చెందిన స్థలము, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.285, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-287: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: వెండర్ సొసైటీకి చెందిన స్థలము, 33 అడుగులు, దక్షిణం: సైట్ వెండర్ సొసైటీకి చెందినది, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.286, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-293: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: వెండర్ సొసైటీకి చెందిన స్థలము, 33 అడుగులు, దక్షిణం: 30 అ.లు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.294, 33 అడుగులు. ఉత్తరం: ప్లాట్ నెం. 285, 55 అడుగులు.
ప్లాట్ నెం-294: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.293, 33 అడుగులు, దక్షిణం: 30 అ.లు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.295, 33 అడుగులు. ఉత్తరం: ప్లాట్ నెం. 284, 55 అడుగులు.
ప్లాట్ నెం-295: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.294, 33 అడుగులు, దక్షిణం: 30 అ.లు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.296, 33 అడుగులు. ఉత్తరం: ప్లాట్ నెం. 283, 55 అడుగులు.
ప్లాట్ నెం-296: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.295, 33 అడుగులు, దక్షిణం: 30 అ.లు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు, పడమర: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 33 అడుగులు, ఉత్తరం: ప్లాట్ నెం. 282, 55 అడుగులు.
ప్లాట్ నెం-337: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.338, 33 అడుగులు, దక్షిణం: వెండర్ సొసైటీకి చెందిన స్థలము, 55 అడుగులు, పడమర: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 33 అడుగులు, ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-338: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: వెండర్ సొసైటీకి చెందిన స్థలము, 33 అడుగులు, దక్షిణం: సైట్ వెండర్ సొసైటీకి చెందినది, 55 అడుగులు, పడమర: 337, 33 అడుగులు, ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ఈ విధంగా మొత్తం 12 ప్లాట్లు మొత్తం 2419-92 చ.గ.లు.

(A) రిజర్వు ధర: రూ.1,07,10,000/- (B) ధరావతు రూ.10,71,000/- (C) బిడ్ పెంపుదల రూ.25,000/-

ప్రాపర్టీ-5: రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.9064/1993, తేదీ.30-10-1993, వారసత్వంగా రిజిస్టర్డ్ విల్ నెం. 199/బికె-3/2010 ప్రకారం శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి, కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబ్ డివిజన్, దివాన్‌చెరువు గ్రామ పంచాయతీ, పాలచర్ల గ్రామం, జిరాయితీ మెట్ట భూమి లోని ఆర్.ఎస్. నెం.312 తోపాటు ఆర్.ఎస్. నెం.339 లోని భూమిని పి.ఆర్. నెం.21, తేదీ.31-03-1988 క్రింద దివాన్‌చెరువు గ్రామ పంచాయతీచే లే-అవుట్‌గా మార్చబడినది, ప్లాట్ నెం.94 లోని ప్లాట్లు మొత్తం భాగంలోని పడమర వైపున ప్లాట్ నెం.93 ఒక ఐటమ్. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.93 లోని మిగిలిన స్థలం 60'-0", దక్షిణం: 33 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 45'-0", పడమర: ప్లాట్ నెం.95 లోని స్థలం 60'-0", ఉత్తరం: ప్లాట్ నెం.92 లోని స్థలం 45'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 300 చ॥గ॥లు లేదా 250.840 చ॥మీ॥లులోని స్థలం అన్ని ఈజిమెంటరీ హక్కులు మొ॥వితో కలదు.

(A) రిజర్వు ధర: రూ.28,80,000/- (B) ధరావతు రూ.2,88,000/- (C) బిడ్ పెంపుదల రూ.10,000/-

ఇ-వేలం తేది: ది. 03-12-2025

సమయం: ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥)

ఆస్తి తనిఖీ తేదీ: ది. 02-12-2025 లోపు ఏదైనా బ్యాంకు పనిదినములలో కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీలలో
★ ఇ.ఎమ్.డి. ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు తేది: 18-11-2025 ఉ॥ 10 గం॥ల నుండి
★ ఇఎమ్‌డి ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు ఆఖరు తేది: ది.03-12-2025 సా॥ 4 గంటలలోపు.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క వెబ్ సైట్: **www.sbi.co.in/ Web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎం.డి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s PSB Alliance & M/s Baanknet** ఇ-వేలం పోర్టర్: **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com** & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91-8291220220, Mail ID: support.baanknet@psballiance.com** ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేట్యుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
3) ఆసక్తి గల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు **అధీకృత అధికారి, భారతీయ స్టేట్‌బ్యాంక్, SME బ్రాంచ్, రాజమహేంద్రవరం తూర్పు గోదావరి జిల్లా, ఛీఫ్ మేనేజర్: 93782 87965**, ఇ-మెయిల్ ఐడి: sbi.16314@sbi.co.in మరియు బ్యాంక్ వారి అప్రూవ్డ్ రీసొల్యూషన్ ఏజెంట్స్ మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, శ్రీ వెంకటపతిరాజు, సెల్: **9393944595** వారిని కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.
4) ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1ఎ ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/ కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDSను తగ్గించుకొని సదరు మొత్తములను అమ్మకందారైన బ్యాంకు పేరు మరియు పాన్ నెంబరు విధిగా నమోదుచేసి ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను. మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

సెక్యూరిటీ ఇంటరెస్ట్: (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు: ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది: 17-11-2025
ప్రదేశం: **రాజమహేంద్రవరం.**

సం/- **అధీకృత అధికారి**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

రాజమహేంద్రవరం

'పది' పరీక్ష కేంద్రాల పరిశీలన

పాఠశాలను సందర్శించిన పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ అమలకుమారి

శ్యామలా సెంటర్: పదో తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను అసిస్టెంట్ కమిషనర్ ఫర్ ఎగ్జామినేషన్ అమలకుమారి సోమవారం పరిశీలించారు. స్థానిక కంబాలపేట రామారావు ఉన్నత పాఠశాలలో కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. మదురునగర్, తాడితోట సరుసుగా, తదితర పాఠశాలల్లో రికార్డులు తనిఖీ చేశారు. డీఈ దివేదీకుమార్, హెచ్ఎం పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్: అత్యవసర మరమ్మతులకు మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు శాటిలైట్‌సిటీ పరిధిలోని ఇందిరమ్మ రాజీవ్ గృహాలు, ఏపీఎస్ఈబీ ఇళ్లు, సాయిబాబాపురం, బుచ్చియ్యనగర్, దైరేకాలని, పిట్టవాని చెరువు, సింగపూర్ సిటీ, అమరావతి గార్డెన్స్, మల్లిన నగర్, అగ్రికల్చర్‌రోడ్డు, కౌసల్యపురం, పాములగూడి ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందన్నారు.

రైల్వే సిబ్బంది సమస్యలు పరిష్కరించండి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రైల్వే రన్నింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్(ఎస్‌సీఆర్ఎంయూ) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రధాన రైల్వేస్టేషన్‌లోని రెండో ప్లాట్‌ఫామ్‌పై నిరసన ప్రదర్శన నిర్వహించారు. రైల్వేలో ఖాళీగా ఉన్న రన్నింగ్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని, రన్నింగ్ సిబ్బందికి 46 గంటల వారాంతపు విశ్రాంతి(రెస్ట్) ఇవ్వాలని తదితర డిమాండ్లు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌సీఆర్ఎంయూ ఓపెన్‌లైన్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఏపీ స్టేట్ హెడ్ మజ్దూర్ సభ కార్యదర్శి కె.విజయకుమార్, లోకో రన్నింగ్ బ్రాంచి ఛైర్మన్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు, ఉద్యోగులు

ఇళ్ల స్థలాలు కేటాయించండి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో పని చేస్తున్న కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు మధు కోరారు. సోమవారం మున్సిపల్ కార్మికులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది పైగా కార్మికులు అద్దె ఇళ్లలో నివసిస్తున్నారని, ఇళ్ల స్థలాలు మంజూరు కోరుతూ అధికారులకు దరఖాస్తులు ఇచ్చినా వాటిపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రెడ్డిరమణ, ఉపాధ్యక్షులు దుర్గమ్మ, వెంకటేశ్వరరావు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న మధు

న్యాయవాదుల ఆందోళన

టి.నగర్, న్యూస్‌టుడే: న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాదుల పోరాట కమిటీ నేత రాజు మాట్లాడుతూ అపరిష్కృత సమస్యలను తక్షణం ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకు రావాలన్నారు.

మొర ఆలకించండి... పరిష్కారం చూపండి

కలెక్టరేట్ సమావేశ మందిరం వద్ద అర్జీదారులు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: వివిధ సమస్యలతో నగరానికి చెందిన ప్రజలు కలెక్టరేట్‌కు వచ్చారు. సోమవారం ఇక్కడి సమావేశమందిరంలో జరిగిన పీజీఆర్ఎస్‌లో అధికారులకు తమ మొర విన్నవించారు. సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలు అందించారు. వీరిలో బియ్యం కార్డులు, ఇళ్లస్థలాలు, పింఛన్లు, మౌలిక సౌకర్యాల సమస్యలకు సంబంధించిన అర్జీలు ఇచ్చినవారు ఎక్కువ మంది ఉన్నారు. ● స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వద్ద సాంఘిక సంక్షేమ కళాశాల వసతిగృహంలో పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని, మెనూ సక్రమంగా అమలు జరగడం లేదని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. విద్యార్థులను రెండు వర్గాలుగా విభజించి గొడవలు సృష్టిస్తున్నారని, రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలని కోరుతూ వినతిపత్రం అందించారు.

ఇప్పటికే మూడుసార్లు దరఖాస్తు

నాకు వివాహమై ఏడేళ్లు అవుతుంది. ఒక బాబు ఉన్నాడు. బియ్యంకార్డులో మా ఇద్దరి పేర్లు చేర్చాలని కోరుతూ ఏడాదిన్నర నుంచి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నా ఫలితం లేదు. ఇప్పటికే మూడు సార్లు సచివాలయంలో దరఖాస్తు చేయగా తిరస్కరించారు. కారణం ఏమిటో కూడా చెప్పడంలేదు. అత్తింటి బియ్యం కార్డులో నా భర్త పేరు ఉన్నప్పటికీ నాపేరు, మా బాబు పేరు చేర్చకపోవడంతో రేషన్ లబ్ధి పొందలేకపోతున్నాం.
– సుజాతకుమారి, క్వారీ ఏరియా

సొంతిల్లు లేక ఇబ్బందులు

గత వైకాపా ప్రభుత్వంలో ఇంటి స్థలం పట్టా ఇచ్చారే తప్ప స్థలం మాత్రం చూపలేదు. కావవరం వద్ద స్థలం కేటాయించినట్టు ఆ పట్టాలో ఉన్నప్పటికీ ఎక్కడుందో చూపలేదు. నా భర్త ఆటోడ్రైవర్. ఇద్దరు ఆడపిల్లలతో 15 ఏళ్లుగా అద్దె ఇళ్లలో ఉంటూ ఇబ్బందులు పడుతున్నాం. స్థలం చూపిస్తే ఇల్లు కట్టుకుంటామనుకున్నాం. దీనిపై ఇది వరకు అర్జీలు ఇచ్చినా ఫలితం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి ఇంటి స్థలం కేటాయించి ఆదుకోవాలని కోరుతున్నా.
– ఎస్.దుర్గాదేవి, సింహాచలనగర్

ఇంట్లో ఒకరికే రేషన్

మా ఇంట్లో ఆరుగురు పిల్లలతో కలిపి మొత్తం ఎనిమిది మంది ఉంటున్నాం. కానీ ఒకరికే రేషన్ సరుకులు ఇస్తున్నారు. ఆరు నెలల కిందట బియ్యం కార్డు కోసం దరఖాస్తు చేసుకోగా ఎట్టకేలకు మంజూరైన స్మార్ట్ బియ్యంకార్డు నా భర్త రాజు పేరుతో జారీ చేశారు. కానీ దీనిలో నాది, పిల్లల పేర్లు లేవు. వార్డు సచివాలయంలో అడిగితే సాంకేతిక లోపం వల్ల అలా వచ్చిందని చెబుతున్నారే తప్ప దానిని సరిచేయడం లేదు. దీంతో ఎనిమిది మంది కుటుంబ సభ్యుల్లో ఒకరికే సరుకులు ఇస్తుండటం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. నా భర్త కూలి పనులు చేస్తుంటారు. అధికారులు స్పందించి కుటుంబంలో అందరికీ రేషన్ సరుకులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి.
– స్వరూప, సింహాచలనగర్

వైభవంగా కార్తిక సోమవారం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరంలోని పలు శివాలయాల్లో కార్తిక సోమవారం సందర్భంగా స్వామివారికి విశేష పూజలు జరిగాయి. గోదావరి గట్టున ఉన్న శ్రీఉమా మార్కండేయస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే స్వామివారికి అభిషేకాలు మొదలయ్యాయి. శ్రీఉమా కోటిలింగేశ్వరస్వామి, టీనగర్ విశ్వేశ్వరస్వామి, జాంపేట ఉమారామలింగేశ్వరస్వామి, సారంగధరేశ్వరుని ఆలయాల్లో స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

వీరేశ్వరస్వామికి రుద్రాక్షలతో అర్చన

గౌతమీ శ్రీమహాలక్ష్మి వీధిలో శ్రీచక్రవాహిని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామికి కార్తిక మాసం సందర్భంగా 1,08,999 పంచముఖి రుద్రాక్షలతో విశేష అర్చన నిర్వహించారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి భక్తులతో స్వయంగా స్వామివారికి రుద్రాక్షలతో అభిషేకం చేయించారు. మంగళవారం సాయంత్రం రుద్రాక్షలతో అర్చన కార్యక్రమం ముగుస్తుందని పీఠాధిపతి వెంకన్నబాబు స్వామిజీ తెలిపారు. ఈ నెల 20న ఉదయం 6గంటలకు 1,08,999 పంచముఖి రుద్రాక్షలను మహాకుంభ పవిత్ర జలాలతో అభిషేకం జరుగుతుందని చెప్పారు.

మార్కండేయస్వామికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

లింక్ డాక్యుమెంట్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్, కాతేరు [illegible] Sale deed No.4526/1992 (SRO, రాజమండ్రి) [illegible] R.S.No.483/1 [illegible] LP.No.24/087, DTCP Layout, plot no 14 [illegible] No.5180/1988 [illegible] 08-11-2025న [illegible] No.5180/1988 [illegible]
రాజమండ్రి, 17-11-2025 బి.రమేష్, [illegible] రాజమండ్రి-533 101 ఫోన్: 98490 96082, 90101 08686

ప్రధానోపాధ్యాయుల సంఘ డైమండ్ జూబ్లీ వేడుకలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ఏపీ ప్రధానోపాధ్యాయుల సంఘం డైమండ్ జూబ్లీ వేడుకలు డిసెంబరులో మంగళగిరి వేదికగా నిర్వహించనున్నట్లు సంఘ రాష్ట్ర సహాధ్యక్షులు సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాకు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నేడు మహారుద్ర హోమం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీవివేకానంద సనాతన ధర్మప్రచార సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెలా నిర్వహిస్తున్న మాస శివరాత్రి లక్ష బిల్వార్చన, కుంకుమార్చన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18న మహారుద్ర హోమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గోదావరిగట్టున లాంచీల రేవు ఎదురుగా ఉన్న శ్రీఅన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వర స్వామి కాకివారి భవనంలో మంగళవారం ఉదయం 9గంటల నుంచి తొయ్యేటి సీతారామశర్మ నిర్వహణలో పూజలు జరుగుతాయని భవనం వంశపారంపర్య ధర్మకర్తలు చెప్పారు.

20న వీరభద్రస్వామికి అన్నాభిషేకం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: కార్తిక మాసం ఆఖరిరోజు అమావాస్య పురస్కరించుకుని ఈ నెల 20న పుష్కరఘాట్‌లో వీరభద్రస్వామికి అన్నంతో అభిషేకం నిర్వహిస్తామని ఆలయ అర్చకులు మేడా బ్రహ్మాజీ తెలిపారు. అభిషేకం చేసిన అన్నంతో భక్తులకు అన్నదానం జరుగుతుందని, ఆసక్తి కలిగిన భక్తులు అన్నదానంలో పాలుపంచుకోవచ్చన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు : జేవీవీ

బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రభుత్వం విరమించుకోవాలని, ప్రజారోగ్య వ్యవస్థను ప్రభుత్వమే నిర్వహించాలని జన విజ్ఞాన వేదిక (జేవీవీ) సంఘ సభ్యులు అన్నారు. జేవీవీ ప్రచురించిన ప్రైవేటీకరణ వద్దు అనే బుక్‌లెట్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి రవిబాబు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యాన్ని, వైద్య విద్యను దూరంచేసే ప్రైవేటీకరణ విధానాన్ని విరమించుకోవాలన్నారు. అధ్యక్షుడు భీమయ్య మాట్లాడుతూ కార్పొరేట్ల దయాదాక్షిణ్యాలపై ప్రజల ఆరోగ్యం ఉండడం సరికాదన్నారు. డాక్టర్ సీహెచ్ ప్రదీప్, కోశాధికారి తాతారావు, కార్యదర్శులు ప్రసాదరావు, జేవీవీ సత్యనారాయణ, నిశ్చల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

6వ వర్ధంతి
మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, మా కుటుంబ అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన
కీ.శే. దుద్దుపూడి అప్పలాచారి గారు
మమ్ములను విడిచి 6 సంవత్సరాలు కావస్తున్నా మీ జ్ఞాపకాలు మా మదిలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి. మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ.శే. దుద్దుపూడి అప్పలాచారి గారు
దుద్దుపూడి & కో. అధినేత, రాజమండ్రి
జననం: 14-07-1955 మరణం: 18-11-2019
దుద్దుపూడి & కో.
డైమండ్స్, బంగారం, వెండి నగల వ్యాపారం
మేడపైన, మెయిన్‌రోడ్, రాజమహేంద్రవరం
2473923, 6660484, 98661 88923

పీజీఆర్ఎస్‌కు 16 వినతులు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా సమస్యలకు సంబంధించి బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 16 అర్జీలను అందజేశారు. డిప్యూటీ కమిషనర్ రమణ, సెక్రటరీ శైలజవల్లి, ఎస్ఈ ఇన్‌ఛార్జి రీటా, ఎంహెచ్‌వో వినూత్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకొంటున్న అదనపు కమిషనర్ రామలింగేశ్వర్

వరకట్నం వేధింపులపై కేసు

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు పట్టణ పరిధి అచ్చాయమ్మకాలనీకి చెందిన వీరవల్లి కామాక్షిని రాజమహేంద్రవరానికి చెందిన దుర్గాప్రసాద్‌కు ఇచ్చి 2013 మార్చిలో వివాహం చేశారు. కొన్నాళ్లు బాగానే ఉన్నా ఈ మధ్య అధిక కట్నం తేవాలంటూ భర్త వేధిస్తున్నాడు. అత్త, మామ అతనికి సహకరిస్తున్నారు. దీనిపై కామాక్షి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శబరిమలకు అయిదు ఆర్టీసీ బస్సులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో నుంచి శబరిమల యాత్రకు అయిదు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు సోమవారం బయలుదేరాయి. వీటిని డిపో మేనేజర్ మాధవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ నుంచి బయలుదేరిన వాటిలో మూడు బస్సులు జంబూపట్నం, ఒక బస్సు పిడింగొయ్యి, మరొకటి వంగలపూడికి వెళ్లి అక్కడ అయ్యప్ప మాలధారులను ఎక్కించుకుని యాత్ర సాగిస్తాయన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: వృద్ధులకు అన్యాయం జరిగినప్పుడు చట్టపరంగా న్యాయం పొందవచ్చని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం లాలాచెరువులోని స్వర్ణాంధ్రా వృద్ధుల కేంద్రాన్ని సందర్శించిన ఆమె ఆశ్రయం పొందుతున్న వారితో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంస్థ నిర్వాహకుడు గుబ్బల రాంబాబు సమకూర్చిన నిత్యావసరాలు, రగ్గులను వృద్ధులకు పంపిణీ చేశారు. స్వర్ణాంధ్రా సిబ్బంది పాల్గొన్నారు.

రగ్గులు పంపిణీ చేస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి

చిన్నారుల్లో అంధత్వం నివారణకు కృషి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నెలలు నిండకుండా పుట్టిన శిశువుల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ గౌతమీ నేత్రాలయం, ఐ ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో గౌతమీ నేత్రాలయం చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏటా 3.5 మిలియన్ల చిన్నారులు నెలలు నిండకుండా జన్మిస్తున్నారని, వారిలో అంధత్వం నివారించేందుకు నెలరోజుల లోపుగా పరీక్ష చేస్తే ఫలితం ఉంటుందన్నారు. ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రియాంక జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. రోటరీ చార్టర్ ప్రెసిడెంట్ తీగెల రాజా, నేత్రాలయం ఎండీ కుమార్, పీఆర్‌వో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో విద్యార్థులు, ఆసుపత్రి ప్రతినిధులు

పోస్టల్ క్రీడా పోటీల్లో ప్రతిభ

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 10 నుంచి 15 వరకు జరిగిన 40వ జాతీయ పోస్టల్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో రాజమహేంద్రవరానికి చెందిన ఆచంట ఉమేష్ టీం విభాగంలో బంగారు పతకం సాధించారు. డబుల్స్‌లోనూ వెండి పతకం పొందారు. ఏపీ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీదేవి చేతులమీదుగా బహుమతులు అందుకున్నట్లు ఉమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

పతకాలతో ఆచంట ఉమేష్

'పరిశ్రమల స్థాపనకు పడని అడుగులు'

దేవీచౌక్, న్యూస్‌టుడే: జిల్లాలో అన్ని వనరులు ఉన్నా.. పరిశ్రమల స్థాపనకు ఒక్క అడుగు పడటంలేదని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. సోమవరం రాజమహేంద్రవరంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాల కిందట ఇక్కడ ఏర్పాటు చేసిన ఏపీ పేపరుమిల్లు తప్ప పెద్ద పరిశ్రమ రాలేదన్నారు. స్థానిక కూటమి నాయకులకు ఇసుక, గ్రావెల్, మట్టి తరలింపు, సెటిల్‌మెంట్‌లతోనే సరిపోతుందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు కిషోర్‌కుమార్ జైన్, బత్తిన చంద్రరావు, డాక్టర్ రాజశేఖర్, బర్రే సుబ్రహ్మణ్యం, దెయ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో వారోత్సవాల సందడి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం గౌతమీ ప్రాంతీయ గ్రంథాలయంలో అల్లు రామకృష్ణ పురాతన నాణేలు, నోట్లు, స్టాంపుల ప్రదర్శన ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ● సీతంపేట గ్రంథాలయంలో విద్యార్థులకు కవితలు, పాటల పోటీలు నిర్వహించారు. ● ఇన్నీస్‌పేట గ్రంథాలయంలో విద్యార్థులకు వక్తృత్వ, ఆల్కాట్ గార్డెన్స్ గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

ఆల్కాట్ గార్డెన్స్ గ్రంథాలయంలో బొమ్మలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఎల్ఐసీ మహాసభ గోడపత్రం ఆవిష్కరణ

దేవీచౌక్: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఈ నెల 29న జరగనున్న ఎల్ఐసీ ఉద్యోగుల మహాసభ గోడపత్రాన్ని సోమవారం మధ్యాహ్నం భోజన విరామసమయంలో రాజమహేంద్రవరంలోని డివిజనల్ కార్యాలయంలో సంఘ నాయకులు ఆవిష్కరించారు. యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్ మాట్లాడుతూ ఎల్ఐసీలో ఖాళీగా ఉన్న క్లాస్-3, క్లాస్-4 ఉద్యోగాల భర్తీ, 1995 పింఛన్ పథకం అమలు అంశాలపై మహాసభలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటారన్నారు. డివిజన్ అధ్యక్షుడు మాథ్యూస్, నాయకులు శిరీష, గన్నయ్య, విశ్వనాథ్, శ్రీనివాసరావు, పట్నాయక్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
తాడితోట బ్రాంచ్, రాజమండ్రి
రాజమండ్రి-533104. ఫోన్ నెం. :0883-2469654

స్వాధీనతా ప్రకటన
(అనుబంధం -IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)
(స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారుడు ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, తాడితోట బ్రాంచ్ అధీకృత అధికారి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3 తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఋణగ్రహీతలు : 1. శ్రీమతి పిన్నింటి వెంకటలక్ష్మి, భర్త : పాండురంగారావు, 2) శ్రీ పిన్నింటి మహేష్, తండ్రి : పాండురంగారావు, ఇరువురి నివాసం : డి.నెం. 44-8-6/2, అన్నపూర్ణమ్మపేట, రాజమండ్రి వారికి నోటీసులో తెలిపిన బకాయి ADVIMMOV A/C No: 197 కు చెంది తేది.30-04-2025 నాటికి రూ.13,58,315/- (అక్షరాల పదమూడు లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల పదిహేను రూపాయలు మాత్రమే) మరియు తేది.01-05-2025 నుండి జమకూడు భవిష్య వడ్డీ, అయిన ఖర్చులు, ఛార్జీలు, కాస్ట్స్ మొదలగు వాటితో సహా నోటీసు అందిన 60రోజుల లోగా చెల్లించమని కోరుతూ తేది.15-05-2025న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది మరియు తేది.08-08-2025న దినపత్రికలలో ప్రచురించడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీత చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తులను సదరు నిబంధనలులోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని తేది.13-11-2025న క్రింది సంతకందారుడు లాంఛనాత్మక స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు ఆస్తులతో వ్యవహారం చేసినచో ఋణగ్రహీతలు చెల్లించాల్సిన బకాయి మొత్తం ADVIMMOV A/C No: 197 కు చెంది తేది.30-04-2025 నాటికి రూ.13,58,315/- (అక్షరాల పదమూడు లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల పదిహేను రూపాయలు మాత్రమే) మరియు తేది.01-05-2025 నుండి జమకూడు భవిష్య వడ్డీ, అయిన ఖర్చులు, ఛార్జీలు, కాస్ట్స్ మొదలగు వాటితో సహా మొత్తాలకు బ్యాంకు వారి ఛార్జికి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీత / హామీదారు / సహా-దరఖాస్తుదారుల కు మరియు ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఆస్తి షెడ్యూలు
అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం:561/2018, తేదీ: 20-01-2018 ప్రకారం శ్రీ పిన్నింటి పాండురంగారావు తండ్రి : ఆదినారాయణ గారికి చెందినది. (కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ దాఖలు చేసిన మరణ సారాంశాన్ని చూసినట్లు చెప్పబడిన యజమాని తరువాత మరణించాడు, ఈ ఆస్తి భార్య శ్రీమతి పిన్నింటి వెంకటలక్ష్మి మరియు కుమారుడు శ్రీ పిన్నింటి మహేష్ లకు వారసత్వంగా వచ్చింది) తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ పరిమితి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, వార్డ్ నెం: 24, చిన్న వీధి, టి.యస్.నెం: 1916 లోని 38.5 చదరపు గజాల స్థలం మరియు డోర్‌నెం: 44-8-6/2తో గల ఇల్లు. హద్దులు: తూర్పు: చినపతి లక్ష్మీనారాయణ ఇల్లు మరియు స్థలం-11.0 అడుగులు, దక్షిణం: సందక అప్పయ్యమ్మ ఇల్లు మరియు స్థలం -31.6 అడుగులు, పడమర: మునిసిపాలిటీ రోడ్డు -11.0 అడుగులు, ఉత్తరం: పిన్నింటి మహేష్ టైటిల్ ఇల్లు-31.6 అడుగులు.
పైన పేర్కొన్న సరిహద్దులలో 38.5 చదరపు గజాల స్థలం, అందులో అన్ని సౌలభ్య హక్కులతో కూడిన ఇల్లు.

తేది : 13.11.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : రాజమండ్రి ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
దానవాయిపేట బ్రాంచ్, రాజమండ్రి
డి.నెం.46-10-15 & 16, దానవాయిపేట, రాజమండ్రి, ఫోన్ : 0883-2444559

స్వాధీనతా ప్రకటన
(అనుబంధం -IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)
(స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారుడు ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, దానవాయిపేట బ్రాంచ్ అధీకృత అధికారి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3 తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఋణగ్రహీతలు : శ్రీమతి బండి వెంకట రమాదేవి, భర్త : రమేష్, డి.నెం. : 44-17-24/4, అన్నపూర్ణమ్మ పేట, రాజమండ్రి, తూ.గో.జిల్లా. హామీదారు: శ్రీ దుర్గాసి లక్ష్మణరావు, తండ్రి : సూర్యనారాయణ, డి.నెం.: 7-7-13, ఏనుగు గుమ్మాల వీధి, టినగర్, రాజమండ్రి-533101 వారికి నోటీసులో తెలిపిన బకాయి MORT PUR LOAN A/C No: 12 కు చెంది తేది.31-03-2025 నాటికి రూ.7,20,182/- (అక్షరాల ఏడు లక్షల ఇరవై వేల నూట ఎనభై రెండు రూపాయలు మాత్రమే) మరియు తేది.01-05-2025 నుండి జమకూడు భవిష్య వడ్డీ, అయిన ఖర్చులు, ఛార్జీలు, కాస్ట్స్ మొదలగు వాటితో సహా నోటీసు అందిన 60రోజుల లోగా చెల్లించమని కోరుతూ తేది.10-04-2025న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీత చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తులను సదరు నిబంధనలులోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని తేది.13-11-2025న క్రింది సంతకందారుడు లాంఛనాత్మక స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు ఆస్తులతో వ్యవహారం చేసినచో ఋణగ్రహీతలు చెల్లించాల్సిన బకాయి మొత్తం MORT PUR LOAN A/C No: 12 కు చెంది తేది.31-03-2025 నాటికి రూ.7,20,182/- (అక్షరాల ఏడు లక్షల ఇరవై వేల నూట ఎనభై రెండు రూపాయలు మాత్రమే) మరియు తేది.01-05-2025 నుండి జమకూడు భవిష్య వడ్డీ, అయిన ఖర్చులు, ఛార్జీలు, కాస్ట్స్ మొదలగు వాటితో సహా మొత్తాలకు బ్యాంకు వారి ఛార్జికి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీత / హామీదారు / సహా-దరఖాస్తుదారుల కు మరియు ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఆస్తి షెడ్యూలు
రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 389/2019 తేదీ:17-01-2019 ప్రకారం శ్రీమతి బండి వెంకట రమాదేవి భర్త : రమేష్ గారి పేరున గల తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, పాత వార్డ్ నెం. : 24, అన్నపూర్ణమ్మ పేట, సీనియర్ నేషనల్ బేసిక్ స్కూల్, టి.ఎస్.నెం:1922, డోర్ నెం. : 44-17-24/3 మరియు ప్రస్తుత డోర్ నెం:44-17-24/4తో సహా రెండు ఐటమ్‌లలో గల ఆర్‌సిసి రూఫ్ భవనం ఈ దిగువ హద్దులలో.
ఐటెమ్ నెం:1 ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ మరియు ఖాళీ స్థలం: తూర్పు: ఐటెమ్ నెం:2 యొక్క మార్గం (గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే)---13.3 అడుగులు, పడమర : కెఆర్ డేవిడ్ ఆస్తి,---14.0 అడుగులు, దక్షిణం: శ్రీ నేషనల్ బేసిక్ స్కూల్ గోడ---26.0 అడుగులు, ఉత్తరం: డోర్ నెం:44-17-24/2--26.0 అడుగులు కలిగిన కందుకూరి సుశీల భవనం
పై సరిహద్దుల లోపల మొత్తం విస్తీర్ణం 39 చదరపు గజాలు లేదా 32.60 చదరపు మీటర్లు ఆర్‌సిసి భవనము ఖాళీ స్థలము తలుపులు, ద్వారాలు మరియు సర్వీస్ కనెక్షన్ ఉన్న స్థలము అన్ని యీజిమెంట్ హక్కులతో.
ఐటెమ్ నెం:2 ఉమ్మడి లేన్ : తూర్పు: శ్రీ నేషనల్ బేసిక్ స్కూల్ గోడ కొంతవరకు మరియు రోడ్డు కొంతవరకు--26.5 అడుగులు, పడమర : ఐటెమ్ నెం:1 కొంతవరకు, కందుకూరి సుశీల ఆస్తి కొంతవరకు--26.5 అడుగులు, దక్షిణం: నేషనల్ సీనియర్ బేసిక్ స్కూల్ గోడ--3.0 అడుగులు, ఉత్తరం: సీల ఆదిలక్ష్మి భవనం డోర్ నెం. : 44-17-24/2--3.0 అడుగులు
పైన పేర్కొన్న సరిహద్దులలో 8.8 చదరపు గజాలు లేదా 7.3 చదరపు మీటర్లు అవిభాజ్యపు వాటా ఉమ్మడి హక్కు 4.4 చదరపు గజాలు లేదా 3.67 చదరపు మీటర్లు రెండు ఐటమ్‌లుగా 43.5 చదరపు గజాలు లేదా 36.37 చదరపు మీటర్ల విస్తీర్ణం మరియు ఐటెమ్ నెం.2లో సగం అవిభాజ్యపు ఉమ్మడి హక్కు మరియు ఐటెమ్ నెం:1లో సంపూర్ణ హక్కులు అన్ని యీజిమెంట్స్ హక్కులతో సహా కలదు.

తేది : 13.11.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : రాజమండ్రి ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
ROSARB - రాజమండ్రి
5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102.

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం-IV-A (రూల్ 6(2) & 8(6) చూడవలెను)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో అలా", "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	బకాయిమొత్తం	రిజర్వుధర, ధరావత్తు & బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం / భౌతికం
1) శ్రీ దంగేటి రజనీకాంత్, తండ్రి: శ్రీరాములు, ఫ్లాట్ నెం.303, లేహి ప్లాజా, విశాలపురం, విద్యానగర్, రాజమండ్రి-533105. 2) శ్రీమతి దంగేటి వరాహలక్ష్మి, భర్త: శ్రీ దంగేటి రజనీకాంత్, ఫ్లాట్ నెం.303, లేహి ప్లాజా, విశాలపురం, విద్యానగర్, రాజమండ్రి-533105.	తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి, విశాలపురం, సమీప డోర్ నెం. 57-6-22, ఆర్.యస్.నెం.90, ఫ్లాట్ నెం.1 (ఈస్ట్ సైడ్) LEHI ప్లాజా, మూడవ అంతస్తులో ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు, బాల్కనీలు కలుపుకొని) 1600 చ॥అ॥ విస్తీర్ణములోని ఆర్‌సిసి రూఫ్ (3 BHK) రెసిడెన్షియల్ ఫ్లాట్ మరియు అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 50 చ॥గ॥	రూ.26,21,721/- + తేది. 09-12-2024 నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి	రిజర్వుధర: రూ.60,00,000/-	భౌతికంగా
			ధరావత్తు: రూ.6,00,000/-	ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం
			బిడ్ పెంపుదల మొత్తం రూ.15,000/-	తేది: 15-12-2025, సమయం: ఉ. 11:00 గం. నుండి మ. 05.00 గం. వరకు
	ఈ-వేలం తేది & సమయం: 18-12-2025 మ. 02:00 గం.ల నుండి సా. 06.00 గం. వరకు (విక్రయం పూర్తయ్యే వరకు ప్రతి సారి 10 నిమిషాల చొప్పన సమయం పొడిగింపు)			ఎటువంటి తనఖా ఋణ భారాలు: లేవు

అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్‌సైట్: https: //bankofbaroda.bank.in/e-auction నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి. మరియు ఆక్షన్ పోర్టల్ https://baanknet.com నందు కూడా చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 7569961199, email ID: support.BAANKNET@psballiance.com నందు సంప్రదించవచ్చును.

తేది: 17-11-2025, ప్రదేశము: రాజమండ్రి సం/-అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: ధవళేశ్వరం సబ్ స్టేషన్ 33/11 కేవీ పరిధిలోని 11కేవీ బీపీఆర్ ఫీడర్ మరమ్మతుల నిమిత్తం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు అగ్రహారం, క్వారీ రోడ్ బత్తిన సుబ్బారావు కాలనీ, సాయి ప్రియానగర్, కాటన్ పేట, ఎర్రకొండ పరిసర ప్రాంతాలలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఓ ప్రకటనలో తెలిపారు.

23న అనపర్తిలో ఉద్యోగ మేళా

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి శ్రీ రామారెడ్డి జడ్పీఉన్నతపాఠశాలలో 23వతేదీ ఆదివారం ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు అనపర్తి ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగమేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన 18 నుంచి 40 ఏళ్ల వయసుగల అభ్యర్థులు అర్హులన్నారు. వివిధ కంపెనీలకు సంబంధించిన 1200 ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 91000 20947

ఉ. 10 - మ. 1

రోడ్డు వేయాలి..

సమస్య: కొంతమూరు ఆఫీసియల్ కాలనీలో రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నాం. - అనిల్ వర్మ, స్థానికుడు

సమాధానం: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే రోడ్డు వేస్తాం. - డి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, మోరంపూడి

పల్లెల్లోనూ నిరంతర విద్యుత్తు!

• ఆర్‌డీఎస్‌ఎస్ ద్వారా సరఫరా

బొమ్మూరు, న్యూస్‌టుడే: పట్టణాలతోపాటు పల్లెల్లోనూ నిరంతర విద్యుత్తు సరఫరా అందించాలనే ఉద్దేశంతో గ్రామాల్లో 24గంటలూ కోతల్లేని నాణ్యమైన త్రీఫేజ్ అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. కేంద్ర పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 60 శాతం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చిస్తోంది. ఆర్‌డీఎస్‌ఎస్ (రివ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్) అమలు చేస్తోంది. అర్బన్, రూరల్ డివిజన్ పరిధిలో రూ.45 కోట్లతో పనులు జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల విద్యుత్తు స్తంభాలు, సింగిల్‌ఫేజ్ నియంత్రికలు, కండక్టర్లు చాలా కాలం నుంచి మరమ్మతులకు గురువు ఉన్నాయి. దీంతో నాణ్యమైన విద్యుత్తు సరఫరా లేక పోవడం వల్ల గృహోపకరణాలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యలు పునరావృతం కాకుండా అవసరమైన ప్రాంతాల్లో కొత్త ఫీడర్లు ఏర్పాటు చేస్తున్నారు.

ఇప్పటికే 38గ్రామాల్లో ఏర్పాటు

రాజమహేంద్రవరం నియోజకవర్గం పరిధిలో 54 ఫీడర్లకు గాను 38 ఫీడర్లు పూర్తవగా, మిగిలినవాటికి పనులు జరుగుతున్నాయి. 38 గ్రామాల్లో కొత్త లైన్లు ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. కడియం, రాజమహేంద్రవరం రూరల్, అనపర్తి, బిక్కవోలు, సీతానగరం, రాజానగరం ఇలా అవసరమైన ప్రాంతాల్లో 135 నియంత్రికలు అమర్చారు.

నియోజకవర్గం	ఫీడర్ల మంజూరు	నియంత్రికలు
రాజమహేంద్రవరం	19	65
రాజానగరం	41	240

కోతలు ఉండవు..

గృహాలకు నిరంతరం విద్యుత్తు అందించాలన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. గతంలో అగ్రికల్చర్ ఫీడర్లకు అనుసంధానం చేస్తూ గృహాలకు విద్యుత్తు సరఫరా జరిగేది. ఆర్‌డీఎస్‌ఎస్ పథకం ద్వారా అగ్రికల్చర్, గృహాలకు అందించే లైన్లను విడివిడిగా ఏర్పాటు చేయడంతో కోతలు ఉండవు. మార్చి, ఏప్రిల్ నాటికి మిగిలిన పనులు పూర్తి చేస్తాం. - కొత్తపల్లి రాంబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, కన్‌స్ట్రక్షన్



అనపర్తిలో విద్యుత్తు తీగలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

నన్నయ వీసీకి రామోజీ ఎక్స్‌లెన్స్ పురస్కారంపై హర్షం

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎస్.ప్రసన్నశ్రీకి రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డు అందించడం హర్షణీయమని భాజపా సెంట్రల్ వర్కింగ్ సభ్యుడు, నియోజకవర్గ భాజపా ఇన్‌ఛార్జి, సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గిరిజన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దశాబ్దాలుగా ఆమె చేసిన కృషికి లభించిన గౌరవమే ఈ అవార్డు అన్నారు. ఆదివాసీలకు సంబంధించిన అరుదైన సమాచారాన్ని లిఖితరూపంలో నిక్షిప్తం చేసి, భావితరాలకు అందించే మహత్తర కార్యక్రమానికి ఆమె శ్రీకారం చుట్టారని ప్రశంసించారు.

బాలింతలకు అవగాహన కార్యక్రమం

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: ధవళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పూర్వకాల శిశు దినోత్సవం సందర్భంగా సోమవారం బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా రోగనిరోధక విభాగ అధికారిణి డా. శ్రీదేవి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. 36 వారాలు(పూర్తి నెలలు) నిండక ముందే జరిగే ప్రసవాల తల్లి, శిశువుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయన్నారు. ఇలాంటి గర్భిణులపై ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టి వైద్య సేవలు అందించాలన్నారు. పుట్టిన శిశువు నుంచి 28రోజుల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బాలింతలకు అవగాహన కల్పించారు. డా.షమ్మి పవార్, జి.రోహిత తదితరులు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న జిల్లా రోగనిరోధక విభాగ అధికారిణి శ్రీదేవి

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

రంగంపేట: రంగంపేట మండలం సింగంపల్లిలోని ప్రాథమిక సహకార సంఘంలో సోమవారం ధాన్యం కొనుగోళ్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, ఆత్మ కమిటీ ఛైర్మన్ ఎలుబండి సత్తిబాబు, సొసైటీ అధ్యక్షుడు యాదాల కొండయ్య ప్రారంభించారు. సొసైటీ పరిధిలోని రైతులు ధాన్యాన్ని విక్రయించి సకాలంలో నగదు పొందవచ్చని సూర్యకుమారి సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మ కమిటీ ఛైర్మన్ సత్తిబాబు

ఎన్ఎస్ఎస్ శిబిరాలు

రాజానగరం: రాజానగరంలోని సూర్యారావుపేటలో జీఎస్ఎల్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు వారం రోజుల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. జంగంబీడీ తిరిగి సర్వే ఆరోగ్య పరీక్షలు జరిపారు. రాజానగరంలో పీహెచ్‌సీలో గర్భిణులకు, అంగన్‌వాడీ పిల్లలకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యబోధన చేశారు. ఎన్ఎస్ఎస్ సేవాశిబిరాన్ని రాష్ట్ర ఎన్ఎస్ఎస్ చీఫ్ కోఆర్డినేటర్ డా.మద్దినేని సుధాకర్ సందర్శించారు. ప్రిన్సిపల్ డా.గీతా ప్రవీణ్ మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ పీవో మాలిని తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతున్న డా.సుధాకర్

వైభవంగా కార్తీక పూజలు

బొమ్మూరు, అనపర్తి గ్రామీణం, బిక్కవోలు, న్యూస్‌టుడే: బొమ్మూరు గౌరీచంద్రమౌళీశ్వర ఆలయంలో కార్తీకమాసం ఆఖరి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. • అనపర్తి పాతవూరులోని ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామిఅమ్మవార్లకు ఊంజల్‌సేవ కార్యక్రమం నిర్వహించారు. అనపర్తి సొసైటీ అధ్యక్షుడు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి పార్వతి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. • పందలపాక గౌరీ శంకర ఆలయంలో లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. • బలభద్రపురంలోని తోటలో మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద సోమవారం లక్ష ఒత్తుల దీపోత్సవం నిర్వహించారు.

పందలపాక శివాలయంలో గోరింటాకుతో

బొమ్మూరు శివాలయంలో అలంకరణ

ఊంజల్ సేవలో పూజలు చేస్తున్న కొవ్వూరి శ్రీనివాసరెడ్డి దంపతులు

అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

కడియం, న్యూస్‌టుడే: మాధవరాయుడుపాలెంలో కొలువైన అభయాంజనేయస్వామి ఆలయ ఆయిదో వార్షికోత్సవం వైభవంగా జరిగింది. గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆలయ ధర్మకర్త, సర్పంచి అన్నందేవుల చంటితో కలిసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆచరించారు. ఆలయ ఆవరణలో జరిగిన అన్నసమారాధనలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, నాని, ముద్రగడ జెమీ, డాక్టర్ వెలుగుబంటి వెంకటాచలం పాల్గొన్నారు.

స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గోరంట్ల

అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

కోరుకొండ, న్యూస్‌టుడే: స్థానిక సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. కోరుకొండ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం ప్రజా దర్బార్- పల్లెబాట, మన ఊరు- మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, భూమి కొలతల్లో హెచ్చు తగ్గులు, భూ వివాదాలు, క్రమబద్ధీకరణ సమస్యలు, డ్రైయిన్లు, తాగు, సాగు నీరు, ఉపాధి హామీ తదితర శాఖలకు సంబంధించిన 150 సమస్యలపై అర్జీల రూపంలో ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించారు. పలు సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించారు. మరికొన్నింటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. శ్రీరంగపట్నం, బుచ్చెంపేట, కోటికేశవరం గ్రామాల్లో మూడు చోట్ల భూ ఆక్రమణలపై ఫిర్యాదులు అందాయి. ఒక బాలిక అదృశ్యంపై వచ్చిన ఫిర్యాదుపై దృష్టి సారించాలని పోలీసులను ఆదేశించారు. తహసీల్దారు సుస్వాగతం, ఎంపీడీవో బి.అశోక్‌కుమార, ఏడీఏ శశిబిందు తదితర వివిధ శాఖల అధికారులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

వామ్మో.. గుర్రపుడెక్క

బొమ్మూరు నేతాజీనగర్ ప్రధాన కాలువ గుర్రపు డెక్కలతో నిండిపోయింది. దీంతో బాలాజీపేట నుంచి వచ్చే కాలువ పొడవునా మురుగు పారడం లేదు. నెలల తరబడి ఉన్న ఈ సమస్యను అధికారులు పరిష్కరించడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై కార్యదర్శి కాశీ స్పందిస్తూ ఉన్నతాధికారులతో చర్చించి కాలువ శుభ్రం చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, బొమ్మూరు

ఇసుకతో ఇక్కట్లు

మోరంపూడి పై వంతెనపై ఇసుక రహదారిపై పేరుకుపోయి ప్రమాదకరంగా ఉంది. రాకపోకలు సాగించే వాహనదారులు జారి పడుతున్నారు. నిత్యం ఇసుక లారీలు తిరుగుతుండడంతోనే ఈ సమస్య ఏర్పడిందని ప్రయాణికులు చెబుతున్నారు. భారీ ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మోరంపూడి



ప్రకృతి వేసిన పచ్చని సోయగం

ఎదిగిన వెదురు బొడాలు, చెట్లు పచ్చని పందిరిలా అలుముకొని నీడనిస్తున్నాయి. గోకవరం నుంచి జగ్గంపేట వెళ్లే దారిలో సింగారమ్మచింత అటవీ ప్రాంతంలో పచ్చని చెట్లు ప్రయాణికులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. సూర్యోదయ వేళ మంచు సూర్యకిరణాలు కలిసి ఆ దారి మరింత అందం సంతరించుకుంటుంది. ఆ దారిన వెళ్లే ప్రయాణికులు ఆగి ఫొటోలు తీసుకుంటున్నారు. దీంతో చాలామంది ఈ ప్రాంతానికి ప్రత్యేకంగా ఫొటోషూట్ కోసం వస్తున్నారు. - న్యూస్‌టుడే, గోకవరం

జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

రాజానగరం, న్యూస్‌టుడే: జీజీయూ, ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ రాజమహేంద్రవరం శాఖ సంయుక్తంగా 64వ ఫార్మసీ వారోత్సవాలను జీజీయూలో సోమవారం ప్రారంభించారు. జీజీయూ డీన్ డా.ఎం.డి. ధనరాజు మాట్లాడుతూ ఫార్మాసిస్టులు వైద్యానికి.. రోగికి మధ్య వారధిగా ఉంటారన్నారు. ప్రస్తుతం టీకా ధరలు అందరికీ అందుబాటులో ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. వికాస్ ఫార్మా స్యూటికల్ సైన్సెస్ ప్రొ.డా.ఎస్.మురళీధర్ మాట్లాడుతూ అంతర్జాతీయ ఫార్మసీ రంగం భారతదేశంలో ఫార్మసీ విద్యార్థులకు టీకా పై శిక్షణను ఇస్తోందని, ఇదొక మంచి అవకాశమన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డా.ఎం.డి.ధనరాజు

సీలింగ్ భూములను పేదలకు పంచాలి

రాజానగరం, న్యూస్‌టుడే: జి.యర్రంపాలెం రెవెన్యూ పరిధిలోని సీలింగ్ భూములను నిరుపేదలకు పంచాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం రాజానగరంలో ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయక కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జి.యర్రంపాలెంలోని ఓ సర్వేనెంబరు లోని శ్రీరాములుబాబులు పేరుతో 4.43 ఎకరాల అనామతు భూమిగా ఉందన్నారు. రాజకీయబలంతో గ్రావెల్ తవ్వుకుని అమ్ముకున్నారన్నారు. ఈ భూమిని గ్రామంలోని నిరుపేదలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘనాయకులు వి.భీమశంకర్, ఎఫ్‌టీయూ జిల్లా నాయకులు సి.హెచ్.రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి అందజేస్తున్న సీపీఐఎంఎల్ నాయకులు

శ్రీప్రకాష్‌లో ముగిసిన రిమ్‌జిమ్ వేడుకలు

రాజానగరం: దివాన్ చెరువులోని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రోలింగ్ టాలెంట్స్ శీర్షికతో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రిమ్ జిమ్ వేడుకలు సోమవారంతో ముగిశాయి. సంగీతం, సాహిత్యం, క్రీడలు, నటన, ఆర్ట్, క్రాఫ్ట్ తదితర 32 అంశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విజేతలైన చిన్నారులకు బహుమతులను ఆ సంస్థల సంయుక్త కార్యదర్శి చిట్టూరి విజయ ప్రకాష్, విశిష్ట అతిథిగా హాజరైన జీజీయూ వీసీ యు.చంద్రశేఖర్ అందజేశారు. సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.ఎస్.మూర్తి, మేనేజర్ ఏ.ఎస్.ఎన్.మూర్తి, ప్రిన్సిపల్ విమల, వైస్‌ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులు

సహకార సంఘాలను సద్వినియోగం చేసుకోవాలి

గోకవరం, న్యూస్‌టుడే: సహకార సంఘాలకు ఎంతో ప్రాముఖ్యముందని రాజమహేంద్రవరానికి చెందిన రాందాస్ సహకార శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ గండేపల్లి శ్రీనివాసరావు అన్నారు. గోకవరం విశాల సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద వద్ద ఛైర్మన్ గాజింగం సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం భారత సహకార సంఘం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పర్యావరణ వ్యవస్థీకృత ప్రణాళికలతో భారత సహకార సంస్థల నిర్వహణ విధానాలను వివరించారు. బ్యాంకు డీజీఎం కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ.. . సంఘాల అభివృద్ధికి సిబ్బంది చేపట్టాల్సిన చర్యలను వివరించారు. రామదాసు సహకార శిక్షణ కేంద్రం సిబ్బంది అయ్యప్ప శ్రీనివాస్, ఈసీవో దాసరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకం.. ఉపాధికి మార్గం

బిక్కవోలు, న్యూస్‌టుడే: ఏపీ మత్స్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బలభద్రపురం మత్స్య పరిశోధనా కేంద్రంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు చేపల పెంపకంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. మూడు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎంఎస్సీ విద్యార్థులు, చేపల పెంపకం చేపట్టిన సాగుదారులు, మత్స్యశాఖలో పనిచేస్తున్న పలువురు సిబ్బంది పాల్గొని ఆధునిక పద్ధతుల నుంచి వ్యాధి నియంత్రణ వరకు అనేక కీలక అంశాల్లో అవగాహన పొందారు. ఈ సందర్భంగా వారు నేర్చుకున్న అనుభవాలను న్యూస్‌టుడేతో పంచుకున్నారు.

కార్యక్రమ నిర్వాహకులతో శిక్షకులు

ఎలా పెంచాలో తెలిసింది

నాకు ఎకరం విస్తీర్ణంలో చెరువు ఉంది. ఇందులో చేపలు పెంచుతున్నాను. చేప పిల్లల్ని ఎలా ఉత్పత్తి చేయాలన్నది తెలియదు. ఆ సాంకేతికత ఇక్కడ నేర్పుతారని వచ్చాను. ప్రేరేపిత ఉత్పత్తి ద్వారా చేపగుడ్లను ఎలా విడుదల చేయించాలి, పొదగడానికి ఎలాంటి పరిస్థితులు ఉండాలి అనే కొత్త విషయాలు స్వయంగా చూసి నేర్చుకున్నాను. -కృష్ణారెడ్డి, డీఎన్‌పాలెం, దేవీపట్నం మండలం

భవిష్యత్తులో ఉపయోగపడుతుంది

నేను రాజమహేంద్రవరంలో ఎమ్మెస్సీ అగ్రికల్చర్ చదువుతున్నాను. ఫిషరీస్‌లో క్షేత్రస్థాయిలో జరిగే ప్రేరేపిత ఉత్పత్తిపై శిక్షణకోసం వచ్చాను. ఇక్కడ శిక్షకులు క్షేత్రస్థాయిలో పూర్తిగా చూపించారు. ఇది భవిష్యత్తులో నాకు బాగా ఉపయోగపడుతుంది. - దివ్య, ఎమ్మెస్సీ విద్యార్థి, రాజమహేంద్రవరం

బ్రీడింగ్ ఎలా చేయాలో నేర్చుకున్నాను



మాది శ్రీకాకుళం జిల్లా. మాకు చెరువులు ఉన్నాయి.. చేప పిల్లల్ని ఉత్పత్తి చేయటం, చిరు చేప పిల్లల్ని పెంచటం తెలియదు. దూర ప్రాంతాల నుంచి చేపపిల్లల్ని తెచ్చుకుని పెంచుకుంటాం. బ్రీడింగ్ విధానం నేర్చుకుని ఉత్పత్తి, చిరుచేపపిల్లలు పెంపకం నేర్చుకుందామని వచ్చా. చాలా విషయాలు తెలుసుకున్న మా ప్రాంతంలో కూడా ప్రయత్నిస్తా. - చలపతిరావు, నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా

అనపర్తి గ్రామీణం: పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

గ్రంథాలయ వారోత్సవాలు

అనపర్తి గ్రామీణం, రాజానగరం, రంగంపేట: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శ్రీద్వారంపూడి బుల్లెమ్మాయి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. • రాజానగరంలోని శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు, చెట్లను, నీటిని రక్షించుకోవడం ఎలా అనే విషయమై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. • రంగంపేటలో విజయవంతంగా గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులతో గ్రంథాలయాధికారి నల్లమిల్లి రామకోటేశ్వరరావు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.

లింక్ డాక్యుమెంట్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్, కాతేరు వాస్తవ్యులైన గెడ్డం వెంకట కృష్ణారావు గారి భార్య గెడ్డం ధనలక్ష్మి గార్కి Sale deed No.4526/1992 (SRO, రాజమండ్రి) ద్వారా దఖలు పడిన పిడింగొయ్యి R.S.No.483/1లోని L.P.No.240/87, DTCP Layout, plot no.14 లో గల 387 చ.గజాల స్థల ఆస్తికి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 5180/1988 తేది. 08-11-2025న జిరాక్స్ నిమిత్తం రాజమండ్రి జిల్లా కోర్టు ప్రాంతానికి తీసుకెళ్లగా, అక్కడ జారిపడిపోయినది మరియు పై ఆస్తిని బోజంకి వరలక్ష్మి మరియు కట్టా త్రివేణి వాళ్లకు అమ్మటకు నిశ్చయించినందున సదరు లింకు డాక్యుమెంట్ No.5180/1988 (ఒరిజినల్) ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్లకు ఫోన్ ద్వారా తెలియపరిచినచో తగు బహుమతి ఇవ్వబడును మరియు సదరు ఆస్తిని అమ్ము నిమిత్తము ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్నచో క్రింది నెంబర్లకు వారం రోజులలో తెలియపరచవచ్చును.

రాజమండ్రి, తేది. 17-11-2025

బి.రమేష్, అడ్వకేట్, రాజమండ్రి-533 101

ఫోన్: 98480 96082, 90101 08686

ప్రకటన

కాకినాడ జిల్లా, పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి గారైన **(లేట్) మొహిద్దీన్ బాషా గారి కుమారుడు ఉమర్ అలీషా గారు** ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి తూర్పుగోదావరి జిల్లా, లేటు ముంజూలూరి సుబ్బారావు గారి కుమార్తెలు (1)ముంజూలూరి భానుమతి, 2)ముంజూలూరి వెంకటలక్ష్మి నరస రత్నమాల వారి సోదరులు ముంజూలూరి పట్టాభిరామయ్య మరియు ముంజూలూరి బంగారు రాజుగార్ల ఇతర ఆస్తులుతో పాటు కుటుంబ ఆస్తులు అయివుండి షెడ్యూలు దాఖలా 1వ ఐటం ఆస్తి ముంజూలూరి పట్టాభిరామయ్య మరియు ముంజూలూరి బంగారు రాజు గార్లు ది.23-06-2017 సం॥తేదీన Document No. 2951/2017 జాయింటుగా రిజిస్ట్రీ చేయించి ఇచ్చిన రిజిష్టర్డ్ దాన సెటిలిమెంట్ దస్తావేజు రీత్యా సదరు ముంజూలూరి భానుమతి మరియు ముంజూలూరి వెంకటలక్ష్మి నరసరత్న మాల గార్లకు దాఖలు పడి మరియు మిగిలిన పూర్వార్జితపు ఆస్తులు సదరు ముంజూలూరి భానుమతి వగైరాలు 1986 కు పూర్వమే మౌఖికంగా పంచుకోగా దిగువ ఐటం నెం.2 షెడ్యూలు ఆస్తి అయిన ఇల్లు మరియు స్థలం సదరు ముంజూలూరి భానుమతి మరియు ముంజూలూరి వెంకటలక్ష్మి నరసరత్నమాల గార్లకు జాయింటుగా పూర్తి హక్కులతో దఖలుపడిన ఆస్తులు అయి ఉండి ఉన్నవి.

సదరు ముంజూలూరి భానుమతి మరియు ముంజూలూరి నరసరత్నమాల గార్ల వివాహము చేసుకొనక మా క్లయింటు పీఠమునకు భక్తులు మరియు శిష్యులు అయి ఉండి వారి జీవితకాలములో అనగ ది.11-10-2018 సం॥తేదీన Document No. 50/Bk3/2018 సదరు ముంజూలూరి భానుమతి గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులకు వీరికి ఉండుకున్న అనిర్దిష్టం సగం వంతు వాటాను మరియు అదే రోజునా అనగా ది.11-10-2018 సం॥తేదీన Document No. 49/Bk3/2018 ద్వారా ముంజూలూరి వెంకటలక్ష్మి నరస రత్నమాల గారు వారికి ఉండుకున్న అనిర్దిష్టం సగం వంతు వాటాకు వారి పూర్తి ఆస్తులకు వ్యక్తతనను నిశ్చలమైన మనసుతోని మా క్లయింటు పీఠము వారిచే నడపబడుచున్న సద్గురు అన్న వితరణ ట్రస్ట్ వారికి పూర్తి హక్కులతో దాఖలు చేయుచు రెండు వేర్వేరు వీలునామాలు వ్రాయించి ఉండగా సదరు ముంజూలూరి వెంకటలక్ష్మి నరస రత్నమాల గారు ఆమె జీవిత కాలములో ఆమె ది.11-10-2018 తేదీన వ్రాసిన రిజిష్టర్డ్ వీలునామలో డోర్.నెంబరు మరియు ASSESSMENT నెంబరు తప్పుగ DTP అయినందున ది.20-10-2018న కొడిసిల్ వ్రాసి ఉండగా సదరు ముంజూలూరి భానుమతి గారు ది.16-11-2018 సం॥తేదీన మరణించగ ఆమె ది.11-10-2018 సం॥తేదీన Document No. 50/Bk3/2018 వ్రాసిన రిజిష్టర్డ్ వీలునామ ప్రకారము మా క్లయింటుకు ఆమె దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో ఆమెకు ఉంచుకున్న అనిర్దిష్టం సగం వంతు వాటా పూర్తి హక్కులతో దఖలుపడి మరియు ది.16-05-2025 సం॥తేదీన ముంజూలూరి వెంకటలక్ష్మి నరసరత్న మాల గారు మరణించగా ఆమె ది.11-10-2018 సం॥తేదీన Document No. 49/Bk3/2018 రిజిష్టర్డ్ వీలు మరియు ది.20-10-2018, కొడిసిల్ ప్రకారం ఆమెకు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలా ఉన్న దిగువ అనిర్దిష్టం వాటా మా క్లయింటుకు పూర్తి హక్కులు దఖలు పడి మా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా యావత్తు ఆస్తి పూర్త హక్కు భుక్తములలో దఖలుపడి అనుభవించుచున్న ఆస్తి అయి ఉన్నది.

దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై మా క్లయింటుకు తప్ప వేరెవరికిని ఏవిధమైన హక్కులు గాని క్లయములు గాని లేవని మరియు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఏవరైనను ఏవిధమైన అక్రమ లావాదేవీలు హామీలు వగైర చర్యలు జరిపిన యెడల అది ఏమియు మా క్లయింటును బైండు చేయవని మరియు సదరు అందరు వ్యక్తులపై మా క్లయింటు సివిల్ మరియు క్రిమినల్ చట్టముల ప్రకారం తీసుకొనబోవు యావత్తు చర్యలకు భాద్యులు అగుదరని ఇందుమూలముగా హెచ్చరించుచూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

షెడ్యూలు: ఐటం నెం.1: డా॥బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, సోమేశ్వరం గ్రామ పంచాయితీ ఏరియాలోని సోమేశ్వరం గ్రామం తాలుకు జిరాయితీ పల్లం పాత రివిజిన సర్వే.నెం.64/2రుకు సరియైన కొత్త రివిజన్ సర్వేనెం. 130-1 పూరా య.0.53ట్లులో పడమరం వైపు య.0.34 2/3ట్లు హె.0.140ర్లు భూమికి హద్దులు: **తూర్పు:** ద్వారంపూడి పార్వతి దేవి గారి భూమి. **పడమర:** రి.సర్వే.నెం.139-3రు భూమి. **ఉత్తరం:** పంటకాలువ. **దక్షిణం:** రి.సర్వే.నెం..129-5రు భూమి.

ఐటం నెం.2: తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, మహేంద్ర వాడ గ్రామం తాలుకు జిరాయితీ పల్లం పాత సర్వే.నెం.7/3 రి.సర్వే.నెం. 7/3E య.0.25 1/3 సెంట్ల భూమికి హద్దులు: **తూర్పు:** పడాల సత్యనారాయణరెడ్డి మరియు పడాల సుస్మిత గారి భూమి. **ఉత్తరం:** మల్లిడి గీతయ్యమ్మ మరయు మల్లిడి సూర్యనారాయణరెడ్డి గారి భూమి. **పడమర:** కొప్పవరం రోడ్డు. **దక్షిణం:** పంటకాల్వ.

ఐటం నెం.3 (i): తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, మహేంద్ర వాడ గ్రామం, బ్లాక్ నెం.2, Assessment no.203, డోర్.నెం.2-54, సుమారు 593 చదరపు గజముల స్థలం, యిల్లు, గాదెలు వగైరాలకు హద్దులు: **తూర్పు:** సి.సి.రోడ్డు. **పడమర:** బద్దిరాజు ఉమామహేశ్వరరావు గారి యిల్లు, **ఉత్తరం:** సి.సి.రోడ్డు. **దక్షిణం:** ముంజూలూరి బంగార్రాజు గారి యిల్లు.

ఐటం నెం.(ii): తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామం పాపిరెడ్డి గారి యింటికి తూర్పువైపున వున్న సర్వేనెం.235/34లోని 92 చదరపు గజముల స్థలంకు హద్దులు: **తూర్పు:** సత్తి వెంకటలక్ష్మి గారి యిల్లు. **పడమర:** కర్రిచిన సత్తి రెడ్డి గారి యిల్లు. **ఉత్తరం:** కొవ్వూరి సూర్యనారాయణరెడ్డి గారి యిల్లు. **దక్షిణం:** సి.సి.రోడ్డు.

ఐటం నెం.(iii): తూర్పుగోదావరి జిల్లా, మహేంద్రవాడ గ్రామం పాడి రెడ్డిగారి యింటికి పడమరవైపు సర్వే నెం.235/34లోని 132 చదరపు గజములు స్థలంకు హద్దులు. **తూర్పు:** కర్రి చినసత్తిరెడ్డి గారి యిల్లు. **పడమర:** సి.సి.రోడ్డు. **ఉత్తరం:** దారిమార్గం. **దక్షిణం:** సి.సి.రోడ్డు.

కాకినాడ. ది.17-11-25

G.V.కృష్ణ ప్రకాష్, అడ్వకేట్

డో.నెం. 1-22-14, ప్రకాష్ నిలయం, ప్రకాష్ వీధి శ్రీరామ్ నగర్, కాకినాడ-3. సెల్: 98481 62554

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

టెన్నికాయిట్ ఎంపిక పోటీలు నేడు

గోపాలపురం: దేవరపల్లి మండలం రామన్నపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ టెన్నికాయిట్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు వ్యాయామోపాధ్యాయుడు గద్దే చంద్రశేఖర్ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని, 1.1.2011 తరువాత పుట్టిన వారు హాజరు కావచ్చన్నారు. ఇక్కడ ఎంపికైన వారు త్వరలో తూర్పుగోదావరి జిల్లా తరఫున రాష్ట్రస్థాయిలో పాల్గొంటారన్నారు.

భోజనాల పంపిణీ

పెరవలి: కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని పెరవలికి చెందిన తెదేపా నాయకుడు కారిశెట్టి నరేష్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భోజనాలు సమకూర్చారు. వీటిని కూటమి నాయకులు వడ్డించారు. కార్యక్రమంలో సలాది కృష్ణమూర్తి, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి భద్రత కల్పించాలి

చాగల్లు: ప్రభుత్వాలు కార్మికులకు జీవన, ఉపాధి భద్రత కల్పించాలని ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈమని గ్రీష్మకుమార్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట కార్మికుల హక్కులను కాపాడాలని నినాదాలు చేస్తూ సోమవారం ధర్నా నిర్వహించి, ఆర్డీవో రాణి సుస్మితకు వినతిపత్రం అందించారు. 10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ, నాయకులు మల్లిక, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఉపన్యసించి.. బహుమతి సాధించి

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పోటీలు

విజేతలతో పాఠశాల ఉపాధ్యాయుడు

నిడదవోలు, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిడదవోలు మండలం గోపవరం పుపిల్ శ్రీ ఆంధ్ర ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రతిభా పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 9వ తరగతి విద్యార్థి డి.తేజ మనోజ్‌కుమార్, 8వ తరగతి చదువుతున్న ఎం.సత్యవిజ్ఞారామ్, 7వ తరగతి విద్యార్థిని ఎ.అంజని వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. క్యాంపస్ ఇన్‌ఛార్జి సీహెచ్ రవికుమార్ విజేతలకు బహుమతులు అందించి అభినందించారు.

వెలగని దీపాలు.. చీకట్లో వీధులు

నిర్వహణ లోపమే శాపం

పరిశీలన

న్యూస్‌టుడే, నిడదవోలు

నిడదవోలు పట్టణంలో పలు ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు. ప్రధాన రహదారుల్లో కొంత మేర వెలుగుతున్నా.. కొన్ని వీధుల్లో మాత్రం అంధకారం రాజ్యమేలుతోంది. రాయిపేట, ఇందిరానగర్, శాంతినగర్ ఏరియా, డీసీసీబీ శాఖ, బ్యాంక్ ఆఫ్ బరోడా పక్క వీధులు, గణపతికూడలి కొత్తపల్లి స్వీట్స్ పక్క రోడ్డు, యర్నగూడెం ప్రధాన రహదారిలో చాలా వరకు దీపాలు వెలగడం లేదు. గ్రంథాలయం వెనుక వీధి, జీవితేశ్వర్ షాపింగ్‌మాల్.. ఇలా చెప్పుకొంటూ పోతే జాబితా చాలా పెద్దదే ఉంది. బండివారి వీధి, బస్టాండ్, గాంధీనగర్, సంజీవయ్య నగర్‌లో సైతం ఇదే పరిస్థితి. శివారు ప్రాంతాల్లో రాత్రి సమయంలో రహదారులపై పాములు సంచరిస్తుండడంతో భిక్కుభిక్కుమంటూ రాకపోకలు సాగించాల్సి వస్తోందని పురప్రజలు వాపోతున్నారు. దొంగతనాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా వీధిదీపాలకు కొత్త స్తంభాలు ఏర్పాటు, మరమ్మతులకు ఏడాదికి రూ. 15 లక్షలు టెండర్ల దశలో ఉందని, పట్టణంలో వీధిదీపాల నిర్వహణకు సంబంధించిన రూ.12 లక్షలు మంజూరయ్యాయని పురపాలక ఏఈ హేమంత్ తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తయి సామగ్రి రాగానే వీధిదీపాలకు మరమ్మతులు చేపడతామన్నారు.

ప్రధాన రహదారిలో ఇలా..

నిడదవోలు పురపాలికలో ఇలా...

మొత్తం వీధి దీపాలు	3,150
విద్యుత్తు ఛార్జీలు నెలకు	రూ.3 లక్షలు
నిర్వహణ వ్యయం	రూ.1,50 లక్షలు
నెలకు వచ్చే ఫిర్యాదులు	సుమారు 60

విద్యార్థులకు పోటీలు

నిడదవోలు: పురపాలక సంఘం వజ్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రోటరీ కల్యాణ మండపం ఆవరణలో సోమవారం వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పురపాలక సంఘం అధ్యక్షుడు భూపతి ఆదినారాయణ, కమిషనర్ టి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సీసాల పంపిణీ

ఉండ్రాజవరం: మండలంలోని మోర్త రెండో నంబరు పాఠశాలలో గతంలో పని చేసిన ఉపాధ్యాయిని కె.బేబిలక్ష్మి ఆర్థిక సహాయంతో విద్యార్థులకు సోమవారం తాగునీటి సీసాలు, పౌష్టికాహారం అందించారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్.ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం తగదు

నిడదవోలు: పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం తగదని ఘన వ్యర్థాల నిర్వాహణ జిల్లా సమన్వయకర్త గుర్రాల ప్రసంగిరాజు అన్నారు. తిమ్మరాజుపాలెం, ఉనకరమిల్లి, కాటకోటేశ్వరం తదితర గ్రామాల్లో సోమవారం పర్యటించి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి, కార్యదర్శులు ఆయన వెంట ఉన్నారు.

మారోగిన శివనామస్మరణ

న్యూస్‌టుడే బృందం: పరమ శివుడికి ప్రీతికరమైన కార్తిక మాసంలో ఆఖరి సోమవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ● కొవ్వూరు పట్టణం, గ్రామీణంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రం ప్రధాన రేవులోని శివలింగం, శివాలయంలోని నందీశ్వరుని వద్ద దీపాలు వెలిగించి శివనామ స్మరణతో భక్తులు పరవశించారు. ప్రధాన రేవులో తెల్లవారుజాము నుంచి భక్తులు పుణ్యస్నానాలు చేశారు. క్షేత్రంలోని సుందరేశ్వర స్వామి, పాత ఊరు చోడేశ్వరస్వామి, గోష్పదేశ్వరస్వామి, పంచాయతన శివాలయాల్లో

సుందరేశ్వరునికి అభిషేకం

కొవ్వూరు గోష్పద క్షేత్రంలో భక్తుల పుణ్యస్నానాలు

టకూటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అన్నసమారాధన నిర్వహించారు. పట్టణంలోని పురాతన గోలింగేశ్వర, సోమేశ్వరస్వామి వార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ● తాడిమళ్లలో నాగసాయి మందిరంలో కార్తిక దీపారాధనలు చేశారు. మునిపల్లి లక్ష్మీ నారాయణస్వామికి ప్రత్యేక అలంకరణ పూజలు చేశారు. ● ఉండ్రాజవరం మండలం కె.సావరం, వడ్లూరు, తాడిపర్రు, వెలగదుర్రు, మోర్త, దమ్మెన్ను, సూర్యారావుపాలెం, చిలకపాడు, పసలపూడి, వేలివెన్ను, సత్యవాడ

తాడిమళ్లలో దీపాలంకరణ రావూరుపాడు ఉమారామ నీలకంఠేశ్వర, కాటకోటేశ్వరం ఉమాకాటకూటేశ్వర, మునిపల్లిలో లక్ష్మీనారాయణస్వామి

స్వామివార్లకు పంచామృత, మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు చేశారు. కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో అన్నాభిషేకం నిర్వహించారు. ● తాళ్లపూడిలోని పార్వతి సమేత ఉమామహేశ్వర, వేగేశ్వరపురంలోని ఛాయా సోమేశ్వర, రావూరుపాడులో ఉమా రామనీలకంఠేశ్వర, ప్రక్కిలంకలో అన్నపూర్ణా సమేత విశ్వేరస్వామి వార్లను పుష్పాలతో అలంకరించారు. తాళ్లపూడిలోని మదనగోపాలస్వామి ఆలయప్రాంగణంలో శంకు చక్రాలు తీర్చిదిద్ది చుట్టూ దీపాలను వెలిగించారు. ● నిడదవోలు మండలం కాటకోటేశ్వరంలోని ఉమాకా గ్రామాల్లోని శివాలయాల్లో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, విశేష అలంకరణ నిర్వహించారు. ● గోపాలపురం, దేవరపల్లి మండలాల్లోని శివాలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఏఎంసీని బలోపేతం చేస్తాం : ముప్పిడి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు. చిత్రంలో ఛైర్మన్ నాదెళ్ల

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు మార్కెట్ కమిటీని బలోపేతం చేసి రైతుల పురోభివృద్ధిపై శ్రద్ధ చూపుతామని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కమిటీ సర్వసభ్య సమావేశం ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. గౌరవ సభ్యుడి హోదాలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కాపవరంలో గోదాములు, కార్యాలయం, ప్రహరీ నిర్మాణ పనులకు రూ.3.40 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఉన్నాయని, నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామన్నారు. కొత్తగా చాగల్లు, తాళ్లపూడిలో చెక్‌పోస్టుల ఏర్పాటుతో మార్కెట్ కమిటీకి రూ.2 లక్షల వరకు ఆదాయం పెరగనుందన్నారు. నియోజకవర్గ పరిధిలో అవసరమైన పుంతరోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనపై చేసిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానన్నారు. ఛైర్మన్ మాట్లాడుతూ రైతు బజార్ల అభివృద్ధిపై శ్రద్ధ చూపుతామన్నారు. కమిటీ కార్యదర్శి ఎన్.శ్రీనివాస్, వైస్‌ఛైర్మన్ రేకపల్లి మంగామణి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, సభ్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

ఉండ్రాజవరం: ఉండ్రాజవరంలోని బౌద్ధపీఠంలో పీఠాధిపతి అనాలయొ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి, దంత వైద్య శిబిరాలు నిర్వహించారు. స్థానికులు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన వారికి వైద్యులు పరీక్షలు చేసి అవసరమైన మందులు అందించారు.

ధర్మాన్ని సంరక్షించుకోవాలి

నల్లజర్ల: ధర్మాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని భగవత్ దాసాజీ దీక్షిత పేర్కొన్నారు. సోమవారం ప్రకాశరావుపాలెంలోని పరంజ్యోతి అమ్మాభగవాన్ ఆలయంలో సహస్ర దీపోత్సవం, దీపలక్ష్మి పూజ నిర్వహించారు. 7 మహా మంగళ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా దాసాజీ దీక్షిత మాట్లాడారు. కార్యక్రమంలో చిక్కా భాస్కరావు, ముత్తిన చంద్రకళ, ముత్తిన నాని, కరుటూరి లక్ష్మిగణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498
ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

కాలువ అంచున వ్యర్థాలు..

సమస్య: అన్నదేవరపేట నుంచి వెంకటాయపాలెం వెళ్లే రహదారిలో కొవ్వాడ కాలువ అంచున వ్యర్థాలు పేరుకుపోయాయి. అటుగా వెళ్లే రైతులు, కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – స్థానికుడు

సమాధానం: వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.
– శ్రీనివాసు, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, తాళ్లపూడి

నీటి వృథాకు అడ్డుకట్ట..

స్పందనకు వందనం

తాళ్లపూడి: మండలంలోని అన్నదేవరపేటలో ఓసీ ఏరియాలో ట్యాంకులకు బిరడాలు లేక తాగునీరు వృథాగా పోతోంది. పరిసరాలు బురదగా మారుతున్నాయని స్థానికులు తెలిపారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి బిరడాలు ఏర్పాటుచేశారు.

తూడు తొలగదు.. సాగునీరందదు

సుమారు 2 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరిందించే పెరవలి గరప కాలువలో తూడు పెరిగిపోయింది. దీంతో పంట పొలాలకు సాగునీందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శివారు గ్రామాల్లోని భూముల పరిస్థితి మరీ దారుణం. తూడు తీయించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయాన్ని జలవనరులశాఖ ఏఈ నల్లజర్ల బాలమురళి దృష్టికి తీసుకెళ్లగా తూడు తొలగింపునకు చర్యలు తీసుకుంటానన్నారు.
- న్యూస్‌టుడే, పెరవలి

ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన ర్యాలీ

నల్లజర్ల: జాతీయ సేవా శిబిరంలో భాగంగా ప్రకాశరావుపాలెం వైజ్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు సోమవారం ఆవపాడులో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వల్ల అనర్థాలు, గ్లోబల్ వార్మింగ్ పర్యవసనాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. రోడ్లపై ప్లాస్టిక్ చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు. పంచాయతీ కార్యదర్శి అనురాధను సత్కరించారు.

కలవపల్లి రహదారికి మోక్షం

చాగల్లు: ఎట్టకేలకు చాగల్లు మండలం కలవలపల్లి రోడ్డుకు మోక్షం కలిగింది. ఇది చిక్కాల, బ్రాహ్మణగూడెం వైపులకు వెళ్లేందుకు ప్రధాన రోడ్డు. గతంలో అధ్వానంగా తయారైంది. అభివృద్ధి చేయాలని గత ప్రభుత్వంలో పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి అధికారులను ఆదేశించడంతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.35 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. పనులు పూర్తి కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాపవరం జంక్షన్.. బస్సెక్కాలంటే కష్టం

అక్కడ బస్సు ఎక్కాలంటే ఎండకు ఎండి.. వానకు తడవాల్సిందే. ఊరికి దూరంగా ఉండే ఆ కూడలిలో వేచి ఉండేందుకు ఎలాంటి సౌకర్యం లేదు. కొవ్వూరు నుంచి ఏలూరు వెళ్లే మార్గంలో కాపవరం జంక్షను ఉంది. అక్కడి నుంచి ధర్మవరం, మలకపల్లి మీదుగా తాళ్లపూడి ఆ తర్వాత పోలవరం వరకు వెళ్లాల్సి ఉంటుంది. అలాగే ఆయా గ్రామాల నుంచి కొవ్వూరు, ఏలూరు వైపు వెళ్లాలంటే ఆ కూడలిలో దిగి వేరే బస్సు ఎక్కాలి. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ కూడలిలో వేచి ఉండాలంటే కష్టాలు తప్పవు. బస్సులు ఎప్పుడు వస్తాయో తెలియక నిలువ నీడ ఉండని పరిస్థితి ఎదురవుతోంది. సాధారణ ప్రయాణికులు, విద్యార్థులు ఈ కూడలిలో బస్సులు రోజూ ఎక్కుతుంటారు. ఈ సమస్యను కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజరు నాయక్ దృష్టికి తీసుకెళ్లగా ఆ ప్రదేశంలో ఉన్న స్థలం, పొలంలో కొంత భాగాన్ని దాత ఇస్తే పంచాయతీ నిధులతో బస్ షెల్టరు నిర్మించాల్సి ఉందన్నారు. భూమి కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. - న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

కడియం: మాధవరాయుడుపాలెంలో కొలువైన అభయాంజనేయస్వామి ఆలయ అయిదో వార్షికోత్సవం వైభవంగా జరిగింది. గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆలయ ధర్మకర్త, సర్పంచి అన్నందేవుల చంటితో కలిసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆచరించారు. ఆలయ ఆవరణలో జరిగిన అన్నసమారాధనలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

అక్షరశక్తితో ఉజ్వల భవిత

తాళ్లపూడి: చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు

కొవ్వూరు పట్టణం, తాళ్లపూడి, చాగల్లు, నల్లజర్ల, దేవరపల్లి: లక్షల మెదళ్లను కదిలించే శక్తి అక్షరానికి ఉందని.. ఎందరో కవుల రచనలు, గేయాలు గ్రంథాలయాల్లో పదిలమని విశ్రాంత ఆచార్యులు ఇనగంటి ఉమా రామారావు అన్నారు. వారోత్సవాల్లో భాగంగా కొవ్వూరు గ్రంథాలయంలో సోమవారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఉమారామారావు అధ్యక్షత వహించగా విశ్రాంత సంస్కృత, తెలుగు పండితులు రాయప్రోలు కామేశ్వరశర్మ, చామర్తి విశ్వానాథశర్మ కవులు, గ్రంథాల గొప్పదనం, పుస్తక పఠనంతో కలిగే మేలును వివరించి, కవితలు, గేయాలు ఆలపించారు. శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నక్కిన ధర్మేష్, సినీ గేయ రచయిత మనాశ్రీ, పి.గోపాలకృష్ణ పాల్గొన్నారు. గ్రంథాలయాధికారిణి కె.సుగుణకుమారి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గోవర్ధనం శ్రీనివాసమూర్తి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ● తాళ్లపూడి, చాగల్లు, దేవరపల్లి గ్రంథాలయాల్లో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ● నిడదవోలులోని సుబ్బారావు, లీలావతి శాఖా గ్రంథాలయంలో క్విజ్, నల్లజర్ల శాఖా గ్రంథాలయంలో జాగృత గీతం, వందేమాతరం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

ప్రత్యేక ప్రణాళికతో అర్జీల పరిష్కారం

సమస్య వింటున్న ఆర్డీవో రాణి సుస్మిత

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: పౌర సేవలు, ప్రజా సమస్యలపై స్వీకరించే అర్జీల పరిష్కారానికి యంత్రాంగం ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. కొవ్వూరు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 11 మంది నుంచి అర్జీలు స్వీకరించారు. తప్పుడు ధ్రువపత్రంతో మోసం చేశారని, అమ్మకం విషయంలో మోసగించారని, భూమి సర్వే చేయాలని, సరిహద్దులు నిర్ణయించాలని, కుళాయి కనెక్షను, అక్రమంగా నిర్మించిన షెడ్డులను తొలగించాలని, సంక్షేమ పథకానికి అర్హత, రహదారుల నిర్మాణం కోరుతూ ఈ అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

చెత్త తొలగించారు..

ఈనాడు కథనాలకు స్పందన

గోపాలపురం: గోపాలపురం బీసీ కాలనీ శివారు వీధిలో పేరుకుపోయిన చెత్త తొలగించారు. ఇక్కడ చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుండడంపై ఆదివారం 'ఈనాడు'లో 'చెత్త తొలగక..దుర్వాసన వీడక' శీర్షికన ప్రచురితమైన చిత్ర వార్తకు కార్యదర్శి అనురాధ స్పందించి శుభ్రం చేయించారు. ఆ ప్రాంతంలో చెత్త వేయరాదని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

మట్టి కుప్పలు..

నల్లజర్ల: చీపురుగూడెం ప్రధాన రహదారిపై ఇటీవల గుంత తీసి తూరలు ఏర్పాటు చేశారు. తొలగించిన మట్టిని మాత్రం అక్కడే కుప్పలుగా వదిలేయడంతో చోదకులు ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై సోమవారం 'ఈనాడు'లో 'గుంత తీశారు.. మట్టి మరిచారు' శీర్షికన ప్రచురితమైన చిత్ర కథనానికి ర.భ.శాఖ అధికారులు స్పందించి రోడ్డుపై మట్టి కుప్పలను తొలగించారు.

బ్రాహ్మణ, వేద పరిషత్తు పూర్వాధ్యక్షుడు ధ్రువుడు మృతి

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు బ్రాహ్మణ సేవా సంఘం, వేద పరిషత్తు పూర్వాధ్యక్షుడు రంగావఝ్ఝల ధ్రువుడు (87) సోమవారం ఉదయం మృతి చెందారు. పట్టణ ప్రముఖులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు, బ్రాహ్మణ సంఘానికి చేసిన సేవలను కొనియాడారు. సంఘ నాయకులు టీఎన్‌వీ రమణమూర్తి, అనుపిండి చక్రధరరావు, డీఆర్‌ఎస్ఎన్ శాస్త్రి, పిల్లలమర్రి సర్వేశ్వరరావు, మురళీకృష్ణ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు సంతాపారు.

వరకట్నం వేధింపులపై కేసు

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు పట్టణ పరిధి అచ్చాయమ్మకాలనీకి చెందిన వీరవల్లి కామాక్షిని రాజమహేంద్రవరానికి చెందిన దుర్గాప్రసాద్‌కు ఇచ్చి 2013 మార్చిలో వివాహం చేశారు. కొన్నాళ్లు బాగానే ఉన్నా ఈ మధ్య అధిక కట్నం తేవాలంటూ భర్త వేధిస్తున్నాడు. అత్త, మామ అతనికి సహకరిస్తున్నారు. దీనిపై కామాక్షి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరుల అరెస్టు

పెరవలి: పెరవలి, ఖండవల్లిలో తొమ్మిది మంది జూదరులను సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 7,090 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

వెతలు తీర్చే పురమిత్ర

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం, నిడదవోలు

పురాల్లో దీర్ఘకాలిక సమస్యల మాటెలా ఉన్నా క్షేత్ర స్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పనలో అలసత్వం కనిపిస్తోంది. వెతలు తీర్చాలంటూ పలుమార్లు పుర కార్యాలయానికి తిరగాల్సిన అవస్థలకు ప్రభుత్వం పురమిత్ర యాప్‌తో చెక్ పెట్టనుంది. మీ వీధిలో విద్యుద్దీపం వెలగడం లేదా..? చెత్తాచెదారం తొలగించడం లేదా..? తాగునీరు సమయానికి రావడం లేదా..? మీ అరచేతిలోని చరవాణి ద్వారా ఈ సమస్యలను మీరే పరిష్కరించుకోవచ్చు. ఏఐ సాంకేతికతతో పురమిత్ర యాప్‌ను తెరపైకి తెచ్చింది. ఉన్నచోటి నుంచే సమస్యను తెలిపి ఇట్టే పరిష్కరించుకోవచ్చు. ప్లేస్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు నమోదు చేస్తే చాలు.

● కొవ్వూరు డివిజన్‌లోని కొవ్వూరు, నిడదవోలు పురపాలక సంఘాల పరిధిలో 49 వార్డులు ఉన్నాయి. ఈ రెండు పట్టణాల్లోనూ కలిపి 26,660 గృహాలలో సుమారు 90 వేల మంది జనాభా నివసిస్తున్నారు.

ఇంటి నుంచే ఫిర్యాదు.. పరిష్కారానికి తోడ్పాటు

కొరవడిన ప్రచారం..

పట్టణ వాసుల్లో దాదాపుగా ప్రతి ఇంట్లోనూ కచ్చితంగా ఒకరికైనా స్మార్ట్‌ఫోన్ ఉంటోంది. అయినా ఆశించిన మేర ప్రజా శ్రేయస్సు కోసం తెచ్చిన నూతన విధానం వైపు అడుగులు పడటం లేదు. సంబంధిత అధికారులు సైతం యాప్‌పై ప్రచారం విషయంలో పెద్దగా దృష్టి సారించకపోవడం మరో లోపంగా తెలుస్తోంది.

ఎనిమిది విభాగాల్లో..

● పురమిత్ర యాప్‌లో ఎనిమిది విభాగాలు ఉన్నాయి. ఆయా విభాగాలకు సంబంధించిన అంశానికి తగ్గట్లు సమస్యను పొందుపర్చాలి. లేదంటే చిత్రం తీసి అప్‌లోడ్ చేసినా సరిపోతుంది. ● ఏఐ పరిజ్ఞానంతో చిత్రం తీసిన ప్రదేశం ఇట్టే తెలిసిపోతుంది. నిర్దిష్ట గడువులోపు సమస్య పరిష్కారం అవుతుంది. పరిష్కారం కాకపోతే ఆయా విభాగాలకు పైఅధికారులు తాఖీదులు జారీ చేస్తారు. ● మనం చెప్పిన సమస్య ఏ దశలో ఉందో కూడా తెలుసుకోవచ్చు. దీంతోపాటు నీటి, ఆస్తి పన్నులు సైతం చెల్లించే సౌకర్యం ఉంది. జనన, మరణ ధ్రువపత్రాలు, వివాహ రిజిస్ట్రేషన్ పత్రాలు సైతం పొందవచ్చు.

పట్టణం	గృహాలు	యాప్ నిక్షిప్తమైనవి	అందిన ఫిర్యాదులు
కొవ్వూరు	13320	2552	205
నిడదవోలు	13340	2332	189

మీ కోసం

అవగాహన కల్పిస్తున్నాం..

సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పురమిత్ర యాప్‌ను పట్టణ వాసులు సద్వినియోగం చేసుకోవాలి. సమస్యను యాప్‌లో నమోదు చేస్తే నిర్దేశిత కాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.
– సీహెచ్ నాగనరసింహారావు, పురపాలక ఆర్డీ

వృద్ధుల సంరక్షణ బాధ్యత పిల్లలదే

ఉండ్రాజవరం: వృద్ధులైన తల్లిదండ్రులను సంరక్షించాల్సిన బాధ్యత పిల్లలదేనని న్యాయసేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీరు కాకర్ల నరసన్న అన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో ఉండ్రాజవరంలోని వృద్ధాశ్రమంలో సోమవారం తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధుల ఇబ్బందులను తెలుసుకుని సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా న్యాయం పొందే అవకాశం ఉందని వివరించారు.

వీసీ ప్రసన్నశ్రీకి అవార్డు హర్షణీయం

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఎస్.ప్రసన్నశ్రీకి రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డు లభించడం హర్షణీయమని భాజపా సెయిల్ మాజీ సభ్యుడు, నియోజకవర్గ భాజపా ఇన్‌ఛార్జీ, సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్నచౌదరి అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గిరిజన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దశాబ్దాలుగా ఆమె చేసిన కృషికి లభించిన గౌరవమే ఈ అవార్డు అని అన్నారు. ఆదివాసీలకు సంబంధించిన అరుదైన సమాచారాన్ని లిఖితరూపంలో నిక్షిప్తం చేసి, భావితరాలకు అందించే మహత్తర కార్యక్రమానికి ఆమె శ్రీకారం చుట్టారని ప్రశంసించారు.

(c) eenadu

బసవేశ్వర వైభవం!

బెంగళూరు వీధులన్నీ కార్తీక శోభతో మెరిసిపోతున్నాయి. వేనవేల భక్తులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బసవనగుడి దొడ్డ బసవ ఆలయ 'వేరుసెనగ' జాతర సందర్భంగా కొత్త ప్రపంచం ఆవిష్కృతమైనట్లయింది. నగర నడిబొడ్డున పూర్తి పల్లె వాతావరణం తాండవమాడింది. వేలాది వేరుసెనగ రాసులు.. వాటి చెంత పరుగులు తీసే బసవ జ్ఞులు.. వాటికి దండం పెట్టుకునే బాలలు.. వెరసి ఈ జాతర సందడిని పెంచింది. ఆలయ వీధి కిక్కిరిసిపోగా... అక్కడే పూజకు తరలించుకొచ్చిన వృషభరాజులకు మహిళలు ఆహారాన్ని అందిస్తున్న చిత్రాలు ఇక్కడ చూడొచ్చు. -న్యూస్‌టుడే, శివాజీనగర

హస్తినలో మాటల కుస్తీ

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేతో చర్చిస్తున్న సిద్ధరామయ్య

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి మార్పు ఉండదని సిద్ధరామయ్య వర్గానికి చెందిన నేతలు ఇప్పటికే స్పష్టం చేసినా.. ఊహాగానాలు మాత్రం కొనసాగుతున్నాయి. మంత్రివర్గ విస్తరణ, మార్పులు చేర్పులు ఉంటే, తాము అమాత్య పదవికి దూరం అవుతామని కొందరు ఆందోళన చెందుతున్నారు. మంత్రిగా అవకాశం దక్కించుకోవాలని మరికొందరు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కర్ణాటక భవన్‌లో సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కొందరు మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో సోమవారం మధ్యాహ్నం ప్రత్యేకంగా మాట్లాడారు. పార్టీ అగ్ర నేతలు రాహుల్‌గాంధీ, సోనియా గాంధీతో సిద్ధు ఇప్పటికే ఓ విడత చర్చలు జరిపారు. ముఖ్యమంత్రిగా తానే పూర్తి కాలం కొనసాగేందుకు అవకాశం ఇవ్వాలని పరోక్షంగా అధిష్ఠానాన్ని కోరిన ఆయన.. తదుపరి (2028) ఎన్నికలకు శివకుమారును ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రతిపాదిద్దామని సూచించినట్లు సమాచారం. మరోవైపు పార్టీ అధిష్ఠానం తనను ఏ విషయమైనా అడిగేంత వరకు మౌనంగా ఉండాలని శివకుమార్ భావిస్తున్నారు.

ఖర్గేతో సుదీర్ఘ చర్చలు..

బెళగావిలో వచ్చే నెల శాసనసభ సమావేశాల అనంతరం విస్తరణ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కోరుకుంటుండగా.. సమావేశాలు ప్రారంభమయ్యేలోగా పూర్తి చేయాలని సిద్ధరామయ్య పట్టుదలతో ఉన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సిద్ధరామయ్య సోమవారం సాయంత్రం మాట్లాడారు. ఖర్గే నివాసంలోనే వీరిద్దరూ సుదీర్ఘంగా చర్చించుకున్నారు. మంత్రివర్గ విస్తరణపైనే వారిద్దరి మధ్య చర్చలు జరిగాయని సమాచారం. డీకే శివకుమార్ ఆదివారమే ఖర్గేతో మాట్లాడారు. 'పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ అధ్యక్షుడు సమావేశం కావడం సర్వసాధారణం. ఇందులో కొత్తేమీ లేదు. పార్టీకి సంబంధించిన అంశాలనే మాట్లాడుకున్నాం' అని డీకే ఇప్పటికే వివరణ ఇచ్చారు. ఒకవేళ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు అధిష్ఠానం ఆమోదం తెలిపితే.. సిద్ధరామయ్య పూర్తికాలం సీఎంగా కొనసాగేందుకు అనుమతి లభించినట్లేనని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మంత్రివర్గంలో మార్పులు చేస్తే.. అసంతృప్తి ఆజ్యంగా మారుతుందని కొందరు లెక్కగడుతున్నారు. రాష్ట్రంలో ఇక రెండు మూడు అధికార కేంద్రాలు ఏర్పాటవుతాయని కాంగ్రెస్ అధిష్ఠానం భయపడుతోంది. బిహార్ ఎన్నికల్లో ఎదురైన ఘోరపరాజయం కర్ణాటక స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎదురు కాకుండా ఉండాలంటే ముఖ్యమంత్రి, మంత్రుల మార్పును కొన్ని రోజులు వాయిదా వేయడమే ఉత్తమం అని కొందరు భావిస్తున్నారు.

ప్రధాని మోదీతో చర్చలు జరుపుతున్న సిద్ధరామయ్య

రాయచూరులో ఎయిమ్స్ స్థాపించరూ..

ప్రధానమంత్రికి సిద్ధు విన్నపం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కృష్ణ భైరేగౌడతో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి వినతిపత్రాన్ని ఇచ్చామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. రాయచూరులో ఎయిమ్స్ ఏర్పాటు, వరదతో పంట నష్టపోయిన రైతులకు అందించేందుకు రూ.2100 కోట్ల పరిహారం, మేకెదాటు ప్రాజెక్టుకు అనుమతులు, దీర్ఘ కాలంగా రాష్ట్రం కోరుతున్న నీటి ప్రాజెక్టులకు అనుమతులు, గతంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ఆయా ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని ఇచ్చామని చెప్పారు. రాయచూరులో ఎయిమ్స్ ఏర్పాటుకు భూమిని ఇప్పటికే గుర్తించామన్నారు. జలజీవన్ మిషన్‌కు కేంద్ర నుంచి రావలసిన రూ.13 కోట్ల నిధుల విడుదలలో జాప్యం జరుగుతోందని చెప్పారు. రాష్ట్రంలో 86 శాతం ఎక్కువ నివాసాలకు కుళాయిల ద్వారా నీటిని అందిస్తున్నామని, మిగిలిన లక్ష్యాన్ని చేరుకునేందుకు కేంద్రం నుంచి నిధులు సకాలంలో విడుదల కావడం లేదని ప్రధాని దృష్టికి తీసుకువెళ్లామన్నారు. చెరకు రైతులు టన్నుకు రూ.3500 కోరుతున్నారని, తాము రూ.3300 ప్రకటించగా మిగిలిన మొత్తాన్ని కేంద్రం తరపున అందించాలని ప్రతిపాదించారు. మేకదాటు, కృష్ణా ట్రిబ్యునల్, ఎగువ భద్ర, కలసా-బండూరి తదితర ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేస్తే వేగంగా పనులు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ప్రధానికి వివరించామని సిద్ధు విలేకరులకు వివరించారు.

కేసరిదళం.. కింకర్తవ్యం?

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి పీఠంలో మార్పులు జరిగితే అధికార పార్టీలో చీలికలు వస్తాయని భాజపా భావిస్తోంది. సిద్ధరామయ్యను పూర్తి సమయం కొనసాగిస్తే, విషయాధారిత అంశాలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని కాషాయ పార్టీ యోచిస్తోంది. ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం డీకేకు అవకాశం ఇవ్వడం లేదని గత రెండు నెలలుగా కర్ణాటక భాజపా ప్రకటనలు గుప్పిస్తూ వచ్చింది. 'అది వారి అంతర్గత వ్యవహారం. దానిలో మీ జోక్యం, వ్యాఖ్యలు అవసరం లేదు' అని ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భగవత్ పార్టీ నాయకులకు హితబోధ చేయడంతో కాషాయ పార్టీ నేతలు తాత్కాలికంగా మౌనాన్ని ఆశ్రయించారు. డీకే పుట్టుకతోనే పోరాట యోధుడని, ఇన్నేళ్లుగా పార్టీ అధిష్ఠానం ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటిస్తున్నారని కొందరు నేతలు విశ్లేషిస్తున్నారు. ముందుగా హామీ ఇచ్చిన ప్రకారం తనను ముఖ్యమంత్రి చేయాలని కోరతారని ఆయన వర్గం నేతలు భావిస్తున్నారు. శివకుమార్‌కు సోనియా, ప్రియాంక, కర్ణాటక కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యుడు రణదీప్ సింగ్ సూర్జేవాలా మద్దతు ఉంది. సిద్ధరామయ్యకు రాహుల్‌గాంధీ, మరో సీనియరు నాయకుడు వేణుగోపాల్ వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. కేసీ వేణుగోపాల్‌తో ఇప్పటికే సిద్ధరామయ్యకు మద్దతుగా నిలుస్తున్న నేతలు మంతనాలు జరిపారు. తక్షణమే త్వరపడి ప్రకటనలు చేయకుండా, బెళగావిలో శీతాకాల శాసనసభ సమావేశాలు పూర్తయ్యే వరకు వేచి చూడాలని ఉప ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఒక వేళ ముఖ్యమంత్రి స్థానం కేటాయిస్తే, పార్టీ అధ్యక్ష స్థానం నుంచి తప్పుకొనేందుకు సిద్ధమని ఆయన ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు.

భవంతి పైనుంచి భర్తను తోసేసిన భార్య

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నాలుగు అంతస్తుల భవనం నుంచి భర్తను భార్య కిందకు తోసి హత్య చేసిన సంఘటన ఆదివారం రాత్రి ఆంధ్రహళ్లి పోలీసుఠాణా పరిధి మంజునాథ్‌లేఔట్‌లో కలకలం రేపింది. ఈ ఘటనలో వెంకటేశ్(65) అనే వ్యక్తి మరణించినట్లు పోలీసులు గుర్తించారు. మేనమామ రంగస్వామితో కలిసి నిందితురాలు పార్వతి ఈ దారుణానికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. పెయింటింగ్ పని చేసే వెంకటేశ్ మొదటి భార్యను విడిచిపెట్టి ఆరేళ్ల కిందట పార్వతిని పెళ్లి చేసుకున్నాడట. ఆస్తిని తన పేరిట రాయాలంటూ ఆమె గొడవపడినట్లు సమాచారం. ఈ వ్యవహారంలోనే ఆయనను పైనుంచి కిందకు తోసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితురాలు, ఆమెకు సహకరించిన మేనమామను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు.

ఒంటరి మహిళ దారుణహత్య

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బొమ్మసంద్ర-హొంగసంద్ర పరిధిలోని మునిసుబ్బరెడ్డిలేఔట్‌లో ఓ అపార్ట్‌మెంట్‌లో ఒంటరిగా నివసిస్తున్న ప్రమోదా (35) అనే యువతి ఆదివారం రాత్రి దారుణహత్యకు గురయ్యారు. కత్తులతో పొడిచి కడతేర్చారని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్రమ సంబంధ వ్యవహారమే ఈ హత్యకు కారణమై ఉండవచ్చని అంచనాకు వచ్చారు. ఉత్తర కన్నడ జిల్లా శిరసికి చెందిన ఆమె బొమ్మనహళ్లి గార్మెంట్ కంపెనీలో పని చేసేది. సొంత ఊరికే చెందిన సురేష్ ఆమెను 18 ఏళ్ల కిందట పెళ్లి చేసుకున్నాడు. కొన్నేళ్ల నుంచి ఆమె భర్తకు దూరంగా ఉండేది. ఈ క్రమంలో హత్యకు గురైంది. బొమ్మనహళ్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం గాలిస్తున్నారు.

ప్రయాణికుడి విచిత్ర చేష్టలు

బెంగళూరు (అడుగోడి), న్యూస్‌టుడే : మైసూరు నుంచి క్యాబ్‌లో బెంగళూరు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణిస్తున్న సంతోశ్ (35) అనే వ్యక్తి సోమవారం ఉదయం ఇక్కడి మేక్రికూడలిలో డ్రైవర్‌పై దాడికి తెగించాడు. దాడికి పాల్పడిన వ్యక్తిని సదాశివనగర పోలీసులు గుర్తించారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండటంతో విమానాశ్రయానికి వేగంగా చేరుకోలేక పోవడంతో డ్రైవర్‌తో ప్రయాణికుడు గొడవకు దిగాడు. సంతోష్ క్యాబ్ దిగి డ్రైవర్‌పై దాడికి పాల్పడ్డాడు. ఆ వాహనం ఎక్కి అల్లరి మొదలుపెట్టాడు. ట్రాఫిక్ ఆగిపోయింది. ట్రాఫిక్ పోలీసులు నచ్చచెప్పేందుకు ప్రయత్నించగా వారిపైనా దాడి చేశాడు. చివరికి ఆ వ్యక్తిని కట్టేసి అదుపు చేశాక ఠాణాకు తరలించారు.

నందికేశుడికి దీపహారతి

బెంగళూరు మల్లేశ్వరం ఆలయం వీధి దక్షిణ ముఖ నంది తీర్థ క్షేత్రంలో మహాశివ లింగానికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవదేవుడు కొలువుదీరిన చోట.. మండపాల వరుసల్లో లక్షదీపాలను వెలిగించి కార్తీక వైభవాన్ని సృష్టించారు. జలధారలతో అలరారే కోవెలలో దీపకాంతుల తోరణాలు మిరమిట్లుగొలిపాయి. **-న్యూస్‌టుడే, మల్లేశ్వరం**

మురిసిన చాముండీకొండ

కార్తీక చివరి సోమవారం సందర్భంగా మైసూరు నగర చాముండీ మాత మెట్ల మార్గంలో కొలువుదీరిన మహా బసవేశ్వరుడికి కుంభాభిషేకం నిర్వహించారు. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన మండపం పైనుంచి అభిషేక జలాన్ని విగ్రహంపైకి కుమ్మరించారు. పూలహారాలు, శ్రీగంధాలతో బసవేశ్వరుడు తులతూగుతున్న అద్భుత దృశ్యకావ్యమిదీ! సాయంత్ర వేళ అక్కడే దీపకాంతులు కొత్త కళ తెచ్చిపెట్టాయి. **-న్యూస్‌టుడే, మైసూరు**

కొరకుడుపడని చెరకు

రాష్ట్రంలో చెరకు రైతుల ఆందోళన తగ్గనే లేదు. ఓ వైపు బాగలకోటెలో ఆందోళన తీవ్ర ఉద్రిక్తత ప్రోదిచేసి.. చల్లారగా.. ఇతర జిల్లాల్లో రైతులు ఉద్యమబాటను కొనసాగిస్తున్నారు. కలబురగి నగర వీధుల్లో చెరకు సాగుదారులు సోమవారం ధర్నా నిర్వహించారు. గిట్టుబాటు ధర కల్పించాలని, టన్నుకు కనీసం రూ.3,500 ఇవ్వాలని డిమాండు చేశారు. **-న్యూస్‌టుడే, కలబురగి**

బస్సు సృష్టించిన విధ్వంసం

ప్రమాదంలో ఒకరి మృతి

హాసన, న్యూస్‌టుడే : చెన్నరాయపట్టణ హిరిసావె గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఎంసీ దేవరాజ్ (54) అనే వ్యక్తి మరణించారు. హాసన నుంచి బెంగళూరుకు వస్తున్న ప్రైవేటు బస్సు మొదట కారును ఢీకొట్టి, సర్వీసు రోడ్డులో వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని తాకింది. బైకు నడుపుతున్న దేవరాజ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించారు. కారు, రహదారి పక్కన ఉన్న కొద్ది వాహనాలు ధ్వంసమయ్యాయి. ఖాళీగా వెళుతున్న బస్సులో డ్రైవరు, కండక్టర్ చిన్నపాటి గాయాలతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు.

కారాగార గోడ దూకి విచారణ ఖైదీ మృతి

బీదర్, న్యూస్‌టుడే : తల్లిని హత్య చేసిన కేసులో విచారణ ఖైదీగా ఉన్న ఖండప్ప మేత్రె (46) అనే వ్యక్తి కారాగారంలో ఒక చెట్టుపై నుంచి గోడపైకి చేరుకుని.. కిందకు దూకి గాయపడి మరణించాడు. కారాగార సిబ్బంది, సహ ఖైదీల దాడిలోనే మేత్రె మరణించాడని అతని కుటుంబ సభ్యులు సోమవారం ఆరోపించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న తన తల్లి సుందరీబాయిని నిందితుడు హత్య చేయడంతో హులసూరు ఠాణా పోలీసులు అతన్ని అరెస్టు చేసి హుమ్నాబాద్‌లోని కారాగారానికి పంపించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రైతన్న మరణం.. దారుణం

దావణగెరె, న్యూస్‌టుడే : జగళూరు తాలూకా దిద్దిగి గ్రామంలో రోటవేటర్ యంత్రానికి చిక్కుకుని నారప్ప (30) అనే రైతు సోమవారం మరణించారు. ట్రాక్టరు నడుపుతున్న డ్రైవరు పక్కన కూర్చున్న ఆయన ఒక్కసారిగా అదుపుతప్పి కిందపడిపోయారు. వెనుకే వస్తున్న రోటవేటర్ ఆయనపై నుంచి వెళ్లగా నారప్ప దేహం ఛిద్రమైంది. జగళూరు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అందంగా.. అంతర్జాల మోసం

బాణసవాడి, న్యూస్‌టుడే : కుమార్తెను రూపదర్శిని (మోడల్)గా చేయాలనే ఆశతో ఓ తల్లి చివరికి రూ.3.74 లక్షలు పోగొట్టుకున్న సంఘటన నగరంలో వెలుగులోకి వచ్చింది. మోసానికి గురైన సుమా అనే బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసుఠాణాలో ఫిర్యాదు చేశారు. కుమార్తె కోసం సామాజిక మాధ్యమాల్లో వివరాలు సేకరించారు. నెట్ వేదికపై ఓ లింక్ దొరికింది. అందులో సంప్రదిస్తే కొందరు పరిచయమయ్యారు. ఆమెకు నిందితులు ఓ టాస్క్ ఇచ్చి రూ.11 వేలు పంపించాలని ఓ బ్యాంకు ఖాతా సంఖ్య ఇచ్చారు. తరువాత దశలవారీగా ఆమె వద్ద రూ.3.74 లక్షలు లాగేశారు. చివరికి.. మోసపోయినట్లు గ్రహించిన ఆమె.. చివరికి సైబర్ క్రైమ్ పోలీసుఠాణాలో సోమవారం ఫిర్యాదు చేశారు.

భవితకు చుక్కాని.. టెక్ సదస్సు!

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : రాజధాని నగర శివార్లలోని మాదావర సమీప బెంగళూరు వస్తు ప్రదర్శన కేంద్రంలో మంగళవారం నుంచి ఆసియా ఖండంలోని అతిపెద్ద సాంకేతిక కార్యక్రమం 'బెంగళూరు టెక్ సదస్సు-2025' ప్రారంభం కానుంది. వరుసగా 28వ ఏడాది నిర్వహిస్తున్న ఈ సదస్సు గురువారం సాయంత్రం వరకు కొనసాగుతుందని ఐటీ, బీటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే వెల్లడించారు. వందకు పైగా సదస్సుల్లో ఆయా దేశాలకు చెందిన 500 మందికి పైగా నిపుణులు పాల్గొంటారని ప్రకటించారు. 'ఫ్యూచరైజ్డ్' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్న సదస్సును ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రి ఎంబీ పాటిల్, కియోనిక్స్ అధ్యక్షుడు శరత్ బచ్చేగౌడ, పోలాండ్, జర్మనీ, ఆస్ట్రేలియా తదితర దేశాలకు చెందిన ప్రతినిధులతో కలిసి ప్రారంభిస్తున్నామని ఇక్కడ నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. మూడు రోజుల సదస్సుకు కనీసం 50 వేల మంది హాజరవుతారని అంచనా అని తెలిపారు. సదస్సులో ఐటీ, స్టార్టప్, స్పేస్ టెక్ విధానాలను ప్రకటిస్తామని ప్రకటించారు. ఈ ఏడాది సదస్సులో వివిధ రంగాలకు చెందిన గ్రూపు కెప్టెన్లు శుభాంశు శుక్లా, సానియా మీర్జా, అంకుర్ వారికో, రిచా ఘోష్, కైవల్య వోహ్రా తదితరుల ప్రసంగాలు ఉంటాయని వివరించారు. ఐటీ, బీటీ శాఖ ఉన్నతాధికారులు, బెంగళూరు టెక్ సదస్సు ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

అధికారులతో కలిసి లాంఛనాలను ప్రదర్శిస్తున్న ప్రియాంక్ ఖర్గే, శరత్ బచ్చేగౌడ

ఏమి తిన్నారో.. ఏమో!

భోజనం బల్ల వద్ద సిద్ధరామయ్య, డీకే శివకుమార్, మహదేవప్ప, బసవరాజ రాయరెడ్డి, సీతారాం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఎవరి మదిలో ఏ రాజకీయ ఎత్తుగడ ఉందో తెలియదు. అందరూ ఆకలి తీర్చుకోవడానికి ఒక్కచోట చేరి సందడి మాత్రం సృష్టించారు. దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు సోమవారం కర్ణాటక భవన్‌లో కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. మంత్రి హెచ్‌సీ మహదేవప్ప, ఎమ్మెల్యే బసవరాజ రాయరెడ్డి, ఎమ్మెల్సీలు ఎంఆర్ సీతారాం, డిసోజా తదితరులతో మాట్లాడుతూనే సిద్ధరామయ్య భోజనాన్ని పూర్తి చేశారు. కేంద్రం నుంచి పరిహార నిధులు, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు పొందే అంశాన్ని తాము చర్చించుకున్నామని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు.

సాయం కోరి వస్తే.. సామూహిక అత్యాచారం

యలబుర్గిలో నలుగురి అరెస్టు



బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : హోం గార్డుగా పని చేస్తున్న ఓ మహిళ (39)కు బలవంతంగా మద్యం తాగించి సామూహిక అత్యాచారానికి పాల్పడిన నలుగురిని కొప్పళ జిల్లా యలబుర్గ ఠాణా పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సంబంధిత అధికారులు వెల్లడించిన సమాచారం ప్రకారం.. తనకు పరిచయం ఉన్న వారిని ఆర్థిక సహకారం కోరేందుకు హొసపేటె నుంచి కుష్టగికి ఆదివారం సాయంత్రం ఆమె చేరుకుంది. అక్కడే ఆమె దుండగుల వలలో పడింది. ఆమెను నమ్మించి, తీసుకెళ్లి, బలవంతంగా మద్యం తాగించిన ఆ నలుగురూ చివరికి బెదిరింపులకు పాల్పడి, అత్యాచారానికి తెగించారు. చివరికి ఆమెను స్థానికులు కొందరు చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించగా.. పోలీసులు రంగంలోకి దిగారు. లక్ష్మణ కెంచప్ప కెరగుళి, బసవరాజ సక్రెప్ప, భీమప్ప మస్కి, శశికుమార్ అనే వ్యక్తులను అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

ఆసుపత్రిలో చేరిన పార్వతి సిద్ధరామయ్య

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య పార్వతి హఠాత్తుగా అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్న ఆమెను శేషాద్రిపురంలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స అనంతరం ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉందని వైద్యులు సోమవారం ఇక్కడ వెల్లడించారు. భార్య ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్న సిద్ధరామయ్య హస్తినలో నాయకులతో భేటీని వేగంగా పూర్తి చేసుకుని బెంగళూరుకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి కుమారుడు యతీంద్ర, ఇతర కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్దే ఉన్నారు.

స్థానిక పోరే కీలకం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ఈ ఏడాది చివరి నాటికి 47 నగర సభలు, 91 పుర సభలు, 49 పట్టణ పంచాయతీలు, ఇతర స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు అనువుగా వార్డులు, అధ్యక్ష- ఉపాధ్యక్ష స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. త్వరగా ఎన్నికల నిర్వహణకు అనువుగా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ వేసుకున్న అర్జీపై జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ సీఎం పుణచ్చల పీఠం విచారణ పూర్తి చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నగరాభివృద్ధి శాఖ అదనపు ముఖ్య కార్యదర్శికి నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను ధర్మాసనం వాయిదా వేసింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

గనినాడు జీన్స్‌కు గడ్డు కాలం

మూతపడిన జీన్స్ దుస్తుల శుద్ధి యూనిట్

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి జీన్స్‌కు దేశ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ జీన్స్ పరిశ్రమలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికిపైగా ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ పరిశ్రమ నుంచి వచ్చే కాలుష్య నీటితో భూగర్భ జలాలతో పాటు, వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని 36 వాషింగ్ యూనిట్లను పూర్తిగా మూసివేయాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారులు తాఖీదులు జారీ చేశారు. దీనిపై పరిశ్రమల యజమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎందుకీ కష్టాలు..

కరోనాకు ముందు బళ్లారి నగరంలో 83కిపైగా వాషింగ్

వాగులోకి విడుదల చేసిన కలుషితనీరు

36 వాషింగ్ యూనిట్లకు తాఖీదులు

యూనిట్లు పనిచేస్తుండేవి. కరోనా వ్యాప్తితో సహా వివిధ సమస్యల కారణంగా 30కిపైగా మూతపడ్డాయి. ప్రస్తుతం 53 వాషింగ్ యూనిట్లు పనిచేస్తుండగా వాటిలో 36 యూనిట్లకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి మూసివేయాలని తాఖీదులు జారీ చేసింది. ఇది జీన్స్ వాషింగ్ యూనిట్లకు పెద్ద సవాల్‌గా మారింది. రసాయన జలాల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటు చేయాలని పలువురు యజమానులు జిల్లా యంత్రాంగానికి మనవి పత్రాలు అందజేసినా ప్రయోజనం లేకపోయింది. జనవరిలో ఉప లోకాయుక్త నేతృత్వంలో ముండరగిలోని జీన్స్ వాషింగ్ యూనిట్లు, వాగులోకి విడుదల చేస్తున్న కలుషితనీటిని పరిశీలించి అధికారులపై మండిపడ్డారు. ఈ కలుషితనీటిని విడుదల చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. వాషింగ్ యూనిట్లకు తాఖీదులు జారీ చేయాలని గట్టిగా హెచ్చరించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని 36 వాషింగ్ యూనిట్లకు మొదట హెచ్చరించినా... ప్రయోజనం లేకపోవడంతో మూసివేయాలని తాఖీదులు జారీ చేశారు. దీంతో జిల్లాలో జీన్స్ పరిశ్రమ మనుగడ సందిగ్ధంలో పడింది.

విద్యుత్తు సరఫరా నిలిపేస్తారు

కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయ అధికారులు 36 యూనిట్లకు తాఖీదులు జారీచేశారు. ఇవి జెస్కాం అధికారులకు అందించడంతో వారు విద్యుత్తు కనెక్షన్లు తొలగించేందుకు సిద్ధమవుతున్నారు. ఫలితంగా వాషింగ్ యూనిట్లు మూతపడతాయి. - **డా.సిద్ధేశ్వర బాబు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి**

ఎందరికో ఉపాధి మార్గం

బళ్లారి నగరంలో 500కుపైగా జీన్స్ దుస్తుల తయారీ యూనిట్లు ఉన్నాయి. దుస్తుల తయారీతో లక్షమందికిపైగా ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ తయారయ్యే జీన్స్ దుస్తులు దేశ, విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఏటా రూ.కోట్ల వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి. రోజుకు 50 వేలకుపైగా దుస్తులు తయారవుతున్నాయి. పండగ, సీజన్ సమయంలో రెట్టింపు ఉత్పత్తి అవుతున్నాయి. విద్యుత్తు సమస్యలు, నీటి కొరత, కార్మికుల ఇబ్బందుల మధ్య జీన్స్ పరిశ్రమ నెట్టుకుంటూ వస్తున్నారు. జీన్స్ శుభ్రం చేసే యూనిట్ల నుంచి వచ్చే రసాయన మురుగునీటి శుద్ధీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో వాగులోకి విడుదల చేస్తున్నారు. నగర శివారు ప్రాంతమైన పరిశ్రమ ప్రాంతం నుంచి ముండరగి, వివిధ గ్రామాల మీదుగా చివరికి హగరి నదిలో కలుస్తోంది. రసాయనాలతో వాతావరణ కాలుష్యం, జలరాశులపై తీవ్ర ప్రభావం చూపుతోందని అధికారులు చెబుతున్నారు.

వాషింగ్ జీన్స్‌ను ఆరవేస్తున్న కార్మికుడు(పాత చిత్రం)

పరివార్‌పై ప్రియాంక్ రుసరుస

కలబురగి, న్యూస్‌టుడే: సంఘ పరివార్ నేతలు ఎట్టకేలకు కోర్టు ఆదేశాలను గౌరవించారని ఐటీ, బీటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే పేర్కొన్నారు. సంఘ పరివార్ నేతలు ఇప్పటికీ ప్రజలు, ప్రాంతాల మధ్య చీలికలు తీసుకువచ్చేందుకు నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వారి అక్రమాలను తాను దాఖలాలతో సహా త్వరలో విడుదల చేస్తానని చెప్పారు. సభ్యత్వ రుసుం, విరాళాలకు సంబంధించిన వివరాలను వారు బయట పెడితే, తాను కూడా ఆర్‌ఎస్‌ఎస్ చందా ఇస్తానని పేర్కొన్నారు. చిత్తాపురలో పథ సంచలనానికి మూడు లక్షల మంది వస్తారని డబ్బా కొట్టుకుని ఆర్‌ఎస్‌ఎస్, భాజపా నాయకులు భంగపడ్డారని ఎద్దేవా చేశారు. దేవాలయాల హుండీలకు వచ్చే కానుకలను ప్రభుత్వం లెక్క పెట్టి ప్రకటిస్తుందని- ఆర్‌ఎస్‌ఎస్‌కు వస్తున్న విరాళాల విషయాన్ని ప్రశ్నిస్తే వారికి ఎందుకు కోపం వస్తుందన్నారు. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా రైతులకు మద్దతుగా సంఘ పరివార్ నేతలు మాట్లాడలేదని గుర్తు చేశారు. తాము సమాజ సేవ చేస్తుంటామని, వరదలు, ఇతర విపత్తులు సంభవించినప్పుడు సాయం చేసేందుకు తామే ముందుంటామని ప్రకటనలు చేయడం మినహా వారు చేసిన సేవలు శూన్యమని విమర్శలు గుప్పించారు.

'ఈవీఎంలపై అనుమానాలు లేవు'

బెళగావి, న్యూస్‌టుడే: ఈవీఎంలపై మొదటి నుంచి పలువురికి అనుమానాలు ఉన్నాయని మంత్రి సతీశ్ జార్కిహొళి పేర్కొన్నారు. అన్ని జిల్లా, తాలూకా కేంద్రాల్లో వీటిని ప్రదర్శించి, వ్యత్యాసాలకు అవకాశం ఉందా లేదా అని ఎన్నికల కమిషన్ ప్రతి ఒక్కరికీ చూపించాలని, అనుమాన నివృత్తి చేయాలని సూచించారు. బిహార్ ఎన్నికల్లో గెలుస్తామని వేసుకున్న లెక్క తప్పడంతో బాధ కలిగిస్తుందని చెప్పారు. ఓటమికి ఈవీఎం కారణమని తాను భావించడం లేదని స్పష్టం చేశారు. ప్రజలకు మేలు చేస్తామని ఇచ్చిన వాగ్దానాలను వారు విశ్వసించకపోవడంతోనే ఇలా జరిగిందన్నారు. ఓటరు జాబితా పరిష్కరణ, ఎన్నికల అనంతరం కొన్ని ఈవీఎంలను అక్రమంగా తరలించిన ఆరోపణలపై తమ పార్టీ దర్యాప్తును కోరుతుందని చెప్పారు.

భూహక్కుల కోసం చలో బెంగళూరు

రాయచూరు,(మాన్వి): భూమి, వసతి హక్కుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 26న చలో బెంగళూరు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోరాట సమితి సంచాలకుడు కె.మరియప్ప తెలిపారు. ఆయన స్థానిక పత్రికాభవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భూమి పోరాటాలు, వసతి, అటవీ భూమి కోసం అనేక ఏళ్లుగా పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించడం లేదని ఆరోపించారు. రెవెన్యూ శాఖ నిబంధనలు పేదలకు శాపంగా పరిణమించాయన్నారు.

పేదలకు గూడు సమకూరేదెన్నడు?

ధర్నాలో పాల్గొన్న మురికివాడవాసులు

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే: రాజధాని నగరంలోని వివిధ మురికివాడల్లో నివసిస్తున్న పేదలకు గూడు చూపి, వాటి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బెంగళూరులోని స్వాతంత్ర్య ఉద్యానవనంలో కిషన్‌జగ్గీ వికాస్ సంఘటన నేతృత్వంలో సోమవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఆశ్రయ, మురికివాడల నిర్మాణ మండలి ఇళ్లకు సంబంధించి క్రమబద్ధీకరణ పత్రాలను యజమానులకు ఇవ్వలేదని ఆరోపించారు. దీని వల్ల మురికివాడ వాసులు అభద్రతా జీవనం సాగిస్తున్నారని భయాందోళన వ్యక్తం చేశారు. తక్షణం నివాసాలకు హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

తితిదేకు మరింత నెయ్యి సరఫరా

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : తిరుమలలో లడ్డూల తయారీకి అదనంగా నందిని బ్రాండు నెయ్యి పంపించాలని తితిదే కోరిందని కర్ణాటక పాల సమాఖ్య తెలిపింది. గత ఏడాది ఆగస్టు నుంచి తితిదేలో లడ్డూ తయారీకి నిత్యం 3.5 టన్నుల చొప్పున నెయ్యిని ఇప్పటి నుంచి పంపిస్తున్నారు. లడ్డూలకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఏడాదికి అదనంగా ఒక వెయ్యి మెట్రిక్ టన్నుల నెయ్యిని పంపించాలని ప్రతిపాదన వచ్చిందని సమాఖ్య ప్రతినిధులు తెలిపారు. బెంగళూరు నుంచి పంపిస్తున్న నేతి ట్యాంకర్లకు భద్రత కోసం తాళాలు వేయడంతో పాటు డిజిటల్ లాక్‌ను అమర్చుతున్నట్లు సంబంధిత అధికారులు వివరించారు. ఇలా చేస్తే.. దారి మధ్యలో కల్తీకి అవకాశం ఉండదని వెల్లడించారు.

శాసనపద్ధతుల అధ్యయనానికి ముందడుగు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : కర్ణాటకలో శాసన పద్ధతులు, విధానాలను అధ్యయనం చేసేందుకు బవేరియా నుంచి వచ్చిన పార్లమెంటు సభ్యులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్ సోమవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బెంగళూరులో మంగళవారం నుంచి ప్రారంభమవుతున్న బెంగళూరు టెక్ సమ్మిట్-2025లో పాల్గొనేందుకు వచ్చిన ప్రతినిధులు, బవేరియా పార్లమెంటు అధ్యక్షురాలు ఐసీ ఐనర్‌తో ఆమె వివిధ అంశాలను చర్చించారు. కర్ణాటకలో పాలనా విధానం, ఇక్కడి కళలు, సంప్రదాయాలను శాలిని ఆమెకు వివరించారు. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్వహిస్తున్న 'కళాలోక'ను సందర్శించాలని సూచించారు. తమ దేశ పార్లమెంటు పనితీరును అధ్యయనం చేసేందుకు చట్టసభ ప్రతినిధులతో రావాలని ఐనర్ ఇదే సందర్భంలో శాలిని రజనీశ్‌కు ఆహ్వానం పలికారు.

లాంఛనాలను ప్రదర్శిస్తున్న శాలిని రజనీశ్, బవేరియా పార్లమెంటు ప్రతినిధులు

జ్ఞాపికను పరిశీలిస్తున్న ఐసీ ఐనర్

రైతులను నట్టేట ముంచే నిర్ణయాలు తగవు

హొసపేటె, న్యూస్‌టుడే: తుంగభద్ర ఆయకట్టు రైతులను నట్టేట ముంచే నిర్ణయాలు తీసుకోవడం తగదు. తుంగభద్రలో నిల్వల్లో రెండో పంటకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిరుగుప్ప తాలూకా కరూరు రైతులు చేపట్టిన పాదయాత్ర సోమవారం హొసపేటెకు చేరుకుంది. పలు సంఘాలు ఆందోళనకు సంఘీభావం తెలిపాయి. ఈ సందర్భంగా రైతులు తుంగభద్ర మండలి కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళన తీవ్రతరం చేశారు. ఆందోళనకు నేతృత్వం వహించిన రైతులు మాట్లాడుతూ.. జలాశయంలో సుమారు 75 టీఎంసీల నీటినిల్వ ఉన్నప్పటికీ రెండోపంటకు విడుదల చేయకూడని నిర్ణయాలు తీసుకోవడం అనుమానంగా ఉందని దుయ్యబట్టారు. రైతుల జీవితాలతో ఆడుకునే హక్కు వీరికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యంతో 'గేట్లు బిగించినప్పుడు.. దీనికి రైతులే మూల్యం చెల్లించాలా?' అని నిలదీశారు. ఈ సందర్భంగా మండలి అధికారులతో చర్చలు జరిపారు. 'ఐసీసీ నిర్ణయాలను అమలు చేయడం మా కర్తవ్యం, నీటి విడుదలపై తమకు ఎలాంటి ప్రత్యేక అధికారాలు లేవని డ్యాం ఇంజినీర్లు స్పష్టం చేయడంతో రైతులు ఆందోళనను తాత్కాలికంగా విరమించినట్లు శ్రీనివాస క్యాంపు రైతు సురేంద్ర 'న్యూస్‌టుడే'కు తెలిపారు. బళ్లారి, విజయనగర జిల్లాల ఎమ్మెల్యేలతో మరోసారి సమావేశమై చర్చలు జరుపుతామన్నారు. ప్రముఖులు కరియప్ప గుడమని, మాధవరెడ్డి, కాళిదాస్, నాగయ్య, వెంకటేశ్, పంపనగౌడ, చిదానంద తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర మండలి కార్యాలయం ఎదుట బైఠాయించిన రైతులు

పోటీ పరీక్షల్లో విజయానికి పట్టుదల ముఖ్యం

మాన్వి,న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీ పరీక్షలనగానే భయపడాల్సిన పనిలేదని, నిరంతర అధ్యయనం, శ్రమ, పట్టుదల ఉంటే ఐఏఎస్, ఐపీఎస్, కేఏఎస్ చేయడం కష్టమేమీకాదని తాలూకా పంచాయతీ కార్యనిర్వహణ అధికారి పురురాజ్‌సింగ్ సోలంకి (ఐఏఎస్) పేర్కొన్నారు. అఖిల భారత వీరశైవ లింగాయత మహాసభ, కల్మఠ శిక్షణ సమూహ సంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన ఒక రోజు కార్యశాలను ప్రారంభించి మాట్లాడారు. తాను ఐఏఎస్ పూర్తి చేసిన నాటి సంగతులు వివరించారు. తహసీల్దార్ భీమరాయ రామసంద్ర మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 371జె అమల్లో ఉన్నందున ఉత్తమ ఉద్యోగ అవకాశాలున్నాయని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విజయపుర చాణక్య కెరియర్ అకాడమీ సంస్థాపకుడు ఎన్.ఎం. బిరాదర్ రూపొందించిన మెలకువలను వివరించారు. నీలగల్ రేణుకా శివాచార్య మహాస్వామి సాన్నిధ్యం వహించారు. కల్మఠ సంస్థ పరిపాలనాధికారి సంగయ్యస్వామి, వీరశైవలింగాయత్ మహాసభా తాలూకా అధ్యక్షుడు అరుణ్ చెందా, కళాశాల ఉపన్యాసకుల సంఘం అధ్యక్షుడు ఆంజినేయ హాజరయ్యారు.

కార్యశాలను ప్రారంభిస్తున్న పురురాజ్‌సింగ్ సోలంకి

ఆలయాలకు కార్తిక దీప శోభ

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: కార్తిక మాసం చివరి సోమవారం వివిధ దేవాలయాలు దీపాలతో శోభించాయి. శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వందలాది మంది భక్తులు దేవాలయాలకు తరలి రావడంతో వరుసలో నిరీక్షించి దర్శనం చేసుకోవాల్సి వచ్చింది. పట్టణంలోని శ్రీకంఠేశ్వర, కన్యకా పరమేశ్వరి, వేంకటేశ్వర, వినాయక ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

శ్రీ కంఠేశ్వర స్వామి వారికి అలంకారం

దేవాలయంలో కార్తిక దీపాలు వెలిగించిన భక్తులు

కొడగులో రేస్ పోటీల సందడి

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : భారత జాతీయ మోటారు ర్యాలీ పోటీల్లో మంగళూరుకు చెందిన డైనమిక్ రేసర్లు మస్క రెన్హాస్, కొడుగు వాసి గగన్ కురుంబయ్య జంట విజేతలుగా నిలిచారు. పొన్నంపేటలో 279.23 కిలోమీటర్ల దూరంతో ముగిసిన ఈ పోటీలు మట్టపెరంబూ, యెమ్మెగుండీ, మార్గోలీ, ఓషాలీ కాఫీ ఎస్టేట్, మట్టి దారుల మీదుగా సాగాయి. జాతీయ ఛాంపియన్ కరణ్‌కదూర్, కో-డ్రైవర్ మూసా షరీఫ్‌తో పాటు పేరుగాంచిన రేసర్లు బరిలో పాల్గొన్నారు.

సాధించిన జ్ఞాపికలతో తొలి మూడు స్థానాలు దక్కించుకున్న సాహసికులు

రేసింగ్‌లో ధ్రువ్ దూకుడు

ట్రాక్‌పై పరుగులు తీస్తున్న రేస్ కార్లు

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: జాతీయ కార్ రేసింగ్ ఛాంపియన్‌షిప్‌లో బెంగళూరు ఆటగాడు ట్రోఫీ గెలుచుకున్నాడు. తమిళనాడులోని కోయంబత్తూరు చెట్టిపాళ్యంలో శని, ఆదివారాల్లో కార్ రేసు కొనసాగింది. ఎపీజీ ఫార్ములా-4 రేస్‌లో బెంగళూరుకు చెందిన ధ్రువ్ గోసామి విజేతగా నిలిచాడు. రుగన్ ఆల్వా రెండోస్థానం, దిల్జిత్ మూడోస్థానంలో నిలిచారు. నోవిస్ కప్ పోటీలో భువన్ భాను మొదటిస్థానం, పొళ్లాచ్చికి చెందిన లోకిత్లింగేశ్ రవి రెండోస్థానం, అభిజిత్ మూడోస్థానంలో నిలిచారు. మోటార్ సైకిల్ స్టంట్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

గంగావతిలో గంజాయి పట్టివేత

గంగావతి,న్యూస్‌టుడే: గంగావతి తాలూకా చిక్కజంతకల్‌లో 5.777 కిలోల గంజాయిని పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంతకల్లుకు చెందిన గోపాల్ వాల్మీకి(32), మస్తాన్(31), షేక్ మెహబూబ్(23), శేఖర్ మల్లప్పశెట్టి(39) అనే వ్యక్తులను బంధించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి గంజాయి తెచ్చి వీరు గంగావతి పరసరాల్లో విక్రయించేవారని పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ గంజాయి విలువ రూ.2.80 లక్షలు ఉంటుందన్నారు. దీనికి సంబంధించి గంగావతి గ్రామీణ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది.

ముగ్గురు విక్రేతల అరెస్టు

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: హిరియూరు తాలూకా ఐమంగళ గ్రామం బస్టాండు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.లక్ష విలువైన రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొన్నట్లు పోలీసులు తెలిపారు. సోమవారం వారు తెలిపిన వివరాల మేరకు.. నిందితులను హిరియూరుకు చెందిన ఈరప్ప, మంజుళమ్మ, బోరముక్తిగా గుర్తించామన్నారు. నిందితులు గంజాయిని విక్రయించడానికి వినియోదారుల కోసం వేచి ఉండగా పోలీసుల వలలో చిక్కారు. ఐమంగళ పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారు.

ప్రభుత్వానికి తాఖీదులు జారీ

బెంగళూరు (మారతహళ్లి): దివ్యాంగులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ప్రత్యేక పాఠశాలలు, బహిరంగ ప్రదేశాల్లో సదుపాయాలు కల్పించడంతో పాటు వారి హక్కులను పరిణామకారిగా అమలు చేయాలని కోరుతూ వచ్చిన అర్జీని ఉన్నత న్యాయస్థానం పరిగణలోకి తీసుకుంది. ఎమ్మెల్సీ వైఎం సతీశ్‌తో పాటు వై.కార్తిక్, వై.కౌశిక్ అనే వ్యక్తులు వేసుకున్న ప్రజాహిత వ్యాజ్యాన్ని జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ సీఎం పుణచ్చ విచారణకు స్వీకరించారు. ఆరు వారాల్లో వాస్తవ స్థితిగతులతో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి తాఖీదులు పంపి.. తదుపరి విచారణను 2026 ఫిబ్రవరి 4కు వాయిదా వేశారు.

EEENADU Classifieds
JOBS

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS
5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రాష్ట్రస్థాయి క్రీడలకు మాన్వి విద్యార్థులు

మాన్వి: స్థానిక మహాత్మాగాంధీ జిల్లా క్రీడాంగణంలో 14, 17 ఏళ్ల వయోపరిమితి గల విద్యార్థులకు సోమవారం వివిధ క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడల్లో మాన్వి లయోలా విద్యార్థులు ఉత్తమ క్రీడాస్ఫూర్తిని చాటారు. ఈ పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు అర్హత సాధించారు. 17 ఏళ్ల బాలుర విభాగంలో విజయ్, పృథ్వీ పవర్, హేమంత్‌కుమార్, జాదవ్ మండల్, సోనుమార్షల్, 14ఏళ్ల విభాగంలో కృష్ణ, మోహన్, విష్ణు, బాలికల విభాగంలో సౌభాగ్య, కె.హేమలత రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. విద్యార్థుల క్రీడాస్ఫూర్తిని శిక్షణ సంస్థ నిర్వాహకులు ఫాదర్ సిరిల్‌రాజ్, సిస్టర్ జూలియెట్, డేవిడ్‌కుమార్, లతీఫ్ అబినందించారు.

ధ్రువ పత్రాలు చూపుతున్న విద్యార్థులు

బైకు ట్యాక్సీలపై విచారణ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనాలను ప్రయాణికులను తరలించేందుకు బైకు ట్యాక్సీలుగా వినియోగించడం, బాడుగకు ఇచ్చే సదుపాయం రవాణా చట్టాల్లో లేదని ఉన్నత న్యాయస్థానానికి ప్రభుత్వం వివరణ ఇచ్చింది. బైకు ట్యాక్సీల వినియోగంపై ఉన్న నిర్బంధాలను పూర్తిగా తొలగించాలని ఉబర్ ఇండియా, ర్యాపిడో, ఓలా తదితర సంస్థలు వేసుకున్న అర్జీని జస్టిస్ విభు బక్రు, జస్టిస్ సీఎం జోషిల పీఠం విచారణ చేసింది. దేశంలోని 18 రాష్ట్రాల్లో బైకు ట్యాక్సీలను వినియోగించేందుకు ప్రత్యేకంగా చట్టాలు చేశాయని, కర్ణాటకలో ఈ తరహా చట్టం లేకపోవడంతో వాటిని బాడుగకు వినియోగించకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ప్రభుత్వ న్యాయవాది కె.శశికిరణ్ శెట్టి వాదనలు వినిపించారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో చట్టం సరికాదని, ఏక రూప చట్టాన్ని రూపొందించేందుకు ఆదేశాలు ఇవ్వాలని ఆ సంస్థల తరఫు న్యాయవాదులు కోరారు. తదుపరి విచారణను న్యాయస్థానం ఈ నెల 24కు వాయిదా వేసింది.

విద్యుత్తు ఉపకేంద్రాల సామర్థ్యం పెంపునకు చర్యలు

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: హిరియూరు సమీప వాణివిలాస్ సాగర్ జలాశయం నుంచి చిత్రదుర్గం, హిరియూరు, హొళల్కెర తాలూకాల్లో సుమారు వంద గ్రామాలకు తాగునీరు అందించేందుకు చేపట్టిన బహుగ్రామ తాగునీటి సరఫరా పథకాలు చివరి దశకు చేరుకొన్నాయని, వాటికి వెంటనే విద్యుత్తు సరఫరా చేయాలని జిల్లా బాధ్యమంత్రి డి.సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విధానసౌధలోని తన కార్యాలయంలో కేపీటీసీఎల్, బెస్కాం ఉన్నతాధికారులతో మాట్లాడారు. జిల్లాలో చెరువులను నింపడానికి ఎత్తిపోతల పథకాలు పనిచేస్తున్నందున విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని, వెంటనే ఉపకేంద్రాల సామర్థ్యాన్ని పెంచాలన్నారు. బీరేనహళ్లి, కోడిహళ్లి, దేవరకొట్ట తదితర చోట్ల కొత్తగా కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలన్నారు. బెస్కాం ఎండీ శివశంకర్, ఈఈ అశోక్, ఏఈఈ పీర్‌సాబ్, కేపీటీసీఎల్ ముఖ్య ఇంజినీర్ కాంతలక్ష్మీ, ఎస్‌ఈ రేవణసిద్ధప్ప, ఈఈ హరీశ్‌కుమార్ పాల్గొన్నారు.

కేపీటీసీఎల్, బెస్కాం అధికారలతో సమీక్షిస్తున్న జిల్లా బాధ్యమంత్రి సుధాకర్

దిల్లీలో కారు పేలుడుపై ఆందోళన

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: దిల్లీలో కారు విస్ఫోటనాన్ని ఖండిస్తూ హిందూ జాగరణ వేదిక ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఉప తహసీల్దార్ మల్లేశప్పకు అందజేశారు. ఉత్తర ప్రాంత సభ్యుడు శ్రీరాములు, సభ్యులు మణికంఠ, మారుతి, హులుగప్ప, అంబరేశ్, బసవరాజ్, వినయ్, నాగరాజ్ తదితరులు నిరసన తెలియజేశారు. పుల్వామా, పహల్గాం తదితర ఉగ్రదాడులు, తాజాగా దిల్లీలో కారు పేలుడుతో పలువురు మృత్యువాత పడ్డారని వాపోయారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తున్న హిందూజాగరణ వేదిక సభ్యులు

ఘనంగా దిండి ఉత్సవం

హొసపేటె, న్యూస్‌టుడే: స్థానిక భావసార క్షత్రియ సమాజం ఆధ్వర్యంలో విజయవిఠల 68వ దిండి మహోత్సవం సోమవారం పట్టణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విజయవిఠల, రుక్మాబాయి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. రుక్మాబాయి భావసార యువక మండలి నేతృత్వం వహించింది. ఇదే సందర్భంగా 2026 సంవత్సర కాలమానిని విడుదల చేశారు. స్వామి, అమ్మవారికి కాకడ హారతి, విష్ణుసహస్రనామ పారాయణ, కీర్తనలాపన కార్యక్రమాలు జరిగాయి. స్వామి, అమ్మవారి ప్రతిమ ఊరేగింపు నిర్వహించారు.

దిండి ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

తరగతి గదులకు శంకుస్థాపన చేస్తున్న గాలి జనార్దన్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గంగావతి,న్యూస్‌టుడే: గంగావతి పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శాసనసభ్యుడు గాలి జనార్దన్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. కొల్లినాగేశ్వరరావ్ గంగయ్య ప్రభుత్వ పదవీ కళాశాలలో రూ.2 కోట్లతో తరగతి గదులను నిర్మిస్తున్నట్లు చెప్పారు. మహిళా వసతి నిలయాన్ని నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. హిరేజంతకల్‌లో నమ్మక్లినిక్, నగరోత్థాన అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఇంజినీర్లు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గాంధీనగర్ శివ పంచాయతన క్షేత్రంలో శివుడికి విభూతి అలంకారం

విభూతాలంకృత విశ్వేశ్వరస్వామి

సింధనూరు, న్యూస్‌టుడే: పవిత్ర కార్తికమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని సింధనూరు తాలూకా గాంధీనగర్‌లోని శివ పంచాయతన క్షేత్రం గుర్భగుడిలోని శ్రీవిశ్వేశ్వరస్వామిని విభూతితో అలంకరించారు. తెల్లవారుజామున అభిషేక కైంకర్యాలు ముగించి శివుడ్ని విభూతాలంకృతుడ్ని చేసి నయనమనోహరంగా తీర్చిదిద్దిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రాతఃకాల పూజలు చేశారు. పక్కనే ఉన్న బాలా త్రిపురసుందరి దేవి అమ్మవారికి భక్తులు కుంకుమ, బిల్వార్చనలు చేశారు. క్యాంపులోని వెలిచేటి లక్ష్మీనారాయణ, కంకటాల సుబ్బారావు దంపతులు, ఈడ్పుగంటి అనురాధ తదితరులు శివుని అలంకార సేవకు ప్రాయోజికత్వం వహించారు.

పాలికె సమస్యలపై ప్రత్యేక దృష్టి

■ నూతన మేయర్ పి.గాదెప్ప

పూజారి గాదెప్ప

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె 24వ విడత మేయర్ పదవి కాంగ్రెస్‌కు చేయిదాటిపోతున్న తరుణంలో పార్టీ అధిష్ఠానంతో పాటు జిల్లా నేతలు రంగంలోకి దిగి...సీనియర్ కార్పొరేటర్, పార్టీకి నిజాయితీ కార్యకర్తగా పేరు పొందిన దుర్గమ్మ ఆలయ పూజారి గాదెప్పకు పట్టం కట్టారు. నూతనంగా మేయర్‌గా ఎంపికైన పూజారి గాదెప్పకు నగర పాలికెలో పలు సమస్యలు సవాల్‌గా మారాయి. వాటిని పరిష్కరించడానికి శ్రమిస్తానంటున్న ఆయనతో 'న్యూస్‌టుడే' ముఖాముఖి.

? పార్టీ మీపై నమ్మకంతో అవకాశం ఇచ్చిందా.. లేదా వేరే మార్గంలో దక్కిందా?

✓ పార్టీలో సీనియార్టీ. నిజాయితీ గల కార్యకర్తగా పనిచేశాను. పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేయడం వల్ల పార్టీ నాపై నమ్మకంతో అవకాశం కల్పించింది.

? కార్పొరేటర్‌గా ఉన్నప్పుడు పాలికెలో గుర్తించిన ప్రధాన సమస్యలు ఏమిటీ ?

✓ బళ్లారి నగరంలో ప్రధానంగా భూగర్భ మురుగు కాలువ సమస్య ఉంది. గతంలో ఎమ్మెల్యే భాస్కర్‌నాయుడు అవధిలో అప్పటి జనాభాకు అనుగుణంగా నిర్మించారు. 1999లో సోనియాగాంధీ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందిన తర్వాత ప్రత్యేక ప్యాకేజీని విడుదల చేయడంతో భూగర్భ మురుగు కాలువలు వేశారు. 25 ఏళ్లు దాటి పోయింది. ప్రస్తుతం ప్రధానంగా భూగర్భ మురుగు కాలువల సమస్య గుర్తించాం. ఈ పనులు చేయాలి. నగర వాసులకు నిత్యం తాగునీటిని విడుదల చేయాలని లక్ష్యం పెట్టుకున్నాం. దీనిపై అడుగులు వేయాలని ప్రణాళిక వేసుకున్నాం.

? నగర పాలికెపై మీదైన ముద్ర వేస్తారా.. మీ ప్రణాళిక ఏమిటీ?

✓ బళ్లారి నగర పాలికెలో పనులు చేయడానికి సొంత ఆలోచనలు ఉన్నా...నగర, గ్రామీణ ఎమ్మెల్యేలతో చర్చించి దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఉంది. దుర్గమ్మ గుడి వద్ద భూగర్భ వంతెన నిర్మాణానికి బుడా ఇప్పటికే రూ.9 కోట్లు రైల్వేకు అందజేసింది. న్యాయశాఖకు సంబంధించిన స్థలం పెండింగ్‌లో ఉంది. ఎమ్మెల్యే ఈ విషయంపై ముఖ్యమంత్రితో చర్చించారు. త్వరలో అనుమతి రాగానే పనులు ప్రారంభిస్తాం. మరో ల్యాండ్ మార్క్ తుంగభద్ర జలాశయం నుంచి తాగునీటిని గొట్టాల ద్వారా నగరానికి తీసుకురావడం. దీనిపైనా ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను సమన్వయపరుచుకొని ముందుకు వెళ్తా.

? నగరంలో ట్రాఫిక్ సమస్య, పార్కింగ్ సమస్యను ఎలా పరిష్కరిస్తారు?

✓ నగరంలో ప్రధానంగా పార్కింగ్ సమస్య ఎక్కువ కావడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. దొడ్డ మార్కెట్ వద్ద షెల్టర్ అశాస్త్రీయంగా ఉంది. నగరంలో పార్కింగ్ కోసం ప్రభుత్వం స్థలం లేదు. పాలికెలోని నాలుగు జోన్ల వారీగా సమావేశం నిర్వహించి స్థలాలను గుర్తిస్తాం. మీనాక్షి-గడిగి చెన్నప్ప కూడలి మధ్యలో ఉన్న దుకాణాలు పాతపడ్డాయి. వాటిని పూర్తిగా కూల్చివేసి పీపీపీ పద్ధతిలో కిందవైపు పార్కింగ్, మొదటి, రెండో అంతస్తు వాణిజ్య దుకాణాలు, మూడు, నాలుగో అంతస్తులు నగర పాలికె కార్యాలయం చేయాలని ఆలోచన ఉంది.

? నగర పాలికె ఆదాయం పెంచడానికి ఏం చర్యలు తీసుకుంటారు. ?

✓ బళ్లారి నగర పాలికె శివారులో పలు కాలనీలకు పాలికె నుంచి సౌకర్యాలు కల్పిస్తున్నాం. వారు గ్రామ పంచాయతీలకు పన్నులు చెల్లిస్తున్నారు. పాలికె పరిధిని విస్తరించడానికి బృహత్తర ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనుమతి తీసుకుని వస్తాం.

? వీధి కుక్కలు, వీధి పశువుల బెడదను ఎలా పరిష్కస్తారు?

✓ వీధి కుక్కలకు శస్త్రచికిత్సలు చేయడం ప్రారంభించారు. వీధుల్లో వదులుతున్న పశువులను గోశాలకు తరలిస్తున్నా..యజమానులు జరిమానా చెల్లించి వెనక్కి తోలుకెళ్తున్నారు. ఇక ముందు పశువుల యజమానులపై చర్యలు తీసుకొనే ఆలోచన చేస్తున్నాం.

ఖాతాదారుల సొమ్ముకు రక్షణ ఏదీ?

బ్యాంకు ద్వారం ముందు బైఠాయించి నిరసన తెలియజేస్తున్న సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: శ్రీధరగడ్డ గ్రామంలోని కర్ణాటక గ్రామీణ బ్యాంకు శాఖలో నెలకున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అఖిల భారత రైతు కృషి కార్మికర సంఘటన (ఎ.ఐ.కె.కె.ఎం.ఎస్.) ఆధ్వర్యంలో బ్యాంకు ముందు నిరసన తెలియజేశారు. ఎస్‌యూసీఐ జిల్లా కార్యదర్శి ఎ.దేవదాస్ ఆధ్వర్యంలో సభ్యులు బ్యాంకు కార్యాలయం ముందుకు చేరుకుని నిరసన తెలియజేసి మాట్లాడారు. కర్ణాటక గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు ఉత్తమ సేవలు చేస్తున్నారనే నమ్మకం ఉంది. ఇటీవల శ్రీధరగడ్డ గ్రామంలోని బ్యాంకు అధికారులు ఖాతాదారుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. వృద్ధుల పింఛన్‌ను తీసుకుని ఇతర బ్యాంకు రుణాలకు జమ చేస్తున్నారని ఆరోపించారు. బంగారు ఆభరణాలు బ్యాంకులో తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారు. ఆ రుణాలకు వడ్డీ, చక్రవడ్డీ వేయడంతో ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఉన్నతాధికారులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు. సభ్యులు హనుమంతప్ప, గుర్లి రాజ, గోవింద్, ఆశాబేగం, నిజామ్, వీరేశప్ప, హనుమంతప్ప, ముక్కణ్ణ పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కసాప సభ్యులు

వృక్షమాత తిమ్మక్కకు ఘన నివాళి

సిరివార.(మాన్వి): వృక్షమాతగా పేరొందిన సాలుమరద తిమ్మక్క మృతికి తాలూకా కన్నడ సాహిత్య పరిషత్ శ్రద్ధాంజలి ఘటించింది. స్థానిక జ్ఞానగంగా పాఠశాలలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో తిమ్మక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరిషత్ అధ్యక్షుడు మౌనేశ్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ తిమ్మక్కను స్ఫూర్తిగా తీసుకుంటే పర్యావరణ సమతూల్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఆమె నాడు నాటిన మొక్కలే నేడు మహావృక్షాలయ్యాయన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటి సంరక్షిస్తే అదే మనం తిమ్మక్కకు ఇచ్చే గౌరమన్నారు. సాహితి దిన్ని చంద్రమప్ప, వెంకటరెడ్డి, అమరేశ్ సైదాపుర, అరళప్ప, యేసుమిత్ర, కె.రాఘవేంద్ర, హనుమంత, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధప్ప సేవలు చిరస్మరణీయం

మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరాములు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: పేదలు, అణగారిన వర్గాల వారి కోసం తన జీవితాంతం పోరాటాలు చేసిన తెక్కలకోటకు చెందిన దివంగత ఎం.సిద్ధప్ప సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి బి.శ్రీరాములు కొనియాడారు. హౌసింగ్ బోర్డు మాజీ సభ్యుడు, పంచాయతీ అధ్యక్షుడు దివంగత ఎం.సిద్ధప్ప వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం తెక్కెలకోటలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరంలో పాల్గొని ఆయన మాట్లాడారు. బళ్లారి, రాయచూరు ప్రాంతాల్లో నాడు పేదలు, అణగారిన వర్గాల వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి అండగా నిలబడినట్లు చెప్పారు. నాటి ముఖ్య మంత్రి దేవరాజ్ అరసు అనుచరుడిగా గుర్తింపు పొందిన సిద్ధప్ప పేద విద్యార్థుల కోసం 1960 దశకంలోనే సొంతంగా వసతి నిలయం ఏర్పాటు చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆరోగ్య శిబిరంలో గుండెపోటు, క్యాన్సర్, నరాలు, మూత్రపిండాలు, హెర్నియా, తదితర జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విధాన పరిషత్ సభ్యుడు వై.ఎం.సతీష్, మాజీ శాసనసభ్యుడు ఎం.ఎస్.సోమలింగప్ప, భాజపా తాలూకా అధ్యక్షుడు కుంట్నాళ్ మల్లికార్జున స్వామి, ఏపీఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు ఆర్.ప్రతాప్ చౌదరి, తాలూకా వైద్యాధికారి దమ్మూరు బసవరాజ్, వైద్యుడు మధుసూదన కారిగనూరు, పాల్గొన్నారు.

శిక్షాదీప పథకం హమాలీ పిల్లలకు వరం

విద్యార్థులతో కలిసి సింఘ్వి గౌరవపత్రం ప్రదర్శిస్తున్న సంఘం ప్రతినిధులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: పి.సింఘ్వి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హమాలీ పిల్లలకు అందిస్తున్న శిక్షాదీప పథకం హమాలీ కార్మికుల పిల్లలకు వరంలాంటిదని హమాలీ కార్మిక సమాఖ్య జిల్లా కార్యదర్శి బి.సురేశ్ పేర్కొన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రామిక భవనంలో సోమవారం సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు, పాలకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో ఉన్న హమాలీ పిల్లలు, డిగ్రీ, ఇంజినీరింగ్, వైద్య, ఉన్నత చదువులకు పి.సింఘ్వి ట్రస్ట్ సమాఖ్య ద్వారా 13 ఏళ్ల నుంచి ఉపకారవేతనాలు అందిస్తోందన్నారు. ఈ ఏడాది జిల్లాలో 47 మందికి రూ.4.50 లక్షల మంజూరు చేయడం అభినందనీయమన్నారు. సంఘం ప్రతినిధులు ఓబుళేశ్, ఈరణ్ణ, గాళప్ప, ఈరమ్మ పాల్గొన్నారు.

జీవనశైలిలో మార్పులతో చక్కటి ఆరోగ్యం

అవగాహన నడకను ప్రారంభిస్తున్న డా.యల్లా రమేష్‌బాబు, చిత్రంలో వైద్యాధికారులు

అవగాహన నడకలో ఆరోగ్య శాఖ సిబ్బంది

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా శరీరక వ్యాయామం, పోషకాహారం ద్వారా మీ జీవనశైలిని మార్చుకోవాలని నగర పాలికె కమిషనర్ పి.మంజునాథ్ సూచించారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, వార్తాశాఖ, నగర పాలికె, పోలీస్‌శాఖ, బళ్లారి నర్సింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ఆసుపత్రి ఆవరణలో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా అవగాహన నడక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మధుమేహం అంటువ్యాధి కాదని, జిల్లాలో 20శాతం కంటే ఎక్కువ మంది దీనితో బాధ పడుతున్నారన్నారు. 30 ఏళ్ల పైబడిన వారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ ఆరోగ్య పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆరోగ్యశాఖ వైద్యులు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖాధికారి డాక్టర్ యల్లా రమేష్‌బాబు మాట్లాడుతూ మధుమేహం చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తుందన్నారు. మధుమేహం వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే అది రాక ముందే నియంత్రించుకోవడం మంచిదన్నారు. జిల్లా ఆసుపత్రి బాధ్యుడు డా.ఎన్.బసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఐదుగురిలో ఒకరికి మధుమేహం ఉందన్నారు. వైద్యుడు డా.వీరేంద్రకుమార్ మధుమేహం రావడానికి కారణాలు, తీసుకోవడంపై జాగ్రత్తలను వివరించారు. వైద్యులు ఖుర్షీద్ బేగం, శాంతమ్మ, వైద్యులు, అధికారులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

25న దివ్యాంగులు, వృద్ధులకు క్రీడాపోటీలు

బళ్లారి, న్యూస్‌టుడే: దివ్యాంగులు, వృద్ధుల సబలీకరణ శాఖ ఆధ్వర్యంలో విశ్వ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దివ్యాంగులకు ఈ నెల 25న ఉదయం 10 గంటలకు బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రం క్రీడా మైదానంలో క్రీడాపోటీలు, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారి గోవిందప్ప ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే దివ్యాంగులు తమ పేర్లను ఆయా తాలూకా అధికారుల వద్ద నమోదు చేసుకోవాలన్నారు. యూడీఐడీ కార్డు, ఆధార్‌కార్డు తప్పకుండా నమోదు చేయించుకోవాలన్నారు.

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

బళ్లారి, న్యూస్‌టుడే: తాలూకా వణేనూరు గ్రామానికి చెందిన హెచ్.ఎం.జయశ్రీ(33) అనే మహిళ అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు మోకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. పలుచోట్ల గాలించినా ఆచూకీ తెలియరాలేదని, తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

గొర్రెల మందపై దూసుకెళ్లిన లారీ

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: హిరియూరు తాలూకా హిండసకట్టే గ్రామం వద్ద సోమవారం ఉదయం దారి పక్కన వెళ్తున్న గొర్రెల మందపై లారీ దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 20 గొర్రెలు మృతి చెందగా మరికొన్ని గాయపడినట్లు పోలీసులు తెలిపారు. కాపరి శ్రీనివాస్ తన గొర్రెలను మేతకు తోలుకొని వెళ్తుండగా లారీ చోదకుడు నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ వేగంగా గొర్రెల మందపై దూసుకెళ్లడంతో రూ.2 లక్షల విలువైన గొర్రెలు మృతి చెందాయన్నారు. హిరియూరు గ్రామీణ పోలీసు ఠాణాలో కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

22న మాన్విలో రాజ్యోత్సవ వేడుకలు

మాన్వి, న్యూస్‌టుడే: ఈ నెల 22న పట్టణంలో కన్నడ రాజ్యోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహిస్తామని విజయకర్ణాటక రక్షణ వేదిక జిల్లాశాఖ అధ్యక్షుడు అంబాజీరావు తెలిపారు. పత్రికాభవనంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన వేదిక ఇతర సభ్యులతో కలిసి మాట్లాడారు. కన్నడ రాజ్యోత్సవం, వేదిక నూతన శాఖల ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఒకే వేదికపై నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి వేదిక సంస్థాపక రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఎం.బి.మహేశ్‌కుమార్, రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్ ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. ఏపీఎంసీ వద్ద నిర్వహించే సభను మంత్రి ఎన్.ఎస్.బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్ ప్రారంభిస్తారని, మాజీ ఎమ్మెల్యేలు బసనగౌడ, రాజా వెంకటప్పనాయక్ రాష్ట్ర ధ్వజాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. సమావేశంలో భీమణ్ణ ముద్గల్, గౌరి కుమార్‌నాయక్, వీరభద్రయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా దివ్యాంగుల ఒక్కూట అధ్యక్షుడిగా శివకుమార్

మాన్వి, న్యూస్‌టుడే: సంకల్ప దివ్యాంగుల ఒక్కూట జిల్లా శాఖకు నూతన అధ్యక్షుడిగా శివకుమార్ చల్మల్ ఎంపికయ్యారు. దివ్యాంగ ప్రముఖుడు దేశాయి దోతరబండి అధ్యక్షతన పట్టణంలో దివ్యాంగులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా శాఖకు ఉపాధ్యక్షురాలిగా సావిత్రమ్మ ఎంపిక కాగా తాలూకా అధ్యక్షురాలిగా లక్ష్మీ ఉటకనూరు, గౌరవాధ్యక్షుడిగా దేశాయి దోతరబండిని ఎన్నుకున్నారు. ప్రభుత్వ యోజనలు, పథకాలు దివ్యాంగులకు అందేలా ప్రయత్నిస్తానని, జిల్లా వ్యాప్తంగా ఒక్కూటను బలోపేతం చేస్తామని చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న శివకుమార్ చల్మల్

సహకార రంగం మరింత బలపడాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న హరపనహళ్లి ఎమ్మెల్యే లతామల్లికార్జున

సహకార రంగం పాత్ర కీలకమని నొక్కిపలికారు. ఇటీవల చాలా మంది మహిళలు సహకార రంగంలో అడుగు పెట్టి

హొసపేటె, న్యూస్‌టుడే: సహకార రంగం మరింత బలపడితే, దానిపై ఆధారపడిన ఇతర రంగాలూ పటిష్ఠంగా మారుతాయని హరపనహళ్లి ఎమ్మెల్యే లతామల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో పలు సహకార సంఘాలు ఏర్పాటు చేసిన 72వ సహకార సప్తాహ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. దేశ సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు సత్తా నిరూపించుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో సహకార రంగం పటిష్ఠంగా ఉంది, అయినప్పటికీ పలు అపోహలు వెన్నాడుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. బీడీసీసీ బ్యాంక్ అధ్యక్షుడు కె.తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు దారుకేశ్, సంచాలకులు చంద్రశేఖరయ్య, చొక్కబసవనగౌడ, హులుగప్ప, మూకయ్యస్వామి పాల్గొన్నారు.

కువెంపు సాహిత్యం మహత్తరమైంది

కంప్లి, న్యూస్‌టుడే: కర్ణాటక ఏకీకరణ, కన్నడ ప్రజల ఉద్యమాల్లో కువెంపు సాహిత్యం ప్రముఖ పాత్ర పోషించిందని కంప్లి షామియాచంద్ ప్రభుత్వ పీయూ కళాశాల ఉపన్యాసకుడు జీరు మల్లికార్జున తెలిపారు. కువెంపు సంస్మరణోత్సవాన్ని పురస్కరించుకుని కంప్లి సాహిత్య సిరి ప్రతిష్ఠాన సోమవారం నిర్వహించిన కువెంపు 'విచార ధార' ఉపన్యాస కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విశ్వ మానవ, నాడ ప్రేమ, దాంపత్యం, ప్రకృతి, ఆధ్యాత్మికత, మూఢ వ్యతిరేక భావనలు కువెంపు కవితల్లో ప్రతిబింబించాయంటూ ఆయన రచనల గురించి వివరించారు. వృక్షమాత సాలుమరద తిమ్మక్క ఆత్మ శాంతికి నిమిషం మౌనం పాటించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు కె.చంద్రశేఖర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పి.నారాయణప్ప, ఎలిగార వెంకటరెడ్డి, ఎస్.డి.బసవరాజ్, బంగి దొడ్డ మంజునాథ, శ్యాంసుందర రావు, అంబిగర మంజునాథ పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపన్యాసకుడు జీరు మల్లికార్జున

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: గంగావతి తాలూకా ఢణాపుర గ్రామ పరిసర ప్రేమి హనుమేశ్ బావికట్టి తన కుమార్తె కృషి మొదటి పుట్టినరోజును పురస్కరించుకుని గ్రామంలోని ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో హనుమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల మాదిరిగా ఉండాలి. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులం ఒక సమితిగా ఏర్పడ్డాం. నేటి కార్యక్రమం తొలి అడుగన్నారు. టీపీ మాజీ అధ్యక్షుడు రఫీ, ఎస్‌డీఎంసీ అధ్యక్షుడు కె.ఆనందప్ప, ప్రధానోపాధ్యాయుడు వెంకేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంపిణీ చేసిన దుస్తులు వేసుకున్న చిన్నారులతో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయండి

శిక్షణ శాఖ అధికారులతో మాట్లాడుతున్న సంచాలకురాలు విద్యాపాటిల్

మాన్వి: రాష్ట్రంలోని ఉపాధ్యాయుల ఖాళీలను తక్షణం భర్తీ చేయాలని, పాఠశాలలకు సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వేదిక డిమాండ్ చేసింది. వేదిక రాష్ట్ర శాఖ సంచాలకురాలు విద్యాపాటిల్ ఇతర సభ్యులు శిక్షణ శాఖ ప్రధాన కార్యదర్శికి రాసిన వినతిపత్రాన్ని విద్యాశాఖ అధికారులకు అందించి మాట్లాడారు. ఉపాధ్యాయులతోపాటు ప్రతి పాఠశాలకు పరిచారకుణ్ని నియమించాలన్నారు. కర్ణాటక పబ్లిక్ పాఠశాలలోకి పక్కనున్న పాఠశాలల విలీన కార్యక్రమాన్ని ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో వృత్తి శిక్షణను నిలిపివేయాలని పదవి దశలో మాత్రమే వృత్తిశిక్షణను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలలకు కనీస సదుపాయాలు కల్పించాలన్నారు. సయ్యద్ హఫీజ్, మోక్షమ్మ, శివరామిరెడ్డి, గురురాజ్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.లక్ష సాయం

బళ్లారి, న్యూస్‌టుడే: హాసన జిల్లా హొసళె ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు వినాయక నిమజ్జనం సందర్భంలో లారీ దూసుకుని వెళ్లడంతో బళ్లారి నగరానికి చెందిన విద్యార్థి ప్రవీణ్‌కుమార్ మృతిచెందాడు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబానికి గ్రామీణ ఎమ్మెల్యే బి.నాగేంద్ర రూ.లక్ష వ్యక్తిగత సాయం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో స్థానిక పార్టీ నేతలు జగన్నాథ్, గోవిందు, సోము, మాజీ మేయర్ బెణకల్లు బసవరాజగౌడ, మోహన్, సంగనకల్లు విజయకుమార్ తదితరులు మృతుడి ఇంటికి చేరుకుని తల్లికి రూ.లక్ష నగదు అందజేసి ఓదార్చారు.

మృతుడు కుటుంబ సభ్యులకు రూ.లక్ష నగదు అందజేసి ఓదారుస్తున్న పార్టీ నేతలు

19న ఎంఎస్‌ఎంఈలపై అవగాహన

బళ్లారి: వాణిజ్య, పరిశ్రమల శాఖ జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్తంగా ఈ నెల 19న ఉదయం 10.30 గంటలకు జిల్లా వాణిజ్య, పరిశ్రమల శాఖ కార్యాలయం సభాభవనంలో ఎంఎస్‌ఎంఈలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉపనిర్దేశకుడు సోమశేఖర్ తెలిపారు. సమావేశానికి వ్యాపారవేత్తలు హాజరు కావాలని కోరారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

17-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1,624.47	1630.98
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,772	3,357
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	7,791	7,621
నీటి నిల్వ (టి.ఎం.సి)	74.775	97.791

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

ప్రభుత్వ పాఠశాలల మూసివేతపై నిరసన

ప్రభుత్వ పాఠశాలల మూసివేతపై నిరసన వ్యక్తంచేస్తున్న ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు

గంగావతి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల మూసివేతపై ఎస్ఎఫ్ఐ సోమవారం గంగావతిలో నిరసన వ్యక్తంచేసింది. ప్రభుత్వ విద్యా సంస్థల ఉన్నతీకరణ పేరిట 5 వేల పాఠశాలలు, కళాశాలలను మూసివేయాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పట్టడం వల్ల ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం చెబుతోందన్నారు. దీనిపై అధ్యయనం చేయకు పాఠశాలలను మూసివేయడం సమంజసం కాదన్నారు. కొన్ని సౌకర్యాలు నిలిపి వేయడం వల్లే విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పట్టేందుకు కారణం అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం లాబీకి లొంగి ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. వెంటనే దీన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ తాలూకా అధ్యక్షుడు నాగరాజ్, లక్ష్మణ, దొడ్డబసవరాజ్, విజయకుమార్ పాల్గొన్నారు.

కారటగిలో విద్యార్థుల ధర్నా

ధర్నాలో పాల్గొన్న విద్యార్థులు

కారటగి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు, పీయూ కళాశాలలను మూసి వేసే ప్రయత్నం చేస్తుందంటూ ప్రభుత్వ తీరును ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ నేతృత్వంలో కారటగి కనకదాస కూడలిలో సోమవారం విద్యార్థులు ధర్నా చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు షరీఫ్ మాట్లాడుతూ కర్ణాటక పబ్లిక్ పాఠశాలల ఉన్నతీకరించి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, పీయూ కళాశాలలను వాటిలో విలీనం చేసి పాఠశాలలను మూసివేసే ప్రయత్నం చేస్తుంది. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందంటూ కారణం చూపిస్తుంది. కనీస సదుపాయాలు కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, ప్రభుత్వం విలీన నిర్ణయాన్ని మానుకోవాలన్నారు. ముఖ్యమంత్రికి రాసిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు కుమార స్వామికి సమర్పించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, పరమేశ్, పల్లవి, కరియమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

(c) eenadu

వేరుసెనగ జాతరను ప్రారంభిస్తున్న మంత్రి రామలింగారెడ్డి, ఎమ్మెల్సీ టి.ఎ.శరవణ, ఎంపీ తేజస్వీసూర్య, ఎమ్మెల్యే రవిసుబ్రహ్మణ్య తదితరులు

జాతరలో బాలలు, పెద్దల సందడి

రాజధాని వీధుల్లో వేరుసెనగ జాతర

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : చారిత్రక బసవనగుడి వేరుసెనగ జాతరకు సోమవారం తెరలేచింది. వేడుకలకు కేంద్ర బిందువైన బసవనగుడి బసవణ్ణ, అక్కడికి చేరువలోని దొడ్డ గణపతి కోవెలలకు కొత్త కళ వచ్చింది. రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి, ఎంపీ తేజస్వీ సూర్య, శాసనసభ్యుడు రవిసుబ్రహ్మణ్య, విధాన పరిషత్ సభ్యుడు టి.ఎ.శరవణ తదితరులు బసవన్నకు పూజలు చేసి, వేరుసెనగ కాయలు ప్రసాదంగా అందించారు. ప్రతి సంవత్సరం కార్తిక చివరి సోమవారం జాతరకు శ్రీకారం చుట్టడం ఆనవాయితీ. ఈసారి వేడుకలు ఐదు రోజుల పాటు కొనసాగనున్నాయి. జాతరకు శుక్రవారం నుంచే వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారులు తరలివచ్చారు. బసవన్నతో పాటు ఇక్కడి దొడ్డగణపతి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో కదలివచ్చారు. పరిసరాలన్నింటినీ విద్యుద్దీపాలతో అలంకరించారు. దారుల పొడవునా కాయల రాసులు దర్శనమిస్తున్నాయి. ఒక విత్తనం నుంచి ఐదారు విత్తనాలున్న కాయలను కొనడానికి స్థానికులు ఆసక్తి చూపారు. వేలాది దుకాణాలు భక్తులతో సందడిగా మారాయి. బాలల కోసమే ఆధునిక జెయింట్‌వీల్, రంగుల రాట్నాలు, తిరిగే ఆటబొమ్మలు అందుబాటులోకి తెచ్చారు.

జెయింట్ వీల్.. ఆబాల గోపాలానికీ ఆనంద విహారం..

వేరుసెనగ కొనుగోళ్ల సందడి

ఈతపోటీల్లో 'నెట్‌కల్లప్ప' జట్టు సత్తా

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక ఈత సంఘం ఆధ్వర్యంలో మైసూరు విశ్వవిద్యాలయంలో ముగిసిన రాష్ట్ర జూనియర్ వాటర్‌పోలో పోటీల్లో బాలుర విభాగంలో బెంగళూరు నెట్‌కల్లప్ప ఈత కేంద్రం ఆటగాళ్లు అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. ఈ జట్టు సభ్యులు అద్వైత్ షిరోల్, నిహార్ రాజేష్, చిన్మయ్ పై, ఇన్షిల్ షెట్టి, ఆర్యన్ కృష్ణ, ధ్యాన్ ఆర్.నాయుడు, ఎం. భూమిత్ సి.గౌడ, కుషల్ క్రిత్, సుదీక్షదీప్, ఆదిత్యకర్ణ్ శేషాద్రి, ఎం.గౌడ, ఇషాన్ చక్కగా రాణించారు. 'స్టార్', బసవనగుడి జట్ల సభ్యులు వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. బాలికల విభాగంలో బసవనగుడి జట్టు పసిడి పతకం దక్కించుకుంది. నెట్‌కల్లప్ప, స్విమ్‌లైఫ్ జట్లు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. బాలుర గ్రూపులో అద్వైత్ షిరోల్, బాలికల గ్రూపులో ప్రవద మాలతీష్ ప్రత్యేక బహుమతులు అందుకున్నారు.

బంగారు పతకాలను సాధించిన నెట్‌కల్లప్ప ఈత కేంద్రం జట్టు

సాధించిన స్వర్ణపతకాలతో బసవనగుడి జట్టు సభ్యులు

బాలల్లో అంధత్వానికి అడ్డుకట్ట

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : నెలలు నిండకుండానే జన్మించే బిడ్డల్లో అంధత్వ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని నారాయణ నేత్రాలయ డైరెక్టర్ నరేన్ శెట్టి తెలిపారు. నవజాత శిశువు బరువు రెండు కిలోలకన్నా తక్కువగా ఉన్నా, ఇదే సమస్య ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. కర్ణాటక ఇంటర్నెట్ అసిస్టెడ్ డయాగ్నసిస్ ఫర్ రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ (కిడ్‌రాప్) కార్యక్రమంలో భాగంగా టెలి మెడిసిన్ వ్యవస్థను వినియోగించుకుని ఈ ఏడాది అక్టోబరు మాసాంతం వరకు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 1.18 లక్షల మంది బాలలకు నేత్ర పరీక్షలు చేశామని ఆయన వెల్లడించారు. సోమవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో కిడ్‌రామ్ కార్యక్రమ సంచాలకుడు డాక్టర్ ఆనంద్ వినేకర్, ఆసుపత్రి సీఈఓ ఎస్‌కే మిట్టల్, వైద్యుడు డాక్టర్ ఆనంద్ శివ రామన్, హ్యావ్ ఏ హార్ట్ ఫౌండేషన్ ట్రస్టీ మను చట్లని పాల్గొన్నారు. ముందస్తు వైద్య పరీక్షల్లో బాలల్లో దృష్టిలోప సమస్యలు తీవ్రం కాకుండా అడ్డుకట్ట లక్ష్యంతో 2008 నుంచి తాము వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు.



సమావేశంలో పాల్గొన్న ప్రముఖ వైద్యులు

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	95
క్యారెట్-	100
బీరకాయలు-	60
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	50
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	85
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	65
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	140

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	135
గ్రీన్ ఆపిల్-	295
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	65
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

తితిదేకు మరింత నెయ్యి సరఫరా

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : తిరుమలలో లడ్డూల తయారీకి అదనంగా నందిని బ్రాండు నెయ్యి పంపించాలని తితిదే కోరిందని కర్ణాటక పాల సమాఖ్య తెలిపింది. గత ఏడాది ఆగస్టు నుంచి తితిదేలో లడ్డూ తయారీకి నిత్యం 3.5 టన్నుల చొప్పున నేతిని ఇక్కడి నుంచి పంపిస్తున్నారు. లడ్డూలకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఏడాదికి అదనంగా ఒక వెయ్యి మెట్రిక్ టన్నుల నేతిని పంపించాలని ప్రతిపాదన వచ్చిందని సమాఖ్య ప్రతినిధులు తెలిపారు. బెంగళూరు నుంచి పంపిస్తున్న నేతి ట్యాంకర్లకు భద్రత కోసం తాళాలు వేయడంతో పాటు డిజిటల్ లాక్‌ను అమర్చుతున్నట్లు సంబంధిత అధికారులు వివరించారు. ఇలా చేస్తే.. దారి మధ్యలో కల్తీకి అవకాశం ఉండదని వెల్లడించారు.

పరివార్‌పై ప్రియాంక్ రుసరుస

కలబురగి, న్యూస్‌టుడే : సంఘ పరివార్ నేతలు ఎట్టకేలకు కోర్టు ఆదేశాలను గౌరవించారని ఐటీ, బీటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే పేర్కొన్నారు. సంఘ పరివార్ నేతలు ఇప్పటికీ ప్రజలు, ప్రాంతాల మధ్య చీలికలు తీసుకువచ్చేందుకు నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వారి అక్రమాలను తాను దాఖలాలతో సహా త్వరలో విడుదల చేస్తానని చెప్పారు. సభ్యత్వ రుసుం, విరాళాలకు సంబంధించిన వివరాలను వారు బయట పెడితే, తాను కూడా ఆర్‌ఎస్‌ఎస్‌కు చందా ఇస్తానని పేర్కొన్నారు. చిత్తాపురలో పథ సంచలనానికి మూడు లక్షల మంది వస్తారని డబ్బా కొట్టుకుని ఆర్‌ఎస్‌ఎస్, భాజపా నాయకులు భంగపడ్డారని ఎద్దేవా చేశారు. దేవాలయాల హుండీలకు వచ్చే కానుకలను ప్రభుత్వం లెక్క పెట్టి ప్రకటిస్తుందని- ఆర్‌ఎస్‌ఎస్‌కు వస్తున్న విరాళాల విషయాన్ని ప్రశ్నిస్తే వారికి ఎందుకు కోపం వస్తుందన్నారు. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా రైతులకు మద్దతుగా సంఘ పరివార్ నేతలు మాట్లాడలేదని గుర్తు చేశారు. తాము సమాజ సేవ చేస్తుంటామని, వరదలు, ఇతర విపత్తులు సంభవించినప్పుడు సాయం చేసేందుకు తామే ముందుంటామని ప్రకటనలు చేయడం మినహా వారు చేసిన సేవలు శూన్యమని విమర్శలు గుప్పించారు.

'బైరతిపై కక్షకొద్దీ కోకా చట్టం'

బెంగళూరు (కృష్ణరాజపుర), న్యూస్‌టుడే : రౌడీషీటరు బిక్లు శివ హత్య కేసులో తనను నిందితునిగా చేర్చడం, కోకా చట్టానికి అనుగుణంగా కేసు నమోదు చేయడాన్ని ప్రశ్నిస్తూ మాజీ మంత్రి, కృష్ణరాజపుర ఎమ్మెల్యే బైరతి బసవరాజు వేసుకున్న అర్జీ విచారణ బుధవారం కొనసాగనుంది. బైరతి తరఫున సీనియరు న్యాయవాది సందేశ్ చౌతా వాదనలు వినిపిస్తున్నారు. పోలీసులు ఉద్దేశపూర్వకంగా, వేధించాలనే తన కక్షిదారునిపై కోకా చట్టాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. బైరతి కుంభమేళాకు వెళ్లిన సమయంలో హత్య జరిగిందని, హతుడు, హంతకులతో ఆయనకు ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలు లేవని వాదించారు.

బైకు ట్యాక్సీలపై విచారణ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనాలను ప్రయాణికులను తరలించేందుకు బైకు ట్యాక్సీలుగా వినియోగించడం, బాడుగకు ఇచ్చే సదుపాయం రవాణా చట్టాల్లో లేదని ఉన్నత న్యాయస్థానానికి ప్రభుత్వం వివరణ ఇచ్చింది. బైకు ట్యాక్సీల వినియోగంపై ఉన్న నిర్బంధాలను పూర్తిగా తొలగించాలని ఉబర్ ఇండియా, ర్యాపిడో, ఓలా తదితర సంస్థలు వేసుకున్న అర్జీని జస్టిస్ విభు బక్రు, జస్టిస్ సీఎం జోషిల పీఠం విచారణ చేసింది. దేశంలోని 18 రాష్ట్రాల్లో బైకు ట్యాక్సీలను వినియోగించేందుకు ప్రత్యేకంగా చట్టాలు చేశాయని, కర్ణాటకలో ఈ తరహా చట్టం లేకపోవడంతో వాటిని బాడుగకు వినియోగించకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ప్రభుత్వ న్యాయవాది కె.శశికిరణ్ శెట్టి వాదనలు వినిపించారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో చట్టం సరికాదని, ఏక రూప చట్టాన్ని రూపొందించేందుకు ఆదేశాలు ఇవ్వాలని ఆ సంస్థల తరఫు న్యాయవాదులు కోరారు. తదుపరి విచారణను న్యాయస్థానం ఈ నెల 24కు వాయిదా వేసింది.

ప్రభుత్వానికి తాఖీదులు జారీ

బెంగళూరు (మారతహళ్లి): దివ్యాంగులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ప్రత్యేక పాఠశాలలు, బహిరంగ ప్రదేశాల్లో సదుపాయాలు కల్పించడంతో పాటు వారి హక్కులను పరిణామకారిగా అమలు చేయాలని కోరుతూ వచ్చిన అర్జీని ఉన్నత న్యాయస్థానం పరిగణలోకి తీసుకుంది. ఎమ్మెల్సీ వైఎం సతీశ్‌తో పాటు వై.కార్తిక్, వై.కౌశిక్ అనే వ్యక్తులు వేసుకున్న ప్రజాహిత వ్యాజ్యాన్ని జస్టిస్ విభు బక్రు, జస్టిస్ సీఎం పుణచ్చ విచారణకు స్వీకరించారు. ఆరు వారాల్లో వాస్తవ స్థితిగతులతో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి తాఖీదులు పంపి.. తదుపరి విచారణను 2026 ఫిబ్రవరి 4కు వాయిదా వేశారు.

'ఈవీఎంలపై అనుమానాలు లేవు'

బెళగావి, న్యూస్‌టుడే : ఈవీఎంలపై మొదటి నుంచి పలువురికి అనుమానాలు ఉన్నాయని మంత్రి సతీశ్ జార్కిహొళి పేర్కొన్నారు. అన్ని జిల్లా, తాలూకా కేంద్రాల్లో వీటిని ప్రదర్శించి, హ్యాకింగ్‌కు అవకాశం ఉందా లేదా అని ఎన్నికల కమిషన్ ప్రతి ఒక్కరినీ ఆహ్వానించి, అనుమాన నివృత్తి చేయాలని సూచించారు. బిహార్ ఎన్నికల్లో గెలుస్తామని వేసుకున్న లెక్క తప్పడంతో బాధ కలిగిస్తుందని చెప్పారు. ఓటమికి ఈవీఎం కారణమని తాను భావించడం లేదని స్పష్టం చేశారు. ప్రజలకు మేలు చేస్తామని ఇచ్చిన వాగ్దానాలను వారు విశ్వసించపోవడంతోనే ఇలా జరిగిందన్నారు. ఓటరు జాబితా పరిష్కరణ, ఎన్నికల అనంతరం కొన్ని ఈవీఎంలను అక్రమంగా తరలించిన ఆరోపణలపై తమ పార్టీ దర్యాప్తును కోరుతుందని చెప్పారు.

EENADU Classifieds

JOBS

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

మెట్రోలో ఉల్లాస ప్రయాణం!

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నమ్మ మెట్రో రైల్లో మెత్తటి ఆసనాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బోగీల్లో మెత్తటి ఆసనాలపై కూర్చొని సౌకర్యవంతంగా గమ్యస్థానాన్ని చేరుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఉక్కుతో చేసిన ఆసనాలను క్రమంగా తొలగించి.. స్పాంజ్‌తో చేసిన వాటిని అమర్చుతారు. 'వందే భారత్' రైళ్లలో ఈ తరహా ఏర్పాట్లున్నాయి. వాటిని అనుకరించే కొత్త వసతులు సమకూర్చబోతున్నారు. రాజధాని నగరంలో నిత్యం 48 రైళ్లు.. ఒక్కోటి 92 కిలోమీటర్ల పొడవునా పరుగులు తీస్తున్నాయి. రోజుకు 9.50 లక్షల మంది రాకపోకలు సాగిస్తుంటారు. వచ్చే ఏడాది మేనాటికి కొత్తగా మరో 22 కిలోమీటర్ల మార్గం అందుబాటులోకి రానుంది. ఇలా సేవలు విస్తరిస్తున్న నేపథ్యంలో సౌకర్యాలు పెంచడానికే బీఎంఆర్‌సీఎల్ ముందడుగు వేస్తోంది. ప్రస్తుత రైళ్లలోని ఆరు బోగీల్లో రెండింటిని మహిళలకు ప్రత్యేకిస్తున్నారు. ఆయా ప్రయాణ ప్రాంగణాల్లోకి ప్రవేశించే దివ్యాంగులకు ప్రత్యేక మార్గాన్నీ సిద్ధం చేయిస్తున్నారు.

ప్రస్తుతం మెట్రో బోగీలో ఆసనాలు

త్వరలో రానున్న మెత్తటి కుర్చీలు..

గంజాయి విక్రేతల అరెస్టు

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: హిరియూరు తాలూకా ఐమంగళ గ్రామం బస్టాండు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.లక్ష విలువైన రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొన్నట్లు పోలీసులు తెలిపారు. సోమవారం వారు తెలిపిన వివరాల మేరకు.. నిందితులను హిరియూరు నివాసితులు ఈరప్ప, మంజుళమ్మ, బోరముక్తిగా గుర్తించారు. నిందితులు తమ వద్ద గల గంజాయిని విక్రయించడానికి వినియోదారుల కోసం వేచి ఉండగా పోలీసుల వలలో చిక్కారు. ఐమంగళ పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారు.

గంగావతిలోనూ..

గంగావతి,న్యూస్‌టుడే: గంగావతి తాలూకా చిక్కజంతకల్‌లో 5కిలోల 777 గ్రాముల గంజాయిని పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ గుంతకల్లుకు చెందిన గోపాల్ వాల్మీకి(32), మస్తాన్(31), షేక్ మెహబూబ్(23), శేఖర్ మల్లప్పశెట్టి(39)లను బంధించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి గంజాయి తెచ్చి వీరు గంగావతి పరిసరాల్లో విక్రయించే వారని పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ గంజాయి విలువ రూ.2.80 లక్షలు ఉంటుందన్నారు. దీనికి సంబంధించి గంగావతి గ్రామీణ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది.

భూహక్కుల కోసం చలో బెంగళూరు

రాయచూరు,(మాన్వి): భూమి, వసతి హక్కుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 26న చలో బెంగళూరు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోరాట సమితి సంచాలకుడు కె.మరియప్ప తెలిపారు. ఆయన స్థానిక పత్రికాభవనంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. భూమి పరిహారాలు, వసతి, అటవీ భూమి కోసం అనేక ఏళ్లుగా పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించటం లేదని ఆరోపించారు. రెవెన్యూ శాఖ నిబంధనలు పేదలకు శాపంగా పరిణమించాయన్నారు.

శాసనపద్ధతుల అధ్యయనానికి ముందడుగు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : కర్ణాటకలో శాసన పద్ధతులు, విధానాలను అధ్యయనం చేసేందుకు బవేరియా నుంచి వచ్చిన పార్లమెంటు సభ్యులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్ సోమవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బెంగళూరులో మంగళవారం నుంచి ప్రారంభమవుతున్న బెంగళూరు టెక్ సమ్మిట్-2025లో పాల్గొనేందుకు వచ్చిన ప్రతినిధులు, బవేరియన్ పార్లమెంటు అధ్యక్షురాలు ఐసీ ఐనర్‌తో ఆమె వివిధ అంశాలను చర్చించారు. కర్ణాటకలో పాలనా విధానం, ఇక్కడి కళలు, సంప్రదాయాలను శాలిని ఆమెకు వివరించారు. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్వహిస్తున్న 'కళాలోక'ను సందర్శించాలని సూచించారు. తమ దేశ పార్లమెంటు పనితీరును అధ్యయనం చేసేందుకు చట్టసభ ప్రతినిధులతో రావాలని ఐనర్ ఇదే సందర్భంలో శాలిని రజనీశ్‌కు ఆహ్వానం పలికారు.

లాంఛనాలను ప్రదర్శిస్తున్న శాలిని రజనీశ్, బవేరియా పార్లమెంటు ప్రతినిధులు

బిద్రికళను పరిశీలిస్తున్న ఐసీ ఐనర్

ఏపీలో 'మ్యాడీ' మత్తు ప్రభావం

ఈనాడు, అమరావతి: 'వైకాపా నేత కొండారెడ్డి, నేను, మరికొంత మంది కలిసి తరచూ డ్రగ్స్, మత్తు పదార్థాలను తీసుకునే వాళ్లం. దాదాపు 20 మంది వరకు విశాఖలో తరచూ కలుస్తుంటాం. దొరికితే ఎండీఎంఏతో పార్టీ చేసుకుంటాం. లేని పక్షంలో గంజాయి, మద్యం తీసుకుంటాం.' అని ఎండీఎంఏ కేసులో అరెస్టు అయి నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న లోహిత్ యాదవ్‌ను మాచవరం పోలీసులు సోమవారం ప్రశ్నించినప్పుడు వెల్లడించాడు. బెంగళూరు నుంచి మధుసూదన్ అలియాస్ మ్యాడీ నుంచి డ్రగ్స్‌ను తెప్పించుకునే వారమని చెప్పాడు. తన పుట్టిన రోజు వేడుకలో డ్రగ్స్‌ను వినియోగించేందుకే బెంగళూరు నుంచి శ్రీవాత్సవ్, హవీలా ద్వారా తెప్పించుకుంటుండగా వారు విజయవాడలో పోలీసులకు పట్టుబడ్డారని వివరించినట్లు తెలిసింది. బెంగళూరులో ఉంటున్న మ్యాడీ ఎలా పరిచయం అయ్యాడని పోలీసులు లోహిత్ యాదవ్‌ను ప్రశ్నించారు. తనకు సన్నీ, హరీష్ ద్వారా పరిచయం అయ్యాడని చెప్పాడు. నెల్లూరుకు చెందిన హరీష్.. విశాఖపట్నంలో చదువుతున్నాడు. శ్రీవాత్సవ్‌కు విశాఖలో పరిచయమై స్నేహితుడిగా మారాడు. నెల్లూరుకు చెందిన సన్నీకి హరీష్‌తో గతంలో పరిచయం ఉందని విచారణలో చెప్పాడు. ఎండీఎంఏను మ్యాడీ సరఫరా చేస్తుంటాడని.. సన్నీ ద్వారా హరీష్ తెలుసుకున్నాడు. ఇలా పలుసార్లు శ్రీవాత్సవ్ బెంగళూరు వెళ్లి ఎండీఎంఏ తీసుకొచ్చేవాడని సమాధానమిచ్చాడు. తాను విశాఖ నుంచే యూపీఐ ద్వారా మ్యాడీకి డబ్బులు బదిలీ చేసేవాడినని.. తర్వాత బెంగళూరు నుంచి తెప్పించేవారమన్నాడు.

కొడగులో రేస్ పోటీల సందడి

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : భారత జాతీయ మోటారు ర్యాలీ పోటీల్లో మంగళూరుకు చెందిన డైనమిక్ రేసర్లు మస్క రెన్నాస్, కొడుగు వాసి గగన్ కురుంబయ్య జంట విజేతలుగా నిలిచారు. పొన్నంపేటలో 279.23 కిలోమీటర్ల దూరంతో ముగిసిన ఈ పోటీలు మట్టపెరంబూ, యెమ్మెగుండీ, మార్గోలీ, ఓషూలీ కాఫీ ఎస్టేట్, మట్టి దారుల మీదుగా సాగాయి. జాతీయ ఛాంపియన్ కరణ్‌కదూర్, కో-డ్రైవర్ మూసా షరీఫ్‌తో పాటు పేరుగాంచిన రేసర్లు బరిలో పాల్గొన్నారు.

సాధించిన జ్ఞాపికలతో తొలి మూడు స్థానాలు దక్కించుకున్న సాహసికులు

ట్రాక్‌పై పరుగులు తీస్తున్న రేస్ కార్లు

రేసింగ్‌లో ధ్రువ్ దూకుడు

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: జాతీయ కార్ రేసింగ్ ఛాంపియన్‌షిప్‌లో బెంగళూరు ఆటగాడు ట్రోఫీ గెలుచుకున్నాడు. తమిళనాడులోని కోయంబత్తూరు చెట్టిపాళ్యంలో శని, ఆదివారాల్లో కార్ రేసు కొనసాగింది. ఏపీజీ ఫార్ములా-4 రేస్‌లో బెంగళూరుకు చెందిన ధ్రువ్ గోసామి విజేతగా నిలిచాడు. రుగన్ ఆల్వా రెండోస్థానం, దిల్జిత్ మూడోస్థానంలో నిలిచారు. నోవిస్ కప్ పోటీలో భువన్ భాను మొదటిస్థానం, పొళ్లాచ్చికి చెందిన లోకిల్లింగేశ్ రవి రెండోస్థానం, అభిజిత్ మూడోస్థానంలో నిలిచారు. మోటార్ సైకిల్ స్టంట్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

పేదలకు గూడు సమకూరేదెన్నడు?

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని వివిధ మురికివాడల్లో నివసిస్తున్న పేదలకు గూడు చూపి, వాటి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బెంగళూరులోని స్వాతంత్ర్య ఉద్యానవనంలో కిసాన్‌జాగృతి వికాస్ సంఘటన నేతృత్వంలో సోమవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఆశ్రయ, మురికివాడల నిర్మూలన మండలి ఇళ్లకు సంబంధించి క్రమబద్ధీకరణ పత్రాలను యజమానులకు ఇవ్వలేదని ఆరోపించారు. దీని వల్ల మురికివాడ వాసులు అభద్రతగా జీవనం సాగిస్తున్నారని భయాందోళన వ్యక్తం చేశారు. తక్షణం నివాసాలకు హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ధర్నాలో పాల్గొన్న మురికివాడవాసులు

పాఠశాలల రక్షణకు ఆందోళనబాట

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : కర్ణాటక పబ్లిక్ పాఠశాలల్లో- తక్కువ విద్యార్థులున్న విద్యాలయాలను విలీనం చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తూ సోమవారం బెంగళూరులోని స్వాతంత్ర్య ఉద్యానవనంలో ఏఐడీఎస్‌ఓ కార్యకర్తలు ధర్నాకు దిగారు. ప్రభుత్వ ఆదేశాలతో ఎనిమిది పాఠశాలలను 'మ్యాగ్నెట్ పాఠశాలలు'గా మార్చడానికి చర్యలు తీసుకుని ఒక్కటిగా చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ఎనిమిది విద్యాలయాల వారూ ఒకేచోటకు రావడం అనేక ఇక్కట్లకు కారణమవుతుందన్నారు. పబ్లిక్ స్కూల్ చుట్టు పక్కల ఒకటి నుంచి ఐదు కిలోమీటర్లలోపు 50 మందికన్నా తక్కువ విద్యార్థులున్న పాఠశాలలను మూసివేసేందుకు కుట్ర మొదలైందని విద్యార్థి నాయకుడు అజయ్ కామత్ ఆరోపించారు. పేదలు విద్యకు దూరమవుతారని, దూరంగా ఉండే పబ్లిక్ పాఠశాలకు వెళ్లడం ఏమంత సులువు కాదన్నారు. ఈ ఆదేశాలను ఉపసంహరించుకుని ప్రభుత్వ పాఠశాలలను సంరక్షించాలని డిమాండు చేశారు. విద్యార్థి నాయకులు అభయ దివాకర్, చంద్రకళ, కార్యదర్శి మహంతేశ్, కోశాధికారి సుభాష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యానవనంలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

(c) eenadu

కన్నడ మాత భువనేశ్వరి పూజలు చేస్తున్న మాజీ విద్యాసమితి అధ్యక్షుడు నాగభూషణం, రాజణ్ణ

మాతృ భాషాభివృద్ధికి కృషి

బెంగళూరు(జాలహళ్లి), న్యూస్‌టుడే: ప్రతి కన్నడిగుడు మాతృ భాషాభ్యున్నతికి కృషి చేయాలని మాజీ విద్యాసమితి మాజీ అధ్యక్షుడు కె.నాగభూషణం పేర్కొన్నారు. ఇక్కడి అక్షగిరిలో ఏర్పాటు చేసిన కన్నడ రాజ్యోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కన్నడ జెండాను ఎగురవేసి కన్నడ మాతభువనేశ్వరికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు రాజణ్ణ, విశ్వనాథ్, రాము, స్థానికులు పాల్గొన్నారు.

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

పాలికె స్థలం ఇవ్వాలని వినతి

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: తమ సమితి ఆవరణ పక్కన ఉన్న పాలికె స్థలాన్ని కేటాయించి సాయం అందించాలని విపక్ష నేత ఆర్ అశోక్‌ను తెలుగు విజ్ఞాన సమితి అధ్యక్షుడు రాధా కృష్ణ రాజు కోరారు. ఆ నివేశనాన్ని కేటాయిస్తే అక్కడ డిగ్రీ కళాశాలను, కృష్ణదేవరాయ కళా మందిరాన్ని విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమితి ఉపాధ్యక్షుడు ఆర్.ఆదికేశవులు నాయుడుతో కలిసి అశోక్‌ను సత్కరించి ఆయన మాట్లాడారు.

సమితి ప్రతినిధుల నుంచి సత్కారం అందుకుంటున్న అశోక్

హోసూరు కబుర్లు

బిహార్ ఎన్నికలపై విచారణకు డిమాండ్

హోసూరు,న్యూస్‌టుడే: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని, ఎన్నికల ఫలితాల్లోనూ సంఖ్య తారుమారు అయినట్లు మాజీ ఎమ్మెల్యే కె.ఎ.మనోహరన్ ఆరోపించారు. అవకతవకలు మీద విచారణ జరపాలని హోసూరు కామరాజ కాలనీలోని ఐ.ఎన్.టీ.యు.సి. కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషను కార్యకలాపాలు పారదర్శకంగా లేవన్నారు.

విలేకరుల సమావేశంలో జాతీయ ఐ.ఎన్.టీ.యు.సి. నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కె.ఎ.మనోహరన్

20 నుంచి ఇండ్‌టెక్ ఎక్స్‌పో

హోసూరు, న్యూస్‌టుడే: నగర పరిధిలోని పారిశ్రామికవాడ ముకొండపల్లిలోని హిల్స్ హోటలు ప్రాంగణంలో ఈనెల 20 నుంచి మూడు రోజులు ఇండ్ టెక్ 2025 ఎక్స్‌పో కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు వెంకటేశనాయుడు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమ కార్యక్రమాన్ని ఏడోసారి ఇక్కడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలకు ఉపయోగపడే ఆధునిక యంత్రాలు ప్రదర్శనలో ఉంటాయన్నారు. ప్రదర్శనలో జర్మనీ నుంచి ఆధునిక మెషిన్లు, జపాను నుంచి రోబొటెక్ తదితరాలు కొలువుదీరనున్నట్లు చెప్పారు.

మార్మోగిన శివనామ స్మరణ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: కార్తిక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని శివాలయాల్లో భక్తులు కార్తిక దీపాలను వెలిగించారు. అన్ని ఆలయాల వద్ద సాయంత్రం నుంచే రద్దీ కొనసాగింది. దక్షిణముఖ నంది తీర్థ ఆలయం ఆవరణలో పుష్కరిణి, మెట్ల వరుసల్లో భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ముందు జాగ్రత్తగా ఆలయాల వద్ద పోలీసు భద్రతను రెట్టింపు చేశారు.

పావగడ : పురాతన రామలింగేశ్వర ఆలయంలో పూజలాచరిస్తున్న భక్తులు

ముళబాగిలు: కోలారు జిల్లాలోని ప్రధాన శివాలయాల్లో కార్తిక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలను సందర్శించారు. ముళబాగిలు సోమేశ్వరస్వామి దేవాలయం, ఉద్భవ శివలింగేశ్వర దేవాలయం, సోమసనహళ్లి బయలు బసవేశ్వర స్వామి దేవాలయం కోలారులోని సోమేశ్వరస్వామి దేవాలయం, కేజీఎఫ్ దగ్గర్లోని కోటిలింగేశ్వర దేవాలయం ఉదయం నుంచి భక్తుల సందడితో పాటు శివనామ స్మరణతో నిండి ఉంది. పంచామృత అభిషేకం. ప్రత్యేక పూజలు, అన్నసమారాధన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ముళబాగిలు సోమేశ్వరస్వామి దేవాలయంలో విశేష అలంకరణ

ఉద్భవ శివలింగేశ్వరాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

పావగడ: తాలూకాలోని శివాలయాలు సోమవారం భక్తులతో కిక్కిరిసిపోయాయి. శివ నామం జపిస్తూ ఆలయాలకు చేరుకొని నీలకంఠుడిని దర్శించుకొని దీపాలను వెలిగించి పూజలాచరించారు. పట్టణంలోని పురాతన రామలింగేశ్వర ఆలయం, కాశీ విశ్వనాథేశ్వర ఆలయంలో దర్శనాలకు భక్తులు బారులు తీరారు.

అందుబాటులోకి సెల్యులార్ థెరపీ చికిత్స

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: క్యాన్సర్ బాధితులకు అధునాతన చికిత్సలను అందించేందుకు బన్నేరుఘట్ట రోడ్డులోని అపోలో క్యాన్సర్ సెంటర్ సెల్యులార్ థెరపీ, రక్తం, మూలిగ మార్పిడి విభాగాలను ప్రారంభించింది. ఆధునిక చికిత్స విధానాలను ఒక్కతాటి పైకి తీసుకురావడం ద్వారా రోగులకు వేగంగా చికిత్సలను అందించవచ్చని ఆసుపత్రి ఆంకాలజీ వైద్యురాలు డాక్టర్ నీమా భట్ తెలిపారు.

ఆదిత్య బిర్లా ఆభరణాల స్టోరు ప్రారంభం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: ఆభరణాల వ్యాపారంలోకి ప్రవేశించిన వ్యాపార దిగ్గజం ఆదిత్య బిర్లా గ్రూపు మల్లేశ్వరం సంపిగె రోడ్డులో 'ఇంద్రియా' స్టోర్‌ను ప్రారంభించింది. దేశంలో ఇది తమకు 38వ స్టోరు కాగా, బెంగళూరులో ఇది తమకు రెండో శాఖ అని సంస్థ సీఈఓ సందీప్ కోహ్లి చెప్పారు.

నీరాతో రోగ నిరోధక శక్తి వృద్ధి

తుమకూరు, న్యూస్‌టుడే: ప్రమాదకరమైన శీతల పానీయాలను సేవించడం కన్నా రోగనిరోధక శక్తినిచ్చే నీరాను సేవించండని నగర ఎమ్మెల్యే జె.బి. జ్యోతిగణేష్ పిలుపునిచ్చారు. స్థానిక అమానికెరె వద్ద సోమవారం నీరా సిప్ కేంద్రాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల ఫాస్ట్ ఫుడ్‌లలో క్యాన్సర్ కారకాలు ఉన్నట్లు గుర్తించారన్నారు. ఆహారంలో టేస్టింగ్ పౌడర్ వినియోగించడంతో అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. నీరాను సామాన్య ప్రజలు సేవించడంతో రైతులకు ప్రయోజనకరంగా ఉండడమేకాక మన ఆరోగ్యానికి తోడ్పడగలదని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో ఈడిగ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లసంద్ర శివణ్ణ మాట్లాడుతూ నీరా తాగడం వల్ల క్యాన్సర్‌ను జయించవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్య ఈడిగర సంఘం అధ్యక్షుడు ఎం.నాగరాజు, ప్రతినిధులు కుమార్, పురుషోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జ్యోతిగణేష్, నాగరాజు, మల్లసంద్రశివణ్ణ సురభి నాగరాజు తదితరులు

మాస్కులు వితరణ చేసిన అధికారులు

మైసూరు, న్యూస్‌టుడే: పులుల బెడద ఉన్న గ్రామాల్లో అటవీశాఖ అధికారులు ఫేస్ మాస్కులు వితరణ చేశారు. పొలాలకు వెళ్తున్నప్పుడు, గ్రామ శివారుల వేళ, అటవీ సమీపంలో ఉన్నప్పుడు ఫేస్ మాస్కులు తీసుకువెళ్లాలని కోరారు. పులి కనిపిస్తే దాన్ని ముఖానికి ధరించాలని సూచించారు. పశువులు మేపేందుకు వెళ్లినప్పుడు పశ్చిమబెంగాల్లోనూ ఇదే విధంగా మాస్కులు ధరిస్తే పులులు దగ్గరకు రావని అధికారులు వారికి వివరించారు. పశువులను మేపేందుకు వెళ్లినప్పుడు ఒంటరిగా కాకుండా, బృందాలుగా వెళ్లాలని కోరారు. ఆ సమయంలో మాస్కును తల వెనుక తగిలించుకుంటే, ప్రమాదం బారి నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. పులులను బంధించేందుకు ఇప్పటికే కార్యాచరణ చేపట్టామని అటవీశాఖ అధికారులు అడవికి సరిహద్దుగా ఉన్న గ్రామాల్లో ప్రచార జాగృతిని ముమ్మరం చేశారు.

మాస్కులు అందుకున్న గ్రామస్థులు

వృద్ధుల బాగోగులు మన బాధ్యత

ముళబాగిలు, న్యూస్‌టుడే: వృద్ధులను గౌరవంగా బాగా చూసుకోవడం పిల్లలు, సమాజం బాధ్యతని జేఎంఎఫ్‌సీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి. హరీశ్ అన్నారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం తాలూకా న్యాయసేవల సలహా సంఘం, బార్ అసోసియేషన్ ఆధర్యంలో ఏర్పాటైన చట్టపరమైన అవగాహన సహాయ కార్యక్రమంలో తల్లిదండ్రులు, వయోవృద్ధుల జీవనభృతి, సంక్షేమ చట్టం-2007 అంశంపై మాట్లాడారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం తీవ్రమైన నేరంగా న్యాయస్థానాలు, చట్టం భావిస్తాయన్నారు. సీనియర్ న్యాయవాది ఎన్.శేఖర్ మాట్లాడుతూ ఈ చట్టం చేయడానికి గల కారణాలు వివరించారు. తాలూకా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎన్.సతీష్‌కుమార్, మున్సిపల్ ఆఫీసర్ ప్రతిభ, ప్యానల్ లాయర్ అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జేఎంఎఫ్‌సీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి హరీశ్

కోతులను పరిశీలిస్తున్న అధికారులు

కోతులను పట్టుకున్న నిపుణులు

మండ్య, న్యూస్‌టుడే: మేలుకోటెలో కోతుల బెడద తీవ్రం కావడంతో అటవీశాఖ సిబ్బందితో కలిసి, నిపుణులు కార్యాచరణ ప్రారంభించారు. మేలుకోటె ఆలయాల పరిధిలో వెయ్యికి పైగా కోతులు ఉన్నట్లు గుర్తించారు. రెండు రోజుల్లో 85 కోతులను బంధించారు. వీటిని దూరంగా ఉన్న బండీపుర అటవీ విభాగంలో విడిచి పెడుతున్నామని ఎమ్మెల్యే దర్శన్ పుట్టణ్ణయ్య తెలిపారు. మరికొన్ని రోజులు కార్యాచరణ కొనసాగిస్తామని మేలుకోటె గ్రామ పంచాయతి ప్రతినిధులు చెప్పారు.

ప్రజాహిత వ్యాజ్యాలతో ప్రయోజనం

బెంగళూరు (రాజాజీనగర): న్యాయస్థానాల ముందుకు వచ్చే ప్రజాహిత వ్యాజ్యాలతో ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరుతుందని ఉన్నత న్యాయస్థానంలో మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్‌ఎన్ నాగమోహనదాస్ పేర్కొన్నారు. ప్రెసిడెన్సీ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లాకు చెందిన ప్రోబోనో క్లబ్ నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలు ఉచిత న్యాయసేవలను పొందేలా న్యాయవాదులు సహకారాన్ని అందించాలని సూచించారు. దేశంలోని 20 అగ్రశ్రేణి న్యాయ కళాశాలలు వర్చువల్‌గా సదస్సులో పాల్గొన్నాయి. న్యాయ విద్యార్థులకు నిర్వహించిన మాదిరి న్యాయస్థానాలు, ఇతర పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన ఐసీఎఫ్ఏఐ, తిరువనంతపురంలోని ప్రభుత్వ న్యాయ కళాశాల, బెంగళూరులోని క్రైస్ట్ విశ్వవిద్యాలయం వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయని వర్సిటీ ప్రతినిధులు డాక్టర్ విద్యాశంకర్ శెట్టి, డాక్టర్ సరోజ్ శర్మ తెలిపారు.

జ్యోతి వెలిగిస్తున్న జస్టిస్ నాగ మోహనదాస్‌తో డాక్టర్ సరోజ్ శర్మ తదితరులు

క్రైమ్.. కార్నర్

వాహనదారుడిపై దాడి

బెంగళూరు(యలహంక), న్యూస్‌టుడే: ముగ్గురు దుండగులు ద్విచక్రవాహనదారుణ్ని అడ్డగించి దాడి చేసి పరారైన ఘటన ఆదివారం రాత్రి విల్సన్‌గార్డెన్ పోలీసుఠాణా పరిధిలో చోటుచేసుకుంది. నాగరాజప్ప ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శాంతినగర చర్చి వద్ద అర్ధరాత్రి ద్విచక్రవాహనంలో సంచరిస్తున్న సమయంలో దుండగులు డబ్బు కోసం వాహనాన్ని అడ్డగించి నగదు డిమాండ్ చేశారు. అందుకు నిరాకరించడంతో దాడి చేసి పరారయ్యారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

తల్లీ, కూతురిపై అసభ్య ప్రవర్తన..

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించి, తల్లీ, కుమార్తెలపై అసభ్యంగా ప్రవర్తించి పరారైన ఆవలహళ్లి నివాసి తబరేజ్ (30) అనే వ్యక్తిని తలఘట్టపుర పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకోగా బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుణ్ని భవన నిర్మాణ కార్మికుడిగా గుర్తించారు.

ఇద్దరు మోసగాళ్ల నిర్బంధం

ముళబాగిలు, న్యూస్‌టుడే: ఏటీఎం వద్ద కాపుగాచి అమాయకురాళ్ని మభ్యపెట్టి డబ్బు కొల్లగొట్టి పరారైన ఇద్దరు దొరికిపోయారు. కోలారు నగరంలోని శ్రీరామ ఆలయం సమీపంలో నివాసం ఉంటున్న ఎన్. దర్శన్ (24), పవన్ కళాశాల వద్ద నివాసం ఉంటున్న భానుశంకర్ (25) అనే నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఓ కళాశాల విద్యార్థిని గౌరీపేటలోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద డబ్బు డిపాజిట్ చేయడానికి వచ్చింది. అప్పటికే అక్కడ వేచిఉన్న నిందితులు ఆమెతో మాటలు కలిపి గూగుల్ పే ద్వారా డబ్బు పంపుతామని చెప్పి మనీ రిక్వెస్ట్ పంపించి డబ్బు తీసుకుని ఉడాయించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చేపట్టి నిందితుల్ని నిర్బంధించారు.

రౌడీషీటర్ కోసం గాలింపు

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: తనకు వ్యతిరేకంగా పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యక్తులకు డ్రాగన్ చూపించి బెదిరింపులకు పాల్పడుతున్న రౌడీ షీటర్ ప్రజ్వల్ అలియాస్ కొత్వాల్ కోసం హెబ్బగోడి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. హెబ్బగోడి ప్రాంతంలో తనకు వ్యతిరేకంగా పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యక్తులను గుర్తించి వారి ఇళ్లకు వెళ్లి నిందితుడు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు.

మొబైల్ దుకాణంలో అగ్నిప్రమాదం

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: బాణసవాడి పోలీసుఠాణా పరిధిలోని జయంతి కూడలి వద్ద ఉన్న మొబైల్‌దుకాణంలో అగ్నిప్రమాదం సంభవించింది. సోమవారం సాయంత్రం హఠాత్తుగా దుకాణంలో మంటలు రావడంతో అక్కడ ఉన్న సిబ్బంది బయటకు పరుగులు తీశారు. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి వచ్చి మంటలను ఆర్పారు. విద్యుత్తు షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

దుకాణాల్లో తనిఖీ చేస్తున్న వైద్య బృందం

పొగాకు విక్రయాలొద్దు

కెలమంగలం (డెంకణీకోట), న్యూస్‌టుడే: కెలమంగలం యూనియన్‌లో గల తమ్మాండ్రపల్లి, కుందుమారనపల్లి, అగ్గొండపల్లి తదితర గ్రామాల్లో నిషేధిత పొగాకు విక్రయాలకు సంబంధించి వైద్య బృందం సోమవారం తనిఖీలు చేపట్టింది. పొగాకు విక్రయించరాదని దుకాణాల యజమానులకు సూచించారు. యూనియన్ ఆరోగ్యాధికారి డాక్టర్.రాజేశ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివగురునాథన్, కార్తిక్, అశోక్, లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

రహదారుల్లో నిలిపిన వాహనాల వేలం

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: నగరంలోని వివిధ ప్రాంతాల్లోని రహదారులు ఇతర ప్రదేశాల్లో నెలల తరబడి నిలిపిన వాహనాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకుని బహిరంగ వేలం వేస్తామని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార(జీబీఏ) చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు. అనధికారికంగా నెలల తరబడి ఒకే దగ్గర నిలిపిన వాహనాలను తొలగించాలని వాహనయజమానులకు సూచించినా స్పందన రాలేదని, దీంతో వాటిని స్వాధీనం చేసుకుని వేలం వేయాలని తీర్మానించినట్లు తెలిపారు. పాదచారి మార్గాల్లో వాహనాలు నిలిపినందు వల్ల సంచార రద్దీ ఎక్కువ అవుతుందని గుర్తించి సంచార పోలీసులు సహకారంతో నిలిపిన వాహనాలు టోయింగ్ చేసి బహిరంగ వేలం వేస్తామన్నారు.

బీటీఎంలో నూతన బ్యాడ్మింటన్ కోర్టు

బీటీఎం లేఔట్‌లో బ్యాడ్మింటన్ కోర్ట్‌ను రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి ఆటను ఆడుతూ ప్రారంభించారు. సోమవారం జరిగిన క్రీడా కార్యక్రమం ప్రారంభం సందర్భంలో మాజీ మేయర్ మంజునాథ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే,బెంగళూరు (క్రీడలు)

బ్లాక్‌స్పాట్‌లు రద్దు.. ముగ్గులే ముద్దు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: నగరంలో నిత్యం చెత్త కుప్పలు దర్శనమిస్తున్న బ్లాక్‌స్పాట్‌లు లేకుండా చేసేందుకు గ్రేటర్ బెంగళూరు ప్రాధికార ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఓచోట ఉదయం ఉన్న చెత్త కుప్పను తొలగిస్తే మరుసటి రోజు ఉదయం కల్లా అక్కడ చెత్త కుప్ప దర్శనమిస్తుంది. చెత్త వేసే ప్రదేశంలో మార్షల్ నిఘా వేసిన, సీసీకెమెరాలు ఉంచినా ప్రయోజనం లేకుండా పోయింది. మార్షల్స్ రెండుగంటలు పాటు అక్కడ ఉండిపోతారు. వారు అటువెళ్లిన వెంటనే ప్రజలు నిమిషాల్లో చెత్త వేసి వెళ్లి పోతున్నారు. ఆ ప్రదేశాలను గుర్తించిన అధికారులు అక్కడ చెత్తను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం మహిళా కార్మికులు రంగులతో కూడిన ముగ్గులు వేశారు. ఆప్రక్రియ జయనగర నుంచి మొదలు పెట్టామని దశలవారీగా నగరంలో ఉన్న చెత్త కుప్పలు ఉన్న బ్లాక్ స్పాట్ వరకు విస్తరించి వాటిని లేకుండా చేస్తామని అధికారులు తెలిపారు.

బ్లాక్‌స్పాట్‌ను శుభ్రం చేసి ముగ్గులు వేసిన కార్మికులు

మహాసభకు తరలిరండి..

డెంకణీకోట న్యూస్‌టుడే: వచ్చే డిసెంబర్ 28న ఈరోడ్ జిల్లా విజయమంగలంలో నిర్వహించనున్న రైతుల మహాసభకు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని సంఘ వ్యవస్థాపకుడు ఈసన్ మునిస్వామి పిలుపునిచ్చారు. నేడు డెంకణీకోటలో జరిగిన రైతుల సమాలోచన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు గణేశ్‌రెడ్డి, మహిళా విభాగ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ముత్తులక్ష్మి, సుబ్రమణియం, రామన్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ సంస్థల రక్తదాన శిబిరం

డెంకణీకోట న్యూస్‌టుడే: డెంకణీకోట పట్టణంలో మంగళవారం హిందూ సంస్థలైన వి. హెచ్.పి, బజరంగదళ్ తరపున ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరానికి ఆర్గనైజర్ బాలాజీ అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షుడు సాధన్, కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. దాతలకు డాక్టర్ సుగంత సర్టిఫికెట్లు అందజేశారు.

సమాజ సంక్షేమం అందరి లక్ష్యం

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే: రాజకీయాలు, ప్రసార మాధ్యమాలు సమాజానికి రెండు కళ్లలాంటివి అని స్పీకర్ యూటీ ఖాదర్ పేర్కొన్నారు. సామరస్యంతో పని చేస్తేనే సమాజం, సముదాయాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. బెంగళూరు ప్రెస్‌క్లబ్ ఆవరణలో కర్ణాటక మాధ్యమ అకాడమీ, సమాచార శాఖ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ పత్రికా దినోత్సవంలో మాట్లాడారు. సమాజంలో ఐక్యత, సామరస్యతను కాపాడేందుకు మొదటి నుంచి ప్రసార మాధ్యమాలు కీలక పాత్రను పోషిస్తూ వస్తున్నాయని గుర్తు చేశారు. మానవతా విలువలకు, వాస్తవాలకు పెద్ద పీట వేస్తేనే ప్రజాదరణ పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. దేశంలోని సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, విధులు నిర్వహించే విలేకరులు ఎప్పుడూ తమ బాధ్యతలను విస్మరించకూడదని హితవు పలికారు. టీఆర్‌పీ కన్నా, సమాజ హితమే పెద్దదని గుర్తుంచుకోవాలని సూచించారు. విలేకరులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్, మాధ్యమ అకాడమీ అధ్యక్షురాలు ఆయేషా ఖానం, సీనియరు విలేకరులు నూపుర్ బసు, ఆర్ పూర్ణిమ, క్లబ్, అకాడమి ప్రతినిధులు శ్రీధర్, శివానంద తగడూరు, ఎం సహన తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న ఖాదర్ తదితరులు

కబడ్డీ కప్.. స్పోర్ట్స్ క్లబ్ సొంతం

చిత్రదుర్గం: స్వదేశీ జాగరణ మంచ్ ఇక్కడ ఏర్పాటు చేసిన స్వదేశీ మేళాలో భాగంగా నిర్వహించిన స్వదేశీ కబడ్డీ కప్పును చిత్రదుర్గం స్పోర్ట్స్ క్లబ్ ఆటగాళ్లు సొంతం చేసుకొన్నారు. సోమవారం జరిగిన ఫైనల్ పోటీలో వారు రాయబారి స్పోర్ట్స్ క్లబ్ ఆటగాళ్లను ఓడించారు. విజేతలకు విధాన పరిషత్ సభ్యులు నవీన్ జ్ఞాపిక, బహుమతులను అందజేశారు. నాయకనహట్టి క్రీడాకారుల బృందం మూడో స్థానాన్ని, బొమ్మనహళ్లి ఆటగాళ్లు నాలుగో స్థానాన్ని పొంది బహుమతులను అందుకొన్నారు. ఈ పోటీలో మొత్తం 20 జట్లు పాల్గొన్నాయని నిర్వాహకులు పరశురాం తెలిపారు.

పుస్తక సంతకు అనూహ్య స్పందన

బెంగళూరు (సాంస్కృతికం): జయనగర్‌లోగల శాలినీ మైదానంలో శుక్రవారం ప్రారంభమైన వీరలోక పుస్తక సంత.. మూడురోజుల పాటు విజయవంతంగా నడిచింది.. ఈ పుస్తక ప్రదర్శనకు లక్షల సంఖ్యలో పుస్తకాభిమానులు రచయితలు, ప్రముఖులు విచ్చేశారు. పుస్తక ప్రచురణ సంస్థల, రచయితల, పుస్తక అభిమానుల పాఠకుల మధ్య ఈ ప్రదర్శన ఒక వారధిగా కొనసాగిందని వీరలోక పుస్తక ప్రచురణాసంస్థ వ్యవస్థాపకుడు శ్రీనివాస్ తెలిపారు. ఇది మూడో ప్రదర్శన అని తమ లక్ష్యం విజయవంతమైందన్నారు. సుమారు 85కు పైగా పుస్తక దుకాణాలు ఇక్కడ కొలువుదీరిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సుమారు 25మంది ప్రముఖ రచయితల పుస్తకాలు కూడా విడుదల అయ్యాయి. 200లకు పైగా పుస్తక ప్రచురణ సంస్థలు తమ దుకాణాలను నెలకొల్పగా, 1000మంది రచయితలు వేదికలపై పాల్గొని పాఠకులతో సంవాదం నిర్వహించారు. సుమారు రూ.మూడు కోట్లకు పైగా పుస్తక క్రయవిక్రయాలు కావడం విశేషం.

స్టాళ్ల వద్ద జనసందోహం

చిన్నారులకు చిత్రలేఖన పోటీలు

బెంగళూరు (హాలనూరు), న్యూస్‌టుడే: బాలల దినోత్సవాలలో భాగంగా ఫండ్ ఎ ఛైల్డ్ ఇన్ ఇండియా సంస్థ పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించింది. విజేతలకు ప్రమాణ, ప్రశంసాపత్రాలు, బహుమతులను ఆదివారం వితరణ చేసింది. ప్రభుత్వ పాఠశాలలు, మురికివాడలకు చెందిన బాలలు, ఆయా స్వచ్ఛంద సంస్థల నిర్వహణలో ఆశ్రయం పొందుతున్న బాలలకు 'మీ కలల్ని చిత్రించండి' పేరిట బసవనగుడి బీఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియం ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో 500కు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ట్రస్టు ప్రతినిధులు డాక్టర్ పి దయానంద పాయ్, డాక్టర్ భీమ్ షా ఆర్య, మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ సాకేయ్ శము, బెటర్ వరల్డ్ ప్రతినిధి డాక్టర్ సుజాత తదితరులు విద్యార్థులకు ప్రోత్సాహకాలను వితరణ చేశారు.

విద్యార్థులతో కలిసి జ్యోతి వెలిగిస్తున్న సంస్థ ప్రతినిధులు

క్రీడలతో క్రమశిక్షణ, ఆరోగ్య సంరక్షణ

తుమకూరు, న్యూస్‌టుడే: క్రీడల ద్వారా మనకు క్రమశిక్షణ, ఆరోగ్య సంరక్షణ లభిస్తాయని హోంమంత్రి, జిల్లా బాధ్యమంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ అన్నారు. స్థానిక డీఏఆర్ మైదానంలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన వార్షిక క్రీడాపోటీలను గాలిబుడగలు, పావురాలను ఎగురవేసి ఆయన ప్రారంభించారు. క్రీడాజ్యోతిని స్వీకరించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ క్రీడలు జీవితంలో అనేక గుణపాఠాలు నేర్పుతాయన్నారు. పోలీసుశాఖలో పనిచేసే వారు నిరంతరం అనేక ఒత్తిళ్లతో సతమతమవుతుంటారు.. అందువల్ల వారికి క్రీడా పోటీలు ఏడాదికోసారయినా కచ్చితంగా నిర్వహించాల్సి ఉందన్నారు. పోలీసుశాఖలో క్రీడా రిజర్వేషన్ 3శాతం నిర్ణయించామన్నారు. తిలక్‌పార్క్ పోలీసుస్టేషన్‌కు చెందిన గురుప్రసాద్ అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో దేశం తరపున పాల్గొనడం ప్రశంసనీయమన్నారు. క్రీడా పోటీల సందర్భంగా జిల్లా రిజర్వు పోలీస్, కుణిగల్, తిపటూరు, మధుగిరి తుమకూరు, శిర, సబ్‌డివిజన్ పోలీసు క్రీడాకారులు కవాతు నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో జిల్లా ఎస్పీ కె.వి.అశోక్, జిల్లాధికారి శుభాకల్యాణ్, 12వ కేఎస్ఆర్‌పీ బెటాలియన్ ప్రతినిధి హంజా హుస్సేన్, అడిషనల్ ఎస్పీ పురుషోత్తమ్, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్.ఐలు పోలీసుసిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాపోటీల ప్రారంభోత్సవంలో పావురాలను ఎగురవేస్తున్న మంత్రి పరమేశ్వర్, జిల్లాధికారి శుభాకల్యాణ్, పోలీసు అధికారులు

(c) eenadu

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

భూమి హక్కుల కోసం చలో బెంగళూరు

రాయచూరు,(మాన్వి): భూమి, వసతి హక్కుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 26న చలో బెంగళూరు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోరాట సమితి సంచాలకుడు కె. మరియప్ప తెలిపారు. ఆయన స్థానిక పత్రికాభవనంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. భూమి పహాణీలు, వసతి, అటవీ భూమి కోసం చాలా ఏళ్లుగా పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించటం లేదని ఆరోపించారు. రెవెన్యూ శాఖ నిబంధనలు పేదలకు శాపంగా పరిణమించాయన్నారు. తండాలు, పాళ్యాల్లో తరతరాలుగా జీవనం సాగిస్తున్న దళితులు, వెనుకబడిన వర్గాలకు న్యాయబద్ధంగా దక్కాల్సిన హక్కులు దక్కటం లేదన్నారు. సమావేశంలో సమితి సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

శిక్షణకు అవి రెండు కళ్లు

కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ సుగుణ బసవరాజ్

రాయచూరు,(మాన్వి): సాంకేతిక పరిజ్ఞానం, సాహిత్యం శిక్షణ రంగానికి రెండు కళ్లవంటివని ప్రభుత్వ ఫస్ట్‌గ్రేడ్ పదవీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుగుణ బసవరాజ్ పేర్కొన్నారు. జిల్లా శరణసాహిత్య పరిషత్ కదళి వేదిక ఆధ్వర్యంలో సూగమ్మ మఠమాని చెన్నబసవప్ప బజార్ స్మరణార్థం పదవీ కళాశాలలో నిర్వహించిన దత్తి ఉపన్యాస కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థి పరిపూర్ణత సాధించాలంటే వచనాలతోపాటు గ్రంథాలు రాయడాన్ని కూడా అభ్యసించాలని సూచించారు. పరిషత్ అధ్యక్షుడు నాగరాజ్ మస్కి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కదళి వేదిక అధ్యక్షురాలు ఎం. లలిత, సౌజన్య, డాక్టర్ సంతోష్‌కుమార్ మాట్లాడారు. వేదికపై డాక్టర్ జ్యోతి, శరణగౌడ, ఎం.బసవరాజ్, డాక్టర్ సర్వమంగళ, విద్యార్థులు పాల్గొన్నారు.

22న రాజ్యోత్సవ వేడుకలు

మాన్వి, న్యూస్‌టుడే: ఈ నెల 22న పట్టణంలో కన్నడ రాజ్యోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహిస్తామని విజయకర్ణాటక రక్షణ వేదిక జిల్లాశాఖ అధ్యక్షుడు అంబణ్ణనాయక్ తెలిపారు. పత్రికాభవనంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన వేదిక ఇతర సభ్యులతో కలిసి మాట్లాడారు. కన్నడ రాజ్యోత్సవం, వేదిక నూతన శాఖల ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఒకే వేదికపై నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి వేదిక సంస్థాపక రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎం.బి.మహేశ్‌కుమార్, రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి. కుమార్‌నాయక్ ఈరేగౌడ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. ఏపీఎంసీ వద్ద నిర్మించే సభకు మంత్రి ఎన్.ఎస్.బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్య నాయక్ ప్రారంభిస్తారని, జిల్లా అధ్యక్షుడు బసనగౌడ, రాజా వెంకటప్పనాయక్ రాష్ట్ర ధ్వజాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. సమావేశంలో బీమణ్ణ ముద్గల్, గౌరికుమార్‌నాయక్, వీరభద్రయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

విభూతాలంకృత విశ్వేశ్వరస్వామి

సింధనూరు, న్యూస్‌టుడే: పవిత్ర కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని సింధనూరు తాలూకా గాంధీనగర్‌లోని శివ పంచాయతన క్షేత్రం గుట్టలోని శ్రీవిశ్వేశ్వరస్వామిని విభూతితో అలంకరించారు. తెల్లవారుజామున అభిషేక కైంకర్యాలు ముగించి శివుణ్ని విభూతాలంకృతుణ్ని చేసి నయనమనోహరంగా తీర్చిదిద్ది అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రాతఃకాల పూజలు చేశారు. పక్కనే ఉన్న బాలా త్రిపురసుందరి దేవి అమ్మవారికి భక్తులు కుంకుమ, బిల్వార్చనలు చేశారు. క్యాంపులోని వెలిచేటి లక్ష్మీనారాయణ, కంకటాల సుబ్బారావు దంపతులు, ఈడ్పుగంటి అనురాధ తదితరులు శివుని అలంకార సేవకు ప్రాయోజికత్వం వహించారు.

గాంధీనగర్ శివ పంచాయతన క్షేత్రంలో శివుడికి విభూతి అలంకారం

అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన కేంద్ర ఐఏఎస్‌ల బృందం

చిన్నారులతో కేంద్ర అధికారులు

మాన్వి, న్యూస్‌టుడే: సిరివార తాలూకాలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాలను కేంద్ర మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారులు పరిశీలించారు. అధికారుల బృందం దిల్లీ నుంచి రెండు రోజుల పర్యటనకు జిల్లాకు వచ్చారు. ఈ క్రమంలో బృందం అత్తనూరు పరిధిలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. అమలవుతున్న పథకాలను సమగ్రంగా పరిశీలించారు. కార్యకర్తలు, చిన్నారులతో ముచ్చటించారు. విద్యార్థులకు చిత్రాల ద్వారా చదువు చెబుతున్న తీరును అధికారులు ప్రశంసించారు. అంగన్‌వాడీ కట్టడాలు, నిర్మాణంలో ఉన్న కట్టడాలు, తాగు నీటి వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా, తాలూకా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల రక్షణకు ఆందోళనబాట

స్వాతంత్ర్య ఉద్యానవనంలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే: కర్ణాటక పబ్లిక్ పాఠశాలల్లో- తక్కువ విద్యార్థులున్న విద్యాలయాలను విలీనం చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తూ సోమవారం బెంగళూరులోని స్వాతంత్ర్య ఉద్యానవనంలో ఏఐడీఎస్‌ఓ కార్యకర్తలు ధర్నాకు దిగారు. ప్రభుత్వ ఆదేశాలతో ఎనిమిది పాఠశాలలను 'మ్యాగ్నెట్ పాఠశాలలు'గా మార్చడానికి చర్యలు తీసుకుని ఒక్కటిగా చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ఎనిమిది విద్యాలయాల వారూ ఒకేచోటకు రావడం అనేక ఇక్కట్లకు కారణమవుతుందన్నారు. పబ్లిక్ స్కూల్ చుట్టు పక్కల ఒకటి నుంచి ఐదు కిలోమీటర్లలోపు 50 మందికన్నా తక్కువ విద్యార్థులున్న పాఠశాలలను మూసివేసేందుకు కుట్ర మొదలైందని విద్యార్థి నాయకుడు అజయ్ కామత్ ఆరోపించారు. పేదలు విద్యకు దూరమవుతారని, దూరంగా ఉండే పబ్లిక్ పాఠశాలకు వెళ్లడం ఏమంత సులువు కాదన్నారు. ఈ ఆదేశాలను ఉపసంహరించుకుని ప్రభుత్వ పాఠశాలలను సంరక్షించాలని డిమాండు చేశారు. విద్యార్థి నాయకులు అభయ దివాకర్, చంద్రకళ, కార్యదర్శి మహంతేశ్, కోశాధికారి సుభాష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళ దారుణహత్య

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: బొమ్మసంద్ర- హొంగసంద్ర పరిధిలోని మునిసుబ్బరెడ్డిలేఔట్‌లో ఓ అపార్ట్‌మెంట్‌లో ఒంటరిగా నివసిస్తున్న ప్రమోదా (35) అనే యువతి ఆదివారం రాత్రి దారుణహత్యకు గురయ్యారు. కత్తులతో పొడిచి కడతేర్చారని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్రమ సంబంధ వ్యవహారమే ఈ హత్యకు కారణమై ఉండవచ్చని అంచనాకు వచ్చారు. ఉత్తర కన్నడ జిల్లా శిరసికి చెందిన ఆమె బొమ్మనహళ్లి గార్మెంట్ కంపెనీలో పని చేసేది. సొంత ఊరికే చెందిన సురేష్ ఆమెను 18 ఏళ్ల కిందట పెళ్లి చేసుకున్నాడు. కొన్నేళ్ల నుంచి ఆమె భర్తకు దూరంగా ఉండేది. ఈ క్రమంలో హత్యకు గురైంది. బొమ్మనహళ్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం గాలిస్తున్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

17-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1624.47	1630.98
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,772	3,357
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	7,791	7,621
నీటి నిల్వ (టి.ఎం.సి)	74.775	97.791

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

వేరుసెనగ జాతరను ప్రారంభిస్తున్న మంత్రి రామలింగారెడ్డి, ఎమ్మెల్సీ శరవణ, ఎంపీ తేజస్వీసూర్య, ఎమ్మెల్యే రవిసుబ్రహ్మణ్య తదితరులు

జాతరలో బాలల సందడి

రాజధాని వీధుల్లో వేరుసెనగ జాతర

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: చారిత్రక బసవనగుడి వేరుసెనగ జాతర సోమవారం తెరలేచింది. వేడుకలకు కేంద్ర బిందువైన బసవనగుడి బసవణ్ణ, అక్కడికి చేరువలోని దొడ్డ గణపతి కోవెలలకు కొత్త కళ వచ్చింది. రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి, ఎంపీ తేజస్వీసూర్య, శాసనసభ్యుడు రవిసుబ్రహ్మణ్య, విధానపరిషత్ సభ్యుడు టి.ఎ.శరవణ తదితరులు బసవన్నకు పూజలు చేసి, వేరుసెనగకాయలు ప్రసాదంగా అందించారు. ప్రతి సంవత్సరం కార్తీక చివరి సోమవారం జాతరకు శ్రీకారం చుట్టడం ఆనవాయితీ. ఈసారి వేడుకలు ఐదు రోజులపాటు కొనసాగిస్తారు. జాతరకు శుక్రవారం నుంచే వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారులు తరలివచ్చారు. బసవన్నతోపాటు ఇక్కడి దొడ్డగణపతి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో కదలివచ్చారు. పరిసరాలన్నింటినీ విద్యుద్దీపాలతో అలంకరించారు. దారుల పొడవునా కాయల రాసులు దర్శనమిస్తున్నాయి. ఒక విత్తనం నుంచి ఐదారు విత్తనాలున్న కాయలు కొనడానికి స్థానికులు ఆసక్తి చూపారు. వేలాది దుకాణాలు భక్తులతో సందడిగా మారాయి. బాలల కోసమే ఆధునిక జెయింట్‌వీల్, రంగుల రాట్నాలు, తిరిగే ఆటబొమ్మలు అందుబాటులోకి తెచ్చారు.

జెయింట్ వీల్.. ఆబాల గోపాలానికీ ఆనంద విహారం..

దొడ్డగణపతికి వేరుసెనగతో అభిషేకం

రాయచూరులో ఎయిమ్స్ స్థాపించరూ..: ప్రధానికి సిద్ధు విన్నపం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కృష్ణ భైరేగౌడతో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి వినతిపత్రాన్ని ఇచ్చామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. రాయచూరులో ఎయిమ్స్ ఏర్పాటు, వరదతో పంట నష్ట పోయిన రైతులకు అందించేందుకు రూ.2100 కోట్ల పరిహారం, మేకెదాటు ప్రాజెక్టుకు అనుమతులు, దీర్ఘ కాలంగా రాష్ట్రం కోరుతున్న నీటి ప్రాజెక్టులకు అనుమతులు, గతంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ఆయా ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని ఇచ్చామని చెప్పారు. రాయచూరులో ఎయిమ్స్ ఏర్పాటుకు భూమిని ఇప్పటికే గుర్తించామన్నారు. జలజీవన్ మిషన్‌కు కేంద్ర నుంచి రావలసిన రూ.13 కోట్ల నిధుల విడుదలలో జాప్యం జరుగుతోందని చెప్పారు. రాష్ట్రంలో 86 శాతం ఎక్కువ నివాసాలకు కుళాయిల ద్వారా నీటిని అందిస్తున్నామని, మిగిలిన లక్ష్యాన్ని చేరుకునేందుకు కేంద్రం నుంచి నిధులు సకాలంలో విడుదల కావడం లేదని ప్రధాని దృష్టికి తీసుకువెళ్లామన్నారు. చెరకు రైతులు టన్నుకు రూ.3500 కోరుతున్నారని, తాము రూ.3300 ప్రకటించగా మిగిలిన మొత్తాన్ని కేంద్రం తరఫున అందించాలని ప్రతిపాదించారు. మేకదాటు, కృష్ణా ట్రిబ్యునల్, ఎగువ భద్ర, కలసా-బండూరి తదితర ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేస్తే వేగంగా పనులు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ప్రధానికి వివరించామని సిద్ధు విలేకరులకు వివరించారు.

హస్తినలో మాటల కుస్తీ

మల్లికార్జునఖర్గేతో చర్చిస్తున్న సిద్ధరామయ్య

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మార్పు ఉండదని సిద్ధరామయ్య వర్గానికి చెందిన నేతలు ఇప్పటికే స్పష్టం చేసినా.. ఊహాగానాలు మాత్రం కొనసాగుతున్నాయి. మంత్రివర్గం విస్తరణ, మార్పులు చేర్పులు ఉంటే, తాము అమాత్య పదవికి దూరం అవుతామని కొందరు ఆందోళన చెందుతున్నారు. మంత్రిగా అవకాశం దక్కించుకోవాలని మరికొందరు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కర్ణాటక భవన్‌లో సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కొందరు మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో సోమవారం మధ్యాహ్నం ప్రత్యేకంగా మాట్లాడారు. పార్టీ అగ్ర నేతలు రాహుల్‌గాంధీ, సోనియా గాంధీతో సిద్ధు ఇప్పటికే ఓ విడత చర్చలు జరిపారు. ముఖ్యమంత్రిగా తానే పూర్తి కాలం కొనసాగేందుకు అవకాశం ఇవ్వాలని పరోక్షంగా అధిష్ఠానాన్ని కోరిన ఆయన.. తదుపరి (2028) ఎన్నికలకు శివకుమార్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రతిపాదిద్దామని సూచించినట్లు సమాచారం. మరోవైపు పార్టీ అధిష్ఠానం తనను ఏ విషయమైనా అడిగేంత వరకు మౌనంగా ఉండాలని శివకుమార్ భావిస్తున్నారు.

ఖర్గేతో మాటామంతీ..

బెళగావిలో వచ్చే నెల శాసనసభ సమావేశాల అనంతరం విస్తరణ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కోరుకుంటుండగా.. సమావేశాలు ప్రారంభమయ్యేలోగా పూర్తి చేయాలని సిద్ధరామయ్య పట్టుదలతో ఉన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేతో సిద్ధరామయ్య సోమవారం సాయంత్రం మాట్లాడారు. ఖర్గే నివాసంలోనే వీరిరువురూ సుదీర్ఘంగా చర్చించుకునాన్రు. మంత్రివర్గ విస్తరణపైనే వారిద్దరి మధ్య చర్చలు జరిగాయని సమాచారం. డీకే శివకుమార్ ఆదివారమే ఖర్గేతో మాట్లాడారు. 'పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ అధ్యక్షుడు సమావేశం కావడం సర్వసాధారణం. ఇందులో కొత్తేమీ లేదు. పార్టీకి సంబంధించిన అంశాలనే మాట్లాడుకున్నాం' అని డీకే ఇప్పటికే వివరణ ఇచ్చారు. ఒకవేళ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు అధిష్ఠానం ఆమోదం తెలిపితే.. సిద్ధరామయ్య పూర్తికాలం సీఎంగా కొనసాగేందుకు అనుమతి లభించినట్లేనని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మంత్రివర్గంలో మార్పులు చేర్పులు.. అసంతృప్తికి ఆజ్యంగానే కొందరు లెక్కగడుతున్నారు. రాష్ట్రంలో ఇక రెండు మూడు అధికార కేంద్రాలు ఏర్పాటవుతాయని కాంగ్రెస్ అధిష్ఠానం భయపడుతుంది. బిహార్ ఎన్నికల్లో ఎదురైన ఘోరపరాజయం కర్ణాటకలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎదురు కాకుండా ఉండాలంటే ముఖ్యమంత్రి, మంత్రుల మార్పును కొన్ని రోజులు వాయిదా వేయడమే ఉత్తమం అని కొందరు భావిస్తున్నారు.

పోటీ పరీక్షల్లో విజయానికి పట్టుదల ముఖ్యం

కార్యశాలను ప్రారంభిస్తున్న పురురాజ్‌సింగ్ సోలంకి

మాన్వి, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీ పరీక్షలనగానే భయపడాల్సిన పనిలేదని, నిరంతర అధ్యయనం, శ్రమ, పట్టుదల ఉంటే ఐఏఎస్, ఐపీఎస్, కేఏఎస్ చేయడం కష్టమేమీకాదని తాలూకా పంచాయతీ కార్యనిర్వహణ అధికారి పురురాజ్‌సింగ్ సోలంకి (ఐఏఎస్) పేర్కొన్నారు. అఖిల భారత వీరశైవ లింగాయత్ మహాసభా, కల్మఠ శిక్షణ సమూహ సంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన ఒక రోజు కార్యశాలను ప్రారంభించి మాట్లాడారు. తాను ఐఏఎస్ పూర్తి చేసిన నాటి సంగతులు వివరించారు. తహసీల్దార్ భీమరాయ రామసంద్ర మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 371జె అమల్లో ఉన్నందున ఉత్తమ ఉద్యోగ అవకాశాలున్నాయని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విజయపుర చాణక్య కెరియర్ అకాడమీ సంస్థాపకుడు ఎన్.ఎం. బిరాదర్ అధ్యయనంలో మెలకువలను వివరించారు. నీలగల్ రేణుకా శివాచార్య మహాస్వామి సాన్నిధ్యం వహించారు. కల్మఠ సంస్థ పరిపాలనాధికారి సంగయ్యస్వామి, వీరశైవలింగాయత్ మహాసభా తాలూకా అధ్యక్షుడు అరుణ్‌చెందా, కళాశాల ఉపన్యాసకుల సంఘం అధ్యక్షుడు ఆంజినేయ తదితరులు హాజరయ్యారు.

శిక్షణ శాఖ అధికారులతో మాట్లాడుతున్న సంచాలకురాలు విద్యాపాటిల్

ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయండి

మాన్వి: రాష్ట్రంలోని ఉపాధ్యాయుల ఖాళీలను తక్షణం పూరించాలని, పాఠశాలలకు సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వేదిక డిమాండ్ చేసింది. వేదిక రాష్ట్ర శాఖ సంచాలకురాలు విద్యాపాటిల్ ఇతర సభ్యులు శిక్షణ శాఖ ప్రధాన కార్యదర్శికి రాసిన వినతిపత్రాన్ని విద్యాశాఖ అధికారులకు అందించి మాట్లాడారు. ఉపాధ్యాయులను నియమించడంతో పాటు ప్రతి పాఠశాలకు పరిచారకుణ్ని నియమించాలన్నారు. కర్ణాటక పబ్లిక్ పాఠశాలలోకి పక్కనున్న పాఠశాలల విలీన కార్యక్రమాన్ని ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో వృత్తి శిక్షణను నిలిపివేయాలని పదవి దశలో మాత్రమే వృత్తిశిక్షణను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలలకు కనీస సదుపాయాలు కల్పించాలన్నారు. సయ్యద్ హఫీజ్, మోక్షమ్మ, శివరామిరెడ్డి, గురురాజ్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వృక్షమాత తిమ్మక్కకు ఘనంగా నివాళి

సిరివార.(మాన్వి): వృక్షమాతగా పేర్గాంచిన సాలుమరద తిమ్మక్క మృతికి తాలూకా కన్నడ సాహిత్య పరిషత్ శ్రద్ధాంజలి ఘటించింది. స్థానిక జ్ఞానగంగా పాఠశాలలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో తిమ్మక్క చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరిషత్ అధ్యక్షుడు మౌనేశ్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ తిమ్మక్కను స్ఫూర్తిగా తీసుకుంటే పర్యావరణ సమతూల్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఆమె నాడు నాటిన మొక్కలే నేడు మహావృక్షాలయ్యాయన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటి సంరక్షిస్తే అదే మనం తిమ్మక్కకు ఇచ్చే గౌరమన్నారు. సాహితీ దిన్ని చంద్రమప్ప, వెంకటరెడ్డి, అమరేశ్ సైదాపుర, అరళప్ప, యేసుమిత్ర, కె.రాఘవేంద్ర, హనుమంత, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కసాప సభ్యులు

రాజ్యాంగ జాగృతి సమావేశం నేడు

రాయచూరు,(మాన్వి): మన దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చిన నవంబరు 26ను పురస్కరించుకుని రాజ్యాంగ జాగృతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అంబేడ్కర్ అభిమానుల బళగ సంచాలకుడు అంబణ్ణయ్య కొంపెన్ తెలిపారు. స్థానిక పత్రికా భవనంలో ఆయన బళగ ఇతర సభ్యులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దేశ భాష, జాతి, ధార్మిక వైవిధ్యాలను గౌరవించడం రాజ్యాంగంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు స్థానిక కర్షక సంఘం నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు జాగృతి జాతా, సమావేశ కార్యక్రమాలుంటాయని చెప్పారు. మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, వివిధ సంస్థలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో వీరేశ్ గాజాదాళ, మారుతి చిక్కసుగూర్, నెలహాళ్, అంబోజీరావు పాల్గొన్నారు.

నిబంధనలు సడలించాలన్న ఎంపీ

లోక్‌సభ సభ్యుడు కుమార్‌నాయక్

రాయచూరు,(మాన్వి): ఏకలవ్య మాదిరి వసతి పాఠశాల ఏర్పాటుకు విధిస్తున్న అర్హత నియమ నిబంధనలను సడలించాలని రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి. కుమార్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆయన ఈ మేరకు కేంద్ర అధికారి రంజనా చోప్రాకు లేఖ రాశారు. కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన మార్గదర్శకాల ప్రకారం ఏకలవ్య పాఠశాలను ఏర్పాటు చేయడం కష్టసాధ్యంగా మారిందన్నారు. కేంద్రం స్పందించి నియమ నిబంధనల్లో వెసులుబాటు కల్పించడం ద్వారా ఎస్టీ సముదాయ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

నూతన పరిపాలనాధికారి నియామకం

రాయచూరు,(మాన్వి): రాయచూరు మహానగర పాలికకు ఎన్నికైన పాలక వర్గం వ్యవధి ఈఏడాది నవంబర్ 2తో ముగిసిన నేపథ్యంలో రాయచూరు మహానగర పాలికకు పరిపాలనాధికారిని నియమిస్తూ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. రాయచూరుకు కలబురగి ప్రాదేశిక కమిషనర్‌ను పరిపాలనాధికారిగా నియమిస్తూ ప్రభుత్వ ఆధీన కార్యదర్శి టి.మంజునాథ్ ప్రకటన విడుదల చేశారు. తదుపరి ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసే వరకు కలబురగి ప్రాదేశిక కమిషనర్ పరిపాలనాధికారిగా వ్యవహరిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు.

ఏమి తిన్నారో.. ఏమో!

భోజనం బల్ల వద్ద సిద్ధరామయ్య, డీకే శివకుమార్, మహదేవప్ప, బసవరాజ రాయరెడ్డి, సీతారాం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఎవరి మదిలో ఏ రాజకీయ ఎత్తుగడ ఉందో తెలియదు. అందరూ ఆకలి తీర్చుకోవడానికి ఒక్కచోట చేరి సందడి మాత్రం సృష్టించారు. దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు సోమవారం కర్ణాటక భవన్‌లో కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. మంత్రి హెచ్‌సీ మహదేవప్ప, ఎమ్మెల్యే బసవరాజ రాయరెడ్డి, ఎమ్మెల్సీలు ఎంఆర్ సీతారాం, డిసౌజా తదితరులతో మాట్లాడుతూనే సిద్ధరామయ్య భోజనాన్ని పూర్తి చేశారు. కేంద్రం నుంచి పరిహార నిధులు, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు పొందే అంశాన్ని తాము చర్చించుకున్నామని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు.

కేసరిదళం.. కింకర్తవ్యం?

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి పీఠంలో మార్పులు జరిగితే అధికార పార్టీలో చీలికలు వస్తాయని భాజపా భావిస్తోంది. సిద్ధరామయ్యను పూర్తి సమయం కొనసాగిస్తే, విషయాధారిత అంశాలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని కాషాయ పార్టీ యోచిస్తోంది. ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం డీకేకు అవకాశం ఇవ్వడం లేదని గత రెండు నెలలుగా కర్ణాటక భాజపా ప్రకటనలు గుప్పిస్తూ వచ్చింది. 'అది వారి అంతర్గత వ్యవహారం. దానిలో మీ జోక్యం, వ్యాఖ్యలు అవసరం లేదు' అని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ పార్టీ నాయకులకు హితబోధ చేయడంతో కాషాయ పార్టీ నేతలు తాత్కాలికంగా మౌనాన్ని ఆశ్రయించారు. డీకే పుట్టుకతోనే పోరాట యోధుడని, ఇన్నేళ్లుగా పార్టీ అధిష్ఠానం ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటిస్తున్నారని కొందరు నేతలు విశ్లేషిస్తున్నారు. ముందుగా హామీ ఇచ్చిన ప్రకారం తనను ముఖ్యమంత్రి చేయాలని కోరతారని ఆయన వర్గం నేతలు భావిస్తున్నారు. శివకుమార్‌కు సోనియా, ప్రియాంక, కర్ణాటక కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యుడు రణదీప్ సింగ్ సూర్జేవాలా మద్దతు ఉంది. సిద్ధరామయ్యకు రాహుల్‌గాంధీ, మరో సీనియరు నాయకుడు వేణుగోపాల్ వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. కేసీ వేణుగోపాల్‌తో ఇప్పటికే సిద్ధరామయ్యకు మద్దతుగా నిలుస్తున్న నేతలు మంతనాలు జరిపారు. తక్షణమే త్వరపడి ప్రకటనలు చేయకుండా, బెళగావిలో శీతాకాలం శాసనసభ సమావేశాలు పూర్తయ్యే వరకు వేచి చూడాలని ఉప ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఒకవేళ ముఖ్యమంత్రి స్థానం కేటాయిస్తే, పార్టీ అధ్యక్షుని స్థానం నుంచి తప్పుకొనేందుకు సిద్ధమని ఆయన ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు.

జిల్లా దివ్యాంగుల ఒక్కూట అధ్యక్షుడిగా శివకుమార్

మాట్లాడుతున్న శివకుమార్ చల్మల్

మాన్వి, న్యూస్‌టుడే: సంకల్ప దివ్యాంగుల ఒక్కూట జిల్లా శాఖకు నూతన అధ్యక్షుడిగా శివకుమార్ చల్మల్ ఎంపికయ్యారు. దివ్యాంగ ప్రముఖుడు దేశాయి దోతరబండి అధ్యక్షతన పట్టణంలో దివ్యాంగులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా శాఖకు ఉపాధ్యక్షురాలిగా సావిత్రమ్మ ఎంపిక కాగా తాలూకా అధ్యక్షురాలిగా లక్ష్మీ ఉటకనూరు, గౌరవాధ్యక్షుడిగా దేశాయి దోతరబండిని ఎన్నుకున్నారు. ప్రభుత్వ యోజనలు, పథకాలు దివ్యాంగులకు అందేలా ప్రయత్నిస్తానని, జిల్లా వ్యాప్తంగా ఒక్కూటను బలోపేతం చేస్తామని చెప్పారు.

ధ్రువ పత్రాలు చూపుతున్న విద్యార్థులు

రాష్ట్రస్థాయి క్రీడలకు మాన్వి విద్యార్థులు

మాన్వి: స్థానిక మహాత్మాగాంధీ జిల్లా క్రీడాంగణంలో 14, 17 ఏళ్ల వయోపరిమితి గల విద్యార్థులకు వివిధ క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడల్లో మాన్వి లయోలా విద్యార్థులు ఉత్తమ క్రీడాస్ఫూర్తిని చాటారు. ఈ పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు అర్హత సాధించారు. 17ఏళ్ల బాలుర విభాగంలో విజయ్, పృథ్వి పవర్, హేమంత్‌కుమార్, జాదవ్ మండల్, సోనుమార్షల్, 14ఏళ్ల విభాగంలో కృష్ణ, మోహన్, విష్ణు, బాలికల విభాగంలో సౌభాగ్య, కె.హేమలత రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. విద్యార్థుల క్రీడాస్ఫూర్తిని శిక్షణ సంస్థ నిర్వాహకులు ఫాదర్ సిరిల్‌రాజ్, సిస్టర్ జూలియెట్, డేవిడ్‌కుమార్, లతీఫ్ అభినందించారు.

(c) eenadu

మహేంద్రగిరి అభివృద్ధే మోహన్ సర్కార్ లక్ష్యం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: మహేంద్రగిరి పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి మోహన్ సర్కార్ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, పర్యాటక శాఖ మంత్రి ప్రభాతి పరిడా అన్నారు. గజపతి జిల్లా రాయగడ సమితిలో పుణ్యక్షేత్రమైన మహేంద్రగిరి పర్వతంపై అటవీశాఖ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన మహేంద్రగిరి ఈకో రిసార్ట్స్ భవనాలు ప్రారంభోత్సవానికి సోమవారం పాల్గొన్నారు. ఆమెతోపాటు అటవీశాఖ మంత్రి గణేష్ రామ్ సింగ్ ఖుంటియా, రవాణా శాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా, ఎమ్మెల్యేలు రూపేష్ పాణిగ్రహి, దాశరథి గమాంగ్ పాల్గొన్నారు. భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గిరి ప్రాంతాల్లో అభివృద్ధి చేసేందుకు రూపొందించిన మ్యాప్‌లను తిలకించారు. పరిడా మాట్లాడుతూ.. ఈ పర్వతంపై అర్జునుడు, భీముడు, కుంతీ మందిరాలు ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని రామాయణ సర్క్యూట్‌గా అభివృద్ధి చేసేందుకు అన్నిరకాల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, పరుశురాముడు మందిరం నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు సరికొత్త ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ రిసార్ట్స్ పర్యాటకులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

రిసార్ట్స్ భవనాలు ప్రారంభిస్తున్న ఉపముఖ్యమంత్రి పరిడా, మంత్రులు గణేష్‌రామ్, బిభూతి తదితరులు

జి.ఉదయగిరి @ 5.4 డిగ్రీలు

గోపాలపూర్, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా చలిగాలులు వీస్తున్నాయని, అన్ని కేంద్రాల్లో ఉష్ణోగ్రతలు తగ్గినట్లు గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన కేంద్రం (ఐఎండీ) అధికారి ఉమాశంకర్‌దాస్ సోమవారం సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. కొంధమాల్ జిల్లాలోని జి.ఉదయగిరిలో అత్యల్ప ఉష్ణోగ్రత 5.4 డిగ్రీలు నమోదు కాగా, జిల్లా కేంద్రం పుల్బాణిలో 8 డిగ్రీలుగా ఉందన్నారు. ఝార్సుగుడ, దారింగిబాడి, రవుర్కెలా, సిమిలిగుడ, చికిలిమాల్లో 10 డిగ్రీల లోపుగా ఉందని, మిగతా కేంద్రాల్లో 11 నుంచి 17 డిగ్రీలుగా నమోదైందన్నారు. మంగళవారం (18న) ఝార్సుగుడ, ఖుర్దా, సుందర్‌గఢ్, కొంధమాల్ జిల్లాలకు కోల్డ్‌వేవ్ హెచ్చరికలు జారీ చేశామన్నారు.

'తప్తపాణి'ని జాతీయస్థాయి పర్యాటక కేంద్రంగా గుర్తించాలి

మందిరంలో పూజలు చేస్తున్న ఉప ముఖ్యమంత్రి, మంత్రులు తదితరులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలోని 'తప్తపాణి' (వేడినీటి బుగ్గ)కు జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా గుర్తించాలని, ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలని సన్నొఖెముండి ఎమ్మెల్యే రమేష్‌చంద్ర జెనా ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు విన్నవించారు. తప్తపాణి వేడినీటి బుగ్గ, ఆవరణలోని మందిరాలు, పరిసరాల అభివృద్ధి పనులకు సోమవారం మధ్యాహ్నం ఉప ముఖ్యమంత్రి ప్రభాతి పరిడా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా తప్తపాణిలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రమేష్ జెనా మాట్లాడుతూ తప్తపాణి అభివృద్ధికి గతంలో వచ్చిన నిధుల్ని వేరే చోటుకు మళ్లించారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని రత్నేయి వంటి ఎన్నో పర్యాటక కేంద్రాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, వాటన్నింటినీ ప్రభుత్వం అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రవాణా శాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా, అటవీ శాఖ మంత్రి గణేష్ రామ్‌సింగ్ ఖుంటియా, అస్కా ఎంపీ అనితా శుభదర్శిని, ఛత్రపురం ఎమ్మెల్యే కృష్ణచంద్ర నాయక్, గంజాం పాలనాధికారి వి.కీర్తివాసన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి, మంత్రులు తప్తపాణి కేంద్రాన్ని సందర్శించి మందిరంలో పూజలు చేశారు.

వేడుకగా 'బ్రహ్మపుర ఫిల్మ్ ఫెస్టివల్-2025'

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక లక్ష్య', బ్రహ్మపుర ఫిల్మ్ అప్రిసియేషన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక గంజాం కళా పరిషత్ ఆవరణలో 'బ్రహ్మపుర ఫిల్మ్ ఫెస్టివల్-2025' ఘనంగా నిర్వహించారు. రాత్రి ముగింపు వేడుకలకు బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) మేయరు సంఘమిత్ర దొళాయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సినీ, బుల్లితెర దర్శకులు జగ్గారావు, అశోక్ కుమార్ పతి, అలోక్‌కుమార్ పరిడా, కళాకారులు అరవింద షడంగి, గణేశ్వర మహరణా తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియరు ఒడియా సినీ నటి నమ్రతా దాస్‌కు 'జీవిత సాఫల్య పురస్కారం'తో సత్కరించారు. చివరిగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు ఉదయం నుంచి సాయంత్రం వివిధ రాష్ట్రాలకు చెందిన యానిమేషన్, లఘు, డాక్యుమెంటరీ, చలన చిత్రాలు తదితరాలు ప్రదర్శించారు.

నమ్రతా దాస్‌కు పురస్కారం అందజేసిన అతిథులు. చిత్రంలో నిర్వాహకులు

శ్వేతపర్ణకు 'ఏకలవ్య' పురస్కారం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బ్యాడ్మింటన్ రంగంలో అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన శ్వేతపర్ణ పండాకు ప్రతిష్ఠాత్మక 'ఏకలవ్య' పురస్కారం వరించింది. ఆదివారం రాత్రి భువనేశ్వర్‌లోని ఒక హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఆమెకు రూ.7 లక్షల నగదు, ట్రోఫీ అందజేశారు. అంతర్జాతీయ స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్‌లో రాణించిన ప్రతిస్మిత భోయ్, టెన్నిస్ క్రీడాకారుడు అహన్‌లకు రూ.1.5 లక్షల చొప్పున నగదు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఏటా ఇంపాక్ట్ ట్రస్ట్ తరఫున క్రీడల్లో రాణిస్తున్న వారికి సత్కరిస్తున్నారు. బహుమతుల ప్రదాన కార్యక్రమంలో కేంద్రపడ ఎంపీ బైజయంత్ పండా, అడ్వకేట్ జనరల్ (ఏజీ) పీతాంబర్ ఆచార్య, ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, రాజకీయ సలహాదారు ప్రకాష్‌మిశ్ర, ఇంపాక్ట్ ట్రస్ట్ పరిమితా పండా, సమన్వయకర్త అశ్వినీ ప్రసాద్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపిక అందుకుంటున్న శ్వేతపర్ణ

పింఛను సొమ్ము ఇవ్వలేదని
తండ్రిని హతమార్చిన కొడుకు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: మద్యం తాగేందుకు పింఛను సొమ్ములో కొంత అడిగితే ఇవ్వలేదన్న ఆగ్రహంతో తండ్రి పద్మనాభ సాహు (85)ను కొడుకు రమేష్ సాహు (40) చాకుతో పొడిచి హత్య చేసిన ఘటన గంజాం జిల్లా కవిసూర్యనగర్ ఠాణా పరిధిలోని ఎ.బరిడ గ్రామంలో జరిగింది. గ్రామంలోని గోపాలనగర్‌కు చెందిన పద్మనాభ సాహు శనివారం వృద్ధాప్య పింఛన్ మొత్తం తెచ్చుకున్నాడు. మద్యం తాగేందుకు అందులో కొంత ఇమ్మని రెండో కొడుకు రమేష్ ఆయనను అడిగాడు. ఇందుకు ఆయన నిరాకరించడంతో తండ్రిపై దాడికి దిగగా, ఇంట్లో ఉన్న పెద్ద కొడుకు, మూడో కొడుకు అడ్డుకోవడంతో వారిపైనా రమేష్ దాడి చేశాడు. ఈ ఘటనపై తండ్రి సాయంత్రం ఠాణాలో ఫిర్యాదు చేయగా, పోలీసులు గ్రామానికి చేరుకుని, కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దారు. ఫిర్యాదు చేసిన తండ్రిపై కక్ష పెంచుకున్న రమేష్ ఇంట్లో పడుకుని ఉన్న పద్మనాభను అర్ధరాత్రి దాటిన తర్వాత చాకుతో పొడిచి హతమార్చాడు. ఆదివారం సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని వృద్ధుడి మృతదేహాన్ని పరీక్షకు తరలించి, నిందితుడు రమేష్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టారు.

పొంచి ఉన్న ప్రమాదం.. పట్టించుకోని యంత్రాంగం

ఖరగ్‌పూర్ పట్టణ జపాటాపూర్ ప్రాంతంలో ఉన్న సదర్ ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి అవసరాలు తీర్చే వాటర్ ట్యాంక్ బీటలు పడి ప్రమాదకరంగా ఉంది. ఈ ట్యాంకు ఉన్న ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని అక్కడ తిరిగే వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దీనిని తొలగించి, కొత్తది నిర్మించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఖరగ్‌పూర్

అందాల పోటీలు.. నృత్య హొయలు

అందాల పోటీలో విజేత యువతులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'ట్వింకిల్ ఫ్యాషన్ అకాడమీ' (టీఎఫ్ఎ) ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బ్రహ్మపుర శివారున యూసీపీ ఇంజినీరింగు స్కూలు మైదానంలో 'కింగ్ అండ్ క్వీన్ ఆఫ్ గంజాం-2025' అందాల పోటీలు, జిల్లాస్థాయి నృత్య పోటీలు-2025 ఏర్పాటయ్యాయి. ఇందులో పలువురు యువతీ, యువకులు పాల్గొని అందమైన వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. కళాకారులు పోటాపోటీగా నృత్యాలు ప్రదర్శించి అలరించారు. టీఎఫ్ఎ వ్యవస్థాపకురాలు, సంచాలకురాలు ట్వింకిల్ గమాంగ్ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో బందితా త్రిపాఠి, శిబ బిశోయి అతిథులుగా పాల్గొన్నారు. విజేతలకు కిరీటాలు, జ్ఞాపికలు, నగదు పురస్కారాలు అందజేశారు.

పోటాపోటీగా నృత్యాలు ప్రదర్శిస్తున్న కళాకారులు

పాలకులకు పట్టదు.. స్థానికులకు తప్పదు

ఏడాదిలో మూడు నెలలపాటు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయి. అత్యవసర పరిస్థితి వస్తే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నది దాటుతున్నామని, ఇప్పటికైనా తమ సమస్య పరిష్కరించాలంటూ శ్రమదానం చేస్తూ కర్రల వంతెన నిర్మించిన ఘటన రాయగడ జిల్లాలో చోటు చేసుకుంది. కల్యాణ సింగుపూర్ సమితి సికరపయి పంచాయతీ పరిధిలో గల తొలజోరి, ఉపరజోరి గ్రామాల మధ్య నాగావళి నది ఉంది. దీనిపై వంతెన నిర్మించమని స్థానికులు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పాలకులకు పట్టడం లేదని వాపోతున్నారు. గత్యంతరం లేక రెండు గ్రామాల ప్రజలు శ్రమదానం చేసి కర్రలతో వంతెన నిర్మించుకున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం అనంతరం ఇలా నిర్మించుకుంటామని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా నాగావళి నదిపై వంతెన నిర్మించాలని కోరుతున్నారు. దీనిపై సమితి అధికారి మనీస దాస్ దృష్టికి తీసుకురాగా వంతెనకు సంబంధించి ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు తెలిపారు. –న్యూస్‌టుడే, రాయగడ గ్రామీణం

శ్రమదానంతో కర్ర వంతెన నిర్మాణం

నదిపై కర్రలతో వంతెన నిర్మిస్తున్న యువకులు

వృద్ధుల తీర్థ యాత్రలకు విస్తృత ఏర్పాట్లు

బ్రహ్మపురలో ప్రత్యేక రైలుకు జెండా ఊపిన ఉప ముఖ్యమంత్రి పరిడా

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: వృద్ధాప్యంలో తీర్థ యాత్రలకు నోచుకోని వారి కోసం ముఖ్యమంత్రి బరిష్ఠ నాగరిక తీర్థయాత్ర ఉపయోగపడుతోందని, యాత్రికులకు ఆహారం, పానీయాలు, భద్రత తదితరాలకు విస్తృత ఏర్పాట్లు చేశామని ఉప ముఖ్యమంత్రి ప్రభాతి పరిడా అన్నారు. 'బరిష్ఠ నాగరిక తీర్థయాత్ర యోజన-2025-26' కింద సోమవారం ఉదయం బ్రహ్మపుర రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలు బయలుదేరింది. అంతకు ముందు స్టేషన్ నాలుగో నెంబర్ ప్లాట్‌ఫాంపై ఏర్పాటైన సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ గంజాం, గజపతి, కొంధమాల్, నయాగఢ్, బౌద్ధ్ జిల్లాల నుంచి 775 మంది వృద్ధులు తీర్థ యాత్రలకు బయలుదేరారన్నారు. వీరి వెంట ఎస్కార్ట్‌గా మరో 25 మంది ఉన్నారని చెప్పారు. బ్రహ్మపుర నుంచి ఉజ్జయిని, ఓంకారేశ్వర దర్శనం చేసుకున్న యాత్రికులంతా ఈ నెల 22న బ్రహ్మపుర తిరిగి వస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాత్రికులకు రైలు టికెట్లు, కిట్‌లను ఆమె అందజేశారు. ఈ సమావేశంలో రవాణా శాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా, అటవీ శాఖ మంత్రి గణేష్ రామ్‌సింగ్ ఖుంటియా, ఎమ్మెల్యేలు కె.అనిల్ కుమార్ (బ్రహ్మపుర), కృష్ణచంద్ర నాయక్ (ఛత్రపురం), ప్రతాప్‌చంద్ర నాయక్ (కవిసూర్యనగర్), రాష్ట్ర శిశు హక్కుల సంరక్షణ కమిషన్ అధ్యక్షురాలు బబితా పాత్ర్, గంజాం పాలనాధికారి వి.కీర్తివాసన్, బీఈఎంసీ కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజేషిర్కె, బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం., బ్రహ్మపుర సబ్ కలెక్టరు అవినాష్ కుమార్, పర్యాటక శాఖ అదనపు కార్యదర్శి రుద్రనారాయణ దాస్ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్ కుమార్ రైల్లో తీర్థయాత్రికులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత అతిథులంతా ప్రత్యేక రైలుకు జెండా ఊపి ప్రారంభించారు.

తీర్థ యాత్రికుడికి రైలు టికెట్ అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి ప్రభాతి పరిడా. చిత్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు

రైల్లో యాత్రికులతో మాట్లాడుతున్న బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్ కుమార్

పూర్వ విద్యార్థుల సంఘం 'స్వర్ణోత్సవాల'కు సన్నాహాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని సిటీ హైస్కూల్లో 1975వ సంవత్సరం మెట్రిక్యులేషన్ చదువుకున్న పూర్వ విద్యార్థుల సంఘం 'స్వర్ణోత్సవాల'కు ముమ్మర ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. డిసెంబరు 7న స్థానిక ధర్మనగర్ మెయిన్ రోడ్డులోని శుభం సెలబ్రేషన్స్ ఆవరణలో వేడుకలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు టి.వాసుదేవరావు, జి.త్రినాథరావు, కోశాధికారి వి.వి.కె.రాజులు 'న్యూస్‌టుడే'కు చెప్పారు. ఆ రోజు ఉదయం నుంచి రాత్రి వరకూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. వేడుకల్లో పూర్వ విద్యార్థులు, వారి భార్యలతో కలిసి సాంస్కృతిక ప్రదర్శనలిస్తామని, ఇందుకోసం స్థానిక ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజం మినీ హాల్లో నృత్యంలో సాధన చేస్తున్నామని వారు పేర్కొన్నారు. నృత్య శిక్షకుడు జ్యోతిబాబు వీరికి శిక్షణ ఇస్తున్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలకు సాధన చేస్తున్న పూర్వ విద్యార్థులు. చిత్రంలో నృత్య శిక్షకుడు జ్యోతిబాబు

ప్రోత్సాహం కొరవడి... రైతు తడబడి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో తమలపాకులు సాగు చేస్తున్న జిల్లాల్లో గంజాం జిల్లా ఒకటి. ఇక్కడి గొళంత్రా పరిసర ప్రాంతాల్లో ఒకప్పుడు వందల కుటుంబాలు వీటి సాగును జీవనోపాధిగా చేసుకున్నాయి. పెరిగిన సాగుకు అవసరమయ్యే సామగ్రి ధరలు, కొరవడిన ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇప్పుడు వీరి సంఖ్య తగ్గిపోయింది.

రాష్ట్రేతర ప్రాంతాలకు ఎగుమతి

గొళంత్రా పరిసర ప్రాంతాల్లో రైతులు ఒకప్పుడు విరివిగా తమలపాకు తోటల్ని పెంచేవారు. ఒక్క గొళంత్రాలోనే గతంలో మూడు వందల మందికిపైగా రైతులు ఈ సాగును జీవనాధారంగా చేసుకున్నారు. ఇక్కడి తమలపాకులు రాష్ట్రంతోపాటు బనారస్ (వారణాసి), ఆగ్రా, పాట్నా తదితర రాష్ట్రేతర ప్రాంతాలకు ఎగుమతి చేసేవారు. వీటి ఎగుమతులకు గొళంత్రా రైల్వే స్టేషన్ ప్రధానంగా ఉండేదని, అప్పట్లో వ్యాపారులు సొమ్మును మనీ ఆర్డర్ ద్వారా పంపించేవారని, ఇందుకోసం గొళంత్రాలో పోస్టాఫీసు కూడా ఏర్పాటైందని రైతులు మురళీ జెనా, చకా ప్రధాన్, రాధాకాంత ప్రధాన్‌లు విలేకరులకు చెప్పారు.

తమలపాకు తోటలో రైతులు

పెరిగిన ధరలతో.. తమలపాకు తోటల పెంపకానికి వెదురు అవసరమని, ఒక భరణం స్థలంలో సాగుకు సుమారు నలభై వేల వెదుర్లు అవసరమని రైతులు తెలిపారు. వీటిని జిల్లాలోని జుగుడి, పురుణాపట్నా తదితర ప్రాంతాల ప్రజలు అడవుల నుంచి తెచ్చి రైతులకు విక్రయించేవారన్నారు. అప్పట్లో ఒక్కో వెదురు రూ.5 పలికేదని, ఇప్పుడు అది ఒకటి రూ.20లకు పెరిగిందన్నారు. దీంతోపాటు ఎరువులు సకాలంలో దొరకడం లేదని వారు పేర్కొన్నారు. ఆరు నెలలపాటు శ్రమిస్తే తమలపాకుల ఉత్పత్తి చేతికందుతుందని, ఈలోగా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే పంట నష్టాలు తప్పవన్నారు. ముఖ్యంగా తమలపాకుకు చీడ సమస్యగా ఉండగా, కోతులు, అడవి పందులు తోటల్ని నాశనం చేస్తుంటాయని వారు పేర్కొన్నారు. పంట నష్టాలపై అటు వ్యవసాయ/ఉద్యాన, అటవీ శాఖలు పరిహారం ఇవ్వడంలేదని రైతులు వాపోయారు. ఇటువంటి ప్రతికూల పరిస్థితుల కారణంగా ప్రస్తుతం గొళంత్రాలో ఈ పంట సాగు చేసేవారి సంఖ్య తగ్గిపోయింది.

అక్రమ వలసదారుల అరెస్టు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఇద్దరు బంగ్లాదేశీయులు అక్రమంగా నివసిస్తున్నారన్న అనుమానంతో ఇద్దరిని అరెస్టు చేసి పలు మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు.. తొరికుండ్‌లోని ఓ బస్తీ ప్రాంతంలో దాదాపు 30 కుటుంబాలు నివాసముంటున్నాయి. ప్రభుత్వ స్థలంలో నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నారు. వీరిలో బంగ్లాదేశీయులు ఉన్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సోమవారం ఆ నివాసాల కూల్చివేతకు శ్రీకారం చుట్టింది. అధికారులు చేరుకునే సమయానికి చాలామంది పరారు కాగా, మిగిలిన వారు పశ్చిమ్‌బెంగాల్‌లోని ముర్షీదాబాద్‌కు చెందినవారిగా చెబుతున్నారు. దీనిపై సమగ్ర విచారణ కొనసాగుతోందని జగత్సింగ్‌పూర్ ఎస్పీ అంకిత్‌కుమార్ వర్మ వెల్లడించారు. పరారీలో ఉన్న వారిని గుర్తించేందుకు ముమ్మర తనిఖీలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. సుమారు 30 మంది బంగ్లాదేశీ అనుమానితులు ఇక్కడ ఉండేవారని సమాచారంతో ఇంటి యజమానిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. ఓ ఇంటి నుంచి పిస్తోలు, ఇతర మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

జేసీబీ సాయంతో కూల్చుతున్న నివాసాలు

విజయానందం... పదవుల పందేరం



భువనేశ్వర్, న్యూస్‌టుడే: భాజపా ఆశయం నెరవేరింది. నువాపడ అసెంబ్లీ సీటు ఆ పార్టీ ఖాతాలో చేరింది. ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి ప్రతిష్ఠాత్మకంగా భావించి ఈ స్థానంలో పార్టీ అభ్యర్థి గెలిచేలా చేశారు. ఇక మిగిలింది పదవుల కేటాయింపు. ఎంతో కాలంగా నిరీక్షిస్తున్న వారికి న్యాయం చేయడానికి నాయకత్వం సన్నద్ధమైంది.

బసంతపండాకు డబ్ల్యూఓడీసీ పదవి

పశ్చిమ ఒడిశాకు చెందిన భాజపా అగ్రనేత, కలహండి మాజీ ఎంపీ బసంత పండాకు పశ్చిమ ఒడిశా అభివృద్ధి మండలి (డబ్ల్యూఓడీసీ) అధ్యక్ష పదవి కేటాయించాలని భావిస్తున్నట్లు తెలిసింది. నువాపడలో భాజపా విజయానికి పండా తీవ్రంగా కృషి చేశారు. తన కుమారుడు అభినందన్ పండాకు ఉప ఎన్నికలో నిలబెట్టాలని బసంత అభిలషించారు. 2024లో ఎన్నికల్లో అభినందన్ భాజపా అభ్యర్థిగా పోటీ చేసి తృతీయ స్థానంలో నిలిచారు. బిజద ఖాతాలో ఉన్న ఆ స్థానాన్ని తమ పరం చేసుకోవాలన్న ఎత్తుగడతో చివరి నిమిషంలో జయడోల్కియాను పార్టీలోకి చేర్చుకుని నువాపడ అభ్యర్థిగా భాజపా అధిష్ఠానం పోటీకి నిలబెట్టింది. నాయకత్వం నిర్ణయం బసంతకు మింగుడు పడకపోయినా పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశారు. దీనికి ప్రతిఫలంగా బసంతకు కీలకమైన డబ్ల్యూఓడీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని నిర్ణయించారు.

వందకు పైగా పదవులు

37 కార్పొరేషన్ అధ్యక్ష పదవులు, 30 జిల్లాల ప్రణాళికా బోర్డు ఛైర్మన్ పదవులు, ఇతర కమిషన్ పదవులు వందకు పైగా భర్తీ చేయనున్నారు. ఇది వరకు పలుసార్లు ముహూర్తాలు ఖరారు చేసినా వాయిదా పడ్డాయి. పదవుల కేటాయింపులో ఏకాభిప్రాయం కుదరకపోవడమే ఇందుకు కారణం. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు బిజద, కాంగ్రెస్‌లను వీడి భాజపాలో చేరిన ప్రముఖులున్నారు. పార్టీని నమ్ముకుని అంకితభావంతో దీర్ఘకాలంగా సేవలందిస్తున్నవారూ ఉన్నారు. వీరందరికీ ప్రస్తుతం పదవులిచ్చి సంతృప్తిపర్చాలని నాయకత్వం నిర్ణయించింది.

మంత్రిమండలి విస్తరణకూ అవకాశం

2024 జూన్ 12న మోహన్‌చరణ్‌మాఝి 15 మందితో మంత్రివర్గం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. మరో 6 మందిని చేర్చుకోవాల్సి ఉంది. మంత్రివర్గం విస్తరణ ఇదిగో అదిగో అంటూ పలుసార్లు వాయిదా వేశారు. కేంద్ర నాయకత్వంతో దీనిపై సీఎం, పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్‌లు చర్చించారు. పదవుల భర్తీకి దిల్లీ పెద్దలు ఇదివరకే పచ్చజెండా ఊపారు. ఈ నేపథ్యంలో ఖాళీగా ఉన్న అధ్యక్ష పదవులు, మంత్రివర్గ విస్తరణ కొద్దిరోజుల్లో జరుగుతుందని విశ్వసనీయంగా తెలిసింది.

ఎంపిక పూర్తయింది

భాజపా అధికార ప్రతినిధి బిరించి నారాయణ త్రిపాఠి ఆదివారం రాత్రి భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ప్రణాళికా బోర్డులు, కార్పొరేషన్ పదవులకు సంబంధించి అర్హుల ఎంపిక జరిగిందన్నారు. అంకితభావంతో పార్టీకోసం పనులు చేస్తున్న వారికి నాయకత్వం న్యాయం చేస్తుందన్నారు. కొద్ది రోజుల్లో అన్ని పదవులు భర్తీ అవుతాయన్నారు.

మజ్జిగౌరి ఆలయంలో పూజల వివరాలు

ఉదయం 5 గంటలకు తొలిపూజ ధూప దీప నివేదన, హారతి. 5:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అమ్మవారి సర్వ దర్శనం. 12:30 నుంచి 1:30 వరకూ మహా నైవేద్యం ఆలయం మూత. 1:30 నుంచి రాత్రి 9:00 గంటల వరకు సర్వ దర్శనం. సాయంత్రం 6:30 గంటలకు సంధ్యాహారతి.

– న్యూస్‌టుడే, రాయగడ

పార్టీని మరింత బలోపేతం చేయాలి

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మన్మోహన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని భాజపా కార్యాలయంలో సోమవారం కార్యవర్గ సమావేశం జరిగింది. ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ ఇటీవల నూతన కార్యవర్గం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. జిల్లాలకు అధ్యక్షులూ నియమితులయ్యారు. వారితో తొలి సమావేశం చేపట్టిన సామల్ నువాపడ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలో భాజపా విజయం సాధించిన నేపథ్యంలో సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనుండగా గ్రామాల్లో పార్టీని మరింత పటిష్ఠం చేయాలన్నారు. ఆయా జిల్లాల పరిస్థితి, కార్యక్రమాలకు సంబంధించి కూలంకషంగా చర్చించారు.

వేదికపై మన్మోహన్ సామల్, ఇతర నాయకులు

(c) eenadu

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో రాయగడ సత్తా

రైల్వేస్టేషన్ వద్ద విజేతలతో అధికారులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి స్కూల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రాయగడ విద్యార్థులు సత్తా చాటారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అండర్-17, అండర్-19 కేటగిరీల్లో ప్రతిభ చూపారు. సోమవారం రాయగడ చేరుకున్న విజేతలను జిల్లా విద్య, క్రీడా శాఖల అధికారులు స్వాగతం పలికారు. జిల్లా విద్యాశాఖ అధికారి రామచంద్ర నాహక్ మాట్లాడుతూ బాలేశ్వర్‌లో జరిగిన ఈ పోటీల్లో 200 మీటర్ల పరుగు పందెంలో మౌసిమీ మాఝి రజత పతకం సాధించగా, లలిత దయాకర్ 300 మీటర్ల కేటగిరీలో కాంస్య పతకాన్ని దక్కించుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు షాట్‌పుట్‌లో రేఖ జగదంగా కాంస్య పతకం సాధించారు. బేస్‌బాల్ పోటీలో బాలికల జట్టు, సాఫ్ట్‌బాల్‌లో బాలుర జట్టు రన్నరప్‌గా నిలిచాయన్నారు. నాహక్‌తో పాటు జిల్లా క్రీడాధికారి షేక్ అలీఖాన్, అదనపు విద్యాధికారి భజన్‌లాల్ మాఝి, శాంతిలత ముని తదితరులు రైల్వేస్టేషన్‌కు చేరుకుని విజేతలను ప్రశంసించారు.

కపిలాస్‌కు ఏనుగు తరలింపు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: గుంపు నుంచి వేరైన గున్న ఏనుగును తన తల్లితో కలిపేందుకు అటవీ అధికారులు ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. దీంతో దానికి మెరుగైన చికిత్స, సంరక్షణ కోసం కపిలాస్ గజరాజుల సంరక్షణ కేంద్రానికి తరలించారు. అటవీవర్గాల సమాచారం మేరకు.. అనుగుల్‌లోని శ్యామ్‌సుందర్‌పూర్ ప్రాంతంలో నవంబరు 7న 22 ఏనుగుల గుంపు చొరబడి పంటలను నాశనం చేసింది. ఈ సమయంలో ఓ గున్న ఏనుగు దారి తప్పిపోగా, దానిని అటవీ సిబ్బంది కాపాడి కులసింఘ నర్సరీలో చికిత్స అందించారు. అయినప్పటికీ ఆరోగ్యం క్షీణించడంతో మరుసటి రోజు గున్న ఏనుగును తల్లితో కలిపేందుకు ప్రయత్నించగా వాటి ఆచూకీ లభించలేదు. నవంబరు 9న డ్రోన్ల సాయంతో కరిరాజుల గుంపును గుర్తించి గున్న ఏనుగును కలిపేందుకు ప్రయత్నించినప్పటికీ అవి తిరస్కరించాయి. దీంతో తప్పనిసరి పరిస్థితిలో దానిని మళ్లీ నర్సరీకి తరలించి పశువైద్య సిబ్బందితో చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం ఆదివారం కపిలాస్‌కు తరలించారు.

బక్కచిక్కిన గున్న ఏనుగు

జయపురం యువకుడ్ని కాపాడిన గంజాం యువకులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: జయపురం (కొరాపుట్) టౌన్ ఠాణా పరిధిలోని ఓ ప్రాంతానికి చెందిన యువకుడ్ని (24) గంజాం జిల్లా పుయితొళ కూడలి వద్ద ధరణీ సాహు, బిశ్వభూషణ్ దొళాయి అనే యువకులు కాపాడారు. గంజాం ఠాణా అధికారి సుమిత్రా పాత్ర్ సహకారంతో యువకుడి కుటుంబ సభ్యులకు ఈ విషయాన్ని తెలియజేశారు. యువకుడి తండ్రి, ఇతర కుటుంబ సభ్యులు రైల్లో సోమవారం గంజాం చేరుకుని పోలీసుల్ని సంప్రదించారు. వారు అన్నీ పరిశీలించిన అనంతరం యువకుడ్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. తమ కొడుకును కాపాడిన యువకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంట్లో తన మాట ఎవరూ వినడంలేదంటూ కుటుంబ సభ్యులపై అలిగిన యువకుడు ఇటీవల ఇంటి నుంచి బయటకు వచ్చేశాడు. కుమారుడి ఆచూకీ కోసం వివిధ చోట్ల గాలించిన కుటుంబ సభ్యులు చివరకు జయపురం టౌన్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. 16వ నెంబరు జాతీయ రహదారిపై పుయితొళ కూడలి వద్ద శుక్రవారం అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకుడ్ని ధరణీ, బిశ్వభూషణ్‌లు పిలిచి ఎవరు? ఎక్కడ నుంచి వచ్చావంటూ ప్రశ్నించారు. ఇంటి నుంచి వచ్చేసిన తాను రైల్లో భువనేశ్వర్ వెళ్లాలని, అక్కడి నుంచి నడుచుకుంటూ పుయితొళ కూడలికి చేరుకున్నానని యువకుడు వారికి పేర్కొన్నాడు. దీనితో విషయం అర్థం చేసుకున్న ధరణీ, బిశ్వభూషణ్‌లు పోలీసులకు విషయాన్ని తెలియజేసి, అతడి కుటుంబ సభ్యులు వచ్చేవరకూ యువకుడికి వసతి, భోజనం వంటి సౌకర్యాలు కల్పించారు.

కొండపైకి వెళ్లి సమస్యలు తెలుసుకున్న బీడీఓ

నవరంగపూర్, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను ప్రవేశపెడుతున్నాయి. ఆ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా తెలుసుకోవాలనే సంకల్పంతో బీడీఓ క్షీరోద్‌చంద్ర సాహు కొండపైకి వెళ్లి అక్కడి ప్రజలను కలిశారు. సోమవారం సదరు సమితికి 20 కిలోమీటర్ల జగన్నాథపూర్ పంచాయతీకి 10 కిలోమీటర్ల దూరంలో కొండపైన ఉన్న ఫుట్‌మార్ గ్రామానికి నాలుగు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు.

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న క్షీరోద్

హస్తినలో భంజవిహార్ శిక్షణ శిబిరం

గోపాలపూర్, న్యూస్‌టుడే: మహిళా సాధికారత ధ్యేయంగా బ్రహ్మపుర విశ్వవిద్యాలయం(భంజవిహార్) దక్షిణ ఒడిశా ప్రాంతాల్లో నారీ విద్య, శిక్షణ, హక్కులకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు భంజవిహార్ వీసీ ఆచార్య గీతాంజలి దాస్ చెప్పారు. దిల్లీకి చెందిన సెంటర్ ఫర్ విమెన్స్ డెవలప్‌మెంట్ సహకారంతో భంజవిహార్ మహిళా విద్య, పరిశోధన విభాగం పరిధిలో శిక్షణ శిబిరం చేపట్టింది. సోమవారం ఈ కార్యక్రమంలో భంజవిహార్ వీసీ గీతాంజలి మాట్లాడుతూ దక్షిణ ఒడిశా జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాల్లో మహిళల వికాసం, హక్కుల సాధన గురించి చేపడుతున్న పనులను గురించి చెప్పారు. కార్యక్రమంలో భంజవిహార్ పీజీ కౌన్సిల్ అధ్యక్షుడు ఆచార్య సుకాంత్‌కుమార్ త్రిపాఠి పాల్గొంటున్నారు.

వేదికపై వీసీ గీతాంజలి, ఇతర అధికారులు

అతాగఢ్‌లో గజరాజుల సంచారం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: కటక్ జిల్లా అతాగఢ్ రేంజ్ పరిధిలోని గ్రామాల్లో గజరాజుల సంచారం అన్నదాతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. చందక అటవీ ప్రాంతం నుంచి తిరిగొచ్చిన 17 ఏనుగుల గుంపు పంటలను నాశనం చేస్తోంది. బాలి, కొవర్ సింగ్, పైకరపూర్, మారిచేశ్వర్, బిద్యాధర్‌పూర్, సర్క్యాలి, నువాపట్న తదితర గ్రామాల ప్రజలు కరిరాజుల సంచారంతో ఎక్కువ ఆందోళన చెందుతున్నారు. అటవీ రేంజ్ అధికారి ఎన్.ఎం.సాహు స్పందిస్తూ సుబాసి రిజర్వు అటవీ ప్రాంతం సునియామాన్న కొండ సమీపాన ఏనుగుల గుంపు తిష్ఠ వేశాయన్నారు. వీటి కదలికలను రెండు బృందాలు పరిశీలిస్తున్నాయని తెలిపారు.

రాజకీయం కంటే స్నేహం మిన్న

జయపురం, న్యూస్‌టుడే: జయపురం ఎమ్మెల్యే తారాప్రసాద్ వాహినిపతి ఆరోగ్యం గత కొంతకాలంగా సరిగా లేదని తెలుసుకున్న మాజీ మంత్రి రబినారాయణ నందో సోమవారం అతని ఇంట్లో కలిశారు. ఆయనతో పాటు బిజద జిల్లా అధ్యక్షుడు దుర్గా మిశ్ర, నేతలు నాగార్జున్ దొరా, బాలింగకారు ఆయనతో పాటు ఎమ్మెల్యేను కలిశారు. ప్రత్యర్థి పార్టీల్లో ఉంటున్నా తాము రాజకీయంలోకి రాక ముందు నుంచే స్నేహితులమని చెప్పుకొచ్చారు.

ఎమ్మెల్యే తారాప్రసాద్‌ను కలిసిన మాజీ మంత్రి

దిఘా ఈఎంయూ రైలు పొడిగింపు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ప్రముఖ పర్యాటక కేంద్రం దిఘాకు పర్యాటకుల రద్దీని గమనించి రైల్వే దిఘా ప్రత్యేక ఈఎంయూ రైలు పొడిగింపు దినాన్ని ప్రకటించింది. డిసెంబరు 15 వరకు పొడిగించినట్లు ప్రకటన విడుదల చేసింది.

ఆకస్మిక టికెట్ చెకింగ్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్‌లో ఆదివారం పలు ప్రముఖ రైళ్లల్లో టికెట్ చెకింగ్ స్టాఫ్ తనిఖీలు జరిపారు. 345 కేసులు నమోదు చేసి, రూ.2,16,140 జరిమానా విధించినట్లు తెలిపారు.

ప్రారంభానికి నోచుకోని 'మో బ్యాంకు'

ప్రజలకు అందుబాటులో బ్యాంకు సేవలు అందాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం ప్రతి పంచాయతీలో 'మో బ్యాంకు' సేవలు ప్రారంభించింది. జయపురం సమితి గొడ పొదర పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో మాజీ ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ వర్చువల్‌గా 2024 ఫిబ్రవరి 29న ఈ బ్యాంకును ప్రారంభించారు. 20 నెలలు పూర్తయినా ఇప్పటికీ ప్రారంభించలేదు. దాంతో స్థానిక వాసులు బ్యాంకు సేవల కోసం 5-6 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' బీడీఓ శక్తిమహాపాత్రను అడగ్గా ఉద్యోగుల నియామకం జాప్యం జరిగింది. మరో నెలరోజుల్లో సిబ్బందిని నియమించి బ్యాంకును ప్రారంభిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, జయపురం

ఎలుగుతో ఫొటోలు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: ఎలుగును చూస్తే సరి ప్రాణభయంతో జనం పరుగులు తీస్తారు. ఇక్కడ మాత్రం దగ్గరగా నిల్చొని ఫొటోలు, వీడియో తీస్తూ.. కొబ్బరి, అరటి పళ్లు, బిస్కట్లు వేస్తూ ఆనందిస్తున్నారు. రాయగడ జిల్లా పద్మపూర్ సమితి మర్కిగూడ గ్రామ మాతర్ వనం కొండ దిగువన అమ్మవారి ఆలయం వద్ద సోమవారం ఓ ఎలుగు వచ్చింది. భక్తులు కొబ్బరి చిప్పలు, అరటి పళ్లు, బిస్కట్లు వేస్తే తిన్నది. దీంతో స్థానికులు దానికి ఫొటోలు, వీడియోలు దిగారు. కొంత సేపటి తరువాత కొండ పైకి వెళ్లిపోయింది.

ఎలుగుకు బిస్కట్లు వేస్తున్న స్థానికులు

జాతీయ పారా స్విమ్మింగ్‌లో రాష్ట్ర క్రీడాకారులకు పతకాలు

పతకాలతో రాష్ట్ర క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఆక్వాటిక్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న 25వ జాతీయ పారా స్విమ్మింగ్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు ప్రతిభ చాటి ఏడు పతకాలు గెలుచుకున్నారు. వివిధ కేటగిరీల్లో నిర్వహించిన అంశాల్లో క్రీడాకారులు బలరామ్ స్వైయిన్, సరోజిని బెహరా, కబితా దొళాయిలు చెరో పసిడి పతకం సాధించారు. రంజన్ కుమార్ హంసదా రజతం కైవసం చేసుకోగా, దినేష్ మోహన్ మాఝి, శివానంద బైద్య, కమలా టుడులు చెరో కాంస్యపతకం పొందారు. ఒడిశా పారా క్రీడల సంఘం కార్యదర్శి సునీల్ ప్రధాన్ ఆ వివరాలను తెలియజేశారు.

నాటక ప్రదర్శనలో అశ్లీలతపై కఠిన చర్యలు తీసుకోవాలి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న నాటక ప్రదర్శనల్లో అశ్లీలత ఎక్కువవుతోందని ఒడిశా జిల్లా కళాకారుల మహాసంఘం ఆవేదన వ్యక్తం చేసింది. గంజాం జిల్లా సుర్లాలో సురేశ్ ఆసుపత్రి ఆవరణలోని సమావేశ మందిరంలో సోమవారం మహాసంఘం ప్రతినిధులు సమావేశమయ్యారు. డాక్టర్ తిరుపతి సాహు అధ్యక్షతన నిర్వహించిన ఇందులో మహాసంఘం ప్రధాన కార్యదర్శి సుభాష్‌చంద్ర సాహు, ఇతర ప్రతినిధులు, రంగస్థల ప్రముఖులు దేబేంద్ర ప్రసాద్ శర్మ, డాక్టర్ బిజయచంద్ర మహరణా పాల్గొన్నారు. ఇటీవల గంజాం జిల్లా మౌళాభంజ గ్రామంలో జరిగిన రామాయణం పౌరాణిక నాటకంలో సీత పాత్రధారిణితో రావణ పాత్రధారి అసభ్యంగా ప్రవర్తించిన తీరు, ఐటమ్ గర్ల్స్ ప్రదర్శించిన అశ్లీల నృత్యాలు అన్ని హద్దులు దాటాయనారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

సమావేశమైన మహా సంఘం ప్రతినిధులు, ఇతరులు

రాయ్‌ఘర్‌లో స్పందన కార్యక్రమం

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా రాయ్‌ఘర్ పంచాయతీ సమితి సమావేశ మందిరంలో సోమవారం అదనపు పాలనాధికారి తపన్‌కుమార్ ఖుంటియా, ఆర్ఐ సందీప్ సంపత్ నేతృత్వంలో స్పందన కార్యక్రమం జరిగింది. 31 వినతులు స్వీకరించగా 11 మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేశారు. సబ్ కలెక్టర్ ప్రకాష్ కుమార్ మిశ్ర, ఎస్‌డీపీఓ సుబేందు సబర్, సమితి అధ్యక్షుడు గుప్త ప్రసాద్ జంకర్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు సైకిళ్లు అందజేసిన అధికారులు

సందర్శకులను ఆకట్టుకుంటున్న ఒడిశా పెవిలియన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: దిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటైన ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో ఒడిశా పెవిలియన్ సందర్శకులను ఆకట్టుకుంటోంది. ఇక్కడ జగన్నాథ, బౌద్ధ సంస్కృతులకు అద్దం పట్టే ప్రదర్శనలు ఏర్పాటు కాగా, రాష్ట్రానికి చెందిన ఆహారం స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

హస్తిన ప్రదర్శనలో పెవిలియన్

రోడ్డెక్కిన ఆందోళనకారులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పాడైపోయిన రోడ్లను వెంటనే బాగుచేయించాలని సీపీఐఎం ఝూర్‌గ్రామ్ బ్లాక్ ఏరియా కార్యకర్తలు, నాయకులు ఆదివారం రోడ్డుపై కూర్చొని డిమాండ్ చేశారు. దేరియా-మిడ్నాపూర్ రహదారిపై తిరగడానికి ఇబ్బంది పడుతున్నామని వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరారు.

ఆదర్శ పాఠశాలలో ఆహార మేళా

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొయిపరిగూడ సమితి చంద్రపడ ఆదర్శ విద్యాలయంలో సోమవారం సంప్రదాయ ఆహార మేళా నిర్వహించారు. పాఠశాల అధ్యక్షుడు శశిభూషణ్ మహాపాత్ర్ అతిథిగా హాజరై విద్యార్థులు ప్రదర్శించిన ఆహార పదార్థాల్లో పోషక అంశాలను అడిగి తెలుసుకున్నారు. 50 మంది 50 రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు.

మేళాలో విద్యార్థులు ప్రదర్శించిన ఆహార పదార్థాలు

శ్రీక్షేత్రంలో 'పాయితాలగి' సేవలు

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్రంలో సోమవారం మార్గశిర మాసం బహుళ పక్షమి త్రయోదశి తిథిని పురస్కరించుకుని 'పాయితాలగి' గోప్య సేవలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు స్వామి దర్శనాలకు భక్తులను అనుమతించలేదు. ఏడాదిలో రెండుసార్లు గర్భగుడిలో జగన్నాథ, బలభద్ర, సుభద్రలకు 'పాయితాలగి' పేరిట జంద్యాలు మార్చడం ఆనవాయితీగా వస్తోంది.

పూరీ పురుషోత్తముడు

ప్రీమియర్‌లీగ్ ఛాంపియన్ ఝూర్సుగుడ

విజేత జట్టుకు ట్రోఫీ, చెక్కు అందజేసిన మంత్రి, నిర్వాహకులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్‌లో జరిగిన ప్రీమియర్ లీగ్ సోమవారం ఫైనల్‌కు చేరుకొంది. తుది మ్యాచ్ సుందర్‌గఢ్‌కు చెందిన హెచ్ దాబుల్, ఝూర్సుగుడకు చెందిన లిటిల్‌స్టార్ మధ్య జరగ్గా లిటిల్ స్టార్ 63 పరుగులతో గెలిచింది. ముఖ్య అతిథిగా విద్యాశాఖ మంత్రి నిత్యానంద్ గండ్, దిగపాహండి ఎమ్మెల్యే సిద్ధాంత్ మహాపాత్ర్, నవరంగపూర్, జోరిగావ్ ఎమ్మెల్యేలు గౌరీ మాఝి, నరసింహ బొత్ర తదితరులు హాజరై విజేత జట్టుకు ట్రోఫీతో పాటు రూ. 2 లక్షలు, రన్నరప్‌కు రూ.1.50 లక్షలు, ట్రోఫీ, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు రూ.25 వేలు అందజేశారు.

సమాజ కార్యకర్త కృష్ణకు సేవా సమ్మాన్

జయపురం, న్యూస్‌టుడే: కొంధమాల్ జిల్లాలో అటవీ సేవా సమితి నిర్వహించిన విశ్వనాథ్ పట్నాయక్ 110 జయంతి వేడుకల్లో అత్యుత్తమ కృషికి గాను సాహితీవేత్త, సామాజిక కార్యకర్త కృష్ణసింహాకు హరిహర్, గోపబంధు స్మారక అవార్డుతో సత్కరించారు. బాలిగూడ అటవీ సేవా సమితి ఎడిటర్ రబిపండా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అటవీ శాఖాధికారులు, సమాజ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేదికపై కృష్ణకు అవార్డు అందజేస్తున్న నిర్వాహకులు

రహదారిపై నీళ్లు పోయాలని ఆందోళన

జయపురం, న్యూస్‌టుడే: బొయిపరిగుడ సమితి రామగిరి నుంచి కుంద్రా సమితి మీదుగా కొట్పాడ్ సమితి బాజిగూడ వరకు రెండేళ్ల కిందట 34 కిలోమీటర్ల రహదారి నిర్మాణం ప్రారంభించారు. నిర్మాణదశలో ఉన్న రహదారిపై వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో అధికంగా ధూళి ఎగిరి స్థానిక వాసులతో పాటు వాహన చోదకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు రహదారి నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో సోమవారం కొరాపుట్ జిల్లా కుంద్రా సమితి ఆస్న-పఖనాగూడ రహదారిపై స్థానిక వాసులు ఆందోళన చేశారు. దీంతో సుమారు 5 గంటలు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న కాంట్రాక్టు సిబ్బంది ట్యాంకర్‌తో నీళ్లు తీసుకొచ్చి రహదారి తడపడంతో నీళ్లపోయడంతో ఆందోళనకారులు శాంతించారు.

రహదారిపై ఆందోళన చేస్తున్న స్థానిక వాసులు, నిలిచిపోయిన వాహనాలు

దీర్ఘకాలంగా బోధిస్తున్నాం... భారమయ్యామా?

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ పరిశ్రమల శిక్షణా కేంద్రాలు' (ఐటీఐ)ల్లో దీర్ఘకాలంగా సేవలందిస్తున్న తాము భారమయ్యామా? అని ఐటీఐల అతిథి బోధకులు వాపోయారు. సోమవారం మధ్యాహ్నం ప్రభుత్వ ఐటీఐ అతిథి బోధకుల సంఘం ప్రతినిధులు స్థానిక దక్షిణ మండల ఆర్డీసీ కార్యాలయం బయట ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్డీసీ పేరిట ఓ వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ప్రభుత్వ ఐటీఐలలో ఖాళీ అయిన సహాయ శిక్షణా అధికారి (ఏటీవో) స్థానాల్లో తాము ఆరేళ్ల నుంచి 20 ఏళ్లుగా అతిథి బోధకులుగా సేవలందిస్తున్నామని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర డైరెక్టరేట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ట్రైనింగ్ తమను బోధకులుగా నియమించిందని తెలిపారు. తాజాగా ఆ విభాగం చేసిన ప్రతిపాదనతో తామంతా ఉపాధి కోల్పోతామని, తమ జీవితాలు రోడ్డున పడతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

దక్షిణ మండల ఆర్డీసీ కార్యాలయం బయట ఐటీఐ అతిథి బోధకుల ప్రదర్శన

జాగో నారి జాగో

ఖరగపూర్, న్యూస్‌టుడే: మిడ్నాపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జాగో నారి జాగో సంస్థ సమావేశం నిర్వహించింది. మహిళలపై వేధింపులు, అత్యాచారాలపై జాగ్రత్తపరిచే అంగీకార్ యాత్ర ప్రారంభించామని, దీనికి జాగో నారి జాగో అని పేరు పెట్టామని తెలిపారు. అంగీకార్ యాత్ర రాష్ట్రంలో నవంబర్ 9 నుంచి 16వ తేదీ వరకు కొనసాగించామని తెలిపారు. డిసెంబర్ 29న మిడ్నాపూర్ కళాశాల మైదానంలో ఉన్న స్వచ్ఛంద సంస్థ ఆవరణలో కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు. హోసన్నారా ఖాన్, అనిందితా జానా, జగబంధు పాల్గొన్నారు.

ప్రచారంలో సంస్థ సభ్యులు

ఆదివాసీ హక్కుల కమిటీ తరఫున కలెక్టర్‌కు వినతి

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా గిరిజన హక్కుల కమిటీ తరఫున 16 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ముఖ్యమంత్రిని ఉద్దేశిస్తూ అధ్యక్షుడు నువాఖాయిబొత్ర, ఎడిటర్ రాజేష్ జానీ నేతృత్వంలో సోమవారం కలెక్టర్ మనోజ్ సత్యవాన్‌కు అందజేశారు. అటవీ హక్కుల-2006, 2012 ప్రకారం అటవీ భూములపై హక్కులు ఇవ్వాలని, అటవీ సంరక్షణ నియమాలు-2023 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.

ర్యాలీలో ఆదివాసీ కమిటీ కార్యకర్తలు

ఏనుగుల పోట్లాటలో వృద్ధుడి మృతి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రెండు ఏనుగుల పోట్లాటలో వృద్ధుడు మృతిచెందిన ఘటన రవుర్కెలాలో ఆదివారం చోటుచేసుకుంది. అటవీ వర్గాలు, ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు.. లధికత సమితి ఎర్గెడ గ్రామం సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. పన్పోష్ అటవీ రేంజ్ పరిధిలో ఉన్న ఎర్గెడ గ్రామంలోకి శనివారం సాయంత్రం 23 కరిరాజులు చొరబడ్డాయి. వీటిలో రెండు పోట్లాటకు దిగగా, మిగతా గుంపు సమీప బంకి అటవీ ప్రాంతం వైపు వెళ్లిపోయాయి. దాదాపు 13 గంటల పాటు వీటి మధ్య జరిగిన అంతర్గత పోరు ఆదివారం ఉదయం వరకు కొనసాగింది. దీనిని తిలకించేందుకు గ్రామస్థులు గుమిగూడగా వీటిలో ఓ గజరాజు గ్రామానికి చెందిన మంగ్రాకుజుర్(65) అనే వ్యక్తిపై దాడి చేసింది. దీంతో కుజుర్ ఘటనా స్థలంలోనే ప్రాణాలొదిలారు. నెలరోజుల వ్యవధిలో లధికత సమితికి చెందిన ముగ్గురు ఏనుగుల దాడుల్లో చనిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు.

లారీ బోల్తా: చోదకుడి దుర్మరణం

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా బిసంకటక్ మునిగుడ ప్రధాన రహదారిలో సోమవారం ఓ ట్రాలర్ లారీ బోల్తాపడి చోదకుడు మృతిచెందాడు. ఆయన వివరాలు తెలియరాలేదు. బిసంకటక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నం నుంచి రవుర్కెలా ఉక్కులోడుతో వస్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ఉన్న చోదకుడు మృతిచెందాడు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని గ్యాస్ కట్టర్ల ద్వారా కేబిన్‌ను తొలగించి మృతదేహాన్ని బయటకు తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రూ.40 లక్షల విలువ చేసే బ్రౌన్‌షుగర్ స్వాధీనం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ కమిషనరేట్ పోలీసు స్పెషల్ స్క్వాడ్ సోమవారం రూ.40 లక్షల విలువ చేసే 40 గ్రాముల బ్రౌన్‌షుగర్ స్వాధీనం చేసుకుందని పోలీసు కమిషనర్ సురేష్ దేవదత్తసింగ్ విలేకర్లకు చెప్పారు. ఈ మత్తు పదార్థం విక్రయానికి భువనేశ్వర్‌కు తెచ్చిన నిందితుడు షేక్ అక్బర్‌ను అరెస్టు చేశామని, ఆయన బాలేశ్వర్ వాసి అని తెలిపారు.

జూద శిబిరంపై దాడి: 11 మంది అరెస్టు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా భంజనగర్ ఠాణా పరిధిలోని ఖెరెడా ప్రాంతంలో ఆదివారం జూద శిబిరంపై పోలీసులు దాడి చేశారు. 11 మంది జూదగాళ్లను అరెస్టు చేసి, వారి నుంచి రూ. 43,840ల నగదు, 11 చరవాణులు, ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని గంజాం ఎస్పీ కార్యాలయం అధికారులు రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రస్థాయి నాన్‌చాక్ బెల్టు పరీక్ష

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఒడిశా నాన్‌చాక్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పసుపు రంగు బెల్టు పరీక్ష జరిగింది. ఉత్కళ కరాటే స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన ఇందులో వివిధ జిల్లాలకు చెందిన నలభైమంది పాల్గొన్నారు. పలువురు పసుపు రంగు బెల్టులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. జాతీయ నాన్‌చాక్ సంఘం కార్యదర్శి బాబుల్ వర్మ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ఉత్కళ కరాటే స్కూల్ వ్యవస్థాపకుడు, శిక్షకుడు హరిప్రసాద్ పట్నాయక్, ఖారవేల్ మల్లిక్, గౌరీ మహంతి పాల్గొన్నారు.

పరీక్షలో ఉత్తీర్ణులైన క్రీడాకారులు

విద్యార్థులకు ఆటలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ప్రపంచ ఆక్వాటిక్స్, రాష్ట్ర క్రీడా శాఖ సంయుక్తాధ్వర్యంలో ఈ నెల 13 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న డిస్కవర్ వాటర్ ప్రోగ్రాంలో వివిధ పాఠశాలల బాలలకు చైతన్యం కలిగిస్తూ శిక్షణ కోర్సు అందిస్తున్నారు. కళింగ మైదానం ఆక్వాటిక్ కేంద్రం సహకారంతో కటక్‌లోని సిల్వర్‌సిటీ బోట్ క్లబ్‌లో జరుపుతున్న ఇందులో బాలబాలికలకు విద్య, సామాజిక కార్యక్రమాలతోపాటు వినోద పోటీలు చేపట్టి ఆటలు ఆడించారు.

బాలలకు వినోదపరంగా బోధిస్తున్న శిక్షకుడు

పోలీసులకు తనిఖీ అధికారాలొద్దు

★ ప్రైవేటు బస్సు ఆపరేటర్ల వ్యతిరేకత

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బస్సుల తనిఖీ చేసే అధికారం పోలీసులకు అప్పగించడాన్ని ప్రైవేటు బస్సు ఆపరేటర్ల సంఘం తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రభుత్వం ఈ నిర్ణయం ఉపసంహరించుకోని పక్షంలో డిసెంబరు 1 నుంచి సమ్మె చేస్తామని సంఘం కార్యదర్శి దేవేంద్ర సాహు సోమవారం భువనేశ్వర్‌లో విలేకర్లకు చెప్పారు. పోలీసులకు తనిఖీల బాధ్యతలు అప్పగిస్తే ఉద్దేశపూర్వకంగా అన్నిచోట్లా ఆపుతారని, ఇబ్బందులు పెడతారని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఎస్ఐఆర్ దరఖాస్తులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఎస్ఐఆర్ దరఖాస్తులు(ఓటర్ లిస్ట్ సంశోధన్) బీఎల్వోలు ఇంటింటికీ అందజేస్తున్నారు. దరఖాస్తులు అందనివారు తమ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి దరఖాస్తులు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ ప్రకటించింది.

అఖిల భారత తెలుగు నాటక పోటీలు

ఖరగపూర్, న్యూస్‌టుడే: పట్టణ జై హింద్ నగర్‌కు చెందిన ప్రముఖ సాంస్కృతిక, కళా, సేవా సంస్థ ప్రవాసాంధ్ర నవ్య కళాపరిషత్ డిసెంబర్ 20, 21న పోటీలు నిర్వహిస్తుందని సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఆదివారం జరిగిన సెంటర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సంస్థ అధ్యక్షుడు కె.కొండలరావు, కార్యదర్శి గోవిందరావు, సాంస్కృతిక కార్యదర్శి అర్ల శ్రీనివాసరావు, కోశాధికారి బెహరా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె.కొండలరావు

EENADU Classifieds
JOBS
TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుతున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG).

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

ఉపాధ్యాయుడి మృతికి నివాళి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీలోని శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం జగతి జడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కవిటి గ్రామానికి చెందిన పాండవ కిరణ్ (46) కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ సోమవారం ఉదయం మృతి చెందారు. మండల ఉపాధ్యాయులు, ఆయన శిష్యులు ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు.

ఎయిడ్స్ రహిత సమాజం నిర్మిద్దాం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎయిడ్స్, టీబీ రహిత సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జోనల్ సూపర్‌వైజర్ పి.సుధాకర్ అన్నారు. సోమవారం బసవకొత్తూరులో చైల్డ్ ఫండ్, ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో ఎయిడ్స్ నియంత్రణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపరాదని, సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి రవాణాను అడ్డుకోవాలని కోరారు. 48 మందికి హెచ్‌ఐవీ పరీక్షలు చేశారు. సర్పంచి వాసుదేవరావు, ఎంపీటీసీ సభ్యుడు సంతోష్ పట్నాయక్, ఏఎన్‌ఎంలు, ఆశ, ఆంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉసిరిక చెట్టుకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అశోక్

వన భోజనాలతో మానసిక ఆరోగ్యం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తిక మాసంలో వన భోజనాల వల్ల భక్తి భావంతోపాటు మానసిక ఆరోగ్యం కలుగుతుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. సోమవారం ప్రగడపుట్టుగలో కృష్ణ భార్గవ కళింగ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన భోజనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఉసిరిక చెట్టుకు పూజలు చేసి అనంతరం వనభోజనాలు చేశారు.

రైతు అభ్యున్నతే ధ్యేయం

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతు అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. వజ్రపుకొత్తూరు పీఏసీఎస్ కార్యాలయం వద్ద పీఏసీఎస్ అధ్యక్షుడు కణితి సురేష్ చౌదరి ఆధ్వర్యంలో సుమారు రూ.28 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న అదనపు భవన నిర్మాణం పనులకు సోమవారం ఎమ్మెల్యే భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. తదుపరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. సంక్షేమంతోపాటు సాగునీటి వనరుల అభివృద్ధి పనుల చేపడుతూ రైతన్నలకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నామన్నారు. చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. దళారుల బారిన పడి మోసపోవద్దని హితవు పలికారు. ఎంపీడీవో రమేష్‌నాయుడు, తహసీల్దార్ సీతారామయ్య, విఠల్, అప్పారావు, శాంతారావు, ఉమామహేశ్వరరావు, సాంబమూర్తి, శశిభూషణ్, సూరి, కూర్మారావు, జేజేరావు, పాపారావు, సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు భవన నిర్మాణ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిరీష

మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని ఆర్డీవో వెంకటేశ్ అన్నారు. రెవెన్యూ కార్యాలయంలో సోమవారం పీసీపీఎన్‌డీటీ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కానింగ్‌కు వచ్చే గర్భవతుల పేర్లు నమోదు చేయాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలన్నారు. నిబంధనలకు లోబడి ఫారం-ఎఫ్‌ను విధిగా పొందుపరచాలన్నారు. జిల్లా ఉప వైద్యాధికారిణి మేరీ కేథరిన్, వైద్యులు నాగ సుశీల, శివరంజని, సమన్వయకర్త రత్నకుమారి, సరస్వతి పాల్గొన్నారు.

జవాబుదారీతనం ఉండాలి

పలాస, న్యూస్‌టుడే: ప్రజాసమస్యలు విన్నవించేందుకు వచ్చేవారిని పలుమార్లు తిప్పకుండా త్వరగా పరిష్కరించేలా పనిచేయాలని కమిషనర్ ఇ.శ్రీనివాసులు సచివాలయ సిబ్బందిని కోరారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. డీపీవో రవికుమార్, ఏఈ కిరణ్‌కుమార్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: గొర్ల్యాపుట్టుగలో ఇటీవల మరణించిన రమేష్‌కు ముగ్గురు చిన్నారులు ఉండటంతో జీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు సోమవారం రూ.6 వేలు ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

సోంపేట, న్యూస్‌టుడే: బిరుసువాడలో ఆక్రమణలకు గురైన 6 ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని తెదేపా నాయకులు, రైతు ప్రతినిధులు డిమాండు చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ బి.అప్పలస్వామికి వినతిపత్రం అందజేశారు. ఆక్రమణలతో దిగువనున్న పంటపొలాలకు సాగునీటి ఇబ్బందులు తప్పడం లేదని వివరించారు. కోదండరామస్వామి ఆలయ ఛైర్మన్ బీన ఆనంద్, తెదేపా మండల ఉపాధ్యక్షుడు పొందూరు రాజు, నాయకులు ఈశ్వరరావు, జోగారావు, రాఘవదాసు, మహిళలు పాల్గొన్నారు.

ఏదీ రక్షణ ఛత్రం..?

● తరచూ తీరం కోతకు గురవుతుండటంతో ప్రజల్లో ఆందోళన

న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

బంగాళాఖాతంలో తరచూ ఏర్పడుతున్న అల్పపీడనాలు, తుపాన్లు జిల్లాలో తీర ప్రాంతంపై ప్రభావం చూపుతున్నాయి. రక్షణ చర్యలు లేకపోవడం, అలల ఉద్ధృతి కారణంగా కోతకు గురై సమీప గ్రామాలకు ముప్పు వాటిల్లుతోంది. పలు మండలాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. తీరం వెంబడి కొందరు వేల ఎకరాలు ఆక్రమించి ఆక్వా సాగు చేస్తున్నారు. ఆ పరిధిలో ఎక్కడా మడ అడవులు, సరుగుడు తోటలు పెంచడం లేదు. భౌగోళిక పరిస్థితుల కారణంగా కవిటి మండలం ఇద్దివానిపాలెం వద్ద ఆటుపోట్ల తీవ్రత ఎక్కువగా ఉండటంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. సొంత భూములు సైతం కోతకు గురై నష్టపోతున్నామని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇద్దివానిపాలెం వద్ద కోతకు గురైన తీరం

జిల్లాలో తీర ప్రాంతం	191 కి.మీ.
మండలాలు	11
మత్స్యకార గ్రామాలు	154

ఇదీ పరిస్థితి

- ఇద్దివానిపాలెం వద్ద 15 ఏళ్ల కిందట నిర్మించిన రక్షణ గోడ శిథిలావస్థకు చేరింది. ఇక్కడి మడ అడవులు కనుమరుగవుతున్నాయి.
- ఆయా ప్రాంతాల్లో సరుగుడు, ఇతర తోటలున్నా వాటి విస్తీర్ణం నామమాత్రమే.
- అటవీ శాఖ సహకారంతో తీరం వెంబడి వనాల పెంపకానికి గతంలో కొంత కదలిక వచ్చినా ఆ తర్వాత ముందుకు సాగలేదు.
- ఇటీవల తాటి టెంకలు నాటడానికి చర్యలు తీసుకున్నా అనుకున్న స్థాయిలో జరగడం లేదు.
- ఇచ్ఛాపురం మండలం డొంకూరు, సోంపేట మండల బారువ, ఎర్రముక్కాం, ఎకువూరు, ఇసకలపాలెం, చేపలగొల్లగండి, మందస మండలం గెద్దూరు, బేతాళపురం, రట్టి, వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి, డోకులపాడు, మంచినీళ్లపేట, తోటూరు తదితర గ్రామాల్లో తరుచూ తీరం కోతకు గురవుతోంది.

వనాల పెంపకానికి కృషి.. తీర ప్రాంతాల్లో ఇసుక దిబ్బలు కోతకు గురికాకుండా తాటి వనాల పెంపకానికి కృషి చేస్తున్నాం. స్థానికుల సహకారంతో ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. సరుగుడు చెట్లు పెంచడంపై రైతులకు అవగాహన కల్పించాం.
– వై.సత్యనారాయణ, డీడీ, మత్స్య శాఖ, శ్రీకాకుళం

సాహితీ తోటలో యువ కుసుమాలు..!

న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

వృత్తులు వేరైనా తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియల్లో రచనలు చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారీ యువ రచయితలు. ఎన్నో కోణాల్లో వారు రాసిన కవితలు, నాటికలు, కథలు, నవలలు, నాటకాలు పాఠకులను ఆలోచింపజేస్తున్నాయి. సిక్కోలు పుస్తక మహోత్సవంలో యువ రచయితల రచనలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. వాటిలో కొందర్ని 'న్యూస్‌టుడే' పలకరించగా పంచుకున్న విశేషాలు వారి మాటల్లోనే..

సామాజిక అంశాలపై కలం సంధిస్తున్న రచయితలు

సాధికారక సమాచారమిచ్చేది పుస్తకమే..

మాది నందిగాం మండలం బడగాం గ్రామం. ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నా. వలస పక్షుల విడిది తేలినీలాపురం, కొంగా నా గోరు మీద పద్యమ్యాల, నీటిగింజల పంట, గీసె చెరిపే బొమ్మ కవితా సంపుటాలు, సుమారు 400 కవితలు రాశా. వివిధ సంస్థల నుంచి పురస్కారాలు అందుకున్నా. 2020లో 'ఈనాడు' కరోనాపై నిర్వహించిన పోటీల్లో ప్రథమ బహుమతి లభించింది. నా కవితలు పలు వార, మాస పత్రికల్లో ప్రచురించారు. సెల్‌ఫోన్ అందించలేని సాధికారక సమాచారాన్ని పుస్తకం మాత్రమే ఇస్తుంది. గొప్ప సాహిత్యం చదివితే ఉత్తమ వ్యక్తిత్వంతో మంచి మనుషులుగా ఎదగడానికి అవకాశం కలుగుతుంది. – కంచరాన భుజంగరావు, రచయిత

పఠనంతో సాహిత్యంపై జిజ్ఞాస పెరుగుతుంది..

మాది శ్రీకాకుళం నగరం. ఫొటోగ్రాఫర్‌గా పని చేస్తున్నా. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం, దళిత నేపథ్యంలో రచనలు చేస్తుంటా. 70 కవితలు రాశాను. నేను రాసిన కొంగొరొ కవిత ప్రసిద్ధి పొందింది. చుక్కల నిచ్చెన కవితకు జాతీయ పురస్కారం లభించింది. పుస్తకాలు పఠిస్తే సాహిత్యంపై జిజ్ఞాస

– కలమట దాసుబాబు, రచయిత

సామాజిక రుగ్మతలపై రచనలు రావాలి

మాది పొందూరు మండలం రామదాసుపురం. తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నా. నా సోదరులు వెంకటరావు, విశ్వనాథం నటులు, నాటక దర్శకులు కావడంతో చిన్నప్పట్నుంచే రచనా వ్యాసంగం చేశాను. ఆఖరి మెట్టు, ప్రేమించే హృదయాలు పేరిట నవలలు, కూన కథలు పేరిట కథా సంకలనం, నటసింహ సాంఘిక నాటకం, సుమారు 50 కవితలు రాశాను. వివిధ పత్రికల్లో వాటిని ప్రచురించారు. నేను రాసిన చైతన్యం నాటిక ఆధారంగా హైదరాబాద్‌లో పిల్లలు ప్రదర్శన ఇచ్చారు. సమకాలీన సామాజిక రుగ్మతలపై రచనలు రావాలి. సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని రచనలు చేయాలి
– కూన రంగనాయకులు, రచయిత, తెలుగు భాషోపాధ్యాయుడు

ప్రజా సమస్యలపై చైతన్యం

మాది పలాస మండలం మాకన్నపల్లి. విశ్రాంత సైనికుడ్ని. ఉద్యానంలో కొన్ని సమస్యలు, పేద బతుకులు, వలస జీవితాలపై విలేజ్ రైజన్ కలం పేరిట రచనలు చేస్తూ పాటలు పాడి చైతన్యం తీసుకొస్తున్నా. 120 ప్రజా పాటలు, 130 కవిత్వాలు రాశాను. వివిధ పత్రికల్లో ప్రచురించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా 'స్వాతంత్ర్యోద్యమంలో సిక్కోలు వీరులు పేరిట పుస్తకం రాశా. ఉత్తరాంధ్రలో జానపద కళారూపాలకు జవసత్వాలు కల్పించడానికి సిక్కోలు జానపద సాహిత్య వేదిక ఏర్పాటు చేశా. యువత పుస్తక పఠనం చేస్తేనే ఉత్తమ పౌరులవుతారు. – కుత్తుం వినోద్, ప్రజాకవి

నాడు వైభవం.. నేడు దయనీయం

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం పట్టణంలో సుమారు ఏడున్నర ఎకరాల విస్తీర్ణంలో చుట్టూ ఆలయాలతో అలరారే సైత్కాన్ చెరువు ఒకప్పుడు మంచినీటి కోనేరు. గత పాలకుల నిర్లక్ష్యంతో అధ్వానంగా మారింది. ఆరు వార్డుల ప్రజలకు తాగునీరందించే తాటకం దుర్వాసన, పనికిరాని మొక్కలతో దారుణంగా తయారైంది. పురపాలక అధికారుల పర్యవేక్షణలేక కోనేరు అభివృద్ధి రోజురోజుకూ కుంటుపడుతోంది. మొంథా తుపాను దాటికి నదులన్నీ నిండుకుండల్లా మారినా ఈ చెరువులో చుక్కనీరు లేని దుస్థితి నెలకొంది.

పనికిరాని మొక్కలతో మంచినీటి కోనేరు

- పట్టణానికి వాయువ్య దిశలో తారకేశ్వరాలయం, సంతోషిమాత, గణపతి మందిరాలతో పాటు హనుమాన్ విగ్రహం కొలువుతీరి ఆధ్యాత్మికతో కూడిన తటాకం గతంలో కనువిందు చేసేది. ఒక వైపు పాత జాతీయ రహదారి, మరో వైపు రైలు పట్టాలు, వాటి నడుమ సువిశాలంగా ఈ కోనేటిని వందల ఏళ్ల కిందట నిర్మించారు.
- పంచాయతీ కాలంలో చెరువు నీరు కలుషితం కాకుండా ఉండేందుకు వాచ్‌మ్యాన్ కూడా ఉండేవారు. పురపాలనలో చెరువు రూపు మారిపోవడంతో గత వైభవం చరిత్రగా మారిపోయింది. గత ప్రభుత్వ హయాంలో క్లీన్ ఆంధ్రప్రదేశ్ ప్రోగ్రామ్ (క్లాప్)లో ఈ చెరువును అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు చేసి వదిలేశారు.

అధ్వానంగా నడక దారి..

● రూపుమారిన సైత్కాన్ చెరువు

- పుర నిధులతో, అధికారుల పర్యవేక్షణలో చుట్టూ కాలిబాట మార్గం, రక్షణ గ్రిల్స్, సేదదీరేందుకు చుట్టూ కుర్చీల ఏర్పాటు, మెట్ల అభివృద్ధి, చెరువులో ఉండే మంచినీటి బావి అభివృద్ధి తదితర పనులు చేపట్టారు. పూర్తిస్థాయిలో నిర్వహణ లేకపోవడంతో ఇప్పుడు వాటి ఆనవాళ్లు మాత్రం మిగిలాయి.

అభివృద్ధి చేస్తాం..

సైత్కాన్ చెరువు పరిరక్షించుకోవాల్సి అవసరం ఉంది. కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్తాం. అవసరమైన నిధుల సేకరణకు కృషిచేసి అభివృద్ధి చేస్తాం.
– బెందాళం అశోక్, ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం

● శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్సులో గత నెలలో ఓ ప్రభుత్వ ఉద్యోగి సీటు కోసం హడావుడిగా బస్సెక్కారు. ఆ సమయంలో చొక్కా జేబులో పెట్టుకున్న ఫోన్ మాయమైంది. కాసేపటి తర్వాత చూసుకుని దిక్కుతోచక బస్సు దిగి రెండో పట్టణ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

● కవిటి పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవల ఓ మహిళ ద్విచక్ర వాహనంపై వెళ్తోంది. ఇంతలో బైక్‌పై ఓ యువకుడు ఎదురుగా వచ్చి ఆమెను ఢీకొన్నాడు. ఆమె కింద పడిపోగానే రక్షిస్తున్నట్లు నటించి చరవాణి ఎత్తుకెళ్లిపోయాడు.

స్మార్ట్‌గా దోచేస్తున్నారు..!

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

ప్రస్తుత రోజుల్లో స్మార్ట్ ఫోన్ అందరి జీవితాల్లో భాగమైపోయింది. ఆర్థిక లావాదేవీలతో పాటు వివిధ వైయక్తిక కార్యకలాపాలు దాంతోనే ముడిపడి ఉంటున్నాయి. అవసరాన్ని బట్టి ఒక్కొక్కరు రూ.వేల నుంచి రూ.లక్షలు వెచ్చించి స్మార్ట్ ఫోన్లు కొంటున్నారు. కొందరు దుండగులు వాటి కోసమే మాటేసి తెలివిగా కొట్టేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా చరవాణి చోరీ కేసులు ఇటీవల అధికమయ్యాయి. ఒక్కో పోలీసు స్టేషన్ పరిధిలో నెలకు సగటున ఐదారు ఫిర్యాదులు వస్తున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

జిల్లాలో పెరుగుతున్న చరవాణుల చోరీలు

రెక్కీ నిర్వహించి.. నొక్కేస్తున్నారు..

నలుగురైదుగురు సభ్యులు ముఠాగా ఏర్పడుతారు. బజార్లు, బస్టాండ్లు.. ఇలా రద్దీ ప్రదేశాల్లో రెక్కీ నిర్వహిస్తారు. ఆదమరిచి ఉన్న వారిని గుర్తిస్తారు. వారి ముఖ కవళికలు గమనించి.. గాబరా పడుతున్నవారిని లక్ష్యంగా చేసుకుంటున్నారు. కొందరు దగ్గరికి వెళ్లి మాటలతో దృష్టి మళ్లిస్తారు. మరి కొందరు వేరే రూపంలో బాధితులను మోసం చేసి క్షణాల్లో మాయమైపోతారు. వెంటనే స్విచ్ఛాఫ్ చేస్తారు.

జిల్లాలో వివరాలిలా..



స్టేషన్‌కు వెళ్లకుండానే ఫిర్యాదు..

- చరవాణి పోగొట్టుకుంటే పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండానే https://www.ceir.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయొచ్చు.
- వెబ్‌సైట్‌లోకి వెళ్లాక పేరు, వివరాలు, ఫోన్ ఐఎంఈఐ నంబరు, ఐడీ సంఖ్య నమోదు చేస్తే వివరాలు సంబంధిత పోలీసు స్టేషన్‌కు వెళ్తాయి.
- లోకేషన్ ఆధారంగా స్థానిక పోలీసులు ట్రాక్ చేసి నిందితుల్ని పట్టుకుని రికవరీ చేస్తారు.
- సీఈఐఆర్ అన్ని నెట్‌వర్క్ డేటా బేస్‌తో అనుసంధానించడంతో దుండగులు ఫోన్‌లో వేరే సిమ్ వేసినా వెంటనే సమాచారం తెలిసిపోతుంది.

ఆలస్యం చేయొద్దు.. చరవాణి వినియోగించే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. చోరీకి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే ఫిర్యాదు చేయాలి. అప్పుడు త్వరగా రికవరీ చేసేందుకు అవకాశం ఉంటుంది. సంబంధిత సైబర్ క్రైం స్టేషన్‌తో పాటు ceir పోర్టల్ ద్వారా కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చు. – పి.శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ

ప్రారంభించారు.. వదిలేశారు!

వజ్రపుకొత్తూరులో నాలుగేళ్ల కిందట రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించి వినియోగంలోకి తీసుకురాకపోవడంతో నిరుపయోగంగా మారింది. దీంతో అక్కడ రాత్రి సమయంలో అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. గ్రామానికి చెందిన సామాజిక భవనంలో రైతులకు సేవలు అందిస్తున్నప్పటికీ ఇరుకుగా ఉండడంతో ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. కొత్త భవనంలోకి మార్చేలా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి ధనంజయ తెలిపారు.
– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

అల్లుకున్న నిర్లక్ష్యం..

కవిటి మండలం జగతి నుంచి సూరిపుట్టుగ వెళ్లే ఆర్‌అండ్‌బీ మార్గంలో పలు చోట్ల స్తంభాలకు తీగజాతి మొక్కలు దట్టంగా అల్లుకున్నాయి. దీంతో స్థానిక గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. వాటిని తొలగించాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాసరావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

అటకెక్కిన శుద్ధజల యంత్రం

వజ్రపుకొత్తూరు మండల కేంద్రంలో ఎంపీడీవో, వెలుగు, తహసీల్దార్, ఉపాధి హామీ తదితర అధికార కార్యాలయాల వద్ద శుద్ధజలం అందించేందుకు మూడేళ్ల కిందట యంత్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకు మండల పరిషత్తు నిధులు రూ.లక్షల్లో వెచ్చించారు. అనంతరం కొన్ని నెలలకే అవి మూలకు చేరి దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. పరిశీలించి చర్యలు తీసుకుంటామని గ్రామీణ మంచినీటి సరఫరా పథకం జేఈ సతీష్ తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ముక్కు మూసుకోవాల్సిందే..

ఇచ్ఛాపురం మండలంలో మండపల్లి నుంచి బుడ్డెపుపేటకు వెళ్లే రహదారి డంపింగ్ యార్డ్‌ను తలపిస్తోంది. ఆ మార్గంలో రాకపోకలు సాగించాలంటే ముక్కుమూసుకోవాల్సిన దుస్థితి నెలకొందని వాహనదారులు, పాదచారులు పేర్కొంటున్నారు. రోజులు తరబడి వ్యర్థాలు పేరుకుపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వై.ప్రభాకరరావు వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కరిస్తామన్నారు.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఇదీ ఓ దారే..

మందస మండలం కుసుమాల నుంచి బంసుగాంకు వెళ్లే రహదారి దుస్థితి ఇది. ఉపాధి పనుల్లో భాగంగా పదేళ్ల కిందట సీసీరోడ్డేశారు. ఆ తరువాత ఎవరూ పట్టించుకోకపోవడంతో ఇలా మట్టి రోడ్డులా మారింది. చినుకు పడితే బురదగా మారుతోందని, ఎదురెదురుగా వాహనాలు తప్పించుకోలేని పరిస్థితి నెలకొందని స్థానికులు పేర్కొంటున్నారు. రహదారి విస్తరణ పనులు చేయాలని గిరిజనులు కోరుతున్నారు. ప్రతిపాదనలో ఉందని, నిధులు వస్తే పనులు ప్రారంభిస్తామని ఐటీడీఏ డీఈఈ కృష్ణకుమార్ తెలిపారు.
– న్యూస్‌టుడే, మందస

కడలి దిశగా కన్నీటి పరవళ్లు..!

న్యూస్‌టుడే, హిరమండలం

వంశధార నదిలోని వరద నీరంతా వృథాగా పోతోంది. అక్టోబరు మొదటి వారంలో విస్తారంగా వర్షాలు కురిశాయి. ఆ నెల 3న నదిలో లక్ష క్యూసెక్కులకుపైగా నీటి ప్రవాహం చేరింది. ఆ జలమంతా గొట్టాబ్యారేజీ మీదుగా కడలిలోకి విడిచిపెట్టేశారు. సమస్యకు పరిష్కారం చూపే అభివృద్ధి పనులు అటకెక్కడంతో రైతులకు ఆవేదన తప్పడం లేదు.

- ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల అధికారులు 1962లో నదిలో ఏటా సుమారు 105 టీఎంసీలకుపైగా నీరు పారుతోందని లెక్కించారు. అందులో చెరిసగం నీటిని అంటే 52.5 టీఎంసీలు వినియోగించుకునేందుకు నిర్ణయించారు. ఇంతవరకు ఎప్పుడూ పూర్తి స్థాయిలో వాడుకోలేదు.
- జిల్లాలో వరద నీటిని సద్వినియోగం చేసుకునేందుకు హిరమండలంలో 2005లో 19 టీఎంసీల సామర్థ్యంతో వంశధార ఫేజ్-2, స్టేజ్-2 జలాశయం పనులు ప్రారంభించారు. 18 ఏళ్లలో 93 శాతం పనులు చేసినా ఉపయోగం శూన్యం. కొత్తూరు, భామిని మండలాల్లో నిర్మించిన వరద కాలువలు, మినీ జలాశయాల ద్వారా ఆశించిన మేరకు జలాశయంలోకి నీరు రావట్లేదు.

గొట్టాబ్యారేజీ నుంచి దిగువకు పోతున్న వంశధార నీరు

- వీటికి ప్రత్యామ్నాయంగా రూ.176 కోట్ల అంచనాలతో నిర్మిస్తున్న హిరమండలం ఎత్తిపోతల పథకం పనులు 45 శాతం జరిగినా ఇంతవరకు బిల్లు మంజూరు కాలేదు. ఫలితంగా కళ్లెదుటే విలువైన నీరు కడలి పాలవుతోంది.

వంశధార జలాశయం పనులు పూర్తికాక ఇబ్బందులు

అక్టోబరులో వృథాగా సముద్రంలో కలిసిన నీరు: 47.7 టీఎంసీలు

ఎడమ ప్రధాన కాలువ ద్వారా పొలాలకు విడిచిపెట్టింది: 13.38 టీఎంసీలు

ఆయకట్టు వివరాలు: 12 మండలాల్లో 1.48 లక్షల ఎకరాలు

కుడి ప్రధాన కాలువ ద్వారా విడుదల: 2.69 టీఎంసీలు

సాగు భూమి: ఏడు మండలాల్లో 68 వేల ఎకరాలు

- కూటమి ప్రభుత్వం దృష్టి సారించి వంశధార ఫేజ్-2, స్టేజ్-2 పనుల పూర్తికి నిధులు కేటాయిస్తే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని రైతులు భావిస్తున్నారు.

ప్రభుత్వానికి నివేదించాం

వంశధార ఫేజ్-2, స్టేజ్-2 పనులు పూర్తి చేసేందుకు నిధుల మంజూరుకు ప్రభుత్వానికి నివేదించాం. ఎక్కడైనా పనులు చేసేందుకు ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరిస్తున్నాము. వచ్చే ఏడాదికి అన్ని పనులు పూర్తయ్యే అవకాశం ఉంది.
– బి.రవీంద్ర, ఈఈ, వంశధార కన్‌స్ట్రక్షన్ డివిజన్, హిరమండలం

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

పలాస, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికీ తమ దైనందిన జీవితంలో ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని పలాస స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ కె.అర్జునరావు అన్నారు. పలాస ఎస్బీఐ ఆధ్వర్యంలో సోమవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. బ్యాంకు సిబ్బందితోపాటు ఖాతాదారులకు పరీక్షలు చేశారు. మెడికవర్ వైద్యుడు పి.అశోక్‌కుమార్, క్లస్టర్ సేల్స్ మేనేజర్ ఆర్.వెంకటగిరిబాబు, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్లు సునీల్, కె.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో మెడికవర్ వైద్యుడు అశోక్‌కుమార్

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
జయంతి, వర్ధంతి
లీగల్ ప్రకటనలు
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

ఈనాడు తమిళనాడు

22న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

23 వరకు రాష్ట్రంలో భారీ వర్షాలకు అవకాశం

ప్యారిస్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో 22వ తేదీ మరో అల్పపీడనం ఏర్పడనుందని, రాష్ట్రంలో 23వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ పరిశోధన కేంద్రం ఓ ప్రకటనలో తెలిపింది. నైరుతి బంగాళాఖాతం, పక్కనే ఉన్న శ్రీలంక తీరంలో అల్పపీడనం ఏర్పడిందని, ఇది మంగళవారం పశ్చిమ, వాయువ్య దిశగా నెమ్మదిగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. అంతేకాకుండా 22వ తేదీ ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, ఇది రానున్న 48 గంటల్లో పశ్చిమ, వాయువ్య దిశలో ప్రయాణించి మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో మంగళవారం చాలాచోట్ల, 19 నుంచి 23వ తేదీ వరకు కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని, మంగళవారం కన్నియాకుమరి, తిరునెల్వేలి, తూత్తుకుడి, రామనాథపురం, శివగంగై, విరుదునగర్, తెన్‌కాశి, తేని జిల్లాల్లో, 19, 20 తేదీల్లో మైలాడుతురై, కడలూరు జిల్లాలు, 21న మైలాడుతురై, కడలూరు, విళుపురం, చెంగల్పట్టు, నాగపట్టణం జిల్లాలు, పుదుచ్చేరి, కారైక్కాల్‌లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. 22వ తేదీ తిరువళ్లూరు, కాంచీపురం, చెన్నై, చెంగల్పట్టు, విళుపురం, కడలూరు, మైలాడుతురై, నాగపట్టణం, తిరువారూరు, తంజావూరు, పుదుక్కోట్టై, రామనాథపురం, తూత్తుకుడి, తిరునెల్వేలి, కన్నియాకుమరి జిల్లాలు, పుదుచ్చేరి, కారైక్కాల్‌లో, 23న తిరువళ్లూరు, కాంచీపురం, చెన్నై, చెంగల్పట్టు, విళుపురం, కడలూరు, మైలాడుతురై, నాగపట్టణం, తిరువారూరు, తంజావూరు, పుదుక్కోట్టై, రామనాథపురం, తూత్తుకుడి, తిరునెల్వేలి, కన్నియాకుమరి, శివగంగై, అరియలూరు జిల్లాలు, పుదుచ్చేరి, కారైక్కాల్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదివారంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.

గత 24 గంటల్లో వర్షపాత వివరాలు..

కొడియక్కరై (నాగపట్టణం జిల్లా) - 12 సెం.మీ
సెంబనార్‌కోవిల్ (మైలాడుతురై) - 9
తంగచ్చిమటం (రామనాథపురం) - 8
వేదారణ్యం, తలైఞాయిరు (నాగపట్టణం), కొళ్లిడం, సీర్కాళి (మైలాడుతురై) - 7
పాంబన్ (రామనాథపురం), పుదుచ్చేరి నగరం, తరంగంపాడి (మైలాడుతురై), మైలాడుతురై పట్టణం - 6

ముఖ్యమంత్రి, నటుల ఇళ్లకు

బాంబు బెదిరింపులు

ప్యారిస్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి స్టాలిన్, నటులు అజిత్, అరవిందస్వామి, లివింగ్‌స్టన్, నటి ఖుష్బూ, డైరక్టర్ మురుగదాస్ తదితరుల ఇళ్లలో బాంబు ఉన్నట్లు సోమవారం డీజీపీ కార్యాలయానికి ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. బాంబు స్క్వాడ్ నిపుణులు, పోలీసులు తనిఖీ చేపట్టగా అబద్ధమని తెలిసింది. బాంబు బెదిరింపులకు పాల్పడిన వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.261 కోట్లతో స్పోర్ట్స్ సిటీ

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై సమీపాన రూ.261 కోట్లతో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. చెమ్మంచేరిలో 112 ఎకరాల స్థలాన్ని గుర్తించి యువజన సంక్షేమ, క్రీడాభివృద్ధి శాఖకు అందించారు. మొదటి విడతగా ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించింది. క్రీడానగరంలో వాటర్ స్పోర్ట్స్, షూటింగ్, స్కేటింగ్, ఆర్చరీ, ఫుట్‌బాల్ మైదానం, ఆధునిక టర్ఫ్ ట్రాక్, వివిధ రకాల ఇండోర్ క్రీడల కోసం సౌకర్యాలు ఏర్పాటు కానున్నాయి.

ఈ పుష్పాలు.. వాతావరణ మార్పులకు సంకేతాలు

8, 12 ఏళ్లకు పూసే కురింజి, నీలకురింజి పూల మొక్కల కోసం తాజాగా తమిళనాడు ప్రభుత్వం నీలగిరి జిల్లా గూడలూరు సమీపంలోని కొండపై ప్రత్యేక రిజర్వ్ ఫారెస్ట్‌ను ఏర్పాటు చేసింది. ఈ అరుదైన పుష్పానికి ప్రభుత్వం ప్రాధాన్యమివ్వడానికి వాటిలో ఉండే కొన్ని ఆశ్చర్యకర విషయాలే కారణమని అక్కడి జిల్లా అటవీ శాఖ అధికారి ఎన్.వెంకటేష్ ప్రభు చెబుతారు. ఈనాడు-చెన్నై

కురింజి రకం మొక్కల్ని స్ట్రోబిలాంథెస్ సెసిలిస్ అని, నీలకురింజి రకం మొక్కల్ని స్ట్రోబిలాంథెస్ కుంథియానా శాస్త్రీయనామాలతో పిలుస్తున్నారు. ఈ మొక్కలు, వాటి పూలు కేవలం కళ్లకు ఇంపుగా ఉండటమేకాదు వాతావరణ మార్పులకు ఓ సంకేతంగానూ నిలుస్తున్నాయని వెంకటేష్ ప్రభు వివరించారు.

■ సహజంగా వాతావరణంలో మార్పుల్ని గుర్తించేందుకు ఆ రంగ నిపుణులు బారోమీటర్లను వాడుతుంటారు. ఇది రానున్న వాతావరణ సూచనను చెప్పేందుకు, ఎత్తును కొలిచేందుకు ఉపయోగిస్తుంటారు. సరిగ్గా ఇదే పని ఈ మొక్కలు, పూలు చేస్తుండటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

■ ఆరోగ్యకర పచ్చిక భూములున్న చోట మాత్రమే ఈ పూలు పూస్తాయి. ఆ పూత ఎలా ఉంటుందంటే.. పూలరంగు ఆ ప్రాంతమంతా పరిచేసినట్లుగా అనిపిస్తుంది. అదే అక్కడి వాతావరణంలో ఆటంకాలుంటే మాత్రం అంత బాగా పుష్పించవు. తద్వారా అక్కడి వాతావరణంలో వస్తున్న మార్పుల్ని నిపుణులు అంచనా వేస్తుంటారు.



కురింజి మొక్క

■ మరోవైపు కురింజి రకం (స్ట్రోబిలాంథెస్ సెసిలిస్) మొక్కలు సముద్రమట్టానికి 800మీ-1200మీ మధ్య వికసిస్తాయి. అదే నీలకురింజి రకం(స్ట్రోబిలాంథెస్ కుంథియానా)మొక్కలు 1200మీ దాటి 1300మీ ఎత్తు ప్రాంతాల్లోనూ కనిపిస్తాయి. వాతావరణ నిపుణులు ఎత్తుకు వాటిని సంకేతంగా చూస్తారు.

■ మరో ఆసక్తికర అంశమేంటంటే.. గూడలూరు సమీపంలోని కొన్ని గిరిజన తెగలు మొక్కల పూతను అనుసరించి తమ వయసును గుర్తిస్తారని స్థానికులు చెబుతున్నారు.

జీవవైవిధ్యం ఉట్టిపడేలా

■ కురింజి పూలు పూతకొచ్చినప్పుడు పర్యాటకులకే కాదు.. సీతాకోకచిలుకలు, తేనెటీగలకూ పండగే. వాటి కావాల్సిన అమృతధారల్ని ఈ పుష్పం ఇస్తుంటుంది. ఈ వనాలున్నచోట్ల ఆ అతిథుల రాక అధికంగా ఉంటుంది.

■ ఈ పుష్పజాతులకు అనువైన వాతావరణం కల్పించడాన్ని తమిళనాడు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానంగా ఈ పూలు విరివిగా పూయాలంటే ఆరోగ్యకర పచ్చిక ప్రాంతం(గ్రాస్ ల్యాండ్స్) అవసరం. ఈ తరహా పచ్చిక వన్నెల ప్రాంతాన్ని వృద్ధి పూలవనాలతో పాటు జీవవైవిధ్యమూ ఉట్టిపడుతుందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. ఫలితంగా వన్యప్రాణులకు ఆవాసంగానూ మారొచ్చని అంటున్నారు.

■ ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కార్యాచరణ, పూలజాతి రక్షణకు అవసరమైన చర్యలపై చర్చలు సాగుతున్నాయి. చెన్నైకి సమీపం కడంబూర్‌లో అంతర్జాతీయస్థాయి బయోడైవర్సిటీ పార్క్‌ను ప్రతిపాదించారు. ఇందులో కురింజి మొక్కల వనం కూడా తీసుకొచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు చేసింది. ఈ తరహా పూలు తమిళనాడుతో పాటు కర్ణాటక, కేరళ పరిధిలోని పశ్చిమ కనుమల్లోనూ కనిపిస్తుంటాయి.

కోటి మంది ఓటు హక్కు కోల్పోతారు

'సర్'కు వ్యతిరేకంగా ఎన్టీకే ఆందోళన

నినాదాలు చేస్తున్న సీమాన్ తదితరులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) ద్వారా రాష్ట్రంలో కోటిమంది ఓటు హక్కు కోల్పోతారని ఎన్టీకే సమన్వయకర్త సీమాన్ ఆరోపించారు. చెన్నై ఎగ్మూర్ రాజరత్నం స్టేడియం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన జరిగింది. సీమాన్ మాట్లాడుతూ.. అప్పట్లో పాలకులను ఓటర్లే ఎంచుకునేవారని, ఇప్పుడు పాలకులే ఓటర్లను ఎంచుకుంటున్నారని తెలిపారు. 'సర్'లో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఫారాలను ఇచ్చేటప్పుడు అక్కడ తన ఫొటో ఉంటే తన పార్టీ ఓటరు పేరు తొలగిస్తున్నారు. సోదరుడు విజయ్ ఫొటో ఉంటే ఆ పార్టీ ఓటర్ల పేర్లను తీసేస్తారని ఆరోపించారు. 'సర్'ను ఇన్నేళ్లు చేయకుండా, రాష్ట్రంలో నకిలీ ఓటర్లు ఉన్నారంటూ ఎందుకు మొదలుపెట్టారని ప్రశ్నించారు. కొళత్తూర్ నియోజకవర్గంలో 8వేల నకిలీ ఓట్లు ఉన్నాయన్న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఎందుకు సీఎం గెలుపు చెల్లదని ప్రకటించలేదన్నారు. ఈరోడ్‌లో ఉప ఎన్నికలో దొంగ ఓట్లు వేశారన్నది ఎన్నికల కమిషన్‌కు తెలుసా అని ప్రశ్నించారు. బిహార్‌లో 81 లక్షల మంది ఓటు హక్కు ఉన్నా వేయలేకపోయారన్నారు. కేంద్రం ఎందుకు ఈ ప్రక్రియ నిర్వహిస్తుందో తెలియడం లేదన్నారు. 'సర్'ను ఎన్నికల తర్వాత నిర్వహించాలని, ఇప్పుడు ప్రజలను భయాందోళనకు గురిచేయకూడదన్నారు.

జ్వరాలకు భయాందోళన చెందొద్దు: మంత్రి మా.సుబ్రమణియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వర్షాకాలంలో వచ్చే సాధారణ జ్వరాలు వైరస్ జ్వరాలని భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ తెలిపారు. ఐక్యరాజ్య సమితి అవార్డు అందుకున్న 'మక్కలై తేడి మరుత్తువం' పథకం 2.50 కోట్ల లబ్ధిదారునిగా తంజావూర్ జిల్లా తెన్నంకుడికి చెందిన మనోన్మణికి ఔషధ కిట్‌ను మంత్రి అందించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. అన్నాడీఎంకే పాలనలో 2012లో 62 మంది, 2017లో 65 మంది డెంగీతో మృతి చెందారన్నారు. గత 11 నెలల్లో 9మంది మాత్రమే చనిపోయారన్నారు. వారందరూ ఇతర వ్యాధులు ఉన్న వారని తెలిపారు. డెంగీ వ్యాప్తిని అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరంగా పలు చర్యలు తీసుకుంటోందన్నారు.

వైద్య కిట్ అందిస్తున్న మంత్రి మా.సుబ్రమణియన్

వైద్య సిబ్బందికి అభినందనలు.. చెన్నై: 'మక్కలై తేడి మరుత్తువం' పథకం కింద ప్రజలను పరామర్శిస్తున్న వైద్య సిబ్బందికి ముఖ్యమంత్రి స్టాలిన్ అభినందనలు తెలిపారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో.. నాలుగేళ్లలో 2.50 కోట్ల మందిని 'మక్కలై తేడి మరుత్తువం' ఆదుకుందన్నారు. పథకాన్ని పర్యవేక్షించి చక్కగా అమలు చేస్తున్న శాఖ కార్యదర్శి తదితర అధికారులకు అభినందనలు తెలిపారు.

20న ముఖ్యమైన ప్రకటన వెల్లడిస్తా: మల్లై సత్యా

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మల్లై సత్యా

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ముఖ్యమైన ప్రకటనను ఈనెల 20వ తేదీ వెల్లడించనున్నట్లు ఎండీఎంకే బహిష్కృత నేత మల్లై సత్యా తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్.. ఆయన కుమారుడైన అన్బుమణిని పార్టీలో ఎందుకు తీసుకొచ్చానా? అని బాధపడుతున్నట్లు వైగో కూడా బాధపడే రోజు వస్తుందని పేర్కొన్నారు. వైగో తనను పార్టీ నుంచి తొలగించిన తర్వాత భవిష్యత్తు కార్యాచరణ కోసం 15 మందితో కూడిన కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటీ సంప్రదింపులు ముగిశాక ఈ నెల 20వ తేదీ చెన్నై అడయారులో ఉన్న ముత్తమిళ్ పేరవైలో తమ వైఖరిని తెలియజేస్తామన్నారు. దురై వైగో కేంద్ర మంత్రి కావాలని ఆశ పడుతున్నారని, ఇప్పటికే ఆయనకు పార్టీలో వ్యతిరేకత ఉందన్నారు. డీఎంకేలో వారసత్వ రాజకీయాలున్నాయని చెబుతున్నా అక్కడ అందరినీ కలుపుకుపోయే స్వభావముందని పేర్కొన్నారు. ఎండీఎంకే నుంచి బయటకు వచ్చిన తర్వాత తన స్నేహితులంతా డీఎంకేలో చేరడానికి ఇష్టపడుతున్నారని తెలిపారు. ఎండీఎంకే నిర్వాహకులు కొందరు డీఎంకేలో చేరడానికి వైగో మోకాలడ్డుతున్నారని ఆరోపించారు. కూటమి గురించి తాము ఆలోచించలేదని, అవకాశం వస్తే 2026లో పోటీ చేస్తామన్నారు.

తిరువణ్ణామలైలో కార్తిక దీపోత్సవం

భద్రతా ఏర్పాట్లపై జవాబివ్వాలి: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: కార్తిక దీపోత్సవం సందర్భంగా తిరువణ్ణామలైలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లపై జవాబివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, డీజీపీకి మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. డిసెంబరు 3న జరిగే కార్తిక దీపోత్సవానికి అరుణాచలేశ్వర ఆలయానికి లక్షలాది మంది భక్తులు వస్తారని, రద్దీ ఘటనలు అడ్డుకునేందుకు చర్యలు చేపట్టాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని లాయర్ యానై రాజేంద్రన్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గిరివలయం మార్గంలో నకిలీ స్వామీజీలు, ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులకు అనుమతివ్వకూడదని, దుకాణాలు ఏర్పాటు చేసేందుకు అంగీకరించకూడదని కోరారు. పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ బాలాజీ రాష్ట్ర ప్రభుత్వం, తిరువణ్ణామలై యంత్రాంగం, డీజీపీ 24లోపు జవాబివ్వాలని ఉత్తర్వులిచ్చి విచారణ వాయిదా వేశారు.

◗ చెన్నై మహాలింగపురంలోని అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం అయ్యప్పమాల ధరించడానికి తరలిచ్చిన భక్తులు
◗ భక్తులకు అయ్యప్పమాల వేస్తున్న గురుస్వాములు -వేళచ్చేరి, న్యూస్‌టుడే

అన్ని పథకాలు అమలు చేస్తున్నాం

పుదువై సీఎం రంగసామి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అసెంబ్లీలో ప్రకటించిన అన్ని పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగసామి తెలిపారు. సోమవారం శాసనసభలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్రప్రభుత్వం 1,759 ఇళ్ల నిర్మాణానికి అనుమతిచ్చిందన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. పాలనలోకి వచ్చినప్పటి నుంచి అన్ని ఖాళీ పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు 5వేలమంది యువతకు ఉద్యోగవకాశాలు కల్పించామన్నారు. ప్రస్తుతం 350 పోస్టులు భర్తీ చేయనున్నామని చెప్పారు. ఓటు చౌర్యంపై ఓ విలేకరి ప్రశ్నకు సమాధానమివ్వకుండా ధన్యవాదాలు చెప్పి వెళ్లిపోయారు.

టీఎన్ఆర్ఈఆర్‌టీ కార్యాలయం ప్రారంభం

ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడు రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ అండ్ అప్పిలేట్ ట్రైబ్యునల్(టీఎన్ఆర్ఈఆర్‌టీ)కు అన్నానగర్‌లో రూ.97 కోట్లతో నిర్మించిన కార్యాలయ భవనాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సచివాలయం నుంచి సోమవారం ప్రారంభించారు. టీఎన్ఆర్ఈఆర్‌టీ ఛైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం.దురైసామి, తమిళనాడు రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(టీఎన్ఆర్ఈఆర్ఏ) ఛైర్మన్ శివ్‌దాస్ మీనా, గృహనిర్మాణం, పట్టణాభివృద్ధిశాఖ అదనపు ప్రధానకార్యదర్శి కాకర్ల ఉషా తదితరులు పాల్గొన్నారు.

తొక్కిసలాటలో ఎలా చిక్కుకున్నారు?

క్షతగాత్రుల ఇళ్లకు వెళ్తున్న సీబీఐ అధికారులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ తొక్కిసలాట ఘటనలో గాయాలపాలైన వారి ఇళ్లకు సీబీఐ అధికారులు వెళ్లి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ముగ్గురు అధికారుల బృందం శివలింగ ఆచారి యార్ వీధిలో ఉంటున్న ఉషా, ఆమె తల్లిని సుమారు 2 గంటల పాటు విచారించారు. తొక్కిసలాటలో ఎలా చిక్కుకున్నారు? ఆస్పత్రికి ఎవరు తీసుకెళ్లారు? విజయ్ ప్రచారసభకు వస్తున్నపుడు తొక్కిసలాట చోటుచేసుకుందా తదితర ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది.

200 నియోజకవర్గాల్లో గెలుస్తాం: నయినార్ నాగేంద్రన్

మాట్లాడుతున్న నయినార్ నాగేంద్రన్

సైదాపేట, న్యూస్‌టుగే: బిహార్‌లాగే తమిళనాడులోనూ 200 నియోజకవర్గాల్లో విజయం సాధిస్తామని రాష్ట్ర భాజపా అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. చెన్నై చేట్‌పట్‌లో ఆదివారం సాయంత్రం భాజపా ఆలోచనా సమావేశం జరిగింది. అనంతరం నయినార్ నాగేంద్రర్ విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో డీఎంకే వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని చెప్పారు. 2026 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిహార్‌లో ఎన్డీయే కూటమి విజయం చూసి తమిళనాడులోని పార్టీలు బెంబేలెత్తిపోయాయన్నారు. తమిళనాడులో హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దాడులు అధికమయ్యాయని, డీఎంకే ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా 'సర్'పై మాట్లాడుతోందని విమర్శించారు.

చెన్నైకు 270 కొత్త ఎలక్ట్రికల్ బస్సులు

జనవరిలో ప్రారంభం: ఎంటీసీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నైలో వచ్చే ఏడాది ప్రారంభంలో కొత్త ఎలక్ట్రికల్ బస్సులు అందుబాటులోకి రానున్నాయని చెన్నై మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్(ఎంటీసీ) అధికారులు తెలిపారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి చెన్నై నగర భాగస్వామ్య ప్రాజెక్టు కింద 625 కొత్త లోఫ్లోర్ ఎలక్ట్రిక్ బస్సులు నడపాలని ఎంటీసీ నిర్ణయించింది. తొలివిడతగా రూ.208 కోట్లతో 120 కొత్త లోఫ్లోర్ ఎలక్ట్రిక్ బస్సులను ఎంటీసీ కొనుగోలు చేసింది. వాటిని జూన్‌లో ముఖ్యమంత్రి ప్రారంభించారు. పలు విడతలుగా 255 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. మరో 270 వాహనాలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఎంటీసీ నిర్ణయించింది. అధికారులు మాట్లాడుతూ కొత్తగా కొనుగోలు చేసే 270 ఎలక్ట్రిక్ బస్సులు పూందమల్లి, పల్లవన్ హౌస్ వర్క్‌షాప్ నుంచి నడపనున్నట్లు పేర్కొన్నారు. పూందమల్లి నుంచి నడిపే 125 బస్సులు నవంబరు చివరిలోపు, పల్లవన్ హౌస్ నుంచి 145 వాహనాలు జనవరిలోపు నడపనున్నట్లు తెలిపారు. అదనపు బస్సు సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, ఇంధన ఖర్చులు కూడా 30శాతం తగ్గుతాయన్నారు.

వైభవంగా ప్రదోషోత్సవం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర ఆలయంలో కార్తిక సోమవారం ప్రదోషోత్సవం వైభవంగా జరిగింది. ఆలయంలోని మూలమూర్తులకు సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహించారు. సాయంత్రం మహానంది సహా అన్ని నంది విగ్రహాలకు సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి బంగారు వృషభ వాహనంపై మాడవీధుల్లో ఊరేగించారు.

◗◗ బంగారు వృషభ వాహనంపై ఉన్నాములై సమేత చంద్ర శేఖరస్వామి

◗◗ మహానందికి చందనాభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు

విద్యకు పునాది..

చెన్నైలో ఏళ్ల కిందట ప్రారంభమైన కళాశాలలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఆంగ్లేయులు భారతదేశానికి వచ్చిన తర్వాత గురుకుల విద్యావిధానం వ్యాప్తి చెందింది. ఆ సమయంలో వారు దేశంలో మొట్టమొదటి పాఠశాల చెన్నైలో ప్రారంభించారు. అదే 'సెయింట్ జార్జ్ ఆంగ్లో హయ్యర్ స్కూల్'. 310 ఏళ్లుగా విద్యా వెలుగులిస్తోంది. దేశంలో ఉన్నతవిద్యా సంస్థల ప్రారంభానికి చెన్నై చరిత్ర సృష్టించింది. గిండి ఇంజినీరింగ్ కళాశాల(1794)ను మొదట సర్వే ఆఫ్ స్కూల్ పేరిట ప్రారంభించారు. ప్రస్తుతం అది అన్నా వర్సిటీలో భాగంగా, ఆసియాలోనే అతిపెద్ద ఇంజినీరింగ్ విద్యాసంస్థగా వెలుగొందుతోంది. చెన్నై వైద్యకళాశాల(1835) దేశంలో పురాతన వైద్యకళాశాలల్లో ఒకటిగా ఉంది. ప్రెసిడెన్సీ కళాశాల(1849) దక్షిణ ఇండియా తొలి ఆర్ట్స్ కళాశాల. క్రిస్టియన్ కళాశాల(1837) తొలుత పాఠశాలగా ఉండి తర్వాత కళాశాలగా మారింది. మద్రాసు యూనివర్సిటీ(1857) దేశంలో మూడో పురాతన విశ్వవిద్యాలయం. లక్షలాది మంది విద్యార్థులను విద్యావేత్తలుగా మార్చింది. అన్నా వర్సిటీ, రాజధాని కళాశాల, క్రిస్టియన్ కళాశాలలు ప్రపంచ ఉత్తమ విద్యాసంస్థలుగా రాణిస్తున్నాయి. ఐఐటీ మద్రాస్ 1959లో అప్పటి పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నుంచి సాంకేతిక, విద్యా, ఆర్థికసాయంతో స్థాపితమైంది.

తొలి మహిళా కళాశాల.. ప్రస్తుతం చెన్నై సముద్ర తీరాన డీజీపీ కార్యాలయం సమీపంలో ఉన్న క్వీన్ మేరీస్ కాలేజ్ తొలి మహిళా కళాశాల. 1914లో మద్రాస్ మహిళా కళాశాల పేరుతో ప్రారంభమైంది. సైనికుడు కర్నల్ ఫ్రాన్సిస్ కేపర్ అనేవ్యక్తి నివాసమే కళాశాలగా మారింది. 1917 నుంచే క్వీన్ మేరీస్‌గా మారింది. కళాశాల ప్రారంభంలో 37మంది మహిళలే చదివారు. నేడు 6వేల మంది విద్యార్థినులు ఉన్నారు. ఇటీవల ఆరంతస్తులతో కూడిన వసతిగృహాన్ని ప్రారంభించారు.

విదేశీ విద్యార్థుల రాక .. 1857 సెప్టెంబరు 5న మద్రాస్ వర్సిటీని బ్రిటిష్ పాలనలో పాశ్చాత్య విద్యా వ్యాప్తికి ప్రారంభించారు. దేశంలో ఉన్నతవిద్యకు ఇది కొత్త నాంది పలికింది. విదేశీ విద్యార్థులు కూడా ఇక్కడి రావడం మొదలుపెట్టారు. మద్రాసు వర్సిటీ చేపాక్కం, గిండి, మెరినా, తరమణి తదితర ఏడు క్యాంపస్‌లలో ఆర్ట్స్, సైన్స్, మెడిసన్, సామాజికశాస్త్రం, న్యాయ, భాషలు తదితర 87 శాఖలలో 230మందికి పైగా పాఠ్యాంశాలను అందిస్తోంది.

◗ మద్రాసు వర్సిటీ ◗ గిండి ఇంజినీరింగ్ కళాశాల

ఒకే విద్యార్థితో ప్రారంభమై..

1794లో మే 17న ఈస్ట్‌ఇండియా కంపెనీ భూ సర్వే అవసరాలను తీర్చడానికి ప్రస్తుత ప్రధాన సచివాలయం సమీపంలో సర్వేయింగ్ పాఠశాల ప్రారంభించింది. అప్పుడు ఒక్క విద్యార్థి మాత్రమే చేరారు. కళాశాలగా మారిన తర్వాత 1920లో ప్రస్తుత గిండి క్యాంపస్‌కు తరలించారు. 1978లో రాష్ట్ర ప్రభుత్వ గిండి ఇంజినీరింగ్ కళాశాల, అళగప్ప సాంకేతిక కళాశాల, మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ సంస్థలను విలీనం చేసి అన్నా యూనివర్సిటీగా ఏర్పాటు చేశారు. ఆసియాలోనే పురాతన, ప్రతిష్ఠాత్మక సాంకేతిక విద్యాసంస్థలలో ఒకటిగా వెలుగొందుతుంది. ఇక్కడి విద్యార్థులు ప్రపంచస్థాయిలో పలు రంగాల్లో ఉన్నత హోదాల్లో రాణిస్తున్నారు.

అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే హత్య కేసు తీర్పు 21న

ప్యారిస్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే సుదర్శనం హత్య కేసుపై 21న తీర్పు వెలువరించనున్నట్లు చెన్నై అదనపు సెషన్ కోర్టు తెలిపింది. తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి అన్నాడీఎంకే ఎమ్మెల్యేగా, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రిగా సుదర్శనం పని చేశారు. 2005 జనవరి 9వ తేదీ తెల్లవారుజామున పెరియపాళయం వద్ద ఉన్న ఆయన ఇంటి తలుపులు పగులగొట్టి లోపలికి చొరబడిన ఐదుగురు దుండగులు సుదర్శనాన్ని తుపాకీతో కాల్చి హత్య చేసి, ఆయన భార్య, కుమారులపై దాడిచేసి 62 సవర్ల నగలు చోరీ చేశారు. నిందితులను పట్టుకునేందుకు ఐజీ జాంగిడ్ నేతృత్వంలో ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. మరుసటి నెలలోనే నిందితులను గుర్తించి ప్రధాన నిందితుడిని ఫిబ్రవరి 1న అరెస్టు చేశారు. అనంతరం మార్చిలో హరియాణా, రాజస్థాన్‌లకు చెందిన బవేరియా దొంగలను అరెస్టు చేశారు. సెప్టెంబరులో ముఖ్య నిందితులు ఇద్దరు ఉత్తరాదిలో ఎన్‌కౌంటర్ అయ్యారు. రాజస్థాన్‌లో బవేరియా దొంగలను జాంగిడ్ బృందం పట్టుకున్న సాహస కథ 'ధీరన్ అధిగారం ఒండ్రు' అనే సినిమాగా వెలువడింది. ప్రత్యేక దర్యాప్తు బృందం పోలీసులు 32 మందిపై కేసు నమోదు చేశారు. వారిలో హరియాణాకు చెందిన ఓం ప్రకాష్, అతని సోదరుడు జగదీష్ తదితర తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారిలో బెయిల్‌పై బయటికొచ్చిన ముగ్గురు మహిళలు పరారీలో ఉన్నారు. అరెస్టయిన ఓం ప్రకాష్ బవేరియా సహా ఇద్దరు జైల్లో మృతిచెందారు. మిగిలిన జగదీష్, రాకేష్, అశోక్, జయిల్దార్ సింగ్ తదిరులపై కేసును చెన్నై అదనపు సెషన్స్ కోర్టు-6 విచారిస్తోంది. అన్ని తరపు వాదనలు పూర్తయిన నేపథ్యంలో 21న తీర్పు ఇవ్వనున్నట్లు కోర్టు ప్రకటించింది.

(c) eenadu

ఆర్ఎండీ కళాశాలలో ఘనంగా అలూమ్నీ మీట్

పూర్వ విద్యార్థులతో ఆర్ఎస్ మునిరత్నం తదితరులు

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం కవరపేటలోని ఆర్ఎండీ విద్యా సంస్థలకు చెందిన ఆర్ఎండీ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల 34వ అలూమ్నీ మీట్ సోమవారం నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ ఆర్.ఎస్.మునిరత్నం అధ్యక్షత వహించారు. ఉప ఛైర్మన్ కిషోర్, కార్యదర్శి ఎలమంచి ప్రదీప్, సలహాదారులు పళనిస్వామి, మనోహరన్, ప్రిన్సిపల్ అన్బుసెల్వన్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల ప్రత్యేక సంచికను ఆర్.ఎస్.మునిరత్నం ఆవిష్కరించారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న పూర్వ విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.

పూండి చెరువు నీటి విడుదల పెంపు

ఊత్తుకోట, న్యూస్‌టుడే: చెన్నై నగర తాగునీటి అవసరాలు తీరుస్తున్న పూండి చెరువు నుంచి సెప్టెంబరు 14వ తేదీ నుంచి అదనపు నీటిని దిగువకు కుశస్థలి నదిలోకి గరిష్ఠంగా 14 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో నీటి విడుదలను 2 వేల క్యూసెక్కులకు తగ్గించారు. సోమవారం మళ్లీ 3 వేల క్యూసెక్కులకు పెంచారు. బంగాళాఖాతంలో ప్రస్తుతం ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ పరిశోధన కేంద్రం ప్రకటించడంతో నీటి విడుదలను పెంచినట్లు జలవనరుల శాఖాధికారులు తెలిపారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి

ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పరిశీలిస్తున్న పి.కె.శేఖర్‌బాబు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నైలోని కొళత్తూర్, తిరు.వి.క నగర్ శాసనసభ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పి.కె.శేఖర్‌బాబు సోమవారం పరిశీలించారు. కొళత్తూర్ శాసనసభ నియోజకవర్గంలోని పెరంబూర్ 'పేపర్‌మిల్స్' రోడ్డు వద్ద నిర్మిస్తున్న 67వ డివిజన్ కార్యాలయ భవనం, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తిరు.వి.క నగర్ శాసనసభ నియోజకవర్గం పెరంబూర్‌లోని మురసొలిమారన్ పార్కులో సీఎండీఏ తరఫున చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. వెంట మేయర్ ప్రియ, ఎమ్మెల్యే తాయగం కవి, మధ్య ప్రాంతీయ డిప్యూటీ కమిషనర్ కౌశిక్, జిల్లా రెవెన్యూ అధికారి ఇందుమతి, సీఎండీఏ చీఫ్ ఇంజినీరు మాగాపిచ్చై తదితరులు ఉన్నారు.

రిజర్వాయర్ నిర్మాణానికి టెండర్ల ఆహ్వానం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కోవలం వద్ద రూ.471 కోట్ల వ్యయ అంచనాతో రిజర్వాయర్ నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మొదటి విడత పనులకు టెండరు ఆహ్వానించింది. 4,375 ఎకరాలలో నిర్మాణం జరపనున్నారు. రూ.32 కోట్లతో మొదటి విడత పనులు చేపట్టడానికి జలవనరుల శాఖ టెండరు ఆహ్వానించింది.

కిళాంబాక్కంలో స్కైవాక్ నిర్మాణ పనులు ముమ్మరం

నిర్మాణంలో ఉన్న వంతెన

మహాబలిపురం, న్యూస్‌టుడే: కిళాంబాక్కం బస్ టెర్మినల్ నుంచి రైల్వే స్టేషన్‌ను కలుపుతూ నిర్మిస్తున్న స్కైవాక్ (కాలినడక పైవంతెన) నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. వండలూర్ సమీప కిళాంబాక్కంలో 88.52 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కలైజ్ఞర్ సెంటినరీ బస్ టెర్మినల్‌ను 2023 డిసెంబరులో ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే బస్సు ప్రయాణికుల సౌకర్యార్థం బస్ టెర్మినల్ ఎదురుగా రైల్వే స్టేషన్‌ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వానికి విన్నవించింది. రైల్వే శాఖ వండలూర్-ఊరపాక్కం మధ్య రైల్వే స్టేషన్ నిర్మాణానికి ముందుకొచ్చింది. ఆ మేరకు పనులు 2024లో ప్రారంభమయ్యాయి. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం రైల్వే స్టేషన్, బస్ టెర్మినల్‌ను అనుసంధానించేలా విధంగా 280 మీటర్ల పొడవుతో పైకప్పుతో కూడిన కాలినడక పైవంతెన (స్కైవాక్) నిర్మించాలని నిర్ణయించింది.

వచ్చే జనవరిలో అందుబాటులోకి..

తదనంతరం నిర్మాణానికి సీఎండీఏ రూ.79 కోట్లు నిధులను కేటాయించడంతో 2024లో పనులు ప్రారంభమయ్యాయి. తరువాత వంతెన నిర్మాణం కోసం సేకరించిన భూమి విలువ పెరగడంతో పనుల్లో జాప్యం జరిగింది. సమస్య పరిష్కారం కావడంతో గత నెలలో పనులు పునఃప్రారంభమై ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం జీఎస్టీ రోడ్డులోని ఓ భాగంలో వంతెన నిర్మాణం పూర్తయింది. ఈ సందర్భంగా సీఎండీఏ అధికారులు మాట్లాడుతూ.. ప్రస్తుతం జీఎస్టీ రోడ్డులో ఒక భాగం వంతెన నిర్మాణం పూర్తయిందని, కాంక్రీట్ ఫ్రేమ్‌లు, విద్యుత్ దీపాలు, రూఫింగ్ పనులు ఈ నెలాఖరుకు ముగుస్తాయని తెలిపారు. జీఎస్టీ రోడ్డులో మరో వైపు వంతెన నిర్మాణ పనులు డిసెంబరు మొదటి వారంలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. పనులు ముగిసిన తరువాత వచ్చే ఏడాది జనవరి 15న వంతెనను పాదచారులకు అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు.

ప్రేమలతను కలిసిన ఆర్బీ ఉదయకుమార్

డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలతతో మాజీ మంత్రి ఆర్బీ ఉదయకుమార్

పారిస్, న్యూస్‌టుడే: డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలతను అన్నాడీఎంకే మాజీ మంత్రి ఆర్బీ ఉదయకుమార్ కలిశారు. మదురై తెప్పకుళంలో ఉన్న పైవంతెన సమీపంలో డీఎండీకే పోలింగ్ బూత్ ఏజెంట్ల సమావేశం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమలత నేతృత్వంలో సోమవారం జరిగింది. అన్నాడీఎంకే కూటమిలోకి డీఎండీకేను తీసుకొచ్చేందుకు చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఉదయకుమార్ కలవడం చర్చనీయాంశమైంది. ఆర్బీ ఉదయకుమార్ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రేమలత తల్లి ఇటీవల మృతిచెందారని, ఆ విషయమై పరామర్శించేందుకు వచ్చానని తెలిపారు. ఎలాంటి రాజకీయ కారణం లేదన్నారు. కూటమిపై అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి చెబుతారన్నారు.

చెన్నైలో రూ.200 కోట్లతో 11 బస్టాండ్ల నిర్మాణం

మంత్రి శేఖర్‌బాబు

అంబత్తూర్ పారిశ్రామికవాడలో బస్ టెర్మినల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న శేఖర్‌బాబు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నై నగరంలో సీఎండీఏ తరఫున రూ.200 కోట్ల వ్యయంతో 11 బస్టాండ్ల నిర్మాణం చేపడుతున్నామని సీఎండీఏ ఛైర్మన్, మంత్రి శేఖర్‌బాబు తెలిపారు. ఉత్తర చెన్నై అభివృద్ధి పథకం కింద సీఎండీఏ, జీసీసీ తరఫున చేపడుతున్న అనేక అభివృద్ధి పనులను సోమవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డీఎంకే ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్ధాంతరంగా ఆగిపోయిన కిళాంబాక్కం బస్ టెర్మినల్ నిర్మాణాన్ని పూర్తి చేశామని, అలాగే కుత్తంబాక్కం బస్ టెర్మినల్ పనులను ప్రారంభించామని, నేడు ముగింపు దశకు చేరుకున్నాయని, జనవరిలో అందుబాటులోకి తీసుకొస్తామని వివరించారు. కొళత్తూర్ నియోజకవర్గంలోని తిరువిక నగర్‌లో ఓ బస్టాండ్, 'పెరియార్ నగర్'లో మరో బస్టాండ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అదేవిధంగా మహాబలిపురం, చెంగల్పట్టులో కూడా బస్ టెర్మినల్ నిర్మాణాలు జరుగుతున్నాయని, చెన్నై నగరంలో రూ.200 కోట్ల వ్యయంతో 11 బస్టాండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. 1967లో నిర్మించిన బస్టాండ్‌ను 58 ఏళ్ల తరువాత పునరుద్ధరిస్తున్నామని చెప్పారు.

కార్తిక దీపోత్సవాలకు ఏర్పాట్ల పరిశీలన

తాత్కాలిక బస్టాండు పనులను పరిశీలిస్తున్న పురపాలక సంఘాల డైరెక్టరు మధుసూదన రెడ్డి, కలెక్టరు తర్పగరాజ్ తదితరులు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరాలయంలో ఈ నెల 21వ తేదీ నుంచి డిసెంబరు 7వ తేదీ వరకు కార్తిక మహా దీపోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా పురపాలక సంఘం తరఫున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఏర్పాట్లను పురపాలక సంఘాల డైరెక్టరు మధుసూదన రెడ్డి సోమవారం పరిశీలించారు. తాత్కాలిక బస్టాండులో ఏర్పాటు చేస్తున్న మరుగుదొడ్లు, ఇతర సదుపాయాలు, ఆరోగ్యశాఖ తరఫున చేస్తున్న పనులను పరిశీలించారు. వెంట జిల్లా కలెక్టరు తర్పగరాజ్, ఎస్పీ సుధాకర్, జిల్లా రెవెన్యూ అధికారి రామ్‌ప్రతిభన్, పురపాలక కమిషనర్ సెల్వబాలాజీ తదితరులు ఉన్నారు.

రాళ్ల క్వారీ ఏర్పాటుకు అనుమతివ్వొద్దు

వినతిపత్రాలు చూపుతున్న గ్రామస్థులు

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి శివసుబ్రమణియన్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార సమావేశం జరిగింది. వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కాట్పాడి సమీపం మేల్పాడి, మగిళమండలానికి చెందిన ప్రజలు సమర్పించిన వినతిలో... తమ ప్రాంతంలో కొండపై రాళ్ల క్వారీ ఏర్పాటు చేయడానికి పనులు జరుగుతున్నాయని, కొండపై బాంబులు పెట్టి పేల్చడంతో ప్రకంపనలు ఏర్పడి వన్యప్రాణులు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా సుబ్రహ్మణ్యస్వామి కొండ చుట్టూ రథం ఊరేగింపు జరుగుతుందని, కావున రాళ్ల క్వారీ ఏర్పాటుకు అనుమతి ఇవ్వకూడదని విన్నవించారు.

ఏనుగుల బాటలో నిర్మించిన ఇల్లు కూల్చివేత

ఇంటిని కూలుస్తున్న దృశ్యం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా గూడలూర్ సమీపంలోని అరటి తోట ప్రాంతంలో ఏనుగుల మార్గంలో నిర్మించిన ఇంటిని కూల్చివేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా యంత్రాంగం ఇంటి యజమానికి వారం రోజులు గడువు ఇచ్చింది. ఆయన పట్టించుకోనందున సోమవారం గూడలూర్ బీడీవో సహా ఇతర అధికారుల సమక్షంలో ప్రొక్లెయినర్ సాయంతో ఇంటిని కూల్చివేశారు.

ఉచిత ఇళ్లు కేటాయించాలని హిజ్రాల ఆందోళన

తిరునెల్వేలి, న్యూస్‌టుడే: ఉచిత ఇళ్లు కేటాయించాలని కోరుతూ అంబాసముద్రం సమీపంలోని తెంగుపాప్పాంకుళం ప్రాంతానికి చెందిన 15 మంది హిజ్రాలు సోమవారం తిరునెల్వేలి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. తమ కోరికలతో కలెక్టరుకు వినతిపత్రాన్ని అందజేసేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన వారు కార్యాలయం గేట్లను తోసుకొని లోపలికి చొచ్చుకెళ్లారు. కలెక్టర్ ఛాంబర్ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు వారిని హెచ్చరించడంతో ప్రధాన ద్వారం వద్ద ఆందోళనకు దిగారు. తమకు కలైజ్ఞర్ కనవు ఇల్లం పథకం కింద వెంటనే ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతవరకు ఆందోళన విరమించమని స్పష్టం చేశారు.

అన్నాడీఎంకే కూటమి విజయం ఖాయం

☛ జీకే వాసన్

పళనిసామిని సత్కరిస్తున్న జీకే వాసన్

టీనగర్, న్యూస్‌టుడే: రానున్న ఎన్నికల్లో అన్నాడీఎంకే నేతృత్వంలోని కూటమి విజయం సాధించడం ఖాయమని తమిళ మానిల కాంగ్రెస్ అధ్యక్షుడు జీకే వాసన్ తెలిపారు. సోమవారం అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామిని సేలంలోని ఆయన నివాసంలో కలిసిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పళనిసామిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈపీఎస్ రాష్ట్రంలోని 173 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ పర్యటించారని, ప్రజల సమస్యలను తెలుసుకున్నారని పేర్కొన్నారు. ఆయన పర్యటనతో రాష్ట్రంలో డీఎంకేకు వ్యతిరేకమైన ఓట్ల శాతం పెరిగినట్లు గుర్తించామన్నారు. తాము ప్రజా సేవ చేయడంతో పాటు బలమైన కూటమి ఏర్పరిచామని, దీంతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి గెలిచే వాతావరణాన్ని సృష్టించినట్లు తెలిపారు. ఇంకా చాలా పార్టీలు తమతో చేయి కలపడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. డీఎంకే పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు.

వైభవంగా కార్తిక సమారాధన

రుద్రాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు ✦ దీపాలు వెలిగిస్తున్న భక్తులు

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై జార్జిటౌన్‌లోని ఆర్య వైశ్య శివ భక్త సమాజం ఆధ్వర్యంలో 63వ కార్తిక సోమవార సమారాధన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో వైభవంగా జరిగింది. ముందుగా దేవస్థాన ప్రధాన అర్చకులు భాస్కర పంతుల బృందం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి మహా మండపంలో ఏర్పాటు చేసిన ఉసిరి మొక్కల వద్ద దీపాలు వెలిగించి పూజలు చేశారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని కన్వెన్షన్ హాల్‌లో దాదాపు 2000 మందికి సమారాధన పేరిట తెలుగు వంటకాలతో కూడిన విందు భోజనం ఏర్పాటు చేశారు. మరోవైపు అన్నదానం నిర్వహించారు. సమాజం అధ్యక్షులు అమరా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ... 1961 నుంచి ఏటా కార్తిక మాసం చివరి సోమవారం రాత్రి దాతలు, ధర్మసంస్థల సహకారంతో సమారాధన నిర్వహిస్తున్నామన్నారు. కొవిడ్ సమయంలో రెండేళ్లపాటు జరుపలేదన్నారు. కార్యదర్శి దేసు లక్ష్మీనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి మూలవిరాట్టును బంగారు ఆభరణాలతో, ఉత్సవమూర్తిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు.

ఈ-స్పోర్ట్స్ విజేతలకు బహుమతి ప్రదానం

కప్పు అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై నెహ్రూ ఇండోర్ స్టేడియంలో 'చెన్నై ఈ-స్పోర్ట్స్ గ్లోబల్ ఛాంపియన్‌షిప్ 2025' పోటీల్లో భాగంగా ఆదివారం రెండో విడతగా జరిగిన బీజీఎంఐ పోటీల్లో విజేత జట్లకు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ బహుమతులు ప్రదానం చేశారు. రాష్ట్ర యువజన సంక్షేమ, క్రీడాభివృద్ధి శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి అతుల్య మిశ్రా, క్రీడాభివృద్ధి కమిషన్ సభ్య కార్యదర్శి జె.మేఘనాథ్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వేలూరులో నగదు స్వాధీనం కేసు విచారణ నేటికి వాయిదా

వేలూరు, న్యూస్‌టుడే: 2019 పార్లమెంట్ ఎన్నికల సమయంలో రూ.11కోట్లు స్వాధీనం చేసుకున్న కేసు విచారణ మంగళవారానికి వాయిదా పడింది. విచారణ వేలూరు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో జరుగుతోంది. పూంజోలై శ్రీనివాసన్, దామోదరన్ సోమవారం విచారణకు హాజరయ్యారు. వేలూరు ఎంపీ కదిర్ ఆనంద్ రాకపోవడంతో న్యాయమూర్తి శక్తికుమార్ విచారణ వాయిదా వేశారు. పలుమార్లు విచారణకు హాజరుకాకపోవడంతో పూంజోలై శ్రీనివాసన్‌ను రెండు గంటలపాటు కూర్చోబెట్టారు.

కోవైలో కార్ రేసింగ్ ఛాంపియన్‌షిప్

ట్రాక్‌పై పరుగులు తీస్తున్న రేస్ కార్లు

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: జాతీయ కార్ రేసింగ్ ఛాంపియన్‌షిప్‌లో బెంగళూరు ఆటగాడు ట్రోఫీ గెలుచుకున్నాడు. కోయంబత్తూరు చెట్టిపాళ్యంలో శని, ఆదివారాల్లో కార్ రేసు జరిగింది. ఏపీజీ ఫార్ములా-4 రేస్‌లో బెంగళూరుకు చెందిన ధ్రువ్ గోసామి విజేతగా నిలిచాడు. రుగన్ ఆల్వా రెండోస్థానం, దిల్జిత్ మూడోస్థానంలో నిలిచారు. నోవిస్ కప్ పోటీలో భువన్ భాను మొదటిస్థానం, పొళ్లాచ్చికి చెందిన లోకేశ్ రవి రెండోస్థానం, అభిజిత్ మూడోస్థానంలో నిలిచారు. మోటార్ సైకిల్ స్టంట్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అధికారులకు అభినందనలు

ముఖ్యమంత్రికి అవార్డులు చూపుతున్న అధికారులు

చెన్నై, న్యూస్‌టుడే: హరియాణాలో జరిగిన సదస్సులో అవార్డులు అందుకున్న ప్రభుత్వ అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు. హరియాణాలో జరిగిన 18వ అర్బన్ మొబిలిటీ ఇండియా సదస్సులో దేశంలోనే ఉత్తమ రవాణా వ్యవస్థ కలిగిన నగరంగా చెన్నై మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌కు అవార్డు ప్రదానం చేశారు. 'మెట్రో రైల్ విత్ ది బెస్ట్ మల్టీ మోడల్ ఇంటెగ్రేషన్' విభాగం, మెట్రోరైలు ప్రయాణికులకు ఉత్తమ, సంతృప్తికరమైన సేవలు అందిస్తున్న విభాగం కింద మరో రెండు అవార్డులను రాష్ట్ర ప్రభుత్వం పొందింది. సచివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను సోమవారం మంత్రి శివశంకర్, ప్రత్యేక ప్రయత్నాలుశాఖ అదనపు ప్రధానకార్యదర్శి గోపాల్, చెన్నై మెట్రోరైల్ లిమిటెడ్ ఎండీ సిద్ధిక్, రవాణాశాఖ ముఖ్యకార్యదర్శి షణ్‌చోంగం జటక్ చిరు కలిసి అవార్డులను చూపారు.

ఉద్యోగ నియామకపత్రాల అందజేత

నియామకపత్రాలు అందజేస్తున్న మంత్రి మనో తంగరాజ్

టీనగర్, న్యూస్‌టుడే: తమిళనాడు పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్యలో ఖాళీగా ఉన్న 13 పోస్టులకు తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేసే కార్యక్రమం సోమవారం చెన్నైలోని సచివాలయంలో జరిగింది. రాష్ట్ర పాడి పరిశ్రమలశాఖ మంత్రి మనో తంగరాజ్ ఎంపికైన వారికి నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంక్షేమ శాఖ కార్యదర్శి సుబ్బయ్యన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మేల్‌మరువత్తూరులో పలు రైళ్లకు తాత్కాలిక హాల్ట్

సైదాపేట, న్యూస్‌టుడే: పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మేల్‌మరువత్తూరులో తాత్కాలిక హాల్ట్ కల్పించినట్లు దక్షిణ రైల్వే ఓ ప్రకటనలో తెలిపింది. ఆ మేరకు ఇరుముడి/తైపూసం సందర్భంగా లోకమాన్య తిలక్, ఎగ్మూర్ మదురై వైగై సూపర్‌ఫాస్ట్, మదురై పాండియన్ సూపర్‌ఫాస్ట్, హజ్రత్ నిజాముద్దీన్ తిరుక్కురల్ ఎక్స్‌ప్రెస్, సంపర్క్రాంతి ఎక్స్‌ప్రెస్, తిరుచ్చి రాక్‌ఫోర్ట్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, పొదిగై సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, ఎగ్మూర్-నాగర్‌కోవిల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, కొల్లం ఎక్స్‌ప్రెస్, రామేశ్వరం ఎక్స్‌ప్రెస్, కారైక్కాల్ ఎక్స్‌ప్రెస్, మన్నార్గుడి ఎక్స్‌ప్రెస్, కన్నియాకుమరి-బనారస్ కాశీ తమిళ్ ఎక్స్‌ప్రెస్, తంజావూరు ఉజావన్ ఎక్స్‌ప్రెస్, జోధ్‌పూర్-తిరుచ్చి (హంసఫర్) ఎక్స్‌ప్రెస్, రామేశ్వరం-ఫిరోజ్‌పూర్ (హంసఫర్ ఎక్స్‌ప్రెస్) తదితర పలు రైళ్లు మేల్‌మరువత్తూరు స్టేషన్‌లో డిసెంబరు 15 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఒక నిమిషంపాటు ఆగుతాయి.

30ఏళ్ల తర్వాత నా పాటలకు ఆదరణ

● సంగీత దర్శకుడు దేవా

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తన పాటలకు 30ఏళ్ల తర్వాత ఆదరణ లభిస్తోందని సినీ సంగీత దర్శకుడు దేవా హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఆదివారం కరూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను ఐటమ్, గానా, పాశ్చాత్య, జానపద గీతాలు తదితర పలు శ్రావ్యమైన పాటలను స్వరపరచి పాడినట్టు తెలిపారు. అయితే తాను కేవలం గానా పాటలను మాత్రమే పాడతానని చాలామంది అనుకుంటున్నారని పేర్కొన్నారు. గానా పాటలు తనని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేశాయని చెప్పారు. ప్రస్తుతం చాలా మంది కాపీరైట్ అడుగుతున్నారని, కానీ తాను దాని గురించి ఆలోచించడం లేదన్నారు. ప్రస్తుతం మూడు చిత్రాలకు సంగీతం సమకూర్చుతున్నాని చెప్పారు. పాత పాటలను రీమిక్స్ చేసినంత మాత్రాన ప్రస్తుత పాటలు మంచిగా కంపోజ్ చేయలేదని చెప్పలేమని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రికి 'కంబోడియా' పుస్తకం అందజేత

స్టాలిన్‌కు పుస్తకాన్ని అందిస్తున్న రుచి ప్రీతం

చెన్నై, న్యూస్‌టుడే: కంబోడియా సంస్కృతిలో భారతదేశ మహారాజులు వహించిన పాత్రపై ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కుమార్ జయంత్ సతీమణి రుచి ప్రీతం 'కంబోడియా' పేరిట పుస్తకాన్ని రాశారు. కంబోడియాలో పల్లవులు, చోళులు, నిర్మాణాల ప్రత్యేకతలు వివరించారు. సోమవారం ఆమె సచివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కలిసి పుస్తకప్రతిని అందించారు.

క్షతగాత్రులు కోలుకోవాలి..

చెన్నై, న్యూస్‌టుడే: మదీనాలో జరిగిన వాహన ప్రమాదంపై ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... భారత్ నుంచి మక్కా యాత్ర ముగించుకుని మదీనా వెళ్తున్న పలువురు ప్రాణాలు కోల్పోయిన వార్త తెలిసి దిగ్భ్రాంతి చెందానన్నారు. బంధువులను కోల్పోయి పరితపిస్తున్న కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్లు తెలిపారు. క్షతగాత్రులు వైద్య చికిత్సలతో పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కాలువలో పడిన వేట కుక్క సురక్షితం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: మేట్టూర్ జలాశయం కుడి కాలువలో ఓ వేట కుక్క పడి ప్రాణాలతో పోరాడుతుండటాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం మేరకు చెన్నంపట్టి అటవీ సర్కిల్ సిబ్బంది కాలువలో వల విసిరి చాలా సేపు శ్రమపడి కుక్కను రక్షించారు. అనంతరం దానిని అడవిలో విడిచి పెట్టారు.

EENADU Classifieds JOBS

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG).

కేరళలో అమీబా వైరస్ వ్యాప్తి

స్థానిక సంస్థలకు ఆరోగ్యశాఖ కీలక సూచనలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కేరళలో అమీబా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్నందున రాష్ట్రంలోని జలవనరులలో స్నానం చేయడానికి నిషేధించాలని ప్రజారోగ్య శాఖ స్థానిక సంస్థలకు సూచించింది. కలుషిత నీటిలో అమీబా వైరస్ వలన 'ఎన్సెఫాలిటిస్' అనే వ్యాధి కేరళలో వ్యాపిస్తోంది. ఇప్పటికే దీనివల్ల కొంతమంది ప్రాణాలు కోల్పోయినట్టు నివేదికలు స్పష్టం చేశాయి. అపరిశుభ్రమైన నీటిలో స్నానం చేస్తున్నపుడు శ్వాసనాళంలోకి ఈ రకమైన వైరస్ ప్రవేశించి వ్యాధికి కారణమవుతాయి. తద్వారా జ్వరం, వాంతులు, తల తిరగడం, తల నొప్పి, మానసిక గందరగోళానికి గురవడం, మూర్ఛ తదితర లక్షణాలు కనిపిస్తాయి. అత్యవసరంగా చికిత్స పొందకుంటే ప్రాణాలకే ప్రమాదం. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజారోగ్య శాఖ సంచాలకుడు డాక్టర్ సోమసుందరం స్థానిక సంస్థలకు కొన్ని సూచనలు జారీ చేశారు. నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు నిల్వ ఉన్న నీరు, మురికి, కలుషితమైన నీటిలో స్నానం చేయకూడదని, స్థానిక సంస్థలు చెరువులు సహా అన్ని నీటి వనరులు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని ప్రైవేట్, ప్రభుత్వ ఈత కొలనులను శుభ్రంగా ఉంచాలని, నీటిలో కొంత క్లోరిన్ కలపాలని చెప్పారు. ఈ లక్షణాలతో ఆస్పత్రులకు వస్తున్న వారిని ఇంటెన్సివ్ మెడికల్ మానిటరింగ్ చేయాలని, అవసరమైతే సంబంధిత సౌకర్యాలున్న ఆస్పత్రులకు పంపాలని సూచించారు.

శబరిమలై భక్తులకు ఆందోళన వద్దు

ఆర్కేనగర్: అమీబా వైరస్ వ్యాప్తిపై తమిళనాడు నుంచి శబరిమలైకు వెళ్లే భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఆరోగ్యశాఖ సూచించింది. నీటి వనరులలో స్నానం చేసేటప్పుడు ముక్కులోకి నీరు వెళ్లకుండా చూసుకోవాలని, అక్కడి నుంచి తిరిగొచ్చినవారు మూడు రోజులపాటు జ్వరం, తలనొప్పి, ఒంటినొప్పులు, వాంతులు, రుచి మారడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలన్నారు. శబరిమలైకు వెళ్లేవారికి ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే అందుకు సంబంధించి పత్రాలు వెంట తీసుకెళ్లడం మంచిదని పేర్కొంది. కొండ ఎక్కే సమయంలో మధ్యమధ్యలో విశ్రాంతి తీసుకొని ఎక్కాలని, మరుగుదొడ్లు ఉపయోగించిన తర్వాత శుభ్రంగా చేతులు కడుక్కోవాలని సూచించింది.

మదీనా దుర్ఘటనపై నేతల సంతాపం

సైదాపేట, న్యూస్‌టుడే: తెలంగాణ నుంచి మక్కా యాత్రకు వెళ్లి బస్సు ప్రమాదంలో చిక్కుకుని భారతీయులు మృతి చెందటం వేదన కలిగించిందని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి తెలిపారు. మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వాలు తగిన సాయం అందించాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ ప్రకటనలో కోరారు.

మేకెదాటుపై తంజావూర్‌లో నిరసన

ప్రతులను కాలుస్తున్న నిరసనకారులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: మేకెదాటు ఆనకట్ట వ్యవహారంలో తంజావూర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి కావేరి హక్కుల పునరుద్ధరణ కమిటీకి చెందిన 50మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. 2018లో తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన కేసు కొట్టివేస్తూ, మేకెదాటు వద్ద ఆనకట్ట నిర్మాణానికి కర్ణాటక వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికను సమర్పించి, కేంద్ర జల వనరుల శాఖ ఆమోదం కోసం పంపడంపై ఎలాంటి అడ్డంకుల్లేవని సుప్రీంకోర్టు తెలిపింది. దీనిని ఖండిస్తూ సోమవారం తంజావూర్‌లోని తపాలా కార్యాలయం ఎదుట సుప్రీంకోర్టు తీర్పు ప్రతులను కాల్చివేసి కమిటీ కోశాధికారి మణిమొళియన్ నేతృత్వంలో నిరసన నిరసన తెలిపారు.

(c) eenadu

పిల్లలతో డ్యాన్స్ చేస్తున్న షెరీఫ్ ✦ హాజరైన కెనీషా, రవి మోహన్

చిన్నారులకు ఉచిత డ్యాన్స్ శిక్షణ

చెన్నై, న్యూస్‌టుడే: షెరీఫ్ డ్యాన్స్ కంపెనీ (ఎస్‌డీసీ) వ్యవస్థాపకుడు, ప్రముఖ నృత్య దర్శకుడు షెరీఫ్ సినీ రంగం, పలు డ్యాన్స్ రియాలిటీ షోల కోసం రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నారు. గత 20ఏళ్లుగా ఈ సేవలు అందిస్తున్న నేపథ్యంలో ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు ఉచితంగా నృత్య శిక్షణ అందించడానికి ప్రస్తుతం www.SherifMoves.com అనే వెబ్‌సైట్‌ను రూపొందించారు. ఇందులో ఆసక్తిగల వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. చెన్నై నగరంలో జరిగిన కార్యక్రమంలో దీనిని అగరం ఫౌండేషన్ జయశ్రీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నటులు రవి మోహన్, కరుణాస్, గాయని కెనీషా, దర్శకులు పొన్‌రామ్, కార్తిక్ యోగి తదితరులు పాల్గొన్నారు.

కొంబుసీవికి తండ్రీకుమారుల గానం

చెన్నై, న్యూస్‌టుడే: స్టార్ సినిమాస్ ముకేశ్ చెల్లయ్య నిర్మాణంలో పొన్‌రామ్ దర్శకత్వం వహించిన చిత్రం 'కొంబుసీవి'. ఇందులో సుప్రీంస్టార్ శరత్‌కుమార్‌తో కలిసి దివంగత నటుడు విజయకాంత్ చిన్న కుమారుడు షణ్ముగ పాండియన్ నటించారు. డిసెంబరులో చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా కోసం సంగీత దర్శకులు ఇళయరాజా, ఆయన తనయుడు యువన్ శంకర్‌రాజా కలిసి తొలిసారి ఓ పాటను పాడారు. గేయ రచయిత పా.విజయ్ రాసిన 'అమ్మా ఎన్ తంగకని..' అంటూ భావోద్వేగంతో కొనసాగే ఈ పాట చిత్రానికే హైలెట్‌గా ఉంటుందని చిత్రబృందం ఆశాభావం వ్యక్తం చేసింది.

ఇళయ రాజా, యువన్ శంకర్‌రాజా తదితరులు

అన్నాడీఎంకేకు మద్దతు

రాజకంబళం తొట్టియ నాయకర్ వర్గీయులతో పళనిసామి

టీనగర్, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంఘం అన్నాడీఎంకేకి పూర్తి మద్దతుగా నిలుస్తుందని రాజకంబళం తొట్టియ నాయకర్ సామాజికవర్గ సంఘం ప్రతినిధులు ప్రకటించారు. సంఘ ప్రతినిధులు సోమవారం అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామిని సేలంలోని ఆయన నివాసంలో కలిసి మాట్లాడారు. తమ సామాజిక వర్గానికి కుల ధ్రువీకరణపత్రాల జారీలో ఉన్న గందరగోళాన్ని తొలగించాలని కోరారు. సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈపీఎస్ హామీ ఇచ్చారు. అదేవిధంగా మద్దతు ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆహార వ్యర్థాల నుంచి బయో ప్లాస్టిక్

☛ తయారు చేసిన సవిత వర్సిటీ పరిశోధకులు

సైదాపేట, న్యూస్‌టుడే: ఆహార వ్యర్థాలు, అంతర తామర నుంచి బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ తయారీని చెన్నై సవిత వర్సిటీ అధ్యయన బృందం కనిపెట్టింది. వర్సిటీ వ్యర్థాల నిర్వహణ, పునరుత్పాదక శక్తి కేంద్రం అధ్యక్షుడు అశోక్‌కుమార్ నేతృత్వంలో పరిశోధన సాగింది. తక్కువ ఖర్చుతో, పర్యావరణానికి హాని కలిగించని విధంగా ఈ బయోప్లాస్టిక్ సిద్ధం చేసినట్లు 2026 పూర్తయ్యేలోపు ఉపయోగంలోకి తేనున్నట్లు తెలిపారు. సాధారణంగా అంతర తామర నీటిలో పెరిగేటప్పుడు ఆ నీరు కలుషితమవుతుందని, దాన్ని బయటకు తీసి ఎండబెట్టి, కొన్ని రసాయనాలు కలిపి బయోప్లాస్టిక్‌ను తయారు చేశామని పేర్కొన్నారు. వన్‌టైమ్ యూజ్ ప్లాస్టిక్ సంచులకు లోపల పూసే పాలిథిన్‌కు ప్రత్యామ్నాయంగా బయో ప్లాస్టిక్ పూతను కనిపెట్టామని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి, సాయం అందిస్తే వచ్చే తరానికి ప్లాస్టిక్ కాలుష్యం లేని ఆరోగ్యవంతమైన భవిష్యత్తు అందించవచ్చని తెలిపారు.

బయోప్లాస్టిక్ చూపుతున్న అశోక్‌కుమార్

సంబా సీజన్‌కు 2.44 లక్షల కిలోల వరి విత్తనాలు సిద్ధం

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లాలో సంబా వరినాట్ల సీజన్‌కు అన్ని రకాలకు చెందిన 2.44 లక్షల కిలోల విత్తనాలను సిద్ధంగా ఉంచామని జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ పి.ప్రేమశాంతి తెలిపారు. సోమవారం ఆమె విడుదల చేసిన ప్రకటనలో.. జిల్లాలోని ఎనిమిది తాలూకాల్లో 1.65 లక్షల ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయని, రైతులు సంబా, నవర, సొర్ణవారి సీజన్లలో వరి సాగు చేస్తారని పేర్కొన్నారు. ఇందుకుగాను ప్రైవేట్ దుకాణాల ద్వారా విత్తనాలను కొనుగోలు చేస్తున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ తరఫున 50శాతం రాయితీలో విత్తనాలను విక్రయిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున రైతులు సాగుకు సన్నాహాలు చేస్తున్నారని, వ్యవసాయశాఖ నుంచి 3.25 లక్షల కిలోల వరి విత్తనాలను కొనుగోలు చేశారని చెప్పారు. ఇదిలా ఉండగా పొన్ని వరి విత్తనాలు సహా అన్ని రకాల 2.44 లక్షల కిలోల వరి విత్తనాలను వ్యవసాయశాఖ కార్యాలయాల్లో సిద్ధంగా ఉంచామని వివరించారు. కొనుగోలు చేయాలనుకునే రైతులు ప్రాంతీయ వ్యవసాయశాఖ కార్యాలయాలకు వెళ్లి భూమి పత్రాలను, ఆధార్ కార్డులను చూపించి పొందవచ్చని సూచించారు.

సదుపాయాలు కల్పించాలని నిరాహార దీక్ష

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కనీస సదుపాయాలు కల్పించాలని నిరాహార దీక్ష చేస్తున్న ప్రజలను పోలీసులు అరెస్టు చేశారు. తిరుప్పత్తూరు జిల్లా ఆంబూరు వద్ద దేవలాపురం పంచాయతీ పరిధిలోని బాంకిషాప్, బేస్ ఇమాం నగర్, స్టార్ సిటీ, గోల్డెన్ సిటీ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ, రోడ్డు, తాగునీరు, వీధి దీపాలు వంటివి లేవు. సదుపాయాలు కల్పించాలని కోరుతూ సోమవారం బాంకిషాప్ ప్రాంతంలో ప్రజలు నిరాహార దీక్ష చేపట్టారు. పోలీసులు 20మందికి పైగా వ్యక్తులను అరెస్టు చేసి ప్రైవేటు వివాహ మండపానికి తరలించారు.

నిరసనకారులను అరెస్టు చేస్తున్న పోలీసులు

చెన్నై మెరినా బ్లూఫ్లాగ్ బీచ్‌లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకిస్తున్న ప్రజలు

– న్యూస్‌టుడే, చెన్నై

సంగమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టులోని పార్వతి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాస ప్రదోషోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం మూలవర్లకు, సాయంత్రం నంది విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను అలంకరించి మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్తిక, అయ్యప్పస్వామి మకర దీపోత్సవాల సందర్భంగా పళ్లిపట్టు బస్టాండు వద్దనున్న పార్వతీ సమేత సంగమేశ్వరస్వామి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. గోపురాలకు రంగురంగుల పెయింటింగులు వేస్తున్నారు.

ఆలయానికి రంగులు వేస్తున్న దృశ్యం

'ఎస్‌ఐఆర్' పనుల పరిశీలన

తిరునెల్వేలి, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లాలోని దిసైయన్‌విలై ప్రాంతంలో జరుగుతున్న ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్) పనులు జరుగుతున్నాయి. ఈ పనులను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అయిన సుకుమార్ సోమవారం పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, అందులోని వివరాలను యాప్‌లో నమోదు చేయడంలో అధికారులు తప్పులు చేయవద్దని, త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

విధుల్లో ఉన్న అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుకుమార్

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

ఓఎన్.కొత్తూరు(గుడుపల్లె), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లా గుడుపల్లె మండలం ఓఎన్. కొత్తూరు పంచాయతీ పరిధి కొత్తచెరువులో ఓ యువకుడి మృతదేహాన్ని స్థానికులు సోమవారం గుర్తించారు. సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడు కృష్ణగిరి జిల్లా హోసూరుకు చెందిన గోకుల్‌కుమార్(25)గా గుర్తించారు. ఒంటిపై గాయాలుండటంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గోకుల్ కుమార్ (పాతచిత్రం)

రూ.6కి చేరిన కోడిగుడ్డు ధర

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మొదటిసారిగా కోడిగుడ్డు కొనుగోలు ధర రూ.6కి చేరింది. నామక్కల్ ప్రాంతంలోని కోళ్ల ఫారాలలో రోజుకు 6 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతాయి. ఇక్కడి గుడ్ల ధరను నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (ఎన్‌ఈసీసీ) నిర్ణయిస్తుంది. 2024 డిసెంబరు 9వ తేదీ ఫాం కొనుగోలు ధర రూ.5.90గా నిర్ణయించారు. ఈ నెల 14న మళ్లీ అదే ధరకు చేరుకోగా 15వ తేదీ రూ.5.95కు పెరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారం ఎన్‌ఈసీసీ జోనల్ అధ్యక్షుడు సింగరాజ్ నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో గుడ్డు ధర రూ.6గా నిర్ణయించారు. అదేవిధంగా గుడ్ల కోడి ధర కిలో రూ.112, మాంసపు కోడి ధర కిలో రూ.104గా నిర్ణయించారు.

అయ్యప్ప దీక్షలు ప్రారంభం

ప్యారిస్: దీక్ష స్వీకరిస్తున్న భక్తులు ● తిరుత్తణి: సుందర వినాయక ఆలయంలో...

ప్యారిస్, న్యూస్‌టుడే: కార్తిక మాసం సోమవారం ప్రారంభమైన సందర్భంగా మండల పూజ కోసం శబరిమలై అయ్యప్పస్వామి ఆలయాన్ని తెరిచారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆలయాల్లో గురుస్వాముల చేతుల మీదుగా భక్తులు అయ్యప్ప దీక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా తిరుప్పోరూరులోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు తరలివచ్చారు. సోమవారం తెల్లవారుజాము నుంచే సముద్రంలో పుణ్య స్నానాలు చేసి ఆలయం లోపల, బయట షణ్ముగ విలాసం మండపం ముందు గురు స్వాముల చేతుల మీదుగా దీక్ష స్వీకరించారు. ☛ **తిరుత్తణి:** తిరువళ్లూరు జిల్లా తిరుత్తణిలోని మురుగన్ ఆలయం సమీపంలో ఉన్న సుందర వినాయక ఆలయం సహా అనేక దేవాలయాలలో అయ్యప్ప భక్తులు గురుస్వాముల సమక్షంలో దీక్ష స్వీకరించారు. * ☛ **వేలూరు:** వేలూరు జిల్లా కాట్పాడి రోడ్డులోని విష్ణు దుర్గ అమ్మన్ ఆలయ ప్రాంగణంలోని అయ్యప్పస్వామి సన్నిధి, కాట్పాడి-చిత్తూరు బస్టాండులోని అయ్యప్ప ఆలయం, వల్లలార్‌లోని అయ్యప్ప ఆలయం సహా పలు మందిరాల్లో భక్తులు దీక్ష స్వీకరించారు.

వేలూరు: కాట్పాడిలోని అయ్యప్ప మందిరంలో... ● తిరునెల్వేలి: పాపనాశం తామరభరణి నది ఒడ్డునున్న వినాయక ఆలయంలో మాల ధరించిన భక్తులు

ఎల్లయమ్మన్ ఆలయ ప్రాంతంలో బస్ షెల్టర్ల నిర్మాణం

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా చెయ్యూర్ సమీపం ఇడైక్కళినాడు పట్టణ పంచాయతీ పరిధిలో ఎల్లయమ్మన్ ఆలయం ఉంది. ఈ ప్రాంతం ఈస్ట్ కోస్ట్ రోడ్డులో ప్రధాన బస్‌స్టాప్. అక్కడ చెన్నై, పుదుచ్చేరి, కడలూర్ సహా తీర జిల్లాలకు వెళ్లే బస్సులు ఆగి వెళ్తాయి. ఈ క్రమంలో చెన్నై నుంచి పుదుచ్చేరి వెళ్లే వైపు చెయ్యూర్ నియోజకవర్గ అభివృద్ధి నిధుల కింద రూ.10 లక్షల వ్యయంతో బస్ షెల్టర్, కాంచీపురం ఎంపీ నిధుల కింద పుదుచ్చేరి నుంచి చెన్నై వెళ్లే వైపు రూ.10 లక్షల వ్యయంతో మరో బస్ షెల్టర్ నిర్మించనున్నారు. టెండర్ ప్రక్రియ ముగిసిన తరువాత పనులు ప్రారంభిస్తారు.

నేటి నుంచి పొయ్‌గై డ్యామ్ నీటి విడుదల

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కన్నియాకుమరి జిల్లా తోవాళై సమీపం ఆరల్‌వాయ్‌మొళి గ్రామం వద్ద ఉన్న పొయ్‌గై జలాశయం నుంచి తోవాళై సర్కిల్, తిరునెల్వేలి జిల్లా రామనాథపురం సర్కిల్‌లకు సాగుకు మంగళవారం నుంచి డిసెంబరు 3వ తేదీ వరకు 16 రోజులపాటు 30 ఘనపుటడుగుల నీటిని విడుదల చేయడానికి ప్రభుత్వం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తద్వారా కన్నియాకుమరి జిల్లా తోవాళై సర్కిల్, తిరునెల్వేలి జిల్లా రామనాథపురం సర్కిల్‌లో ఉన్న ఆరల్‌వాయ్‌మొళి, కుమారపురం, పళవూర్ గ్రామాలలోని 450.24 ఎకరాలకు లబ్ధి చేకూరనుందని జలవనరుల శాఖ అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

మృత్యుంజయునికి విశేషాభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమృత్యుంజయస్వామికి కార్తిక సోమవారం సందర్భంగా విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు జరిపారు. స్వామివారికి గోక్షీరం, వివిధ పూజా ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణలు పూర్తయ్యాక ధూప, దీప, నివేదన సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

అలంకరణలో మృత్యుంజయ శివలింగం

ముక్కంటి దర్శనానికి పోటెత్తిన భక్తులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కార్తిక మాస చివరి సోమవారం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఆలయ తెరిచే సమయానికే అన్ని క్యూలైన్లు నిండిపోయాయి. ఆలయ ప్రాంగణంలో కార్తిక దీపాలు పెద్ద ఎత్తున వెలిగించారు. ఉదయం నుంచి రాత్రి ఆలయం మూత వేసే వరకు దాదాపు 40 వేల మంది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు, ఆర్జిత సేవల టికెట్లు, ప్రసాద విక్రయాలు భారీగా జరిగాయి.

పోక్సో కేసులో నిందితుడి అరెస్టు

అరుణ్‌కుమార్

వేలూరు: తిరుప్పత్తూరు జిల్లా కన్నడికుప్పం ప్రాంతానికి చెందిన ఓ బాలిక కొన్ని రోజుల క్రితం అయ్యనూరులోని ఏటీఎం కేంద్రంలో నగదు విత్‌డ్రా చేస్తుండగా అక్కడికొచ్చిన ఓ వ్యక్తి తనకు కూడా నగదు తీసివ్వాలని కోరాడు. అనంతరం లైంగికంగా వేధించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఆంబూరు గ్రామీణ పోలీసులు దర్యాప్తు చేపట్టి వేలూరు జిల్లా పాత కాట్పాడికి చెందిన అరుణ్‌కుమార్‌ను ఆదివారం అరెస్టు చేశారు. దర్యాప్తులో.. అతను ఆంబూరు సమీపం వీరాంకుప్పం ఏటీఎం కేంద్రంలో నగదు తీస్తున్న ఓ మహిళకు సాయం చేస్తున్నట్లు నటించి రూ.23వేలు, ఇలానే మేల్‌కూర్మాపాళ్యంలో ముత్తు అనే వ్యక్తి వద్ద రూ.17వేలు కాజేసినట్లు తెలిసింది. ఈ రెండు ఘటనలపై ఉమరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారని తేలింది. ఈ నేపథ్యంలో ఆంబూరు పోలీసులు అరుణ్‌కుమార్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి సోమవారం రిమాండుకు తరలించారు.

బాలికను పెళ్లి చేసుకున్న యువకుడు...

వేళచ్చేరి: కడలూర్ జిల్లా చిదంబరం సమీపం పరంగిపేటకు చెందిన చిన్నదురై కుమారుడు రాజారామ్(26) అదే ప్రాంతానికి చెందిన 15ఏళ్ల బాలికను రెండేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. ప్రస్తుతం బాలిక 4 నెలల గర్భవతి. దీని గురించి కమ్మాపురం పంచాయతీ యూనియన్ మహిళా సంక్షేమ అధికారి చిదంబరం మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి బాలికను వివాహం చేసుకోవడంతో పోక్సో చట్టం కింద రాజారామ్‌ను సోమవారం అరెస్టు చేశారు. బాల్య వివాహం చేసిన బాలిక తల్లిదండ్రులు సహా ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

హత్యాయత్నం కేసులో నలుగురు...

విల్లివాక్కం: వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. కృష్ణగిరి జిల్లా హోసూరు సమీపంలోని తొరప్పల్లి అగ్రహారం ప్రాంతానికి చెందిన వెంకట్రాజ్(30) రుణాలు వసూలు చేసే సంస్థలో పని చేశాడు. ఆగస్టు నెలలో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. హోసూరు నగర పోలీసులు కేసు నమోదు చేసుకొని అదే ప్రాంతానికి చెందిన మంజునాథ్(35) తదితరులను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. బెయిల్‌పై బయటికొచ్చిన మంజునాథ్ ఈనెల 11న పేరండఅల్లి ప్రాంతంలో నడిచి వెళుతుండగా కారు ఢీకొట్టి వెళ్లిపోయింది. తీవ్రగాయాలైన మంజునాథ్‌ని హోసూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పాత కక్షల కారణంగా మంజునాథ్‌పై హత్యాయత్నం చేసినట్లు పోలీసులు గుర్తించారు. సీసీ కెమెరాల ఆధారంగా తొరప్పల్లికి చెందిన మునిరాజ్(36), కర్ణాటకలోని పనసంగరికి చెందిన రాజప్ప(31), సానమావైకి చెందిన అభిషేక్(22), 16 ఏళ్ల బాలుడిని ఆదివారం అరెస్ట్ చేశారు.

చోరీ నిందితుడు...

వేలూరు: వేలూరు కోసపేటకి చెందిన బాలకృష్ణన్ స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఈయన ఇంట్లో శనివారం మధ్యాహ్నం 30 సవర్ల బంగారు నగలు, కిలో వెండి వస్తువులు, రూ.1.60లక్షల నగదు చోరీకి గురయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు వేలూరు దక్షిణ పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఈ నేపథ్యంలో చెన్నైలో దాగి ఉన్న తూత్తుక్కుడి జిల్లా వన్నియన్‌క్కాడుకి చెందిన ప్రభాకరన్‌ని ఆదివారం అరెస్టు చేశశారు.

జింకను వేటాడిన వ్యక్తి...

మహాబలిపురం: చెంగల్పట్టు జిల్లా వాయలూర్ వద్ద పాలారు నది ఒడ్డున పచ్చిక బయళ్లలో సోమవారం ఉదయం కృష్ణ జింక మేస్తుండగా అటుగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు నాటు తుపాకీతో కాల్చి గోనె సంచిలో పెట్టి మహాబలిపురం సమీప పూంజేరి సంచార జాతుల కాలనీకి బయలుదేరారు. అప్పుడు అటుగా వచ్చిన మహాబలిపురం పోలీసులు అనుమానంతో ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. గోనె సంచిలో జింక కళేబరాన్ని గుర్తించారు. అందులో ఒకరు పారిపోగా మరో వ్యక్తిని పట్టుకున్నారు. అతని వద్ద విచారించగా మహాబలిపురం సమీప వెన్‌పురుషం ప్రాంతానికి చెందిన గోకులకన్నన్(30)గా తెలిసింది. అతన్ని అరెస్టు చేశారు. పారిపోయిన వ్యక్తి పూంజేరి సంచార జాతుల కాలనీకి చెందిన సత్య(28)గా తేలింది. అతని కోసం గాలిస్తున్నారు. గోకులకన్నన్‌ను చెంగల్పట్టు కోర్టులో హాజరుపరచి రిమండ్‌కు తరలించారు.

నిందితుడు గోకుల కన్నన్

పెళ్లైన రెండున్నర నెలలకే యువతికి 8 నెలల గర్భం

మేనమామపై కేసు నమోదు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లా కురింజిపాడి సమీపంలోని ఓ గ్రామానికి చెందిన 18ఏళ్ల యువతికి వైలమూర్ గ్రామానికి చెందిన 25 ఏళ్ల యువకుడితో సెప్టెంబరు 4వ తేదీ వివాహం జరిగింది. ఇదిలా ఉండగా యువతికి కడుపునొప్పి రావడంతో భర్త దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడ పరీక్షించిన వైద్యులు ఆమె 8 నెలల గర్భంతో ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో దిగ్భ్రాంతి చెందిన భర్త తన భార్య గర్భవతి కావడానికి కారణమైన వ్యక్తిని కనుగొనడానికి చర్యలు తీసుకోవాలని నైవేలి మహిళా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువతి మేనమామ లింగముత్తు(32) కారణమని గుర్తించారు. అతనికి మూర్ఛ వ్యాధి ఉండటంతో తన సోదరి ఇంట్లో ఉంటూ మేనకోడలితో సన్నిహితంగా మెలిగాడని తెలిసింది. దీంతో పోలీసులు లింగముత్తుపై కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా మూడు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో లింగముత్తు తీవ్రంగా గాయపడి ప్రస్తుతం ఆసుపత్రిలో కోమాలో ఉండటం గమనార్హం.

విద్యార్థులపై దాడి చేసిన ఉపాధ్యాయుడు

పోలీసుల దర్యాప్తు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: వాణియంబాడిలో ఖురాన్ తరగతులకు వచ్చిన విద్యార్థులపై ఉపాధ్యాయుడు దాడి చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తిరుప్పత్తూరు జిల్లా వాణియంబాడి మున్సిపాలిటీలోని బషీరాబాద్ ప్రాంతంలో ఉన్న మదరాసకు సాయంత్రం సమయంలో ఖురాన్ పలువురు విద్యార్థులు ఖురాన్ తరగతులకు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులపై దాడికి పాల్పడిన ఉపాధ్యాయుడు వారిని విసిరి పడేసే వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. దీంతో వాణియంబాడి నగర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

2.9 కిలోల గంజాయి స్వాధీనం

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై విమానాశ్రయంలో 2.9 కిలోల గంజాయిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో.. బ్యాంకాక్ నుంచి చెన్నైకి కొలంబో మీదుగా శనివారం చెన్నై విమానాశ్రయానికి శ్రీలంక ఎయిలైన్స్ విమానం చేరుకుంది. అందులోని ప్రయాణికుల వద్ద కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేశారు. ఓ మహిళ లగేజీ సోదా చేసి 2.9 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మహిళను అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.1.01 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.



స్వాధీనం చేసుకున్న గంజాయి

అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త

వేలూరు, న్యూస్‌టుడే: భార్య ప్రవర్తనపై అనుమానంతో హత్య చేసిన భర్తను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు... వేలూరు జిల్లా ముళ్లిపాళ్యంకి చెందిన మణి కూలీ. ఇతనికి భార్య శాంతి(28), ముగ్గురు పిల్లలున్నారు. ఇదిలా ఉండగా భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న మణి కొన్ని రోజులుగా ఆమెతో గొడవపడుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం కూడా భార్యాభర్తల మధ్య వాగ్వాదం జరిగింది. అప్పుడు మణి ఆగ్రహంతో కర్రతో భార్యపై దాడిచేశాడు. తీవ్రంగా గాయపడిన శాంతిని స్థానికులు కోణవట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. సమాచారం మేరకు వేలూరు ఉత్తర పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

వైద్య విద్యార్థి ఆత్మహత్య

ప్యారిస్, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల వివరాల మేరకు... తిరువళ్లూరుకి చెందిన పవన్‌కుమార్ (22) మదురై ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ నాలుగో ఏడాది చదువుతున్నారు. ఈయన తల్లాకుళంలో ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్న నేపథ్యంలో ఉరేసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. స్నేహితులు కాపాడి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతిచెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పవన్‌కుమార్ ముందుగానే తన కళ్లను అతను చదువుతున్న వైద్య కళాశాలకు దానంగా ఇచ్చారు.

వృద్ధురాలిని ఢీకొట్టి డీజిల్ ట్యాంకర్ లారీ బోల్తా

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: చెన్నై నుంచి బెంగళూరుకు 16వేల లీటర్ల డీజిల్ లోడుతో ఓ ట్యాంకర్ లారీ సోమవారం బయలుదేరింది. తిరువణ్ణామలై వద్ద అరసంపట్టి ప్రాంతంలో వెళ్తుండగా రోడ్డు దాటుతున్న వృద్ధురాలిని ఢీకొనకుండా డ్రైవర్ పక్కకు తిప్పడంతో అదుపుతప్పిన లారీ వృద్ధురాలిని ఢీకొని బోల్తాపడింది. ప్రమాదంలో కనకాంబరం(70) అక్కడికక్కడే మృతి చెందింది. ట్యాంకర్ నుంచి డీజిల్ ఏరులై పారడంతో ఆ ప్రాంతవాసులు క్యాన్లు, బకెట్లు, వాటర్ క్యాన్లతో పట్టుకోవడానికి ఎగబడ్డారు.

డీజిల్ పట్టుకెళ్తున్న స్థానికులు

నాటుబాంబు పేలి బాలుడికి తీవ్రగాయాలు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా చెంగం సమీపం మేల్‌నాచ్చిపట్టు ప్రాంతానికి చెందిన జయప్రకాష్(10) స్థానికంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. ఇతను సోమవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు పక్కనే ఉన్న అడవికి వెళ్లాడు. అక్కడ దారిలో పడి ఉన్న ఓ వస్తువును చేతిలోకి తీసుకున్నాడు. అది ఉన్నట్టుండి పేలడంతో చెయ్యి, మొహానికి తీవ్రంగా గాయాలయ్యాయి. కుటుంబీకులు తిరువణ్ణామలై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకు పుదుచ్చేరి జిప్మర్‌కు తీసుకెళ్లారు. ఘటనపై చెంగం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా.. కొందరు అడవి పందులను వేటాడటానికి నాటు బాంబు పెట్టారని తెలిసింది.

కారు ఢీకొని మహిళకు...

మహాబలిపురం: పుదుచ్చేరి తులసీరామ్ నగర్ ప్రాంతానికి చెందిన పొన్‌రాజ్(55), శంకరేశ్వరి(45) దంపతులు. వీరు వడలూర్ నటేశన్ వీధిలో పాత సామగ్రి విక్రయ దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం శంకరేశ్వరి దుకాణం ముందు కూర్చొని వస్తువులను సర్దుతుండగా అటుగా వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి శంకరేశ్వరిని ఢీకొని ఆగకుండా దుకాణం సమీపంలో ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టి ఆగింది. ఘటనలో స్తంభం ఓ వైపుకు వాలిపోయింది. సమాచారం మేరకు విద్యుత్తుశాఖ సిబ్బంది అక్కడకు చేరుకొని సరఫరాను నిలిపేశారు. గాయపడిన శంకరేశ్వరిని క్రోంపేట ఆసుపత్రికి తరలించారు. పోలీసులు వండలూర్ స్టాలిన్ వీధికి చెందిన కారు డ్రైవర్‌ను అరెస్టు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్న కారు

ఆలయంలో 567 బస్తాల బియ్యం చోరీ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్‌లోని బ్రహ్మతీర్థం రోడ్డులో ఉన్న వంజుమాలీశ్వరర్ ఆలయ అన్నాభిషేకానికి భక్తులు 482 కిలోల పచ్చి బియ్యం, 85 కిలోల ఉప్పుడు బియ్యం అందజేశారు. ఈ బస్తాలను కొందరు చోరీ చేశారు. ఆలయ ఈవో ఆరుముగం ఆదివారం కరూర్ నగర పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తిరుప్పత్తూరు జిల్లా సీకే ఆశ్రమం ప్రాంతానికి చెందిన శక్తివేల్ కళాశాల విద్యార్థి. ఇతను కరియంపట్టి ప్రాంతంలోని తిరువళ్లువర్ ఆర్ట్స్ కళాశాలలో ఆరియర్ పరీక్ష రాయడానికి సోమవారం ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. తనతో పాటు స్నేహితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కుప్పానికి చెందిన రమ్య, జైభీమ్ నగర్‌కి చెందిన ప్రియాంకను కూడా తీసుకెళ్తున్నాడు. కందిలి ప్రాంతంలో టిప్పర్ లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొని టిప్పర్ లారీ కిందపడ్డారు. ప్రమాదంలో టిప్పర్ చక్రం ఎక్కడంతో రమ్య తల ఛిద్రమై అక్కడికక్కడే మృతిచెందింది. తీవ్రంగా గాయపడిన శక్తివేల్, ప్రియాంకను స్థానికులు తిరుప్పత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటనపై కందిలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో జారిపడి కూలీ...

విల్లివాక్కం: ఈరోడ్ జిల్లా అమ్మాపేట్టై సమీపంలో మద్యం మత్తులో మేట్టూర్ జలాశయ కుడి కాలువలో జారిపడిన వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. కన్నప్పళ్లి వెంకటరెడ్డియూరుకు చెందిన కుమార్(35) కూలీ. ఇతను ఆదివారం మద్యం మత్తులో మేట్టూర్ జలాశయం కుడి కాలువలో జారిపడి కొట్టుకుపోయాడు. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని గాలింపు చేపట్టి మృతదేహాన్ని వెలికితీశారు. అమ్మాపేట్టై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

సదా శివాయ.. జ్యోతి స్వరూపాయ!

క్షీరపురిలో ఆధ్యాత్మిక సౌరభం

కనుల పండువగా ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ కార్తిక దీపోత్సవం

ఈనాడు డిజిటల్, భీమవరం, పాలకొల్లు, పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: హరహర మహాదేవ శంభో శంకర..అంటూ శివనామ స్మరణతో క్షీరపురి పులకించింది. పంచారామ క్షేత్రాల్లో ఒకటైన పాలకొల్లులో దేదీప్యమైన దీపాల వెలుగులో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్నేహపూర్వక భాగస్వామ్యంతో ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ ఆధ్వర్యంలో బ్రాడీపేట బైపాస్‌లోని కరిమెరక బాలనాగేశ్వరరావు మైదానంలో సోమవారం రాత్రి కార్తిక దీపోత్సవం కనుల పండువగా సాగింది. కార్తిక మాసంలో ఆఖరి సోమవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. నాగేంద్ర హారాయ త్రిలోచనాయ.. భస్మాంగ రాగాయ మహేశ్వరాయ అంటూ భక్తులు దీపోత్సవంలో భాగస్వాములయ్యారు.

వేదపఠనంతో మొదలు: వేద పండితులు బ్రహ్మశ్రీ అయినాపురపు మణికంఠ శర్మ బృందం వేదపఠనంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ముఖ్యఅతిథులు మంత్రి నిమ్మల రామానాయుడు, సూర్యకుమారి దంపతులు, ఇర్రింకి దుర్గాహరిహర సాయిపవన్‌కుమార్, శ్రీజ దంపతులు, కలిదిండి కృష్ణవర్మ, కలిదిండి గణపతిరాజు, పెన్మెత్స రామభద్రరాజు, డాక్టర్ రాజశేఖర్, కోడి విజయభాస్కర్, నిట్టల శైలజ, 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి నెక్కంటి శ్రీనివాసులు జ్యోతి ప్రకాశనం చేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మహిళలు, యువతులు సంప్రదాయ వస్త్రధారణలో కార్యక్రమానికి హాజరయ్యారు.



జాతి వైరుధ్యమున్నా

ప్రవచనకర్త బ్రహ్మశ్రీ నిట్టల ఫణిభాస్కరశర్మ ఒక్కో దేవుడు ఒక్కో జంతువును వాహనంగా ఎంచుకోవడానికి గల కారణాలను, కాల తత్వాలను వివరించారు. నందీశ్వర అష్టోత్తర పారాయణంతో సకల దోషాలు తొలగుతాయన్నారు. ప్రదోష కాలంలో కైలాసం మీదుగా నందిమీద బయలుదేరిన పరమశివుడు శ్రీశైల క్షేత్రంలో పాదం మోపి పాలకొల్లు మీదుగా కాశీ క్షేత్రానికి చేరతారన్నారు. శివపార్వతులు, వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వాములు జాతి వైరుధ్యం కలిగిన జంతువులను వాహనాలుగా ఎంచుకోవడానికి గల కారణాలను, వాటి అంతర్యాన్ని తెలియజేశారు. శివుడు కాలస్వరూపమని, పార్వతి ప్రకృతి ప్రతిరూపమని తెలిపారు. సామూహిక దీపారాధనలోని మహత్యాన్ని ఉద్ఘాటించారు.

క్షీరపురి విశిష్టత.. వేద పఠనంతో ఆరంభమైన కార్యక్రమానికి ఎటువంటి ఆటంకాలు రాకుండా వైదిక నిర్వాహకులు పులుపుల వేంకట ఫణికుమార్ శర్మ బృందం భక్తులతో తొలుత గణపతికి పూజ చేయించారు. క్షేత్రాధిపతి అయిన శివుని గురించి వివరించి, సంకల్పం చేయించారు. తారకాసురున్ని సంహరించినప్పుడు అతడి గొంతులోని శివలింగం అయిదు ముక్కలవగా ఒకటి క్షీరపురిలో పడటంతో పంచారామ క్షేత్రంగా వెలసిందని, స్వయంగా శ్రీరాముడే ఇక్కడ క్షీరరామలింగేశ్వర స్వామిని ప్రతిష్ఠించాడని ఉద్బోధించారు. అంతటి పవిత్ర క్షేత్రంలో కార్తిక దీపోత్సవం నిర్వహించడం శుభపరిణామం అన్నారు.

పూజలు చేస్తున్న అర్చకులు

దీపలక్ష్మీ నమోస్తుతే: వేద పండితుల ఆధ్వర్యంలో గౌరీ అష్టోత్తర పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, సామూహికంగా మహిళలతో దీపలక్ష్మి పూజ చేయించారు. ప్రదోషకాలంలో పరమేశ్వరుని నామం విశిష్టతను కథ రూపంలో వివరించారు. నక్షత్ర, నాగ, నంది తదితర హారతుల దర్శనంతో కార్యక్రమం ముగిసింది. హాజరైన భక్తులకు మంత్రి నిమ్మల ఆధ్వర్యంలో ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

ప్రాయోజకులకు జ్ఞాపికల ప్రదానం: కార్తిక దీపోత్సవానికి సహకారం అందించిన ప్రాయోజకులు భారతీయ విద్యా భవన్స్, పశ్చిమ గోదావరి జిల్లా రైస్‌మిల్లర్స్ సామాజిక సంస్థ, సౌమ్య హాస్పిటల్స్, టౌన్ హాస్పిటల్స్, కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఉమ హాస్పిటల్స్, శ్రీ సాయికృష్ణ మెడికల్ ఏజెన్సీస్, మాంటిస్సోరీ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ, ఏఎస్ బ్రాండ్ పూజా నువ్వుల నూనె వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులకు మంత్రి నిమ్మల రామానాయుడు కుటుంబం, 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి నెక్కంటి శ్రీనివాసులు చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేయగా, పండితులు వేద ఆశీర్వచనం అందించారు.

మీ కోసం

సివిల్స్ లక్ష్యమా.. అందుకో మిత్రమా!

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం చేయూతనిస్తోంది. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించనుంది. వివరాలను జిల్లా బీసీ సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారిణి ఆర్.వి.నాగరాణి తెలిపారు.

అర్హులెవరు?.. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారైండాలి. కుటుంబ వార్షికాదాయం రూ. లక్ష లోపు ఉండాలి. డిసెంబరు 5న స్క్రీనింగ్ పరీక్ష ఉంటుంది. ఉత్తీర్ణులైన వారిని ప్రతిభ ఆధారంగా శిక్షణకు ఎంపిక చేస్తారు.

దరఖాస్తులెలా?.. ఈ నెల 25 సాయంత్రం 5 గంటల్లోపు అందజేయాలి. పూర్తి బయోడేటాతో పాటు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల జాబితా, రెండు ఫొటోలు, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, బ్యాంకు పాస్ పుస్తకం నకలును ఏలూరు 5వ డివిజన్‌లోని వెన్నవల్లి వారిపేట డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పాఠశాల ఆవరణలోని బీసీ అధ్యయన కేంద్రంలో అందజేయాలి.

తర్ఫీదెక్కడ? విజయవాడ బీసీ భవన్‌లో శిక్షణ ఉంటుంది. పరీక్షార్థులకు బస, భోజన వసతి ఉచితం.

ఫోన్ నంబర్లు: 86861 80018, 90302 11920

వినండయ్యా.. సమస్య ఇదండయ్యా..

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలివచ్చి అర్జీలు సమర్పించారు. కలెక్టర్‌తో పాటు జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ ఎల్.దేవకీదేవి, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు వినతులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మీ కోసంలో మొత్తం 314 వినతులు అందాయన్నారు. అర్జీల పరిష్కారంలో అత్యంత బాధ్యతగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

అర్జీలు రాయించుకుంటున్న ప్రజలు

జనవరి నుంచి వందే భారత్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: దేశంలోనే తొలి సారిగా లూప్‌లైన్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నడిపేందుకు అనుమతి లభించిందని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ తెలిపారు. జనవరి 12 నుంచి చెన్నై నుంచి నరసాపురం వందే భారత్ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. నరసాపురం నుంచి అరుణాచలం వెళ్లే ఎక్స్‌ప్రెస్‌ను రెగ్యులర్ చేయడానికి రైల్వే అధికారులు అనుమతి ఇచ్చారన్నారు.

మొక్కల పెంపకం బాధ్యత అందరిదీ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరం ఆవరణలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యాన సోమవారం కార్తిక సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జేసీ అభిషేక్ గౌడ పాల్గొని మొక్కలు నాటారు. వెట్రిసెల్వి మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, జిల్లా అటవీ శాఖాధికారి సీహెచ్ సూర్యనారాయణ, ఏవో నాంచారయ్య పాల్గొన్నారు.

ముసుగు దొంగలండోయ్!

కొత్త తరహా నేరాలతో బెంబేలు

☛ ఇటీవల నూజివీడులో ఓ వ్యాపార సంస్థలో చోరీ జరిగింది. రూ.35 లక్షల విలువైన బంగారం పోయిందని యజమాని ఫిర్యాదులో పేర్కొన్నారు. దుకాణం పక్కన, ఎదురుగా సీసీకెమెరా ఉంది. ఆ రెండింట్లో పడకుండా దొంగ తన ముఖానికి ముసుగు ధరించి చోరీ చేశాడు.

☛ చింతలపూడిలో ఓ ఫైనాన్స్ కంపెనీలో ఆభరణాల ఆడిట్‌కు వెళ్లిన ఆడిటరే ఏకంగా ఆభరణాలు పట్టుకెళ్లిపోయారు. వాటి విలువ రూ.2 కోట్ల పైమాటే. అతను అక్కడ ఉన్న కెమెరాల్లో పడలేదు.

ఇటీవల దొంగలు కొత్త తరహా చోరీలకు పాల్పడుతున్నారు. ముఖాలకు ముసుగులు వేసుకుని కెమెరాల్లో పడకుండా జాగ్రత్తలు పడుతున్నారు. అంతేకాదు ఊరు దాటి కొంత దూరం వెళ్లే వరకు వాటిని తీయడం లేదు. ఇవి కొత్త రకం చోరీలుగా పోలీసులు చెబుతున్నారు. జిల్లాలో ఇంతకు ముందు ఇలాంటి నేరాలు జరగలేదు. ప్రధానంగా చింతలపూడి ఫైనాన్స్ కంపెనీలో బంగారాన్ని పట్టుకెళ్లిన వ్యక్తి కాకినాడ వరకు ముసుగు తొలగించలేదని పోలీసులు చెబుతున్నారు.

మనం జాగ్రత్త పడదాం.. ప్రతి దానికి పోలీసులదే రక్షణ బాధ్యత అని తేలికగా తీసుకోవద్దు. మన ఇళ్లల్లో అంత విలువైన నగదు, బంగారం ఉన్నప్పుడు వాటి రక్షణ బాధ్యత మనదే. కొద్దిపాటి వ్యయంతో కెమెరాలు ఏర్పాటుచేసుకుని వాటిలో నమోదయ్యే కదలికలను చరవాణిలో చూసుకోవచ్చు.

కెమెరాలు ఏర్పాటు చేసుకోండి.. రూ.5-6 వేలు వెచ్చిస్తే మోషన్ డిటెక్షన్ కెమెరాలొస్తాయి. వాటితో అలర్ట్ మెసేజ్ వస్తుంది. **- కేపీఎస్ కిశోర్, ఎస్పీ, ఏలూరు**

ఈనాడు-ఏలూరు

అంటారంతే.. అడుగుతారేంటి!!

- గత దిశ సమావేశంలో ఎన్నెన్నో హామీలు
- వాటిపై నేడు చర్చిస్తారా.. మిన్నకుంటారా

ఈనాడు-ఏలూరు: జిల్లాలో కీలకమైన జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, అండర్‌పాస్‌లు, ఆర్వోబీలు, ఆసుపత్రులు, బీఎస్ఎన్ఎల్ టవర్ల నిర్మాణాలకు కేంద్రం ఎప్పుడో అనుమతి ఇచ్చింది. వాటిని పట్టాలెక్కించే విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. సెప్టెంబరు 12న కలెక్టరేట్‌లో ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి, సమన్వయ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. అందులో వచ్చే సమావేశం నాటికి పనులు పూర్తి చేస్తామన్నారు. అవి హామీలుగానే మిగిలిపోయాయి. మంగళవారం జరిగే దిశ సమావేశంలో ఎంపీ, ప్రజాప్రతినిధులు నాటి హామీలపై ఎలా స్పందిస్తారో చూడాలి.

నిర్మాణంలో ప్రధాన రైల్వేస్టేషన్ ముఖ ద్వారం

కలగా భూసేకరణ.. జిల్లాలో 12 ఆర్వోబీలు మంజూరయ్యాయి. 75 బీఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేయాలనుకున్నారు. వీటికి అవసరమైన భూములు ఇంకా సేకరించలేదు. దీనిపై గతంలోనే ఉమ్మడి సర్వేకు ఆదేశించినా యంత్రాంగం చొరవ తీసుకోలేదు.

పనులే కాలేదు.. ఇంకెక్కడ ప్రారంభోత్సవం?

ఏలూరు ప్రధాన రైల్వేస్టేషన్ పనులు ఇంకెప్పటికి పూర్తవుతాయి? ప్రయాణికులు అసౌకర్యాలపై ప్రశ్నిస్తున్నారని ఎంపీ మహేశ్ కుమార్ ప్రశ్నించగా రైల్వే, జిల్లా అధికారులు నవంబరులో జరిగే దిశ సమావేశం నాటికి పూర్తి చేస్తామన్నారు. అదే నెలలో ప్రారంభోత్సవాలు కూడా పెట్టుకోవచ్చని హామీ ఇచ్చారు. స్టేషన్‌లో ప్రధాన ముఖ ద్వారం, టిక్కెట్ కౌంటర్ల వద్ద క్యూలైన్లు తదితర నిర్మాణాలు పూర్తి కాలేదు.

ఎక్కడ.. అండర్ పాస్‌లు

పెదపాడు మండలం వట్లూరు రైల్వే ట్రాకు వద్ద అండర్ పాస్ లేక నిత్యం వేలాది మంది విద్యార్థులు ప్రమాదకరంగా రహదారిని క్రాస్ చేస్తున్నారు. ఇక్కడ అండర్ పాస్ నిర్మించాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరగా.. అది ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. దెందులూరు నియోజకవర్గం పరిధిలో జాతీయ రహదారులకు పలుచోట్ల అండర్‌పాస్‌లు, ఫుట్‌బ్రిడ్జిలు లేక చుట్టూ తిరిగి వస్తున్నారని చెప్పగా అధికారులు వాటిని నిర్మిస్తామని చెప్పినా ఒక్క అడుగు పడలేదు.

ప్రధాన రహదారి ఎప్పటికో!

జంగారెడ్డిగూడెం-ఏలూరు ప్రధాన రహదారి పనులు ఎన్‌డీబీ నిధుల భాగస్వామ్యంతో చేపట్టారు. గుత్తేదారు పనులు ఆపేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎంపీ ప్రశ్నిస్తే పనులు వేగవంతం చేయిస్తామన్నారు. ఇటీవల కామవరపుకోట వద్ద రహదారిని ఎందుకు నిర్మించరని జనాలు రోడ్డెక్కితే ఎంపీ వెళ్లి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకునే వరకు యంత్రాంగం పట్టించుకోలేదు. ఇవి ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి.

ఏవీ డీపీఆర్‌లు

జంగారెడ్డిగూడెం-ఏలూరు ప్రధాన మార్గాన్ని జాతీయ రహదారిగా మార్చడానికి, నూజివీడులో అంతర వలయ రహదారి నిర్మాణానికి డీపీఆర్ తయారు చేయాలని ఎంపీ ఆదేశించారు. కొవ్వూరు-భద్రాచలం రైల్వేలైన్ కోసం తయారు చేస్తున్న డీపీఆర్‌లో జంగారెడ్డిగూడెం వద్ద స్టేషన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వీటిపై ఎలాంటి పురోగతి లేదు.

ఆడమిల్లి వద్ద రహదారి దుస్థితి

తిన్నోళ్లకు సహకారం

అవినీతి పరులకు అధికారులు వత్తాసు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వైకాపా హయాంలో రూ.కోట్లాది సహకార రుణాలు బొక్కేసి చివరకు సొసైటీలను అప్పుల ఊబిలోకి నెట్టేసిన నాటి కొందరు అధ్యక్షులు, కార్యదర్శులపై ఆ శాఖ అధికారులే ఈగ వాలనీయడం లేదు. ఆదివారం అరెస్టయిన దెందులూరు మండలం పోతునూరు మాజీ సొసైటీ అధ్యక్షుడు డి.నాగేంద్రవరప్రసాద్ రూ.51 లక్షల నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని గతంలోనే విచారణలో తేలింది. అప్పట్లోనే నాటి కలెక్టర్ అతనిపై ప్రాసిక్యూషన్‌కు ఆదేశించినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం చూస్తే యంత్రాంగం ఎంత మెతక వైఖరిని ప్రదర్శించిందో స్పష్టమవుతోంది.

☛ తణుకు నియోజకవర్గం పరిధిలోని తేతలి సొసైటీలో రూ.60 లక్షలకు పైగా అక్రమాలు జరిగినట్లు విచారణలో వెల్లడైంది. సర్‌ఛార్జి నోటీసు ఇవ్వడంలో కొంత జాప్యం జరిగింది. అది ఇచ్చాక బాధ్యులపై ప్రాసిక్యూషన్‌కు ఆదేశిస్తే అరెస్టు చేయడానికి పోలీసులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.

☛ మొగల్తూరు సొసైటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా రుణాలు ఇచ్చినట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచారణ చేసి గుర్తించింది. ఇక్కడ భూముల ధరకు మించి రుణాలు ఇవ్వడం, కొందరు తిరిగి చెల్లించినా సొసైటీకి జమ కాలేదని నిగ్గు తేల్చారు. కానీ ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు.

☛ పెంటపాడు మండలం కోరుమిల్లి సొసైటీలో భారీగా అక్రమాలు జరిగాయని గుర్తించారు. ఇప్పటి వరకు బాధ్యులకు సర్‌ఛార్జి నోటీసులు ఇవ్వలేదు. ప్రాసిక్యూషన్‌కు ఆదేశించలేదు.

☛ ఉండి సొసైటీలో తనఖాగా ఉంచిన బంగారం కనిపించడం లేదని ఆడిట్ విచారణతో వెలుగులోకి వచ్చింది. మొక్కుబడిగా ఫిర్యాదు చేసి మిన్నకుండిపోయారు.

వీరి విషయంలోనూ అదే జాప్యం.. కొయ్యలగూడెం మండలం సరిపల్లి సొసైటీలో రూ.50 లక్షలు దుర్వినియోగం అయినట్లు తేల్చి దానికి అప్పటి పాలకుడే బాధ్యుడని తేల్చారు. అతనిపై సర్‌ఛార్జి నోటీసు ఇచ్చి ప్రాసిక్యూషన్‌కు ఆదేశించినా.. ఇప్పటి వరకు చర్యలు లేవు. కలెక్టర్ ప్రాసిక్యూషన్ ఉత్తర్వులు ఉన్నా యంత్రాంగం మిన్నకుంటోంది.

పోలీసులను కోరాం.. కొందరికి సర్‌ఛార్జి నోటీసులిచ్చాం. మరికొందరికి అవి ఇవ్వడానికి సిద్ధం చేస్తున్నాం. జప్తు నోటీసులు రూపొందించే పనిలో ఉన్నాం. రెండు జిల్లాల కలెక్టర్లు ప్రాసిక్యూషన్‌కు ఆదేశించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసులకు తెలియజేశాం. **- శ్రీనివాసరావు, ఏలూరు సహకార అధికారి**

ఈనాడు-ఏలూరు

శబరిమలకు ప్రత్యేక రైలు

విజయవాడ, న్యూస్‌టుడే: అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విశాఖ-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు తెలిపారు. రైలు నంబరు 08539/08540 రైలు 18వ తేదీ నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం, తిరుగు ప్రయాణంలో ఈ నెల 19వ తేదీ నుంచి జనవరి 21 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో తాడేపల్లిగూడెం, ఏలూరు స్టేషన్లలో ఆగుతుందని అధికారులు తెలిపారు.

మన్యంలో చలి ఒక్కసారిగా పెరిగింది. ఉదయం 9 గంటల వరకు మంచు పడుతూనే ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

మౌనం వీడు.. ధైర్యంగా పోరాడు..

ఆకతాయి చేష్టలను భరించొద్దు

నేడు బాలలపై వేధింపుల నివారణ దినోత్సవం

➠ ఏలూరు గ్జేవియర్ నగర్‌కు చెందిన ఓ యువకుడు సామాజిక మాధ్యమాల్లో పలువురు యువతులతో చాటింగ్ చేసి.. మాయమాటలు చెప్పేవాడు. ఆపై వారిని బెదిరిస్తూ వేధించడం ప్రారంభించాడు. కొందరు బాధితులు ఇటీవల ముందుకొచ్చి ఫిర్యాదు చేయడంతో.. మహిళా పోలీసుస్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితుడిని అరెస్టు చేశారు.

➠ ఏలూరు రెండో పట్టణానికి చెందిన ఓ యువకుడు బాలికను వేధించేవాడు. పాఠశాలకు వెళ్లొచ్చే సమయంలో ప్రేమిస్తున్నానంటూ వెంట పడేవాడు. విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో.. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: *బాలికల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఆకతాయిలపై ధైర్యంగా ఫిర్యాదు చేసే భరోసానిస్తోంది. వేధింపులపై మౌనం భరించకుండా.. వారి భరతం పట్టేలా వెన్నుతట్టుతోంది. ఇందులో భాగంగా 'శక్తి' యాప్ రూపొందించింది. ఎక్కడికక్కడ సఖి వన్‌స్టాప్ కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. ఎవరైనా వేధింపులకు గురిచేసినా, వారిని వెంటనే కటకటాల్లోకి నెడుతోంది.*

అవగాహనతో అడ్డుకట్ట.. ఉమ్మడి జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో శక్తి బృందాలు సదస్సులు నిర్వహిస్తూ.. బాలికలు, యువతులను చైతన్యపరుస్తున్నాయి. ఎలాంటి ప్రలోభాలకు గురవకుండా.. మాయమాటలకు లొంగకుండా మానసికంగా దృఢంగా చేస్తున్నాయి. పాఠశాలల్లో గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పిస్తున్నాయి.

సామాజిక మాధ్యమాలపై.. బాలికలు, యువతులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండేలా.. వాటిని జాగ్రత్తగా వాడేలా అవగాహన కల్పిస్తున్నారు. అపరిచితులతో స్నేహం అనర్థమని.. తెలిసీతెలియని వయసులో ఆకర్షణలకు లోనుకావద్దని సూచిస్తున్నారు. అత్యవసర వేళ శక్తి యాప్ వినియోగం, టోల్‌ఫ్రీ నంబరు 112 వాడకంపై చైతన్యం తీసుకొస్తున్నారు. 'బాలికలు, యువతులు, మహిళలను ఎవరైనా వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశామని' ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ తెలిపారు.

ఉమ్మడి జిల్లాలో కేసులు

ఏడాది	వేధింపులు	పోక్సో
2022	890	68
2023	1050	71
2024	1230	86
2025	1030	64

(c) eenadu

పట్టిసాచల క్షేత్రం కిటకిట

రేవులో లాంచీ కోసం బారులు దీరిన భక్తులు

పోలవరం, న్యూస్‌టుడే: గోదావరి మధ్యలోని భద్ర కాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయానికి కార్తిక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు రాకతో ఆలయం కిటకిటలాడింది. పట్టిసీమ రేవులో నది దాటేందుకు లాంచీ కోసం, స్వామి దర్శనం కోసం ఆలయం వద్ద భక్తులు క్యూలైన్లలో బారులుదీరారు. ప్రాకార మండపంలో పూజలు చేసి స్వామిని దర్శించుకుని మహిళలు వ్రతాన్ని, నందీశ్వరుడి విగ్రహం వద్ద కార్తిక దీపాలు వెలిగించారు. అనంతరం భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. రేవులో ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వరరావుతోపాటు ఎస్సై పవన్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు. డ్రోన్ ద్వారా రేవులో పరిస్థితిని ఎప్పటికప్పుడు వీక్షించి సిబ్బందికి సూచనలు చేశారు. వచ్చిన భక్తులకు దేవాలయ అధికారులు అన్నప్రసాదం అందించారు.

ప్రతి పేదవాడికి ఇల్లు: కలెక్టర్

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస్ గ్రామీణ యోజన కింద అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పురపాలక కమిషనర్లు, గృహ నిర్మాణ సంస్థ అధికారులతో సోమవారం దూర దృశ్య సమావేశం నిర్వహించారు. యోజన ప్లస్, ప్రధానమంత్రి ఆవాస్ గ్రామీణ యోజన లబ్ధిదారుల వివరాలు నమోదుపై సమీక్షించి మాట్లాడారు. జిల్లాలోని అర్హులంతా ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ పథకం కింద 29,187 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 7,781 మంది వివరాలు సర్వే చేసి పీఎంఏవై యాప్‌లో నమోదు చేశారన్నారు.

రాయితీ ఇస్తారా.. రాలేదంటారా!

టార్పాలిన్ల కోసం రైతుల ఎదురుచూపులు

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఉత్పత్తులు అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలకు తడిసి అన్నదాతలకు కడగండ్లు మిగులుస్తున్నాయి. ఏటా ఇదే పరిస్థితి ఎదురవుతుంది. చేతికొచ్చిన పంటను కాపాడుకునేందుకు రైతులు ఆపసోపాలు పడుతున్నారు. తమ వద్ద బరకాలైన అద్దెకు తీసుకొచ్చి ధాన్యం రాశులపై కప్పుతున్నప్పటికీ కొంత పంట తడిసిపోతోంది. దీంతో మిల్లర్ల చేతిలో నిలువునా దగాకు గురవుతున్నారు.

నారాయణపురంలో ధాన్యం రాశులపై వేసిన బరకాలు

అప్పట్లో 50 శాతం

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని యాంత్రీకరణ పథకం కింద తెదేపా ప్రభుత్వ హయాంలో 50 శాతం రాయితీపై టార్పాలిన్లను పంపిణీ చేశారు. వైకాపా ప్రభుత్వం సరఫరా నిలిపివేయడంతో రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్ద కొనుగోలు చేయాల్సి వచ్చింది. బహిరంగ మార్కెట్లో ఒక్కో టార్పాలిన్ ధర రూ.3-5 వేల వరకు పలుకుతోంది.

కొనుగోలు చేయలేక..

ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా టార్పాలిన్లను పూర్తిస్థాయిలో అందజేయాలని కోరుతున్నారు. చిన్న, సన్నకారు కౌలు రైతులు పాతవి, చిరిగిపోయిన టార్పాలిన్లను ధాన్యం రాశులపై కప్పుతున్నారు. దీంతో ఓ మోస్తరు వర్షానికే ధాన్యం తడిసిపోతోంది. 'జిల్లాలో 1800 టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. త్వరలో మరో 2,600 రానున్నాయి. ఆర్‌ఎస్‌కేల్లో వీటిని అందుబాటులో ఉంచుతాం. అవసరమైన రైతులు ఉచితంగా వినియోగించుకోవచ్చు' అని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్‌లో 1,92,085 ఎకరాల్లో వరి సాగు చేశారు. ఎకరాకు 30-35 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. సాగులో ఖర్చులు పెరగడంతో వరి కుప్పలు వేయకుండా నేరుగా యంత్రాలతో పంట నూర్పిళ్లు చేస్తున్నారు. పంట చేతికొచ్చే దశలో వర్షాలు, తుపాన్లు కలవరపెడుతున్నాయి. టార్పాలిన్లు లేకపోవడంతో.. ధాన్యం రాశుల, బస్తాలపై పట్టాలు కప్పుతూ నెట్టుకొస్తున్నారు.

మాట్లాడుతున్న మహేశ్‌కుమార్, పక్కన గన్ని, బడేటి

పరిశ్రమల స్థాపన.. ఉపాధి కల్పనే లక్ష్యం: ఎంపీ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన.. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్తున్నారని ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యే బడేటి చంటితో కలిసి సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేవలం ముఖ్యమంత్రిపై ఉన్న నమ్మకం, మంత్రి లోకేశ్ కృషితో విశాఖపట్నం వేదికగా నిర్వహించిన పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులో రూ.13.25 లక్షల కోట్లు విలువైన ఒప్పందాలు కుదిరినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. రిలయన్స్, మిట్టల్, గూగుల్, బ్రూక్ ఫీల్డ్ తదితర ఎన్నో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం గొప్ప విషయమన్నారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే 5 పరిశ్రమలకు శంకుస్థాపన చేశామని, రానున్న రోజుల్లో మరో నాలుగు పరిశ్రమలు రానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

21 నుంచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం మద్దాల రామకృష్ణయ్య జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడురోజుల పాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 బాలబాలికల రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జుత్తిగ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలకు ఉమ్మడి జిల్లా బాలబాలికల జట్లు నుంచి 416 మంది క్రీడాకారులు హాజరు కానున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పీఈటీ మల్లేశ్వరరావు, బాజింకి శ్రీనివాసరావు తెలిపారు.

'తల్లిబిడ్డ సేవ' కోసం 6 గంటల నిరీక్షణ

విమర్శలకు తావిస్తోన్న సిబ్బంది వ్యవహార శైలి

పడిగాపులు కాస్తున్న బాలింత

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఏలూరులో కొందరు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సిబ్బంది వ్యవహార శైలి విమర్శలకు తావిస్తోంది. బాలింతను సుమారు 6 గంటలపాటు ఆసుపత్రి గేటు వద్ద నిలబెట్టడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యాయంపల్లికి చెందిన నందు గర్భిణి సుధీరను ప్రసవం నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రిలో మాతా శిశు విభాగంలో చేర్పించారు. వైద్యులు సాధారణ కాన్పు చేశారు. సుధీర ప్రసవించి 5 రోజులు కావడంతో.. వైద్యులు డిశ్చార్జి చేశారు. ఇంటికి వెళ్లేందుకు ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్‌కు ఫోన్ చేశారు. అతడు వచ్చేస్తున్నానని చెప్పడంతో.. పసిబిడ్డతో కలిసి ఆసుపత్రి గేటు వద్ద మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 8 గంటల వరకు పడిగాపులు కాశారు. మధ్యలో పలు మార్లు డ్రైవర్‌కు ఫోన్ చేయగా.. అతడు దురుసుగా మాట్లాడటంతో వైద్యాధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం రాద్ధాంతమవుతుందని గ్రహించిన ఆసుపత్రి సిబ్బంది.. మరో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో బాలింతను ఇంటికి తీసుకెళ్లారు.

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

వృద్ధులపై వాత్సల్యం చూపండి

ఏలూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: వృద్ధ తల్లిదండ్రులపై పిల్లలు ప్రేమ, వాత్సల్యం చూపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీదేవి అన్నారు. మాదేపల్లి రోడ్డులోని ప్రేమాలయంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వయో వృద్ధుల హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో వృద్ధులు గౌరవంగా జీవించేలా చూడాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. వృద్ధుల సంక్షేమాన్ని విస్మరించిన బిడ్డల నుంచి భరణం ఇప్పిస్తామని, పిల్లలకిచ్చిన ఆస్తులు, గిఫ్ట్ డీడ్ రద్దు చేస్తామని హెచ్చరించారు. వృద్ధులకు ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని ఆమె కోరారు. న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి కె. రత్నప్రసాద్, ప్రేమాలయం గౌరవాధ్యక్షుడు టీవీఆర్ గురూజీ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో)

ఏలూరు: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నిధులున్నా.. తాత్సారమే

ఎర్రకాలువలో రూ.అరకోటి పనులకు గ్రహణం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఎర్రకాలువ ప్రాజెక్టు కుడి, ఎడమ ప్రధాన కాలువల్లో రూ.50 లక్షలు విలువైన పనులకు గ్రహణం పట్టింది. గుత్తేదారు అగ్రిమెంట్ చేసుకొని పది నెలలు గడుస్తున్నా ప్రారంభించలేదు. ఖరీఫ్ సీజన్ ముగియడంతో కాలువలు కట్టేశారు. తిరిగి డిసెంబరు చివర్లో రబీ కోసం నీరు వదులుతారు. కాలువల్లో నీరు నిలిచిపోయిన ఈ సమయంలోనే పనులు చేస్తే నీటి సరఫరా మెరుగవుతుంది.

మరమ్మతులు చేయాల్సిన [illegible] ఓటీ స్లూయిస్

25 పనులకు సుమారు రూ.85 లక్షలు మంజూరైతే రూ.35 లక్షల విలువైన 11 పనులు చేపట్టారు. కొన్ని పూర్తి కాగా, మరి కొన్ని చేస్తున్నారు. అయితే మిగిలిన 14 పనులను గుత్తేదారు మొదలు పెట్టకుండా తాత్సారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం జలవనరుల శాఖలో చేసిన పనులకు బిల్లులు చెల్లించే స్తోంది. దీంతో జాప్యానికి నిర్లక్ష్యమే కారణమన్న ఆరోపణలు వస్తున్నాయి.

ఆటంకాలు.. ప్రాజెక్టులో 15 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇస్తున్నారు. అయితే చివరి భూములకు నీరు చేరడం లేదు. ప్రాజెక్టు నుంచి వెళ్లే నీరు కాలువల ద్వారా చివరకంటా వెళ్లాలంటే గండ్లు లేకుండా, ఓటీ (ఆఫ్ టేక్ ఛానల్స్) బాగుండి, క్రాస్ రెగ్యులేటర్ల తలుపులు ఉండాలి. ప్రస్తుతం రెండు కాలువల్లోనూ చాలా చోట్ల గండ్లు ఉన్నాయి. పలు ఓటీలు కుప్పకూలాయి. రెగ్యులేటర్లకు తలుపులు లేవు. దీని వల్ల పంట చేలకు నీరు చేరితే ఆ రైతు తమ అదృష్టంగా భావిస్తున్నారు. లేనివారు సతమతం అవుతున్నారు.

ఒక్క ఓటీ కడితే.. ఎడమ ప్రధాన కాలువలో 44 కి.మీ వద్ద ఉన్న 6ఆర్ కప్పుడా లింది. దీని నిర్మాణం పెండింగ్‌లో ఉంది. ఇది పూర్తయితే సుమారు 1,400 ఎకరాలకు ఇబ్బంది లేకుండా నీరు చేరుతుంది. గురవాయిగూడెం నుంచి లక్కవరం వరకు ఈ కాలువ ఉంటుంది. కుడి ప్రధాన కాలువపై 5ఎల్, 6ఎల్‌లో ఓటీలు కట్టాల్సి ఉంది. ఇవి కడితే సుమారు 1,290 ఎకరాలకు నీరు ఇబ్బంది లేకుండా పారుతుంది. ఇంకా ఆగిన పనుల్లో గట్లు గండ్లు పూడ్చివేతతోపాటు మరిన్ని పనులు ఉన్నాయి. వీటిని సకాలంలో పూర్తి చేయాలని కోరుతున్నారు.

● సత్వరమే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఎస్‌ఈ దేవప్రకాశ్ పేర్కొన్నారు.

విద్యుదాఘాతానికి గురై..

చికిత్స పొందుతూ యువతి మృతి

ప్రశాంతి (పాత చిత్రం)

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతానికి గురైన బుట్టాయగూడెం మండలం రెడ్డిగూడేనికి చెందిన గిరిజన యువతి వేట్ల ప్రశాంతి (22) ఆదివారం రాత్రి మృతి చెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. బీకాం (జనరల్) చదివిన ప్రశాంతి రాజమహేంద్రవరంలో ఓ ఔషధ దుకాణంలో పనిచేస్తూ.. అక్కడే ఉంటున్నారు. శుక్రవారం రాత్రి విధుల నుంచి తాను నివాసం ఉంటున్న ఇంటికి వచ్చాక, డాబాపైన ఆరేసిన దుస్తులను తీస్తున్నారు. ఈ క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్తు తీగలపై పడిన దుస్తులను తీసే ప్రయత్నం చేశారు. ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై శరీరం కాలి తీవ్రంగా గాయపడ్డారు. బాధితురాలిని అక్కడి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందారు. ఐటీడీఏ అంబులెన్స్‌లో ఆమె మృతదేహాన్ని సోమవారం స్వగ్రామానికి తీసుకొచ్చారు. తల్లిదండ్రులు చిన్నమ్మి, ప్రసాద్‌రెడ్డి కూలి పనులతో జీవనం సాగిస్తున్నారు. వీరికి ప్రశాంతి ఒక్కరే సంతానం. కుమార్తె మరణంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

తండ్రి, ఇద్దరు పిల్లలు అదృశ్యం!

చించినాడ వంతెనపై వాహనం లభ్యం

యలమంచిలి, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురానికి చెందిన వ్యక్తి తన ఇద్దరు పిల్లలతో సహా సోమవారం అదృశ్యమయ్యారు. కుటుంబ సభ్యులు, బంధువులు వారి ఆచూకీ కోసం గాలిస్తుండగా యలమంచిలి మండలం చించినాడ వద్ద గోదావరి వంతెనపై అతడి ద్విచక్ర వాహనం, చరవాణి, ఆధార్‌కార్డులు లభ్యమయ్యాయి. అతడు పదేళ్లలోపు వయసున్న కుమార్తె, కుమారుడి ఆధార్‌కార్డుల నవీకరణ కోసం ఇంటి నుంచి బయటకు వచ్చి తిరిగి రాలేదని బంధువులు చెబుతున్నారు. దీనిపై అందిన సమాచారం మేరకు వారు గోదావరిలోకి దూకి గల్లంతయ్యారా.. లేక వాహనాన్ని వంతెనపై వదిలేసి ఎక్కడికైనా వెళ్లారా అనే కోణంలో యలమంచిలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

దివ్యాంగులకు ఇంటర్న్‌షిప్, ఉద్యోగావకాశాలు

విద్యార్థులతో మాట్లాడుతున్న రామ్‌కమల్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ఆర్జీయూకేటీలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం అందించే ఉచిత ఇంటర్న్‌షిప్, ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఏపీ సమగ్ర శిక్షా సీనియర్ అడ్వైజర్ ఎం. రామ్‌కమల్ తెలిపారు. ఈ మేరకు సోమవారం నూజివీడు ట్రిపుల్‌ఐటీలో ఎస్ఏసీ ఆడిటోరియంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంచడంతో పాటు నైపుణ్యాలు పెంచి వారికి ఉద్యోగావకాశాలను కల్పిస్తామని చెప్పారు. క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య ఎస్. అమరేంద్రకుమార్, ఈఐటీపీ డీన్ శ్యామ్, సెంట్రల్ అకడమిక్ డీన్ శ్రావణి, ఫైనాన్స్ అధికారి నాగార్జునదేవి, పరిపాలనాధికారి లక్ష్మణరావు, అకడమిక్ డీన్ చిరంజీవి, హెచ్ఈసీ, సీఈసీ సెంట్రల్ కోఆర్డినేటర్ ఎం. రామకృష్ణ, డీఎస్‌డబ్ల్యూవోలు రాజేష్, దుర్గాభవాని, ప్లేస్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఇఫ్టూ నాయకులు

పని గంటల ఉత్తర్వుల రద్దుకు ధర్నా

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: పని గంటలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 23ను రద్దు చేయాలని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఉపాధ్యక్షుడు ఎస్. రామ్మోహన్ డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట సోమవారం సంఘ నాయకులు ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని రద్దు చేసి.. 10 గంటలకు తీసుకురావడం కార్మికుల శ్రమను దోచుకోవడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని వారు కోరారు. నాయకులు బి. సోమయ్య, శ్రీనివాసరావు, మంగరాజు, రాము, శ్రీను, విజయ్, నెహ్రూబాబు తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME బ్రాంచి, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ప్రకారం బ్యాంక్ బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి ఇ-వేలం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" మరియు "ఏది ఉంటే అక్కడ అది" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: కాశీవిశ్వేశ్వరరావు, డో.నెం.14-193/1, శ్రీకృష్ణ నిలయం, శ్రీ గోకుల్ టీవీస్, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్, రాజమహేంద్రవరం, తూ॥గో॥ జిల్లా.
హామీదారులు: 1) మెసర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, మేనేజింగ్ పార్టనర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: కాశీవిశ్వేశ్వరరావు, డో.నెం.17-2-4/1, జమిందారమెట్ట, రాజమహేంద్రవరం, తూ॥గో॥ జిల్లా.
2) శ్రీ పోతురాజు శ్రీనివాసరావు, తండ్రి: రామారావు, డో.నెం.17-15-1, లక్ష్మీవారపుపేట, శ్రీ గోకుల్ TVS షోరూం, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా.

అకౌంట్ నెంబర్: EB-MSME-DROPLINE OD ABL ఖాతా నెం.35317676719 & GECL ఖాతా నెం.39433831593 & GECL ఖాతా నెం. 40679222300

చెల్లించవలసిన బకాయి మొత్తం: తేదీ: 30-06-2024 నాటికి EB-MSME-DROPLINE OD ABL ఖాతా సం.35317676719 బకాయి రూ.**12,66,067-00** (రూపాయలు పన్నెండు లక్షల అరవై ఆరువేల అరవై ఏడు మాత్రమే) మరియు GECL ఖాతా నెం. 39433831593కి రూ.**3,72,843-00** (రూపాయిలు మూడు లక్షల డబ్బై రెండు వేల ఎనిమిది వందల నలభై మూడు మాత్రమే) మరియు GECL ఖాతా సం. 40679222300కి రూ.**16,81,592-00** (రూపాయిలు పదహారు లక్షల ఎనభై ఒక్క వేల ఐదువందల తొంభై రెండు మాత్రమే) వెరశి మొత్తం రూ.**33,20,502-00** (రూపాయిలు ముప్పై మూడు లక్షల ఇరవై వేల ఐదు వందల రెండు మాత్రమే) + తేది 01-07-2024 నుంచి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్టులు, ఛార్జీలు మొదలైనవి. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఋణగ్రహీత ఏమైనా మొత్తం చెల్లించినచో తగ్గించబడును.

బ్యాంక్ వారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

1) రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.2964/2008 తేది.13-11-2008, మెసర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్ పేరిట దాని మేనేజింగ్ పార్టనర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: స్వర్గీయ కాశీ విశ్వేశ్వరరావు గారికి చెందిన ఆస్తి వివరములు:

ఆస్తి మొత్తం ఖాళీ స్థలంలో విస్తీర్ణం: 3024.9 చ॥గ॥లు, 15 ప్లాట్లుగా విభజించడమైనది. ఆర్.ఎస్.నెం.62-12, 1-12 ఐటంలకు మరియు ఆర్.ఎస్.నెం.64-12, 13-15 ఐటంలకు, ప్లాట్ నెం.102, 103, 104, 105, 106, 107, 144, 145, 146, 147, 148, 149, 186, 187, 188 (మొత్తం 15 ప్లాట్లు)లలో ఉన్నచోటు: తోటపాలెం గ్రామం, తోటపాలెం, శ్రీకాకుళం, అన్ని ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయం మొ॥వాటితో, దుప్పలవలస మున్సిపల్ హైస్కూల్ దగ్గర, తోటపాలెం గ్రామం, తోటపాలెం గ్రామ పంచాయతీ, ఎచ్చెర్ల మండలం, పొందూరు సబ్-రిజిస్ట్రార్, శ్రీకాకుళం జిల్లా.
ప్లాట్ నెం.102, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.103 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.101 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.117 55.00 అ.లు
ప్లాట్ నెం.103, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.104 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.102 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.116 55.00 అ.లు
ప్లాట్ నెం.104, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.105 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.103 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.115 55.00 అ.లు
ప్లాట్ నెం.105, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.106 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.104 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.114 55.00 అ.లు
ప్లాట్ నెం.106, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.107 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.105 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.113 55.00 అ.లు
ప్లాట్ నెం.107, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.108 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.106 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.112 55.00 అ.లు
ప్లాట్ నెం.144, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.145 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.143 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.159 55.00 అ.లు
ప్లాట్ నెం.145, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.146 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.144 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.158 55.00 అ.లు
ప్లాట్ నెం.146, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.147 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.145 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.157 55.00 అ.లు
ప్లాట్ నెం.147, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.148 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.146 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.156 55.00 అ.లు
ప్లాట్ నెం.148, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.149 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.147 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.155 55.00 అ.లు
ప్లాట్ నెం.149, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.150 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.148 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.154 55.00 అ.లు
ప్లాట్ నెం.186, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.64-12లో తూర్పు: ప్లాటు నెం.187 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.185 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.201 55.00 అ.లు
ప్లాట్ నెం.187, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.64-12లో తూర్పు: ప్లాటు నెం.188 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.186 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.200 55.00 అ.లు
ప్లాట్ నెం.188, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు స.నెం.64-12లో తూర్పు: ప్లాటు నెం.189 33.00 అ.లు; దక్షిణం: 30 అ.ల. వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.187 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.129 55.00 అ.లు
అందువల్ల 15 ప్లాట్లు మొత్తం విస్తీర్ణం 3024.9 చ॥గ॥లు, ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయం మొ॥ సౌకర్యాలతో...

(A) రిజర్వు ధర: రూ.1,36,80,000/- (B) ధరావతు రూ.13,68,000/- (C) బిడ్ పెంపుదల రూ.25,000/-

2) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.6612/2007 తేదీ 18-06-2007 ప్రకారం శ్రీ పోతరాజు శ్రీనివాసరావు, తండ్రి శ్రీ రామారావు పేరిట గల ఆస్తి వివరములు
ఆస్తి మొత్తం భూమితో విస్తీర్ణం ఎ.0.68 సెంట్లు, ఆర్ఎస్ నెం.82/3లో విస్తీర్ణం ఎ.1.38 సెంట్లు, ఆర్.ఎస్.నెం.91/1లో ఎ.2.06 సెంట్లు భూమిలో లే-అవుట్‌లుగా మార్చబడి, ఎల్.పి.నెం.460/2000 గృహప్లాట్లుగా, ఇందులో ప్లాట్ నెం.50 విస్తీర్ణం 365 చ॥గ॥లు లేదా 305.187 చ॥మీ॥లు, అన్ని ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు మొ. వాటిలో శనివరపుపేట గ్రామం, శనివరపుపేట గ్రామ పంచాయతీ, ఏలూరు మండలం, ఏలూరు సబ్ రిజిస్ట్రీ, పశ్చిమ గోదావరి జిల్లా హద్దులు
తూర్పు: ప్లాట్ నెం.57లో స్థలం 40.00 అ.లు; దక్షిణం: ప్లాట్ నెం.49లో స్థలం, గుడివాడ పూర్ణారావుకు చెందింది 84.04 అ.లు; పడమర: 30 అ.ల వెడల్పు లే-అవుట్ రోడ్ 40.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.51లోని స్థలం 80.00 అ.లు

(A) రిజర్వు ధర: రూ.59,40,000/- (B) ధరావతు రూ.5,94,000/- (C) బిడ్ పెంపుదల రూ.10,000/-

ఇ-వేలం తేది: ది. 03-12-2025
సమయం: ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥)

ఆస్తి తనిఖీ తేది: ది.02-12-2025 లోపు ఏదైనా బ్యాంకు పనిదినములలో కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీలలో
★ ఇ.ఎమ్.డి. ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు తేది: 18-11-2025 ఉ॥ 10 గం॥ల నుండి
★ ఇఎమ్‌డి ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు ఆఖరు తేది: ది. 03-12-2025 సా॥ 4 గంటలలోపు.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్: www.sbi.co.in/ Web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎం.డి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s PSB Alliance & M/s Baanknet** ఇ-వేలం పోర్టల్: **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com** & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91-8291220220, Mail ID: support.baanknet@psballiance.com** ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేట్యుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
3) ఆసక్తి గల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు **అధీకృత అధికారి, భారతీయ స్టేట్‌బ్యాంక్, SME బ్రాంచ్, రాజమహేంద్రవరం తూర్పు గోదావరి జిల్లా, చీఫ్ మేనేజర్: 93782 87965,** ఇ-మెయిల్ ఐడి: sbi.16314@sbi.co.in మరియు బ్యాంక్ వారి అప్రూవ్డ్ రీసొల్యూషన్ ఏజెంట్స్ మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, శ్రీ వెంకటపతిరాజు, సెల్: **9393944595** వారిని కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.
4) ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1ఎ ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/ కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDSను తగ్గించుకొని సదరు మొత్తములను అమ్మకందారైన బ్యాంకు పేరు మరియు పాన్ నెంబరు విధిగా నమోదుచేసి ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను. మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

సెక్యూరిటీ ఇంటరెస్ట్: (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు: ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది: 17-11-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: రాజమహేంద్రవరం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

APSRTC SHORT TENDER NOTICE పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Renovation of Inspection pit at Bus Depot Nidadavolu, in East Godavari District. 2. Renovation of Inspection pit at Bus Depot Ramachandrapuram, in Dr. BRA Konaseema District. 3. Retrofitting of the Toilets in Bus Station at Tanuku, West Godavari District. 4. Raising of Damaged C.C Pavement in turning near alighting point, in gate approach and at platforms in NBSC Eluru, Eluru District. 5. Construction of toilets with septic tank in Bus Station at Gurajala in Palnadu District 6. Providing Cement Concrete Pavement in front of platforms 16 to 19 and in gate at old bus station at Tenali, Guntur District. 7. Providing Cement Concrete Pavement at North side of Bus Depot at Ponnuru, Guntur District, 8.Providing CC Pavement on west side of Bus station at Markapuram, Prakasam District, 9. Providing CC Pavement to the yard of Bus Station at Buchireddypalem, SPSR Nellore District. 10. Providing Cement Concrete Pavement to the Yard of Bus station at Podalakur, SPSR Nellore District. 11. Re-Construction of Collapsible stage compound wall on west side near main Garage of Bus Depot-I at Chittoor, Chittoor District. 12. Construction of new Toilet Block and 100 users Septic Tank in Bus Depot-I at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit: "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 02.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 08.12.2025, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 20/CCE/APSRTC/2025-26, Dt. 17.11.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ APSFC
ఏలూరు బ్రాంచ్
ఎస్.పి ఆఫీసు ఎదురుగా, నరసింహారావు పేట, ఏలూరు,
ఏలూరు జిల్లా, ఫోన్: 08812-231037, సెల్: 99493 58512

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
రూల్-8(1) యొక్క చట్టంలోని అనుబంధం-IV క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ సదరు సెక్షన్ 13(2) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు **తేది.22.08.2025** న డిమాండ్ నోటీసు జారీ చేయటమైనది **ఋణగ్రహీత : మెస్సర్స్ జి.కె.ఆర్.బోర్స్, ఆర్.యస్.నెం.592, పంగిడిగూడెం రోడ్డు, జంగారెడ్డిగూడెం (గ్రామం & మండలం), ఏలూరు జిల్లా, భాగస్వామ్య సంస్థ, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్ శ్రీ గుమ్మడి శివరామకృష్ణప్రసాద్ మరియు శ్రీమతి గుమ్మడి ఉషారాణి మరియు ఆస్తులు / ష్యూరిటీల యొక్క యజమానులుగా వ్యవహరిస్తున్న శ్రీమతి గుమ్మడి కమల కుమారి,** వారిని నోటీసులో తెలియజేయబడిన బకాయి **తేది.31-07-2025** నాటికి **రూ.59,37,576/- (అక్షరాల యాభై తొమ్మిది లక్షల ముప్పై ఏడు వేల ఐదు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవల్సినదిగా కోరడమైనది.

ఋణగ్రహీత/ష్యూరిటీలను సదరు మొత్తమును తిరిగి చెల్లించక విఫలమైనందున సదరు రూల్స్ లోని 8వ రూల్‌తో చదవబడే సదరు చట్టంలో సెక్షన్ 13(4) క్రింద దిగువ సంతకందారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.17.11.2025** న **స్వాధీనం** చేసుకున్నారని ఋణగ్రహీత/ఆస్తి యజమాని మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయటమైనది.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీత/ష్యూరిటీలకు ఇందుమూలముగా తెలిజేయునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **తేది.31.07.2025 నాటికి రూ.59,37,576/- (అక్షరాల యాభై తొమ్మిది లక్షల ముప్పై ఏడు వేల ఐదు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ, ఏలూరు బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం, హెడ్ పోస్టాఫీస్ దగ్గర, మారుతీనగర్, సమీప డోర్ నెం. 8-3-343 వద్ద, ఆర్.యస్.నెం.539/2 లోని 500 చ.గ.లు విస్తీర్ణం గల ఇంటి స్థలము. **హద్దులు : తూర్పు :** శ్రీ పైడి రాజారావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర :** బండి ప్రకాశం గారికి చెందిన ఆస్తి- డోర్ నెం.8-3-343, **ఉత్తరం :** శ్రీ ఆలపాటి సత్యనారాయణ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **దక్షిణం :** రోడ్డు.

తేది : 17.11.2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : ఏలూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో పర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 - 29000. వ: 18-35. ✆: 7730958410.

లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూమ్) తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 96667 14613.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

కర్ణాటక కొప్పళ జిల్లాలో ఉన్న కోళ్ళ ఫారంలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ మరియు డిగ్రీ చదివిన ఆఫీస్ స్టాఫ్ కావలెను. ఫోన్: 7829928044

FACULTY/ TEACHERS

WANTED LADY Teachers. Sub: Hindi, Mother Teachers, Q: D.Ed., B.Ed., P.G. Degree. Variant Primary School, R.R.Pet, Eluru. Contact: ✆ 97059 12338.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.25 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

అనధికార నిర్మాణాల క్రమబద్ధీకరణకు అవకాశం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: అనధికార నిర్మాణాలు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం చివరి అవకాశం కల్పించిందని నగరపాలక సంస్థ కమిషనర్ భానుప్రతాప్ తెలిపారు. 1985-2025 ఆగస్టు నెలాఖరు వరకు నగరంలో నిర్మించిన అనధికార నిర్మాణాలు క్రమబద్ధీకరించుకోవచ్చని చెప్పారు. సోమవారం నుంచి 120 రోజుల్లోపు లైసెన్సు టెక్నికల్ పర్సన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజిస్టర్ దస్తావేజులు, సబ్ రిజిస్ట్రార్ జారీ చేసిన ఈసీ, మార్కెట్ విలువ, భవన ప్రణాళిక, ఫొటోలు, ఇతర పత్రాలు చూపి ప్రాథమిక రుసుం రూ.10 వేలు చెల్లించాలన్నారు. 1997 జనవరిలోపున్న పాత భవనాలకు 25 శాతం, మురికివాడల్లోని భవనాలకు 50 శాతం రుసుం తగ్గింపు ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు నగరపాలక సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సైబర్ మోసాలకు గురవ్వొద్దు: ఏఎస్పీ

వృద్ధుల సమస్య తెలుసుకుంటున్న సూర్యచంద్రరావు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. నేరగాళ్ల వలలో ఎవరూ చిక్కుకోవద్దని ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు సూచించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ఫిర్యాదులు స్వీకరించారు. వాటన్నింటినీ పరిశీలించిన ఏఎస్పీ.. ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఓ వృద్ధుడు ఫిర్యాదు చేసేందుకు రాగా, ఆయన వద్దకెళ్లే సమస్య తెలుసుకున్నారు.

తుపాన్లను తట్టుకునేలా వరి వంగడాలు

పంట పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: తుపాన్లను తట్టుకునేలా కొత్తరకం వరి వంగడాలు రూపొందించినట్లు ఏరువాక కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు ఫణికుమార్, నాగేంద్రబాబు, టి.శ్రీనివాస్ తెలిపారు. పెదవేగి మండలం పినకడిమిలో ఏలూరు ఏరువాక కేంద్రం, ఆచార్య రంగా వ్యవసాయ విద్యాలయం, మార్టేరులోని వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తల ఆధ్వర్యాన సోమవారం క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఎంటీయూ 1426, ఆర్‌జీఎల్ 7034, ఎంటీయూ 1443 రకాల వరి వంగడాలు సాగు చేస్తున్న ఆదర్శ రైతు మాగంటి శరత్ పొలాలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. ఖరీఫ్‌లో సాగు చేస్తున్న స్వర్ణ రకం తుపాన్ల ధాటికి పడిపోతుందని చెప్పారు. దానికి ప్రత్యామ్నాయంగా రూపొందించిన కొత్త రకాలు తపాన్లను తట్టుకుంటున్నాయని తెలిపారు. ప్రధాన శాస్త్రవేత్తలు సహదేవరెడ్డి, రమణారావు, ఏఈవో సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒకటే కొలత.. తీరనున్న కలత!

తేమ శాతం తిరకాసుకు అడ్డుకట్ట

ఆర్ఎస్‌కే, మిల్లుల్లో ఒకే రకమైన యంత్రాలు

కైకరం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: ఏటా ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తేమ శాతాల వ్యత్యాసాలతో రైతులు మోసపోతున్నారు. తేమ ఎక్కువ ఉందంటూ మిల్లర్లు దోపిడీకి పాల్పడటం సాధారణంగా మారిపోయింది. కొనుగోలు కేంద్రాల్లో వచ్చేదానికి, రైసు మిల్లుల్లోని తేమ శాతానికి తేడాలుండటం మిల్లర్లకు కలిసొస్తోంది. ఆర్ఎస్‌కేల్లో వచ్చిన శాతాన్నే పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసినా మిల్లర్లు పట్టించుకోవడం లేదు. వీరి మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు సర్కారు చర్యలు చేపట్టింది. మిల్లులు, కొనుగోలు కేంద్రాల్లో ఒకేలాంటి మీటర్లను పౌరసరఫరాల సంస్థ ఏర్పాటు చేసింది.

52,837 ఎకరాల్లో..

ఉంగుటూరు నియోజకవర్గంలో 52,837 ఎకరాల్లో వరి సాగైంది. స్వర్ణ, సంపద స్వర్ణ, పీఎల్ఏ, ఎంటీయూ 1318, పీఆర్ 126 తదితర రకాలను అన్నదాతలు పండించారు. 1,70,927 టన్నుల దిగుబడి వస్తుందని అధికారుల అంచనా. ప్రస్తుతం యంత్రాలతో ముమ్మరంగా మసూళ్లు చేస్తున్నారు. తేమ 17 శాతంలోపు ఉంటే క్వింటా ఏ గ్రేడ్‌కు రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369 చెల్లించనున్నారు.

నియోజకవర్గ వివరాలిలా..

మండలం	సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)	దిగుబడి అంచనా (టన్నుల్లో)
ఉంగుటూరు	24,650	86,275
భీమడోలు	12,843	38,528
నిడమర్రు	3,630	10,982
గణపవరం	11,714	35,142

తేమ కొలిచే యంత్రం

పాయింట్‌కు కిలో తరుగు

ప్రభుత్వ మద్దతు ధర పొందేందుకు రైతులు పచ్చి ధాన్యం ఆరబెట్టి విక్రయిస్తారు. ఆర్ఎస్‌కేలో 17 శాతమున్నా మిల్లర్లు తమ యంత్రాలతో మళ్లీ తేమ శాతాన్ని కొలుస్తారు. తేమ ఎక్కువగా ఉందని బస్తాలో పాయింటుకు కిలో ధాన్యం తరుగు కింద తీసేస్తారు. లేదా తరుగుకి బదులు నగదు తీసుకుంటారు. మిల్లుకు లారీలో ధాన్యం వెళ్లిన తర్వాత రెండింట్లో ఏదో ఒకటి చెల్లిస్తేనే మిల్లర్లు దిగుమతి చేసుకుంటారు. నవంబరు, డిసెంబరు నెలల్లో అకాల వర్షాలు కురుస్తాయి. ఈ నేపథ్యంలో ఇండోసా కంపెనీకి చెందిన మీటర్లను కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారులు సూచించారు. వీటిని సమకూర్చుకున్న మిల్లుల్ని మాత్రమే ధాన్యం సేకరణకు ప్రభుత్వం గుర్తించనుంది.

మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రియదర్శిని

తల్లిదండ్రులను క్షేమంగా చూసుకోండి

భీమడోలు, న్యూస్‌టుడే: వృద్ధాప్యంలోని తల్లిదండ్రులను పిల్లలు కంటికి రెప్పలా చూసుకోవాలని న్యాయమూర్తి ఎస్.ప్రియదర్శిని నూతక్కి సూచించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణలో ఆడ, మగ పిల్లలన్న భేదం ఉండదన్నారు. ఇద్దరిపైన సమాన బాధ్యతలు ఉంటాయన్నారు. తల్లిదండ్రుల పోషణను చూడని పిల్లల నుంచి వారికి భరణం ఇప్పిస్తామన్నారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 15100 నంబరును సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కె.గీతాంజలి, ఎస్.గోపికృష్ణ, కె.గంగరాజు, ఎల్.సుధారాణి, టి.రాణి, ఆర్ఐ ఎం.పి.జగన్నాథం పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఏలూరు టూటౌన్, గ్రామీణ, న్యూస్‌టుడే: గుడివాకలంక ఉపకేంద్రంలో బ్రేకర్ నిర్మాణం, కొత్త విద్యుత్తు తీగలు ఏర్పాటు చేస్తున్నందున మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అంబేడ్కర్ తెలిపారు. మొండికోడు, ప్రత్తికోళ్ల లంక, కొమటిలంక, పైడిచింతపాడు, కొక్కిరాయి లంక, పెదయాగనమిల్లి, చిన్నయాగనమిల్లి గ్రామాలకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

కాలువల ఆక్రమణలు తొలగింపు

ఈనాడు కథనాలకు స్పందన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పంట కాలువల ఆక్రమణలపై అధికారులు కన్నెర్రజేశారు. 'కాలువ తవ్వి.. చేను పాడిశా' శీర్షికన ఈ నెల 16న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఈవోపీఆర్డీ శ్రీనివాస్ స్పందించారు. చాటపర్రులో పంట కాలువ పూడ్చివేత, ఆక్రమణలను పంచాయతీ సిబ్బందితో కలిసి సోమవారం పరిశీలించారు. పంట కాలువలో వేసిన సిమెంటు తూరలు, మట్టిని పొక్లెయిన్‌తో తొలగించారు.

వెలిగిన వీధి దీపాలు.. ఏలూరు గ్రామీణ: బూరాయిగూడెం అడ్డరోడ్డు నుంచి గ్రామానికి వెళ్లే దారిలో ఎట్టకేలకు దీపాలు వెలిగాయి. 'కమ్మేసిన చీకట్లు' శీర్షికన ఈ నెల 13న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి నగరపాలక సంస్థ విద్యుత్తు అధికారులు స్పందించారు. దెబ్బతిన్న దీపాలను మరమ్మతులు చేయించి, వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

సమస్యల పరిష్కార బాధ్యత అధికారులదే

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాల విడిది కార్యాలయంలో ఆయనను పలువురు కలిసి తమ సమస్యలను ఏకరవు పెట్టారు. వాటిని త్వరితంగా పరిష్కరించాలంటూ వినతిపత్రాలు అందజేశారు. చింతమనేని మాట్లాడుతూ.. ఆయా అర్జీలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామన్నారు. పేదల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

'మీ కోసం'లో వినతి.. ఏలూరు వన్‌టౌన్: స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పలు సమస్యలను కలెక్టర్ వెట్రిసెల్వి దృష్టికి తెచ్చారు. దెందులూరు మండలం సీతంపేట వద్ద జాతీయ రహదారిని ప్రజలు దాటే సౌకర్యాలు విరుద్ధంగా నిర్మించడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. వట్లూరు వద్ద రైల్వే కింది వంతెన నిర్మాణాన్ని త్వరితం పూర్తి చేయాలని వినతిపత్రం అందజేశారు.

సామాజిక అభివృద్ధికి పెద్దపీట: ఎంపీ

అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మహేశ్‌కుమార్, ఎమ్మెల్యే చంటి

ఏలూరు (గ్రామీణ, న్యూస్‌టుడే: కులమతాలు, రాజకీయాలకతీతంగా సామాజిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ అన్నారు. స్థానిక జన్మభూమి ఉద్యాన పార్కు సమీపంలో నిర్మించిన మాల సంఘ భవనాన్ని ఎమ్మెల్యే బడేటి చంటితో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర సర్కారు ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ అప్పలనాయుడు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, మాల సంఘ నాయకులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి తోడ్పాటు: పత్సమట్ల

రిబ్బన్ కత్తిరిస్తున్న ధర్మరాజు

నిడమర్రు (గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఆదమిల్లిలో సొసైటీ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయ రంగాభివృద్ధికి సర్కారు కృషి చేస్తోందన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందుల్లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఏవో ఆత్రాదం, సర్పంచి వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

జనవాణి రేపు.. ఉంగుటూరు: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉంగుటూరు విడిది కార్యాలయంలో బుధవారం జనవాణి నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ధర్మరాజు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని.. నాలుగు మండలాల అధికారులతో కలిసి వినతులు స్వీకరించనున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఏలూరు సినీ మాల

అంబిక డీలక్స్	కాంతారా-2
అంబిక మినీ	ప్రిడేటర్ బ్యాడ్‌ల్యాండ్స్
సాయిబాలాజీ	శివ
బాలాజీ	నువ్వు వస్తానంటే నేనొద్దంటానా
సత్యనారాయణ స్క్రీన్ 1	కాంత
సత్యనారాయణ స్క్రీన్ 2	గోపి గాళ్ల గోవా ట్రిప్
సత్యనారాయణ స్క్రీన్ 3	మాస్ జాతర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	జిగ్రీస్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	సంతాన ప్రాప్తిరస్తు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	లవ్ ఓటీపీ
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	కాంత
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	ప్రిడేటర్ బ్యాడ్‌ల్యాండ్స్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	సంతాన ప్రాప్తిరస్తు
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	కాంత

అశ్వరథంలో శివయ్య!

భీమడోలు సమీప కాలువగట్టునున్న భీమేశ్వరస్వామి పార్థివ శివలింగాన్ని అశ్వరథంపై సోమవారం ఊరేగించారు. శివస్వాములు, అఘోరాలు పాల్గొన్నారు. - ఈనాడు, న్యూస్‌టుడే, భీమడోలు

ముక్కంటి.. భక్తి మిన్నంటి!

పెదవేగిలో...

ఏలూరులో...

పెదపాడు: శివాలయంలో భక్తుల రద్దీ

కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా.. ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లోని శివాలయాల్లో ప్రత్యేకాభిషేకాలు, పూజలు, విశేషాలంకరణలు చేశారు. ఏలూరు పత్తేబాదలోని రామలింగేశ్వరాలయంలో స్వామివారిని ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా, మేయర్ షేక్ నూర్జహాన్, పెదబాబు దంపతులు వేర్వేరుగా దర్శించుకున్నారు. నిడమర్రు మండలం పెదనిండ్రకొలనులోని భీమేశ్వరస్వామిని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు దర్శించి పూజలు చేశారు. పెదవేగి మండలం దుగ్గిరాల శివాలయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమడోలు, పెదపాడు, ఉంగుటూరు, ఏలూరు గ్రామీణ, దెందులూరు తదితర మండలాల్లోని ఆలయాల్లో కార్తిక శోభ నెలకొంది. - న్యూస్‌టుడే బృందం

పారిశుద్ధ్యం కనుమరుగు

పెదవేగి మండలం కూచింపూడిలోని పేదల కాలనీలో పారిశుద్ధ్యం లోపించింది. స్థానికంగా డ్రెయిన్లు కాలువల్లేకపోవడంతో.. మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. రోజుల తరబడి పేరుకుపోవడంతో దుర్వాసన రావడంతో పాటు దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. - న్యూస్‌టుడే, పెదవేగి

చెట్టంత నిర్లక్ష్యం

నిడమర్రు మండలం పెదనిండ్రకొలను పశు వైద్యశాల భవనంపై రావి మొక్కలు పెరిగి చెట్లవుతున్నాయి. వాటి వేర్లు గోడల్లోకి చొచ్చుకెళ్లి బీటలు వారుతున్నాయి. పైకప్పు సైతం దెబ్బతిని చిన్నపాటి వర్షానికే ఉరుస్తోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, నిడమర్రు

పడితే దిమ్మెతిరగడమే!

ఏలూరు శివారు తంగెళ్లమూడి ఫెన్సన్‌లైన్‌లోని దారిపై మురుగు కాలువలో పూడిక తీసేందుకు సిమెంట్ దిమ్మె తొలగించారు. దాన్ని తిరిగి మూయకపోవడంతో ప్రమాదకరంగా మారింది. రాత్రివేళ పాదచారులు, ద్విచక్ర వాహనదారులు పడిపోయే ప్రమాదముంది. - న్యూస్‌టుడే, ఏలూరు గ్రామీణ

దారుణంగా దారి!

నిడమర్రు మండలం పత్తేపురం నుంచి ఉంగుటూరు మండలం నారాయణపురానికి వెళ్లే రహదారి దారుణంగా మారింది. కొన్నిచోట్ల గుంతలు పడి.. కంకర తేలి.. అంచులు కోతకు గురవడంతో చోదకులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

రక్షణ గోడ కట్టరే?

ఏలూరు నగరం గన్‌బజార్ నుంచి ఆదివారపుపేట మీదుగా తంగెళ్లమూడి, జంగారెడ్డిగూడెం, చింతలపూడికి వెళ్లే మార్గంలో ప్రధాన మురుగు కాలువలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. రోడ్డు అంచున రక్షణ గోడలు నిర్మించకపోవడంతో.. చోదకులు అదుపుతప్పి కాలువలో పడిపోతున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు

కొప్పాక వీఆర్వో మృతికి సంతాపం

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: పెదవేగి మండలం కొప్పాక గ్రామ రెవెన్యూ అధికారి బి.రాజేశ్(25) అనారోగ్యంతో మృతి చెందారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి కన్నుమూశారు. రాజేశ్ సొంతూరు దెందులూరు మండలం దోసపాడు. అతడి మృతికి తహసీల్దారు భ్రమరాంబ, ఆర్ఐ సారథి తదితరులు సంతాపం తెలిపారు.

దేవరగోపవరం మాజీ సర్పంచి.. నిడమర్రు: దేవరగోపవరం మాజీ సర్పంచి తుంబూరి కృష్ణారావు(65) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి కన్నుమూశారు. ఆయన భార్య వెంకట నారాయణమ్మ ప్రస్తుతం సర్పంచిగా సేవలందిస్తున్నారు. అయిదేళ్ల పదవీ కాలంలో గ్రామాభివృద్ధికి కృష్ణారావు తనవంతు తోడ్పాటునందించారు.

చెల్లని చెక్కు.. ఏడాది జైలు

ఏలూరు నేరవార్తలు: స్థానిక ఒకటో పట్టణం దక్షిణపు వీధికి చెందిన టేకి శివరామకృష్ణ గంగాధరాచారి కుటుంబ అవసరాల నిమిత్తం నగరానికి చెందిన ఎం.సుధాకరరెడ్డి వద్ద 2022లో రూ.6 లక్షలు అప్పు తీసుకున్నారు. ఆ బాకీ తీర్చే నిమిత్తం 2023 జనవరిలో రూ.4.80 లక్షల చెక్కు సుధాకరరెడ్డికి అందజేశారు. దాన్ని బ్యాంకులో జమ చేయగా చెల్లలేదు. బాధితుడు న్యాయస్థానంలో కేసు వేశారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సోమవారం తుది విచారణ చేపట్టారు. నేరం రుజువు కావడంతో గంగాధరాచారికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

'ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దు'

నిరసన తెలుపుతున్న నాయకులు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని.. కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని వైకాపా జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు విమర్శించారు. హిందూపురంలో వైకాపా కార్యాలయాన్ని ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ.. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నగరంలో ధర్నా చేపట్టారు. తొలుత వైకాపా కార్యాలయం నుంచి పాత బస్టాండ్ కూడలికి ప్రదర్శనగా చేరుకున్నారు. అక్కడ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

యువకుడిపై అత్యాచార కేసు

ఏలూరు నేరవార్తలు: లింగపాలెం మండలం ఆసన్నగూడేనికి చెందిన యర్రా రాంబాబు ఏలూరు వపరుపేటలోని ఓ ప్రైవేటు సంస్థలో పని చేసేవాడు. అక్కడ ఓ యువతితో పరిచయం పెంచుకొని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. శారీరక సంబంధం కొనసాగించి. . తర్వాత పెళ్లికి నిరాకరించాడు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ అశోక్ కుమార్ ఆదేశానుసారం రాంబాబుపై సోమవారం రాత్రి అత్యాచార కేసు నమోదు చేశారు.

యువతి అదృశ్యంపై.. ఏలూరు నేరవార్తలు: స్థానిక ఒకటో పట్టణ ప్రాంతానికి చెందిన ఓ యువతి ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఇంట్లోనే ఉంటోంది. సోమవారం ఉదయం నుంచి ఆమె కనిపించకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆసుపత్రిలో రోగి.. ఏలూరు నేరవార్తలు: పెంటపాడు మండలం అలంపురానికి చెందిన పి.శివ అనారోగ్య కారణాలతో ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నెల 16న వార్డులో నుంచి బయటకెళ్లిన అతడు.. తిరిగిరాలేదు. రోగి తల్లి ఫిర్యాదు మేరకు రెండో పట్టణ పోలీసులు సోమవారం రాత్రి కేసు నమోదు చేశారు.

మద్యం సీసాల పట్టివేత

ఉంగుటూరు: కేంద్ర పాలిత ప్రాంతం యానాం నుంచి విజయవాడకు కారులో మద్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు.. నారాయణపురం కూడలిలో సోమవారం తెల్లవారుజామున చేబ్రోలు ఎస్సై సూర్యభగవాన్ తన సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. ఓ కారును ఆపి పరిశీలించగా.. 24 మద్యం సీసాలు పట్టుబడ్డాయి. కారులో ప్రయాణిస్తున్న నక్కా యోహాను(ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి), వేమూరి జైసాయి కుమార్(కృష్ణా జిల్లా గూడూరు మండలం నారికేడలపాలెం) పారిపోయే ప్రయత్నం చేశారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. మద్యం సీసాలు, కారును స్వాధీనం చేసుకున్నారు.

జూద స్థావరాలపై దాడులు

పెదవేగి(పెదపాడు): పెదవేగి మండలం ముండూరు, వంగూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న జూద స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. ముండూరులో నలుగురిని, వంగూరులో పది మంది జూదరులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.18 వేలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసులు నమోదు చేసినట్లు ఏఎస్సై ఎస్.లక్ష్మీనారాయణ తెలిపారు.

ఏలూరు నేర వార్తలు: వంగాయగూడెంలో జూదమాడుతున్న నలుగురిని సోమవారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.5,700 నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఉంగుటూరు: చేబ్రోలు శివారులో జూదమాడుతున్న అయిదుగురిని అదుపులోకి తీసుకున్నామని చేబ్రోలు ఎస్సై ఎం.సూర్యభగవాన్ తెలిపారు. వారి నుంచి రూ.9,650, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం పెంపు

భీమడోలు: కవి సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: విద్యార్థులు రోజూ గ్రంథాలయాలకు రావడం ద్వారా విజ్ఞానం పెంచుకోవచ్చని ప్రధానోపాధ్యాయుడు టి.రమేశ్ అన్నారు. పెదవేగి శాఖా గ్రంథాలయంలో సోమవారం కవి సమ్మేళనాలు, రచయితల సందేశాలు, పరిచయాలు, విద్యార్థులకు నీతిపద్యాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథ పాలకుడు చిట్లూరి గంగాధరరావు పర్యవేక్షించారు.

పెదపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు జాన్‌బాబు ఆధ్వర్యాన సోమవారం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాలే ముద్దు- చరవాణులపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో పిల్లలు ఆకట్టుకునేలా మాట్లాడారు.

భీమడోలు: భీమడోలు, పూళ్ల గ్రామాల్లోని శాఖా గ్రంథాలయాల్లో సోమవారం కవి సమ్మేళనాలు నిర్వహించారు. కవుల జీవిత విశేషాలు, నీతి కథలు, గేయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రంథ పాలకులు శ్రీనివాసు, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా వన సమారాధన

గణపవరం, న్యూస్‌టుడే: గణపవరంలో భాజపా మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కార్తిక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్, నాయకులు కృష్ణ ప్రసాద్, మాలతీరాణి, వెంకట సుబ్బారావు, ఎమ్మెల్యే సోదరుడు భీమరాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కార్మిక ఉద్యమ నిర్మాత లజపతిరాయ్

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: దేశంలో తొలి కార్మిక ఉద్యమ నిర్మాత లాలా లజపతి రాయ్ అని.. ఆయన్ను కర్షక, కార్మికులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ డాంగే, సహాయ కార్యదర్శి పి.కిశోర్ అన్నారు. స్థానిక కోటదిబ్బలో జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యాన సోమవారం లజపతిరాయ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సంఘ నాయకులు మహాలక్ష్మి, అప్పలరాజు, సుబ్బారావు తదితరులు పుష్పాంజలి ఘటించారు.

ముగిసిన హాకీ కార్యశాల

దెందులూరు, న్యూస్‌టుడే: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో మూడ్రోజులపాటు కొనసాగిన హాకీ కార్యశాల సోమవారంతో ముగిసింది. ప్రధానాచార్యుడు నతానియేలు అధ్యక్షత వహించారు. క్యాడ్బరీ కంపెనీ మేనేజర్ రాజేశ్ రామచంద్రన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశాఖపట్నానికి చెందిన హాకీ సీనియర్ కోచ్ పీటర్ దాస్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.

మలుపులు.. మృత్యు పిలుపులు!

సూచికల్లేకపోవడంతో తరచూ ప్రమాదాలు

పెదవేగి- రాట్నాలకుంట ర.భ.శా. మార్గం మధ్యలోని సూర్యారావుపేట వద్ద మలుపు ప్రమాదకరంగా దర్శనమిస్తున్న దృశ్యమిది. ఇక్కడ ఎలాంటి సూచికల్లేకపోవడంతో.. వాహనదారులు తరచూ అదుపు తప్పి ఆసుపత్రి పాలవుతున్నారు.

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: పెదవేగి మండలంలోని పలు ర.భ.శా. రహదారులు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. కీలక మార్గాల్లో మలుపులు మృత్యు పిలుపులుగా తయారయ్యాయి. రహదారికిరువైపులా మలుపుల వద్ద పిచ్చిమొక్కలు, ముళ్లచెట్లు పెరిగిపోయి.. ఎదురొచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి. ఆయా ప్రాంతాల్లో సూచికలు లేకపోవడంతో.. ప్రమాద తీవ్రత పెరుగుతోంది. పలు ఘటనల్లో కొందరు ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు క్షతగాత్రులవుతున్నారు.

ఏయే మార్గాలంటే.. ప్రధానంగా జగన్నాథపురం- విజయరాయి, పెదవేగి- రాట్నాలకుంట, కవ్వకుంట- గార్లమడుగు, రాయన్నపాలెం- రాట్నాలకుంట మార్గాల్లో మలుపులు ఎక్కువగా ఉన్నాయి. పలుచోట్ల ప్రమాదంగానూ దర్శనమిస్తున్నాయి. ఆయా దారుల్లో కొత్తగా వచ్చేవారు దగ్గరకొచ్చే వరకూ మలుపులు కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి ఆయా రోడ్లను విస్తరించాలని, సూచికలు ఏర్పాటు చేయాలని, వేగ నియంత్రికలు నిర్మించాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు. 'ఆయా రహదారులను పరిశీలిస్తాం. ప్రమాదకర మలుపుల్లో సూచికలు ఏర్పాటు చేస్తాం' అని ర.భ.శా. డీఈ శ్రీకర్ తెలిపారు.

పెదవేగి మండలం రాయన్నపాలెం- రాట్నాలకుంట ర.భ.శా. రోడ్డు మలుపులతో నిండిపోయి కనిపిస్తోంది. ఎక్కడా హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

డాక్యుమెంట్ పోయినది

నేను మాంధాత వెంకట కృష్ణయ్య, తండ్రి : మాంధాత కామేశ్వరరావు (లేటు), నివాసము : డోర్ నెం.2-23-522/20/402, ప్లాటు నెం. 82, 83, ఎ వి ఎమ్ ప్రెస్టేజ్ అపార్ట్‌మెంట్, తులసి నగర్, వీధి నెం.1, ప్రగతినగర్ లేక్ దగ్గర, కూకట్‌పల్లి, తిరుమలగిరి, హైదరాబాద్, తెలంగాణ నా ఏలూరు బొకేస్ డోర్ నంబర్: 5-170/1, కోమదవోలు, రెవెన్యూ వార్డ్ నెం.13, ఏలూరు-534001 ఇంటి లింకు దస్తావేజు నెం.3655/2020 గల నా స్నేహితుడు ఇంటి నుండి రామకోటి సమీపంలో ఫోటో స్టార్ట్ తీయించుట కొరకు ది 25.10.2025 తేదీన మెయిన్ బజార్, రామకోటి, ఏలూరు, ఏలూరు జిల్లా నందు గల ఫోటో స్టార్ట్ షాప్‌కు వెళ్లి ఫోటో స్టార్ట్ తీయించుకొనుటకు సదరు దస్తావేజు చూడగా ఒరిజినల్ దస్తావేజు కనబడలేదు దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరు.

సంప్రదించండి: 94404 49581

ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) : తణుకు :

Between: O.S.No. 60/2025

వాది : ప్రగడ శ్రీనివాసరావు

మరియు

ప్రతివాది : శానం లక్ష్మణరావు, S/o సూరిబాబు, D.No. 1-75-2, కొత్తూరు, కైకరం - 534146, ఉంగుటూరు మండలం

పై నెంబరు దావా మరియు I.A.No: 2/2025 మీ యొక్క Appearance నిమిత్తం పలుసార్లు సమన్లు మరియు నోటీసులు జారీ చేసినప్పటికి, మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా, మీ యొక్క Appearance నిమిత్తం ది. 25-11-2025 వాయిదా అయివున్నది. ఆ రోజు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని ఆరోజున అనగా ది. 25-11-2025 ఉదయం 10.30 ని॥లు హాజరు కావలెను. లేనియెడల పరోక్షము గావించబడుదురని ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

తణుకు 16-11-2025 Sd/- N.V.S.P.Ramamohan N.V.S.Ramanujum Advocates, Tanuku, Cell: 98483 69653

(c) eenadu

పోలవరం

•పోలవరం • చింతలపూడి

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి మధుబాబు

చింతలపూడి, న్యూస్‌టుడే: లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని చింతలపూడి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్.మధుబాబు అన్నారు. సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బందితో లోక్ అదాలత్‌పై జడ్జి మధుబాబు సోమవారం కోర్టు మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కని వేదికన్నారు. మనోవర్తి కేసులు, క్రిమినల్, సివిల్ తదితర కేసుల పరిష్కారానికి పోలీసు శాఖ కృషి చేయాలని సూచించారు. చింతలపూడి సీఐ క్రాంతికుమార్, జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్, ఎక్సైజ్ సీఐ అశోక్, ఎస్సైలు పాల్గొన్నారు.

పట్టిసీమ నుంచి నీటి విడుదల

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ ఎత్తిపోతల పథకంలోని ఆరు పంపులు ద్వారా ప్రాజెక్టు కుడికాలువలోకి నీటి విడుదల సోమవారం తిరిగి ప్రారంభించారు. ఇటీవల కొద్ది రోజులపాటు రెండు పంపులు ద్వారా నీటిని విడుదల చేసిన జలవనరులశాఖాధికారులు ఈ నెల 13న పంపులు నిలిపివేశారు. తిరిగి పైఅధికారుల ఆదేశాల మేరకు ఇటుకలకోట సమీపంలో ప్రాజెక్టు కుడి కాలువపై నిర్మించిన డెలివరీ సిస్టమ్ నుంచి 2,100 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు పర్యవేక్షణ డీఈ సురేష్‌బాబు చెప్పారు. గోదావరిలో నీటి మట్టం 15 మీటర్లు పైబడి ఉందన్నారు.

అమ్మవారి ఆలయంలో లక్షబిల్వార్చన

పోలవరం, న్యూస్‌టుడే: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పోలవరంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సోమవారం లక్షబిల్వార్చన చేశారు. అమ్మవారితోపాటు ఆలయంలోని నగరేశ్వరస్వామికి పూజలు అనంతరం రుద్రాహోమం, పార్వతీ పరమేశ్వర్ల కల్యాణం నిర్వహించారు.

కనుల పండువగా సీతారామ కల్యాణం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కార్తిక మాసం చివరి సోమవారం మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. యర్రంపేట ఉమారామలింగేశ్వర ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీతారామ కల్యాణం కథాగానామృతం ఆధ్యాత్మిక కార్యక్రమం కనుల పండువగా సాగింది. అనంతరం అన్నసమారాధన చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న మహిళల బృందం

ఎండకు ఎండాలా... వానకు తడవాలా..!

శ్రీవారి క్షేత్రంలో ఉచిత బస్సు ఎక్కాలంటే తప్పని కష్టాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి కొండపైన కనీస సౌకర్యాలు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేవస్థానం ఉచిత బస్సులు ఆగే ప్రాంతాల్లో భక్తులకు నీడ కరవైంది. దీంతో ఎండలో నిలబడి పడిగాపులు కాస్తున్నారు. ఇదంతా నిత్యం కళ్లముందే కనిపిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. చిన వేంకన్నను దర్శించేందుకు నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. శని, ఆదివారాలతోపాటు ఇతర పర్వదినాల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. ఇక్కడికి వచ్చేవారి సౌకర్యార్థం దేవస్థానం మూడు ఉచిత బస్సులు నడుపుతుంది. ప్రతీ రోజు ఉదయం 6 నుంచి రాత్రి 9గంటల వరకు కొండ దిగువ నుంచి పైకి, కొండపై నుంచి కిందకు తిప్పుతూ భక్తులను పైకి తీసుకెళ్లి తీసుకొస్తుంటారు. ఈ క్రమంలో బస్సులు వకుళమాత అన్నదానం భవనం, శివాలయం, గుడి సెంటర్, ఉగాది మండపం తదితర ప్రాంతాల్లో భక్తులు ఎక్కి దిగుతుంటారు. ఆయా ప్రదేశాల్లో షెల్టర్లు లేకపోవడంతో ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. నిలబడాల్సిన పరిస్థితి. ఎవరు ముందు వచ్చి క్యూలో నిలబడతారో వారినే ముందు బస్సులో ఎక్కనిస్తామని ఆలయ భద్రతా సిబ్బంది చెబుతుండటంతో వచ్చి పడిగాపులు పడుతుంటారు. కొన్ని చోట్ల తాగు నీటి సదుపాయం కూడా లేక ఇబ్బంది పడాల్సిన పరిస్థితి. చిన్నారులు, వృద్ధుల పరిస్థితి వర్ణనాతీతం. కొంత సేపు కూర్చొని సేద తీరే వెసులుబాటు లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు దేవస్థానానికి ఆదాయం సమకూర్చడంలో ఉన్న శ్రద్ధ భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో లేదని విమర్శిస్తున్నారు.

జంట గోపురాల వద్ద బస్సు కోసం ఎండలో క్యూకట్టిన భక్తులు

కొండపైన అన్నదాన భవనం వద్ద వరుసలో బస్సు ఎక్కుతున్న భక్తులు

❑ దేవస్థానం ఉచిత బస్సులు ఆగే ప్రాంతాల్లో భక్తులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటాం. అవకాశాన్ని బట్టి షెల్టర్లు నిర్మిస్తాం.
- భాస్కర్, ఈఈ, ద్వారకాతిరుమల దేవస్థానం

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

పోలవరం, న్యూస్‌టుడే: ? గ్రామంలోని పెద్ద రామాలయం వద్ద పైపులైన్ పగిలి కొన్ని రోజులుగా నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. ప్రధాన రహదారి పక్కనే నీరు వృథాగా పోతున్నా పట్టించుకోవడం లేదు. **- సుబ్బారావు**

✔ పైపులైన్ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం.
- కొండలరావు, కార్యదర్శి, పోలవరం

చింతలపూడి, న్యూస్‌టుడే: ? చింతలపూడి నుంచి పోతునూరు, రాఘవాపురం వెళ్లే రహదారి మరమ్మతుల పనులు మధ్యలో నిలిపివేశారు. దీని వల్ల ఈ రహదారిపై వెళ్లాలంటే దుమ్ము, ధూళితో నరకయాతన చూస్తున్నాం.
- శివ, చింతలపూడి.

✔ మరమ్మతులు పూర్తి చేస్తాం.**-శ్రీకర్, ఆర్ అండ్ బీ డీఈ**

బడిలోనే విద్యార్థుల ఆధార్ నవీకరణ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఆధార్ నవీకరణ కోసం ప్రభుత్వం సోమవారం నుంచి మరో అవకాశం కల్పించింది. విద్యార్థుల వెసులుబాటు కోసం పాఠశాలల్లోనే శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాలు పది రోజుల పాటు అందుబాటులో ఉంటాయి. జిల్లాలో 2669 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆధార్ నవీకరణ చేయాల్సిన విద్యార్థులు 58,237 మంది ఉన్నారు. వీరందరికీ తప్పనిసరి వేలిముద్రల నవీకరణ (ఎంబీయూ) ఉచితం. ఆధార్ నవీకరణ వలన ప్రభుత్వ పథకాల అర్హత, జేఈఈ, నీట్ తదితర పోటీ పరీక్షలకు దరఖాస్తు చేయడానికి అవకాశం ఉంటుంది.

37 చోట్ల ప్రత్యేక శిబిరాలు.. అన్ని మండలాల్లో పలు పాఠశాలల్లో 37 చోట్ల శిబిరాలను నిర్వహిస్తున్నారు. నవీకరణ చేయాల్సిన విద్యార్థుల వివరాలను ఇప్పటికే ఆధార్ కిట్లకు అనుసంధానం చేశారు. ఐదు నుంచి ఏడేళ్లు, 15 నుంచి 17 ఏళ్ల వయస్సు విద్యార్థులు నవీకరణ తప్పనిసరిగా చేయించుకోవాలి. ప్రత్యేక శిబిరాలు దూరంగా ఉంటే తమకు దగ్గర్లోని ఏదైనా ఆధార్ కేంద్రంలో సంప్రదించవచ్చు.

పొంగుటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నమోదు చేస్తున్న నిర్వాహకుడు

శివోహం.. భజేహం..

టి.నరసాపురంలో మహాశివుడు

టి.నరసాపురం, కొయ్యలగూడెం, కామవరపుకోట, న్యూస్‌టుడే: కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లోని అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. టి.నరసాపురం, బొర్రంపాలెం, మక్కినవారిగూడెం, రాజుపోతేపల్లి, మల్లుకుంట శివాలయాల్లో భక్తులు స్వామి వారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. టి.నరసాపురం శివాలయం వద్ద భక్తులకు అన్నసమారాధన జరిగింది. కొయ్యలగూడెం మండలం అంకాలగూడెం భోగేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజామున 3 గంటల నుంచే పెద్దసంఖ్యలో భక్తులు అభిషేకాల్లో పాల్గొన్నారు. పురాతనమైన కామవరపుకోట వీరభద్రస్వామి ఆలయం, తడికలపూడి గంగేశ్వరాలయాల్లో భక్తులు అభిషేకాలు నిర్వహించారు. గుంటుపల్లి ఆరామాల వద్ద వనభోజనాల సందడి నెలకొంది. విద్యార్థులు అధిక సంఖ్యలో ఆరామాలను సందర్శించారు.

మద్ది క్షేత్రంలో నాట్య ప్రదర్శన

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మద్దిలో జరుగుతున్న కార్తిక మాసోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ ప్రాంగణంలో కూచిపూడి, భరత నాట్య ప్రదర్శన నిర్వహించారు. చిన్నారి మంజుశ్రీ, మరి కొందరు చేసిన ఈ ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. మంజుశ్రీ తదితరులను ఆలయ ఏసీ ఆర్.వి.చందన ఘనంగా సత్కరించారు. స్వామివారి జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయంలో ఆంజనేయస్వామికి సోమవారం విశేష పూజలు జరిగాయి. మహిళలు ఉసిరి చెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించారు.

మంజుశ్రీకి స్వామివారి జ్ఞాపిక అందజేస్తున్న ఏసీ చందన

పొగాకు సాగులో విస్తరిస్తున్న మల్చింగ్

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: వర్జీనియా పొగాకు సాగులో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించేందుకు మన్యం మెట్ట రైతులు మల్చింగ్ విధానాన్ని అవలంబిస్తున్నారు. రెండేళ్లుగా ఈ విధానం విస్తరిస్తుంది. నేలలో ఎక్కువ కాలం తేమ శాతాన్ని నిల్వ ఉంచి, ముఖ్యంగా సమపాళ్లలో పోషకాలు అందేందుకు ఈ విధానం దోహదపడుతుందని చెబుతున్నారు. మొక్క చుట్టూ నేల ప్లాస్టిక్ కవర్ కప్పి ఉండటం వల్ల కలుపు నివారణ, నేల ఆరోగ్యం మెరుగు పడటానికి తోడ్పడుతుంది. బుట్టాయగూడెం, మర్లగూడెం తదితర గ్రామాల్లో ఈ విధానాన్ని రైతులు విరివిగా పాటిస్తున్నారు. ఈ విధానం సత్ఫలితాలు ఇస్తుందని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు.

శేష వాహనంపై స్వామివారి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా ద్వారకాతిరుమల క్షేత్రపాలకుడైన భ్రమరాంబామల్లేశ్వరస్వామి గ్రామోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామి, అమ్మవార్లను శేషవాహనంపై కొలువుతీర్చి విశేషంగా అలంకరించారు. అనంతరం అర్చకులు స్వామివారికి హారతి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన ఈ ఉత్సవం భక్తులకు నేత్రపర్వమైంది. ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. మహిళా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉసిరి చెట్ల కింద దీపారాధనలు చేశారు.

పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

పుస్తక ప్రదర్శన తిలకిస్తున్న ఆశా

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: 2016లో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేస్తున్నట్లు పరీక్షల నిర్వహణ సహాయ కమిషనర్ ఆర్.ఆశా తెలిపారు. బూసరాజుపల్లి గిరిజన గురుకుల బాలికలు, బుట్టాయగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్‌లను సోమవారం ఆమె సందర్శించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కొంతసేపు విద్యార్థులతో ముచ్చటించారు. జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్‌లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పుస్తక ప్రదర్శన తిలకించారు. ఉప విద్యాశాఖాధికారి రామస్వామిరెడ్డి, ఎంఈవో-1, 2లు జాబారావు, నరేంద్రరావు, ప్రధానోపాధ్యాయులు సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా టి.నరసాపురం గ్రంథాలయం వద్ద సోమవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకుడు పూల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే సృజనాత్మకత, కళాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి శాఖా గ్రంథాలయంలో చిన్నారులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయం ఛైర్మన్ తనగాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల తనిఖీ

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని మూడు మద్యం దుకాణాలను సోమవారం తనిఖీ చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా దుకాణంలోని సరకు వివరాలు పరిశీలించి పలు సూచనలు చేశామన్నారు. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌లో మద్యం సీసాలను తప్పనిసరిగా స్కాన్ చేయాలని ఈ సందర్భంగా సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. రేచర్లలో బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న గుల్లపూడి రాము అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి రెండు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు తక్షణ అవకాశం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఖాళీలను భర్తీ చేసేందుకు విద్యార్థులు తక్షణమే చేరడానికి అవకాశం కల్పించినట్లు ప్రిన్సిపల్ మణింద్రరావు తెలిపారు. బీఏ (పాలిటిక్స్)లో 26, బీఏ (హిస్టరీ)లో 8, బీఎస్సీ (జువాలజీ)లో 28, బీకాం (జనరల్)లో 48 సీట్లు ఖాళీ ఉన్నాయన్నారు. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు ఈ నెల 20 లోగా కళాశాలకు నేరుగా వచ్చి చేరవచ్చని చెప్పారు. పూర్తి వివరాలకు 7989123424, 9493476529 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

గుంతలు.. చోదకులకు చింతలు

బంగారమ్మపేట సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంత

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి పోలవరం ఏటిగట్టు సెంటర్ వరకు ర.భ.శాఖ ప్రధాన రహదారి గుంతలతో నిండింది. ప్రాజెక్టుకు వెళ్లే మార్గం కావడంతో సిమెంట్ ట్యాంకర్లు, భారీ వాహనాలు, యంత్ర పరికరాలతో బరువైన వాహనాలు నిత్యం రాకపోకలు సాగించడంతో రోజు రోజుకు రహదారి అధ్వానంగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంతలు పూడ్చకపోవడంతో ద్విచక్రవాహనాలు తరచూ అదుపు తప్పి పడిపోతున్నాయని స్వల్పగాయాలతో వాహనదారులు బయట పడుతున్నారని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గుంతలు పూడ్చడానికి నిధులు విడుదల చేసిందని పనుల్లో నాణ్యత లోపం కారణంగా రెండేళ్లు పూర్తికాకముందే గుంతలు తిరిగి బయట పడ్డాయని విమర్శిస్తున్నారు. దీనిపై ర.భ.శాఖ డీఈ హరికృష్ణను సంప్రదించగా గుత్తేదారుడికి చెప్పి తిరిగి గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకున్నామని వెంటనే పనులు ప్రారంభిస్తారని చెప్పారు.

వణికిస్తున్న చలి

కమ్ముకున్న మంచు దుప్పటి

కూలి పనులకు వెళ్తూ..

వేలేరుపాడు, న్యూస్‌టుడే: మన్యంలో చలి పంజా విసురుతోంది. నాలుగు రోజులుగా జిల్లాలోని వేలేరుపాడు, కుక్కునూరు, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం తదితర మండలాల్లో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో జనం గజగజ వణికిపోతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు మంచు కురుస్తుండటంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. ఈ క్రమంలో వృద్ధులు, చిన్నారులు ఇళ్లకే పరిమితం అవుతున్నారు. మంచు తెరలు కమ్ముకోవడంతో వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే వాహన చోదకులు లైట్లు వేసుకుని ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న మారుమూల గ్రామాల్లో వృద్ధులు చలి మంటలు వేసుకుని ఉపశమనం పొందుతున్నారు. నవంబరులోనే చలి తీవ్రత ఇంత ఎక్కువగా ఉంటే రానున్న రెండు నెలలు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వైద్యులు రారు.. మందులు లేవు..

పశుపోషకులకు తప్పని అగచాట్లు

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలంలో పాడి రైతులకు కొదవ లేదు. ప్రతి ఇంట్లో పశుపోషణ ఉంటుంది. అలాంటి ఈ ప్రాంతంలో గత మూడేళ్లుగా పశువైద్యాధికారి లేకపోవడంతో పాడి రైతులు అవస్థలు పడుతున్నారు. పశువైద్యశాలలో సమయానికి సిబ్బంది లేకపోవడంతో గంటల తరబడి వేచి చూసి వెనక్కి తిరుగుతున్నారు. ఇన్‌ఛార్జిగా వైద్యులను నియమించినా వారి పర్యవేక్షణ కొరవడటంతో అవసరమైన మందులు, వైద్యం అందని పరిస్థితి. గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కూడా అందటం లేదు. ప్రస్తుతం చలికాలం మొదలవడంతో పశువుల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

పశువైద్యశాల వద్ద వేచి చూస్తున్న పాడి రైతులు

జాడలేని సంచార వాహనాలు.. పశువైద్యం కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన సంచార పశు ఆరోగ్య సేవ వాహనాలు గ్రామాలకు సక్రమంగా రావడం లేదు. 1962 నంబరుకు ఫోన్ చేసినా ఫలితం లేదని పోషకులు ఆవేదన చెందుతున్నారు. గోదావరి వరదల సమయాల్లో తప్ప వాహనాలు మిగిలిన సమయాల్లో రావట్లేదని వాపోతున్నారు.

చికిత్స పొందుతూ మృతి

వెంకటేశ్వరరావు (పాతచిత్రం)

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: చొప్పరామన్నగూడేనికి చెందిన యువకుడు మన్యం వెంకటేశ్వరరావు(27) చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీస్‌స్టేషన్ ఏఎస్సై వై.మంగయ్య సోమవారం తెలిపారు. ఓ ప్రైవేటు బ్యాంకులో తీసుకున్న అప్పు చెల్లించాలని ఒత్తిడి చేయడంతో మనస్తాపానికి గురై వెంకటేశ్వరరావు ఈ నెల 14న కలుపు మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. కుటుంబ సభ్యులు గమనించి కొయ్యలగూడెంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి అక్కడి నుంచి రాజమహేంద్రవరం తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ 16వ తేదీ అర్ధరాత్రి మరణించారని చెప్పారు. వెంకటేశ్వరరావుకు ఆర్నెళ్ల కిందటే ప్రేమ వివాహమైంది.

మద్యం మత్తులో ఘర్షణ.. ఒకరికి గాయం

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ రేవులో రెండు సంవత్సరాలుగా ఎక్కడి నుంచో వచ్చి ఉంటూ కూలీ పనులు చేసుకునే చిటికన దుర్గరావు, గ్రామానికి చెందిన పురుషోత్తం రమేశ్ ఆదివారం రాత్రి మద్యం మత్తులో గొడవ పడ్డారు. ఈక్రమంలో దుర్గారావు కాలు విరగడంతో పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసి రాజమహేంద్రవరం ఆసుపత్రికి రిఫర్ చేయడంతో పాటు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు వెళ్లి గాయపడిన వ్యక్తి పూర్తి వివరాలు సేకరించారు. ఇతనిది తూర్పుగోదావరి జిల్లా రాజోలు సమీపంలోని బొమ్మూరుగా గుర్తించారు. అతడికి ఎవరూ లేరని రేవులో ఉంటూ ఎవరు ఏ పనిచెబితే ఆపని చేసి వారు ఇచ్చే డబ్బుతో మద్యం తాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

జూదరుల అరెస్టు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: టి.నరసాపురంలోని ముత్యాలమ్మపేట వద్ద జూద స్థావరంపై పోలీసులు సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగుర్ని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.10,100 స్వాధీనం చేసుకున్నట్లు హెచ్‌సీ రాజు తెలిపారు.

పడవపై భక్తులను తీసుకొచ్చిన వ్యక్తిపై కేసు

పోలవరం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి నుంచి గోదావరిలో పడవపై పట్టిసీమ ఆలయానికి భక్తులను తీసుకొస్తున్న వ్యక్తిని పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. చేపల వేటకు వెళ్లే అదే గ్రామానికి చెందిన మత్స్యకారుడు సంఘం స్వామి కార్తికమాస పర్వదినాల్లో పడవపై 30 మంది వరకు భక్తులను తీసుకురావడంతోపాటు ఒక్కొక్కరి నుంచి రూ.150 వసూలు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ జుత్తిగ భీమశేఖర్ చెప్పారు. అనుమతి లేకుండా పడవపై భక్తులను తరలిస్తున్న కారణంగా అతనిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ చెప్పారు.

పాఠశాల భూమి ఆక్రమణపై ఫిర్యాదు

పేరంపేట పాఠశాల స్థలం ఆక్రమణపై ఇన్‌ఛార్జి ఆర్డీవో ముక్కంటికి ఫిర్యాదు చేస్తున్న స్థానిక రైతు రాములు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పేరంపేటలో పాఠశాల స్థలంలోని ఆక్రమణ తొలగించాలని కోరుతూ అదే గ్రామానికి చెందిన వృద్ధ రైతు రాములు మీ కోసం కార్యక్రమంలో సోమవారం ఇన్‌ఛార్జి ఆర్డీవో ముక్కంటికి ఫిర్యాదు చేశారు. భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ముక్కంటి ఆదేశించారు. సోమవారం కార్యాలయంలో జరిగిన మీ కోసంలో సుమారు 15 అర్జీలు అందాయి. తాడువాయిలో ఇళ్ల మధ్య అనధికారికంగా పొగాకు బ్యారన్ కడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గాది అనసూర్య ఫిర్యాదు చేశారు. బాటగంగానమ్మ లేఅవుట్ కాలనీ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్తు తీగలు తగిలేలా కిందకు వేలాడుతున్నాయని వాటిని సరిచేయాలని పట్టణానికి చెందిన జీఎన్‌సీ శేఖర్ ఫిర్యాదు చేశారు. కన్నాపురం నుంచి కొయ్యలగూడెం వరకు రహదారికి ఇరువైపులా ఉన్న అనధికారిక కట్టడాలు, ఆక్రమణలు తొలగించాలని సీతారామ చెన్నకేశవరావు ఫిర్యాదు చేశారు. తాను కౌలుకు ఇచ్చిన భూమిలో తన కుమారుడు పంట పాడు చేశారని ముప్పినవారిగూడెం గ్రామానికి చెందిన గంపల శశిరేఖ ఫిర్యాదు చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శామ్యూల్

చింతలపూడి, న్యూస్‌టుడే: ఐకమత్యంగా పోరాడి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అందరం కృషి చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా అధ్యక్షుడు ముప్పిడి శామ్యూల్ అన్నారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ సమావేశం పట్టణంలోని మానవ వనరుల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షుడిగా ఉమ్మడి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా నూతి సత్యనారాయణ, ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అవగాహన కల్పిస్తున్న రంగనాయకులు

శిరస్త్రాణం ధరించండి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : రహదారి భద్రతలో భాగంగా ప్రతి ద్విచక్ర వాహనదారుడు శిరస్త్రాణం ధరించాలని జంగారెడ్డిగూడెం ఆర్టీవో రంగనాయకులు సూచించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం ద్విచక్రవాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వాహన చోదకులకు శిరస్త్రాణం, రహదారి నియమాలపై రంగనాయకులు అవగాహన కల్పించారు. కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. ఎంవీఐ కేడీవీ రవిశేఖర్, సీహెచ్ సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ.. చింతలపూడి, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సైలు సురేష్, నెహ్రూ తెలిపారు. పట్టణంలో ద్విచక్ర వాహనాలు, లారీలు, ఇతర వాహనాలను వీరు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్, శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడపటం, వాహనాలకు పత్రాలు లేకపోవటం తదితర కారణాలతో 20 కేసులు నమోదు చేసినట్లు వీరు తెలిపారు.

సమస్యలపై కలెక్టర్‌కు వినతి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: తమ గ్రామ సమస్యలు పరిష్కరించాలంటూ గండిగూడెం గ్రామానికి చెందిన కొందరు ఏలూరులో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్ వెట్రిసెల్వికి విన్నవించినట్లు తెలిపారు. గ్రామానికి రహదారి నిర్మించాలని, కొరివిగూడెంనకు సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని, బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని, అంగన్‌వాడీ భవన నిర్మాణం పూర్తి చేయాలనే పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసినట్లు కొరివి నాగేశ్వరరావు, పి.మధు, సామాజిక కార్యకర్త సానాసర్‌పాషా తెలిపారు.

ఆన్‌లైన్ కోర్సులతో ఉపయోగాలు

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన ప్రిన్సిపల్ ప్రసాద్‌బాబు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : ఆన్‌లైన్‌లో అందించే వివిధ సర్టిఫికెట్ కోర్సులను నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు అదనపు పరిజ్ఞానం పొందవచ్చునని సీఎస్‌టీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.ప్రసాద్‌బాబు తెలిపారు. ఎకనమిక్స్, బయాలజీల్లో నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్‌డ్ లెర్నింగ్ అన్న అంశంపై శిక్షణ పొందిన విద్యార్థులకు సోమవారం ధ్రువపత్రాలను ప్రిన్సిపల్ ప్రసాద్‌బాబు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

కనికరించాలి.. పరిష్కరించాలి

కలెక్టరేట్‌లో వినతుల వెల్లువ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పలువురు అధికారులకు అర్జీలు అందించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్)లో కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గోడ, ఇతర అధికారులు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు తమ ఆవేదనను వారి దృష్టికి తీసుకెళ్లారు.

పీఎం కిసాన్ సాయం కోసం..

నా పేరు వేములపల్లి కల్యాణి. మాది కామవరపుకోట. పీఎం కిసాన్ పథకంలో దరఖాస్తు చేసుకున్నా.. ఇప్పటి వరకు ఎటువంటి సాయం అందలేదు. అనేక సార్లు సచివాలయం, తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్లాను. అదిగో ఇదిగో అంటున్నారు. ఎవరూ స్పందించడం లేదు. కలెక్టర్ దృష్టికి తీసుకొస్తే తమ సమస్య పరిష్కారం అవుతుందని, పీఎం కిసాన్ సాయం ఇప్పించాలని కోరుతున్నాం.

తల్లికి వందనం రావడం లేదు

నా పేరు టి.దుర్గ చైతన్య. మాది కామవరపుకోట మండలం తాడిచర్ల గ్రామం. మా పిల్లలకు ఉచిత విద్యలో భాగంగా ప్రైవేటు పాఠశాలలో సీటు వచ్చింది. కానీ అంత డబ్బులు వెచ్చించి అక్కడ చదివించలేక వేరే పాఠశాలలో చేర్పించాం. మేం తల్లికి వందనం పథకంలో దరఖాస్తు చేసుకుంటే అర్హులుగా గుర్తించారు. కానీ ఉచిత విద్యలో సీటు వచ్చినట్లు ఆర్‌టీఈఎఫ్‌లో నమోదైంది. దీని వల్ల తల్లికి వందనం రావడం లేదు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.

మూడు చక్రాల స్కూటర్ ఇప్పించండి

నా పేరు వీరవల్లి శంకర్రావు. మాది జంగారెడ్డిగూడెం. నేను దర్జీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా. వస్త్ర వ్యాపారం చేసుకోవడానికి మూడు చక్రాల మోటారు సైకిల్ కోసం దరఖాస్తు చేసుకున్నా. పదిసార్లు కలెక్టరేట్‌కు వచ్చి అర్జీ ఇచ్చా. వచ్చినప్పుడల్లా తప్పకుండా ఇప్పిస్తామని చెబుతున్నారు. ఇప్పటి వరకు ఇవ్వలేదు.

(c) eenadu

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థితో లతా చౌదరి, హరీశ్

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: విజయవాడ నగరంలో ఇటీవల నిర్వహించిన అండర్-19 రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో వహీల్ విద్యార్థి కె.కె.లక్ష్మీధర్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ యార్లగడ్డ లతా చౌదరి తెలిపారు. వచ్చే జనవరిలో మధ్యప్రదేశ్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మీధర్‌ను వహీల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోనేరు సత్యప్రసాద్, సీఈవో కె.అజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఎం.హరీశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

స్వదేశీ వస్తువుల వాడకంతోనే దేశాభివృద్ధి

ముసునూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

ముసునూరు, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తువులను ప్రజలందరూ ఆదరించాలని, వాటి వాడకంతోనే దేశాభివృద్ధి చెందుతుందని భాజపా మండలాధ్యక్షుడు బుడుగు శ్రీకాంత్ అన్నారు. సోమవారం ముసునూరులో ఇంటింటా స్వదేశీ- ప్రతి ఇంటా స్వదేశీ కార్యక్రమంపై పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. దేశీయ వస్తువులను కొనుగోలు చేస్తే పరిశ్రమలకు ప్రోత్సాహం లభించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. కంచర్ల రాంబాబు, ఆముదాల క్రాంతికుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ మహేష్‌కుమార్

యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి: పుట్టా

కైకలూరు, న్యూస్‌టుడే: యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా ఆర్థికంగా స్థిరపడి పరిశ్రమలు స్థాపించే స్థాయికి ఎదగాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. కైకలూరు సీఎస్ఆర్ గార్డెన్స్‌లో నియోజకవర్గ శ్రీకృష్ణయాదవ సంఘం సంఘం 22వ వార్షిక కార్తిక వనసమారాధన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడుతూ తాను రాజకీయాల్లో పెత్తనం చెలాయించేందుకు రాలేదని, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాలను ఎంచుకున్నట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని సూచించారు. బీసీవై పార్టీ అధ్యక్షుడు జోడే రామచంద్రయాదవ్ మాట్లాడుతూ ఐక్యత ఉంటే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యమేనని అన్నారు. యాదవ చైతన్యవంతులు కావాలని, కైకలూరు నియోజకవర్గంలో బీసీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. వైకాపా పార్లమెంటరీ కన్వీనర్ కారుమూరి సునీల్‌కుమార్, అఖిల భారతీయ సభ రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు, యాదవ కార్పొరేషన్ డైరెక్టరు మహేష్, పలువురు యాదవ సంఘం నాయకులు ప్రసంగించారు. సంఘం అధ్యక్షుడు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్ భౌభౌ.. గడప దాటాలంటే.. దడ
వామ్మో కిచకిచ..

➤ పది రోజుల క్రితం ముసునూరుకు చెందిన 12 ఏళ్ల బాలుడు వీధిలో ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేయడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

➤ నెల రోజుల కిందట నూజివీడుకు చెందిన 25 ఏళ్ల యువకుడు ఉద్యోగం నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వీధి కుక్కలు వెంటపడి దాడి చేశాయి.

➤ రెండు నెలల క్రితం ఆగిరిపల్లికి చెందిన ఓ వ్యక్తి పూలు కోస్తుండగా కోతుల మూక దాడి చేయడంతో చేతికి గాయమై 12 కుట్లు పడ్డాయి.

నూజివీడు, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో వీధి కుక్కలు, కోతుల బెడద తీవ్రంగా మారింది. ప్రధానంగా శునకాలు, వానరాలు జనాభా సంఖ్యను మించిపోతున్నాయి. పిల్లలను ఒంటరిగా పంపడానికి పెద్దలు భయపడుతున్నారు. రోజూ ఏదో ఒక వీధిలో కుక్క కరిచిందనో, కోతి కరిచిందనో తెలుస్తుంటే భయంతో వణికిపోతున్నారు.

ప్రధాన రహదారిపై గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

అదిలిస్తే అంతే... వందల సంఖ్యలో కుక్కలు, వేల సంఖ్యలో కోతులు ఇష్టారీతిన సంచరిస్తున్నాయి. శునకాలు రహదారులపై విచ్చలవిడిగా గుంపులుగా తిరుగుతుంటే.. వానర మూక ఇళ్లలోకి చొరబడి అందిన ఆహార వస్తువులను అపహరిస్తున్నాయి. అదిలిస్తే ఎదురు తిరిగి మీదపడి దాడి చేస్తున్నాయి. ఏ సమయంలో ఎటు నుంచి దాడి చేస్తాయో తెలియని పరిస్థితి నెలకొందని నివాసితులు వాపోతున్నారు. గతంలో ఒక సారి వానరాలను బంధించి అడవులకు తరలించారు. అనంతరం ఆ చర్యలు లేకపోవడంతో వాటి సంఖ్య గణనీయంగా పెరిగింది.

చర్యలు తీసుకుంటాం: గ్రామాల్లో కోతులు, కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేస్తాం. ప్రజలు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. - **ఎంపీఎన్ సుందరి, డీఎల్పీవో, నూజివీడు**

బయోవ్యర్థాలు పడేసిన వారిపై చర్యలు

మందులను పరిశీలిస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్, వైద్యాధికారిణి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: బయోవ్యర్థాలను ప్రజలకు హాని కలిగించేలా చెత్తకుప్పల్లో వేయకూడదని ఏలూరు రూరల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేశ్‌కుమార్ అన్నారు. చినపాలపర్రు వద్ద జాతీయ రహదారి పక్కన బయోవ్యర్థాలు పారబోస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సోమవారం ఆయన, పీహెచ్‌సీ వైద్యాధికారిణి శాంతిశ్రీతో కలిసి పరిశీలించారు. కాలంతీరిన రెండు రకాల మందులను గుర్తించామని తెలిపారు. బ్యాచ్ నంబర్లను బట్టి ఏ దుకాణదారులు పడేస్తున్నారో గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని వివరించారు. అనంతరం ముదినేపల్లిలోని పలు మందుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు.

రహదార్లపై చెత్త వేస్తే జరిమానా

వార్డులో పర్యటిస్తున్న కమిషనర్ పీరయ్య

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలు ఇళ్లలోని చెత్తను రహదార్లపై పడేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నూజివీడు మున్సిపల్ కమిషనర్ పీరయ్య హెచ్చరించారు. సోమవారం 7, 8 వార్డుల్లో ఆయన పర్యటించారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు చెరుకూరి దుర్గాప్రసాద్, యార్లగడ్డ ప్రసాద్ స్థానికంగా నెలకొన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా పనులకు ఇంజినీరింగ్ సిబ్బందితో అంచనాలను రూపొందించి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.

జనార్దనవరంలో పడిపూజ

చాట్రాయి, న్యూస్‌టుడే: జనార్దనవరంలో అయ్యప్ప నామస్మరణతో సోమవారం రాత్రి మార్మోగింది. గురుస్వామి అప్పారావు ఆధ్వర్యంలో పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన దీక్షాపరులు పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గురుస్వామిని సన్మానించారు.

సమస్యలను సత్వరం పరిష్కరించండి: సబ్‌కలెక్టర్

బాధితులతో మాట్లాడుతున్న వినూత్న

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఎన్నో వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలకు ఆయా శాఖల అధికారులు తక్షణమే పరిష్కారం చూపించాలని నూజివీడు సబ్‌కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సబ్‌కలెక్టర్ ఎదుట తమ గోడు వినిపించారు. ★ నూజివీడు పట్టణంలో ఆర్ఎస్ నం. 819 సబ్ డివిజన్ చేసినప్పుడు మాకు సమాచారం అందించలేదని బి.తుల్జాబాయి తెలిపారు. మా భూమిని వేరే వారు కలుపుకొన్నారని, సబ్‌డివిజన్‌ను రద్దు చేయాలని కోరారు. ★ నూజివీడు మండలం దిగవల్లిలో ఆర్ఎస్. నం. 33లో 3.26 ఎకరాల భూమిని సర్వే చేసి హద్దులు చూపించాలని కొన్నే వెంకటేశ్వరరావు కోరారు. ఆర్ఎస్. నం 473-12లో 99 సెంట్ల అసైన్డ్ భూమి తన తండ్రి పేరు మీద ఉందని, మా పెదనాన్న, వారి కుమారులు దౌర్జన్యం చేసి సాగు చేస్తున్నారని చాట్రాయి మండలం తుమ్మగూడేనికి చెందిన పల్లి సుశీల తెలిపారు. ఆ భూమిని తనకు అప్పగించి పాస్‌పుస్తకం ఇప్పించేలా చూడాలని కోరారు. మొత్తం 46 మంది రాతపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

నూజివీడు: శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

దేవపూడిలో..

లోకుమూడి దత్తాశ్రమంలో..

మహాదివ్యతేజం.. శివోహం

కైకలూరు, ముదినేపల్లి, ఆగిరిపల్లి, నూజివీడు రూరల్, మండవల్లి, కలిదిండి, న్యూస్‌టుడే: కార్తిక మాసం ఆఖరి సోమవారాన్ని పురస్కరించుకుని కైకలూరు, నూజివీడు నియోజకవర్గాల్లో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచే భక్తులు కాలువల్లో కార్తిక స్నానాలు ఆచరించి దీపాలను నీటిలో వదిలారు. అనంతరం శివాలయాల్లో స్వామివారిని దర్శించుకున్నారు. కైకలూరు శ్యామలాంబ అమ్మవారి దేవస్థానం సముదాయంలో రామలింగేశ్వర, రామేశ్వర, కనకలింగేశ్వర స్వామివార్లకు అర్చకులు అన్నాభిషేకం, మాహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. గొనేపాడు స్వయంభూ గంగా పార్వతీ సమేత జలలింగేశ్వరస్వామి దేవస్థానంలో స్వామికి, నందీశ్వరుడికి అభిషేకాలు జరిపారు. ★ ముదినేపల్లి మండలంలోని పలు ఆలయాల్లో దీపోత్సవం నిర్వహించారు. మహిళలు ధ్వజస్తంభాల వద్ద 365 ఒత్తులు వెలిగించి పూజలు చేశారు. ★ ఆగిరిపల్లిలోని గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి, దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి శివాలయాల్లో స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. భక్తులు ఆకాశ దీపం, శివలింగాకారంలో దీపాలు వెలిగించారు. ★ నూజివీడు దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంతో పాటు గొలపల్లి రఘునాథస్వామి ఉపాలయాల్లో శివలింగాలకు అభిషేకాలు, నిర్వహించారు. ★ మండవల్లి మండలం లోకుమూడి దత్తాశ్రమంలో లక్ష కార్తిక దీపోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ★ కలిదిండిలో పార్వతీ సమేత పాతాళ భోగేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కోరుకొల్లులోని సోమేశ్వరస్వామివారికి అన్నాభిషేకం నిర్వహించారు. ★ ముసునూరు మండలం బలివే రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు.

బలివే రామలింగేశ్వరుడు

గొనెపాడులో జలలింగేశ్వరస్వామివారు

విశ్వబ్రాహ్మణులకు ఆదరణ పరికరాలు ఇవ్వాలి

చాట్రాయి, న్యూస్‌టుడే: చేతి వృత్తులపై జీవనం సాగించే విశ్వబ్రాహ్మణులకు ఆదరణ పథకంలో పరికరాలు, రాయితీ రుణాలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు అరిగే పిచ్చియ్యాచారి కోరారు. బూరుగుగూడెంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వర్ణకారులు, వడ్రంగి వృత్తుల్లో పని చేసే కార్మికులకు ఉచిత విద్యుత్తును అమలు చేయాలన్నారు. సంఘ చాట్రాయి మండల అధ్యక్ష, కార్యదర్శులుగా గ్రంథాల నాగమన్మథ రావు(బూరుగుగూడెం), కోడూరి పురుషోత్తం(జనార్దనవరం), కోశాధికారిగా పువ్వాడ మోహనరావులను ఎంపిక చేసినట్లు తెలిపారు. సమావేశంలో సంఘ నాయకులు బెజ్జంకి గంగాధర్ పాల్గొన్నారు.

గణేశ్‌కు అభినందనలు

కైకలూరు, న్యూస్‌టుడే: మండవల్లి మండలం ఇంగిలిపాకలంకకు చెందిన తెదేపా నేత గజ్జల గణేశ్ ఇటీవల రాష్ట్ర సగర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టరుగా నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం స్థానిక ట్రావెలర్స్ బంగ్లాలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేశ్‌కు అభినందనలు తెలిపి సత్కరించారు.

గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు చదవండి

నూజివీడు రూరల్, ఆగిరిపల్లి, కైకలూరు, ముదినేపల్లి, మండవల్లి, కలిదిండి, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నూజివీడు గ్రంథాలయంలో సోమవారం కవిసమ్మేళనం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, కవి ఈమని శేషయ్య అధ్యక్షత వహించారు. దారా మోహనరావు, కె.రవితేజ, రేడియోఆర్టిస్ట్ గుజ్జల చంద్రశేఖర్, శిఖాఆకాష్ తమ కవితల ద్వారా ఆహుతులను ఆకట్టుకున్నారు. అరసం నాయకుడు చలసాని రామారావు మాట్లాడారు. కవిసమ్మేళనం నిర్వహించిన కవులను సత్కరించారు. గ్రంథాలయాధికారి బీహెచ్.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

★ ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు.

ముదినేపల్లి: వెంకటేశ్వరరావును సత్కరించిన ఉపాధ్యాయులు

ఎంఈవో కె.ఆనంద్ కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.వేణుగోపాలరావు, గ్రంథా లయాధికారి ఈజీఎస్‌వీ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు ★ కైకలూరు గ్రంథాలయాధికారి కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను వివరించారు. క్విజ్, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. అంతకుముందు నెహ్రూచిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

నూజివీడు గ్రంథాలయంలో కవి సమ్మేళనానికి హాజరైన కవులు

★ ముదినేపల్లిలో విద్యార్థులకు చిత్రలేఖనం, శతకపద్యాల పోటీలు నిర్వహించారు. విశ్రాంతి గ్రంథాలయ ఉద్యోగి అవిర్నేని వెంకటేశ్వరరావు చెప్పిన చాణక్య ఏకపాత్రాభినయ సంభాషణలు అందరిని అలరించాయి. అనంతరం ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. గ్రంథాలయాధికారిణి ఎస్.శ్రీదేవి పాల్గొన్నారు. ★ మండవల్లిలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించారు. గొప్పవ్యక్తుల జీవిత చరిత్రలు చదవాలని గ్రంథాలయాధికారిణి పర్వీన్ సూచించారు. ★ కలిదిండిలో 'మాదక ద్రవ్యాల వినియోగంతో నష్టాలు' అంశంపై విద్యార్థులకు వ్యాస రచన, కోరుకొల్లులో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

మండవల్లి: గీసిన చిత్రాలను చూపుతున్న విద్యార్థులు

గ్రంథాలయమే మా నేస్తం!
పుస్తక పఠనంపై ఆసక్తి చూపుతున్న వసతి గృహ విద్యార్థులు

కలిదిండి, న్యూస్‌టుడే : అమ్మా, నాన్నకు దూరంగా.. వసతి గృహంలో ఉంటూ కలిదిండి జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారులకు గ్రంథాలయం నేస్తంగా మారింది. బాల్యం నుంచి గ్రంథాలయం అలవాటుగా మార్చుకుంటే.. ఉజ్వల భవితకు బాటలు పడతాయని ఉపాధ్యాయులు చెప్పిన మాటలు వాళ్లకు బోధపడ్డాయి. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 'న్యూస్‌టుడే'తో వారి మనోభావాలు పంచుకున్నారిలా..

కథలంటే ఇష్టం

'తొమ్మిదో తరగతి చదువుతున్నా. నాకు కథలంటే చాలా ఇష్టం. కొత్త కథలు చదివి.. వాటిని నా మిత్రులకు చెప్పడానికి బాగుంటుందని రెండేళ్ల నుంచి గ్రంథాలయానికి వెళ్తున్నా' అని కృత్తివెన్ను మండలం మల్లంపూడికి చెందిన తిరుమాని మహిమరాజు తెలిపాడు.

ప్రభుత్వ కొలువు కోసం..

'తొమ్మిదో తరగతి చదువుతున్నా. అయిదేళ్లుగా ఎప్పుడు అవకాశం ఉన్నా గ్రంథాలయానికి వెళ్తున్నా. పోటీ పరీక్షలు రాసేటప్పుడు ఈ అలవాటు నాకు ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు చెప్పారు' అని ముదినేపల్లి మండలం కొరగుంటపాలేనికి చెందిన పరసా గణేశ్‌చెప్పాడు.

దిన పత్రిక అలవాటైంది

'ఎనిమిదో తరగతి చదువుతున్నా. దిన పత్రిక చదవడం అంటే ఆసక్తి. సెలవు రోజుల్లో గ్రంథాలయానికి వెళ్లినప్పుడు వారం రోజుల పేపర్లు ఒకేసారి చదివేస్తా. వీటిలో చాలా విషయాలు నన్ను ఆలోచింపజేస్తుంటాయి' అని కలిదిండి మండలం పోతుమర్రు శివారు గొల్లగూడేనికి చెందిన కట్టా జయకుమార్ వివరించాడు.

చిత్రలేఖనంపై పట్టు

'ఎనిమిదో తరగతి చదువుతున్నా. మిత్రులతో కలిసి గ్రంథాలయానికి వెళ్లడం అలవాటు చేసుకున్నా. మొదట్లో ఖాళీగా కూర్చునేవాడిని. క్రమేపీ చిత్రలేఖనంపై దృష్టి పెట్టా' అని కలిదిండి మండలం కోరుకొల్లు శివారు చైతన్యపురానికి చెందిన బొమ్మనబోయిన ప్రకాశ్ తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పార్టీకి కష్టపడిన ప్రతి కార్యకర్త కుటుంబానికి తెదేపా అండగా నిలుస్తుందని నియోజకవర్గ కో కన్వీనర్, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కొడాలి వినోద్ అన్నారు. కొర్రగుంటపాలెంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పార్టీ కార్యకర్త నాయుడు ఆంజనేయులు చిత్రపటానికి సోమవారం ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బొర్రా బాలసాయి ఛారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ.10 వేల ఆర్థికసాయాన్ని కుటుంబసభ్యులకు అందించారు.

కోడిపందేల స్థావరంపై దాడి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని సుంకొల్లులోని కోడిపందేల స్థావరంపై సోమవారం నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.7,600 నగదు, 8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

గడ్డి మందు తాగి యువకుడి మృతి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: చెడు వ్యసనాలకు బానిసైన ఉప్పులూరి జయరాజు(32) గడ్డిమందు తాగి సోమవారం విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రూరల్ ఎస్సై నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. నూజివీడుకు చెందిన జయరాజు గత కొద్ది సంవత్సరాలుగా మద్యం తాగడంతోపాటు పలు చెడు వ్యసనాలకు లోనయ్యాడు. ఆదివారం గడ్డిమందు తాగడంతో అతన్ని నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, మూడు నెలల కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సామాజిక భవనంలో పాఠశాల తరగతులు

శిథిలమైన శ్లాబును పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఎంపీపీ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెదకామనపూడి శివారు తూర్పుపాకల పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడం, మొంథాతుపానుకు చెట్టు కూలి శ్లాబు ధ్వంసంకావడంపై 'నిత్యం భయమే' పేరుతో ఈ నెల13న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. దీనిపై స్పందించిన ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, పంచాయతీరాజ్ ఏఈఈ ఎండీ సాదిక్ పాషా సోమవారం పాఠశాల భవనాన్ని పరిశీలించారు. శ్లాబు పెచ్చులూడిపడుతుండటంతో తరగతుల నిర్వహణకు ఇబ్బందులు లేకుండా కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేయాలని వారు సూచించారు. అలాగే కమ్యూనిటీ హాల్ రిపేరుకు మండల పరిషత్తు నిధులు కేటాయించినట్లు తెలిపారు. త్వరలోనే నూతన పాఠశాల భవనం నిర్మాణం చేసేలా ప్రతిపాదనలు పంపుతున్నట్లు చెప్పారు. వారి వెంట సర్పంచి సైదాల శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు పల్లి శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి కె.విజయ్‌బాబు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలపై శబరిమలకు

చాట్రాయి, ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం సత్తుపల్లి మండలం తాళ్లమడ, ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం కొర్లమండ గ్రామాలకు చెందిన అయ్యప్ప దీక్షాపరులైన టి.రాంబాబు, డి.రవితేజ, జి.సుధీర్, టి.సూర్య, ఎం.సతీష్, కె.అపూర్వ్‌నాథ్, సీహెచ్.వెంకటేశ్వరరావు, జె.బాలు ద్విచక్ర వాహనాలపై సోమవారం కేరళ రాష్ట్రం శబరిమలకు బయలుదేరారు. ఆగిరిపల్లి మండలం నెక్కళం గొల్లగూడెం వద్ద 'న్యూస్‌టుడే'తో వారు మాట్లాడుతూ ప్రయాణంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ఏర్పాట్లు చేసుకుని యాత్రకు శ్రీకారం చుట్టామని తెలిపారు. శిరస్త్రాణం ధరించే ప్రయాణం చేయాలని నిర్ణయించుకున్నామన్నారు.

ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తాం: కామినేని

కైకలూరు, కలిదిండి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వానికి కర్షకుల కష్టం తెలుసని, వారికి నిరంతరం అండగా ఉంటామని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని తామరకొల్లు రైతుసేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావుతో కలిసి ప్రారంభించారు. తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన రైతులు ఆధైర్యపడొద్దని, ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని భరోసానిచ్చారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా పంటకాలువను ప్రక్షాళన చేసేవిధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవికృష్ణ, తహసీల్దార్ ఆర్.రామకృష్ణారావు, ఆర్ఐ వెంకటేశ్వరరావు, ఏడీఏ పార్వతి, ఏవో దివ్య, తెదేపా మండల అధ్యక్షుడు త్రినాథరాజు, వైస్ ఎంపీపీలు రామకృష్ణ, వెంకట నర్సమ్మ పాల్గొన్నారు.

కైకలూరు: ధాన్యం విక్రయించిన రైతుకు పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

★ కలిదిండి మండలం వెంకటాపురం, కోరుకొల్లు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాస చౌదరి, తెదేపా మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో శీతల శవపేటిక ఏర్పాటు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రిలో శీతల శవపేటికను ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి సూపరిటెండెంట్ పద్మజరాణి, ఆర్ఎంవో శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆస్పత్రిలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏలూరు ఎంపీ నిధులు రూ.3.5 లక్షలు ఇందుకోసం కేటాయించారన్నారు. ఇటీవల ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టరు వెట్రిసెల్వి సూచించిన విధంగా వివిధ ఫ్లోర్లలో సైన్‌బోర్డుల ఏర్పాటు, ద్విచక్ర వాహనాల పార్కింగ్, వెంటిలేటర్లను నూతన భవనంలోకి మార్చడం, ఆరోగ్యశ్రీ కియోస్క్ వద్ద విద్యుత్తు సౌకర్యం కల్పించడం, ఆర్వో ప్లాంటు వద్ద నీరు ఉండేలా చూడటం, చెప్పుల స్టాండు ఏర్పాటు తదితర సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు

ఆర్చరీ విజేతలకు సత్కారం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఇటీవల ఒలింపియన్, ఏసియన్ ఛాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించిన బొమ్మదేవర ధీరజ్‌కు, ఆసియా కప్ స్టేజ్ 3కి ఎంపికైన సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగంలో స్టేట్ ఛాంపియన్ కొండపావులూరి యుక్తశ్రీలను సోమవారం నూజివీడు అర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. నూజివీడులోని సారథి ఇంజినీరింగ్ కళాశాలలో ఈ కార్యక్రమం జరిగింది. ఏపీ అర్చరీ అసోసియేషన్ ఛైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బీవీ.రమణ తదితరులు పాల్గొన్నారు.

ధీరజ్, యుక్తశ్రీలను సత్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

నూజివీడు విద్యార్థుల ప్రతిభ

విజేతలతో ప్రధానోపాధ్యాయిని, వ్యాయామోపాధ్యాయులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాస్కెట్‌బాల్ స్టేట్‌మీట్‌కు అండర్ 14, 17 విభాగంలో నలుగురు బాలికలు ఎంపికైనట్లు స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.అనూరాధ తెలిపారు. అండర్ 14 విభాగంలో ఎ.కావ్య, ఆర్.నీలిమ, అండర్ 17 విభాగంలో బి.వర్షిణి, ఆర్.వాహిని ఎంపికైనట్లు వివరించారు.★ కబడ్డీలో అండర్ 17 విభాగంలో కె.భావన ఈ నెల 22, 23, 24లో కర్నూలు జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పీడీ పి.స్వప్న, పీఈటీలు యు.సరళ, ఎండీ.ఆలీఖాన్‌లను అభినందించారు.

రౌండ్ ర్యాబిన్‌కు 16 మంది.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఏపీ ఆర్చరీ అసోసియేషన్, ఉమ్మడి కృష్ణా జిల్లా ఆర్చరీ అసోసియేషన్, చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ ఆధ్వర్యంలో నూజివీడు సారథి ఇంజినీరింగ్ కళాశాలలో ఏపీ జూనియర్, సీనియర్ అంతర్ జిల్లాల ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. పలు జిల్లాల నుంచి 36 మంది పురుషులు, 20 మంది మహిళలు పాల్గొన్నారు. 20 మంది కోచ్‌లు, 10 టెక్నికల్ అఫీషియల్స్ పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ర్యాంకింగ్ రౌండ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన జూనియర్, సీనియర్ విభాగాల్లో ఎనిమిది మంది చొప్పున క్రీడాకారులను రౌండ్ ర్యాబిన్‌కు ఎంపిక ఎంపికైనట్లు ఏపీ అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బీవీ రమణ తెలిపారు. విజేతలను సారథి కళాశాల ఏవో రామచంద్రరావు, కాపా శ్రీనివాసరావు, చెరుకూరి సత్యనారాయణ, గొట్టిపాటి ప్రేమ్‌కుమార్ అభినందించారు.

కళ్లజోళ్ల పంపిణీ

ముసునూరు, న్యూస్‌టుడే: సూరేపల్లిలో ఈనెల 13న ఏపీవో రోజ్‌లీలా, పీఆర్, కమ్యూనిటీ, హెల్త్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 20 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించగా.. వారికి సోమవారం తెదేపా గ్రామ అధ్యక్షుడు చల్లగుళ్ల మల్లిబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. వైద్యాధికారిణి సుషర్మిల, వర్ష మాట్లాడుతూ అయిదుగురికి కంటి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించి ఉచితంగా చేయిస్తున్నట్లు తెలిపారు.

(c) eenadu

గౌరమ్మా.. సారె ఆరగించవమ్మా

కిర్లంపూడి మండలం జగపతినగరంలో గౌరీదేవి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారికి గ్రామస్థులు సోమవారం సారెను ఘనంగా సమర్పించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి సారె పళ్లేలతో స్త్రీ, పురుషులు గౌరీశంకరుల ఆలయానికి ప్రదర్శనగా చేరుకున్నారు. 21న గౌరీదేవిని గంగలో కలిపి సాగనంపుతామని గౌరీసంఘం ప్రతినిధులు తెలిపారు. – న్యూస్‌టుడే, కిర్లంపూడి

శివయ్యా.. నీ ఆజ్ఞ శిరసావహించేమయ్యా.

కార్తికంలో ఆఖరు సోమవారం కావడంతో భక్తులు శివాలయాలకు పోటెత్తారు. పుణ్యస్నానాలు ఆచరించి.. జలవనరుల్లో దీపాలు వదిలి, ప్రత్యేక పూజలు చేశారు. పిఠాపురంలోని పాదగయ క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సామర్లకోట భీమేశ్వరాలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేశారు. మహిళలు దీపారాధన చేశారు. ద్రాక్షారామ శివాలయంలో రుద్రాక్షధారిగా దర్శనం కల్పించారు. – న్యూస్‌టుడే, పిఠాపురం, సామర్లకోట

అడుగేయలేక.. అడగలేక!

కాకినాడలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులు తమ సమస్యలను జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించుకొన్నారు. – ఈనాడు, కాకినాడ

● కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం వాసి గరగ వీరభద్రరావు మూడేళ్ల కిందట ఇన్ఫెక్షన్ సోకడంతో రెండు కాళ్లను కోల్పోయారు. దీంతో కుటుంబ సభ్యుల సాయం లేనిదే కదల్లేని పరిస్థితి. తన పనులు తాను చేసుకొనేందుకు ట్రైసైకిల్ మంజూరు చేయాలని కొడుకు ప్రసాద్ సాయంతో కాకినాడ కలెక్టర్ కార్యాలయానికి వచ్చి అధికారులను కోరారు.

● శంఖవరం మండలం నెల్లిపూడి నివాసి బద్ది తిరుపతయ్య మధుమేహంతో ఏడాది కిందట ఎడమకాలును తొలగించాల్సి వచ్చింది. ఆయనపై ఆధారపడిన భార్య, ఇద్దరు పిల్లల జీవనం కష్టంగా మారింది. ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చే పింఛను మంజూరు చేస్తే ఏదో విధంగా జీవితాన్ని నెట్టుకొస్తానని వాపోతున్నారు.

వేదన

● కంచి బాలమ్మ.. కాజులూరు మండలం పల్లిపాలెం నివాసి. పోలియోతో రెండు కాళ్లు పనిచేయని పరిస్థితి.. ఈమెకు తండ్రి వారసత్వంగా 11 సెంట్లు భూమి రాగా, అందులో 8 సెంట్లను ఓ వ్యక్తి ఆక్రమించాని ఆమె వాపోయారు. దీనిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని అధికారులకు విన్నవించారు.

రండి.. చట్టబద్ధంగా పిల్లల్ని దత్తత తీసుకోండి..!

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి దత్తత ప్రక్రియపై జిల్లా స్త్రీ,శిశు సంక్షేమశాఖ రూపొందించిన గోడపత్రికను సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ షాన్‌మోహన్ ఆవిష్కరించారు. చట్టబద్ధంగా దత్తత తీసుకోవడం ఒక వరమని, దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగాన్ని సంప్రదించాలని ఐసీడీఎస్ పీడీ సీహెచ్.లక్ష్మి సూచించారు.

రైతేరాజు
అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

దారి మళ్లిద్దాం.. గుట్టుగా లాగేద్దాం..

✦ పెట్రోల్, డీజిల్ స్వాహా చేస్తున్న ఘనులు

తుని నుంచి రాజమహేంద్రవరం వరకు జాతీయ రహదారికి ఇరువైపులా అక్కడక్కడ పచ్చని పరదాలు కనిపిస్తుంటాయి. ఖాళీ నీటి క్యాన్లు వేలాడదీసి ఉంచడంతో ఏదో నీళ్ల వ్యాపారం అనుకుంటాం. తీరా అక్కడంతా అక్రమం. పెట్రోల్ బంకులకు వెళ్లే ట్యాంకర్ల నుంచి ఆయిల్ పక్క దారి పట్టిస్తుంటారు. పరిశ్రమల్లో వినియోగించే సాల్వెంట్లనూ చోరీ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. – ఈనాడు, కాకినాడ

ఈనాడు పరిశీలన

జిల్లాలో అక్రమ ఆయిల్ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఓవైపు యానాం నుంచి అడ్డదారుల్లో తరలిస్తూ.. మరోవైపు పెట్రోలియం కంపెనీల నుంచి వచ్చే లారీలను దారి మళ్లించి దోచుకుంటున్నారు. సముద్ర మార్గంలో ఆయిల్ రవాణా చేసే బార్జీల నుంచీ డీజిల్ పక్కదారి పట్టిస్తున్నారు. తాళ్లరేవు, గొల్లప్రోలు, కత్తిపూడి, అన్నవరం, తుని, జగ్గంపేట, గండేపల్లి మండలాల పరిధిలోని జాతీయ రహదారులపై దందా దర్జాగా సాగుతోంది. స్థానిక నేతల అనుచరులు భాగస్వాములుగా ఉండడం, అధికారులకూ చేతులు తడుపుతుండడంతో నియంత్రణ ఉండడంలేదు.

కల్తీ ఆయిల్‌తో కనికట్టు..

దారి మళ్లించిన ఆయిల్‌కు.. పరిశ్రమల్లో వినియోగించే సాల్వెంట్లు కలిపి కల్తీ చేస్తున్నారు. మత్స్యకారులు, ఆక్వా రైతులు, ఇటుక బట్టీలకు రూ. 10 వరకు తగ్గించి సరఫరా చేస్తున్నారు. వాటితో బోటు ఇంజిన్లు, జనరేటర్లు దెబ్బతింటున్నాయి.

ఇటీవల కత్తిపూడి, గొల్లప్రోలు సమీపంలో ఓ ట్యాంకర్ నుంచి ఆయిల్ పక్కదారి పట్టిస్తున్నారిలా

సాల్వెంట్లు పక్కదారి..

● కొన్ని కంపెనీల్లో వినియోగించిన రసాయనాలను ఈటీపీ ప్లాంట్ ద్వారా శుద్ధి చేసి బయటకు వదలాల్సి ఉండగా ఇతర అవసరాలకు తరలించి సొమ్ముచేసుకుంటున్నారు. ఈ వ్యాపారానికే కొందరు ట్యాంకర్లు నిర్వహిస్తున్నారు.

● పెద్దాపురం, సామర్లకోట, కాకినాడ గ్రామీణంలో ఈ వ్యాపారం జోరుగా సాగుతోంది.

దర్జాగా.. దందా..

● విశాఖలోని ఆయిల్ రిఫైనరీల నుంచి వెళ్లే పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లు కొన్ని మధ్యలోనే దారి మళ్లుతున్నాయి.

● హైవే పక్కన నిలిపి ఒక్కో ట్యాంకర్‌లో 100-200 లీటర్ల వరకు ఇంధనాన్ని డ్రమ్ముల్లో నింపి ముఠాకు ఇస్తున్నారు. వారు లీటర్‌కు రూ. 70-80 చొప్పున డ్రైవర్లకు ఇచ్చి బయట రూ. 90-100కు అమ్ముతున్నారు.

● ట్యాంకర్లలో తరిగిపోయిన ఆయిల్ బదులు వ్యర్థ రసాయనాలు నింపేస్తున్నారు.

కేసులు పెడుతున్నాం..

ఆయిల్ అక్రమ వ్యాపార కేంద్రాలపై దాడులు చేసి కేసులు పెడుతున్నాం. పన్ను రహిత వ్యాపారం ఏదైనా అక్రమమే. ఆయిల్ చోరీలు గురించి సమాచారం వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటున్నాం.

-శ్రీహరిరాజు, డీఎస్పీ, పెద్దాపురం

రైతులకు శుభవార్త

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రైతులకు కూటమి ప్రభుత్వం తీపికబురు పంపింది. ఈ నెల 19న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ రెండో విడత పెట్టుబడి సాయాన్ని విడుదల చేయనుంది. ఒక్కో రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.2వేలు చొప్పున విడుదల చేయనున్నారు. తొలి విడతలో గత ఆగస్టు 2న ఒక్కో రైతు ఖాతాకు రూ.7 వేలు చొప్పున జిల్లాలో 1,50,475 మందికి రూ.101.97 కోట్లు జమ చేశారు. రెండో విడతతోనూ అంతే మొత్తం విడుదలవుతుదని అధికారులు పేర్కొన్నారు.

'తుపాను' ఖర్చులకు రూ.2.50 కోట్లు విడుదల

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో మొంథా తుపాను సమయంలో ప్రజల తరలింపు, సహాయ, పునరావాస శిబిరాల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూ.2.50 కోట్లు విడుదల చేసింది. తొలి దశలో రూ.కోటి ఇవ్వగా, తాజాగా రూ.1.50 కోట్లు మంజూరు చేశారు. గండ్లు పూడ్చివేత, గట్లు పటిష్ఠానికి ఇసుక బస్తాల వినియోగం, కూలిన చెట్లు, రహదారుల క్లియరెన్స్‌లకు వినియోగించిన సామగ్రి, బాధితులకు పంపిణీ చేసిన ఆహారం తదితర వాటికి సొమ్ము చెల్లించనున్నారు. ప్రతి బిల్లును తనిఖీ చేసి, మంజూరు చేస్తామని డీఆర్వో వెంకటరావు తెలిపారు.

సివిల్స్ విజేత.. మీరే కావొచ్చు!

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

ఐఏఎస్.. ఐపీఎస్.. ఎంతో మంది యువత కల ఇది. మంచి జీతం.. అధికారం.. దర్పంతో పాటు సమాజంలో గుర్తింపు లభిస్తుంది. లక్షలాది మంది ఈ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. కృషి, పట్టుదలతో సరైన శిక్షణ, మార్గదర్శనం ఉంటేనే సాధ్యమవుతుంది. ఆర్థికంగా వెనుకబడిన సామాన్యులకు ఇది కష్టంగా మారుతుంది. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, ఇతర పేద వర్గాల యువతకు యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది.

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ: నవంబరు 26 వరకు

అర్హత పరీక్ష: నవంబరు 30న (జిల్లా కేంద్రాల్లో)

శిక్షణ ప్రారంభం: డిసెంబరు 10 నుంచి

పేద యువతకు ఉచిత శిక్షణ

యువ

రాష్ట్రంలో విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలలో ఉన్న బీఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిళ్లలో ఉచిత శిక్షణ

జిల్లాల్లో అర్హత పరీక్ష

ఇస్తారు. 2025-26 సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా 340 మందికి ఈ అవకాశం కల్పించనున్నారు. ఈ నెల 30న జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న ఓఎంఆర్ బేస్డ్ స్క్రీనింగ్ టెస్టుల ద్వారా వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

అర్హులు ఎవరంటే..

పదో తరగతితో పాటు డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులు. కుల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. పాత ధ్రువీకరణలు సైతం అంగీకరిస్తారు. apstudycircle.apcfss.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

సందేహాలకు..

ఏపీ స్టడీ సర్కిల్ సంచాలకుల కార్యాలయాన్ని 94933 43866 నంబరులో లేదా ఆయా జిల్లాల్లోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయాలను సంప్రదించవచ్చు.

మంచి అవకాశం..

ఎస్సీ, ఎస్టీ, ఇతర పేద వర్గాల అభ్యర్థులకు ఉచితంగా యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం మంచి అవకాశం. పేదలు దూర ప్రాంతాలకు వెళ్లి సొంత డబ్బులు వెచ్చించి, శిక్షణ పొందలేరు. అటువంటి వారికి ప్రభుత్వమే సొంత ఖర్చులతో శిక్షణ ఇప్పించేందుకు ముందుకు వచ్చింది. అందరూ ఉపయోగించుకోవాలి.

- ఎంఎస్ శోభారాణి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారిణి, కాకినాడ

కార్తికం.. నేర్పిన పాఠం

ఆలయం నుంచి బయటకు వచ్చే మార్గంలో భక్తుల రద్దీ

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం దేవస్థానంలో రద్దీ రోజుల్లో భక్తులకు ఇబ్బందులు షరామామూలే. కార్తికమాసంలోనూ దేవాదాయశాఖ కమిషనర్ ప్రత్యేక దృష్టిసారించడం, ప్రత్యేక అధికారులను నియమించడంతో అంతా సాఫీగా జరిగినా భక్తులు పలు ఇబ్బందులు ఎదుర్కోక తప్పలేదు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సౌకర్యాలు మెరుగుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అన్నవరంలో మెరుగుపడాల్సిన సౌకర్యాలు

గదులు ప్రస్తుతం 450 గదులు ఉన్నాయి. ఇవి ఎటూ చాలని పరిస్థితి. మరిన్ని గదుల నిర్మాణానికి ప్రణాళిక చేయాలి. డార్మెటరీల నిర్మాణం జరగాలి. లాకర్లు, మరుగుదొడ్లు పెంచాలి.

పార్కింగ్ దేవస్థానంలో సరిపడా పార్కింగ్ లేదు. కొండపైకి వచ్చే వాహనాల సంఖ్య పెరుగుతుంది. ఈ కార్తికంలో పలు సందర్భాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యాయి. రత్న, సత్యగిరులపై ఎక్కడా స్థలం సరిపడక వాహనాలను కొండ దిగువన నిలిపివేశారు. సత్యగిరిపై పార్కింగ్ స్థలాన్ని విస్తరించాలి. అక్కడ నుంచి ఆలయానికి భక్తులు చేరుకునేందుకు ఏర్పాట్లు చేయాలి.

వ్రత మండపాలు వ్రతమండపాల సంఖ్య పెరగాలి. ఆదివారం 10,523 వ్రతాలు జరిగితే ఇందులో 7072 వ్రతాలు (67 శాతం) రూ. 300 వ్రతాలే జరిగాయి. రూ. 1,500 వ్రతాలకు కూడా అదనపు మండపాలు అవసరం.

క్యూలైన్లు క్యూలైన్ల వ్యవస్థ బాగా లేదు. ఆలయం నుంచి బయటకు వచ్చే మార్గం ఇరుకుగా ఉండటంతో తోపులాట జరుగుతుంది. పశ్చిమరాజగోపురం నుంచి పెద్దసంఖ్యలో భక్తులు వస్తున్నారు. ఈ ప్రాంతంలో సమాచార కేంద్రం ఏర్పాటు చేయాలి. రథపాత్‌లో (రూ. 300 వ్రతమండపాల వద్ద) భక్తులు కిక్కిరిసి ఉండాల్సి వస్తుంది. ప్రధానాలయంలోనూ క్యూలైన్లు పకడ్బందీగా లేవు. దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్లు అవసరం.

వంకాయ వద్దంటోంది.. చిక్కుడు చిక్కనంటోంది

బెంబేలెత్తిస్తున్న కూరగాయల ధరలు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. బజారుకు వెళ్లాలంటే సామాన్య, మధ్యతరగతి ప్రజలు హడలెత్తిపోతున్నారు. తుపాను, కార్తిక మాసం ప్రభావంతో ఈ పరిస్థితి ఏర్పడింది. అప్పటితో పోలిస్తే 50 నుంచి 90 శాతం ధరలు పెరిగాయి. వీటిని నియంత్రించాల్సిన మార్కెటింగ్ శాఖ అటువైపు కన్నెత్తి చూడటం లేదు. 20 రోజుల కిందట రూ. 200కు వచ్చిన వాటిని ఇప్పుడు కొనాలంటే రూ. 500 వరకు వెచ్చించాల్సి వస్తోంది.

రైతు బజార్లలోనూ అదే తీరు

జిల్లాలో కాకినాడ, పెద్దాపురంలో అయిదు రైతుబజార్లు ఉన్నాయి. గత పక్షం రోజులుగా ఇక్కడా ధరలు 50 శాతానికి పైగా పెరిగాయి. కొన్ని రకాలను తక్కువకే విక్రయించే అవకాశం ఉన్నా.. వ్యాపారులు ధరలు పెంచేశారు.

రైతు బజార్లలో ధరలిలా(కిలోకు రూ.ల్లో)

రకం	తుపానుకు ముందు	తర్వాత
నల్ల వంకాయలు	40	78
తెల్ల వంకాయలు	30	56
బీరకాయలు	40	60
దొండకాయలు	40	64
బెండకాయలు	40	64
చిక్కుళ్లు	80	110
పచ్చిమిర్చి	25	52
క్యారెట్	35	60
బీట్‌రూట్	32	58

బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.100 వరకు విక్రయిస్తున్నారు.

కాకినాడ గాంధీనగర్ రైతు బజారులో కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

300 ఎకరాల్లో పంట నష్టం

తుపాను ప్రభావంతో పిఠాపురం, కాకినాడ గ్రామీణం, తుని నియోజకవర్గాల పరిధిలో 300 ఎకరాల్లో కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పిఠాపురం మండలం విరవ, విరవాడ, మంగుతుర్తి, గొల్లప్రోలు మండలం, కాకినాడ గ్రామీణం మండలంలోని సర్పవరం, తిమ్మాపురం, తుని చుట్టుపక్కల గ్రామాల్లో బాగా నష్టం వాటిల్లింది. ఈ నెలాఖరుకు ధరలు సాధారణ స్థితికి చేరుకుంటాయని మార్కెటింగ్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

మొక్క.. వైవిధ్యం లెక్క

న్యూస్‌టుడే, తాళ్లరేవు

కోరింగ అభయారణ్యంలోని చొల్లంగి పర్యాటక కేంద్రం సమీపంలో మాంగ్రో జెర్మ్ ప్లాస్మ్ పరిరక్షణ కేంద్రంలో అరుదైన మొక్కలు అలరిస్తున్నాయి. అటవీ శాఖ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుంచి 33 రకాల మడ జాతుల మొక్కలను ఇక్కడికి తెచ్చారు.

హెరిటీరా ఫోమ్స్ సుందరి: పశ్చిమబెంగాల్‌లోని సుందర్‌బన్ అడవుల నుంచి తీసుకొచ్చారు.

మరికొన్ని రకాలు: వీటితోపాటు ఆగ్లాయ్ కుకుల్లేటా, సెనోమెట్రారామిఫ్లోరా మొక్కలను ఒడిశా నుంచి, అగియాలిటిస్ రోటుండిఫోలియా, క్జైలోకార్పస్ మెకాన్జెన్సిస్ సుందర్‌బన్ అడవులను నుంచి సేకరించినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ చెప్పారు. 33 రకాల జాతుల మొక్కలు కోరింగ అభయారణ్యంలోని మడ అడవుల్లో విస్తరించేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నైపా ఫ్రూటికన్స్: సందర్‌బన్ ప్రాంతం నుంచి తెచ్చారు. మామిడి లాంటి కాయలు గుత్తులుగా కాస్తాయి. వీటిని వన్యప్రాణులు తింటాయి.

సెర్బెరా ఒడొల్లం: ఒడిశా నుంచి సేకరించారు. కొబ్బరి మొక్క మాదిరిగా ఉంటుంది. ఆకులు బలంగా ఉంటాయి. గెలలు కాస్తుంది.

నాటి గుర్రాల బావి.. నేడు గ్రామస్థుల సేవలో..

మీకు ? తెలుసా

సంస్థానాలు కొనసాగిన సమయంలో కిర్లంపూడి జమీందారీ గ్రామం. ఎనుగంటి బుచ్చితమ్మయ్య జమీందారు కిర్లంపూడి సంస్థానానికి మొదటి పాలకులుగా ఉన్నారు. అప్పట్లో చుట్టుపక్కల గ్రామాల్లో ఆలయాల నిర్మాణంతోపాటు చెరువులు, బావులు తవ్వించారు. కిర్లంపూడి కోటలో ఉండే గుర్రాల తాగునీటి అవసరాలకు చిల్లంగిలో బావి తవ్వించారు. సుమారు 50 అడుగుల లోతు చతురస్రాకారంలో ఇది ఉంది. ఇప్పటికీ బావి గ్రామస్థులకు సేవలు అందిస్తుంది. 50 ఏళ్ల కిందట బావి శిథిలం కావడంతో పెద్దలు మొత్తం నీరు బయటకు తోడేసి 50 మెట్లు కట్టించి చుట్టూ గోడలు ఏర్పాటుచేశారు. ఇప్పటికీ గ్రామంలో ఏ శుభకార్యం జరిగినా పెళ్లిళ్లు, పేరంటాలకు ఈ బావి నీటినే కావిళ్లతో తెస్తారు. – న్యూస్‌టుడే, కిర్లంపూడి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

1,189 ఎకరాలు.. 1,545 మంది రైతులు

సెజ్ భూముల బదలాయింపునకు చర్యలు

సమీక్షిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, హాజరైన మూడు శాఖల అధికారులు

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి(కేఎస్ఈజడ్)కు సేకరించిన భూముల్లో రైతులకు బదిలీ చేయాల్సిన వాటికి సంబంధించిన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన రెవెన్యూ, కేఎస్ఈజడ్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. యు.కొత్తపల్లి, తొండంగి మండలాల్లోని కేఎస్ఈజడ్ ద్వారా 1,189 ఎకరాల భూమిని, 1,545 మంది రైతులకు బదిలీ చేయాల్సి ఉందని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్లపై స్టాంపు డ్యూటీ, ఫీజులు పూర్తిగా మినహాయించిందని చెప్పారు. త్వరగా భూముల బదలాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీవోలు మల్లిబాబు, శ్రీరమణి, జిల్లా రిజిస్ట్రారు జయలక్ష్మి, కేఎస్ఈజడ్ ఎస్‌డీసీ వేణుగోపాలరావు, జనరల్ మేనేజరు ఎం.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

సొంతిల్లు.. ఇంకెంత దూరం..

– న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

పల్లెల్లో పేదల సొంత గూడు కల సాకారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నా.. కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యంతో లక్ష్యం నెరవేరని పరిస్థితి ఏర్పడింది. పీఎంఏవై-2.0 కింద గ్రామాల్లో కనీసం 30 గజాల సొంత స్థలం ఉన్న పేదలు పక్కా గృహాలు నిర్మించుకోడానికి రూ.2.50 లక్షలుగా యూనిట్ విలువ నిర్ణయించారు. గతంలో గృహనిర్మాణ సంస్థ సర్వే నిర్వహించింది. 23,333 మంది ఇళ్లు నిర్మించుకునేందుకు అంగీకారం తెలిపారు. కొందరు పునాదులు, పిల్లర్ల స్థాయి వరకు నిర్మాణాలు చేపట్టారు. వీటి స్థాయిలు నమోదు చేస్తేనే బిల్లులు విడుదలవుతాయి.

పీఎంఏవై-2.0 సర్వేలో కరపలో స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నెలవారీ లక్ష్యాలు ఇలా

నెల	పూర్తి చేయాల్సిన గృహాలు
నవంబరు	1,328
డిసెంబరు	5,848
జనవరి, 2026	7,027
ఫిబ్రవరి	11,511

ఉగాదికి 25,714 గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు

సీఎం చంద్రబాబు ఇటీవల 3 లక్షల గృహ ప్రవేశాలను వర్చువల్‌గా చేశారు. ఉగాది నాటికి మరో 5.87 లక్షల గృహ ప్రవేశాలకు నిర్ణయించారు. 2024-25లో పీఎంఏవై-1.0(అర్బన్, గ్రామీణ్) కింద మంజూరైన ఈ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యంగా చేసుకున్నారు. కాకినాడ జిల్లాలో 25,714 ఇళ్లను పూర్తి చేయాలని లక్ష్యం విధించారు. వీటిలో పట్టణాల్లో 24,401, గ్రామాల్లో 1,313 ఇళ్లు ఉన్నాయి. ఉగాదికి గృహ ప్రవేశాలు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

'పీఎంఏవై-2.0(గ్రామీణ్)లో డిమాండ్ సర్వేలో గుర్తించిన లబ్ధిదారుల వివరాలు త్వరగా అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం.' అని హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ తెలిపారు.

● వివరాలను ఈ నెల 30 లోగా హౌసింగ్ యాప్‌లో పొందుపరచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. క్షేత్రస్థాయిలో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు ఈ ప్రక్రియపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.

● ఇప్పటివరకు కేవలం 2,224 మంది వివరాలనే యాప్‌లో పొందుపర్చారు. ఇక 12 రోజులే వ్యవధి ఉంది.

● గడువులోపు అందరి వివరాలు నమోదు చేయకపోతే పేదలు నష్టపోయే ప్రమాదం ఉంది. జిల్లాలో సర్వే వేగవంతం చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

వైద్యానికొస్తే.. గుండె దడే..

కాకినాడ ప్రభుత్వ వైద్యశాలలో గుండెకు సంబంధించిన వైద్యచికిత్స పొందడానికి రోగులకు కత్తిమీద సాములా మారింది. ఇక్కడ కార్డియాలజీ విభాగంలో రెగ్యులర్ వైద్యులు లేరు. దీంతో తాత్కాలికంగా ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యులను తీసుకొచ్చి చికిత్స అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ సోమ, బుధ, శుక్ర వారాల్లో ప్రత్యేక ఓపీ చూస్తారు. దీంతో సోమవారం పెద్దసంఖ్యలో రోగులు పోటెత్తటంతో గంటల సమయం నిరీక్షించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. దీనిపై ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా శాశ్వత వైద్యుడి నియామకంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. – ఈనాడు, కాకినాడ

ధాన్యం సేకరణకు 'బీజీ'ల గండం..!

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో కొన్ని సీఎంఆర్ రైస్‌మిల్లులు బ్యాంకు గ్యారంటీలు(బీజీ) సమర్పించకపోవడంతో ధాన్యం సేకరణకు ప్రతిబంధకాలు ఏర్పడుతున్నాయి. దీనిపై సోమవారం కలెక్టరేట్‌లో డీఆర్వో జె.వెంకటరావు పౌరసరఫరాల సంస్థ, పౌరసరఫరాల శాఖ, రైస్‌మిల్లర్లు, బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఖరీఫ్‌లో 116 రైస్‌మిల్లులను సీఎంఆర్ కింద గుర్తించగా, ఇప్పటికి 37 మిల్లులు బీజీలు ఇవ్వలేదని తెలిపారు. దీనిపై మిల్లర్లు మాట్లాడుతూ స్టేట్ బ్యాంకు ఇండియాలో డీడీలు తీశామని, అక్కడి నుంచి ఆన్‌లైన్ బీజీలు రావడం లేదని చెప్పారు. బ్యాంకుల వద్ద జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎల్‌డీఎం సీహెచ్ఎస్‌వీ ప్రసాద్‌కు సూచించారు. త్వరగా ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేయాలని డీఆర్వో ఆదేశించారు. పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం.దేవులనాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి రుద్రరాజు సత్యనారాయణరాజు, రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షుడు వల్లూరి సూర్యప్రకాశరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

(c) eenadu

సత్యదేవుని సన్నిధి.. భక్తజన సందడి

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని సన్నిధి భక్తులతో కిక్కిరిసింది. కార్తిక సోమవారం పర్వదినం కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి దర్శనానికి వచ్చారు. 9,167 వ్రతాలు జరిగాయి. రద్దీ నేపథ్యంలో వ్రతాలు, సర్వదర్శనాలు తెల్లవారుజామున 1 గంట నుంచే ప్రారంభించారు. సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు. భద్రతా ఏర్పాట్లు చేశారు. గదులు లేక భక్తులు ఇబ్బందులు పడ్డారు. ఛైర్మన్ రోహిత్ ఏర్పాట్లును పర్యవేక్షించారు. క్యూలైన్లలో ఇబ్బందులు లేకుండా అధికారులు, సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు ఇచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పల్లాం గ్రామం నుంచి పాదయాత్ర చేసుకుంటూ అన్నవరం వచ్చిన భక్తులకు ఈవో సుబ్బారావు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్తికంలో ఇప్పటి వరకు సుమారు 1,26,500 వ్రతాలు జరిగాయి. గత ఏడాది 1,47,412 వ్రతాలు జరిగాయి. గత ఏడాది కన్నా ఈ ఏడాది సుమారు 10-15 వేల వ్రతాలు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు.

వ్రతమాచరిస్తున్న భక్తులు

19, 20 తేదీల్లో సైక్లింగ్ క్రీడాకారుల ఎంపిక

మసీదు సెంటర్ (కాకినాడ): రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ పర్యవేక్షణలో ఈ నెల 19, 20 తేదీల్లో తుళ్లూరులో సైక్లింగ్ పోటీలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో సతీష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 19న ఉదయం 8 గంటలకు హాజరుకావాలన్నారు. ఎంపికైనవారు వచ్చే నెల 2 నుంచి 6 వరకు ఒడిశా, సంబల్‌పూర్‌లో జరిగే జాతీయ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని చెప్పారు.

పుర ఛైర్‌పర్సన్ వాట్సాప్ హ్యాక్

● రూ.3.40 లక్షలు స్వాహా

తుని: పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువనసుందరి వాట్సాప్ హ్యాక్ చేసి సైబర్ నేరగాళ్లు రూ.3.40 లక్షల వరకు స్వాహా చేశారు. హ్యాక్ చేసిన దుండగులు ఛైర్‌పర్సన్ అడిగినట్లు తన యూపీఐ సరిగా పని చేయడం లేదని, రూ.65 వేలు అవసరమని పంపాలని పలువురిని కోరారు. ఈ సొమ్ము మళ్లీ రెండు గంటల్లోనే తిరిగి ఇచ్చేస్తానని వాట్సాప్ చాటింగ్‌లో స్పష్టం చేస్తూ త్వరగా పంపాలని విజ్ఞప్తి చేశారు. దీంతో తుని, హైదరాబాద్‌లో ఉన్న భువనసుందరి బంధువులు, మిత్రులు తక్షణం స్పందించి రూ.3.40 లక్షల వరకు పంపారు. ఛైర్‌పర్సన్ కోరినట్లు పలువురికి సంక్షిప్త సమాచారం పంపారు. సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో విషయం తెలుసుకున్న ఆమె తక్షణం స్పందించి తన వాట్సాప్ హ్యాక్ అయ్యిందని, ఎవరూ డబ్బులు పంపవద్దని సామాజిక మాధ్యమాల ద్వారా కోరారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ విషయం తెలియని అనేక మంది సాయంత్రం వరకూ డబ్బులు ఇచ్చినట్లు తెలిసిందన్నారు. ఆ తర్వాత అందరికీ ఫోన్లు చేసి అప్రమత్తం చేశామన్నారు. ఇదిలావుండగా ఇటీవల తుని పరిసర ప్రాంతాల్లో అనేక మంది వ్యాపారులకు కూడా ఇలాంటి సందేశాలే సైబర్ నేరగాళ్లు పంపారు. అడిగిన సొమ్ము మొత్తం మారింది. కానీ, మిగిలిన వివరాలు అలాగే ఉండటం గమనార్హం.

APSRTC
SHORT TENDER NOTICE

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Renovation of Inspection pit at Bus Depot Nidadavolu, in East Godavari District. 2. Renovation of Inspection pit at Bus Depot Ramachandrapuram, in Dr. BRA Konaseema District. 3. Retrofitting of the Toilets in Bus Station at Tanuku, West Godavari District. 4. Raising of Damaged C.C Pavement in turning near alighting point, in gate approach and at platforms in NBSC Eluru, Eluru District. 5. Construction of toilets with septic tank in Bus Station at Gurajala in Palnadu District 6. Providing Cement Concrete Pavement in front of platforms 16 to 19 and In gate at old bus station at Tenali, Guntur District. 7. Providing Cement Concrete Pavement at North side of Bus Depot at Ponnuru, Guntur District, 8.Providing CC Pavement on west side of Bus station at Markapuram, Prakasam District, 9. Providing CC Pavement to the yard of Bus Station at Buchireddypalem, SPSR Nellore District. 10. Providing Cement Concrete Pavement to the Yard of Bus station at Podalakuru, SPSR Nellore District. 11. Re-Construction of Collapsible stage compound wall on west side near main Garage of Bus Depot-II at Chittoor, Chittoor District. 12. Construction of new Toilet Block and 100 users Septic Tank in Bus Depot-I at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 02.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 08.12.2025, 4.00 PM. Further details: Ph. No: 7085272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 20/CCE/APSRTC/2025-26, Dt. 17.11.2025 — Chief Civil Engineer, APSRTC, Vijayawada

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 11.12.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 11.12.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1) M/s శ్రీ వెంకట రామ ఆగ్రోటెక్, చిరునామా : డి.నెం.6-68, అడివిపొలం, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 2) శ్రీ. చేకూరి రామారావు, తండ్రి: పెద్దరాజు, పార్టనర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జికరియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 3) శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి, మేనేజింగ్ పార్టనర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, జికరియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 4) లేటు చేకూరి వీర వెంకట సూర్య ప్రభావతి(పార్టనర్) తరుపున ఆమె యొక్క చట్టబద్ధమైన వారసులు శ్రీ చేకూరి రామారావు, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జికరియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 5) శ్రీమతి చేకూరి రాణి, భర్త: శ్రీ. చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి, మేనేజింగ్ పార్టనర్ : M/s వెంకట రామ ఆగ్రోటెక్, జికరియ నగర్ యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. హామీదారులు: 1) శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి, మేనేజింగ్ పార్టనర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, జికరియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 2) శ్రీ. చేకూరి రామారావు, తండ్రి: పెద్దరాజు, పార్టనర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జికరియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 3) లేటు చేకూరి వీర వెంకట సూర్య ప్రభావతి తరుపున ఆమె యొక్క చట్టబద్ధమైన వారసులు శ్రీ చేకూరి రామారావు, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జికరియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 4) శ్రీమతి చేకూరి రాణి, భర్త: శ్రీ. చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి, మేనేజింగ్ పార్టనర్ : M/s వెంకట రామ ఆగ్రోటెక్, జికరియ నగర్ యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 5) శ్రీమతి దొప్పలపూడి రామమణి, భర్త: దొప్పలపూడి బసవ రాజేంద్ర ప్రసాద్, సమీప 5-123/C3, సాయి గణేష్ గార్డెన్స్, తిమ్మాపురం, కాకినాడ. 6) శ్రీమతి జాస్తి వీర రాఘవ శైలజ, భర్త: జాస్తి శ్రీనివాస అచ్యుత కుమార్, 8-3-228, ఫ్లాట్ నెం. 605, ధృవ-2, శ్రీనివాస గ్రామం, అమ్మాద్ ఫంక్షన్ హాలు, యూసఫ్‌గూడ, హైదరాబాద్. 7) శ్రీమతి చేకూరి ఉషా దేవి, భర్త: శ్రీరామమూర్తి, చిరునామా: డి.నెం. 5-123/C, శ్రీ సాయి గణేష్ గార్డెన్స్, వివేకానంద సెంటర్, అచ్చంపేట జంక్షన్, తిమ్మాపురం (పి.ఒ.), కాకినాడ-533005. 8) శ్రీ కంచిబోయిన వెంకట యరకారావు, తండ్రి: లేటు శ్రీ వెంకటరావు, 9-1-133/3, కత్తులగూడెం, పిఠాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. 9) శ్రీమతి కరగాని అనంతలక్ష్మి, భర్త: సత్తిబాబు, డి.నెం. 3-25, అత్తాడ వారి వీధి, మండపేట మండలం, ద్వారపూడి, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్. 10) శ్రీమతి కంచిబోయిన నాగమణి, భర్త: లేటు శ్రీ. హెచ్. వెంకటరావు, డి.నెం.9-1-133/3, కత్తులగూడెం, పిఠాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. 11) M/s శ్రీ వెంకటేశ్వర హైటెక్ ఆగ్రో ప్రై.లి. లిమిటెడ్, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ దగ్గర, అడివిపోలం, యానాం-533464, పుదుచ్చేరి రాష్ట్రం. 12) M/s శ్రీ వెంకటాద్రి పారా బాయిల్డ్ యూనిట్, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ దగ్గర, అడివిపోలం, యానాం-533464, పుదుచ్చేరి రాష్ట్రం. 13) లేటు చేకూరి వీర వెంకట సూర్య ప్రభావతి (పార్టనర్ M/s శ్రీ వెంకటాద్రి పారా బాయిల్డ్ యూనిట్), చట్టపరమైన వారసుడు శ్రీ చేకూరి రామారావు, డి.నెం. 8-1-076, మెయిన్ రోడ్, జికరియ నగర్, యానాం, పుదుచ్చేరి రాష్ట్రం-533464. 14) శ్రీమతి చేకూరి రాణి, భర్త: శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి, (పార్టనర్ శ్రీ వెంకటాద్రి పార్ బాయిల్డ్ యూనిట్), జికరియా నగర్, యానాం, పుదుచ్చేరి రాష్ట్రం-533464.

బకాయి మొత్తం: తేది. 31.10.2025 నాటికి బకాయి రూ.37,81,26,231.53 (అక్షరాల ముప్పై ఏడు కోట్ల ఎనభై ఒక్క లక్షలు ఇరవై ఆరు వేలు రెండు వందల ముప్పై ఒకటి రూపాయలు మరియు యాభై మూడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1: ఐటమ్-1: కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, చిత్రాడ గ్రామం & పంచాయితీ, పట్టా నెం. 9, ఎస్.నెం. 219/1, 219/2 నందు 1452.00 చ॥గ॥ రెసిడెన్షియల్ సెమీ అర్బన్ ఖాళీ స్థలము. (i) శ్రీమతి కంచిబోయిన నాగమణి, (ii) శ్రీ కంచిబోయిన వెంకట యరకారావు, (iii) శ్రీమతి కరగాని అనంతలక్ష్మి & ప్రాతినిధ్యం వహిస్తున్న జి.పి.ఎ హోల్డర్ శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి పేరున గలదు. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: యస్.నెం. 219/1, 219/2లో మిగిలిన భూమి, పడమర: చిట్టూరి వారి ఆస్తి, ఉత్తరం: చేకూరి ఉషాదేవి యొక్క భూమి.
ఐటమ్-2: కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, చిత్రాడ గ్రామం & పంచాయితీ, పట్టా నెం. 9, ఎస్.నెం. 219/1, 219/2 నందు 1452.00 చ॥గ॥ రెసిడెన్షియల్ సెమీ అర్బన్ ఖాళీ స్థలము. (i) శ్రీమతి కంచిబోయిన నాగమణి, (ii) శ్రీ కంచిబోయిన వెంకట యరకారావు, (iii) శ్రీమతి కరగాని అనంతలక్ష్మి & ప్రాతినిధ్యం వహిస్తున్న జి.పి.ఎ హోల్డర్ శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి పేరున గలదు. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: పుంత, పడమర: చిట్టూరి వారి ఆస్తి, ఉత్తరం: యస్.నెం. 219/1, 219/2లో మిగిలిన భూమి.

రిజర్వు ధర: రూ. 67,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 6,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 67,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింకును దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 13.11.2025, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అన్నవరంలో వసతిగదుల అద్దె పెంపు

● డిసెంబరు 1 నుంచి అమల్లోకి..

అన్నవరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లాలోని అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో పలు వసతి సముదాయాల్లో గదుల అద్దెను పెంచనున్నారు. రత్నగిరిపై ఉన్న ప్రకాష్ సదన్‌లో గది రూ.999 నుంచి రూ.1,200 (5 శాతం జీఎస్టీ అదనం) పెరగనుంది. పాత, కొత్త సెంటనరీ కాటేజీల్లో గది రూ.500 నుంచి 700 పెంచుతారు. సత్యగిరిపై హరిహరసదన్ వసతి సముదాయంలో ప్రస్తుతం గది అద్దె రూ.950 కాగా దీన్ని రూ.1,500 (జీఎస్టీతో కలిపి) పెంచాలని నిర్ణయించారు. ఇందులో నాన్ ఏసీ రూ.600 నుంచి రూ.700 కు పెంచుతారు. అద్దె పెంపుపై ఇటీవల దేవస్థానం అధికారులు కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపించారు. ఇటీవల వసతి సముదాయాల్లో సౌకర్యాలు మెరుగుపర్చారు. కమిషనర్ ఆదేశాలతో అద్దె పెంపును డిసెంబరు 1 నుంచి అమలు చేయడానికి ప్రణాళిక చేస్తున్నారు.

రైతేరాజు

ఐదేళ్లు సంరక్షణ.. నిరంతర ఆదాయం

అన్నదాతకు సిరులు కురిపించే వక్కసాగు

స్ఫూర్తి

మడకశిర, న్యూస్‌టుడే: వక్క సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తోంది. ఐదేళ్ల సంరక్షణ అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం వస్తుంది.

నేల ఎంపిక

సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 25 నుంచి 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం అనుకూలం. నీరు నిల్వ ఉండకుడా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు అవకాశం ఉంటుంది. సాలుకు సాలుకు మధ్య 9, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగులు దూరం పాటించాలి. ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటాలి. వీటికి ఎండ నుంచి రక్షణ కోసం నీడనిచ్చే అవిసె మొక్కలు నాటుకోవాలి.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. 3,100 ఎకరాల్లో సాగు ఉంది. ఈ మండలంలో రైతులు ఏటా దాదాపు రూ.వంద కోట్ల మేర ఆదాయం పొందుతుండటం గమనార్హం.

నారు పోసే విధానం

అయిదేళ్లకు దిగుబడి ప్రారంభమవుతుంది. సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి నిచ్చే మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరుపోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరుపోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందుసేద్యం ద్వారా నీరందించాలి. అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. అనంతరం ఒకచెట్టు నుంచి గరిష్ఠంగా 30 కేజీల వరకు పచ్చికాయలు వస్తాయి. ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోను రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది.

తమలపాకులో ఎండుతెగులు నివారిద్దాం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: శీతాకాలంలో తమలపాకు తోటలకు భారీ నష్టం కలిగించే ఎండు తెగులు సోకుతుందని కొత్తపేట డివిజన్ ఉద్యానాధికారి కోటేశ్వరరావు తెలిపారు. తోటల్లోని ఆకులపై రెండు రకాలుగా వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. వీటివల్ల ఆకులు కుళ్లి నాణ్యత తగ్గుతుంది. తెగులు వేర్లకు ఆశించినప్పుడు నల్లగా మారతాయి. ఈ కారణంగా ఆకులు వంగిపోయి క్రమేపీ పచ్చరంగులోకి మారతాయి. తీగలు కూడా పసుపు రంగులోకి మారి

మీ కోసం

వేర్లు కుళ్లడం వల్ల నీరు, పోషకాలు అందక చనిపోతాయి. నివారణకు తెగులు లక్షణాలు కనిపించిన ఆకులు, తీగలను తీసివేసి నిప్పు పెట్టాలి. తోటల చుట్టూ చలి సోకకుండా తడికలు కట్టుకోవాలి. 15 రోజులకొకసారి 0.5 శాతం బోర్డో మిశ్రమాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఫిబ్రవరి నెలలో చలితగ్గే వరకు ఇదేవిధంగా చేస్తుండాలి.

చలికాలంలో జీవాల సంరక్షణ తప్పనిసరి

ప్రశ్న సమాధానం

పెదపూడి, న్యూస్‌టుడే: జీవాలకు చలికాలంలో సరైన సంరక్షణ చేపట్టాలని పెదపూడి మండల పశువైద్యాధికారి వరుణ్‌దత్ సూచించారు. పాడి రైతుల ప్రశ్నలకు ఇలా సమాధానమిచ్చారు.

? చలికాలంలో లేగదూడల రక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. - కె.వీర్రాఘవులు, పెదపూడి

● దూడలను చల్లటి గాలులు లేని షెడ్డులో ఉంచాలి. షెడ్ పొడిగా ఉండేలా చూసుకోవాలి. నేలపై గోనెసంచులు, రబ్బరు మ్యాట్స్, వేడిగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. రాత్రి సమయంలో గాలి తగిలేలా చూడాలి.

? దూడ పుట్టినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. - ఎ.రమణ, కుమారప్రియం

● దూడ పుట్టిన వెంటనే ముక్కు రంధ్రాలు, నోటి నుంచి వచ్చే జిగురు తుడిచి శుభ్రం చేయాలి. బొడ్డు కత్తిరించిన తర్వాత అయోడిన్ ద్రావణాన్ని పూయాలి. అర్ధగంట లోపు జున్నుపాలు తాగించడంతో రోగనిరోధక శక్తి పెరిగి మలబద్ధక సమస్యను నివారించవచ్చు.

ఉష్ణోగ్రతే రొయ్యకు ప్రతిబంధకం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: శీతాకాలం రొయ్యల సాగులో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే నష్టాల బారినుంచి తప్పించుకోవచ్చని ఉప్పలగుప్తం మత్స్య శాఖాధికారి బి.హేమానంద్ తెలిపారు. శీతల రక్తకణ జీవులైన రొయ్యల పెరుగుదలపై చలి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. చెరువు నీటిలో ఉష్ణోగ్రత 18 డిగ్రీల కంటే తక్కువైతే మేత తినడం తగ్గిస్తాయి. ఫలితంగా పెరుగుదల క్షీణించి నష్టాలు వచ్చే అవకాశం ఉంది.

ఉప్పలగుప్తం చెరువులో తిరుగుతున్న ఏరియేటర్లు

కొన్ని జాగ్రత్తలు ఇలా..

☛ చెరువులో కనీసం 5 అడుగుల మేర నీరు ఉండేలా చూసుకోవాలి. ☛ తక్కువ సాంద్రతతో సాగుకు ఉపక్రమించాలి. ☛ పక్క చెరువుల నుంచి వైరస్ వ్యాధులు సోకకుండా బయోసెక్యూరిటీ విధానాలు పాటించాలి. ☛ రోజులో

తెలుసుకుందాం..

అధిక ఉష్ణోగ్రతలు ఉన్న సమయంలో మేత అధికంగా చల్లాలి. ☛ వ్యాధినిరోధక శక్తిని పెంచేసి విటమిన్, బీటాగ్లూకాన్ వంటివి మేతలో కలిపి అందించాలి. ☛ పొటాషియం, మెగ్నీషియం ఖనిజాలు తగిన మోతాదులో అందిస్తుండాలి. ☛ చెరువులో నీరు, అడుగు భాగం నాణ్యతను పెంచేందుకు ప్రొబయోటిక్స్ వాడటం మంచిది. తగినన్ని ఏరియేటర్లు అమర్చుకుని, ప్రాణవాయువును పెంచే హైడ్రోజన్ పెరాక్సైడ్, కాల్షియం పెరాక్సైడ్ వంటి ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలి.

రామోజీ ఎక్స్‌లెన్స్ పురస్కారం అందుకోవడం.. గిరిజనులకు దక్కిన మహోన్నత గౌరవం

-నన్నయ విశ్వవిద్యాలయం వీసీ సాతుపాటి ప్రసన్నశ్రీ

రాజానగరం, న్యూస్‌టుడే: 'నాకు దక్కే ప్రతీ గౌరవం గిరిజనులకే చెందుతుంది.. నేను స్వీకరించిన ప్రతిష్ఠాత్మకమైన 'రామోజీ ఎక్స్‌లెన్స్' పురస్కారాన్ని గిరిజనులకు అంకితం చేస్తున్నా' అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ సాతుపాటి ప్రసన్నశ్రీ అన్నారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు పేరిట ఏర్పాటుచేసిన 'రామోజీ ఎక్స్‌లెన్స్ పురస్కారాన్ని' 'కళలు-సంస్కృతి' విభాగంలో ఆదివారం స్వీకరించిన వీసీ సోమవారం రాజమహేంద్రవరం చేరుకున్నారు. వీసీకి విమానాశ్రయంలోను, వర్సిటీ ప్రాంగణంలో ఘన స్వాగతం పలికి సత్కరించారు. వర్సిటీలోని ఎన్‌టీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రసన్నశ్రీ మాట్లాడారు. రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డును భారత ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, రామోజీ గ్రూప్ సంస్థల సీఎండీ కిరణ్, కేంద్రమంత్రుల సమక్షంలో అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. గిరిజనుల అక్షరాస్యత కోసం చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేశారని, దీనిని స్ఫూర్తిగా తీసుకుని విశ్వవిద్యాలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె.వి.స్వామి, విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ప్రసన్నశ్రీని సత్కరిస్తున్న అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది

రబీ సాగుకు సూచనలు ఇవ్వండి

పిఠాపురం: రబీకి సంబంధించి ఈ నెల 21న కాకినాడ కలెక్టరేట్‌లో సాగునీటి సలహా మండలి సమావేశం జరగనుందని తూర్పుడెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ సునీల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నీటిసంఘాల వారీగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అదే సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. సలహాలు, సూచనలపై చర్చిస్తామన్నారు. పంటకు అవసరమైన నీరు, ఎరువు తదితర అంశాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడతామన్నారు.

పిఠాపురం పోలీసులకు బొలెరో వాహనం వితరణ

మసీదు సెంటర్ (కాకినాడ): పిఠాపురం ప్రాంతంలో శాంతిభద్రతల వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి నిరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ ఫౌండేషన్ డైరెక్టర్, ఎన్‌ఆర్‌ఐ డా.దివ్య సునీతరాజ్ మహీంద్రా బొలెరో వాహనాన్ని పోలీసులకు వితరణ చేశారు. సోమవారం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్ ఈ వాహనాన్ని ప్రారంభించారు. దాతృత్వాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఎస్పీ, డీఎస్పీ సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ, సీఐ పెద్దిరెడ్డి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వాహనాన్ని కలెక్టర్, ఎస్పీకి అందజేస్తున్న డా.దివ్య సునీతరాజ్

వైద్యురాలిపై ఫిర్యాదు.. ఉన్నతాధికారుల విచారణ

తుని, ప్రత్తిపాడు: అవకతవకలకు పాల్పడ్డారని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యురాలు ఎస్.స్వప్నపై కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (తాడేపల్లి) అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ నెల 15న ఆసుపత్రికి వచ్చిన అధికారులు పలువురు వైద్యులు, సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. ఇప్పటివరకు ఆమె ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రి ప్రతిష్ఠ దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారని, ప్రత్తిపాడు ఆసుపత్రిలో పనిచేసిన సమయంలోనూ ఆమెపై ఫిర్యాదులు వచ్చినట్లు తెలిసింది.

ప్రత్తిపాడు ఆసుపత్రిలో వాగ్వాదం

ప్రత్తిపాడు పీహెచ్‌సీ సూపరింటెండెంట్ సౌమ్య, హెడ్‌నర్సు బేగం మధ్య సోమవారం వాగ్వాదం జరిగింది. ఇంతవరకు హెడ్‌నర్సు ఉపయోగిస్తున్న గది కోసమే ఇద్దరి మధ్య వాదన జరిగింది.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (1,000 కాయలు)	ధర (రూ.లలో)
కొత్తకాయ (పెద్దవి)	22,000
పాతకాయ గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ గండేరా	28,000
గటగట	26,000
	20,000-21,000
	19,000-20,000
	6,000
	400

వెనామీ చికెన్ ధర (కిలో)

ఫారంకోడి	111-00
లైవ్	138-00
స్కిన్	200-00
స్కిన్‌లెస్	228-00

92.7 FM Rajamahendravaram
ఈటీవీ ఎఫ్‌ఎం కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ప్రైవేట్ ఫైనాన్సుల్లో తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అధిక ధరకు కొనబడును. (స్వాతి గోల్డ్) ✆ 81422 92071.
శ్రీసాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. ✆ 94933 38623.

REAL ESTATE
FLAT FOR SALE
RAJAMAHENDRAVARAM CITY
3 BHK Flat అమ్మకం. ✆ 98480 56558.

PLOT FOR SALE

GENERAL

JOBS
WANTED STAFF: Ravindra High School, Exp. High School Teachers for English, Social, Science & Telugu, B.Tech Graduates eligible. Sal: 20K to 22K, Location: Madiki, Vemagiri. ✆ 95334 31103, 91105 67164.

FACULTY/ TEACHERS
Wanted 6th, 7th Maths/ English Teacher, Attractive Salary. Cont: Prakasam E.M. High School, Madhuranagar, Kkd. ✆ 63023 05326, 99488 81449.

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

కాకినాడ

పారా స్విమ్మింగ్ పోటీల్లో ప్రతిభ

పతకాలతో దేవశ్రీ చంద్రేష్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో జరుగుతున్న జాతీయ పారా జూనియర్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కాకినాడకు చెందిన వి.దేవశ్రీ చంద్రేష్ ప్రతిభ కనబరిచాడు. ఫ్రీ స్టైల్ విభాగంలో బంగారు పతకం, బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో రజత పతకం సాధించాడు. అతడిని పలువురు అభినందించారు.

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగర పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ కేటీ సుధాకర్ అన్నారు. ట్రాఫిక్ సమస్యలపై వస్తున్న ఫిర్యాదులను పురస్కరించుకుని సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ట్రాఫిక్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. నగరంలో మొత్తం 42 ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ఇక్కడ సమస్యను పరిష్కరించేందుకు వివిధ మార్గాలను ప్రతిపాదించారు. ట్రాఫిక్ సీఐలు అప్పలనాయుడు, ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ సహజ ఆధారిత ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఎరువుల వినియోగం లేని ఆహార ఉత్పత్తులను సోమవారం కలెక్టరేట్‌లో ప్రదర్శించారు. బియ్యం, కూరగాయలు, ఇతర నిత్యావసరాలను స్టాల్ ఏర్పాటు చేసి విక్రయించగా పీజీఆర్ఎస్‌కు వచ్చిన ప్రజలు వీటిని కొనుగోలు చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహార ఉత్పత్తులతో కలిగే ప్రయోజనాలను రైతు సాధికార సంస్థ డీపీఎం ఎలియాజర్ ప్రజలకు వివరించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో ఈ ఉత్పత్తుల విక్రయాలకు కలెక్టర్ షాన్‌మోహన్ అనుమతి ఇచ్చారని తెలిపారు. హౌసింగ్ పీడీ సత్యనారాయణ, మలిరెడ్డి ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఎంవీఆర్ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్న ప్రజలు

పేదల వన సమారాధన మంచి ఆలోచన

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నారా లోకేశ్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదల వన సమారాధన జరపడం మంచి ఆలోచన అని ఏపీ ఎన్జీవో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం అన్నారు. స్థానిక సంతచెరువు వద్ద సోమవారం అన్ని వర్గాల పేదలతో కార్తిక వనసమారాధన నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు, బత్తుల సూర్యప్రసాద్, అడపా జగదీష్, వీరబాబు, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పైసలిచ్చే సామర్థ్యం ఉంటేనే పత్రం

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

వాహనదారుల నుంచి వసూళ్లు

అచ్చంపేట సమీపంలోని ఫిట్‌నెస్ కేంద్రం

✦ ఇటీవల ఓ గూడ్స్ ఆటో యజమాని తన వాహన సామర్థ్య ధ్రువపత్రం(ఫిట్‌నెస్ సర్టిఫికెట్) కోసం ఫిట్‌నెస్ కేంద్రానికి వెళ్లాడు. అద్దం సరిగా లేదని సిబ్బంది కొర్రీ వేశారు. రూ. 500 ఇస్తే పత్రం జారీచేస్తామని చెప్పడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. అంతా సక్రమంగా ఉన్నా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆ వాహన యజమాని ఆగ్రహం వ్యక్తం చేశాడు.

కాకినాడ శివారు అచ్చంపేట కొత్తూరు సమీపంలోని ఆటోమేటెడ్ వెహికల్ ఫిట్‌నెస్ టెస్టింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. దీనిని ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని వాహనాల ఫిట్‌నెస్ పత్రాలను ఇక్కడే జారీ చేస్తారు. గతంలో రవాణా శాఖ అధికారులు మాన్యువల్‌గా తనిఖీ చేసి పత్రం ఇచ్చేవారు. ప్రైవేటు సంస్థకు అప్పగించాక యంత్రాల సహాయంతో తనిఖీ చేస్తున్నారు. ఇక్కడ అవి సక్రమంగా నిర్వహించడం లేదన్న ఆరోపణలున్నాయి. నిర్వాహకులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు. అంతా సవ్యంగా ఉన్న చిన్నపాటి లోపాన్ని చూపెడుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని మండిపడుతున్నారు. వాహనాలు ఎలా ఉన్నా.. చేయి తడితే ఫిట్‌నెస్ జారీ చేస్తున్నారని చెబుతున్నారు.

జిల్లాలో మొత్తం వాహనాలు	5,27,275
సరకు రవాణా ఆటోలు	13,741
వ్యవసాయ ఆధారిత ట్రాక్టర్లు	5802
ప్రయాణికుల ఆటోలు	13,726
వాణిజ్య ట్రైలర్లు	3365
పాఠశాల, కళాశాల బస్సులు	1609

వాహనం అధ్వానంగా ఉన్నా రోడ్డుపై తిరుగుతూ..

యథేచ్ఛగా తిరుగుతున్నాయ్..

కొన్ని విద్యాసంస్థల బస్సులు సరైన ఫిట్‌నెస్ లేకుండా రోడ్లపై యథేచ్ఛగా తిరుగుతున్నాయి. వాటికి లైట్లు సరిగా ఉండవు. వెనుక వైపు పొగలు కక్కుతాయి. బస్సుల బాడీ అతుకుల మయం వంటివి దర్శనమిస్తున్నాయి. వీటికి ఫిట్‌నెస్ ఎలా జారీ చేశారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ కేంద్రంపై రవాణా శాఖ అధికారులకు ఎలాంటి అజమాయిషీ లేకపోవడంతో నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం లేదు.

తనిఖీ చేస్తున్నాం..

వాహనాల ఫిట్‌నెస్ అంతా ప్రైవేటు సంస్థకు అప్పగించాం. దీనిపై తమ ఎలాంటి అజమాయిషీ ఉండదు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి వాహనాలను తనిఖీ చేస్తున్నాం. ఫిట్‌నెస్ లేకుండా రోడ్లపై నడిపితే జరిమానా విధించడంతో పాటు వాటిని, సీజ్ చేస్తాం.

- కె.శ్రీధర్, రవాణా శాఖ ఉప కమిషనర్

బాలికకు ఆర్థిక సాయం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: తుని జాతీయ రహదారిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇషికా డయానా (8)కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి ఆహార సలహా మండలి (ఎస్ఎల్‌సీసీ) సభ్యుడు మద్దా వికాస్, కార్మిక శాఖ మంత్రి సుభాష్ పీఏ పి.జయమణికాంత్‌లు సేకరించిన రూ.లక్ష సాయం చేశారు. మంత్రి చేతుల మీదుగా సోమవారం ఈ సొమ్మును అందించారు. వాట్సాప్ ద్వారా మిత్రుల నుంచి ఈ విరాళాలు సేకరించినట్లు వికాస్ తెలిపారు. బాధితురాలు ప్రమాదంలో ఒక కన్ను కోల్పోయిందని, ఆమెకు కృత్రిమ నేత్ర గోళాన్ని అమర్చనున్నారని చెప్పారు.

స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీలోని వివిధ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ డా.వి.అనంతలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మూడో కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన కోర్సుల సీట్లను ఈ నెల 17 నుంచి 20వ తేదీవరకు భర్తీ చేస్తామని చెప్పారు.

నిరసన తెలుపుతున్న కార్మికులు

పనిగంటల పెంపు జీవో రద్దుకు డిమాండ్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పనిగంటలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ వద్ద ఐఎఫ్‌టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం, ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రాణ త్యాగాలు, రక్త తర్పణలతో పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినాన్ని 10 గంటలకు పెంచడం అన్యాయమన్నారు. గుబ్బల ఆదినారాయణమూర్తి, రాగుల రాఘవులు, రాఘవ, ఎల్లారావు, నాగేశ్వరరావు, రాంబాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అప్రోచ్‌రోడ్లు నిర్మించండి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని కొండయ్యపాలెం ఫ్లైవంతెనకు ఇరువైపులా అప్రోచ్‌రోడ్లు నిర్మించాలని భాజపా నేత, మాజీ కౌన్సిలర్ జీవీఎస్ శర్మ కోరారు. దీనిపై సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో వినతి పత్రం అందజేశారు. 2024, జనవరిలో అప్పటి సీఎం కాకినాడ వచ్చిన సందర్భంగా హడావుడిగా ఈ వంతెనను ప్రారంభించారని, అప్రోచ్‌రోడ్లు వేయకుండా విస్మరించారని, ఏడాదిన్నరగా ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఆర్ఎంసీ వ్యవస్థాపక దినోత్సవం

వ్యవస్థాపకుల విగ్రహాలకు నివాళులర్పిస్తున్న రాంకోసా పూర్వ విద్యార్థులు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ఫౌండర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సోమవారం రాంకోసా పూర్వ వైద్య విద్యార్థులు సమావేశమయ్యారు. ఫౌండర్స్ డీఎస్ రాజు, ఎంవీ కృష్ణారావు, ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్, వీవీఎన్ రాజు చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ వారి విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం వైద్య విద్యార్థులతో సమావేశమై త్వరలో రాంకోసా ఆధ్వర్యంలో నిర్మించబోయే భవనాల నిర్మాణం, ప్రాంగణం సుందరీకరణపై వీడియో ప్రదర్శన ఇచ్చారు. ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపల్ డా.శశి తదితరులు పాల్గొన్నారు. రావు రంగారావు, జి.పుల్లారావు, విజయకుమార్, ఎంఎస్‌పీఎల్ఎన్ రాజు, జీవీఎస్ మూర్తి, సంపత్‌కుమార్, రాగూర్, వాడ్రేవు రవి, గన్ని భాస్కరరావు, ఎంవీవీ ఆనంద్, ఆదిత్య ప్రసన్న, తేజో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మూర్ఛ అవగాహన దినోత్సవం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జీజీహెచ్‌లోని అనస్థీషియా సెమినార్ హాల్‌లో జాతీయ మూర్ఛ దినోత్సవం సందర్భంగా న్యూర్యాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం.షరీఫ్ అధ్యక్షతన రోగులు, వారి సహాయకులు, విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. మాజీ డీఎంఈ డా.కె.బాబ్జి, జీజీహెచ్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డా.శ్రీనివాసన్, ఆర్ఎంసీ వైస్‌ప్రిన్సిపల్ డా.శశి, జీజీహెచ్ మాజీ న్యూరోసర్జరీ హెచ్‌వోడీ డా.మల్లేశ్వరరావు హాజరయ్యారు.

సమస్యలు ఆలకించాలని.. పరిష్కారం చూపాలని!

● పీజీఆర్ఎస్‌లో 382 వినతుల అందజేత

సమస్యలు వింటున్న డీఆర్వో వెంకటరావు, అధికారులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు అనేక సమస్యలు విన్నవించారు. పరిష్కారం చూపాలని వేడుకున్నారు. డీఆర్వో జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్‌వీవీ సత్యనారాయణ, జడ్పీ సీఈవో వి.లక్ష్మణరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.శ్రీధర్, కేఆర్‌సీ ఎస్‌డీసీ జి.రత్నమణి, సమగ్ర శిక్ష ఏపీసీ పి.వేణుగోపాలరావు, సీపీవో పి.త్రినాథ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. 382 మంది వివిధ సమస్యలపై అర్జీలు అందజేశారు. అధికారులు వీటిపై క్షేత్ర స్థాయికి వెళ్లి విచారణ చేయాలని డీఆర్వో ఆదేశించారు.

మసీదుసెంటర్(కాకినాడ): పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. మొత్తం 58 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను విన్నవించారు. వీటిపై సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి, సకాలంలో పరిష్కరించాలని పేర్కొన్నారు. పోలీసు అధికారులు, ఫిర్యాదుదారులు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ నగరం: పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ కేటీ సుధాకర్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఉప కమిషనర్ కె.శ్రీనివాసరావు, ఎంహెచ్‌వో డా.పృథ్వీచరణ్, డీసీపీ కృష్ణారావు, ఎస్ఈ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

మడ అడవులను కాపాడాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థిరాస్తి వ్యాపారులు మడ భూములను ఆక్రమిస్తున్నారని, వీటిని కాపాడాలని సీపీఎం ప్రతినిధులు కోరారు. కాకినాడ నుంచి తాళ్లరేవు వరకు సముద్ర తీరంలో సీపీఎం బృందం పర్యటించి గుర్తించిన ఆక్రమణలు, మడ అడవుల ధ్వంసానికి సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో అందజేశారు. సోమవారం కలెక్టర్ షాన్‌మోహన్‌తో సీపీఎం ప్రతినిధులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, సీహెచ్.అజయ్‌కుమార్, టి.రాజా భేటీ అయ్యారు. ప్రకృతి విలయాల నుంచి కాకినాడకు రక్షణ కవచంగా ఉన్న హోప్ ఐలాండ్, మడ అడవులు, చిత్తడి నేలలను పరిరక్షించాలని కోరారు. తూరంగి గ్రామంలోని సర్వే నంబరు 2018లో రెండు ఎకరాల జిరాయితీ భూమి మినహా మిగిలిన 14 ఎకరాల చిత్తడి నేలలు, ప్రభుత్వ భూమిని స్థిరాస్తి వ్యాపారులు ఆక్రమించారని ఆరోపించారు. వాటిని రక్షించాలని కోరారు.

మెట్లపై నుంచి జారిపడి వ్యక్తి మృతి

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ కొండయ్యపాలానికి చెందిన ఎం.సత్యనారాయణ(57) ఈనెల 16న సాయంత్రం ఇంటి వద్ద ఉండగా ప్రమాదవశాత్తూ మెట్లపై నుంచి జారి పడిపోయారు. ఆయన తల వెనుక తీవ్రగాయాలు కావడంతో జీజీహెచ్‌లో చేర్చారు. చికిత్సపొందుతూ అర్ధరాత్రి మృతిచెందారు. ఆయన బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

పురుగుల మందు తాగి మహిళ..

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: పురుగులమందు తాగి మహిళ మృతి చెందిన ఘటనపై కాకినాడ రెండో పట్టణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. కాకినాడ, మాధవనగర్‌కి చెందిన కె.సత్యదుర్గా భవాని(42) గతకొంతకాలంగా మానసిక సమస్యతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో గతనెల 30న ఇంటి వద్ద చెదలమందు తాగడంతో చికిత్సనిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. చికిత్సపొందుతూ ఆమె సోమవారం మృతిచెందారు.

తాకితే.. ప్రమాదమే..!

కాకినాడ గొడారిగుంట మూడో వార్డు సచివాలయం మలుపు వద్ద ఫ్యూజు బాక్సుకు కింద భాగాన విద్యుత్తు తీగలు బయటకు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. మలుపులో ఏ మాత్రం అజాగ్రత్తగా వెళ్లినా అటు తీగలు తగిలి ప్రమాదం బారిన పడే అవకాశముంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విన్నవిస్తున్నారు.

–న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

ఆకతాయిల అడ్డాగా మెట్ల మార్గాలు

కాకినాడ వైఎస్ఆర్ వంతెనకు ఆనుకుని ఇటు ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వెళ్లడానికి, అటు భారతమాత సెంటర్‌కు వెళ్లడానికి రెండు మెట్ల మార్గాలు ఉన్నాయి. కొందరు ఆకతాయిలు ఈ మార్గాన్ని మద్యం తాగేందుకు అడ్డాగా మార్చుకుంటున్నారు. అక్కడ మద్యం సీసాలు, చెత్తాచెదారంతో అధ్వానంగా దర్శనమిస్తోంది. దుర్వాసన వ్యాపిస్తోంది. మెట్ల మార్గాల గుండా రాకపోకలు సాగించేందుకు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

వృథా తీరు.. పట్టించుకోండి సారు

నగరంలో రామారావుపేట మూడులైట్ల జంక్షన్ వద్ద మంచినీటి పైపులైన్ పగిలి నీరంతా వృథాగా పోతోంది. సుమారు పదిహేను రోజులుగా ఇదే పరిస్థితి ఉందని స్థానికులు పేర్కొన్నారు. ఎవరూ పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, గాంధీనగర్

వ్యర్థాలను తొలగించరూ..

కాకినాడ వైఎస్ఆర్ వంతెన కింద రైలు పట్టాలకు సమీపంలో ఉన్న ప్రధాన కాలువలో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు పారే వీలులేకుండా ఉంది. దుర్వాసనతో పాటు దోమల వ్యాప్తి చెంది వ్యాధులబారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

వైకాపా నిరసన

కాకినాడ కలెక్టరేట్: హిందూపురంలో వైకాపా కార్యాలయంపై దాడిని నిరసిస్తూ సోమవారం బాలాజీచెరువు కూడలిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైకాపా ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా, కాకినాడ నగర వైకాపా కో-ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, తోట నరసింహం, వంగా గీత, ముద్రగడ గిరిబాబు, దవులూరి దొరబాబు, చంద్రకళాదీప్తి, శివప్రసన్న పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్లు అయిన కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం, తాళ్ళరేవు గ్రామ కాపురస్తులు ధుకారామ్‌జీ కుమార్ గారి కుమారుడు (1) తారరామ్ పటేల్ మరియు తారరామ్ పటేల్ గారి భార్య (2) ఉగీ దేవీ పటేల్ గార్లు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని అనగా కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ కాపురస్తులు (1) మండవిల్లి మంగరాజు (లేటు) గారి భార్య శ్రీమతి మండవిల్లి వెంకటరమణమ్మ వీరి కుమారులు (2) మండవిల్లి ప్రకాష్ గారు, (3) మండవిల్లి సత్యసూర్య రామేశ్వరరావు గారు, (4) కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ కాపురస్తులు యడ్లపల్లి సుబ్బారావు (లేటు) గారి కుమారుడు యడ్లపల్లి కొండలరావు మరియు (5) కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ కాపురస్తులు గుసుపూడి వెంకటరమణ సతీష్ కుమార్ గారి భార్య శ్రీమతి గుసుపూడి శైలజ గార్లు అమ్మజూపగా నా క్లయింట్లు కొనుగోలు చేయుటకు ఒక అగ్రిమెంటు కుదుర్చుకొని యున్నారు.

సదరు ఆస్తికి సంబంధించిన మండవిల్లి వెంకటరమణమ్మ గారి భర్త గారైన మండవిల్లి మంగరాజు గారి తండ్రి మండవిల్లి సూర్యనారాయణ మూర్తి గారు ది.02-04-1987 తేదీన ఒక వీలునామా వ్రాసినారు. సదరు ఆస్తికి సంబంధించిన లింకు దస్తావేజు అనగా ది.28-09-1973 తేదీన మండవిల్లి సూర్యనారాయణ మూర్తి గారు కొనుగోలు చేసిన ఒరిజినల్ క్రయ దస్తావేజు నెం.4451/1973 (SRO కాకినాడ) పోయినది అని చెప్పియున్నారు. సదరు విషయము కాకినాడ 3 టౌన్ పోలీస్ స్టేషన్ వారికి కంప్లయింట్ చేయగా, వారు దొరకలేదని ది.13-11-2025న నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్ కూడా ఇచ్చియున్నారు. కాగా నా క్లయింట్లు ఇప్పుడు సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని కుదువపెట్టి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC, కాకినాడ వారి వద్ద నుండి ఋణము తీసుకొనుటకు నిర్ణయించుకొనియున్నారు.

కావున ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజులలోపు ఈ క్రింది అడ్రసుకు లిఖిత పూర్వకంగా తెలియజేయవలెను. లేనియెడల తదుపరి వచ్చు క్లెయిములు నా క్లయింటును కాని, సదరు తనఖాను కాని బైండు చేయజాలవు అని తెలియజేయడమైనది.

షెడ్యూలు: కాకినాడ జిల్లా (ఇదివరలో తూర్పుగోదావరి జిల్లా), కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ రిజిస్ట్రారులో చేరిన, కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, కాకినాడ దిగుమర్తి వారి వీధికి (పులవర్తి వారి వీధికి) దక్షిణశ్రేణినిగల టి.ఎస్. నెం.224 పార్టు, సర్వే వార్డు నెం.5రు, సర్వే బ్లాకు నెం.4రు, రెవెన్యూ వార్డు నెం.15రు, రెవెన్యూ బ్లాక్ నెం.27రు, ఎసెస్మెంట్ నెం.1060020674, 1060020701, 1060020733, 1060020756గ్ను మరియు డో.నెం.27-9-18, 27-9-19, 27-9-19/1, 27-9-19/2ర్లకు సంబంధించిన చ॥గ॥ 273.22లు లేక 228.44 చ॥మీ॥ ఖాళీ నివేశన స్థలము వివరం:

1వ ప్రతి – చ॥గ॥ 252.42లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు, కొలతల వివరం: తూర్పు: అ.94'–8"లు లేక 28.85 మీ. – కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ వారి గోడ, పడమర: అ.94'–8"లు లేక 28.85 మీ. – ఇందుల 2వ ప్రతి కొంతమేర, జాగు గోవిందు, జాగు మంగరాజు గార్ల స్థలము, అందలి ఇల్లు కొంతమేర, ఉత్తరం: అ.24'–0"లు లేక 7.31 మీ. – దిగుమర్తి వారి వీధి (పులవర్తి వారి వీధి), దక్షిణం: అ.24'–0"లు లేక 7.31 మీ. – జాగు గోవిందు, జాగు మంగరాజు గార్ల స్థలము, అందలి ఇల్లు.

2వ ప్రతి – చ॥గ॥ 20.80లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు, కొలతల వివరం: తూర్పు: అ.59'–3"లు లేక 18.05 మీ. – ఇందుల 1వ ప్రతి, పడమర: అ.59'–3"లు లేక 18.05 మీ. – జాగు గోవిందు, జాగు మంగరాజు గార్ల స్థలము, అందలి ఇల్లు, ఉత్తరం: అ.3'–2"లు లేక 0.96 మీ. – జాగు గోవిందు, జాగు మంగరాజు గార్ల స్థలము, అందలి ఇల్లు, దక్షిణం: అ.3'–2"లు లేక 0.96 మీ. – జాగు గోవిందు, జాగు మంగరాజు గార్ల స్థలము, అందలి ఇల్లు. సదరు హద్దుల మధ్యస్థమైన పై రెండు ప్రతులు తాలూకు 273.22 చ॥గ॥ లేక 228.44 చ॥మీ॥లు ఖాళీ నివేశన స్థలము యావత్తు యాజిమెంటు హక్కులతో సర్వం సహా.

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

కాకినాడ
ది.17-11-2025

రామారావుపేట శివాలయంలో విశ్వేశ్వరస్వామికి పంచామృతాభిషేకం

పెద్ద శివాలయంలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

భానుగుడి శివాలయంలో..

సాంబశివా.. సదాశివా

గాంధీనగర్, న్యూస్‌టుడే: కార్తికమాసం చివరి సోమవారం సందర్భంగా నగరంలోని ఆలయాలన్నీ పంచాక్షరీ మంత్రంతో మార్మోగాయి. పరమేశ్వరుడికి పంచామృతాభిషేకాలు, బిల్వార్చనలు నిర్వహించేందుకు వచ్చిన భక్తజనంతో తెల్లవారు జామునుంచే భక్తజనంతో కిక్కిరిసాయి. మహిళలు అధిక సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి కార్తిక దీపాలను వెలిగించారు. దేవాలయం వీధిలోని పెద్ద శివాలయం, రామారావుపేట, భానుగుడి సెంటర్ భానులింగేశ్వరస్వామి, సూర్యారావుపేట, జగన్నాథపురం, రిజర్వుపోలీస్ లైన్ ఆవరణలో అయ్యప్ప స్వామి తదితర ఆలయాల్లో ప్రత్యేకపూజలు జరిగాయి.

ఉత్సాహంగా చిత్రలేఖన పోటీలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రముఖ చిత్రకారుడు ఎం.చిన్నబాబు పర్యవేక్షణలో జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలు జరగ్గా సుమారు 140మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉప గ్రంథాలయాధికారి కిషోర్, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. రాజాట్యాంకు పార్కు ఆవరణలోని గాంధీనగర్, రామకృష్ణారావు పేట, జగన్నాథపురం గ్రంథాలయాల్లోనూ పోటీలు నిర్వహించారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో తాము గీసిన చిత్రాలు చూపిస్తున్న విద్యార్థులు

ముగ్గురికి ఉద్యోగోన్నతి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తోన్న ముగ్గురికి ఏవోలుగా ఉద్యోగోన్నతులు కల్పించారు. ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్లు రాజమహేంద్రవరం, ప్రత్తిపాడుల్లో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఎన్.చిరంజీవి, వెంకటేశ్వరశర్మలకు పీఆర్ఐ డివిజన్ అమలాపురం, అల్లవరంలో ఏవోలుగా పదోన్నతి కల్పించారు. రాయవరంలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తోన్న కె.లాజర్‌కు రామచంద్రపురం మండల ఏవోగా ఉద్యోగోన్నతి ఇచ్చారు. వారికి సోమవారం జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ఉత్తర్వులు అందించారు.

IN THE COURT OF THE 3RD ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION): CHITTOOR
O.S.No.863 of 2024
Between:-
K.Delli Babu ... Plaintiff
And:-
Pasala Bebi Rani ... Defendant
SUMMONS TO THE DEFENDANT
To,
Pasala Bebi Rani
W/o Pasala Sathyanarayan,
R/o D.No.70-14-16/4,
Jayendra Nagar, Kakinada City,
Kakinada Urban Mandal,
East Godawari District, A.P
Madam, Please take notice that the plaintiff filed the above suit against you for recovery of suit amount basing on the promissory note executed by you. Along with the suit the plaintiff also sought for attachment of your immovable property before judgement, you are here by summoned to appear before the above said court on 28-11-2025 at 10-30 A.M in person or by pleader duly instructed and able answer to all material questions relating to the said case, failing which the matter will be decided against you as per law.
Sd/-V.R.RAMAKRISHNA
Advocate,Chittoor,Cell:9440206050

బాధ్యతగా పనిచేస్తేనే లాభాల బాట

గాంధీనగర్, న్యూస్‌టుడే: సహకార సంఘాల సొసైటీ అధ్యక్షులు బాధ్యతగా పనిచేస్తే సొసైటీతో పాటు, డీసీసీబీ లాభాల బాటలో నడుస్తుందని ఉమ్మడి తూ.గో.జిల్లా డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు) అన్నారు. నాగమల్లితోట జంక్షన్‌లోని డీసీసీబీ కార్యాలయంలో ఆప్కాబ్, డీసీసీబీ ఆధ్వర్యంలో రైతులకు ఏవిధంగా మేలు చేయాలన్న కార్యక్రమంలో భాగంగా రెండురోజుల శిక్షణ సోమవారం ప్రారంభమైంది. సీఈవో ప్రవీణ్‌కుమార్, ఆప్కాబ్ అధికారి రమణారావు, సీటీఐ సత్యనారాయణరాజు, బాపూజీ, డీజీఎం శ్రీధర్ చౌదరి పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఈనెల 28 కాకినాడలో న్యాయవాదులు, న్యాయమూర్తుల క్రికెట్ టోర్నమెంట్ ఎంపికలు జరుగుతున్నట్లు కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, చెక్కపల్లి వీరభద్రరావు(చంటి) తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ బార్ అసోసియేషన్‌కు న్యాయవాది రాచకొండ వెంకట సుబ్రహ్మణ్యం సుమారు రూ.35 వేలు విలువజేసే క్రికెట్ కిట్‌ను సోమవారం అందజేశారు. జోకా విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజే ఆధార్‌కు అవాంతరాలు

నగరంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఆధార్ నమోదు చేస్తున్న సచివాలయ సిబ్బంది

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం సోమవారం నుంచి 26 వరకు ఉచిత ఆధార్ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా మొదటి విడతగా కాకినాడ అర్బన్‌లోని 16 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పరిధితో వీటిని ప్రారంభించారు. ఆయా సచివాలయాల సిబ్బందికి 5 నుంచి 15 ఏళ్ల లోపు విద్యార్థులకు ఆధార్ నమోదు బాధ్యతలను అప్పగించారు. తొలిరోజే ఆధార్ నమోదు అవాంతరాలు ఏర్పడ్డాయి. నగరంలోని 8కుపైగా కేంద్రాల్లో ఒక్కరు కూడా సేవలు పొందలేదు. మ్యాపింగ్ సమస్య, సాంకేతిక లోపం తలెత్తింది. రెండు, మూడు పాఠశాలలకు వెళ్లిన సచివాలయ సిబ్బంది ఇక్కడ అవడం లేదని, అవసరమైన విద్యార్థులను సచివాలయాలకు పంపించమని చెప్పి వెళ్లిపోయారని తల్లిదండ్రులు వాపోయారు. దీనిపై అధికారులు పర్యవేక్షణ చేపట్టి మిగతా రోజుల్లో అయినా సకాలంలో విద్యార్థుల ఆధార్ అప్‌డేట్ ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

● విద్యుత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఆధార్ నమోదుకు వచ్చిన సచివాలయం సిబ్బంది రెండు గంటలపాటు ప్రయత్నించినా సాంకేతిక సమస్య తలెత్తిందంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ● లక్ష్మీనారాయణనగర్‌లో ఓ ప్రైవేటు పాఠశాలలో ఉదయం 10 గంటలకు చేరుకున్న సచివాలయం సిబ్బంది మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఒక్క ఆధార్ కూడా నమోదు చేయలేదు. పాఠశాల ముగిసేవరకు వరకు వేచి చూసినా ఫలితం లేకపోయింది.

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

అర్జీల స్వీకరణ

పిఠాపురం: ప్రజాసమస్యలపై స్వీకరించిన అర్జీలను గడువులోగా పరిష్కారం చూపాలని పాడా పీడీ చైత్రవర్షిణి తెలిపారు. సోమవారం పిఠాపురంలోని కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. రెవెన్యూ 15, మున్సిపాల్టీ 6, ఇతర శాఖలకు 6, ఆన్‌లైన్‌లో 4 అర్జీలు వచ్చాయన్నారు. ఏపీడీ మంగతాయారు, కమిషనర్ రాజు, తహసీల్దార్ గోపాలకృష్ణ పాల్గొన్నారు. ● పెద్దాపురం: పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు ఎమ్మెల్యే చినరాజప్ప హాజరై ఫిర్యాదులు స్వీకరించారు. ఆర్డీవో శ్రీరమణి పాల్గొన్నారు.

సమస్య వింటున్న పాడా పీడీ

1047 ఇళ్ల నిర్మాణం పూర్తి

సర్పవరం: ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో రాష్ట్రంలో మూడు లక్షల గృహ ప్రవేశాల్లో భాగంగా కాకినాడ గ్రామీణ నియోజకవర్గంలో 1047 ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని ఎమ్మెల్యే నానాజీ తెలిపారు. కాకినాడ అర్బన్ 42వ డివిజన్ చిన్నమ్మదిబ్బలో సోమవారం ఆయన, ఎమ్మెల్సీ పద్మశ్రీ చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించారు. డా. చప్పిడి వెంకటేశ్వరరావు, శ్రీనివాసబాబా, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నమూనా తాళం ఇస్తున్న ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీ పద్మశ్రీ

ప్రమాణాలు పెంచుదాం

గొల్లప్రోలు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. గొల్లప్రోలులోని విద్యాశాఖ కార్యాలయంలో మండల అకడమిక్ ఫోరం సమావేశం సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఎంఈవో-2 శివప్రసాద్, ఎమ్మార్సీ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు రావాలి..

పెద్దాపురం: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని మరిడమ్మతల్లి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు పాశిల రమణ కోరారు. సోమవారం వర్కర్స్ సమావేశం సంఘ అధ్యక్షుడు ఆదిరెడ్డి వెంకటప్పుడు అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. సత్తిబాబు, శ్రీను, రామారావు, గొల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

స్వామిత్వతో ప్రక్షాళన

కరప: గ్రామకంఠంలో స్థిరాస్తుల వివరాల ప్రక్షాళనకు ప్రభుత్వం స్వామిత్వ గ్రామసభలు నిర్వహిస్తున్నారని ఎంపీడీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. సిరిపురంలో సోమవారం ఆయన డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావుతో కలిసి స్వామిత్వ ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అభ్యంతరాలు స్వీకరిస్తామని వివరించారు.

విధుల్లో చేరారు

గొల్లప్రోలు: నగర పంచాయతీలో ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. కమిషనర్‌గా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఉద్యోగోన్నతిపై వచ్చిన శ్రీనివాసులు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్నారు. ఏఈ అలీషా, టీపీవో నీలిమా దేవి, మేనేజర్ నవీన్‌చంద్ర పాల్గొన్నారు.

సభకు తరలిరండి

పెద్దాపురం: జమ్మూలో డిసెంబరు 26న నిర్వహించనున్న సీపీఐ వందేళ్ల మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నేత తాటిపాక మధు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో జరిగిన ఏఐటీయూసీ సమావేశంలో మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం అంశాలపై ఈ నెల 18న దేశవ్యాప్తంగా ఆందోళనలు చేయాలని పార్టీ పిలుపునిచ్చిందన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానవృద్ధి

పెదపూడి: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పెదపూడి శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించామని అధికారి ఎం.వి.ఎస్.కృష్ణప్రసాద్ తెలిపారు. పుస్తకపఠనంతో విజ్ఞానం పెరుగుతుందని వారికి అవగాహన కల్పించి పోటీలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో 27 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

ఆ నిధులేమవుతున్నాయ్.. అడగండి!

– న్యూస్‌టుడే, పిఠాపురం

పిఠాపురంలో తుపాను, వరదలు వచ్చాయంటే రైతులకు కంటిమీద కునుకు ఉండని పరిస్థితి. ఏలేరు కాలువ గట్లు బలహీనంగా ఉండడంతో గండ్లు పడి వేలాది ఎకరాల పంట పొలాలు ముంపునకు గురై నష్టం వాటిల్లుతోంది. ఇలా ఏటా ఖరీఫ్ సమయంలో పూడ్చిన గండ్లే మళ్లీ కోతకు గురి కావడంతో అన్నదాతల్లో కలవరం నెలకొంటోంది. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని, ఏలేరు ఆయకట్టు ఆధునికీకరణ పనులు చేపట్టి గట్లు బలపరచాలని రైతులు వేడుకుంటున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ దిశగా చొరవచూపడం లేదు. గండ్ల పూడ్చివేతకు ఏటా రూ. కోట్లలో ఖర్చు చేస్తున్నా ఫలితం కనిపించడం లేదు. తాత్కాలికంగా చేపట్టే పనులతో ప్రయోజనం ఉండడం లేదు. గతేడాది వరదలకు 20 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. గత నెలలో వరదలకు 6,009 ఎకరాల్లో నష్టం జరిగింది. హెక్టారుకు రూ.25 వేల చొప్పున పరిహారం ఇవ్వక తప్పడం లేదు. కాలువలు పటిష్ఠం చేస్తే.. ఈ ఖర్చు ఉండదని రైతులు పేర్కొంటున్నారు.

రాపర్తి వద్ద గండి పూడ్చగా వరదకు మళ్లీ దెబ్బతిన్న ప్రాంతం

నియోజకవర్గంలో ఇదీ పరిస్థితి..

పిఠాపురం నియోజకవర్గంలోని 18 వేల ఎకరాల ఆయకట్టు పరిధిలో ఉంది. పిఠాపురం మండలంలోని మంగితుర్తి నుంచి గొల్లప్రోలు మీదుగా కొత్తపల్లి వరకు 50 కిలోమీటర్ల మేర దీని పరిధి ఉంది. 2024 సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో వరదల కారణంగా ఆరు చోట్ల పెద్ద గండ్లు, పది చోట్ల చిన్నపాటి గండ్లు పడ్డాయి. నాడు వాటిని పూడ్చేందుకు రూ.కోటి వరకు విడుదల చేశారు. ఇందులో ముఖ్యంగా రాపర్తి గొర్రికుండి వద్ద పెద్ద గండ్ల పూడ్చివేతకు రూ.30 లక్షలు, పిడింగొయ్యి వద్ద గండ్ల పూడ్చివేతకు రూ.25 లక్షలతో తాత్కాలిక పనులు చేపట్టారు. మరికొన్ని చోట్ల రూ.50 లక్షలతో పనులు చేశారు. అప్పట్లో ఈ గండ్ల పూడ్చివేతపై రైతులు అభ్యంతరాలు తెలిపారు. గుత్తేదారు ఇష్టానుసారం పనులు చేశారు. ఈ నేపథ్యంలో గత నెలలో వరదలకు పిడింగొయ్యి వద్ద రూ.30 లక్షలతో పూర్తి చేసిన గండి, రాపర్తి గొర్రికుండి వద్ద బాగుచేసిన గట్టు మళ్లీ తెగిపోయాయి. దాంతో సమీప ప్రాంతాల్లో పొలాల్లో మళ్లీ నీరుచేరి నష్టం వాటిల్లింది. జలవనరులశాఖ అధికారులు నిధులు వెచ్చించి ఆయా ప్రాంతాల్లో ఇసుక బస్తాలు ఏర్పాటు చేసి, మళ్లీ గండ్లు పూడ్చివేతకు ప్రతిపాదనలు పంపారు.

పిడింగొయ్యి వద్ద గతంలో పూడ్చిన గండి ప్రస్తుత పరిస్థితి

శాశ్వత చర్యలు చేపడతాం

ఏలేరు కాలువ గట్ల పటిష్ఠతకు శాశ్వత చర్యలు చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేశాం. గతేడాది పూడ్చిన గండ్లు కొన్నిచోట్ల దెబ్బతిన్నాయి. మళ్లీ ఇసుక బస్తాలతో సరి చేశాం. ఈ ఏడాది పిడింగొయ్యి ప్రాంతంలోనే ఏడు ప్రాంతాల్లో గండ్లు పడ్డాయి. వాటికి రూ.70 లక్షలు అవసరమని ప్రతిపాదనలు పంపాం. రైతులకు ఇబ్బందులేకుండా కాలువ గట్లు బాగు చేస్తాం. - ప్రసన్న కుమార్, ఏఈ

'వైకాపా హయాంలో ఎస్సీలకు అన్యాయం'

పిఠాపురం: వైకాపా ప్రభుత్వంలో ఎస్సీలకు తీవ్ర అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. సోమవారం పిఠాపురంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన సిద్దాంతపు ప్రదీప్ తన అనుచరులతో వచ్చి వర్మను మర్యాదపూర్వకంగా కలిసి, కేక్ తినిపించారు. తెదేపా పట్టణాధ్యక్షుడు బొజ్జా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభానికి అలంకరణ

సర్పవరం: సర్పవరంలోని పురాతన ఆలయమైన హనుమ, లక్ష్మణ సహిత సీతారామాలయ పరిసరాలు సోమవారం భక్తులతో సందడిగా మారాయి. కాకినాడకు చెందిన వాసవి వెంకటాచారి కన్‌స్ట్రక్షన్స్ అధినేత దేవిశెట్టి శ్రీనివాసరావు, సరోజలక్ష్మి దంపతుల చేతులమీదుగా ఆలయ ధ్వజస్తంభానికి ఇత్తడి కవచం వేయించి ఇచ్చారు. అర్చకులు వెంకటాచార్యులు, రామచార్యులు, రామకృష్ణమాచార్యులు శాంతిహోమం జరిపించారు.

రబీకి ఎరువులు నిల్వపెట్టుకోండి

సామర్లకోట: సాగుదారులకు ఇబ్బందిలేకుండా రబీకి ముందుగానే ఎరువులు నిల్వపెట్టుకోవాలని జేడీఏ విజయ్‌కుమార్ డీలర్లకు సూచించారు. సోమవారం సామర్లకోటలో కాకినాడ డివిజన్ పరిధిలోని సామర్లకోట, పెద్దాపురం, కాకినాడ మండలాల్లో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయ డీలర్ల సమావేశం నిర్వహించారు. డీలర్లు మాట్లాడుతూ ఎఫ్‌పోలేటు మార్కెట్ ద్వారా ఎరువులు ఇవ్వడం లేదన్నారు. ఏడీ మల్లిబాబు, అధికారులు సత్యనారాయణ, సత్యప్రసాద్, మురళి పాల్గొన్నారు.

సాగు ప్రగతికి సీఆర్పీలు పాటుపడాలి

సామర్లకోట: వ్యవసాయ రంగం అభివృద్ధికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది పాటుపడాలని డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు సూచించారు. సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో సీఆర్పీలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఈటీసీ ప్రిన్సిపల్ కేపీ ఫణిపాత్రశర్మ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. పీడీ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తిదారులతో సీఆర్పీలు సమన్వయంతో శిక్షణ ఇవ్వనున్నారన్నారు. డ్వాక్రా సంఘాల్లో బాగున్నవారిని సీఆర్పీలుగా ఎంపిక చేశామన్నారు. అధికారులు వెంకటరావు, రమణ, శ్రీనివాసరావు, శర్మ, బాబూరావు, జగదీశ్వరి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

కార్తికం.. భువి కైలాసం

పిఠాపురంలో జైగణేశ్‌స్వామి

కేశవపురంలో ఊంజల్ సేవ

కరపలో కోటి దీపోత్సవం

చేబ్రోలు శివాలయంలో అన్నం రాశికి పూజలు

సర్పవరం: కాకినాడ గ్రామీణం, అర్బన్ ప్రాంతాల్లో శివాలయాల్లో చివరి కార్తిక సోమవారం పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించారు. ● కరప: కూరాడ, కరపలలో కోటి దీపోత్సవం నిర్వహించారు. ● గొల్లప్రోలు: దుర్గాడ శివాలయంలో రుద్రాభిషేకం, రామలింగేశ్వరస్వామి దర్శనమిచ్చారు. గొల్లప్రోలు, చేబ్రోలు శివాలయాల్లో, తాటిపర్తిలోని అపర్ణాసమేత నాగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తాటిపర్తిలో సహస్ర కుంకుమార్చన జరిగింది. ● కరప: కరప మండలంలోని శివాలయాల్లో పూజలు జరిపారు. ● గొల్లప్రోలు: చేబ్రోలులోని పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో నాగేశ్వరస్వామి, వీరభద్ర దంపతులు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ● పెద్దాపురం: భక్తులతో శివాలయ ప్రాంగణం కిటకిటలాడింది. పిఠాపురం: పిఠాపురం జైగణేష్ ఆలయంలో అభిషేకం నిర్వహించారు. ● తాళ్లరేవు: గొల్లపాలెం, ఉయత్తకుర్రు శివాలయాలకు భక్తులు పోటెత్తారు. గొల్లపాలెంలోని గౌరీశ్వర ఆలయం వద్ద శ్రీలక్ష్మీగణపతి వ్రతక సంఘం సభ్యులు అన్నప్రసాదం అందించారు. ● సర్పవరం: సర్పవరంలోని భావనారాయణస్వామి ఆలయంలో సోమవారం లోకకళ్యాణార్థం సుదర్శన హోమం నిర్వహించారు. ● తాళ్లరేవు: కేశవపురంలో భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ఊంజల్ సేవ చేశారు.

రమణయ్యపేటలో కార్తిక దీపాలు

నడకుదురులో విశేషాలంకరణ

మబ్బులు.. రైతుల్లో గుబులు

సార్వా వరి పంట కోత, నూర్పిడి ప్రారంభం కాగా సోమవారం నుంచి మబ్బులతో కూడిన ముసురు వాతావరణం నెలకొనడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. యంత్రాలతో కోసిన ధాన్యం పచ్చిగా ఉండడంతో రోడ్లపై, కళ్లాల్లో, చెరువులు, గట్లపై ఆరబెట్టారు. ఎడ్లబండ్లపై ధాన్యాన్ని తరలించాల్సిరావడంతో వ్యయప్రయాసలకు గురవుతున్నారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

శిథిలం.. వంతెనంటే భయం

గొల్లప్రోలు మండలం తాటిపర్తి రోడ్డులో వంతెన శిథిలమై ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రక్షణ గోడలు ఛిద్రమై, స్లాబు పెచ్చులూడుతున్నాయి. దీర్ఘకాలంగా కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో వంతెన కూలిపోయేలా ఉంది. మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. చర్యలు చేపడతామని ఏఈ లోవరాజు తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

రహదారి.. సమకూరి..

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని జనసేన నాయకుడు వీరం కటుసత్యనారాయణ అన్నారు. కరపలోని పల్లిపేట శివారు నూక్కెమ్మ పంట కాలువ వరకు అధ్వానంగా ఉన్న పంటచేల దారిని అభివృద్ధి చేయాలని స్థానిక రైతులు ఎమ్మెల్యే నానాజీని కోరారు. ఆయన నరేగా నిధులు రూ.5.50 లక్షలతో పనులు చేయాలని ఆదేశించారు. సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రావెల్ రోడ్డు పనులను సోమవారం పూర్తి చేశారు. – న్యూస్‌టుడే, కరప

కొత్తపల్లి మండలం కతకమమిల్లి పంచాయతీ నిదానదొడ్డి గ్రామానికి వెళ్లే షెల్టర్ రహదారి అధ్వాన్నంగా మారడంతో స్థానికులు ఇబ్బందులు పడేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రహదారి అభివృద్ధికి పనులు ప్రారంభించి కంకర వేసింది. దీనిపై 'ఈనాడు'లో కథనం ప్రచురితం కావడంతో అధికారులు పనులు పూర్తి చేయించారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

అప్రోచ్.. అయ్యేదెలా..?

పెద్దాపురం పట్టణంలోని వత్సలాయపేట వీధి నుంచి పెద్ద మసీదుకు వెళ్లే దారిలో అప్రోచ్ సరిగా లేక ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాజమహేంద్రవరం రహదారికి అనుసంధానం కావడంతో వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. కమిషనర్ శ్రీకాంత్ రెడ్డికి చెప్పగా సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

ట్రాఫిక్.. నిత్య యాతన

పిఠాపురంలోని గుట్టవీధి ప్రాంతం వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. ఇక్కడి నుంచి ఓపక్క కాకినాడ, మరోపక్క సామర్లకోట వెళ్లే మార్గాలు ఉన్నాయి. వాహనాలు ఎదురెదురుగా వస్తున్న క్రమంలో ఇరుకుగా ఉండటంతో నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. సీఐ శ్రీనివాస్‌కు సమస్య చెప్పగా ఇబ్బందులు తొలగిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

అందరి ఆశీస్సులతోనే విజయం: చినరాజప్ప

పెద్దాపురం: పెద్దాపురం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని ఎమ్మెల్యే చినరాజప్ప పేర్కొన్నారు. స్థానిక ముప్పనవారి గాలి బంగ్లాలో సోమవారం శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తిక వనసమారాధన జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించానని, ప్రజలు తనపై పెట్టుకున్న ఆశలు నెరవేర్చుతానన్నారు. నాయకులు రాజాసూరిబాబురాజు, ముప్పన వీర్రాజు, యాళ్ల వీరబాబు, నూనె రామారావు, భద్రరావు, గణేష్, ఈపీ రాజా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చినరాజప్ప

భవనాల క్రమబద్ధీకరణకు గడువు

సామర్లకోట: పట్టణంలో అనుమతులు లేకుండా అనధికారికంగా నిర్మించిన భవనాలు(బీపీఎస్) పథకంలో క్రమబద్ధీకరించుకునేందుకు 2026 మార్చి 13వ తేదీ వరకు ప్రభుత్వం గడువు ఇచ్చిందని పురపాలిక కమిషనర్ శ్రీవిద్య తెలిపారు. యజమానులు నేరుగా లేదా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

వ్యాధి బాధితుల గుర్తింపునకు సర్వే

గొల్లప్రోలు: కుష్ఠు వ్యాధిగ్రస్థులను గుర్తించేందుకు ఇంటింటా సర్వే చేపట్టినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి సుబ్బారావు తెలిపారు. గ్రామాల్లో సర్వే సోమవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. డాక్టర్ సునీతమెర్సి, సిబ్బంది అహ్మద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజున మొక్క నాటుదాం

సామర్లకోట: ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజున మొక్క నాటి సంరక్షించాలని బాలగణితావధాని తోటకూర సాయివంశీ ఆకాంక్షించారు. సోమవారం తన పుట్టినరోజున మొక్క నాటారు.

పల్లె సారథులకు నేడు శిక్షణ

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం శిక్షణ తరగతులు జరుగుతాయని ఎంపీడీవో సలాట్‌రాజు తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం కార్యక్రమాలు చేపట్టేందుకు ఇవి ఉపయోగపడతాయన్నారు.

ఆలయాలను ఆధునికీకరిస్తాం: దాట్ల

తాళ్లరేవు: పుష్కరాల నాటికి ప్రతి దేవాలయాన్ని ఆధునికీకరిస్తామని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. ఉప్పంగలలో పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

తాళ్లరేవు: మురమళ్లలో సోమవారం ఎమ్మెల్యే బుచ్చిబాబు పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను సోమవారం అందజేశారు. తాళ్లరేవు మండలానికి చెందిన తొమ్మిది మందికి రూ.4 లక్షల చెక్కులు పంపిణీ చేశారు.

ప్రజాసమస్యలపై ఉద్యమించాలి

తాళ్లరేవు: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించాలని మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. నీలపల్లి, పి.మల్లవరం, పోలేకుర్రు, జార్జిపేట, కోరింగ గ్రామాల్లో సోమవారం పర్యటించారు.

ఎత్తిపోతల పథకాల అభివృద్ధికి కృషి

పెదపూడి: ఎత్తిపోతల పథకాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తోందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఈఈ పి.దుర్గాగురవయ్య తెలిపారు. సోమవారం పెదపూడి మండలం జి.మామిడాడ శివారు పెదబ్రహ్మదేవం ఎత్తిపోతల పథకం-3 రైతులు ఏర్పాటుచేసిన వన సమారాధనలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 1045 ఎత్తిపోతల పథకాల అభివృద్ధికి ఏపీ నీటి పారుదల అభివృద్ధి సంస్థ రూ.750 కోట్లతో సమగ్ర ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి అందించిందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పథకాల సమాఖ్య అధ్యక్షుడు పుట్టా సోమన్నచౌదరి, స్థానిక పథకం అధ్యక్షుడు మేడపాటి వీర్రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సవరణ ప్రకటన

ది.15-11-2025 న ఈనాడు దినపత్రికలో ప్రచురించిన బహిరంగ వేలం ప్రకటనలో చొల్లంగి గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు చెందిన SL.No.1 నందు పేర్కొనిన - కరప (మం) పెనుగుదురు గ్రామంలో సర్వే నెం. 176/1లో గల యి.1-06 సెంట్లు వ్యవసాయ భూమిలో గల 2025-26 తోలకరి Standing Crop ను ప్రస్తుతం ఉన్న వరి పంటను కోసుకుని పట్టుకు వెళ్ళు హక్కునకు గాను ది.29-11-2025న జరుగునని ప్రకటించడమైనది కాని సదరు పంట కోతకు వచ్చినదని, ది.29-11-2025 వరకు సదరు పంట కోయకుండా ఉంచితే నష్టం వచ్చునని రైతులు, గ్రామస్థులు తెలపడంతో SL.No.1 లో పేర్కొన్న వరి పంటను కోసుకుని పట్టుకుని వెళ్ళే హక్కునకు జరిగే బహిరంగ వేలంపాటను ముందుకు జరిపి ది.21-11-2025న శుక్రవారం ఉదయం 10 గం॥లకు బహిరంగ వేలం పాట జరపబడునని తెలియజేయడమైనది. SL.No.2 లో పేర్కొన్న వివరమునకు యథావిధిగా అనగా ది.29-11-2025న శనివారం ఉదయం 10 గం॥లకు బహిరంగ వేలంపాట జరుగునని తెలియజేయడమైనది.

ది.17-11-2025 సింగిల్ ట్రస్టీ

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, చొల్లంగి

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: ఉప్పాడ అనంతలక్ష్మి కాలనీ వద్ద చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు సిబ్బందిని పంపి చెత్తను తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: కరప మండలం వేళంగి శివారు కొప్పిశెట్టివారిపేటలోని పాఠశాల వద్ద దారి పక్కన చెత్త పేరుకుంది. - సుబ్రహ్మణ్యం

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి వీరభద్రరావుకు చెప్పగా సిబ్బందితో శుభ్రం చేయించారు.

– న్యూస్‌టుడే, కరప

సమస్య: గొల్లప్రోలు ఈబీసీకాలనీ కూడలి వద్ద చెత్త పేరుకుని ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. - స్థానికులు

పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో చెత్తను ఎత్తించారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: స్థానిక వీర్రాజుపేటలో రహదారిపై చెత్తకుప్పలున్నాయి. అధికారులు చర్యలు తీసుకోవాలి.- కిశోర్

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా కార్మికులతో శుభ్రం చేయించారు.

– న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: పిఠాపురంలోని వేణుగోపాలస్వామి వీధికి వెళ్లే మార్గంలో మంచినీటి పైపులైన్ లీకై నీరు వృథాగాపోతోంది. - శర్మ

పరిష్కారం: పర్యవేక్షణాధికారి జనార్దన్‌కు చెప్పగా పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: గంగనాపల్లి గ్రామం ఎస్సీపేటలో మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. - రంగబాబు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు చెప్పగా కార్మికులతో శుభ్రం చేయించారు.

– న్యూస్‌టుడే, సర్పవరం

పిల్లలు.. పోటీల్లో విజేతలు

తాము గీసిన బొమ్మలు చూపుతున్న విద్యార్థులు

పిఠాపురం: స్థానిక శాఖాగ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు జరిగాయి. కాలిగ్రాఫ్ నిపుణుడు బొండా శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. గ్రంథాలయాధికారి వెంకట్ పాల్గొన్నారు. ✦ సామర్లకోట: సామర్లకోట గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బి.రత్నమణి, ఉపాధ్యాయురాలు ఆగ్నేయ తదితరులు పాల్గొన్నారు. ✦ కొత్తపల్లి: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కొత్తపల్లి శాఖాగ్రంథాలయంలో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ శాఖ అధికారి నళినీప్రియ పాల్గొన్నారు. ✦ కరప: గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ వెంకటరంగయ్య సూచించారు. వేళంగిలో గ్రామ యువత, విద్యార్థులతో కలిసి కవి సమ్మేళనాలు, రచయితల సందేశాల కార్యక్రమం నిర్వహించారు. ✦ పెద్దాపురం: స్థానిక శాఖా గ్రంథాలయంలో కవి సమ్మేళనం నిర్వహించారు. రచయిత డాక్టర్ జోశ్యుల కృష్ణబాబు, గాయని నాగమణి, సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షుడు చల్లా విశ్వనాథం, కవి తాడిగడప సుబ్బారావు, గ్రంథాలయాధికారి నాగరాజు పాల్గొన్నారు.

మడ వనాలకు అంకురం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కోరింగ అభయారణ్యం పరిధిలోని చొల్లంగిలోని మడ నర్సరీలో మొక్కల పెంపకానికి చర్యలు చేపడుతున్నారు. దీని కోసం ఇప్పటికే మడ చెట్ల నుంచి రాలిన కాయలను సేకరించారు. వాటిని నాటి వచ్చిన మొక్కలను వివిధ ప్రాంతాల్లో నాటుతారు.

నర్సరీల్లో ప్రత్యేక ఏర్పాట్లు

నీటి సరఫరాకు కాలువల తవ్వకం..

రెండు ఎకరాల విస్తీర్ణంలో 15 మడులు తయారు చేస్తారు. ఒక మడిలో రెండు వేల విత్తుల చొప్పున మట్టి సంచుల్లో నాటుతారు. వారం రోజుల్లో విత్తనాలు మొలకెత్తుతాయి. ఇక్కడ పదివేల మొక్కల పెంపకానికి ఏర్పాట్లు చేశారు. నారు మడులలోనికి నీటి సరఫరాకు కాలువలు తవ్వుతున్నారు. మొక్కల పెంపకానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్.వరప్రసాద్ తెలిపారు.

చొల్లంగిలో మడ నర్సరీలో మట్టి సంచులలో విత్తనాలు వేస్తున్న కూలీలు

(c) eenadu

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ వైఆర్‌కే శ్రీనివాస్

గండేపల్లి న్యూస్‌టుడే: విద్యార్థులు భద్రతతో (సేఫ్ ట్రావెల్ ఆప్షన్) కూడిన ప్రయాణాలకు ప్రాధాన్యమివ్వాలని సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ అన్నారు. మల్లేపల్లి జడ్పీ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. విద్యార్థినులకు ఇబ్బందులు ఎదురైతే శక్తియాప్ వినియోగించుకోవాలన్నారు. క్రికెట్ బెట్టింగుల జోలికి పోవద్దని సూచించారు. ఎస్సై శివనాగబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వయోవృద్ధులను ఆదరించాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి గోపీనాథ్

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: హైకోర్టు న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రత్తిపాడులో సోమవారం అవగాహన సదస్సు జరిగింది. జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గోపీనాథ్ పాల్గొని మాట్లాడుతూ.. వయో వృద్ధులకు ఉన్న హక్కులను వివరించారు. వృద్ధులను వారి పిల్లలు ఆదరించకపోతే కేసు పెట్టే అధికారం ఉందన్నారు. న్యాయవాదులు రాజాల చిట్టిబాబు, అవసరాల దేవి, శివ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946 ఉ॥ 10 - మ॥ 1 ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

పూడికలు తొలగించరూ..!

సమస్య: మండల కేంద్రమైన జగ్గంపేట ఎస్సీకాలనీలో పలు వీధుల్లో పూడికలు పేరుకుపోయాయి. రోజుల తరబడి మురుగు నిలిచి దుర్గంధం వెదజల్లుతుంది.

- నీలపల్లి అప్పారావు, స్థానికుడు

పరిష్కారం: మురుగుకాలువల్లో నీరు పారకపోవడంతో ఇబ్బంది ఏర్పడింది. సిబ్బందిని సమకూర్చి డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగునీటిని తొలగింపు చర్యలు చేపడతాం.

- శివకుమార్, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం

షెడ్డు నిర్మించరూ..!

సమస్య: బెండపూడి సచివాలయం పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ప్రతి వారం జరిగే వారపుసంత నిర్వాహకులకు షెడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని షెడ్డు ఏర్పాటు చేస్తే మేలు జరుగుతుంది.

- రాజు, గ్రామస్థుడు

సమాధానం: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

- రాజబాబు, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, తొండంగి

బస్‌షెల్టరు కావలెను..!

సమస్య: కత్తిపూడిలో శంఖవరం జంక్షన్ వద్ద బస్సు కోసం వేచి ఉండేందుకు బస్‌షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్నాం.

- వీరలక్ష్మి, ప్రయాణికురాలు

సమాధానం: ఆర్టీసీ బస్టాండులు మాత్రమే నిర్మిస్తుంది. షెల్టర్లు ఏర్పాటు చేయదు. గ్రామపంచాయతీ, దాతల సహకారంతో ఏర్పాటుకు కృషి చేస్తాం.

- వెంకటరమణ, డిపోమేనేజర్, తుని

– న్యూస్‌టుడే, శంఖవరం

ఇలా రోడ్లు వేస్తారు.. అలా తవ్వేస్తారు

పరిశీలన

న్యూస్‌టుడే- తుని: పట్టణంలోని అనేక వార్డుల్లో రహదారులకు తూట్లు పడ్డాయి. ఎవరికి వారు ఇష్టారీతిన రూ.లక్షలు వెచ్చించి వేసిన సీసీ రోడ్లను తవ్వేస్తుండడంతో రూ.కోట్లు ప్రజాధనం వృథా అవుతోంది. ప్రస్తుత కౌన్సిల్ గత నాలుగున్నరేళ్లల్లో 30 వార్డుల్లోను 150 వరకూ సీసీ రోడ్లు నిర్మించామని గొప్పలు చెబుతున్నా, కొన్ని ప్రాంతాల్లో అప్పుడే అవి శిథిలావస్థకు చేరడం గమనార్హం.

తుని గవరపేటలో తవ్వేసి ఇలా వదిలేశారు

స్వల్ప వ్యవధిలో ధ్వంసం

దశాబ్దాల పాటు ఉండాల్సిన సీసీ రోడ్లు కొన్నాళ్లకే పాడైపోతుంటే నాణ్యతాలోపం స్పష్టమవుతోంది. సరిగా క్షేత్రస్థాయి ప్రక్రియ చేపట్టకపోవడం, నాసిరకం సామగ్రి వినియోగంతో రోడ్లు ఎక్కువ కాలం ఉండటం లేదని నిపుణులు చెబుతున్నారు. కొన్నిచోట్ల వివిధ అవసరాల కోసం ప్రజలు, పురపాలక సిబ్బంది రహదార్లకు తూట్లు పొడుస్తున్నారు. ఏదైనా అవసరం కోసం ప్రజలు రోడ్డును కొంతమేర తవ్వాల్సి వస్తే పురపాలక అధికారులకు తెలియజేశాక పనులు చేపట్టాలి. పురపాలక ఇంజినీరింగ్ సిబ్బందే పైప్‌లైన్ల కోసం తవ్వేసి నిర్లక్ష్యంగా వదిలేస్తుండటంతో గుంతలు తయారవుతున్నాయి. ఆయా వీధుల్లో గుంతలు పూడ్చడానికని నాలుగున్నరేళ్లలో దఫదఫాలుగా సుమారు రూ.20 లక్షలకు పైబడి పురపాలక ఖజానా నుంచి ఖర్చుచేశారు. అయినా క్షేత్రస్థాయిలో ఫలితం కనిపించదు. ఇటీవల ఎస్‌ఏ రోడ్డులో గోతులకు సీసీ ప్యాచ్ వర్క్ పేరిట సుమారు రూ.లక్ష ఖర్చు చేసినా, పూర్తిగా పనులు చేయలేదు.

చర్యలు తీసుకుంటాం..

వీధుల్లో రోడ్లు ఎవరుపడితే వారు తవ్వకుండా చర్యలు తీసుకుంటాం. ఆయా ప్రాంతాల్లోని రహదారులు మరమ్మతులు చేయించడంతోపాటు, ఎస్‌ఏరోడ్డులో పూర్తిగా పనులు జరిగేలా అధికారులను ఆదేశిస్తాం. - ఎ.వెంకట్రావు, పురపాలక కమిషనర్, తుని

కలగానే రైతు బజార్..!

న్యూస్‌టుడే – తుని

తుని పట్టణవాసులు ఎస్‌ఏరోడ్డులో ఉన్న మార్కెట్‌యార్డు ప్రాంగణంలో నిర్వహిస్తున్న రైతు మార్కెట్‌కు వచ్చి తాజా కూరగాయలు కొంటుంటారు. దీంతో రైతులు, కొనుగోలుదార్లకు మేలు జరిగేలా రైతుబజార్‌ను అభివృద్ధి చేస్తామని గత వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి దాడిశెట్టి రాజా హామీ ఇచ్చారు. దీనికోసం రూ.1.05 కోట్లతో 2 జనవరి 2023న శంకుస్థాపన చేశారు. గుత్తేదారు పనులు ప్రారంభించినా, ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో అసంపూర్తిగా వదిలేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కొత్తపాలకవర్గం మళ్లీ రైతు బజార్‌కు పలు ప్రతిపాదనలు చేసి పంపింది.

తుని మార్కెట్ యార్డులో రైతు బజార్ షెడ్లు మధ్యలోనే నిలిపివేసిన దృశ్యం (అంతర చిత్రం) 2023లో శిలాఫలకమిది..

రాచపల్లి అరుణాచలేశ్వరునికి పుష్పాలతో అలంకరణ

ఇర్రిపాకలో ద్వాదశజ్యోతిర్లింగాలకు అభిషేకాలు చేస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

లంపకలోవలో అయ్యప్పల సందడి

శివకేశవుల క్షేత్రంలో పంచామృతాభిషేకం

జగ్గంపేట గ్రామీణం, కిర్లంపూడి, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, తుని పట్టణం, రౌతులపూడి, శంఖవరం, తొండంగి: ఏలేరు నదీతీరాన వెంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబిక సమేత మల్లిఖార్జునస్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రతిష్ఠించిన శివకేశవుల దేవస్థానంలో మహాపంచామృత అభిషేకం నిర్వహించారు. కార్తికమాసం ఆఖరి సోమవారం తితిదే పాలకవర్గ సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు శివకేశవులు ఇరువురికి ఏకకాలంలో అభిషేకాలు నిర్వహించారు. భక్తులు 1108 బిందెలతో ఏలేరు జలాలను తెచ్చి స్వామికి జలాభిషేకం నిర్వహించారు.

వైభవంగా నందీశ్వరుని కల్యాణం

కిర్లంపూడి ఉమావైద్యనాథేశ్వరస్వామివారి ఆలయంలో నందీశ్వరుని కల్యాణం వైభవంగా నిర్వహించారు. నందీశ్వరునికి నవరసాలతో అభిషేకం, విభూది, గంధం, సింధూరాలతో అర్చన నిర్వహించారు. ఏలేశ్వరం, లింగంపర్తి, సిరిపురం శివాలయాలు భక్తులతో సందడిగా కనిపించాయి.

కిర్లంపూడి: నందీశ్వరునికి విభూదార్చన

రాచపల్లిలో లక్ష పుష్పాలతో అలంకరణ

రాచపల్లిలో శ్రీ అపీతకుచాంబా సమేత అరుణాచలేశ్వరస్వామిని లక్ష పుష్పాలతో అలంకరించారు. చింతలూరులో చింతాలమ్మ జాతర వైభవంగా నిర్వహిస్తున్నారు. లంపకలోవ అయ్యప్ప స్వాముల శరణుఘోషతో మార్మోగింది. గురుస్వామి గొల్లు గంగాధర్ గ్రామానికి చెందిన మాలధారులకు ఇరుముడి కట్టారు. స్వాములు శబరిమలై తరలివెళ్లారు. కత్తిపూడి శివాలయం వద్ద జరిగిన దీపోత్సవంలో గ్రామస్థులు పాల్గొన్నారు. శంఖవరంలోని శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో 11వ సప్తాహమహోత్సవం ప్రారంభమైంది. భజన బృందాలు పాల్గొన్నాయి. తొండంగి, శృంగవృక్షం, ఎ.కొత్తపల్లి, ఒంటిమామిడి, పీఈచిన్నాయిపాలెం గ్రామాల్లో పూజలు జరిగాయి. ● రౌతులపూడి శ్రీఉమారామలింగేశ్వరస్వామి ఆలయం, నందనవనంలో శ్రీఉమావర్ధిని నాగలింగేశ్వరస్వామి ఆలయాల్లో అభిషేకాల్లో భక్తులు పాల్గొన్నారు. తాండవ నదిలో, గంగవరం, ఎన్.ఎన్.పట్నం గ్రామాల్లో జలధారల్లో భక్తులు పవిత్ర స్నానాలాచరించారు. అనంతరం శివాలయాల్లో భక్తులు బారులుతీరి పూజలు, అభిషేకాలు చేశారు.

ఎస్‌హెచ్‌వో విధులు

తన విధులను చదువుతున్న ఎస్సై శివనాగబాబు

మీకు ? తెలుసా

గండేపల్లి, న్యూస్‌టుడే: ప్రతి పోలీస్‌స్టేషన్ (పీఎస్)లో ఎస్‌హెచ్‌వో రోజు నావిధి అనే విషయాలను అనుసరించాలి. స్టేషన్‌కు రాగానే లాకప్ గదులు, స్టేషన్ పరిసరాలను పరిశీలించాలి. రాత్రి బీట్ విషయాలు తెలుసుకోవాలి. ఈ రోజు చేయాల్సిన పనుల ప్రణాళిక వేసుకోవాలి. ఉదయాన్నే రోల్ కాల్ తీసుకోవాలి. ఉన్నతాధికారులు టెలికాన్ఫరెన్స్‌లో సూచించిన విషయాలు అమలుపరచాలి. ధర్నాలు, జాతర, వీఐపీల కదలికలు తెలుసుకోవాలి. పీటీ కేసుల్లో పురోగతిపై ప్రణాళిక వేసుకోవాలి. పెండింగ్ కేసుల రిపోర్టులపై ఆరా తీయాలి. రికార్డుల గురించి రైటర్‌తో చర్చించాలి. అవగాహన కార్యక్రమాలు, సిబ్బంది క్షేమం కోసం అవగాహన కలిగి ఉండాలి. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలగుతూ, రిపోర్టులు, పిటిషన్లపై సకాలంలో స్పందించాలి.

గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు

ఏలేశ్వరం గ్రంథాలయంలో బొమ్మలు వేస్తున్న విద్యార్థులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఏలేశ్వరం గ్రంథాలయంలో వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నాలుగో రోజు సోమవారం చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహించామని గ్రంథాలయాధికారి కవికొండల సత్యనారాయణ చెప్పారు. పోటీలకు గురుకులం, అగ్జిలియం పాఠశాల, ఏలేశ్వరం సత్యనారాయణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు హాజరయ్యారు. ఉపాధ్యాయుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమల అర్చకునికి కూర్మాసనం బహూకరణ

దేవస్థానం బోర్డు ఛైర్మన్ సమక్షంలో అందిస్తున్న కూర్మాసనం

జగ్గంపేట గ్రామీణం– న్యూస్‌టుడే: కాట్రావులపల్లికి చెందిన హస్తకళాకారుడు యడ్లపల్లి రమేష్ స్వహస్తాలతో తయారు చేసిన కూర్మాసనాన్ని శబరిమల ప్రధాన మేల్‌శాంతి ప్రసాద్ నంబూద్రికి అందజేశారు. అయ్యప్పదీక్ష చేపట్టి శబరిమలకు వెళ్లిన రమేష్ ఆలయకమిటీ ఛైర్మన్ శ్రీబిజు, ఎండోమెంట్ మేనేజర్ శ్రీనివాస్‌కు బహుకరించారు. శబరిమలలో 18 మెట్లకు పూజ చేసే ఆలయ ప్రధాన మేల్‌శాంతి కూర్చునే కూర్మాసనాన్ని సుందరంగా చెక్కి రంగులద్దారు. మేలిమిజాతి(పనసకర్ర) 30అంగుళాల ఏకచెక్కతో మూడురోజులపాటు పాటు ఈ ఆసనాన్ని తయారు చేశారు. అయ్యప్ప స్వామిపై ఉన్న భక్తి, నమ్మకంతో ఇప్పటి వరకు 9దీక్ష చేపట్టగా సుమారు 120 సార్లు శబరిమల అయ్యప్ప దర్శనానికి వెళ్లినట్లు తెలిపారు. గతంలో శృంగేరిమఠం జగద్గురువులు ఆదిశంకరాచర్య మహాస్వామి, శ్రీభారతీ తీర్థ మహాస్వామి, విధుశేఖర మహాస్వామి, అహోబిలం చినజీయర్‌స్వామి వారికి ఆసనం తయారు చేసి బహుకరించినట్లు తెలిపారు. ఈయన వెంట సముద్రా గణేష్, అయ్యప్పస్వామి భక్తులు ఉన్నారు.

ఒరిగింది.. పడితే ప్రమాదమే..!

జగ్గంపేట గ్రామీణ మండలం రామవరంలో హైవేను ఆనుకుని ఉన్న విద్యుత్తు స్తంభం ప్రమాదాన్ని తలపిస్తుంది. మర్రిపాక వైపు వెళ్లే మార్గంలో యాదవుల కాలనీలో ఇనుప స్తంభం సగం మేర వంగి పోయి రోడ్డువైపునకు వాలింది. ప్రమాదకరంగా ఉన్న స్తంభానికి దన్నుగా గతంలో సిమెంటు స్తంభాన్ని ఏర్పాటు చేశారు. అధికంగా విద్యుత్తువైర్లు అమర్చిన స్తంభం కూలకముందే అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాల్సివున్నా ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదు. ఉన్నతాధికారులు కొత్త స్తంభం ఏర్పాటుకు ఆదేశించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

కల్లంగా మారిన పుష్కర గట్టు

జాతీయ రహదారి పక్కనే ఉన్న పుష్కర కాలువ గట్టు కల్లంగా మారింది. తొండంగి మండలంలోని బెండపూడిలో ముందుగా వరికోతలు ప్రారంభమయ్యాయి. రబీ పంట వేసేందుకు రైతులు వరి పంటను యంత్రాలతో కోయిస్తున్నారు. దీంతో ధాన్యంలో తేమ శాతాన్ని తగ్గించేందుకు రైతులు కాలువగట్టుపై ఇలా ధాన్యాన్ని బరకాలు వేసి ఆరబెడుతున్నారు. – న్యూస్‌టుడే, తొండంగి

నిరుపయోగంగా నీటి ప్లాంట్

పాఠశాలలకు రక్షిత నీటిని అందించేందుకు ప్రభుత్వాలు రూ.లక్షలు వెచ్చించి ఆర్వో ప్లాంట్‌లను అందిస్తే ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వలన మూలకు చేరి నిరుపయోగంగా మారాయి. గండేపల్లి మండలం తాళ్లూరు జడ్పీ పాఠశాలలో సుమారు 300కుపైగా విద్యార్థులు ఉన్నారు. గత ప్రభుత్వంలో నాడునేడులో పాఠశాలకు ఆర్వోప్లాంట్‌ను అందజేసింది. అయితే ప్రస్తుతం ప్లాంట్ మరమ్మతులకు గురవ్వడంతో ఉపాధ్యాయులు పట్టనట్లు వదిలేశారు. – న్యూస్‌టుడే, గండేపల్లి

కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పదవికి రాజీనామా

ప్రత్తిపాడులో మాట్లాడుతున్న నీరుకొండ సత్యనారాయణ

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పదవికి నీరుకొండ సత్యనారాయణ రాజీనామా చేశారు. ప్రత్తిపాడులో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ మేరకు ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతో కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి సైతం రాజీనామా చేస్తూ పీసీసీ అధ్యక్షురాలికి పత్రాన్ని పంపుతున్నానన్నారు. ఏలేశ్వరం మండలం యర్రవరానికి చెందిన నీరుకొండ గ్రామ సర్పంచిగా పనిచేశారు. ఆయన భార్య రామకుమారి ప్రస్తుతం ఏలేశ్వరం జడ్పీటీసీగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా గతంలో ఆయన పలు పదవులు నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా సత్యనారాయణ పోటీ చేసి ఓటమి చెందారు. త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కన్నబాబు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు మండలంలోని టి.రాయవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర ఖాదీ బోర్డు వైస్ ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు ప్రారంభించారు. రైతుల నుంచి ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం సేకరిస్తామని వ్యవసాయ శాఖాధికారిణి జోకా అమృత తెలిపారు. సర్పంచులు తటవర్తి సుబ్బారావు, ఆర్.సత్యనారాయణ, అమరాది వెంకట్రావు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిగ్రస్థులను గుర్తించేందుకు సర్వే

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధిని రూపుమాపేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని ఎన్.సూరవరం ఎంపీహెచ్‌ఎస్ మురళి సూచించారు. సోమవారం మండలంలోని కుమ్మరిలోవ గ్రామంలో వ్యాధి గ్రస్థులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ నెల 17 నుంచి 30 వరకు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహించి అనుమానితుల వద్ద నుంచి నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఏ బాబా, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

'దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలి'

తుని, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు పనులతో ఇళ్లు దెబ్బతింటున్నాయని ఒకటో వార్డు ప్రాంతవాసులు సోమవారం నిరసన తెలిపారు. కత్రాళ్లకొండ సమీపంలో కొండను తవ్వి మట్టి తరలిస్తున్న వాహనాలను కొద్దిసేపు అడ్డుకున్నారు. స్థానికులు పమ్మి లక్ష్మణాచార్యులు, ఉదయభాస్కర్ తదితరులు మాట్లాడుతూ.. బాంబులతో కొండ పేల్చుతుండటంతో దగ్గరలోనే ఉన్న ఇళ్లకు బీటలు వచ్చాయన్నారు. దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వాలని, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

రైల్వేస్టేషన్‌లో వృద్ధుడి మృతదేహం

తుని, న్యూస్‌టుడే: తుని రైల్వే స్టేషన్‌లోని రెండో నంబరు ప్లాట్‌పాంపై గుర్తుతెలియని వ్యక్తి (60) అనుమానాస్పద స్థితిలో మృతిచెందారని జీఆర్పీ ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. మృతుడు ఎవరనేది తెలియరాలేదని, మృతదేహాన్ని తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచామన్నారు. మరిన్ని వివరాలకు జీఆర్పీ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

మల్లేపల్లి సర్పంచి మృతి

గండేపల్లి: మల్లేపల్లి పంచాయతీ సర్పంచి **బలిరెడ్డి వరలక్ష్మి** (62) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆమెను రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక నాయకులు ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వాహనం చోరీ

తుని పట్టణం: పట్టణంలోని కొత్తపేటలో ఉన్న సాయిప్రియ సూపర్ మార్కెట్ సమీపంలో పార్కింగ్ చేసి ఉంచిన వాహనం చోరీకి గురైందని ఎస్సై జె.విజయబాబు తెలిపారు. ఈనెల 14న రాత్రి వాహనదారుడు నానాజీ పార్కింగ్ చేసి ఇంటికి వెళ్లి, మరుసటి రోజు ఉదయం వచ్చి చూడగా వాహనం కనిపించలేదన్నారు. దీంతో అన్నిచోట్లా వెతికి సోమవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. బొలేరో వాహనం విలువ సుమారు రూ.3.25 లక్షలు ఉంటుందన్నారు.

అవీ ఇవీ అన్నీ

నేడు కాకినాడలో జూడో ఎంపికలు

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం: జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో 18న కాకినాడలో సీనియర్స్ విభాగంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి టీవీవీ రమణ తెలిపారు. కాకినాడ డీఎస్పీ గ్రౌండ్‌లో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి ఈ పోటీలు జరగనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఆధార్, పదో తరగతి, జనన ధ్రువపత్రాలతో రావాలని సూచించారు.

సొంతింటి కల సాకారానికి చర్యలు: ఎంపీపీ

తుని గ్రామీణం: గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు తమ సొంత ఇంటి కల సాకారానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఈ మేరకు లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామాల్లో సర్వే నిర్వహించాలని ఎంపీపీ రాము సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం గృహనిర్మాణశాఖ, ఇంజినీరింగ్, ప్రజాప్రతినిధులతో సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసినప్పటికి ఆ ప్రాంతాలు నివాసయోగ్యం కాకపోవడంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టని వారి జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ నెల చివరినాటికి లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసి నివేదికను ఎమ్మెల్యే, ఉన్నతాధికారులకు అందించాలని తెలిపారు. ఎంపీడీవో సాయినవీన్, గృహనిర్మాణశాఖ డీఈ శ్రీనివాసరావు, తెదేపా నాయకులు చింతనీడి అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

జనసేన సేవాదళ్ ఔదార్యం

ఏలేశ్వరం: రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచాన పడిన ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామస్థుడు వజ్రంగి సింగరాజును జనసేన సేవాదళ్ ఆదుకుంది. ప్రత్తిపాడు మండల జనసేన సేవాదళ్ నాయకుడు శీరం శ్రీను తదితరులు సోమవారం సిరిపురం వచ్చి సింగరాజు కుటుంబానికి బియ్యం, కూరగాయలు, విలువైన నిత్యావసరాలు అందించారు. సేవాదళ్ పేరుతో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని శీరం శ్రీను తెలిపారు. కార్యక్రమంలో వజ్రంగి శ్రీనుబాబు, సింగులూరి నానిబాబు తదితర జనసేన నాయకులు, ఉత్తరకంచి గ్రామ సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం: పేదలు, బాటసారుల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఉపయోగపడుతుందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఎస్వీయస్ అప్పలరాజు అన్నారు. ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద సమ్మిట వీరబాబు ఆర్థిక సహకారంతో భోజనాలు ఏర్పాటుచేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, నాయకులు మంచికంటి శ్రీను, దొరబాబు, దాపర్తి సీతారామయ్య, సుంకవిల్లి సత్యనారాయణ, దేగల సత్తిబాబు, నండ్ల చిరంజీవి, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్‌ఎస్‌కు అధికారుల హాజరు నామమాత్రం

గండేపల్లి: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి సోమవారం ప్రజా పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్)ను నిర్వహిస్తోంది. ఆచరణలో అధికారులు పూర్తిస్థాయిలో హాజరుకాకపోవడంతో ఫిర్యాదుదారులు నిరాశతో వెనుదిరగాల్సి వస్తోంది. సోమవారం తహసీల్దారు కార్యాలయంలో జరిగిన పరిష్కార వేదికకు మధ్యాహ్నం 12 గంటల వరకు కేవలం ఆరుగురు అధికారులే హాజరయ్యారు. కీలకమైన అధికారులు రాకపోవడం గమనార్హం.

ఉత్సాహంగా ఖోఖో పోటీలు

ఖోఖో ఆడుతున్న క్రీడాకారిణులు

తుని పట్టణం: రోటరీ యువజనోత్సవాల్లో భాగంగా బాలికలకు ప్రత్యేకంగా ఖోఖో పోటీలు సోమవారం నిర్వహించారు. పట్టణంలోని లయోలా స్కూలు ఆవరణలో జరిగిన పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి అనేక మంది క్రీడాకారిణులు హాజరై మంచి ఆటతీరు ప్రదర్శించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పి.నాగిరెడ్డి, ప్రసన్నకుమార్, దండెం మధుసూదన్, రామచంద్రరావు, వీర్రాజు పాల్గొన్నారు.

సచివాలయ భవనాలు పూర్తయ్యేనా..!

రౌతులపూడి, తొండంగి, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో పాలన, సేవలకు కేంద్రబిందువులైన ప్రభుత్వ భవనాలు పూర్తికాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లదీ ఇదే తీరు. రౌతులపూడి మండలంలో 26 పంచాయతీలను 17 సచివాలయాలుగా ఏర్పాటుచేశారు.

నిలిచిన పనులు

మండలంలోని 17 సచివాలయాలకు 11 చోట్ల పనులు పూర్తయ్యి అందుబాటులోకి రాగా గంగవరం, గిడజాం, గుమ్మరేగుల, లచ్చిరెడ్డిపాలెం, ఎన్.ఎన్.పట్నం, రాజవరం గ్రామాల్లో పనులు నిర్మాణ దశలో ఉన్నాయి. ఎ.మల్లవరం, గుమ్మరేగుల, లచ్చిరెడ్డిపాలెం, ఎన్.ఎన్.పట్నం, రౌతులపూడి-1, రాజవరం, ఎస్.అగ్రహారం, శృంగవరం గ్రామాల్లో వివిధ దశల్లో రైతు సేవా కేంద్ర భవన నిర్మాణ పనులు నిలిచాయి. గంగవరం గ్రామంలో స్థల సమస్యతో పనులు మొదలుకాలేదు. 14 చోట్ల హెల్త్, వెల్‌నెస్ సెంటర్లు మంజూరు కాగా మూడు చోట్ల మాత్రమే వినియోగంలోకి వచ్చాయి. వీటి నిర్మాణాలకు గతంలో రూ.20.8 లక్షలు చొప్పున కేటాయించారు. నిలిచిన, ప్రారంభం కాని పనులను పూర్తిచేసేందుకు రూ.36 లక్షల చొప్పున నిధులు అవసరమని ఉన్నతాధికారులను కోరినట్లు స్థానిక మండల అధికారులు తెలిపారు.

గిడజాంలో భవనం ఇలా...

తొండంగి మండలంలోనూ ఇదే తీరు..

తొండంగిలో సచివాలయ భవనం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. భవనం లేక గ్రామ శివారున ఓ అద్దెభవనంలో చాలీచాలని వసతుల మధ్య అధికారులు విధులు కొనసాగిస్తున్నారు. 2022 లో ప్రారంభించిన ఈ భవనం ఇప్పటికీ పూర్తి కాలేదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ

సంక్షిప్త టెండర్ నోటీసు నం: 07/2025, తేది: 17-11-2025

ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ (MGNREGS) కార్యక్రమంలో భాగంగా కోటనందూరు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో చేపట్టవలసిన పనుల కొరకు పదార్థాలు/ నైపుణ్యం కలిగిన మరియు అర్ధనైపుణ్యం కలిగిన కార్మికులు/యంత్రాలు సరఫరా చేయుటకు మూసివేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి.

టెండర్ షెడ్యూల్స్ జారీ తేదీలు:17-11-2025 నుండి 29-11-2025 వరకు సాయంత్రం 5.00 గంటల వరకు ఎం.పి.డి.ఓ. కార్యాలయం, కోటనందూరు మండలంలో.

టెండర్ షెడ్యూల్స్ స్వీకరణకు చివరి తేదీ: 29-11-2025 మధ్యాహ్నం 2.00 గంటల వరకు

బిడ్ సమర్పణకు చివరి తేదీ: 29-11-2025 మధ్యాహ్నం 3.00 గంటలకు

టెండర్లు తెరవడం: ది.29-11-2025 సాయంత్రం 4.00 గంటలకు

టెండర్ షెడ్యూలు ధర: రూ.2,000/-

టెండర్ ఆమోదించే అధికారి ఏదైనా టెండర్ లేదా అన్ని టెండర్లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కును కలిగి ఉంటారు. అలాగే కాంట్రాక్ట్ ఇవ్వకముందే ఎప్పుడైనా టెండర్ ప్రక్రియను రద్దుచేసే అధికారం ఆయనకు ఉంది. ఈ చర్య వల్ల ప్రభావిత బిడ్డర్ లేదా బిడ్డర్లపై ఎటువంటి బాధ్యత లేదా వారికి ఆ నిర్ణయానికి గల కారణాలు తెలియజేయాల్సిన బాధ్యత టెండర్ ఆమోదించే అధికారికి ఉండదు.

సం/- మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, కోటనందూరు (మం)

(c) eenadu

ఈనాడు కర్నూలు

మంగళవారం నవంబరు 18, 2025

కాళ్లు కదలవు కన్నీళ్లు ఆగవు

కాళ్లు చచ్చుబడి నడవలేకపోతున్నా. సదరం శిబిరంలో చూపగా 80 శాతం వైకల్యం ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. రూ. 6 వేల పింఛను వస్తోంది. నాకు చదువంటే ఎంతో ఇష్టం. పత్తికొండ నుంచి తుగ్గలిలో ఓ ప్రైవేటు కళాశాలకు వెళ్లి డిగ్రీ చదువుకుంటున్నా. కళాశాలకు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉంది. మూడు చక్రాల వాహనం మంజూరు చేయాలని పలుమార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోయింది. మోటార్ బైక్ ఇవ్వాలని కోరుతూ ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకున్నా. నా స్నేహితుడు సురేశ్ సహకారంతో కలెక్టరేట్‌కు వచ్చా. ఇకనైనా అధికారులు స్పందించాలి.

- మహేంద్ర, చిన్నహుల్తి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు బాధితులు మండల స్థాయిలో అధికారులకు విన్నవిస్తున్నారు. నిత్యం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ప్రయోజనం లేకపోతోంది. చివరికి జిల్లా కేంద్రానికి తరలివస్తున్నారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు పెద్దఎత్తున వచ్చారు. తమ సమస్యలను జిల్లా అధికారులకు విన్నవించి పరిష్కరించాలని కోరారు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న సమయంలో మూడేళ్ల కిందట అనారోగ్యానికి గురయ్యా. నరాల బలహీనతతో రెండు కాళ్లు చచ్చుబడ్డాయి. దీనికి తోడు మూత్రపిండాల సమస్య వేధిస్తోంది. వైకల్య ధ్రువీకరణ పత్రం కోసం కర్నూలు, డోన్, నంద్యాల ఆస్పత్రుల్లో నిర్వహించిన సదరం క్యాంపులకు వెళ్లా. అయినప్పటికీ సదరం వైకల్య ధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదు. వైద్యానికి ప్రతి నెలా రూ.20 వేల వరకు ఖర్చవుతుంది. ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. ఇకనైనా వైకల్య ధ్రువపత్రం అందించి ఆదుకోవాలి.

- ఆనంద్ రాజు, కర్నూలు

విజయ దుర్గ

ఆదోని పట్టణం విజయనగర్ కాలనీకి చెందిన బి.దుర్గ హ్యాండ్‌బాల్‌లో రాణిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువున్న ఈ బాలిక పట్టుదలను పీఈటీ కృష్ణ గుర్తించారు. ఉదయం, సాయంత్రం గంట పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. బరిలో దిగితే.. మెరుపులాంటి వ్యూహాలతో ప్రత్యర్థులను అయోమయానికి గురి చేసి తన జట్టు విజయానికి కృషి చేస్తోంది. కర్నూలు నగరంలో గత నెలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరచి జిల్లా జట్టులో స్థానం సంపాదించింది. గత వారం విజయవాడలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో అండర్-17 జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటింది.

– న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

నకిలీ నర్సులొస్తున్నారు

■ అటెండెన్స్, క్లినికల్స్ లేకుండానే పరీక్షలకు హాజరు

■ ప్రైవేటు నర్సింగ్ కళాశాలల అక్రమాలు

వివిధ నర్సింగ్ కళాశాలల నుంచి సర్వజన వైద్యశాలలో క్లినికల్స్‌కు హాజరవుతున్న విద్యార్థులు

ఆసుపత్రిలో చేరిన రోగులను కంటికి రెప్పలా చూసుకుంటూ.. కన్నవారిని మరిపించేలా సేవలు అందిస్తూ.. వారిలో ధైర్యాన్ని నింపి.. త్వరగా స్వస్థత పొందేలా చూసే పవిత్రమైన నర్సింగ్ వృత్తికి కొందరు కళంకం తెస్తున్నారు. అక్రమార్జన కోసం కొన్ని ప్రైవేటు నర్సింగ్ కళాశాలల యాజమాన్యాలు అడ్డదారులు తొక్కుతున్నాయి. ఎడాపెడా విద్యార్థులను చేర్చుకుని.. వారు కళాశాలకు హాజరు కాకున్నా.. వృత్తి నైపుణ్యాలు పెంచే క్లినికల్ ప్రాక్టికల్స్‌కు వెళ్లకున్నా సరే డబ్బు తీసుకుని పరీక్షలు రాయించి.. ధ్రువపత్రాలు ఇస్తున్నారు. వాటి ఆధారంగా వారు పైరవీలు చేసుకుని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నర్సులుగా చేరిపోతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

25 శాతం మంది గైర్హాజరు

» శాంతిరాం, విశ్వభారతి వైద్య కళాశాలతో పాటు నగరంలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న నర్సింగ్ కళాశాలల విద్యార్థులు ప్రాక్టికల్స్ అక్కడే హాజరవుతారు.

» పది ప్రైవేటు, ఓ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న 2006 మంది మాత్రం మూడు షిఫ్టుల్లో కర్నూలు సర్వజన వైద్యశాలకు క్లినికల్ ప్రాక్టికల్స్‌కు హాజరవ్వాల్సి ఉంది. వీరితో పాటు 7 ప్రైవేటు, ఒక ప్రభుత్వ జీఎన్ఎం నర్సింగ్ కళాశాల నుంచి 1044 మంది జీఎన్‌ఎం ప్రాక్టికల్స్‌కు హాజరుకావాలి.

» ప్రైవేటు కళాశాలల విద్యార్థులు 20- 25 శాతం మంది గైర్హాజరవుతున్నారు. వీరంతా అటు కళాశాలలకు కూడా వెళ్లడం లేదు. వీరి నుంచి కళాశాలల యాజమాన్యం భారీగా డబ్బు తీసుకుని బోగస్ హాజరుతో పరీక్షలు రాయించి సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.



వారు ఎక్కడున్నట్లు

» నగరంలోని ఓ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో నాలుగు సంవత్సరాలకు కలిపి 172 మంది విద్యార్థులు సర్వజన వైద్యశాలకు క్లినికల్ ప్రాక్టికల్స్‌కు హాజరుకావాలి. కానీ 128 మంది మాత్రమే వస్తున్నారు. ఇదే కళాశాల నుంచి జీఎన్ఎం నర్సింగ్ కోర్సుకు సంబంధించి మరో 73 మంది హాజరవ్వాల్సి ఉండగా.. 20 మంది గైర్హాజరవుతున్నారు.

» మరో ప్రైవేటు కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదువుతున్న 192 మంది సర్వజన వైద్యశాలలో ప్రాక్టికల్స్‌కు రావాల్సి ఉంది. 154 మంది మాత్రమే వస్తున్నారు. వీరితో పాటు మూడేళ్ల జీఎన్ఎం నర్సింగ్ కోర్సుకు సంబంధించిన సుమారు 149 మంది హాజరవ్వాల్సి ఉండగా 58 మంది డుమ్మా కొడుతున్నారు.

నిబంధనల ఉల్లంఘన

» బీఎస్సీ, జీఎన్ఎం నర్సింగ్ కోర్సుల్లో ప్రతి పది మంది విద్యార్థులకు ఒకరు చొప్పున బోధనా సిబ్బంది ఉండాలి. విద్యార్థులు చదువుతున్న కోర్సు సంవత్సరాన్ని బట్టి క్లినికల్ ప్రాక్టికల్స్ 3, 4, 6, 9 నెలలు ఉంటాయి. ఒకపూట ప్రాక్టికల్స్‌కు హాజరైతే మరోపూట కళాశాలలో పాఠాలు వినాల్సి ఉంటుంది.

» ప్రైవేటు కళాశాలల్లో బీఎస్సీ, జీఎన్ఎం కోర్సుల్లో చేరిన వారిలో చాలామంది కళాశాలలకు వెళ్లడం లేదు. వారు ప్రాక్టికల్స్‌కు కూడా రాకుండా నేరుగా పరీక్షలకు హాజరవుతున్నారు. వీరి నుంచి కళాశాలల నిర్వాహకులు రూ.వేలల్లో డబ్బు తీసుకుని పరీక్షలు రాయిస్తున్నారు. వీటిని పర్యవేక్షించేందుకు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నుంచి వచ్చే అధికారులు కూడా పైరవీల కారణంగా మొక్కుబడి తనిఖీలతో సరిపెడుతున్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

బేల్దారు దొరపల్లె జోర్దార్

భవన నిర్మాణ పనుల్లో కార్మికులు

డోన్, న్యూస్‌టుడే: కష్టాన్ని ఆయుధంగా చేసుకుని.. నరాల బిగువును శక్తిగా మలిచి ఒక్కో ఇటుక పేర్చుతూ ఉపాధి పొందుతున్నారు. సూర్యుడు ఉదయించక ముందే సద్ది మూటలతో బయలుదేరుతారు. డోన్ మండలం దొరపల్లెకి చెందిన భవన నిర్మాణ కార్మికులు శ్రమకు కష్టం బాసటలుగా పేరొందారు. డోన్, కర్నూలు, అనంతపురం, గుత్తి తదితర ప్రాంతాలకు నిత్యం ఉదయమే రైలు, ఆటోల్లో వెళ్తుంటారు. ఇక్కడి యువకులు చాలా మంది న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ కేంద్రం)లో శిక్షణ పొందారు. నిర్మాణానికి సంబంధించిన పలు అంశాల్లో నైపుణ్యం సంపాదించారు. 'పని'వంతులు కావడంతో నిర్మాణదారులు వీరికే ప్రాధాన్యం ఇస్తున్నారు. కార్మికులు, తాపీ మేస్త్రీలకు వారి నైపుణ్యాన్ని బట్టి రోజుకు రూ.600 నుంచి రూ.800 వరకు కూలి ఉంటుంది. సెంట్రింగ్ పనిచేసే కార్మికులకు రూ.500 నుంచి రూ.700 వరకు, కూలీలకు రూ.400 నుంచి రూ.500 వరకు లభిస్తుంది. కార్మికులంతా కలిసి నిత్యం రూ.4.80 లక్షల వరకు సంపాదిస్తున్నారు.

జనాభా 2,800
ఇళ్లు 730
కార్మికులు 800

మట్టిని దోచి మడిగా మార్చి

ఓర్వకల్లు మండలం పూడిచర్ల గ్రామ పరిధిలో జాతీయ రహదారి సమీపంలో ఉన్న కొండను అక్రమార్కులు యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. గత వైకాపా పాలనలో అక్రమార్కులు ఈ కొండను ఇష్టానుసారంగా తవ్వి మట్టి తరలించి సొమ్ము చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తవ్వకాలు ఆగిపోయాయి. ప్రస్తుతం రాత్రివేళలో కొందరు మట్టి తవ్వి తరలిస్తున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అధికారులు పట్టించుకోకుంటే కొన్ని రోజుల్లోనే కొండ మాయమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. **– ఈనాడు, కర్నూలు**

వ్యయం జాస్తి.. నైపుణ్యం నాస్తి

■ రూ.70 లక్షలు ఖర్చయినా ఫలితం శూన్యం

■ నిరుపయోగంగా స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం

బి.తాండ్రపాడులోని ఐటీఐ కళాశాల ప్రాంగణంలో రూ.70 లక్షలతో నిర్మించిన నైపుణ్యాభివృద్ధి కేంద్ర భవనం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాల విభజనకు ముందుకు కర్నూలుకు నైపుణ్యాభివృద్ధి కేంద్రం మంజూరైంది. బి.తాండ్రపాడులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో రూ.70 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో భవన నిర్మాణం చేపట్టారు. గత వైకాపా ప్రభుత్వంలో నిర్మాణం పూర్తికాగా సార్వత్రిక ఎన్నికలకు ముందు హడావుడిగా ప్రారంభించారు. అందులో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదు. రెండేళ్లవుతున్నా వినియోగంలోకి రాకపోవడం గమనార్హం.

రెండేళ్లుగా అలంకారప్రాయమే..

బి.తాండ్రపాడు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ఐదు సెంట్ల స్థలంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజర్ క్యాబిన్, కార్యాలయం, పైఅంతస్తులో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు వీలుగా ఈ భవనం నిర్మించారు. రెండేళ్లు గడుస్తున్నా ఈ కేంద్రంలో మౌలిక సౌకర్యాలు కల్పించలేదు. అమరావతిలోని నైపుణ్యాభివృద్ధి సంస్థ నుంచి ఫర్నీచర్, టేబుళ్లు, శిక్షణకు అవసరమైన పరికరాలను సరఫరా చేయాల్సి ఉంది. ఇవేవీ లేకపోవడంతో భవనం నిరుపయోగంగా మారింది. దీంతో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి స్థానిక బిర్లాగేట్‌లోని న్యాక్ సెంటర్ లేదా పాణ్యం నియోజకవర్గానికి చెందిన స్కిల్‌హబ్ కేంద్రంలో కూర్చోవాల్సి వస్తోంది. కూటమి ప్రభుత్వమైనా స్పందించి అవసరమైన సౌకర్యాలు కల్పించి భవనాన్ని వినియోగంలోకి తేవాలని.. శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాలని నిరుద్యోగ యువత కోరుతోంది.

శిక్షణ ఊసే లేదు

ఇందులో యువత, మహిళలకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలన్నది లక్ష్యం. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువత, నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇప్పించాలి. జిల్లాకు రూ. వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు రాబోతున్నాయి. ఆయా పరిశ్రమల అవసరాలను గుర్తించి అందుకు తగ్గట్టుగా జిల్లా యువతకు శిక్షణ ఇచ్చి నైపుణ్యాలు పెంపొందించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. కానీ నిరుద్యోగ యువతీ, యువకులకు తాత్కాలిక అవసరాలకు తగ్గట్టుగా శిక్షణ ఇస్తున్నారే తప్ప వారికి శాశ్వత ఉపాధి చూపేందుకు ప్రయత్నించకపోవడంపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కొలువు కల.. మాయగాళ్ల వల

■ రూ.35 కోట్లు దోచారు

దొర్నిపాడులో ఆందోళన చేస్తున్న బాధితులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రూ.3 లక్షలు చెల్లించండి.. నెలకు రూ.40 వేల వేతనం వచ్చే కుర్చీలు 'కొలువు'దీరొచ్చని నమ్మించారు.. ఎక్కడికెళ్లాల్సినవసరం లేదు.. ఇంట్లో ఉండే పని చేయొచ్చని మాటలు చెప్పారు.. మొదట కొందరికి ఉద్యోగాలిచ్చారు.. కొన్ని నెలలు వేతనాలు చెల్లించారు.. అది నమ్మి మరికొందరు అప్పులు చేశారు.. ఇంకొందరు బంగారు నగలు, ఆస్తులు తాకట్టు పెట్టి డబ్బులిచ్చారు. 1,200 మంది వద్ద రూ.35 కోట్ల వరకు వసూలు చేసి ఉడాయించారు.

నలుగురు నట్టేట ముంచారు

❍ అనంతపురం జిల్లా గొడ్డుమర్రికి చెందిన అంతపు రాజారెడ్డి, నంద్యాల జిల్లా రుద్రవరం మండలం కొండమాయపల్లె గ్రామానికి చెందిన సింగతల ఉమామహేశ్వరెడ్డి, దొర్నిపాడుకు చెందిన బాచిరెడ్డి వీరారెడ్డి, బాచిరెడ్డి శ్రీకాంతరెడ్డి అనే నలుగురు జతగూడారు. 'హెల్త్ అండ్ వెల్త్ ఫైనాన్సియల్ సొల్యూషన్స్' పేరిట ఆరు నెలల కిందట కంపెనీ స్థాపించారు.

❍ కొందరికి రెండు, మూడు నెలలు వేతనాలు ఇచ్చారు. అక్టోబరు నుంచి జీతాలు రాకపోవడంతో మోసపోయామని భావించిన బాధితులు దొర్నిపాడు, ఆళ్లగడ్డలోని పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కూపీ లాగడంతో గుట్టు రట్టైంది.

బ్యాంకుల్లో నిండిన బీరువాలు

❍ డబ్బుల కోసం తాకట్టు పెట్టే వారితో జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో దొర్నిపాడు, ఆళ్లగడ్డలోని బ్యాంకులు కిటకిటలాడిపోయాయి. ఓ బ్యాంకులో రెండు బీరువాలు నిండిపోవడంతో కొత్తవి కొనుగోలు చేశారు. పలువురు బంగారు, స్థిరాస్తులు తనఖా పెట్టి దాదాపు రూ.20 కోట్ల రుణాలు పొందారు.

❍ రుణాల పంపిణీలో లక్ష్యాన్ని అధిగమించారంటూ ఓ బ్యాంకు ప్రతినిధి పురస్కారం పొందారు. బ్యాంకుల్లో పనిచేసే అప్రైజర్లకు సైతం లావాదేవీలు అధికంగా జరిగే సమయంలో సాధారణ నెలల్లో వచ్చే కమీషన్ కంటే అధికంగా వచ్చింది.

అందుకో కానుక లేఖ

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : గతంలో ఉత్తర ప్రత్యుత్తరాలతో అనుబంధాలు బాగుండేవి. తమ కష్టసుఖాలను అక్షరాల రూపంలో చెప్పుకొనేవారు. ఉత్తరాల కోసం ఎదురుచూసేవారు. చరవాణుల వాడకం విస్తృతమైంది. లేఖలు రాసేవారు కరవయ్యారు. ఈ నేపథ్యంలో గత సంస్కృతి భావితరాలకు తెలియజేయడమే లక్ష్యంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో 'డాయి ఆఖర్' పేరుతో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో లేఖల పోటీలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ''లెటర్ టు మై రోల్ మోడల్'' అంశంపై వ్యాసం రాసే అవకాశం కల్పించింది.

బాగుంటే బహుమతి

జాతీయ స్థాయి పోటీలో ప్రథమ బహుమతి రూ 50 వేలు, ద్వితీయ రూ. 25 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేలు ప్రకటించారు. సర్కిల్ స్థాయిలో ప్రథమ బహుమతికి రూ.25 వేలు, ద్వితీయ రూ.10 వేలు, తృతీయ బహుమతిగా రూ.5 వేలు ఇవ్వనున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల తపాలా శాఖ సూపరింటెండెంటు అప్పలస్వామి పేర్కొన్నారు.

ఏ భాషలోనైనా..

ఏ వయస్సు వారైనా పోటీల్లో పాల్గొనొచ్చు. ఇన్‌లాండ్ లెటర్ కేటగిరీలో రాసేవారు 500 పదాలకు మించకుండా లేఖ పంపాలి. ఎన్వలప్ కేటగిరీలో రాసేవారు ఏ-4 సైజు తెల్లకాగితంపై వెయ్యి పదాలకు మించకుండా చూసుకోవాలి. లేఖతో పాటు జనవరి 2025 నాటికి వయస్సు ఎంత అనేది డిక్లరేషన్ ఇవ్వాలి. ఏ భాషలోనైనా లేఖ రాయొచ్చు.

ఎవరికి పంపాలి..

ఉత్తరాలను ఎంట్రీ ఫర్ డాయి ఆఖర్. 2025-26, సూపరింటెండెంటు ఆఫ్ పోస్టాఫీస్ (నంద్యాల, కర్నూలు) చిరునామాకు డిసెంబరు 8వ తేదీలోపు తపాలా శాఖకు పంపాలి.

ఆధార్ లోపాలు.. అపార్ కష్టాలు

■ నత్తనడకన నమోదు ప్రక్రియ ■ 72 వేల మంది విద్యార్థులకు ఇక్కట్లు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థికి ఆధార్ తరహాలో ఒక ఐడీ ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అపార్ (ఏపీఏఏఆర్ : ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ)ను తీసుకొచ్చింది. ఈ ఐడీతో ప్రతి విద్యార్థికి ఒక డిజీ లాకర్ ఏర్పడుతుంది. ఇందులో ఒకటో తరగతి నుంచి ఆ విద్యార్థికి చెందిన అర్హత పత్రాలు, ఆధార్‌తో పాటు ఇతర పత్రాలన్నీ నిక్షిప్తమై ఉంటాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చేపట్టిన అపార్ ఐడీ నమోదు ప్రక్రియ ఇప్పటి వరకు 85 శాతమే పూర్తయింది. ఆధార్‌కార్డులోని సమాచారం.. పాఠశాల దస్త్రాల్లోని వివరాల్లో వ్యత్యాసాల కారణంగా మిగిలిన 15 శాతం మంది పిల్లలకు అపార్ నమోదులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటి సవరణ కోసం పిల్లలు, వారి తల్లిదండ్రులు ఆధార్ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం లేదు.

కర్నూలు ప్రధాన తపాలా కార్యాలయంలోని ఆధార్ నమోదు కేంద్రం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రుల ఎదురుచూపులు

అంశం	విద్యార్థులు (లక్షలు)	నమోదు (లక్షలు)	మిగిలిన వారు
కర్నూలు	4.55	4.04	51,059
నంద్యాల	3.11	2.90	21,000

పుట్టిన తేదీ వివరాల్లో తేడాలు

ఉమ్మడి జిల్లాలో సుమారు 72 వేల మంది విద్యార్థులకు అపార్ నమోదు కావాల్సి ఉంది. ఆధార్ పత్రంలో చాలా మంది పిల్లల పుట్టిన తేదీ జనవరి 1 అని ఉంది. పాఠశాల దస్త్రాల్లో మరోరకంగా ఉంది. ఇలా పుట్టిన తేదీ వేర్వేరుగా ఉండటంతో అపార్ నమోదు కావడం లేదు. ఆధార్‌లో పుట్టిన తేదీ మార్చాలంటే జనన ధ్రువీకరణ పత్రం అవసరం. ఇది చాలామందికి లేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పిల్లలకు పుట్టిన తేదీ వివరాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరముందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

ఇలా చేస్తే ఉపశమనం

అపార్ నమోదులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించిన ఉపాధ్యాయులు తమ అభ్యర్థనలను జిల్లా విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యార్థి ఆధార్ కార్డులో పేరు, పుట్టిన తేదీ మార్పు కోసం ప్రధానోపాధ్యాయుడు జారీ చేసే పత్రాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. అపార్ నమోదు పెండింగ్ ఉన్న పాఠశాలలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆధార్ కార్డుల్లో లోపాలు సరిచేసే అవకాశం కల్పిస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

దారిలో స్తంభాలాట

రెండు శాఖల సమన్వయలోపం వాహనదారులకు శాపంగా మారింది. ఆలూరు మండలం మొలగవల్లిలో బస్టాండు నుంచి చెరువు కట్ట వైపు రహదారి నిర్మిస్తున్నారు. దారి మధ్యలో ఉన్న స్తంభాన్ని విద్యుత్తు శాఖ తొలగించలేదు. అధికారులకు విన్నవించినా స్పందించ లేదని.. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు.

– న్యూస్‌టుడే, ఆలూరు గ్రామీణం

ఊరికొచ్చిన శ్రీరామదాసు

లద్దగిరిలో శ్రీరామదాసు తాత రథోత్సవం కనులపండువగా జరిగింది. సోమవారం స్వామిని పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముస్తాబైన రథంపై ఉత్సవమూర్తిని కొలువుంచి అర్చకులు హారతులు పట్టారు.

– న్యూస్‌టుడే, కోడుమూరు గ్రామీణం

ఆదర్శ వార్డులో ప్రసవ వేదన

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంతంలో మాతా శిశు మరణాలకు అడ్డుకట్ట వేయాలన్న ఉద్దేశంతో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి పెంచారు.. రూ.2 కోట్లు వెచ్చించి ఆదర్శ కాన్పుల వార్డు నిర్మించారు. అత్యాధునిక వైద్య పరికరాలూ అందుబాటులో ఉంచారు. నిర్దేశించిన లక్ష్యం కన్నా రెట్టింపు ప్రసవాలు జరుగుతున్నాయి. సంఖ్యకు తగ్గట్లు సిబ్బంది లేకపోవడంతో అమ్మలు ఇబ్బంది పడుతున్నారు. రెండు రోజుల కిందట గర్భిణి, శిశువు మృతి చెందడం కలకలం రేపింది.

పరీక్షలకు వచ్చిన గర్భిణులు

లక్ష్యాన్ని మించి

ఎమ్మిగనూరు ఆసుపత్రికి ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గం నుంచి గర్భిణులొస్తున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో పేదలు ఎక్కువగా ఉంటారు. ఆర్థిక స్థోమత అంతంతే.

ప్రైవేటులో ఒక ప్రసవానికి రూ.50 వేల నుంచి రూ.75 వేలు అవుతుంది. పేదలు అంత డబ్బులు వెచ్చించలేరు.. దీంతో ఎమ్మిగనూరు ఆసుపత్రికొస్తున్నారు. కొందరు 60 కి.మీ. దూరం నుంచి వస్తున్నారు.

ప్రతి నెలా 350 నుంచి 450 మంది గర్భిణులు వస్తున్నారు. నెలకు 200 నుంచి 300 ప్రసవాలు జరుగుతున్నాయి.

నెలకు లక్ష్యం మేరకు వంద కాన్పులు జరగాల్సి ఉండగా రెట్టింపు ప్రసవాలు చేస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు.



సిబ్బంది.. ఇబ్బంది

● ఆసుపత్రిలో 23 మంది వైద్యులకు గాను 20 మంది ఉన్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్, చర్మవ్యాధి వైద్యుడు, సివిల్ సర్జన్ స్పెషల్ వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

● 96 మంది స్టాఫ్ నర్సులు, నర్సులు, సిబ్బందికి గాను 83 మంది పనిచేస్తున్నారు. 13 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

● ఆసుపత్రిలో ముగ్గురు గైనకాలజిస్టులు ఉన్నారు.

● కొందరు మొక్కుబడిగా విధులకు హాజరవుతూ రోగులను పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

● మరికొందరు వైద్యులు అర గంట ఓపీలో కూర్చుని గంటల తరబడి బయట ఉంటూ కాలక్షేపం చేస్తున్నారు. దీంతో రోగులు వైద్యం కోసం చాలాసేపు నిరీక్షించాల్సి వస్తోంది.

(c) eenadu

ఐదేళ్లు సంరక్షణ.. నిరంతర ఆదాయం

● అన్నదాతకు సిరులు కురిపించే వక్క సాగు

వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. ఐదేళ్ల పాటు సంరక్షణ చేపడితే అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. చెట్లకు అవసరమైన మేరకు నీరు, పేడ, మట్టిని అందిస్తే చాలు. ఈ పంట సాగులో పెద్దగా ఖర్చు చేయాల్సింది లేదు. ధరలు నిలకడగా ఉంటే రూ. లక్షల్లో ఆదాయం లభిస్తుంది. – న్యూస్‌టుడే, మడకశిర

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలో 6 వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా, ఒక్క అమరాపురం మండలంలోనే 3,100 ఎకరాల్లో సాగులో ఉంది. అలాగే అగళి, రొళ్ల, గుడిబండ మండలాల్లోనూ ఈ పంట అత్యధికంగా సాగు చేస్తున్నారు.

రైతేరాజు

నేల ఎంపిక

సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం సాగుకు అనుకూలంగా ఉంటుంది. నీరు నిలవకుండా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు మంచి అవకాశం. సాలుకు సాలుకు మధ్య 9 అడుగులు, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగులు దూరం పాటించాలి. ఇలా ఒక ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటుతారు. కొత్తగా నాటిన మొక్కలకు ఎండ నుంచి రక్షణ కోసం నీడ ఇచ్చే అవిస మొక్కలను నాటుకోవాలి. రెండేళ్ల వరకు నీడలోనే మొక్క పెరుగుతుంది. వక్క మొక్కలకు రసాయన ఎరువులు, పురుగుల మందుల అవసరం ఉండదు. సేంద్రియ ఎరువులు ఏడాదికి ఒకసారి మాత్రమే వేస్తారు. డ్రిప్ ద్వారా సరిపడా నీరు వదులుతారు. అనంతరం అయిదేళ్లకు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

నారు పోసే విధానం

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి ఇచ్చే మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరు పోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందు సేద్యం ద్వారా నీరందించాలి. ఇలా అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి ఖర్చవుతుంది. అనంతరం ఒక చెట్టు నుంచి గరిష్ఠంగా 30 కేజీల వరకు పచ్చి కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, అయిదు రోజులు ఎండబెడితే 3 కిలోల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఏటా ఎకరాకు 8-10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. మార్కెట్‌లో క్వింటా ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల ఆదాయం వస్తే పెట్టుబడి పోనూ రూ.4 లక్షలు లాభం వస్తుంది. అంతర పంటలుగా మిరియాలు, చెక్క ఇతర సుగంధ ద్రవ్యాలను సాగు చేసుకోవచ్చు.

సందేహాలు సమాధానాలు

?: వరి పంటలో ఆకులపై మచ్చలు వస్తున్నాయి. పొడ మాదిరిగా మారుతోంది. ఆకులు అక్కడికక్కడే ఎండిపోతున్నాయి. నివారణ ఎలా?

- వెంకటేశ్వరరెడ్డి, నందవరం

✔: గాలితో తేమ శాతం ఎక్కువ కావడం, మబ్బులతో కూడిన వర్షాలకు పాముపొడ తెగులు ఆశించి ఉంటుంది. వరి ఆకులపై పాముపొడ మచ్చలుగా ఏర్పడి ఎండిపోతాయి. పంటలో ముందు జాగ్రత్తగా లీటరు నీటికి హెక్సాకొనజోల్ 2 మి.లీ. కలిపి పిచికారీ చేయాలి. లేదా లీటరు నీటికి వాలిడామైసిన్ 2 మి.లీ. లేదా ప్రొపికొనజోల్ ఒక మి.లీ. కలిపి పిచికారీ చేసుకోవాలి. – న్యూస్‌టుడే, బనగానపల్లి

డి.బాలరాజు, కేవీకే శాస్త్రవేత్త

పప్పు శనగలో వేరుకుళ్లు నివారణ

రబీ సీజన్‌లో చాలామంది రైతులు పప్పు శనగ పంట ఎక్కువగా సాగు చేశారు. పొలాన్ని సక్రమంగా దున్నకపోవడం.. విత్తన సమయంలో విత్తన శుద్ధి చేయకపోవడంతో పప్పు శనగ పంటకు వేరుకుళ్లు సోకే అవకాశముందని హాలహర్వి మండల వ్యవసాయాధికారి జిలానీ బాషా అన్నారు. పప్పు శనగలో తేమ తక్కువగా లేదా ఎక్కువగా ఉన్న సమయంలో వేరుకుళ్లు వచ్చే అవకాశం అధికమన్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు : 'వేరుకుళ్లు సోకితే పంట దిగుబడి తగ్గే అవకాశం ఉంది. పంట సాగు చేసేముందు పొలాన్ని లోతుగా దుక్కి దున్నడం ద్వారా శిలీంధ్ర అవశేషాలు నాశనమవుతాయి. తెగులు నివారణ కోసం థయోఫినేట్ మిథైల్ మందు ఒక గ్రామును లీటరు నీటిలో కలిపి మొక్కలు తడిచేలా పిచికారీ చేయాలి. మూడేళ్లకోసారి తప్పనిసరిగా పంట మార్పిడి చేస్తే తెగుళ్లను నివారించొచ్చు' అని వ్యవసాయాధికారి జిలానీబాషా చెప్పారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

ఆయిల్‌పామ్‌లో సస్యరక్షణ చర్యలు

నంద్యాల జిల్లాలో దీర్ఘకాలిక ఆదాయాన్నిచ్చే ఆయిల్‌పామ్ పంట సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వం వంద శాతం రాయితీపై ఈ మొక్కలను అందజేస్తుంది. దీంతోపాటు అంతర సేద్యాలు, అంతర పంటల సాగుకు కలిపి ఏటా రూ.10,500 ఇచ్చి ప్రోత్సహిస్తోంది. గతేడాది 400 హెక్టార్ల లక్ష్యానికిగాను 460 హెక్టార్లలో సాగు చేశారు. ఈ ఏడాది 1,250 హెక్టార్లు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 350 హెక్టార్లలో సాగైంది. అధిక వర్షాలు కురిసిన నేపథ్యంలో పంట దెబ్బతినకుండా సస్యరక్షణ చర్యలు పాటించాలని ఉద్యానశాఖ అధికారులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

ఏం చేయాలి..

- మొక్క పాదుల్లో నీరు నిల్వకుండా కాల్వలుగా తీసి వర్షం నీరు బయటకు పంపాలి.
- తెగుళ్లు రాకుండా ఎకరాకు 2 కిలోల 1-3-0-45 లేదా 19:19:19, 2 కిలోల మెగ్నీషియం సల్ఫేట్, ఫార్ములా 6ను కిలో చొప్పున డ్రిప్ ద్వారా పంపాలి.
- వారం తర్వాత మెటలాక్సిల్‌తో కలిపి కిలో మాంకోజెబ్ లేదా ఒక కిలో థయోఫినేట్ మిథైల్‌ను ఎకరం చొప్పున డ్రిప్ ద్వారా మొక్క పాదులు తడపాలి.
- నానో యూరియా 2 గ్రాములను లీటరు నీటి చొప్పున ఎకరాకు 500 మి.లీటర్ల వరకు పంట పైపాటుగా పిచికారీ చేయాలి.
- దీంతోపాటు మెగ్నీషియం సల్ఫేట్ 5 గ్రాములను లీటరు నీటికి, ఫార్ములా 4ను 3 గ్రాములను లీటరు నీటి చొప్పున పిచికారీ చేయాలి. తెగుళ్లు వ్యాపించకుండా క్లోరోథలోనిల్ ఒక గ్రామును లీటరు నీటికి లేదా థయోఫనైట్ మిథైల్ 1.5 గ్రామును లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే ఉపయోగం ఉంటుంది.

రేపటి పౌరులు.. ప్రయాణ కష్టాలు

ఆర్టీసీ బస్సులు సమయానికి రాకపోవడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. కోల్మాన్‌పేట గ్రామం, తిప్పలదొడ్డి గ్రామాలకు చెందిన దాదాపు వంద మంది విద్యార్థులు కోసిగిలోని జడ్పీ బాలురు, బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. సాయంత్రం పాఠశాల ముగిశాక సొంత గ్రామాలకు వెళ్లాలంటే సమయానికి ఆర్టీసీ బస్సు లేవు. దీంతో ప్రతి రోజు ట్రాలీ ఆటో, దొరికిన వాహనాల్లో ఇబ్బందులు పడుతూ గ్రామాలకు చేరుకుంటున్నామని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం, సాయంత్రం పాఠశాల సమయానికి ఆర్టీసీ బస్సు నడపాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కోసిగి

బావిలోకి జారిపోతారు

అసలే పురాతన బావి.. చుట్టూ రక్షణ గోడలు సైతం లేదు. రహదారికి సమాంతరంగా నీరు చేరింది. నిండా చెత్తాచెదారం పేరుకుపోయింది. అందులో పడితే ప్రాణాలు పోతాయని స్థానికులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఆదోని పట్టణంలోని కమేలా ప్రాంత రహదారిలో ఖాజీగడ్డ ప్రాంతంలోని బావి ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు బావి నిండుగా నీరు చేరింది. రక్షణ గోడలు నిర్మించి, బావిని శుభ్రం చేయడంపై దృష్టిసారించాలని పురజనం కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని పాతపట్టణం

సీఐ హత్యపై సీబీఐ విచారణకు ఆదేశించాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : పరకామణి కేసులో ఫిర్యాదుదారైన రైల్వే సీఐ సతీష్‌కుమార్ హత్య కేసులో సీబీఐ విచారణకు ఆదేశించాలని కర్నూలు శాలివాహన (కుమ్మరి) సంక్షేమ సంఘం, బీసీ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు నగరంలోని అంబేడ్కర్ భవనం నుంచి కలెక్టరేట్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూగూరు వెంకటేశ్వర్లు, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పీబీవీ సుబ్బయ్య మాట్లాడుతూ.. సీఐ సతీష్‌కుమార్ కుటుంబంలో ఒకరికి పోలీస్‌శాఖలో ఉద్యోగం ఇచ్చి న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన పిల్లల పేరుతో రూ.5 కోట్లు డిపాజిట్ చేయాలన్నారు. కార్యక్రమంలో రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య, బీసీ సంఘాల నాయకుడు నక్కలమిట్ట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు

ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా వేగవంతంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, ఉప కలెక్టర్లు కొండయ్య, అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ డా.సిరి

బాధితులతో ఫోన్లో మాట్లాడిన కలెక్టర్

ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన అర్జీల్లో రీఓపెన్ అయిన వాటిపై కలెక్టర్ డా.ఎ.సిరి స్వయంగా అర్జీదారులతో ఫోన్లో మాట్లాడారు. మీ సమస్య ఏంటి, అధికారులు మీతో మాట్లాడారా.. ఎండార్స్‌మెంట్‌ను వాట్సప్‌లో మీ చరవాణికి పంపించారా లేదా అని అడిగారు. మీ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారా.. సమస్య పరిష్కరించకుండా తిప్పుకొంటున్నారా అని అర్జీదారులను ఆరా తీశారు. అధికారులు బాధితులతో స్వయంగా మాట్లాడి ఎండార్స్‌మెంట్ అందజేయాలని చెప్పారు.

20న ఉద్యోగ మేళా

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా ఉపాధికల్పన కార్యాలయం ఆధ్వర్యంలో రిలయన్స్ కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ సంస్థలో ఉద్యోగాల భర్తీ కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారిణి పి.దీప్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీన నగరంలోని సి.క్యాంపులో ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఉదయం 10 గంటలకు మేళా ప్రారంభం అవుతుందన్నారు. రిలయన్స్ సంస్థలో మ్యానుఫాక్చరింగ్ ఆపరేటర్ ఉద్యోగాలకు డిప్లొమా లేదా ఐటీఐ (అనుభవం కావాలి) విద్యార్హతలు కలిగిన 24 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఏడాదికి రూ.3 లక్షల వరకు వేతనం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను www.ncs.gov.in లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు.

విశాఖపట్నం-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విశాఖపట్నం-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు నంబరు 08539/08540 ప్రత్యేక రైలు ఈ నెల 18వ తేదీ నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం, తిరుగు ప్రయాణంలో ఈ నెల 19వ తేదీ నుంచి జనవరి 21 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని పేర్కొన్నారు. దువ్వాడ, సామర్లకోట, రాజమహేంద్రవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, త్రిపూర్, త్రిసూర్, ఎర్నాకుళం, కొట్టాయం స్టేషన్లలో ఆగుతుంది.

నాబార్డు సహకారంతో హంద్రీనీవా విస్తరణ పనులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: నాబార్డు ఆర్థిక సహకారంతో హంద్రీనీవా ప్రధాన కాల్వ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తిచేస్తామని హంద్రీనీవా ఎస్ఈ పాండురంగయ్య, నాబార్డ్ ఏజీఎం సుబ్బారెడ్డి అన్నారు. పత్తికొండ మండలం పందికోన సమీపంలో హంద్రీనీవా ప్రధాన కాల్వను సోమవారం నాబార్డు బృందం పరిశీలించింది. వారు మాట్లాడుతూ.. 'రెండో విడత కింద రూ.950 కోట్లతో విస్తరణ, లైనింగ్ పనులు చేపట్టేందుకు ఆర్థిక సహకారం అందించేందుకు నాబార్డు ముందుకొచ్చింది. అందులో భాగంగానే కాల్వను పరిశీలించాం. పందికోన జలాశయం పెండింగ్ పనులతో పాటు పంట కాల్వల మరమ్మతులు చేపట్టేందుకు రూ.250 కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ఈలోపే నాబార్డు ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకు రావటం అభినందనీయం. తొలి విడతలోనే అనంతపురం, చిత్తూరు జిల్లాలోని హంద్రీనీవా కాల్వ పనులు పూర్తిచేసేందుకు రూ.1170 కోట్ల రుణం నాబార్డు మంజూరు చేసింది' అని చెప్పారు. కార్యక్రమంలో నాబార్డు ప్రతినిధులు కవ్య, కేశవయ్య, హంద్రనీవా ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పందికోన వద్ద హంద్రీనీవా కాల్వను పరిశీలిస్తున్న హంద్రీనీవా ఎస్ఈ పాండురంగయ్య, నాబార్డ్ బృందం

నీటి విడుదల ప్రభుత్వమే నిర్ణయించాలి

టీబీ డ్యాం బోర్డు అధికారులకు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

హాలహర్వి, న్యూస్‌టుడే: రబీలో తుంగభద్ర జలాశయం నుంచి రెండో పంటకు నీరిచ్చే విషయంలో తాము ఏమీ చేయలేమని, కర్ణాటక ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలని టీబీ బోర్డు అధికారులు తేల్చి చెప్పారు. దిగువ కాల్వ కింద సాగు చేసే కర్ణాటక ఆయకట్టు రైతులు సోమవారం హొసపేటెలో తుంగభద్ర జలాశయం బోర్డు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సుమారు ఐదు రోజుల పాటు పాదయాత్రగా వెళ్లిన 20 గ్రామాల రైతులు మాట్లాడుతూ.. ప్రస్తుతం డ్యాంలోని నీటి నిల్వ ఆధారంగా రెండో పంటకు నీరు విడుదల చేసేందుకు అవకాశం ఉందని, ప్రభుత్వం ఏవో లెక్కలు చెప్పి నీటి విడుదల చేయమని చెప్పడం సరైంది కాదన్నారు. వీలైనంత త్వరగా రెండో పంటకు నీరిచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ.. టీబీ డ్యాం బోర్డు అధికారులకు వినతిపత్రం అందించారు. దీనిపై బోర్డు అధికారులు మాట్లాడుతూ.. నీటి విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికే రెండో పంటకు నీటివిడుదల ఉండదని ప్రకటించారని, మరో మారు సమావేశం నిర్వహించి, అందులో నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇప్పటికే అతివృష్టితో రైతులు నష్టపోయారని, రాష్ట్ర ప్రభుత్వం నీరు విడుదల చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. దిగువ కాల్వకు నీరు విడుదల చేస్తే.. ఆదోని, ఆలూరు నియోజకవర్గంలోని రైతులకు మేలు చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం, పెరవలి గ్రా, మద్దికెర (మం.), కర్నూలు జిల్లా

E-Procurement Tender

తేది: 18-11-2025

టెంకాయలు, తమలపాకులు అమ్ముకొను హక్కు మరియు తలనీలాలు ప్రోగు చేసుకొనుట కొరకు e-procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్ చూడగలరు.

స్వామి వారి సేవలో: కార్యనిర్వహణాధికారి. సెల్: 7569799469.

సొంతింటి కల నెరవేర్చడమే కూటమి లక్ష్యం

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. జగన్నాథగట్టు సమీపంలోని ఎన్టీఆర్ కాలనీలో సోమవారం లబ్ధిదారులకు టిడ్కో గృహాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా 2.61 లక్షల టిడ్కో గృహాలు ఉండగా..వాటిలో 1.40 లక్షల గృహాలు పూర్తి అయ్యాయన్నారు. కర్నూలులో 10వేల గృహాలు ఉండటం మిగిలిన వాటిని పూర్తి చేసేందుకు రూ.18 కోట్లు మంజూరు కావడం మన ప్రాంతానికి ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతన్నారు. 976 ఇళ్లలో తొలుత 187 ఇళ్లను అందిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల తర్వాత పేదలకు ఇళ్లు అందుతున్నాయన్నారు. ఓర్వకల్లులో పరిశ్రమలు రావడంతో 13 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పార్వతమ్మ, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు, టిడ్కో శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల మంజూరు పత్రాన్ని లబ్ధిదారులకు అందజేస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు, కుడా ఛైర్మన్, నగరపాలక కమిషనర్ తదితరులు

ఎండుమిర్చి క్వింటా గరిష్ఠ ధర రూ.14,699

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం ఎండుమిర్చి క్వింటా గరిష్ఠ ధర రూ.14,699 పలికింది. వేరుసెనగ కాయలు రూ.6,699, ఆముదాలు రూ.5,771, మొక్కజొన్నలు రూ.1,769, కందులు రూ.6,350, ఉల్లి గరిష్ఠ ధర రూ.959, మినుములు రూ.6,769, సజ్జలను రూ.2,253తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

నేడు, రేపు కేంద్ర బృందం పర్యటన

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : 2025 ఖరీఫ్‌లో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కేంద్ర బృందం మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటు ఉమ్మడి జిల్లాలో పర్యటించనుంది. కోడుమూరు మండలం ప్యాలకుర్తి, గోనెగండ్ల మండలం గాజులదిన్నె, గోనెగండ్ల, హెచ్.కైరవాడి గ్రామాల్లో ఉల్లి పంటను పరిశీలించనున్నారు.

మైదానంలో గెలుపు విన్యాసం

◆ కాలు కదిపితే.. గోల్

◆ పుర పాఠశాల క్రీడాకారిణుల ప్రతిభ

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన క్రీడాకారిణులు ఫుట్‌బాల్ ఆటలో తమ ప్రత్యేకతను చాటుతున్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ.. శభాష్ అనిపించుకుంటున్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున, వ్యాయామ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఫుట్‌బాల క్రీడల్లో రాణిస్తున్న ఆదోని మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థుల గురించి తెలుసుకుందామా..

శ్వేత.. విజేత

ఆదోని పట్టణానికి చెందిన అనిల్ కుమార్, పార్వతి దంపతుల కుమార్తె పి.శ్వేత తొమ్మిదో తరగతి చదువుతుంది. ఈ ఏడాది నుంచి ఫుట్‌బాల్ క్రీడ సాధన చేస్తోంది. మైదానంలో సెంటర్ ఫార్వర్డ్ క్రీడాకారిణిగా.. గోల్స్ చేయడంలో తనకు సాటెవరూ లేరని నిరూపించుకుంటోంది. బరిలో దిగినపుడు బంతిని తన కాళ్లతో డ్రిబ్లింగ్ చేస్తూ.. గోల్ పోస్టులోకి బంతిని నెట్టి జట్టు విజయానికి బాటలు వేస్తుంది. ఇటీవల కర్నూలు నగరంలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన అండర్-17 ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటి జిల్లా జట్టుకు ఎంపికైంది. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననుంది. మరో వైపు అథ్లెటిక్స్ క్రీడాకారిణిగా పరుగు పందెంలో రాణిస్తోంది. సైన్యంలో ఉద్యోగం సాధించి దేశానికి సేవ చేస్తానని చెబుతోంది శ్వేత.

వేగం.. లాస్య సొంతం

ఆదోని పట్టణానికి చెందిన ఆర్.శివలింగన్న, శిరీష దంపతుల కుమార్తె ఆర్.లాస్య ఏడో తరగతి చదువుతోంది. చిన్నప్పటి నుంచి ఆటలపై ఆసక్తి ఉండటంతో ఫుట్‌బాల్ క్రీడను ఎంచుకుంది. రెండేళ్లుగా ఈ ఆట సాధన చేస్తూ.. మైదానంలో రైట్ ఫార్వర్డ్ క్రీడాకారిణిగా రాణిస్తోంది. మైదానంలో బంతితో దిగితే మెరుపు వేగంతో గోల్స్ చేస్తూ.. జట్టు విజయానికి కృషి చేస్తోంది. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల కర్నూలు నగరంలో జరిగిన అండర్-14 ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటి జిల్లా జట్టుకు ఎంపికైంది. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో భాగస్వామ్యం కానుంది. గత ఏడాది సైతం జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి అవార్డులు సొంతం చేసుకుంది. ఫుట్‌బాల్ క్రీడాకారిణిగా జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యమని చెబుతోంది ఆర్.లాస్య.

కర్నూలు జిల్లాకు ప్రాధాన్యం కల్పించడం హర్షణీయం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ప్రభుత్వం ఉమ్మడి కర్నూలు జిల్లాకు ప్రాధాన్యం కల్పించి డ్రోన్ హబ్‌తో పాటు మరెన్నో పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పించడం హర్షణీయమని కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని తెదేపా జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, ఆదోని తెదేపా నాయకుడు ఉమాపతినాయుడుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాకు ఎక్కువ పరిశ్రమలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలతో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు కూడా పక్క రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకొచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సుతో వారి కృషి ఫలించి రాష్ట్రానికి పెట్టుబడులు పోటెత్తాయని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బి.సంజీవలక్ష్మి, నాగేంద్ర, రవికుమార్, పుల్లయ్య, డా. కె.వి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తిక్కారెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తదితరులు

ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : వైజాగ్‌లోని ఎల్‌టీడబ్ల్యూ సంస్థలో వర్క్‌ఫ్రమ్ హోం ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి భానుప్రసాద్ అనే వ్యక్తి పదిమంది నుంచి రూ.1.50 లక్షల చొప్పున డబ్బులు తీసుకుని మోసగించారని ఆదోనికి చెందిన వ్యక్తి ఎస్పీ విక్రాంత్‌పాటిల్‌కు ఫిర్యాదు చేశారు. కర్నూలు నగరం కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 84 మంది బాధితులు తమ సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. ఆన్‌లైన్‌లోని జేఎం ఫైనాన్స్ సంస్థలో రూ.1.42 కోట్లు పెట్టుబడి పెట్టగా మూడు నెలల పాటు నెలకు రూ.1.35 లక్షలు చొప్పున ఇచ్చిన నిర్వాహకులు తర్వాత పత్తాలేకుండాపోయారని కర్నూలులోని అశోక్ నగర్‌కు చెందిన యశ్వంత్ ఫిర్యాదు చేశారు. ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న తన ఉద్యోగాన్ని పర్మనెంటు చేయిస్తానని నమ్మించి హుస్సేన్, సుబ్బయ్యలు రూ.5 లక్షలు తీసుకుని మోసగించారని శరీన్‌నగర్ వాసి జగన్నాథం విన్నవించుకున్నారు. ఆరుగురు కుమారులున్నా తమకు అన్నం పెట్టకుండా ఇబ్బందులు పెడుతున్నారని సి.బెళగల్ మండలం కొండాపురం గ్రామస్థుడు తిమ్మప్ప ఆవేదన వ్యక్తం చేశారు. స్థలం విక్రయిస్తానని చెప్పి బోయ రామకృష్ణ అనే వ్యక్తి రూ.6.80 లక్షలు తీసుకుని అగ్రిమెంటు చేసుకుని కనిపించకుండాపోయాడని ఎమ్మిగనూరుకు చెందిన షేక్ యూనుస్ ఫిర్యాదు చేశారు. వాటిపై విచారించి చట్ట పరిధిలో న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా, సీఐలు రామకృష్ణ, ఇబ్రహీం పాల్గొన్నారు.

బాధితుల సమస్య వింటున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

EENADU e Classifieds

PROFESSIONAL SERVICES

చెదలు, నల్లులు, బొద్దింకలు, ఎలుక, బల్లుల మందు కొట్టబడును. సంపు మరియు వాటర్ ట్యాంక్, వాష్‌రూమ్, డిష్, ఇల్లు సుభ్రపరచబడును. ✆8500123281, 9440231164.

JOBS

విజయవాడ, కానూరు నందు ప్రముఖ సివిల్స్ అకాడమీ & ఇంటర్, డిగ్రీ కాలేజిలో పని చేయుటకు అనుభవం గల వైస్ ప్రిన్సిపాల్స్, PROs, టెలీకాలర్స్ కావలెను. ✆ 99123 39788.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

పల్లె కబుర్లు

బోయినపల్లి(వెల్దుర్తి), న్యూస్‌టుడే: బోయినపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మాణం చేపట్టిన పశువుల షెడ్డును గ్రామ నాయకుడు నర్సింగ్ కాంతారెడ్డి, ఈసీ పుల్లన్నలు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు శాంతి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మిరెడ్డిపల్లి(వెల్దుర్తి), న్యూస్‌టుడే: బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలోని భీమలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వాహకులు ప్రభాకర లక్ష్మిరెడ్డి, నాగేశ్వరమ్మ దంపతుల ఆధ్వర్యంలో కార్తిక వనభోజన కార్యక్రమం నిర్వహించారు.

ఆర్‌ఎస్ పెండేకల్లు(తుగ్గలి), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి అండర్-17 అథ్లెటిక్స్ పోటీలకు ఆర్‌ఎస్ పెండేకల్లు ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్.ఫకృద్దీన్ ఎంపికైనట్లు పీడీ రంగస్వామి తెలిపారు. పాఠశాల హెచ్‌ఎమ్ విజయలక్ష్మి, పీఎంసీ ఛైర్‌పర్సన్ అమీనా, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదోని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణుసూర్య, ఆర్ అండ్ బీ ఈఈ పద్మనాభరెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఈఈ చంద్రశేఖర్, అర్బన్‌ప్యాపన్ ఈఈ పద్మజ, ఆర్టీసీ డీఎం రఫీ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలోని నారాయణ పాఠశాల ప్రాంతంలో చెత్త పేరుకుపోయింది. రోజుల తరబడి తొలగించకుండా వదిలేశారు.
- హుసేన్, ఆదోని

✔: ప్రజారోగ్య విభాగం సిబ్బందికి సూచించి, పారిశుద్ధ్య పనులు చేయిస్తాం.
- నాజర్‌హుసేన్, ఇన్‌ఛార్జి కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెర- హంప రహదారిలో కల్వర్టుపై రంధ్రం పడి, రాకపోకలకు ఇబ్బందిగా మారింది.
- రాజ్‌కుమార్, హంప

✔: పరిశీలించి మరమ్మతులకు అవసరమైన చర్యలు చేపడతాం.
- వెంకటేశ్వర్లు, ఏఈ, మద్దికెర

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: ఆస్పరి జిల్లా పరిషత్తు పాఠశాల వద్ద వేగ నిరోధకాలు లేవు. విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులు పడుతున్నారు.
- ప్రకాష్, శివ, ఆస్పరి

✔: రహదారి మరమ్మతుల సమయంలో వేగనిరోధకాలు చేపట్టేలా చూస్తాం.
- సునీల్‌కుమార్, ఆర్ అండ్ బీ ఏఈ, ఆస్పరి

తాగి వాహనం నడిపితే.. శిక్ష తప్పదు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 15 మంది వాహన చోదకులకు 30 రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ.. ఆదోని ఫస్ట్‌క్లాస్ అడిషనల్ మెజిస్ట్రేట్ లీలాసాయిసుభాష్ సోమవారం తీర్పు చెప్పారు.

నియంత్రికను ఢీకొని లారీ దగ్ధం

ఆస్పరి, న్యూస్‌టుడే: బళ్లారి నుంచి ఆలూరు మీదుగా కర్నూలుకు వెళ్తున్న వరి గడ్డి లారీ ఆస్పరి మండలం చిన్న హోతూరు గ్రామం వద్ద విద్యుత్తు నియంత్రికను ఢీకొని దగ్ధమైన ఘటన సోమవారం జరిగింది. స్థానికులు గుర్తించి డ్రైవర్, క్లీనర్‌ను ప్రమాదం నుంచి తప్పించారు. ఆస్పరి సీఐ గంగాధర్ ఘటనా స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఆలూరు నుంచి అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను ఆర్పివేసింది. లారీ పూర్తిగా దగ్ధమైంది. సమీపంలోని గడ్డి వాములవైనా పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనపై పోలీసులు ఫిర్యాదు చేసినట్లు విద్యుత్తు ఏఈ అంజనేయశాస్త్రి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

మాధవస్వామి (పాత చిత్రం)

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం ఆస్పరి రహదారిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మాధవస్వామి(52) మృతిచెందారు. ఆదోని పట్టణం ఎంజేజీ కాలనీలో నివాసం ఉంటున్న మాధవస్వామి స్థానిక ఓ కళాశాలలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. మాధవస్వామి సైకిల్‌పై వెళ్తుండగా.. ఆస్పరి బైపాస్ రహదారి వద్ద లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గౌస్ తెలిపారు.

క్షణికావేశంతో యువకుడి ఆత్మహత్య

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: పనికి వెళ్లమని తల్లిదండ్రులు మందలించారని.. మనస్తాపం చెందిన లక్ష్మీనరసింహస్వామి(23) క్షణికావేశానికి గురై పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడిన ఘటన సోమవారం ఆదోని పట్టణం కల్లుబావిలో జరిగింది. రెండో పట్టణ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఆదోని పట్టణం కల్లుబావికి చెందిన దేవేంద్ర, జ్యోతి దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. చిన్నకుమారుడు లక్ష్మీనరసింహస్వామి హమాలీ పనులకు వెళ్తూ.. కుటుంబానికి అండగా ఉండేవాడు. ఇటీవల మద్యం మత్తుకు బానిసై పనికి సరిగా వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు పనులకు వెళ్లాలని మందలించారు. దీంతో మనస్తాపం చెందిన లక్ష్మీనరసింహస్వామి శనివారం రాత్రి క్షణికావేశానికి గురై ఇంట్లో ఉన్న పురుగు మందు మద్యంలో కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. కర్నూలులో చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి (పాత చిత్రం)

సిమెంటు దారులు..
వంకరకంకర పనులు

- అడుగడుగునా అవినీతి బీటలు
- రాకపోకలకు ఆటంకాలు

పరిశీలన

హౌసింగ్‌బోర్డు ప్రాంతంలోని రాంజల చెరువు రహదారి ఇది. మొత్తం పగుళ్లు ఏర్పడి, ఆనవాళ్లు లేకుండా పోయింది. కంకర చెదిరి పోయి.. గోతుల మయంగా మారింది. రాకపోకలు సాగించేందుకు కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. రహదారి సరిగా లేకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు.

కల్వర్టు శివారులోని అమరావతినగర్‌లో నాణ్యతా లోపానికి నిదర్శనంగా మారింది ఈ రహదారి. ఎనిమిదేళ్ల కిందట నిర్మించి ఈ దారిలో కల్వర్టు దెబ్బతిని, ఇనుప కడ్డీలు బయటకు తేలాయి. దీంతో రాకపోకల సమయంలో చూసుకోకపోతే.. గాయాలపాలు కావాల్సిందే.

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో వివిధ వార్డుల్లో వేసిన సీసీ రహదారులు, నిర్మించిన మురుగు కాల్వలు, కల్వర్టులు అధ్వానంగా మారాయి. నాణ్యతా లోపానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచాయి. ఏడెనిమిదేళ్ల కిందట రూ.లక్షలు వెచ్చించినా.. దారులు రూపురేఖలు కోల్పోయాయి. ప్రజల సేవలో చాలా రోజులు ఉండలేకపోతున్నాయి. పట్టణంలో ఏ వార్డులో చూసినా వేసిన దారులు పగుళ్లిచ్చాయి.

ఇదీ పరిస్థితి..

ఆదోని పురపాలక సంఘం పరిధిలోని అమరావతినగర్, ఇందిరానగర్, హనుమాన్‌నగర్, శుక్రవారం పేట, హౌసింగ్ బోర్డు కాలనీ, భీమిరెడ్డి నగర్, కేవీఆర్ కాలనీ, కల్లుబావి, శంకర్‌నగర్, హవన్నపేట, వెంకన్నపేటతో పాటు తదితర కాలనీల్లో ఇదే వీధుల్లోని రహదారులు వెక్కిరిస్తున్నాయి. ఏటా రూ.50 కోట్లతో బడ్జెట్ రూపకల్పన చేస్తున్నారు. ఇందులో సగం వరకు అభివృద్ధి పనులకు వెచ్చిస్తున్నారు. ఇలా నాసిరకం నిర్మానాలతో ప్రజాధనం వృథా చేస్తున్నారు. ఏదో వచ్చిన నిధులు ఖర్చు చేశామా.. అనే రీతీలో పనులు సాగిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.

ఇక్కడా అంతే..

పట్టణంలోని నారాయణ గుంత ప్రాంతంలో సీసీ రహదారి పగుళ్లిచ్చింది. డీఎస్పీ బంగ్లా వైపు దారి మధ్యలో చీలిక రావడంతో సీసీ పూతపూశారు. ప్రభుత్వ మాతా, శిశు ఆస్పత్రి రహదారి వెనుక భాగంలోని వెంకన్నపేటలో దారి పూర్తిగా దెబ్బతింది. పగుళ్లు ఏర్పడి కుంగిపోవడంతో, రాకపోకలకు ప్రమాదకరంగా మారాయి. మేథర్ మసీదు ప్రాంతంలోని మురుగు వంక సమీపంలోనూ లైనింగ్ దెబ్బతింది. హాన్సాజీపేటలో జైన్ మందిరం వద్ద కంకర రాళ్లు తేలాయి. ప్రభాకర్ టాకిస్ ప్రాంతంలో గతంలో నాసిరకం నిర్మాణాలపై విమర్శలు వెల్లువెత్తడంతో రహదారిపై మరోసారి సీసీ వేయక తప్పలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు హౌసింగ్‌బోర్డు కాలనీలో కల్వర్టుల ముందు సీసీ కొట్టుకుపోయి గుంతగా మారింది.

దస్త్రాలు మాయం

పట్టణంలోని వివిధ కాలనీల్లో వేసిన సీసీ రహదారుల వివరాలకు సంబంధించిన దస్త్రాలు పురపాలక కార్యాలయంలో కనిపించడం లేదని సిబ్బంది చెప్పడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. మంజూరైన నిధులు, పనులు చేపట్టిన తేదీలు.. తదితర వివరాలు ఏవీ తెలియవని ఆయా విభాగాల సిబ్బంది చెప్పడం మరింత విడ్డూరంగా ఉంది.

సతీశ్‌కుమార్ కుటుంబానికి అండగా ఉంటాం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పరకామణి కేసులో విచారణకు వెళ్తుండగా తాడిపత్రి వద్ద దారుణ హత్యకు గురైన గుంతకల్లు రైల్వే సీఐ వై.సతీశ్‌కుమార్ కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర ఛైర్మన్ పేరేటి ఈశ్వర్ అన్నారు. పత్తికొండలో సతీశ్ కుటుంబ సభ్యులను శాలివాహన ఫెడరేషన్ సంఘం నాయకులు సోమవారం సాయంత్రం పరామర్శించారు. ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ చేపట్టేందుకు పోలీసు శాఖను ఆదేశించిందన్నారు. ఆయన వెంట ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పీబీవీ సుబ్బయ్య, సంఘం నాయకులు రమణ, మధు, హయత్‌ఖాన్ తదితరులు ఉన్నారు. అనంతరం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

సతీశ్‌కుమార్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర ఛైర్మన్ ఈశ్వర్ తదితరులు

గ్రామీణ రహదారులకు మహర్దశ

టి.గోకులపాడు(కృష్ణగిరి), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంత రహదారులకు మహర్దశ వచ్చిందని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. రూ.1.30 కోట్లతో తొగర్చేడు నుంచి వెల్దుర్తి, రూ.1.50 కోట్లతో లద్దగిరి అడ్డరోడ్డు నుంచి టి.గోకులపాడు వరకు నిర్మించిన బీటీ రోడ్డును ఆయన సోమవారం ప్రారంభించారు. పత్తికొండ మార్కెట్ యార్డు ఛైర్మన్ నబిసాహెబ్, పీఆర్ ఈఈ మహేశ్వరరెడ్డి, గ్రామ సర్పంచులు రామాంజనేయులు, రేణుకమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఈ జాకీర్, మండల తెదేపా అధ్యక్షుడు దామోదర్‌నాయుడు తెదేపా నాయకులు మర్రి శ్రీరాములు, ఎల్వీ ప్రసాద్, మహమ్మద్‌రఫీ, రామాంజనేయులు, శివరాముడు, జ్యోతి గౌడు, గురుస్వామి, తెదేపా నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

టి.గోకులపాడు బీటీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

కంబాలపాడు(కృష్ణగిరి), న్యూస్‌టుడే: కంబాలపాడులో సోమవారం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు గంగమ్మతల్లికి పూజలు చేశారు. అమ్మవారికి మంగళహారతి ఇచ్చారు. ఆయన వెంట తెదేపా మండల అధ్యక్షుడు దామోదర్‌నాయుడు, సర్పంచి లక్ష్మీశ్వరయ్య, గంగన్న, కేఈ హరిశంకర్, సాలె లక్ష్మయ్య, శేఖర్ గౌడు, సద్దల రమేష్ గ్రామస్థులు ఉన్నారు.

లోక్‌అదాలత్‌తో సత్వర న్యాయం

బైచిగేరి(ఆదోని ఎస్కేడీ కాలనీ), న్యూస్‌టుడే: ఆస్తి తగాదాలు, ప్రామిసరీ నోటుకు సంబంధించి, క్రిమినల్ కేసుల రాజీ గురించి లోక్‌అదాలత్‌తో సత్వర న్యాయం అందుతుందని.. సద్వినియోగం చేసుకోవాలని ఆదోని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞనారాయణ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఆదోని మండలం బైచిగేరి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వృద్ధులైన తల్లిదండ్రుల బాగోగులను పిల్లలు చూసుకోవాలన్నారు. భర్త సరిగా చూసుకోలేని భార్య కోర్టును ఆశ్రయించి, ఉచిత న్యాయ సాయం పొందొచ్చన్నారు. సదస్సులో న్యాయవాది లోకేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఆదోని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞనారాయణ

ఢణాపురం రోడ్డు మరమ్మతు చేయాలి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని మండలం ఢణాపురం గ్రామం నుంచి హొళగుందకు వెళ్లే రహదారి అధ్వానంగా మారిందని, మరమ్మతులు చేపట్టాలని డిమాండు చేస్తూ.. నాగనాథనహళ్లి గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి, ధర్నా చేశారు. కార్యక్రమంలో ఢణాపురం ఉదయ్, వీరేశ్, రవి, మహానంది, వేమన్న, వినయ్‌కుమార్, శ్రీనివాసులు, కిశోర్‌కుమార్, పార్థ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించిన నాగనాథనహళ్లి గ్రామస్థులు

కార్యాలయ కబుర్లు

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: స్థానిక మరాఠివీధిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్షయ నివారణపై సదస్సు నిర్వహించినట్లు ఆదోని టీబీ యూనిట్ వైద్యాధికారిణి డా.షేకున్‌బాను తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. సిబ్బంది బాబురాజు, సుబ్బమ్మబాయి, పద్మావతి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుందలో రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలని ఆర్‌అండ్‌బీ డీఈ.వెంకటేశ్వర్లు, ఏఈ సాయి సురేష్ అన్నారు. సోమవారం పనులు ప్రారంభించారు.

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుందలోని ఆర్‌జీఎల్-7034 రకం మినీ కిట్‌తో పండించిన వరి పొలాన్నివ్యవసాయ నిపుణులు ఎ.రాధ, ఏవో ఆనంద్ లోకదళ్ సందర్శించారు.

కార్తిక వెలుగుల్లో శైవక్షేత్రాలు

వెల్దుర్తి: బ్రహ్మగుండంలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

హాలహర్వి: బిలేహాల్ శివాలయంలో..

వెల్దుర్తి, హాలహర్వి న్యూస్‌టుడే: కార్తిక మాసం ఆఖరి సోమవారం కావడంతో శైవక్షేత్రాల్లో కార్తిక దీపాలు వెలిగించారు. శైవక్షేత్రాల్లో విశేష పూజలు చేశారు. దీపోత్సవం చేపట్టారు. ఆలయాల్లో భజనలు చేశారు.

కోనేరులో స్నానాలు చేస్తున్న భక్తులు

ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు అన్నారు. వెల్దుర్తి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో అంతర్జాతీయ కృష్ణ చైతన్య ఇస్కాన్, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్‌గౌడ్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు పుష్పావతి ఆధ్వర్యంలో సోమవారం దామోదర కార్తిక లక్ష దీపోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేఈ.ప్రభాకర్, కేఈ.శ్యాంబాబు, శివసాయిబాబ హాజరయ్యారు. ఇస్కాన్ తిరుపతి మందిర ఉపాధ్యక్షుడు రూపేశ్వర చైతన్యదాస్ ప్రవచనాలు వినిపించారు. కార్యక్రమంలో 51 అడుగుల ఆంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపకులు రామాంజనేయులు, విద్యానికేతన్ విద్యాసంస్థల నిర్వాహకులు రమణాచలం, తదితరులు పాల్గొన్నారు.

లక్ష దీపోత్సవానికి హాజరైన భక్తులు

(c) eenadu

అన్నదాతలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిరి

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు

పెంచికలపాడు(గూడూరు గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పెంచికలపాడు గ్రామం శివారులోని మన్నీత్ పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ.సిరి సోమవారం పరిశీలించారు. పత్తి కొనుగోలు చేసేందుకు వచ్చిన రైతులను వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

మేకదోనలో చిరుత కలకలం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మేకడోన గ్రామ శివారులో చిరుతపులి కలకలం రేగింది. గ్రామ సమీపంలోని సల్లమ్మ వాగు వద్ద పత్తి పొలాల్లో చిరుతను గ్రామస్థులు గుర్తించారు. ఇక్కడ గత వారం రోజుల నుంచి చిరుత సంచరిస్తున్నట్లు పశువులు, మేకలు, గొర్రెల కాపరులు గ్రామస్థులకు సమాచారం అందించారు. దీంతో పొలం పనులకు వెళ్లే రైతులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఎమ్మిగనూరు గ్రామీణం 80085 73794 కోసిగి 95504 34095

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: కోడుమూరు పట్టణంలోని తేరుబజారు వీధిలో మురుగు కాలువలు రెండు రోజులు అవుతున్నా.. తీసుకెళ్లలేదు. -సోమేష్, స్థానికుడు

✓: పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తాం. -చెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: ఎమ్మిగనూరు-తిమ్మాపురానికి వెళ్లే 30కిలో మీటర్ల దారి అధ్వానంగా ఉంది. గుంతలతో నిత్యం ఇబ్బందులు పడుతున్నాం. -ఇస్మాయిల్, వ్యాపారి, తిమ్మాపురం

✓: గూడూరు రహదారికి ప్యాచ్ వర్క్స్ పనులు చేపట్టి గుంతలను పూడుస్తాం. -రమణ, డీఈఈ, రోడ్లు భవనాల శాఖ, కోడుమూరు

?: 29వ వార్డులో మురుగు కాల్వలు లేక దుర్వాసన వెదజల్లుతోంది. -సుంకన్న, కాలనీవాసి

✓: కాల్వలో పూడిక తొలగించేందుకు చర్యలు చేపడతాం. -శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

లబ్ధిదారుల నమోదు వేగవంతం చేయండి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదలకు ఇళ్లు మంజూరు చేసిన లబ్ధిదారుల వివరాలు యాప్‌లో త్వరగా నమోదు చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ సూచించారు. ఎమ్మిగనూరు పట్టణంలో హౌసింగ్ కార్యాలయంలో సోమవారం అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఎంపిక చేయాలని ఆదేశించారు. పూరి గుడిసెలో ఉన్న పేదలకు శాశ్వత గృహాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆయా లబ్ధిదారుల గుర్తించి పనులు వేగవంతం చేయాలన్నారు. పట్టణంలో మంజూరైన 676 మంది లబ్ధిదారులను యాప్‌లో నమోదు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా అవసరమున్న వారి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ముందస్తుగా నిర్మించుకున్న లబ్ధిదారులు సమస్యను రాష్ట్ర అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పునాదులు

■ ఆప్షన్ త్రీ ఇళ్ల నిర్మాణంపై కొనసాగుతున్న పరిశీలన

వైకాపా ప్రభుత్వం పేదల కోసం నిర్మిస్తున్న ఇళ్లలో అవినీతి దందా పునాదులు దాటలేదు. ఆప్షన్ 3 కింద చేపట్టిన పనుల్లో గుత్తేదారులు పనులు సక్రమంగా చేపట్టలేదని అధికారులు సర్వేలు చేపట్టారు. ఐదేళ్లుగా గుత్తేదారులు సగంలో పనులు వదిలేశారు. కొన్నింటికి తలుపులు, ఇతర పనులు సగం చేపట్టారు. మిగిలిన పనుల్లో సగం చేసి బిల్లులు చెల్లింపులు జరిగాయి. చేపట్టిన పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఇసుక, సిమెంటు, నిధులు స్వాహా చేశారు. ప్రస్తుతం అధికారులు సర్వే చేస్తున్నారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు ప్రాంతాల్లో సర్వేతో జోరుగా సాగుతున్నాయి. వీటిపై పరిశీలన కథనం.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

మంత్రాలయం, ఎమ్మిగనూరు పరిధిలో 3495

మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో 3495 మంది లబ్ధిదారులను థర్డ్ పార్టీ కింద గుత్తేదారులకు అప్పగించారు. వీటికి ప్రభుత్వం ఒక్కొ గృహానికి రూ.1.80లక్షలు మంజూరు చేసింది. లబ్ధిదారుల వాటా కింద రూ. 30 చెల్లింపులు చేశారు. ఈ నిధులతో గుత్తేదారుడు ఇల్లు నిర్మించి లబ్ధిదారుడికి అందజేయాలి. వీటిలో చాలా ఇళ్ల నిర్మాణం నిబంధనల మేరకు చేపట్టకపోవడంతో పగుళ్లు ఇచ్చాయి. ఎమ్మిగనూరు పట్టణంలో నిర్మించిన ఇళ్లలో దాదాపు 200కుపైగానే ఇళ్లు దెబ్బతిన్నట్లు అధికారులు సర్వేలో గుర్తించారు. వీటికి మరోసారి మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. సంస్థ నిర్వహించిన సర్వేలో నాణ్యత లోపాలు వెలుగు చూసినట్లు అధికారులు తేల్చి చెప్పినట్లు తెలిసింది. ఈ సర్వే హౌసింగ్ డీఈ, ఏఈలు, సిబ్బంది చేపడుతున్నారు. ప్రస్తుతం రెండు నియోజకవర్గాల్లో దాదాపు 400కు పైగానే ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయి. కొన్నింటికి తలుపులు, ఇతర పనులు చేపట్టాల్సి ఉంది.

ఎమ్మిగనూరు మండలంలో తనిఖీ చేస్తున్న హౌసింగ్ అధికారులు

సర్వే చేస్తున్న ఇళ్ల వివరాలు

మండలాలు	థర్డ్‌పార్టీ ఇళ్లు
గోనెగండ్ల	294
నందవరం	180
ఎమ్మిగనూరు	276
మంత్రాలయం	359
పెద్దకడబూరు	125
కౌతాళం	366
కోసిగి	666
ఎమ్మిగనూరు అర్బన్	1229

యాప్ ద్వారా నమోదు

- ప్రసాద్ హౌసింగ్, డీఈఈ ఎమ్మిగనూరు

గతంలో గుత్తేదారుడు నిర్మించిన ఇళ్ల సర్వేలు చేస్తున్నాం. లబ్ధిదారుడితో ఒప్పందం చేసుకున్న విధంగా నిర్మించారా? లేదా అనే దానిపై పరిశీలన చేస్తున్నాం. డివిజన్ పరిధిలో అన్ని చోట్ల పరిశీలించి యాప్ ద్వారా నమోదు చేస్తున్నాం.

కొన్ని వాస్తవాలు

- ఎమ్మిగనూరు పట్టణం శివన్న నగర్ కాలనీలో 1255 ఇళ్లు మంజూరు చేయగా వీటిని గుత్తేదారులకు అప్పజెప్పారు. వీటిలో ఇంకా దాదాపు 200కుపైగానే ఇళ్లు టాపు, పునాదుల పనులు సాగుతున్నాయి. కొన్ని ఇళ్లు దెబ్బతినడంతో మళ్లీ పనులు చేపట్టారు. ఏనుగుబాల కాలనీ కింద చేపట్టిన పనుల్లో ఇంకా కొన్నింటిని పూర్తిచేయాల్సి ఉంది.
- కోసిగి మండలంలో దాదాపు 500 ఇళ్ల నిర్మాణ బాధ్యతను గుత్తేదారుకు అప్పగించారు. కానీ గుత్తేదారులు పనులు పూర్తి చేయలేదు.
- ఎమ్మిగనూరు మండలంలోని గుడేకల్, బోడబండ గ్రామాల్లో కొంత గుత్తేదారులకు దాదాపు 120 ఇళ్లు అప్పగించారు. వీటిని పునాదులు, టాపులు వేసి వదిలేశారు.
- నందవరం, గోనెగండ్ల, కౌతాళం, మంత్రాలయం పరిధిలో థర్డ్‌పార్టీ నిర్మించిన ఇళ్ల సర్వేలు సాగుతున్నాయి.

క్యాన్సర్ కేసుల గుర్తింపునకు సర్వే

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: క్యాన్సర్ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా మెరుగైన వైద్యం పొందేందుకు అవకాశం ఉంటుందని జిల్లా అసంక్రమిత వ్యాధుల అధికారి ఎన్.మహేశ్వర ప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా ఫ్లోరోసిస్ అధికారి జి.సుధాకర్ మాట్లాడుతూ ఫ్లోరోసిస్ నివారణ, నియంత్రణ కోసం ప్రజలకు వ్యాధిపై అవగాహన కల్పించారు. వైద్యాధికారులు షఫీయా బేగం, ప్రత్యూష, సీహెచ్‌వో శాంతకుమారి, కృష్ణారెడ్డి, రాఘవయ్య, రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్ ప్రసాద్

హాజరైన విద్యార్థులు

పోటీ పరీక్షలతో జీవితాల్లో వెలుగులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలతో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు వస్తాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు సోమవారం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ ఇంటర్ కీలక దశ అన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన మహేంద్ర, అమీర్ బాషా, మహమ్మద్ ఉసేన్‌లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం రంగస్వామి, మహమ్మద్ షఫీ పాల్గొన్నారు.

విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతాం

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి విద్యాహబ్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. పార్లపల్లిలో ఇంటింటా సమస్యలపై సోమవారం ఎమ్మెల్యే బీవీ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. నారాలోకేశ్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఉచిత పుస్తకాలు, సన్నబియ్యం, గుడ్లు, చిక్కీలు సక్రమంగా ఇస్తున్నట్లు తెలిపారు. వైకాపా హయాంలో నాడునేడు కింద రంగులు పూసి డబ్బులను డ్రా చేసుకున్నారని ఆరోపించారు. పార్లపల్లి హైస్కూల్‌కు స్థలాలు సేకరించి గదుల సమస్య తీర్చుతామన్నారు. గ్రామంలో రోడ్లు, కాల్వలను మంజూరు చేయిస్తామన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా పైపులైన్లు వేస్తామని.. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చుతామన్నారు. వీధి దీపాలు, తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎంపీడీవో బంగారమ్మ, ఏఈ జయన్న, తెదేపా మండల అధ్యక్షులు కేటీ వెంకటేశు, అయళ్లప్ప, నాగలాపురం చంద్రశేఖర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. సచివాలయం, రైతు భరోసాకేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

విద్యార్థులతో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

కార్తిక దీపం.. శక్తి స్వరూపం

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణ, సి.బెళగల్, గోనెగండ్ల, న్యూస్‌టుడే: కార్తిక చివరి సోమవారం వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. పట్టణంలోని గాయత్రీ దేవాలయంలో దీపోత్సవం నిర్వహించారు. స్థానిక వీవర్స్ కాలనీ మైదానంలో ఏర్పాటు చేసిన విశ్వ శాంతి 87వ మహాయాగ మహోత్సవంలో లక్ష దీపోత్సవం నిర్వహించారు. స్వామి శ్రీకృష్ణజ్యోతి స్వరూపానందస్వామి బిల్వార్చన చేశారు. సి.బెళగల్ మండలంలోని పోలకల్ గ్రామంలో సోమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గోనెగండ్లలో కాశీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో బిల్వార్చన, పంచామృత అభిషేక పూజలు చేశారు.

అభిషేకం చేస్తున్న శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానందస్వామి

లక్ష దీపోత్సవంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కోడుమూరు పట్టణం: ప్రత్యేక పూజలు చేస్తున్న శివస్వాములు

సి.బెళగల్: రాతిగుండులో వెలసిన బసప్పకు పూజలు

మంత్రాలయం: రామలింగేశ్వర స్వామి ఆలయంలో..

ప్రకృతి సేద్యంలో నవధాన్యాల సాగు

కౌతాళం, న్యూస్‌టుడే: రబీలో ప్రకృతి సేద్యం కింద నవధాన్యాలు సాగు చేయడం మంచిదని, పోషకాలతో కూడిన ధాన్యాలు సాగుచేయడంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చని ప్రకృతి వ్యవసాయ హెల్ప్ యూనిట్ ఇన్‌ఛార్జి అంజినయ్య, మోడెల్ మేకర్ ఉలిగేష అన్నారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు కిట్లు పంపిణీ చేశారు. సిబ్బంది సుమంగళ, చంద్రకళ, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కిట్లు పంపిణీ చేస్తున్న సిబ్బంది

నీటి పథకానికి మైక్రోఫిల్టర్ ఏర్పాటు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్.నాగలాపురం తాగునీటి పథకం వద్ద రూ.20లక్షలతో మైక్రోఫిల్టర్ ఏర్పాటు చేస్తున్నట్లు సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రేమ్‌కుమార్ తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయిందని.. త్వరలో పనులు ప్రారంభించి నెల రోజుల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీటి శుద్ధి సక్రమంగా జరగకపోవడంపై గతంలో 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపై అధికారులు స్పందించారు. ఈ పథకం కింద గుడేకల్, ఎస్.నాగలాపురం, కందనాతి, కడివెళ్ల, మసీదుపురం, మాసుమాన్‌దొడ్డి, వెంకటగిరి గ్రామాలకు తాగునీటిని అందిస్తున్నారు. ఫిల్టర్ బెడ్ల నిర్వహణ సరిగా లేక నీటిశుద్ధి ప్రక్రియ సరిగా జరగడంలేదు. ఇసుకను గడువు తీరినా మార్చడంలేదు. మైక్రోఫిల్టర్ ఏర్పాటుతో రోజుకు 20 లక్షల లీటర్ల నీటిని శుద్ధి చేసి ఏడు గ్రామాలకు శుద్ధజలం అందిస్తారు.

'పేదల భూములు కాజేశారు'

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: కల్లుకుంట గ్రామంలో ప్రభుత్వం పేదలకు పంచిన భూములను కాజేసిన మాజీ వీఆర్‌వో మాబుపటేల్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దారు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు రాజు, తిక్కన్న, మబ్బు అంజినయ్య మాట్లాడుతూ. . కల్లుకుంట గ్రామంలోని 514 సర్వే నంబరులో గత 25 ఏళ్ల క్రితం కొంత మంది నిరుపేదలకు పంపిణీ చేసిన భూములను మాజీ వీఆర్‌వో మాబు పటేల్ అమ్ముకున్నట్లు ఆరోపించారు.

పడుతుందన్నా... పట్టించుకోరా..!

మండలంలోని పార్లపల్లి సమీపంలో విద్యుత్తు ఉప కేంద్రం దగ్గర పొలంలో స్తంభం ఒరిగి ప్రమాదకరంగా మారింది. నల్లరేగడి నేలలో స్తంభం ఏర్పాటు చేశారు. ఈదురు గాలులకు స్తంభం పడిపోయే ప్రమాదముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారికి మరో వైపు ఉన్న స్తంభం కూడా ఒరిగింది. రెండు స్తంభాలు సరి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

సరిపడా లేక సమస్యలు

పెద్దకడబూరు మండలం కంబళదిన్నె గ్రామంలోని ఉన్నత పాఠశాలలో శౌచాలయాల కొరత ఉంది. పాఠశాలలో 229 మంది బాలికలు చదువుతున్నారు. ఇక్కడ బాలుర కన్నా బాలికలే అధికంగా చదువుకొంటున్నారు. విరామ సమయంలో శౌచాలయాలకు వెళ్లేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. సరిపడా లేకపోవడంతో బయట బాలికలు క్యూలో వేచి ఉండాల్సిందే. అవసరం మేరకు మూత్రశాలలు లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. సరిపడా మూత్రశాలలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, పెద్దకడబూరు

స్తంభం ఉన్నా.. దీపం లేదు

కోడుమూరు కొత్త బస్టాండులో బస్సులు బయటకి వచ్చే చోట విద్యుత్తు స్తంభం ఏర్పాటు చేసినప్పటికీ దీపాలు అమర్చ లేదు. బస్టాండు ప్రాంగణం కావడంతో ప్రయాణికులకు, వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రాత్రివేళ చీకటిలో ప్రమాదకరంగా వెళ్లాల్సి వస్తోందని మహిళ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బస్టాండుకు ప్రతి రోజు వేల సంఖ్యలో ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళ్తుంటారు. అధికారులు చొరవ చూపి విద్యుత్తు దీపం ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

సిబ్బంది లేక ఇబ్బంది

మండలంలోని కల్లుకుంట గ్రామ సచివాలయంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. దివ్యాంగులు వైకల్య ధ్రువీకరణ పత్రాల కోసం ముందుగా గ్రామ సచివాలయంలో స్లాట్లు నమోదు చేసుకోవాలి. కానీ డిజిటల్ సహాయకుడి పోస్టు చాలా కాలంగా ఖాళీగా ఉంది. దివ్యాంగులకు మూడు నెలలకోసారి స్లాట్లు నమోదు చేసుకోవాలి. ఇక్కడ సిబ్బంది లేకపోవడంతో నిత్యం సచివాలయం చుట్టూ తిరుగుతున్నట్లు దివ్యాంగులు వాపోయారు. సిబ్బందిని నియమించాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కల్లుకుంట(పెద్దకడబూరు)

సంక్షిప్త సమాచారం

నందవరం, న్యూస్‌టుడే: నందవరం మండల పరిధిలోని జోహారపురం గ్రామంలో సాగు చేసిన పంట ఉత్పత్తుల దిగుబడి అంచనాలు రూపొందించేందుకు పంటకోత ప్రయోగం చేసినట్లు మండల వ్యవసాయాధికారిణి సరిత సూచించారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తగా వేస్తున్న సిమెంట్ రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గుత్తేదారుకు ఎంపీడీవో రాముడు సూచించారు.

మంత్రాలయం: బెంగళూరు నుంచి స్వామి దర్శనానికి ఇంట్లో చెప్పకుండా వచ్చిన 10 తరగతి చదువుతున్న బాలికను తల్లిదండ్రులకు అప్పగించినట్లు సీఐ రామానుజులు తెలిపారు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కె.నాగలాపురం గ్రామంలో వెలసిన శ్రీసుంకులాపరమేశ్వరి అమ్మవారి హుండీ ఆదాయం రూ.18.30 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో పీ.ఎన్.రాధాకృష్ణ తెలిపారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: గ్రామంలో తగాదాలకు తావు లేకుండా ప్రశాంతమైన జీవనం గడపాలని ఎస్సై వేణుగోపాల్‌రాజ్ పేర్కొన్నారు. సి.బెళగల్ పాత బస్టాండు కూడలిలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్లలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్ననాటి స్నేహితుడు మోనయ్య ఆచారికి 2003 పదో తరగతి పూర్వ విద్యార్థులు రూ.20 వేల ఆర్థిక సాయం చేశారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: బాల్యంలో చదివిన ప్రాథమిక పాఠశాలకు(ప్రధాన) రూ.10 వేల విలువ చేసే 140 కంచాలు ఎన్‌ఆర్ఐ ఫారుక్ బాషా విరాళం ఇచ్చినట్లు మండల విద్యాధికారులు రామాంజినేయులు, నీలకంఠ తెలిపారు.

ఉద్యోగాలు ఇవ్వాలని దీక్షలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో పారిశుద్ధ్య పనులు చేస్తూ మృతి చెందిన వారి కుటుంబాలకు ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలని రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. పురపాలక సంఘం కార్యాలయం సమీపంలో సోమవారం ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, కుటుంబ సభ్యులు దీక్షలు చేపట్టారు. సీపీఐ నేత రంగన్న మాట్లాడుతూ కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి భరోసా కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ తిమ్మగురుడు, ఐఎఫ్‌టీయూ ప్రసాద్, ఎల్లప్ప, శివకృష్ణ, ప్రతాప్, ఏఐటీయూసీ విజయేంద్ర పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కోసిగి, న్యూస్‌టుడే: విధులు, సమయపాలన పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి అంగన్వాడీ కార్యకర్తలను హెచ్చరించారు. సోమవారం కోసిగిలోని 13వ అంగన్వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి, కాత్యాయిని ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. సమయపాలన, విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, కాత్యాయిని

పొలం కౌలుకు దక్కలేదని పంట నాశనం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఐరన్‌బండ గ్రామంలో పొలం కౌలుకు ఇవ్వలేదన్న కోపంతో సీడు మొక్కజొన్న సాగు చేసిన పొలంలో రాత్రుల్లో వేరే విత్తనాలు నాటి పంటను నాశనం చేశారని బాధితులు గొల్లగోవిందు, బోయ పాండు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో పది ఎకరాల పొలాన్ని రూ.2 లక్షలకు కౌలుకు తీసుకొని సీడు మొక్కజొన్న సాగు చేశారు. వాటిలో కొందరు సాధారణ మొక్కజొన్న విత్తనాలను గుట్టుచప్పుడు కాకుండా రాత్రుల్లో నాటి వెళ్లారు. గుర్తించిన బాధితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు పొలానికి వెళ్లి విచారించారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

రెవెన్యూ అధికారులను అడ్డగించిన అక్రమార్కులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: తుంగభద్ర నది నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని జరిమానా విధించినట్లు తహసీల్దార్ రమాదేవి తెలిపారు. సోమవారం నదిలో రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. దాదాపు 10 ట్రాక్టర్లలో పారిపోగా.. దొరికిన మూడు ట్రాక్టర్ల యజమానులకు ఒక్కో ట్రాక్టర్‌కు రూ.పది వేల జరిమానా విధించినట్లు తహసీల్దార్ రమాదేవి తెలిపారు. నదిలో రెవెన్యూ అధికారులనే ఇసుక అక్రమార్కులు బెదిరింపులకు గురిచేసినట్లు సమాచారం.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

గోనెగండ్ల,న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని గోనెగండ్ల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్వీ రామాంజినేయులు అన్నారు. సోమవారం గోనెగండ్ల సొసైటీలో మండల తెదేపా కన్వీనర్ తిరుపతయ్య ఆధ్వర్యంలో రైతులకు యూరియా ఎరువు పంపిణీ చేశారు. కార్యదర్శి చంద్రశేఖర్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు వచ్చి మృత్యువాత

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలోని ఎల్లెల్సీ కాల్వలో స్నానానికి వెళ్లిన శ్రీనివాసులు(57) అనే వ్యక్తి మృతదేహం సోమవారం అనుమానాస్పదస్థితిలో లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కోడుమూరుకు చెందిన శ్రీనివాసులు హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీనివాసులు చిన్నమ్మ మృతి చెందడటంతో ఆదివారం ఆమె అంత్యక్రియలకు వచ్చాడు. అంత్యక్రియల అనంతరం మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి స్నానం చేసేందుకు ఎల్లెల్సీ కాల్వకు వెళ్లాడు. నీటిలో మునిగి గల్లంతయ్యాడు. ఈ విషయాన్ని తోడుగా వెళ్లిన ఇద్దరు వ్యక్తులు తమకు చెప్పలేదని శ్రీనివాసులు భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. శ్రీనివాసులు మృతదేహం సోమవారం కాల్వ మెట్ల వద్ద లభ్యమైంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ శ్రీనివాసులు తెలిపారు.

శ్రీనివాసులు (పాత చిత్రం)

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కోడుమూరు, న్యూస్‌టుడే: కోడుమూరు మండలం వర్కూరు గ్రామ పరిధిలోని ఎల్లెల్సీ కాల్వలో సోమవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. మృతుడి వయసు దాదాపు 50 ఏళ్లు ఉంటుందని అన్నారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలిస్తే సర్కిల్ ఇన్‌స్పెక్టరు 9121101070, ఎస్సై 9121101071 చరవాణులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

వైద్యులు సరిగా స్పందించ లేదు

నందవరం, ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నందవరం మండలంలోని ముగతిలో బాణాల మౌనిక గర్భంలోనే శిశువు, చికిత్స పొందుతూ ఆమె మృతిపై సోమవారం నందవరం పీహెచ్‌సీ వైద్యురాలు రేవతి విచారణ జరిపారు. ముగతిలో మౌనిక భర్త జాన్, అత్తమామలు సుజ్ఞాన్, సుశీలమ్మలను కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారు స్పందిస్తూ నొప్పులతో మౌనిక ఇబ్బంది పడుతుంటే కాన్పు కోసం ఆసుపత్రికి తీసుకెళ్లామన్నారు. అక్కడ ఉన్న వైద్యులు, సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా.. ఆందోళన చెందవద్దని సాధారణ కాన్పు చేస్తామని.. పట్టించుకోలేదని చెప్పారు. పరిస్థితి విషమించిన తర్వాత కర్నూలుకు తీసుకెళ్లమని చెప్పారని అన్నారు. అంబులెన్స్‌లో తీసుకెళ్దామనుకుంటే డ్రైవర్లు తమకు 30కి.మీ. వరకు తీసుకెళ్లేందుకు అనుమతి ఉందని, అక్కడి నుంచి మరో వాహనంలో తీసుకెళ్లండని చెప్పారన్నారు. దీంతో అంబులెన్స్ కోసం గంట వరకు నిరీక్షించాల్సి వచ్చిందని తెలిపారు. చివరికి ఆలస్యంగా కర్నూలుకు తీసుకెళ్లామన్నారు. దీంతో సకాలంలో సరైన వైద్య సేవలందక తల్లీబిడ్డ ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ వైద్యురాలి వెంట సిబ్బంది ఉన్నారు.

కుటుంబ సభ్యులను విచారిస్తున్న వైద్యురాలు రేవతి

ధర చూపి దగా

■ దుకాణాల్లో పత్తి కొనుగోలులో గోల్‌మాల్
■ తూకాల్లో మోసాలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు పట్టణంతో పాటు నందవరం, గోనెగండ్ల మండలాల్లో బయట దుకాణాల్లో పత్తి కొనుగోళ్లలో గోల్‌మాల్ జరుగుతోంది. ఎక్కువ ధర ఆశ చూపి తూకాల్లో మోసాలకు పాల్పడుతూ రైతులను దోచుకుంటున్నారు. తనిఖీలు చేసి మోసాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. కొందరు లారీల కొద్దీ పత్తి కొని వ్యాపారంలో అరకొర లెక్కలు చూపి మార్కెట్ ఆదాయానికి గండికొడుతున్నారు.

లక్ష ఎకరాల్లో పత్తి సాగు

ఉప విభాగంలో లక్ష ఎకరాల్లో పత్తి సాగు చేశారు. అనుకోని వర్షాలతో పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో చాలా మంది రైతులు భారీగా నష్టపోయారు. పత్తి ఎకరానికి ఐదారు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. అధిక ధర ఆశ చూపి వ్యాపారులు రైతులకు ఎర వేస్తున్నారు. కానీ తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. బయట దుకాణాల్లో వారి మోసాలు తెలియక రైతులు పత్తి విక్రయిస్తున్నారు. కొందరు రైతులు రెండు నుంచి నాలుగైదు క్వింటాళ్ల పత్తిని అమ్ముకుంటున్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతుల నుంచి వ్యాపారులు కొంటున్నారు. దాదాపు 30దుకాణాల్లో పత్తి కొనుగోలు చేస్తున్నారు. దుకాణాల్లో కొందరు మాత్రమే మార్కెట్ లైసెన్స్ తీసుకున్నారు. చాలా మంది అనధికారికంగా పత్తిని కొని తూకాల్లో మోసం చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు.

దుకాణంలో కొన్న పత్తిని లారీలో లోడ్ చేస్తున్న హమాలీలు

అక్రమంగా వసూలు

బయట దుకాణాల్లో రోజు వెయ్యి నుంచి రెండు వేల క్వింటాళ్లు కొంటున్నారు. సీజన్‌లో రోజుకు రూ.50లక్షల నుంచి రూ.కోటి విలువైన పత్తిని దుకాణాల్లో కొంటున్నారు. లైసెన్స్ తీసుకున్న దుకాణదారులు వందలాది క్వింటాళ్ల పత్తి కొన్నా లావాదేవీల్లో పత్తి కొన్నట్లు చూపకుండా మార్కెట్ శాఖకు సెస్సు ఎగ్గొడుతున్నారు. ఏటా పత్తి కొనుగోలు దుకాణాలు ఇబ్బడిముబ్బడిగా వెలుస్తుండటం ఇందుకు తార్కాణం. దుకాణాల్లో కొన్న పత్తిని వాహనాల్లో లోడ్ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నప్పుడు మార్కెట్ సిబ్బంది కొందరు వాహన సామర్థ్యంను బట్టి రూ.500ల నుంచి రూ.1000లకు వసూలు చేస్తున్నారు. రోజు రూ.10వేల వరకు అక్రమంగా వసూలు చేస్తూ మార్కెట్ ఆదాయానికి గండి కొడుతున్నారు. దుకాణాల్లో అక్రమాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

సేవాగుణం అలవర్చుకోవాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రతిఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ, ఆల్‌మేవా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం శ్రీచక్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో పలువురు ఉద్యోగులను పరీక్షించారు. సలహాలు, సూచనలు ఇచ్చారు. మందులు అందజేశారు. కార్యక్రమంలో డీఎండబ్ల్యూవో సబిహా పర్వీన్, ఆల్ మేవా జిల్లా అధ్యక్షుడు రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ డాక్టర్ సిరి

ఉస్మానియాలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : నగరంలోని పాతబస్తీలో ఉన్న ఉస్మానియా కళాశాలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ సయ్యద్ సమీవుద్దీన్ ముజమ్మిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ చదవాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 22 నుంచి 24వ తేదీ వరకు పత్రాల పరిశీలన ఉంటుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ?: ఇందిరా గాంధీనగర్, అశోక్‌నగర్‌లలో మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. శుభ్రం చేయాలి. **- లక్ష్మణ్**

?: గణేష్‌నగర్‌లోని వీధుల్లో వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. **- ప్రసన్న**

✔: సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం.

- నగరపాలక సంస్థ అధికారులు

ఉపన్యాస పోటీలతో నాయకత్వ లక్షణాలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు అలవడుతాయని కరస్పాండెంట్ అమీర్ అజీజ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని ఐడెల్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం 'సెల్‌ఫోన్ వినియోగం- వాటి ప్రభావం' అన్న అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన లతీఫాబేగం, హాజిరా, అబ్దుల్ రహీమ్‌కు కరస్పాండెంట్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

విజేతలతో ఉపాధ్యాయులు

పోటీలకు హాజరైన విద్యార్థులు

రోడ్డుపైనే నిరీక్షణ.. ప్రయాణికుల వేదన

● ప్రధాన కూడళ్లలో బస్ షెల్టర్లు లేక సమస్య

● ఉన్నవి తొలగించారు.. నిర్మాణం మరిచారు

ఇది పెద్దాసుపత్రి ముందున్న ఎన్టీఆర్ కూడలి. నంద్యాల, నందికొట్కూరు, అనంతపురం మార్గాల్లోని వివిధ గ్రామాలకు వెళ్లే వారు బస్సుల కోసం ఇక్కడ పెద్ద సంఖ్యలో ఎదురు చూస్తుంటారు. ఇక్కడ షెల్టరు లేక ఇబ్బంది పడుతున్నారు.

బిర్లాగేటు సమీపంలో కూడా ప్రయాణికులు రహదారిపై నిల్చునే బస్సుల కోసం ఎదురు చూస్తుంటారు. దీనివల్ల వాహనదారులు ఇబ్బందులు పడటంతో పాటు ప్రయాణికులు ప్రమాదాల బారినపడుతున్నారు.

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని ప్రధాన రహదారులు.. కూడళ్లలో అవసరమైన చోట బస్ షెల్టర్లు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. బస్టాండుకు రాలేని ప్రజలు వివిధ పట్టణాలు, గ్రామాలకు వెళ్లేందుకు ఆయా రహదారుల్లోని బస్టాపుల వద్ద బస్సులు ఎక్కుతుంటారు. అలాంటి చోట్ల షెల్టర్లు నిర్మించాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో కొన్నిచోట్ల ఉన్న వాటిని కూడా కొన్నేళ్ల కిందట తొలగించారు. మళ్లీ నిర్మించలేదు. దీంతో ప్రయాణికులు బస్సులు వచ్చే వరకు రోడ్డు పైనే నిల్చుని నిరీక్షిస్తూ.. ఎండ.. వానకు ఇబ్బందులు పడుతున్నారు.

ఎక్కడెక్కడ అవసరం

కర్నూలు నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం రాజ్‌విహార్, కలెక్టరేట్, వినాయక ఘాట్, సి.క్యాంపు, నంద్యాల చెక్‌పోస్టు, బిర్లాగేటు, గుత్తిరోడ్డు, బళ్లారి చౌరస్తా, వై.జంక్షన్, కొత్త బస్టాండ్ సమీపం, హైదరాబాద్ రోడ్డులో ఎదురు చూస్తుంటారు. ఈ ప్రాంతాల్లో బస్ షెల్టర్లు లేకపోవడంతో నిత్యం వేలాదిమంది ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు.

పరిశీలన

సి.క్యాంపు కూడలిలో నిత్యం నంద్యాల, నందికొట్కూరు, ఆత్మకూరు వైపు వెళ్లే ప్రయాణికులు వేలాదిమంది బస్సుల కోసం నిరీక్షిస్తుంటారు. ఇక్కడున్న బస్సు షెల్టరులో కొంతమంది దుకాణాలు వేసుకున్నారు. దీంతో పెద్ద సంఖ్యలో జనం నడిరోడ్డుపై నిల్చోవడం.. బస్సుల కోసం పరుగులు తీస్తుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ప్రమాదాలు జరిగే ఆస్కారముంది.

ప్రతిపాదనలకే పరిమితం

నగరంలో గతంలో పలు కూడళ్ల వద్ద చిన్నపాటి బస్ షెల్టర్లు ఉండేవి. ప్రయాణికులకు కాస్త నీడనిచ్చేవి. ఇవి అధ్వానంగా మారాయని.. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని 2023 జూన్‌లో 25 వరకు షెల్టర్లను తొలగించారు. తర్వాత నగరంలో 42 బస్ షెల్టర్లను ఆధునికీకరించాలని నగరపాలక అధికారులు నిర్ణయించినా అవి పత్రాలకే పరిమితమైంది. నేటికీ ఒక్క షెల్టరు కూడా ఏర్పాటు కాలేదు. ప్రధాన కూడళ్లలో ఎవరైనా స్వచ్ఛందంగా షెల్టర్లను నిర్మిస్తే అక్కడ వారు ప్రకటనలను ఏర్పాటు చేసుకోవచ్చని.. దాని ద్వారా ఆదాయం వస్తుందని అధికారులు చెబుతున్నారు. ఇలా ఒకరిద్దరు ముందుకొచ్చినా ఆదాయం లేదని వెనుకంజ వేశారు.

కనీస పింఛను అమలు చేయాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్లకు కనీస పింఛను అమలు చేయాలని ఈపీఎఫ్ పెన్షనర్ల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.సుధాకరప్ప డిమాండ్ చేశారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కనీస పింఛను అమలు చేయాలని కోరుతూ వివిధ సంఘాల విశ్రాంత ఉద్యోగులు సోమవారం అశోక్‌నగర్‌లోని పీఎఫ్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ఉద్యోగులుగా సేవలందించిన వారికి వృద్ధాప్యంలో కనీస అవసరాలకు సరిపడా పింఛను రాకపోవడం బాధాకరమన్నారు. 2014లో ఎన్నికల సమయంలో కనీస పింఛను అందజేస్తామని ఇచ్చిన మాటను ప్రధాని నిలబెట్టుకోవాలని కోరారు. కనీస పింఛను రూ.9 వేలు ఇచ్చేలా పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం పీఎఫ్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వివిధ విశ్రాంత ఉద్యోగుల సంఘాల నాయకులు దివాకర్, యాకోబు, మహేశ్వరరావు, సాయిబాబా, నాగిరెడ్డి, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న విశ్రాంత ఉద్యోగులు

కేంద్ర మంత్రికి స్వాగతం

కేంద్ర మంత్రిని శాలువాతో సత్కరిస్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

ఓర్వకల్లు న్యూస్‌టుడే : పిన్నాపురంలోని గ్రీన్‌కో విద్యుత్తు ప్రాజెక్టు సందర్శన, పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం సోమవారం ప్రత్యేక విమానంలో ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర విద్యుత్తుశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్‌పాటిల్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేశారు. శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన అక్కడి నుంచి హెలికాప్టర్‌లో గ్రీన్‌కో పరిశ్రమకు వెళ్లారు.

తల్లిదండ్రులను పట్టించుకోకుంటే జైలుశిక్ష

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : తల్లిదండ్రులను పట్టించుకోకుండా వదిలేసిన పిల్లలకు చట్ట ప్రకారం మూడు నెలల జైలుశిక్ష, రూ.5 వేల జరిమానా విధించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి హెచ్చరించారు. స్థానిక మద్దూర్‌నగర్‌లోని అమ్మ వృద్ధాశ్రమం, బి.క్యాంపులోని మన వృద్ధాశ్రమంలో సోమవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆశ్రమాల్లోని వసతులను పరిశీలించారు. అనంతరం వృద్ధులతో సమావేశమై చట్టాలు, వృద్ధుల హక్కులపై అవగాహన కల్పించారు. న్యాయ సహాయం కోసం 15100 టోల్‌ఫ్రీ నంబరును సంప్రదించాలని సూచించారు. లీగల్ ఎయిడ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, న్యాయవాదులు రాంపుల్లయ్య, పాపారావు కర్నూలు పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు మద్దిలేటి, సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి లీలా వెంకటశేషాద్రి

శివ సన్నిధానం.. దేదీప్యమానం

★ కార్తిక చివరి సోమవారం కిటకిటలాడిన శైవక్షేత్రాలు

సూర్యనారాయణస్వామి మూలవిరాట్టుకు హారతి ఇస్తున్న అర్చకుడు

జగన్నాథగట్టు రూపాల సంగమేశ్వర ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

గోశాల కేంద్రంలో కార్తిక దీపోత్సవంలో మహిళలు

బుగ్గ రామేశ్వర ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

శివలింగానికి ప్రత్యేక అలంకరణ

కార్తిక మాసం చివరి సోమవారం శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. కర్నూలు నగరంలోని ఆలయాలతో పాటు జగన్నాథగట్టుపై ఉన్న రూపాల గుడి, ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గలోని బుగ్గ రామేశ్వర ఆలయం పెద్ద సంఖ్యలో భక్తులతో కిటకిటలాడాయి. శివలింగాలకు అభిషేకాలు చేసి.. ప్రత్యేకంగా అలంకరించారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

– న్యూస్‌టుడే, కర్నూలు ఆధ్యాత్మికం, ఓర్వకల్లు

భద్రావతి భావనారాయణస్వామి ఆలయంలో దీపాలంకరణ

పాతబస్తీ చిన్నఅమ్మవారిశాలలో ధన్వంతరి హోమంలో భక్తులు →

టెన్నికాయిట్ ఎంపిక పోటీలు రేపు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని బి.క్యాంపులో ఉన్న సిల్వర్ జూబ్లీ క్రీడా మైదానంలో ఈనెల 19వ తేదీన కర్నూలు జిల్లా సబ్‌జూనియర్ టెన్నికాయిట్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం కార్యదర్శి రమణ సోమవారం తెలిపారు. 2011 జనవరి 1 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. వివరాలకు 9398401721 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపేయాలి

భిక్షాటన చేస్తూ నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని, పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. అన్ని వైద్య కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. లేని పక్షంలో ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అఖండ, ఉపాధ్యక్షుడు రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర, నగర నాయకులు నరసింహ, అస్లాం, జనార్దన్, చక్రి, ఉరుకుందు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పశు సంవర్ధకశాఖ డీడీకి అభినందనలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : పశు సంవర్ధక శాఖ కర్నూలు డివిజన్ ఉప సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన డా.వసంతలక్ష్మిని సోమవారం ఆ శాఖ అధికారుల సంఘం అధ్యక్షుడు డా.నాగరాజు, ప్రధాన కార్యదర్శి డా.గిడ్డయ్య, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు డా.సుభాన్‌బాషా, డా.మల్లన్న, డా.ధనుంజయుడు, డా.వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

డీడీ వసంతలక్ష్మికి పుష్పగుచ్ఛాలు అందిస్తున్న ఉద్యోగులు

ఎకరాకు పది క్వింటాళ్ల పత్తి కొనుగోలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : సీసీఐ వారు ఎకరానికి పది క్వింటాళ్ల చొప్పున పత్తి కొనుగోలు చేస్తారని జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి పీఎల్ వరలక్ష్మి తెలిపారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో తొమ్మిది పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లు జరుగుతున్నట్లు సోమవారం ఆమె వెల్లడించారు. పత్తిని మద్దతు ధరకు అమ్ముకోదలచిన రైతులు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కిసాన్ కపాస్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. తేమ 12 శాతానికి మించకుండా పత్తిని జిన్నింగ్ మిల్లులకు తీసుకెళ్లాలని సూచించారు. రైతులు స్లాట్ బుకింగ్ చేసుకొని మూడు పర్యాయాలు కొనుగోలు కేంద్రానికి వెళ్లకపోతే వారి స్లాట్ రద్దవుతుందని వివరించారు.

పాడి రైతులకు అవగాహన కల్పించండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలు, రాయితీలపై పాడి రైతులకు అవగాహన కల్పించాలని కర్నూలు డివిజన్ డీడీ డా.వసంతలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని ఆ శాఖ కార్యాలయంలో సోమవారం ఆమె డివిజన్‌లోని ఏడీలతో సమావేశం నిర్వహించారు. మూగజీవాలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

విమానాశ్రయం నిర్వహణకు రూ.3.49 కోట్లు మంజూరు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు విమానాశ్రయాన్ని ఏడాది పాటు నిర్వహించేందుకు ఏపీ ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ టెండర్లు నిర్వహించగా వీఎల్‌జీ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ సంస్థ దక్కించుకుంది. ఎయిర్‌పోర్ట్ నిర్వహణకు గాను ప్రభుత్వం ఏపీఏడీసీఎల్ ద్వారా రూ.3.49 కోట్లను వీఎల్‌జీ గుత్తేదారు సంస్థకు విడుదల చేయనుంది. ఈ మేరకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎయిర్‌పోర్ట్) శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎం.టి.కృష్ణబాబు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

పుట్టపర్తికి వెళ్లిన జేసీ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈనెల 19న శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తికి రానున్న నేపథ్యంలో కర్నూలు జిల్లా సంయుక్త కలెక్టర్ నూరుల్ ఖమర్‌కు అక్కడ పలు బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు ఆయన సోమవారం పుట్టపర్తికి బయలుదేరి వెళ్లారు.

రహదారి నిర్మించాలంటూ ధర్నా

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : నగర శివారులోని నంద్యాల రోడ్డు నుంచి శ్రీనిలయం కాలనీ, అనాథ దివ్యాంగ బాలల ఆశ్రమం, టీజీ నగర్ మీదుగా ఆర్టీవో కార్యాలయానికి వెళ్లే మార్గంలో నూతన రహదారి నిర్మించాలని ఆయా కాలనీల సంఘాల ప్రతినిధులు రాజేశ్వరి, మౌనిక, ధనలక్ష్మి, ఎర్రిస్వామి, హర్షవర్ధన్‌రెడ్డి, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకుడు ఇరిగినేని పుల్లారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. కార్యక్రమంలో ఆయా కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు, కాలనీ వాసులు

నగరపాలక పీజీఆర్‌ఎస్‌కు 26 వినతులు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర వాసులు ఇచ్చే వినతులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆయా విభాగ అధికారులను ఆదేశించారు. ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి 26 వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్తు ఛార్జీలు తగ్గిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మరిచారని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, నగర కార్యదర్శి రాముడు విమర్శించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

ఓర్వకల్లు : అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడిన ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి చెందిన కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన బాధితులను పరామర్శించారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 20 జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహులు పిలుపునిచ్చారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : పబ్లిక్ పరీక్షలు రాయబోయే పాఠశాల, కళాశాల విద్యార్థులకు సైకాలజిస్టులు, విద్యావేత్తలు, కెరీర్ కౌన్సిలర్లతో అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరుతూ సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయిఉదయ్, రంగప్ప తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : అర్హులైన పేదలకు నగరంలో స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం నగరంలోని సచివాలయం-4 ముందు సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. పార్టీ పాతనగరం కార్యదర్శి రాజశేఖర్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

పతకాలపై గురి.. పోటీల్లో విజయభేరి

✧ విలువిద్యలో రాణిస్తున్న కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : నగరంలోని కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న పలువురు విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారు. ఇక్కడ చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇస్తున్నారు. వివిధ ఆటల్లో శిక్షణ ఇస్తున్నారు. దీన్ని అందిపుచ్చుకున్న పలువురు విద్యార్థులు తమకు ఇష్టమైన ఆట నేర్చుకుని విజయాల బాట పడుతున్నారు. విలువిద్య (ఆర్చరీ)పై ప్రత్యేక శ్రద్ధతో సాధన చేస్తున్నారు. వీరిలో మాధురి, జయంత్ పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సాధిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

మాధురి.. గెలుపు బాట

కేంద్రీయ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న బి.మాధురి విలువిద్యలో అద్భుత ప్రతిభ చూపుతోంది. సైన్యంలో పనిచేసిన తండ్రి బి.మధులేటి మృతి చెందారు. అప్పటి నుంచి తల్లి బి.మాధవి కుమార్తెను చదివిస్తున్నారు. క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్నారు. అమ్మ కష్టమే తనలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదల పెంచిందని మాధురి చెబుతోంది. క్రీడా కోటాలో ఉద్యోగం తెచ్చుకోవాలన్న లక్ష్యంతో ఆర్చరీలో శిక్షణ పొందుతున్నట్లు తెలిపింది. ● 2024 జూన్, డిసెంబరులో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించింది. ● 2025 అక్టోబరులో జరిగిన పోటీల్లో రజతం అందుకుంది. ● 2024 జూన్‌లో జరిగిన కేంద్రీయ విద్యాలయాల రీజనల్ క్రీడల్లో 30 మీటర్ల ఆర్చరీలో స్వర్ణం, 20 మీటర్లలో కాంస్య పతకం గెలుచుకుంది. జాతీయ స్థాయిలో రాణించడమే తన లక్ష్యం అంటోంది మాధురి.

జయంత్.. రాష్ట్రస్థాయికి ఎంపిక

6వ తరగతి చదువుతున్న బి.జయంత్ ఆర్చరీ పోటీల్లో రాణిస్తూ గుర్తింపు పొందాడు. నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో నెల రోజుల కిందట జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో రజత పతకం సొంతం చేసుకున్నాడు. త్వరలో రాష్ట్రస్థాయిలో జరుగనున్న ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో కేవీ రీజనల్ స్థాయిలో జరుగనున్న ఆర్చరీ పోటీలకు కూడా ఎంపికయ్యాడు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో పతకాలు సాధించాలన్న లక్ష్యంతో శిక్షకుడు ఎన్‌వీ రాజు వద్ద మెలకువలు తెలుసుకుంటూ సాధన చేస్తున్నట్లు ఈ విద్యార్థి చెబుతున్నాడు.

సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : వీఆర్ఏలకు పేస్కేల్ జీతాలు అమలు చేయాలని, నామినీలను రెగ్యులర్ చేయాలని ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బందగీ, జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని, అక్రమ డ్యూటీలు రద్దు చేయాలని కోరుతూ ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాస్వామి, గౌరవాధ్యక్షుడు రామాంజనేయులు, నాయకులు మహేష్, భీమలింగ, నాగరాజు, చంద్రయ్య, వీరేష్, వెంకటరాముడు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న వీఆర్ఏలు

పంచాయతీలకు స్టాంపు డ్యూటీ చెల్లించాలి

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : గ్రామ పంచాయతీలకు రెండేళ్లుగా పెండింగ్ ఉన్న స్టాంపు డ్యూటీలను తక్షణమే చెల్లించాలని కర్నూలు మండలం ఇ.తాండ్రపాడు, దేవమాడ, దిన్నెదేవరపాడు, నందనపల్లె సర్పంచులు బాలపీరా, ఈశ్వరయ్య, మాధవస్వామి, మాధురి కోరారు. ఈమేరకు కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మకు సోమవారం వారు వినతిపత్రం అందజేశారు.

జూదరుల అరెస్టు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : పంచలింగాల పరిధిలో నిర్వహిస్తున్న జూద కేంద్రంపై ఆదివారం దాడి చేసినట్లు కర్నూలు తాలూకా పోలీసులు తెలిపారు. నలుగురు జూదరులను అరెస్టు చేసి రూ.13,500 వేలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీరిపైన కేసు నమోదు చేశారు. వీరిలో గతంలో పలుమార్లు పట్టుబడిన జూదం నిర్వాహకుడు కర్నూలుకు చెందిన కొమ్ము రవి ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

డిప్యూటీ సూపరింటెండెంట్ల నియామకం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : సర్వజన వైద్యశాల డిప్యూటీ సూపరింటెండెంట్లుగా డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీబాయిని నియమించారు.

IN THE COURT OF THE FAMILY COURT JUDGE: KURNOOL
FCGOP No: 49/2025

Kandula Ramesh - Petitioner
-Vs-
Kandula Harika - Respondent

NOTICE

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడం ఏమనగా, పై అర్జిదారుడు మైనర్లు అయిన Kandula Odyana and Kandula Parnika లకు గార్డియన్‌గా నియమించమని పై కోర్టులో పై నెంబరు అర్జిదాఖలు చేసియున్నారు. పై నెంబరు అర్జీపై ఎవరికైన ఆక్షేపణలు ఉన్న ఎడల 18-12-2025వ తేదిన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు నందు స్వయంగా కాని, వకీలు ద్వారా ఏమైన ఆక్షేపణలు తెలుపుకోవచ్చును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
Sd/- K.Sreedhar, Advocate
Kurnool. Cell: 94400 92490.

(c) eenadu

పచ్చని పంట పసిడి వర్ణం

కాల్వలు నిండుగా ప్రవహించాయి.. కాలం 'వరి'ంచింది.. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్‌లో 72,703 హెక్టార్లలో వరి సాగైంది. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో పంట చేతికి వచ్చి బంగారు వర్ణంతో మెరిసిపోతుండగా.. కొన్ని ప్రాంతాల్లో పచ్చగా కళకళలాడుతోంది. పసులూరు ప్రాంతంలో ఓవైపు పండిన పంట కోతకు సిద్ధమవగా.. దానిపక్కనే పచ్చదనంతో మనసును దోచుకుంటోంది. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

20న ఉద్యోగ మేళా

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ సంస్థలో ఉద్యోగాల భర్తీ కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారిణి పి.దీప్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీన నగరంలోని సి.క్యాంపులో ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో మేళా ప్రారంభం అవుతుందన్నారు.

విజయ దుర్గ

ఆదోని పట్టణం విజయనగర్ కాలనీకి చెందిన బి.దుర్గ హ్యాండ్‌బాల్‌లో రాణిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఈ బాలిక పట్టుదలను పీఈటీ కృష్ణ గుర్తించారు. ఉదయం, సాయంత్రం గంట పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. బరిలో దిగితే.. గెలుపు విజయానికి ప్రతీకగా నిలుస్తుంది. మెరుపులాంటి వ్యూహాలతో ప్రత్యర్థులను అయోమయానికి గురిచేసి తన జట్టు విజయానికి కృషి చేస్తోంది. కర్నూలు నగరంలో గత నెలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరచి జిల్లా జట్టులో స్థానం సంపాదించింది. గత వారం విజయవాడలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో అండర్-17 జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటింది. – న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

మానుకు మంట

▶▶ రహదారుల వెంట చెట్లకు రక్షణ కరవు
▶▶ ముఠాగా ఏర్పడి నరికివేత

రహదారుల వెంట చెట్లకు రక్షణ కరవైంది. అక్రమార్కుల గొడ్డలి వేటుకు నేలవాలుతున్నాయి. జిల్లాలో 1,657.684 కి.మీ.ల పొడవునా ఆర్‌అండ్‌బీ రహదారులు, 1,884.674 కి.మీ. పొడవునా పంచాయతీ రహదారులు ఉన్నాయి. వీటికి ఇరువైపులా ఏళ్ల కిందట నాటిన మొక్కలు భారీ వృక్షాలయ్యాయి. ఇందులో వేప, చింత, మర్రి, ఇతర చెట్లు ఉన్నాయి. వీటికి మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉండటంతో అక్రమార్కులు రాత్రికి రాత్రే పడగొడుతున్నారు. ముందుగా చెట్టు మొదళ్లలో 'నిప్పు' పెడతారు. కొంత భాగం కాలిన వెంటనే అక్రమార్కులు గొడ్డళ్లు, రంపాలతో కోసి తరలిస్తున్నారు. మరి కొన్నిచోట్ల ముందుగా పెద్దపెద్ద కొమ్మలను నరికి.. ఆ తర్వాత రంపాలతో కోసి తీసుకెళ్తున్నారు. ఆయా శాఖల అధికారుల వద్ద లెక్కాపత్రం లేకపోవడం అక్రమార్కులకు కలిసి వస్తోంది. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం, పాణ్యం

ఎవరూ పట్టించుకోక

■ నంద్యాలలో ముగ్గురు కలప స్మగ్లర్లు ప్రత్యేకంగా వేప చెట్లను మాత్రమే నరికిస్తూ పెద్దఎత్తున కూడబెట్టుకున్నారు. గిరిజనుల చేత నరికించి టింబర్ డిపోలకు గుట్టుగా విక్రయిస్తున్నారు.

■ నంద్యాల-ఆత్మకూరు రహదారిలో బండిఆత్మకూరు-పార్నపల్లి మార్గంలో ఉన్న వేప చెట్లను కొన్ని నెలల కిందట నరికేశారు. ఓ అటవీ అధికారి సాయంతో టింబర్ డిపో యజమానులు కోత మిషన్లతో చెట్లను కూల్చివేసినప్పటికీ కేసు నమోదు చేయలేదు. ఓ నేత సమీప బంధువులే నరికివేయించారన్న ఆరోపణలున్నాయి.

■ పాణ్యం-బనగానపల్లి ఆర్‌అండ్‌బీ రహదారిపై ఉన్న వేప చెట్లపై అక్రమార్కులు గురి పెట్టారు. ఒకదాని తర్వాత ఒకటి నరికేస్తూ తరలిస్తున్నారు. పాణ్యం నూలు మిల్లులో పెద్ద ఎత్తున ఉన్న చెట్లను అక్రమార్కులు ఇటీవల పెద్దఎత్తున నరికి కలపను విక్రయించి సొమ్ము చేసుకున్నారు.

నంద్యాల-నందికొట్కూరు మార్గంలో చెట్లను నరికేయడంతో ఇలా..

■ గడివేముల-నందికొట్కూరు రహదారిలో 30 ఏళ్ల కిందట అటవీశాఖ పాఠశాలలో పనిచేసిన ఓ ఉపాధ్యాయుడు విద్యార్థులతో 2 కి.మీ.ల నాటించిన మొక్కలు భారీ చెట్లుగా పెరిగాయి. వీటిల్లో చింత, వేప, కానుగ తదితర చెట్లు ఉన్నాయి. వీటికి ఇటీవల నిప్పు పెట్టారు. సగం కాలి అవి కింద పడిపోగానే రహదారికి అడ్డుగా ఉన్నాయంటూ తరలించుకుపోయారు.

వేప వృక్షాలపై గురి

నంద్యాల-ఆత్మకూరు, పాణ్యం-బనగానపల్లి, బనగానపల్లి-కోవెలకుంట్ల, నంద్యాల-నందికొట్కూరు, చాగలమర్రి-శిరివెళ్ల, డోన్-బనగానపల్లి తదితర రహదారులను ఆనుకుని పెద్దఎత్తున వేప చెట్లు ఉన్నాయి. వేప కలపను ఇంటి తలుపులతోపాటు కిటికీలు, చౌకట్లకు పెద్దఎత్తున వాడుతుంటారు. ఈ కలపకు బహిరంగ విపణిలో ఎక్కువగా డిమాండ్ ఉంది. వేప చెట్లను నరికి టింబర్ డిపోల్లో నేరుగా తీసుకెళుతున్నా అటవీ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. గత ఏడాదిలో రాష్ట్ర రహదారుల వెంబడి ఉన్న వందలాది వేప చెట్లు గొడ్డలి వేటుకు గురయ్యాయి. మిడుతూరు సమీపంలో పొలాలకు అడ్డుగా ఉన్నాయని పెద్ద చెట్లను నరికేస్తుండగా అటవీ అధికారులు కేసు నమోదు చేశారు.

బేల్దారు దొరపల్లె జోర్దార్

భవన నిర్మాణ పనుల్లో కార్మికులు

డోన్, న్యూస్‌టుడే: కష్టాన్ని ఆయుధంగా చేసుకొని.. నరాల బిగువును శక్తిగా మలిచి ఒక్కో ఇటుక పేర్చుతూ ఉపాధి పొందుతున్నారు. సూర్యుడు ఉదయించక ముందే సద్ది మూటలతో బయలుదేరుతారు.. డోన్ మండలం దొరపల్లెకి చెందిన భవన నిర్మాణ కార్మికులు శ్రమకు కట్టు బానిసలుగా పేరొందారు. డోన్, కర్నూలు, అనంతపురం, గుత్తి తదితర ప్రాంతాలకు నిత్యం ఉదయమే రైలు, ఆటోల్లో వెళ్తుంటారు. ఇక్కడి యువకులు చాలా మంది న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ కేంద్రం)లో శిక్షణ పొందారు. నిర్మాణానికి సంబంధించి పలు అంశాల్లో నైపుణ్యం సంపాదించారు. 'పని'మంతులు కావడంతో నిర్మాణదారులు వీరికి ప్రాధాన్యం ఇస్తున్నారు. కార్మికులు, తాపీ మేస్త్రీలకు వారి నైపుణ్యాన్ని బట్టి రోజుకు రూ.600 నుంచి రూ.800 వరకు కూలి ఉంటుంది. సెంట్రింగ్ పనిచేసే కార్మికులకు రూ.500 నుంచి రూ.700 వరకు, కూలీలకు రూ.400 నుంచి రూ.500 వరకు లభిస్తుంది. కార్మికులంతా కలిసి నిత్యం రూ.4.80 లక్షల వరకు సంపాదిస్తున్నారు.

జనాభా 2,800
గృహాలు 730
కార్మికులు 800

కొలువు కల.. మాయగాళ్ల వల

దొర్నిపాడులో ఆందోళన చేస్తున్న బాధితులు

రూ.3 లక్షలు చెల్లించండి.. నెలకు రూ.40 వేల వేతనం వచ్చే కుర్చీలు 'కొలువు' దీరొచ్చని నమ్మించారు.. ఎక్కడి కెళ్లాల్సినవసరం లేదు.. ఇంట్లో ఉండే పని చేయొచ్చని మాటలు చెప్పారు.. మొదట కొందరికి ఉద్యోగాలిచ్చారు.. కొన్ని నెలలు వేతనాలు చెల్లించారు.. అది నమ్మి మరికొందరు అప్పులు చేశారు.. ఇంకొందరు బంగారు నగలు, ఆస్తులు తాకట్టు పెట్టి డబ్బులిచ్చారు. 1,200 మంది వద్ద రూ.35 కోట్ల వరకు వసూలు చేసి ఉడాయించారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

నలుగురు నట్టేట ముంచారు

● అనంతపురం జిల్లా గొడ్డుమర్రికి చెందిన అంతపు రాజారెడ్డి, నంద్యాల జిల్లా రుద్రవరం మండలం కొండమాయపల్లె గ్రామానికి చెందిన సింగతల ఉమామహేశ్వరెడ్డి, దొర్నిపాడుకు చెందిన బాచిరెడ్డి వీరారెడ్డి, బాచిరెడ్డి శ్రీకాంత రెడ్డి అనే నలుగురు జతగూడారు. 'హెల్త్ అండ్ వెల్త్ ఫైనాన్సియల్ సొల్యూషన్స్' పేరిట ఆరు నెలల కిందట కంపెనీ స్థాపించారు.

● కొందరికి రెండు, మూడు నెలలు వేతనాలు ఇచ్చారు. అక్టోబరు నుంచి జీతాలు రాకపోవడంతో బాధితులు దొర్నిపాడు, ఆళ్లగడ్డలోని పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. పోలీసులు కూపీ లాగడంతో గుట్ట రట్టైంది.

బ్యాంకుల్లో నిండిన బీరువాలు

● డబ్బుల కోసం తాకట్టు పెట్టే వారితో జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో దొర్నిపాడు, ఆళ్లగడ్డలోని బ్యాంకులు కిటకిటలాడిపోయాయి. ఓ బ్యాంకులో రెండు బీరువాలు నిండిపోవడంతో కొత్తవి కొనుగోలు చేశారు. ఆయా పలువురు బంగారు, స్థిరాస్తులు తనఖా పెట్టి దాదాపు రూ.20 కోట్ల రుణాలు పొందారు.

● రుణాల పంపిణీలో లక్ష్యాన్ని అధిగమించారంటూ ఓ బ్యాంకు ప్రతినిధికి పురస్కారం పొందారు. బ్యాంకుల్లో పని చేసే అప్రైజర్లకు సైతం లావాదేవీలు అధికంగా జరిగే సమయంలో సాధారణ నెలల్లో వచ్చే కమీషన్ కంటే అధికంగా కమీషన్లు వచ్చాయి.

65 ఏళ్ల వృద్ధురాలికీ ఉద్యోగం

● 'వెల్త్ అండ్ హెల్త్' సంస్థ విద్యార్హతలు, వయస్సుతో ప్రమేయం లేకుండానే డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది. 65 ఏళ్ల ఓ వృద్ధురాలికి సైతం ఉద్యోగం ఇచ్చారు. ఆమెకు కనీసం చదవడం, రాయడం రాదు. మోసపోయిన కొందరు బాధితులు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతుండగా దొర్నిపాడు గ్రామస్థులు మాత్రం ప్రధాన నిందితుడి మామ వీరారెడ్డిని దేవుడంటూ, ఆయనను అనుమానిస్తే ఊరుకోమంటూ హెచ్చరించారంటే ఎలా నమ్మించారో అర్థం చేసుకోవచ్చు.

జలహారతి

మహానందిలో గంగమ్మకు జలహారతి.. దీపారాధన చేస్తున్న మహిళ

కార్తిక మాసం చివరి సోమవారం నేపథ్యంలో శ్రీశైలం, మహానంది ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీశైలంలో ఉదయం 6 గంటల నుంచే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం భ్రమరాంబాదేవి, మల్లికార్జున స్వామివార్ల దర్శనానికి తరలొచ్చారు. ఉచిత, రూ.150 శీఘ్ర, రూ.300 అతిశీఘ్ర దర్శనం క్యూలైన్లు, రూ.500 ప్రత్యేక క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. దైవ దర్శనానికి 3 గంటల పాటు కంపార్టుమెంట్లలో నిరీక్షించారు. పాలు, అల్పాహారం, మంచినీటిని ఆలయాధికారులు పంపిణీ చేశారు. శ్రీశైలంలో గంగాధర మండపం, శివాజీగోపురం, ఆలయం వెనుక భాగంలో భక్తులు కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. మహానంది చిన్నకోనేరులోని గంగమ్మకు భక్తిశ్రద్ధలతో జలహారతులు ఇచ్చారు. – న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం, మహానంది

లేఖ అందుకో కానుక

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : గతంలో ఉత్తర ప్రత్యుత్తరాలతో అనుబంధాలు బాగుండేవి. తమ కష్టసుఖాలను అక్షరాల రూపంలో చెప్పుకొనేవారు. ఉత్తరాల కోసం ఎదురుచూసేవారు. చరవాణుల వాడకం విస్తృతమైంది. లేఖలు రాసేవారు కరవయ్యారు. ఈ నేపథ్యంలో గత సంస్కృతిని భావితరాలకు తెలియజేయడమే లక్ష్యంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో 'డాయి ఆఖర్' పేరుతో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో లేఖల పోటీలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ''లెటర్ టు మై రోల్ మోడల్'' అంశంపై వ్యాసం రాసే అవకాశం కల్పించింది.

బాగుంటే బహుమతి జాతీయ స్థాయి పోటీలో ప్రథమ బహుమతి రూ 50 వేలు, ద్వితీయ రూ.25 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేలు ప్రకటించారు. సర్కిల్ స్థాయిలో ప్రథమ బహుమతికి రూ.25 వేలు, ద్వితీయ రూ.10 వేలు, తృతీయ బహుమతిగా రూ.5 వేలు ఇవ్వనున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల తపాలా శాఖ సూపరింటెండెంటు అప్పలస్వామి పేర్కొన్నారు.

ఏ భాషలోనైనా.. ఏ వయస్సు వారైనా పోటీల్లో పాల్గొనొచ్చు. ఇన్‌లాండ్ లెటర్ కేటగిరీలో రాసేవారు 500 పదాలకు మించకుండా లేఖ పంపాలి. ఎన్వలప్ కేటగిరీలో రాసేవారు ఏ-4 సైజు తెల్లకాగితంపై వెయ్యి పదాలకు మించకుండా చూసుకోవాలి. లేఖతో పాటు జనవరి 2025 నాటికి వయస్సు ఎంత అనేది డిక్లరేషన్ ఇవ్వాలి. ఏ భాషలోనైనా లేఖ రాయొచ్చు.

ఎవరికి పంపాలి.. ఉత్తరాలను ఎంట్రీ ఫర్ డాయి ఆఖర్. 2025-26, సూపరింటెండెంటు ఆఫ్ పోస్టాఫీస్ (నంద్యాల, కర్నూలు) చిరునామాకు డిసెంబరు 8వ తేదీలోపు తపాలా శాఖకు పంపాలి.

స్థాయి పెంచారు.. సేవలు మరిచారు

నిరీక్షిస్తున్న బాధితులు

▶ డోన్ ప్రాంతీయ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు

గనుల ఖిల్లా.. రెండు జాతీయ రహదారుల కూడలి.. నెత్తు'రోడ్డు'తున్న నేల.. దీన్ని దృష్టిలో పెట్టుకొని డోన్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాంతీయ ఆసుపత్రిగా స్థాయి పెంచారు. 'వంద' పడలుగా మార్చారు. . ఇందుకు గత ప్రభుత్వం వైకాపా హయాంలో రూ.37 కోట్లు వెచ్చించారు. పట్టణ శివారులోని పదెకరాల్లో నిర్మించారు. ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభించారు.. స్థాయి పెంచినా అందుకు తగ్గట్లు వైద్యులు, సిబ్బందిని కేటాయించలేదు. రోగులు ఇప్పటికీ కర్నూలుకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. – న్యూస్‌టుడే, డోన్

రక్తనిల్వ కేంద్రం లేక..

డోన్ పరిధిలో పరిశ్రమలు ఎక్కువగా ఉండటం, రెండు జాతీయ రహదారులు ఉన్నాయి. నిత్యం ఏదో ఓ చోట ప్రమాదాలు జరుగుతుంటాయి. దీంతో క్షతగాత్రులకు రక్తం అత్యవసరం ఉంటుంది. ఇలాంటి సందర్భంలో స్థానిక ఆస్పత్రిలో రక్తనిల్వ కేంద్రం లేకుండాపోయింది. అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సి వస్తే కర్నూలుకు వెళ్లాల్సిందే.

అత్యవసరం అవస్థలు

● కంటి వైద్యులున్నా కేవలం పరీక్షలు నిర్వహించి మందులు మాత్రమే రాసిస్తున్నారు. పరికరాలు లేకపోవటంతో కేవలం పరీక్షలకే కంటి వైద్యం పరిమితమైంది.

● అత్యవసర వైద్యం అందించే ఐసీయూకు పరికరాలు కొరత వేధిస్తోంది. ఇవన్నీ వస్తే మానిటర్లు పెరగటంతో పాటు సిబ్బంది అవసరం ఉంటుంది.

● కీళ్ల వ్యాధులకు సంబంధించి చిన్నచిన్న పరీక్షలు, చికిత్సలు మాత్రమే చేస్తున్నారు. ఇందుకు అవసరమైన సి-ఆర్మ్ పరికరం లేకపోవటంతో పెద్ద ప్రమాదాలు జరిగితే శస్త్రచికిత్సలు చేసే వీలులేని పరిస్థితి ఉంది.

వేధిస్తున్న సిబ్బంది కొరత

● జనరల్ సర్జన్-1, గైనకాలజిస్టు-1, జనరల్ మెడిసిన్-2, స్టాఫ్ నర్సు-5, ఫార్మసిస్టు-1 ఖాళీలు ఉన్నాయి. హోమియో ఫార్మసిస్టే ఓపీ రాయడం గమనార్హం.

నీరు.. కరవు

● ఆస్పత్రి నిర్మాణ సమయంలోనే నాలుగు బోర్లు వేసినా నీళ్లు పడకపోవటంతో మున్సిపాలిటీ నీటినే వినియోగిస్తున్నారు. పైప్ లైన్ మరమ్మతులు గురైతే నీటికి ఇబ్బందులు తప్పవు. శుద్ధజల యంత్రం ఉన్నా మధ్యాహ్నానికే నీరు అయిపోతోంది. ''వైద్యులు, సిబ్బంది కొరత, యంత్ర పరికరాలు లేకపోవటంపై నివేదించామని, ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు ఆసుపత్రి పర్యవేక్షకులు డా.హనీఫ్'' తెలిపారు.

కర్నూలుకు వెళ్లాల్సిందే

రేడియాలజిస్టు లేక అల్ట్రాసౌండ్ గదికి తాళం

● అంతర్గత అవయవాల్లో లోపాలను గుర్తించే కీలకమైన అల్ట్రాసౌండ్ స్కాన్ యంత్రం ఉంది.. రేడియాలజిస్టు లేకపోవటంతో నిరుపయోగంగా మారింది. గదికి తాళం వేశారు. దీంతో పరీక్షల కోసం ప్రైవేట్ కేంద్రాలకు లేదా కర్నూలుకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

● సీటీ, ఎమ్మారై యంత్రాలు లేకపోవటంతో వైద్యులు రోగులను కర్నూలుకు రెఫర్ చేస్తున్నారు. గర్భిణులకు టిఫా స్కాన్ చేయించాలన్నా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిందే.

రైతేరాజు

ఐదేళ్లు సంరక్షణ.. నిరంతర ఆదాయం
ఆయిల్‌పామ్‌లో సస్యరక్షణ చర్యలు
6లో

ఆదరణ చూపుతేనే ఆసరా

మునిస్వామి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : ఆసరాగా ఉండాల్సిన కుమారుడు నడిరోడ్డుపై వదిలేశాడు. గూడు కరవై.. చూపు కానరాక అల్లాడుతున్నారు. అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తూ ప్రభుత్వం ఇచ్చే పింఛనుతో బతుకు బండి లాక్కొస్తున్నారు పగిడ్యాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎనుముల మునిస్వామి.. ఆయనకు భార్య, కొడుకు, కుమార్తె ఉన్నారు. పండ్లు, దుస్తులు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషించేవారు. పిల్లలిద్దరికి పెళ్లిళ్లు చేశారు. పదేళ్ల కిందట అనారోగ్యంతో చూపు కోల్పోయారు. రెండు కళ్లు కనిపించక ఇంటికే పరిమితమయ్యారు. ఆమె సపర్యలు చేసేది. ఐదేళ్ల కిందట భార్య కాలం చేయడంతో మునిస్వామి కష్టాలు మొదలయ్యాయి. ఇదే సమయంలో కుమారుడు అప్పులు చేశాడు. తమ డబ్బులు ఇవ్వాలంటూ అప్పులవాళ్లు ఒత్తిడి చేస్తుండడంతో చేసేదేమీలేక ఇంటిని అమ్మి రుణాలు చెల్లించారు. కష్టాలు తీరుతాయని అనుకుంటే మరింత చుట్టుముట్టాయి. భార్య లేకపోవడంతో పట్టించుకునేవారే కరవయ్యారు. ఇల్లు లేకపోవడంతో బతుకు భారంగా మారింది. ఆదరించి అక్కున చేర్చుకోవాల్సిన అప్పులన్నీ తీరిపోయాక కొడుకు తన భార్యాపిల్లలను తీసుకుని వెళ్లిపోయాడు. అంధుడైన తన తండ్రిని రోడ్డుపై వదిలేసి వెళ్లిపోయాడు.

రెట్టింపు చెల్లించనక్కర్లేదు..

☛ ఫాస్టాగ్ లేని వారికి ఊరట

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనాలకు ఫాస్టాగ్ లేకుంటే టోల్ రుసుం రెండింతలు చెల్లించాలి. ఇలాంటి వాహనదారులు ఇన్నాళ్లు నగదు రూపంలో లేదా యూపీఐ ద్వారా చెల్లించినా ఇదే నిబంధన వర్తించేది. ఈ నిబంధనను కేంద్ర ప్రభుత్వం సడలించింది. యూపీఐ ద్వారా 25 శాతం అదనంగా చెల్లిస్తే సరిపోతుంది. ఈ నిబంధన ఈ నెల 16వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. దీంతో ఫాస్టాగ్ లేని వాహనదారులకు యూపీఐ చెల్లింపులపై స్వల్ప ఊరట కలగనుంది. ఉదాహరణకు ఫాస్టాగ్ ఉన్న వాహనదారుడు రూ.100 టోల్ రుసుం చెల్లిస్తే.. ఫాస్టాగ్ లేనివారు నగదు రూపంలో రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. యూపీఐ ద్వారా అయితే రూ.125 చెల్లిస్తే సరిపోతుందని రాయలసీమ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్టు హెడ్ మదన్‌మోహన్ వెల్లడించారు. ఈ మేరకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ అయినట్లు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

చాపిరేవుల టోల్‌ప్లాజా

ఆధార్ లోపాలు.. అపార్ కష్టాలు

▶▶ నత్తనడకన నమోదు ప్రక్రియ ▶▶ 72 వేల మంది విద్యార్థులకు ఇక్కట్లు

ప్రతి విద్యార్థికి ఆధార్ తరహాలో ఒక ఐడీ ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అపార్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ)ను తీసుకొచ్చింది. ఈ ఐడీతో ప్రతి విద్యార్థికి ఒక డిజీ లాకర్ ఏర్పడుతుంది. ఇందులో ఒకటో తరగతి నుంచి ఆ విద్యార్థికి చెందిన అర్హత పత్రాలు, ఆధార్‌తో పాటు ఇతర పత్రాలన్నీ నిక్షిప్తమై ఉంటాయి. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చేపట్టిన అపార్ ఐడీ నమోదు ఇప్పటి వరకు 85 శాతమే పూర్తయింది. ఆధార్‌కార్డులోని సమాచారం.. పాఠశాల దస్త్రాల్లోని వివరాల్లో వ్యత్యాసాల కారణంగా 15 శాతం మంది పిల్లలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సవరణ కోసం పిల్లలు, వారి తల్లిదండ్రులు ఆధార్ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం లేదు. – న్యూస్‌టుడే, కర్నూలు విద్య

కర్నూలు ప్రధాన తపాలా కార్యాలయంలోని ఆధార్ నమోదు కేంద్రం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రుల ఎదురుచూపులు

	విద్యార్థులు(లక్షలు)	నమోదు(లక్షలు)	మిగిలిన వారు
కర్నూలు	4.55	4.04	51,059
నంద్యాల	3.11	2.90	21,000

ఇలా చేస్తే ఉపశమనం

అపార్ నమోదులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించిన ఉపాధ్యాయులు తమ అభ్యర్థనలను జిల్లా విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యార్థి ఆధార్ కార్డులో పేరు, పుట్టిన తేదీ మార్పు కోసం ప్రధానోపాధ్యాయుడు జారీ చేసే పత్రాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. అపార్ నమోదు పెండింగ్ ఉన్న పాఠశాలలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆధార్ కార్డులో లోపాలు సరిచేసే అవకాశం కల్పిస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

పుట్టిన తేదీ వివరాల్లో తేడాలు

ఉమ్మడి జిల్లాలో సుమారు 72 వేల మంది విద్యార్థులకు అపార్ నమోదు కావాల్సి ఉంది. ఆధార్ పత్రంలో చాలామంది పిల్లల పుట్టిన తేదీ జనవరి 1 అని ఉంది. పాఠశాల దస్త్రాల్లో మరోరకంగా ఉంది. ఇలా పుట్టిన తేదీ వేర్వేరుగా ఉండటంతో అపార్ నమోదు కావడం లేదు. ఆధార్‌లో పుట్టిన తేదీ మార్చాలంటే జనన ధ్రువీకరణ పత్రం అవసరం. ఇది చాలా మందికి లేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పిల్లలకు పుట్టిన తేదీ వివరాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరముందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్య చ
తస్మాద పరిహార్యేర్థే న త్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

(c) eenadu

ఐదేళ్లు సంరక్షణ.. నిరంతర ఆదాయం

● అన్నదాతకు సిరులు కురిపించే వక్క సాగు

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. ఐదేళ్ల పాటు సంరక్షణ చేపడితే ఆనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరుగుతూనే ఆదాయం రెట్టింపవుతుంది. చెట్టుకు అవసరమైన మేరకు నీరు, సేద్యం, మట్టి అందిస్తే చాలు. ఈ పంట సాగులో పెద్దగా ఖర్చు పెట్టాల్సిందిలేదు. ధరలు నిలకడగా ఉంటే ఎకరాకు రూ.లక్షల్లో ఆదాయం లభిస్తుంది. – న్యూస్‌టుడే, మడకశిర

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలో 6 వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా, ఒక్క అమరాపురం మండలంలోనే 3,100 ఎకరాల్లో సాగులో ఉంది. అలాగే అగళి, రొళ్ల, గుడిబండ మండలాల్లోనూ ఈ పంట అత్యధికంగా సాగు చేస్తున్నారు.

నేల ఎంపిక

సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం సాగుకు అనుకూలంగా ఉంటుంది. నీరు నిలవకుండా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు మంచి అవకాశం. సాలుకు సాలుకు మధ్య 9 అడుగులు, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగులు దూరం పాటించాలి. ఇలా ఒక ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటుతారు. కొత్తగా నాటిన మొక్కలకు ఎండ నుంచి రక్షణ కోసం నీడ ఇచ్చే అరటి మొక్కలను నాటుకోవాలి. రెండేళ్ల వరకు నీడలోనే మొక్క పెరుగుతుంది. వక్క మొక్కలకు రసాయన ఎరువులు, పురుగుల మందుల అవసరం ఉండదు. సేంద్రియ ఎరువులు ఏడాదికి ఒకసారి మాత్రమే వేస్తారు. డ్రిప్ ద్వారా సరిపడా నీరు వదులుతారు. అనంతరం ఆయిల్‌కు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

నారు పోసే విధానం

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి ఇచ్చే మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరు పోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందు సేద్యం ద్వారా నీరందించాలి. ఇలా ఆయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి ఖర్చవుతుంది. అనంతరం ఒక చెట్టు నుంచి గరిష్ఠంగా 30 కేజీల వరకు పచ్చి కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, ఆయిదు రోజులు ఎండబెడితే 3 కిలోల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఏటా ఎకరాకు 8-10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. మార్కెట్‌లో క్వింటా ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల ఆదాయం వస్తే పెట్టుబడి పోనూ రూ.4 లక్షల లాభం వస్తుంది. అంతర పంటలుగా మిరియాలు, చెక్క ఇతర సుగంధ ద్రవ్యాలను సాగు చేసుకోవచ్చు.

?: వరి పంటలో ఆకులపై మచ్చలు వస్తున్నాయి. పొడ మారిపోతున్నట్లు మారుతోంది. ఆకులు ఆశించిపోతోంది? ఎందుకిలా జరుగుతోంది. నివారణ ఎలా? – వెంకటేశ్వరరెడ్డి, నందవరం

డి.బాలరాజు, కేవీకే శాస్త్రవేత్త

✓: గాలిలో తేమ శాతం ఎక్కువ కావడం, మబ్బులతో కూడిన వర్షాలకు పాముపొడ తెగులు ఆశించి ఉంటుంది. వరి ఆకులపై పాముపొడ మచ్చలుగా ఏర్పడి ఎండిపోతుంటాయి. పంటలో మందు జాగ్రత్తగా లీటరు నీటికి హెక్సాకొనజోల్ 2 మి.లీ. కలిపి పిచికారీ చేయాలి. లేదా లీటరు నీటికి వాలిడామైసిన్ 2 మి.లీ. లేదా ప్రొపికొనజోల్ ఒక మి.లీ. కలిపి పిచికారీ చేసుకోవాలి. – న్యూస్‌టుడే, బనగానపల్లి

పప్పు శనగలో వేరుకుళ్లు నివారణ

రబీ సీజన్‌లో చాలామంది రైతులు పప్పు శనగ పంట ఎక్కువగా సాగు చేశారు. పొలాల్ని సక్రమంగా దున్నకపోవడం.. విత్తన సమయంలో విత్తన శుద్ధి చేయకపోవడంతో పప్పు శనగ పంటకు వేరుకుళ్లు సోకే అవకాశముందని హాలహర్వి మండల వ్యవసాయాధికారి జిలానీ బాషా అన్నారు. పప్పు శనగలో తేమ తక్కువగా లేదా ఎక్కువగా ఉన్న సమయంలో వేరుకుళ్లు వచ్చే అవకాశం అధికమన్నారు. **తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** 'వేరుకుళ్లు సోకితే పంట దిగుబడి తగ్గే అవకాశం ఉంది. పంట సాగు చేసేముందు పొలాన్ని లోతుగా దుక్కి దున్నడం ద్వారా శిలీంధ్ర అవశేషాలు నాశనమవుతాయి. తెగులు నివారణ కోసం థయోఫినేట్ మిథైల్ మందు ఒక గ్రాము లీటరు నీటిలో కలిపి మొక్కలు తడిసేలా పిచికారీ చేయాలి. మొక్కజొన్నతో తప్పనిసరిగా పంట మార్పిడి చేస్తే తెగుళ్లను నివారించొచ్చు' అని వ్యవసాయాధికారి జిలానీబాషా చెప్పారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

ఆయిల్‌పామ్‌లో సస్యరక్షణ చర్యలు

నంద్యాల జిల్లాలో దీర్ఘకాలిక ఆదాయాన్నిచ్చే ఆయిల్‌పామ్ పంట సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వం వంద శాతం రాయితీపై ఈ మొక్కలను అందజేస్తుంది. దీంతోపాటు అంతర సేద్యాలు, అంతర పంటల సాగుకు కలిపి ఏటా రూ.10,500 ఇచ్చి ప్రోత్సహిస్తోంది. గతేడాది 400 హెక్టార్ల లక్ష్యానికిగాను 460 హెక్టార్లలో సాగు చేశారు. ఈ ఏడాది 1,250 హెక్టార్ల లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 350 హెక్టార్లలో సాగైంది. అధిక వర్షాలు కురిసిన నేపథ్యంలో పంట దెబ్బతినకుండా సస్యరక్షణ చర్యలు పాటించాలని ఉద్యానశాఖ అధికారులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

ఏం చేయాలి..

- మొక్క పాదుల్లో నీరు నిల్వకుండా కాల్వలు తీసి వర్షం నీరు బయటకు పంపాలి.
- తెగుళ్ల రాకుండా ఎకరాకు 2 కిలోల 1-3-0-45 లేదా 19:19:19, 2 కిలోల మెగ్నీషియం సల్ఫేట్, ఫార్ములా 6ను కిలో చొప్పున డ్రిప్ ద్వారా పంపాలి.
- వారం తర్వాత మెటలాక్సిల్‌తో కలిపి కిలో మాంకోజెబ్ లేదా ఒక కిలో థయోఫినైట్ మిథైల్‌ను ఎకరం చొప్పున డ్రిప్ ద్వారా మొక్క పాదులు తడపాలి.
- నానో యూరియా 2 గ్రాములను లీటరు నీటి చొప్పున ఎకరాకు 500 మి.లీటర్ల వరకు పంట పైభాగాన పిచికారీ చేయాలి.
- దీంతోపాటు మెగ్నీషియం సల్ఫేట్ 5 గ్రాములను లీటరు నీటికి, ఫార్ములా 4ను 3 గ్రాములను లీటరు నీటి చొప్పున పిచికారీ చేయాలి. తెగుళ్లు వ్యాపించకుండా క్లోరోథలోనిల్ ఒక గ్రామును లీటరు నీటికి లేదా థయోఫనైట్ మిథైల్ 1.5 గ్రామును లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే ఉపయోగం ఉంటుంది.

శివ దర్శనం.. పులకించిన భక్తజనం

యాగంటిలో కార్తికదీపాలు వెలిగిస్తున్న భక్తులు

యాగంటి (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయం కార్తికమాసం చివరి సోమవారం కావడంతో భక్తులతో కిటకిటలాడింది. పెద్దకోనేరులో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు కార్తికదీపాలు వెలిగించి స్వామివారికి పూజలు చేశారు. వేంకటేశ్వరస్వామి గుహ, అగస్త్యముని, బ్రహ్మంగారి గుహలు భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. సుమారు 5 వేల మందికి అల్పాహారం, అన్నదానం చేశారు. పల్లకి ఉత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బనగానపల్లి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పట్టణంలోని అహోబిలం, కాశింతల క్షేత్రాలు కార్తిక మాసం ఆఖరి సోమవారం కావడంతో భక్తులతో కిక్కిరిసింది. మహిళలు, చిన్నారులు వకుళానదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. కార్తికదీపాలు వెలిగించి నీటిలో దీపాలు వదిలి గంగమ్మకు జలహారతి అందించారు.

ఆళ్లగడ్డ గ్రామీణం: కాశింతల క్షేత్రానికి వస్తున్నప్రజలు

శ్రీశైలంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను సోమవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ మహాద్వారం వద్ద దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు స్వాగతం పలికారు. హుస్సేన్ నాయక్ దంపతులకు అర్చకులు, వేదపండితులు వేదాశీర్వచనాలు పలుకగా, ఛైర్మన్ రమేష్‌నాయుడు, ఈవో స్వామివార్ల శేషవస్త్రాలు, జ్ఞాపిక అందజేశారు.

హుస్సేన్‌నాయక్ దంపతులకు స్వామివార్ల జ్ఞాపిక అందజేస్తున్న ఈవో, ఛైర్మన్

పెట్టుబడుల దిశను మార్చిన విశాఖ సీఐఐ సమ్మిట్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా మార్చేలా ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు నిలిచిందని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే జయసూర్యతో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా నిలపడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరోసారి తన ప్రావీణ్యాన్ని చూపారన్నారు. ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి సింగిల్ విండో విధానం ద్వారా పెట్టుబడులకు అనుమతులు వేగంగా ఇవ్వడం వంటివి పరిశ్రమల ఆకర్షణకు ప్రధాన కారణాలన్నారు. 613 ఒప్పందాల ద్వారా రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. తద్వారా 16,13,188 ఉద్యోగాలు రానున్నాయన్నారు. ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ.. విద్యుత్తు, ఆహారశుద్ధి, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, పర్యాటకం, మున్సిపల్ లాంటి కీలక శాఖల్లో ఒప్పందాలు కుదరడం, పెట్టుబడులను సమగ్రంగా ఆకరిస్తుండడం ప్రభుత్వ నైపుణ్యాన్ని తెలుపుతోందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి విధ్వంసకర విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్, ఏబీసీ లాంటి సంస్థలు చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలు, లోకేశ్ అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఆకర్షితులై తిరిగి రాష్ట్రానికి వచ్చాయని వివరించారు.

మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. స్థానిక పీజీఆర్ఎస్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమానికి 140 వినతులు అందాయి. పీజీఆర్ఎస్‌లో వచ్చిన వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. డీఆర్వో రామునాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో స్వర్ణ పంచాయతీలకు సంబంధించి 2025-26 ఏడాదికిగాను వచ్చే మార్చి 31 లోపు వంద శాతం పన్ను వసూళ్లు చేయాలని ఆదేశించారు. అలాగే తన ఛాంబర్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా సలహా మండలి సమావేశం నిర్వహించారు. జిల్లాలో వరకట్న నిషేధ చటాన్ని పకడ్బందీగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

సమస్యలు వింటున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

కుక్కల దాడిలో 14 మందికి గాయాలు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక సంఘంలో సోమవారం కుక్కలు స్వైరవిహారం చేశాయి. పట్టణంలోని రంగమహల్ థియేటరు, అర్బన్‌కాలనీ, తోటగేరి ప్రాంతాల్లో ఏక కాలంలో ప్రజలపై దాడులు చేశాయి. వీధుల్లో నడిచి వెళుతున్న మహిళలు, ఆడుకుంటున్న పిల్లలను వెంబడించి గాయపరిచాయి. దాదాపు 14 మంది కాళ్లు, చేతులు, శరీర భాగాలపై గాయాలయ్యాయి. గాయపడిన వారు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నారు. ఆత్మకూరులో కుక్కలు గుంపులుగా సంచరిస్తున్నాయి. పురపాలక అధికారులు చర్యలు చేపడుతున్నప్పటికీ వాటి సంఖ్య తగ్గటం లేదు.

పోలీసు పీజీఆర్ఎస్‌కు 81 వినతులు

వినతులను పరిశీలిస్తున్న ఏఎస్పీ యుగంధర్‌బాబు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 81 వినతులు అందినట్లు ఏఎస్పీ యుగంధర్‌బాబు తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఆయన పీజీఆర్ఎస్ నిర్వహించి బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులతో మాట్లాడారు. నిర్ణీత గడువు లోపల సమస్యలను పరిష్కరించాలన్నారు. వీటిలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు వంటి తదితర సమస్యలు ఉన్నట్లు ఆయన తెలిపారు.

మైదానంలో గెలుపు విన్యాసం

◆ కాలు కదిపితే.. గోల్

◆ పుర పాఠశాల క్రీడాకారిణుల ప్రతిభ

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన క్రీడాకారిణులు ఫుట్‌బాల్ ఆటలో తమ ప్రత్యేకతను చాటుతున్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ.. శభాష్ అనిపించుకుంటున్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున, వ్యాయామ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఫుట్‌బాల క్రీడల్లో రాణిస్తున్న ఆదోని మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థుల గురించి తెలుసుకుందామా..

శ్వేత.. విజేత

ఆదోని పట్టణానికి చెందిన అనిల్ కుమార్, పార్వతి దంపతుల కుమార్తె పి.శ్వేత తొమ్మిదో తరగతి చదువుతుంది. ఈ ఏడాది నుంచి ఫుట్‌బాల్ క్రీడ సాధన చేస్తోంది. మైదానంలో సెంటర్ ఫార్వర్డ్ క్రీడాకారిణిగా.. గోల్స్ చేయడంలో తనకు సాటెవరూ లేరని నిరూపించుకుంటోంది. బరిలో దిగినపుడు బంతిని తన కాళ్లతో డ్రిబ్లింగ్ చేస్తూ.. గోల్ పోస్టులోకి బంతిని నెట్టి జట్టు విజయానికి బాటలు వేస్తుంది. ఇటీవల కర్నూలు నగరంలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన అండర్-17 ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటి జిల్లా జట్టుకు ఎంపికైంది. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననుంది. మరోవైపు అథ్లెటిక్స్ క్రీడాకారిణిగా పరుగు పందెంలో రాణిస్తోంది. సైన్యంలో ఉద్యోగం సాధించి దేశానికి సేవ చేస్తానని చెబుతోంది శ్వేత.

వేగం.. లాస్య సొంతం

ఆదోని పట్టణానికి చెందిన ఆర్.శివలింగన్న, శిరీష దంపతుల కుమార్తె ఆర్.లాస్య ఏడో తరగతి చదువుతోంది. చిన్నప్పటి నుంచి ఆటలపై ఆసక్తి ఉండటంతో ఫుట్‌బాల్ క్రీడను ఎంచుకుంది. రెండేళ్లుగా ఈ ఆట సాధన చేస్తూ.. మైదానంలో రైట్ ఫార్వర్డ్ క్రీడాకారిణిగా రాణిస్తోంది. మైదానంలో బంతితో దిగితే మెరుపు వేగంతో గోల్స్ చేస్తూ. జట్టు విజయానికి కృషి చేస్తోంది. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల కర్నూలు నగరంలో జరిగిన అండర్-14 ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటి జిల్లా జట్టుకు ఎంపికైంది. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో భాగస్వామ్యం కానుంది. గత ఏడాది సైతం జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి అవార్డులు సొంతం చేసుకుంది. ఫుట్‌బాల్ క్రీడాకారిణిగా జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యమని చెబుతోంది ఆర్.లాస్య.

మ॥రా॥శ్రీ॥ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

S.O.P.10/25

జనరల్ నోటీసు

పిటీషనర్లు:

1) వెదురూరు శశిరేఖ W/o. late వి.మురళీధరరావు aged 65 years, Hindu, House wife, R/o. H.No.25/636, శ్రీనివాస నగర్, నంద్యాల, నంద్యాల జిల్లా.

2) వెదురూరు కిషోర్, S/o. late వి.మురళీధరరావు aged 45 years, Hindu, R/o. H.No.25/636, శ్రీనివాస నగర్, నంద్యాల, నంద్యాల జిల్లా.

3) వెదురూరు కళ్యాణ చక్రవర్తి, S/o. late వి.మురళీధరరావు aged 43 years, Hindu, R/o. H.No.25/636, నంద్యాల, నంద్యాల జిల్లా.

రెస్పాండెంట్లు ...Nil

Late వెదురూరు మురళీధరరావు గతించినందున పైన తెలుపబడిన పిటీషనర్లు మాత్రమే వారసులమని కోర్టువారికి తెలియపరచగా హైకోర్టు వారి ఉత్తర్వుల మేరకు 24-11-2025వ తేదీకి ఎవరికైన ఆక్షేపణలు ఉన్నయెడల వారు ఖుద్దునగాని, వకీలు ద్వారా గాని పై తేదీన కోర్టువారికి తెలియపరచవలెనని Succession Certificate రాగోరినందున పైతేది హాజరుకాని యెడల వారి పరోక్షమున తీర్మానించబడి Succession Certificate ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయబడినది. Late వెదురూరు మురళీధరరావు జనక తండ్రి వెదురూరు తిరుమలరావు, దత్తు తండ్రి వెదురూరు పద్మనాభరావు అని కూడా తెలియజేయడమైనది.

ఇట్లు

పిటీషనర్లపరం అడ్వకేటు

V.NATARAJA RAO, Advocate

Nandyal. Cell: 99491 88345.

పది ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

సంజామల, అవుకు, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ అధికారి రఘురామిరెడ్డి అన్నారు. పదోతరగతి పరీక్ష కేంద్రాలైన సంజామల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కానాల, నొస్సం, అవుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వసతులను రఘురామిరెడ్డి సోమవారం పరిశీలించారు. అన్ని వసతులు సక్రమంగా ఉన్నట్లు తెలిపారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మార్కుల సాధనపై పదోతరగతి విద్యార్థులతో చర్చించారు. కార్యక్రమంలో ఎంఈవో పీవీ రమణారెడ్డి, ఈశ్వరయ్య, సీఆర్పీ హుసేన్‌బాషా పాల్గొన్నారు.

విద్యార్థులతో చర్చిస్తున్న రఘురామిరెడ్డి

కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం ఉద్ధృతం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ ప్రభుత్వానికి హెచ్చరించారు. సీఐటీయూ నంద్యాల జిల్లా మూడో మహాసభలు బేతంచెర్ల పట్టణంలో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కొత్తబస్టాండు నుంచి పాతబస్టాండు వరకు కార్మిక సంఘాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గఫూర్ మాట్లాడుతూ.. ఉత్పత్తితో కార్మికుల వేతనాలను ముడిపెట్టాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన దుర్మార్గమైందన్నారు. వైజాగ్ స్టీల్ సమస్య పరిష్కరించాలన్నారు. లేబర్ కోడ్‌ల పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. 25 ఏళ్లుగా కనీస వేతనాలు సవరణ చేయలేదని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, శోభారాణి, నంద్యాల జిల్లా అధ్యక్షులు కేఎండీ గౌస్, జిల్లా కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

వేదికపై మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్

హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్టు

మిడుతూరు, న్యూస్‌టుడే: మండలంలోని కడుమూరు గ్రామానికి చెందిన పల్లె హన్మంతరెడ్డి హత్యాయత్నం కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై ఓబులేసు తెలిపారు. కడుమూరు గ్రామానికి చెందిన రామలక్ష్మిరెడ్డి, వెంకటరమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితర నిందితులను సోమవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండు విధించినట్లు ఎస్సై వెల్లడించారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఈనెల 12న జరిగిన సయ్యద్ మహబూబ్‌బాషా హత్య కేసులో నిందితుడు మధుభూపాల్‌ను అరెస్టు చేసినట్లు బేతంచెర్ల సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామం నుంచి మద్దిలేటిస్వామికి వెళ్లే దారిలో కాశిరెడ్డినాయన ఆశ్రమం వద్ద మధుభూపాల్‌ను అరెస్టు చేశామన్నారు. సోమవారం డోన్ కోర్టులో హాజరుపరిచామన్నారు. నిందితుడికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండుకు పంపినట్లు తెలిపారు.

విషద్రావణం తాగి వ్యక్తి బలవన్మరణం

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలోని కొండపేటకు చెందిన రామాంజనేయులు(30) అనే వ్యక్తి విష ద్రావణం తాగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పట్టణానికి చెందిన రామాంజనేయులు మద్యానికి బానిసై ఇంట్లో ఎవరూలేని సమయంలో మద్యంలో విషం కలిపి తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తల్లి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం, పెరవలి (గ్రా, మద్దికెర (మం.), కర్నూలు జిల్లా

E-Procurement Tender

తేది: 18-11-2025

టెంకాయలు, తమలపాకులు అమ్ముకొను హక్కు మరియు తలనీలాలు ప్రోగు చేసుకొనుట కొరకు e-procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్ చూడగలరు.

స్వామి వారి సేవలో: కార్యనిర్వహణాధికారి. సెల్: 7569799469.

Dhone Municipality

R.S. Road, Dhone. Telephone No. 08516-223281, e-mail id:mc.dhone@cdma.gov.in

E-Procurement Tender Notice

E-Tender:

Tender Notification No: 1 to 18/2025-26 SCSP Grants, 05, 08, 09, 10, 11/2025-26/ General Funds/ E1 and 05 No's Box Tender Dt. 17/11/2025 of Dhone Municipality.

Name of the Grant	SCSP Grant 2025-26 General Funds 2025-26.
No. of works	18 No's 1st call SCSP Grant 04 No's 1st call General Fund 01 No 2nd call (7 Days) 05 No's Box Tender
Last date and time of receipt of Tenders and sealed quotations	02-12-2025 Time: 04:30 P.M 25-11-2025 Time: 04:30 P.M

E-Tender Website: https://tender.apeprocurement.gov.in

E-Mail ID for Clarifications/ Communication: mc.dhone@cdma.gov.in

Note: Any addendum/ Corrigendum/ bid clarifications/ time extension shall be issued on the website only. No separate press notification shall be issued Contact: No's 9949588370 & 9949588372.

Further details can be seen @e-procurement market place at www.tender.apeprocurement.gov.in.

Sd/- S.Prasad Gowd, Municipal Commissioner, Dhone Municipality.

ఇద్దరు వివాహితుల అనుమానాస్పద మృతి

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: వేర్వేరు వ్యక్తులను వివాహమాడిన ఇద్దరు మృతి చెందిన ఘటన సోమవారం డోన్ పట్టణం కొత్తపేటలో కలకలం రేపింది. స్థానికుల వివరాల మేరకు.. పాతపేటకు చెందిన ఫరీద్(52) అనే రౌడీషీటర్‌తోపాటు అశ్విని(30) అనే మహిళ ఒకే ఇంట్లో మృతి చెందటం పలు అనుమానాలకు దారితీసింది. చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన అశ్వినికి, కోడుమూరు మండలం కొత్తూరుకు చెందిన రవితో 19 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. పట్టణంలోని పాతపేటలో నివాసం ఉండేవారు. అప్పట్లో ఫరీద్‌తో అశ్వినికి పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసింది. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు ఏర్పడి అశ్విని కుటుంబం కొత్తపేటలోకి నివాసం మార్చారు. ఈమె భర్త వెంకటనాయునిపల్లె రహదారిలో కిరాణ దుకాణం నిర్వహిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం భర్తకు భోజనం తీసుకెళ్లకపోవటంతో భార్య చరవాణికి ఫోన్ చేసినా ఎంతకు తీయలేదు. సాయంత్రం కుమార్తె పాఠశాల నుంచి ఇంటికి వచ్చి చూసేసరికి అంతాచీకటిగా ఉండి దుర్వాసన రావడంతో భయపడి కేకలు వేసింది. అక్కడి పరిస్థితిని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి చూడగా ఇంట్లో పెట్రోలు వాసనతో గది అంతా నిండిపోయి కాలిన స్థితిలో అశ్విని మృతదేహం ఓ వైపు పడి ఉంది. మరోవైపు ఫరీద్ ఉండి కాలిన స్థితిలో గోడకు ఆనుకుని అచేతనంగా మృతిచెందడాన్ని పోలీసులు గుర్తించారు. ఈ ఇద్దరి మృతిపై అసలు ఏం జరిగిందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. వీరు ఆత్మహత్యకు పాల్పడ్డారా, హత్యచేశారా అనే విషయం తెలియాల్సి ఉంది. మృతురాలి భర్త నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నారు. డోన్ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ ఇంతియాజ్‌బాషా, ఎస్సై శరత్‌కుమార్‌రెడ్డి విచారణ చేపట్టారు.

ఫరీద్

అశ్విని (పాత చిత్రాలు)

EENADU Classifieds

PROFESSIONAL SERVICES

చెదలు, నల్లులు, బొద్దింకలు, ఎలుక, బల్లుల మందు కొట్టబడును. సంపు మరియు వాటర్ ట్యాంక్, వాష్‌రూమ్, డిష్, ఇల్లు సుభ్రపరచబడును. ✆8500123281, 9440231164.

JOBS

విజయవాడ, కానూరు నందు ప్రముఖ సివిల్స్ అకాడమీ & ఇంటర్, డిగ్రీ కాలేజిలో పని చేయుటకు అనుభవం గల వైస్ ప్రిన్సిపాల్స్, PROs, టెలీకాలర్స్ కావలెను. ✆ 99123 39788.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూలే మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: క్రీడాకారులు చదువులోనూ రాణించాలని ఒంగోలు గౌతమి ఫౌండేషన్ ఛైర్మన్ అంకయ్యచౌదరి సూచించారు. ఆత్మకూరు ఎన్టీఆర్ కేవీకే స్టేడియంలో సోమవారం అండర్-14, 17 రాష్ట్రస్థాయి బాలబాలికల ఖోఖో క్యాంప్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణలో పాల్గొనే వారికి భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. వాలీబాల్ రైల్వే కోచ్ నిమ్మికృష్ణయాదవ్, సింగిల్ విండో ఛైర్మన్ షాబుద్దీన్, ఆసర్‌నూర్‌బేగ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న అంకయ్యచౌదరి తదితరులు

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల నూనెపల్లెలోని విజయపాల కేంద్రం సమీపంలో ఉన్న మురారి కాటన్ మిల్‌లో మార్కెట్‌యార్డు కమిటీ ఛైర్మన్ హరిబాబు ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లను ప్రారంభించారు. పత్తి రైతులకు సరైన ధర లభించేలా కొనుగోలు కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రైతులు అవకాశాన్ని వినియోగించుకుని నేరుగా కేంద్రానికి తీసుకువచ్చి అమ్ముకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు అధికారి కల్పన, సహాయ సెక్రటరీ శేషిరెడ్డి, తెదేపా యువనాయకులు ఎన్ఎండీ ఫయాజ్, ఇలియాస్, డైరెక్టర్ ఖలీల్, నాయకులు బద్రిశెట్టి, రంగప్రసాద్, విజయగౌరి, రవి పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన మంత్రి ఫరూక్

సౌదీ దుర్ఘటన బాధాకరం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రి ఎన్ఎండీ ఫరూక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పెద్ద సంఖ్యలో హైదరాబాదీలు మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలన్నారు. దేవుడు వారికి స్వర్గ ప్రాప్తిని కలిగించాలని ఆకాంక్షించారు.

ఆత్మకూరు పట్టణం: సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై భాజపా నియోజకవర్గ బాధ్యుడు మోమిన్ షబానా సోమవారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ.. హైదరాబాదు నుంచి మక్కా-మదీనాకు వెళుతున్న సమయంలో బస్సు ట్యాంకరును ఢీకొని పలువురు ప్రాణాలు కోల్పోవటం బాధాకరమన్నారు. ప్రమాదంలో మరణించిన మక్కా యాత్రికులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

ప్రజా సభ కరపత్రాల ఆవిష్కరణ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాలలోని ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక జిల్లా కార్యాలయంలో 'భారత ఎన్నికల కమిషన్ పనితీరు- ప్రజాస్వామ్యంపై దాని ప్రభావం' అంశంపై కరపత్రాలను ఆవిష్కరించారు. నంద్యాలలో ఈ నెల 23న సభ నిర్వహించనున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల గ్రామీణం: ?: మండలంలోని బిల్లలాపురం గ్రామంలో శివాలయం ఎదురుగా ఉన్న సందులో మురుగునీరు రోడ్డుపై పారుతోంది. - చిన్నన్న, స్థానికుడు

✔: పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయిస్తాం.
- లక్ష్మిపసన్న, పంచాయతీ కార్యదర్శి

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: హౌసింగ్ బోర్డు కాలనీలో కాల్వలు శుభ్రం చేయడం లేదు.
- నాగనందయ్య, స్థానికుడు

?: పట్టణంలోని చిత్తలూరి వారి వీధిలో దోమల బెడద అధికంగా ఉంది. - మల్లికార్జున, స్థానికుడు

?: పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ జనాలను భయపెడుతున్నాయి.
- సంధ్య, స్థానికురాలు

✔: సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయించి దోమల మందు పిచికారీ చేయిస్తాం. వీధి కుక్కలను పట్టిస్తాం.
- లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్, నంద్యాల

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని కడుమూరు ఉర్దూ పాఠశాల వద్ద మురుగు కాలువ నుంచి దుర్వాసన వస్తోంది. శుభ్రం చేయాలి.
- అబ్దుల్లా, మైనారిటీ కాలనీవాసి

✔: పారిశుద్ధ్య చర్యలు చేపడతాం.
- కల్యాణ్‌సింగ్, గ్రామ కార్యదర్శి, కడుమూరు

?: మండల కేంద్రం మిడుతూరులోని పింజలరిపేటలో వీధి దీపాలు వెలగడం లేదు. కొత్తవి ఏర్పాటు చేయాలి.
- ఉసేన్, కాలనీవాసి

✔: ప్రతిపాదనలు పంపాం. కొత్త దీపాలు రాగానే ఏర్పాటు చేస్తాం.
- కల్యాణ్‌సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు

ఆత్మకూరు పట్టణం: ?: ఏకలవ్యనగర్‌లో చేతిపంపు పని చేయడం లేదు. కుళాయిలకు నీళ్లురాని సమయంలో నీటి సమస్య ఉంది. - రామాంజినేయులు, స్థానికుడు

?: వెంకటాపురం రస్తాలో ఇస్లాంపేటలో పైపులైను మరమ్మతుల కోసం తవ్విన గుంతను పూడ్చివేయాలి.
- రబ్బానీ, స్థానికుడు

✔: చేతిపంపునకు మరమ్మతులు చేయిస్తాం. గుంత పూడ్చివేయిస్తాం. - షాహీర్‌బాషా, పురపాలక ఏఈ

జిల్లా కేంద్రం నిండా సమస్యలే

● మౌలిక వసతులు లేక పుర ప్రజల ఇబ్బందులు ● అస్తవ్యస్తంగా మురుగు వ్యవస్థ

పురపాలక	నంద్యాల
వార్డులు	42
జనాభా	2.5 లక్షలు
చిన్న కాల్వలు	116 కి.మీ.
మధ్యతరహావి	26 కి.మీ.
పెద్ద కాల్వలు	16 కి.మీ.

నౌమాన్‌నగర్ నుంచి సాయిబాబానగర్ వెళ్లే దారిలో రహదారిపై వీధి కుక్కలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడి మూడేళ్లు దాటినా సమస్యలు పరిష్కారం కాలేదు. జిల్లాలో ఉండాల్సిన మౌలిక వసతులు కరవై ప్రజలు అవస్థలు పడుతున్నారు. అంతర్గత రహదారులు దెబ్బతిన్నాయి. పట్టణంలో ఎటుచూసినా రహదారుల పక్కన చెత్తాచెదారం దర్శనమిస్తోంది. ఖాళీ స్థలాల్లో మురుగు నిలిచి దోమలు, విషపురుగులకు ఆవాసాలుగా మారాయి. వీధి కుక్కల దాడుల్లో రోజూ పదుల సంఖ్యలో ప్రజలు గాయపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. వీధి దీపాలు వెలగక రాత్రిళ్లు అంధకారం అలుముకుంటోంది. అధికారులు చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

● నందమూరినగర్‌లో దర్గా ఎదురు వీధిలో కాల్వలో చెత్తాచెదారం పేరుకుపోయింది. కాలువలో గడ్డి ఎత్తుగా పెరిగిపోయి మురుగు కదలడం లేదు. దీంతో దుర్వాసన, దోమలు, పాములతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● పట్టణ శివారులోని వైఎస్సార్ నగర్‌లో అంతర్గత రహదారులన్నీ దాదాపు మట్టి రోడ్లుగానే ఉన్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా దారులు చిత్తడిగా మారుతున్నాయి. అధికారులు నూతన రహదారులు నిర్మించాల్సిన అవసరముంది.

● పట్టణంలోని నౌమాన్‌నగర్ నుంచి సాయిబాబానగర్‌కు వెళ్లే దారిలో వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఈ దారిలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, పాదచారులపై దాడి చేస్తున్నాయి. అధికారులు వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

● మురుగు పారుదల వ్యవస్థ సరిగా లేక రోడ్లు, రహదారులు, ఖాళీ స్థలాల్లో మురుగు నీరు నిలుస్తోంది. పట్టణంలోని బర్మశాల, నందమూరినగర్, సాయిబాబానగర్, ఎస్బీఐ కాలనీ, కాంతినగర్, ఆర్టీసీ కాలనీ, వైఎస్సార్ నగర్ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు వేసినా ఇరువైపులా కాలువలు నిర్మించ లేదు. శివారులో కొత్తగా ఏర్పడిన కాలనీల్లోనూ ఇదే పరిస్థితి.

పరిశీలన

"ఈ చిత్రంలో కనిపిస్తున్నది బొమ్మలసత్రం ప్రాంతంలో వెనుకబడిన తరగతుల బాలికల సమీకృత వసతిగృహం పక్కన ఖాళీ స్థలం. వర్షపు నీరు నిలిచి కుంటను తలపిస్తోంది. ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితి. అధికారులు చర్యలు చేపట్టి నీరు నిలబడకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు."

ఒరిగిన స్తంభం.. వణుకుతున్న జనం

నంద్యాల శివారులోని వైఎస్సార్ నగర్ బుడగ జంగాల కాలనీ వద్ద ప్రధాన రహదారి పక్కనే విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాదకరంగా మారింది. అది కాస్తా ఎప్పుడు కూలుతుందోనని స్థానిక రైతులు, ఈ దారి వెంట ప్రయాణించే వారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టి స్తంభాన్ని సరి చేయించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

అపరిశుభ్రత తొలగితేనే అక్కరకొచ్చేది

పట్టణంలోని నంద్యాల మలుపులో ఉన్న బస్ షెల్టర్ నిరుపయోగంగా ఉంది. దాని పక్కనే స్థానికులు వ్యర్థాలు, చెత్తాచెదారం వేస్తున్నారు. దీంతోపాటు ముళ్ల చెట్లు పెరిగాయి. దుర్వాసన వెదజల్లుతుండటంతో ప్రయాణికులు అక్కడకు రావడం లేదు. దీంతో బస్ షెల్టర్ కన్నా ముందుగానే బస్సులు నిలుపుతున్నారు. దీంతో జంతువులు, యాచకులు, మందుబాబులకు అడ్డాగా మారింది. పురపాలక, ఆర్టీసీ అధికారులు స్పందించి బస్ షెల్టర్ వద్ద అపరిశుభ్రతను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

నేటి నుంచి తితిదే ధార్మిక కార్యక్రమాలు

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు పట్టణంలోని రామాలయంలో మంగళవారం నుంచి తితిదే ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమవుతున్నట్లు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్య నిర్వాహకులు మల్లు వెంకటరెడ్డి తెలిపారు. పట్టణంలోని రాజా వీధిలో రామాలయంలో సోమవారం తితిదే కరపత్రాలు ఆయన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. సనాతన వైదిక ధర్మాన్ని ప్రతి గ్రామంలో వ్యాప్తి చేయాలన్న సంకల్పంతో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో లాలం శ్రీనివాసులు, సంజీవరాయ, కళ్యాణ్, శరదమ్మ, లక్ష్మీదేవి, మల్లీశ్వరి, లక్ష్మీసుభాషిణి పాల్గొన్నారు.

కార్తిక వైభోగం

నంద్యాల: సోమనందీశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

ప్రత్యేక అలంకరణలో నాగలింగేశ్వర స్వామి

ఆత్మకూరు సిద్దేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తిక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

బండి ఆత్మకూరు: నంది విగ్రహానికి అర్చకుల అభిషేకం

కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. - న్యూస్‌టుడే, నంద్యాల బృందం

నంద్యాల ప్రథమనంది ఆలయంలో..

బండి ఆత్మకూరు : ఓంకారంలో పూజలు

మిడుతూరు: నాగేశ్వరాలయంలో..

సంగమేశ్వరంలో..

గడివేముల : భోగేశ్వరంలో దర్శనానికి నిరీక్షణ

కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు డిమాండ్

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాలలో పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు డిమాండ్ చేశారు. నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం సంఘం నాయకులు నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారికి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. తుపాను వల్ల పంట నష్టపోయిన అన్నదాతలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు.

కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఏపీ రైతు సంఘం నాయకులు

కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలన్నారు. దేవాలయ భూములు కౌలు చేసి నష్టపోయిన వారికి మరో రెండేళ్లు ఉచితంగా కౌలుకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రామచంద్రుడు, శ్రీనివాస రెడ్డి, నరసింహ, సుధాకర్, మార్క్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

వెలుగోడు, న్యూస్‌టుడే: ఎరువుల దుకాణాల్లో రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో శ్రీకాంత్ హెచ్చరించారు. వెలుగోడు పట్టణంలో సోమవారం ఎరువుల దుకాణాల్లో ఆయన తనిఖీలు చేశారు. స్టాక్ రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు.

పోరాటయోధుల చరిత్ర తెలుసుకోవాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాటయోధుల చరిత్రలను తెలుసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడీ కమలాకర్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం అధికారి భాగ్యలక్ష్మి అధ్వర్యంలో విద్యార్థులకు ఉద్యమ నాయకుల గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

గడివేముల, న్యూస్‌టుడే: గడివేములలో సోమవారం తెల్లవారుజామున త్రుటిలో ప్రమాదం తప్పింది. జిందాల్ పరిశ్రమకు సరకులు రవాణా చేసే లారీ విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో స్తంభం లారీపై వాలింది. అది కిందపడి ఉంటే రహదారిపై అటుగా వెళ్లే వారు విద్యుదాఘాతానికి గురయ్యేవారని గ్రామస్థులు అన్నారు. గ్రామంలో భారీ లారీలు తిరగకుండా ఆందోళన వ్యక్తం చేస్తున్నా లారీ యజమానులు పట్టించుకోవడం లేదన్నారు. లారీని నియంత్రించాల్సిన అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు.

లారీపై పడిన విద్యుత్తు స్తంభం

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో స్థానిక గురురాజ విద్యార్థులు ప్రతిభ చాటడం సంతోషకరమని ఉప విద్యాశాఖాధికారి శంకర్‌ప్రసాద్ అన్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో గుంటూరులో నిర్వహించిన జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో గురురాజ పాఠశాల విద్యార్థులు పాల్గొని సత్తా చాటారు. ఈ సందర్భంగా స్థానిక గురురాజ పాఠశాలలో సోమవారం వారికి అభినందన సభ ఏర్పాటు చేశారు. విద్యార్థులను ఆ విద్యాసంస్థల అధినేత డా.వ్యాసగిరిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల డైరెక్టర్లు మౌలాలి రెడ్డి, షేక్షావలిరెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డా. రవిప్రకాశ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర విచారణకు డిమాండ్

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: డోన్ మండలం వెలుగు ఏపీఎం అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాలాజీకృష్ణన్ డిమాండ్ చేశారు. నంద్యాల కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అక్రమాలపై విచారించి సొమ్మును రికవరీ చేసి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సన్నద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రమేష్‌బాబు, హరినాథ్, శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

తపాలా బీమాతో భరోసా

బండిఆత్మకూరు, మహానంది, న్యూస్‌టుడే: తపాలా బీమాతో కుటుంబానికి భరోసా అని ఆ శాఖ నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ సత్యనారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలంలోని గోపవరం గ్రామానికి చెందిన కిషోర్‌కుమార్ అనే వ్యక్తి పోస్టల్ శాఖ ప్రవేశ పెట్టిన లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్ పోస్టాఫీసులో పొందారు. ప్రతి నెల రూ. 1700 ప్రకారం కొన్ని నెలలు చెల్లించారు. ఇటీవల కిషోర్‌కుమార్ గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆసరాగా నిలిచింది. ఈ మేరకు మృతుని భార్య శోభారాణికి రూ. 5.26 లక్షల చెక్కును అధికారులు అందజేశారు. కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ శ్రీనివాసులు, ఎంఓ నరసింహ, ఏబీపీ సిద్రాన్, బీపీఎం కాంబిలే తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న అధికారులు

పని గంటల పెంపుతో శ్రమ దోపిడీ

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: పని గంటల పెంపును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు మజీద్ మియా, రంగనాయకులు, శంకర్ అన్నారు. నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ఐఎఫ్‌టీయూ నాయకులు ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారికి వినతి పత్రం అందజేశారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను సవరణ చేసి లేబర్ కోడ్లుగా విభజించడం అన్యాయమన్నారు. భవన నిర్మాణ, కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పథకాలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, రాంబాబు, పరాన్, మౌలీసా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

29న ప్రత్యేక శిబిరం ఏర్పాటు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 29వ తేదీన నంద్యాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత సహాయ ఉపకరణాల కోసం నిర్ధరణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శిబిరానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. మండలంలోని అర్హులైన వారు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవోలు కోటయ్య, సుబ్రహ్మణ్యం, ఈవోఆర్డీ వెంకటేశ్వర్లు, ఆర్ఐ రాము, ఐఈఆర్టీ ఉపాధ్యాయుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

తెదేపా నాయకుడి కుటుంబానికి పరామర్శ

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాల సమితి మాజీ అధ్యక్షుడు, తెదేపా సీనియర్ నాయకుడు మునిశేషిరెడ్డి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పరామర్శించారు. సోమవారం మండలంలోని కౌలూరులో మునిశేషిరెడ్డి కుమారుడు విజయభాస్కరరెడ్డిని కలిసి ధైర్యం చెప్పారు. మునిశేషిరెడ్డి చిత్రపటానికి నివాళి అర్పించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతివంతమైన రాజకీయం చేసిన నాయకుడు మునిశేషిరెడ్డి అని గుర్తు చేసుకున్నారు. ఆమె వెంట నాయకులు లాయర్‌బాబు, రంగారమేష్, రమణమూర్తి, ఖాదర్, శివశంకర్‌రెడ్డి, అమరసింహారెడ్డి, యాకోబు, గోరుకల్లు రవి తదితరులు ఉన్నారు.

మునిశేషిరెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

రహదారి నిబంధనలు పాటించండి

పగిడ్యాల, న్యూస్‌టుడే: మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ముచ్చుమర్రి ఎస్సై నరేంద్ర హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని లక్ష్మాపురం అంచె సమీపంలో సోమవారం పోలీసు సిబ్బంది తనిఖీలు చేశారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే నష్టపోతారని, కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడతారని కౌన్సెలింగ్ ఇచ్చారు. లైసెన్సు లేని వాహనదారులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై శేషయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దత్తతపై అవగాహన

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాలలో పొదుపు సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలకు అనాథ పిల్లల దత్తతపై నంద్యాల జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు అవగాహన కల్పించారు. సలీంనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం డీసీపీఓ అధికారులు 'దత్తత అవగాహన నెల' కార్యక్రమాన్ని నిర్వహించారు. చట్ట వ్యతిరేకంగా దత్తత తీసుకుంటే కలిగే అనర్థాల గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు దర్గయ్య, ఓఆర్‌డబ్ల్యూ సునందకుమారి, పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న బాలల సంరక్షణ విభాగం అధికారులు

కత్తి తిప్పితే పతకాల పంటే..

★ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో రాణిస్తున్న బాలిక

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: చిన్నారులకు ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇస్తే వారు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు. ఇందుకు తార్కాణంగా నిలుస్తున్నారు నంద్యాల పట్టణానికి చెందిన అరోనా క్లాతరిన్. గత రెండేళ్ల నుంచి ఫెన్సింగ్‌లో కఠోర శిక్షణ తీసుకుని రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసలు అందుకుంటోంది. నంద్యాల పట్టణం దేవనగర్‌కు చెందిన ఎం.గీత, రాజేష్ దంపతుల కుమార్తె అరోనా. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నారు. గత రెండేళ్ల నుంచి డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో శిక్షణ తీసుకున్నారు. ఫెన్సింగ్‌లో రాణించాలనే పట్టుదలతో చదువుతో పాటు ఖాళీ సమయంలో రోజు రెండు గంటల పాటు శిక్షణ తీసుకుని రాష్ట్రస్థాయి పోటీల్లో రాణిస్తున్నారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు.

పతకం చూపుతున్న అరోనా క్లాతరిన్

సాధించిన విజయాలివీ..

- 2024లో నంద్యాలలో నిర్వహించిన అండర్-14 రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొని జట్టు విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకున్నారు.
- గతేడాది విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జట్టు విభాగంలో కాంస్య పతకం సాధించారు.
- ఈ ఏడాది సెప్టెంబరులో భీమవరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-17 జట్టు విభాగంలో రజత పతకంతో మెరిశారు.
- ఈ ఏడాది అక్టోబరులో కాకినాడలో నిర్వహించిన అండర్-12 రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో జట్టు విభాగంలో వెండి, వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం అందుకున్నారు.
- ఈ నెల 5, 6 తేదీల్లో మణిపూర్‌లో జరిగిన జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రం అందుకున్నారు.
- ఈ నెల 11వ తేదీన రాజమండ్రిలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జట్టు విభాగంలో వెండి పతకం సాధించారు.

రాయితో దాడి.. ఇద్దరికి గాయాలు

గడివేముల, న్యూస్‌టుడే: గడివేములలో పొలం విషయంలో ఘర్షణపడి రాయితో దాడి చేసిన ఘటనలో ఇద్దరు గాయపడినట్లు ఎస్సై నాగార్జునరెడ్డి తెలిపారు. గడివేములలో జమాల్‌బీకి, ఆమె బాబాయి కుమారుడైన జమాల్‌బాషాకు పక్కపక్కనే ఉన్న పొలం విషయంలో కొంతకాలంగా వివాదం ఉందన్నారు. పొలానికి కొలతల విషయంలో సోమవారం ఘర్షణ పడ్డారని తెలిపారు. జమాల్‌బాషా, అతని భార్య రమీజాబీ దాడి చేయడంతో జమాల్ బీ, ఆమె తల్లి ఖాసింబీకి రక్త గాయాలయ్యాయి. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

చర్చి సేవకుడిపై దాడికి యత్నం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం శ్యామ్ నగర్‌లోని బేతేలు ప్రార్థన మందిరంలో శిక్షణ సేవకుడు ప్రవీణ్‌పై కొంత మంది దాడికి యత్నించినట్లు హెబ్రోన్ రాయలసీమ సమన్వయకర్త టైటస్ అన్నారు. ప్రార్థనా మందిరానికి వచ్చిన వారికి భోజనం వడ్డిస్తుండగా పట్టణానికి చెందిన పలువురు మందిరంలోకి వచ్చి కుర్చీలు పగులగొట్టి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

ఐక్యతతోనే అభివృద్ధి

నంద్యాల పట్టణం, మహానంది, న్యూస్‌టుడే: కమ్మ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. బుక్కాపురం గ్రామానికి చెందిన తెదేపా మండల అధ్యక్షులు శివశంకర చౌదరి, నాగపుల్లయ్య, కేశాలు ఆధ్వర్యంలో సదానంద ఆశ్రమం వద్ద అన్నదానం చేశారు. పలువురు మాట్లాడుతూ.. కమ్మ సోదరుల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. సంఘం నాయకులు కంచర్ల సత్యనారాయణ, హరిప్రసాద్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అతి తక్కువ ఫీజుతో G.N.M కోర్సు పూర్తి చేసుకునే అవకాశం
J.V.R.R.SCHOOL OF NURSING
L.K.R. ESTATE, V.C.COLONY, NANDYAL-518501
G.N.M (Nursing) ADMISSIONS (ONLY FOR FEMALE) FEW SEATS ARE AVAILABLE
QUALIFICATION: INTERMEDIATE ANY GROUP PASSED
SC,ST,BC, & OC STUDENTS ARE ELIGIBLE FOR FEES REIMBURSEMENT
FOR ADMISSIONS CONTACT:
8520010739, 8520023866, 8367636948.
J.LAKSHMI KANTHA REDDY, CHAIRMAN

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి అలీస్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున సోమవారం తెలిపారు. ఈనెల 8న కర్నూలులో జరిగిన అండర్-14 విభాగంలో జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపాడన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

డోన్,న్యూస్‌టుడే: జిల్లాలో డోన్ డివిజన్‌లోనే కంది సాగు అధికంగా ఉందని, కంది పంట దిగుబడులు ఆశించిన స్థాయిలో రావాలంటే రైతులు సరైన జాగ్రత్తలు పాటించాలని ఏడీఏ సునీత అన్నారు. మండలంలోని యు.కొత్తపల్లె, ఉంగరానిగుండ్ల గ్రామాల్లో సోమవారం కంది పంటను ఆమెతో పాటు వ్యవసాయాధికారులు పరిశీలించారు. కందిలో పూత దశలో ఉన్నప్పుడు అధికారులు సూచించే జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏవో ఉదయ్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు దరఖాస్తు చేసుకోండి

చాగలమర్రి,న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా గ్రామాల్లో సొంత ఇళ్లు లేని వారు పీఎంఏవై కింద ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో తాహీర్‌హుశేన్ ఒక ప్రకటనలో తెలిపారు. చాగలమర్రి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంజినీరింగ్ సహాయకులు, పంచాయతీ కార్యదర్శులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గృహాలు నిర్మించుకోవాలనుకుంటే సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులతో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకోసం స్థానిక సచివాలయాల్లో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నవీన్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

డోన్ పట్టణాభివృద్ధికి కృషి: మున్సిపల్ ఛైర్మన్

సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, అధికారులు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: డోన్ పట్టణంలోని వార్డుల్లో అభివృద్ధి చేపట్టేందుకు కృషి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ప్రసాద్‌గౌడ్‌తో పాటు ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగం, వంటి పలు విభాగాల అధికారులకు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026-27 బడ్జెట్‌కు సంబంధించి రూ.12.5 కోట్లతో అంచనాలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఆస్తి, కుళాయి తదితర పన్నులకు సంబంధించి సకాలంలో చెల్లించి మున్సిపాల్టీ అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. మున్సిపాల్టీకి సంబంధించి పలు విభాగాల అధికారులతో పలు విషయాలపై ఆయన సమీక్షించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ టీపీవో శబరీష్, డీఈ రఘు, ఏఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

దత్తతలో నిబంధనలు తప్పనిసరి

సమావేశంలో మాట్లాడుతున్న తేజేశ్వరి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: దత్తత విషయంలో స్వీకర్తలు నిబంధనలు పాటించాలని సీడీపీవో తేజేశ్వరి అన్నారు. సోమవారం ఐసీడీఎస్ కార్యాలయంలో దత్తత వారోత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ దత్తత తీసుకునే వారు శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా దృఢంగా ఉన్న వారై ఉండాలన్నారు. వారికి ఎలాంటి ప్రాణాంతక వ్యాధులు ఉండకూడదన్నారు. నేరచరితులకు దత్తత ఇవ్వకూడదన్నారు. దత్తత నిబంధనలకు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ కౌన్సిలర్ సునీల్, పర్యవేక్షకురాలు దస్తగిరమ్మ పాల్గొన్నారు.

శివ సన్నిధానం.. భక్తజన సంద్రం

కొలిమిగుండ్ల: పూజలందుకున్న మల్లేశ్వరస్వామి

ఆళ్లగడ్డ: కాశింతల క్షేత్రంలో భక్తులకు అన్నదానం

బేతంచెర్ల: పూజలు చేస్తున్న భక్తులు

అహోబిలంలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

మాయలూరులో అన్నదానం చేస్తున్న శివట్రస్టు సభ్యులు

ఆళ్లగడ్డ: భక్తులతో నిండిన కాశింతల క్షేత్రం

డోన్: సాయిబాబా ఆలయంలో సహస్ర దీపోత్సవం

కిక్కిరిసిన యాగంటి ఆలయం

సంజామల: నయనాలప్ప క్షేత్రంలో..

అవుకు శివాలయంలో..

చాగలమర్రి: కళ్యాణం నిర్వహిస్తున్న పండితులు

ముచ్చట్ల మద్దిలేటయ్యస్వామి ఆలయం ఆవరణలో..

కార్తిక మాసం చివరి సోమవారం శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. యాగంటి, అహోబిలం, మద్దిలేటయ్యక్షేత్రంతో పాటు పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివాలయాలు కార్తిక దీపకాంతుల్లో దేదీప్యమానంగా వెలుగులీనింది. యాగంటి, కాశింతర క్షేత్రం భక్తజన సంద్రాన్ని తలపించింది. నొస్సం-అక్కంపల్లె మధ్యన నయనాలప్ప కోవెలలో సోమవారం కార్తిక చివరి సోమవారం వేడుకలు వైభవంగా నిర్వహించారు. బందార్లపల్లె గ్రామ సమీపంలో నేలబెలుం మల్లేశ్వరస్వామి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణం, బనగానపల్లి, బనగానపల్లి మీణం, సంజామల, అవుకు, చాగలమర్రి, డోన్, కొలిమిగుండ్ల.

నేత్రపర్వంగా పల్లకి ఉత్సవం

యాగంటి(బనగానపల్లి గ్రామీణం),న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నేత్రపర్వంగా పల్లకి ఉత్సవాన్ని ఆలయాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో భక్తులున్నారు. యాగంటి ఉమామహేశ్వరస్వామికి పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి 500 గ్రాముల వెండి పలకలను ఆలయాధికారి పాండురంగారెడ్డికి సోమవారం విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

జి.జంబులదిన్నె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధి సర్వేను వైద్య సిబ్బంది క్షుణ్ణంగా చేయాలని అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి స్వాతి, లిఖిత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జి.జంబులదిన్నె గ్రామంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి సర్వే చేశారు.

చాగలమర్రి,న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని చింతలచెరువు రస్తాలో లాలయ్య అనే పాడి రైతు పశువుల కొట్టంపై వీధి కుక్కల గుంపు ఒక్కసారిగా దూడలపై ఆదివారం అర్ధరాత్రి దాడి చేశాయి. ఈ దాడిలో 2 దూడలు అక్కడికక్కడే చనిపోగా, మరో ఐదు దూడలు తీవ్రంగా గాయపడ్డాయి.

బేతంచెర్ల,న్యూస్‌టుడే: పేద, మధ్యతరగతి నిరుద్యోగ యువతకు యూపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్ష రాయాలనుకునే వారి కోసం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఎంపీడీవో ఫజుల్ రహిమాన్ సోమవారం తెలిపారు. ఈనెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: మక్కా నుంచి మదీనాకు వెళ్తున్న ఉమ్రా యాత్రికులు బస్సు, డీజిల్ ట్యాంకరు ఢీకొన్న బస్సులో ప్రయాణిస్తున్న 42 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి సోమవారం పేర్కొన్నారు.

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో ఇటీవల జరిగిన దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ స్థాయిలో షటిల్ పోటీల్లో డోన్ లోకోపైలెట్ ఎం.సురేంద్రబాబు ప్రతిభను కనబరిచారు.

అవుకు, న్యూస్‌టుడే: అవుకులో సోమవారం రాత్రి రాయలసీమ రైస్ మిల్లు వద్ద ఓ ద్విచక్ర వాహనం ఇంజిన్‌లో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఎవరికీ ఏ ప్రమాదం జరగలేదు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన ఓ మహిళను సోమవారం బనగానపల్లి మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి ఆసుపత్రిలో చేర్పించి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: నందిపాడు గ్రామం శివారులో జూదం ఆడుతున్న 10 మందిని అరెస్టు చేసినట్లు సీఐ సోమవారం చెప్పారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: సీతమ్మతండా గ్రామ సమీపంలో నాటుసారా బట్టీలపై ఎక్సైజ్ పోలీసులు సోమవారం దాడులను నిర్వహించారు. బాలునాయక్, లక్ష్మానాయక్, సరస్వతిలను అదుపులోకి తీసుకున్నారు.

సీబీఐతో విచారణ చేయించాలి

డోన్, న్యూస్‌టుడే: గుంతకల్లు రైల్వే సీఐగా పనిచేస్తున్న సతీష్‌కుమార్ మృతిపై సీబీఐ విచారణ చేయించాలని శాలివాహన సంఘం అధ్యక్షులు కుమ్మరిరాజు, ఉపాధ్యక్షులు ఓబులేసులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వేళ హత్య అయితే దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. సతీష్‌కుమార్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి వారిని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జయరాముడు, శేషు, చిన్నగిడ్డయ్య, ఆంజనేయులు, రవికుమార్, ఓబులపతి, రమేష్, సరస్వతి పాల్గొన్నారు.

చలికాలం.. జీవాలు జాగ్రత్త

○ సకాలంలో చర్యలు తీసుకుంటే రోగాల నివారణ ○ 'ఈనాడు-ఫోన్ ఇన్'లో కేవీకే పశుపోషణ శాస్త్రవేత్త డా.కృష్ణమూర్తి

బనగానపల్లి, న్యూస్‌టుడే: చలికాలంలో జీవాలు, పశువులకు సకాలంలో చర్యలు తీసుకుంటే రోగాలు తగ్గించవచ్చని కేవీకే పశుపోషణ శాస్త్రవేత్త డా.కృష్ణమూర్తి పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం 'ఫోన్ ఇన్' కార్యక్రమం నిర్వహించారు. పలువురు రైతులు ఫోన్ చేసి తమ సమస్యలు, సందేహాలు తెలపగా.. శాస్త్రవేత్త వారికి సూచనలు అందజేశారు.

?: పాడి పశువుల్లో తరచూ పొదుగు వాపు కనిపిస్తోంది. దీంతో పాలు సరిగా ఇవ్వడం లేదు. - **వెంకటేశ్వరరెడ్డి, ఇల్లూరుకొత్తపేట.**

✔: ఈ వ్యాధి ప్రధానంగా చలికాలం ప్రారంభంలో వస్తుంది. పాలు పితికే ముందు పొదుగును పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో కడగాలి. పాలు పితికిన తర్వాత డిప్పుకప్పు ఉపయోగిస్తే పొదుగు వాపు రాకుండా నివారించవచ్చు.

?: గొర్రె పిల్లలు చలికి ముడుచుకొని పోయి మొత్తగా పడి పోతున్నాయి. - **సుబ్బరాయుడు, నందివర్గం.**

✔: గొర్రె పిల్లలను తల్లులకు వేరు చేయాలి. వెచ్చటి ప్రదేశంలో ఉంచాలి. ఒకవేళ షెడ్డులో ఉంచితే చల్లగాలులు రాకుండా చుట్టూ పట్టాలు కప్పాలి. ఒత్తిడికి లోను కాకుండా వాటికి విటమిన్ మందులు తాగించాలి. గొర్రె పిల్లలు మట్టితినడం, గోడలను నాకడం లాంటి పనులు చేయకుండా చూసుకోవాలి. నివారణకు లవణ ఇటుకలను వేలాడదీయాలి.

?: చలికాలంలో కోళ్లు ఆయాసంతో ఊపిరి తీసుకోవడం కష్టంగా కనిపిస్తున్నాయి. ముడుచు పోతున్నాయి. - **రామాంజనేయులు, అవుకు.**

✔: కోళ్లను ఉంచే ప్రదేశం పొడిగా ఉండే విధంగా చూసుకోవాలి. నేలపైన వరిపొట్టును నాలుగు అంగుళాల మేర చల్లాలి. ఎన్రోఫ్లాక్ససిన్ లేదా లెవోఫ్లాక్ససిన్ మందులను మూడు రోజులు వాడాలి. కొక్కెర తెగులు అయితే అసోటావ్యాక్సిన్ మందును వేయించుకుంటే నివారణ చేసుకోవచ్చు.

?: గొర్రెల్లో కాలి కింద పుండ్లు కనిపిస్తున్నాయి. గిట్టల మధ్య తెరిచి చూస్తే మొత్తబడి వాచినట్లు కనిపిస్తున్నాయి. - **బాలరాజు, కటికవానికుంట.**

✔: దీన్ని కాలిపుండ్ల వ్యాధి అంటాం. బురద నేలలో మేపితే ఈ వ్యాధి వస్తుంది. గిట్టల వద్ద 1:1000 పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో కడిగి బోరిక్ వేపనూనె మందు రాయాలి.

?: గొర్రె పిల్లలు పుడుతున్నాయి. కొన్ని చనిపోతున్నాయి. మరణాలను తగ్గించడానికి నివారణ తెల్పండి. - **బాలరాజు, కటికవానికుంట.**

✔: గొర్రె పిల్లలు పుట్టిన గంట లోపు ముర్రు పాలు తాగించాలి. పుట్టిన 24 గంటల్లో టీటీ ఇంజెక్షన్ వేయాలి. నాలుగు రోజుల లోపు యాంటీబయాటిక్ మందు తాగించాలి. 5 నుంచి 7 రోజుల్లో లివర్ టానిక్ తాగించాలి. 15వ రోజు నట్టల నివారణ మందు వేయాలి.

నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలి

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మాధవి

సంజామల, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి విద్యను అందించటంతో పాటు నాణ్యమైన భోజనాన్ని వడ్డించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్ఏ అకడమిక్ మానిటరింగ్ అధికారి మాధవి అన్నారు. సంజామల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, పేరుసోముల జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆమె సోమవారం తనిఖీ చేశారు. రికార్డుల పరిశీలించటంతో పాటు బోధన అభ్యసన విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల స్థాయిని గుర్తించి సరళ పద్ధతుల్లో ఉపాధ్యాయులు విద్యను బోధించాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ హుసేన్‌బాషా పాల్గొన్నారు.

అరుగులు సరే.. బండల ఏర్పాటేదీ?

డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో ఉదయం, సాయంత్రం వేళల్లో నడక, వ్యాయామం, యోగా కోసం పుర జనులు వస్తుంటారు. వారు కూర్చొనేందుకు వీలుగా అధికారులు రెండేళ్ల క్రితం అరుగులు నిర్మించారు. వాటిపై బండలను ఏర్పాటు చేయకపోవడంతో కూర్చొనే పరిస్థితి లేకుండా పోయింది. ఇక్కడికి సమీపంలోనే ఐసీడీఎస్ కార్యాలయం, సమావేశ భవనం ఉంది. అక్కడికి అధికారిణులు, అంగన్‌వాడీ సిబ్బంది వస్తుంటారు. అధికారులు స్పందించి అరుగులపై బండలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

రోడ్డు గుంత.. ప్రమాద చింత

సంజామల మండలంలోని ఎగ్గోని నుంచి కోవెలకుంట్ల వెళ్లే రహదారిలో ఎగ్గోని- గుంజలపాడు గ్రామాల మధ్యన ఏర్పడిన గుంత ప్రమాదాలకు నిలయంగా మారింది. దీంతో రహదారిపై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. ఈ రహదారి గుండా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు కోవెలకుంట్ల, తాడిపత్రి పట్టణాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సంజామల

బావిలో తొలగని వ్యర్థాలు

బేతంచెర్ల పట్టణంలోని బైటిపేట కాలనీలో పురాతన బావిలో పూడిక తొలగించక పోవడంతో అపరిశుభ్రతగా మారింది. మెట్ల వెంట వ్యర్థాలు, చెత్తాచెదారం, ముళ్లపొదలతో దర్శనమిస్తోంది. పూర్వం ఈ బావిలో నీటిని తాగేందుకు, పశువులకు ఉపయోగించే వారు. నిర్వహణ లేక శిథిలావస్థకు చేరింది. దీంతో పట్టణవాసులు వేసిన వ్యర్థాలతో నిండిపోయింది. అధికారులు స్పందించి పూడిక తొలగిస్తే బాగుంటుందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

ఇళ్ల మధ్య నీరు.. రోగాలతో బేజారు

ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంవీ నగర్‌లో మురుగు వ్యవస్థ లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇక్కడ 600 వరకు గృహాలు ఉన్నాయి. 24 వీధులు ఉన్నాయి. మురుగు వ్యవస్థ ఎక్కడా సక్రమంగా లేకపోవడం గమనార్హం. రెండు వారాల కింద పడిన వర్షం నీరు ఇప్పటికీ ఖాళీ స్థలాల్లో నిల్వ ఉంది. నీరు బయటకు వెళ్లే మార్గం లేక దోమలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

అవుకు, న్యూస్‌టుడే: ?: అవుకు సమీపంలోని మెట్టుపల్లె రహదారిలో ఆకతాయిల బెడద ఎక్కువైంది. చీకటి పడితే ఆ దారిలో వెళ్లాలంటే భయంగా ఉంటోంది. - **నాగమ్మ, ఎస్సార్బీసీ కాలనీవాసి.**

✔: సిబ్బందితో పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకుంటాం. - **రాజారెడ్డి, ఎస్సై, అవుకు.**

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: ?: కొలిమిగుండ్ల గ్రామంలో కోతుల బెడద అధికమైంది. చిన్న పిల్లలపై దాడులు చేస్తున్నాయి. - **బాబు, కొలిమిగుండ్ల.**

✔: రెండు రోజుల్లో చర్యలు చేపడతాం. ఆందోళన వద్దు. - **చంద్రమౌళీశ్వరగౌడ్, డిప్యూటీ ఎంపీడీవో.**

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలో ముద్దవరం సత్రం సమీపంలో ప్రధాన రోడ్డు పక్కన పైప్‌లైన్ లీకేజీ కావడంతో నీరు వృథాగా పారుతోంది. - **పట్టణ ప్రజలు.**

✔: త్వరలో సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. - **మధుతేజరెడ్డి, మున్సిపల్ ఏఈ.**

?: పట్టణంలో సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు వెళ్లే రహదారి పక్కన కాల్వ పూడికతో నిండిపోయింది. దుర్గంధంతో అవస్థలు పడుతున్నాం. - **కాలనీవాసులు.**

✔: రెండు రోజుల్లో సిబ్బందితో పూడికను తొలగిస్తాం. - **మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: శిరివెళ్ల గ్రామంలోని నాయీబ్రాహ్మణ కాలనీలో మురుగునీరు నిలిచి అస్తవ్యస్తంగా మారింది. - **లక్ష్మయ్య, స్థానికుడు.**

✔: పారిశుద్ధ్య సిబ్బందితో మురుగును తొలగిస్తాం. - **సాలమ్మ, సర్పంచి, శిరివెళ్ల.**

నల్లగట్ల(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామంలో జాతీయ రహదారిపై కొన్నిచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. - **మద్దిలేటి, నల్లగట్ల.**

✔: పరిశీలించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **నూర్జహాన్, ఎంపీడీవో.**

వేధింపులు మానుకోవాలని సిబ్బంది ఆందోళన

ధర్నా చేస్తున్న యూనియన్ నాయకులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: రన్నింగ్ సిబ్బందిపై రైల్వే ఉన్నతాధికారులు చేస్తున్న వేధింపులను మానుకోవాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డోన్ బ్రాంచి కార్యదర్శి షేక్ అహమ్మద్‌బాషా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల వద్ద మజ్దూర్ యూనియన్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన మైలేజ్ అలవెన్స్‌ను వెంటనే ఇవ్వాలని డిమాండు చేశారు. లోకోపైలెట్లు, గూడ్స్ గార్డ్‌లకు సంబంధించి వారానికి రెండు రాత్రులు పని చేయించాలని, అంతకంటే ఎక్కువ పని చేయించరాదని డిమాండు చేశారు. పెంచిన టీఏ, డీఏలకు అనుగుణంగా మైలేజ్ రేటును ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, జయకృష్ణ, నాగరాజు, సురేంద్ర పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డా.కాంతారావు

డోన్, న్యూస్‌టుడే: క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎన్‌సీడీసీడీ జిల్లా అధికారి డా.కాంతారావు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్‌సీడీసీడీ 4.0పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డోన్ డివిజన్ పరిధిలోని కొత్తబురుజు, చిన్నమల్కాపురం, ప్యాపిలి, జలదుర్గం, డోన్ అర్బన్ కేంద్రల ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. మూడు రకాల క్యాన్సర్లను గుర్తించి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు చేయాలన్నారు. ప్రజలు సరైన ఆహార అలవాట్లు, వ్యాయామం పాటించాలన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు డా.హనీఫ్, డా.రమ్యశిల్ప, డా.రాంభూపాల్, డా.శ్రీకాంత్ పాల్గొన్నారు.

పండగ పూట ప్రయాణం.. కారాదు విషాదం

పండగలకు దైవ సన్నిధికి వెళ్లేందుకు ప్రజలు ఆసక్తి కనబరుస్తుంటారు. కుటుంబ సభ్యులు బంధుగణంతో కలిసి ప్రత్యేక వాహనాల్లో ఆలయాలకు వెళ్తుంటారు. ఈ క్రమంలో వాహనాల్లో పరిమితికి మించి ప్రమాదకరంగా ప్రయాణాలు సాగిస్తుంటారు. అధిక లోడుతో వెళ్లడంతో వాహనాలు అదుపు తప్పితే పెను ప్రమాదాలు చోటు చేసుకుంటాయి. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నప్పటికీ ప్రజల్లో మార్పు రావడం లేదు. సోమవారం కార్తిక కడ సోమవారం సందర్భంగా అహోబిలం, ఉల్లెడ మల్లేశ్వరస్వామి ఆలయాలకు భక్తులు ఆటోలు, జీపుల్లో అధిక లోడుతో ప్రయాణాలు సాగించారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

ప్లాస్టిక్ భూతం.. నియంత్రణ శూన్యం

యథేచ్ఛగా వినియోగం

◆ ఆళ్లగడ్డలో వీటి వినియోగం యథేచ్ఛగా సాగుతోంది. పట్టణంలో 390పైగా దుకాణాలు, 142 పైగా హోటళ్లు, టీ అంగళ్లు ఉన్నాయి. ఇక 436 మంది తోపుడు బండ్ల వ్యాపారులు ఉన్నారు. 2017 సెప్టెంబరు 31 నుంచి దీనిపై నిషేధం అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. మొదట్లో సిబ్బంది కఠినంగా వ్యవహరించడంతో నిషేధం ఫర్వాలేదనే స్థాయిలో అమలైంది. తర్వాత నిషేధం అమలుపై శ్రద్ధ అంతగా చూపలేదు.

◆ అడపాదడపా దాడులు చేయడం నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం చేసుకోవడం, జరిమానా విధించడం జరుగుతోంది. తర్వాత కఠిన చర్యలు, నిషేధం అమలుపై దృష్టి కేంద్రీకరించకపోవడం జరుగుతోంది. కనీసం ఈ అక్టోబరు 2వ తేదీ నుంచైనా ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తారని భావించినా పర్యావరణ ప్రేమికులకు మాత్రం నిరాశే ఎదురైంది. గత మూడేళ్ల కాలంలో 120 మందిపై కేసులు నమోదు చేసి రూ.1.32 లక్షల జరిమానా విధించారు.


ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకుంటున్న పురపాలక సిబ్బంది

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా అక్టోబరు 2 నుంచి ఒకసారి వాడి పడేసే(సింగిల్ యూజ్) ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టం చేశారు. ఆదేశాలకు అనుగుణంగా ఆళ్లగడ్డలోనూ ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించి ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తామని అధికారులు అన్నారు. పట్టణానికి చెందిన వ్యాపారులు, మర్చంట్ అసోసియేషన్ సభ్యులు సైతం నిషేధానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అక్టోబరు 2వ తేదీ దాటి నెలన్నర దాటుతున్నా అమలు మాత్రం కాలేదు.

అమలులో నిర్లిప్తత

నిషేధం అమల్లో ఉన్నా ప్లాస్టిక్ వినియోగం యథేచ్ఛగా సాగుతోంది. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లను అందిస్తున్నారు. ఏ వీధిలో చూసినా నిషేధిత కవర్లే దర్శనమిస్తున్నాయి. ప్రజల్లో మార్పు రాకపోవడంతోనే సమస్య ఏర్పడిందని వ్యాపారులు అంటుండగా, వారు ఇస్తున్నారు కాబట్టి మేము తీసుకుంటున్నామని ప్రజలు అంటున్నారు.

(c) eenadu

హరహర మహాదేవ.. శంభో శంకర

అమరావతి, నరసరావుపేట అర్బన్, యడ్లపాడు, న్యూస్‌టుడే: కార్తిక మాసం చివరి సోమవారం కావడంతో శైవక్షేత్రాలు హరహర మహాదేవ.. శంభోశంకర నామస్మరణతో మారుమోగాయి. అమరావతి అమరేశ్వరుడు, కోటప్పకొండ త్రికోటేశ్వరుని సన్నిధికి భక్తులు పోటెత్తారు. స్వామికి ప్రత్యేక అభిషేకాలు, విశేష అలంకరణలు చేసి భక్తులను దర్శనానికి అనుమతించారు. యడ్లపాడు మండలం తుర్లపాడు పాండురంగేశ్వర ఆలయంలో కోటి దీపోత్సవం నిర్వహించారు.

అలంకరణలో అమరేశ్వరుడు

స్వామి దర్శనానికి బారులుదీరిన భక్తులు

యడ్లపాడు: కోటి దీపోత్సవంలో భక్తులు

త్రికోటేశ్వరుడికి అభిషేకం

నిధులిస్తేనే జలసిరులు

ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్రతిపాదనలు

సాగు భూములను సస్యశామలం చేసే ఎత్తిపోతల పథకాలు నిర్వహణ లేక పడకేశాయి. వైకాపా ఐదేళ్ల పాలనలో కనీస నిర్వహణకు నిధులు విడుదల చేయకపోవడంతో సింహభాగం పథకాలు మూలనపడ్డాయి. లక్షల ఎకరాలకు సాగునీటి ఇబ్బందులు తలెత్తాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఐడీసీ) ఆయకట్టుదారులు పథకాలు బాగుచేయాలని పలుమార్లు విన్నవించినా వైకాపా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. చిన్న మరమ్మతులు కూడా చేయకపోవడంతో ఎక్కడికక్కడ పథకాలు ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసిన అధికారులు మరమ్మతులకు ప్రతిపాదనలు తయారుచేశారు.

ఈనాడు, అమరావతి

ఎత్తిపోతల పథకాలు రైతు కమిటీల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. చిన్న చిన్న మరమ్మతులు కమిటీలు చేసుకుంటుండగా పెద్ద ఖర్చుతో కూడుకున్న పనులు అవసరమైనప్పుడు ప్రభుత్వం వైపు చూస్తున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం మరమ్మతులు చేసి వదిలేయకుండా ఐదేళ్లపాటు నిర్వహణ కూడా ఏజెన్సీలు చేపట్టేలా చూడాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు సిద్ధమవుతున్నాయి.

ఇప్పటికే ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలకు ప్రత్యేకంగా త్రీఫేజ్ లైన్లు వేసి విద్యుత్తు సరఫరా చేయడంతోపాటు బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తోంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో సాగర్, డెల్టా కాలువలు ప్రవహించని ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు అందిస్తున్నారు. ఈ భూముల్లో రైతులు రూ.వందల కోట్ల విలువైన వాణిజ్య, ఉద్యాన పంటలు పండిస్తున్నారు. ఎంతో కీలకమైన పథకాల మరమ్మతులపై అధికారులు అంచనాలు సిద్ధం చేశారు. రబీ సీజన్‌లో నీటి అవసరాల దృష్ట్యా మూడు జిల్లాల పరిధిలో ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే నిధులు విడుదలయ్యే అవకాశం ఉందని ఏపీఎస్ఐడీసీ కార్యనిర్వాహక ఇంజినీరు భాగ్యలక్ష్మి తెలిపారు. నిధులు విడుదలైన వెంటనే యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా	మొత్తం పథకాలు	ఆయకట్టు (ఎకరాల్లో)	మరమ్మతుకు గురైనవి	నీరందని విస్తీర్ణం	అంచనా వ్యయం (రూ.కోట్లలో)
గుంటూరు	47	59,336	26	37,963	20.43
పల్నాడు	155	1,50,067	129	1,44,201	122.38
బాపట్ల	94	1,07,636	65	82,841	106.58

ఉటుకూరు ఎత్తిపోతల పథకం

ఇళ్లకు కొత్త డోర్ నంబర్లు

పట్టణ ప్రజల నిరీక్షణకు తెర

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

వివరాలు పరిశీలిస్తున్న సచివాలయ ఉద్యోగులు

సత్తెనపల్లి పట్టణంలోని నాగార్జున నగర్‌లో పలు సంఖ్యలో ఇళ్లకు మున్సిపల్ డోర్ నంబర్లు సక్రమంగా లేవు. బిల్ కలెక్టర్ చేసిన తప్పిదం వారికి శాపంగా మారింది. పక్కనే ఉన్న ఇంటి డోర్ నంబరుతో వారి అసెస్‌మెంట్లు ఉండటంతో బ్యాంకు రుణాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుకునేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇలా 200కి పైబడి ఇళ్లున్నాయి. అలాగే పట్టణ శివారు ప్రాంతాల్లో కొత్తగా ఇళ్లు నిర్మించుకున్న వారికి డోర్ నంబర్లు కేటాయించలేదు. వారికి ఇప్పుడు కొత్త డోర్ నంబర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. పురపాలక సంఘాల్లో ఆస్తి పన్ను డిమాండ్ నోటీసుల్లో తప్పులు సరిదిద్దుకోవడానికి పురపాలక శాఖ తాజాగా అనుమతినిచ్చింది. ఆస్తి పన్ను వివరాల ఆన్‌లైన్ నమోదులో తప్పులు దొర్లాయని ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పట్టణ ప్రజల ఏళ్ల తరబడి నిరీక్షణకు తెర దించేలా సవరణలకు అవకాశం కల్పించారు.

పట్టణాల వారీగా అసెస్‌మెంట్లు	
నరసరావుపేట	28,161
వినుకొండ	14,935
చిలకలూరిపేట	24,802
పిడుగురాళ్ల	15,727
సత్తెనపల్లి	16,127
మాచర్ల	15,033
దాచేపల్లి	10,621
గురజాల	8,095

సవరణలిలా.. ఇంటి నంబరులోని అంకెల్లో తప్పులు, చిరునామాలో పొరపాట్లు, పేర్లలో అక్షర దోషాలు, పూర్తి పేరు లేకపోవడం లాంటివి వెంటనే పరిష్కరించనున్నారు. ❖ రిజిస్టర్ సేల్‌డీడ్ కాపీలో యజమాని పేరు స్పష్టంగా ఉండాలి. ఆధార్ కార్డు లేదా పాస్‌పోర్టు సైజు ఫొటో ఉండాలి. ఆస్తి చిరునామా నిర్ధారణకు విద్యుత్తు లేదా నీటి పన్ను బిల్లు, గతంలోని ఆస్తి పన్ను రసీదు జత చేసి వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. ఆయా పత్రాలను పరిశీలించి కొత్త ఆస్తి పన్ను బిల్లు జారీ చేస్తారు. ఈ ప్రక్రియను వారం నుంచి పక్షం రోజుల్లోపు పూర్తిచేస్తారు. తమ దరఖాస్తు ఏ స్థితిలో ఉందో సీడీఎంఏ పోర్టల్‌లో పరిశీలించుకునే అవకాశాన్ని ప్రజలకు కల్పించారు.

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న జీవీ ఆంజనేయులు తదితరులు

గుంటూరు జట్టు జయకేతనం

ముగిసిన అండర్-19 కబడ్డీ పోటీలు

వినుకొండ, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ 69వ అండర్-19 బాల, బాలికల కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన పోటీల్లో రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 36 జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో ఉమ్మడి గుంటూరు, కడప, నెల్లూరు.. బాలికల్లో అనంతపురం, నెల్లూరు, విశాఖపట్నం జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. వారికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ట్రోఫీలు అందజేశారు. జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, పోటీల రాష్ట్ర పరిశీలకురాలు అజీరాబేగం, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శులు సురేష్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పత్తి ఆరబెట్టు.. మద్దతు దక్కేట్టు!

తూకం, ధరలపై అప్రమత్తత అవసరం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

మద్దతు ధరకు రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసేందుకు సీసీఐ జిల్లా వ్యాప్తంగా 12 కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇలాంటి సమయంలో తేమ, తూకం, ధర తదితరాలపై అప్రమత్తంగా లేకుంటే నష్టపోయే అవకాశముంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర దక్కాలంటే నాణ్యత విషయమై జాగ్రత్తలు తీసుకోవాలి. ధర నిర్ణయంలో తేమ ప్రాధాన్యం ఎక్కువగా ఉంటుంది. రైతులు పంటను ఆరబెట్టుకుని తీసుకొస్తే.. మద్దతు ధర లభించే అవకాశం ఉంటుందని మార్కెటింగ్ శాఖ ఏడీ ఉపేంద్రకుమార్ చెప్పారు.

జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం : 87 వేల హెక్టార్లు

తేమ శాతం తగ్గితే.. మద్దతు ధర దక్కాలంటే పత్తిలో ఎనిమిది శాతం తేమ ఉండాలి. 12 శాతం వరకు ఉన్నా సీసీఐ కొనుగోలు చేస్తోంది. ఒక్కో శాతానికి కిలో చొప్పున ధర తగ్గుతుంది. 12 శాతం కంటే ఎక్కువ ఉంటే ప్రైవేటు వ్యాపారులకు విక్రయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పత్తిని ఆరబెట్టుకుంటే మద్దతు ధర దక్కుతుంది. తేమ 8 శాతంలోపు ఉంటే అదనంగా కిలో ధర బోనస్‌గా ఇస్తారు.

జాగ్రత్తలు ఇలా..

కోత దశ నుంచే జాగ్రత్తలు తీసుకుంటే పంట నాణ్యతగా ఉంటుంది. తెల్లవారుజామున మంచు కప్పి ఉండటం, అదే పత్తిని కుప్పగా వేయడంతో తేమ అందులోనే ఉండి చెడిపోవడమే కాకుండా ధర కూడా రాదు. అందుకే పత్తి ఎండపూట ఏరాలి. తర్వాత ఆరబెట్టి తీసుకొస్తే.. తేమ తగ్గి మద్దతుధర లభించే వీలుంటుంది. తేమ ఉంటే బరువు ఎక్కువ ఉంటుందని రైతులు భావిస్తారు. కానీ ధర తగ్గించి కొనుగోలు చేయడం ద్వారా నష్టమేనన్న విషయాన్ని గ్రహించాలి.

2,40,350 మందికి అన్నదాత సుఖీభవ

19న రెండో విడత నిధుల జమ

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకంలో భాగంగా రెండో విడత నిధులను ఈ నెల 19న జమ చేయనున్నారు. జిల్లాలో 2,40,350 మంది రైతులను అధికారులు పథకానికి అర్హులుగా తేల్చారు. రెండో విడత రూ.5 వేలు, పీఎం కిసాన్ కింద రూ.2 వేలు కలిపి రూ.7 వేలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమకానుంది. రైతు సేవా కేంద్రాలతో పాటు అన్నదాత సుఖీభవ వెబ్‌సైట్ ద్వారా వివరాలు తెలుసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. మనమిత్ర యాప్ ద్వారా కూడా స్టేటస్ తెలుసుకోవచ్చు. తొలి విడతలో 2,39,959 మంది రైతుల ఖాతాల్లో రూ.167.97 కోట్లు జమ చేశారు. అర్హులందరికీ నగదు జమ చేస్తామని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు తెలిపారు.

సీహెచ్‌సీ సూపరింటెండెంట్ సస్పెన్షన్

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డిని డైరెక్టరీ ఆఫ్ సెకండరీ హెల్త్ డైరెక్టర్ సస్పెండ్ చేసినట్లు డీసీహెచ్ఎస్ ప్రసూన తెలిపారు. ఆయనపై పలు ఆరోపణలు చేస్తూ ఆసుపత్రిలోని మహిళా వైద్యులు సెకండరీ హెల్త్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి నివేదిక అందజేయాలని ఆయన డీసీహెచ్ఎస్ ప్రసూనను ఆదేశించారు. ఆమె ఈ నెల 4వ తేదీన ఆసుపత్రికి వచ్చి రాత్రి వరకు వైద్యులు, సిబ్బందిని విడివిడిగా విచారణ చేసి నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. ఆ నివేదిక ఆధారంగా సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డిని సస్పెండ్ చేశారు. మరో వైద్యుడు సుధాకర్ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై షోకాజ్ నోటీసు జారీ చేశారు.

రైలు ప్రయాణంలో వైద్యం

139 టోల్‌ఫ్రీ నంబరును సంప్రదిస్తే చాలు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: రైలు ప్రయాణం చేస్తున్నప్పుడు ఉన్నట్లుండి అస్వస్థతకు గురైతే వైద్య సేవలు పొందొచ్చు. దీనిపై అవగాహన లేక చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణంలో ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తితే కుటుంబ సభ్యులు, తోటిప్రయాణికుల సహకారంతో ఆ బోగీ నుంచే ప్రాథమిక వైద్యం పొందడానికి అవకాశం ఉంది. ఇందుకు మీరు చేయాల్సిందల్లా ఒక్కటే. చేతిలో ఉన్న ఫోన్ నుంచి 139 టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారమిస్తే తక్షణమే వైద్య సేవలు పొందడానికి అవకాశం ఉంటుంది.

ఒకవేళ సమయానికి మీ వద్ద ఫోన్ లేకపోయినా బోగీలో ఉన్న టికెట్ కలెక్టర్, ఆర్‌పీఎఫ్, రైల్వే సిబ్బందికి తెలియజేసినా వెంటనే వారు రైల్వే ఆసుపత్రి సిబ్బందికి సమాచారం ఇవ్వడం ద్వారా వారు వచ్చి ముందుగా ప్రాథమిక వైద్య సేవలందిస్తారు. పరిస్థితి మరీ ఇబ్బందికరంగా ఉంటే అంబులెన్సులో పెద్ద ఆసుపత్రికి తరలిస్తారు.

నీరు పల్లమెరుగు

పంపింగ్ ఖర్చు ఆదా

నకరికల్లు చెరువు

నరసరావుపేట పట్టణ ప్రజలకు తాగునీరందించే వ్యవస్థ పురపాలక సంఘానికి లక్షలాది రూపాయల విద్యుత్తు బిల్లు ఆదా చేస్తోంది. నకరికల్లులోని ప్రధాన చెరువు 230 ఎకరాల్లో విస్తరించి సముద్రమట్టానికి 200 మీటర్ల ఎత్తులో ఉంటుంది. నరసరావుపేట 55 మీటర్ల ఎత్తులో ఉన్నందున పంపింగ్ చేయకుండానే చెరువు నీరు నేరుగా పట్టణంలోని చెరువుకు చేరుతుంది. ఈ విధానం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మరెక్కడా లేదు. నకరికల్లు చెరువు నీటి సామర్థ్యం 4,400 ఎంఎల్‌డీలు. దీనికి సమీపంలోని శాంతినగర్ వద్ద 40 ఎకరాల చెరువులో 600 ఎంఎల్‌డీల నీరు నిల్వ చేసుకోవచ్చు. ఇక్కడే ఫిల్టర్ బెడ్లు ఏర్పాటుచేసి నీటిని శుద్ధి చేసి పట్టణ ప్రజలకు సరఫరా చేస్తున్నారు. పట్టణంలో 16,800 కుళాయిల ద్వారా ఒక్కొక్కరికి రోజుకు 135 లీటర్ల చొప్పున తాగునీరు అందిస్తున్నారు.

- న్యూస్‌టుడే, నరసరావుపేట అర్బన్

ఐవీఆర్ఎస్‌తో దారిలోకి వస్తున్నారు!

గ్యాస్ డెలివరీ బాయ్‌ల ప్రవర్తనలో మార్పు

నరసరావుపేట, నారాయణపురం (దాచేపల్లి), న్యూస్‌టుడే

జిల్లాలో గ్యాస్ ఏజెన్సీలు **51** | దీపం కనెక్షన్లు : **1,85,316** | ఎల్‌పీజీ కనెక్షన్లు : **6.75 లక్షలు**

వంటగ్యాస్ సిలిండర్లు ఇంటికి తెచ్చే డెలివరీ బాయ్‌ల ప్రవర్తన బాగో లేదు.. రసీదులో ఉన్న ధర కంటే రూ.30 నుంచి రూ.60 వరకు అదనంగా డిమాండ్ చేసి మరీ తీసుకుంటున్నారు. దీపం రాయితీ సిలిండర్ల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మొన్నటివరకు వినియోగదారుల నుంచి లెక్కనేనన్ని ఫిర్యాదులొచ్చేవి. కూటమి ప్రభుత్వం సిలిండర్ల పంపిణీ పకడ్బందీగా జరిగేలా ఐవీఆర్ఎస్ సర్వేను ప్రతి నెలా నిర్వహిస్తోంది. ఫలితంగా డెలివరీ బాయ్‌ల ప్రవర్తనలో మార్పు వస్తోంది.

కూటమి ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీపై జూన్ నుంచి ఐవీఆర్ఎస్ నిర్వహిస్తోంది. సిలిండర్ అందుకున్న వినియోగదారులకు ఫోన్లు చేసి వారి నుంచి అభిప్రాయాలను సేకరిస్తోంది. డెలివరీ బాయ్ ప్రవర్తన ఎలా ఉంది? రసీదులోని ధర కంటే ఎక్కువ డబ్బులు డిమాండ్ చేశారా?.. అన్న ప్రశ్నలకు అవును.. లేదు అనే వివరాలు సేకరించి వాటిని పౌరసరఫరాల శాఖకు పంపిస్తోంది.

✦ జూన్‌లో 51 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో ఐవీఆర్ఎస్ నిర్వహించారు. ఒక్కో ఏజెన్సీలో 25 నుంచి 200 మంది వినియోగదారుల అభిప్రాయాలు సేకరించారు. మూడు ఏజెన్సీల్లో వంద శాతం డెలివరీ బాయ్‌ల ప్రవర్తన బాగాలేదని చెప్పారు. మిగిలిన ఏజెన్సీల్లోనూ 80 నుంచి 90 శాతం మంది ఇదే అభిప్రాయం వెల్లడించారు. ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారని సగటున 40 నుంచి 60 శాతం మంది చెప్పారు.

✦ ఇదే సర్వేను జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో నిర్వహించారు. సెప్టెంబరు సర్వేలో వెల్లడైన అభిప్రాయాల్ని అధికారులు పరిశీలించి చాలావరకు డెలివరీ బాయ్‌ల ప్రవర్తన, చేతివాటంలో మార్పులు వచ్చినట్లు గుర్తించారు. చివరిసారిగా 25 ఏజెన్సీల పరిధిలో సర్వే నిర్వహిస్తే డెలివరీ బాయ్‌ల ప్రవర్తన బాగా లేదని 18 నుంచి 30 శాతం, ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారని 30 నుంచి 45 శాతం మంది చెప్పారు.

✦ ఈ క్రమంలో డెలివరీ బాయ్‌ల ప్రవర్తన, వసూళ్లపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలుంటాయని జేసీ హెచ్చరికలు చేశారు. గ్యాస్ ఏజెన్సీల బాధ్యులు డెలివరీ బాయ్‌లపై నిఘా పెట్టి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఐవీఆర్ఎస్‌తో వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీలో జవాబుదారీతనాన్ని పెంచుతున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి ప్రసాద్ తెలిపారు.

విద్యా సంస్థల్లో ఆధార్ నవీకరణ

26 వరకు శిబిరాల నిర్వహణ

నరసరావుపేట, న్యూస్‌టుడే

విద్యార్థి గుర్తింపు సంఖ్య(అపార్)తో పాటు తల్లికి వందనం, ఉపకార వేతనాలు, అన్ని రకాల ప్రోత్సాహకాలు అందుకునేందుకు కీలకమైన ఆధార్ నవీకరణకు పల్నాడు, బాపట్ల జిల్లాల్లో వేలాది మంది దూరంగా ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి విద్యార్థికి అపార్ వచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈక్రమంలో జనన తేదీ, వివరాలు సక్రమంగా నమోదు చేయించుకోని వారికి ప్రత్యేక శిబిరాలతో అవకాశం కల్పిస్తున్నారు. గత నెలలో విద్యార్థుల కోసం పాఠశాలల్లో నిర్వహించిన శిబిరాలను చాలా తక్కువ మంది వినియోగించుకున్నారు. సోమవారం నుంచి ప్రత్యేక శిబిరాలు మళ్లీ మొదలయ్యాయి. జిల్లాలోని 86 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో 26వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈసారైనా సద్వినియోగం చేసుకుంటే మేలు జరుగుతుంది.

జిల్లా	విద్యార్థులు	అక్టోబర్లో	మిగిలిన వారు
పల్నాడు	59,367	4,256	55,111
బాపట్ల	36,086	3,625	32,461

విద్యార్థుల ఆధార్ నమోదుకు దరఖాస్తు పూరిస్తున్న తల్లిదండ్రులు

❖ బాపట్లతో పోల్చితే పల్నాడు జిల్లాలో ఆధార్ వివరాలు నవీకరించుకోవాల్సిన విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారు. విద్యాలయాల్లోనే శిబిరాలు నిర్వహిస్తున్న తరుణంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రద్ధ చూపితే ఆధార్‌పరంగా ఉన్న ఇబ్బందులు శాశ్వతంగా తొలగే అవకాశం ఉంటుంది.

డబ్బులు ఎప్పుడు జమవుతాయో?

‘తల్లికి వందనం’ లబ్ధిదారుల ఎదురుచూపులు

అర్హులైన విద్యార్థుల సంఖ్య	2,82,743
ఖాతాలకు సొమ్ము జమైంది	2,76,381
ఇంకా నగదు అందాల్సింది	6,362

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: తల్లికి వందనం సొమ్ము కోసం ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థుల తల్లిదండ్రులు ఆశగా ఎదురుచూస్తున్నారు. జిల్లాలో ఆరు వేలకు పైబడి విద్యార్థులకు లబ్ధి అందాల్సి ఉంది. యూడైస్‌లో వివరాలు నమోదు చేసిన తర్వాత నిధులు విడుదల చేస్తామని చెప్పినా ఇప్పటివరకు అందలేదు. రెండో సెమిస్టర్ ఫీజు చెల్లించాలని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల నిర్వాహకులు ఒత్తిడి చేస్తున్నారు.. తల్లికి వందనం డబ్బులొస్తే అవి సర్దుబాటు చేయవచ్చని భావిస్తుంటే సొమ్ము ఖాతాలకు జమ కావట్లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు.

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తల్లికి వందనం పథకాన్ని జూన్ నెలలో ప్రారంభించింది. పాఠశాలలు తెరిచిన తొలి రోజుల్లోనే ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థుల తల్లులు, సంరక్షకుల బ్యాంకు ఖాతాలకు ఒక్కో విద్యార్థికి రూ.13 వేల చొప్పున జమ చేసింది.

❖ ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులపై స్పష్టత లేకపోవడంతో తర్వాత నిధులు విడుదల చేస్తామని ప్రకటించారు. ఆయా పాఠశాలలు, కళాశాలల్లో యూడైస్‌లో నమోదైనా. వార్డు, గ్రామ సచివాలయాల నుంచి వినతులు వెళ్లినా అవి ఇంకా పెండింగులోనే ఉన్నాయి.

❖ విద్యార్థుల వివరాలను యూడైస్ పోర్టల్ ద్వారా తీసుకుని హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌తో సరిపోల్చి జాబితా రూపొందించారు. అభ్యంతరాలు, సవరణలకు అవకాశం కల్పించారు. ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు వేలాది మందికి డబ్బులు అందలేదు. విద్యా శాఖతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల్లో దీనికి సంబంధించి సరైన సమాచారం లేదు. డబ్బులు త్వరలోనే జమవుతాయని ఉద్యోగులు చెబుతున్నారు.

సాగర్ జలాశయంలో 300 టీఎంసీల నీరు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయంలో సోమవారం రాత్రి 8 గంటలకు 300.8385 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇది సముద్ర మట్టానికి 586.10 అడుగులకు సమానం. శ్రీశైలం నుంచి 14,697 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి నీటిని పూర్తిగా నిలిపివేశారు. కుడి కాలువకు 10,000, ఎడమ కాలువకు 4097, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 600 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు.

నిల్వల భారం.. రాయల్టీ అదనం

గ్రానైట్ పరిశ్రమకు గడ్డుకాలం

మార్టూరు, న్యూస్‌టుడే



ఉపాధి అవకాశాలు కల్పిస్తూ.. ప్రభుత్వానికి విదేశీ మారక ద్రవ్యాన్ని అందిస్తున్న గ్రానైట్ పరిశ్రమ సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. నాణ్యమైన ముడిరాయి కొరత ఒకవైపు వేధిస్తుండగా రాయల్టీ వసూలు పెనుభారంగా మారిందని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇతర రాష్ట్రాలకు గ్రానైట్ పలకలు ఎగుమతులు తగ్గడంతో పరిశ్రమల్లో రూ.లక్షలు విలువ చేసే నిల్వలు పేరుకుపోయాయి. గతంలో పరిశ్రమల్లో లభించే డస్ట్‌ను వాహనాల్లో ఎవరికి వారు తరలించుకెళ్లేవారు. ప్రస్తుతం ఒక ట్రాక్టర్ డస్ట్ బయటకు రావాలన్నా ప్రభుత్వం నుంచి రాయల్టీ వసూలు హక్కు దక్కించుకున్న ఓ ప్రైవేటు సంస్థ నిర్ణయించిన ధర చెల్లించనిదే ముందుకు కదలని దుస్థితి నెలకొంది. గ్రావెల్, ఆలయాల నిర్మాణానికి తీసుకెళ్లే రాళ్లు, పలకలు, మెటల్, ఫెన్సింగ్ రాళ్లు, సైజురాళ్లకు రాయల్టీ కట్టాల్సి రావడం భారంగా మారిందని పరిశ్రమల నిర్వాహకులు అంటున్నారు.

పలకలు ఉత్పత్తి చేసే తమ నుంచి రాయల్టీ ఎలా వసూలు చేస్తారని గ్రానైట్ పరిశ్రమల యజమానులు ప్రశ్నిస్తున్నారు. ముడిరాయిని తవ్వి తీసే క్వారీల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసుకుని రాయల్టీ వసూలు చేసుకోవాలని, తాము జీఎస్టీ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నారు. ప్రత్యేక కమిటీ ఏర్పాటుచేసి చర్యలు చేపడతామని స్పందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపినా సమస్య కొనసాగుతూనే ఉంది.

K. C. REDDY INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Jangamguntlapalem Village, Medikonduru Mandal, Guntur District - 522 438.
(APPROVED BY PCI - NEW DELHI, AFFILIATED TO ACHARYA NAGARJUNA UNIVERISTY - GUNTUR)

INVITE APPLICATIONS FOR THE FOLLOWING POSITIONS

Teaching: Professors, Associate Professors and Assistant Professors Department (Pharmaceutical Quality Assurance, Pharmaceutics, Pharmacology, Pharm - D and Pharmacy Practices)

Non Teaching: Admin Officers, Librarian, Accountant, Computer Operator, PD, Lab Technicians, Lady Wardens

Interested candidates are requested to send their resume along with copies of Certificates and a passport size photo, Aadhar, PAN card to following mail id on or before 22-11-2025.

Email ID:kcrp.principal2007@gmail.com

Secretary and Correspondent

Selected Candidates will be informed

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80085 10541

(c) eenadu

నగదు రహిత వైద్యసేవలు అందించకుంటే చర్యలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ వైద్యసేవ కింద లబ్ధిదారులకు నగదు రహిత వైద్యసేవలు అందించాల్సిందేనని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కృతికాశుక్లా హెచ్చరించారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా క్రమశిక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ వైద్యసేవ సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్ ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో వైద్యసేవలకు అదనంగా నగదు వసూలు చేసిన అంశంపై వచ్చిన 40 ఫిర్యాదులను కమిటీ సభ్యులకు వివరించారు. దీనిపై కలెక్టర్ విచారణ చేశారు. వసూలు చేసిన సొమ్ము తిరిగి బాధితులకు చెల్లించిన కారణంగా హెచ్చరించి వదిలేశారు. మరోసారి ఇలా వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకోవాలన్నారు. నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో రోగికి రక్తపరీక్ష చేయించుకోవాలని రాత్రివేళ పంపిన అంశంపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. వైద్యులు, సిబ్బందికి మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ రవి, డీసీహెచ్ఎస్ డాక్టర్ ప్రసూన, డాక్టర్ విక్టర్‌లు ఉన్నారు.

ఫిర్యాదులపై విచారణ చేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

అసహాయుల సమస్యలు పరిష్కరించండి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో వృద్ధులు, మహిళల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ కృతికాశుక్లా పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదిక నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్, డీఆర్వో మురళి, అధికారులు అర్జీలు స్వీకరించారు. భూమి సంబంధిత రెవెన్యూ సమస్యలు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యలు ఎక్కువగా వచ్చాయి. మొత్తం 135 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. శాఖల వారిగా పీజీఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్జీ పరిష్కారం కావాలన్నారు.

యువతలో స్ఫూర్తి నింపేందుకే యూనిటీ మార్చ్

మాట్లాడుతున్న డీఆర్వో మురళి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ప్రజల్లో ఐక్యత పెంపు, యువతలో స్ఫూర్తిని నింపేందుకు ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు డీఆర్వో మురళి తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. డీఆర్వో మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్‌పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకునేందుకు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సర్దార్ యూనిట్‌మార్చ్ మేరా యువభారత్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పటేల్ ఆదర్శాలను ఏకతా భారత్, ఆత్మనిర్భర్‌భారత్‌గా యువత తమ జీవనవిధానంలో పాటించాల్సిన అవసరాన్ని ప్రేరేపించడం కార్యక్రమం లక్ష్యమన్నారు. 19వతేదీ ఉమ్మడి జిల్లాల పరిపాలనా విభాగం ఆధ్వర్యంలో ఉదయం 10.30కు ఎస్ఎస్ఎన్ కళాశాల నుంచి శివుని విగ్రహం వరకు వెళ్లి తిరిగి కళాశాల వద్దకు పాదయాత్ర చేరుతుందని వివరించారు. మై భారత్ ఉమ్మడి జిల్లా సంచాలకులు దేవిరెడ్డి కిరణ్మయి, బీజేవైఎం రాష్ట్రప్రతినిధి మహేష్‌లు పాల్గొన్నారు.

ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగాలపై అవగాహన

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో యువతకు ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగ నియామకాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమం ఈనెల 19న నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కృతికాశుక్లా పేర్కొన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాలలో అవగాహన సదస్సు ఉంటుందని తెలిపారు. 16 నుంచి 20 ఏళ్ల యువత హాజరు కావాలన్నారు. ఆర్మీలో అగ్నివీర్ తరహాలో ఎయిర్‌ఫోర్స్‌లో అగ్నివీర్ వాయుగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఎక్కువ మందికి సాయుధ బలగాల్లో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

అండర్-19 రాష్ట్ర కబడ్డీ జట్ల ఎంపిక

వినుకొండ, న్యూస్‌టుడే: అండర్-19 రాష్ట్ర బాలబాలికల కబడ్డీ జట్లను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధికారులు ప్రకటించారు. ఈనెల 15 నుంచి 17 వరకు మూడు రోజులు వినుకొండలో నిర్వహించిన అంతర్ జిల్లాల పోటీలలో ప్రతిభ చాటిన క్రీడాకారులను ఒక్కొక్క జట్టుకు 12 మందిని ఎంపికచేశారు. వివరాలను ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సురేష్ తెలిపారు. వచ్చేనెలలో హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌లో నిర్వహించే జాతీయ పోటీల్లో రాష్ట్రం తరపున ఆడతారని చెప్పారు.

➢ బాలికల జట్టు: డి.హిమజ, బి.నవ్య(అనంతపురం),ఎస్.గ్రీష్మ, కె.నవ్య(నెల్లూరు), కె.త్రిగుణ(ప్రకాశం), జి.కావ్య(విశాఖపట్నం),పి.యమున(శ్రీకాకుళం),ఎన్.స్వప్న(విజయనగరం), జి.ప్రశాంతి(కర్నూలు), ఎస్‌కే.అఫ్సరాబేగం, డి.శ్రావణి(గుంటూరు), జి.శ్రావణలక్ష్మి(కృష్ణా).

➢ బాలుర జట్టు సభ్యులు: జి.హరీష్, జి.జి.కుమార్, ఎం.అశోక్ (గుంటూరు), బి.బ్రహ్మయ్య, ఎ.అభిలాష్‌రెడ్డి (వైఎస్ఆర్ కడప), బి. ఇలీషా(పశ్చిమగోదావరి), వి.పవన్ (అనంతపురం), యు.దినేష్(విశాఖపట్టణం), వి.అనందకుమార్, టి.గిరీష్(నెల్లూరు), ఆర్.శివనాయక్ (ప్రకాశం), పి. స్వన్‌ధన్(కృష్ణా).

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు..

నరసరావుపేట క్రీడలు: ఈ నెల 22, 23 తేదీల్లో కాకినాడలో జరగబోయే రాష్ట్ర సీనియర్ జూడో ఛాంపియన్ షిప్ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తెలిపారు. వివిధ విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించిన వారు రాష్ట్ర సీనియర్ జూడో ఛాంపియన్ షిప్ పోటీలలో జిల్లా తరుపున ప్రాతినిధ్య వహిస్తారని వివరించారు.

జిల్లాలో రైల్వే సమస్యలు పరిష్కరించాలి

జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవతో చర్చిస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లాలో నెలకొన్న రైల్వే సంబంధిత సమస్యలను పరిష్కరించాలని తెదేపా పార్లమెంటరీ పార్టీనేత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను సోమవారం సికింద్రాబాద్‌లో ఎంపీ కలిసి వినతిపత్రం అందజేసారు. ఈసందర్భంగా పెదకూరపాడులో ఎల్‌సీ నంబర్ 27, సత్తెనపల్లిలో ఎల్‌సీ నంబర్ 40, పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు వద్ద ఎల్‌సీ నంబర్ 81 వద్ద మంజూరైన ఆర్వోబీల నిర్మాణాలకు వెంటనే టెండర్లు పిలిచి త్వరితగతిన పనులు ప్రారంభించాలని కోరారు. బెల్లంకొండలో ఎల్‌సీ నంబర్ 53 వద్ద ఆర్‌వోబీ మంజూరు చేయాలని, అలాగే గొరిజవోలు-మేరికపూడి గ్రామాల మధ్య ఉన్న ఎల్‌సీ నంబర్ 294 గేటును 150 మీటర్లు పక్కకు జరపాలని కోరారు. మాచర్ల రైల్వే స్టేషన్ వెనక ఫుట్‌పాత్, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని ఆర్అండ్‌బీ రహదారి నుంచి స్టేషన్ వరకు దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు. గురజాల, రెంటచింతల రైల్వే స్టేషన్‌లో ప్రాథమిక వసతులు కల్పించాలన్నారు. మాచర్ల-విజయవాడ 67228 నంబర్ రైలుకు అదనపు కోచ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పిడుగురాళ్ల రైల్వేస్టేషన్‌లో ఎంప్లాయిస్ రైలుకు, ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్, భవనగర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ సౌకర్యం కల్పించాలని, అలాగే పెదకూరపాడు స్టేషన్‌లో పల్నాడు ఎక్స్‌ప్రెస్, డాల్టా ఎక్స్‌ప్రెస్‌లకు స్టాపేజ్ ఇవ్వాలని, పేరేచర్ల వద్ద ఔరంగాబాద్-గుంటూరు ఎక్స్‌ప్రెస్ ఆపాలని, గుంటూరు-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు అనవేమా ఎక్స్‌ప్రెస్‌గా పేరు మార్చాలని అభ్యర్థించారు. పల్నాడు ప్రాంతంలో రైల్వే ప్రయాణికులకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జీఎం సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు.

ఐదేళ్లు సంరక్షణ.. నిరంతర ఆదాయం

అన్నదాతకు సిరులు కురిపించే వక్క సాగు

మడకశిర, న్యూస్‌టుడే: వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. ఐదేళ్ల పాటు సంరక్షణ చేపడితే అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. చెట్లకు అవసరమైన మేరకు నీరు, పేడ, మట్టిని అందిస్తే చాలు. ఈ పంట సాగులో పెద్దగా ఖర్చు చేయాల్సింది లేదు. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం లభిస్తుంది.

నేల ఎంపిక.. సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 25 నుంచి 35 డిగ్రీల మధ్య వాతావరణం అనుకూలంగా ఉండాలి. నీరు నిలవకుండా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు మంచి అవకాశం. సాలుకు సాలుకు మధ్య 9 అడుగులు, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగులు దూరం పాటించాలి. ఇలా ఒక ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటుతారు. కొత్తగా నాటిన మొక్కలకు ఎండ నుంచి రక్షణ కోసం నీడ ఇచ్చే అవిస మొక్కలను నాటుకోవాలి. రెండేళ్ల వరకు నీడలోనే మొక్క పెరుగుతుంది. వక్క మొక్కలకు రసాయన ఎరువులు, పురుగుల మందుల అవసరం ఉండదు. సేంద్రియ ఎరువులు ఏడాదికి ఒకసారి మాత్రమే వేస్తారు. డ్రిప్ ద్వారా సరిపడా నీరు వదులుతారు. అనంతరం అయిదేళ్లకు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

నారు పోసే విధానం

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి ఇచ్చే మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరు పోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందు సేద్యం ద్వారా నీరందించాలి. ఇలా అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. నాటిన అయిదేళ్ల అనంతరం ఒక చెట్టు నుంచి గరిష్ఠంగా 30 కేజీల వరకు పచ్చి కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, అయిదు రోజుల పాటు ఎండబెడితే 3 కిలోల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఇలా ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వక్క దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోనూ రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది. అదనపు ఆదాయం కోసం అంతర పంటలుగా తమలపాకు, మిరియాలు, పూలచెట్లు, చెక్క ఇతర సుగంధ ద్రవ్యాలను సాగు చేసుకోవచ్చు.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలో 6 వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా, ఒక్క అమరాపురం మండలంలోనే 3,100 ఎకరాల్లో సాగులో ఉంది. అలాగే అగళి, రొళ్ల, గుడిబండ మండలాల్లోనూ ఈ పంట అత్యధికంగా సాగు చేస్తున్నారు. అమరాపురం మండలంలో వక్క సాగు ద్వారా రైతులు ఏటా దాదాపు రూ.వంద కోట్ల వరకు ఆదాయం పొందుతుండడం గమనార్హం.

మల్లెలో సస్యరక్షణ చర్యలు

అద్దంకి, న్యూస్‌టుడే: పూల రైతులు వర్షాకాలంలో మరిన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. పక్షం రోజుల క్రితం మొంథా తుపాను, ప్రస్తుతం మంచు కారణంగా పూలతోటలకు తెగుళ్ల సోకే అవకాశం ఉంటుంది. ప్రధానంగా మల్లెతోటల్లో పూత ఆగిపోతున్నందున ముదురు తోటలు(3 సంవత్సరాలు పైబడిన) మల్లె చెట్ల ఆకులు తుంచి వేయాలి. తిరిగి కొత్త కొమ్మలు, ఆకులు వచ్చే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో గొర్రెలు, మేకలు ఈ ఆకులు తినేదిందుగా చేస్తున్నారు. తిరిగి జనవరి నెలాఖరు నాటికి పూత వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గట్లుగా ఎరువులు వేయాలి. తెగుళ్లను తట్టుకోవాలంటే బ్లైటాక్స్ కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును ఎకరానికి 500 గ్రాములు చల్లాలి. దీనివల్ల మొక్కల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఫంగస్ నిరోధకంగా ఉండేందుకు ఇతర మందులు పిచికారీ చేసుకోవాలి. – ఎస్.ఢిల్లీ, ఉద్యాన శాఖాధికారిణి, అద్దంకి

వరి కోతల్లో జాగ్రత్తలు అవసరం

రైతేరాజు

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: గురజాల డివిజన్ ప్రాంతంలోని సాగర్ జలాల కింద రైతులు ఖరీఫ్ వరి సాగుచేశారు. పలు ప్రాంతాల్లో ముమ్మరంగా వరి కోతలు సాగుతున్నాయి. కోతలు, నూర్పిడి, నిల్వలో జాగ్రత్తలు పాటిస్తే మద్దతు ధర పొందొచ్చని పిడుగురాళ్ల ఏడీఏ బత్తుల శ్రీకృష్ణ దేవరాయులు సూచించారు. వరి గడ్డి రంగులోకి మారినప్పుడు కోత కోయాలి. హార్వెస్టర్‌తో పంట మొదళ్ల వరకు కోయడం వల్ల పురుగులు, తెగుళ్ల ఉధృతిని తగ్గించుకోవచ్చు. మరీ పచ్చి గింజ కోస్తే నూక ఎక్కువవుతుంది. నాణ్యత తగ్గుతుంది. ఆ తరువాత ధాన్యం నూర్పిడి జాగ్రత్తగా చేయాలి. కోసిన నాలుగు రోజుల తరువాత నూర్పిడి చేస్తే మంచిది. నూర్పిడికి ముందు యంత్రాలను బ్లోయర్, ఇతర పరికరాలతో శుభ్రం చేసుకుంటే మంచిది. నూర్పిడి వద్ద దుమ్ము, ధూళి పోయేలా పొల్లు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం. గోదాముల్లో ధాన్యం నిల్వ చేసేందుకు తేమ పాత గోనె సంచులకు చిరుగులు లేకుండా చూడాలి. మలాథియాన్ 50 ఇ.సి.ని 2.0మి.లీ. లీటరు నీటికి కలిపిన ద్రావణంలో 10 నిమిషాలు ముంచి ఆరబెట్టిన తరువాత మాత్రమే వాటిని ఉపయోగించాలి.

ప్రశ్న: పత్తిలో గులాబీ రంగు కాయతొలుచు పురుగు ఆశించి నష్ట పరుస్తోంది. నివారణ మార్గాలు ఏమిటి? – ప్రభాకర్, ఐడీపురం గ్రామం, తాడికొండ మండలం.

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

సమాధానం: పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు సమగ్ర సస్య రక్షణ పద్ధతులను పాటించాలి. పొలాలు, జిన్నింగ్ మిల్లుల దగ్గరలో ఉన్న గుడ్డి పత్తిని నాశనం చేయాలి. పత్తి కట్టెను ఇంటి దగ్గర కాని లేదా పొలంలో కాని ఉంచకూడదు. ముక్కలుగా కోసి ఎరువుగా మార్చాలి. ఎకరానికి 20 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకుని పొలంలోని మగ రెక్కల పురుగులన్నింటినీ నాశనం చేయాలి. వారానికొకసారి 10 శాతం గుడ్డిపూల శాతం లేదా 10 శాతం గుడ్డి కాయ శాతం మించితే పురుగు మందులు పిచికారీ చేసుకోవాలి. వారానికొకసారి అక్కడక్కడ 10 కాయల్లో గుడ్డి కాయ శాతాన్ని గమనించిన వెంటనే (పంట 120 రోజుల వయసు లోపల) కోరాజాన్ 500 మి.లీ. లేదా క్యురాక్రాన్ 400 మి.లీ. ఎకరానికి పిచికారీ చేసుకోవాలి. అదే పంట వయసు 120 రోజులు దాటితే సైపర్‌మెత్రిన్ 10 ఇ.సి 400 మి.లీ. లేదా 25 ఇ.సి 200 మి.లీ. లేదా కరాటే 200 మి.లీ. లేదా డెసిస్ 200 మి.లీ. ఎకరానికి పిచికారీ చేసుకోవాలి.

తొలి దశలో వాడొద్దు.. సింథటిక్ పైరిత్రాయిడ్స్ అనగా 10 ఇ.సి/ 25 ఇ.సి.లను పంట తొలిదశలో వాడితే తెల్లదోమ ఉధృతి పెరుగుతుంది. అందువలన 120 రోజులు వయసు దాటిన తరువాతే వినియోగించాలి. – న్యూస్‌టుడే, గుంటూరు

హోంగార్డు కుటుంబాలకు ఆర్థిక భరోసా

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నిరంతరం ప్రజా శ్రేయస్సుకు పాటుపడే హోంగార్డు కుటుంబాలకు అండగా ఉంటామని అదనపు ఎస్పీ జేవీ సంతోష్ పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్‌లో అనారోగ్యం, బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించిన హోంగార్డులు విజయబాబు, పద్మ కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల నగదు చెక్కులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన హోంగార్డుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని ఒక్క రోజు వేతనం అందిస్తున్న తోటి సిబ్బందికి అభినందనలు తెలిపారు.

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Renovation of Inspection pit at Bus Depot Nidadavolu, in East Godavari District. 2. Renovation of Inspection pit at Bus Depot Ramachandrapuram, in Dr. BRA Konaseema District. 3. Retrofiting of the Toilets in Bus Station at Tanuku, West Godavari District. 4. Raising of Damaged C.C Pavement in turning near alighting point, in gate approach and at platforms in NBSC Eluru, Eluru District. 5. Construction of toilets with septic tank in Bus Station at Gurajala in Palnadu District 6. Providing Cement Concrete Pavement in front of platforms 16 to 19 and In gate at old bus station at Tenali, Guntur District. 7. Providing Cement Concrete Pavement at North side of Bus Depot at Ponnuru, Guntur District, 8.Providing CC Pavement on west side of Bus station at Markapuram, Prakasam District, 9. Providing CC Pavement to the yard of Bus Station at Buchireddypalem, SPSR Nellore District. 10. Providing Cement Concrete Pavement to the Yard of Bus station at Pocalakuru, SPSR Nellore District. 11. Re-Construction of Collapsible stage compound wall on west side near main Garage of Bus Depot-II at Chittoor, Chittoor District. 12. Construction of new Toilet Block and 100 users Septic Tank in Bus Depot-I at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 02.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 08.12.2025, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 20/CCE/APSRTC/2025-26, Dt. 17.11.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

అమరేశ్వరున్ని దర్శించుకున్న ప్రముఖులు

స్వామి దర్శనానికి వెళుతున్న సీఎండీ పుల్లారెడ్డి

అమరావతి, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం అమరావతి అమరేశ్వరున్ని కార్తిక సోమవారం సందర్భంగా ప్రముఖులు దర్శించుకున్నారు. సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి, మాజీ ఐఏఎస్ లక్ష్మీకాంతం, మాజీ మేయర్ కన్నా నాగరాజు తదితరులు స్వామిని దర్శించుకున్నారు వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఎస్ఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎండీ వెంట వైకాపా నాయకుడు: అమరేశ్వరుని దర్శనానికి వచ్చిన సీఎండీ పుల్లారెడ్డి వెంట వైకాపా మండలాధ్యక్షుడు హనుమంతరావు ఉంటూ హడావుడి చేయడం చర్చనీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కొంతమంది అధికారుల తీరు మారడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

అన్నదానానికి రూ.2.11 లక్షల విరాళం

ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈవోకు విరాళం అందజేస్తున్న దాతలు

ఎన్జీవోకాలనీ (నరసరావుపేట అర్బన్), న్యూస్‌టుడే: నరసరావుపేటలోని ఎన్జీవో కాలనీ 25వార్డుకి చెందిన పొందూరి సాంబశివరావు, రామారావు, వెంకటరమణమ్మలు త్రికోటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించే నిత్య అన్నదానానికి రూ.2.11లక్షలు సోమవారం ఎమ్మెల్యే అరవిందబాబు చేతుల మీదుగా ఈవో చంద్రశేఖరరావుకు అందజేశారు.

13వ అదనపు జిల్లా న్యాయాధికారి బదిలీ

నరసరావుపేట లీగల్: స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయాధికారి సత్యశ్రీ అనంతపురం మూడో అదనపు జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయాధికారిగా బదిలీ అయ్యారు. హైకోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె స్థానంలో ఇన్‌ఛార్జి న్యాయ అధికారిగా బాపట్ల ఆరవ అదనపు జిల్లా ఫాస్ట్ ట్రాక్ న్యాయాధికారి శ్యాంబాబును నియమించారు.

మనుషుల ప్రేమానురాగాలు తాత్కాలికమే

చినజీయర్ స్వామికి స్వాగతం పలుకుతున్న భక్తులు

వినుకొండ, న్యూస్‌టుడే: మనుషుల ప్రేమానురాగాలు తాత్కాలికమేనని భగవంతుని సన్నిధిలో ఉండే స్థితి నిత్య ఆనందదాయకమని ఆధ్యాత్మిక గురువు త్రిదండి చినజీయర్ స్వామి అన్నారు. సోమవారం వినుకొండ వచ్చిన ఆయనకు భక్తులు ఘనస్వాగతం పలికారు. తొలత ఫ్యాన్సీ కొట్ల సెంటర్లోని భవనాశి ప్రసాదరావు నివాసాన్ని సందర్శించి 11 నెలల క్రితం పరమపదించిన ఆయన సతీమణి జీయ్యర్ భక్త మండలి ప్రధాన సేవకురాలు భవనాశి మల్లిక పరమపద ఉత్సవంలో పాల్గొన్నారు. తర్వాత పెద్దబజారులోని జీయ్యర్‌స్వామి నిలయంలో భక్తులనుద్దేశించి మాట్లాడారు. ఈసందర్భంగా ప్రతి జీవుడు సేవ నుంచి వీడదీయకు స్వామి అని కోరుకోవాలని ఉపదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆయన సతీమణి లీలావతి చినజీయర్‌స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూప్, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి / వంట బేబికేర్‌కు వర్కర్లను భారతదేశంలంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233

REAL ESTATE

GENERAL

గుంటూరు-సత్తెనపల్లి హైవే, కొత్త 4 లైన్ల ORR అనుకొని, నలంద కాలేజి ఎదురు, గేటెడ్ కమ్యూనిటీలో ఇళ్ల ప్లాట్లు కలవు. 96447 77888, 7036722521.

PLOT FOR SALE

GENERAL

కొలనుకొండ, జయభేరి క్యాపిటల్ సమీపంలో 400 గజాలలో గల 10000+ S.ft. విల్లా అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. Ph: 99662 28370.

PROPERTY FOR SALE

GENERAL

CRDA approved East gated plot sale Vertex Capital namburu, Amaravati 29000/- yard 8978282072 Watsup owner.

JOBS

Wanted Export Company Staff 1. Accountant, 2. Supervisor (10th Pass), 3. Security Guard. Contact: 73864 82800, 99082 14472.

గుంటూరు, నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు Sanskrit (PGT/TGT) టీచర్స్ కావలెను. అనుభవమునుబట్టి మంచి జీతం ఇవ్వబడును. 99085 20110.

మహానాడు మీడియా, గుంటూరు నందు పనిచేయుటకు 'వీడియో ఎడిటింగ్' లో అనుభవం ఉన్నవారు కావలెను. సంప్రదించండి. Ph: 73372 22004.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో మార్కెటింగ్ ఎంప్లాయీస్ కావలెను. జీతం: 10,000 నుండి 15000 + ఇన్‌సెంటివ్స్. ✆: 83282 68208, 70138 73164.

గుంటూరు నారాకోడూరు ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డు 8 గ. పది వేలు సె. సూపర్‌వైజర్స్ 8 గ. 13 వేలు, ప్రముఖ బట్టలషాపులో సెక్యూరిటీగా 12 గ. 12 వేలు వయస్సు 50 Y. లోపు, 10th. ✆: 8520977729, 8520977759.

గుంటూరులోని ప్రముఖ లిఫ్ట్ కంపెనీ నందు పనిచేయుటకు M(21) ఎంప్లాయిస్ కావలెను. ✆: 99083 10004.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

గుంటూరు జిల్లాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. వయసు 50 సం||లోపు. ఆకర్షణీయమైన జీతము. 90100 42973, 82478 14976.

FACULTY/ TEACHERS

అనంతపురం టౌన్ రఘుసైనిక్ స్కూల్ నందు High School English & Spoken English అనుభవం కల్గిన టీచర్స్ కావలెను. ✆7981045257

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

శిక్షణ మెలకువలతో బోధన సులువు

ముగింపు కార్యక్రమంలో డీఈవో చంద్రకళ, ప్రధానోపాధ్యాయులు, ఆర్పీలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులకు వారం పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. ఎంఏఎం కళాశాలలో ముగింపు సందర్భంగా డీఈవో చంద్రకళ మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న మెలకువలను వినియోగించి ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా బోధన చేయాలన్నారు. ఈసందర్భంగా తరగతుల నిర్వహణకు సహకరించిన విద్యాసంస్థ ఛైర్మన్ ఎమ్మార్ శేషగిరిరావును సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు ఉన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఈపూరు, న్యూస్‌టుడే: ఇంటితోపాటు పరిసరాలుకూడా పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల నుంచి తప్పించుకోవచ్చని జిల్లా మలేరియా అధికారి నజీర్ అన్నారు. ఈపూరు మండలం ఊడిజర్ల ఎస్సీ కాలనీలో పలువురు జ్వరాలతో బాధపడుతున్న నేపథ్యంలో సోమవారం ఆయన గ్రామాన్ని సందర్శించారు. బాధితులను పరామర్శించి వారికి ఆరోగ్యం గురించి పలు సూచనలు చేసారు. కాలనీలో జ్వరాల నివారణకు తీసుకుంటున్న చర్యలు గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు వచ్చిన వారిని గుర్తించడానికి కాలనీలో ఇంటింట సర్వే నిర్వహించినట్లు సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, ఏఎన్ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 – ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 – ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 – మ. 2
సత్యభామ	మ. 2 – సా. 5
లైట్ తీస్కో	సా. 5 – రా. 9
సరదాగా కాసేపు	రా. 9 – రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 – తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

భూ వివాదాలపై 37 ఫిర్యాదులు

బాధితురాలి సమస్య వింటున్న ఎస్పీ కృష్ణారావు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారవేదికలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరిస్తామని ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. భూవివాదాలు-37, ఆర్థిక మోసాలు-27, కుటుంబ సమస్యలపై-18, ఉద్యోగాల పేరిట మోసాలు-03, ఇతర-26 మొత్తం 111 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు.

రూ.22.50 లక్షలు మోసం...

పిడుగురాళ్ల పట్టణానికి చెందిన బాషా హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల హోటల్ డిజైన్, ఇంటీరియర్ పనుల చేయించేందుకు స్నేహితుడి ద్వారా హైదరాబాద్‌లోని ఓ కంపెనీకి సంబంధించిన జగదీష్, ఇంజినీరు పేరాల మానసరెడ్డిలను కలిశారు. వారు వచ్చి రూ.31.50 లక్షలు అవుతుందని, రెండు నెలల్లో పని పూర్తిచేస్తామని ఒప్పందం చేసుకుని రూ.22.50 లక్షలు అడ్వాన్సు తీసుకున్నారు. రెండు నెలలు అయినా పని చేయలేదని, నగదు ఇవ్వడం లేదని బాధితుడు ఎస్పీ వద్ద వాపోయారు. ◆ అలానే చిలకలూరిపేట మండలం కావూరుకి చెందిన మల్లేశ్వరి డ్వాక్రా యేనిమేటర్‌గా పనిచేస్తున్నారు. తన సోదరి కుమార్తె నగదు ఇవ్వాల్సి ఉండగా తన ఖాతాకు రూ.లక్ష జమ చేశారని, గత నెల 3న తన చరవాణికి కేంద్ర ప్రభుత్వ పథకం పేరిట ఏపీకే ఫైల్ వచ్చిందని, దానిని ఓపెన్ చేయగా ఖాతాలో ఉన్న రూ.99 వేల నగదు మాయమైందని, న్యాయం చేయాలని బాధితురాలు ఎస్పీ వద్ద వాపోయారు.

19న తేలనున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవితవ్యం?

కమిటీ, విద్యార్థులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్న ఆర్జేడీ

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: ఎన్‌బీటీ, ఎన్‌వీసీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవితవ్యం ఏమిటనేది ఈ నెల 19న తేలనుంది. శ్రీత్రికోటేశ్వర సొసైటీ పరిధిలోని భవనంలో కళాశాల నడుస్తోంది. స్థలాన్ని సొసైటీకి అప్పగించాలన్న హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ క్రమంలో కళాశాలను మూసి వేయకుండా వేరేచోట అయినా కొనసాగించాలని విద్యార్థులు కోరుతున్నారు. గత సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. దీంతో నలుగురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని కలెక్టర్ కృతిక శుక్లా నియమించారు. వారు కళాశాలను ఎక్కడికి మార్చాలి? అనే దానిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ నెల 19న విచారణ కమిటీ, విద్యార్థులతో జోన్-3 ఆర్జేడీ కళావతి ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలు తీసుకుని ఉన్నతాధికారులకు పంపనున్నారు. కాగా, సోమవారం కళాశాల విద్యార్థులు మంగళగిరిలోని విద్యా శాఖ కమిషనర్‌ను కలిశారు. కళాశాల మరోచోట అయినా కొనసాగేలా చూడాలని విన్నవించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 113, రిటైల్ ధర - 140, చికెన్ విత్‌స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 640 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

సత్తెనపల్లి

•సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

కుష్ఠ, క్షయ నిర్ధారణపై సర్వే

సర్వేపై సిబ్బందికి సూచనలు చేస్తున్న జిల్లా అధికారిణి మాధవి

కారంపూడి, న్యూస్‌టుడే: గ్రామాల్లో కుష్ఠ, క్షయ వ్యాధుల నిర్ధారణపై ఆరోగ్య సిబ్బంది సర్వే చేపట్టాలని జిల్లా అధికారి మాధవి తెలిపారు. సోమవారం కారంపూడిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామాల్లోని ఆశా, ఆరోగ్య కార్యకర్తలతో సర్వే చేయించారు. వైద్యురాలు లక్ష్మీమానిక నుంచి వివరాలు సేకరించారు.

తల్లిదండ్రుల సంరక్షణ విస్మరించొద్దు

సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి టి.ప్రవళిక

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: తల్లిదండ్రులను సంరక్షించకపోవడం బిడ్డల బాధ్యత అని, దాన్ని విస్మరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని పట్టణ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి టి.ప్రవళిక చెప్పారు. సోమవారం పట్టణంలోని సాయి వృద్ధాశ్రమంలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వృద్ధాప్యంలో సరైన ఆదరణ లేక చాలామంది ఇబ్బందులు పడుతుండటం బాధాకరమన్నారు. బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు కుమారస్వామి, జి.రమేష్, పి.నవ్య, ఆశ్రమ నిర్వాహకులు లక్ష్మీనరసింహమూర్తి, ఏఎస్సై హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? నాగార్జున నగర్‌లోని బంగారుబి ప్రవాహం పంతులు వీధిలో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. శుభ్రత చర్యలు చేపట్టాలి. - **స్థానికులు**
? పార్కు, ఏరియాలోని విద్యుత్కేంద్రం పాఠశాల నిలువనీరుతో మురుగు కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయి. దుర్వాసన, దోమల బెడద ఉంది. - **స్థానికులు**
✔ మురుగు కాలువల శుభ్రత చర్యలు చేపడతాం.
- **విజయసారథి, శానిటరీ ఇన్‌స్పెక్టర్** - న్యూస్‌టుడే, సత్తెనపల్లి
? బూదవాడ గ్రామ శివారు నుంచి గోగులపాడు రహదారికి వెళ్లే సిమెంట్ దారి అధ్వానంగా గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. - **వాహనదారులు**
✔ అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయిస్తాం.
- **సంగీతరావు, కార్యదర్శి** - న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

చిట్టడవుల్లా ఖాళీ స్థలాలు

⇒ విషసర్పాల సంచారంతో బెంబేలు
⇒ పట్టించుకోని పురపాలక అధికారులు

సత్తెనపల్లిలోని రఘురామ్‌నగర్ అయ్యప్పస్వామి ఆలయం నుంచి కల్యాణ మండపానికి వెళ్లే రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరిగాయి. వాటి నుంచి పాము పక్కనే ఉన్న ఇంట్లోకి వచ్చింది. దాన్ని చూసి భయాందోళన చెందిన సమీప గృహాల యజమానులు ఖాళీ స్థలం శుభ్రం చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు. వెంగళరెడ్డినగర్ సచివాలయం వెనుక వీధి చివర్లోని ఇళ్లలోకి కూడా ఇలాగే విషసర్పాలు వెళ్లాయి. ఐదు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు శుభ్రత నోచుకోక పాముల భయం వెంటాడుతోంది.

రఘురామ్‌నగర్(సత్తెనపల్లి), పిడుగురాళ్ల, మాచర్ల, న్యూస్‌టుడే: పట్టణాల్లోని ఖాళీ స్థలాలు చిట్టడవుల్లా మారాయి. వాటి శుభ్రత యజమానులకు పట్టడం లేదు. పురపాలకశాఖ అధికారులు కూడా పట్టించుకోవట్లేదు. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల కురిసిన వర్షాలకు తోడు చల్లని వాతావరణంతో పాములు, విష కీటకాల బెడద పట్టణాలు, నగర పంచాయతీల్లో ఎక్కువైంది. వీటితోపాటు దోమలు వృద్ధి చెంది కాలానుగుణ వ్యాధులు వ్యాప్తి చేస్తున్నాయి. ప్రజల నుంచి మున్సిపల్ అధికారులకు అందుతున్న ఫిర్యాదుల్లో ఖాళీ స్థలాల శుభ్రత సంబంధించినవే ఎక్కువ. స్థల యజమానులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాకుండా చిట్టడవులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఫిర్యాదులు అందిన ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో శుభ్రత చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్లు 'న్యూస్‌టుడే' బృందంతో చెప్పారు.

మున్సిపాలిటీ	ఖాళీ స్థలాలు
సత్తెనపల్లి	997
మాచర్ల	761
పిడుగురాళ్ల	660
దాచేపల్లి	262
గురజాల	165

రఘురామ్‌నగర్‌లో దుస్థితి

★ ఇవి పన్ను పరిధిలోకి వచ్చిన స్థలాలు. పన్ను వేయని ఖాళీ స్థలాలు వందల్లో ఉన్నాయి. వాటిని కూడా గుర్తించి పన్ను పరిధిలోకి తీసుకురావడంతోపాటు శుభ్రత చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం

కుటుంబ న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

మాచవరం, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికల మాదిరి కష్టపడి పనిచేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రతి పంచాయతీని గెలిపించాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కొత్తపాలెంలో జమ్మిగుంపుల నాగేశ్వరరావు నిర్వహించిన ధన్య సత్కార సభలో ఆయన పాల్గొన్నారు. మాచవరంలోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుటుంబ న్యాయ సలహా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మహిళా సమాఖ్య జిల్లా అధికారులు రజినీకుమారి, డీఆర్‌డీఏ ఏపీడీ రాజారత్నం, డీపీఎం మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో హుందాతనం అవసరం

కేసానుపల్లి (దాచేపల్లి): వ్యక్తిగత దూషణ, కుల రాజకీయాలు, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు ప్రమాదకరమని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం కేసానుపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, పట్టణంలోని ఆదర్శ పాఠశాల, బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాలను ఎమ్మెల్యేతోపాటు ఆర్డీవో మురళీకృష్ణ సందర్శించారు. తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాల్లో హుందాతనం అవసరమని వైకాపా నాయకులకు సూచించారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం అభివృద్ధి ఆగిపోయిందన్నారు. పార్టీ మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి నారాయణ, అబ్బూరి షరీఫ్, మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ బాలకృష్ణ, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతే ధ్యేయం

సహకార జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ పోలురాజు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతే సహకార సంఘాల ధ్యేయమని మాదల పీఏసీఎస్ చైర్మన్ పోలురాజు అన్నారు. అంతర్జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా సోమవారం మాదలలో సహకార జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సహకార సంఘాల సేవల్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రజని కోరారు. ఎన్‌డీఎస్‌టీవో అంజయ్య, డైరెక్టర్ లక్ష్మణరావు, నాగయ్య, కోటయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నీలేశ్వరపాలెం తిరునాళ్ల

ఆలయం వద్ద భక్తుల సందడి

నీలేశ్వరపాలెం(అచ్చంపేట), న్యూస్‌టుడే: రెండుకొండల నడుమ అటవీప్రాంతంలో ఉన్న నీలేశ్వరపాలెం నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సెల తిరునాళ్ల వైభవంగా జరిగింది. ఏటా కార్తికమాసం ఆఖరి సోమవారం తిరునాళ్ల జరుగుతుంది. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి పొంగళ్లు చేసి, కార్తిక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. చిన్న ప్రభలు ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్య, లింగాయత్‌లు వనసమారాధన నిర్వహించారు.

కరాటే పోటీల్లో బంగారు పతకాలు

సత్కారం అందుకున్న విజేతలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: జాతీయస్థాయి కరాటే పోటీల్లో పట్టణానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ నెల 15, 16 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఎన్‌ఎస్‌ఎన్ కరాటే లీగ్ సీజన్-1లో సబ్ జూనియర్ కేటగిరి కటా విభాగంలో బి.జస్విత్, ఎల్.గోష్ణ, ఎల్.కీర్తి, ఎంవీ బాలాజీ, కె.తేజేశ్వర్, అమ్మాయిల విభాగంలో బి.అక్షయరెడ్డి బంగారు పతకాలు సాధించారు. బి.సత్యనారాయణరెడ్డి వెండి, అండర్-21 బాలుర కటా విభాగంలో డీఎంఎస్ రామబ్రహ్మాచారి వెండి పతకాలు సాధించారు. బాలికల క్యాడెట్ కటా విభాగంలో టి.నికిత కాంస్య పతకం అందుకున్నారు. వీరితోపాటు శిక్షకులు రాంబాబు, రామయ్యలను సోమవారం పట్టణంలో ఘన స్వాగతం పలికారు.

విద్యతోనే లక్ష్యాన్ని సాధించగలం

పెదకూరపాడు, న్యూస్‌టుడే: విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే విద్యతోనే సాధ్యమని సర్పంచి గుడిపూడి రాజు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పెదకూరపాడులో సెమినార్ - కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి షేక్ మహ్మద్ అలీ, ప్రజా కవి, ఆదర్శ రైతు శేషారావు, జడ్పీ హెచ్‌ఎం రమణ పాల్గొన్నారు.

బెల్లంకొండ: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయాధికారి బి.విజయ బాయి అన్నారు. సోమవారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి పెంచుకుని చదవాలన్నారు.

హరహర మహాదేవ

హరహర మహాదేవ.. శంభోశంకర అంటూ భక్తుల నామస్మరణతో శైవ క్షేత్రాలు మార్మోగాయి. కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా ఆలయాలకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించారు. పలుచోట్ల వనసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

పెదకూరపాడు: రామలింగేశ్వరస్వామి

సత్రశాలలో కోలాటం

మాచవరం శివాలయంలో దీపాలు వెలిగిస్తూ..

ఆకులగణపవరంలో వన సమారాధన

ఆలయ ధర్మకర్త తీరుపై భక్తుల ఆగ్రహం

నకరికల్లు: కార్తిక సోమవారం సందర్భంగా నకరికల్లు శివాలయానికి వచ్చిన భక్తులు ఆలయ ధర్మకర్తపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 9 గంటలకే ఆలయ తలుపులు మూసివేశారని, అలాగే అయ్యప్ప ఇరుముడి సమర్పణకు వచ్చిన భక్తుల నుంచి రూ.50 చొప్పున వసూలు చేస్తున్నారని భక్తులు ఆరోపించారు. డబ్బు చెల్లిస్తేనే ఆలయ తలుపులు తెరుస్తామని చెప్పడంతో మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

ఐదు రోజులే పత్తి కొనుగోళ్లు

సత్తెనపల్లి (గ్రామీణ, న్యూస్‌టుడే): సీసీఐ కేంద్రాల్లో సోమవారం నుంచి శుక్రవారం వరకే పత్తి కొనుగోళ్లు జరుగుతాయని అధికారులు తెలిపారు. సత్తెనపల్లిలో లక్ష్మీ కాటన్ ట్రేడింగ్ మిల్లులో కొనుగోళ్లను తహసీల్దారు చక్రవర్తి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏవో సుబ్బారెడ్డి సోమవారం పరిశీలించారు. క్వింటాకు రూ.8110 గిట్టుబాటు ధర అందిస్తున్నట్లు చెప్పారు.

మాచర్ల (కారంపూడి): అడిగొప్పులలోని మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు పరిశీలించారు. మాచర్ల తహసీల్దార్ కిరణ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ యార్డు సూపర్‌వైజర్, కార్యదర్శి కలిసి కొనుగోళ్ల తీరుపై ఆరా తీశారు.

రచయితకు పురస్కారం

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: కవి, రచయిత డాక్టర్ బెల్లంకొండ విశ్వనాథాచార్యకు కృష్ణా జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం సమ్మేళనంలో పురస్కారం అందజేశారు. ... జయంతి పురస్కారం అందించారు.

ఎస్సీ వర్గీకరణపై సమీక్ష

విజయపురిసౌత్: ఎస్సీ వర్గీకరణతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని మాలలు అన్ని రకాలుగా నష్టపోయారని, దీనిపై సమీక్ష జరగాలని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు గోళ్ల జానకిరామ్ అన్నారు. విజయపురిసౌత్ మాతా సరోవర్‌లో జరిగిన మాల మహానాడు కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని మాలలు ఏకతాటిపైకి వచ్చి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, యాకోబు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి తవ్వకాల అడ్డగింత

కొత్తరెడ్డిపాలెం(రాజుపాలెం): కొత్తరెడ్డిపాలెం సమీపంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలను పోలీసులు అడ్డుకున్నారు. ఇన్‌ఛార్జి వీఆర్వో పుల్లయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు భూముల వద్దకు చేరుకుని పొక్లెయిన్, మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేణుగోపాల్ చెప్పారు.

మిరపను తినేస్తున్న నల్లి

మిరప పంటలో నల్లనల్లి

నారాయణపురం (దాచేపల్లి), న్యూస్‌టుడే: మిరప పంటను ఆకుముడత, తామర పురుగు, నల్లి ఆశించడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. దాచేపల్లి మండలంలో వరి, పత్తి తర్వాత మిర్చి ఎక్కువగా సాగు చేశారు. గత జులై నెలాఖరు నుంచి ఆగస్టు మొదటి వారం వరకు పంట వేయగా.. ప్రస్తుతం పూత దశకు చేరింది. తెగుళ్లు ఆశిస్తుండటంతో దిగుబడిపై ప్రభావం పడనుంది. ఎక్కువగా తామర, నల్లి పురుగు కనిపిస్తోంది.

రూ.వేలల్లో పెట్టుబడి.. దాచేపల్లి మండలంలో ఈ ఏడాది 3 వేల హెక్టార్లలో మిరప సాగు చేశారు. ఎకరాకు రూ.50 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. ఈసారి ధరలు ఆశాజనకంగా ఉన్నా, తెగుళ్ల భయం రైతును వెంటాడుతోంది. గతేడాది కూడా మిర్చి రైతులు నష్టాలను చవిచూశారు. ఇప్పటికే రైతులు తెగుళ్ల నివారణకు వారానికి రెండుసార్లు మందులు పిచికారీ చేస్తున్నారు. ఎకరాకు రూ.4 వేలకుపైగా మందులకు ఖర్చు చేస్తున్నారు. అయినా తెగుళ్ల బెడద తగ్గడం లేదని వాపోతున్నారు.

పంట తొలగించే పరిస్థితి

నేను ఏటా మిరప పంటను సాగు చేస్తున్నా. ఈ ఏడాది ధర బాగా ఉండటంతో రెండెకరాల్లో వేశా. తెగుళ్ల కారణంగా ఆశించిన మేర దిగుబడి వస్తుందన్న నమ్మకం లేదు. తెగుళ్ల నివారణకు రూ.వేలు ఖర్చు చేసినా ప్రయోజనం లేదు. మరికొంత సమయం వేచి చూసి తెగుళ్ల బెడద తగ్గకపోతే పంటను దున్నేయాలని నిర్ణయించుకున్నా.

- వీరా నాగేశ్వరరావు, రైతు, గామాలపాడు

ప్లాస్టిక్ నిషేధం.. అమలులో ఉదాసీనం

చెత్త ట్రాక్టర్‌లో ప్లాస్టిక్ కవర్లు

గాంధీనగర్, జానపాడు (పిడుగురాళ్ల), న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వాడకంతో భావితరాలకు ముప్పు పొంచి ఉందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ప్లాస్టిక్ ఎంత ప్రమాదకరమో సవివరంగా వెల్లడించింది. దాంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని నిర్ణయించాయి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశాయి. పురపాలక సంఘాలతోపాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాలను అధికారులు అమలు చేయడంలో విఫలం అవుతున్నారు. పాలిథిన్ కవర్ల వినియోగం పెరిగిపోతోంది. పట్టణం, మండలాల్లోని గ్రామాల్లో ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పిస్తున్నా మార్పు రావడం లేదు. పండ్లు, కూరగాయలు, సరకులు ప్లాస్టిక్ సంచుల్లో తీసుకెళుతున్నారు. పిడుగురాళ్లలో నిత్యం 28 మెట్రిక్ టన్నుల చెత్త సేకరిస్తున్నారు. దానిలో మూడు టన్నులు ప్లాస్టిక్ వ్యర్థాలే ఉంటున్నాయి.

మొక్కుబడి తనిఖీలు: పురపాలక సంఘంలో ప్లాస్టిక్ నిషేధానికి శానిటరీ సెక్రటరీలను రెండు బృందాలుగా ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు చేయమని ఆదేశాలు ఇచ్చారు. కొన్ని రోజులు మొక్కుబడిగా తనిఖీలు చేశారు. కొంతమందిపై నామమాత్రపు జరిమానాలు విధించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 92 మంది వ్యాపారులకు రూ.33 వేలు జరిమానా విధించారు. ప్రస్తుతం ఆ తనిఖీలు కూడా చేయడం లేదు.

గురుకుల విద్యార్థులకు అభినందన

అచ్చంపేట, న్యూస్‌టుడే: స్థానిక బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు రూపొందించిన నమూనా రాష్ట్ర పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన నైపుణ్య పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. విద్యార్థులను ఆయన అభినందించారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

పెదపాలెం(అచ్చంపేట): కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బాపిరాజు తెలిపారు. సోమవారం పెదపాలెం ఎస్సీకాలనీలో సర్వశిక్షా నిధులు రూ.15 లక్షలతో ప్రహరీ నిర్మాణం, తరగతి గదుల మరమ్మతులకు శంకుస్థాపన చేశారు.

రైల్వే స్టేషన్‌లో రన్నింగ్ స్టాఫ్ నిరసన

దాచేపల్లి: సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ (లోకో, ట్రాఫిక్ రన్నింగ్ బ్రాంచ్ గుంటూరు) ఆధ్వర్యంలో నడికుడి రైల్వే స్టేషన్‌లోని కంబైన్డ్ క్రూ లాబీ వద్ద సోమవారం రన్నింగ్ సిబ్బంది నిరసన తెలిపారు. భత్యం పెంపు నుంచి గ్రేడ్ పే సవరణల వరకు మొత్తం 15 ముఖ్య అంశాలను కేంద్ర రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్లారు.

దుకాణాల కేటాయింపులో ప్రాధాన్యం

అచ్చంపేట, న్యూస్‌టుడే: నాయీబ్రాహ్మణులకు దుకాణాల కేటాయింపులో ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం జీవో జారీ చేసిందని కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం.గంగాధర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన అచ్చంపేటలో మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలోని దుకాణాల సముదాయాల్లో నాయీబ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.

సోలార్ బ్యాటరీల చోరీ

వెల్దుర్తి: వ్యవసాయానికి చెందిన మోటారు కేబుల్ వైర్లు, నియంత్రికల రాగితీగల చోరీలతో మండల రైతులు హడలెత్తిపోతున్నారు. దావుపల్లితండాకు చెందిన రైతులు అటవీ జంతువుల నుంచి పంటలను కాపాడుకునేందుకు ఏర్పాటు చేసిన సోలార్ బ్యాటరీలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. మూడు రోజుల వ్యవధిలో ఎనిమిది మంది రైతులకు చెందిన సోలార్ బ్యాటరీలు, వాటి ప్యానళ్లు చోరీకి గురయ్యాయి. వాటి విలువ సుమారు రూ.70 వేల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు.

రోడ్లపై ఆవులు వదిలేస్తే జరిమానా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రోడ్లపైకి ఆవులు వదిలి ట్రాఫిక్‌తోపాటు ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్న యజమానులు 20 మందికి జరిమానాలు విధించినట్లు మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్ చెప్పారు. రోడ్లపై ఉన్న ఆవుల్ని వడ్డవల్లిలోని మున్సిపల్ వాహనాల షెడ్డుకు తరలించామన్నారు. ఒక్కో ఆవుకు రూ.800 చొప్పున జరిమానా విధించామని, నగదు చెల్లింపు చలానా కార్యాలయంలో అందజేసి వాటిని తీసుకెళ్లాలని యజమానులకు ఆయన సూచించారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు బిగ్ హెల్ప్ ఎడ్యుకేషన్ సంస్థ డైరెక్టర్ ఛాంద్‌బాషా అన్నారు. సోమవారం మాచర్ల ఎస్టీకాలనీలోని ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన డైనింగ్ హాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మౌలిక వసతులు లేని పాఠశాలలను గుర్తించి, వాటిని అభివృద్ధికి తమ సంస్థ ద్వారా ప్రయత్నిస్తున్నామన్నారు.

అపీ ఇవీ

పాముకాటుతో వ్యక్తి మృతి

పిడుగురాళ్ల: ఎండిగడ్డి వామి వద్ద పాము కాటు వేయడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి చినఅగ్రహారంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆవుల సాంబశివరావు(42) వరిగడ్డి కోసం వామి వద్దకు వెళ్లాడు. అక్కడ పాము కాలుపై కాటు వేసింది. వెంటనే ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు చెప్పగా.. ఆయన్ని చికిత్సకోసం పట్టణానికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. ఆయనకు భార్య గురవమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై మోహన్ కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: కారు ఢీకొన్న ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. నకరికల్లు మండలం దేచవరం గ్రామానికి చెందిన టిడ్కో ఉద్యోగి బత్తుల ప్రసాద్ మధ్యాహ్న సమయంలో ద్విచక్ర వాహనంపై కూరలు తెచ్చుకునేందుకు మాచర్లకు వస్తుండగా కారు ఢీకొంది. గాయపడిన అతడిని ఆసుపత్రికి తరలించారు.

విద్యుత్తు ఉపకేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

దుర్గి, న్యూస్‌టుడే: ఓబులేశునపల్లిలో విద్యుత్తు ఉపకేంద్రం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. పాలకేంద్రం సొసైటీ గ్రామాభివృద్ధికి గతంలో ఓ రైతు వద్ద కొనుగోలు చేసిన 58 సెంట్ల స్థలాన్ని విద్యుత్తు శాఖకు అందజేశారు. ఆ స్థలం అనుకూలంగా ఉందా లేదా అనే కోణంలో తహసీల్దార్ కరుణకుమార్ పరిశీలించారు.

కుడి కాలువలోకి దూకిన వ్యక్తి

కారంపూడి, న్యూస్‌టుడే: మానసిక స్థితి సరిగా లేకపోవడంతోపాటు దివ్యాంగుడైన అయ్యప్ప కుడికాలువలోకి దూకాడు. పేటసన్నెగండ్ల గ్రామం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. మధ్యాహ్న సమయంలో అందరూ చూస్తుండగానే కాలువలోకి దూకి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు.

ఆలయానికి ఫెన్సింగ్ పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన కార్యక్రమంలో తితిదే బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, శ్రీసిమెంట్ యాజమాన్య ప్రతినిధులు

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండలం గామాలపాడులో చెన్నమల్లికార్జున స్వామి ఆలయ భూముల సంరక్షణకు తితిదే బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి చొరవతో శ్రీసిమెంట్ యాజమాన్యం రూ.9.5 లక్షలతో ఆలయానికి చుట్టూ ఫెన్సింగ్ పనుల నిర్మాణ పనులు చేపట్టారు. సోమవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యుడు జంగా వెంకటకోటయ్య, సిమెంట్ సంస్థ పర్సనల్ డిపార్ట్‌మెంట్ జీఎం శ్రీనివాస్, ఏజీఎం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మట్టి పనులా?

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: కరాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులతో పనులు చేయించారు. గ్రామానికి చెందిన దాత క్రీడా కోర్టుల ఏర్పాటుకు ఎర్రమట్టిని తోలించారు. ఆ మట్టిని పాఠశాలలోని కొందరు విద్యార్థులతో కోర్టుల్లో వేయించారు. ఈ విషయాన్ని అక్కడున్న వారు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో వైరల్ అవుతోంది. కూలీలతో పనులు చేయించాల్సి ఉండగా.. విద్యార్థులతో చేయించడం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు. దీనిపై డీఈవో చంద్రకళ స్పందించారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం రాజునాయక్, పీడీ అశోక్‌కుమారికి షోకాజ్ నోటీసు జారీ చేశారు.

అన్నదానం గొప్పది

పేదలకు ఆహారం అందిస్తున్న జన చైతన్య సమితి సభ్యులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: పేదల ఆకలి తీర్చడమే కోటి దీపాలు వెలిగించిన దానితో సమానని జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. 75 తాళ్లూరు శాంతి కాలనీలో ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బచ్చయ్యపాలెం మాజీ సర్పంచి పరుచూరి పూర్ణచంద్రరావు, జనచైతన్య వ్యవస్థాపకులు దాసరి విజయ్ బెన్ని బాబు, ప్రతినిధులు అశోక్, నాగేశ్వరరావు, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

దూసుకెళితే.. ప్రమాదమే

పెదకూరపాడు, న్యూస్‌టుడే

'నరసరావుపేటకు చెందిన ఓ భక్తుడు కార్తిక సోమవారం సందర్భంగా అమరావతి అమరేశ్వరుని దర్శనార్థం స్నేహితుడి కారులో కుటుంబ సమేతంగా బయలుదేరారు. బలుసుపాడు వంతెన సమీపంలోకి రాగానే.. అక్కడి గుంతలను తప్పించబోయి కారు అదుపుతప్పి వాగులోకి దూసుకుపోయింది. ఎయిర్ బెలున్లు తెరుచుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. స్వల్ప గాయాలతో బతుకు జీవుడా అంటూ మరో వాహనంలో వారంతా ఇంటికి వెళ్లిపోయారు.'

అధిక లోడుతో ఇసుక రవాణా చేయడంతో మరమ్మతులు చేపట్టిన కొన్నాళ్లకే రోడ్లు దెబ్బతింటున్నాయి. గుంతలు తేలిన రహదారులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వాహనాలు అదుపు తప్పి, బోల్తా పడిన ఘటనలు ఉన్నాయి. పలువురు దుర్మరణం పాలవుతున్నారు. మరెందరో గాయపడుతున్నారు. రోడ్ల నిర్మాణం, మరమ్మతుల సమయంలో నాణ్యత ప్రమాణాలకు పాతర వేయడమే అందుకు కారణమన్న విమర్శలు వస్తున్నాయి.

★ సత్తెనపల్లి-అమరావతి మధ్య కాలచక్ర రహదారి 35 కిలోమీటర్లు ఉంది. తారు లేచి, కంకర తేలి గుంతలు పడ్డాయి. ఈ రోడ్డుపై వాహనదారులు సాహస యాత్ర చేయాల్సి వస్తోంది. మూడు నెలల వ్యవధిలో పదుల సంఖ్యలో ప్రయాణికులు క్షతగాత్రులయ్యారు. పరిమితికి మించి ఇసుక లారీలు ప్రయాణించటంతో ముఖ్యంగా పెదకూరపాడు విద్యుత్తు సబ్‌స్టేషన్ ఎదుట, కాశిపాడు అడ్డరోడ్డు-బలుసుపాడు మధ్య, బలుసుపాడు వంతెన వద్ద, లింగాపురం చెరువు సమీపంలో భారీ గుంతలు పడ్డాయి. రాత్రి వేళ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. రూ.4 కోట్లతో మరమ్మతులు చేపట్టినా, గుత్తేదారు నాణ్యతకు తిలోదకాలు ఇవ్వడంతో రెండేళ్లకే గుంతలు బయటపడ్డాయి.

అదుపుతప్పి పడిపోయిన కారు

బలుసుపాడు వంతెన వద్ద భారీ గుంత



వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ పట్టణ సమీపంలోని మార్కాపురం రోడ్డులో ఉన్న డాలర్ సిటీలో సోమవారం 16 అడుగుల ఏకశిల మహా పంచభూత లింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుంచే పంచామృతాలతో అభిషేకాలు, పూజలు, అర్చనలు చేశారు. కైలాస శిఖర నివాసి పరమ శివుడి రూపంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు నిర్వాహకులు ఎంవీఆర్ సతీష్ తెలిపారు. తిరుపతికి చెందిన పురోహితులు రత్నాకరం సాయిమాధవాచార్యుల ఆధ్వర్యంలో మూడు రోజులుగా హోమాలు, పూజలు, అర్చనలు చేశారు. పంచభూత లింగేశ్వరుడు, నందీశ్వరుడు, నవగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు.

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

ఘనంగా సహకార వారోత్సవాలు

కారుమంచి(శావల్యాపురం): సహకార వ్యవస్థ బలోపేతానికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని కారుమంచి సొసైటీ ఛైర్మన్ గోపాలం శివయ్య అన్నారు. సోమవారం 72వ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. సంఘంలోని సభ్యులు అందరూ నిర్ణీత సమయంలో తీసుకున్న రుణాలను చెల్లించి సొసైటీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు. అనంతరం స్థానిక జడ్పీ పాఠశాల్లోని పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ఉపయోగపడే సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు గద్దె వీరమస్తాన్‌రావు, సీవో వైవీ నారాయణ, గ్రామ పెద్దలు కోట హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణంలోని సింగ్‌నగర్ ప్రాంతంలోని రహదారి గుంతలమయంగా మారింది. ఈ మార్గంలో ప్రయాణించే బైక్‌లు, గృహ లబ్ధిదారులు, కమ్మవారిపాలెం, కట్టుబడివారిపాలెం గ్రామాలకు చెందిన వారు ఇబ్బంది పడుతున్నారు. - హాలిబాబు

✔ రహదారికి మరమ్మతులు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - అల్తాఫ్, పురపాలకసంఘ ఏఈ.

వంతెనలు రావు.. అవస్థలు తీరవు!

➜ వర్షాలకు పొంగి పొర్లుతున్న వాగులు
➜ ఏళ్లుగా ఎదురుచూపులు
➜ రాకపోకలకు ఇబ్బందులు

రొంపిచర్ల, న్యూస్‌టుడే

వానొస్తే.. వరదొస్తే.. ఏటా అవస్థలు తెచ్చే అన్న చందంగా తయారైంది నరసరావుపేట నియోజకవర్గంలో ప్రజల పరిస్థితి. భారీ వర్షాలు, తుపానుల సమయంలో గ్రామాల నుంచి మండల, జిల్లా కేంద్రాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఏ మార్గంలోనైనా నియోజకవర్గ కేంద్రానికి వెళ్లాలంటే వాగులు అడ్డువస్తున్నాయి. పలు గ్రామాల నుంచి బయటికి రాలేని పరిస్థితి ఉంది. మొంథా తుపాను సమయంలో ప్రజలు రెండు రోజులపాటు ఇంటి నుంచి బయటకు వెళ్లలేక అవస్థలు పడ్డారు. ఇలా ఏటా వర్షాకాలంలో ఆయా గ్రామాల ప్రజలు, ఇతర ప్రయాణికులు వాగులను దాటలేక ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసరమైనా ప్రయాణాలు వాయిదా వేసుకున్న పరిస్థితులు ఉన్నాయి.

ఇటీవల మునమాక వద్ద నీటి ప్రవాహానికి నిలిచిపోయిన ప్రయాణికులు

అంతులేని నిర్లక్ష్యం.. విప్పర్లపల్లి వద్ద ఏడుమంగళం వాగుపై వంతెన నిర్మాణానికి గత ప్రభుత్వంలో రూ.1.90 కోట్లు మంజూరు అయినా పనులు ప్రారంభించలేదు. ఇప్పుడు ఆ వంతెన నిర్మాణం చేపడితే వర్షాల సమయంలో రొంపిచర్ల, ఈపూరు మండలాల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లటానికి ఇబ్బందులు ఉండవు. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. వాగులపై రోడ్డు నిర్మించే క్రమంలో పూర్తిగా చప్టాలు నిర్మించారు. అవి ఇప్పుడు లోలెవల్ చప్టాలుగా మారిపోయాయి. ఏడు మంగళం వాగుపై నేల చప్టా 7 ఏళ్ల క్రితం నేల కూలింది. దానిపక్కన అప్రోచ్ రోడ్డు వేసి రాకపోకలు కొనసాగిస్తున్నారు. దీంతో వానొస్తే రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. వంతెన నిర్మాణానికి చేసినా నిర్మాణ పనులు ప్రారంభించలేదు.

బయటకు రాలేని పరిస్థితి

మాచవరం, కొత్తపల్లి, వీరవట్నం తదితర గ్రామాల ప్రజలు ఊరినుంచి బయటికి రావాలంటే లోలెవెల్ చప్టాపై నుంచి బయటికి రావాల్సి ఉంది. మాచవరం వద్ద విప్పర్లపాటి వాగుకి లోలెవెల్ చప్టాపైకి వరద నీరు చేరుతుంది. దీంతో రాకపోకలకు కష్టంగా మారుతోంది. ఇటీవల తుపాను ప్రభావంతో లోలెవెల్ చప్టాపైకి వరద నీరు రావటంతో ఈ గ్రామాల ప్రజలు బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. గతంలో భారీ వర్షాలకు చప్టాలు కోతకు గురయ్యాయి. వర్షాకాలంలో ఇబ్బందులు తెచ్చే చప్టాల పునర్నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ❖ ఈ విషయంపై ఏఈ రవీంద్రబాబును వివరణ కోరగా.. మాచవరం, విప్పర్లపల్లి వాగుల వద్ద నేల చప్టాల స్థానంలో హై లెవల్ వంతెనలు నిర్మించటానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు రాగానే నిర్మాణ పనులు చేపడతామని చెప్పారు.

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి

నూజండ్ల, న్యూస్‌టుడే: ప్రజల సౌకర్యం కోసం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. 17, 18 తేదీల్లో నూజండ్ల, జడ్పీ పాఠశాల్లో 19, 20, 21న ఉప్పలపాడు గురుకుల పాఠశాల్లో, 22న చింతలచెరువు, ములకలూరు, రవ్వారం సచివాలయాల్లో, 24న నూజండ్ల పాఠశాల్లో, 25న నూజండ్ల, ములకలూరులో, 26న ముక్కెళ్లపాడు, కొండలరాయునిపాలెం పాఠశాలల్లో కేంద్రాలు పనిచేస్తాయన్నారు. కొత్తగా ఆధార్ కార్డులు తీసుకొనేవారు, కార్డులు అప్‌డేట్ చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు.

వడ్డెరలు ఐకమత్యంగా ఉండాలి

మాట్లాడుతున్న పీట్ల శ్రీధర్

యడ్లపాడు, న్యూస్‌టుడే: వడ్డెరలు ఐకమత్యంగా ఉండాలని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పీట్ల శ్రీధర్ అన్నారు. యడ్లపాడులో ఆదివారం రాత్రి వడ్డెర వర్గీయులు, ఎస్సీ వర్గీయుల మధ్య జరిగిన ఘర్షణలో ఇరు వర్గాలకు చెందిన వారు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన సోమవారం గ్రామాన్ని సందర్శించారు. బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని వడ్డెరలపై ఎస్సీ వర్గీయులు దాడి చేయటంపై ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. బాధితులకు వడ్డెర సంఘం తరఫున సంఘీభావం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శివరామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లపు శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బి.రవి, జాతీయ కోశాధికారి లక్ష్మీకాంతయ్య, రాష్ట్ర కార్యదర్శి బాకారం రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎ.ఆంజనేయులు, స్థానిక సంఘం నేతలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో న్యాయవిజ్ఞాన సదస్సు

మాట్లాడుతున్న రెండో అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి గాయత్రి

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: నరసరావుపేట పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డులోని అమ్మానాన్న వృద్ధాశ్రమంలో సోమవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రెండో అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి గాయత్రి మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వృద్ధుల పోషణ, సంక్షేమం, తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల చట్టం, వారికి లభించే సేవలు, లోక్ అదాలత్ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు, ప్యానల్ న్యాయవాదులు ఉన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

హరీష్, భవ్యలకు బెస్ట్‌ప్లేయర్ ఆఫ్‌ది టోర్నమెంట్ అవార్డులు

వినుకొండ, న్యూస్‌టుడే: వ్యాయామ ఉపాధ్యాయుల అంకితభావం..దాతల సహకారంతో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు సోమవారం విజయవంతంగా ముగిశాయి. పోటీలకు హాజరైన 360 మంది క్రీడాకారులు 50 మంది వ్యాయామ ఉపాధ్యాయులకు ఉచిత భోజన, వాహన వసతి కల్పించారు. నేలపైన కాకుండా ప్రత్యేకంగా రబ్బర్ మ్యాట్‌లు పరిచి ఫ్లడ్‌లైట్‌ల వెలుతురులో ఆటలు ఆడించారు. ప్రేక్షకులు కూర్చుని చూసేందుకు వీలుగా ప్రత్యేకంగా గ్యాలరీ తెచ్చి ఏర్పాటు చేశారు. గెలుపొందిన జట్లకు వ్యాయామ ఉపాధ్యాయుడు కాకుమాను రాజేష్ , ఆయన సోదరి రాధికలు తన తండ్రి కాకుమాను నాగేశ్వరరావు పేరుతో ట్రోఫీలు, మెడల్స్ ఇవ్వగా రాష్ట్ర జట్లకు ఎంపికైన వారికి రోటరీ క్లబ్ గ్రేటర్ వినుకొండ సభ్యులు క్రీడాదుస్తులు అందజేశారు. జీవీ ఆంజనేయులు, ఎంఈవో పార్వతి, విశ్రాంత ఉపాధ్యాయులు నాగేంద్రుడు, మున్సిపల్ కౌన్సిలర్ షకీల విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.

టోర్నమెంట్‌లో ప్రతిభ.. గుంటూరుకు చెందిన గద్దె హరీష్, అనంతపురంకు చెందిన జి.భవ్య బాలికల విభాగంలో బెస్ట్ ప్లేయర్ ఆఫ్‌ది టోర్నమెంట్‌గా అవార్డులు అందుకున్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు చేతుల మీదుగా ట్రోఫీలు అందజేశారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపును అడ్డుకున్న భవన యజమానులు

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: రోడ్డుపైనే ప్రైవేటు భవనం ఎదుట అక్రమంగా దిమ్మె నిర్మాణం చేస్తున్నారని ఇటీవల ఈనాడులో కథనం ప్రచురితమవగా సోమవారం మున్సిపల్ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు స్పందించారు. జేసీబీ సాయంతో దిమ్మెను తొలగించేందుకు రాగా ప్రైవేటు భవన యజమానులు దిమ్మెను కూల్చకుండా అడ్డుకున్నారు. ప్రజలకు ఇబ్బందికరంగా ఉండే ఈ ప్రాంతంలో దిమ్మె తొలగించాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు పట్టుబట్టగా విద్యుత్తు శాఖకు డబ్బులు చెల్లించామని చెప్పారు.

పార్టీ శ్రేణులకు తెదేపా ఆపన్నహస్తం

నల్లజాల రామకోటేశ్వరావు భార్య, పిల్లలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : కార్యకర్తల పార్టీగా పేరున్న తెలుగుదేశం పార్టీ ఎన్నో రాజకీయ విపత్తులను తట్టుకుని నిలిచిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఇటీవల మృతి చెందిన సుబ్బయ్యతోటకు చెందిన శివశంకర్ గుప్తా ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం శవశంకర్ సతీమణి కన్యాకుమారికి రూ. 5లక్షల చెక్కును సోమవారం అందజేశారు. తెదేపా క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యడ్లపాడు మండలం కారుచోల గ్రామానికి చెందిన నల్లజాల రామకోటేశ్వరరావు సతీమణి శ్రీలక్ష్మికి చంద్రన్న బీమా చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెదేపా సభ్యత్వం అంటే కేవలం గుర్తింపు కాదని, పార్టీని నమ్ముకున్న కుటుంబాలకు కష్టసుఖాల్లో తోడుగా నిలిచే ఆపన్నహస్తమన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పారదర్శక విధానాలు, విద్యాప్రమాణాల పెంపుతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విప్లవాత్మక మార్పులు చేపట్టారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిలకలూరిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు, పట్టణంలోని గాంధీపేటలోని పాఠశాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ. 2.10 కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు.

జీవన మార్గం వివరించేదే భగవద్గీత

త్రిపురాపురంలో ప్రచారం చేస్తున్న భక్తులు

నూజండ్ల, న్యూస్‌టుడే: నిత్య జీవన యోగం గురించి వాస్తవాలు తెలియజేసేదే భగవద్గీత అని ప్రబోధ సేవా సమితి, త్రైత సిద్ధాంతం జిల్లా అధ్యక్షుడు మడియం పెద్దిరెడ్డి అన్నారు. దాట్లవారిపాలెం, కమ్మవారిపాలెం, త్రిపురాపురాలు, తలార్లపల్లె తదితర గ్రామాల్లో సోమవారం భగవద్గీత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. జీవిత సత్యం తెలియజేసే గ్రంథ పఠనం అవసరాన్ని తెలియజేశారు. భగవద్గీత పుస్తకాల పంపిణీ చేశారు. ఎలిసెట్టి రమేష్, పగడాల రామయ్య, వెంకటేశ్వర్లు, మస్తాన్, అమరలింగయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

నిధులు విడుదలపై న్యాయవాదుల హర్షం

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: మరణించిన లాయర్ల కుటుంబాలకు చెందిన పెండింగ్ డెత్ బెనిఫిట్స్‌ను క్లియర్ చేస్తూ కూటమి ప్రభుత్వం రూ. 46 కోట్లు విడుదల చేయటంపై న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే అరవిందబాబు పాల్గొని మాట్లాడుతూ ఏపీ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా నిర్వహించే ఈ పథకంలో మృతి చెందిన లాయర్ల నామినీలు లేదా ఆధారపడిన వారికి రూ. 4 లక్షల పరిహారం, రూ. 10వేల ఖర్చులు అందజేస్తారని చెప్పారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లును కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విడుదల చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

కవి కరీముల్లాకు సన్మానం

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన కవి కరీముల్లాను ఆవాజ్ జిల్లా మహాసభలలో సన్మానించారు. గుంటూరులో ఆదివారం నిర్వహించిన సభలో ఆసంస్థ జిల్లా నాయకులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. అట్టడుగు వర్గాల వ్యథలే తన కవిత్వంగా.. అసమానతలను ప్రశ్నిస్తూ పేదల పక్షం వహిస్తూ సమాజ జాగృతం కోసం పాటుపడుతున్నందుకు అభినందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆత్మీయత, అనురాగం కార్తిక మాసంలోనే సాధ్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పవిత్రమైన కార్తికమాసంలోనే అందరూ ఒకచోట చేరి ఆత్మీయంగా గడపటం, కలిసి భోజనాలు చేయడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కార్తిక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని కాపు, బలిజ, తూర్పు కాపు వర్గీయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దీపారాధన చేశారు. అనంతరం మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలన రాష్ట్ర భవిష్యత్తుకు గట్టి పునాది వేసిందన్నారు. కల్మషం లేని స్వచ్ఛమైన మనసున్న కాపు సోదరులు అంతా ఈ పర్వదినాన ఒకచోట చేరి సంతోషంగా వన భోజనాల్లో పాల్గొనడం చూస్తుంటే సంతోషం కలుగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు కృష్ణార్జునుల్లా రాష్ట్ర ప్రగతి రథాన్ని పరుగులు పెట్టిస్తుంటే మంత్రి లోకేశ్ తనదైన ముద్ర వేస్తున్నారన్నారు.

శావల్యాపురం,న్యూస్‌టుడే: విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదగాలని, కేవలం చదువుకు మాత్రమే పరిమితం కాకుండా సమాజం పట్ల మరింత అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య అన్నారు. సోమవారం సుచరిత ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీరామాపబ్లిక్ స్కూల్‌లో కార్తిక వన సమారాధన నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక సోమవారం

రవ్వారంలో రామలింగేశ్వరస్వామి

నూజండ్ల, న్యూస్‌టుడే: నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లోని ఆలయాల్లో కార్తిక మాసం చివరి సోమవారం పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు శివాలయాలకు తరలివెళ్లారు. తులసి, జమ్మి చెట్ల వద్ద దీపాలు వెలిగించి పూజలు చేశారు. పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు చేశారు. నూజండ్ల అయ్యప్ప స్వామి దేవాలయం, రవ్వారం రామలింగేశ్వరస్వామి దేవాలయం, జగన్మాతా పీఠంలో లింగాకారంలో దీపాలు వెలిగించారు. గురపనాయుడుపాలెం రామాలయంలో ఓం కారం, శ్రీరామ, తామర పూవులాగా దీపాలు వెలిగించారు. అప్పాపురంలో 24 గంటలు ఏకాహ భక్తి సంకీర్తనలతో భజనలు చేశారు.

గురపనాయుడుపాలెం రామాలయంలో

గ్రంథాలయాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

సంతగుడిపాడులో విద్యార్థులకు గ్రంథాలయాల ఉపయోగాలను వివరిస్తున్న జిల్లా కార్యదర్శి సుబ్బారత్నమ్మ

సంతగుడిపాడు (రొంపిచర్ల), న్యూస్‌టుడే: దేశ చరిత్రను మననం చేసేవే గ్రంథాలయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుబ్బారత్నమ్మ అన్నారు. రొంపిచర్ల, సంతగుడిపాడు శాఖ గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆమె సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుస్తకాలు ఉన్న గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి రోజు గ్రంథాలయాలకు వచ్చి చదవటం అలవాటు చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు గ్రంథాలయాల ఉపయోగాలను వివరించారు. గ్రంథాలయాధికారులు రమణారెడ్డి, ఎం.నాగుల్ మీరా ఉన్నారు.

19న రాష్ట్ర స్థాయి సైక్లింగ్ ఎంపిక పోటీలు

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి సైక్లింగ్ ఆటగాళ్ల ఎంపిక పోటీలను ఈనెల 19, 20వ తేదీలలో గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం మందడం గ్రామంలోని న్యూ బైపాస్ రోడ్డులో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి సోమవారం తెలిపారు. సైక్లింగ్ ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 19వ తేదీ రిపోర్టు చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారు వచ్చేనెల 2 నుంచి 6వ తేదీ వరకు ఒడిశా రాష్ట్రంలో నిర్వహించే 30వ జాతీయ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు పంపుతారని వివరించారు.

నేడు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: నరసరావుపేట-వినుకొండ ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి ఎన్టీఆర్‌కాలనీ వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 85 లక్షలతో తారురోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరవిందబాబు తదితరులు రానున్నారు.

ఆటోను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: వినుకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శ్రీశైలం నుంచి గుంటూరు వెళ్తుంది. ఫిరంగిపురం శివారు వద్దకు వచ్చింది. అదే సమయంలో నరసరావుపేటకు చెందిన ఆటో పేరేచర్ల వైపు నుంచి నరసరావుపేట వెళ్తుంది. అతివేగంగా, అజాగ్రత్తగా వెళ్తున్న బస్సు ఒక్కసారిగా ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటో ముందు భాగం బాగా దెబ్బతింది. దాంట్లో మొత్తం అయిదుగురు ప్రయాణికులు ఉన్నారు. ఆటో చోదకుడు ఉయ్యాల వెంకటగోపికి తీవ్ర గాయాలు కాగా.. మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడు వెంకటగోపిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో నరసరావుపేట ప్రాంతీయ ఆసుపత్రి తరలించారు. కాసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్ఐ నవీన్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి వాహనాలను క్రమబద్ధీకరించారు. అనంతరం పోలీసులు వివరాలు సేకరించారు.

ఏపీఎన్జీవో అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నరసరావుపేట తాలుకా కార్యవర్గ ఎన్నిక సోమవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా తేలప్రోలు శ్రీనివాసరావు, కార్యదర్శిగా షేక్ జానిబాషా, కోశాధికారిగా షేక్ పెద్ద అల్లాభక్షు, ఉపాధ్యక్షులుగా ఐదుగురు, సంయుక్త కార్యదర్శులుగా ఐదుగురిని, జిల్లా కమిటీ సభ్యులుగా ముగ్గురిని, కార్యనిర్వాహక కార్యదర్శిగా బీఎస్ రామానుజన్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఏవీ కోటేశ్వరరావు తెలిపారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శ్యామ్‌సుందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగుర్ షరీఫ్‌లు పర్యవేక్షించారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గం

భక్తులు.. బస్సుల్లేక అవస్థలు

నరసరావుపేటలో ప్రయాణికులతో కిక్కిరిసిన బస్టాండ్

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: కార్తికమాసం చివరి సోమవారం కావడంతో నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ భక్తులతో కిక్కిరిసిపోయింది. నరసరావుపేట పరిసరప్రాంతాల నుంచి కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి, ఇతర ఆలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివెళ్లారు. నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో సాయంత్రం బస్సుల్లేక ప్రయాణికులు అవస్థలు పడ్డారు. గంటల తరబడి బస్సుల కోసం వేచిచూడాల్సిన దుస్థితి నెలకొంది. కొంతమంది ఎక్కేందుకు, దిగేందుకు ఇబ్బందులు పడ్డారు. ఇలాంటి సమయంలోనైన ఆర్టీసీ అదనపు బస్సులు నడపాలని భక్తులు కోరుతున్నారు. భక్తుల సౌకర్యార్థం కోటప్పకొండకు 15 బస్సులు నడిపామని, గుంటూరు వైపు నడిపే బస్సులు కోటప్పకొండకు వేయడంతో కొంతమేర రద్దీ ఏర్పడిందని డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు.

కిలోకు రూ.10 ఇస్తామంటున్నారు!

చందవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: మూడు నెలలుగా గ్రామంలోని రేషన్ డీలర్లు బియ్యం ఇవ్వకుండా కిలోకు రూ.10 చొప్పున ఇస్తామని బెదిరిస్తున్నారని నాదెండ్ల మండలం చందవరం గ్రామానికి చెందిన యన్నం రమణారెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 63 సంవత్సరాలని, ఇంటికి వచ్చి బియ్యం ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకోలేదన్నారు. రేషన్ షాపులను ప్రజలకు అందుబాటులో పెట్టకుండా బీసీ కాలనీలో పక్కపక్కనే రెండు దుకాణాలు ఏర్పాటు చేశారని, అక్కడి వెళ్లినా ఇవ్వడంలేదని వాపోయారు. తనకు న్యాయం చేయడంతో పాటు అక్రమంగా బియ్యం తరలిస్తున్న రేషన్ డీలర్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

పోలీసుల అదుపులో చోరీ కేసు నిందితులు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట పట్టణం ప్రకాష్‌నగర్‌లో ఇటీవల జరిగిన భారీ చోరీ కేసులో ఇద్దరు నిందితులను ఒకటో పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నరసరావుపేట పట్టణం ప్రకాష్‌నగర్‌కు చెందిన గడిపూడి సుబ్బారావు ఇంటిలో ఈ నెల 5న 66 సవర్ల బంగారు అభరణాలు, నగదు ఎత్తుకెళ్లారు. ఈ కేసులో రామిపేటరెడ్డికు చెందిన ఒకరు, మాచర్లకు చెందిన మరొకరిని పోలీసులు అదుపులోకి తీసుకుని కొంత సొత్తు స్వాధీనం చేసుకుని మిగిలిన దాని కోసం విచారణ చేస్తున్నట్లు సమాచారం.

క్రైం కార్నర్

పాము కాటుతో మహిళ మృతి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పత్తి తీసేందుకు కూలికి వెళ్లిన మహిళను పొలంలో పాము కాటేసింది. చిలకలూరిపేట మండలం గంగన్నపాలెం గ్రామానికి చెందిన జఠావత్ ప్రియంతిభాయి(26) సోమవారం కోమటినేనివారిపాలెం పొలంలో పాటు కాటు వేసింది. వెంటనే తోటి కూలీలు చికిత్స కోసం చిలకలూరిపేటలోని ఆసుపత్రికి ఆటోలో తరలించారు. మార్గమధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భర్త గణేష్‌నాయక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రూ.2 లక్షలు ఇవ్వడం లేదుని ఫిర్యాదు

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం గణపవరం గ్రామం చవిటిపాలెంకు చెందిన దర్శి యశ్వంత్ గృహరుణం ఇప్పిస్తానని తనవద్ద రూ. 2లక్షలు తీసుకుని సమాధానం చెప్పడం లేదని, అదే గ్రామానికి చెందని కోళ్లపూడి రవికుమార్ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పుల్లారావు తెలిపారు. ◆ రెండు సెంట్ల స్థలం కోసం అన్నదమ్ములు ఘర్షణ పడి పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

మహిళ మెడలో బంగారు గొలుసు అపహరణ

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట పట్టణం బరంపేట మొదటి లైనులో సోమవారం ఉదయం 6.30 గంటల సమయంలో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న పెరుగుపల్లి అభినయ మెడలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి రెండున్నర సవర్ల బంగారు గొలుసు లాక్కుని వెళ్లారు. ఆమె ప్రతిఘటించినా నిందితుడు చొక్కా లాక్కొని పారిపోయాడు. ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ తెలిపారు. సీసీ కెమెరాల ఆధారంగా నాదెండ్ల మండలం సాతులూరుకి చెందిన యువకుడిగా గుర్తించారు. అతనిపై గతంలో పలు దొంగతనాల కేసులు ఉన్నట్లు తెలిసింది.

పూల దుకాణంలో నగదు చోరీ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పూల దుకాణంలో నగదు చోరీ చేసిన సంఘటన చిలకలూరిపేటలో చోటు చేసుకుంది. పట్టణంలోని ఇనుపకొట్ల బజారులో బి మస్తాన్‌కు పూల కొట్టు ఉంది. ఆదివారం పూలు అమ్మగా వచ్చిన నగదు రూ. 56 వేలు దుకాణంలో పెట్టాడు. సోమవారం ఉదయం వచ్చి చూసుకుంటే నగదు మాయమైంది. పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనం చోరీపై కేసు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట మండలం రావిపాడుకి చెందిన శ్రీనివాసరావు గత నెల 1న రైల్వేస్టేషన్ రోడ్డులోని సాగరమాత లాడ్జి వద్ద ద్విచక్రవాహనం పెట్టి పనికి వెళ్లగా అక్కడ ఉంచిన ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకెళ్లాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పరస్పర ఫిర్యాదులపై..

యడ్లపాడు, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వాహచోదకుల మధ్య జరిగిన ఘర్షణ ఘటనపై పోలీసులు ఇరువర్గాలపై కేసులు చేశారు. యడ్లపాడులో ఆదివారం రాత్రి అదే గ్రామానికి చెందిన తుమ్మపూడి సంపత్‌కుమార్, అతడి బంధువు కోడిరెక్క జయరాజుతో కలసి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వెనుక నుంచి ఎవరో పిలిచినట్లు అనిపించటంతో ఆకస్మాత్తుగా బ్రేక్ వేశాడు. అదే గ్రామానికి చెందిన బాషా, మరో ఇద్దరు కలసి వస్తున్న ద్విచక్ర వాహనం వెనకు నుంచి ఢీకొట్టింది. ఈ గొడవలో ఒకరు చేతి కడియంతో సంపత్ తలపై కొట్టటంతో రక్తగాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు బాషా, ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. కొంత మంది తనపై దాడి చేశారని ఏడుకొండలు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

వంతెనపై బోల్తాపడిన కారు

శావల్యాపురం,న్యూస్‌టుడే : వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి మార్గంలోని కొంకేరు వాగు వంతెనపై సోమవారం బోల్తాపడింది. వేమూరు మండలం పెరవలిపాలెంకు చెందిన రాతంశెట్టి శివకోటేశ్వరరావుకు చెందిన కారును డ్రైవరు యోహాను బాడుగకు తీసుకుని వినుకొండ వచ్చాడు. తిరుగు ప్రయాణంలో వంతెనపై బోల్తాపడింది. ఆసమయంలో కారులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. విషయం తెలిసిన వెంటనే పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లేళ్ల లోకేశ్వరరావు తెలిపారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

ఆదర్శ గృహిణిగా, ఉన్నత వ్యక్తిత్వంతో మా అందరి ఉన్నతికి అనునిత్యం శ్రమించిన మీరు మా నుండి దూరమైనా మీ జ్ఞాపకాలు మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

కీ॥శే॥ అవ్వారు సీతారావమ్మ
W/o. కీ॥శే॥ అవ్వారు రంగయ్య

కుమారుడు - కోడలు: అవ్వారు కోటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్‌మాస్టార్ - పద్మావతి
మనుమడు - మనుమరాలు: అవ్వారు నాగసతీష్, యూనియన్ బ్యాంక్ - రాధిక కృష్ణ
మనుమరాళ్ళు - మనుమళ్ళు: గోనేపూడి వెంకట నాగలక్ష్మి శైలజ - వెంకట ప్రవీణ్
Govt. Teacher Govt. Teacher
చింతిరి వెంకట నాగసుధారాణి, MBA - హేమంత్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
పెద్దకర్మ: 18-11-2025 మంగళవారం నాడు వినుకొండలో ఇసుకవాగు బజారులో గల మా స్వగృహం నందు జరుగునని తెలియచేయుచున్నాము.

(c) eenadu

ఈనాడు పార్వతీపురం మన్యం

మంగళవారం నవంబరు 18, 2025

అంపిలి సమీప నదిలో రహదారి ఏర్పాటు

కన్ను పడిందా.. కరకట్టైనా తెగాల్సిందే!

మన్యం జిల్లాలోని పాలకొండ ప్రాంతం ఇసుక అక్రమార్కులకు గుప్పనిధిలా మారింది. అధికార పార్టీకి చెందిన నాయకుల కనుసన్నల్లో తవ్వకాలు, తరలింపు దర్జాగా జరుగుతోంది. నది వరదల నుంచి గ్రామాలు, పంట పొలాలను రక్షించేందుకు రూ.కోట్లతో నిర్మించిన కరకట్టలు రవాణాకు అడ్డంగా ఉన్నాయని ఇష్టారీతిలో తవ్వేస్తున్నారు. – న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం

నాగావళి తీరమంతా ఇసుక దోపిడీ

చిన్నమంగళాపురం వద్ద అడ్డుగా ఉన్న కరకట్టను తొలగించి ఏర్పాటు చేసుకున్న దారి

పాలకొండ ప్రాంతంలో అధికారిక రీచ్‌లు లేకపోవడంతో ఇసుకకు గిరాకీ ఉంది. చుట్టుపక్కల ప్రైవేటు నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి.

రవాణాకు నదిలో రోడ్డు

వారం క్రితం అంపిలి సమీపంలో కరకట్టను సగభాగం ఛిద్రం చేసి నదిలోకి రహదారి ఏర్పాటు చేశారు. ఇసుక నిల్వలు ఉంచేందుకు తోటల్లో చదును చేశారు. చిన్నమంగళాపురం-యరకరాయపురం మధ్య కరకట్టను కొల్లగొట్టారు. నది మధ్య వరకు ప్రత్యేకంగా రహదారిని ఏర్పాటు చేశారు. పాలకొండ మండలం అంపిలి-శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం మధ్యలో కరకట్టను రవాణాకు అనుకూలంగా ధ్వంసం చేసి నదిలో రహదారిని నిర్మించారు. రాత్రివేళల్లో తవ్వి, ప్రధాన రహదారుల పక్కనే ఇసుక గుట్టలుగా నిల్వ చేయడం గమనార్హం.

వంతెనకు ముప్పన్నా..

పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలను అనుసంధానించే నాగావళి నదిపై మంగళాపురం కూడలి వద్ద వంతెన సమీపంలో ఇసుక తవ్వకాలు ప్రమాదకరం. గనులు, రెవెన్యూ అధికారులు హెచ్చరించినా తంతు ఆగడం లేదు. నిత్యం పదులకొద్దీ ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తూనే ఉన్నారు. ఒక్కో ట్రాక్టర్ రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు అమ్ముకుంటున్నారు.

గోతులతో గండాలు

అన్నవరం, గోపాలపురం గ్రామాల పరిధిలోనూ నది గోతులమయంగా మారుతోంది. కూటమి పార్టీలకు చెందిన గ్రామస్థాయి నాయకులే ఈ దందా సాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకవేళ ఫిర్యాదు వస్తే.. అధికారులు అక్రమ రవాణా జరగకుండా కందకాలు తవ్విస్తున్నా.. తిరిగి వాటిని కప్పేసి అనుకూలంగా మార్చుకుంటున్నారు.

చర్యలు తప్పవు: ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు. ఇటీవల అంపిలి, మంగళాపురం గ్రామాల పరిధిలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా కందకాలు ఏర్పాటు చేశాం. వాటిని తొలగించి ఉంటే.. తదుపరి చర్యలు తీసుకుంటాం.
- సీహెచ్ రాధాకృష్ణ, తహసీల్దారు

ఉద్యోగులకు వైద్య పరీక్షలు

పార్వతీపురం: ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించినట్లు కలెక్టర్ ప్రభాకరరెడ్డి వెల్లడించారు. డిజిటల్ హెల్త్‌కార్డులు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు. గుండె, కిడ్నీ, నరాలకు సంబంధించిన సమస్యలుంటే పరీక్షల్లో ప్రాథమికంగా గుర్తిస్తారని చెప్పారు. శనివారం మెగా ఆరోగ్య శిబిరాన్ని వైద్య నిపుణులతో నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువారం జిల్లా ఆసుపత్రిలో పాత్రికేయులకు ఇదే తరహా పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనూ.. ప్రత్యేక గది పొందొచ్చు

ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగులకు ప్రత్యేక గదులు చూస్తుంటాం. రోగికి కాస్త ప్రశాంతత.. బంధువులు ఎవరైనా తోడున్నా ఇబ్బంది లేకుండా అవకాశం ఉన్నవారు వీటిని పొందుతుంటారు. ఉమ్మడి జిల్లా ఆరోగ్య ప్రదాయిని ఘోష ఆసుపత్రిలోనూ ఈ సౌకర్యం అందుబాటులో ఉంది. ఆ గదులను ఎలా పొందాలో తెలుసుకుందాం రండి. – న్యూస్‌టుడే, విజయనగరం వైద్య విభాగం

పలువురు మహిళలు ప్రసవమయ్యాక బిడ్డతో పాటు ఈ గదుల్లో ఉండేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒక్కోసారి తల్లికి బాగోకపోవచ్చు.. ఇంకోసారి పుట్టిన బిడ్డకు నలత చేయవచ్చు. రోజుల తరబడి ఆసుపత్రిలో ఉండాల్సి వస్తే అటువంటివారికి ఈ పేమెంటు గదులు కాస్తంత ఉపశమనం కలిగిస్తున్నాయి.

విజయనగరం ఘోష ఆసుపత్రిలో పేమెంట్ గది

అందరికీ ఇవ్వరు సుమా..

కేవలం గర్భిణులు, బాలింతలకు మాత్రమే గదులు కేటాయిస్తారు. బాలింత అయితే బిడ్డ, సహాయకురాలు ఉండొచ్చు. అదే గర్భిణి అయితే సహాయకురాలితో పాటు ఉండకపోవచ్చు. మగవారికి అనుమతి ఉండదు. కావాలంటే విజిటింగ్ అవర్స్‌లో చూసి రావొచ్చు.

వైద్యులు అక్కడికే వస్తారు..

పేమెంటు రూమ్‌లో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులను వైద్యులు వచ్చి చూసి వెళ్తారు. సొంతంగా ఫ్యాన్లు, కూలర్లు ఈ గదుల్లో ఏర్పాటు చేసుకోకూడదు.

రుసుం ఎంతంటే..

ప్రస్తుతం ఆసుపత్రిలో పేమెంట్ గదులు నాలుగున్నాయి. ఒక్కో గదిలో రెండు పడకలు ఉంటాయి. ఒక్కో పడకకు రోజుకు రూ.500 చెల్లించాలి. రెండూ కావాలనుకుంటే రోజుకు రూ.1000 కట్టాలి. ముందుగా అడ్వాన్స్ సింగిల్ బెడ్ అయితే రూ.5 వేలు, డబుల్ బెడ్ అయితే రూ.10 వేలు చెల్లించాలి. ఉన్న దానికనుగుణంగా రోజులు లెక్కించి.. చెల్లించిన అడ్వాన్స్‌లో ఇంకా ఏమైనా బ్యాలెన్సు మిగిలితే డిశ్చార్జి అయ్యాక వెనక్కి ఇస్తారు.

మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం: గతంలో గదులు ఎక్కువగా ఉండేవి. ఆసుపత్రి వైద్య కళాశాల పరిధిలో విలీనం కావడం వల్ల పలు విభాగాలకు వైద్య నిపుణుల నియామకాలు పెరిగాయి. అందుకే కేవలం నాలుగు గదులు మాత్రమే కేటాయించాం. మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తాం.
- డాక్టర్ అల్లు పద్మజ, సూపరింటెండెంట్

మీ మనసు కదిలితే చాలు!

ఈ అమ్మాయి పేరు పాలక సింధు. జిల్లాలోని జియ్యమ్మవలస మండలం బీజేపురం. వయసు 14 ఏళ్లు. ఎటూ కదల్లేదు.. మెదల్లేదు. ప్రస్తుతం రూ.6 వేలు పింఛను ఇస్తున్నారు. మంచానికే పరిమితం అయిన వారికి ఇస్తున్న రూ.15 వేలు పింఛను కోసం తల్లి కౌశల్య సోమవారం జిల్లాస్థాయి పీజీఆర్‌ఎస్‌కు వచ్చారు. కలెక్టర్‌కు సమస్య వివరించి.. ఆర్థిక తోడ్పాటు అందించాలని విన్నవించారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం

సంకేతం దూరమైంది.. సాంకేతికత దరి చేర్చింది

బాలిక అదృశ్యం కేసు ఛేదించిన పోలీసులు

అమ్మ కోప్పడితే..
కనిపించకుండా వెళ్లిపోతావా తల్లి!
కళ్లలో పెట్టుకుని పెంచారు నిన్ను..
కళ్లముందు కనిపించకపోయే సరికి..
ఎంత కంగారుపడ్డారో..
ఎన్ని ఊళ్లు తిరిగారో..
ఎందరు దేవుళ్లకు మొక్కారో..
మందలింపు మంచికే అనుకుంటే..
ఆగి ఒక్క క్షణం ఆలోచిస్తే..
ఎంత బాగున్ను..
మాస్టారుగారి అమ్మాయివి..
మంచీచెడు నీకు చెప్పాలా చెప్పు..
ఇకపై ఇలాంటి పిచ్చిపనులు చేయనని
అమ్మానాన్నకు మాటివ్వు బంగారం.

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆ అమ్మాయి పాలిటెక్నిక్ మూడో సంవత్సరం చదువుతోంది. చదువులో తక్కువ మార్కులు వస్తున్నాయని తల్లి మందలిస్తే కోపంతో ఇల్లు వదిలేసింది. సమాచారం తెలియకుండా తనవద్ద ఉన్న చరవాణిలో నుంచి సిమ్ తీసేసింది. రైల్వేస్టేషన్లలో ఉచితంగా అందించే వైఫై సంకేతమే ఆమె ఆచూకీ కనిపెట్టింది. పార్వతీపురం రూరల్ సీఐ రంగనాథం సోమవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాకు చెందిన ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి కుమార్తె ఈనెల 5న అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు కంగారుపడ్డారు. ఆ రోజు పరీక్ష ఉందని బయటకెళ్లిన యువతి.. విజయనగరం, అక్కడ నుంచి బెంగళూరు రైలు ఎక్కింది. ఉదయం వెళ్లిన బిడ్డ తిరిగి ఇంటికి రాకపోవడంతో తండ్రి పోలీసులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు ఎస్పీ, ఏఎస్పీల సారథ్యంలో అయిదు బృందాలు వెతుకులాట చేపట్టాయి. బెంగళూరు చేరిన విద్యార్థిని.. రైల్వేస్టేషన్‌లో ఇచ్చే ఉచిత వైఫైతో ఇన్‌స్టాగ్రామ్‌లో కాలక్షేపం చేసింది. సాంకేతికత ఆధారంగా ఆ సమాచారం పోలీసులకు లభ్యం కావడంతో ఆమె వివరాలు తెలుసుకున్నారు. ఈ నెల 16న ఇంటికి తీసుకొచ్చారు. దీంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

వాహనాలు గడగడ.. గుండెల్లో దడదడ

వల్లాపురం సమీపంలో ఏర్పడిన భారీ గుంతలు

దేవబుచ్చింపేట వద్ద శిథిలమైన వంతెన

50 గ్రామ పంచాయతీలకు ఆధారమైన ప్రధాన మార్గమది. మూడు మండలాలకు కీలకమైన రోడ్డు. అయినా అధికారులు, పాలకులకు పట్టడం లేదు. ఏళ్లు గడుస్తున్నాయే తప్ప.. వేదన తీరడం లేదు. సాలూరు మండలంలోని బాగువలస మీదుగా మక్కువ వెళ్లే రహదారి దుస్థితిది. బోరబంద, పెదపదం, నార్లవలస, పారన్నవలస, పురోహితునివలస, వల్లాపురం, దేవబుచ్చింపేట తదితర ప్రాంతాల వారు సాలూరు, మక్కువ, బొబ్బిలి మండలాలకు వెళ్లేందుకు ఈ దారే దిక్కు. భారీ గుంతలు ఏర్పడడం, శిథిలావస్థకు చేరిన వంతెనలు ఉండడంతో భయాందోళన తప్పడం లేదు. గత ప్రభుత్వ హయాంలో రూ.55 కోట్ల నిధులు మంజూరైనా పనులు జరగలేదు. గతంలో సాలూరు నుంచి ఈ దారి మీదుగా దుగ్గేరుకు ఆర్టీసీ బస్సు సర్వీసు ఉండేది. దానిని ఆపేశారు. దీంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. బాగువలస రహదారికి రూ.5.50 కోట్లు, పాయకపాడు దారి అభివృద్ధికి రూ.10.82 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు చేస్తామని ఆర్‌అండ్‌బీ ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు.

– న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

ఉంగరాడ అప్పడం.. రుచి అద్భుతం

– న్యూస్‌టుడే, రేగిడి

రేగిడి మండలం ఉంగరాడ అంటే వెంటనే గుర్తొచ్చేది అప్పడాలు. ఉత్తరాంధ్రలోని చాలా ప్రాంతాలకు ఈ అప్పడాలు మూడున్నర దశాబ్దాలుగా సుపరిచితమే. ఒకప్పుడు గ్రామంలో వంద కుటుంబాలు వీటిని తయారు చేసేవారు. కాలక్రమంలో చాలామంది పట్టణం బాట పట్టడంతో ప్రస్తుతం 35 కుటుంబాలు అప్పడాల తయారీని కొనసాగిస్తున్నారు. అధునాతన పరికాలు వచ్చినా.. చేతితో తయారు చేసిన వాటికే డిమాండు ఉండడంతో వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు.

అప్పడాల తయారీలో ఓ కుటుంబం

ఇలా ప్రారంభమైంది..

గతంలో చుట్టుపక్కల 20 ఊర్లకు ఉంగరాడ ప్రధాన మార్కెట్ కావడంతో గ్రామానికి చెందిన ఓ కుటుంబం అప్పడాలు తయారుచేసి విక్రయించేవారు. సమీపంలోని రాజాం, పాలకొండ పట్టణాల్లోని హోటళ్లకు సరఫరా చేసేవారు. అలా ఉంగరాడ అంటే అప్పడాలు అనే గుర్తింపు వచ్చింది. మిగతా కుటుంబాలూ ఇదే వృత్తిని ఎంచుకున్నాయి. ఎవరి ఇంట్లో వారు తయారుచేసుకుని మార్కెటింగ్ చేయడం ప్రారంభించారు. బంధువులు, తెలిసిన వారి ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని పలు పట్టణాలతో పాటు ఒడిశాలోని రాయగడ, జగదల్‌పూర్ తదితర ప్రాంతాలకు పంపారు. అలవాటు పడిన ఆయా ప్రాంతాల ప్రజలు తరచూ కొనుగోలు చేయడంతో మార్కెట్ విస్తరించింది.

ఇళ్ల ముందు ఆరబోత

ఇవీ రకాలు..

మూడు పరిమాణాల్లో అప్పడాలు తయారు చేస్తారు. ఇందులో జీలకర్ర, కారం, నువ్వులు, మిరియాలు, మసాలా, నెయ్యి, సగ్గుబియ్యం తదితరాలు ఆర్డర్లపై చేస్తుంటారు. తయారీ కోసం వాడే కారంలో పలు రకాల మసాలాదినుసులు వినియోగిస్తుండడంతో ప్రత్యేక రుచి వస్తుంది. ఒక కుటుంబం రోజుకు కనీసం వెయ్యి అప్పడాలు తయారు చేస్తుంది. హోమ్ ఫుడ్స్ పేరుతో ఎవరి బ్రాండింగ్ వారు పెడతారు. కానీ ఇక్కడ ఉంగరాడ అనేదే ఓ బ్రాండ్.

జలపాతాలను పర్యాటకంగా తీర్చిదిద్దుతాం

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మన్యంలోని జలపాతాలు, ప్రముఖ గ్రామాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి జి.సంధ్యారాణి చెప్పారు. సాలూరు మండలం పట్టుచెన్నూరు పంచాయతీ శిఖపరువు సమీపంలోని జలపాతం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వెదురు నిర్మాణాలను సోమవారం కలెక్టర్ ప్రభాకరరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ ప్రాంతాల వద్ద హోంస్టే కోసం ఎవరైనా ఇళ్లు నిర్మిస్తే రూ.5 లక్షలు, సొంత ఇళ్ల వద్దే గదులు నిర్మిస్తే రూ.2 లక్షల చొప్పున రుణం అందిస్తామని ప్రకటించారు. కొత్తగా ప్రారంభించిన దుకాణాల వద్ద వంట చేస్తూ అక్కడి వారిని ఉత్సాహపరిచారు. నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పకోడీలు వేస్తున్న మంత్రి సంధ్యారాణి

ఇల్లు లేని వారెవరు?

గుర్తింపునకు 25 వరకు సర్వే

న్యూస్‌టుడే, పార్వతీపురం

అందరికీ సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం నడుంకట్టింది. ఇప్పటికే వేలాది మందికి ఇల్లు మంజూరైనా నిర్మాణానికి ముందుకు రావడం లేదు. ఈ పరిస్థితి తలెత్తకుండా ముందుగా సొంత ఇల్లు అవసరం ఉన్న వారిని గుర్తించేందుకు గ్రామాల్లో సర్వే చేస్తున్నారు. పీఎం ఆవాస్ యోజన కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ జరుగుతోంది.

జిల్లాలో ఈనెల 25 వరకు అన్ని గ్రామాల్లో సచివాలయ సిబ్బంది సర్వే చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ఇల్లు లేని వారిని గుర్తిస్తున్నారు. కచ్చా ఇంటికి బదులుగా పక్కా ఇల్లు నిర్మించుకునేందుకు ఆసక్తి ఉంటే వారి సొంత స్థలం దగ్గరే ఫొటో తీసి, అప్‌లోడ్ చేస్తున్నారు. నేరుగా ఈ సమాచారాన్ని ఆన్‌లైన్‌లోనే దరఖాస్తుగా స్వీకరించి ఇల్లు మంజూరు ప్రక్రియ పూర్తవుతుంది.

స్థలం లేకుంటే ఇలా..

ఇంటి స్థలం లేని వారు తహసీల్దారు కార్యాలయాల్లో నమోదు చేసుకోవాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం రెండు సెంట్లు స్థలాన్ని గృహనిర్మాణానికి ఇవ్వాలని నిర్ణయించిన నేపథ్యంలో సొంతస్థలం, ఇల్లు లేనివారు తహసీల్దారు కార్యాలయాల్లో నమోదు చేసుకుంటే.. అర్హతలను క్షేత్రస్థాయిలో సబ్‌కలెక్టర్లు పరిశీలిస్తారు. ఈ ప్రక్రియ కొనసాగుతోంది.

అర్హులందరికీ అవకాశం: అర్హులందరికీ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటారు. ఎవరూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. సచివాలయ సిబ్బంది ఇంటింటికి వచ్చి, వివరాలు ఆన్‌లైన్ చేస్తున్నారు. అర్హులను గుర్తించి ఇల్లు మంజూరు చేసే ప్రక్రియ జరుగుతోంది.
- ధర్మచంద్రారెడ్డి, గృహనిర్మాణసంస్థ పీడీ

యాతన తీర్చే యంత్రుడొచ్చాడు..

దశాబ్దాల డంపింగ్‌యార్డు సమస్యకు పరిష్కారం లభించింది. పార్వతీపురం జిల్లా కేంద్రానికి ప్రధానమైన డంపింగ్ యార్డుని మెరుగుపరిచే పనులు ప్రారంభమయ్యాయి. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ యార్డులో వ్యర్థాలను వేరుచేసి చదును చేసే పనులను ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించారు. వారు చెత్తను వేరు చేయడానికి యంత్రాలను అమర్చారు. పట్టణం నుంచి రోజుకు 25 టన్నుల చెత్త సేకరిస్తారు. యార్డులో ప్రస్తుతం ఉన్న 12 వేల టన్నుల చెత్త వేరు చేయడానికి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. శుభ్రత అనంతరం మొక్కలు నాటి ఉద్యానంగా తయారుచేయడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు కమిషనరు జి.శ్రీనివాసరాజు తెలిపారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

డంపింగ్‌యార్డు వద్ద చెత్తని వేరు చేస్తున్న యంత్రం

ఆలోచన అదిరింది.. ఆవిష్కరణ మెరిసింది

జాతీయ మారథాన్‌కు మనోళ్లు

గుమ్మలక్ష్మీపురం, పార్వతీపురం, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయి నుంచే చిట్టి బుర్రకు గట్టి పదును పెడుతున్నారు మన్యం బాలికలు. సాంకేతికతను అందిపుచ్చుకుని జాతీయ స్థాయి పోటీల్లో నిలుస్తున్నారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల తర్ఫీదుతో ఏడుగురు బాలికలు మారథాన్ పోటీలకు ఎంపికయ్యారు.

దేశవ్యాప్తంగా వెయ్యికిపైగా..

అటల్ ఇన్నోవేషన్ మిషన్, నీతి ఆయోగ్, డెల్ టెక్నాలజీస్, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మహిళా వ్యవస్థాపక విద్యార్థి ఆవిష్కర్త కార్యక్రమానికి గుమ్మలక్ష్మీపురం కేజీబీవీ, గరుగుబిల్లి డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా జరిగిన 2024-25 స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ జాతీయ స్థాయిలో పోటీల్లో 1,000కిపైగా ప్రదర్శించారు. వీటిలో తొలి 100 స్థానాల్లో మన్యం నుంచి మూడు ప్రాజెక్టులు చోటు సాధించాయి. ఈ సమాచారాన్ని ఆయా పాఠశాలలకు ఈ-మెయిల్ ద్వారా అందించారు. ఎంపికైన విద్యార్థులకు సోమవారం నుంచి 21వ తేదీ వరకు వర్చువల్ బూట్ క్యాంప్ నిర్వహించి తొలి 30 ప్రాజెక్టులను ఎంపిక చేయనున్నారు. విద్యార్థినులను డీఈవో రాజ్‌కుమార్, ఏపీసీ తేజేశ్వరరావు, డీఎస్వో లక్ష్మణరావు, ప్రిన్సిపల్ శ్రీరంజని అభినందించారు.

సూచిక: ☛ పాఠశాల | ◆ విద్యార్థులు | ● ఎంపికైన ప్రాజెక్టు | ■ పనితీరు

☛ అంబేడ్కర్ గురుకులం, గురుగుబిల్లి
◆ ఇందు ప్రియ, శ్రావణి, ఇందు
● ఎకో ఫ్రెండ్లీ కలర్స్
■ పూజలు, శుభకార్యాల్లో వినియోగించిన పువ్వులను వృథాగా పడేయకుండా.. సేకరించి రంగులు తయారు చేయడం. ఇవి చర్మానికి, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయి.

☛ కేజీబీవీ, గుమ్మలక్ష్మీపురం
◆ లంక హారిక, వర్షిత
● వర్షపు నీటితో విద్యుత్తు ఉత్పత్తి తయారీ
■ సాధారణంగా స్తంభాల ద్వారా విద్యుత్తు సరఫరా చేస్తుంటారు. విపత్తుల సమయంలో మారుమూల ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడుతుంది. అలాకాకుండా వర్షపునీటితో గ్రామంలోనే విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవచ్చని వీరు ప్రదర్శన ద్వారా చెప్పారు.

☛ కేజీబీవీ, గుమ్మలక్ష్మీపురం ◆ మనస్విని, సాయిహర్షిత
● వెర్నోరియాలో అద్భుత ఔషధ గుణాలు
■ ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవనంలో చిన్న వయసులోనే దీర్ఘకాలిక వ్యాధులతో చాలామంది బాధపడుతున్నారు. వీటిని వెర్నోరియా అనే ఔషధ మొక్క ద్వారా నివారించవచ్చని చూపారు. దీంతో తామర, బీపీ, షుగర్ వంటివి తగ్గుతాయంటూ సర్వే చేశారు. హోమియో వైద్యుల సలహా మేరకు వినియోగించేలా ప్రోత్సహించి మంచి ఫలితాలు రాబట్టారు.

స్వచ్ఛత లేకుంటే చర్యలకు వెనకాడం

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు ప్రారంభించాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి ఆదేశించారు. పీజీఆర్‌ఎస్ సమావేశ మందిరంలో నియోజకవర్గాలు, మండల ప్రత్యేకాధికారులతో సమావేశమై, మాట్లాడారు. అపరిశుభ్రత కనిపిస్తే గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్‌మిత్రలు సరిగా పనిచేయనట్లే భావించాలన్నారు. వారి తొలగింపునకు ప్రత్యేక అధికారాలిస్తున్నట్లు వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులనూ బాధ్యులను చేయాలన్నారు. తన పరిశీలనలో ఎక్కడైనా లోపాలు కనిపిస్తే ప్రత్యేకాధికారులపై చర్యలకు వెనుకాడబోనని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి దుకాణానికి పంచాయతీ అనుమతి ఉండాలని, చుట్టుపక్కల పారిశుద్ధ్యానికి వారే బాధ్యులు కావాలన్నారు. మండలానికి రెండు గ్రామాలను పారిశుద్ధ్యం, పరిశుభ్రతలో ఆదర్శంగా నిలపాలన్నారు. 'నా ఊరు-నా బాధ్యత' అనేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

(c) eenadu

అవకాశాలపై కార్యశాల

సీతంపేట, న్యూస్‌టుడే: జీవనోపాధి అవకాశాలు, స్వయం ఉపాధి పథకాలు, అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు 19న సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో కార్యశాల నిర్వహించనున్నట్లు పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ విద్యార్హత కలిగిన వారు ఆధార్, పాన్, బ్యాంకు పుస్తకం, పాస్ ఫొటోతో హాజరు కావాలన్నారు. గిరిజన యువతీ, యువకులు, మహిళా సంఘాలు, వీడీవీకే సభ్యులు పాల్గొనవచ్చని తెలిపారు.

మహాకవి.. మన్నించు!

గురజాడ గృహానికి సంరక్షణ కరవు

న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

మహాకవి గురజాడ అప్పారావు.. వందేళ్ల క్రితమే మరణించినా ప్రజల గుండెల్లో నేటికీ జీవించే ఉన్నారు. అలాంటి మహావ్యక్తి నివసించిన గృహాన్ని సంరక్షించే నాథుడే కరవయ్యారు. భవనం శిథిలావస్థకు చేరుతున్నా జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ ఏడాది ఆగస్టు 11న ఓ దొంగ మద్యం తాగి గృహంలో దూరి గురజాడ రచనలు చిందరవందర చేసి, భవనం తలుపులు.. కిటికీలను ధ్వంసం చేశాడు. సమగ్ర విచారణ చేపట్టకుండా ఆకతాయి చర్యగా భావించి అధికారులు పెద్దగా పట్టించుకోలేదు.

ఇంటి పడమర దిక్కున అధ్వానంగా పరిసరాలు

గురజాడ 1915లో కాలం చేశారు. అంతకు కొన్నేళ్ల ముందే విజయనగరం రాజుల నుంచి ఈ ఇల్లు కొనుగోలు చేశారు. ఆయన మరణానంతరం రచనలు, డైరీలను హైదరాబాద్ తరలించారు. ఆయన వినియోగించిన కళ్లజోడు, రబ్బరు స్టాంపు, ఇత్తడి కత్తి, రంగూన్ టేకుతో చేయించిన మేబల్ల, రెండు కుర్చీలు, మూడు ఆయిల్ పెయింటింగ్స్ మాత్రమే విజయనగరంలో మిగిలాయి. గృహాన్ని చారిత్రక సంపదగా గుర్తించి 2015లో పురావస్తుశాఖ స్వాధీనం చేసుకుంది.

ఇదీ ప్రస్తుత దుస్థితి

● భవనంలో రెండు గదులు మాత్రమే బాగున్నాయి. దిగువ తొమ్మిది గదుల్లో ఆరు పూర్తిగా చెదలు పట్టాయి. తలుపులన్నీ పాడయ్యాయి. ● ఈ గృహాన్ని మ్యూజియంగా మార్చాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నా అది కలగానే మిగిలిపోయింది. రక్షణ కాపలాదారుడిని కూడా నియమించలేదు. భవనం పైభాగంలో మొక్కలు పెరిగాయి. గచ్చు పెచ్చులూడుతోంది. ● దిగువనున్న ఓ గదిలో గ్రంథాలయం ఉంది. గురజాడ ముని మనుమడు వెంకటేశ్వరప్రసాద్ ఆఫీస్ అసిస్టెంట్‌గా పొరుగు సేవల విధానంలో ఇక్కడ పని చేస్తున్నారు. ● భవనం పడమర దిక్కున ఉన్న ఖాళీ స్థలం డంపింగ్ యార్డులా మారింది. ఇక్కడ ఉన్న కన్యాశుల్కం పుస్తకాలు గతేడాది నుంచి మాయమవుతున్నాయి. 2024లో తిరిగి నుంచి 5000 పుస్తకాలు వచ్చాయి. ప్రస్తుతం వాటిని భద్రపరిచేందుకు బీరువా సైతం లేదు.

కలెక్టర్‌కు వివరించాం.. సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని పురావస్తు శాఖ ఏడీ ఫాల్గుణరావు తెలిపారు. పరిసరాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారని, ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో పనులు జరుగుతాయన్నారు.

గిరిజనుల ఐక్యతకు కృషి

మక్కువ, న్యూస్‌టుడే: గిరిజనుల ఐక్యత కోసం జస్టిస్ తిరుపతి ఎస్‌టీల కృషి చేశారని రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి రూస్పి అన్నారు. సోమవారం మక్కువ మండలంలోని దుగ్గేరులో జస్టిస్ వర్ధంతి సభ నిర్వహించారు. అప్పట్లో భూ హక్కుల కోసం పోరాడి, అమరుడయ్యారన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాడతామన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్మికులు థింసా నృత్యాలు చేశారు. నాయకులు డి.వర్మ, సుందరరావు, పి.శ్రీనివాసయుడు, యు.ముత్యాలు, ఆసిరి పాల్గొన్నారు.

ర్యాలీలో భాగంగా థింసా నృత్యం చేస్తున్న కార్మికులు

అన్నదాతకు అన్నివిధాలా అండ

సాలూరు, న్యూస్‌టుడే: అన్నదాత కళ్లలో ఆనందం నింపడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి సంధ్యారాణి అన్నారు. సోమవారం సాలూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తగిన మద్దతు ధర కల్పించి, తుపాను నష్టాన్ని మరిచేలా సకాలంలో కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. వారికి అన్నివిధాలా అండగా నిలవాలన్నారు. మార్కెటింగ్ శాఖ ఆర్జేడీ పి.సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలో 6481 హెక్టార్లలో పత్తి వేయగా 97,270 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. ఇప్పటికే 30 వేల క్వింటాళ్లు విక్రయించారని చెప్పారు. మిగిలిన పంటను సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ ఎం.సూర్యనారాయణ, నాయకులు చిట్టి, వేణుగోపాల్, యుగంధర్, పరమేశు తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సంధ్యారాణి

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, SALURU Branch, Parvathipuram Manyam District,** I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. NALLA AKKAMMA** W/o Nalla Sivudu @ Nolla Sivudu by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Parvathipuram Manyam District, Saluru Sub-District, Saluru Municipal Area, Saluru Village, China Harijana Pela, Northern side Municipal road, Block No.53, Ward No.13, as per endorsement of Deputy Tahsildar R. No.73/2023/MS, correlation certificate T S No.162-1B site measuring East to West 9 feet or 2.74 meters and North to South 54 feet or 16.47 meters totaling 54 Sq. yards or 45.36 Sq. meters of site together with RCC building with plinth area of 306 SFT bearing D.No.53-1-13/2, assessment No.1092011132 is measured and bounded by:
East: Joint wall between this property and property of Bonela Raju; **South:** Municipal CC Road; **West:** Joint wall between this property and property of Patiwada Controlamma; **North:** Municipal CC Road.

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Mobile No. 9885166648
Mail: sreenivaskoduri@gmail.com

Visakhapatnam
Dt.17.11.2025

చోరీ జరిగి ఏడాదైనా సొత్తు దక్కలే

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఏడాది క్రితం రెండు ఇళ్లల్లో చోరీ జరిగింది. దొంగలను గుర్తించి పోయిన బంగారం వచ్చేలా చూడాలని పార్వతీపురం మండలం నర్సిపురానికి చెందిన బాధితులు ఎస్పీ మాధవరెడ్డికి విన్నవించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. వారితో పాటు మరో 13 మంది అర్జీలు అందించారు. పరిశీలించి, చర్యలు తీసుకోవాలని ఆయా పోలీసు స్టేషన్ల అధికారులను ఎస్పీ ఆదేశించారు.

సమస్యలు వింటున్న ఎస్పీ మాధవరెడ్డి

ఐటీడీఏకు 31 వినతులు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం సహాయ ప్రాజెక్టు అధికారి ఎస్.వి.గణేష్ ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్ నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజనులు హాజరై తమ సమస్యలపై 31 వినతులు అందజేశారు. మండలానికి చెందిన సవర బంగారమ్మ తాను క్యాన్సర్‌తో బాధపడుతున్నందున మెరుగైన వైద్యానికి సాయం అందించాలని, విజయలక్ష్మి డీకేటీ పట్టా ఇప్పించాలని, జోగారావు మినీ అంగన్‌వాడీ కేంద్రం మంజూరుకు, సిమ్మయ్య ట్రాక్టర్ ఇప్పించాలని, బిలియం మేకల రుణం ఇప్పించాలని, సుందరరావు నూర్పిడి యంత్రం కోసం, జన్నడుగూడకు చెందిన చిన్నమంగడు సామాజిక భవనం మంజూరుకు, ఆటో రుణం మంజూరు చేయాలని శంకరరావు అర్జీలిచ్చారు..

29 ఫిర్యాదుల రాక..

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరంలోని పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 29 ఫిర్యాదులు వచ్చాయి. భూ తగాదాలపై 11, కుటుంబ కలహాలపై 6, మోసాలపై 3, నగదు వ్యవహారాలకు సంబంధించి 1, ఇతర అంశాలపై 8 అర్జీలు అందాయని ఎస్పీ దామోదర్ తెలిపారు. వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత స్టేషన్ల అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్‌బీ సీఐ లీలారావు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు రీడింగ్‌లతో ఉద్యోగాలకు ముప్పు

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ ఆర్టీసీ డిపోలో బ్రీత్ ఎనలైజర్‌లో నమోదవుతున్న తప్పుడు రీడింగులతో ఉద్యోగాలకు ముప్పు కలుగుతోందని ఎన్ఎంయూ డిపో కార్యదర్శి రాజేష్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఎరుపురంగు బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రీత్ మిషన్లు తప్పుడు రీడింగ్ ఇస్తున్న కారణంగా చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారన్నారు. డిపోలో విధులు నిర్వహిస్తున్న ఓడీ ఏడీసీ ఎం.వైకుంఠరావును తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. డిపో అధ్యక్షులు ఎం.సుబ్బారావు, షైనిలయ, డీజీరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పీఎల్.రావు తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	బ్రాయిలర్ లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	127	224	234

MAHARAJAH'S COLLEGE (AUTONOMOUS)
Affiliated to Andhra University, Accredited by NAAC with B grade, VIZIANAGARAM

ADMISSIONS INTO SPOT ADMISSION CATEGORY and CATEGORY - B (Management Quota) Seats AY 2025-26

Interested and eligible candidates may apply for admission under Spot Admission category and category B seats of all the Majors of **B.Sc(Honors), B.Com(Honors) and B.A(Honors).** These seats will be filled as per the guidelines of the competent authority.

The application forms may be had from the office of the college from 17-11-2025. For further details, please visit college **website:** www.mracollegevzm.com or contact: 9494208094 / 8008264540.
Last date for the receipt of filled in application is 20-11-2025.

PRINCIPAL | CORRESPONDENT

స్తంభం వేశారు.. మీటరు బిగించారు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరంలోని అలకనందాకాలనీకి చెందిన ఓ వ్యక్తి ఇంటికి త్రీఫేజ్ విద్యుత్తు కనెక్షన్ కోసం సిబ్బంది కొత్త స్తంభం వేసి, మీటరు బిగించారు. లైన్ల కోసం డబ్బులు డిమాండు చేశారని సదరు వినియోగదారుడు ఇటీవల చేసిన ఫిర్యాదు మేరకు 'ఈనాడు'లో ఈనెల 14న 'మీటరుకు రూ.3 వేలు. లైన్‌కు రూ.40 వేలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎస్ఈ లక్ష్మణరావు స్పందించారు. విచారణ చేపట్టాలని ఈఈ పి.త్రినాధరావును ఆదేశించారు. ఎస్ఈ సూచనలతో పనులు చేసినట్లు ఈఈ వెల్లడించారు. ఆరు సర్కిళ్ల పరిధిలో వచ్చిన ఆరోపణలపై విచారణ చేస్తామన్నారు.

ఓ ఇంట్లో బిగించిన మీటరు

ఈనాడు కథనానికి స్పందన

విజయనగరంలోని అలకనందాకాలనీ సమీపంలో కొత్త స్తంభాన్ని పాతుతున్న విద్యుత్తు శాఖ సిబ్బంది

నిరాశ్రయులకు అండగా 'మనోబంధు'

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: మతిస్థిమితం లేకుండా రోడ్లపై తిరిగే వారికి సహాయం అందించేందుకు 'మనోబంధు ఫౌండేషన్' అనే స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం అభినందనీయమని ఎస్పీ దామోదర్ అన్నారు. ఫౌండేషన్ సభ్యులు రూపొందించిన గోడప్రతులను సోమవారం విజయనగరంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎక్కడైనా బాధితులు బయట కనిపిస్తే 92465 63738 నంబరును సంప్రదించాలని కోరారు. ఇతర వివరాల కోసం manobandhu.orgను ఆశ్రయించాలన్నారు. నిరాశ్రయ గృహాలకు తరలించడం, వైద్యం.. తదితర సేవలు అందిస్తారన్నారు. కార్యదర్శి కె.సత్యం, వైద్యాధికారి సీహెచ్.వేణుగోపాల్ రెడ్డి, బీవీ.గోవిందరాజులు, సీహెచ్.మన్మథరావు, బాల సురేష్, టి.రామకృష్ణారావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఎస్పీ దామోదర్ తదితరులు

ఏఐ ఫెస్ట్‌లో చీపురుపల్లి విద్యార్థులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర విద్యాశాఖ, ఇంటెల్ సంస్థ సంయుక్తంగా దిల్లీలోని అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంపాక్ట్ ఫెస్టివల్‌కు చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. ఎన్‌పవరింగ్ అవర్ శానిటేషన్ హీరోస్ అనే ప్రాజెక్టును ఆర్.హర్షిత(9వ తరగతి), పీవీఎల్.ప్రణవి(8వ తరగతి), ఏఐ పవర్డ్ ఆటోమేటిక్ క్యూ సిస్టమ్ ప్రాజెక్టును పైడిశెట్టి తనిష్క(9వ తరగతి) తయారు చేశారు. సోమవారం ప్రారంభమైన ఈ ప్రదర్శన రెండురోజుల పాటు జరగనుంది.

కావలెను | WANTED

మార్కెటింగ్ మిత్రులకు సువర్ణావకాశం

గుంకలాం, ఆర్&బి జంక్షన్, కొండవెలగాడ, బొండపల్లి, గుర్ల (VRMRDA & ఫార్మాల్యాండ్ వెంచర్స్) విజయనగరం కార్పొరేషన్ లిమిట్స్ ఏరియాల్లో మార్కెటింగ్ చేయుటకు

మదన్ గ్రూప్, విజయనగరం, శ్రీకాకుళం బ్రాంచీలలో పని చేయుటకు డైనమిక్ లీడర్స్ కావలెను.

- మార్కెటింగ్ మేనేజర్స్
- మార్కెటింగ్ ఆఫీసర్స్
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
- రిటైర్డ్ ఎంప్లాయిస్
- టీమ్ లీడర్స్ (With Team)

ఆకర్షణీయమైన జీతం, మంత్లీ ఫీల్డ్‌ఎలవెన్స్, కమీషన్

Madhan Group
Your Property Dreams, Our Trusted Expertise

100 Ft Ring Road, Ice Factory Jn., VIZIANAGARAM
9492933336, 9735769999

ఉక్కు పరిశ్రమకు భూములివ్వలేం

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: గుర్ల మండలంలోని కెల్ల, వల్లాపురం, మన్యపురిపేట, బెల్లానపేట, దమరసింగి గ్రామాల పరిధిలో స్టీల్ ప్లాంటు, టౌన్‌షిప్, ఇతర నిర్మాణాల కోసం ప్రభుత్వం 1200 ఎకరాలకు పైగా భూమిని ఓ ప్రైవేటు సంస్థకు కేటాయించడం తగదని ఆయా ప్రాంతాల వారు ఆందోళన వ్యక్తం చేశారు. దమరసింగి, మన్యపురిపేట సర్పంచులు మీసాల ప్రసాద్, బి.వెంకటరమణ, కెల్ల మాజీ ఎంపీటీసీ సూర్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో సోమవారం విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇవ్వలేమన్నారు. ప్రభుత్వం భూసేకరణ ఆలోచనను విరమించుకోవాలని కోరారు. నాయకులు దంతులూరి రామచంద్రరాజు, లక్ష్మణ, నారాయణరావు, రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వివిధ గ్రామాల ప్రజలు

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామికి పూజలు

పాలకొండ మండలం కొండాపురంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా పూలతో అభిషేకించారు. భక్తులు తరలివచ్చారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం, శ్రీకాకుళం - 532005.
ప్లాట్ నెం.32, డోర్ నెం. 16-13-25, 2వ క్రాస్ రోడ్, పురుషోత్తం నగర్ కాలనీ, గుజరాతీపేట గ్రామం, శ్రీకాకుళం

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

భారత ప్రభుత్వ పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ పర్యావరణ చట్టం, 1986 క్రింద విడుదల చేసిన ఎస్.ఓ. నెం.1533, తేదీ 14.09.2006 ప్రకారం మరియు తదుపరి సర్క్యులర్ ప్రకారం సర్వే. నెం. 531, పనసపెద్ది కోనవలస గ్రామం, పాచిపెంట మండలం, పార్వతీపురం మన్యం జిల్లా యందు 14.403 హెక్టార్ల విస్తీర్ణంలో రోడ్ మెటల్ మరియు బిల్డింగ్ స్టోన్ వెలికితీయుటకు సంబంధించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించుట గురించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, శ్రీకాకుళం జిల్లా వారు జారీ చేయు ప్రకటన.

ప్రాజెక్టు వివరములు క్రింది విధంగా ఉన్నవి:

1	సంస్థ పేరు మరియు చిరునామా	M/s. నవదుర్గ మైనింగ్ ఇన్ఫ్రా 42-1-14, వేద సమాజం స్ట్రీట్, మహారాణి అగ్రహారం, సాలూరు, పార్వతీపురం మన్యం జిల్లా - 535591 ఫోన్ నెం. 9550687999 Email Id: nekkantisrinivasarao@gmail.com
2	ప్రాజెక్టు స్థలం	సర్వే నెం. 531, పనసపెద్ది కోనవలస గ్రామం, పాచిపెంట మండలం, పార్వతీపురం మన్యం జిల్లా.
3	అధీకృత వ్యక్తి పేరు, మరియు చిరునామా	శ్రీ నెక్కంటి శ్రీనివాసరావు 42-1-14 వేద సమాజం స్ట్రీట్, మహారాణి అగ్రహారం, సాలూరు, పార్వతీపురం మన్యం జిల్లా - 535591. Ph No. 9550687999
4	ప్రాజెక్టు విలువ	రూ. 80.0 లక్షలు
5	ఉత్పత్తి వివరములు	రోడ్ మెటల్ మరియు బిల్డింగ్ స్టోన్ - 3,50,824 ఘ.మీ.
6	తేది, సమయం మరియు జరుగు స్థలం	తేదీ: 18.12.2025 (గురువారం), సమయం: 11.00 గం.లకు (ఉదయం). వేదిక: ప్రతిపాదిత ప్రాజెక్ట్ వద్ద, పనుకువలస గ్రామం, పాచిపెంట మండలం, పార్వతీపురం మన్యం జిల్లా.

7. ప్రాజెక్టు కార్యనిర్వాహక సమాచారం. ప్రాజెక్టు పర్యావరణ ప్రభావ అంచనా మరియు కార్యాచరణ ప్రణాళికా నివేదిక మరియు సాఫ్ట్ కాపీలు ప్రజలు చూచుటకు అందుబాటులో ఉంచబడిన ప్రదేశములు:

(1) జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, పార్వతీపురం మన్యం జిల్లా. (2), జిల్లా పరిశ్రమల శాఖ, పార్వతీపురం మన్యం జిల్లా (3) ముఖ్య కార్య నిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, విజయనగరం (4) సభ్య కార్యదర్శి కార్యాలయం, ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఆటోనగర్, విజయవాడ (5) జోనల్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విశాఖపట్నం (6) డిప్యూటీ డైరెక్టర్ (ఎస్), కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, సమీకృత ప్రాంతీయ కార్యాలయం, గ్రీన్ హౌస్, గోపాలరెడ్డి రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520010 (7) రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, పార్వతీపురం డివిజన్, పార్వతీపురం మన్యం జిల్లా (8) ఉపసంచాలకులు వారి కార్యాలయం గనులు మరియు భూగర్భ శాఖ, విజయనగరం (9) సహాయ సంచాలకులు వారి కార్యాలయం గనులు మరియు భూగర్భశాఖ, పార్వతీపురం, మన్యం జిల్లా (10) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, శ్రీకాకుళం. (11) తహశీల్దార్ వారి కార్యాలయం, పాచిపెంట మండలం, పార్వతీపురం మన్యం జిల్లా (12) మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం, పాచిపెంట మండలం, పార్వతీపురం మన్యం జిల్లా (13) గ్రామ పంచాయతీ కార్యాలయం పనుకువలస గ్రామం, / శ్యామల గౌరీపురం గ్రామం / మంచడవలస గ్రామం, పాచిపెంట మండలం & జీగిరాం గ్రామం, సాలూరు మండలం, పార్వతీపురం మన్యం జిల్లా.

పైన తెలిపిన ప్రాజెక్టుకు సంబంధించిన ఏమైనా సూచనలు, సలహాలు, అభిప్రాయాలు మరియు అభ్యంతరములు ఉన్న యెడల 30 రోజులలోపు ఈ క్రింది సంతకము చేసిన అధికారికి లిఖిత పూర్వకముగా పంపించవచ్చును మరియు పైన సూచించిన తేదీ మరియు ప్రదేశము వద్ద సదస్సులో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేయవచ్చు.

స్థలం: శ్రీకాకుళం,
తేదీ: 17/11/2025.

సం/- పర్యావరణ ఇంజనీర్
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం, శ్రీకాకుళం.

చికిత్స పొందుతూ ఇంటిపెద్ద మృత్యువాత

రామభద్రపురం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు రోడ్డు అంచున జారిపడి ఓ ఇంటి పెద్ద మృత్యువాత పడిన ఘటన రామభద్రపురం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సాలూరు పట్టణానికి చెందిన బొంగు రవి(51) చీపురుపల్లి మండలం కర్లాంలోని ఓ కోళ్ల ఫారంలో పనిచేస్తున్నారు. ఆదివారం భార్య, కుమారుడు, కుమార్తెతో కలిసి చీపురుపల్లిలోని ఓ దేవాలయానికి వెళ్లారు. సాలూరు వచ్చేందుకు వారందరినీ అక్కడే బస్సు ఎక్కించి, ఆయన ద్విచక్రవాహనంపై బయలుదేరారు. రామభద్రపురంలోని జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి ఎదురుగా వచ్చిన వాహనాల లైట్లు కంట్లో పడి ద్విచక్రవాహనాన్ని రోడ్డు అంచుకు దించేశారు. ఈ క్రమంలో బోల్తా పడడంతో తలకు బలమైన గాయమైంది. స్థానికుల సమాచారంతో 108 వాహనంపై బాడంగి సీహెచ్‌సీకి పోలీసులు తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం తీసుకెళ్లగా.. ఆదివారం అర్ధరాత్రి మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై అప్పారావు తెలిపారు.

బొంగు రవి (పాతచిత్రం)

ఇంటి విషయంలో గొడవ.. తమ్ముడిపై దాడి

బాడంగి, న్యూస్‌టుడే: సొంత తమ్ముడిపై అన్న కత్తితో దాడిచేసిన ఘటన బాడంగి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దపల్లికి చెందిన కె.కృష్ణ, గురుమూర్తి అన్నదమ్ములు. కృష్ణ కొన్నాళ్లుగా భార్యకు దూరంగా ఉంటున్నాడు. రెండోవాడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఇద్దరి ఇంటి విషయంలో గొడవ ఉంది. ఆదివారం రాత్రి వాగ్వాదం జరగడంతో గురుమూర్తిపై కత్తితో దాడిచేసి గాయపర్చాడు. బాధితుడు విజయనగరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు.

ప్రమాదాల నివారణ.. రెయిలింగ్‌తో రక్షణ

వందేభారత్ ఎక్స్‌ప్రెస్ వెళ్లే మార్గాల్లో ప్రమాదాలు జరగకుండా రైల్వే శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పట్టాలకు రెండు వైపులా కొంత దూరంలో రెయిలింగులను ఏర్పాటు చేస్తోంది. మూగజీవాలతో పాటు మనుషులు సైతం వెళ్లకుండా చూస్తోంది. జిల్లాకు సంబంధించి ప్రస్తుతం విజయనగరంలోని వైఎస్ఆర్ నగర్ సమీపంలో పనులు జరుగుతున్నాయి. పొందూరు- విజయనగరం, కోమటిపల్లి- విజయనగరం, కోరుకొండ మార్గాల్లో రక్షణ కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం రింగురోడ్డు

పారిశ్రామిక కారిడార్‌గా ఉత్తరాంధ్ర: విజయచంద్ర

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉత్తరాంధ్ర జిల్లాలను పారిశ్రామిక కారిడార్‌గా సిద్ధం చేసేలా సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేశ్ ముందుకు వెళ్తున్నారని ఎమ్మెల్యే బి.విజయచంద్ర అన్నారు. పార్వతీపురంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఓ ప్రణాళిక ప్రకారం పాలన సాగిస్తోందన్నారు. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో పరిశ్రమల స్థాపనకు పెద్దపెద్ద కంపెనీలు తరలి వచ్చాయన్నారు. జిల్లాలో ఆర్గానిక్ పరిశ్రమలు, ఆగ్రో యూనిట్లు ఏర్పాటు కానున్నాయన్నారు. అనంతరం అడ్డాపుశీల ఈశ్వరాలయాన్ని దర్శించారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, దేవాదాయశాఖ ఈవో నారాయణతో మాట్లాడారు.

భక్తులకు పులిహోరా అందిస్తున్న ఎమ్మెల్యే

EENADU Classifieds

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
Dr.Nirmala Vangapandu, M.D(Gen.Med) DM (Neuro) JIPMER, Specialist in Brain & Nerve Problems & General Physician
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టిప్లెక్స్ వెనుక వైపు, VZM
FOR APPOINTMENT : 63054 71147

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HOME NEEDS

WATER PURIFIER

హార్డ్ వాటర్‌తో స్నానం చేస్తుంటే జుట్టు రాలడం, చర్మం పొడిబారడం & బట్టలు, పాత్రలు కడిగిన, ఉతికిన తెల్లగా రాకపోవడం మీ సమస్యా? ✆ 7675873377.

REAL ESTATE

HOUSE FOR SALE

House for sale located at Gundalavari street, D.No:18/3/24, Extent. 874 sq.y. (Negotiable) Direct Party. C:9441650941.

తోటపాలెం (బాలాజీనగర్) ముత్యాలమ్మగుడి ఎదురు ఏరియాలో RTC బస్టాండ్, కాలేజ్, స్కూల్స్‌కి దగ్గరలో 96 చ.గ. ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. Direct పర్సన్ సంప్ర ✆ 99854 14306.

PLOT FOR SALE

సంక్రాంతి ఆఫర్!! మేము ఇచ్చే ధరలకు ఎవ్వరూ ఇవ్వలేరు! (ఉడా ప్లాట్లు) పూసపాటిరేగ, సవరవిల్లి, రెడ్డిపల్లి, R. తాళ్ళవలసలో తక్కువ ధరకే! ✆ 9246643836.

గజం 5,500 రూ. మాత్రమే. 100 అడుగుల రోడ్‌ని ఆనుకొని NH16 రణస్థలంకి కేవలం 7KM 133 గజాలు 7,50,000 మాత్రమే. ✆ 8978679512.

INDUSTRIAL SHED

7000 sft Ind sheds- 2 nos, 100 HP power at IDA Nellimarla VZM for long lease. ✆ 9866265950 /8500266772

TO LET

COMMERCIAL

Commercial Space 1st Floor, 1340 sq.ft. Mamilati Towers, Road Facing, Dasannapeta, Ring Road, VZM C:7396744396.

Commercial Space for Rent/ Lease Ground floor (1200 Sft) & 1st Floor (1700 Sft) at Pradeep Nagar, VZM. C: 8332991662.

JOBS

పైడిభీమవరం పరవాడ ఫార్మా కంపెనీలోకి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, QC, QA, R&D, మేనేజర్స్, ఫైర్ & సేఫ్టీ హెల్పర్స్, సెక్యూరిటీ 10th - డిగ్రీ, MBA, M&B ఫార్మా, ITI. 9121044796, 9573536694

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

FACULTY/ TEACHERS

విజ్ఞాన భారతి స్కూల్ రావాడ భోగాపురం నర్సరీ, LKG, UKG బోధించుటకు D.Ed, B.Ed అర్హత గలవారు కావలెను. జీ:10 to 12K ✆ 9703711164

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

వృథా.. పట్టదా వ్యధ!

ఒకవైపు పట్టణ ప్రజలు తాగునీటి కొరత ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు సరఫరా చేయాల్సిన మంచినీటిని అయిదు రోజులకు ఒకసారి ఇస్తున్నారు. మరోవైపు వీధుల్లో ఎక్కడికక్కడ తాగునీరు వృథాగా పోతోంది. కుళాయిలకు మూతలు లేకపోవడంతో దాహార్తి తీర్చే నీరు రోడ్డుపాలవుతోంది. పట్టణానికి రోజుకి 8.5 ఎంఎల్‌డీ నీరు అవసరం కాగా అయిదు రోజులకు ఒకసారి 2.9 ఎంఎల్‌డీ సరఫరా చేస్తున్నారు. కుళాయిలకు విధిగా మూతలు బిగించాలని, వృథా జరిగితే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని కమిషనరు జి.శ్రీనివాసరాజు హెచ్చరించారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

భవనం లేక.. రోడ్డుపైనే సమావేశం

సీతంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి సమావేశ మందిరం లేకపోవడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చిన్న భవనం కావడంతో నిర్వహణ, సరకుల నిల్వకే స్థలం సరిపోవడం లేదు. ప్రాజెక్టు, ఇతర సమావేశాలు నిర్వహించినప్పుడు కార్యాలయం ముందర రోడ్డుపైనే వీరంతా గంటల తరబడి కూర్చోవాల్సి వస్తోంది. సోమవారం ఏర్పాటు చేసిన ప్రాజెక్టు సమావేశంలో ఇదిగో ఇలా అంతా రోడ్డుపై కూర్చున్నారు. విషయం సీడీపీవో బి.శిమ్మాలమ్మ వద్ద ప్రస్తావించగా నూతన భవనం కోసం ప్రతిపాదనలు పెడతామన్నారు. –న్యూస్‌టుడే, సీతంపేట

మొక్కలు కాదు.. విద్యుత్తు స్తంభాలు

సాలూరు పట్టణంలోని వేంకటేశ్వర కాలనీలో విద్యుత్తు స్తంభాలను తీగజాతి మొక్కలు అల్లుకున్నాయి. తరచూ నిప్పులు రాలుతున్నాయని, సరఫరాలో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వాటిని తొలగించాలని కోరుతున్నారు. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. – న్యూస్‌టుడే, సాలూరు

ప్రయాణం.. ప్రమాదం!

జిల్లా, మండల కేంద్రాలకు గ్రామాల నుంచి వచ్చేందుకు సరైన బస్సులు లేక ప్రజలు ఇలా ప్రమాదకరంగా ప్రయాణాలు చేస్తున్నారు. మండలంలోని సంగంవలస, పెదమరికి, వెలగవలస ప్రాంతాలకు బస్సు సర్వీసులను ఆర్టీసీ నిలిపేసింది. దీంతో 50 గ్రామాల ప్రజలకు ఈ తరహా ప్రయాణాలు తప్పడం లేదు. ఆటోలు, వ్యాన్‌లలో అనుమతి మేరకు ప్రయాణికులను తీసుకెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

తెరపై ఈనాడు

★ శ్రీ సినిమా(ఎస్‌వీబీ): శివ, మాస్ జాతర
★ టీబీఆర్: కాంత, ది గర్ల్‌ఫ్రెండ్
– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

కూరగాయల ధరలు

పార్వతీపురం రైతు బజారులో సోమవారం సాయంత్రానికి కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. (కిలో.. రూపాయల్లో) టమాటా: 47, వంకాయలు: 50, బెండ: 47, బీర: 50, దొండ: 80, చిక్కుడు: 47, పచ్చిమిర్చి: 40, కాకర: 36, క్యారట్: 65, బీట్‌రూట్: 50, ఉల్లి: 23, బంగాళదుంపలు: 22, అల్లం: 85 వెల్లుల్లి: 70, క్యాప్సికం:75, అరటి కాయ: 5, ఆనప: 12
– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

నేడు చేప పిల్లలు విడుదల

పార్వతీపురం: సాలూరు మండలం వెంగళరాయ సాగర్‌లో నాలుగు లక్షల చేప పిల్లలను మంగళవారం విడిచి పెడతామని జిల్లా మత్స్యశాఖ అధికారి సంతోష్‌కుమార్ తెలిపారు. వీటిని విజయనగరం జిల్లా నుంచి అందిస్తున్నారన్నారు.

ఆధార్ నవీకరించుకోవాలి

జియ్యమ్మవలస: కొందరు విద్యార్థుల ఆధార్ అప్‌డేట్ కాలేదని వారందరూ త్వరగా ఆధార్ నవీకరించుకోవాలని ఎంపీడీవో ధర్మారావు తెలిపారు. మండలంలో మొత్తం 324 మంది విద్యార్థుల ఆధార్ అప్‌డేట్ కాలేదని ఈనెల 18 నుంచి 26 వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామని, అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రారంభం

కొమరాడ: మండలంలోని శివిని పీఏసీఎస్ పరిధిలో ధాన్యం కొనుగోలు సోమవారం ప్రారంభించారు. రైతు సేవా కేంద్రంలో ఈ పంట నమోదు చేసుకున్న రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు పీఏసీఎస్ ఛైర్మన్ పి కుమార్ తెలిపారు.

నేడు నిడగల్లులో..: సీతానగరం: మండలంలోని నిడగల్లులో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే విజయచంద్ర చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు ఏవో అవినాష్ తెలిపారు.

కలెక్టర్ చొరవతో రైతులకు మేలు

పార్వతీపురం, న్యూస్‌టుడే : జిల్లాలో పశుపోషణ, పాడి పరిశ్రమను ఆదాయాభివృద్ధికి వనరుగా మలిచేలా యంత్రాంగం చొరవచూపుతోంది. ఇందులో భాగంగా మహిళలతో పాడిరైతు సంఘాలు ఏర్పాటు చేశారు. తాజాగా బలిజిపేట మండలంలో ఏర్పాటు చేశారు. ఈ మండలం కె.వంతరాం. వంజరాపుపేట గ్రామాలకు చెందిన 28 మంది పాలను సేకరించి విశాఖ డెయిరీకి విక్రయిస్తున్నారు. డెయిరీ రైతులు ఇచ్చే పాలకు చెల్లించే ధరకంటే మహిళలు సేకరించే పాలకు లీటరుకు రూ.2 తక్కువగా చెల్లించేవారు. ఈ పరిస్థితిని కలెక్టర్ దృష్టికి మహిళలు తీసుకెళ్లడంతో డెయిరీ యాజమాన్యంతో మాట్లాడి, అందరికీ అమలు చేసే ధరనే వీరికి ఇవ్వాలని ఒప్పించారు. దీంతో సోమవారం పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌ను సంబంధిత గ్రామాల మహిళలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

70 మందికి శస్త్రచికిత్స

పార్వతీపురం పట్టణం: వయసు మీదపడిన వృద్ధుల కంటి చూపు మెరుగు కోసం జిల్లా అధికారులు దృష్టిసారించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. 70 మందికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. బాధితులను విశాఖలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి సోమవారం వాహనాల్లో తరలించినట్లు సంస్థ నేత్ర వైద్యాధికారి జీరు నగేష్ తెలిపారు.

శక్తియాప్ శ్రీరామ రక్ష

పార్వతీపురం పట్టణం: ఆపదలో ఉన్న మహిళలు, బాలికలకు శక్తి యాప్ శ్రీరామ రక్ష అని ఏఎస్ఐ ఎల్.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, ఆదిత్య, జీటీడబ్ల్యూర్ పాఠశాలల్లో యాప్‌పై అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్నవారు 112 నంబరునకు కాల్ చేసి సాయం ఎలా పొందాలో వివరించారు.

కోట దుర్గాదేవి ఆలయంలో చోరీ

వీరఘట్టం: వీరఘట్టం కోటదుర్గాదేవి ఆలయంలో చోరీ జరిగిన ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్సై కళాధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆలయంలో పావు తులం బంగారు ఆభరణం, రెండు తులాల వెండి గొలుసు, స్టీలు హుండీతో రూ.300, సీసీ కెమెరాలకు సంబంధించిన డీవీఆర్ అపహరించారు. రెండు రోజులుగా వీరఘట్టంలో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. మొన్న స్థానిక వ్యాపారి ఇంట్లో బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేశారు.

'అసత్య ప్రచారాలు సరికాదు'

సీతానగరం: నిడగల్లులో కొంతమంది పార్టీని వీడి అసత్య ప్రచారాలు చేయడం సరికాదని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాలనాయుడు అన్నారు. నాయకులతో కలిసి సోమవారం సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ బోర్డు సభ్యులంతా గాజాపు శ్రీనివాసరావు వెంట ఉంటే, ఆయనే వేరే పార్టీలో చేరినట్లు తప్పుడు కథనం రాయడం వైకాపా కుట్ర రాజకీయాలకు మచ్చుతునక అన్నారు.

స్థల పరిశీలన

జియ్యమ్మవలస: ఎంఈవో కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రభుత్వం నూతన భవనం మంజూరు చేసింది. దీంతో భవన నిర్మాణానికి స్థలాన్ని సోమవారం అధికారులు పరిశీలించారు. రూ.55 లక్షల సమగ్ర శిక్ష నిధులతో పనులు చేపట్టనున్నట్లు డీఈఈ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సురేష్, సమగ్ర శిక్ష డీఈఈ రంగనాథ్ సిబ్బంది ఉన్నారు.

ఆరోగ్యం కోసమే 'ముస్తాబు'

పాలకొండ: విద్యార్థుల ఆరోగ్యం కోసమే ముస్తాబు కార్యక్రమం అమలు చేస్తున్నట్లు ఉపవిద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి తెలిపారు. సోమవారం పాలకొండ నగర పంచాయతీ పరిధిలోని వెంకంపేట ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు.

నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

సీతంపేట : మహిళా సంఘాలకు సంబంధించిన పుస్తక నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని వెలుగు డీపీఎం ఆర్.వి.రమణ కోరారు. సీతంపేట మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం సమాఖ్య పరిధిలో గుర్తించిన వీవోఏలు, ఈ-నారీలు, సీసీలకు మన డబ్బులు- మన లెక్కలు (పుస్తక నిర్వహణ)పై శిక్షణ ఇచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పార్వతీపురం	- 8008566244
పాలకొండ	- 8008574299
సాలూరు	- 8008786820
కురుపాం	- 9849044696

(10 AM TO 1 PM)

?: అప్పయ్యపేట ఎస్సీ, ఎస్టీ కాలనీలోని కాలువలు పూడికతో నిండి, వరద నీరు రహదారిపై ప్రవహిస్తోంది. **-వెంకటరమణ** ★ పూడికతీత పనులు చేపడతాం. **- సురేష్, ఈవో** -న్యూస్‌టుడే, సీతానగరం

?: గొటివాడ పంచాయతీ కొత్తబట్టకోట గ్రామంలో వీధి స్తంభాలకు దీపాలు వెలగడం లేదు. **-ఎం.శివ, స్థానికుడు** ★ పంచాయతీ అధికారులతో మాట్లాడి కొత్త దీపాలు ఏర్పాటు చేయిస్తాం. **- రమేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో.** -న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

?: జియ్యమ్మవలస, దంగభద్ర మార్గంలో ప్రధాన రహదారిపై గొయ్యి ఏర్పడింది. రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. **-స్థానికులు** ★ గొయ్యిని పూడ్చడానికి చర్యలు తీసుకుంటాం. **-సుశీల, ఆర్‌అండ్‌బీ ఏఈ, కురుపాం.** –న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

వాడుకనీటికి దారి ఇవ్వాలి

?: అడ్డాపుశీల పంచాయతీ కోటవానివలస ప్రధాన వీధిలో కాలువ చివర అడ్డుకట్టారు. దీంతో వాడుక నీరు కాలువలో నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. **- శ్రీనివాస్, కోటవానివలస** ★ క్షేత్రస్థాయిలో పరిశీలించి, కార్యదర్శిని అప్రమత్తం చేస్తా. **- పాపారావు, ఉప ఎంపీడీవో** – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

?: అంపావల్లి నుంచి జనార్దనవలస గ్రామాల మధ్య కల్వర్టుకు రంధ్రం పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. **- వి.రవికుమార్, వెంగళరాయపురం** ★ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తా. **- ఎ.అంబేడ్కర్, పంచాయతీరాజ్‌శాఖ జేఈ** – న్యూస్‌టుడే, బలిజిపేట

బజారుకు వెళ్తే బేజారే

పాలకొండ బజారుకు వెళ్తే ప్రజలకు పాట్లు తప్పవు. నగర పంచాయతీకి చెందిన దుకాణ సముదాయమే పట్టణంలో ఏళ్లుగా పెద్ద బజారుగా కొనసాగుతోంది. ఈ ప్రాంగణంలో 110 దుకాణాలు ఉన్నాయి. పట్టణవాసులతో పాటు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుంచి వినియోగదారులు వస్తుంటారు. వ్యాపారులు కొందరు రహదారిపైనే దుకాణాలు నిర్వహించడంతో బజారు ఇరుగ్గా మారింది. దీంతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. దారి సరిపోక ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. తంతిత పాల రహదారిలోనూ ఇదే పరిస్థితి ఉంది. సర్వే చేసి ఆక్రమణలపై దృష్టిసారిస్తామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. -న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

వినతుల వెల్లువ

పార్వతీపురం, న్యూస్‌టుడే : పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డీఆర్వో హేమలత, ఎస్డీసీ ధర్మచంద్రారెడ్డి సోమవారం వినతులు స్వీకరించారు. మొత్తం 73 వినతులు వచ్చాయి. అర్జీదారులకు సంతృప్తికరంగా పరిష్కారం చూపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొత్త పింఛన్లు కోరుతూ పలువురు అర్జీలు సమర్పించారు. వితంతు పింఛన్లు మంజూరు కావడంలేదని గుమ్మలక్ష్మీపురం మండలం కొత్తగూడకు చెందిన పాడి నర్సమ్మ అర్జీ సమర్పించారు.

❖ పార్వతీపురం పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న బీసీ సంక్షేమ కళాశాల బాలుర వసతిగృహంలో కొందరు విద్యార్థుల తీరుతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ఒకరు ఎస్డీసీ ధర్మచంద్రారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమాధికారి అప్పన్నను ఆదేశించారు.

❖ వరహాల గెడ్డ ఆక్రమణలను తొలగించి, శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని సీపీఎం, కాంగ్రెస్, పట్టణ సంక్షేమ సంఘం వేర్వేరుగా కోరారు. చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

❖ తన భర్తకు తాగుడు మాన్పిస్తానని చెప్పి మద్యం కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని పార్వతీపురం మండలం మరికి గ్రామానికి చెందిన మండంగి జయంతి కోరారు.

❖ గరుగుబిల్లి మండలం ఉద్యాన కళాశాలకు చెందిన స్థలంలో ప్రహరీ నిర్మిస్తే స్థానికులు అడ్డుకోవడమే కాకుండా, నిర్మాణాలను పడగొడుతున్నారని కళాశాల డీన్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాలను సమావేశపరచాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణాలకు అడ్డుపడడం, పడగొట్టడం వంటి చర్యలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని తహసీల్దారును ఆదేశించారు.

ఉద్యాన కళాశాలలో విరగొట్టిన ఇనుపకంచె, స్తంభాలను పరిశీలిస్తున్న డీన్ రాజ్యలక్ష్మి, ప్రొఫెసర్లు

❖ గరుగుబిల్లి మండలం చినగుడబ పంచాయతీ పరిధిలో ఉన్న అత్యం క్వారీ కారణంగా ఇబ్బంది పడుతున్నామని, పంటలు నష్టపోతున్నామని గ్రామస్థులు, రైతులు ఫిర్యాదు చేశారు.

❖ పాలకొండలోని ఓ పాఠశాలలో అయిదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి వేరే పాఠశాలలో చేర్చేందుకు బదిలీ ధ్రువపత్రాన్ని అడిగితే యాజమాన్యం ఇవ్వడం లేదని విద్యార్థి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు.

సీతంపేట మండలం పులిపుట్టిలో భూ లింగేశ్వర స్వామి సన్నిధిలో దీపారాధన

గిజబలో శ్రీకాశీవిశ్వేశ్వరాలయం

పరమేశ్వరుడికి ప్రణతులు

పార్వతీపురం పట్టణం: ఉమారామలింగేశ్వరుడు

కార్తికమాసం ఆఖరి సోమవారం జిల్లాలో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. గళావల్లిలోని సుప్రసిద్ధ కామలింగేశ్వరాలయాన్ని చుట్టుపక్కల ప్రాంత ప్రజలతోపాటు రాజాం, వంగర, తెర్లాం ప్రాంతాలకు చెందిన భక్తులు దర్శించుకున్నారు. తోటపల్లి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వరస్వామి సోమవారం పట్టువస్త్రాల్లో దర్శనమిచారు. కురుపాంలోని సూర్యనారాయణ స్వామి, నీలకంఠేశ్వర, ధూళికేశ్వర స్వామి ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. పార్వతీపురం పట్టణంలోని ఉమారామలింగేశ్వర, పశుపతినాథ్, మార్కండేయ ఆలయాల్లో వేకువ జాము నుంచే అభిషేకాలు ప్రారంభమయ్యాయి. అడ్డపుశిల, పశుపతినాథ్ ఆలయాల వద్ద అన్నప్రసాద వితరణ జరిగింది. పాచిపెంట మండలం పెదచీపురువలస సమీపంలోని పారమ్మకొండపై శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. ఘనసరలో శ్రీ మదనకామేశ్వర స్వామి దేవాలయంలో లక్ష్మీగణపతి యాగం ఘనంగా నిర్వహించారు.

చిలకలపల్లిలో అభిషేకం

స్వామియే.. శరణం అయ్యప్ప: పాలకొండలో 41 రోజుల మండల దీక్ష ముగించుకున్న అయ్యప్పస్వాములు సోమవారం శబరిమల కొండకు పయనమయ్యారు. పార్వతీపురంలో శ్రీధర్మశాస్త సన్నిధానంలో శ్రీవిద్య సర్వమంగళ పీఠం నిర్వాహకులు ఎం.కాళిదాసు శర్మ అధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ఇరుముడి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బైపాస్ రోడ్డు, మండలం నర్సిపురంలోని అయ్యప్ప దేవాలయాల్లో అయ్యప్ప పడిపూజలు ఘనంగా నిర్వహించారు. – న్యూస్‌టుడే బృందం

నష్టపరిహారం గుర్తింపులో ఇంత నిర్లక్ష్యమా..

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ

భామిని, న్యూస్‌టుడే: ఇటీవల తుపాన్లకు వేల ఎకరాల్లో పంటలు పాడైతే మండల వ్యాప్తంగా 220 ఎకరాలు మాత్రమే నష్టపోయినట్లు గుర్తించారని దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా మనుమకొండ, పాలవలస గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భామినిలో ఎఫ్‌సీఐ గోదాం సమీపంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మనమకొండ గ్రామం నీతి ఆయోగ్‌లో ఉందని దీన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దళారులతో ఇబ్బంది పడుతున్నామని మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని పలువురు రైతులు ఆయనకు విన్నవించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ బిడ్డిక సంధ్యారాణి, కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

స్పందించారు.. ముప్పు తప్పించారు!

పాలకొండ పట్టణంలోని డిగ్రీ కళాశాల రహదారిలో విద్యుత్తు నియంత్రికను అధికారులు ఎత్తులో ఏర్పాటు చేశారు. తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా ఉన్న వైనంపై 'ఈనాడు'లో వార్త ప్రచురించారు. స్పందించిన ట్రాన్స్‌కో ఏఈ యోగి విద్యుత్తు నియంత్రికను ఎత్తులో ఏర్పాటు చేయడంతో ప్రమాదం తప్పింది.

పాఠశాలలో సమకూరిన సౌకర్యాలు

స్పందనకు వందనం

గరుగుబిల్లి: మండలం గొల్లవానివలస పాఠశాలలో సమస్యలపై జూన్‌లో 'ఈనాడు'లో వార్త ప్రచురించారు. దీంతో స్పందించిన హెచ్ఎం బొత్స రవికుమార్ దాతల సాయంతో తను కూడా కొంత నగదు కలిపి పాఠశాలకు గేటు ఏర్పాటు చేయించారు. తాగునీటి ట్యాంకు ఏర్పాటు చేసి విద్యార్థులకు శుద్ధజలం అందిస్తున్నారు.

మా వీధికి రహదారి నిర్మించరూ..

భామిని మండలంలోని బత్తిలి మేజర్ పంచాయతీలో సమస్యలు అనేకం. ఇక్కడ నిధులు ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం శూన్యం. ఈ గ్రామంలోని దేవరాజ్ నగర్ కాలనీలో రహదారి, మురుగు కాలువలు లేకపోవడంతో 30 కుటుంబాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువలు లేక వర్షం పడితే నీరు ఇళ్లల్లోకి వస్తోందని వాపోతున్నారు. ప్రభుత్వాలు మారినా తమ సమస్యలు తీర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం పీఆర్ఏఈ భాస్కరరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.
–న్యూస్‌టుడే, భామిని

మానవత్వం చూపారు

అనారోగ్యంతో మృతి చెందిన వృద్ధుడికి పోలీసులు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. సోమవారం పాలకొండ ప్రాంతీయాసుపత్రికి అనారోగ్యంతో వచ్చిన ఓ వృద్ధుడు మృతి చెందాడు. ఆయనకు బంధువులు, స్నేహితులు లేకపోవడంతో అనాథ శవంగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. హెచ్‌సీ కైలాస్ నగర పంచాయతీ సిబ్బంది సహకారంతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.
–న్యూస్‌టుడే, పాలకొండ

నాలుగేళ్లుగా.. అన్నదానం

సాలూరు పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు 'సాలూరు ఫ్రెండ్స్ సమూహం' సభ్యులు అండగా నిలుస్తున్నారు. నాలుగేళ్లుగా నిరాటంకంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారానికి 1460 రోజులైందని అనిల్‌కుమార్, సుబ్రహ్మణ్యం వెల్లడించారు. – న్యూస్‌టుడే, సాలూరు

చిన్నారుల కవి సమ్మేళనం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గుమ్మలక్ష్మీపురంలో గ్రంథాలయ నిర్వాహకురాలు సుకన్య ఆధ్వర్యంలో సోమవారం కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులతో కవితలు చదివించారు.

స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర సాధనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం గుమ్మలక్ష్మీపురంలో ఆమె మాట్లాడారు. విశాఖ వేదికగా ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించిన సీఐఐ సదస్సు సూపర్ సక్సెస్ అయిందన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాలు ప్రగతిపథంలో దూసుకెళ్తున్నాయని, విశాఖ ఖ్యాతి మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. కార్తిక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా శివపరమాత్మ లింగం వద్ద 108 జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో ఆమె పాల్గొని దీపాలు వెలిగించారు. కన్వీనర్లు నరేష్, కొండయ్య, నాయకులు రంజిత్‌కుమార్, రామారావు, సురేష్ తదితరులు ఉన్నారు.

కొనుగోళ్లలో ఇబ్బందులు తొలగించాలి

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తొలగించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఆ సంఘ కార్యాలయంలో సోమవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ధాన్యం సేకరణకు 2.50 లక్షల టన్నులే లక్ష్యం విధించారని చివరిలో విక్రయించే రైతులు ఈ కారణంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. లక్ష్యాలను పెంచితే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. బియ్యం దిగుబడి రావడం లేదన్న సాకుతో మిల్లర్లు రైతుల నుంచి అదనంగా అయిదు కిలోల చొప్పున వసూలు చేస్తున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఆ సంఘ గౌరవ అధ్యక్షుడు అప్పలనాయుడు, కౌలు రైతుల సంఘ జిల్లా అధ్యక్షుడు రామ్మూర్తినాయుడు, ఉపాధ్యక్షుడు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సంరక్షణ మన బాధ్యత

సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి దామోదరరావు

బెలగాం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంరక్షణ, బాధ్యతపై అందరూ అవగాహన కలిగి ఉండాలని రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.దామోదరరావు అన్నారు. తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టంపై కోర్టు ఆవరణలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదేనని, వారికి ప్రత్యేక హక్కులు ఉంటాయన్నారు. లోక్ అదాలత్ సభ్యుడు టి.జోగారావు, న్యాయవాదులు బి.సత్యనారాయణ, నవీన్‌లు పాల్గొన్నారు.

కురుపాం గ్రామీణం/ జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: విద్యార్థులు న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కురుపాం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి జె.సౌమ్యజోస్ఫిన్ అన్నారు. సోమవారం కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సుపై అవగాహన కల్పించారు. పలు చట్టాలను వివరించారు. అనంతరం జియ్యమ్మవలస మండలం కన్నపుదొరవలస గ్రామంలో వృద్ధులకు సంబంధించిన చట్టాలు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్‌కుమార్, సోమయాజులు, ప్రిన్సిపల్ కుమారస్వామి, చినమేరంగి ఎస్సై అనిష్, కళాశాల అధ్యాపకులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కూటమితో గిరిజన గ్రామాల అభివృద్ధి

సాలూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో గిరిశిఖర, మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారూ నాయక్ అన్నారు. సోమవారం సాలూరుకు వచ్చిన ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. గత ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని ఆరోపించారు. మనోహర్ నాయక్, విజయ్‌కుమార్ తదితరులున్నారు.

ధారూ నాయక్‌తో నాయకులు

అక్రమంగా మట్టి తరలింపు.. ట్రాక్టర్లు సీజ్

తహసీల్దారు కార్యాలయం ఆవరణలో ట్రాక్టర్లు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తవ్వి, తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు కురుపాం ఎస్సై పి.నారాయణరావు తెలిపారు. సోమవారం కురుపాంలోని స్థానిక మంతినివలస సమీపంలో ఉన్న గుట్టల వద్ద ఓ ప్లొకెయిన్ సహాయంతో తవ్వి తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించామన్నారు. సీజ్ చేసిన రెండు ట్రాక్టర్లను తహసీల్దారు కార్యాలయానికి అప్పగించినట్లు పేర్కొన్నారు.

ఉత్తమ ఫలితాలకు వందరోజుల ప్రణాళిక

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతి విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధనకు వందరోజుల ప్రణాళిక అమలు చేస్తున్నట్లు డీఈవో రాజ్‌కుమార్ తెలిపారు. గుమ్మలక్ష్మీపురం జడ్పీ, కేజీబీవీ, గిరిజన సంక్షేమ, భద్రగిరి గురుకుల పాఠశాలలను సోమవారం సందర్శించి దస్త్రాలు, ముస్తాబు కార్యక్రమం అమలు తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది 11,100 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఎంఈవోలు చంద్రశేఖర్, బీముడు, ప్రిన్సిపల్స్ సత్యవతి, శ్రీరంజని ఉన్నారు.

విద్యార్థుల ప్రతిభ సామర్థ్యాలు పరీక్షిస్తున్న డీఈవో

యంత్రాల అందజేత

డిజిటల్ వెయింగ్ యంత్రాలు అందజేస్తున్న సీడీపీవో

సీతంపేట, కురుపాం గ్రామీణం : బాలికలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా బాలల సంరక్షణ అధికారి పి.సత్యనారాయణ, జిల్లా లీగల్ అధికారి పి.శ్రీధర్, స్థానిక సీడీపీవో బి.శిమ్మాలమ్మ అన్నారు. సీతంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సోమవారం బాలల వారోత్సవాలు, దత్త మాస ఉత్సవాలు జరిపారు. వీటికి సంబంధించిన కర పత్రాలు ఆవిష్కరించారు. పిల్లల వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కురుపాం ఐసీడీఎస్ సీడీపీవో రజినిదుర్గ సూచించారు. టాటా ట్రస్టు (విజయవాహిని ఛారిటబుల్ ట్రస్టు) ద్వారా అందించిన 124 పిల్లల బరువులు కొలిచే డిజిటల్ వెయింగ్ మెషిన్లు అంగన్‌వాడీ కార్యకర్తలకు సోమవారం అందజేశారు.

(c) eenadu

భానుడి కిరణం.. అరుణ వర్ణం

సాయం సంధ్యవేళ భానుడు అరుణ వర్ణంలో కనువిందు చేశాడు. కంభం మండలం తురిమెళ్ల సమీపంలోని పంట పొలాల్లో సోమవారం సాయంత్రం సూర్యుడు ఎంతో ప్రకాశవంతంగా కనిపించిన ఈ దృశ్యం 'న్యూస్‌టుడే' కెమెరాకు చిక్కింది. -న్యూస్‌టుడే, కంభం

రైతుల ఖాతాలకు రేపు నిధుల జమ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని రైతుల ఖాతాలకు ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ', 'పీఎం కిసాన్' కింద నిధులు జమకానున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తున్నాయి. కేంద్రం ఒక్కో విడతకు రూ.2 వేలు చొప్పున మూడు విడతల్లో రూ.6 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రెండు విడతల్లో రూ.5 వేలు చొప్పున, మూడో విడత రూ.4 వేలు అందజేస్తుంది. బుధ వారం పీఎం కిసాన్ కింద రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ కింద రూ.5 వేలు మొత్తం రూ.7 వేలు రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తారని జేడీఏ శ్రీనివాసరావు వివరించారు. ఈమేరకు జిల్లాలోని 2,68,165 మంది రైతులకు రూ.180.36 కోట్లు సాయం అందనుంది.

నేత్రపర్వం... కోటి దీపోత్సవం

కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా చీమకుర్తి సాక్షి రామలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన కోటి దీపోత్సవం నేత్రపర్వంగా సాగింది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని జ్యోతిర్లింగాకారంలో దీపాలు వెలిగించారు. ఆ చిత్రమే ఇది. -న్యూస్‌టుడే, చీమకుర్తి

ఎయిడెడ్ ఉపాధ్యాయులకూ ఆరోగ్య కార్డులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఎయిడెడ్ ఉపాధ్యాయులకూ ఆరోగ్య కార్డులివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వివరాలు పంపాలని సోమవారం జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. ఉపాధ్యాయుల ట్రెజరీ ఐడీ, ఎంత కాలం నుంచి పనిచేస్తున్నది తదితర వివరాలివ్వాలని కోరింది. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మాదిరిగానే తమకూ ఆరోగ్య కార్డులివ్వాలని దీర్ఘకాలంగా పోరాడుతున్నారు. ఇటీవల విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 598 మందికి ప్రయోజనం కలగనుంది. ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు పొందేందుకు అవకాశం కలుగుతుంది.

వీరి పాపాలు అవిశ్రాంతం!

- రెండు నెలల వ్యవధిలో ఇద్దరు విశ్రాంత తహసీల్దార్లపై చర్యలు
- వైకాపా ప్రభుత్వ హయాంలో చేసిన భూ అక్రమాలే కారణం

గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఇష్టానుసారంగా ధారాదత్తం చేసినందుకు అప్పట్లో మార్కాపురం, పుల్లలచెరువు తహసీల్దార్లుగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన విద్యాసాగరుడు, గంగాధరరావులపై శాఖాపరమైన చర్యలకు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మార్కాపురం మండలంలో చోటుచేసుకున్న భూఆక్రమాలపై పెద్దఎత్తున ఫిర్యాదులందడంతో తహసీల్దారుతోపాటు 15 మంది రెవెన్యూశాఖ సిబ్బంది సస్పెన్షన్‌కు గురవ్వడమే కాకుండా జైలుకు కూడా వెళ్లి రావడం గమనార్హం. -ఈనాడు, ఒంగోలు

విచారణకు ఆదేశం

గత వైకాపా ప్రభుత్వ హయాంలో మార్కాపురం మండలంలోని ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఇష్టానుసారంగా రాసిచ్చేశారు. అదిప్పుడు శాపంగా మారి ఉద్యోగం విరమణ చేసినా వదల్లేదు. అప్పట్లో తహసీల్దారుగా పనిచేసిన విద్యాసాగరుడు జైలుకు కూడా పోవాల్సి వచ్చిందంటే ఏ స్థాయిలో తప్పులు చేశారో అర్థం చేసుకోవచ్చు. రెవెన్యూ చరిత్రలో తహసీల్దారుతోపాటు మొత్తం సిబ్బంది సస్పెండ్ కావడం అరుదనే చెప్పాలి. ఈ మేరకు శాఖాపరమైన విచారణ చేపట్టాల్సిందిగా ఈ ఏడాది సెప్టెంబరు 11వ తేదీన ఉత్తర్వులు జారీ కావడం గమనార్హం.

వెంటాడుతున్న పాపాలు

గత ప్రభుత్వ పాలనలో పుల్లలచెరువులో తహసీల్దారుగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన గంగాధరరావును అప్పట్లో ఆయన చేసిన అక్రమాలు వెంటాడుతున్నాయి. వైకాపా పెద్దల ఒత్తిడితో ప్రభుత్వ భూములను వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేశారు. ఆ తరువాత అదే భూమికి సంబంధించి తండ్రి పేరు మార్పు విషయమై, ఆయన తరువాత ఇన్‌ఛార్జి తహసీల్దారుగా వచ్చిన అశోక్‌కుమార్‌రెడ్డి వివరాలు పరిశీలించకుండానే సంతకం పెట్టి మార్చేశారు. ఇప్పుడది ఆయనను శాపంలా వెంటాడుతోంది. వైకాపా పెద్దలు మాత్రం ఈ భూములపై సొసైటీలో రుణాలు సైతం పొంది దర్జాగా అనుభవించారు. నాడు నిబంధనలు ఉల్లంఘించి పనులు చేసినందుకు అధికారులకు శిక్షలు తప్పడం లేదు. ఈ మేరకు శాఖాపరమైన విచారణకు ఈ నెల 14న ప్రభుత్వ ఉత్తర్వులొచ్చాయి.

పశ్చిమ ప్రకాశంలో మరెందరో...

పశ్చిమ ప్రకాశం ప్రాంతం భూఅక్రమాలకు నిలయంగా మారింది. ఎవరు వచ్చినా డబ్బులకు ఆశపడి నేతల ఒత్తిడికి తలొగ్గి అక్రమాలకు పాల్పడుతున్నారు. యర్రగొండపాలెంలో ఆర్‌అండ్‌బీ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడంతో ఈ ఏడాది మార్చిలో విచారణ జరిపిన ఉన్నతాధికారులు తహసీల్దారును సస్పెండ్ చేశారు. ఇటీవల కనిగిరిలో విధుల్లో చేరిన తహసీల్దారు భూఅక్రమాలకు పాల్పడటంతో సస్పెండయ్యారు. సీఎస్‌పురంలో ఫిర్యాదులు కోకొల్లలుగా రావడంతో ఇద్దరు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులు విచారణ చేస్తున్నారంటే అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో అర్థమవుతోంది. అక్రమాలు చేస్తే ఏమైంది.. . కొన్ని రోజులు సస్పెండ్ చేస్తారు. . పోయేది ఏముందన్న ధోరణిలో కొంతమంది రెవెన్యూశాఖాధికారులు, సిబ్బంది వ్యవహరిస్తున్నారు. తప్పులకు పాల్పడిన వారిని జైలుకు పంపిస్తేనే గానీ ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట పడదని ప్రజలు గొంతెత్తుతున్నారు.

పశ్చిమ ప్రకాశంపై ఫ్లోరైడ్ పడగ!

ఫ్లోరైడ్... ఈ పేరు వింటేనే పశ్చిమ ప్రకాశం ప్రజలు వణికిపోతారు. కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, దర్శి, సంతనూతలపాడు, యర్రగొండపాలెం, కొండపి, పరిధిలో ఫ్లోరైడ్ తీవ్రత ఆందోళన కలిగిస్తోంది. ఇక్కడ 2.2 నుంచి 11 పీపీఎం వరకు ఫ్లోరైడ్ ఉందని 2012లో కేంద్ర బృందం సర్వే చేసి నిర్ధారించింది. ఇక్కడ ప్రజలకు సాగర్ జలాలు, తాగునీటి పథకాల ద్వారా శుద్ధ జలాలు సరఫరా చేయాలని సూచించినా నేటికీ కార్యరూపం దాల్చకపోవడం గమనార్హం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 2024-2025 మధ్య కాలంలో 754 గ్రామాల్లో వైద్య సిబ్బంది సర్వే చేపట్టారు. మొత్తం 1,545 మంది ఫ్లోరోసిస్, దంత సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. మరో 793 పాఠశాలల్లో విద్యార్థులను పరీక్షించగా, 1,041 మంది దంత సమస్యల బారిన పడినట్లు తేల్చారు. మిగతా చోట్ల మరో 1,000 మందికి పైగా బాధితులున్నట్లు నిర్ధారించారు. - న్యూస్‌టుడే, కనిగిరి

కమ్మవారిపల్లిలో గత 15 ఏళ్లుగా మంచానికే పరిమితమైన దానయ్య

శుద్ధజలాలివ్వండి

జిల్లాలో కనిగిరి నియోజకవర్గంలో ఎక్కువ మంది ఫ్లోరైడ్ బాధితులున్నారు. ప్రధానంగా కనిగిరి మండలం కమ్మవారిపల్లి 2 నుంచి 11 పీపీఎం వరకు, దరిశమంచ, నందనమారెళ్ల, పునుగోడు, కనిగిరి పట్టణ పరిధిలోని శివనగర్‌కాలనీ, ఎన్జీవో కాలనీ, కాశిరెడ్డినగర్, బొగ్గుల గొంది కాలనీలో 9 పీపీఎం వరకు ఫ్లోరైడ్ తీవ్రత ఉంది. ఆయా ప్రాంతాల్లో గడిచిన 15 ఏళ్లలో సుమారు వెయ్యి మంది వరకు మృత్యువాత పడ్డారు. రూ.కోట్లు తాగు నీటి పథకాలకు ఖర్చు చేస్తున్నప్పటికీ ఇక్కడ ప్రజలను ఫ్లోరైడ్ బారి నుంచి కాపాడలేకపోతున్నారు. తమకు వెలుగొండ ప్రాజెక్టు నుంచి గానీ, సాగర్ జలాలు గానీ సరఫరా చేయాలని ఇక్కడ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

ఆధార్ ఫిర్యాదులకు 1947

ఆధార్ కార్డుల్లోని తప్పుల సవరణ, పేరు, చిరునామాల్లో మార్పులు, నవీకరణ తదితరాలకు ప్రజలు ఆధార్ కేంద్రాలకు తరలివస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ మార్పులు, చేర్పులకు గతంలో ఉన్న సేవారుసుములను కాస్త పెంచింది. ఆ మేరకే కేంద్రాల నిర్వాహకులు వసూలు చేయాలి. ఆధార్ కేంద్రాల్లో నిర్దేశిత రుసుం కంటే అధికంగా వసూలు చేస్తే 1947 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. -న్యూస్‌టుడే, సీఎస్‌పురం

మా పిల్లలకు వైద్యం చేయించాలయ్యా!

వీల్‌ఛైర్లలో కనిపిస్తున్నవారు సోదరులైన కొడిమెల ఆదిత్యకుమార్, రవిప్రకాష్‌లు. వీరిది తాళ్లూరు మండలం మాధవరం. నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. దీంతో తల్లిదండ్రులు వెంకట్రావు, సుశీల అన్నీ తామై బిడ్డలను పోషిస్తున్నారు. తమ పిల్లలకు వైద్యం చేయించేందుకు డబ్బులు అవసరం కావడంతో వారికున్న 13 సెంట్ల భూమిని విక్రయించారు. గ్రామంలో రీ సర్వే సందర్భంగా వారి భూమిని వేరే వ్యక్తుల పేరిటఅధికారులు నమోదు చేయడంతో ఇబ్బందులు తలెత్తాయి. దీంతో తమ భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని, వాస్తవ పరిస్థితులను అధికారులు స్వయంగా గుర్తించాలని వేడుకుంటూ వీల్‌ఛైర్‌లో తమ ఇద్దరు కుమారులను కూర్చొబెట్టి నెట్టుకుంటూ మాధవరం నుంచి తాళ్లూరు వచ్చారు. తహసీల్దారు రమణారావు, ఎస్.ఐ.ఎస్. మల్లికార్జునరావులను కలిసి వినతిపత్రాలిచ్చారు. వీటిని పరిశీలించిన అధికారులు న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

-న్యూస్‌టుడే, తాళ్లూరు

స్వయంఉపాధిలో పాలుపంచుకుంటూ

తాళ్లూరు... పాల ఉత్పత్తికి పెట్టింది పేరు. అయిదు దశాబ్దాల కిందటే వ్యవసాయానికి అనుబంధంగా ఇక్కడ రైతులు పాడి పరిశ్రమను ఆధారం చేసుకుని స్వయం ఉపాధి పొందుతున్నారు. జిల్లాలో తొలిసారిగా నాలుగు దశాబ్దాల కిందట ఇక్కడే పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభించడం గమనార్హం. ప్రస్తుతం మండల పరిధిలోని గ్రామాల్లో పాడి పోషణపై సుమారు 9,200 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. వీరిలో 7,056 మంది పాడి రైతులుగా నమోదయ్యారు. ప్రతిరోజూ ఇక్కడ 20,800 గేదెల ద్వారా 83 వేలు, 7,200 ఆవుల ద్వారా 26 లీటర్లతో మొత్తం 1.09 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి జరుగుతోంది. వీటిని ఇక్కడ పాడి రైతులు స్థానికంగా ఉండే పాల శీతలీకరణ కేంద్రాలతోపాటు దర్శి, అద్దంకి, ముప్పవరం, గుంటూరు, విజయవాడ, హైదరాబాద్, చెన్నైలకు తరలిస్తున్నారు. తద్వారా వస్తున్న ఆదాయంతో కుటుంబాలను పోషించుకుంటున్నారు. అధిక శాతం మంది తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తుండగా, చాలా మంది వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో, ఉద్యోగాల్లో స్థిరపడడం విశేషం. -న్యూస్‌టుడే, తాళ్లూరు

ఓ కేంద్రంలో పాలు పోస్తున్న మహిళలు

బస్సెప్పుడొస్తుందో?

ఒంగోలు ఆర్టీసీ బస్టాండు సోమవారం ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. అద్దంకి, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు వైపు వెళ్లే బస్సులు తగినన్ని లేక వారంతా గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. మరోపక్క డిగ్రీ విద్యార్థులకు సెలవులివ్వడం, కార్తిక సోమవారం సందర్భంగా శివాలయాలకు వెళ్లే భక్తులతో ఇలా రద్దీ నెలకొంది.

-ఈనాడు, ఒంగోలు

చెక్కుచెదరని రహదారి!

చిత్రంలో కనిపిస్తోంది బేస్తవారపేట మండలం మోక్షగుండం గ్రామంలోని వాగు సమీపం నుంచి ఎస్సీ కాలనీ వరకు నిర్మించిన 1.2 కిలోమీటర్ల ప్లాస్టిక్ రహదారి. దీనిని 2018, డిసెంబరులో నిర్మించగా, ఇంతవరకు చెక్కుచెదరలేదు. జిల్లాలోనే తొలిసారిగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించి ఈ రహదారిని నిర్మించడం విశేషం. తమిళనాడుకు చెందిన సీఎంఆర్ కంపెనీ ఆధ్వర్యంలో నూరు శాతం తారులో 8 శాతం ప్లాస్టిక్‌తో తయారు చేసిన బిట్‌ప్లాస్ట్‌ను కలిపి ఈ రహదారి నిర్మించారు.

-న్యూస్‌టుడే, బేస్తవారపేట గ్రామీణం

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రకాశం రైతుల సౌకర్యార్థం మార్కాపురం వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా కొనుగోళ్లు జరుగుతాయని, క్వింటా పత్తిని రూ.8,110 చొప్పున కనీస మద్దతు ధరతో రైతులు అమ్ముకోవచ్చునన్నారు. కార్యక్రమంలో డీఏవో శ్రీనివాసులు, ఆర్డీవో, ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ శివరామిరెడ్డి, ఏడీఏ బాలాజీనాయక్, తహసీల్దారు చిరంజీవి, ఏఎంసీ ఛైర్మన్ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జేసీ గోపాలకృష్ణ, ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆధార్ నవీకరణకు శ్రీకారం!

- జిల్లాలో 68,453 మంది గుర్తింపు
- 26వతేదీ వరకు ప్రత్యేక శిబిరాలు

జిల్లాలో మొత్తం పాఠశాలలు: 3,074

ఆధార్ కిట్లు ఉన్నవి : 57

5-15 ఏళ్ల మధ్య ఆధార్ నవీకరించుకోవాల్సిన వారు: 38,586 మంది

15 సంవత్సరాల వయసు పైబడి ఉన్నవారు : 29,867 మంది

న్యూస్‌టుడే, కలెక్టరేట్

ఆధార్ కార్డు అందరికీ అవసరంగా మారింది. అప్పుడే పుట్టిన పిల్లలకు సైతం ఆధార్ కార్డు జారీ చేస్తున్నా వారి తల్లిదండ్రుల వివరాలు నమోదు చేస్తున్నారు. అయిదేళ్లు నిండిన అనంతరం ఆధార్ నవీకరణ చేసుకోవాల్సి ఉన్నా అధిక శాతం మంది చేసుకోవడం లేదు. ఇలాంటి వారి సమాచారాన్ని యూఐడీఏఐ సేకరించి వెంటనే నవీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చింది. మరోవైపు ప్రభుత్వం కూడా రేషన్ కార్డుల్లో పేర్ల నమోదుకు ఇటీవల అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాలు, తపాలాశాఖ కార్యాలయాలకు బాలబాలికలు పరుగులు తీస్తున్నారు. కొన్నిచోట్ల సాంకేతిక లోపాలతో యంత్రపరికరాలు పనిచేయకపోవడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో సైతం కేంద్రాలు ఏర్పాటు చేసినా సగం మందికి కూడా ఆధార్ నవీకరించలేదు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల పేర్లు యూడైస్ యాప్‌లో నమోదుకు ఆధార్ నవీకరణ అవసరం. జిల్లాలో మొత్తం 68,453 మంది విద్యార్థులు ఆధార్ నవీకరించుకోవాల్సి ఉందని గుర్తించారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో సోమ వారం నుంచి పది రోజులపాటు (26వ తేదీ వరకు) ఆధార్ నవీకరణ నిమిత్తం శిబిరాలు నిర్వహించనున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ ఏడాది నుంచి 'తల్లికి వందనం' పథకానికి శ్రీకారం చుట్టింది. అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాకు రూ.13 వేలు చొప్పున నగదు జమ చేసింది. కొందరు ఆధార్ నవీకరించుకోలేదన్న కారణంతో అనర్హులుగా గుర్తించారు. ఇందుకు ఆధార్ తప్పనిసరి కావడంతో సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఒంగోలు నగరంలోని వెంకటేశ్వర కాలనీ ఎంపీపీ పాఠశాలలో ఆధార్ నవీకరణకు వచ్చిన విద్యార్థులు, కుటుంబసభ్యులు

గ్రానైట్ పరిశ్రమ మేనేజర్‌కు సైబర్ నేరగాళ్ల టోకరా

కేసుల పేరిట భయపెట్టి రూ.18.35 లక్షల స్వాహా

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: గ్రానైట్ పరిశ్రమ మేనేజర్‌కు సైబర్ నేరగాళ్లు టోకరా వేశారు. ముంబయిలోని బాంద్రా పోలీసులమని, వివిధ కేసులు నమోదయ్యాయని భయభ్రాంతులకు గురిచేసి పలు విడతలుగా అతని నుంచి రూ.18.35 లక్షలు కొల్లగొట్టారు. ఒంగోలు నగరంలోని శివప్రసాద్ కాలనీలో నివాసముంటున్న పి.వి.ఎన్.సుబ్రహ్మణ్యరాజు చరవాణికి ఈ నెల 12వ తేదీ ఉదయం 10.30 గంటల సమయంలో అన్‌నోన్ నంబరు నుంచి కాల్ వచ్చింది. సుబ్రహ్మణ్యరాజు చరవాణి సంఖ్య ముంబయిలోని ఓ బ్యాంకు ఖాతాకు లింక్ అయిందని, ఆ ఖాతా ద్వారా అసాంఘిక కార్యకలపాలు, హ్యూమన్ ట్రాఫికింగ్ ద్వారా సంపాదించిన నగదు జమైనట్లు తమ దర్యాప్తులో తేలిందని హడలుగొట్టారు. మరో అరగంట అనంతరం వాట్సాప్ కాల్ చేసి మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు నిర్వహిస్తూ రూ.3 కోట్లు కమీషన్ పొందారని భయపెట్టారు. ఈ కేసుల నుంచి బయటపడాలంటే డబ్బులివ్వాలని డిమాండు చేయడంతో బాధితుడు మూడు విడతలుగా నిందితులు చెప్పిన ఖాతాలకు రూ.18.35 లక్షలు జమ చేశారు. అనంతరం తాను మోసపోయానని గ్రహించి సోమవారం ఒంగోలు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ విజయ్‌కృష్ణ తెలిపారు.

బొమ్మిలింగం.. కరవుకు దూరం

చుట్టూ కొండలు, పచ్చటి పంటపొలాలతో కనిపిస్తోంది బొమ్మిలింగం గ్రామం. నల్లమల అటవీ ప్రాంతంలోని ఓ చిన్న పల్లెటూరు. ఇక్కడ 200 గృహాలుండగా, 900 మంది నివాసముంటున్నారు. సుమారు వెయ్యి ఎకరాలకుపైగా వ్యవసాయ భూములున్నాయి. ఊరంతా రైతు కుటుంబాలే కావడంతో ఏటా పత్తి, మిరప సాగు చేస్తారు. జిల్లాలో ముందుగా మిర్చి, పత్తి ఉత్పత్తులను గుంటూరు మార్కెట్‌కు తరలించే తొలి గ్రామం కావడం విశేషం. చుట్టూ ఎత్తయిన కొండలుండడంతో చిన్నపాటి వర్షం కురిసినా నీరంతా పంట పొలాల్లో ఇంకిపోతుంది. దీంతో గ్రామం పుట్టింది మొదలు నీటి ఎద్దడి ఏర్పడలేదు. కరవుకు దూరంగా ఎటుచూసినా పత్తి, మిరప పైర్లతో గ్రామం దర్శనమిస్తుంటుంది. -న్యూస్‌టుడే, అర్ధవీడు

ముప్పని తెలిసీ తప్పు.. ఎప్పటికో కనువిప్పు?

పరిమితికి మించిన ప్రయాణికులతో ప్రయాణాలు సాగిస్తూ వాహనాలు ప్రమాదాల బారిన పడుతుండడం నిత్యం చూస్తూనే ఉన్నా ఇటు ప్రయాణికులు, అటు వాహనచోదకుల్లో ఎలాంటి మార్పు రాలేదనడానికి ఈ చిత్రమే నిదర్శనం. ఆటోలు, లగేజీ వ్యానులపై ఇలా ప్రమాదకర ప్రయాణాలు సాగిస్తున్నారు. మార్కాపురం చెరువు కట్టపై సోమవారం లగేజీ వ్యాను టాప్‌పై కూర్చుని ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్ మనిపించింది.

-న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

సీఎం సాయం అందుకోండిలా..

అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైన వైద్యం పొందలేని నిరుపేదలను ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఆదుకుంటోంది. వైద్య చికిత్స అనంతరం ఖర్చుల రసీదులు ఎమ్మెల్యేలకు అందజేయాలి. వారి సిఫార్సులతో సీఎంవో కార్యాలయానికి అందజేస్తారు. అక్కడ రసీదుల పరిశీలన పూర్తయ్యాక దరఖాస్తుదారుల పేరిట చెక్కులు జారీ చేస్తారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు వారాలకొకసారి చెక్కులు విడుదలవుతుండడంతో బాధితుల చేతికి త్వరగానే నగదు అందుతోంది.

- సాయం పొందేందుకు దారిద్య్రరేఖకు దిగువన ఉన్నవారు అర్హులు.
- తెల్ల రేషన్ కార్డుదారులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
- సాయం కోరేవారు ఏ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పత్రం, చికిత్స ఖర్చుల వివరాలు తెలియజేయాలి.
- చికిత్స పూర్తయితే ఆ వివరాలు, ఖర్చులు, ఔషధాలు, ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయినట్లు పత్రం, చెల్లించిన తుది రసీదులు సమర్పించాలి.
- బ్యాంకు ఖాతా సంఖ్య, ఆధార్ సంఖ్య జెరాక్స్ పత్రాలను వైద్యఖర్చుల రసీదులకు జత చేయాలి.
- దరఖాస్తులు కలెక్టరేట్, తహసీల్దారు కార్యాలయాలతోపాటు ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంటాయి.
- దరఖాస్తులను కార్యాలయ సిబ్బంది పరిశీలించి వైద్యఖర్చుల అవసరాన్ని బట్టి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేస్తారు. -న్యూస్‌టుడే, కలెక్టరేట్

ఒంగోలులో డిజి లక్ష్మి

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

జిల్లా కేంద్రం ఒంగోలు నగరంలో డిజి లక్ష్మి సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రయోగాత్మకంగా స్థానిక సీవీఎన్ రీడింగ్ రూం వద్ద విజయలక్ష్మి స్వయం సహాయక సంఘం సభ్యురాలు ప్రారంభించారు. ఎస్‌హెచ్‌జీ సభ్యుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం మెప్మా ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ముందుగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఒక్కొక్కటి చొప్పున ప్రారంభించారు. అర్హులైన ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దాదాపు 250 దరఖాస్తులు రాగా, వారిలో 153 మందిని ఎంపిక చేశారు. వీరిలో 110 మందికి త్వరలో సీఎస్‌సీ ఐడీలు జారీ చేస్తారు. ఈ సేవలు ఉపయోగించుకునేందుకు ప్రత్యేకంగా లాగిన్ ఇస్తారు. విద్యుత్తు బిల్లుల చెల్లింపు, బస్సు, రైలు టిక్కెట్ల బుకింగ్, ఇంటి పన్నుల చెల్లింపు, ఆన్‌లైన్‌లో ధ్రువీకరణ పత్రాలు ఇలా 250 రకాల సేవలు పొందవచ్చు. బ్యాంకు నుంచి రూ.2.50 లక్షలు వరకు లింకేజీ రుణం ఇస్తారు. నిర్వాహకులకు నెలకు రూ.15 వేలు నుంచి రూ.25 వేలు వరకు ఆదాయం వస్తుందని అంచనా. పొదుపు మహిళల కుటుంబాల్లో ఇంటర్ ఆపై చదివిన వారు అర్హులు. ఈ విషయమై మెప్మా నగర మిషన్ మేనేజర్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబాలను పోషించుకునేందుకు ఇది దోహదపడుతుందన్నారు. త్వరలో 110 మందికి సీఎస్‌సీ ఐడీలు ఇచ్చి కేంద్రాలు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

ఒంగోలులో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ వద్ద నిర్వాహకులు

మోండెలెజ్ ఇండియా ఫుడ్స్ ప్రై.లి.

ఫార్మర్లీ క్యాడ్‌బరీ ఇండియా లిమిటెడ్

Job Location: తడ, శ్రీసిటీ, తిరుపతి జిల్లా

Mondelēz International | TVS Training & Services

WALK - IN INTERVIEW Date: 19-11-2025 ONGOLE

అర్హత: ✔ టీమ్ మెంబర్ ట్రైనీ ✔ ఇంటర్, ITI, డిప్లమో, మొదటి ప్రయత్నంలో 50% కనీస మార్కులు
✔ కంపార్ట్‌మెంటల్, బి.టెక్, యం.బి.ఎ, పి.జి, డిగ్రీ చేసిన వారు అర్హులు కారు
✔ Manufacturing work నందు 1-2 సం॥ అనుభవం గల వారు అర్హులు
వయస్సు: 18-21 సం॥లు, ✔ స్త్రీలకు మాత్రమే
✔ సంవత్సరానికి రూ॥ 2,34,000/- CTC మరియు All Statutory benifits
✔ నెలకు 15,300/- జీతం (అన్ని కటింగ్స్ మినహాయించి)
✔ ఇంటర్వ్యూకు ఉ॥ 9.00 గం॥లకు అన్ని సర్టిఫికేట్స్‌తో రావలెను.

ఇంటర్వ్యూ జరుగు స్థలము: **SPICE SKILLS INDIA**
Anjaiah Road, Near Sai Ram Hospital, ONGOLE

ఆపరేషన్ నైట్ షిఫ్ట్‌తో సహా 3 షిఫ్ట్‌లు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివశించే వారికే అర్హత,
గత 3 నెలల్లో ఇప్పటికే హాజరైన అభ్యర్థులు నియామక ప్రక్రియకు అర్హులు కాదు.

Required Documents: SSC, INTER, Aadhar Card, Pancard

సంప్రదించవలసినవారు: శ్రీకాంత్: 93848 43268

(c) eenadu

దస్త్రాల్లోనే మరుగుదొడ్లు.. చూస్తే మొండిగోడలు!

అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం బడుగులేరు

ఎంత గొప్ప పథకమైనా దాని అమలులో సరైన పర్యవేక్షణ లేకపోతే ఫలితాలు ఇలాగే ఉంటాయి. లక్ష్యంపై స్పష్టత కరవై, లబ్ధిదారులకు అవగాహన కల్పించడంలో విఫలమైతే లెక్కల్లోనే గొప్పతప్ప, ప్రజలకు ఎలాంటి మేలు జరగదు. అందుకు నిదర్శనమే కనిగిరి మండలంలోని బడుగులేరు. ఈ గ్రామంలోని ఎస్సీ కాలనీలో 80 వరకు మరుగుదొడ్లు నిర్మించినట్లు లెక్కలు చూపారు. వాస్తంగా ఒక్కటి కూడా పూర్తి కాలేదు. బిల్లులు మంజూరు చేయకపోవడంతో అసంపూర్తిగా వదిలేశారు. ఇదే కాలనీలో ఇటీవల కలుషిత నీరు తాగి 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో జిల్లా కలెక్టర్ రాజాబాబు గత గురువారం ఆ గ్రామంలో పర్యటించారు. 90 శాతం మంది కాలనీవాసులు బహిరంగ మలవిసర్జనకు వెళ్తున్నట్లు తెలుసుకున్నారు. మరుగుదొడ్లు ఎందుకు నిర్మించుకోలేదని ఆయన ఆరాతీయగా.. తమకు బిల్లులు ఇవ్వక పోవడంతో మొండి గోడలతో వదిలేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ గ్రామంలో తిరిగి మరుగుదొడ్లు నిర్మించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. - న్యూస్‌టుడే, కనిగిరి

గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ఆరుబయటకే

కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 2017లో 12,459 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. వీటి నిర్మాణాలు పూర్తి కాకున్నా వందశాతం పూర్తయినట్లు అధికారులు లెక్కలు చూపారు. గ్రామాల్లో అరకొరగా నిర్మించి గుత్తేదార్లు నగదును లాగేశారు. అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల పరిస్థితి అలా గుంటే.. 40 శాతం మంది ప్రజలు మరుగుదొడ్లు ఉన్నా ఉపయోగించడం లేదు. ఇలాంటి పరిస్థితి కనిగిరి, పామూరు, వెలిగండ్ల, హనుమంతునిపాడు, పీసీపల్లి, సీఎస్‌పురం మండలాల్లో నెలకొంది. ముళ్ల పొదలు చాటుకు, వాగులు, వంకల్లోకి మల విసర్జనకు వెళ్తున్నారు. బడుగులేరు లాంటి సంఘటనలు పునరావృతం అయితే తప్ప అధికారులు సైతం పట్టించుకోని పరిస్థితి. దీంతో పల్లెల్లో బహిరంగ మల విసర్జనను పూర్తిగా నిషేధించాలనే ప్రభుత్వాల సంకల్పం నెరవేరడం లేదు.

బడుగులేరు ఎస్సీ కాలనీలో అసంపూర్తిగా మరుగుదొడ్డి నిర్మాణం

జలాల కలుషితంపై ఫిర్యాదు

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అమ్మనబ్రోలులో గుండ్లకమ్మ నది సమీపంలో సాగు చేస్తున్న రొయ్యల చెరువుల నుంచి వస్తున్న ఉప్పునీరు, వ్యర్థాల కారణంగా పరిసర గ్రామాల్లోని తాగు, సాగునీటి వనరులు కలుషితమవుతున్నాయని... గ్రామానికి చెందిన ఈదర అమర్‌నాథ్ జేసీ రోణంకి గోపాలకృష్ణకు ఫిర్యాదు చేశారు. ప్రకాశం భవన్‌లో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో జేసీ అర్జీలు స్వీకరించారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ వసూళ్లకు సంబంధించి ఏఎంఆర్ సంస్థ అక్రమాలకు పాల్పడుతోందని... ఆయా ప్రాంతాల్లో అధికారులతో అవగాహన సదస్సులు నిర్వహించి వాటిని నియంత్రించాలని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు జి.శ్రీనివాసరావు అర్జీ అందజేశారు. వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించిన అనంతరం అధికారులతో జేసీ సమావేశమయ్యారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని పేర్కొన్నారు. డీఆర్వో ఓబులేసు, ఎస్డీసీలు కుమార్, పార్వతి, జాన్సన్, విజయజ్యోతి పాల్గొన్నారు.

అచ్చెరువొందేలా చిత్తరువు!

పార్లమెంట్ గృహ, పట్టణ వ్యవహారాల స్థాయీ సంఘం ఛైర్మన్‌గా ఉన్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి... సభ్యులతో కలిసి కేరళలోని కొచ్చిన్‌లో సోమవారం పర్యటించారు. అక్కడ నిర్వహించిన విష్ణుప్రియ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకుతూ... పుచ్చకాయపై ఆయన చిత్రాన్ని ఇలా కళాత్మకంగా తీర్చిదిద్ది సమావేశ ప్రాంగణంలో ప్రదర్శించారు. - న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

డీఆర్‌డీఏ అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి స్వామి

ఉద్యోగాల కల్పనే చంద్రబాబు లక్ష్యం

టంగుటూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. విశాఖ సీఐఐ సదస్సు ద్వారా జిల్లాకు రూ.3,704 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి, 5 వేలకు పైగా ఉద్యోగాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. సోమవారం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులకు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. డీఆర్‌డీఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

దిల్లీ వెళ్లిన కలెక్టర్

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టర్ పి.రాజాబాబు సోమవారం ఉదయం దిల్లీ వెళ్లారు. కేంద్ర జలశక్తి, జలవనరుల మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో జాతీయ రెండో ఉత్తమ నీటి పురస్కారానికి పీసీపల్లి మండలంలోని మురుగమ్మి పంచాయతీ ఎంపికైంది. దిల్లీలో మంగళవారం జరగనున్న వేడుకలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతులమీదుగా ఆ పురస్కారం అందుకోనున్నారు. వాటర్‌షెడ్ పీవో ఫణిత్ ఆయనతో వెళ్లారు.

పూరిమెట్ల సర్పంచికి చెక్‌పవర్ నిలిపివేత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ముండ్లమూరు మండలం పూరిమెట్ల గ్రామ పంచాయతీ సర్పంచి టంగుటూరి రామాంజికి మూడు నెలల పాటు చెక్‌పవర్ రద్దు చేసినట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. గ్రామ కార్యదర్శికి తెలియకుండా... నిబంధనలు ఉల్లంఘించి రూ.1,37,296 నగదు డ్రా చేయడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

ఎంపికైన విద్యార్థులతో వ్యాయామ ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు

జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: విశ్వనాథపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు పోల్‌రాజు తెలిపారు. మార్కాపురం బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన స్కూల్ గేమ్స్ పోటీల్లో ఖోఖో విభాగంలో ప్రతిభ చూపి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా వారిని వ్యాయామ ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

APSRTC SHORT TENDER NOTICE

Tenders are invited through ONLINE (www.tender.apeprocurement.gov.in) for 1. Renovation of Inspection pit at Bus Depot Nidadavolu, East Godavari District. 2. Renovation of Inspection pit at Bus Depot Ramachandrapuram in Dr. BRA Konaseema District. 3. Retrofitting of the Toilets in Bus Station at Tanuku, West Godavari District. 4. Raising of Cement Concrete Pavement in turning near alighting point, in gate approach and at platforms in NBSC Eluru, Eluru District. 5. Construction of toilets with septic tank in Bus Station at Gurajala in Palnadu District. 6. Providing Cement Concrete Pavement in front of platforms 16 to 19 and In gate at old bus station at Tenali, Guntur District. 7. Providing Cement Concrete Pavement at North side of Bus Depot at Ponnuru, Guntur District. 8. Providing CC Pavement on west side of Bus station at Markapuram, Prakasam District. 9. Providing CC Pavement to the yard of Bus Station at Buchireddypalem, SPSR Nellore District. 10. Providing Cement Concrete Pavement to the Yard of Bus station at Podalakuru, SPSR Nellore District. 11. Re-Construction of Collapsible stage compound wall on west side near main Garage of Bus Depot-II at Chittoor, Chittoor District. 12. Construction of new Toilet Block and 100 users Septic Tank in Bus Depot-I at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 02.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 08.12.2025, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 20/CCE/APSRTC/2025-26, Dt. 17.11.2025 — Chief Civil Engineer, APSRTC, Vijayawada

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు డి.నెం.37-1-407/12, 1అంతస్తు, భాగ్యనగర్ 2వ లైన్, ఒంగోలు-523001.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

1. శ్రీ గోపి కట్టవరపు, తండ్రి : చిన్న కట్టవరపు, ప్రస్తుత చిరునామా : డోర్ నెం.56-1-7-46, పోతురాజుపాలెం, అగ్రహారం గేట్ దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523001. శాశ్వత చిరునామా : డోర్ నెం.1-10/A, తూర్పు కొప్పెరపాడు గ్రామం, జనకవరం, పంగులూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523213 (ఋణగ్రహీత)
2. శ్రీమతి శ్రవంతి కట్టవరపు, భర్త : గోపి కట్టవరపు, ప్రస్తుత చిరునామా : డోర్ నెం.56-1-4, బాలాజీ నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-523001. శాశ్వత చిరునామా : డోర్ నెం. 1-10/A, SC కాలనీ, తూర్పు కొప్పెరపాడు గ్రామం, జనకవరం, పంగులూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523213 (ఋణగ్రహీత)
3. శ్రీమతి బత్తుల మాణిక్యమ్మ, ఆర్ఓ గవర్నమెంట్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ హియరింగ్ హ్యాండీక్యాప్డ్, భాగ్యనగర్, 2వ లైన్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523001 (హామీదారు)
4. శ్రీమతి బత్తుల మాణిక్యమ్మ, భర్త : మేకా అరుణ్ కుమార్ (లేటు), 6-12, శాంతి నగర్, 4వ వార్డు, పేరాల, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523157 (హామీదారు)

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, ఒంగోలు మెయిన్-II బ్రాంచ్ నుండి 1) శ్రీ గోపి కట్టవరపు, తండ్రి : చిన్న కట్టవరపు, 2) శ్రీమతి శ్రవంతి కట్టవరపు, భర్త : గోపి కట్టవరపు వారు పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	వడ్డీతో కలిపి తేది 21.10.2025 నాటికి బకాయి మొత్తం	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 160001854904	రూ. 10,00,000/- తేది: 07.09.2023	రూ. 10,22,744/-	12.25 % p.a

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది.08.11.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.10,22,744/- (అక్షరాల పది లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధించబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కులకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డుల్లో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్-రిజిస్ట్రేషన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, అన్నవరప్పాడు గ్రామ సర్వే నెం.75/1C2A నందు విస్తీర్ణం ఎకరా 1.52 సెంట్లు, సర్వే నెం.75/1C2C నందు విస్తీర్ణం ఎకరా 1.94 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎకరా 3.48 సెంట్లు ఒకే ఐటమ్ కలిగి ఉన్నది. ఇందులో ప్లాట్ నెం.30 నందు ఉత్తరం వైపు పోర్షన్ విస్తీర్ణం 80 చ॥గ॥లుతో కలదు. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.39 - ఐటు వైపున 16 అ॥లు, దక్షిణం : గార్నెపూడి సుబ్బలక్ష్మి గారికి చెందిన ఈ నెంబరులోని మిగిలిన స్థలం, ఐటు వైపున 45 అ॥లు, పడమర : 20 అ॥ల వెడల్పు రోడ్డు - 16 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.29 ఐటు వైపున 45 అ॥లు. అన్ని స్ట్రక్చర్స్, సదుపాయాలు మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు.

(ఒంగోలు S.R.O, రిజిష్టర్డ్ సేల్ డీడ్ తేది.24.02.2021 నాటి డాక్యుమెంట్ నెం.2400/2021 ప్రకారం)

టైటిల్ హోల్డర్: శ్రీమతి శ్రవంతి కట్టవరపు, భర్త : గోపి కట్టవరపు

తేది: 12.11.2025, ప్రదేశం: ఒంగోలు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

వక్క.. ఆదాయం పక్కా!

అయిదేళ్లు సంరక్షిస్తే నిరంతరం సిరులే

సాగులో ఉన్న వక్కతోట, అంతరచిత్రంలో కాయలు

న్యూస్‌టుడే, మడకశిర

వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. అయిదేళ్ల పాటు సంరక్షణ చేపడితే అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. చెట్లకు అవసరమైన మేరకు నీరు, పేడ, మట్టిని అందిస్తే చాలు. ఈ పంట సాగులో పెద్దగా ఖర్చు చేయాల్సింది లేదు. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం లభిస్తుంది.

ఎకరాకు 450 నుంచి 500 మొక్కలు..

సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 25-35 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు ఉండే వాతావరణం సాగుకు అనుకూలంగా ఉంటుంది. నీరు నిలవకుండా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు మంచి అవకాశం. సాలుకు సాలుకు మధ్య 9 అడుగులు, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగులు దూరం పాటించాలి. ఇలా ఒక ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటుతారు. కొత్తగా నాటిన మొక్కలకు ఎండ నుంచి రక్షణ కోసం నీడ ఇచ్చే అవిస మొక్కలను నాటుకోవాలి. రెండేళ్ల వరకు నీడలోనే మొక్క పెరుగుతుంది. వక్క మొక్కలకు రసాయన ఎరువులు, పురుగు మందుల అవసరం ఉండదు. సేంద్రియ ఎరువులు ఏడాదికి ఒకసారి మాత్రమే వేస్తారు. డ్రిప్ ద్వారా సరిపడా నీరు వదులుతారు. అనంతరం అయిదేళ్లకు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

నారు పోసే విధానం

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి ఇచ్చే మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరు పోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందు సేద్యం ద్వారా నీరందించాలి. ఇలా అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. నాటిన అయిదేళ్ల అనంతరం ఒక చెట్టు నుంచి గరిష్ఠంగా 30 కేజీల వరకు పచ్చి కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, అయిదు రోజుల పాటు ఎండబెడితే 3 కిలోల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఇలా ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వక్క దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోనూ రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది. అదనపు ఆదాయం కోసం అంతర పంటలుగా తమలపాకు, మిరియాలు, పూలచెట్లు, చెక్క ఇతర సుగంధ ద్రవ్యాలను సాగు చేసుకోవచ్చు.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలో 6 వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా, ఒక్క అమరాపురం మండలంలోనే 3,100 ఎకరాల్లో సాగులో ఉంది. అలాగే అగళి, రొళ్ల, గుడిబండ మండలాల్లోనూ ఈ పంట అత్యధికంగా సాగు చేస్తున్నారు. అమరాపురం మండలంలో వక్క సాగు ద్వారా రైతులు ఏటా దాదాపు రూ.వంద కోట్ల వరకు ఆదాయం పొందుతుండడం గమనార్హం.

సమస్య పరిష్కారం

సమస్య: ఇటీవల కురిసిన వర్షాలకు మా మొక్కజొన్నలు తడిచి బూజు పట్టి కొంతమేర పాడైపోయాయి. వాటిని గేదెలకు మేపవచ్చా ? ఎంత మేర మేపాలి.
— శ్రీనివాసులు, ఎల్.కోట

సమాధానం: తడిచి బూజుపట్టినా లేదా నల్ల ముక్కులు ఏర్పడిన మొక్కజొన్నలు మంచివికాదు. వాటిల్లో అఫ్లాటాక్సీన్ అనే విష పదార్థాలు ఉంటాయి. అయిదు శాతం దాణాలో కలిపి గేదెలకు పెట్టవచ్చు. అంతకంటే ఎక్కువగా పెట్టకూడదు.

సమస్య: మా జీవాలు కొన్ని ఇటీవల వానలకు తడిసి సరిగా నడవలేకపోతున్నాయి. కారణం ఏమిటి?
— సుబ్బయ్య, లింగోజిపల్లి

సమాధానం: చిత్తడి నేలపై జీవాలు తిరిగినప్పుడు గిట్టల మధ్యభాగం ఎర్రగా కందిపోయి ఉంటుంది. చీము పట్టి నల్లగా మారి వాసన వస్తుంది. గిట్టలను 10 శాతం మైలతుత్తం లేదా 5 శాతం ఫార్మాలిన్ ద్రావణంతో రోజుకు రెండుసార్లు కడిగి ఫురాసిన్ లేదా నెబాసల్ఫ్ ఆయింట్‌మెంట్ పూయాలి. పశు వైద్యుని సంప్రదించి చికిత్స అందించాలి. గొర్రెల మందను చిత్తడి నేలలో నిలపకుండా ఎత్తయిన ప్రదేశాలల్లో నిలపాలి.
–న్యూస్‌టుడే, బేస్తవారపేట గ్రామీణం

వీరనారాయణరెడ్డి, పశువైద్యాధికారి, జంగంగుంట్ల

రైతేరాజు

మొంథా గాయం సస్యరక్షణతోనే నయం

'న్యూస్‌టుడే'తో దర్శి కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్

మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. రైతులు సాగు చేస్తున్న అనేక రకాల పంటలు తీవ్రంగా దెబ్బతిని నష్టాన్ని మిగిల్చాయి. ఇప్పుడు మిగిలిన పంటను ఎలా రక్షించుకోవాలి.. పూర్తిగా దెబ్బతిన్న పంటల స్థానంలో మళ్లీ ఎప్పుడు కొత్తగా వేయాలి.. తదితర అంశాలను దర్శి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్ వివరించారు. న్యూస్‌టుడే ముఖాముఖిలో మరిన్ని జాగ్రత్తలను సూచించారు. –న్యూస్‌టుడే, దర్శి

ముఖాముఖి

?: న్యూస్‌టుడే: తుపాను అనంతరం వరిలో చీడపీడల ఉద్ధృతి ఎక్కువైంది. తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి?

✓: కేవీకే కోఆర్డినేటర్: తుపాను తరువాత వరిలో దోమ, ఆకు చుట్టు పురుగు, బ్యాక్టీరియా, ఆకు ఎండు తెగులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎండు తెగులు నివారణకు ప్లాంటోమైసిన్ 1 మి.లీ, కొసైడ్ 2 గ్రా. మందుతో లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. దోమ నివారణకు పైమెట్రోజోన్ 120 గ్రా.పిచికారీ చేయాలి. ఆకు చుట్టు పురుగు నివారణకు క్లోరానిప్రోల్ 60 మి.గ్రా.ఎకరానికి పిచికారీ చేయాలి.

?: మొక్కజొన్న ఆకులు ఎర్రగా మారి, దిగుబడులు తగ్గే పరిస్థితి కనిపిస్తుంది. ఇప్పుడు ఏం చేయాలి?

✓: భారీ వర్షాలకు అధిక తేమ వల్ల మొక్కజొన్న పైరు ఎర్రగా మారింది. పోషక లోపాల కారణంగా ఈ పరిస్థితి కనిపిస్తుంది. పోషకాలు పెంచడానికి 17:17:17 లేదా 19:19:19 ఎకరానికి 2 కిలోల చొప్పున పిచికారీ చేయాలి.

?: పత్తిలో కాయలు కుళ్లి దిగుబడులు తగ్గిపోతున్నాయి. ఎలాంటి సస్య రక్షణ చర్యలు తీసుకోవాలి?

✓: ఇటీవల కురిసిన వర్షాలకు పత్తిలో కాయకుళ్లు సమస్య అధికంగా కనిపిస్తుంది. సస్యరక్షణ చర్యలు చేపట్టకపోతే నష్టం అధికంగా ఉంటుంది. నివారణకు కాపర్‌ఆక్సీ క్లోరైడ్ 30గ్రా, మరియు ప్లాంటోమైసిన్ 2 గ్రా.30 లీటర్ల నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.

?: కందిలో వెర్రి తెగులు కనిపిస్తుంది. తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలేంటి?

✓: వెర్రితెగులు కారణంగా పూత, కాయ రాలి దిగుబడులు గణనీయంగా తగ్గుతాయి. నివారణకు ఓమైట్ 400 మి.లీ. ఎకరం పొలంలో పిచికారీ చేయాలి.

?: మిరపలో కొమ్మ ఎండు తెగులు ఎక్కువగా ఆశించింది. నివారణ చర్యలు తెలపగలరు?

✓: ఈ తెగులు నివారణకు 10 లీటర్ల నీటికి కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా, ప్లాంటోమైసిన్ 2 గ్రా. కలిపి పైరుపై పిచికారీ చేయాలి.

తుంపర సేద్యం లక్ష్యాలు రైతులకు చేరాలి

మాట్లాడుతున్న హెచ్‌వో రమేష్, సూక్ష్మసేద్య జిల్లా కోఆర్డినేటర్ ఓబయ్య

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సూక్ష్మ సేద్యానికి సంబంధించిన సబ్సిడీలను రైతులకు వివరించి అధిక మొత్తంలో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు ఏర్పాటు చేసుకునేలా కృషి చేయాలని సూక్ష్మసేద్య జిల్లా కోఆర్డినేటర్ ఓబయ్య కోరారు. పట్టణంలోని డ్వాక్రా బజారులో సోమవారం మార్కాపురం, తర్లుపాడు మండలాల రైతు సేవా కేంద్రం సిబ్బందికి అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖాధికారి రమేష్, ఎంఐడీసీ ఓబయ్య పాల్గొని రైతులకు ఉద్యానశాఖ, సూక్ష్మసేద్య సబ్సిడీలు వివరించి, లక్ష్యాల కనుగుణంగా పనిచేయాలని సూచించారు. బోరు ఉండి పంట వేసిన ప్రతి ఒక్కరికీ డ్రిప్పు కోసం దరఖాస్తు చేసుకునే వీలుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల వీఏఏలు, వీహెచ్‌ఏలు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 640 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 115, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

సమస్యలు తెలుసుకుని అధికారులకు సూచనలు చేస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, చిత్రంలో డీఎస్పీ శ్రీనివాసరావు

దాచమని ఇస్తే .. దోచేశారు!

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: బంగారం జాగ్రత్త చేయమని అల్లుడికి ఇస్తే... తిరిగి తనకు ఇవ్వకుండా ఇబ్బందులు సృష్టిస్తున్నాడని మార్కాపురానికి చెందిన ఓ మహిళ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ఫిర్యాదు చేశారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు వివిధ ప్రాంతాల నుంచి 130 మంది హాజరయ్యారు. పలువురు ఎస్పీతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలియజేశారు. వీక్షణ సమావేశంలో క్షేత్రస్థాయి అధికారులతో ఎస్పీ మాట్లాడి ఆయా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. వృద్ధుల వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అవసరమైతే క్షేత్రస్థాయికి వెళ్లి న్యాయం చేయాలని సూచించారు. పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఒంగోలు, గిద్దలూరు గ్రామీణ, పొదిలి, పామూరు సీఐలు ఎన్.శ్రీకాంత్‌బాబు, రామకోటయ్య, ఎం.రాజేష్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న న్యాయమూర్తి ఇబ్రహీం షరీఫ్, పక్కన ప్రిన్సిపల్ సుబ్బారావు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఛాత్రోపాధ్యాయులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి ఇబ్రహీం షరీఫ్ పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మైనంపాడు డైట్‌లో సోమవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. కాబోయే ఉపాధ్యాయులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సత్ప్రవర్తనతో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. పిల్లలపై లైంగిక వేధింపుల ఘటనలు పెరుగుతున్నాయని... దగ్గర బంధువులు, బాగా తెలిసిన వారే ఇటువంటి అఘాయిత్యాలకు ఎక్కువగా పాల్పడుతున్నారని తెలిపారు. ఈ విషయమై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. డైట్ ప్రిన్సిపల్ సామా సుబ్బారావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నూతనంగా ఎంపికైన సభ్యులు

కో ఆపరేటివ్ సర్వీసెస్ కార్యవర్గం ఎన్నిక

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: కో ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా యూనిట్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ దాసరి వేణుగోపాల్, అసోసియేట్ అధ్యక్షుడిగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ టి.మారుతిబాబు, ఉపాధ్యక్షుడిగా కట్టా అశోక్‌కుమార్, కార్యదర్శిగా డి.థామస్, సంయుక్త కార్యదర్శులుగా కె.అనురాధ, కె.మురళి; కోశాధికారిగా మక్కెన ఉదయ్‌కిరణ్, కేడర్ కార్యదర్శులుగా పవన్ కల్యాణ్, సుకన్య ఎంపికయ్యారు. ఎన్నికల అధికారిగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్.మల్లికార్జున వ్యవహరించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ నర్రా సురేంద్రబాబు పర్యవేక్షించారు.

అయిదుగురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

● 384 గ్రాముల బంగారం స్వాధీనం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో నమోదైన చోరీ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ సీహెచ్.రాజా స్టేషన్‌లో సోమవారం వివరాలు వెల్లడించారు. మచిలీపట్నం పరాసుపేట ప్రాంతంలోని ఓ ఇంట్లో 220 గ్రాముల బంగారం చోరీకి గురైంది. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి బాలబోయిన రమేష్ అలియాస్ విక్రమ్ ఒంగోలులో ఉన్నట్లు తెలుసుకుని అతనితో పాటు కె.రఘునాథ్, షేక్ ఆమతుల్ ఖాదరి అలియాస్ బబ్లు, ఆర్.అయ్యప్ప, ఎ.ఉదయ్ కిరణ్‌లను అరెస్టు చేశారు. మచిలీపట్నం, పెనమలూరు పరిధిలోని పోరంకి, నెల్లూరు జిల్లాలోని వేదాయపాలెం, గుంటూరు జిల్లాలోని నగరంపాలెం, పట్టాభిపురం ప్రాంతాల్లోనూ చోరీలకు పాల్పడినట్లు తేలింది. వారి నుంచి 384.9 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు రమేష్ ఉదయం పూట రెక్కీ నిర్వహించి సీసీ కెమెరాలు తొలగించేవాడని... చోరీ సొత్తును రఘునాథ్ ద్వారా విక్రయించేవాడని డీఎస్పీ తెలిపారు.

రైల్వేట్రాక్‌పై యువకుడి మృతదేహం లభ్యం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గజ్జలకొండ రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్‌పై యువకుడి మృతదేహం లభ్యమైంది. రైల్వే ఏఎస్సై వెంగళరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వేట్రాక్‌పై సోమవారం ఉదయం స్థానికులు యువకుడి మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతుడు పశ్చిమ బెంగాల్‌కి చెందిన సుమిత్ (35)గా ప్రాథమిక విచారణలో తేలింది. ఆదివారం అర్ధరాత్రి గుంటూరు నుంచి నంద్యాల వెళ్లే రైలునుంచి జారిపడి ఉండవచ్చని ఆయన తెలిపారు. ప్రమాదవశాత్తు జారిపడ్డాడా? లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నంద్యాల రైల్వే హాస్పిటల్‌కు తరలించినట్లు ఏఎస్సై తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

PROPERTY FOR SALE

CRDA approved East gated plot sale Vertex Capital namburu, Amaravati 29000/- yard 89782 82072 Watsup owner.

JOBS

ఒంగోలు, త్రోవగుంట ఆటోనగర్ ఎదురు హీరోస్పేర్ పార్ట్స్ డిస్ట్రిబ్యూటర్ ఆఫీసునందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ స్టాఫ్ కావలెను. . 91548 82189, 91548 82192.

ఒంగోలులోని చైతన్యహైస్కూల్ (E.M)లో నర్సరీ to X వరకు బోధించుటకు టీచర్లు, ఆయాలు, డ్రైవర్లు కావలెను. 9177014253, 7780779680.

నెల్లూరులోని ప్రముఖ మాల్‌లో క్రింది సిబ్బంది కావలెను. లాండ్రీ సూపర్‌వైజర్: ఆటోమేటిక్ వాషింగ్ మిషన్‌లో యూనిఫార్మ్స్ వాషింగ్,ఇస్త్రీ చేయుటలో మంచి అనుభవము ఉండవలెను. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ :ఎత్తు 5'8 Ft (పురుషులు), 5.4 Ft. (స్త్రీలు) మంచి జీతం, PF, ESI, గ్రాట్యూటీ, వార్షిక బోనస్ ఇవ్వబడును. దూరప్రాంత అభ్యర్థులకు ఉచిత బ్యాచిలర్ వసతి, భోజనం కలదు. Cont: 79977 33000, 77949 99837

ఒంగోలు ప్రముఖ డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు అసిస్టెంట్స్ స్త్రీలు & PROS కావలెను. ఒంగోలు స్థానికులు మాత్రమే. సెల్: 9182484425.

శ్రీరామ్ చిట్స్ ఒంగోలు బ్రాంచ్ నందు పని చేయుటకు మార్కెటింగ్ & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ: 16 వేలు + ఇన్సెంటివ్స్.అ:ఏదైనా డిగ్రీ. టూవీలర్ తప్పనిసరి. వ: 32సం॥లోపు. సంప్ర॥9849824191

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

పవర్‌ప్లాంటు నందు B.Tech, డిప్లొమా, డిగ్రీ (All) స్త్రీ/పు కావలెను. జీ: 18-35 వేలు. రూమ్ + మీల్స్ ఫ్రీ. సంప్ర: 9959566264.

FACULTY/ TEACHERS

అనంతపురం టౌన్ రఘుసైనిక్ స్కూల్ నందు High School English & SpokenEnglish అనుభవంకల్గినటీచర్స్‌కావలెను. ✆7981045257

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మార్కాపురం
•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

గిద్దలూరు వైద్యశాల అభివృద్ధికి నిధులివ్వండి

వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిసిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, తదితరులు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు వైద్య విధాన పరిషత్ 100 పడకల వైద్యశాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం విజయవాడలో వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిసి విన్నవించారు. కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని, కంభం వైద్యశాలకు అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటు కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, యర్రగొండపాలెం తెదేపా ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు.

మార్కాపురం జిల్లా ఏర్పడితే శ్రీశైలాన్ని కలపాలి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తే దానిలో పుణ్యక్షేత్రమైన శ్రీశైలాన్ని కలపాలని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. ప్రస్తుతం నల్లమల అడవిలో శ్రీశైల శిఖరం ప్రకాశం జిల్లా వై.పాలెం మండలంలో కలిసి ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం శ్రీశైలాన్ని మార్కాపురం జిల్లాలో కలిపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కర్నూలు జిల్లా వాసులు శ్రీశైలం వెళ్లాలంటే దోర్నాల మీదుగా వెళ్లాలి. కర్నూలు, నంద్యాల వాసులకు శ్రీశైలం దూరంగా ఉందన్నారు. దోర్నాల, వై.పాలేనికి శ్రీశైలం దగ్గరగా ఉందన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని మార్కాపురంలో కలిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు మేలు చేసేలా ప్రభుత్వ పథకాలు ఉండాలన్నారు.

శ్మశాన వాటికల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

ఈనాడు కథనాలకు స్పందన

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సాయిబాలాజీ సమీపంలోని సత్య హరిశ్చంద్ర హిందూ శ్మశాన వాటికలో ఉన్న చిల్లచెట్లను అధికారులు జేసీబీ యంత్రంతో తొలగించారు. మృతి చెందిన వారిని ఖననం, దహనం చేసేందుకు కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 'ఈనాడు', 'ఈటీవీ'లో 'అంత్యక్రియల వేళ ఆవేదన' అనే శీర్షికన శనివారం కథనం రావడంతో మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు స్పందించారు. ఆదివారం ఉదయం శ్మశానం వద్దకు వెళ్లి పరిశీలించారు. జేసీబీ, డోజర్ యంత్రాలతో దగ్గరుండి ఆవరణలోని పిచ్చి మొక్కలు మొత్తం తొలగించారు. ఇక నుంచి ప్రతి శనివారం అన్ని శ్మశాన వాటికలను బాగుచేసే కార్యక్రమాన్ని చేపడతామని ఈ సందర్భంగా కమిషనర్ తెలియజేశారు. అంతేకాకుండా అందుబాటులో ఉన్న నిధుల లభ్యతను బట్టి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. నీరు, మరుగుదొడ్లు, కర్మకాండలు నిర్వహించుకునేందుకు షెడ్లు వంటి ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు.

శ్మశానాన్ని శుభ్రం చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ నారాయణరావు

వృద్ధుల సంక్షేమం మనందరి బాధ్యత

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంక్షేమం మన అందరి బాధ్యత అని మండల లీగల్ సర్వీసెస్ ప్యానెల్ న్యాయవాది మొగల్ అన్వర్‌బేగ్ అన్నారు. శివారులోని పోలేరమ్మ దేవస్థానం సమీపంలోని హోంగార్డు కాలనీలో వెల్ఫేర్ చట్టం-2007 అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్జీవో సభ్యుడు అనిల్‌రాజు, సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సరిపోని ఆదాయం.. సమకూరని సౌకర్యాలు

అభివృద్ధికి దూరంగా నగర పంచాయతీ

విశ్వనాథపురంలో కల్వర్టు నిర్మించాల్సిన కూడలి

నగర పంచాయతీలోని వార్డులు : 20	
జనాభా: 38,000	శివారు కాలనీల్లోని జనాభా : సుమారు 15,000

న్యూస్‌టుడే, పొదిలి: పొదిలి నగర పంచాయతీగా రూపాంతరం చెంది ఏడేళ్లు కావస్తున్నా మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు నామమాత్రంగానే ఉంటున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు తగినట్లుగా అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీటి కుళాయిలు లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు.

స్టార్టప్ గ్రాంటూ మంజూరు కాలేదు

జిల్లాకు నడికూడలిగా పొదిలి ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం వెనుకబడే ఉంది. నగర పంచాయతీకి ఏటా పన్నులు, ఇతరత్రా ఆదాయం రూ. రెండు కోట్ల వరకు రాబడి రావాల్సి ఉంది. అందులో సరాసరి రూ. 1.30 కోట్ల వరకు వసూలు అవుతోంది. నగర పంచాయతీగా మారిన తరువాత స్టార్టప్ గ్రాంట్ మంజూరు కాలేదు. దీంతో ఏ పని చేయాలన్నా నిధుల కొరతతో అధికారులు ముందుకెళ్లలేకపోతున్నారు. కేంద్రం ప్రభుత్వం ఎన్నికలు జరిపితేనే ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేస్తుంది. ఎన్నికలు జరగకపోవడంతో ఆ నిధులు సైతం మంజూరు కాలేదు.

ముందుకుసాగని అమృత్ పథకం...

పొదిలి నగర పంచాయతీలో తాగునీటి అవసరాలు తీర్చేందుకు సుమారు 130 కోట్లతో అమృత్ పథకం మంజూరైంది. రామతీర్థం నుంచి పైపులైను ద్వారా నీటిని పొదిలికి రప్పించి ఫిల్టర్‌బెడ్లు, ఓవర్‌హెడ్ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రతిపాదించారు. మూడేళ్లుగా కార్యరూపం దాల్చకపోవడంతో ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీటి అవసరాలు తీరడం లేదు. దర్శి నుంచి వచ్చే నీరే వారానికి రెండుసార్లు ఆయా ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు.

ప్రతిపాదనల దశలోనే రహదారి విస్తరణ...

పొదిలి పట్టణంలో రహదారి విస్తరణ, ఇరువైపుల మురుగు కాలువల విభాగిని, నిర్మాణం కోసం రూ. 32 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు తయారుచేశారు. ఆ నిధులు మంజూరైతే ఆర్ అండ్ బీ అతిథి గృహం నుంచి మార్కాపురం అడ్డరోడ్డు వరకు రహదారిని విస్తరించాల్సి ఉంది. ఈ పనులు జరిగితే పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. అధికారులు కనీస సౌకర్యాల విషయమై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు కంభం విద్యార్థిని

కంభం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని **గోసుల సాక్షి** రగ్బీ క్రీడలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సైమన్ విక్టర్ సోమవారం తెలిపారు. కర్నూలులోని ఆదర్శ విద్యా మందిర్‌లో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపినట్లు చెప్పారు. డిసెంబర్ నెలలో ముంబై నగరంలో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థినిని ప్రిన్సిపల్, అధ్యాపకులు తిరుమలయ్య, ఆర్.శేషకుమారి, తదితరులు అభినందించారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

రాచర్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఆరవీటి కోట, కొత్తూరు ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో -1 మొయినుద్దీన్ సోమవారం తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలు, పలు రకాల దస్త్రాలు పరిశీలించారు. బోధనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు.

గిద్దలూరు పాతాళనాగేశ్వరస్వామి ఆలయంలో..

మార్కాపురం పట్టణంలో ..

రాచర్ల : పూజలందుకున్న సిద్ది భైరవేశ్వర స్వామి

మార్కాపురం పట్టణం: జగదాంబ అమ్మవారు

పొదిలి శివాలయంలో రావిచెట్టు వద్ద..

శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

రాచర్ల : పూజలందుకున్న స్వామివారు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: మొక్షగుండం ముక్తీశ్వరక్షేత్రం, పిటికేశ్వరాలయం, వ్యాఘ్రమల్లేశ్వరాలయం, ఒందుట్లలోని భృగుమహేశ్వరాలయం, తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ● పొదిలి: పొదిలిలోని శ్రీపార్వతి సమేత నిర్మమహేశ్వరస్వామిని భక్తులు దర్శించుకున్నారు. దేవస్థానం ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ● గిద్దలూరు పట్టణం: గిద్దలూరు పురపాలకంలోని పాతాళనాగేశ్వరస్వామి, ముండ్లపాడు భవానీశంకరాలయం, కృష్ణంశెట్టిపల్లె ఎగువ, దిగువ భీమలింగేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక అభిషేక పూజలు చేపట్టారు. ● రాచర్ల: సత్యవోలులోని రామలింగేశ్వరాలయంలో శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ● త్రిపురాంతకం గ్రామీణం: త్రిపురాంతకంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామివారి ఆలయం, దూపాడులోని చంద్రమౌళీశ్వర స్వామివారి ఆలయంలో మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాల ఈవో అనిల్, ప్రధాన అర్చకులు విశ్వనాథ శాస్త్రి, ప్రసాద్ శర్మలు వేద మంత్రాలతో స్వాగతం పలికారు.

త్రిపురాంతకంలోని ఆలయంలో మహిళల పూజలు

పేదల సంక్షేమానికి నిరంతర కృషి

పొదిలి, న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఆయన జన్మదిన వేడుకలను పొదిలిలో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఇంటి వద్ద నారాయణరెడ్డి కేక్ కత్తిరించారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. కొత్తూరులో ఏఎంసీ ఛైర్మన్ సయ్యద్ ఇమాంసాహెబ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కత్తిరించారు. కార్యక్రమాల్లో తెదేపా నాయకులు అంజిరెడ్డి, పిన్నిక మధుసూదనరావు (ఏపీఆర్ఎస్‌ఏ జిల్లా అధ్యక్షులు), నాగేశ్వరరావు, వి.అనిల్, ఖుద్దూస్, వెంకట్రామయ్య, వెంకటేశ్వరరెడ్డి, రసూల్, యాసిన్, ఓబులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని తన నివాసం వద్ద ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, డ్వాక్రా, మెప్మా సిబ్బంది శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాణం ఉన్నంత వరకు ప్రజా సంక్షేమానికి, కార్యకర్తలు, నాయకుల కోసమే పని చేస్తానని ఉద్వేగంగా చెప్పారు. అంతకు ముందు తనకు అభినందనలు తెలిపేందుకు వచ్చే వారంతా పూలదండలు, బొకేలు కాకుండా పుస్తకాలు, పెన్నులు తేవాలని చెప్పడంతో దానికి తగ్గట్లే వాటితోనే ఆయనకు శుభాకాంక్షలు చెప్పడం గమనార్హం.

పేదలకు చీరలు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి, భాస్కర్ దంపతులు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: మండలంలోని కాట్రకుంట నుంచి వెలిగొండ ఆలయం వెళ్లే రహదారి అధ్వానంగా ఉన్నాయి. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – రామయ్య, కాట్రకుంట

✓: ఆలయం వెళ్లే రహదారి మరమ్మతులు త్వరలోనే పనులు చేపడతాం. – శ్రీదేవి, ఈవోఆర్డీ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే:

?: పట్టణంలో పందుల బెడద ఎక్కువగా ఉంది. అపరిశుభ్రత పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. – ఎస్కే.రఫీ, ఇందిరానగర్

✓: పందుల యజమానులకు నోటీసులు ఇచ్చి వారితో సమావేశం నిర్వహించి సమస్య లేకుండా చేస్తాం. – రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి

అర్ధవీడు, న్యూస్‌టుడే:

?: మొహిద్దీన్‌పురం కొత్త చెరువు అలుగు వద్ద కంపచెట్లు పెరిగి ఇబ్బందిగా మారింది. నీరు నిలిచి దుర్గంధం వ్యాపిస్తోంది. కంపచెట్లు తొలగించి సమస్య పరిష్కరించాలి. – ఆంజనేయులు, అర్ధవీడు

✓: సిబ్బందిని పంపించి మొత్తం పరిశీలిస్తాం. కంపచెట్లు తొలగించి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం. – నీటి పారుదలశాఖ జేఈ శ్రీనునాయక్, అర్ధవీడు.

శుద్ధజలం.. ఒట్టి మాటేనా..

మోట్ల మల్లికార్జునపురం ఏపీ ఆదర్శ పాఠశాల, వసతి గృహంలోని శుద్ధజల ప్లాంట్లు మరమ్మతులకు గురయ్యాయి. వాటిని బాగు చేయించకపోవడంతో తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో నాడు-నేడు కార్యక్రమంలో అందించిన ఆర్‌వో ప్లాంటు పనిచేయడంలేదు. అలాగే పాఠశాల పరిధిలోని బాలికల వసతి గృహంలోని ఆర్‌వో ప్లాంటు చెడిపోయింది. దీంతో 600 మంది విద్యార్థులు బోరు నీటినే తాగాల్సి వస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాటిని బాగు చేయించి వినియోగంలోకి తేవాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

అడవి కాదు.. మన ఆసుపత్రే..!

కొనకనమిట్ల ప్రాథమిక ఆసుపత్రి కేంద్రం ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. దోమలతో పాటు విష పురుగులు, పాముల సంచారం పెరిగిందని, స్వచ్ఛతకు ప్రాధాన్యమివ్వాల్సిన ఆసుపత్రిలోనే ఈ పరిస్థితి ఉండడం ఏమిటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగులకు తాగునీరు అందించే ట్యాంక్‌చుట్టూ అపరిశుభ్రత నెలకొన్నా పట్టించుకునే వారు లేకపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోగులకు సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొనకనమిట్ల

చిన్నపరెడ్డి ఎన్నిక ఏకగ్రీవం

తర్లుపాడు, న్యూస్‌టుడే: తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడిగా పోతలపాడుకు చెందిన సీనియర్ నాయకుడు **ఉడుముల చిన్నపరెడ్డిని** సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడిగా ఆయన వరుసగా మూడోసారి ఎన్నికయ్యారు.

కేంద్రీకృత వంటశాలల ఏర్పాటు తగదు

ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు ప్రభుత్వం కేంద్రీకృత వంటశాలలను ఏర్పాటు చేయడం తగదని సీటు డివిజన్ నాయకుడు టి.ఆవులయ్య అన్నారు. ఆయన సోమవారం గిద్దలూరు మండలంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు తహసీల్దారు కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్రీకృత వంటశాలల ఏర్పాటుతో మధ్యాహ్న భోజనం కార్మికులకు ఉపాధి లేకుండా పోతుందన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీటు మండల కన్వీనర్ బి.నరసింహులు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు ఎన్.లక్ష్మీదేవి, ఎ.కుమారి, టి.నరసమ్మ పాల్గొన్నారు.

బస్సులు లేక విద్యార్థుల ఇక్కట్లు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: తర్లుపాడు మండలంలోని పలు గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్(ఎంపీజే)నాయకులు సోమవారం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. సూరేపల్లి, బుడ్డపల్లి, జగన్నాథపురం, తుమ్మలచెరువు విద్యార్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షులు ఎస్‌కె.నాగూర్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల గోడు పట్టించుకోండి

పెద్దదోర్నాల: దివ్యాంగులకు మెడికల్ సర్టిఫికెట్లు అందించేందుకు ఏర్పాటు చేసిన స్లాట్ బుకింగ్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో దివ్యాంగులు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారని వాటిని పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సోమవారం తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.

సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయుల నిరసన

అర్ధవీడు: తాత్కాలిక ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అర్ధవీడు బాలుర గురుకులం ఉపాధ్యాయులు సోమవారం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు.

విద్యార్థులకు రాతపుస్తకాల పంపిణీ

పొదిలి: మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదినం సందర్భంగా ఏఎంసీ ఛైర్మన్ సయ్యద్ ఇమాంసాహెబ్ తెదేపా నాయకులు పొదిలి ప్రకాష్‌నగర్‌లో విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.

సర్వేలు చేయడంలో నిర్లక్ష్యం వద్దు

కంభం: ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని మార్కాపురం డివిజనల్ అభివృద్ధి అధికారి బాలునాయక్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, వెల్ఫేర్ సహాయకులు, మహిళా పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు.

రహదారి నాణ్యత పరిశీలన

రాచర్ల, న్యూస్‌టుడే: మండలంలోని సత్యవోలు నుంచి కాల్వపల్లి మీదుగా రాచర్ల వరకూ 5.67 కిలో మీటర్ల మేర రూ. 4.20 కోట్లతో రహదారి నిర్మించారు. దీని నాణ్యతను నేషనల్ క్వాలిటీ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ సోమవారం పరిశీలించారు.

రైతుల అభ్యున్నతికి కృషి

త్రిపురాంతకం గ్రామీణం: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాయని డివిజన్ కోఆపరేటివ్ అధికారి రాజశేఖర్ అన్నారు. త్రిపురాంతకంలో సోమవారం అఖిల భారత సహకార వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ● రాచర్ల: మండలంలోని రామాపురం ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఛైర్మన్ ఆధ్వర్యంలో మేడంవారిపల్లి గ్రామంలోని గోడౌన్ వద్ద సోమవారం ఎరువులు పంపిణీ చేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయాలు

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: త్రిపురాంతకం మండలంలో రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. గణపవరం సమీపంలోని దయ్యపువాగు వద్ద మేడపి వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం, మార్కాపురం వైపు వెళుతున్న కారు ఎదురెదురుగా ఢీకొనడంతో మేడపికి చెందిన బి.నరసింహారావుకు తీవ్ర గాయాలయ్యాయి. ● గణపవరానికి చెందిన జి.పెద్ద సుబ్బారెడ్డి గణపవరం మెట్ట వద్ద జాతీయ రహదారిపై నడుచుకుంటూ వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పెద్ద సుబ్బారెడ్డికి తీవ్ర గాయాలు కాగా త్రిపురాంతకంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

నిధుల దుర్వినియోగంపై పలువురిపై కేసు నమోదు

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: తర్లుపాడు మండలం బుడ్డపల్లి గ్రామానికి చెందిన దేవండ్ల శ్రీను అనే యువకుడు బజాజ్ ఆటో ఫైనాన్స్‌లో పని చేస్తూ వసూలైన నగదు రూ. 6.4 లక్షలను కాజేశాడు. దీంతో సంస్థ సిబ్బంది నాగిశెట్టి లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదుబాబు దెలిపారు.

● చీటీ డబ్బులు పాడుకొని రూ. 3.8 లక్షలు తిరిగి చెల్లించలేదని సింగరి కోటేశ్వరరావు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దీంతో జక్కా శ్రీకాంత్ అనే వ్యక్తిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

● తిరిగి ఇస్తానని చెప్పి తీసుకున్న సుమారు రూ. 10లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, లక్ష నగదు తిరిగి చెల్లించలేదని పట్టణంలో దేవడ్ల సుజాత అనే మహిళ ఫిర్యాదు ఇచ్చారు. దీంతో జంకే కోటేశ్వరరావు అనే వ్యక్తిపై పట్టణ ఎస్ఐ సైదుబాబు కేసు నమోదు చేశారు.

సర్కారు బడుల్లో సమస్యలు పరిష్కరించాలి

బేస్తవారపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న పలు సమస్యలపై అధికారులు చర్యలు తీసుకోవాలంటూ బేస్తవారపేట సర్పంచి తండ్రి బుద్దుల ప్రేమానందం సోమవారం మద్యం మత్తులో ఎంఈవో కార్యాలయం ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సమస్యలను కూడా ప్రస్తావించారు. సమస్యలను రాతపూర్వకంగా అందిస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంఈవోలు అతనికి నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించేశారు.

గంజి వార్చని అన్నంలో పోషకాలు అధికం

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేసే ఫోర్టిఫైడ్ బియ్యంలో మంచి పోషకాలు ఉంటాయని విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ ప్రోగ్రాం అసోసియేట్ వి.శ్యాంబాబు తెలిపారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ పట్ల మండలంలోని రామసముద్రం జడ్పీ పాఠశాలలో ఎంఈవో-2 టి.రాజశేఖరెడ్డి, హెచ్‌ఎం సీహెచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాటా ట్రస్టు వారి సహకారంతో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. వంట చేసేటప్పుడు బియ్యాన్ని ఒకసారి కడిగి గంజి వంచకుండా మగ్గించాలని ఆయన వివరించారు.

అవగాహన కల్పిస్తున్న ఎంఈవో రాజశేఖరెడ్డి

కంకర దారులు.. ప్రయాణానికి కష్టాలు

● మరమ్మతులు చేపట్టని అధికారులు

న్యూస్‌టుడే, రాచర్ల, కంభం:

డివిజన్లో రహదారులు సకాలంలో మరమ్మతులకు నోచుకోక పోవడంతో వాహనదారులకు, పాదచారులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఇందుకు ఉదాహరణగా రాచర్ల, కంభం, గిద్దలూరు తదితర ప్రాంతాల్లోని రహదారులను పేర్కొనవచ్చు.

అధ్వానంగా అక్కపల్లి రహదారి

తవ్వి ఏళ్లు గడుస్తున్నా..

రాచర్ల మండలం అక్కపలి నుంచి గిద్దలూరు - ఆకవీడు రహదారి ఉన్న రోడ్డును అధికారులు తవ్వి ఏళ్లు గడుస్తున్నా దాన్ని బాగు చేయలేదు. గుంతలతో ఉన్న దారిని తవ్వి కంకర తేలేలా చేశారు. దాంతో ఆ రోడ్డులో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు కిలో మీటరు మేర అధ్వానంగా ఉంది. ఈ రోడ్డులో నిత్యం వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. బాగున్న రోడ్డును పాడుచేశారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నెమలిగుండ్ల వెళ్లేందుకు ఆధారం

ప్రతి శనివారం నెమలిగుండ్ల రంగనాయక స్వామి దర్శనానికి పదుల సంఖ్యలో వాహనదారులు ఈ దారిలోనే రాకపోకలు సాగిస్తుంటారు. అనుములపల్లి చెరువు వద్ద నుంచి పలుగుంటిపల్లికి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. కంకర పరిచి వదిలేశారు. ఈ దారిలోనూ వాహనదారులు, పాదచారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు.

ఇంకెప్పుడు పూర్తిచేస్తారో..

కంభం నుంచి గిద్దలూరు వెళ్లే రోడ్డులో సంగపేట వద్ద, కంభం మండలం రావిపాడు నుంచి ఔరంగాబాద్ వెళ్లే రోడ్డు, బేస్తవారపేట మండలం బార్లకుంట నుంచి బాలీశ్వరాపురం వెళ్లే రహదారులు బాగు చేసేందుకు కొన్నేళ్ల కిందట కంకర పరిచి వదిలేశారు. ఇప్పటికీ నిర్మాణాలు పూర్తి కాలేదు. ఆ దారుల్లో ప్రయాణించేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్లను బాగు చేయించాలని కోరుతున్నారు. అక్కపల్లి రోడ్డును బాగు చేయించేందుకు ప్రతిపాదనలు పంపించినట్లు పీఐయూ జేఈ సుబ్బారావు తెలిపారు.

జూదరుల అరెస్ట్

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు ఆర్టీసీ డిపో సమీపంలోని ఓ గృహంలో జూదం ఆడుతున్న ఆరుగురిని గిద్దలూరు సీఐ సురేష్ ఆధ్వర్యంలో దాడిచేసి పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద రూ. 1.35లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. జూదం ఆడితే శిక్ష తప్పదన్నారు.

వాహనచోదకులు శిరస్త్రాణం ధరించాలి

పొదిలి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని పొదిలి ఎస్సై వి.వేమన స్థానికంగా తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మంది తలకు గాయాలై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.

CHANGE OF NAME
I, MANI CHAITHANYA PATTIKONDA S/o JAYAPRASAD PATTIKONDA. Aged about 45 Years. Hindu, R/o Spring Board Academy. Opp: Market Yard. Giddalur Town, Giddalur Mandal, Prakasam District. Pin Code- 523 357. Declare that I have changed my Name from MANI CHAITANYA PATTIKONDA as MANI CHAITHANYA PATTIKONDA for all Purpose.

(c) eenadu

కనిగిరి

•కనిగిరి •దర్శి •కొండపి

ఫోన్ కొట్టు.. సమస్య చెప్పు!

☛ నేడు కనిగిరి ఆర్టీసీ డీఎంతో 'ఈనాడు' ఆధ్వర్యంలో ఫోన్‌ఇన్

మీ గ్రామానికి ఆర్టీసీ బస్సులు రావడం లేదా..? గతంలో ఉన్న సర్వీసులు మధ్యలోనే ఆగిపోయాయా? రిక్వెస్టు స్టాపు వద్ద బస్సులు నిలపడం లేదా..? పాఠశాల, కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేక సర్వీసులు నడపడం లేదా? ఉచిత బస్సు పథకం అమలు ఎలా జరుగుతుంది..? దూర ప్రాంతాలకు అవసరమైన బస్సుల సమాచారం సరిగా లభిస్తుందా? ఇలా.. కనిగిరి ఆర్టీసీ డిపో పరిధిలో ఏ ఇబ్బందులున్నా నేరుగా డీఎం సయనాబేగంతో చెప్పవచ్చు. అందుకు 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించే ఫోన్‌ఇన్ కార్యక్రమం దోహదపడుతుంది. ఇంకెందుకు ఆలస్యం.. ఫోన్ కొట్టండి.. మీ సమస్యలేమిటో డీఎంకు చెప్పండి.

ఫోన్ ఇన్ తేదీ: నవంబరు 18, 2025 (మంగళవారం)
సమయం: ఉదయం 10.30 నుంచి 11.30గం॥ల వరకు
చేయాల్సిన ఫోన్ నంబర్: 99592 25701

పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.320

టంగుటూరు: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో సోమవారం కిలో గరిష్ఠ ధర రూ.320 పలికింది. చిర్రికూరపాడు, జయవరం, సాదువారిపాలెం, ఆలకూరపాడు, మల్లవరప్పాడు గ్రామాలకు చెందిన రైతులు 843 బేళ్లను తీసుకురాగా..624 బేళ్లను కొనుగోలు చేశారు. 219 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. కనిష్ఠ ధర రూ.50, సరాసరి ధర రూ.153 పలికినట్లు వేలం కేంద్ర నిర్వహణాధికారి ఆట్టూరి శ్రీనివాసరావు తెలిపారు. ◗ కొండపి గ్రామీణం: కొండపి పొగాకు వేలం కేంద్రంలో సోమవారం 283 బేళ్ల తిరస్కరణకు గురయ్యాయని వేలం కేంద్ర నిర్వహణాధికారి జి.సునీల్ తెలిపారు. పెరిదేపి, మిట్టపాలెం, ముప్పరాజుపాలెం, అనకర్లపూడి గ్రామాలకు చెందిన రైతులు 1,289 బేళ్లను తీసుకురాగా..1,006 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ఠ ధర రూ.320, కనిష్ఠ ధర రూ.50, సరాసరి ధర రూ.157 పలికింది.

ఆసుపత్రిలో వసతుల కల్పనకు వినతి

కనిగిరి, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను రాజధాని అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సోమవారం కలిశారు. కనిగిరి కమ్యూనిటీ వైద్యశాలలో వైద్యుల కొరత, అవసరమైన సేవల విస్తరణ, పరికరాలు లేకపోవడం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. వినతి పత్రం అందజేశారు. డయాలసిస్ సెంటర్‌కు నూతన భవనం కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దీనివల్ల కనిగిరి ప్రాంత ప్రజలకు మెరుగైన డయాలసిస్ సేవలందించవచ్చన్నారు. కనిగిరి ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై సమగ్ర నివేదిక అందజేశారు.

మంత్రి సత్యకుమార్‌యాదవ్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సింగరాయకొండ.. బెట్టింగ్ ముఠా అడ్డా!

న్యూస్‌టుడే, సింగరాయకొండ గ్రామీణం

ఒకప్పుడు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన క్రికెట్ బెట్టింగులు ప్రస్తుతం పల్లెలకు సైతం విస్తరించాయి. సింగరాయకొండలో బెట్టింగ్ ముఠాల ఆగడాలు పెరిగిపోవడంతో.. ఈ సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలతో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టి నిందితుల ఆట కట్టించేందుకు సిద్ధమయ్యారు. ఈ సమాచారం తెలుసుకున్న కొందరు ప్రధాన బుకీలు ఇతర రాష్ట్రాలకు పరారయ్యారు. మరికొందరు రాజకీయ నాయకుల అండదండలతో గ్రామాల్లో తిరుగుతున్నారు.

విద్యార్థులు, యువత, ఉద్యోగులే లక్ష్యంగా..

నిఘా

ప్రస్తుతం చాలా మందికి బెట్టింగ్ అనేది ఒక వ్యసనంగా మారిపోయింది. చరవాణుల్లో సంబంధిత యాప్‌లను డౌన్లోడ్ చేసుకుని యూపీఐ ద్వారా ఇళ్లలో ఉంటూనే పందేలు కాస్తున్నారు. కొందరు బ్యాంకు ఖాతాల ద్వారా వీటిని నిర్వహిస్తున్నారు. ప్రధాన బుకీలు, సబ్ బుకీలు, ఏజెంట్లు పర్యవేక్షిస్తూ తెర వెనుక నుంచి తతంగమంతా నడిపిస్తున్నారు. ఓడినా గెలిచినా ఆన్‌లైన్ ద్వారానే నగదు బదిలీ చేయించుకుంటున్నారు. డబ్బులు పోగొట్టుకున్న వారు అంతటితో ఆగకుండా ఎలాగైనా తిరిగి సంపాదించుకోవాలన్న కసితో భారీగా అప్పులు చేస్తున్నారు. విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు సైతం యాప్‌ల ద్వారా అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. వాటిని చెల్లించలేక చాలామంది చరవాణులు, ద్విచక్ర వాహనాలు, బంగారు నగలు, స్థలాలు, ఇళ్లను సైతం అమ్ముకుంటున్న ఉదంతాలు నిత్యం వెలుగుచూస్తున్నాయి.

ప్రత్యేకంగా గదులు నిర్మించి..

సింగరాయకొండ మండలంలో కొందరు ప్రధాన బుకీలు అడ్డదారిలో భారీగా ఆస్తులు సమకూర్చుకున్నారు. ప్రధాన కూడళ్లలో బహుళ అంతస్తులు, నివాస స్థలాలు బహిరంగ మార్కెట్ కన్నా రెట్టింపు ధరలకు బినామీ పేర్లతో కొనుగోలు చేసినట్లు సమాచారం. సింగరాయకొండ గోపాల్‌నగర్‌కు చెందిన వ్యక్తి టీ దుకాణం నిర్వహిస్తూ స్థానిక యువతను బెట్టింగు ఉచ్చులో దింపి భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టాడు. స్థానికంగా రెస్టారెంట్ నిర్వహిస్తున్న ఒక వ్యక్తి యువత, ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని రూ. కోట్లలో ఆస్తులు సంపాదించాడు. పాతసింగరాయకొండ గ్రామానికి చెందిన ముగ్గురు ప్రధాన బుకీలు బెట్టింగులకు అడ్డాగా గురుకుల పాఠశాల సమీపంలో గదులు నిర్మించి అమాయకుల నుంచి డబ్బులు దోచుకున్నారు.

కొందరిని అదుపులోకి తీసుకున్నాం..

మండలంలో బెట్టింగ్ ముఠాపై ప్రత్యేక నిఘా పెట్టాము. కొందరిని అదుపులోకి తీసుకుని తహసీల్దార్ వద్ద హాజరు పరిచాము. ప్రధాన బుకీలు పరారయ్యారు. వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుని అక్రమ ఆస్తులపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తాం. బాధితులు తమకు ఫిర్యాదు చేస్తే బుకీలపై కఠిన చర్యలు చేపడతాం. యువత, విద్యార్థులు క్రికెట్ బెట్టింగులు, ఆన్‌లైన్ జూదాలతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. –మహేంద్ర, ఎస్సై, సింగరాయకొండ

వచ్చే నెల 7న నూతన కమిటీ ఎన్నిక

దర్శి, న్యూస్‌టుడే: దర్శి తాలూకా ఎన్జీవో సంఘ నూతన కమిటీ నియామకానికి డిసెంబర్ 7వ తేదీన ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఈ నెల 30న దరఖాస్తుల స్వీకరణ చేపడుతున్నామన్నారు. పోటీ చేసే వారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

నీటి నిల్వ పనులకు ప్రాధాన్యం

హనుమంతునిపాడు: రానున్న ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనుల గుర్తింపుపై మండలంలోని నల్లగండ్ల గ్రామంలో సోమవారం లబ్ధిదారులు, రైతులతో సర్పంచి నారాయణమ్మ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రంగసుబ్బారాయుడు మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయోగపడే పనులు గుర్తించాలని సూచించారు. నీటి నిల్వకు కుంటలు, పూడికతీత తదితర పనులపై చర్చించారు. ఏపీవో నాయక్, పంచాయతీ కార్యదర్శి చాంద్ బాషా, క్షేత్ర, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించేందుకు కృషి

సి.ఎస్.పురం: బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలో భూములు కోల్పోతున్న అర్హులైన రైతులకు పరిహారం అందేలా చూస్తామని తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. తన కార్యాలయంలో రైతుల పరిహారం విషయమై జాతీయ రహదారి నిర్మాణ అధికారులతో సోమవారం చర్చించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని దస్త్రాలు సజావుగా ఉన్న రైతులకు పరిహారం వస్తుందన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు

తాళ్లూరు, న్యూస్‌టుడే: ఉద్యోగులందరూ బాధ్యతగా పని చేసి ప్రజలకు అవసరమైన సేవలందించాలని ఎంపీడీవో పి.అజిత సూచించారు. ఎటువంటి జాప్యానికి తావులేకుండా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మాధవరంలో స్వామిత్వ రెండోవిడత గ్రామసభను సోమవారం నిర్వహించారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఉద్యోగులంతా సమయపాలన పాటించాలన్నారు. ఎవరైనా నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు చేపడతామని హెచ్చరించారు. సర్పంచి టి.రేణుక, డిప్యూటీ ఎంపీడీవో మల్లీశ్వరి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కవి సమ్మేళనాలు

కనిగిరి, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో కవి సమ్మేళనం జరిగింది. విశ్రాంత ఎంఈవో, ప్రముఖ కవి కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, వ్యక్తిత్వ వికాసానికి గ్రంథాలయాల ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థులు, యువతీ యువకులు తమ మనోభావాలను కవితల రూపంలో తెలియజేయాలన్నారు. అలాంటి వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. కవులు కొండ్రెడ్డి నాగిరెడ్డి, రవికుమార్, షేక్ గయాజ్‌బాషా, పాలూరి శివప్రసాద్, రమణయ్యలు వారి కవితలతో అందరినీ ఆలోచింప జేశారు. ఈ సందర్భంగా కవులను గ్రంథపాలకుడు షేక్ అహ్మద్ షరీఫ్ సన్మానించారు.

దర్శి గ్రంథాలయంలో అందెశ్రీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కవులు, పాఠకులు

◗ దర్శి, న్యూస్‌టుడే: స్థానిక శాఖా గ్రంథాలయంలో కవి సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులకు వివిధ కవితలు వినిపించి, వాటి గురించి వివరించారు. అనంతరం వారితో చెప్పించారు. నిరక్షరాస్యుడైనా స్వయంకృషితో కవిగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించిన అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కవులు ప్రసాద్, రామారావులు తెలుగు భాష ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులకు క్యారెమ్స్ పోటీలు నిర్వహించారు. వైవీ. రెడ్డి, కోటయ్య, చించిలింగం, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, ఇతరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం..

వెలిగండ్ల: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వెలిగండ్ల గ్రంథాలయ ఆవరణలో గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, యువతీ యువకులు గ్రంథాలయాలకు నిత్యం రావాలన్నారు. పుస్తక పఠనం ద్వారా తెలియని విషయాలు తెలుసుకోవచ్చన్నారు. ప్రధానోపాధ్యాయుడు పి.ఉమాపతి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, లత, ధనలక్ష్మి, రజిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిలో కవులకు సన్మానం

సందడిగా కార్తిక వనసమారాధన

చీమకుర్తి: దొనకొండ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రామతీర్థంలో సోమవారం నిర్వహించిన కార్తిక వనసమారాధన సందడిగా సాగింది. ముందుగా క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిల్లలు, మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలాక్సీ గ్రానైట్ యజమానుల సంఘం అధ్యక్షుడు శిద్దా సుధీర్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొగ్గవరపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై రెండు అర్జీలు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: హెచ్ఎంపాడులో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమంలో రెండు అర్జీలు అందాయని తహసీల్దారు ఎస్.నాగుల్‌మీరా తెలిపారు. పొలం సర్వే చేయాలని, ఇతరుల పేర్లతో ఆన్‌లైన్ చేసిన పొలాలపై దర్యాప్తుచేసి సరిదిద్దాలని కోరుతూ అర్జీలు దాఖలాయ్యాయి. పలుమార్లు దరఖాస్తులు అందజేసినా ఆన్‌లైన్‌లో ఇతరుల పేర్లతో ఉన్న భూములు అలాగే ఉంచారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

రాయితీపై పశువుల దాణా పంపిణీ

దర్శి, న్యూస్‌టుడే: మండలంలోని బొట్లపాలెంలో సోమవారం పశుపోషకులకు 50 శాతం రాయితీపై దాణా పంపిణీ చేశారు. మొత్తం 5 టన్నుల దాణాను దర్శి పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ పురుషోత్తంరాజు చేతులమీదుగా అందజేశారు. దీనిని పాడి రైతులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యుడు బసవయ్య, ఏహెచ్ఏలు గౌస్, రామాంజి తదితరులు పాల్గొన్నారు. ◗ తాళ్లూరు: తుపాను ప్రభావం కారణంగా పాడిరైతులు ఇబ్బందులకు గురయ్యారని, వారికి తోడ్పాటు అందిస్తూ ప్రభుత్వం యాభై శాతం రాయితీపై అధిక ప్రయోజనాలు చేకూర్చే దాణా అందజేస్తుందని పశు సంవర్ధకశాఖ ఏడీ పురుషోత్తం రాజు తెలిపారు. తాళ్లూరులో సోమవారం రైతులకు దాణాను పంపిణీ చేశారు. యాభై కిలోల బస్తా పూర్తి ధర రూ.1,110లు ఉండగా రాయితీపై రూ.555లకు అందజేస్తున్నామన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మళ్లీ తెప్పిస్తామన్నారు. జడ్పీటీసీ సభ్యుడు వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచులు కాలేషా, సుమలత, వైద్యులు ప్రతాప్‌రెడ్డి, పి.వంశీ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరులో రైతులకు దాణా బస్తాలు అందజేస్తున్న ఏడీ పురుషోత్తంరాజు

దులిపేసి.. ఉక్కిరిబిక్కిరి చేసి

రహదారులు పరిశుభ్రంగా ఉంటేనే ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. లేదంటే ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించాలంటే అసౌకర్యం కలుగుతుంది. దీనిపై అవగాహన లేని కొందరు వాహన చోదకులు కోడి వ్యర్థాలను రహదారులపైనే వేస్తున్నారు. టంగుటూరు టోల్‌ప్లాజా సమీపంలో సోమవారం ఓ వాహన చోదకుడు కోళ్లను విక్రయించిన అనంతరం వాహనం శుభ్రం చేస్తూ వాటి వ్యర్థాలను రోడ్డుపైనే వదిలేయడంతో ఆ మార్గంలో ప్రయాణికులు తీవ్ర దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరయ్యారు. –న్యూస్‌టుడే, టంగుటూరు

నడక.. మార్గం కానరాక!

దర్శి పట్టణ ప్రజలు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన ట్రాక్ అధ్వానంగా మారింది. కురిచేడు రోడ్డులో ఎన్టీఆర్ పార్కు సమీపంలో ఎర్ర చెరువు గట్టుపై ఉన్న ఈ మార్గం నిర్వహణ లోపంతో ఇరువైపులా పిచ్చి చెట్లు పెరిగి చిట్టడవిని తలపిస్తోంది. ట్రాక్ మొత్తం మూసుకుపోవడంతో ప్రజలు నడక సాగించటం కష్టంగా మారింది. దీంతో నిత్యం వ్యాయామానికి వచ్చే వారితో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఎవరూ తిరగడం లేదు. దీనిపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా చెట్లు తొలగించి నడకకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. –న్యూస్‌టుడే, దర్శి

వీధి దీపం.. వెలుగులు నిరంతరం

మండల కేంద్రమైన జరుగుమల్లి ఎస్సీ కాలనీలో విద్యుత్తు దీపాల నిర్వహణ సరిగా లేదు. సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇక్కడ ఏర్పాటు చేసిన వీధి దీపాలు గత కొద్ది రోజులుగా పగటి పూట సైతం వెలుగుతున్నాయి. దీని వల్ల పంచాయతీకి విద్యుత్తు బిల్లుల భారం పెరుగుతుంది. ఇప్పటికైనా వీధి దీపాలకు ఆన్‌ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి విద్యుల్లతను వివరణకోరగా.. వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, జరుగుమల్లి

దారి పక్కనే దాగిన ప్రమాదం

పీసీపల్లి మండలం పెదఇర్లపాడు నుంచి ఎంఎస్ ఎంఈ పార్కు, మాలకొండ పుణ్యక్షేత్రాలకు వెళ్లే ప్రధాన రహదారిలో ప్రమాదకరంగా పురాతన వ్యవసాయ బావి రహదారి పక్కనే ఉంది. ఇది కూడా పెదఇర్లపాడులోనే ఉంది. ఈ మార్గంలో నిత్యం అనేక వాహనాలు వెళుతుంటాయి. బావికి సమీపంలోనే మలుపు కూడా ఉంది. ఇక్కడ కనీసం సూచికలు ఏర్పాటు చేయలేదు. ఈ విషయంపై ఎంపీడీవో జీవీ.కృష్ణారావును వివరణ కోరగా.. పంచాయతీ కార్యదర్శితో చర్చించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, పీసీపల్లి

పొగాకు నారు.. ధరలకు రెక్కలు

కొండపి మండలంలో పొగాకు నారు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మొంథా తుపాను ప్రభావంతో రైతులు వేసిన పొగ నారు దిబ్బలు చాలా వరకు దెబ్బతిన్నాయి. దీంతో మిగిలిన రైతులు పొగాకు నారు మూట ధర విపరీతంగా పెంచేశారు. ప్రస్తుతం మూట నారు ధర రూ.6 వేల నుంచి 7 వేల వరకు పలుకుతుందని రైతులు చెబుతున్నారు. ఒక మూటలో రూ.2 వేల మొక్కలు ఉంటాయి. దీంతో ఒక్కొక్క మొక్క సుమారు రూ.3.50 వరకు పడుతుంది. ఇంత ధర గతంలో ఎప్పుడూ లేదని ఆందోళన చెందుతున్నారు. కొండపిలో నారుమూటలు తరలిస్తున్న ట్రాక్టర్ చిత్రమిది. –న్యూస్‌టుడే, కొండపి గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: హెచ్ఎంపాడు మండలంలోని వాలిచెర్ల - నందనవనం రహదారి చిల్లచెట్లతో మూసుకుపోయింది. ఎదురెదురుగా వాహనాలు వస్తే తప్పుకొనే పరిస్థితి లేదు. – ఎం.వెంకటరెడ్డి, వాలిచెర్ల

✓: రహదారి అంచుల్లో జంగిల్ క్లియరెన్స్‌కు అంచనాలువేసి పనులు చేపడతాం. –బ్రహ్మయ్య, పంచాయతీరాజ్ ఏఈ

?: కురిచేడు మండలంలోని పొట్లపాడు పంచాయతీలోని మొండెద్దుపాలెంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. – సుందర్‌రామిరెడ్డి, స్థానికుడు

✓: గ్రామంలో పరిశీలించి రెండు రోజుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. – వివేక్, పంచాయతీ కార్యదర్శి

-న్యూస్‌టుడే, హనుమంతునిపాడు, కురిచేడు

చెత్త తొలగింపు

స్పందనకు వందనం

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరాకాలనీలో చెత్తను డస్ట్ బిన్‌లో వేయకుండా కింద వేస్తున్న పరిస్థితిని 'చెత్త.. ఇలా వేస్తే ఎలా?' అనే శీర్షికన సోమవారం 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్ చెత్తను పూర్తిగా తొలగించి ఆ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెత్తను కింద పడవేయకుండా అక్కడ ఏర్పాటు చేసిన కుండీల్లో వేసి పరిశుభ్రతను పాటించాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు.

దేవస్థానం ఆదాయం రూ.3.17 లక్షలు

సి.ఎస్.పురం: మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం రూ.3,17,314 వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నరసింహబాబు తెలిపారు. దర్శన టిక్కెట్ల విక్రయం, లడ్డూ ప్రసాదం అమ్మకం, మహాప్రాకార నిర్మాణానికి, శాశ్వత అన్నదాన పథకానికి ఇచ్చిన విరాళాల ద్వారా ఈ మొత్తం సమకూరినట్లు ఆయన తెలిపారు. పామూరు మండలం చిలంకూరుకు చెందిన మిరియం రామారావు కుటుంబ సభ్యులు రూ.40 వేలు విరాళం అందజేసినట్లు ఈవో పేర్కొన్నారు.

సీఎస్‌పురం: భైరవకోన ఆలయాల వద్ద భక్తులు, పూజలందుకున్న త్రిముఖ దుర్గాంబ అమ్మవారు

హరహర మహాదేవ..

కార్తికమాసం ఆఖరి సోమవారం సందర్భంగా కనిగిరి, కొండపి, దర్శి నియోజకవర్గాల్లోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తరలివచ్చి దీపారాధనలు చేశారు. అర్చకులు ముందుగా శివునికి అభిషేకాలు నిర్వహించి, అనంతరం విశేష అలంకరణలు చేశారు. భక్తులు హరహర మహాదేవ.. శంభో శంకర అంటూ.. శివనామ స్మరణను మార్మోగించారు.

◗ జిల్లాలోని ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రం భైరవకోన భక్తులతో కిటకిటలాడింది. వాహనాల్లో అధిక సంఖ్యలో తరలి వచ్చారు. మహిళలు ఉపవాస దీక్షలతో దీపాలను వెలిగించారు. భక్తులు జలపాతం వద్ద స్నానాలు ఆచరించి కాలభైరవేశ్వరస్వామి, త్రిముఖ దుర్గాంబ, శివలింగాలను దర్శించుకున్నారు. ఈవో డి.వంశీకృష్ణారెడ్డి, సిబ్బంది పర్యవేక్షించారు. దాతలు భోజన వసతి కల్పించారు.

◗ పామూరులోని శ్రీవల్లీ భుజంగేశ్వర స్వామి దేవస్థానంలో దీపారాధన నిర్వహించారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నగరేశ్వర స్వామి వారికి మహా అన్నాభిషేకం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. దేవస్థాన కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

◗ కనిగిరి పట్టణంలోని కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానం, సాయిబాబా ఆలయం, పునుగోడు సిద్ధేశ్వరాలయం, చాకిరాల శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దొనకొండలోని కాశీవిశ్వేశ్వర స్వామి

◗ తాళ్లూరు మండలం శివరాంపురం పరిధి గుంటిగంగ కొండల్లో వెలసిన అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో 108 రకాలతో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులందరికీ తీర్థ, ప్రసాదాల పంపిణీతో పాటు అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. తాళ్లూరు, మాధవరం, గుంటిగంగ, లక్కవరం, బొద్దికూరపాడు, శివరాంపురం గ్రామాల్లోని ఆలయాల్లో శివనామస్మరణలతో మార్మోగింది.

◗ తూర్పుగంగవరంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. భక్తులందరికీ తీర్థ, ప్రసాదాలు అందజేశారు.

◗ ముండ్లమూరు మండలం మారెళ్ల, పోలవరం గ్రామాల్లోని ఆలయల్లో అభిషేకాలు, సహస్ర దీపోత్సవం నిర్వహించారు. ◗ దొనకొండ నాలుగు రోడ్ల సమీపంలో ఉన్న కాశీవిశ్వేశ్వరస్వామిని పూలు, పండ్లతో అలంకరించారు. భైరవానందస్వామి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. -న్యూస్‌టుడే, బృందం

పామూరులో నగరేశ్వర స్వామికి అన్నాభిషేకం

తాళ్లూరు: విశేష అలంకరణలో అగస్త్యేశ్వరుడు

స్వామియే శరణం.. సేవే మార్గం!

న్యూస్‌టుడే, కనిగిరి

అయ్యప్ప మాల ధరించిన భక్తులు 45 రోజుల పాటు కఠోర దీక్ష చేస్తారు. కనిగిరి మండలం, మున్సిపాలిటీలో ప్రతి సంవత్సరం వీరి సంఖ్య భారీగానే పెరుగుతోంది. ఇలా మాలధారణ చేసిన స్వాములకు పట్టణంలోని సాయిబాబా దేవస్థానంలోని అయ్యప్ప పీఠం కమిటీ అన్ని రకాల వసతులు కల్పిస్తుంది. సన్నిధానంలోనే మధ్యాహ్నం పూట భిక్ష సైతం ఏర్పాటు చేస్తూ సేవా మార్గంలో పయనిస్తుంది.

☛ 25 సంవత్సరాలుగా అయ్యప్ప మాలధారులకు అన్నదానం

నిత్యం 350 మందికి..

అయ్యప్ప పీఠం కమిటీ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణం చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన దాతలు 108 రోజుల పాటు భక్తులకు మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు చేస్తున్నారు. నిత్యం 350 మంది వరకు భక్తులు ఇక్కడికి వస్తుంటారు. దాతలు ఉదారంగా విరాళాలు ఇస్తున్నందున 25 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు పీఠం కమిటీ అధ్యక్షుడు సభ్యుడు బుజ్జి బాబు తెలిపారు. భిక్షకు ఏటా రూ. 25 లక్షల వరకు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తాను పది సంవత్సరాలుగా ఏటా ఒక రోజు రూ.15 వేలు స్వాముల భిక్ష కోసం ఇస్తున్నానని, దూర ప్రాంతాల నుంచి వచ్చే మాలధారులు ఇబ్బందులు పడకూడదనే తన వంతుగా సాయం చేస్తున్నట్లు ఓ దాత తెలిపారు.

భిక్ష చేస్తున్న అయ్యప్ప స్వాములు

ఏకలవ్య నగర్ వాసుల ఆందోళన

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని సోమవరప్పాడు పరిధి ఏకలవ్యనగర్‌లోని భూ సమస్యలు పరిష్కరించాలని అక్కడి కాలనీ పేదలు సోమవారం ఆందోళనకు దిగారు. రెండు బృందాలుగా తాళ్లూరు వచ్చి తహసీల్దారు బీవీ.రమణారావును కలిశారు. పట్టాల పంపిణీలో కొందరు అక్రమాలకు పాల్పడ్డారని, అడ్డుకోవాలని కోరారు. కొందరు ముందుగా ఒంగోలు వెళ్లి జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేసిన తర్వాత తాళ్లూరు వచ్చారు. ఎటువంటి ఆందోళనలు వద్దని తహసీల్దారు వారికి సూచించారు.

కాలనీవాసులతో మాట్లాడుతున్న తహసీల్దారు రమణారావు

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

అంజన్నకు లక్ష నాగవల్లీ దళార్చన

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఒంగోలు ఐశ్వర్యనగర్‌లోని సదరామ క్షేత్రం వార్షిక వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి వారికి లక్ష నాగవల్లీ దళార్చన వైభవంగా చేపట్టారు. వేడుక ప్రాధాన్యాన్ని వేద పండితులు తెలియజేశారు. శిష్ట్లా హనుమంతరావు దంపతులు పూజాదికాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాలక మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బాబా ఆలయ వేడుక...

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడులోని శ్రీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. బాబాను ప్రత్యేకంగా అలంకరించి, హారతులు సమర్పించారు. పారిశ్రామికవేత్త మట్టా వెంకటసుబ్బారెడ్డి, వెంకట రాధాకుమారి ఆధ్వర్యంలో హోమాలు, పూజలు జరిపారు. భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు.

సంతపేట సాయిబాబా మందిరంలో శివపార్వతుల కల్యాణం

సంతనూతలపాడులో పూజలందుకుంటున్న త్రిపురాంతకస్వామి

ఒంగోలులో కాశీవిశ్వేశ్వరుడి దర్శనానికి బారులు

శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహిళల దీపారాధన

పల్లకీ సేవలో కాశీవిశ్వేశ్వరుడు

కార్తిక సోమవారం... పోటెత్తిన భక్త జనం

కార్తికమాసం చివరి సోమవారం కావడంతో శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. వేకువ జాము, సాయంత్రం వేళల్లో మహిళలు దీపాలు వెలిగించి పూజలు చేపట్టారు. వివిధ మాలలు ధరించిన భక్తులు దర్శనాలకు బారులు తీరారు. సంతపేట సాయి బాబా మందిరంలో శివపార్వతుల కల్యాణం వైభవంగా సాగింది. చీమకుర్తి సాక్షి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కోటి దీపోత్సవం కనులపండువగా సాగింది. పేర్నమిట్ట, సంతనూతలపాడు, మద్దిపాడు, గుండ్లాపల్లి, నందిపాడు, మల్లవరం, దొడ్డవరం, పేర కొత్తపల్లి, జనమ మేక్లూరు, బీర్లాసుప్పలపాడు తదితర శివ ఆలయాల్లో విశేష కార్యక్రమాలు చేపట్టారు. - న్యూస్‌టుడే బృందం

వేడుకలో పాల్గొన్న సుధీర్‌కుమార్, సంఘం ప్రతినిధులు

సందడిగా కార్తిక వనసమారాధన

చీమకుర్తి: దొనకొండ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రామతీర్థంలో సోమవారం నిర్వహించిన కార్తిక వనసమారాధన సందడిగా సాగింది. ముందుగా క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిల్లలు, మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలాక్సీ గ్రానైట్ యజమాని సంఘం అధ్యక్షుడు శిద్దా సుధీర్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొగ్గవరపు సుబ్బారావు, మండల అధ్యక్ష కార్యదర్శులు చల్లా హనుమంతరావు, పల్లపోలు వెంకటేశ్వర్లు, లక్ష్మీమోహన్, శ్రీనివాసరావు, మల్లి, సూర్యమోహన్, డి.రంగనాయకులు పాల్గొన్నారు.

మద్దతు ధరకే విక్రయించాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు విక్రయించాలని జేసీ రోణంకి గోపాలకృష్ణ పేర్కొన్నారు. 2025-26 సంవత్సరానికి పంటలు, వాటి మద్దతు ధరలపై ముద్రించిన గోడప్రతులను సోమవారం ఆవిష్కరించారు. డీఆర్వో ఓబులేసు, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, మార్కెటింగ్‌శాఖ ఏడీ వరలక్ష్మి, ఎస్‌డీసీలు పార్థసారథి, కళావతి, మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణ పాల్గొన్నారు.

అసమగ్ర పథకానికి మోక్షం!

చీమకుర్తి వాసులకు రామతీర్థం నుంచి తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన సమగ్ర మంచి నీటి పథకం పనులు పట్టాలెక్కనున్నాయి. రూ.73 కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టు సవివర నివేదిక (డీపీఆర్)ను ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదించిన నేపథ్యంలో టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. - న్యూస్‌టుడే, చీమకుర్తి

రూ.73 కోట్లతో పనులు

రెండున్నరేళ్ల క్రితం నిలిచిపోయిన ట్యాంకు నిర్మాణం

త్వరలోనే టెండర్లు...

విజయవాడకు చెందిన సంస్థతో డీపీఆర్ తయారు చేయించారు. రెండుమార్లు దానిని సవరించాక ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో... దీనితో పాటు నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో ఇదే రీతిలో నిలిచిపోయిన పథకాలకు ఒకేసారి టెండర్లు పిలిచే అవకాశం ఉంది. ప్రాజెక్టు పూర్తయితే చీమకుర్తి వాసులు ఏళ్లుగా ఎదురు చూస్తున్న కల నెరవేరనుంది.

వైకాపా నిర్లక్ష్యంతో నిలిచి...

2019లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఈ పథకం ఏర్పాటుకు రూ.63 కోట్లు మంజూరు చేసింది. తరువాత వచ్చిన వైకాపా సర్కారు ఈ పనులకు రాజకీయ గ్రహణం పట్టించింది. పలు అవాంతరాల తరువాత 2022లో రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఓవర్ హెడ్ ట్యాంకు, గరికమిట్ట ప్రాంతంలో ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులు ప్రారంభించారు. కొంతమేర చేశాక బిల్లులు రాకపోవడంతో సదరు గుత్తేదారు సంస్థ పనులు నిలిపేసి... ఇక్కడి సామగ్రి సర్దుకొని వెళ్లిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక 'ఈనాడు - ఈటీవీ'లో ప్రసారమైన కథనాలు, ప్రజా ప్రతినిధుల చొరవతో... పెరిగిన అంచనా వ్యయాలకు అనుగుణంగా రూ.73 కోట్లు కేటాయించారు.

గోరంట్ల వెంకన్న ట్రస్ట్ ధర్మకర్తగా పెదవీరయ్య

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: తిమ్మసముద్రంలోని గోరంట్ల వెంకన్న ట్రస్ట్ ధర్మకర్తగా గోరంట్ల పెదవీరయ్య సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. గత కొన్నేళ్లుగా ధర్మకర్త, సభ్యులను ప్రభుత్వమే నియమిస్తోంది. వీలునామా ప్రకారం వెంకన్న వారసులకు హక్కు ఉండటంతో ఆయన ఆ బాధ్యతలు స్వీకరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే విజయ్‌కుమార్ సహకారంతో ఈ గౌరవం దక్కినట్లు తెలిపారు. తన తాత వెంకన్న ఆశయాలకు అనుగుణంగా సంస్థ కళాశాల ప్రగతికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ రామచంద్రరావు, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వేణు, గోరంట్ల చినరామయ్య, కుటుంబసభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న పెదవీరయ్య

6న అంబేడ్కర్ వర్ధంతి సభ

ఒంగోలు కలెక్టరేట్: అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా డిసెంబరు 6న దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమీపంలోని విగ్రహం వద్ద సభ నిర్వహిస్తున్నారు. ఆ మేరకు ముద్రించిన కరపత్రాలను డీఆర్వో ఓబులేసు సోమవారం ఆవిష్కరించారు. చప్పిడి వెంగళరావు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

చట్ట సవరణపై పెన్షనర్ల ఆందోళన

పెన్షనర్ల సవరణ చట్టం 2025ను వెంటనే రద్దు చేయాలని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ పీఆర్సీ అమలుతో పాటు ఐ.ఆర్. ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీనియర్ సిటిజన్లకు రైల్వేలో ప్రయాణ రాయితీలను పునరుద్ధరించాలన్నారు. సీపీఎస్, జీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలతో పాటు కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు జి.శేషయ్య, నాయకులు ఏవీ.పుల్లారావు, ఎం.వెంకటేశ్వరరెడ్డి, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్

నీరందడం లేదని నిరసన

నరిపడా నీరు సరఫరా చేయాలంటూ కొప్పోలు అంబేడ్కర్ కాలనీవాసులు.. డ్రమ్ములు అడ్డంగా పెట్టి కొత్తపట్నం రహదారిలో సోమవారం నిరసన తెలిపారు. ఇందిరమ్మ కాలనీ వద్ద కాలువ నిర్మాణం కారణంగా కొప్పోలుకు నీటి సరఫరా నిలిపేసి ట్యాంకర్లతో చేస్తున్నారు. చాలా కుటుంబాలకు ఆ నీరందడం లేదని ఆందోళనకు దిగడంతో ఆ మార్గంలో రాకపోకలకు అంతరాయం కలిగింది. అధికారులు స్పందించి అదనపు ట్యాంకర్లు పంపడంతో ఆందోళన విరమించారు. - న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం

పల్లెల్లో జల సంరక్షణ పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సీడీసీ ఎల్ ఆర్సీ రాజేష్ పేర్కొన్నారు. లింగంగుంటలో సోమవారం నిర్వహించిన ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపు గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో ఉన్న వనరులను చూపుతూ రంగల్లి రూపంలో తీర్చిదిద్దిన మ్యాప్ ఆధారంగా చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. అవకతవకలకు తావులేకుండా చూడాలన్నారు. ఏపీవో ధనుంజయ వర్మ, జేఈ కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, మద్దిపాడు

సందడిగా గ్రంథాలయ వారోత్సవాలు

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సంతనూతలపాడు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో గురుకులం విద్యార్థులకు సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథ పాలకుడు కె.సత్యనారాయణ, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. ఉప్పుగుండూరులో లెమన్ - స్పూన్ ఆట ఆడించి... విజేతలకు బహుమతులు అందజేశారు. పుస్తక పఠనం ప్రాధాన్యాన్ని వివరించారు. గ్రంథపాలకురాలు ధనమ్మ పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, సంతనూతలపాడు, నాగులుప్పలపాడు

క్విజ్‌లో పాల్గొన్న సంతనూతపాడు గురుకులం విద్యార్థులు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం: నిర్వహణ పనుల కారణంగా ఒంగోలు నగర పరిధిలోని మంగమూరు రోడ్డు, సుబ్బయ్యనగర్, ఎన్నెస్పీ కాలువ, మర్రిచెట్టు కాలనీ, ప్రగతి నగర్, గాంధీనగర్ ఎక్స్‌టెన్షన్, చంద్రయ్యనగర్, సరస్వతి శిశు మందిరం, ఎన్జీవో కాలనీ ఏడో లైన్ తదితర ప్రాంతాలకు. ..మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ పాండురంగారావు తెలిపారు.

తుపాను బాధితులకు సాయం అందజేత

ఈనాడు కథనానికి స్పందన

కొత్తపట్నం: మొంథా తుపాను సమయంలో కె.పల్లెపాలెంలో సమస్య తలెత్తడంతో స్థానికులకు పునరావాసం కల్పించారు. ఇలా ఆశ్రయం పొందిన వారికి ప్రభుత్వం నగదు సాయం అందించినా ఇక్కడి వారికి అందలేదు. ఈ విషయమై 'పునరావాసం కల్పించారు... సాయం మరిచారు' శీర్షికన 'ఈనాడు'లో సోమవారం కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. గ్రామంలో విచారణ చేపట్టి నగదు అందజేశారు.

ఆదర్శం... అక్షర యోధుడి పయనం

మద్దిపాడు, న్యూస్‌టుడే: అక్షరమే ఆయుధంగా ప్రజల పక్షాన పోరాడిన గొప్ప యోధుడు రామోజీరావు అని తెదేపా మద్దిపాడు మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా కళాకేంద్రం ఆవరణలో సోమవారం నిర్వహించిన వేడుకలో మాట్లాడారు. అవరోధాలను అవకాశాలుగా మలచుకుని స్వయంకృషితో ఆయన ఎదిగిన తీరు అందరికీ ఆదర్శనీయమన్నారు. మాజీ సర్పంచి జజ్జర శరత్‌బాబు, విశ్రాంత ఆచార్యులు డాక్టర్ సంజీవరావు, కళాకేంద్రం అధ్యక్షుడు ఆరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ముందుగా అక్షరయోధుడి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

రామోజీరావు చిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న ప్రతినిధులు

సహకార బ్యాంకు పథకాలపై కళాజాత

చీమకుర్తి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ చీమకుర్తిలో సోమవారం కళాజాత నిర్వహించారు. నగదు రహిత లావాదేవీలు, వ్యవసాయ, బంగారు రుణాలు, లాకర్ సదుపాయం, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ధనవృద్ధి డిపాజిట్ పథకం తదితరాలను... తాడేపల్లిగూడేనికి చెందిన సత్యకృష్ణ బృందం సభ్యులు ప్రదర్శనల రూపంలో వివరించారు.

సీఐఐ సదస్సుతో రాష్ట్రంలో కొత్త అధ్యాయం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విశాఖలో నిర్వహించిన సీఐఐ సదస్సుతో పెట్టుబడులకు సంబంధించి రాష్ట్రంలో కొత్త అధ్యాయం మొదలైందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. భాగ్యనగర్‌లోని తెదేపా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 613 ఒప్పందాలతో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని... తద్వారా 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని వివరించారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. చంద్రబాబు - లోకేశ్ ద్వయంతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని కొనియాడారు.

మాట్లాడుతున్న పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బాలాజీ

ఆంగ్ల బోధన మెలకువలపై శిక్షణ

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఆంగ్లం బోధిస్తే భవిష్యత్తులో వారు మరింతగా రాణించే అవకాశం ఉంటుందని డైట్ ప్రిన్సిపల్ సామా సుబ్బారావు పేర్కొన్నారు. ఒంగోలు డివిజన్ పరిధిలోని ఎస్‌జీటీలకు ఆంగ్లం బోధనపై సోమవారం నిర్వహించిన శిక్షణ సదస్సులో మాట్లాడారు. ప్రతి మండలం నుంచి నలుగురు ఉపాధ్యాయులు హాజరయ్యారు. పలు అంశాలపై చర్చించారు. రిసోర్స్ పర్సన్లు పి.రమేష్‌బాబు, యు.నాగకుమారి, మధుబాబు, యామిని పాల్గొన్నారు.

మనో నేత్రమే నడిపిస్తోంది..!

వీరంతా అంధులు. బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీలో జీవో నంబరు 77 పక్కాగా అమలు చేయాలని కోరేందుకు... కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చారు. తమ విజ్ఞాపనను తెలియజేస్తూ విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు. ఎవరి సాయం లేకుండా ఒకరి వెనుక మరొకరుగా రద్దీ మార్గాన్ని ఇలా దాటుకుని వచ్చారు. - ఈనాడు, ఒంగోలు

శింగరకొండ అంజన్నకు వెండి కిరీటం

అద్దంకి, న్యూస్‌టుడే: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి వారికి ఒంగోలుకు చెందిన మేడికొండ మోహన్‌రావు-రమాదేవి దంపతులు వెండి కిరీటం సమర్పించారు. 1.250 కిలోల బరువున్న కిరీటం తయారీకి రూ.1.52 లక్షలు వెచ్చించారు. పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకరరావుకు సోమవారం అందజేశారు. దాత, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక దర్శనం చేయించి... వేదాశీర్వచనం, స్వామి వారి శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. పాలకమండలి సభ్యులు చంద్రశేఖర్, అర్చకులు సీతారామాచార్యులు పాల్గొన్నారు.

కిరీటం అందజేస్తున్న దాత మేడికొండ మోహన్‌రావు దంపతులు

మూర్ఛ వ్యాధిపై అపోహలు తగవు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మూర్ఛ వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు తెలిపారు. ప్రపంచ మూర్ఛ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. వ్యాధి బాధితులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఎవరైనా మూర్ఛకు గురైతే... వారి నాలుకపై ఒత్తిడి పడకుండా పళ్ల మధ్య ఏదైనా గట్టి వస్తువు ఉంచాలన్నారు. న్యూరాలజీ విభాగం వైద్యులు నటరాజ్, ఎస్.హరి... ప్రజల సందేహాలు నివృత్తి చేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్ ఏడుకొండలరావు, ప్రభాకర్, ఆర్ఎంవో మాధవీలత పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు

అనుబంధ రంగాలతో జీవనోపాధుల మెరుగు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతులు జీవనోపాధులు మెరుగు పరుచుకోవాలని డీఆర్డీఏ పీడీ టి.నారాయణ పేర్కొన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రతినిధులు, అధికారులతో భాగ్యనగర్‌లోని టీటీడీసీ భవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని... కొరమేను, మునగ, వెదురు సాగుతో మంచి లాభాలు పొందవచ్చన్నారు. ఔత్సాహిక రైతులను ఈ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. అదనపు పీడీ నీలకంఠారెడ్డి, డీపీఎం రజనీకాంత్, ఏపీఎం నారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ నారాయణ

వృద్ధాశ్రమంలో సదుపాయాలపై ఆరా

ఒంగోలు గ్రామీణం: ఒంగోలులోని ఉషోదయ వృద్ధాశ్రమాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ సోమవారం పరిశీలించారు. అక్కడి వసతులు, భోజన సదుపాయాలపై ఆరా తీశారు. ఉచిత న్యాయ సహాయంపై వారికి అవగాహన కల్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: ఒంగోలు అర్బన్: పేర్నమిట్ట సుందరయ్య కాలనీ రెండో లైనుకు నీటి సరఫరా నిలిచి ఇబ్బంది పడుతున్నాం. - కృష్ణ

✓: సమస్య పరిష్కారానికి వాల్వు వేసేందుకు వెళ్తే స్థానికంగా సమస్య తలెత్తింది. నివాసితులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాం.

– నాగార్జున, ఏఈ,

గుంత... నిత్యం చింత

నగరంలోని కొత్తపట్నం బస్టాండ్ నుంచి కమ్మపాలెం వెళ్లే రహదారి పరిస్థితి ఇది. పూర్తిగా శిథిలం కావడంతో రాకపోకలకు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. వర్షాల సమయంలో నీరు నిలిచి మరిన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. తరచూ ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నందున అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

ఒంగోలు మీదుగా కొల్లాంకు ప్రత్యేక రైలు

విజయవాడ,: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విశాఖపట్నం - కొల్లాం మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 08539/08540 నంబరు గల ప్రత్యేక రైలు ఈ నెల 18 నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం, తిరుగు ప్రయాణంలో ఈ నెల 19 నుంచి జనవరి 21 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని పేర్కొన్నారు. దువ్వాడ, రాజమహేంద్రవరం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, త్రిసూర్, ఎర్నాకుళం, కొట్టాయం స్టేషన్లలో ఆగుతుందని వివరించారు.

వ్యభిచార గృహంపై దాడి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు సత్యనారాయణపురంలో నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై తాలూకా పోలీసులు సోమవారం దాడి చేశారు. విశ్వసనీయ సమాచారంతో సీఐ విజయ్‌కృష్ణ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఓ మహిళ, విటుడు దొరికారు. నిర్వాహకుడు, విటుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

(c) eenadu

ఆర్టీసీ సమస్యలా?
జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారిణితో రేపు ఫోన్ ఇన్

ఈనాడు మీతోడు

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: పల్లెలు, పట్టణాలకు సరిపడా బస్సులు నడపకపోవడం, వేళకు రాక నిరీక్షణ, బస్టాండ్లలో అరకొర వసతులు.. ఇలాంటి సమస్యలను పరిష్కరించుకోడానికి 'ఈనాడు- మీతోడు'గా నిలుస్తోంది. జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారిణితో ఫోన్‌ఇన్ నిర్వహిస్తోంది. నిర్దేశిత సమయంలో ఫోన్ చేసి.. అధికారుల దృష్టికి మీ సమస్యలు తీసుకువెళితే.. వారు సమాధానాలు ఇస్తారు. పరిష్కారాలు చూపుతారు.

తేదీ: 19-11-25, బుధవారం
సమయం: మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల మధ్యలో ఫోన్ చేసి సమస్య చెబితే చాలు.

జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారిణి
షేక్ షమీమ్- ఫోన్‌నం: 0861-232 5196

దిల్లీ వెళ్లిన కలెక్టర్
నెల్లూరు(టౌన్): కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం దిల్లీ వెళ్లారు. నీటి సంరక్షణకు విశిష్ట సేవలందించినందుకు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ - జన్ భాగీదారి జాతీయ అవార్డు లభించింది. మంగళవారం న్యూ దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు.

ఐదేళ్లు సంరక్షణ నిరంతర రాబడి
6 లో..

జొన్నవాడలో.. మహారుద్ర హోమం

పల్లకీసేవలో మల్లికార్జునస్వామి, కామాక్షితాయి

కార్తిక మాసం నాలుగో సోమవారాన్ని పురస్కరించుకుని జొన్నవాడలోని మల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయం వద్ద మహారుద్ర హోమం నిర్వహించారు. సాయంత్రం నందీశ్వరునికి ప్రదోష కాల అభిషేకం జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ఛైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఈవో అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, మాజీ ట్రస్టీ శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి, ట్రస్టీలు కార్యక్రమాలను పర్యవేక్షించారు. స్వామి అమ్మవార్ల పల్లకీసేవ కనుల పండువగా జరిగింది.
– న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

హోమంలో పాల్గొన్న భక్తులు

మీ చట్టం మీది..
మా ఇష్టం మాది!
పోతిరెడ్డిపాళెంలో యథేచ్ఛగా ఇసుక దోపిడీ

● ఇది పోతిరెడ్డిపాళెం సమీపంలోని డీసిల్టేషన్ పాయింట్. నిబంధనల ప్రకారం నదిలోని ఇసుకను పడవల ద్వారా బయటకు తీసుకొచ్చి.. అక్కడి నుంచి ట్రాక్టర్ల ద్వారా చక్కెర కర్మాగారం వద్ద ఉన్న నిల్వ కేంద్రానికి తరలించాలి. అందుకు విరుద్ధంగా పడవల్లో తెచ్చిన ఇసుకను నేరుగా జేసీబీతో టిప్పర్లకు లోడ్ చేస్తున్నారు.

● ఆత్మకూరు నియోజకవర్గంలో కారును ఇసుక టిప్పర్ ఢీకొన్న ప్రమాదం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. దాంతో కొన్ని రోజులు హడావుడి చేసిన పోలీసు, రెవెన్యూ, మైనింగ్, రవాణాశాఖల అధికారులు.. ఆ తర్వాత మిన్నకుండిపోయారు. పోతిరెడ్డిపాళెం దగ్గర అధిక లోడుతో ఎలాంటి సూచికలు లేకుండా జాతీయ రహదారిపైకి ప్రమాదకరంగా వస్తున్న ఈ టిప్పరే అందుకు నిదర్శనం.

ఈనాడు, నెల్లూరు

పెన్నానదిలో ఇసుక అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట పడటం లేదు. కొందరు అక్రమార్కులు కాసుల కక్కుర్తితో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత విధానానికీ గండి పడుతోంది. జిల్లాలో ప్రస్తుతం పోతిరెడ్డిపాళెం, సంగం, సూరాయపాళెం ప్రాంతాల్లో మాత్రమే తవ్వకాలు జరుగుతున్నాయి. పెన్నానదిలో నీరు ప్రవహిస్తుండటంతో ఓపెన్ రీచ్‌లు ఇంకా అందుబాటులోకి రాలేదు. దీన్నే ఆసరాగా తీసుకున్న కొందరు ఇసుకను పక్కదారి పట్టించి సొమ్ము చేసుకుంటున్నారు. కోవూరు నియోజకవర్గం పోతిరెడ్డిపాళెంలో నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్లను నదిలోకి తీసుకువెళ్లడంతో పాటు అధిక బరువుతో జాతీయ రహదారిపైకి ప్రమాదకరంగా తీసుకొస్తున్నా పట్టించుకునేవారు కరవయ్యారు. ఇటీవల ఇసుక టిప్పరు కారణంగా ప్రమాదం జరిగినా జిల్లా యంత్రాంగం కళ్లు తెరవకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

● దీనిపై భూగర్భ గనులశాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావును వివరణ కోరగా.. నదిలోకి టిప్పర్లను తీసుకువెళ్లి లోడ్ చేసినా.. రీచ్ నుంచి నేరుగా విక్రయించినా నేరం. పోతిరెడ్డిపాళెంలో ఆ విధంగా చేస్తున్నట్లు మా దృష్టికి రాలేదు. వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

నువ్వా.. నేనా

పట్టణంలోని జవహర్‌భారతి కళాశాల ప్రాంగణంలో సోమవారం అంతర్ కళాశాలల ఆటల పోటీలను విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్లం శ్రీనివాసరావు ప్రారంభించారు. ఇందులో భాగంగా వాలీబాల్ పోటీలు జరగ్గా.. క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ సునీత, జవహర్ భారతి కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, పీడీలు ప్రసాద్‌రెడ్డి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.– న్యూస్‌టుడే, కావలి

చదువుకు ఇద్దరు.. బోధనకు ఒక్కరు..

ఈ చిత్రం చూశారా! ఇదేమిటీ.. ఇద్దరే విద్యార్థులు ఉన్నారనుకుంటున్నారా!! వలేటివారిపాలెం మండలం శాఖవరం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం కనిపించిన దృశ్యమిది. గ్రామంలోని మూడు ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడంతో.. ఇక్కడ ఇద్దరే మిగిలారు. వీరికి ఒక ఉపాధ్యాయుడు బోధిస్తున్నారు. ఉపాధ్యాయుడు విధులకు రాకున్నా.. విద్యార్థులు తరగతులకు రాకున్నా.. పిల్లలు రాకున్నా పాఠశాల మూతపడుతున్న పరిస్థితి నెలకొంది.
– న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

తీరం కోత.. తీరుబడే లేదంట!

బోగోలు మండలం చెన్నారాయునిపాళెం పంచాయతీ పరిధిలోని తాటిచెట్లపాలేన్ని నాలుగేళ్లుగా కోత వెంటాడుతోంది. గతంలో బకింగ్‌హామ్ కెనాల్‌కు 50 మీటర్ల దూరంలో ఉండే కెరటాలు.. ప్రస్తుతం సమీపించాయి. అలల ఉద్ధృతి ఎక్కువగా ఉన్నప్పుడు సముద్ర జలాలు కాలువలోకి చేరుతున్నాయని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో రాళ్లతో రివిట్‌మెంట్ (రక్షణ గోడ) నిర్మాణానికి గతంలోనే రూ. 2 కోట్లు మంజూరైనా.. నేటికీ చర్యలు తీసుకోలేదు.

ఉమ్మడి జిల్లా తీర ప్రాంతం పరిసితి (గణాంకాలు శాతాల్లో)

తీరం కోత	35.5
స్థిరంగా ఉన్న ప్రాంతం	25.7
అదనంగా ఇసుక మేటలు	38.8

ఈనాడు, నెల్లూరు

సాగర ఘోషకు తీర ప్రాంతం ఉలిక్కిపడుతోంది. అలల ఉద్ధృతికి తీరం కోతకు గురవుతోంది. ఆ క్రమంలో ఆవాసాలు, విలువైన ఆస్తులు సాగరంలో కలుస్తున్నాయి. మత్స్యకారుల ఉపాధి కష్టమవుతున్నా.. చక్కదిద్దే ఊసే కనిపించడం లేదు. కోత నియంత్రణ పనులన్నీ నివేదికలకే పరిమితమై.. కాగితాలు దాటడం లేదన్న అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇటీవల జరిగిన డీఆర్సీలోనూ దీనిపై చర్చ జరిగింది.

163 కి.మీ... తొమ్మిది మండలాలు

జిల్లాలో సుమారు 163 కి.మీ. తీర ప్రాంతం ఉండగా- దాదాపు తొమ్మిది మండలాలు ఆనుకుని ఉన్నాయి. మానవ తప్పిదాలు.. వాతావరణ మార్పులు.. ఎన్‌జీటీ నిబంధనల ఉల్లంఘన.. ఇలా కారణాలు ఏవైనా అలల సహజ ప్రక్రియకు విఘాతం కలుగుతోంది. ఫలితంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 35.5 శాతం కోతకు గురైనట్లు తేలింది. తీర ప్రాంత జాతీయ పరిశోధన కేంద్రం అధ్యయనం ప్రకారం.. అత్యధికంగా శ్రీహరికోట ప్రాంతంలో ఉండగా.. ప్రస్తుతం కావలి, బోగోలు, ఉలవపాడు, విడవలూరు, ఇందుకూరుపేట, ముత్తుకూరు మండలాల్లోని తీర గ్రామాల్లో కోత పరిస్థితి కనిపిస్తోంది.

● దీనిపై డీఎఫ్‌వో మహబూబ్‌బాషా మాట్లాడుతూ.. తీర ప్రాంతంలో రక్షణ కోసం సరుగుడు చెట్లను పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. తాటి చెట్లను పెంచేందుకు విత్తనాలు నాటనున్నట్లు చెప్పారు. ఈ ఏడాది చివరికి దీన్ని ప్రారంభిస్తామన్నారు.

ఎరువులు.. వచ్చాయోచ్

జిల్లాలో రబీ సీజన్ మొదలైంది. పంటల సాగులో రైతులకు ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఒడిశా నుంచి పడుగుపాడుకు సోమవారం రైలులో 1700 మెట్రిక్ టన్నుల ఎరువులు వచ్చాయి. ఇందులో 900 మె.ట. డీఏపీ, 800 మె.ట 20.20. 13 చేరుకున్నాయి. ఇందులో 50 శాతం మార్క్‌ఫెడ్‌కు అందించామని, అక్కడి నుంచి సొసైటీలు, రైతు సేవా కేంద్రాలకు సరఫరా చేస్తారు. 50 శాతం ఎరువులు ప్రైవేటు డీలర్లకు పంపిణీ చేసినట్లు జిల్లా ఇఫ్కో మేనేజర్ లక్ష్మీనారాయణ తెలిపారు.
–ఈనాడు, నెల్లూరు, న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

ఇళ్లు మాయం.. పన్ను ఆగం
రూ.35 కోట్ల మాఫీకి ప్రభుత్వానికి లేఖ

న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

'నెల్లూరు నగరంలో 5,070 ఇళ్లు మాయమయ్యాయి. పన్ను విధించిన అసెస్‌మెంట్లు ఏళ్లుగా కనిపించడం లేదు. రూ. 34,94,05,149.04 పన్ను మాఫీ చేయాల'ంటూ నగరపాలక సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.'

నగరపాలక సంస్థకు ప్రధాన ఆదాయ వనరు ఆస్తి పన్ను. నగరంలో నిర్మించిన భవనం పొడవు, వెడల్పు కొలతలు.. నివాస గృహమా? వాణిజ్య భవనమా? అనుమతులు ఉన్నాయా? ఎంత వరకు ప్లాన్ తీసుకుని నిర్మించారు? ఆ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ విలువ తదితరాల ఆధారంగా రెవెన్యూ విభాగం అధికారులు పరిశీలించి.. దీన్ని విధిస్తారు. పన్నుతో పాటు డ్రైనేజీ, విద్యుద్దీపాలు కలిపి మరో 8 శాతం నమోదు చేస్తారు. గ్రౌండ్ ఫ్లోర్ ఆధారంగా ఖాళీ స్థలం పన్ను విధిస్తారు. ఆరు నెలలకు ఒకసారి పన్ను కట్టకుంటే రూ. వందకు రూ. 2 చొప్పున వడ్డీ పడుతుంది. ఇంటి ప్లాన్ లేకుంటే వంద శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. అధికారులు ఇంతా ప్రక్రియ దగ్గరుండి చేసి.. పన్ను విధించిన 5,070 ఇళ్లు ప్రస్తుతం నగరంలో కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

ప్రభుత్వానికి సిఫార్సు చేసిన వాటిలో...

కోర్టు కేసులు	6
నాట్ ట్రేసెడ్	4031
డబుల్ ఎంట్రీ	785
డెమాలిష్డ్	248

ఎన్నో సందేహాలు...

పలు అసెస్‌మెంట్లు కనిపించడం లేదంటూ.. సుమారు రూ. 35 కోట్ల పన్ను రద్దుకు ప్రభుత్వానికి సిఫార్సు చేసిన నేపథ్యంలో నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులపై విమర్శలు నెలకొన్నాయి. ఏళ్లుగా పన్ను వసూలు చేయకుండా అక్రమాలకు పాల్పడ్డారని.. ఆ భవనాలకు పాత అసెస్‌మెంట్ నంబర్లతో పాటు పన్ను రద్దు చేసి కొత్తగా విధించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 1986 నుంచి 2024 వరకు పన్ను విధించిన ఇళ్లు మాయం కావడం పలు సందేహాలకు తావిస్తోంది.

● దీనిపై కమిషనర్ వైవో నందన్ మాట్లాడుతూ.. నగరంలో 5,070 అసెస్‌మెంట్ల వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాం. ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.

ట్రాఫిక్ చిక్కులు తొలిరోజే చుక్కలు

మరమ్మతుల కారణంగా సోమవారం నగరంలోని ఆత్మకూరు బస్టాండు ఫ్లైఓవరు, రైల్వే అండర్ బ్రిడ్జిని మూసివేయడంతో నగర ప్రజలు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొన్నారు. తొలిరోజు కావడంతో ప్రజలు గుర్తించక తీవ్ర అవస్థలు పడ్డారు. వాహనాలు క్రమపద్ధతిలో కాకుండా ఇష్టప్రకారం వెళ్లడంతో పెద్దఎత్తున్న ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆత్మకూరు బస్టాండు వద్ద సమస్య తీవ్రంగా ఉండి.. గంటల తరబడి వాహనాలు ఆగిపోయాయి. కోవూరు వైపు నుంచి వచ్చే వాహనదారులు నగరంలోకి రావడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
–ఈనాడు, నెల్లూరు, న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం)

సివిల్స్ మీ లక్ష్యమా!
ఉచిత శిక్షణకు ప్రభుత్వం చర్యలు

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

సివిల్ సర్వీసు పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ప్రిలిమ్స్ పరీక్షలు రాసేవారికి బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇప్పించనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుద్యోగ యువత దీన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. అభ్యర్థులకు నాలుగు నెలల పాటు ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తారని బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారిణి వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై.. కుటుంబ ఆదాయం ఏడాదికి రూ. లక్ష లోపు ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులు అర్హులు. దరఖాస్తు చేసుకున్న వారికి డిసెంబరు 5న ప్రతిభా పరీక్ష నిర్వహిస్తారు. అందులో ఎంపికైన వారికి డిసెంబరు 12 నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 10 వరకు ఉచిత శిక్షణ ఇస్తారు.

దరఖాస్తు విధానం

నెల్లూరు శోధన్ నగర్‌లోని ఏపీ బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు పొందొచ్చు. కుల, ఆదాయ, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు జత చేసి.. పూరించిన దరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోపు అందించాలి.

ఎంపిక ప్రక్రియ

డిసెంబరు 5న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారు. అందులో ప్రతిభ కనబరిచిన వారికి రిజర్వేషన్ ప్రకారం అవకాశం కల్పిస్తారు. ఎంపికైన వారికి ఈ-మెయిల్, ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇస్తారు. వంద సీట్లు ఉండగా.. వంద మందిని ఎంపిక చేసి.. విజయవాడ గొల్లపూడిలోని ఏపీ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తారు.

సబ్జెక్టులు ఇలా..

జనరల్ స్టడీస్(పేపర్-1), సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ గెస్ట్(పేపర్-2)లో శిక్షణ ఇస్తారు. ప్రతి వారం పరీక్షలు నిర్వహిస్తారు. స్టడీ మెటీరియల్ ఇస్తారు. మరిన్ని వివరాలకు 93815 54779, 80193 75443 నంబర్లను సంప్రదించాలని అధికారులు సూచించారు.

ఆదమరిస్తే.. అంతే సంగతి
విడవలూరు మండలం ముదివర్తిలో మలిదేవి వాగు వంతెన వద్ద రోడ్డు కోతకు గురై భారీ గుంత ఏర్పడింది. హెచ్చరిక బోర్డు సైతం ఏర్పాటు చేయలేదు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం తప్పదని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, విడవలూరు

స్మార్ట్ కార్డు తీసుకోలేదా!

మొత్తం కార్డులు: 7,10,998
పంపిణీ చేసినవి: 6,35,716
మిగిలినవి: 75,282
లబ్ధిదారులు: 20,17,681
ఈకేవైసీ చేయించుకున్న వారు: 19,41,252
మిగిలిన వారు: 76,429

25వతేదీ వరకే అవకాశం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డు ఇంకా మీకు చేరలేదా? వెంటనే తెచ్చుకోండి.. లేదంటే వెనక్కు వెళ్లే అవకాశం ఉంది. రెండు నెలల కిందట స్మార్ట్ రేషన్‌కార్డులను విడుదల చేసిన ప్రభుత్వం.. వాటిని కార్డుదారులకు చేర్చే బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, చౌక దుకాణాల డీలర్లకు అప్పగించింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. కార్డుదారులు వలస వెళ్లడం.. యంత్రాంగం నిర్లక్ష్యం.. ఇతరత్రా కారణాలతో వేల కార్డులు ఇంకా లబ్ధిదారులకు చేరలేదు. కాగా.. వీటిని తీసుకునేందుకు ఈ నెల 25వ తేదీ వరకే గడువు ఉందని అధికారులు చెబుతున్నారు.

వివరాల సేకరణ

స్మార్ట్‌కార్డు తీసుకోవాలంటే.. కార్డులోని సభ్యుల్లో ఎవరో ఒకరు బయోమెట్రిక్ వేసి.. ఓటీపీ చెప్పాలి. దాన్ని నమోదు చేసి అందిస్తారు. పంపిణీ కాని వాటి వివరాలు సేకరించి.. లబ్ధిదారులు వలస వెళ్లారా? మృతి చెందారా? అన్నది డీలర్లు, రెవెన్యూ అధికారుల నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు. కార్డులోని సభ్యులంతా ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంది.

ప్రత్యామ్నాయ పంటల సాగు మేలు: ఆర్ఎం
కలిగిరి, న్యూస్‌టుడే: పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటల సాగు మేలని, వాటిపై రైతులు దృష్టి పెట్టాలని పొగాకు బోర్డు ఆర్ఎం ఎస్. రామారావు సూచించారు. స్థానిక బోర్డు కార్యాలయంలో కలిగిరి, డీసీ పల్లి వేలం కేంద్రాల పరిధిలోని రైతులకు నిర్వహణాధికారి రాజశేఖర్ ఆధ్వర్యాన సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సెనగ, మినుము, పెసర, మొక్కజొన్న పంటలు సాగు చేయాలని వివరించారు. వీటికి సోకే తెగుళ్లు, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.

బతుకు బాటలో.. చిదిమేసిన మృత్యువు
ఆటో తిరగబడి ఇద్దరి మృతి.. మరో నలుగురికి గాయాలు

అల్లూరు, న్యూస్‌టుడే: వారంతా బంధువులు.. రెక్కాడితేగానీ డొక్కాడని వారు.. అందరూ కలిసి భవన నిర్మాణ పనుల నిమిత్తం ఆటోలో బయలుదేరగా.. అనుకోని రీతిలో వీరు ప్రయాణిస్తున్న వాహనం తిరగబడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అల్లూరు మండలం సింగపేటలో సోమవారం ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... కావలి రూరల్ మండలం బట్లదిన్నెకు చెందిన ఉప్పాల శీనయ్య(54), బండ్ల ప్రసాద్(53)తో పాటు మరో అయిదుగురు అల్లూరు మండలం గోగులపల్లి ప్రాంతంలో స్లాబ్ వేసేందుకు సోమవారం ఉదయం బయలుదేరారు. ఆటోకు వెనుక వైపు కాంక్రీట్ కలిపే యంత్రం తగిలించుకుని వస్తున్నారు. అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని సింగపేట దాటాక కల్వర్టు సమీపంలో వీరు ప్రయాణిస్తున్న ఆటో ఇరుసు విరిగి తిరగబడింది. అందులోని వారంతా చెల్లాచెదురుగా పడిపోయారు. వాహనం కింద పడిపోయిన శీనయ్య, ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందారు. వీరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు హజరత్తయ్య, బండ్ల నాగరాజు, పెనువల్లి వేమిరెడ్డి, వల్లేవల్లి తిరుపతిరావును చికిత్స నిమిత్తం 108 వాహనంలో కావలి, నెల్లూరులోని ఆసుపత్రులకు తరలించారు. ఘటనా స్థలాన్ని అల్లూరు ఎస్సై శ్రీనివాసులురెడ్డి పరిశీలించారు. బండ్ల తిరుపతిరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అల్లూరు ఆసుపత్రిలో ఉన్న మృతదేహాలను ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధితులను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రమాద ప్రాంతంలో పరిస్థితి

బండ్ల ప్రసాద్

ఉప్పాల శీనయ్య (పాత చిత్రాలు)

అన్న హత్య కేసులో తమ్ముడికి జీవిత ఖైదు
నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: ఆస్తి వివాదంలో అన్నను హత్య చేసిన తమ్ముడికి జీవిత ఖైదుతో పాటు వివిధ సెక్షన్ల కింద రూ.2వేల జరిమానా విధిస్తూ నెల్లూరు మూడో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎల్. తేజోవతి సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. ముత్తుకూరు మండలం రొయ్యలపాలేనికి చెందిన హతుడు సుబ్రహ్మణ్యం, నిందితుడు శీనయ్య అన్నదమ్ములు. తల్లికి చెందిన ఇల్లు, భూమికి పరిహారంగా వచ్చిన నగదు పంపకం విషయంలో ఇద్దరి మధ్య వివాదం జరుగుతుండేది. దాంతో శీనయ్య.. అన్నపై కక్ష పెంచుకున్నాడు. 2022 ఏప్రిల్ 28న నిందితుడు శీనయ్య తన తల్లి నివసిస్తున్న ఇంటికి మరమ్మతులు చేయిస్తుండగా.. అన్న సుబ్రహ్మణ్యం వచ్చి ఇల్లు నీది కాదనడంతో ఇద్దరి మధ్య గొడవ చోటుచేసుకుంది. ఆ క్రమంలో 29వ తేదీ ఉదయం శీనయ్య ఐరన్ రాడ్‌కు గుడ్డ చుట్టి పెట్రోల్ పోసి నిప్పంటించి సుబ్రహ్మణ్యం ఇంటికి వెళ్లి.. అతడిని విచక్షణా రహితంగా కొట్టి, ఇంటికి నిప్పు పెట్టి వెళ్లిపోయాడు. సుబ్రహ్మణ్యంను కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ మే 7న మృతి చెందారు. హతుడి భార్య ఫిర్యాదు మేరకు కృష్ణపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టులో ఛార్జిషీటు దాఖలా చేశారు. విచారణలో నేరం రుజువైంది. ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పీపీ చెంచుకృష్ణ కేసు వాదించారు.

(c) eenadu

ప్రత్యేకత.. పల్లె శుభ్రత

థీమ్..5, క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు

గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న అధికారులు, సిబ్బంది

మండల స్థాయిలో శిక్షణ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంపీడీవోలు నెల్లూరు నగరంలో శిక్షణ తీసుకున్నారు. వీరితో ఈనెల 15నుంచి మండల స్థాయిలో వ్యవసాయ, ఇరిగేషన్, స్త్రీ శిశు సంక్షేమం, వైద్యం తదితర 15శాఖల సిబ్బందికి, అలాగే మండల స్థాయి ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఇలా వీరు సుమారు 1000 మందికి ఇచ్చారు. అనంతరం మండల స్థాయి నుంచి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గ్రామస్థాయి అధికారులకు, సర్పంచులు, అన్ని స్థాయిల్లో ప్రజాప్రతినిధులకు తదితరులు 9 వేల మందికి క్షేత్రస్థాయి శిక్షణ ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది.

న్యూస్‌టుడే, నెల్లూరు (జడ్పీ)

పంచాయతీల్లో పచ్చదనం, పరిశుభ్రతకు ప్రభుత్వం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మండలస్థాయిలో ఒక పంచాయతీని ఎంచుకుని.. అక్కడ పలు కార్యక్రమాలు అమలు చేసి.. దాన్ని మోడల్‌గా మార్చుతూ ఇతర గ్రామాల్లో అమలు చేయనున్నారు. ఇందుకు జిల్లా పంచాయతీ రాజ్ యంత్రాంగం ముందుకొచ్చింది. ఉమ్మడి జిల్లాలో 942 పంచాయతీలు ఉన్నాయి. థీమ్..5, క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పేరుతో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల రోజులపాటు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందుకు తొలుత జిల్లాలోని 46 మండలాల నుంచి 92 మంది అధికారులను జడ్పీ కార్యాలయానికి ఆహ్వానించి శిక్షణ ఇచ్చారు. వారిలో 46 మంది ఎంపీడీవోలు, 46 మంది డిప్యూటీ ఎంపీడీవోలు ఉన్నారు.

గ్రామాన్ని నమూనాగా ఎంచుకుని..

శిక్షణ తీసుకున్న మండల స్థాయి అధికారులు ముందుగా తమ పరిధిలోని గ్రామాన్ని ఎంచుకుంటారు. అక్కడ పచ్చదనం, పరిశుభ్రత ఇతర అంశాల్లో ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతారు. దాన్ని మోడల్‌గా చూపి మిగిలిన గ్రామాలను తీర్చిదిద్దాలి. కార్యాచరణకు పంచాయతీల నుంచి ప్రత్యేక నిధులు కేటాయించే చర్యలు చేపట్టాల్సి ఉంది. అవసరమైన పంచాయతీల్లో తాత్కాలిక పద్ధతిపై పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి, పచ్చదనం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ప్రతి మండల స్థాయి అధికారి వారి పరిధిలో వారానికి ఒక గ్రామానికి పర్యవేక్షణకు వెళ్లాలని ఉన్నతాధికారులు సూచించారు.

ఐదేళ్లు సంరక్షణ నిరంతర రాబడి

వక్క సాగుతో సిరులు

న్యూస్‌టుడే, మడకశిర

వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తోంది. అయిదేళ్ల సంరక్షణ అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతోంది. చెట్లకు నీరు, పేడ, మట్టి అందిస్తే చాలు. పెద్దగా ఖర్చు చేయాల్సిన పని లేదు. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం వస్తోంది.

నేల ఎంపిక

సాధారణంగా అన్ని నేలల్లో పండుతుంది. 25 నుంచి 35 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతల చల్లటి వాతావరణం అనుకూలం. నీరు నిల్వ కాని భూములైతే మొక్కలు త్వరగా పెరుగుతాయి. సాళ్ల మధ్య 9 అడుగులు, మొక్కల మధ్య 7 అడుగుల దూరం పాటించాలి. ఇలా ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటవచ్చు. కొత్తగా నాటిన వాటికి ఎండ నుంచి రక్షణ కోసం నీడ ఇచ్చే అవిసె మొక్కలు నాటాలి. రెండేళ్ల వరకు నీడలోనే పెరుగుతాయి. రసాయన ఎరువులు, పురుగు మందుల అవసరం ఉండదు. సేంద్రియ ఎరువులు ఏడాదికి ఒకసారి మాత్రమే వేయాలి. డ్రిప్ ద్వారా సరిపడా నీరు పెట్టాలి. అయిదేళ్లకు దిగుబడి ప్రారంభమవుతుంది.

నారు ఎలా పోయాలంటే..

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడినిచ్చే చెట్ల నుంచి విత్తనాలు సేకరించాలి. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలలు నీడలో పెట్టి నీరు పోస్తే మొలక వస్తోంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి రెండడుగులు పెరుగుతోంది. అనంతరం గుంతల్లో నాటి బిందు సేద్యం ద్వారా నీరందించాలి. ఇలా అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతోంది. నాటిన అయిదేళ్ల అనంతరం ఒక చెట్టు నుంచి గరిష్ఠంగా 30 కేజీల వరకు పచ్చి కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, అయిదు రోజుల పాటు ఎండబెడితే మూడు కిలోలు ఎండిన వక్కలు సిద్ధమవుతాయి. ఇలా ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాల్ రూ.52 వేల వరకు ధర ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోగా రూ.4 లక్షల లాభం వస్తోంది. అదనపు ఆదాయం కోసం అంతర పంటలుగా తమలపాకు, మిరియాలు, పూల చెట్లు, చెక్క ఇతర సుగంధ ద్రవ్యాలను సాగు చేసుకోవచ్చు.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

రాష్ట్రంలో శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో మొదటి స్థానంలో ఉంది. ఈ జిల్లాలో ఆరు వేల ఎకరాల్లో సాగవుతుండగా, ఒక్క అమరాపురం మండలంలోనే 3,100 ఎకరాల్లో సాగులో ఉంది. అగళి, రొళ్ల, గుడిబండ మండలాల్లోనూ అత్యధికంగా ఈతోటలు ఉన్నాయి. అమరాపురం మండలంలో రైతులు ఏటా దాదాపు రూ.100 కోట్ల వరకు ఆదాయం పొందడం గమనార్హం.

రైతేరాజు

సమస్య- సమాధానం

ప్రశ్న: యూరియా కార్డు ఎక్కడ తీసుకోవాలి? –బాబు, అల్లూరు

జవాబు: స్థానిక రైతు సేవా కేంద్రాల్లో తీసుకోవాలి. వన్ బి నకలు చూపించి పొందాలి.

ప్రశ్న: ఎకరాకు ఎన్ని బస్తాలు యూరియా ఇస్తారు? –శివకుమార్, అల్లూరు

జవాబు: మూడు బస్తాలు దశల వారీగా ఇస్తారు.

ప్రశ్న: తెలంగాణ సన్నాలు ఈనెలలో నార్లు పోసుకోవచ్చా? – రమేష్, అల్లూరు

జవాబు: వేసుకోవచ్చు

ప్రశ్న: నారుమడిలో ఆకు చుట్టు పురుగు నివారణకు ఏ మందు వాడాలి? –పవన్, అల్లూరు

జవాబు: క్లోరిఫైరిఫాస్ మందు పిచికారీ చేయాలి.

(రైతుల సందేహాలకు అల్లూరు మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు సమాధానాలు ఇచ్చారు.)

– న్యూస్‌టుడే, అల్లూరు

పూల తోట.. సిరుల బాట

పరుచూరి హజరత్

వింజమూరు, న్యూస్‌టుడే

మండలంలోని సాతానివారిపాలెం గ్రామానికి చెందిన పరుచూరి హజరత్ అనే యువ రైతు పూల తోటల సాగుతో సిరులు కురిపిస్తున్నారు. ఆయనకున్న నాలుగెకరాల పొలంలో 20 సెంట్లలో బంతి పూల మొక్కలు జులై నెలలో నాటి లాభాలు పొందుతున్నారు. పశువుల ఎరువు వేసి భూమిని బాగా దున్నారు. చిత్తూరు జిల్లా వి.కోట నుంచి నారు తెప్పించి నాటారు. మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడంతో నాటిన 40 రోజులకే తొలి కోత వచ్చింది. 20 సెంట్లకు నాలుగు కోతల్లో నాలుగు క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించారు. మరో నాలుగు కోతలు వచ్చే అవకాశం ఉంది. అత్యధికంగా ఒక కోతలో 1.5 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఇప్పటివరకు రూ.ఐదు వేలు ఖర్చు కాగా రూ.12 వేల ఆదాయం వచ్చింది. కేజీ రూ. 30కి తగ్గకుండా విక్రయించారు. మరో 50 సెంట్లలో గడ్డ సంపెంగ కూడా వేశారు. ఇప్పుడిప్పుడే దిగుబడి వస్తోంది. వీటికి కేజీ రూ. 100కి పైగా ధర ఉంది. రెండేళ్ల వరకు పూలు వచ్చే అవకాశం ఉందని, ప్రస్తుతం పరిస్థితి ఆశాజనకంగా ఉందన్నారు. 20 సెంట్ల వంతున చామంతి, ఆకుకూరలతో పాటు వంగ తోట వేశానని హజరత్ తెలిపారు. అన్ని రకాలు దిగుబడులు వస్తున్నాయని, లాభాలు బాగున్నాయని వివరించారు.

బెండ.. లాభాల పండగ

అల్లూరు, న్యూస్‌టుడే: తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించారు మండలంలోని నార్తుఆములూరుకు చెందిన యువ రైతు సుధాకర్. ఆయనకున్న పొలంలో అర ఎకరాలో ఈ తోట వేశారు. సుమారు రూ.40 వేల ఆదాయం పొందారు. విత్తనాలు వేసే ముందు సేంద్రియ ఎరువు వేసి పొలాన్ని బాగా దున్నారు. పాదులుగా తయారు చేసి మేలు రకం సంకర జాతి విత్తనాలు నాటారు. మొక్క నాలుగు ఆకులు వచ్చే వరకు అవసరం మేరకు నీరు అందించారు. భూమిలో ఒక బస్తా డీఏపీ, తక్కువ మోతాదులో యూరియా వేశారు. పూత దశకు రాగానే వేపనూనెతో కలిపి రసాయన మందులు పిచికారీ చేశారు. దీంతో తెగుళ్లు పెద్దగా రాలేదు. కాపు బాగా వచ్చింది. ప్రారంభంలో రోజుకు 50, తరువాత 100 కేజీల వంతున కాయలు కోతకు వచ్చాయి. వీటిని సమీప గ్రామాల్లో కేజీ రూ.20 నుంచి రూ.30 వరకు అమ్మకాలు చేశారు. మొత్తం మీద రెండున్నర టన్నుల వరకు దిగుబడి వస్తే.. రాబడిగా రూ.50 వేలు వచ్చాయి. పెట్టుబడి రూ.10 వేలు అయ్యాయి. ఇవి పోను రూ.40 వేల వరకు ఆదాయం వచ్చింది. కుటుంబ సభ్యులతో కలిసి సొంతంగా పనులు చేసుకోవడంతో ఆదాయం వచ్చినట్లు రైతు సుధాకర్ వివరించారు.

అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కారం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను న్యాయమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, డీపీవో శ్రీధర్‌రెడ్డి, డీఆర్డీఏ పీడీ నాగరాజకుమారితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు ప్రత్యేకంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. అర్జీదారులకు ప్రత్యేకంగా కౌంటర్లు, దివ్యాంగులకు సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, ట్యాబ్లెట్లు, షామియానాలతో పాటు భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, అధికారులు

పరిశ్రమల రాకతో 16లక్షల మందికి ఉపాధి అవకాశాలు: వేమిరెడ్డి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: విశాఖ సీఐఐ సమ్మిట్‌తో రాష్ట్రం దిశ మారబోతోందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని ఆయన కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ ఊహించని విధంగా సమ్మిట్‌కు విశేష స్పందన వచ్చిందని తెలిపారు. రూ. 8లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తే.. రూ. 13.25 లక్షల కోట్లు రావడం హర్షణీయమన్నారు. ప్రధాని మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉన్న నమ్మకంతోనే ఇదంతా సాధ్యమైందని అన్నారు. పరిశ్రమలు వస్తే 16లక్షల మందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని వివరించారు. జిల్లాలోనూ రూ. 6,815 కోట్ల పెట్టుబడులతో పలు పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంటే వైకాపా నాయకులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ పాలనలో ఉన్న పరిశ్రమలు తరలిపోయాయన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వీరేంద్రనాయుడు, హరికృష్ణ, వంశీరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, శేషయ్య, శ్యాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు సోమవారం నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని వేమిరెడ్డి నివాసానికి విచ్చేశారు. వారికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు.

మాట్లాడుతున్న వేమిరెడ్డి దంపతులు

విద్యుత్తు విజిలెన్స్ అధికారుల దాడి

రూ.5.43 లక్షల జరిమానా విధింపు

వివరాలను వెల్లడిస్తున్న విద్యుత్తు శాఖ అధికారులు

ఉలవపాడు: అక్రమంగా విద్యుత్తు వినియోగిస్తున్న వారిని గుర్తించి రూ.5.43 లక్షల జరిమానా విధించినట్లు ఆ శాఖ విజిలెన్స్ అధికారులు తెలిపారు. సోమవారం ప్రకాశం జిల్లా విద్యుత్తు ప్రత్యేక ఇంజినీరు కట్టా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 32 బృందాలుగా ఏర్పడిన అధికారులు వివిధ ప్రాంతాల్లో తనిఖీ చేశారు. మీటరు ఉండి 11 మంది చోర్యానికి పాల్పడడంతో రూ.40 వేలు, అనుమతి కన్నా అధికంగా వాడుతున్న ఒకరిని గుర్తించి రూ.5 వేలు, అనుమతించిన లోడు కంటె అదనంగా వాడుతున్న 26 మందిని గుర్తించి రూ.4.98 లక్షల జరిమానా విధించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వీరయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు యుగంధర్, ఉలవపాడు ఏఈతో పాటు పలు మండలాల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్వహణ ఇలా.. నిరీక్షణ ఎలా

ప్రయాణికుల నిరీక్షణకు ఏర్పాటు చేసిన బస్సుషెల్టర్లు మండలంలో పలు చోట్ల నిరుపయోగంగా మారాయి. నిర్వహణ కొరవడడంతో చిట్టేపల్లి గ్రామ సమీపంలో పొదలకూరు-సోమశిల రోడ్డు పక్కన పిచ్చిమొక్కలకు ఆవాసంగా మారింది. దాంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అధికారులు స్పందించి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు

కొండారెడ్డితో కలిసి ఎండీఎంఏ తీసుకునే వాళ్లం

ఈనాడు, అమరావతి: 'వైకాపా నేత కొండారెడ్డి, నేను, మరికొంత మంది కలిసి తరచూ డ్రగ్స్ మత్తు పదార్థాలను తీసుకునే వాళ్లం. దాదాపు 20 మంది వరకు విశాఖలో తరచూ కలుస్తుంటాం. దొరికితే ఎండీఎంఏతో పార్టీ చేసుకుంటాం. లేని పక్షంలో గంజాయి, మద్యం తీసుకుంటాం.' అని ఎండీఎంఏ కేసులో అరెస్టు అయి నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న లోహిత్ యాదవ్‌ను మాచవరం పోలీసులు సోమవారం ప్రశ్నించినప్పుడు వెల్లడించాడు. బెంగళూరు నుంచి మధుసూదన్ అలియాస్ మ్యాడీ నుంచి డ్రగ్స్‌ను తెప్పించుకునే వారమని చెప్పాడు. తన పుట్టిన రోజు వేడుకలో డ్రగ్స్‌ను వినియోగించేందుకే బెంగళూరు నుంచి శ్రీవాత్సవ్, హవీలా ద్వారా తెప్పించుకుంటుండగా వారు విజయవాడలో పోలీసులకు పట్టుబడ్డారని వివరించినట్లు తెలిసింది.

సన్నీ, హరీష్ ద్వారా మ్యాడీ పరిచయం.. బెంగళూరులో ఉంటున్న మ్యాడీ ఎలా పరిచయం అన్న ప్రశ్నకు లోహిత్ తనకు సన్నీ, హరీష్ ద్వారా పరిచయం అయ్యాడని చెప్పాడు. నెల్లూరుకు చెందిన హరీష్.. విశాఖపట్టణంలో చదువుతున్నాడు. శ్రీవాత్సవ్‌కు విశాఖలో పరిచయమై స్నేహితుడిగా మారాడు. నెల్లూరుకు చెందిన సన్నీకి హరీష్‌తో గతంలో పరిచయం ఉందని విచారణలో చెప్పాడు. ఎండీఎంఏను మ్యాడీ సరఫరా చేస్తుంటాడని.. సన్నీ ద్వారా హరీష్ తెలుసుకున్నాడని తెలిపాడు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు	
గ్రాముధర:	రూ. 11,800
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 94,400
వెండి గ్రాము :	రూ. 165.00

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు	
బ్రాయిలర్	136
లేయర్	120
బ్రాయిలర్స్	244
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	204

ప్రతి ఫిర్యాదుకు న్యాయం చేస్తాం: ఎస్పీ

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: చట్ట ప్రకారం విచారణ జరిపి.. ప్రతి ఫిర్యాదుకు న్యాయం చేస్తామని ఎస్పీ అజిత వేజెండ్ల తెలిపారు. సోమవారం పోలీసు కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆమె పాల్గొని అర్జీలు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా 130 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించిన ఆమె.. ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, నెల్లూరుగ్రామీణ, డీటీసీ, ఎస్‌బీ డీఎస్పీలు శ్రీనివాస రావు, గిరిధర్, శ్రీనివాస రావు, న్యాయ సలహాదారులు శ్రీనివాసులు రెడ్డి, పీసీఆర్ సీఐ భక్తవత్సల రెడ్డి, ఎస్‌బీ సీఐలు వెంకటేశ్వర రావు, శ్రీనివాస రెడ్డి, ఫిర్యాదుల సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి..

ప్రభుత్వ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి బీవీ నగర్‌కు చెందిన నాగేంద్ర రూ. 14.90లక్షలు తీసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని దర్గామిట్టకు చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు. ● తనకు హక్కుగా ఉన్న ఇంటికి పెద్ద అల్లుడు శ్రీనివాసులు రెడ్డి తాళం వేసి, బయటకు పంపాడని, చంపుతానని బెదిరిస్తున్నాడని టీపీ గూడూరుకు చెందిన ఓ వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేశారు. ● తన పొలాన్ని సాగు చేసుకోనివ్వకుండా చిన్న కుమారుడు, కోడలు ఇబ్బంది పెడుతున్నారని కలిగిరికి చెందిన వృద్ధురాలు ఫిర్యాదు చేశారు. ప్రేమ వివాహం చేసుకున్న భర్త నన్ను వేధిస్తున్నాడని, రక్షణ కల్పించాలని జలదంకికి చెందిన మహిళ ఎస్పీకి విన్నవించారు. ● లావోస్‌లో ఉన్న తన కుమారుడు ఓ కేసులో జైలుకెళ్లగా.. అక్కడే ఉన్న షాజహాన్, సల్మాన్ సాయం చేస్తామని రూ. 10లక్షలు తీసుకుని ఎలాంటి సాయం చేయలేదని ఇందుకూరుపేటకు చెందిన మహిళఫిర్యాదు చేశారు.

విశాఖ-కొల్లం మధ్య ప్రత్యేక రైలు

విజయవాడ: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విశాఖపట్నం-కొల్లం మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు తెలిపారు. 08539/08540 ప్రత్యేక రైలు ఈ నెల 18వ నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం, తిరుగు ప్రయాణంలో ఈ నెల 19వ తేదీ నుంచి జనవరి 21 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని పేర్కొన్నారు.

నీటి అక్రమ తరలింపుపై ఆరా

ముత్తుకూరు: మండలంలో నిబంధనలకు విరుద్ధంగా బోర్లు ఏర్పాటు చేసి.. పరిశ్రమలకు ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్న అంశంపై అధికారులు ఆరాతీశారు. మండలంలోని చలివేంద్ర గ్రామానికి చెందిన శ్రీరాముల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన విచారణకు ప్రత్యేక కమిటీని నియమించారు. సోమవారం నెల్లూరు ఆర్డీవో నాగ అనుష, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ అశోక్ కుమార్, భూగర్భ నీటి వనరుల ఈఈ శోభన్‌బాబు ముత్తుకూరు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. ఫిర్యాదుదారుడితో మాట్లాడారు. వివరాలు నమోదు చేసుకున్న అధికారులు కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు.

ఫిర్యాదుదారుడు వెంకటేశ్వర్లుతో మాట్లాడుతున్న అధికారులు

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Renovation of Inspection pit at Bus Depot Nidadavolu, in East Godavari District. 2. Renovation of Inspection pit at Bus Depot Ramachandrapuram, in Dr. BRA Konaseema District. 3. Retrofitting of the Toilets in Bus Station at Tanuku, West Godavari District. 4. Raising of Damaged C.C Pavement in turning near alighting point, in gate approach and at platforms in NBSC Eluru, Eluru District. 5. Construction of toilets with septic tank in Bus Station at Gurajala in Palnadu District 6. Providing Cement Concrete Pavement in front of platforms 16 to 19 and In gate at old bus station at Tenali, Guntur District. 7. Providing Cement Concrete Pavement at North side of Bus Depot at Ponnuru, Guntur District, 8. Providing CC Pavement on west side of Bus station at Markapuram, Prakasam District, 9. Providing CC Pavement to the yard of Bus Station at Buchireddypalem, SPSR Nellore District. 10. Providing Cement Concrete Pavement to the Yard of Bus station at Pocalakuru, SPSR Nellore District. 11. Re-Construction of Collapsible stage compound wall on west side near main Garage of Bus Depot-II at Chittoor, Chittoor District. 12. Construction of new Toilet Block and 100 users Septic Tank in Bus Depot-I at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 02.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time 08.12.2025, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 20/CCE/APSRTC/2025-26, Dt. 17.11.2025 — Chief Civil Engineer, APSRTC, Vijayawada

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. 27-1-1565, ఆంధ్రాబ్యాంక్ రోడ్డు, వాసవినగర్,ఆకు పుండరీకాక్షం వీధి, బాలాజీనగర్, నెల్లూరు.

స్వల్పకాలిక టెండరు ప్రకటన

No.Proc/Tarpaulins/KMS 2025-26 తేది:16-11-2025

ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో గల రైతు సేవ కేంద్రముల ద్వారా రైతులకు పంపిణీ చేయుట కొరకు 900 టార్పలిన్‌లు కొనుగోల్లుకై www.neml.in website ద్వారా టెండర్లు కోరడమైనది. కొనుగోలు చేయబడిన టార్పలిన్‌లు నెల్లూరు జిల్లాలో గల నిర్ణయించబడిన అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్‌లకు సరఫరా చేయవలెను.

ఆసక్తి గల టెండర్లు www.neml.in వెబ్‌సైట్‌ను సందర్శించి టెండర్ పత్రాలను ఉచితంగా చూడవచ్చు మరియు డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

టెండర్‌లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు కస్టమరు సర్వీస్ గ్రూపు ఫోన్ నెం.లు (+91-22)-48810500 / 9962059599 / 9032429420 లేదా ఇమెయిల్ : askus@neml.in ద్వారా సంప్రదించవచ్చు. ఆన్‌లైన్ టెండర్లను సమర్పించడానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మరియు ఫార్మాలిటీలను పూర్తిచేయడానికి చివరి తేది 25.11.2025 సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుంది.

MOGILI VENKATESWARLU, I.A.S.,
జాయింట్ కలెక్టర్ మరియు పదవి రీత్యా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
ఆంధ్రప్రదేశ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, నెల్లూరు

రైల్వే కార్మికుల నిరసన

నిరసన తెలుపుతున్న మజ్దూర్ యూనియన్ నాయకులు

బిట్రగుంట, న్యూస్‌టుడే: రైల్వే రన్నింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఈ విషయమై బిట్రగుంట రైల్వేస్టేషన్‌లోని డ్రైవర్లు, ట్రైన్‌మేనేజర్ల క్రూలాబీ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచి ఛైర్మన్ ఎంవీ శేఖర్, కార్యదర్శి సి. హెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెరిగిన డీఏకి అనుగుణంగా మైలేజి అలెవెన్స్ పెంచాలని కోరారు. కెఎంఏపై ఇన్‌కమ్ ట్యాక్స్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కోశాధికారి వీఎస్ బాబు, కార్యవర్గ సభ్యుడు పీవీ ఆర్‌బాబు, ఆర్‌వీ నరసయ్య, డి. నవీన్, శ్రీహరి, విజయ్‌బాబు, రాజీవ్ పాల్గొన్నారు.

తితిదే ఛైర్మన్‌కు సత్కారం

తితిదే ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం నెల్లూరు వచ్చారు. ఆయన్ని గ్రీన్‌హోమ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బొల్లినేని హజరత్‌నాయుడు, డైరెక్టర్లు హరిబాబునాయుడు, ఆనంద్‌నాయుడు, మార్కెటింగ్ డైరెక్టర్లు వెంకట రామారావు, రవికుమార్ సత్కరించారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

చెరువుల్లో నీరుంది చేలకు రాకుంది

పూడికతో కాలువలు సాగని ప్రవాహం

ఇది జలదంకి పెద్ద చెరువు ఒకటో నంబరు తూమునుంచి వచ్చే నీటిని ఎల్.అగ్రహారం డొంక నుంచి చివర ఆయకట్టుకు సరఫరా చేసే కాలువ. కొన్నేళ్లుగా నిర్వహణ కరవై పిచ్చి మొక్కలు పెరిగాయి. పూడిక చేరడంతో ఆయకట్టుకు నీరందడం ప్రశ్నార్థకంగా మారింది. దీంతో సీజనులో వరి పండించేందుకు ఇబ్బందులు పడుతున్నామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

న్యూస్‌టుడే, జలదంకి

పంట కాలువలు: 836
ఏటా సాగు విస్తీర్ణం 30 వేల ఎకరాలు

ఉదయగిరి నియోజకవర్గంలోని చెరువుల కాలువలు అధ్వానంగా తయారయ్యాయి. మండలంలో 27 చెరువులు, సోమశిల మేజర్, మైనర్ కాలువల ద్వారా 30 వేల ఎకరాల వరకు ఏటా రైతులు పంటలు సాగు చేస్తున్నారు. మండలంలోని బ్రాహ్మణక్రాక, అన్నవరం, జలదంకి పెద్ద చెరువు, లింగరాజు అగ్రహారం, జమ్మలపాలెం, చామదల, వేములపాడు, గోపనపాలెం, గట్టుపల్లి తదితర గ్రామాల్లోని చెరువుల కాలువలు పిచ్చి మొక్కలు, పూడికతో నిండిపోవడంతో పొలాలకు నీరు రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల వర్షాలు కురవడంతో నారుమడులు పోసేందుకు సిద్ధమయ్యారు. కాలువలను చూసి నీరు రాదేమోనని కుమిలిపోతున్నారు.

ఉపాధి హామీ ద్వారా చేస్తే..

ఉపాధి హామీ పథకంలో కాలువల్లో పూడిక తీత పనులు చేయిస్తే కూలీలకు పని దొరకడంతో రైతులకు ఉపయోగం ఉంటుంది. కానీ ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. సీజన్ ప్రారంభమైనందున ఉపాధి కూలీల ద్వారా కాలువల్లో పూడికతీత పనులు చేయించి సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

కాలువలు పునరుద్ధరించాలి

రామాల చెంచురెడ్డి, జలదంకి

జలదంకి పెద్ద చెరువు దిగువన మాకు పదెకరాల పొలం ఉంది. కాలువలు పూడుకుపోవడంతో నీరు అందక గత ఏడాది తీవ్రంగా నష్టపోయాం. అధికారులు స్పందించి ఉపాధి హామీ పథకంలో పూడిక తీయించాలి.

ప్రతిపాదనలు పంపాం

సీహెచ్ శ్రీనివాసులు ఏపీవో, జలదంకి

కొన్ని గ్రామాల్లో పంట కాలువల్లో పూడికతీత పనులు చేయించాం. మరికొన్ని చోట్ల చేసేందుకు జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపాం. అనుమతి రాగానే చేయిస్తాం.

EENADU e Classifieds

BUSINESS SERVICES
Investor's Daily Income Stock Market Nifty F&O లో మంచి అవకాశం. Contact Number : 93980 87705

FACULTY/ TEACHERS
A Well Known Coaching Centre at B.V.Nagar Requires Teachers for Study Hour-1(Morning), Math-1 & Biology-1. ✆ 99599 22164

PERSONAL CLASSIFIEDS
CHANGE OF NAME
Potharaju Lakshmi Vaibhav Nithin S/o Potharaju Subbarao, 202, Chaitanya Sikhara Apt, Aditya Nagar, Nellore-524002, Changed my Name as Potharaju Vaibhav Nithin

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

JOBS
Spices Company నందు పనిచేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అయ్యప్పగుడి సెంటర్, నెల్లూరు. Cell: 97049 48491

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: ✆74186 99978 (AP), 74184 77742 (TG)

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటన కర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

విద్యార్థుల పరీక్ష ఫీజుకు తెదేపా నగదు అందజేత

ఉదయగిరి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల పబ్లిక్ పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు నగదును ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో మండల తెదేపా ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సోమవారం నాయకులు అందజేశారు. మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 331 మంది విద్యార్థులకు రూ. 55,530 నగదు అందజేశామని తెదేపా రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.శ్రీనివాసులు, ఎంఈవోలు వెంకటేశ్వర్లు, బి.శ్రీనివాసులు, సొసైటీ అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, నాయకులు రియాజ్, తుమ్మల కిరణ్, నల్లిబోగు రాజా, బి.శ్రీనివాసులు, ఓబులరెడ్డి, రామయ్య, లక్ష్మయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సక్రమంగా చెల్లించాలి

సీతారామపురం, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల సభ్యులు తీసుకున్న స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, ఉన్నతి, సీఐఎఫ్ రుణాలు తిరిగి సక్రమంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వెలుగు ఉదయగిరి ప్రాంతీయ సమన్వయకర్త రత్నమ్మ సూచించారు. సీతారామపురం స్త్రీశక్తి భవనంలో సీసీలతో సోమవారం సమావేశం నిర్వహించారు. డిజిటల్ ఎంపీఈ ద్వారా పొదుపుసభ్యులకు రుణాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సీసీలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: దుత్తలూరు- ఉదయగిరి జాతీయరహదారిపై పశుపోషకులు రాత్రి వేళల్లో పశువులను వదిలేస్తున్నారు. వీటితో తరచూ వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. – భాస్కర్, నోములరేవడ

సమాధానం: రహదారిపైకి వదలకుండా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటాం. – ఆదిలక్ష్మి, ఎస్సై –న్యూస్‌టుడే, దుత్తలూరు

? మా ప్రాంతంలో నీటి పథకం వాల్వు గుంతల వద్ద మురుగునీరు చేరింది. నీరు కలుషితమవుతోంది. – మాలపోయిన ఈశ్వరయ్య, బాలకృష్ణారెడ్డినగర్, కావలి

✓ వాల్వు గుంతల్లో మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాసులు, ఫిట్టర్, కావలి –న్యూస్‌టుడే, కావలి

? గుడ్లూరులోని మిట్టపాలెం అంకమ్మ తల్లి ఆలయ వీధిలో దీపాలు వెలగడం లేదు. అంధకారంలో రాత్రివేళల్లో రాకపోకలు ఇబ్బందిగా ఉంటోంది.– మంజూశ్రావ్య, విద్యార్థిని

✓ వీధి దీపాలు మరమ్మతులు చేయించి వెలిగేలా చూస్తాం. – నరేశ్, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, గుడ్లూరు

సెల్‌ఫోన్ వద్దు- చదువే ముద్దు

గుడ్లూరు, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలంటూ అభ్యుదయ పాఠశాల విద్యార్థులు సూచించారు. సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. వీటిలో భాగంగా 'విద్యార్థుల జీవితాల్లో సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్.శేఖర్‌నాయుడు, ఎ.రమ్య, వి.యశస్విని విజేతలుగా నిలిచారు. వీరికి రమణ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కలగార్లరెడ్డి పాల్గొన్నారు. ఉపాధ్యాయులు మాలకొండయ్య, జ్యోతి,

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

రెడ్‌క్రాస్‌కు రూ.లక్ష విరాళం

దాతలను సత్కరిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

కావలి: పట్టణంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్మించనున్న క్యాన్సర్ వ్యాధి చికిత్స కేంద్రానికి స్థానిక వ్యాపారి గాదంశెట్టి మధుసూదనరావు, వెంకటలక్ష్మి దంపతులు రూ.లక్ష విరాళం అందజేశారు. సోమవారం వారి తనయుడు వెంకటసాయిసత్య శ్రీరామ్ జన్మదిన సందర్భంగా ఈ మొత్తం రెడ్‌క్రాస్ ప్రతినిధులకు ఇచ్చారు. అనంతరం రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కావలి అధ్యక్షుడు తటవర్తి రమేశ్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ వాసు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

ఉదయగిరి: మండలంలోని గన్నేపల్లి పంచాయతీ ఆదవీవేరంటాలమ్మ ఆలయ ఆవరణలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా మెడికవర్, ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సహకారంతో వీపీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పులుగుర్ల రవీంద్ర, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

'ఈనాడు మీతోడు'లో పుర కమిషనర్ శ్రావణ్‌కుమార్

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలో సమస్యలన్నీ తప్పక పరిష్కరిస్తాం.. ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. త్వరలో మంజూరయ్యే రూ. 35 కోట్లతో తొలుత మురుగు కాలువలు, ఆ తరువాత అంతర్గత సిమెంటు రోడ్లు నిర్మిస్తాం.. అవీ కావలి పురపాలక సంఘం కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ చెప్పిన మాటలు. సోమవారం 'ఈనాడు మీతోడు'లో భాగంగా నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో ప్రజల సమస్యలకు సమాధానాలు చెప్పారు.

సమస్య: మా ప్రాంతంలో కాలువల నిర్వహణ సరిగా లేదు. – గోళ్ల మురళి, జయకుమారి, పాతూరు

కమిషనర్: కాలువల్లో సిబ్బందితో క్రమం తప్పకుండా పూడిక తీత పనులు చేయిస్తాం.

స: బృందావన కాలనీ, 21వ వార్డులో నీటి సమస్య ఎక్కువగా ఉంది. – ప్రసన్న, బృందావన కాలనీ, హరిగోపాల్, 21వ వార్డు

క: వాటర్ వర్క్స్ సిబ్బందిని మీప్రాంతానికి పంపించి సమస్య పరిష్కరిస్తాం.

స: ట్రంకురోడ్డులో గాంధీ బొమ్మ వద్ద, ముసునూరులో రహదారి ధ్వంసమై ఇబ్బందిగా ఉంది. – పెసల పవన్, చంద్రశేఖర్, దేవళ్ల రాకేశ్, అనూరాధ, స్థానికులు

క: త్వరలో ఆ ప్రాంతంలో గుంతలకు మరమ్మతులు చేయిస్తాం.

స: అధ్వాన పారిశుద్ధ్యంతో దోమల సమస్య తీవ్రమైంది. నిద్రపోలేకున్నాం. –అన్నదాత మణి, చిన్ని వరప్రసాద్, రవికుమార్, మురళి, ఒంగోలు బస్టాండ్, పాతూరు

క: ఆ ప్రాంతంలో సమస్య పరిష్కరించేందుకు త్వరలో చర్యలు తీసుకుంటాం.

స: చంద్రబాబునగర్, ఇందిరమ్మ కాలనీ, బుడమగుంట, వినాయక కాలనీలో రోడ్లు, కాలువలు అధ్వానంగా ఉన్నాయి. ఇబ్బందులు పడుతున్నాం. – భాస్కర్, తిరుమల

క: నిధుల వెసులుబాటును అనుసరించి త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

స: 29వ వార్డులో మురుగుకాలువల్లో పూడిక తీయాలి. దీపాలు వెలిగేలా చూడాలి. – సి.శారద, ఉత్తరరాజువీధి పేట

క: తప్పకుండా దీపాలు బాగుచేయిస్తాం. మురుగు కాలువల్లో చెత్త తీయిస్తాం.

స: దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. పురపాలక సంఘం అధికారులు స్పందించాలి. –శ్రీనివాసులు, దేవరాజు, క్రిస్టియన్‌పేట

క: ఫాగింగ్ వాహనాలు వారానికి ఓ సారైనా ప్రతి ప్రాంతంలో తిప్పాలని సూచిస్తాం.

స: పట్టణంలోని 14వ వార్డు పరిధిలో వీధిదీపాలు వెలగడం లేదు. –పసుపులేటి కొండలరావు

క: ఆ ప్రాంతంలో వీధిదీపాలకు మరమ్మతులు చేసి వెలిగించేలా చర్యలు తీసుకుంటాం.

స: పట్టణంలోని పలు ప్రాంతాల్లో పందులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. – పద్మావతి శ్రీదేవి, చాంద్‌బాషా, షమీ, పాతూరు

క: పందుల పెంపకందారులతో ఈ విషయమై చర్చిస్తున్నాం. త్వరలో పరిష్కరిస్తాం.

స: జనతాపేట, వడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో వృద్ధులు ఎక్కువపడితే అక్కడ వేస్తున్నారు. –పురుషోత్తం, ఈశ్వర్

క: చెత్త తీసుకెళ్లేందుకు పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటికి నిత్యం వస్తున్నారు. వారికే ఇళ్లలోని వ్యర్థాలు తప్పకుండా ఇవ్వాలి.

స:మాప్రాంతంలో కాలువలు నిర్మించాలి. –శ్రీనివాసులు, ప్రభుదాస్, ఉపాధ్యాయ కాలనీ

క: నిధుల మంజూరును బట్టి కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

స: వైకుంఠపురం, జనతాపేట, వడ్డిపాలెం, తదితర ప్రాంతాల్లో కుక్కల బెడద ఉంది. – వెంకటేశ్వర్లు, కిరణ్, రాము

క: కుక్కలను పట్టించి ఒంగోలుకు తరలించి సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు చేయిస్తాం.

స: బుడమగుంటలో నీటి సరఫరా సరిగా లేదు. –పరసు వెంకటేశ్వర్లు, శమంతకమణి

క: నిత్యం 17 ట్రిప్పుల వరకు ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నాం. అవసరమైతే ఇంకా పెంచుతాం. మీ ప్రాంతంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

మోటారుకు మరమ్మతులు

స్పందనకు వందనం

వరికుంటపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ఆళ్ళ కొనగర్‌లో తాగునీటి బోరు మోటారును అధికారులు బాగు చేయించారు. ఇది మరమ్మతులకు గురవడంతో నీటి కోసం గ్రామస్థులు ఇబ్బందులకు పడుతున్నారు. దీనిపై సోమవారం 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికతో వెలువడిన వార్తకు పంచాయతీ కార్యదర్శి ప్రభుదాస్ స్పందించి మోటారు రిపేరు చేయించారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇది రహదారంటా!

ఈ చిత్రం కావలి పట్టణ శివారు బుడమ గుంటలోని రహదారి. ఇటీవల వర్షాల అనంతరం పరిస్థితి దయనీయంగా మారింది. వాహనాలు వెళ్లాలంటే కష్టంగా ఉంది. కనీసం గ్రావెల్‌తోనైనా బాటలు నిర్మిస్తే రాకపోకలకు ఇబ్బందులు ఉండవని ప్రజలు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, కావలి

నీరు ఇలా.. వ్యాధులు రావా?

ఉపాధి హామీ పథకంలో పశువులకు తాగునీటి తొట్టెలు గ్రామాల్లో నిర్మించారు. కలువాళ్ల సచివాలయం వెనుక రహదారి పక్కన తొట్టె నిర్మించి నీరు నింపారు. శుభ్రం చేయకుండా నింపుతుండడంతో పాచి పట్టిందని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఈ నీరు తాగితే పశువులకు రోగాలు వస్తాయని పశుపోషకులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

భవనం శిథిలం.. సిబ్బందికి భయం

గ్రామంలోని ప్రాంతీయ పశు వైద్యశాల భవనం శిథిలమైంది. స్లాబు పెచ్చులూడుతుంది. చిన్నపాటి వర్షం కురిసినా గదులు ఉరుస్తున్నాయి. అక్కడ పనిచేసే సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయమై వైద్యశాల ఏడీ చంద్రశేఖర్‌రెడ్డిని వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. – న్యూస్‌టుడే, దుత్తలూరు

గుంతల దారి.. వెళితే ఆసుపత్రికే!

సీతారామపురం పంచాయతీలోని అరుంధతీయవాడ నుంచి నారాయణప్పపేటకు వెళ్లే మార్గం దెబ్బతింది. అడుగు మేర గోతులు ఉండడంతో వాహనాలు అందులో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సీతారామపురం

కొండను కరిగించేస్తున్నారు!

మండలంలోని మాచవరంలో ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న అయ్యల్‌రెడ్డి కొండను ఆక్రమణదారులు చదును చేస్తున్నారు. ఆతరువాత ఆక్రమిస్తున్నారనే ఆరోపణలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో కొండ కరిగిపోతుంది. సచివాలయానికి 100 మీటర్ల దూరంలోనే జరుగుతున్నా పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. – న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

స్పష్టమైన పునరావాస ప్రణాళిక అవసరం

కందుకూరుపట్టణం కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పర్యావరణ అనుమతులు పొందిన బీపీసీఎల్ ప్రాజెక్టు నివేదికలో రైతులు, కూలీల ఉపాధి ప్రస్తావన లేకపోవడం అందోళన కరమని ఆప్ నియోజకవర్గ కన్వీనర్ నేతి మహేశ్వరరావు ఆక్షేపించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రాజెక్టుతో 20 కి.మీ పరిధిలో వాయు కాలుష్యం పెరుగుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమీప గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించే స్పష్టమైన పునరావాస ప్రణాళిక అవసరమన్నారు. భూసేకరణ, పునరావాస అంశాల్లో బాధితులకు న్యాయం చేయకపోతే పోరాడతామన్నారు.

సమస్యల నివేదన.. పరిష్కరిస్తే సాంత్వన

కావలి, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యులు దగా చేశారని ఒకరు.. రీసర్వేతో మోసపోయామని మరొకరు, తాగునీరు అందించాలని మరికొందరు.. ఇలా ఒక్కో సమస్యపై ప్రజలు నివేదించారు. ఏళ్లుగా తిరుగుతున్నా పరిష్కరించడం లేదని వాపోయారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయానికి వివిధ ప్రాంతాల నుంచి అర్జీదారులు వచ్చి తమ బాధలపై వినతిపత్రాలు అందజేశారు.

విమానాశ్రయం వస్తుందని పేరు తీసేశారు

– కాసు రమణయ్య, దివ్వంగుడు

మాది దగదర్తి మండలం దామవరం. గ్రామంలో విమానాశ్రయం నిర్మాణానికి భూములు సేకరిస్తున్నారు. అక్కడ నాకు ఉన్న అర ఎకరా అసైన్డ్ భూమి వివరాలు రికార్డుల్లో లేకుండా చేశారు. బంధువులే ఇలా మోసం చేశారు.

వృద్ధాప్యంలో ఇబ్బందులు పడుతున్నాం: ఉప్పు కొండయ్య, దగదర్తి

వృద్ధాప్యంలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాం. మాకు చెందిన 24 అంకణాల ఇంటిని నా కుమారై ఆక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించింది. జీవనాధారం లేకుండాపోయింది. అధికారులు స్పందించాలి. దీనిపై విచారణ చేయాలి.

బీఎల్వోలు బాధ్యతగా వ్యవహరించాలి

– గంగినేని వెంకటేశ్వర్లునాయుడు, కౌసం హరి

కావలిలోని దక్షిణ జనతాపేట, వెంగళరావునగర్, తుఫాన్‌నగర్, తదితర ప్రాంతాల్లో దొంగ ఓట్లు భారీగా ఉన్నాయి. ఇతర ప్రాంతాలకు వెళ్లి 20 ఏళ్ల దాటినా వారి ఓట్లు ఉన్నాయి. బీఎల్వోలు బాధ్యతగా ఇంటింటా సర్వే చేసి దొంగ ఓట్లు తొలగించాలి. పట్టణంలోని 91,92,113,114, 116 నంబర్ల పోలింగ్ బూత్‌లలో ఇలాంటి ఓట్లు ఎన్నో ఉన్నాయి.

వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయండి

– మల్లె పెద్దఅంకయ్య, వైకుంఠపురం

పురపాలక సంఘంలో తాత్కాలిక విధానంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేశాను. 65 సంవత్సరాలు దాటాయి. పనులకు రావడం నిలిపివేశారు. వృద్ధాప్య పింఛన్ వచ్చేలా చూడండి.

కావలి పాతూరు శివాలయంలో భక్తుల పూజలు.. దగదర్తి: యజ్ఞంలో పాల్గొన్న భక్తులు.. కందుకూరు: సోమేశ్వరునికి విభూదితో అభిషేకం

మార్మోగిన శివకేశవుల నామస్మరణ

న్యూస్‌టుడే బృందం, కావలి, కందుకూరు, ఉదయగిరి: కార్తీక మాసం చివరి సోమవారం శివాలయాలన్నీ శివకేశవుల నామస్మరణతో మార్మోగాయి. కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని ఆలయాలకు ఉదయాన్నే భక్తులు తరలివచ్చారు. కార్తీక పూజలు ఘనంగా నిర్వహించారు. దీపాలు వెలిగించి అభిషేకాలు చేశారు. ఆలయాల్లో నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

ఉదయగిరి: ఆదవీవేరంటాలమ్మ ఆలయంలో సామూహిక దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు..

సీతారామపురం : సిద్ధేశ్వరంలో పరమశివుడికి అలంకారం.. పూజలు చేస్తున్న మహిళలు

పోలినాయుడుపల్లిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

విజమూరు, కొండాపురం, న్యూస్‌టుడే: మండలంలోని పోలినాయుడుపల్లిలో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో ఎంపీ నిధులతో దీన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, గూడా నరసారెడ్డి, యన్నం రామచంద్రారెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధికారులకు సూచించారు. కొండాపురం సచివాలయం, ఆర్‌ఎస్‌కే, హెల్త్ సెంటర్ భవనాలను మండల తెదేపా అధ్యక్షుడు పోలినేని చంద్రబాబునాయుడు, సర్పంచి బిక్కిపాటి మాధవ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ప్రజాఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సమస్యలపై ప్రజలు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పొద్దని అధికారులను సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు సురేష్‌బాబు, ఎంపీడీవో ఆదినారాయణ, తెదేపా మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి పోలినేని రమేశ్, కృష్ణయ్య, తాటికొండ ఆనంద్, మహేశ్వరరావు, నర్రా నారాయణ, ఒరుగంటి మాల్యాద్రి నాయుడు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీ

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు- 3 రైతు సేవా కేంద్రంలో సోమవారం రైతులకు నాగులవరం సింగిల్ విండో అధ్యక్షుడు సి.హెచ్. వెంకటేశ్వర్లు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారిణి తేజ మాట్లాడుతూ మండలంలో 18 టన్నుల యూరియా రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల నాయకులు జి.నాగరాజు, వీఏఏ శ్రీవాణి తదితరులు ఉన్నారు.

వృద్ధులను గౌరవించడం సామాజిక బాధ్యత

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: వృద్ధులను గౌరవించడం సామాజిక బాధ్యత అని న్యాయవాదులు పి.కోటయ్య, ఎం.శేషిరెడ్డి తెలిపారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వృద్ధాశ్రమ ఉద్యోగులు, పింఛన్ల కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్.వెంకటేశ్వర్లు సంపత్ చిమ్మిరి నరసింహం, ఇంటూరి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో 120 టన్నుల యూరియా

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో 120 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు ఏవో అబ్దుల్‌రహీం తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆరు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. నిబంధనలు అతిక్రమించిన వాటిల్లో రూ.6.60 లక్షల అమ్మకాలు నిలిపివేసినట్లు పేర్కొన్నారు. ప్రైవేటు డీలర్లు అదనపు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్‌లో భాగంగా మండలంలోని గడ్డంవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం భాజపా ఆధ్వర్యంలో స్వదేశీ వస్తువులపై ఉద్యమం, ఇంటింటికీ స్వదేశీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలకు ఆదవి వేరంటాలమ్మ ఆలయ ఛైర్మన్ పి.రవీంద్ర, భాజపా మండల పార్టీ ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రత్నంనాయుడు, పుచ్చలపల్లి శివప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

59 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని తెట్టు గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న 59 బస్తాల రేషన్ బియ్యాన్ని గుడ్లూరు ఎస్సై వెంకట్రావు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఆయన వివరాల ప్రకారం.. ఉలవపాడు నుంచి కావలికి బొలెరో ట్రక్కు వాహనంలో బియ్యం తరలిస్తున్నారనే సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి తెట్టు వద్ద తనిఖీ చేశారు. వాహనంలో బియ్యం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బోదకుడు శివకృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

బోడగుడిపాడులో స్థల వివాదమై ఘర్షణ

దగదర్తి,న్యూస్‌టుడే: మండలంలోని బోడగుడిపాడులో స్థలం వివాదంలో బంధువుల మధ్య సోమవారం జరిగిన ఘర్షణలో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన కొండలరావు, రవి మధ్య స్థలం విషయమై కొన్నాళ్లుగా వివాదం ఉంది. దీనిపై సోమవారం వారి మధ్య జరిగిన ఘర్షణలో మధుసూదన్, మదన్‌మోహన్ గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వీఆర్‌ఏకు తీవ్ర గాయాలు

ఉదయగిరి, న్యూస్‌టుడే: మండలంలోని దాసరిపల్లిలో 167-బీజీ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో సీతారామపురం మండలం అయ్యవారిపల్లి గ్రామ హార్టికల్చర్ సహాయకుడు ఓంకారం వెంకటరత్కర్ తీవ్రగాయాలపాలైన సంఘటన సోమవారం జరిగింది. వింజమూరు మండలం కాటేపల్లికి చెందిన భరత్ విధులకు ద్విచక్రవాహనంపై సీతారామపురం మండలంలోని పంచాయతీకి వెళుతున్నారు. దాసరిపల్లి కూడలిలో రోడ్డు పక్కన ఉన్న ఆటోని ఢీకొని పడిపోయారు. ఈసమాచారంతో 108 వాహన సిబ్బంది వచ్చి అతన్ని ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. ఎస్సై ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనదారుడికి..

గుడ్లూరు: మండలంలోని పొట్లూరు పెట్రోలు బంకు వద్ద సోమవారం ఎదురెదురుగా వస్తున్న ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఒకరికి గాయాలయ్యాయి. ఎస్సై కథనం మేరకు.. కొండాపురం మండలానికి చెందిన శ్రీధర్‌కు గాయాలయ్యాయి. మోటారు మెకానిక్ శ్రీధర్ కావలి నుంచి వస్తుండగా కందుకూరు నుంచి ద్విచక్రవాహనంపై ముగ్గురు వెళుతున్నారు. పెట్రోలు బంక్ సమీపంలో శ్రీధర్ వాహనాన్ని వారు ఢీకొట్టడంతో అతనికి గాయాలయ్యాయి.. స్థానికులు కావలి ఆసుపత్రికి తరలించారు. ఢీకొట్టిన వాహనంపై ఉన్న వారికి గాయాలు కాలేదు.

పాలవెల్లువ కేంద్రాలా.. అవెక్కడ?

అసంపూర్తిగా భవనాలు

న్యూస్‌టుడే, దుత్తలూరు, కలిగిరి

ఒక్క మిల్క్ కూలింగ్ కేంద్రాలతో గ్రామాల్లోని పాడి రైతులను లక్షాధికారులను చేస్తామని గత వైకాపా పాలకులు ప్రగల్భాలు పలికారు. ఇందుకు పాలవెల్లువ కేంద్రాల ఉపయోగపడతాయని గొప్పలు చెప్పారు. ఎంపిక చేసిన గ్రామాల్లో హడావుడిగా నిర్మాణాలు ప్రారంభించారు. వాటిని పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చూపారు. ఫలితంగా ఆ భవనాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి. రూ. కోటికి పైగా నిధులు వృథాగా మారిన పరిస్థితి నెలకొంది.

ఉదయగిరి నియోజకవర్గంలో ఎనిమిది మండలాల్లో 143 పంచాయతీల్లో 95 సచివాలయాలున్నాయి. పాడి రైతులను ఆదుకోవాలనే లక్ష్యంతో గత వైకాపా ప్రభుత్వం పాలవెల్లువ కార్యక్రమాన్ని అమలు చేసింది. ఇందులో భాగంగా రైతుల నుంచి పాలను సేకరించి పాలకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో పాలకేంద్రాలను ఎంపిక చేసి తెలిపింది. వెంటనే ఎంపిక చేసిన గ్రామాల్లో భవన నిర్మాణాలను ప్రారంభించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించింది.

ఒక్కో భవనానికి రూ. 15.70 లక్షలు

ప్రభుత్వ ఆదేశాలతో సంబంధిత అధికారులు ఎంపిక చేసిన గ్రామాల్లో భవన నిర్మాణాలకు పంచాయతీల్లో స్థలాలను గుర్తించి జియోట్యాగింగ్ కూడా చేశారు. నియోజకవర్గంలో 59 భవనాలు మంజూరు కాగా వీటిలో 48 భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో దానికి రూ. 15.70 లక్షలు కేటాయించింది. ఇంతవరకు బాగానే ఉన్నా నిర్మాణాలు ప్రారంభమైన తరువాత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, సకాలంలో బిల్లులు మంజూరు కాకపోవడం, గుత్తేదారులు నిర్మాణాలను మధ్యలోనే ఆపివేశారు. అధికారులు ఎంతకొరినా పట్టించుకున్న దాఖలాల్లేవు. నియోజకవర్గంలోని 48 కేంద్రాల్లో నాలుగు మాత్రమే పూర్తయ్యాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. 19 చోట్ల అసలు నిర్మాణాలే ప్రారంభం కాలేదు. మిగిలిన 25 అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటివరకు రూ. 1.25 కోట్ల వరకు ఖర్చు చేసినట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ నిధులన్నీ వృథాగా మారాయి. ఈవిషయమై పీఆర్ డీఈ తిరుమలరావును వివరణ కోరగా సకాలంలో బిల్లులు మంజూరు కాకపోవడంతో నిర్మాణాలు నిలిచిపోయాయని వివరించారు. చాలా చోట్ల అసలు పనులే ప్రారంభం కాలేదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు.



కలిగిరిలో అసంపూర్తిగా ఉన్న పాలవెల్లువ భవనం

(c) eenadu

విద్యుత్తు సరఫరాలో సమస్యలా..?

తోటపల్లిగూడూరు, వెంకటాచలం, ముత్తుకూరు, కోడూరు సెక్షన్ల పరిధిలో విద్యుత్తు సరఫరాలో సమస్యలున్నాయా..? స్థానిక సిబ్బందికి చెప్పినా స్పందించడం లేదా..? సూర్యఘర్ పథకంలో సౌర ఫలకలు ఏర్పాటు చేసుకునే వారికి ఏమైనా సందేహాలు న్నాయా..? దీంతో పాటు విద్యుత్తు శాఖ పరిధిలోని సమస్యలు నేరుగా ముత్తుకూరు ట్రాన్స్‌కో డీఈఈ రాము దృష్టికి తీసుకురావచ్చు. ఇందు కోసం 'ఈనాడు' ఆధ్వర్యంలో డయల్ యువర్ డీఈఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. వినియోగదారులు తమ సమస్యలు, వినతులు ఫిర్యాదులకు దిగువ నంబరుకు ఫోన్ చేసి తెలియజేయొచ్చు.

ఈనాడు మిత్రుడు

తేదీ: 18-11-2025 (మంగళవారం)
సమయం : ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య

– న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

ఫోన్ నంబరు : 94408 17480

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

వరద బాధితులకు సరకుల అందజేత

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో నష్టపోయిన వారికి గ్రామీణాభివృద్ధి సంస్థ ఆర్థిక సాయం అందించింది. ట్రస్టు అధినేత బషీర్ ఆధ్వర్యంలో సోమవారం పున్నూరు గిరిజన కాలనీలో పలు కుటుంబాలకు 12 రకాల నిత్యవసరాలను పంపిణీ చేశారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి చెంచు కిశోర్, సభ్యులు రావుల అరుణ, కోటేశ్వరి తదితరులున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: సంగం మండలం పడమటిపాళెం గ్రామ ప్రారంభంలో ఉన్న విద్యుత్తు నియంత్రిక చుట్టూ తీగజాతి మొక్కలు అల్లుకోవడంతో సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. – రవికుమార్, పడమటిపాళెం

సమాధానం: సిబ్బందికి తెలిపి వెంటనే తొలగిస్తాం - మన్మథరావు, డిస్కం ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం చిన్నచెరుకూరు జగనన్న కాలనీలో పర్యవేక్షణ లేక కుళాయిలు నిరుపయోగంగా మారాయి. – రమణయ్య
✓ పరిశీలించి ఉపయోగంలోకి తెస్తాం. – విరిత, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం రావూరివారి కండ్రిగ వద్ద రోడ్డు పక్కనే వ్యర్థాలు వేస్తుండడంతో పారిశుద్ధ్య సమస్యలు ఎదురవుతున్నాయి. – శ్రీనివాసులు, స్థానికుడు
✓ వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. – ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి

? అనంతసాగరం మండలం కొత్తపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదు. – హరిబాబు
✓ సిబ్బందిని పంపి పూడిక తీయిస్తాం. – రమణరావు, పంచాయతీ కార్యదర్శి

? చేజర్ల మండలం వావిలేరు, ఎంవీ కండ్రిగల్లో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మాణం కోసం తెచ్చిన ఇసుకను ఆదూరుపల్లి- ఓబులాయపల్లి రోడ్డుపై గుట్టలుగా పోయటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. – వాహనదారులు
✓ ఇసుకను రోడ్డుకు దూరం పోయించేలా చర్యలు తీసుకుంటాం. – లిఖితేష్, ఏఈ

? ఏఎస్‌పేట మండలంలోని అబ్బాసాహెబ్ పేట గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదు. – రమణయ్య, గ్రామస్థుడు
✓ వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశిస్తాం. – ప్రసన్నకుమార్, ఎంపీడీవో

? మర్రిపాడుమండలం సింగనపల్లిలో సీసీకాలనీలో దోమలు విజృంభిస్తున్నాయి. – వెంకటయ్య
✓ పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేపడతాం. – భరత్, పంచాయతీ కార్యదర్శి

ఉపన్యాసంలో అదరగొట్టి.. విజేతలుగా నిలిచి

విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ కామాక్షి

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరులోని విజేత హైస్కూల్లో సోమవారం ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోను ప్రభావం' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్షిత (ప్రథమ), ఆశ్రిత (ద్వితీయ), శివభవిష్య (తృతీయ) విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ జి.కామాక్షి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివాదాలకు తావులేకుండా రీసర్వే

చేజర్ల, న్యూస్‌టుడే: భూముల రీసర్వే ప్రక్రియ వేగంగా జరగాలని సర్వే విభాగం ఉప సంచాలకులు నాగశేఖర్ సూచించారు. చేజర్ల మండలం చిత్తలూరులో జరుగుతున్న రీసర్వేని సోమవారం ఆయన పరిశీలించారు. రైతులకు ముందుగా సమాచారం అందించి వారి సమక్షంలో భూములకు కొలతలు వేయాలన్నారు. వివాదాలకు తావు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో స్థితి, రేఖా చిత్రాలు, హక్కు పత్రాలను సరిపోల్చి వివరాలు నమోదు చేయాలన్నారు. రెవెన్యూ, సర్వే విభాగాలు సమన్వయంతో గడువులోగా సర్వే పూర్తి చేయాలని, విధుల్లో అలసత్వం వహించేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఐవో శ్రీనివాసరావు, మండల సర్వేయరు శివరంజని, ఆర్ఐ సతీష్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న డీడీ నాగశేఖర్

మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి వాణి

బాల్య వివాహాలు నిరోధించాలి

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను నిరోధించాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు సమాజంపై ఉందని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి పేర్కొన్నారు. మండలంలోని చంద్రశేఖరపురం ఎస్టీ కాలనీలో సోమవారం సదస్సు నిర్వహించారు. పేదలకు ఉచిత న్యాయసేవలపై ఆమె అవగాహన కల్పించారు. పిల్లలను బడికి పంపి చదివించాలని సూచించారు. ఐటీడీఏ అధికారి రమణయ్య, సీడీపీవో లక్ష్మీ, వెలుగు ఏపీఎం విజయలక్ష్మీ, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో సరి.. కుట్టుమిషన్లు ఏవీ?

న్యూస్‌టుడే, మర్రిపాడు

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు కూటమి ప్రభుత్వం ఉచితంగా కుట్టుశిక్షణ ఇవ్వడంతోపాటు మిషన్లు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పిస్తున్నారు. పలు మండలాల్లో ఈ కార్యక్రమం ముగిసి మూడు నెలలైనా వారికి ఇంకా మిషన్లు అందజేయలేదు.

శిక్షణ అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిరుపయోగంగా కుట్టు మిషన్లు

మూడునెలలైనా..

ఆత్మకూరు నియోజకవర్గంలో ఆత్మకూరు, మర్రిపాడు, సంగం, చేజర్ల మండలాల్లో కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొదటి విడతలో భాగంగా 586 మంది మహిళలను ఎంపిక చేశారు. 90 రోజులపాటు శిక్షణ ఇచ్చారు. ఇందుకు ఒక్కొక్కరికి రూ.15,691 చొప్పున ప్రభుత్వం వెచ్చించింది. లక్ష్యం పక్కదారి పట్టకుండా ముఖ ఆధారిత హాజరు ఏర్పాటు చేశారు. 75 శాతానికి తగ్గకుండా హాజరు ఉంటేనే మిషన్ ఇస్తారు. ఇంతవరకు బాగానే ఉన్నా పలుచోట్ల శిక్షణ పూర్తయి మూడు నెలలు గడుస్తోంది. నేటికీ మిషన్లు ఇవ్వకపోవడంతో మహిళలు ఇళ్ల వద్ద ఖాళీగా ఉండాల్సి వస్తోంది.

అక్కడ ప్రారంభమే కాలేదు

అనంతసాగరం, ఏఎస్‌పేట మండల కేంద్రాల్లో సైతం మహిళలు దరఖాస్తు చేసుకున్నారు. ఆయా చోట్ల కుట్టు యంత్రాలు వచ్చాయి. కానీ ఇంకా శిక్షణ ప్రారంభమే కాలేదు. అర్హులు ఎదురు చూస్తున్నారు. మరోపక్క శిక్షకులకు సైతం బిల్లుల రాని పరిస్థితి నెలకొంది.

ఇంకా ఇవ్వలేదు : పార్వతి, చుంచులూరు

కుట్టుమిషన్ నేర్చుకునేందుకు మా గ్రామం నుంచి పది కి.మీ ప్రయాణించి మూడు నెలల పాటు మర్రిపాడుకు వచ్చాను. ఛార్జీలకే రూ.5 వేలు ఖర్చు అయింది. శిక్షణ పూర్తి కాగానే ధ్రువపత్రంతో పాటు ఉచితంగా కుట్టు యంత్రం ఇస్తామన్నారు. మూడు నెలలైనా ఇవ్వలేదు. ఇంటి వద్దే ఖాళీగా ఉంటున్నాను.

అందరికి ఒకేసారి అందజేస్తాం : నిర్మలాదేవి, బీసీ కార్పొరేషన్

జిల్లాలో 27 మండలాల్లో శిక్షణ పూర్తయింది. కొన్ని మండలాల్లో ఇంకా జరుగుతుంది. అందరికి శిక్షణ పూర్తయిన తరువాత ఒకేసారి మిషన్లు అందజేస్తాం.

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి

వెంకటాచలం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ వైద్య సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఏపీ ఉష సహకారంతో 'ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (అభా)'పై అవగాహన సదస్సు నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ... అభా ద్వారా ప్రజలకు సులభంగా, పారదర్శకంగా ఆరోగ్య సేవలు అందుతాయన్నారు. వీటిని డిజిటల్ విధానంలో ఏకీకృతం చేయడంతో చికిత్స మరింత వేగవంతం అవుతుందని నెల్లూరు వైద్య కళాశాల నోడల్ అధికారి సుశీల్ కుమార్ అన్నారు. అకౌంట్ నమోదు, ప్రయోజనాలు వివరించారు. సుశీల్‌కుమార్‌ను ఇతర అధికారులు సన్మానించారు. రిజిస్ట్రార్ సునీత, ప్రిన్సిపల్ విజయ పాల్గొన్నారు.

నోడల్ అధికారిని సన్మానిస్తున్న వీసీ, రిజిస్ట్రార్లు

కుష్ఠు నిర్మూలనే ధ్యేయం

సంగం, న్యూస్‌టుడే: కుష్ఠు నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా అదనపు వైద్యాధికారి ఖాదర్‌వలీ సూచించారు. సోమవారం జెండాదిబ్బలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి, కుష్ఠు సంబంధిత లక్షణాల ఉన్న వారిని గుర్తించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వారికి నిర్ధారణ పరీక్షలు చేయించాలన్నారు. అవసరమైన వారికి మందులు, వైద్యసాయం లభిస్తుందన్నారు. ప్రజలు సిబ్బందికి సహకరించాలన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న డా.ఖాదర్‌వలీ

ఏఎస్‌పేట: పొనుగోడులో ఏఎస్‌పేట పీహెచ్‌సీ అధికారి స్వామి ఆధ్వర్యంలో ఆరోగ్యశిబిరం నిర్వహించారు. కుష్ఠుపై సర్వే చేశారు. **ఇందుకూరుపేట :** ఇందుకూరుపేటలో మెడికల్ ఆఫీసర్ కిషోర్ కుమార్, సిబ్బందితో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు.

పరిసరాల శుభ్రత పాటిద్దాం

కలువాయి : నూకనపల్లిలో శివసాయి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. పిచ్చి మొక్కలు తొలగించారు, గుంతలను పూడ్చారు. పరిసరాల పరిశుభ్రత పాటిద్దామంటూ గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

ఇందుకూరుపేట ఎంపీడీవోకు తాఖీదు

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే : ఇందుకూరుపేట ఎంపీడీవో నాగేంద్రప్రసాదుకు సోమవారం స.హ కమిషనర్ నుంచి తాఖీదులు వచ్చాయి. 2019-24 మధ్య సచివాలయాల పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలకు నిధులు, ఎంపీ లాడ్స్, పంచాయతీ నిధులు ఎంత ఖర్చుచేశారంటూ కొత్తూరుకు చెందిన శైలజా శ్రీనివాసులురెడ్డి స.హ చట్టం ద్వారా దరఖాస్తు చేశారు. ఎంపీడీవో సమాచారం చెప్పలేదంటూ స.హ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. 19న మంగళగిరిలోని కార్యాలయంలో నేరుగా లేదా ఆన్‌లైన్ ద్వారా పాల్గొనాలని పేర్కొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి: ఎమ్మెల్యే సోమిరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

పొదలకూరు, న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేసుకుంటూ పోతామే తప్ప వైకాపాలా వేధించమని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లపాలెంలో మాతమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తల సూచన మేరకే ఎకరానికి మూడు బస్తాల యూరియా అందజేయాలని సూచించామన్నారు. ముందస్తుగానే ప్రతి రైతుకు కార్డుల అందిస్తున్నామన్నారు. వైకాపా ప్రభుత్వంలో తెదేపా శ్రేణులకు యూరియా అందకుండా వేధించారన్నారు. ప్రస్తుతం కొరత ఉందని యూరియా కోసం జైలుకు వెళ్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రతి ఎకరాకు సరిపడినంత రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. నాయకులు మస్తాన్‌బాబు, సురేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **వెంకటాచలం:** గొలగమూడి వెంకయ్యస్వామి ఆశ్రమంలో నిర్వహించిన కార్తిక వన భోజనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి హాజరయ్యారు. ఆలయంలో పూజలు చేశారు. ఈవో బాలసుబ్రహ్మణ్యం ఆయన్ను సన్మానించి తీర్థ, ప్రసాదాలు అందజేశారు.

వాహనదారులకు జరిమానా

వెంకటాచలం : మోటారు వాహనాల తనిఖీ అధికారులు సోమవారం వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు చేపట్టారు. లైసెన్సు, శిరస్త్రాణం లేని 30 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.1.50 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు.

నేటి నుంచి బెజవాడ పాపిరెడ్డి కాలువకు నీటి సరఫరా

సంగం : సంగం బ్యారేజీ నుంచి బెజవాడ పాపిరెడ్డి కాలువకు మంగళవారం సాగునీటిని సరఫరా చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. 15 వతేదీ విడుదల చేయాల్సి ఉన్నా.. రూ.60లక్షల వ్యయంతో చేపట్టిన క్రాస్‌రెగ్యులేటరు మరమ్మతు పనులు పూర్తికాకపోవడంతో నిలిపేశారు. సోమవారం షట్టర్లకు రంగులు వేయడం పూర్తి చేశారు. కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు డీవీ కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్ నీటిని విడుదల చేయనున్నారు.

ఆ పల్లెలకు వెలుగు వచ్చింది

ఏళ్ల తర్వాత ఆత్మకూరు నుంచి కచెరి దేవరాయపల్లికి ఆర్టీసీ బస్సు రావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో కొమ్మలేరు వాగు ఉద్ధృతికి రోడ్డు దెబ్బతినడంతో నిలిపేశారు. ఆ తర్వాత రోడ్డు నిర్మించినా బస్సులు వేయలేదు. ఎట్టకేలకు మంత్రి ఆనం చొరవతో కేటాయించారు. ఆత్మకూరు నుంచి కొత్తపల్లి, వెంగంనాయుడుపల్లి, గ్రామాల గుండా కచెరిదేవరాయపల్లికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు దఫాలు సర్వీసు నడపనున్నారు. – న్యూస్‌టుడే, ఆత్మకూరు

ఆపద్బాంధవికే అవస్థ

పొదలకూరు సీహెచ్‌సీలోని 108 వాహనం మరమ్మతులకు గురికావడంతో మూలన పడేశారు. ఏళ్లుగా ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తుప్పు పట్టిపోయి శిథిలమవుతోంది. వాహనం లోపలి భాగంలో అట్ట ముక్కలు, కాగితాలతో నింపేశారు. విషసర్పాలకు సైతం ఆవాసంగా మారిందని అక్కడకు వచ్చేవారు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

కాలువ అధ్వానం.. సాగుకు సతమతం

రైతులు సాగుకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో కాలువల బాగుకు మాత్రం అడుగులు పడటం లేదు. మండల కేంద్రంలోని ప్రధాన కాలువ గుర్రపు డెక్క, పిచ్చిమొక్కలతో అధ్వానంగా మారింది. నీరు విడుదల చేసినా సక్రమంగా దిగువకు చేరే అవకాశం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పూడిక తీయించాలని కోరుతున్నారు.– న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

నిధుల కొరత.. నిలిచిన నిర్మాణం

పొంగూరు ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ పనులు నిధుల కొరతతో పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయి. ఫలితంగా పాఠశాలలో గదుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల వరండాలో తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి గదుల నిర్మాణం పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. న్యూస్‌టుడే, మర్రిపాడు

ఆత్మకూరులో విద్యార్థుల ర్యాలీ

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మహిళల రక్షణకు కఠిన చట్టాలు ఉండాలని ఆంధ్ర విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మహంత్‌రెడ్డి అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని పురపాలక బస్టాండ్ నుంచి సోమశిల రోడ్డు వరకు విద్యార్థినులు ర్యాలీ చేపట్టారు. నాయకులు చందు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

మనుబోలు, న్యూస్‌టుడే: వీరంపల్లి అడ్డరోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నెల్లూరు ప్రగతి నగర్‌కు చెందిన సుహేల్ (19) దుర్మరణం చెందారు. ఇతడు ద్విచక్ర వాహనంపై గూడూరుకు వెళుతున్నారు. వీరంపల్లి అడ్డరోడ్డు వద్ద ముందు వెళుతున్న బస్సును అధిగమించే యత్నంలో డివైడర్‌ను ఢీకొని అవతలి వైపు పడిపోగా.. అదే సమయంలో నెల్లూరు వైపు వెళుతున్న కంటెయినర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు.

దూషించారని ఆత్మహత్యాయత్నం

కలువాయి : చిట్టీ డబ్బులు కట్టలేక యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలువాయి మండలం వెంకటరెడ్డిపల్లిలో సోమవారం జరిగింది. బాధితుడి వివరాల మేరకు.. గ్రామంలోని జంగాల కాలనీకి చెంది విక్రమ్ కాలనీలో ఒకరి వద్ద చిట్టీ కడుతున్నారు. నగదు ఇవ్వడం ఆలస్యమవడంతో చిట్టీ నిర్వాహకుడు ఇంటికొచ్చి దూషించారు. మనస్తాపానికి గురైన విక్రమ్ సోమవారం పురుగుల మందు తాగి పోలీసు స్టేషన్‌ను వెళ్లి ఫిర్యాదు చేశారు. అతడిని వైద్యశాలకు తరలించి చికిత్స అందించగా పోలీసులు విచారిస్తున్నారు.

బాలిక బలవన్మరణం

అనంతసాగరం : ఇంట్లో ఉరేసుకొని ఓ బాలిక బలవన్మరణానికి పాల్పడిన ఘటన సోమవారం అనంతసాగరం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు ఓ గ్రామానికి చెందిన బాలిక(15) తల్లిదండ్రుల మధ్య విభేదాలు రావడంతో అదే ఊరిలో వేర్వేరుగా ఉంటున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు కాగా పెద్ద కుమార్తె అయిన సదరు బాలిక తండ్రి దగ్గర ఉంటూ స్థానికంగా జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతోంది. తల్లిదండ్రులు వేర్వేరుగా ఉంటున్నారంటూ తరచూ బాధపడుతుండేది. రోజూలానే సోమవారం ఉదయం పాఠశాలకు వెళ్లి ఆరోగ్యం బాగోలేదంటూ ఇంటికి వచ్చింది. గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు చున్నితో ఉరివేసుకుంది. వెంటనే బయట నుంచి వచ్చిన తండ్రి తలుపులు పగలకొట్టి చూడగా.. కొనఊపిరితో ఉండడంతో ప్రైవేట్ వాహనంలో ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

భర్త వేధింపులపై కేసు

సంగం : వేధింపులకు గురిచేస్తున్నారంటూ ఓ మహిళ తన భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల మేరకు సంగంలోని రాళ్ల చెలిక ప్రాంతానికి చెందిన అరుణ, కె.వెంకటేశ్వర్లుకు 30 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. ఒకరికి వివాహమైంది. లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోవడంలేదు. మానసికంగా వేధిస్తున్నారు. ప్రశ్నిస్తే దాడి చేస్తున్నారంటూ ఆమె ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఇందుకూరుపేట : లేబూరుకు చెందిన దాసరి వేణు(44) సోమవారం చికిత్స పొందుతూ మృతిచెందారు. ఎస్సై నాగార్జునరెడ్డి వివరాల మేరకు... ఆర్థిక ఇబ్బందులతో 12న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చెన్నైకు తరలించగా చికిత్స పొందుతూ మరణించగా, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

కార్తికమాసం.. దేదీప్యమానం

సైదాపురం: ప్రత్యేక అలంకరణలో తపస్సిద్ధులు

అనంతసాగరం, సంగం, చేజర్ల, న్యూస్‌టుడే: కార్తికమాసం చివరి సోమవారం కావడంతో పలు శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. సోమశిలలోని సోమేశ్వరాలయంలో భక్తులు వేకువజామునే నదీ స్నానమాచరించి దీపారాధనలు చేశారు. సంగంలోని కామాక్షిదేవి సమేత సంగమేశ్వరాలయంలో భక్తులు స్వామివార్లను దర్శించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాకివాయిలో పంచముఖ మహాకాళేశ్వరుడి ఆలయం, కోటితీర్థం కోటీశ్వరాలయాలు.. ముక్కంటి నామస్మరణతో మార్మోగాయి. దువ్వూరులో కోటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప పడిపూజా మహోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. **పొదలకూరు, కొడవలూరు:** పట్టణంలోని శివాలయంలో మారేడు మానుతో నిర్మితమైన మహాలింగేశ్వరుడికి భక్తులు ఆవు పాలతో అభిషేకం చేశారు. కొడవలూరు మండలంలోని తలమంచి గుంటకట్ట శివాలయంలో విశేష అభిషేకాలు జరిగాయి. పెద్ద ఎత్తున అన్నదానం జరిగింది. **సైదాపురం, కలువాయి :** సైదాపురంలోని బాలత్రిపుర సుందరీదేవి ఆలయ ప్రాంగణంలో శివలింగ ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమీపంలోని సిద్ధలకొండపై దాతల సహకారంతో ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాదం పంపిణీ చేశారు. కలువాయి మండలం కుల్లూరులోని అభయాంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం దంపతుల ఆధ్వర్యంలో కార్తిక వనభోజన కార్యక్రమం జరిగింది.

సంగంలో మాలధారుల కర్పూరహారతి

రామలింగేశ్వరుడికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

సంగమేశ్వరాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

ఆక్రమిత భూమిని విడిపించండి

తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

తోటపల్లిగూడూరు : మండలంలోని మల్లికార్జునపురంలో స్థిరాస్తి వ్యాపారులు ఆక్రమించిన ప్రభుత్వ భూమిని విడిపించాలని గ్రామస్థులు తహసీల్దారు సుధీర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సర్వే నంబర్ 42-1లో 3.62 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని.. దానిని కొందరు ఆక్రమించారన్నారు. అధికారులు పరిశీలించి హద్దులు తొలగించి పేదలకు పంపిణీ చేయాలని కోరారు.

సామాజిక వికాస భవనం వినియోగంలోకి తేవాలి

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరు మండలం కంచరపాలెం అరుంధతీయ వాడలో ఉన్న సామాజిక వికాస భవనం వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు.

రోడ్లకు మరమ్మతులు చేయండి

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు మండలంలో దెబ్బతిన్న రోడ్లు నిర్మించాలని, మరమ్మతులు చేపట్టాలని కోరుతూ సీపీఎం నాయకులు ఎంపీడీవో శ్రీహరికి వినతిపత్రం సోమవారం అందజేశారు. **బుచ్చిరెడ్డిపాళెం:** కాశీపాళెంలోని మహాలక్ష్మమ్మ రోడ్డును వేయించాలని ఎస్డీపీఐ నాయకులు సోమవారం పురపాలక కమిషనర్ బాలకృష్ణకు విన్నవించారు. పురపాలక కార్యాలయంలో కలిసి స్థానిక సమస్యలు తెలియజేశారు. మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ పనుల పరిశీలన

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కృషితో బుచ్చికి అగ్నిమాపక కేంద్రం మంజూరైందని ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ తెలిపారు. సోమవారం కౌన్సిలర్లతో కలిసి భూమిపూజ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన భాండాగారాలు

అనంతసాగరం, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయాధికారి నారాయణరావు అన్నారు. సోమవారం వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. **విడవలూరు :** ప్రముఖ రచయితల సందేశాలు స్ఫూర్తిదాయకమని వాటిని అనుసరించాలని గ్రంథాలయాధికారిణి నిరూప తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విడవలూరులో కవి సమ్మేళనాలు, సెమినార్లు నిర్వహించారు. ఆర్ఎంపీ సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న గ్రంథాలయాధికారి

శిథిల వంతెనలు.. ప్రమాద కారకాలు

రక్షణ గోడలు లేక..

అనంతసాగరం : అనంతసాగరం-బద్వేలు ప్రధాన రహదారి మార్గంలో గౌరవరం గ్రామ శివారుల్లో పల్లవోలు వాగుపై ఉన్న వంతెనకు రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదభరితంగా ఉంది. భారీ వాహనాలు వస్తే ఎదురుగా వచ్చే వాహనాలు ఆగాల్సి వస్తోంది. దీనికి తోడు వంతెనకు రెండు వైపులా మూల మలుపులు ఉండటంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ప్రయాణికులతో వెళుతున్న ఓ ఆటో వాగులో పడింది. వరద ప్రవాహం లేకపోవడంతో ఎలాంటి ప్రాణం నష్టం జరగలేదు. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

రక్షణ గోడలు లేకుండా ప్రమాద భరితంగా ఉన్న వంతెన

వంతెనలు శిథిలావస్థకు చేరాయి. ప్రయాణాలకు ఏ మాత్రం అనువుగా లేవు. మరో ప్రత్యామ్నాయ మార్గం లేక ప్రజలు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులు చేయించడంలో పాలకులు, అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనుమసముద్రంపేట : మండల కేంద్రమైన ఏఎస్‌పేటకు వెళ్లాలంటే బీరాపేరు, నక్కల వాగులపై నిర్మించిన వంతెనలు మీదుగా రాకపోకలు చేయాల్సిందే. 50 ఏళ్లక్రితం నిర్మించినవి కావడంతో అవి శిథిలావస్థకు చేరాయి. నక్కలవాగు వంతెన పదేళ్ల క్రితమే బీటలు ఇచ్చింది. అప్పటి ర.భశాఖ అధికారులు వంతెన కింద ఇనుప గడ్డర్లను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం తుప్పుపట్టి ఉన్నాయి. కానీ అధికారులు నేటికీ శాశ్వత మరమ్మతులు చేయలేదు. ప్రజలు భయంభయంగా రాకపోకలు చేస్తున్నారు. కలిగిరి- సంగం మార్గంలో అక్బరాబాదు వద్ద వంతెన శిథిలం కావడంతో పెచ్చులూడి రంధ్రాలు ఏర్పడుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు జనజీవనం స్తంభించింది. ఆత్మకూరు, ఏఎస్‌పేట మార్గంలోని తెల్లపాడు వద్ద అలుగు వాగు చప్టా ప్రమాదకరంగా ఉంది. ఈ విషయమై ర.భ ఏఈ అమానుల్లాను సంప్రదించగా నక్కలవాగుపై నూతన వంతెన నిర్మాణానికి రూ.7.94 కోట్లు, అక్బరాబాదు రోడ్డు వంతెనకు రూ.54 లక్షలతో ప్రతిపాదనలు పంపి ఉన్నామని తెలిపారు.

ఏఎస్‌పేట సమీపంలో వంతెన కింద ఉంచిన ఇనుప గడ్డర్లు

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

ట్రాఫిక్ సమస్యలా!

'ఈనాడు' మీకు తోడులో నేడు ఫోన్ ఇన్

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: ఎక్కడ పడితే అక్కడ వాహనాల నిలిపివేత. ఆటోవాలాల ఇష్టారాజ్యం.. దీంతో ట్రాఫిక్ స్తంభన. ఈ సమస్యలు పరిష్కారం చుకోవడానికి నగరంలోని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లతో 'ఈనాడు' మీతోడులో ఫోన్ ఇన్ కార్యక్రమం మంగళవారం నిర్వహిస్తోంది. ఇందులో మీరు ఎదుర్కొంటున్న సమస్యలు చెబితే చాలు.. వారు సమాధానాలు చెబుతారు.

తేదీ: 18-11-25, మంగళవారం
సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల మధ్యలో ఫోన్ చేసి సమస్య చెబితే చాలు.

నార్త్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ - కె.రామకృష్ణ - 94407 00095
సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ - వెంకటరెడ్డి - 94407 96374

జిల్లాలో సఖి సురక్ష వైద్యశిబిరాలు

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: జిల్లాలోని నగర, పట్టణ ప్రాంతాల్లో 35 ఏళ్లు నిండిన పొదుపు మహిళలకు సఖి సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు మెప్మా పీడీ లీలారాణి సోమవారం ప్రకటనలో తెలిపారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడంతో పాటు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు ఇస్తామన్నారు. కావలిలో డిసెంబరు 6న, నెల్లూరు నగరపాలకసంస్థలో 8 నుంచి 11 వరకు, కందుకూరులో 10వ తేదీన శిబిరాలు జరుగుతాయని మహిళా సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: ధనలక్ష్మీపురంలోని చైతన్య స్కూల్ ప్రాంతంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. వీధిదీపాలు వెలగడం లేదు. ఇబ్బందులు పడుతున్నాం. – రాజేశ్వరి, స్థానికురాలు
సమాధానం: కుక్కలను పట్టించడంతో పాటు విద్యుద్దీపాలు వెలిగేలా చర్యలు చేపడతాం. – వై. ఓబులేసు నందన్, కమిషనర్
? వేదాయపాలెం జ్యోతినగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. – ధనలక్ష్మి
సమాధానం: కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ వకార్, ఆరోగ్యాధికారి
-న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

ఆలయంలో ఉత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

అయ్యప్ప ఆలయంలో మండల పూజలు

నెల్లూరు(దర్గామిట్ట): నగరంలోని వేదాయపాలెంలో కొలువుదీరిన అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం మండల పూజలు ప్రారంభమయ్యాయి. ముందుగా అయ్యప్పస్వామికి క్షీరాభిషేకం చేశారు. గణపతి హోమం తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఆలయంలో ఉత్సవం నిర్వహించారు. ఉభయకర్తలు, భక్తులు భారీగా హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిభతో ప్రశంసలు

బహుమతులు అందుకుంటున్న విజేత విద్యార్థులు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని ఓవెల్ జూనియర్ కళాశాలలో సోమవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ప్రతిభా పాటవ పోటీలు' నిర్వహించారు. కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులపై కళాశాల విద్యార్థులకు ఉపన్యాస(స్పీచ్) పోటీలు జరిగాయి. డి.నాగమోహిత్ ప్రథమ, పి.సాత్విక్ రెడ్డి ద్వితీయ, ఎస్.సాయి ఆర్య తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి కళాశాల సీఎండీ ఆర్.వేణు, డీజీఎం సుధాకర్, విద్య ఈశ్వర్ బహుమతులు అందించారు.

బీసీ భవన్ పూర్తిచేయాలి

నెల్లూరు(విద్య): నగరంలోని కొండాయపాళెం గేట్ సమీపంలో ఆగిన బీసీ భవనాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందించాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఆగిన భవనాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా నిలిచి పోయిన పనులను పట్టించుకునే వారు లేరనిపించేవిధంగా వ్యవహరించారు. కార్యక్రమంలో నాయకులు సంజయ్, లీగల్ సెల్ నాయకులు సుధీర్ పాల్గొన్నారు.

నేడు న్యాయవాదులు కోర్టు విధుల బహిష్కరణ

నెల్లూరు(లీగల్): తిరుపతి బార్ అసోసియేషన్ సభ్యుడు న్యాయవాది రాజశేఖర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని నిరసిస్తూ నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయ వాదులు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అయ్యప్పరెడ్డి, ఎన్.నాగరాజు ప్రకటనలో తెలిపారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు సహకరించాలన్నారు.

కుష్ఠు నివారణకు ప్రభుత్వం కృషి

ఇంటింటి సర్వేలో డీఎంహెచ్‌ఓ సుజాత

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: కుష్ఠు నివారణకు ప్రభుత్వం కృషి చేస్తోందని డీఎంహెచ్‌వో సుజాత తెలిపారు. నగరంలోని ఎన్‌టీటీ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సోమవారం కుష్ఠు బాధితుల గుర్తింపు కార్యక్రమం జరిగింది. ఇంటింటి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ బాధితుల గుర్తింపే లక్ష్యంగా ఇంటింటి సర్వే జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ఖాదర్‌వల్లి, సురేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని చంద్రమౌళినగర్‌లో వైద్య ఆరోగ్య శాఖ, పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుష్ఠు నివారణపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సత్తార్, మెడికల్ ఆఫీసర్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

జీవనం భారం.. చేయూతనిస్తే ఆధారం

న్యూస్‌టుడే, నెల్లూరు (కలెక్టరేట్)

సమస్యలు పరిష్కరించాలంటూ ప్రజలు క్షేత్రస్థాయిలో కార్యాలయాల చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఎన్ని అర్జీలు ఇచ్చినా ఉపయోగం లేదు. వ్యయప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి తరలి వస్తున్నారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, రైతులు సోమవారం పెద్దఎత్తున కలెక్టరేట్‌కు తరలివచ్చి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఉన్నతాధికారులకు వినతులు ఇచ్చి పరిష్కారం చూపాలని వేడుకున్నారు. మొత్తం 453మంది అర్జీలను అందించారు.

అన్ని అర్హతలున్నా.. కనికరమేదీ

నెల్లూరులోని ముత్యాలపాలెం చెందిన వి.మహేష్‌కుమార్ పక్షవాతంవల్ల పూర్తిగా నడవలేడు. ఎక్కడికి వెళ్లాలన్నా కుటుంబ సభ్యులు మూడు చక్రాల సైకిల్‌లో తీసుకెళ్తారు. గతంలో పెయింటింగ్ పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకునే వారు. పక్షవాతం కారణంగా ఏ పని చేసుకోలేరు. సదరం సర్టిఫికెట్ కూడా ఉంది. అధికారులు పరిస్థితిని గమనించి వికలాంగుల పింఛను మంజూరు చేయాలని ఆయన వేడుకున్నారు.

పత్రాలు లేక పాట్లు

నెల్లూరులోని శాంతినగర్‌లో నివాసముంటున్న జెహరా ఒంటరి మహిళ. భర్త వదిలి వెళ్లిపోవడంతో ఒంటరిగా ఉంటున్నారు. తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి పింఛన్ అడిగితే.. విడాకుల పత్రం అడిగారని, కోర్టుకు వెళ్లి లాయర్‌ను సంప్రదిస్తే భర్త, తాను సంతకం పెడితే వస్తుందని చెప్పారన్నారు. రూ.25వేలు ఇస్తే విడాకుల పత్రం ఇస్తామన్నారని, తన వద్ద అంత డబ్బు లేదని, భర్తను వెతకలేనని, ఆయన వెళ్లిపోయి 30 ఏళ్లు అయిందని వాపోయారు. అధికారులు స్పందించి ఒంటరి మహిళ పింఛను అందించి ఆదుకోవాలని వేడుకున్నారు.

వితంతు పింఛనుకు నిరీక్షణ

జలదంకి మండలం చినక్రాక గ్రామానికి చెందిన మానస భర్త ఇమ్మానియేలు జ్వరం రావడంతో నెల్లూరులోని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ 2023 మార్చి ఏడో తేదీ మృతి చెందారు. మానసకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎటువంటి ఆస్తులు లేవు. కూలీ పనులతో కుటుంబ జీవనం సాగిస్తున్నారు. అధికారులు చొరవ చూపి వితంతు పింఛను అందించి ఆదుకోవాలని ఆమె కోరారు.

భూమి పట్టా నమోదుకు కష్టాలు



రాపూరు మండలం రేగడపల్లికి చెందిన కేతు రమణారెడ్డి కుటుంబ సభ్యులు 1925లో భూమిని కొనుగోలు చేశారు. ప్రస్తుతం ఆ భూమికి పట్టా నమోదు చేసుకునేందుకు మండల రెవెన్యూ అధికారిని సంప్రదించగా భిన్నం చూపించడం లేదని, ఆ భూమి శ్మశానవాటిలో చూపిస్తోందని చెప్పారని వాపోయారు. అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం: మంత్రి నారాయణ

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి నారాయణ

నెల్లూరు(స్టోన్‌హౌస్ పేట), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజలు సహకరించాలని మంత్రి నారాయణ కోరారు. నగరంలోని సండేమార్కెట్, సీసీ ప్రాంతంలో కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి వద్ద రూ.1.02కోట్లతో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి వద్ద నెలకొన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో నగర కమిషనర్ నందన్, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ అనూరాధ, తెదేపా నగర అధ్యక్షుడు మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు. ● ప్రతిదీ రాజకీయం చేయడం సిగ్గుచేటని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ కార్యక్రమం సందర్భంగా విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి మూడు నెలల్లో టెండర్లు పిలుస్తామని, ఏడాది కాలంలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

పాఠశాలల్లో పనుల పరిశీలన

నెల్లూరు(విద్య): నగర నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో దాతల సహకారంతో జరుగుతున్న ఆధునికీకరణ పనులను మంత్రి పరిశీలించారు. రానున్న విద్యా సంవత్సరానికి నగరంలో 15 పాఠశాలకు దాతల సహకారంతో విద్యా మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.

ఆకట్టుకున్న కరెన్సీ ప్రదర్శన

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం స్టోన్‌హౌస్‌పేటలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో సోమవారం ఏర్పాటు చేసిన కరెన్సీ ప్రదర్శన ఆకట్టుకుంది. వారోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన గ్రంథాలయ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కృష్ణమోహన్ ప్రదర్శనను తిలకించారు. జిల్లా సైన్స్ సెంటర్ అధ్యక్షుడు సతీష్‌కుమార్ 40 సంవత్సరాలుగా సేకరించిన వివిధ దేశాల కరెన్సీని జిల్లా ప్రదర్శనలో ఉంచారు. ప్రపంచంలోని అతి చిన్న నోటుతో పాటు పలు దేశాల నోట్లు, నాణేలను ప్రదర్శించడంతో విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ నెల్లూరులో అసంపూర్తిగా ఉన్న గ్రంథాలయ భవనం గ్రౌండ్ ఫ్లోర్ పూర్తికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సిబ్బంది రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందించేందుకు రూ.50కోట్ల గ్రాంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి కుమార్‌రాజా, కవులు చిన్నినారాయణరావు, సుబ్బారావు, శ్రీధర్‌బాబు, సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనను తిలకిస్తున్న కృష్ణమోహన్ తదితరులు

కార్పొరేషన్‌లో 49 అర్జీలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగర ప్రజలు అందించే అర్జీలను గడువులోగా పరిష్కరించాలని నగరపాలకసంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు సూచించారు. సోమవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 49 అర్జీలు అందుకున్నామని, సంబంధిత విభాగాల అధికారులు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం ఈఈ శేషగిరిరావు, ఏసీపీ మురళి, మేనేజర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ కమిషనర్ చెన్నుడు

ఘనంగా సహకార వారోత్సవాలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: సహకార వారోత్సవాల సందర్భంగా నగరంలోని నెల్లూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో సోమవారం ఘనంగా వారోత్సవాల కార్యక్రమం జరిగింది. అర్బన్ బ్యాంకు ఛైర్మన్ ఆంగిల నాగేంద్ర సాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వృథాగా తాగునీరు

ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రతిరోజూ తాగునీరు వృథా అవుతోంది. నగరంలోని వాటర్‌వర్క్స్‌రోడ్డులో కాలువ నుంచి వెళుతున్న ఇనుప పైపులైనుకు భారీ రంధ్రం పడింది. ప్రతి రోజూ వేల లీటర్ల నీరు వృథాగా పోతోంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

శిథిలాలతో మార్జిన్ పనులా?

నగరంలోని వెంకటేశ్వరపురంలో భవనాలు నిర్మించేందుకు అడ్డుగా ఉన్న భవనాలను తొలగించారు. రోడ్డు నిర్మించిన తర్వాత అంచుల్లో గ్రావెల్ వేయాల్సి ఉంది. కానీ భవన శిథిలాలతో పూడ్చేస్తున్నారు. నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. గ్రావెల్‌తో పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

పైపులైనుకు మరమ్మతులు

కోటమిట్ట మెక్లిన్స్ రోడ్డులోని మినీ పంక్షన్ హాలు ప్రాంతంలో తాగునీటి పైపులైనుకు రంధ్రం పడి నిత్యం వేలాది లీటర్ల నీరు రోడ్డు పాలవుతోంది. సమస్యపై సోమవారం 'ఈనాడు'లో 'పైపులైనుకు రంధ్రం.. తాగునీరు వృథా' శీర్షికన చిత్రకథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు సిమెంటు రోడ్డును పగులగొట్టి పైపులకు మరమ్మతులు చేశారు. -న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

రహదారిపైకి మురుగు

నగరంలోని అరవింద్ నగర్ ప్రాంతంలో ఇళ్ల నుంచి వచ్చే మురుగు రోడ్లపైకి ప్రవహిస్తోంది. ఈ ప్రాంతంలో ప్రయాణించే పాదచారులు, వాహనదారులు ఇబ్బంది కరంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి మురుగును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నెల్లూరు(బృందావనం)

గుంత.. రాకపోకలకు చింత

వేదాయపాలెం పోలీసు స్టేషన్ ఎదురుగా జీఎన్‌టీ రోడ్డు వెంబడి గుంత ఏర్పడి ఇబ్బందిగా మారింది. అయ్యప్పగుడి సెంటరు నుంచి ఉడ్ కాంప్లెక్స్ వెళ్లాలంటే గుంతలో దిగి వెళ్లాల్సిందే. కాలువలో వెళ్లాల్సిన నీరు రోడ్డు వెంట నిలిచి గుంత ఏర్పడింది. అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాలెం)

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: సంగానికి చెందిన నారాయణ (35) కొంతకాలంగా సుందరయ్య కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆదివారం ఆయన కాలనీ సమీపంలోని దుకాణాల వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. వేదాయపాలెం పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మహిళపై దాడి

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: నెల్లూరు గ్రామీణ మండలం ములుమూడిలో బండి సంపూర్ణమ్మకు స్థలం ఉంది. ఆమె లేని సమయంలో వారి బంధువులు అక్రమంగా ప్రవేశించి నిర్మాణాలు చేపడుతుండటంతో గుర్తించి ప్రశ్నించింది. మల్లికార్జున, లక్ష్మి తనపై దాడికి పాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామీణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుల ఘర్షణ కేసు నమోదు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నగరంలోని మూలాపేట బెస్తవారిపాలెంకు చెందిన కిషోర్ బాబు, శ్రీనివాసులు మధ్య మనస్పర్థలు ఉన్నాయి. ఒకరిపై ఒకరు కోపం పెంచుకున్నారు. నిందారోపణలు చేసుకుంటూ సాగారు. ఆదివారం రాత్రి మూలాపేటలో స్కూలు సమీపంలో ఇరువురు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో గాయాలయ్యాయి. చిన్నబజారు పోలీసులకు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్త కనిపించడం లేదంటూ ఫిర్యాదు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నగరంలోని మన్సూర్ నగర్‌కు చెందిన బషీర్ అహ్మద్, మొబీనా దంపతులు. వీరికి రెండు సంవత్సరాల బాబు ఉన్నాడు. బషీర్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. అప్పుడప్పుడు ఇంటికి వచ్చి వెళ్తుంటారు. తొమ్మిది నెలల నుంచి ఆయన ఇంటికి రాకుండా బెంగళూరులోనే ఉంటున్నారు. కొంతకాలంగా ఫోన్ చేసినా స్పందించడం లేదు. దీంతో కుటుంబ సభ్యులు బెంగళూరుకు వెళ్లి ఉద్యోగం చేసే ప్రాంతంలో ఆరా తీయగా.. అక్కడ కూడా లేకపోవడంతో బాధితురాలు సోమవారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

అరుణ బెయిల్ పిటిషన్ 19కి వాయిదా

విజయవాడ (సూర్యారావుపేట), న్యూస్‌టుడే: ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఓ వృద్ధుడి నుంచి రూ.24.5 లక్షలు తీసుకుని మోసం చేసిన కేసులో నిందితురాలిగా నిడిగుంట అరుణ బెయిల్ పిటిషన్ విచారణను ఈ నెల 19కి వాయిదా వేశారు. విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు గత నెల 13న విదితమే. మరిన్ని వివరాలు రాబట్టేందుకు ఆమెను సూర్యారావుపేట పోలీసులు ఈ నెల రెండు రోజులు తమ కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఈ కేసులో అరెస్టైన అరుణను బెయిల్ ఇవ్వాలంటూ ఆమె తరఫు న్యాయవాది.. విజయవాడలోని ఒకటో అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సోమవారం విచారణ జరిపి వాయిదా వేశారు. ఆమెను విచారణ నిమిత్తం ఈ నెల 19వ తేదీకి వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. నిందితురాలు ప్రస్తుతం నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

మనుబోలు: వీరంపల్లి అడ్డరోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నెల్లూరు ప్రగతి నగర్‌కు చెందిన సుహేల్ (19) దుర్మరణం చెందారు. ఇతడు ద్విచక్ర వాహనంపై గూడూరుకు వెళుతున్నారు. వీరంపల్లి అడ్డరోడ్డు వద్ద ముందు వెళుతున్న బస్సును అధిగమించే యత్నంలో డివైడర్‌ను ఢీకొని అవతలి వైపు పడిపోగా.. అదే సమయంలో నెల్లూరు వైపు వెళుతున్న కంటెయినర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు.

నల్ల రిబ్బన్లు ధరించి నిరసన

నెల్లూరు(టౌన్): హిందూపురం వైకాపా కార్యాలయంపై తెదేపాకు చెందిన వారు దాడి చేయడం కూటమి అరాచక పాలనకు పరాకాష్ఠ అని మాజీమంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. దాడిని ఖండిస్తూ వైకాపా ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆనం విజయకుమార్‌రెడ్డి, మొయిళ్ల గౌరీ పాల్గొన్నారు.

ఆలయం.. దీప శోభితం

చివరి కార్తిక సోమవారం కావడంతో నగరంలోని శివకేశవుల ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. దర్గామిట్టలోని రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో సుందరేశ్వరుడికి విశేష అభిషేకాలు చేశారు. నీలకంఠేశ్వరస్వామి ఆలయం, వేదాయపాలెంలోని కామాక్షి సమేత మల్లికార్జునస్వామి ఆలయం, ఉమామహేశ్వరుని ఆలయం, రంగనాయకులపేటలోని రంగనాథస్వామి ఆలయంలో భక్తులు దీపాలను వెలిగించి పూజలు చేశారు. మూలాపేటలోని మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో భక్తులు బారులుతీరారు. ప్రాకార ఉత్సవం, పల్లకీసేవ వైభవంగా జరిగాయి. రాజరాజేశ్వరి ఆలయానికి తితిదే ఛైర్మన్ బొల్లినేని రాజగోపాలనాయుడు దంపతులు హాజరయ్యారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. -న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో శివలింగాకారంలో పుష్పాలంకరణ.. కార్తిక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

శివకేశవ నీరాజనోత్సవం

ప్రభుత్వ సంగీత కళాశాలలో శివనీరాజనం చేస్తున్న కళాకారులు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: కరుణించవా కాశీశ్వరా.. దయ చూపవా సర్వేశ్వరా అంటూ సంగీత కళాకారులు పాడిన గీతాలు ఆకట్టుకున్నాయి. కార్తిక మాసం సందర్భంగా నగరంలోని శ్రీత్యాగరాజు బాలసుబ్రహ్మణ్యం ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో శివకేశవ నీరాజన మహోత్సవ కార్యక్రమాలు జరిగాయి. పలువురు నృత్యం నేర్చుకునే విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వేదికపై శివునికి నృత్యంతో హారతులు ఇచ్చారు. కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ పి.మునికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

నూతన వంతెనకు వినతి

నెల్లూరు(జడ్పీ): జాతీయ రహదారికి సమీపంలో ఉన్న నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ పరిధిలోని సుందరయ్యకాలనీ వద్ద నూతన వైవంతెన నిర్మించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జాతీయ రహదారుల సంస్థ కార్యాలయంలో పీడీ, జీఎం ప్రాజెక్టు అధికారులకు వినతిపత్రాలను సమర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాలనీ వాసులు నిత్యం జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు.

తెరపై ఈనాడు

ఎం.ఐ సినిమాస్: స్క్రీన్.1 శివ (తెలుగు), నువ్వు వస్తానంటే నేనొద్దంటానా (తెలుగు), స్క్రీన్.3. ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు), కాంత (తెలుగు), నువ్వు వస్తానంటే నేనొద్దంటానా (తెలుగు) స్పైస్.సినిమాస్: స్క్రీన్.1. డేడే ప్యార్ దే 2 (హిందీ) స్క్రీన్.2. ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు), సీత ప్రయాణం కృష్ణతో, (తెలుగు) స్ప్రెడర్ మాన్ 2 (ఇంగ్లిష్) స్క్రీన్.3. జెగ్రిస్ (తెలుగు), ది రన్నింగ్ మాన్ (ఇంగ్లిష్) స్క్రీన్.4. శివ (తెలుగు) స్క్రీన్.5 కాంత (తెలుగు) రెయిన్ సినిమా స్క్రీన్..2.. ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు), ది రన్నింగ్ మ్యాన్ (ఇంగ్లిష్) స్క్రీన్..3.. శివ (తెలుగు), డేడే ప్యార్ దే 2 (హిందీ) స్క్రీన్..4..సంతాన ప్రాప్తిరస్తు (తెలుగు), డేడే ప్యార్ దే 2 (హిందీ), జెగ్రిస్ (తెలుగు)

పక్కా సమాచారం ఇచ్చినా పట్టించుకోరేం?

పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు

న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

● ఇటీవల బాలాజీనగర్ పరిధిలోని ఓ అపార్ట్‌మెంటులో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు స్థానిక పోలీసులకు సమాచారం అందింది. వారు దాడులు చేసి పలువురు విటులతో పాటు యువతులను అదుపులోకి తీసుకున్నారు. గతంలోనూ ఇదే అపార్ట్‌మెంటు, ఇదే ఫ్లాటులో నిర్వహిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. మళ్లీ అదే ప్రదేశంలో నిర్వహించి పట్టుబడటం విశేషం.

● దర్గామిట్ట పోలీసు స్టేషన్ పరిధిలోని నగరంలోని ఇంటిని అద్దెకు తీసుకుని అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తుండగా పోలీసులు దాడులు చేసి వ్యవహారం మొత్తం నడిపిస్తున్న వ్యక్తులు, దుండగులతో పాటు విటులు, కొందరు యువతులను అదుపులోకి తీసుకున్నారు.

● నగరం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.. నగరంలోని పలు పోలీసు స్టేషన్ పరిధిలో చీకటి కార్యకలాపాలు జరుగుతున్నా.. పోలీసులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఒక్క ఫోన్ నంబరుతో..

విస్తృత వ్యాపారం నగరంలో జోరుగా సాగుతోంది. ఒక్క ఫోన్ నంబరుకు రింగ్ ఇస్తే చాలు అన్ని వివరాలు వారికి వాట్సాప్ ద్వారా వెళుతుంటాయి. రోజు వారీ కూలీలు, యువత ఈ వ్యవహారంలో మోసానికి గురవుతున్నారు. కొందరు విటులు నగరంలోని ప్రధాన సెంటర్లలో తిరుగుతూ వారి వలలో వేసుకుంటున్నారు. వైన్ లింకు మారిన ఒకరి నుంచి మరొకరికి ఈ విధానం కొనసాగుతోంది. నివాసాలు, అపార్ట్‌మెంట్లకు రోజుకు పదుల సంఖ్యలో పురుషులు, మహిళలు రాకపోకలు సాగిస్తూ స్థానిక ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. పక్కా సమాచారంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నా.. పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. ఈ అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చర్యలు తీసుకుంటాం.. – జి.శ్రీనివాసరావు, నగర ఇన్‌ఛార్జి డీఎస్పీ

అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటాం. ఎక్కడైనా నిర్వహిస్తున్నారని సమాచారం ఇస్తే వెంటనే ఆ ప్రాంతంలో దాడులు నిర్వహించి నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తాం. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

చెత్తకుండీ ఏర్పాటు

నెల్లూరు(టౌన్): నగరంలోని వేదాయపాళెం పుట్టవీధిలో చెత్తకుండీ లేక వ్యర్థాలను వీధుల్లో వేస్తున్నారు. సమస్యపై 'ఈనాడు'లో జీవిలు చిత్రకథనం ప్రచురితమైంది. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి అక్కడ చెత్తకుండీ ఏర్పాటు చేశారు. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లింకు డాక్యుమెంట్స్ పోయినవి

నెల్లూరు కాపువీధి నుండి ట్రంకు రోడ్డులోని జెరాక్స్ షాపునకు పోవుచుండగా లింకు డాక్యుమెంట్స్ నెం. 5775/1986, 5776/1986 ఒరిజినల్స్ పోయినవి. దొరికినవారు క్రింది అడ్రస్సుకు తెలుపగలరు.

పసుపులేటి సుబ్రమణ్యం
S/o. లేట్ మాధవయ్య
R/o. D.No. 14/91, కాపువీధి, నెల్లూరు.
Ph: 94412 30555

ఈనాడు శ్రీ సత్యసాయి

మంగళవారం నవంబరు 18, 2025

కార్తిక మాసం.. లక్ష దీపోత్సవం

కార్తిక మాసం చివరి సోమవారం సందర్భాన్ని పురస్కరించుకుని పరిగిలో వెలసిన శ్రీభీరలింగేశ్వరస్వామి ఆలయంలో రాత్రి మహిళా భక్తులు లక్ష దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. **- న్యూస్‌టుడే, పరిగి**

ఆధ్యాత్మిక నగరం.. దేదీప్యమానం

ప్రపంచ ఆధ్యాత్మిక నగరం పుట్టపర్తి విద్యుత్తు వెలుగుల్లో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. వేలసంఖ్యలో తరలివస్తున్న భక్తులతో సందడి నెలకొంది. రైల్వేస్టేషన్ నుంచి ప్రశాంతి నిలయం వరకు 9 కిలోమీటర్ల మేరకు రహదారికి ఇరువైపులా విద్యుత్తు దీపాలతో అలంకరించారు. **- ఈనాడు, పుట్టపర్తి**

రాముడు కౌసల్య గర్భంలో అవతారంగా జన్మించలేదా? సీతకు జన్మించినందువల్లే లవ, కుశ గొప్పవాళ్లు కాలేదా? జిజియాబాయి ప్రేమపూర్వక శ్రద్ధ శివాజీని గొప్పవాడిని చేయలేదా? పుత్లీబాయి భక్తి వల్లే గాంధీ మహాత్మ కాలేదా? స్త్రీ జననం గౌరవమైనది, పూజ్యనీయమైనది, ఉత్కృష్టమైనది.'

- సత్యసాయి

ఏడు శక్తుల ప్రతిరూపం ఆమె

● ఏటా నవంబరు 19న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఈనాడు, పుట్టపర్తి: 'గృహంలో ఎన్ని కష్టాలు, బాధలు ఉన్నప్పటికినీ నవ్వుకుంటూ.. ఆనందంగా ఇంటి కీర్తిని నిలబెట్టేందుకు త్యాగం చేసేదే మహిళ. వారిలో ఏడువిధాలైన శక్తులుంటాయి. సత్యం, ప్రేమ, ధర్మం, త్యాగం, సహనం, సానుభూతి, ఆనందం. గృహం, వ్యక్తులు, సంతానం ప్రసిద్ధి కావడానికి, సత్‌కీర్తి తేవడానికి, ఆనందం అందించడానికి, శాంతిభద్రత చేకూర్చడానికి స్త్రీలే మూల కారణం' ఇదీ.. మహిళలంటే సత్యసాయికి ఉన్న బలమైన అభిప్రాయం.. ప్రత్యేక గౌరవం.

మహిళలతో సత్యసాయి

విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో ఎన్నో అద్భుత పథకాలు అమలు చేసి పేదలకు అండగా నిలిచిన సత్యసాయిబాబా మహిళలకూ ఒక ప్రత్యేక స్థానం ఇవ్వాలని నిర్ణయించారు. ఇంటిని తీర్చిదిద్దే ఇల్లాలిగా.. జన్మనిచ్చే మాతృమూర్తిగా.. జగతినేలే జగన్మాతగా మహిళల ఔన్నత్యాన్ని చాటుతూ సత్యసాయి తన 70వ జన్మదినం సందర్భంగా 1996లో నవంబరు 19న అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఏటా వైభవంగా నిర్వహించారు. ఆయన మరణాంతరం సైతం ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోంది.

అన్నింటా అతివలకు ప్రత్యేకం..

ప్రశాంతి నిలయంలో ఏ కార్యక్రమం జరిగినా.. ఉత్సవం నిర్వహించినా మహిళలకు వేరుగా ఏర్పాట్లు ఉంటాయి. ఎక్కడా పురుషులతో కలిసి పాల్గొనరు. భోజన, వసతి సదుపాయాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. మహిళలు విద్యావంతులైతే సమాజాన్ని తీర్చిదిద్దుతారన్న నమ్మకంతో బాలికా విద్యను బాబా ప్రోత్సహించారు. ప్రత్యేక కళాశాలలు స్థాపించారు. లక్షల మందికి ఉన్నత చదువు చెప్పించారు.

స్వచ్ఛందంగా సేవలు

బాబా అంటే మహిళలకూ అమితమైన భక్తి. సత్యసాయి సేవాదళ్, ఇతర సంస్థల్లోనూ దాదాపు సగం మంది మహిళలు స్వచ్ఛందంగా సేవలందిస్తుండటం గమనార్హం. ప్రస్తుతం జరుగుతున్న శతజయంతి వేడుకల్లో సేవలందించేందుకు 4,376 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. నిర్వహణ కమిటీల్లోనూ 14 విభాగాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ముఖ్యంగా వంట చేయడం, పాత్రలు తోమడం, చెత్తాచెదారం తొలగించడం వంటి పనులను కూడా తమ హోదా, అధికారంతో పనిలేకుండా ఎంతో ప్రేమతో చేయడం ప్రశాంతినిలయం విశేషం. అంతేకాదు.. దేశ, విదేశాల్లో ప్రత్యేక మహిళా సేవా మండళ్లు ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నాయి.

రేపు ప్రధాని ముఖ్య అతిథిగా..

ఈసారి సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 19న నిర్వహించే 29వ మహిళా దినోత్సవానికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతుండటం విశేషం. బాబా సంకల్పాన్ని నెరవేర్చడంలో భాగంగా మహిళలకు కొన్ని బృహత్తర పథకాలు ప్రకటించే అవకాశం ఉంది.

వేదికపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రి సవిత, రాష్ట్ర నోడల్ అధికారులు కృష్ణబాబు, వీరపాండియన్, ఎమ్మెల్యే సింధూర, జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్

ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి ఈనెల 19న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇతర ప్రముఖులు రానున్న నేపథ్యంలో సోమవారం పుట్టపర్తిలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్‌లోని పీజీఆర్‌ఎస్ హాల్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత, రాష్ట్ర నోడల్ అధికారులు కృష్ణబాబు, వీరపాండియన్, జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోలీసు, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో ప్రధాని, సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ బందోబస్తు, ట్రాఫిక్, వసతులు, ఇతర ప్రధాన అంశాలపై చర్చించారు. సమావేశంలో జేసీ మౌర్య భరద్వాజ్, సత్యసాయి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

నేటినుంచి సత్యసాయి జయంత్యుత్సవాలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రేమమూర్తి సత్యసాయి శత జయంతి వేడుకలు మంగళవారం శ్రీసత్యసాయి రథోత్సవంతో ఘనంగా ప్రారంభం కానున్నాయి. సాయికుల్వంత్ మందిరంలో బాబా మహాసమాధి చెంత ఉదయం 7 గంటలకు గురువందనం, 8 గంటలకు వేదం, సాయి భక్తిగీతాలతో వేడుకలు ప్రారంభమవుతాయి. 8 గంటలకు సాయి సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తారు. గోపురం ద్వారం నుంచి పెద్ద వెంకమరాజు కల్యాణ మండపం వరకు ఉదయం 9.20 గంటలకు సత్యసాయి రథోత్సవం పురవీధుల్లో తీసుకువచ్చి, బాబా కాంస్య ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఘనంగా ఊరేగింపు నిర్వహిస్తారు. సాయి విద్యార్థుల వేదమంత్రోచ్చారణల నడుమ వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, సాయి భక్తుల నామస్మరణతో పురవీధుల్లో రథోత్సవం ఊరేగింపు జరుగనుంది. బాబా మహాసమాధి చెంత సురాంజలి పేరుతో అంత్రానంది, అభి వాయిద్య కచేరి నిర్వహించనున్నారు. దేశ, విదేశీ భక్తులు వేలాది మంది తరలివస్తుండటంతో ప్రశాంతినిలయంలో సందడి వాతావరణం నెలకొంది.

నేడు పుట్టపర్తికి సీఎం, డిప్యూటీ సీఎం, గవర్నర్ రాక

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, గవర్నర్ అబ్దుల్‌నజీర్, మంత్రి లోకేశ్ మంగళవారం పుట్టపర్తికి రానున్నారు. వారు ప్రత్యేక విమానాల్లో వేర్వేరుగా సాయంత్రం 5 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి కాన్వాయ్‌లలో ప్రశాంతినిలయానికి చేరుకుంటారు. రాత్రికి ఇక్కడే బస చేస్తారు. బుధవారం ఉదయం హిల్‌వ్యూ స్టేడియంలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో కలిసి పాల్గొననున్నారు.

అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు విడుదల

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులు మంజూరు చేశాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 5,40,682 మంది రైతులకు రూ.367.68 కోట్లు విడుదల చేస్తూ సోమవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 19న రైతుల ఖాతాలకు నేరుగా నగదు జమ చేయనున్నట్లు అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల జేడీఏలు ఉమామహేశ్వరమ్మ, రామూనాయక్ తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రూ.5 వేలు, పీఎం-కిసాన్ పథకం కింద రూ.2 వేల ప్రకారం ఒక్కో రైతుకు జమ చేయనున్నట్లు వారు తెలిపారు.

★ అనంతపురం జిల్లాలో 2,75,642 మంది రైతులకు రూ.188.92 కోట్లు మంజూరు చేశారు. అందులో అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.137.82 కోట్లు, పీఎం-కిసాన్ పథకం కింద రూ.51.10 కోట్లు చొప్పున మంజూరైంది.

★ శ్రీసత్యసాయి జిల్లాలో మొత్తం 2,65,040 మంది రైతులకు రూ.178.76 కోట్లు మంజూరు కాగా, అందులో అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.132.52 కోట్లు, పీఎం కిసాన్ పథకం కింద రూ.46.24 కోట్లు మంజూరైంది.

నిండుకుండలా బుక్కపట్నం చెరువు

బుక్కపట్నం, కొత్తచెరువు, న్యూస్‌టుడే: రాయలసీమలోనే అతిపెద్ద రెండో చెరువు అయిన బుక్కపట్నం చెరువు హంద్రీనీవా జలాలతో నిండి మరువ పారుతోంది. 0.5 టీఎంసీ సామర్థ్యం కలిగిన ఈ చెరువు కర్ణాటకలోని చిత్రావతి నుంచి నీరొస్తేనే నిండే పరిస్థితి. సీఎం చంద్రబాబునాయుడు ఎనిమిదేళ్ల క్రితం ఈ ప్రాంతాన్ని పరిశీలించి, హంద్రీనీవా నీటిని అందించి చెరువును నింపుతామని, తద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా 5 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీఇచ్చారు. ఆమేరకు ఏడాదిలోపే హామీ నెరవేర్చి పంటలకు నీరందించారు. అప్పటి నుంచి ఏటా హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా చెరువుకు నీరందుతూ ఈ ప్రాంతం పంట పొలాలతో సస్యశ్యామలంగా ఉంది. ప్రస్తుతం చెరువు నిండటంతో రైతులు సాగుకు సన్నద్ధమయ్యారు.

ప్రముఖుల పర్యటనకు భద్రత కట్టుదిట్టం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంత్యుత్సవాలకు పుట్టపర్తిలో ప్రముఖులు పర్యటించనున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని డీజీ మధుసూదన రెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డీజీ మధుసూదన్‌రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు షిమోషి, పక్కీరప్ప కాగినెల్లి, అన్బురాజన్, సత్య యేసుబాబు, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌లు పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ, ఎస్పీలు ప్రధాని పర్యటనకు సంబంధించి రూట్‌మ్యాప్‌ను, సందర్శించే ప్రదేశాల వివరాలను గూగుల్ జియో మ్యాప్ ద్వారా డీజీ, ఐజీలకు వివరించారు. అనంతరం డీజీ, ఐజీలు మాట్లాడుతూ ప్రముఖుల పర్యటన ఎలాంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా జరగాలన్నారు, కేటాయించిన బాధ్యతల్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే కంట్రోల్‌రూంకి తెలపాలని సూచించారు. రోడ్డుమార్గాలు, ట్రాఫిక్ మళ్లింపు, కాన్వాయ్, విమానాశ్రయం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, బహిరంగ ప్రదేశాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా బందోబస్తు నిర్వహించాలన్నారు. సమీక్షా సమావేశంలో ఎస్పీలు జగదీష్, పరమేశ్వరరెడ్డి, రాధిక, దీపికాపాటిల్, కృష్ణకాంత్‌పటేల్, రాణా, సుమిత్‌సునీల్, ట్రైనీ ఐపీఎస్‌లు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మ్యాప్ ద్వారా వివరిస్తున్న డీఐజీ షిమోషి, ఎస్పీ సతీష్‌కుమార్

శ్రోతలకు గానామృతం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా సాయికుల్వంత్ మందిరంలో పద్మభూషణ్ గ్రహీత, అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన వీణా మహర్షి పండిట్ విశ్వమోహన్ భట్ బృందం సోమవారం హిందూస్థానీ శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహించారు. సత్యసాయిని కీర్తిస్తూ అపూర్వమైన సంగీత ఏకత్వాన్ని ప్రతిధ్వనించారు.

వక్రతుండ మహాకాయ అనే మంగళ ప్రార్థనతో విఘ్నేశ్వరుని ఆరాధన గీతం, కేసరియా పధారో అనే రాజసాంథనీ జానపద సుగంధం శాస్త్రీయ గీతాలాపాన భక్తులను అమితంగా ఆకట్టుకుంది. శాంతి, సౌమ్యత, విశ్వమైత్రీ వంటి మృదువైన గీతాలను ఆలపించారు. సత్యసాయి శాంతి, ఐక్యత సందేశాన్ని భక్తులకు సంగీతం ద్వారా వినిపించారు. అనంతరం పండిట్ విశ్వమోహన్ భట్ బృందాన్ని ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్ ఘనంగా సత్కరించారు. వేలాది మంది భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

గీతాలు ఆలపిస్తున్న పండిట్ విశ్వమోహన్ భట్ బృందం

కార్యక్రమంలో పాల్గొన్న జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తదితరులు

జేఎన్‌టీయూలో కార్తిక వనసమర్దన

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వ పర్యావరణ, అడవులు, శాస్త్రసాంకేతికశాఖ ఆదేశాల మేరకు జేఎన్‌టీయూలో వివిధ రకాల మొక్కలు నాటుతున్నామని ఉపకులపతి సుదర్శనరావు పేర్కొన్నారు. జేఎన్‌టీయూలో సోమవారం 'కార్తిక వనసమర్ధన' కార్యక్రమం నిర్వహించారు. వీసీ, రిజిస్ట్రార్ కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సుమారు 100 మొక్కలు నాటారు. కరవుప్రాంతమైన అనంత జిల్లాలో విరివిగా మొక్కలు నాటాలన్నారు. డైరెక్టర్లు, ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపల్, విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పాత నంబర్లతో రూ.కోట్లు కాజేశారు!

■ మెప్మాలో వెలుగు చూస్తున్న అక్రమాలు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని మెప్మా విభాగంలో గత ఐదేళ్ల కాలంలో జరిగిన అక్రమాల బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఉన్నతాధికారులు విచారణ చేపట్టగా విస్తుపోయే అంశాలు బహిర్గతం అవుతున్నాయి.

గతంలో ఇక్కడ పని చేసిన కొందరు ఆర్‌పీలు, సీవోలతో కుమ్మక్కై బోగస్ సంఘాలను సృష్టించి కోట్లు కాజేశారు. వీరికి బ్యాంకు సిబ్బంది సహకారం అందించారనే ఆరోపణలు ఉన్నాయి. వైకాపా ప్రభుత్వం మారిన తరువాత కూడా గత ఏడాది పట్టణంలోని ఓ బ్యాంకులో బోగస్ సంఘాలతో రూ.కోటికిపైగా రుణాలు మంజూరు చేయించుకుని దోచేశారు. ఇంత జరిగిన మెప్మా ఉన్నతాధికారులు అక్రమార్కులపై చర్యలకు వెనుకాడుతుండటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

నిబంధనలు తుంగలో తొక్కి..

సాధారణంగా కొత్తగా ఓ డ్వాక్రా సంఘం ఏర్పడితే.. ఏ బ్యాంకైన మొదట రూ.లక్ష రుణం మంజూరు చేస్తుంది. ఆ తరువాత సక్రమంగా నెలవారీ కంతులు కడితే రుణ మొత్తాన్ని పెంచుకుంటుపోతారు. తొలిసారి రుణం పొందుతున్న సభ్యులు ఏ సంఘంలోనైనా ఉంటే దాన్ని పూర్తిగా రద్దు చేస్తుంది. కానీ గత ఐదేళ్ల కాలంలో ఇటువంటి నిబంధనలను బ్యాంకులు పాటించలేదని స్పష్టంగా తెలుస్తోంది. కొందరు ఆర్‌పీలు సీవోల సాయంతో పదిహేనేళ్లగా రన్నింగ్‌లో ఉన్న సంఘాల ఐడీలను దొంగగా తీసుకుని, సీనియార్టీ ప్రకారం సక్రమంగా ఉందని బ్యాంకులను నమ్మించి ఒక్కో సంఘానికి రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు రుణం పొందారు. మార్కెట్‌లో ఉన్న ఏడీసీసీ బ్యాంకులోనే ఈ అక్రమాలు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. ఈ బ్యాంకులో సుమారు 120-140 బోగస్ సంఘాలతో రూ.12-15 కోట్ల మేర రుణాలు కాజేసినట్లు తెలుస్తోంది.

నోటీసులతో బెంబేలెత్తుతున్న మహిళలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్వాక్రా సంఘాలను ప్రక్షాళన చేయాలని, గతంలో జరిగిన అక్రమాలను పూర్తిగా వెలికితీయాలని మెప్మా, బ్యాంకు అధికారులను ఆదేశించింది. దీంతో ఆరు నెలలుగా కంతులు చెల్లించని వారి వివరాలను సేకరించి ఆ సంఘాలకు బ్యాంకులు నోటీసులు జారీ చేస్తున్నాయి. నోటీసులు అందుకున్న సభ్యులు మెప్మా కార్యాలయానికి వచ్చి తాము డబ్బులు తీసుకోలేదు.. తమ ఫొటోలతో వేరే వ్యక్తులు రుణాలు పొందారని ఫిర్యాదులు చేస్తున్నారు. ఏమి చేయాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్వాక్రా సంఘాల మహిళలు కోరుతున్నారు.

రహదారులు.. పైపూతలకు దిక్కులేదు!

● ఏళ్లుగా మరమ్మతులు కరవు
● నిర్లక్ష్యంగా అధికారగణం

తాడిపత్రి నుంచి సజ్జలదిన్నె మీదుగా ఆలూరుకు వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారిలో గుంతలు పడిన చిత్రమిది. సుమారు 9 కి.మీ ఈ రహదారి ఉంది. రహదారి పొడవునా గుంతలున్నాయి. తారురోడ్డు నెర్రెలు చీలి అధ్వానంగా ఉంది. రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అనంతపురం (జేఎన్‌టీయూ), తాడిపత్రి, న్యూస్‌టుడే : రహదారులు, భవనాలశాఖ పరిధిలోని పలుచోట్ల రహదారులు అధ్వానంగా మారాయి. అనంతపురం జిల్లాలో 1,840 కి.మీ, శ్రీసత్యసాయి జిల్లాలో 2,400 కి.మీ మేరకు ర.భ.శాఖ పరిధిలో రహదారులున్నాయి. అందులో సుమారు 30 శాతం మేరకు రోడ్లు దారుణంగా ఉన్నాయని అధికారులు గుర్తించారు. కొన్ని చోట్ల ప్యాచ్‌వర్కులు, మరికొన్ని చోట్ల కొత్తగా రోడ్లు వేయాల్సి ఉంది. ఆర్‌అండ్‌బీ రహదారి అంటేనే ఎంతోమన్నికగా, గుంతలు లేకుండా ఉంటాయి. క్షేత్రస్థాయిలో నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో రోడ్డు నిర్మించిన కొంత కాలానికే గుంతలు ఏర్పడుతున్నాయి. పంచాయతీ, జడ్పీ రోడ్లకంటే దారుణంగా ఆర్‌అండ్‌బీ రోడ్లు తయారవుతున్నాయి. రోడ్లు నిర్మించిన తరువాత టెండరు ఒప్పందం ప్రకారం నిర్వహణ బాధ్యతలు కూడా గుత్తేదారుడిపై ఉంటుంది. ఇవేవీ అమలు కావడం లేదు. టెండర్లు నిర్వహిస్తే కమీషన్లు వస్తాయనే ఉద్దేశంతో కొందరు అధికారులు రోడ్డు మొత్తం పాడయ్యే వరకూ పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి.

● అనంత జిల్లాలో పెద్దపప్పూరు, కుందుర్పి, శింగనమల, గుంతకల్లు, గుత్తి, బొమ్మనహాళ్, శ్రీసత్యసాయి జిల్లాలో కదిరి, బుక్కపట్నం, హిందూపురం తదితర మండలాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయి.

వరద సాయం లేనట్లేనా?

భారీ వర్షాలు, తుపానులతో ఉమ్మడి జిల్లాలో కొంతవరకు రహదారులు దెబ్బతిన్నాయి. అయితే తుపాను తీవ్రత జిల్లాలో తక్కువగా ఉన్నందున ప్రత్యేక నిధులు కేటాయించలేదని సమాచారం. ఉన్న నిధులతోనే రోడ్లకు మరమ్మతు చేయించాలి. లేకపోతే ఇప్పటికే దెబ్బతిన్నవి మరింత అధ్వానంగా మారే అవకాశముంది. ఉమ్మడి జిల్లాలో సుమారు 500 కి.మీ. మేరకు మరమ్మతు చేయాల్సి ఉంది.

మరమ్మతులు చేయిస్తాం

- మురళీకృష్ణ, పర్యవేక్షక ఇంజినీరు, ర.భ.శాఖ

కొంతమేరకు రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వీటి వివరాలతో నివేదికను ప్రభుత్వానికి పంపించాం. మెయింటెనెన్స్ కింద గుంతలు పడిన రోడ్లు బాగు చేయిస్తాం.

సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే బాలకృష్ణ

కార్యకర్తలకు అండగా నిలుస్తా.: బాలకృష్ణ

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే : తెదేపాకు కార్యకర్తలే బలమని, గత వైకాపా రాక్షస పాలనలో పార్టీ కోసం ప్రాణాలొడ్డి పోరాటాలు చేశారని, కార్యకర్తలకు అండగా నిలుస్తానని ఎమ్మెల్యే బాలకృష్ణ పేర్కొన్నారు. పార్టీ బూత్ కమిటీలు, క్లస్టర్ కమిటీలతో పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో సోమవారం సమీక్ష నిర్వహించారు. అటు అధికారులతో సమీక్షలు జరిపారు. మరోవైపు పార్టీ నాయకులు, కార్యకర్తలను కలిసి వారి ఇబ్బందులను తెలుసుకొన్నారు. తనను కలవడానికి వచ్చిన వివిధ వర్గాల ప్రజలతో, అభిమానులతో సమస్యలపై వినతి పత్రాలు తీసుకొన్నారు. తనను కలిసిన మైనార్టీ నాయకులతో మాట్లాడుతూ, ముస్లింల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని, ప్రత్యేక ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు, పోటీ పరీక్షలకు కోచింగ్ సెంటర్ ఏర్పాటు జరిగేలా చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు. హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి కమిటీ పని చేయాలని, మౌలిక సదుపాయాల కల్పనకు, సీజన్‌లో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు సహకరిస్తానని కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు. పట్టు పరిశ్రమ అభివృద్ధికి అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.45 లక్షల చెక్కులను సోమవారం 38 మంది లబ్ధిదారులకు అందజేశారు.

బీఫార్మసీ ఫలితాల విడుదల

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ పరిధిలో నిర్వహించిన బీఫార్మసీ పరీక్ష ఫలితాలు సోమవారం విడుదల చేశారు. బీఫార్మసీ ఒకటో సెమిస్టర్, రెండోసెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు వచ్చాయి. పరీక్షల విభాగం అధికారులు నాగప్రసాద్‌నాయుడు, శివకుమార్, శంకర్‌శేఖర్‌రాజు, శ్రీధర్ పాల్గొన్నారు.

(c) eenadu

రాయితీపై ఇచ్చే బుట్టలు ఇవే

మామిడి, టమాటా రైతులకు తీపికబురు

50 శాతం రాయితీతో బుట్టలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లాలో ఉద్యానశాఖ ద్వారా మామిడి, టమాటా రైతులకు బుట్టలను రాయితీపై అందించనున్నారు. వీటిని 50 శాతం రాయితీతో అందిస్తారు. జిల్లాకు 52,500 బుట్టలు పంపిణీ చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. మామిడి రైతులకు 24 కిలోల బుట్టలు, టమాటా రైతులకు 15 కిలోలవి రాయితీతో అందించనున్నారు. 24 కిలోలు పట్టేవి ఒక్కో రైతుకు హెక్టారుకు 250, 15 కిలోలవి ఒక్కో రైతుకు 100 చొప్పున పంపిణీ చేయనున్నారు. పెద్ద బుట్ట పూర్తి ధర రూ.240 కాగా అందులో రూ.120 రాయితీ పోను, మిగిలిన రూ.120 రైతువాటా కింద చెల్లించాల్సి ఉంటుంది. చిన్న బుట్ట పూర్తి ధర రూ.120 కాగా అందులో సగం రైతు వాటా కింద చెల్లించాల్సి ఉంటుంది. కావాల్సిన వారు రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మరింత సమాచారానికి డివిజన్‌స్థాయిలో ఉద్యానాధికారులను(హెచ్‌వో) రైతులు సంప్రదించాలని ఉద్యానశాఖ ఉప సంచాలకురాలు ఉమాదేవి తెలిపారు.

విద్యార్థుల రెన్యూవల్, రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి

అనంత సంక్షేమం : విద్యార్థుల రెన్యూవల్, ఫ్రెష్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సంబంధిత కళాశాల యాజమాన్యాలు తక్షణమే పూర్తి చేయాలని సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి ఖుష్బు కొఠారి తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం కింద అర్హులైన విద్యార్థుల దరఖాస్తులను ఫ్రెష్ రిజిస్ట్రేషన్ కింద నమోదు చేయడానికి జ్ఞానభూమి వి2 వెబ్ పోర్టల్ కళాశాల ప్రధానాచార్యుల లాగిన్‌లో పొందుపరిచారన్నారు. కళాశాల విద్యా క్యాలెండరు నమోదు చేసిన తేదీ నుంచి మూడు నెలలు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. నిర్ణీత గడువులోగా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అర్హులైన ఏ ఒక్క విద్యార్థి కూడా నష్టపోకూడదని సూచించారు.

'జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో రూ.200 కోట్లు దోచేశారు'

మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే : ఐదేళ్ల కాలంలో రాప్తాడు నియోజకవర్గంలో జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో రూ.200 కోట్లు దోచుకున్నారు. చివరికి వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలోనూ ఇళ్ల కోసం పేదలతో అక్రమంగా డబ్బు వసూలు చేసిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి అని ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆరోపించారు. విశాఖ వేదికగా జరిగిన సమ్మిట్‌లోరాప్తాడు సమీపంలో రేమాండ్స్ పరిశ్రమకు ఏర్పాటుకు ఒప్పందం జరిగిన నేపథ్యంలో సోమవారం పాత జాకీ పరిశ్రమ స్థలంలో తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ముందుగా నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిత్ర పటాలకు క్షీరాభిషేకరం చేశారు. అనంతరం సునీత, శ్రీరామ్‌ను శ్రేణులు గజమాలలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2017లో జాకీ పరిశ్రమకు శంకుస్థాపన చేశామని, అంతలోనే ప్రభుత్వం మారిపోయిందన్నారు. అప్పట్లో ప్రకాశ్‌రెడ్డి, అతని సోదరులు జాకీ పరిశ్రమ యజమానులను ఇంటికి పిలిపించి రూ.15 కోట్లు డిమాండు చేశారన్నారు. ఇవ్వకపోవడంతో బెదరించి వెళ్లగొట్టారన్నారు. అదే స్థలంలోనే రూ.479 కోట్లతో రేమాండ్స్ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 4 వేల మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. పాపంపేటలో ప్రకాశ్‌రెడ్డి పదివేల ఇళ్లు కబ్జా చేసి, రూ.10 వేల కోట్లు స్కాం చేయాలనే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా గర్భాలయంలోని మూలవిరాట్టుకు అభిషేక పూజలు ఉంటాయి. భక్తులు స్తోత్రాది గిరి ప్రదక్షిణ చేస్తారు. రాత్రి 7.30 గంటలకు ఆలయంలో స్వామి వారికి వెండిరథ ప్రాకారోత్సవం ఉంటుంది. ఉదయం 6 గంటలకు యథావిధిగా స్వామివారి సాధారణ దర్శనం ఉంటుంది. ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల నడుమ అభిషేక, స్వర్ణకవచ సేవలు. తొమ్మిది నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది.

హైకోర్టు ఆదేశాలతో ఆక్రమణల తొలగింపు

బోర్డులు ఏర్పాటు చేసిన ఉపతహసీల్దార్ జగన్నాథ్

చిలమత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డిపల్లి శెట్టి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని ఉపతహసీల్దార్ జగన్నాథ్ తెలిపారు. గతంలో చిత్రావతి నదిపై నిర్మించుకున్న వంతెనను సోమవారం తొలగించారు. హైకోర్టు నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు నిర్మాణాలు తొలగించినట్లు తెలిపారు. ఏపీఐఐసీకి సంబంధించిన భూమి 17.52 ఎకరాల్లో రెండు పారం పాండ్లు, 30 అడుగుల లోతులో బోర్లు వేశారు. మరో 10 ఎకరాల్లో ప్రభుత్వ భూమిలో మరో ఫారం పాండ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. మరో ఐదు ఎకరాల్లో చిత్రావతి నది పోరంబోకు భూమిలో పంటలు వేశారు. పూర్తిగా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని వాటిలో బోర్డులను ఏర్పాటు చేశారు. అందులో ఉన్న విద్యుత్తు కనెక్షన్ తొలగింపు, బోరుబావిలో ఉన్న మోటర్లను తొలగించారు. మొత్తం 40 మంది సిబ్బందితో వెళ్లి యంత్రాలను ఉపయోగించి చిత్రావతి నదిపై ఉన్న బ్రిడ్జిని తొలగించారు. ఇరిగేషన్ ఏఈ గౌతమ్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్ జిల్లా క్రీడాకారుల ఎంపిక నేడు

గుంతకల్లు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే సైక్లింగ్ క్రీడాకారులను మంగళవారం ఎంపిక చేయనున్నట్లు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ గుంతకల్లు మండల సమన్వయకర్త సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు ఉదయం తిమ్మాపురం-దోనిముక్కల జాతీయ రహదారిపై మొదలవుతాయని, అండర్-14, అండర్-17 బాలబాలికలు పాల్గొనడానికి అర్హులన్నారు.

ఎన్‌సీసీ శిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

మాట్లాడుతున్న లెఫ్టినెంట్ కల్నల్ మనీష్ శుభన్

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఎన్‌సీసీ శిక్షణ పొందే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఎన్‌సీసీ-6 ఆంధ్ర బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ మనీష్ శుభన్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ శిక్షణకు కొత్త అభ్యాసకుల ఎంపిక ప్రక్రియ ప్రిన్సిపల్ ఆదినారాయణ ఆధ్వర్యంలో కొనసాగగా.. ఆయన పర్యవేక్షించారు. విద్యార్థులను ముఖాముఖి ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రిన్సిపల్ మస్తాన్నప్ప, ఎన్‌సీసీ అధికారి ప్రశాంత్, అధ్యాపకులు వెంకటరాముడు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల సంరక్షణ.. నిరంతర ఆదాయం

అన్నదాతకు సిరులు కురిపించే వక్క సాగు

మడకశిర, న్యూస్‌టుడే: వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. ఐదేళ్ల పాటు సంరక్షణ చేపడితే అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. చెట్లకు అవసరమైన మేరకు నీరు, పేడ, మట్టిని అందిస్తే చాలు. ఈ పంట సాగులో పెద్దగా ఖర్చు చేయాల్సింది లేదు. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం లభిస్తుంది.

నారు పోసే విధానం

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి ఇచ్చే చెట్టు నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరు పోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందు పద్ధతి ద్వారా నీరందించాలి. ఇలా అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. నాటిన అయిదేళ్ల అనంతరం ఒక చెట్టు నుంచి గరిష్ఠంగా 30 కిలోల వరకు పచ్చి కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, అయిదు రోజుల పాటు ఎండబెడితే 3 కిలోల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఇలా ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వక్క దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోనూ రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది. అదనపు ఆదాయం కోసం అంతర పంటలుగా తమలపాకు, మిరియాలు, పూలమొక్కలు, చెక్క ఇతర సుగంధ ద్రవ్యాలను సాగు చేసుకోవచ్చు.

నేల ఎంపిక

సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 25-35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం సాగుకు అనుకూలంగా ఉంటుంది. నీరు నిలవకుండా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు మంచి అవకాశం. ప్రతి సాలుకు మధ్య 9 అడుగులు, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగులు దూరం పాటించాలి. ఇలా ఒక ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటుతారు. కొత్తగా నాటిన మొక్కలకు ఎండ నుంచి రక్షణ కోసం నీడ ఇచ్చే అవిస మొక్కలను నాటుకోవాలి. రెండేళ్ల వరకు నీడలోనే మొక్క పెరుగుతుంది. వక్క మొక్కలకు రసాయన ఎరువులు, పురుగుల మందుల అవసరం ఉండదు. సేంద్రియ ఎరువులు ఏడాదికి ఒకసారి మాత్రమే వేస్తారు. డ్రిప్ ద్వారా సరిపడా నీరు వదులుతారు. అనంతరం అయిదేళ్లకు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలో 6 వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా, ఒక్క అమరాపురం మండలంలోనే 3,100 ఎకరాల్లో సాగులో ఉంది. అలాగే అగళి, రొళ్ల, గుడిబండ మండలాల్లోనూ ఈ పంట అత్యధికంగా సాగు చేస్తున్నారు. అమరాపురం మండలంలో వక్క సాగు ద్వారా రైతులు ఏటా దాదాపు రూ.వంద కోట్ల వరకు ఆదాయం పొందుతుండడం గమనార్హం.

రైతేరాజు

చిట్కా

పురుగు మందు పిచికారీ చేస్తున్నారా?

నార్పల: వివిధ రకాల పంటలు సాగు చేసే రైతులు పంటలకు చీడపీడల తెగుళ్ల నివారణకు పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మందుల ప్రభావంతో తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందన్నారు. పురుగుల మందుల డబ్బాలను నోటితో తీయకూడదన్నారు. స్క్రూడ్రైవర్ సాయంతో తీయాలన్నారు. ద్రావణం పిచికారీ చేసే సమయంలో కాళ్లకు రబ్బరు బూట్లు, చేతులకు తొడుగులు ధరించాలన్నారు. మందు ద్రావణం శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మందుల ప్రభావం ముఖానికి తగలకుండా మాస్కులు ధరించడం ద్వారా ప్రమాదం నుంచి బయటపడవచ్చని శాస్త్రవేత్త తెలిపారు.

సమస్య సమాధానం

నారాయణస్వామి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకులకుంట వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త నారాయణస్వామి నంబరు: 62812 84235 ఫోన్‌చేసి తగిన సలహాలు, సూచనలు పొందవచ్చు.

సమస్య : జామ తోటల్లో పండ్లకు పిండి నల్లి తెగులు వ్యాపించింది. కాయలు నాణ్యత దెబ్బతింటోంది. ఈ పురుగులను ఎలా నివారించాలి.

-బయపురెడ్డి, పసులూరు

సమాధానం: జామ తోటల్లో పిండినల్లి తెగులు నివారణకు రైతులు స్పైరోటెట్రామాట్ 1.2 మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే తెగులు ఉద్ధృతి తగ్గుతుంది.

సమస్య : రబీలో బోరు కింద వేరుసెనగ పంట సాగు చేయాలనుకుంటున్నాం. ఎప్పటి వరకు పంట విత్తుకోవచ్చు. ఎకరాకు ఎంత విత్తనం అవసరం అవుతుంది.

-వెంకటేష్, బుక్కరాయసముద్రం

సమాధానం: నవంబరు ఆఖరు వరకు వేరుసెనగ విత్తుకోవచ్చు. ఎకరాకు కనీసం 85 కిలోల విత్తనం అవసరం ఉంటుంది. పంట దిగుబడి 120 రోజుల్లో వస్తుంది.

కందిలో యాజమాన్య పద్ధతులు

కంది పంట

కళ్యాణదుర్గం (గ్రామీణం), న్యూస్‌టుడే: కంది పంట ప్రస్తుతం పూత దశలో ఉంది. యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయశాఖ ఏడీఏ యల్లప్ప పేర్కొన్నారు. ఈ సమయంలో జింకు లోప నివారణ తప్పని సరిగా పాటించాలన్నారు. వర్షాధార కంది పంటలో జింకు లోపంతో దిగుబడులు తగ్గుతాయి.

● పంట మొదటి దశలో ఎకరానికి 10 కిలోల జింక్ సల్ఫేట్ 21 శాతం వేయాలి. పంట పెరిగినప్పుడు జింకు లోప నివారణకు 0.5 శాతం చిలేటెడ్ జింక్ సల్ఫేట్ (ఎకరానికి 250 గ్రాముల చిలేటెడ్ జింక్ సల్ఫేట్) పిచికారీ చేయాలి. పంట సున్నిత దశలు మొగ్గ, పూత, కాయ దశలు కాగా అధిక దిగుబడులు రావాలంటే ఆయా దశల్లో కనీసం ఒక తడి (10ఎంఎం) వర్షం ద్వారా లేక ఇతర పద్ధతిలో నీటి తడులు ఇవ్వడంతో 20 శాతం పైగా దిగుబడి పెరిగే అవకాశం ఉంటుంది.

పురుగు నిర్మూలనకు..

● మారుక పురుగు నివారణకు ఎకరాకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5 శాతం (90 గ్రాములు) లేక క్లోరాంట్రానిలిప్రోల్ 25 ఈసీ(400 ఎంఎల్), లేక ఇండాక్సా కార్బ్ 15.8 ఎస్సీ (135 ఎంఎల్) లేక స్పైనో సాడ్ 45 శాతం (50 ఎంఎల్) వంతున పిచికారీ చేయాలి. ఈ పద్ధతులు అనుసరిస్తే కందిలో అధిక దిగుబడులు వచ్చే అవకాశాలు ఉంటాయి.

అరటి రైతులను ఆదుకోండయ్యా!

అరటి గెలలతో కలెక్టరేట్ వద్ద రైతుల నిరసన

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 వేల మంది అరటి రైతులను ఆదుకోవాలని పండ్లతోటల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఆ సంఘం నాయకుల అరటి గెలలతో నిరసన చేపట్టారు. ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, శివారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 40 వేల ఎకరాల్లో అరటి పంట సాగు చేశామన్నారు. రెండు వారాల క్రితం టన్ను ధర రూ.15వేలు పలికింది. ఉన్నఫలంగా రూ.3వేలకు పడిపోయిందన్నారు. అమ్ముకోలేక అరటికాయలన్నీ పొలాల్లోనే మాగిపోతున్నాయి. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. రైతు సంఘం నాయకులు జయచంద్ర, సంజీవరెడ్డి, ఆంజినేయులు, శ్రీనివాసులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల పట్టివేత

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: విజిలెన్స్, జీఎస్‌టీ అధికారులు సోమవారం నగరంలోని డీమార్ట్ సమీపంలో మత్తు పదార్థల ఉత్పత్తులు ఉన్న సంచులను పట్టుకున్నారు. అధికారులు నగరంలోని డీమార్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ ఐచర్ వాహనంలో అనుమానాస్పదంగా ఉన్న సంచులను గుర్తించారు. వాహనాన్ని ఆపి పరిశీలించగా అవి మత్తు పదార్థాల ఉత్పత్తులని నిర్ధారించుకున్నారు. వాహన చోదకుడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. పాక్షిక బిల్లులతో కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణాకు 120 గన్నీ సంచుల్లో తరలిస్తున్నారని, వాటి విలువ రూ.31.20 లక్షలు ఉంటుందని ధ్రువీకరించారు. సరకును జప్తు చేసి కమర్షియల్ ట్యాక్స్ అధికారులకు అప్పగించారు. తనిఖీల్లో జమాల్‌బాషా, ఐవోపీ రాకేశ్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

'కార్మికులు, కర్షకుల మనుగడకు ప్రాధాన్యమివ్వాలి'

సీపీఎం నాయకుల ర్యాలీ

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: దేశంలో అత్యధికంగా ఉన్న కార్మికులు, కర్షకులకే ప్రభుత్వాలు ప్రాధాన్యమివ్వాలని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. సోమవారం కదిరి విప్లవం.. విశిష్టత అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి కోనేరు వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడుల పేరిట పేదల భూమిని లాక్కొని పెద్దలకు అప్పచెబుతున్నారని ఆరోపించారు. పరిశ్రమలు స్థాపించని కొన్నింటిపై భూ మాఫియా కన్నేసిందని తీవ్రంగా విమర్శించారు. వన్ విజన్ వన్ డైరెక్షన్ అన్నది తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం అసంబద్ధమని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఓబులు, రాంభూపాల్, నరసింహులు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

ఆప్తులను కోల్పోయి.. కన్నీటి సంద్రంలో మునిగి!

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. ఒకరు రోడ్డు దాటుతుండగా కారు ఢీకొనడంతో మృతిచెందారు.. మరొకరు బంధువు అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళ్తూ ఆటో బోల్తా పడి ప్రాణాలు వదిలాడు. ఇంకొకరు ద్విచక్రవాహనాన్ని, ఐచర్ వాహన ఢీకొనడంతో దుర్మరణం చెందారు.

గోరంట్ల: బూదిలి-పాపిరెడ్డిపల్లి మధ్య జాతీయ రహదారి 342పై రోడ్డుదాటుతున్న శంకర్‌నాయక్ (74)ను బెంగళూరు వైపు నుంచి వస్తున్న కారు సోమవారం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. బూదిలితండాకు చెందిన శంకరనాయక్ రోడ్డు పైన ధాన్యం ఆరబోశాడు. జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతుండడంతో ఒకవైపు దారిమాత్రం రాకపోకలకు వదిలారు. ఈక్రమంలో రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టింది. కారు ఇదే మండలం పెరుమాళ్లపల్లికి చెందినదిగా గుర్తించామని పోలీసులు వివరించారు.

తిరుపతయ్య

వజ్రకరూరు, ఉరవకొండ : బంధువు అంత్యక్రియలకు హాజరయ్యే నిమిత్తం ఆటోలో వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. పలువురు గాయపడిన ఘటన వజ్రకరూరులో జరిగింది. గడేహోతూరులో కురుబ వన్నప్ప అనారోగ్యంతో మృతిచెందగా.. బంధువులు సుమారు 15 మంది కడచూపునకు ఉరవకొండ నుంచి గడేహోతూరుకు ఆటోలో బయలుదేరారు. చిన్నహోతూరు హంద్రీనీవా ఉప కాలువ వద్ద ప్రమాదవశాత్తు ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. పామిడి మండలం రామగిరికి చెందిన తిరుపతయ్య(52) తీవ్రంగా గాయపడి గుంతకల్లులో చికిత్స పొందుతూ మృతిచెందాడు. హోతూరుకు చెందిన మారుతి, రామకృష్ణ, సావిత్రమ్మ, బళ్లారికి చెందిన వసుంధర, మాలింగమ్మ, వన్నమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని గుంతకల్లు, ఉరవకొండలోని ఆసుపత్రులకు తరలించారు.



రమాదేవి

గార్లదిన్నె : మండలంలోని తిమ్మంపేట గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రమాదేవి(35)మృతి చెందగా, చిన్నపోతన్న, శేఖర్‌ల తోపాటు నాలుగేళ్ల బాలుడు శివ తీవ్రంగా గాయపడ్డారు. శింగనమలకు చెందిన వీరు ద్విచక్ర వాహనంపై పామిడికి వెళుతూ, తిమ్మంపేట గ్రామ సమీపంలోకి చేరుకున్నారు. వెనుక నుంచి ఐచర్ వాహనం ఢీకొనడంతో రమాదేవి అక్కడికక్కడే చనిపోయింది. క్షతగాత్రులను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని ఎస్సై గౌస్ బాషా, శిక్షణ ఎస్సై సురేంద్రబాబు, పోలీసు సిబ్బంది పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు.

ఐదో అంతస్తుపై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చల్లా లక్ష్మీనరసింహులు డీమార్టుకు ఎదురుగా రాంనగర్‌లో ఎస్‌ఎల్ఎన్ఎస్ అపార్టుమెంట్‌లోని నాలుగో అంతస్తులో నివాసం ఉంటున్నాడు. కుమారుడు చల్లా శ్రవణ్‌కృష్ణ (18) బళ్లారిలో బీటెక్ చదువుతున్నాడు. ఇతడు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తల్లిదండ్రులు పలుచోట్ల చికిత్స చేయించినా నయం కాలేదు. మనస్తాపానికి గురయ్యాడు. ఆదివారం ఐదో అంతస్తు నుంచి కిందికి దూకేశాడు. అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

జనరేటర్‌లోకి దూరి.. శవంగా మారి!

జనరేటర్‌లోకి చొరబడుతున్న గుర్తు తెలియని వ్యక్తి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి వద్ద ఉన్న జనరేటర్‌లోకి గుర్తు తెలియని వ్యక్తి దూరి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు. . అనంతపురం నగరంలోని సాయినగర్ మొదటి క్రాస్‌లో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి ఏర్పాటు చేసిన జనరేటర్ నుంచి దుర్వాసన వస్తుండటంతో యాజమాన్యం రెండో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని జనరేటర్ తలుపును తెరవగా, ఇంజిన్ వద్ద ఉన్న గుర్తు తెలియని పురుషుని శవం కుళ్లిపోయిన స్థితిలో ఉండటాన్ని గుర్తించారు. మృతి చెందిన వ్యక్తి వయసు 55 నుంచి 60ఏళ్ల లోపు ఉండవచ్చని పోలీసులు తెలిపారు. మృతుడు పూల డిజైన్‌తో కూడిన నలుపు రంగు హాఫ్ చొక్కా, నలుపు రంగు షార్ట్, బట్టతలతో ఉన్నాడు. పోలీసులు సమీపంలోని సీసీ ఫుటేజీలను పరిశీలించగా, ఆ వ్యక్తి ఈ నెల 8వ తేదీన రాత్రి సుమారు ఎనిమిది గంటల సమయంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తూ, ఉన్నపళంగా జనరేటర్ వద్దకు వెళ్లాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు కనుగొనడానికి జిల్లాలోని ఆయా స్టేషన్లకు సమాచారం చేరవేశారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు శరవణ్‌కుమార్

కూడేరు (ఉరవకొండ): మరుట్ల-2 జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న శరవణ్‌కుమార్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం ధనుంజయ, పీఈటీ ప్రభాకర్ సోమవారం పేర్కొన్నారు. ఈనెల 24 నుంచి తూర్పు గోదావరి జిల్లాలో జరిగే పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు.

వైద్యుడి మృతదేహం లభ్యం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: బెలుగుప్పలో విధులు నిర్వహిస్తున్న వైద్యుడు కార్తిక్ కుమార్ రెడ్డి(39) రెండు రోజుల క్రితం పంపనూరుకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి హంద్రీనీవా కాలువలో దిగి గల్లంతయ్యాడు. అగ్నిమాపక, పోలీసు సిబ్బంది రెండు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం పంపనూరు తండా సమీపంలో ఆయన మృతదేహం లభ్యం అయింది. భార్య శ్రావణి, మృతుడి తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. కార్తిక్ కుమార్ రెడ్డి, శ్రావణి 5సంవత్సరాల క్రితం ప్రేమవివాహం చేసుకున్నారు. శ్రావణి అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో అనస్తీషియ వైద్యురాలిగా విధులు నిర్వహిస్తూ గత కొద్ది రోజుల క్రితం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి బదిలీపై వెళ్లారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ లక్ష్మణరావు తెలిపారు.

EENADU Classifieds JOBS

Mypatta కంపెనీలో నైట్ షిఫ్ట్ (4.00 PM to 12.00 AM) కోసం అబ్బాయిలు కావాలి. అర్హత ఏదైనా డిగ్రీ చదువుతున్నవారు/ డిగ్రీ పూర్తిచేసినవారు బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ ఉంటే చాలు, ఆకర్షణీయమైన శాలరీ. Cell: 9000088636.

విజయవాడ, కానూరు నందు ప్రముఖ సివిల్స్ అకాడమీ & ఇంటర్, డిగ్రీ కాలేజిలో పనిచేయుటకు అనుభవం గల వైస్ ప్రిన్సిపాల్స్, PROs, టెలీకాలర్స్ కావలెను. ✆ 99123 39788.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

కిష్కింద విశ్వవిద్యాలయ
KISHKINDA UNIVERSITY
Advancing Knowledge, Transforming Lives
Established under the Act No 20 of 2023 | Recognised by Govt. of Karnataka & UGC New Delhi
Main Campus : Mount View Campus, GP No. 735,H. Hosalli Gram Panchayath, Near Sindhigeri, Off. 28 KM, Ballari – Siruguppa Road, Siruguppa Taluk – 583120, Ballari District, Karnataka, India.
City Campus : Ballari Business College Annex, Opp. KSRTC Bus Depot, Siruguppa Road, Ballari- 583103, Karnataka.

Ref:KU/Reg.Off./Advt/2025-26/592 17.11.2025
Advertisement No.2025-26/03

FACULTY RECRUITMENT

Applications are invited from the eligible candidates for the post of Assistant Professor, Associate Professor and Professor in the following departments:

- Pharmacy (D Pharm, B Pharm & M Pharm)
- Chemical Engineering
- Computer Science and Engineering.
- Artificial Intelligence and Machine Learning.
- Electronics and Communication Engineering.
- Electrical & Electronics Engineering.
- Pharmaceutical Engineering.
- Master of Computer Applications (MCA)
- Commerce & Management
- Physics, Chemistry, Mathematics & English.

The qualifications and experience shall be as per UGC/AICTE/PCI norms.

Submit hard copy of the application with updated CV, photograph and all testimonials to the above mentioned main campus address.
Also send soft copy of the application with testimonials to career@kishkindauniversity.edu.in & hr@kishkindauniversity.edu.in on or before 10.12.2025

Sd /- Registrar
Kishkinda University, Ballari

పుట్టపర్తి పురపాలక సంఘము
"ఇ" ప్రొక్యూర్‌మెంట్

టెండరు నోటీసు నెం. 71/2025/E1 తేది: 17-11-2025
క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలవడమైనది.

పనిపేరు	పనుల సంఖ్య	అంచనా మొత్తము
DMF నిధులు	1 నెం	80.00 లక్షలు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 18-11-2025 ఉ॥ 10-30 గం॥లకు
ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది : 21-11-2025 సా॥ 5-00 గం॥లకు
బిడ్ తెరిచే తేది : 21-11-2025 సా॥ 5-30 గం॥లకు
తదుపరి వివరములకు https://tender.apeprocurement.gov.in "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.
ఆఫీసు చిరునామా:- కమిషనర్, పుట్టపర్తి పురపాలక సంఘము, ఫోన్ నెం. 9515133115
Note: Any Addendum/ Corrigendum / Bid Clarification/ Time Extension shall be issued on the website only. No separate process Notification shall be issued.
సం/- కమిషనర్, పుట్టపర్తి మునిసిపాలిటి

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

క్యాన్సర్ ఆసుపత్రికి రూ.2 లక్షల విరాళం

విరాళాన్ని అందజేస్తున్న భూపాలం లక్ష్మీనారాయణ

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలకు ముగ్ధుడై పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు భూపాలం లక్ష్మీనారాయణ రూ.2 లక్షల విరాళం అందజేశారు. ఆయన సోమవారం ఆసుపత్రి ఛైర్మన్, ఎమ్మెల్యే బాలకృష్ణను కలిసి చెక్కును అందజేశారు. క్యాన్సర్ రోగుల కోసం ఆసుపత్రి చేస్తున్న సేవలకు తన వంతుగా కొంత ఇవ్వాలనే ఆలోచనతో ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయనను బాలకృష్ణ అభినందించారు.

లేపాక్షిలో వైభవంగా శత రుద్రాభిషేకం

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలోని ఏడు శిరస్సుల నాగేంద్రునికి కార్తిక మాసం చివరి సోమవారం పురస్కరించుకుని ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో వైభవంగా శత రుద్రాభిషేకం నిర్వహించారు. వేద పండితులు సునీల్‌శర్మ బృందంతో ఉదయం నుంచి నాగలింగేశ్వరునికి పంచామృతాభిషేకం, మంగళ ద్రవ్యాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. . పెద్ద ఎత్తున అన్నదానం చేపట్టారు. .

భక్తజన సందోహం నడుమ నాగలింగేశ్వరునికి పూజలు

గురుకుల ఉపాధ్యాయుల నిరసన

రొళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని అంబేడ్కర్ బాలుర గురుకుల ఉపాధ్యాయులు సోమవారం జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని తమ కుటుంబం పోషణకు ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. తమను పార్ట్‌టైం ఉపాధ్యాయులుగా తీసుకుని ఫుల్‌టైం పనిఒత్తిడి చేస్తున్నారన్నారు. ఉదయం, సాయంత్రం, స్టడీస్, రాత్రి స్టేలు, కేర్ టేకర్, రాత్రి డ్యూటీలు వేస్తున్నారని దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వెంటనే తమకు ప్రతినెలా జీతం ఇస్తూ జాబ్ సెక్యూరిటీ ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రిన్సిపల్ మైలారప్పకు వినతిపత్రం అందించారు.

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

రొద్దకాంబదేవి గర్భగుడి ముఖద్వారం ఏర్పాటు

రొద్దం, న్యూస్‌టుడే : శ్రీకృష్ణదేవరాయల నాటి 500 సంవత్సరాల కింద నిర్మాణం చేసిన పురాతనమైన అమ్మవారి గర్భగుడి ముఖద్వారాన్ని సోమవారం అర్చకులు ఏర్పాటు చేయించారు. పూజల్లో భక్తులు, మహిళలు గుడికట్లు వారు, వివిధ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

వైకాపా చేయనిది..

☛ మౌలిక వసుతుల కల్పనకు శ్రీకారం.. నెరవేరిన పట్టణవాసుల కల

బాలయ్య చేసి చూపించారు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణంలో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీల్లోనే కాదు.. ప్రధాన రహదారులను సైతం అభివృద్ధి చేయకపోవడంతో పట్టణవాసులు రహదారి మీద ప్రయాణం అంటే భయపడే పరిస్థితి. మురుగు కాలువలు లేక ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోతున్నా గతంలో ప్రభుత్వాలు పట్టించుకోలేదు. 2016 సంవత్సరంలో ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవ చూపి పట్టణంలో రహదారుల అభివృద్ధి, మురుగు కాలువల నిర్మాణం కోసం రూ.66 కోట్లు మంజూరు చేయించారు. ఈ నిధులతో 2018లో పనులు చేపట్టారు. 2019లో ఎన్నికలు వచ్చే సమయానికి పట్టణంలోని వి.డి. రోడ్‌తో సహా అనేక రహదారులను నిర్మించారు. రూ.13 కోట్ల పనులు పూర్తి చేశారు. అనేక కాలనీల్లో రహదారుల మట్టి పని పూర్తి చేసి, కంకర, ఇసుక తరలించారు. అయితే ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి రావడంతో ఈ పనులను రద్దు చేశారు. అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఐదేళ్లు ఈ పనులను పట్టించుకోలేదు. మళ్లీ అధికారంలోకి తెదేపా రావడంతో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆ పనులపై దృష్టి సారించారు. పాత ధరలకు పనులు చేయడం సాధ్యం కాకపోవడంతో మళ్లీ ప్రతిపాదనలు తయారు చేయించారు. గతంలో లేని పనులు కొన్ని అత్యవసరం కావడంతో రైల్వే రోడ్ నిర్మాణం, బెంగళూరు రోడ్‌లో డివైడర్ల ఏర్పాటు తదితర పనులను కొత్తగా చేర్చారు. దీంతో రూ.92.5 కోట్లు అవసరమని అధికారులు గుర్తించారు. ముఖ్యమంత్రితో బాలకృష్ణ ప్రత్యేకంగా మాట్లాడి నిధులు తీసుకొచ్చారు. ఈ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆదివారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. మరో పది రోజుల్లో పనులు ప్రారంభం కానున్నాయి.

శిలాఫలకం వద్ద ఎమ్మెల్యే బాలకృష్ణ, కౌన్సిలర్లు

మారనున్న పట్టణ రూపురేఖలు..

- పట్టణంలో దాదాపు రూ.50 కోట్లతో ప్రధాన, కాలనీల్లోని సీసీ రహదారులను నిర్మించనున్నారు.
- రూ.15 కోట్లతో అన్ని కాలనీల్లో మురుగు కాలువలను నిర్మిస్తారు.
- రూ.12 కోట్లతో సెంట్రల్ లైటింగ్‌తో పాటు వీధి దీపాలు ఏర్పాటు చేయనున్నారు.
- రహదారుల నిర్మాణానికి అడ్డుగా ఉన్న స్తంభాలను మార్చడానికి రూ.2 కోట్లు విద్యుత్తు శాఖకు చెల్లించనున్నారు.
- పార్కులు, పచ్చదనం అభివృద్ధికి రూ.కోటి కేటాయించారు.
- రైల్వే రోడ్ నిర్మాణానికి రూ.3.2 కోట్లు, బెంగళూరు రోడ్‌లో వాల్మీకి సర్కిల్ నుంచి హౌసింగ్ బోర్డు వరకు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు రూ.3.4 కోట్లు ఖర్చు చేయనున్నారు.

బాబా సేవలు అమోఘం

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: వెనుకబడిన రాయలసీమలో సత్యసాయి బాబా విద్య, వైద్యం, నీటి సరఫరా ఇలా అనేక అంశాల్లో చేసిన సేవలు అమోఘమని కవులు, రచయితలు పేర్కొన్నారు. బాబా శత జయంతిని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బాబాపై ప్రచురించిన సత్య గీత కవితా సంకలన పుస్తకాన్ని అతిథులుగా విచ్చేసిన ఈశ్వర రెడ్డి, ఉప్పర కుల కార్పొరేషన్ డైరెక్టర్ మణిప్రియ తదితరులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో లేపాక్షి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, కవి వడ్డే సుధాకర్, పలువురు కవులు, రచయితలు, సప్తగిరి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సత్య గీత కవితా సంకలన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు, రచయితలు

చర్మ వ్యాధులకు ఉచిత చికిత్సలు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్పీజీటీ రోడ్‌లో శ్రీనివాస స్కిన్ అండ్ డెంటో కేర్ ఆసుపత్రి వారు సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 200 మంది చర్మ రోగులకు, 50 మందికి దంత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి వైద్యులు శ్రీనివాస నాయక్, భారతి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: రామయ్యనహట్టిలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం. **-చిక్కప్ప**
సమాధానం: వెంటనే ఏర్పాటు చేస్తాం. **-నరసమ్మ, సర్పంచి, జమ్మలబండ**

సమస్య: ముతుకూరు ఎస్సీ కాలనీలో మురుగునీరు ప్రవహిస్తోంది. **-సిద్ధగంగప్ప**
సమాధానం: హరిజనవాడలులో తొలగిస్తాం. **-అమరేశ్, పంచాయతీ కార్యదర్శి, ముతుకూరు**

-న్యూస్‌టుడే, గుడిబండ

సమస్య: కేకేహళ్లం బీసీ కాలనీలో ఇళ్లపై తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. **-కరియన్న**
సమాధానం: మార్చేందుకు చర్యలు చేపడతాం. **-విశ్వనాథన్, ఏఈ, గుడిబండ**

సమస్య: ఉప్పరపల్లిలో వీధి దీపాలు వెలగడం లేదు. **-రాజు**
సమాధానం: వెంటనే ఏర్పాటు చేస్తాం. **-నారాయణప్ప, సర్పంచ్, గుణేమోరుబాగల్**

-న్యూస్‌టుడే, గుడిబండ

పుస్తక పఠనం.. భవితకు సోపానం

రొద్దం, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం రొద్దంలో విద్యార్థులకు దేశభక్తి గీతాలు, పాటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కవులు రచయిత గ్రంథాల, కవితలను వివరించారు. అనంతరం గ్రంథాలయం విస్తరణలో వారిపాత్ర గురించి వక్తలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రంథాలయ అధికారి నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాముకాటుతో మహిళ మృతి

రొద్దం: నారనాగేపల్లి గ్రామంలో ఓ వివాహిత పాము కాటుకు గురై మృతి చెందింది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలిలా... సోమవారం ఉదయం చిట్టి (30) తన పాడి ఆవులను మేపేందుకు పొలం వద్దకు తీసుకెళ్లింది. అక్కడ గడ్డిలో ఉన్న పాటు కాటు వేయడంతో ఆమె తీవ్ర అస్వస్థతకు గురైంది. గుర్తించిన భర్త నాగరాజు, స్థానికులు ఓ వాహనంలో పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ కాంతప్ప తెలిపారు.

పంట కోత నిర్వహణపై రైతులకు శిక్షణ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్‌జీరంగా మడకశిర వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్సీ ఉపప్రణాళిక కింద భారత వ్యవసాయ పరిశోధన మండలి న్యూదిల్లీ వారి సౌజన్యంతో సోమవారం గ్రామీణ ఎస్సీ యువతకు పంట కోత అనంతరం నిర్వహణపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ సరోజినీదేవి, ప్రాజెక్టు సమన్వయకర్త శ్రీనివాసులు మాట్లాడుతూ పంట కోత అనంతరం యాంత్రీకరణ గురించి రైతులకు వివరించారు. అనంతరం 50 మంది రైతులకు టార్పాలిన్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఆచార్యులు హరిబాబు, మురళీకృష్ణ, సుమతి, మంజుళ, వెంకటేశ్వరావు, విజయకుమార్, ప్రశాంతి, రాఘవేంద్ర కశ్యప్ తదితరులు పాల్గొన్నారు.

టార్పాలిన్లు అందుకున్న రైతులతో డీన్ సరోజినీదేవి, సిబ్బంది

పరిగి భీరలింగేశ్వరస్వామి ఆలయంలో వెలిగించిన దీపాలు

మడకశిర చంద్రమౌళేశ్వరాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

నీలకంఠునికి హారతులు సమర్పిస్తున్న అక్కమహాదేవి మహిళా మండలి సభ్యులు

అమరాపురం: మాట్లాడుతున్న హనుమంతనాథ స్వామీజీ

కార్తికం.. శివోహం

కార్తికమాసం చివరి సోమవారం కావడంతో భక్తులు శివాలయాలకు పోటెత్తారు. మూడు నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అమరాపురం మండలం దేవగానపల్లి గ్రామంలో మఠ్యమ్మ, నాగమ్మదేవి దేవస్థానంలో 11వ కార్తిక పూజోత్సవంలో కర్ణాటక కుంచటి వక్కలిగ సంస్థాన మఠం యలేరాంపురం పీఠాధిపతి హనుమంతనాథ స్వామీజీ పాల్గొని సందేశమిచ్చారు. సోమందేపల్లిలో అక్కమ్మ కొండపై నిర్మించిన 23 అడుగుల శివలింగం, నందీశ్వరుడి ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో శివపంచాక్షరి, రుద్ర హోమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. -న్యూస్‌టుడే బృందం

పెనుకొండ: అలంకరణలో ఐముక్తేశ్వరస్వామి

సోమందేపల్లి: 23 అడుగుల శివలింగం వద్ద పూజలు

గూగుల్‌ను నమ్మితే కొండెక్కలేరు!

పెనుకొండ, న్యూస్‌టుడే: పెనుకొండ పట్టణంలో కొండపైకి రెండేళ్ల క్రితం రెండు వరసల ఘాట్‌రోడ్డు నిర్మించడంతో పర్యాటకుల సంఖ్య పెరిగింది. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి వారాంతంలో ద్విచక్రవాహనాలపై వచ్చే పర్యాటకులు స్థానికులతో కొండకు వెళ్లే దారిని అడిగి తెలుసుకునేందుకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలో గూగుల్ మ్యాప్‌లో పెనుకొండ పోర్ట్ అని వెతకడంతో అది తప్పుదోవ చూపిస్తోంది. పెనుకొండ పట్టణంలోని జీవీసీకాలనీ వెనుక ప్రదేశంలో శిథిలమైన రామబురుజు దారి నుంచి కొండకు నడకమార్గం చూపుతోంది. ఘాట్‌రోడ్డు మీదుగా కొండమీదకు వెళ్లాలనుకునే పర్యాటకులు సెర్చ్ ఎండ్ పాయింట్ అని గూగుల్‌మ్యాప్‌లో వెతికితే సరైన మార్గం చూపుతుంది. ఇది తెలియక చాలా మంది పెనుకొండ పోర్ట్ అని వెతుకుతూ దారి తప్పి నిత్యం జీవీసీకాలనీకి వస్తున్నారు. సంబంధిత అధికారులు కొండ మీదకు వెళ్లే రోడ్డుకు సంబంధించి 44వ జాతీయ రహదారి కూడలి నుంచి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, కొండ రోడ్డు వద్ద చిన్నపాటి స్వాగత తోరణం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

పెనుకొండలోని రామబురుజు వెళ్లే దారిలో స్థానికులతో రోడ్డు అడుగుతున్న పర్యాటకులు

మునిమడుగులో ఇరు కుటుంబాల ఘర్షణ

పెనుకొండ,న్యూస్‌టుడే: మండలంలోని మునిమడుగు గ్రామంలో ఎదురెదురుగా నివాసం ఉంటున్న బాలాజీ, శ్రీనివాసులు కుటుంబాలు మన స్పర్థలతో సోమవారం ఘర్షణ పడ్డారు. బాలాజీ, శ్రీనివాసులు, ఆయన తల్లి నాగలక్ష్మమ్మలు గాయాలపాలయ్యారు. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోవడంతో, పోలీసులు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ శ్యామ్‌బాబు వివరించారు.

బంగారు గొలుసు అపహరణ

మరవకొత్తపల్లి(చిలమత్తూరు), న్యూస్‌టుడే: మరవకొత్తపల్లిలో సోమవారం ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మహిళ మెడలోని బంగారు గొలుసును అపహరించారు. ఆమె ఇంటిలో ఉండగా ఒకడు బయట ఉండి మరొకడు ఇంటిలోకి వెళ్లి మత్తుమందు ఇచ్చి మెడలోని మంగళసూత్రం తెంపుకొని పరారయ్యారు. బాధితురాలు సుశీలమ్మ, ఆమె భర్త శివారెడ్డి ఏఎస్సై బాబుకు ఫిర్యాదు చేశారు. వారు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

అమ్మవారి చీరల పంపిణీ

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలో కొలువైన దుర్గాదేవి అమ్మవారికి కొంత కాలంగా భక్తులు సమర్పించిన వెయ్యికి పైగా చీరలను సోమవారం ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా భక్తులకు పసుపు, కుంకుమతో పాటు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, రాష్ట్ర కురుబ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్, ఆనంద్, భాజపా నాయకులు డీఈవీఎన్ పార్థసారథి, జనసేన ఇన్‌ఛార్జ్ ఉమేష్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

చీరలు అందిస్తున్న తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, తదితరులు

బోధన సామర్థ్యాల మదింపే లక్ష్యం

గోరంట్ల, న్యూస్‌టుడే: తరగతి గదిలో విద్యార్థుల నడవడిక, బోధన సామర్థ్యాల మదింపుపై ప్రభుత్వం టీచింగ్ రిపోర్ట్ పేరుతో ఎంపికచేసిన పరిశీలకులకు ప్రత్యేక శిక్షణ ఇస్తోందని ఎంఈవో గోపాల్ పేర్కొన్నారు. స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రారంభించిన రెండురోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈవో పరిశీలించారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న 30 మంది పరిశీలకులు పాఠశాలలను సందర్శించి తరగతి గదిలో పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుల సామర్థ్యాల మదింపుతోపాటు విద్యార్థులకు నిర్దేశించిన 29 రకాల నడవడిక అంశాలను పరిశీలించాల్సి ఉంటుందన్నారు. హెచ్‌ఎం పద్మావతి, రిసోర్సు పర్సన్లు సుధాకరరెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో గోపాల్

పాఠశాల సహాయకులకు పదోన్నతులు కల్పించాలి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు, ఇతర పాఠశాలల్లో పనిచేస్తున్న పాఠశాల సహాయకులకు(స్కూల్ అసిస్టెంట్) ప్రభుత్వం వెంటనే పదోన్నతులు కల్పించాలని ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండలంలోని పలు పాఠశాలల్లో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు తమ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల బాలికలు, పాలసముద్రం ఉన్నత పాఠశాలలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. ఆపాఠశాలల హెచ్‌ఎంలు, సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం విజేత విద్యార్థులకు అభినందన కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. బాలికల ఉన్నత పాఠశాలతో తొమ్మిదో తరగతి చదువుతున్న జ్యోష్ణ బేస్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికకావడంతో హెచ్‌ఎం మాలతి, వ్యాయామ ఉపాధ్యాయులు రేఖ, సిబ్బంది అభినందించారు. పాలసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థి జగన్‌మోహన్‌రెడ్డి, తొమ్మిది చదువుతున్న భవిత అండర్-17 బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని హెచ్‌ఎం రామాంజులు, పీడీలు ప్రమధ, గంగరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఐదురోజులైనా గుంత పూడ్చరా?

పట్టణంలోని జీవీసీకాలనీలో నగరపంచాయతీ తాగునీటి సరఫరా పైపులైన్‌వాల్వు మరమ్మతుల కోసం ఐదు రోజుల క్రితం సిబ్బంది పెద్ద గుంతను తవ్వి వదిలేశారు. ఈమార్గంలో పట్టణ ఆరోగ్య కేంద్రం ఉండడంతో ఆటోలు వెళ్లలేకపోతున్నాయని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమిషనర్ సతీశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. **-న్యూస్‌టుడే, పెనుకొండ**

కాలువలో చెత్త.. రోడ్డుపై మురుగు

పట్టణంలోని జీవీసీకాలనీ ప్రధాన రహదారిలో అయ్యప్పస్వామి ఆలయం వెనుక వైపున కాలువ పక్కన ఉన్న చేతిపంపు వద్ద స్థానికులు చెత్త వేస్తుంటారు. అది కాలువలో పడి మురుగు రోడ్డుపై అడ్డంగా పారుతోంది. ఈ విషయాన్ని కమిషనర్ సతీశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే శుభ్రం చేయిస్తామన్నారు. **-న్యూస్‌టుడే, పెనుకొండ**

దెబ్బతిన్న కల్వర్టు.. రాకపోకలు సాగేదెలా?

పి.నరసాపురం పంచాయతీ ఎన్.ముద్దిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారిలో కల్వర్టు దెబ్బతిని ఇనుప చువ్వలు అగుపిస్తున్నాయి. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి తిప్పన్న దృష్టికి తీసుకెళ్లగా దెబ్బతిన్న కల్వర్టు స్థానే కొత్తగా కాంక్రీటుతో కల్వర్టును నిర్మించేందుకు తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. **-న్యూస్‌టుడే, పరిగి**

నీరు సరఫరా చేయండి

మద్దనకుంటలో మినీటి ట్యాంకు నిరుపయోగంగా ఉంది. నీరు నింపకపోవడంతో తాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా నీరు నింపి సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి అమరీశ్ మాట్లాడుతూ బోరు నుంచి నీరు నింపి ప్రజలకు సరఫరా చేస్తామన్నారు. **-న్యూస్‌టుడే, గుడిబండ**

ఇన్‌ఛార్జుల పాలనతో రెవెన్యూ కష్టాలు

సకాలంలో పనులు జరగక ప్రజలు సతమతం

మడకశిర, న్యూస్‌టుడే : మండలాల్లో కీలకమైన రెవెన్యూ శాఖ ఇన్‌ఛార్జుల ఎలుబడిలో కొనసాగుతోంది. రెగ్యులర్ తహసీల్దార్లు లేక ప్రజలకు రెవెన్యూ సేవలు అందడం లేదు. భూ సమస్యలు, పౌర సరఫరాలు, ధ్రువీకరణలు, శాఖల మధ్య సమన్వయం, అత్యవసర సమయాల్లో శాంతిభద్రతలు నెలకొల్పడంతో కీలకమైన రెవెన్యూ నిర్ణయాధికారం కలిగిన తహసీల్దార్లు లేకపోవటమే సమస్యగా మారింది. మండలాల్లో డిప్యూటీ తహసీల్దార్లనే అదనపు బాధ్యతలతో కొనసాగిస్తున్నారు. ఒక మండలం తహసీల్దార్‌ను మరో మండలానికి ఇన్‌ఛార్జిగా నియమించడంతో రెండింటికీ న్యాయం చేయలేక ఇబ్బందులు పడుతున్నారు.

డీటీలతోనే పాలన..

పెనుకొండ రెవెన్యూ డివిజన్ కార్యాలయం పరిధిలో 13 మండలాలు ఉన్నాయి. వీటిలో 7 మండలాల్లో ఇన్‌ఛార్జుల పాలన సాగుతోంది. వీటిలో నాలుగు మండలాల్లో డిప్యూటీ తహసీల్దార్లే అదనపు బాధ్యతలతో విధులు నిర్వర్తింపజేస్తున్నారు.

- మడకశిర మండల తహసీల్దార్ గత 6 నెలల క్రితం పదవీ విరమణ పొందారు. దీంతో పరిగి మండల తహసీల్దార్ హసినా సుల్తానాకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. ఆమె వారానికి రెండు సార్లు మాత్రమే వస్తుండటంతో పాసుపుస్తకాలు, కుల తదితర ధ్రువీకరణ పత్రాల మంజూరుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.
- రొళ్లలో ఉప తహసీల్దార్ షేక్షావలికి, అగళిలో ఉప తహసీల్దార్ సుబ్బారావు, అమరాపురం ఉప తహసీల్దార్ లక్ష్మీనారాయణలను ఇన్‌ఛార్జులుగా నియమించారు.
- పెనుకొండ నియోజకవర్గంలో సోమందేపల్లి, పెనుకొండ, హిందూపురంలో చిలమత్తూరు మండలంలో ఇన్‌ఛార్జి తహసీల్దార్లే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

మడకశిర తహసీల్దార్ కార్యాలయం

రెగ్యులర్ పదోన్నతులు ఆగిపోయాయి

రెగ్యులర్ పదోన్నతులు ఆగిపోయాయి. దీని వల్ల తహసీల్దార్ల కొరత ఏర్పడింది. ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రస్తుతం ఉన్న ఇన్‌ఛార్జులు రెవెన్యూ సమస్యలకు సంబంధించి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశాలు ఇచ్చాం. లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.
- ఆనంద్‌కుమార్, ఆర్డీవో, పెనుకొండ

అన్నదానం శ్రేష్ఠమైనది

హిందూపురం అర్బన్(బెంగళూరు రోడ్డు), న్యూస్‌టుడే: అన్ని దానాల్లో కల్లా అన్నదానం శ్రేష్ఠమైనదని, ఆకలితో అలమటిస్తున్న వారికి కడుపునిండా అన్నం పెట్టినప్పుడు వారి మనసు ఎంతో సంతోషంగా ఉంటుందని మున్సిపల్ ఛైర్మన్, అన్నదానం కమిటీ అధ్యక్షుడు డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. భక్తుల సహాయ సహకారాలతో పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో 48 రోజుల పాటు మాలధారణ చేసిన భక్తులకు భిక్షను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సోమవారం అన్నదాన కేంద్రంలో మణికంఠునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మన్ ప్రారంభించారు. సూగూరు ఆలయ ఛైర్మన్ వైసీ చంద్రశేఖర్ రూ.15 వేలు అన్నదానానికి విరాళం అందించారు.

అన్నదానానికి విరాళం అందజేస్తున్న సూగూరు ఆలయ ఛైర్మన్ చంద్రశేఖర్

ఘనంగా సహకార వారోత్సవాలు

గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండ ప్రాథమిక వ్యవసాయ సంఘం(సింగిల్ విండో)లో సోమవారం సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప జెండాను ఆవిష్కరించి ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలు, రైతుల రాయితీలపై వివరించారు. 72 ఏళ్ల సహకార వ్యవస్థను తెచ్చి అప్పటి నుంచి రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తోందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, ఆసుపత్రి కమిటీ మాజీ ఛైర్మన్ శివకుమార్, ఏడీసీసీ బ్యాంక్ మేనేజరు గోపాల్‌రెడ్డి, సింగిల్ విండో సీఈఓ రాజప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

కేకు కోస్తున్న ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది

ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: పుట్టపర్తి శ్రీసత్యసాయి శతజయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సత్యసాయి జన్మదినాన్ని ముందస్తుగా నిర్వహించారు. మండలంలోని వీరప్పగారిపల్లికి చెందిన శ్రీసత్యసాయిబాబా భక్తుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో బాబా చిత్రపటానికి పూజలు నిర్వహించి, కేకు కోశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనం.. సన్మానం

ధర్మవరం పట్టణం, తాడిమర్రి: గ్రంథాలయాల 58 వారోత్సవాల సందర్భంగా భాషా పరిరక్షణకు చేయూతనిచ్చిన కవులను గ్రంథాలయాధికారులు సన్మానించారు. సోమవారం పట్టణంతో పాటు తాడిమర్రిలో జరిగిన కార్యక్రమంలో కవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కవులను శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రంథాలయాధికారులు శీనానాయక్, అంజలీ సౌభాగ్యవతి మాట్లాడుతూ.. తెలుగు భాష ఉన్నన్ని రోజులు కవుల కలానికి విరామం లేదన్నారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ పాఠకులు పాల్గొన్నారు.

కవులను సన్మానించిన గ్రంథాలయాధికారులు, చిత్రంలో విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పక్కన మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకు కదలడంలేదు.
- నారాయణస్వామి, స్థానికుడు

సమాధానం: మురుగు కాలువను పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించి మురుగునీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు తీసుకుంటాం.

సమస్య: ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో పశువులు అపరిశుభ్ర వాతావరణం కలిగిస్తున్నాయి. క్రీడామైదానంలో పశువుల సంచారం అధికంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నాం.
- కృష్ణమూర్తి, పీఆర్టీ కాలనీ

సమాధానం: క్రీడామైదానంలోకి పశువులు రాకుండా చర్యలు తీసుకుంటాం. పీఆర్టీ కాలనీ నుంచి మైదానంలోకి వెళ్లేందుకు తొలగించిన ప్రహరీని నిర్మించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. **(పై రెండు ప్రశ్నలకు ధర్మవరం శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌సన్ సమాధానమిచ్చారు)**
– న్యూస్‌టుడే, ధర్మవరం

ప్రగతి బోణీ కొట్టేనా!

శివారు కాలనీల్లో మౌలిక వసతులు మృగ్యం

సుందరయ్యనగర్‌లో మట్టిరోడ్డు

పురపాలక	ధర్మవరం
కాలనీలు	10
వీధులు	421
గృహాలు	11,410
జనాభా	25,350

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలోని పలు కాలనీలు సంపన్న కాలనీలుగా ప్రాచుర్యం పొందాయి. కానీ వాటిల్లో కనీస వసతులు కరవయ్యాయి. ఫలితంగా ఆయా కాలనీ వాసులు ఇక్కట్లు అధికమవుతున్నాయి. ప్రతి ఏడాది సకాలంలో పన్నులు వసూలు చేస్తున్న పురపాలక శాఖాధికారులు వాటి అభివృద్ధిపై దృష్టి సారించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఏఏ ప్రాంతాల్లో..

★ మహాత్మాగాంధీ, సుందరయ్యనగర్, ప్రియాంకనగర్, రేగాటిపల్లి రోడ్డు, పార్థసారథి నగర్, గుడ్డిబావి వీధి, చిన్నూరు కాలనీ, చంద్రబాబునగర్, శారదనగర్, రాంనగర్‌లో భారీగా నివాస గృహాలు ఉన్నాయి. ఈ కాలనీల్లో ఎక్కువగా చేనేతలు, ఉద్యోగులు, గుత్తేదారులు, పలు పార్టీల నాయకులు నివసిస్తున్నారు. ఈ కాలనీలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా సరైన వసతులకు నోచుకోకపోవడంతో వారు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీకావు.

★ ఈ కాలనీల నుంచి వసూలయ్యే పన్నులు ఏడాదికి కోట్లలో ఉంటాయి. ఉమ్మడి జిల్లాలో ధర్మవరం పట్టణం వేగంగా విస్తరిస్తున్న పట్టణాల్లో ఒకటిగా ఉన్నా.. వసతులు కల్పించడంలో అధికారులు, నాయకులు అలసత్వం ప్రదర్శిస్తున్నారనే విమర్శలున్నాయి.

ప్రతిపాదనలు పంపాం

- వీరేష్‌కుమార్, మున్సిపాలిటీ డీఈ

పట్టణంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపాం. నిధులు విడుదల కాగానే విడతల వారీగా పనులు చేపడతాం.

ప్రధానమైన సమస్యలు..

★ పైన ఉదహరించిన కాలనీల్లో చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. చెత్త గుట్టలుగా పేరుకుంటోందని కాలనీ ప్రజలు వాపోతున్నారు. డ్రైనేజీ కాలువలను తరచూ శుభ్రం చేయడం లేదు.

★ ఈ కాలనీలన్నీ పట్టణ శివారు ప్రాంతాల్లో ఉండటంతో సీసీ రోడ్లు లేవు. దారులన్నీ మట్టిరోడ్లే. చిన్నపాటి వర్షాలు కురిసిన ఆ దారులన్నీ బురదమయంగా మారుతున్నాయి.

★ తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, కుళాయిలకు నీరు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు. వీధిదీపాలు వెలగడం లేదని, చాలా వరకు మరమ్మతులు గురయ్యాయని ప్రజలు అంటున్నారు.

పుట్టపర్తిలో సినీ నటుడు మురళీమోహన్

సినీ నటుడు మురళీమోహన్‌తో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి: శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రముఖ నటుడు, మాజీ ఎంపీ మురళీమోహన్ సోమవారం పుట్టపర్తికి వచ్చారు. ఈ సందర్భంగా హిల్‌వ్యూ స్టేడియం వద్ద ఆయన్ను ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పరస్పరం యోగక్షేమాలను తెలుసుకున్నారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాల విశేషాలు, ఏర్పాట్లను ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆయనకు వివరించారు.

ధాన్యం నిల్వకు గోదాములను వినియోగించాలి

కొత్తచెరువు : కొత్తచెరువు వ్యవసాయ మార్కెట్‌యార్డు గోదాములను ధాన్యం నిల్వకు రైతులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సింధూర, మార్కెట్‌యార్డు ఛైర్మన్ పూల శివప్రసాద్ కోరారు. యార్డులో సోమవారం నిర్వహించిన తొలి పాలకవర్గ సమావేశంలో వివిధ సమస్యలు, మౌలిక వసతుల కల్పనపై డైరెక్టర్లతో చర్చించారు. యార్డు అభివృద్ధిపై కమిటీతో చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, మార్కెట్ ఉపాధ్యక్షుడు ప్రేమనాథ్, డైరెక్టర్లు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

‘ఉపాధ్యాయులతోనే ఉత్తమ సమాజం’

సన్మానం పొందిన అవార్డు గ్రహీత ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు మెరుగైన బోధన, విద్యార్థులను సన్మార్గంలో నడిపించడంతోనే ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యమౌతుందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని విద్యాశాఖలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు అవార్డులు ప్రకటించారు. ఇందులో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు జి.హరూన్ బాను, ఎం.అబ్దుల్ వహీద్, జి.ఎండీ ఎస్యూఖ్, జిల్లా స్థాయి అవార్డులను ఎం.మొహమ్మద్ సమీవుల్లా, ఉత్తమ పర్యవేక్షణ సేవలకు సమగ్రశిక్ష విద్యా పర్యవేక్షణ అధికారి ఎం.అబ్దుల్ మాలిక్‌లు అందుకున్నారు. అవార్డు గ్రహీతల్లో కదిరి ప్రాంత ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సోమవారం ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బహావుద్దీన్ పాల్గొన్నారు.

జాతీయ హిందూ ధార్మిక సమ్మేళనం

నంబులపూలకుంట, న్యూస్‌టుడే : ఎన్పీకుంట మండలం నుంచి వివిధ ఆలయాల్లో పని చేస్తున్న పూజారులు జాతీయ హిందూ ధార్మిక సమ్మేళనానికి తరలివెళ్లారు. మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయం వెల్లడించారు. సమావేశంలో మండలానికి చెందిన పూజారులు రమణ, తిప్పయ్య, నాగేశ్వర, ఆదినారాయణ, ఆంజనేయులు ఉన్నారు.

తనకల్లు : కొక్కంటిక్రాస్‌లో అలంకరణలో జంబులింగేశ్వరస్వామి

తాడిమర్రి: అలంకరణలో చౌడేశ్వరిదేవి

ధర్మవరం: శ్రీచక్రసమేత కాశీవిశ్వనాథుడు

ఆలయాలకు కార్తిక శోభ

తాడిమర్రి: పెద్దకోట్ల గ్రామంలో చౌడేశ్వరీదేవి జ్యోతుల మహోత్సవం వైభవంగా జరిగింది. సోమవారం గ్రామంలోని చౌడేశ్వరిదేవి ఆలయ పురోహితులు మూలవిరాట్టుకు విశేష పూజలు చేశారు. భక్తులు జ్యోతులతో గ్రామంలో ఊరేగింపు జరిపారు.

ధర్మవరం: కార్తిక చివరి సోమవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పలు శివాలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. శివనామస్మరణ మార్మోగింది.

గాండ్లపెంట : మండల కేంద్రంలోని శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగాన్ని ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యాలు సమర్పించారు.

నల్లచెరువు : స్థానిక మార్కండేయస్వామి కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు ఉచితంగా అన్నదానం చేశారు.

ఆకట్టుకున్న లేజర్‌షో

సత్యసాయి శతజయంతి వేడుకల్లో భాగంగా సోమవారం రాత్రి పుట్టపర్తిలోని చిత్రావతి నదిలో లేజర్‌షో నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరై లేజర్‌షోను తిలకించారు. భక్తుల రద్దీతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. **- ఈనాడు, పుట్టపర్తి**

పుస్తకాలు అందజేస్తున్న జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది

ఎన్ఎంఎంఎస్ పుస్తకాల పంపిణీ

చెన్నేకొత్తపల్లి : జాతీయ స్థాయి ఉపకార వేతనాల(ఎన్ఎంఎంఎస్) సన్నద్ధ పుస్తకాలను చెన్నేకొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందజేశారు. పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు ఎనిమిదో తరగతి విద్యార్థులకు అందజేశారు. జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ జాతీయ స్థాయి ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులు ఇంటర్ వరకు ఉపకార వేతనాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు పరీక్షకు సన్నద్ధమయ్యేందుకు వీలుగా జనవిజ్ఞాన వేదిక, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు సహకారంతో పుస్తకాలు అందిస్తున్నామన్నారు. మండల విద్యాధికారి-2 ప్రసన్నకుమార్‌నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఓబుళమ్మ పాల్గొన్నారు.

ధర్మవరం పట్టణం: కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ఉపకార వేతనాలకు నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షల పుస్తకాలను యూటీఎఫ్, జనవిజ్ఞాన వేదిక సంస్థలు ఉచితంగా పంపిణీ చేశారు. సోమవారం శాంతినగర్‌లోని ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

బిరడా లేక నీరు వృథా

కదిరి మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ బాలప్పగారిపల్లి కాలనీ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న నీటి కుళాయికి బిరడా లేకపోవడంతో స్థానికులు నీరు పట్టుకున్నాక కట్టె ముక్కను అడ్డుగా పెడుతున్నారు. దీంతో నీరు లీకేజీ అవుతూ పరిసర ప్రాంతం బురదమయంగా మారింది. ఈ విషయమై ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్‌ను వివరణ కోరగా సిబ్బందిని పంపి కుళాయి మరమ్మతులు చేపట్టి, పరిసరాలు శుభ్రంగా ఉంచుతామని తెలిపారు.
– న్యూస్‌టుడే, కదిరి గ్రామీణం

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు విద్యార్థిని

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు బాలికోన్నత పాఠశాల విద్యార్థిని కరుణ బేస్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు నూర్జహాన్, పీఈటీ సూర్యనారాయణమ్మ సోమవారం తెలిపారు. స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థిని కరుణ ప్రతిభ కనబరిచిందని తెలిపారు. సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినిని హెచ్ఎం, పీడీ, ఉపాధ్యాయులు అభినందించారు.

శివాలయ పురోగతికి నగదు వితరణ

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలోని నాగారెడ్డిపల్లిలోని శివాలయానికి గ్రామస్థులు సోమవారం నగదు విరాళం అందించారు. బయపరెడ్డి రూ.30వేలు, ఎంపీటీసీ సభ్యుడు మంజునాథ్ రూ.15వేలు ఆలయ పూజారి చెలిమిస్వామికి అందించారు.

కూటమి ప్రభుత్వంతోనే ముస్లింల ఉన్నతి

తనకల్లు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే ముస్లింల ఉన్నతి సాధ్యమవుతుందని ముస్లిం మతపెద్దలు వ్యాఖ్యానించారు. ఇమాం, మౌజన్లకు కూటమి ప్రభుత్వం గౌరవవేతనం మంజూరు చేయడంతో ముస్లిం మతపెద్దలు సోమవారం తనకల్లులో సమావేశమై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హామీమేరకు రూ.90 కోట్లు విడుదల చేశారన్నారు. ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఇమాం, మౌజన్ల అధ్యక్షులు అలీ, మాజీ ఎంపీటీసీ సభ్యులు మహబూబ్‌బాషా, మైనారిటీ నాయకులు జియావుల్లా, దస్తగిరి, మహబూబ్, మస్జిద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యర్థాలు పేరుకుని.. మురుగు నిలిచి

పట్టణంలోని పురపాలక కార్యాలయం వెనుక భాగంలో ఉన్న శాంతినగర్‌లో డ్రైనేజీ స్తంభించిపోయింది. వారం నుంచి కాలువను శుభ్రం చేయకపోవడంతో చెత్త వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో మురుగు ముందుకు కదలడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. దీనిపై పట్టణ పారిశుద్ధ్య అధికారి శ్యామ్‌సన్‌ను మాట్లాడగా కాలువను శుభ్రం చేయిస్తామని హామీ ఇచ్చారు. **- న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం**

శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుపై సమావేశం

ధర్మవరం: పట్టణంలోని లోనికోటలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేయనున్నామని బలిజ సంక్షేమ సంఘం నాయకులు తొండమాల బాబు, చెంద్రాయుడు, అల్లం మూర్తి పేర్కొన్నారు. సోమవారం విగ్రహం ఏర్పాటు విషయమై సమావేశం నిర్వహించి, ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ప్రసాద్, రమాదేవి, ముక్తం కాశీ, గోపీ పాల్గొన్నారు.

మండల గ్రామ రెవెన్యూ అధికారుల నూతన కమిటీ

నల్లమాడ, న్యూస్‌టుడే : మండల గ్రామ రెవెన్యూ అధికారుల నూతన కమిటీ ఎన్నికైంది. స్థానిక ఎంఆర్‌ఓ కార్యాలయం వద్ద సిబ్బంది సమక్షంలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. అధ్యక్షుడిగా డి.లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షురాలిగా బి.శారదాబాయి, కార్యదర్శిగా డి.గంగాద్రి, కోశాధికారిగా జె.సోమశేఖర్, సంయుక్త కార్యదర్శిగా ఎస్.సంజీవులును ఎన్నుకొని తీర్మానం చేశారు. అధ్యక్షుడిని పూలమాల వేసి సన్మానించారు.

పాఠశాలకు రూ.2.23 లక్షల విరాళం

ఓపెన్ ఆడిటోరియం దగ్గర విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: పుట్టపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓపెన్ ఆడిటోరియంలో పలు వసతులకు సత్యసాయి భక్తుడు, అభయ ఫౌండేషన్ నిర్వాహకుడు బాలచంద్ర రూ.2.23 లక్షలు విరాళం అందించినట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ తెలిపారు. శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తుడు ఆడిటోరియం చుట్టూ ఐరన్ గ్రిల్, 12 ఫ్యాన్లు, 12 లైట్లు, మురుగు దొడ్లకు తలుపులు ఏర్పాటు చేయించడంతో విద్యార్థులకు ఎంతో సౌకర్యవంతంగా ఉందన్నారు. దీంతో విద్యార్థులకు రక్షణతో పాటు రాత్రి, పగలు కూడా ఆడిటోరియాన్ని వినియోగించుకోవడానికి ఉపయుక్తంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

అలరించిన కూచిపూడి ప్రదర్శన

నృత్య ప్రదర్శనలో ఓ భాగం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో భాగంగా నృత్య కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం వీక్షకులను అలరించింది. సోమవారం సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు పుట్టపర్తి శిల్పారామంలో అనంతపురం శ్రీదేవీ కూచిపూడి కళాక్షేత్రం బృందం కళాకారులు మూషికవాహన మహాగణపతి, నవరసాలు, కృష్ణశబ్దం, శ్రీశైల భ్రమరాంబిక, తాండవ నృత్యకారి వంటి అంశాలను ఇతివృత్తంగా ప్రదర్శించారు.

ఘనంగా సొసైటీ వార్షికోత్సవాలు

గాండ్లపెంట, నంబులపూలకుంట, న్యూస్‌టుడే: గాండ్లపెంట, ఎన్పీకుంట సొసైటీ కార్యాలయాల్లో 72వ సహకార సంఘ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సొసైటీ అధికారులు, ఛైర్మన్‌లు, సభ్యులు పాల్గొని సంఘం సేవలను కొనియాడారు. సీఈఓలు షామీర్, బాబాపక్రుద్దీన్, సొసైటీ అధ్యక్షులు రామాంజులరెడ్డి, చంద్రశేఖర్‌నాయుడు, సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు పాఠశాలల పరిశీలన

కదిరి, న్యూస్‌టుడే: పది పరీక్షలకు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని ఏపీ పరీక్ష విభాగం సహాయ కమిషనర్ లాజర్ తెలిపారు. కదిరి పట్టణంలోని పరీక్ష కేంద్రాలు నిర్వహించే ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఇందులో భాగంగా మున్సిపల్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, సాధన, వాల్మీకి, బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలకు వెళ్లారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవాభావం.. భక్తులకు అన్నదానం

అయ్యప్పస్వామి ఆలయంలో భిక్ష చేస్తున్న స్వాములు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ఆది దేవునిగా భావించే శివుడు, మణికంఠునిగా పిలిచే అయ్యప్పస్వామి భక్తులు ఏటా కార్తికమాసంలో మాలధరిస్తుంటారు. దీక్షలో భాగంగా మాలధారులు 41 రోజులపాటు కఠినమైన నియమాలు, భక్తిశ్రద్ధలతో శివుడు, అయ్యప్పలను పూజిస్తారు. పాదరక్షలు లేకుండా అభిషేకం చేసిన రుద్రాక్షలను ధరించి దీక్ష కొనసాగిస్తారు. ఈ మండలి (41 రోజులు) కాలంలో చేపట్టిన దీక్ష మిగతా జీవితానికి ఆదర్శంగా నిలుస్తుందని వారి బలమైన నమ్మకం. మాలధారులను అందరూ ‘స్వామి’ అని పిలుస్తారు. అలాంటి భక్తాదులకు అన్నదానం చేయడం దాతలు ఎంతో అదృష్టంగా భావిస్తున్నారు. దాతలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి ఒక్కో రోజు ఒకరు భిక్షరూపంలో నిత్యాన్నదానం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. తమ ఆకలి తీర్చేందుకు కృషిచేస్తున్న దాతల సహకారం మరువలేనిదని మాలధారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రోజూ 300 మందికి పైగా..

★ ముదిగుబ్బలోని దొరిగల్లు రోడ్డులో ఉన్న శ్రీ పంచగిరిషా అయ్యప్పస్వామి ఆలయంలో రోజూ 300 మందికిపైగా మాలధారులు భిక్ష చేసేందుకు వస్తున్నారు. వీరితోపాటు ఈ మార్గంలో వెళ్లే వారు మధ్యాహ్న సమయంలో భోజనానికి వస్తుంటారు. ఈ విధంగా 60 రోజులపాటు ఆలయంలో భక్తాదులకు నిత్యం అన్నదానం చేస్తారు. ఆలయానికి దాతలు బియ్యం, కూరగాయలు, నగదు తదితర రూపాల్లో వితరణ చేస్తున్నారు. కొందరు స్వయంగా ఖర్చుపెట్టి అన్నదాన కార్యక్రమాలు చేయిస్తున్నారు.

19ఏళ్లుగా నిర్వహిస్తున్నాం



శ్రీ పంచగిరిషా అయ్యప్పస్వామి ఆలయంలో 19 ఏళ్లుగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నా. ఏటా అయ్యప్పమాల ధరించి అన్నదానం చేయడంతో మంచి జరుగుతుందని నేను విశ్వసిస్తున్నా. గ్రామస్థులు, దాతలు అన్నదానం చేసేందుకు ముందుకురావడం చాలా మంచి పరిణామం.
- సింగారెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్, ముదిగుబ్బ

పన్ను చెల్లించండి.. అభివృద్ధికి సహకరించండి

నల్లమాడ: నల్లమాడ మండల కేంద్రంలో సోమవారం జోరుగా స్వర్ణ పంచాయతీ ఆన్‌లైన్ చెల్లింపు కొనసాగింది. పంచాయతీ సెక్రటరీ దాదాసాహెబ్ సోమవారం ఇంటింటికీ తిరుగుతూ ఆన్‌లైన్‌లో ఇంటి పన్ను వసూలు చేశారు. కార్యక్రమంలో నల్లమాడ పంచాయతీ సెక్రటరీ దాదాసాహెబ్, డా.నాగభూషణ నాయుడు, మైనార్టీ నాయకులు పఠాన్, బాబావలి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ‘టీచింగ్ టూల్ శిక్షణ’

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా అమలు చేస్తున్న విద్యావిధానాలను ప్రభుత్వ ఉపాధ్యాయులు సమీక్ష చేసుకోవాలని ఎంఈఓ గోపాల్‌నాయక్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఎంఆర్సీ భవనంలో ఉపాధ్యాయులకు టీచింగ్‌టూల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైల్వే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య.. ఐదుగురిపై కేసు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: అప్పు ఇచ్చిన తనపై దాడి చేయడంతో మహిళ మనస్తాపం చెంది బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన బత్తలపల్లి మండలం ఉప్పర్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ఉప్పర్లపల్లికి చెందిన ప్రమీల 5 ఏళ్ల కిందట అదే గ్రామానికి చెందిన వడ్డే నెట్టికంటికి రూ.20 వేలు అప్పు ఇచ్చింది. ఇప్పటిదాకా వడ్డీ, అసలు ఇవ్వలేదని పలువురితో చెప్తూ వస్తోంది. ఈ విషయంపై వారి మధ్య వాగ్వాదం నడుస్తోంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి నెట్టికంటి కోడలు హేమ, సమీప బంధువు ఆదిలక్ష్మి తోపాటు మరో ముగ్గురు కలిసి ప్రమీలపై దాడికి దిగారు. దీంతో ప్రమీల ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుమారుడు సంజీవరాయుడి ఫిర్యాదు మేరకు ఐదు మందిపై ధర్మవరం రెండో పట్టణం పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ రెడ్డెప్ప గ్రామానికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



19వ వర్ధంతి
మా గుండె గుడిలో కొలువైన దైవం మీరు...
మా అనురాగ దీపం మీరు...
మమ్మల్ని చల్లని చూపుతో కంటికి
రెప్పలా కాపాడి మా ఉన్నతికి
బంగారు బాటలు వేసిన మీరు
అనంత విశ్వంలో లీనమైన
మీ పవిత్రాత్మకు శాంతి
చేకూరాలని భగవంతున్ని
ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో...
కీ॥శే॥ శ్రీ అంబారపు వెంకటేశ్ గారు (టి.డి.పి. వెంకటేశ్)
వెంకటరమణ శిల్క్ ట్రేడర్స్, ధర్మవరం
జననం: 1-07-1952 - మరణం: 18-11-2006
భార్య: అంబారపు రామలక్ష్మి
మనవళ్లు: శ్రేయస్, ప్రజ్వల్, అద్విక్, రిత్విక్,
మనుమరాళ్లు: ఆద్య, రియా
మరియు కుటుంబసభ్యులు ధర్మవరం.
కుమారులు - కోడళ్లు
ఎ.వి.సి.ప్రసాద్ - రమ్య
ఎ.శ్రీనివాసులు - ఐశ్వర్య
కూతురు - అల్లుడు
పి.మీనాక్షి - ఎస్.పద్మకిరణ్

(c) eenadu

ఓంకార నాదం..మహా ప్రాణదీపం


శ్రీకాకుళం నగరం కొన్నా వీధిలో భీమేశ్వరస్వామి

కార్తిక సోమవారం సందర్భంగా జిల్లాలోని శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. హర హర మహాదేవ.. శంభోశంకర.. మహారుద్రాయ అంటూ మంత్రోచ్చరణ చేస్తూ పరమేశ్వరుడిని దర్శించుకున్నారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. శ్రీముఖలింగంలో శ్రీముఖలింగేశ్వరస్వామి, రావివలసలో ఎండల మల్లికార్జునస్వామి, శ్రీకాకుళం నగరంలో ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయాల్లో మధ్యాహ్నం వరకు రద్దీ కొనసాగింది. సాయంత్రం మహిళలు, యువతులు దీపాలు వెలిగించారు.
– న్యూస్‌టుడే, జలుమూరు, శ్రీకాకుళం సాంస్కృతికం

శ్రీముఖలింగేశ్వరస్వామి దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

తంటా లేని వంట..!

అంగన్‌వాడీల్లో గ్యాస్ కష్టాలకు చెల్లు

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించింది. ఇందులో భాగంగా గ్యాస్ పొయ్యిలకు బదులు ఇండక్షన్ స్టవ్‌ల వినియోగానికి శ్రీకారం చుట్టింది. ప్రయోగాత్మకంగా కొన్ని ప్రాజెక్టులకు ఇప్పటికే పంపిణీ చేసింది. పలాస పరిధిలోని చాలా కేంద్రాల్లో ఇప్పటికే వినియోగిస్తున్నారు. ప్రతి కేంద్రానికి ఇండక్షన్ స్టవ్, పప్పు, అన్నం వండటానికి 5, 3 లీటర్ల పాత్రలు, కోడిగుడ్లు ఉడకబెట్టడానికి మరో పాత్ర అందజేశారు. గార, టెక్కలి, కాశీబుగ్గ పరిధిలో 326 కేంద్రాలకు వీటిని పంపిణీ చేశారు. కేంద్రాలు వినియోగించే విద్యుత్తుకు బిల్లులు ఐసీడీఎస్ ప్రాజెక్టులు భరించనున్నాయి.

పొల్లాడలో ఇండక్షన్ స్టవ్‌పై వంట చేస్తున్న కార్యకర్త, ఆయా

తగ్గనున్న వ్యయం

అంగన్‌వాడీ కేంద్రాల్లో 3-5 ఏళ్ల లోపు పిల్లలకు మధ్యాహ్నం పోషకాహారం వండి పెడుతున్నారు. గ్యాస్ ఖర్చు తగ్గించే ఉద్దేశంతో కొత్త విధానం ప్రవేశపెట్టారు. ఇండక్షన్ స్టవ్‌తో పాటు గ్యాస్ పొయ్యి అందుబాటులో ఉంచుకోవాలని అధికారులు కార్యకర్తలకు ఆదేశాలిచ్చారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు వినియోగించేందుకు అవకాశం ఉంటుందని నిర్దేశించారు.

జిల్లాలో ఐసీడీఎస్ ప్రాజెక్టులు	అంగన్‌వాడీ కేంద్రాలు	3-6 ఏళ్ల వయసు పిల్లలు	7 నెలల నుంచి మూడేళ్ల వయసు పిల్లలు	
16	3,385	32,178	44,967	
			గర్భిణులు: 8,283	బాలింతలు: 8,172

స్పందన బాగుంది

ప్రతి డివిజన్‌లో ఓ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇండక్షన్ స్టవ్, వంట పాత్రలు పంపిణీ చేశాం. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల్లో వీటిని వినియోగిస్తున్నారు. వీటి ద్వారా త్వరగా వంట పూర్తవుతుంది. కొన్నిచోట్ల గుర్తించిన విద్యుత్తు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నాం. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఇండక్షన్ స్టవ్‌ల వినియోగం బాగుందని కార్యకర్తలు చెబుతున్నారు. – ఐ.విమల, పీడీ, ఐసీడీఎస్, శ్రీకాకుళం

కాసులిస్తేనే కదలిక..!

అపార్ నమోదుకు ఆటంకంగా మారిన జనన ధ్రువీకరణ

● పలాస డివిజన్‌లోని ఓ మండల కేంద్రంలో ఇంటర్ చదువుతున్న విద్యార్థి ఆధార్‌లో పుట్టిన తేదీ తప్పుగా నమోదు కావడంతో సరి చేయించడానికి నోటరీ, ఇతర ధ్రువపత్రాల జారీకి రూ.1,500 వరకు ఖర్చు చేశాడు. సచివాలయంలో దరఖాస్తు చేసి వీఆర్వో ద్వారా తహసీల్దారు కార్యాలయానికి పంపినా 90 రోజుల తర్వాత సరైన ధ్రువపత్రాలు లేవంటూ వెనక్కి పంపారు.

★ పేద కుటుంబాలు ఈ తంతు కోసం నాలుగైదు రోజులు పనులు మానుకుని పడిగాపులు కాస్తుండటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.

★ దరఖాస్తు చేసిన సమయంలోనే ధ్రువపత్రాలు పరిశీలించాల్సి ఉండగా డబ్బులు చెల్లించకపోవడంతో సాకులు చెప్పి తిరస్కరిస్తున్నారు. కలెక్టర్ చొరవ చూపాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సోంపేట

● మరో మండలానికి చెందిన విద్యార్థి దరఖాస్తును ఆర్డీవో కార్యాలయానికి పంపాలంటే రూ.5 వేలు ఇవ్వాలని తహసీల్దారు కార్యాలయ సిబ్బంది డిమాండ్ చేశారు. అంత చెల్లించుకోలేనని మొర పెట్టుకున్నాడు. కొందరు గ్రామస్థాయి నాయకుల చొరవతో రూ.3 వేలు ఇవ్వడానికి ఒప్పందం కుదిరిన తర్వాత ముందుకు కదిలింది.

ఆధార్‌లో తప్పులు సరి చేయించుకోవడానికి సోంపేట గ్రామ సచివాలయానికి వచ్చిన విద్యార్థులు

ఇదీ పరిస్థితి

★ ఆధార్‌లో పుట్టిన తేదీ సరిదిద్దాలంటే సచివాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు విద్యార్థులు, తల్లిదండ్రులు తిరుగుతున్నారు. రూ.ఆరేడు వేల వరకు ఖర్చు అవుతోందని చెబుతున్నారు.

★ 18 ఏళ్ల లోపు వారికి ఆర్డీవో జారీ చేసిన పుట్టిన తేదీ ధ్రువపత్రం అప్‌లోడ్ చేస్తేనే అపార్ నమోదుకు అవకాశమిచ్చారు.

★ ఒడిశా సరిహద్దు మండలాల పరిధిలో ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. ఇచ్ఛాపురం, మందస, మెళియాపుట్టి, పాతపట్నం, శ్రీకాకుళం, టెక్కలి, రణస్థలం మండలాల పరిధిలో ఎక్కువ మంది విద్యార్థుల అపార్ నమోదు జరగలేదు.

ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థుల వరకు ఎంఈవోలు, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు జనన ధ్రువపత్రాలిచ్చే పద్ధతిని ఆపేశారు.

★ వయసు ధ్రువీకరణకు పదో తరగతి ధ్రువపత్రాన్ని వినియోగిస్తున్న ఇంటర్ విద్యార్థులు పైన పేర్కొన్న నిబంధనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అపార్ నమోదుకు ఆధార్‌లో తప్పులు ప్రతిబంధకంగా మారాయి. పుట్టిన తేదీని సరిదిద్దాలని తహసీల్దారు, ఆర్డీవో కార్యాలయాలకు వస్తున్న దస్త్రాల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అపార్ నమోదు ప్రక్రియ 45 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినా క్షేత్రస్థాయి సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తుండటంతో సమస్య నెలకొంది. నోటరీ, ఇతర ధ్రువపత్రాలతో సచివాలయాల్లో దరఖాస్తు చేసినప్పటికీ అడిగినంత మొత్తం ఇవ్వకపోతే ఆర్డీవో కార్యాలయానికి దస్త్రం కదలడం లేదు. 90 రోజుల తర్వాత ఏదో సాకు చెప్పి తిరస్కరిస్తుండటంతో ఐదారు నెలలుగా ఈ ప్రక్రియ ముందుకు సాగని పరిస్థితి నెలకొంది.

అధికారులతో చర్చిస్తాం..

ఆధార్‌లో పుట్టిన తేదీ మార్పునకు సంబంధించిన దస్త్రాలు తహసీల్దారు కార్యాలయాల్లో ఆగిపోతున్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అపార్ నమోదు ఆలస్యమవుతోంది. ఈ విషయమై అధికారులతో చర్చించి ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. – ఆర్.సురేష్‌కుమార్, డీవీఈవో, శ్రీకాకుళం

జిల్లాలో విద్యాసంస్థలు	విద్యార్థులు	పదో తరగతి లోపు	అపార్ నమోదు కాని వారు	ఇంటర్ విద్యార్థులు	అపార్ నమోదు కాని వారు
3,133	3,22,349	2,66,927	16,377	40,655	18 వేలకు పైగా

కూటమి పాలనలో ప్రగతి బాటలు

సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కూటమి అధికారంలోకి వచ్చాక ప్రగతి బాటలు పడ్డాయని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రూ.3.80 కోట్ల వ్యయంతో సంతబొమ్మాళి-కోటబొమ్మాళి బీటీ రహదారి అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వివిధ దేశాలకు చెందిన కంపెనీలు ముందుకు రావడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ల వ్యూహాత్మక కృషి ప్రశంసనీయమని వ్యాఖ్యానించారు. విశాఖలో ఇటీవల నిర్వహించిన భాగస్వామ్య సదస్సు విజయవంతమైందనడానికి జరిగిన ఒప్పందాలే నిదర్శనమని తెలిపారు. కూటమి నాయకులు అట్టాడ రాంప్రసాద్, కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి-కోటబొమ్మాళి రహదారి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో ఇతర నాయకులు

స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు యోచన విరమించుకోవాల్సిందే

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వం స్మార్ట్ కిచెన్ కేంద్రాల ఏర్పాటు యోచనను విరమించుకోవాలని మధ్యాహ్న భోజన పథక కార్మికుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు ఎ.మహాలక్ష్మి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు కె.నాగమణి డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నగరంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం వారు ధర్నా చేపట్టారు. స్మార్ట్ కిచెన్ల పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించడం తగదన్నారు. ఒకచోట వండి పంపితే విద్యార్థులు చల్లని ఆహారం తినాల్సి వస్తుందని తెలిపారు. గతంలో అక్షయపాత్ర విఫలమైందని గుర్తు చేశారు. చిన్నారులకు వేడి ఆహారం అందించాలన్నారు.

నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన పథక కార్మికులు

ఉపాధి కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్లలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల స్కిల్‌హబ్ సెంటర్‌లో స్వయం ఉపాధి శిక్షణ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ప్రధానాచార్యులు ఎల్.సుధాకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సైబర్ సెక్యూరిటీ అండ్ సోషల్ మీడియా ఎనలిస్ట్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 25 లోగా కళాశాలలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ అండ్ సోషల్ మీడియా ఎనలిస్ట్ కోర్సుకు ఇంటర్, ఆపై విద్యార్హత కలిగిన వారు, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సులో చేరడానికి పదో తరగతి, ఆపై చదివిన పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. మూడు నెలల కాల వ్యవధి గల కోర్సుల్లో 18 నుంచి 30 ఏళ్ల వయసున్న అభ్యర్థులు ప్రవేశాలు పొందొచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 79891 77887కు ఫోన్ చేయాలని కోరారు.

కుర్రాళ్లే.. నేరగాళ్లు..!

సులువుగా డబ్బు సంపాదనకు గంజాయి అక్రమ రవాణా

● శ్రీకాకుళం నగరానికి చెందిన ఓ యువకుడు ఇటీవల జిల్లా పరిషత్తు కార్యాలయం వద్ద రెండు కిలోల గంజాయితో పోలీసులకు చిక్కాడు. అతను వినియోగిస్తూ తెలిసిన వారికి విక్రయిస్తున్నాడు. స్నేహితులతో కలిసి ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడ్డాడు. వారికి కోర్టు 6 నెలల పాటు జైలు శిక్ష విధించింది.

● కొన్ని రోజుల కిందట పొన్నాడ వంతెన వద్ద 9 మంది యువకులు 17 కిలోల గంజాయితో పోలీసులకు చిక్కారు. నిందితులు 18 నుంచి 25 ఏళ్ల లోపు వారు కావడం గమనార్హం.

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

జిల్లాలో గంజాయి అక్రమ రవాణాకు తోడు చాపకింద నీరులా వినియోగం పెరుగుతోంది. పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ పట్టుకుంటున్న వారిలో అత్యధికంగా యువకులే ఉంటున్నారు. గతంలో కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశాకు చెందిన వారితో పాటు ఎక్కువగా అంతర్రాష్ట్ర యువకులు ఉండేవారు. తక్కువ ధరకు ఒడిశా నుంచి కొనుగోలు చేసి ఎక్కువ మొత్తానికి విక్రయిస్తున్నారు. సులువుగా డబ్బులు సంపాదించాలనే యోచనతో గంజాయి అక్రమ రవాణాకు మొగ్గు చూపుతున్నారు.

విక్రయించడానికి సిద్ధం చేసిన గంజాయి ప్యాకెట్లు

వినియోగం..విక్రయం

ఒడిశాలో కిలో రూ.2 వేల నుంచి రూ.3 వేలకు కొనుగోలు చేస్తున్నారు. ఒకసారి తెచ్చుకుని కొన్ని రోజుల పాటు వినియోగిస్తూ మత్తులో ఉంటున్నారు. తెలిసిన వారికి, స్నేహితులకు ప్యాకెట్లు, కాగితపు పొట్లాల్లో పెట్టి విక్రయిస్తున్నారు. పరిమాణం మేరకు ఒక్కొక్కటి రూ.100, రూ.300, రూ.500, రూ.వెయ్యి వరకు అమ్ముతున్నారు. మత్తుకు బానిసవడమే కాకుండా వ్యాపారంగా మలుచుకుని సొమ్ము చేసుకుంటున్నారు.

సంవత్సరం	స్వాధీనం చేసుకున్న గంజాయి (కిలోల్లో)	నిందితులు
2023–24	219	16
2024–25	986	139
2025	1275	220

అనుమానం రాకుండా..

శ్రీకాకుళం, ఆమదాలవలస, పలాస, ఇచ్ఛాపురం, నరసన్నపేట, ఎచ్చెర్ల, పాతపట్నం, టెక్కలి నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు వారానికి లేదా 10 రోజులకు ఒకసారి ద్విచక్ర వాహనాలపై ఒడిశాకు వెళ్తున్నారు. పెద్ద మొత్తంలో తీసుకొస్తే పోలీసులకు అనుమానం వస్తుందని రెండు నుంచి నాలుగు కిలోల వరకు తీసుకొస్తున్నారు. తనిఖీ కేంద్రాలు లేని మార్గాలను ఎంచుకుంటూ స్వస్థలాలకు చేరుకుంటున్నారు.

భవిష్యత్తు పాడు చేసుకోవద్దు..

గంజాయి వినియోగించినా.. విక్రయించినా చట్టపరంగా కఠిన శిక్షలుంటాయి. ఈ విషయంలో ఎవర్నీ ఉపేక్షించబోం. యువత మత్తుకు బానిసై భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు. ఇప్పటికే వందల మందిని అదుపులోకి తీసుకున్నాం. కొందరికి సంవత్సరానికి పైగా జైలు శిక్ష పడింది. ఎక్కడైనా గంజాయి వినియోగించినా లేదా విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు తెలియజేయాలి. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.
– కేవీ మహేశ్వరరెడ్డి, ఎస్పీ

మన దగ్గరా ఆర్థోస్కోపీ

● జీజీహెచ్‌లో అధునాతన చికిత్స

● కోటబొమ్మాళికి చెందిన సలీం గతేడాది కబడ్డీ ఆడుతుండగా ప్రమాదవశాత్తు కుడి కాలి లిగమెంట్ తెగిపోవడంతో ఆటకు దూరమైపోయాడు. ఆరు నెలల పాటు ఇంటికే పరిమితమయ్యాడు. వైద్యుల సూచనల మేరకు ఏసీఎల్ మార్పిడి తర్వాత నెల రోజులకు మళ్లీ మైదానంలో అడుగు పెట్టాడు.

పొందూరు మండలం రాపర్తి గ్రామానికి చెందిన టి.అనంత్‌కుమార్ ఎత్తు నుంచి పడిపోవడంతో కుడి కాలి ఏసీఎల్‌కు గాయమైంది. శ్రీకాకుళం నగరంలోని సర్వజనాసుపత్రిలో వైద్యులు లిగమెంట్ మార్పిడి చేశారు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడు.

ఏసీఎల్ దెబ్బతిన్న రోగిని వార్డులో పరీక్షిస్తున్న ప్రొ.లుకలాపు ప్రసన్నకుమార్

న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

రోడ్డు ప్రమాదాలు, క్రీడలు, ఇతర ఘటనల్లో ఎముకలు, కీళ్లకు గాయాలైతే ఒక్కోసారి శస్త్రచికిత్స అవసరమవుతుంది. ఆర్థోస్కోపిక్ ద్వారా చేయాలంటే ఒకప్పుడు విశాఖలోని కార్పొరేట్ ఆసుపత్రులను సంప్రదించి రూ.లక్షలు ఖర్చు చేసేవారు. ప్రస్తుతం ఆ అవసరం లేదు. శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో ఉచిత వైద్యం అందుబాటులోకి వచ్చింది.

కొత్త ఏసీఎల్ అమరిక

మోకాలి లిగమెంట్ చీలికలు, భుజం డిస్క్ లోకేషన్ వంటి సమస్యలకు పరిష్కారం చూపడానికి ఆర్థోస్కోపీ చికిత్స చేస్తున్నారు. కోత పెద్దగా లేకుండా.. రోగులు త్వరగా సాధారణ జీవనంలోకి రావడానికి ఈ విధానాన్ని అనుసరిస్తున్నారు. జీజీహెచ్‌లో ఆర్థోస్కోపీ ద్వారా ప్రస్తుతం మోకాలు (ఏసీఎల్), భుజం కండరం (సుప్రాస్పినేటస్) మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. ఆర్థోపెడిక్ విభాగ వైద్యులు చిన్న చీలికలతోనే దెబ్బతిన్న లిగమెంట్‌ను తొలగించి శరీరంలోని మరొక కండర భాగంతో కొత్త ఏసీఎల్ అమరుస్తున్నారు. సుమారు గంట పాటు చికిత్స చేస్తున్నారు. నెలకు 10 మంది చికిత్స పొందుతున్నారు.

నిర్లక్ష్యం ప్రమాదమే..

ఏసీఎల్, సుప్రాస్పినేటస్ సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స పొందితే సాధారణ జీవితం తిరిగి పొందొచ్చు. లేనిపక్షంలో ఒత్తిడి పెరిగి ఎముకలు అరిగిపోతాయి. చికిత్స అనంతరం ఫిజియోథెరపీ సక్రమంగా తీసుకుంటే శత శాతం ఫలితం ఉంటుంది. క్రీడాకారులకు ఎక్కువగా ఈ సమస్యలు వస్తుంటాయి. ఇటీవల చోటుచేసుకున్న ప్రమాదాల్లోనూ ఈ తరహా ఇబ్బందులు బయటపడుతున్నాయి.
– ప్రొ.లుకలాపు ప్రసన్నకుమార్, ఎముకల వైద్య విభాగాధిపతి, సర్వజనాసుపత్రి, శ్రీకాకుళం

కలల పంట.. కల్లాలకే పరిమితం

రబీ సాగుకు సిద్ధమవుతున్న అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు. ఖరీఫ్ పంట పొలాల్లోనే ఉండిపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. యంత్రాలతో నూర్పులు చేసి రహదారులు, ఖాళీ స్థలాల్లో పరదాలు వేసి ఆరబెడుతున్నారు. కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి రాకపోవడంతో బస్తాల్లో నిల్వ చేసి భద్రపరుచుకుంటున్నారు. కొందరు దళారులు అడిగిన ధరకు విక్రయిస్తున్నారు. సరుబుజ్జిలి మండలం షళంత్రిలో అమ్మవారి ఆలయం వద్ద రహదారిపై పరదాలు కప్పి భద్రపరిచిన ధాన్యం బస్తాలను చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ఎక్కువ కేసుల రాజీకి ప్రయత్నించాలి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: వచ్చే నెల 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల రాజీకి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా సూచించారు. జిల్లా న్యాయ సేవా సదన్‌లో సోమవారం పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాహన ప్రమాద కేసుల్లో బీమా పరిహారం సత్వరం అందేలా చూడాలన్నారు. ప్రతి కేసును జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేందుకు పోలీసులు, న్యాయవాదులు కృషి చేయాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 1, 3, 4వ అదనపు జిల్లా జడ్జిలు పి.భాస్కరరావు, సీహెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్, ఎస్ఎల్ ఫణికుమార్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.హరిబాబు, అదనపు సివిల్ జడ్జి పి.శాంతిశ్రీ, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

విశాఖపట్నం-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు

విజయవాడ, న్యూస్‌టుడే: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విశాఖపట్నం-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నంబరు 08539/08540 ప్రత్యేక రైలు ఈ నెల 18 నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం, తిరుగు ప్రయాణంలో ఈ నెల 19 నుంచి జనవరి 21 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తాయని పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి రుణాలివ్వండి

మీకోసంలో అర్జీల వెల్లువ

కలెక్టరేట్(శ్రీకాకుళం), శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చినా.. గృహ నిర్మాణ సంస్థ ద్వారా రుణాలు మంజూరు చేయలేదని శ్రీకాకుళం గ్రామీణ మండలం తండేంవలసకు చెందిన పలువురు మహిళలు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఈమేరకు వినతిపత్రం అందజేశారు. సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, పలువురు అధికారులు 120 అర్జీలు స్వీకరించారు. ★ జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ పరిధిలో పని చేస్తున్న బుక్ డిపాజిట్ సెంటర్ నిర్వాహకులకు 26 నెలలుగా గౌరవ భృతి చెల్లించలేదని ఆ సంఘం ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ★జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 53 అర్జీలు అందాయి. తొలుత వృద్ధులు, దివ్యాంగుల వద్దకు ఎస్పీ మహేశ్వరరెడ్డి వెళ్లి అర్జీలు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారుతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అధికారులు

కాగితాలపై పనులు జేబుల్లోకి నిధులు..!

పలువురు అధికారులపై చర్యలు

న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

వంశధార-బాహుదా నదుల అనుసంధానం జిల్లా రైతుల చిరకాల వాంఛ. పలాస ప్రాంతం వరకు అడ్డంకులు లేకున్నా అక్కడి నుంచి కొండలు, గుట్టలు దాటి వంశధార కదలనంటోంది. ఇంజినీరింగ్ నిపుణులు సైతం అమలు సాధ్యం కాదని నివేదిక ఇచ్చారు. 2018లో వంశధార ఎస్ఈగా బాధ్యతలు చేపట్టిన అప్పటి ఈఈ సురేందర్‌రెడ్డి లేని ప్రాజెక్టును కాగితాలపై చూపారని విజిలెన్స్ విభాగం అభియోగం మోపింది. వంశధార నది నుంచి సుమారు 163 కిలోమీటర్ల పొడవునా కాలువ తవ్వకానికి రూ.6,500 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదించారు. సర్వే ఇన్వెస్టిగేషన్ పేరిట ఓ సంస్థకు రూ.5 కోట్లు అనుచిత లబ్ధి చేకూర్చి బిల్లులు చెల్లించారని.. ఈ వ్యవహారంలో పెద్ద మొత్తం చేతులు మారినట్లు ప్రభుత్వానికి నివేదించారు. ఆయనతో పాటు ఏడుగురు అధికారులపై చర్యలకు ఉపక్రమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

తాఖీదులు వీరికే..

అప్పటి డీఈఈ అడ్డాల రామకృష్ణ, ఏఈఈ వై.సాయిచరణ్, పే అండ్ అకౌంట్స్ విభాగంలో సీనియర్ సహాయకుడు ఎ.వాసుదేవరావు, సూపరింటెండెంట్ జె.మోహనరావు, ఆ విభాగాధికారులు పి.నాగేశ్వరరావు, డి.శ్రీనివాసరెడ్డిలపై శాఖా పరమైన చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో పాటు అభియోగాలు నమోదైన వారికి తాఖీదులిచ్చారు.

ఇదీ జరిగింది..

★ ఎస్ఈ కుటుంబ సభ్యులు భాగస్వాములుగా ఉన్న సంస్థ ఇచ్చిన నివేదికల ఆధారంగా ప్రాజెక్టు రూపకల్పన, పనులు మంజూరు, రెండు దశల్లో చేపట్టడానికి టెండరు ప్రక్రియ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

ఈమేరకు రెండు సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నట్లు అందులో స్పష్టం చేశారు. ఇందులో అనుచిత లబ్ధి దాగి ఉన్నట్లు అభియోగ పత్రంలో ప్రస్తావించారు.

★ బాహుదా నదితో అనుసంధానం పూర్తయితే ప్రస్తుతం ఉన్న ఆయకట్టుకు అదనంగా 70 వేల ఎకరాల మేర మేలు జరుగుతుందని నమ్మబలికారని వివరించారు.

★ మహేంద్రతనయ నదిపై ఆఫ్‌షోర్ జలాశయం నిర్మాణంలో ఉందని.. కొద్ది మొత్తం ఖర్చు చేస్తే పైడిగాం ప్రాజెక్టు నుంచి పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుందని విజిలెన్స్ అధికారుల నివేదికలో పొందుపరిచారు.

★ ఆయా అభియోగాల ఆధారంగా పలువురు అధికారులపై చర్యలు ప్రారంభమయ్యాయి.

గిరిజనుల థింసా నృత్యం

ఉత్కళాంధ్ర సాహిత్య, సాంస్కృతిక సంబంధాలు చిరస్మరణీయం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఉత్కళాంధ్ర సాహిత్య, సాంస్కృతిక సంబంధాలు చిరస్మరణీయమని పలువురు వక్తలు అన్నారు. నగరంలో ఏడు రోడ్లకూడలి సమీపంలో నగర పాలక సంస్థ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న సిక్కోలు పుస్తక మహోత్సవంలో 'ఉత్కళాంధ్ర సాహిత్య, సాహిత్య సంబంధాలు' అన్న అంశంపై జరిగిన సదస్సులో పలువురు వక్తలు మాట్లాడారు. పి.ఎస్.నాగరాజు అధ్యక్షతన జరిగిన సదస్సులో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత తుర్లపాటి రాజేశ్వరి ఒకటో శతాబ్దం నుంచి నేటి వరకు ఒడిశా, తెలుగు సాహిత్యాలు, సంస్కృతి వికాసం, రాజకీయ అంశాలు, కవులు, రచనలు గురించి వివరించారు. అనంతరం ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో విశాఖ రచయితల తరఫున అడపా రామకృష్ణ, వేమలల పాల్గొని మాట్లాడారు.

పుస్తకావిష్కరణలు..

ఉదయకిరణ్ రాసిన 'ఖాకీ చొక్కా' పుస్తకావిష్కరణ జరిగింది. కథ్యం విసద్ పుస్తక పరిచయం చేశారు. తెరవే ఆధ్వర్యంలో గతంలో ఆవిష్కరించిన హంసవాహిని పుస్తకంపై ఉపేంద్రశర్మ, ఆర్.వి.రమణమూర్తి మాట్లాడారు. తెలుగు మామిడి గోవింద రావు రాసిన వర్తమానం నుంచి గతం వైపు పుస్తకాన్ని పరిచయం చేశారు. మిస్సాల్ ఆధ్వర్యంలో భామినికి చెందిన గిరిజనుల థింసా నృత్యం ఆకట్టుకుంది. మహిళలు వారితో జత కలిసి నృత్యం చేశారు. ఆముదాలవలసకు చెందిన శ్రీలత శాస్త్రీయ నృత్యం, కిమ్మి సంతోష్ దుర్గారావు, శిశుపాలుడు ఏకపాత్రాభినయాలు, పలువురు విద్యార్థుల వేషధారణ ఆకట్టుకున్నాయి. కవులు చెందిన బాలబాలికల శాస్త్రీయ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డీఈవో రవిబాబు, గొంటి గిరిధర్ పాల్గొన్నారు. ఈ నెల 18 తేదీన కళింగాంధ్ర చరిత్ర-వర్తమానం అన్న అంశంపై సదస్సు, పుస్తకావిష్కరణలు ఉంటాయని నిర్వాహక ప్రతినిధులు తెలిపారు.

విజ్ఞాన ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులు, ప్రజలు

'బాలింత మృతిలో శస్త్రచికిత్స లోపం లేదు'

సారవకోట, న్యూస్‌టుడే: నరసన్నపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సారవకోట మండలం తొగిరి పంచాయతీ తర్రవానిపేటకు చెందిన బాలింత శిమ్మ శ్రీవాణి మృతి చెందిన విషయం తెలిసిందే. దీనిపై వైద్య బృందం ఉష, ప్రత్యూష, భార్గవ్‌లచే విచారణ చేయించినట్లు జిల్లా సామాజిక ఆసుపత్రుల సమన్వయకర్త (డీసీహెచ్ఎస్) ఎన్.కల్యాణ్‌బాబు సోమవారం తెలిపారు. ఈ ఘటనలో వైద్యురాలు ప్రతిభాచైతన్య నిర్లక్ష్యం లేదన్నారు. శస్త్రచికిత్స చేసిన తరువాత రక్తం ఎక్కిస్తుండగా.. ఆయాసం, కడుపులో నొప్పి రావడంతో అవసరమైన మందులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అయినా ఆరోగ్యం కుదుటపడక పోవడంతో నరసన్నపేట ప్రభుత్వాసుపత్రికి, అక్కడ నుంచి ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ప్రతిభా చైతన్యకు నరసన్నపేట, టెక్కలి ఆసుపత్రుల్లో వేలాది శస్త్ర చికిత్సలు చేసి ప్రసవాలు చేసిన అనుభవం ఉందన్నారు. బుడితి ఆసుపత్రిలో వైద్యసేవలు పొందాలని గర్భిణులను కోరారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	245	265

MAHARAJAH'S COLLEGE (AUTONOMOUS)
Affiliated to Andhra University, Accredited by NAAC with B grade, VIZIANAGARAM
ADMISSIONS INTO SPOT ADMISSION CATEGORY and CATEGORY - B (Management Quota) Seats AY 2025-26
Interested and eligible candidates may apply for admission under Spot Admission category and category B seats of all the Majors of **B.Sc(Honors), B.Com(Honors) and B.A(Honors).** These seats will be filled as per the guidelines of the competent authority.
The application forms may be had from the office of the college from 17-11-2025. For further details, please visit college website: www.mracollegevzm.com or contact: 9494208094 / 8008264540.
Last date for the receipt of filled in application is 20-11-2025.
PRINCIPAL CORRESPONDENT

EENADU Classifieds

HOME NEEDS

WATER PURIFIER

హార్డ్ వాటర్‌తో స్నానం చేస్తుంటే జుట్టు రాలడం, చర్మం పొడిబారడం & బట్టలు, పాత్రలు కడిగిన, ఉతికిన తెల్లగా రాకపోవడం మీ సమస్య? ✆ 7675873377.

REAL ESTATE

PLOT FOR SALE

సంక్రాంతి ఆఫర్!! మేము ఇచ్చే దరలకు ఎవ్వరూ ఇవ్వలేరు! (ఉడా ప్లాట్లు) పూసపాటిరేగ, నవరవిల్లి, రెడ్డిపల్లి, R. తాళ్ళవలసలో తక్కువ ధరకే! ✆ 9246643836.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /-
(GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

INDUSTRIAL SHED

7000 sft Ind sheds- 2 nos, 100 HP power at IDA Nellimarla VZM for long lease. ✆9866265950 / 8500266772

TO LET

COMMERCIAL

శ్రీకాకుళం టౌన్ RTC కాంప్లెక్స్‌దరి అంబేద్కర్ జంక్షన్ లైన్‌లో 5500 sftగల G+3 బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును. C:9398873241, 9290163952

JOBS

Wanted sales executives M/F for HDFC, ICICI, AXIS & other Banks (DSA) attractive payout & Other benefits Contact: 9848428859, 9866063862-7799260666

RK సోలార్ టెక్ సొల్యూషన్స్ (ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్), శ్రీకాకుళం నందు ఇంటి వద్దనే ఉండి నెలకు 30 వేలు రూ. పైబడి సంపాదించే అవకాశం కలదు. (మహిళలకు మాత్రమే) ✆ 8985834777, 8919884223, 7981829449.

విజయ్ కన్‌స్ట్రక్షన్స్ & కన్సల్టెంట్స్ ఆఫీస్ శ్రీకాకుళంలో పనిచేయుటకు AutoCAD పురుష అభ్యర్థులు మరియు సైట్ సూపర్ వైజర్స్ కావలెను. సంప్ర: 9849216416.

పైడిభీమవరం పరవాడ ఫార్మా కంపెనీలోకి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, QC, QA, R&D, మేనేజర్స్, ఫైర్ & సేఫ్టీ హెల్పర్స్, సెక్యూరిటీ 10th - డిగ్రీ, MBA, M&B ఫార్మా, ITI. 9121044796, 9573536694

శ్రీకాకుళంలో ఆఫీసు నందు టెలీకాలర్స్, ఆఫీస్ ఇన్‌ఛార్జ్, మార్కెటింగ్ కొరకు M/F కావలెను. జీతం 10 నుండి 20వేలు వరకు. Cont:7670877376.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఉత్తీర్ణత సాధనే సంకల్పంగా..!

ప్రత్యేక కార్యక్రమంలో వెనకబడిన విద్యార్థులపై దృష్టి

- న్యూస్‌టుడే, పొందూరు, సరుబుజ్జిలి

కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో పలు విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుంది. ఇంటర్మీడియట్ విద్యాశాఖ 'సంకల్ప్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2026 ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ కళాశాలల్లో సిలబస్ పూర్తిచేసిన అధ్యాపకులు 'సంకల్ప్' కార్యక్రమం కింద ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సెప్టెంబరు 15 నుంచి డిసెంబరు 15 వరకు 38 రోజుల ఈ కార్యక్రమం అమలు చేయనున్నారు. శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కార్యక్రమం సాగుతుంది.

- జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు: 38
- ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు: 13,575 మంది

ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ఉత్తమ ఫలితాల సాధన కోసం సంకల్ప్ కార్యక్రమం అమలు చేస్తున్నాం. ఇప్పటికే ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులకు సూచనలు ఇచ్చాం. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించి శతశాతం ఫలితాలు సాధనకు చర్యలు చేపడుతున్నాం. - ఆర్.సురేష్‌కుమార్, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి, శ్రీకాకుళం

38 రోజులు ప్రణాళిక ఇలా..

- నిత్యం సాయంత్రం కళాశాల సమయం ముగిసిన తరువాత గంట సమయం కేటాయిస్తారు. ఈ సమయంలో రోజూ ఒక అంశంపై చర్చించడంతోపాటు స్లిప్ టెస్టులు పెడుతున్నారు. అరగంట చదివి, తరువాత అరగంట పరీక్ష రాయాలి.
- రోజువారీ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రధానంగా సి, డీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చూడాలని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లకు సూచించారు.

డిగ్రీ కళాశాలలో తక్షణ ప్రవేశాలకు దరఖాస్తులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల(పురుషుల)లో 2025-26 విద్యా సంవత్సరంలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ వై.పోలినాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు బీ.కాం., బీ.ఎస్సీ, బీ.ఏలకు అవకాశముందని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీలోగా కళాశాల కార్యాలయంలో ప్రవేశ దరఖాస్తును అందజేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

17 మంది పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగోన్నతి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో అర్హత కలిగిన 17 మంది గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. వీరికి జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య తన కార్యాలయంలో సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించి ఉత్తర్వులు జారీ చేశారు.

కొత్త వంగడాల సాగుపై దృష్టి పెట్టండి

- ప్రముఖ శాస్త్రవేత్త ఆలపాటి సత్యనారాయణ

రైతుల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్త ఆలపాటి సత్యనారాయణ

నరసన్నపేట, న్యూస్‌టుడే: జిల్లా వరితోపాటు అపరాల కొత్త వంగడాల సాగుకు అనుకూలమని ప్రముఖ అపరాల శాస్త్రవేత్త, విశ్రాంత వ్యవసాయ విస్తరణ డైరెక్టర్ ఆలపాటి సత్యనారాయణ సూచించారు. కిల్లాం సమీపంలో వ్యవసాయ క్షేత్రంలో సోమవారం సింధు సీడ్స్ ఆధ్వర్యంలో జరిగిన రైతు అవగాహన సదస్సులో ఆయన వరిలో ఎస్ఎస్ఆర్-2, ఎస్ఎస్ఆర్-4 రకాలతో పాటు మినుములో ఎస్ఎస్ఆర్-2 రకం జిల్లాకు అనుకూలమన్నారు. సింధు సీడ్స్ ఎండీ కిమ్మి నేతాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, రైతులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం

గార(కొర్ని), న్యూస్‌టుడే: భూటాన్‌లో నిర్వహించిన 12వ అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో చమళ్ల రాజశేఖర్ బంగారు పతకాన్ని దక్కించుకున్నాడు. గార మండలం కొర్ని గ్రామానికి చెందిన రాజశేఖర్ ఎస్బీకేఎఫ్ ఫౌండేషన్ అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని 59 కిలోల విభాగంలో బంగారు పతకాన్ని దక్కించుకున్నాడు. ఈ మేరకు ఫౌండేషన్ ప్రతినిధులు చేతులు మీదుగా పతకం అందుకున్నట్లు రాజశేఖర్ తెలిపాడు.

బంగారు పతకం అందుకుంటున్న రాజశేఖర్

వయోవృద్ధుల సంక్షేమం అందరి బాధ్యత

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: మార్గదర్శకులైన వయోవృద్ధుల సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో సోమవారం వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 అవగాహన సదస్సు నిర్వహించారు. ఆరోగ్యం, ఆహార, ఆర్థిక భద్రతలు, సామాజిక తోడ్పాటు వంటి విషయాల్లో రక్షణగా న్యాయవ్యవస్థలో ప్రత్యేక చట్టాలు అండగా ఉంటాయని వివరించారు. సీనియర్ న్యాయవాది గేదెల ఇందిరా ప్రసాద్, తల్లిదండ్రులు, వృద్ధులు పాల్గొన్నారు. దీంతో పాటుగా నగరంలోని బెహరా మనోవికాస కేంద్రం సందర్శించి అక్కడ వారి యోగక్షేమాలను అడిగి సమస్యలను పరిష్కరించడానికి తగు సూచనలు చేశారు.

గ్రానైట్ కార్మికుడి అనుమానాస్పద మృతి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఓ గ్రానైట్ క్వారీలో పని చేస్తున్న కార్మికుడు సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాలు మేరకు.. జలకలింగుపురం గ్రామానికి చెందిన రాణ కర్రెన్న (51) క్వారీలో సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. సాయంత్రం పని ముగించుకుని దిగుతున్న సమయంలో జారిపడటంతో అపస్మారక స్థితికి చేరుకున్నట్లు తెలుస్తోంది. వెంటనే సిబ్బంది ఆయన్ను జలకలింగుపురంలో ఇంటికి చేర్చారు. కుటుంబ సభ్యులు మెళియాపుట్టి ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో టెక్కలి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. భార్య తులసమ్మ, ఇద్దరు కుమారులున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

ఐదేళ్లు సంరక్షణ.. నిరంతర ఆదాయం

అన్నదాతకు సిరులు కురిపించే వక్క సాగు

మడకశిర, న్యూస్‌టుడే: వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. ఐదేళ్ల పాటు సంరక్షణ చేపడితే అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. చెట్లకు అవసరమైన మేరకు నీరు, పేడ, మట్టిని అందిస్తే చాలు.

నేల ఎంపిక

సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 25 నుంచి 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం సాగుకు అనుకూలంగా ఉంటుంది. నీరు నిలవకుండా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు అవకాశం. సాలుకు సాలుకు మధ్య 9 అడుగులు, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగులు దూరం పాటించాలి. ఒక ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటుతారు. కొత్తగా నాటిన మొక్కలకు ఎండ నుంచి రక్షణ కోసం నీడ ఇచ్చే అవిస మొక్కలను నాటుకోవాలి. రెండేళ్ల వరకు నీడలోనే పెరుగుతుంది. వక్క మొక్కలకు రసాయన ఎరువులు, పురుగుల మందుల అవసరం ఉండదు. సేంద్రియ ఎరువులు ఏడాదికి ఒకసారి మాత్రమే వేస్తారు. డ్రిప్ ద్వారా సరిపడా నీరు వదులుతారు. అనంతరం అయిదేళ్లకు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

నారు పోసే విధానం

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి ఇచ్చే మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నారు పోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందు సేద్యం ద్వారా నీరందించాలి. ఇలా అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. నాటిన అయిదేళ్ల అనంతరం ఒక చెట్టు నుంచి గరిష్ఠంగా 30 కేజీల వరకు పచ్చి కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, అయిదు రోజుల పాటు ఎండబెడితే 3 కిలోల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఇలా ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వక్క దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోను రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది. అదనపు ఆదాయం కోసం అంతర పంటలుగా తమలపాకు, మిరియాలు, పూలచెట్లు, చెక్క, ఇతర సుగంధ ద్రవ్యాలను సాగు చేసుకోవచ్చు.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలో 6 వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా, ఒక్క అమరాపురం మండలంలోనే 3,100 ఎకరాల్లో సాగులో ఉంది. అలాగే అగళి, రొళ్ల, గుడిబండ మండలాల్లోనూ ఈ పంట అత్యధికంగా సాగు చేస్తున్నారు. అమరాపురం మండలంలో వక్క సాగు ద్వారా రైతులు ఏటా దాదాపు రూ.వంద కోట్ల వరకు ఆదాయం పొందుతుండడం గమనార్హం.

రైతేరాజు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: జీడి, మామిడి పంటలతోపాటు ఆరుతడి పంటల్లో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించ వచ్చని ఆమదాలవలస కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్.వి.హరికుమార్ అన్నారు. ఈ ఏడాది వాతావరణ పరిస్థితుల వల్ల పంటలకు వివిధ రకాల పురుగులు ఆశించి నష్ట పరుస్తున్నాయి. వీటి నివారణకు పలువురు రైతులు ప్రశ్నలు అడగ్గా సమాధానం ఇచ్చారు.

మామిడి పూత త్వరగా రావాలంటే ఎలా..?

? : **ప్రశ్న:** మామిడిలో పూత త్వరగా వచ్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.
-కె.రామారావు, పెద్దసవలాపురం

☛ : **సమాధానం:** వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఉష్ణోగ్రతలు 15-19 డిగ్రీలు ఉంటే పూత బాగుంటుంది. పూత త్వరగా బయటకు రావాలంటే పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు చొప్పున లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారీ చేసుకుంటే ఫలితం ఉంటుంది.

? : పుచ్చ పంట సాగుచేయాలంటే అనుకూలమైన రకాలు, విత్తనాలు వేసుకునే సమయం తెలపండి.? **-కొంగరాపు ప్రసాద్, కొంగరాం**

☛ : పుచ్చ పంట సాగు చేయాలనుకుంటే డిసెంబరు రెండో పక్షం నుంచి జనవరి మొదటి పక్షం వరకు నారు పెంచి ఫిబ్రవరి నెల వరకు కూడా నాటుకోవచ్చు. పుచ్చ పంటలో షుగర్ బేబి రకం 2-3 కిలోలు, ఆళ్లజ్యోతి, ఆర్కమానిక్, అసాహీ, యమాటో 6-8 కిలోలు పెరిగి మంచి దిగుబడులు ఇస్తాయి. ఇవి గులాబీ, ఎరుపు రంగు గుజ్జు కలిగి ఉంటాయి.

? : చామంతిలో ఆకుమచ్చ తెగులు కనిపిస్తుంది. నివారణకు చర్యలు తెలపండి.
- ఎం.నారాయణరావు, చిన్నసాన

☛ : చామంతిలో ఆకులు ఎండి వాడిపోతే మాంకోజెబ్ అనే మందు 3 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే తెగులు నివారణతోపాటు ఆశించిన దిగుబడి వస్తుంది.

ఫోన్ కొట్టు.. సలహా పొందు
వచ్చే వారం సాగులో చీడపీడలు అరికట్టేందుకు చేపట్టాల్సిన సస్య రక్షణ చర్యలపై కేవీకే సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.కిరణ్ 8500274985 చరవాణి నంబరులో సంప్రదించాలి.

కాయతొలిచే పురుగుతో నష్టమే

బెండకాయను తింటున్న పురుగు

సారవకోట, న్యూస్‌టుడే: బెండకు.. మొవ్వు, కాయతొలిచే పురుగు ఆశించి నష్టాన్ని కలిగిస్తాయి. వీటిని నివారిస్తే దిగుబడి బాగుంటుంది. సారవంతమైన తేలికపాటి నేలల్లో 4, 5 సార్లు మెత్తగా దున్నాలి. విత్తనాలు వేసిన తరువాత నీటి తడి అందించి, 4, 5 రోజులకు రెండో సారి నీరివ్వాలి. కాయ, మొవ్వు తొలిచే పురుగు ఆశించినట్లు గుర్తిస్తే లీటరు నీటికి 5 మి.లీ. నీమాయిల్ (వేపనూనె) చొప్పున, ఇమామెక్టిన్ బెంజియేట్ ఒక లీటరుకు 0.5 గ్రా. చొప్పున 100 గ్రా. పొడిమందును 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారీ చేయాలని సూచించారు. పది రోజుల వ్యవధిలో 2 సార్లు ఇలా చేయాలన్నారు.

గడ్డికి నిప్పు.. భూసారానికి ముప్పు

చెన్నాయివలస వద్ద పొలంలో వరిగడ్డికి నిప్పు

వరి గడ్డికి రైతులు నిప్పు పెట్టడంతో పొలం భూసారం కోల్పోతోందని వ్యవసాయ అధికారి కింజరాపు రవికుమార్ తెలిపారు. భూమి పైపొరలో ఉన్న పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు నాశనమై, వాతారణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. పంట కోసిన తరువాత వాటిని భూమిలో కలియ దున్నడం వల్ల తేమశాతం పెరిగి, నీరు నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుందన్నారు. భూ సారం పెరిగి మొక్కకు అవసరమైన పోషకాలు పుష్కలంగా అందుతాయన్నారు. రబీలో వేసే పంటకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. -న్యూస్‌టుడే, జలుమూరు

దివ్యాంగులకు బాసట.. భవితకు భరోసా

పొందూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థులకు అలెవెన్స్, ఇతర సౌకర్యాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా నడవలేని వారికి ఉచితంగా ట్రై మోటారు సైకిళ్లు(త్రిచక్ర వాహనాలు) ఇవ్వాలని నిర్ణయించింది. ఒక్కో నియోజకవర్గానికి పది చొప్పున జిల్లాలోని 8 నియోజకవర్గాలకు 80 వాహనాలు మంజూరయ్యాయి. ఒక్కో దాని విలువ రూ. 1.30 లక్షలు. అర్హులైన వారికి వంద శాతం రాయితీపై అందించనుంది. ఈ నెల 25 లోపు ఏపీడీఏఎస్‌సీఏసీ అధికారిక వెబ్‌సైట్ www.apdascac.ap.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చుని ఆ శాఖ అధికారులు తెలిపారు.

అర్హులు వీరే..

- రాష్ట్రానికి చెందిన వారై ఉండాలి.
- ఈ నెల 25వ తేదీ నాటికి 18 నుంచి 45 సంవత్సరాలు మధ్య వయసు ఉండాలి.
- శారీరక వైకల్యం 70 శాతం, అంతకంటే ఎక్కువ కలిగి ఉండి, కుటుంబ వార్షికాదాయం రూ.3 లక్షల లోపు ఉండాలి.
- ప్రభుత్వ, ఏ ఇతర ప్రైవేటు సంస్థల ద్వారా మోటారు వాహనం తీసుకుని ఉండకూడదు.
- దరఖాస్తుదారు పేరుపై ఏ వాహనం ఉండకూడదు.
- డిగ్రీ, అంతకంటే ఎక్కువ కోర్సులు రెగ్యులర్ పద్ధతిలో చదువుతున్న వారు, పదో తరగతి ఉత్తీర్ణులై స్వయం ఉపాధి, వ్యవసాయ అనుబంధ రంగాల్లో కనీసం ఏడాది అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యమిస్తారు.

'అర్హులైన దివ్యాంగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అందిస్తాం.' అని ఇన్‌ఛార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డిజిబుల్ వెల్ఫేర్ బి.శైలజ తెలిపారు.

నవజాత శిశువుల మెరుగైన వైద్యానికి కృషి

నవజాత శిశువు వైద్యం అందిస్తున్న వైద్యురాలు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రతి శిశువు ఆరోగ్యంగా పుట్టాలి.. పెరగాలనే సంకల్పంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పిడియాట్రిక్స్ విభాగం పని చేస్తోందని ఆ విభాగాధిపతి ప్రొ. పి.రాము అన్నారు. నవజాత శిశువుల జీవితాలను రక్షించడంలో అంకితభావంతో సేవలందిస్తున్నామన్నారు. జాతీయ నవజాత శిశు సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా నెల తక్కువ చిన్నారుల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాలు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో చిన్నపిల్లల విభాగం వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు దహనం

పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని కోటగుడ్డికాలనీలో ఆదివారం అర్ధరాత్రి రెండు ద్విచక్ర వాహనాలను గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. ఆర్.రాంబాబు అనే వ్యక్తికి చెందిన వాహనం కాల్చివేయగా సమీపంలో ఉన్న మరో వాహనం సగభాగం కాలిపోయింది. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ కె.మధుసూదనరావు తెలిపారు.
– న్యూస్‌టుడే, పాతపట్నం

ఇసుక దిబ్బలకు.. అలల దెబ్బ

వజ్రపుకొత్తూరు మండలం తోటూరు తీరంలో ఇసుక దిబ్బలు భారీగా కోతకు గురవుతున్నాయి. అలలు తాకిడితో కొట్టుకుపోయి సముద్ర గర్భంలో కలిసి పోతున్నాయి. ఇటీవల సంభవించిన మొంథా తుపానుతోపాటు అంతకుముందు ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురిశాయి. దీంతో ఒకవైపు కెరటాలు అలజడి, మరోవైపు రాకాసి గెడ్డ నుంచి వచ్చిన వరదలతో ఇసుక తిన్నెలు కరిగిపోతున్నాయి. మత్స్యకారులు, సందర్శకులకు అవస్థలు తప్పడం లేదు. ఇక్కడ తాబేళ్ల గుడ్ల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

ఎన్ఐసీ క్యాంప్ బృందానికి అభినందన

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఇటీవల హరియాణాలోని రోహతక్ వద్ద ఉన్న మహర్షి దయానంద్ విశ్వవిద్యాలయంలో జరిగిన జాతీయ సమైక్యత శిబిరం (ఎన్ఐసీ)-2025లో పాల్గొన్న బీఆర్ఏయూ వాలంటీర్లు, పీవోను వర్సిటీ వీసీ ఆచార్య కె.ఆర్.రజని సోమవారం ఆమె ఛాంబర్‌లో అభినందించారు. ఆ బృందానికి సమన్వయకర్తగా వ్యవహరించిన పీవో కె.కరుణానిధికి ఉత్తమ టీమ్ లీడర్, కంటింజెంట్ లీడర్ బహుమతి లభించింది. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, విశిష్టతలు, ఆచార వ్యవహారాలు ప్రదర్శనతో ప్రశంసలు పొందింది. జి.స్రవంతి కూచిపూడి నృత్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగా, ఎస్.భార్గవి ఐక్యత, జాతీయ విలువలు నొక్కిచెప్పే 'దేశ్‌కా సంకల్ప్' స్కిట్ ప్రదర్శించి మన్ననలు పొందారు. వీరిని రిజిస్ట్రార్ బిడ్డికి అడ్డయ్య, ప్రధానాచార్యులు ఎం.అనురాధ, సీహెచ్.రాజశేఖరరావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త వనజ అభినందించారు.

ఎన్ఐసీ శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లు, పీవోను అభినందిస్తున్న వీసీ ఆచార్య కె.ఆర్.రజని

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

పూండి ఉమామహేశ్వర ఆలయంలో దీపారాధన

మందస: మహా రుద్రాభిషేకంలో పాల్గొన్న భక్తులు

ఆకట్టుకున్న దీపారాధన

మందసలోని బృందావన్‌లో సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాల్లో భాగంగా సోమవారం చేపట్టిన దీపారాధన కార్యక్రమం ఆకట్టుకుంది. కార్తిక మహోత్సవం పురస్కరించుకుని ఓంకారం, శివలింగాలు తదితర ఆకృతుల్లో దీపాలు వెలిగించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. – న్యూస్‌టుడే, మందస

ఉమామహేశ్వరాయ.. నీలకంఠాయ

ఇచ్ఛాపురంలో నీలకంఠేశ్వర స్వామికి అభిషేకం చేస్తున్న అర్చకుడు

కార్తిక మాస ఆఖరి సోమవారాన్ని పురస్కరించుకుని ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని శివాలయాలు కళకళలాడాయి. మహిళలు తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం భజనలు చేశారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, కవిటి గ్రామీణం, కంచిలి గ్రామీణం, మందస, వజ్రపుకొత్తూరు/గ్రామీణం

ప్రజల్లో మార్పు వస్తేనే అభివృద్ధి

❖ పలాస-కాశీబుగ్గ పురపాలికలో పారిశుద్ధ్యం ప్రధాన సమస్యగా ఉండటాన్ని గుర్తించాను. ఇంతకుముందు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించడంతో దీనిపై పూర్తి అవగాహన ఉంది. ఎమ్మెల్యే గౌతు శిరీష, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్య నిర్వహణలో మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తా.

❖ జంట పట్టణాల్లో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయి. సిబ్బంది ద్వారా తాగునీటి సరఫరాపై వివరాలు సేకరించా. రోజూ ఉదయం వార్డుల్లో తాగునీటి పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశా.. నేను కూడా ఆకస్మికంగా పరిశీలిస్తా.

– న్యూస్‌టుడే, పలాస

ముఖాముఖి

పుర ప్రజల్లో మార్పు వస్తేనే అభివృద్ధి సాధ్యమని, అధికార యంత్రాంగం, సిబ్బంది సమన్వయంతో పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు కృషి చేస్తానని పుర **కమిషనర్ ఇ.శ్రీనివాసులు** తెలిపారు. పురపాలక సంఘానికి ఉద్యోగోన్నతిపై కమిషనర్‌గా విచ్చేసిన ఆయన 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో మాట్లాడారు.

❖ ప్రభుత్వ సంక్షేమ పథకాలు బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉంది. ఎక్కడైనా అలసత్వం కనిపిస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం. ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పురమిత్ర వంటి యాప్‌లు ప్రవేశపెట్టింది. ప్రజలు వీటిని డౌన్‌లోడ్ చేసుకుంటే జవాబుదారీతనం పెరుగుతుంది. పురపాలక కార్యాలయం, సచివాలయ పరిధిలో సమస్యలపై ఫిర్యాదు చేస్తే పరిష్కారానికి కృషి చేస్తాం.

❖ సచివాలయ సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలి. సిబ్బంది హాజరు పరిశీలించి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో లేకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం.

❖ వీధి దీపాల నిర్వహణలో సిబ్బంది తక్కువగా ఉన్నట్లు గుర్తించాం. గతంలో ఈఈఎస్ఎల్ ఏజెన్సీ ద్వారా నిర్వహణ జరిగేది. శాఖల వారీగా సమీక్షలు నిర్వహించి పుర ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటాం.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9502198883 8008552704

సమస్య: పురుషోత్తపురం కాలనీలో బోరు పరిసరాలు ఇబ్బందికరంగా ఉన్నాయి. - **వి.వెంకటరావు, ఇచ్ఛాపురం**

సమాధానం: పరిశీలించి పరిసరాలు శుభ్రం చేయిస్తాం.

- పి.ఉపేంద్రకుమార్, ఎంఎస్ఐ, ఇచ్ఛాపురం

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

దీపాలు వెలిగాయ్

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం పుర పరిధి మూడో వార్డులో వీధి దీపాల సమస్యను పురాధికారులు పరిష్కరించారు. వార్డులో వీధి దీపాలు వెలగడం లేదని 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా స్థానికులు పురాధికారులకు నివేదించారు. దీనిపై కమిషనర్ నల్లి రమేష్ ఆదేశాల మేరకు ఏఈ కిశోర్ పర్యవేక్షణలో పుర సిబ్బంది సమస్యను పరిష్కరించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో కాపువీధిలో దీపాలు వెలిగాయి. ఇక్కడ దీపాలు వెలగడం లేదని ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు సిబ్బంది దీపాల కనెక్షన్లు సరిచేయడంతో వీధిలో వెలుగొచ్చింది. – న్యూస్‌టుడే, పలాస

బ్రహ్మోత్సవాల్లో ప్రదర్శనకు ఇచ్ఛాపురం కళాకారులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాల్లో శాస్త్రీయ నృత్య ప్రదర్శనకు ఇచ్ఛాపురం కళాకారులు ఎంపికయ్యారు. ఈ నెల 19, 21, 22 తేదీల్లో ప్రదర్శన ఇవ్వడానికి ఇచ్ఛాపురం వెంకటేశ్వర డాన్స్ అకాడమీ కళాకారులు డి.కావ్య, ఎన్.శైలు, పూజశ్రీ, జయలక్ష్మి, ఎ.శాంతారాణి, కె.జాగృతి, జూనియర్ కళాకారులు బి.లిఖిత, ఎ.దీపిక, పి.జైత్రీకాత్యాయిని, ఆర్.మధుశ్రీ, యు.పల్లవి, డి.సింధు, జె.జాహ్నవి, కె.చంద్రకళ, ఎ.సుజాత, ఎన్.హేమలత, బి.పూజ, డి.గాయత్రి, డి.అక్షయ ఎంపికయ్యారని అకాడమీ అధ్యక్ష, కార్యదర్శులు చిన్నాగురుస్వామి, జయలక్ష్మీపట్నాయక్ తెలిపారు. 19న అమ్మవారి వాహన సేవలో, 21న శిల్పారామంలో, 22న మహతి ఆడిటోరియంలో శాస్త్రీయ నృత్యప్రదర్శన చేయనున్నట్లు వివరించారు.

కన్నులపండువగా మహాదేవుని తిరువీధులు.. సోంపేట: సోంపేట శ్రీశయన సంఘం ఆధ్వర్యంలో పార్వతీ, మహాదేవుని సమేత నంది వాహనాల తిరువీధులు సోమవారం కనులపండువగా నిర్వహించారు. విజయదుర్గ ఆలయం నుంచి నింభాషిణీ దేవి ఆలయం వరకు ఈ యాత్ర సాగింది. మాజీ మంత్రి గౌతు శివాజీ, పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సోంపేట, బూరగాం, పలాసపురం, జింకిభద్ర తదితర శివాలయాలకు చెందిన ఉత్సవ మూర్తులను సంప్రదాయ పూజలతో తిరువీధులు నిర్వహించారు.

మురుగు కదలదు.. నీరు పారదు

తెలుకుంచిలో సాగునీటి పంట కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాలు నిల్వ ఉండటంతో పంట కాలువల్లో నీరు పారడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వ్యర్థాలు తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కల్పనను వివరణ కోరగా పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఏమరపాటుగా ఉంటే అంతే..

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఉదయపురం కూడలి వద్ద కల్వర్టుపై రంధ్రం ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే కూడలి కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. కల్వర్టును పరిశీలించి, మరమ్మతు పనులకు చర్యలు తీసుకుంటామని పుర ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస

వంతెన పునర్నిర్మించరూ

బెండిగేటు నుంచి పలాస వైపు వెళ్లే ప్రధాన బెండిగెడ్డపై ఉన్న రహదారి వంతెన శిథిలావస్థకు చేరుకుంది. ఏడేళ్ల కిందట ఇక్కడ రైల్వే అండర్ పాసేజ్ నిర్మాణం చేపట్టారు. అది ఈ వంతెన సమీపం వరకు చేరింది. గతంలో ఇక్కడ వంతెన పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు చేపట్టి వదిలేశారు. దీంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ జేఈ జగదీష్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

నివాసాలు పెరుగుతున్నా.. రోడ్డు వేయరా!

పురుషోత్తపురంలోని అర్హులైన లబ్ధిదారులకు గృహనిర్మాణానికి ఏపీ ఆదర్శ పాఠశాల సమీపంలో స్థలాన్ని కేటాయించారు. అక్కడ ఇళ్ల నిర్మాణం జోరుగా జరుగుతోంది. సరైన రోడ్డు లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బంది తప్పడం లేదు. ఈ విషయమై పుర కమిషనర్ రమేష్ స్పందిస్తూ.. కాలనీ ఏర్పాటు సమయంలో మౌలిక సదుపాయాలు కోసం గతంలో ప్రతిపాదించారని, వివిధ శాఖల ద్వారా పనులు జరగాల్సి ఉందని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పెచ్చులూడుతున్నాయ్.. మెట్లు ఊగుతున్నాయ్



తెలగంగువాడలోని రక్షిత తుపాను భవనం శిథిలావస్థలో ఉంది. గోడలు బీటలువారి శ్లాబు నుంచి పెచ్చులూడి పడుతున్నాయి. మెట్లు ఊగుతున్నాయి. గ్రామానికి మధ్యలో ఉండటంతో ఆ దారిలో నిత్యం జనం రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ తీర్మానిస్తే భవనాన్ని తొలగించేందుకు చర్యలు చేపడతామని ఆర్‌అండ్‌బీ జేఈ విక్రమ్ తెలిపారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

వన భోజనాలతో మానసిక ఆరోగ్యం

ఉసిరి చెట్టుకు పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తిక మాసంలో వన భోజనాల వల్ల భక్తి భావంతోపాటు మానసిక ఆరోగ్యం కలుగుతుందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. సోమవారం ప్రగడపుట్టుగలో కృష్ణ భార్గవ కళింగ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన భోజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం వనభోజనాలు చేశారు.

రైతు అభ్యున్నతే ధ్యేయం

జెండా ఊపి ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిరీష

వజ్రపుకొత్తూరు: కూటమి ప్రభుత్వం రైతు అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. వజ్రపుకొత్తూరు పీఏసీఎస్ కార్యాలయం వద్ద పీఏసీఎస్ అధ్యక్షుడు జలి సురేష్ చౌదరి ఆధ్వర్యంలో సుమారు రూ.28 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న అదనపు భవన నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని, దళారుల బారిన పడి మోసపోవద్దని హితవు పలికారు. ఎంపీడీవో రమేష్‌నాయుడు, తహసీల్దార్ సీతారామయ్య, విఠల్, అప్పారావు, శాంతారావు, ఉమామహేశ్వరరావు, సాంబమూర్తి, శశిభూషణ్, సూరి సిబ్బంది పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: స్త్రీశక్తి పథకం ద్వారా అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం సేవలు విజయవంతంగా కావడంతో మహిళల నుంచి మరింత ఆదరణ లభిస్తోందని ఎమ్మెల్యే శిరీష అన్నారు. వజ్రపుకొత్తూరు మండలం ఉద్దానం గుల్లలపాడు నుంచి పలాస వరకు ఆర్టీసీ బస్సు సేవలను సోమవారం ఆమె జెండా ఊపి ప్రారంభించారు. మహిళలతో కలిసి బస్సులో కొంతదూరం ప్రయాణించారు. సర్పంచి విజయలక్ష్మి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు హేమబాబు చౌదరి పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని ఆర్డీవో వెంకటేశ్ అన్నారు. రెవెన్యూ కార్యాలయంలో సోమవారం పీసీపీఎన్‌డీటీ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కానింగ్‌కు వచ్చే గర్భవతుల పేర్లు నమోదు చేయాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలన్నారు. నిబంధనలకు లోబడి ఫారం-ఎఫ్‌ను విధిగా పొందుపరచాలన్నారు. జిల్లా ఉప వైద్యాధికారిణి మేరీ కేథరిన్, వైద్యులు నాగ సుశీల, శివరంజని, సమన్వయకర్త రత్నకుమారి, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి.. పలాస: ప్రజాసమస్యలపై వచ్చే లబ్ధిదారులను పలుమార్లు తిప్పించుకోకుండా త్వరగా పరిష్కారం చూపేలా పనిచేయాలని పుర కమిషనర్ ఇ.శ్రీనివాసులు సూచించారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించగా రెండు సమస్యలొచ్చాయి. డీపీవో రవికుమార్, ఏఈ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

సేవాభావం గొప్పది

ఉమాగిరి పరిసరాలు శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

హరిపురం (మందస), న్యూస్‌టుడే: అన్నింటి కన్నా సేవాభావం గొప్పదని, విద్యార్థి దశ నుంచి అలవడాలని పితాతొలి, జిల్లుండ సర్పంచులు చింతాడ సుధ, శిష్టు కావ్యశ్రీ అన్నారు. మందస మండలం పితాతొలి, ఉమాగిరిలో బాలిగాం ఆదిత్య డిగ్రీ, ఇంటర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాలు సోమవారం ప్రారంభించారు. మొదటి రోజు వాలంటీర్లు ఆయా గ్రామాల్లో పరిసరాలు శుభ్రం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ పాల్గొన్నారు.

చదువుతోనే ప్రగతి

విద్యార్థులు చదువుల్లో రాణిస్తేనే ప్రగతి సాధించగలరని ప్రధానోపాధ్యాయుడు ఎం.సోమేశ్వరరావు అన్నారు. బూరగాం జడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ మేరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

తప్పు చేయొద్దు.. శిక్షకు గురికావొద్దు

ఇచ్ఛాపురం: మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాలు చేపట్టడం నేరమని, పదే పదే అదే తప్పుచేసి, శిక్షకు గురికావొద్దని ఇచ్ఛాపురం తహసీల్దారు ఎన్.వెంకటరావు హితవు పలికారు. ఇచ్ఛాపురం పరిధిలో వివిధ కేసుల్లో నేర నిరూపణ జరిగిన మద్యం గొలుసు దుకాణాల నిర్వాహకులకు సోమవారం కౌన్సెలింగ్ చేశారు. ఎక్సైజ్ సీఐ పీడీ ప్రసాద్ ఆధ్వర్యంలో 18 మందికి తహసీల్దారు వద్ద బైండోవర్ చేశారు. బైండోవర్‌ను అతిక్రమించి, నేరానికి పాల్పడితే రూ.లక్ష వరకు జరిమానా, కేసు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

ఉపాధ్యాయుడి మృతికి నివాళి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: జగతి జడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కవిటి గ్రామానికి చెందిన పాండవ కిరణ్ (46) కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ సోమవారం ఉదయం మృతి చెందారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులు ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు.

నాయకుల పరామర్శ

సోంపేట, న్యూస్‌టుడే: ఇటీవల మృతి చెందిన జింకిభద్రకు చెందిన సైని సుశీలమ్మ, సోంపేటకు చెందిన బత్తుల చంద్రయ్య కుటుంబ సభ్యులను సోంపేట ఎంపీపీ దాసు, సర్పంచి తామాడ పద్మావతి, వైకాపా నాయకులు సోమవారం పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన సుంకిడికి చెందిన బతకల జగదాంబ, రాణిగాం గ్రామానికి చెందిన దున్న అచ్చెమ్మ కుటుంబ సభ్యులను జడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, సర్పంచి జోగారావు పరామర్శించారు.

ఆర్థిక సాయం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: గొండ్యాలపుట్టుగలో ఇటీవల మరణించిన రమేష్‌కు ముగ్గురు చిన్నారులు ఉండటంతో జీఎస్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు సోమవారం రూ.6 వేలు ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

ఇరుకు రోడ్లు.. ఇక్కట్లు

సోంపేట ప్రధాన మార్గంలో ట్రాఫిక్ పరిస్థితి

– న్యూస్‌టుడే, సోంపేట

సోంపేటలో ప్రధాన రహదారి సహా ఇతర రోడ్ల విస్తరణకు నోచుకోవడం లేదు. దీంతో వ్యాపారాలు సక్రమంగా సాగక జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఉద్దానం గ్రామాలకు కేంద్రంగా ఉండటంతో విద్య, వైద్యం, నిత్యావసరాలు, ఇతర పనుల నిమిత్తం రోజూ వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. నివాస ప్రాంతాలు విస్తరిస్తున్నప్పటికీ రహదారుల అభివృద్ధి, మౌలిక వసతులు లేకపోవడంతో వ్యాపార, వాణిజ్యపరమైన కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయి.

ఇదీ పరిస్థితి

❖ సోంపేటలో ఇరుకు రోడ్లు, ట్రాఫిక్ ఇబ్బందులతో గ్రామీణ ప్రాంత ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఇచ్ఛాపురం, హరిపురం, కంచిలి, కొర్లాం తదితర ప్రాంతాల వైపు మొగ్గు చూపుతుండటంతో ఇక్కడ దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న కుటుంబాలకు ఉపాధి పరంగా అవస్థలు తప్పడం లేదు.

❖ ఎల్లమ్మ గుడి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వద్దకు కి.మీ. దూరం రావాలంటే వాహనాలకు గంట పడుతోంది. బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు రోడ్లపై నిలిపివేస్తుండటంతో పాదచారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిని ఆనుకుని పోలీసు స్టేషన్, తహసీల్దారు కార్యాలయ ప్రాంగణం, బ్యాంకులు, విద్యుత్తు ఉపకేంద్రం, ఇతర కార్యాలయాలు, ప్రధాన వ్యాపార సంస్థలు, దుకాణాలు ఉండటంతో ద్విచక్ర వాహనాలు ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారం నిలిపివేస్తున్నారు.

2017లో సోంపేట-బారువ రోడ్డు అభివృద్ధి, కాలువల నిర్మాణానికి రూ.6 కోట్లకు పైగా వ్యయం చేసినా విస్తరణ చేపట్టలేదు. అప్పట్లో అన్ని వర్గాలు ముందుకొచ్చినప్పటికీ ప్రజాప్రతినిధులు చొరవ చూపకపోవడంతో సాధారణ పనులతో సరిపెట్టేశారు. వైకాపా పాలనలో రూ.100 కోట్లతో సోంపేట విస్తరణ అంటూ హడావుడి చేసినా అమలుకు నోచుకోలేదు.

పర్యవేక్షణ కరవు

❖ సోంపేట ప్రధాన రహదారి విస్తరణకు ఐదు దశాబ్దాలుగా ప్రయత్నాలు చేయడం తప్ప కార్యాచరణ చేపట్టకపోవడంతో కొత్తగా వ్యాపార, వాణిజ్య సంస్థలు ఏర్పాటు చేయకపోగా పాతవి మూసివేస్తున్నారు. విస్తరణ పేరిట నిధులు వ్యయం చేయడం తప్ప రోడ్డు వెడల్పు పెంచలేదు. ప్రస్తుతం 25 అడుగుల నుంచి 35 అడుగుల మేర వెడల్పు ఉంది. రద్దీ ప్రాంతాల్లో 25 అడుగులే ఉండటంతో ప్రజలకు యాతన తప్పడం లేదు.

❖ కంచిలి రైల్వే పై వంతెన నుంచి కొర్లాం జాతీయ రహదారి వరకు 100 అడుగుల మేర వెడల్పుతో విస్తరణ చేపట్టడానికి నిధులు మంజూరయ్యాయంటూ ప్రచారం చేసినా ప్రయోజనం లేకపోయింది. 'సోంపేట ప్రధాన రహదారి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తామ'ని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు.

మహిళా సమాఖ్య కార్యవర్గ ప్రమాణస్వీకారం

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులందరికీ చేరేలా, సభ్యులందరూ ఆర్థికంగా ఎదిగేలా తోడ్పడతామని 11, 13వ వార్డుల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం పేర్కొంది. స్థానిక కేజీబీవీ ఆవరణలో సోమవారం 13వ వార్డు సమాఖ్య పరిధిలోని మహిళా సంఘాల సభ్యులతో మహాజన సభ నిర్వహించారు. ఈ సమావేశానికి పురాధ్యక్షురాలు పిలక రాజలక్ష్మి, తెదేపా వార్డు బాధ్యులు ఆర్.జానకిరామ్‌రెడ్డి, నాయకులు వెంకటరమణ, హైమావతి పాల్గొన్నారు. సంఘాల సభ్యులు తమ సమస్యలు వివరించారు. అనంతరం జరిగిన మహిళా సమాఖ్య ఎన్నికల్లో అధ్యక్ష, కార్యదర్శులుగా లోపింటి రోహిణి, లండ నీలవేణి, ఉపాధ్యక్షురాలిగా ఆశి బాల, సంయుక్త కార్యదర్శిగా దుర్గాశి రమ్య, కోశాధికారిగా బడే మీనాకుమారి ఎన్నికయ్యారు. 11వ వార్డులో జరిగిన సమాఖ్య సమావేశంలో వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి, జనసేన నాయకుడు కలియా పాల్గొన్నారు. మెప్మా టీఎంసీ మేనేజర్ భాస్కరరావు, పట్టణ ఆర్పీ రవికుమారి, సీవో సంతోష్ సమావేశాన్ని నిర్వహించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కవిటి, న్యూస్‌టుడే: బొరివంక ఉపకేంద్రం పరిధిలో 11కేవీ ఫీడర్ నందు మరమ్మతు పనుల నిమిత్తం బుధవారం బొరివంక, గుడ్డివీధి, బొగిడియాపుట్టుగ, మునిపుట్టుగ, దూగానపుట్టుగ, కొర్రాయిపుట్టుగ, తుంగానపుట్టుగ గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పలాస విద్యుత్తుశాఖ ఈఈ జి.యజ్ఞేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎయిడ్స్ రహిత సమాజం నిర్మిద్దాం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎయిడ్స్, టీబీ రహిత సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జోనల్ సూపర్‌వైజర్ పి.సుధాకర్ అన్నారు. సోమవారం బసవకొత్తూరులో చైల్డ్ ఫండ్, ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది సమావేశం నిర్వహించారు. 48 మందికి హెచ్ఐవీ రక్త పరీక్షలు చేశారు. సర్పంచి వాసుదేవరావు, ఎంపీటీసీ సభ్యుడు సంతోష్ పట్నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యంతరాలుంటే తెలియజేయండి

సోంపేట: ఈ-పంట నమోదులో సవరణలు, అభ్యర్థనలుంటే వీఏఏలకు తెలియజేయాలని ఏవో నరసింహమూర్తి అన్నారు. సోమవారం 2025 ఖరీఫ్ ముసాయిదా జాబితాను బారువ, బారువపేట, పలాసపురం, పాలవలస, పొత్రకొండ, మాలగోవిందపురం, గొల్లగండి, గొల్లూరు, మామిడిపల్లి ఆర్ఎస్‌కేల్లో ప్రదర్శించారు. వీఆర్వోలు భగీరథి, సత్యం, నీటి సంఘం అధ్యక్షుడు కామేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట రూపశిల్పి చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ముద్రించిన పుస్తకాన్ని నవంబరు 19న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించనున్నామని, ఆ సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు బొడ్డపాడులో సభకు సంబంధించిన గోడపత్రిక, కరపత్రాలు సోమవారం ఆవిష్కరించారు. గొరకల బాలకృష్ణ, జుత్తు వీరాస్వామి, వినోద్, కుసుమ, ఈశ్వరమ్మ, జానకమ్మ, గోపి, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అగ్నిమాపకాధికారికి గాయాలు

సోంపేట, న్యూస్‌టుడే: ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొనడంతో సోంపేట అగ్నిమాపకాధికారి కె.సూర్యారావు తీవ్ర గాయాలపాలయ్యారు. వివరాల్లోకి వెళ్తే సోంపేటలో నివాసముంటున్న సూర్యారావు సోమవారం ఇంటి నుంచి అగ్నిమాపక కేంద్రానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం బలంగా ఢీకొంది. దీంతో అధికారి తల, చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడికి సోంపేట సామాజిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించారు. ఎస్సై లోవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి... పలాస: ప్రతి ఒక్కరికీ తమ దైనందిన జీవితంలో ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని పలాస స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ కె.అర్జునరావు అన్నారు. పలాస ఎస్బీఐ ఆధ్వర్యంలో సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికవర్ వైద్యుడు అశోక్‌కుమార్, క్లస్టర్ సేల్స్ మేనేజర్ వెంకట గిరిబాబు పాల్గొన్నారు.

వ్యర్థాల తొలగింపు..

అధ్వానంగా తయారైన పలాసపురం మంచినీటి కోనేరు ఎట్టకేలకు మెరుగుపడింది. గ్రామస్థుల మంచినీటి అవసరాలు తీర్చే ఈ నీటి వనరులో గుర్రపుడెక్క, పొదలు పెరిగిపోవడంతో మంచినీటి వినియోగానికి ఇబ్బందులు తలెత్తాయి. సర్పంచి తడక జోగారావు సోమవారం కూలీలను ఏర్పాటు చేసి చెరువులో గుర్రపుడెక్క, ఇతర వ్యర్థాలు తొలగించడంతో చెరువు మెరుగుపడింది. ఈ క్రమంలో బ్లీచింగ్‌తో నీటిని శుభ్రపరిచే చర్యలూ చేపట్టారు. – న్యూస్‌టుడే, సోంపేట

ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

సోంపేట: బిరుసువాడలో ఆక్రమణలకు గురైన 6 ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని తెదేపా నాయకులు, రైతు ప్రతినిధులు డిమాండు చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ అప్పలస్వామికి వినతిపత్రం అందజేశారు. ఆక్రమణలతో దిగువనున్న పంటపొలాలకు సాగునీటి ఇబ్బందులు తప్పడం లేదని వివరించారు. కోదండరామస్వామి ఆలయ ఛైర్మన్ ఆనంద్, తెదేపా మండల ఉపాధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై శిక్షణ

ఇచ్ఛాపురం గ్రామీణం, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించాలని ఇచ్ఛాపురం, కవిటి ఎంపీడీవోలు ప్రభాకరరావు, త్రినాథ్ అన్నారు. ఇచ్ఛాపురం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కవిటి ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

(c) eenadu

టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

ప్రతీ సమస్యకు పరిష్కారం

ప్రజాదర్బార్‌లో సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: ప్రజాదర్బార్ దృష్టికి వస్తున్న ప్రతీ సమస్యకు పరిష్కారం చూపుతామని, ఇందుకు అధికారులు పక్కాగా చర్యలు తీసుకోవాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. నిమ్మాడలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు మంత్రికి వినతులు సమర్పించారు. వాటిని శాఖల వారీగా గుర్తించి అధికారులకు తెలియజేశారు. పలువురు ఉపాధి కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

పాతపట్నం మండల కేంద్రంలో సోమవారం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. జనసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ కొరికాన రవికుమార్, నియోజకవర్గ నాయకురాలు కొరికాన భవానీ, పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు. భజనలు నిర్వహించారు. అనంతరం అన్నదానం జరిగింది. – న్యూస్‌టుడే, పాతపట్నం

ముక్కంటి.. శరణుకోరి

విశేష అలంకరణలో బుడితి రామలింగేశ్వరుడు

రావివలస మల్లన్న దర్శనానికి చెరువు గట్టు మార్గంలో తరలివస్తున్న భక్తులు

కార్తిక మాస చివరి సోమవారం సందర్భంగా శైవ క్షేత్రాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ★ రావివలసలోని ఎండల మల్లికార్జునస్వామి క్షేత్రంలో టికెట్లు ఇవ్వకుండా ప్రత్యేక క్యూలైన్లలో ప్రసాదం విక్రయాలు చేపడుతుండటంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ విషయాన్ని దేవదాయశాఖ ఈవో జి.గురునాథరావు వద్ద ప్రస్తావించగా.. భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్లలో టికెట్ విధానం పెట్టలేదన్నారు. ★ శ్రీముఖలింగేశ్వరస్వామి ఆదాయం రూ.1,20,935 వచ్చినట్లు ఈవో ఏడుకొండలు తెలిపారు. వీటిని స్వామి పేరున బ్యాంకులో జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. – న్యూస్‌టుడే బృందం

మల్లన్న క్షేత్రంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు దంపతులు

కొండరాగోలు శివాలయం వద్ద సామూహిక రుద్రాభిషేకాలు

పరిస్థితులు ఎలా ఉన్నా పతకమే లక్ష్యం

● జాతీయస్థాయిలో రాణిస్తున్న టెక్కలి క్రీడాకారులు

టెక్కలికి చెందిన పలువురు ఆటగాళ్లు వివిధ క్రీడల్లో సత్తా చాటుతున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్థానికంగా సరైన సదుపాయాలు లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు వంటి అవరోధాలు ఎదురైనా నిరంతర సాధనతో లక్ష్యం వైపు దూసుకెళ్తున్నారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

తైక్వాండోలో మెరిసిన తపస్వి

మెండ తపస్వి తైక్వాండోలో పతకాల పంట పండిస్తోంది. స్థానిక ఆర్‌సీఎం పాఠశాలలో ప్రస్తుతం 8వ తరగతి చదువుతోంది. టెక్కలి ఎన్టీఆర్ క్రీడావికాస కేంద్రం శిక్షకుడు నర్సిపురం శేఖర్ శిక్షణలో రాటుదేలుతోంది. రేపల్లెలో ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడల్లో స్వర్ణం సాధించింది. వచ్చే ఏడాది జనవరిలో పంజాబ్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. మధ్యప్రదేశ్‌లో రెండు సార్లు, దిల్లీ, రాజస్థాన్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ఇప్పటి వరకు పాల్గొంది. 2023- 24లో దిల్లీలో జరిగిన జాతీయ పోటీల్లో బంగారు పతకాన్ని సైతం దక్కించుకుంది. ఏషియన్ ఒలింపిక్స్‌లో ఆడటమే తన లక్ష్యమని తెలిపింది.

కబడ్డీ.. కబడ్డీ..

దండుపాటి సాయిజశ్వంత్ కబడ్డీలో ప్రతిభ కనబరుస్తున్నాడు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఈనెల 7 నుంచి కడపలో జరిగిన అసోసియేట్ మీట్‌లో జిల్లా తరఫున బరిలో దిగి ఔరా అనిపించాడు. ఈనెల 21 నుంచి కర్నూలులో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఇప్పటివరకు మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో జరిగిన జాతీయ, గుంటూరు, బాపట్ల, కడపలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లోనూ పాల్గొన్నాడు. నిరుపేద కుటుంబమైనా.. నాలుగేళ్లగా శిక్షకుడు నీలయ్య ప్రోత్సాహంతో సాధన చేస్తున్నాడు.

పరుగు పందెంలో సత్తా

గజరావు అనూష పరుగు పందెంలో సత్తా చాటుతోంది. ప్రస్తుతం స్థానిక జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. గతనెల 22, 23 తేదీల్లో ఏలూరు జిల్లాలో జరిగిన 3, 4 కి.మీ. పరుగుపందెంలో ప్రతిభ చూపడంతో ఈనెల 26 నుంచి హరియాణాలో జరగనున్న జాతీయ పోటీలకు అర్హత సాధించింది. శిక్షకుడు శ్రీనివాసరావు వద్ద స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏడాది నుంచి సాధన చేస్తోంది. జాతీయస్థాయిలో సత్తాచాటి క్రీడా కోటాలో ఎంబీబీఎస్ సీటు దక్కించుకుంటానని చెబుతోంది.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: నందిగాం మండలం వల్లభరాయపాడు పంచాయతీలోని వల్లభరాయపాడు, మణిగాం, పాలూరు గ్రామాల రైతులకు రబీలో సాగు చేయడానికి వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయాలి. - ఖగేశ్వరరావు, వల్లభరాయపాడు

★ మరో రెండు రోజుల్లో విత్తనాలు పంపిణీ చేస్తాం - పి.శ్రీకాంత్‌వర్మ, వ్యవసాయాధికారి, నందిగాం – న్యూస్‌టుడే, నందిగాం

వైభవంగా రాజ శ్యామల యాగం

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: లక్ష్మీనర్సుపేట గ్రామంలోని బంగారుతల్లి ఆలయంలో నవచండీ సహిత రాజ శ్యామల యాగం వైభవంగా జరుగుతోంది. ఇందులో భాగంగా సోమవారం పారాయణం, సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మంగళవారం మహా అన్నదానం చేపడుతున్నట్లు నిర్వాహకులు చంద్రశేఖర్‌రాజు, పాండురాజు, శ్రీనివాసరావురాజు తెలిపారు.

నియంత్రిక.. ప్రమాద ఘంటిక



హిరమండలం పరిధి కల్లట గ్రామంలో విద్యుత్తు నియంత్రిక చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. రక్షణ కంచె లేకపోవడం, గృహాలకు దగ్గరగా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తక్షణమే సమస్యను పరిష్కరిస్తామని సంబంధిత శాఖ ఇన్‌ఛార్జి ఏఈ వెంకటేశ్వరరావు అన్నారు. – న్యూస్‌టుడే, హిరమండలం

అంగన్‌వాడీ కేంద్రం.. అధ్వానం

నందిగాం మండలం దిమిలాడ పంచాయతీ లింగాలపాడు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం పరిస్థితి అధ్వానంగా మారింది. దీన్ని శిథిలమైన పాఠశాల భవనంలో నడుతున్నారు. వరండాను స్థానికులు సొంత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. కేంద్రానికి వెళ్లేందుకు సైతం సరైన దారి లేదని చిన్నారుల తల్లిదండ్రులు వాపోతున్నారు. సిబ్బందికి తెలియజేస్తామని పంచాయతీ కార్యదర్శి దిల్లీశ్వరరావు చెప్పారు. – న్యూస్‌టుడే, నందిగాం

పునాదులు దాటని పనులు

కొత్తూరులోని రైతు సేవా కేంద్రం పనులు పునాదులు దాటలేదు. స్థానిక పశు సంవర్ధక శాఖ పీడీ కార్యాలయం ఆవరణలో ఐదేళ్ల క్రితం నిర్మాణం ప్రారంభించారు. అనంతరం పట్టించుకునే వారే లేకపోవడంతో ఎటువంటి పురోగతి లేదు. సిబ్బంది పరాయి పంచన విధులు నిర్వహిస్తున్నారు. దీనిపై వ్యవసాయాధికారి స్వర్ణలత మాట్లాడుతూ.. సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

దయ చూపండి.. దారి మార్చండి

రాళ్లు తేలిన రహదారిపై ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని చంగుడి గ్రామస్థులు సోమవారం నిరసన తెలియజేశారు. ఈ మార్గం పనులు ఆరు నెలల క్రితం ప్రారంభించారు. కంకర వేసిన తర్వాత నిలిపివేశారు. సీపీ సన్యాసినాయుడు, ఎస్ఏ హేమసుందరరావు ఆందోళన చేసిన వారితో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే గోవిందరావు ప్రజల సమస్యను వివరించారు. ఇబ్బందులు తీర్చాలని కోరారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

గోడు వినండి.. గొంతు తడపండి

మెళియాపుట్టి మండలం హీరాపురంలో 120కి పైగా కుటుంబాలు ఉంటున్నాయి. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా గ్రామంలో తాగునీటి పథకం నిర్మాణానికి రూ. 19.20 లక్షలు మంజూరు చేశారు. రెండేళ్ల కిందట పనులు ప్రారంభించి, మధ్యలో వదిలేశారు. దీంతో బావి, చేతిపంపులపై ఆధారపడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. గుత్తేదారుతో మాట్లాడతామని గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారి ఉదయ్‌భాస్కర్ తెలిపారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

అక్రమ కేసులకు బెదరం

పోలాకి, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైకాపా చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొంటున్న పోలాకి జడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్యను అరెస్టు చేయడం దారుణమని ఆ పార్టీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం కోడూరు ఉన్నత పాఠశాల సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.

సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి

నరసన్నపేట, న్యూస్‌టుడే: యువకులు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఎంఈవో పి.దాలినాయుడు సూచించారు. స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం ఇందిరానగర్‌లో నిర్వహించిన ఎస్ఎస్ఎస్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కళాశాల డైరెక్టర్ సీహెచ్. దుర్గాప్రసాద్, ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు ఉన్నారు.

ప్రజల్ని మభ్యపెట్టడం సరికాదు

నరసన్నపేట, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు ప్రజలను మభ్యపెట్టే విధంగా వ్యవహరించడం సరికాదని తెదేపా నాయకులు అన్నారు. నరసన్నపేటలో తెదేపా కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించి వైకాపా తీరును ఎండగట్టారు. నియోజకవర్గ కన్వీనరు బగ్గు అర్చన, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ అధ్యక్షుడు రోణంకి కృష్ణం నాయుడు పాల్గొన్నారు.

నేడు సర్పంచులకు అవగాహన సమావేశం

పోలాకి: మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం సర్పంచులు, ఉప సర్పంచులకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. పంచాయతీల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సూచనలు ఇవ్వనున్నట్లు చెప్పారు.

సారవకోటకు స్వచ్ఛ రథం

సారవకోట, న్యూస్‌టుడే: మండలానికి త్వరలోనే స్వచ్ఛ రథం వస్తుందని, ఇందులో ఉల్లిపాయలు, దుంపలు, ఇతర నిత్యావసర సరకులుంటాయని, కావాల్సిన వారు పాత అట్టలు, పుస్తకాలు, ప్లాస్టిక్, ఇనుము వంటి వస్తువులు ఇచ్చి పొందవచ్చని ఎంపీడీవో మోహన్‌కుమార్ పేర్కొన్నారు. మండల సమావేశ భవనంలో సోమవారం పారిశుద్ధ్యంపై సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యదర్శులతో సమావేశమయ్యారు.

ఎక్కువ కేసుల రాజీకి సహకరించండి

న్యాయవాదులకు సూచనలిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి నిర్మల

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: డిసెంబరు 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో వీలైనన్ని ఎక్కువ కేసుల రాజీకి అంతా సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల కోరారు. సోమవారం స్థానిక కోర్టుల పరిధిలోని న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. రాజీ మార్గమే రాజ మార్గమని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పినకాన అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: రావివలసలోని ఓ గ్రానైట్ క్వారీలో పనిచేస్తున్న కార్మికుల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని జిల్లా గ్రానైట్ మైన్స్ వర్కర్స్ యూనియన్ నాయకుడు నంబూరు షణ్ముఖరావు డిమాండు చేశారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సమావేశం అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్మికులు భైరాగి, సూర్యనారాయణ, వెంకటరావు, నాగేష్, నర్సింహులు, కృష్ణ పాల్గొన్నారు.

టెక్కలిలో నిరసన వ్యక్తంచేస్తున్న గ్రానైట్ కార్మికులు

కుష్ఠు వ్యాధి సర్వేలో నిర్లక్ష్యం వద్దు

నరసన్నపేట, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధిగ్రస్థులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న ఎల్సీడీసీ సర్వే నిబద్ధతతో చేయాలని జిల్లా అదనపు డీఎంహెచ్‌వో తాడేల శ్రీకాంత్ సూచించారు. కోమర్తి కాలనీలో సర్వే తీరును సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఈనెల 30 వరకు 2,234 బృందాలు సర్వే చేస్తున్నట్లు చెప్పారు.

కోమర్తిలో సర్వేను పరిశీలిస్తున్న అదనపు డీఎంహెచ్‌వో శ్రీకాంత్

నమ్మకంతోనే బ్యాంకుల అభివృద్ధి

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఖాతాదారుల నమ్మకంతోనే బ్యాంకుల మనుగడ ఆధారపడి ఉందని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు సీనియర్ రీజనల్ మేనేజర్ రవికుమార్ గుప్త అన్నారు. స్థానిక కామేశ్వరి కాంప్లెక్స్‌లో సోమవారం నరసన్నపేట కొత్త బ్యాంకు శాఖను ఆయన ప్రారంభించారు. బ్రాంచి మేనేజర్ గోరు పద్మిని, రైసు మిల్లర్ల సంఘం అధ్యక్షులు ఊణ్న భార్గవ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు ఆహ్లాదకరంగా ఉండాలి

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ విమల

జలుమూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండాలని మాతా శిశు సంక్షేమ శాఖ పీడీ ఐ.విమల అన్నారు. పెద్ద దూగాం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. మూడు కేంద్రాలు పాఠశాలకు తరలించడంపై లబ్ధిదారులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి ఫిర్యాదు చేశారు. దీనిపై పీడీ విచారణ నిర్వహించి లబ్ధిదారులతో మాట్లాడారు. సీడీపీవో సీహెచ్. వంశీప్రియ, నోడల్ అధికారిణి పి.మణెమ్మ, పర్యవేక్షకురాలు మనోహరి పాల్గొన్నారు.

ఉద్యోగ కల్పనే లక్ష్యంగా అడుగులు

పోలాకి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, చిత్రంలో అర్చన

పోలాకి, పాతపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా విశాఖలో నిర్వహించిన సదస్సు విజయవంతమైందని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. మంగళవారం కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ కన్వీనర్ అర్చన పాల్గొన్నారు. ★ కూటమి ప్రభుత్వం నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం శుభ పరిణామమని ఎమ్మెల్యే గోవిందరావు అన్నారు. పాతపట్నంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ మండలాధ్యక్షుడు పైల బాబ్జీ ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం 75 ఎకరాలు

సారవకోట, న్యూస్‌టుడే: మండలంలో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం 75 ఎకరాలుగా అధికారులు నిర్ణయించారని, మూడు నెలల్లో ఈ లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఉద్యానవనశాఖ ఏడీ సీహెచ్.చంద్రశేఖర్ సూచించారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో సోమవారం వ్యవసాయ సహాయకులతో మాట్లాడారు. ఉద్యానశాఖాధికారిణి ఎం.మంగమ్మ పాల్గొన్నారు.

NAME CLARIFICATION

I, APPARAO MAVURU also known as APPALASWAMY MAVURU, son of Mallayya Mavuru (Late), residing at 1-50, New Street, Korasavada, Srikakulam District, PIN 532214, In some documents My name is recorded As APPALASWAMY MAVURU and in some documents my name is recorded As APPARAO MAVURU Above names APPALASWAMY MAVURU and APPARAO MAVURU refer to one and the same person vide affidavit dated 24-10-2025

CHANGE OF NAME

I, BODDAPATI AMALA (New Name), D/o. Boddapati Madhavarao, W/o. MOGIPALPTI SANKARARAO, previously called MOGILIPATI ANUSHA (Old Name) residing at D.No: 5-27, Main Veedhi, Bellukola Vill, Nowgam Post, Nandigam (M), Srikakulam District, Andhra Pradesh. Now changed my name from MOGILIPATI ANUSHA to BODDAPATI AMALA. Henceforth I will be called as BODDAPATI AMALA W/o. Late MOGILIPATI SANKARARAO (New Name) for all purposes.

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరగాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పేర్కొన్నారు. ఎల్ఎన్‌పేట మండలం టి.కృష్ణాపురం సచివాలయం పరిధిలో సోమవారం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతీ గింజ కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి లావేటి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ- పంట నమోదు జాబితాల ప్రదర్శన

నందిగాం, న్యూస్‌టుడే: మండలంలో ఉన్న 22 రైతుసేవా కేంద్రాల్లో ఈ- పంట నమోదు జాబితాలను సోమవారం ప్రదర్శించినట్లు వ్యవసాయాధికారి శ్రీకాంత్‌వర్మ పేర్కొన్నారు. ఈ జాబితాలో తప్పులుంటే అన్నదాతలు రైతుసేవా కేంద్రాల్లోని సిబ్బందిని సంప్రదించాలని ఆయన సూచించారు.

అధికారంలోకి వచ్చాక ఎవర్నీ విడిచిపెట్టం

మాట్లాడుతున్న తిలక్

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: మళ్లీ అధికారంలోకి వచ్చాక ఎవర్నీ విడిచిపెట్టేది లేదని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ హెచ్చరించారు. సోమవారం స్థానిక వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాపుగోదాయవలసలో ఆదివారం నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఉద్దేశపూర్వకంగానే గందరగోళం సృష్టించారని ఆరోపించారు. మంత్రి అచ్చెన్నాయుడు ప్రోద్బలంతోనే తెదేపా శ్రేణులు దాడికి యత్నించారని మండిపడ్డారు. పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్తే గంటలకొద్దీ నిరీక్షించేలా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. నందిగాం ఎంపీపీ శ్రీరామ్మూర్తి, సంతబొమ్మాళి జడ్పీటీసీ సభ్యుడు వసంతరెడ్డి పాల్గొన్నారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి

మెళియాపుట్టి గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు

మెళియాపుట్టి, టెక్కలి పట్టణం, నందిగాం, కొత్తూరు, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. సోమవారం పలుచోట్ల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. టెక్కలిలో ప్రధానోపాధ్యాయుడు దాశరథి, గ్రంథ పాలకురాలు బి.రూపవతి పాల్గొన్నారు. నందిగాంలో గ్రంథ పాలకుడు సత్తారు ఉదయకిరణ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ★ విద్యార్థి దశ నుంచే పోటీతత్వం అలవర్చుకోవాలని ఎంఈవోలు దేవేంద్రరావు, పద్మనాభరావు అన్నారు. మెళియాపుట్టి శాఖా గ్రంథాలయంలో చేపట్టిన వారోత్సవాల్లో వారు పాల్గొన్నారు. కొత్తూరులో గ్రంథాలయాధికారిణి ఇందిర ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు.

విద్యార్థులకు పోటీలు

కొత్తూరు, న్యూస్‌టుడే: ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని దళిత మహాసభ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టొంపల తిరుపతిరావు, నాగభూషణ రావు, విశ్రాంత ఎంఈవో బి.శ్రీనివాసరావు కోరారు. కొత్తూరు, నివగాం, మెట్టూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను సోమవారం కలిశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని, తాము బహుమతులను అందిస్తామని ఉపాధ్యాయులతో చర్చించారు.

బరి తెగించారు.. రూపురేఖలు మార్చారు

– న్యూస్‌టుడే, నందిగాం


కొత్త చెరువు గర్భం, గట్టు చదును చేసి సాగు చేపడుతున్న అక్రమార్కులు

నందిగాం మండలం నరేంద్రపురం పంచాయతీ సుభద్రాపురం గ్రామానికి సమీపంలో సర్వే నంబరు 270లో సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో కొత్త చెరువు ఉంది. దీని ద్వారా 70 మంది దళిత రైతులకు చెందిన సుమారు 90 ఎకరాలకు సాగు నీరందుతోంది. ల్యాండ్ సీలింగ్ (ఎల్‌సీ) ప్రకారం ఈ చెరువును భూములుగా మార్చేందుకు కొంత మంది ప్రయత్నించగా దళితులు అడ్డు చెప్పారు. 2009లో రూ.4 లక్షలతో ఈ కాసారాన్ని అభివృద్ధి చేశారు.

అధికారులతో కుమ్మక్కు

2020లో 10 మంది అక్రమార్కులు పొక్లెయిన్లతో చెరువును పొలాలుగా మార్చారు. అధికారులకు ముడుపులు అందడంతో వారు మిన్నకుండి పోయారని అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి. తహసీల్దారు, ఆర్డీవో, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని దళిత రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. 2024 అక్టోబర్‌లో ఒకరోజు అర్ధరాత్రి సమయంలో చెరువు చప్టా, మదుములను గుర్తు తెలియని వ్యక్తులు బాంబులతో పేల్చేశారు. అయినా అధికారుల్లో చలనం లేదని అన్నదాతలు వాపోతున్నారు. మరోవైపు ఆఫ్‌షోర్ జలాశయం ద్వారా ఈ తటాకానికి సాగునీరు అందజేసేందుకు ప్రణాళికలు రూపొందించడం గమనార్హం. ఇటీవల రెవెన్యూ అధికారులు రీసర్వే చేసేందుకు క్షేత్రస్థాయికి వెళ్లగా అక్రమార్కులు సాగు చేస్తున్న భూములు కొత్త చెరువుగానే చూపిస్తున్నాయి. అయినా అధికారులు చర్యలు తీసుకోవడానికి ఎందుకు ముందుకెళ్లడం లేదో తెలియని పరిస్థితి.

చర్యలు తీసుకోవాలి

కొత్త చెరువు కింద 2 ఎకరాల్లో సాగు చేపడుతున్నాను. వర్షాభావంతో ఈ ఏడాది ఆలస్యంగా నాట్లు వేశాను. చెరువులో నీరు నిల్వ ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. సమస్యపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందించడం లేదు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి. – బంగారి శివాజీ, సుభద్రాపురం

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం

సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో చెరువును పరిశీలిస్తాం. వాస్తవాలు గుర్తిస్తాం. ఆక్రమణలు నిజమని తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. – పి.సోమేశ్వరరావు, తహసీల్దారు, నందిగాం

వైద్య విద్య ప్రైవేటు పరం చేయడం తగదు

కొత్తూరు, న్యూస్‌టుడే: వైద్య విద్య ప్రైవేటు పరం చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. కంఠమానుగూడ గ్రామంలో సోమవారం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించడంతో కూటమి సర్కార్ విఫలమైందన్నారు. ఎంపీపీ సావిత్రి, నాయకులు సూర్యనారాయణ, ఆనందరావు పాల్గొన్నారు.

కరపత్రాలు ప్రదర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఇతరులు

(c) eenadu

ప్రారంభానికి ఎదురుచూపులు..

పొందూరు మండలం బానాం గ్రామంలో సచివాలయ భవనం నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం సేవలందిస్తున్న భవనం ఇరుకుగా ఉండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని పూర్తిచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా ప్రస్తుతం కోర్టులో కేసు ఉండటంతో పనులు నిలిపివేశామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

తెరపై ఈనాడు

● మారుతి: లవ్ ఓటీపీ, నువ్వొస్తానంటే నేనొద్దంటానా ● కిన్నెర: సంతాన ప్రాప్తిరస్తు ● కీర్తన: ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో ● కీర్తిక: ది గర్ల్‌ఫ్రెండ్ ● ఎస్‌వీసీ(రామలక్ష్మణ): కాంత ● సూర్యమహల్: శివ ● సన్‌మ్యాక్స్: జిగ్రీస్ ● సరస్వతి: మాస్ జాతర

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

?: సమస్య: కృష్ణాపురం నుంచి ఆమదాలవలస పట్టణంలోకి వెళ్లే ప్రధాన రహదారిలో వీధి దీపాలు వెలగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. – రాజేష్, స్థానికుడు

● సమాధానం: దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. జాన్సన్, పుర ఏఈ, ఆమదాలవలస

?: మెట్టక్కివలసకు వెళ్లే ప్రధానమార్గం గుంతలమయంగా మారింది. హరిణి, స్థానికురాలు

● కాలువతో కూడిన సీసీ రహదారులు ఏర్పాటు చేస్తున్నాం. టి.రవి, పుర కమిషనర్, ఆమదాలవలస

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

పేదల సంక్షేమమే కూటమి ధ్యేయం

ఎచ్చెర్ల: తోటపాలెంలో సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

జి.సిగడాం, ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. జి.సిగడాం మండలం బాతువ గ్రామంలో నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన రూ.2,10,000 చెక్కులను పంపిణీ చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పనిచేస్తున్నాయన్నారు. అనంతరం బాతువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. వాండ్రంగి గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదంలో కాలిపోయిన పర్నీచర్, మొబైల్ దుకాణాలను పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు కుమరాపు రవికుమార్, బాతువ సర్పంచి డబ్బాడ కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

● ఎచ్చెర్ల మండలం తోటపాలెంలో ఆరుగురు లబ్ధిదారులకు రూ.6 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే ఈశ్వరరావు అందజేశారు. డీసీఎంఎస్ అధ్యక్షుడు చౌదరి అవినాష్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వరరావు, కూటమి నేతలు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రకు పెట్టుబడుల వెల్లువ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులు దిశను మార్చే చరిత్రాత్మక వేదికగా విశాఖ సీఐఐ సదస్సు నిలిచిందని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. సోమవారం నియోజకవర్గ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర, రాయసీమ ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చే విధంగా మంత్రి లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. అంచనాలకు మించి పరిశ్రమలు రాష్ట్రం వైపు మొగ్గు చూపడంలో సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు.

తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే



● డయల్ యువర్ కమిషనర్‌లో పి.వి.వి.డి. ప్రసాదరావు

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ పి.వి.వి.డి. ప్రసాదరావు అన్నారు. సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు వీధి కుక్కల బెడద, పారిశుద్ధ్యం, తాగునీరుతోపాటు ఇతర సమస్యలను నగరపాలక సంస్థ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వారితో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

? బలగమెట్టు అభయాంజనేయ స్వామి ఆలయం సమీపంలో మురుగు కాలువలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం, శ్రీ శయన భవనం ఎదురుగా కాలువలపై పలకలు ఏర్పాటుచేయాలి. – టి.సురేష్‌కుమార్, బలగ

● పూడిక తొలగింపుతోపాటు కాలువలపై పైకప్పులు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తాం.

? కలెక్టర్ బంగ్లా ప్రాంతంలో కుక్కల గుంపు ఇబ్బందులకు గురిచేస్తోంది. – ప్రభాకర్, పాతశ్రీకాకుళం

● కుక్కలను పట్టుకుని కు.ని.శస్త్ర చికిత్స చేస్తాం.

? కాకివీధిలో చిరుబండారాలు తయారు చేస్తున్న నిర్వాహకులు వరిపొట్టు ఇతర వ్యర్థాలను ఉపయోగిస్తుండటంతో వాటి నుంచి వచ్చే పొగ వల్ల ఇబ్బంది పడుతున్నాం.– మహమ్మద్ షరీఫ్ ఖాన్, కాకివీధి

● పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

? సాయినగర్ కుమ్మరివీధిలో సీసీ రహదారి నిర్మించండి. – శ్యాం సుందర్, సాయినగర్,

● ప్రతిపాదనలు తయారు చేసి నిధుల లభ్యత మేరకు పనులు చేపడతాం.

? మెడికవర్ ఆసుపత్రి యాజమాన్య సిబ్బంది సమీపంలోని స్థలాల్లో వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. – జగదీశ్ బైరివానిపేట

● ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటాం.

? బలగ భారతీనగర్ కాలనీ, ఉమెన్స్ కళాశాల వెనక కుమ్మరివీధిలో మురుగు నిలుస్తోంది. – డి.ఎస్.ప్రకాశ్, భారతీనగర్, వి.శ్యాంసుందరరావు, కుమ్మరివీధి

● కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేస్తాం. నిధుల లభ్యత మేరకు పనులు చేపడతాం.

? కొత్త దమ్మలవీధి నుంచి నాగావళి నదికి వెళ్లే మార్గంలో పొదలు పెరిగి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. – కేశవ రాంబాబు, మాజీ కౌన్సిలర్, దమ్మలవీధి

● పొదలు తొలగిస్తాం.

? బ్యాంకర్స్ కాలనీ 5వ లైను, ఫాజుల్‌బేగ్‌పేటలోని దత్తాత్రేయ, ఆసిరితల్లి ఆలయాల వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. – డి.జె.మోహనరావు, దీపామహల్, పి.రామకృష్ణ ఫాజుల్‌బేగ్‌పేట

● తక్షణమే వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

? చిన్నబరాటం వీధిలో కోతుల బెడద తీవ్రంగా ఉంది. – ఎ.మురళి, చిన్నబరాటం వీధి

● సమస్యను అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం.

? ఇందిరానగర్ కాలనీలో తిరుమల అపార్ట్‌మెంట్ ప్రాంతంలోని ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండి ఇబ్బంది పడుతున్నాం. – సింహాచలం, ఇందిరానగర్ కాలనీ

● మోటార్ల ద్వారా నీటిని బయటకు మళ్లించేలా చర్యలు చేపడతాం.

విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఇటీవల విభిన్న ప్రతిభావంతులు కోసం కేటాయించిన బ్యాక్‌లాగ్ ఖాళీల స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను వచ్చే ఏడాది మార్చి 31 వరకు పొడిగించిందని ఎమ్మెల్యే కూన రవికుమార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హత కలిగిన అభ్యర్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

భవన నిర్మాణాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేయండి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా భవనాలు నిర్మించిన వారు ప్రభుత్వం కల్పించిన భవన నిర్మాణాల క్రమబద్ధీకరణకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ టి.రవి మున్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుంచి వచ్చే ఏడాది మార్చి 11వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఇందు కోసం దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కాలువ అధ్వానం..కష్టాలే నిత్యం

సరుబుజ్జిలి మండలం పెద్దపాలెంలో వీధి కాలువ పనికిరాని మొక్కలతో అధ్వానంగా తయారైంది. ఇరువైపులా దట్టంగా పేరుకుపోవడంతో కాలువ మూసుకుపోయి మురుగు నీరు కదలని పరిస్థితి నెలకొంది. దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని ఈవోపీఆర్డీ రామారావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

తుప్పలు అడ్డొస్తున్నాయ్..

ఆమదాలవలస మండలం చిట్టివలస-రామచంద్రాపురం రహదారిలో రోడ్డుకు ఇరువైపులా పనికిరాని మొక్కలు, తుప్పలు పేరుకుపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాకపోకలు సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. తుప్పలు తొలగించేలా చర్యలు చేపడతామని ఉపాధి ఏపీవో లక్ష్మీనర్సమ్మ తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

నిర్లక్ష్యపు వెలుగులు..

పొందూరు మండలం కొంచాడ గ్రామ పరిధి రైల్వే స్టేషన్ రోడ్డులో వీధి దీపాలు పగటిపూట వెలుగుతుండటంతో విద్యుత్తు వృథా అవుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని, ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

దూరం..నిరుపయోగం

రణస్థలం మండలంలోని మహంతిపాలెం చెత్త సంపద కేంద్రం నిరుపయోగంగా మారింది. గ్రామానికి దూరంగా కొండమీద ఉండటంతో చెత్తను సేకరించి కేంద్రానికి తీసుకెళ్లడం లేదు. కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. డిప్యూటీ ఎంపీడీవో ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా గ్రీన్ అంబాసిడర్లను నియమించి చెత్త సంపద కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, రణస్థలం

కట్టినా.. ఉపయోగం సున్నా

పొందూరు మండలం దల్లిపేట గ్రామంలో మురుగు కాలువ నుంచే తాగునీటి పైపులైన్లు వేయడంపై గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాలువ కట్టినా. నిరుపయోగంగా మారిందని మురుగు అందులో నుంచి ప్రవహించకుండా రోడ్డుపైనే నిలిచిపోతోందని వాపోతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు

హరహర శంభో

శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా కార్తికమాస ఆఖరి సోమవారం సందర్భంగా శివాలయాల్లో ముక్కంటి నామస్మరణ మార్మోగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. శివలింగాలకు రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

పొందూరు: ఆనందాశ్రమంలో స్పటిక శివలింగానికి అలంకరణ

బలగమెట్టులో ఉత్తరేశ్వరాలయంలో విద్యుత్తు దీపాల వెలుగులు

మురుగు నిలుస్తోంది..

శ్రీకాకుళం నగరంలోని సీపన్నాయుడుపేటలో జాతీయ రహదారికి ఆనుకుని సీసీ కాలువలు లేకపోవడంతో వాడుకనీరు ఇళ్లముందు నిలిచిపోతోంది. తాగునీరు బోర్లలోకి చేరుతుంది. దుర్వాసన, అపరిశుభ్రతతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కాలువలు నిర్మించాలని కోరుతున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావును వివరణ కోరగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. –న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

బస్టాండ్‌కు బస్సులు రావాల్సిందే..

స్పందనకు వందనం

ఆమదాలవలస ఆర్టీసీ బస్టాండ్‌కు బస్సులు రాకుండా రోడ్డు మీదుగా వెళ్లిపోతుండటంపై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై 'ఈనాడు'లో 17వ తేదీన 'బస్సులు రావు..అవస్థలు తీరవు..!' అనే శీర్షికన వచ్చిన కథనంపై శ్రీకాకుళం 2డిపో మేనేజర్ శర్మ స్పందించారు. అధికారులతో కలిసి బస్టాండ్‌ను పరిశీలించారు. అన్ని బస్సులు విధిగా బస్టాండ్‌కు వచ్చి సిబ్బంది సంతకాలు చేసే వెళ్లాలని ఆదేశించారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

తాణేంలో ఎన్ఎస్ఎస్ శిబిరం

పొందూరు, న్యూస్‌టుడే: పొందూరు మండలం బాణాం పంచాయతీ తాణేం గ్రామంలో చిలకపాలేం శివానీ ఇంజినీరింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటుచేశారు. వారం రోజులపాటు గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.వై.శ్రీనివాసరావు తెలిపారు. తొలి రోజు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరు, విద్య, ఆరోగ్య విషయాలపై సర్వే నిర్వహించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

గార: పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

గార, పొందూరు, జి.సిగడాం, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా గార శాఖా గ్రంథాలయం గ్రంథపాలకుడు ఎన్.రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం 8,9,10 తరవగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు త్వరలో బహుమతి ప్రదానం చేస్తామని రామకృష్ణ తెలిపారు. పొందూరు, * జి.సిగడాం శాఖా గ్రంథాలయాల పరిధిలో విద్యార్థులకు వివిధ అంశాలపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి సీహెచ్.వెంకటేశ్ ఆధ్వర్యంలో పలు తరగతుల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు.

కాలినడకన శ్రీముఖలింగానికి పయనం

రణస్థలం, న్యూస్‌టుడే : మండలంలోని నారువ గ్రామం నుంచి 15 మంది శివమాలధారుల బృందం కాలినడకన శ్రీముఖలింగం బయలుదేరింది. సోమవారం నారువ శివాలయం నుంచి నడక ప్రారంభించారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT SRIKAKULAM
A.S.No.52/2024

Between:-
Dhanala Gurumurthy and others ... Appellants/Petitioner

And:-
The Senior Manager, Vishakhapatnam and others ...Respondents / Defendants

To

RESPONDENT No.5:
1. Dhanala Swapna, W/o. Late Suresh Kumar, aged 34 years, D/o. Kesamsetty EswaraRao, R/o. 1st Lane, P.N.Colony, Srikakulam town and District.

RESPONDENT No.6:
2. Dhanala Srivathsav, S/o. Late Suresh Kumar, being minor, rep mother Dhanala Swapna, R/o. 1st Lane, P.N.Colony, Srikakulam town and District

NOTICE

Please take notice that the above matter stands posted on 10/12/2025 for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honourable court on 10/12/2025 at 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

P.V.RAMANA DAYAL, ADVOCATE AT SRIKAKULAM Cell: 9849171366.

షేడ్ నెట్లతో లాభదాయకం

షేడ్ నెట్ల ద్వారా కూరగాయల నారును పెంపకం చేసుకుంటే లాభదాయకమని ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి అన్నారు. ఆమదాలవలస కేవీకేలో షేడ్ నెట్లో ప్రోట్రే విధానం ద్వారా కూరగాయల నారు పెంపకంపై శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ శిక్షణ ఈ నెల 19వ తేదీ వరకు జరుగుతుందన్నారు. కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త వి.హరికుమార్ వివిధ అంశాలపై గిరిజన యువతకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి పలాస, పాతపట్నం, మెళియాపుట్టి, మందస, హిరమండలం, కొత్తూరు మండలాల నుంచి యువ రైతులు హాజరయ్యారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

యువత మత్తుకు దూరంగా ఉండాలి

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై సత్యనారాయణ అన్నారు. సోమవారం పొందూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నారీ శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రయాణికులకు అవగాహన కల్పించారు. పోక్సో, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా ఇతర అంశాలపై మాట్లాడారు.

మట్టి రోడ్డుగా మారింది..

రణస్థలం మండలంలో మెంటాడ నుంచి దోనిపేట వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. గతంలో తారు రోడ్డుగా ఉన్న ఈ మార్గం మట్టి దారిగా మారి గోతులమయమైంది. దీంతో చిన్నపాటి వర్షానికి బురదతో ఇబ్బంది పడుతున్నామని, రహదారిని పునర్నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పంచాయతీ రాజ్ ఏఈ అప్పన్న వద్ద ప్రస్తావించగా ప్రతిపాదనలు పంపామని నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, రణస్థలం

సత్యసాయి పెద్ద మందిరంలో సంగీత విభావరి

శ్రీకాకుళం సాంస్కృతికం: నగరంలో పాలకొండరోడ్డులో సత్యసాయి పెద్ద మందిరంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాల్లో భాగంగా సోమవారం నామ సంకీర్తన, నరసన్నపేట నాగేశ్వరరావు బృందం భక్తి సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కన్వీనర్ కె.మురళీకృష్ణ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ, సత్యసాయిబాబా విగ్రహానికి పుష్పమాలతో అలంకరించారు.

అవస్థల మధ్య వీడ్కోలు

– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల, లావేరు

చిగురుకొత్తపల్లిలో గెడ్డ దాటుకుని అంత్యక్రియలకు మృతదేహాన్ని తీసుకెళ్తున్న బంధువులు

గ్రామీణ ప్రాంతాల్లో శ్మశాన వాటికలకు వెళ్లేందుకు కనీస రహదారులు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మృతదేహాలను పంట పొలాలు, కాలువలు, గెడ్డల మధ్య నుంచి రుద్రభూమికి తీసుకెళ్లేందుకు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. దీంతోపాటు శ్మశాన వాటికి వద్ద వర్షాలు కురిసే సమయంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. రహదారి, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఏళ్ల నుంచి కోరుతున్నా పట్టించుకునే వారు లేరని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

■ రణస్థలం మండలంలో నెలివాడ, కోష్ట గ్రామాల్లోని శ్మశానవాటికలకు రహదారి సౌకర్యం లేదు. తెప్పలవలస, రావాడ, కొవ్వాడ, దోనిపేట, మొంటాడ తదితర గ్రామాల్లోని శ్మశానవాటికల్లో భవనాలు, నీరు, ప్రహరీ తదితర సౌకర్యాలు లేవు.

■ ఎచ్చెర్ల మండలంలోని ఫరీదుపేట, డోలపేట, రుప్పపేట, పెద్దకొంగరాం, రామజోగిపేట, కొత్తపేట, మాలముద్దాడ, సెగిడిపేట తదితర గ్రామాల్లోని శ్మశానవాటికలకు వెళ్లేందుకు సరైన రహదారి లేదు. కేశవరావుపేట, ఎచ్చెర్ల, తమ్మినాయుడుపేట, ఇబ్రహీంబాద్, కొంగరాం, ధర్మవరం, జరజాం తదితర గ్రామాల్లో రుద్రభూమి వద్ద షెల్టర్లు, నీటి తదితర కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు.

■ లావేరు మండలంలో కొండకుంకాం, చిగురుకొత్తపల్లి, పెద్దకొత్తకోట, బుడుమూరు, వెంకటరావుపేట, బొంతుపేట, కాలింగపేట తదితర గ్రామాల్లో మృతదేహాలను పంటపొలాలు, గట్లపై నుంచి శ్మశాన వాటికకు తరలించాల్సి వస్తోంది. జి.సిగడాం మండలంలో కప్పరాం, నిద్దాం, సేతుభీమవరం, పెనసాం, నక్కపేట, సీతంపేట తదితర గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

ఎచ్చెర్ల నియోజకవర్గ వివరాలు	
మండలం	పంచాయతీలు
ఎచ్చెర్ల	26
లావేరు	33
జి.సిగడాం	31
రణస్థలం	33

సమస్య పరిష్కారానికి చర్యలు..: రహదారులు లేని శ్మశానవాటికలను గుర్తించి సంబంధిత రెవెన్యూ సిబ్బందిని చర్యలు తీసుకోవాలని సూచించాం. ప్రహరీ, భవనం, నీరు ఇతర సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం.

– సీపాన హరిహరరావు, వెంకటరాజు, ఎం.ఈశ్వరరావు, రామకృష్ణ, నాలుగు మండలాల ఎంపీడీవోలు

సంఘాన్ని బలోపేతం చేయండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు సంఘ అధ్యక్షుడు కె.తాతయ్య తెలిపారు. పశుసంవర్ధక శాఖ కార్యాలయ ఆవరణలో సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంఘాల్లో మహిళా సభ్యులను కూడా చేర్పించాలని కోరారు. అనంతరం జెండా ఆవిష్కరించి, గీతాన్ని ఆలపించారు.

జెండాను ఎగరేస్తున్న కె.తాతయ్య తదితరులు

స్పర్శలేని మచ్చలుంటే చికిత్స తప్పనిసరి

గార, న్యూస్‌టుడే: చర్మంపై స్పర్శ లేని మచ్చలు ఉంటే తప్పనిసరిగా వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని గార ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డా.పి.సోనియా అన్నారు. కుష్ఠువ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఇంటింటా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. గ్రామాల్లో ఇప్పటికే 24 బృందాలతో సర్వే నిర్వహించామన్నారు.

(c) eenadu

సేకరణలో జాప్యం.. నీరుగారుతున్న లక్ష్యం

ట్రాక్టర్ తొట్టెలు అందక చెత్తసేకరణలో తలెత్తుతున్న ఇబ్బందులు

పాతపట్నం, మెళియాపుట్టి, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని ప్రభుత్వం అవగాహన కల్పిస్తోంది. చెత్త సేకరణతో సంపద సృష్టి కార్యక్రమం, స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్ర దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంటే క్షేత్రస్థాయిలో మాత్రం పనులు మొక్కుబడిగానే సాగుతున్నాయి. రూ.లక్షల వ్యయంతో చెత్తసేకరణ ధ్యేయంగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి, ట్రాక్టర్లు మంజూరు చేశారు. ఉన్నతాధికారుల నిర్వాకంతో దానికి సంబంధించిన తొట్టె ఇంత వరకు ఇవ్వకపోవడంతో చెత్తసేకరణ సాగక పంచాయతీలు ఇబ్బందులు పడుతున్నాయి. రూ.లక్షలు వ్యయం చేసి కొనుగోలు చేసిన ఇంజిన్లు నిరుపయోగంగా పడి ఉన్నాయి.

నియోజకవర్గం	మంజూరైన ట్రాక్టర్లు
ఆమదాలవలస	11
ఎచ్చెర్ల	29
ఇచ్ఛాపురం	19
నరసన్నపేట	7
పలాస	8
పాతపట్నం	5
శ్రీకాకుళం	15
టెక్కలి	8

చాపరలో వినియోగానికి దూరంగా ట్రాక్టర్ ఇంజిన్

పంచాయతీలపై అదనపు భారం

శ్రీకాకుళం జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాల్లోని ఎంపిక చేసిన 102 పంచాయతీలకు ట్రాక్టర్లు, ఇంజిన్లు పంపిణీ చేశారు. దాంతోపాటు అందించాల్సిన తొట్టెలు పంపిణీ చేయకపోవడంతో ఆయా పంచాయతీ కేంద్రాల వద్ద ట్రాక్టర, ఇంజిన్లు నిరుపయోగంగా ఉన్నాయి. ఇంజిన్ ఖరీదు రూ.7.5 లక్షలు ఉండగా తొట్టె ఖరీదు రూ.2.5 లక్షలు మాత్రమే. తొట్టె కూడా అందిస్తే పంచాయతీ సిబ్బంది ట్రాక్టర్లను వినియోగించి గ్రామంలో సేకరించి చెత్తను సుదూరంలో ఉన్న డంపింగ్ యార్డుకు తరలించాలి. తొట్టె లేకపోవడంతో లక్ష్యం నెరవేరడం లేదు. ఆటోలు, ఇతర వాహనాలతో సేకరిస్తున్నారు. ట్రాక్టర్ అయితే ఒక్కసారికే తరలించేందుకు అవకాశం ఉంటుంది. ఆటోలు, ఇతర వాహనాలు వినియోగించడం వల్ల ఒక పనికి పలుమార్లు తిరగాల్సి వస్తోంది. దీని వల్ల కార్మికులకు శ్రమ, ఖర్చులు అదనం అవుతున్నాయి. ఇంజిన్లు ఇచ్చిన వెంటనే తొట్టెలు కూడా కేటాయించినట్లయితే వినియోగంతో పాటు లక్ష్యం కూడా నెరవేరుతుందని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు 'తొట్టెలను త్వరలో రానున్నట్లు ఉన్నతాధికారులు తెలియజేశారు' అని జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య తెలిపారు.

పంట పొలాల్లో అడవి పందుల బెడద

మకరజోల పొలాల్లో ధ్వంసం చేసిన వరిపంట

హరిపురం (మందస), న్యూస్‌టుడే: మొంథా తుపాను తుతో కొంత. తెగుళ్లతో మరికొంత వరి పంట నష్టం వాటిల్లింది. మిగిలిందైనా దక్కుతుందనుకుంటే అడవి పందులు ధ్వంసం చేస్తున్నాయి. జిల్లాలోని చాలా మండలాల్లో ఈ పరిస్థితి నెలకొంది. కొండలు దగ్గరగా ఉండే ప్రాంతాల్లో అధికంగా ఉంది. మందస మండలంలో కొండ ప్రాంతాల్లోని కాకుండా మైదాన ప్రాంతాల్లోనూ ఈ సమస్య నెలకొంది. పంటలో వరి ధాన్యం ముదురుతుంటే వాటిని తినడానికి రాత్రివేళ గుంపులుగా వస్తున్నాయి. తిన్నంత తినగా మిగిలింది దరగా బురదలో వరిచేను తొక్కేస్తున్నాయి. మకరజోల, కుంటికోట, అచ్యుతాపురం, వీరగున్నమ్మపురం, పిడిమందస, మద్య, దేవుపురం, మహాదేవపురం, డిమిరియా, పలాస మండలం లొత్తూరు, కుట్టుగాడ, పెదంచల, సింగంచ, మెళియాపుట్టి మండలంలో గొప్పిలి, గోకర్ణపురం, చినహంస, ముఖ్యపేట, కరజాడ, బావానపురం తదితర ప్రాంతాల్లోని పంటలను అడవి పందులు నాశనం చేస్తున్నాయి. వాటిని బెదరగొట్టేందుకు కర్షకులు అనేక ప్రయత్నాలు చేస్తున్నా ఫలితం లేకుండా పోతోంది. అవి వచ్చే సమయం తెలుసుకుని పొలాల్లో టపాసులు పేలిస్తే కొంతమేర ఫలితం ఉంటుందని మందస అటవీ సెక్షన్ అధికారి ఐ.రాము తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME బ్రాంచి, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ప్రకారం బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి ఇ-వేలం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" మరియు "ఏది ఉంటే అక్కడ అది" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందు మూలంగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: కాశీవిశ్వేశ్వరరావు, డో.నెం.14-193/1, శ్రీకృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా. హామీదారులు: 1) మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: కాశీవిశ్వేశ్వరరావు, డో.నెం.17-2-4/1, జమీందార్‌మెట్ట, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా. 2) శ్రీ పోతురాజు శ్రీనివాసరావు, తండ్రి: రామారావు, డో.నెం.17-15-1, లక్ష్మీవరపుపేట, శ్రీ గోకుల్ TVS షోరూం, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా.

అకౌంట్ నెంబర్: EB-MSME-DROPLINE OD ABL ఖాతా నెం.35317676719 & GECL ఖాతా నెం.39433831593 & GECL ఖాతా నెం. 40679222300

చెల్లించవలసిన బకాయి మొత్తం: తేదీ: 30-06-2024 నాటికి EB-MSME-DROPLINE OD ABL ఖాతా నెం.35317676719 బకాయి రూ.12,66,067-00 మరియు GECL ఖాతా నెం. 39433831593కి రూ.3,72,843-00 మరియు GECL ఖాతా నెం. 40679222300కి రూ.16,81,592-00 మొత్తం రూ.33,20,502-00 + తేదీ 01-07-2024 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్‌లు, ఛార్జీలు మొదలైనవి. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఋణగ్రహీత ఏదైనా మొత్తం చెల్లించినచో తగ్గించబడును.

బ్యాంక్ వారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

1) రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.2964/2008 తేదీ.13-11-2008, మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్ పేరిట దాని మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: స్వర్గీయ కాశీ విశ్వేశ్వరరావు గారికి చెందిన ఆస్తి వివరములు:

ఆస్తి మొత్తం ఖాళీ స్థలంలో విస్తీర్ణం: 3024.9 చదరపు గజాలు, 15 ప్లాట్లుగా విభజించబడినది. ఆర్.ఎస్.నెం.62-12, 1-12 బిట్లు మరియు ఆర్.ఎస్.నెం.64-12, 13-15 బిట్లలోని, ప్లాట్ నెం.102, 103, 104, 105, 106, 107, 144, 145, 146, 147, 148, 149, 186, 187, 188 (మొత్తం 15 ప్లాట్లు)లలో ఉన్నటువంటి తోటపాలెం గ్రామం, తోటపాలెం, శ్రీకాకుళం, ఆస్తి ఈజిమెంటరీ హక్కులు, నీటి సరఫరా మొదలగునవి, ... తోటపాలెం (గ్రామ పంచాయతీ), ఎచ్చెర్ల మండలం, పొందూరు సబ్-రిజిస్ట్రార్, శ్రీకాకుళం జిల్లా.

ప్లాట్ నెం.102, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.103 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాటు నెం.101 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.117 55.00 అ.లు

ప్లాట్ నెం.103, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.104 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.102 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.116 55.00 అ.లు

ప్లాట్ నెం.104, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.105 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.103 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.115 55.00 అ.లు

ప్లాట్ నెం.105, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.106 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.104 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.114 55.00 అ.లు

ప్లాట్ నెం.106, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.107 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.105 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.113 55.00 అ.లు

ప్లాట్ నెం.107, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.108 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.106 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.112 55.00 అ.లు

ప్లాట్ నెం.144, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.145 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.143 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.159 55.00 అ.లు

ప్లాట్ నెం.145, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.146 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.144 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.158 55.00 అ.లు

ప్లాట్ నెం.146, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.147 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.145 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.157 55.00 అ.లు

ప్లాట్ నెం.147, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.148 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.146 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.156 55.00 అ.లు

ప్లాట్ నెం.148, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.149 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.147 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.155 55.00 అ.లు

ప్లాట్ నెం.149, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.62-12లో తూర్పు: ప్లాటు నెం.150 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.148 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.154 55.00 అ.లు

ప్లాట్ నెం.186, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.64-12లో తూర్పు: ప్లాటు నెం.187 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.185 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.201 55.00 అ.లు

ప్లాట్ నెం.187, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.64-12లో తూర్పు: ప్లాటు నెం.188 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.186 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.200 55.00 అ.లు

ప్లాట్ నెం.188, విస్తీర్ణం: 201.66 చ.గ.లు లేదా 168-61 చ.మీ.లు ఆ.ఎస్.నెం.64-12లో తూర్పు: ప్లాటు నెం.189 33.00 అ.లు; దక్షిణం: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 55.00 అ.లు; పడమర: ప్లాట్ నెం.187 33.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.129 55.00 అ.లు

అందులో 15 ప్లాట్లు మొత్తం విస్తీర్ణం 3024.9 చ.గజాలు, ఈజిమెంటరీ హక్కులు, నీటి సరఫరాలు మొ॥ సౌకర్యాలతో.

(A) రిజర్వు ధర: రూ.1,36,80,000/- (B) ధరావతు రూ.13,68,000/- (C) బిడ్ పెంపుదల రూ.25,000/-

2) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.6612/2007 తేదీ 18-06-2007 ప్రకారం శ్రీ పోతురాజు శ్రీనివాసరావు, తండ్రి శ్రీ రామారావు పేరిట గల ఆస్తి వివరములు: ఆస్తి మొత్తం భూమిలో విస్తీర్ణం ఎ.0.68 సెంట్లు, ఆర్.ఎస్.నెం.82/3లో విస్తీర్ణం ఎ.1.38 సెంట్లు, ఆర్.ఎస్.నెం.91/1లో ఎ.2.06 సెంట్లు భూమిలో లే-అవుట్‌లు మార్చబడి, ఎల్.పి.నెం.460/2000 గృహస్థాపనల, ఇందులో ప్లాట్ నెం.50 విస్తీర్ణం 365 చ.గజాలు లేదా 305.187 చదరపు మీటర్లు, ఆస్తి ఈజిమెంటరీ హక్కులు, నీటి సరఫరాలతో మొ॥ వాటితో కలిపి. లక్ష్మీవరపుపేట (గ్రామ పంచాయతీ), ఏలూరు మండలం, ఏలూరు సబ్ రిజిస్ట్రీ, పశ్చిమ గోదావరి జిల్లా హద్దులు తూర్పు: ప్లాట్ నెం.57లో స్థలం 40.00 అ.లు; దక్షిణం: ప్లాట్ నెం.49లో స్థలం, గుడివాడ పూర్వార్జం చెందినది 84.04 అ.లు; పడమర: 30 అ.లు వెడల్పు లే-అవుట్ రోడ్ 40.00 అ.లు; ఉత్తరం: ప్లాట్ నెం.51లోని స్థలం 80.00 అ.లు

(A) రిజర్వు ధర: రూ.59,40,000/- (B) ధరావతు రూ.5,94,000/- (C) బిడ్ పెంపుదల రూ.10,000/-

ఇ-వేలం తేదీ: ది. 03-12-2025
సమయం: ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥)

ఆస్తి తనిఖీ తేదీ: ది.02-12-2025 లోపు ఏదైనా బ్యాంకు పనిదినములలో కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన తేదీలలో

★ ఇ.ఎమ్.డి. ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు తేదీ: 18-11-2025 ఉ॥ 10 గం॥ల నుండి
★ ఇఎమ్‌డి ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు ఆఖరి తేదీ: ది. 03-12-2025 సా॥ 4 గంటలలోపు.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటర్స్ అయిన భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/Web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐ.ఇ.ఎమ్.డి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s PSB Alliance & M/s Baanknet ఇ-వేలం పోర్టల్ https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91-8291220220, Mail ID: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

3) ఆసక్తి గల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు అధీకృత అధికారి, భారతీయ స్టేట్‌బ్యాంక్, SME బ్రాంచ్, రాజమహేంద్రవరం తూర్పు గోదావరి జిల్లా, చీఫ్ మేనేజర్: 93782 87965, ఇ-మెయిల్ ఐడి: sbi.16314@sbi.co.in మరియు బ్యాంక్ వారి అప్రూవ్డ్ రీసోల్యూషన్ ఏజెంట్స్ మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, శ్రీ వెంకటపతిరాజు, సెల్: 9393944595 వారిని కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.

4) ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDSను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు: ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేదీ: 17-11-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: రాజమహేంద్రవరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కార్గో విమానాశ్రయం ఏర్పాటుకు వినతి

అర్జీలోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కార్గో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని కోరుతూ మందస, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన పలువురు రైతులు, కూటమి నాయకులు సోమవారం అర్జీలో వెంకటేశ్‌ను వినతిపత్రం అందజేశారు. విమానాశ్రయ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని కోరారు.

చేతి నిండా పనిలేదు సారూ

డీఎం వద్ద హమాలీల ఏకరువు

నరసన్నపేట, న్యూస్‌టుడే: తమకు పని కల్పించాలని వేర్‌హౌసింగ్ గోదాంలోని పౌరసరఫరాల సంస్థ డీఎం వేణుగోపాల్‌కు మార్కెట్ కమిటీ హమాలీలు కోరారు. మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటును పరిశీలించేందుకు సోమవారం ఆయన వచ్చారు. ఈ సందర్భంగా హమాలీలు మాట్లాడుతూ ఇక్కడ గోదాంలు నిండకుండానే వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారని, అందువల్ల పనులు కల్పోతున్నామన్నారు. మార్కెట్ కమిటీలో 90మంది హమాలీలు ఉన్నామని, అందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. దీనిపై డీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో పనులు కల్పిస్తామన్నారు. డీఎంను కలిసిన వారిలో హమాలీల సంఘం అధ్యక్షులు దర్శాల అమ్మన్నరావు, ప్రతినిధులు కొత్తరెడ్డి జగ్గారావు, గొద్దు సత్యనారాయణ, వెంకటరమణ, బుసకయ్య తదితరులు ఉన్నారు.

పౌరసరఫరాల సంస్థ డీఎం వేణుగోపాల్‌కు తమ సమస్యలు వివరిస్తున్న హమాలీలు

ఉపాధి అవకాశాలపై అవగాహన

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: గిరిజన యువతకు ఉపాధి అవకాశాలపై ఈనెల 19 సీతంపేట ఐటీడీఏ ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం ఉపాధి, జీవనోపాధి రంగాల్లో ఆసక్తి ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు, రాయితీలు, బ్యాంకు రుణాల గురించి వివరిస్తామని పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పాస్‌పోర్టు ఫొటోలతో హాజరు కావాలన్నారు. పదోతరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగిన వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళ కిడ్నాప్ కలకలం

ఇంట్లో బంధించి తీవ్రంగా కొట్టిన నిందితులు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని ఓ మహిళను కిడ్నాప్ చేసి తీవ్రంగా గాయపర్చడంతో ఆమె తప్పించుకుని పోలీసులను ఆశ్రయించింది. పీఎంపాలెం పోలీస్ స్టేషన్ సీఐ జి.బాలకృష్ణ సోమవారం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆమదాలవలస మండలం సంకిలి గ్రామానికి చెందిన కోరపర్తి ప్రమీల (29) కుటుంబంతో పీఎంపాలెం ఆజరి బస్టాప్ దగ్గర ఓ అపార్టుమెంట్‌లో నివసిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఆమె గోపాలపట్నానికి చెందిన పులమరశెట్టి పవన్‌కుమార్ తదితరుల వద్ద భూమిలు కొనుగోలు నిమిత్తం 2018లో పెద్ద మొత్తంలో నగదు తీసుకున్నారు. కానీ అనుకున్న ప్రకారం లావాదేవీలు జరగకపోవడంతో నగదు తిరిగి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2023లో డబ్బు కోసం వారు ఒత్తిడి తేవడంతో సొంత గ్రామంలో తండ్రి పేరు మీద ఉన్న 70 సెంట్ల భూమిని వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేశారు. అయినా ఇంకా రూ.15 లక్షల బాకీ ఉంది. 15 నెలల గడువులోగా ఇస్తానని వారితో ఒప్పందం చేసుకున్నారు. గడువు ముగిసినా నగదు ఇవ్వకపోవడంతో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు పవన్‌కుమార్ అన్న పవన్‌సోమశేఖర్, ఆయన భార్య ప్రియ, తల్లి అన్నపూర్ణ, తదితరులు అపార్టుమెంట్‌లోకి వచ్చి ప్రమీల నివాసానికి వచ్చి నగదు డిమాండ్ చేశారు. దీంతో ఆమె లేవని చెప్పడంతో అదే విషయం గోపాలపట్నం పోలీసుస్టేషన్‌కు వచ్చి చెప్పాలని కారులో వెంటబెట్టుకుని గోపాలపట్నంలోని వారి ఇంటికి తీసుకెళ్లి గదిలో బంధించారు. ఆపై పవన్ సోమశేఖర్ ప్లాస్టిక్ పైపుతో ఆమెను తీవ్రంగా కొట్టడంతో దెబ్బలు తట్టుకోలేక అరిచినా ఎవ్వరూ పట్టించుకోలేదు. అనంతరం రాత్రి 12 గంటల సమయంలో ఆమెను తిరిగి పీఎంపాలెం తీసుకొచ్చారు. ఈ సమయంలో తెలిసిన బంధువులు ఇచ్చిన కొంత నగదును వారి చేతిలో పెట్టి అక్కడి నుంచి చాకచక్యంగా తప్పించుకున్నారు. సోమవారం ఉదయం స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయడంతో ఎస్సై డి.రాము కిడ్నాప్ చేసిన 5 మంది కుటుంబ సభ్యులను అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ముగిసిన అండర్-19 కబడ్డీ పోటీలు

★ గుంటూరు బాలురు, అనంతపురం బాలికల జట్లు సత్తా
★ బాలికల జట్టులో సిక్కోలు క్రీడాకారిణికి చోటు

వినుకొండ, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ 69వ అండర్-19 బాల, బాలికల కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. వినుకొండలో లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన పోటీల్లో రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 36 జట్లు పాల్గొన్నాయి. బాలుర విభాగంలో ఉమ్మడి గుంటూరు, కడప, నెల్లూరు. బాలికల్లో అనంతపురం, నెల్లూరు, విశాఖపట్నం జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. వారికి ప్రిన్సిపల్ బీఎస్ జీవీ ఆంజనేయులు ట్రోఫీలు అందజేశారు. జేడీసీపీ పర్యాప్ ఇన్‌ఛార్జ్ మక్కెన మల్లికార్జునరావు, స్కూల్ గేమ్స్ పరిశీలకులు అబేరేగం, స్కూల్‌గేమ్స్ సెక్రటరీ, రాష్ట్ర జిల్లా కార్యదర్శులు సురేష్, పర్యాటకి తదితరులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో గుంటూరు తరఫున పెదపాలెం గద్దె హరీష్, స్కూల్‌గేమ్స్ అంజనీకుమార్, పెద్దింటి గణేష్, బాలికల విభాగంలో జిల్లాకు చెందిన ఇ.భవ్య బెస్ట్ రైడర్ అవార్డు. ఆండర్-19 రాష్ట్ర బాలబాలికల కబడ్డీ జట్లకు ఎంపికైన క్రీడాకారుల వివరాలను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధికారులు వెల్లడించారు.

❖ బాలికల జట్టు: డి.హిమజ, బి.నవ్య(అనంతపురం),ఎస్.గీత్య, కె. నవ్య(నెల్లూరు), కె.ప్రణీత(ప్రకాశం), బి.నవ్య(విశాఖపట్నం)పి.యమున(శ్రీకాకుళం),ఎస్.స్వప్న(విజయనగరం), జి.ప్రశాంతి(కర్నూలు), ఎస్.కే.అప్సరాబేగం, డి.శ్రావణి(గుంటూరు), జి.శ్రావణలక్ష్మి(కృష్ణా). ❖ బాలుర జట్టు సభ్యులు: జి.హరీష్, జి.జె.కుమార్, ఎం.అశోక్ (గుంటూరు), బి.బ్రహ్మయ్య, ఎ.ఆలిఫ్, రెడ్డి (వైఎస్ఆర్ కడప), బి. ఐషిఫా(పశ్చిమగోదావరి), డి.పవన్ (అనంతపురం), యు.దినేష్(విశాఖపట్నం), వి.అనందకుమార్, జి.గిరీష్(నెల్లూరు), ఆర్.శివనాయక్ (ప్రకాశం), పి. సృజన్ (కృష్ణా).

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి ఇ-వేలం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" మరియు "ఏది ఉంటే అక్కడ అది" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, డి.నెం.14-193/1, శ్రీకృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా - 533101. 1. మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు, డి.నెం.14-193/1, శ్రీకృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా - 533101. 2. మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, పార్ట్‌నర్ : కుమారి పోతురాజు రాధిక, తండ్రి : శ్రీ పి. శ్రీనివాసరావు, డి.నెం.14-193/1, శ్రీకృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా - 533101. హామీదారులు: 1. శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు, డి.నెం. 17-2-4/1, జమీందారమెట్ట, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా. 2. పోతురాజు రాధిక, తండ్రి : పోతురాజు శ్రీనివాసరావు, ఇ.నెం. 17-15-1, లక్ష్మీవరపు పేట, శ్రీ గోకుల్ టివిఎస్ షోరూమ్, 2వ డివిజన్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా - 534005. 3. శ్రీమతి పోతురాజు శ్రీలక్ష్మి, భర్త : పోతురాజు శ్రీనివాసరావు, ఇ.నెం. 17-15-1, లక్ష్మీవరపు పేట, శ్రీ గోకుల్ టివిఎస్ షోరూమ్, 2వ డివిజన్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా - 534005. 4. శ్రీ నారా విశ్వనాథ్, తండ్రి : ఎన్.వి. సత్యనారాయణ, డి.నెం.10-1-8/43, 7వ అంతస్తు, ఫ్లాట్ నెం.802, కైలాస మెట్ట వాల్తేరు అప్ ల్యాండ్స్, ఎమ్.వి.వి. రాయల్ ప్యాలెస్, విశాఖపట్నం, ఆంధ్రా యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్ - 530003.

మొత్తం చెల్లించాల్సిన బకాయి : తేది.30.06.2024 నాటికి EB-MSME-Drop Line OD ABL అకౌంట్ నెం. 35772074611నకు రూ.41,96,044/- (అక్షరాల నలభై ఒక్క లక్షల తొంభై ఆరు వేల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు GECL అకౌంట్ నెం.39522056768నకు రూ.18,94,905/- (అక్షరాల పద్దెనిమిది లక్షల తొంభై నాలుగు వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మాత్రమే) మరియు GECL Extent అకౌంట్ నెం.40609950341నకు రూ.50,03,858/- (అక్షరాల యాభై లక్షల మూడు వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) సరాసరి మొత్తం బకాయి రూ.1,10,94,807/- (అక్షరాల ఒక కోటి పది లక్షల తొంభై నాలుగు వేల ఎనిమిది వందల ఏడు రూపాయలు మాత్రమే) + తేది.01.07.2024 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత చెల్లింపులు ఏవైనా ఉంటే తగ్గించబడును).

బ్యాంకు వారికి తనఖా పెట్టిన స్థిరాస్తుల వివరములు

ఆస్తి-1: రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.3329/2000, తేది.19.07.2000 ప్రకారం శ్రీ నారా ఉమా కాశీ విశ్వనాథ్, తండ్రి : శ్రీ నారా వెంకట సత్యనారాయణ వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం మండలం, రాజమహేంద్రవరం రూరల్, రాజమహేంద్రవరం ఎస్ఆర్ఓ, కొలమూరు గ్రామ పంచాయితీ, కొలమూరు గ్రామం, ఆర్.ఎస్.నెం.564/3బి, ఫ్లాట్ నెం.4 లోని 230 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు, మొ॥ వాటితో కలదు. హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.5 - 70.00, దక్షిణం : ఉమా నగర్ కాలనీ - 29.06, పడమర : ఫ్లాట్ నెం.3 - 70.00, ఉత్తరం : 20 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 29.06.

రిజర్వు ధర : రూ.25,20,000/- ధరావత్తు : రూ.2,52,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-2: రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.3330/2000, తేది.19.07.2000 ప్రకారం శ్రీ నారా ఉమా కాశీ విశ్వనాథ్, తండ్రి : శ్రీ నారా వెంకట సత్యనారాయణ వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం మండలం, రాజమహేంద్రవరం రూరల్, రాజమహేంద్రవరం ఎస్ఆర్ఓ, కొలమూరు గ్రామ పంచాయితీ, కొలమూరు గ్రామం, ఆర్.ఎస్.నెం.564/3బి, ఫ్లాట్ నెం.5 లోని 229 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు, మొ॥ వాటితో కలదు. హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.6 - 70.00, దక్షిణం : ఉమా నగర్ కాలనీ - 29.05, పడమర : ఫ్లాట్ నెం.4 - 70.00, ఉత్తరం : 20 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 29.05.

రిజర్వు ధర : రూ.25,20,000/- ధరావత్తు : రూ.2,52,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-3: రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.2157/2008, తేది.25.07.2008 ప్రకారం శ్రీమతి నారా కనక మహాలక్ష్మి, భర్త : శ్రీ నారా వెంకట సత్యనారాయణ వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : శ్రీకాకుళం జిల్లా, ఎచ్చర్ల మండలం, పొందూరు ఎస్ఆర్ఓ, తోటపాలెం గ్రామ పంచాయితీ, తోటపాలెం గ్రామం, పి.ఆర్. నెం.32/2006, ఆర్.ఎస్.నెం.62-9, 10, 12 లోని ఫ్లాట్ నెం.120,121,122, 204, 205, 206, 214, 218, 219, 220, 222, 223లోని "నవయుగ టౌన్ షిప్" "ఫేజ్-4" తో 2419.99 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. ఫ్లాట్ నెం.లు - 120, 121, 122 : 605 చ॥గ॥లు లేదా 508.2 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ఫ్లాట్ నెం.119 ఖాళీ స్థలం - 99 అ॥లు, దక్షిణం : ఫ్లాట్ నెం.97, 98, 99ల ఖాళీ స్థలం - 55 అ॥లు, పడమర : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 99 అ॥లు, ఉత్తరం : ఫ్లాట్ నెం.181, 182ల ఖాళీ స్థలం - 55 అ॥లు., ఫ్లాట్ నెం.లు - 204, 205, 206 : 605 చ॥గ॥లకు హద్దులు: తూర్పు : ఫ్లాట్ నెం.203 ఖాళీ స్థలం - 99 అ॥లు, దక్షిణం : ఫ్లాట్ నెం.181,182 ల ఖాళీ స్థలం - 55 అ॥లు, పడమర : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 99 అ॥లు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 55 అ॥లు., ఫ్లాట్ నెం.లు - 214 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ఫ్లాట్ నెం.213 ఖాళీ స్థలం - 33 అ॥లు, దక్షిణం : ఫ్లాట్ నెం.173 ఖాళీ స్థలం - 55 అ॥లు, పడమర : ఇతరుల లే అవుట్ - 33 అ॥లు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 55 అ॥లు., ఫ్లాట్ నెం.లు - 218, 219, 220 : 605 చ॥గ॥లకు హద్దులు: తూర్పు : ఫ్లాట్ నెం.221 ఖాళీ స్థలం - 99 అ॥లు, దక్షిణం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు, పడమర : ఫ్లాట్ నెం.217 - 99 అ॥లు, ఉత్తరం : ఫ్లాట్ నెం.249, 250, 251ల ఖాళీ స్థలం - 55 అ॥లు., ఫ్లాట్ నెం.లు - 222, 223 : 403.33 చ॥గ॥లకు హద్దులు: తూర్పు : ఎల్. అనిత కుమారి గారికి చెందిన ఫ్లాట్ నెం.224 - 66 అ॥లు, దక్షిణం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు, పడమర : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 66 అ॥లు, ఉత్తరం : ఎల్. అనిత కుమారి గారికి చెందిన ఫ్లాట్ నెం.246 & 247 - 55 అ॥లు, మొత్తం 5 ఐటమ్‌లుగా గల 12 ప్లాట్లు మొత్తం విస్తీర్ణం 2419.99 చ॥గ॥లు.,

రిజర్వు ధర : రూ.1,08,90,000/- ధరావత్తు : రూ.10,89,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-4: రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.588/2012, తేది.02.02.2012 ప్రకారం శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ & మండలం, పిడింగొయ్యి గ్రామ పంచాయితీ, పిడింగొయ్యి గ్రామం, ఆర్.ఎస్.నెం.330/4 లోని ఎ.2.76 సెంట్లులోని నైరుతి భాగంలో 3388 చ॥గ॥లు లేదా ఎ.0.70 సెంట్లులోని దక్షిణ భాగంలోని పడమర వైపు 645 చ॥గ॥లు లేదా 539.28 చ॥మీ॥లు లేదా ఎ.0.13.32 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : సిద్ధం విద్యా సాగర్ గారికి చెందిన భూమి, దక్షిణం : పుంత (రోడ్డు), పడమర: ఆర్.ఎస్.నెం.330/3 లో గల ఇతరుల భూమి, ఉత్తరం : మోరం సత్యనారాయణ గారికి చెందిన భూమి.

రిజర్వు ధర : రూ.1,82,70,000/- ధరావత్తు : రూ.18,27,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-5: రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.801/2010, తేది.27.03.2010 ప్రకారం శ్రీమతి నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : శ్రీకాకుళం జిల్లా, ఎచ్చర్ల మండలం, పొందూరు ఎస్ఆర్ఓ, తోటపాలెం గ్రామ పంచాయితీ, తోటపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం.ఆర్.ఎస్.నెం.63/8, 63/9 లోని 1411.62 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం 7 ప్లాట్లుగా విభజించబడినది అనగా ఫ్లాట్ నెం.187, 188, 189, 190, 191,197, 198లతో గల యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు మొ॥ వాటితో కలదు. ఫ్లాట్ నెం. - 187 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ఫ్లాట్ నెం.188 - 33 అ॥లు, దక్షిణం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు, పడమర : ఫ్లాట్ నెం.186 - 33 అ॥లు, ఉత్తరం : ఫ్లాట్ నెం.182 - 55 అ॥లు., ఫ్లాట్ నెం. - 188 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : 20 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 33 అ॥లు, దక్షిణం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు, పడమర : ఫ్లాట్ నెం.187 - 33 అ॥లు, ఉత్తరం : ఫ్లాట్ నెం.183 - 55 అ॥లు., ఫ్లాట్ నెం. - 189 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ఫ్లాట్ నెం.191 - 33 అ॥లు, దక్షిణం : ఫ్లాట్ నెం.190 - 55 అ॥లు, పడమర : 20 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 33 అ॥లు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు., ఫ్లాట్ నెం. - 190 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ఫ్లాట్ నెం.211 - 33 అ॥లు, దక్షిణం : ఇతరులకు చెందిన ఖాళీ భూమి - 55 అ॥లు, పడమర : 20 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 33 అ॥లు, ఉత్తరం : ఫ్లాట్ నెం.189 - 55 అ॥లు., ఫ్లాట్ నెం. - 191 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 33 అ॥లు, దక్షిణం : ఫ్లాట్ నెం.211 - 55 అ॥లు, పడమర : ఫ్లాట్ నెం.189 - 33 అ॥లు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు. ఫ్లాట్ నెం. - 197 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ఫ్లాట్ నెం.198 - 33 అ॥లు, దక్షిణం : ఇతరుల ఖాళీ భూమి - 55 అ॥లు, పడమర : ఫ్లాట్ నెం.196 - 33 అ॥లు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు., ఫ్లాట్ నెం. - 198 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు : ఫ్లాట్ నెం.199, 207 - 33 అ॥లు, దక్షిణం : ఇతరుల ఖాళీ భూమి - 55 అ॥లు, పడమర : ఫ్లాట్ నెం.197 - 33 అ॥లు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు., మొత్తం 7 ప్లాట్లు విస్తీర్ణం 1411.62 చ॥గ॥లు.,

రిజర్వు ధర : రూ.63,00,000/- ధరావత్తు : రూ.6,30,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-6: రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.3936/2010, తేది.01.12.2010 ప్రకారం మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : విజయనగరం జిల్లా, భోగాపురం సబ్ రిజిస్ట్రీ, భోగాపురం మండలం, సవరవల్లి గ్రామ పంచాయితీ, సవరవల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం.130/1,130/2,130/3,130/5,130/8P,130/13P,130/16,130/19P లోని ఎ.2.93 సెంట్లు విస్తీర్ణం గల జిరాయితీ మెట్ట భూమి యావత్తు ఆస్తి. ఎస్.నెం. 130-1 లోని ఎ.0.25 సెంట్లు లేదా 0.100 హెక్టార్లు (పాత ఎస్.నెం.130-1), ఎస్.నెం.130-2 లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, ఎస్.నెం.130-3 లోని ఎ.0.90 సెంట్లు లేదా 0.360 హెక్టార్లు, ఎస్.నెం.130-5 లోని ఎ.0.29 సెంట్లు లేదా 0.116 హెక్టర్లు, ఎస్.నెం.130-8పి లోని ఎ.0.60 సెంట్లు లేదా 0.240 హెక్టార్లు (పాత ఎస్.నెం.130-9పి), ఎస్.నెం.130-13పి లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, ఎస్.నెం.130-16 లోని ఎ.0.22 సెంట్లు లేదా 0.088 హెక్టార్లు, ఎస్.నెం.130-19పి లోని ఎ.0.47 సెంట్లు లేదా 0.188 హెక్టార్లు. మొత్తం : ఎ.2.93 సెంట్లు లేదా 1.72 హెక్టార్లు లేదా 14181.20 చ॥గ॥లు., హద్దులు : తూర్పు : దారి, దక్షిణం : లంకపల్లి శ్రీనివాసరావు గారి స్టైయిర్ (మెట్టు), పడమర: పాట్న నారాయణ మరియు ఇతరుల స్టైయిర్ (మెట్టు) మరియు దారి, ఉత్తరం : దారి.

రిజర్వు ధర : రూ.4,12,20,000/- ధరావత్తు : రూ.41,22,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-7: డాక్యుమెంట్ నెం.1321/2012, తేది.15.03.2012 ప్రకారం శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : విజయనగరం జిల్లా,భోగాపురం ఎస్ఆర్ఓ, డెంకాడ మండలం, బంటుపల్లి గ్రామ పంచాయితీ, బంటుపల్లి గ్రామంలో ఎ.2.49½ సెంట్లు లేదా 0.998 హెక్టార్లు ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం 3 ఐటమ్స్ (ఆర్.ఎస్.నెం.201/1 లోని ఎ.1.44 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.201/2 లోని ఎ.0.45½ సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.201/3 లోని ఎ.0.60 సెంట్లు) గా విభజించబడిన యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు మొ॥ వాటితో కలదు. హద్దులు : తూర్పు : లంకలపల్లి శ్రీనివాసరావు గారు కొనుగోలు చేసిన భూమి, దక్షిణం : బోండా పాపారావు మరియు ఇతరుల భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం : బోండా హంసమ్మ మరియు ఇతరుల భూమి.

రిజర్వు ధర : రూ.4,11,30,000/- ధరావత్తు : రూ.41,13,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 03-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥)

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది. 02-12-2025 ఉదయం గం.11.00 నుండి సాయంత్రం గం.04.00 వరకు ఏదైనా బ్యాంక్ పనిదినములలో, కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన తేదీలలో.

ఇ.ఎమ్.డి.తో ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు తేది :18-11-2025 ఉదయం గం॥11.00ల నుండి తేది :03-12-2025 సాయంత్రం గం॥4.00ల లోపు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి 2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

3) ఆసక్తి గల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, భారతీయ స్టేట్ బ్యాంక్, SME బ్రాంచ్, 79-7-18, ఎస్ఆర్ఆర్ హైట్స్, పాత సోమలమ్మ పుంత రోడ్డు, రాజమండ్రి - 533103, ఇ-మెయిల్ ఐడి : sbi.16314@sbi.co.in మరియు బ్యాంకు వారి అప్రూవ్డ్ రీసొల్యూషన్ ఏజెంట్స్ మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, శ్రీ వెంకటపతిరాజు, సెల్ 9393944595, వారిని కార్యాలయ పని వేళలలో సంప్రదించవచ్చును.

4) ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDSను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు: ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది:17-11-2025, ప్రదేశం: రాజమహేంద్రవరం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎస్ఎఫ్ఐ మహాసభలను విజయవంతం చేయండి

గోడ ప్రతులను విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు డిసెంబరు 12, 13, 14 తేదీల్లో తిరుపతిలో నిర్వహించనున్నట్లు జిల్లా నాయకుడు చందు తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సోమవారం మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తీసుకువస్తున్న మార్పులు కార్పొరేట్లకు ప్రయోజనాలను చేకూర్చేవిగా ఉన్నాయన్నారు. దీనిపై ఉద్యమించాలన్నారు. పాలకుల నిర్ణయాలను ఐక్య పోరాటాల ద్వారా తిప్పికొట్టాలన్నారు. విద్యార్థులకు ఉపయోపడే కోర్సులను రద్దు చేయడం తగదన్నారు. నూతన విద్యావిధానాన్ని రద్దు చేసేవరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఖగేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న రమణ సాహు. చిత్రంలో ప్రతినిధులు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో రామలక్ష్మణ కూడలి సమీపంలోని ఓ హోటల్‌లో సోమవారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జోనల్ అడ్వయిజరీ సభ్యుల సమావేశం జరిగింది. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ ఛైర్మన్ లయన్ రమణ సాహూ పాల్గొని మాట్లాడారు. యువతను నిర్దేశం చేస్తూ చైతన్య కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని సూచించారు. విద్య, వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. లయన్స్ క్లబ్ గవర్నర్ సూర్యప్రకాశ్, వైస్‌గవర్నర్ సుబ్బరాజు, డీఎస్ఎస్‌వీ వర్మ, వి.ఎం.రావులు జిల్లా లయన్స్‌క్లబ్ సేవలను కొనియాడారు. లయన్స్‌క్లబ్ హర్షవల్లి వ్యవస్థాపకుడు హారికా ప్రసాద్, లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం ప్రతినిధి బరాటం శ్రీనివాసులు ప్రసంగించారు.

కనిపించదు.. ఊపిరాడదు..!

ఈ చిత్రం చూస్తే గ్రామంలో దోమల మందు పిచికారీ చేస్తున్నారనుకుంటే పొరబడినట్లే. వజ్రపుకొత్తూరు నుంచి అక్కుపల్లి మీదుగా రాజాం కాలనీ వరకు వెళ్లే రోడ్డును సుమారు నాలుగేళ్లుగా అసంపూర్తిగా వదిలేయడంతో ఎగురుతున్న దుమ్ము.. ప్రధానంగా గ్రామాల వద్ద 40ఎంఎం పనులతో నిలిచిపోయాయి. దీంతో రాళ్లు పిండిగా మారి దూళి రేగుతోంది. ప్రయాణికులు, సమీప నివాసులు అవస్థలు పడుతున్నారు. చినవంక రోడ్డులో ఓ లారీ వెళ్తుండగా వెనుక రేగుతున్న దూళిని చిత్రంలో చూడొచ్చు. మరో నెల రోజుల్లో పనులు ప్రారంభమవుతున్నట్లు ఆర్అండ్‌బీ శాఖ జేఈ జగదీష్ తెలిపారు. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

శ్రీముఖలింగేశ్వరుని సన్నిధిలో ఎంపీ

ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగేశ్వరస్వామిని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఈవో ఏడుకొండలు, అర్చకులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. పేరు, గోత్రనామాలతో స్వామికి ఏకవారాభిషేకం నిర్వహించారు. ఆలయ విశిష్టతను వివరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

నరసన్నపేట ఎస్సై ఆకస్మిక బదిలీ

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేట ఎస్ఐ సీహెచ్.దుర్గాప్రసాద్ ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఏడాదిన్నర కిందట విజయనగరం నుంచి ఇక్కడికి వచ్చిన ఆయన్ను వీఆర్‌కు బదిలీ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో రిలీవ్ అయ్యారు. దుర్గాప్రసాద్ స్థానంలో కొత్తగా ఎవరినీ నియమించలేదు.

చిట్టడవి కాదు.. జగనన్న కాలనీ

ఈ తుప్పలు చూసి ఏదో చిట్టడవి అనుకుంటే మీరు పొరబడినట్లే.. ఇక్కడ జగనన్న కాలనీ ఇళ్లు ఉన్నాయి. వైకాపా ప్రభుత్వంలో సుమారు 30 ఇళ్ల వరకు ఏర్పాటు చేశారు. కొందరు ప్రారంభోత్సవం సైతం చేశారు. కనీస వసతులు కల్పించకపోవడంతో ఎవరూ నివాసం ఉండని పరిస్థితి. పరిశీలించి ఉపాధిహామీ పథకం కింద పరిసరాలు శుభ్రం చేస్తామని మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ శ్రీకాంత్ తెలిపారు. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఉపకులపతి రజనికి జీవిత సాఫల్య పురస్కారం



నగరంలోని కోడిరామ్మూర్తి స్టేడియం సమీపంలోని సెయింట్ లూథరన్ చర్చిలో సోమవారం డా. బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.రజనికి ఐఈఎఫ్ జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించి అభినందించారు. చర్చి పాస్టర్ రెవరెండ్ టి.రాజ్‌కిరణ్, వీసీని సభ్యులు హెన్రీ పురస్కారం అందజేశారు. క్రైస్తవ విశ్వాసులు పాల్గొని ప్రార్థనలు చేశారు. -న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం.

కేంద్ర గ్రంథాలయంలో కవి సమ్మేళనం

జిల్లాలో గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కవితా దినోత్సవం, కవులు, రచయితల కవి సమ్మేళనం నిర్వహించారు. పలువురు కవులు, రచయితలు తమ కవితలను చదివారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి వీవీజీఎస్ శంకర్‌రావు, గ్రంథాలయాధికారి బాస్కర్ రాజా, విశ్రాంత గ్రంథాలయాధికారి డి.గోపాలరావులు అతిథులుగా పాల్గొని కవులు, రచయితలను శాలువాలు,జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. ● మంగళవారం 10.30 గంటలకు వ్యక్తిత్వ వికాస దినోత్సవం 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 'పరవాణి వినియోగం ప్రయోజనాలు, నష్టాలు' అంశంపై వక్తృత్వ పోటీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు, చిత్రంలో సంఘ సభ్యులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు విమర్శించారు. శ్రీకాకుళం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం సంఘ విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎస్.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పేదలు, దళిత, గిరిజన, బలహీన వర్గాలు నివసించే 5 లక్షల మందికి సంబంధించిన జాబ్ కార్డులను తొలగించేందుకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. దళిత, గిరిజనుల భూమికి రక్షణగా ఉన్న 9/77 చట్ట సవరణను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని, కార్గో విమానాశ్రయం, థర్మల్ విద్యుత్ కేంద్రం పేరిట చేపడుతున్న బలవంతపు భూసేకరణ ఆపాలన్నారు. సంఘ జిల్లా కార్యదర్శి గంగరాపు సింహాచలం, ఉపాధ్యక్షురాలు ఈశ్వరమ్మ, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, మంగమ్మ, భవాని, లక్ష్ములు, నరసింహులు, రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వాహనంతో ఢీకొట్టి.. ఆపై దాడి

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని పీఎన్‌కాలనీ వద్ద సోమవారం ఉదయం ద్విచక్రవాహనంపై వెళ్తున్న తమ్మినేని సంతోష్(37)ను సీపన్నాయుడి పేటకు చెందిన సనపల రమేష్(32) ద్విచక్రవాహనంతో ఢీకొట్టాడు. రోడ్డుపై పడి పోయిన సంతోష్‌తో వాగ్వాదానికి దిగాడు. ఫోన్ చేసి మరో ఇద్దరిని రప్పించి దాడి చేశారు. స్థానికులు సంతోష్‌ను సర్వజనాసుపత్రికి తరలించారు. అతడి ఫిర్యాదు మేరకు రెండోపట్టణ సీఐ ఈశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ప్రకారం బ్యాంక్ బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి ఇ-వేలం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" మరియు "ఏది ఉంటే అక్కడ అది" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ శ్రీ గోకుల్ ఫైనాన్స్, డి.నెం.14-193/1, 1వ అంతస్తు, శ్రీ కృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533103. మెస్సర్స్ శ్రీ గోకుల్ ఫైనాన్స్, మేనేజింగ్ పార్టనర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: శ్రీ కాశీ విశ్వేశ్వరరావు, డి.నెం.14-193/1, 1వ అంతస్తు, శ్రీ కృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533103, మెస్సర్స్ శ్రీ గోకుల్ ఫైనాన్స్, పార్టనర్: కుమారి పోతురాజు రాధిక, తండ్రి: శ్రీ పోతురాజు శ్రీనివాసరావు, డి.నెం.14-193/1, 1వ అంతస్తు, శ్రీకృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా - 533101.

హామీదారులు: 1) శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: శ్రీ కాశీవిశ్వేశ్వరరావు, డి.నెం.17-2-4/1, జమీందారుమెట్ట, రాజమహేంద్రవరం, తూ॥గో॥ జిల్లా.
2) పోతురాజు రాధిక, తండ్రి: పోతురాజు శ్రీనివాసరావు, ఇంటి నెం.17-15-1, లక్ష్మీవారపుపేట, శ్రీ గోకుల్ టీవీఎస్ షోరూమ్, 2వ డివిజన్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా-534005.
3) మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్ మేనేజింగ్ పార్టనర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: కాశీవిశ్వేశ్వరరావు, డి.నెం.14-193/1, 1వ అంతస్తు, శ్రీ కృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533103. మొబైల్: 96528 69999.

అకౌంట్ నెంబర్: EB-MSME-DROPLINE OD ABL A/c.No.36272231011

చెల్లించవలసిన బకాయి మొత్తం: తేది. 30-06-2024 నాటికి EB-MSME-DROPLINE OD ABL A/c.No.36272231011 కు రూ. 66,04,666/- (అక్షరాలా అరవై ఆరు లక్షల నాలుగు వేల ఆరువందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) మరియు + తేది: 01-07-2024 నుండి ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీత ఏమైనా మొత్తం చెల్లించినచో తగ్గించబడును.

బ్యాంక్ వారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

ప్రాపర్టీ-1: రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.6528/2014, తేది.06-08-2014 ప్రకారం మెస్సర్స్ గోకుల్ ప్రాఫిట్స్, మేనేజింగ్ పార్టనర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి, కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూలు:
ఎ-షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్, తాడేపల్లిగూడెం సబ్-రిజిస్ట్రార్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ ఎలక్షన్ వార్డు నెం.7, డి.నెం.4-32-6, తాడేపల్లిగూడెం ఆర్.ఎస్. నెం.378/8, 9, ప్రస్తుత ఆర్.ఎస్. నెం.379/2, 3, 4 లోని భూమిని లే-అవుట్‌గా మార్చబడినవి మరియు ఆమోదిత టౌన్ ప్లానింగ్ నెం.70బి/78, ఆమోదిత లే-అవుట్ ప్లాట్ నెం.30 మరియు 33 లోని విస్తీర్ణం 1020-83 చ॥గ॥లు లేదా 853-51 చ॥మీ॥లులోని ఇందులో హద్దులు మధ్య ప్రస్తుతం కొత్తగా నిర్మించబడిన అపార్ట్‌మెంట్ కైగల టవర్స్ అను పేరుతో ఉన్న ఆమోదిత తాడేపల్లిగూడెం.
మున్సిపాలిటీ నెం.206/2007/జి1, బి.పి.నెం.180/2007 Rతో ఉన్న స్టిల్ట్ + గ్రౌండ్ ఫ్లోర్ + 4 అంతస్తుల అపార్ట్‌మెంట్, మొత్తం స్థలం విస్తీర్ణం 1020-83 చ॥గ॥లు.
హద్దులు: తూర్పు: 80 అ॥ల మున్సిపల్ రోడ్డు (టి.టి.డి. కళ్యాణ మండపం రోడ్డు), 70'-0", దక్షిణం: 40 అ॥ల మున్సిపల్ రోడ్డు, 131'-0", పడమర: 40 అ॥ల మున్సిపల్ రోడ్డు, 70'-0", ఉత్తరం: కైగల నాగమణి, ఎ.శేషుమోహన్ గార్లకు చెందిన స్థలం, 131'-0". పై హద్దుల యందు విస్తీర్ణం 1020-83 చ॥గ॥లు లేదా 853-51 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన, నిర్దిష్టపరచని 1/47వ వంతు ఉమ్మడి వాటా 25 చ॥గ॥లు లేదా 20-9 చ॥మీ॥లు అన్ని సాధారణ ఏరియా మరియు ఉమ్మడి హక్కులు ఈజిమెంట్ హక్కులు మొ॥వితో కలదు.

(A) రిజర్వు ధర: రూ.14,40,000/- (B) ధరావతు రూ.1,44,000/- (C) బిడ్ పెంపుదల రూ.10,000/-

ప్రాపర్టీ-2: రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.800/2010, తేది.27-03-2010 ప్రకారం శ్రీ నార వెంకట సత్యనారాయణ, తండ్రి, కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూలు: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చర్ల మండలం, పొందూరు ఎస్.ఆర్.ఓ., తోటపాలెం గ్రామ పంచాయతీ, తోటపాలెం గ్రామం, ఆర్.ఎస్. నెం.66, 67 మరియు 68 లోని విస్తీర్ణం 1613.28 చ॥గ॥లులోని ఖాళీ స్థలమును 8 ప్లాట్లుగా విభజించబడినవి అనగా 234, 235, 236, 237, 238, 239, 240, 241 అన్ని ఈజిమెంటరీ హక్కులు, నీటి వనరులు మొ॥నవి.
ప్లాట్ నెం.234: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.233, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.235, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.225, 55 అ॥లు.
ప్లాట్ నెం.235 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.234, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.236, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.224, 55 అ॥లు.
ప్లాట్ నెం.236 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.234, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.236, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.224, 55 అ॥లు.
ప్లాట్ నెం.237 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.236, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.238, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.222, 55 అ॥లు.
ప్లాట్ నెం.238 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.237, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.239, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.221, 55 అ॥లు.
ప్లాట్ నెం.239 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.238, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.240, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.220, 55 అ॥లు.
ప్లాట్ నెం.240 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.239, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.241, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.219, 55 అ॥లు.
ప్లాట్ నెం.241 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.240, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.218, 55 అ॥లు.
మొత్తం 8 ప్లాట్లు యొక్క విస్తీర్ణం 1613.28 చ॥గ॥లు.

(A) రిజర్వు ధర: రూ.72,00,000/- (B) ధరావతు రూ.7,20,000/- (C) బిడ్ పెంపుదల రూ.10,000/-

ప్రాపర్టీ-3: రిజిస్టర్డ్ అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.3218/2015, తేది:16-05-2015 ప్రకారం శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రీ, రంగంపేట మండలం, రాజాపురం గ్రామ పంచాయతీ, దక్షిణ తిరుపతి, రాజాపురం గ్రామంలోని మొత్తం విస్తీర్ణం భూమి ఎ.4.89 సెంట్లు లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.93 సెంట్లులోని ఆర్.ఎస్.నెం.155/1 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.60 సెంట్లు, ఆర్.ఎస్.నెం.155/2లోని మొత్తం విస్తీర్ణం ఎ.1.34 సెంట్లు, ఆర్.ఎస్.నెం.155/3 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.57 సెంట్లు, ఆర్.ఎస్.నెం.155/4లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.79 సెంట్లు, ఆర్.ఎస్.నెం.155/6లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.86 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.155/7 లోని విస్తీర్ణం ఎ.0.73 సెంట్లు భూమిని ఎల్.పి.నెం.122/2014/ ఆర్, రాజమండ్రి సి.నెం.1496/2014/ R1 ద్వారా రీజనల్ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ద్వారా భవాని గార్డెన్-4 లే-అవుట్‌గా చేయబడిన స్థలమునకు హద్దులు.
ఐటమ్‌నెం1: ప్లాట్ నెం.9 నందు మొత్తం విస్తీర్ణం 277.77 చ॥గ॥లు లేదా 232.24 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: లేఅవుట్ ప్లాట్ నెం.20 లోని స్థలం, 50'-0"; ఉత్తరం: 33 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు, 50'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 50'-6"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.10లోని స్థలం, 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 277.77 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్‌నెం.2: ప్లాట్ నెం.10 నందు పూర్తి విస్తీర్ణం 222.22 చ॥గ॥లు లేదా 185.79 చ॥మీ॥లు ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: లేఅవుట్ నందు ప్లాట్ నెం.19 లోని స్థలం, 40'-0"; ఉత్తరం: లే-అవుట్ నందు ప్లాట్ నెం.9లోని స్థలం 50'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 40'-6"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.1లోని స్థలం, 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 222.22 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్‌నెం.3: ప్లాట్ నెం.11 నందు మొత్తం విస్తీర్ణం 216.66 చ॥గ॥లు లేదా 181.14 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: లేఅవుట్ ప్లాట్ నెం.18 లోని స్థలం, 39'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.10 లోని స్థలం 50'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 40'-6"; దక్షిణం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 216.66 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్‌నెం.4: ప్లాట్ నెం.12 నందు మొత్తం విస్తీర్ణం 190 చ॥గ॥లు లేదా 158.85 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 47'-0"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 39'-0"; పడమర: ఇతరులు యొక్క లే-అవుట్ స్థలం 43'-0"; దక్షిణం: ఇతరుల యొక్క లే-అవుట్ స్థలం, 37'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 190 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్‌నెం.5: ప్లాట్ నెం.13 నందు మొత్తం విస్తీర్ణం 385 చ॥గ॥లు లేదా 321.89 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: లేఅవుట్ ప్లాట్ నెం.14 లోని స్థలం, 59'-6"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 61'-6"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 50'-0"; దక్షిణం: ఇతరుల యొక్క లే-అవుట్ స్థలం, 64'-6". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 385 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్‌నెం.6: ప్లాట్ నెం.14 నందు మొత్తం విస్తీర్ణం 234.5 చ॥గ॥లు లేదా 196.06 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: లేఅవుట్ ప్లాట్ నెం.15 లోని స్థలం, 66'-6"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 33'-6"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.13లోని స్థలం 59'-0"; దక్షిణం: ఇతరులు యొక్క లే-అవుట్ స్థలం 34'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 234.5 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.7: ప్లాట్ నెం.15 నందు మొత్తం విస్తీర్ణం 256.66 చ॥గ॥లు లేదా 214.59 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.16, 17 లోని స్థలం, 73'-6"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 33'-6"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.14 లోని స్థలం 66'-6"; దక్షిణం: ఇతరుల యొక్క లే-అవుట్ స్థలం 33'-0", ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 256.66 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.8: ప్లాట్ నెం.16 నందు మొత్తం విస్తీర్ణం 207.6 చ॥గ॥లు లేదా 173.57 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 42'-0"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 47'-6"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.15 లోని స్థలం 42'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నం.17 లోని స్థలం 42'-0", ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 207.6 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.9: ప్లాట్ నెం.17 నందు మొత్తం విస్తీర్ణం 156.66 చ॥గ॥లు లేదా 130.98 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 39'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.16 లోని స్థలం 42'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.15 లోని స్థలం 31'-6"; దక్షిణం: ఇతరులు యొక్క స్థలం కొంతవరకు మరియు లే-అవుట్‌లోని చెప్పబడని ఖాళీ స్థలం కొంతవరకు 42'-0", ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 156.16 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.10: ప్లాట్ నెం.18 నందు మొత్తం విస్తీర్ణం 216.66 చ॥గ॥లు లేదా 181.14 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 39'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.19 లోని స్థలం 50'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.11 లోని స్థలం 39'-6"; దక్షిణం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 216.6 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.11: ప్లాట్ నెం.19 నందు మొత్తం విస్తీర్ణం 222.22 చ॥గ॥లు లేదా 185.79 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.20 లోని స్థలం 50'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.10 లోని స్థలం 40'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.18 లోని స్థలం 50'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 222.22 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.12: ప్లాట్ నెం.20 నందు మొత్తం విస్తీర్ణం 277.77 చ॥గ॥లు లేదా 234.24 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.9 లోని స్థలం 50'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.19 లోని స్థలం 50'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 277.77 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.13: ప్లాట్ నెం.39 నందు మొత్తం విస్తీర్ణం 222.22 చ॥గ॥లు లేదా 185.79 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.44 లోని స్థలం 50'-0"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.40 లోని స్థలం 40'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 222.22 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.14: ప్లాట్ నెం.40 నందు మొత్తం విస్తీర్ణం 177.77 చ॥గ॥లు లేదా 148.63 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.43 లోని స్థలం 40'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.43 లోని స్థలం 40'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.41 లోని స్థలం 40'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 177.77 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.15: ప్లాట్ నెం.41 నందు మొత్తం విస్తీర్ణం 177.77 చ॥గ॥లు లేదా 148.63 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.42 లోని స్థలం 40'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.40 లోని స్థలం 40'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; దక్షిణం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 177.77 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.16: ప్లాట్ నెం.42 నందు మొత్తం విస్తీర్ణం 206.66 చ॥గ॥లు లేదా 172.78 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.56 లోని స్థలం 49'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.41 లోని స్థలం 40'-0"; దక్షిణం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 44'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 206.66 చ॥గ॥లులోని స్థలం.
ఐటమ్ నెం.17: ప్లాట్ నెం.54 నందు పడమర వైపున మొత్తం విస్తీర్ణం 286.11 చ॥గ॥లు లేదా 239.21 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం
హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.55 లోని స్థలం 55'-0"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 48'-0", దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.56 లోని స్థలం 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 286.11 చ॥గ॥లలోని స్థలం.
ఐటమ్ నెం.18: ప్లాట్ నెం.56 నందు పడమర వైపున మొత్తం విస్తీర్ణం 183.33 చ॥గ॥లు లేదా 153.26 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ఇతరులకు ఇంతకుముందు అమ్మిన ప్లాట్‌లోని స్థలం 33'-0", ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.54 లోని స్థలం 50'-0", పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 33'-0", దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.57 లోని స్థలం 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 183.33 చ॥గ॥లలోని స్థలం.
ఐటమ్ నెం.19: ప్లాట్ నెం.57 నందు పడమర వైపున మొత్తం విస్తీర్ణం 183.33 చ॥గ॥లు లేదా 153.26 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ఇతరులకు ఇంతకుముందు అమ్మిన ప్లాట్‌లోని స్థలం 33'-0", ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.54 లోని స్థలం 50'-0", పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 33'-0", దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.57 లోని స్థలం 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 183.33 చ॥గ॥లలోని స్థలం.
ఐటమ్ నెం.20: ప్లాట్ నెం.58 నందు మొత్తం విస్తీర్ణం 627.77 చ॥గ॥లు లేదా 524.87 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు: లే-అవుట్ రోడ్డు 54'-0", ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.57 లోని స్థలం 100'-0", పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 59'-0", దక్షిణం: ఇతరుల యొక్క భూమి 100'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 627.77 చ॥గ॥లలోని స్థలం. పై 20 ఐటమ్‌ల నందు మొత్తం విస్తీర్ణం 4928.68 చ॥గ॥లు అన్ని ఈజిమెంటరీ హక్కులతో కలదు.

(A) రిజర్వు ధర: రూ.1,20,60,000/- (B) ధరావతు రూ.12,06,000/- (C) బిడ్ పెంపుదల రూ.25,000/-

ప్రాపర్టీ-4: రిజిస్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.1174/2010 తేది.21-04-2010 శ్రీ నారా వెంకట సత్యనారాయణ తండ్రి: కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూల్: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చర్ల మండలం, పొందూరు యస్ఆర్ఓ, తోటపాలెం గ్రామ పంచాయతీ, తోటపాలెం గ్రామం, లోని ఆర్.యస్.నెం.67-4లోని 2419-92 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము 12 ప్లాట్లుగా విభజింపబడి అనగా 282, 283, 284, 285, 286, 287, 293, 294, 295, 296, 337, 338లుగా గల యావదాస్తి అన్ని యాజిమెంటరీ హక్కులు, నీటి వనరులు మొదలగు వాటితో సహా గల ఆస్తినకు హద్దులు:
ప్లాట్ నెం-282: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.283, 33 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.296, 55 అడుగులు, పడమర: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 33 అడుగులు, ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-283: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.284, 33 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.295, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.282, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-284: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.285, 33 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.294, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.283, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-285: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.286, 33 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.293, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.284, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-286: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.287, 33 అడుగులు, దక్షిణం: వెండర్‌కు చెందిన స్థలము, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.285, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-287: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: వెండర్ సొసైటీకి చెందిన స్థలము, 33 అడుగులు, దక్షిణం: సైట్ వెండర్ సొసైటీకి చెందినది, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.286, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-293: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: వెండర్ సొసైటీకి చెందిన స్థలము, 33 అడుగులు, దక్షిణం: 30 అ.లు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.294, 33 అడుగులు. ఉత్తరం: ప్లాట్ నెం. 285, 55 అడుగులు.
ప్లాట్ నెం-294: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.293, 33 అడుగులు, దక్షిణం: 30 అ.లు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.295, 33 అడుగులు. ఉత్తరం: ప్లాట్ నెం. 284, 55 అడుగులు.
ప్లాట్ నెం-295: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.294, 33 అడుగులు, దక్షిణం: 30 అ.లు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.296, 33 అడుగులు. ఉత్తరం: ప్లాట్ నెం. 283, 55 అడుగులు.
ప్లాట్ నెం-296: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.295, 33 అడుగులు, దక్షిణం: 30 అ.లు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు, పడమర: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 33 అడుగులు, ఉత్తరం: ప్లాట్ నెం. 282, 55 అడుగులు.
ప్లాట్ నెం-337: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.338, 33 అడుగులు, దక్షిణం: వెండర్ సొసైటీకి చెందిన స్థలము, 55 అడుగులు, పడమర: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 33 అడుగులు, ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ప్లాట్ నెం-338: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: వెండర్ సొసైటీకి చెందిన స్థలము, 33 అడుగులు, దక్షిణం: సైట్ వెండర్ సొసైటీకి చెందినది, 55 అడుగులు, పడమర: 337, 33 అడుగులు, ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.
ఈ విధంగా మొత్తం 12 ప్లాట్లు మొత్తం 2419-92 చ.గ.లు.

(A) రిజర్వు ధర: రూ.1,07,10,000/- (B) ధరావతు రూ.10,71,000/- (C) బిడ్ పెంపుదల రూ.25,000/-

ప్రాపర్టీ-5: రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.9064/1993, తేది.30-10-1993, వారసత్వంగా రిజిస్టర్డ్ విల్ నెం. 199/బికె-3/2010 ప్రకారం శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి, కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబ్ డివిజన్, దివాన్‌చెరువు గ్రామ పంచాయతీ, పాలచర్ల గ్రామం, జిరాయితీ మెట్ట భూమి లోని ఆర్.ఎస్. నెం.312 తోపాటు ఆర్.ఎస్. నెం.339 లోని భూమిని పి.ఆర్. నెం.21, తేది.31-03-1988 క్రింద దివాన్‌చెరువు గ్రామ పంచాయతీచే లే-అవుట్‌గా మార్చబడినది, ప్లాట్ నెం.94 లోని ప్లాట్లు మొత్తం భాగంలోని పడమర వైపున ప్లాట్ నెం.93 ఒక ఐటమ్. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.93 లోని మిగిలిన స్థలం 60'-0", దక్షిణం: 33 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 45'-0", పడమర: ప్లాట్ నెం.95 లోని స్థలం 60'-0", ఉత్తరం: ప్లాట్ నెం.92 లోని స్థలం 45'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 300 చ॥గ॥లు లేదా 250.840 చ॥మీ॥లులోని స్థలం అన్ని ఈజిమెంటరీ హక్కులు మొ॥వితో కలదు.

(A) రిజర్వు ధర: రూ.28,80,000/- (B) ధరావతు రూ.2,88,000/- (C) బిడ్ పెంపుదల రూ.10,000/-

ఇ-వేలం తేది: ది. 03-12-2025
సమయం: ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥)

ఆస్తి తనిఖీ తేది: ది. 02-12-2025 లోపు ఏదైనా బ్యాంకు పనిదినములలో కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీలలో
★ ఇ.ఎమ్.డి. ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు తేది: 18-11-2025 ఉ॥ 10 గం॥ల నుండి
★ ఇఎమ్‌డి ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు ఆఖరు తేది: ది.03-12-2025 సా॥ 4 గంటలలోపు.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క వెబ్ సైట్: **www.sbi.co.in/ Web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎం.డి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s PSB Alliance & M/s Baanknet** ఇ-వేలం పోర్టర్: **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com** & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91-8291220220, Mail ID: support.baanknet@psballiance.com** ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేట్యుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
3) ఆసక్తి గల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు అధీకృత అధికారి, భారతీయ స్టేట్‌బ్యాంక్, **SME** బ్రాంచ్, రాజమహేంద్రవరం తూర్పు గోదావరి జిల్లా, ఛీఫ్ మేనేజర్: **93782 87965,** ఇ-మెయిల్ ఐడి: sbi.16314@sbi.co.in మరియు బ్యాంక్ వారి అప్రూవ్డ్ రీసొల్యూషన్ ఏజెంట్స్ మెస్సర్స్ సూర్యాస్ అసోసియేట్స్, శ్రీ వెంకటపతిరాజు, సెల్: **9393944595** వారిని కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.
4) ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1ఎ ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/ కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDSను తగ్గించుకొని సదరు మొత్తములను అమ్మకందారైన బ్యాంకు పేరు మరియు పాన్ నెంబరు విధిగా నమోదుచేసి ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను. మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

సెక్యూరిటీ ఇంటరెస్ట్: (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు: ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది: 17-11-2025 సం/- **అధీకృత అధికారి**
ప్రదేశం: **రాజమహేంద్రవరం.** **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

(c) eenadu

అరక పట్టి.. అక్షరం నేర్చి

పెరుమాళ్లపల్లె వ్యవసాయ పరిశోధన స్థానంలో రాగి నారు నాటుతున్న విద్యార్థులు

నూతన విద్యార్థులకు వరంగా దీక్షారంభ్

తిరుపతి(వ్యవసాయం), న్యూస్‌టుడే: సాధారణంగా ఏ కోర్సు చేసినా.. ముందుగా పుస్తకాలు చదివిన తరువాత ప్రాక్టికల్స్ చేస్తుంటారు. తరగతిలో అన్నీ నేర్చుకున్నాకే క్షేత్రస్థాయిలో అడుగుపెడతారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దీక్షారంభ్ కార్యక్రమం ఇందుకు భిన్నంగా, విద్యార్థుల్లో ఆసక్తిని పెంచుతోంది. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో ఇటీవల బీఎస్సీ(వ్యవసాయం) నాలుగేళ్ల కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులకు తరగతి గదిని పరిచయం చేయడానికి ముందే క్షేత్రస్థాయికి పంపిస్తున్నారు.

క్షేత్రస్థాయి పర్యటనలు..

వ్యవసాయ పనులతోపాటు తిరుపతి పరిసరాల్లోని ప్రముఖ విద్యాసంస్థలు, జంతు ప్రదర్శనశాల, సైన్స్ సెంటర్ సందర్శనకు వెళ్తున్నారు. వ్యక్తిత్వ వికాస నిపుణుల సూచనలు, విద్యార్థుల్లో దాగిన క్రీడా, సాంస్కృతిక, వ్యాసరచన పోటీలలో ప్రతిభను గుర్తించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నీట్, ఏపీఈఏపీ సెట్ లాంటి కఠినమైన ప్రవేశపరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వీరంతా తిరుపతి సమీపంలోని పెరుమాళ్లపల్లె వ్యవసాయ పరిశోధన స్థానంలో వ్యవసాయ విద్యతో పాటు సమాజం, సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ విద్యా విధానం- 2020 అమలులో భాగంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో చేరే విద్యార్థులకు విభిన్నంగా స్వాగతం పలికేందుకు కేంద్ర ప్రభుత్వం పరిచయం చేసిందే 'దీక్షారంభ్'. కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు రాగానే పాఠ్యాంశాలు బోధించకుండా 10 రోజుల పాటు కళాశాల వాతావరణం, సంప్రదాయాలు, సంస్కృతి పరిచయం చేస్తున్నారు. వారు చేరిన కోర్సు స్వభావం, అది విజయవంతంగా పూర్తి చేసేందుకు కార్యాచరణ తదితర అంశాలను ముందస్తుగా పరిచయం చేయడమే దీక్షారంభ్ ముఖ్య లక్ష్యం.

గతేడాది ఫలితాలే స్ఫూర్తి

2024 నుంచి కళాశాలలో దీక్షారంభ్ ప్రారంభించారు. గతేడాది మంచి ఫలితాలు వచ్చాయి. అదే స్ఫూర్తితో ఈ ఏడాది మరిన్ని ప్రయోజనకర సందర్శనలు, కార్యక్రమాలు రూపొందించి విజయవంతంగా కొనసాగిస్తున్నాం. విద్యార్థులు సైతం ఉత్సాహంగా పాల్గొంటున్నారు- డా. ఎం.శేఖర్ రెడ్డి, అసోసియేట్ డీన్, వ్యవసాయ కళాశాల

చిన్నశేష వాహనంపై సిరులతల్లి

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం ధ్వజారోహణంతో వేడుకగా ప్రారంభమయ్యాయి. ఉదయం హోమాలు, మధ్యాహ్నం స్నపన తిరుమంజనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రికి చిన్నశేష వాహనసేవ తిరుమాడ వీధుల్లో నయనానందకరంగా సాగింది. అమ్మవారు 'పరమ వాసుదేవుడు' రూపంలో దర్శనమిచ్చారు. భక్తులు భారీగా తరలిరావడంతో మాడవీధులు సందడిగా మారాయి.



ఉత్సవాల్లో నేడు..

మంగళవారం ఉదయం 8 గంటలకు పెద్దశేష వాహనం, సాయంత్రం 5.30 గంటల నుంచి 6 గంటల వరకు ఊంజల్ సేవ, రాత్రి ఏడు గంటలకు హంస వాహనసేవ జరగనుంది.

శుక్రవారపు తోటలో ఫలపుష్ప ప్రదర్శన

వైభవ వేడుక.. వెలుగుల వీచిక

ముక్కంటి ఆలయాన్ని ఆనుకుని ప్రవహిస్తున్న సువర్ణముఖి నదీ హారతుల నేపథ్యంలో తీర ప్రాంతం విద్యుత్తు వెలుగులతో శోభాయమానంగా దర్శనమిస్తోంది. కార్తిక అమావాస్యను పురస్కరించుకుని బుధవారం గంగా సువర్ణముఖి నదీ హారతులు నిర్వహించనున్నారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాట్లు సిద్ధమవుతున్నాయి. విద్యుద్దీపాలతో నది చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు తోరణాలతో మరింత అందం సంతరించుకుంది.

– న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ఊపిరి అందక ఉక్కిరిబిక్కిరి

బీఎల్‌వీ, ఆర్‌ఎస్‌వీల బారిన చిన్నారులు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: చలి తీవ్రతతో శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. బ్రాంకియా లైటిస్ వైరల్ ఇన్ఫెక్షన్ (బీఎల్‌వీ), రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్ (ఆర్‌ఎస్‌వీ)లు పంజా విసురుతున్నాయి. వీటి వల్ల చిన్నారులు శ్వాసకోశ వ్యాధుల గురవుతున్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ చిన్న పిల్లల ఆస్పత్రుల్లో ఆక్సిజన్, వెంటిలేటర్లపై చికిత్స పొందుతున్నారు.

ఆక్సిజన్ తప్పనిసరి

బీఎల్‌వీ, ఆర్‌ఎస్‌వీ వైరస్‌ల బారిన పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు పడుతున్నారు. కొందరిలో బ్యాక్టీరియాతో న్యుమోనియా వ్యాపిస్తోంది. వైరల్ న్యుమోనియా ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుంది. పిల్లల్లో ఏ తరహా న్యుమోనియా ఉందో తెలుసుకునేందుకు పరీక్షలు చేయాల్సి వస్తోంది. రుయాలో పరీక్షా ఫలితాల జాప్యంతో వ్యాధి తీవ్రత పెరుగుతుంది. స్విమ్స్‌లో చిన్నపిల్లల విభాగం సేవలు పెద్దగా లేకపోవడంతో ఆ భారం రుయాపై పడుతోంది. శ్వాసకోశ సమస్యలకు గురైన చిన్నారులకు కనీసం ఐదు రోజులు ఆక్సిజన్ అందిస్తే కోలుకుంటారని రుయా చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్ తెలిపారు.

లక్షణాలు ఇలా

- తీవ్రమైన దగ్గు, కఫం ఉంటుంది.
- చల్లటి వాతావరణం ఉన్నా 102 డిగ్రీలపైన జ్వరం కాస్తుంది.
- ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడం కష్టమవుతోంది.
- ఆయాసం, తీవ్రమైన నీరసం ఉంటుంది.
- పిల్లలు పాలు తాగకపోవడం, వాంతులు చేసుకుంటారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

- పిల్లల్లో మూడు రోజులు దాటి జ్వరం, దగ్గు, శ్వాస తీసుకోవటంపుడు పక్కలు ఎగరేయడం, ఆయాస పడుతుంటే వైద్యులను సంప్రదించాలి.
- కొన్నిసార్లు పిల్లల్లో పెదవులు, చేతులు నీలం రంగులోకి మారిపోతాయి. వారికి వెంటనే చికిత్స అందించాలి.

- చిన్నారులకు టీకాలు సకాలంలో వేయించాలి. డీపీటీ, హెచ్‌బీతోపాటు న్యుమోకోకల్ వ్యాక్సిన్ 6, 10 వారాల్లో రెండు డోసులు, తర్వాత 9 నెలలకు మరో డోసు ఇప్పించాలి. ఈ టీకా ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తోంది.
- 60 ఏళ్లు దాటిన వారు ఫ్లూ, ఇన్ఫ్లుయెంజా వ్యాక్సిన్లు ఏటా తీసుకోవడం వల్ల న్యుమోనియా బారిన పడకుండా ఉంటారు.

- రుయా చిన్న పిల్లల వార్డులో 60 మంది చిన్నారులు చికిత్స పొందుతున్నారు. అందులో 29 మంది ఆక్సిజన్.. ఏడుగురు వెంటిలేటర్లపై ఉన్నారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గత వారం రోజుల్లో ఐదుగురు చనిపోయారు.

చివరికి రుయాకు..

వైరల్ కారణంగా శ్వాస తీసుకోలేక ఇబ్బందిపడుతున్న పిల్లలను మొదట ప్రైవేట్ ఆస్పత్రులకు తీసుకెళ్తున్నారు. వారు వ్యాధి తీవ్రతను సరిగా గుర్తించక రెండు మూడు రోజులు తిప్పుకొంటున్నారు. చివరికి రుయా చిన్నపిల్లల విభాగానికి పంపిస్తున్నారు.

అప్పటికే వ్యాధి తీవ్రత పెరగడంతో వెంటిలేటర్ ద్వారా శ్వాస అందించాల్సి వస్తోంది. అక్కడి వరకు వెళ్లిన చిన్నారుల పరిస్థితి విషమంగా ఉంటోంది. ఇంకొందరు పిల్లలను గమనించకుండా చివరి సమయంలో ఆస్పత్రులకు వస్తున్నారు.

ఆధార్ రాలేదు... బడిలో అన్నం పెట్టలేదు

'మామిడి తోటల్లో కాపలాకు వెళ్తుంటాం. కుటుంబం మొత్తానికి ఆధార్ లేదు. ఇప్పుడు సొంతూరుకు వచ్చాను. నాకు నలుగురు పిల్లలు. వారిని బడిలో చేర్పించా. ఆధార్ లేదని పాఠశాలలో మధ్యాహ్న భోజనం పెట్టడం లేదు. ఆధార్ కార్డు కావాలని సచివాలయానికి వెళ్తే తహసీల్దారు కార్యాలయానికి వెళ్లమన్నారు. ఎమ్మార్వో ఆఫీసులో వీఆర్వో లేరు. చేతిలో చిల్లిగవ్వ లేదు. ఎన్నిసార్లు తిరగగలను. ఆధార్ ఉంటే మాకు ఈ తిప్పలు తప్పుతాయి' అని అక్కంపేట పంచాయతీ కాసింఖాన్‌కండ్రిగ ఎస్టీ కాలనీకి చెందిన మల్లిక వాపోయింది. సోమవారం ఆమె ఆధార్‌కార్డుల కోసం తడ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి న్యూస్‌టుడే ఎదుట ఇలా వాపోయారు. – న్యూస్‌టుడే, తడ

జోలాలి.. బొజ్జ నింపాలి

తిరుపతి కలెక్టరేట్‌కు సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తమ సమస్యలు జిల్లా అధికారులకు విన్నవించడానికి వివిధ ప్రాంతాల నుంచి చంటిబిడ్డలతో ఎంతో మంది తల్లులు వస్తుంటారు. పాప ఏడుస్తుంటే ఒక్కోసారి పాలు ఇవ్వడానికి కూడా ఇబ్బంది పడేవారు. ఇలాంటి వారి కోసమే అధికారులు అర్జీలు రాసే విభాగం పక్కనే బేబి ఫీడింగ్ గదిని ఏర్పాటు చేశారు. ఓ ఊయల సైతం ఉంచారు. మాతాశిశు ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ఓ ఏఎన్‌ఎంను సైతం నియమించారు. – ఈనాడు, తిరుపతి

చిక్కులు తీర్చుతూ.. ఉపాధికి బాటవేస్తూ..

శ్రీసిటీకి మరో 2,500 ఎకరాలు

ఈనాడు– తిరుపతి: రాష్ట్రానికే తలమానికంగా నిలిచిన శ్రీసిటీని మరింత విస్తరించి లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 8 వేల ఎకరాల్లో సెజ్ ఉండగా.. తాజాగా మరో 2,500 ఎకరాలు సేకరించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.

ప్రస్తుతం 65 వేల మందికి..: శ్రీసిటీలో 65 వేల మంది ఉద్యోగాలు చేస్తున్నారు. జపాన్‌కు చెందిన పరిశ్రమలు మన దేశంలో పెట్టుబడులు పెట్టాలని భావిస్తే తొలుత శ్రీసిటీకే ప్రాధాన్యం ఇస్తున్నాయి. దాదాపు 35 కంపెనీలు ఇక్కడ ఉత్పత్తి చేస్తున్నాయి. కొత్తగా సేకరించే 2,500 ఎకరాల్లోనూ జపనీస్ పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కును అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే సీఎం చంద్రబాబు శ్రీసిటీని సందర్శించి 15 పరిశ్రమలను ప్రారంభించారు. అప్పట్లోనే విస్తరణకు భూమి సేకరించాలని ఆదేశించారు.

అంగీకరిస్తే తమిళనాడులోనూ..: అదనంగా మరో 3,500 ఎకరాలు సేకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్ష. శ్రీసిటీ పొరుగునే ఉన్న తమిళనాడు ప్రభుత్వం అంగీకరించి, ప్రజలను ఒప్పిస్తే ఈ మేరకు లక్ష్యం సాకారం కానుంది.

ఆరు- ఎనిమిది నెలల్లో

వచ్చే ఏడాది జులై నాటికి భూములు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 50 దేశాలకు చెందిన 500 కంపెనీలను ఆకర్షించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. దాదాపు 1.50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా కృషి చేస్తున్నారు.

వీలైనంత త్వరగా..

శ్రీసిటీకి మరింత స్థలం కావాలని అడగడంతో 2,500 ఎకరాలు సేకరిస్తున్నాం. వీలైనంత త్వరగా సేకరించి అప్పగిస్తాం. రైతుల అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకొని, ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం.

– వెంకటేశ్వర్, కలెక్టరు

నెయ్యి ప్లాంటుకు గ్రహణం

పూర్తయి మూడేళ్లవుతున్నా పట్టించుకోని వైనం

ఎస్వీ గోశాలలో పూర్తయిన ప్లాంట్

ఎస్వీ గోశాలలోని నెయ్యి ప్లాంటు నిర్మాణం పూర్తయ్యి మూడేళ్లు గడుస్తున్నా అందుబాటులోకి తీసుకురావడం లేదు. గత ప్రభుత్వ హయాంలో దాత సహకారంతో పనులు ప్రారంభించారు. భవనం నిర్మించి తలుపులకు తాళాలు వేసి వదిలేశారు.

ఎల్ఎస్‌నగర్ వద్ద ఉన్న తితిదే ఎస్వీ గోసంరక్షణశాలలో 2300 వరకు గోవులు ఉన్నాయి. నిత్యం ఇక్కడి నుంచి తిరుమలకు 700 లీటర్ల పాలు సరఫరా చేస్తున్నారు. ప్రతి శుక్రవారం స్వామివారి అభిషేకానికి ఇక్కడి పాలనే వినియోగిస్తారు. అన్నప్రసాదాలతోపాటు క్యూలైన్లు, కంపార్ట్‌మెంట్లలోనూ భక్తులకు టీ, కాఫీ, పెరుగన్నానికి ఈ పాలనే ఉపయోగిస్తారు.

దాత సహకారంతో..

తితిదే ఎస్వీ గోసంరక్షణశాలలో నెయ్యి ప్లాంట్ నిర్మాణానికి మూడేళ్ల ముందు ఆఫ్కాన్స్ సంస్థ ముందుకొచ్చింది. భవన నిర్మాణం ఆ సంస్థ విరాళ రూపంలో పూర్తి చేసి ఇచ్చింది. అప్పటి ప్రభుత్వం ప్లాంటుకు సంబంధించిన యంత్రాలను కొనుగోలు చేసింది. భవన నిర్మాణానికి, యంత్రాల కొనుగోలుకు సుమారు రూ.10 కోట్లు ఖర్చయింది. నిర్వహణకు ఐదుసార్లు టెండర్లు పిలిచినా ఒక్కరూ ముందుకు రాకపోవడం గమనార్హం. అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడానికి హైదరాబాద్‌కు చెందిన దాత ముందుకొచ్చినట్టు సమాచారం. తితిదే అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్లాంటును వినియోగంలోకి తెస్తే రూ.కోట్ల విలువ చేసే పరికరాలు దెబ్బతినకుండా ఉంటాయి.

విరాళాలతో గోవుల సేకరణ

దేశవాళీ గోవు పాలను వినియోగించాలని కాంక్రేజ్, గిర్ జాతికి చెందిన సుమారు 500 ఆవులను దాతల సాయంతో కొనుగోలు చేశారు. వీటితో పాల ఉత్పత్తి పెరిగింది. ఎస్వీ వెటర్నరీ వర్సిటీ సహకారంతో దేశవాళీ గోజాతుల పునరుత్పత్తి చేపట్టి, వీటి సంఖ్యను పెంచడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. మొదటి దశలో 6 పెయ్య దూడలను ఉత్పత్తి చేశారు. వీటి సంఖ్య పెరిగే అవకాశం ఉండడంతో నెయ్యి ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

- రోజుకు 15 వేల లీటర్ల పాలు ఉంటే 650 కిలోల నెయ్యి ఉత్పత్తి అయ్యే సామర్థ్యంతో దీన్ని ఏర్పాటు చేశారు.
- ప్లాంటును వినియోగంలోకి తేవాలంటే రోజుకు కనీసం 2 వేల లీటర్ల పాలు ఉంటే 80 కిలోల నెయ్యి తయారు చేయవచ్చు.
- గోశాలలో ఉత్పత్తయ్యే పాలతో ఈ ప్లాంట్ నడపడం సాధ్యంకానే కాదని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్లాంట్‌కు సరిపడా పాలు ఉత్పత్తి కావాలంటే కనీసం ఇప్పుడున్న ఆవులకు అదనంగా మరో 500 దేశవాళీ ఆవులు అవసరం.

న్యూస్‌టుడే, తిరుపతి (గ్రామీణం):

జమీందార్ల.. రాజసం

నాటి కాలం నాటి కత్తులు

జమీందార్ల రాజభోగాలు నేటి తరం చూసి ఉండకపోవచ్చు. కానీ వారు నివసించిన గృహాలు మాత్రం ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. వారు అనుభవించిన హోదాకు సంబంధించిన చిహ్నాలు నేటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. పులిచెర్ల మండలం కేకేపేటలో జమీందారు చంద్రప్పనాయుడు ఉండేవారు. ఆయన ఆధ్వర్యంలో చంద్రగిరి నుంచి పులిచెర్ల వరకు పరిపాలన సాగేది. బ్రిటీషు వారు రావాలన్నా ఆయన అనుమతి తీసుకొనే వచ్చేవారు. ప్రస్తుతం ఆయన కుటుంబ సభ్యులు కేకేపేటలో నివాసముంటున్నారు. వారి బంగ్లాలో నాటి వస్తువులు ఇప్పటికీ జాగ్రత్తగా భద్రపరిచారు. ఫిరంగి గుండు, కత్తులు, ఇంట్లో అలంకరించిన దుప్పి కొమ్ములు, నాటి గోడ గడియారం, పంటలు దాచుకునే గోదాము ఇప్పటికీ చూడవచ్చు. వీటితో పాటు ఇంటి లోపల అందమైన ఫర్నిచర్ కూడా ఉంది. జమీందారు వేటకు వెళ్లి చిరుతను చంపి దానితో ఫొటో తీసుకున్న చిత్రపటం ఇప్పటికీ బంగ్లాలో ఉంది. – న్యూస్‌టుడే, కల్లూరు

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో దర్శనం లభించనుంది. ఆదివారం శ్రీవారిని 75,004 మంది భక్తులు దర్శించుకున్నారు.

104FM Tirupati

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

నేరస్థుల గుండెల్లో రైళ్లు

- ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్న పోలీసులు
- పీడీ యాక్ట్ అమలుతో హెచ్చరికలు జారీ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలో నేరాలను కట్టడి చేయడానికి పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తోంది. తప్పు చేస్తే వదలరనే భయం అటు నేరస్థుల్లో.. పోలీసులు ఉన్నారనే భరోసాను ఇటు ప్రజల్లో కల్పిస్తోంది. ఇందుకు పైఉదాహరణలే నిదర్శనం.

చరిత్రలో మొదటిసారిగా..

జిల్లా చరిత్రలో మొదటిసారిగా ఆదివారం ఆరుగురిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించారు. బాలికలను వేధిస్తున్నట్లు గుర్తించిన 160 మందిపై ఇప్పటికే పోక్సో కేసు నమోదైంది. గంజాయి రవాణా.. విక్రయాలు సాగిస్తున్న 16 మందిపై, భూకబ్జాదారులపై పీడీ యాక్ట్ నమోదు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు.

రాత్రిళ్లు గస్తీ..

జిల్లాలో రాత్రి 11 నుంచి 2 గంటల మధ్య సీఐ స్థాయి అధికారి ఆధ్వర్యంలోని బృందం పట్టణం, మండలాల్లో గస్తీ కాస్తున్నారు. తాగి వాహనాలు నడిపితే డ్రంకన్ డ్రైవ్ కేసులు పెడుతున్నారు. అందుకు ప్రతి పీఎస్‌కు బ్రీత్ అన్‌లైజర్ పరికరం అందజేశారు. డ్రోన్లు ఎగరేసి మందుబాబులు, జూదగాళ్ల స్థావరాలను గుర్తిస్తున్నారు. పాపిలాన్ పరికరంలో వేలిముద్రలు తీసుకొని నేరస్థుల ఆటకట్టిస్తున్నారు.

- తిరుపతి ఎస్టీవీ నగర్‌కు చెందిన రౌడీషీటర్ ఫిరోజ్ (26) మద్యం దుకాణం వద్ద కత్తితో హల్‌చల్ చేశాడు. మందు కోసం అక్కడున్న వారిని కత్తితో బెదిరించాడు. పోలీసులు ఫిరోజ్ నేర చరిత్రను గుర్తించి కేసు పెట్టారు. అతనిపై ప్రజల్లో భయాన్ని పోగొట్టడానికి రోడ్లపై నడిపించుకుంటూ కోర్టుకు తీసుకెళ్లారు.
- ఓ కీచక ఉపాధ్యాయుడు (55) ఓ బాలికను గత మూడేళ్లుగా లైంగికంగా వేధించాడు. బాలిక శరీరంలోని మార్పులను గుర్తించిన తల్లి ఆస్పత్రికి తీసుకెళ్లింది. వైద్యుడు చెప్పిన మాటతో కంగారు పడి.. కారకుడు ఎవరని నిలదీయగా కీచక ఉపాధ్యాయుడి బాగోతం బయటపడింది. పోలీసులు కేసు పెట్టి బాలికలపై మరొకరు చెయ్యి వేసేందుకు సాహసించకూడదని అతన్ని నగర రోడ్లపై నడిపించుకుంటూ న్యాయమూర్తి ముందు నిలబెట్టారు.
- తాజాగా జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం.. నేరాలకు పాల్పడే ఆరుగురు నేరస్థులపై ఉక్కుపాదం మోపింది. మళ్లీ వీళ్లు నేరాలకు పాల్పడే అవకాశం ఉందని గుర్తించి వారిపై పీడీ యాక్టు (ముందస్తు నిర్బంధం) అమలు చేసి జైలుకు పంపారు.

నేడు తితిదే పాలకమండలి అత్యవసర సమావేశం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే పాలకమండలి అత్యవసర సమావేశం మంగళవారం స్థానిక అన్నమయ్య భవనంలో జరుగనుంది. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన బోర్డు సభ్యులు హాజరై వివిధ అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. వైకుంఠ ద్వార దర్శన టికెట్ల జారీపై ప్రధానంగా చర్చించనున్నారు. పదిరోజులపాటు వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టికెట్లు, టోకెన్ల జారీపై స్పష్టత ఇవ్వడంతోపాటు ఇతర అంశాలపైనా చర్చించి తీర్మానాలు చేయనున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

ఐదేళ్లు సంరక్షణ..
నిరంతర ఆదాయం
అన్నదాతకు సిరులు కురిపించే వక్క సాగు

మడకశిర, న్యూస్‌టుడే: వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. ఐదేళ్ల పాటు సంరక్షణ చేపడితే అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. చెట్లకు అవసరమైన మేరకు నీరు, పేడ, మట్టిని అందిస్తే చాలు. ఈ పంట సాగులో పెద్దగా ఖర్చు చేయాల్సింది లేదు. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం లభిస్తుంది.

నేల ఎంపిక.. సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 25 నుంచి 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం సాగుకు అనుకూలంగా ఉంటుంది. నీరు నిలవకుండా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు మంచి అవకాశం. సాలుకు సాలుకు మధ్య 9 అడుగులు, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగులు దూరం పాటించాలి. ఇలా ఒక ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటుతారు. కొత్తగా నాటిన మొక్కలకు ఎండ నుంచి రక్షణ కోసం నీడ ఇచ్చే అవిస మొక్కలు నాటుకోవాలి. రెండేళ్ల వరకు నీడలోనే మొక్క పెరుగుతుంది. వక్క మొక్కలకు రసాయన ఎరువులు, పురుగుల మందుల అవసరం ఉండదు. సేంద్రియ ఎరువులు ఏడాదికి ఒకసారి మాత్రమే వేస్తారు. డ్రిప్ ద్వారా సరిపడా నీరు వదులుతారు. అనంతరం అయిదేళ్లకు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

నారు పోసే విధానం..

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి ఇచ్చే మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనెసంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరు పోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందు సేద్యం ద్వారా నీరందించాలి. ఇలా అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. నాటిన అయిదేళ్ల అనంతరం ఒక చెట్టు నుంచి గరిష్ఠంగా 30 కిలోల వరకు పచ్చి కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, అయిదు రోజుల పాటు ఎండబెడితే 3 కిలోల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఇలా ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వక్క దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోనూ రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది. అదనపు ఆదాయం కోసం అంతర పంటలుగా తమలపాకు, మిరియాలు, పూలచెట్లు, చెక్క ఇతర సుగంధ ద్రవ్యాలు సాగు చేసుకోవచ్చు.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం..

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలో 6 వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా, ఒక్క అమరాపురం మండలంలోనే 3,100 ఎకరాల్లో సాగులో ఉంది. అలాగే అగళి, రొళ్ల, గుడిబండ మండలాల్లోనూ ఈ పంట అత్యధికంగా సాగు చేస్తున్నారు. అమరాపురం మండలంలో వక్క సాగు ద్వారా రైతులు ఏటా దాదాపు రూ.వంద కోట్ల వరకు ఆదాయం పొందుతుండడం గమనార్హం.

పాడి ఆవుల ఎంపికలో మెలకువలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పాడి ఆవులను కొనుగోలు చేయాల్సిన పశుపోషకులు కాస్తంత జాగ్రత్తలు తీసుకుంటే పాడినిచ్చే మంచి గోవులు పొందే అవకాశం ఉంటుంది.
- ప్రధానంగా పాల ఉత్పత్తి ఉన్న వాటిని ఎంపిక చేసుకోవాలి.
- ఈత సామర్థ్యంతో పాటు ఆరోగ్యంగా, చురుగ్గా, ఆకర్షణీయంగా, నిండు ఆడలక్షణాలు కల్గిన ఆవులను కొనుగోలు చేయాలి.
- శరీరం త్రికోణాకారంగా, కాంతి వంతమైన కనులు కలిగి, సన్నని మెడ ఉండేవాటిని ఎంపిక చేసుకోవాలి.
- పశువుల నాణ్యత, చరిత్రను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు చేయాలి.
- పాల దిగుబడిని మూడు వేళల్లో లెక్కించి సగటున ఎన్ని పాలిస్తున్నాయన్నది అవగాహనకు రావాలి.
- పాలు పితకడానికి ఎవరైనా దగ్గరకు రానిచ్చే ఆవులనే ఎంచుకోవాలి.
- అక్టోబరు-నవంబరు నెలల్లో మాత్రమే కొనుగోలు చేయాలి.

- డాక్టర్ భాస్కర్, సహాయ సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, శ్రీకాళహస్తి



రైతేరాజు

ధాన్యం నాణ్యత పెంచాలంటే..

పుత్తూరు, న్యూస్‌టుడే: ధాన్యం నాణ్యత లేక రైతులు పండించిన పంటకు మద్దతు ధర దక్కడంలేదు. ఈ సారి యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి నాణ్యమైన ఉత్పత్తులు సాధించి గిట్టుబాటు ధర పొందే అవకాశం ఉంటుందని నగరి వ్యవసాయ సహాయ సంచాలకులు కవిత పేర్కొన్నారు. ఏం చేయాలంటే..

■ వెన్నులో 85-90 శాతం గింజలు.. పసుపు రంగులోకి మారినప్పుడే పంట కోయాలి. దీనికి ముందుగా కోస్తే పక్వానికిరాని గింజలు అదను దాటిన తర్వాత పైరు కోస్తే ధాన్యంలో నూక శాతం పెరిగి సరైన ధర లభించదు.

■ ధాన్యంలో తేమ 14శాతం వరకు తగ్గేదాకా ఓదెలు ఆరబెట్టాలి. అవసరమైతే పనలు ఒకటికి రెండు సార్లు తిరగతిప్పి బాగా ఆరిన తరువాతే కుప్ప వేయాలి.

■ పనల మీద వాన పడితే 5శాతం ఉప్పు ద్రావణాన్ని పనలపై చల్లితే ధాన్యం రంగుమారే అవకాశం తక్కువగా ఉంటుంది. పంట సకాలంలో కోయక పోతే గింజలు రాలిపోవటమే కాక ధాన్యం బరువు తగ్గటం, ఎక్కువ నూక రావటం జరిగి ధర కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయి.

■ ఒక వేళ రైతులు ధాన్యాన్ని నిల్వ చేయాలనుకొంటే గాలి, వెలుతురు వచ్చే గోదాములో నిల్వ చేయాలి. ఇలా నాణ్యత ప్రమాణాలు పాటిస్తే మంచి ధర వచ్చే అవకాశం ఉంటుంది.

ప్రశ్న జవాబు

ప్రశ్న: వరి నాట్లు వేసిన వెంటనే ఆకు ముడత, మోగి పురుగు ఎక్కువగా ఆశిస్తోంది. వీటి నివారణకు చర్యలు తెలపండి?
- మునిరాజ, రైతు, కరకంబాడి

జవాబు: నారు పెరగడానికి వారం ముందు కిలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేసి పలుచగా నీరు పెట్టాలి. దీని వల్ల పంట నాటిన తరువాత 15 రోజుల వరకు పురుగు నుంచి రక్షించుకుంటుంది. గుళికలను యూరియాతో కలిపి వాడరాదు. ఇసుకతో కలిపి వాడుకోవచ్చు. **- సునీల్‌కుమార్, వ్యవసాయ అధికారి, రేణిగుంట**

స్వచ్ఛమేవ జయతే..!
పదేళ్లుగా మహిళా వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ సెల్ చొరవ

‘స్వచ్ఛభారతాన్ని సాధిద్దాం.. ప్రతి మనిషి ఏడాదికి వంద గంటలు పరిశుభ్రతకు సమయం కేటాయించాలి. గాంధీ కలలు కన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేద్దాం.’
- 2014 అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలకు ఇచ్చిన సందేశమిది.

ప్రధాని మోదీ పిలుపు మేరకు శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ బ్యూరో అప్పటి నుంచి ప్రతి శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తోంది.

మహిళా వర్సిటీ (తిరుపతి), న్యూస్‌టుడే: వర్సిటీలోని ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు గ్రామీణ ప్రాంతాలు, మురికివాడల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రత్యేక శిబిరాల ద్వారా పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఇప్పటివరకు వెయ్యికిపైగా కార్యక్రమాలతో ఆయా ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములయ్యారు. తడి, పొడి చెత్తను వేరు చేయడంపై అవగాహన కల్పిస్తున్నారు.

వర్సిటీలోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు 22

వాలంటీర్లు 2,200 మంది

చెత్త తొలగిస్తున్న వాలంటీర్లు

స్ఫూర్తిదాయకంగా నిలవాలి

దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపును అందుకుని స్వచ్ఛత ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వచ్ఛందంగా పనులు చేపట్టాలి. ప్రతి శనివారం కొన్ని యూనిట్లు, ప్రతి మూడో శనివారం కొన్ని యూనిట్లుగా వర్సిటీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగా మా భవనాల ముందున్న పిచ్చిమొక్కలు తొలగించి, చెత్తను దూరంగా వేయడం, మొక్కలు నాటి సంరక్షిస్తున్నాం. **- మంజీరసుధ, వాలంటీర్**

ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం ‘స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర’ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నారు. ప్రాంగణంలో చెత్త ఊడ్చడం, భవనాల ముందు పిచ్చిమొక్కలు తొలగించడం, పూలు, పండ్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు.

వారంతట వారే..

ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు వారంతట వారే వారికి కేటాయించిన ప్రాంతాలకు వెళ్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. పిచ్చిమొక్కలు, చెత్తను తొలగిస్తారు. పాదులు తీసి నీరు పోస్తారు. చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యతగా మెలిగేలా విద్యార్థినులను తీర్చిదిద్దుతున్నాం. **- ఐ.వి.లలితకుమారి, ఎన్‌ఎస్‌ఎస్ సెల్ సమన్వయకర్త**

పీఠాధిపతితో పేష్కార్ రామకృష్ణ, బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి తదితరులు

పెజావర పీఠాధిపతికి తితిదే చిన్నమర్యాద

తిరుమల, న్యూస్‌టుడే: కర్ణాటకలోని ఉడిపి శ్రీ పెజావర పీఠాధిపతి శ్రీవిశ్వప్రసన్న తీర్థ స్వామీజీకి తితిదే చిన్నమర్యాద చేసింది. సోమవారం ఉదయం ఆలయ మహద్వారం వద్దకు చేరుకున్న పీఠాధిపతికి పేష్కార్ రామకృష్ణ, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీవారి దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, పోటు ఏఈవో మునిరత్నం, మాజీ బోర్డు సభ్యుడు డీపీ అనంత పాల్గొన్నారు.

వచ్చే ఏడాదే ‘సంబరాల ఏటిగట్టు’
హీరో సాయిదుర్గాతేజ్

తిరుమల, న్యూస్‌టుడే: వచ్చే ఏడాదిలో తాను వివాహం చేసుకోనున్నట్లు సినీ హీరో సాయిదుర్గాతేజ్ తెలిపారు. సోమవారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే ఏడాదిలో ‘సంబరాల ఏటిగట్టు’ చిత్రం వస్తోందన్నారు. కొత్త సంవత్సరంలో వివాహం చేసుకోనున్నట్లు వెల్లడించారు.

శ్రీవారి ఆలయం ఎదుట హీరో సాయిదుర్గా తేజ్

ప్రేమంటే చిత్ర హీరో ప్రియదర్శి, హీరోయిన్ ఆనంది, నిర్మాత రామ్మోహన్‌రావు తదితరులు

‘ప్రేమంటే’ చిత్ర బృందం..

శ్రీవారిని ప్రేమంటే చిత్రం హీరో ప్రియదర్శి, హీరోయిన్ ఆనంది, నిర్మాత పుష్కర్ రామ్మోహన్‌రావు దర్శించుకున్నారు. ప్రియదర్శి మాట్లాడుతూ.. ఈనెల 21న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోందని, ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా తిరుపతికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నట్లు చెప్పారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 313 వినతులు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 313 వినతులు వచ్చాయి. డీఆర్వో నరసింహులు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు శివశంకర్‌నాయక్, రోజ్‌మాండ్, సుధారాణితో కలిసి కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అత్యధికంగా 199 రెవెన్యూకు సంబంధించి సమస్యపై వచ్చాయి. పీజీఆర్‌ఎస్‌కు వచ్చే వినతులను నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

సమావేశంలో తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్‌వో మురళీకృష్ణ తదితరులు

రాష్ట్రపతి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

తిరుమల, రేణిగుంట, న్యూస్‌టుడే: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనను పురస్కరించుకుని ముందస్తు భద్రతా ఏర్పాట్లపై తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, సీవీఎస్‌వో మురళీకృష్ణలు సోమవారం విస్తృతంగా సమీక్షించారు. స్థానిక శ్రీపద్మావతి అతిథిగృహంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. తిరుపతి పోలీసులు, జిల్లా పరిపాలన విభాగం, తితిదే విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం అధికారులు తిరుమల శ్రీవారి ఆలయం, మాడవీధుల్లో ప్రత్యక్షంగా పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. రేణిగుంట విమానాశ్రయంలో ముందస్తు భద్రత లైజన్ అధికారుల సమన్వయ సమావేశంలో కలెక్టర్, ఎస్పీతో కలిసి సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ తెలిపారు.

త్వరలో అధినేత దృష్టికి: వినుత

శ్రీకాళహస్తి: తన విషయంలో జరిగిన కుట్రపూరిత అన్యాయాన్ని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌ను కలసి నేరుగా విన్నవించనున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త వినుత కోటా అన్నారు. రాయుడు హత్య కేసు నేపథ్యంలో చెన్నైలో ఉంటున్న వినుత దంపతులు సోమవారం ఇక్కడి స్వగృహానికి వచ్చారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు వారిని కలసి పలు అంశాలపై చర్చించారు

పాఠశాలల్లో ఆధార్ నవీకరణకు అవకాశం

తిరుపతి (విద్య): పాఠశాలల విద్యార్థుల కోసం సోమవారం నుంచి ఆధార్ నవీకరణ ప్రక్రియ పునఃప్రారంభమైంది. ఈనెల 30 వరకు కొనసాగనున్నట్లు సమాచారం. జిల్లాలో 136 పాఠశాలల పరిధిలో 5-15 ఏళ్ల మధ్య వయసున్న విద్యార్థులు 48,740 మంది ఆధార్ నవీకరించుకోవాల్సి ఉంది.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి — ఇ-వేలం ప్రకటన

Roc.No.TTD-100022/(31)/28/2020-2024-SKVST-TTD DT: 15.11.2025.

e-Auction ID: 25379

టిటిడి చేత ఆదేశాలు జారీ చేయబడు తేది నుంచి 01 సంవత్సరం వ్యవధి పాటు శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీనివాసమంగాపురం మరియు ఎస్.వి.దేవాలయం, శ్రీవారిమెట్టు వద్ద భక్తులచే కొట్టబడిన కొబ్బరికాయల కొబ్బరిచిప్పలను (కొనుక్కోవడానికి) తీసుకొనుపోవుటకు కొనుగోలు పోర్టల్, ఎ.పి.వద్ద 27.11.2025న మ.2.00గం నుంచి సా.5.00గం వరకు ఇ-వేలంను టిటిడి నిర్వహిస్తున్నది. ఆన్‌లైన్‌లో చెల్లించాల్సిన దరావతు రూ.65,000/-(రూ.అరవై ఐదు వేలు మాత్రమే). వివరాలకు లాగాన్‌ఁడి: https://www.tirumala.org and https://www.konugulu.ap.gov.in లేదా సంప్రదించండి మొబైల్ నెం: 9866886663, 9494697947 ఇ–మెయిల్: dyeoskvst@gmail.com

కార్యనిర్వహణాధికారి

TTD-40021/10/2025-PRO SEC (Adv.No:292), Dt: 17-11-2025

రెండవ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మా పేషంట్లకు. సహ డాక్టర్లకు మరియు శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు..

BHAVANA HOSPITAL
GYNAEC AND MATERNTY CARE
★ ADVANCED OPERATION THEATER
★ 24/7 EMERGENCY SERVICES AVAILABLE

- గర్భిణులకు చెకప్స
- హైరిస్క్ ప్రెగ్నెన్సీ
- రక్తహీనత
- నెలసరి సమస్యలు
- తెల్లబట్ట, లైంగిక వ్యాధులు
- గర్భసంచి పూత
- గర్భాశయ మరియు అండాశయ కేన్సర్ స్క్రీనింగ్
- మెనోపాజ్ సంబంధిత సమస్యలు
- ఎక్కువసార్లు గర్భస్రావం
- సంతానలేమి సమస్యలు
- ఫెర్టిలిటీ సేవలు
- సాధారణ కాన్పులు, సిజేరియన్లు
- ట్యూబెక్టమీ, హిస్టరెక్టమీ, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ

ఇచ్చట అన్నిరకముల ఓపెన్ మరియు లాపరోస్కోపి సర్జరీలు చేయబడును

Dr. BHAVANA TC
స్త్రీ వైద్య నిపుణులు
MS (OBGY), F.MAS, F.ART
Consultant Obstetrics and Gynaecology
Infertility specialist and laparoscopic surgeon
Ex Registrar - Fernandez Hospital, Hyderabad

#10-13-494, Reddy and Reddy Colony, RUSSH Hospital Line
Opp. Clarity Scans, Tirupati - A.P.
Cell: 7032214108, Email: drtcbhavana@gmail.com

కార్తిక కష్టం..!
అశేషంగా తరలివచ్చిన భక్తులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకునేందుకు ఇసుకేస్తే రాలనంతగా జనం తరలివచ్చారు. ఆఖరు సోమవారం పురస్కరించుకుని ఆలయం తెరిచే సమయానికి అన్ని క్యూలైన్లు నిండిపోయాయి. ఆలయ ప్రాంగణంలో కార్తిక దీపాలు పెద్దఎత్తున వెలిగించారు. ఉదయం నుంచి రాత్రి ఆలయం మూత వేసే సమయానికి దాదాపు 40 వేల మంది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు భావిస్తున్నారు. రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు, ఆర్జిత సేవల టికెట్లు, ప్రసాద విక్రయాలు భారీగా జరిగాయి.

సమాచారలోపం.. సంకటం: రాహు, కేతు పూజల కౌంటర్లు ఒక దగ్గర, పూజలు నిర్వహించే మండపాలు మరోచోట, దర్శనాలకు వెళ్లే క్యూలైన్లు మరోచోట ఉండటంతో భక్తులు గందరగోళానికి గురయ్యారు. పూజలకు ఎటు వెళ్లాలి.. పూజల యాక దర్శనాలకు ఎటువైపు నుంచి వెళ్లాలో తెలియక భక్తుల పరిస్థితి దయనీయంగా మారింది. దీనిపై స్పష్టమైన సమాచారం ఇచ్చేవారు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. దర్శనం పూర్తయ్యేసరికి కనీసం నాలుగైదు గంటలు పట్టడంతో భక్తులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. రద్దీ సమయంలో శీఘ్రదర్శనం, ప్రత్యేక, సర్వదర్శనాల క్యూలైన్ల ప్రారంభం వద్ద చిన్నపాటి మైకులతో భక్తులకు అవగాహన కల్పిస్తే ఈ తరహా కష్టాలు కాస్తయినా తప్పే అవకాశముంది.

ఆలయంలోని శీఘ్ర దర్శనం కౌంటర్ వద్ద రద్దీ

దేశ పురోభివృద్ధిలో గ్రంథాలయాలది కీలకపాత్ర

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఏ దేశంలో అయితే గ్రంథాలయాలను విజ్ఞాన భాండాగారాలుగా తీర్చిదిద్దుతారో ఆ దేశంతోపాటు ఆ దేశ ఆర్థికవ్యవస్థ, యువత, విద్యార్థులు పురోభివృద్ధిలో పయనిస్తారని వక్తలు పేర్కొన్నారు. తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీలో ‘లైబ్రరీ 2047- డెమోక్రటైజింగ్ నాలెడ్జ్ టువర్డ్స్ వికసిత్ భారత్’ అనే అంశంపై మూడురోజుల అంతర్జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఎనిమిది దేశాల నుంచి లైబ్రరీ సైన్స్ ప్రొఫెసర్లు, గ్రంథపాలకులు హాజరయ్యారు. వర్సిటీ వీసీ ఆచార్య నరసింగరావు, శ్రీలంక ‘ఉవా వెల్లాస్సీ’ యూనివర్సిటీ వీసీ డా.కొలిత బండార వీజేశేఖర, అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ విజయభాస్కరరావు, గుజరాత్‌కు చెందిన ఇన్‌ఫ్లిబ్‌నెట్ కేంద్రం డైరెక్టర్ ఆచార్య దేవకి మదల్లి, ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఉమా కంజిలాల్ తదితరులు మాట్లాడారు. గుంటూరుకు చెందిన అన్నమయ్య ఆధ్యాత్మిక గ్రంథాలయం గ్రంథకర్త లంకా సూర్యనారాయణకు జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. తితిదే ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ విభీషణ శర్మ, అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కార్యదర్శి సురేంద్ర నాయుడు పాల్గొన్నారు.

లంకా సూర్యనారాయణను జీవిత సాఫల్య పురస్కారంతో సన్మానిస్తున్న ఎస్వీయూ వీసీ నరసింగరావు, విభీషణశర్మ తదితరులు

రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేయండి

చిత్తూరు కలెక్టరేట్: తోతాపురి మామిడి సరఫరా చేసిన రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశించారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో కలిసి సోమవారం కలెక్టరేట్‌లో గుజ్జు పరిశ్రమల యజమానులతో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరపై మంత్రి సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ కిలోకి మద్దతు ధరగా ప్రభుత్వం రూ.8 నిర్ణయించిందన్నారు. రైతుల ఖాతాల్లోకి ఎప్పటిలోగా నగదు జమ చేస్తారని గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలను ప్రశ్నించారు. రైతులకు గుజ్జు పరిశ్రమలు త్వరలో చెల్లింపులు జరిపేలా చర్యలు చేపట్టామని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వివరించారు.

మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

విశాఖపట్నం-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విశాఖపట్నం-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు సోమవారం ప్రకటనలో తెలిపారు. 08539/08540 ప్రత్యేక రైలు ఈనెల 18 నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం, తిరుగు ప్రయాణంలో ఈనెల 19వ తేదీ నుంచి జనవరి 21 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని పేర్కొన్నారు. దువ్వాడ, సామర్లకోట, రాజమహేంద్రవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, త్రిపూర్, త్రిసూర్, ఎర్నాకుళం, కొట్టాయం స్టేషన్లలో ఆగుతుంది.

క్రీడా పోటీలకు రూ.2.70 లక్షల మంజూరు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల క్రీడాపోటీల నిర్వహణకు రూ.2.70 లక్షలను రాష్ట్ర విద్యాశాఖ సోమవారం మంజూరు చేసింది. మండలానికి రూ.5 వేలు, డివిజన్ స్థాయిలో రూ.20 వేలు, జిల్లాస్థాయిలో రూ.20 వేలు కేటాయించారు. పోటీలు ఈనెల 29 నుంచి ప్రారంభం కానున్నాయి.

అరుణ బెయిల్ పిటిషన్ 19కి వాయిదా

విజయవాడ: ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఓ వృద్ధుడి నుంచి రూ.24.5 లక్షలు తీసుకుని మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ బెయిల్ పిటిషన్ విచారణను ఈ నెల 19కి వాయిదా వేశారు. విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు గత నెల 13న ఆమెపై కేసు నమోదు చేసిన విషయం విదితమే.

‘డయల్ యువర్ సీఎండీ’కి 67 వినతులు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో సోమవారం జరిగిన డయల్ యువర్ సీఎండీ కార్యక్రమానికి 67 సమస్యలు వచ్చాయి. సీఎండీ శివశంకర్ లోతేటి అధికారులతో కలిసి ఫోన్ ద్వారా వినియోగదారుల సమస్యలు తెలుసుకున్నారు. లోఓల్టేజీ, నియంత్రికలు, సరఫరాలో అంతరాయం వంటి సమస్యలను ఎక్కువగా నివేదించారు.

బాలికను అపహరించి అత్యాచారం
పోక్సో కేసులో ముగ్గురి అరెస్టు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: బాలికను అపహరించి అత్యాచారం చేసిన కేసులో ఇద్దరు యువకులు, వారికి సహకరించిన యువతిని అరెస్టు చేసినట్లు తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఆయన వివరాల మేరకు.. చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురం సమీపంలోని గాంధీపురానికి చెందిన రోహిణి.. తిరుపతి తూర్పు పీఎస్ పరిధిలోని బాలికకు ఈనెల 9న రాత్రి ఫోన్ చేసింది. పీలేరు దగ్గర జలపాతాలకు తీసుకెళ్తా.. రెండుజతల దుస్తులు తీసుకుని తిరుపతిలోని మున్సిపల్ పార్కు వద్దకు రమ్మని పిలిచింది. నమ్మివచ్చిన బాలికను చంద్రగిరిలోని తన ఇంటికి తీసుకెళ్లి.. మరుసటి రోజు ఉదయం పీలేరులోని ఇందిరమ్మ ఇళ్ల వద్దకు తీసుకెళ్లింది. అదే సమయంలో ఆమె తమ్ముడు మల్లికార్జున, అతని స్నేహితుడు గుణశేఖర్ అక్కడికి వచ్చారు. బాలికను ఇంట్లో వదిలి ముగ్గురూ బయటకు వెళ్లి తర్వాత యువకులు మాత్రమే తిరిగివచ్చారు. మల్లికార్జున బాలికపై అత్యాచారానికి పాల్పడగా గుణశేఖర్ అత్యాచారానికి యత్నించగా ప్రతిఘటించింది. నిందితులు రెండోరోజు బాలికను వదిలిపెట్టగా ఆమె ఇంటికి చేరుకుని విషయం తల్లిదండ్రులకు చెప్పింది. అప్పటికే తిరుపతి తూర్పు పీఎస్‌లో అదృశ్యం కేసు నమోదుకాగా పోలీసులు అత్యాచారం, పోక్సో కేసుగా మార్చారు. బాలికను ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. నిందితులను సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతికి 12km దూరం నార్త్, ఈస్ట్ కార్నర్ TUDA ఫైనల్ అప్రూవల్ ప్లాట్స్ అం॥ తక్కువ ధరకే అమ్మబడును. ✆ 77991 81448, 94943 92069.

JOBS

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిటైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860.

గాయత్రి హాస్పిటల్‌లోని ఇంట్లో పనిచేయుటకు పనిమనిషి కావలెను. D.No.484&485, వి.వి.మహల్ రోడ్డు, లలిత జ్యువెలరీ ప్రక్కన, తిరుపతి. 0877-2253714, 2228082,78422 89558.

శ్రీచరిత్ హాస్పిటల్స్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్ (Male) కావలెను. రెడ్డి&రెడ్డి కాలనీ, ఆశాలత హాస్పిటల్ ఎదురుస్ట్రీట్, ICICI బ్యాంక్‌లైన్, తిరుపతి. ✆0877-2222177, 80083 75568.

విజయవాడ, కానూరు నందు ప్రముఖ సివిల్స్ అకాడమీ & ఇంటర్, డిగ్రీ కాలేజిలో పని చేయుటకు అనుభవం గల వైస్ ప్రిన్సిపాల్స్, PROs, టెలీకాలర్స్ కావలెను. ✆ 99123 39788.

SLN మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నందు సూళ్లూరుపేట, నాయుడుపేట బ్రాంచీలలో పని చేయుటకు మేనేజర్లు, అకౌంటెంట్లు, సిస్టం ఆపరేటర్లు, సైట్ ఇన్‌ఛార్జ్‌లు, డ్రైవర్లు కావలెను. ఆసక్తిగల వారు సంప్రదించండి. Contact: ✆ 70975 25709.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG).

THE EENADU CLASSIFIEDS WAY
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

శ్రీవారి లడ్డూ విక్రయాలు ప్రారంభం

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని సోమవారం శ్రీవారి లడ్డూల విక్రయాలను ప్రారంభించారు. ఉత్సవాలు ముగిసేవరకు లడ్డూలను విక్రయించనున్నారు. అమ్మవారి ఆలయం వెలుపల ఉన్న ప్రసాదాల కౌంటర్‌లో లడ్డూలు అందుబాటులో ఉంటాయని ఆలయ అధికారులు తెలిపారు.

కైలాసధామం నిర్మాణానికి విరాళం

చంద్రగిరి, న్యూస్‌టుడే: ఔత్సాహిక దాతల సహకారంతో స్వర్ణముఖి నది ఒడ్డున చేపడుతున్న కైలాసధామం నిర్మాణానికి పలువురు విరాళాలు అందిస్తున్నారు. తిరుపతి గ్రామీణ మండలం పెరుమాళ్లపల్లికి చెందిన కొత్తపాటి భాస్కర్‌రెడ్డి రూ.25,116 చెక్కును కమిటీ అధ్యక్షుడు వి.రమేష్‌రెడ్డికి సోమవారం అందజేశారు. కె.ఈశ్వర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి ఉన్నారు.

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

వైభవంగా కుంభాభిషేకం

చంద్రగిరి: మండలంలోని దిగువకోటపెంట్ల వినాయక ఆలయంలో సోమవారం కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొని పట్టువస్త్రాలు, సారెను అందజేసి పూజలు చేశారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. చెరువు నుంచి ప్రవహిస్తున్న మొరవ కాలువ నీరు పొలాల వైపు రాకుండా మళ్లించాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు.

పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే నాని

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్‌వీ రవీంద్రన్ కుటుంబం

శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్‌వీ రవీంద్రన్, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.వినోద్ కుమార్ సోమవారం దర్శించుకున్నారు. తెల్లవారుజామున సుప్రభాతం, ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తులకు తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

‘భూమనను అరెస్టు చేయాలి’

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: తితిదే ఏవీఎస్‌ఓగా పనిచేసిన సతీష్ కుమార్‌ది కుట్రపూరిత హత్యేనని, వాస్తవాలు వెలుగులోకి రావాలంటే ఈ కేసును సీబీఐ, సీబీసీఐడీకి ప్రభుత్వం అప్పగించాలని కమ్మల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పి.రవికుమార్ డిమాండ్ చేశారు. సంఘం నేతలతో కలిసి సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. పరకామణి కేసు కీలక విచారణ దశకు చేరడం, ఆయన వాంగ్మూలంతో ఇబ్బంది పడేవారే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించడానికి ప్రయాసలు పడుతున్నారని, హత్య జరిగిన గంటల్లోనే ఎవరికీ లేని సమాచారం భూమన కరుణాకర్‌రెడ్డికి ఎలా తెలిసిందని, ఆయన ఆత్మహత్యగా ఎలా చిత్రీకరిస్తారని ప్రశ్నించారు. భూమనను అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శాలివాహన సామాజికవర్గానికి చెందిన సతీష్ కుమార్ విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో పనిచేశారని, ఆత్మహత్య చేసుకునేంత పిరికితనం ఆయనలో లేదన్నారు.

కోలాటం ఆడుతున్న మహిళలు

ఉత్సాహంగా కార్తిక వనభోజనాలు

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: తిరుపతి వాసవీ భజన మండలి, నగర సంకీర్తన మండలి ఆధ్వర్యంలో బలిజపల్లి సమీపంలోని మామిడి తోటలో కార్తిక వన భోజనాలు నిర్వహించారు. నెల్లి చెట్టు, గోమాతకు పూజలు చేశారు. 400 మంది కళాకారులు, భక్తులు పాల్గొని ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. రాయలసీమ రంగస్థలం ఛైర్మన్ జి.గోపీనాథ్‌రెడ్డి, భజన మండలి సభ్యులు వాసుదేవరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్‌ఐ స్థలంపై కన్ను

రెండో గేటు, రహదారి ఏర్పాటుకు ఆటంకాలు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: కార్మికరాజ్య బీమా (ఈఎస్‌ఐ) ఆసుపత్రి భూమిపై కొందరు కన్నేశారు. ఆసుపత్రి నుంచి అయిలవారివీధి, వరదాపురం ఆర్టీ రోడ్డులోకి వచ్చేందుకు వీలుగా నిర్మిస్తున్న రహదారిని కొందరు అడ్డుకుని ఆ స్థలం తమదంటూ పనులు అడ్డుకునే ప్రయత్నం చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రధాన మార్గంలోకి ఆస్పత్రి నుంచి నిర్మిస్తున్న రహదారి

కేటాయింపులు ఇలా..

ఆసుపత్రికి 1991లో అప్పటి కలెక్టర్ సర్వేనం. 246 - 6,7లో 6.45 ఎకరాలు కేటాయించారు. అందులో వంద పడకల ఆసుపత్రిని నిర్మించారు. రాయలసీమతో పాటు నెల్లూరు జిల్లాకు చెందిన లక్షలాది మంది ఈఎస్‌ఐ లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు వైద్యసేవలు పొందుతున్నారు.

మరో మార్గం అవసరమై..

ప్రస్తుతం ఒకే మార్గంలో వాహనాలు, అంబులెన్సులు రాకపోకలు సాగించడం ఇబ్బందిగా మారడంతో ఈఎస్‌ఐ కార్పొరేషన్ సహకారంతో మరో గేటు నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. కొందరు పనులు అడ్డుకోవడంతో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, లబ్ధిదారులు వారిని ప్రతిఘటించారు. ● ఈ సందర్భంగా శ్యాంబాబు ‘న్యూస్‌టుడే’తో మాట్లాడుతూ.. ఆసుపత్రి ముందున్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు చేస్తున్న యత్నాల గురించి కలెక్టర్, నగరపాలక, రెవెన్యూశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాం. ఆస్పత్రి - ప్రధాన రోడ్డుకు మధ్య ఉన్న కొద్ది పాటి స్థలం ప్రైవేటు వ్యక్తులకు ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. రోగుల సౌకర్యార్థం గేటు నిర్మిస్తుంటే అడ్డుకోవడం సరి కాదని తెలిపారు.

లక్షబిల్వ పత్రాల అర్చనలో ముక్కంటీశ్వరుడు

మల్లికార్జున స్వామికి అన్నాభిషేకం చేసిన దృశ్యం

మిన్నంటిన శివనామ స్మరణ

చంద్రగిరి, న్యూస్‌టుడే: కార్తిక మాసం నాలుగో సోమవారం శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. తొండవాడ అగస్త్యేశ్వర స్వామికి లక్ష బిల్వ పత్రాలతో అర్చన చేశారు. **తిరుపతి (గ్రామీణం) :** ఎల్ఎస్‌నగర్ వద్ద ఉన్న భ్రమరాంబిక మల్లికార్జున స్వామికి, చిగురువాడ వద్ద ఉన్న స్వర్ణముఖీ పార్వతీ పరమేశ్వరాలయంలో అన్నాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాస్ ఆధ్వర్యంలో సామూహిక కార్తిక మాస పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా 400 మంది మహిళలు ఉసిరి దీపాలు వెలిగించారు. రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, సంచాలకులు నాగరాజు పాల్గొన్నారు. వృద్ధులకు దుప్పట్లు, చేతికర్రలు, మహిళలకు కంకణాలు పంపిణీ చేశారు. **యర్రావారిపాలెం :** తలకోన సిద్ధేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో మహిళలు దీపాలు వెలిగించారు. భక్తులు కేదారేశ్వర వ్రత గౌరీనోములు నోచుకోవడానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈవో రవీంద్రరాజు, ఆలయ ఛైర్మన్ సోమనాథ్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అష్టలక్ష్మీ వైభవం ప్రతిమలు పరిశీలిస్తున్న ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మం

కనులవిందుగా.. పుష్ప ప్రదర్శన

తిరుచానూరు, న్యూస్‌టుడే: కార్తిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని అమ్మవారి ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన ఫల, పుష్ప ప్రదర్శన సందర్శకులను కనువిందు చేస్తోంది. సోమవారం తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణతో కలిసి ప్రారంభించారు.

బలరామకృష్ణుడి విన్యాసాలు

పరిసరాలు శుభ్రం

స్పందనకు వందనం

చంద్రగిరి, న్యూస్‌టుడే: కొత్తపేట బారవీధి గేట్ ప్రాంతంలో రోడ్డు పక్కన వ్యర్థాలు పేరుకుపోయాయని ‘ఈనాడు’లో వార్త ప్రచురితమైంది. ఈవో చంద్రశేఖర్‌రెడ్డి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించి బ్లీచింగ్ వేయించారు.

పుస్తక పఠనంతో జ్ఞానార్జన

పాకాల, చంద్రగిరి, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో జ్ఞానాన్ని అర్జించవచ్చని పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాలకొండయ్య అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహనీయుల గురించి వివరించారు. గ్రంథాలయాధికారి రవీంద్ర బాబు, అధ్యాపకులు ఆదిశేఖర్‌రెడ్డి, కళావతి, విద్యార్థులు పాల్గొన్నారు. ● చంద్రగిరి శాఖ గ్రంథాలయంలో కవి సమ్మేళనం, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విశ్రాంత అధ్యాపకుడు శంకరరాజు ఉద్యమకారుల గురించి వివరించారు. అధికారిణి రెడ్డెమ్మ, గురుస్వామి, రమాదేవి ఉన్నారు.

సామాజిక బాధ్యత అలవర్చుకోవాలి

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక బాధ్యత, సేవాతత్పరతను అలవర్చుకోవాలని జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.కృష్ణారావు పేర్కొన్నారు. అడపారెడ్డిపల్లిలో సోమవారం ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ, ఎస్వీ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటూ పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య వంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి సుబ్బారావు, డా.ఎన్.సబిత మాట్లాడారు. డాక్టర్ నాగమణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ మంజూరు చేయండి

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే : చిన్నగొట్టిగల్లు మండలానికి మోడల్ స్కూల్ మంజూరు చేయాలని ఎంపీపీ యుగంధర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. భాకరాపేట గ్రామంలో పలు చెరువులు ఆక్రమణకు గురయ్యాయని, వాటిని తొలగించాలని వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి కోరారు.

నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు రఘునాథ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్యాలయంపై దాడి హేయం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: హిందూపురంలో వైకాపా కార్యాలయంపై కూటమి నేతల దాడి హేయమైన చర్య అని మేయర్ డా.శిరీష విమర్శించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం వైకాపా ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

నకిలీ వెబ్‌సైట్లను తితిదే అడ్డుకోవాలి

తిరుపతి(భవానీనగర్): తిరుమలలో వసతి కల్పిస్తామంటూ ఆన్‌లైన్ వేదికగా నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి శ్రీవారి భక్తులను సైబర్ నేరగాళ్లు మోసగిస్తున్నారని, దీంతో భక్తుల డేటా ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని సామాజిక కార్యకర్తలు తూపల్లి నందకిషోర్, మారెళ్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. తితిదే లీగల్ సెల్ గూగుల్ సంస్థతో సంప్రదించి వాటిని అరికట్టేలా చర్యలు చేపట్టాలన్నారు.

వైద్య విద్యార్థిని అదృశ్యం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ఓ వైద్య విద్యార్థిని హాస్టల్ నుంచి అదృశ్యమైంది. పడమర పీఎస్ సీఐ మురళీ మోహన్ వివరాల మేరకు.. సత్యసాయి జిల్లా గుత్తి పట్టణానికి చెందిన షేక్ అస్మా హమీరా (19) తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతోంది. కళాశాల ప్రాంగణంలోని యూజీ హాస్టల్‌లోని శ్రీదేవి బ్లాక్‌లో ఉంటుంది. శనివారం రాత్రి నుంచి విద్యార్థిని ఆచూకీ లేదని తండ్రి చాంద్ బాషా తిరుపతికి వచ్చి ఫిర్యాదు చేశారు.

కోర్టులో లొంగిపోయిన మాజీ సీఈవో

చిన్నగొట్టిగల్లు: చిన్నగొట్టిగల్లు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ సీఈవో జగదీష్ సోమవారం పీలేరు అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో లొంగిపోయినట్లు ఎస్సై రాఘవేంద్ర తెలిపారు. అతను వన్‌గ్రామ్‌గోల్డ్‌ను బ్యాంకులో కుదవపెట్టి రూ.72 లక్షల రుణాలు పొందిన విషయంలో అవకతవకలకు పాల్పడిన విషయం తెలిసిందే.

విజేతలతో జీఎస్‌ఆర్ మాగ్నెట్ పాఠశాల కరస్పాండెంట్ గోల్కొండ సత్యనారాయణ, వైస్‌ప్రిన్సిపల్ వి.లత

బహుమతులు అందుకున్న విద్యార్థులతో అకడమిక్ హైట్స్ డైరెక్టర్ హిమసాగర్, ఉపాధ్యాయులు

సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్నతావకాశాలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులకు నిత్యం పాఠ్యాంశాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ, మెలకువలు ఇవ్వాలని, తద్వారా వారిలో పరిపక్వత పెరిగి ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశాలు ఉంటాయని జీఎస్‌ఆర్ మాగ్నెట్ స్కూల్ కరస్పాండెంట్ గోల్కొండ సత్యనారాయణ, అకడమిక్ హైట్స్ డైరెక్టర్ హిమసాగర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక అవిలాల సమీపంలోని జీఎస్‌ఆర్, చిగురువాడలోని అకడమిక్ హైట్స్ పాఠశాలల్లో ‘ఈనాడు- ఈటీవీ ఆంధ్రప్రదేశ్’ ఆధ్వర్యంలో 7, 8, 9, 10 తరగతి విద్యార్థులకు ‘విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం’ అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జీఎస్‌ఆర్ మాగ్నెట్ పాఠశాల నుంచి జి.లిఖిత, బి.కిషన్‌రెడ్డి, ఎం.లోహిత్‌రెడ్డి, అకడమిక్ హైట్స్ నుంచి ఆర్.అక్షర, ఎస్.లాస్య, హస్వితలు వరుస స్థానాల్లో నిలిచి ‘ఈనాడు’ నుంచి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

స్విమ్స్ విద్యార్థులకు అభినందనలు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఇండియన్ సొసైటీ ఫర్ స్టడీ ఆఫ్ లంగ్ క్యాన్సర్ (ఐఎస్ఎస్ఎల్‌సీ) ఆధ్వర్యంలో తిరుపతిలో రెండు రోజులపాటు జరిగిన 16వ వార్షిక జాతీయ సదస్సులో స్విమ్స్ ఆంకాలజి విభాగం పీజీ వైద్య విద్యార్థులు ప్రతిభ చాటారు. పేపర్ ప్రజెంటేషన్ విభాగంలో డా.నితిన్ ఇనగంటి ద్వితీయ బహుమతి అందుకున్నారు. క్విజ్ పోటీల్లో డా.భవిత దుగ్గిని ద్వితీయ బహుమతి పొందారు. సోమవారం విభాగాధిపతి డా.భార్గవి ఆధ్వర్యంలో బహుమతులు అందుకున్న విద్యార్థులను స్విమ్స్ సంచాలకులు డా.ఆర్‌వీ కుమార్ అభినందించారు.

ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్‌వీ కుమార్ →

డబుల్ ఇంజిన్ సర్కారుతో రాష్ట్రాభివృద్ధి

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని, డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని తిరుపతి తెదేపా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు నరసింహ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శాసనమండలి సభ్యుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు పాశిం సునీల్‌కుమార్, నెలవల విజయశ్రీతో కలిసి ఆయన మాట్లాడారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సమ్మిట్‌లో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకువచ్చారని దీనిద్వారా 11-16 లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు. శ్రీసిటీని మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారని, తిరుపతి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా వైకాపా హత్యా రాజకీయాలను ఆయన ఖండించారు. సత్యవేడు నియోజకవర్గ తెదేపా పరిశీలకులు శంకర్‌రెడ్డి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, తెదేపా రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరసింహ యాదవ్

నగరపాలిక కమిషనర్‌కు 29 వినతులు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికకు ఈ వారం 29 వినతులు అందాయి. కమిషనర్ ఎన్.మౌర్య ప్రజల వినతులు స్వీకరించారు. వృథానీటి ఇబ్బందులు, మెప్మాలో అవకతవకలు, తాగునీటి కాలుష్యం, బోరు మరమ్మతులపై వినతులు వచ్చాయి. వాటిని అధికారులు వెంటనే పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు.

వేతన వెతలకు 23 నెలలు

పర్యాటకశాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో దశాబ్దాలుగా పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి 23 నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో వారు సమ్మెబాట పట్టారు. సంస్థ బోధనేతర సిబ్బంది విధులు బహిష్కరించి కళాశాల ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాల పోషణ భారంగా మారిందని, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా వ్యవహరిస్తున్న పర్యాటకశాఖ ఆర్డీ రమణ ప్రసాద్ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. జీతాలు ఇచ్చే వరకు సమ్మె విరమించేది లేదని ప్రకటించారు. **- న్యూస్‌టుడే, తిరుపతి(వ్యవసాయం)**

ఈ వెలుగు.. నిరంతరాయం

యర్రావారిపాలెం మండలంలోని నెరబైలు పంచాయతీ బండమీద కమ్మపల్లిలో వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నాయి. గ్రామస్థుల కోసం నూతనంగా 45 వీధి దీపాలు ఏర్పాటు చేశారు. అనంతరం స్విచ్‌బోర్డులు బిగించకపోవడంతో రాత్రీపగలు తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయని, పంచాయతీ అధికారులు స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విన్నవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, యర్రావారిపాలెం**

జ్యోతిర్లింగ.. పాదయాత్ర

చిత్రంలోని ఐదుపదుల వ్యక్తి పేరు అనిల్ జైస్వాల్. ముంబయి స్వస్థలం. 12 జ్యోతిర్లింగాల దర్శనం కోసం ఫిబ్రవరి 22న బయలుదేరారు. ఇప్పటికే సోమనాథ్, ద్వారకా, నాగేశ్వర్, ఓంకారేశ్వర్, మహాకాళేశ్వర్, కేదార్‌నాథ్, బద్రినాథ్, కాశీవిశ్వనాథ్, బైద్యనాథ్, పూరి జగన్నాథ్, శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. తిరుమల బాలాజీని దర్శించుకుని తమిళనాడు రామేశ్వరం వెళ్తూ అలిపిరి గరుడ కూడలిలో సోమవారం కనిపించారు. **- ఈనాడు, తిరుపతి**

కలెక్టరేట్‌లో చువ్వలు

కలెక్టరేట్‌కు వివిధ సమస్యలతో జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వస్తుంటారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికకు ఎక్కువగా వస్తుంటారు. కలెక్టరేట్ మెయిన్‌గేటు నుంచి కార్యాలయం లోపలకు వెళ్లే మార్గంలో రహదారి పగుళ్లిచ్చి ఇనుప చువ్వలు ప్రమాదకరంగా బయటికి కనిపిస్తున్నాయి. వాహనాలు పార్కింగ్ చేసే సెల్లార్‌లో పైపుల లీకేజీ కారణంగా దుర్వాసన వ్యాపిస్తోంది. సంబంధిత అధికారులు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. **- ఈనాడు, తిరుపతి**

తల్లీకుమారుడు.. ఒకేచోట కొలువు

ఆర్సీపురం మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లీ కుమారుడు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. 2008 డీఎస్సీలో ఎన్.జె.కామేశ్వరి జీవశాస్త్రం ఉపాధ్యాయినిగా ఎంపికయింది. ఇటీవలి బదిలీల్లో కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చింది. 2025 మెగా డీఎస్సీలో కుమారుడు ఎం.ఎన్.భరద్వాజ్ ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిగా ఇదే పాఠశాలకు రావడంతో ఇద్దరూ ఒకేచోట విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం సభాపతి అధ్యక్షతన సన్మానించారు. **- న్యూస్‌టుడే, రామచంద్రాపురం**

చెరువులో మునిగి వ్యక్తి మృతి

పాకాల, న్యూస్‌టుడే: మండలంలోని కుక్కలపల్లి సమీపంలోని లింగనచెరువులో మునిగి ఝార్ఖండ్‌కు చెందిన మాణిక్ బౌరి (40) మృతి చెందారు. సోమవారం చెరువులో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పాకాల పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ సుదర్శనప్రసాద్, సిబ్బంది వెళ్లి పరిశీలించారు. బౌరి, మరికొందరు కలిసి కొన్నాళ్ల నుంచి దామలచెరువులోని ఇటుక బట్టీల వద్ద కూలి పనులకు వెళ్తున్నట్లు పోలీసులు చెప్పారు. శనివారం కూలి సొమ్ము తీసుకున్న తర్వాత నుంచి కనిపించకుండా పోయాడని, మద్యం మత్తులో చెరువులో పడి ఉండొచ్చని భావిస్తున్నారు.

సహకార ఉద్యోగుల నూతన కార్యవర్గం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం స్థానిక సహకార శాఖ కార్యాలయంలో ఏకగ్రీవంగా జరిగాయి. తిరుపతి జిల్లా యూనిట్ నూతన అధ్యక్షుడిగా వి.సురేష్‌బాబు, కార్యదర్శిగా డి.ఆనంద కుమార్, సహాధ్యక్షుడిగా డి.నాగభూషణం, ఉపాధ్యక్షులుగా ఎస్.డి.ఇలియాజ్, జాయింట్ సెక్రటరీలుగా ఎ.ఆమోస్, ఎ.పూజిత, కోశాధికారిగా ఎం.చంద్రశేఖర్, క్యాడర్ సెక్రటరీగా ఎ.ఇమ్మానియేల్, కార్యవర్గ సభ్యుడిగా ఎస్.సుబ్రహ్మణ్యంతో ఏర్పాటైన నూతన కార్యవర్గంతో ఎన్నికల అధికారి ప్రసాద్ ప్రమాణం చేయించి ప్రమాణ పత్రాలు అందజేశారు.

సంఘం అధ్యక్షుడు సురేష్‌బాబు, కార్యదర్శి ఆనంద్ కుమార్‌తో కార్యవర్గం

ముగిసిన అంతర కళాశాలల క్రికెట్ టోర్నీ

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: ఎస్వీయూ అంతర కళాశాలల పురుషుల క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ముగిసింది. సోమవారం జరిగిన తుదిపోరులో తొలుత తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 168 పరుగులు చేసింది. అనంతరం కలికిరి సీకాం డిగ్రీ కళాశాల జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 119 పరుగులు మాత్రమే చేసింది. బహుమతుల ప్రదానోత్సవంలో రెక్టార్ ఆచార్య అప్పారావు, వ్యాయామవిద్య విభాగాధిపతి ఆచార్య శివశంకర్‌రెడ్డి, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల పీడీ ముస్తాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపిక అందుకుంటున్న తిరుపతి జట్టు

SREE SREE READING HALL
Near Passport office, Above Axis Bank, 1st Floor, Lakshmipuram Circle, Tirupati
1. CABINS are Available for who are preparing Competitive Exams
2. Wanted Male Employ, Salary: 10,000
Timings: 6.00 AM to 10.00 PM
Walk-in-Interview 18-11-2025
Timings:
10 AM to 1 PM, 3 PM to 6 PM
96661 52456

(c) eenadu

శ్రీకాళహస్తి
•శ్రీకాళహస్తి •సత్యవేడు

పాలేశ్వరస్వామి ఆలయంలో కార్తిక పూజలు

నారాయణవనం, న్యూస్‌టుడే: పాలమంగళం ఉత్తరంలో వెలసిన శ్రీకమలవల్లి సమేత పాలేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాస పూజలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు ఊంజల్ సేవ నిర్వహించి అఖండ దీపారాధన చేశారు. భక్తులు భక్తి శ్రద్ధలతో శివుడు, ఓం కారం ఆకృతిలో నేతి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

విద్యార్థులకు అభినందనలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు విక్రం జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. శ్రీకాకుళం పాతపట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తాచాటిన జయసాయి, బాలాజీజెట్టిలను సోమవారం ఘనంగా సత్కరించారు. క్రికెట్‌లో కళాశాలకు చెందిన రోహిత్ ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, కె.మునిలక్ష్మి తెలిపారు. ప్రిన్సిపల్ మల్లికార్జున, సునీల్‌కుమార్, గోవర్ధన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జ్ఞాపిక అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

స్కూల్‌గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలకు సిద్ధిరాజుకండ్రిగ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన హర్షిత, ప్రియాంక, చరణ్, గౌతమ్, వరుణ్‌సందేశ్, నిషా, భవ్యశ్రీ, భారతి, చెర్రీ, రాహుల్‌లు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 20-22 తేదీలలో పశ్చిమగోదావరి జిల్లా వీనవానరం, 23-25 తేదీలలో కడప జిల్లా పులివెందులలో పోటీలు జరుగుతాయన్నారు. ఎంపికైన విద్యార్థులతో పాటు పీడీ దశరధన్‌ను విద్యా కమిటీ ఛైర్మన్ శివయ్య, గ్రామ పెద్దలు జ్యోతిరాజు, నారాయణస్వామిరాజులు అభినందించారు.

అధికారులు కదలక.. మురుగు వదలక

తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు పంచాయతీలోని శాంతిపురంలో నిలిచిన మురుగు

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంతో రోగాలు విజృంభిస్తున్నాయి. ఎటు చూసినా మురుగునీటి గుంతలు, పేరుకు పోయిన వ్యర్థాల గుట్టలతో దుర్వాసన వెదజల్లుతూ దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టక పోవడంతో గ్రామీణులు రోగాలతో ఇబ్బందులు పడుతూ ఆస్పత్రుల వద్ద బారులు తీరుతుండటం కనిపిస్తోంది.

బ్లీచింగ్ చల్లరు.. క్లోరినేషన్ చేయరు

నియోజకవర్గ వ్యాప్తంగా 132 పంచాయతీలు ఉండగా సుమారు 400పైగా మంచినీటి ట్యాంకులు

పల్లెల్లో విజృంభిస్తున్న రోగాలు

అందుబాటులో ఉన్నాయి. అయితే రేణిగుంట, పాపానాయుడుపేట, ఏర్పేడు వంటి మేజర్ పంచాయతీల్లో మినహా మిగిలిన చోట్ల నిత్యం పారిశుద్ధ్య పనులు జరగడం లేదు. ఏడాదికో పర్యాయం బ్లీచింగ్ చల్లకపోవడం, మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయక పోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. దోమల నివారణకు ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయడం వంటి ప్రక్రియ నిర్వహించిన దాఖలాలు లేవు. అయితే రికార్డుల్లో మాత్రం తరచూ పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు నమోదు చేస్తుండటం విశేషం.

కార్యాలయాల నుంచి కదిలితే ఒట్టు

క్షేత్ర స్థాయిలో పని చేసే అధికారులు కార్యాలయాల్లోని కుర్చీలకే పరిమితమవుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ప్రతి నెల ఒకటో తేదీన మాత్రమే పల్లెల్లో పర్యటించి పింఛన్లు పంపిణీ తర్వాత అటువైపు కన్నెత్తి చూడటం లేదు. వైద్య సిబ్బంది సైతం ఇదే విధంగా వ్యవహరిస్తుండటంతో పల్లె ప్రజల గోడు పట్టించుకునే వారే కరవైయ్యారు. ఉన్నతాధికారులు సైతం కింద స్థాయి సిబ్బంది పనితీరు గురించి పట్టించుకోక పోవడంతో గ్రామీణ ప్రాంతాలు సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయి.

సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాలి

వర్షా కాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. గతంలో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆరోగ్య జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టడం, నీటి కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉంది.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పంచాయతీ కార్యదర్శులు, ఈవో ఆర్డీలు ప్రతి రోజూ విధిగా పారిశుద్ధ్యం పనులు చేపట్టాలి. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి
- సుశీలాదేవి, డీపీవో

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: వానెల్లూరు పంచాయతీ రంగనాథపురంలో అరకొర తాగునీరు సరఫరాతో ఇబ్బందులు పడుతున్నాం. - **సోమశేఖర్**

సమాధానం: పలు గృహాలు మిట్ట ప్రాంతంలో ఉండటంతో బోరు నుంచి వచ్చే తాగునీరు మధ్యలో నిలిచిపోతుంది. దీంతో సమస్య ఏర్పడుతోంది. పరిష్కరిస్తాం.
- **ఆశాలత, సర్పంచి**

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమస్య: వీఎంపల్లిలో మురుగునీటి కాల్వలు సక్రమంగా శుభ్రం చేయడం లేదు. దీంతో దుర్గంధం తప్పడం లేదు. - **సరోజ**

సమాధానం: రోజువారీ తొలగింపు సక్రమంగా జరుగుతోంది. సమస్య ఎక్కడ ఉందో తెలుసుకుని మురుగు తొలగిస్తాం. - **తిరుమల, పారిశుద్ధ్య విభాగం అధికారి**

కాలువలు శుభ్రం

స్పందనకు వందనం

నారాయణవనం, న్యూస్‌టుడే: వీకే పాలెంలో మురుగు కాలువల నిర్వహణ సక్రమంగా లేక పోవడంతో నివాసాల వద్ద మురుగు చేరి దోమలకు ఆవాసంగా మారింది. గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులపై ఈనాడులో 'మేమున్నాం.. మీకు తోడుగా'లో శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన సర్పంచి దర్శలింగం కాలువలను శుభ్రం చేయించి మురుగు నిల్వ లేకుండా చర్యలు తీసుకున్నారు.

పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులతో ఎంజీఎం విద్యా సంస్థల డైరెక్టర్ గుద్దూరు మయూర్

ప్రతిభకు పట్టం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: విద్యార్థులు వారిలోని ప్రతిభ చాటుకునేందుకు పోటీ పరీక్షలు ఉపకరిస్తాయని ఎంజీఎం విద్యా సంస్థల డైరెక్టర్ గుద్దూరు మయూర్ అన్నారు. పట్టణంలోని కళాశాల ఆవరణలో సోమవారం 'ఈనాడు-ఈటీవీ' నేతృత్వంలో 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అన్న అంశానికి సంబంధించి వక్తృత్వ పోటీలు జరిగాయి. కళాశాలకు చెందిన కనిష్క, కామేష్, సాయిలోకేష్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి కళాశాల డైరెక్టర్ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వీఎస్‌రత్నం, అధ్యాపకులు పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

నిత్యాన్నదాన పథకానికి విరాళం

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన దొన్నేపూడి నాగేంద్రబాబు దంపతులు విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు రూ.1,01,116ల నగదు చెక్కును సోమవారం ఆలయ ఈవో బాపిరెడ్డికి అందజేశారు. ఆలయ ఏఈవో మోహన్ పాల్గొన్నారు. ● గోశాల నిర్వహణకు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ మిత్రబృందం రూ.50,001 నగదు చెక్కును సోమవారం ఆయనకు అందజేశారు.

నగదు చెక్కును కొట్టే సాయిప్రసాద్‌కు అందజేస్తున్న మిత్రబృందం

కాలువల నిర్మాణానికి భూమిపూజ

పూజ చేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: మండలంలోని వెస్టువరత్తూరు ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎంజీఎవై పథకంలో రూ.20 లక్షలతో డ్రైనేజీ కాలువలను నిర్మించనున్నట్లు తెలిపారు. మరో మూడు గ్రామాల్లో రూ.30 లక్షలతో పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. అధికారులు తాను హాజరయ్యే కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కలెక్టరుకు ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ కారణి మునెమ్మ, సర్పంచ్ సుధీర, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, ఎస్ఐ హరిప్రసాద్, ఎంఈవో మునిసుబ్రమణ్యం, ఏపీఎం మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

దిల్లీలో.. శ్రీకాళహస్తి ప్రశస్తి

శ్రీనివాస్‌కు కొయ్యబొమ్మను కానుకగా అందజేస్తున్న దశరధాచారి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్(ఐఐటీఎఫ్-2025)లో శ్రీకాళహస్తి హస్తకళాకారులు తయారు చేసిన ఉత్పత్తులు దేశ రాజధానిలో ఎంతో ఆదరణ పొందినట్లు కళాసృష్టి సంస్థ కార్యదర్శి దశరధాచారి తెలిపారు. దిల్లీలోని ప్రగతి మైదానంలో సోమవారం ఈ వేడుకలు జరుగుతున్నాయి. ప్రపంచ ప్రసిద్ధి పొందిన ఇక్కడి హస్తకళ ఉత్పత్తులతో స్టాల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ స్టాల్ సందర్శనకు వచ్చిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు కళాకారుల తరఫున కొయ్యబొమ్మను జ్ఞాపికగా అందజేసినట్లు వివరించారు. ఇలాంటి అవకాశాలు, ప్రదర్శనల ద్వారా శ్రీకాళహస్తి హస్తకళల ఖ్యాతి మరింత విస్తరణ అయ్యే అవకాశముందని తెలిపారు.

వసతి భవనం వద్ద అధికారులు, దాతలు

నూతన విద్యా వసతుల భవనం ప్రారంభం

సత్యవేడు, న్యూస్‌టుడే: శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో శ్రీసిటీలోని ఎస్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్, వీఆర్వీ పరిశ్రమలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రూ.58లక్షలతో నిర్మించిన నూతన విద్యా వసతుల భవనాలను ఆయా సంస్థల ప్రతినిధులు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక బీసీ కాలనీలో రూ.46లక్షలతో మూడు వసతి గదులతో నిర్మించిన బీసీ బాలుర కళాశాల వసతి భవనాన్ని ఎస్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్ ఇండియా పరిశ్రమ ఎండీ హాజిమె కుకో, శ్రీసిటీ డైరెక్టర్(సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డిలు ప్రారంభించారు. శ్రీసిటీలోని వీఆర్వీ పరిశ్రమ రూ.12లక్షలతో వానెల్లూరులో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనం, వంట గదులను వీఆర్వీ సంస్థ డైరెక్టర్(హెచ్ఆర్) యామినినిన్నా, తయారీ విభాగం హెడ్ ప్రసంజిత్ లాంఛనంగా ప్రారంభించారు.

పల్లికొండేశ్వరాలయంలో వేడుకగా ప్రదోష పూజలు

కామధేను వాహనంపై ఆసీనులైన ఉత్సవమూర్తులు

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయంలో ప్రదోష పూజలను బుధవారం వేడుకగా నిర్వహించారు. ఆలయంలో కొలువైన స్వయంభు వాల్మీకేశ్వరుడికి, ఏకాంత నందీశ్వరునకు అర్చకులు సాయంత్రం పంచామృతాలతో విశేషాభిషేకాలు నిర్వహించారు. ఉత్సవమూర్తులను కామధేను వాహనంపై ఆసీనులను చేసి మంగళ వాయిద్యాల నడుమ ప్రాకారోత్సవం నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజు, ఈవో లత, ప్రధానార్చకులు కార్తికేశన్‌లు పర్యవేక్షించారు. పిచ్చాటూరు మండలం సిద్ధిరాజుకండ్రిగలో ధర్మకర్త జ్యోతిరాజు ఆధ్వర్యంలో లక్ష్మీగణపతి సమేత హనుమతేశ్వరాలయంలో భక్తజనుల సమక్షంలో ప్రదోష పూజలు నిర్వహించారు.

శ్రీకాళహస్తి హస్తకళలు అద్భుతం

శ్రీకాళహస్తి: హస్తకళలకు కాణాచిగా ఖ్యాతి గడించిన ఇక్కడి హస్తకళాకారుల ఉత్పత్తులు అద్భుతంగా ఉండటంపై జపాన్ దేశీయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా శివుని దర్శనార్థం సోమవారం వచ్చిన వారు సన్నిధివీధిలోని హస్తకళ ఉత్పత్తుల విక్రయశాలలను సందర్శించి కలంకారీ వస్త్రాలు, బొమ్మలు కొనుగోలు చేశారు.

హస్తకళల విక్రయశాల వద్ద జపాన్ దేశీయులు

గుంత.. చూడకుంటే చింత

పట్టణంలోని ఏపీసీడ్స్ కూడలిలో రోడ్డును ఆనుకుని పడ్డ భారీ గుంత ప్రమాదకరంగా మారింది. గుంత పడ్డ విషయం వాహన చోదకులు దగ్గరకు వస్తే తప్ప కన్పించదు. కూడలిలో వాహనాల రాకపోకలు రద్దీగా ఉంటుంది. గుంతను పూడ్చించే దిశగా అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది. - **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

వ్యర్థాలతో ప్రజలు బేజారు

ఓబులరాజులకండ్రిగ హరిజనవాడలోని పలు వీధుల్లో మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు చేరి అధ్వానంగా మారింది. ఆరు నెలల నుంచి ఈ వ్యర్థాలను తొలగించాలని పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దోమలకు నిలయంగామారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- **న్యూస్‌టుడే, సత్యవేడు**

నిరీక్షణ కష్టాలు

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహిస్తుంటారు. అయితే సోమవారం రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి అర్జీదారులు ఇక్కడి ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్డీవో క్యాంప్ నేపథ్యంలో అందుబాటులో లేక పోవడంతో మధ్యాహ్నం వరకు నిరీక్షించాల్సి వచ్చింది. తహసీల్దార్ కార్యాలయంలోనూ అదే పరిస్థితి నెలకొంది. దీంతో అర్జీదారులు ఆవేదనకు గురయ్యారు.
- **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

పుస్తకం.. గురువుగా ఉపదేశం

కవిసమ్మేళనంలో మాట్లాడుతున్న వీఆర్ రాసాని

శ్రీకాళహస్తి: పుస్తకమన్నది ఓ తండ్రిలా, గురువులా ఉపదేశం ఇస్తుందని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యులు డాక్టర్ వీఆర్‌రాసాని అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం శ్రీకాళహస్తి శాఖా గ్రంథాలయంలో కవి సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రచయిత డాక్టర్ ఉమాదేవి, శివప్రసాద్ పాల్గొన్నారు. **నారాయణవనం:** పుస్తక పఠనం మేధోశక్తిని పెంపొందిస్తుందని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు అన్నారు. సోమవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయాధికారి జీవన్ విద్యార్థులకు మ్యూజికల్ ఛైర్స్ పోటీలను నిర్వహించారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు విద్యార్థిని

బాలికతో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

వరదయ్యపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని పాండూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన మోక్షిత రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో తిరుపతిలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్-19 విభాగంలో పాల్గొని ప్రతిభ కనపరిచింది. ఈ నెల 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు రాజమండ్రిలో జరిగే రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో బాలిక పాల్గొననుంది. ఉత్తమ ప్రతిభ చాటిన బాలికను ప్రధానోపాధ్యాయుడు మునిసుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు అభినందించి రాష్ట్ర స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

మరుగుదొడ్లు వినియోగంలోకి తేవాలి

తొట్టంబేడు, న్యూస్‌టుడే: ప్రజా అవసరాలకు ప్రాంతీయ ఆసుపత్రి ముందు నిర్మించిన సామూహిక మరుగు దొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గరికపాటి రమేష్‌బాబు కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం శ్రీకాళహస్తి పురపాలక కమిషనర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా గతంలో ఆసుపత్రి ముందు భాగంలో మరుగు దొడ్లు నిర్మించినప్పటికీ వినియోగంలోకి తీసుకు రాలేదన్నారు. దీంతో బహిరంగ మూత్ర విసర్జన చేయడంతో పరిసరాలు దుర్గంధంగా మారుతున్నాయన్నారు. రోగుల సహాయకులు, ఆమార్గంలోని పాదచారులు, వాహన చోదకులు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికే వైద్య శిబిరాలు

నారాయణవనం, న్యూస్‌టుడే: పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పశువైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తిరుపతి పశువైద్యులు సుబ్బారావు అన్నారు. సోమవారం మండలంలోని కశిమిట్టలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా ఉచిత గర్భకోశ పశువైద్య శిబిరం నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందులు, చూడి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మండల పశు వైద్యురాలు భార్గవి, లక్ష్మీపార్వతి పాల్గొన్నారు.

సోషలిజమే భవిష్యత్తు

రేణిగుంట: భారతదేశానికి సోషలిజమే భవిష్యత్తు అని సీపీఎం, సీపీఐ నాయకులు తెలిపారు. సోమవారం స్థానిక సీపీఎం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. లెనిన్ నాయకత్వంలో 1917లో రష్యాలో ఆనాటి దోపిడీ వ్యవస్థను కూలదోసి కార్మిక నాయకత్వంలో దోపిడీలేని వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెంకటరమణ, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు విద్యుత్తు సౌకర్యం కల్పించాలి

సత్యవేడు, న్యూస్‌టుడే: మండలంలోని పేరడం గిరిజనులకు విద్యుత్తు సౌకర్యం కల్పించాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో కలెక్టర్ వెంకటేశ్వర్‌కు సీపీఎం నాయకులు రమేష్, గిరిజనులు కలిసి వినతి పత్రం అందజేశారు. విద్యుత్తు సౌకర్యం లేక రాత్రుల్లో పాములు, విషపురుగులతో అవస్థలు పడుతున్నామన్నారు. సుశీలమ్మ, వీరమ్మ, రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వనభోజనాలు

సత్యవేడు, న్యూస్‌టుడే: పవిత్ర కార్తిక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక అటవీ అభివృద్ధి సంస్థ వనరాజ విఘ్నేశ్వర విశాలాక్షి సమేత విశ్వనాథస్వామి ఆలయ ప్రాంగణంలో వనభోజనాలను ఏర్పాటు చేశారు. విశాలాక్షి సమేత విశ్వనాథ స్వామికి అభిషేకం చేసి వివిధ పుష్పాలతో అలంకరించారు. భక్తులకు అన్నదానం చేశారు. అటవీ అభివృద్ధి సంస్థ డివిజినల్ మేనేజర్ బ్రహ్మయ్య, అధికారులు సుధాకర్, కృష్ణవేణి, రాధిక, శేఖర్, సోము, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కళత్తూరులో సేవా కార్యక్రమాలు

కేవీబీపురం, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తిలోని శ్రీసరస్వతీ శిశు మందిర్, సేవా భారతి(ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కేవీబీపురం మండలంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం రాయల చెరువుకు గండిపడి నష్టపోయిన కళత్తూరు గ్రామంలోని 450 కుటుంబాలకు, పాతపాలెంలోని 60 కుటుంబాలకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రతినిధి అంజూరు బాలసుబ్రమణ్యం, సరస్వతి శిశు మందిర్ పాఠశాల అధ్యక్షుడు చాగణం భక్తవత్సలం పాల్గొన్నారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

బీఎన్‌కండ్రిగ: మద్యం తాగవద్దని మందలించడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడిన ఘటన కాటూరు గ్రామంలోని ఎస్టీ కాలనీలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కొట్లపాటి వెంకటయ్య(45) భార్య సిర్మాన్‌తో కలసి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇద్దరు పిల్లలున్నారు. సోమవారం భార్యభర్తలు గొడవపడ్డారు. వెంకటయ్య పురుగుల మందుతాగి సిర్మాన్ పుట్టింటికి వెళ్లి తెలపడంతో హుటాహుటిన శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వెంకటయ్య మృతి చెందాడు. సిర్మాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.

బాల్య వివాహంపై కేసు

నారాయణవనం: బాల్య వివాహం సంఘటనపై స్థానిక సోమవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆసరా రుణం.. ఆలోచనతో విజయం

నాగలాపురం, న్యూస్‌టుడే: ఉపాధి అన్వేషణలో వలసలు వెళ్లడం.. ఇంటిపట్టునే ఉంటూ వంటింటికే పరిమితమయ్యే మహిళలు కొందరు. వీరికి భిన్నంగా ఆలోచిస్తూ ఇంటిపట్టునే ఉంటూ ఉపాధిని సాగిస్తూ ఆదాయాన్ని ఆర్జిస్తున్న మహిళలు మరికొందరు. తమలోని ఆలోచనలకు పెట్టుబడులను అందిస్తూ సమున్నతంగా అభివృద్ధి సాధన దిశగా పయనం సాగించేందుకు వెలుగు రుణాలను ఆసరాగా మార్చుకుంటున్నారు వీరు. రుణాలతో అందిన ఆసరాతో పెట్టుబడులను సిద్ధం చేసుకుని మేలైన ఆదాయాన్ని సాధిస్తూ కుటుంబ పెద్దలుగా మారుతున్నారు పలువురు మహిళలు.

పాడి వెల్లువ.. సుధ సిరి సంపద

మండలంలోని కాళంజేరికి చెందిన సుధ రైతు కూలీగా పనులకు వెళ్లేది. నిత్యం వ్యవసాయ పనులకు వెళ్లినా సంపాదన పరిమితంగా ఉండటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యేవి. వెలుగులో అందివచ్చిన రూ.రెండు లక్షల రుణానికి తన పొదుపును జతచేసి రెండు ఆవులు, రెండు గేదెలు కొనుగోలు చేసింది. కూలీ పనులు చేసుకుంటూ పశుపోషణను సవ్యంగా సాగించింది. నెలకు సగటున రూ.15వేలకు పైబడి ఆదాయాన్ని సాధిస్తూ ఆర్థిక కష్టాలను సులువుగా అధిగమించింది.

పువ్వుల వ్యాపారంతో అనిత

సురుటుపల్లికి చెందిన అనిత వ్యవసాయంలో ఇబ్బందులు ఎదురవుతుండటంతో భర్తతో కలసి పల్లికొండేశ్వరాలయం వద్ద పువ్వుల దుకాణాన్ని ఏర్పాటు చేసింది. పెళ్లిళ్లు, శుభకార్యాలకు విరివిగా ఆర్డర్లు వస్తుండటంతో వెలుగులో రెండు లక్షల రూపాయలను రుణంగా తీసుకుని అలంకార వస్తువులను కొనుగోలు చేసింది. దీంతో స్థానికంగానే వస్తున్న కార్యక్రమాలకు అలంకారాలు చేయటంతో పాటు పువ్వుల దుకాణంలో నెలకు రూ.30 వేల మేర ఆదాయాన్ని భర్తకు అందిస్తూ పిల్లలను సవ్యంగా చదివించుకుంటోంది.

భోజనశాలతో సెల్వి వికాసం

నాగలాపురానికి చెందిన సెల్వి వైధవ్యంతో ఎదురైన ఆర్థిక ఇబ్బందులను స్వశక్తితో అధిగమించాలని నిర్ణయించుకుంది. కుటుంబ సభ్యులతో కలసి వెలుగులో తీసుకున్న రుణంతో భోజనశాలను ఏర్పాటు చేసింది. నాణ్యత, ధరలు ఆశాజనకంగా ఉండటంతో అనతి కాలంలోనే వ్యాపారాన్ని వృద్ధి చేసి ఆదాయాన్ని పొందుతుంది. స్థానికంగానే మరో దుకాణాన్ని ఏర్పాటు చేసి భోజనశాలతో తన ఆర్థిక కష్టాలను అధిగమించడంతో పాటు నలుగురికి ఉపాధిని అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.

24న బార్ అసోసియేషన్ ఎన్నికలు

శ్రీకాళహస్తి: బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్నట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ విషయమై స్థానిక కార్యాలయ ఆవరణలో సోమవారం ఎన్నికల నిర్వహణ కమిటీ న్యాయవాదులైన గిరిబాబు, పార్థసారథి, భాస్కర్‌లు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం నుంచి నామినేషన్ల దాఖలు ప్రారంభించినట్లు వివరించారు. 19వ తేదీన ఉపసంహరణ, 24వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం ఫలితాలు తెలియజేయడం, 25వ తేదీన నూతన అసోసియేషన్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సమావేశమైన ఎన్నికల విభాగం న్యాయవాదులు



(c) eenadu

గూడూరు

• గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 16 నుంచి రూ. 25 వరకు

రెండో రకం: కిలో రూ. 6 నుంచి రూ. 15 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ (రైతు ధర)	136
లేయర్	120
బ్రాయిలర్స్	244
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	204

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక.. కోట: కోటలోని శ్రీ ప్రగతి విద్యానికేతన్ విద్యార్థులు అబాకస్ పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికాయ్యారు. హన్నల్ రాజ్‌పాల్, శ్యాముల్ రాజ్‌పాల్‌లు ఆన్‌లైన్ పోటీల్లో ప్రతిభ చూపారు.

ఆర్థికసాయం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: లోతువానిగుంటలో విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధమైన సంగతి తెలిసిందే. బాధిత మహిళ సుబ్బమ్మకు సోమవారం వైస్‌ఛైర్మన్ షేక్.రఫీ, తెదేపా నాయకులు లక్ష్మయ్య, ధనంజయ, గిరి, సరసమ్మలు కలిసి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: చెన్నూరు ప్రాంతంలో కాలువలో మురుగు ముందుకు కదలడం లేదు. **– హరి, గూడూరు**

సమాధానం: కాలువల్లో సిబ్బందితో పూడికలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **– వెంకటేశ్వర్లు, కమిషనర్**

సమస్య: గూడలి ర.భ.శాఖ రోడ్డులో పంట కాలువపై నిర్మించిన కల్వర్టు రక్షణ గోడలు విరిగిపోయాయి. రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. **– రజనికుమార్**

● త్వరలో సమస్య పరిష్కరిస్తాం. **– మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి ఏఈ - న్యూస్‌టుడే, కోట**

స్పందనకు వందనం

కోట, న్యూస్‌టుడే: కోట మండలంలోని వెంకన్నపాలెం- భూపాలెం రోడ్డు అధ్వానంగా ఉందని 'ఈనాడు'లో చిత్రవార్త ప్రచురితమవగా అధికారులు స్పందించారు. తాత్కాలికంగా మరమ్మతులు చేయించారు. ● చిట్టమూరులోని పంట కాలువ తుప్పలతో నిండిపోయిందని వార్త ప్రచురించగా రైతుల సహకారంతో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.

కాలయాపన.. చోదకులు ప్రమాదాల బారిన

నాయుడుపేట ఎల్‌ఏసాగరం వద్ద ర.భ.శాఖ రోడ్డు మధ్యలోని గుంతను పూడ్చకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారు. ఇక్కడి రోడ్డు మధ్యలో తాగునీటి పైపులైను దెబ్బతినడంతో మరమ్మతులు చేసి పూడ్చారు. తర్వాత వర్షాలకు గుంత పెద్దదిగా మారింది. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. **- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

నిబంధనలకు తూట్లు.. తప్పని పాట్లు

● లేఅవుట్లలో వదలని పది శాతం భూమి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మేనకూరు వ్యవసాయ పొలాల్లోకి రైతులు రాకపోకలు సాగించేందుకు దారి వసతి లేకుండా లేఅవుట్లు వెలిశాయి. ఒకోచోట అయిదారు ఎకరాల చొప్పున పొలాలు కొనుగోలు చేసి ప్రహరీ కట్టి, ఎర్రమట్టి తోలి విక్రయిస్తున్నారు. ప్రహరీలు కట్టడంతో చుట్టుపక్కన పొలాలకు దారి లేకుండా పోతోంది. దీంతో రైతులు పండించిన దిగుబడులు, వస్తుసామగ్రి తరలించేందుకు సమస్యగా మారింది.

కొన్నింటికే అనుమతులు

ఇక్కడ రెండు, మూడు లేఅవుట్లకు మాత్రమే అనుమతులు ఉన్నాయి. మిగిలిన వాటికి లేవు. ఎక్కడా సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు, వీధి స్తంభాలు, ప్రజా అవసరాలకు పది శాతం భూమి కేటాయింపు జరగలేదు. వద్దిగుంటకండ్రిగ, కోనేటిరాజుపాళెం, చలివేంద్ర కాలనీల వద్ద అసైన్‌మెంట్, చెరువు కాలువల భూములను ఆక్రమించి లేఅవుట్లు వేస్తున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములుగా గుర్తించి బోర్డులు ఏర్పాటు చేసిన చోట నిర్మాణాలు చేస్తున్నారు. విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్మేస్తున్నారు.

మేనకూరు పొలాల్లో వెలిసిన లేఅవుట్లు

పొలం- ప్లాట్లు

పారిశ్రామికవాడలో నిబంధనలు గాలికి వదిలేయడంతో లేఅవుట్లు వెలుస్తున్నాయి. పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. లేఅవుట్లు వేసే వ్యక్తులు రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకొని ఎంచక్కా పొలాలను ప్లాట్లుగా మార్చి, వసతులు కల్పించకుండా అమ్మేస్తున్నారు. 16, 20 అడుగుల రోడ్లు వేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

అవసరాలకు అనుగుణంగా వసతులెక్కడ?

కంపెనీల్లో పనిచేసే సిబ్బంది 2 వేల మందికి పైగానే ఒక్క మేనకూరులోనే అద్దె ఇళ్లలో ఉంటున్నారు. కొత్తగా రానున్న కంపెనీలతో నిర్మాణాలు మరింత పెరిగి, కాలనీలు విస్తృతం కానున్నాయి. జనాభా పెరుగుదలకు అనుగుణంగా మౌలికవసతులు కల్పించాల్సి ఉంది. కొత్తగా వేసే లేఅవుట్లలో పది శాతం భూమి సేకరించకుండా వదిలేస్తే భవిష్యత్తులో ఇబ్బందికరంగా మారనుంది. ఈ విషయమై తహసీల్దారు రాజేంద్రను వివరణ కోరగా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే స్వాధీనం చేసుకుంటామని అన్నారు.

వివరాలిలా..

పారిశ్రామిక వాడ: మేనకూరు | పరిశ్రమలు: 50 | పంచాయతీ: మేనకూరు | జనాభా: 8 వేలు | పరిసర గ్రామాలు : కోనేటిరాజుపాళెం, వద్దిగుంటకండ్రిగ, పాళెంపాళెం, ఎర్రపశెట్టికండ్రిగ

ఇళ్లు: 2 వేలకు పైనే | లేఅవుట్లు: 50 - 100 | ప్లాట్లుగా మారిన పొలాలు: 75 ఎకరాలకు పైనే

న్యాయ సలహాలు పొందవచ్చు

మాట్లాడుతున్న న్యాయమూర్తి విష్ణువర్మ

వెంకటగిరి, న్యూస్‌టుడే: న్యాయస్థానంలో సీనియర్ సిటిజన్లు తమ సమస్యల పరిష్కారానికి న్యాయ సలహాలు పొందవచ్చని జూనియర్ సివిల్ న్యాయమూర్తి విష్ణువర్మ అన్నారు. సోమవారం న్యాయస్థానం ప్రాంగణంలో సీనియర్ సిటిజన్లతో న్యాయవిజ్ఞాన చైతన్య సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ఆస్తులు పొంది తల్లిదండ్రులను వదిలేస్తే చట్టపరంగా వారిపై చర్యలు తప్పవన్నారు. న్యాయవాదులు సుంకర రాజేష్, రామ్‌ప్రసాద్, వేణు పాల్గొన్నారు.

శిలాఫలకానికి 18 ఏళ్లు

వాకాడులో నూతన రెవెన్యూ కార్యాలయం నిర్మాణానికి 2007లో సరిగ్గా 18 ఏళ్ల కిందట అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. వెంటనే నాటి పాలకులతో హడావుడిగా శంకుస్థాపన చేసి శిలాఫలకం వేయించారు. కానీ నేటికీ కార్యాలయ నిర్మాణం మాత్రం జరగలేదు. ఇలా మూడు దఫాలు ప్రభుత్వాలు మారినా నిర్మాణానికి నోచుకోలేదు. దీంతో నాటి శిలాఫలకం ముళ్లపొదల్లోనే దాగి ఉంది. **- న్యూస్‌టుడే, వాకాడు**

రూ.17 లక్షలతో పనులకు శ్రీకారం

ఈనాడు కథనానికి స్పందన

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట తుమ్మూరు వద్ద ఆలయ ఆవరణ, రోడ్డుపై మురుగు చేరకుండా పారిశుద్ధ్య సిబ్బంది పనులు చేపట్టారు. రెండు రోజుల క్రితం దీనిపై కథనం రావడంతో అధికారులు స్పందించి తాత్కాలిక పనులు చేయించారు. కమిషనర్ ఎస్‌కే. ఫజులుల్లా మాట్లాడుతూ రూ.17 లక్షలతో డ్రైనేజీ పనులు చేయాల్సి ఉందని, వెంటనే చేస్తామన్నారు. మురుగు నిల్వకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యావికాస్ కేంద్రం ప్రారంభం

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని కాకువారిపాలెంలో శ్రీభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యావికాస్ కేంద్రాన్ని సర్పంచి రావుల వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. సాయంత్రం వేళల్లో నిర్వహించనున్న పాఠశాలలతో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. ట్రస్ట్ ఛైర్మన్ కొమారి కోటేశ్వరరావు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ ధనంజయ, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్‌గౌడ్ ఉపాధ్యాయురాలు రమాదేవి పాల్గొన్నారు.

విజేతలతో కళాశాల అధ్యాపకులు

మినర్వా పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు

విద్యార్థుల ఉపన్యాసం.. భవితకు భరోసా

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీ స్వర్ణాంధ్ర భారతి జూనియర్ కళాశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను సోమవారం నిర్వహించారు. విద్యార్థులకు 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై వృక్తృత్వ పోటీలు జరిగాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వి.నాగవిఘ్నేష్‌రెడ్డి, పి.సుస్వర, ఎన్.యజ్ఞప్రియా గెలుచుకున్నారు. ప్రిన్సిపల్ రేణుక, కరస్పాండెంట్లు నిరంజన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అధ్యాపకులు భార్గవి, లత, మానస పాల్గొన్నారు.

మినర్వా పాఠశాలలో: మినర్వా పాఠశాలలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై జరిగిన వృక్తృత్వ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదీప్తరెడ్డి, లక్ష్మీశృతి, రుచితలు సాధించారు. కరస్పాండెంట్ రామ్‌ప్రసాద్, ఉపాధ్యాయులు మాలతి, హరి, జయలక్ష్మీ, జ్యోతి, శివ, బాలాజీ పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా సెమినార్లు ఏర్పాటు చేశారు. సోమవారం సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సెమినార్లలో వివిధ రంగాలలో సేవలు అందించిన ప్రముఖుల గురించి తెలియజేశారు. ప్రిన్సిపల్ శ్యామ్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవులు కేటాయించండి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ, ఎస్‌ఈఈడీఏపీ ఛైర్మన్, జోనల్ కో-ఆర్డినేటర్ దీపక్‌రెడ్డిని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సోమవారం తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని తెలిపారు. పలు అంశాలపై చర్చించారు.

ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డితో చర్చిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

కుంగింది.. కలవరం రేపింది

సూళ్లూరుపేట మండలంలోని పెద్ద ఉలసాపడవ గ్రామంలో గతేడాది చెక్‌డ్యామ్ కుంగి పక్కన రంధ్రం ఏర్పడింది. చెరువులో నీరు నిలవకపోవడంతో రైతులు అందరు కలిసి ట్రాక్టర్లతో మట్టి తోలి రంధ్రాన్ని పూడ్చారు. కానీ కుంగిన భాగంలో ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు చెక్‌డ్యామ్‌లో నీరు నిలవడం లేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. **- న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం**

విశ్రాంత భవనం.. పరిసరాలు అధ్వానం

సూళ్లూరుపేట నుంచి శ్రీకాళహస్తి వెళ్లే మార్గంలో పెరిమిటిపాడు గ్రామం వద్దనున్న ప్రయాణికుల విశ్రాంతి భవనం అధ్వానంగా మారింది. పరిసరాలు పనికిరాని మొక్కలతో నిండిపోయాయి. దీంతో వేచి ఉండేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు వాపోతున్నారు. పాముల బెడదతో రోడ్డుపైనే ఉంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం**

రాష్ట్రాభివృద్ధికి సీఎం నిరంతర కృషి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు నిరంతరం శ్రమిస్తున్నారని తెదేపా నేతలు తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే సునీల్‌కుమార్ సూచనల మేరకు సోమవారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగిన సమ్మిట్‌తో నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. శీలం కిరణ్‌కుమార్, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, ఇస్రాయిల్, సునీల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా నాయకులు

ప్రత్యేక అలంకరణలో నాగేశ్వర స్వామి ● కోటలో సోమేశ్వరస్వామి ● విభూది అలంకరణలో అయ్యప్పస్వామి

కార్తిక దీపం.. శోభాయమానం

నాయుడుపేట, కోట, వెంకటగిరి, గూడూరుపట్టణం, సూళ్లూరుపేట, వాకాడు: కార్తికమాసం చివరి సోమవారం సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ సమీపంలోని నాగేశ్వర, మన్నారుపోలూరులోని సంతనేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. నాయుడుపేట తిమ్మాజీకండ్రిగ సమీపంలో స్వర్ణముఖి తీరంలో దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో కార్తిక సోమవారం పూజోత్సవాల్లో భాగంగా చిదంబర నటరాజస్వామి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. డక్కిలి మండలంలోని దేవుని వెల్లంపల్లి గ్రామంలోని స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి ఆలయంలో కల్యాణోత్సవం నిర్వహించారు. చెన్నూరులో పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ చేసి ఏడాది పూర్తైన సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కుమ్మరిగుంట అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారికి చేసిన విభూది అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కోట పట్టణంలోని శివాలయంలో కామాక్షిదేవి సమేత సోమేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలను నిర్వహించారు.

నటరాజస్వామి అవతారంలో దుర్గామల్లేశ్వరుడు

జాతీయస్థాయి పోటీల్లో చిట్టేడు వెలుగులు

కోట, న్యూస్‌టుడే: మండలంలోని చిట్టేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కృష్ణకుమార్, శరణ్‌లు జాతీయ స్థాయిలో నగదు బహుమతులు అందుకున్నారు. తిరుపతి ఐఐటీలో అటల్ ల్యాబ్ రోబోటిక్స్‌పై దేశవ్యాప్తంగా ప్రాజెక్టులు స్వీకరించారు. ఇందులో చిట్టేడు విద్యార్థుల ప్రాజెక్టులు జాతీయస్థాయిలో ఎంపికయ్యాయి. వీరిలో కృష్ణకుమార్ మొదటి స్థానంలో నిలిచి రూ.3 వేలు, శరణ్ అయిదో స్థానానికి గానూ రూ.1500 నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. సోమవారం వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలా దేవి, ఉపాధ్యాయులు అభినందించారు.

మొదటి బహుమతి అందుకున్న విద్యార్థి కృష్ణకుమార్

రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ ఏడీ అనసూయ

అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సు రద్దు

వెంకటగిరి, న్యూస్‌టుడే: ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత దుకాణ లైసెన్సు శాశ్వతంగా రద్దు చేస్తామని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు అనసూయ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎరువుల దుకాణాల్లోని రికార్డులను పరిశీలించారు. స్టాక్ నిల్వల్లో తేడాలు ఉన్న దుకాణాల లైసెన్సు రద్దు చేసిన సంగతి విదితమే, ఈ దుకాణాల రికార్డులను పరిశీలించి లైసెన్సు పునరుద్ధరణ చేశారు. వ్యవసాయాధికారిణి సుజాత పాల్గొన్నారు.

గుండె జారి.. గుంతలో పడాల్సిందే

నాయుడుపేటకు వెళ్లే మార్గంలోని రైల్వేస్టేషన్ వద్ద రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ మార్గంలో నిత్యం మేనకూరు పరిశ్రమలకు వెళ్లే సిబ్బంది, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. చోదకులు కిందపడి గాయాల పాలైన సందర్భాలు ఉన్నాయి. దీంతో ఈ రోడ్డులో ప్రయాణమంటేనే చోదకుల గుండె గతుక్కుమంటోంది. **- న్యూస్‌టుడే, వెంకటగిరి**

తీరంలో అలల ఉద్ధృతి

వాకాడు, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా సోమవారం సముద్రంలో అలల ఉద్ధృతి ఎక్కువగా కనిపించింది. చలిగాలులు తీవ్రతరమయ్యాయి. తూపిలిపాలెం, కొండూరుపాలెం, శ్రీనివాసపురం, వైట్‌కుప్పం, నవాబుపేట తీరంలో అలలు 10 మీటర్లు ముందుకు దూసుకొచ్చాయి.

తూపిలిపాలెంలో ముందుకొచ్చిన అలలు

సాహిత్యంపై ఆసక్తి పెంచుకోండి

వెంకటగిరి, న్యూస్‌టుడే: నేటి యువత, విద్యార్థులు సాహిత్యంపై ఆసక్తి పెంచుకోవాలని ఉపాధ్యాయులు రమేష్ అన్నారు. సోమవారం తూర్పు వీధిలోని గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రాచీన కవులు సమాజానికి సాహిత్య రూపంలో ఎంతో అద్భుతమైన పద్యాలు అందించారన్నారు. పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

చిల్లకూరు, న్యూస్‌టుడే: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తే ఎంతో లాభదాయకమని ఎఫ్‌ఎంటీ సుహర్లత పేర్కొన్నారు. మండలంలోని బూదనం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వనరుల సామాజిక కేంద్రాన్ని సోమవారం ప్రారంభించి ఉత్పత్తులను ప్రదర్శించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయాన్ని ఇచ్చే పంటలను సాగుచేసి, ఆరోగ్యం, సారవంతమైన నేలను సాధించాలని సూచించారు.

మద్యం స్వాధీనం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: బేరిపేటలోని భాస్కర్ అనే వ్యక్తి శీతలపానీయ దుకాణంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన మద్యం సీసాలను విక్రయిస్తుండటంతో సీఐ బాబి, సిబ్బందితో ఆదివారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. వివరాల మేరకు భాస్కర్, రవి ఇద్దరూ కలిసి కొంత కాలంగా చెన్నై నుంచి మద్యం సీసాలు తెప్పించి విక్రయిస్తున్నారన్న సమాచారంతో సీఐ తనిఖీలు చేశారు. మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని సోమవారం కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండుకు పంపారు.

హాకీ ఆడుతూ.. సత్తా చాటుతూ..

● రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారు. గూడూరు ప్రభుత్వ బాలురోన్నత పాఠశాలలో పీడీ భాస్కర్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులపై కథనం..

మట్టిలో మాణిక్యం మహిధర్..

గూడూరు పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన బి.వెంకటేశ్వర్లు, తేజశ్వనిల కుమారుడు **మహిధర్.** ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్నాడు. కుమారుడి ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ప్రోత్సహించడంతో హాకీలో సత్తా చాటుతున్నాడు. గతేడాది జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటాడు. త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. హాకీతో పాటు కబడ్డీ, వాలీబాల్‌లోనూ రాణిస్తున్నాడు. ప్రభుత్వ కొలువు సాధించడమే తన లక్ష్యమని చెబుతున్నాడు.

పోలీసు అవుతా

గూడూరు పట్టణంలోని అశోక్‌నగర్‌లో నివాసం ఉంటున్న యు.సంతోష్ ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నాడు. బాలుడి తల్లిదండ్రులు యు.వెంకటేశ్వర్లు, సుప్రజ. తండ్రి పెయింటర్ కావడంతో అండగా ఉండాలని క్రీడలపై దృష్టి పెట్టాడు. ఆరేళ్లుగా హాకీ నేర్చుకుంటున్నాడు. నెల్లూరులో జరిగిన పోటీల్లో సత్తా చాటడంతో రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. సంతోష్‌కు వాలీబాల్, ఖోఖోలోనూ ప్రావీణ్యం ఉంది. భవిష్యత్తులో పోలీసు అధికారి అవుతానని చెబుతున్నాడు.

మెరిసిన వెంకటేశ్వర్లు

గూడూరు పట్టణంలోని అరుంధతీయపాలెంకు చెందిన కె.హరికృష్ణ, వరలక్ష్మీల కుమారుడు వెంకటేశ్వర్లు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నాడు. పీడీ సలహాలతో హాకీ, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో రాణిస్తున్నాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులో జరిగిన జిల్లా స్థాయి హాకీ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఉన్నత స్థాయి కొలువు సాధిస్తానని వెంకటేశ్వర్లు చెబుతున్నాడు.

(c) eenadu

'కారవాన్'లో తిరిగొద్దామా!!

ప్యాకేజీ అనుమతి పత్రాన్ని డీవీఎం జగదీష్‌కు ఇస్తున్న డ్రీమ్ లైనర్స్ సంస్థ నిర్వాహకులు వినాయక్, సురేశ్

ఈనాడు, విశాఖపట్నం: పర్యాటక రంగానికి వీలుగా 'కారవాన్' బస్సుల నిర్వహణ, వాటి తయారీ యూనిట్ ఏర్పాటుకు హైదరాబాద్‌కు చెందిన ఓజీ డ్రీమ్ లైనర్స్ కంపెనీ ముందుకొచ్చింది. ఏపీటీడీసీ ఆధ్వర్యంలో విశాఖ కేంద్రంగా ఈ సంస్థ రెండు ప్యాకేజీలు నిర్వహిస్తోంది. విశాఖ నుంచి అరకు, లంబసింగి వెళ్లి రాత్రి అక్కడ బస చేసి తిరిగి విశాఖ చేరుకునేలా రెండు రోజుల ప్యాకేజీ సిద్ధం చేశారు. 12 సీట్లు, పడక ఏర్పాటుతో కూడిన ఈ 'కారవాన్' ప్యాకేజీ ధర రూ.42,500.

★ విశాఖ నుంచి సింహాచలం, అన్నవరం, పిఠాపురం, సామర్లకోట వెళ్లి తిరిగి చేరుకునేలా

మరో ప్యాకేజీలో 8 సీట్లతో కూడిన 'కారవాన్'కు రూ.31,500గా నిర్ణయించారు. రాత్రి బస పర్యాటకశాఖ హోటల్లో ఉంటుంది.

★ ఐటీ కంపెనీలు, ఒకే సంస్థలో పనిచేసే ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

★ ఇటీవలి సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.30 కోట్లతో 15 'కారవాన్'లు అందుబాటులోకి తీసుకొచ్చేలా ఓజీ డ్రీమ్ లైనర్స్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రస్తుతానికి రెండు తయారీలో ఉన్నాయి.

★ విశాఖ అప్పుఘర్‌లోని హరితా రిసార్టులో, 9492345200, 7357355909 నంబర్లలో సంప్రదించొచ్చు. ఈ ప్యాకేజీల నిర్వహణపై డ్రీమ్ లైనర్స్ సంస్థ నిర్వాహకులు మార్క్ వినాయక్, సురేశ్ సోమవారం ఏపీటీడీసీ డీవీఎం జగదీష్‌ను కలిసి చర్చించారు. ఏపీ టూరిజం వైబ్‌సైట్‌లోనూ ప్యాకేజీలుంటాయి.

కుట్టిందంతా బంగారమే!

ఫ్యాషన్ డిజైనింగ్‌లో మహిళలకు ఉచిత శిక్షణ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: కాలం మారుతోంది. వృత్తి, ఉద్యోగాల తీరుతెన్నులు మారుతున్నాయి. అన్నింట్లోనూ సాంకేతిక వినియోగం పెరిగింది. మహిళలకు ఇచ్చే కుట్టు శిక్షణలోనూ ఇది కనిపిస్తోంది. విశాలాక్షినగర్ దయాల్బాగ్ విద్యాకేంద్రంలో కంప్యూటర్ ద్వారా మహిళలకు ఫ్యాషన్ డిజైన్‌లో తర్ఫీదు ఇస్తున్నారు. అంతేకాదు సొంతంగా యూనిట్లు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందేలా తోడ్పాటు ఇస్తున్నారు. వివిధ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. వారు తయారు చేసిన వస్త్రాలతో ప్రదర్శనలు ఏర్పాటు చేసి ఆర్థికంగా దన్నుగా నిలుస్తున్నామని కోర్సుల సమన్వయకర్త దక్షిణామూర్తి చెప్పారు.

కోర్సులు ఇలా: **టెక్స్‌టైల్ డిజైనింగ్ అండ్ ప్రింటింగ్:** ప్రస్తుత ఫ్యాషన్, ట్రెండ్ మేరకు దుస్తులు కుట్టడం నేర్పిస్తున్నారు. వస్త్రాలపై ఆకృతులు, బొమ్మలు ముద్రించడంలో మెలకువలు వివరిస్తారు.

టై అండ్ డై: ఎంచుకున్న వస్త్రాలకు రంగులు అద్దడంలో నైపుణ్యాలు పెంపొందిస్తున్నారు. రంగులు తయారు చేయడం, వాటిని వస్త్రానికి పట్టించడం, ఆరబెట్టడం ప్రయోగాత్మకంగా వివరిస్తున్నారు.



డ్రస్ డిజైనింగ్ టైలరింగ్: పిల్లల దుస్తులు, పైజమాలు, బ్లౌజులు కుట్టడం నేర్పిస్తున్నారు. మిషన్ కుట్టు, చేతికుట్టు, అలంకరణ కుట్టులో మెలకువలు అందిస్తారు. ఎంబ్రాయిడరీ, గుండీల ఎంపిక, కుట్టు అమరికపై అవగాహన కల్పిస్తున్నారు.

డ్రెస్ డిజైనింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలు

★ కోర్సుల కాల వ్యవధి: ఏడాది ★ ఉపాధి పొందుతున్న వారు : 75 శాతం

పట్టు 'పట్టా'రో... ఆక్రమణే!

'డీపట్టా'ల సమీప ప్రభుత్వ భూములపై కన్ను

దిగ్గజ సంస్థల రాకతో పెరిగిన విలువ

ఈనాడు, విశాఖపట్నం: డీపట్టాల సమీపంలోని ప్రభుత్వ భూములపై కొందరు కన్నేస్తున్నారు. వాటిని ఎలాగైనా తమ పరం చేసుకోవాలని వ్యూహాలు పన్నుతున్నారు. ఇళ్ల స్థలాలు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం భూసమీకరణ, సేకరణ వేగంగా సాగిస్తోంది. ఆక్రమణదారులకూ పరిహారం అందిస్తోంది. ఇదే అదనుగా అక్రమార్కులు రంగంలోకి దిగారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో విలువైన భూములను హస్తగతం చేసుకునే కుట్రలకు తెరతీశారు.

తర్లువాడ వద్ద ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమి ఇదే

అలా అలా గుప్పిట్లోకి: ఆనందపురం మండలం తర్లువాడలో ఒకరికి గతంలో ప్రభుత్వం డీపట్టా అందించింది. అక్కడ సదరు వ్యక్తి ఇల్లు నిర్మాణం, పశువులశాల నిర్మించి కొంత వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇపుడు ఆ భూములకు సమీపంలో దిగ్గజ సంస్థల పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తన స్థలానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలంలో ఆక్రమణకు పాల్పడుతున్నారు. కొంత తమ ఆధీనంలో ఉన్నట్లు చెప్పుకునేందుకు చెట్లు, పొదలు తొలగించి పనులు చేస్తున్నారు.

రైతులతో మాట్లాడుకొని: గతంలో డీపట్టాలు పొందిన రైతుల నుంచి ఆ భూములు ప్రైవేటు వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలోకి ఎప్పుడో వెళ్లిపోయాయి. ప్రస్తుతం ఆ భూముల విలువ పెరగడంతో సమీప ప్రభుత్వ భూముల్లో కొట్టేసేందుకు స్థానిక రైతులను పావులుగా వాడుకుంటున్నారు. ఆ భూముల్లోకి కొందరిని పంపించి పనులు చేయిస్తున్నారు. కొందరితో మొక్కలు నాటించి పెంచుతున్నారు. ఇంకొందరితో చుట్టూ రక్షణ కంచె వేయిస్తున్నారు. ఈ భూముల్లో ఎప్పటినుంచో ఉంటున్నామని, ఆక్రమణ దారులుగా చెప్పుకునేందుకే ప్రయత్నం జరుగుతోంది. తెరవెనుక రైతులు కనిపిస్తున్నా... వెనకుండి నడిపించే వారు మరొకరు. ఇప్పటికే భూసేకరణ జరిగిన కొన్ని గ్రామాల్లో ఇదే తరహాలో ఆక్రమణలు జరిగాయని సమాచారం.

» ఆనందపురం మండలంలో శొంఠ్యాం, గిడిజాల, దుక్కవానిపాలెంలో ఇదే తరహాలో అవకతవకలు చోటుచేసుకున్నాయి. భీమిలి మండలంలోని అన్నవరం మరికొన్ని గ్రామాల్లో ఇలాగే ఎత్తుగడలు సాగుతున్నాయి.

» పెందుర్తి మండలంలోని కొన్ని గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు కీలక నేతల అండదండలతో డీపట్టాల సమీపంలోని భూములను ఆక్రమిస్తున్నారు.

మంత్రి మెచ్చిన మాస్టారు!

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం బాపడుపాలెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కె.గంగాధరరావు మంత్రి లోకేశ్ నుంచి అభినందనలు అందుకున్నారు. వినూత్న రీతిలో బోధిస్తున్న తీరుకు ప్రశంసలు పొందారు.

» గంగాధరరావు 2002లో ఉపాధ్యాయ వృత్తిలో చేరారు. 2021 జనవరిలో బాపడుపాలెం పాఠశాలకు బదిలీపై వచ్చారు.

» ఆడుతూ, పాడుతూ, నృత్యం చేస్తూ బోధిస్తుంటారు. ఏడాదిలోనే వందకు పైగా కృత్యాధార బోధనల వీడియోలను తన యూట్యూబ్ చానల్‌లో పోస్టు చేయగా ఆదరణ పొందుతున్నాయి.



బొమ్మతో బోధిస్తున్న గంగాధరరావు

» గత జులైలో ఒకటో తరగతి విద్యార్థిని ఆరాధ్య బెహరాకు మైండ్ మ్యాపింగ్‌పై శిక్షణ ఇచ్చి ఆమె ప్రతిభను వెలుగులోకి తెచ్చారు. వండర్‌బుక్ అఫ్ రికార్డ్స్‌లో చిన్నారి పేరు నమోదైంది. » విద్యార్థుల్లో సామాజిక స్పృహ కలిగించే ఎన్నో అంశాలపై ఆసక్తికరంగా బోధిస్తూ తన ప్రత్యేకత చాటుకుంటున్నారు.

» చిన్నారులను బాల్యం నుంచే చదువుల్లో తీర్చి దిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నానని గంగాధరరావు తెలిపారు. కృత్యాల ఆధారంగా చేస్తున్న బోధన మంచి ఫలితాలను ఇస్తోందని, మున్ముందు మరింత నిబద్ధతతో పనిచేసి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

దర్జీగా పని చేస్తూనే.. బాల్యంలో చదువుకోవడానికి అనేక ఇబ్బందులు పడ్డా. దర్జీగా పని చేస్తూ దూరవిద్య ద్వారా డిగ్రీ, ఉపాధ్యాయశిక్షణ (బీఈడీ) పూర్తి చేశా. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారంతా పేద పిల్లలే. నా లాంటి పరిస్థితి వారికి రాకూడదనే ఆలోచనతో.. గుణాత్మక విద్యను అందిస్తున్నా. –గంగాధరరావు

'మహా' గ్రంథం.. వేద సుగంధం

ఏదైనా గ్రంథం సాధారణంగా ఐదారు వందల పేజీలు ఉండడం సహజం. అయితే ఈ గ్రంథంలో 4వేలకుపైగా పేజీలు ఉన్నాయి. రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదాలను ఇందులో పొందుపర్చారు. సంస్కృత శ్లోకాలతో కూడిన వాటిని తెలుగులోకి తర్జుమా చేశారు. చదువు వచ్చిన వారెవరైనా నాలుగు వేదాలను సులభంగా చదవొచ్చు. గురు శిష్యులైన వేదానంద సరస్వతి, మర్రి కృష్ణారెడ్డి(వేద ధర్మ ప్రచార్ ట్రస్టు అధ్యక్షుడు) 'దివ్య వేదవాణి' పేరిట ఈ గ్రంథాన్ని 2019లో తీసుకొచ్చారు. దీని కోసం ఎన్నో ఏళ్లు కృషి చేశారు. 4104 పేజీలు, 28 కిలోల బరువు ఉన్న దీని ఖరీదు అక్షరాలా రూ.24వేలు. గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా డాక్టర్ వి.ఎస్.కృష్ణ గ్రంథాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. –న్యూస్‌టుడే, ఏయూ ప్రాంగణం

వంద ఉందా... నగరాన్ని చుట్టేద్దాం!

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: నగర పరిధిలో ఎక్కువ సార్లు బస్సు ప్రయాణం చేసే వారికి ప్రయోజనం చేకూరేలా ఆర్టీసీ ఓ నిర్ణయం తీసుకుంది. రూ.100తో ట్రావెల్ యాజ్ యూ లైక్ టికెట్ తీసుకుంటే నగర పరిధిలో 24 గంటల్లో ఎన్ని సార్లు, ఎన్ని బస్సులు మారైనా ప్రయాణం చేసే అవకాశం కల్పించింది. ఇప్పటి వరకు రాత్రి 12 గంటల వరకే ఆ గడువు ఉండేది. ఇప్పుడు దాన్ని సడలించారు. ఉదాహరణకు ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు టికెట్ తీసుకుంటే మరుసటి రోజు మధ్యాహ్నం 2 గంటల వరకు చెల్లుబాటు అవుతుందని మద్దిలపాలెం డిపో మేనేజర్ ఈఎస్. కనకయ్య తెలిపారు. నగర పరిధిలో తిరిగే అన్ని బస్సుల్లోనూ ఈ అవకాశం కల్పించారు.

★ **కండక్టర్‌కు వివరాలు ఇవ్వాలి..:** రూ.100 టికెట్‌ను కండక్టర్ వద్ద తీసుకునే సమయంలో ఆర్టీసీ కొన్ని నిబంధనలు అమలు చేస్తోంది. ముఖ్యంగా ప్రయాణికుల పేరు, చరవాణి నెంబరు, వయసు తెలియజేయాల్సి ఉంటుంది.

★ **ఈ ప్రాంతాల మధ్య రాకపోకలు..:** నగరంలో ఏ ప్రాంతం నుంచైనా లంకెలపాలెం, కొత్తవలస, తగరపువలస తదితర ప్రాంతాల మధ్య సిటీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సుల్లో రూ.100 టికెట్‌తో ప్రయాణం చేయొచ్చు.

అనంతుని దీపోత్సవానికి వేళాయే... 6లో

అప్పు చెల్లించలేదని మహిళ కిడ్నాప్

ALL SAINTS CHRISTIAN LAW COLLEGE
Affiliated to A.U & Approved by Bar Council of India
Opp.R.T.C Complex,Dwaraka Nagar, Visakhapatnam
ADMISSION NOTICE
Candidates interested to join
LLB 5 years | LLB 3 years | LLM 2 years
Course in our law college for 2025-2026 are advised to contact college office.
5 years LLB Candidates who wish to change their options to our college from other law colleges may also contact.
Note: candidates with or without lawcet are eligible for admissions.
Principal: 8332978328,9491606933

భ'వన' భోజనం..!

అలంకరించిన ఉసిరిచెట్టు

గాజువాక, న్యూస్‌టుడే :కార్తిక మాసంలో ఉసిరిచెట్టు కింద వన భోజనం అన్నది భారతీయ సంప్రదాయంలో పవిత్రంగా భావిస్తారు. నగరీకరణలో ఉసిరిచెట్ల కొరత నెలకొంది. దీనికోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. అయితే గాజువాక బీసీరోడ్డును ఆనుకుని నెహ్రూనగర్‌లో స్టీల్‌ప్లాంటు ఉద్యోగి కృష్ణారావు ఇంటి ఆవరణలో ఓ ఉసిరిచెట్టు ఉంది. దూర ప్రాంతాలకు వెళ్లలేని వారు ఏటా కార్తిక మాసంలో ఆ ఇంటికే వస్తుంటారు. ఉసిరిచెట్టును అలంకరించి దీపారాధన, తులసిపూజ, నైవేద్యం సమర్పించి భక్తిశ్రద్ధలను చాటుకుంటారు. అక్కడే పిండి వంటలను తయారుచేసి వన భోజనాన్ని కానిస్తారు. సాయంత్రం వరకు అక్కడే ఉండి తరువాత ఇళ్లకు తిరిగి వెళ్తారు.

భోజనాలకు కూరగాయలు తరుగుతూ..

ఉద్దండుల రాక.. ఏయూకు కానుక..!

డిసెంబరు 13న అలుమ్ని వేడుకలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అభివృద్ధి చెందిన దేశాల్లోని విశ్వవిద్యాలయాలు ప్రపంచస్థాయి ర్యాంకింగ్‌లో ముందు వరుసలో ఉంటున్నాయంటే పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారమే కారణం. 2015లో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీఎంఆర్ అధినేత గ్రంధి మల్లికార్జునరావుతో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు చేయాలని సూచించగా 'ఆంధ్ర విశ్వవిద్యాలయం అలుమ్ని అసోసియేషన్' (ఎ.ఎ.ఎ.) ఏర్పాటైంది. 2016లో తొలి అలుమ్ని వేడుకలు నిర్వహించారు.

★ ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా గ్రంధి మల్లికార్జునరావు(జీఎంఆర్) వ్యవహరించారు. తర్వాత ఆచార్య బీల సత్యనారాయణ, శంకరరావు, ప్రస్తుతం కేవీవీరావు అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

★ విద్యా ప్రమాణాలు మెరుగు పర్చడం, పరిశోధనలకు ప్రాధాన్యమివ్వడం, విద్యార్థులకు పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ ఇప్పించడం అలుమ్ని ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని సంఘం క్రియాశీల సభ్యులు డాక్టర్ కుమార్‌రాజా తెలిపారు.

● **ఏయూను సందర్శించింది వీరే...:** ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం వేడుకలు ఏటా డిసెంబరు నెలలో నిర్వహిస్తున్నారు. 2016లో అప్పటి సీఎం చంద్రబాబునాయుడు, నాటి కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు హాజరవ్వగా 2017లో అనివార్య కారణాలతో నిర్వహించలేదు. 2018లో ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా, 2019లో అప్పటి సీఎం జగన్ హాజరయ్యారు. 2020, 2021లలో కొవిడ్ కారణంగా ఆన్‌లైన్‌లో సమావేశం నిర్వహించారు. 2022లో ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు నారాయణమూర్తి, 2023లో టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖర్, 2024లో ఎల్ అండ్ టీ అధ్యక్షులు ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యం, మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఈ ఏడాది డిసెంబరు 13న నిర్వహించనున్న వేడుకలకు ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు నారాయణమూర్తి సతీమణి సుధా నారాయణమూర్తి హాజరు కానున్నారు.

దివ్యాంగులూ.. మీకోసమే!

పీఎంపాలెం, న్యూస్‌టుడే: స్వయం ఉపాధి, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. వైకల్యం కారణంగా చదువుకోవడానికి, ఉద్యోగ, వ్యాపారాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులకు మూడు చక్రాల మోటారు సైకిళ్లను ఉచితంగా అందించనుంది. అర్హులు ఈ నెల 25వ తేదీలోగా www.apdascac.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

★ **కావాల్సిన పత్రాలు..:** పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్, సదరం, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, పింఛను పుస్తకం, స్వయం ఉపాధి, ప్రైవేటు ఉద్యోగ సంబంధిత అనుభవ పత్రం, వైకల్యం ఫొటో, వెబ్‌సైట్‌లో పేర్కొన్న స్వీయ ధ్రువీకరణ పత్రాలు కచ్చితంగా ఉండాలని జోన్-2, ఏపీడీ వై.శ్రీరామ్ తెలిపారు.

అర్హతలు ఇలా..: 18-45 ఏళ్ల వయసుతో పాటు 70 శాతం వైకల్యం కలిగి చేతులు రెండూ బలంగా ఉండాలి. తెల్ల రేషన్ కార్డు ఉండి వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించకూడదు. రవాణాశాఖ నిబంధనల మేరకు డ్రైవింగ్ లైసెన్సు పొందడంతో పాటు గతంలో మూడు చక్రాల మోటారు వాహనాలు పొందని వారు అర్హులు.

WALK - IN - INTERVIEW
Employment for Retired/Housewives
❖ BRANCH INCHARGE: M/F-15 No's
P.G Retd; Gr-1 Central/ State/ Public/ Private Sectors.
Salary + Perks: 2 to 2.50 Lakhs PM
❖ SENIOR SALES EXECUTIVES: M/F-18 No's
Degree, 5yrs. Marketing experience in any business sector
Salary + Perks: 1.75 to 2.25 Lakhs PM
❖ SPECIAL EXECUTIVES : only Female -12 No's
Degree, 3yrs. Experience in Hotel Management/ Telecallers
Salary + Perks: 1.50 to 2 Lakhs PM
(All Packages T&C Apply)
Interviews on: 18th & 19th Nov-25
Con: M.Rama Naidu, M.A., Doctors Colony, VSP.
Ph: 7893784569

రూపు టమాటాలా.. రుచి మరోలా

గోపాలపట్నం, న్యూస్‌టుడే : చూడటానికి అచ్చం టమాటాలా ఉన్నాయి కదూ... అయితే ఇవి టమాటాలు కావు. పెర్సిమ్మన్ అనే పండ్లు. పసుపురంగులో ఉంటాయి. ఎక్కువగా జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, చైనా దేశాల్లో సాగుచేస్తారు. రుచిలో యాపిల్ పండు మాదిరిగా ఉంటాయి. గోపాలపట్నం రైతుబజార్‌లో వీటిని కిలో రూ.300 చొప్పున విక్రయిస్తున్నారు.

వలలో పడినా... తినలేరు!!

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ తీరంలో మత్స్యకారుల వలకు పలు ఆకృతులతో పెద్ద జెల్లీ ఫిష్‌లు చిక్కాయి. సాగరజలాల్లో చాలా లోపల మనుగడ సాగించే ఇవి ఆహార అన్వేషణలో భాగంగా ముందుకొచ్చే క్రమంలో ఇలా వలలకు లభ్యమవుతాయని జాలర్లు పేర్కొన్నారు. ఈ జీవుల నురగ మనుషుల శరీరంపై తుళ్లితే తామర తరహాలో దద్దుర్లు వ్యాప్తి చెందుతాయన్నారు. ఎలాంటి ప్రయోజనం లేని ఈ జెల్లీ ఫిష్‌లను తిరిగి సముద్రంలోకి విడిచి పెట్టారు.

వాల్తేరు రైల్వే కొత్త రికార్డు



రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: సరకు రవాణాలో వాల్తేర్ రైల్వే డివిజన్ కొత్త రికార్డు నమోదు చేసిందని సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబరు 16 నాటికి 230 రోజుల్లో 50 మిలియన్ టన్నుల సరకును లోడింగ్ చేసినట్లు ప్రకటించారు. గతేడాదితో పోలిస్తే ఇది 12.5 శాతం అధికమన్నారు. దీంతో భారతీయ రైల్వేలో 5వ అత్యుత్తమ పనితీరు కనబరిచిన డివిజన్ స్థాయికి వాల్తేర్ ఎదిగిందన్నారు. ట్రాఫిక్ సౌకర్యాలు మెరుగుపరచడానికి, వినియోగదారులకు సకాలంలో రేక్‌లను కేటాయించడానికి స్థిరమైన ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. అవిరళ కృషి చేసిన వాల్తేర్ బృందాన్ని డీఆర్ఎం లలిత్ బోహ్రా అభినందించారు.

గోమాంసం ఎగుమతిలో సూత్రధారులెవరు?

ఈనాడు–విశాఖపట్నం: విశాఖ గ్రామీణ పరిధిలోని శీతలగిడ్డంగిలో గోమాంసం నిల్వలు వెలుగులోకి రావడం ఇటీవల కలకలం రేపింది. ఈ కేసును దర్యాప్తు సంస్థలకు అప్పగించాలంటూ విశ్వహిందూపరిషత్ డిమాండ్ చేస్తోంది. ఆనందపురం మండలం శొంఠ్యాం సమీపం దిబ్బమీదపాలెం గ్రామంలోని నాలుగు ఎకరాల్లో శీతల గిడ్డంగి ఎనిమిదేళ్ల ఏళ్ల క్రితం నిర్మించారు. గతంలో లీజుకు తీసుకున్న వారు పండ్లు, కూరగాయలు నిల్వ చేసి ఎగుమతి చేసేవారు గత వైకాపా ప్రభుత్వ హయాంలో శ్రీమిత్ర మెరైన్ కోల్డ్‌స్టోరేజీ పేరుతో ఓ బోర్డు పెట్టారు. గిడ్డంగిలో భాగస్వామి అయిన సుబ్రహ్మణ్య గుప్తా..ఓ మేనేజర్‌ను నియమించుకుని పర్యవేక్షిస్తున్నారు. ఇన్నాళ్లు ఆక్వా ఎగుమతులు సాగేవని అంతా భావించారు. తాజాగా గోమాంసం వెలుగులోకి రావడం చర్చనీయాంశమైంది. వైకాపా హయాం నుంచే ఎగుమతులు జరుగుతున్నట్లు సమాచారం.

ఆ డైరెక్టర్ సెంట్రల్ జైల్లో: 'ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన మెష్ ఓవర్‌సీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు బఫెల్లో మాంసం నిల్వలు పెట్టుకున్నారు. బీఫ్ ఎగుమతులకు అనుమతులున్నాయంటూ కొన్ని జిరాక్సు పత్రాలు ఇచ్చారు. అంతవరకే నాకు తెలుసు తప్ప గోమాంసం అందులో ఉందని నాకు ఎలా తెలుస్తుంది?' అని సుబ్రహ్మణ్య గుప్తా పోలీసుల విచారణలో చెప్పినట్లు సమాచారం. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సంస్థ డైరెక్టర్‌ను విచారణ చేయాల్సి ఉంది. అయితే సదరు వ్యక్తి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్‌కు చెందిన ఓ కేసులో జైల్లో ఉన్నారని, కోర్టు అనుమతితో అదుపులోకి తీసుకోవాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు.

బడికి యోగం.. విద్యార్థికి వరం!

★ అటల్ టింకరింగ్ ల్యాబ్‌లతో ప్రయోజనాలెన్నో.. ★ జిల్లాలో 19 పాఠశాలల్లో ఏర్పాటు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తి, సృజనాత్మకత ఆలోచనలు పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ అటల్ ఇన్నోవేషన్ మిషన్ పథకం ద్వారా ఉన్నత పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రయోగశాలల్లో ఆకృతుల తయారీ, కంప్యూటర్ యానిమేషన్, ఏఐ సాంకేతికత, రోబోల తయారీ, ఉపగ్రహాల ఉపయోగం, రాడార్ కేంద్రాల గురించి తెలియజేస్తారు.

ఏయే సౌకర్యాలు కల్పిస్తారంటే: ఈ పథకానికి ఎంపిక చేసిన పాఠశాలల్లో రూ. 20 లక్షల వ్యయంతో విజ్ఞాన శాస్త్ర ఎలక్ట్రానిక్స్, రోబోటిక్స్ పరికరాలు, సెన్సర్లు, 3డి ప్రింటర్లు, ఓపెన్ సోర్స్ మైక్రో కంట్రోలర్ బోర్డులు, అధునాతన కంప్యూటర్లు ఏర్పాటు చేస్తారు. వీడియో కాన్ఫరెన్స్, జూమ్ మీటింగ్ రూమ్స్ వంటి అదనపు సదుపాయాలు కల్పిస్తారు. జాతీయ, ప్రాంతీయ పోటీలు, కార్యశాలల నిర్వహణ, విజ్ఞాన ప్రదర్శనలు, ఉపన్యాస పద్ధతులు నేర్పిస్తారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో విద్యార్థులు

ఈ అర్హతలు ఉండాలి..
- ➤ 4 నుంచి 12 తరగతి గదులు, కనీసం 200 మంది విద్యార్థులు.
- ➤ మైదాన ప్రాంతంలో 1500 చ.అ., కొండప్రాంతంలో 1000 చ.అ. స్థలం
- ➤ కంప్యూటర్ ల్యాబ్, ఇంటర్‌నెట్ సౌకర్యం, నిరంతర విద్యుత్తు.
- ➤ అనుభవం కలిగిన సైన్స్, గణితం, కంప్యూటర్ ఉపాధ్యాయులు.
- ➤ గత మూడేళ్లలో విద్యార్థుల హాజరు 75శాతం, పాఠశాలకు గుర్తింపు పత్రం.

జిల్లాలో ఎన్ని పాఠశాలలంటే: జిల్లాలో 9 ప్రభుత్వ పాఠశాలలు, 10 ప్రైవేటు పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసినట్లు జిల్లా సైన్స్ అధికారి పాలగుమ్మి రాజారావు తెలిపారు.

★ 'నిబంధనలకు అనుగుణంగా లేకపోవడంతో కొన్ని పాఠశాలలను తిరస్కరించారు. మలివిడత మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలున్నాయి' అని **డీఈఓ ప్రేమకుమార్** తెలిపారు.

శ్రద్ధాంజలి
శ్రీమతే రామానుజాయ నమః



జననం 07-05-1946
మరణం 11-11-2025
శ్రీ మంచుకొండ జగన్నాథం గారు
అధినేత, మంచుకొండ జెమ్స్, శ్రీలలితాంబికా జ్యూయలర్స్
మా తండ్రిగారు తేది. 11-11-2025 (మంగళవారం) న భగవంతుని సన్నిధికి చేరినారు అని తెలుపుటకు చింతిస్తున్నాము..
శోకతప్త హృదయాలతో.....
కుమారుడు: M. రామకృష్ణ మరియు కుటుంబసభ్యులు Ph: 98854 65865.

(c) eenadu

అనంతుని దీపోత్సవానికి వేళాయే

పద్మనాభం, న్యూస్‌టుడే: శ్రీఅనంత పద్మనాభ స్వామివారి కొండ మెట్ల దీపోత్సవానికి పద్మనాభం క్షేత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఈ నెల 19న అశేష భక్తజన సందోహం నడుమ జరపడానికి అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. గతంలో లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు భక్తులు వచ్చే వారు. ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం ఉంది. కొండపైన అనంతుని ఆలయ పునర్నిర్మాణం పూర్తి కావడం, గిరిపైకి ఘాట్ రోడ్డు అందుబాటులోకి రావడంతో ఇటీవల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చే వారి సంఖ్య పెరిగింది. ★ ఉత్సవానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మెట్ల మార్గానికి ఇరువైపులా తుప్పలు తొలగించడం, సున్నాలు వేయడం తదితర పనులు పూర్తయ్యాయి.

కొండపై అనంత పద్మనాభస్వామి ఆలయం

★ **ఇలా చేరుకోవచ్చు.:** పద్మనాభం క్షేత్రాన్ని చేరుకోవడానికి రోడ్డు సౌకర్యం ఉంది. విజయనగరం నుంచి పద్మనాభానికి 16 కిలోమీటర్లు. విశాఖ నుంచి వయా సింహాచలం లేదా తగరపువలస మీదుగా పద్మనాభం చేరుకోవచ్చును. విశాఖ కాంప్లెక్స్ నుంచి 45.. సింహాచలం నుంచి 30 కిలోమీటర్ల దూరం ఉంటుంది. తగరపువలస నుంచి 12 కిలోమీటర్లు. ఆనందపురం జంక్షన్ నుంచి బోని మీదుగా చేరుకోవచ్చు. నీళ్ల కుండీల జంక్షన్ నుంచి నేరుగా వెళ్లవచ్చును.

★ **ఉత్సవం ప్రారంభం ఇలా:** అనంతుని దీపోత్సవానికి సంబంధించి పూర్వం గోదావరి జిల్లాలకు చెందిన ద్రాక్షారామం నుంచి యాగం రాజులు వచ్చి గోస్తనీ నదీ తీరాన అనంతుని గిరికి నైరుతి వైపున (ప్రస్తుతం ఇసకలపాలెం గ్రామం వైపు) కార్తిక మాసం నెల రోజులూ, యజ్ఞ, యాగాదులు నిర్వహించేవారు. చివరి రోజైన కార్తిక బహుళ అమావాస్యం సాయంత్రం అనంతుని గిరిపై ఉన్న 1285 మెట్లకు ఇరువైపులా తైల దీపాలు పెట్టి వెలిగించేవారు. కాలక్రమేణా యాగం రాజులు అంతరించడంతో యజ్ఞ, యాగాలతో పాటు దీపోత్సవం నిలిచిపోయింది. స్థానిక భక్త బృందం 1986లో ఈ ఉత్సవాన్ని పునః ప్రారంభించారు. అప్పటి నుంచి నిర్విరామంగా సాగుతూ వస్తోంది.

గుట్టుగా తెచ్చి.. గుట్టలుగా పడేసి..

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే

భవన నిర్మాణ వ్యర్థాలను కొంత మంది రాత్రివేళల్లో గుట్టు చప్పుడు కాకుండా లారీలపై తీసుకొచ్చి రహదారుల పక్కన పడేస్తున్నారు. దీంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. తాటిచెట్లపాలెం, కైలాసపురం ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలతో పాటు జీవీఎంసీ అభివృద్ధి పనులు ఎక్కువగా జరుగుతున్నాయి. శిథిల భవనాలను, రహదారుల పైనున్న పొరను తొలగించడంతో వ్యర్థాలు ఎక్కువగా వస్తున్నాయి. వీటిని భవన యజమానులు, గుత్తేదారులు తాటిచెట్లపాలెం 80 అడుగుల రోడ్డు పక్కన డంపింగ్ చేసేస్తున్నారు. కాలనీ వాసులెవరైనా వీటి గురించి ప్రశ్నిస్తే గుత్తేదారులు వారితో ఘర్షణ పడుతున్నారు. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం ఉండడం లేదని స్థానికులు చెబుతున్నారు.

నిర్లక్ష్యం మానైంది!

తెలుగు తల్లి పైవంతెన సమీపంలోని కార్పొరేషన్ ఆఫీసర్స్ క్వార్టర్స్‌లో కొన్ని భవనాలు శిథిల స్థితికి చేరాయి. నివాసాలపై చెట్లు పెరిగినా తొలగించకపోవడంతో అవి మానులై భవనాలకు ముప్పు తెచ్చాయి. దీంతో కొన్ని ఖాళీ చేశారు. మిగిలిన వాటిలోనూ కొన్నింటి వద్ద ఇదే పరిస్థితి ఉండటంతో నిత్యం బిక్కుబిక్కుమంటున్నారు.

– ఈనాడు, విశాఖపట్నం

గో మాంసం నిల్వపై నిరసన

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం శొంఠ్యాం రెవెన్యూ పరిధి దిబ్బమీదపాలెం గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ మిత్ర మెరైన్ కోల్డ్ స్టోరేజీలో ఆవు మాంసం నిల్వ చేసి...రవాణా చేయడంపై విశ్వహిందూపరిషత్తు ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. ముందస్తు సమాచారంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అక్కడికి చేరుకున్న హైందవ ధార్మిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీని సీజ్ చేశామని చెప్పి ఇంకా కార్యకలాపాలు సాగించడంపై ప్రశ్నించారు. చాలా సేపు వాగ్వాదం తర్వాత లోపల పరిశీలించేందుకు ఐదుగురి సభ్యులకు పోలీసులు అనుమతి ఇచ్చారు. అక్కడ నిల్వకు సంబంధించి సీజ్ చేసినట్లు ఎటువంటి ఆనవాళ్లు లేవని అసహనం వ్యక్తం చేశారు. ఇలానే కొనసాగిస్తే హిందువుల ఆగ్రహాన్ని చూస్తారని హెచ్చరించారు. ★ గేదె మాంసం పేరిట ఆవు, ఎద్దు మాంసం ఉన్నట్లు వచ్చిన నివేదిక ఆధారంగా పశుగణాభివృద్ధి శాఖ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ వాసునాయుడు వెల్లడించారు.

కోల్డ్ స్టోరేజీ ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న హిందూ ధార్మిక సంఘాల సభ్యులు

21న జిల్లాలో పిటీషన్ల కమిటీ పర్యటన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పిటీషన్లపై ఏర్పాటైన శాసన సభ కమిటీ సభ్యులు ఈనెల 21న విశాఖ జిల్లాలో పర్యటించనున్నారని శాసన సభ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో సమావేశమవుతారన్నారు. చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ కమిటీ సమర్పించిన సమగ్ర భూ సర్వే పిటీషన్లపై చర్చిస్తారన్నారు.

IN THE HONOURABLE COURT OF V ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM
EP 237/2023 in O.S. 925/1997

Between:
1. Smt. Yellajyosula Vijayalakshmi (Died)
2. Yellajyosula Ravi, S/o late Venkata Ratnam
3. Yellajyosula Bhimasankaram S/o late Venkata Ratnam
4. Smt. K.V. Lakshmi D/o late Venkata Ratnam
5. M.Rajeswari W/o Sambasiva Rao
6. Ch. Janaki W/o Ch.V.K.Subbarayudu

..... Decree Holders

And:
1. Bavisetty Lakshmi W/o Narayana Rao
2. Siripurapu Acheyamma W/o late Demudu
3. Barla Narasinga Rao

... Judgement Debtors

To
J-Dr-1: Bavisetty Lakshmi W/o Narayana Rao, aged 69 Years, Residing at Pedda Waltair, Visakhapatnam

The D.Hrs/Plaintiffs filed the above E.P. against you and other JDRs, for delivery of EP scheduled property to the D.Hrs and put them in the possession thereof. Wherein the Honourable Court ordered Notice to you and you posted the matter on 05-12-2025 for your appearance.

Please take notice that you are hereby directed to appear in the above captioned Court either in person or through a properly instructed Advocate on 05-12-2025 at 10.30 a.m. and in default of any such appearance, the matter shall be heard and determined accordingly.

(By Order of the Honourable Court)

B. KUSUMA SREE, Advocate
Door No.9-41-19/5, Neha Enclave, Pithapuram Colony, Maddilapalem, Visakhapatnam-530003. Mobile: 9948165556

క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి

మేయర్ పీలా శ్రీనివాసరావుకు జ్ఞాపిక అందిస్తున్న సభాపతి అయ్యన్నపాత్రుడు, చిత్రంలో ఎమ్మెల్యేలు, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో మేయర్ పీలా శ్రీనివాసరావు ఉన్నత స్థాయికి ఎదిగారని రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మేయర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం పెందుర్తిలోని ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సభాపతి ముఖ్య అతిథిగా హాజరై మేయర్‌కి కేక్ తినిపించారు. సుదీర్ఘకాలంగా ఆయన కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కేక్ తినిపించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పశ్చిమ, పెందుర్తి, మాడుగుల ఎమ్మెల్యేలు పెతకంశెట్టి గణబాబు, పంచకర్ల రమేశ్‌బాబు, బండారు సత్యనారాయణమూర్తి, ఏపీ యూఎఫ్‌ఐడీసీ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఉప మేయర్ దల్లి గోవింద రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, జీవీఎంసీ ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది మేయర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

21న వరాహ పుష్కరిణిలో పోలి పాడ్యమి వేడుక

సింహాచలం, న్యూస్‌టుడే: పోలి పాడ్యమి పర్వదినం పురస్కరించుకుని ఈ నెల 21న సింహగిరి అప్పన్న స్వామి వరాహ పుష్కరిణి చెరువు వద్ద ఘనంగా వేడుకలు చేయనున్నట్లు ఈవో ఎన్. సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. చెరువులో దీపాలు విడిచిపెట్టడానికి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా చెరువు గట్టు వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా బారికేడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. చెరువు వద్ద, పుష్కరిణి మార్గంలో దేవస్థానం కమ్యూనిటీ గార్డులు, పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉత్సవానికి ముందు రోజు 20వ తేదీ నుంచే సిబ్బంది ప్రత్యేక డ్యూటీలు వేసినట్లు వివరించారు. భక్తులు స్వీయ జాగ్రత్తలు పాటిస్తూ చెరువులో దీపాలు వదలాలని కోరారు.

19న డీ-ఫార్మసీ కోర్సులో స్పాట్ అడ్మిషన్లు

కంచరపాలెం, న్యూస్‌టుడే: డి-ఫార్మసీ కోర్సులో చేరే అభ్యర్థులకు స్పాట్ అడ్మిషన్లు ఈనెల 19న ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేపట్టనున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్నకుమార్ తెలిపారు. 2025-26 ఏడాదిలో ప్రవేశాల్లో మిగిలిన సీట్లు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్ బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అన్ని రకాల ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు మూడు జెరాక్స్ సెట్లతో హాజరుకావాలన్నారు.

అప్పు చెల్లించలేదని మహిళ కిడ్నాప్

ఇంట్లో బంధించి తీవ్రంగా కొట్టిన నిందితులు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని ఓ మహిళను కిడ్నాప్ చేసి తీవ్రంగా గాయపర్చడంతో ఆమె తప్పించుకుని పోలీసులను ఆశ్రయించింది. పీఎంపాలెం పోలీసు స్టేషన్ సీఐ బాలకృష్ణ సోమవారం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం సంకిలి గ్రామానికి చెందిన ప్రమీల (29) కుటుంబంతో పీఎంపాలెం [illegible] ఓ అపార్టుమెంట్‌లో నివసిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఆమె గోపాలపట్నానికి చెందిన పులమరశెట్టి పవన్‌కుమార్ తదితరుల వద్ద భూముల కొనుగోలు నిమిత్తం 2018లో పెద్ద మొత్తంలో నగదు తీసుకున్నారు. కాని అనుకున్న ప్రకారం లావాదేవీలు జరగకపోవడంతో నగదు తిరిగి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2023లో డబ్బుల కోసం వారు ఒత్తిడి తేవడంతో సొంత గ్రామంలో తండ్రి పేరు మీద ఉన్న 70 సెంట్ల భూమిని వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేశారు. అయినా ఇంకా రూ.15 లక్షల బాకీ ఉంది. 15 నెలల గడువులోగా ఇస్తానని వారితో ఒప్పందం చేసుకున్నారు. గడువు ముగిసినా నగదు ఇవ్వకపోవడంతో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు పవన్‌కుమార్ అన్న పవన్‌సోమశేఖర్, ఆయన భార్య ప్రియ, తల్లి అన్నపూర్ణ, అత్తగారు తదితరులంతా కలిసి పీఎంపాలెంలోని ప్రమీల నివాసానికి వచ్చి నగదు డిమాండ్ చేశారు. దీంతో ఆమె లేవని చెప్పడంతో అదే విషయం గోపాలపట్నం పోలీసుస్టేషన్‌కు వచ్చి చెప్పాలని కారులో వెంటబెట్టుకుని గోపాలపట్నంలోని వారి ఇంటికి తీసుకెళ్లి గదిలో బంధించారు. ఆపై పవన్ సోమశేఖర్ ప్లాస్టిక్ పైపుతో ఆమెను తీవ్రంగా కొట్టడంతో దెబ్బలు తట్టుకోలేక ఇంటికి వస్తే ఇస్తానని చెప్పడంతో ఆదివారం రాత్రి 12 గంటల సమయంలో ఆమెను తిరిగి పీఎంపాలెం తీసుకొచ్చారు. ఈ సమయంలో తెలిసిన బంధువులు ఇచ్చిన కొంత నగదును వారి చేతిలో పెట్టి అక్కడి నుంచి చాకచక్యంగా తప్పించుకున్నారు. సోమవారం ఉదయం స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయడంతో... కిడ్నాప్ చేసిన ఐదుగురు కుటుంబ సభ్యులను ఎస్సై డి.రాము అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

24న ఐఎన్ఎస్ మహే ప్రారంభం

సింధియా, న్యూస్‌టుడే: భారత నౌకాదళానికి చెందిన తొలి యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో (ఏఎస్‌డబ్ల్యూఎస్‌డబ్ల్యూసీ) వాటర్ క్రాఫ్ట్ 'ఐఎన్ఎస్ మహే'ను ఈనెల 24న ప్రారంభించనున్నట్లు సోమవారం నేవీ వర్గాలు తెలిపాయి. ఈ నౌక నిర్మాణానికి కొచ్చిన్ షిప్‌యార్డులో 80 శాతం స్వదేశీ సాంకేతికతను వినియోగించారన్నారు. నౌక వెస్ట్రన్ సీబోర్డు ఆధీనంలో కార్యకలాపాలు కొనసాగించనుందని వెల్లడించారు.

కలెక్టర్, జేసీలకు సత్కారం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ కేంద్రంగా పెట్టుబడిదారుల సదస్సును విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జేసీ మయూర్ అశోక్‌లను ఏపీ రెవెన్యూ సేవల సంఘం జిల్లా ప్రతినిధులు సోమవారం కలెక్టరేట్‌లో ఘనంగా సత్కరించారు. అందరినీ సరైన దిశలో నడిపిస్తూ సదస్సును విజయవంతంగా నిర్వహించారని కొనియాడారు. సంఘం ప్రతినిధులు రాజేంద్రవర్మ, ఎస్.ఎ.త్రినాథరావు, శ్యామ్‌ప్రసాద్, బి.వి.రాణి, యోగి, రవిప్రకాశ్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను సత్కరిస్తున్న రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు. చిత్రంలో జేసీ మయూర్ అశోక్ తదితరులు

భూ సేకరణకు సహకరించండి: ఆర్డీవో

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖపట్నం – గోపాలపట్నం మధ్య 3, 4 రైల్వే లైన్ల నిర్మాణం కోసం చేపట్టిన భూ సేకరణకు ఆక్రమణదారులు సహకరించాలని భూ సేకరణ అధికారి, ఆర్డీవో సనపల సుధాసాగర్ సూచించారు. సర్వే సంఖ్య 150లోని 0.22 సెంట్ల భూ ఆక్రమణదారులతో సోమవారం ఆయన మహారాణిపేట తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. భూ సేకరణ అవసరాలను తెలియజేసి, ప్రభుత్వ పరంగా అందజేయనున్న పరిహార వివరాలను వెల్లడించారు. తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, పరిహారం మొత్తం రూ.2.40 కోట్లు కన్నా అధికంగా ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో తహసీల్దారు పాత్రుడు, హెచ్‌డీటీ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులతో సమావేశమైన ఆర్డీవో సనపల సుధాసాగర్

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our MADHURAWADA BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
FT V	40	1,00,000	40,00,000
FT B	40	5,000	2,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager Mr. P.K.S.MUKHARJEE, for further details. Mobile No's. 80080-53666, 9440399153, 9154987887 Landline: 0891-2507699.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our KURMANNAPALEM BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000

Please Contact Branch Manager Mr. V.VENKATESWARA RAO, for further details. Mobile No's. 80083-33550, 91549-87876.

'ఫిర్యాదుదారులకు మొక్కుబడి సమాధానాలు ఇవ్వొద్దు'

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జేసీ మయూర్ అశోక్ తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు వచ్చే ఫిర్యాదుదారులకు మొక్కుబడిగా సమాధానాలు ఇవ్వొద్దని, స్వయంగా అర్జీలు పరిశీలన చేసి సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 382 మంది ఫిర్యాదులు అందజేశారు. కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జేసీ మయూర్ అశోక్, డిప్యూటీ కలెక్టర్ సత్తిబాబు, ప్రణాళిక విభాగ ఏసీపీ ధనుంజయరెడ్డి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ-140, జీవీఎంసీ-98, పోలీసు-38, ఇతర శాఖలు-106 చొప్పున వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని, ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేసినట్లు తేలితే కఠిన చర్యలు తప్పబోవన్నారు. ★ మాధవధారలోని ప్రభుత్వ భూముల్లోని ఆక్రమణలను తొలగించి ఆయా భూములను రక్షించాలని పి.శివరామకుమార్ తదితరులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

అరకు, కొరాపుట్ స్టేషన్లలో కాఫీ స్టాల్స్

అరకు రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన కాఫీ స్టాల్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: అరకు, కొరాపుట్ రైల్వేస్టేషన్లలో 'వన్ స్టేషన్.. వన్ ప్రొడక్ట్' పథకం కింద కాఫీ స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ మన్ కీ బాత్ 111వ ఎపిసోడ్‌లో అరకు కాఫీ, 127వ ఎపిసోడ్‌లో కొరాపుట్ కాఫీల రుచి, సువాసన, వారసత్వాన్ని ప్రశంసించారన్నారు.

21న ఉద్యోగ మేళా

కంచరపాలెం, న్యూస్‌టుడే: జాతీయ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 21న ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ప్రాంతీయ ఉపాధి కల్పన ఉప అధికారి ఎన్.శ్యామ్‌సుందర్ తెలిపారు. మేళాలో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్, మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ సంస్థలో 200 ఖాళీలకు ఇంటర్వ్యూలు జరుపుతారన్నారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమో, డిగ్రీ బి-ఫార్మసీ ఎం-ఫార్మసీ చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. విశాఖ, విజయవాడ, హైదరాబాద్, చెన్నైలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.1.8లక్షల నుంచి 2.4 లక్షల వరకు జీతం ఇస్తారని ఆయన తెలిపారు.

వైష్ణవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా వైష్ణవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపడానికి సన్నద్ధమైందని ఆర్ఎం బి.అప్పలనాయుడు తెలిపారు. ద్వారకా తిరుమల, అప్పన్నపల్లి, అంతర్వేది, జి.మామిడాడ, అన్నవరం క్షేత్రాలను కలుపుతూ పంచ వైష్ణవ క్షేత్ర దర్శిని బస్సులు ప్రతి శుక్రవారం రాత్రి బయలుదేరుతాయన్నారు. శనివారం దర్శనాలు పూర్తి చేసుకుని, తిరిగి నగరానికి చేరుకోనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో ప్రయాణికునికి సూపర్ లగ్జరీ కింద రూ.1800 ఛార్జీ నిర్ణయించినట్లు తెలిపారు. ఇతర వివరాలకు 8309265666, 9959225594 నంబర్లను సంప్రదించాలని కోరారు.

యువతకు స్ఫూర్తి వల్లభ్‌బాయ్ పటేల్

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : మాజీ ఉప ప్రధాని దివంగత సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ యువతకు స్ఫూర్తి అని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గాజువాకలో సోమవారం కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వశాఖ, మై భారత్ సంస్థ ఆధ్వర్యంలో ఐక్యతా మార్చ్ జరిగింది. గాజువాక నియోజకవర్గ భాజపా సమన్వయకర్త కరణంరెడ్డి నర్సింగరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఐక్యతా మార్చ్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తదితరులు

పోలీస్ కమిషనరేట్‌కు 56 ఫిర్యాదులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు 56 ఫిర్యాదులు వచ్చాయి. సీపీ శంఖబ్రతబాగ్చీ పాల్గొని బాధితుల సమస్యలను తెలుసుకుని ఫిర్యాదులు స్వీకరించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినట్లు సీపీ పేర్కొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

రోడ్డు ప్రమాద బాధితులకు పరిహారం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాద బాధితులకు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ పరిహారం అందజేశారు. సోమవారం నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విజయనగరం జిల్లా ఎస్.కోటకు చెందిన సమ్మంగి చిన్న కుటుంబానికి రూ.2లక్షలు, గాయపడిన గాజువాక ప్రాంతానికి చెందిన ఆర్.వెంకట రమణారావు, గోపాలపట్నం ప్రాంతానికి చెందిన బాల రామదాసు కుటుంబానికి రూ.50వేల చొప్పున చెక్కులు అందజేశారు.

ఉత్పత్తితో జీతాలు ముడిపెట్టడం సరికాదు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: ఉక్కు యాజమాన్యం ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లిస్తామంటూ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాలు సోమవారం ధర్నా నిర్వహించాయి. ఉక్కు ప్రధాన పరిపాలన భవనం కూడలిలో జరిగిన ధర్నా కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. యాజమాన్యం అనాలోచిత నిర్ణయాలతో ఉత్తర్వులు జారీచేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఉత్పత్తికి అవసరమైన ముడిసరకును సమకూర్చడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందన్నారు. దాన్ని కప్పిపుచ్చుకోవడానికి కార్మికులను బలిచేయాలని చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొడతామన్నారు. ఉక్కు యాజమాన్యం చేస్తున్న నిరంకుశ చర్యలకు నిరసనగా మంగళవారం ఉద్యోగులంతా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని తీర్మానించినట్లు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ తెలిపారు. జె.అయోధ్యరామ్, పి.వి.రమణమూర్తి, ఇతర సహచర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న ఉక్కు అఖిలపక్ష కార్మిక నాయకులు

కొండారెడ్డితో కలిసి ఎండీఎంఏ తీసుకునేవాళ్లం

ఇంటరాగేషన్‌లో వెల్లడించిన లోహిత్ యాదవ్

ఈనాడు, అమరావతి: 'వైకాపా నేత కొండారెడ్డి, నేను, మరికొంత మంది కలిసి తరచూ డ్రగ్స్, మత్తు పదార్థాలను తీసుకునే వాళ్లం. దాదాపు 20 మంది వరకు విశాఖలో తరచూ కలుస్తుంటాం. ఉంటే ఎండీఎంఏతో పార్టీ చేసుకుంటాం. లేని పక్షంలో గంజాయి, మద్యం తీసుకుంటాం' అని ఎండీఎంఏ కేసులో అరెస్టు అయి నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న లోహిత్ యాదవ్‌ను మాచవరం పోలీసులు సోమవారం ప్రశ్నించినప్పుడు వెల్లడించాడు. బెంగళూరు నుంచి మధుసూదన్ అలియాస్ మ్యాడీ నుంచి డ్రగ్స్‌ను తెప్పించుకునే వారమని చెప్పాడు. తన పుట్టిన రోజు వేడుకలో డ్రగ్స్‌ను వినియోగించేందుకే బెంగళూరు నుంచి శ్రీవాత్సవ్, హవీలా ద్వారా తెప్పించుకుంటుండగా వారు విజయవాడలో పోలీసులకు పట్టుబడ్డారని వివరించినట్లు తెలిసింది.

★ బెంగళూరులో ఉంటున్న మ్యాడీ ఎలా పరిచయం అయ్యాడని పోలీసులు లోహిత్ యాదవ్‌ను ప్రశ్నించారు. తనకు సన్నీ, హరీష్ ద్వారా పరిచయం అయ్యాడని చెప్పాడు. నెల్లూరుకు చెందిన హరీష్.. విశాఖపట్నంలో చదువుతున్నాడు. శ్రీవాత్సవ్‌కు విశాఖలో పరిచయమై స్నేహితుడిగా మారాడు. నెల్లూరుకు చెందిన సన్నీకి హరీష్‌తో గతంలో పరిచయం ఉందని విచారణలో చెప్పాడు. ఎండీఎంఏను మ్యాడీ సరఫరా చేస్తుంటాడని.. సన్నీ ద్వారా హరీష్ తెలుసుకున్నాడని వివరించాడు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	110	107
లైవ్	137	127
డ్రెస్‌డ్	199	224
స్కిన్‌లెస్	226	234

EENADU eClassifieds

BUSINESS SERVICES

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును. అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SELL
LAXMAN
9989908899
9030178636

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396 999 669.

REAL ESTATE

FLAT FOR SALE

KOMMADI

FLAT FOR SALE
2 BHK, 1200 SFT
East Facing, Car Parking with all Amenities. Spot Registration. in Prime Location at KOMMADI.
✆8121100599

PLOT FOR SALE

BHOGAPURAM

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకం. ✆ 8686997700.

GENERAL

VMRDA ప్లాట్లు. తగరపువలస, దాకమర్రి, అచ్యుతాపురం. Google డేటా సెంటర్ చేరువలో. 9246657272.

వైజాగ్ గూగుల్‌డేటా సెంటర్‌కి అతిదగ్గరగా అచ్యుతాపురం వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ డూప్లెక్స్ హౌసెస్ అపార్ట్‌మెంట్స్ కొరకు ఓపెన్ ప్లాట్స్ కలవు (ల్యాండ్ బ్యాంక్) బ్యాంక్‌లోన్‌తో. ✆ 93924 64555.

INDUSTRIAL SHED

GENERAL

7000 sft Ind sheds- 2 nos, 100 HP power at IDA Nellimarla VZM for long lease. ✆9866265950/8500266772

TO LET

COMMERCIAL

MVP COLONY

Commercial Space for Rent 4800Sft 3 Floors Building with Central Lift for Show Rooms, Shops near Vijaya Hospital, MVP Main Road. ✆ 9908507169

JOBS

Wanted *Project Manager *Accountant (F) *Logistics Faculty *IT Faculty *English & Soft Skills Faculty @ Srikalash Rushikonda. ✆ 8464843488.

REQUIRED
SIP (P) LTD. Required Staff immediately in our New Projects.
❖WELL EXPERIENCED DIGITAL MARKETERS (F)
❖EXPERIENCED FRONT OFFICE MANAGERS (F)
QUALIFICATIONS: (i) Minimum Age: 30 years & Any Degree (ii) Fluence in English, Hindi & Telugu Languages
Interviews on 18th Nov. to 22nd Nov. 2025 between 10 AM to 6 PM
Cont: MADHU BABU, Dy. GM B.S.LAYOUT, VISAKHAPATNAM
Cell: 7277275678

ప్రైవేటు బ్యాంకులోకి 10th, ఇంటర్ all (డిగ్రీ, B.Tech., Dip. & ITI) కావలెను. Sal:18-25k, Age 35లోపు, స్పాట్ జాయిన్. ✆ 7995439539.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 - 29000. వ: 18-35. ✆: 7730958410.

జనరేషన్‌యువ పిల్లల ఆశ్రమంలో ఉండి పనిచేయుటకు స్టాఫ్ కావలెను ఫుల్ Exp. వార్డెన్ ఫీమేల్/మేల్-4 అకౌంటెంట్-1 ఆఫీస్ అసిస్టెంట్-1, సేల్స్‌గర్ల్స్-1 ఫీల్డ్‌కోఆర్డినేటర్ -2 Age:25- 45 సం||లోపు ఆటోడ్రైవర్స్, గార్డెనర్ కావలెను. 7286846624.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

DRIVERS

Wanted car Driver to work in Seetamadhara. Contact Number: 7207168521

ACCOUNTING

Wanted Accountant Experience in Tally Prime, Excel & Typing Skills & Female Office Staff with Good English, Aaron Tech VSKP. ✆ 8886655592/ 38.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1
కాంత
స్క్రీన్-2
ది గర్ల్‌ఫ్రెండ్

నేడు ఎమ్మెల్యే పర్యటన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం, నాయుడుపాలెం, తిక్కవానిపాలెం, వాడచీపురుపల్లి గ్రామాల్లో మంగళవారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పర్యటించనున్నారని ఈవోపీఆర్డీ మురళీధర్ పట్నాయక్ తెలిపారు. పర్యటనలో భాగంగా ప్రజా సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని తెలిపారు. అధికారులంతా పాల్గొనాలని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: పాతగోశాల దరి షిర్డీసాయి లేఅవుట్ పార్కు సమీపంలో వీధి దీపం వెలగడం లేదు. – శ్రీనివాసరావు ✓: మరమ్మతులు చేపడతాం. – హరి బహదూర్, ఏఈ, జోన్-8

?: 95వ వార్డు శ్మశాన వాటికకు వెళ్లే మార్గంలో తుప్పలు పెరిగి అసౌకర్యంగా ఉంది. – రామారావు ✓: తుప్పలను తొలగించే ఏర్పాట్లు చేస్తాం. – రమణమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం గోపాల్‌నగర్‌లో వ్యర్థాలు పేరుకుపోయాయి. – పి.తాతారావు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి

?: సబ్బవరం సాయినగర్ కాలనీ నుంచి వచ్చే వాడుక నీరు వ్యాపార దుకాణాల ముందు నిలిచిపోతుంది. – జి.వెంకునాయుడు ✓: కాలువ తవ్వించే ఏర్పాటు చేస్తాం. –డి.ప్రసాదరావు, సర్పంచి

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడలో శునకాల బెడద ఎక్కువగా ఉంది. పాదచారులు, వాహనదారులపై దాడి చేస్తున్నాయి. – నాగేశ్వరరావు ✓: శునకాల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. –మురళీధర్ పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి, పరవాడ

అస్తవ్యస్తంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ
సెప్టిక్ ట్యాంకుల నుంచి బయటకు వచ్చేస్తున్న మురుగు

వేపగుంట, న్యూస్‌టుడే: అప్పన్నపాలెం జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. మురుగు పారే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఇళ్లలోని సెప్టిక్ ట్యాంకుల నుంచి వచ్చే మురుగు బయటకు పొంగి పొర్లుతోంది. దీంతో కాలనీ వాసులు ఇబ్బందిపడుతున్నారు. ఈ సమస్యపై జోనల్ కార్యాలయంలో, స్థానిక సచివాలయంలో ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ఇళ్ల మధ్య మురుగు నిలిచిపోయి దోమలకు ఆవాసంగా మారుతుందని వాపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రెండు వందలకు పైగా ఇళ్లు: జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో సుమారు రెండు వందలకు పైగా ఇళ్లు ఉన్నాయి. వీరి ఇళ్లలోని మురుగు బయటకు వెళ్లేందుకు ఒకే ఒక్క లైను భూగర్భ డ్రైనేజీని నిర్మించారు. అది ఎప్పటికప్పుడు పూడుకుపోతోంది. దీంతో మురుగు బయటకు పొంగి పొర్లుతుంది. ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా కలపకపోవడంతో ఇలా జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. చాలాసార్లు ఇదే పరిస్థితి నెలకొంటుంది. మురుగు వేడుకపోతుండడంతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు.

జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో..

చర్యలు తీసుకుంటాం: భూగర్భ డ్రైనేజీ సమస్యపై సంబంధిత విభాగం సిబ్బందితో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటాం. పూర్తి స్థాయిలో పనులు చేయిస్తాం. భవిష్యత్తులో సమస్య పునరావృతం కాకుండా మరమ్మతులు చేపడతాం. – శంకర్రావు, ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్, జోన్-8

విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

పినగాడి (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం పినగాడి కూడలి నుంచి జీవీఎంసీ 95వ వార్డు లక్ష్మీపురం వరకు రూ.14.50కోట్లతో చేపట్టిన 60 అడుగుల రహదారి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఆదేశించారు. కూటమి నాయకులతో కలిసి పినగాడి వద్ద రహదారి నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. పనుల్లో జాప్యం లేకుండా వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలని గుత్తేదారును, సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పెందుర్తి పీఏసీఎస్ అధ్యక్షుడు అయితి సింహాచలంనాయుడు, నాయకులు బైలపూడి హరగోపాల్, గొర్లె అప్పారావు, తనకాల శ్రీనివాసరావు, కర్రి శివ, తదితరులు పాల్గొన్నారు.

పినగాడి వద్ద నాయకులతో కలిసి రహదారి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

భక్తులకు అసౌకర్యం లేకుండా చూడండి
కనకమహాలక్ష్మి ఆలయ అధికారులకు కలెక్టర్ ఆదేశం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరంలోని బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆలయ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అమ్మవారి ఆలయానికి వెళ్లిన ఆయన క్యూలైన్లు, దర్శనాలు, ప్రసాదాల వితరణ, వివిధ కేంద్రాల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనాలు కల్పించాలని, నాణ్యమైన అన్నప్రసాదాలను అందించాలన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలన్నారు. సమావేశంలో ఈవో కె.శోభారాణి, ఈఈ సీహెచ్.వి.రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆలయంలో ఏర్పాట్లపై సమీక్షిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఈఓ శోభారాణి, ఈఈ రమణ తదితరులు

సబ్బవరం డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిగిలి ఉన్న సీట్లకు ఈ నెల 17 నుంచి 20 వరకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని ప్రిన్సిపల్ బి.శంకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్‌లో 01, బోటనీలో 31, బీకాం కంప్యూటర్స్‌లో 7, బీఏ చరిత్రలో 4 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. అర్హత కలిగి ఆసక్తి ఉన్నవారు కళాశాలకు వచ్చి ప్రవేశం పొందవచ్చని పేర్కొన్నారు.

ఘనంగా పడిపూజ

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట రామాలయంలో అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా జరిగింది. గురుస్వామి రమణ, తనకాల శ్రీనివాసరావు, మడక పైడిరాజు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో హాజరై పూజ జరిపించారు. అరటి దవ్వలతో ఏర్పాటు చేసిన మందిరం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

పూజలందుకున్న అయ్యప్పస్వామి

బాలలకు చిత్రలేఖనం పోటీలు

పెందుర్తి, పరవాడ, సబ్బవరం, న్యూస్‌టుడే: పెందుర్తి శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బాలలకు చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అందమైన చిత్రాలు గీశారు. కార్యక్రమంలో యూనిక్, లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.ఆదినారాయణ, కేఎస్ఎన్ రాజు, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పతకంశెట్టి భూలోకరావు, ఆడారి రామకృష్ణ, పెంటకోట గణేశ్, తదితరులు పాల్గొన్నారు. ★ పరవాడ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు 'స్వచ్ఛాంధ్ర' అంశంపై చిత్ర లేఖనం పోటీ నిర్వహించారు. విద్యార్థులు పోటీలో పాల్గొని అందమైన చిత్రాలు గీశారు. విజేతలకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందిస్తామని గ్రంథాలయ అధికారి లక్ష్మణరావు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు ★ సబ్బవరం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు కుర్చీ ఆటను గ్రంథాలయ అధికారిణి వి.శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు.

పెందుర్తి గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న బాలబాలికలు

ప్రజాసమస్యల పరిష్కారంపై శ్రద్ధ వహించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న గండి బాబ్జీ, నాయకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్‌లో భాగంగా ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై అధికార యంత్రాంగం శ్రద్ధ వహించాలని పెందుర్తి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. సోమవారం ఆయన పెందుర్తి మండల తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వినతుల స్వీకరణ తీరు, పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. మండలంలోని పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలపై కూటమిలోని అన్ని పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో గుండు అప్పలరాజు, పరిపాలనాధికారి కొల్లి వెంకటరావుకు సూచించారు. ఇప్పటికే ఈ విషయంపై కలెక్టర్ నుంచి ఆదేశాలొచ్చాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా బాబ్జీ వెంట పాల్గొన్న నాయకులు ఎంపీడీవోకు, తహసీల్దార్ ఐ.వెంకట అప్పారావుకు, సీఐ కేవీ సతీశ్‌కుమార్‌కు పలు సమస్యలపై వినతులు సమర్పించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు కునిగంటి కనకరాజు, ఉపాధ్యక్షుడు గొలగాని సత్యనారాయణ, జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, నాయకులు వంశీదీప్, సరిపల్లి, జంగాలపాలెం సర్పంచులు గొర్లె రామకృష్ణ, గొరపల్లి నరసింగరావు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌కు తొమ్మిది అర్జీలు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జోనల్ కార్యాలయంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కారవేదికకు (పీజీఆర్ఎస్) తొమ్మిది అర్జీలు వచ్చాయి. కృష్ణానగర్‌లో కాలువ నిర్మాణం పూర్తిచేయాలని, పాపయ్యరాజుపాలెంలో పశువుల పెంపకంతో కలుగుతున్న అసౌకర్యాన్ని తొలగించాలని, సుజాతనగర్ టీచర్స్‌లేఅవుట్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, పార్కు క్లీనింగ్ చేయించాలంటూ వచ్చిన పలు అర్జీలను ఇన్‌ఛార్జి జడ్సీ శంకర్రావు ప్రజల నుంచి స్వీకరించి ఆయా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఇన్‌ఛార్జి జడ్సీ శంకర్రావు

నిర్వాసిత రైతులకు 5సెంట్ల చొప్పున భూమి

ఆరిలోవ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణాపురంలోని నిర్వాసిత రైతులకు 5సెంట్ల చొప్పున ప్రభుత్వ స్థలం అందజేస్తామని విశాఖ రూరల్ తహసీల్దార్ పాల్‌కిరణ్ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం శ్రీకృష్ణాపురం సామాజిక భవనంలో బాధిత రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ముడసర్లోవలో రైల్వే జోన్ కార్యాలయానికి 51 మంది రైతులకు చెందిన 54 ఎకరాలను కేటాయించారన్నారు. ఆయా రైతులకు నష్టపరిహారంగా 5 సెంట్ల చొప్పున ప్రభుత్వ స్థలం ఇచ్చేందుకు నివేదిక పంపుతున్నామని పాల్‌కిరణ్ తెలిపారు. పరిహారం ప్రకటించలేదని నిరసిస్తూ రైల్వేజోన్ నిర్మాణ పనులను శ్రీకృష్ణాపురం రైతులు ఈ ఏడాది మార్చిలో 20 రోజులపాటు అడ్డుకున్నారు. దీంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. అధికారులు స్పందించకపోవడంతో ఏప్రిల్ 12న 'మట్టి పరీక్షలతో సరి' శీర్షికతో 'ఈనాడు' పత్రికలో కథనం ప్రచురితమైంది. దీనికి తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు స్పందించారు. రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసి రైతుల సమస్యలను వివరించారు. న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని నాడు కలెక్టర్ హరేంధిరప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం గ్రామసభలో పరిహారం ప్రకటించారు.

గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దారు పాల్ కిరణ్

హరహర మహాదేవ శంభో శంకర
శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

పినగాడిలో చోడేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, నాయకులు

టి.జంగాలపాలెంలో...

పెదయాతపాలెంలో..

దక్షవాటిలో పూజలు చేస్తున్న విదేశీ మహిళలు

పెందుర్తి, న్యూస్‌టుడే: కార్తిక మాసం చివరి వారాన్ని పురస్కరించుకొని సోమవారం పెందుర్తి నియోజకవర్గంలోని శివాలయాలు హర నామస్మరణతో మార్మోగాయి. వేకువజాము నుంచే పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు తరలివచ్చారు. అర్చకులు పరమేశ్వరుడికి అభిషేకాలు, అర్చనలు చేశారు. మహిళలు ధ్వజస్తంభాలు, రావి చెట్ల వద్ద దీపారాధనలు చేశారు. పూజారులకు దీపదానాలు చేసి కార్తిక దామోదరుడిని సేవించారు. ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ, సదుపాయాలు కల్పించారు.

★ పెందుర్తి మండలం పినగాడి గ్రామంలో కొలువైన చోడేశ్వర స్వామిని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు దర్శించుకున్నారు. అర్చకులు ఆయన పేరిట అభిషేకాలు, అర్చనలు చేశారు. ★ జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్ పోర్టుకాలనీలో కొలువైన పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిగాయి. ★ 97వ వార్డు సుజాతనగర్ హరిహర క్షేత్రంలోని కేదారేశ్వర స్వామికి అర్చకులు విశేష అభిషేకాలు చేశారు. ★ 96వ వార్డు పెందుర్తి ప్రశాంతినగర్‌లో వెలసిన స్వయంభూలింగాల మల్లికార్జున స్వామి ఆలయంలో సాయంత్రం నందీశ్వరుడికి అభిషేకం నిర్వహించారు. ★ పెందుర్తి మండలం సరిపల్లిలోని స్వయంభూ మల్లీశ్వరస్వామి, పాత పెందుర్తి శివాలయం, దువ్వపాలెం భీమేశ్వరస్వామి ఆలయాల్లో అర్చనలు, అన్నదానాలు జరిగాయి.

కృష్ణానగర్ ఆలయంలో..

సింహపురికాలనీ శివాలయంలో రుద్రాభిషేకం చేస్తున్న భక్తులు

వేపగుంట, న్యూస్‌టుడే : వేపగుంట శివాలయం మెట్టపై ఉమానాగలింగేశ్వరస్వామి ఆలయంలో, ముత్యమాంబ అమ్మవారి ఆలయంలో, శానాతివానిపాలెం ఉమామహేశ్వరస్వామి ఆలయంలో, సింహపురికాలనీ శివాలయంలో, ప్రహ్లాదపురం, కృష్ణానగర్, పల్లినారాయణపురం, నాయుడుతోట సమీప వెంకటసాయినగర్ శివాలయంలో, నరవ స్వయంభూలింగ ఉమానాగలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు ఘనంగా జరిగాయి. ప్రతీ ఆలయం వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

శ్రమశక్తినగర్‌లోని పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి

సబ్బవరం ఉమారామలింగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న పురోహితులు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఇరువాడ భీమలింగేశ్వరుడిని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, లింగాలతిరుగుడు సోమలింగేశ్వరుడిని పెందుర్తి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి గండిబాబ్జీ దర్శించుకున్నారు. జంగాలపాలెంలో జ్ఞానలింగేశ్వరునికి భక్తులు స్వహస్తాలతో పూజలు, అభిషేకాలు చేసుకున్నారు. ★ పెదయాతపాలెం ద్వాదశ జ్యోతిర్లింగాలయంలో, వంగలి సోమలింగేశ్వరాలయంలో, మొగలిపురం ఈశ్వర్ ఘాట్ వద్ద, పెదనాయుడుపాలెం మల్లికార్జునస్వామి ఆలయంలో, దేవీపురంలోని దక్షవాటిలో పూజలు, అభిషేకాలు జరిగాయి. సబ్బవరం ఉమారామంలింగేశ్వస్వామి ఆలయంలో అన్న సంతర్పణ జరిగింది.

సుజాతనగర్ హరిహర క్షేత్రంలో..

పెందుర్తి ప్రశాంతినగర్‌లో..

స్వయంభూవరంలోని స్వయంభూలింగేశ్వరస్వామి

తాడి గ్రామంలో..

పరవాడలోని మల్లికార్జునస్వామి

దేశపాత్రునిపాలెంలోని ఉమారామలింగేశ్వరస్వామి

అప్పికొండ సోమేశ్వరాలయంలో జరిగిన అన్నసమారాధన

పరవాడ, న్యూస్‌టుడే: పెదగంట్యాడ మండలం అప్పికొండ సోమేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. స్వయంభూవరంలోని స్వయంభూలింగేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పరవాడ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు నాగరాజశర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం జరిగింది. దేశపాత్రునిపాలెం ఉమారామలింగేశ్వర స్వామి, ఫార్మాసిటీ శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

అడుగడుగునా గుంతలు.. తప్పని అవస్థలు



సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం నుంచి పెట్రో యూనివర్సిటీకి వెళ్లే రహదారికి అడుగడుగునా గుంతలు పడ్డాయి. అంతకాపల్లి, నాయనమ్మపాలెం, రావులమ్మపాలెం వంగలి, తెలికలిపాలెం తదితర గ్రామాల ప్రజలు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. సుమారు 6 కిలోమీటర్ల పొడవున అడుగుకో గుంత ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. గత రెండేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నా అధికారులు ఎటువంటి మరమ్మతు పనులు చేపట్టలేదు. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీరు నిలిచిపోయి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో సమస్య మరింత తీవ్రంగా ఉంటుందని ఆవేదన చెందుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొల్లలపాలెంలో ప్రభుత్వ స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించి ప్రహరీ నిర్మించారు. విషయం తెలుసుకున్న తహసీల్దారు బి.చిన్నికృష్ణ సంబంధిత స్థలాన్ని పరిశీలించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయమని ఆర్ఐ వీరయ్యను ఆదేశించారు. ఈ మేరకు వీరయ్య సోమవారం ఆ ప్రదేశాన్ని సందర్శించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

గొల్లలపాలెంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

పెందుర్తి సీహెచ్‌సీలో సదరం పరీక్షలు

పెందుర్తి, న్యూస్‌టుడే: వివిధ వైకల్యాలతో బాధపడుతున్న వారి ధ్రువీకరణ కోసం పెందుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సదరం శిబిరం నిర్వహించారు. ఆ మేరకు ఎముకల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు జరిగాయి. కేజీహెచ్‌కు చెందిన ఆర్థోపెడిక్ వైద్య నిపుణుడు డాక్టర్ కె.చక్రవర్తి పాల్గొని ధ్రువీకరణ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ హెచ్ఆర్‌కే దొర, దంత వైద్యాధికారి డాక్టర్ అవంతి, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న డాక్టర్ చక్రవర్తి

పొంచి ఉన్న ప్రమాదం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అమృతపురం నరవ రహదారిలో బంగారమ్మ ఆలయం వద్ద ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. చుట్టూ తుప్పలు పెరిగిపోవడంతో ప్రయాణికులకు కనిపించడం లేదు. ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించే క్రమంలో వాహనచోదకులు రోడ్డు అంచుల వరకు వెళ్తున్నారు. కల్వర్టుకు ఎటువంటి రక్షణ గోడ లేకపోవడంతో గుంతలో పడిపోయే ప్రమాదం ఉంది. నిత్యం ఈ మార్గం వాహన చోదకులతో రద్దీగా ఉంటుంది. రాత్రి వేళల్లో సమస్య ఇంకా తీవ్రంగా ఉంటుందని వాపోతున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

విద్యార్థుల్లో సేవా దృక్పథం పెరగాలి

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఎన్ఎస్ఎస్ శిబిరాలు దోహదపడతాయని పెందుర్తి ఆదర్శ కళాశాల కార్యదర్శి టి.థియోఫిలస్ అన్నారు. కళాశాల ఆధ్వర్యంలో సోమవారం నుంచి సుజాతనగర్‌లో ఎన్ఎస్ఎస్ శిబిరం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తొలిరోజు స్వచ్ఛతా ర్యాలీ, పరిసరాల పరిశుభ్రత చర్యలు చేపట్టారు. 23వ తేదీ వరకు శిబిరం కొనసాగుతుందని థియోఫిలస్ తెలిపారు. మంగళవారం కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ అధికారులు

గోడపత్రిక ఆవిష్కరణ

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: భారత విప్లవోద్యమ నిర్మాత చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా ఈ నెల 19న హైదరాబాద్‌లో జరగనున్న పుస్తకావిష్కరణ సభను విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ విశాఖ, విజయనగరం జిల్లాల ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆ మేరకు సోమవారం చినముషిడివాడ అంబేడ్కర్ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో సభకు సంబంధించిన ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.లక్ష్మీ, జిల్లా కార్యదర్శి యు.ఇందిర, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె.నిర్మల, జిల్లా కార్యదర్శి బి.రామకృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థి కూండ్రపు నాగేశ్వరరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ మేరకు అదే బ్యాచ్‌కు చెందిన తోటి పూర్వ విద్యార్థులంతా కలిసి తలోకొంత సొమ్ము వేసుకొని రూ.58వేలు సమకూర్చి నాయుడుపాలెం పంచాయతీ పరిధి కొండవానిపాలెం గ్రామంలోని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు సోమవారం రాత్రి అందజేశారు.

నాగేశ్వరరావు కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందిస్తున్న పూర్వవిద్యార్థులు

క్రమశిక్షణతో ఆదర్శవంత జీవితం

సూచనలిస్తున్న పెందుర్తి సీఐ సతీశ్‌కుమార్

పెందుర్తి, న్యూస్‌టుడే: చిన్న వయసు నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవడంతో ఆదర్శవంత జీవితం జీవించవచ్చని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. పెందుర్తిలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం సీఐ ఆధ్వర్యంలో బాల బాలికలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మహిళా రక్షణ, వ్యక్తిగత భద్రత, మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని సీహెచ్.చిన్నమ్మాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

(c) eenadu

భీమిలి

సి ని మా లు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేష్- కాంత
రాములమ్మ- జిలేబీ
తాతా- జటాధర
సప్తగిరి- మాస్ జాతర

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కె.నగరపాలెం(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: కాపులుప్పాడ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు జోన్-3 ఈఈ సింహచలంనాయుడు చెప్పారు. చిన ఉప్పాడ, పెద ఉప్పాడ, గంగపోపాలెం, గోస్తేట, కొత్తూరు, కల్లివానిపాలెం, చిలుకూరిలేఅవుట్, చేపల ఉప్పాడ, దిబ్బడిపాలెం, బోయీలూరు, పెదపుట్టి, పెద మంగమారిపేట, చిన మంగమారిపేట, కె.నగరపాలెం, చేపల తిమ్మాపురం, గొల్లల తిమ్మాపురం, కాపులుప్పాడల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

తీరంలో అయ్యప్పస్వాముల పూజలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: కార్తికమాసం నేపథ్యంలో గుడ్లవానిపాలెం అమ్మవార్ల ఆలయాల సమీప తీరంలో సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి మహిమలపై గీతాలు ఆలపించారు. దీపారాధన తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేడుకగా జరిపారు. అధిక సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న స్వాములు

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, పద్మనాభం, న్యూస్‌టుడే: ?: సౌండ్ అండ్ సౌండ్ లేఅవుట్(పీఎంపాలెం)లో వర్షాలు పేరుకుపోయి అధ్వానంగా ఉంది. – రామచంద్రరావు ✓: పరిసరాల పరిశుభ్రత చర్యలు తీసుకుంటాం. – సాయికుమార్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: రాడిసన్ బ్లూ (బీచ్‌రోడ్డు) నుంచి రుషికొండకు వెళ్లే ఫుట్‌పాత్ పేరుకుపోతున్నాయి. – ప్రయాణికులు ✓: సంబంధిత ప్రాంతాల్లో శుభ్రత చర్యలు చేపడతాం. – రవి, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: పోర్టుకాలనీ (మధురవాడ) నగరపాలెం రోడ్డులో పందుల బెడద తీవ్రంగా ఉంది. – క్రాంతిసేహ ✓: పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి.

?: దసపల్లాలేఅవుట్ (గొల్లలఎండాడ)లో పందుల సంచారంతో ఇబ్బంది పడుతున్నాం. – గొల్లల ఎండాడ వాసులు. ✓: పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: ఎండాడ పెట్రోల్ బంక్ నుంచి శిరుగుడినగర్ వరకు సర్వీసు రోడ్డు గతుకులమయంగా ఉంది. – లక్ష్మణ్, ఎండాడ ✓: త్వరలో తారురోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ

మెరుపు వేగం.. పతకాలు సొంతం

మధురవాడ, న్యూస్‌టుడే

వారికి ఆటలంటే ఇష్టం.. చదువుతో పాటు అథ్లెటిక్స్ క్రీడల్లోనూ రాణిస్తున్నారు. పోటీలు ఎక్కడ జరిగినా తమదైన ప్రతిభతో పతకాలు దక్కించుకుంటున్నారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిష్ణాతులైన శిక్షకుల పర్యవేక్షణలో రోజూ సాధన చేస్తున్న బాలికలు పాఠశాల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణిస్తున్నారు.

■ **రేస్‌వాక్‌లో సత్తా..:** ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎండాడ వాసి కె. తన్మయి బీచ్‌లో జరిగిన రాష్ట్ర పోటీల్లో 3 వేల మీటర్ల రేస్ వాక్‌లో అండర్-18 విభాగంలో నాల్గో స్థానం దక్కించుకుంది. గతేడాది విజయనగరంలో ఎస్‌జీఎఫ్ జిల్లా పోటీల్లో అండర్-17 రేస్‌వాక్‌లో తృతీయ స్థానంలో నిలిచింది. వివిధ పోటీల్లోనూ ప్రతిభ కనబరుస్తోంది.

■ **లాంగ్, హై జంప్‌లో రాణిస్తూ..:** నగరంలోని సిరిపురం ప్రాంతానికి చెందిన 9వ తరగతి చదువుతున్న బొమ్మిరెడ్డి ఇషాన ఇటీవల శ్రీకాకుళం జిల్లా పలాస (గోవిందపురం)లో జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ఐ పోటీల్లో లాంగ్, హై జంప్, 80 మీటర్ల హర్డిల్స్‌లో బంగారు పతకాలు, 400 మీటర్ల రిలే పోటీలో వెండి పతకం సాధించి ఉత్తమ అథ్లెటిక్‌గా అవార్డు దక్కించుకుంది. రాంచీలో జాతీయ ఎస్‌జీఎఫ్ఐ క్రీడల్లో హైజంప్‌లో 8వ స్థానం సాధించింది. వచ్చే నెలలో మధ్యప్రదేశ్ ఇండోర్‌లో జరగనున్న జాతీయ అథ్లెటిక్ మీట్‌లో పాల్గొనే అవకాశం దక్కించుకుంది.

■ **ట్రయాథ్లాన్‌లో ప్రతిభ:** భీమిలి దరి చేపలుప్పాడకు చెందిన దొలపల్లి తనూజవంతి ఏఎస్ కాలనీలోని కేంద్రీయ విద్యాలయంలో 8వ తరగతి చదువుతోంది. పలాసలో జరిగిన రాష్ట్ర ఎస్‌జీఎఫ్ఐ పోటీల్లో 400 రిలే పరుగు పోటీలో వెండి పతకం కైవసం చేసుకుంది. 2024లో బాపట్ల బీచ్‌లో జరిగిన జూనియర్ అథ్లెటిక్ మీట్‌లో అండర్ 14 విభాగంలో ట్రయాథ్లాన్ (600 మీటర్ల పరుగు), లాంగ్ జంప్, షార్ట్‌పుట్ (3 కేజీలు) పోటీల్లో కాంస్యం గెలుచుకుంది.

■ **పరుగులో చకచకా:** బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదువుతున్న సాగర్‌నగర్‌కు చెందిన అమూల్యమణి నగరంలో ఈ ఏడాది జరిగిన ఎయిడ్స్ రెడ్ రన్ పరుగు పోటీల్లో 5 కి.మీ విభాగంలో రెండో స్థానంలో నిలిచింది. ప్రథమస్థానంతో పాటు నగదు బహుమతి గెలుచుకుంది. గతేడాది విజయవాడలో జరిగిన రాష్ట్ర పోటీల్లో ప్రతిభ చాటింది. జాతీయ పరుగు పోటీల్లో బంగారు పతకమే లక్ష్యమని చెబుతోంది.

■ **ప్రతిభను గుర్తించి శిక్షణ:** క్రీడల పట్ల మక్కువ కలిగిన అమ్మాయిలను గుర్తించి అథ్లెటిక్స్‌లో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నాం. జిల్లా క్రీడా శాఖాధికారి జూన్ గాలియట్ తదితర అధికారులు సహకరిస్తున్నారు. అథ్లెటిక్స్ క్రీడల్లో రాణించాలంటే వ్యాయామంతో పాటు క్రమం తప్పకుండా సాధన చేయాలి. – కుసుమంచి వైకుంఠరావు, జిల్లా అథ్లెటిక్స్ శిక్షకులు



అప్పన్న సన్నిధిలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

సింహాచలం, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కుటుంబ సమేతంగా సింహాద్రినాథుని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఏఈవో తిరుమలేశ్వరరావు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

మాధవ్ దంపతులకు ప్రసాదం అందిస్తున్న ఏఈవో తిరుమలేశ్వరరావు

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి నిత్య అన్నప్రసాద పథకానికి జీవీఎంసీ 85వ వార్డు మంత్రిపాలెం గ్రామానికి చెందిన జెర్రిపోతుల అప్పారావు దంపతులు సోమవారం రూ.1,00,116 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కురూపంలో పీఆర్వో కార్యాలయం సీనియర్ సహాయకుడు వి. సూర్యనారాయణకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ఆలయ ఉద్యోగికి విరాళం చెక్కు అందిస్తున్న దాత అప్పారావు

సామూహిక లలితా సహస్ర పారాయణం

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస-చిట్టివలస బ్రాహ్మణ మహిళా సంఘం ఆధ్వర్యంలో స్థానిక జ్యూటుమిల్లు రామాలయంలో సోమవారం సామూహిక లలితా సహస్ర పారాయణం చేశారు. కార్తిక వన సమారాధన సందర్భంగా లోక కల్యాణార్థం పలువురు మహిళలు ఉసిరిచెట్టు కింద కూర్చుని ఏకకాలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం ప్రతినిధులు, పెద్దలు పాల్గొన్నారు.

6వ వార్డు అభివృద్ధికి కృషి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో ఆరోవార్డు అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని తెదేపా వార్డు అధ్యక్షుడు గరే గురునాథ్ అన్నారు. ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన్ను రేవళ్లపాలెం తదితర ప్రాంతాలకు చెందిన సీనియర్ నాయకులు నాగోతి వెంకట్రావు, పోతిన శ్రీను, పి. పెంటయ్య తదితరులు సోమవారం కలిసి సత్కరించారు. నాయకులు రెడ్డి సత్యనారాయణ, కొరగంజి సూరిబాబు, కొల్లి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

గురునాథ్‌ను సత్కరిస్తున్న నాయకులు

‘ఫార్మసీ’లో రాణిస్తే ఉజ్వల భవిత

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఫార్మసీ విభాగంలో విద్యార్థులు విద్యా సంబంధిత అంశాలపై సామర్థ్యం, నైపుణ్యత పెంపొందించుకోవాలని ఏయూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ వై. రాజేంద్రప్రసాద్ అన్నారు. పీఎంపాలెం ఆళ్వార్‌దాస్ గ్రూపు విద్యా సంస్థలో ఒకటైన శ్రీనివాసరావు కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో బి-ఫార్మసీ, ఫార్మ్-డి, ఎం-ఫార్మసీ విభాగాల్లో కొత్తగా చేరిన విద్యార్థులకు కళాశాలలో విద్యాపరమైన, వసతులకు సంబంధించిన అంశాలు, ఉపాధి అవకాశాలు తదితరాలపై సోమవారం పరిచయ వేదిక నిర్వహించారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించి విరివిగా సదస్సులు, సమావేశాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. డ్రగ్ కంట్రోల్, అడ్మినిస్ట్రేషన్, డెవలప్‌మెంట్, కమ్యూనిటీ ఫార్మసీ తదితర రంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి వైద్యులు కె.వసంతబాబు, డాక్టర్ రామచంద్ర, ప్రిన్సిపల్ ఆచార్య ఎం.బి. వెంకటపతిరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

అనంతుని దీపోత్సవానికి సహకరించాలి

పద్మనాభం, న్యూస్‌టుడే: ఈ నెల 19న పద్మనాభంలో జరగనున్న శ్రీఅనంత పద్మనాభ స్వామి వారి కొండ మెట్ల దీపోత్సవానికి వచ్చే భక్తులు సహకరించాలని ఏసీపీ అప్పలరాజు కోరారు. ఉత్సవ నిర్వహణ సన్నద్ధతపై కొండ దిగువన ఉన్న కుంతీమాధవ స్వామి ఆలయంలో సోమవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అనంతుని దీపోత్సవానికి ఈ ఏడాది 500 మంది సిబ్బందితో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తుల రద్దీని నియంత్రించడానికి ఎక్కడికక్కడ సీసీ, డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ నుంచి రద్దీని నియంత్రించడం జరుగుతుందన్నారు. అంబులెన్స్‌లు, అగ్ని మాపక శకటాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. బుధవారం జరిగే వారపు సంతను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సూచించిన ప్రదేశాల్లోనే వాహనాలు నిలుపుకోవాలన్నారు. అంతకు ముందు జోన్-1 డీసీపీ సీహెచ్. మణికంఠ, భీమిలి ఆర్డీవో సంగీత్‌మాథుర్ తొలి పావంచా, కొండపైన బారికేడ్లను పరిశీలించి సూచనలు చేశారు. స్థానిక నాయకులు కె.దామోదరరావు, కె.నగేష్‌కుమార్, టి.పద్దు, ఎంపీడీవో కె. రూపేష్, సీఐ సీహెచ్.శ్రీధర్, ట్రాఫిక్ సీఐ నల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ అప్పలరాజు

వాహనాల పార్కింగ్ ఇలా:

సింహాచలం, నీళ్లకుండీల వైపు నుంచి వచ్చే బస్సులు మద్ది చెరకు కాటా వద్ద నిలపాలన్నారు. ద్విచక్రవాహనాలను ఘరానా ఖాళీ స్థలం వరకు అనుమతించనున్నట్లు తెలిపారు.

✦ తగరపువలస వైపు నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలు తహసీల్దార్ కార్యాలయం వరకు, బస్సులు వంటి భారీ వాహనాలు స్ప్రింగ్‌ఫీల్డ్ పాఠశాల వరకు అనుమతించనున్నారు.

✦ విజయనగరం వైపు నుంచి వచ్చేవి స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహం ప్రాంగణంలో నిలుపుకోవాలి. బస్సులు అర్చకునిపాలెం వరకు వస్తాయన్నారు.

✦ ఉత్సవం రోజున అనంతుని కొండపైకి ఘాట్ రోడ్డు గుండా ఎటువంటి వాహనాలను అనుమతించేది లేదని తెలిపారు.

‘పీజీఆర్ఎస్’లో వినతుల స్వీకరణ

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-2 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 25 వినతులు వచ్చాయి. వీటిని జడ్సీ కె.కనకమహాలక్ష్మి అన్ని విభాగాల అధికారులతో కలిసి స్వీకరించారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి ఆయా సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారమార్గాలను సూచించారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం ఆర్డీవో సంగీత్‌మాథుర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి అయిదు అర్జీలు లభించాయి. వీటిని పరిష్కరించే నిమిత్తం ఆయా మండల తహసీల్దార్లకు బదలాయించామని కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. భీమిలి జోనల్ కార్యాలయంలో జెడ్సీ వి. అయ్యప్పనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు పట్టణ ప్రణాళిక విభాగానికి రెండు, ప్రజారోగ్యం, రెవెన్యూ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున అర్జీలు వచ్చాయి. పబ్లిక్ వర్క్స్ కార్యనిర్వాహక ఇంజినీరు ఎస్. వెంకటవాసు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కె.ఎస్. అరుణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.ఎం. నాయుడు, కార్యాలయ సూపరింటెండెంట్ ఎస్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

జడ్సీ కె.కనకమహాలక్ష్మికి సమస్యలు విన్నవిస్తున్న అర్జీదారులు

హాస్టళ్లలో సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల చోరీ

సంగివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస పరిధి సంగివలస ప్రాంతంలో వేర్వేరు హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు చెందిన సెల్‌ఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌లు చోరీకి గురయ్యాయి. భీమిలి క్రైం ఎస్ఐ సూర్యప్రకాశ్ వివరాలిలా ఉన్నాయి. తగరపువలస-విజయనగరం రోడ్డులోని రఘు ఇంజినీరింగు కళాశాలకు చెందిన కొందరు విద్యార్థులు సంగివలస అనిట్స్ కళాశాల సమీపంలోని ప్రైవేటు హాస్టళ్లలో అద్దెకు ఉంటున్నారు. ఇందులో ఓ గదిలో ఉంటున్న అమ్మాయిలకు చెందిన మూడు ల్యాప్‌టాప్‌లు, అదే ప్రాంతంలో ఉంటున్న అబ్బాయిలకు చెందిన రెండు ల్యాప్‌టాప్‌లు, అయిదు స్మార్ట్ సెల్‌ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. బాధిత విద్యార్థులు వేర్వేరుగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఔషధరంగంలో నాణ్యత ప్రమాణం కీలకం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: భారతదేశ ఔషధరంగంలో నాణ్యతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ పేర్కొన్నారు. ఔషధరంగంలో నాణ్యతా వారోత్సవాల సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలా దాదాపు 200 దేశాలకు భారతీయ ఔషధాలు ఎగుమతి అవుతున్నాయన్నారు. వీటి తయారీకి సంబంధించి నూతన సాంకేతిక పరిజ్ఞానంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం వంటి ముఖ్యాంశాలను వీఎస్ఆర్ఏ లైఫ్ సైన్సెస్ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ గుప్తా వివరించారు. గీతం ఫార్మస్యూటికల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సాగర్‌సుమన్ పాండా డాక్టర్ జి.సౌజన్య తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

అరుణ్‌కుమార్ గుప్తాకు జ్ఞాపిక అందజేస్తున్న ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాస్

వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని భీమిలిలోని శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు సోమవారం గ్రంథాలయాల వల్ల ప్రయోజనాలు అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కె.ఎస్.నాయుడు మాట్లాడారు. గ్రంథాలయాధికారి ఎస్.మహేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ మాజీ కౌన్సిలరు ఎం.లక్ష్మణరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం అధికారి పి. ప్రసాదరావు పాల్గొన్నారు.

నగరాల కార్పొరేషన్ ఛైర్మన్ మృతి బాధాకరం

మధురవాడ, గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: రాష్ట్ర నగరాల కార్పొరేషన్ ఛైర్మన్ మరుపిళ్ల తిరుమలేష్ అకాల మరణం బాధాకరమని డైరెక్టర్ నాగోతి సూర్యప్రకాష్, నాగోతి శివాజి, పిళ్లా రాము, పిళ్లా మోహన్‌శివకృష్ణ తదితర నాయకులు సంతాపం తెలియజేశారు. ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించి 40 రోజులు గడవక ముందే ఇలా జరగడం ఆవేదనకు గురి చేసిందన్నారు. నగరాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, స్థానిక కె.నగరపాలెం తెదేపా నేత పోతిన అప్పలరాజు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నాగవంశం డైరెక్టర్‌కి సత్కారం

తగరపువలస, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన స్థానిక జనసేన నేత అప్పికొండ అనంత్‌కుమార్‌ని ఆ సంఘం నేతలు సత్కరించారు. విజయవాడలో ఆదివారం జరిగిన నాగవంశం సమారాధన కార్యక్రమంలో కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ ఎరుబోతు రమణారావు, తదితరులు జ్ఞాపికను అందించారు.

వైభవంగా సహస్రనామార్చన

సింహచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి సన్నిధిలో సోమవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు.

నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులు

భోళాశంకరుడికి భక్తజన నీరాజనం

మెట్టమీదపాలెంలో..

భీమిలిలో..

కార్తిక మాసం చివరి వారాన్ని పురస్కరించుకుని సోమవారం శివాలయాలు భక్తజన సందోహంగా మారాయి. వేకువజాము నుంచి భక్తులు శివాలయాలకు చేరుకుని పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు పరమేశ్వరుడికి పంచామృతాభిషేకాలు, అర్చనలు చేశారు. మహిళలు ధ్వజస్తంభాలు, రావిచెట్ల వద్ద దీపారాధనలు చేశారు. – న్యూస్‌టుడే బృందం

సింహగిరిపై భక్తుల అభిషేకాలు

కొమ్మాది వైఎస్ఆర్‌కాలనీలో..

దీపాలు వెలిగిస్తున్న భక్తులు

వైభవంగా రాధా మదన్‌మోహన్ స్వామి పల్లకి సేవ

ఆనందపురం, న్యూస్‌టుడే: గంభీరం ఐఐఎం రోడ్డులోని శ్రీరాధామదన్‌మోహన్ స్వామి ఆలయంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో స్వామి వారి పల్లకి సేవ వైభవంగా సోమవారం నిర్వహించారు. ఆలయంలో సంధ్యా హారతి, తులసి హారతి చేపట్టారు. అనంతరం లక్ష దీపోత్సవంలో భక్తులు దీపాలు వెలిగించారు.

ఆలయాలకు సిమెంట్ బెంచీల వితరణ

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: రంగూరి కన్నారావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిట్టివలస, తగరపువలస ప్రాంతాల్లోని పలు దేవాలయాలకు 20 సిమెంట్ బెంచీలను వితరణగా ఇచ్చారు. ట్రస్ట్ ఛైర్మన్ రంగూరి సీతారామదొర ఆయా ఆలయ కమిటీల నిర్వాహకులకు సోమవారం వీటిని అందించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణం

అడివివరం (సింహచలం), న్యూస్‌టుడే: అడివివరం గ్రామంలో ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. గోపాలపట్నం సీఐ ఎల్ సన్యాసినాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అడివివరం - శొంఠ్యాం రహదారిలోని లండగరువు వద్ద గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందినట్లు స్థానికులు సాయంత్రం 5 గంటల సమయంలో గుర్తించారు. గోపాలపట్నం ఏఎస్ఐ డీఎస్ఎన్ రాజు సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి జేబులోని చరవాణి, ఆధార్ కార్డు ఆధారంగా ఆరిలోవ దరి వివేకానందనగర్‌కు చెందిన జరజాపు వెంకట జయకుమార్ (55)గా గుర్తించారు. బలవన్మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తామని వివరించారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ఎండాడ, న్యూస్‌టుడే: ఎండాడలో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, ఏకరూప దుస్తులు వార్డు కార్పొరేటర్ ఎల్.అప్పారావు, తెదేపా, జనసేన వార్డు అధ్యక్షులు సీహెచ్ సన్యాసిరావు, శాఖరి శ్రీనివాస్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు దొరబాబు, వీర్రాజు, అప్పలస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తులు అందజేస్తున్న కూటమి నాయకులు

సీహెచ్‌సీలో దివ్యాంగులకు సదరం శిబిరం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: దివ్యాంగులకు అంగవైకల్యాన్ని నిర్ధారించేందుకు నిర్వహించే పరీక్షల నిమిత్తం భీమిలి సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ)లో సోమవారం సదరం వైద్య శిబిరం నిర్వహించారు. కేజీహెచ్ నుంచి విచ్చేసిన ఆర్థోపిడీషియన్ డా.కృష్ణమూర్తి తన సిబ్బందితో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్షలు చేశారు. ప్రతీ సోమవారం సీహెచ్‌సీలో నిర్వహించే సదరం వైద్య శిబిరంలో పరీక్షల కోసం వార్డు, గ్రామ సచివాలయాల్లో స్లాట్లను బుక్ చేసుకోవాలని భీమిలి సీహెచ్‌సీ వైద్య పర్యవేక్షక అధికారి డా.ఎం.ఫణికుమార్ సూచించారు.

భీమిలి సీహెచ్‌సీలో పరీక్షిస్తున్న వైద్యులు

సదరం స్లాట్స్ బుకింగ్ పూర్తి

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలో సదరం స్లాట్స్ బుకింగ్ ఓపెన్ అయిన కొద్దిసేపటికే పూర్తయ్యాయి. సోమవారం ఉదయానికి అన్ని కేటగిరీల్లోనూ ఖాళీలు పూర్తి అయిపోయాయి. దీంతో శనివారం సర్వర్ సమస్యతో సోమవారానికి నిరీక్షించిన పలువురు తమకు స్లాట్స్ లభించక తీవ్ర నిరాశ చెందారు. ఇప్పటికే వెయిటింగ్ లిస్టులు భారీగా ఉండడం, కొత్త పింఛన్లు, ఇతరత్రా ప్రయోజనాల లబ్ధికి సదరం సర్టిఫికేట్ అనివార్యం కావడంతో స్లాట్స్ బుకింగ్ హాట్‌కేకుల్లా అయిపోయాయి. లోకోమోటార్, ఆర్థో, నేత్ర, వినికిడి సమస్యలు, మానసిక వైకల్యం, మానసిక రుగ్మత కేటగిరీలో పరీక్షలకు జిల్లాలోని వివిధ ఆసుపత్రులను కేటాయించారు. కేజీహెచ్, ఆరిలోవ విమ్స్, అగనంపూడి ఏరియా ఆస్పత్రి, భీమిలి, పెందుర్తి, గోపాలపట్నం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో లోకోమోటారు, ఆర్థో సమస్యలున్నవారికి.. పెదవాల్తేరులోని ప్రభుత్వ చెవి, ముక్కు, గొంతు ఆస్పత్రి (ఈఎన్‌టీ) ఇయరింగ్ ఇంపెయిమెంట్ వారికి.. ప్రభుత్వ మానసిక ఆస్పత్రిలో మానసిక వైకల్యం, రుగ్మతల కేటగిరీ వారికి, సత్యం కూడలి సమీప ప్రాంతీయ కంటి ఆస్పత్రిలో నేత్ర సమస్యలున్న వారికి స్లాట్స్ కేటాయించారు. అన్ని ఆసుపత్రుల్లోనూ వెబ్‌సైట్ ఓపెన్ అయిన కొద్దిసేపటికే స్లాట్స్ అయిపోవడంతో కొందరు పొరుగు జిల్లాల్లో స్లాట్స్ బుక్‌చేసుకోవడం గమనార్హం.

20వ వర్ధంతి



మంచికి మారుపేరుగా నిలిచి,
మా అందరి హృదయాలలో చెరగని
ముద్ర వేసిన మీరు దైవసన్నిధికి చేరి నేటికి
20సం॥రాలు గడిచినను మీ మధురస్మృతులు,
జ్ఞాపకాలు మా మదిలో పదిలం. మీ పవిత్ర
ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని
ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో... మీ..

కీ॥శే॥ పాలవలస చిరంజీవి గారు
Ex. ZPTC, పాలవలస గ్రామం
ఆనందపురం మండలం
మరణం: 18-11-2005

కుమారుడు : Dr. పాలవలస శ్రీనివాసరావు
M.Tech. Ph.D, 9704950954
కోడలు : సులోచన, M.Tech.
భార్య : కీ॥శే॥ పాలవలస శారదాబాయి, మాజీ సర్పంచ్

కుమార్తెలు : అల్లుళ్లు
గెద్ద సుగుణ : భాస్కరరావు (టీచర్)
బొంటుపల్లి ఇందిర : శ్రీనివాసరావు
తమ్ముడు : మరదలు
పాలవలస పార్థసారథి : కృష్ణవేణి

వియ్యంకుడు : కీ॥శే॥ మోపాడ కృష్ణమూర్తి, Ex. MPP, డెంకాడ మండలం
వియ్యపురాలు : మోపాడ లక్ష్మి, సర్పంచ్, బొడ్డువలస

మనుమడు: యక్షిత్ కృష్ణ చిరంజీవి
మనుమరాళ్లు : శారదా సాన్విత, శార్విన్ కృష్ణమూర్తి, మేనక, శైలజా, లిఖిత, తులసి

(c) eenadu

విశాఖ తూర్పు

నేడు అఖండ తాండవం గీతం విడుదల

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: జగదాంబ థియేటర్‌లో మంగళవారం అఖండ తాండవం పాటను విడుదల చేయడానికి హీరో నందమూరి బాలకృష్ణ వస్తున్నందున అభిమానులంతా తరలి రావాలని సిటీవైడ్ నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు కాళ్ల శంకర్ కోరారు. సోమవారం ఎంవీపీకాలనీలోని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యాలయ ఆవరణలో ఆయన మాట్లాడారు. మంగళవారం సాయంత్రం 4గంటల నుంచి జగదాంబ థియేటర్ వద్ద కార్యక్రమాలు ఉంటాయని, బాలకృష్ణతో పాటు చిత్ర యూనిట్ హాజరవుతుందని పేర్కొన్నారు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: చినవాల్తేరు సీబీఐ డౌన్లో చెత్త పేరుకుపోయింది. దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. – రమేష్, చినవాల్తేరు ✓: సిబ్బందితో చెత్తను తొలగిస్తాం. – గోవింద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు పైనాపిల్‌కాలనీ జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహ సముదాయం వద్ద కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగునీరు నిలిచిపోతోంది. – బి.చంటి, పైనాపిల్ కాలనీ ✓: సిబ్బందితో కాలువల్లో పూడిక తీయిస్తాం. – ఆర్.రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 23వ వార్డు మద్దిలపాలెం, చైతన్యనగర్ ప్రాంతాల్లోని కాలువల్లో పూడికలు తొలగించడంలేదు. దోమలు వృద్ధి చెంది ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయి. – మహేష్, చైతన్యనగర్. ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: పెదగదిలి నుంచి విమ్స్ ఆసుపత్రికి వెళ్లే సర్వీసురోడ్డులో తారు కరిగిపోయి కంకర తేలింది. వాహనచోదకులు పట్టుతప్పి పడిపోతున్నారు. – సియ్యాద్రి శ్రీనివాసరావు, పెదగదిలి ✓: నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించాం. అనుమతులు రాగానే రోడ్డు వేస్తాం. – వెంకటరావు, ఏఈ

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: పాతడెయిరీఫారం కూడలి నుంచి ఇందిరానగర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న ప్రధాన గెడ్డలో పందులు గుంపులుగా తిరుగుతున్నాయి. వీధులు, ఇళ్లల్లోకి కూడా వచ్చేస్తున్నాయి. – సౌజన్య, ఇందిరానగర్ ✓: పందుల పెంపకందార్లతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. – డాక్టర్ రాజా రవికుమార్, పశుసంవర్ధక అధికారి

స్పందనకు వందనం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఎంవీపీ కాలనీ అప్పూఘర్ నుంచి మెడికవర్ ఆసుపత్రి వరకు కొండ చివరి భాగంలో ఇటీవల దోమలు వృద్ధి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'ఈనాడు మేమున్నాం మీకు తోడు'గా దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సోమవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి మలేరియా అధికారి బోయిన శ్రీనివాస్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సిబ్బంది కాలువల్లో ద్రావణం పిచికారీ చేయడంతోపాటు వీధుల్లో ఫాగింగ్ చేశారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 22వ వార్డు సూర్యతేజనగర్, సిద్ధార్థనగర్ ప్రాంతాల్లోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోతున్నాయని సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ స్పందించారు. వెంటనే సిబ్బంది చేత కాలువల్లో పూడిక తీయించారు.

శ్వాసకోశ వ్యాధులకు ఆధునిక చికిత్స

★ విమ్స్‌లో అందుబాటులో వైద్య సేవలు
★ ఓపీకి పెరుగుతున్న రోగులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

శీతాకాలంలో ఎక్కువ మంది శ్వాసకోశవ్యాధుల బారిన పడుతుంటారు. ముఖ్యంగా ఆస్తమా, దగ్గు, జలుబు వేధిస్తుంటాయి. ఊపిరి సరిగా ఆడకపోవడంతో రాత్రుళ్లు నిద్రపోలేరు. ఒక్కోసారి కాలుష్యం కూడా ఆయా వ్యాధులకు కారణమవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం సరిగా లేని మురికివాడలలోని పేద, మధ్యతరగతి ప్రజలు అధికంగా శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. వీటికి ప్రయివేటు ఆసుపత్రుల్లో రూ.వేలు, రూ.లక్షల్లో వసూలు చేస్తుండగా, హనుమంతువాకలోని విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ(విమ్స్)లో ఉచితంగా అందిస్తున్నారు. దీంతో ఆసుపత్రి ఓపీకి రోగులు పెరుగుతున్నారు.

ఈ వ్యాధులకు చికిత్స..: ఈ విభాగంలో నలుగురు వైద్యులు, 10 మంది సహాయ సిబ్బంది ఉన్నారు. ఇక్కడ ఊపిరితిత్తుల సమస్యలు, దీర్ఘకాలిక దగ్గు, ఆయాసం, ఆస్తమా, సీఓపీడీ, టీబీ, ఊపిరి పీల్చుకోలేకపోవటం, గురక సమస్యలకు చికిత్స అందిస్తున్నారు.

★ **వైద్య పరీక్షలు ఇలా:** ఛాతి ఎక్స్‌రే, కఫం పరీక్ష, రక్త పరీక్షలు, స్పైరోమెట్రి (పల్మనరీ ఫంక్షన్ టెస్ట్), ధమనుల రక్తవాయువు పరీక్ష, పల్స్ ఆక్సీమెట్రీ, ఈసీజీ, సీటీ స్కాన్, ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్ష.

శ్వాసకోశవ్యాధుల విభాగంలో చికిత్స పొందుతున్న రోగులు

★ **నిర్లక్ష్య ధోరణి తగదు:** నిరంతరం కఫంతో కూడుకున్న దగ్గు, ఛాతిలో నొప్పి, జ్వరం, నీరసం ఉంటే వెంటనే వైద్యుడ్ని సంప్రదించాలి. ప్రారంభ దశలో వస్తే మందులు వాడితే తగ్గిపోతుంది. లేదంటే న్యూమోనియా తరువాత టీబీగా మారొచ్చు. శీతాకాలం వచ్చినందున దగ్గు, ఆయాసం, కాలానుగుణ వ్యాధులు సహజంగా వస్తుంటాయి. అలాగని నిర్లక్ష్య ధోరణితో ఉండకుండా వైద్యుల సలహా తీసుకోవాలి. – డాక్టర్ వెంకటేష్, ఊపిరితిత్తుల వైద్యులు, విమ్స్

ఓపీ(అవుట్‌పేషెంట్), ఐపీ(ఇన్ పేషెంట్) వివరాలు :

నెల	ఓపీ	ఐపీ రోగులు
జులై	581	47
ఆగస్టు	487	44
సెప్టెంబర్	614	48

★ **రోగులకు మెరుగైన వైద్య సేవలు:** కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఛాతివైద్యం చాలా ఖర్చుతో కూడుకుని ఉంటుంది. విమ్స్‌లో పూర్తి ఉచితంగా అందిస్తున్నాం. ముఖ్యంగా పేద, మధ్య తరగతి వర్గాలను దృష్టిలో ఉంచుకుని వైద్య పరీక్షల నుంచి మందుల వరకు ఉచితంగా అందిస్తున్నాం. నవంబరు అంతా శ్వాసకోశవ్యాధుల అవగాహన నెలగా పరిగణించి వైద్యబృందం, సిబ్బందితో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. – డాక్టర్ రాంబాబు, విమ్స్ డైరెక్టర్

మూర్ఛ వ్యాధిపై నిరంతర వైద్యవిద్య కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, తదితరులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రపంచ మూర్ఛ వ్యాధి దినం పురస్కరించుకొని సోమవారం ప్రభుత్వ మానసిక ఆసుపత్రి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ పరిపాలన విభాగంలో నిరంతర వైద్య విద్య (సి.ఎం.ఇ.) కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేజీహెచ్ న్యూరాలజీ విభాగ వైద్యులు డాక్టర్ పి.గోపి ఈఈజీ వైద్య పరికరం ఉపయోగాలను వివరించారు. ఈ పరికరం ద్వారా బాధితులకు చికిత్స అందించడంపై జూనియర్ వైద్యులు, పీజీలకు అవగాహన కల్పించారు. సింబయాసిస్ అధినేత ఒ.నరేష్‌కుమార్, ప్రభుత్వ మానసిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.రామిరెడ్డి, పిల్లల మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభగల విద్యార్థినులకు ఉపకారవేతనాలు అందజేత

విద్యార్థినులకు ఉపకారవేతనం అందజేస్తున్న దుర్గాప్రసాద్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రతిభ గల పేద విద్యార్థులకు నార్త్ ఆంధ్ర లయన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆర్థిక సాయం అందిస్తోందని సంస్థ మేనేజింగ్ ట్రస్టీ ఎన్.వి.ఎన్.దుర్గాప్రసాద్ తెలిపారు. లయన్స్ కమ్యూనిటీ హాల్లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఇంటర్ చదువుతున్న మామిడి జోత్స్న, బీఎస్సీ చదువుతున్న భావనా సాహితీలకు రూ.25వేల చొప్పున మొత్తం రూ.50వేల ఉపకారవేతనాలు అందజేశారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాక్షినగర్: విమ్స్, కైలాసగిరి సబ్‌స్టేషన్ల పరిధిలోని 11కేవీ ఫీడర్లలో మరమ్మతులు, తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విశాలాక్షినగర్, రెవెన్యూకాలనీ, కైలాసగిరి రోడ్, బీఎన్ఆర్‌నగర్, తోటగరువు, హనుమంతువాక కొండవాలు పరిసర ప్రాంతాలలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-3 ఈపీడీసీఎల్ (ఆపరేషన్) కార్యనిర్వాహక ఇంజినీరు సింహాచలం నాయుడు తెలిపారు.

★ పాతడెయిరీఫారం సబ్‌స్టేషన్‌లో పరిధిలో మరమ్మతుల కారణంగా ఈనెల 19, 20 తేదీల్లో ఆరిలోవ నుంచి ధారపాలెం, దీనదయాళపురం నుంచి హనుమంతువాక కొండవాలు ప్రాంతాలు, రవీంద్రనగర్ నుంచి జోడుగుళ్లపాలెం వరకు ఎంవీపీకాలనీ, వాల్తేరు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో డీఈఈ చంద్రరావు తెలిపారు. ప్రత్యామ్నాయంగా రెండో ఫీడరు నుంచి సరఫరా ఉంటుందని, ఓవర్ లోడ్ అయిన సందర్భంలో మాత్రమే అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సోమవారం ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఆరిలోవ అన్నక్యాంటీన్ దరి వార్డు కార్యాలయంలో జరిగి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెల్లా సునీత పాల్గొని 27 మంది మహిళా కార్మికులకు మూడు చీరలు, రెండు టవళ్లు, 24 మంది పురుషులకు 2 జతల ఏకరూప దుస్తులు, 2 టవళ్ల చొప్పున అందజేశారు. వార్డు తెదేపా అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్.రామారావు, కూటమి నాయకులు వై.సన్యాసిరావు, టి.బాలస్వామి, పి.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తులు అందజేస్తున్న కార్పొరేటర్ సునీత

వెలుగుల్లేని కూడలి..ఆకతాయిల అలజడి



విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదో వార్డు ఎస్ఐజీనగర్ రామాలయం కూడలి లోని హైమాస్ట్ దీపం రోజులుగా వెలగడం లేదు. కూడలి అంధకారంగా మారడంతో గంజాయి పీల్చేవారు, ఆకతాయిలు వీధులలో పార్కింగ్ చేసి ఉన్న వాహనాల విడిభాగాలు, పెట్రోలు చోరీ చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ చీకటి కారణంగా నిందితులను గుర్తించడం కష్టంగా ఉంటోందని వాపోతున్నారు. అధికారులు తక్షణం స్పందించి హైమాస్ట్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దర్పణం

నడకదారులు కనుమరుగు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: హనుమంతువాక నుంచి దీనదయాళపురం వరకు దాదాపు ఐదు కిలోమీటర్ల మేర బీఆర్‌టీఎస్ సేవా మార్గం ఉంది. పక్కనే ఉన్న నడకదారిని పలువురు ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో వాహనాలు ఉంచుతుండగా, కొందరు భవన నిర్మాణ సామగ్రితో నింపేసి పాదచారులు నడిచేందుకు వీలు లేని విధంగా మార్చేశారు. దీంతో పలువురు రోడ్డుపై నడుస్తుండటంతో వాహనాలు ఢీకొట్టి ప్రమాదాలకు గురవుతున్నారు. తక్షణం నడకదారిలో ఆక్రమణలు తొలగించాలని ముడసర్లోవ నడక సంఘం ప్రతినిధులు కోరుతున్నారు.

హనుమంతువాక చర్చి పక్కన నడకదారిలో ఆక్రమణలు

గుంతల దారిలో వెతలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు డాక్టర్స్ కాలనీలోని రామ్‌రాజ్‌పార్కు వైపు వెళ్లే 100 అడుగుల రహదారి గుంతలతో నిండిపోయింది. ఇటీవల భారీ వర్షాలకు గుంతలు మరింత పెద్దవయ్యాయి. ఆరు నెలలుగా వాహనదారులు ఇబ్బందులు పడుతునే రాకపోకలు సాగిస్తున్నారు. ఇక్కడ వీధి దీపాలు లేకపోవడంతో రాత్రుళ్లు గుంతలు కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

అమృత్ భారత్ రైలు వారానికి మూడు రోజులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ఉధ్నా-(బ్రహ్మపుర-ఉధ్నా)(19021/22) అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ వారానికి మూడు రోజులు నడిచేలా మార్పు చేసినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఉధ్నా-బ్రహ్మపుర రైలు ఈనెల 19 నుంచి ఆది, బుధ, శుక్రవారాల్లో, బ్రహ్మపుర-ఉధ్నా రైలు ఈనెల 20 నుంచి ప్రతి సోమ, గురు, శనివారాల్లో నడుస్తుందన్నారు. ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు.

మూడు కార్లు ఢీ..తప్పిన పెద్ద ప్రమాదం

ప్రమాద దృశ్యం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: జూపార్కు రహదారిలో సోమవారం మూడు కార్లు ఢీకొన్నాయి. ఆరిలోవ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం సాయంత్రం ఎండాడ నుంచి జూపార్కు మీదుగా నగరంలోకి ఓ కారు వస్తుండగా కుక్క అడ్డురావడంతో డ్రైవర్ హఠాత్తుగా వేగం తగ్గించాడు. దీన్ని గమనించి వెనుక వస్తున్న కారు డ్రైవర్ కూడా వేగం తగ్గించాడు. కానీ దాని వెనుక వచ్చే కారు డ్రైవర్ వేగాన్ని నియంత్రించలేక ఢీకొట్టాడు. దీంతో నెమ్మదిగా వెళ్తున్న కారు దూసుకెళ్లి ముందున్న కారును ఢీకొట్టింది. దీంతో మూడు వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

తేజ్‌భరత్‌కు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఈవో

ర్యాలి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: ర్యాలి జగన్మోహిని కేశవస్వామివారి నిత్యాన్నదాన ట్రస్టుకు వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్. తేజ్‌భరత్ (ఐఏఎస్) రూ.1,00,001 విరాళాన్ని సోమవారం సమర్పించారు. తొలుతగా ఈయన స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేషవస్త్రాలు కప్పి ఆశీర్వచనం గావించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈవో బీవీ రమణమూర్తి స్వామి వారి జ్ఞాపిక బహూకరించారు.

సోమాయ.. సదాశివాయ..

ఆదర్శనగర్ శివాలయంలో జ్ఞానలింగేశ్వరుడు..

పీతలవానిపాలెంలో శివలింగానికి అలంకరణ

పెదవాల్తేరు కాశీవిశ్వేశ్వరాలయంలో..

కైలాస్‌నగర్‌లోని గౌరీశంకర స్వామి..

రవీంద్రనగర్ కొండపై విశ్వేశ్వరునికి జలాభిషేకం

పైనాపిల్‌కాలనీలో కాశీవిశ్వేశ్వర స్వామి..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కార్తికమాసం నాలుగో సోమవారం సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఎంవీపీకాలనీ పార్వతీ ముక్తేశ్వర ఆలయంలో భక్తులు స్వయంగా శివలింగాలకు అభిషేకాలు చేశారు. వెంకోజీపాలెం శ్రీగౌరీజ్ఞానలింగేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఆయన సతీమణి సుజన అభిషేకాలు చేశారు. సాయంత్రం ధ్వజ స్తంభం వద్ద ఆకాశ దీపం వెలిగించారు. ఇసుకతోట, పీతలవానిపాలెం, హెచ్‌బీకాలనీ శివాలయాలు, మద్దిలపాలెం ఉమామహేశ్వర పంచాయతన ఆలయంలో భక్తులు క్షీరాభిషేకాలు, పూజలు చేశారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఆదర్శనగర్ శివాలయంలో జలాభిషేకం, అన్నదానం నిర్వహించారు. రవీంద్రనగర్ చివరి బస్టాపు వద్ద కొండపై గల విశ్వేశ్వరస్వామికి విభూది, కుంకుమార్చన, క్షీరాభిషేకం చేశారు. గ్రామీణ తహసీల్దారు కార్యాలయం ఎదురుగా గల శివాలయంలో దీపారాధన, కైలాసగిరి కూడలిలోని కైలాసగిరేశ్వరస్వామికి రుద్రాభిషేకం, హనుమంతువాక రామలింగేశ్వర స్వామికి బిల్వార్చన, లింగాష్టక పారాయణం, విశాలాక్షినగర్ శివాలయంలో ఆకాశ దీపారాధన నిర్వహించారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: 11వ వార్డు కైలాస్‌నగర్ కొండపై ఉన్న గౌరీశంకర ఆలయంలో ఉదయం 4 గంటల నుంచి అభిషేకాలు చేసినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ బి.సూర్యనారాయణ తెలిపారు. పెదగదిలి అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో సామూహిక రుద్రాభిషేకాలు జరిగాయని అర్చకులు దార్లపూడి లక్ష్మణశాస్త్రి తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించామని శ్రీకృష్ణ యువజన సేవా సంఘం సభ్యులు గొలగాని శ్రీనివాసరావు తెలిపారు.

★ 13వ వార్డు పైనాపిల్‌కాలనీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అభిషేకాలు జరిగాయని అర్చకులు శ్రీనివాస శర్మ తెలిపారు. శివాజీనగర్-2లోని పంచముఖ ద్వాదశ జ్యోతిర్లింగాలయంలో భక్తులు స్వయంగా అభిషేకాలు చేసే అవకాశం కల్పించామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర, కార్పొరేటర్ కె.సునీత తదితరులు పాల్గొన్నారని ఆలయ కమిటీ అధ్యక్షుడు పి.వీర్రాజు తెలిపారు.

శివాజీనగర్ జ్యోతిర్లింగాలయ ప్రాంగణంలో అన్నదానం

వెంకోజీపాలెం ఆలయంలో ఎమ్మెల్యే వెలగపూడి దంపతుల పూజలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు కాశీవిశ్వేశ్వరాలయంలో అభిషేకాలు, అర్చనలు సాయంత్రం దీపారాధన నిర్వహించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ జ్యోతి, ప్రధాన అర్చకులు కాళీప్రసాద్ తెలిపారు. ఈస్టుపాయింట్ కాలనీ లెండీవనంలోని స్వయంభు శివలింగానికి సోమవారం ఉదయం భక్తులు అభిషేకాలు చేశారు. లాసన్స్‌బేకాలనీలోని అఘానంద ఆశ్రమంలో భక్తులు శివలింగానికి విశేష అభిషేకాలు, అర్చనలు జరిపారు.

కేరళవాసి అదృశ్యం

నవీన్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: కేరళకు చెందిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఎంవీపీ స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎంవీపీ కాలనీ సెకార్-2కు చెందిన డాక్టర్ ఆర్.అప్పారావు ఇంట్లో కేరళకు చెందిన కె.నవీన్ కేర్‌టేకర్‌గా పనిచేసేవాడు. అదే ఇంట్లో ఓ గదిలో ఉంటూ కొన్ని సంవత్సరాలుగా అప్పారావుకు సేవలు చేశాడు. రెండేళ్ల కింద డాక్టర్ అప్పారావు చనిపోయారు. దీంతో నవీన్‌కు పనిలేక, ఆదాయం కోల్పోవడంతో అప్పారావు భార్య రాజభూషణం ధన సహాయంచేసి ఎలక్ట్రికల్ దుకాణం ఏర్పాటు చేయించారు. అయినా సరిపడా ఆదాయం లేకపోవడంతో నవీన్ కనిపించకుండా వెళ్లిపోయాడు. ఈ మేరకు ఇంటి యజమాని రాజభూషణం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో హెచ్‌సీ ఒమ్మి అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చినవాల్తేరుకు చెందిన యువతి..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: యువతి అదృశ్యమైనట్లు మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందిందింది. చినవాల్తేరులో నివాసముంటున్న యువతి (18) ఈనెల 10న ఇంటి నుంచి బయటకు వెళ్లింది. రాత్రయినా ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాల్లో, తెలిసిన వారి ఇళ్లల్లో వెదికినా జాడ లేకపోవడంతో సోమవారం తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ పైడయ్య ఆధ్వర్యంలో హెచ్‌సీ మహేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిర్వాసిత రైతులకు 5సెంట్ల చొప్పున భూమి

ఆరిలోవ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణాపురంలోని నిర్వాసిత రైతులకు 5సెంట్ల చొప్పున ప్రభుత్వ స్థలం అందజేస్తామని విశాఖ రూరల్ తహసీల్దార్ పాల్‌కిరణ్ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం శ్రీకృష్ణాపురం సామాజిక భవనంలో బాధిత రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ముడసర్లోవలో రైల్వే జోన్ కార్యాలయానికి 51 మంది రైతులకు చెందిన 54 ఎకరాలను కేటాయించారన్నారు. ఆయా రైతులకు నష్టపరిహారంగా 5 సెంట్ల చొప్పున ప్రభుత్వ స్థలం ఇచ్చేందుకు నివేదిక పంపుతున్నామని పాల్‌కిరణ్ తెలిపారు. పరిహారం ప్రకటించలేదని నిరసిస్తూ రైల్వేజోన్ నిర్మాణ పనులను శ్రీకృష్ణాపురం రైతులు ఈ ఏడాది మార్చిలో 20 రోజులపాటు అడ్డుకున్నారు. దీంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. అధికారులు స్పందించకపోవడంతో ఏప్రిల్ 12న 'మట్టి పరీక్షలతో సరి' శీర్షికతో 'ఈనాడు' పత్రికలో కథనం ప్రచురితమైంది. దీనికి తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు స్పందించారు. రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసి రైతుల సమస్యలను వివరించారు. న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని నాడు కలెక్టర్ హరేంధిరప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం గ్రామసభలో పరిహారం ప్రకటించారు.

గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దారు పాల్ కిరణ్

జోన్-3 కార్యాలయానికి 14 వినతులు

వినతులు స్వీకరిస్తున్న జెడ్సీ కె.శివప్రసాద్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జోన్-3 కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 14 అర్జీలు రాగా, వాటిలో రెవెన్యూ 2, ప్రజారోగ్యం 3, పట్టణ ప్రణాళిక విభాగం 5, ఇంజినీరింగ్ 3, యూసీడీకి సంబంధించి ఒక వినతి ఉందని అధికారులు తెలిపారు. ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జెడ్సీ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఘనంగా అంబలం పూజ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : హనుమంతువాక విజయదుర్గమ్మ ఆలయప్రాంగణంలో సోమవారం సాయంత్రం అంబలం పూజ ఘనంగా నిర్వహించారు. హనుమంతువాక, విశాలాక్షినగర తదితర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని పూజలు చేశారు. శరణుఘోష, ఆధ్యాత్మిక గీతాలతో భజన నిర్వహించారు. అరటి బోదెలతో పద్దెనిమిది మెట్లు, వేదిక అలంకరించి దీపారాధన చేశారు. పండితులు మావుదూరు సంపత్‌కుమార్ శర్మ అఖండ అయ్యప్పనామ సంకీర్తన నిర్వహించారు. అనంతరం స్వాములకు అల్పాహారం అందించారు.

ఏయూ సమాచారం

ఎండోమెంట్ ఉపన్యాసాలతో విద్యార్థులకు ప్రయోజనం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఆచార్య బి.సర్వేశ్వరరావు షష్ఠి పూర్తి 'ధర్మనిధి ఉపన్యాసం(ఎండోమెంట్ లెక్చర్)' నిర్వహించారు. రాజీవ్‌గాంధీ వర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ పూర్వ ఛాన్సలర్ ఆచార్య కె.సి.రెడ్డి ముఖ్య ఉపన్యాసకులుగా హాజరయ్యారు. అతిథులను ఆర్థికశాస్త్ర విభాగ బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ఆచార్య డి.ఆశాలత పరిచయం చేశారు. అధ్యక్షత వహించిన ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు మాట్లాడుతూ ఇటువంటి విజ్ఞాన ఉపన్యాసాలు విద్యార్థులు, పరిశోధకులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఆచార్యులు బి.ప్రసాదరావును సత్కరించారు. అర్థశాస్త్ర విభాగాధిపతి ఆచార్య బి.లిల్లీ గ్రేస్ యూనస్, తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య బి.ప్రసాదరావును సత్కరిస్తున్న ఆచార్య కె.సి.రెడ్డి, ఆచార్య ఎ.నరసింహారావు తదితరులు

'కట్న నిషేధ' సలహా మండలి సభ్యురాలిగా ఉష

ఉషను అభినందిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న పి.ఉషను జిల్లా స్థాయి కట్న నిషేధ సలహామండలి సభ్యురాలిగా కలెక్టర్ నియమించారు. ఈ మేరకు సోమవారం వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ ఆమెను అభినందించారు. కట్న నిషేధ చట్టం 1961, ఆంధ్రప్రదేశ్ కట్న నిషేధ నియమాలు 1998ను సమర్థవంతంగా అమలు చేయడంలో అధికారులకు సలహా ఇవ్వడానికి, సహాయం చేసే దిశగా సలహా కమిటీ పనిచేస్తుంది. ఉష గత 17ఏళ్లుగా ఏయూ మహిళా అధ్యయన కేంద్రంలో సేవలు అందిస్తున్నారు. ఏయూ మహిళా పరిశోధకుల వసతిగృహం డిప్యూటీ వార్డెన్‌గా, డిపార్టుమెంట్ కమిటీ సభ్యురాలిగా, మహిళా అధ్యయన కేంద్రం బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యురాలిగా పని చేశారు.

(c) eenadu

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

కనకమ్మకు ఎమ్మెల్యే పూజలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు సోమవారం పాతనగరంలోని బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ శోభారాణి ఎమ్మెల్యే దంపతులకు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు

అవినీతి చేయని నాయకులు చాలా తక్కువ: స్పీకర్

పెందుర్తి, న్యూస్‌టుడే: నేటి రాజకీయాల్లో అవినీతి చేయని వారు చాలా తక్కువ మంది ఉన్నారని, మేయర్‌కు ఆ మరక అంటలేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. సోమవారం మేయర్ పీలా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పూర్వం రాజకీయ నాయకులు నిబద్ధతతో ఉండేవారన్నారు. కొందరు నాయకులు పగలు మాతో ఉంటూ రాత్రి మరో పార్టీలో ఉంటున్నారని వ్యాఖ్యానించారు. ఎవరిని నమ్మాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలు నోటుకు ఓటు వేయడమే రాజకీయ నాయకుల అవినీతికి కారణమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నుంచి పింఛన్లు తీసుకుంటున్న వారు సైతం డబ్బులిస్తేగానీ ఓట్లు వేయడం లేదని పేర్కొన్నారు. సహపంక్తి చేసి తన నోటికి ప్లాస్టర్ వేశారన్నారు. రాబోయే తరం యువత రాజకీయాల్లో ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఎన్టీఆర్ కాలం నాటి రాజకీయాలు మళ్లీ రావాలని ఉందని అభిప్రాయపడ్డారు.

వైభవంగా అయ్యప్ప అంబలం పూజ

సీతంపేట, న్యూస్‌టుడే: జీవీఎంసీ 24వ వార్డు నక్కవానిపాలెంలో జోర రవికుమార్, గురుస్వామి ఉన్నికృష్ణ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అయ్యప్పస్వామి అంబలం పూజను వైభవంగా నిర్వహించారు. ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 53వ వార్డు లక్ష్మీనగర్‌లో కాలనీ అయ్యప్ప దీక్షాపరుల ఆధ్వర్యంలో అంబలం పూజను గురుస్వామి ఎస్. కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదిశంకర్ అయ్యప్ప మాలధారణ భక్తులు పాల్గొని పూజలు చేశారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, భక్తులు

రైల్వే సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: రైల్వే రన్నింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఆలిండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం మర్రిపాలెం లోకో క్రూలాబీ ముందు నిరసన చేపట్టారు. యూనియన్ జోనల్ అధ్యక్షుడు ఆర్‌వీఎస్ రావు మాట్లాడుతూ లోకో పైలట్లు, ట్రైన్ మేనేజర్లతో కూడిన రన్నింగ్ సిబ్బందికి కరవు భత్యం 50 శాతం దాటినప్పటికీ అలవెన్స్‌లను పెంచడం లేదన్నారు. అనంతరం ఏడీఆర్ఎం బి.రామారావును కలిసి వినతిపత్రం అందజేశారు. యూనియన్ డివిజనల్ కోఆర్డినేటర్ రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 49వ వార్డు పట్టాభిరెడ్డితోటలోని 43వ/9 విద్యుత్తు స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగడం లేదు. రాత్రుళ్లు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. – ప్రసాద్‌రావు, ✓: సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం. – అర్జున, వీధి దీపాల నిర్వహణ ఏఈ

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: బాలయ్యశాస్త్రి లేఅవుట్ వెలమ భవన్ దరి కాలువలు దెబ్బతినడంతో మురుగు నీరు బయటకు ప్రవహిస్తోంది. – లావణ్య, ✓: పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. – వార్డు సచివాలయం కార్యదర్శి

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు కొంగనగర్ ప్రధాన రహదారిలోని కాలువల్లో పూడికలు తీయకపోవడంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. నివాసితులు విష జ్వరాల బారిన పడుతున్నారు. – ఆర్.శ్రీనివాసరావు ✓: మా సిబ్బందిని పంపించి కాలువలను శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

వీధి దీపాలకు మరమ్మతులు: మురళీనగర్, న్యూస్‌టుడే: మురళీనగర్ సెక్టార్-11 జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల సమీపంలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. దీంతో స్థానికులు పడుతున్న ఇబ్బందులపై ఈనెల 13న 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు సంబంధిత అధికారులు స్పందించారు. తమ సిబ్బందితో మరమ్మతులు చేయించి దీపాలు వెలిగించారు.

దీపాలు వెలగవు.. పనులు కదలవు..

గురుద్వారా, న్యూస్‌టుడే

ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించకపోవడం, అభివృద్ధి పనుల్లో జాప్యంతో నగరవాసులు నానా అవస్థలు పడుతున్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని బాలయ్యశాస్త్రి లేఅవుట్ నుంచి పోర్టు స్టేడియం వెనుకకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగక అంధకారం నెలకొంటోంది. సుమారు పది దీపాల వరకు వెలగకపోవడంతో రాత్రి సమయాల్లో చిమ్మ చీకటిలో ప్రయాణాలు సాగిస్తున్నారు. నరసింహనగర్ నుంచి సీతమ్మధార చేరుకోవడానికి అనుసంధానంగా ఉండే మార్గం కావడంతో ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటుంది. కొద్ది రోజులుగా ఇక్కడ ఇదే దుస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోని పరిస్థితి. కుటుంబ సభ్యులతో ద్విచక్రవాహనాలపై వెళ్లే వారంతా ఎలాంటి ప్రమాదాలు సంభవిస్తాయోనని భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా స్పందించి దీపాలు వెలిగేలా చూడాలని కోరుతున్నారు.

చీకటిగా ఉన్న పోర్టు స్టేడియం రహదారి

టీపీటీ కాలనీలో సగంలో నిలిచిపోయిన కల్వర్టు

★ టీపీటీకాలనీ లక్ష్మీగోపాల్ పక్కన కల్వర్టు పనుల్లో జాప్యంతో వాహన చోదకులకు ఇక్కట్లు తప్పడం లేదు. జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణ లోపంతో పనులు మందకొడిగా సాగుతున్నాయి. కల్వర్టు శిథిలావస్థకు గురి కావడంతో కొత్త నిర్మాణ పనులు చేపడుతున్నారు. దీంతో అటుగా రాకపోకలకు వీలు లేక స్థానికులు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. మట్టి, నిర్మాణ సామగ్రి రోడ్డుకు అడ్డంగా వేయడంతో కనీసం పాదచారులు అవతలి వైపునకు వెళ్లడానికి వీలుకాని పరిస్థితి. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో రోజులు కొద్దీ ప్రయాణాలు నిలిపేస్తే ఎలాగని వారంతా ప్రశ్నిస్తున్నారు. వీలైనంత త్వరగా పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

రచయితల అంతరంగం ఆవిష్కరణ

సీతంపేట, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం(అరసం) ఆధ్వర్యంలో రచయితల అంతరంగం ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించారు. అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్.వి.డి.ఎ.జీ రచించిన అల్లూరి సత్యనారాయణరాజు జీవిత చరిత్రను సాహితీవేత్త డి.వి.సూర్యారావు ఆవిష్కరించారు. అరసం కవి రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ తనపై విప్లవ ప్రజా కవి వంగపండు ప్రసాద్ ప్రభావం ఉందని తాను రచించిన అల్లూరి గేయాలను ఆలపించారు. కథా రచయిత ఎస్.హనుమంతరావు బాల సాహిత్యంపై తన కృషిని వివరించారు. నవలా రచయిత్రి పెబ్బిలి హైమావతి తాను రచించిన నవలల ఇతివృత్తాలను తెలియజేశారు. నాటక రచయిత బి.వి.అప్పారావు విశాఖ నాటక రంగం చరిత్రను వివరించారు.

అల్లూరి సత్యనారాయణరాజు జీవిత చరిత్రను ఆవిష్కరిస్తున్న అతిథులు, అరసం సభ్యులు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్

పీజీఆర్ఎస్‌కు వినతుల వెల్లువ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 102 ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో జోన్-1కు 6, జోన్-2కు 17, జోన్-3కు 14, జోన్-4కు 10, జోన్-5కు 13, జోన్-6కు 15, జోన్-7కు 2, జోన్-8కు 11, ప్రధాన కార్యాలయానికి 14 వినతులు అందాయి. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ కేతన్‌గార్గ్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా నగరంలో చేపడుతున్న నిర్మాణాలకు సంబంధించి ఖాళీ స్థలాల పన్ను బకాయిలు వసూలు చేయాలని 22వ వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ కోరారు.

జీవీఎంసీ కమిషనర్‌కు సత్కారం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: భాగస్వామ్య సదస్సు కోసం చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయించడంలో కృషి చేసిన కమిషనర్ కేతన్‌గార్గ్‌ను అధికారులు అభినందించారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. కమిషనర్ మాట్లాడుతూ అధికారులంతా సహకరించడంతో, పనులు త్వరగా పూర్తిచేయగలిగామని, ఎలాంటి ఇబ్బందుల్లేకుండా భాగస్వామ్య సదస్సు విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఏడీసీలు ఎస్ఎస్ వర్మ, డీవీ రమణమూర్తి, ప్రధాన ఇంజినీరు సత్యనారాయణరాజు, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకర్, ఉద్యానవన విభాగం సంచాలకుడు దామోదరరావు, వ్యయ పరిశీలకుడు వాసుదేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ కేతన్‌గార్గ్‌ను అభినందిస్తున్న అధికారులు

ఇకనుంచి 'ఉత్తరం'లోనే పీజీఆర్ఎస్

మాధవధార, న్యూస్‌టుడే: ఇక నుంచి ప్రతి సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) ఉత్తరం నియోజకవర్గం జీవీఎంసీ 51వ వార్డు వుడా కాలనీలోని పీ4 కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జోన్-5 జెడ్సీ బి.రాము తెలియజేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. నియోజకవర్గం ప్రజలు జ్ఞానాపురం కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదని, అన్ని విభాగాల అధికారులు ఇక్కడే అందుబాటులో ఉంటారన్నారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు పట్టణ ప్రణాళిక విభాగానికి 3, నీటి విభాగం 1, పబ్లిక్ వర్క్స్ 1 మొత్తం ఐదు ఫిర్యాదులు వచ్చినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఈఈ పద్మావతి, ఆర్.ఓ బాబూరావు, పట్టణ ప్రణాళిక అధికారి ప్రవీణ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న జెడ్సీ బి.రాము

■ **భాగస్వామ్య సదస్సు విజయవంతం**

సీతంపేట, న్యూస్‌టుడే: నగరంలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతమైందని, వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో తీసుకురాలేని పెట్టుబడులు కేవలం 16 నెలల్లోనే కూటమి ప్రభుత్వం తెచ్చి చూపించిందని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ పేర్కొన్నారు. విశాఖ పౌర గ్రంథాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైకాపా హయాంలో తరలిపోయిన పరిశ్రమలు ముఖ్యమంత్రి చంద్రబాబును చూసి మరలా వస్తున్నాయన్నారు. గతంలో వైకాపా దోచుకో దాచుకో నినాదంతో పనిచేసిందని ఆరోపించారు.

■ **పేదలు, అనాథాశ్రమాలకు వితరణ**

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధి సాధించాలని పోర్టు ట్రస్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు పిలుపునిచ్చారు. కైలాసపురం శాంతినగర్ కమ్యూనిటీ హాలులో సోమవారం కళాంజియా ఉద్యమ దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాంజియా సంఘాలు ఏర్పాటు చేసిన పొదుపు సంఘాలన్నీ విజయవంతంగా నడుస్తున్నాయని పేర్కొన్నారు. క్లస్టర్‌లోని 52 గ్రూపుల్లో ఉన్న 750 మంది సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు విరాళంగా అందజేసిన బియ్యం, రేషన్ సరకులను పేదలకు, అనాథ ఆశ్రమానికి విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో శాంతినగర్ గ్రామ నాయకులు దూది నర్సింగరావు, క్లస్టర్ బి.ఓ.డి. జి.వెంకటలక్ష్మి, కె.పరదేశమ్మ, ఎం.హరిని, ఈ.సి.కొండమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

■ **నేడు చిత్రలేఖనం పోటీలు**

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 వాకర్స్ క్లబ్ సభా ప్రాంగణంలో మంగళవారం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నారు. 'మన పర్యావరణాన్ని మనం కాపాడుకుందాం' అనే అంశంపై జరిగే ఈ పోటీల్లో విద్యార్థులందరూ హాజరుకావాలని విజేతలకు బుధవారం సాయంత్రం బహుమతులు అందజేస్తామని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.భానుప్రకాష్, చొల్లంగి ప్రసాదరావు తెలిపారు. మరిన్ని వివరాలకు 7659804633 నెంబరులో సంప్రదించాలన్నారు.

■ **దాత సహాయం.. బోధన గదుల పునరుద్ధరణ..**

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్ర వైద్య కళాశాల(ఏఎంసీ) పూర్వ విద్యార్థి(1990 బ్యాచ్), ఎముకల వైద్య నిపుణుడు డాక్టర్ టి.సోమేశ్, అతని భార్య స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ టీఎస్ఎస్ రమాదేవి, వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో కళాశాల అనాటమీ వైద్య విభాగంలో పునరుద్ధరించిన బోధన గదులు, వాహన పార్కింగ్ షెడ్‌ను ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం సంధ్యాదేవి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల్లో ఉన్న వసతులను ఉపయోగించుకొని క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అనాటమీ విభాగ వైద్యాధికారులు డాక్టర్ రవీంద్ర కిశోర్, డాక్టర్ వాసంతి, డాక్టర్ పద్మ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

గదుల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, ఇతర వైద్యాధికారులు

ప్రజా సంఘాల నిరసన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం పలు సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ★ ఏయూలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియపై జిల్లా న్యాయమూర్తితో విచారణ జరిపించాలని విస్తృత దళిత సంఘాల ఐక్యవేదిక(విదసం) కోరింది. వేదిక రాష్ట్ర కన్వీనరు బూసి వెంకటరావు, భాస్కర్‌రావు, గుడివాడ ప్రసాద్, డి.నిర్మల తదితరులు పాల్గొన్నారు. ★ పని గంటలు పెంచుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు ఆరోపించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన తెలిపారు. ★ భర్త వేధింపుల కారణంగా మృతి చెందిన కంబాల స్వాతికు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మత్స్యకార మహిళలు నిరసన తెలిపారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఇఫ్టూ సభ్యులు

ఆధార్ నవీకరణకు మరో అవకాశం

మాధవధార, న్యూస్‌టుడే

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా ఆధార్ నవీకరణ కోసం ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. సోమవారం నుంచి ఈ నెల 26 వరకు పది రోజులు పాటు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఆధార్ నవీకరణతో పాటు బయోమెట్రిక్ అప్‌డేట్(ఎంబీయూ)కు చర్యలు చేపట్టింది. నియోజకవర్గంలో 9 ప్రైవేటు పాఠశాలల్లో ఈ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలియజేశారు. గత నెలలో 8 రోజులు పాటు నవీకరణ చేపట్టారు. 850 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఇంకా వెయ్యి మంది వరకు పెండింగ్‌లో ఉన్నారని వారి కోసం మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో చిన్నారులు ఎక్కువ మంది ఉండటం వల్ల ముందుగా ఆయా పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సమాచారం ఆధారంగా తర్వాత వారి కోసం శిబిరాలు నిర్వహిస్తామని అధికారులు తెలియజేశారు.

విద్యార్థుల వివరాలను నమోదు చేస్తున్న సిబ్బంది

★ **ఉత్తరం నియోజకవర్గంలోని ఈ పాఠశాలల్లో:** సీతమ్మధార వద్ద ఉన్న ఎస్ఎఫ్ఎస్, లిటిల్ ఏంజెల్స్, కె.కె.ఆర్ గౌతమ్, శ్రీ భావన నికేతన్ విద్యా, శ్రీ విశ్వ హైస్కూల్, టినీటాయ్స్ స్కూల్, ద్వారకానగర్ వద్ద ఉన్న పోలాక్స్, అక్కయ్యపాలెం వద్ద ఉన్న పెన్, ఎన్‌జీజీఓఎస్ కాలనీలోని నారాయణ పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు.

కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులకు పరామర్శ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేజీహెచ్ పిల్లల వార్డులో చికిత్స పొందుతున్న గిరిజన ప్రాంత చిన్నారులను జెడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎంపీ బొడ్డేటి మాధవి సోమవారం పరామర్శించారు. వారికి మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీ పరిధిలో ఐదుగురు చిన్నారులు మృతి చెందితే ముగ్గురు చనిపోయారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గిరిజనుల కోసం కేజీహెచ్‌లో ఉన్న ఎస్టీ సెల్‌కు బకాయిలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ఐటీడీఏల నుంచి క్రమం తప్పకుండా నిధులు చెల్లించి గిరిజన పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

పిల్లలను పరామర్శిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎంపీ బొడ్డేటి మాధవి

కలెక్టర్‌తో మర్యాదపూర్వక కలయిక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ డ్రైవర్ల కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీకు కొత్తగా ఎన్నికైన ప్రతినిధులు సోమవారం కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను కలిశారు. సొసైటీ అధ్యక్షుడు దాసరి వెంకటరావు, ఉపాధ్యక్షుడు జగదీశ్వరరావు, కార్యదర్శి శేషసాయిరాజు, డైరెక్టర్లు పైడిరాజు, ఉమామహేశ్వరరావు, ఈశ్వరరావు, ఎన్.రాజా, సి.ఈశ్వరరావు, అత్తిలి వెంకట శ్రీనివాసరావు, కె.రామారావు కలిసి సొసైటీ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం తరపున సహకారం అందించాలని కోరారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డ్రైవర్ల హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రతినిధులు

భక్తులకు అసౌకర్యం లేకుండా చూడండి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరంలోని బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆలయ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అమ్మవారి ఆలయానికి వెళ్లిన ఆయన క్యూలైన్లు, దర్శనాలు, ప్రసాదాల వితరణ, విక్రయ కేంద్రాల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలన్నారు. సమావేశంలో ఈవో కె.శోభారాణి, ఈఈ సీహెచ్.వి.రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, చిత్రంలో ఈఓ శోభారాణి, ఈఈ రమణ

ఘనంగా మహిళా డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాలు సోమవారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆర్.మంజుల రుద్రాక్ష, నాగమల్లి, లక్ష్మణ ఫలం, హనుమాన్ ఫలం తదితర మొక్కలను నాటారు. అధ్యాపకులు నివేదిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాల ప్రభావంపై అవగాహన

మురళీనగర్, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాలకు పిల్లలు ఎక్కువగా ప్రభావితమవుతున్నారని దీనివల్ల వారి భవిష్యత్తుకు ముప్పు వాటిల్లుతోందని భీష్మ కళాశాల అధ్యాపకురాలు పి.కృష్ణవేణి పేర్కొన్నారు. విద్యార్థులకు పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానం లభిస్తుందని, ప్రతిరోజు పిల్లలు కొంత సమయం గ్రంథాలయానికి వెళ్లేలా అలవాటు చేయాలన్నారు. మురళీనగర్ శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు సామాజిక మాధ్యమాల ప్రభావంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సిద్ధార్థ పాఠశాల ఉపాధ్యాయిని ఎస్.శశికళ, విశ్రాంత ఉపాధ్యాయులు జి.ఎస్.ఎన్.మూర్తి, గ్రంథాలయ అధికారిణి వై.పద్మజ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

దేశం గర్వించే క్రీడాకారులుగా ఎదగాలి

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: దేశం గర్వించే క్రీడాకారులుగా తయారవ్వాలని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు సూచించారు. సోమవారం పోర్టు స్టేడియంలోని భారత క్రీడాప్రాధికార సంస్థ (సాయ్) సెంటరులో జరిగిన క్రీడాకారులకు కిట్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. ఇక్కడ చేరిన క్రీడాకారులు ఎందరో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించారన్నారు. ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ క్రీడాకారులంతా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.

యోగేశ్వరాయ.. నమశ్శివాయ..

కార్తిక మాసం చివరి సోమవారం కావడంతో ఉత్తరం, దక్షిణం నియోజకవర్గంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం ఆలయ ధ్వజస్తంభాల వద్ద దీపారాధన చేశారు. పలు ఆలయాల వద్ద అన్నసమారాధనలు, భక్తి గీతాలాపన, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. మురళీనగర్ ఉమారామలింగేశ్వర ఆలయానికి హైకోర్టు న్యాయవాది ఏ.వేణుగోపాలకృష్ణ, రాధ దంపతులు రూ.2 లక్షలు విలువచేసే బంగారు శివనామాన్ని అందజేశారు. – న్యూస్‌టుడే, మాధవధార, జగదాంబకూడలి, అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, మురళీనగర్

మురళీనగర్ ఉమారామలింగేశ్వరుడి ఆలయ ప్రతినిధులకు బంగారు శివనామాన్ని అందజేస్తున్న న్యాయవాది వేణుగోపాలకృష్ణ, రాధ దంపతులు

రెడ్డికంచరపాలెం ఉమారామలింగేశ్వరాలయంలో..

ఉజ్జయిని మహంకాళి అలంకరణలో గాంధీనగర్‌లోని స్ఫటిక లింగం

గణేశ్‌నగర్‌లోని పంచాయతన ఆలయంలో..

రైల్వేన్యూకాలనీ ఉమా నీలకంఠేశ్వరుడి సన్నిధిలో..

రాష్ట్రస్థాయి రోల్‌బాల్ పోటీలకు ఎంపిక

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 వైశాఖి స్పోర్ట్స్ పార్కులో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న విశాఖ ఓపెన్ జిల్లా స్పీడ్ స్కేటింగ్, రోల్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను వైశాఖి స్పోర్ట్స్ పార్కు అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వరప్రసాద్, సూర్య నారాయణరాజు అభినందించారు. రోల్‌బాల్ రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్‌రెడ్డి, విశాఖ రోల్‌బాల్ జిల్లా కార్యదర్శి తోట లలితప్రియ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఒత్తిడి, పనిభారం తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఆర్ఎం బి.అప్పలనాయుడును ఏపీపీటీడీ ఎన్ఎంయూఏ జిల్లా కార్యదర్శి శివాజీ కోరారు. ఆర్ఎం కార్యాలయంలో సోమవారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. జోనల్ మాజీ కార్యదర్శి ఎంవీఆర్ మూర్తి, నాయకులు కేఎస్ఎన్‌మూర్తి, ఆర్ వసంతరావు, ఎస్ఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ పరిశీలన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: అన్న క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. సోమవారం ఆయన పాతనగరంలోని కేజీహెచ్ వద్దనున్న అన్న క్యాంటీన్ పరిశీలించారు. సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపట్ల ఆరా తీశారు. భోజనాలు చేస్తున్నవారు సేవలు, రుచిపై సంతృప్తి వ్యక్తం చేశారు. జెడ్సీ మల్లయ్యానాయుడు, ఏపీడీ పద్మావతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

మాకు ప్రేమానురాగాలు పంచిన అమృతమూర్తి, కుటుంబ శ్రేయస్సు కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయులు మీరు. మా మనస్సులో మీ స్థానం చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ....

భార్య: కల్లేపల్లి అరుణ

కుమార్తెలు: K. మృదుల, K. మౌనిక

అల్లుడు: T. సింహాచలం,

మనుమడు: T. జయాన్స్

మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

కీ॥శే॥ కల్లేపల్లి మధుసూదనరావు గారు

జననం: 10-4-1958, మరణం: 09-11-2025

పెద్దకర్మ: తేది. 19-11-2025న బుధవారం 45-38-62/18, ఫ్లాట్ నెం: 503 S.N. టవర్స్, జగన్నాథపురం, అక్కయ్యపాలెం, మా స్వగృహమందు జరుపబడును.

Ph: 8074131674, 9937189900.

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గోపాలపట్నం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డు ఎల్లపువానిపాలెంలోని సంతోష్‌నగర్‌లో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు సుమారు రూ.20 లక్షల జీవీఎంసీ నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు సోమవారం స్థానిక వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్ చేతుల మీదుగా శంకుస్థాపన పనులు నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తపాలెం పీఏసీఎస్ ఛైర్మన్ బొడ్డేటి విజయ్‌కుమార్, వార్డు జనసేన అధ్యక్షురాలు పి.వేణుమాధవి, తెదేపా నాయకులు గవ్వ భాస్కర్, దాడి సురేశ్, పనుల విభాగం ఏఈ గాయత్రీ పాల్గొన్నారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: కాపుజగ్గరాజుపేట విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఐసీటీ అకాడమీ, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సంయుక్తంగా 'ఫినిషింగ్ స్కూల్ ఫర్ ఎంప్లాయిబిలిటీ' అంశంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచుకోవాలని ఐసీటీ అకాడమీ స్టేట్‌హెడ్ ఎస్.దినకర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఐటీటీ కో-ఆర్డినేటర్ కె.స్వర్ణలత, కళాశాల ప్రిన్సిపల్ బి.అరుంధతి, వైస్ ప్రిన్సిపల్ టి.సంధ్యాకుమారి, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ సెల్ అధికారి డి.మనేంద్రసాయి పాల్గొన్నారు.

'ఉక్కు పరిరక్షణకు కృషిచేస్తున్న కూటమి ప్రభుత్వం'

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే: ఉక్కు కర్మాగారం విషయంలో వైకాపా చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మి వారి ఉచ్చులోకి వామపక్ష సంఘాలు పోతున్నాయని తెదేపా నాయకులు, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం గాజువాకలోని తెదేపా కార్యాలయంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.15వేల కోట్లు ప్యాకేజీ తెచ్చి ఉక్కు పరిరక్షణకు పాటుపడిందన్నారు. టీఎన్‌టీయూసీ నాయకులు విల్లా రామ్మోహన్, సింహాద్రి, అంజిబాబు, సోమునాయుడు, సుబ్బరాజు, పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED GAJUWAKA Branch, Gajuwaka, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. SIMHADRI RAM PRASAD** S/o Late Sadhu Babu by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Visakhapatnam District, Gajuwaka Sub-District, Greater Visakhapatnam Municipal Corporation Area, New Gajuwaka, Ganesh Nagar and Pentaiah Nagar, covered by 87 an extent of 33.37 Sq. yards or 27.681 Sq. meters of site together with ACC shed with plinth area of 300 SFT bearing D. No.9-1-188, assessment No.1086383410 is measured and bounded by:

Measurements: **East wing** : 14.6 feet or 4.450 meters; **South wing** : 14.3 feet + 5.7 feet or 4.358 meters + 1.737 meters; **West wing** : 14.6 feet or 4.450 meters; **North wing** : 14.3 feet + 5.7 feet or 4.358 meters + 1.737 meters

EAST: 3 feet lane; **SOUTH:** Property of P Venkatesh; **WEST:** Vacant site of others; **NORTH:** Property of Y Ratnam

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Seethammadhara,
Visakhapatnam-13.
Visakhapatnam Mobile No.9885166648
Dt.17.11.2025 Mail:sreenivaskoduri@gmail.com

గ్రంథాలయాలు.. విద్యా భాండాగారాలు

వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం గాజువాక శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో చిన్నారులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయాధికారిణి బి.సూర్యకళ పేర్కొన్నారు.

సింధియా, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మల్కాపురం శాఖ గ్రంథాలయంలో సోమవారం బాలలకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి అజయ్‌కుమార్ పర్యవేక్షణలో బాలలకు ప్రకృతి, సామాజిక అంశాలపై చిత్రాలను గీయించారు. అనంతరం వాటిని ప్రదర్శించారు. ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామని వెల్లడించారు.

తాము గీసిన చిత్రాలతో..

సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే

సదరం క్యాంపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: అర్హులైన దివ్యాంగులు సదరం క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. సోమవారం గోపాలపట్నం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో సదరం ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకురాలు సుజాత, అభివృద్ధి కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన

రక్తదానం చేస్తున్న దాతలు

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : సత్యసాయి 100వ జన్మదినోత్సవం పురస్కరించుకొని ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా శ్రీనగర్ భగవాన్ సత్యసాయి మండలి వారు సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. తెదేపా రాష్ట్ర నాయకులు రాజారావు మాట్లాడుతూ.. రక్తదానం చేయడం మంచి అలవాటని, అవకాశం ఉన్న ప్రతీవారు తరచూ రక్తదానం చేయాలన్నారు. దాతలను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు అక్కిన లక్ష్మణరావు, తిరుపతయ్య, సతీశ్, సంఘ ప్రతినిధులు, దాతలు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT SRIKAKULAM
A.S.No.52/2024

Between:-
Dhanala Gurumurthy and others ... Appellants/Petitioner
And:-
The Senior Manager, Vishakhapatnam and others ...Respondents / Defendants
To
RESPONDENT No.5:
1. Dhanala Swapna, W/o. Late Suresh Kumar, aged 34 years, D/o. Kesamsetty EswaraRao, R/o. 1st Lane, P.N.Colony, Srikakulam town and District.
RESPONDENT No.6:
2. Dhanala Srivathsav, S/o. Late Suresh Kumar, being minor, rep mother Dhanala Swapna, R/o. 1st Lane, P.N.Colony, Srikakulam town and District

NOTICE

Please take notice that the above matter stands posted on 10/12/2025 for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honourable court on 10/12/2025 at 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

P.V.RAMANA DAYAL, ADVOCATE
AT SRIKAKULAM Cell: 9849171366.

మహాసభల విజయవంతానికి పిలుపు

ముఠా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న సంఘం గౌరవాధ్యక్షులు జగ్గునాయుడు

మల్కాపురం, న్యూస్‌టుడే : విశాఖలో జరగనున్న అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని సిటూ గౌరవాధ్యక్షులు జగ్గునాయుడు అన్నారు. మారుతి కూడలిలో సోమవారం నిర్వహించిన ఆల్‌సైడ్ ముఠా కార్మికుల జనరల్ బాడీ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హక్కుల సాధనకు సిటూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిటూ అధ్యక్షులు పి.పైడిరాజు, సిటూ మల్కాపురం జోన్ నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, నాయకులు సీహెచ్ రాంబాబు, ఎస్.రామారావు, ఎంఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

హృదయపూర్వక శుభాకాంక్షలు

మా ప్రియమిత్రుడు, శ్రేయోభిలాషి, న్యాయవాది శ్రీ రొయ్యి విశ్వనాధ్ గారు గౌరవ 13వ అదనపు జిల్లా న్యాయస్థానానికి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు

న్యాయవాదులు - గాజువాక

బి.టి.వి. ప్రసాద్, పల్లా శ్రీనివాసరావు, బస అప్పలరెడ్డి, ఈ. గిల్బర్ట్, ఏ.కె. వెంకటేశ్వరరావు (కిరణ్), ఆర్.రేవతి

క్రాంతి ప్రోపర్టీస్ 13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

దేశంలోనే అత్యుత్తమ నగరంగా, వాణిజ్య, ఆర్థిక రాజధానిగా దినదినాభివృద్ధి చెందుతున్న మన విశాఖ మహానగరంలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ... ఎన్నో అద్భుతమైన మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్స్ అందిస్తూ... నమ్మకమైన సేవలకు అసలైన చిరునామాగా నిలిచిన మన క్రాంతి ప్రాపర్టీస్ 14వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసమయాన మా ఖాతాదారులకు, మార్కెటింగ్ మిత్రులకు, యాజమాన్యానికి, ఆఫీస్ సిబ్బందికి

శ్రీ పెగడ చిన్నారావు
క్రాంతి ప్రోపర్టీస్

శంకర్ శ్రీనివాస్ సిద్దా
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (మార్కెటింగ్)
సెల్: 9848265766

13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

ఎన్. సుబ్బారావు	వి. మణికుమార్	వి.వి. రామారావు
పి.వి. రమణయ్య	ఎ. సత్యవేణి	ఎన్. మనోజ్‌కుమార్
వై. ఏడుకొండలు	వై. గాంధి	రావి దేముళ్ళు
ఆర్. పటేశ్వరరావు	సిహెచ్. వీరరాఘవులు	ఎమ్. త్రిపాల్‌రెడ్డి
జి. హరి	ఎన్. వెంకటేశ్వరరావు	పి. అప్పలస్వామి
యస్. ధర్మారావు	నారాయణరావు K.	కె. విశ్వనాధం
జి. నళినాక్షిని	బాబూరావు సిహెచ్	కె.సిహెచ్. వీరన్న
ఎమ్. హరేరాంబాబు	కె. గురునాథ్	జె. మునియ్య
జి. కోటేశ్వరరావు, ప్రదీప్	ఎమ్. విష్ణు	మోహన్

OUR RUNNING VENTURES

SRI KRISHNA GARDENS @ GOLD STAR JUNCTION - KOTHAVALASA — Approved by VMRDA L.P.No. 03/2019 — Spot Registration

Kranthi ENCLAVE @ Maduturu, Atchuthapuram — VMRDA LP No. 02/2021
Kranthi Elite @ JONNADA — VMRDA LP No. 71/2020
VIMALA ENCLAVE @ Desapatrunipalem, Paravada — VMRDA LP No. 103/2021

CONTACT: 98482 65766

KRANTHI PROPERTIES — Promoters • Builders • Developers — H.O. Gajuwaka | C.O. Visakhapatnam | B.O Pendurthi — ISO 9001 : 2008 Certified

క్రాంతి ప్రోపర్టీస్ 13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖ మహానగరంలో అందరి అవసరాలకు అనుగుణంగా ఎన్నో అద్భుత వెంచర్స్ అందిస్తూ... మరిన్ని సరికొత్త వెంచర్స్‌తో 13 వసంతాలు పూర్తి చేసుకొని 14వ వసంతంలోకి అడుగిడుతున్న శుభవేళ మా క్రాంతి ప్రోపర్టీస్ యాజమాన్యానికి, ప్రియమైన ఖాతాదారులకు, మార్కెటింగ్ మిత్రులకు మరియు ఆఫీసు సిబ్బందికి

శ్రీ పెగడ చిన్నారావు — క్రాంతి ప్రోపర్టీస్

N. SAMBASIVA RAO, Executive Director (Mktg), Cell: 9848325982

13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

S. BHASKARA RAO	G. DAMODARA RAO
D. KRISHNA RAO	N. SUBRAHMANYAM
P. RAVI TEJA	K. DEVULLU
RAVINDRA	B. SRINIVAS
M. SRINIVASA RAO	R. RAMAKRISHNA

OUR RUNNING VENTURES — SRI KRISHNA GARDENS — Kranthi ENCLAVE — Kranthi Elite — VIMALA ENCLAVE

CONTACT: 9848325982

KRANTHI PROPERTIES — H.O. Gajuwaka | C.O. Visakhapatnam | B.O Pendurthi

సిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణం వద్దంటూ నిరసన

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : పెదగంట్యాడ పరిసరాల్లో అంబుజా సిమెంటు కర్మాగారం నిర్మాణ ఆలోచన యాజమాన్యం తక్షణమే విరమించుకోవాలని పెదగంట్యాడ స్థానిక అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అయ్యన్నపాలెం కోరాడ హౌసింగ్ బోర్డులో అఖిలపక్ష నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు పులి రమణారెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికే గంగవరం పోర్టు కాలుష్యంతో సతమతమవుతున్నామని.. ఇప్పుడు సిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణం చేపడతామని యాజమాన్యం ముందుకు రావడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు గొందేశి మహేశ్వర రెడ్డి, యెల్లేటి శ్రీనివాసరావు, మొల్లి రమణ, పెంటయ్య రెడ్డి, కుంచారావు, నాయకులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న పెదగంట్యాడ అఖిలపక్ష నాయకులు

కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి పరిధి ప్రశాంతినగర్ సచివాలయం పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు సోమవారం జీవీఎంసీ 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. వార్డు తెదేపా అధ్యక్షుడు కరణం జగదీష్, నాయకులు మాడిశ వెంకటరావు, సింగిడి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

★ అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే: జీవీఎంసీ 66వ వార్డులో సోమవారం పారిశుద్ధ్య కార్మికులకు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ చేశారు. నాయకులు ఈశ్వరరావు, రామకృష్ణారెడ్డి, ఖాజా, సత్యనారాయణ, ఫాజిల్, ఈశ్వరరావు, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

★ ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే : జీవీఎంసీ 88వ వార్డు పరిధిలో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బందికి వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు వస్త్రాలు అందజేశారు. ఏఎంఓహెచ్ డాక్టర్ కిరణ్ కుమార్, శానిటరీ సూపర్‌వైజర్ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్

అండర్‌పాస్ రోడ్డుకు మరమ్మతులు

మరమ్మతు పనులను పర్యవేక్షిస్తున్న తెదేపా నాయకులు

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం రైల్వే అండర్‌పాస్ వద్ద మురుగుకాలువపై రెయిలింగ్ గ్రిల్స్ మరమ్మతులకు వచ్చింది. దీంతో ఇటుగా రాకపోకలు సాగించే చోదకులు ఇబ్బందులు పడ్డారు. దీనిపై 'ఈనాడు'లో పలుమార్లు వార్తలు ప్రచురితమయ్యాయి. స్పందించిన స్థానిక పీఏసీఎస్ ఛైర్మన్ బి.విజయ్‌కుమార్ కాలువపై రెయిలింగ్ గ్రిల్స్ బాగుచేయించారు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు కాలువపై ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను మాయం చేశారు. మళ్లీ సమస్య మొదటికి వచ్చింది. దీంతో అక్కడి కాలువపై ఉన్న గ్రిల్స్‌ను పూర్తిగా తొలగించి మురుగునీరు మళ్లించేలా ఏర్పాట్లు చేసి.. సీసీ రోడ్డు మాదిరిగా మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో బి.విజయ్‌కుమార్, ఐతంశెట్టి గోపీ, దాడి సురేశ్ పాల్గొన్నారు.

పినమడక పాఠశాల అదనపు భవనాల పరిశీలన

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధిలోని పినమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అజినోమోటో బయోఫార్మసీ సంస్థ ప్రతినిధులు సోమవారం సందర్శించారు. సంస్థ జనరల్ డైరెక్టర్ మైకో మోరిసేన, ఫైనాన్స్ హెచ్ ఆర్ అధికారి కెట్సు హైడ్ షైరాయి, సంస్థ ప్రతినిధులు వేన్ బల్లెఫెమ్ క్రిస్టోప్, డీక్రెయిన్ పేట్రిక్‌లు సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన అదనపు భవనాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఎంఈవో జి.శైలజ సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం ఏర్పాటుకు నిధులు కేటాయించాలని ప్రతినిధులను కోరారు. అజినోమెటో ఫార్మసీ ఎండీ వి.వి.రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన అజినోమోటో సంస్థ ప్రతినిధులు

క్రాంతి ప్రోపర్టీస్ 13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ పెగడ చిన్నారావు — క్రాంతి ప్రోపర్టీస్

N. SURYANARAYANA, Executive Director Mktg, Cell: 9848429521

13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

J. BABURAO	Smt. R. PADMA	K. SIVUNNAIDU
B. SATYANARAYANA	S. SATYANARAYANA	L. VENKATESWARA RAO
G.R.K. NAIDU	P. NAGASRINIVASA RAO	A. MOHAN RAO
B. VENKATESWARLU	R. CHANDRASEKHAR	NARENDRA
Smt. J. RAMA	M. RAMARAO	M. PRASADA RAO
CHITTIBABU		

OUR RUNNING VENTURES — SRI KRISHNA GARDENS — Kranthi ENCLAVE — Kranthi Elite — VIMALA ENCLAVE

CONTACT: 98484 29521

KRANTHI PROPERTIES — H.O. Gajuwaka | C.O. Visakhapatnam | B.O Pendurthi

క్రాంతి ప్రోపర్టీస్ 13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కస్టమర్ల అభిరుచి మేరకు, స్మార్ట్‌సిటీ విశాఖలో వివిధ వెంచర్లను రూపొందించి, అనతికాలంలోనే రియల్ ఎస్టేట్ రంగంలో సుస్థిర స్థానం సంపాదించుకున్న క్రాంతి ప్రోపర్టీస్ నేడు 13 వసంతాలు పూర్తి చేసుకొని 14వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా

శ్రీ పెగడ చిన్నారావు — క్రాంతి ప్రోపర్టీస్

K. PADMAJA SRINIVAS, Executive Director (Mktg), Cell: 9963814599

13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

Y. KANAKARAJU	M.V. RAMANA MURTHY	K. VENI SUBBARAO
R. MANIKYALA RAO	JAGGA RAO	AVINASH
B. SRINIVAS PATNAIK	V. JAGADEESH	S. UMA
K. USHA SREE	NAMMI BABURAO	V. SOMI NAIDU
PALLA KAMARAJU	MADHUBABU	Ch. SOMESH
KAYITHA RAMU	V. CHANDRA RAO	M. PRASAD

OUR RUNNING VENTURES — SRI KRISHNA GARDENS — Kranthi ENCLAVE — Kranthi Elite — VIMALA ENCLAVE

CONTACT: 99638 14599

KRANTHI PROPERTIES — H.O. Gajuwaka | C.O. Visakhapatnam | B.O Pendurthi

క్రాంతి ప్రోపర్టీస్ 13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ పెగడ చిన్నారావు — క్రాంతి ప్రోపర్టీస్

B. JAYAPRAKASH, Executive Director (Mktg.), Cell: 9866922889

13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

B. VIJAYA KUMAR	K. MADHAVA RAO
S. RAVIKUMAR	B. UMA MAHESWARA RAO
SURESH KUMAR	VIJAY KUMAR
RAJA	SHANKARA RAO
LAXMANA RAO	DHANUNJAYA RAO

OUR RUNNING VENTURES — SRI KRISHNA GARDENS — Kranthi ENCLAVE — Kranthi Elite — VIMALA ENCLAVE

CONTACT: 98669 22889

KRANTHI PROPERTIES — H.O. Gajuwaka | C.O. Visakhapatnam | B.O Pendurthi

క్రాంతి ప్రోపర్టీస్ 13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ పెగడ చిన్నారావు — క్రాంతి ప్రోపర్టీస్

VURUKUTI SRINIVASA RAO, DIRECTOR, CELL: 9848031672

13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

K. SATYANARAYANA	N. RAMESH
V. SRINIVASA RAO	D. RAMARAO
K. ANANTHA BABU	M.R.K. RANGA RAO
D. NARASINGA RAO	V. PARDHASARADHI
A RAMANA	T. NOOKARAJU
K. GOPI	K.V.S. RAJU

OUR RUNNING VENTURES — SRI KRISHNA GARDENS — Kranthi ENCLAVE — Kranthi Elite — VIMALA ENCLAVE

CONTACT: 98480 31672

KRANTHI PROPERTIES — H.O. Gajuwaka | C.O. Visakhapatnam | B.O Pendurthi

క్రాంతి ప్రోపర్టీస్ 13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ పెగడ చిన్నారావు — క్రాంతి ప్రోపర్టీస్

G. ANURADHA, Executive Director (Mktg), Cell: 9573703736

13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

Smt. S. NAGAMANI	Smt. K.L.N. PADMAVATHI
S. RAGHAVENDRAN	P. RAMANA
B. RAJASEKHAR	R.G. RAJU
MOHAN	THIRUPATHI RAO
Dr. V.V. RAO	SANJAI
HANUMANTHA RAO	CH. PRABAKAR

OUR RUNNING VENTURES — SRI KRISHNA GARDENS — Kranthi ENCLAVE — Kranthi Elite — VIMALA ENCLAVE

CONTACT: 9573703736

KRANTHI PROPERTIES — H.O. Gajuwaka | C.O. Visakhapatnam | B.O Pendurthi

(c) eenadu

అనంతుని దీపోత్సవానికి వేళాయే

కొండపై అనంత పద్మనాభస్వామి ఆలయం

పద్మనాభం, న్యూస్‌టుడే: శ్రీఅనంత పద్మనాభ స్వామివారి కొండ మెట్ల దీపోత్సవానికి పద్మనాభం క్షేత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఈ నెల 19న అశేష భక్తజన సందోహం నడుమ జరపడానికి అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. గతంలో లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు భక్తులు వచ్చే వారు. ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం ఉంది. కొండపైన అనంతుని ఆలయ పునర్నిర్మాణం పూర్తి కావడం, గిరిపైకి ఘాట్ రోడ్డు అందుబాటులోకి రావడంతో ఇటీవల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చే వారి సంఖ్య పెరిగింది. ★ ఉత్సవానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మెట్ల మార్గానికి ఇరువైపులా తుప్పలు తొలగించడం, సున్నాలు వేయడం తదితర పనులు పూర్తయ్యాయి.

★ **ఇలా చేరుకోవచ్చు.:** పద్మనాభం క్షేత్రాన్ని చేరుకోవడానికి రోడ్డు సౌకర్యం ఉంది. విజయనగరం నుంచి పద్మనాభానికి 16 కిలోమీటర్లు. విశాఖ నుంచి వయా సింహాచలం లేదా తగరపువలస మీదుగా పద్మనాభం చేరుకోవచ్చును. విశాఖ కాంప్లెక్స్ నుంచి 45.. సింహాచలం నుంచి 30 కిలోమీటర్ల దూరం ఉంటుంది. తగరపువలస నుంచి 12 కిలోమీటర్లు. ఆనందపురం జంక్షన్ నుంచి బోని మీదుగా చేరుకోవచ్చు. నీళ్ల కుండీల జంక్షన్ నుంచి నేరుగా వెళ్లవచ్చును.

★ **ఉత్సవం ప్రారంభం ఇలా:** అనంతుని దీపోత్సవానికి సంబంధించి పూర్వం గోదావరి జిల్లాలకు చెందిన ద్రాక్షారామం నుంచి యాగం రాజులు వచ్చి గోస్తనీ నదీ తీరాన అనంతుని గిరికి నైరుతి వైపున (ప్రస్తుతం ఇసకలపాలెం గ్రామం వైపు) కార్తిక మాసం నెల రోజులూ, యజ్ఞ, యాగాదులు నిర్వహించేవారు. చివరి రోజైన కార్తిక బహుళ అమావాస్యం సాయంత్రం అనంతుని గిరిపై ఉన్న 1285 మెట్లకు ఇరువైపులా తైల దీపాలు పెట్టి వెలిగించేవారు. కాలక్రమేణా యాగం రాజులు అంతరించడంతో యజ్ఞ, యాగాలతో పాటు దీపోత్సవం నిలిచిపోయింది. స్థానిక భక్త బృందం 1986లో ఈ ఉత్సవాన్ని పునః ప్రారంభించారు. అప్పటి నుంచి నిర్విరామంగా సాగుతూ వస్తోంది.

భక్తిశ్రద్ధలతో కార్తిక సోమవారం పూజలు

బీసీ గేటు వద్ద మంచు శివలింగం

అక్కిరెడ్డిపాలెంలో..

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా గాజువాక పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ శివాలయాల్లో అభిషేకాలు, పూజలు జరిగాయి. నాతయ్యపాలెం కాశీవిశ్వేశ్వర ఆలయంలో, అక్కిరెడ్డిపాలెం ఉమారామలింగేశ్వర ఆలయంలో, షీలానగర్, మింది, నాతయ్యపాలెం, తుంగ్లాం శివాలయాల్లో విశిష్ట పూజలు జరిగాయి. ఉక్కు బీసీ గేటులోని పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరుడి ఆలయంలో ఏర్పాటు చేసిన మంచు శివలింగం భక్తులను ఆకర్షించింది.

21న వరాహ పుష్కరిణిలో పోలి పాడ్యమి వేడుక

సింహాచలం, న్యూస్‌టుడే: పోలి పాడ్యమి పర్వదినం పురస్కరించుకుని ఈ నెల 21న సింహాద్రి అప్పన్న స్వామి వరాహ పుష్కరిణి చెరువు వద్ద ఘనంగా వేడుకలు చేయనున్నట్లు ఈవో ఎన్.సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. చెరువులో దీపాలు విడిచిపెట్టడానికి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు.

నిర్లక్ష్యం మానైంది!

తెలుగు తల్లి ఫైవంతెన సమీపంలోని కార్పొరేషన్ ఆఫీసర్స్ క్వార్టర్స్‌లో కొన్ని భవనాలు శిథిల స్థితికి చేరాయి. నివాసాలపై చెట్లు పెరిగినా తొలగించకపోవడంతో అవి మానులై భవనాలకు ముప్పు తెచ్చాయి. దీంతో కొన్ని ఖాళీ చేశారు. మిగిలిన వాటిలోనూ కొన్నింటి వద్ద ఇదే పరిస్థితి ఉండటంతో నిత్యం బిక్కుబిక్కుమంటున్నారు.

– ఈనాడు, విశాఖపట్నం

గో మాంసం నిల్వపై నిరసన

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం శొంఠ్యాం రెవెన్యూ పరిధి దిబ్బమీదపాలెం గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ మిత్ర మెరైన్ కోల్డ్ స్టోరేజీలో ఆవు మాంసం నిల్వ చేసి...రవాణా చేయడంపై విశ్వహిందూపరిషత్తు ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. ముందస్తు సమాచారంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అక్కడికి చేరుకున్న హైందవ ధార్మిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీని సీజ్ చేశామని చెప్పి ఇంకా కార్యకలాపాలు సాగించడంపై ప్రశ్నించారు. చాలాసేపు వాగ్వాదం తర్వాత లోపల పరిశీలించేందుకు ఐదుగురి సభ్యులకు పోలీసులు అనుమతి ఇచ్చారు. అక్కడ నిల్వకు సంబంధించి సీజ్ చేసినట్లు ఎటువంటి ఆనవాళ్లు లేవని అసహనం వ్యక్తం చేశారు. ఇలానే కొనసాగిస్తే హిందువుల ఆగ్రహాన్ని చూస్తారని హెచ్చరించారు. ★ గేదె మాంసం పేరిట ఆవు, ఎద్దు మాంసం ఉన్నట్లు వచ్చిన నివేదిక ఆధారంగా పశుసంవర్ధక శాఖ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ వాసునాయుడు వెల్లడించారు.

కోల్డ్ స్టోరేజీ ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న హిందూ ధార్మిక సంఘాల సభ్యులు

21న జిల్లాలో పిటీషన్ల కమిటీ పర్యటన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పిటీషన్లపై ఏర్పాటైన శాసన సభ కమిటీ సభ్యులు ఈనెల 21న విశాఖ జిల్లాలో పర్యటించనున్నారని శాసన సభ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో సమావేశమవుతారన్నారు. చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ కమిటీకి సమర్పించిన సమగ్ర భూ సర్వే పిటీషన్లపై చర్చిస్తారన్నారు.

IN THE HONOURABLE COURT OF V ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM
EP 237/2023 in O.S. 925/1997

Between:
1. Smt. Yellajyosula Vijayalakshmi (Died)
2. Yellajyosula Ravi, S/o late Venkata Ratnam
3. Yellajyosula Bhimasankaram S/o late Venkata Ratnam
4. Smt. K.V. Lakshmi D/o late Venkata Ratnam
5. M.Rajeswari W/o Sambasiva Rao
6. Ch. Janaki W/o Ch.V.K.Subbarayudu
..... Decree Holders

And:
1. Bavisetty Lakshmi W/o Narayana Rao
2. Siripurapu Acheyamma W/o late Demudu
3. Barla Narasinga Rao
..... Judgement Debtors

To
J-Dr-1: Bavisetty Lakshmi W/o Narayana Rao, aged 69 Years, Residing at Pedda Waltair, Visakhapatnam

The D.Hrs/Plaintiffs filed the above E.P. against you and other JDRs, for delivery of EP scheduled property to the D.Hrs and put them in the possession thereof. Wherein the Honourable Court ordered Notice to you and posted the matter on 05-12-2025 for your appearance.

Please take notice that you are hereby directed to appear in the above captioned Court either in person or through a properly instructed Advocate on 05-12-2025 at 10.30 a.m. and in default of any such appearance, the matter shall be heard and determined accordingly.

(By Order of the Honourable Court)

B. KUSUMA SREE, Advocate
Door No.9-41-19/5, Neha Enclave, Pithapuram Colony, Maddilapalem, Visakhapatnam-530003. Mobile: 9948165556

క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి

మేయర్ పీలా శ్రీనివాసరావుకు జ్ఞాపిక అందిస్తున్న సభాపతి అయ్యన్నపాత్రుడు, చిత్రంలో ఎమ్మెల్యేలు, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో మేయర్ పీలా శ్రీనివాసరావు ఉన్నత స్థాయికి ఎదిగారని రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మేయర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం పెందుర్తిలోని ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సభాపతి ముఖ్య అతిథిగా హాజరై మేయర్‌తో కేక్ కోయించారు. సుదీర్ఘకాలంగా ఆయన కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కేక్ తినిపించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పశ్చిమ, పెందుర్తి, మాడుగుల ఎమ్మెల్యేలు పీజీవీఆర్ నాయుడు, పంచకర్ల రమేశ్‌బాబు, బండారు సత్యనారాయణమూర్తి, ఏపీ యూఏపీఎస్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఉప మేయర్ దల్లి గోవింద రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, జీవీఎంసీ ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

19న డీ-ఫార్మసీ కోర్సులో స్పాట్ అడ్మిషన్లు

కంచరపాలెం, న్యూస్‌టుడే: డీ-ఫార్మసీ కోర్సులో చేరే అభ్యర్థులకు స్పాట్ అడ్మిషన్లను ఈనెల 19న ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేపట్టనున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్నకుమార్ తెలిపారు. 2025-26 ఏడాదికి ప్రవేశాల్లో మిగిలిన సీట్ల భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్ బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అన్ని రకాల ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు మూడు జెరాక్స్ సెట్లతో హాజరుకావాలన్నారు.

మహిళలకు పోషకాహారం పంపిణీ

మహిళకు ఐరన్ టానిక్‌ను అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలోని గర్భిణులు, బాలింతలకు రోటరీక్లబ్ విశాఖ సౌత్ ఆధ్వర్యంలో సోమవారం పోషకాహారం పంపిణీ చేశారు. క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి చేతుల మీదుగా ఐరన్ టానిక్ సీసాలు, ప్రొటీన్ డబ్బాలు అందజేశారు. క్లబ్ సహాయ గవర్నర్ గుమ్మలూరి కృష్ణ మూర్తి, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వి. శివకుమార్‌రెడ్డి, కె.వి.విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

అప్పు చెల్లించలేదని మహిళ కిడ్నాప్

ఇంట్లో బంధించి తీవ్రంగా కొట్టిన నిందితులు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని ఓ మహిళను కిడ్నాప్ చేసి తీవ్రంగా గాయపర్చడంతో ఆమె తప్పించుకుని పోలీసులను ఆశ్రయించింది. పీఎంపాలెం పోలీసు స్టేషన్ సీఐ జి.బాలకృష్ణ సోమవారం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం సంకిలి గ్రామానికి చెందిన ప్రమీల (29) కుటుంబంతో పీఎంపాలెం ఆశిరిపాలెం దరి ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఆమె గోపాలపట్నానికి చెందిన పులవర్తి పవన్‌కుమార్ తదితరుల వద్ద భూముల కొనుగోలు నిమిత్తం 2018లో పెద్ద మొత్తంలో నగదు తీసుకున్నారు. కానీ అనుకున్న ప్రకారం లావాదేవీలు జరగకపోవడంతో నగదు తిరిగి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2023లో డబ్బుల కోసం వారు ఒత్తిడి తేవడంతో సొంత గ్రామంలో తండ్రి పేరు మీద ఉన్న 70 సెంట్ల భూమిని వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేశారు. అయినా ఇంకా రూ.15 లక్షల బాకీ ఉంది. 15 నెలల గడువులోగా ఇస్తానని వారితో ఒప్పందం చేసుకున్నారు. గడువు ముగిసినా నగదు ఇవ్వకపోవడంతో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు పవన్‌కుమార్ అన్న పవన్‌సోమశేఖర్, ఆయన భార్య ప్రియ, తల్లి అన్నపూర్ణ, అత్తగారు తదితరులంతా కలిసి పీఎంపాలెంలోని ప్రమీల నివాసానికి వచ్చి నగదు డిమాండ్ చేశారు. దీంతో ఆమె లేవని చెప్పడంతో అదే విషయం గోపాలపట్నం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి చెప్పాలని కారులో వెంటబెట్టుకుని గోపాలపట్నంలోని వారి ఇంటికి తీసుకెళ్లి గదిలో బంధించారు. అప్పు పవన్ సోమశేఖర్ ప్లాస్టిక్ పైపుతో ఆమెను తీవ్రంగా కొట్టడంతో దెబ్బలు తట్టుకోలేక ఇంటికి వస్తే ఇస్తానని చెప్పడంతో ఆదివారం రాత్రి 12 గంటల సమయంలో ఆమెను తిరిగి పీఎంపాలెం తీసుకొచ్చారు. ఈ సమయంలో తెలిసిన బంధువులు ఇచ్చిన కొంత నగదును వారి చేతిలో పెట్టి అక్కడి నుంచి చాకచక్యంగా తప్పించుకున్నారు. సోమవారం ఉదయం స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయడంతో... కిడ్నాప్ చేసిన ఐదుగురు కుటుంబ సభ్యులను ఎస్సై డి.రాము అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

24న ఐఎన్ఎస్ మాహే ప్రారంభం

సింధియా, న్యూస్‌టుడే: భారత నౌకాదళానికి చెందిన తొలి యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ (ఏఎస్‌డబ్ల్యూఎస్‌డబ్ల్యూసీ) 'ఐఎన్ఎస్ మాహే'ను ఈనెల 24న ప్రారంభించనున్నట్లు సోమవారం నేవీ వర్గాలు తెలిపాయి. ఈ నౌక నిర్మాణానికి కొచ్చిన్ షిప్‌యార్డులో 80 శాతం స్వదేశీ సాంకేతికతను వినియోగించారన్నారు. నౌక వెస్టర్న్ సీబోర్డు ఆధీనంలో కార్యకలాపాలు కొనసాగించనుందని వెల్లడించారు.

క్వాంటమ్ సాంకేతికతతో అపార అవకాశాలు

ఒప్పందం పత్రాలతో విజ్ఞాన్, క్యూబ్‌టెక్ ప్రతినిధులు

అగనంపూడి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి దువ్వాడ విజ్ఞాన్ కళాశాల, క్యూబ్‌టెక్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా రాష్ట్ర సైన్స్ సిటీ సీఈవో కేసినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. క్వాంటమ్ సాంకేతికత, ఏఐ, డేటా సైన్స్ రంగాల్లో భారతీయ విద్యార్థులకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. ఐఆర్ఎస్ సీనియర్ మేనేజర్ ఎం.హరనాథ్, క్యూబ్‌టెక్ సీఈవో పృథ్వీ పిన్నాక, యోబా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీచందన్‌రావు, కళాశాల సీఈవో ఎన్.శ్రీకాంత్, రెక్టర్ వి. మధుసూదనరావు, ప్రిన్సిపల్ జె.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేయండి

విద్యాసాగర్‌కి వినతిపత్రాన్ని అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

మల్కాపురం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో పర్యటించిన ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్‌ని సోమవారం ఉమ్మడి విశాఖ జిల్లా గవర్నమెంట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయనకు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు రాంపిల్ల సతీష్ అన్నారు. అసోసియేషన్ సభ్యులు హరికృష్ణ, ఉరుకూటి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our MADHURAWADA BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
FT V	40	1,00,000	40,00,000
FT B	40	5,000	2,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager Mr. P.K.S.MUKHARJEE, for further details. Mobile No's. 80080-53666, 9440399153, 9154987887 Landline: 0891-2507699.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our KURMANNAPALEM BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000

Please Contact Branch Manager Mr. V.VENKATESWARA RAO, for further details. Mobile No's. 80083-33550, 91549-87876.

'ఫిర్యాదుదారులకు మొక్కుబడి సమాధానాలు ఇవ్వొద్దు'

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జేసీ మయూర్ అశోక్ తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు వచ్చే ఫిర్యాదుదారులకు మొక్కుబడిగా సమాధానాలు ఇవ్వొద్దని, స్వయంగా అర్జీలు పరిశీలన చేసి సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 382 మంది ఫిర్యాదులు అందజేశారు. కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జేసీ మయూర్ అశోక్, డిప్యూటీ కలెక్టర్ సత్తిబాబు, ప్రణాళిక విభాగ ఏసీపీ ధనుంజయరెడ్డి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ-140, జీవీఎంసీ-98, పోలీసు-38, ఇతర శాఖలు-106 చొప్పున వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని, ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేసినట్లు తేలితే కఠిన చర్యలు తప్పవన్నారు. ★ మాధవధారలోని ప్రభుత్వ భూముల్లోని ఆక్రమణలను తొలగించి ఆయా భూములను రక్షించాలని పి.శివరామకుమార్ తదితరులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

వైష్ణవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా వైష్ణవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపడానికి సన్నద్ధమైందని ఆర్ఎం బి.అప్పలనాయుడు తెలిపారు. ద్వారకా తిరుమల, అప్పన్నపల్లి, అంతర్వేది, జి.మామిడాడ, అన్నవరం క్షేత్రాలను కలుపుతూ పంచ వైష్ణవ క్షేత్ర దర్శిని బస్సులు ప్రతి శుక్రవారం రాత్రి బయలుదేరుతాయన్నారు. శనివారం దర్శనాలు పూర్తి చేసుకుని, తిరిగి నగరానికి చేరుకోనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో ప్రయాణికునికి సూపర్ లగ్జరీ కింద రూ.1800 ఛార్జీ నిర్ణయించినట్లు తెలిపారు. ఇతర వివరాలకు 8309265666, 9959225594 నంబర్లను సంప్రదించాలని కోరారు.

అరకు, కొరాపుట్ స్టేషన్లలో కాఫీ స్టాల్స్

అరకు రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన కాఫీ స్టాల్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: అరకు, కొరాపుట్ రైల్వేస్టేషన్లలో 'వన్ స్టేషన్.. వన్ ప్రొడక్ట్' పథకం కింద కాఫీ స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ మన్ కీ బాత్ 111వ ఎపిసోడ్‌లో అరకు కాఫీ, 127వ ఎపిసోడ్‌లో కొరాపుట్ కాఫీల రుచి, సువాసన, వారసత్వాన్ని ప్రశంసించారన్నారు.

21న ఉద్యోగ మేళా

కంచరపాలెం, న్యూస్‌టుడే: జాతీయ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 21న ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ప్రాంతీయ ఉపాధి కల్పన ఉప అధికారి ఎన్.శ్యామ్‌సుందర్ తెలిపారు. మేళాలో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్, మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ సంస్థలో 200 ఖాళీలకు ఇంటర్వ్యూలు జరుపుతారన్నారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ బీఫార్మసీ ఎంఫార్మసీ చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. విశాఖ, విజయవాడ, హైదరాబాద్, చెన్నైలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.1.8లక్షల నుంచి 2.4 లక్షల వరకు జీతం ఇస్తారని ఆయన తెలిపారు.

యువతకు స్ఫూర్తి వల్లభ్‌బాయ్ పటేల్

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : మాజీ ఉప ప్రధాని దివంగత సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ యువతకు స్ఫూర్తి అని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గాజువాకలో సోమవారం కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వశాఖ, మై భారత్ సంస్థ ఆధ్వర్యంలో ఐక్యతా మార్చ్ జరిగింది. గాజువాక నియోజకవర్గ భాజపా సమన్వయకర్త కరణంరెడ్డి నర్సింగరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఐక్యతా మార్చ్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తదితరులు

లారీ బోల్తా.. చోదకుడి మృతి

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా బిసంకటక్ మునిగూడ ప్రధాన రహదారిలో సోమవారం ఓ ట్రాలర్ లారీ బోల్తా పడి చోదకుడు మృతి చెందాడు. ఆయన వివరాలు తెలియరాలేదు. బిసంకటక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నం నుంచి రవ్వ్కెలా ఉక్కులోడుతో వస్తున్న లారీ అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో చోదకుడు మృతిచెందాడు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని గ్యాస్ కట్టర్లతో కేబిన్‌ను తొలగించి మృతదేహాన్ని బయటకు తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ సన్యాసినాయుడు

ఎన్ఏడీకూడలి (బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే : గోపాలపట్నం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. వివాదాల్లో తలదూర్చొద్దని, మద్యంతాగి అల్లర్లకు పాల్పడొద్దని, అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొనొద్దని హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా అటువంటి చర్యల్లో పాల్గొని ప్రజాశాంతికి భంగం కలిగించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక సీఐ లెంక సన్యాసినాయుడు పేర్కొన్నారు. ఎస్సైలు అప్పలనాయుడు, రామారావు పాల్గొన్నారు.

ఉత్పత్తితో జీతాలు ముడిపెట్టడం సరికాదు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: ఉక్కు యాజమాన్యం ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లిస్తామంటూ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాలు సోమవారం ధర్నా నిర్వహించాయి. ఉక్కు ప్రధాన పరిపాలన భవనం కూడలిలో జరిగిన ధర్నా కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. యాజమాన్యం అనాలోచిత నిర్ణయాలతో ఉత్తర్వులు జారీచేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఉత్పత్తికి అవసరమైన ముడిసరకును సమకూర్చడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందన్నారు. దాన్ని కప్పిపుచ్చుకోవడానికి కార్మికులను బలిచేయాలని చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొడతామన్నారు. ఉక్కు యాజమాన్యం చేస్తున్న నిరంకుశ చర్యలకు నిరసనగా మంగళవారం ఉద్యోగులంతా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని తీర్మానించినట్టు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ తెలిపారు. జె.అయోధ్యరామ్, పి.వి.రమణమూర్తి, ఇతర సహచర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న ఉక్కు అఖిలపక్ష కార్మిక నాయకులు

కొండారెడ్డితో కలిసి ఎండీఎంఏ తీసుకునేవాళ్లం

ఇంటరాగేషన్‌లో వెల్లడించిన లోహిత్ యాదవ్

ఈనాడు, అమరావతి: 'వైకాపా నేత కొండారెడ్డి, నేను, మరికొంత మంది కలిసి తరచూ డ్రగ్స్, మత్తు పదార్థాలను తీసుకునే వాళ్లం. దాదాపు 20 మంది వరకు విశాఖలో తరచూ కలుస్తుంటాం. ఉంటే ఎండీఎంఏతో పార్టీ చేసుకుంటాం. లేని పక్షంలో గంజాయి, మద్యం తీసుకుంటాం' అని ఎండీఎంఏ కేసులో అరెస్టు అయి నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న లోహిత్ యాదవ్‌ను మాచవరం పోలీసులు సోమవారం ప్రశ్నించినప్పుడు వెల్లడించాడు. బెంగళూరు నుంచి మధుసూదన్ అలియాస్ మ్యాడీ నుంచి డ్రగ్స్‌ను తెప్పించుకునే వారమని చెప్పాడు. తన పుట్టిన రోజు వేడుకలో డ్రగ్స్‌ను వినియోగించేందుకే బెంగళూరు నుంచి శ్రీవాత్సవ్, హవీలా ద్వారా తెప్పించుకుంటుండగా వారు విజయవాడలో పోలీసులకు పట్టుబడ్డారని వివరించినట్లు తెలిసింది.

★ బెంగళూరులో ఉంటున్న మ్యాడీ ఎలా పరిచయం అయ్యాడని పోలీసులు లోహిత్ యాదవ్‌ను ప్రశ్నించారు. తనకు సన్నీ, హరీష్ ద్వారా పరిచయం అయ్యాడని చెప్పాడు. నెల్లూరుకు చెందిన హరీష్.. విశాఖపట్నంలో చదువుతున్నాడు. శ్రీవాత్సవ్‌కు విశాఖలో పరిచయమై స్నేహితుడిగా మారాడు. నెల్లూరుకు చెందిన సన్నీకి హరీష్‌తో గతంలో పరిచయం ఉందని విచారణలో చెప్పాడు. ఎండీఎంఏను మ్యాడీ సరఫరా చేస్తుంటాడని.. సన్నీ ద్వారా హరీష్ తెలుసుకున్నాడు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	110	107
లైవ్	137	127
డ్రెస్డ్	199	224
స్కిన్‌లెస్	226	234

EENADU eClassifieds

BUSINESS SERVICES

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SELL LAXMAN 9989908899 9030178636

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396 999 669.

REAL ESTATE

FLAT FOR SALE

KOMMADI

FLAT FOR SALE 2 BHK, 1200 SFT East Facing, Car Parking with all Amenities. Spot Registration. in Prime Location at KOMMADI. ✆8121100599

PLOT FOR SALE

BHOGAPURAM

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకం. ✆ 8686997700.

GENERAL

VMRDA ప్లాట్లు. తగరపువలస, దాకమర్రి, అచ్యుతాపురం. Google డేటా సెంటర్ చేరువలో. 9246657272.

వైజాగ్ గూగుల్‌డేటా సెంటర్‌కి అతిదగ్గరగా అచ్యుతాపురం వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ డూప్లెక్స్ హౌసెస్ అపార్ట్‌మెంట్స్ కొరకు ఓపెన్ ప్లాట్స్ కలవు (ల్యాండ్ బ్యాంక్) బ్యాంక్‌లోన్‌తో. ✆ 93924 64555.

INDUSTRIAL SHED

GENERAL

7000 sft Ind sheds- 2 nos, 100 HP power at IDA Nellimarla VZM for long lease. ✆9866265950/8500266772

TO LET

COMMERCIAL

MVP COLONY

Commercial Space for Rent 4800Sft 3 Floors Building with Central Lift for Show Rooms, Shops near Vijaya Hospital, MVP Main Road. ✆ 9908507169

JOBS

Wanted *Project Manager *Accountant (F) *Logistics Faculty *IT Faculty *English & Soft Skills Faculty @ Srikalash Rushikonda. ✆ 8464848488.

REQUIRED
SIP (P) LTD. Required Staff immediately in our New Projects.
❖WELL EXPERIENCED DIGITAL MARKETERS (F)
❖EXPERIENCED FRONT OFFICE MANAGERS (F)
QUALIFICATIONS: (i) Minimum Age: 30 years & Any Degree (ii) Fluence in English, Hindi & Telugu Languages
Interviews on 18th Nov. to 22nd Nov. 2025 between 10 AM to 6 PM
Cont: MADHU BABU, Dy. GM B.S.LAYOUT, VISAKHAPATNAM
Cell: 7277275678

ప్రైవేటు బ్యాంకులోకి 10th, ఇంటర్ all (డిగ్రీ, B.Tech., Dip. & ITI) కావలెను. Sal:18-25k, Age 35లోపు, స్పాట్ జాయిన్. ✆ 7995439539.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 - 29000. వ: 18-35. ✆: 7730958410.

జనరేషన్‌యువ పిల్లల ఆశ్రమంలో ఉండి పనిచేయుటకు స్టాఫ్ కావలెను ఫుల్ Exp. వార్డెన్ ఫీమేల్/మేల్-4 అకౌంటెంట్-1 ఆఫీస్ అసిస్టెంట్-1, సేల్స్‌గర్ల్స్-1 ఫీల్డ్‌కోఆర్డినేటర్ -2 Age:25- 45 సం||లోపు ఆటోడ్రైవర్స్, గార్డెనర్ కావలెను. 7286846624.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

DRIVERS

Wanted car Driver to work in Seetamadhara. Contact Number: 7207168521

ACCOUNTING

Wanted Accountant Experience in Tally Prime, Excel & Typing Skills & Female Office Staff with Good English, Aaron Tech VSKP. ✆ 8886655592/ 38.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

అగాధాలు తవ్వేసి..
ఆయువు తీసేసి..

సోంపురం రాతి క్వారీ వద్ద చెరువును తలపిస్తున్న గొయ్యి

- ఎస్.కోట మండలం మల్లిపూడి గ్రామానికి వెళ్లే కూడలి వద్ద రోడ్డును ఆనుకుని ఉన్న భారీ క్వారీ గుంతలో వారం క్రితం ఒక యువకుడు కాలు జారి పడి మృతిచెందాడు. గతంలో ఇక్కడే ఆటో బోల్తా పడింది.
- జామి గ్రామంలో మాధవరాయ మెట్ట వద్ద ఉన్న గొయ్యిలో పడి ఇంతవరకు అయిదుగురు ప్రాణాలు కోల్పోయారు.
- సెలవు రోజున సరదాగా బొబ్బిలి మండలం బూర్జివలస సమీప క్వారీ గుంత వద్దకు వెళ్లిన ఇద్దరు విద్యార్థులు అందులో పడి మరణించారు. ఇక్కడే బహిర్భూమికి వెళ్లిన పెంట గ్రామస్థుడు చనిపోయాడు.

– న్యూస్‌టుడే, శృంగవరపుకోట, బొబ్బిలి, వేపాడ, జామి, గంట్యాడ

జిల్లాలోని క్వారీల గుంతలు ప్రాణాలు బలిగొంటున్నాయి. లీజు పూర్తయిన తర్వాత పూడ్చాల్సిన యజమానులు విస్మరించడంతో మృత్యు కుహరాలుగా మారుతున్నాయి. భూగర్భ శాఖ వాటి పర్యవేక్షణ గాలికొదిలేసింది. దీంతో ఏటా క్వారీల గుంతల్లో పడి పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాతపడుతున్నారు. మరోవైపు దుమ్ముధూళితో రోగాలు వేధిస్తున్నాయి.

పట్టించుకోక.. ప్రమాదాలు

జిల్లాలో ఎస్.కోట, గజపతినగరం, బొబ్బిలి నియోజకవర్గాల్లోని ఎస్.కోట, వేపాడ, కొత్తవలస, గంట్యాడ, బొబ్బిలి తదితర ప్రాంతాల్లో 83 వరకు క్వారీలు ఉన్నాయి. వీటి యజమానులు నిబంధనలు మరిచి.. విచ్చలవిడిగా తవ్వకాలు సాగిస్తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్కో గుంత 50 నుంచి 60 అడుగుల వరకు ఉంటోంది. అవి వర్షాలకు నీరు చేరి, చెరువులను తలపిస్తున్నాయి. తవ్విన వాటిని మళ్లీ కప్పాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. సమీప గ్రామ ప్రజలు, ప్రయాణికులు, రైతులు నీటి కోసం వెళ్లి కాలు జారి పడిపోవడం, ఈతకు వెళ్లి మునిగిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

నిబంధనలకు తూచ్

- తవ్వకాల తర్వాత ఏర్పడిన గుంతలను వెంటనే వ్యర్థాలతో పూర్తిగా కప్పేయాలి.
- అక్కడ నీరు చేరకుండా చూడాలి. చేరినా.. బయటకు పంపాలి. అవసరమైతే కంచె, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. లీజుల పునరుద్ధరణ సమయంలో ఇవన్నీ అధికారులు పరిశీలించాలి.
- స్థానికుల్ని ఇబ్బంది పెట్టేలా పేలుడు పదార్థాలు వాడకూడదు.
- గుంతల వద్ద విద్యుత్తు తీగలు వేలాడకుండా చూసుకోవాలి.

ఆ బాధ్యత యజమానులదే..

క్వారీ గోతుల్లో పడి ఎవరైనా మృతిచెందితే ఆ బాధ్యత యజమానులదే. ఏదేమైనా భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటాం. భద్రతా విషయాలను విశాఖలోని గనుల రక్షణ విభాగం చూసుకుంటుంది. – సూర్యచంద్రరావు, గనులు, భూగర్భ శాఖ అధికారి, విజయనగరం

రహదారి నిర్మాణానికి
రూ.1.50 కోట్లు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గంట్యాడ మండలంలోని తాటిపూడి ఆవలున్న భీమవరం గ్రామం నుంచి కాటేజీ వరకు రహదారి నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరయ్యాయని పీఆర్ ఏఈ కృష్ణమూర్తి తెలిపారు. ప్రస్తుతం ఈ దారి అధ్వానంగా ఉంది. రాకపోకలకు అవస్థలు ఎదురవుతుండడంపై 'ఈనాడు'లో వెలువడిన వరుస కథనాలకు అధికారులు స్పందించారు. నిధులు మంజూరు కావడంతో త్వరలో పనులు జరగనున్నాయి.

ప్రభుత్వ ఆసుపత్రిలోనూ..
ప్రత్యేక గది పొందొచ్చు

ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగులకు ప్రత్యేక గదులు చూస్తుంటాం. రోగికి కాస్త ప్రశాంతత.. బంధువులు ఎవరైనా తోడున్నా ఇబ్బంది లేకుండా అవకాశం ఉన్నవారు వీటిని పొందుతుంటారు. ఉమ్మడి జిల్లా ఆరోగ్య ప్రదాయిని ఘోష ఆసుపత్రిలోనూ ఈ సౌకర్యం అందుబాటులో ఉంది. ఆ గదులను ఎలా పొందాలో తెలుసుకుందాం రండి.
– న్యూస్‌టుడే, విజయనగరం వైద్య విభాగం

పలువురు మహిళలు ప్రసవమయ్యాక బిడ్డతో పాటు ఈ గదుల్లో ఉండేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒక్కోసారి తల్లికి బాగోకపోవచ్చు.. ఇంకోసారి పుట్టిన బిడ్డకు నలత చేయవచ్చు. రోజుల తరబడి ఆసుపత్రిలో ఉండాల్సి వస్తే అటువంటివారికి ఈ పేమెంటు గదులు కాస్తంత ఉపశమనం కలిగిస్తున్నాయి.

విజయనగరం ఘోష ఆసుపత్రిలో పేమెంట్ గది

అందరికీ ఇవ్వరు సుమా..

కేవలం గర్భిణులు, బాలింతలకు మాత్రమే గదులు కేటాయిస్తారు. బాలింత అయితే బిడ్డ, సహాయకురాలు ఉండొచ్చు. అదే గర్భిణి అయితే సహాయకురాలిని వెంట ఉంచుకోవచ్చు. మగవారికి అనుమతి ఉండదు. కావాలంటే విజిటింగ్ అవర్స్‌లో చూసి రావొచ్చు.

వైద్యులు అక్కడికే వస్తారు..

పేమెంటు రూమ్‌ల్లో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులను వైద్యులు వచ్చి చూసి వెళ్తారు. సొంతంగా ఫ్యాన్లు, కూలర్లు ఈ గదుల్లో ఏర్పాటు చేసుకోకూడదు.

రుసుం ఎంతంటే..

ప్రస్తుతం ఆసుపత్రిలో పేమెంట్ గదులు నాలుగున్నాయి. ఒక్కో గదిలో రెండు పడకలు ఉంటాయి. ఒక్కో పడకకు రోజుకు రూ.500 చెల్లించాలి. రెండూ కావాలనుకుంటే రోజుకు రూ.1000 కట్టాలి. ముందుగా అడ్వాన్స్ సింగిల్ బెడ్ అయితే రూ.5 వేలు, డబుల్ బెడ్ అయితే రూ.10 వేలు చెల్లించాలి. ఉన్న దానికనుగుణంగా రోజులు లెక్కించి.. చెల్లించిన అడ్వాన్స్‌లో ఇంకా ఏమైనా బ్యాలెన్సు మిగిలితే డిశ్ఛార్జి అయ్యాక వెనక్కి ఇస్తారు.

మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం: గతంలో గదులు ఎక్కువగా ఉండేవి. ఆసుపత్రి వైద్య కళాశాల పరిధిలో విలీనం కావడం వల్ల పలు విభాగాలకు వైద్య నిపుణుల నియామకాలు పెరిగాయి. అందుకే కేవలం నాలుగు గదులు మాత్రమే కేటాయించాం. మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తాం.
- డాక్టర్ అల్లు పద్మజ, సూపరింటెండెంట్

రుద్రాయ..
రక్షించవయా

కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా రాజాం పట్టణంలోని కూరాకుల వీధిలో శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రకరకాల పూలతో ఆలయం లోపల, పరిసరాలను అందంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని గుడి ఆవరణలో కార్తిక దీపాలు వెలిగించారు. – న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

ఐఎస్ఏ ఫలితాల్లో మన రమ్యదే తొలిస్థానం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్(ఐఎస్ఏ) అసెస్‌మెంట్ పరీక్ష ఫలితాల్లో విజయనగరానికి చెందిన చార్టెడ్ అకౌంటెంట్ అన్నె వెంకట రమ్య అఖిలభారత స్థాయిలో టాపర్‌గా నిలిచారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) దేశవ్యాప్తంగా ఈ నెల 8న ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించింది. జాతీయస్థాయిలో మొదటి ముగ్గురిని ఎంపిక చేస్తారు. సీఏ తర్వాత పోస్ట్ క్వాలిఫికేషన్ కోర్సుల్లో భాగంగా చార్టెడ్ అకౌంటెంట్లు పోటీపడతారు. సీఏలకు అప్‌గ్రెడేషన్, స్పెషలైజేషన్ లాంటిది. వేల మంది అభ్యర్థులు రాయగా.. 155(200) మార్కులతో రమ్య మొదటి ర్యాంకు సాధించారు.

జాతీయ స్థాయిలో సత్తా

డిప్లొమా నుంచి..

రమ్య స్వగ్రామం కృష్ణా జిల్లా బిల్లనపల్లి. తల్లిదండ్రులు సాయిరాణి, నాగేశ్వరరావు. వ్యవసాయ కుటుంబం. వివాహం అనంతరం విజయనగరం జిల్లా కేంద్రంలోని ప్రదీప్‌నగర్‌లో ఉంటున్నారు. భర్త వల్లభనేని సాయిరాం కుమార్ చౌదరి. ఇద్దరూ సీఏ వృత్తిలోనే ఉన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. సొంత జిల్లాలోనే ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె పదో తరగతి తర్వాత నంది గామలో పాలిటెక్నికల్ చదివారు. ఈక్రమంలో సీఏ వైపు మళ్లారు. 2012 నుంచి సీఏగా కొనసాగుతున్నారు.

సవాలుగా తీసుకున్నా..

'నేను తెలుగు మాధ్యమం నుంచి వచ్చాను. సీఏ చేస్తానని చెప్పగానే కొందరు వద్దన్నారు. చాలా కష్టమని, ఉత్తీర్ణత అవ్వనన్నారు. దీంతో సవాలుగా తీసుకుని ప్రతి పరీక్షలో మంచి మార్కులు సాధించా. అయిదేళ్లలోనే పూర్తి చేశా. కష్టమనేది మన భ్రమ మాత్రమే. ఆసక్తి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు. ఏఐ కోర్సులు చేయాలన్నదే నా లక్ష్యం' అని రమ్య 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

– న్యూస్‌టుడే, రేగిడి

ఉంగరాడ అప్పడం.. రుచి అద్భుతం

అప్పడాల తయారీలో ఓ కుటుంబం

రేగిడి మండలం ఉంగరాడ అంటే వెంటనే గుర్తొచ్చేది అప్పడాలు. ఉత్తరాంధ్రలోని చాలా ప్రాంతాలకు ఈ అప్పడాలు మూడున్నర దశాబ్దాలుగా సుపరిచితమే. ఒకప్పుడు గ్రామంలో వంద కుటుంబాలు వీటిని తయారు చేసేవారు. కాలక్రమంలో చాలామంది పట్టణం బాట పట్టడంతో ప్రస్తుతం 35 కుటుంబాలు అప్పడాల తయారీని కొనసాగిస్తున్నారు. అధునాతన పరికాలు వచ్చినా.. చేతితో తయారు చేసిన వాటికే డిమాండు ఉండడంతో వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు.

ఇలా ప్రారంభమైంది..

ఇళ్ల ముందు ఆరబోత

గతంలో చుట్టుపక్కల 20 ఊర్లకు ఉంగరాడ ప్రధాన మార్కెట్ కావడంతో గ్రామానికి చెందిన ఓ కుటుంబం అప్పడాలు తయారుచేసి విక్రయించేవారు. సమీపంలోని రాజాం, పాలకొండ పట్టణాల్లోని హోటళ్లకు సరఫరా చేసేవారు. అలా ఉంగరాడ అంటే అప్పడాలు అనే గుర్తింపు వచ్చింది. మిగతా కుటుంబాలూ ఇదే వృత్తిని ఎంచుకున్నాయి. ఎవరి ఇంట్లో వారు తయారుచేసుకుని మార్కెటింగ్ చేయడం ప్రారంభించారు. బంధువులు, తెలిసిన వారి ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని పలు పట్టణాలతో పాటు ఒడిశాలోని రాయగడ, జగదల్‌పూర్ తదితర ప్రాంతాలకు పంపారు. అలవాటు పడిన ఆయా ప్రాంతాల ప్రజలు తరచూ కొనుగోలు చేయడంతో మార్కెట్ విస్తరించింది.

ఇవీ రకాలు..

మూడు పరిమాణాల్లో అప్పడాలు తయారు చేస్తారు. ఇందులో జీలకర్ర, కారం, నువ్వులు, మిరియాలు, మసాలా, నెయ్యి, సగ్గుబియ్యం తదితరాలు ఆర్డర్లపై చేస్తుంటారు. తయారీ కోసం వాడే కారంలో పలు రకాల మసాలాదినుసులు వినియోగిస్తుండడంతో ప్రత్యేక రుచి వస్తుంది. ఒక కుటుంబం రోజుకు కనీసం వెయ్యి అప్పడాలు తయారు చేస్తుంది. హోమ్ ఫుడ్స్ పేరుతో ఎవరి బ్రాండింగ్ వారు పెడతారు. కానీ ఇక్కడ ఉంగరాడ అనేదే ఓ బ్రాండ్.

ఈనాడు, విజయనగరం

జిల్లాల పునర్విభజనకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఉమ్మడి విజయనగరం జిల్లాలో పలు మండలాలు, గ్రామాల సరిహద్దుల మార్పులకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే మంత్రివర్గ ఉప సంఘం అధ్యయనం చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో శాస్త్రీయంగా చేపట్టకపోవడంతో ఎదురైన సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తోంది.

అటా.. ఇటా
జిల్లాల పునర్విభజనపై కసరత్తు


జామి మండల పటం

అస్తవ్యస్తం..

- విజయనగరం పార్లమెంటు పరిధిలోని ఎచ్చెర్ల, మెంటాడ ప్రాంతాలపై చర్చ జరుగుతోంది.
- రాజాంను తిరిగి శ్రీకాకుళంలో చేర్చాలన్న డిమాండు వినిపిస్తోంది.

రెండు ఎంపీ స్థానాలు

- జామి మండలంలోని 32 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని 26,347 మంది ఓటర్లు విశాఖ పార్లమెంటు నియోజకవర్గంలో.. మరో 30 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని 20,646 మంది ఓటర్లు విజయనగరం పార్లమెంటు పరిధిలో ఉన్నారు.
- 2008లో డీలిమిటేషన్ చట్టం ప్రకారం ఎస్.కోట మండలంలోని 32 గ్రామాలు, వేపాడలోని 39, కొత్తవలసలో 28, జామి మండలంలోని 16 పల్లెలను ఎస్.కోట నియోజకవర్గంలో చేర్చారు. జామి మండలంలోని మరో 12 గ్రామాలను గజపతినగరం నియోజకవర్గంలో ఉంచారు.

విశాఖలో విలీనమా!

- 1979 ముందు ఎస్.కోట నియోజకవర్గం విశాఖ జిల్లాలో ఉండేది. దీన్ని విజయనగరం జిల్లాకు మార్చినా ఆ పార్లమెంటు స్థానం పరిధిలోనే ఉంచారు. అయితే ఏళ్లనాటి అనుబంధం, దగ్గర ప్రాంతం కావడంతో ఆ ప్రాంతంలో కలపాలనే డిమాండు ఉంది. ఈ మేరకు ఓ కీలక ప్రజాప్రతినిధి ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు సమాచారం.

విశాఖ-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు

విజయవాడ(రైల్వేస్టేషన్): శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విశాఖపట్నం-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 08539/08540 నంబరుతో కూడిన ప్రత్యేక రైలు ఈనెల 18వ తేదీ నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం.. తిరుగు ప్రయాణంలో ఈనెల 19వ తేదీ నుంచి జనవరి 21 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని పేర్కొన్నారు. దువ్వాడ, సామర్లకోట, రాజమహేంద్రవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, త్రిప్పూర్, త్రిసూర్, ఎర్నాకుళం, కొట్టాయం స్టేషన్లలో ఆగుతుంది.

కారే భవనాలు.. అందులోనే విధులు

బొబ్బిలి మండలం పక్కిలో పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. ఆరేళ్ల కిందట గ్రామీణ పశువైద్యశాల నుంచి డిస్పెన్సరీగా మార్చారు. స్థాయి పెంచినా కనీస సౌకర్యాలు కల్పించలేదు. మరమ్మతులు కూడా చేయకపోవడంతో వర్షం పడితే కారిపోతోంది. నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపించామని వైద్యాధికారి సుధాకర్ తెలిపారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

– న్యూస్‌టుడే, శృంగవరపుకోట, రాజాం

కష్టాలు వింటారు..
అతివకు తోడుంటారు
జీఆర్‌సీ కేంద్రాల ఏర్పాటుకు అడుగులు

అతివలకు అండగా ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించి సాంత్వన కలిగించేలా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో జెండర్ రిసోర్సు కేంద్రాలు(జీఆర్‌సీ)ను ఏర్పాటు చేస్తోంది. జిల్లాలో ఇప్పటికే రెండు ప్రారంభమయ్యాయి. స్వయం సహాయక సంఘాల సభ్యులే వీటిలో ప్రతినిధులుగా వ్యవహరిస్తారు.

త్వరలో ప్రారంభం: ఆరు నెలల క్రితం నెల్లిమర్లలో, కొన్ని రోజుల క్రితం బొండపల్లిలో ఈ కేంద్రాలు మొదలయ్యాయి. మిగతా అయిదు నియోజకవర్గాల్లో 15 రోజుల్లోపు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకోసం వెలుగు కార్యాలయాల్లో గదులు, సదుపాయాలు పరిశీలిస్తున్నారు. లేని చోట భవనాలు అద్దెకు తీసుకునేందుకు చర్యలు చేపడుతున్నారు. అన్నిచోట్ల ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని విజయనగరం డీపీఎం(పించన్లు) రవికుమార్ 'న్యూస్‌టుడే'తో చెప్పారు.

వ్యవసాయ శాఖ కార్యాలయం పక్కన సిద్ధం చేస్తున్న జెండర్ రిసోర్సు కేంద్రం

ఒక్కో కేంద్రానికి రూ.5 లక్షలు

ఈ జీఆర్సీ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేసింది. ఈ మొత్తంలో కేంద్రం ఏర్పాటుకు రూ.1.50 లక్షలు, నిర్వహణకు మిగతాది ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు ఇప్పటికే ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలు వచ్చాయి. కేంద్రాల నిర్వహణ సాఫీగా జరిగేలా చూడాలని సూచనలు అందించారు.

మహిళలకు భరోసా

స్థానికంగా ఎవరైనా మహిళ వేధింపులకు గురైనా, ఇబ్బందుల పాలైనా కేంద్రాలకు వస్తే.. సూచనలు, సలహాలు ఇస్తారు. చేయూతనందించి భరోసా కల్పిస్తారు. సమస్యపై ఐక్యంగా పోరాడుతారు. బాధితుల ఆర్థిక, సామాజిక, చట్టపరమైన సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేస్తారు. అవసరమైతే న్యాయవాదిని ఏర్పాటు చేస్తారు.

కమిటీల ఆధ్వర్యంలో..

గ్రామ సమాఖ్యల నుంచి ఇద్దరు చొప్పున సభ్యులను ఎంపిక చేసి గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తారు. మండల స్థాయిలో అయిదుగురితో కమిటీ ఉంటుంది. వీరే జీఆర్సీ ప్రతినిధులుగా కొనసాగుతారు. వారానికొకసారి సమావేశమై సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సి చర్యలపై చర్చిస్తారు.

సచివాలయాల తనిఖీ.. విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: సచివాలయాల్లో ఉద్యోగులు అందుబాటులో ఉండడం లేదని, వారానికి నాలుగు కేంద్రాలను తనిఖీ చేయాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి మండల ప్రత్యేకాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారితో మాట్లాడారు.

VISAKHA LAW COLLEGE
Affiliated to A.U & Approved by Bar Council of India
Thagarapulavasa, Bheemili, Visakhapatnam
ADMISSION NOTICE
Candidates interested to join
LLB 5 years | LLB 3 years | LLM 2 years
Course in our law college for 2025-2026 are advised to contact college office.
5 years LLB Candidates who wish to change their options to our college from other law colleges may also contact.
Note: candidates with or without lawcet are eligible for admissions.
Principal: 7382478328,8331888327

భూరికార్డుల్లో పేర్ల మార్పునకు
లంచమడిగారు?
తహసీల్దారుపై కలెక్టర్‌కు ఫిర్యాదు



విజయనగరం అర్బన్, కొత్తవలస, న్యూస్‌టుడే: భూ రికార్డుల్లో మార్పు కోసం కొత్తవలస తహసీల్దారు డబ్బులు తీసుకుని పనిచేయడం లేదని మిందివలస గ్రామానికి చెందిన యల్లపు సూరిబాబు సోమవారం పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ రాంసుందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. చీపురువలస రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 162/1లో ఇద్దరు వ్యక్తుల నుంచి భూమిని కొనుగోలు చేశానన్నారు. భూములు వారసుల పేరిట మార్చి, అనంతరం రిజిస్ట్రేషన్ చేయాలని భావించామన్నారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులను కలవగా రూ.3 లక్షలు అడిగారని, చివరికి రూ.2 లక్షలకు ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఆ సొమ్మును అధికారి కారు చోదకుడికి ఇచ్చామని వెల్లడించారు. ఆ డబ్బు సరిపోదని, ఇంకా కావాలని డిమాండు చేస్తున్నారని, కార్యాలయానికి వెళితే బయటకు పంపేస్తున్నారని వాపోయారు.

అసత్య ఆరోపణలు

'సదరు వ్యక్తి చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదు. భూమికి సంబంధించి ముగ్గురు అన్నదమ్ముల్లో ఒకరు మూడేళ్ల క్రితమే మ్యుటేషన్ చేసి, వేరొకరికి అమ్మేశారు. ఆ సమస్యను పరిష్కరించాలని నా దగ్గరకు వచ్చారు. కార్యాలయం లోపలకు వచ్చి అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడిన సందర్భాలున్నాయి. తరచూ కార్యాలయానికి వచ్చి గంటల తరబడి ఉండడంతో ఇబ్బంది అవుతోందని, తొందరగా పంపించమని సిబ్బందికి చెప్పడం వాస్తవమే' అని తహసీల్దారు వెల్లడించారు.

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: భూములను ఆన్‌లైన్ చేసేందుకు రెవెన్యూ అధికారులు ఎకరాకు రూ.లక్ష డిమాండు చేస్తున్నారని విజయనగరం మండలం రాకోడు గ్రామానికి చెందిన పలువురు రైతులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. గతేడాది మేలో రీసర్వే చేసి, కొందరికి నోటీసులిచ్చారన్నారు. అనంతరం వీఆర్వో లాగిన్ ద్వారా ఆన్‌లైన్‌కు అవకాశం కల్పించారన్నారు. కొన్ని నెలలుగా దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని, మ్యుటేషన్లకు నగదు అడుగుతున్నారని వాపోయారు. డబ్బులివ్వకపోతే పాసు పుస్తకం జారీ చేయమని భయపెడుతున్నారన్నారు.

పీజీఆర్ఎస్‌లో రాకోడు రైతుల ఫిర్యాదు

ముడితేనే మ్యుటేషన్

పేరు తీసేశారు..

రాకోడు గ్రామ రైతులు

సచివాలయంలో కార్డు మంజూరైనట్లు చూపుతున్నా.. రాకపోవడంతో ఆరు నెలలుగా రేషన్ అందడం లేదని గాజులరేగకు చెందిన కాళ్ల గౌరీశంకర్ విన్నవించారు ● ప్రభుత్వంఇచ్చిన డి-పట్టా భూమిలో సాగు చేయనీయకుండా కొందరు ఇబ్బందులకు గురిచేస్తున్నారని నెల్లిమర్ల మండలం డైట్ కాలనీకి చెందిన కందుల కొండలరావు వాపోయారు.● తల్లికి వందనం పథకం అర్హుల జాబితాలో తమ పేర్లున్నా ఖాతాల్లో నగదు పడలేదని పూసపాటిరేగ మండలం రెల్లివలసకు చెందిన పలువురు అర్జీలిచ్చారు.

పింఛనిచ్చి ఆదుకోరూ..

తాతతో వచ్చిన సాత్విక్

ఎనిమిదేళ్ల ఈ బాలుడి పేరు రెయ్యి సాత్విక్. భోగాపురం మండలం రెడ్డికంచేరు. తల్లిదండ్రులు కూలీలు. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి. ప్రస్తుతం తాత, అమ్మమ్మ దగ్గర ఉంటూ చదువుకుంటున్నాడు. ప్రత్యేక అవసరాలు గల బాలుడు కావడంతో ఎవరో ఒకరు ఉండాల్సి వస్తోందని, పింఛనుకు దరఖాస్తు చేస్తున్నా తిరస్కరిస్తున్నారని వాపోయారు. మంజూరు చేస్తే కొంతమేర ఇబ్బందులు తప్పుతాయన్నారు.

230 వినతుల రాక..

పీజీఆర్ఎస్‌కు 230 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 92, డీఆర్‌డీఏ 27, సచివాలయం 28, పురపాలక 15, విద్య 12, పంచాయతీ 10, మిగిలినవి ఇతర విభాగాలకు అందాయి. కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, డీఆర్వో ఎస్.శ్రీనివాసమూర్తి, ప్రత్యేక ఉప కలెక్టర్లు డి.వెంకటేశ్వరరావు, మురళీ, రాజేశ్వరి, ప్రమీల గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
వేడుక ఏదైనా..
ఈనాడు ను
చేసుకోండి వేదిక
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు,
జన్మదిన శుభాకాంక్షలు
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9000866020, 8008597609

(c) eenadu

కావలెను WANTED

మార్కెటింగ్ మిత్రులకు సువర్ణావకాశం

గుంకలాం, అరికతోట జంక్షన్, కొండవెలగాడ, బొండపల్లి, గుర్ల (VRMRDA & ఫార్మాల్యాండ్ వెంచర్స్) విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్ ఏరియాల్లో మార్కెటింగ్ చేయుటకు

మదన్ గ్రూప్, విజయనగరం, శ్రీకాకుళం

- మార్కెటింగ్ మేనేజర్స్
- మార్కెటింగ్ ఆఫీసర్స్
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
- రిటైర్డ్ ఎంప్లాయిస్
- టీమ్ లీడర్స్ (With Team)

ఆకర్షణీయమైన జీతం, మంత్లీ ఫీల్డ్‌అలవెన్స్, కమీషన్

Madhan Group – Your Property Dreams, Our Trusted Expertise
100 Ft Ring Road, Ice Factory Jn., VIZIANAGARAM
✆ 9492933336, 9735769999

29 అర్జీల రాక

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరంలోని పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 29 ఫిర్యాదులు వచ్చాయి. భూ తగాదాలపై 11, కుటుంబ కలహాలపై 6, మోసాలపై 3, నగదు వ్యవహారాలకు సంబంధించి 1, ఇతర అంశాలపై 8 అర్జీలు అందాయని ఎస్పీ దామోదర్ తెలిపారు. వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత స్టేషన్ అధికారులను ఆదేశించారు. ఏఎస్పీ పి.సౌమ్యలత పాల్గొన్నారు.

మహాకవి.. మన్నించు!

గురజాడ గృహానికి సంరక్షణ కరవు

న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

మహాకవి గురజాడ అప్పారావు.. వందేళ్ల క్రితమే మరణించినా ప్రజల గుండెల్లో నేటికీ జీవించే ఉన్నారు. అలాంటి మహావ్యక్తి నివసించిన గృహాన్ని సంరక్షించే నాథుడే కరవయ్యారు. భవనం శిథిలావస్థకు చేరుతున్నా జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ ఏడాది ఆగస్టు 11న ఓ దొంగ మద్యం తాగి గృహంలో దూరి గురజాడ రచనలు చిందరవందర చేసి, భవనం తలుపులు.. కిటికీలను ధ్వంసం చేశాడు. సమగ్ర విచారణ చేపట్టకుండా ఆకతాయి చర్యగా భావించి అధికారులు పెద్దగా పట్టించుకోలేదు.

ఇంటి పడమర దిక్కున అధ్వానంగా పరిసరాలు

గురజాడ 1915లో కాలం చేశారు. అంతకు కొన్నేళ్ల ముందే విజయనగరం రాజుల నుంచి ఈ ఇల్లు కొనుగోలు చేశారు. ఆయన మరణానంతరం రచనలు, డైరీలను హైదరాబాద్ తరలించారు. ఆయన వినియోగించిన కళ్లజోడు, రబ్బరు స్టాంపు, ఇత్తడి కత్తి, రంగూన్ టేకుతో చేయించిన మేబల్ల, రెండు కుర్చీలు, మూడు ఆయిల్ పెయింటింగ్స్ మాత్రమే విజయనగరంలో మిగిలాయి. గృహాన్ని చారిత్రక సంపదగా గుర్తించి 2015లో పురావస్తుశాఖ స్వాధీనం చేసుకుంది.

ఇదీ ప్రస్తుత దుస్థితి

- భవనంలో రెండు గదులు మాత్రమే బాగున్నాయి. దిగువ తొమ్మిది గదుల్లో ఆరు పూర్తిగా చెదలు పట్టాయి. తలుపులన్నీ పాడయ్యాయి.
- ఈ గృహాన్ని మ్యూజియంగా మార్చాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నా అది కలగానే మిగిలిపోయింది. రక్షణకు కాపలాదారుడిని కూడా నియమించలేదు. భవనం పైభాగంలో మొక్కలు పెరిగాయి. గచ్చు పెచ్చులూడుతోంది
- దిగువనున్న ఓ గదిలో గ్రంథాలయం ఉంది. గురజాడ ముని మనుమడు వెంకటేశ్వరప్రసాద్ ఆఫీస్ అసిస్టెంట్‌గా పొరుగు సేవల విధానంలో ఇక్కడ పని చేస్తున్నారు.
- భవనం పడమర దిక్కున ఉన్న ఖాళీ స్థలం డంపింగ్ యార్డులా మారింది. ఇక్కడ ఉన్న కన్యాశుల్కం పుస్తకాలు గతేడాది నుంచి మూటల్లోనే మగ్గుతున్నాయి. 2024లో తితిదే నుంచి 5000 పుస్తకాలు వచ్చాయి. ప్రస్తుతం వాటిని భద్రపరిచేందుకు బీరువా సైతం లేదు.

కలెక్టర్‌కు వివరించాం.. సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని పురావస్తు శాఖ ఏడీ పాల్గునరావు తెలిపారు. పరిసరాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారని, ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో పనులు జరుగుతాయన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు వారి వద్ద తనఖా పెట్టబడిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "ఏది ఉంటే అక్కడ అది" పద్ధతిలో ఈ-వేలం ద్వారా విక్రయించబడునని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, డి.నెం.14-193/1, శ్రీకృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా - 533101. **1. మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ నారా వెంకట సత్యనారాయణ,** తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు, డి.నెం.14-193/1, శ్రీకృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా - 533101. **2. మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, పార్ట్‌నర్ : కుమారి పోతురాజు రాధిక,** తండ్రి : శ్రీ పి. శ్రీనివాసరావు, డి.నెం.14-193/1, శ్రీకృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా - 533101. **హామీదారులు: 1. శ్రీ నారా వెంకట సత్యనారాయణ,** తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు, డి.నెం. 17-2-4/1, జమీందారమెట్ట, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా. **2. పోతురాజు రాధిక,** తండ్రి : పోతురాజు శ్రీనివాసరావు, ఇ.నెం. 17-15-1, లక్ష్మీపరపు పేట, శ్రీ గోకుల్ టివిఎస్ షోరూమ్, 2వ డివిజన్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా - 534005. **3. శ్రీమతి పోతురాజు శ్రీలక్ష్మి,** భర్త : పోతురాజు శ్రీనివాసరావు, ఇ.నెం. 17-15-1, లక్ష్మీపరపు పేట, శ్రీ గోకుల్ టివిఎస్ షోరూమ్, 2వ డివిజన్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా - 534005. **4. శ్రీ నారా విశ్వనాథ్,** తండ్రి : ఎన్.వి. సత్యనారాయణ, డి.నెం.10-1-8/43, 7వ అంతస్తు, ఫ్లాట్ నెం.802, కైలాస మెట్ట వాల్తేరు అప్ ల్యాండ్స్, ఎమ్.వి.వి. రాయల్ ప్యాలెస్, విశాఖపట్నం, ఆంధ్రా యూనివర్శిటీ, ఆంధ్రప్రదేశ్ - 530003.

మొత్తం చెల్లించాల్సిన బకాయి : తేది.30.06.2024 నాటికి EB-MSME-Drop Line OD ABL అకౌంట్ నెం. 35772074611నకు రూ.41,96,044/- (అక్షరాల నలభై ఒక్క లక్షల తొంభై ఆరు వేల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు **GECL అకౌంట్ నెం.39522056768నకు రూ.18,94,905/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల తొంభై నాలుగు వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మాత్రమే) మరియు **GECL Extent అకౌంట్ నెం.40609950341నకు రూ.50,03,858/-** (అక్షరాల యాభై లక్షల మూడు వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) **సరాసరి మొత్తం బకాయి రూ.1,10,94,807/-** (అక్షరాల ఒక కోటి పది లక్షల తొంభై నాలుగు వేల ఎనిమిది వందల ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.01.07.2024** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత చెల్లింపులు ఏవైనా ఉంటే తగ్గించబడును).

బ్యాంకు వారికి తనఖా పెట్టిన స్థిరాస్తుల వివరములు

ఆస్తి-1: రిజిస్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.3329/2000, తేది.19.07.2000 ప్రకారం శ్రీ నారా ఉమా కాశీ విశ్వనాథ్, తండ్రి : శ్రీ నారా వెంకట సత్యనారాయణ వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం మండలం, రాజమహేంద్రవరం రూరల్, రాజమహేంద్రవరం ఎస్ఆర్ఓ, కొలమూరు గ్రామ పంచాయితీ, కొలమూరు గ్రామం, ఆర్.ఎస్.నెం.564/3బి, ఫ్లాట్ నెం.4 లోని 230 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు, మొ॥ వాటితో కలదు. **హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం.5 - 70.00, **దక్షిణం** : ఉమా నగర్ కాలనీ - 29.06, **పడమర** : ఫ్లాట్ నెం.3 - 70.00, **ఉత్తరం** : 20 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 29.06.

రిజర్వు ధర : రూ.25,20,000/-	ధరావత్తు : రూ.2,52,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-2: రిజిస్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.3330/2000, తేది.19.07.2000 ప్రకారం శ్రీ నారా ఉమా కాశీ విశ్వనాథ్, తండ్రి : శ్రీ నారా వెంకట సత్యనారాయణ వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం మండలం, రాజమహేంద్రవరం రూరల్, రాజమహేంద్రవరం ఎస్ఆర్ఓ, కొలమూరు గ్రామ పంచాయితీ, కొలమూరు గ్రామం, ఆర్.ఎస్.నెం.564/3బి, ఫ్లాట్ నెం.5 లోని 229 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు, మొ॥ వాటితో కలదు. **హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం.6 - 70.00, **దక్షిణం** : ఉమా నగర్ కాలనీ - 29.05, **పడమర** : ఫ్లాట్ నెం.4 - 70.00, **ఉత్తరం** : 20 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 29.05.

రిజర్వు ధర : రూ.25,20,000/-	ధరావత్తు : రూ.2,52,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-3: రిజిస్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.2157/2008, తేది.25.07.2008 ప్రకారం శ్రీమతి నారా కనక మహాలక్ష్మి, భర్త : శ్రీ నారా వెంకట సత్యనారాయణ వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, పొందూరు ఎస్ఆర్ఓ, తోటపాలెం గ్రామ పంచాయితీ, తోటపాలెం గ్రామం, పి.ఆర్. నెం.32/2006, ఆర్.ఎస్.నెం.62-9, 10, 12 లోని ఫ్లాట్ నెం.120,121,122, 204, 205, 206, 214, 218, 219, 220, 222, 223లోని "నవయుగ టౌన్ షిప్" "ఫేజ్-4" తో 2419.99 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **ఫ్లాట్ నెం.లు - 120, 121, 122 : 605 చ॥గ॥లు లేదా 508.2 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.119 ఖాళీ స్థలం - 99 అ॥లు, **దక్షిణం** : ఫ్లాట్ నెం.97, 98, 99ల ఖాళీ స్థలం - 55 అ॥లు, **పడమర** : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 99 అ॥లు, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.181, 182ల ఖాళీ స్థలం - 55 అ॥లు., **ఫ్లాట్ నెం.లు - 204, 205, 206 : 605 చ॥గ॥లకు హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.203 ఖాళీ స్థలం - 99 అ॥లు, **దక్షిణం** : ఫ్లాట్ నెం.181,182 ల ఖాళీ స్థలం - 55 అ॥లు, **పడమర** : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 99 అ॥లు, **ఉత్తరం** : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 55 అ॥లు., **ఫ్లాట్ నెం.లు - 214 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.213 ఖాళీ స్థలం - 33 అ॥లు, **దక్షిణం** : ఫ్లాట్ నెం.173 ఖాళీ స్థలం - 55 అ॥లు, **పడమర** : ఇతరుల లే అవుట్ - 33 అ॥లు, **ఉత్తరం** : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 55 అ॥లు., **ఫ్లాట్ నెం.లు - 218, 219, 220 : 605 చ॥గ॥లకు హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.221 ఖాళీ స్థలం - 99 అ॥లు, **దక్షిణం** : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు, **పడమర** : ఫ్లాట్ నెం.217 - 99 అ॥లు, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.249, 250, 251ల ఖాళీ స్థలం - 55 అ॥లు., **ఫ్లాట్ నెం.లు - 222, 223 : 403.33 చ॥గ॥లకు హద్దులు: తూర్పు** : ఎల్. అనిత కుమారి గారికి చెందిన ఫ్లాట్ నెం.224 - 66 అ॥లు, **దక్షిణం** : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు, **పడమర** : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 66 అ॥లు, **ఉత్తరం** : ఎల్. అనిత కుమారి గారికి చెందిన ఫ్లాట్ నెం.246 & 247 - 55 అ॥లు, **మొత్తం 5 ఐటమ్‌లుగా గల 12 ప్లాట్లు మొత్తం విస్తీర్ణం 2419.99 చ॥గ॥లు.,**

రిజర్వు ధర : రూ.1,08,90,000/-	ధరావత్తు : రూ.10,89,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-4: రిజిస్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.588/2012, తేది.02.02.2012 ప్రకారం శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ & మండలం, పిడింగొయ్యి గ్రామ పంచాయితీ, పిడింగొయ్యి గ్రామం, ఆర్.ఎస్.నెం.330/4 లోని ఎ.2.76 సెంట్లులోని నైరుతి భాగంలో 3388 చ॥గ॥లు లేదా ఎ.0.70 సెంట్లులోని దక్షిణ భాగంలోని పడమర వైపు 645 చ॥గ॥లు లేదా 539.28 చ॥మీ॥లు లేదా ఎ.0.13.32 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : సిద్ధం విద్యా సాగర్ గారికి చెందిన భూమి, **దక్షిణం** : పుంత (రోడ్డు), **పడమర:** ఆర్.ఎస్.నెం.330/3 లో గల ఇతరుల భూమి, **ఉత్తరం** : మోరం సత్యనారాయణ గారికి చెందిన భూమి.

రిజర్వు ధర : రూ.1,82,70,000/-	ధరావత్తు : రూ.18,27,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-5: రిజిస్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.801/2010, తేది.27.03.2010 ప్రకారం శ్రీమతి నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, పొందూరు ఎస్ఆర్ఓ, తోటపాలెం గ్రామ పంచాయితీ, తోటపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం.ఆర్.ఎస్.నెం.63/8, 63/9 లోని 1411.62 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం 7 ప్లాట్లుగా విభజించబడినది అనగా ఫ్లాట్ నెం.187, 188, 189, 190, 191,197, 198లతో గల యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు మొ॥ వాటితో కలదు. **ఫ్లాట్ నెం. - 187 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.188 - 33 అ॥లు, **దక్షిణం** : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు, **పడమర** : ఫ్లాట్ నెం.186 - 33 అ॥లు, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.182 - 55 అ॥లు., **ఫ్లాట్ నెం. - 188 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు** : 20 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 33 అ॥లు, **దక్షిణం** : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు, **పడమర** : ఫ్లాట్ నెం.187 - 33 అ॥లు, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.183 - 55 అ॥లు., **ఫ్లాట్ నెం. - 189 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.191 - 33 అ॥లు, **దక్షిణం** : ఫ్లాట్ నెం.190 - 55 అ॥లు, **పడమర** : 20 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 33 అ॥లు, **ఉత్తరం** : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు., **ఫ్లాట్ నెం. - 190 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.211 - 33 అ॥లు, **దక్షిణం** : ఇతరులకు చెందిన ఖాళీ భూమి - 55 అ॥లు, **పడమర** : 20 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 33 అ॥లు, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.189 - 55 అ॥లు., **ఫ్లాట్ నెం. - 191 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు:** 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 33 అ॥లు, **దక్షిణం** : ఫ్లాట్ నెం.211 - 55 అ॥లు, **పడమర** : ఫ్లాట్ నెం.189 - 33 అ॥లు, **ఉత్తరం** : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు. **ఫ్లాట్ నెం. - 197 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.198 - 33 అ॥లు, **దక్షిణం** : ఇతరుల ఖాళీ భూమి - 55 అ॥లు, **పడమర** : ఫ్లాట్ నెం.196 - 33 అ॥లు, **ఉత్తరం** : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు., **ఫ్లాట్ నెం. - 198 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.199, 207 - 33 అ॥లు, **దక్షిణం** : ఇతరుల ఖాళీ భూమి - 55 అ॥లు, **పడమర** : ఫ్లాట్ నెం.197 - 33 అ॥లు, **ఉత్తరం** : 30 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు - 55 అ॥లు., **మొత్తం 7 ప్లాట్లు విస్తీర్ణం 1411.62 చ॥గ॥లు.,**

రిజర్వు ధర : రూ.63,00,000/-	ధరావత్తు : రూ.6,30,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-6: రిజిస్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.3936/2010, తేది.01.12.2010 ప్రకారం మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : విజయనగరం జిల్లా, భోగాపురం సబ్ రిజిస్ట్రీ, భోగాపురం మండలం, సవరవల్లి గ్రామ పంచాయితీ, సవరవల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం.130/1,130/2,130/3,130/5,130/8P,130/13P,130/16,130/19P లోని ఎ.2.93 సెంట్లు విస్తీర్ణం గల జిరాయితీ మెట్ట భూమి యావత్తు ఆస్తి. ఎస్.నెం. 130-1 లోని ఎ.0.25 సెంట్లు లేదా 0.100 హెక్టార్లు (పాత ఎస్.నెం.130-1), ఎస్.నెం.130-2 లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, ఎస్.నెం.130-3 లోని ఎ.0.90 సెంట్లు లేదా 0.360 హెక్టార్లు, ఎస్.నెం.130-5 లోని ఎ.0.29 సెంట్లు లేదా 0.116 హెక్టార్లు, ఎస్.నెం.130-8పి లోని ఎ.0.60 సెంట్లు లేదా 0.240 హెక్టార్లు (పాత ఎస్.నెం.130-9పి), ఎస్.నెం.130-13పి లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, ఎస్.నెం.130-16 లోని ఎ.0.22 సెంట్లు లేదా 0.088 హెక్టార్లు, ఎస్.నెం.130-19పి లోని ఎ.0.47 సెంట్లు లేదా 0.188 హెక్టార్లు. **మొత్తం : ఎ.2.93 సెంట్లు లేదా 1.72 హెక్టార్లు లేదా 14181.20 చ॥గ॥లు., హద్దులు : తూర్పు** : దారి, **దక్షిణం** : లంకపల్లి శ్రీనివాసరావు గారి స్టెయిర్ (మెట్టు), **పడమర:** పాట్నా నారాయణ మరియు ఇతరుల స్టెయిర్ (మెట్టు) మరియు దారి, **ఉత్తరం** : దారి.

రిజర్వు ధర : రూ.4,12,20,000/-	ధరావత్తు : రూ.41,22,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-7: డాక్యుమెంట్ నెం.1321/2012, తేది.15.03.2012 ప్రకారం శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి : కాశీ విశ్వేశ్వరరావు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : విజయనగరం జిల్లా,భోగాపురం ఎస్ఆర్ఓ, డెంకాడ మండలం, బంటుపల్లి గ్రామ పంచాయితీ, బంటుపల్లి గ్రామంలో ఎ.2.49½ సెంట్లు లేదా 0.998 హెక్టార్లు ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం 3 ఐటమ్స్ (ఆర్.ఎస్.నెం.201/1 లోని ఎ.1.44 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.201/2 లోని ఎ.0.45½ సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.201/3 లోని ఎ.0.60 సెంట్లు) గా విభజించబడిన యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు మొ॥ వాటితో కలదు. **హద్దులు : తూర్పు** : లంకలపల్లి శ్రీనివాసరావు గారు కొనుగోలు చేసిన భూమి, **దక్షిణం** : బోండా పాపారావు మరియు ఇతరుల భూమి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం** : బోండా హంసమ్మ మరియు ఇతరుల భూమి.

రిజర్వు ధర : రూ.4,11,30,000/-	ధరావత్తు : రూ.41,13,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 03-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥)

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది. 02-12-2025 ఉదయం గం.11.00 నుండి సాయంత్రం గం.04.00 వరకు ఏదైనా బ్యాంక్ పనిదినములలో, కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన తేదీలలో.

ఇ.ఎమ్.డి.తో ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు తేది :18-11-2025 ఉదయం గం॥11.00ల నుండి తేది :03-12-2025 సాయంత్రం గం॥4.00ల లోపు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి **2)** ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

3) ఆసక్తి గల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు **అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, భారతీయ స్టేట్ బ్యాంక్, SME బ్రాంచ్, 79-7-18, ఎస్ఆర్ఆర్ హైట్స్, పాత సోమలమ్మ పుంత రోడ్డు, రాజమండ్రి - 533103, ఇ-మెయిల్ ఐడి : sbi.16314@sbi.co.in మరియు బ్యాంకు వారి అప్రూవ్డ్ రీసొల్యూషన్ ఏజెంట్స్ మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, శ్రీ వెంకటపతిరాజు, సెల్ 9393944595,** వారిని కార్యాలయ పని వేళలలో సంప్రదించవచ్చును.

4) ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో **1% TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి సందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు: ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది:17-11-2025, ప్రదేశం: రాజమహేంద్రవరం | **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

MAHARAJAH'S COLLEGE (AUTONOMOUS)
Affiliated to Andhra University, Accredited by NAAC with B grade, VIZIANAGARAM

ADMISSIONS INTO SPOT ADMISSION CATEGORY and CATEGORY - B (Management Quota) Seats AY 2025-26

Interested and eligible candidates may apply for admission under Spot Admission category and category B seats of all the Majors of **B.Sc(Honors), B.Com(Honors) and B.A(Honors).** These seats will be filled as per the guidelines of the competent authority.

The application forms may be had from the office of the college from 17-11-2025. For further details, please visit college **website: www.mracollegevzm.com** or contact: **9494208094 / 8008264540.**

Last date for the receipt of filled in application is 20-11-2025.

PRINCIPAL CORRESPONDENT

కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం మహారాజ్ అలక్ నారాయణ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (మాన్సాస్ ట్రస్ట్)
దేవాదాయ ధర్మాదాయ శాఖ (కోట) విజయనగరం

సీల్డు టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెం. 128/2025, తే. 18.11.2025 దీ

మాన్సాస్ ట్రస్టు, విజయనగరం వారికి చెంది యుండి వారి హక్కు భుక్తములోని విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం సర్వే నెం.75/2 పార్టు నందు ఎ.2.65సెం. విస్తీర్ణంలో సుమారు 1400 చదరపు గజముల గల ఖాళీ స్థలములో (సబ్‌రిజిస్ట్రార్, ఎంపీడీఓ ఆఫీస్ ఎదురుగా) 30x30 (100 గజాలు) చొప్పున టెంపరరీ షాపులు వేసుకొనుటకు గాను 14 షాపులను నెలవారీ అద్దె చెల్లించు పద్ధతిపై అప్పగించిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలమునకు లైసెన్సు హక్కు కొరకు తే.03.12.2025దీ ఉదయం గం. 11-00లకు మాన్సాస్ ట్రస్టు అధికారులు/దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షములో మాన్సాస్ కార్యాలయము వద్ద టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించబడును. తప్పనిసరిగా ఆధార్ కార్డు కాపీతోపాటు ప్రథమ ధరావత్తుగా బిడ్ ఒక్కింటికి రూ.30,000/-ల డీమాండు డ్రాఫ్టు లేదా నగదు రూపంలో ఈ.ఓ మాన్సాస్ ట్రస్టు, విజయనగరం వారి పేర సమర్పించవలెను. సీల్డు టెండరు వేయువారు తే.25.11.2025 నుండి 01.12.2025దీ వరకు టెండరు ఒక్కింటికి రూ.1000/-ల చొప్పున చెల్లించి కార్యాలయము పనిచేయు వేళలందు పొందవచ్చును. హెచ్చు పాటదారుడు పాట ముగిసిన తరువాత గౌరవ ఛైర్మన్ గారు / అధికారుల యొక్క ఆమోదమును పొందిన వెంటనే ఒక సంవత్సర కాలం అద్దె చెల్లించవలెను. లేనియెడల సదరు వేలం పాట రద్దు చేయబడును. తదితర విరములను కార్యాలయము పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవలెను.

Contact No. 7989365550, 8897738950

సం/- XXX
ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి (పూ.అ.భా) మాన్సాస్ ట్రస్టు - విజయనగరం

గౌ॥ శ్రీ పూసపాటి అశోకగజపతిరాజు గారు
ఛైర్మన్ - మాన్సాస్ ట్రస్ట్

బహిరంగ ప్రకటన

నా క్లయింటు [illegible] ఇందుమూలముగా ప్రకటించడమేమనగా క్రింద తెలిపిన వారు దిగువ వివరించిన ఆస్తిని కొనుగోలు చేయదలచారు. [illegible]

ఆస్తి వివరాలు: జిల్లా : విజయనగరం, వార్డు: సంతపేట, కొత్త అగ్రహారం, [illegible]

హద్దులు: [illegible]

టైటిల్ స్వంతదారు: [illegible]

[illegible]

సంప్రదించవలసిన వ్యక్తి:
A. సంతోష్‌కుమార్, అడ్వకేట్,
ఫోన్: 9966624018, 7386970798.

ఏఐ ఫెస్ట్‌లో చీపురుపల్లి విద్యార్థులు

ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర విద్యాశాఖ, ఇంటెల్ సంస్థ సంయుక్తంగా దిల్లీలోని అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంపాక్ట్ ఫెస్టివల్‌కు చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. ఎన్‌పవరింగ్ అవర్ శానిటేషన్ హీరోస్ అనే ప్రాజెక్టును ఆర్.హర్షిత(9వ తరగతి), పీవీఎల్.ప్రణవి(8వ తరగతి), ఏఏ పవర్డ్ ఆటోమేటిక్ క్యూ సిస్టమ్ ప్రాజెక్టును పైడిశెట్టి తనిష్క్(9వ తరగతి) తయారు చేశారు. సోమవారం ప్రారంభమైన ఈ ప్రదర్శన రెండురోజుల పాటు జరగనుంది.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	127	224	234

స్తంభం వేశారు.. మీటరు బిగించారు

విద్యుత్తు స్తంభాన్ని పాతుతున్న సిబ్బంది

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరంలోని అలకనందాకాలనీకి చెందిన ఓ వ్యక్తి ఇంటికి త్రీఫేజ్ విద్యుత్తు కనెక్షన్ కోసం సిబ్బంది కొత్త స్తంభం వేసి, మీటరు బిగించారు. లైన్ కోసం డబ్బులు డిమాండు చేశారని సదరు వినియోగదారుడు ఇటీవల చేసిన ఫిర్యాదు మేరకు 'ఈనాడు'లో ఈనెల 14న 'మీటరుకు రూ.3 వేలు.. లైన్‌కు రూ.40 వేలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎస్ఈ లక్ష్మణరావు స్పందించారు. విచారణ చేపట్టాలని ఈఈ పి.త్రినాథరావును ఆదేశించారు. ఎస్ఈ సూచనలతో పనులు చేసినట్లు ఈఈ వెల్లడించారు. ఆరు సర్కిళ్ల పరిధిలో వచ్చిన ఆరోపణలపై విచారణ చేస్తామన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు, జరిమానా

గంట్యాడ, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామంలో ఉంటున్న తాతగారింటికి వచ్చిన బాలిక(12)పై లైంగిక దాడికి పాల్పడిన కేసులో 54 ఏళ్ల అడ్డూరి చంద్రరావుకు విజయనగరం పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.నాగమణి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ దామోదర్ తెలిపారు. బాధిత తల్లి ఫిర్యాదు మేరకు విజయనగరం మహిళా పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసును విచారించారు.

ఉక్కు పరిశ్రమకు భూములివ్వలేం

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: గుర్ల మండలంలోని కెల్ల, వల్లాపురం, మన్యపురిపేట, బెల్లానపేట, దమరసింగి గ్రామాల పరిధిలో స్టీల్‌ప్లాంటు, టౌన్‌షిప్, ఇతర నిర్మాణాల కోసం ప్రభుత్వం 1200 ఎకరాలకు పైగా భూమిని ఓ ప్రైవేటు సంస్థకు కేటాయించడం తగదని ఆయా ప్రాంతాల వారు ఆందోళన వ్యక్తం చేశారు. దమరసింగి, మన్యపురిపేట సర్పంచులు మీసాల ప్రసాద్, బి.వెంకటరమణ, కెల్ల మాజీ ఎంపీటీసీ సూర్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో సోమవారం విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇవ్వలేమన్నారు. ప్రభుత్వం భూసేకరణ ఆలోచనను విరమించుకోవాలని కోరారు. నాయకులు దంతులూరి రామచంద్రరాజు, లక్ష్మణ, నారాయణరావు, రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న నాయకులు, ప్రజలు

నిరాశ్రయులకు అండగా 'మనోబంధు': ఎస్పీ

నేరవార్తా విభాగం: మతిస్థిమితం లేకుండా రోడ్లపై తిరిగేవారికి సహాయం అందించేందుకు 'మనోబంధు ఫౌండేషన్' అనే స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం అభినందనీయమని ఎస్పీ దామోదర్ అన్నారు. ఫౌండేషన్ సభ్యులు రూపొందించిన గోడప్రతులను సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. బాధితులు బయట కనిపిస్తే 92465 63738 నంబరును సంప్రదించాలని కోరారు. ఇతర వివరాల కోసం manobandhu.orgను ఆశ్రయించాలన్నారు. నిరాశ్రయ గృహాలకు తరలించడం, వైద్యం.. తదితర సేవలు అందిస్తారన్నారు. కార్యదర్శి కె.సత్యం, వైద్యాధికారి సీహెచ్.వేణుగోపాల్‌రెడ్డి, బీవీ.గోవిందరాజులు, సీహెచ్.మన్మథ రావు, బాల సురేష్, టి.రామకృష్ణారావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఎస్పీ దామోదర్ తదితరులు

EENADU Classifieds

HEALTH & CARE

NEURO
నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
Dr.Nirmala Vangapandu
FOR APPOINTMENT: 83054 71147

HOME NEEDS

WATER PURIFIER
హర్ష వాటర్ ... ✆ 7675873377.

REAL ESTATE

HOUSE FOR SALE
House for sale located at Gundalavari street, D.No:18/3/24, Extent 874 sq.y. (Negotiable) Direct Party. C:9441650941.

తోటపాలెం (బాలాజీనగర్) ... ఏరియాలో RTC బస్టాండ్, కాలేజ్ ... ✆ 99854 14306

PLOT FOR SALE
... ✆ 9246643836.

గజం 5,500 రూ. మాత్రమే. 100 అడుగుల రోడ్‌ని ఆనుకొని NH16 రహదారికి కేవలం 7KM 133 గజాలు 7,50,000 మాత్రమే. ✆ 8978679512.

INDUSTRIAL SHED
7000 sft Ind sheds- 2 nos, 100 HP power at IDA Nellimarla VZM for long lease. ✆ 9866265950 /8500266772

TO LET

COMMERCIAL
Commercial Space 1st Floor, 1340 sq.ft. Mamilati Towers, Road Facing, Dasannapeta, Ring Road, VZM C:7396744396.

Commercial Space for Rent/ Lease Ground floor (1200 Sft) & 1st Floor (1700 Sft) at Pradeep Nagar, VZM. C: 8332991662.

JOBS
పైడిభీమవరం పరవాడ ఫార్మా కంపెనీలకి సూపర్‌వైజర్స్, ఆపరేటర్స్, QC, QA, R&D, మేనేజర్స్, ఫైర్ & సేఫ్టీ హెల్పర్స్, సెక్యూరిటీ 10th - డిగ్రీ, MBA, M&B ఫార్మా, ITI. 9121044796, 9573536694

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నది సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

FACULTY/ TEACHERS
విజ్ఞాన భారతి హైస్కూల్ రావాడ భోగాపురం దగ్గర, LKG, UKG బోధించుటకు D.Ed, B.Ed అర్హత గలవారు కావలెను. జీ:10 to 12K ✆ 9703711164

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో స్వతంత్ర విచారణ చేసుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. [illegible]

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

చికిత్స పొందుతూ ఇంటిపెద్ద మృతి

బొంగు రవి (పాతచిత్రం)

రామభద్రపురం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు రోడ్డు అంచున జారిపడి ఓ ఇంటి పెద్ద మృత్యువాత పడిన ఘటన రామభద్రపురం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సాలూరు పట్టణానికి చెందిన బొంగు రవి(51) చీపురుపల్లి మండలం కర్లాంలోని ఓ కోళ్ల ఫారంలో పని చేస్తున్నారు. ఆదివారం భార్య, కుమారుడు, కుమార్తెతో కలిసి చీపురుపల్లిలోని ఓ దేవాలయానికి వెళ్లారు. సాలూరు వచ్చేందుకు వారందరినీ అక్కడే బస్సు ఎక్కించి, ఆయన ద్విచక్రవాహనంపై బయలుదేరారు. రామభద్రపురంలోని జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి ఎదురుగా వచ్చిన వాహనాల లైట్లు కంట్లో పడి ద్విచక్రవాహనాన్ని రోడ్డు అంచుకు దించేశారు. ఈ క్రమంలో బోల్తా పడడంతో తలకు బలమైన గాయమైంది. స్థానికుల సమాచారంతో 108 వాహనంపై బాడంగి సీహెచ్‌సీకి పోలీసులు తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం తీసుకెళ్లగా.. ఆదివారం అర్ధరాత్రి మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై అప్పారావు తెలిపారు.

ఇంటి విషయంలో గొడవ..

తమ్ముడిపై కత్తితో దాడి

బాడంగి, న్యూస్‌టుడే: సొంత తమ్ముడిపై అన్న కత్తితో దాడిచేసిన ఘటన బాడంగి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దపల్లికి చెందిన కె.కృష్ణ, గురుమూర్తి అన్నదమ్ములు. కృష్ణ కొన్నాళ్లుగా భార్యకు దూరంగా ఉంటున్నాడు. రెండోవాడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఇద్దరి ఇంటి విషయంలో గొడవ ఉంది. ఆదివారం రాత్రి వాగ్వాదం జరగడంతో గురుమూర్తిపై కత్తితో దాడిచేసి గాయపర్చాడు. బాధితుడు విజయనగరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో కూలీ మృత్యువాత

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృత్యువాత పడిన ఘటన విజయనగరం మండలంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. రెల్లివలసకు చెందిన కె.సురేష్(30) భవన నిర్మాణ పనులకు వెళ్లేవారు. తన స్నేహితుడితో కలిసి కుమిలి నుంచి విజయనగరానికి ద్విచక్ర వాహనంపై వస్తూ.. జమ్ము సమీపంలో ఎదురుగా వచ్చిన ఆటోను ఢీకొన్నాడు. సురేష్‌కు తీవ్రగాయాలు కావడంతో విశాఖలోని కేజీహెచ్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించాడు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ స్టేషన్ ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు.

తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే

మాట్లాడుతున్న న్యాయమూర్తి విజయరాజ్‌కుమార్

గజపతినగరం, బొబ్బిలి, న్యూస్‌టుడే: వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదేనని గజపతినగరం మొదటి తరగతి న్యాయస్థాన న్యాయమూర్తి విజయ్‌రాజ్‌కుమార్, బొబ్బిలి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రోహిణీరావు అన్నారు. సోమవారం గజపతినగరం, బొబ్బిలి కోర్టుల ఆవరణల్లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లిదండ్రులు, వృద్ధుల నిర్వహణ సంక్షేమ చట్టం గురించి వివరించారు. వారిని జాగ్రత్తగా చూసుకోకపోతే గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేయమని కోరవచ్చన్నారు.

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో సోమవారం కూరగాయల ధరలు (కి.లో రూ.లలో) ★ టమాటా: 55 ★ వంకాయలు: 60 ★ దొండ: 62 ★ బీర: 58 ★ బెండ: 60 ★ కాకర: 50 ★ చిక్కుడు: 60 ★ ఆనపకాయ (ఒకటి): 25 ★ అరటి (జత): 20 ★ మునగ: 70 ★ ఉల్లి: 30 ★ బంగాళదుంప: 30 ★ అల్లం: 80 ★ వెల్లుల్లి: 80 ★ పచ్చిమిర్చి: 60 ★ క్యాబేజీ: 40 – న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

★ ఎస్‌వీసీ సీతారామా: శివ ★ ఎస్‌వీసీ సీతారామ మినీ: ది గర్ల్ ఫ్రెండ్ ★ ఎస్‌వీసీ అప్సర: కాంత – న్యూస్‌టుడే, రాజాం ★ బొబ్బిలిలో.. ★ లక్ష్మీ: కాంత ★ వాసవి, జగన్ ★ టీబీఆర్ ప్లెక్స్-1: శివ ★ టీబీఆర్ ప్లెక్స్-2: ది గర్ల్ ఫ్రెండ్ – న్యూస్‌టుడే, బొబ్బిలి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? పెనసాం మీదుగా కిర్రబర్రి వెళ్లే రహదారిపై విద్యుత్తు స్తంభం వాలి ఉంది. - స్థానికులు ● పరిశీలించి, సరి చేయిస్తాం. - శ్రీనివాసరావు, ఏఈ - గుంట్యాడ గ్రామీణం

? రాజాం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రధాన ద్వారం వద్ద సూచిక బోర్డు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. - స్థానికులు ● బోర్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. - రామారావు, ప్రిన్సిపల్, జూనియర్ కళాశాల - రాజాం పట్టణం

వ్యర్థాల తొలగింపు (స్పందనకు వందనం)

గంట్యాడ గ్రామీణం: సిరిపురం గ్రామంలో వ్యర్థాలు పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దుర్గంధం, రోగాలు వ్యాపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని వాపోయారు. దీనిపై గతనెలలో వార్త ప్రచురితమవడంతో అధికారులు వ్యర్థాలు తొలగించారు.

మురుగునీటి శుద్ధి ప్లాంట్లకు మోక్షం దక్కేనా?

★ పది చోట్ల ఏర్పాటుకు పరిశీలన
★ వేధిస్తున్న స్థల సమస్య

న్యూస్‌టుడే- రాజాం

రాజాం.. పేరుకే పట్టణం. పంచాయతీల నుంచి నగర పంచాయతీగా, ఆపై పురపాలికగా స్థాయిని పెంచుకున్నా.. మౌలిక వసతుల సమస్య వెంటాడుతోంది. ప్రధానంగా మురుగునీటి సమస్య పీడిస్తోంది. గతంలో భూగర్భ డ్రైనేజీ, నీటిని శుద్ధి చేసే భారీ ప్లాంటు ఏర్పాటుకు ప్రతిపాదనలు వేసినా కార్యరూపం దాల్చలేదు. ఇటీవల ప్రాంతాల వారీగా పది చోట్ల మురుగునీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభించారు.

వాసవీనగర్, సంతమార్కెట్, మెంటిపేట ప్రాంతాల్లో భారీ, మిగిలిన ఏడు చోట్ల మినీ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ద్వారా రూ.25.70 కోట్లు మంజూరైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. సాధ్యాసాధ్యాలపై పురపాలిక ప్రజారోగ్య విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ జ్యోతి ఇటీవల క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ప్రాంతం	అవసరమైన భూమి (ఎకరాల్లో)
వాసవీనగర్	1.60
సంతమార్కెట్	0.36
మెంటిపేట	0.60
సారధి రోడ్డు	0.08
శ్రీచైతన్య పాఠశాల	0.07
పొనుగుటివలస	0.08
బుచ్చెంపేట	0.09
వస్త్రపులకాలనీ	0.07
గోపాలపురం	0.08
కొత్తవలస	0.08

వాసవీనగర్ ప్రాంతంలో నిల్వున్న మురుగునీరు

ఇదీ పరిస్థితి..

పట్టణంలో దశాబ్దాల నాటి కాలువలు శిథిలావస్థలో ఉన్నాయి. కిలోమీటర్ల మేర కచ్చా కాలువలే దిక్కవుతున్నాయి. కొత్తగా ప్రతిపాదించిన.. నిర్మాణాలకు నోచుకోవడం లేదు. మురుగునీరంతా లోతట్టు ప్రాంతాలకు చేరుతోంది. పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. ప్లాంట్ల ఏర్పాటుతో ప్రాంతాల వారీగా మురుగునీటిని ఒకచోటకు చేర్చి, శుద్ధి చేసి చెరువుల్లోకి వదులుతారు. పిల్లల మొక్కలు, ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చు. పట్టణంలో ప్రభుత్వ భూమి అందుబాటులో లేదు. మూడు భారీ, ఏడు మినీ ప్లాంట్లకు 3.11 ఎకరాల మేర సేకరించాల్సి ఉంటుంది. ఇందుకు రైతులు, ప్రజలు సమ్మతి తెలపాల్సి ఉంది.

భూమి కేటాయించాలని కోరాం.. రాజాం పట్టణంలో మురుగునీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అవసరమైన భూమి కేటాయించాలని రెవెన్యూ అధికారులను కోరాం. ప్రైవేటు వ్యక్తుల నుంచి సేకరించాలంటే భారీగా నిధులు అవసరమవుతాయి. స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో రూ.25.70 కోట్లు ఉన్నాయి. – ఆకురాతి రామచంద్రరావు, కమిషనర్, వెంకటరామరాజు, ఏఈ, పురపాలిక

పగులుతున్న పైపులు.. ప్రజలకు పాట్లు

రాజాం రక్షిత తాగునీటి పథకం పైపులు తరచూ పగులుతున్నాయి. తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. పాలకొండ రోడ్డులో డిస్ట్రిబ్యూటరీ పైపులైను పగిలింది. సమస్యను గుర్తించేందుకు సిబ్బంది తంటాలు పడ్డారు. రహదారి అడుగు భాగంలో పైపులైను ఉండడం, ఎక్కడ లీక అవుతుందో తెలియకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయి. సోమవారం యంత్రాల సాయంతో రహదారిని కోసి పైపులైను గుర్తించారు. 200 ఎంఎం డయా మైల్డ్ స్టీల్ పైపులైను దెబ్బతిన్నట్టు గుర్తించి, వెల్డింగ్ చేయించినట్లు పురపాలిక ఏఈ వెంకటరామరాజు తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం

జాతీయస్థాయి పోటీల్లో సత్తా

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రం బరంపూర్ ఎన్‌ఐఎస్‌టీ విశ్వవిద్యాలయంలో ఇటీవల జరిగిన ఓపెన్ నేషనల్ త్రైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో బొబ్బిలి విద్యార్థులు సత్తాచాటారు. పతకాలు సొంతం చేసుకున్నారు. పోటీల్లో 900 మంది పాల్గొనగా.. ఫైటింగ్, స్పీడ్ కిక్కింగ్‌లో బొబ్బిలి క్రీడాకారులు 10 బంగారు, 10 కాంస్య 5 వెండి పతకాలు సాధించారు. వారిని ఎమ్మెల్యే బేబీనాయన సోమవారం కోటలో అభినందించారు. మరిన్ని పతకాలు సాధించాలని సూచించారు.

కనీస వేతనం పెంచాలి.. రాజాం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోని పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలని ఆ సంఘం గౌరవాధ్యక్షుడు రామ్మూర్తినాయుడు కోరారు. రాజాం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం కార్మికులతో సమావేశం నిర్వహించారు. నెలకు రూ.6 వేలతో కుటుంబాన్ని ఎలా నెట్టుకురాగలరని ప్రశ్నించారు.

అంతిమయాత్రలోనూ అవస్థలే..!

చీపురుపల్లి మండలం గొల్లలములగాంలో శ్మశాన వాటికకు రహదారి లేక ఇబ్బందులు పడుతున్నారు. వరి పొలాలు, పెద్దచెరువుపై వేసిన కొబ్బరి మట్టలు దాటి మృతదేహాన్ని శ్మశానానికి తీసుకెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఓ వ్యక్తి మృతిచెందడంతో బంధువులు నానా పాట్లు పడ్డారు. విషయం జేఈ పి. చంద్రశేఖర్ వద్ద ప్రస్తావించగా.. ఇంజినీరింగ్ సహాయకుడిని పంపించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

ఆరోగ్యానికి పొగపెడుతున్నారు..!

రాజాం మండలం గడిముడిదాం రహదారి పక్కన చెత్తకు నిప్పు పెడుతుండడంతో పొగ వ్యాపిస్తోంది. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని వ్యర్థాలను సంపద కేంద్రాలకు తరలించకుండా.. రహదారుల పక్కన పడేసి, పొగ పెడుతున్నారని, వ్యాధుల బారినపడే ప్రమాదముందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. విషయం ఎంపీడీవో ఆనందరావు వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

నీరు రాదు.. సౌకర్యాలు లేవు

బొబ్బిలి మండలం కోమటిపల్లి జగనన్న కాలనీలో కనీస సౌకర్యాలు లేవు. తాగునీరు, రహదారులు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో ఇళ్లు నిర్మించుకున్న వారు ఉండలేక ముందుకు రావడంలేదు. ఇళ్ల చుట్టూ తుప్పలు ఉండిపోతున్నాయి. గతంలో వేసిన కంకర రహదారులు పాడైపోయాయి. ముళ్లపొదలతో పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. విష పురుగుల సంచారం ఎక్కువగా ఉంది. సదుపాయాలు కల్పించడానికి ప్రతిపాదనలు పంపించామని ఏఈ సూర్యనారాయణ తెలిపారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

లారీ.. మళ్లీ కూరుకుపోయింది

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని రాజా కళాశాల సమీపంలో రహదారిపై భారీ గుంత ఉండడంతో రోజూ లారీలు కూరుకుపోతున్నాయి. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. సోమవారం సాయంత్రం లారీ కట్టెలు విరిగిపోవడంతో అందులో ఉండిపోయింది. రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. వాహనాలు బారులుదీరాయి. ఆసుపత్రి రోడ్డులో మళ్లించారు. గోతులను పూడ్చాలని లారీల యజమానులు కోరుతున్నారు.

ఇది నరకానికి దారి

వంగర మండలం బంగారువలస నుంచి కొండచరాకపల్లి మీదుగా కొప్పర వెళ్లే దారి కోతకు గురై అధ్వానంగా మారింది. పెద్ద గుంతలతో ప్రమాదకరంగా ఉంది. దీంతో రాజాం నుంచి కొప్పర వెళ్లే ఆర్టీసీ బస్సు, నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాల బారినపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం పీఆర్ ఏఈ ఆనందరావు వద్ద ప్రస్తావించగా.. రూ.3.80 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. – న్యూస్‌టుడే, వంగర

రైతుబజారు వినియోగించేలా చూడాలి

రాజాం, న్యూస్‌టుడే: రైతుబజారు ముందు కూరగాయల వ్యాపారం చేస్తున్నవారిని రైతుబజారులోకి తరలించేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి ఎస్టేట్ అధికారి చిన్నంనాయుడు కోరారు. ఈ మేరకు సోమవారం పురపాలిక కమిషనర్ ఆకురాతి రామచంద్రరావుకు వినతిపత్రం అందించారు. రైతుబజారులో 49 దుకాణాలున్నాయని, 19 మంది వ్యాపారులే ఉన్నారన్నారు. రైతుబజారుకు అడ్డంగా వీరు వ్యాపారాలు సాగిస్తుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్య పరిష్కరిస్తామని కమిషనర్ చెప్పారు.

ఉపాధ్యాయుడికి ఎంపీ సత్కారం

మెరకముడిదాం, న్యూస్‌టుడే: గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మెరకముడిదాం మండలం గోపన్నవలస ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు సత్యారావు విమాన ప్రయాణం చేయించారు. సోమవారం గరివిడి మండలం కొండదాడిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సత్యారావును అభినందించి, సత్కరించారు. మరింత మంది సాధించేలా కృషి చేయాలన్నారు.

ఖోఖోలో విద్యార్థినుల ప్రతిభ

గరివిడి, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో గరివిడిలోని శ్రీవేద జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చూపారు. బి.దివ్యశ్రీ, పి.థెరిస్సా, సీహెచ్ లావణ్య రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. దివ్యశ్రీ జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్రం తరఫున ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సీహెచ్ రమేష్‌నాయుడు సోమవారం తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థినులను సోమవారం అభినందించారు.

డిప్యూటీ డీఈవో పాఠశాల సందర్శన

మెరకముడిదాం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండాలని డిప్యూటీ డీఈవో కేవీ రమణ అన్నారు. సోమవారం మెరకముడిదాం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు మంచి మార్కులు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఎంఈవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సమ్మె విరమణ.. గజపతినగరం: గజపతినగరం, పురిటిపెంట పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమ సమ్మెను విరమించినట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి తెలిపారు. ఒకనెల వేతనం తక్షణమే చెల్లించారని, మరో రెండు నెలల వేతనాలు గురువారం నాటికి చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో విరమించినట్లు తెలిపారు.

కల్లాల్లో ధాన్యం కళ్లల్లో భయం

న్యూస్‌టుడే- బొబ్బిలి గ్రామీణం

పంట చేతికొచ్చినా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే కోతలు కోసి నూర్పులు చేసిన ధాన్యం కల్లాల్లో బస్తాలతో నిల్వచేశారు. ఈనెల 16 నాటికే ఏర్పాటు చేస్తామని అధికారులు ప్రకటించినా.. బొబ్బిలి నియోజకవర్గంలో ఇంతవరకు ప్రారంభించలేదు. వాతావరణంలో మార్పులతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల మొంథా తుపానుతో తీవ్రంగా నష్టపోయామని, ఇప్పుడు సమయానికి తరలించకపోతే ఉన్నవి తడిచిపోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలం	కొనుగోలు కేంద్రాలు	విస్తీర్ణం (హెక్టార్లలో)
బొబ్బిలి	17	9,302
రామభద్రపురం	07	2,727
బాడంగి	08	3,961
తెర్లాం	15	5,981

కొనుగోలు కేంద్రాల సిబ్బందికి అధికారులు ఇటీవల శిక్షణ ఇచ్చారు. అవసరమైన తేమ, తూకం యంత్రాలు కూడా సిద్ధం చేశారు. ఒక్కో మిల్లు నుంచి 20 వేల గోనె సంచులు అందించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే బిల్లులు జమ చేయాలని స్పష్టం చేశారు. బొబ్బిలి నియోజకవర్గంలో 34 మిల్లులు ఉన్నాయి. 57 కొనుగోలు కేంద్రాలు గుర్తించారు. నియోజకవర్గంలో 21,971 హెక్టార్లలో వరిపంట సాగు చేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి.

రంగరాయపురంలో నిల్వచేసిన ధాన్యం బస్తాలు

ఆందోళన వద్దు.. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నాం. మంగళవారం బొబ్బిలిలో ఎమ్మెల్యే బేబీనాయన చేతులమీదుగా ప్రారంభిస్తాం. మిగిలిన గ్రామాల్లో రెండు మూడు రోజుల్లో మొదలవుతాయి. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. – మధుసూదనరావు, ఏడీఏ, బొబ్బిలి డివిజన్

నదిలో గల్లంతై మత్స్యకారుడి మృత్యువాత


లక్ష్మణరావు (పాత చిత్రం)

రేగిడి, న్యూస్‌టుడే: చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు స్నానానికి దిగి నదిలో కొట్టుకుపోయి మృతిచెందిన ఘటన రేగిడి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. తునివాడ గ్రామానికి చెందిన ముంతల లక్ష్మణరావు (55) కాలువలు, చెరువుల్లో చేపలు పట్టి, విక్రయించి జీవనం సాగిస్తున్నారు. ఎప్పటిలాగే ఈనెల 16న గ్రామానికి సమీపంలోని రేగిడి కాలువలో చేపలు పట్టేందుకు వెళ్లారు. బుట్టను ఒడ్డున ఉంచి, స్నానం చేసేందుకు నాగావళి నదిలో దిగారు. లోతుగా ఉండడంతో గల్లంతయ్యారు. బుట్ట ఉండడం, మనిషి లేకపోవడం గమనించిన ఇతనితో పాటు వెళ్లిన పారయ్య కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. గ్రామస్థులు వచ్చి వెతికినా ఆచూకీ లభించలేదు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో తహసీల్దారు కృష్ణలత, ఎస్సై బాలకృష్ణ ఘటనాస్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక శాఖ అధికారుల సాయంతో సోమవారం నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఖండ్యాం సమీపంలో మృతదేహం గుర్తించారు. మృతునికి భార్య గౌరి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎస్సై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బొండపల్లి, న్యూస్‌టుడే: బొండపల్లి సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన గజపతినగరం మండలంలోని కాలంరాజుపేటకు చెందిన రెడ్డి పోలినాయుడు (34) చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. పోలినాయుడు గత నెల 15న గజపతినగరం నుంచి విజయనగరం వెళ్తుండగా.. ఎదురుగా కాలినడకన వస్తున్న బొండపల్లికి చెందిన కె.ఈశ్వరారరావును ఢీకొని కింద పడ్డాడు. తీవ్రగాయాలైన పోలినాయుడిని కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆక్రమణలు తొలగిస్తున్న వీఆర్వోపై దౌర్జన్యం

సంతకవిటి, న్యూస్‌టుడే: విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దౌర్జన్యానికి దిగిన ఇద్దరిపై సంతకవిటి మండలం మోదుగులుపేట గ్రామానికి చెందిన వీఆర్వో డి.పున్నయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఆక్రమణలపై పలువురు ఇటీవల కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తహసీల్దార్ ఆదేశాలతో డిప్యూటీ తహసీల్దార్ మధు, ఆర్‌ఐ కృపారావు, వీఆర్వో పున్నయ్య తదితరులు సోమవారం కొన్ని ఆక్రమణలు తొలగించారు. మరికొన్ని తొలగిస్తుండగా.. గ్రామానికి చెందిన కె.అనిల్‌కుమార్, వి.చిన్నారావు తనపై దాడికి ప్రయత్నించారని హెచ్‌సీ రామకృష్ణకు వీఆర్వో ఫిర్యాదు చేశారు. ★ గ్రామస్థులు క్షమాపణ చెప్పడంతో ఫిర్యాదు ఉపసంహరించుకున్నట్లు వీఆర్వో పున్నయ్య పేర్కొన్నారు.

అత్యాశ కొంపముంచింది

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: పెద్ద మొత్తంలో సొమ్ము చోరీచేసి, అప్పులు తీర్చేసి, సెటిలైపోదామని భావించిన ఓ వ్యక్తి.. సోదరుడితో కలిసి పనిచేస్తున్న సొంత సంస్థ సొమ్మునే చోరీ చేశాడు. వివరాలను సోమవారం విజయవాడలో రైల్వే డీఎస్పీ రత్నరాజు వెల్లడించారు. ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం దుగ్గిరెడ్డిపాలెంకు చెందిన బూదల లలిత్‌బాబు.. చీపురుపల్లి మండలం కర్లాంలోని ఓ పౌల్ట్రీఫామ్స్‌లో హెచ్‌ఆర్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. కంపెనీ కేంద్ర కార్యాలయం గుంటూరులో ఉంది. అతని సోదరుడు బూదల అశోక్‌కుమార్ హైదరాబాద్‌లో ఉంటూ.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. కర్లాం బ్రాంచి నుంచి గుంటూరుకు నగదు తెచ్చేందుకు గతనెల 30న.. గుంటూరు నుంచి బెజవాడ నాగరాజు అనే ఉద్యోగి బయలుదేరారు. పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లే విషయాన్ని లలిత్‌బాబు సోదరుడు అశోక్‌కుమార్‌కు చెప్పాడు. ఇద్దరూ కలిసి డబ్బును కొట్టేసేందుకు ప్రణాళిక వేశారు. కర్లాం వెళ్లిన నాగరాజు.. రూ.87 లక్షలు తీసుకుని, బ్యాగులో పెట్టుకుని అక్టోబరు 31న విశాఖపట్నం చేరుకున్నాడు. రాయగడ ఎక్స్‌ప్రెస్‌లో బి1 బోగీ ఎక్కాడు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం రైల్లో వెళ్లేలా సోదరులు పథకాన్ని రూపొందించారు. అశోక్‌కుమార్ ఆ బోగీ ఎక్కాడు. నాగరాజు బ్యాగును బెర్తు కింద పెట్టుకుని నిద్రపోయాడు. తెల్లవారుజామున 3.10 గంటలకు చూసేసరికి బ్యాగు కనిపించలేదు. దీంతో విజయవాడ జీఆర్పీ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ★ ఆర్పీఎఫ్ కమాండ్ కంట్రోల్‌లోని సీసీ టీవీ దృశ్యాలు పరిశీలించగా.. టోపీ, మాస్క్ ధరించి, సిమెంటు రంగు బ్యాగు ఉన్న వ్యక్తి వెళ్తున్నట్లు గుర్తించారు. అంతకు మించి ఆధారాలు దొరకలేదు. ★ పౌల్ట్రీలో పనిచేసే 400 మంది కాల్ డేటా రికార్డులు విశ్లేషించారు. చివరకు లలిత్‌బాబుపై దృష్టి సారించారు. ఆరు నెలల కాలంలో ఉపయోగించే మూడు సిమ్‌ల డేటాను విశ్లేషించగా.. ఓ నంబరుకు ఆగస్టు 19, అక్టోబరు 4న మాట్లాడినట్లు గుర్తించారు. అశోక్‌బాబుకు చెందిన నంబరుగా గుర్తించారు. ఆధారాలు దొరకడంతో ఇద్దరినీ ఈనెల 15న అరెస్టు చేశారు. దొంగిలించిన రూ.87 లక్షల్లో.. రూ.2.50 లక్షలు ఇద్దరూ ఖర్చు చేశారు. బాకీలు తీర్చి, ఈఎంఐలు కట్టారు. మిగిలిన రూ.84.50 లక్షలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

శివోహం..!

కార్తికమాసం సందర్భంగా సోమవారం గ్రామాల్లో ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు కుటుంబ సమేతంగా వేకువజాము నుంచే ఆలయాల వద్ద బారులుదీరారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ★ గరివిడి మండలం కొండదాడి పంచాయతీ శివానందపురంలో కాశీవిశ్వేశ్వర విజయదుర్గా దేవస్థానంలో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తికవన సమారాధన నిర్వహించారు.
– న్యూస్‌టుడే, బృందం

రేగిడి: కొర్లవలస ఆలయం వద్ద సాధువులు

రామభద్రపురం: అయ్యప్పస్వామి ఆలయం వద్ద దీపారాధన

స్టాపర్‌ల ధ్వంసం కేసులో ఆరునెలల జైలు.. గంట్యాడ: పోలీసులు ఏర్పాటుచేసిన స్టాపర్‌లను వాహనంతో ఢీకొట్టి ధ్వంసం చేసిన కేసులో నిందితుడికి ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ విజయనగరం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ పొన్నూరు బుజ్జి తీర్పు ఇచ్చారని ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. గంట్యాడ- బౌడారా దారిలో ఏర్పాటు చేసిన స్టాపర్‌లను రెండేళ్ల కిందట విశాఖ జిల్లా తాళ్లవలసకు చెందిన కోల వెంకటహేమంత్‌కుమార్ (27) ఢీకొట్టాడన్నారు.

జీతాలు చెల్లించాలని నిరసన

నినాదాలు చేస్తున్న హరిత రాయబారులు

తెర్లాం, న్యూస్‌టుడే: గ్రామాల్లో చెత్త సేకరిస్తున్న హరితరాయబారుల జీతాలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు పి.శంకరరావు, ఎస్.గోపాల్ డిమాండు చేశారు. సోమవారం తెర్లాం మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో నిరసన చేపట్టారు. ఒక్కో పంచాయతీలో 4 నుంచి 18 నెలల వరకు జీతాలు చెల్లించాల్సి ఉందన్నారు. వినతిపత్రాన్ని పరిపాలనాధికారి వెంకటరమణకు అందజేశారు.

దివ్యాంగుడికి చేయూత

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన దివ్యాంగుడు పాపారావు జీవనోపాధికి అభిమాని ఫౌండేషన్, ఎమ్మెల్యే బేబీనాయన అండగా నిలిచారు. కిరణా దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు ప్రవాసాంధ్రుడు మింది శ్రీనివాసరావు రూ.20 వేలు ఆర్థికసాయం చేశారు. ఈ మొత్తాన్ని ఫౌండేషన్ అధినేత రెడ్డి రాజగోపాలనాయుడు సోమవారం అందజేశారు. ఆయన ఇంటి వద్ద దుకాణం ప్రారంభించారు. పిల్లా శ్రీనివాసరావు, ఎం.బ్రహ్మాజీ, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ★ ఎమ్మెల్యే బేబీనాయన మూడు చక్రాల వాహనం అందజేశారు. విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షుడు రాంబాబు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

బొబ్బిలి: బొబ్బిలి పట్టణంలోని అట్యాకుల వీధికి చెందిన షేక్ షాజహాన్ కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయించుకోవాల్సి వస్తోంది. పేదరికంతో ఇబ్బందులు పడుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సోమవారం కారుణ్య ఫౌండేషన్ అధినేత జేసీ రాజు రూ.10 వేలు, హుదా ముస్లిం సంక్షేమ సంఘ ప్రతినిధులు రఫీ, జాఫర్ రూ.5 వేలు అందజేశారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి.. దత్తిరాజేరు: అన్ని సచివాలయాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రాంరభించాలని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు కోరారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులు నష్టపోతున్నారన్నారు.

ఉల్లాస్‌ను విజయవంతం చేయండి

చీపురుపల్లిలో పుస్తకాలు చూపిస్తున్న వాలంటీర్లు

గరివిడి, న్యూస్‌టుడే: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి అమలు చేస్తున్న ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గరివిడి, చీపురుపల్లి ఎంపీడీవోలు సుబ్రహ్మణ్యం, సురేష్ కోరారు. సోమవారం రెండు మండల కేంద్రాల్లో వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గ్రామ సంఘం నుంచి నియమించిన వాలంటీర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పుస్తకాలు పంపిణీ చేశారు. ఏపీఎం ఎన్.అప్పలనాయుడు, డిప్యూటీ ఎంపీడీవో జి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన

గరివిడి: పుస్తక ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థులు

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి అవంతీస్ సెయింట్ థెరెసా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. గ్రంథాలయ పితామహుడు ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పించారు. కళాశాల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ★ బొబ్బిలి, తెర్లాం: పట్టణంలోని శాఖాగ్రంథాలయంలో, తెర్లాంలో కవి సమ్మేళనం జరిగింది. పలువురు ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు కవితలు వినిపించారు. ★ రేగిడి, రాజాం: రేగిడి, రాజాంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ★ రామభద్రపురం: రామభద్రపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు పెట్టారు.

(c) eenadu

మేమున్నాం... మీకు తోడుగా (10 AM TO 1 PM)
విజయనగరం పట్టణం -80089 02900
విజయనగరం గ్రామీణం -80085 74317
ఎస్.కోట -80085 74326
భోగాపురం -70959 54646

? గుమ్మిడిలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. చెత్త తరలింపు వాహనం రావడం లేదు. – బాలకృష్ణ, స్థానికుడు

● పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. – కె.సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి

? కొత్తాగ్రహారం నీళ్ల ట్యాంకు, ఎన్సీఎస్ రోడ్‌లో పైపులైన్ మరమ్మతుల కోసం తవ్వి వదిలేస్తున్నారు. – జగన్నాథరావు, స్థానికుడు

● వెంటనే పూడుస్తాం. – రవి, ఏఈ, నగర పాలక సంస్థ – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

? పూసపాటిరేగలో వీధి దీపాలు రాత్రి పగలూ తేడా లేకుండా వెలుగుతున్నాయి. – స్థానికులు, పూసపాటిరేగ

● విద్యుత్తు శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి రాత్రి పూట దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – ఈవోపీఆర్డీ, జ్ఞానేశ్వరరావు – న్యూస్‌టుడే, పూసపాటిరేగ

? అలమండలో జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో చెత్త నిల్వతో ఇబ్బందులు పడుతున్నాం. – స్థానికులు

● రోజూ గ్రీన్ అంబాసిడర్లు చెత్త శుభ్రం చేస్తున్నారు. పిల్లల దృష్ట్యా మరోసారి సిబ్బందికి చెప్పి చేయిస్తాం. – ఎర్రమ్మ, పంచాయతీ కార్యదర్శి, అలమండ – న్యూస్‌టుడే, జామి

? నెల్లిమర్లలో ప్రధాన రహదారి పక్కన కాలువల్లో పూడికలతో దోమలు విజృంభిస్తున్నాయి. – వి.రామలక్ష్మి, స్థానికురాలు

● ప్రస్తుతం కొన్నిచోట్ల కాలువల్లో పూడికలు తొలగిస్తున్నాం. మిగిలినచోట్ల శుభ్రం చేస్తాం. – బి.జయరాం, కమిషనరు

? నెల్లిమర్ల-జరజాపుపేట దారిలో ఇరువైపులా పెరిగిన ముళ్లపొదల కారణంగా రాత్రి వేళల్లో రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. – కె.రాజశేఖర్, బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి, జరజాపుపేట

● అన్నిచోట్లా ముళ్లపొదలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – బి.రాము, శానిటరీ కార్యదర్శి, నగర పంచాయతీ – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

దీపాలు వెలిగాయ్.. స్పందనకు వందనం

● లక్ష్మీగణపతి కాలనీ-3లో పవనపుత్ర అపార్ట్‌మెంట్ ప్రాంతంలో వీధి దీపాలు సిబ్బంది వెలిగించారు. ఏఈ ప్రశాంతి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు. ● రంగిరీజు వీధిలో చెత్త తొలగించారు. ప్రజారోగ్య అధికారి డాక్టరు సాంబమూర్తి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు.
– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

తెరపై ఈనాడు

● ఎస్వీఎస్: శివ ● శ్రీకృష్ణ: జిగిరీస్ ● ఆదిత్య: కె.ర్యాంప్ ● లీలామహల్: ది గర్ల్‌ఫ్రెండ్ ● రంజని స్క్రీన్-1: శివ, ది గర్ల్‌ఫ్రెండ్ ● శివరంజని స్క్రీన్-2: జిగిరీస్, కాంత ● హిమగిరి: కాంత ● నర్తగిరి: సంతాన ప్రాప్తిరస్తు, ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

విజయనగరం

● విజయనగరం ● నెల్లిమర్ల ● ఎస్.కోట

విద్యాలయాలు.. అసౌకర్యాలతో అవస్థలు

న్యూస్‌టుడే, నెల్లిమర్ల, వేపాడ, విజయనగరం గ్రామీణం

జిల్లాలోని చాలా వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీలు లేక విద్యార్థులకు రక్షణ కరవవుతోంది. బయట విలువైన సామగ్రి చోరీలకు గురవుతుండగా, విషసర్పాలు, శునకాలు, ఇతర జంతువులు ప్రవేశిస్తూ చిన్నారులను గాయపరుస్తున్నాయి. సెలవు రోజుల్లో ఆకతాయిలు భవనాల్లోకి చొరబడి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుతున్నారు. మధ్యాహ్న భోజన సమయంలోనూ కుక్కల బెడదతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చుట్టూ పరిసరాల్లో ముళ్లపొదలు పెరగడంతో అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వం నాడు-నేడులో కూడా ప్రహరీలు నిర్మించ లేకపోయింది. నెల్లిమర్ల, ఎస్.కోట, విజయ నగరం నియోజకవర్గాల్లో బడుల దుస్థితి ఇందుకు నిదర్శనం.



బంగారుపేటలో రక్షణగోడ లేని ప్రాథమిక పాఠశాల

ఇదీ పరిస్థితి..

● విజయనగరం గ్రామీణ మండలంలో అయ్యన్నపేట, గుండాలపేట, జొన్నవలస పాఠశాలల్లో రక్షణ గోడలు లేవు. ● నెల్లిమర్ల నియోజకవర్గంలోని నెల్లిమర్ల, డెంకాడ, పూసపాటిరేగల్లో మొత్తం 27 బడులకు ప్రహరీలు లేవు. ● ఎస్.కోట నియోజకవర్గంలోని వేపాడ, ఎస్.కోట, కొత్తవలస, ఎల్.కోట, జామి మండలాల్లో కలిపి 50 పాఠశాలలకు ప్రహరీలు లేవు.

ప్రమాదాలు జరిగే అవకాశం

మూడు నియోజకవర్గాల్లో మొత్తం 80 పాఠశాలల్లో ప్రహరీలు లేవు. దీనికితోడు చాలా భవనాలు గోడలు పగిలి, స్లాబులు నీరు కారి, తలుపులు ఊడి శిథిలావస్థకు చేరాయి. పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు లేవు. ఆవరణల్లో పనికిరాని మొక్కలు పెరిగి వెళ్లి వచ్చేందుకు దారి కూడా లేని పరిస్థితి కొన్ని బడుల్లో ఉంది. దీంతో మూగజీవాలు, జంతువులు లోనికి ప్రవేశిస్తుండడంతో పిల్లలకు ఏమవుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కనీసం ఆడుకునేందుకు కూడా అవకాశం లేకుండా పోతున్నాయి.

బంగారమ్మపేట పాఠశాలకు తుప్పల మధ్య విద్యార్థుల రాకపోకలు

ఉపాధి నిధులతో చేపడతాం..

ఇప్పటికే పలుచోట్ల ఉపాధి నిధులతో పాఠశాలలకు ప్రహరీలు నిర్మించాం. మిగిలినచోట్ల పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిధులు మంజూరైతే నిర్మాణాలు చేపడతాం. సర్వశిక్షా అభియాన్ లో బడ్జెట్ కేటాయిస్తే ప్రణాళికలు సిద్ధం చేస్తాం.
– కేవీ.రమణ, డీడీఈవో, విజయనగరం

లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు

కొత్తవలస, న్యూస్‌టుడే: 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్ష తప్పదని కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జి కె.విజయ చందర్ చెప్పారు. రామలింగాపురంలో గ్రామస్థులు, విద్యార్థులకు మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఏజీపీ గిరిబాబు, న్యాయవాదులు దేవి, ప్రసాద్, శ్రీరామమూర్తి, శ్రీనివాస్, కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయుడు గోవిందరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి విజయచందర్

తల్లిదండ్రుల సంరక్షణ పిల్లల కర్తవ్యం

ఎస్.కోట: తల్లిదండ్రుల సంరక్షణ వారి పిల్లల ప్రథమ కర్తవ్యమని ఎస్.కోట జూనియర్ సివిల్‌జడ్జి బి.కనకలక్ష్మి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో తల్లిదండ్రుల సంరక్షణ, వయోవృద్ధుల చట్టం-2007 అంశంపై సోమవారం న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడారు. వయోవృద్ధులకు సంక్షేమ పథకాలున్నాయన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు సత్యాజీ, జి.ప్రకాశరావు, బి.సత్యనారాయణ, బి.త్రిమూర్తులు, జి.చిట్టిబాబు, ఎం.ఆనంద పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ కనకలక్ష్మి

ఎస్.కోటలో కవులకు సన్మానం

జామిలో ఉపాధ్యాయులకు సత్కారం

గ్రంథాలయంలో కవి సమ్మేళనం

ఎస్.కోట, జామి: పట్టణంలోని గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా సోమవారం కవి సమ్మేళనం నిర్వహించారు. బొడ్డవర పాఠశాల ఉపాధ్యాయుడు కాశీవిశ్వనాథం ఆధ్వర్యంలో కవితలు చదివి వినిపించిన కవులు గోవింద నాయుడు, కల్యాణి, మౌనిక, నాగమంజరి, రాజు, సత్యం, పుష్పరాణి, పావని, బాలమురళీకృష్ణలను గ్రంథాలయాధికారి శ్రీధర్ సత్కరించారు. ● జామి పాఠశాలలో గ్రంథాలయ నిర్వాహకుడు రమేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు.

డంపింగ్‌యార్డు కాదు చెరువు

నగర పంచాయతీ పరిధి జరజాపుపేట ప్రాంతంలోని కొంచవాణి చెరువు చెత్త, వ్యర్థాల కుప్పతో డంపింగ్‌యార్డ్‌ను తలపిస్తోంది. దీనివల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెరువు నీరు కలుషితమవుతోందన్నారు. అనారోగ్యం బారిన పడుతున్నామని జరజాపుపేటకు చెందిన మిమ్స్ ఉద్యోగి బి.ప్రసాద్ వాపోతున్నారు. దీనిపై నెల్లిమర్ల శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమా భాస్కరరావు వద్ద మాట్లాడగా వ్యర్థాలు తొలగించే చర్యలు చేపడతామన్నారు.
– న్యూస్‌టుడే, నెల్లిమర్ల

ఈ రోడ్డుపై వెళ్లేదెలా?

నవరవిల్లి కూడలి నుంచి జమ్మయ్యపేటకు వెళ్లే రహదారి రాళ్లుతేలి, గుంతలతో పూర్తిగా దెబ్బతింది. చిన్నపాటి వర్షానికి నీరు చేరి చెరువును తలపిస్తుండడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి అయిదు నెలల కిందట ప్రభుత్వం రూ.2.9 కోట్లు మంజూరు చేసినా పనులు చేపట్టలేదు. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ గణేష్ వద్ద ప్రస్తావించగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, భోగాపురం

జీవో 23 రద్దుకు డిమాండు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ తీసుకొచ్చిన జీవో 23ను బేషరతుగా రద్దు చేయాలని నెల్లిమర్ల జూట్‌మిల్ ఇఫ్టూ కార్మిక సంఘం అధ్యక్షుడు తిరుపతిరావు డిమాండు చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పని గంటల భారాన్ని తగ్గించాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా సంబంధిత యాజమాన్యాలు వేధిస్తున్నాయని తెలిపారు.

కారు ఎవరిది.. ఎలా దగ్ధమైంది?

కారులో మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ఎస్.కోట, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై కారు దగ్ధమైన ఘటన బొడ్డవర వైకూడలి సమీపంలో చోటుచేసుకుంది. సీఐ నారాయణమూర్తి వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి 10.50 గంటలకు వాహనం అగ్నిప్రమాదానికి గురైందన్న సవచారంతో అగ్నిమాపక కేంద్రం అధికారి మదీనా సిబ్బంది తో వెళ్లి మంటలను ఆర్పారు. వారిచ్చిన సమాచారంతో సీఐ ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు. కారు ఎవరిది, ఎలా దగ్ధమైందో ఆరా తీశారు. నంబరు బోర్డు కాలిపోవడంతో గుర్తుపట్టలేకున్నారు. రాత్రి కారు వద్ద కొందరు గొడవ పడ్డారని స్థానికులు చెబుతున్నారు. గంజాయి బ్యాచ్‌ల మధ్య వివాదమే కారణమా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED GAJUWAKA Branch, Gajuwaka, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **Smt. AINAPARTHI RADHA** W/o A. Satyanarayana by keeping the below mentioned schedule property of **Mr. AYANAPARTHI SATYANARAYANA** S/o A Appa Rao as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Vizianagaram District, Kothavalasa Sub-District, Vepada Mandalam, Nallabilli Kasipathirajapuram Gram panchayat and village accounts covered by S. Nos.70-1, 2-A, 2-B, 3,4,5,6,7,14,15,16,17, 18, 19, 20, 32-A, 32-B, 36 & 37 divided into house plots in which Plot No.80 an extent of 150 Sq. yards or 125.40 sq.meters of vacant site is measured and bounded by:

East: 30 feet wide Road - 30 Feet or 9.15 meters; **South:** Plot No.81 site - 45 Feet or 13.72 Meters; **West:** Plot No.73 site - 30 Feet or 9.15 meters; **North:** Plot No.79 site - 45 Feet or 13.72 meters.

KODURI SREENIVASA RAO
Smt. SIVA KUMARI JALADI
Advocates
S-2, Bharat Apartments,
Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.17.11.2025
Mobile No. **9885166648**
Mail: sreenivaskoduri@gmail.com

ఆరేళ్లు జైలుశిక్ష

న్యాయవార్తా విభాగం: విజయనగరంలోని బొంకులదిబ్బకు చెందిన కె.కృష్ణమ్మ అనే వృద్ధురాలిని డబ్బుల కోసం చంపిన వ్యక్తికి ఆరేళ్ల జైలు శిక్ష పడింది. కృష్ణమ్మ తన కుమార్తె వద్దకు వెళ్తుండగా కె.అమర్‌నాథ్ దాడి చేసి, ఆమె వద్ద డబ్బులు తీసుకుని పరారయ్యాడు. బాధితురాలు మరణించడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టులో నేరారోపణలు రుజువు కావడంతో శిక్ష విధిస్తూ నాలుగో అదనపు న్యాయమూర్తి తీర్పు ఇచ్చారని పోలీసులు తెలిపారు.

వీడని హత్య కేసు మిస్టరీ

కొత్తవలస: వియ్యంపేటలో వార్డు సభ్యురాలు రాము హత్యోదంతం మిస్టరీ ఇంకా వీడలేదు. శుక్రవారం రాత్రి ఆమె తన ఇంట్లో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా పోలీసులు అనుమానితులు, చుట్టుపక్కల వారు 30 మందిని స్టేషన్‌కి పిలిపించి మాట్లాడారు. పోలీసు జాగిలం పరిశీలించినప్పుడు గ్రామంలోని పశువుల కళ్లం అక్కడి నుంచి తాగునీటి ట్యాంకు వద్ద షెడ్డు వెళ్లడంతో ఆ దిశగా విచారణ చేస్తున్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో 7 రోజుల జైలు

జామి, న్యూస్‌టుడే: గ్రామంలో మద్యం తాగి ఆటో నడుపుతున్న వ్యక్తిని ఎస్సై వీరజనార్దన్ పట్టుకుని ఎస్.కోట స్పెషల్ జ్యుడీషియల్ సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.అప్పలనాయుడు వద్ద హాజరుపర్చగా 7 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై దామోదర్ తెలిపారు.

పెట్టుబడుల హబ్‌గా ఆంధ్రప్రదేశ్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే లలితకుమారి

ఎల్.కోట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పెట్టుబడుల హబ్‌గా మారుతుందని, పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. విశాఖలో నిర్వహించిన సీఐఐ సమ్మిట్ చారిత్రాత్మక వేదికగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని ప్రాంతాల అభివృద్ధికీ తోడ్పడుతున్నారన్నారు. సోమవారం ఆమె ఎల్.కోటలో నియోజకవర్గ తెదేపా శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

రుద్రాయ..వీరభద్రాయ

ఎల్.కోటలో పూజలందుకుంటున్న వీరభద్రుడు

కార్తికమాసం నాలుగో సోమవారం సందర్భంగా అన్ని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొవ్వాడఅగ్రహారంలోని స్వయంభు శివలింగం వద్ద సర్పంచి రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన లక్షదీపారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు హాజరయ్యారు.
– న్యూస్‌టుడే, బృందం

రింగురోడ్డులోని స్ఫటిక లింగానికి అభిషేకం

దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లోకం మాధవి, సర్పంచి రఘు

పశుపతినాథేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకాలు

తుమ్మికాపల్లి ఓంసదనంలో 108 శివలింగాలకు పూజలు

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి

వేపాడ: మండలంలోని పంచాయతీల్లో వీలైనన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వల్లంపూడి ఎస్సై సుదర్శన్ కోరారు. వీలుపర్తిలో సర్పంచి లీలావతి 8 చోట్ల ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. నేరాల నిరోధానికి ఇవి ఎంతగానో సహకరిస్తాయని చెప్పారు. మిగిలిన చోట్ల దాతలు ముందుకొచ్చి తమకు సహకరించాలని ఆయన కోరారు.

కొండచిలువ హతం

నెల్లిమర్ల: సతివాడలోని అదపాక కంచెప్పడు(చిన్న) పత్తితోటలోకి వచ్చిన కొండచిలువను స్థానికులు, రైతులు హతమార్చారు. సుమారు 10 అడుగుల పొడవు ఉందని, గ్రామానికి దూరంగా విడిచిపెట్టినట్లు గ్రామస్థులు తెలిపారు.

సకాలంలో సమస్యలకు పరిష్కారం

విజయనగరం పట్టణం: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తామని నగర పాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో పీజీఆర్ఎస్ నిర్వహించారు. ● మతిస్థిమితం కోల్పోయిన వారికి అండగా నిలిచేందుకు మనోబంధు ఫౌండేషన్ కృషి చేస్తోందని కమిషనర్ వెల్లడించారు.

మంచి నీటి సదుపాయం కల్పించాలి

విజయనగరం ఉడాకాలనీ: నగరంలోని హుద్‌హుద్ నివాస గృహాల సముదాయంలో మంచి నీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రెల్లి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మురళీమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు.

విచారణ చేపట్టాలి

ఉడాకాలనీ: ధర్మపురి పరిధిలోని తోటపాలెంలో చెరువు గర్భం ఆక్రమణకు గురైందని, విచారణ జరపాలని విఘ్నేశ్వర రజక సంఘం నాయకులు పి.చల్లారావు, కె.చిన్నారావు, ఆదినారాయణ కోరారు. సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ● కార్మికులకు ఇబ్బందులు తీసుకొచ్చే జీవో 23ను రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ డిమాండు చేసింది.

బాధిత కుటుంబానికి చేయూత

జామి: విజినిగిరికి చెందిన పడాల నారాయణరావు అనారోగ్యంతో మృతి చెందారు. పేద కుటుంబం కావడంతో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు అంత్యక్రియల కోసం అతని భార్య పద్మకు రూ.10వేలు సాయం చేశారు.

సంఘాభివృద్ధికి కృషి

విజయనగరం పట్టణం: ఉత్తరాంధ్ర బట్రాజు సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషిచేస్తానని ఆ సంఘం ఉపాధ్యక్షుడు, ఎన్ సొల్యూషన్స్ అధినేత సీహెచ్‌సీఎస్‌వీ.రాజు అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన వన మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు.

ఎంవీజీఆర్ కళాశాలలో కార్యశాల

డెంకాడ: చింతలవలస వద్ద ఉన్న ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో 'మిశ్రమ పదార్థాలలో పురోగతులు- మోడలింగ్స్ సమగ్రపరచడం, ప్రయోగాత్మక విధానాలపై' ఐదు రోజుల ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమైంది. దీనికి రవుర్కెలాలోని ఎన్ఐటీ మెటలర్జికల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ రాజేష్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎస్.కోట: సమస్యలు పరిష్కరించాలంటూ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, పాఠశాల శానిటేషన్ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఎంఈవోలు నర్సింగరావు, గణపతిలక్ష్మిలకు వినతిపత్రాలు అందించారు.

రాష్ట్ర కబడ్డీ జట్టుకు జిల్లా క్రీడాకారిణి

వినుకొండ, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ అండర్-19 బాల, బాలికల కబడ్డీ పోటీలు సోమవారం గుంటూరు జిల్లా వినుకొండలో నిర్వహించారు. వారికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ట్రోఫీలు అందజేశారు. అండర్-19 రాష్ట్ర బాలికల కబడ్డీ జట్టులో ఎన్.స్వప్న (విజయనగరం) స్థానం సంపాదించింది.

ముఖాముఖికి మహిళా పారిశ్రామికవేత్తలు

కొత్తవలస, న్యూస్‌టుడే: 'వెలుగు' ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లాలో పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన స్వయం సహాయక మహిళలకు సీఎం చంద్రబాబు ముఖాముఖిలో పాల్గొనే అవకాశం కల్పిస్తామని డీఆర్‌డీఏ ఏడీ రత్నాకర్ తెలిపారు. స్థానిక సమాఖ్య భవనంలో సోమవారం నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి హాజరైన అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లా ప్రాజెక్టు ప్రబంధకుడు చిరంజీవి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Vizianagaram Branch-II, Vizianagaram,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. RELLA MADHAVA RAO** S/o Late R Appa Rao by keeping the below mentioned schedule property of **SMT. RELLA LAVANYA** W/o Rella Madhava Rao as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Vizianagaram District, Nellimarla Sub-District, Nellimarla Mandalam, Nellimarla Nagar Panchayat and village accounts Alabana Veedhi, Ward No.14, Block No.30, covered by S. No.87-31 out of an extent of Ac.0.15 cents an extent of Ac.0.07½ cents or 363 Sq. yards or 303.51 Sq. meters of site is measured and bounded by:

Measurements: East to West: 38.89 feet or 11.86 meters; **North to South:** 84.00 feet or 25.612 meters.
Bounded by: East: Vacant site of Relli Nageswara Rao; **South:** 14 feet width CC Road; **West:** Vacant site of Vanapalli Siva Ram; **North:** Vacant site of Baireddy Rama Swamy.

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments,
Behind Rythu bazar,
Seethammadhara,
Visakhapatnam-13.
Visakhapatnam Dt.17.11.2025
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com



ఆధునిక సమాజానికి ఆదర్శం

సమావేశంలో మాట్లాడుతున్న బెహరా

విద్యావిభాగం, న్యూస్‌టుడే: గిరిజనుల నైతిక విలువలు, సుస్థిర జీవన విధానాలు ఆధునిక సమాజానికి ఆదర్శమని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీస్(ఎన్ఐఏఎస్, బెంగళూరు) అకడమిక్ విభాగాధిపతి బెహరా పేర్కొన్నారు. భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని సోమవారం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో 'గిరిజన జ్ఞాన డాక్యుమెంటేషన్'పై నిర్వహించిన జాతీయ కార్యశాలలో మాట్లాడారు. ఉప కులపతి టి.శ్రీనివాసన్, రిజిస్ట్రార్ జితేంద్ర మోహన్ మిశ్ర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో ఈనెల 21వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంజేపీ మత్స్యకార బాలుర పాఠశాలకు చెందిన జశ్వంత్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎన్.కవిత సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండర్-17 విభాగంలో జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఎంపికైనట్లు వెల్లడించారు. ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థి జశ్వంత్‌తో ప్రిన్సిపల్ కవిత తదితరులు

మత్స్యకారులను విడిపించాలని వినతి

విశాఖ కలెక్టరుకు వినతి పత్రం అందజేస్తున్న బాధిత కుటుంబాలు

భోగాపురం, న్యూస్‌టుడే: ఇటీవల సముద్రంలో వేటకు వెళ్లి బంగ్లాదేశ్ కోస్టుగార్డులకు చిక్కుకున్న భోగాపురం, పూసపాటిరేగ మండలానికి చెందిన 9మంది మత్స్యకారులను విడిపించాలని కోరుతూ విశాఖ కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్‌కు సోమవారం బాధిత కుటుంబాలు కలిసి వినతిపత్రం అందజేశాయి. అరెస్టు అయిన వారిలో సూరాడ అప్పలకొండ భార్య ఎనిమిది నెలల గర్భిణిగా ఉందన్నారు. మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు, నాయకులు చిన్నారావు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భూమిలేని వ్యక్తులకు ప్రయోజనాలా

ఎస్.కోట: భూములు లేని వ్యక్తులకు జిందాల్ ఖాతా నుంచి కనీస వేతనాలు జమ, బినామీదారులకు చెల్లింపులు, యువతకు ఉద్యోగాల పేరుతో మోసం జరిగినట్లు నిర్వాసితులు ఆరోపించారు. సోమవారం బొడ్డవరలో నిరసన కార్యక్రమంలో వారంతా మాట్లాడారు.

సదా శివాయ.. జ్యోతి స్వరూపాయ!

క్షీరపురిలో ఆధ్యాత్మిక సౌరభం

కనుల పండువగా ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ కార్తిక దీపోత్సవం

ఈనాడు డిజిటల్, భీమవరం, పాలకొల్లు, పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: హరహర మహాదేవ శంభో శంకర. .అంటూ శివనామ స్మరణతో క్షీరపురి పులకించింది. పంచారామ క్షేత్రాల్లో ఒకటైన పాలకొల్లులో దేదీప్యమైన దీపాల వెలుగులో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్నేహపూర్వక భాగస్వామ్యంతో ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ ఆధ్వర్యంలో బ్రాడీపేట బైపాస్‌లోని కరిమెరక బాలనాగేశ్వరరావు మైదానంలో సోమవారం రాత్రి కార్తిక దీపోత్సవం కనుల పండువగా సాగింది. కార్తిక మాసంలో ఆఖరి సోమవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. నాగేంద్ర హారాయ త్రిలోచనాయ.. భస్మాంగ రాగాయ మహేశ్వరాయ అంటూ భక్తులు దీపోత్సవంలో భాగస్వాములయ్యారు.

జ్యోతి వెలిగించి దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రామానాయుడు

వేదపఠనంతో మొదలు: వేద పండితులు బ్రహ్మశ్రీ అయినాపురపు మణికంఠ శర్మ బృందం వేద పఠనంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ముఖ్యఅతిథులు మంత్రి నిమ్మల రామానాయుడు, సూర్యకుమారి దంపతులు, ఇర్రింకి దుర్గాహరిహర సాయిపవన్‌కుమార్, శ్రీజ దంపతులు, కలిదిండి కృష్ణవర్మ, కలిదిండి గణపతిరాజు, పెన్మెత్స రామభద్రరాజు, డాక్టర్ రాజశేఖర్, కోడి విజయభాస్కర్, నిట్టల శైలజ, 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి నెక్కంటి శ్రీనివాసులు జ్యోతి ప్రకాశనం చేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మహిళలు, యువతులు సంప్రదాయ వస్త్రధారణలో కార్యక్రమానికి హాజరయ్యారు.



జాతి వైరుధ్యమున్నా

ప్రవచనకర్త బ్రహ్మశ్రీ నిట్టల ఫణిభాస్కరశర్మ ఒక్కో దేవుడు ఒక్కో జంతువును వాహనంగా ఎంచుకోవడానికి గల కారణాలను, కాల తత్వాలను వివరించారు. నందీశ్వర అష్టోత్తర పారాయణంతో సకల దోషాలు తొలగుతాయన్నారు. ప్రదోష కాలంలో కైలాసం మీదుగా నందిమీద బయలుదేరిన పరమశివుడు శ్రీశైల క్షేత్రంలో పాదం మోపి పాలకొల్లు మీదుగా కాశి క్షేత్రానికి చేరతారన్నారు. శివపార్వతులు, వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వాములు జాతి వైరుధ్యం కలిగిన జంతువులను వాహనాలుగా ఎంచుకోవడానికి గల కారణాలను, వాటి ఆంతర్యాన్ని తెలియజేశారు. శివుడు కాలస్వరూపమని, పార్వతి ప్రకృతి ప్రతిరూపమని తెలిపారు. సామూహిక దీపారాధనలోని మహత్యాన్ని ఉద్ఘాటించారు.

క్షీరపురి విశిష్టత.. వేద పఠనంతో ఆరంభమైన కార్యక్రమానికి ఎటువంటి ఆటంకాలు రాకుండా వైదిక నిర్వాహకులు పులుపుల వేంకట ఫణికుమార్ శర్మ బృందం భక్తులతో తొలుత గణపతికి పూజ చేయించారు. క్షేత్రాధిపతి అయిన శివుని గురించి వివరించి, సంకల్పం చేయించారు. తారకాసురున్ని సంహరించినప్పుడు అతడి గొంతులోని శివలింగం అయిదు ముక్కలవగా ఒకటి క్షీరపురిలో పడటంతో పంచారామ క్షేత్రంగా వెలసిందని, స్వయంగా శ్రీరాముడే ఇక్కడ క్షీరరామలింగేశ్వర స్వామిని ప్రతిష్ఠించాడని ఉద్బోధించారు. అంతటి పవిత్ర క్షేత్రంలో కార్తిక దీపోత్సవం నిర్వహించడం శుభపరిణామం అన్నారు.

పూజలు చేస్తున్న పండితులు

దీపలక్ష్మీ నమోస్తుతే: వేద పండితుల ఆధ్వర్యంలో గౌరీ అష్టోత్తర పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, సామూహికంగా మహిళలతో దీపలక్ష్మి పూజ చేయించారు. ప్రదోషకాలంలో పరమేశ్వరుని నామం విశిష్ఠతను కథ రూపంలో వివరించారు. నక్షత్ర, నాగ, నంది తదితర హారతుల దర్శనంతో కార్యక్రమం ముగిసింది. హాజరైన భక్తులకు మంత్రి నిమ్మల ఆధ్వర్యంలో ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

ప్రాయోజకులకు జ్ఞాపికల ప్రదానం: కార్తిక దీపోత్సవానికి సహకారం అందించిన ప్రాయోజకులు భారతీయ విద్యా భవన్స్, పశ్చిమ గోదావరి జిల్లా రైస్‌మిల్లర్స్ సామాజిక సంస్థ, సౌమ్య హస్పిటల్స్, టౌన్ హస్పిటల్స్, కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఉమ హస్పిటల్స్, శ్రీ సాయికృష్ణ మెడికల్ ఏజెన్సీస్, మాంటిస్సోరీ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ, ఏఎస్ బ్రాండ్ పూజా నువ్వుల నూనె వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులకు మంత్రి నిమ్మల రామానాయుడు కుటుంబం, 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి నెక్కంటి శ్రీనివాసులు చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేయగా, పండితులు వేద ఆశీర్వచనం అందించారు.

తినోళ్లకు సహకారం

అవినీతి పరులకు అధికారుల వత్తాసు

ఈనాడు-ఏలూరు : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వైకాపా హయాంలో రూ.కోట్లాది సహకార రుణాలు బొక్కేసి చివరకు సొసైటీలను అప్పుల ఊబిలోకి నెట్టేసిన నాటి కొందరు అధ్యక్షులు, కార్యదర్శులపై ఆ శాఖ అధికారులే ఈగ వాలనీయడం లేదు. ఆదివారం అరెస్టయిన దెందులూరు మండలం పోతునూరు మాజీ సొసైటీ అధ్యక్షుడు డి.నాగేంద్రవరప్రసాద్ రూ.51 లక్షల నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని గతంలోనే విచారణలో తేలింది. అప్పట్లోనే నాటి కలెక్టర్ అతనిపై ప్రాసిక్యూషన్‌కు ఆదేశించినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం చూస్తే యంత్రాంగం ఎంత మెతక వైఖరిని ప్రదర్శించిందో స్పష్టమవుతోంది.

వీరి విషయంలోనూ అదే జాప్యం.. కొయ్యలగూడెం మండలం సరిపల్లి సొసైటీలో రూ.50 లక్షలు దుర్వినియోగం అయినట్లు తేల్చి దానికి అప్పటి పాలకుడే బాధ్యుడని తేల్చారు. అతనిపై సర్‌ఛార్జి నోటీసు ఇచ్చి ప్రాసిక్యూషన్‌కు ఆదేశించినా.. ఇప్పటి వరకు చర్యలు లేవు. కలెక్టర్ ప్రాసిక్యూషన్ ఉత్తర్వులు ఉన్నా యంత్రాంగం మిన్నకుంటోంది.

☛ తణుకు నియోజకవర్గం పరిధిలోని తేతలి సొసైటీలో రూ.60 లక్షలకు పైగా అక్రమాలు జరిగినట్లు విచారణలో వెల్లడైంది. సర్‌ఛార్జి నోటీసు ఇవ్వడంలో కొంత జాప్యం జరిగింది. అది ఇచ్చాక బాధ్యులపై ప్రాసిక్యూషన్‌కు ఆదేశిస్తే అరెస్టు చేయడానికి పోలీసులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.

☛ మొగల్తూరు సొసైటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా రుణాలు ఇచ్చినట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచారణ చేసి గుర్తించింది. ఇక్కడ భూముల ధరకు మించి రుణాలు ఇవ్వడం, కొందరు తిరిగి చెల్లించినా సొసైటీకి జమ కాలేదని నిగ్గు తేల్చారు. కానీ ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు.

☛ పెంటపాడు మండలం కోరుమిల్లి సొసైటీలో భారీగా అక్రమాలు జరిగాయని గుర్తించారు. ఇప్పటి వరకు బాధ్యులకు సర్‌ఛార్జి నోటీసులు ఇవ్వలేదు. ప్రాసిక్యూషన్‌కు ఆదేశించలేదు.

☛ ఉండి సొసైటీలో తనఖాగా ఉంచిన బంగారం కనిపించడం లేదని ఆడిట్ విచారణతో వెలుగులోకి వచ్చింది. మొక్కుబడిగా ఫిర్యాదు చేసి మిన్నకుండిపోయారు.

పోలీసులను కోరాం.. కొందరికి సర్‌ఛార్జి నోటీసులిచ్చాం. మరికొందరికి అవి ఇవ్వడానికి సిద్ధం చేస్తున్నాం. జప్తు నోటీసులు రూపొందించే పనిలో ఉన్నాం. రెండు జిల్లాల కలెక్టర్లు ప్రాసిక్యూషన్‌కు ఆదేశించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసులకు తెలియజేశాం.
- శ్రీనివాసరావు, ఏలూరు సహకార అధికారి

జనవరి నుంచి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: దేశంలోనే తొలిసారిగా లూప్‌లైన్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడిపేందుకు అనుమతి లభించిందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. భీమవరంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనవరి 12 నుంచి చెన్నై నుంచి నరసాపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. విజయవాడ నుంచి నడిచే వందే భారత్ రైలును నరసాపురం వరకు పొడిగిస్తూ.. ఉత్తర్వులు వచ్చిన వెంటనే సేవలు అందుబాటులోకి వస్తాయని అనుకున్నామన్నారు. అయితే ఆ రైలుకు ముందస్తు రిజర్వేషన్లు ప్రయాణికులు చేయించుకోవడంతో జనవరి నుంచి నడపడానికి నిర్ణయించామన్నారు. భీమవరం జంక్షన్, ఆకివీడు రైల్వే స్టేషన్‌లలో లిఫ్ట్ నిర్మాణ పనులు ఫిబ్రవరి నాటికి పూర్తవుతాయన్నారు. నరసాపురం నుంచి అరుణాచలం వెళ్లే ఎక్స్‌ప్రెస్‌ను రెగ్యులర్ చేయడానికి రైల్వే అధికారులు అనుమతి ఇచ్చారన్నారు. ● సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 15 మందికి రూ.13 లక్షల విలువైన చెక్కులను మంత్రి శ్రీనివాసవర్మ అందజేశారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న శ్రీనివాసవర్మ

శబరిమలకు ప్రత్యేక రైలు

విజయవాడ, న్యూస్‌టుడే: అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విశాఖ-కొల్లాం మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు తెలిపారు. రైలు నంబరు 08539/08540 రైలు 18వ తేదీ నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం, తిరుగు ప్రయాణంలో ఈ నెల 19వ తేదీ నుంచి జనవరి 21 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో తాడేపల్లిగూడెం, ఏలూరు స్టేషన్లలో ఆగుతుందని అధికారులు తెలిపారు.

అతివల చేతికి ఆన్‌లైన్ సేవలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: అతివలు కుటుంబంలో ఆర్థికంగా రాణిస్తేనే అభివృద్ధి చెందుతారు. అందులో భాగంగా మెప్మా జిల్లాలో 244 కామన్ సర్వీసు సెంటర్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. వీటిని పొదుపు సంఘాల సభ్యులచే నిర్వహించేందుకు డీజీ-లక్ష్మి (నిర్వాహకురాలు)లను గుర్తించి శిక్షణ పూర్తి చేశారు.

తొలి విడత ప్రారంభం.. ప్రస్తుతం ప్రజలు ఆన్‌లైన్ సేవలకు మీసేవ కేంద్రాలు, సచివాలయాలకు వెళ్తున్నారు. కొన్ని సెంటర్లలో సేవలు ఆలస్యమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కామన్ సర్వీసు సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే తణుకు, భీమవరంలో ప్రయోగాత్మకంగా నెలకొల్పారు. వీటి ఏర్పాటుకు బ్యాంకుల నుంచి రుణం అందిస్తున్నారు. కియోస్కులు వస్తే సేవలు ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు.

తణుకులో ఏర్పాటు చేసిన సెంటరు పరిశీలిస్తున్న హెప్సీబా

✦ కామన్ సర్వీసు సెంటర్లలో 250 సేవలు వరకు అందించనున్నారు. డిజి-లక్ష్మిలకు శిక్షణ కూడా ఇస్తాం. నెలకు రూ.30 వేలు సంపాదించే అవకాశం ఉంది. **- హెప్సీబా, మెప్మా పీడీ**

మీ కల.. ఐఏఎస్ కదా!

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సివిల్ సర్వీస్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనుంది. దీనికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ నాగరాణి కోరారు.

బీసీ-ఎస్సీ-ఎస్టీ అభ్యర్థులు: విజయవాడలోని గొల్లపూడి ఏపీ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తారు.

దరఖాస్తు ఇలా: కలెక్టరేట్‌లోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం 215 గదిలో ఈ నెల 18 నుంచి 25 లోగా దరఖాస్తు చేసుకోవాలి. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, కుల, ఆదాయ (వార్షికాదాయం లక్ష) ధ్రువీకరణ పత్రాలు, బ్యాంకు ఖాతా, ఆధార్ జిరాక్సులు, రెండు పాస్‌పోర్టు ఫొటోలు జతచేయాలి.

రండి.. మీ కోసమే ఉచిత శిక్షణ

ఎక్కడ సంప్రదించాలి
94901 34897
95735 10274

స్క్రీనింగ్ పరీక్ష డిసెంబరు 5. అందులో అర్హత సాధిస్తే అదే నెల 10 నుంచి విజయవాడలో శిక్షణ ఇస్తారు.

ఎస్సీ-ఎస్టీ నిరుద్యోగ యువతకు..

అంశం: యూపీఎస్సీ-సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ.

అర్హులు: ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు (వార్షికాదాయం రూ.8 లక్షలకు మించకూడదు).

దరఖాస్తు : ఈ నెల 13 నుంచి 26 వరకు https://apstudycircle.apcfss.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ఎంపిక : 30 స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారు.

శిక్షణ ఎక్కడ..ఎలా: ఎంపికైన అభ్యర్థులకు విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిళ్లలో డిసెంబరు 10 నుంచి ఏప్రిల్ 2026 వరకు నాలుగు నెలల పాటు శిక్షణ ఇస్తారు. ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారు.

ఎక్కడ సంప్రదించాలి: ఎస్సీ సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం (84640 09773), ఎస్టీ సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం (94909 57861)

జీవనోపాధిలో.. ఆటు.. పోట్లు ఉండవిక!

నరసాపురం, గ్రామీణ, మొగల్తూరు, న్యూస్‌టుడే: పేదరికంలో మగ్గుతున్న మత్స్యకారుల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. దీనిలో భాగంగా సముద్ర తీర గ్రామాల్లో మత్స్యకారుల జీవన స్థితిగతులపై సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఆఫ్ ఇండియా (సీఎంఎఫ్‌ఆర్‌ఐ) ఆధ్వర్యంలో ఇటీవల సర్వే చేపట్లారు. దీనికి సంబంధించిన గోడపత్రాలను ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మత్స్యశాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

తీరంలో నిలిపిన బోట్లు

స్థానిక యువకులతో.. కేరళలోని కొచ్చిన్ కేంద్రంగా పనిచేసే సీఎంఎఫ్‌ఆర్‌ఐకు జిల్లాలు, గ్రామ స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో విద్యావంతులైన స్థానిక మత్స్యకార యువకులకు సర్వే బాధ్యతలు అప్పగించారు. ఒక్కో కుటుంబం వివరాలు సేకరించి డిజిటల్ యాప్‌లో నమోదు చేసినందుకు రూ.50 చొప్పున చెల్లించనున్నారు. గ్రామంలో మొత్తం మత్స్యకార కుటుంబాలు, వారి అక్షరాస్యత, ఉద్యోగం, వలసలు, చేపలవేటపై ఆధారపడి జీవిస్తున్న వారి వివరాలు, వారు వినియోగించే బోట్లు, వలలు, ఇతర సామగ్రి సమాచారాన్ని సేకరించనున్నారు. ఈ వివరాల ఆధారంగా మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తారని **మత్స్య శాఖ సహాయ సంచాలకుడు రాజు** తెలిపారు.

మత్స్యకారుల స్థితిగతులపై సమగ్ర సర్వే

జిల్లాలో ఇలా..
- సముద్ర తీర విస్తీర్ణం: **19 కిలోమీటర్లు**
- మండలాలు: **నరసాపురం, మొగల్తూరు**
- మత్స్యకార గ్రామాలు: **20**
- మోటారు బోట్లు: **460**

19న కేవీకేలో సదస్సు

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 19న వివిధ పంటలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు విస్తరణ సంచాలకుడు గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆధునిక సాంకేతికతలు, సహజ వ్యవసాయం వంటి అంశాలపై ఉద్యాన ప్రదర్శనతో పాటు ప్రధాని ప్రారంభించనున్న పీఎం-కిసాన్ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.

అర్హులందరికీ సొంతిళ్లు: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామాల్లో సొంత స్థలం కలిగి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. ఇల్లు లేని పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ గ్రామీణ్ యోజన ద్వారా ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. అర్హులైన వారు నవంబరు 30లోగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 408 పంచాయతీల్లో 429 మంది సర్వేయర్ల ద్వారా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, ఇప్పటి వరకు 414 గృహాలకు మాత్రమే అయినట్లు చెప్పారు.

తండ్రి, ఇద్దరు పిల్లలు అదృశ్యం!

యలమంచిలి, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురానికి చెందిన వ్యక్తి తన ఇద్దరు పిల్లలతో సహా సోమవారం అదృశ్యమయ్యారు. కుటుంబ సభ్యులు, బంధువులు వారి ఆచూకీ కోసం గాలిస్తుండగా యలమంచిలి మండలం చించినాడ వద్ద గోదావరి వంతెనపై అతడి ద్విచక్ర వాహనం, చరవాణి, ఆధార్‌కార్డులు లభ్యమయ్యాయి. అతడు పదేళ్లలోపు వయసున్న కుమార్తె, కుమారుడి ఆధార్‌కార్డుల నవీకరణ కోసం ఇంటి నుంచి బయటకు వచ్చి తిరిగి రాలేదని బంధువులు చెబుతున్నారు. దీనిపై అందిన సమాచారం మేరకు వారు గోదావరిలోకి దూకి గల్లంతయ్యారా.. లేక వాహనాన్ని వంతెనపై వదిలేసి ఎక్కడికైనా వెళ్లారా అనే కోణంలో యలమంచిలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మౌనం వీడు.. ధైర్యంగా పోరాడు..

ఆకతాయి చేష్టలను భరించొద్దు

నేడు బాలలపై వేధింపుల నివారణ దినోత్సవం

➠ ఏలూరు గ్రేవియర్ నగర్‌కు చెందిన ఓ యువకుడు సామాజిక మాధ్యమాల్లో పలువురు యువతులతో చాటింగ్ చేసి.. మాయమాటలు చెప్పేవాడు. ఆపై వారిని బెదిరిస్తూ వేధించడం ప్రారంభించాడు. కొందరు బాధితులు ఇటీవల ముందుకొచ్చి ఫిర్యాదు చేయడంతో.. మహిళా పోలీసుస్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితుడిని అరెస్టు చేశారు.

➠ ఏలూరు రెండో పట్టణానికి చెందిన ఓ యువకుడు బాలికను వేధించేవాడు. పాఠశాలకు వెళ్లొచ్చే సమయంలో ప్రేమిస్తున్నానంటూ వెంట పడేవాడు. విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో.. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బాలికల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఆకతాయిలపై ధైర్యంగా ఫిర్యాదు చేసే భరోసానిస్తోంది. వేధింపులపై మౌనం భరించకుండా.. వారి భరతం పట్టేలా వెన్నుతట్టుతోంది. ఇందులో భాగంగా 'శక్తి' యాప్ రూపొందించింది. ఎక్కడికక్కడ సఖి వన్‌స్టాప్ కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. ఎవరైనా వేధింపులకు గురిచేసినా, వారిని వెంటనే కటకటాల్లోకి నెడుతోంది.

ఉమ్మడి జిల్లాలో కేసులు

ఏడాది	వేధింపులు	పోక్సో
2022	890	68
2023	1050	71
2024	1230	86
2025	1030	64

అవగాహనతో అడ్డుకట్ట.. ఉమ్మడి జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో శక్తి బృందాలు సదస్సులు నిర్వహిస్తూ.. బాలికలు, యువతులను చైతన్యపరుస్తున్నాయి. ఎలాంటి ప్రలోభాలకు గురవకుండా.. మాయమాటలకు లొంగకుండా మానసికంగా దృఢంగా చేస్తున్నాయి. పాఠశాలల్లో గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పిస్తున్నాయి.

సామాజిక మాధ్యమాలపై.. బాలికలు, యువతులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండేలా.. వాటిని జాగ్రత్తగా వాడేలా అవగాహన కల్పిస్తున్నారు. అపరిచితులతో స్నేహం అనర్థమని.. తెలిసీతెలియని వయసులో ఆకర్షణలకు లోనుకావద్దని సూచిస్తున్నారు. అత్యవసర వేళ శక్తి యాప్ వినియోగం, టోల్‌ఫ్రీ నంబరు 112 వాడకంపై చైతన్యం తీసుకొస్తున్నారు. 'బాలికలు, యువతులు, మహిళలను ఎవరైనా వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశామని' ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది.11.12.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 11.12.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఋణగ్రహీత(లు): (1) M/s. రాజ్ ఎగ్జిమ్స్, డి నెం. 51-10-2, పురంవారి వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. (2) శ్రీ. బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. (3) శ్రీమతి. బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003.

హామీదారు(లు): (1) శ్రీ. బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. (2) శ్రీమతి. బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. (3) శ్రీమతి. పంకాయల సులోచన, భర్త: వెంకట సూర్యనారాయణ మూర్తి, డి.నెం.3-2-108/A, వార్డు నెం.5, స్టేట్ బ్యాంక్ వీధి, కుచిమంచివారి అగ్రహారం, అమలాపురం-533201. (4) శ్రీ. చాగంటి సుందర పర్వతీశ్వరరావు, తండ్రి: వీరేశ్వరరావు, డి.నెం.53-4-3, అత్తోటవారి వీధి, శివాలయం దగ్గర, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. (5) శ్రీ. అరిగెల సూకరాజు, తండ్రి: లచ్చన్న దొర, డి.నెం. 18-16-16, మంత్రిప్రగడవారివీధి, సూర్యనారాయణపురం, కాకినాడ-533001. (6) శ్రీ. కోట జగదీశ్ నాగ ప్రకాశ్, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 16-33-27, సాంబమూర్తినగర్, 1వ వీధి, కాకినాడ-533001. (7) శ్రీ. కోట సురేష్ మురళీ కృష్ణ, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 17-11-4/6A, రెవెన్యూ కాలనీ, 4వ వీధి, కాకినాడ-533001. (8) శ్రీ. గొల్లపల్లి సుబ్బారావు (అలియాస్ జి శ్రీకాంత్), తండ్రి: అప్పారావు, డి.నెం. 69-7-20/A, 1వ అంతస్తు, అమ్మకుటీర్, ఆశ్రమం స్కూల్ నార్త్ గేటు ఎదురుగా, కాకినాడ-533005. (9) మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణ గారుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన యొక్క చట్టపరమైన వారసులు శ్రీ బాదంపూడి తరుణ్, తండ్రి: లేటు శ్రీ బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/బి, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001. (10) మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణ గారుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన యొక్క చట్టపరమైన వారసులు శ్రీ బాదంపూడి గణేష్ కుమార్, తండ్రి: లేటు శ్రీ బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/బి, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001.

బకాయి మొత్తం: తేది. 31.10.2025 నాటికి బకాయి రూ. 6,30,14,444.58 (అక్షరాల ఆరు కోట్ల ముప్పై లక్షలు పద్నాలుగు వేల నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ఆస్తి-1: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), తాళ్లరేవు సబ్ రిజిస్ట్రీ, కరప మండలం, వేములవాడ గ్రామం, సర్వే నెంబ. 256/3, 258/11 & 258/13 లోని శ్రీ చాగంటి సుందర పర్వతీశ్వరరావు పేరున గల 4985.20 చ॥గ॥ (ఎ. 1.03 సెంట్లు (0.44+0.51+0.08)) రెసిడెన్షియల్ ఖాళీ రూరల్ భూమి. హద్దులు: ఐటెం నెం. 1: ఎస్.నెం.256/3 లోని ఎ. 0.44 సెంట్లు. తూర్పు: బందారు పద్మావతి యొక్క ఆస్తి, పడమర: సక్కా వెంకట రావు యొక్క ఆస్తి, ఉత్తరం: బందారు పద్మావతి యొక్క ఆస్తి, దక్షిణం: బందారు పట్టాభిరామయ్య యొక్క ఆస్తి. ఐటెం నెం. 2: ఎస్.నెం. 258/11 లోని ఎ. 0.51 సెంట్లు మరియు సర్వే నెం. 258/13 లోని ఎ. 0.08 సెంట్లు కలిపి మొత్తం ఎ. 0.59 సెంట్లు: తూర్పు: తూల అచ్యుతరామయ్య మరియు ఇతరుల యొక్క ఆస్తి, పడమర: బండి పట్టాభిరామయ్య, శ్రీలక్ష్మి యొక్క ఆస్తి, ఉత్తరం: బందారు పద్మావతి యొక్క ఆస్తి, దక్షిణం: గనిసెట్టి వీరభద్రరావు యొక్క ఆస్తి.

రిజర్వు ధర: రూ. 38,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,80,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 38,000/-

ఆస్తి-2: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఐ. పోలవరం సబ్-రిజిస్ట్రీ, ఐ. పోలవరం మండలం, పశువులలంక గ్రామపంచాయతీ మరియు గ్రామం, సర్వే నెం. 120/6 లోని శ్రీ బచ్చు సత్యనారాయణ పేరున గల ఎ. 1.45 సెంట్లు వ్యవసాయేతర ఖాళీ భూమి. హద్దులు: తూర్పు: గంగుల పుల్లయ్య యొక్క ఆస్తి, పడమర: నీలివూడి రాధాకృష్ణ యొక్క ఆస్తి, ఉత్తరం: 100 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: దాసంశెట్టి దొరయ్య యొక్క ఆస్తి.

రిజర్వు ధర: రూ. 39,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 39,000/-

ఆస్తి-3: తూర్పు గోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ, శ్రీ నగర్, బృందావన్ వీధి, పాత వార్డు నెం. 14, వార్డు నెం. 5, బ్లాక్ నెం.2, టి.ఎస్. నెం. 2092/2, డి.నెం. 2-31-7, మొత్తం 406.94 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 20.76 చ॥గ॥ వాటాతో "శ్రీరామ్ టవర్స్", 4వ అంతస్తులో నిర్మాణపు 850 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా కలిపి) ఏరియాతో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. TF-5 శ్రీ బాదంపూడి సత్యనారాయణ పేరునగలదు. స్థలానికి హద్దులు: తూర్పు: ఇతరుల స్థలం మరియు ఇల్లు, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: ఇతరుల స్థలం మరియు ఇల్లు. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్ టెర్రాస్, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: మెట్లు మరియు కొంతమేర ఓపెన్ బహిరంగ ప్రదేశం, దక్షిణం: శూన్యాకాశం.

రిజర్వు ధర: రూ. 25,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,50,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 25,000/-

ఆస్తి-4: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, మున్సిపల్ కార్యాలయం వెనుక, మసీదు వీధి, సమీప డి నెం. 6-2-28, ఆర్ఎస్ నెం. 169/ఎ లో 415.00 చ॥గ॥ల విస్తీర్ణంలో అర్బన్ కమర్షియల్ ఖాళీ భూమి శ్రీ బచ్చు సత్యనారాయణ. హద్దులు: తూర్పు: ఆలం భార్గవ్ యొక్క స్థలం, పడమర: 100 అ॥ల రోడ్డు, ఉత్తరం: డి.నెం. 6-2-24/1 కలిగిన బచ్చు సుబ్రమణ్యం స్థలంతో బిల్డింగ్, దక్షిణం: డి.నెం. 6-2-27/1 కలిగిన షేక్ మెహబుబ్ యొక్క స్థలం.

రిజర్వు ధర: రూ. 99,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 99,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 13.11.2025, స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తా: ఉపసభాపతి

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న రఘురామకృష్ణరాజు

ఉండి, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తానని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు తెలిపారు. యండగండి- ఉప్పులూరు వైపు రెండు కిలోమీటర్లు, రాయనిపాలెంగూడెం- పాములపర్రు ఇండికి మధ్య 1.80 కిలోమీటర్ల రహదారిలో రూ.1.20 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు సోమవారం సాయంత్రం ఆయన శంకుస్థాపన చేశారు. తెదేపా గ్రామ అధ్యక్షుడు మంతెన రవివర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చాలాకాలం నుంచి అధ్వాన స్థితిలో ఉన్న యండగండి ప్రధాన రహదారి అభివృద్ధి పనులు ప్రారంభమవ్వడం అభినందనీయమన్నారు. యండగండి ఉన్నత పాఠశాలలో ప్రయోగశాలలకు అనువైన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని అక్కడి ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పాత భవనం శిథిలావస్థకు చేరిందని తెలిపారు. ఆ స్థానంలో కొత్త భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాత భవనాన్ని తక్షణమే తొలగించాలని ఆయన రవివర్మను ఆదేశించారు. అవసరమైన ప్రతిపాదనలు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

పరిశీలించి.. పరిష్కరించండి: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రతి అర్జీని క్షుణ్నంగా పరిశీలించిన తర్వాత సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో ఆమె అర్జీలు స్వీకరించారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సుదూర ప్రాంతాల నుంచి మనపై నమ్మకంతో ఇక్కడికొస్తున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అర్జీల పరిష్కారం ఉండాలన్నారు. మొత్తం 162 అర్జీలు వచ్చినట్లు వెల్లడించారు.

వృద్ధురాలి సమస్య తెలుసుకుంటున్న నాగరాణి

జ్యోతి స్వరూపంలో.. సోమేశ్వరస్వామి..

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వర జనార్దన స్వామి ఆలయంలో స్వామికి విశేష పూజలు నిర్వహించారు. జ్యోతి స్వామివారిని వివిధ రకాల పుష్పాలు, జ్యోతులతో నేత్రపర్వంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆఖరి సోమవారం భక్తులు బాగా రావడంతో రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. దర్శనం, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.8,05,900, అన్నప్రసాదానికి విరాళాల రూపంలో రూ.1,26,660 సమకూరిందని ఈవో రామకృష్ణంరాజు తెలిపారు.

రికార్డు స్థాయిలో ఆదాయం

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూపాయల్లో)

వెనామ్‌కో: బ్రాయిలర్ ఫాం రేట్ ఇన్ ధర -111 లెక్టిర్ ధర 188 లెకిన్ విక్ స్కిన్ -200, లెకిన్ స్కిన్‌లెస్ - 228. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫాం రేటు ధర - 130, 139, 150 లెకిన్ విత్ స్కిన్ - 250 లెకిన్ స్కిన్‌లెస్ - 280.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ: 5 - ఉ: 7
ఈ-మార్నింగ్స్	ఉ: 7 - ఉ: 11
నువ్వా నేనా	ఉ: 11 - మ: 2
సత్యభామ	మ: 2 - సా: 5
లైట్ తీస్కో	సా: 5 - రా: 9
సరదాగా కాసేపు	రా: 9 - రా: 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా: 12 - తె: 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

9000180626, 9989993175

21 నుంచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం మద్దాల రామకృష్ణమ్మ జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 బాలబాలికల రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు జుత్తిగ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా బాలబాలికల జట్లు నుంచి 416 మంది హాజరు కానున్నట్లు తెలిపారు.

పట్టిసీమ నుంచి నీటి విడుదల

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ ఎత్తిపోతల పథకంలోని ఆరు పంపుల ద్వారా ప్రకాశం బ్యారేజ్ కుడికాలువలోకి నీటి విడుదల సోమవారం తిరిగి ప్రారంభించారు. ఇటీవల కొద్ది రోజులపాటు రెండు పంపుల ద్వారా నీటిని విడుదల చేసిన జలవనరులశాఖ అధికారులు ఈ నెల 13న పంపులు నిలిపివేశారు. తిరిగి పైఅధికారుల ఆదేశాల మేరకు ఇటుకలకోట సమీపంలో ప్రాజెక్టు కుడికాలువ నిర్మాణం చిన్న డెలివరీ సిస్టమ్ నుంచి 2,100 క్యూసెక్కుల విడుదల చేస్తున్నట్లు పర్యవేక్షణ డీఈ సురేష్‌బాబు చెప్పారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

కర్ణాటక కొప్పళ జిల్లాలో ఉన్న కోళ్ల ఫారాలలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు మరియు డ్రైవర్లు, వసతి కల్పించబడును. ఫోన్: 7829928044

బంగారం బ్యాంకులలో/ ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించుటకు ఈనేషన్ ద్వారా తక్షణ సహాయం. Ph: 81422 92071.

FACULTY/ TEACHERS

WANTED LADY Teachers. Sub: Hindi, Mother Teachers, - O: D.Ed., B.Ed., P.G. Degree. Variant Primary School, R.R.Pet, Eluru. Contact: ☏ 97059 12338.

JOBS

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో పర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్లు కావలెను. జీతం రూ. 23000 - 29000. ఫోన్: 7730958410.

లక్ష్మీ మోటార్స్ (YAMAHA షోరూమ్) ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ☏ 96667 14613.

TVS మోటార్స్ ఆఫ్ AP & TG వాకిన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ పోస్ట్‌లకు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాకిన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS షోరూమ్‌లో సంప్రదించండి. 7418699978 (AP), 7418477742 (TG)

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రజలు స్వయంగా పరిశీలించుకుని ఆ మేరకు వారికి కావలసిన దానిని ఎంచుకోవాలి. ప్రకటనదారుల వివరాలను ఈనాడు పత్రిక ధ్రువీకరించదు. ...

నేటి సూచించిన కొబ్బరికాయల ధర

★ For the Information of Trade & Industry

గోదావరి బోర్డ్ (ఫ్యాక్టరీ) చిట్‌లో సరఫరా చేసే ఫారం గేటు ధర: రూ. 6.25 పైసలు. వివరాలకు: ఫోన్: 08819-224254

APSRTC SHORT TENDER NOTICE

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Renovation of Inspection pit at Bus Depot Nidadavolu, in East Godavari District. 2. Renovation of Inspection pit at Bus Depot Ramachandrapuram, in Dr. BRA Konaseema District. 3. Retrofitting of the Toilets in Bus Station at Tanuku, West Godavari District. 4. Raising of Damaged C.C Pavement in Bus Station at Tadepalligudem ... 5. Construction of toilets ... 6. Providing Cement Concrete Pavement ... 7. Providing Cement Concrete Pavement ... 8. ... 9. Providing CC Pavement to the yard of Bus Station at Buchireddypalem, SPSR Nellore Dist. 10. ... 11. Re-Construction of Collapsible stage compound wall ... 12. Construction of new Toilet Block ... For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 02.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time: 08.12.2025, 4.00 PM. Further details: Ph. No. 7095227225 (10.30 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any or all tenders of this notification without assigning any reason at any stage.

NIT No. 20/CCE/APSRTC/2025-26, Dt. 17.11.2025. Chief Civil Engineer, APSRTC, Vijayawada

OFFICE OF THE DISTRICT BLIND CONTROL SOCIETY, WEST GODAVARI DISTRICT, BHIMAVARAM

Rc.No. 001/SH/DBCS/NPCB/2025-2026, Dated 17.11.2025.

SHORT TENDER NOTIFICATION

The sealed tenders are invited from the standard agencies manufactures and register suppliers for supply of school children spectacles.

The tender application forms will be issued from 18.11.2025 to 26.11.2025 by 12:00PM at O/o DPM, DBCS West Godavari District (Collectorate Compound O/o DMHO Room No:114 & 115). Opening of Tenders at 26.11.2025 at 06:00 PM at O/o Joint Collector & Additional District Magistrate, West Godavari District, Bhimavaram. Cost of tender applications is Rs.600/- (Six Hundred Rupees Only) each by Demand Draft in favour of the Administrative Officer, O/o District Medical and Health Officer, West Godavari District, Bhimavaram. EMD Amount will be Rs.5000/- (Five Thousand Rupees Only) (non refundable) per bidder to be paid through demand draft in favour of the Administrative Officer, O/o District Medical and Health Officer, West Godavari District, Bhimavaram, for specific quality, specifications kindly, visit the website westgodavari.ap.gov.in and for further details Contact O/o DBCS, West Godavari District, Bhimavaram (9704276677, 9000286189, 9502205017).

Joint Collector & Chairman for DPC, West Godavari District, Bhimavaram — District Medical and Health Officer, West Godavari District, Bhimavaram

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED

District Office: PP Road, Opp MRF Tyres, Narasimhapuram, Bhimavaram. Head Office:10-152/1, Sri Sai Towers, Bandar Road, Kanuru, Vijayawada-520007

SHORT TERM TENDER NOTIFICATION

Lr. No.P.Proc/2/Tarpaulins/KMS 2025-26, Dt.:17.11.2025.

ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాలో ధాన్యము అరబెట్టు కొనుటకు అవసరం వర్షముల నుండి ధాన్యమును కాపాడుటకు జాగ్రత్త చేయుటకు గాను రైతులకు ఇచ్చుటకు గాను 24'x18' సైజు గల Tarpaulins 1450 మరియు 30'x30' సైజుగల Tarpaulins 1450 సరఫరా చేయుటకు టెండర్లను ఆహ్వానించుచున్నది.

ఆసక్తిగల వారు www.apscsl.in లేదా www.neml.in వెబ్‌సైట్‌ను సందర్శించి టెండర్ పత్రాలను ఉచితంగా వీక్షించవచ్చు మరియు డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

టెండర్ల పాల్గొనదలిచిన ఆసక్తి ఉన్నవారు కస్టమర్ సర్వీస్ (గ్రూప్‌ను) ఫోన్ నంబర్లు (+91-22) -48810500/ 9962059599/ 9032429420 లేదా ఇమెయిల్: askus@neml.in ద్వారా సంప్రదించవచ్చు. ఆన్‌లైన్ టెండర్లను సమర్పించుటకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మరియు పార్టిసిపేషన్ కొరకు ఫీజు చెల్లించుటకు చివరి తేది 21.11.2025 సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుంది.

సం/- శ్రీ రాహుల్ కుమార్ రెడ్డి., IAS. జాయింట్ కలెక్టర్ & EOED ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, పశ్చిమ గోదావరి జిల్లా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ప్రకారం బ్యాంక్ బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి ఇ-వేలం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే' మరియు "ఏది ఉంటే అక్కడ అది" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ శ్రీ గోకుల్ ఫైనాన్స్, డి.నెం.14-193/1, 1వ అంతస్తు, శ్రీ కృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533103. మెస్సర్స్ శ్రీ గోకుల్ ఫైనాన్స్, మేనేజింగ్ పార్టనర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: శ్రీ కాశీ విశ్వేశ్వరరావు, డి.నెం.14-193/1, 1వ అంతస్తు, శ్రీ కృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533103, మెస్సర్స్ శ్రీ గోకుల్ ఫైనాన్స్, పార్టనర్: కుమారి పోతురాజు రాధిక, తండ్రి: శ్రీ పోతురాజు శ్రీనివాసరావు, డి.నెం.14-193/1, 1వ అంతస్తు, శ్రీకృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా - 533101.

హామీదారులు: 1) శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: శ్రీ కాశీవిశ్వేశ్వరరావు, డి.నెం.17-2-4/1, జమీందారుమెట్ట, రాజమహేంద్రవరం, తూ॥గో॥ జిల్లా.

2) పోతురాజు రాధిక, తండ్రి: పోతురాజు శ్రీనివాసరావు, ఇంటి నెం.17-15-1, లక్ష్మీవారపుపేట, శ్రీ గోకుల్ టీవీఎస్ షోరూమ్, 2వ డివిజన్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా-534005.

3) మెస్సర్స్ శ్రీ గోకుల్ ప్రాఫిట్స్ మేనేజింగ్ పార్టనర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: కాశీవిశ్వేశ్వరరావు, డి.నెం.14-193/1, 1వ అంతస్తు, శ్రీ కృష్ణ నిలయం, రామకృష్ణ థియేటర్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533103. మొబైల్: 96528 69999.

అకౌంట్ నెంబర్: EB-MSME-DROPLINE OD ABL A/c.No.36272231011

చెల్లించవలసిన బకాయి మొత్తం: తేది. 30-06-2024 నాటికి EB-MSME-DROPLINE OD ABL A/c.No.36272231011కు రూ. 66,04,666/- (అక్షరాలా అరవై ఆరు లక్షల నాలుగు వేల ఆరువందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) మరియు + తేది: 01-07-2024 నుండి ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీత ఏమైనా మొత్తం చెల్లించినచో తగ్గించబడును.

బ్యాంక్ వారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

ప్రాపర్టీ-I: రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.6528/2014, తేదీ.06-08-2014 ప్రకారం మెస్సర్స్ గోకుల్ ప్రాఫిట్స్, మేనేజింగ్ పార్టనర్: శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి, కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూలు:

ఎ-షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్, తాడేపల్లిగూడెం సబ్-రిజిస్ట్రార్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ ఎలక్షన్ వార్డు నెం.7, డి.నెం.4-32-6, తాడేపల్లిగూడెం ఆర్.ఎస్. నెం.378/8, 9, ప్రస్తుత ఆర్.ఎస్. నెం.379/2, 3, 4 లోని భూమిని లే-అవుట్‌గా మార్చబడినవి మరియు ఆమోదిత టౌన్ ప్లానింగ్ నెం.70బి/78, ఆమోదిత లే-అవుట్ ప్లాట్ నెం.30 మరియు 33 లోని విస్తీర్ణం 1020-83 చ॥గ॥లు లేదా 853-51 చ॥మీ॥లులోని ఇందులో హద్దులు మధ్య ప్రస్తుతం కొత్తగా నిర్మించబడిన అపార్ట్‌మెంట్ కైగల టవర్స్ అను పేరుతో ఉన్న ఆమోదిత తాడేపల్లిగూడెం.

మున్సిపాలిటీ నెం.206/2007/జి1, బి.పి.నెం.180/2007 Rతో ఉన్న స్టిల్ట్ + గ్రౌండ్ ఫ్లోర్ + 4 అంతస్తుల అపార్ట్‌మెంట్, మొత్తం స్థలం విస్తీర్ణం 1020-83 చ॥గ॥లు.

హద్దులు: తూర్పు: 80 అ॥ల మున్సిపల్ రోడ్డు (టి.టి.డి. కళ్యాణ మండపం రోడ్డు), 70'-0", దక్షిణం: 40 అ॥ల మున్సిపల్ రోడ్డు, 131'-0", పడమర: 40 అ॥ల మున్సిపల్ రోడ్డు, 70'-0", ఉత్తరం: కైగల నాగమణి, ఎ.శేషుమోహన్ గార్లకు చెందిన స్థలం, 131'-0". పై హద్దుల యందు విస్తీర్ణం 1020-83 చ॥గ॥లు లేదా 853-51 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన, నిర్దిష్టపరచని 1/47వ వంతు ఉమ్మడి వాటా 25 చ॥గ॥లు లేదా 20-9 చ॥మీ॥లు అన్ని సాధారణ ఏరియా మరియు ఉమ్మడి హక్కులు ఈజిమెంట్ హక్కులు మొ॥వితో కలదు.

(A) రిజర్వు ధర: రూ.14,40,000/- (B) ధరావతు రూ.1,44,000/- (C) బిడ్ పెంపుదల రూ.10,000/-

ప్రాపర్టీ-2: రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.800/2010, తేదీ.27-03-2010 ప్రకారం శ్రీ నార వెంకట సత్యనారాయణ, తండ్రి, కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూలు: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చర్ల మండలం, పొందూరు ఎస్.ఆర్.ఓ., తోటపాలెం గ్రామ పంచాయతీ, తోటపాలెం గ్రామం, ఆర్.ఎస్. నెం.66, 67 మరియు 68 లోని విస్తీర్ణం 1613.28 చ॥గ॥లులోని ఖాళీ స్థలమును 8 ప్లాట్లుగా విభజించబడినవి అనగా 234, 235, 236, 237, 238, 239, 240, 241 అన్ని ఈజిమెంటరీ హక్కులు, నీటి వనరులు మొ॥నవి.

ప్లాట్ నెం.234: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.233, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.235, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.225, 55 అ॥లు.

ప్లాట్ నెం.235 : 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.234, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.236, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.224, 55 అ॥లు.

ప్లాట్ నెం.236 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.234, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.236, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.224, 55 అ॥లు.

ప్లాట్ నెం.237 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.236, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.238, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.222, 55 అ॥లు.

ప్లాట్ నెం.238 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.237, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.239, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.221, 55 అ॥లు.

ప్లాట్ నెం.239 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.238, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.240, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.220, 55 అ॥లు.

ప్లాట్ నెం.240 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.239, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: ప్లాట్ నెం.241, 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.219, 55 అ॥లు.

ప్లాట్ నెం.241 : 201.66 చ॥గ॥లు లేదా 169.39 చ॥మీ॥లు: తూర్పు: ప్లాట్ నెం.240, 33 అ॥లు, దక్షిణం: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 55 అ॥లు, పడమర: 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.218, 55 అ॥లు.

మొత్తం 8 ప్లాట్లు యొక్క విస్తీర్ణం 1613.28 చ॥గ॥లు.

(A) రిజర్వు ధర: రూ.72,00,000/- (B) ధరావతు రూ.7,20,000/- (C) బిడ్ పెంపుదల రూ.10,000/-

ప్రాపర్టీ-3: రిజిస్టర్డ్ అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.3218/2015, తేది:16-05-2015 ప్రకారం శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి: కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రీ, రంగంపేట మండలం, రాజాపురం గ్రామ పంచాయతీ, దక్షిణ తిరుపతి, రాజాపురం గ్రామంలోని మొత్తం విస్తీర్ణం భూమి ఎ.4.89 సెంట్లులోని మొత్తం విస్తీర్ణం ఎ.0.93 సెంట్లులోని ఆర్.ఎస్.నెం.155/1 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.60 సెంట్లు, ఆర్.ఎస్.నెం.155/2లోని మొత్తం విస్తీర్ణం ఎ.1.34 సెంట్లు, ఆర్.ఎస్.నెం.155/3 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.57 సెంట్లు, ఆర్.ఎస్.నెం.155/4లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.79 సెంట్లు, ఆర్.ఎస్.నెం.155/6లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.86 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.155/7 లోని విస్తీర్ణం ఎ.0.73 సెంట్లు భూమిని ఎల్.పి.నెం.122/2014/ ఆర్, రాజమండ్రి సి.నెం.1496/2014/ R1 ద్వారా రీజనల్ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ద్వారా భవాని గార్డెన్-4 లే-అవుట్‌గా చేయబడిన స్థలమునకు హద్దులు.

ఐటమ్‌నెం1: ప్లాట్ నెం.9 నందు మొత్తం విస్తీర్ణం 277.77 చ॥గ॥లు లేదా 232.24 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.

హద్దులు: తూర్పు: లేఅవుట్ ప్లాట్ నెం.20 లోని స్థలం, 50'-0"; ఉత్తరం: 33 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు, 50'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 50'-6"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.10లోని స్థలం, 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 277.77 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్‌నెం.2: ప్లాట్ నెం.10 నందు పూర్తి విస్తీర్ణం 222.22 చ॥గ॥లు లేదా 185.79 చ॥మీ॥లు ఖాళీ స్థలం.

హద్దులు: తూర్పు: లేఅవుట్ నందు ప్లాట్ నెం.19 లోని స్థలం, 40'-0"; ఉత్తరం: లే-అవుట్ నందు ప్లాట్ నెం.9లోని స్థలం 50'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 40'-6"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.1లోని స్థలం, 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 222.22 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్‌నెం.3: ప్లాట్ నెం.11 నందు మొత్తం విస్తీర్ణం 216.66 చ॥గ॥లు లేదా 181.14 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.

హద్దులు: తూర్పు: లేఅవుట్ ప్లాట్ నెం.18 లోని స్థలం, 39'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.10 లోని స్థలం 50'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 40'-6"; దక్షిణం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 216.66 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్‌నెం.4: ప్లాట్ నెం.12 నందు మొత్తం విస్తీర్ణం 190 చ॥గ॥లు లేదా 158.85 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.

హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 47'-0"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 39'-0"; పడమర: ఇతరులు యొక్క లే-అవుట్ స్థలం 43'-0"; దక్షిణం: ఇతరుల యొక్క లే-అవుట్ స్థలం, 37'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 190 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్‌నెం.5: ప్లాట్ నెం.13 నందు మొత్తం విస్తీర్ణం 385 చ॥గ॥లు లేదా 321.89 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.

హద్దులు: తూర్పు: లేఅవుట్ ప్లాట్ నెం.14 లోని స్థలం, 59'-6"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 61'-6"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 50'-0"; దక్షిణం: ఇతరుల యొక్క లే-అవుట్ స్థలం, 64'-6". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 385 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్‌నెం.6: ప్లాట్ నెం.14 నందు మొత్తం విస్తీర్ణం 234.5 చ॥గ॥లు లేదా 196.06 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.

హద్దులు: తూర్పు: లేఅవుట్ ప్లాట్ నెం.15 లోని స్థలం, 66'-6"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు, 33'-6"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.13లోని స్థలం 59'-0"; దక్షిణం: ఇతరులు యొక్క లే-అవుట్ స్థలం 34'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 234.5 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్ నెం.7: ప్లాట్ నెం.15 నందు మొత్తం విస్తీర్ణం 256.66 చ॥గ॥లు లేదా 214.59 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం

హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.16, 17 లోని స్థలం, 73'-6"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 33'-6"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.14 లోని స్థలం 66'-6"; దక్షిణం: ఇతరుల యొక్క లే-అవుట్ స్థలం 33'-0", ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 256.66 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్ నెం.8: ప్లాట్ నెం.16 నందు మొత్తం విస్తీర్ణం 207.6 చ॥గ॥లు లేదా 173.57 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం

హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 42'-0"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 47'-6"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం. 15 లోని స్థలం 42'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నం.17 లోని స్థలం 42'-0", ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 207.6 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్ నెం.9: ప్లాట్ నెం.17 నందు మొత్తం విస్తీర్ణం 156.66 చ॥గ॥లు లేదా 130.98 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం

హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 39'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.16 లోని స్థలం 42'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.15 లోని స్థలం 31'-6"; దక్షిణం: ఇతరులు యొక్క స్థలం కొంతవరకు మరియు లే-అవుట్‌లోని చెప్పబడని ఖాళీ స్థలం కొంతవరకు 42'-0", ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 156.16 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్ నెం.10: ప్లాట్ నెం.18 నందు మొత్తం విస్తీర్ణం 216.66 చ॥గ॥లు లేదా 181.14 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం

హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 39'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.19 లోని స్థలం 50'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.11 లోని స్థలం 39'-6"; దక్షిణం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 216.6 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్ నెం.11: ప్లాట్ నెం.19 నందు మొత్తం విస్తీర్ణం 222.22 చ॥గ॥లు లేదా 185.79 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం

హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.20 లోని స్థలం 50'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం. 10 లోని స్థలం 40'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.18 లోని స్థలం 50'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 222.22 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్ నెం.12: ప్లాట్ నెం.20 నందు మొత్తం విస్తీర్ణం 277.77 చ॥గ॥లు లేదా 234.24 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం

హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం. 9 లోని స్థలం 50'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.19 లోని స్థలం 50'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 277.77 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్ నెం.13: ప్లాట్ నెం.39 నందు మొత్తం విస్తీర్ణం 222.22 చ॥గ॥లు లేదా 185.79 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం

హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.44 లోని స్థలం 50'-0"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.40 లోని స్థలం 40'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 222.22 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్ నెం.14: ప్లాట్ నెం.40 నందు మొత్తం విస్తీర్ణం 177.77 చ॥గ॥లు లేదా 148.63 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం

హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.43 లోని స్థలం 40'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.43 లోని స్థలం 40'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.41 లోని స్థలం 40'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 177.77 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్ నెం.15: ప్లాట్ నెం.41 నందు మొత్తం విస్తీర్ణం 177.77 చ॥గ॥లు లేదా 148.63 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం

హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.42 లోని స్థలం 40'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.40 లోని స్థలం 40'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; దక్షిణం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 40'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 177.77 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్ నెం.16: ప్లాట్ నెం.42 నందు మొత్తం విస్తీర్ణం 206.66 చ॥గ॥లు లేదా 172.78 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం

హద్దులు: తూర్పు: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.56 లోని స్థలం 49'-0"; పడమర: లే-అవుట్ ప్లాట్ నెం.41 లోని స్థలం 40'-0"; దక్షిణం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 44'-0"; ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 206.66 చ॥గ॥లులోని స్థలం.

ఐటమ్ నెం.17: ప్లాట్ నెం.54 నందు పడమర వైపున మొత్తం విస్తీర్ణం 286.11 చ॥గ॥లు లేదా 239.21 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలం

హద్దులు: తూర్పు: లే-అవుట్ ప్లాట్ నెం.55 లోని స్థలం 55'-0"; ఉత్తరం: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 50'-0"; పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 48'-0", దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.56 లోని స్థలం 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 286.11 చ॥గ॥లలోని స్థలం.

ఐటమ్ నెం.18: ప్లాట్ నెం.56 నందు పడమర వైపున మొత్తం విస్తీర్ణం 183.33 చ॥గ॥లు లేదా 153.26 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ఇతరులకు ఇంతకుముందు అమ్మిన ప్లాట్‌లోని స్థలం 33'-0", ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.54 లోని స్థలం 50'-0", పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 33'-0", దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.57 లోని స్థలం 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 183.33 చ॥గ॥లలోని స్థలం.

ఐటమ్ నెం.19: ప్లాట్ నెం.57 నందు పడమర వైపున మొత్తం విస్తీర్ణం 183.33 చ॥గ॥లు లేదా 153.26 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ఇతరులకు ఇంతకుముందు అమ్మిన ప్లాట్‌లోని స్థలం 33'-0", ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.54 లోని స్థలం 50'-0", పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 33'-0", దక్షిణం: లే-అవుట్ ప్లాట్ నెం.57 లోని స్థలం 50'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 183.33 చ॥గ॥లలోని స్థలం.

ఐటమ్ నెం.20: ప్లాట్ నెం.58 నందు మొత్తం విస్తీర్ణం 627.77 చ॥గ॥లు లేదా 524.87 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం.

హద్దులు: తూర్పు: లే-అవుట్ రోడ్డు 54'-0", ఉత్తరం: లే-అవుట్ ప్లాట్ నెం.57 లోని స్థలం 100'-0", పడమర: 33' వెడల్పు లే-అవుట్ రోడ్డు 59'-0", దక్షిణం: ఇతరుల యొక్క భూమి 100'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 627.77 చ॥గ॥లలోని స్థలం. పై 20 ఐటమ్‌ల నందు మొత్తం విస్తీర్ణం 4928.68 చ॥గ॥లు అన్ని ఈజిమెంటరీ హక్కులతో కలదు.

(A) రిజర్వు ధర: రూ.1,20,60,000/- (B) ధరావతు రూ.12,06,000/- (C) బిడ్ పెంపుదల రూ.25,000/-

ప్రాపర్టీ-4: రిజిస్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.1174/2010 తేదీ.21-04-2010 శ్రీ నారా వెంకట సత్యనారాయణ తండ్రి: కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూల్: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చర్ల మండలం, పొందూరు యస్ఆర్ఓ, తోటపాలెం గ్రామ పంచాయతీ, తోటపాలెం గ్రామం, లోని ఆర్.యస్.నెం.67-4లోని 2419-92 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము 12 ప్లాట్లుగా విభజింపబడి అనగా 282, 283, 284, 285, 286, 287, 293, 294, 295, 296, 337, 338లుగా గల యావదాస్తి అన్ని యీజిమెంటరీ హక్కులు, నీటి వనరులు మొదలగు వాటితో సహా గల ఆస్తినకు హద్దులు:

ప్లాట్ నెం-282: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.283, 33 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.296, 55 అడుగులు, పడమర: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 33 అడుగులు, ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.

ప్లాట్ నెం-283: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.284, 33 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.295, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.282, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.

ప్లాట్ నెం-284: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.285, 33 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.294, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.283, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.

ప్లాట్ నెం-285: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.286, 33 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.293, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.284, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.

ప్లాట్ నెం-286: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.287, 33 అడుగులు, దక్షిణం: వెండర్‌కు చెందిన స్థలము, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.285, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.

ప్లాట్ నెం-287: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: వెండర్ సొసైటీకి చెందిన స్థలము, 33 అడుగులు, దక్షిణం: సైట్ వెండర్ సొసైటీకి చెందినది, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.286, 33 అడుగులు. ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.

ప్లాట్ నెం-293: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: వెండర్ సొసైటీకి చెందిన స్థలము, 33 అడుగులు, దక్షిణం: 30 అ.లు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.294, 33 అడుగులు. ఉత్తరం: ప్లాట్ నెం. 285, 55 అడుగులు.

ప్లాట్ నెం-294: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.293, 33 అడుగులు, దక్షిణం: 30 అ.లు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.295, 33 అడుగులు. ఉత్తరం: ప్లాట్ నెం. 284, 55 అడుగులు.

ప్లాట్ నెం-295: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.294, 33 అడుగులు, దక్షిణం: 30 అ.లు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు, పడమర: ప్లాట్ నెం.296, 33 అడుగులు. ఉత్తరం: ప్లాట్ నెం. 283, 55 అడుగులు.

ప్లాట్ నెం-296: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.295, 33 అడుగులు, దక్షిణం: 30 అ.లు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు, పడమర: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 33 అడుగులు, ఉత్తరం: ప్లాట్ నెం. 282, 55 అడుగులు.

ప్లాట్ నెం-337: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: ప్లాట్ నెం.338, 33 అడుగులు, దక్షిణం: వెండర్ సొసైటీకి చెందిన స్థలము, 55 అడుగులు, పడమర: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 33 అడుగులు, ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.

ప్లాట్ నెం-338: 201.66 చ॥గ॥లు లేదా 169.394 చ.మీ.లు తూర్పు: వెండర్ సొసైటీకి చెందిన స్థలము, 33 అడుగులు, దక్షిణం: సైట్ వెండర్ సొసైటీకి చెందినది, 55 అడుగులు, పడమర: 337, 33 అడుగులు, ఉత్తరం: 30 అడుగులు. వెడల్పు లేఅవుట్ రోడ్, 55 అడుగులు.

ఈ విధంగా మొత్తం 12 ప్లాట్లు మొత్తం 2419-92 చ.గ.లు.

(A) రిజర్వు ధర: రూ.1,07,10,000/- (B) ధరావతు రూ.10,71,000/- (C) బిడ్ పెంపుదల రూ.25,000/-

ప్రాపర్టీ-5: రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.9064/1993, తేది.30-10-1993, వారసత్వంగా రిజిస్టర్డ్ విల్ నెం. 199/బికె-3/2010 ప్రకారం శ్రీ నారా వెంకట సత్యనారాయణ, తండ్రి, కాశీ విశ్వేశ్వరరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబ్ డివిజన్, దివాన్‌చెరువు గ్రామ పంచాయతీ, పాలచర్ల గ్రామం, జిరాయితీ మెట్ట భూమిలోని ఆర్.ఎస్. నెం.312 తోపాటు ఆర్.ఎస్. నెం.339 లోని భూమిని పి.ఆర్. నెం.21, తేదీ.31-03-1988 క్రింద దివాన్‌చెరువు గ్రామ పంచాయతీచే లే-అవుట్‌గా మార్చబడినది, ప్లాట్ నెం.94 లోని ప్లాట్లు మొత్తం భాగంలోని పడమర వైపున ప్లాట్ నెం.93 ఒక ఐటమ్. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.93 లోని మిగిలిన స్థలం 60'-0", దక్షిణం: 33 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు 45'-0", పడమర: ప్లాట్ నెం.95 లోని స్థలం 60'-0", ఉత్తరం: ప్లాట్ నెం.92 లోని స్థలం 45'-0". ఈ పై హద్దుల యందు విస్తీర్ణం 300 చ॥గ॥లు లేదా 250.840 చ॥మీ॥లులోని స్థలం అన్ని ఈజిమెంటరీ హక్కులు మొ॥వితో కలదు.

(A) రిజర్వు ధర: రూ.28,80,000/- (B) ధరావతు రూ.2,88,000/- (C) బిడ్ పెంపుదల రూ.10,000/-

ఇ-వేలం తేది: ది. 03-12-2025

సమయం: ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥)

ఆస్తి తనిఖీ తేది: ది. 02-12-2025 లోపు ఏదైనా బ్యాంకు పనిదినములలో కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీలలో

★ ఇ.ఎమ్.డి. ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు తేది: 18-11-2025 ఉ॥ 10 గం॥ల నుండి

★ ఇఎమ్‌డి ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు ఆఖరు తేది: ది.03-12-2025 సా॥ 4 గంటలలోపు.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్: **www.sbi.co.in/ Web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎం.డి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s PSB Alliance & M/s Baanknet** ఇ-వేలం పోర్టల్: **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com** & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91-8291220220, Mail ID: support.baanknet@psballiance.com** ను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేట్యుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

3) ఆసక్తి గల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు అధీకృత అధికారి, భారతీయ స్టేట్‌బ్యాంక్, **SME** బ్రాంచ్, రాజమహేంద్రవరం తూర్పు గోదావరి జిల్లా, ఛీఫ్ మేనేజర్: **93782 87965**, ఇ-మెయిల్ ఐడి: sbi.16314@sbi.co.in మరియు బ్యాంక్ వారి అప్రూవ్డ్ రీసొల్యూషన్ ఏజెంట్స్ మెస్సర్స్ సూర్యాన్స్ అసోసియేట్స్, శ్రీ వెంకటపతిరాజు, సెల్: **9393944595** వారిని కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.

4) ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1ఎ ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/ కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDSను తగ్గించుకొని సదరు మొత్తములను అమ్మకందారైన బ్యాంకు పేరు మరియు పాన్ నెంబరు విధిగా నమోదుచేసి ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను. మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

సెక్యూరిటీ ఇంటరెస్ట్: (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు: ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది: 17-11-2025 — సం/- **అధీకృత అధికారి**

ప్రదేశం: **రాజమహేంద్రవరం.** — **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

(c) eenadu

భీమవరం

• భీమవరం • ఉండి

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

ఉండి, న్యూస్‌టుడే: ? ఉండి-వెలివర్రు రోడ్డులో వంతెన శిథిలావస్థకు చేరింది. - సత్యనారాయణ, వెలివర్రు

✔ చర్యలు తీసుకుంటాం. - శ్రీహరిరాజు, ఏఈ

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

పెదఅమిరం (కాళ్ల), న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన ఆర్థిక సాయం చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు సోమవారం పెదఅమిరంలోని ఆయన కార్యాలయంలో అందించారు. 53 మందికి రూ.43,71,527 ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాఖపట్నంలో జరిగిన పారిశ్రామిక సదస్సులో సుమారు రూ.10 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారన్నారు.

అలరించిన కవి సమ్మేళనం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో కవి సమ్మేళనం నిర్వహించారు. తేనేటి లక్ష్మీనరసింహమూర్తి, కలిగొట్ల గోపాలశర్మ, వేము వెంకటకృష్ణమోహన్, కాళ్లకూరి సుబ్రహ్మణ్యశర్మ, చిర్రావూరి లక్ష్మీనారాయణ, దొంతభక్తుని రామనాగేశ్వరరావు, ఎస్.సాయిరామ్ తదితరులు ప్రసంగించారు.

అర్జీలకు సత్వర పరిష్కారం చూపండి: ఎస్పీ

వివరాలు తెలుసుకుంటున్న అద్నాన్ నయిం అస్మి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మీ కోసం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చట్ట పరిధిలో పరిష్కరించి వాటి వివరాలను ఫిర్యాదుదారులకు తెలియజేయాలని ఎస్పీ అద్నాన్ నయిం అస్మి ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని వినతులు స్వీకరించారు. మొత్తం 9 అర్జీలు వచ్చాయి. అదనపు ఎస్పీ వి.భీమారావు, ఎస్బీ సీఐ కె.సత్యనారాయణ, డీసీఆర్బీ సీఐ దేశంశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అవి సిద్ధమే.. నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు
వారికే తీరిక లేదు

గొల్లలకోడేరు శివారు తుమ్మలగుంట పాలెం సమీపంలో గత ప్రభుత్వంలో సుమారు రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ, రైతు సేవా కేంద్ర భవనాలు ఇవి. గతంలో చివరి దశలో ఉండగా.. నిధుల కొరతతో అసంపూర్తిగా వదిలేశారు. భవనాల చుట్టూ తుప్పలు పెరిగిపోయి అధ్వానంగా తయారవ్వగా ఉపసభాపతి రఘురామకృష్ణరాజు చొరవతో సుమారు ఆరు నెలల కిందట మిగతా పనులు పూర్తిచేసి భవనాలను సిద్ధం చేశారు. కానీ నేటికీ ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

గొల్లలకోడేరు(పాలకోడేరు), న్యూస్‌టుడే: గత ప్రభుత్వంలో ప్రజాధనాన్ని వెచ్చించి ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, వెల్‌నెస్, గ్రామ సమాఖ్య తదితర భవనాల నిర్మాణాలను చేపట్టారు. కానీ సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో పాలకోడేరు మండలంలో సగం భవనాలు మాత్రమే పూర్తయ్యాయి. మరికొన్ని పునాది, శ్లాబ్ దశల్లో నిలిచిపోయాయి.

ఎక్కడెక్కడ ఎలా అంటే.. మండలంలో 18 చోట్ల రైతు సేవా కేంద్రాల నిర్మాణాలు చేపట్టగా.. కేవలం 8 చోట్ల మాత్రమే పూర్తయ్యాయి. ఇదే విధంగా 20 చోట్ల గ్రామ సచివాలయ భవనాలకు ప్రతిపాదనలు చేయగా.. 13 భవనాలను పూర్తిచేశారు. పాలకోడేరులో పేదల లేఅవుట్-2లో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, వెల్‌నెస్ భవనం, గొల్లలకోడేరులో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, మోగల్లులో ఇటీవల ప్రారంభించిన వెల్‌నెస్ కేంద్రం, కోరుకొల్లులో గ్రామ సచివాలయం, వెల్‌నెస్, రైతు సేవా కేంద్ర భవనాలు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి. ఇవి అన్నీ పనులన్నీ పూర్తయి ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికైనా ఈ భవనాలను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. నిర్మాణాలు పూర్తయిన భవనాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ విజయకుమార్‌రాజు తెలిపారు.

పాల్గొన్న వారితో ఎంపీ వెంకట సత్యనారాయణ

శిక్షణ సద్వినియోగం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రెండ్రోజులుగా భీమవరంలో నిర్వహించిన శిక్షణ సోమవారం ముగిసింది. పబ్లిక్ స్పీకింగ్, నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం తదితర విషయాలపై ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ పాకా వెంకట సత్యనారాయణ అన్నారు. ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షుడు గిరి ప్రసాద్, ప్రాంతీయ అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిమోనియా బారి నుంచి పిల్లల్ని కాపాడాలి: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పిల్లలు నిమోనియా బారిన పడకుండా కాపాడేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ నాగరాణి అధికారులను ఆదేశించారు. నిమోనియా నివారణ అవగాహన ప్రచారంపై రూపొందించిన గోడపత్రాన్ని ఆమె సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. ఏటా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. నవంబరు 12న మొదలై 2026 ఫిబ్రవరి 28 వరకు జరిగే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ★ దత్తత అవగాహన కార్యక్రమాలు-2025 గోడపత్రాన్ని కలెక్టర్ నాగరాణి ఆవిష్కరించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్ని గుర్తించి వారిని దత్తత తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

వైకాపా హయాంలో అన్యాయం చేశారు.. న్యాయం చేయండి

వినతిపత్రం ఇస్తున్న రామయ్యపురంవాసులు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: 'వైకాపా పాలకులు ఊరికి దూరంగా ఇళ్ల స్థలాలు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. అవి మారెడ్డిని నాలుగేళ్ల పాటు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. ప్రస్తుత ప్రభుత్వంలో అయినా న్యాయం జరుగుతుందని ఇక్కడి వరకు వచ్చాం.' అని భీమవరం మండలం రామయ్యపురం వాసులు వేడుకున్నారు. తమ ఊరికి ఐదు కిలోమీటర్ల దూరంలో స్థలాలిచ్చారని, అవి మారెడ్డి చెప్పినా నాటి పాలకులు పట్టించుకోలేదని వాపోయారు. ఊరిలోనే స్థలాలు ఇచ్చి.. ఇళ్లు నిర్మించాలని పలువురు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. పి.సాయి, చింతపల్లి అనురాధ, పద్మ, భాగ్యశ్రీ పాల్గొన్నారు.

పెట్టుబడుల కేంద్రంగా రాష్ట్రం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర దిశను మార్చేదిగా విశాఖ సీఐఐ సమ్మిట్ నిలిచిందని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామ లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రం పెట్టుబడుల కేంద్రంగా మారుతోందన్నారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయన్నారు.

సోమేశ్వరుని సేవలో ప్రముఖులు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామక్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయాన్ని ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సోమవారం దర్శించుకున్నారు. స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు స్వామివారి ఆశీర్వాదం అందించారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్ల మండలం జొక్కావారిపాలెంలో శ్రీకృష్ణుని ఆలయ నిర్మాణానికి ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి స్థలం ఇచ్చిన కందుల మల్లికార్జునరావును సత్కరించి అభినందించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: రెండో పట్టణంలోని 33/11 కేవీ ఉప కేంద్రం పరిధిలో లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపి వేయనున్నట్లు ఈఈ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉండి రోడ్డు, జువ్వలపాలెం రోడ్డు, పాత బస్టాండ్ ప్రాంతం, బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం రోడ్డు పరిసర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

భీమవరం గ్రామీణ: పెదగరువు ఉప కేంద్రం పరిధిలో మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ తెలిపారు. పెదగరువు, వెంప, శ్రీరాంపురం, శివన్నారాయణపురం గ్రామాలతో పాటు ఆక్వా చెరువులకు, తుందుర్రు గోదావరి మెగా ఆక్వాఫుడ్ పార్కుకు సరఫరా ఉండదన్నారు.

డ్వాక్రా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

నమూనా చెక్కు అందజేస్తున్న రఘురామకృష్ణరాజు

పాలకోడేరు, న్యూస్‌టుడే: బ్యాంక్, స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారపరంగా రాణించి ఆర్థికంగా బలోపేతం కావాలని డ్వాక్రా మహిళలకు ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు సూచించారు. మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా సోమవారం గరగపర్రులో డ్వాక్రా సంఘాలకు రూ.1.35 కోట్ల రుణ చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు.

ప్రతి గింజ కొనుగోలు చేస్తాం.. పాలకోడేరు, న్యూస్‌టుడే: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తామని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు తెలిపారు. ధాన్యం మిల్లుకు చేరిన 24 గంటల్లో రైతు ఖాతాలో ధాన్యం సొమ్ము జమ చేస్తున్నామన్నారు. గరగపర్రులో సోమవారం ఆయన స్థానిక రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ వెంకటేశ్వరరావు, సొసైటీ ఛైర్మన్ నాగరాజు, కార్పొరేషన్ డైరెక్టర్ బీపీఎల్ నరసింహరాజు, బలరామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలకించండి.. ఆదుకోండి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: దివ్యాంగులమైన మా దీనస్థితిని అర్థం చేసుకోండి. ఆసరాగా పింఛన్ అందించి ఆదుకోండి. ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి సాయం అందించి ఏర్పాటు చేయాలని అంటూ పలువురు దివ్యాంగులు సోమవారం భీమవరంలో కలెక్టరేట్‌కు వచ్చారు. ఉన్నతాధికారులను కలిసి వారి సమస్యల్ని విన్నవించారు. మీరే మాకు న్యాయం చేయాలంటూ అభ్యర్థించారు.

మధుమేహంతో ఈ ఏడాది మేలో నా ఎడమ కాలు మోకాలి వరకు తీసేశారు. సదరం ధ్రువపత్రం కోసం ఎన్నిసార్లు యత్నించినా.. సైట్‌లో స్లాట్స్ అని రావడం లేదు. ఒక కాలితో పని చేసుకుని జీవించడం కష్టంగా మారింది. ఇంట్లో సమస్యలూ ఎక్కువయ్యాయి. దివ్యాంగ పింఛన్ ఇప్పించి ఆదుకోవాలి. - కె.కృష్ణ, భీమవరం

నాకు పుట్టుక నుంచే అంధత్వం ఉంది. ప్రస్తుతం రూ.6 వేల పింఛన్ వస్తోంది. జీవించడం కష్టంగా ఉంది. పింఛన్ రూ.15 వేలకు పెంచి పుణ్యం కట్టుకోండి. నా రేషన్ కార్డుపై 30 కేజీల బియ్యం ఇప్పించండి. తెలిసిన వారి సాయంతో ఇక్కడి వరకు వచ్చా. - కొత్త బాలామణి, ముదునూరు, పెంటపాడు మండలం

పెద్దలపై ప్రేమ, ఆప్యాయత చూపాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి జ్యోతి

ఉండి, న్యూస్‌టుడే: పెద్దలపై ప్రేమ, ఆప్యాయత కనబరిచేలా పిల్లలకు ప్రతి ఒక్కరూ తెలియజేయాల్సిన అవసరాన్ని గుర్తించాలని భీమవరం రెండో అదనపు జుడిషియల్ మొదటి తరగతి మెజిస్ట్రేట్ ఎస్.జ్యోతి పిలుపునిచ్చారు. మహదేవపట్నంలోని వృద్ధాశ్రమంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. నిరాదరణకు గురైన తల్లిదండ్రులు కలెక్టర్, ఆర్డీవోను సంప్రదించాలని సూచించారు. అంతకుముందు వృద్ధాశ్రమంలోని వారిని ఆమె పరామర్శించారు. కొందరు వృద్ధులకు ఆధార్ కార్డులు లేవని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. తగిన చర్యలు తీసుకోవాలని వీఆర్వోను న్యాయమూర్తి ఆదేశించారు.

జాతీయ సహకార విధానంతో రైతులకు మేలు

వీరవాసరం, న్యూస్‌టుడే: జాతీయ సహకార విధానంతో రైతులకు మేలు జరుగుతుందని రాయకుదురు వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ ఛైర్మన్ తోట విజయకుమార్ అన్నారు. అఖిల భారత సహకార వారోత్సవాలను రాయకుదురు సొసైటీ వద్ద సోమవారం నిర్వహించారు. విజయకుమార్ సహకార పతాకాన్ని ఎగురవేశారు. రాష్ట్ర సహకార యూనియన్ విద్యాధికారి కె.భోజరాజు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి.వసుంధర సహకార సంఘాల ప్రాముఖ్యత వివరించారు. సంఘంలోని 950 మంది రైతులకు రూ.19 లక్షల వడ్డీ రాయితీ అందజేశారు.

శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించేందుకు కృషి

ఆకివీడు, న్యూస్‌టుడే: బాల బాలికల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు కృషి చేయాలని జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకుడు టి.వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన స్థానిక జవహర్‌పేటలో మల్లులవారివీధి ప్రాంతంలో బాలల సంఘం ఆధ్వర్యంలో మ్యాజిక్ షో నిర్వహించారు. డోకల లక్ష్మి, లావణ్య, కృష్ణవేణి, సుభాషిని పాల్గొన్నారు.

హరహర.. శంభోశంకర

సోమేశ్వరస్వామికి అభిషేకం

కలిగొట్లలో..

న్యూస్‌టుడే బృందం: కార్తిక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా భీమవరం, ఉండి నియోజకవర్గాల్లోని శివాలయాలు కిటకిటలాడాయి. పంచారామక్షేత్రం గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి ఆలయంలో క్యూలైన్లు అడ్డదారిలో వెళ్లే భక్తులను పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది.

★ ఉండి మండలం కలిగొట్లలోని పార్వతీ సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో స్వామికి పండ్ల రసాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. ★ భీమవరం భీమేశ్వరస్వామి ఆలయంలో స్వామికి పుష్పాలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు.

★ రాయకుదురు శ్రీఉమామూలేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు చేశారు. సాయంత్రం జ్యోతిర్లింగార్చన నిర్వహించారు.

భీమవరం: దర్శనానికి వరుసలో భక్తులు

చెత్త గుట్టలు.. ప్రజల అవస్థలు

పొగతో ఇబ్బంది పడుతున్న వాహన చోదకులు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నగర పంచాయతీ పరిధిలో రోజువారీగా సేకరించే చెత్తను సిద్దాపురం రోడ్డులోని డంపింగ్ యార్డు స్థలంలో దిగుమతి చేస్తున్నారు. రోజుకు 12 టన్నుల వరకు చెత్త వస్తోంది. అయితే చెత్త గుట్టలుగా పెరిగిపోయి ఒక పక్కన ఉన్న చినకాపవరం డ్రెయిన్‌లోకి, మరో పక్కన ఉన్న రహదారిపై చేరుతుంది. ఈ రహదారిపై నుంచి ధర్మాపురం అగ్రహారం, సిద్దాపురం, కాళింగగూడెం, చినమిల్లిపాడు, రాజులపేట గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు నిత్యం వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. వారంతా నిత్యం దుర్వాసనతో ఇబ్బంది పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు.

ఖర్చు చేసినా.. ఇది ఇలా ఉంటే రహదారిపైకి చెత్త రాకుండా కొన్ని నెలల కిందట 150 మీటర్ల పొడవునా రూ.4 లక్షల వ్యయంతో అధికారులు ఇనుప రేకులను ఏర్పాటు చేయించారు. దీంతో చెత్త రహదారిపైకి రావడం తగ్గింది. నిర్వహణ సక్రమంగా లేక.. తరచూ చెత్తను తగలబెట్టడంతో మంటలకు కొంత భాగం రేకులు కాలిపోయి ఊడిపోయాయి. దీంతో మళ్లీ చెత్త రోడ్డుపైకి, పక్కనే ఉన్న వంతెన పైకి చేరుతోంది. ఈ రకంగా డంపింగ్ యార్డు నిర్వహణ ఉండటంతో దట్టమైన పొగ, దుర్వాసనకు స్థానికులతో పాటు అయిదు గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. డ్రెయిన్ పూడిపోతుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాకేత్‌బాబు మాట్లాడుతూ.. చెత్తను తగలబెట్టకుండా, రహదారిపైకి, డ్రెయిన్‌లోకి చెత్త చేరకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త రేకులు, గేటును ఏర్పాటు చేయిస్తామన్నారు.

స్వదేశాగమన శుభాకాంక్షలు



శ్రీ డా॥ G. సత్యనారాయణ రాజు గారు M.S., D.O., M.S కంటి వైద్య నిపుణులు జ్ఞానానంద కంటి ఆసుపత్రి, BVM -2

అమెరికాలో జరిగిన ప్రపంచ కంటి వైద్యుల సదస్సులో (అమెరికన్ అకాడమి ఆఫ్ ఆప్తమాలజి) పాల్గొని భీమవరం విచ్చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ..

జ్ఞానానంద ఆప్తాలమిక్ ఇన్‌స్టిట్యూట్
టౌన్ రైల్వేస్టేషన్ రోడ్, భీమవరం- 2
గమనిక: నేటి నుండి డాక్టర్ గారు యధావిధిగా జ్ఞానానంద కంటి ఆసుపత్రి నందు వైద్యసేవలు అందించెదరు.

ఆన్‌లైన్‌లో వింత మోసాలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ మోసాలకు అంతు లేకుండా పోతోంది. తాజాగా ఆకివీడులో ఒక గృహిణి తన కుమార్తె కోసమని ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ప్రకటనలో రూ.999 కే మూడు డ్రెస్‌లు అనే ఆఫర్ చూసి లింక్ క్లిక్ చేసిన అనంతరం ఆర్డర్ పెట్టడం కోసం చిరునామా, ఫోన్ నంబర్ ఎంటర్ చేశారు. రూ.999 నగదు బదిలీ చేయడంతో ఆర్డర్ పూర్తైంది. దాని తర్వాత ఆమె వాట్సాప్‌నకు ఆర్డర్ ఓకే అయినట్లుగా సందేశం వచ్చింది. మీకు వస్త్రాలు డెలివరీ అవ్వాలంటే జీఎస్టీతో కలిపి మరో రూ.1,460 పంపితే 5 నిమిషాల్లో జీఎస్టీతో పాటు ముందు పంపిన మొత్తం నగదును తిరిగి బదిలీ చేస్తామని నమ్మశక్యంగా మరో సందేశం రావడంతో ఆన్‌లైన్‌లో పంపిన 'క్యూఆర్ కోడ్'ను స్కాన్ చేసి నగదును బదిలీ చేశారు. నగదు బదిలీ చేసే సమయానికి మూడు నిమిషాలు దాటిందని, మళ్లీ నగదును పంపితే ఈ లావాదేవి పూర్తికాగానే ఇంతకు ముందు పంపిన నగదు మొత్తం పంపుతామని.. మరోసారి సందేశం వచ్చింది. ఇలా శనివారం సాయంత్రం 5 నుంచి 10 గంటల సమయంలోపు మొత్తం రూ.39 వేల నగదు బదిలీ చేశారు. అనంతరం మోసపోయినట్లు గుర్తించి ఆదివారం సాయంత్రం ఆన్‌లైన్‌లో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఆకివీడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

దేశ ప్రగతిలో అతివల పాత్ర కీలకం

సత్కరిస్తున్న సత్యవాణి

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: వివిధ రంగాల్లో మహిళలు ముందడుగులో ఉన్నారని, దేశ ప్రగతిలో వారు కీలకపాత్ర వహిస్తున్నారని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సతీమణి సత్యవాణి సోమవారం అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే స్వగృహంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించి వివిధ రంగాల్లో సేవలందిస్తున్న నలుగురు మహిళలను సత్కరించారు. కమిటీ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తదితరులు పాల్గొన్నారు.

మధులాష్‌బాబుకు సత్కారం

పాలకోడేరు, న్యూస్‌టుడే: ఐక్యరాజ్యసమితి, ఆహార వ్యవసాయ సంస్థ(ఎఫ్ఏవో) ఇటీవల రోమ్‌లో నిర్వహించిన 'సీడ్ టు స్కేల్' కార్యక్రమంలో పాల్గొని తొలిసారి స్వగ్రామం శృంగవృక్షం వచ్చిన యువ స్టార్టర్ క్రొవ్విడి మధులాష్‌బాబును సోమవారం గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. వడ్డీల సంఘం ఆధ్వర్యంలో మేళతాళాలు, బాణసంచా కాల్పుల నడుమ ప్రధాన రహదారిలో ఊరేగింపు జరిపారు. అనంతరం వడ్డీల సంఘం సామాజిక భవనంలో సంఘ పెద్దలు, స్థానికుల ఆధ్వర్యంలో ఆయన్ను సత్కరించారు.

చంద్రావతికి నివాళులు

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రముఖులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: యశోద హాస్పిటల్స్ ఉపాధ్యక్షుడు సారికి వెంకటరావు, సీనియర్ కన్సల్టెంట్ జియాలజిస్టు త్రిమూర్తులు తల్లి చంద్రావతి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని భీమవరంలోని శ్రీకృష్ణ దేవరాయ కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

నినదిస్తున్న ప్రజలు, సీపీఎం నాయకులు

ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్లు తొలగించొద్దు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక డీఎన్నార్ కళాశాల రోడ్డులో యనమదుర్రు డ్రెయిన్ గట్టు వెంబడి దశాబ్దాలుగా జీవిస్తున్న మాకు అన్యాయం చేయొద్దని ఆ ప్రాంత వాసులు కోరారు. సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. పేదల కాలనీలో స్థలాలు పూడ్చి అప్పగించాలన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఎం నాయకులు వాసుదేవరావు, ఆంజనేయులు, వైకుంఠరావు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, ఇంజేటి శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Ground & 1st Floor, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. NO. 837/2025

Between:
Central Bank of India, Pedamiram Branch, Represented by its Branch Manager Applicant..
And
1. M/s Annapurna Traders Rep by its prop. Smt. Vegesna Annapurana and others ..Defendants
To
D-1. M/s Annapurna Traders Rep by its prop. Vegesna Annapuna W/o Suryanarayana Raju, D.No: 26-10-1/2, Sreeramapuram, Bhimavaram, West Godavari, Andhra Pradesh-534202

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED

1.WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal on 21-11-2025 to answer the claim.
2.If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3.You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
4.Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence
Given under my hand and seal of this Tribunal on this the day of 18th day October 2025.

REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

బస్సు చోదకుడిపై దాడి

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు కార్తికేయ జూనియర్ కళాశాలకు చెందిన బస్సు విద్యార్థులతో సోమవారం సాయంత్రం పెదకాపవరం గ్రామానికి వచ్చింది. ప్రధాన కూడలి వద్ద మద్యం మత్తులో ఉన్న భీమవరానికి చెందిన రెడ్డి సతీష్, విజయకుమార్ కలిసి బస్సు అడ్డంగా ద్విచక్ర వాహనాన్ని నిలిపి చోదకుడు శ్రీనివాస్‌తో గొడవపడి దాడి చేశారు. దీనిపై చోదకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె

వీరవాసరం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో మృతి చెందిన తన తండ్రికి కుమార్తె తలకొరివి పెట్టిన ఘటన సోమవారం వీరవాసరంలో జరిగింది. గ్రామానికి చెందిన తిరుమళ్ల సూరిబాబు(70) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు ఒక కుమార్తె కల్పన ఉన్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న ఆమె సోమవారం గ్రామానికి చేరుకుని తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించారు.

అవి ఇవి అన్నీ

విద్యారంగ సమస్యల పరిష్కారానికి వినతి.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్టీయూ ఆధ్వర్యంలో డీఈవో ఇ.నారాయణకు సోమవారం వినతిపత్రం అందజేశారు. శిథిలావస్థలోని పాఠశాలలకు మరమ్మతులు, నూతన తరగతి గదులకు నిధులు మంజూరు చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయివర్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కె.వి. రామచంద్రరావు పాల్గొన్నారు.

పాత బిల్లులు ఇప్పించాలని.. భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలో గతంలో చేసిన పనులకు సంబంధించి రూ.18 కోట్లు బకాయిలు ఉండిపోయాయని పలువురు గుత్తేదారులు కలెక్టర్ నాగరాణిని సోమవారం కలిసి విన్నవించారు. సుదీర్ఘకాలంగా పెద్ద మొత్తాల్లో సొమ్ములు చెల్లించకపోవడంతో ఆర్థికంగా తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చింతలపాటి సుబ్బరాజు, కపిలేశ్వరరావు, కార్తీక్ వర్మ తదితరులు కలెక్టర్‌కు వివరించారు. ఈ ఏడాది అక్టోబరు నుంచి చేసిన పనులకు మాత్రం సొమ్ము విడుదల చేస్తున్నారన్నారు. బకాయిలు విడుదల చేయించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

విశ్రాంత ఉద్యోగుల ఆందోళన.. భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: సహకార సంఘాలు, పేపర్ మిల్లు విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని పలువురు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఈపీఎఫ్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ఎంప్లాయీస్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఈపీఎఫ్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. అసోసియేషన్ సభ్యులు టి.గంగరాజు, రాంభద్రరాజు, సుబ్బారావు, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును పరిరక్షించాలంటూ ధర్నా.. భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించుకోవాలని పోరాటం చేస్తున్న కార్మికులపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తానని చెప్పడం సమంజసం కాదని సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ అన్నారు. సోమవారం భీమవరం ప్రకాశం చౌక్ కూడలి వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గోపాలన్ మాట్లాడుతూ.. విశాఖ ఉక్కుపై ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు.



వరి పంటను పరిశీలిస్తున్న అధికారులు

తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం.. కాళ్ల, న్యూస్‌టుడే: సార్వాలో ఎంటీయూ 1212 రకంతో 140 రోజుల్లో పంట అనుకూలంగా.. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వస్తుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎన్.మల్లికార్జునరావు, పి.వినయలక్ష్మి అన్నారు. కాళ్లలో సోమవారం ఎంటీయూ 1212 వరి రకంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించి వారు మాట్లాడారు.

K.G.R.L. COLLEGE (AUTONOMOUS)
(Estd. Under the Management of the Bhimavaram Education Society)
Re-Accredited by NAAC with B+ Grade
(Affiliated to Adikavi Nannaya University)
Dirusumarru Road, BHIMAVARAM - 534 201

NOTIFICATION

UG Honours, Programmes B-Category and Spot Admissions

Applications are invited from the eligible candidates seeking admisson in the vacancies of the following UG Hons Programmes under B-Category and Spot. Admissions in K.G.R.L.College(A), Bhimavaram, West Godavari Dt., for the academic year 2025-26 as per the APSCE norms. Eligible candidates can apply for admissions on or before dt. 20-11-2025

U.G. Hons Prog	Vacancies		U.G. Hons Prog	Vacancies	
	B-Cat	Spot		B-Cat	Spot
B.A., Political Science	21	0	B.Sc., Fisheries	14	24
B.A., Economics	14	0	B.Sc., Zoology	19	9
B.Com., Computer Applications	0	22	B.Sc., Artificial Intelligence	10	7
B.Com., General	51	0	B.Sc., Chemistry	14	0
B.Com., General	25	12	B.Sc., Chemistry	6	6
B.Sc., Computer Science	33	29	B.Voc., Commercial Aquaculture	15	15
B.Sc., Physics	12	6	B.Sc., Mathematics	9	6
B.Sc., Electronics	13	7			

For further queries, please contact :08816-234438, 91211 89267, 98483 81071
Principal Secretary & Correspondent

(c) eenadu

గృహ నిర్మాణాలకు సర్వే

ఆచంట, న్యూస్‌టుడే: సొంత స్థలం, బియ్యం కార్డు ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ పథకం ద్వారా గృహాల మంజూరు చేస్తారని.. దీనికి సంబంధించిన సర్వేను వేగంగా పూర్తి చేయాలని ఎంపీడీవో బి.కృష్ణమోహన్ సిబ్బందికి సూచించారు. ఆచంటలో సోమవారం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హౌసింగ్ డీఈ కేడీవీ ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీలోపు సర్వే పూర్తి చేయాలన్నారు.

ముగిసిన సేవా శిబిరం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: వైఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్- 2 ఆధ్వర్యంలో వేములదీవి తూర్పు గ్రామంలో వారం రోజుల పాటు నిర్వహించిన సేవా శిబిరం సోమవారంతో ముగిసినట్లు ప్రిన్సిపల్ కనకారావు, అధ్యాపకులు తెలిపారు.

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

విద్యార్థులకు పోటీలు

మొగల్తూరులో..

పెనుమంట్ర, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పెనుమంట్ర, మార్టేరు శాఖ గ్రంథాలయాల్లో సోమవారం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మార్టేరులో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయాభివృద్ధి కమిటీ ఛైర్మన్ గుడిమెట్ల రామారెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాలను యువత, విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు.

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రధాన, మొగల్తూరు గ్రంథాలయాల్లో సమ్మేళనాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు జరిగాయి.

మేమున్నాం.. మీకు తోడుగా..	10 AM to 1 PM		
నరసాపురం	80085 74504	ఆచంట	90631 44737
పాలకొల్లు	80085 74510	పెనుగొండ	80085 74469
పోడూరు	90631 44741	పెనుమంట్ర	91212 29087

నరసాపురం, పట్టణం, న్యూస్‌టుడే: ? వస్తాదువారి వీధిలో వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపాన చెత్త పేరుకుపోయింది. - గాదిరెడ్డి వనమయ్య, నరసాపురం

✔ చర్యలు తీసుకుంటాం. - పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

? దేవుని తోట ప్రాంతంలో పైపులైను లీకేజీతో తాగునీరు వృథాగా పోతోంది. - బి. రామారావు, నరసాపురం

✔ మరమ్మతులు చేయిస్తాం. - అంజయ్య, పురపాలక కమిషనర్

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో పరిసరాలు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. - సూర్యనారాయణ, పేరుపాలెం సౌత్

✔ పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - త్రిశూలపాణి, ఎంపీడీవో

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం పూలపల్లి మసీద్ వీధిలో డ్రెయినేజీ పూడిపోయి మురుగు రహదారిపైకి చేరుతోంది. - వెంకట్, స్థానికుడు

✔ డ్రెయిన్‌ను శుభ్రం చేయిస్తాం. - శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి

? పాలకొల్లు గ్రామీణ పంచాయతీ పరిధి బ్యాంకు కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - శ్రీను, స్థానికుడు

✔ మరమ్మతులు చేయిస్తాం. - సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి

పెనుగొండ, న్యూస్‌టుడే: ? వడలి ఎస్సీ కాలనీలో డ్రెయిన్ పూడిపోయి మురుగు రహదారిపైకి చేరుతోంది. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - సి.సత్యనారాయణ, వడలి

✔ చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి

స్పందనకు పందనం

వ్యర్థాల తొలగింపు.. **పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే:** నడిపూడి ఎస్సీ కాలనీలో రహదారి వెంబడి చెత్త పేరుకుపోయిన తీరుపై ఈ నెల 13న 'ఈనాడు మేమున్నాం...మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.

నిమోనియా నుంచి పిల్లల్ని కాపాడాలి: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పిల్లలు నిమోనియా బారిన పడకుండా కాపాడేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ నాగరాణి అధికారులను ఆదేశించారు. నిమోనియా నివారణ అవగాహన ప్రచారంపై రూపొందించిన గోడపత్రాన్ని ఆమె సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. దానిపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. నవంబరు 12న మొదలై 2026 ఫిబ్రవరి 28 వరకు జరిగే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ★ దత్తత అవగాహన కార్యక్రమాలు-2025 గోడపత్రాన్ని కలెక్టర్ నాగరాణి ఆవిష్కరించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్ని గుర్తించి వారిని దత్తత తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

పెట్టుబడుల కేంద్రంగా రాష్ట్రం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర దిశను మార్చేదిగా విశాఖ సీఐఐ సమ్మిట్ నిలిచిందని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రం పెట్టుబడుల కేంద్రంగా మారుతోందన్నారు.

శివం.. జ్యోతి స్వరూపం!

ఆచంటలో రామలింగేశ్వరస్వామి

యలమంచిలిలో ఉమా సోమేశ్వరుడు

పాలకొల్లు, ఆధ్యాత్మికం, ఆచంట, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా పంచారామ క్షేత్రం పాలకొల్లులోని క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆచంటలోని ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద రాత్రి కోటి దీపోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. స్వామికి ఆస్థాన సేవ చేసి పంచహారతులు ఇచ్చారు.

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలిలో ఉమాసోమేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకాలు నిర్వహించారు. స్వామిని నేత్రపర్వంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతంలోని నందీశ్వరస్వామి ఆలయంలో కార్తిక దీపోత్సవం నిర్వహించారు. పెనుగొండలోని నగరేశ్వర, ఏకాంబరేశ్వర ఆలయాల్లో అభిషేకాలు చేశారు.

పాలకొల్లు: ఆలయ మార్గంలో బారులు తీరిన భక్తులు

సిద్ధాంతం: నందీశ్వర ఆలయం వద్ద దీపోత్సవం

ప్రయాణమంటే హడలే!

ప్రమాదకరంగా మలుపులు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: మండల కేంద్రాలను అనుసంధానం చేసే కీలక మార్గాల్లో మలుపులు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఈ మార్గాల్లో వాహనదారులు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా ముప్పు తప్పదు. ఆచంట నియోజకవర్గ పరిధిలో కీలకమైన దొంగరావిపాలెం- పెనుగొండ ప్రధాన రహదారిలో నాలుగు ప్రాంతాల్లో, సిద్ధాంతం- ఆచంట మార్గంలో 10 చోట్ల మలుపులు ఉన్నాయి. ఈ మార్గాల్లో నిత్యం వేల సంఖ్యలో ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. భారీ వాహనాల రాకపోకలు కూడా ఎక్కువే.

నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే సిద్ధాంతం- ఆచంట ప్రధాన రహదారిలో ఇలపర్రు వద్ద ఉన్న ఈ మలుపులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎదురుగా వచ్చే వాహనం సమీపించే వరకు కనిపించడం లేదని చోదకులు చెబుతున్నారు. రాత్రి వేళ ఈ మార్గంలో ప్రయాణించాలంటే వాహన హడలెత్తిపోతున్నారు.

హెచ్చరిక సూచికలు లేక..

ఈ రెండు మార్గాల్లో ఉన్న మలుపుల్లో కొన్ని చోట్ల రహదారి కూడా ఇరుగ్గా ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు సమీపించే వరకు కనిపించడం లేదు. ఇలాంటి ప్రాంతాల్లో వేగ నిరోధకాలు, ప్రమాద హెచ్చరిక సూచికలు లేవు. రాత్రివేళ ఎదురుగా వచ్చే వాహనాలు లైట్ల కాంతి చోదకుల కళ్లలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. దీంతో ఈ మార్గాల్లో ప్రయాణమంటే వాహనదారులు హడలిపోతున్నారు.

నివారణకు చర్యలు

'వేగంగా వాహనాలు నడపడం వల్లే ఈ మార్గాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై ద్విచక్ర వాహనదారులు, లారీ చోదకులకు హెచ్చరికలు జారీచేస్తున్నాం. రెండు రోజులకు ఒకసారి తనిఖీలు నిర్వహించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన చోదకులకు జరిమానాలు విధిస్తున్నాం.' పెనుగొండ ఎస్సై కె.గంగధరరావు తెలిపారు.

సుమ శోభితం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: యర్రంశెట్టిపాలెంలో పునర్నిర్మించిన కోదండ రామాలయంలో కార్తిక దీపోత్సవాన్ని సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని దీపాలతో అలంకరించడంతో పాటు పుష్పాలతో శంఖు, చక్ర, నామాలు, శివలింగం, త్రిశూలం ఆకృతులను తీర్చిదిద్దారు.

యర్రంశెట్టిపాలెం కోదండరామాలయంలో..

జల విహారం

పంటుపై కొలువైన అమరేశ్వరస్వామి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలో కొలువైన అమరేశ్వర స్వామి తెప్పోత్సవం సోమవారం రాత్రి వైభవంగా జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పంటుపై కొలువుదీర్చి గోదావరి నదిలో జల విహారం చేయించారు.

అఖండ అన్న సమారాధన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: లక్ష్మణేశ్వరం గ్రామంలోని లక్ష్మణేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు అన్నసమారాధన చేశారు. కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.

షష్ఠి ఏర్పాట్లపై సమీక్ష

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: నడిపూడి గ్రామంలో కొలువైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్ఠి మహోత్సవాల ఏర్పాట్లపై అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 25 రాత్రి కల్యాణం, 26న తీర్థం, రథోత్సవం జరుగుతాయని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద నిత్యాన్నదాన పథకానికి పాలకొల్లుకు చెందిన కలిదిండి కృష్ణవర్మ, మంగిన రామదుర్గప్రసాద్ రూ.లక్ష చొప్పున, పెనుగొండ సూర్యనారాయణ రూ.50 వేల విరాళాలను సోమవారం అందించారు. ఈవో శ్రీనివాస్ దాతలకు స్వామివారి చిత్రపటాలు, ప్రసాదాలు అందజేశారు.

వృద్ధుల రక్షణకు ప్రత్యేక చట్టాలు

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి గంగరాజు

మొగల్తూరు, న్యూస్‌టుడే: వృద్ధుల రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు వెల్లడించారు. ముత్యాలపల్లిలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. వృద్ధులైన తల్లిదండ్రుల బాగోగులు చూడాల్సిన బాధ్యత పిల్లలదేనని స్పష్టం చేశారు. పిల్లల నిరాదరణకు గురైన వృద్ధులు మండల న్యాయసేవాధికార సంస్థ ద్వారా తమకు ఫిర్యాదు చేస్తే తగు న్యాయం చేస్తామన్నారు. పక్షవాతంతో ఇబ్బంది పడుతున్న తాను జీవనాధారం లేక ఇంటిని విక్రయించాలని భావిస్తుండగా కుమారుడు అడ్డుకుంటున్నారని చింతరేవుకు చెందిన సత్యవతి న్యాయమూర్తికి ఫిర్యాదు చేశారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వి.నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు చల్లా దానయ్యనాయుడు, పట్టణ ఎస్సై ఎస్ఎన్ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

సమస్యలు తెలుసుకుంటున్న జడ్జి లక్ష్మీలావణ్య

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల బాగోగులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే పిల్లలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ సివిల్ జడ్జి లక్ష్మీలావణ్య హెచ్చరించారు. పాలకొల్లులోని రాహుల్ వృద్ధాశ్రమంలో సోమవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. న్యాయ సహాయం అవసరమైన వృద్ధులు న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గణేశ్ చక్రవర్తి, న్యాయవాదులు పూర్ణ రవిచంద్ర, కె.యోహాను నిర్వాహకుడు ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

రాజీ మార్గంతో సత్వర న్యాయం

సమావేశంలో న్యాయమూర్తి వాసంతి

నరసాపురం, న్యూస్‌టుడే: న్యాయస్థానాల్లో వచ్చే నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.వాసంతి సూచించారు. పట్టణంలోని న్యాయస్థాన సమావేశ మందిరంలో సోమవారం న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను పరిష్కరించుకొని సత్వర న్యాయం పొందేలా కక్షిదారులను చైతన్యపరచాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి, అదనపు సివిల్‌జడ్జి ఎస్.రాజ్యలక్ష్మి, బార్ అసోసియేషన్ కార్యదర్శి వి.సూర్యప్రకాశరావు, ఉపాధ్యక్షుడు వి.నాగేశ్వరరావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

కేకు కోస్తున్న సునీల్

ఘనంగా నాయకర్ జన్మదిన వేడుక

నరసాపురం, పట్టణం, గ్రామీణ, మొగల్తూరు, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణం, మొగల్తూరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ జన్మదిన వేడుకలను సోమవారం కూటమి పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో, మొగల్తూరులో సొసైటీ ఛైర్మన్ నిప్పులేటి తారకరామారావు, పేరుపాలెం, కేపీపాలెం తదితర గ్రామాల్లో నాయకర్ సోదరుడు సునీల్ నాయకర్ కేకు కోసి శ్రేణులకు పంపిణీ చేశారు. ఆశ్రమాల్లో వృద్ధులు, దివ్యాంగులకు, ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు, దుస్తులు పంపిణీ చేశారు.

ఉచిత వైద్య సేవలు అభినందనీయం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే నాయకర్ సోదరుడు బొమ్మిడి సునీల్ అన్నారు. నాయకర్ పుట్టిన రోజు సందర్భంగా సహకార సంఘం అధ్యక్షుడు అందే నరీన్ ఆధ్వర్యంలో సోమవారం కొప్పర్రులో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సర్పంచి నల్లి వరలక్ష్మి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నిధుల విడుదలపై హర్షం

నరసాపురం, న్యూస్‌టుడే: ఇమాం, మౌజాన్ల జీతాల నిమిత్తం ప్రభుత్వం రూ.90 కోట్లు విడుదల చేయడం హర్షణీయమని తెదేపా మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడు ఎండీ మౌలాలీఖాన్ పేర్కొన్నారు. ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అండగా నిలుస్తోందన్నారు. చేతి వృత్తిదారులైన ముస్లింలకు ఆదరణ రుణాలు అందించాలని కోరారు.

పొదల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ పరిధి గొల్లగూడెం వీధిలో వర్తక సంఘ భవనం సమీపాన విద్యుత్తు నియంత్రిక చుట్టూ పొదలు పెరిగి ప్రమాదకరంగా మారిన తీరుపై ఈ నెల 2న 'ఇలా..వదిలేస్తే ముప్పే' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సర్పంచి నక్కా శ్యామలాసోని, ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తి స్పందించారు. ఆ ప్రాంతంలో పొదలు, వ్యర్థాల తొలగింపు పనులను ఇటీవల చేయించారు.

కాలువ కుంగి.. మురుగు పొంగి

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట- పాలకొల్లు మార్గంలో ఆచంట ప్రధాన కూడలి నుంచి మార్కెట్ వరకు ఉన్న కాలువ పలు ప్రాంతాల్లో కుంగిపోయి మురుగు రోడ్డుపై నిలిచిపోతోంది. ఆరు నెలల కిందట ఈ రోడ్డు అభివృద్ధి పనుల నిమిత్తం పై పొరను తిరగబెట్టి వదిలేశారు. భారీ వాహనాల తాకిడికి మట్టి మొత్తం డ్రెయిన్లోకి చేరింది. కొన్ని చోట్ల సిమెంటు తూరలు పగిలిపోయాయి. ఒక వైపు రోడ్డు ఎత్తుగా ఉండటంతో మురుగు ముందుకు సాగక గుంతల్లో నిలిచిపోతోంది. ఈ సమస్యపై గ్రామ కార్యదర్శి నాగబాబు స్పందిస్తూ మురుగు నిలిచిపోకుండా పారిశుద్ధ్య సిబ్బంది తాత్కాలిక పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు పనులు పూర్తయితే సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు.

అల్లుకున్న ముప్పు!

జుత్తిగ గ్రామంలో గోస్తనీ- వేల్పూరు కాలువ వంతెన వద్ద విద్యుత్తు స్తంభం, తీగలకు ఇలా పొదలు అల్లుకుపోయి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. గాలి వీచినపుడల్లా విద్యుత్తు తీగలు కలిసిపోయి సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. నిర్వహణ పనుల పేరిట ప్రతి వారం గంటల తరబడి సరఫరా నిలిపేస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మారడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

- న్యూస్‌టుడే, పెనుమంట్ర

అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీవో రాజు

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజల నుంచి అందే అర్జీలు, వినతుల పరిష్కారంలో జాప్యం చేయొద్దని ఆర్డీవో దాసి రాజు అధికారులకు సూచించారు. పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావినతుల పరిష్కార వేదిక'లో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 40 మంది వినతులు అందినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. ★ జిల్లాలో 216వ నంబరు జాతీయ రహదారి నిర్వహణలో భద్రతా ప్రమాణాలు పాటించడంలేదని.. దీని ప్రభావంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ముత్యాలపల్లికి చెందిన నాగిడి రాంబాబు ఫిర్యాదు చేశారు. ★ గతంలో గ్రామ వాలంటీరు బ్యాంకు రుణం తీసుకున్న సమయంలో అనుమతి లేకుండా తన ఆధార్, చరవాణి నంబర్లు ఇచ్చాడని, అతడు రుణం తిరిగి చెల్లించకపోవడంతో బ్యాంకు సిబ్బంది తరచూ తనకు ఫోన్ చేసి వేధిస్తున్నారని కేపీపాలెంసౌత్‌కు చెందిన కొండేటి తాతాజీ ఫిర్యాదు చేశారు. ★ పలువురు స్థలాలు, పింఛన్ల మంజూరు, భూముల సర్వే తదితర అంశాలపై వినతిపత్రాలు అందించారు.

చైతన్యంతో బీసీల అభ్యున్నతి

మాట్లాడుతున్న మంత్రి సుభాష్

ఆచంట, న్యూస్‌టుడే: బీసీలు ఐక్యంగా ఉంటూ రాజకీయ, సామాజిక చైతన్యంతో ముందుకు సాగితేనే అభ్యున్నతి సాధ్యమని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆచంట వేమవరంలో శెట్టిబలిజ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్తిక వనసమారాధనలో మంత్రితో పాటు పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, నాయకులు రెడ్డి సుబ్రహ్మణ్యం, పితాని వెంకట్, గుడాల గోపి, జుత్తిగ నాగరాజు, పిల్లి సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు. ★ ఆచంట మండలంలో పెనుమంచిలి, కోడేరు తదితర గ్రామాల్లో శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో వనసమారాధనలు నిర్వహించారు. ఆచంటలో కమ్మ, కాపు, బ్రాహ్మణ, వైశ్య, శెట్టిబలిజ సామాజిక వర్గీయుల వన సమారాధనలు ఘనంగా జరిగాయి.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మార్టేరు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పెనుమంట్ర మండలం ఓడూరులోని రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకొనేలా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గత వైకాపా ప్రభుత్వం ధాన్యం సొమ్మును పక్కదారి పట్టించి రైతులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బకాయిలు చెల్లించి రైతులకు న్యాయం చేశామన్నారు. సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసి సాగు, మురుగు కాలువల పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో గింజపై నల్లమచ్చ వచ్చిందని.. కొనుగోలు ప్రక్రియలో మిల్లర్ల నుంచి ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు రైతులు కోరారు. రబీలో ఐఆర్-126 రకాన్ని సాగు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కొందరు విజ్ఞప్తి చేయగా.. ఎగుమతిదారులతో మాట్లాడి ఈ రకం కొనుగోలుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రూపొందించిన కరపత్రాలను నాయకులు, అధికారులతో కలిసి విడుదల చేశారు. సర్పంచి బుర్రా రవి కుమార్, సాగు నీటి సంఘం అధ్యక్షుడు నరసింహ రాజు, సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పితాని, నాయకులు

ఉన్నతాధికారులైనా స్పందిస్తారని..!

రుస్తుంబాద, (నరసాపురం), న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పురపాలక సంఘాలు, పంచాయతీల్లో క్షేత్రస్థాయి అధికారులకు అర్జీలు ఇస్తే వాటికి పరిష్కారం చూపకుండా బుట్టదాఖలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులైనా న్యాయం చేస్తారని ఆశతో జిల్లా, డివిజన్ కార్యాలయాలకు రావాల్సి వస్తోందని చెబుతున్నారు. సోమవారం నరసాపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి వచ్చిన పలువురు తమ సమస్యలను ఇలా వివరించారు.

దారి లేక ఇబ్బందులు

వద్దిపర్రులో కొందరు వ్యక్తులు ఆర్‌అండ్‌బీ స్థలాన్ని ఆక్రమించారు. పొలాలకు వెళ్లే మార్గానికి అవరోధాలు కల్పిస్తుండటంతో ఇబ్బంది పడుతున్నాం. స్థానిక అధికారులకు పిర్యాదు చేసినా సమస్య పరిష్కరించ లేదు. **- నాగేంద్ర, వద్దిపర్రు**

పింఛను ఆపేశారు

నాకు గతంలో దివ్యాంగ పింఛను వచ్చేది. మాకు కార్లు, ఇతర ఆస్తులు లేకున్నా పింఛను నిలిపివేశారు. మరో వ్యక్తి సాయం లేకుండా కదలలేని స్థితిలో ఉన్నా. పింఛనును పునరుద్ధరించి న్యాయం చేయాలి. **- సుంకర రాజేశ్, నరసాపురం**

మౌలిక వసతులు లేవు

మొగల్తూరులోని కొండా వారిపాలెం, నాగదేవత ఆలయ ప్రాంతాలు, శేరేపాలెం తదితర గ్రామాల్లోని కాలనీల్లో మౌలిక వసతులు లేవు. పూర్తిస్థాయిలో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయలేదు. మురుగు నిలిచిపోయి, వీధిదీపాలు వెలగక, దారులు సక్రమంగా లేక ఆయా కాలనీల నివాసితులు ఇబ్బంది పడుతున్నారు.

- యడ్ల చిట్టిబాబు, సీపీఎం మండల నాయకుడు

రోడ్డు ప్రమాదంలో.. ద్విచక్ర వాహన చోదకుడి మృతి

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: లారీ కింద పడి ఓ ద్విచక్రవాహన చోదకుడు మృతి చెందిన ఘటన గుంటూరు జిల్లా మంగళగిరి గ్రామీణ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. పెనుమంట్ర మండలం ఎస్.ఇల్లిందలపర్రు గ్రామానికి చెందిన మురాల సుందర యాండ్రూస్ (35) జీవనోపాధి కోసం కొద్దికాలం కిందట మంగళగిరిలోని కుప్పరావుకాలనీకి వలస వచ్చారు. ఇద్దరు పిల్లలు, భార్యను పోషించుకునేందుకు 'ర్యాపిడో' ద్వారా బైక్ నడుపుతున్నారు. సోమవారం తన వాహనంపై ఓ వ్యక్తిని మంగళగిరి మండలం నీరుకొండలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వద్ద వదిలి తిరిగి మంగళగిరి బయలుదేరారు. కురగల్లు వద్ద ముందు వెళ్తున్న ఓ లారీని అధిగమించే యత్నంలో అదుపుతప్పి పడిపోయారు. ఆయనపై నుంచి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రెప్పపాటులో జరిగిన ఈ దుర్ఘటన అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డయింది. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై వెంకట్ తెలిపారు. ★ ప్రమాద ఘటనకు సంబంధించిన సీసీ కెమెరా దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేశాయి. కళ్లెదుటే ఓ వ్యక్తి దుర్మరణం చెందగా.. కొందరు తమకేమీ పట్టనట్లు వాహనాలపై వెళ్లిపోయిన దృశ్యాలు కూడా రికార్డయ్యాయి.

యాండ్రూస్ (పాత చిత్రం)

తాళం వేసిన ఇంట్లో చోరీ

నరసాపురం, న్యూస్‌టుడే: తాళం వేసిన ఇంట్లో రూ.3.70 లక్షల నగదును దుండగులు చోరీ చేసిన ఘటనపై సోమవారం కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని అరుంధతిపేట వద్ద అద్దె ఇంట్లో బొమ్మి చిన్నారి, సూర్యప్రకాశ్ దంపతులు నివసిస్తున్నారు. సూర్యప్రకాశ్ వ్యాయామశాల ఏర్పాటు చేసేందుకు ఇటీవల తన భార్య ఆభరణాలు కుదువపెట్టి రూ.3.70 లక్షల రుణం తీసుకున్నారు. ఆ నగదును ఇంట్లో భద్రపరిచారు. ఈ నెల 13న ఈ దంపతులు ఇంటికి తాళంవేసి బయటకు వెళ్లారు. తిరిగి వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లో నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చెల్లని చెక్కు కేసులో జైలుశిక్ష

ఖమ్మం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో నరసాపురానికి చెందిన కోట్ల వెంకట రామకుమార్‌కు 6 నెలల జైలుశిక్షతో పాటు ఫిర్యాదుదారుకు రూ.17 లక్షలు చెల్లించాలని ఖమ్మం ప్రిన్సిపల్ జేఎఫ్‌సీఎం కోర్టు జడ్జి కె.దీప సోమవారం తీర్పు చెప్పారు. ఖమ్మం రోటరీనగర్‌కు చెందిన ఫిర్యాదుదారు కనగంటి సైదులు దాఖలు చేసిన కేసులో ఈ తీర్పు వెలువరించారు. ఇదే నిందితుడిపై ఖమ్మం అర్బన్ మండలం టేకులపల్లికి చెందిన మరో ఫిర్యాదుదారు సంకూరు రాము దాఖలు చేసిన చెల్లని చెక్కు కేసులోనూ 6 నెలల జైలుశిక్షతోపాటు ఫిర్యాదుదారుకు రూ.6 లక్షలు చెల్లించాలని తీర్పు చెప్పారు.

రేషన్ బియ్యం స్వాధీనం

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా అధికారి కె. నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సోమవారం దొంగరావిపాలెం వద్ద తనిఖీలు నిర్వహించినట్లు విజిలెన్స్ ఎస్సై కె. సీతారాం తెలిపారు. ఓ వ్యాన్‌లో 29 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి చోదకుడిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. అతడిని ప్రశ్నించగా పాలకొల్లు పరిసర ప్రాంతాల్లో రేషన్ కార్డుదారుల నుంచి కిలో రూ.20కి బియ్యం కొనుగోలు చేసి తరలిస్తున్నట్లు చెప్పాడన్నారు. బియ్యంతో పాటు ఆ వాహనాన్ని సీజ్ చేసినట్లు చెప్పారు.

పసలదీవిలో తాటాకిల్లు దగ్ధం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: పసలదీవి గ్రామంలో తాటాకిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన లంక సీతమ్మ, ఆమె కుటుంబ సభ్యులు ఆదివారం రాత్రి ఇంట్లో నిద్రించారు. కొద్ది సేపటికి ఒక్క సారిగా మంటలు వ్యాపించాయి. వారంతా ప్రమాదాన్ని గుర్తించి బయటకు రావడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనలో కొంత నగదు, బంగారు ఆభరణాలు గద్ధమైనట్లు బాధితులు చెప్పారు.

చేపల పెంపకము చేసుకొను లైసెన్సు హక్కునకు
టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

ప॥గో॥జిల్లా, పెనుమంట్ర మండలం, భట్లమగుటూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ నరేంద్ర స్వామి దేవస్థానమునకు సంపూర్ణ హక్కు భుక్తములో గల ఈ క్రింది తెలిపిన షెడ్యూలు భూమి యందు చేపల పెంపకము చేసుకొనుటకు 3 సం॥ కాలమునకు లైసెన్సు హక్కునకు ది. 4-12-2025 గురువారం ఉదయం 10.00 లకు ఆలయం వద్ద టెండర్ కమ్ బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి గల వారు పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

వ. నెం.	భూమి ఉన్న గ్రామం	రి. స. నెం.	విస్తీర్ణం య.సెం.	ధరావతు రూ॥లలో	సాల్వెన్సీ	కాలపరిమితి
1	భట్లమగుటూరు	12/6, 3, 4, 5	11-16	60,000/-	10,00,000/-	ది. 1-1-2026 నుండి ది. 31-12-2028 వరకు

నోట్: ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవలెను.
తేది: 16-11-2025 సం/- కార్యనిర్వహణాధికారి

తాడేపల్లిగూడెం

● తాడేపల్లిగూడెం ● తణుకు

న్యాయ విజ్ఞాన సదస్సు

మాట్లాడుతున్న న్యాయమూర్తి అన్నామణి

తాలూకాఫీసుకూడలి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా 2వ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి అన్నామణి పాల్గొని మాట్లాడారు. చట్టాల పట్ల సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన కల్పించేలా ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయకృష్ణ చట్టపరమైన హక్కులను వివరించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి జనార్దనరావు, ఇన్‌ఛార్జి అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు కృష్ణ కుమారి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే

మాట్లాడుతున్న న్యాయమూర్తి సాయిరాం

తణుకు, న్యూస్‌టుడే: తల్లిదండ్రులను చూడకుండా వదిలేసిన పిల్లలకు చట్టం ప్రకారం పలు శిక్షలు ఉన్నాయని తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి సాయిరాం పోతర్లంక పేర్కొన్నారు. తణుకు 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యవతి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక మండల పరిషత్తు కాన్ఫరెన్స్ హాల్‌లో తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టంపై మండలంలోని గ్రామ సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. తల్లిదండ్రులను పిల్లలు నమ్మించి ఆస్తులను కాజేసి వారిని చూడకుండా వదిలేస్తే ఆర్డీవో ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. న్యాయవాదులు మునిస్వామి, వెంకటేశ్వర్లు, శ్రావణి సమీరా, దుర్గా భవాని, ఎంపీడీవో జయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు మొంథా దెబ్బ
కష్టాలే దిగుబడి

తణుకు, న్యూస్‌టుడే: గత నెలలో వచ్చిన మొంథా తుపాను అన్నదాతలకు చేదు అనుభవాన్ని పంచుతోంది. పంట చేతి కొచ్చే వేళ వరి పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం కోతలు కోస్తున్న పంట దిగుబడి చూసి రైతులు కన్నీరుపెట్టుకుంటున్నారు. పెట్టుబడి మాట ఎలా ఉన్న మరి కొంత తమ చేతి సొమ్ములు వెచ్చించాల్సి దుస్థితి ఏర్పడిందని పలువురు కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతు

తణుకు నియోజకవర్గంలో మొత్తం 39976 ఎకరాల్లో దాదాపు 24వేల ఎకరాల్లో వరి సాగు చేసిన రైతులకు తుపాను తీవ్రంగా నష్టం మిగులుస్తోంది. వరి పాలు పోసుకునే కీలక దశలో చాలా చోట్ల పంట నేలవాలింది. దీంతో పాటు గింజ గట్టిబడక మానుపండు తెగులు సోకింది. పలు చోట్ల రోజులు తరబడి వర్షపు నీరు నిలిచిపోవడంతో పాటు ప్రస్తుతం కురుస్తున్న అధిక మంచుకు పంట పొలాలు చెమ్మగా ఉండటంతో గింజలో మానుపండు ఏర్పడి దిగిబడి తగ్గిపోయిందని రైతులు వాపోతున్నారు.

పెరిగిన వ్యయం.. ఇప్పటి వరకు ఎకరాకు సుమారు రూ.25 నుంచి రూ.30వేల వరకు పెట్టుబడి పెట్టారు. పంటలు నేలవాలడంతో ఎకరా పంట గంటలో కోయాల్సిన యంత్రం సుమారు 3గంటలకు పైగా పడుతుంది. గంటకు రూ.3వేలు చెల్లించాల్సిన ఉండగా రెండింతల అదనంగా చెల్లించాల్సి వస్తోంది.

మళ్లీ అప్పులు చేయాల్సిందే.. 8 ఎకరాల్లో 1318 రకం కౌలుకు సాగుచేస్తున్నా. తుపాను కారణంగా 35 బస్తాలు రావాల్సి ఉండగా 25 బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చింది. ఇందులో 17 బస్తాలు మగతా తీసేస్తే 8 బస్తాలు ఉంటుంది. ప్రభుత్వ ప్రకటించిన ధర ప్రకారం 75 కేజీల బస్తాకు ఏ గ్రేడ్ రకానికి 1791 లెక్కన చూస్తే మళ్లీ అప్పులు చేయాల్సిందే. **-పి సత్యనారాయణ, కె.ఇల్లింద్రపర్రు**

చేతి సొమ్ములు పట్టుకుపోతుంది.. 25 కుంచాలు స్వర్ణ, 13 కుంచాలు పీఎల్ సాగు చేశా. తుపాను కారణంగా పంట మొత్తం నేలవాలిపోయింది. ఎకరా పంట కోయడానికి మూడు గంటలు పట్టింది. ఎకరాకు 28 నుంచి 30 బస్తాలు రావొచ్చు. ఈ లెక్కన చూస్తే మా చేతి సొమ్ముల ఎదురు పెట్టాల్సి వస్తోంది. **-ఆర్.వెంకటనారాయణ, ఇల్లింద్రపర్రు**

సమస్యలపై కమిటీ ఏర్పాటు

సమావేశంలో పాల్గొన్న గ్రామ రెవెన్యూ సహాయకులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారానికి తాడేపల్లిగూడెం డివిజన్ జేఏసీ యాక్షన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి సీబీ గణేశ్వరరావు తెలిపారు. డివిజన్ జేఏసీ యాక్షన్ కమిటీని సోమవారం అత్తిలి రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించారు. డివిజన్ నూతన అధ్యక్షుడిగా లంకలపల్లి శ్రీకాంత్‌ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. డిసెంబరు 16న నిర్వహించే మండలంలోని తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పండు, కార్యదర్శి మోషే, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

కేసును పక్కదోవ పట్టించిన కారుమూరి: ఎమ్మెల్యే

తణుకు, న్యూస్‌టుడే: ముద్దాపురం యువతి హత్య కేసుపై ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ హితవు పలికారు. సోమవారం స్థానిక కూటమి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తండ్రి ముళ్లపూడి శ్రీను, సవతి తల్లి రూప కలిసి హత్య చేశారని ఆరోపణలు వెల్లువెత్తినప్పటికి అప్పుడు మంత్రిగా ఉన్న కారుమూరి కేసును పక్కదోవ పట్టించారని చెప్పారు. ఈ అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు ముసలి కన్నీరు కారుస్తున్న కారుమూరి లేహం ఫుడ్ ప్రొడక్ట్స్ కర్మాగారంపై ఉద్యమం చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. లేహం ఫుడ్ ప్రొడక్ట్స్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికుల సమస్యను పరిష్కరించడానికి ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాను. ఈ అంశంలో తాను అండగా ఉంటానని రాధాకృష్ణ చెప్పారు. ఇప్పటికైనా స్పందించి నాగభూషణ మేనమామ, అమ్మమ్మ, తాతయ్యలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

శివాలయాలను దర్శించుకున్న రాధాకృష్ణ

పూజ చేస్తున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

తణుకు, న్యూస్‌టుడే: కార్తిక మాసం ఆఖరి సోమవారం కావడంతో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, సతీమణి కృష్ణతులసి, కుమారుడు నిఖిల్ రత్నలతో కలిసి మండలంలోని సత్యారామేశ్వరం, జుత్తిగ గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలోని ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కార్తిక దీపారాధన.. ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగి గ్రామ తాటకేశ్వర, మల్లేశ్వర స్వామి, ఇరగవరం పాలేశ్వర స్వామి, కె.ఇల్లిందలపర్రు సోడేశ్వరస్వామి, కంతేరు సోమేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తిక దీపారాధన చేసి పరమేశ్వరుని భక్తితో కొలిచారు. అనంతరం స్వామిని పూలతో అలంకరించారు.

సోమేశ్వరుడికి విశేష అభిషేకాలు.. తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: సజ్జాపురంలోని శ్రీసోమేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామునే భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి దీపారాధనలు, అభిషేకాలు నిర్వహించారు.

వీరేశ్వరుడికి ప్రత్యేక పూజలు.. కొండ్రుప్రోలు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: కొండ్రుప్రోలులోని భద్రకాళి సమేత వీరేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. భక్తులు స్వామిని దర్శించుకుని, అర్చకుడు రమేశ్ శర్మ అందజేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

తణుకు, న్యూస్‌టుడే: కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా పైడిపర్రు శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున పైడిపర్రు వీధుల్లో స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు. చిన్నారులు శివుడు, పార్వతీ వేషధారణలు భక్తులను ఆకట్టుకున్నాయి. స్వామి వారికి నక్షత్ర హారతి ఇచ్చి భక్తులకు దర్శనమిచ్చారు.

వేల్పూరులో అఖండ అన్నసమారాధన

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: వేల్పూరు గ్రామంలోని శ్రీరుద్రేశ్వర వీరభద్ర మహాలక్ష్మి అమ్మ వారి ఆలయం నుండు కార్తిక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా గ్రామ ప్రజలు, ఆలయం నిర్వాహకులు అధ్వర్యంలో అఖండ అన్నసమారాధన నిర్వహించారు. ధర్మకర్తల మండలి అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఇరగవరం, న్యూస్‌టుడే: పోతుమర్రు వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణ ఉత్సవ సందర్భంగా రేలంగిలో సోమవారం అన్నసమారాధన చేశారు.

ధ్యాన మందిరంలో దీపోత్సవం

రామచంద్రరావుపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీకృష్ణ యోగ ధ్యాన మందిరంలో కార్తిక బహుళ త్రయోదశిని పురస్కరించుకుని 1500 దీపాలతో సోమవారం దీపోత్సవం నిర్వహించినట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు నాగమోహనరావు, మోహనరాజు తెలిపారు. పరమాత్మకు నక్షత్రమాల దీపాలతో అలంకరణ చేసి కార్తిక ఆకాశ పూజ చేశారు. ఆలయ గౌరవాధ్యక్షుడు రఘు, భక్తులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో సమస్యలపై చర్చలు

పాల్గొన్న ఖతీఫ్ కౌసర్ బానో, అధికారులు

తాలూకాఫీసుకూడలి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఎదురవుతున్న సమస్యలపై చర్యలు తీసుకుంటున్నామని ఆర్డీవో ఖతీఫ్ కౌసర్ బానో తెలిపారు. ఈ మేరకు సోమవారం వ్యవసాయ సహకార శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. వరి కోసిన వచ్చిన ఈ-క్రాప్ బుకింగ్, పంట కొనుగోలు చేసే లాగిన్‌లో చూపించకపోవడంతో ట్రక్‌షీట్ జనరేట్ చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయనే వినతులను ఆలకించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ రైస్ మిల్లుల వద్ద హమాలీలు అందుబాటులో ఉండే సమయాన్ని బట్టి సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. తహసీల్దార్ సునీల్ కుమార్, సహాయ వ్యవసాయ సంచాలకుడు గంగాధరరావు, కార్యాలయ పరిపాలన అధికారిణి అనూరాధ, సహకార శాఖ సబ్‌డివిజనల్ అధికారి లక్ష్మీకాంతం, కోఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి శిక్షణ తరగతులు

ఇరగవరం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన పథకంలో భాగంగా గ్రామాల్లో పరిశుభ్రత- పచ్చదనం, వ్యర్థాల నిర్వహణ అనే అంశాలపై ఈ నెల 19, 20 తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఇరగవరం ఎంపీడీవో శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యదర్శులు తదితరులకు మండల పరిషత్తు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. 21న అయితంపూడిలోని చెత్త సంపద కేంద్రం వద్ద వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పిస్తారని వివరించారు.

వైభవంగా మహాపడి పూజ

తణుకు, అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని సజ్జాపురంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ అలరించింది. గురుస్వామి చలపతి స్వామి ఆధ్వర్యంలో కనుమూరు పవన్ నిర్వహించిన పడి పూజలో స్వామి వారి పద్దెనిమిది అడుగుల మెట్ల ఏర్పాటుతో పాటు ప్రత్యేకంగా రూపొందించిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ★ ఈమాట గ్రామంలో గురుస్వామి వాడపల్లి శేఖరాచార్యుల ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వామి మహా పడి పూజ వైభవంగా నిర్వహించారు. వరాల వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో పద్దెనిమిది మెట్ల నిర్మాణంపై స్వామిని కొలువుదీర్చి విశేష పూజాధికాలు నిర్వహించారు. ఈ క్రతువులో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విశాఖ సదస్సు విజయవంతం

తణుకు, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతమైందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనతో వచ్చిన పెట్టుబడులు కూడా వెనక్కు వెళ్లిపోయాయని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ పూర్తిస్థాయిలో శ్రమిస్తున్నారని దానికి ఈ సదస్సు నిదర్శనమని ఆయన అన్నారు. మొత్తం 613 ఒప్పందాలతో రూ.13.65 లక్షల కోట్ల పెట్టుబడులతో 16 లక్షల ఉద్యోగాలు రావడానికి కారణం అవుతోందన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనం.. పరిచయాలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆరవల్లి గ్రంథాలయం ఆధ్వర్యంలో సోమవారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కవుల చరిత్ర వారి గొప్పతనం గురించి వివరించారు. కవుల జీవిత చరిత్రలను విద్యార్థులతో పఠనం చేయించారు. గ్రంథాలయాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాలలంతా ఐక్యంగా పోరాడాలి

ఇరగవరం, న్యూస్‌టుడే: మాలలంతా ఐక్యంగా పోరాడాలని న్యాయవాది పొట్ల సురేష్ అన్నారు. కంతేరులో సోమవారం జరిగిన గ్రామ కమిటీ సమావేశంలో మాట్లాడారు. డిసెంబర్ 13న తాడేపల్లిగూడెంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలన్నారు. నాయకులు అర్జున్, నందమూరి శ్రీను, బద్దా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అక్రమంగా నిల్వ ఉంచిన 5 వేల కేజీల రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్న సంఘటన సోమవారం అత్తిలి మండలం పాలూరు గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో జవ్వాది ఉమకు చెందిన రేకుల షెడ్డులో అత్తిలి గ్రామానికి చెందిన ఇర్రి గౌరీ శంకర్ దుకాణంపై దాడి చేశామన్నారు. పెనుమంట్ర మండలం పొలమూరుకు చెందిన గుడిమెట్ల నాగేంద్రరెడ్డికి అమ్మడానికి సిద్ధంగా ఉంచిన 5వేల కేజీల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బంగారు ఆభరణాల చోరీపై కేసు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం పడాలలో బంగారు వస్తువుల చోరీ ఘటనపై కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ ఎండీ జిలానీ సోమవారం తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుజ్జు జయంతి ఈ నెల 15న ఉదయం విజయవాడలోని వారి బంధువుల వద్దకు వెళ్లారు. తిరిగి 16 రాత్రికి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటం, వస్తువులు చెల్లాచెదురుగా పడవేసి ఉన్నాయి. ఇంట్లో పరిశీలించగా సుమారు రూ1.9 లక్షల విలువ గల బంగారు గొలుసు, ఉంగరాలు, వెండి లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని హెచ్‌సీ తెలిపారు.

జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

ఇరగవరంలో చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

తణుకు, ఇరగవరం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచి గ్రంథాలయాలకు వెళ్లడం అలవరచుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఇరగవరం మండల శాఖ గ్రంథాలయాధికారి అయ్యప్పస్వామి అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఇరగవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● స్థానిక మహిళా శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి ప్రవీణ ఆధ్వర్యంలో 6, 7 తరగతులకు మీకు ఇష్టమైన పండగ అంశం, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు సెల్‌ఫోన్ వద్దు- పుస్తక పఠనం ముద్దు అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

చెత్తను ఎత్తిపోస్తున్నారు!

తణుకు పురపాలక సంఘం పరిధిలోని వ్యర్థాలను సేకరించి ట్రాక్టరుపై పరిమితికి మించి లోడును వేసి జాతీయ రహదారిపై తీసుకెళ్లారు. రహదారి గోతుల్లోని కుదుపులకు వ్యర్థాలు ఓ వైపు రాలిపోతుంటే మరోవైపు వెనుక వచ్చే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు పరిశీలించి ఈ ట్రాక్టర్లపై పరదాలను వేయాలని స్థానికులు కోరుతున్నారు. **-ఈనాడు, తణుకు**

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి పంచాయతీ కార్యాలయం పరిధిలోని శ్రీవల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి డిగ్రీ కళాశాల ఎదురుగా రహదారికి ఆనుకుని ఉన్న అనధికార లేఅవుట్ స్థలంలో నిర్మాణాలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న పంచాయతీ అధికారులు నిర్మాణాన్ని అడ్డుకుని, నిర్మాణం నిలిపివేయాలంటూ ఆదేశించారు. అనుమతులు లేకుండా అనధికార నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని పంచాయతీ అభివృద్ధి అధికారి భాస్కర్ హెచ్చరించారు.

చిక్కిపోయిన ఉద్యానవనం..!

కనీస సదుపాయాలు లేని దుస్థితి

హౌసింగ్ బోర్డు కాలనీలోని మున్సిపల్ పార్కు

అస్తవ్యస్తంగా మొక్కల కుండీలు

తాడేపల్లిగూడెం అర్బన్ (న్యూస్‌టుడే): తాడేపల్లిగూడెంలోని 35వ వార్డులోని మున్సిపల్ పార్కు అత్యంత దీనస్థితికి మారిపోయింది. పట్టణానికి శివారున ఉన్న హౌసింగ్‌బోర్డు కాలనీలో మున్సిపాలిటీ వారు నిర్మించిన పార్కు ఇటు పిల్లలకు అటు పెద్దలకు ఎటువంటి ఉపయోగం లేకుండా తయారైంది. కాలనీవాసులు వ్యాయామం చేయాలన్నా, సాయంత్రం కూర్చుని సేద తీరడానికి, పిల్లలు ఆటలు ఆడుకోవడానికి ఎటువంటి సదుపాయాలు లేవు. కొన్నాళ్లు కొంత అనుకూలంగా ఉన్నా ఇటీవల కాలంలో చెత్తా చెదారం తదితరాలతో నిండిపోయి పూర్తి నిరుపయోగంగా మారింది. మున్సిపాలిటీలు నిధులు లేమితో కొట్టుమిట్టాడుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కనీసం నడిచేందుకు వీలుగా అయినా అభివృద్ధి చేయాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



నాకు డెబ్బై సంవత్సరాలు. ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కి వెళ్దామంటే స్థానికంగా ఉన్న పార్కు చెత్త చెదారంతో నిండిపోయింది. రహదారిపైకి పోదామంటే వాహనాలు, వాయు కాలుష్యంతో భయపడాల్సి వస్తోంది. పార్కును బాగు చేస్తే నాలాంటి వారికి ఉపయోగకరంగా వుంటుంది. **- నిమ్మల విష్ణు ఖాదర్‌బాబు**

నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పాఠశాల అయిపోయాక పార్కుకి పంపిద్దామంటే అందులో పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగాయి. విష సర్పాల భయంతో పిల్లలను పంపించట్లేదు. దీంతో వారికి సరైన శారీరక వ్యాయామం లేకుండా పోతోంది. **- ప్రసాద్, మందుల షాపు యజమాని**

ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ ఏసుబాబును సంప్రదించగా.. ప్రస్తుతం మున్సిపాలిటీలో నిధుల కొరత ఉందన్నారు. స్థానికులు కమిటీగా ఏర్పడి కొంత నిధులు సేకరిస్తే వాటితో పాటు మున్సిపాలిటీ నిధులతో పనులు మొదలు పెడతామని తెలిపారు.

కరపత్రాన్ని మహిళకు అందిస్తున్న ఆరోగ్య సిబ్బంది

వ్యాధులపై అవగాహన

యాగర్లపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: యాగర్లపల్లి ఆరోగ్య కేంద్రాన్ని సహాయ మలేరియా నివారణ అధికారి నాగబాబు సోమవారం సందర్శించి దస్త్రాలను పరిశీలించారు. అనంతరం పురపాలక ఆరోగ్య అధికారి రాజుతో కలిసి పలు వార్డుల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులపై ఆరా తీశారు. స్థానికులకు కరపత్రాలు అందించి మలేరియా, డయేరియా, డెంగీ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆరోగ్య సహాయకులు ప్రసాద్‌బాబు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఆటోపై ఆంబోతు దాడికి యత్నం..
వాహనం అదుపుతప్పి ఒకరి మృతి

అల్లవరం, న్యూస్‌టుడే: ఆటోలో వస్తుండగా ఆంబోతు రూపంలో మృత్యువు కబళించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడేపల్లిగూడెం ప్రాంతానికి చెందిన దంగేటి శ్రీనివాసరావు(51).. భార్య, కుమార్తె, మరో ఇద్దరితో కలిసి సోమవారం ఓడలరేవు బీచ్‌కు వెళ్లారు. అక్కడి నుంచి స్వగ్రామానికి తిరిగి వెళ్లే క్రమంలో అల్లవరం మసీదు సమీపంలో ఆంబోతు వీరు ప్రయాణించే ఆటోపై దాడికి యత్నించింది. ఆ సందర్భంగా వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. గాయాల పాలైన శ్రీనివాసరావును అల్లవరం సీహెచ్‌సీకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. మృతుడి భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కొండ్రుప్రోలులో సేవా శిబిరం

పాల్గొన్న నన్నయ అధ్యాపకులు, విద్యార్థులు

కొండ్రుప్రోలు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకాన్ని కొండ్రుప్రోలులో సోమవారం ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం గ్రామంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రోగ్రామ్ అధికారి కేవీఎన్ఎస్ రాజు, ఎన్ఎస్ఎస్ అధికారి సుధాకర్, సమన్వయకర్త వెంకటేశ్వరరావు మాట్లాడారు. వైద్య, పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. నాయకులు సత్తిరాజు, నాగరాజు, విశ్వవిద్యాలయ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చదరంగంలో ప్రతిభ

తణుకు, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 రాష్ట్ర స్థాయి చదరంగ పోటీల్లో స్థానిక మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినుల బృందం తృతీయ స్థానంలో సాధించినట్లు ప్రిన్సిపల్ బి.హిమబిందు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7 నుంచి 9 వరకు పార్వతీపురం మన్యం జిల్లాలో నిర్వహించిన పోటీల్లో గోర్ల హేమలత, వీరవల్లి మోనిక, గోనా దివ్యజ్యోతిల బృందం తృతీయ స్థానంలో నిలిచారన్నారు. విద్యార్థినులను కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి ఉషారాణి, పీడీ తారామ మహాలక్ష్మీ, అధ్యాపకులు అభినందించారు.

పరిశుభ్రతపై చైతన్య ప్రదర్శన

తణుకు, న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాలు చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ప్రిన్సిపల్ సుందరీబాయ్ అన్నారు. జాతీయ సేవా పథకంలో భాగంగా స్థానిక మహిళా కళాశాల ఆధ్వర్యంలో గోటేరులో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరం సోమవారంతో ముగిసింది. గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. వాలంటీర్లకు వ్యాసరచన, వక్తృత్వం, ముగ్గుల పోటీలు నిర్వహించి.. విజేతలకు కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి ఉషారాణి బహుమతులను అందజేశారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

తణుకు, న్యూస్‌టుడే: 37వ స్టేట్ లెవల్ రోలర్ హాకీ ఛాంపియన్ షిప్ పోటీల్లో స్థానిక మాంటిస్సోరి స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలోని 12 మంది విద్యార్థులు ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు సంస్థ డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు తెలిపారు. ఈ నెల 2, 3, 5 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన పోటీల్లో ఇన్‌లైన్ హాకీలో జి.హంసిత ఫణిసూర్య, మోయి శ్రీదాస్, జి.జశ్వంత్, రోలర్ హాకీ విభాగంలో పి.జయదీప్, కె.నిత్యేష్, జి.సానబోయిన చేతన్ నాగవిహార్, ఎం.నాగసాయి కేశవ్, మాకారపు నాగధర్, పి.అమూల్య, జి.వేణుగోపాల్, ఎం.ఓంకార్, ఎస్.స్నేహశ్రీ ప్రతిభ కనబరిచి డిసెంబర్ 5, 15న జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, కోచ్ అరెకపూడి భార్గవ్‌ను పలువురు అభినందించారు.

గోవధ చేసే తణుకుగా పేరు మార్చారు: కారుమూరి

తణుకు, న్యూస్‌టుడే: తణుకు పశువధశాల సంస్థలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణకు పావలా వాటా వస్తున్నట్లు ఇటీవల తెలిసిందని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆరోపించారు. సోమవారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుషులు యజ్ఞం చేశారనే చరిత్ర కలిగిన తణుకు ప్రాంతాన్ని గోవధ చేసే ప్రాంతంగా పేరు తీసుకొచ్చిన ఘనత రాధాకృష్ణకు దక్కుతుందని మండిపడ్డారు. ఎమ్మెల్యే తలచుకుంటే నిమిషాల్లో కర్మాగారాన్ని మూసేయవచ్చని కానీ పోలీసుల కాపలా పెట్టి మరీ పశువుల వధ చేయిస్తున్నారన్నారు. పరిశ్రమ సమీపంలో నివసిస్తున్న పలువురు మహిళలు ఇబ్బందులను వెలిబుచ్చారు.

ప్రకటన
మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో
EP. 25/2022 O.S.166/2018
Between :
DHR : - భొక్కా సత్యనారాయణ
JDR : - కర్రి లక్ష్మి గణపతి
పై నెంబరు గ్రంథము నందు దావా డిక్రీ బాకీ రికవరీ నిమిత్తం మీ తాలూకు EP షెడ్యూలు దాఖలా ఆస్తిని U/or 21 Rule 54 C.P.C. ప్రకారము జప్తు చేయించి దర్ఖాలా వేలం వేయించటం ద్వారా decree బాకీ వసూలు పంపించమని కోరుచూ దాఖలు చేసిన వారంటు గ్రంథము నందు కోర్టువారు మీకు నోటీసులు పంపించినా అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా అమలు నిమిత్తము తేది.20-11-2025 వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10:30 గం.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
// By Order //
సం/- మానుకొండ టోని
అడ్వకేట్, తణుకు, ప.గో.జిల్లా
సెల్ : 98487 56813

ఖాజీపేట: కార్తిక దీపాలతో భక్తులు

కడప మృత్యుంజయకుంటలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న మహిళలు



బద్వేలు: గవ్వలతో ప్రత్యేక అలంకారం

కైలాస వాసికి కార్తిక దీప్తి

న్యూస్‌టుడే యంత్రాంగం: పవిత్ర కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా జిల్లావ్యాప్తంగా శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునే శివాలయాలకు చేరుకుని ఇష్ట దైవాన్ని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించారు. భక్తిభావంతో పరమేశ్వరుడ్ని కొలిచారు. కాయ, కర్పూరం, ఫలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల పాలకమండలి సభ్యులు, ఉత్సవ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు.

ఈనాడు వైఎస్సార్ కడప

మంగళవారం నవంబరు 18, 2025

ప్రమాదపుటంచున ఉత్సాహం

కొండ అంచుల్లో ప్రమాదకరంగా నిల్చుని ఫొటోలు తీసుకుంటున్న యువత

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: పర్యాటక ప్రాంతమైన జమ్మలమడుగు మండలంలోని గండికోట లోయ అంటే ప్రకృతి ప్రేమికులకు ఎంతో ఇష్టం. ఇక్కడ రెండు కొండల మధ్య నీరు ప్రవహిస్తుంటుంది. ఎత్తైన కొండలు, ఆహ్లాదకర వాతావరణం పర్యాటకులను మైమరిపిస్తుంటాయి. ఇలాంటి చోట కొందరు ప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నారు. కొండ పైకి వెళ్లి పెన్నాలోయ అంచుల చివర ప్రమాదకరంగా ఫొటోలు దిగుతున్నారు. ఈ ప్రాంతంలో రక్షణగా ఎలాంటి ఏర్పాట్లు లేవు. అందాలను తిలకించే సమయంలో ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాపాయం తప్పదు. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ కంచె ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అడ్డగోలుగా రాసిచ్చేశారు!

- వైకాపా హయాంలో సబ్ రిజిస్ట్రార్ల లీలలు
- అక్రమార్కులకే తిరిగి పోస్టింగుల కేటాయింపు

పులివెందుల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

ఈనాడు, కడప: వైకాపా హయాంలో భూములు కాజేసేందుకు అక్రమార్కులు ఎంతకైనా తెగించారు. నకిలీ పత్రాలను అవలీలగా సృష్టించి ఆస్తులు భారీగా కొల్లగొట్టారు. కొందరు రిజిస్ట్రేషన్, రెవెన్యూ అధికారులతో కూడబలుక్కుని ఈ దందాలు సాగించారు. అక్రమాలు వెలుగులోకి వచ్చినా బాధితులకు న్యాయం చేయలేదు. పోలీసు కేసులు నమోదైనా ఆ తర్వాత ఛార్జిషీట్ దాఖలు చేయలేదు. పైగా అక్రమాలకు పాల్పడిన సబ్ రిజిస్ట్రార్లకు పోస్టింగులు దక్కుతుండటం విమర్శలకు తావిస్తోంది. కూటమి ప్రభుత్వంలో అయినా న్యాయం చేస్తారనే ఆశతో బాధితులు ఎదురు చూస్తున్నారు.

● **తలలు మార్చేశారు:** మదనపల్లెకు చెందిన మార్వారి వెంకటేశులు, ఆయన తండ్రి క్రిష్ణమూర్తి పేరిట బండమీద కమ్మపల్లెలో విలువైన భూములున్నాయి. 2023 ఫిబ్రవరిలో పులివెందుల సబ్ రిజిస్ట్రార్ ఎస్.నాసిర్ ఫోర్జరీ పత్రాలతో ఈ భూములను కట్టా సులోచన పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. బాధితుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు సబ్ రిజిస్ట్రార్ నాసిర్‌తో పాటు మదనపల్లెకు చెందిన కట్టా సులోచన, గోవిందు, మోహన్, డి.భాస్కర్, జి.మోహన్‌లపై కేసులు నమోదయ్యాయి. నిందితులు దౌర్జన్యంగా నిర్మాణాలు చేపట్టి అనుభవిస్తుండగా.. పోలీసులు ఇప్పటికీ ఛార్జిషీట్ నమోదు చేయలేదు. సబ్ రిజిస్ట్రార్ నాసిర్‌ను సస్పెన్షన్‌తో సరిపెట్టారు. తాజాగా ఆయనకు పోస్టింగ్ ఇస్తూ కడప రూరల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కూర్చోబెట్టారు.

● **మృతుడిని కాగితాల్లో బతికించారు:** చెన్నంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రత్నం అనే వ్యక్తి 2018లో చనిపోయారు. ఇతను బతికున్నట్లుగా నకిలీ పత్రాలు చూపుతూ.. వైకాపాకు చెందిన పురపాలక వైస్ ఛైర్మన్ గోపాలస్వామి తొలుత తన బినామీకి బద్వేలులో భూమిని రిజిస్ట్రేషన్ చేశారు. ఆ తర్వాత తన భార్య లక్ష్మమ్మ పేరిట బదలాయించుకున్నారు. బినామీ భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితులు కటకటాలపాలయ్యారు. తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన బద్వేలు సబ్ రిజిస్ట్రార్ రామలక్ష్మమ్మపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైనా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

● **కలెక్టర్ కార్యాలయ ఆస్తికే ఎసరు:** రాయచోటి కలెక్టర్ కార్యాలయ ఆస్తినే వైకాపా నేతలకు కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు కట్టబెట్టబోయారు. ఈ ఉదంతంలో సబ్ రిజిస్ట్రార్లు శ్యామలాదేవి, సుందరేశన్ సస్పెన్షన్‌తో సరిపెట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని.. బాధితులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

జ్యోతుల ఉత్సవం.. భక్తిపారవశ్యం

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక, శివారులోని దొరసానిపల్లె, శ్రీనివాసపురం, పెన్నానగర్, ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో చౌడేశ్వరి జ్యోతుల ఉత్సవాలు వైభవోపేతంగా ముగిశాయి. గ్రామోత్సవం సందర్భంగా తొగటవీర క్షత్రియులు, దేవాంగ సోదరులు అమ్మవారి జ్యోతులను తలపై మోస్తూ.. మంగళ వాయిద్యాలు, డప్పు మోతలకు అనుగుణంగా ఆదిపరాశక్తి భక్తి గీతాలకు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. సోమవారం రాత్రి జాగరణ చేసుకుని జ్యోతులను ప్రజలు తిలకించారు.

సేవలు నచ్చకుంటే మార్చుకోవచ్చు

మీ గ్యాస్ కనెక్షన్ ఏజెన్సీ మీ ఇష్టం

జిల్లాలో మొత్తం మండలాలు 36

సాధారణ కనెక్షన్లు 4,74,483

దీపం పథకానివి: 2,04,500

మొత్తం: 6,78,983

ముకోసం

కమలాపురం, న్యూస్‌టుడే: ప్రస్తుతం మీకు వంట గ్యాస్ సరఫరా చేస్తున్న ఏజెన్సీ సేవలపై అసంతృప్తిగా ఉన్నారా! మెరుగైన మరో సంస్థకు మారాలని భావిస్తున్నారా? ఆ వెసులుబాటుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఏ కంపెనీ గ్యాస్ సిలిండర్ అయినా ధర ఒక్కటే కావడంతో పోర్టబులిటీ విధానానికి ఇంధన నియంత్రణ సంస్థ సంకల్పించింది. దీపం పథకం, ఇతర వినియోగదారులకు ఈ విధానం ఉపయుక్తం కానుంది. ఒకే సంస్థ పరిధిలో డీలరును మార్చుకునే వెసులుబాటును 2013లోనే కేంద్రం అమలులోకి తెచ్చింది. ప్రస్తుతం గ్యాస్ సంస్థను కూడా మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. త్వరలో ఈ విధానం అందుబాటులోకి రానుందని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

నాణెం.. చరిత అబ్బురం

అశోకుడు, చోళులు, గోల్కొండ నవాబు కాలం నాటి నాణేలు

ఏడేళ్ల కిందట విడుదల చేసిన ఒక గ్రాము బంగారు నాణెం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: అశోకుడి కాలం నుంచి నేటి వరకు దాదాపు 120 దేశాలకు చెందిన 320 నాణేలు, కరెన్సీ నోట్లు ఒకచోట అబ్బురపరిచాయి. వీటితోపాటు ఏడేళ్ల కిందట విడుదల చేసిన ఒక గ్రాము బంగారు నాణెం, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముఖచిత్రం కూడిన ఒక మిలియన్ అమెరికన్ డాలర్ నోటు ఆకట్టుకున్నాయి. రూ. 60, రూ. 125 విలువైన నాణేలూ ఆసక్తిని కలిగించాయి. వీటన్నింటినీ రాయలసీమ పురాతన నాణేల సేకరణ సంఘం సభ్యుడు రంగనాథన్ నేతృత్వంలో ఒకచోట చేర్చారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జమ్మలమడుగు శాఖ గ్రంథాలయంలో వీటిని ప్రదర్శించారు. జమ్మలమడుగు సబ్‌జైలు సూపరింటెండెంట్ హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పెండ్లిమర్రిలో రచ్చబండ

వెల్లటూరులో స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, అధికారులు, తెదేపా నేతలు

ఈనాడు, కడప- న్యూస్‌టుడే, పెండ్లిమర్రి: ముఖ్యమంత్రి చంద్రబాబు పెండ్లిమర్రి మండల పర్యటన అధికారికంగా సోమవారం ఖరారైంది. మధ్యాహ్నం 1.30కు పెండ్లిమర్రి ఉన్నత పాఠశాల ఆవరణలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 'పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ' పథకం నిధులను విడుదల చేస్తారు. తొలుత వెల్లటూరులోని గ్రోమోర్ ఎరువుల దుకాణానికి చేరుకుని వ్యాపారులు, రైతులతో భేటీ అవుతారు. భైరవగుట్టకు చేరుకుని రచ్చబండలో పాల్గొంటారు. రైతులతో ముఖాముఖి మాట్లాడేందుకు చిన్న దాసరిపల్లె పొలాలకు ట్రాక్టర్‌పై వెళ్తారు. రైతులతో కలిసి నాట్లు వేసే కార్యక్రమంలోనూ పాల్గొంటారు. చివరిగా పెండ్లిమర్రిలో కమలాపురం నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం అవుతారు. ● సీఎం పర్యటన నేపథ్యంలో కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, తెదేపా నేత పుత్తా నరసింహారెడ్డి, అధికారులు పెండ్లిమర్రి, వీరపునాయునిపల్లె మండలాల్లో సోమవారం పర్యటించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అనువైన ప్రాంతాలను పరిశీలించారు. వివిధ విభాగాల అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించి బాధ్యతలు అప్పగించారు.

కేడీల చేతికే తాళాలు

- ప్రొద్దుటూరు డివిజన్‌కు తిరిగొస్తున్న ముదుర్లు
- పోలీసు శాఖ ఐడీ పార్టీ విభాగంపై విమర్శలు

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బాధ్యత.. క్రమశిక్షణకు పోలీస్ శాఖ పెట్టింది పేరు. అటువంటి విభాగంలోని ఐడీ పార్టీ వైకాపా ప్రభుత్వ హయాంలో భ్రష్టు పట్టింది. రాజకీయ నాయకుల అండదండలతో విచ్చలవిడిగా వ్యవహరించింది. ఐడీ కానిస్టేబుళ్లుగా ఉంటూ స్టేషన్లలో ఫిర్యాదు మొదలు సెటిల్‌మెంట్ల వరకు చక్రం తిప్పారు. అక్రమార్కులకు అభయహస్తమిస్తూ దందాలకు పరోక్షంగా సహకారం అందించారు. ప్రతిఫలంగా జేబులు నింపుకొన్నారు. ఆ తర్వాత వేర్వేరు చోట్లకు బదిలీపై వెళ్లారు. ఇప్పుడు ఒకొక్కరుగా సిరిపురి గద్దపై మళ్లీ వాలిపోతున్నారు. ఐడీ పార్టీ బాధ్యతలు చేజిక్కించుకుని చక్రం తిప్పుతున్నారు. స్టేషన్లలో విషయాలను వైకాపా నాయకులకు చేరవేస్తూ కోవర్టులుగా పని చేస్తున్నారు. ప్రొద్దుటూరు సబ్ డివిజన్‌లోని ఈ పోకడలపై పలువురు నోరెళ్లబెడుతున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికే అధికారులు ప్రాధాన్యమిస్తుండటంతో శాంతిభద్రతలు కట్టుతప్పుతాయనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కీలకమైన ఐడీ పార్టీని ప్రక్షాళన చేయాలని కోరుతున్నారు.

● ఓ కానిస్టేబుల్ గతంలో ప్రొద్దుటూరులో పనిచేశాడు. ఆ సమయంలో క్రికెట్ బుకీలతో సంబంధాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు బెట్టింగ్ దందాలో భాగస్వామ్యయ్యాడు. మైదుకూరుకు బదిలీపై వెళ్లినా ఆ వ్యవహారాన్ని కొనసాగించాడు. విషయం తెలుసుకున్న అధికారులు గుట్టుగా వీఆర్‌కు పంపుతూ చేతులు దులుపుకొన్నారు.

● ప్రొద్దుటూరు సబ్ డివిజన్‌లో ఓ కానిస్టేబుల్ చాలాకాలం పనిచేశాడు. మద్యం అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగ్, మట్కా, సెటిల్‌మెంట్లు, ఇతర దందాల్లో తల దూర్చి జేబులు నింపుకొన్నాడు. మైదుకూరుకు బదిలీపై వెళ్లాడు. తన పరపతితో కొద్ది రోజుల్లోనే మళ్లీ ప్రొద్దుటూరులోని ఓ స్టేషన్‌కు వచ్చాడు. ఆరోపణలున్నప్పటికీ వచ్చీ రాగానే అధికారులు అతనికి ఐడీ పార్టీ బాధ్యతలు కట్టబెట్టేశారు.

● ఇష్టారీతిన వ్యవహరిస్తున్న తొమ్మిది మంది కానిస్టేబుళ్లను శాఖాపరమైన చర్యల్లో భాగంగా వైకాపా హయాంలో ప్రొద్దుటూరు నుంచి అన్నమయ్య జిల్లాకు బదిలీ చేశారు. వారిలో కొందరు మళ్లీ ప్రొద్దుటూరు సబ్ డివిజన్‌లోని పలు ఠాణాలకు బదిలీపై వచ్చారు. పాత పరిచయాలతో వసూళ్లకు పాల్పడుతున్నారు. అసాంఘిక శక్తులతో సంబంధాలు కొనసాగిస్తున్నారు.

ఆ ఊరు మద్యం ముట్టదు

రామసముద్రం, న్యూస్‌టుడే: మద్యం ఏరులై పారుతున్న ఈ రోజుల్లో.. ఓ ఊరు ఆ వ్యసనానికి దూరంగా ఉందంటే విశేషమే మరి. ఆ ఊరు రామసముద్రం మండలం ఊలపాడు గ్రామ పంచాయతీలోని నరసాపురం. ఇక్కడ 450 కుటుంబాలున్నాయి. రెండు వేలకు పైగా జనాభా నివసిస్తోంది. గ్రామంలోనూ ఓ సామాజిక వర్గానికి చెందినవారే ఎక్కువ. ఊళ్లో వ్యవసాయం చేస్తూ.. బెంగళూరు వెళ్లి కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. అంతా కట్టుబాటుతో ఉంటారు. దురలవాట్లను దరి చేరనీయరు. మద్యం తాగకూడదనే నియమాన్ని ఎవరైనా అతిక్రమిస్తే గ్రామంలోని ముక్కంటేశ్వరస్వామి ఆలయం వద్దకు చేరి శిక్షగా నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఈ కట్టుబాటుతో గ్రామస్థులు మద్యానికి పూర్తిగా దూరంగా ఉండి ఆదర్శంగా నిలుస్తున్నారు.

రైతేరాజు 6లో

వెదురు సాగుతో ఎదురే ఉండదు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: వెదురు సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని.. సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులు ఆర్థికంగా లబ్ధి పొందొచ్చని మండల ఉద్యాన శాఖాధికారి శ్రీనివాసులరెడ్డి అన్నారు. పోరుమామిళ్లలో ఆయన సోమవారం పర్యటించారు. మొక్కలు నాటిన నాటి నుంచి నాలుగు సంవత్సరాల్లో కోతకు వస్తుందని చెప్పారు. ఎకరాకు రూ. 2, రూ. 3 లక్షల ఆదాయం పొందవచ్చన్నారు. హెక్టారుకు రెండు దఫాలుగా కేంద్రం రూ. 60,000 వరకు రాయితీ అందిస్తుందని, ఒకరు పది హెక్టార్ల వరకు పొందొచ్చని తెలిపారు. ఆసక్తిగల రైతులు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

మోండెలెజ్ ఇండియా ఫుడ్స్ ప్రై.లి.
ఫార్మర్లీ క్యాడ్‌బరీ ఇండియా లిమిటెడ్
Job Location: తడ, శ్రీసిటి, తిరుపతి జిల్లా
Mondelēz International | Skill AP APSSDC | TVS Training & Services
APSSDC వారి ఆధ్వర్యంలో
WALK - IN INTERVIEW
Date: 20-11-2025 RAYACHOTY
అర్హత: ✔ టీమ్ మెంబర్ ట్రైనీ ✔ ఇంటర్, ITI, డిప్లమో, మొదటి ప్రయత్నంలో 50% కనీస మార్కులు
✔ కంపార్ట్‌మెంటల్, బి.టెక్, యం.బి.ఎ, పి.జి, డిగ్రీ చేసిన వారు అర్హులు కారు
✔ Manufacturing work నందు 1-2 సం॥ అనుభవం గల వారు అర్హులు
వయస్సు: 18-21 సం॥లు, ✔ స్త్రీలకు మాత్రమే
✔ సంవత్సరానికి రూ॥ 2,34,000/- CTC మరియు All Statutory benifits
✔ నెలకు 15,300/- జీతం (అన్ని కటింగ్స్ మినహాయించి)
✔ ఇంటర్వ్యూకు ఉ॥ 9.00 గం॥లకు అన్ని సర్టిఫికేట్స్‌తో రావలెను.
ఇంటర్వ్యూ జరుగు స్థలము: GOVT. POLYTECHNIC, Beside Collectorate, Rayachoty, ANNAMAYYA DISTRICT
ఆపరేషన్ నైట్ షిఫ్ట్‌తో సహా 3 షిఫ్టులు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివశించే వారికే అర్హత,
గత 3 నెలల్లో ఇప్పటికే హాజరైన అభ్యర్థులు నియామక ప్రక్రియకు అర్హులు కాదు.
Required Documents: SSC, INTER, Aadhar Card, Pancard
సంప్రదించవలసినవారు: శ్రీకాంత్: 93848 43268

స్త్రీలకు శక్తి.. చోదకులకు ఉపాధి



కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ స్త్రీశక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం మహిళలకు ఎంతగానో ఆర్థిక ఉపశమనాన్ని కలిగిస్తోంది. అదే సమయంలో పలువురికి ఉపాధి కలిగిస్తోంది. జిల్లాలో డ్రైవర్ల కొరత తీర్చేందుకు జిల్లా వ్యాప్తంగా ఆరు డిపోల్లో 68 మంది ఆన్‌కాల్డ్ డ్రైవర్లను విధుల్లోకి తీసుకున్నారు. వీరికి ఆకర్షణీయమైన రోజువారీ వేతనాన్ని అందిస్తున్నారు.

● హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, మూడేళ్ల అనుభవమున్న వారిని మాత్రమే స్త్రీశక్తి పథకం కింద నడిపే ఆర్టీసీ బస్సులకు ఆన్‌కాల్డ్ డ్రైవర్లుగా తీసుకున్నారు. వారం రోజుల పాటు కర్నూలు జోనల్ శిక్షణ కళాశాలలో శిక్షణకు ఇప్పించారు. అనంతపురానికి బస్సు సర్వీసు నడిపినందుకు రూ. 830, కర్నూలుకు అయితే రూ. 1,000, తిరుపతికి రూ. 1 300, కడప- రాజంపేటకు రూ.1,430 చొప్పున రోజువారీ వేతనంగా ఇస్తున్నారు. ఇప్పుడున్న వారితో పాటు మరికొందరినీ ఆన్‌కాల్డ్ డ్రైవర్లుగా ఎంపిక చేయనున్నారు.

డిపో	కడప	పులివెందుల	బద్వేలు	జమ్మలమడుగు	మైదుకూరు	ప్రొద్దుటూరు
ఆర్టీసీ డ్రైవర్లు	181	159	89	90	83	162
ఆన్‌కాల్డ్ డ్రైవర్లు	17	19	09	04	05	13

అంకెలు.. ఆపద రక్షలు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: అనుకోకుండా ఏదైనా ప్రమాదం చోటుచేసుకుంటే ఏం చేయాలో చాలా మందికి తెలియదు. సైబర్ నేరగాళ్లు డబ్బులు కొట్టేస్తే ముందుగా ఎలాంటి చర్యలు చేపట్టాలో కూడా బోధ పడదు. అత్యవసర వైద్య సదుపాయం కావాలన్నా.. ఆపద తలెత్తినప్పుడు వెంటనే ఎవరిని సంప్రదించాలో అర్థమవదు. అలాంటి వేళలో ఈ నంబర్లు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయి. ఆ వివరాలు తెలుసుకుందాం...

1077 వరదలు, విపత్తులు ఎదురైనప్పుడు 1077 నంబరును సంప్రదిస్తే ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు వచ్చి కాపాడుతాయి. 24 గంటలూ ఈ సేవలు అందుబాటులో ఉంటాయి.

1930 సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకున్నవారు 1930 నంబరును సంప్రదించాలి. గుర్తించిన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బు జమ అయిన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేస్తారు. ఫోన్‌లో డేటా దుర్వినియోగం కాకుండా నిలువరుస్తారు.

102 బాలింతలు, పిల్లల వైద్య సహాయానికి 102 నంబరును వినియోగించుకోవచ్చు. ఆసుపత్రికి వెళ్లేందుకు అంబులెన్స్ సహాయం కోరినా స్పందిస్తారు. నిత్యం అందుబాటులో ఉంటారు.

101 ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే 101 నంబరుకు కాల్ చేయవచ్చు. సంబంధిత అగ్నిమాపక కేంద్రం నంబరు కలవకపోతే జిల్లా కేంద్రానికి ఫోన్ కలుపుతారు. వారి సమాచారంతో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేస్తారు.

1098 ఇది ఛైల్డ్ హెల్ప్ లైన్ నంబరు. బాల్య వివాహాలు నిలువరించడం, పిల్లల దత్తతకు కాల్ చేయవచ్చు. శిశువిహార్ కేంద్రాల్లోని చిన్నారులను దత్తత తీసుకునే ప్రక్రియకు సహకారం కోరవచ్చు.

181 ఇది మహిళా హెల్ప్‌లైన్ నంబరు. దేశ వ్యాప్తంగా పని చేస్తుంది. మహిళలకు సంబంధించిన పథకాలు, సేవలను తెలుసుకోవచ్చు. పోలీసులు, ఆసుపత్రులు, న్యాయ సేవలు పొందవచ్చు.

112 ఈ నంబరు ద్వారా వైద్య, పోలీసు సహాయం పొందవచ్చు. నిమిషాల్లో బ్లూకోల్ట్, రక్షక్ సిబ్బంది అక్కడికి చేరుకుంటారు.

రామా.. పోటీ పడితేనే ప్రసాదమా!

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పవిత్ర కార్తిక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని ఒంటిమిట్ట కోదండ రామాలయం భక్తులతో కిటకిటలాడింది. ప్రసాదం, చక్కెర పొంగలికి సందర్శకులు ఒక్కసారిగా ఎగబడ్డారు. తమకు దక్కుతుందో లేదో అని తోపులాడుకున్నారు. దీంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. అయినా పరిపాలన, భద్రతా సిబ్బంది పట్టించుకోలేదు. భక్తజనం ఎక్కువ ఉన్నప్పుడు పంపిణీ కేంద్రం వద్ద క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలనే విషయాన్ని విస్మరించారు.

మేం ఆడితే.. పతకమే మురవదా!

వాలీబాల్‌లో మెరికలుగా బాలికలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: వాలీబాల్ అంటే వారికి చాలా ఇష్టం. రోజూ అయిదారు గంటలపాటు సాధన చేస్తుంటారు. తమ ప్రతిభతో పోటీల్లో రాణిస్తున్నారు. పతకాలు సాధించి శెభాష్ అనిపించుకుంటున్నారు. ఇటీవల తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-17 రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించారు.

● **భువనేశ్వరి**ది విశాఖపట్నం. కడపలోని వైఎస్సార్ క్రీడా పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. అమ్మ లక్ష్మీదేవి గృహిణి. నాన్న సంతోష్ ఏసీ మెకానిక్. రాష్ట్రస్థాయిలో నాలుగుసార్లు ప్రాతినిధ్యం వహించి రెండు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకం సాధించింది. రెండుసార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంది. భారత జట్టుకు ఆడడమే లక్ష్యంగా వాలీబాల్ సాధన చేస్తోంది.

● **నోమిత**ది చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలేటిపల్లె. వైఎస్సార్ క్రీడా పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయిలో ఏడుసార్లు ప్రాతినిధ్యం వహించి రెండు బంగారు, ఒక కాంస్య పతకాలు సాధించింది. జాతీయ స్థాయి పోటీల్లో ఒకసారి మాత్రమే ప్రాతినిధ్యం వహించింది.

● **భార్గవి** స్వస్థలం విజయనగరం. నాన్న గోవింద రైతు. కడపలోని వైఎస్సార్ క్రీడా పాఠశాలలో తొమ్మిదో చదువుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయిలో నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించి రెండు బంగారు, ఒక కాంస్య పతకం సాధించింది. 2024లో, 2025లో ఉత్తరప్రదేశ్‌లోని జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర తరఫున రెండుసార్లు ప్రాతినిధ్యం వహించింది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

(c) eenadu

రైతు ప్రశ్న శాస్త్రవేత్త సమాధానం

ప్రశ్న: సజ్జ పంటను కాండం తొలుచు పురుగు ఆశించింది. వేర్లపై బుడిపెలు ఏర్పడ్డాయి. నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలపగలరు?
- రవిశంకర్ రాజు, బాలరాజుపల్లి

సమాధానం: నులి పురుగులు, కాండం తొలుచు పురుగు నివారణకు టెట్రనిలిప్రోల్ 0.5 మి.లీ లేదా ఫ్లూబెండమైడ్ 0.2 మి.లీ చొప్పున లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. తద్వార సజ్జ పంటలో కాండం తొలుచు పురుగును నివారించవచ్చు.

- సుబ్రహ్మణ్యం, ఏవో పెనగలూరు
- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

సంపంగిలో చీడల నివారణ ఇలా!



చిట్కా

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: వాతావరణంలో వచ్చిన మార్పులతో నేల సంపంగి (లిల్లీ) పూల తోటలను చీడలు ఆశించి నష్టాన్ని కలిగిస్తున్నాయని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎస్.మానస తెలిపారు. నేలలో ఉన్న నులి పురుగులు మొక్కల మొదళ్లు, వేర్ల నుంచి రసం పీల్చడంతో పైరు ఎదుగుదల నిలిచిపోతుంది. దిగుబడి బాగా తగ్గిపోతుంది. పూల కాడలు సరిగ్గా రావు. వీటి నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 8-10 కిలోలు వేయాలన్నారు. పూవు మొగ్గలను తామర పురుగులు ఆశించి రసాన్ని పీలుస్తాయి. కాడలు గోధుమ రంగులోకి మారతాయి. పూల నాణ్యత తగ్గుతుంది. విపణిలో మంచి ధర లభించదు. గిరాకీ ఉండదు. అదుపు చేయడానికి ఫిప్రోనిల్ 1.5 మి.లీ లేదా డైమిథోయేట్ 2 మి.లీ లేదా సైనోశాడ్ 0.3 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. శనగపచ్చ, పొగాకు పచ్చ పురుగులు ఆశించి మొగ్గలను తినేస్తాయి. పువ్వులు విచ్చుకున్న తర్వాత పూలపై రంధ్రాలు కనిపిస్తాయి. వీటి నివారణకు ప్రొఫెనోఫాస్/క్వినాల్‌ఫాస్/క్లోరిపైరిఫాస్-2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే అదుపు చేయవచ్చు. పూల నాణ్యత పెరగాలంటే సూక్ష్మధాతు మిశ్రమాన్ని 3-5 గ్రాముల లీటరు నీటికి కలిపి పైపాటుగా పిచికారీ చేసుకుంటే మంచిదని ఆమె వివరించారు.

సంరక్షణ వక్కటే కీలకం నిరంతర ఆదాయం

మడకశిర, న్యూస్‌టుడే: వక్క తోటల సాగు అన్నదాతకు సిరులు కురిపిస్తుంది. ఐదేళ్ల పాటు సంరక్షణ చేపడితే అనంతరం రాబడి మొదలవుతుంది. ఏటా దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం రెట్టింపవుతుంది. చెట్లకు అవసరమైన మేరకు నీరు, పేడ, మట్టిని అందిస్తే చాలు. ఈ పంట సాగులో పెద్దగా ఖర్చు చేయాల్సింది లేదు. ధరలు నిలకడగా ఉంటే రూ.లక్షల్లో ఆదాయం లభిస్తుంది.

నేల ఎంపిక : సాధారణంగా వక్క అన్ని నేలల్లో పండుతుంది. 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే చల్లటి వాతావరణం సాగుకు అనుకూలంగా ఉంటుంది. నీరు నిలవకుండా ఉండే భూములు ఎంపిక చేసుకుంటే మొక్క త్వరితగతిన పెరిగేందుకు మంచి అవకాశం. సాలుకు సాలుకు మధ్య 9 అడుగులు, మొక్కకు మొక్కకు మధ్య 7 అడుగుల దూరం పాటించాలి. ఇలా ఒక ఎకరాలో 450 నుంచి 500 మొక్కలు నాటుతారు. కొత్తగా నాటిన మొక్కలకు ఎండ నుంచి రక్షణ కోసం నీడ ఇచ్చే అవిస మొక్కలను నాటుకోవాలి. రెండేళ్ల వరకు నీడలోనే మొక్క పెరుగుతుంది. వక్క మొక్కలకు రసాయన ఎరువులు, పురుగుల మందుల అవసరం ఉండదు. సేంద్రియ ఎరువులు ఏడాదికి ఒకసారి మాత్రమే వేస్తారు. డ్రిప్ ద్వారా సరిపడా నీరు వదులుతారు. అనంతరం అయిదేళ్లకు వక్క పంట దిగుబడి ప్రారంభమవుతుంది.

నారు పోసే విధానం

సాగుకు ముందు 40 ఏళ్ల వయసున్న మంచి దిగుబడి ఇచ్చే మొక్క నుంచి విత్తనాలు సేకరిస్తారు. వాటిని గోనె సంచుల్లో కట్టి రెండు నెలల పాటు నీడలో ఉంచి నీరు పోస్తే మొలక వస్తుంది. ఈ మొలకలను మట్టి వేసిన పాలిథిన్ కవర్లలో ఉంచి నీరు పోస్తే ఏడాదికి 2 అడుగులు పెరుగుతుంది. అనంతరం గుంతల్లో నాటి బిందు సేద్యం ద్వారా నీరందించాలి. ఇలా అయిదేళ్ల పాటు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది. నాటిన అయిదేళ్ల అనంతరం ఒక చెట్టు నుంచి గరిష్ఠంగా 30 కేజీల వరకు పచ్చి కాయలు వస్తాయి. వీటిని ఒలిచి.. ఉడకబెట్టి, అయిదు రోజుల పాటు ఎండబెడితే 3 కిలోల ఎండిన వక్క సిద్ధమవుతుంది. ఇలా ఏటా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వక్క దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలు ధర రూ.52 వేలు ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తే రూ.లక్ష పెట్టుబడి పోనూ రూ.4 లక్షలు నికర లాభం వస్తుంది.

రాష్ట్రంలోనే అమరాపురం అగ్రస్థానం

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వక్క సాగులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలో 6 వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా, ఒక్క అమరాపురం మండలంలోనే 3,100 ఎకరాల్లో సాగులో ఉంది. అలాగే అగళి, రొళ్ల, గుడిబండ మండలాల్లోనూ ఈ పంట అత్యధికంగా సాగు చేస్తున్నారు. అమరాపురం మండలంలో వక్క సాగు ద్వారా రైతులు ఏటా దాదాపు రూ.వంద కోట్ల వరకు ఆదాయం పొందుతుండడం గమనార్హం.

చామంతి.. లాభాల కాంతి

రైతేరాజు

మౌనిక, మహిళా రైతు

రామసముద్రం, న్యూస్‌టుడే: మండలానికి చెందిన మహిళా రైతు మౌనిక చామంతి సాగు చేస్తూ లాభాల పంట పండిస్తున్నారు. రామసముద్రం సమీపంలోని అరిపినేపల్లె వద్ద ఎకరం పొలాన్ని కౌలుకు తీసుకున్నారు. బాగా దుక్కి చేసి అందులో 10 ట్రాక్టర్ లోళ్ల పశువులు, కోడి ఎరువును దుక్కిలో కలిపారు. దుక్కి 20 రోజుల పాటు మగ్గిన తరువాత 5x5 వెడల్పుతో బెడ్లు ఏర్పాటు చేశారు. బెడ్లకు మల్చింగ్ పేపర్ ఏర్పాటు చేశారు. సాగు నీటిని అందించడానికి బిందు సేద్యం పైపులు అమర్చారు. ఎకరం విస్తీర్ణంలో 14 వేల చొప్పున హైబ్రిడ్ పింక్ రకం చామంతి మొక్కలు నాటారు. వాటి ఎదుగుదలకు బిందు సేద్యం ద్వారా పోషక ఎరువులు అందించారు. మూడు నెలలకు మొక్కలు బాగా ఎదిగి దిగుబడి ప్రారంభమైంది. ఎకరంలో సాగుకు రూ.2 లక్షలు వ్యయం కాగా మూడు నెలల పాటు దిగుబడులు వచ్చాయి. కోతకు 500 కిలోల చొప్పున దిగుబడి తీస్తున్నారు. పంట కాలానికి 10 టన్నుల దిగుబడి వచ్చింది. పూలను బెంగళూరు, రాజమండ్రి, మదనపల్లె, విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాల్లోని మార్కెట్లకు ఎగుమతి చేస్తున్నారు. సరాసరిగా చేమంతిపూలు కిలో రూ.75 నుంచి రూ.100 పలికింది. ఎకరానికి రూ.10 లక్షల వరకు రాబడి వచ్చింది. సాగు వ్యయం పోనూ రైతుకు రూ.8 లక్షల వరకు ఆదాయం సమకూరినట్లు తెలిపారు.



సాగులో చామంతి తోట

ఇస్తేమా విజయవంతానికి పక్కాగా ఏర్పాట్లు

మాట్లాడుతున్న మంత్రి ఫరూఖ్, చిత్రంలో కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, ఎమ్మెల్యే మాధవి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జనవరి నెలలో నిర్వహించే ఇస్తేమా కార్యక్రమం విజయవంతం చేసేలా ఏర్పాట్లను పక్కాగా ఉండాలని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూఖ్ ఆదేశించారు. కడప కలెక్టరేట్‌లో కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ నచికేత్‌తో కలిసి సోమవారం ఇస్తేమా కమిటీ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. జనవరి 29వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరిగే ఇస్తేమాకు సంబంధించి అధికారులు, కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మౌలిక వసతులకు సంబంధించి అధికారులు సహకరించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన వారూ వస్తున్న నేపథ్యంలో కొప్పర్తి సమీపంలో చేయనున్న భారీ ఏర్పాట్లకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామన్నారు. భద్రతకు సంబంధించి ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పలు సూచనలిచ్చారు. కడప, కమలాపురం ఎమ్మెల్యేలు మాధవి, కృష్ణచైతన్యరెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, కడప కమిషనర్ మనోజ్‌రెడ్డి తదితర అధికారులు, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలివే.. పరిష్కారం చూపండి

● గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని, ఎన్నిసార్లు క్షేత్ర స్థాయి అధికారులకు అర్జీలిచ్చినా ఫలితం లేకుండా పోతోందని పలువురు అర్జీదారులు వాపోతున్నారు. తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. ఉన్నతాధికారులు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

వినతులు స్వీకరిస్తున్న జేసీ అదితిసింగ్

మూడేళ్ల నుంచి తిరుగుతున్నా

పక్షవాతంతో రావడంతో చాలా ఇబ్బందులు పడుతున్నా. పింఛను మంజూరు చేయాలని మూడేళ్లుగా తిరుగుతున్నా పట్టించుకునే వారే లేరు. ముగ్గురు ఆడపిల్లలతో జీవనం కష్టంగా ఉంది. సచివాలయాల్లో అర్జీలు ఇస్తున్నా ఇప్పటికైనా అధికారులు స్పందించి పింఛను మంజూరు చేయాలి.
- జి.జయరాం, పుల్లారెడ్డిపల్లె, కలసపాడు

త్రిచక్ర వాహనం ఇప్పించండయ్యా

నేను దివ్యాంగుడను. మైదుకూరులో డిగ్రీ చదువుతున్నా. నిత్యం ఇంటి నుంచి కళాశాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. త్రి వాహనం ఇప్పించాలని పలు మార్లు అర్జీలు ఇచ్చాను. ఇప్పుడు మళ్లీ వచ్చాను. ఈ దఫా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాను. నాకు మోటారు త్రిచక్ర వాహనం అందిస్తే కాసింత ఉపశమనం కలుగుతుంది. చదువుకునే సమయం ఎక్కువగా ఉంటుంది. అధికారులు స్పందించాలి.
- పెరుగు కొండయ్య, నాగసానిపల్లె, మైదుకూరు

భూమిని రాయించేసుకున్నారు

నేను దివ్యాంగుడిని. ఎప్పుడో చిన్నప్పటి నుంచి ఆ భూమి మా ఆధీనంలోనే ఉంది. ఆన్‌లైన్‌లో పాసు పుస్తకం కూడా ఉంది. కొందరు వారి పేర్లపై ఆన్‌లైన్ చేయించుకున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదు. భూమిలో ఈసీ కోసం దరఖాస్తు చేసుకుంటే మా భూమిని వేరేవారు ఎక్కించుకున్నట్లు తేలింది. ఇప్పటికి పది సార్లు అర్జీలు సమర్పించినా న్యాయం జరగలేదు.
- వెంకట్రామయ్య, బద్వేలు

న్యాయవాదుల హక్కుల సాధనకు పోరాటం

చిన్నచౌకు, న్యూస్‌టుడే: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు చలసాని అజయ్‌కుమార్ అన్నారు. ఏపీ న్యాయవాదుల కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా జిల్లాల పర్యటనలో భాగంగా సోమవారం ఆయన కడప వచ్చారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో మాట్లాడారు. న్యాయవాదుల సంఘం అంకితభావంతో న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. తనను బార్ కౌన్సిల్ సభ్యులుగా గెలిపిస్తే న్యాయవాదుల హక్కుల కోసం మరింత కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్రాంత జడ్జి ఇస్మాయిల్, ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ఈశ్వర్, ఆనంద్‌కుమార్, ఖాదర్‌బాషా, రామకొండయ్య, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు చలసాని అజయ్‌కుమార్, చిత్రంలో న్యాయవాదులు

బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు

ఫిర్యాదులపై తక్షణ స్పందన అవసరం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జిల్లా అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు సిబ్బందిని సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి బాధితులు వచ్చి వారి సమస్యలను వినతుల రూపంలో ఆయనకు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 81 ఫిర్యాదులు రావడంతో వాటిని సంబంధిత ఠాణాలకు బదిలీ చేశారు. మహిళా సమస్యల్లో సకాలంలో స్పందించి న్యాయం చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

సిద్దవటం, న్యూస్‌టుడే : టక్కోలుకు చెందిన వాసంతి (31) అనే వివాహిత సోమవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. వీరపునాయునిపల్లె మండలం బసిరెడ్డిపల్లెకు చెందిన ఆమెకు అయిదేళ్ల కిందట సిద్దవటం మండలం టక్కోలుకు చెందిన శివానందరెడ్డితో వివాహమైంది. వీరికి కుమారుడు (4), నాలుగు నెలల కుమార్తె సంతానం. ఈ నేపథ్యంలో జీవనోపాధి నిమిత్తం శివానందరెడ్డి కొన్ని నెలల కిందట గల్ఫ్ దేశానికి వెళ్లాడు. ఈ క్రమంలో ఇంటి వద్ద ఉన్న ఆమె మధ్యాహ్నం సమయంలో ఉరేసుకుని మృతి చెందినట్లు సీఐ చెప్పారు. పంచనామా కోసం మృతదేహాన్ని కడప సర్వజన ఆసుపత్రికి తరలించామన్నారు. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలపై విచారణ చేపట్టామని సీఐ చెప్పారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సిద్దవటం, న్యూస్‌టుడే: మండలంలోని లింగంపల్లె సమీపంలోని పెన్నా నదిలో సోమవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. స్థానికులతో సమాచారం అందుకున్న సిద్దవటం ఎస్సై మహమ్మద్ రఫీ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. పెన్నా పైప్రాంతం నుంచి మృతదేహం కొట్టుకొచ్చినట్లు భావిస్తున్నామని ఆయన చెప్పారు. మృతుడికి 45 ఏళ్ల వయస్సు ఉంటుందని చెప్పారు. అతను చనిపోయి పది రోజులై ఉంటుందని గుర్తుపట్టలేని విధంగా మృతదేహం మారిందన్నారు.

వృద్ధులకు చట్టాలపై అవగాహన

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప శివారులోని చౌడమ్మ వృద్ధాశ్రమంలో సోమవారం ఏపీ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆధ్వర్యంలో తల్లిదండ్రులు-సీనియర్ సిటిజన్ల నిర్వహణ-సంక్షేమ చట్టం 2007 అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ చట్టం 2008 నుంచే అమలులో ఉందన్నారు. సీనియర్ సిటిజన్లను సంబంధిత వృద్ధుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే అలాంటి వారికి మూడు నెలల జైలుశిక్ష లేదా రూ.అయిదు వేల జరిమానా విధిస్తారన్నారు. దివ్యాంగుల శాఖ ఏడీ కృష్ణకిశోర్, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో అత్యాచార నిందితుడు

పులివెందుల, న్యూస్‌టుడే: బాలికను కిడ్నాప్ చేసిన యువకుడిని అరెస్టు చేసినట్లు పులివెందుల గ్రామీణ సీఐ ఎన్వీ రమణ సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. చాకరాపురానికి చెందిన ఇమ్రాన్ లింగాలకు చెందిన ఓ బాలికను ప్రేమించాలని నిత్యం వేధింపులకు గురి చేసేవాడు. ఈ విషయాన్ని ఆ బాలిక తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు ఆ యువకుడిని మందలించారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని ఈ నెల 7న ఆ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేశాడు. ఈ నెల 14న ఇమ్రాన్ నుంచి బాధితురాలు తప్పించుకొని ఇంటికి చేరుకుంది. ఈ మేరకు అందిన ఫిర్యాదుతో పోక్సో కేసు నమోదు చేశారు. ఆదివారం తాతిరెడ్డిపల్లె వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ ఎన్వీ రమణ

ఇద్దరిపై హత్యాయత్నం కేసు నమోదు

కొండాపురం, న్యూస్‌టుడే: తాళ్లప్రొద్దుటూరు గ్రామానికి చెందిన నాగేంద్ర, ప్రతాప్‌రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివనాగిరెడ్డి సోమవారం తెలిపారు. గ్రామానికి చెందిన నాగేంద్ర ఆదివారం ఆటోలో తాడిపత్రి వెళ్లి తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి వస్తుండగా తాడిపత్రికి చెందిన కార్తిక్‌రెడ్డికి చెందిన కారును ఢీకొట్టాడు. దీంతో అక్కడ వారితో గొడవ పెట్టుకుని సుగుమంచిపల్లె చెక్‌పోస్టు వద్దకు వచ్చాడు. కారు కూడా తనను వెంబడిస్తోందని గమనించిన నాగేంద్ర తాళ్లప్రొద్దుటూరుకు చెందిన ప్రతాప్‌రెడ్డికి తెలియజేయడంతో ఆయన అక్కడికి చేరుకున్నాడు. వీరితో కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ తన కారును ఆటోతో ఢీకొట్టి కనీసం క్షమాపణ కూడా చెప్పకుండా వస్తే ఎలా అని ప్రశ్నించారు. దీంతో మాటామాటా పెరగడంతో వారు కార్మిక్‌రెడ్డితోపాటు కారులో ఉన్న మహిళపై కూడా దాడి చేశారు. కార్తిక్‌రెడ్డి ఫిర్యాదు మేరకు నాగేంద్ర, ప్రతాప్‌రెడ్డిపై హత్నాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రతాప్‌రెడ్డిపై గతంలో నాలుగు కేసులు ఉన్నాయని, రౌడీషీటర్ ఉన్నట్లు ఎస్సై వివరించారు. అలాగే ఆటో డ్రైవర్ నాగేంద్రపై గతంలో రెండు కేసు ఉన్నట్లు తెలిపారు.

శివాలయాభివృద్ధికి రూ.లక్ష విరాళం

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణ నడిబొడ్డున ఉన్న శివాలయానికి సోమవారం హైదరాబాద్ నగరం కాచిగూడకు చెందిన కొణిజేటి ప్రవీణ్‌కుమార్, వైష్ణవి దంపతుల కుమార్తె ఇశిత అనే భక్తురాలు రూ.లక్ష నగదును అందజేశారు. మండపంలో ఆలయ ఛైర్మన్ వంగల నారాయణరెడ్డి, కార్యనిర్వాహక అధికారి వెంకటసుబ్బయ్యల సమక్షంలో నగదును ఇచ్చారు. ఆలయాభివృద్ధికి నిధులు వినియోగించాలని కోరారు. సాయంత్రం ఆకాశదీపం కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ దంపతులు పాల్గొన్నారు.

ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య, ఛైర్మన్ నారాయణరెడ్డికి నగదు అందజేస్తున్న భక్తుడు

మెరిట్ లిస్టును పరిశీలించి అభ్యంతరాలు తెలపండి

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే: సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిన జరిగే నియామకాలకు సంబంధించిన ప్రొవిజినల్ మెరిట్ లిస్టును జిల్లా ప్రభుత్వ వెబ్‌సైట్ https://kadapa.ap.gov.in లో సోమవారం ఉంచామని ప్రభుత్వ వైద్య కళాశాల సిబ్బంది తెలిపారు. అభ్యర్థులు లిస్టును పరిశీలించి అభ్యంతరాలుంటే ఈ నెల 18వ తేదీ నుంచి 20 తేదీలోపు కార్యాలయ పని వేళల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 లోపల ఏడీఎంఈ, ప్రిన్సిపల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో సమర్పించాలన్నారు. గడువు తరువాత వచ్చే అభ్యంతరాలు, గ్రీవెన్స్‌లను స్వీకరించరని వారు స్పష్టం చేశారు.

నిత్యపూజస్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

సిద్దవటం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రమైన నిత్యపూజస్వామి ఆలయం హుండీ ఆదాయాన్ని దేవదాయశాఖ అధికారులు సోమవారం లెక్కించారు. మండల పరిధిలోని నిత్యపూజ కోనలో కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా పూజలు నిర్వహించగా పలు ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఒక్క రోజే భక్తులు కానుకలుగా హుండీలో వేసిన ఆదాయాన్ని రాజంపేట దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టరు జనార్దన్ ఆధ్వర్యంలో లెక్కించగా రూ.1,67,396ల నగదు వచ్చినట్లు ఆలయ ఇన్‌ఛార్జి ఈవో శ్రీధర్ తెలిపారు. ఆలయ ఛైర్మన్ రాజేంద్రప్రసాద్, పాలక మండలి సభ్యులు శివారెడ్డి, పార్వతమ్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ శ్రీధర్ సూచించారు. ఎన్నికల అధికారులు(ఈఆర్వోలు), రాజకీయ పార్టీల ప్రతినిధులతో కడప కలెక్టరేట్‌లో ఆయన సోమవారం సమీక్షించారు. పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. సదరు ప్రతిపాదనలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పునః పరిశీలన చేయాలని సూచించారు. జిల్లాలో కొత్తగా 158 పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు అందినట్లు చెప్పారు. స్థానిక మార్పులకు 19, కేంద్రాల మార్పునకు 11 ప్రతిపాదనలు వచ్చినట్లు వివరించారు. సమీక్షలో జేసీ అదితిసింగ్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, పార్టీల నేతలు పాల్గొన్నారు.

రుణాలు మంజూరు చేయాలని ఆందోళన

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రుణాలు మంజూరు చేయాలని దళిత మిత్ర సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, ప్రజా సంఘాల నేతలు ఆందోళన చేపట్టారు. కడప కలెక్టరేట్ ఎదుట సోమవారం ఆందోళన చేశారు. దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రామాంజనేయులు, వివిధ సంఘాల నేతలు మల్లికార్జున, రమణ, ఓబులేసు, ఆర్‌ఎన్ రాజా, అంకన్న, బీసీ గంగులు తదితరులు ప్రభుత్వం స్పందించి మళ్లీ నోటిఫికేషన్ విడుదల చేసి రుణాలు మంజూరు చేసేలా చూడాలంటూ నినాదాలు చేశారు.

ఉత్సాహంగా బండ లాగుడు ప్రదర్శన

వేముల, న్యూస్‌టుడే: వేముల మండలం నల్లచెరువుపల్లె సమీపంలోని భైరవేశ్వరాలయం వద్ద సోమవారం నిర్వహించిన ఎడ్ల బండలాగుడు పోటీలను ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. కార్తిక చివరి సోమవారం సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ ఓవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో 13 జతల ఎడ్లతో ఈ పోటీలు నిర్వహించారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన సురేందర్‌రెడ్డి ఎడ్లు 3,250 అడుగులు లాగి మొదటి స్థానం దక్కించుకున్నాయి. మైదుకూరుకు చెందిన వెంకటేష్‌యాదవ్ ఎడ్లు 3,062 అడుగులు లాగి రెండో స్థానం.. చౌటపల్లెకు చెందిన మార్తల చంద్ర ఓబుళరెడ్డి ఎడ్లు 3,047 అడుగులు లాగి మూడో స్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా ఎస్.కొత్తూరు చెందిన శరణ్య ఎడ్లు 3,000 అడుగులు లాగి నాల్గోస్థానం, కల్లూరుకు చెందిన శివ కృష్ణాయాదవ్ ఎడ్లు 2,813 అడుగులు లాగి ఐదో స్థానం సొంతం చేసుకున్నాయి. విజేతలకు వరుసగా నగదు బహుమతులు అందజేశారు.

బండ లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Sundaram Finance Ltd. KUBOTA MU 5501 4WD Model 2020, AP-39-FA-7523 అక్కడ అలా ఉన్నా కండీషన్లో ట్రాక్టర్ అమ్మకం కలదు. Cell : 8500667209, 8500667216.

విజయవాడ, కానూరు నందు ప్రముఖ సివిల్స్ అకాడమీ & ఇంటర్, డిగ్రీ కాలేజీలో పనిచేయుటకు అనుభవం గల వైస్ ప్రిన్సిపాల్స్, PROs, టెలీకాలర్స్ కావలెను. ✆ 99123 39788.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

TO LET

COMMERCIAL

కడప మారుతీనగర్ (నాగార్జున స్కూల్ ప్రక్కన) విద్యాసాగర్ హాస్పిటల్ దగ్గర 4000 Sft బిల్డింగ్‌ను బాడుగకు గాని లేక అమ్మబడును. Cell :7702936190.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్ట్ చేయడం జరుగుతుంది.

JOBS

K K Enterprises Kadapa. Telecaller (Male & Female) Salary: 10000 + Incentives. Contact : 8639923418.

APSRTC బస్టాండ్ కడప CCTVలో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్ & టెక్నీషియన్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. సెల్ 7569245777, 6300831277.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ. 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జీ.ఎస్.టీ. 5% అదనం

క్షణికావేశం.. తొందరపాటు నిర్ణయం

● రైలు పట్టాలకు బలవుతున్న జీవితాలు
● ఓ మహిళను కాపాడి కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు

-న్యూస్‌టుడే, ఎర్రగుంట్ల

క్షణికావేశంలో తీసుకునే నిర్ణయం వల్ల ఎన్నో జీవితాలు రైలు పట్టాలకు బలవుతున్నాయి. చిన్న చిన్న సమస్యలతో రైళ్ల కిందపడి ఆత్మహత్యలు చేసుకునే వారు రోజురోజుకు పెరుగుతున్నారు. దీంతో ఆ కుటుంబాలకు తీరని దుఃఖాన్ని మిగుల్చుతున్నారు. వారు లేని లోటు ఆ కుటుంబాలకు ఎవరూ తీర్చలేరనే విషయాన్ని మరచి పోతున్నారు. రైల్వే పోలీసులు కొందరు వ్యక్తులను గుర్తించి వారికి, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి మనసును మార్చడంలో సఫలీకృతమవుతున్నారు.

ఇప్పటి వరకు 20 మంది

ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ పరిధిలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 20 మంది రైళ్ల కిందపడి మృతి చెందారు. అందులో 16 మంది ఆత్మహత్య చేసుకున్నారు. మరో ముగ్గురు ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఒకరి మృతికి కారణం తెలియలేదు. వారిలోను 15 మందికి వయస్సు 50 కన్నా తక్కువే. అందులోను ఒక సంవత్సరంలోపు పిల్లలు ఉన్న వారు కూడా ఉండటం గమనార్హం. గత నెల 16వ తేదీన ఒక మహిళ ఆత్మహత్య చేసుకునేందుకు రైలు పట్టాలపై ఉండగా జీఆర్పీ పోలీసులు గుర్తించి కాపాడారు. తర్వాత ఆమె భర్తను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి దంపతులను ఇంటికి పంపారు. రైల్వే పోలీసులు గుర్తించకపోయినట్లయితే ఆ క్షణికావేశం ఆ కుటుంబానికి తీరని విషాదాని మిగిల్చేది. రెండు రోజుల కిందట తాడిపత్రికి చెందిన వృద్ధురాలు ఆత్మహత్య చేసుకోవాలని రైలెక్కి వచ్చారు. కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అప్రమత్తమై ఆమెను కాపాడి వారి సంబంధికులకు అప్పగించారు.

ఆత్మహత్య చేసుకోవాలనుకునే మహిళను ఇటీవల కాపాడి భర్తకు అప్పగిస్తున్న ఎర్రగుంట్ల రైల్వే పోలీసులు

జాగ్రత్తలు చెబుతున్నాం

ఆత్మహత్య చేసుకోవాలనుకునే వారి సమాచారం వచ్చిన వెంటనే అప్రమత్తమవుతున్నాం. వారిని గుర్తించి తొలుత కౌన్సెలింగ్ ఇస్తున్నాం. ఆ తర్వాత కుటుంబ సభ్యులను పిలిపించి వారికి కూడా సీరియస్‌గా చెబుతున్నాం. ఏదైనా సమస్య వచ్చినప్పుడు స్నేహితులతోనో, కుటుంబ సభ్యులతో కానీ చర్చించాలి. సమస్యకు సమాధానం మరణం ఒక్కటే కాదని వారు గుర్తించాలి. ఆత్మహత్య వల్ల ఆ కుటుంబాన్ని ఇబ్బందుల్లోకి నెట్టడమే కాకుండా అగౌరవం పాలు చేస్తాయి.

-భాస్కర్‌రెడ్డి జీఆర్పీ ఎస్సై ఎర్రగుంట్ల

చోదకుడి నిర్లక్ష్యం.. అదుపు తప్పితే ప్రాణ సంకటం

నగరంలోని ఐటీఐ కూడలి నుంచి మరియాపురం రోడ్డులో టాటా ఏస్ వాహన చోదకుడు టాప్‌పై పెద్ద ఇనుప కడ్డీల నిచ్చెనను ఉంచి ప్రమాదకరంగా తీసుకెళ్తున్నాడు. ఎక్కడ కింద పడిపోతుందోనని ఇతర వాహనాల చోదకులు కొద్దిసేపు ఆందోళన చెందారు. ఎత్తులో ఉండడంతో విద్యుత్తు తీగలు తగులుతాయని కొందరు వారించినా అతను వినిపించుకోలేదు. ఏమాత్రం అదుపు తప్పినా పెద్ద ప్రమాదమే జరిగేది. ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించి అరికట్టాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, మారుతీనగర్

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

నేడు కాకిరేనిపల్లెలో వాక్ విత్ ఎంపీడీవో

ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి

ప్రొద్దుటూరు మండలంలోని కాకిరేనిపల్లెలో మంగళవారం ఉదయం 'వాక్ విత్ ఎంపీడీవో' కార్యక్రమాన్ని 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో పర్యటించనున్న అధికారుల దృష్టికి పారిశుద్ధ్యం, తాగునీటి, కాలువలు, వీధిదీపాలు, సీసీ రోడ్లు, తదితర సమస్యలపై స్థానికుల ఫిర్యాదులను పరిశీలిస్తారు. వీటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకుంటారు. -న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

మంగళవారం 18-11-2025 | ఉదయం 9.00 గంటల నుంచి 10.00 గంటల వరకు

బాలప్ప, అగస్త్యేశ్వర కోనలో పూజలు

కొండాపురం, మైలవరం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎర్రమల కొండల్లో వెలసిన బాలమల్లేశ్వరస్వామి క్షేత్రం బాలప్పకోనలో సోమవారం భక్తులు పోటెత్తారు. జమ్మలమడుగు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, రామాంజనేయులురెడ్డితో కలిసి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మైలవరం మండలంలోని గండికోట అగస్త్యేశ్వరకోన ఆలయంలో తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పూజలు చేశారు. భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చారు. అన్నదానం నిర్వహించారు.

పూజలు చేస్తున్న భూపేష్‌రెడ్డి, తదితరులు

ఉచిత న్యాయ సేవలు ఉపయోగించుకోండి

మాట్లాడుతున్న రెండో అదనపు జిల్లా జడ్జి కె.సత్యకుమారి, చిత్రంలో ఎస్ఐ, న్యాయవాదులు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: లీగల్ సర్వీసెస్ హెల్ప్ నంబరు 15100 ద్వారా ఉచిత న్యాయ సహాయం, సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్, రెండో అదనపు జిల్లా జడ్జి కె.సత్యకుమారి తెలిపారు. సోమవారం స్థానిక గోపవరంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ (నల్సా), ఏపీ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలతో న్యాయపరమైన సలహాలు, అవసరాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తద్వారా సీనియర్ సిటిజన్లు, సంక్షేమ చట్టాలను వినియోగించడం ద్వారా వచ్చే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, గ్రామీణ ఎస్ఐ కే.రాజు, న్యాయవాదులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ 13న : జమ్మలమడుగు: డిసెంబరు 13వ తేదీన తలపెట్టిన జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి భార్గవి కోరారు. సోమవారం స్థానిక నగర్‌లోని గాయత్రి వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడున్న వృద్ధుల యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. వృద్ధుల కోసం అనేక చట్టాలు ఉన్నాయని వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వృద్ధాశ్రమంలో మాట్లాడుతున్న జడ్జి భార్గవి

ప్రొద్దుటూరులో పార్వతీగంగ సమేత శివయ్యకు ప్రత్యేకాలంకరణ

మైలవరంలోని అగస్త్యేశ్వరస్వామి కోనలో రాజరాజేశ్వరి అమ్మవారికి అలంకరణ

మైదుకూరులోని భీమేశ్వరాలయంలో ప్రత్యేక అలంకరణతో మరకత లింగం

చాపాడు: భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఊరేగింపులో పాల్గొన్న భజనం

త్రిశూలధారి.. నమః శివాయ

కలసపాడులోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో శివలింగానికి ప్రత్యేక అలంకరణ

మైదుకూరు, ప్రొద్దుటూరు పట్టణం, మైలవరం, బద్వేలు గ్రామీణ, దువ్వూరు, బి.కోడూరు, జమ్మలమడుగు గ్రామీణ, జమ్మలమడుగు, చాపాడు, రాజుపాళెం, కలసపాడు, పెద్దముడియం, న్యూస్‌టుడే : పవిత్రమైన కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద దీపాలను వెలిగించి, శివలింగాలకు అభిషేకం, ప్రత్యేకంగా అలంకరించారు. వేకువజాము నుంచే పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. హర హర మహాదేవ అంటూ శివనామస్మరణతో ఆలయాలు హోరెత్తాయి. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు అన్నదానాలు చేశారు. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు, పోరుమామిళ్ల, మైదుకూరు ప్రాంతాల నుంచి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపారు. భక్తి పాటలు ఆలపించారు. కోలాట నృత్యాలు అలరించాయి.

కన్యతీర్థంలో నాగులకు పూజలు చేస్తున్న మహిళలు

జమ్మలమడుగులోని సోమేశ్వరస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

పోరుమామిళ్ల సీఐ బాధ్యతల స్వీకరణ

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పోరుమామిళ్ల సీఐగా హేమసుందర్‌రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాసులు రైల్వేకోడూరుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేస్తామని తెలిపారు.

పురపాలక రికార్డుల పరిశీలనకు చర్యలు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో వివిధ పనులకు చెందిన రికార్డులను వాణిజ్య పన్నుల శాఖాధికారులు సోమవారం పరిశీలించారు. సీటీవోలు రాజారవిసింహారెడ్డి, జ్ఞానానందరెడ్డిల ఆధ్వర్యంలో డీటీవోలు, ఏసీటీవోలు జీఎస్టీ రికార్డులను పరిశీలించనున్నారు.

ముడుపులు అందకనే దీక్ష నాటకాలు

ప్రొద్దుటూరు వైద్యం: ఎగ్జిక్యూటివ్ కాంట్రాక్టర్ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డికి ముడుపులు చెల్లించకపోవడంతోనే ఆయన రిలే నిరాహార దీక్షలంటూ నాటకాలకు తెరలేపారని తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి జీవీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డీఏడబ్ల్యూ కళాశాల భూముల అవినీతిని పక్క దారి పట్టించేందుకే రాచమల్లు ప్రయత్నిస్తున్నారన్నారు.

ఆక్రమణదారులపై చర్యలకు వినతి

బద్వేలు గ్రామీణ: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములు ఆక్రమణదారుల నుంచి కాపాడాలని కోరుతూ ఆర్డీవో చంద్రమోహన్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఆటో బోల్తా.. నలుగురికి గాయాలు

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బ్రహ్మంసాగర్ కట్టపై సోమవారం ఆటో బోల్తాపడి నలుగురికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు.. పోరుమామిళ్ల మండలం నాగులకుంటకు చెందిన వారు వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకుని, బ్రహ్మంసాగర్‌ను చూసేందుకు వెళ్లగా ఆటో ప్రమాదవశాత్తు బ్రహ్మంసాగర్ కట్టపై బోల్తా పడింది. వీరిలో నారాయణమ్మ, సుధామణి, రాజమ్మ, ఓబులమ్మ, రమాదేవికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించుకుని మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనంలో పోరుమామిళ్లకు తరలించారు.

రెండు ట్రాక్టర్ల సీజ్

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని బాకరపేట, బయనపల్లె చెరువుల్లో ఎటువంటి అనుమతులు తీసుకోకుండా మట్టి తోలుతున్న రెండు ట్రాక్టర్లను సోమవారం సీజ్ చేసినట్లు బద్వేలు తహసీల్దారు ఉదయభాస్కర్‌రాజు తెలిపారు. అనుమతులు తీసుకోకుండా చెరువుల్లో, ప్రభుత్వ స్థలాల్లో జేసీబీలతో తవ్వకాలు జరిపి మట్టిని తోలడం నేరమన్నారు.

అయిదు నెలల జైలు శిక్ష

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: మద్దిమాను గురప్పస్వామి ఆలయంలో ఏప్రిల్ నెలలో జరిగిన చోరీ కేసులో నిందితుడికి బద్వేలు న్యాయస్థానం అయిదు నెలలు జైలుశిక్ష, రూ.500 జరిమానా విధించారని ఎస్సై కొండారెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు.. మద్దిమాను గురప్పస్వామి ఆలయం అన్నదానసత్రం, గుడిలోని హుండీ చోరీపై ఏప్రిల్‌లో ఈవో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసులో అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం గుర్రాలమెట్ట కాలనీకి చెందిన రామకృష్ణ ను అరెస్టు చేశారు. ఈ కేసులో ఏజేసీజే బద్వేలు న్యాయస్థానం న్యాయమూర్తి సోమవారం నిందితుడికి జైలుశిక్ష విధిస్తూ తీర్పుచెప్పారని ఎస్సై వివరించారు.

దరఖాస్తు చేసుకుంటే పక్కా గృహాల మంజూరు

లబ్ధిదారుకు పక్కాగృహాల మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు, న్యూస్‌టుడే : సొంత స్థలం ఉన్న పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.వో కింద రాష్ట్ర ప్రభుత్వం పక్కాగృహాలు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. సోమవారం మైదుకూరు పురపాలకలోని శెట్టివారిపల్లెలో తెదేపా నాయకుడు పొలిమేర శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 41 మంది లబ్ధిదారులకు పక్కాగృహాల మంజూరు పత్రాలను అందజేశారు. అక్కడే పక్కాగృహ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఎందరు దరఖాస్తు చేసుకున్నా పక్కాగృహం మంజూరు చేయిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష మొత్తం రూ.2.50 లక్షలు అందజేస్తారని వెల్లడించారు. లబ్ధిదారులు సకాలంలో పక్కాగృహాల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. మైదుకూరు పురపాలకకు 222 పక్కాగృహాలు మంజూరైనట్లు గృహ నిర్మాణ శాఖ పీడీ రాజారత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వై.రంగస్వామి, తహసీల్దారు రాజసింహ నరేంద్ర, ఏఎంసీ ఛైర్మన్ ఏపీ. రవీంద్ర, మాజీ మండలాధ్యక్షుడు కె.మధుసూదనరెడ్డి, తెదేపా నాయకులు దాసరిబాబు, కొండారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం : ఖాజీపేట: మండలంలో ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలమవుతున్నారని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మండిపడ్డారు. రెవెన్యూ శాఖలో అవినీతి, నిర్లక్ష్యంపై తహసీల్దారు రమణమ్మను నిలదీశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివిజా సంపతి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో రెవెన్యూ శాఖ తీరుపై ఎమ్మెల్యే చర్చించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ఫిర్యాదులను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో రావులపల్లె ఉప సర్పంచి లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ పాటిమీది పల్లె గ్రామానికి చెందిన సర్వే నంబర్‌ను పొరపాటున మరో వ్యక్తికి ఆన్‌లైన్ చేయగా మూడు సార్లు ఫిర్యాదు చేసినా తహసీల్దారు స్పందించలేదన్నారు. దీనిపై ఎన్నిసార్లు అధికారుల వద్దకు వెళ్లినా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వీఆర్‌వోలు, సర్వేయర్‌లు అవినీతి చర్యలకు పాల్పడుతున్నారని ప్రజల్లో తీవ్రమైన అభిప్రాయం నెలకొందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ లక్ష్మీరెడ్డి, మండల అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

పెద్దముడియం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నెమళ్లదిన్నె గ్రామానికి చెందిన సింహం షడ్రక్ అనే వ్యక్తి గత రెండేళ్ల నుంచి గ్రామ పంచాయతీకి సంబంధించిన నీటి పన్నులను వసూలు చేస్తుండేవాడు. ఈ నెల 16న పన్ను చెల్లించాలంటూ అడిగిన విషయంపై రాముడు తనను అసభ్యకరంగా మాట్లాడారంటూ షడ్రక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం రాముడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ.సుబ్బారావు తెలిపారు.

రూ.14.10 కోట్లతో జిల్లా ఆసుపత్రి అభివృద్ధి

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, డీసీహెచ్ఎస్ హిమదేవి, సూపరింటెండెంట్ సుజాత, తదితరులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి రూ.14.10 కోట్లు మంజూరయ్యాయని వీటితో యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేయిస్తామని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి తెలిపారు. సోమవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధ్వానంగా ఉన్న మరుగుదొడ్లను బాగు చేస్తామన్నారు. మహిళలు, పురుషులు ఒకే మరుగుదొడ్లు వినియోగించాల్సిన పరిస్థితులున్నాయని వాటిని వెంటనే పూర్తి చేయిస్తామన్నారు. పార్కింగ్ షెడ్లు తదితర అభివృద్ధి పనులు చేస్తామన్నారు. నర్సింగ్ సిబ్బంది కొరత లాంటి సమస్యలు కూడా పరిష్కరిస్తామన్నారు. ఆసుపత్రికి నిధులు విడుదల చేసినందుకు సీఎం చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ హిమదేవి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ పద్మజ, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, తెదేపా నాయకులు ముక్తియార్, రాఘవరెడ్డి, చల్లా రాజగోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ ఘనత సీఎం చంద్రబాబుదే

కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్‌పై నమ్మకంతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ వస్తోందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విదేశాల్లో తిరిగి సీఎం, నారా లోకేశ్ పెట్టుబడుదారులను ఆహ్వానించారన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడిదారుల సమావేశంలో 613 ఒప్పందాలు, రూ.13.25 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. వీటి ద్వారా 16.13 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో పెట్టుబడిదారులను మాజీ సీఎం జగన్ వాటాలు అడగడంతో వారు రాష్ట్రానికి రాలేదన్నారు.

సేవా భావం అలవరచుకోవాలి

మైదుకూరు, న్యూస్‌టుడే : సమాజానికి దోహదపడేలా ప్రతిఒక్కరూ సేవాభావం అలవరచుకోవాలని కడప కేవీకే జిల్లా కోఆర్డినేటర్ అంకయ్య కుమార్ అన్నారు. జాతీయ సేవా పథకంలో భాగంగా సోమవారం తిరుపతిలోని ఎస్వీయూ విద్యార్థులతో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద కార్యక్రమాలతో విద్యార్థుల్లో జాతి పట్ల బాధ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జ్యోత్స్న మాట్లాడుతూ విద్యతోపాటు సేవాభావం ఉండాలని సూచించారు. వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ వాణి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్‌తో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

లేట్ వై.రవీంద్రనాథ్ & వై.రాజేంద్ర, తండ్రి సుబ్బయ్య అనే మేము డి.నెం.45-142-7 ఎ, వెంకటరమణ కాలనీ, రోడ్ నెం.2, ఏ.పి. టూరిజం హోటల్, కర్నూలు సిటీ, కర్నూలు టౌన్. అయితే 01.11.2025వ తేదీన ప్రొద్దుటూరు టౌన్, మైదుకూరు రోడ్డులోని రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద బస్సు కోసం వేచి వున్న సమయంలో ప్లాట్ నెం.30, సత్యనారాయణ హౌసింగ్ కాలనీకి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.1832/1973, తేదీ: 27.07.1973 పోయినది. ఎవ్వరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు.
సెల్: 8096004499

రీసర్వేలో ఇక్కట్లు.. రైతులకు పాట్లు

❖ గత ప్రభుత్వంలో అధికారుల అస్తవ్యస్త పరిశీలన
❖ జేసీ ఆధ్వర్యంలో పునః పరిశీలన

-న్యూస్‌టుడే, గోపవరం

గత వైకాపా ప్రభుత్వంలో రీ సర్వేలో భాగంగా ఇచ్చిన ఉమ్మడి ఎల్‌పీఎం (జాయింట్ ల్యాండ్ పార్శిల్ మ్యాప్)లు, రీసర్వే అస్తవ్యస్తంగా జరగడం వల్ల ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక ఎల్‌పీఎం సంఖ్యలో ఇద్దరు, ముగ్గురు, నలుగురు రైతులు ఉండడం వల్ల సర్వే సమయంలో ఎవరు అందుబాటులో లేకున్నా ప్రక్రియ పూర్తిస్థాయిలో ఆగిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఫలితంగా ప్రభుత్వం నుంచి రైతులకు న్యాయంగా అందాల్సిన ప్రయోజనాలు పొందలేక నానా ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల ఇబ్బందులు గమనించి రీ సర్వేను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రతి మండలంలో కొన్ని గ్రామాలను ఎంపిక చేశారు.

గోపవరంలో మూడో విడత రీసర్వే చేస్తున్న సిబ్బంది

క్షేత్రస్థాయిలో ఇబ్బందులు

సర్వే సిబ్బంది వచ్చే సమయానికి గ్రామాల్లో కొన్ని చోట్ల భూ హక్కుదారులు అందుబాటులో ఉండలేకపోతున్నారు. క్షేత్రస్థాయిలో భూమి విస్తీర్ణం అస్తవ్యస్తంగా ఉండడంతోపాటు సరిహద్దుల్లో తేడాలు కనిపిస్తున్నాయి. భాగ పరిష్కారాలు జరగకపోవడం మరో కారణంగా ఉంటోంది. కొన్ని భూములు న్యాయ వివాదాల్లో చిక్కుకుని ఉండడాన్ని అధికారులు గుర్తించారు.

ఇలాంటి వివాదాస్పద అంశాలు ఉన్నటువంటి భూములను కూడా ఎల్‌పీఎంలో చేర్చడంతో స్థానికుంగా ఇక్కట్లు ఏర్పడ్డాయి. ఒక్కో విభాగంలో పది ఎకరాలకంటే ఎక్కువ భూమి ఉండటంతో అందులో ఉన్న రైతులందరూ ఇబ్బంది పడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిపై దృష్టి సారించింది. అధికారుల పరిశీలన అనంతరం జేసీ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ఈ విషయమై సర్వే శాఖ ఏడీ మురళి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఎలాంటి వివాదాలు లేని వాటిని, ఉమ్మడి ఎల్‌పీఎంలో ఉన్నవాటిని రైతులకు తెలియజేసి పరిష్కరిస్తున్నామన్నారు. రైతులు డిసెంబరు నెలాఖరులోపు రూ.50 చెల్లించి దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.

పెట్టుబడుల హబ్‌గా ఆంధ్రప్రదేశ్

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో విశాఖలో జరిగిన సీఐఐ సదస్సే ప్రత్యక్ష ఉదాహరణ అని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి కొనియాడారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా వారు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంచనాలకు మించి పరిశ్రమలు మన రాష్ట్రానికి తరలిరావడం శుభ సూచకమన్నారు. జగన్‌రెడ్డి విధ్వంస విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన కంపెనీలు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఆకర్షితులై తిరిగి వస్తున్నాయన్నారు. విశాఖ సీఐఐ సమ్మిట్‌లో పవర్ సెక్టార్‌లో కుదుర్చుకున్న అధిక శాతం పెట్టుబడులు సీమకు రావడం సంతోషంగా ఉందన్నారు.

9వ వర్ధంతి

అనురాగం, ఆప్యాయతలతో మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకొన్న నీవు నీ పుట్టినరోజు 29.06.2023వ తేదీ నాడు మీ అక్క కుమార్తెగా, మా మనుమరాలుగా తిరిగి పునర్జన్మించినందుకు అందరము ఆనందపడుతూ...

తాతయ్య : బీరం నరసింహారెడ్డి నానమ్మ : లక్ష్మమ్మ
నాన్న : B.జయరామిరెడ్డి అమ్మ : జయమ్మ
అక్కలు : B.శిరీష, Ex. Z.P.T.C., బద్వేలు., Y.వసుంధర
బావలు : ధర్మారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి
శిరీష కుమార్తె : B.తక్షితఉషారాణి
అన్నయ్య : B.విజయకుమార్‌రెడ్డి
తాత : B.చిన్నప్పరెడ్డి అమ్మమ్మ : B.పోలమ్మ
మామయ్య : B.అంకిరెడ్డి - వాణి
బాబాయిలు : B.శివరామిరెడ్డి, B.మల్లిఖార్జునరెడ్డి
పిన్నమ్మలు : లక్ష్మిదేవి, నీలావతి
తమ్ముళ్లు : విజయ్, ప్రశాంత్, అవినాష్
చెల్లెళ్లు : హారిత, ఐశ్వర్య

కీ॥శే॥ బీరం ఉషారాణి
పుట్టాయపల్లె గ్రామం, బద్వేలు (మండలం).
జననం : 29-6-1999
మరణం : 18-11-2016

గమనిక : షిర్డి పుణ్యక్షేత్రంలో కీ॥శే॥ బీరం ఉషారాణి వర్ధంతి రోజున ప్రతి సంవత్సరం అన్నదానం నిర్వహిస్తున్నాము.

కుష్ఠుపై ఇంటింటి సర్వే

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు రామ్ నగర్‌లో జరుగుతున్న ఎల్‌సీడీసీ కుష్ఠువ్యాధిగ్రస్థులను గుర్తించే ఇంటింటి సర్వేను డీపీఎంవో (డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్) శివశంకరయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాధి లక్షణాలను ఆరా తీసి అనుమానితులను గుర్తిస్తామన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ హెల్త్‌ఎడ్యుకేషన్ అధికారిణి శోభారాణి, సీవో ఎంవీ. సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

అయ్యప్ప స్వామికి గ్రామోత్సవం

అయ్యప్ప మాల ధరించిన భక్తులు

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండలం పుల్లూరు పంచాయతీ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో, హరహరరావాలతో సోమవారం ఆలయ ప్రాంగణం ఆకట్టుకుంది. స్వామి వారి అలంకార మూర్తి భక్తులను అలరించింది. అన్నదానం నిర్వహించారు. గ్రామోత్సవంలో భాగంగా అయ్యప్ప స్వామి లడ్డూను వేలంపాటలో బీసీ కాలనీకి చెందిన రవి కుమార్ రూ.59 వేలకు దక్కించుకున్నారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు మొదలైన శోభ యాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పోరుమామిళ్ల చెరువు వెనుక జలాల వలన మునిగిపోయిన పంటకు నష్టపరిహారం చెల్లించాలని ఏపీ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బాధిత రైతులతో సోమవారం తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోరుమామిళ్ల చెరువుకు పూర్తి స్థాయిలో నీటిని నింపితే 1200 ఎకరాల సాగు భూమి మునిగి పోతుందన్నారు. సాగు చేసి పంట మునిగిపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని తెలిపారు. అనంతరం రైతుల సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ ధర్నాలో సీపీఎం నాయకుడు భైరవప్రసాదు, రైతు సంఘం నాయకులు దస్తగిరిరెడ్డి, అన్వేష్, రాజారెడ్డి, నాగిరెడ్డి, సుబ్బిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు స్పందించాలి

పోరుమామిళ్ల : టెట్ తప్పనిసరిచేసిన న్యాయస్థానం తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి అన్నారు. ఎస్టీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డికి సోమవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇన్‌సర్వీస్ ఉద్యోగులకు టెట్‌ను మినహాయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు వాకా చంద్రశేఖర్, చంద్రహాస్‌రెడ్డి, పుల్లయ్య, జిల్లా కార్యవర్గం సభ్యులు గురయ్య, బాలరాజు, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, రీజియన్ కన్వీనర్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తండ్రి గారి స్మరణలో...



మీరు మాపై చూపిన ప్రేమ, ఆప్యాయతలు,
మా భవిష్యత్తును నిర్మించిన మీ కృషి
మా మనస్సులో ఎప్పటికీ నిలిచే ఉంటాయి.
కుటుంబ ఉన్నతికై అహర్నిశలు
శ్రమించి మా భవితకు బంగారు
బాటలు వేసి అనంతలోకాలకు వెళ్ళి
నేటికి 8 సంవత్సరాలు గడిచినా
మీ తీయని జ్ఞాపకాలు మా మదిలో పదిలం.
మీ పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ గానుగపెంట నరసింహులు
(బంగారు నరసింహులు)
G.N. గ్రూప్స్ వ్యవస్థాపకులు
పూలబావి వీధి, బద్వేలు. మరణం : 2017 సం॥
కార్తీకమాసం బహుళ చతుర్దశి రోజున

కుమారుడు : గానుగపెంట రమేష్‌బాబు
YSRCP కడప జిల్లా ఉపాధ్యక్షులు
ప్రొ॥ G.N. గోల్డ్ ప్యాలెస్, 2వ వార్డు మాజీ కౌన్సిలర్
కోడలు : శ్రీమతి సమత
7వ వార్డు వై.సి.పి. కౌన్సిలర్
మనుమరాలు : జి.పద్మమేఘన
మనుమడు : జి.రోషన్

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అభినందనీయం

విద్యార్థినికి అవార్డు అందజేస్తున్న వెంకటరామిరెడ్డి

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: సామాజిక సేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆదర్శంగా నిలవాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా.ఎన్. వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం పెండ్లిమర్రి ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సేవా గుణాన్ని ప్రశంసించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డా.రాజగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఐఎల్ఎన్ చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఐసీ ప్రచార వాహనాల ప్రారంభం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: అత్యధిక పాలసీలు సేకరించిన బీమా సంస్థగా ఎల్ఐసీ గిన్నిస్ రికార్డు సాధించిందని ఎల్ఐసీ ఎస్‌డీఎం రవికుమార్ తెలిపారు. కడప నగరంలోని ఎస్డీఎం కార్యాలయంలో మొబైల్ వెహికల్ ప్రచారాన్ని సోమవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కడప డివిజన్ పరిధిలోని ఆరు జిల్లాలో పది వాహనాలతో విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి 110 రోజుల పాటు ఎల్ఐసీ, పాలసీలపై విస్తృత ప్రచారం చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. కార్యక్రమంలో సేల్స్ మేనేజరు రామకృష్ణ, ఇతర మేనేజర్లు పాల్గొన్నారు.

వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎల్ఐసీ ఎస్డీఎం రవికుమార్

ట్రాఫిక్ చక్రబంధం.. పగలంతా నరకం

ఈ చిత్రం ఒకటో గాంధీ విగ్రహం వద్ద వైవీ స్ట్రీట్‌కు వెళ్లే మార్గంలోనిది. నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇదొకటి. ఇక్కడ గుండుపిన్ను నుంచి బంగారం వరకు అన్ని రకాల వస్తువులు ఇక్కడే దొరకుతుండటంతో ప్రజల సంచారం ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాంతంలో మధ్యాహ్నం సమయంలో రద్దీ ఎక్కువగా ఉంటోంది. నడి రోడ్డుపైనే వాహనాలు నిలిపి వేస్తుండటంతో ఇబ్బందులు నిత్యకృత్యమయ్యాయి.

నగరంలోని కూడళ్లలో పాత బస్టాండ్ ఒకటి. అన్ని రకాల బస్సులు ఇక్కడి వస్తుండటంతో ఇక్కడ నిత్యం రద్దీగానే ఉంటుంది. మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఒక్క ట్రాఫిక్ పోలీసూ ఉండరు. దీనికి తోడు తోపుడు బండ్ల నిర్వాహకులు రోడ్డుపైకి వచ్చి మరీ వ్యాపారం చేస్తుంటారు. కొందరు చోదకులు వాహనాలను ఎక్కడంటే అక్కడే నిలిపేస్తుంటారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి తమ పనుల నిమిత్తం నగరానికి వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కడప నగరంలో రోజూ గంటల పాటు పద్మవ్యూహం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప నగరాన్ని ట్రాఫిక్ సమస్య పట్టి పీడిస్తోంది. ఎంతో మంది పోలీసు ఉన్నతాధికారులు వచ్చి వెళ్తున్నారే తప్ప ఏఒక్కరూ దీనిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించడం లేదు. ప్రధానంగా కడప ట్రాఫిక్ ఠాణాలో సిబ్బంది కొరత వేధిస్తోంది. నిబంధనల ప్రకారం 40 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో సగం మంది కూడా విధులు నిర్వహించడం లేదు. చాలా మంది పోలీసు శాఖలోని ఇతర విభాగాల్లో పని చేస్తున్నారు. కొందరు రైటర్, కోర్టు విధులు నిర్వహిస్తున్నారు. మరి కొందరు బందోబస్తు విధులకు వెళ్తున్నారు. చివరకు 15 మంది కూడా ట్రాఫిక్ విధులు నిర్వహించడం లేదు. గతంలో నగరంలోని పాత బస్టాండ్, ఒకటో గాంధీ విగ్రహం, ఏడురోడ్ల కూడలి తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం వేళల్లో ట్రాఫిక్ కానిస్టేబుళ్లు విధులు నిర్వహించేవారు. ఇప్పుడు సిబ్బంది కొరత వల్ల ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించలేపోతున్నారు. ఇప్పటికైనా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని నగర వాసులు కోరుతున్నారు.

పరమేశ్వరా.. పాహిమాం

ఘనంగా కార్తిక చివరి సోమవారం పూజలు

కడప ప్రకాష్ నగరలోని అమరేశ్వరస్వామి ఆలయంలో భక్తులు

చెన్నూరు: మల్లేశ్వరస్వామి ఆలయంలో కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

కడప: మోక్షంపేట శివాలయంలో

కడప: బాలాజీ గుడిలో ప్రత్యేక అలంకరణ

పవిత్ర కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా కడప, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాల్లోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచే మహిళలు పుణ్యస్నానాలు చేసి శివాలయాలకు చేరుకున్నారు. ఇష్ట దైవం శివయ్యను దర్శించారు. భక్తిశ్రద్ధలతో కార్తిక దీపాలు వెలిగించారు. పరమేశ్వరా పాహిమాం అంటూ స్మరించుకున్నారు. పలు చోట్ల ఆలయాల పాలకమండలి సభ్యులు, ఉత్సవ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదానం చేశారు. కడప నగరం ప్రకాష్‌నగర్‌లోని అమరేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు రామ్మోహన్‌శర్మ ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

- న్యూస్‌టుడే, కడప క్లస్టర్ బృందం

వేంపల్లెలో అన్నదానం చేస్తున్న బలిజ సంఘం కమిటీ సభ్యులు

కడప: రాజరాజేశ్వరిదేవి ఆలయంలో..

పొలతల మల్లేశ్వరస్వామి ఆలయ సన్నిధిలో స్వామి వారి ఊరేగింపు

సచివాలయ భవనం ప్రారంభం

గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని తాడిగొట్ల గ్రామంలో రూ.43.6లక్షలతో నిర్మించిన నూతన సచివాలయం భవనాన్ని సోమవారం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. అనంతరం గ్రామస్థులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వాటిని ఆయన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ జగదీశ్వర్‌రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలి

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ అన్నారు. తిరుపతి కార్పొరేట్ కార్యాలయం నుంచి సోమవారం నిర్వహించిన డయల్ యువర్ విద్యుత్తు సీఎండీ కార్యక్రమానికి వినియోగదారులు ఫోన్ చేసి సమస్యలు తెలిపారు. జిల్లా నుంచి దాదాపు 16 సమస్యలపై ఫోన్ కాల్స్ వచ్చాయి. సర్వీసులు మంజూరు, తీగలు మార్పు, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు, చోరీలకు గురైన వాటికి కొత్తవి ఏర్పాటు, తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా అధికారులకు ఫోన్ చేసి వెంటనే వాటిని పరిష్కరించాలని సూచించారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-45, క్యాబేజి-30, క్యారెట్-70, బీన్స్-45, బీట్‌రూట్-55, కీర-30, దోస-40, దొండకాయలు-58, ముల్లంగి-45, అల్లం-60, 80, కాలీఫ్లవర్-55, క్యాప్సికం-70, టమాట-24, 27, మిరపకాయలు 45, వంకాయలు-40, బెండకాయలు-40, బీర-50, కాకర- 50, మటిక్కాయ-50, చిక్కుడు-60, అలసందకాయలు-50, అనపకాయలు-65, ఉల్లిపాయలు-20, 25, మునగకాయలు-60.

ప్రతిభకు పట్టం

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరంలోని శ్రీహరి జూనియర్ కళాశాలలో సోమవారం ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'కృత్రిమ మేధ (ఏఐ)తో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాసం (స్పీచ్) పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో బి.ప్రసన్నకుమారి (రెండో సంవత్సరం), పి.దివ్యశ్రీ (మొదటి సంవత్సరం), కె.జోషిత (రెండో సంవత్సరం) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ శివయ్య, అధ్యాపకులు ఇబ్రహీం, మంజుల, నిఖితలు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

నగరంలోని శ్రీహరి జూనియర్ కళాశాలలో ఉపన్యసిస్తున్న విద్యార్థిని... బహుమతులు అందుకున్న విద్యార్థినులతో ప్రిన్సిపల్ శివయ్య, అధ్యాపకులు ఇబ్రహీం, మంజుల

సెలవు రోజుల్లో యాక్షన్ ప్లాన్ మినహాయించాలి

కడప విద్య, న్యూస్‌టుడే: సెలవు రోజుల్లో పదో తరగతి యాక్షన్ ప్లాన్ మినహాయించాలని ఎస్టీయూ రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు సురేష్‌బాబు కోరారు. నగరంలోని డీఈవో కార్యాలయంలో సోమవారం డీఈవో షంషుద్దీన్‌ను పలువురు నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్‌సీ పరీక్షల నేపథ్యంలో వంద రోజుల కార్యాచరణ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు భారంగా మారుతోందన్నారు. విద్యార్థికి తప్పనిసరిగా అభ్యసనా విరామం ఉండాలన్నారు. డీఈవోను కలిసిన వారిలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్రెడ్డి సంగమేశ్వర్‌రెడ్డి, పాలకొండయ్య తదితరులున్నారు.

డీఈవో షంషుద్దీన్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్టీయూ నాయకులు

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలి : కడప నగర పాలక పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కోరారు. ఆ మేరకు సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో షంషుద్దీన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

తల్లిదండ్రుల పోషణ బిడ్డల బాధ్యతే

కమలాపురం, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల సంరక్షణ పట్టించుకోని పిల్లలపై కఠిన చర్యలు తప్పవని న్యాయమూర్తి మధుసూదనరావు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం-2007పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రుల పోషణ బిడ్డల బాధ్యతే అని అన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్ల సమస్యలకు సూచనలు, చట్టపరమైన మార్గదర్శకాలను వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం సహాయ కార్యదర్శి ఉదయ్‌కిరణ్, న్యాయవాదులు మహేశ్వర్‌రెడ్డి, వెంకటశివ, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి మధుసూదనరావు

వైవీయూ బయోకెమిస్ట్రీ స్కాలర్‌కు డాక్టరేట్

నవీన్

వైవీయూ, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయం బయోకెమిస్ట్రీ స్కాలర్ నవీన్‌కు వైవీయూ అధికారులు డాక్టరేట్ సోమవారం ప్రకటించారు. స్కాలర్ నవీన్ ఆశాఖ ఆచార్యులు రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో ప్రినెటెల్ ఎక్స్‌పోజర్ ఆఫ్ జస్టోరెటిక్ ఆన్ మేల్ అండ్ ఫీమేల్ రీప్రొడెక్టివ్ హెల్త్ ఇన్ విస్టర్‌ర్యాట్స్ అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. విశ్వవిద్యాలయ కులపతి మార్గదర్శకాలతో నియమితులైన పరీక్షలకు బోర్డు, వైవా వోస్ కమిటీ సిఫార్సుల ఆధారంగా నవీన్ డాక్టరేట్‌కు అర్హత ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎస్వీ కృష్ణారావు స్కాలర్ నవీన్‌కు పీహెచ్‌డీ నోటిఫికేషన్‌ను ప్రకటించారు.

బాలికలపై వేధింపులకు పాల్పడితే చర్యలు

లింగాల, న్యూస్‌టుడే: బాలికలపై వేధింపులకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని సీఐ ఎన్వీ రమణ, ఎస్.ఐ.అనిల్‌కుమార్‌లు అన్నారు. ఇప్పట్లలోని బాల యోగి బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బాల్యంలో వివాహం చేసుకుంటే అనర్థాలు కొని తెచ్చుకున్నట్లేనన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే అమ్మాయిలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు శివకేశమ్మ పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు

బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ నరసింహారాజు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని సీఐ నరసింహరాజు హెచ్చరించారు. ఒంటిమిట్ట సర్కిల్ కార్యాలయంలో సోమవారం సీఐ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న టి.బాబును అన్నమయ్య జిల్లా ఏహెచ్‌టీయూ విభాగానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా విధుల్లో చేరిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు.

డంపింగ్ యార్డును తొలగించాలని నిరసన

వేంపల్లె : వేంపల్లెలోని పాపఘ్ని నది సమీపంలోని డంపింగ్ యార్డును తొలగించాలని సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ధ్రువకుమార్‌రెడ్డి స్థానిక నేతలతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఈవో నాగభూషణ్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

జూదరుల అరెస్ట్

చెన్నూరు, న్యూస్‌టుడే: పాలెంపల్లె సమీపంలో జూదం ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు సీఐ కృష్ణారెడ్డి సోమవారం తెలిపారు. వారి నుంచి రూ.5,200 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

వేర్వేరు దుకాణాల్లో చోరీ

వేంపల్లె : వివిధ దుకాణాల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పులివెందుల రోడ్డులోని తేజ చీరల దుకాణం తాళాలు పగులగొట్టి పట్టుచీరలతో పాటు రూ.6వేల నగదును అపహరించారు. అలాగే నాలుగు రోడ్ల కూడలిలోని లక్కీ హెయిర్ స్టైల్ షాపులో ఉన్న టీవీని తీసుకెళ్లారు. ఈ మేరకు బాధితులు తమకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించడంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

వార్డు సచివాలయానికి వెళ్లలేరట!

కడప వైద్యం, న్యూస్‌టుడే: కడప నగరంలో అదొక మురికివాడ... ఆ ప్రాంతానికి చెందిన వారంతా ఆసుపత్రికి వెళ్లాలంటే ఎటు చూసినా అయిదు కిలోమీటర్లు ప్రయాణించి వెళ్లక తప్పదు. దీంతో నగర మూడో డివిజన్ పరిధిలోని కేంద్ర కారాగారం సమీపంలో ఉన్న వార్డు సచివాలయమే వారికి ఆసరా అయింది. అక్కడి వైద్య సిబ్బంది వద్దకే వెళ్తున్నారు. కానీ ఆ విభాగానికి చెందిన సిబ్బంది ఇటీవల విధులకు సక్రమంగా హాజరు కావట్లేదని.. తద్వార ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. కొందరు సిబ్బంది కడప-తిరుపతి ప్రధాన రహదారిపైనే నిల్చుని ముఖ ఆధారిత హాజరు నమోదు చేసుకుని వెళ్తున్నారనే విమర్శలూ వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించాలని వారు వేడుకుంటున్నారు.

శిక్షణతో సరి... యంత్రాలు లేవు మరి

కమలాపురం, న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా వృద్ధి చెందాలన్న ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది. మహిళలకు శిక్షణ ఇచ్చినా ధ్రువపత్రాలు, యంత్రాలు ఇవ్వలేదు. ఇంటి వద్దనే ఉంటూ సంపాదించుకోవచ్చు అని ఆశపడ్డ వారు ఇప్పుడు నిరాశ చెందుతున్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ వర్గాల మహిళలకు పట్టణం, గ్రామాల్లో మూడు నెలల పాటు ఉచితంగా కుట్టుశిక్షణ ఇచ్చారు. 75శాతం హాజరు ఉన్న వారికి ప్రభుత్వం కుట్టుమిషన్ ఇస్తుందని ప్రకటించారు. ఒక్కో బ్యాచ్‌లో 130 మంది శిక్షణ పొందారు. అనంతరం కుట్టు మిషన్ ఇస్తారని ఆశపడిన వారికి నెలలు గడుస్తున్నా యంత్రాలు ఇవ్వకపోవడంతో వారు నిరుత్సాహపడుతున్నారు. కమలాపురం నగరపంచాయతీ, సీకేదిన్నె పట్టణంలో ఒకటి చొప్పున శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం, మధ్యాహ్నం ఒక బ్యాచ్ చొప్పున శిక్షణ మహిళలకు తర్ఫీదు ఇచ్చారు. కమలాపురం నియోజకవర్గంతో పాటు పులివెందుల నియోజకవర్గాల్లో కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలు మిషన్లు ఇస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఇచ్చి ఉంటే రోజుకు రూ.200 నుంచి రూ.500 వరకు సంపాదించుకునే వీలుండేదని లబ్ధిదారులు చెబుతున్నారు. ఈ విషయమై కమిషనర్ ప్రహ్లాద్, ఎంపీడీవో కెజియా మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ఆర్థిక స్తోమత లేదు: కుటుంబానికి ఆర్థికంగా ఉండాలని ఆసక్తిగా కట్టు శిక్షణ నేర్చుకున్నాను. యంత్రాలు కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత లేక మిన్నకున్నాం. మిషన్ ఇస్తే పిల్లల దుస్తులతో పాటు రోజుకు నాలుగు జాకెట్లు కుట్టినా రూ.300 వస్తాయనుకున్నాం. శిక్షణ పూర్తయి అయిదు నెలలు దాటినా ఇప్పటికీ కుట్టుమిషన్ ఇవ్వలేదు. నేర్చుకున్నది మరిచిపోతామన్న భయం నెలకొంది. -షాకీరా, కమలాపురం

స్వయం ఉపాధి కోసం: కుట్టుశిక్షణ పూర్తి చేయగానే ప్రభుత్వం మిషన్ ఇస్తుందని చెప్పడంతో శిక్షణ తీసుకున్నా. పంజాబీ డ్రస్, మిడ్డి, స్కర్ట్స్ దుస్తుల తయారీలో మెలకువలు నేర్చుకున్నా. ఆధునిక పద్ధతుల్లో దుస్తులు తయారు చేసుకుంటూ స్వయం ఉపాధి పొందవచ్చని భావించా. హాజరు తగ్గకుండా 80 రోజులు శిక్షణ తరగతులకు హాజరయ్యా. కుట్టు మిషన్ ఇప్పటికీ ఇవ్వలేదు. - వాణి, కమలాపురం

తెదేపాలో కష్టపడిన వారికే గుర్తింపు

కడప నగర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కడప నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అందుకు తగ్గట్లు ప్రణాళికలు సిద్ధం చేశామని.. సీఎం చంద్రబాబు నుంచి ఆదేశాలు రాగానే పనులు చేస్తామని ఎమ్మెల్యే మాధవి, తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. నగర నూతన కమిటీతో కడపలోని తమ నివాసంలో సోమవారం ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని తాము సరి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను రెడ్డి కులానికి చెందిన వ్యక్తినని.. తమ కులానికి చెందిన మహిళలతో తిట్టించి. . సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారని.. అయినా తాము భయపడలేదన్నారు. తమ పార్టీలో కష్టపడ్డ వారికే గుర్తింపు ఉంటుందని.. వారికే పదవులు వస్తాయన్నారు. తమపై కావాలని గొడవకు ఎంత మంది వచ్చినా తాము భయపడమని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ బీటీ నాయుడు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డిలతో కలిసి కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కమిటీలో నగర అధ్యక్షుడు పఠాన్ మన్సూర్‌అలీ ఖాన్, ఉపాధ్యక్షుడు పసుపులేటి గౌతమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ముక్కెర సుబ్బారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులు బోనం సిలాస్, గండ్లూరి బాబాఫకృద్దీన్, ఇప్పెర్ల పూర్ణచంద్రరావు, కార్యదర్శులు కోనేటి వెంకటేశ్‌ఆచారి, గోగుల శ్రీనివాసులు, జి.నరేష్, కోశాధికారిగా మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

తెదేపా నగర కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే మాధవి, నేతలు

పశు వైద్యశాలల తనిఖీ

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని నాగిరెడ్డిపల్లె, కాంపల్లె కొలుములపల్లె పశువైద్యశాలలను సోమవారం డీడీహెచ్ శ్రీనివాసులురెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దస్త్రాలను పరిశీలించారు. పశు వైద్యాధికారులు, సిబ్బంది పాడి రైతులకు అందుబాటులో ఉండి విధులను నిర్వర్తించాలని సూచించారు. పశువైద్యాధికారి శివరామిరెడ్డి, అసిస్టెంట్లు కిషోర్, రఫీ పాల్గొన్నారు.

సొసైటీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలక వర్గం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షుడిగా దశరథరామనాయుడు, డైరెక్టర్లుగా బాలిరెడ్డి, సాంబశివారెడ్డిలు తమకు కేటాయించిన పదవులను అలంకరించారు. వారిని తెదేపా నాయకులు సత్కరించారు. దూదేకుల సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ వీరభద్రుడు, నాయకులు పాల్గొన్నారు.

In the court of the Junior Civil Judge Court, Lakkireddipalli
IA.No.1638/2024\ OS. No. 113/2022

1) Shaik Mohammad Jakeer Rafiq, S/o Mahammad Anwar, 2) Shaik Mohammad Ahammad Hussain, S/o Mahammad Anwar,3) Shaik, Mohammad Abdul Hussain Jakeer, S/o Mohammad Anwar, residing at Neelakantropeta, Now R/o at Door No. 18/389, Habibulla Street, Kadapa City, 1 and 2 are R/o Neelakantraopeta, Now R/o at Door No. 14/706-4-2 Nakas street, Kadapa city. **...Petitioners/Plaintiffs**

V/s

Shaik Mohammad Hyder Hussain @ Mohammad Hussain Ali, S/o Mohammad Anwar, aged 50 years, Muslim, R/o at Neelakantraopeta, Ramapuram (M), Now R/o at Door No. 3/135-1, Sionapuram, Rajareddy Street, Kadapa city. **...Respondent /Defendant**

Notice to the Respondent (Defendant)

Please take notice that the Petitioner/ Plaintiffs filed a suit against you for partition of the suit scheduled property and filed final decree Petition in IA No.1638/2024, The said Petition is posted for your appearance on **27.11.2025** at about 10.30 am on that day. you should appear before the hon'ble court and file your objection if any. If you did not appear on the day the above petition will decide your absence as set exparty.

SCHEDULED

The property situated in Annamayya District, Lakkireddipalli Sub District, Ramapuram Mandal of Neelakantaraopeta, Revenue Village, in S.No. 406/2 an extent of Ac 2.50 cents out of Ac 15.75 cents bounded on **East:** The land of Shaik Alli Sab, **West:** The land of Shaik Aziz Sab, **North:** Road, **South:** Shaik Alli Sab.

By order of the court
Yours
Sri Petlu Reddenna, B. A., B.L.,
Advocate for Petitioners/Plaintiffs, Lakkireddipalli

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

తెరుచుకున్న ఆధార్ నమోదు కేంద్రం

స్పందనకు వందనం

కొత్తమాధవరం(ఒంటిమిట్ట), న్యూస్‌టుడే: కొత్తమాధవరం గ్రామ సచివాలయంలో నాలుగు నెలల తర్వాత ఆధార్ నమోదు కేంద్రం మళ్లీ తెరుచుకుంది. ఈ నెల 16న 'ఆధార్ లేక.. అవస్థలు తీరక' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. ఎంపీడీవో జె.సుజాతమ్మ స్పందించారు. సాలాబాద్ గ్రామ సచివాలయంలో పని చేస్తున్న డిజిటల్ సహాయకుడితో తాత్కాలికంగా ఈ కేంద్రాన్ని కొత్తమాధవరంలో సోమవారం తెరిపించారు.

ఆధార్ వివరాలు నమోదు చేస్తున్న డిజిటల్ సహాయకుడు

మౌలిక వసతులు కల్పించండి

కడప నగరపాలక, న్యూస్‌టుడే: కడప నగరంలో విలీనమైన పంచాయతీలు, శివారు కాలనీల్లో వెంటనే కనీస వసతులు కల్పించాలని సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నగరపాలక కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్పొరేషన్ ఏర్పడి 21 ఏళ్లు దాటుతున్నా పలు కాలనీల్లో మౌలిక వసతులు లేవన్నారు. పుట్లంపల్లికి వెళ్లే దారి అధ్వానంగా ఉందన్నారు. ధర్నా అనంతరం నాయకులు రామమోహన్, మనోహర్ ఆధ్వర్యంలో కమిషనర్ మనోజ్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నగర కమిటీ నాయకులు

NAGARJUNA DEGREE COLLEGE FOR WOMEN
(Affiliated to Yogi Vemana University, Kadapa)
Aravinda Nagar, Kadapa- 516001
Ph: 08562-257474 Web site:

SPOT & CATEGORY - B ADMISSION NOTIFICATION for Admission into BCA-BBA-B.Com (COMPUTER APPLICATIONS) B.Sc (COMPUTER SCIENCE)- B.Sc (ZOOLOGY) - B.Sc (Bio TECHNOLOGY)

Interested candidates who passed in the Two-Year Intermediate Examination (AP BIE) or any other equivalent Examination recognized by the Govt. of Andhra Pradesh with 35% of marks can attend for SPOT-ADMISSION as well as for CATEGORY-B admission with all original certificates in the college from 17-11-2025 to 20-11-2025 from 9:00 AM to 5:00 PM.

B.MADHUSUDHAN REDDY CORRESPONDENT

(c) eenadu